శ్రీ

ఆముక్తమాల్యద

నామాంతరము

విష్ణుచిత్తీయము

శ్రీ కృష్ణదేవరాయమహారాయప్రణీతము




[illegible]

వేదము వేంకటరాయశాస్త్రిప్రణీతము

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్,
౪ మల్లికేశ్వరస్వామిగుడిసందు, మదరాసు - 1.

Rs. 150/-

ప్రథమముద్రణము - 1927
ద్వితీయముద్రణము - 1964



శ్రీ పమ్మి పొన్నయ్యసెట్టిగారి
చంద్రికాముద్రణాలయమున ముద్రితము
17 కైలాయసెట్టివీథి, పాతచాకలపేట,
మదరాసు.—21.
జనవరి 1964

ముఖచిత్రమున శ్రీ వేంకటేశ్వరస్వామివారి చిత్రమును చేర్చుటకు అనుమతి యొసంగిన తిరుపతి దేవస్థానము అధికారులు శ్రీ చెలికాని అన్నారావుగారికి మా కృతజ్ఞతలు.

మూలగ్రంథము అతి ప్రౌఢమగుటంబట్టి, ఆ వ్యాఖ్యలు చాలక యున్నందునను ఎంత విస్తరముగానైన వ్యాఖ్యవలసియే యుండుటంబట్టియు ఆంధ్రభారతీ పాదపద్మారాధకుఁడనై యథామతి ఈ విపుల వ్యాఖ్యను 'సంజీవని' యను పేర రచియించి ప్రకటించినాఁడ.

నేను ఈవ్యాఖ్యను ఇప్పటికి పది పండ్రెండు సంవత్సరములకు ముందే నిర్మింప నారంభించితిని. వ్యాఖ్య ఈపాటి విపులమగునని ఆదిలో నేను ఊహించుకొనలేదు. రెండాశ్వాసములకు వ్రాసిచూడఁగా, 'బావిత్రవ్వఁగా బేతాళములు వెలువడినట్టు' అయినది. గ్రంథమునకెల్ల జీర్ణోద్ధారమే కావలసివచ్చినది. అందులకై సమగ్రసంస్కరణ-సాధుపాఠ నిర్ధారణ-కువ్యాఖ్యావిషవారణ-సమంజసార్థావిష్కరణ-పూర్వక విపులవ్యాఖ్యానమును వ్రాయనుద్యమించితిని. ఈ నావ్యాఖ్యానము పూర్తింజెంది ఇప్పటికి అయిదారేండ్లయినవి.

ఏతన్ముద్రణమునకు ధనప్రాప్తి.

ఒకానొకప్పుడు పోలీసువారు అశ్లీలగ్రంథవ్యాపారులపై నభియోగము కావింప నుద్యుక్తులై యుండఁగా ఆ విషయమున దొరతనమువారికి కొన్ని విన్నపములు చేయుటకై పచ్చైయప్ప కాలేజిలో పండితసభ కూడిన దినమున, ఆ సభకు, పీఠికాపురము మహారాజావారు, సర్వవిద్యాపోషకులు, మహావదాన్యులు, ఆధునిక కృష్ణదేవరాయలు,-

శ్రీ శ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యరావు బహద్దరువారు,

విచ్చేసియుండి సభాకార్యానంతరము,-నన్ను, ''ఇప్పుడు మీరు ఏమి వ్రాయుచున్నారు?'' అని యడిగిరి. ఇప్పుడు నేను ఆముక్తమాల్యదపై వ్యాఖ్య వ్రాయుచున్నాను.'' అని మహారాజావారికి విన్నవించితిని. ''దానిని మేము వ్రాయింపఁ దలంచియున్నామే'' అని వారు సెలవిచ్చిరి. ''ఎవ్వరు వ్రాసినను తమరు వ్రాయించినదే కానేరదా?'' అని నేను వచించితిని. అనంతరము వారి దివాను గారిచే లేఖముఖముగా ''దాని ముద్రణమున కెంతపట్టును?'' అని యడిగించిరి. అప్పటికి గ్రంథము ఇంత విపులమగునని ఊహింపనందున, ఆ కాలపు వెలలను ముద్రణభృతులనుం బట్టి ఇంచుమించుగా, రు. 1200 పట్టునని తెలిపితిని. ఆమొత్తమును తన్ముద్రణనిమిత్తము పారితోషికముగా వారు వెంటనే నాకు పంపిరి. ఆ మహితౌదార్యమునకు నా కృతజ్ఞతను శ్రీ శ్రీ మహారాజావారికి వెంటనే జాబుచే తెలిపికొంటిని. ఈవృత్తాంతము జర్మనుయుద్ధమునకు పూర్వము జరిగినది.

గ్రంథము పూర్వసంకల్పితమునకన్న పెక్కుమడుంగు లగుటయు, యుద్ధానంతరము ఘట్టితపటాది మూల్యములును, ముద్రణభృతులును మునుపటికన్న పెక్కుమడుంగు లగుటయు సంభవించినది. మహారాజావారొసంగిన ధనము ఆముక్తపు వ్రాఁతప్రతులను విలుచుటకును, ఓరియంటల్ లైబ్రరీలో గ్రంథశోధనలు చేయించుటకును వ్యయమైనది. అట్టిసమయమున ఆంధ్రవిద్యాపారగులును ఆంధ్రభాషాపోషకులును అగు.—

శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు ఎమ్. ఏ.

(ఇపుడు ఆంధ్రవిశ్వవిద్యాలయోపాధ్యక్షులు) ఈగ్రంథము ప్రకటనార్హమని భావించి, అందులకై ధనసాహాయ్యము చేయుండని నిజమిత్రులను కొందఱను హెచ్చరించిరి. వారిలో ఒక్కరుమాత్రము-హైకోర్టు న్యాయవాదిపదమున కలంకారభూతులు, ప్రతిభాబృహస్పతులు, కరుణామయులు, పరోపకారశాలినులు, బహువిద్యార్థిపోషకులు, దేశోపకారులు, ఇదానీంతన

శ్రీరస్తు

ఆముక్తమాల్యద-సంజీవనీవ్యాఖ్యాసమేతము

ఉపోద్ఘాతము

ఏతద్వ్యాఖ్యాప్రసక్తి

మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములో ఆముక్తమాల్యదంగూర్చి వ్యాఖ్యలును సూచికలును కొన్ని కలవు. అవియన్నియు కొన్ని భాగములకే వివరణోద్యమములు. ఈ ప్రబంధరాజమును సుబోధము సేయుటకై ఆధునికులలో అత్యుత్తమకృషి గావించినవారు మచిలీబందరు జిల్లా జడ్జి సి. పి. బ్రౌన్ దొరగారు. వారికి తోడ్పడిన మహాపండితులు, మనువస్వాది ప్రబంధవ్యాఖ్యాతలు జూలూరి అప్పయ్యపంతులవారు. మఱి లోకులకు కడచిన 40-50 సంవత్సరములలో ఈ మహాప్రబంధపుఁదత్త్వము కీర్తిశేషులైన వావిళ్ల రామస్వామిశాస్త్రి గారిచే ప్రెసిడెన్సీకాలేజిలో ఆంధ్రపండితులుగానుండిన చదలవాడ సీతారామశాస్త్రులు అను విద్వద్వరేణ్యుల తోడ్పాటున ముద్రితప్రకాశితమైన పుస్తకమువలన, ఉపలబ్ధమగుచుండినది.—వారికి ప్రథమముద్రణార్థము వ్రాతప్రతి దొరకిన ప్రకారము-గ్రంథము ప్రణీతమైన నన్నూఱు వత్సరములు అప్పుడప్పుడు వ్యాఖ్యలుకూడ పండితనిర్మితము లగుచుండినవి. 50ఏండ్లక్రిందట వానినన్నిఁటిని సంపాదించి నెల్లూరు నవాబుపేట వాస్తవ్యులు, కీర్తిశేషులు శ్రీమాన్ వింజమూరి నరసింహాచార్యులవారు బహుప్రాచీనవ్యాఖ్యాసమాకలనప్రాయముగా నొకవ్యాఖ్యను సిద్ధపఱచుకొనియుండిరి. అట్లుండ ఒకప్పుడు నెల్లూరిలో మూలప్పేటలో మూలస్థానేశ్వరుని కోనేటిలో కొండమీఁది నరసింహస్వామికి భక్తమండలి తెప్పతిరునాళ్ల మహోత్సవము జరుపుచుండఁగా మిళితమయిన విద్వత్పరిషత్తులో మహిష్ఠమయిన గోష్ఠి విరాజిల్లుచుండుడు-నరసింహాచార్యులవారు తన సమకూర్చిన యా వ్యాఖ్యను రామస్వామిశాస్త్రులవారికి ముద్రణప్రకాశనాదికమునకై ఇయ్య నంగీకారమును దెలిపిరి. అనంతరము వారివలన శ్రీశాస్త్రులవారు దానింగైకొని ఆ చదలవాడ సీతారామశాస్త్రులవారి తోడ్పాటున ముద్రణకృత్యమును నెఱవేర్చిరి. ఈవృత్తాంతము మద్గురువరేణ్యులైన యా చదలవాడ సీతారామశాస్త్రులవారే నాకు వక్కాణించిరి. నాఁటినుండి నేఁటివఱకు ఆ వ్యాఖ్య ప్రసిద్ధమై విద్యార్థికామధేనువుగా భాసిల్లుచుండినది. ఆ వ్యాఖ్య లేనిచో ఈ ప్రబంధము ఎప్పుడో అంతరించియుండును.

ఆముక్తమాల్యదా గూఢార్థప్రకాశనకై అత్యంతమయిన కృషి కావించిన మహావిద్వాంసులలో కీర్తిశేషులు మద్గురువర్యులు వర్తమానశతాబ్దీనన్నయాచార్యులవారు శబ్దరత్నాకర నిఘంటు నిర్మాణకర్తలు శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులవారు. వీరు ఏతద్గ్రంథ తత్త్వప్రకాశకమయిన నిజకృషి నెల్ల ఆ నిజనిఘంటువులోనే నాటియున్నారు. మఱియు, ఏమత తత్త్వమును వెలకొల్పుటకై మహాభినివేశముతో ఈ కావ్యము నిర్మితమో ఆ విశిష్టాద్వైత తత్త్వమును ఈ పూర్వవ్యాఖ్యానములలో నేదియు తడవమింజేసి ఆమతమును సరిగా వివరించుటకే ఈ మదీయవ్యాఖ్య ఆవశ్యకమయినది. కడమ కేవల కావ్యమార్గమందు సుఘటము విస్తరము కలపివచ్చినది.

దానకర్ణులు, నాకు ఆప్తశిష్యులు, ఆప్తబంధువులు, మత్ప్రియభవమైన పుదూరిద్రావిడ సంఘమునకు చూడామణులు, బాల్యప్రభృతి నాకు అత్యంతప్రేమపాత్రము, జ్ఞానవృద్ధులు నగు-

మ-రా-రా-శ్రీ, శ్రీయుత అల్లాడి కృష్ణస్వామయ్య, బి. ఏ., బి. ఎల్., గారు.

ఏతద్గ్రంథ ముద్రణాదికమునకై రూ. 1000 లు సాయము పంపినారు. నేను జీవికయును ఆయతియును లేక ఏతద్గ్రంథ ముద్రణభారముక్రింద కృంగిపోవుచున్న యీ నడిమిదినములలో ఈ క్రింద పేర్కొన్న రసజ్ఞులు నాకు శతాధికరూప్యములుగా ధనము లిచ్చి నాకష్టమును తొలగించుచుండిరి. శ్రీగద్వాల సంస్థానప్రభువు

శ్రీ శ్రీ సీతారామభూపాలరావు బహద్దరువారు

తోడా జోడుశాలువలు రూ. 600 లు నొసంగిరి.

మ-రా-రా-శ్రీ, కాశీనాథుని నాగేశ్వరరావుగారు, 'ఆంధ్రపత్రి' కాధిపతి.

,, అల్లాడి సూర్యరామయ్యగారు, బి. ఏ., (వకీల్)

,, నేలటూరు వేంకటరమణయ్యగారు, ఎం. ఏ.,

,, తదనుజులు రాఘవయ్యగారు, ఎం. ఏ.,

,, దొడ్డ వేంకటరామరెడ్డిగారు, (కావలి)

,, దొడ్డ రామిరెడ్డిగారు, నిధిపతి (నెల్లూరు)

,, గోవిందరెడ్డిగారు, Dr. M. B. B. S.

,, తూములూరి శివరామయ్యగారు, బి. ఏ., బి. ఎల్.,

,, పొణకా వీరారెడ్డిగారు, (అల్లూరు)

,, చతుర్వేదుల వేంకటరాఘవయ్యగారు.

,, చతుర్వేదుల శ్రీరామయ్యగారు.

ఇట్టి యీవులచేత ఆకష్టకాలములో కుటుంబమును పోషించుకొనుచుంటిని. ఇంకను మత్సహాయులు ఎందఱో గలరు.

ఇట్లు కొందఱు వదాన్యులు ధనమిచ్చినను, ఒకప్పటికి కూడినధనము ముద్రణాదికృత్యములకు పర్యాప్తము గాకయుండినది. ఆంధ్రగీర్వాణ గ్రంథములనే రమారమి రూ. 900 లకు కొనవలసి వచ్చినది. దురైవవశమున మందదృష్టినైతిని. దానంజేసి కార్యసహాయులకై రూ. 1500 ఎక్కుడుగానే వ్యయమయినది. ఆసమయమున, నేను రిక్తుఁడను రుగ్ణుఁడను నిరాయతిని బహుకుటుంబిని, ఉక్తకారణములచేత బహువ్యయుండనుంగాన, ముద్రణమునకు తక్కువపడిన ధనమును వ్యయించుటకు స్వశక్తిలేకయు నుంటిని. దాని నెఱింగి యీగ్రంథము తప్పక ముద్రితమగుఁగాక యని నెల్లూరుజిల్లా కావలితాలూకా ఇందుపూరు గ్రామవాస్తవ్యులు, భూస్వాములు—

శ్రీయుతులు ఎఱ్ఱబ్రోలు రామచంద్రారెడ్డిగారు

ఏతన్మూలకథాప్రభావంబును [illegible] వ్యన వైపుల్యంబును [illegible]

మగుఁగాక యని [illegible] [illegible]వాముకై కావిం[illegible]

[illegible] [illegible]కారధూతులైన

నాము విశ[illegible]

ఆముక్తమాల్యద - ఉపోద్ఘాతము

శ్రీ శ్రీదేవమ్మగారికి,

పుణ్యశేషురాలికి, పతికి ప్రాణములో ప్రాణముగాను, మనస్సులో మనస్సుగాను ఉండిన వేకశాలినికి భాగ్యశాలినికి, ఆ గౌరీమహాలక్ష్మివలె పావనరూపసంపన్నరైన ఆశ్రితపోషణ వక వాత్సల్య దేవబ్రాహ్మణభక్తి దీనానుకంపా సద్విద్యారసగ్రహణ ప్రజ్ఞలచే విరాజిల్లిన మహనీయు ాలికి, తేజవరాలికి, శాశ్వత పుణ్యలోకనివాసము కల్గునట్లుగా ధర్మవ్యయము చేయ సంకల్పించి ుంచిన ధనమునుండి నాకు ఏతద్గ్రంథముద్రణపూర్తికై అప్పుడప్పుడు రూ. 2500ల పరిమితిం ందుకు విరాళ మొసంగిరి. అట్టి యా విద్యాభిమానులు శ్రీ రెడ్డిగారు నన్ను కోరిన దేమనఁగా—

మర్త్యులు ఎంతకాలము మర్త్యలోకమున స్మరింపఁబడుదురో అంతకాలము వారికి స్వర్లోక ాసభాగ్యము కలుగును.—

'కీర్తి నెవ్వనినామము స। త్కృతి నెన్ని దినంబు లుండు దివి నాపుణ్య
వ్రతుఁ డంత కాల ముండును, । ధృతి నింద్రద్యుమ్ను నునికి దృష్టాంతముగా.'

అను ధర్మవచనమును ప్రమాణీకరించినవారై తమ యా దేవేరికి ఆమహాభాగ్యము కలుగునట్లుగా తద్గుణసంపత్ప్రస్తావపూర్వకముగా ఈ గ్రంథమున తచ్ఛుభనామ సంఘటనము గావింప నన్నుం గోరినారు. పురుషుల విద్యాభిమానగుణసంపదలకన్న ఇట్టి యిల్లాండ్ర వైదుష్యమహిమను స్త్రీవిద్య కొఱవడుచున్న మనదేశమున అభినందించుట అత్యంత ప్రధానముగదా యని నేను పరమసంతోషముతో ఆభాగ్యశాలినిని ఏతద్ధర్మ నిదానముగా ఇందు నిరూపించినాఁడను.

ఆనుషంగికముగా నిచట మదీయ మహోపకారులును మత్పోషకప్రాయులును అయిన రసిక విద్వచ్ఛిఖామణులను కీర్తిశేషులైన,

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజా

శ్రీ వెలుగోటి శ్రీరాజగోపాలకృష్ణయాచేంద్రబహద్దరు, కె. సి. ఐ. ఇ.,

వారిని స్మరించునందులకు విద్యాభిమానులు నాపై కినియరుగావుత. ఆ ప్రభువు నాకు ఉపకృతి చేసినప్రకారము ఇందు విశదీకరించెద.

నేను నా యాంధ్రాభిజ్ఞాన శాకుంతలమును ప్రకటించి వారికి ఒక ప్రతి పంపితిని. అంతట వారు నాతో సమావేశముం గోరి మదరాసు మౌంటురోడ్డు మోతీమహాలులో నాకు దర్శన మొసంగి, సల్లాపానంతరము నాకు కొంతధనము పారితోషిక మొసంగవచ్చిరి. నేను వారిని ఇట్లు ప్రశ్నించితిని. "ఈ గ్రంథము ముద్రితమైనది. దీనికై యిప్పుడు నేను అధమర్ణుఁడనుగాను. జీవనమునకై నాకు క్రిస్టియన్ కాలేజిలో కొలువున్నది. ఏల ఏలినవారు నాకు ఈ ధన మీయవలయును; ఏల నేను కైకొనవలయును" అంతట వారు సెలవిచ్చిరి.—


"మీకు కాలేజీలో జీతము స్వల్పము. అది మీకు కుటుంబభరణమునకే చాలదు. మీరు పుస్తక

...ఋణములు చేసి ఇచ్చ... రేని మఱి పుస్తకములు వ్రాయరు. మీరు

పింపవలసినది. మన ... హాయ్యముతో ఈతీరున

ారము, కావున ... క్రము", ఆ

నేన ... కంతము ... ని. అప్పటి



The late Sri Sridevamma Garu

Wife of Sri Yerrabrolu Ramachandra Reddy Garu of Nellore Dt.

నుండి నేను ప్రకటించిన ప్రతిపుస్తకమునకును, పుస్తకాదిక నిమిత్త నిరపేక్షముగా సంతతమును, వారు అప్రార్థితముగా నాకు మెండు ధనమిచ్చుచుండిరి.

ఇంకొకమాట.—మదీయ శృంగారనైషధవ్యాఖ్యను ఆదొర చిత్తగించి, దానిని స్తనకల్య పరీక్షగా చదివి శోధించి, తమ్ము దర్శించుటకు నాకు నాలుగుమాసములు తీఱనందున ఆ నాలుగు మాసములును వేచియుండి, అనంతరము మాంటురోడ్డు మోతీమహాలులో దర్శన మనుగ్రహించి, రెండుగంటలకాలము ఆ గ్రంథమునందలి మదీయసంస్కరణ వివరణాదులను పెక్కింటిని ఉద్ఘాటించి ఉగ్గడించి, తుదకు నాకు రూ. 400 లు పసదన మొసంగిరి. అందులకు నేను వారితో "ఈ గ్రంథమును ముద్రించుటకు నాకు ధనము రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు దయచేసినారు. గ్రంథము ముద్రితమైనది. ఏల ఏలినవారు నాకు ఈధన మిప్ప డీవలయును?" అని యడిగితిని. అంతట వారు "మీరు గురువులు, మేము శిష్యులము, శూన్యహస్తముతో గురుదర్శనము చేయఁగూడదని మీరే ధర్మ మేర్పఱిచితిరి. మీ యనుశాసనమును మీయెడనైన మేము నెఱవేర్పవలదా? అందుకై ఇది ఆచారము జరుపుటగాని యొండుగాదు" అనిరి. ఆ ప్రతిభకును ఆ ప్రసన్నతకును సంతుష్టుఁడనై కృతజ్ఞతాపూర్వకముగా ఆధనమును స్వీకరించితిని.

వారు జీవించియున్న నాకేమియు కొఱంతయుండదు. దిగులులేక గ్రంథములు రచించుచు, ప్రకటించుచు, ఈ యంత్యకాలమున లేమికి బొమ్మగట్టి ఋణమన్నమాట యెఱుఁగక సంపన్నుఁడనై నిశ్చింతుఁడనుగా నుందును. ఈ యల్పపుణ్యునికి అట్టి యదృష్టము ఏల కలుగును?

ఇంక నొకయౌదార్య చరిత్రాంశమును పెద్దలు అవధరింతురుగాక.—

శ్రీయుతులు గునుపాటి యేనాదిరెడ్డిగారు

మన్నిత్రులు నాకు మప్పదియేండ్లనుండి ప్రతివర్ష కుటుంబపర్యాప్త ధాన్యదాత - మదీయ శృంగారనైషధవ్యాఖ్యా ముద్రణార్థమై ధనముంగూర్చుటకు నుమకట్టి, శ్రీయుత రేబాల లక్ష్మీనరసారెడ్డిగారితో "అయ్యా, రెండుమాసములు నేను మీ సన్నిధింబాసి యీ జిల్లాలో సంచరింపవలసియున్నది." అని నుడివిరి. అంతట శ్రీరెడ్డిగారు "ఏల సంచారమేఁగెదవు?" అని యడిగిరి. "వేదము వేంకటరాయశాస్త్రి గారి శృంగారనైషధవ్యాఖ్యా ముద్రణార్థము ధనమార్జించుటకు" అని ఏనాదిరెడ్డిగారు బదులుపలికిరి. "నీవు మత్సన్నిధానవర్తివైయుండి బిచ్చమునకు పోయెదవా?" అని రెడ్డిగారు నవ్వుచుం బలికిరి. "నాకై యాచించిన, నది బిచ్చమగునుగాని, నాగురువుగారి పుస్తకము ముద్రించుటకై యడుగుట బిచ్చ మేలయగును?" అని యేనాదిరెడ్డిగారు వచించిరి. అంత ఆదొడ్డదొర సుగృహీతనాములు లక్ష్మీనరసారెడ్డిగారు "సరి లేవోయి దానిని మేమును వినియున్నాము, దానిని ముద్రించుటకు ఏపాటివెకము పట్టును?" అని ప్రశ్నించిరి. "సుమారు రెండు వేలుపట్టును" అని వీరు వక్కాణించిరి. "మఱి, లే, శాస్త్రిగారి దర్శనమునకుం బోవుదము." అని ఆయుదారులు బండికాజ్ఞాపించిరి. ఏనాదిరెడ్డిగారు "నేనుపోయి శాస్త్రిగారిని ముందు హెచ్చరించి వచ్చెదను." అనిరి. "అట్లే చేయుము." అని వారు అనతీయఁగా అబండిలో ఏనాదిరెడ్డిగారు మా యింటికివచ్చి నన్నుంగని వృత్తాంతము వచించి, నేను ఇప్పుడేపోయి వారిని తెత్తునా, యనిరి. "అయ్యా, నావంటివాండ్లు ఎందఱు వారిని నిత్యము దర్శింపరు? ఆక్షేపములేదేని నేనే వచ్చెదను. నా కుటీరమునకు వారేలరావలయును?" అంటిని. అంతట ఆ బండిలోనే వారికడకేఁగి సందర్శింపఁగా, వారు మదీయ వ్యాఖ్యానముంగూర్చి నిజాభినందనముం దెలిపి, ముద్రణార్థము ఏపాటి

యగునో అడిగిరి. "సుమారు రు. 2000 కావచ్చును". అని చెప్పితిని. అంతట రు. 1000 ల నోటొకటి ఫలసహితముగా నాకొసంగి "మీరు మదరాసున కెప్పుడు పోయెదరు?" అని యడిగిరి. "ఈ మధ్యాహ్నపు బండిలోనే ఏఁగి సాయంకాలమున ఇల్లుచేరెదను," అని యుత్తరము చెప్పితిని. "మీరు ఇల్లుసేరునప్పటికి మా కార్యస్థుఁడు వచ్చి మీకు రు. 1000 లు అందఁజేయును" అనిరి. అంతట నేను నాకృతజ్ఞతంబలికి నాఁడేతరలి సాయము మదరాసులో ఇల్లుసేరునప్పటికి రెడ్డిగారి కార్యస్థుఁడు పైకముతెచ్చి నాకై యెదురు సూచుచుండెను. దానింగైకొని ఆగ్రంథముద్రణమును నెఱవేర్చుకొంటిని. ఔదార్య మన నిట్లుగదా యుండవలయును.

"పాత్రభూతులెస్స పరికించి యతఁడడు। గకయు నొకరు సెప్పకయు మునుపుగఁ
బనసపండ్లు దిగిన పరిగ, స్వప్నము గన్న। నెతిగ, నొసఁగి వెఱఁగు పఱుచుటొప్పు"-ఆముక్త.

ఈప్రబంధమున ప్రౌఢియు పాండిత్యమును అలోకసామాన్యములు, ఎంతటి ప్రతిభావంతుల కేనియు దీనిని గ్రహించి వివరించుటలో కొఱంతలు గల్గుట వింతగాదు; కావున, ఈ వ్యాఖ్యాదుల యందు నాయజ్ఞతచేతను బుద్ధిజాడ్యముచేతను గల్గు దోషములకు పెద్దలు నన్ను మన్నింతురుగాక.

ఉ. వ్రాసితిమున్ 'ప్రతాపుఁగృతిఁ' బండితమానులగుండె నీఱుగా,
వ్రాసితివెన్క న 'య్యుషవివాహము' సిద్ధసుధాప్రవాహమున్,
వేసరకాంధ్ర 'నైషధము' విప్పి నిధుల్ నెఱచూఱ లిచ్చితిన్,
జేసితి నిష్ఠ తత్పరత సేవలు చూడికుడుత్తదేవికిన్,

గీ. ఇన్ని కడగండ్లపాలయి యిపుడు దీని, నచ్చుఁ బొత్తంబుకాఁగంటి హర్ష మెసఁగ
నలఁతిసేవకె తనియుఁడీ యన్నలార, మాల్యముందాల్చి పతి కిడుమాత మెచ్చ.

మదరాసు,
జూలై నెల, 1927

వేదము వేంకటరాయశాస్త్రి

ద్వితీయ ముద్రణము

ఈ ముద్రణము వట్టి పునర్ముద్రణమే. తాతగారే తమప్రతిలో వ్రాసియుంచుకొన్న యంశములను చేర్చితిమి; సూచించినసవరణలను చేసితిమి. వారువ్రాయనిది కవిజీవితము. దానిని క్రొత్తగా విబంధించితిమి. కాగితముల వెలలు మిన్నంటి ముద్రణము అధికధనసాధ్యమగు నీకాలమున ఎట్లో ఈమాత్రము మేము ప్రకటింపఁగల్గినందులకే తృప్తిపడుచున్నాము. పండితలోకము దీనిని ఆదరించుగాత. ఇంతగ్రంథమును శ్రమపడి, తానే చాలవఱకు అక్షరములు కూర్చి, చక్కఁగా ఎంతో నిర్దుష్టముగా, భక్తిశ్రద్ధలతో ముద్రించిన మా మిత్రులకు, చంద్రికాముద్రణాలయాధిపతులకు శ్రీ పసుమర్తి పొన్నయ్యసెట్టిగారికి ఇవె మా కృతజ్ఞతాభివందనములు.

15-11-1963
మదరాసు—1.

వేదము - వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్సు.



శ్రీరస్తు

ఆముక్తమాల్యద - విషయసూచిక

ప్రకాశక విజ్ఞప్తి

పీఠిక



Sri Krishnadeva Raya & his Queens Chinnadevi & Tirumaladevi

(Metal Images at Tirumala)

—By courtesy of The Archaeological Survey of India, Madras.

ప్రకాశక విజ్ఞప్తి

ఈయాముక్తమాల్యదా సంజీవనీవ్యాఖ్యను మాతాతగారు ప్రకటించి (1927) నేటికి ముప్పదియాఱేండ్లు. ఒక్క వేయిప్రతులే ముద్రింపఁబడినవి. మఱల పునర్ముద్రణభాగ్య మిన్నాళ్లకు కలిగినది. ఈప్రబంధమును రచియించిన మహాకవి సర్వదక్షిణాపథ చక్రవర్తిగా ఇరువదేండ్లు వెలింగిన శ్రీకృష్ణదేవరాయలు. ప్రథమముద్రణావసరమున మాతాతగారు ప్రత్యేకముగా తారీఖులతోఁడి కవిజీవితచరిత్రాదులను వ్రాయలేదు. నాఁటికింకను చరిత్ర ఎంతో తెలిసికొనవలసిన స్థితియందుండినది. తర్వాత చాల పరిశోధన జరిగినది. రాయలవారినిగుఱించి వ్రాయుటకు నేఁడెంతో సామగ్రి దొరకియున్నది; తామ్రపట్టికలును శిలాశాసనములును దాదాఁపు ఐదువందలవఱకు కలవట. ఇవి సంస్కృతాంధ్రద్రావిడ కర్ణాటభాషలలో నున్నవి. నాఁటి కవీశ్వరులును పండితులును ప్రభువులను కొనియాడుచు గ్రంథములు వ్రాసియున్నారు. సమకాలిక మహమ్మదీయులును విదేశీయవర్తకులుగా వచ్చిన పోర్చుగీసువారును విజయనగరముపై విస్తారముగా వ్రాసియున్నారు. ఇవిగాక దేశమందలి గ్రామములలోని దండకవిలెలును కైఫీయతులును విస్తారము దొరకినవి. అన్నిటికిని మకుటాయమానముగా రాయలవారి యాముక్తమాల్యద ఆనాఁటి జనజీవనమును మనకు కన్నులకు కట్టినట్లు తెలుపుచున్నది. వీనినెల్ల సమన్వయించి చరిత్రకారులు పలువురు చక్కని గ్రంథములు రచించియున్నారు. వారువారురచించిన విషయముల సారాంశముల ననుబంధించుచు నాకుఁదోఁచిన నూతనాంశములను లఘువుగా హెచ్చరింప యత్నించెద.

౧ విజయనగర సామ్రాజ్యము

క్రీ. శ. 1336 వ సం॥ శ్రీవిద్యారణ్యస్వాములవారు తుంగభద్రానదీ దక్షిణతీరమున విజయనగర నిర్మాణమునకు శంకుస్థాపన మొనర్చి ఆసమయమందే శా. శ. 1258 ధాతు వైశాఖ శు.7 పుష్యమీనక్షత్ర సింహలగ్నమున శనివారమునందు (క్రీ.శ. 1336 మే4 శనివారము) హరిహరరాయలకు పట్టాభిషేక మొనర్చిరి. ఇది నాఁటిరాజకీయచరిత్రలో నొక మహత్కార్యముగా గణింపఁబడినది. ఎందులకనఁగా విజయనగరస్థాపనము ఊరక రాజ్యకాంక్ష వలన నేర్పడినదికాదు. ఆనాఁడు హిందూధర్మమును మహమ్మదీయులబారినుండి కాపాడవలసిన యావశ్యకత ఎంతేనియు ఉండినది. ఓరుగంటి కాకతీయరాజ్యము పడిపోఁగానే హిందువులకు నిలువనీడలేకపోయినది. అట్టి తరుణమున హిందూధర్మ పునరుద్ధరణమునకే యీ విజయనగరరాజ్యమును శ్రీ మాధవ విద్యారణ్యస్వాములవారు స్థాపించిరి. వీరేలేనిచో హిందూధర్మ మేమైయుండెడిదో!

ఇట్లు స్వామివారిచే స్థాపింపఁబడిన యీ సామ్రాజ్యమును మొదట సంగమవంశపురాజులు హరిహరరాయలు మొదలు ప్రౌఢదేవరాయలవఱకు పాలించిరి. ఇతనికడనుండి దేశక్షేమార్థము సాళువగుండ నరసింహరాయలు రాజ్యమును హరించెను. ఇతఁడు మహాజేత: ఆఱేండ్లు సామ్రాజ్యాధినాయకుఁడుగానుండి అవసానకాలమున తన సేనానాయకుఁడైన తుళువ నరసానాయకుని స్వాధీనమున తన రాజ్యమును బాలురైన తనకుమారులను, తిమ్మరాయ తమ్మరాయ లనువారలను, ఉంచి వారిని రక్షించి వారిలో యోగ్యునికి పట్టాభిషేకము సేయవలసినదని కోరి తాను ప్రాణములు వదలెను. కార్యకర్తయు రక్షకుఁడునుగా నేర్పడిన తుళువనరసనాయకుఁడు మొదట క్రీ.శ. 1486లో

తిమ్మభూపాలుని సింహాసన మెక్కించెను. కాని రక్షకుఁడైన నరసానాయకుని శత్రువొకఁడా బాలుని విషప్రయోగముచే చంపఁగా నాతనితమ్ముని తిమ్మరాయని ఇమ్మడి నరసింహరాయలను పేర సింహాసన మెక్కించెను. ఈ యువకుఁడు క్రమముగా కుట్రగోరులమాటలువిని నరసానాయకుని యధికారమును సహింపక అతనిని తొలఁగఁద్రోయుటకు ప్రయత్నించెను. పరిస్థితులు విషమింపఁగా నొకదినము నరసానాయకుఁడు వేఁటకని మిష పెట్టి మార్గాంతరమున విజయనగరమునుండి వెలువడి గొప్పదండుతో మరలివచ్చి ముట్టడించి, తనశత్రువులను తఱిమి, రాజధానిని కైకొని, తనయధికారమును మునుపటికన్నను చక్కఁగా గట్టిపరచుకొనెను. ఈవిషయమునే ముక్కుతిమ్మన పారిజాతాపహరణమున 'కుంతలేశ్వరుఁడు నిక్కువడంగ విద్యాపురంబుఁ గైకొని నిజప్రౌఢి నెరపె.' అని చెప్పినాఁడు.

తర్వాత తిమ్మరాయఁడు (ఇమ్మడి నరసింహుఁడు) ఊరకుండక ఏదో యొకచిక్కు తెచ్చి పెట్టుచు నేయుండుటనుచూచి అతనిని రక్షణకొఱకని మిష పెట్టి, నరసానాయకుఁడు పెనుగొండ దుర్గములో నుంచెను; ఆదుర్గమునకు ఇరువదివేల సైన్యములో తిమ్మపనాయఁడను నతని కాపుంచెను. తన మరణకాలమువఱకు (క్రీ. శ. 1503) తానే ప్రభువుగా వ్యవహరించెను. ఇతనితర్వాత నతని పెద్దకుమారుఁడు ఇమ్మడి నరసానాయకుఁడు సంరక్షకుఁడై కొన్నాళ్లుండి క్రీ. శ. 1506 లో తమ్మయదేవుఁడను సాళువ ఇమ్మడి నరసింహరాయలను చంపించి వీరనరసింహరాయ లను పేరు వహించి తానే విజయనగరసింహాసనాసీనుఁడాయెను; క్రీ. శ. 1505 నుండి 1509 వఱకు పాలించెను. ఇతఁడు రాజ్యమును అపహరించినాఁడనుటచేత కాఁబోలు దేశమున అల్లరులు లేచినవి. సామంతులు తిరుగఁబడిరి. అట్టిసందర్భమున బిజాపురసుల్తాను యూసఫ్ ఆదిల్ ఖాను ఎత్తి వచ్చెను. ఈసమయమున ఆరెవీటి రామరాజును అతనికుమారుఁడు తిమ్మరాజును నరసింహరాయలకు అండఁగా నిలిచిరి. రామరాజు ఆదిల్ ఖానుని పాఱద్రోలెను. ఆదవని కర్నూలు మొదలైనప్రదేశములను మరల స్వాధీనము చేసికొనెను. కర్ణాటకమున తిరుగఁబడినవారు ఉమ్మత్తూరినాయకులు. మైసూరు, బెంగుళూరు, టుంకూరు, కోయంబత్తూరు, సేలము జిల్లాలభాగములు వీరి యేలుబడిలో నుండినవి. వీరనరసింహరాయఁడు తనరాజధానియైన విజయనగరమును తనతమ్ముఁడైన శ్రీకృష్ణదేవరాయలరక్షణ కొప్పగించి, తాను తనయితరసోదరులైన అచ్యుతరాయ శ్రీరంగరాయులతో ఉమ్మత్తూరిమీఁదికి ఎత్తిపోయెను. మూఁడునెలలు ముట్టడించియు సాధ్యపడక ఉమ్మత్తూరినివదలి శ్రీరంగపట్టణమును ముట్టడించెను. అచ్చటను పరాజయమునంది వెనుదిరిగెను. ఇట్లు ఉమ్మత్తూరు స్వాధీనము కాకపోయినను వీరనరసింహరాయలు తుళువరాజ్యమును జయించి మంగుళూరులో కొంతకాల ముండెను. కాని ఉమ్మత్తూరు శ్రీరంగపట్టణములకడ నొందిన పరాభవ మీతనిహృదయమును బాధించుచుండెను. అందులకై గొప్పసైన్యమును యుద్ధసామగ్రులను ప్రోగుచేయ నారంభించెను. సైన్యముయొక్క శక్తిసామర్థ్యములను పెంపొందించుటకు తగుప్రయత్నములు చేసెను; అశ్వికదళమును వృద్ధిపరచెను; వర్ణవ్యవస్థ లేక సైన్యమునందు వీరుల నెందఱనో చేర్చుకొనెను; వీరోచితకార్యములకు రాజసన్మానము లిచ్చుచుండెను. ఇట్లుచేసి తాను పరిపాలించినది కొలఁదికాలమేయైనను దేశ[illegible]దిట్టములు చేసిపోఁగా శ్రీకృష్ణదేవరాయలు తర్వాత అధిపతియాయెను.

౨ రాయలవంశము

చంద్ర[illegible]యులలో తుర్వసు వంశమందు జనించిన రాజులు క్రమముగా తుళువవం[illegible]రట. [illegible] ప్రసిద్ధుఁడు తిమ్మరాజు. అతనిరాణి దేవకి. వీరికొమారుఁడు ఈశ్వరరాజు.

ఇతని రాణి బుక్కమ్మ. వీరి తనయుఁడు నరసానాయకుఁడు. ఇతనికి ముగ్గురు రాణులు - తిప్పాంబ, నాగాంబ, ఓబాంబ. వీరిలో మొదటియిరువురకు క్రమముగా వీరనరసింహరాయలును, శ్రీకృష్ణదేవరాయలును, మూఁడవరాణికి శ్రీరంగరాయ అచ్యుతరాయండ్రును పుట్టిరి. వీరు మొదట తుళు దేశము వారు. అట్లని వరాహపురాణమందును ఆముక్తమాల్యదయందును కలదు. తుర్వసు ప్రస్తావము మొట్టమొదటి పర్యాయము రాయలకాలమందే వచ్చినది. మొదట వీరికి 'రాయ' బిరుదముకూడ లేదు. 'నాయక' లనియే. ఈశ్వరనాయకుఁడును నరసానాయకుఁడును నాయక అనఁబడిరి. వీరిలో రాయసింహాసన మాక్రమించిన కారణముచేత వీరనరసింహుఁడు మొట్టమొదటి రాయలు. వీరి పౌరాణిక వంశవృక్షము కల్పితమని ప్రత్యేకముగా చెప్పనక్కఱలేదు. వీరు క్షత్రియు లనియు కారనియు అభిప్రాయభేదము లున్నవి. వీరాంధ్రులు కారనికొందఱందురుగాని చిరకాల నివాసము చేత ఆంధ్రత్వ మలవడి ఆంధ్రరాజవంశములతో సంబంధబాంధవ్యములు చేసినవారును ఆంధ్ర వాఙ్మయమును తమదిగా భావించి పోషించినవారును ఆంధ్రులు కాకపోవుట యెట్టిది? వీరు చంద్రగిరియందలి సాళువరాజుల నాశ్రయించి యచటనే స్థిరనివాస మేర్పఱచుకొనిరి. ఇట్లు ఆంధ్రులైన ఆంధ్రేతరు లెందఱో గలరుగాన నిదియొక చర్చనీయాంశము గాదు.

3 కృష్ణదేవరాయల జననకాలము

ఈయంశమును స్పష్టముగా తెలుపునట్టి ప్రమాణమేదియు నింతవఱకును దొరకలేదు. సమకాలికుఁడైన పోర్చుగీసు వర్తకుఁడు న్యూనిజ్ రాయలు రాజ్యమునకు వచ్చినప్పుడు ఇరువదియేండ్లకు పైఁబడిన వయసువాఁడని వ్రాసినందున, ఇతని రాజ్యారంభకాలము క్రీ.శ. 1509 కి కుదురుచున్నందున, అంతకు ఇరువది యేండ్లు, అనఁగా క్రీ.శ. 1489 ప్రాంతమో లేక అంతకు కొంతముందో అని యొక యభిప్రాయమేర్పడి యుండినది. కాని మనదేశమందే పరంపరగా వచ్చుచున్న విషయములను చూడఁగా పరస్పర విరుద్ధాభిప్రాయములు కనఁబడుచున్నవి. అందుచేత వీనినెల్ల ఎంత సమన్వయింపఁ బ్రయత్నించినను చరిత్రకారులు ఒకనిర్ణయమునకు ఒప్పుకొనలేక భిన్నాభిప్రాయులై యున్నారు. కాని ఒకపాటి నిర్దేశము స్థూలముగా చేయవచ్చునేమో.

పరంపరగా అల్లసానిపెద్దన చాటుధారయని ఈపద్యము నుదాహరింతురు—

"కోరనయాచక ప్రతతి భూరి విపద్దశ నొందుచుండఁగా
నారయ శాలివాహన శకాబ్దము లద్రియుగాబ్ధి సోములం
దారణ వత్సరంబున నిదాఘదినంబున జ్యేష్ఠశుద్ధ ష
ష్ఠీ రవివాసరంబున నృసింహుని కృష్ణుఁడు చేరెస్వర్గముం
ద్వారకనున్న కృష్ణుఁ డవతార సమాప్తము నొందునైవడిన్"

ఈతారణ క్రీ.శ. 1524 అగుచున్నది. దీనినిబట్టి రాయలు క్రీ.శ. 1484 లో జనించియుండు నని తలంచిరిగాని రాయలు 1529-30 వఱకు జీవించియుండినట్లు శాసనము లుండుటచేత ఈ చాటువు త్యక్తమైనది. ఇదిగాక మఱియొకచాటువు జననమునుగూర్చియే యున్నది—

"అందలి శాలివాహన శకాబ్దము లద్రివసుత్రిసోములన్
వందితమైన యవ్వికృతి వత్సరమందలి పుష్యమాస మం
దుందగు కృష్ణపక్షమున మందెడి ద్వాదశి శుక్రవాసరం
బం దుదయించెఁ గృష్ణుఁడు శుభాన్వితుఁ డానరసింహమూర్తికిన్"

దీనింబట్టి శా. శ. 1387 వికృతి పుష్య బహుళద్వాదశీ శుక్రవారము (క్రీ. శ. 1465) రాయల జనన మగుచున్నది. కాని 1387 శా. శకము విక్రుతి కాదు. తారణయో పార్థివయో. వారమును కుదురుటలేదు. విక్రుతి కావలయునేని శకము 1392 అగును. అందులకు 'ద్వినవత్రిసోమ శకే' అని కొందఱు దిద్దిరి. శకమే యుండవలయునన్న 1387+78=1465 అగును. ఇది న్యూనిజు వ్రాఁతకు, రాజ్యమునకు వచ్చినప్పుడు ఇంచుమించు ఇరువదియేండ్లన్న దానికి, కుదురదు. నలువది నాలుగేండ్లగుచున్నది. అందువలన ఈచాటువుకూడ త్యజింపవలసి వచ్చినది. న్యూనిజునే యాధారముగా గ్రహించి దానికి ఇతరసందర్భములను ముడిపెట్టి కొందఱు క్రీ. శ. 1487 ప్రాంతము రాయల జననకాలమని నిర్ణయించిరి. కొందఱు పండితులు వరాహపురాణము నాధారపఱచుకొని అందు నరసనాయకుని చెంత వీరనరసింహరాయలు వర్ణింపఁబడినాఁడు గాని కృష్ణదేవరాయలు లేఁడు గాన నాఁటి కీతఁడు జనింపలేదనియు, నరసానాయకుఁడు సాళువనరసింహరాయల సేనాధిపతిగా కనఁబడుచున్నాఁడు గాన నీకావ్యము క్రీ. శ. 1486_1492 నడుమ రచితము, కాఁబట్టి రాయలజననకాలము క్రీ.శ. 1486 ప్రాంతము కావచ్చును_అని సిద్ధాంతీకరించినారు. ఆపద్యమిది.

సీ. అష్టభాషా కవిత్వాబ్జ సంభవులైన సుకవి పుంగవులు సంస్తుతులు సేయ,
సంకీర్ణరాగ రంజకులైన గాణలగములు గీతప్రబంధములుపాడ,
కలకంకణక్వాణ కరసరోరుహలైన రమణులు వింజామరములువీవ,
వరబలాధిపులైన శరణాగతారాతి సామంతు లుభయ పార్శ్వములఁగొలువ,
గూర్మితనయుండు నరసయ్యగుణనిధాన, మంతికంబున సేవింప నలఁదికొనిన
సురభికాశ్మీరగంధంబు సోఁడుముట్ట, నుండెఁబేరోలగము నయనోత్సవముగ.

ఇదికూడ న్యూనిజు వ్రాఁతకు అనుకూలముగా నున్నదని భావించి, "రాయలు భోగకాంతాతనయుఁ డగుటచే వరాహపురాణకర్తలాతనిం బేర్కొనలేదనువాద మంగీకార్యము కాదు... ఈతఁ డప్పటికి జన్మింపక పోయియుండును"అని నిర్ణయించిరి. చాలయుక్తియుక్తముగానే కనఁబడుచున్నది.

కాని ఇటీవల ఈవిషయములను కూలంకషముగా చర్చించి శ్రీ నేలటూరు వెంకటరమణయ్యగారు 'రాయలు మరణకాలమప్పుడు నలువదియేండ్లవాఁ డని తలంచుట కేయాధారమును కానరాదు....ముసలివాఁ డగువంతవఱకు జీవించియుండె ననుటకుఁ గొంతయాధారము గలదు.' అని నిర్ణయించినారు. (భారతి. విరోధి, చైత్రము.) దాని నిట నుదాహరించెద. "రాయల వయస్సునుగుఱించిన ప్రస్తావము న్యూనిజు గ్రంథమున నొకటిరెండు తావుల గానవచ్చుచున్నది. కృష్ణరాయల కుమారునివిషయము చెప్పుచు న్యూనిజిట్లు వ్రాసియున్నాఁడు.—'రాజు (కృష్ణరాయలు) దీనిని (కలుబరిగె దండయాత్రను) ముగించి, తనశత్రువు లందరిపై భూరివిజయములను బడసినపిమ్మట, తాను అప్పటికే వృద్ధుఁడగుటచే దనవార్ధక్యమునందు విశ్రాంతినందవలయుననియు, దన మరణానంతరము దనపుత్త్రుఁడు రాజుగావలయుననియుఁ గోరి యాతఁ డాఱేండ్లబాలుఁ డగుట వలన దాను గతించిన వెనుక స్థితిగతు లెట్లుండునో యని శంకించి బ్రతికియుండఁగనే యతని రాజునుచేయ నిశ్చయించుకొనెను. ఆకారణమువలన నతఁడు దనసింహాసనమును, యావదధికారకారమును (రాజ) [illegible]మును త్యజించి, వానిని తనకుమారునికిచ్చి తా నతనికిఁ బ్రధానియై యంతకుముందు తనకుఁ బ్రధానియైయుండిన సాళ్వతిమ్మనను దనకు మంత్రిని గావించుకొని యతని పుత్త్రుం దొక్కని (రాజ్యమున) మహాసామంతుని గావించెను.'"

కలుబరిగె దండయాత్రకాలము రాయచూరు విజయానంతరము. కాన క్రీ. శ. 1522 లో కలుబరిగెవిజయము. ఇది తర్వాత. రాయలవారికి క్రీ. శ. 1517 వఱకు పుత్రసంతానము లేదు. 1518 లో కుమారుఁడు కలిగినట్లు శాసనములు గలవు. పుత్రునికి క్రీ. శ. 1524 నాఁటికి ఆఱేండ్లు. నాఁటికే రాయలు వృద్ధుఁడని న్యూనిజ అభిప్రాయమని తెలుచున్నది అను నభిప్రాయమునిచ్చి శ్రీ వెంకటరమణయ్యగారు ఎంతవృద్ధుఁడుగా నుండుననుటనుగూర్చి యిట్లుచర్చించినారు. ''ఎన్నియేండ్ల వృద్ధుఁడో చెప్పుటకు వీలులేదు. కాని న్యూనిజ తనగ్రంథమునం దొకచోట వీరనరసింహరాయల మరణసమయమున కృష్ణరాయల వయ సిరువదేండ్లకు పైబడియుండెనని వ్రాసినాఁడు. వీరనరసింహరాయలు శకాబ్దము 1481-వ సం॥ (+78=1509) కాలధర్మము నొందెను. అప్పుడు కృష్ణరాయలు ఇరువదియేండ్లకు పైబడిన వయసుగలవాఁడైనచో శకాబ్దము 1411-వ సం॥మునకు ముందు పుట్టియుండవలయును. ఎంతకుముందో చెప్పుటకు వీలులేదు. ...కృష్ణదేవరాయలు దన నలువదవయేట పరలోకగతుఁ డాయెనని యెంచుటకు వలనుపడదు. ఏలన సమకాలికుఁడైన న్యూనిజ రాయలు తనపుత్రుని రాజునుచేసినప్పుడే వృద్ధుఁడని చెప్పియున్నాఁడు. నలువదియేండ్లవయసుగల మనుష్యు నెవఁడును వృద్ధుఁడని చెప్పఁడు. ఏఁబదియేండ్లవయసుగలవానినిగూడ వృద్ధుఁడనిచెప్పుట యరుదు. ఇంచుమించుగ నఱువదియేండ్లప్రాయముగలవానినే లోకులు వృద్ధుఁడందురు. శకము 1411-వ సం॥మున న్యూనిజ కృష్ణరాయలవయస్సు ముప్పదియనిచెప్పక ఇరువదియేండ్లకు పైఁబడియుండెనని చెప్పియుండుటవలన నతనివయసప్పు డిరువదియేండ్ల కెక్కువగను, ముప్పదేండ్లకు తక్కువగను నుండెనని మనము గ్రహింపవచ్చును. అతనిప్రాయ మప్పు డిరువదితొమ్మిదేండ్లై యుండెనని యనుకొన్నను కుమారునికి రాజ్యాధికార మొసంగినపుడు అనఁగా శకము 1446-వ సం॥మున నతఁడు నలువదిరెండేండ్లవాఁడై యుండును. అట్లయిన కృష్ణరాయల జననకాలము శకాబ్దము 1404 సం॥ కావలయును. కాని నలువదిరెండేండ్ల వయసుగల కృష్ణరాయలను న్యూనిజ వృద్ధుఁడనిచెప్పుట యసంగతము. కావున ఇరువదియేండ్ల పైబడినవాఁడని చెప్పుటలో న్యూనిజ ఉద్దేశము. అతనివయసును లెక్కింపవలయుననికాదు; అతఁడు రాజ్యాధిపత్యమును వహించుట కర్హవయస్కుఁ డని తెల్పుటయే. ఈ యభిప్రాయము సరియైనచో శకాబ్దము 1411 లో నిరువదేండ్లకుమించిన వయసుగల కృష్ణరాయలు మఱి పండ్రెండేండ్లు గడచినతరువాత శకాబ్దము 1446 లో వృద్ధుఁ డగుటలో వింతలేదు. అతనివయస్సప్పు డేఁబదిసంవత్సరములని యెంచిన నతఁడు శకాబ్దము 1396 ప్రాంతమున (క్రీ. శ. 1474) బుట్టియుండవచ్చును. కాని యిది కేవలము నిరాధారమైన యూహ. లభ్యమైన సాక్ష్యము నాధారపరచుకొని ఇంతకంటె కచ్చితముగ నతని జన్మకాలమును నిర్ణయించి చెప్పుటకును వీలులేదు.''

ఈపరిశోధనచే రాయలు ఒకపాటి పెద్దవయసు వాఁడైన వెనుకనే గతించెనని తెలియుచున్నది. ఇదివరలో పండితులు 'అందలి శాలివాహన' పద్యమును న్యూనిజవ్రాఁతతో సరిపడనందుచేతగదా త్యజించిరి. ఇందులకు అనుగుణముగా అళియరామరాయల వయసును పరిశీలించినయెడల వాస్తవము గోచరించును. అళియరామరాయలు రక్కసితంగడిలో, మహమ్మదీయులతోడి పోరాటమున క్రీ.శ. 1565 సం॥మున తన తొంబదియాఱవయేట మరణించెనని చరిత్రకారు లొప్పుకొనియున్నారు. ఇందులకు కూటో అను పోర్చుగీసువాని వ్రాఁత సాక్ష్యము. ఇతఁడు విజయనగరమునకు అనాఁడుండి స్వయముగా చూచి వ్రాసినవాఁడు. సీవెల్, హీరాసు, మొదలైన చరిత్రకారు లందఱు ఇతనినే ప్రమాణముగా గ్రహించినారు. దీనిని బట్టి వెనుకకు లెక్క వేయుదుమేని కృష్ణ

రాయల నిర్యాణకాలమున (క్రీ.శ. 1530 నాటికి) రామరాయలవయస్సు (96-35=)61. అతఁడు 1469 లో జనించి యుండవలెను. కృష్ణరాయలకన్న పెద్దవాఁడా! అంతటిరాయలు తన చిన్న కొమార్తెను అంత వయసు మీఱిన వానికా ఇచ్చినాఁడు! ఇది వాస్తవమేని ఆశ్చర్యపడ వలసిన విషయముగదా! దీనిని బట్టి ఒకటి తేలుచున్నది, - రాయల జననకాలము 1487, 1470 ల నుండి చాలవెనుకకు పోవలయును, లేదా రామరాయలు అంతటి వృద్ధుఁడు కాఁడేమో అనవలయును. ఈవిషయమున ప్రాచీనరచయితల నిట్లు హీరాస్ గారు ఉదాహరించినారు. ఫెరిష్తా, రామరాయలకు వయసు మరణకాలమున డెబ్బది యున్నాఁడట; బుర్హాన్ - ఇ - మాసిర్, ఎనుబది; కూటో తొంబదియేఁడు. కంటితో చూచినవాఁడు కూటో గాన కూటో మాటయే నిజమని హీరాసుగారు గ్రహించిరి. వీరింబట్టి చూచిన రామరాయల జన్మకాలము క్రీ.శ. 1495, 1485, 1469 అగు చున్నది. ఇందుదేనిని గ్రహించుట? కూటో ఒకఁడే చరిత్రకారులకు పనికి వచ్చినాఁడు. కాబట్టి రాయలు 1465 కు చాలముందు జనించి యుండవలయును గదా. మరణకాలమునకు దాదాఁపు డెబ్బదియేండ్ల వృద్ధుఁడు. న్యూనిజు రెండవవ్రాత సాధువే. పట్టాభిషేకకాలమున ఇరువదికి పైఁబడిన వయసువాఁ డనఁగా పరిపాలన యోగ్యుఁడని యర్థము.

మఱి కూటో, న్యూనిజులతో సమానముగా వరాహపురాణకర్తలు సమకాలికులుగదా; వారి మాటయేమి? అను ప్రశ్న ఉదయించునుగదా. సమాధానమేమి? తండ్రియొలగమున దాదాఁపు ముప్పదేండ్ల కుమారుఁ డుండక పోవుట యెట్లేర్పడినది. రాయలు దాసీపుత్త్రుఁడని ఏవేవో కథ లున్నవిగదా వానిని నమ్ముటయా? అది ఎంతమాత్రము సరిపడదు. రాయలతల్లి భోగస్త్రీ కాదని వీరనరసింహరాయల శాసనములచేత స్పష్టముగా తెలియుచున్నదనియు, అట్టి రహస్యమేదైన నుండిన న్యూనిజు తప్పక చెప్పియుండెడివాఁ డనియు శ్రీ వెంకటరమణయ్యగారే వ్రాసియున్నారు. (చూ. పై భారతి)

> "తిప్పాజీ నాగలాదేవ్యోః కౌసల్యా శ్రీసుమిత్రయోః
> దేవ్యోరివ నృసింహేంద్ర స్తస్మా త్పంక్తి రథాదివ
> వీరౌ వినయినౌ రామలక్ష్మణౌ వివనందనౌ
> జాతౌ వీరనృసింహేన్ద్రః కృష్ణరాయమహీపతీ."

(శ్రీ కంచి కామకోటి శంకరాచార్యులవారియొద్ద నుండు తామ్రశాసనములు)

> "తస్మాన్నరసరాజేంద్రా త్తిప్పాజీనాగమాంబయోః
> క్రమాద్వీరనృసింహేంద్ర కృష్ణరాయౌ బభూవతుః,
> అన్యోన్యోభయయోస్సర్గ సద్గుణౌఘ సముద్రయోః
> తయోర్వీరనృసింహేంద్రః పిత్ర్యంసింహాసనం శ్రితః"

(ఎపిగ్రాఫియా కర్ణాటికా సం. 10-77)

ఇట్లు [illegible]ణులవలె నుండువారు తండ్రిసభలో కలసియుండియుండవలదా? ఇందులకు జన్మవిషయ[illegible]ణము గాదు. నాగలాదేవియు సత్కులసంజాతయే. మఱేదికారణము? తండ్రి మరణాన[illegible] వీరనరసింహరాయల కాలమునుండియు రాయలకు ప్రాముఖ్యము కనఁబడుచున్నది గాని త[illegible]వము తండ్రికాలమున నాతఁడు ఎందుకు ప్రవేశింపకయుండెనని చెప్పుట కవకాశము [illegible]. [illegible]నఁగా,

మొదటిది - ఈకవీశ్వరుల రచనలను పూర్తిగా విశ్వసింపరాదు. వీరి ప్రధానోద్దేశము స్తోత్రపారాయణము. పెద్దనాదులుకూడ నరసానాయకుని ఇరువురుదేవేరులనే పేర్కొని ఓబాంబను ఆమెకుమారులను శ్రీరంగాచ్యుతరాయంద్రను స్మరింపలేదుగదా. ఈ శాసనములకును ఆ కావ్యములకును తర్వాత వారు పుట్టియుండరుగదా. కంటియెదుట ఉండిన వీరి వేవదలినట్టి కవుల వలెనే కృష్ణరాయునిపేరు వరాహపురాణ రచయితలు వదలినంతమాత్రమున అతఁడు నాఁటికి లేఁడనరాదు. పెద్దన, తిప్పాంబా నాగాంబలను ఊరక పేర్కొని ఓబాంబనువదలఁగా ముక్కు తిమ్మన వీరిని ఇరువురను 'కులసతు'లని భావగర్భముగా ప్రయోగించినాఁడు—

''అనరసమహీమహిళా, జానికి గులసతులు పుణ్యచరితలు తిప్పాం
బా నాగాంబిక లిరువురు, దానవ దమనునకురమయు ధరయునుబోలెన్''

ఓబాంబ కులసతికాదా? శాంతమ్ పాపమ్. ఆమె కులసతియే. ఏదో యన్యాయము జరిగియుండును. ధార్మికుఁడు రాయలు తనకుతర్వాత, తన అల్లుఁడు రామరాయ లుండినను, తనతమ్మునికి అచ్యుత రాయలకు రాజ్య మిప్పించినాఁడు. వీనినెల్ల చూడఁగా వీరనరసింహరాయలు తండ్రియనంతరము కృష్ణరాయలకు చాలమర్యాద నిచ్చినాఁడని స్పష్టముగాఁ దెలియుచున్నది. అందులకు కారణము తెలియుటలేదుగాని న్యూనిజు రచనవలన కృష్ణరాయనిరాజ్యమున కేదో హక్కుండిన ట్లొకధ్వని కనఁబడుచున్నది.

రెండవది - న్యూనిజువ్రాఁతలను జాగ్రతగా పరిశీలించిన యెడల రాయలు తాను రాజగుదునని యెన్నడును తలంపలేదని యొక రహస్యము వెలువడుచున్నది. వీరనరసింహరాయలు తన యవసానకాలమున కృష్ణరాయలకండ్లు తీయించి తనకు చూపి తనకుమారునికి పట్టము గట్టుమని తిమ్మరుసును కోరినప్పుడు ఆమంత్రి రాయని రహస్యముగా గుఱ్ఱపుసాలకు కొనిపోయి ఆసంగతి తెలుపఁగా రాయలు ఇట్లనెనట—(Nuniz, Sewell) "Crisnarao said that he did not seek to be king, nor to be anything in the kingdom even though it should come to him right; that his desire was to pass through the world as a jogi (ascetic, recluse) and that he should not put his eyes out seeing that he had not deserved that of his brother." ఇందలి చివరి మాటలు కూడ సాయభిప్రాయములు. తానెంతో స్నేహము చూపుచు తోడ్పడుచుండఁగా అన్న యిట్లాజ్ఞాపించుటయా యను ధ్వని ఇమిడియున్నది.

న్యూనిజు మఱియొకచోట రాయల బాల్యచేష్టల నిట్లు వర్ణించినాఁడు.—(చిన్నాదేవికథ) "Now this king Crisnarao, when he was young and growing up in this city of Bisnagar had an intrigue with a courtesan...Chinnadavidy...promised many times if ever he became king he would marry her; and though he said this in jest, it afterwards became true, so the history records...." (నూరొయిలు పుట 362) దేశమందు రాయలను గుఱించి గాండ్లసంగికథ యొకటి దీనితో సంవదించునది యుండుటచే నిది కొంత వాస్తవమనియే చరిత్రకారమతము. ఈ కథల నిజానిజముల నటుంచి న్యూనిజు సమకాలికుఁడుగాన అతనిరచనకు కొంత ప్రామాణికత యున్నది.

మూఁడవది - శ్రీ గురుజాడవారి కవిజీవితములలో నొక కథ, రాయలు చాటుగా తిమ్మరుసు నింట శత్రుభయముచే పెరిగెనని కలదు. అదేదనఁగా నరసానాయకుని ఉదకపాత్రము దొక

వత్సరమురాలుట, ఆనీటి వాఁడు తిమ్మరుసు సలహాపై త్రాగుట, అటువెనుక రాణి చింతలేని కారణమున నొకచేటితో కలియుట, కృష్ణరాయలజననము, తండ్రియభిమానము, ఇతరరాణులు రాయని చంపయత్నించుట, తండ్రియాజ్ఞచే అప్పాజీ అతనిని పెంచి పెద్దఁజేయుట- అనునది. ఇందింతో త్రోసి వేయఁదగినదున్నను అప్పాజీ రాయలబాల్యగురువనుట పారంపర్యముగా లోకులు చెప్పుకొనుచుండినదే.

"అయ్యా యనిపించుకొంటివి, నెయ్యంబున కృష్ణరాయ నృపపుంగవుచే
నయ్యా నీసరియేరీ, తియ్యని విలుకాఁడవయ్య తిమ్మరుసయ్యా"

నాలుగవది - వీరనరసింహరాయల యభివృద్ధితో కృష్ణరాయలకొక ప్రాముఖ్యమువచ్చినదని గుర్తించితిమిగదా. వీరనరసింహరాయలు చాలవృద్ధుఁడై మరణించినట్లు కానరాఁడు. పైగా అతని మరణము అకస్మాత్తు. ఆకస్మికముగా ఎదురుచూడనిపరిస్థితిలో కృష్ణరాయలకు రాజ్యప్రాప్తి. అతనికి రాజ్యకాంక్ష లేదు సరిగదా వచ్చునని తలంచుటకుకూడ నవకాశములేదు. తండ్రి నరసానాయకనికాలమున రాజ్యమునకు తాము వారసులమని తలంచుటకు వీరికి బొత్తిగా అవకాశములేదు. కారణము నరసానాయకుఁడు ఎంతబలవంతుఁడైనను మంత్రిమాత్రుఁడే. ఇమ్మడి సాళువనరసింహుఁడు బందిలోనున్నను రాజే. తండ్రిమరణానంతరము వీరనరసింహరాయఁడు మంత్రియు రక్షకుఁడునుగానుండి రాజ్యమును హరించినాఁడు. ఇదిమొదలు (1505) రాయలకు రాజ్యకాంక్ష ఉదయించియుండునాయన్న నదియులేనట్లే తెలియుచున్నది. ఏలన అన్నకు యుద్ధాదికములలో సాయపడియుండెనేగాని ఎదురుతిరిగిన జాడలేదు. ఆదినుండియు సరసుఁడును సాత్వికుఁడును. వీరనరసింహరాయలే శంకించి ఈతనికి ఎక్కువమర్యాద చేయుచుండినట్లు కనఁబడుచున్నది. లేకున్న అన్న బ్రదికియుండఁగానే శాసనకర్త ఈతని 'మహీపతి' యని యెట్లనఁగలఁడు. వీరనరసింహరాయఁడు తా నారోగ్యవంతుఁడుగా నున్నంతవఱకు నూరకుండి మరణ మాసన్నమైనంతనే కుమారునికొఱకు తమ్మునివిషయమున ద్రోహభావము పూనియుండును. రాయలు ఇవేవియు తలపెట్టకయుండి చిన్నాదేవితోను కావ్యశాస్త్రాదివిషయములలోను కాలము పుచ్చుచుండెను.

ఐదవది- రాయలు అప్పాజికడ నేమి నేర్చెనో గ్రహించుటకు కథల సాక్ష్యమేగాని గ్రంథప్రామాణ్యము కానరాదుగాని బాల్యములో పెద్దల సద్గోష్ఠిలో కాలము గడపుచుండెననుటకు మాత్రము సాక్ష్యము కలదు. మాధ్వగురువర్యులైన శ్రీరాఘువేంద్రస్వామివారి పూర్వులలో నొకఁడైన కృష్ణాచార్యులకడ రాయలు వీణవాయింప నేర్చుకొనెనఁట. రాయలు బాల్యములో కత్తిసాములలోను యుద్ధవిద్యలయందును మాత్రమేగాక సంగీతసాహిత్యాది విద్యలనుకూడ అనన్యమనస్కుఁడై నేర్చినట్లున్నాఁడు. అట్టి వాఁడు కావునను, రాజకీయాదికములలో శ్రద్ధవహింపలేదు గావునను వరాహపురాణ కర్త ఈతని పేరెత్తలేదు. నాటికి రాయలు జనింపలేదని చెప్పలేము.

౪ అళియ రామరాయలు

వరాహపురాణ రచనాకాలమున రాయ లుండెననుటకు అళియ రామరాయల వయస్సు సాక్ష్యమిచ్చుచున్నది. ఇతఁడు క్రీ.శ. 1570 లో జనించియుండిన రాయలు అంతకు పదేండ్లైనను పెద్దవాఁడై యుండవలెను. రాయల మరణకాలమున ఈతనికే వయస్సు ఇరువది. అళియ రామరాయలను రాయ లెప్పుడు చేరదీసెను, ఎప్పుడు తనకుమార్తె నిచ్చి పెండ్లిచేసెను? రాయల [illegible]; రాయలు రాజ్యమునకు వచ్చిన ఏడెనిమిదేండ్ల లోపలనే. శ్రీవెంకటరమణయ్య

గారు విజయ, వైశాఖ, భారతిలో నిట్లు (పుట 402) వ్రాసియున్నారు. 'రామరాజు ఆర్వీటి బుక్కరాజు మునుమనుమఁడు, రామరాజు మనుమఁడు, శ్రీరంగరాజు పుత్త్రుఁడు. మొట్టమొదట నితఁడు గోల్కొండసుల్తాను కులీకుతుబుశాహు కొలువునం దుండెను; క్రీ.శ. 1515 ప్రాంతమున సుల్తానుకులీ విజయనగర సామ్రాజ్యముపై నెత్తివచ్చి కడిసీమలఁ గొన్నిటిని జయించి స్వాధీనము చేసికొని యాసీమలపై ప్రభుత్వమునకు మహమ్మదీయులను నియమించుట యుక్తముగాదని తలఁచి రామరాజు నచట నెలకొల్పెను. తరువాత నాప్రాంతముపై నాదిల్షానుఁ దెత్తివచ్చెను. అతని ధాటి కోర్వజాలక రామరాజు గోల్కొండకు పాఱిరాఁగా సుల్తానుకులీ యాతని పందతనమున కది నిదర్శనమని తలంచి నిజరాజ్యమునుండి వెడలిపోవ నాజ్ఞాపించెను. అంతట నతఁడు విజయనగరమున కేతెంచెను. కృష్ణరాయ లతని శక్తిసామర్థ్యములను గ్రహించి గౌరవించి కూఁతురు తిరుమలాంబనిచ్చి యుద్వాహ మొనర్చెను.'' (Briggs Ferishta III pp. 380 - 81)

కాని రాయల మరణానంతరము తిరుమలదేవి తనకుమార్తెను రామరాయలకిచ్చి పెండ్లి చేసినదని నడిమిదొడ్డిపాళెం కైఫీయతులో నున్నది. కాని అది నమ్మఁదగినదికాదు. అరువదిదాఁటిన వానికా పిల్లనిచ్చుట? అందును రాయలకూఁతును? మఱి రాయలవారి కాలములోనే యైయుండిన రాయలేల యతనికి రాజ్యమీయలే దనుప్రశ్న యుదయించును. రామరాయలు కృష్ణరాయల యల్లుఁడై యుండెనేగాని రాజ్యపాలనమం దెచ్చటను ప్రసిద్ధుఁడుగా కానరాఁడు. రాయలవారి యవసానకాలమున వారికి పదునెనిమిదినెలల కుమారుఁ డుండెను. తమ్ముఁడు అచ్యుతరాయలు పెద్దవాఁడు చంద్రగిరిలో నుండెను. తనవెనుక రాజ్యమునకు పోరాటములు జరుగునని రాయలు ఎఱిఁగియుండెను. ఈవిషయమై శ్రీ వెంకటరమణయ్యగా రిట్లు విశదీకరించియున్నారు. ''వీరందరి గుణములును శక్తిసామర్థ్యములును కృష్ణరాయ లెఱుంగనివి గావు. దీర్ఘము వితర్కించి వితర్కించి వీరందఱిలోను దనయనంతరము సింహాసనము నధిష్ఠింపఁ దగినవాఁ డచ్యుతరాయలే యని నిశ్చయించుకొనెను. ఇట్లు నిశ్చయించినది కృష్ణరాయలు జాడ్యగ్రస్తుఁడై ప్రాణముపై నాసవిడిచి మృత్యువు నెదురుచూచుచున్న సమయమందని న్యూనిజు వచించియున్నాఁడు. ఇది సరికాదు. మరణకాలమునకు రెండుమూఁడేండ్లకు ముందే రాజ్య వారసత్వనిర్ణయము జరిగియుండవలయును. ఇట్లు నిశ్చయించుకొన్న పిమ్మట నచ్యుతరాయల బంధనము వాపి యతఁడె తనయనంతరము వజ్రసింహాసనాధిపతి యని ప్రకటించెను. తన నియామకము సర్వసమ్మతము కాదని కృష్ణరాయలు శంకించెను. కావున నది నిర్విఘ్నముగ నెఱవేరుటకు గొన్నియేర్పాటులు గావించెను...'' (భారతి, అదే)

అళియరామరాయల వివాహము క్రీ.శ. 1530 ప్రాంతముగాక 1515 కు కొంత తర్వాతనని తేలుటచేత రామరాయలకు ఆనాఁటికి కూటోవ్రాతప్రకారము 45 యేండ్లు. ఇదియు కొంత విచిత్రముగనే యున్నను అసంభవముకాదు. ఫెరిస్తావ్రాఁత నిజమైనచో నాఁటికి ఇరువదియగును. నాఁటికి ఎంతలేదన్నను రాయలకు అల్లునికన్న పదేండ్లైన పైన నుండవలదా. అనఁగా రాజ్యమునకు వచ్చినప్పుడు రాయలకు దాదాఁపు ఇరువదియొనిమిది ఇరువదితొమ్మిది యుండవచ్చును. అవసానకాలమునకు నలువదితొమ్మిది లేక యేబది సమీపము. పైగా న్యూనిజు వ్రాఁతనుగాని కూటోవ్రాఁతనుగాని ఫెరిస్తావ్రాఁతనుగాని ఒకపాటివిశేషణములేక గ్రహింపరాదు. అవేవియు చర్చకు సరిగా నిలుచునట్లులేదు. రాయల వృద్ధాప్యవిషయమునుకూడ ఒకపాటి విశేషణముతో గ్రహించిన రాయలు అంత ఎక్కువ వయసు చెల్లినవాఁడు కాకపోయినను తన కవసానకాలము సమీపించు చున్నదనియు, గ్రహించి

యుండును. తాను పట్టాభిషేకముచేసి తనకు వారసుగా నుంచిన కుమారుఁడు విషమపరిస్థితులలో చనిపోవుట, తాను ఘోర ప్రమాదమునకు లోనై తన్ను ఇంతవానిని చేసిన అప్పాజి నేత్రములు తీయించుట, తాను చేసిన ఇంతపనియు పాడై తనవెనుక దేశము మరల మ్లేచ్ఛాక్రాంత మగునేమో యను దిగులు, అంతఃపురములోను చుట్టును రాజ్యమునకు శత్రులు—వీనిచేత చాల చీకాకుపడి ఆరోగ్యముచెడి శీఘ్రముగా మృత్యువువాత పడియుండును. శ్రీవెంకటరమణయ్యగారు ప్రతిపాదించినట్లు ఉజ్జాయింపుగా రాయలజననము క్రీ.శ. 1474 అగునేని, రాజ్యమునకు వచ్చినప్పుడు ముప్పదియైదేండ్లును అళియరామరాయలు అతనికి పదియేండ్లు చిన్నవాఁడై రక్కసి తంగళినాటికి దాదాఁపు ఎనుబది యేండ్లవాఁడునుగా నుండవచ్చును. ఇది బుర్హాన్ ఇమామ్ తారీఖుకు సరిగానున్నది.

౨ కృష్ణరాయల పట్టాభిషేకము

దీనింగూర్చికూడ భిన్నాభిప్రాయములున్నవి. క్రీ.శ. 1509 జూలై 22 తేది వఱకు వీరనరసింహరాయలు విజయనగరమందు రాజ్యముచేయుచుండినట్లు శాసనములు గలవు. కృష్ణరాయల మొదటిశాసనము (గుర్ల్య) క్రీ.శ. 1509 జూలై 26_వ తారీఖుతో దొరకియున్నది. దీనింబట్టి రాయలు ఈ 22_26 తేదుల నడుమ రాజ్యమునకు వచ్చెనని తెలుచున్నది. రాయల పట్టాభిషేక ప్రస్తావము మొట్టమొదట క్రీ.శ. 1510 జనవరి 24 తేదినాఁటి హంపీశాసనమున కనఁబడుచున్నది. కాని ఇది పట్టాభిషేకమునాఁటి శాసనముకాదనియు తర్వాతి దనియు నొకయభిప్రాయము కలదు. పైగా పరిపాలన యారంభమైన యాఱునెలలకా పట్టాభిషేకము. రాయల పైమొదటి శాసనమునకు తర్వాతి తారీఖులతోడి వీరనరసింహరాయల శాసనములను ఒకటి రెండింటిని చూపి కొందఱు, రాయల పట్టాభిషేకము 1510 జనవరి 24 తారీఖుననే జరిగనని నిర్ణయించినారు. ఆ శాసనములు సందేహాస్పదములు. పట్టాభిషేకశాసనమని తలంపఁబడు దీనియందు రాయలు 'ప్రతివర్ష ప్రవర్తిత వసంతమహోత్సవేన' అని పొగడఁబడియున్నాఁడు. అప్పుడే పట్టాభిషేకమైన రాజానుగుఱించి ఇది చెల్లునా? లేక రాయలుపట్టాభిషేకమునకు మునుపటినుండియు వసంతోత్సవము చేయించుచుండెనా? మఱి రాజుండఁగా నితరులు చేయింపవచ్చునా? కావున నీశాసనము కొంత చర్చనీయమే. శ్రీ నేలటూరి వేంకటరమణయ్యగారు 'విజయనగరసామ్రాజ్యము' అను పాతపట్టు కడితమునం దుండునట్లు ''శాలివాహనశకము 1482 అగు నేటి శుక్లసంవత్సరం ఆవణిమాసం శ్రీజయంతినాఁడు కృష్ణదేవమహారాయలు విజయనగరమందు పట్టాభిషిక్తుఁడై వేంచేసిరి'' అనుటయే సరియని, దీనింబట్టి క్రీ.శ. 1509 ఆగస్టునెల 7_వ తేది మంగళవారమనియు నిర్ణయించిరి. మఱియు నిట్లువ్రాసిరి. ''కృష్ణదేవరాయలు శ్రీకృష్ణుని యవతారమని యప్పటివారి నమ్మకము. [illegible] వాఁడు పరమవైష్ణవుఁడు. కావున క్రీ.శ. 1509 జూలై 22 తేది తరువాత రా[illegible]ము వహించినను వటుపిమ్మట నొకపక్షము రోజులలో వచ్చుచుండిన శ్రీకృష్ణజన్మాష్టమి [illegible]న పట్టాభిషేకము నాఁపుదల చేసికొనుటయందు వింత యేమియు లేదు. క్రీ.శ. 1509 ఆగస్టు 7 [illegible]నాఁడు కృష్ణరాయల పట్టాభిషేకము వాస్తవముగ జరిగెనని మనము విశ్వసింపవచ్చును'' ([illegible]తి, విరోధి, చైత్రము).

రాయలు [illegible] కాని పట్టాభిషేకము చేసికొనుటలో [illegible]. [illegible] రాజులకు (బ్రాహ్మణులకు) [illegible].

దినపు క్రతువులతో నది తీరిపోఁగా పదునాలవదినము శుద్ధస్వీకరణ కార్యముతోఁగూడ పట్టాభిషేకము జరుపుట ఆచారము. చాళుక్యచక్రవర్తి మొదటిసోమేశ్వరుఁడు క్రీ.శ. 1068 మార్చి 27 వ తారీఖు ఆదివారము గతింపఁగా ఆ పదునాలవతిథిదినము అతనికుమారునికి రెండవసోమేశ్వరునికి ఏప్రిలు 9 తారీఖు శుక్రవారము పట్టాభిషేకము జరిగినది. (E. C. VII. Sk 136). అట్లే రాయల పట్టాభిషేకము చాలవైభవముగా జరిగినట్లు కృష్ణరాయవిజయాదులయందు వర్ణింపఁబడినది. రాయలు రాజ్యము స్వీకరించుచునే, తన యన్నకుమారుని, సోదరులను చంద్రగిరిదుర్గములో బంధించి శత్రువులను హద్దులో నుంచెను.

౬ రాయల దేవేరులు

రాయలకు పట్టాభిషేకమునాటికి వివాహమై సంతానముకూడనుండినది. క్రీ.శ. 1515-16 నాటికే అళియరామరాయలకు ఈయఁదగిన కుమార్తె యుండినదనఁగా అతనికి పట్టాభిషేకమునకు (1509) చాలముందే వివాహమైయుండును. రామరాయలకిచ్చిన కుమారి శిశుప్రాయగా నుండునని నూనెలు తలంచెనుగాని అందుల కాధారములేదు. పట్టాభిషేకము తిరుమలదేవి చిన్నాదేవుల తోనే. పెద్దన మనుచరిత్రమం దిట్లు వ్రాసినాఁడు—

> "అవిభు ననంతరంబ ధ, రావలయముఁ దాల్చెఁ గృష్ణరాయఁడు చిన్నా
> దేవియు శుభమతి తిరుమల, దేవియునుం దనకుఁగూర్చు దేవేరులుగాన్"

చిన్నాదేవి వెలయాలనియు రాయ లామెను చేపట్టి, తాను రాజైనయెడల పెండ్లియేచేసికొని తనకు రాణినిగా చేసికొందునని, అట్లేచేసెనని నూనెలుచరిత్రలోకలదు (పుటలు 362-3). కాన పెద్దన పద్యమునుబట్టి ఆమె దేవేరియనియు పట్టాభిషేకమునాటికే కలదనియు తేలినది. అదే ఆముక్తమాల్యదలో రాయలను సభ్యు లిట్లు సంబోధించినట్లు కలదు—

> "అవిభు ననంతరంబ ధ, రావలయముఁ బూనితీవు రహిమై దిరుమ
> ల్దేవియును నన్నపూర్ణా, దేవియుఁ గమలాబ్జముఖియు దేవేరులుగాన్."

ఇందు చిన్నాదేవి పేరులేదు కాన నామె ఆముక్తరచనాకాలమునాటికి గతించియుండునని కొంద ఱూహించిరి. కాని యిది పట్టాభిషేకమునాటి సంగతిగదా. కాలము మాఱుకొలఁదియు పద్యము లను మార్చుచుపోవుటలో నర్థమేమి? మనుచరిత్రపద్యమున కిది భిన్నము. రెండును పెద్దనపద్యము లనుటలో సందేహముండ నక్కఱలేదు. కమలాబ్జముఖియే చిన్నాదేవియగునా? ఏలయన అందఱిలో నామెనేగదా సౌందర్యవతియని రాయలు మెచ్చియుండెను. ఈకవీశ్వరులను పూర్తిగా విశ్వసిం చుటకును లేదు. ఏలయన ఓబాంబను అచ్యుతరాయ శ్రీరంగరాయలను వదలియే వేసినవారు వీరేమి చేయరు? కాని యిట్లు వీరువ్రాయుటలో నేదియో యర్థముండవలెను. ఏదోరహస్యము దాఁగియున్నది.


న్యూనిజు గ్రహించినవిషయములో కొంత తారుమారున్నది. ఇతఁడు రాయలవారికి నలువురు ధర్మపత్ను లన్నాఁడు. పేయస్ పండ్రెండుగు రన్నాఁడు. పైగా ఈవివాహములు కొన్ని తర్వాత జరిగినను చిన్నాదేవి తిరుమలదేవులుమాత్రము ముందేయైయుండవలెను. వేశ్యావృత్తాంత మొకటి రాయలతో సంబంధపడియున్నది. అది గాండ్లసంగికథ. రామరాయలు తిరుమలదేవికి 'అళియ' గావునను, కృష్ణరాయవిజయము ననుసరించి తిరుమలదేవియే రాయలకు దిగ్విజయార్థము 'కప్పురపు దీవెనవీడె మొసంగి' పంపినది గావునను ఆమెయే పట్టమహిషి యనియు, రామరాయల కిచ్చిన కుమారికి క్రీ.శ. 1516 నాటికి పదునాలేండ్ల వయసుండినను, వీరి వివాహము క్రీ.శ. 1500 నాఁటికి జరిగియుండవలయుననియు, వేశ్యావృత్తాంతము, అంతకుమునుపటి దైనయెడల చిన్నా

దేవిగారలకు అంతకును ముందునై రాయలజన్మకాలము అంతకును చాలముందై క్రీ. శ. 1480 ప్రాంతమో ఇంకను ముందోయనియు స్థిరపడుచున్నది.

చిన్నాదేవి తల్లిదండ్రు లెవరోగాని తిరుమలదేవిమాత్రము శ్రీరంగపట్టణ ప్రభువుయొక్క కొమార్తెయని తలంచుటకు మార్గము లున్నవి. శ్రీరంగపట్టణప్రభువు కొమార్తె యొకరాణియని విదేశయాత్రికులు వ్రాసియున్నారు. (నూనెులు పు. 247). రాయల పట్టాభిషేకమునకు ముందు వెనుకల శ్రీరంగపట్టణముతో యుద్ధములేర్పడి యుండినందునను, రాయల మొదటిభార్య సాళువ నరసింగరాయని బంధువని న్యూనిజు వ్రాసియుండుటచేతను, తర్వాత రాయలు ఉమ్మత్తూరిని పరాక్రమము చేతనేగాక భేదోపాయముచేతఁ గూడ సాధించినట్లు తెలియుటచేత తిరుమలదేవి తండ్రి తఁడే యేమో!

పైగా ఈవివాహము నరసానాయకుని కాలమందే జరిగియుండునాయని యొక సందేహము కలుగుచున్నది. నరసానాయకుఁడు 'శ్రీరంగపట్టణసీమ ఖడ్గనటీవినోదంబు హొయ్సణేంద్రునకుఁ జూపి' నవాఁడు (తిమ్మనపారిజా) కొంగుదేశరాజాక్కలిక చరిత్రమునుండి శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారు ఈ క్రిందివిషయములను ఉద్ధరించి విమర్శించియున్నారు.—"కర్ణాటక దేశములో నుండు పాళెగాండ్రును దండనాయకులును కప్పమీయక పోయినందున నుద్దండు డనుమంత్రి రాజాగారి యుత్తరువు ప్రకారము చతురంగ సేనలతోగూడ కర్ణాటకదేశమునకు పోయి వారితో యుద్ధముచేసి జీవగ్రాహుని పట్టుకొని యాదేశములో తానే పట్టముగట్టుకొని యా పాళెగాండ్రచేత గప్పముగొని......" (Further Sources No. 95) ఇందు ఉద్దండుఁ డను విజయనగరమంత్రిచే జీవగ్రాహుఁడు పట్టుఁబడినట్లు చెప్పియున్నది. ఈయుద్దండుఁడు ఎవ్వఁడో తెలియదు. జీవగ్రాహుఁడు శ్రీరంగపట్టణాధిపతియగు హొయ్సణేంద్రుఁడేగాని యన్యుఁడు గాఁడు. 'జీవగ్రాహంగృహీత్వా' యను శాసనవాక్యమునకు సరియైన యర్థమును గ్రహింపఁజాలక కొంగు దేశరాజాక్కలిక చరిత్రరచయిత యదియొక వ్యక్తియొక్క నామమని తలఁచి జీవగ్రాహుఁ డని వ్రాసెను. శ్రీరంగపట్టణమును మాత్రమేకాదు, ఉమ్మత్తూరునుగూడ జయించినట్లు ఈగ్రంథ మున మఱియొక సందర్భమున చెప్పియున్నది. 'అట్లావుండగా మీతండ్రి నరసింహరాయడు బలం చాత జయించి కప్పం తీస్కునిపోయెను.' అని 'త్యాపరాజు' నుడివెనట. పైనుదాహరింపఁబడిన శాసనాద్యాధారములచేత నరసానాయకునికాలమునగూడ ఉమ్మత్తూరుదొరలు కప్పమీయక తిరుగ బడిరనియు వారిని బలముచే నిర్జించి నరసానాయకుఁడు కప్పము గొనెననియు దెల్లమగుచున్నది." తిరుమలదేవితో రాయలవివాహము 1509 కి పదేండ్లు ముందే యైయుండినయెడల అది 1499 క్రీ.శ. లోనో అంతకుముందో శ్రీరంగపట్టణమును జయించిన సందర్భమునవై యుండవలయుననియు, ఆ యుద్దండ మంత్రి తిమ్మరసుమహామాత్యుఁడే యైయుండునా యనియు నొకయూహ, నిరాధార మైనదే, పొడసూపుచున్నది. ఇమ్మడిదేవణ్ణ ఒడయుల రెండవకుమారుఁడైన మల్లరాజను పేరుగల చిక్కరాయలు కృష్ణ[illegible]మిత్రుఁడై యుండుటయు, ఉమ్మత్తూరు ప్రాంతమును జయించి ఈతని వచట పాలకుఁడుగా[illegible]లించుటయు నిందులకు కొంతబలము నిచ్చుచున్నది. భావి పరిశోధనచే తెలియవలయును.

రాయలరాణులు నలుగురని న్యూనిజును పండ్రెండుగురని పేయసును వ్రాసియున్నారు. పట్ట మహిషులు నలువురనుటయే సరియేమో. రాయల ప్రథమభార్య గజపతిరాజకుమారి యొకతుకాదేవి,



The Pampapati Temple, Hampi ruins

—By courtesy of The Archaeological Survey of India, Madras.

లేక రుచీదేవి లేక వరదరాజమ్మకథ యొకటి శ్రీ గురుజాడ శ్రీరామమూర్తి గారి కవిజీవితములలో కనఁబడుచున్నది. రాయలు ఉత్కలగజపతికూఁతురు జగన్మోహినిని వివాహమాడెనని రాయవాచక కృష్ణరాయ విజయములందు కలదు. ఈమె పేరు 'తుకా'యని 'భద్ర' యని భిన్నరీతుల గ్రంథములలో కనఁబడుచున్నది. లక్ష్మియని 'విజయనగరసామ్రాజ్యమున' నుండుటచేత 'లక్ష్మి' లక్కాయి, లుక్కాయి, తుదకు తుక్కాయియైయుండునని శ్రీ వెంకటరమణయ్యగారి యభిప్రాయము. ఆముక్తమాల్యదలో అన్నపూర్ణాదేవియు కమలాదేవియు కనఁబడుచున్నారు. అన్నపూర్ణ యెవరో తెలియుటలేదు; చిన్నాదేవి పేరులేదు. కాన నామెగతించియుండునని యొకయభిప్రాయముకలదని గ్రహించితిమిగదా. కాని పద్యభావము పట్టాభిషేకకాలమున వీరుండిరనిగాని కావ్యరచనాకాలమందు కాదుగదా. చిన్నాదేవి యెప్పుడు గతించినదో చెప్పుటకాధారములేదు. పైగా హంపీ అనంతపురము పాతకవిలెలో రాయల వారితర్వాత చిన్నాదేవీ తిరుమలదేవు లిరువురును రామరాయలను చేరదీసినట్లున్నది. ఎంతవఱకు నిజమో తెలియదుగాని చిన్నాదేవి ముందే గతించినట్లుమాత్రము ఎచ్చటను లేదు. చూడఁగా చిన్నాదేవి, తిరుమలదేవి, లక్ష్మీదేవి (=లుఖ, తుఖ, భద్ర) అన్నపూర్ణ, కమలయని, నలుగురకు బదులు ఐదుగురగుచున్నారు. 'కమలాబ్జముఖులు' అను పాఠము సరిగాదుగాన కమలాబ్జముఖియే. కావున చిన్నాదేవియే కమల, చంద్రవదన (అంతటిసౌందర్యవతి) కావలయును లేదా న్యూనిజా ప్రకారము మఱియేడుగురు ఎవరెవరో ఉండియుందురు.

౭ పట్టాభిషేకకాలమున రాయలు

ఇంతదూరము చర్చించినందువలన తేలినదేమనఁగా పట్టాభిషేకకాలమునకు రాయలు మధ్య వయస్కుఁడు, బాలుఁడో యువకుఁడోకాఁడు. జీవితములో ఒకపాటియనుభవము సంపాదించిన వాఁడే. తండ్రికి రెండవకుమారుఁడైనందుచేతను ఇతర రాజకీయకారణములచేతను రాజ్యకాంక్ష లేక అప్పాజీకడ పెరిగినవాఁడు. ఒకపాటి రసికుఁడేగాని వ్యసనిగాఁడు. స్త్రీలోలుఁడేగాక కవితా స్త్రీలోలుఁడుకూడ. వివాహితుఁడుమాత్రమేగాక సంతానవంతుఁడును, కవనకళారహస్యము లెఱిం గినవాఁడు. కావ్యనాటకాలంకార మర్మజ్ఞుఁడు. నాటికే పెద్దనాదు లీతనికి మిత్రులైయుందురు. గొప్పగురువుకడ సంగీతమభ్యసించినవాఁడు, వీణావాదనకుశలుఁడు, ధర్మజ్ఞుఁడు. తొలుత రాజ్యమే వలదన్నవాఁడు, రాజైనవెనుక అన్నకుమారుని, చంపక, తమ్ములతో చంద్రగిరికిపంపినవాఁడు. తనకు తర్వాత రాజ్యమును అల్లునికీయక తమ్మునికే ఇచ్చినట్టి ధార్మికబుద్ధి బాల్యమునుండియు కలవాఁడు. అన్నిటినిమించి మహావీరుఁడు. 'వ్యాయామస్థిర సంధిబంధుఁడు' తిమ్మరసు విషయములో చివరిదినము లలో జరిగినది వాస్తవమేయైనయెడల 'ప్రమాదోధీమతామపి' అపశబ్దస్వారస్యముచేత 'ధీమతా మేవ' అని అట్టి గొప్పవారికే అంతటిప్రమాదమని యర్థము చెప్పుకొనవలయును.

తర్వాత రాయలను సమక్షమునదర్శించిన పేయసు ఇట్లు వ్రాయుచున్నాఁడు. (శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారి శ్రీకృష్ణరాయచరిత్ర, 1908, నుండి) "ఈరాజు శ్రీకృష్ణదేవరాయలు మిక్కిలి పొట్టియును గాక పొడవునుగాక సామాన్యపుఎత్తు గలిగి సొగసుగుల్కు ముఖవర్చస్సును స్థూలకాయమును గలిగి సుందరాకారముతో నొప్పుచుండెను. వానిముఖముమీఁద స్ఫోటకపు మచ్చలుగలవు. అతఁడు భయముగలిగించునట్టియు పూర్ణప్రజ్ఞ గలిగినట్టియు సంతోషస్వాంతుఁడుగా నున్నట్టి, మిక్కిలి యుల్లాసముగలట్టియు రాజుగానుండెను. విదేశీయులను సన్మానించుటయును వారల దయతో నాదరించుటయును వారిస్థితిగతు లెట్టివైనను వారివ్యాపారములనుగుఱించి దెలిసికొనుటకు నపేక్షించువాఁడు

ప్రకాశకవిజ్ఞప్తి

గానున్నాఁడు. అతఁడు న్యాయబుద్ధిగల గొప్పప్రభువుగా నున్నాఁడుగాని యొక్కొక్కప్పుడు ఆకస్మికముగా దురహంకారమును బొందుచుండును. ఇతనికి శ్రీమన్మహారాజాధిరాజ, రాజపరమేశ్వర, పూర్వదక్షిణపశ్చిమ సముద్రాధీశ్వర, శ్రీకృష్ణదేవరాయలని బిరుదము లనేకములుగలవు. సేనలోగాని రాజ్యములోగాని యాతనికన్న నధికముగాఁ గలవాఁడు మఱియొకఁడు లేనందునను సమస్తవిషయములయందును పరిపూర్ణసామర్థ్యముగలవాఁడయి యుండుటవలనను, అట్టిబిరుదములను వహించియుండెను.

"ఈరాజు సూర్యోదయమునకుముందుగా ప్రతిదినము కొంచెమించుమించుగా సోలెడు నువ్వులనూనె త్రాగుట కలవాటుపడినవాఁడు. ఆనువ్వులనూనెతోనే దేహమంతయు నలముకొనును. తరువాత నడుమునకొక చిన్నగుడ్డకట్టుకొని మంటితోఁ జేయఁబడిన బరువులను భుజముమీఁద నుంచుకొనును. అటుపిమ్మట కత్తితీసుకొని చమురంతయు దేహమున నింకుపర్యంతము సాము చేయుచుండును. తరువాత తన వస్తాదులలో నొకనితోఁ గుస్తీపట్టును. ఈపని జరిగించినతరువాత నశ్వారూఢుండై తెల్లవాఱువఱకు విశాలమగు బయలులో నొకప్రక్కనుండి మఱియొకప్రక్కకు సవారు చేయుచుండును. సూర్యోదయమునకుఁ బూర్వముననే యింతపనియుఁ బూర్తిచేసికొనును. తరువాత స్నానముచేయుటకుఁ బోవును.

"అప్పుడు మిక్కిలి భాగ్యవంతుఁడును తనకిష్టుఁడును, అతనివలనఁ బవిత్రుఁడుగా జూడఁబడువాఁడునగు నొక బ్రాహ్మణునివలన స్నానముచేయింపఁబడును. స్నానముచేసినతర్వాత అంతఃపురములోపలనున్న దేవాలయమునకుఁబోయి కులాచారము ననుసరించి ప్రార్థనాదికర్మములను గావించుకొనును. పిమ్మట......రాజకీయవ్యవహారములం బరిష్కరింపుచు నగరములను బరిపాలించుచు తన కిష్టులగువారితో ముచ్చటించుచుండును. అతని కిష్టులగు వారిలో ముఖ్యుఁడు తిమ్మరసు (మంత్రియగు సాళువ తిమ్మరాజు) నానొక్క వృద్ధబ్రాహ్మణుఁడు గలఁడు.

"అతఁడే గృహనిర్వాహక భారము సమస్తమును వహించి నెఱవేర్చుచుండును. ప్రభువరులెల్లరును రాయలపట్ల నేరీతిగా సంచరించెదరో యాతనిపట్లగూడ నట్లే ప్రవర్తింతురు. వీరలతో తన కిచ్చవచ్చిన ప్రసంగమును జరిపినతర్వాత రాజు ప్రభువులను సేనాపతులను వచ్చుట కనుజ్ఞ యిచ్చును. వారు రాజునకు వందనము చేయుటకు రాజాసమ్ముఖమునకు వత్తురు. వచ్చినతోడనే రాజునకు వందనము లాచరించి దూరముగానుండు గోడలపొడుగునను నిలువంబడుదురు. వారలొకరితో నొకరు మాట్లాడరు. తాంబూలచర్వణము చేయరు. తమచేతులను చొక్కాయి జేబులలోనుంచుకొని కన్నుదృష్టి భూమిపై నిగుడఁ దలవాంచి నిలువంబడియుందురు. రాజెవనితోనైన మాటలాడఁ దలచినయెడల రెండవమనుష్యునిద్వారా మాటలాడుచుండును. రాజెవనిఁ బలుకరించునో యాతఁడు కన్నులెత్తి రాజడిగిన ప్రశ్నంబులకుఁ బ్రత్యుత్తరములిచ్చి మరల నెప్పటివలె నిలువంబడును. రాజు సెలవిచ్చుపర్యంతము వారచటనే నిలువంబడియుందురు. తరువాత నతనియుత్తరవును బొంది యతనికి నమస్కరించి యావలకుఁ బోవుదురు.

"వారిలో నధికమర్యాద సూచకమై యనుశ్రుతముగా వచ్చుచున్న నమస్కారమనఁగాఁ జేతులురెండును దగ[illegible] జోడించుకొని సాధ్యమగునంతవఱకు దలకుపైఁగా నెత్తుటగా నున్నది......రాజు [illegible]నమును జూచినట్లుగానే మమ్ముజూచి...మాపట్లగూడ సాదరహృదయముగలవాఁడై ..[illegible]మ్ము స్పర్శించునంతసమీపములో నుంటిమి....

"రాజు [illegible]వయములగు గులాబీపుష్పములతోఁ జిత్రింపఁబడిన శ్వేతాంబరములను ధరించియుండెను. [illegible]యమయినట్టి వజ్రాలపతకమును మెడలో నలంకరించికొనియుండెను. సాగ

సయిన పట్టుతో మూయఁబడియున్న గలీసియాదేశపు శిరస్త్రాణమువంటి సరిగబుట్టా వేసిన పట్టు కుళ్లాయి శిరస్సున ధరించియుండెను. ఎవ్వఁడును పాదరక్షలు తొడుగుకొని యాతని సన్నిధానమునకు రారాదు. దేశములో చెక్కండ్రు పాదరక్షలు లేకయే తిరుగుచుందురు.''

ఇందులకు భిన్నముగా రాయలదినచర్య యిట్లుండవలయునని రాయలే ఆముక్తమాల్యదలో వచించిన పద్యమున్నది. ('సౌఖశాయనిక' చూ. ఆ 4-271 ఇందుల తాత్పర్యము చూడు వ్యాఖ్య.) 'రాజునకు దినచర్య ఇట్లుండవలయును. ప్రాతఃకాలమందు సుఖనిద్ర నడుగువారును వైద్యులును, జోస్యులును రాజును దర్శింపవలయును. రాజు వారితో సల్లాపించి యారోగ్యమునకును గ్రహానుకూల్యమునకును వలయువిశేషములు ఎఱుంగవలయును; జాముప్రొద్దు ఎక్కినంతట మంత్రిసామంతులతోను ధనార్జననియుక్తులయిన కరణాలతోను కొంతసేపు గోష్ఠినుండి మంత్రాలోచనాదికము గావించి ఆయువ్యయవిశేషము లెఱుంగవలయును. అంగమర్దనము, మల్లురతో వ్యాయామమును, వంటవాండ్రతోను వేఁటకాండ్రతోను తెచ్చినమాంసములను తేవలసినవానిని విచారించుకొని, తెచ్చినవానిని వండవలసినప్రకార విశేషములనుగూర్చి యాజ్ఞాపింపవలయును; అపరాహ్ణమున దేవతార్చనసమయాన పెద్దలతోను ధర్మాధికారులతోను సన్న్యాసులతోను సల్లాపము, భోజనానంతరము విదూషకుని వినోదమును, పౌరాణికులతో కవులతో గోష్ఠి, నాలవజామున చారులకు దర్శనము, పాటకచ్చేరి; రాత్రి సుఖనిద్ర ప్రేయసీ సల్లాపములు.''

ఇందులకు సమన్వయ మెట్లో? సూర్యోదయమునకుముందే శరీరవ్యాయామము ముగియునని విదేశీయులు వ్రాయుచుండ మంత్రాలోచనాదికము లైనతర్వాత అంగమర్దన ముండవలయునని పద్యము చెప్పుచున్నది. ఒకవేళ ఇదంతయు అనుకూలము ప్రకారము రాయలు మార్చుకొనుచు ఆముక్తరచననాటికి ఈ యభిప్రాయమునకు వచ్చెనేమో. వీరనరసింహరాయల దినచర్య ఇందులకు సరిపోవునట్లే యున్నది. (రాయవాచకము)

''వీరనరసింహరాయలవారు విద్యానగరమందు బ్రాహ్మీ ముహూర్తాన లేచి ఆరాధ్యుల నామావళులున్ను అధ్యాత్మ సంకీర్తనలున్ను పాండవగీతలు భ్రమరగీతలు గజేంద్రమోక్షము భారత సావిత్రి దధివామనస్తోత్రము గంగావతరణము నదీప్రార్థనమున్ను భారతభాగవతరామాయణం ముచికుందస్తుతి అక్రూరస్తుతి భీష్మస్తుతి సంజయనీతి విదురనీతి చాణక్యనీతి ఇవి మొదలైనవిన్ని వైరాగ్యశతకం పురాణశ్రవణమున్ను రాజనీతు లన్నియువిని, దర్పణావలోకనానంతరం కన్యకామణులు కపిల కామధేనువను స్పర్శనంబుచేసి విప్రవరుల దర్శనంబు జేసినపిమ్మట దంతధావన ముఖమజ్జనామతీర్థమై విభూతిధరియించి పేరోలగంబై కూర్చుండ గాను, నూటయెనిమిది తిరుపతులనుంచిన్ని తీర్థప్రసాదములున్ను డబ్బైరెండు దేవస్థలాలనుంచి విభూతిగంధప్రసాదములున్ను రాగా యెదురుకొని ప్రత్యుత్థానము చేసి అంజలిచే నందుకొని శిరసావహించి స్థలాంతరాలనుంచి వచ్చిన అయ్యంగార్లున్ను ఆరాధ్యపీఠంవారలనున్ను వుచితాసనములయందు కూర్చుండ నియమించి అష్టస్వయంవ్యక్తం శ్రీరంగం శ్రీముష్ణం వెంకటాచలం సాలగ్రామం తోతాద్రి నైమిశారణ్యం పుష్కరక్షేత్రం ఇవి మొదలైనస్థలాలకు సురక్షితముగలవా అని అడిగినందుకు దేవరవారి ప్రతాపాతిశయమువల్ల ఆయాస్థలాంతరముల వున్న ముద్రకర్తలు వొకటికొకటి కొదువలేకుండా నడుపుతావున్నారు; నూటయెనిమిది తిరుపతులున్ను నిత్యోత్సవములుగా నడుస్తావున్నవి అని అయ్యంగార్లు పలుకగా, పృథివ్యాపస్తేజోవాయు రాకాశాత్మకమైన యేకాంమ్రనాథ జంబునాథ అరుణాచలేశ్వర కాళహస్తీశ్వర చిదంబరం మొదలైన డెబ్బైరెండు దేవస్థలాలున్ను పదునెనిమిది

క్షేత్రములున్ను నిండుపడితరములు కలిగి నిత్యోత్సవములు కలిగివున్నదనేటట్టుగా ఆరాధ్యులు విన్నపంగా, విన్నవారై చాల సంతోషభరితులై వార్లకు పట్టెలిచ్చి ధర్మాసనం ధర్మయ్యను పిలువనంపగా ఆయనవచ్చి నిలిచి దేవరవారు ఆనతిచ్చిన ప్రకారం ద్రావిడరాజ్యములోగల అగ్రహారములున్ను, ఆంధ్రదేశం, హాయసనదేశం, మొరసునాడు మేల్నాడు కర్ణాటకం ఘట్టంశిమ చేర చోళ పాండ్య మగధ మలయాళ అగ్రహారములున్ను అవధి ఆటంకములు లేక నిత్యకర్మానుష్ఠానపరులై ఋగ్యజుస్సామాథర్వణ పారీణులయి పంచయజ్ఞపరాయణులై అతిథి సంతర్పణలు చేసుకొని నిర్విచారులై సుఖవసతిగా వున్నారని విన్నపంచేయగా, రాయలవారు విని నవధరించి దళనాయకుల పిలువనంపగా వారువచ్చి పొడగని నిలిచి వినయముతోడట్టుసింహాసనరాజ్యములోగల గిరిదుర్గ వనదుర్గ జలదుర్గ స్థలదుర్గములయందు కావలికట్లు ప్రహరి బడగరములున్ను బీగముద్రలు స్వామివారి ప్రతాపమువల్ల జతనమై వున్నవి; సామంతరాచకార్యములు విశేషముగా లేవు; అని విన్నపంచేయగా; ఆవెంబడిగా తలారి జంగమయ్యవచ్చి రాయలవారిసముఖానకు అడ్డపడి చేతులు కట్టుకొని నిలిచి దళనాయకులతోను విద్యానగరపట్టణములోనున్ను వెలిపాళ్యములయందున్ను యీరాది హెచ్చరికలుగలిగి రాత్రిపగళ్లు తలార్లు జతనమై జాగ్రతగా కాస్తావున్నారు. గనుక పట్టణములో గల అష్టాదశవర్ణాదులవారున్ను అత్యంతసంతోషపరులై అతివైభవముతోడట్టు నిత్యకల్యాణములున్ను పచ్చతోరణములున్ను గల్గివున్నారని విన్నపంచేయంగా దళనాయకులు విని రాయలవారికి విన్నపంజేసినారు.

ఆపిమ్మట విఠల విరూపాక్షస్వామి ధ్వజారోహణమై వున్నది. రథోత్సవానకు విజయం చేయవలెను అని విన్నపంచేయంగా దగ్గరవున్న దళనాయకులు ఆతీరున్నె రాయలవారు విచ్చేస్తావున్నారు. స్వామి రథారూఢులు అయినతోడుతోనే వచ్చి విన్నపంచేయమని అంపించి రాయల నగరి తొమ్మిదిసంప్రతులనున్ను పిలువనంపగా కరణాలువచ్చి పదునెనిమిదిరేవుల లెక్కలున్ను వినిపించినతర్వాత రాయలవారు దిక్కులనుంచివచ్చిన కమ్మకాగితములు యేకాంతముగా వినుపించ్చగా విని ప్రధానులను దళవాయిని రప్పించుక కొంతతడవు యేకాంతపు కొలువుగానుండి ఆపిమ్మట విందుకొలువునకు వచ్చినవారై సకలసామాజికులను రప్పించుక నాలుగారుఘడియలు పేరోలగంబై కూర్చుండివుండగా నగరి అల్లుండ్లు కొమాళ్లు దొరమన్నీలు ప్రభువులు పాళ్యగార్లు అమరనాయకులు ఆప్తులు ఆశ్రితులు విద్వాంసులు పురోహితులు ఆచార్యపురుషులు జియ్యంగార్లు యతీశ్వరులు దైవజ్ఞులు భేషజులు రౌతులు మావతులు చేర్వగార్లు రాజులు వందివైతాళికులు పాటకులు వశాణీకులు శాస్త్రజ్ఞులు నాటకాలంకారులు విద్యార్థికులు వీణాధరులు ఇవి మొదలుగాగల దెబ్బైరెండు వినియోగాలవారున్ను వచ్చి కొలువుండగా దైవజ్ఞులున్ను శకునీకులున్ను దళనాయకులతోను ఆగతానాగత భూతభవిష్యద్వర్తమానములు ప్రశంస చేయంగా...''

వీనింబట్టి రాయలు దినచర్యలో ప్రాచీనసంప్రదాయమునుండి సమయోచితపు మార్పులుండెడివని తోచుచున్నది.

ర రాయల దిగ్విజయములు

వీరనరసింహరాయల కాలమునుండియు స్పష్టముగా నన్ని రాచకార్యములలోను ప్రాధాన్య ముండిన కృష్ణదేవరాయలను తిమ్మరసు రాజునుచేయుటలో నాశ్చర్యములేదు. నరసానాయకుని కీ వీరనరసింహరాయలకు లేదు. పైగా వీరుడు రాయసింహాసనము నాక్రమించిన కారణముచేత



The "Maharnavami Dibba" Hampi ruins

—By courtesy of The Archaeological Survey of India, Madras.

గాబోలు సామంతులు తిరుగఁబడిరి. ఆదోని దుర్గాధీశుఁడు కాచప్పఒడయుఁడు తిరుగఁబడఁగా ఆరవీటిరామరాజు అతనిని అతని సహాయులను కర్నూలుకడ జయించి తర్వాత పెన్నుంటి కాచప్పను సంహరించి ఆదవనిని స్వాధీనము చేసికొనెను. తర్వాత తుళువరాజులు గర్వించి కప్పమీయకుండఁగా నరసింహరాయలు మంగళూరులో కొంతకాలముండి వారిని జయించెను. కర్ణాటకమున ఉమ్మత్తూరు శ్రీరంగపట్టణములు సాధ్యపడలేదు. ఇంతలో వ్యాధిగ్రస్తుఁడై యాతఁడు మరణించెను. శాసనములనుబట్టి కృష్ణరాయనియెడ స్నేహము నెఱపుచుండినటులున్నను (న్యూనిజు ప్రకారము) మరణ మాసన్నమైనప్పుడు ద్రోహబుద్ధి యైనట్లున్నాఁడు. దేశక్షేమమును అపేక్షించిన తిమ్మరసు రాయల శక్తిసామర్థ్యములను చక్కఁగా నెఱిఁగినవాఁడు రాయలకే పట్టాభిషేకము చేసి వెంటనే దిగ్విజయ దీక్షితునిఁజేసెను. రాయలే రానిచో సామ్రాజ్యమే పోయియుండును. వీరనరసింహరాయలు చేయుచుండిన యుద్ధప్రయత్నములెల్ల నీతనికి చక్కఁగా ఉపయోగపడినవి. పోర్చుగీసు వారిని ఆదరించి వారు తెచ్చు గుఱ్ఱము లన్నింటిని విజయనగరము వారికే విక్రయింపవలసినదని వారితో నొడంబడిక చేసికొని గుఱ్ఱము విదేశమునుండి బ్రతికివచ్చినను మార్గమున చచ్చినను పూర్తి వెల యిచ్చుచుండిన వీరనరసింహరాయలమార్గము కృష్ణరాయలకును నచ్చినది. అట్లే జాతిమత భేదములను గణింపక ఎల్లవారిని రౌతులుగా సైన్యమున చేర్చుకొను పద్ధతియు వీరనరసింహరాయలదే.

రాయలంగూర్చి విశేషపరిశ్రమ చేసినవారు శ్రీ వేలటూరు వెంకటరమణయ్యగారు. వారి పరిశ్రమ ననుసరించి దిగ్విజయముల విషయమును సంగ్రహముగా నిట వ్రాయుచున్నాను. రాయలు పట్టాభిషేకమైన తర్వాత ఒకటియు నరసంవత్సరకాలము రాజ్యవ్యవహారములను చూచుకొనుచు రాజధానియందే యుండెనని న్యూనిజు వ్రాసినాఁడుగాని 'పట్టాభిషేకపు తడి మేనిపై ఆరియు ఆరకమునుపే సామ్రాజ్యరక్షణకై కత్తి దూయవలసివచ్చిన'దని చరిత్రచే తెలియుచున్నది. బహమనీసుల్తాను మహ్మూదుశాహ విజయనగరముమీఁదికి తనసామంతులతో నెత్తివచ్చెను. గడిదేశమున కృష్ణరాయలు వారిని ఎదిరించి తరిమి కోవెలకొండసమీపమున విజాపురపు యూసఫ్ ఆదిల్ ఖానుని వధించెను. ఈవిషయము ఆముక్తమాల్యదలోని యీపద్యమున నున్నది—

"అలుకన్ ఘోటక ధట్టికాఖురపుటీ హల్యన్ ఖురాసాని పు
చ్చలుఁవోదున్ని చలచ్చమూ గజమదాసారప్లుతిన్ గ్రి పు ....
ష్కలసస్యంబిడి యేకధాటి బళిరా! కట్టించితో దృష్టికే ...యమై
దులఖానోగ్ర కపాల మర్థపహరి ద్యూభాంగల శ్రేణికిన్" ౧-౪౨ మ. 'ఇబ్ర

తర్వాత ఆదిల్ ఖానుని కుమారుఁడు విజృంభించి కలుబరిగను జయించి బీదరుపై నెత్తి ...ర్వము అతని మహమ్మదుశాహును బంధించెను. బహ్మనీసామంతులు బిజాపురమును ఎదిరించిరి; ... మొదలుకొని ...రులు చెలరేఁగసాగినవి. బెల్గాముపురమువారు రాయలసాయ మర్థించిరి. ...17 లలో సికందరు పురముపై దండయాత్ర సాగించి రాయచూరును ఆక్రమించి, ...న కృష్ణరాయల కరిగా దానిని సాధించి మహ్మూదుశాహును విడిపించి మరల సింహా... ...కావచ్చును. ఇం దసంగత స్థాపనాచార్య' బిరుదు వహించెను. ... అను వాక్యము కృష్ణరాయలు

ఇంచుమించుగా నీకాలముననే రాయలు ...దు పెక్కుసారులని సూచించు దానియధిపతి గంగరాయ ఒడయలు ఎంతో...ని చేసికొనిన యొడంబడిక ప్రకారము అతని రాయలు శ్రీరంగపట్టణమును సాధిం...వుటవలననో మఱి యేకారణముననో కృష్ణరాయలు క్రీ.శ.

తయు రాజ్యమునకువచ్చిన రెండేండ్లలో జరిగినది. అటుతర్వాత కళింగజైత్రయాత్ర. కళింగము మీఁదికి ఏకధాటిగాపోయి (ఒక్కయాత్రలోనే) రాయలు జయింపలేదు. ఐదుఘట్టములు గలవని చరిత్రకారనిర్ణయము. 'తొలుదొల్త నుదయాద్రి' యాత్ర, క్రీ. శ. 1513 జనవరిలో రాయలు బయలుదేరెను. ఈదుర్గము ముట్టడి ఒకటియునర సంవత్సరము సాగినట్లున్నది. ఈనడుమ ప్రతాపరుద్రగజపతి ఎత్తిరాఁగా అతనిని కొండవీటివఱకు పాఱద్రోలి ఉదయగిరిని సాధించి ఆ దుర్గాధిపతి తిరుమలరాయ రాహుత్తరాయని చెఱఁగొనెను. తర్వాత కొండవీటిమీఁదికి ఎత్తిపోయెను. ఇది రెండవఘట్టము. కొండవీటికిపోవుచు రాయలు కందుకూరు, అద్దంకి, వినుకొండ, బెల్లముకొండ, నాగార్జుననికొండ, తంగెడకేతవరము మొదలైన చిన్నదుర్గములను స్వాధీనము చేసికొనెను. కొండవీటిని రాయలును తిమ్మరుసునుచేరి ముట్టడించినప్పుడు ప్రతాపరుద్రగజపతి యొక్క రాణియొక్కతెయు, పుత్త్రుఁడు వీరభద్రగజపతియు రాయలకు పట్టువడిరి. కృష్ణకు దక్షిణ మండలి తూర్పుతీరదేశమంతయు స్వాధీనమాయెను. ఈతర్వాత నాలుగవఘట్టము ప్రారంభమగుచున్నది. రాయలసైన్యములు కృష్ణనుదాటి బెజవాడను పుచ్చుకొని కొండపల్లిని ముట్టడించెను. ఇంతలో ప్రతాపరుద్రగజపతి వెనుకనుండి తాఁకటకురాఁగా వెనుదిరిగి అతని నోడించి తర్వాత కొండపల్లిని పట్టుకొనెను. ఇచ్చటినుండి నాలుగవ ఘట్టముగా చరిత్రజ్ఞులు నిర్ణయించినారు. సైన్యమందుండి ఒకవాహిని తెలంగాణముపై దండువెడలెను. కంబము మెట్టుపై నడచెను. అచ్చట చిత్తాపఖానను ప్రభువుని ఓడించెను. తరువాత అనంతగిరి, ఉండ్రకొండ, ఉర్లకొండ, అరువపల్లి, జల్లిపల్లి, కందికొండ, నలగొండ, రాచకొండ, దేవరకొండ, కనకగిరి, శంకరగిరి దుర్గములను సాధించెను. జమ్మిలోయగుండ సింహాద్రి[illegible]పు తరలెను. జమ్మిలోయను తగులఁబెట్టెను. కొండపల్లియందుండిన రెండవ వాహిని కృష్ణా గోదావరుల నడిమిదేశమును జయించి రాజమహేంద్రవరమును స్వాధీనముచేసికొని కృష్ణరాయలనుకల[illegible]నెను. సైన్యము ఏకమై కోనసీమను తగులఁబెట్టి కొట్టాముజయించి పొట్నూరికిపోయెను. అలువెలలకాలము రాయలసైన్యము యుద్ధమునకు గజపతిని ఎదురుచూచెను. గజపతి రాకపోఁగా పొట్నూరులో జయస్తంభమునునాటి రాయలు మరల విజయనగరమునకుపోయెను. ఈ నడుమజరిగినది కెంబావియుద్ధము. క్రీ.శ. 1516 పొట్నూరిలో విజయస్తంభము నాటినకాలమున మహమ్మదీయులు రేఁగి కోవెలకొండ, పానుగల్లు, దేవరకొండ, గణపురము దుర్గములను స్వాధీనము గొనిరి. ఈసందర్భమున రాయలు బయలుదేరి కెంబావి అహమ్మదునగరముకడ శత్రువులను మరల కటకమునకుపోయెను. ఇటుపైన ఐదవఘట్టము. రాయలు కటకముమీఁదికి బయలు ప్రతాపరుద్ర గజపతి పాఱిపోయెను. రాయసైన్యము కటకమును కాల్చెను. ఇఁక [illegible]దని తలఁచి గజపతిరాయలకు తనకుమార్తెనిచ్చి పెండ్లిచేసి రాయలతో సంధిచేసి [illegible]రాయలు కృష్ణ కుత్తరము నంతలిదేశమునంతయు గజపతికిచ్చి తాను విజయనగర [illegible]తయు క్రీ.శ. 1513-1518 నడుమ జరిగినది.

[illegible]తీర్థయాత్ర బయలుదేరెను. ఈసందర్భమున కాటూరు సింహాశము [illegible]కప్పముచెల్లించెను. (1518) తర్వాత రాయలు 1519 లో విజయ[illegible]దయాత్ర బయలుదేరి రాయచూరును ముట్టడించెను. (క్రీ. శ. [illegible] ఆదిల్ ఖానుఁడు రాయలను ఎదిరించుటకు సన్నద్ధుఁ[illegible]చి ఆదిల్ ఖానుని గొబ్బూరికడ ఎదిర్చెను. [illegible]పోయెను. అతనిసైన్యమును, పరా

యులు కొందఱును పారిపోయిరి; కొందఱు రాయలచేత చెఱపట్టఁబడిరి. తర్వాత రాయలు రాయచూరును సాధించెను. అంతర్వేదియంతయు రాయల స్వాధీనమాయెను. రాయలను ఈసందర్భమున హిందువులేగాక పాశ్చాత్యులు సైతము కొనియాడిరి.

తర్వాత రాయలు విజయాపుర కలుబరగిపట్టణములను జయించెను. ఆదిల్‌ఖానుఁడు సంధిచేసికొన గోరెనుగాని సంధిషరతులను నెఱవేర్పనందున రాయ లాతనిపై కోపించి దండెత్తి బిజాపురమును ముట్టడించెను. అచటి నీటియెద్దడిచేత ఉండలేక ముదుగల్లునకు వచ్చెను. మరల సంధిప్రయత్నములు జరిగినవికాని కుదురలేదు. రాయలు ఇనుమడించిన కోపముతో కలుబరగిని ముట్టడించి, పట్టుకొని, అందు ఆదిల్‌ఖానుఁడు బంధించియున్న బహమనీసుల్తాను పుత్రులను విడిపించి వారి తండ్రి రాజ్యమందుంచి వారిని వారియంతస్తులకు తగినట్లు సత్కరించెను.

ప్రబంధాదులనుబట్టి రాయలవారి యుద్ధయాత్రలో కలబరిగియే చివరిదిగా కనఁబడుచున్నది. అటుతర్వాత రాయ లెవరిమీఁదికిని దండయాత్ర వెడలినట్లు కానరాదు. మనుచరిత్రాది కావ్యములలోకూడ కలబరిగియే చివరిదిగా చెప్పఁబడియున్నది. ఆముక్తమాల్యదలోని 'అలుకఘోటక ఘట్టికా' పద్యము కలబరిగిని గూర్చినదానికి తర్వాతనున్నను అది కొలఁదొంటి విజయములనుం గూర్చిన దగుటచే 'కొలఁదొల్తనుదయాద్రి' పద్యమునకు ముందుండవలసినది ఏకారణముచేతనో ఇచ్చటపడినది. కలబరిగి సంగ్రామమున నొక ఏదులఖానుఁ డున్నను అతఁడు చావలేదు. తర్వాత చాలకాలమున్నట్లే చరిత్రకలదు. ఆముక్తమాల్యదా ప్రతులలోని యాశ్వాసాంత పద్యములలో కొంత తారుమారు లుండుటచేత ఈపద్యముకూడ అస్థానగతమైనదేమోకాని ఈచారిత్రక సమన్వయములో నిముడనివి కొన్నిగలవు. అది మనుచరిత్ర 'ఉదయాచలేంద్రంబు' పద్యములోని "నావాడపతి శకంధర సింధురాధ్యక్షు లరిగాపు లెవ్వాని ఖరతరాసి, కాపంచగౌడధాత్రీపదం బెవ్వాని కనివాఱుగా నేగునట్టి బయలు" అను పంక్తి. దీనింగూర్చి చర్చించి యిదివరలో శ్రీకొమర్రాజు లక్ష్మణరావుగారు 'నావాడపతి' 'శకంధర' 'సింధురాధ్యక్షు'లు అను పదములచే కవి కొన్ని చరిత్రాంశములు సూచించినాఁడని వ్రాసి నావాడపతి యనఁగా నావాడదేశపు రాజనియు, శకంధరుఁడన సికందరను సుల్తాననియు, నీసుల్తాను గుజరాతును క్రీ.శ. 1526 లో ఫిబ్రవరి, మార్చి, ఏప్రిలు అను మూఁడునెలలే పాలించినందున నీకాలమున రాయలు అతనిని జయించి యుండవలయు ననియు, ఆ పంచగౌడధాత్రీపద మనఁగా పంచగౌడ దేశములకు... కృష్ణరాయని యుత్తరదిగ్విజయ యాత్రను సూచించుచున్న దనియు" వ్రాసినారు. ఈవిషయమై రాయల గయశాసనమునుగూర్చి చర్చించుచు శ్రీ వెంకటరమణయ్యగారు ఇట్లువ్రాసినారు. 'ఇబ్రహీంలోడి ఢిల్లీసింహాసనము నధిష్ఠించినది క్రీ.శ. 1517 వ సంవత్సరమునందు. తత్పూర్వము అతని తండ్రి సికందర్‌లోడి రాజ్యాధిపతియై యుండెను. కృష్ణరాయలు క్రీ.శ. 1509 మొదలుకొని 1529-30 వఱకును రాజ్యము సల్పియుండుటచేత నతనికి క్రీ.శ. 1509-1517 లలో సికందరు లోడియు 1517-1526 లలో ఇబ్రాహింలోడియు సమకాలికులగుదురు. కావున కృష్ణరాయల కరిగాపని పెద్దనార్యునిచే చేర్కొనఁబడిన శకంధరుడు సికందర్‌లోడీ కావచ్చును. ఇం దసంగత మేమియులేదు." "......'అసి వాఱుగా నేగునట్టి బయలు' అను వాక్యము కృష్ణరాయలు ఉత్తర హిందూస్థానముపై దండునడచిన దొక్కపర్యాయముగాదు పెక్కుసారులని సూచించుచున్నది...కృష్ణరాయలకు కప్పముకట్ట నొప్పుకొని చేసికొనిన యొడంబడిక ప్రకారము అతని కుమారుఁడు ఇబ్రాహీము ప్రవర్తింపక పోవుటవలననో మఱి యేకారణముననో కృష్ణరాయలు క్రీ.శ.

1521 వ సంవత్సరమున మరల ఉత్తరహిందూస్థానముపై దండువెడలిన ట్లున్నది. ఇది విజయవంతముగ కొనసాగెననుటకు ప్రస్తుత గయాశిలాశాసనమె సాక్షి" (భారతి.) ఈగయాశాసనము ఇటీవల బయలుపడినది. దీని తారీఖు క్రీ. శ. 1522 (శా. శక. 1414 వృష అషాఢ ౞ 18. జయ శాసనమని యున్నది. 'తిరుమలదేవీవల్లభ...' ఇత్యాది పారిజాతాపహరణ పద్యముండుటయేగాక చివర 'యీశాసనము ముక్కుతిమ్మయ వ్రాసెను' అని యున్నది. పారిజాతాపహరణ మనుచరిత్రాముక్తమాల్యదలలో కలబరిగి యుద్ధము వర్ణింపఁబడి యుండుటచేతను, రాయవాచక కృష్ణరాయ విజయములు కలబరిగి యుద్ధానంతరము రాయలు కృతినందిన విషయమునుచెప్పి ఆముక్తమాల్యదను చెప్పనందునను, రాయలు కలబరిగి యుద్ధానంతరము (ఇది క్రీ.శ. 1522 సం॥ జరిగినది.) పారిజాతమను చరిత్రము నంకితమందినది నిశ్చయము. ఆతరువాతనే ఆముక్తమాల్యదా ప్రకాశనము. అన్నియు కలబరిగి తరువాతనే. గయశాసనముకూడ ఆసంవత్సరముననే యుండుటచేత కలబరిగి యుద్ధమై రాయలు గ్రంథముల నంకితమంది ఆవెనువెంటనే కాలయాపన చేయక ఉత్తరదేశమునకు దండుపంపి యుండవలెను. ఆదండులోకూడ ముక్కుతిమ్మనయు పోయియుండును. ఈదండయాత్ర రాయలు స్వయముగా నేగినదో లేక దండునుమాత్రము పంపినదో చెప్పలేముగాని ఇబ్రాహీంలోడిని శిక్షించుటకని శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారి యభిప్రాయము సమంజసముగానే యున్నది. ఏలయన విజాపురముపై రాయలు దండయాత్ర సలుపుచుండిన కాలమున సంధిరాయబారములు జరుగుచుండినవి. దక్షిణాపథమందలి మహమ్మదీయ సామంతరాజులు కొందఱు రాయలను వెనుదిరిగి పొమ్మనియు అట్లుపోకున్న తామందఱము ఎత్తివచ్చి ఆదిల్ఖానునికి సాయము చేయుదుమనియు వ్రాసిరి. వారికి రాయలవారు, ఎత్తివచ్చునంతటి శ్రమపడనక్కఱలేకయే తానే వారికడకు రాగలనని, బదులుచెప్పి వెంటనే దండెత్తిరి. దీనింబట్టి మహమ్మదీయప్రభువులు ఏకమై రాయలనెదిరింపఁ దలంచియు బలమును ధైర్యమునులేక మానుకొన్నట్లు విశదము. వీరితో ఉత్తరహిందూస్థానమువా రెవరైన చేరిరో లేదో తెలియదుగాని ఈసమయమందే ఈ ఉత్తరదిగ్విజయమును అందుముఖ్యముగా 'బాసదప్పువరగండాంకా'యను బిరుదుండుటయు గుర్తింపఁదగినది.

౯ ఆముక్తమాల్యద రచనాకాలము

కలుబరగిని సాధించుటతో రాయలదిగ్విజయములు సమాప్తినందినవి. పారిజాతాపహరణమును చరిత్రములను రాయలు సర్వదిగ్విజయానంతర మంకితమందెనని రాయవాచ కృష్ణరాయ విజయము లలో నున్నది. మనుసంభవాముక్తములలోని కలబరిగి ప్రస్తావముచేత నది రూఢియగుచున్నది. మనుచరిత్రమందు ఆముక్తప్రస్తావములేదు. పైగా ఆముక్తములో మనుచరిత్రపద్యము లుదాహృతములు. కాన మనుచరిత్రయే ముందుది. పారిజాతాపహరణమున కలుబరిగెవృత్తాంతము కానరాదు. ఆపేరే లేదు. పైగా సింహాద్రి పొట్నూరివృత్తాంతములుకూడ స్ఫుటముగాకానరావు. స్థూలముగా 'ఉత్కళభూమీధవదర్పహరణ'అనియు'బలనికాయము కాలిమట్టలనడంచు కటకమును వింకననుచు నుత్కళమహీశుఁ డనుదినమ్మును [illegible] చెవ్వనికి'ననియు 'కొండపలి కొండవీటీమండల కటకేశసింధుకందరకుధరా' అనియు [illegible]నను కళింగవిజయము పారిజాతాపహరణమునాఁటికి పూర్తికాలేదని, కొండవీటివిజయ[illegible] గ్రముగా వర్ణించిన యీకవి తర్వాత వ్రాసియుండినయెడల దానినింకను చక్కఁగవర్ణి[illegible] వేయునా, అని కొందఱు తలంచుచున్నారు. కాని సర్వదిగ్విజయానంతరమే మనుసం[illegible]తాపహారణములను రాయ లంకితమందె నన్నరాయవాచక కృష్ణరాయ

విజయములను కాదనుట కాధారములులేవు. భువనవిజయనిర్మాణ ప్రస్తావముండుటవలన పారిజాతాపహరణము కటకవిజయానంతరమే రచితము. ఈరెండుగ్రంథములును ఆముక్తమాల్యద పేరైన నెత్తవు. అసలు కృష్ణరాయలు కవియని యీగ్రంథములలో బొత్తిగా లేకపోవుట యాశ్చర్యము! కుమారధూర్జటి ఆముక్తమాల్యద నెఱుగఁడా? కృష్ణరాయల మనోజ్ఞ సభలో తన పెదతాతయొక్క గొప్పను వర్ణించుకొన్నవాఁడు ఆముక్తమును ఎఱిఁగియే రాయలుకవి యని చెప్పలేదని తలంపవలసి యున్నది. ఆముక్తమాల్యదలో మూఁడవ రాయచూరుయుద్ధమునుగుఱించిగాని ఉత్తరాపథమునకు (గయాప్రాంతమునకు) పోయిన విషయమునుగుఱించిగాని లేక మిగిలినవిజయము అన్నిఁటినిగూర్చి యున్నందున క్రీ. శ. 1520 లేక 21 నాఁటికి పూర్తియై స్వామికి అంకితమైనది. మఱి రాయల యంతటిచక్రవర్తి తిరుమలలో భగవత్సన్నిధానములోగదా అంకితము చేసియుండవలెను. అట్లు తెల్పు శాసనముగాని ఉదంతముగాని ఎచ్చటను కానరాదు. తిరుమలలో రాయల చివరిశాసనము 17-2-1521 తారీఖుది. రాయచూరు విజయానంతరము రాయలు దేవునిదర్శించి దానములిచ్చి యున్నాఁడు. అటుతర్వాత 1524 జనవరి 12లో వ్యాసతీర్థ శ్రీపాదులవారికి ఇండ్లు, నివేశనములు, కొన్ని ప్రసాదములు మొదలైనవిదానమిచ్చియున్నాఁడు (చూ. దేవస్థానమువారి రిపోర్టు I-పు. 166) రాయల క్షేత్రయాత్రా ప్రస్తావములోకూడ రాయలు ఆముక్తమాల్యదను దేవుని కర్పించినట్లు లేక పోవుట విచిత్రము. ఇంతెందులకు తర్వాతికవులలో ఒక్కఁడుకూడ రాయలు ఆముక్తకవి యని చెప్పకపోవుట చాలచిత్రము. అట్టిది, ఉండవలసినది, లేకపోవుటచేత, ఆముక్తరచనా కాలము గూర్చి ఊహింపవలసి యేర్పడినది.

కాని ఆముక్తమాల్యద ప్రారంభకాలముంజూతము. 'మున్నే కళింగదేశ విజిగీషామనీషం దండెత్తిపోయి ...... హరివాసరోపవాసం బచ్చట గావింప' పలువురు పండితులు ఈ హరి వాసరమును వెదుకుటకు ప్రారంభించిరి. కొందఱు పరిశోధకులు కటక విజయానంతరము అనఁగా క్రీ.శ. 1519 నాఁటికి ఉండునని తలంచిరి. శ్రీ చాగంటి శేషయ్యగారు ఇతరుల యభిప్రాయముల నుద్ఘాటించి, ఆ యభిప్రాయమును అంగీకరింపక "కృత్యాదిరచనకుఁ జాలపూర్వము శ్రీకాకుళేశ్వరుని దర్శనమును జేసినట్లు 'మున్ను' అనుశబ్దముచే రాయలు సూచించినాఁడు. అప్పటి కాతని హృదయమునఁ గళింగదేశమును జయింపవలయునను కోర్కెకలదు. అంతియేకాని కళింగదేశమును జయించినపిమ్మట స్వామి స్వప్నములో దర్శనమిచ్చి యుండలేదు" అనివ్రాసి, తిరుపతిశాసనములను ఉదాహరించి, క్రీ.శ. 1514 జూలై 6-వ తేది, 1515 అక్టోబరు 25 తేదులలో బెజవాడకు వచ్చినట్లు లేనందునను, 1517 జనవరి 2-వ తేదిగల దానిలో 'కళింగదేశ దిగ్విజయార్థమై బెజవాడకువిచ్చేసి' అని యుండుటవలనను ఆమాటలే 'కళింగదేశ విజిగీషామనీషం... విజయవాటిం గొన్నివాసరంబులుండి' అని మార్పుచెందినవనియు, అందులోనే సింహాద్రి జయస్తంభ ప్రస్తావముండుటవలన, పై తిరుపతి శాసనములకును, సింహాద్రి మొదటిశాసనపు తారీఖు 1516 మార్చి 26-కును నడుమ బెజవాడ యుదంతమని తేల్చినారు. అటువెనుక "రాయలు విజయనగరమునుండి యువసంవత్సర కార్తికమాసాదిని బయలువెడలి కార్తిక బ 3 నాఁటికిఁ దిరుపతికి వచ్చి యటనుండి పుష్య శు15 శుక్రవారమునాఁటి కహోబలమునకేఁగి (21 డిసం. 1515) యచ్చట శాసనము వ్రాయించెను. అహోబలమునుండి బెజవాడకు మాఘ శుక్ల పాడ్యమికి వచ్చియుండును. అటఁ గొన్నివాసరంబులుండి మాఘ శు॥ (15 జనవరి 1516) నాఁటికి శ్రీకాకుళమునకేఁగి యుపవాసమొనర్చెననియు, నారాత్రియే స్వప్నమున స్వామి రాయలకు దర్శనమొసంగి యుండుననియుఁ

దయపతి దేవస్థానపు రిపోర్టుకావ్యకర్తలు వ్రాసియున్నారు. ఇది చాలసమంజసముగనున్నది. ఇది సత్యమనుటకు సంశయింపఁబనిలేదు'' అని వ్రాసినారు. (పు. 124) ఇందులకు రాయల అహోబిల శాసనమును కొండవీటిసత్య బెజవాడశాసనమును వారికి ఆధారములు.

ఇది చాలకులకు మానవల్లిగారి యభిప్రాయమునకు సరిపచ్చుచున్నది. పీఠికలో (పుట 66) నిట్లువ్రాసియున్నారు. 'మతి రాయఁడు కళింగదేశ విజిగీషామనీషఁ దండెత్తిపోయి ఇంకను మధ్యేమార్గము, విజయవాటికడనే కటకమునకు బహుయోజనముల దూరమున ఇవతలనే ఉన్నప్పుడే, విద్వాంసులు అతనితో అతఁడు కళింగమును అప్పటికే జయించినట్లును గజరాజా వింధ్యవాటికిం బలాయితుఁడయినట్లును వర్ణించినారే అదియెట్లు? సంఘటిల్లును? ...'' అని ఇత్యాది వ్రాసి 'విజిగీషా' అనుటచే ఇదే మొదటిపర్యాయమను నభిప్రాయమును వ్రాసినారు. 'విజిగీషామనీష' కాఁబట్టి అతర్వాత చెప్పిన విజయములు నాఁటికి జరుగలేదనియు 'ఈ విద్వదుక్తి రాయకర్తృకతావిశ్వాసోత్పాదనార్థ కల్పితమయినకథ' అనియు వ్రాసినారు.

ఈప్రయాణము రాయలకు మొదటిది కాకపోయినయెడల, అనఁగా కటకవిజయమునకు పూర్వపుదికానిచో తర్వాతివచనమున కర్థము కనఁబడదు-''నిండోలగంబుండి...అస్వప్నం బనేక శోభన పరంపరలం దెలుపుచున్నయది...ఇతోధికభక్తియు, ... ఇతోధికాద్వితీయ సితచ్ఛత్త్రయు...ఇతోధిక బహుశ్రేయసీప్రాప్తియు, ...ఇతోధికాపత్య పరమాయురప్రాప్తియు నగు...' ఇదంతయు రాబోవుశుభమును చెప్పుచుండ అంతయు ముగిసినవెనుక భగవద్దర్శనమనుట కుదురదు. లేకపోయిన 'మున్నే' అనుదానికి, పూర్వము బెజవాడలో విడిసినప్పటి స్వప్నవృత్తాంతమును, సకలదిగ్విజయానంతరముచెప్పి ప్రబంధరచన కారంభించె ననవలసి యున్నది. అట్లు చెప్పకొన్న 'మేల్కని వెలుగులోఁడిభక్తి... వేగుటయుఁ గల్యకరణీయ విధులుదీర్చి' అను మాటలు నిరర్థకము లగును. స్వప్నము వచ్చుటయు, తెల్లవాఱఁగానే సభలోచెప్పటయు, సభ్యులు దిగ్విజయాదులఁ బ్రశంసించుటయు జరిగినది. దీనింబట్టి చూడఁగా ఒకదానికొకటి సరిపోవుటలేదు. భవిష్యత్తును చెప్పచు తర్వాత భూతవృత్తమునుచెప్పట పరస్పరవిరుద్ధముగా నున్నది. తర్వాత 'అలుకన్ఘోటక' పద్యము దాని స్థానమునలేదు. మిగిలిన విషయములను ఒక వరుసలో చెప్పి మొదట రావలసిన దానిని చివర బెట్టినట్లున్నది. శంకవర్ణనయంతయు మనుచరిత్రదే కొద్దిమార్పులతో నిందున్నది. గ్రంథమందును మనుచరిత్రలోని పద్యములు కనఁబడుచున్నవి.

వీని నంతయు చూడఁగా రాయలు (క్రీ.శ. 1515-16) బెజవాడకుపోయి, అటనుండి ఆంధ్రవిష్ణుదర్శనానంతరము ఆముక్తమాల్యదారచనకు ప్రారంభించి ఆయా యాశ్వాసాంత పద్యములలో చెప్పినరీతిని గ్రంథమును సకలదిగ్విజయానంతరము, క్రీ.శ. 1520-21 మనుచరిత్రాదుల నందికొన్న తర్వాత పూర్తి చేసియుండును. అంకిత మెట్లుజరిగెనో తెలియదు. ఆవెనుక పెద్దనపద్యములను అందు వ్రాయసగాండ్రో రాయలో చేర్చియుందురు. ఈయభిప్రాయమునే మానవల్లిగారు తమ పీఠికలో విశదీకరించినారు. పారిజాతాపహరణ,మనుసంభవ, ఆముక్తమాల్యదా కృష్ణరాయవిజయ రాయవాచకములనుండి ఉదాహరించి''ఈ రేసింటినిం బరిశీలింపఁగా పారిజాత మనుసంభ వాముక్తమాల్యదలు మూఁడును సర్వదిగ్విజయ తీర్థయాత్రానంతరమే రచితములనియు, దీనిలో మనుసంభ వాముక్తమాల్యదల పౌర్వాపర్యము శంకవర్ణనోద్ధారముచేతఁదప్ప ఒం డుపాయమున సిద్ధాంతపడ దనియు తెల్లమగును. లేదా ఆముక్తములోని కృష్ణరాయ తద్వంశ తద్విజయాది ప్రస్తావనసర్వమును నెప్పుడో ప్రక్షిప్తము గావలయును.'' ఈపద్యములను చూపించినట్లే యున్నవి.

పారిజాతాపహరణ మనుచరిత్రములలో ఆముక్తమాల్యద ప్రస్తావములేదు. సర్వదిగ్విజయా నంతరమేగదా యవిరచితములు. తర్వాత వ్రాయఁబడిన యాముక్తమునఁ పైరెంటిని చెప్పియుండ వచ్చునుగదా యన్న ఇంచుమించు రాయలుకూడ సమకాలముననే తనరచనను పూర్తిచేసియుండును. ఏకకాలజనితములుగాన వీనిలో ఒకదాన మఱియొకదాని ప్రస్తావములేదేమో.

౧౦ కర్తృత్వ విచారము

ఆముక్తమాల్యద రాయలవారిది కాదనునభిప్రాయము రాయలవారికాలమునుండియే వచ్చి నేఁడు వివాదముల కవకాశమిచ్చినది. ఆవివాదమునంతయు మరల తడవుట యనవసరము. ఈ గ్రంథపీఠికలో దానింగూర్చి చాలవిపులముగా మాతాతగారు చర్చించి రెండువిధముల వాదము లను ప్రదర్శించి తుదకు 'వాదములెట్లున్నను,—రాయలవారు తొంటిభర్తృహరివోలె మహాప్రతి భులు, కలావంతులు, కవితాస్త్రీలోలురును; కానిచో అష్టదిగ్గజములను ఏల చేర్చుదురు? అట్టి కవితా రసమగ్నులు కవనమును సహవాసబలము చేతనేనియు అల్లనుగూడ సమర్థులగుదురు. వారేరచించి నట్లు గ్రంథములోనున్నది. కొండంతస్వప్నకథయు నిబద్ధము. కావున దీనిని పెద్దనగారి తోడ్పా టున రాయనివారు రచించి యుందురనియు నెన్నవచ్చును. పెద్దనగారి యనుప్రవేశము తప్పదు గావున, ఇందు తప్పులున్నవనుట న్యాయముగాదు.' ...... రాయఁడును తాను పల్లకిలో నునిచి యెత్తిన యాంధ్రకవితా పితామహునికిం దెలియనీక మ్రుచ్చఁదనముగా నిట్టి లోకోత్తరమహా ప్రబంధమును రచించునా – పెద్దనగారును తనకుం బ్రాణమిత్రమయిన రాయనికి అకీర్తి రాకుండు నట్లును, మహాకీర్తియగునట్లును తదీయకవనమును సంస్కరింపక యొప్పరికింతురా?' అని తేల్చినారు.

తాతగారి యీ యభిప్రాయమును పూర్తిగా ఆమోదించినవారు శ్రీ కట్టమంచి రామలింగా రెడ్డిమహాశయులు. నేను వ్రాసిన 'వేంకటరాయశాస్త్రి జీవితచరితము'న కుపోద్ఘాతముగా వ్రాసిన 'గురుపూజ' యను వ్యాసమున ఇట్లు వ్రాసిరి. "శ్రీ శాస్త్రులవారికి సరస్వతీప్రసన్నమేగాని లక్ష్మీకటాక్షము ప్రాప్తింపలేదు. ఆముక్తమాల్యదకు ఉత్కృష్టవ్యాఖ్యను, సంజీవనీనామకమును, రచించి ముద్రణకార్యమునకై ధనసాహాయ్యముంగూర్చి నన్ను హెచ్చరించిరి...... వ్యాఖ్యాన మెట్లో ముద్రితమైనది. శ్రీ శాస్త్రులవారు నాయందలి వాత్సల్యాతిశయముచే, ఏతద్వ్యాఖ్యాన రంగాధిరోహణమహోత్సవమును అగ్రపీఠమునుండి నడుపవలసినదిగా నన్నుంగోరిరి. నాకా అర్హత లేదు. సంస్కృతాంధ్రపారంగతులైన శాస్త్రులవారి పరిపక్వామోఘ వ్యాఖ్యాన మెక్కడ! తెలిసియుఁ దెలియకపల్కు నేనెక్కడ! ఐనను గురువులయాజ్ఞ, అనుల్లంఘ్యము. ఒప్పుకొంటిని. సభ మద్రాసులో జరిగెను. విద్యాశేఖర ఉమాకాన్తముగారు మొదలగు విద్వద్వరేణ్యులు వచ్చిరి. 'కనకపుసింహాసనమున' నేను గూర్చుంటిని. అందఱియెదుట, జంకుపాటుతో, ఆ గ్రంథమును గుఱించియు, వ్యాఖ్యానమునుబట్టియు, శ్రీ శాస్త్రులవారిజీవితమును, వారిభాషాదోహదాది కౌశల్య మునుగూర్చియు వచించుచు, ఏమాత్రము బ్రాహ్మణేతరకవులకు మనభాషాచరిత్రలో తక్కువ పాటు ఉద్దేశపూర్వముగనో లేక నిరుద్దేశ్యముగనో సంభవించినదో అది విచారణీయమని సాహ సించి నివేదించితిని. ఆముక్తమాల్యదయొక్క కర్తృత్వము అల్లసానిపెద్దనకు కొందఱిచే అర్పింపఁ బడియుండుట న్యాయము కాదనియు, అది కృష్ణదేవరాయకృతమ యనియు, సిద్ధాంతీకరించినవా రనుట శ్రీ శాస్త్రులవారికి నేను బహిరంగపఱచిన మీమాంస అశ్చర్యమును కలిగింపలేదు; అసహ్యము కాలేదు. కాని కొందఱుపండితులు కోపపడిరి. సహజమేకద. నూతనాభిప్రాయములు అలవాటు

నకు వచ్చుటకు కాలముపట్టునుగదా. ఈమధ్యలో నవి కొన్నియెడల కొందఱిలో దుస్తాపము కలిగింపకయుండునా? కాని శ్రీశాస్త్రులవారియొక్క మనోవైశాల్యము కొలఁదికిమించినది. ఏవిషయమైననుసరే, క్రొత్తదిగానుండనీ, ఆగమాచారములకు విరుద్ధముకానీ, వేగిరపడక, ఆగ్రహింపక, శాంతముగా ఆమూలాగ్రముగ పరిశీలించి, సత్యశోధనపరాయణత్వమును ప్రకటించువారిలో వీరు అగ్రగణ్యులు. కావుననే వీరియభిప్రాయములు సమరసములు సహృదయసమ్మతములునై యున్నవి.” శ్రీ తేకుమళ్ల అచ్యుతరావుగారుకూడ ఇట్లే అభిప్రాయపడిరి. (వి. సామ్రా. చరిత్ర. పు. 52)

శ్రీరెడ్డిగారికన్న కృష్ణరాయపక్షపాతి యుండఁడు. అట్టివీరే తాతగారి యుపోద్ఘాతమును పఠించి ఇట్టి యభిప్రాయమును సభాముఖమున నిచ్చియుండఁగా ఇటీవల కొందఱు తాతగారి యభిప్రాయమును చక్కఁగా గ్రహింపక, తాతగారు సశాస్త్రీయమైన విమర్శకమార్గమున (Scientific method) రాయవాదులయు పెద్దనవాదులయు వాదములను రెంటిని, చారిత్రకవిమర్శలతో, ప్రదర్శించి తమయభిప్రాయమును చివర చెప్పియుండఁగా, దాని నొప్పరికించి పెద్దనవాదమే వీరివాదమని భ్రమించి ప్రతివిమర్శలు వ్రాసియున్నారు. వారికి జవాబు అనవసరముగాన శ్రీ రామలింగ రెడ్డిగారి వాక్యములను మాత్రముదాహరించితిని.

ప్రాచీనకాలమున దేశమందు జనులలో అట్టి కింవదంతి యుండినది. తెనాలిరామకృష్ణకవి చాటువు కల్పితమని భావించినను కోకటము కైఫీయతులోకూడ పెద్దనవ్రాసినట్లే యున్నది. “...తర్వాత మరికొన్నిదినములకు విజయనగరం సింహాసనాధీశ్వరుండైన శ్రీవీరకృష్ణరాయ మహారాయలు వారివద్ద బ్రాంహ్మడు నందవరీకుడు అళసానిచొక్కరాజుంగారి కొమారుడు అళసానిపెద్దయ్యంగారు అనేకవీశ్వరుఁడు శ్రేష్ఠమయిన వాడుగనుక రాయలుంవారి అంకితం...మనుచరిత్ర, విష్ణుచిత్తీయం, ఈరెండ్డుపాకృతం, తెనుగు చరిత్రలు— చేసినందున రాయలవారు చాలా బుజ్జగించి వుండేవారు. అప్పుడు యీకోటకమనేగ్రామం, యీకవీశ్వరునికి వుంబళిగాను యిచ్చివుండగాను, యీకవీశ్వరుడు శ్రీవైష్ణవమతం పుచ్చుకొని, యీగ్రామం శ్రీవైష్ణవులకు అగ్రహారం చేసి యిచ్చి, యీకోటకగ్రామానికి ప్రతినామం శఠగోపపురమనే నామమువుంచెను. గాని యీకవీశ్వరుడు యీఅగ్రహారంచేసిన శాసనంలేదు. యీదేశంవారున్ను యీగ్రామస్తులున్ను, యీకవీశ్వరుడు బ్రాంహ్మలకు అగ్రహారం యిచ్చినట్టుగా వాడుతున్నారు. యీకవీశ్వరుడు చేసిన పద్యాలలో కోకట అగ్రహారం చేసినట్లు చెప్పినాడు. ఈకవీశ్వరుడు దేశములో బహుప్రసిద్ధిగా ఆంధ్రకవితా పితామహుండు అల్లసానిపెద్దన అని పద్యాలలోవున్నది. యీకవీశ్వరుడు సమర్థుడు అని పెద్దలు ప్రసిద్ధిగా వాడుతున్నారు, తర్వాతను యీ కృష్ణరాయల ప్రభుత్వంలోనే యీఅల్లసాని పెద్దన అనేకవీశ్వరుడు, శాలివాహన శకవర్షంబులు 1440 బహుధాన్యసంవత్సర వైశాఖ శు 15 యీగ్రామములోవుండే సకలేశ్వరదేవునికి నైవేద్య దీపారాధనలకుగాను చేనుఖ 2 రెండుపుట్లు ధారపోసి యిచ్చి సదరుదేవాలయంలో శిలాశాసనం వేయించినాడు. యిదిగాక యీదేవళంప్రాకారం లోపట్టు[illegible]నే చంనకేశవస్వామి దేవునికి యీశకంలోనే కార్తీక శుద్ధ 12 లు చంనకేశవస్వామికి ఖ 4[illegible]ను ధారపోసి యిచ్చి శాసనం వేయించినాడు.” (లోకలురికార్డ్సు 10 పు. 99_100) (చూ. Further Sources by Dr. N. Venkataramanayya.) కైఫీయతు ఇట్లుండ చాటువు ఆముక్తమాల్యద పెద్దనయొక్క తొలిరచన యనుచున్నది.

“కృష్ణరాయలపేర విడి నీవురచియించితివి తొల్త విష్ణుచిత్తీయమనఁగ,
గాఠిన్యమర్థంబు గ్రాహ్యంబుగాదు సాధారణులకని భూధవుఁడుపలుకఁ

తరువాత మనుచరిత్రము నొనరించి యుత్తమకావ్యము మహోద్భుతముగఁ దివపఁ
బెక్కుకావ్యంబులు పెంపెక్క విరచించి మంటివి రాజసస్థానమునను
భంగమొందినయట్టి రామలింగముఖులు, పాటిరాఁగలవారె నీతోటివార
యాంధ్రకవితాపితామహ యల్లసాని, పెద్దనార్య విశేషవివేకధుర్య''

ఇందులకు విరుద్ధముగా తెనాలిరామలింగకవి పేరిటి చాటువు 'ముదిమదిదప్పి' యని యున్నది. కాని 'అతులసంపద' 'ముదిమదిదప్పి' అను నివి ఆముక్తపద్యములోని మాటలే. రామలింగయ్య చెప్పి యుండవచ్చును. కాని అతఁడు వయసులో చిన్నవాఁడై నందున 'భంగమొందిన' యనుటవలన నీ పద్యము తర్వాతివా రెవరో వ్రాసియుందురు.

ఇందలి శఠకోపపురము పెద్దనగారిగురువు శఠకోపయతి పేరిటదే యని వేఱుగ చెప్ప నక్కఱ లేదు. మనుచరిత్రలో శఠకోపయతి కలఁడు.

''శ్రీలుతుకు మద్గురువిద్యా, నిలయుం గరుణాకటాక్ష నిబిడజ్యోత్స్నా
దళితాశ్రిత జనదురిత, చ్ఛలగాఢధ్వాంతసమితి శఠకోపయతిన్.''

శైకాబ్దములు 1440 క్రీ. శ. 1518 అగును. మనుచరిత్రరచనకు, లేక అంకితమునకు, మునుపే రాయలు పెద్దనకు కోకటగ్రామ మిచ్చెనేమో. అల్లె తిమ్మనగారును తమ ప్రబంధము పూర్తియగుటకు మునుపే 'కృష్ణరాయక్షితీశ కరుణాసమాలబ్ధ ఘనచతురంతయాన మహాగ్రహార సన్మానయుతుఁడు'.

దొరకిన యాధారములను బట్టిచూడఁగా రాయలవారికిని పెద్దనగారికిని ఒకవిధమైన అభేద ప్రతిపత్తి యుండినట్లు కనఁబడుచున్నది. సింహాసనమునకు వచ్చుటకు మునుపటినుండియు, రాయలును పెద్దనయు జంటకవులవలె వ్యవహరించి యుండవలెను. నాటికే జంటకవులు తెలుఁగులో నేర్పడి యుండిరనుటకును, పెద్దనరాయల ఇరువురకంటె యెదుటనే వారికి మార్గదర్శకులుగా నుండి రనుటకును, నందిమల్లయ్య ఘంటసింగయ్యలు సాక్షి. పైగా రాయల దిగ్విజయములను గురించి చమత్కారముగా వ్రాయుటకు నాఁటి భావనాప్రపంచమునకు వరాహపురాణకర్తలు మార్గదర్శకు లనుట వారిగ్రంథమును చూచిన తెలియును. ఒక యుదాహరణము; వరాహపురాణమున—

''ఉదయాద్రి భేదించె, వినుకొండ నిర్జించె, గండికోట పురంబుఁ గదలఁద్రవ్వె,
పెనుగొండసాధించె, బెంగుళూరు హరించెఁ, గోవెల గుంటూరు గుంటు పఱిచెఁ,
గుందాణి విదళించె, గొడుగుచింత జయించె, బాగూరు పంచము పాడు చేసె,
నరుగొండ పెకలించె, నామూరు మర్దించె, సీరంగ పట్నంబు చూరిసమరె,
రాయచౌహత్తమల్ల ధరావరాహ మోహనమురారి బర్బరబాహుసాళ్వ
నారసింహప్రతాపసన్నాహుఁడగుచు విశ్వహితకారి తిమ్మయయిూశ్వరుండు.''

'భేదించె', 'నిర్జించె', 'పాడుచేసె' ఇత్యాది క్రియాపదములను సాభిప్రాయముగా, పునరుక్తి లేక ప్రయోగించినపైపుణి తిమ్మనపెద్దనాదులకు సంక్రమించినది.

రాయలును పెద్దనయు జంటగా నుండిరనుటకు ప్రపంచదర్పణమే సాక్షి. రాయలవిగా ఆముక్తములో చెప్పఁబడిన గ్రంథములు పెద్దనవిగా నిందులో నున్నవి. రాయలు కవికాఁడనఁ జాలము. ఆయన నాటకకర్త కూడ. జాంబవతీపరిణయనాటక మొకటి ఆయనదే కలదు. 'ఉదయం బస్తనగంబు' అను చాటువొకటి రాయలదిగా జగత్ప్రసిద్ధము. పైగా రాయలు పట్టాభిషేకము నాఁటికి బాలుఁడు కాఁడనియు నలువదియేండ్లు దాఁటిన వాఁడనియు, తేలినదిగదా. పెద్దనకు ఇంచుమించు సమవయస్కుఁడో లేక వదాతేండ్లు పెద్దయో! పట్టాభిషేకమునాటికే కావ్యనాట

కాలంకార మర్మజ్ఞుడుగాఁపునను, ఒకప్పుడు తాను రాజనుదునని తలంపలేదు గావునను విశ్రాంతిగా విహరించు చుండినకాలమున చక్కనికవితను ఉభయభాషలలోను పెద్దవాదులతో కలిసి అభ్య సించి యుండుననుటలో సందేహము లేదు. కవిత్వప్రపంచమున రాయలే పెద్దన, పెద్దనయే రాయలు. మనుచరిత్రలో రాయల హస్తమున్నదని ఎవరైన మున్ముందు ఒకసిద్ధాంతమును ప్రతిపాదించినను నాకు ఆశ్చర్యము లేదు. ఏలయన అందొక్కదాననే ఆముక్తపద్యము లున్నవి. ఉభయులును రచించి ఒకటి పెద్దనపేరిటను ఒకటి రాయలపేరిటను ప్రకటించికొనిరిగావలయు. ఇది కొంత ఊహాయేయైనను బొత్తిగా అసంభావ్యముకాదని తలంచెను. నేటి ఉర్దూకవిత్వముల గోష్ఠులలో (ముషైరా) ఒకరొక వాక్యము చెప్పిన మఱియొకరు మఱియొకటి చెప్పుచు కవిత్వము చెప్పుచుం డుటవలె రాయలవారి రచనను పెద్దనగారు సరిచూచియు కొంత చేర్చియు నుందురనుటకు సందే హము లేదు. తాతగారి సిద్ధాంతమే శ్రీరామలింగారెడ్డిగారన్నట్లు తుదకు నిలుచునట్లున్నది. నాఁటి కవితాగోష్ఠులలో రాయలవారు కవిగానిచో పాల్గొని యుండఁగలరా?

౧౧ రాయలవారి సాహిత్యగోష్ఠి - అష్టదిగ్గజములు

రాయలవారి యాస్థానమున ఆంధ్రసరస్వతి ఒకమెఱపు మెఱసినది. కవి గానట్టిప్రభువులే సారస్వతాభివృద్ధికెంతో తోడ్పడియుండ స్వయము కవియైన యాతనిచెంత చెప్పవలయునా? రాయలవారి యాస్థానమున అష్టదిగ్గజము లనఁబడు నాంధ్రకవితల్లజు లుండిరని పెద్దలనుడి. కాని ఒక్క యాంధ్రమునేగాక సంస్కృత ద్రావిడ కర్ణాటకములను పోషించినవాఁడుగాన అష్ట దిగ్గజములలో ఒక్క యాంధ్రులేగాక ఇతరులును ఉండియుండవలెనని కొందఱు తలంచిరి. కాని ఆంధ్రకవులే యనుటకు ఆధారములవు. కడపమండలములో తిప్పలూరుగ్రామము అష్టదిగ్గజ కవీశ్వరుల కీయఁబడిన యగ్రహారమైనట్లు క్రీ. శ. సోమవారము 26 ఆగష్టు, 1527 సం॥ కృ రాయల శిలాశాసనముచే తెలియుచున్నది. (A- R- no 282, 2987-88) ఈఅష్టగజ కవులెవరో వారిపేర్లు ఆశాసనమున లేవు, అనాదిగ అష్టదిగ్గజకవులం ఆంధ్రులేయని మనవారు తలంచుచుండు టయు, తమిళాదీతర వాఙ్మయములందు ఇట్టిస్మరణయే లేకపోవుటయు నొకసాక్ష్యము. ఈ ఎనమం డ్రును-అల్లసాని పెద్దన, నందితిమ్మన, అయ్యలరాజు రామభద్రుఁడు, ధూర్జటి, మాదయగారిమల్లన, తెనాలిరామకృష్ణుఁడు, పింగళి సూరన, రామరాజభూషణుఁడు-నని. అష్టదిగ్గజము లెవరనుటను గూర్చి పండితులు భిన్నాభిప్రాయులై యున్నారు. కొందఱు పింగళిసూరనను వదలి కందుకూరి రుద్రకవిని, కొందఱు మాదయగారి మల్లనను వదలి చింతలపూడి ఎల్లనను, (రాధామాధవ కవిని) కొందఱు రామభద్రకవిని శంకరకవిని రామరాజభూషణుని వదలియు గ్రహించియు నీసంఖ్యను పరిపూరించిరి. ఈవాదుకు ఎప్పటినుండి యున్నదో తెలియదుగాని చాలప్రాచీనమే. రాయవాచక (1600) కృష్ణరాయవిజయము (1625) ములు రెండును అష్టదిగ్గజము లను పేరు చెప్పకపోయినను అల్లసాని పెద్దన ముక్కుతిమ్మన మాదయగారి మల్లన అనుముగ్గురు కవీశ్వరులను పేర్కొని, 'మొదలైన కవీశ్వరులనుట [illegible]కూడ సూచించెనని తలంపవలసియున్నది. అయ్యలరాజు రామభద్రుఁడు రాయలయా[illegible] సకలకథాసారసంగ్రహమును రచించినట్లు చెప్పుకొన్నందున [illegible] [illegible]. [illegible] కృష్ణరాయల మనోజ్ఞ సభ యందుండెనని కుమారధూర్జటియే తన కృష్ణరాయ [illegible]. తెనాలిరామలింగ (కృష్ణ) కవినిగూర్చి [illegible] [illegible] [illegible] చర్చించి అష్టదిగ్గజవర్ధంతిసంచికయందు శ్రీ [illegible]

వెంకటరమణయ్యగారు 'పాండురంగమాహాత్మ్య కృతిపతియగు వేదాద్రిమంత్రియు నతనిగురువైన కందాళ యప్పలాచార్యులును క్రీ. శ. 1540_1550 ల మధ్యనుండిరని తెల్పుచున్నది. తెనాలి రామకృష్ణకవియు నప్పటివాఁడే కావలయును. కృష్ణదేవరాయల మరణానంతరము పది పదునాలుగేండ్లలోపల పాండురంగమాహాత్మ్యమువంటి యుత్కృష్టమహాకావ్యమును రచించిన రామకృష్ణ కవి కృష్ణదేవరాయలకు సమకాలికుఁడై యతనిసభాభవన కవివర్గములలో నొక్కఁడైయుండుట అసంభవముకాదుగదా.' అని వ్రాసియున్నారు. అట్లే భట్టుమూర్తినిగురించి చర్చించి యిట్లు తేల్చినారు. "రామరాజభూషణుఁడు అళియరామరాజు అధికారమునకు వచ్చునప్పటికె కవియని ఖ్యాతినిగడించిన సూచనలుగలవు. ఒకవేళ నతఁడు యౌవనదశయందు కృష్ణరాయల యాస్థానమునందుండి యుండవచ్చును. ఇది యసంభవముగాదు. కృష్ణదేవరాయలనుగూర్చియు, సాళువ తిమ్మరసుమంత్రినిగూర్చియు, రామరాజభూషణుఁడు చెప్పినవనఁబడు చాటువులు కొన్ని నేఁడును లోకమున వాడుకలోనున్నవి. మఱియు మండ లక్ష్మీనరసింహాచార్య విరచితమైన యర్వాచీన లక్షణగ్రంథమున భట్టుమూర్తి యనఁగా రామరాజభూషణుఁడు అల్లసాని పెద్దనార్యశిష్యుఁడని చెప్పియున్నది. ఈ యైతిహ్యము వాస్తవమైనచో రామరాజభూషణుఁడు దనకవిత్వ ప్రారంభదశను కృష్ణదేవరాయల సభాస్థానమున గడపెనని యెంచవలసియున్నది."

అటుతర్వాత పింగళి సూరనార్యునిగురించి వీరేశలింగము పంతులవారి యభిప్రాయము_ సూరనార్యుఁడు కృష్ణరాయలకాలమువాఁడు కాఁడు_అనునది సమంజసముగానే యున్నదని యిట్లు వ్రాసిరి. "కళాపూర్ణోదయ కృతిపతి (నంద్యాల కృష్ణమరాజు) చరిత్రరంగమున పొడసూపినది క్రీ. శ. 1585 ప్రాంతమున...అప్పటికి పింగళి సూరనార్యుఁడు అపరవయస్కుఁడై యుండవలయును. ఏలనఁగా కళాపూర్ణోదయమునకంటె ముందరిరచనయైన రాఘవపాండవీయము క్రీ. శ. 16 వ శతాబ్ద మధ్యమున వ్రాయఁబడెనని తెలుపుసూచనలందు కొన్నిగలవు. అప్పటికింకను కర్ణాటసామ్రాజ్యమునకు రాజధానియైన విజయనగర ముచ్చస్థితియందుండెను. క్రీ. శ. 1564 లో జరిగిన రక్కసితంగడి యుద్ధానంతరము విజయనగరము తురకలచే నాశముసేయఁబడి క్రమక్రమముగ పాడుపడిపోయెనని యందఱెఱింగినవిషయమే. కావున రాఘవపాండవీయము 1564 నకు ముందరి రచనయని నిశ్చయింపవచ్చును. 'రాఘవపాండవీయము నీకవి 1550 వ సంవత్సరము 1550 వ సంవత్సర ప్రాంతమునందు మంచిపడుచుతనములో రచించియుండును.' అను వీరేశలింగము పంతులవారి యభిప్రాయముతో మన మేకీభవింపవచ్చును. రాఘవపాండవీయము సూరనార్యుని తొల్లిటిరచనకాదు. అతని మొదటిరచన గరుడపురాణము, గరుడపురాణ మతని బాల్యరచనయని వీరేశలింగము పంతులవారి యభిప్రాయము. రాఘవపాండవీయమును వ్రాయునప్పటి కితనివయస్సు ముప్పదియేండ్లుండునని యూహించితిమేని 1520 ప్రాంతమున నితఁడు జన్మించియుండునని మన మనుకొనవచ్చును. అగునేని కృష్ణరాయల యవతారసమాప్తి యగునప్పటి కితఁడు కడుతరుణవయస్కుఁడై యుండును. విద్యాభ్యాసము సయితము పూర్తిచేసియుండఁజాలఁడు. కావున నితఁడు రాయల సభాస్థానమందలి యష్టదిగ్గజకవులలో నొక్కఁడగుట యసంభవము." (అష్టదిగ్గజకర్తృత్వోపన్యాస సంపుటి. పు. 17.)

తర్వాత పుట 18 లో నిట్లు వ్రాసియున్నారు. "కంసాలి రుద్రకవియని కొందఱు చెప్పుదురు. అగునేమో చూతము. రుద్రకవి సంతతికడనుంచి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులవారు సంతరించిన యాతనిచరిత్ర మిట్లున్నది: 'రుద్రకవి కృష్ణరాయలనాఁటివాఁడు. రాయల యాస్థాన

మూఁగ చేయుననుఁ దత్రత్యులు మంత్రులు రానీయరైరి. రాయల సన్నిహితభృత్యుఁడగు మంగలి కొండోజు అనువాని తోడ్పాటున రాయలసందర్శనము పొసఁగఁగా రుద్రకవి యీ క్రిందిపద్యము చెప్పినాఁడు.


'ఎంగిలిమాచ్చ్యుకులాముల, సంగతిగాఁ గులము చెఱుపఁ జనుదెంచిరయా
యింగిత మెఱిఁగిన ఘనుఁడీ, మంగలికొండోజు మేలు మంత్రులకన్నన్'

అటుమీఁద రాయలవారి గురువైన తాతాచార్యులుగారితో నితనికి వాదముగలిగెను. అం దితనికి విజయము చేకూఱఁగా రాయలవా రితనిని అష్టదిగ్గజకవులలో నీకాన్య సింహాసనారూఢుని గావించెను. రుద్రకవి రాయలయాస్థానమున బండ్రెండేండ్లు వసియించెను......" రుద్రకవి యష్టదిగ్గజకవులలో నొక్కఁడగుట నిక్కమేని యతఁడు కృష్ణరాయలకాలమువాఁడని నిస్సంశయముగఁ జెప్పవచ్చును." అని వ్రాసి శకాబ్దము 1480 జయ,లో రుద్రకవికి మల్లిక్ ఇబ్రహీము కుతుబుషా రెంట చింతలపాలెమును దానమిచ్చె ననుటలో తారీఖు శక 1480కి కాళయుక్తిగాని జయ గాదనియు, ఆ సుల్తానుపాలనకాలములో జయయే రాలేదనియు, క్రీ.శ. 1580-81 వఱకును ఇబ్రాహీం కుతుబుషాయొక్క యధికారము కృష్ణకు దక్షిణమున చెల్లలేదు, కాఁబట్టి పై చింతలపాలెమువిషయము సందేహాస్పదమని తేల్చినారు. రుద్రకవిసంగతి యింకను పరిశోధింపవలసి యున్నది. వీరుగాక తాళ్లపాకవారుకూడ కొందఱుండినట్లు తెలియుచున్నది

ఈయాంధ్రకవులుగాక సంస్కృతద్రావిడకర్ణాటక కవులును పండితులును పలువురు రాయలయాస్థాన మందుండిరి. రాయలే మదాలస చరితాది గ్రంథకర్తగదా. రాయలు కొండవీడు జయించినప్పుడు రాయలకడ చేరినవాఁడు లొల్లలక్ష్మీధర పండితుఁడు. ఈతఁడు ఆంధ్రవైదికి. కటకములో ప్రతాపరుద్ర గజపతి యాస్థానమందు తనపూర్వ జీవితమును గడపినవాఁడు. కొంచం ఎల్లయ్యతో కలసి దైవజ్ఞవిలాసమను సర్వస్వమువంటి గ్రంథమును, శ్రీశంకరాచార్యులవారి శివానందలహరి మొదలైన వానికి మంచివ్యాఖ్యలను వ్రాసెను. ఈకాలముననే దివాకరపండితుఁడు భారతమిత్ర కావ్యమును, ఈశ్వరదీక్షితుఁడు వాల్మీకిరామాయణటీకను రచియించిరి. లక్ష్మీనారాయణుఁడను సంగీతవిద్వాంసుఁడు కటకమువాఁడు రాయల నాశ్రయించి విజయనగరమునకు వచ్చెను. రాయలు బాల్యములో వీణవాయింప నేర్చుకొన్నవాఁడుగదా. మహామంత్రి తిమ్మరసు కూడ ఎందులోను తగ్గినవాఁడుకాఁడు. అతఁడును అతని మేనల్లుఁడు నాదిండ్ల గోపమంత్రియు గొప్పపండితులు. తిమ్మరసు అగస్త్యకవి రచించిన భారతమునకు వ్యాఖ్య రచించెను. గోపామాత్యుఁడు కొండవీటిలో నుండఁగా మల్లన రామకృష్ణకవుల నాదరించెను.

ఈకాలములోనే వల్లభదేవుఁడు, జైనగురువు అభినవవాది విద్యానందుఁడును రాయలసభలో విజయముల గాంచిరి. చైతన్యస్వామికూడ రాయలయాస్థానమునకు వచ్చినట్లు భూదానశాసన నిదర్శనము కలదు. మాధ్వగురువు శ్రీవ్యాసరాయలీకాలము వాఁడే. కన్నడవాఙ్మయమున ప్రసిద్ధుఁడైన తిమ్మణ్ణ యనుకవీశ్వరుఁడు కుమారవ్యాసుని భారతమును శాంత్యాదిపర్వములను రచించి పూరించి రాయల కంకితమొనర్చెను. చాటు విఠలనాథుఁడు కూడ ఈకాలమువాఁడే.

రాయలు తమిళమునుకూడ ఆదరించెను. కుమారసరస్వతి యనుకవి రాయల గజపతికుమారీపరిణయమును వర్ణించెను. వెల్లాళకవి హరిహరదాసుఁడు 'ఇరుసమయవిళక్కం' అను మతగ్రంథమును రచించెను. ఖండేలపురుషర్ జ్ఞానప్రకాశర్ అను శైవవైఖుంటికుఁడును, 'మంజరిప్పా' రచయితయు, తిరుకాళత్తి తత్త్వప్రకాశర్ అను వాఁడును రాయలచే పోషింపఁబడినవారే.



Sri Krishnadeva Raya

(Stone image in a niche on the North Gopuram at Chidambaram)

—By courtesy of The Archaeological Survey of India, Madras.

రాయలు తనదిగ్విజయానంతరము (క్రీ.శ. 1520 లో) భువనవిజయమను భవనమును నిర్మించి అందు తనకవులతో కవితాగోష్ఠులు చేయువాఁడు. దీనినే ముక్కుతిమ్మన ఇట్లు చెప్పియున్నాఁడు. (పారిజా. గ్రంథాంతము.)

"భువనవిజయాఖ్య సంసన్నవరత్న విభాప్రభాత నలినాప్త, రమా
ధవ చరణకమల సేవాప్రవణమతీ, వీరభద్ర పర్వతవజ్రీ."

ఇందు అష్టదిగ్గజముల కొక్కొక స్థానముండెడిదనియు కందుకూరి రుద్రకవికి ఈశాన్యస్థాన మొసఁగఁ బడినదనియు చెప్పుదురు. ఈభువనవిజయ మొక్క కవిత్వ పాండిత్యాదులకు మాత్రమేగాక కళలకుగూడ నిలయమైయుండెను. సంగీతనృత్యములకు రాయలు ఎంతో దోహద మిచ్చెను. రాయల సంగీతపిపాసను ఎఱిఁగి పోర్చుగీసువర్తకులు అతనికి తమదేశపు వాద్యములను కానుక యిచ్చిరఁట, అతఁడు చాల సంతోషించెనఁట. ఆకాలపు నాట్యములలో కోలాటము చాల విశేషముగా నుండెడిది. ఆదేచిత్రములందును కనఁబడుచున్నది. రాయలే 'నృత్తమత్తల్లిహల్లీసక' యని ప్రయోగించినాఁడు. హల్లీసకమనకోలాటము. వీథి నాటకములుకూడ నుండెడివి. తర్వాత తంజావూరిలో విరివిగా నాడఁబడుచుండిన యక్షగానములు ఈనాఁడు పైకివచ్చుచుండినవి. తాయికొండ నాటకమనుదానిని ఆడినందులకు చేగయ్యకొమారుఁడు నట్టువనాగయ్యకు రాయలిచ్చిన సన్మానశాసనము దొరకియున్నది. క్రీ.శ. 1514. పోతవరపు నట్టువతిమ్మయ్యకూతురు ఒక పాత్రియఁట. గంగావతారమనఁబడు మఱియొక నాటకముకూడ నాడినట్లు తెలియుచున్నది. నాటకశాలలు ప్రత్యేకముగా నుండెనని ప్రబంధములవలనఁ దెలియుచున్నది. ఈనాటకములేగాక ఆనాఁడు సంస్కృతనాటకములనుకూడ ఎక్కువగా నాడుచుండిరి. రాయలే జాంబవతీపరిణయనాటక కర్తగదా. ఈ నాటకములాడు సంగీతసంఘములకు మేళములని పేరు, భాగవతమేళములని. వీనిని వసంతోత్సవ బ్రహ్మోత్సవాదికాలములలో నాడుచుండిరి. సూత్రధార నాందీ ప్రస్తావనలు కనఁబడుచున్నవి. జనసామాన్యముకొఱకేగాక, ప్రభువుల రాణివాసములకొఱకు మీఁద అంతఃపురప్రాంగణములలోకూడ నాడువారఁట. ఘోషాస్త్రీలు చూచుటకు ప్రత్యేకస్థలము లుండెడివి. ఇవిగాక బొమ్మలాటలని యుండెడివి. బొమ్మలాటవిరూపాక్షయ్య కొమారుఁడు బొమ్మలాటకాశయ్య రాయలవారికి చాల ఆప్తుఁడు. త్రాళ్లతో బొమ్మల నాడించుచుండ నొక పాఠకుఁడు పాడుచుండ ప్రసంగియొకఁడు కథచెప్పుచుండును. ఇవిగాక రాయలపోషణ నందిన దొమ్మరవారు విప్రవినోదులు మొదలగువా రెందఱో.

రాయలు స్వయము చదరంగమాడుటలో నేర్పరియఁట. బొడ్డుచెర్ల తిమ్మనయొక్క చదరంగపు నేర్పునకు మెచ్చి రాయ లాతనికి కొప్పోలు అగ్రహార మిచ్చెను. ఈ తిమ్మన్నకవీశ్వరుఁడుకూడ నఁట. చదరంగముకన్న పాచికలాడుట సామాన్యజనులలో ఎక్కువ.

రాయలు సంగీతసాహిత్యాది వినోదములనేగాక శిల్పము నెక్కుడుగా పోషించెను. భువనవిజయమేగాక కళింగవిజయానంతరము రాయలు ఎన్నో దేవాలయములను ఉద్ధరించెను, ఎన్నిఁటికో గోపురములు కట్టించెను; తన తల్లియైన నాగలాదేవిపేరిట బ్రహ్మాండమైన నగరమునే నిర్మించెను. చంద్రగిరి పెనుగొండ మొదలయిన స్థలములలో ప్రాసాదములు కట్టించెను. మంటపములకు లెక్కయేలేదు. రాయలు అంతఃపురమునకై నిర్మించిన హజార రామస్వామిదేవాలయమును విఠలస్వామియాలయమును విజయనగర శిల్పకళాఖండములు. రాజ్యమునకు వచ్చినవెంటనే రాయలు హంపీ

[illegible] స్వామి గారి [illegible] క్రీ.శ. 1818 లో [illegible] [illegible] గ్రంథము [illegible]. [illegible] [illegible]. చిదంబరము, [illegible] [illegible] రాయగోపురము.

చిత్రలేఖనమునకు ఎంతో [illegible]. [illegible] [illegible] నుండి కథలను [illegible] ఇందులోను చిత్రించినారు. ఇవి [illegible], చరిత్ర [illegible]. సకల [illegible] విజయనగర [illegible] చరిత్ర గ్రంథములలో [illegible] చర్చింపబడుచున్నవి. ఇవన్నియు [illegible] [illegible] [illegible] రాయల [illegible] [illegible] ఎంతో గ్రంథ [illegible].

౧౨ ఆముక్తమాల్యదా హృదయము

'ప్రయోజనమనుద్దిశ్య నమన్దోఽపి ప్రవర్తతే' అని పెద్దలసూక్తి. అట్టిచో రాయలవంటి చక్రవర్తి ఆముక్తమాల్యదా ప్రబంధమును నిర్మించుటలో గొప్ప ప్రయోజనమునే ఉద్దేశించియుండును. మనుచరిత్ర వ్రాయుమని పెద్దన్నను కోరినప్పుడు రాయలవాక్యము లివి—

"సప్తసంతానములలోఁ ప్రశస్తి గాంచి, ఖిలముగాకుండునది ధాత్రిఁ గృతియ కాన
గృతి రచింపుము మాకు శిరీషకుసుమ, పేశల సుధామయోక్తుల పెద్దనార్య."

రాయలు యశఃకాముఁడు. తర్వాత వ్యవహారబోధ, శిష్టరక్షణ, సద్యఃపరనిర్వృతి—ఇవి వలసినవే. హిందూ [illegible] హిందువులను మ్లేచ్ఛులనుండి రక్షించిన చక్రవర్తి పరమభాగవతశిఖామణి యైనాఁడు. అయినతోఁగూడ ఆయన 'హితుఁడు, చతురకవితాశక్తి, అతులపురాణేతిహాస కథార్థ [illegible]' అనిపించుకొని పెద్దనయు వైష్ణవుఁడై నాఁడు. ఇరువురును 'కరుణాకర వేంకటవిభు చరణస్మరణ ప్రసంగపంగతమతు' లైనారు. [illegible] ఆ శ్రీరంగము [illegible] చేసినారు. ఇంతటిభక్తునికి భగవంతుఁడే అనుగ్రహించి ప్రబంధమును రచింపుమని కోరెను. తన భక్తి [illegible] రాయలు ఈ గ్రంథకరండములో నిక్షేపింపఁ దలంచినాఁడు. అందు [illegible] ప్రబంధ [illegible] సాధన మైనది. [illegible] సకలవిషయ [illegible] పూర్వకముగా నీతి నుపదేశించుట రాయనకు తోడ్పడినది. [illegible] [illegible] [illegible].

"[illegible] ప్రభు [illegible], [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]."

[illegible] [illegible] ప్రభు [illegible] [illegible]

[illegible] శ్రీ I. V. [illegible] 1918 [illegible]
[illegible] గ్రంథ [illegible]

[illegible] నాకుఁ జాటకట్టాచున్నది...(అని యామునాచార్యుల [illegible] చూచి) ఇట్లు కొంచెము ఛేద [illegible] పాంథాగమ - [illegible] ఈ ఖని [illegible] పద్యములందుఁ [illegible] [illegible] [illegible] గ్ర[illegible] [illegible] వరివర్తన [illegible] గ్ర[illegible] శ్రీ రాయలవారు సంక్షిప్తముగా [illegible] [illegible] గ్ర[illegible] [illegible] యాచరించి, [illegible] [illegible] [illegible], పై చెప్పిన [illegible] ఈ నీతిని వ్రాసెను [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] [illegible]...."

రాయల యామునాచార్య[illegible] [illegible] [illegible] రాజనీతిలో [illegible] [illegible] [illegible] [illegible] ప్రభువు [illegible] [illegible] [illegible] చాటినాఁడు. ఇవిలో ఒక [illegible] విశదమై యున్నది. రాయలు విశేషముగా పోర్చుగీసువారికడనుండి గుఱ్ఱములు కొనుచుండెనని గుఱ్ఱములను గురించి ఆయన వ్రాసినదానిచే విశదము. 'కర్పూరాపు [illegible] మతంగజంబులు ...[illegible] పెంచి [illegible]' (4-246) 'సింధుర[illegible]శ్వముఖ్యముల్ చేర్చు దొలదీవి వణి జుల [illegible] ప్రోఁగొలుపుఁ దేశంబు పెలమేలుగలుగఁ బ్రాఁతవారిగాఁ జేయు నరిజవి చేరకుండ' (4-258) ద్వీపాంతరములనుండి తెచ్చు వర్తకులగుఱ్ఱములను పూర్తిగా, ఒక్కటికూడ శత్రువులకు చేరనీయక రాయలు కొనువాఁడుగదా. 262 వ పద్యములో "గజహయముల పెలకు మేఁతకు, బంట్లజీతమునకు......అగునట్టి ధనవ్యయమును వృథావ్యయముగ తలంపఁగూడదు. ఆ వ్యయమును ధారాళముగా చేయవలెనిదే." అశ్వవ్యాదయము రాయలకు తెలిసినంత చక్కఁగా ఇతరులు ఎట్లు తెలియును? అనుగతిని 'పూఁచినమాపులకా' అనుపద్యమున చక్కఁగా తెలిపినాఁడు. గుఱ్ఱములు వచ్చి పోయిన యజమానునికి కీడు కలుగునఁట. అట్టివానిని అమ్మివేయవలెయునఁట. కాని సైతము అనుకూలముగానున్న అట్టిగుఱ్ఱములతో వె శత్రువులకు [illegible] (5-120) ఇంత సూక్ష్మపరిశీలనము అశ్వానుభవమేగదా; రాయలకు 'తింగణా' యను పొట్టిగుఱ్ఱములమీఁదకూడ మక్కువ - తొక్కుడు. 'సంక[illegible] రాయి [illegible] తింగణాపు.' ఇవి టాంక్వేన్ దేశమునుండి తెప్పించెడి. (వా. వ్యాఖ్య. 4-31)

ఈ వ్యాఖ్యయొక్క పీఠికలో గ్రంథకర్తయును గ్రంథకాలమును అనుభాగములో రాయలు శ్రీ యాముక్తమాల్యద నెందులకు వ్రాసెనో విశదముగా తెలుపఁబడియున్నది. 'ధర్మ[illegible] గ్రంథము [illegible] భక్తి ప్రధానము గాని [illegible] ప్రధానముగాదు' అని బోధించుటకే [illegible] కథతో సంబంధము లేని యామున[illegible] చెప్పించుచున్నది. ఇంకను బుద్ధిపూర్వకముగా రాయలు ఎన్నోమార్పులు కూర్పులును చేసియున్నాఁడు. కాని వ్యాఖ్యానము పీఠికవలననే తెలియఁగలదు. ఇచట మరల వ్రాయుట యనవసరము. విష్ణుచిత్త ప్రశస్తియే యా గ్రంథముయొక్క ప్రధానోద్దేశము గాన కాలక్రమమును రాయల [illegible] తెలియుటకు కొంత చరిత్రమును మూలగ్రంథముల నుండి గ్రహించుట యుక్తము. చివరిదినములలో రాజ్యరక్షణకై రాయలవ్యాదయావేదన యొట్టిదో ఆయన చేసిన యేర్పాటులచే తెలియునట్లుగా భావి ప్రభువులకు రాజ్యరక్షణవిధానమును బోధించు టకు ఈ గ్రంథము [illegible] రాయలు నిరంతరము [illegible] నిమగ్నుఁడై యుండి [illegible] [illegible] వ్రాయుచున్నది.

౧౩ రాయల చరమదశ

ఆముక్తమాల్యదారచన సర్వదిగ్విజయానంతరమే పూర్తియైనది. కాని తిరుపతికి రాయలు పోయి దానిని దేవునికి సమర్పించినట్లు శాసనముగాని మఱి యే చారిత్రక ప్రమాణముగాని దొరక లేదు. బహుశః అచటికిపోవులోపలనే గతించెనేమో. నాఁటికి కలుబరిగ దండయాత్రాదు లన్నియు నైనవి. మనుచరిత్ర పారిజాతాపహరణాదుల నంకిత మందినట్లు ఆముక్త మునలేదు. అందులోవచ్చుట కవకాశముకూడ లేదేమో. కాని యింతలో తనవెనుక రాజ్య మేమగునో యను చింత రాయలను వేధించినట్లున్నది. క్రీ. శ. 1521-22 తర్వాతివిషయము లివి. యుద్ధములయం దును సామ్రాజ్యవిస్తరమందును విరామములేక పదిపంద్రెండేండ్లు గడచినవి. కుమారుఁడు కలుగలే దనుచింత యుండినది. క్రీ. శ. 1517-18 లో రాయలకు కుమారుఁడు కలుగుటకొఱకు కొంత మరసయ్య దానాదులు చేసియున్నాఁడు. ఆ మఱుసటిసంవత్సరము తిరుమలదేవి తనపుత్త్రుని మేలును గోరి దానములు చేసియున్నది. తర్వాత బాలునియభివృద్ధియు దిగ్విజయసమాప్తియు క్రీ.శ. 1524 ప్రాంతమున నైనట్లున్నవి. ఆదిల్ఖానుఁడు పూర్తిగా పరాజితుఁడైనాఁడు. రాయలు తనకుమారునికి పట్టాభిషేకముచేసి ముద్దుముచ్చటలు చూడఁదలఁచినాఁడు. అట్లే కుమారునికి రాజ్యమిచ్చి, తాను మంత్రియై, తనకు తిమ్మరసును మంత్రినిజేసికొని కార్యనిర్వహణ మారంభించెను. ఇందుల కనుగుణముగా తిరుమలరాయల శాసనములు ఈకాలమువి గలవు. దీని ననుసరించియే కాఁబోలు రాయలు తారణవత్సరము (క్రీ. శ. 1524) గతించెనని 'బోరనయాచకప్రతతి' పద్యము నెవరో కల్పించిరి. తిరుమలదేవరాయల రాజ్యాభిషేకోత్సవములు ఎనిమిదినెలలకాలము వైభవముగా జరిగినవఁట. ఈ మధ్యకాలమున నాబాలుఁడు వ్యాధిగ్రస్తుఁడై అచిరకాలమున మరణించెను. రాయలకు కుమారునిమరణ మొక పిడుగుదెబ్బవలె తగిలినట్లున్నది. ఆదుఃఖమున నాతఁడుండ బాలు నికి తిమ్మరుసుకుమారుఁడే విషప్రయోగము చేయించినాఁడని యొకచాడీ యెవరో చెప్పిరి. ఆగ్రహ పరవశుఁడై రాయలు తిమ్మరసును, అతనితమ్ముని గోవింద దండనాయకుని, కుమారుని తిమ్మయ దండ నాయకుని చెఱఁబెట్టెను. వారిబంధువులకును ఇదేగతి యాయెను.

మూఁడేండ్లతర్వాత అప్పాజీకుమారుఁడు తప్పించుకొని తిరుగఁబడుటయు, రాయ లాతని పట్టించి తెప్పించి అప్పాజీతోకూడ వారికండ్లు తీయించుటయు నను కథలుగలవు. కాని తిమ్మరసు తర్వాత బ్రతికియుండినట్లు శాసనములు గలవు. రాయలకు చివరిదినములలో అశాంతి యేర్పడినది వాస్తవము. వారసుపోయినాఁడు, మంత్రి యిట్లయినాఁడు. రాజ్యమునకు అల్లుఁడును దాయాదులును పోరాడుదురని యెఱిఁగి, అప్పాజిని విడిపించి, తమ్ముని అచ్యుతరాయలను చంద్రగిరి బందినుండి విడుదలచేసి, తనవెనుక నాతఁడే చక్రవర్తియని చాటెను. ఇంతలో ఆదిల్ఖానుఁడు మఱల ఎత్తి వచ్చెను, కాని రాయలు బయలుదేఱి వచ్చుటచూచి పాఱిపోయెను. అతర్వాత కొద్దికాలమునకే జబ్బుపడి రాయలు వృద్ధాప్యముననే మరణించెను. క్రీ. శ. 1529 అక్టోబరు 27 అఖరుతారీఖు. ఆముక్తమాల్యదతో తిరుమలకుపోకయే గతించెను గాఁబోలు. పెద్దనార్యుఁడుమాత్రము 'జీవ చ్ఛవుండగా' బ్రతికియుండెను.

[illegible]-10-[illegible] మదరాసు
మకరాము—1

శాస్త్రిరుమాఁడు
వేదము వేంకటరాయశాస్త్రి

పీఠిక

[ఆముక్తమాల్యద - సంజీవనీవ్యాఖ్య.]

గ్రంథ గుణములు

ఇందు మూఁడవ యాశ్వాస మంతటను విశిష్టాద్వైతసిద్ధాంతసారము, మాలదాసరి యొక్క చిత్తశుద్ధి, స్థిరభక్తి, జ్ఞానమహిమ, జ్ఞానబోధనము, అతఁడు అనుగ్రహించిన మాత్రాన బ్రహ్మరక్షస్సునకు వైష్ణవోత్తమత్వము కలుగుట, గోదాదేవియొక్క భక్తితోఁగూడిన శృంగారమును వర్ణితములు. ఈ కబ్బమున లోకానుభవము సమగ్రము, ఉపాదేయమే నిబద్ధము, ఎటనుం బ్రల్లదము లేదు. పేలవము గాదు, పాండిత్య మపారము, అద్వితీయము:—ఔపనిషదవిద్య కరతలామలకము—క. వాదపహతపాప్మా 3(12), సీ. జగదుద్ధతికిని 3(8).—భగవదనుగ్రహమునకు భక్తి ప్రధానము గాని, జాతి ప్రధానము గాదు, అని మాలదాసరికథవలని బోధ. ఇందు మర్త్యకోటి కెల్ల తారక మగు శ్రీవిష్ణుధ్యానప్రకారము 'శరదిందు' 3 (86) ఇత్యాది చేత నుపదిష్ట మయినది.

రాజనీతి:—శా. ''విల్లుం దాను' 4(228); క. 'ఆపాలుఁ గూటనే' 4 (224); తే. 'అటవిక శల్యకలన' 4(225); 'ఆజ్ఞ వలయు' 4(206); తే. 'రాష్ట్ర మెరియింపు' 4(267).

కృష్ణరాయని (ఆము. 4-267) యీ యనుశాసనమును మీఱినందున ఇతని యల్లుఁడు రామరాజు, తాను రణ నిహతుఁడై హిందూరాజ్యమును కలిలో నస్తమింపఁ జేసినాఁడు. అదియే యిప్పుడు విజయనగర సామ్రాజ్యాస్తమయ నాటకముగా *నాడఁబడుచున్నది. రాజనీతి అనుభవసిద్ధము, శాంతి పర్వాద్యుపదేశానుసారి, అతినిపుణము, అందులో విప్రముఖ్యత యుపదిష్టము.

విప్రముఖ్యత.—తే. 'బ్రహ్మోత్తరంబు...ద్విజాన్యుఁ డల్కాక' 4(205); క. 'దుర్గములా ప్తద్విజవర' 4(217), చ. 'ధరణిపుఁ డెందు...' 4(255); ఇతరులు (క్షత్త్రియాదులు) తిరుగఁబడుదురు, విప్రులు విశ్వసనీయులు ప్రభుహితులు అని భావము. అయినను, అయోగ్యుఁడైన బ్రాహ్మణునిఁ జేర్పరాదని అటనే కలదు; క. 'తక్కుము మిగుల' 4(210). ఔచిత్య మంతటనుం బోషింపఁబడినది. (ఉత్ప్రేక్షయందు నైషధానర్ఘరాఘవోత్తరహరి వంశాదులతో ఇది తులఁదూఁగును.—చూ. 'స్వరుఖరతా' 4(104) 'అయికవ మన్న' 5(83). పాదపూరణార్థమయిన పెంపక మెందును లేదు. (స్వభావోక్తియందు అద్వితీయము.) ఈకవికి విశిష్టాద్వైతవాఙ్మయము నాలుక న్నెలకొని యున్నది. సంగీత - తర్క - తంత్ర - జ్యోతిష - ధర్మశాస్త్ర స్పర్శ - కలదు. కర్మార - కళాద - కర్మ పరిశీలనమును - స్వప్నశాస్త్రపరిజ్ఞానమును గలవు.

ఇందు కల్పితము లైన నూతన కథన ఫక్కికలకు ఇదియే పరమావధి:—'ఖనటత్' 1(3), 'స్యందనస్థిత' 4(27), 'చనిక్షాంచెఁ' 7(27), 'శాంచెఁ' 6(15), 'అద్ధావాక్' 4(6), 'మరుదూఘ' 5(118).

---

*ఇట్టినాటకము లాడరాదని శాస్త్రిగారి యభిప్రాయము. చూ. ఆంధ్రగ్రంథవిమర్శన ప్రకారశేశము పు. 20; భారతాభారతరూపకమర్యాదలు పు. 42. ఆంధ్రసాహిత్యపరిషత్తు 1919 అధ్యక్షోపన్యాసము. ఇందే టీక ఆ. 4. ప. 267 చూడుడు.

తెలుఁగున ఇంతకన్న ప్రౌఢ మయిన ప్రబంధము వేఱు లేదు: — 'కాకోదరాహితుఁ', 'ఘూక పరిషత్వ', 'గురుగు', 'మణియష్టి', 'కదళి దివిధియించె'.

ఇమిడికలను బిగువులను ఆంధ్రవాఙ్మయములో నిది అగ్రగణ్యము:—'తునియలు', 'బిల్లంబాసము'. 'ఒకటికి'.

'వర్షార్థ మష్టౌ ప్రయతేత మాసాన్, | నిశార్థ మర్థం దివసే యతేత,
వార్ధక్య హేతో ర్వయసా నవేన, | పరత్ర హేతో రిహ జన్మనా చ.'

అను శ్లోకమునకు - 'వినిరొ వెలల్' 2(76) అను నిందలి చంపకము. దానికి_

సీ. రాత్రుల కొనరు నర్థము లెన్ని యన్నియు | ఘటియింపవలయుఁ బగళ్ల యంద,
వానకాలమునకు వలసిన యవి యెల్ల | నార్జింపవలయు మాసాష్టకమున,
నపర వయోరోగ్య మగువస్తుజాలంబు | సాధింపవలయును జవ్వనమునఁ,
బరలోకమునకు సంపాద్య మెయ్యది యది | గడియింపవలయు నీ యొడలియంద,
తే. యని ధరిత్రీసురోత్తముఁ డఖిలశాస్త్ర | సార మగునీతిఁ దనకు విస్పష్టముగను
దెలుపుటయు విని యా జగతీతలేంద్రుఁ | డింతయును దప్ప దని మెచ్చి యింటి కరిగె.

(411). అను పరమయోగివిలాస పద్యము సమార్థకము.

షష్ఠ్యంతములును ఆశ్వాసాంతపద్యములును* సాటిలేనివి. పెద్దనగారు మనువును ముందు రచించి అనంతరము అందలి రాయవంశావళిని రచించిరనియు, ఆముక్తము ఆయన కవనములో మనుసంభవరాయవంశము అనెడి మొదటి రెండు మెట్లపై మూఁడవమెట్టుగా ఇమిడికను సాధించిన దనియు కొందఱు తలంతురు.

(ఋతువర్ణనకు ఈకబ్బము ప్రథమగణ్యము.)

ఆంధ్ర కవన విద్యా మునిత్రయమును తచ్ఛిష్యవర్గములో సాటికి దించుట తగవు గాదు. పీఠసమగుణముగా ఇతిహాస పురాణ వాఙ్మయము ప్రబంధవాఙ్మయము అని ఒకసాటిభేదము నంగీకరింతము. పురాణములును గొన్ని ప్రబంధఫక్కికం బొరసి పెగడుచున్నవి.—ఆముక్తకవి 'అలికంబున యతీని దాఁచినట్టి సర్వజ్ఞునిం' బ్రతిభానమం దేమి శబ్దధోరణియం దేమి పోలినవాఁడు. అట్లే కవితరుఁ డయిన శృంగారనైషధ నిర్మాతతోను పరితూఁగఁ గలవాఁడు. అల్లికబిల్లికలలో అల్లసాని పెద్దనగారికన్నను పూర్వోక్తగుణంబులందు న్యూనుఁడు గాఁడు. శ్లేషను నవనీత మంజులముగా నాస్వాద్యముం గావించిన యద్భుత సాహిత్యనిధి యగు రామరాజభూషణునకన్న, ఆ గుణంబులో నధికుఁడే. మఱి, ముక్కుతిమ్మనార్యుని పలుకుల ముద్దును, చేమకూర పాకరుచులను, పాండురంగ విజయుని దిట్టతనమును ఒరులకు రావు. కావున వారితో పోటీ వలదు. ఈ చెప్పిన ప్రతిభావ ప్రభావమును ఇందలి ఋతువర్ణనలయందును, స్వభావవర్ణనములోను, గోదాదేవి వర్ణనలోను గనవచ్చును. పెద్దనగారి 'పవమానఖండపచస్తవము' వలె అల్లఁబోయి సింగరార్యుఁడు [illegible]డీయములో తెల్లఁబోయినాఁడు. ముక్కుతిమ్మన్నగారి 'పర్ణపర్ణద్రుమ'మువలె నల్లఁబోయి కారాకాంకములో కేవలము వేంకటపతి చదికిలంబడినాఁడు. ఈ యాముక్తకవి, పురుషవతంసు [illegible] [illegible] ప్రాల్పక నారాయణుని పాదములలో వ్రాల్చినాఁడు.—

మఱి, [illegible] వర్ణనములందు ఈ గ్రంథము ప్రాతిథ దృష్ట్యా గోచరములైన [illegible] కొన్ని గురుతుగా నున్నవి.

* [illegible]శ్వాసాంతపద్యములు [illegible]చున్నవి.

గ్రంథదోషములు

[ఇందు లక్షణ విరోధములు కలవని కొందఱు అందురు; కాని, లేవని నామతము. దాని చర్చ ముందున్నది.]

ప్రసక్తంబు డిందుపడి అప్రసక్తము మెండుకొన్నదనియు, ఆక్షేపము కలదు. పెరియాళ్వారు, యామునాచార్యులు, ఋతువర్ణనవిస్తరము, రాజనీతి, ఇంచుక గోద, మాల, రాకాసి, ఇంచుకగోద, అని వర్ణనములు.

రెండుమూఁడు మాఱులు రెడ్లనుగూర్చి హేళనము గలదు. పేద అని, లుబ్ధు అని, విలాసరిక్తు అని,— 'గురుగుం జెంచలి'; దానివెంబడినే నృపుల వర్ణన— 'మణియష్టిఁ గేలి బర్హిణ' 4(185); ఇది కృష్ణరాయని నిజవృత్తము గా నోపు. వ. 'ఇన్నడవడిం బ్రభిన్నకటం బగు వేదండంబునుం బోలె, మదాంధుండై యల్పవిద్యాలబ్ధి, విడువ ముడువ వేసరని మీసంబుగల రెడ్డియుం బోలె, నచ్చరువై పరబ్రహ్మం బై పెద్దలం జెనకి.'— 'వసతు ల్వెల్వడి' 4 (138) అను పద్యము సైతము రెడ్లహేళనమే యని కొందఱు పలికిరి గాని నాకు అట్లు స్ఫురింపలేదు, కేవలము సేద్యగాండ్రవృత్తము చమత్కారముగా వర్ణింపఁబడినదని నాతలంపు. 'మణియష్టి' త్యాది సీసమందు వ్యతిరేకస్ఫూర్తిచే రెడ్లహేళనము సూచితము.—

మణియష్టి×[మంచపుఁగోడు]; బర్హిణ×క్రేపుల్; వడ్డసుధ వీను లోలాడ×మెయిఁ జాక; ప్రాద్దిక్కు మేలుకాంచి; అంగమర్దన×లేదు; చిరోష్ణమజ్జనము×లేదు; మిసిమి దువ్వలువ - బన్నసరంబు - మొంగలిజేకులు (రాజాలవర్షాచర్య); కొలువోసంగి×మంచ మెక్కి; జాంగలామిషము×గురుగు - చెంచలి - తుమ్మి - లేఁతయగిసాకు [పా. లేఁ దగిరసాకు] - చింత చిగురు [అన్నియు నొకచే కూర?] శాల్యన్నము×కుట్టారిగ; అధిక హైయంగవీనము×నూనియలు; ఆరగించి×మెక్కి [ఓగిరము లనుట హేళనము]; సాగరువాసంతి×మేకెరువుం గుంపటి [వాసంతి×కుంపటి]; వెలుగ×[పొగయు], మృగమదము...తములంపుటిరులు×లేదు; సౌధ×[క్రేపులం జెప్పినందున మేడ గాదని తెలియుచున్నది.]; అవరోధములతోడ నగిరి×కొమల్ పాలము వోఁజ; అచిరరుగంకు నతద్యృక్×పాలములో [పిడుగులలో]; తోడఁజ×పోఁజ; నృపులు (క్షత్త్రియులు)×ప్రభుత్వెకాప్తి రెడ్లు; 'కొల్లింటిపై గూయు' అని పఠించిన కవికి తనివి తీఱును గావలయు. రాయఁడు పరకీయ గుణగ్రాహి తన ప్రజలుగా నేని తనచే పరాజితులుగా నేని యున్న రెడ్డిప్రభువులను ఇట్లు దిగఁబలికి యుండునా? తత్ప్రీతి కలుగునని యెంచిన యన్యకవియే ఈపద్యములను అల్లియుండునని కొందఱు తలంతురు.

ఇట్లు రెడ్లనుంబోలె మరుకింకరులఁ బెద్దలం గూడ సుకుమారముగానే ఈకవి హేళనము చేసియున్నాఁడు.— 'పదుక దురుఁడు వెడవెడగా యార్వ నొగిలి రజ్జడిని గృహులు' 4(127).

"శరవిధుల మాఘ్యములు దీజై మరున కట్టి। యనరున జయింతు మని కదా యద్దివాళిఁ
స్ఫూరతిథిఁ గృష్ణరజనిఁ దద్వైరిఁ గనియుఁ। బెద్ద లిపురాకుఁబట్టిన పెట్టు వడిరి. 5(111)

ఇట్లు పెద్దలంగూడ డెల్లకొట్టుట హేళనపరతచేతం గా దనియు, చమత్కారముగా లోకవృత్తముం దెలుపుట కనియుఁ, దలంప నగు.

ఆనుషంగిక కథలలో కాలక్రమము వ్యత్యస్తము;— పెరియాళ్వారికంటె యామునాచార్యులు పూర్వు లనుట. ఇందు విష్ణుచిత్తుఁడు అత్యుక్తి పరనిందాపరుఁడు - అని యాక్షేపి;

తండ్రి సర్వశక్తిని తన్ను మాని హీనులను సేవించుచున్న కుమారులను తనయుత్కర్షయు ఆ యీురుల యపకర్షయుం జెప్పి త్రిప్పనిచో దారికి వత్తురా? అని సమాధానము. మనుచరిత్రలో శివస్తుతిచేసిన పెద్దనగారు తన వైష్ణవగురువును శఠకోపయతిని నుతించిరి. ఇందు కవి వీరవైష్ణవుం డయ్యుం గురువందనము సేయలేదు.

విషయభోగపరాయణుం డైన రాజు – 'వినియె నెలల్ చతుర్వ్యయిని' ఇత్యాది పద్యమును విన్నమాత్రాన వైరాగ్యము నొంది పరతత్త్వాభిముఖుం డగుట యసంభవము – అని యొక యాక్షేపము. ఇట్టిది అరుదుగాని అసంభవము గాదు. ఇది పూర్వసూరులు చెప్పిన కథకు అనువాదమే కాని ఈ యాంధ్రకవి కల్పించినది కాదు. పూర్వజన్మపుణ్యపరిపాకవశంబున అట్లు ఉన్నట్టే ఉండి మనుజానికి బుద్ధి మాఱి పుణ్యానుభవ జ్ఞానోదయంబులు కలుగు నని మనశాస్త్రములును బోధించుచున్నవి. ఈ యుదాహరణముల నరయుండు:—నక్షత్రవర్మ యను క్షత్త్రియుండు దొంగయై లుబ్ధుం డై కొల్లంగా డై విదేహపురిలో విష్ణ్వాలయమునకు దొంగిలించుటకు పోయి, అచట హరిపూజారతుని విప్రుని ఉదంకనాముని చంప నుద్యమించి, తద్వాక్యముచేత విరక్తుం డై, పశ్చాత్తప్తుం డై, దివంబుం బొందె నని - శేషధర్మము. — వాల్మీకికథయు నిట్టిదే. తిరుమంగమన్నాను భగవంతుని కొల్లగొట్టి వెంటనే తదుపదేశముచే జ్ఞాని యాయెను. అతండే ౧౨-వ సూరి (అనంగా ఆళ్వారు).

"యస్మా చ్చ యేన చ యథా చ యదా చ య చ్చ
యావ చ్చ యత్ర చ కృతాకృత మాత్మకర్మ
తస్మా చ్చ తేన చ తథా చ తదా చ త చ్చ
తావ చ్చ తత్ర చ విధాతృ వశా దుపైతి."

అని పెద్దల సిద్ధాంతము. అదియే పై యాక్షేపమునకు సమాధానము.

ఇందు ప్రసక్తము డింపై యప్రసక్తము మెం డైన దన్నమాట ఒప్పుకోవలసినదే. ఈతీరు మనువునందును గలదు. సంస్కృతములో కావ్యతల్లజమైన శిశుపాలవధమందును మిక్కుటము. అయినను, 'నానృషిః కురుతే కావ్య' మ్మని యున్నది. మఱి, ఋషులు ఉపదేశహీనముగా కావ్యము సేయరు.—

"కావ్యం యశసేఽర్థకృతే। వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే। కాన్తాసమ్మితత యోపదేశయుజే." కా. ప్ర.

అని అలంకారికసమయమందును ఉపదేశమే అంతమున సర్వోత్కృష్టముగాం జెప్పంబడినది. కావున కవి ఉపదిష్టవ్యతమంబు లగుకతంబున భక్తిపారవశ్యంబున విష్ణుచిత్త యామున వైశికగానలంపటుల కతలం గూర్చినాండు. వ్యవహారబోధకై రాజనీతిని, సద్యఃపరనిర్వృతికై ఋతువులను, అశివక్షతికై యమ్మవారిచరితమును, ఉపదేశముకై ఆ పూర్వోక్తములతోడి హరిస్వరూపమును, వర్ణించినాండు. మఱియు నిటం బ్రతిపాద్యమానమయిన విశిష్టాద్వైతమతము ఉత్క[illegible]వ విష్ణుచిత్తులవారుమాత్రమే కల్పించుకొన్నట్టిది కాదు. ఇది అనాది సూరి పరంపరా [illegible]యాగతము అని హెచ్చరిక సేంతచేత దాని పరమ సిద్ధాంతత్వమును నిరూఢము గా[illegible] మహాకవి ప్రకృతు లైన విష్ణుచిత్తులవారి పావన చరిత్రము మాత్రమే గాక శ్రీ[illegible]ర్య యామునమునుల కావ్యచరిత్రమును గూడ విస్తరించినాండు. సంత్ర

దాయమునకు క్రమము తప్పుటకై విష్ణుచిత్తయోగికన్న ఇవలివారైన యామునాచార్యులను తాయుడమకంటెం బూర్వులనుగా ప్రతిపాదించుట. మఱి, దాసరి ఎవరికి ఉపదేశించినాఁడు? అని యాక్షేప మేని, బ్రహ్మరక్షస్సునకు, అని ఉత్తరము. భూతపూర్వునిగా లక్ష్మణాఖ్యయోగీంద్రుని అతనికన్న చిరకాల పూర్వుఁడైన బ్రహ్మరాక్షసుఁడు ప్రస్తావించుచు అట్టి యేవ్యంబులు తన దివ్యజ్ఞానముచే నెఱింగిన వని చెప్పినాఁడు. యామునాచార్యకాల వ్యత్యాసమునకును ఈ దివ్య జ్ఞాన సమాధానమునే చెప్పఁదగును.

ఋతు రాజనీతి విస్తరములు అప్రసక్తంబు లన్నందులకు సమాధానము—ఆతేఁడు వైరాగ్యోత్పత్తికై విప్రపఠిత శ్లోకమును వినవలయును; అందులకై ఆవిప్రుఁడు దానిని వీథితిన్నెపై గోష్ఠిలోఁ బాడవలయును; వీథితిన్నెగోష్ఠికి వేసవి యనుకూలతరము. అట్లు వేసవివర్ణన ప్రసక్తమైనది. విద్వాంసుఁడును ధార్మికుఁడును నగు (కొత్త)దొర యేలుబడిలో సుభిక్షము తప్పదు: అందులకు సువృష్టివలయును. అట్లు వర్షాశరత్తులు ప్రసక్తించినవి. శరత్తులో జైత్రయాత్ర సార్వభౌమధర్మము. అందుకై రాజనీతి ప్రసక్తము. కథ వివాహాంతము. వివాహముకై అయోగ విప్రలంభము వలయును. అందుకై వసంతమును మించిన ఋతువు లేదు. ఇవి యెల్ల నిట్లు ప్రసక్తము లయినవి.

పాండ్యరాజు భోగినియింటికిఁబోవుట నీతిబాహ్యము, దానిని తనయింటికి రప్పించుకొనుట నీతిసమ్మతము; మూలకథలో రాత్రి రాజు నగరశోధనార్థము తిరుగుచు నొకపేటలో నొక యళిందమున నిద్రుతు నొకవిప్రుని మేల్కొలిపి ఏమేని పఠింపు మన, నతఁడు 'సెలల్బతుర్ద్వయిని' ఇత్యాద్యర్థముగలదైన "వర్షార్థ" మిత్యాదిని పఠించె ననియున్నది.—

"సంశోధనార్థం సకదాచి దేశః। పురస్య రాత్రౌ విశిఖా విహారీ
కఞ్చిద్ ద్విజం సుప్త మళిన్ద భాగే। ప్రబోధ్య కస్త్వం కి మి హేత్యవోచత్."

దీనిని ఆంధ్రకవి భోగినీసంగతికై తిరుగుటగా రచించి చెఱిచినాఁడే? యనిన - భోగలంపటునికే తత్త్వముఖ్యముం జెప్పుట అనంతర తత్త్వజిజ్ఞా సాభినివేశమునకు అనుకూలతరమని ఆంధ్రకవి యిట్లు మార్చినాఁ డనవలసియున్నది.

ధర్మసందేహ మొకటి— 5(21,22,23) పద్యములయందలి స్తనవర్ణనలచేతను 5(63) 'చన్గొండల నడుమను,' 5(63) 'చనుబ్రేకంబు' 5(63) అను పరామర్శలచేతను, ఈ పెండిలి కాలాతీత మయినదిగాఁ గానిపించుచున్నది; అది ధర్మ్యమా? యనిన - ఆపెండిలిని ఆ విల్లిపుత్తూరి స్వామియు శ్రీరంగస్వామియు స్వయముగా జరపించినారు. అందులకు అయోనిజ యయిన యా యమ్మవారికి అతిబాల్యముననే సంపూర్ణయౌవనోచిత వపుర్విజృంభణము కలిగె నని తద్దివ్యచరిత్ర మందు జెప్పఁబడియున్నది.

కవిగుణాదికము

వీరవైష్ణవుఁ డైన యేతద్గ్రంథకర్త నిజగురువును ఎచటను తడవలేదు. పూర్వోక్త విద్యల యందు నిష్ణాతుఁ డని చెప్పనేల? ఇతనికి ప్రాతిభచక్షుస్సు ప్రకృష్టము—'వీడెంపు' 1 (60), 'అంచిత' 1(61), రసజ్ఞుఁడు; మహోదాత - 'పాత్రభూతు' 4(274), వివేకి; జేత (రాయఁడేని) 'తొలఁడొల్త', 'కకరకాళ', 'గంగాస్వచ్ఛ', 'శ్రీఖండ శీతనగ మధ్యాఖండ క్షోణీమండ లాఖండల'; భోగి - 'మణిముష్టి', 'కారుణ్యాతిగ'; యోగి- 3(86) 'శ్రీవిష్ణు నీగతిఁ జింతింపవలయుఁ

కష్టయుం దగుదాగి'; తిలసంయమ్నుఁడు, అతిప్రగల్భుఁడు - 'ఒకటికి రెండుకంట...రో । యు కలియుఁ గాన వట్టియుఁగ నా జను సర్వముఁ గాన శక్యమే ।' 4(284), మహాధీరుఁడు; వ్యాకరణాంధ్రభాషా పరినిష్ఠితుఁడు; ఛందోవ్యాకరణ నదీష్ణుఁడు; గైర్వాణసాహిత్యములో ప్రథమగణ్యుఁడు; కోశజ్ఞాన సమృద్ధియు, ఉత్తమగైర్వాణాంధ్రప్రబంధ శబ్దశక్తి-శా పరిచయమును గలవాఁ డని పూర్వమున్ప్రణోపోద్ఘాతములో ప్రదర్శితమైన పట్టికాద్వయముచేఁ దెలియును. ఆరోగ్యశాస్త్రము 4(230,270); స్వప్నశాస్త్రము 5(87); ధర్మశాస్త్రము 'తస్సంయోగీచ 5(119); జ్యోతిషము 4(77,89,107), 5(98,101); రాజనీతి 4(204-85); ఉపాసనా సంప్రదాయము 5(111); భగవద్గీతా రహస్యము.—వీనియందు సంపూర్ణ ప్రజ్ఞగలవాఁడు.

పురుషసూక్తము 5 (1); బ్రాహ్మవేళ 6(3); అర్చిరాదిగతి 6 (66), ఛాందోగ్యోపనిషత్తు; శ్యాశ్యాతులు, చరు పురోడాశములు 5(81), శ్రౌతము; భాగవతము 4(120); జల్పవాదము-తర్కము 7(3); చక్రవాకములకు రాముశాపము 5 (22); ఋగ్బ్రాహ్మణమున 8 (45); కణ్వశాఖ్యము 3(50), సూతసంహిత 4(46); 'ప్రథమాం పిబతే వహ్నిః' శ్రుతి 6(81); విష్ణుపురాణము; పరమతఖండనపాటవము - 'జగదుద్గతికి' 3(8); ప్రస్థానత్రయ పరిజ్ఞానము; రత్నపరీక్ష - అంజనపటము 4(159); యోగము - 'శ్రీవిష్ణు నీగతిఁ జింతింపవలయు' 3(86).

రాయని గుణాతిశయములు. - దానము, 'పనసపండు దిగినపరిగ' 4(274); 'కావ్యనాటకాలంకార మర్మజ్ఞేన ధర్మజ్ఞేన' అని రాయకృతదాన శాసనమున తద్వర్ణనము.

రాయఁడు మెచ్చిన కవనగుణములు:— ఉత్ప్రేక్షోపమలు, జాతి; రసము, భావధ్వనివ్యంగ్యములు. రాయఁడు జ్ఞాని - 'జ్ఞానచింతామణి.' అఘదూరుఁడు - 'శ్రోత్రఘచ్ఛటలు విచ్చుగ.' మాధుర్యము - 'రసమంజరీ ముఖ్య మధురకావ్యరచన.' ఈగుణము లన్నియు ఆముక్తమున దేదీప్యమానములు.

రాయఁడు పరమ భాగవతుఁడు. 'రాయనివారికి ఇంత జ్ఞానాతిశయ మెట్లు?' అని యడుగుదురు. ఆయన అలర్క-కాకము భుజించియుండును. దాని ప్రభావము అట్టిది. అది ఆయన రొంటింగియందె సు—'ముల్లు దలకొనని' 4(195).

ఈయనకు ఆంధ్రగైర్వాణ కావ్యాదివాఙ్మయ మెల్ల జిహ్వాగ్రగతము. ఇందలి యనుబంధములలోని మహాకవిప్రియ శబ్దజాలములను, తృణతా, తెండి, మత్తల్లి, కర్కరీ, ఇత్యాదులం గనునది. సంస్కృత శబ్దశాస్త్ర పాండిత్యము అసాధారణము. శబ్దోపదేశమున నిది మనుచరిత్రకు పైది. (ఉంభవ) - ఉంభిత 1(46), 2(55) [అనుబంధమును చూ.]; (ఏధన) - ఏధిత 4(19); స్ఫాయత్ (అత్తె) 1(72), 6(15); పుణ్యరాత్ర చతుర్థ 1(11); స్నాత ప్రయాత 1(65); దవీయస్తర 3(92); దీనగ్రాహరాహాయమాణ 2(101); సుఖసంవిత్త్వబోధైక చుంచు 3(9); జనిసాహస్ర 3(70); దీవ్యత్ 3(98); దృష్యత్ 3(1); ఖిద్యత్ 5(68); సౌఖశాయనిక 4(271); గణరాత్ర జాగరణంబు 5(157); మధ్యందినపు కొండ 6(46); వైయాసికంబులు 6(66) ['వైయాసికీ'] - 'వ్యాసేన ప్రోక్తా కథా తీవ' అని వాచస్పత్య నిఘంటువు; బ్రహ్మవర్చసము 7(22).

కృష్ణ [illegible] పాతిశయములు:— దయా సత్యములు - 'తిరుమలదేవివల్లభ' - పారిజా. 2 (104); [illegible] 2 (1); "శ్రీవేంకటేశ" 3(1); దాత - 'విద్వత్కర్ణ' ము. 2(144) [illegible] 4(1); 'ఆధీశవిధు' 4(122); 'వివరణాధికు బలిలాద్యాసుల' 5(1); [illegible] పారి. 2(105) [illegible] 3(69).

—* సర్వంకష పాండిత్య స్ఫోరకములు *—

ఈ కవియొక్క సర్వంకష పాండిత్యస్ఫోరకములకు ఉదాహరణములు[ఇంచుమించుగా 600.]

I

3 పిండీకృత - కాదంబీకృత - ఇరమ్మదీకృత- దుందుభీకృత.

11 పుణ్యరాత్రి

12 ఆవతిచ్చె

13 నిండోలగంబుండి

27 (నీపాంతమున బిగువు-ఉ. ధరణీధవదత్త.)

42 ధట్టికా - హాల్య

43 ప్రవారచిత

46 ఉంభిత

53 గృహాశ్రీలం బెండ్లియాడ; సూత్రపట్టిన

55 కోరకిత

56 ఘటి (వారు పెద్దఘటములను మోయలేరు) పసుపాడి

దివ్యప్రబంధయు గాస్యల్ - (పదప్రయోజనము— ఈపద్యము పేశలము).

57 (సరళము - 59,60 61,71)

64 (వీరి - 65, 66, 67, 68.)

65 స్నాతప్రయాత - పిండీకృత.

66 ముల్బాని-('సత్యమువలనను ములుగూర్పు.' ఈ వరుసలసమాకలనము అరుదారుచున్నది.) [నాచనసోముని సర్వజ్ఞతకు ప్రమాణీకృతమయిన మట్టడివర్ణనలోని యపూర్వశబ్దములవంటివి ఇందు తామర తంపరలు.]

67 బలసిన హల్లక- 'కలమాః పాకవినమ్రాః'.

68 మల్లడిగొని - భిన్నకట - 'భేజే భిన్నకటైర్నాగైః.'

72 స్ఫాయత్కాకోళికా-శోకర [సత్యము]

73 ఉదబ్జహాలయవారిజ (= వడప్పిరుంగోవిలుడైయాన్].

కంపు-[మను. కాశీ.]-కావత్రయి.

74 (తకారము తదభ్యాస - గమి ఉలియాస -అని యన్వయము. చదురంగపుఱెత్తుగా నున్నది.)

75 ఎండుగల్ [రాయనికి ఈశబ్దము తెలియదా?] - పేఁపగింపలు.

79 (శయ్య సుఖముగా నున్నది.)

82 చట్టిచుం యను నా దాఁలని ('చప్పరించు వెదుళ్లు సట లబ్బ దంష్ట్రాగ్ని। చొంగపైఁబడి చుంయు మనఁగ,)

83 కాటి ['ఎండే రెండము' మను.] ఎండతేఁ వదలక

84 [ఎంతే నాగేంద్ర - అపూపో నా స్త్యోదన సౌష్ఠవం చ కృపయాభోక్తవ్యమ్ - (అపూపః - పు.)

II

1 జ్యోత్స్నాయిత

3 గంబూర - ప్రాక్తన; (ఎత్తుగీతి జటిలము.)

7 'సొగసి తోడన క్రుంకుదు ర్నిలువలేక'

16 కైశికము (కావ్య) ? 1(73)

19 పాటలిమ (అప్రాసము.)

19 కలువతావులు.

21 బావికము-జాణల మరులు కొలుపు.

22 మోమోట-

అందిచ్చు (శబ్దపల్లవము)

23 గట్టివాల్ సతుల్

24 జిఘృత్- కృత్యలు- డిండిమంబులు - 'ఇతి ఘోషయతీవ డిణ్డిమః.'

26 అహిపకల్ప -

మానిక్రోధ విధూతపత్త్ర - [ఐతిహ్యము]

27 అంపపెస్సింగతి [పెల = అగ్రము]

28 కాలిమ. 29 ఎండులకు.

30 పెన్నెఱులు - పొలుసు - లోఁగొనుట - ఉగులుకో- ఇటిగాకు.

32 (మాతంగవాటిని వసింపరాదు.)

34 ఒల్లరు- దత్తిక (పరిసంఖ్యాయందలి క్రమము గమనది.)

35 వితీర్ణ
38 చూపోపక కలాపులను గఱులు నిమిరి.
39 క్రీడాచలీకృత (పాండ్యరాజుకథకై హాలాస్యమును చూ.)
40 ఏతరి - 'మీతరమువారల లేతతి । నేతతితన మునఁ దపస్విగృహ కన్యకలన్,' మను. 6(44). ఒరుతల.
41 అహీభయంబు.
42 కీర్తిహంసి (లింగాచిలి), వడిన్ (దానము గొన్న వైదేశికులు అవిలంబితముగా దానిం దమదేశములం గొనియాడుదురు)
శిత - (అదాంభిక మనుట).
వావానీరార్ద్రి- (జలపక్షి గావుల)
42 చెండాడుచుండ.
46 సురగాలి.
పొడలువెట్టు-నిద్రిత ద్రుచ్ఛాయ.
52 ఎడకాఁడు.
అవాఁ బొలిచె (అ + వాన్ ?)
53 దూఁటి తినుచు (స్వభావోక్తియ యైనను అత్యద్భుతకల్పన) - నులివాడు-
గొంతొగర్చి (చూ. 'బాలపల్లవగ్రాస కషాయకంఠ' పారి.)
ఈవర్ణనకు పాటిగా చూ. 5 (117)
'మను నన ల్దమిఁబట్టి' - జానుదఘ్నము- పసి - ఉడుము [మను. 4 ఆ. 'ఉడుప పక్కాల' ఈకవి మొసళ్లు రాత్రుల ఊరఁ దిరుగుచు పక్కాలరాయిడికి బావులలోఁ బడెడు ప్రదేశమువాఁడు.] బకపంక్తి [స్వభావము. ముస్తాతతి వరాహతతివోలె] పసి (పక్కాలు మొసళ్లను పసిపట్టును.)
54 మీటు [=గొప్పది అని టీక]
బొమ్మదాయ బాకట్టాట పలంబులం దిసె బలోటకులం బడబ్రాతంబులన్ ['బొమ్మదాయ మ్యాత్మఘుల్స్థో']
55 ఉంభన
56 ఒళ్లఁబోయి

58 పిచ్చుగుంపై - అసుపుగొనఁ జొచ్చెన్ - లాఁచు (-అనుటచే కామప్రవృత్తి. పద్యము భావప్రధానముగా నున్నది.)
59 ఎగాదిగ
61 పవలెల్ల- [అద్భుతమైన స్వభావోక్తి, రాజోచితము. కృష్ణరాయని స్వవృత్తమా?]
62 రాయని స్వవృత్తమా ?
63 మయూర పింఛికా భ్రమణము.
65 దునికిలఁగ - లస్తకంబు -
పుడమిఁ బడియె (శ్లేష.)
66 కూపోదకము చల్లఁగా నుండెను. ఎండలచే బావులనీళ్లు అడుగంటెను. 'కూపోదకం వటచ్ఛాయా?'
67 వెతిఋల్గాఁ బాపఁగా—లోకానుభవము.
68 వాలుకాపీఠ.
హిమాంతర్నారికేళాంబువుల్.
69 కుంపటిలోఁ దామరలు.
70 'నున్నఁగావు లీ । వేల ధరింపవు,' పారి.
'చెంగావుల మృణాళభంగంబులనంగంబు లకుం జలువఁబుట్టింప' మను.
73 (ఔచిత్యజ్ఞానము - అనుభవము - పరిశీలన)- జబురు కొట్టుచు.
74 తలాడ - పరున్న - ఉబునుపోకను.
75 కదంబము చేసి-తపారపు - త్రస్తరికిఁదన్న.
77 మ్రాన్పడి, (85, 86, 87, 88.
78 (సరళము - 79, 80, 81, 82, 83, 84.
81 ఇంద్రియారాముఁడ నై - అపవర్గదుఁడు.
83 కరండము - ముదుపు - నగరు.
84 సమయంబులన్ - ఎలయించునె.
85 బీరపువ్వులం బోని. టంకపాలవాటులు - జాలె.
86 వాదు - అనతిచ్చె (శబ్దపల్ల.)
87 అక్క - మన్ననారు - ఉ×దారమధురోక్తి ...×యానతిచ్చె.
88 పాంథుఁడు - దివాణము - కుల్కాము-(దప్రాకము) - ఇకాము.

89 సాష్టాంగ మెఱఁగి.
90 స్వామీ నవ్ను (పాండిత్య స్ఫోరకము.)
91 వాల్లభ్య లభ్య (పాండిత్య స్ఫోరకము.)
92 (సరళము- 93, 94.)
94 ఇయ్యకొనియె- పయనంబుఁ దూఁగింపుము.
95 నిమితకాంద్రు (=బోయీలు.)
96 జాతడములు - మాత్రసంచుల-
క్రేవలఁ - ఏకాంగులు
97 ఎసటిపోఁతలు (పద్యమందల్ల అసాధారణ పాండిత్యము అగపడుచున్నది) - జీరగుడము - పాఁబాలు-లోహండి-లడ్డిగలు-
బేడలు - [కంది - పెసర - మినుప.]
100 దహర విహరమాణ [ఆత్మనే.]
101 శివగ్రాహ రాహూయమాణ [క్యచ్]
జన (పరనింద) - హృద్య (ఆత్మస్తుతి).

III

(ఈ యాశ్వాస మంతయు మహావైదుష్య ప్రమాపకము.)

1 (హృద్యశయ్య.)
3 ఊర్జస్వలుఁడు - చొత్తెంచి [-చొచ్చి]
నిత్యంబు నృత్తిహారి - (ముత్తెసరి.)
4 లాఁతులమా.
6 దయ వాని విడిచిపెట్టి___[అవర్జనార్థము]
9 కుతుకంబి తత్త్వబోధైకచుంచుద్వైపాయన [పాండిత్యము] - వ్యావర్తనంబు.
10 (వాదసారము అత్యద్భుతముగాను అతి యుక్తియుక్తముగాను నిబద్ధము.) 'ఆదినారాయణుండాయె.'
13 తొల్లి జామదగ్న్య భయంబున-(సాటిలేని యుపదేశోపన్యాసము - అతిప్రసన్నము-హృద్గ్రాహి - వేదోక్తిసంభృతము-ఋగ్వేద విష్ణుపురాణ.)
15 నేరము గొని- హోరాహోరిఁ - వాలిరు పురు (శయ్య అద్భుతము)-వారాసి.
16 పాఁజాలుతీర్చి - ఏసిరి (విరి?) - వితిగఁ (=పలాయిత మాయెను).
17 కోపులిడి- తమకుఁ బొడిపించి - కడకఁ [దాక్షిణాత్య వ్యవహారము].
18 గల్గు మృత్యువు- "అవిద్యయామృత్యుం", వ్యాఖ్యాతలు దీనియర్థమును గ్రహింపరైరి. "ప్రమాదం వై మృత్యు మహం బ్రవీమి" అని సనత్సుజాతీయము.
19 ఘర్మధేనువు - పులు- "పిల్లి గట్టు వలకబే రుండు దావైన"-ఈటము-కెలవుల వాడు - గోండ్రని
20 గబ్బు-సమక్షకం బయి-మొగంబడువఁ - [అనుభూతము].
తనువు - గొమ్ము - [శైలిసమర్థము ప్రౌఢము.]
22 పొలమరులు - సాహిణీలు [చూ. 'మణుల మొగముట్టఁ బన్ని సాహిణి యొకండు' మను.]-పెలవుల్ వెస నాకుచుఁ.
23 చుఱుచుఱుకన - [శయ్య.]
25 నిష్కృతి.
26 కొట్టికాండ్రు.
28 చుఱఁ బుచ్చుచు-'వచ్చురిపు' - (ప్రౌఢము)
29 తాటకేయ - "దూరాద్దవీయో ధరణీధరాభం య స్తాటకేయం తృణవ ద్వ్యధూనోత్ । హన్తా సుబాహో రపితాటకారి స్స రాజపుత్త్రో హృది బాధతే మామ్"
30 ఆతతాయిఁ - (ఇందు ప్రసాదగుణము కలదు - సరళము)- పోపొమ్మని.
31 తమషండంబు.
32 తారసానకు వచ్చెఁ.
33 అంటలుగట్టి - అంద్రుకు - చెల్కులకు.
36 ధర్మన్యక్కృతి.
37 'తనరాష్ట్రము' - ఇమిడిక.
38 ఇష్టాపూర్తములు.
39 రెన్నాళ్లు - (సరళము.)
40 నిదిధ్యాస.
41 కాంతికైనఁ బగ దెగ కసుకే.
42 సూక్తి.

43 (పూరికందళకలశాబ్ద ... నారికేళపాకాల్) - (సరళము.)

44 'శ్రీలు ...' (శాస్త్రవ్యవహారము)

45 ... నమువిదముకో క్తి బుగ్భావితమునకు విశదమె. (జ్ఞానము - ప్రౌఢము - వైదికపాండితి.)

46 విద్రుప్రహారి - (రాజనీతి.)

48 (అల్పము × అధికము.)

49 (నశ్వరము × శాశ్వతము.)

52 అకల్పితము.

53 (సరళము - 54,55,57,58,59,60.)

55 పదింబదిగా.

56 చతురర్ణవీ వృతోర్వీవలయంబు- ద్విగు.

57 లావు (=బలము - పద్యము ప్రసన్నము.)

60 విడుఁడని - నిష్క్రమముగా - అధ్యాత్మరతుఁడవు- ఒల్లక (కదళీపాకము.)

61 (నారికేళపాకము)

62 (—,,——ప్రౌఢము. ధర్మసూక్ష్మచర్చ)

63 (పటిష్ఠమయినయుక్తివాదము. "ఆసపడుదురి")

64 ఏ నవిద్య(వేదాంత సారము.)

66 పూర్వార్ధము = 67. "అత్తానిమేన" × "పరపాశ..." - (ఈ రెండును ఉపనిషద్వాక్యములే.)

68 (66 లోని ప్రథమపాదమునకు విస్తరము)

69 'నభ్రుకుర్ణ్గ్ర్య మూల్' (ఈపాదము 66 లోని 2 వ పాదమునకు వ్యాఖ్య.)

70 సాహస్ర (ఇప్పద్యము 64-కి విస్తరము)

72 ... [=మృతుఁరై]

73 ప్రాణోచిత్తు - (ద్రాక్షాపాకము.) 'మన ఏవ మనుష్యాణాం'...ఉపనిషత్తు.

74 అర్థ సారము - ... ...

78 ... ...

85 ... × ... ... [illegible]

91 ... [illegible] ... .

92 మత్తల్లి [=నృత్యవిశేషః]

93 దీర్ఘ్యత్.

IV

1 దృష్ట్యత్.

3 కొంతసేపుండి - (అద్భుతము - భగవదిచ్ఛ కారణము-లోంటికథలో అట్లులేదు.)

3 సేవి [సేవక] వ్రాతము - చేల (=కైసుండి)

4 దీప్యత్ - చతుశ్శాలికా - రై

5 వాదు (ద్రాక్షాపాకము.)

6 అద్ధావా గ్విబుధంబు-(లోకోత్తరము.)

7 పాదూవాహు   8. శృంగాటకము

10 కపిసపురం బెహో

13 సమ్మదదిద్ధృకు (లోకోత్తరోపమ.)

14 నీరంధ్ర కుసుమ-(శయ్యా మనోహరము.)

19 భవదేధ సైధ సైధిత జన శక్తిల.

20 ప్లవమాన-ఘరట్ట-పరిభ్రామ్యత్

21 కయివ్రాలు [× 'ఓరఁగయివ్రాలి' వసు.]

22 పెరంజా.

28 దునల [నృసిం.శ.ర.] 31 నారవాణీభవత్

32 అస్తదీయగేహ నివహా సాక్షాత్కరించి.

33 (సరళము 34-42) 34. దిదృక్షా.

35 [ఇందలి తెనుంగులు ఈకవికి వాచనసౌకుమారి పాటిం దెచ్చుచున్నవి. వచనము.]

36 ఈలుపాలు 45 వీటిఁగలుగ్రు [వీటిఁబుచ్చు]

46 రురురాకలు - సందిల   47 కసుగిలుపుల

50 వింగడంబు- నిట్టు - దళమిణాఁడు - తాళవి- అరజపురస్నె - మూపాల్లు.

52 వామదేవతాప్తి.

53 పారభేయాది- రాణివాసంబు - సందిటి తోరణంబురై తోఁచు.

54 ఇటటు వడుచు   57 వల గోకుచుల

58 తుంగిత వివాలితయుఁ జిత్రితయు - మణికథకు సైజలితసారంబు.

61 తింగణాప్పు-ఇకుముంత.

63 కప్తప్రు-మురభస్త్ర-చర్క్రాంతిరంజిత.

71 ... - రాద్ధాంతము.

75 దు ష్ప్రథకులు విరోధియూధంబు సాధింపు మని-అథర్వశిరస్సు-ప్రాశి.
76 ఊర్కు-అగంగ- మకరపీతి - కర్కటకపీతి.
77 వనతతి - (జ్యోతిషము.)
79 ఆరణ్యకధ్వని - గర్భము సుఖచ్యుతము.
80 వాత్యలకు ["రవిరుచిఁ ద్రపుకేణు వ్రాతముల్ మించు వాత్యానివహ నిహతిలో "మను.]
83 వాత్య 84 ఘనాఘనుకు వానకాల్లకు
85 తగులము - కేవగలు.
86 వృష్య దిరమ్మదచాపముల్ - అర్భటులాకో- ఘనాఘన - 'అర్భటీద్ధ్న' మను.
87 (విందుకొండిలిస్ఫురణము.)
88 రాహు-వైరివైరి పఖుఁ డొటకు.
89 పుట్టవెడలి - (జగదీశపండితుని యాక్షేపము- అందులకు సమాధానము.)
90 ఒకచినుకకు - (ఇమిడిక - సమర్థము) -
91 ఎలగోలు - తోకు - ఉయ్యోలచేరులు - ధూళిదాపాది దుర్భరాంభోభరంపు
92 అలపర్జన్యుఁడు- (సమర్థము)
93 ఓహరిసాహరి - (నారికేళ.)
94 అమని - చాంపేయకముల-కడపల
96 కెలసమొ.
97 అతిజల మధి (సాధిష్ఠరచన) - సమంతతో వృతము.
98 ప్రాధియమర - కోలము - నిప్పుకలు [స్వార్థక:]
99 అమరసకీ [యసెడుమటనుఅఆసని పెదనా]
101 విదూరశిలాంకు రోత్పులకిని - (ఇమిడిక - చిన్నరూపములు.)
102 తోయిపదరులు. 103 మణిధనువు.
104 (దివ్యమయిన కట్టడము- ఉదాకరములు?)
105 మణిధన్వము - 'తళుకుం బచ్చమెఱుంగు' -(ప్రౌఢము) 106. ఛత్త్రికనికాయములు.
107 పుష్పోంగారకరోగము- (ప్రౌఢము.)
108 కాకోదరాహితుల- (భావపుష్టి.)
110 జలధరద్రోణి - ఖనది - (ప్రౌఢము.)
111 కానకోదుంబరాగ్ర - 'కోకోవాకః పరిణమయి తా కానకోదుమ్బరాణామ్.'
112 గ్రావాళిక - (నారికేళ) - మణుపదుచుక - విప్పు.
113 జాంబూనద- (వ్యుత్పత్తి.)
114 సురె - గేదంగి [బంగారువన్నెయు అధికపరిమళంబును గలది].
115 అకుతిను × [అకదను] అద్భుతము (కదళీ)
116 కఱ్ఱు - చలిపండ్లు.
117 దొడ్డికట్టు- తెరవేఁటరూయితము.
118 తడి తల డిగ్గి- చేష్ట డిగి- (ప్రౌఢ.)
119 ఎఱసంజకుంకుమ - [శాస్త్రము]
120 అర్కకరావళి చూలు దాల్పఁగా [నారి.]
123 రవిచూచి × 'యామినీసమయంబు నాకాతట' పారి.
124 కాలునిదున్న-(వ్యావహారికభాష.)గంట- ఔరులు.
125 వరజా 126 జక్కు-ఆభోనంబు.
127 అంతికకు - (పేదకుటుంబముఅత్యుత్తమ) అరజనిక పచన సాంధ్రోగ్రహిణి
128 (భావయు భావంబును కవికి వశ్యములు.) పిడుగుల కల్కి-
130 దవుల జ ల్లని-(ప్రౌఢ) - వంగుళ్లు.
131 నరపతి-అశ్వపతి-గజపతి-'రయమున.'
132 అతితి-తృణగ్రాహిత-చైత్యతరులు.
134 గురుగుం కెంచలి - (భాస అనుకూలము)
135 బర్హిణ పడ్జసుధ - బన్నసరంబు - మినిమిదుర్వలువ.
137 ద్విజజననము- యజ్ఞహుతవాజహంతాకము
138 పొగరెక్క-
139 సామిరంజితము - సాంధ్యరాగఅహారి
140 కర్కరికా × కర్కటికా - (నారికేళ.)
141 మణిధనువున - ఘుణగణ - నుకి (వ్యుత్పత్తిసుప్రాసము.)
142 సత్తచ్ఛద - రవికిరణుకర.

143 సంధూళిజ ప్తి- (అతిప్రసిద్ధము-నారికేళ)
145 అచ్ఛోటమం దోఁచి. 146 కరి [=సాక్షి]
147 నికారణః పటలీ-దళ దరవింద కైరవ క
దంబక దారపరాగ తూగముల్ - (మృదు)
149 జలజదళములు -
150 పెక- సతీరతాభ్యుదయము.
152 పుంశ్రేష్ఠ-శ్రేఁగు - అగ్గలము - గుండ్రలు
153 బరితోలు 154 త్రిక్షీర్ణములై- సంధిగ్ధము
156 సరి [=శ్రమచే]
157 పలపలని [=పలుచని]
158 దా - అప్పటిప్పట - (ఇమిడిక.)
159 లకుసపుటము - (రత్నశాస్త్రము.)
160 అంబరశాఖలు — స్ఫటికముచే విప్పఁ
బడయుట ('ఒకమట్టున నిల్వదు' - జైమిని
భా. (ప్రౌఢము - నారికేళము.)
163 చెవుల్ కమల కర్ణికల మించియు- పెడ
త్రోవ-అపత్రప
168 దూపింపమి - పాగా. (దప్పిగొన్నవారు
పాలు ద్రాగరు.)
170 -171-177 (సరళము)-
171 ఒరిమెఁ - అతి (రవికరములు చూలు
దాల్చుట.)
173 కవలఁ-'అక్షి కిదిప్య రక్తైర్ద్రైః'
175 కన్యాసరు-అగస్త్యార్ఘ్యము.
177 (చేఁపలు తమకెనను తినును. జమిలి వెండి
మీల పెండ్లు కవిల్లు.)
178 'ప్రసపాదోదయాదమ్మః'
179 అరుణచూడ గుప్త భుజగాళి నాండముల్
[illegible] నాకె.
181 శరదాదివి పెంపులిన్ప్రత్నము. త్ర్యవనర గ్రీష్మము
182 (నాకె [illegible] చుట.)
183 (ప్రౌఢ [illegible]) వక్త్ర ప్తిశ.
[illegible] [వస్త్ర [illegible]
185 ద్వా [= [illegible] (శ్లేషోపమము)
186 [illegible] సహకారపుష్పకము.

191 బడిదోఁపఁ. 192 (సరళము.)
193 వేఁటకాఁడు.
195 (అలర్కు-లాక స్వరూపము- స్వభావోక్తి)
200 స్ఫటలమణుల్-(పెల్లు పేర్పు)
204 కూపెట్టిన-(ద్రాక్షాపాకము)
205 బ్రహ్మోత్తరంబు
206 అంపకోల-నూల-నాజ్ఞ - చెల్లు
207 దుర్గము లాప్త - (ప్రౌఢము.)
208 (సరళము-ప్రౌఢము-వైదుష్యయుతము.)
210 భ్రష్టు (నాళీజంఘగౌతమోపాఖ్యానము.)
211 (రాజకీయోద్యోగులయోగ్యత.
ఇమిడికచే ప్రౌఢము)
212 కానీ కాకపోనీ-మంత్రిపదాసక్తుని
214 కదింప - విరివికిని-దొరల్
215 (ధనమునకన్న నరులు ప్రధానము.)
216 (సరళము.) 218 ఆయతికాఁడు.
219 (సమర్థము - ఇమిడిక.)
220 ఒరుదలకానిఁ - పదింబదిగ.
221 అవిరికూరులకు
223 విల్లుందానును - (ఆటవికులతీచత.)
225 వశ్యకలన
226 మేలగు గజఘోటకమును
228 - 229 దుస్సచివులు-
230 ఒకటి గని (ఆరోగ్య శాస్త్రజ్ఞానము.)
234 చను నెఱంగ సూత్రమార్గము
238 (ప్రౌఢము.)
239 కూలప్రభువణిద్వ్యయమునఁ
240 (ఉగ్రదండము కూడదు.)
241 (భిక్షువుల కధికార మీయ రాదు.)
243 (కారత్రయ విజ్ఞాపనము.)
244 పోకోర్వఁ దగుఁ. 245 వాణిజ్యము.
246 (శరము విడుచుటవలె)
248 (వైరిమీఁదికి పయనము.)
248 ఒఱ[=వైరము] ద్రాఘిమ [=దుర్భ్యయము]
249 అపోహనము.

250 కట్టువేడు. 251 ఒడ్డుగాలము.
252 [రాజు చేయరానిది.]కనుగల్గి-చలముంట-
253 (ఉత్పాతశాంతి.)
254 స్పర్ధ పరస్పరంబు-(కఠినశైలి)
257 కుటుమస్నము. 261 పులిజున్ను.
263 కార్యకాండో - అంకకాండో
265 చరదృష్టి.
267 అవరోధముల యెడ వర్తన
268 (కీకటోర్వి కరుగను.)
270 (ఆరోగ్యశాస్త్రము.)
271 (నృప దినచర్య-సౌఖశాయనిక.)
274 పాత్రధూతు లెస్స పరికించి-
పనసపండు దిగినపరిగ.
275 పితృదేవక్రియలు 277 దండభీతి
278 కేడించి-చంపి ధాత్రికుండు.
279 ప్రణిధి 281 పాడబములు-కుద్ధకోష్ఠము
282 త్రివర్గసమత 283 మణిసంపాదన
285 సోకోర్చి-లాంపట్యము.

V

1 సిరా
3 ఎకదోట్ల - పీరాయితము. [ఇది గోలుకు కవనముగానున్నది.]
4 వింగడము (ప్రౌఢము)
5 కమ్మగొని - (సరళము.)
6 గోమొప్పు
7 వాతెలితోంటి - (అర్థశ్లేష)
8 'మానవామాలికోవర్ణ్యాః'-మాలికవర్ణనము.
9 కాలాయస చక్రపరంపరలు.
11 'సైరంధ్రుల్' (వక్త్రము - అన్వయము ప్రౌఢము.)
12 కనుగవ-నూడు 13 తల గలచి.
15 'అనయమురాగ మొప్ప' (అన్వయప్రౌఢి.
16 (చంపకము-అళిమారకము.)
20 బోడబాసికము.
21 చన్నులు-చదువున-చప్పటలై.
22 (చక్రవాకములకు రామశాపము.)
26 కెళవులు. 27 పత్రికలు.
29 (ప్రాతలో హంసపదము)
30 గోర్తు ఇచ్చులు [లోకోత్తరము]- అగ్రాంఘ్రికంబు [అవ్యయా.]
35 (గజకచ్ఛపోగ్ర కలహము)
36 నిశావ్యా 37 మరాళికా-ఏకావళి.
38 త్రవ్వితండములు [జక్కన.]
39 నాభి [=తిలకము]-కోనల
40 (సరళప్రాయము)
41 గండె- నల్లదాసరి గాడు
44 పాండు(- వేలు - పండితవాక్కు)
52 (రామాయణకథ) 53 54 (భాగవతకథ)
55 కన్నుకూర్మి-ఎరవుమాన్చి
57 ఔడుగఱచుచు
60 'నఖముఖోజ్ఝిత'-(పటిమ పాండితి) పులుగు [=తార్క్ష్యణము]
61 (కాలి తడిసిన ముత్తెము సున్న మగు)
63 ఖిద్యన్మంజరుల్
67 డామూపు- పరీవాహము
70 ఈలువుటాండ్రకు-తాపికత్తె
71 అందంబుగూడుకొని
73 త్రైకాలిక [కాలాట్క్]
74 జిల్గుంబని-సందడింప-సత్య-భామిని
75 ప్రత్యుత్పన్నవిజ్ఞానయై 76 చెద్దము
83 పలపల-గాక (గాగ అన్నసరి)
84 కనువొందు-ఏదుముల్లు.
85-86-87 (కవనము పటువు.)
89 (స్నానవిధానము) 90 పూవుటెత్తులు.
92 (కపిలాఘృతసంయుక్తము.)
93 (పూగీఫలసమాయుక్తము.)
97 తిగ్మకరుండు.
98 కత్తడి(జ్యోతిషము)
99 సీతు 100 ఒచ్చెము.
104 ఇతిగుబ్బలవాత్తి - ఉప్పరమెత్తిరి - తక్కరూప్యముల్ - దెప్పరమైన లోహాకకతి ప్రకటీకరణంబు.

105_108 (ప్రౌఢములు)—'అరుణాంశుండు,'
'కుశవస్యందనశా' [శబ్దజాలము]
107-110 (ప్రౌఢములు) 111 (క్రూరతిథి)
112 బొడ్డుకోవినకాడవలె.
118 'కుసుమముశెల్ల' (ప్రౌఢము.)
114 దొలపము-(క్రొన్ననలవర్ణన)
115 వీకుద్దుౠ-పాటమరించిన. క్రొన్ననలవర్ణన,
117 ఈరములు-క్రొవ్విరి.
118 మరుదూధ-(అళులు)
'హిందోళపాకష్మ్మ కంద'-'హిందోళంబునఁ
బాడిరి' - మను. 'ఇంగాలచయములు.'
[సైవ]
120 'పూచినమావులన్'_జయశ్రీచణుఁడు -
(చణవ్) మావులు [ద్వ్యర్థి]
121 జ్యోత్స్న - [ఆదివృద్ధి లేమి]-
కమ్మసిరి.
122 డిగ్గియ నంచ - అగ్గడ - వెగ్గలమాడు
128 మధూళికల్ - కదారశాచకటశాకృతి.
124 మలుచుట్టులో
125 అదోనిదానమధుధారణ్ - బుగ్గలణ్.
125 తేకెగట్టెచాఁదు (-కొరవులై)
128 నమేరుద్రుమల్ 129 (భాగవతము)
180 జడిసె [=జడిగురిసెను]
187 ఊడుకొను [నృసింహపు.] మధూళి
188 కళంకిత[గాడి]
189 అయుక్తల_ఇరులంకొద్వ్రితు
140 మధూళిక - పరపఙల్ - 'త్రిమ్మరం। గా
రవి' × 'క్రూరవవేధ ... గారవి
గృష్ణరాయ' మను.
141 కాయమెత్తి [భాషాప్యాఖ్యము].
కాంత్యా-సంక్రయి_ వాతోద్గతి - కటకా
[illegible].
148 [illegible]_కదం [illegible] కలవ_బూది చలత.
145 [illegible]
146 [illegible]

158 జజ్జరో-మ్రానుడుక
154 కున్నఅనుచు (అపూర్వకల్పన)
155 కెలిన__ఒరుంగక.
157 గణరాత్రజాగరణంబు - నిదిధ్యాస.

VI

8. బ్రాహ్మవేళల - మంగళనామకైశికి.
6. కురియాళు_వల్లంబు 7 చాండాలిక.
9 దండె సాఁచి 10 లాఁచరా తూపరాణికడ.
11 అద్దమరే యద్దాసరి.
12 మరులంతీవ_(చూ. మార్కం. ఉ.వ.)
18 ఇడుపుల ('ఇంచువిల్కాలి వ్రాసినా
రిడుపులం' శృం. నై.)
15 దవీయః_స్ఫాయత్ (పరస్మై).
17 గరుసులు_వీఁబీఁకలాడ. 18 వాలగాలి
25 మూరింబోణ్-కళకట్లు-మొండంబు.
27 కోలుగొక్కర - [కోలగ్గర_శ.ర.]
28 ఉరుణ్ - 30 బేలపుతనువు.
81 అసారిముఖ బర్హిర్ముఖులు.
40 తెరవాటులు [మను.]- త్రాడ్గొతికిళోణ్.
41 చవనీమి. 46 మధ్యందినపుటెండ
47 పాకలపుటేసుఁగువోలె - 'కలధంకతోరణవ
కూటపాకలః' భవభూ.
55 ఏవము_మీవంటి-మావంటి
56 మాదృశుల-భవాదృశులక- స్వధితి (=క్షుర
ము అధ్వర్యుఁడు యజమానునికి శిరోవ
పనము చేయ నుపయోగించునది. శ్రౌతవిద్యా
పూర్వమీమాంసాశాస్త్రపాండిత్య ప్రకర్ష
కనఁబడుచున్నది.) - వరుసవేది. 59 ధూ
బర్హిర్ముఖుండు.
60 ఇటువంటివి.
66 పాలకటంక చేయుఁడు - డింగరీలు.

VII

8 [illegible]
5 [illegible]
[illegible]

11 శల్యవాక్యము.
13 ఒకే-పడుచెంచి-దేవాయుధంబులు.
14 గడపరాగోలలు- పిడుగు
16 ప్రాఁదౌలు-మురిజు.
17 మురె-కొంకలు-వల్లుకము - గొడకట్లు కసె చేరులు-టెక్కె-గుసుకఁగా.
21 కొంగవాల్నలకలు. 28 బ్రహ్మవర్చసము.
27 విరజాభిధాంతర 29 అఘమర్షణము.
41 పెట్టపంట 44 అబ్రహ్మణ్యము
47 పెట్టెకపీల 48 అడవెట్ట
57 పక్షిప్రధాన పాపవాహ్యంబు
64 నయకల 66 జగజంపుగా-క్రంత
68 కిసల [కిసలయు-రూ.]
71 ఉడుగులు - విస్తరించి.

ఇందుం బొడమిన నానుడులు. 23

1(15) దేశభాషలందుఁ దెలుఁగులెస్స. 2(67) నాభియు న్నిర్విషంబును దోఁబుట్టువు లయ్యు వేర్పడ గుణంబు ల్వాసవే. (69) కుంపటిలోఁ దామరలు. 3(64) అంగి సుఖయైన నంగంబు లటకుమున్నె చాల సుఖులు. 4(25) తిర్యక్కృతి గతానుగతిక యాఁగా. (61) పాలువారల సుద్ది చెప్పంగ నేల. (78) చొచ్చినయిండ్లను దనయ లుండి కాన్పునకుఁ బుట్టినిల్చేరు క్రమము గనమె. (122) ఉత్కటలాభం బిడునె మది క్షుధ నిర్వట్టుగ. (126) బోనములు ప్రజకు జక్కులబోనంబులె యయ్యె. (174) కారణగుణంబు గలుగదే కార్యమునను. (257) శతాపరాధము సహస్రదండమును లేవు. 5(28) ఘనులగువారు నిజార్జవము చేరు వారికి నీరే. (58) పాపెం బడిగినవారే పేదలె? (84) ఇంటిలో సేదుము ల్లయ్యె. (101) విధాతకృత్య మదియేలా తప్పు. (120) అకృత్యముచే వగునట్టిపీడయుగ గోచరమౌనె దైవమనుకూలము పైపడు మేలుఁ దీతినఁగ. (132) తల్లిబడికో ల్చెట్ట. (147) దైవికము నెదుట యుక్తులుఫలింపవు. 6(5) మనిపాఁత మానికము. (34) అమృతమైనను జవుల జాత్యన్నసమమె (62) పుణ్యముమ్మట కప్పురంబు పెట్టి యుప్పుగొనుట. (64) మిన్నిర్గిఁగినగ్రుక్క న్వారిధికిం గొఱఁతయె? (65) పుట్టు మతి నూతు ల్ద్రిప్ప చేతాళముల్.

సంప్రదాయాదులు 21

4(79) అరణ్యశధ్వని వినఁగఁ జేసి గర్భము సుఖచ్యుతము సేఁత. 165 దప్పిగొన్నవారు పాలు త్రాగరు. 171 రవికరములు చూలు దాల్చును 174 కారణగుణంబు కలుగదే కార్యమునను. 175 శరత్తున అగస్త్యార్ఘ్యము. 176 తప్తపాత్రమం దుంచిన పాలు చిక్కనగును. 177 చేఁదు తినదెనను తానే త్రాగును. 177 జమిలిపెండిమీల వెంద్రుకవిల్లు. 178 అగ్ని నీటిని తేర్చుట. 180 కంచుటద్దములను బూడిదతో తోముట. 198 వేటకాఁడు నల్లఁగ్రోల నిచ్చి నివ్వంగిందిను చును. 194 ఆహారదోషము విజ్ఞాననాశమునకు మూలము. 206 అంపకోలను మూలను అజ్ఞ చెల్లును. 5(29) ప్రాఁతలో అంచపడము 85 గజకచ్ఛపోగ్ర కలహము. 61 గాలి తడిసినము త్తిము మున్న మునుము. 86 మంత్రజపక్రమము-ప్రయోగము. 100 చలికాలమున పెదవులకు మైనముపూసి కొనుట. 104 మేరుజామున ఇప్ప అలర్చును. 116 శిరువులకు దంతము లుదయించిన తల్లితాతలకు సంగటము కలుగును. 7(24) ఉత్పాచింపి యొనుమడి యగును.

ఇతరకవిజుష్టములు 30

1 (19-34, 36, 40) పద్యములు కృష్ణరాయ వంశవర్ణన, మను చరిత్రస్థమే ఇట గృహీతము.
4 (20...) దశావతార పద్యములలో కొన్ని మనువులోనివి - కడమవి తన్మూలకములు.

1(12) 'నీలమేఘముడాలు' × మను. ఆముక్తములో ఈపద్యమున గీతము భిన్నము ; కళాపూ. చూ. 2(92).—

సీ. అంజనాచలగర్వ భంజనాచణలీల। నీలవర్ణపుమేనిడాలు దనరఁ,
పుండరీకముల నుద్దండరీతుల గెల్చి। చెన్నొందు నిడువాలుఁ గన్ను లమర,
మకరకుండలరుచి ప్రకరకుంతితములై। దినకరప్రభలు వెన్వెనుక కొదుఁగ,
నురము రత్నమునందుఁ గరము రంజిలునీడ। తోడునీడగ లక్ష్మి క్రీడలాడ,
తే. శంఖచక్రాది పరికరసహితుఁ డగుచు। మఘవముఖదేవతా సేవ్యమానుఁ డగుచుఁ
బతగరాజాధిరోహణోద్భాసి యగుచుఁ। గృప దలిర్పంగఁ గాన్పించెఁ గేశవుండు.

ఇట్టిదే పరమయోగివిలాసమున—3(299)

సీ. తెల్లదామరకాంతి మల్లసంబాడుచుఁగనుపట్టు నేత్రయుగ్మంబుతోడ,
నీలమేఘశ్రీలఁ గేలిసేయఁగఁ జాలు। రమణీయ దివ్య విగ్రహముతోడ,
భానుకోటిప్రభా పటలంబుఁ దెగడెడి।సంపూర్ణ విమల తేజంబుతోడ,
సౌదామనీదామజాలంబు నిరసించు।మహనీయ కాంచనాంబరముతోడ,
తే. శంఖచక్రాది పరికర సమితితోడ। వనజవాసినితోఁ దార్క్ష్యవాహుఁ డగుచుఁ
బాకశాసనముఖ్య దిక్పతులు మునులుఁ।బ్రమదమునఁగొల్వఁగాన్పించె రంగవిభుఁడు.

(57) "కలయ న్నీలమయూఖంపు"-ఇది ఒరు లూహింపనికల్పన యనుతలంపున ఉపోద్ఘాతములో నుద్ధృతము గావలయు, కాని, ఏతత్సదృశములు ఇతరకావ్యములందుఁ గలవు. [వంభిం చెప్పుట గేహేందిర యనుటయు, గేహముం జెప్పుట ప్రసక్తికి, లకుములును రెండ్లు.]

ఉ. "ఆరమణీమణు ల్సరసి నట్లు ప్రవేశ మొనర్చువేళఁ ద
త్కారణవీచికాచలిత కంజములన్ మధులోలభృంగముల్
వారక పారెడు న్నగవి వ్రాలుచు నొప్పెఁ దదంబుదేవతల్
నేరుపుతోడ నాడు హరినీలపుటచ్చనగండ్లకైవడిన్." కళా. 6 (229).

(ఇందు భృంగములు హరినీలపుటచ్చనగండ్లు.)

వ. "ప్రతీరశోభవద్భవనంబున నిస్తులపద్మవిశాలపీఠికాపీఠమున గూర్చున్న బెగ్గురు పెండ్లికొడుకువలె సుంకులు చల్లు ఘనవేణికాసమాజంబు విరంజితకింజల్క కలమపుంజ సంచితదర వికసిత కోణపద్మోదూఖలంబునన్ దంచుముసలంబులసొంపునఁ దదంతరంబునఁ బతనోత్పతనంబు లుంపు మత్తమధుపమాలికలు లోచనానులాసంబు చాలం బోధింప." చంద్రికాపరి. 4 (68).
(మధుపమాలికలు ముసలంబులు).

ము. "పొరిదించేర్చిన." 1 (66) [కృష్ణ పాలు వికాలరాష్ట్రములో ఇన్నిరుఁ బండును. [illegible] రాయఁడు ఇన్నిటిని [illegible]. ఇతరకవులపాలాలలో ఒకటి రెండే పండును. [illegible] ఇన్ని రకాలం చేర్చిన లేరు.]

ధాన్యములు × తోఁటలు. ఇందులకు ఇంచుకపాటి యుదాహరణము—

చ. "రుచిరవిలాసు హాలికసరోజముఖీ పరిపాలితంబు లై
ప్రచురతర ప్రసూన రస పాండుర సాంద్ర రసావగాహిత
ప్రచయములన్ మనోరథము పండఁగఁ బండినప్రమ్మనంజరుల్
రుచిఁ దళుకొత్తు మంతైపుసరుల్ గనుపట్టువిచిత్ర వైఖరిన్." రామాభ్యు.

చ. "బలసినశాల్లికచ్ఛటల" 1 (67). ×

"కలమాః పాకవినమ్రాః। మూలతలాఘ్రాతసురభికహ్లారాః।
పవనాకమ్పితశిరసః ప్రాయః। కుర్వన్తి పరిమళశ్లాఘామ్."

చ. "తోడఁబడ నమ్మ లక్కు అని." 2 (59) × చూ. మందారమరందము.

"యథా యథా పశ్యతి తన్మ ఫేనమ్। పాతుం ప్రవృత్తో విరళాఙ్గుళి స్ఫుట
తథా తథా ప్రేమరసేన సాకం। సవ్రీడహాసా తనుతేఽమ్బుధారామ్.

"యథోర్ధ్వాక్షః పిబత్యమ్బుః పథికో విరళాఙ్గుళిః।
తథా ప్రపాపాలికాఽపి ధారాం వితనుతే తనుమ్."

క. "గ్రామగ్రామంబున" 2 (69) × చూ. నృసింహపురా.

క. "సీమగని తేజమున నుౘ్ఁ ద్దామశమసగ్రుఁ డనఁగ దగి కంపటిలోఁ
దామర కెంచిన క్రియఁ ద। న్వీ మునివిభుఁ డైనసుతుఁడు నీ కుదయించున్."

క. "కలిగెఁ గదా కంపటిలో। పలఁ దామరవోలె విట్టపాషండపురిన్।
జలజాక్షుప్రతిమభాగ్యము। గలవారికి నెచట నైనఁ గల యభిమతముల్." పరమ.

"జయజయ 4 (16). ఈపద్యము మనువులోనుం గలదు.

మ. "పవిధారాపతనంబు." 4(26) × మనువులో 6(110). ఇది మనువునకును ఆముక్త మున్నకును సాధారణము: అయినను ఆముక్తములో వ్యాఖ్యాతలు "సలీలం జన్న" అనుభాగమును 'విసం జన్నట్టి' అని యతిభంగముగా మార్చుకొన్నారు.—రెంటను 'సాల' యనునది 'తాళ' యనియే తోలుతనుండెం గావలయు. 'సలీలన్' - ఈరూప మెట్లు? సలీలముగన్ — అని యుండవలదా? "సలీలంబేఁగుయుష్మత్" అని పఠించిన నిరాక్షేపము.

తే. "పుట్టవడలి" 4(89) ఇది "వల్మీకాగ్రాత్ప్రభవతి ధనుఃఖణ్డ మాఖణ్డలస్య" అను కాళిదాసోక్తిని ఉపజీవించుచున్నది.—జగదీశపండితులు పుట్టనుండి బొమ్మకొరదు పుట్టదు గావున 'వల్మీకః సాతపోమేఘః' అని నిఘంటువు కల దని నుడివి, తదనుగుణముగా నర్థము వచించిరి. ఆయాక్షేపము సరిగా దని యీక్రింద విశద మగును:—

"సూర్యస్య వివిధవర్ణాః। పవనేన విఘట్టితాః కరా స్సాభ్రే
వియతి ధనుస్సంస్థానా। యే దృశ్యన్తే త దిన్ద్రధనుః॥
శైలేషు దివస్త్రుకలో తగ। నిశ్వాసోద్భూత మాహు రాచార్యాః
తద్యాయినాం నృపాణా।మభిముఖ ముపయాతకాం భవతి.
అచ్ఛిన్న మవని గాఢం। ద్యుతిమ త్స్నిగ్ధం ఘనం వివిధవర్ణమ్।
ద్వియదిత మనులోమంచ। ప్రశస్త మమ్భః ప్రయచ్ఛతి చ॥

అథమధ్యే౽నావృష్టి । ర్భువి సస్యవధ స్తరా స్థితే వ్యాధిః
వర్త్మికే శస్త్రభయం । విశి సచివవధాయ ధను రైన్ద్రిమ్" బృ. సం.

మనుచరిత్రకారుఁడును ఇంచుక అన్యకవివచనానుకారముం గావించినాఁడు.—"ఉవాచ వాగ్మీ దశనప్రభాభి । స్సంవర్ధితోరస్స్థలతారహారః." రఘు.—"దంత, కిరణములు హారకాంతులు సరస మాడ" మను. ఆయన శ్రీనాథునిఫక్కికను అక్కడక్కడ చూపినాఁడు.:
సీ.'చిన్నివెన్నెల' (మను.) సీ. 'చదలేటిబంగారు.' (శృం. నై.)

ఇందులేని యవలక్షణములు 6.

(1) నగాగమములేని యుదంతపదషష్ఠి; (2) ఇంపుగాగము; (3) ఇంచుగాదులచకారమునకు పత్వము రామి; (4) క్త్వార్థేకారసంధి; (5) రఱమైత్రి; (6) ఇంచుమిక్కనకు స్వరయతి, ఇవి లేమి ఈకవియొక్క యుత్కృష్టలాక్షణికతకు తార్కాణముగా నున్నది.

కవియొక్క ఛందోజ్ఞానము (యతిజ్ఞానము.) (56 ఉదా.)

I 1. ఆకమలావధూటియు ను × దారతఁ దోఁప.

3. వృజినతూలౌఘములఁ దూల × విసరుఁ గాక.

4. నిశ్చల । త్వామచలత్వనిష్ఠలె స × మస్తజగంబులజాడ్యచేతనల్.

6. దీపాంకురా । కృతి నందం బగునందకం బఘలతా×శ్రేణిచ్ఛిదం జేయుతన్.

13. నైపుణి జ్ఞానచిం × తామణికృతి;కృతి వినిర్మింపు మిఁక మాకుఁ × బ్రియముగాఁగ

17. వృద్ధి యని పోవ మేల్కాంచి × వెలుఁగులోఁడి.

36. తోండుగ్ర ప్రతాపాగ్ని × కృష్ణరాయ. 41 పృతన భవదసి నవిఁ దెగి × కృష్ణరాయ.

52. నిలిచినయట్లు మాడువు ల × చేకములుల్లసిలుం బురంబునన్.

58. [ము. ప్ర.] రెండును దీపల్గాంచు నమ్మా × ధువులన యదుగం × దోఁచు మత్స్యప్రతోష్ఠిక న—[నమ్మ × మ్కలన]

60. నృపతిచెలియంతిపురముగా × చెన్న మెలఁగ.

63. పిలుపునఁ । నై లాభముఁ దలిపె పేని × యని శ్రీ లగుటన్.

66. గ । స్నెరలన్ బాళీలు గద్గి రాజనము కాం × తి ద్వార ములున్నవి.

67. నిలిపి మరందమాధుకర × జ న్నికటోపవనానిలాహతిన్.

70. ధరణిబునఁ బడుపట్టచేఁ దెలిసి × మత్తియుము ల్చిటిలించి.

75. కాం । తలపయి కమ్రగ్రామ్యతరు × జీకతి డించినపేఁపగంపలన్.

81. ఫలం × । బులను సుగంధిశీతజల × ముల్ వడిఁ బ్రప్పుచు.

84. ఎం । తే నాగేంద్రశయాను పుణ్యకథలన్ × దివ్యప్రబంధానుసంధానధ్యానము.

II. 7. నగరి [illegible] క్రందదు × ర్నిలుకశేక.

15. [illegible] విలుకడ్డె సరిప × లు ల్లోరయంగ.

17. [illegible] [illegible] × లంగన మాకి.

25. భూరో। ధ్యానములన్నదేశములు × ప్రాణములోడిన గంబులో యనన్.

29. ఇలఁ బాదద్వయి రాయ నల్లోకదపు సెం × దేఁ బాయించో.

42. నావన్ దత్సితకీర్తిహాంసి చన మిం × టన్ గ్రొత్త నా సేల నా।
నాసీరార్ద్రిపత్ర యయ్యు వడిమిం × టం బాయత్జాతి శేలా.

48. బాం। ధవభానుప్రతతు ల్లారింపఁ గుయివెం × టన్వెల్లు.

[వ్యాఖ్యాతలు 'కుయివెట్టన్' అను యతిభంగపా. కల్పించినారు.]

71. విష్వగఁ దన్నగరవికట × వృషగిరిహారికన్.

78. ఘృతపిండనిభకర్క × రీఖండములతోడ.

79. కాలం। బున్నరులకు వయసుఁ బుచ్చి × మోసము దెచ్చున్.

85. అవ్వి। ప్రనవన్ వీటీకరండ × మున ముద్రితమై.

87. ఉ। దారమధురోక్తి నిట్లని × యానతిచ్చె.

91. గృహసమ్మార్జనమో జలాహరణమో × శృంగార

III. 76. అనఘ, యొతింగింపు మతి స × మస్తాధారం। బన.

88. నృప, కృతార్థుండ నైతి నా × కింతకంటె.

IV. 7 ఎదురై నతమవాని × గృహాకృత్యమడిగి.

9. నిరం। తరవందిస్తుతులుం జెలంగ గజఘం × టావారకాంతా.

15. నిగుడఁ బులకించి కరటిఘం × టికలతాళ। ములు.

74. నా। రాయణుఁడె పరంబు కొల్వ × మతని నటంచున్.

82. కృతపయఃపాననవమేఘ × పృథుకములకు.

85. వెడలెడుచోఁ గతోరఘన × బృందము.

86. పే। రినలవణంపుఘట్టముల × దృప్యదిరమ్మదదావముల్.

90. ఆడు చుం। డక చన నూఁదఁగాఁ దొరఁగు × నాళపుటుండలఁ.

91. అవులు శేచి రెం×డవదియౌఁ జన, మిన్ను మన్నును నొకటిగా×వృష్టి బలిసె.

115. పాటరవము చెలంగఁ దాళ × ములచప్పుడు నై.

117. నృపున కగుతెరవేఁటయా × యితమనంగ.

125. హాలికు లెన్నఁడుం దెగని × యారులచేలును జొడుమల్లునుం.

181. విచ్చుము। గ్గయి మతి పాతిపోదురు స × మస్తదిశాగతు లైన.

148. సంభూత [ప్రగ్ధర-3 యతులు నివ్వటిల్లినవి.] 185. గజఘోట [మ. స్ర.-,,]

V. 8 ఒకనాఁడామ్ర [మ. స్ర. 8 యతులు నివ్వటిల్లినవి.]

87. బుద్ధి ప్రాగ్జన్మసంస్కార × మున జనింప।...నాగక × న్యలు పుత్రికా వివా × హములయందు.

50. ప్రా। వృట్కాలాంబుదగర్జ గల్వఁగ నల × చ్ఛీఖండశోభానిత.

182. అగు శేతద్వదసిందురాగమిళనా × ప్రాదుర్భవల్లోకరకం।బుల.

ప్రాసజ్ఞానము. (ఉదా. 23)

ప్రాసపూర్వాక్షరమున లఘుగురునియమము గాని హ్రస్వదీర్ఘ నియమము గాదు.

1 (16, 17, 27, 76) (3) 77; 5(92), 6(11) (7) 20, 44, 45, 58, 68;

అప్రాసము-2(9); 3 (23), 4 (121), 4(240), 5 (61) ఇన్నిచోట్ల హెచ్చరికతో నిర్వహించినవాడు ఎట లేని ఏలతప్పును? నిడుదపై (ఁడ) ప్రాసము-2(88), 4(285), 6(21).

సంపప్రాసము - 4 (168) [చేఁపు-అని శ. ర. ప్రమాణము లేదు]

గఁగ ప్రాసము 5 (28). ంథంథ 5 (158), [ధారతసిద్ధము].

2 (97) "విధినిషేధంబు లెఱిఁగి తే మధుర కరిగా"- చూ. పుట 26.

ఉత్కర్ష హేతువులు. (12 ఉదా)

షష్ఠ్యంతములందును ఆశ్వాసాంతపద్యములందును ఇందుఁగల విశి మనువులోఁ దప్ప మఱేగ్రంథమందును గానరాదు. గాడిలో అసమానము లయినపద్యములు 6.

1 (8) ఖనటత్; 4 (27) స్యందనస్థిత; 5 (118) మరుదూఢ; 5 (110) స్థాణా; 6 (15) కాంచె నైవ్వద్యుఁడు; 7 (27) చని కాంచెగ — మార్పశక్యములు గావు [విషమస్థలాకృతి]. లోకోత్తరనాగరకత - 'వీడెంపుఁబలుకెంపు' 1 (60), 'అంచితహారవల్లి 1(61), కేవిన మేడపైవలభి 1 (62); సరసోక్తులు- వెలఁదియీనిదండ వెలయెంత 2 (19); చమత్కారము — పనకాదివిజమస్కారి 1 (41).

స్వభావ వర్ణన. (34)

II 58 నలివాడునాచుకల్పుల. 54 మీ టగవిలాల సెల్ల.

59 తొడిఁబడ నమ్మయక్క యని తూలుచు.

61 పక లెల్ల దీక్షి కాంబుఖ్య 62 హృదయ లెప్పుడుగ; 68 తారుణ్యాలిగమాత

III 5 కతిపయోక్షులచే కారిప్రతిథఁ దెలిపి; 6. అంతలో నొక కేంటి కభిముఖుండై,

IV 7. పెలపులు నాకచు తెరిపోయి మతి నిల్చి.

91 ఎలగోలుబల్లు మాస్పిరఫెళ. 127 ఇల్లిల్లుదిరుగ నొక్కింతబ్బ తిథి.

131 రయమున తృప్తిసె రొందిఁగి.

[రామానుజాచార్యకాలమున అశ్వపతి నరపతి గజపతు లని వ్యవహార ముండినదా?]

133 పకతు ల్వెల్పాడి వానకై గొడుగు. 134 గురుగుం కెంచలి తుమ్మి.

153 పాలనమత్కదళికంబాధ. 181 అర్కమండలి కర్ధమద్దెలంతగు.

V 7. నాతేల తొంటికై వడి చదుపుపుంధి. 21 ఒకపెడు బద్యనంబు.

117 [illegible] దవిఁ బట్టె. 143 సహాకార ఫలరస.

157 [illegible] తనయా తపోదర్పణము.

VI 6. [illegible] బైకలో వ్యాలసంబు. 13 ఇడిక్షన మండువులరొండఁ బొట్రుస.

17 [illegible] 23 [illegible]

19 మృతమర్త్యరెంటాన నిడ్డఁ జాలక. 22 తిగిచిన నడుగులు చెమెక-(మల్లయుద్ధము.)
56 స్వధితి (=యజమానునిక్షురము-పూర్వమీమాంస-శ్రౌతము)
VII 5 బహిరద్ద్వారాన కల్పవృఁ గాచితం బిడి-(బ్రాహ్మణభుక్తి వర్ణనము)
13 పసలేదు, నిలరోరి, పాపులారా, యని - (దస్యుపాతము).
14 తోడుబింటివాఁడు చక్కోవఁ బోవక - (దస్యుపాతము.)
16 కాకళ్ళగ్రుఁడు - (దొంగలరాయఁడు); 28 స్నిగ్ధత్రిభాగ-వైష్ణవుఁడు.
30 చరణంబుసరసతి - (భాగవతులవర్ణన.)

లోకోత్తరములైన యుత్ప్రేక్షాదులు. (21)

I 65. తలఁ బఱచ్చటఁ గ్రుక్కి.
II 25 పై వనికంబు కల్లుగాను.; 47 సరి యగు నిట్టివెట్టలను.
48 దవధూమంబుఁ దమంబులో. 49 పడమరవెట్ట.
56. మెండుమీఱిన పగటి...బిల్లఁ బోయిన.
VI [17 దివిజ...31 ఘోరాపార] దశావతార పద్యములు.
85 ఎడపక మున్ను మింటిపయి...మూకలతో, రేవగలు...బాతెడు...దట్టపు.
86 దినములవెంబడిన జడనిధిన...లోనఁ బే! రినలవ...సృజించె.
92 అలపర్జన్యుఁడు కేకిపాత్రముల; 98 గగనరంగస్థలంబున [ప్రౌఢి యమర]
104 స్వయఖరతామ్రసాహి రిపుజాల...దుగ్ధశుద్ధ జలకంధులు...ఉదాకరములు.
111 ధూళపరిపక్వ కానవోదుంబరాగ్ర...అడఁగ రచ్చసేయంగ వెడలె విక్రాంతి కనఁగ.
121 ఉఱుము విని యలకై-దివి వెఱఁ బఱచు...తెఱఁగున.
125 వరజాబిడి రొంబిఁ గలపఁగ. 143 సంధూళజ్ఝప్తివాతాళన.
V 11 సైరంధ్రుల్ పయి కత్తి.
30 కదళి దివియించె నాగ్రాంఘ్రికంబు...కొప్పు...మెఱయఁగోర్మ్రుచ్చులు.
85 తలిరుంగైదువు జోడు. 87 తామరసాప్త తామ్రముఖి.
105. అరుణాంశుండు హిమర్తు వస్రజని; 145 కామిని మేఘరంజి...
VI 41 దీనిచూపుదుటెక్క-పారిష్కృత గోదావర్ణనము.

శ్లేష (సుకుమారత)

ఇందు శ్లిష్టవర్ణన అతి మనోహరములు.

2(19) వెలఁది యూనిదండవెల;(21) పద్మాస్య,(41) పాటీరగిరి వనీవాటిఁ గ్రీడించిరయా.
4(82) కృతపయః పాన నవమేఘ (శ్లేష-పయః). (200) స్ఫటల - రంగనాథవర్ణన.
5(7) వాతెఱ తొంటికైవడి. (30) కదళి దివియించె.

ఎత్తుగీతులందు గాడి గాడియే (4 ఉదా.)

1(8) ప్రబల తరబాహ తీక్ష్ణ కే రక్తమయాలం.
2(39) స్మృతి కృత్యార్థ కరుత్యాగ త్రి ముఖన.

2(41) శమథిలహరి భి దో శ్వతప్ప్రపతజటిల.

5(189) స్వభృత పరభృత వినుత రసాల.

ఇందు దుష్టపాఠ దుష్టవ్యాఖ్యాదులు. (33 ఉదా.)

1(41) సగర పురవర. 59. సారె వేయునదల్పు-

"సారె యిదె పాడువు మని యొక। సారె యొకతె యతు కేళిసమయంబున ని

చ్ఛారతినొక తెపుఁ జెప్పిన। సారె కనకపంజరమున సాధ్వస మందెన్." శృం. నై.

68. అడుగునఁ బండి...మధువుట్టఁగ...సేచనాజడ [ఉట్టఁగ].

2(66) తరుణ లల్లి...గను నట్టి శైత్య[నీటి శైత్య]. 73.కర్కరీ (పరిపక్వ...); 3(90) (వకుళాలంకృత) ముష్టికతోరాపఁణ కర్కరీ ఫలిత కేళ క్రూర వక్షోంగశా;4(140)(అళిగరుదం చలాకుల...యైన) పాకనిర్దళిత...కర్కరికావవాళినా. [అనుబంధములో కర్కరీ శబ్దము చూ.]

97. పెల్లులోహండి కావళ్ల.— 'లోహండి' - (లోవి - శ. ర.) "ఆయస్థి పేటియు హండియుఁ దండులంబులు" కాశీ. 5(62); "రాగిలోహండి నవ్వాబ్రియి లేకుండంగ। వండి దించిన యివుర్వ్యంటకములు." కాశీ. 3(121); లోహండి గాక 'హండా శబ్దంబు (అన్యదేశ్యము) కలదు.

99. దోర్ధూర్ధృత దురధరగోవర్ధనరాధా ... లీలావారుషికా... దోర్ధూర్ధృత - అన్నచో - "దోః=బాహువుయొక్క - ధూః = భరముచేత" అనుటీక సరిగాదు. అపక్షమున 'దోర్ధురా ధృత" అని యేర్పడవలయును. ఇచట 'ధూః' శబ్దము అక్షవాచకమే. దోః=బాహువను-ధూః= కాఁడిచేత, (లేక, కాఁడివంటిబాహువుచేత) అని యన్వయించుకొనవలయును.

3(18)-ఆకేశిధ్వజుఁడంత—జేరన్. (64) ఏ నవిద్యవలన మృత్యువుఁ దరియింప... క్షీణింప. 3(18,64) "ప్రమాదం వై మృత్యు మహం బ్రవీమి." అని సనత్సుజాతీయము. "విద్యాం చావిద్యాం చ" ఈశావాస్యోపనిషత్తు. "అవిద్యయా=అగ్నిహోత్రాదికర్మణా." అని సర్వోపనిషత్తాత్పర్య సంగ్రహము. "ప్రమాదో బ్రహ్మనిష్ఠాయాం న కర్తవ్యః కదాచన। ప్రమాదో మృత్యు రిత్యాహు ర్విద్యాయాం బ్రహ్మవేదినః." అధ్యాత్మోపనిషత్తు. "యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాత్మశుద్ధయే." భ. గీ. 5(11). యజ్ఞో దానం తప శ్చైవపావనాని మనీషిణామ్.' భ. గీ. 18(5),

92. అధ్యితాహీంద్ర...కస్థల...నృత్తమత్తల్లి హల్లీసకా. [అనుబంధములో మత్తల్లి చూ.] "క్షయకాలంబున." 5(82); "మల్లాంబావరపుత్త్ర." నైష.

4(11) క్రిత సిత మరాళ (చ్ఛద?) వాక్యాభి హతపరాగ। వలయమండితకల్ప శాఖలా యవంగ, శంఖచక్రాంచి తోరహస్తములు దనరఁ। దోఁచెఁ గమలేక్షణుండు చతుర్భుజుండు.

18 పాకుర ఒద్భుత్తు...పోఁక...ఘట్టనలఁ బాఱు...

29 అయుతయుష్మదాకృతి...వారిధా। రాయుత-[అయుతము వారిధార అని యర్థము.]

43. వెండి రేఁజంగ మెత్తిన(?) వెరఁగు పడును.

44. శివలింగము... చేయనిది పాపము - "శివ...। నితహం బేమైనఁ జేయఁగనిది పాపము దా। నపుఁ గా దని [illegible] నవునను విప్రులక యగ్రహారములిచ్చున్." [చేయక + ఇది అని [illegible] పదము సమాసముగా నన్వయించుట సాధువు.

74 కర్కశుఁ డంట కొర్వక ... పే ర్కొలంగంగ [(?) పేర్కొలగంగ]

"మకరేశ్వర పృష్ఠాధిశయిత చరణకిసలయే" అని క. క. ల. లో గంగాస్తుతి.

"సితమకర నిషణ్ణాం శుక్లవర్ణాం త్రినేత్రాం।
కరధృతకమలో ద్యత్సోత్పలాభీష్టముద్రామ్
విధిహరిహర రూపాం సేన్దుకోటీరచూడాం।
కలితసితదుకూలాం జాహ్నవీం త్వాం నమామి." గంగాధ్యానము.

"ఆలిఖ్య సఖ్యాః కుచపత్త్ర భఙ్గీ। మధ్యే సుమధ్యా మకరం కరేణ
యత్త్రాలపత్త్రా మిద మాలి యానం। మన్యే త్వదేశావలినాకనద్యాః" నైష. 6(69)

ఇందులటీకలలో మల్లినాథనారాయణులు "గఙ్గా మకరవాహినీ ఇతి ప్రసిద్ధేః" అని వివరించినారు. వరుణునికి మకరము వాహనము. "వరుణాయ జలాధిపతయే మకరవాహనాయ పాశహస్తాయ" అని వరుణప్రార్థనాగతము. వాహనములు చిహ్నము లగుటయుం గలదు - చిహ్నము=ధ్వజము—గరుడధ్వజుఁడు, వృషభధ్వజుఁడు, ఇత్యాది; - ఆన్యాయమున మకరధ్వజుఁడు వరుణుఁడు.

115 నటనపరకేకి...['అకు దను' అనుకల్పన సరిగాదు].

133 వసతు ల్వెల్వడి వానకై గుడిసె మోవ న్రాక...[గొడుగు మోవక]

146 అల మలయాద్రిఁ గుంభభవుఁ డన్యతకంబు శరత్తుకుండమం డలిఁ బ్రతిబింబకైతవ మున న్దమ కిచ్చిన...[శరత్తు.]

160 అంబరవాసు లగ్ని క్రియకై...బెలుచం...యాక్రమించెఁ గా। కం బరితాప మూన వవఁ గాచె...[నాకం బది తాపమూన]

166 మొగిలు విరియొండ వెండియు। గగనమణిస్యందనంబు గదిసెనో యనఁగన్. [విరి యొండ వేఁడియు]

5(8). హేమాభాంగ...। శ్యామాత్వంబలి...[శ్యామాంకం బళి]

చూ. 'భూసురవంశ్య, పుణ్యజన పుణ్యజనాంకము తావకీనమే।
పో సమకూరెడిం గులముపాత్తున దైత్యులకెల్ల నంకతన్.' 6(51).

[టీక. అంకతన్=నామధేయ మగుటచేత].

80 కదళి దివియించె నగ్రాంఘ్రికంబు...మెఱయు గోత్రచ్చ్యులను గెంపుగుఱులుగావ్రా {అగ్రాంఘ్రికంబు.]

81 ప్రియలాభదశ స్తాయిఁ దొఱగించునో.

'అదియుంటె భక్తి యెవ్వతె। యెద విశ్లేషైక ధీరవృత్తిఁ బ్రియాలా
భదశ స్తాయిఁ దొరగించును। హా దనున, నదిగాక యున్నయవి వైశికముల్.'

88 పలుపలగాక నీలములబన్న సరంబయి నిర్మలాంగికిన్ [పలుపల గాఁగ]

98 ఖండితపూగీనాగర।...హిండితములు గావించియ - (మగు తాంబూలము)ఖండస్థిర భక్తి సొసఁగి కదలి చెలులతోన్ (ఖండిత-ఖండంబులు అనుటలో పౌనరుక్త్యము. తాంబూలమేదిక?)

111 క్రూరతిథిఁ గృష్ణరజనిఁ/దద్వ్యరిఁ గనియుఁ। బెద్ద లిగురాకుఁ బట్టిన పెట్టుకడిమి.

129 స్థాణు వొక్కండు స్థగవాఁడు దలఁక కమియు।ఫల మొంగఁ గనట్టి కినియుక స్సద్మ వదవ

తరతరులఁ గూర్చి నోఁకఁగనీరలఁదె పువ్వు। హైనవనుమాద్యత్కుముదిన గనిరొంచొఁగడ. (౫౦౭).

6(6) చము రైన తోల్కుబుసంబు కొంకియును [కొక్కుయును].

27 చని కాంచెన్ విరజాభిధాంతరవపుః...(విరజయను నామాంతరముగల దేహముగల).

''కావేరీ విరజా సేయం వైకుణ్ఠం రఙ్గమన్దిరం।
పరవాసుదేవో రఙ్గేశః ప్రత్యక్షం పరమం పదమ్.'' మఱియు -

''అస్తి ప్రశస్తమహిమా వైకుణ్ఠోఽకుణ్ఠవైభవః।
యః స్వప్రావరణేత స్థ పరస్తాత్ప్రకృతే రపి,
యద న్తే దివ్యతటినీ విరజా నామ విశ్రుతా
సంసారదావదగ్ధానాం జీవానాం తాపహారిణీ.''
తత్ర దివ్యం మహా ధామ। వైకుణ్ఠాభిధ ముజ్జ్వలమ్।
తత్ర స్తమ్భసహస్రాఢ్యే। దివ్యే శ్రీమణిమణ్డపే।
సింహాసనేఽతిరుచిరే। విభూతిద్వయచిత్రితే।...
శేషస్య మృదులే భోగే ఫణామణిరుచా స్తృతే।...
సమాస్తే శ్రీపతి భగవాన్ లక్ష్మ్యా భూమ్యా చ నీళయా.'' డి. మా. చ. ౧

39 ఐనయొవ్వాని శక్తింద్రియ వితతికిని [అయినయెవ్వానిశక్తియింద్రియవితతికి]

ఇందు వ్యాఖ్యాతృప్రముఖ ప్రక్షిప్త చ్ఛందోదోషములు. యతి (21) ఉదా.

అసాధు వని విమర్శకాదులు తలంచిన సాధుయతి:—'అకు లేతద్వదనేన్దు' 5(182).

'ఇందు ప్రథమపాదములో ప్రాథరములో అఖ్ప్రిశ్లేష చేసికాని యతిని నిర్వహించుటకో వలసినది.' అని వ్యాఖ్య, భ్రాంతిమూలకము. అట్లు సాధ్యపడదు కావున యతి దుష్టమే అని కాయకవాదుల విమర్శ. అదియు పొరఁబాటే. ఇది ప్రాదియతి; కనుఁడు:—''ప్రాన్తతి - 'అది బన్ధనే' (ధ్వా. ప. సేట్) - బాహుళకాత్ ఉన్ - అగమశాస్త్రస్యానిత్యత్వాత్ న నుమ్ ప్రాప్తిః; యద్వా - 'అద భక్షణే' (అ. ప. అ.'') రామాశ్రమి.

1(8) సీ। ర్పదర నిజత్రివక్రతయుఁ బాపఁగ మ్రొక్కెడు నా కుమారిపై.
ఇట యతి భగ్నము. 'చొప్పడఁగ' అని పఠించిన సరిపడును.

1(19) మా। ర్భాలస యైన భృంగతతిగాఁ దుద క ప్పమరన్ - (తతిగై)

2(48) దవధూమంపుఁ దమంబులోఁ దమరసద్రవ్యంబుఁ పంకేజజాం
ధవభాషప్రతతు ల్హరింపఁ గురుసెగ్గుల వెల్లి కుబ్జ్వరుకాపరితానంబులజాడ.
('కురుసెగంటల్' అని సాధుపాఠము కలదు.)

98 నీయిచ్చ[illegible] [illegible] [illegible] ప్రకర విన్నగ మెచ్చించెక...([illegible])

4(26) 'కవి[illegible]రాపకనము' - ('వలిగలం జన్న' - అని సాధుపాఠము క[illegible]

[illegible] ('కుమ్మదద్యుతు' అని అఖండయతిధ[illegible] కలదు సాధు [illegible])

117—[illegible]

[illegible] ముఖ×:—['×ూడ మూపట్టె' అని పఠనీయము].

181 వి। ర్ణయతుల...×ను బ్బాళ యుంచుక విప్ప ['వ్రాల్బ్బు' అనునది.]

135 అప్పు దనోన్యవ్య విజగీషు లైనన్పృపుల । కరదానలతుండి అభ్ధలత్యుంబులైన
  స్వాన్యయుక తాళిచేఁ గీర్తి×చాలఁ ×నెనో । యన నశాళిఁ బ్రపుల్ల కరాళి మెఱసె.

['స్వకుల కరపాళిచే' - అని పఠించిన సరి.]

5 (52) తమనంటక ... నల్లశస్త్రీలఁగా । జననం బదం×ఁజేసి కూడియును సు×శ్త్ర ప్వాంతలక ['కూడియును సం×సక్తాత్రలక']

110 నవమిళిందప్రాహు × జీకనిమంత్రణ శోభనాతుత ప్రతతి ['ప్రాహు × ణక' అనిరూ.]

128 ఎదు। ర్పడ ఘటి పార్చులై చురచు×రక దుద కుల్లఁగ స్రుక్కునో యునక.

['చురచు×రక'] క. 'చురగంబులలోఁ గూడఁగ । నరదము సకలంబునుజ్వ లానలశిఖలక । చురచుర వోయినఁ గని య। న్నరుఁ డచ్చెరు వంది కృష్ణునకు నభిముఖుఁడై.' భార.

129 వన ననుమాడ్కి నుమినిన×నని చెఁ బొగడ ['నలరె' - పా.]

182 ఒ।చ్చెల చేఁడై ! తఱ చెందుఁ దల్లి బడిలో×లట్టొటయే తా మహిక ['బడిలో × ల్చెట్టొట']

6(80) తెవు లయినం గ్రహం బయిన...దే। లవుతను వూరకే [దే। లవతను]

7(81 వి×తానరణ న్మణికింకిణీకలా। లాపముల స్సుఖంబడుగ×నాటిటఁ జొచ్చి...['లాలసఁ జొచ్చి' అనునది. - 'పతాకరణత్' సరిగాదు.]

సందిగ్ధములకు సమాధానములు

ర ఱ యతివాదము. 6 ఉదా.

4(152 రాట్నంపుగుం ద్రలు నాఁ దెనెకొలంకులం బొరలిపా×రక విచ్చు పంకేరుహంబుల.

['శ్రేణు లట్టి నభోంతరాళమునఁ బా×రెన్పత్తులు' - అను మనుప్రయోగమువలన పాఱుధాతువున లఘురేఫము సిద్ధము]. దీనిని రాయవాదులు రేఫఱకార యతిగా నుదాహరింతురు. శ. ర. కారులు శకటరేఫతానిర్ధారణకై 'అవిశ'కు 'చెఱంగు'ను, 'చెఱంగు'నకు 'అవిశ' ను ప్రదర్శించినారు. అనఁగా అవిశ క్రిందను చెఱఁగు క్రిందను రవిశకును చెఱంగునకును రెంటికిని "అవిగయఁ బట్టుపుట్టము చె×ఱంగుమఱుం గయి యున్కిఁజేసి గా । రవపరిమాణమం దలియరామికి మచ్చిరుచున్నయొక్కప । ల్లవునకుఁ జూపె నొక్కతె." శృం. నై. 6(131) అని యొకటే ప్రయోగమును ఉదాహరించినారు. అందువలన ఈరెంటను (అవికయుఁ జెఱంగును) అన్యోన్యాశ్రయ దోషపరాహతము లై అసాధకము లైనవి. మఱి సాధకమైన ప్రయోగము గలదు:—"ఒఱపరి గన్నఁ గూడఁ జను, నూరక సన్నలంబాఱ వాడుఁ ద । త్తఱ పడు, బోటిఁ బిల్చెదువిధంబున నొ త్తిలిపల్కు, నవ్వుఁ, బా। ల్మఱు పొరుగిండ్ల కేఁగు, నొకమట్టున నిల్వదు, చంటిమీఁది ముం। జెఱఁ గడలించు వైశికపువిగ్గు నటించుచు జార ధారుణిక." జైమిని భారతము.—'పాఱు' ధాతువున గురురేఫమునకు శ. ర. లో- "వేటాళచాపమెత్తి...।మీఱిన... నల్గడం। బాఱఁగఁజేసి." అని ఉ. హ. ప్రమాణీకృతము. దానికే లఘురేఫమునకు-శ. ర. లో "శ్రేణులట్టి" యను మను పద్యము ప్రమాణీకృతము. ఇట్లే శ.ర. లో రవికను, ప్రమాణమియ్య

కదా, "ఆధునికులు కొందఱు ఉభయరేఫముగా ప్రయోగించినారు" అని వ్రాసి, ఉభయరేఫముగా సూచించినారు. చెఱకుసుమాత్రము రాయవాదాభిమానముచేత ఉభయరేఫముగా పఠింపలేదు. ఇదియును రచితతోడిదే, దీనినికూడ ఉభయరేఫముగానే పఠించుటయుక్తము. గ్రంథము పెద్దనార్యప్రణీత మని ప్రథయుం గలదుగదా. రాయకృత మైనను పెద్దనసంస్కృతము కాకుండునా? ఆ యాధునికులకు మాత్రము కొమ్ములు మొలచినవా? శ. ర. లో పాఱుధాతువునకు "ఇది లఘురేఫక మగుట కాదికవుల ప్రయోగము కనఁబడలేదు" అని జ్ఞాపికం జేర్చినారు. ఇదియును నట్టిదే గావున ఈరెంటికిని ఒకటే గతి.

7(49) "చంచలలోచనఁ గానకున్న దూ। ఱెదు మఱి కాని, బుద్ధివిపరీతతఁ బొందక పోయిచూడుమా"—'దూఱు'-నిందార్థకము గురురేఫము శ. ర.; కావున-"కానకున్నఁ బో। రెదు మఱి కాని" అని పఠించుటొండె, పెద్దనగారి పాఱుధాతువునకుం బోలె గ్రుక్కమిక్కనకుండుట యొండెం దగును. 1(64) "ద్రవిడ కుటుంబినుల్ పసుపు × ఱాచిన"—ఇట పూర్వముద్రణములందు మూలములోను టీకలోను గురురేఫమే ముద్రితము; అయినను - శ. ర. లో 'రాచు' లఘురేఫముగానే పఠితము. అందులకు "పాపముల్।రాచుట యొండెఁ గాకిసాప। రంబుల కొరకు దూరమై," అని మను ప్రయోగమే ప్రమాణీకృతము.

5(126) "తేనె కట్టిచాఁ। దఱుదుగఁ దాల్పఁగాఁ గొరవులై యొరగంబడెఁ గొన్నిభూజముల్" - దీనిని రఱసాంకర్యమునకు చూపుదురు. ఎట్లన—కొఱవి (గురురేఫము)=కొఱకచ్చు, అదే లఘురేఫము=కరవకము,గోరంట; శ్లేష గావున సాంకర్యము క్షంతవ్యము, మనువులో ఱులకు గురువులకే అభేదము ప్రయుక్తము - "కొఱఁతం బడుం గుకవి" అవమాన మొందుననియు, కొఱముసం బడుననియు శ్లేష. కొఱఁత, కొఱుత అని భేదము. ప్రస్తుతప్రయోగము అంతకన్న వికృతము గాదు. ఆం. భా. కారుఁడు కొఱఁత శబ్దమునకే పై యుభయార్థములం జెప్పి పెద్దనగారిని రక్షింపఁజూచినాఁడు. "కొఱఁత నాఁ దక్కువ కొఱ్ఱు వెలయు."-ఇది శ.ర. మతము గాదు.

త్రియతిలో భంగములు 3.

1(58) ఈ రెం × డును దీప ల్గాంచు నమ్మా × డువులెవె యడుగఁగ × దోఁచు సద్యత్రతో స్మేరనలిన ద్వంద్వ...[నమ్మ×మ్మ కలవె].

4(288) చరద్విష్టిఁగ వైరిపక్షే × క్షణము సచివరు × ధ్యా స్వపక్షేక్షణంబుగ [సచివు × ష్ట]

6(75) ప్లవమానోత్పాత ధూత×ప్రకర పటిమ హో×లాహలస్ఫూర్తి హేతి
ప్లవబృందంబుల్ కని న్న × ల్గడఁ బొడుపొడు మగ్ పల్కులు మల్కులు గాగ్.
['ప్లవమానోత్పాతధూత×గ్లపన'-అని, 'బల్వడిఁ బొడుపొడు'-అనియు, పఠించునది.]

ప్రాసవిశేషములు 4.

5(158) కంథరసింధు ...వ్యా। ద్గాంధిభిదోర్ధ.-ఇది భారత ప్రయోగలబ్ధము.

వ్యాఖ్యాతృప్రకల్పితప్రాసభంగములు.

2(97) [illegible] తెలిసి తే [illegible] కరగ.—

ఇందు థథప్రాస మెట్లు సాధు వని యాక్షేపము. మధురలో వర్గచతుర్థమే గాని ఇట వర్గద్వితీయము గాదు. ద్వితీయము శబ్దశాస్త్రసిద్ధము, చతుర్థము పురాణసిద్ధము.—యమునా తీరమం దొకమధుర, పాండ్యదేశమున నొకమధుర, రెండును ఏకనామములు. కానిచో, 'దక్షిణమథుర' అను వ్యవహారమున దక్షిణ అని వ్యస్తము చేసికొనవలయును. లేదా, రెండురూపములును ఈపాండ్యనగరికి కలవని తలంపవలయును:—

"నాగశైల ఇతి ఖ్యాతో। నగోఽభూ ద్భువనత్రయే।
తత్క్ష్వేళం మధురీకృత్య। యదా రక్షతి తాం పురీం।
సున్దరేశ స్తదారభ్య। విశ్రుతా మధు రేతి సా."

అని హాలాస్యము. ఇట్లే శంకరాచార్య ప్రయోగంబును_

"విశాలా కల్యాణీ స్ఫుటరుచి రయోధ్యా కువలయైః
కృపాధారాధారా కిమపి మధురా భోగవతికా
అవన్తీ దృష్టి స్తే బహునగర విస్తారవిజయా
ధ్రువం తత్తన్నామవ్యవహరణయోగ్యా విజయతే."

"విశాలా - కల్యాణీ - అయోధ్యా - ధారా - మధురా - భోగవతీ - అవన్తీ - విజయా - ఇత్యష్ట నగరనామాని" అని తట్టీక.

2(80) భృగుపతుల యాదవాఖ్య శశ × బిందు ననంగుని నంబరీషుఁ బూ। రుఁ గురుని రంతి రాఘవు మ×రుత్తునిఁ గాలము గెలుపుచ్చదే. ['పూ।రుగురుని' అనవలయును.—యయాతి యర్థము. ఒండువగ 17గురు మహారాజు లగుదురు. 16 గురే పురాణములం బరిగణితులు. చూ.

["హరిశ్చన్ద్రో నలో రాజా పురుకుత్సః పురూరవాః।
సగరః కార్తవీర్య శ్చ షడేతే చక్రవర్తినః॥"]

"గయాఽమ్బరీషౌ శశిబిన్దు రఙ్గః।పృథు ర్మరుత్తో భరతః సుహోత్రః।
రామో దిలీపో శిబి రన్తిదేవా। యయాతి మాన్ధాతృ భగీరథాశ్చ॥"

[పద్యములో శశిబిందుని నంగుని' అని పఠించిన దీనికి సరిపోవును.]

2(242) "దాన వా। తత్తుభితత్వ మేయఘముఁ దార్పదు; శంక దలంగు మియ్యెడన్."

['దానఁ ద। త్త్రిత్తుభితత్వ మేయఘము' - అని మార్చుకోవలయు. వాఙ్మయములో ఈ ప్రాసమే ఇంకొక్కెడఁ గలదు.

"రక్షోదేవమిథోఽట్టహాస హాహాహారావంబులుం గూర్మమం
థక్షోణీధరఘర్ష ఘుర్ఘుర నినాదంబుల్ దృఢాకర్ష వే
గక్షుభ్యద్భుజగేంద్ర ధూరిఫణ ఫూత్కారధ్వనుల్ ఘూర్ణితో
ద్యత్క్షీరాంబుధి జంతుఘోషములు మెం డై నిండె బ్రహ్మాండమున్." దశావ. కూర్మ.

["ఘూర్ణితం। బౌ క్షీరాంబుధి" అన్న సరిపడును.]

రఱ ప్రాసమునకు ఈ క్రింది దీనిఁ గూడఁ జూపుదురు:—

8(57) వరవర యిటు బంధచ్యుతి। కొఱ కగు వంగాష్టకాఖ్యగురుయోగము వి। స్తరముగ

చెప్పితిని—[చప్పతి కల మను...ఘనయోగము]...

6(41) "ఏలా అంతు ల్వాలవుల్కు అంత్యాకుల యేలా చింత తేలా వగల్."

[రప్రాసము.—'ఏలా రజ్జల్' అని పఠింపవలయును.]

ఆ క్షే ప స మా ధా న ము లు.

ఇందు దుష్టప్రయోగములు పెక్కు కలవని కొందఱు వచింతురు, కాని వారెవ్వరును పూర్వోక్తములను తడవినవారు కారు. మఱి దుష్టములని వారువారు చూపినవానిలో పెక్కులు సాధువులేగాని దుష్టములుగావు, వారు ప్రదర్శించు దుష్టప్రయోగములలో వాస్తవముగా దుష్టము అయినవి కవికృతములే యని వారిమతము, కావని మన్మతము. ఇట నేడు ఎవరును తప్పు అనని దానిని తేల్ప ఎవఁడేని తప్పనును. అట్టియెడ విమర్శకు సమాప్తి యెట్లు? కావున తత్సమాస్యర్థమై ఆక్షిప్తములును, అనాక్షిప్తములును, వాస్తవములును, ఆభాసమానములును, సందేహాగ్రస్తములును, అగు సమస్తదోషములను నే నిట నుద్ఘాటించెద. ఇట్లు చేతలో పెద్దనగారి నౌకయవధిగా చెప్పుకొనెదను.

అత్వసంధి (63 ప్రయోగములు.)

1(6) చెమ్మంచు
15 [illegible] పాడి
19 పుట్టు కానని
2(9) గంగనుగాన
23 కంటి పైన
20 అఘి మందు
33 ఒకంగము
41 అనంత
3(9) మాటారి
19 [illegible]
26 [illegible]
4(8) పోనై
(19) [illegible]
58 [illegible]
59 [illegible]
60 [illegible]
64 [illegible]
80 [illegible]
87 ఒక్కం[illegible]
[illegible]

112 ఎంతే విప్పె
118 చేష్టుడిగి, కొంతొడి యుచు
127 ఒక్కంతబ్బ
131 మేఁ కొరవు
135 ఓ లాడ
140 కలం కడఁగ
170 పొంది [illegible]
188 విచ్చపై, ఒక్కడంల
197 కాను కిచ్చె
223 దొబ్బంచు
224 కొంతేపాటి, ఎంతైన
234 [illegible]
235 ఒకంతై
237 కలిసిన కైక్కవ
239 ఎంతే [illegible]
248 కొం [illegible]
269 [illegible]
270 [illegible]
271 ఎంతే

5(14) కాటు కిడిన
39 ఒకింత
43 కొంతడఁగు
47 ఎంతే
61 ఒకద్భుతము
115 నారెగయు
117 బంకంటి, ఇంతిదుగూఁడి
185 కల్లవఁగా
6(9) ఎంతో తడవు
20 పాయుగద్దము
22 చోరవీక
26 ఇంతలయించిన
32 మాటతు
7(18) పాతకలారని
62 మాటాయింటి
65 ఎంతే దాను
66 ఎంతే కాకి
108 [illegible]
109 ఎంతే, ఎంతే, [illegible]

ఇత్వసంధి (23) ప్రయోగములు.

క్త్వార్థకారసంధి (4 ప్రయోగములు)

2(22) అందిచ్చు, 4(216) ఒదిఁగుండిన, 6(25) అందిక, 7(21) చించిచ్చువారిం

ఇతరేకారసంధి (19)

1(88) అతనింట	8(88) కూయిడక	155 పొరలాడ
2(82) నింగ్గిటు(నింగియు),	3(148) కమ్మచ్చున,	6(6) పచ్చిత్తితోలు
35 ఒకటై	285 పోఁడిమహి	7(8) తిత్రోకటియు
59 దోయిలొగ్గుచుక	252 మిక్కిలిడుకొంట	21 గంజిండ్ల[వ్యస్తములు]
60 అవిరెగయు	5(58) తాదువంటతివ [తాటి మైయుతివ]	39 ఐనయెువ్వానికి త్రింద్రియు వితలికివి
61 ఒంటొల్లె		
8(4) తరవాయుడుగ	66 ఒక్కటయి	45 పెండ్లగుటకు

ఇందులకు యథామతి సమాధానము నిరూపించెద. దీని పీఠికలో "మూలమును లేఖక ప్రమాదాదులచేత నానావిధపాఠములుగా నుండెను...ఇట్టి యీగ్రంథమును జాలినంత ప్రయాసపడి భిన్నదేశపుస్తకములను దెప్పించి శక్యమైనవఱకు శోధించి...ముద్రించి"—అని యున్నది. అట్టి సమాధానములను నిరూపించుటలో నేనును ఎటనేని యించుక శోధింతునేని (అనఁగా సవరింతునేని) అందులకై క్షంతవ్యుఁడ నని విన్నవించుకొనుచున్నాను.

2(9) 'గంగనుకాపె' 'గంగనుగాపె' అని వ్యస్తరూపకము గావించుకొన్న సరిపడును.

7(13) 'పాతకులారని' - 'పాపులారా' యనవచ్చును.

2(29) 'అఘిమందకీర్తి' - 'అఘిమక వినీతి' అని పఠింపఁదగును. 'అఘువందకీర్తి' అని పా. అఘ్వారోహణమం దని యర్థము. - పుస్తకములో 'అగువందకీర్తి' అని పా. ముద్రితము.

5(19) 'పతాకవ'-'పతాకగ' అనుట సరి.

4(118) 'చేష్టుడిగి'-'చేష్టడిగి' అని పఠింపందగును.

డిగిడించుటు త్యాగవాచకములు [14 ఉదా.] 'భువనసంక్షోభముగఁ జలంబును బలంబు॥ డిగక వలువ్రమైఁ బోర వాడియు బకంబు.'' మార్కండే, 2(12). "శివికేశ్వరుండు డించిన యోగిరమ్మును కన్న సేయక భుజియింపవలయు.' కాశి. 2(75)

"ప్రతికూలాచరితంబు నావలన నల్పంబైనను గాంచితే।
ప్రతికూలాచరితంబు నీవలన నల్పంబైన నేఁ గంటినే।
కృత మెన్నండును లేనిచంద మిది లక్ష్మీపుత్ర నీయందు న।
న్నతిదుఃఖాన్వితఁ డించిపోవఁ దగవా యధ్యానపుం బట్టునక." హరవిలాస 8(86)

"కవటుడించి" ఆముక్తమందే 7(17). "జాయ కని డించి" రామాభ్యు. 5(217)

"వాలుగంటి నొంటి డించి" రామాభ్యు. 5(216)

"ఇలు డించి" భోజరాజీయము 2(16)

'మహాత్త్వముం దెగ డక్కాలయును' శ్రీరంగ. 8(598), [దిగువకు తా. చూ].

'తప్పు లేక రాజా తను డించి' క. క. ర. 4(196).

"తపమును జపమంత్ర తంత్రముల్ దిగనాడి" నెల్లూరి శంకరవి హరి. 1(109)

"కులము దిగఁదాఁచి యీ మాలెతల వరించి" 2(183) "పిదప నాతని బంధించి పెంపు డించి" 4(91) "శాస్త్రి దిగనాడి" 4(191)

"ఆసు దిగఁగా రయంబున లేచి యేసె" ఉ. హ. 4(245)

ఈ 'డిగ' ప్రయోగమున కాశ్రయమైనపద్యము ఆముక్తముద్రణములో నిట్లున్నది.:—

"తడి తల డిగ్గ ముంచి జడతం దుదఁ జెప్పలఁ గన్ను విప్పి పు
ల్పొడుచుచు నీరు ముంగఱలపోలిక ముక్కునఁ గూఁట నోటఁ గొం
తొడియుచు గూఁటికఱ్ఱ మొసగ త్రుచు తెక్కువిరుప్పు మున్నుగా
వడఁకుటె గాక చేష్టుడిగ వక్షము పక్షులు జానువుల్ సారఁ."

ఇందు నేఁ గన్న పా.—విప్పి × పీఁడి; కఱ్ఱ × కట్టె; నోట × నోర; చేష్టు × చేష్ట; వక్షము పక్షులు × పక్షులు వక్షము - ఇందలి 'చేష్ట' పైయట్టు సరిపడుచున్నది.

7(44) ఈరంగధర్తంచు - "ఈరంగభృత్తంచు" అనవచ్చును.

4(170) "పఱచు శరదభ్రములమేని పాండి మమరె" "వఱలె శరదభ్రములమేని పాండి మమరె" - మూలములో 'పఱచు' అప్రయోజకము.

అత్వసంధి సామాన్యమునకు

"బొబ్బిడి యార్చెఁ" భార. ఆది. 6(212); "చిగురుఁ గొమ్మైన" - మను. (150); "తామరతంపరై" - మను 3(29); "చిలువాకె" మను 3(84); "కానుకిచ్చి" మను 4(15); "గొడవగు" మను 4(63); "పాలాన" [పాల + ఆనఁ] మను 4(99); "గోరంటా". మను6(8); "ఏచూ జెవ్వండు గొన్న విత్తు." ఉ. హ. నా. సో. 3(32),

క్త్వార్థసంధికల్పములు

2(22) అందిచ్చు, 6(25) అందీఁ;

'అందిచ్చు' అను శబ్దసముదాయము శబ్దపల్లవము, 'అందు + ఇచ్చు' అని యేని, 'అంది + ఇచ్చు' అని యేని - ఎట్లు ఛేదించినను నిర్దోషము. ఇందులకు కారణము - ఇచ్చుధాతువు తోడి అందుధాతువు తెలుగున భాషాప్రపంచమున పరశ్శతములుగా ప్రయుక్తమై యుండుటయు, కేవల క్త్వార్థకారసంధులు ఎటనుం బ్రయోగింపని లక్షణకారులు దీనిని విశృంఖలముగాఁ బ్రయోగించుటయు, ఇట్లే క్త్వార్థకారసంధిగా 'అందేఁగఁ', 'అందక్కడ', 'అందుండెఁ' ఇట్టివి ఎందును లేమియు, ఇట్టులే 'పారలాడెదు' మను. 8(64), లోనగునవియు.

అందిచ్చుటకు ప్రయోగములు (17)-

"సమరము నెదుర్కొనా కురు! జమ్మి వెసం బ్రాఁకి విడిచి చాపము నా కం
దిమ్మనుచుఁ [illegible]ది. లే! కమ్ముగుం దమ్మహీజ మలసక పెక్కెఁ." భార. విరా.

'అందీక' - [illegible] 5(161); 'మడిచి యందిచ్చినపుడు' - శృం. నై. 8(84), "పెన్నం[illegible] పెదచక్ర[illegible] అందిచ్చి లెక్కపూర్ణందుకవ" హరి. 2(12). ఈమాఁటి కవు[illegible] క్త్వార్థకార[illegible] ఇది. పెంపటి కవులు ప్రామాణికులు దీనిం ప్రయోగించి

యున్నారు: — "అందియ్య శివుఁడు తగ నానందించుచు నారగించి" కాశి. 3(90); "కాల్చిన కోలామిషఖండము ల్దనకు భక్షింపంగ నందిచ్చినన్" —105; "పశ్చిమాంగన చేతి కందిచ్చు విద్రుంపు టద్ద మనఁగ" భోజ.(108); "ఇంపారఁ బ్రియుల కందిచ్చునవియు" (107); "నోటి కందియ్య" శివలయాశ్వ. 3(77). "లాజలందిచ్చు నట్టి సోయగము" 4(81); "బుడుత లందిచ్చు తెలనాకుమడుపు" 5(5); "మడుపు నందించుచ్చుదారి" 25; "వెలఁది కందిచ్చుచును రామవిభుఁడు వేడ్క" దశావ. 7(243 - 6 పం); "తెలియాకుంజుట్ట లందిచ్చుచో" (15) "కీలుజడ కేలి కందియ్య బాల నగియె" 3(318 - 5 క్రిందినుండి); "అందిచ్చువారు" - కృ. రా. వి. 3(64); 'అందియ్య' బసవ 3(175). ఇట్టివి వాఙ్మయములో ఇసుకపాతరగానున్నవి, చదువువారికి ఒకరుచూపనక్కఱలేదు.

4(192) "తారాడు నత్తెల్లజల్లులు"-'తారాడు' అందిచ్చువలెనే శబ్దపల్లవము. 'తారి + ఆడు' అని విభాగము. ఇదియే ప్రమాణము - శ. ర., ఇట్టివియు వాఙ్మయములో నవారిగాఁ గలవు. 'తేలాడు' - భార. విరా. 5(60) "తేలి + ఆడు" - శ. ర. "మిట్టాడు" - (మిట్టి + ఆడు)=సంచరించు. "అంగళ్లయందు మి + ట్టాడ మానిసి లేక" - కాశి. 5 శ. ర. "మిట్టాడంగ నరుండు లేని యడవిన్" మను. 4(58) "ఏల దురంతవేదనమెయిం బొరలాడెదు" మను. 3(64). "పొరలాడు"...(పొరలి+ఆడు) పొరలు. "బిడ్డలు వచ్చి వసుంధరాస్థలిన్ బడి పొరలాడుచున్ బరెడుపాటులు మాడవు." శేష. ౧ ఆ. శ. ర. "ఎన్నగేంద్రపుఁ జఱు లెన్నంది పెన్నంది కోరాడు తనగుబ్బకొమ్ము లాడ్డి" మను 4(87).

"కోరాడు...(కోరి+ఆడు)..."తేంట్లు పఱవఁ గోరాడెఁ గరులు"-"ఆము." శ. ర.

"వెరఁజాడు...(వెరఁజి+ఆడు) జొరుకొను..."వెరఁజి వెరఁజి వెన్న వెరఁజాడుచున్నాఁడు! నీసుతుండు మమ్ము నిలువనీక" వి. పు. 7.-శ. ర.

ఇట్టివి వాఙ్మయములో పెక్కులు కలవు. కావున ఈ ప్రపంచమందు శ్రీసోమయాజుల వారు "అందిచ్చిన" చాపము - కుంభజానునికి పిశాచి అందిచ్చిన కఱకుట్లను, దయాళులు "చించిచ్చిన" చీరలను కాపాడుచున్నది. తప్పు సేయనివారగు పెద్దనగారు ఆచాపమునే కేలంగొని "మిట్టాడి" "పొరలాడి" "కోరాడి" - ఇట్టి యాథాయాత్మ్యము లెన్నియో కావించినవారై "వెన్నుని వెరఁజాడిన" వెన్నలను అంగీకరించి, అహల్యాజారుని 'కోడాట'ను ఇంక నిట్టియాటలను ఎన్నింటినో కాపాడినారు.

వినతయొక్క "సవతాలు" - "విడిదిండ్లను," "కోమటిండ్లను," "తాడువంటతినను" - ఇట్టి సమస్తమును గాపాడుచున్నది.

ఇక్కడి యీనిర్ణయము ప్రకృతకావ్యకర్తృనిరూపణార్థమే గాని శబ్దసంధిసిద్ధాంతము గాదు. అందులకై వేఱుచర్చ వలయును.

పరిశీలనార్థము పనికివచ్చును గాక యని ఈచర్చలో బుద్ధిపూర్వమైన మఱికొన్ని యుత్సంధులను ప్రదర్శించుచున్నాఁడ. అందుం గొన్ని యీ యుదాహృతపూర్వములకే ఆశ్రయముగా నున్న నుండును.

"చంపి తిత్తొలిచి గాలి గొనవైచిన కుక్కకడిమంబు" భార. శాం. 3(285) విశ్వామిత్ర చండాలసంవాదము. "తోలొలిచి" అని పా. అని అధోజ్ఞాపిక. "దినవాథనందన

[illegible] లోలుపు వృదము చేసి" - కాశీ. 6(184). "తిమిరగజాసురు వధించి తిర్గొలిచిన"- శ. క. ర. 4(182). "ప్రొయ్యెడి" కాశీ. 5(163); "పత్తిరిడి" కాళ. 8(105); "తిరిరి యుం కంటుల డిమ్మిరెత్తకమున్న" 177. "కాఁగిలియ్యదు" వరస. 2(25). "వసుధామరనారీలఁ కాఁగిలిచ్చి" విరంక. 4(42). "చతుర్థుఁ డొకజాతిఁ చెండ్లాడి" వరాహ. 9(128). "పెండ్ల యువకాఁటిమండి" వరాహ. 3(30) "శవెలందుకఁ చెండ్లాడ × రిక్కరాయఁ దేఁగుదేఁగఁ డవి" నీలా. 8(4). "ధర్మతత్పరులకు గల్పు బ్రాఁతే" భార. శల్య. ౧. "ఇమ్మెయి ముక్తి బ్రాఁతి బ్రాహ్మణులకును రాజులకును." భార. అశ్వ ౧. "కేళివనినుం దేతెంచె" పాండు. 4(257). "మాడలు వేయే సిచ్చును" కాళ. 3(146). "పురిలోనుం డిటువత్తురే" - కృ. రా. వి. 2(85).

అనతిచ్చు - ఈ ప్రకృతి భూయిష్ఠముగా నానారూపములం గబ్బములం బ్రయుక్తము.- ఒకకొన్ని యుదాహరణములు.—[55 ఉదా.] నృసింహ. 1(60), 3(60). 5(192). "అనతీకృపణ"-శృం. నైష. 3 తుదను. "అనతిచ్చినది" భోజ 6(200), (201); కృ. రా. వి. 2(62). "అనతియ్య" చంద్రికా. 3(104), 5(72); 5(125). "అనతిమ్ము" వరాహ. 1(134), 151; 2(188), 88; 7(114); 8(2), 59, 111; 9(4), 153; 10(10), 72, 128; 11(5), 185. శకుం. 1(191); 2(152), 157; 8(182), 278; 4(127), 137, 185; 5(58); 6(161). "అనతిరండుము" మను 1(80). "అనతిచ్చె" కాశీ. 2(7). "అనతిత్తురే" కాశీ. 2(84). "అనతిచ్చితి" భోజ. 1(183). "అనతిమ్ము" పరమయోగి. 4(4) దశావతార 85(23) 184(4). 216(7) "అని ధాతపడంతియు యానతిచ్చె" కళా. 4 శ. ర. బసవపురాణము - 3(177), 246; 4(91), 148, 171; 5(126), 178, 208; 6(98), 99, 262.

"వానికాఁగిలిది యొక్కడ" మను. 3(5); "ఒక్కరాతి రిచట నున్న" - కేయూర. 3(41) "పనేమి" కువలయాశ్వ. 5(20) "అరమాని పాత్రవిస్తారము" పాండు. 1(115). "ఇన్నని" పాండు. 4(147). "మన్నింపంగఁ జాడింతటఁ" వరస. 3(185). "మవకటికి నాతవమా", వరస. 4(84). "ఈ చెలఁ దీపాము నిభము" కాశ. 4(187). "ఊఁగాను" శ. ర., "పాలపాడు" శ. ర. "దోఁగాడు" - "మెదలాడె గందుదుమ్మెదలవారు" కృ. రా. వి. 4(42) "భువనైకమోహంబు పొడలాడ" చంద్రికా. 6(64). "సవతాలికి" - భార. అను. 1(204) సవతి + ఆలు శ. ర. "సవతాలికొడుకు" కాశీ. 4(266) "విడిదింట్లఁ"- కాశ. 4(68). "కోమటిండ్లఁ"-పాండు. 4(149). "కలికాయుధునిఁ బట్టి కోడాటలాడించి" విక్ర. 5(11). "అనయిమ్ము చాల్చా వానన్నఁ తెనకి." వరసు. "అత్తవారింటికి" - పరమ, 2(165). శృం. నై. 7(18). 'కంచంత కాపురము' పాండు. 3(81); 'మాపటిసందుననఁ'- హంస. 4(100) 'తాటాకుల వప్పుళ్లకు' - వరాహ. 3(55). 'అత్తవారింటి. కరిగెదు వాలతాంగి.' శృం. నై. 4(13). 'పెండ్లింటికడకు' - కృ. రా. వి. 4(116). 'గ్రుడ్డవ్వ' - కూరమ్మి. 2(37); 'మ్మునమ్మ' - 2(89). 6(85) 'దించిచ్చు' -దీనిని కూడ శబ్దపల్లవముగాఁ గొనఁదగును; ప్రయోగకాపాం[illegible]యములు. నాకకాలీయములు. ఇట్టే దశావతార చరిత్రలో 'పంచిమ్ము' 82 పుట 16 పం[illegible]వ్యాకము పరిగా సి సి × రొండుఁ బంచిమ్ము'.

'[illegible] [illegible]. ఆది. 6(160); విరాట. 1(78). '[illegible]' [illegible]. 1(78) '[illegible]' [illegible]. '[illegible]' - శృం. నై. [illegible]. '[illegible]' [illegible]

4(88), 4(61). 'క్రాఁతే' - మార్కం. 5(242). 'పదేసి' మార్కం. 4(8). 'తొమ్మిదేసి'. మార్కం. 4(140, 190). 'రాతి ఱిచట'- మంచన. కేయూర. 3(41) 'పూరిల్లు' మంచన. 1(9)

తత్సమేకారసంధి.

తెనాఁలిన 6(10) 'ఐన నెవ్వాని శక్త్యింద్రి × యవిరతికిని', - అని సవర్ణదీర్ఘసంధియైన, 'శక్త్యింద్రియ' అని పరరూప సంధియైన, రెండును ఘోరములే. 'అయిన నెవ్వానిశక్తి యింద్రియ విరతికి' అనుట సరి. 6 (54) పుట్టునీఁగద - ఈఁగు×నీఁగు.—

ఉపోద్ఘాతములో దుష్టసంధుల కుదాహరింపఁబడిన ప్రయోగములలో నొక్కటి యిట చర్చించెద; కడమ ఇప్పటికే చర్చితపూర్వములు.

'పుట్టునీఁగద'-ఇందులకు 'పుట్టుక × ఈఁగదగు' అని పదచ్ఛేద మనియు, 'పుట్టునీఁగదగు' అని యుండవలయుననియు ప్రతిపాదించినారు. పుట్టునీఁగదగు' అను ప్రయోగము దుష్టముగాదు. వీరిముద్రణములో ఉపోద్ఘాతమందును వ్యాఖ్యానమందును మూలగ్రంథమందును 'నీఁగద'లో అరసున్న లేదు; అది యుండవలయును. ఇట పదచ్ఛేదము 'పుట్టుక + నీఁగదగు' అని. 'నీఁగదగు' అని యిట పదము. 'నీఁగు' అనునది తొలిరూపము, దానికి 'ఈఁగు' అనునది రూ. కలదు.

"నీఁగు - దే. స. క్రి. నివర్తించు. 'ఉ. ఇక్కథ భక్తితో వినిన + చెప్పెడుఁ గీర్తన చేసిన జనుల్। నిక్కము సర్వదోషముల నీఁగి భజింతురు భవ్యభద్రముల్.' భార. అర. 5ఆ. శ. ర. బ్రౌనుదొరగారి టీకలోను 'నీఁగదగు' అని నకారాదిగానే ఛేదము.

"నీఁగుట: V. a. to get rid of. 'నొక్కతపస్వి నొక్కవ్రతిరాఁడే చూడఁడే తత్కృపవల। బుట్టు నీన్న(ఁ) గదగు. 'అనఁగా యీరాక్షస జన్మము పోఁగొట్టు కొనెదను' - బ్రౌన్యము.

రాయకర్తృకతా వాదాభినివేశముచే ఉపోద్ఘాతములో 3 (89) 'రెణ్ణాళ్లు' 4 (13) 'కల్లాన' అను రూపములు 'మతికొన్ని చిత్రప్రయోగములు'గా ప్రదర్శింపఁబడినవి. ఈప్రయోగములలో దోష మేమియు లేదు. 'మతికొన్ని' యను పదములచే నివి దుష్టములుగా చెన్నఁబడినట్లు కనఁబడుచున్నది. ఇందు చిత్ర మయినను ఏమియు లేదు.—ఎట్లన—'రెణ్ణాళ్లు' అను పదమున ఉపోద్ఘాతములో ణద్వయము ముద్రితము, మూలమున నద్వయమే కలదు. నద్వయమే శిష్టసమ్మతము. ప్రౌ. వ్యా. సంధి 15 - చూ.

"కొన్నియెడల నవర్ణంబు పరంబగునపుడు పూర్వపదాంత్యడకారంబు నకారం బగు ఉ. రెన్నాళ్లు. 'క. పదిదినము లైదుప్రొద్దులు। పదపడి రెన్నాళ్లు నొక్కపవలుఁ రేయుఁ;" భార. ఆది. 1(69). మూన్నాళ్లు-ఎ. గీ. 'చెలఁగుమానిసమూన్నాళ్లు పిగ్గుతోడఁ। బలిమిలోకవ మార్గంబు పరిహరించి'—కాశీ. 2(72). వేన్నాళ్లు, తే. ఏళ్లనీళ్ల నొండె వేనీళ్ల నొండెఁ గడుక తాతఁ దోమినఁ గలుగు శుద్ధి.' మార్కం. 3. ఇంచుకంత హెచ్చుతుందులుగా ఇటువంటి ప్రయోగములు వాఙ్మయమందు సమృద్ధిగాఁ గలవు.

'ఏల రెన్నాళ్లకుఁ జేరచిక్కె' కాశీ. 2 (79) [ఇట 'రెణ్ణాళ్లకు' అని గద్యముద్రణము అశుద్ధము.] 'నరవరోత్తమ నేఁటిమూనాళ్ల నుండి' మను 4 (73) [ఇందు 'మూనాళ్ల నుండి' అనుముద్రణము ప్రామాదికము.]

'తాను మూన్నాళ్లు మూఁడేండ్లుగాను గడపి' - దశావ. 6(192 - 2); 'మూన్నెలవలెఁ రొండు' - పాండు 2(104). 'ఏన్నాళ్లమండియు' 4(158). ఇట్టి యీసుశబ్దమును ప్రయోగించి నందున జఘన్యత యేమియు లేదు.

'శల్లాన' - ఇట్టిరూపము శిష్టసమ్మతము, కడుం బ్రసిద్ధము. ఇట్టి ప్రయోగము ఆముక్తము లో నిదియొక్కటియ గాదు, ఇంకనుం గనవచ్చును:—తారసానకు 3(32), మోహనాలతో 1(88), శ్రీభండారానక 2(95) సోణాలు 5(50), కప్రానన 5(89), ఏతాల 6(18), రెండాన 5(48), 4(261), రెంటాన 6(19), గండాన 7(62); ఈరూపములు సూత్రసిద్ధములు. సూత్రము వీరిటీకలోనే ఉదాహృతము 'వికృతౌ క్వచిచ్ఛ లోపో మోర్ద్ఘ్రిర శ్చాత అదిమస్య ధవేత్' అని; ఇందులకు టీకలోనే భారతప్రయోగ ముదాహృతము.-'మానుగధృతరాష్ట్రుఁడు ప్రాణానం గలుగంగ' అని.

దీని ప్రయోగబాహుళ్యము నించుకంత నిరూపించెద.— 'అడవిమెకాలతోఁ గదు పులై' - మను. 5(52). 'పంతాలు' - రామాభ్యు. 7(128). 'మంచుఁ గుంచానఁ గొలుచు' పాల్కురికిసోమన్న ప్ర. ర. 14. 'వీఁడు ప్రాణాన సరిగిన వెదకి వెదకి। మనల వెప మార్చుఁ గాకేల మనఁగనిచ్చు.' కాశీ. 7(252). 'పూచినకొరవిపూఁ బొదరింటి చందానఁ। గత్తెర యొకచోటఁ గదలకుండె' కాశీ. 1(138) 'ఖండలీశక్తి నాఁగఁజకోర నేత్ర। పామచం దాన నుండెడు ప్రథమధమని.' కాశీ. 2(125) 'జంకించి పరపృథక్జనకోటిచందానఁ। గలుగఁ జీకటిపెన్ను చఱచునాఁడు' కాశీ. 3 (234). 'వారువోసినచందాననాటి యుంద్రు' కాశీ. 5(182). 'కన్య గండానఁ బుట్టిన కారణమున.' కాశీ. 5(329).

సంబారాలు, వడియాలు, 2(121); ముత్యాల 4(78), లాతాల 5(10), చుట్టాలు 5(19), రత్నాల 6(44), వజ్రాల 6(45), ఉండ్రాలు, బొండాలు, ఖండాలు 6(55), వేసాల 7(188)- ఈపదునొకండును పారవిలాసములోనివి.

'చుట్టాల సురభికి సుందరీమణికి' - హరి. ద్వి. 'చిలుకగుత్తాల' కువలయాశ్వ. 3(94) 'కేయూరులాలలోపాము' నా. పంచ 1(587). 'ఇనుపకచ్చడా లట్టుకొను మునిమ చ్చురెల్ల। తామరపుసేత్రలిండ్ల బందాలు గారె.' మను. చక్కిలాలు 3(168), చరణాల 3(236), పన్నాకాలకాంత 3(330), విప్పన్నాల 4(149), బోనాలు 4(158), నిజాలథక్తుఁడు 4(165)-ఈరూపులును బసవపురాణములోనివి. 'వనగురిపెండకవ్వానఁదూరి'-మల్లయవిప్ర. 2(56) 'పడిగొని యడిదాన వైచి కందానఁ। దుడుచుకొతులు' గౌరనహరి. ద్వి. 'ఊడిగాలు' కువలయాశ్వ. 1(93) 'పంతాలాడు' కళా. 1(42). 'పూసగ్రుచ్చిన చందానఁ బొసఁగఁ జెప్పి' కాశీ. 6(232). పెరిఁగినతెవు లడఁగఁజూడు పెద్దతనాన' రామాభ్యు. 7(76), '[illegible] పాలానఁ జెప్పాలానతేక పోవ నీవు దోఁచితొ' మను. 4(98); 'భార్గవుఁడైన। చింతాన చిలికించు రంకముగ' మను. 1(50). ఇవి రెండును పెద్దనగారివే. ఇంకనుం జిత్రమా? 'విష్ణుం డొఁ గోవిందు పాటానఁ బోవుదాన' భోజ. 4(250) 'సాయాన నడుచుచుక్కృతివి। సాయాన యతిక్రమించి' రామాభ్యు. 5(27). 'అడలున నోదానఁ బడు నవ్యగజముల కరణిని' రామాభ్యు. 7(44). 'ముత్తియంపుసాలాకాన' కువల; 3(20) 'చల్లఁదనాన' చంద్రికా. 2 - 39 170 ; [illegible]ఁదనాన' చంద్రికా 100, 'కారుకాలానఁ గలిగిన గొరవంకలు' [illegible] 4(42) [illegible]గానను' పరమయోగి. 3(157). 'జాగానఁ గానము సమూన [illegible]

తారా. 1(58). 'దీని కెనయైనచాన జగానఁ గాన' 'రెండానం కెయివెట్టుకొని యతఁడు నిద్రించునా,' 'వాన లేనికతాన వాడి వత్తులవలె। సకలసస్యంబులు సమసిపోయె.'-వరా.7(52).

ఈక్రిందివి రెండు అళికంబున యతిని డాఁచినట్టి సర్వజ్ఞుని ప్రయోగములు.—

'నీకతానేకువు నిమ్నగా రయముచేఁ జెం దైనచందాన' ఉ. హ. 4(124).

'చందన ధరణీరుహంబు చందాన ననిన' ఉ. హ. 5(265).

'నీవాముమేమి। యేకతాన వచ్చితిరా కిరాత' వరాహ. 2(46). 'హా। పానకు నొడి కట్టుకొని। గా నేఁడు విధాత.' వరాహ. 66. 'కాలానన' వరాహ. 80. 'తగిలివచ్చిన చందాన' వరాహ. 8(50). 'అతనిఫాలానఁ గ్రుచ్చె భాగ్యాక్షరములు' వరాహ. 57. 'విచ్చినమెట్టదమ్మి కమటానన' వరాహ. 91. 'నాతి పువ్వుములకుఁ గా వ। వాన నాస పెట్టుకొనకు' వరాహ. 91. 'చిలుపచిలుపనీరువిధాన నెన్నెలలు మొనసి' వరాహ. 4(147) 'ఎట్లో యొక్కచందాన వీడ్కొనియెన' వరాహ. 7(94). 'ఒండొంటిఁ బానిపోకుండ దానికిఁ గట్టు వైచినచందాన వళులసొంపు' వరాహ 128. 'జగతినెందును లేని చక్కఁదనాన సొం। పగు చిన్న ముద్దుమొగముతోడ' వరాహ 161. 'చందాన'-శృం. శా. 8,4(180) 'మ్రుచ్చుఁదనాల పుట్టినయిండ్లు' - ప్రభావ. 1(108). 'ఏనుఁగుఁగంబానకుఁ దిగిచినట్లు'- ప్రభావ. 5(29). 'కడలితరంగల వెఁడగారుచందాన' కృ. రా. వి. 3(28). 'అట్లనే రేపు జగడాన కరుగుదెంచి' 8(108) 'కయ్యానకుఁ గాలుద్రవ్వుచు' కూచి. రుక్మి. 'తలవంక న్నెలవంక గల్గుదొరచందానన' దశావ. బల 288(8) 'పోనీపో మనవాఁడుగా యనుచు మాగపుణ్యానకున వచ్చినన' దశావ. కృష్ణ. 813(8). 'కాలానకు' హరవి. 4(25), 'అంతఃపురానకు' 4(55), 'జంత్రాన' 1(22). 'కుంతాన' కువ. 2(186), హజారాన' 8(20), 'చంతాను' నారా. పంచ. 1(857).

ఇట్టి శాస్త్రోపదిష్ట - ప్రయోగప్రసిద్ధ - పెద్దనార్యప్రయుక్త రూపమును - 'చిత్రము, పెద్దనోచితము గాదు, రాయప్రయుక్త దుష్టరూపము' - అను ప్రత్యక్షవిరుద్ధవాదమునకు ఏమి చేయఁగలము.

అచ్ఛలో సంబుద్ధి డుజ్జునకు లోపము.

'కృష్ణరాయ' - 1(81, 84, 85, 40, 41.) ఈలోపము బహుప్రబంధసిద్ధము. మనువులో:— 'సుధీశేఖద్రుమ కృష్ణరాయ లీలామదనా.' 2(1); 'శ్రీకృష్ణరాయ, గుణరత్నాకల్పా' 4(1). వసువులో - 'శ్రీ తిరుమలరాయ' 2(1); 'తిరుమల మహారాయా' 3(1),'తిరుమలరాయ' - 4(1). నరసరాజీయములో - ఓబళనరసా, ఓబధారుణీశ్వరనరసా, ఓబపార్థివనరసా, ఇత్యాదులు పెక్కులు కలవు. శృం. నైషధములో-'కేశాదిరాయ' 1(112); 'మామిడిసింగా' - 8(1)-అని పల్మాఱు కలదు; జక్కన విక్రమార్కచరిత్రలో - 'జన్నయసిద్దా' అని పలుమాఱు కలదు.

ఇట్లు అనేకమహాకవిసమ్మత మగుటంబట్టి యీ డుజ్లోపమును సాధువుగాఁ గొనందగును.

వల్లపంచమి.

4(120) 'అడి వహించెఁ జాలు మబ్బుల నిల ముంచు నీలఘనపుంజమువల్ల బలాకమాలికల్' - ఇది పెద్దనగారి 'చలిమలవల్ల' వంటి దందురు. కానిందు 'కొలనిలో' అనుటకు

[illegible] అని ప్రయోగము కలదు. అట్లే 'వలస' అనుదానికి రూపాంతరముగా 'వల్స' అని కావ్యములందు అరుదుగా ప్రయుక్తమై యుండును. దానిని ఆధునిక 'వల్ల' వ్యవహారబాహుళ్యమునంబట్టి యాధునికులు 'వల్లగా' వ్రాయుట, తలంచుట, ముద్రించుటయు సంభవించెనో? ఒండె- 'పట్లన్' అని అయాయికావుల కతులు కావించిన క్వాచిత్క ప్రయోగములు అక్షరరూప సామ్యముచేత, 'అవిఘ్నమస్తు' 'అవిప్రసుస్నా' అయినట్లుగా, అర్థానుగుణ్యముచేతను బహుళ వ్యవహార గోచరమయిన 'వల్ల'గా మాఱియుండ నోపు.

బ. వ. ళ్లు వర్ణకమున ఉల్లోపము.

సంధిలో బ. వ. లువర్ణకోల్లోపము కృతమని యాక్షిప్తి. 1(71) నీరుకోల్లొక్కటకోళ 4(188); అంబల్లోమ్ముచుచున్; 5(124) కుళ్లుతి; 6(61) ఎన్నిమార్గాణము.-ఇది మహాకవిజాష్టము.

కొనికి కాదేశము ప్రయుక్తమని యాక్షిప్తి.

ఇది పెక్కింట లేఖకాదుల ప్రభావముగానే యుండును. 6(22) ఒద్దుకయుండు - 'ఒద్దుచునుండు', లేక, 'ఒడ్డియయుండు' అనుట యొప్పును.

6(18) భామిక తెత్తుక పాతిపోవుకుమల-'భామికలఁగొని' అనునది. 7(21) అంగుళులఁ బట్టుక - 'బట్టుచు' అనునది. 6 పెట్టుక - 'పెట్టుచు' అనుఁడు. 16 పెట్టుకుండు - 'పెట్టుచుండు' అనుఁడు. 7 తలయంటుకాడు - 'అంగడిలోఁ దలంటాడుతడవు' అనియుంట యొప్పు. 20 మోచుచేతుచో-'మోచుకొంచుఁ బోన్' అనుట మెఱుఁగు.

కొనన్ అనుటకు కోన్ అనుట సమ్మతమే.

8(23) మాన్పుకోన్, 4(248), 4(87) మంచికోన్; 6(40) త్రాడ్గాతికోన్; ఇందులక- 'కద్గోఁబాలక' వసు.; 'కాముం జెరికిఁగోక' హరవిలాస. 5(32); కొల్లలు గోనట్టారెదు క. క. క. 8(215).

ఔపవిభక్తిక కార్యము రాదు.

2(9) పోరునన్; 2(81) తేరునన్; 1(80) నీరుబుగ్గ. - ఇందులకు - 'విల్లుసేర్పు' భార. అర. 5(222), 'విలువిద్య' (225, 236, 239, 241. 244. 245), 'మన్ననె'......(282). 'విల్లుపేట' మను. 4(87). 'గోరున' రామాభ్యు. 5(179); 'ప్రోలున' రామాభ్యు. 1(187); 'పోరునన్' [illegible]. 8(74).

సమాసమున ఉత్తుపై టుక్కునుక్కులు రావు.

2(8) మందారు; 2(17) కురుంజావిడలు; 4(80) పిడుగుక్కు; 4(280) బండారిలు; 4(288) [illegible]; 5(46) లాసెడ. _ ఇందులకు - 'సుమఁజివురాకు' మను. 8(82); 'రాజామో [illegible]'—„—5(81); 'తెల్లనిగట్టులు'—„...4(16).

[illegible]సమున ట్టువకు లోపము వచ్చుట.

1(14) [illegible]; (58) [illegible]; (56) [illegible]. చద్దోయి, (71) [illegible] [illegible](74) [illegible]; (75) [illegible]; [illegible] 2(5) [illegible]; (9) [illegible]; (97)

పొదిలేటిచాయగములు; 4(148) కెండిసులాకపిండు; (156) తెల్లనిగంటలు; 5(25) తూరుపుపిండు తలపులు; (91) పలువన్నెవస్త్రములు; 4(89) పలువన్నెకట్ల కెత్తిది—

ఇవన్నియు 'అంచపిండు' భాగ. 'పక్కతండము', 'పచ్చతాచట్టుగమి', 'తుడుము గతేమిడి రొక్కదండడియు! పెల్లరొంలుక గల్లెక్కలంచు' మను. లోనగువాని వంటివి.

4(21) 'రేవగటిరేక' – అప్రాణివాచక శబ్దఘటిత ద్వంద్వము ఏకవచనాంతంబు పరు. చూ. ప్రౌఢవ్యా. సమాస. 30.

4(190) 'యజ్ఞోపవీత పద్మాక్షమాలికతోడ.'—'...మాలలతోడ' అన్న అర్థిల మని భయమేని, 'యజ్ఞోపవీతముతోడి పద్మాక్షమాలిక' అని విగ్రహించుకొనవచ్చును.

సమాసమున అన్వాదులకు ఉలోపము.

1(65) అన్నవి; (84) అన్వాటలుగా; 2(6) చన్నంజ్ఞ; (52) అన్నతిగా, 3(8) అన్నీలం వాదిగా, అన్ క్రుత్యురాక్తి; 3(70) వాసనల న్నూళి; 4(7) అన్వారు, (80) అన్కాలిమి; 4(146) అన్కతకంబు; 4(200) అన్నప్రిళ, 4(261) మన్ద్వజాల; 5(188) రాగమన్నలమున; 7(14) చన్త్రోళ.— ఇందులకు 'బ్రహ్మాండ మన్గరడిగా' మను. 3(59). చూ. ప్రౌ. వ్యా. సంధి. ౧3. 'జడిగా నొక్కరుక్కలు' ప్రౌ. వ్యా.

సమాసమున ముగాగములోపము.

2(10) గందపట్టెలు; 5(106) పరపువ్వులందు. ఇందులకు – '(దంతంపు) సరకట్టులు' మను. 1(15) 'గందవోడి' మను. 3(75); 'ఎద్దాకొ గందపట్టెగతి నుండ న్నాదుకేల్' కళాపూ. 'బోనకావడి' క. క. ర. 5(839), 'బోనపుట్టిక' క. క. ర. 5(840); 'అమరుల బోనపుట్టిక' పారిజా. 2(40).

సమాసమున పుంపాదేశమునకు స్వరము పరమైన టుగాగమము రాదు.

4(161) కంజహితాప్తోదయ! పెలసంజ. 6(82), సమీపపూరగా 6(121), పక్షిప్రధాన పాపవాహ్యంబు. ఇందులకు—'తమలపాకు' జగత్ప్రసిద్ధము, 'తామరపాకు' శృం. నైష. 'పట్టపేనుంగు' పారిజా. 3(88), పరమయో. 4(85).

సమాసమున తద్ధర్మార్థక విశేషణోకారమునకు పొల్లున ముగాగమము.

1(82) 'ఊరుంగాయలు' – ఇది 'ఊరుఁబిండి' పాం. రం. 4(184) వంటిది. ఇట్టిదే 4(95) '(పసిండి తగటుం) దొగడుం బువుతేకు మొత్తముల్' – అనునదియు. పెద్దనగారు మనువులో 'పాల్పగుం జవిక' 5(76) అని ప్రయోగించినారు. వాడుకలో 'ఊరఁగాయ' యనిరే. ['ఊరుగా'-అలవము.]

4(115) పుట్టంగొడుగట్టు? అందురా? అది అలుక్సమాసము – 'ఊరఁబిచ్చుక' వంటిది.

క్రియాజన్యవిశేషణములతో తత్క్రియాకర్త షష్ఠీసమాసముం బొందుట.

5(40) మీఁపాడిన హరిచందనంబులు, 5(27) కంతునియుడిన పత్త్రికాకు 6(82), మాపతించిన శాస్త్రములు—ఇవి అద్భుతపాండిత్య స్ఫోరకములుగావి దుష్టములుగావు.—'అత్యంతము పరం పరాభివృద్ధిగా కాపాడుచున్నంబునాయిని' మను. 1(48). 'తనచే!పిరవాసం బడకపోవ తల్పునకు తగకు."

మహాత్ములకు విశేషణములైన యమహద్వాచకములకును అట్టి నపుంసక లింగములకును, అట్టి మహద్వాచక శబ్దాంత సమాసములకును, ఉభయథా విభక్తికల్పనము. 13 ప్రయో.— 1(87) నృపశేఖర, (88) నృపకుంజర, (78) భారత భూమిసుర వతంసంబు, (98) భక్తవ్యాదృప్తిమత్పుణదాత్ర; 2(88) నిగమభూధరముల్, (39) విద్వద్వతంసంబు, (40) ఇందుకులావతంసంబు, (41) మధురాస్పదుండు, 6(50) భాగవతవతంసంబు, (59) తత్త్వసంశయలవిత్ర, (100) సమస్తలోక సముదయాధారుఁ, (122) నాసీరుఁడగుచు, (31)సకల దురితావతంసయగు హింస.

ఉభయథా అన్నందులకు 25 ప్రమాణములు.

'పార్థివవంశశేఖరుఁడు' భార. ఆది. 3 ఆ., శ్రీవాణీ లీలాస్పద—,,—8; పాండవసింహంబు—,,—6; శాపమోక్షకారణుండు—,,—8; 'అక్కుమారసింహంబు' ఉ. హ. 5(253); భావుకకారణా—,,—6(278); 'వ. సృష్టిస్థితి లయకారణుండు'—మార్కం.1(9); 'ధరణీకాంతావతంసంబు' కేయూర. 3(301); 'శత్రురాజ్ఞీనజాలా' - పాండు. 4(310); 'ప్రేమాస్పదులు'—,,—5(166); 'అంబురుహ గర్భకులాభరణంబు' మను. 1(51); 'గృహస్థరత్నంబ'—,,— (72) 'వచోగాంభీర్యలీలాస్పదా' —,,—81; 'మరున్నారీ శిరోరత్నము'—,,—2(25); 'సుధీశేఖద్రుమ'—,,—2(1); 'కింపురుష వృషభుండు'—,,— 'జగతీనాథవతంసము'—,,—5(93); 'గుణరత్నాకరుఁడు'—,,—6(57); 'హరిణోత్తంసంబు'—,,—6(75); 'సారంగాంగనారత్నంబు'—,,—6(86); 'సుగుణరత్నానీక రత్నాకరుఁ'—,.—6(96); 'భువి దివి నీవలనఁ బొడమెఁ బురుషవతంసా.'—,,—'మానికులావతంస'—మల్ల. విప్ర. 3(18). 6(31) 'దురితావతంస' అన్నచో మహతీభావము కూడ స్పష్టీకృతము. ఐనను త్రిధా యనియుఁజెప్పనక్కఱలేదు. బ. స. గాఁ గొనవచ్చును.

అసమస్తమునకు - 'నాసీరమై వచ్చు నళినబాంధవుటెక్కియంబుపై దీపించునద్దమనఁగ' మను. 'అనినవారికి నర్జునుండనియె; మమ్ము ననఘ తాపత్యులని పల్కి తలిమదమున, నేను కాంతేయులను మఱియెట్లు చెప్పుమయ్య తపతి కపత్యులమైన తెలుఁగు.' భార. ఆది. 7(66). [ఇందు కవిప్రయుక్తము లెన్నియో, లేఖకాది జనితములెన్నియో?]

ఉపమానపూర్వపద కర్మధారయము.

1(16) 'పాదాబ్జ ఫాలాలంకార కచావళీమకర దీవ్యత్కుండలాంచన్ముఖా.'—పాద = తపనాంతభాగమయిన-అబ్జ = చంద్రుఁడుగలది - అనఁగా చంద్రునికన్న నాలుగుమడుంగులు శోభావంతము - అట్టి- ఫాల=లలాటమునకు - అలంకార = భూషణమయిన - కచావళీ = కుంతలభరము చేతను - మకర దీవ్యత్కుండల = మొసలివాచేత ప్రకాశించుచున్న - కుండల = తమ్ముటుంచేత - అంచత్ = ఒప్పుచున్న - ముఖా = వదనము కలవాఁడా.

2(84) 'వజ్రదోఃపరిఘ వశీకృతాన్య నరపాలకులు.' - వజ్ర = పవివంటిదైన - దోః = బాహావులు కలది (బ. స. [illegible] విశేషణము) వీన - పరిఘ = కట్లుగుదియచేత - 'పరిఘ కలదిబాహువులని అన్వయము [illegible] బాహువు గలది పరిఘ యని యన్వయము, ప్రాధము.

4(165) [illegible]న్నందు - భుమా[illegible]గొరిజ-గొర్నాము చర్మి - పురుషశ్రేష్ఠ ఇత్యర్థ[illegible] కృతా [illegible]' నానా. పుంగవుఁడైన కవిశ్రేష్ఠుడు - అనుట.

సమాసములో ఏకాక్షరశబ్దంబునకు హ్రస్వమువచ్చుట.

5(67) 'నిస్త్రులాస్య శ్రీవయః స్తంభ నిక్షిప్త నింబచ్ఛదభ్రు వల్లంబు నిక్క.' 8(28) 'వచ్చు-తిల్పుఁ జూపునను చురఁ బుచ్చుచు నిరిఁగొంట మగుడఁ, బొడమాట దమ మచ్చిచ్చునను వెచ్చమువి ద్యుచ్చలచాపజ్యఁ దూపుఁ దొడుగుచుఁ బలికెన్.' 'భ్రూవు' 'జ్యా' అని దీర్ఘముగానే యుండవలసినట్లు శాస్త్ర మున్నను సమాసాంతమున శ్రుతిసుభగతా కారణంబున, హ్రస్వీకరించుటయే మెఱుఁగు అని కవి బుద్ధిపూర్వకముగానే ఇట్లు ప్రయోగించినాఁడో, యని సందేహము. ఒండె - 'నింబచ్ఛదభ్రూవు నిక్కసుంత', 'చాపలత', 'చాపమున' అనునిట్టి రూపములం బ్రయుక్తములై యుండి లేఖకాదులచే ముద్రితప్రకారముగా మార్పువొందినవో - 'విద్యుచ్చల' అను విశేషణము చాపమునకుం జెల్లును, చలనము విశిఖప్రేరణార్థమయిన నమనాకర్షణలచేత కలుగును. చలనమునకుం గనుఁడు.—

'న నమయితు మధిజ్య మస్మి శక్తో। ధను రిద మాహితసాయకం మృగేషు,' శాకుం.

విద్యుత్సామ్యము అనుసంధాన ప్రయోగ బోధకము.—

"గాణ్డీవ మేతేన మహా ద్వికృష్టం। హ్రస్వం చ దీర్ఘం చ బభూవ యుద్ధే
తులా మి వార్ణేన త దాధిరోధుం। స్వనామధేయస్థితి కాలినేవ" భార. చ.

'ఇటు చూపటు నటుచూపిటుఁ; బటురయమున నేసె నాసుభద్రార్జునులన్' విజయవి.

విద్యుత్సామ్యమునకు.—

శా. 'విద్యుద్దండము నిల్పి పొల్చినగతిన్ విల్లందమై యుండ, న
స్త్రద్యోధావళిమానసంబున రణోత్సాహంబు రెట్టింప ధృ
ష్టద్యుమ్నుండు గడంగి ద్రోణుఁ గడిమిన్ డాయంగ వీక్షించి తా
నద్యోగించుట కేల తక్కదురు మీ యుగ్రావనక్రీడకున్.' భార. ఉద్యో. 2(143).

'మెఱసి యుదయించు గ్రహముల। తెఱచు ప్రభలఁ గ్రేణిసేసి దశదిశలం గ్రి
క్కిఱిసి వెడలె వాడిండ్లన్। మెఱుఁగులు నృపతనయుదృష్టి మిఱుమిట్లు గొనన్'
భార. విరా. 4(114).

జ్యాను చెప్పకయే శరసంధానముం జెప్పుటకు—

'అచటూరుపు యూథంబుఁ ద్రోచి పఱచెవింట న మ్మేర్చి బోయ వెస్వెంటఁ దఱుము
లోలజిహ్వాకరాళ విశాలముఖత। మోవిభీతేందు మృగశాబమో యనంగ.' పాం. రం.

2(61) తమదు తూర్పరములు, 5(45) మీదుపాటలందు - ఇవి సాధువులెట్లు?- ఈ దుగాగమము యుష్మదస్మదాత్మార్థములకని మాత్రమున విహితము. కావున ఏకత్వ బహుత్వములు రెంటను రాఁదగును. అట్లే- 'మును మాదగువృత్తాంతంబులు వినిపింపవలయు' మను. 5(16). 'మీదు విమర్శల్' - భోజరాజీయ 1(16, 7). 'మీదు సన్నిధిన్' బసవపురాణము. 8(191) 'తమదు ప్రాణలింగంబు లని'—,,—4(225). 'మొల్లలు మల్లెలు మొదలైన శబ్దముల్ [illegible] దమదు పువ్వములఁదెలుపు' అం. భా 'మీదు బ్రతుకు'—,,—4(226) 178 పు.

సమాసములో వ్యస్తపదములు.

5(80) మోపిందిబు మునికని కసరు. 2(28) పాంసక మొల్వ పాలిపోటుల ముక్తకంఠఘుం ఘోరవటంబులు 4(45). అలవ్రుట్టరాని ముత్యాలపేరటులము.—ఇట్టివి కవిత్రయేతర ప్రయోగసిద్ధములు. చూ. ప్రౌ. వ్యా. సమా. ౧౫.

ఇంకను ఇతరవిధంబులం గల్గు సామాసిక వ్యత్యాసములను చూ. ప్రౌ. వ్యా. సమా. పరిచ్ఛేదము. సమాసముల మతపారిభాషిక పదములయందు ఆయాయివ్యవహారమే సాధువు. ఇది అనుకృతము వంటిది-4(43). వీరభద్రపల్లెరములు. ఆరాధ్యదేవర్లు. శంకరదాసమయ్య - 'పలుమారు దాసమయ్య పదపద్మయుగ ప్రణతుల్ ఘటించుచున్.' బసవ 4(135) 'కావలె జియ్య భక్తజనకల్పక శంకరదాసమయ్య మద్దేవ'—,,—(136).

వాక్యములందు ఈ క్రిందితీరు లర్హములా? 4(229) పరుల కాడి తప్పింతురు; 4(197) మమ్ముం గాన్పింపుఁడు; అతనిం గాన్పించికొని; 2(13) చిల్లులు పుత్తురు తమ్ము; 2(38) కలావు లను గజాలు నివిరి; 6(52) ఇత్తనువుల కారణసేయుము.—

ఇందు తొలిదాన - ఆడి యనుపదము అర్చితవి యుండెనో?

"కంగేలు కేలితోఁ గీలించి నెఱ్ఱెంపు! మాటలఁ దగు మఱుమాటలాడ్తు." భార. విరా. ౩. (శ. ర.) కడమవి వ్యాకరణశాస్త్రసిద్ధము లయిన భవ్యప్రయోగములు.

'కంటె'ను అంతర్భావిత విభక్త్యంతర తత్సంబంధి పదార్థముగా ప్రయోగించుట.— 3(80)-ఈందు నప్రాణులం దొక్కించు కాకక్తి! స్థావరశ్రేణిఁ, దన్జాతికంటె......ఇట్టిది సాధువా?—'అజాతియందున్న శక్తికంటె' అని యర్థము.-ఇట్లే ఈపీసమం దెల్ల 'కంటె' అను అర్థము గ్రహింపవలయును. ఇది మహాకవి ప్రౌఢ్యతిశయముచేత అత్యంత సంక్షేపార్థము కావించిన ప్రయోగ విశేషము; పోథర్వ్య మని నామకము.

ఉదంత తదర్థవిశేషముపై సుబుత్పత్తి. ఉ. 5(41) ఉడికించుకంటె, - ఇది సాధువా? ఇది మహాకవి మార్గానుగృహీతము.-మను. 5(11) కైకొనుకంటె, 6(89) తలంచుకంటె.

వచన వ్యత్యాసములు.

2(21) 'ఏ వేఁడుటకు నీవు బుధు వేల చెప్పెద! భువిద మే మందాఁక నోర్వఁగల మె.' 4(46) ఇచ్చుక అను బ్రాహ్మణౌఘ మెల్ల! చోరఁ దొడఁగిరి. 4(120) ధవళాంశు కరాళి తాము, 4(155) లబ్ధతత్వ్యంబు లైన! స్వాన్వయాకరాళిచేఁ గీర్తిచాలఁగ నెగా. 4(162) కీలాళి జాలిక...చే లవంగ.—ఇందులకు - 2(21) 'ఏము వేఁడుట కీవు' అనుట సరి. 4(46) 'ఇచ్చు కమును...దొడఁగెను' అనుట సరి. 4(120); 'ధవళాంశు కరాళులు తాము'-అనుట సరి 4(155) 'స్వాన్వయాకరాళిచే చాలయశముఁ గనెగా' అనుట సరి-'స్వకులకరపాళిచేఁ గీర్తిఁ జాలఁ గాంచెగా' అన్నను సరి. 4(162) 'కీలాళు లొప్పె...చే లవంగ' అన్న సరి.

వర్ణ్యము లేని వర్ణన.

'[illegible]గరు! ఖండంబులు ఘనశశాంక ఖండంబులచే

[illegible] కాపించి యా! ఖండక్షీరత కొ నొసఁగి కదలి చెలంతో[illegible]' 5(98)

[illegible] అని వచించిన తాంబూలము సిద్ధించును.

విభక్తి వ్యత్యయములు.

6(18) 'బామికి లెత్తుచుఁ బాఱిపోవు కుసులన్', 'అంగలార్చు కపులన్'.-

'కుసులచేత' 'కపులచేతను' అని యర్థము. ఇట్లు తృతీయార్థమున అజడమునకు ద్వితీయ రావచ్చునా? అజడమునకు బహుత్వమున తృతీయాసప్తములయందు ద్వితీయ చూపట్టెడు నని ప్రౌ. వ్యా. కార. ౧౭. అందు ఉదాహరణము.—'అతనిదోర్దర్ధ్యసరసి నోలాడుచున్న। ఘనతరస్తనచక్రవాకముల నలరు। నంబ నసురేంద్రుకూఁతు రింపారఁ గనియె.' హరి. ఉ. 7 ఆ.

1(77) పద్మ; 2(16) ఇనోష్మ, 2(28) ఊష్మం జనియించు, 2(67) ఊష్మవల్లికల్, 4(87) అత్యోష్మన్, 5(85) ఉష్మంజాడి, 5(96) మత్కృతోష్మకు, 5(107) వక్త్రవిషజ్వాలనోష్మన్, 5(150) ఊష్మకు నంగలార్చుచున్; 5(97) తనూష్మ, 5(152) తదూష్మకు, 5(104) తక్కూష్మముల్, 5(185) మహోష్మ మడఁగ.-ఇట ములోపము.—

ఇందులకు - 'ఊష్మ జగత్త్రయంబునన్' హర. విలా. 6(62) 'తదూష్మలన్' - క. క. ర. 4(187). 1(85) లక్ష్మీరమణీలలామ-ఇది నాంత శబ్దము. 'లలామం చ లలామ చ' అమ.

6(61) తనున్ (=తనువున్); 4(83), (103) రాహు; 5(50) బాహు. ప్రౌ. వ్యా.లో రాహుబాహులపైని మాత్రమే ఈకార్యము చెప్పఁబడినది. చూ. శబ్ద. 26. కాని పెల్లుగా వాఙ్మయమున ఇతరములందు నిట్టివి కలవు. 'పేరున్' భార. ఆది. 4(163). 'రజ్జున్' భార. అను. 1(204); 'అంకున్' రామాభ్యు 5(129); 'ఆఖుతోన్' కాశీ. 2(43). 'మరకుతో' - ఉ. హ. 2(276); 'చంచున్' నృసింహ. 1(66).

అవిహిత మయిన వృవిభక్తి.

1(65) కాతువులు.—ఇది కవిప్రీతిచే సిద్ధము. కొన్నియుదంత శబ్దములకు అచ్చలో పంయితము కొందఱు కవులు ప్రియపడి తుదిని వుకారముం బెట్టుదురు. ఇట్లే రుమాలువకు 'రుమాలువు' కవులయాశ్వ. 5(8), 4(201), 212; 5(23), 91. 'ఆదెలుకాతనంగ నగుకరారి' ఆం. భా.

ఈ క్రిందివి దుష్టప్రయోగములు గావా?—1(58) సూత్రపట్టిన (ములోపము); 4(117) చూపట్టె (ఋలోపము); 4(204) కూపెట్టిన (యిలోపము); 6(68) బహిపడ్డ (బహిస్ అను సాంతావ్యయమును తెనుఁగున ప్రయోగించుట); 4(29) 'దున నేటికి' - (దున్నులో ద్విత్వ లోపము); 7(18) ఒతె (ద్విత్వలోపము); 1(82) మూకు మందు?

కావు. ఇందులకు—'సూత్రపట్టినమాడ్కిఁ జాడ్కిఁ బెలుఁగ' రామాభ్యు.6(92); 'కావించె దుమదుమము। కూపెట్టఁగఁ గాలకంఠు కొడుకు' కాశీ 7(90).—అట్టివే 'చూపెట్టు', 'మోపెట్టు', 'చూపట్టు'.

'బహిపెట్టి నతని యున్నమును...అభోజ్యమండ్రు' భార. శాం. ౧. (క.ర.) [అప్రేరణమున 'బహిపడ్డ'.] దున్నులో ద్విత్వలోపము విష్ణుచిత్తీయకారునికే కాక అతనికి ముందే 'అరణ్యపర్వమున శేషము' చెప్పిన 'చిత్రకవిత్వ వాగ్విభవజృంభితు'నికి ఆంధ్రవిద్యా తృతీయునికి శ్రీప్రబంధపరమేశ్వరునికిం గూడ ప్రియమై యుండినది:—దును - దే. సు. క్రి. దున్ను నకు రూ. 'దునకయు వెదపెట్టకయున్ । దనరె నఖిల సస్యములును. హరి.పూ. క.ర.

ఒలె (ఒల్లె) భాషాస్వభావముంబట్టి యిది శ.ర.లో కైకొనఁబడినది. 'ముసు' శబ్ద— 'పలుచనౌక కడిలెఁ బలి ముసు చెరమలక్రైయేయ'—మను.4(45).

కొన్నిరూప విశేషములు:—4(199) నూలక్—'నూలు' ఔప., కాన నీరూపము. 4(45) ఒక్కొట—'ఇట నవ్వరూథినియు నొక్కొటఁ గతిపయసఖులు తన్నుఁగొలిచి నడుతఁ గా' మను 8 (190), అనాసు (=అనసు). 'సర్వ మసహ్య మనా వెఱుంగవే'—మను. 8(99) 'పట్టణ మేలు...దిక్తటీ। వాట్టచరత్ ప్రతాప హారిదశ్వుఁ డనా యువనాశ్వుఁ డున్నతిక్' శ.శ.ర 1(26). 'భూరిరజో గుణస్ఫురిత పద్మజుఁ డనా' [ఈ సీసమున 4 అనాలు] నృసింహ. 1(65). 6(8) పుణ్యభూమియందులకు (=పుణ్యభూమికి అని తాత్పర్యము.)— పుణ్యభూమికి వ్యస్తము చేసి దాని తర్వాత అర్థవశంబున 'కలదే' అని యూహించుకొనవలయును.

స్త్రీత్వ సృష్టి.

2(81) కురంగీమద—ఇందు స్త్రీత్వ మెట్లు సరిపడును? కస్తూరి మగలేడినుండియే కలుగు నని తలంపక చేసిన ప్రయోగముగా గానిపించుచున్నది. కాని ఇందు స్త్రీలింగము కవి సమ్మతము.:— 'నవ్యవసుధాసతి...కృష్ణరాయ నృపచంద్రుని బాహువునందు భూషణోజ్జ్వల మణులక్ మృగీమదము వాసనయుం గని ధూర్త అంగనల్' పారి. 1(20).

స్త్రీత్వ నష్టి.

3(85) కరివర కరోరురుచిర జంఘ రమణీయు.—'జంఘామనోజ్ఞ' అని వ్యాఖ్యాతలు అభోజ్ఞాపికలో వ్రైచినది సాధుపాఠము. 7(81) పతాక రణన్మణికింకిణీ కలాలాపములక్— పతాకయొక్క రణన్మణి కింకిణీకలాలాపములు అని సాధ్యసమాసముగా చేసికోవచ్చును. 'పతాక' అనుట టీకాకారులది. 'వితాన' అను పా. కలదని వారే తెలుపుచున్నారు.

4(27) క్రాంతరత్న నిరంతరచ్ఛాయదములు—'ఛాయా' అని యుండవలదా? వలదు. ఎట్లన—'ప్రచ్ఛాయ సులభనిద్రాః'—ప్రకృష్టా ఛాయా యత్ర అని విగ్రహము; అట్లే ఇటను 'నిరంతరా ఛాయా యత్ర నిరన్తరచ్ఛాయమ్ - తద్దదాతి' అనియేని, లేదా, నిరంతరాణాం ఛాయా నిరన్తరచ్ఛాయమ్ అని ష. స. గా నేని విగ్రహించుకొనవచ్చును.

4(120) 'బలాకమాలికల్'—పుల్లింగ మెట్లు? బలాక శబ్దమునుం గలదు. 'ఆభాతి సంహాత గృహీత బలాకశబ్దః,' మృచ్ఛకటి; 'హంసబలాక సారసారవ' భార. ఆది. 6(284).

6(87) కాషాయ యుగితోడ—బొందకము యుగి(?) తోడవఁ బొల్పుగాంచు' ఆం. భా. 'పంచయుగీ హారాళవిలత్వ సంపదతో'—నిరంకుశ. 1(86) 'పంచకలశయుగీమధ్యలస' పంచ కాలువిజయము. లేదా, ప్రకృత ప్రయోగమును—'కాషాయములతోడ' అని పఠింపవచ్చును. యుగత్వము ఆచారముచేత గమ్యమే యగును.

ప్రకీర్ణము.

5(88) కాహిరము—ఇది భారతసిద్ధము— 'కాహిరముతైనఁ గలని కెగ్గులు.'—విరాట 1(187) కాటి 1(65), 78, 4(188), 5(141)—పరిధాన వస్త్రమాత్రపరముగా ఈ శబ్దము కలదా? 'తకిలుముపూలకాటి కటిఁజాలిచి'—మను. 5(78). 'యగద్దనిరు పట్టాకలి ప్రాంత [illegible] కలకంటుక కొత్తచుఁ గోటకాబిలాగ్రకుంబంగ. కవాభా. 1(16). 5(187) [illegible]

ఈడుకొనఁగ నైపుఁ దుర్వ్యధ్రముల' నృసింహ. 4(178). 6(78) గవపరాకులు (నిగిడ్చి—'కవప రాకులు-గన్నెరాకమ్ము' అని వ్రాసు దొరగారు. సీతారామాచార్యులవారు దీనిని పఠింప లేదు. భోజరాజీయమున 'ఇవుపరాగోలల నిఱికించి'—5(321) అని యున్నది. 'గవప' అనఁగా పెద్ద; ప్రకృతమున గవపరాకోలల నిఱికి' అని యుండనోపు.

6(82). నోరిసని—ఈసని మనువులోని 'సీరామసేన' వంటిది. 5(159) కోనిరి—'కోనేరి' అనుటకు సంస్కృతములో ఎకారము (హ్రస్వము) లేనందున ఇకారము పఠించుట. 'కోనెటి చిన్న తిమ్మ నృపకుంజరు' రామాభ్యు. పీఠిక 41; 'కోనెటి తిమ్మభూవిభుని కూఁతురు'- రామాభ్యు. పీఠిక 98. 6(17) దూళ్ల-(=దూళుల)-(ధూళ్ల) పిప్పల్యాది. 4(94) ఈళ్లనే కలయ వాకిళ్లఁ జల్లి—ఇందు 'ఈలన్' అనుటకు 'రాళ్ల' అనుట దుష్టము, లేదా 'ఇంటిముందటి పందిటి రాడుల చేరువను' అని యర్థము చేసికొనవలయును, లేదా 'ఈలనే గలయ ద్వారాలఁ జల్లి' అని పఠింపవచ్చును. 5(20) కేళ్లు- ఇరులు కేలు శబ్దములు నిత్య బ. వ. నాంతములు గావని ప్రౌ. వ్యా. శబ్ద. ౨. సూ. కావున, 'కేళ్లు' సాధువే. అటనే కళా., క. క. ర. ప్రయోగములు ఉదాహృతములు. 2(24) ఉవ్వు, 6(77) ఊవు: 'ఏఱులుగఁ దద్వహు ఈల ఉవ్వి ఉవ్వి' 2(24) 'దేవాయుధంబులు ఊవు వారు'—పువ్వు × పూవు, నొవ్వు × నోవు, ఎల్లిదము × ఏలిదము, తెప్ప × తేఁప, కొప్పు × కోపు — ఇత్యాదులయందుంబోలె ద్వైరూప్యము. 5(44) 'పొందు'-ఒందునకు రూ. అని టీక. 'జలచార స్తబరోమత్వకే । సరిత ల్పాం డకతార దంభమున నాచ్ఛాదించుఁ దాఁ బ్రౌఢిమన్'. 'ఒందు' అనుటకు 'పొందు' అని వ్యవహారము వేఱువాడులందు ఉండెను గావలయు. లేక - 'పొందు' అని యుండెడిని. 'జలచార... పొందు' అని షష్ఠీసమాసము. పొందు = ప్రాప్తి.—లట్టుమీది యత్తునకు లోపము. 'తూలె రజనీచరభాస్కర బింబముల్ రుచుల్.' రామాభ్యు. 5. అని ప్రౌ. వ్యా. 5(44). ప్రౌఢిమన్ - ఈ పదమున ఇమనిచ్చు అసాధు వని వామన సూత్రము; ఇది ఆంధ్ర ప్రబంధములం గనఁబడుచున్నది, 'ప్రౌఢిచేన్' అన్న నిర్బాధము. 'మిగులఁ బ్రౌఢిమమునఁ గాళిక నిల్చి కోలము నటింప.' అనుచో 'యమరఁ గాళిక' యని పఠించిన సరిపడును. 6(99) నమస్సు, 4(221) మిథము - ఇవి 'ఇహాము' 'బహి' ఇత్యాదులవలె ప్రయుక్తములు.

4(196) కొన్నాళ్లు, 4(208) ఇన్నాళ్లు, 6(54) ఎన్నాళ్లు - ఇటనెల్ల ని లోప మెట్లు సాధువు? ప్రాచుర్యముచేత సాధువు. 'కొన్నాళ్లు' - 2(11) అనిరుద్ధ; 'కొన్నాళ్లకు గర్భిణియై' దశావ. 8(289), 'కొన్నాళ్లు వసించుటొప్పు.' అంతే, 6(189-12 పంక్తి); 'ఇన్నాళ్లు' కాశీ. 8(73), కువలయాశ్వ. 5(85,105). 'తన కెన్నాళ్లుండియు' - బద్దెన నీతి. (24) పా 'ఇన్నాళ్లవలె' భోజ 5(105).

1(83). తిరుమల్దేవి (=తిరుమలదేవి) - ఇందు అత్వలోపమునకు గతియేమి? సంజ్ఞాపదముల రూపములను కవులు 'అపి మాషం మషం కుర్యా చ్ఛన్దోభఙ్గం న కారయేత్' అను న్యాయంబున ఛందోనుకూలముగా మార్చి ప్రయోగించుట ప్రసిద్ధము. ప్రకృతపదమునంబోలె అ లోపవంతములు. 'మాదల్దేవి', 'మాచల్దేవి', 'సోల్దేవి'.

"ఆనరసింగక్షితిపతి । మానవతీ తిలక యైన మాదల్దేవిన్
భూనుత సమస్తగుణాల । శ్రీనిధిఁ దగఁ బెండ్లియాడెఁ గీర్తి దలిర్పన్."

O. L. Mss! Vol. II. కళాధరోపాఖ్యాన.

"ద్వీపాంతంబుననుండి వచ్చితివె భూదేవా 'ప్రశాన్తం మహా
పాపమ్!' సర్వజగత్ప్రసిద్ధ సుమతిన్ బాణాసనామ్నాయ వి
ద్యోపాధ్యాయుఁ బ్రతాపరుద్ర ధరణీశోపాత్త గోష్ఠీప్రతి
ష్ఠా పారీణ తెలుంగరయ్యాదవు మాచల్దేవి వారాంగనల్." క్రీడాభిరామము.

అట్లే నరసరాజీయములో — 'అధూ।పతి పోర్దే వేరియందుఁ బ్రబలునిఁ దిమ్మ। క్షితిపాలు నిఁ గాంచెను.' 1(61). లేదా, 'తతోఽభూద్బుక్కభూజాని రీశ్వర క్షితిపాలకః। అత్రాస మగుణ్రభ్రంశం మాళిరత్నం మహీభుజామ్.' ప్రా. లే. మా, 109. అను. 'బుక్కమా' ప్రయోగము జడి 'రహేఁ దిర్ఘలమా' అని పఠింపఁదగు. ప్రాచీన లేఖకులలో 'వల్లామ్బికా ముదవహత్', 'శ్రుతం వల్లభాలభత,' అనియు, వల్లభాదేవి యనుటయుం బ్రయోగములు. 'మాదల్దేవి' కళాధరో పాఖ్యానము. కల్లూరి నరసింహకవి నాగ్నచిత్తపరిణయములో 'పేర్రాజు' అని ప్రయోగించియు న్నాఁడు. అట్లే 'బస్వరాజు'

4(4) 'జానుదఘ్న' 'జానుదఘ్ని' అని యుండవలయును. దఘ్నచ్ప్రై టాప్పు రాదు. ఙీప్పువచ్చును.

5(8). శ్యామాత్వంబు - 'ఇట పుంవద్భావము రామి యెట్లు?' ఇత్యాది చర్చ కలదు. 'శ్యామాంకంబు' (=శ్యామ యను సంజ్ఞ) అని యున్న సరిపడును, అంకము = నామధేయము. 'ఓ భూసురవంశ్య, పుణ్యజన పుణ్యజనాంకము తావకీనమే। పో సమయూరడిం గులముపాత్తున దైత్యుల కెల్ల నంకతల్' 6(51).

2(21) అనుభవతతు—'పద్మాక్షిఁ బరి వసుభవతతు నీవ యెత్తులు పెట్టె దవఁగరాదలపె నిటతు'—'వసుభవమాన కీటు' అని పఠించుట సరి.

2(18) ఒకహారతల - హారము లెన్నియే. వగును గాని హారత మాత్రము ఒక్కటే: కావున 'ఒగి హారతల' అని పఠింపవలయును.

4(269) కపట మానిసి - అపశబ్దము - 'కవుడు మానిసి' అనునది.

2(93). భూనాయక సభ—'సభారాజా మనుష్యపూర్వా' అను సూత్రముచేత 'భూ నాయకసభమ్' అయి, తెనుఁగున 'భూనాయక సభము' అని కావలయును. కావున దీనిని సిద్ధ సమాసముగా చేయక 'భూనాయక సభ' అని సాధ్య సమాసము కావించికొనవలయును.

4(104) 'స్వర ఖర...దధ్యుదాకరముల' - ఉదాకరము - ఈ యుదాదేశ మెట్లు? 'ఉదక స్యోదః సంజ్ఞాయామ్.'

4(96) ద్రుహిణాండ కరండక ధూర్వహ - 'ఋక్పూరబ్ధూః పథామానక్షే.' అను సూత్రముచేత 'కరండక ధురావహ' అని యుండవలదా? అని యాక్షేపింతురు. 'కరండక' శబ్దమునకు 'ధూర్వహ' శబ్దముతో సమాసముగాని ధూశ్శబ్దముతోఁ గాదు. కావున ఉన్న రూపము సిద్ధము.

2(99) దోర్ధూర్ధృత - అన్నచో - దోః=బాహువుయొక్క - ధూః = భరముచేత - అను టకు సరిగాదు. ఆ పక్షమున 'దోర్ధురాధృత' అని యేర్పడవలయును. ఇచట ధూః శబ్దము [illegible]కారకము. దోః = బాహువనెడి - ధూః = కాడిచేత (లేక కాడివంటి బాహువుచేత) అని

4(166) ప్రథగ్నకాళ్యకవిక్ - 'ప్రథగ్న=విఱుచుటచేత - కాలి = కుప్పుచున్న'- అను టీక సమంజసము కాదు. కావున 'ప్రథగ్న = దున్నఁబడిన - కాలి అవనిక్=కలిపొలమంతయు' - అని యర్థము చెప్పవలయును.

4(29) సప్తరాత్రములో - ద్విగుత్వప్రాప్త మయిన యేకవచనాంతత్వము ఇట తెనుఁగున ఉపేక్షితము. ఇచట ఏడుదినములు అని యర్థము - బహువచనముచేత ఎన్నియో ఏడులు అర్థము కావచ్చును. కావున 'సప్తరాత్రముక్' అనుట శ్రేయము.

కొన్నిటికి అర్థనిర్ణయము.

2(19) పద్మినులు - 'జాతులే వంబుజేక్షణ పద్మినులు సైతము నున్నయెడ జాతు లునికి యరుద.' ఒక పక్షమున పద్మినీజాతిస్త్రీలు అని యర్థము సరిపడుచున్నది; రెండవ పక్షమున పద్మములు అనునర్థ మెట్లు వచ్చును? అని యాక్షేపింతురు. ఇచట మత్వర్థీయము సమూహార్థకము నయితము. 'పద్మినీ యోషి దన్తరే। అబ్జేఽబ్జిన్యాం సరస్యాం చ' హేమ., 'పద్మినీ పద్మసంఘాతే స్త్రీవిశేషే సరోఽమ్బుజే.' నానా.

2(8) జలజపత్త్రములం - 'తరుణశైవాల జలజపత్త్రములు పొదువ'; 'జలజదళస్థతోయములం' 4(151); 'జలజదళముల' 4(149).—ఈమాఁటను తామరాకులు అర్థము కావలయును. ఆపదము లకు తామరరేకులు గదా అర్థము. ఆయాకులకు 'పద్మినీపత్త్రమ్' ఇత్యాది వ్యవహారము ప్రసిద్ధము. రేకునకు.—'శతపత్త్రేక్షణ' మను. 'అమ్భోజపత్త్రాయతలోచనానామ్' భోజప్రబంధ. ఆకునకు - 'స్థిత మురసి విశాలం పద్మినీపత్త్ర మేతత్' రత్నావళి; 'ఉత్సృజ్య కుసుమ శయనం నళినీదళ కల్పితస్త నావరణమ్' శాకుం.; 'అనీరమె ముక్త మట్లు నళినీదళ సంస్థితమై తనర్చు' భర్తృ.; 'క్లాన్తో మన్మథ లేఖ ఏష నళినీపత్త్రే నఖైరర్పితః' శా. 'అనరాళ నాళనళినీ పత్త్రాతపత్త్రం ధృతమ్.' మాలతి. ఇత్యాద్యుదాహరణములు పెక్కులు కలవు.

'పూవర్ణే రాజతే పాత్రే తామ్రే పద్మపలాశయోః। భోజనే భోజనేచైవ త్రిరాత్రా త్ఫల మశ్నుతే' పైఠీనసి. "య ఇచ్ఛే దూర్ధ్వగామిత్వం పరం స్థానం చ శాశ్వతమ్। పద్మపత్త్రేషు భోక్తవ్యం మాస మేకం నిరన్తరమ్' స్మృతిచంద్రిక.

2(78). ఘృతపిండ నిభకర్కారీ ఖండములతోడ - కర్కారి యనఁగా దోస యని యిట టీక గలదు. ఇందుకై అనుబంధములో కర్కారీశబ్దముం జూచునది.

5(121) జ్యోత్స్నగవి - ఉరుశక్తి స్మధుమాసదోగ్ధ పిదుకక్ జ్యోత్స్నగవి చంద్రమః స్ఫురదూధః ప్రవిముక్త మైన నిబిడజ్యోత్స్నపయః పూరముక్' - 'జ్యోత్స్న చన్ద్రిక యాన్వితా' అను నమరవాక్యముచేత 'జ్యా' అని ఔకార ముండఁగా యతికై జ్యో యని ప్రయోగించుట శబ్దధ్వంసము చేయుటగాదా? కాదు. 'జ్యోత్స్న' అని వృద్ధిహీనరూపము కూడ సాధువే. 'జ్యోత్స్నాదిభ్య ఉపసంఖ్యానమ్' అను వార్తికముచేత ఈ శబ్దము నిష్పన్న మయినది. సంజ్ఞాపూర్వకత్వమువలన వృద్ధి లేమింజేసి పక్షమున జ్యోత్స్న అని రూ; చూ. రామాశ్రమీయము.

6(67) కళల్ పదునాల్గు నేర్చి - విద్యలనుటకు కళ అనుట చక్కగా లే దని ఆక్షేపింతురు.— 'ఉండుదుఁ బోళభూమి బౌకయూరఁ గళల్ పదునాల్గు నేర్చి' అని పూర్వముద్రిత పాఠము. కళల్ = విద్యలు అని టీక. 'ఒకయూరను విద్యల నెల్ల నేర్చి' అను పాఠమి [illegible]

వాల్గు సంఖ్యలోఁబడు ఇట్లు మార్చియుందురు, అనిశ్చితలంపఁదగియున్నది. లేదా గౌణప్రయోగముగాఁ గొనునది.

5(130) జడిసెన్ (= వరిసెను, వర్షించెను). 'జడియు - దీనికి వర్షించు అను నర్థము శబ్దార్థ కల్పతరువునందు వ్రాయఁబడియున్నదిగాని ప్రయోగ మగపడలేదు.' అని శ. ర. లో శీతారామాచార్యులవారు వ్రాసినారు. ఇదియే ప్రయోగము. జడిసేయు అనునర్థమున జడియు అని కవియు చమత్కారముగా ప్రయోగించినాఁడు.

4(50) 'నాభిఁ దుడిచి కప్పురపునాభిఁ బెట్టు' - నాభి శబ్దమునకు తిలకార్థ మెట్లు కలుగును ? ఈ యర్థము పెక్కు నిఘంటువులలో కనఁబడలేదు. నైఘంటుకమగుఁగాక, కాకపోవుఁగాక.- 'నాభిర్ముఖ్యనృపే చక్రమధ్య క్షత్రియయోః పుమాన్ । ద్వయోః ప్రాణిప్రతీకే స్యాత్ స్త్రియాం కస్తూరికామదే' మేదిని. 'ఖం వీజ్యతే మణిమయైరివ తాళవృన్తైః' మృచ్ఛకటి. 'విటులార్చునశిరవుఁ దాళవృంతముల్' ఆముక్త. ఇత్యాది వ్యవహారమందు తాళవృంతము ఎట్లు విసనకఱ్ఱకు పేరయినదో అట్లే ఈ నాభిప్రయోగమును దలంపవచ్చును. మఱియు నాభి శబ్దము తిలకవాచకంబుగానుం గలదు.

2(46) నిద్రితద్రుచ్ఛాయ - ద్రుమ నిద్రితమా, ఛాయ నిద్రితమా? అని యాక్షేపింతురుగాబోలును. ఈ రెండునుం గావు. నిద్రితుని (నిద్రపోయినవాని) ద్రుమ అని విగ్రహము. అర్థవశమున ఏద్రుమక్రింద నిద్రితుఁడో ఆద్రుమే అతని ద్రుమ.

ఈ క్రింది పద్యములో 'రొంపులు నంటి' యనుచో ను శబ్దప్రయోగము పాదపూరణార్థకము గాదా? అని యాక్షేపింతురా ?—

'పరి యగు నిట్టివెట్టలను సర్వము నం చటమీఁదిసృష్టికై
శరధిపది జ్వరుజ్వలిత చండతరాతపవహ్ని నాఱఁగా
గరువు లజాండు వీనిపయిఁ గట్టె నవ న్గనుపట్టె పెట్టలన్
గరి కిరి కాసరాంగములఁ గప్పిన రొంపులు నంటియాఱఁగన్.'

కడమరొంపులే గాక వీనిం గప్పిన యారొంపులు సైతము ఆఱినందున ఇట్లు త్వేషితింపనాయెను. అని తత్సముచ్చయార్థవిశేషము. లేదా, 'పంకము లంటి' అని పఠించుకొనవచ్చును.

2(58) పందిరియు చేరి.—ఇందు అవధారణార్థకమయిన - అ - ఏల ? పెట్టకతంబున మఱి రొంచ్చుటను ఈపాటియేనియు మదనోద్దీపనము లే దాయె నని భావపుష్టి. కొందఱు 'పందిరి' అని పీఠారాంతశబ్దము నూహింతురు.

అ ప్ర యు క్త ము లు

ఇందు అప్రయుక్తము లయిన కటి గల్లుబుగ్గలు ప్రయుక్తములు.—

'సామురులభావ గ్రామ్యము। భామినికటి గల్లములు విభాసిల్లు నన్' నరస.

'[illegible] బుగ్గలు ముకురంబు లన రాదు' అప్పకవి.-

[illegible]ప్రయోగములు. 1(50) చెంగల్వడిగ్గియని రచ్యుతమజ్జనార్థము కటిం గీలించి. 4(158) [illegible]నలు విక్క [కటి ఏపుఁగుకటి], 4(90) కటిం జందురకావికి బసుర, 6(80) కటి [illegible] గడిగాఁగ[దొంగల రాయునికటి]; 6(64) కటిసీమఁ గనక మేఖలఁ దాల్చి; 3(85) [illegible]గా లోగ ఫాలాధుల్య 5(125) వించుబుగ్గలన్ దొరసె మధుప్రవృత్తత.

దీనిని మహాకవు లెందఱో ప్రయోగించినారు.-

'కట్టు రింగులు వాఱెఁ గటిభాగమునయందు' - కాశీ. 8(118); 'కటీభార వాటీభవ త్సింధురక్రవ్యభుక్కృత్తి' కాశీ. 7(78), 'కటీతటిం జెట్టినహాటకత్తులును' - మను. 4(88), 'వేణీభరం బట్టిట్టై కటిఁ జిమ్మచీకటులుగా' మను. 4(68), 'ప్రోతాపి వాతాశన ప్రారబ్ధ్యత్కటిచక్ర' మను. 71, 'చీరగఁటి బింకపుఁజన్నులఁ జేర్చుకొంచు' మను. 5(68), 'కటీవిలోలద్రశనాకలాపా' ది. సూ. చ 6(49), 'ఒక నేత్రాంబుజ మొక్కగల్లము'-మను - 5(60), 'అతివేలమణితయాచ్ఛాష్ఠ గల్లచపేటము' మను. 3(116), 'గల్లభాగద్వయీ' క. క. ర. 5(198), 'గల్లములఁ గుండలద్యుతి' మను. (195).

'సాటప్టమ్భ నికుమ్భ సంభ్రమ నమద్భూగోళ నిష్పీడన
న్యఞ్చత్కర్పర కూర్మకమ్ప విదళద్బ్రహ్మాణ్డఖణ్డస్థితి
పాతాళప్రతిమల్ల గల్ల వివర ప్రక్షిప్తసప్తార్ణవం
వన్దే నన్దితనీలకణ్ఠ పరిషద్వ్యక్తర్ద్ధి వః క్రీడితమ్.' మాలతి 5(22).

'ఇప్పువుమొగ్గలం బోనిబుగ్గలం దగ్గలిక నూపు' మను 8(28).

'చిన్నిబుగ్గల లేఁత చిఱునవ్వుల' - హరవిలా. 2(115).

'పాలబుగ్గలకాంతి పల్లవంబులతోడ' - కాశీ. 3(240).

దుర్బోధములు

4(154) 'గండద్వంద్వ'...(ప్రకీర్ణకములై)-యుక్తిసాపేక్షము - 'వేదండంబుల్పువుదంతులౌట (చుఁ?) దలిపెళ్ల దండెత్త భూపాలికిన్'— 'జయదంతులౌట' అని పఠించిన సుగమముగా నుండును. కప్రమంటిన కరాళమదరేఖల్ రెండవ జత దంతములు, తత్సంపర్కపుఁ దెలిరేఖలు చెవులందు ప్రకీర్ణకములు - 'చామరం తు ప్రకీర్ణకమ్'. 5(119) 'ద్విజత గాంచియు'-ప్రక్షిప్తమా? ఈ దోషములు నిర్వచనముల కెట్లు? 4(179) 'క్రౌంచ మొకకొన్ని గ్రుడ్డులు' ఈ గ్రుడ్లు హంసగ్రుడ్లు.

ప్రక్రమభంగములు

2(80) 'మూడువిప్పు'- 'తమ్ములనె వ్రాలుటఁ దేంట్లు పెన్నెఱు లగుట' అని పఠించిన సరిపడును. 5(107) 'చిలుకసుధారసాధరల' - ముందు ఆకు రాలును, తలిరు అనంతరము పొడమును. ఆక్రమము ఉత్తరార్ధమున విరూఢము; సుధారస విషజ్వాలనలకు క్రమము లేదు, కావున యథాక్రమానుదేశంబును లేదు. చూ.-

'ఇద మకులభకస్తు ప్రార్థనా దుర్నివారం
ప్రథమ మపి మనో మే పఞ్చబాణః క్షిణోతి
కిముత మలయవాతోన్మూలితా పాణ్డుపత్రై
రుపవనసహకారై ర్దర్శితే ష్వఙ్కురేషు.' వి. ఊ.

'పండిన యాకు డుల్ల, నవపల్లవముల్ తిలకింప,'- నృ. పు.

పెద్దన్న కవనముపై యాక్షేపములు

పెద్దనవాదులును తత్పక్షమున సమాధానము చెప్పవలసిన తదీయ ప్రయోగములు మనువులో కొన్ని కలవు.-(1) లాలాటికము ('పాటవనేయుమిగ') = తిలకవాచకము, (2) గ్రామాణీకు

('చకితైణావాంతి') - ఈ రూపము హరవిలాసమునందును గలదు, (గృహారామాం - సాధువాదము). అంకస్థాయిం - ('రారాపిళ్లే'), అంకస్థాయినీ అనవలయు. (4) సలిలఁ (అవ్యయీభావము) (స్త్రీత్వమెట్లో?) (5) పతిసహాను [శృం. నై. లో 'పతిసాపత్న్య'] [పొందిన పొందిక [illegible]ఁడు గాని పతిసహానుఁడు గాఁడు.

రాయవాద విమర్శ - లింగసామ్యము

ఉపోద్ఘాతములో రాయకర్తృకత్వమును సిద్ధాంతించుట కైన వాదములలో 'ఈకవి మార్గము తక్కినకవుల మార్గమునకు కేవలవిజాతీయముగాఁ గానవచ్చుచున్నది' అని తొడంగిన విజాతీయాధికరణములో నుదాహరింపఁబడిన మార్గములు ప్రాయికముగా సజాతీయములే గాని విజాతీయములు గావు. వానిలో మొదటిది.—

కొన్నిచోట్ల విశేషణములు విశేష్యముయొక్క లింగవచనాదికముం బొరయుట - ఇందు అవి ఉపోద్ఘాతకారు లొసంగిన ప్రయోగములు:—

4(29) 'ఆయతయుష్మదాకృతికఁ గరాగ్రనగాంచల వాంత వారిధారాయుత చంద్రకాంత ఫలకావళిబింబిత యై' - ఇందు 'బింబిత' అను పదము ఆకృతికి విశేషణమై స్త్రీలింగంబునం బ్రయుక్తము. ఇది ముద్రణమాత్రకరణము—'బింబితమై' అనియు పఠింప నగు, ముద్రింపను నగు.

8(74) 'పాత్రీ ! కపుమనోగతి యొయ్యాదిఁ గలదు దాని బ్రహ్మసంబంధినిగఁ జేయుఁ ప్రౌఢి చూపె. ఇట 'బ్రహ్మసంబంధిని' 'మనోగతి'కి విశేషణమై స్త్రీలింగంబునం బ్రయుక్తమఁట. అట్లుగాక. ఈ 'సంబంధిని' ద్వితీయగా సేనియుం గొనవచ్చును. కావున ఈ యుదాహరణము అకించిత్కరమే.

లింగసామ్యము

4(36) 'కలచితనఖాకర్బుర అగుకరివర కరేణుకంధరలఁ' - ఇచట 'కంధరల'కు విశేషణ మగుటచే 'కర్బురలు' అని స్త్రీత్వమఁట; సరియే; కాని, ఇదియును ముద్రణకరణమే. ఈకవచనములో 'కర్బురము లగు' అని ముద్రించినను నిర్బాధము.

ఇట్లు ఆయుదాహరణము లన్నియు విఫలములు. ఇట్టివి గాక గణయతిప్రాసాదినియంత్రితములై సఫలము లగునవియు ఇందు సమృద్ధిగానే గలవు. వానిం గొన్నింటిం బ్రదర్శించెద:-

1(7) 'అట్టి [illegible] కాదకీలిత సముజ్జ్వల కల్పకమాల్యఁ గొల్చెదఁ'.

2(3) 'అక్షోధ్యకప్ర ! [illegible] మధుర సాంద్ర ద్రుమధుర.'

4(154) 'గండద్వంద్వగళత్కరాళ మదరేఖల్ ఫుల్లసప్తచ్ఛదా ! ఖండ[illegible].'

5(87) 'తామరసాప్త తామ్ర ముఖి.'

[ఈ సామ్యము లేని ప్రయోగము లను ఇందు అనేకముగాఁ గలవు.] ఈ సమత ఇతరకవుల సజాతీయమే యై ఈ కవియొక్క అఖండ [illegible] పాండిత్యమును నిరూపించుచున్నది. సజాతీయమే యనుటకు.—

(౧) 'స్వకీయ [illegible] చంద్రిక నిల్లడ [illegible], 3(196) [ముద్రణకరణము.]

(౨) [illegible] ! ధీర [illegible] 5(82). [illegible]

(౩) 'గ్రస్తసమస్తలోక ప్రపంచరైన మాయ' — 6(71). [ముద్రణశరణము].

(౪) 'అరుగుదెంచెఁ। గాశి నగరికి నికటభాగ దృష్టి। గగనగంగా తరంగిణీ తనూతను ల। పరిమళోద్గారిణికి మహాభైరవుండు'.—5(121). [ముద్రణశరణము గాదు].

(౫) 'బ్రహ్మమయ పయఃప్రపూరభర సురతటినికి' 5(41) [ముద్రణశరణము గాదు.]

(౬) 'సాకార యగు బ్రహ్మహత్యతోఁ జనుదేర' —5(128). [ముద్రణశరణము.]

(౭) 'నిఖిల యగు తనూభృద్రాజికి'.—6(77). [ముద్రణశరణము.]

(౮) 'అదవీయసి మోక్షపదవి యధికవిశేషా'.— 6(282).

(౯) 'గజా! కాలలు ప్రభవించె నతివికాలలు పెక్కుల్' 4(113). వరాహపురాణము. [ముద్రణశరణము గాదు]. ఇట్టివి వాఙ్మయములో కొన్ని లేవు !

విజాతీయములలో రెండవ ప్రకారము
గౌణప్రయోగములు.

నిష్ఠ్యూతాది శబ్దములు వాచ్యవృత్తిలో గ్రామ్య కష్టార్థ విగాహులై, గౌణవృత్తిలో అతి సుందరము లగుట సంస్కృత మర్యాద గదా. అది యిందు తెనుఁగున నవలంబిత మని ప్రతిపాదించి, అందులకు ఉదాహరణముగా, ఉపోద్ఘాతకారులు 'ఉమిసిన' అను నీక్రింది ప్రయోగమును చూపినారు.

4(118) 'ఉరువిద్యుద్దీపకలిక లుమిసిన ధూమ స్ఫురణ.' ఇదియు ఇతరకవుల సజాతీయమే కాని విజాతీయము గాదు:- 'ఉమిసి'యే గాక, క్రాసి, క్రక్కి, మేసి; ఓకిలించి ఈనిన ప్రయోగములు సయితము గలవు.

(౧) 'ఎఱమంట లుమియుచు నెసఁగు చూడ్కులచేత।
ప్రళయాగ్ని మూర్త్యంతరములు వోలె.'—నృసిం. 4(46).

ఇది ప్రహ్లాదుని మడియింప హిరణ్యకశిపుఁ డంపిన యేనుఁగుల వర్ణనము.

(౨) 'చిచ్చు లుమియు శిలీముఖంబు లాడలఁ గ్రుచ్చి.' కాశీ.4(221).

(౩) 'ధవళ లాంగూల పల్లవ చాలనంబులు। కౌముదీచ్ఛాయలఁ గ్రాసియుమియ.'-(269)

(౪) 'మానినులపైఁ గడు నాగ్రహమెత్తి యంగ ధూ
ళల్లచయంబు కోపమునఁ బావకకీలలు గ్రక్కెనో యనఁగ' తపతీ సంవరణము 4.

(౫) 'ఉగ్రవిషానలం బుమియుచున్న' భా. అర. ఆ.6. ప.315.

(౬) 'కాలఁది రొంటింగల తివికో। కిలకామిని పెడలఁ గ్రాసెఁ గిసలయ ఖండం। బులు
విరహిజనులపై ని। ష్ఠాలుం గ్రక్కెడు ననఁగఁ జాడు పుష్పసుగంధీ' కళా.3(88)

(౭) 'ఘనసువర్ణ పలాశకవాసనాగతికి। గలసి రజఃస్ఫులింగములు గ్రక్కుచు పీవలి నేగ
జేరి రాగ.' చంద్రికా. 4(53).

(౮) 'శిరమున మించుఁదీవల నవీన మిసిమీ జెడు కెంపుఁ జెన్నడల్
కరమున వాఁడివాల్ మెఱుఁగు గ్రక్కెడు గొడ్డలి గల్గి పొల్చు న
ప్పరమతపః ప్రభావు ధ్వంసువంశ వివర్ధను క్షత్రియాంతకున్
మరగి నమస్కరించితి సముత్సుక తెమ్మెయి రొంగ్గి విల్చితిన్.' కర్ణ.

(౯) 'ఖడ్గము। గ్గలికఁ దడిల్లతల్ వెడలఁ గ్రాయు.' శశా.1(89).

(౧౦) 'కమ్మవిల్తునిఁ గేసినకన్ను' శృం. శాకుం. 4.

(౧౧) 'నలువఁ జూచినపిదప మన్మథునిఁ జూడ ।
నాకనిలయుల నయనంబు లోకిలించె' శృం. నై.

(౧౨) 'వికటారకూట వల్లికడార మగు పెద్ద ।
మకుటంబు శిరమునఁ జిగుల నీన'—శృం. శా. 4.

(౧౩) 'తరుణాంగుళిచ్ఛాయ దంతంపు సరకట్టు ।
చింగిలీకపువింత రంగు లీన'-మను. 1(5).

(౧౪) 'ఇందీవరంబుల నీను గ్రాల్గన్నుల కరదిందు
ముఖులు చామరము లిడఁగ'—12.

(౧౫) దేహకాంతులు బాలచంద్రికల నీన ।
జడలు మోదుగ్రు పల్లవ శంకఁజేయ.' పారిజా.

(౧౬) 'అందంబుగ నళికమం దొప్పు తిరుమణి ।
తిరుచూర్ణములు వింత మెఱుఁగు లీన'—కృ.రా.వి. 2(2).

విజాతీయములలో మూఁడవ ప్రకారము. ద్రావిడజాతీయము

'ద్రావిడజాతీయము' - ఇందులకు ఉపోద్ఘాతకారుల యుదాహరణము: 'పదింబదిగా' 8(55) 'మీరును నా కనురక్తుల్ । పరికించి పదింబదిగా । నరయుఁడు మది నెద్దిమేలు ప్రార్థించుటకున్.'—ఇట 'పదింబదిగా' ననునది ద్రావిడజాతీయ మఁట. ఇది యేజాతీయ మైన నగుఁగాక విజాతీయమాత్రము గాదు. ఈయుదాహరణములం గనుఁడు:—

౧ 'చిరుసును జూపి యనేకవిధంబులఁ । జెక్కులు నొక్కియుఁ జూచితి నీ
కరుణకుఁ బాత్రుఁడుగాఁడు పదింబది । గాఁగనివచ్చినవాఁడుఁ దుదిన్.' రాఘ. 4(161)

౨ 'ఇంక దీనికిఁ గర్తవ్య మెద్ది మనకుఁ, బదియుఁ బదియునుగా నీతిపద్ధతి నరసి ।
తెలియఁ దగు నని యి ట్లని పలికె మతియు.' _ కళా. 7(89).

౩ 'అనఘుఁడ నిన్ను సోదరునిగా ననుకొంటిదానను యేను? దప్పులే (లెం?)
దుసు, దలపోయ నీవలన దోసమె? యాత్మను బాయకున్నవా
రని బలుకొక్కమా అనుసరించుట చే అది విందు నేఁ దొలం
గని పెనుఁదప్పు నాయదియకాక పదింబదిగాఁగ నెంచినన్.' ప్రభా. ప్ర. 5(122)

౪ 'మదిరాక్షుల నమ్మకు, నయ। విదుఁడవు గద, కేగిరంబు వెరవరిఁ జెఱుచున్,
బదరకుమీ, లెస్స పదిం। బదిగ విచారించి చేయ మంచిది సుమ్మీ.' సారంగ. 2(259)

౫ 'చాలు విచారము ల్పదిగ శంభునిఁగూరిచి.' - హరవి. 4(82)

వాఙ్మయమున వెదకఁదు మేని ఈపద సముచ్చయమునకు ఇంక నెన్ని ప్రయోగములు దొరకునో! దీనిని ఆంధ్రమర్యాద గా దనుట యెట్లు?

పూర్వముద్రణమందలి యుపోద్ఘాతమున రాయకర్తృకతాస్థాపనకై విజాతీయము అని నిర్దుష్టలింగ[illegible] నాలుదది ద్రావిడపద ప్రయోగము, ఇదియు ఇతరకవి సాధారణమే—

క[illegible]మూలె జగతంబిక । వర్ణాములె విశ్వనాథు నారాధించెన్
[illegible]మయుఁ బాప్పుమయు । జెట్టాకుయు లేనివారి కెన్నిధు లనుటన్.' కా. 8(180)

[ఉణ్ణామలై=అపీతకుచాంబ, అణ్ణామలై=అరుణాచలము.]

'వైశాలియింతి వే' మార్గ్యం దేయ, అఱవమున 'అవికాలి' = యనఁగా జారిణి.

పారివిళంగాయ 2(97), అళువారు 2(94), మన్నవారు 5(92), పెద్దిరువడి 4(80)— ఈయఱవపదములు ఆముక్తమాల్యదలో కలవు. వీనిలో 'పారివిళంగాయ' శ. ర. లో లేదు, ఇవి శ్రీవైష్ణవగృహవ్యవహారమున నతిప్రసిద్ధము లగుటంజేసి ఝుడితి అర్థస్ఫూర్తికై ప్రయుక్తములు; కవియొక్క జ్ఞానాతిశయమును బుద్ధికౌశలమునుం- దెలుపుచున్నవి. ఇందుంబోలె 'పారివిళంగాయలు' హంసవింశతిలోనుం గలవు.

పారివిళంగాయలు.— బ్రౌణ్యములో కలదు. "A Sort of cakes (A Tamil word) A 2(14) (ఒకవిధమైన భక్ష్యము - అఱవ పదము) 'భక్తిఁ ద్రోవకు సాధ్వి పరికరంబులు పెట్టి। కట్టిన పారివిళంగాయగమియు' వేఁచిన బియ్యపుపిండి విసిరి బెల్లము పాకముపట్టి వుండలు చేసినది. H. I. 116. (...పారివిళంగాయలు తేమనంబులును.")

ఈ క్రిందివి ఆముక్తములోఁ గలవు.-తేఁడు(=వెదకు, కోరు.)

'జాదంబుఁ బన్నిదంబును। వాదును బతితోడఁ దేఁడ వలవదు కడుఁబో
రాదయ్యెనేని భృత్యులు। భేదము గాకుండు గెలుపు పెనుపఁగవలయున్.' భోజ.

'తేఁడు' అనఁగా వెదకుట అని యఱవమున ప్రసిద్ధము; ఆయర్థమున శ. ర.లో లేదు.

పణ్యారము(=భక్ష్యము.) 'మహావిషంబులో నద్దిన పణ్యారంబు' అహల్యా. అని బ్రౌను. శ. ర. ములో (1) వానఁబ్రప్పు, (2) భక్ష్యము, అని యర్థములు కలవు. భక్ష్యార్థమున అఱవమున వాడుక.

ఒడమె (ధనము.) 'ఒడమె గల వెడఁగు నైనను। పుడమిం గలవార లెల్ల భూషింతురు' - ఒడమె యని యలంకారమునకు అఱవములో వాడుక.

ఎరియు (=మండు) - 'మనం బెరియఁగ నసహ్యపడున। న్నరుఁడు దెవ్వలు లేని వేదనం బడు నధిపా.' అఱవములో 'ఎరియు' అనఁగా మండుట,

పావి (= బీగము, తాళపుం జెవి. కుంచిక.) 'తిరుసావుల వైచితిమి.' 'బీగములు వైచి పదిలము కావించితి మనుట.' చె. మల్ల. విప్ర. 5(12).

'సాపడి'-,,-2(83). (వైష్ణవ సంప్రదాయమున వచ్చిన యఱవ పదము, భుజించి యనుట).

మొరము[=చేట]-'గురుసేవ కోఁకలి చేతఁబూని, దురహంకారము పాట్టూడదంచి,... శ్రీమారామానుజుల తిరుమంత్ర మనే మంచిమొరము నానించి, దురితంపుకామక్రోధము పొల్లుగాఁ జెరిగి,...' భక్తిబోధక సువ్విపాట.

నంజు [విషము.] 'నంజుమురిచ్చాన్' ఇది విషహరమైన యొకయోషధికి అఱవపేరు. 'నంజుండస్వామి' - శివుని పేరు కన్నడము; నాలుకబంతి వ్రేలఁబడి నంజున దోఁగి' - మను.

పూర్వకవులు ప్రసక్తి యున్నను లేకున్నను అన్యభాషాపదములను తమాషా కేఁగినట్లెల్ల ప్రయోగించుచుండిరి.-అందు కన్నడ పదములకు శ్రీకాళహస్తి మాహాత్మ్యము 'బిజమాడు దేవర' లోనగు సీసపద్య మొకయుదాహరణము. హిందుస్థానీపదములకు పెద్దనగారే యున్నారు.— 'సకుటుంబముగ వీఁగి చరమశైలము చేరు। తుహినాంశు దుముదారు దొరయనంగ.' మను 3(54).

'ఖుసీ మీఱఁగ సురధాణ నిండుకొలువై కూర్చున్నచోన్.' అని హరవిలాసము పీఠిక.(22)

పసి [=ఆఁకలి, అఱవమాట.]

'ప్రబలపన్నగకులరాజ్య పట్టభద్రుఁడై వెన్నెల మీఁద నాక్రమించె నిన్న మొదలు లేదు పామ్మని యనువన్నవాఁడుగాన। దళిత పాంథవిహార శీతలసమీర.' వస. 4(82).

ద్రావిడజాతీయభేదము—సంధ్య విరహోద్దీపకము కాదఁట.

'చరమసంధ్యా సమయము విరహిణులకు మదనోద్దీపక మని వర్ణించుట ద్రావిడ కవి సమయ సిద్ధమే కాని సంస్కృతకవిసమయ సిద్ధము కాదు' - అని ఊహ. అందులకుం బ్రదర్శిత మయిన యుదాహరణము 'తామరసాప్త తామ్రముఖి' ఇత్యాది పద్యము. ఇదియు విజాతీయము కాదు, సంస్కృత కవీంద్ర సంప్రదాయోపదిష్టమే, కనుఁడు.-

(౧) ఆర్యా సప్తశతి. 592 శ్లో. సాది 9 అవతారిక - వియోగిన్యాః సాయన్తనసమయః అత్యన్త దుఃఖద ఇతి నాయికా సఖీం వక్తి:—

'సాయం రవి రనల మసౌ। మదనశరం స చ వియోగినీ చేతః।
ఇద మపి తమస్సమూహం। సోఽపి వహ్ని నిర్భరం విశతి.'

టీక.- 'సాయమితి; అత్ర స ఇతి - పదానుపాదానం తావద్వర్ణోచ్చారణేఽపి కాలాతిపాతో భవతీతి భావిసాయన్తనసమయ స్యాతిదుఃఖదత్వ మిత్యావేదయతి.'

(౨) 'పరిపతతి పయోనిధౌ పతఙ్గః। సరసిరుహా ముదరేషు మత్తభృఙ్గః।
ఉపవనతరుకోటరే విహఙ్గః। యువతిజనేషు శనైశ్శనై రనఙ్గః' - భోజ ప్రబంధము.

(3) 'పతతి రవి రపూర్వ వారిరాశౌ। హృది పథికస్య యథాత్మభూ రుహాతాశః।
ప్రసరతి చరమాం తమః ప్రరోహః। ప్రతిపద మస్య యథా మనోవిమోహః' సు. ర.

ఈ చెప్పినది పురుషునికి మాత్రమే వివక్షిత మనఁగూడదు; కనుండు:-

(౪) 'గాఢం ప్రౌఢాఙ్గనాభిః సురత రత మనస్సమ్మదోత్సారితాఙ్గం।
ముగ్ధాభి స్సప్రస్తచేత్రం రతిసమరభయం చిన్తయన్తీభి రేవ।
హా నాథా మగ్ధనాభిః ససలిల నయనం శూన్యచిత్తాభి రుచ్చైః।
కష్టం దృష్టోఽస్తశైలం ధృశ మభజ దయం మణ్డల శ్చణ్డభానోః.' సుర. భా. 476 (72).

(౫) 'అరుణకిరణ కేసరాభిరామం। వరుణదిగన్తరలమ్బి భానుబిమ్బం।
త్రిభువన విజిగీషుణాస్త్ర ముద్ధాత్। ప్రసవ ఇవ ప్రసవేషుణా ప్రయుక్తమ్,'

(౬) 'ఆపూరితే సంధ్యారాగేణ జీవలోకే, కుసుమాయుధానల దహ్యమాన హృదయసహస్ర ధూమ ఇవ జనితమానినీనయనవారిణి విస్తార్యమాణే తరుణ తరతమాలత్విషి తిమిరే.' కాదం.

(౭) 'కోకకామినీ కరుణకూజితే విరహిజన మనోదుఃఖే వికచ దళారవిన్ద మరన్ద నిష్యన్ద సుగన్ధ గన్ధవహానన్దిత దశదిశి ప్రదోషసమయే, వికసిత కుసుమామోద ముకళిత మానినీ మానగ్రహ శోషవహస్తే కుసుమాయుధే.' కాదంబరి.

రసతరంగిణియందలి నిబంధనము

శృఙ్గార [illegible] ముదాహరణం। తత్ర [illegible]। -
'[illegible] । ప్రియజన [illegible] సేవాభిః
[illegible] । శృఙ్గార [illegible]'
[illegible] । యథా—

'సంధ్యాశోణాభ్రరజనికా, కామినోః ప్రేమవాట్యాం,
సాన్ద్ర క్రీడ్యాభ్యుదయమరవిదితం, మారిషః కోఽపి కాలః,
తారాః పుష్పాఞ్జలి మివకిరన్, సూచయన్ పుష్పకేతోః
నృత్యారమ్భం, ప్రవిశతి సుధాదీధితిః సూత్రధారః.'

అపూర్వశబ్దములు.

ఝాటము.

'ఈకవికి ఝాటశబ్దమును (సమూహవాచిని) తఱచుగా వాడుకచేయు నలవాటు గలిగి యున్నది.' అని యుపోద్ఘాతము. (తఱచుగా=వాడుకచేయుట=అలవాటు); ఈప్రతిపాదనయొక్క యుద్దేశ్యమేమో వాచ్యభంగిగా నిరూపితము గాదు. ఆముక్తములో ఈశబ్దము మూఁడుమాఱులే వచ్చినది. ఇంతగ్రంథములో ఇంతమాత్రమే తఱచా? అలవాటా? ఇది ఇతరకవు లెవ్వరును ప్రయోగింపని వనికూర్చిన పదములపట్టికలో పతితము. చూ. అనుబంధము. ఇతరులు కావించిన దీని ప్రయోగములను పట్టికావిమర్శలో ౧౫ టిని ప్రదర్శించియున్నాఁడ. అందులో ఇందుంబోలె నిరంకుశోపాఖ్యానకవి దీనిని మూఁడుమాఱులు ప్రయోగించినాఁడు. నిరంకుశమందు 421 పద్యములు; ఇందు రమారమి 872. అందువలన అతఱచును ఆయలవాటును గుణితముచే ఇక్కవికన్న ఇనుమడుంగులు గలవారునుం గలరు. కాన నిరంకుశకవియే ఆముక్తమును గావించి యుండునా?

తృణతా.

మఱియు ఆముక్తమాల్యద మనుకారప్రణీతము కాదను నుపోద్ఘాత విస్తరములో – "తృణతా=ధనువు – మొదలగు సంస్కృతపదములుగాని 'తెండి' (శయనించి) మొదలగు నాంధ్ర పదములు గాని మాఱుమాఱవి. ఏనిఘంటువులయందును గానరానివి. సామాన్యముగాఁ గవు లెవ్వరును వాఙ్మయమునం దిట్టిపదముల నుపయోగింపరు" అని ప్రతిపాదితము.

ఇందు తృణతాశబ్దమును (చూ. అనుబంధము), గోవిందాంతర్వాణి రుక్మిణీపాణిగ్రహణమందు రెండుమాఱులును, అభినవ కాళిదాసుఁడు చంపూభాగవతమున రెండుమార్లును, ప్రయోగించియున్నాఁ రని పట్టికావిమర్శమందే తెలిపియున్నాఁడను. అయినను. ఇంకనుం, బ్రయోగాధికమును చూపెదను.—

'కావ్యేషు మాఘః కవికాళిదాసః' అని యాభాణకము.

'దణ్డినః పదలాలిత్యం భారవే రర్థగౌరవమ్,।

ఉపమా కాళిదాసస్య మాఘే సన్తి త్రయో గుణాః' అని యొజ్జలయాదేశము.

"జైనమేరుతుఙ్గాచార్యేణ 1361 సంవత్సరే ప్రణీతే ప్రబన్ధచిన్తామణౌ చ – 'అథ శ్రీభోజరాజః శ్రీమాఘపణ్డిత విద్వత్తాం పుణ్యవత్తాం చ సతత మాకర్ణ్య, తద్దర్శనోత్సుకతయా రాజాదేశైః సతతం ప్రేష్యమాణైః శ్రీమాలనగరా ద్విమసమయే సమానీయ, సబహుమానం భోజనాదిభిః సత్కృత్య, తదను, రాజోచితా న్వినోదాన్ దర్శయన్ రాత్రావారాత్రికా వసరావసరం సన్నిహితే స్వసన్నిధే పల్యఙ్కే మాఘపణ్డితం నియోజ్య, తస్మై స్వశీతరక్షా ముపనీయ శ్రియాలాపాం శ్చిరం కుర్వాణః సుఖం సుష్వాప.'" అని శ్రీజయపుర మహారాజాశ్రిత శ్రీసుణ్డీశ్రవలాలపుత్ర శ్రీపణ్డిత దుర్గాదాసుని మాఘకావ్యోపోద్ఘాతములో, వివరించరితము.

'తస్య శ్రీభోజభూపాలబాలమిత్త్రం కవీశ్వరః।
శ్రీమాఘో నన్దనో బ్రాహ్మీస్యన్దనః శీలచన్దనః।
విదంయోగీవలోకస్య సారసారస్వతాయితమ్।
శిశుపాలవధంకావ్యం ప్రశస్తిర్యస్య శాశ్వతీ,
శ్రీమాఘోస్త్వాఘధీః శ్లాఘ్యః ప్రశస్యః కస్యనాభవత్।
చిత్తజాడ్యహరాయస్య కావ్యగఙ్గోర్మివిప్రుషః.'

ఇట్లు విద్వన్నుతింబడసిన శ్రీభోజరాజపూజిత సిద్ధర్షిచరితప్రశంసిత శ్రీమాఘకవి ప్రయోగముం బ్రదర్శించెద.—

'స్వగుణైరాఫలప్రాప్తేరాకృష్య గణికా ఇవ।
కాముకానివ నాళీకాం స్త్రిణతాః సహసాఽముచన్.' 19(61).

ఇందులకు- "త్రిషు స్థానేషు మధ్యేషు నతాః త్రిణతాః శార్ఙ్గాణి। 'పూర్వపదాత్సంజ్ఞాయా' మితి ణత్వమ్" అని మల్లినాథ టీక.- ఇందుపై జయపురరాజకీయ పాఠశాలాధ్యాపక శ్రీ శివదత్త పండితుని జ్ఞాపిక. — "(1299) శకలిఖిత పుస్తకే తు 'తృణతాః' ఇతిపాఠ ఉపలభ్యతే। అత ఏవ 'తృణతా తృణత్వే కార్ముకేపి చ' ఇతి హైమకోశ వ్యాఖ్యావసరే కార్ముకార్థే ఇమమేవశ్లోక ముదాహృత్య వల్లభ స్తు 'ధనుషి త్రిషు నతాః త్రిణతాః' ఇత్యాహ। 'తత్ర గణికాపక్షే ణత్వంచిన్త్య' మిత్య నేకార్థకైరవాకర కౌముదీ." అని. ఇందువలన నుదాహృత మాఘశ్లోకమందు 'తృణతా' అనురూపంబునుం గలదనియు, అది హేమవల్లభాదులచే నుపాత్త మనియు, విశదమగుచున్నది. సిద్ధర్షిచరితమువలన నీపదము సారస్వతసార మనియు, చిత్తజాడ్యహార మనియు, తెల్లమాయెం గదా, ఇప్పటికేనియు దీనికి నిఘంటువు లేదను వాదు శమింపదా? హేమముకన్నను నిఘంటువా? అయినను, ఇంకనుం బ్రదర్శించెద:—[ఇట త్రిణతా శబ్దమునకు 'తృణతా'రూపము పృషోదరాదిత్వసిద్ధ మనియు, గణికావిశేషణముగా త్రిణతాశబ్దమును మాఘకవి యుద్దేశింపలేదనియు, చెన్నఁదగును.]

'త్రిణతా-a bow' ఆప్టే నిఘంటువు. 'తృణతా తు ధనుష్యపి' నానార్థరత్నమాల.- దానికి పుదూరి వాందారిపాపన శాస్త్రులవారి టీక:—'తృణతా స్త్రీ. ఇది ధనుస్సునకును-అపిశబ్దమువలన తృణభావమునకును పేరు' అని.

ఇంకనుం జూడుఁడు.— 'తృణతా తు ధనుష్యపీతి భాస్కరః.' 'ధర్మో నాతృణతా స్త్రియామ్। అస్త్రియాం చాపధనుషా వితి వైజయన్తీ' అని బాలభాగవత టీక. 'స్థావరం తు ధనుర్గుణీ। శరావాపోధనుః స్త్రీ స్యాత్। తృణతా త్రిణతాపిచ.' అని త్రికాండశేషము.

ఈతీరున మాఘపండిత - హేమచంద్ర - వల్లభ - మల్లినాథ - భాస్కర - వైజయన్తీ - ఇరుగపదండనాథ- ఆప్ట్యాది మహావిద్వాంసుల సమాదరమునకు భాజనమైన (ఇందు ఏగురు నిఘంటుకారులు) యీమదుపును జనసామాన్య పండితమ్మన్యాసులభ మయిన యమృతంపుమదువును ఆముక్తమాల్యదాతీర[illegible] ఆంధ్రలోకమున కెల్ల గంగాఝురమును భగీరథుండునుంబోలె, తెచ్చి యిచ్చిన మహా[illegible] మేళ్లం బాగడంగానక, ఈమదుపును ఇపురంగొట్ట సమకట్టుటయు, దీనిని [illegible] కాకవి యని కేకరించుటయు, పైగా, కాకవి కావునసే కృష్ణరాయఁడే [illegible]టయు, సమంజసము గాదు.

అముక్తమాల్యదాకవి శార్ఙ్గధనుర్లతను త్రివక్రతం బోల్చి 'పిడికెఁడు' పద్యమును [1(8)] రచించునప్పుడు 'త్రిషు స్థానేషు నతాః త్రిణతాః శార్ఙ్గిణీ' అను మాఘటీకా వాక్యమును స్మరించుచుండె ననియుం దోఁచుచున్నది. ఆపద్యము.—

'పిడికెడు కానుఁగొప్పఁ గని ప్రేమఁ ద్రివక్ర సమాంగిఁ జేసి తేఁ,
బిడికెఁడుకానుఁ గొప్పఁ బయిఁ బెచ్చు గుణంబును గంటి నంచు, నే
ర్పడర నిజత్రివక్రతయుఁ బాపఁగ మ్రొక్కెడునా సుమాలిపై
జడిగొన నమ్ము లీను హరిశార్ఙ్గధనుర్లత గాచుఁ గావుతన్.' 1(8)

[ఇందు—'నేర్పడర' ఇత్యాదిపాదములో యతికి కపాలమోక్షము అయినది. 'చొప్పడఁగ' అని పఠించిన ఇంకను భూమిమీఁదనే యుండును.]

'తెండి' - ఇదియు మాఱుమాలపద మఁట? ఇది ముక్కు తిమ్మనార్యుని ముద్దుఁబలుకు. 'నందిని యట్టు వాకిచుం బచ్చికఁ దెండి యున్నయది భామిని వేలుపుటావు చూచితే.' పారి. 4(95). దీనికిని ఆక్షేపమా! ఇఁక నాంధ్రభారతికి గతి యేమి? ఈబ్రౌన్యముం జూడుఁడు.—

'తెండుట. V. N. To Sleep నిద్రించెను. D.'

ఇట D అనఁగా మామిడివెంకయ్యప్రణీత మయిన యాంధ్రదీపిక. ఆయన ఈధాతువును శవనమందు చూచియే నిఘంటువున నెక్కించె నన ఈ బ్రౌను వాక్యములం గనుఁడు.—

The Dipica gives a mere selection of the words used in Telugu Poetry. The ordinary Telugu of common life is but slightly noticed.

'తెండు. దే. అ. క్రి. పరుండు శయనించు (చూ. తేఁడు)' శ. ర.

'తేఁడు. దే. అ. క్రి. తెండు, శయనించు 'గీ. అతివ పూర్ణేందుభీతిఁ దదశ్శకాలఁ దేఁడి... (కొన్నిప్రతులందు 'తెండి' అని పాఠమున్నది.) ఆము. 5, అనియు, శ. ర. ఆంధ్రవాఙ్మయమును సేవించుచు, ఈ తృణతాతెండులను ఎగ్గించుట, పెరుఁగన్నముం దినుచు అందలి మీఁగడను గుడ్డపేలిక యని పాఱవైచుటగా నున్నది.

ఉపోద్ఘాతములో ఆముక్తమాల్యదకు కృష్ణరాయప్రణీతత్వము స్థాపించుటకై అందులోనివి 'కన్కిసరు' 'హిండిత' శబ్దములు కన్నడపదము లని వ్రాయఁబడియున్నది. వానిలో - 'కిసరు' వకు ఇందలిపద్యము:—

క. ఒసఁగి రగస్త్యార్యములం। గొసరి జనుల్ వార్ధినీరు గ్రోలితి, వీనిం
బసిడై మాకిమ్మని క। న్కిసరుదుగం గావ నప్పగించెదు మాడ్కిన్.' 4(175)

'కిసరు' మదరాసులోనే కలదు. శ. ర. మునందునుం గలదు. బ్రాహ్మణోత్తములయిన మదరాసు వెలనాటివారియిండ్లలో వాడుకలో ప్రసిద్ధము. మఱి 'కన్ను' తెనుఁగే. ఈరెంటి సమాహారము ఆంధ్రజాతీయము గా దనియు కన్నడజాతీయముమాత్రమే అనియు వాదింతురేని అది యిట 'కణ్కిసరు' అని ణత్వఘటితముగా నుండక 'కన్కిసరు' అని నత్వయుక్తముగా ఆంధ్రీకృతమై యున్నది. పెద్దనగారును దానిం బ్రయోగింప నర్హులే. వారు నందవరపురవంశోత్తంసులు. నందవరీకులు బళ్లారిజిల్లావారు. బళ్లారిజిల్లాలో కన్నడభాషయు ప్రచురమే; అన్యదేశ్యములను పెద్దనగారు ముట్టనివారు గారు.—'సకుటుంబముగ వీఁగి చరమశైలముఁ జేరు। తుహినాంశుదుమదారు దొరయునట్లు' - మను. 8(54) ఇట 'దుముదారు' అనునది హిందుస్తానీపదము. [దుముదారు

[illegible] యనఁగా సేనాపాలకుఁడు అను మనుటీక సరిగాదు. 'సేనాపృష్ఠపాలకుఁడు' అనవల [illegible]. చూ. బ్రౌను. మిశ్ర. నిఘం. 'దుమ్ముదారు...The rear of an army.']; దానిం బ్రయోగించినవారు స్వదేశీయము నేల ప్రయోగింతురు? ఇందుకై 'కవరా' వాఁడే రావలయునా? అతఁడును తరమాలబడి కవరా వదలినవాఁడే. ఈయుపోద్ఘాతములో 'పెద్దవాదులవలన రచింపఁబ డలే దని నిశ్చయముగాఁ జెప్పవచ్చును.' అని యొకవాక్యముకలదు. 'వలన' ప్రత్యయము కర్తను జెప్పుట 'By' ఆంగ్లేయభాషా మర్యాదగాని ఆంధ్రభాషాసమ్మతము గాదు. ఎట్లన – By=వలన; 'బీసై త్రై వలన,' 'బీసై త్రై ఖలవ' అని ఎద్యూకేటెడ్డు ఆంధ్రుల బాల్యపాఠము. ఈ ప్రయోగమును జూచి ఈయుపోద్ఘాతము రచించినవారు ఆంగ్లేయులే యని సిద్ధాంత మగునా? 'కన్నిసరుచేత' [illegible] కుంబకరాయఁడే అగు నేని 'పదింబది' చే పింగళినూరనయు చేమకూర వేంకటపతియు [illegible] అని సిద్ధాంతముకాదా; వాస్తవమున మదరాసు 'కిసరు' 'కన్నిసరు' గా నేయుండి-సేతు వన రాము సేతువు, అలయు మన శివాలయము ఇత్యాది వ్యవహారములందుంబోలె 'కిస' రని సంక్షిప్తమైనది. దృష్టి తాఁకుడు అర్థము. దృష్టి తాఁకుడు సంక్షేపముగా దృష్టి యనఁబడును గదా. ఇందు తాఁకుడు పోయి దృష్టి నిలిచినది. అందు కన్ను పోయి కిసరు నిలిచినది. ఇందువలన కన్నిసరు [illegible] యన వలనుపడదు.

హిండితము.—ఇది పిండిత మనుటకు కన్నడమా? చూ.

'ఖండితపూగీవాగర। ఖండంబులు ఘనశశాంక ఖండంబులచే
హిండితములు గావించి యు। ఖండ స్థిర భక్తి నొసఁగి కదలి చెలఁలతోఁ౯.'

ఈ పద్యములో ఆ యొసఁగిన వస్తు వేదో లేదు. వ్రాఁతలలో మాఱిపోయినది. గావలయు. 'హిండిత మగు తాంబూల మఖండ' అని పఠించినయెడల తాంబూలము దొరకును.—[టీక. హిండితములు గావించి = కలియఁగూర్చి.] ఇందే 'పరిహిండితంబును' 'హిండన' యును 'గండ సెంటౌరంబునం బొడము నఖండ ప్రభామండలంబునం బరిహిండితంబులై మత్తిపండుల వడువు గల మడముల చెడంగుపడి భావి నిజకమతావతార సూచకంబులుంబోలెఁ గొదమ తాఁబేళ్ల పోల్ల నగు మీఁగాళ్లతో' – 6(98). [టీక. – మండలంబునన్ = సమూహముచేత – పరిహిండితంబులై.]

'కాండయుఁబోలె భక్తి వల ♦ గొంచునె వాఁడు నిజద్రుమభ్రమీ
హిండన వ్రాలంపాకలర ♦ జేసుఁగువోలె నొసల్తదంఘ్రులం
దుండ రొద ల్తహోగిరులు ♦ హోరనఁ బ్రస్తుతివ్రాలి' – 6(47)
[టీక.—భ్రమీ=చుట్టు తిరుగుటయొక్క – హిండనన్=ఆవృత్తిచేత.]

మను 4(60) లో 'బెండికొండలఁ జండకరకరహిండనంబునం బాండుప్రభలు నిండ.' [[illegible] – హిండనంబునన్=వ్యాపనచేత.]

[illegible] [దానిని రాజు తల గొరిగింపఁగా దానికరమునం దద్యత్ప [illegible] ఉంపఁగా,] 1(52, 53)

[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

జి త్రజరాజ్యలక్ష్మి కళి ♦ మేకము పేయ నిండు కాంతమై
దెం త్తిన నీలకంఠవిభుచి ♦ హిండనమో యన నద్భుతంబుగాన్;

8. 'నెటి మిగులఁ గలిగి నలుపై తెలుపై మదనప్రతాప దావాగ్ని శిఖా
మెఱయు నవధూమ మకరంగాదెలకరఁ గచభరము వచ్చెదేవుని కరుణన్.'

మరియు దశావతారచరిత్ర - నృసింహావతార కథలో—

'చండకాలో త్థ ఘోరదో హిండనమునఁ। గొండ మెండునఁ గదలక యుండు దైత్య
మండలేంద్రుని దేహ మద్దండముగను। గండకండూతి నొరయు వేదండగణము.' పు. 29

పారిజాతాపహరణచంపువు (8 పు.) - 1(13-14) లకు నడిమిగద్యలో—'ప్రచణ్డ భుజ
దణ్డ చణ్డ మాకర్ణకుణ్డలిత కోదణ్డ హిణ్డమాన కాణ్డప్రకాణ్డ తాణ్డవాడమ్బరోడ్డీన ఖణ్డితారిమణ్డ
లుణ్డరీక ఖ(వ?)ణ్డ మణ్డితాఖణ్డ భూమణ్డలః'—

'పత్తిణ ఆహిణ్డని' స్వప్నవాసవదత్త; 'ఇత స్తతో వ్యాహిణ్డస్వ' మృచ్ఛకటీ.

'అత్యుత్కంఠ కఠోరమూర్తులు మహీ ♦ హాలాహలజ్వాలధూ
మ్రశ్మశ్రుల్ భుజదండ హిండితపతా ♦ కప్రాసఖడ్గాగ్రకా
రక్తప్రాతములోడ వెల్వడిరి రు ♦ ద్రక్రూరగాత్రంబునన్
గూశ్మాండాగ్నివసీ (?) పిశాచగణర ♦ క్షోభూతబేతాళముల్.' వరాహ. 5(106)

'మండువా బెడండకోట ♦ మాహంరాదిమేదినీ
మండలేశ్వరస్తుతాప ♦ మానమానుషోదయా
ఖండనాజితప్రచండ ♦ పటహ (వాద్య?) నిస్వనార్భటీ
హిండితాష్టదిక్కుడుంగ ♦ యార్వరాత్తసంభవా'—,,—1(154)

'సంధ్యాతాండవ చండఖండపరశు ♦ స్ఫాయజ్జటామండలీ
సంధ్యాహిండిత గాంగభంగజమిథ ♦ స్సంఘర్ష ఘుంకృతా
వంధ్యారావ ఘుమంఘుమాయితసదృ ♦ గ్వాచాలపుణ్యాకృతీ
వింధ్యక్ష్మాధరకూటకోటివిచర ♦ ద్విద్వేషిరూపిత్రతీ.' కువలయాశ్వ. 4(217)

'తాండవకేళనోద్దండ ఖండపరశు జటామండలాగ్ర హిండమాన పుండరీక' 1(17)

'హిండనము. సం. వి. అ. న 1. వ్యాప్తి., 2. భ్రమణము; 3. సురతము,' శ. ర.

'హిండితము. సం. విణ. (అ. ఆ. అ.) వ్యాపించినది.' శ. ర.

"హిండనము N. S. spread, extension, wandering; వ్యాప్తి, ప్రసరించ
డము, తిరగడము, (హిండనము, రతే, శేఖ సే, §Sc) Swa, 4(60) 'పెండికొండ' [ఇత్యాది
పూర్వోదాహృతము.] Calahasti mahatyam 1(60) 'పిలుచి హిండనమో యన.' A. 6(58)
'విద్రుమ భ్రమిహిండన వ్రాలు పాకలపు లేనుఁగునోలె''-బ్రౌణ్యము.

'హిండితము - వ్యాపించే, తిరిగే [ఇట్లర్థము వ్రాసి బ్రౌనుదొరగారు అందులకు తార్కా
కాంత విజయము 1(65), కుచరిత్ర 6(60) అను సంఖ్యలతో 'హిండితకీర్తి యుక్త', 'సుదాకర
కుశ హిండితంబు' అను ప్రయోగములను, ఆముక్తమాల్యదలోని 'ఖండిత ఘూగినాగ' 'రిత్యాది
పద్యమును - ఉదాహరించినారు.] [హిండితములు గావించి = పన్మోళనము చేసి అని వారిటీక.]
ఆముక్తమాల్యద పద్యము—

'పండిత మండలీహృదయ ♦ పంకజభానుఁడు బుచ్చికృష్ణయా
ర్యుండును పీనమారమణి ♦ యొక్క దొలి నోమిన నోముపంటగా
హిండితకీర్తియుక్తి జని ♦ యించెను వేంకటరాఘవాధ్వరీం
ద్రుండు విభాసమానగుణ రుంద్రుఁడు వంగలవంశ చంద్రుఁడై.'

ఆ వసుచరిత్ర ప్రయోగపాదము:—

'మాణిక్యసారంబు లాణిముత్తెములు సు। మ్మివి మదాకరవంశ హిండితములు 6(87)

[టీకటీక.—'ఇవి - మదాకర=నాకు ఆకరమైన - వంశ=కులమందు - హిండితములు సుమ్ము =ప్రవర్థమానములైనవిసుమాయనియర్థము. మత్ = నాసంబంధమయిన - ఆకర=గనులయందును - వంశ=వెదుళ్లయందును - ప్రవర్ధమానములైనవి - అని యర్థాంతరము.']

'మన్మథః—సఖే సాంఖ్యాయన, విప్రలబ్ధోఽపి పూర్వేద్యు రగ్రభోజనసముత్సాహేన అన్నదృష్టం దర్శనీయం త్వయా.

'విదూషకః—వయస్య, త్వయా తావత్ అమధ్యాహ్నం వృత్తంవృత్తం ప్రతి హిణ్డమానేన బుభుక్షా పరికుప్యన్ముఖేన సమాసాదితం సాహిత్యమ్.' రతిమన్మథ.

'నారదః - దమ్పత్యో రనురక్తయోరపి మిషాత్ సంపాదితం నాకలిం
ప్రక్రాన్తం సహసా నియుద్ధ మథవా భక్ష్యోత్సుకై ర్బాలకైః
ఉద్ఘోషాథ చతుష్పథేఽభిపతతో యోద్ధుం విషాణోద్ధురాన్
పశ్య న్నిర్వృత మానసోఽనవరతం హిణ్డే మహీమణ్డలే'—,,—ధా.

'విదూషకః - వనరాజి ష్వాహిణ్డ్యతే అటవీతో టవీమ్,' శాకుంతల.

'విదూషకః - (ధా) త్వం తావత్ అటవీతః అటవీ మాహిణ్డమానః నరనాసికాలోలుపస్య కస్యచి జ్జీర్ణర్క్షస్య ముఖే నిపతిష్యసి'—

'అవిఖణ్డిత వేగ హయమణ్డలికా। ఖురఖణ్డ తాణ్డవిత మణ్డలకమ్
భుజదణ్డ ఖణ్డిత చణ్డధను। శ్చ్యుతకాణ్డ హిణ్డిత విఖణ్డగజమ్.' అచ్యుతరాయ 4(17)

[టీక.—కాణ్డై ర్బాణై ర్హిణ్డితాః దూరతో నిరస్తాః విఖణ్డాః ఛిన్నకరాః గజాః యస్మిం స్తత్.] 'త్వం తావన్మత్తోఽత్రాహిణ్డసే.' ప్రతిజ్ఞాయౌగన్ధరాయణ.

హాలాయుధుని కవిరహస్యమునందు—

'హిణ్డన్తె యే మృషా రాత్రౌ పరస్త్రీషు హిడన్తి యే।
హేడతే నీతిశంపన్నో దానవా నపి తా నసౌ.'

'అయి తరళి, కిమకాణ్డ మిత స్తతో హిణ్డసే' యశస్తిలక. 2(350 పు)

ఈ ప్రమాణములవలన 'హింండితములు' అనుపదమునకు 'వ్యాప్తములు' అని యర్థమనియు, 'ఘనశాంక ఖండంబులచే హింండితములు గావించి' అనఁగా 'కర్పూరపుఁ దునియలతో మిశ్రము చేసి' అని భావ మనియు, స్పష్టము. 'ఖండములచే' అను పదమందలి 'చేత' ప్రత్యయము కర్తను బోధించుచున్నది. 'హింండితము'లో కర్తార్థ మందుక్త ప్రత్యయము. 'హింండితము'నకు అభ్యాసక్తమైన యర్థముగా 'పొర్చుట' యర్థ మేని 'ఖండంబుల ఘనశాంకఖండంబులకుఁ' అని ద్వితీయ యయినను 'ఘనశాంక ఖండంబులతో' అని తోడద్వితీయయైన ప్రయుక్తమైయుండును. మఱియు, అభ్యాసమునకు 'పరి' యని యుపసర్గసంబంధము వచ్చునా? 'వంశహింండితంబులు, "బటాహిండితే

బంధ్యాపిండిత గాంగభంగ' అను స్థలమునందు సంస్కృతసమాసములో నిది యెట్లు చేరును. అకర్ణాటకకవిసాధారణంబును అగు నీపదముచే కర్ణాటకకవిని సాధించుట శక్యముగాదు.

శైలి

శైలి.—ఉపోద్ఘాతమందు ఆముక్త శైలీపరీక్షలో 'ఈగ్రంథకర్తవలె నింతగాఢ సంస్కృతము నెవ్వరును వాడుక చేయలేదు.' అనియున్నది. అందులకు తార్కాణముగా (1) 'స్యందనస్థిత', (2) 'అద్ధావాగ్విబుధ,' (3) 'చనికాంచెక' _ అనుపద్యము లుదాహృతములు.—ఇట గాఢత్వమున ద్రాఘిష్ఠసంస్కృత సమాసభూయిష్ఠత్వమా, దీర్ఘసమాసము లున్నను లేకపోయినను పద్యమందు సంస్కృతశబ్దములే మిక్కుటముగా పిక్కటిల్లుటయా? మఱి 'స్యందనస్థిత' వంటిది పాదమెల్ల నొక్కటే దీర్ఘసమాస మయిననీసము ఇదిగాక యీగ్రంథమందు 'ఘనటత్పయోధి' 1 (8) అను గరుడస్తుతిపద్య మొండు కలదు. ఇంచుమించుగా పద్యమెల్లను ఒక్కటే దీర్ఘసంస్కృతసమాసముగా నున్నట్టిది, 'చనికాంచెక' వంటిది, ఇందు 'కాంచెన్వైష్ణవుఁడు' 6(15)అనునది ఇంకొక్కటియే కలదు. ఈరెండవది మాలదాసరి దఱిసిన 'వటత్సాజ' వర్ణనము. 'అద్ధావాగ్విబుధ'ము వంటిది సంస్కృత బహువ్రీహులు గుప్పించినట్టిది యీగ్రంథమున మఱిలేదు. ఒక్కొక్క పెద్దపాదము రెండేసి సంస్కృతసమాసములుగా విఱిగినట్టి సీసములు ఇందు రెండు మాత్రమే కలవు. అవి 'మరుదూఢమలయాహి' 5(118) అను తుమ్మెదలవర్ణనము, 'త్వావకారక్త' 5(110) అను చిగురాకువర్ణనయు; ఇతరకవులు పెక్కురు ఇట్టిగాఢబంధంబులం గవనము చేసియున్నారు. 'అద్ధావాగ్విబుధ'మువలె ఏకవర్ణ్యమునకే విశేషణములకు పెక్కు సంస్కృతబహువ్రీహులు గలది మనువులో 'చకితైణాహుతి' 4(33) అని మృగయాలుబ్ధ మృగచేష్టాగరిష్ఠ వన వర్ణనపరము కలదు. ఇట్టివి పెక్కులు పెక్కుగ్రంథములందు సులభములు. మఱియెవ్వరు నిట్లు ప్రయోగింపలేదనుట సాహసమనక నచ్చకున్నది.—ఇంక కొన్ని యుదాహరణములను వాఙ్మయములోఁ జూపెద:—

'స్యందనస్థిత' వంటివి - మను. 1(25) 'అది యట్లుండె' నిత్యాదివచనము. పారిజాత 1(95) 'కృతకాద్రికందరా' 2(85), 'జీర్ణపర్ణద్రు'; జైమినిభార. 2(4) 'స్ఫాటికమణి;' ఉ. హరి. 4(28) 'ప్రబల దంష్ట్రా', 6(266) 'మానినీమంజుల,' 6(269) 'గళితమదోదక'; హర వి. పీఠిక 5 'కఠినకుండాదండ,' 6 'వేదండవదన,' 3(80) 'గంగాప్రవాహ', 4(74) 'సంతానకద్రు', 5(38) 'నిర్ఝరాంభఃకేళి'; మల్ల. విప్ర. 4(99). నిరంకు. 1(65) 'అభ్యాగతారాధ'' 3(5) 'కఠినకాకోలూకికా,' 4(5) 'సరసీరుహ నవీన', 4(7) 'వదనచత్వర,' 4(105) 'చామరగ్రాహిణీ'; కాశీ. 2(126) దోర్దండ ఘట్టన'; భీమేశ్వర. 3(17). హంసవిం 5 ఆ. 'చండవేగోద్ధూత' నారా. పంచ. 1(35) 'త్రిభువనాలంకార', 1(48) 'వేదశాస్త్ర'; ఋతుచక్రము—ప్రథమారము. 146. వసుచ. 'అతిసాజవాపాంగ', 180. వైజయంతీ. 'అంగజకృత్తాంతరంగ' 'త్వామ్రరజ' 204. ముకుంద. 'సురసాల,' 243. రుక్మిణీ. 'ఘనసార,' 290 యాదవ. 'సురసాల,' 289. తారాశ. 'ఏలాలతాజాల'; 293. మిత్రవిందా. 'కంజఘనాఘన';

వరాహ. 11(80); కళాపూ. 8(208) 'అమృతపూరాశ్చర్యతమ;' దశావ. 43. పు.(1)క్రిందిపంక్తి), 84(8.పం. క్రిం.),207 (క్రిం), 254 (4పం. క్రిం). 'గంధర్వభామినీ', 'వజ్రమౌక్తికరత్న; 'పారిటింబరమా'; 'మదకల ప్రతిమల్ల'.

[illegible]బంధంబులుగలవి.— [illegible] 4(98) 'చకితైణాపాంతి'; [illegible] 6(116) '[illegible] [illegible],' 8(115) 'కృష్ణాగ్నయః' [illegible] 41 - [illegible] (6 [illegible]) '[illegible]' [illegible]. రామా. కిష్కింధా. సర్గ. 881 'ధృతశస్త్రాయుధ,, 882 '[illegible]';

'చనికాంచిక' వంటివి—కళాపూ. 7(177) 'హేమంతంబంత' భార. విరా. 8(78) '[illegible]ప్రక్'. నన్నెచోడ. 8(8) 'హరివాణీ,' 8(46) 'ఫణభృన్నాథోత్తమాంగ,' 11(962) హారఫాలాంబక ; ఋతుచక్రము, ప్రథమారము 170 చంద్రభాను. 'అంతదిగంత'; 192 చారి. '[illegible]' ఉ.హ. 2(27); 'గాండీవారావ'; క.క.ర. 6(107) 'కనిరంతర్గగ్న', 16(218) '[illegible]'; నిరంకు. 1(44) 'మాణిక్య'; [illegible] 5(80) 'కనిరీకు'; చంద్రికా. 1(167), 8(68) 'అంగుళిగాంచెకెంత,' 'కలదకుత్కట.' హం.విం. 5 ఆ. 'వరుణాకాగర', నృసింహ. 2(89) 'శ్రీస్తనకుంకుమ', 8(8) కవిరుగ్రగ్రావ.'

'పాకాలపురము' (అనఁగా కఠినతను) గూర్చి విస్తరము పిమ్మట చెప్పెద:—దీనిని [illegible] యర్థము బడయుటచే మెండయిన బుద్ధికుశలత కలుగును. గ్రంథము ధారణార్హము [illegible], ధృతము [illegible]. కఠినతకు ఇమిడికయు, అభిధేయాత్యల్పత్వంబును, అధికారము చాల [illegible], కారణములు. ఉదా. 8 ఆ. (8) 'జగదుద్గతి' - 12 'వాదపహాత' - (18) '[illegible] [illegible]' - (64) 'ఏనవిద్యవలన' - అనువానియందు (8) లో అయిదు సూత్రములు [illegible] [illegible]న సిద్ధాంతములు ఖండనములును కలవు. (12) లో సుబాలోపనిషత్తు పరామృ[illegible] (18, 64) లలో [illegible]పనిషత్తు పరామృష్టము. ఈ క్తసూత్రాదివాఙ్మయము తెలిసిన వారికి అవి సుబోధములు, హృదయంగమములు, ఆనంద నిష్యందములును; ఎఱుంగనివారికి [illegible]. ఎల్లకాలమును 'తారానందకుమారక,' 'ఓయమ్మ నీకుమారుఁడు,' అనియే పలుకు [illegible]? అధికారిని క్లేశపడ [illegible] విస్పారకఠినత దోషముగాని, అనధికారికి అధికారము [illegible] [illegible] పారభూయిష్ఠతావినిర్మితమయిన యాముక్తమువంటి కఠినగ్రంథము పుణ్యలభ్యము.

మఱి [illegible] నారికేళపాకముంగూర్చి ఉపోద్ఘాతకారుల యప్రీతి కనఁబడు చున్నది. 'పాకమా నారికేళపాకము' అనువాక్యధాటిలో నారికేళపాక మనుమాట నిందార్థము [illegible] నున్నది. నారికేళపాకము నిశృష్టమా? [illegible] నారికేళపాకము గాదా? నారికేళ పాకము మహాకవిజుష్టము గాదా? నారికేళపాకము మనుచరిత్రలో లేదా? ఈ క్రింది మల్లినాథ [illegible] [illegible]:—

'నారికేళ ఫలసమ్మితం వచో భారవేః సపది తద్విభజ్యతే
[illegible] రసగర్భనిర్భరం సార మస్య రసికా యథేప్సితమ్.'

[illegible] శ్రీనాథ [illegible] సరయుఁడు:—

'[illegible] నారికేళ ఫలపాకమునం [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] గంగంగ [illegible].'

'మధురి [illegible] సుధీభూయాదు మధురిమా
[illegible] రసపుష్పరసా నాదరభరైః
[illegible] రమణీయమణీయాపి రమణీ
[illegible] రణం నైవ కురుతే.'

శ్రీనాథుఁడు తన నైషధ [illegible] ఏల పెట్టెనో తానే చెప్పినాఁడు:—

'గ్రన్థగ్రన్థి రిహా క్వ [illegible] చిదపి న్యాసి ప్రయత్నాన్మయా
ప్రాజ్ఞమ్మన్యమనా [illegible] తి మాస్మిన్ ఖలః ఖేలతు,
శ్రద్ధారాద్ధ గురు శ్లథీ [illegible] కృతదృఢగ్రన్థి స్సమాసాదయ
త్వేతత్కావ్యరసోర్మి [illegible] వ్యాసజ్జనం సజ్జనః.'

ఈనూక్తి ఆముక్తమాల్యదను [illegible] ను. నారికేళపాకమయినచో రసము పంచపాత్రలతోను టంబ్లర్లతోను త్రాగవలసినది [illegible] యుండును. ఆనీరు జలుబు సేయును, గావునను, కొబ్బరపిప్పిని ఉమియవలసి [illegible] యగావునను, ఆముక్తమాల్యదను నేను నారికేళపాకమనను; మఱి యే మందు నన, [illegible] పనస ఫల పాక మందును. తేటగాఁ జెప్పిన పనసపండుపాక మగును, పచనమయిన గి [illegible] కూడ త్యజింప నక్కఱలేదు.

మఱియు రాయవాచకములో [illegible] కృత్యాదియందు గ్రంథకర్తృవంశమును వర్ణించుట పరమావశ్యక మనియు, ఆచా [illegible] మనియు, అందువలన కృష్ణప్రభువు దానిని మానలేకయు, ఆత్మశ్లాఘాపరాఙ్ముఖుఁ డయిన [illegible] దాత్తుఁ డగుటంబట్టి, దానిని తానే రచించికొన నిష్టపడకయు, అవర్ణనము పెద్దనగారి మనుచ [illegible] ండి కైకొనె ననియు, నుపపాదించినారు. ఈవ్రాత నామదికి ఇంపుగ యున్నది. ఎట్లనఁగా—గ్రంథకర్త నిజవంశమును వర్ణించుకొనుట ఆవశ్యకము కాదు, ఆచారమును గాదు; నన్నయ్య తనతండ్రి తాతల పేర్లు భారతములో చెప్పుకొన్నాఁడా? ఆచారమునేమి దోష మేల య [illegible]? ఆచారపరాఙ్ముఖుఁడు పాపికాఁడా? ఆచార మైనశ్లాఘ ఏల దోష మగును? తన పెద్దల గుణాతిశయముం జెప్పుట ఆత్మశ్లాఘయా? నిజవంశమును వర్ణించుకొన్నవారెవ్వ రేని కలరేని వారు ధీరోదాత్తులు కారా? ఆత్మశ్లాఘాదూషితులా? 'చతుర్విధకవితామతల్లి కాల్లసాని... పెద్దనార్య' అని, 'శతలేఖినీపద్య సంధానధౌరేయు ఘటికాశతగ్రంథ కరణధుర్యు!... నను బుధ విధేయు శుభమూర్తి నామధేయు' అని, 'తనకులబ్రాహ్మణు...అవిరళజపహోమతత్పరు ... ఉభయభాషా కావ్యరచనాభిశోభితు । ... సత్ప్రతిభాభియోగ్యు ... మత్యమరాధిపాచార్యు! నన్నపార్యు' అని, 'వాణీం కాణభుజీ మజీగణత్' అని, 'మీమాంసే బహుసేవి తాపి' అనియు, గ్రంథాదులయందు వ్రాసికొన్నవారందఱు పామరులా? తిక్కనాదుల గ్రంథములలో నెం దయినను తదీయవంశవర్ణనములు కలవా? ఆత్మశ్లాఘాపరాఙ్ముఖులు శ్రీరాయలవారు తాము ప్రతిఆశ్వాసాంతమునను పద్యరూపముల అగ్గలికమీఱ ఆత్మోత్కర్షం జెప్పుకొనలేదా? 'ఇభరా డుదయాద్రిభర తత్ప్రతిష్ఠ కృత వక్షోపాయనోష్ణీష.' 'వీరభద్రజన జీవగ్రాహ రాహుత్తమాగ్ర...భుజ.' 'ఉత్కలానీక గుప్త దివిస్పృక్కటుతుంత్ర కొండపలి ప్రాద్భాగ్విత్తి,' 'అంత్రోక్తి యథార్థనామ యవనాప్తుశ్వర్ణ కాంతాని...విహార క్రియాస్పద.'' ఇవి ఆశ్వాసాంతపద్యముల ప్రతీకములు, ఆపద్యములను సమగ్రముగా చదివిన ఆయాత్మశ్లాఘాపటిమ బోధపడును.

ఇట మఱియొక విశేషము — రాయఁడు నిజకంఠ వర్ణనమును మనువునుండి తెచ్చికొనె ననుట పరిగాదు. తన సభ్యులు ఆవర్ణనం బాడి రని ఆముక్తమాల్యదయందే తెలిపినాఁడు. వారు పాడిన పాటను ఈయన లోకులకుం దెలియుటకై యనువదించినాఁడు, కాని, నిజకంఠవర్ణనకై తాను దెచ్చికొన్నవాఁడు గాఁడు. ఆ సభలో 'కృష్ణరాయవిభో దివి కేఁగలేక వసుధ జీవచ్ఛవంబనంగ బ్రదికిన' పెద్దనయును ఉండుట సుఘటము గావున, ఆయనయే అందఱిలోనుం బెద్దన గావునను, ఆయనయే తనకు గ్రుడ్డిపాతముగా నున్న యాపద్యములను బాడియుండును. సభ్యులు పాడిరని కయుక్తిగా మిథ్యయే గ్రంథమందు రాయఁడు చెప్పెనని వాదమేని, అప్రకారమున, కలయు మిథ్యయే కవనమును మిథ్యయే కావచ్చును. ఎవరి కృతియేని యగుఁగాక రాయకృతి యని గ్రంథమందు నిబద్ధమై యుండఁ దీనియందు దోషములను పెద్దనయుండనిచ్చునా ? ఇందు దోషములు కలవను ఘోషకు కతముండునా ?

పాకము.

ఉపోద్ఘాతములో మను విష్ణుచిత్తీయముల కవనములు పరస్పర వైలక్షణ్యముం జెప్పు ప్రకరణమున 'ఆముక్తమాల్యద యన్ననో పాషాణ కల్పము, పాకమా నారికేళ పాకము' అని యొక యుద్ఘాటనము కలదు, ఇందు పాషాణకల్పమనుట అత్యుక్తి. ప్రౌఢ మనిన సమంజసముగా నుండును. రసికులకు ప్రౌఢి క్లి[illegible]యము గాని యుద్వేజకము గాదు. ప్రౌఢిచే అద్భుతమయిన యుత్కర్ష కలుగును.—

'యత్ప్రౌఢత్వ ముదారతా చ వచసాం యచ్చార్థతో గౌరవం।
తచ్చే దస్తి తత స్తదేవ గమకం పాండిత్య వైదగ్ధ్యయోః'—(మాలతి).

అనెడు భవభూతిసూక్తిని అనుసంధింపుఁడు. మనుచరిత్రము ప్రౌఢము గాదా ? దాని యర్థమును వ్యాఖ్యానముఖమున మహనీయులు జూలూరు అప్పయ్యశాస్త్రులవారు ఎల్లరకు దెల్లము గావింపనియెడ, నదియును పాషాణకల్పము గాదా ? మఱి, రాఘవపాండవీయ వసుచరిత్రముల మాట చెప్పవలయునా ?

మఱి రాయవాదాభినివేశముచే అప్రమాణితము లగు తేదులచే వృత్తాంతములును, అట్టివగు వృత్తాంతములచేత తేదులును ఊటపడునట్టి చెట్టిదపు ఘట్టములో ఈ క్రింది వాక్యము గలదు,—

"కృష్ణదేవరాయలు రాచూరు ముట్టడించి ఏడిల్‌షాను జయించె ననియు, బీజపుర సుల్తానుమీఁదికి దండెత్తిపోయి కలుబర్గ సాగరు మొదలగు పట్టణములను గైకొని తురుష్కులం బాఱఁదోలె ననియు, మనుచరిత్రలో చెప్పియుండక పోవుటను, పైయుద్ధవృత్తాంతముల నాముక్తమాల్యదలో నుదాహరించి యుండుటను, చూడఁగా, నాయుద్ధములకుఁ బూర్వమునందు మనుచరిత్రయు, తరువాత నాముక్తమాల్యదయు రచితములైనట్లు స్పష్టమగుచున్నది."

ఇందేమి స్పష్టమో గాని కృష్ణరాయఁడు కలబరిగిని కొట్టినవృత్తాంతము మనువులో లేదనుట పొరపాటు; 'ప్రకటఘనాఘన ఘోష జయానక ధ్వాంకృతి భీమచపేట లంకత్। కలబరిగీ కటకస్థితరక్షః కన్నడరాజ్య రమారమణా' మను. 2(78).

మనువున కలబరిగివిజయప్రస్తావము లేదను నీవాదము 'తొల్లి విష్ణుచిత్తీయమును తర్వాత మనువును రచించితిరి' - అని అజ్ఞాతకర్తృకమయిన యొకానొక పీఠికయందు పెద్దనంగార్చినమూర్తిగా సిద్ధమయిన ప్రస్తావమును ఖండించుటకై కల్పింపఁబడినది.

ఈ రెండు గ్రంథముల పౌర్వాపర్యమును వంశావళీ పద్యములచేఁ దప్ప యొండుపాయముచే సాధించుట సులభముగాదు:—ఏలయన, పారిజాత - మను - విష్ణుచిత్తీయ - రాయవాచక - కృష్ణరాజ విజయములను పరిశీలించిన నిది యేర్పడును.—

పారిజాతాపహరణము.

తిమ్మనార్యుఁడు కావించిన కృష్ణరాయ ప్రశంసనుండి లేశములు:— రాయఁడు కావేరీ తోయమును అహితోర్వీనాథరక్తంబున వన్నెగావించెను 1(18) [శ్రీరంగేంద్రుని నాభి]- కొండవీటికడ వీరరుద్రుని ఓడించి కాచెను। (21) [మనుకొని], 'ఉత్కలభూమీధవదర్పహరణ' [8(1) శ్రీమహిత గేహ-]; 'విదళితకాళింగ సింధుర' (60);

'మరుద్వ్రాతాతటస్థ శత్రుమండలీ గళాంతర। స్ఫురన్నవాసృగాప గాభిసారికాదృతాంబుధీ' (61) 'శ్రీవేంకటగిరివల్లభ...కవితాప్రావీణ్యఫణీశ' - 4(1) 'ఉమ్మత్తూరిశివం సముద్రపుర వప్రోన్మూలనా' 2(108); 'చండతరమూరు...కొండపలికొండవీటీ...కటకేశసింధుమందరవసుధరా' 3(91) 'ద్విరదాకరదారణవీరబలా'—42 ఏకచ్ఛత్త్రిత సర్వభూవలయ..., శ్రీకర్ణాట మహీశ... 5(108) 'వీరరుద్రపర్వతవజ్రి.' 109. 'ధరావలయశరణ్య' 5(1).

మనుచరిత్రము.

'అవిభువనంతరంబ ధరావలయముఁ దాల్చెఁ గృష్ణరాయఁడు చిన్నా। దేవియుఁ శుభమతిఁ దిరుమల...' 1(38). 'తొలుదొల్త నుదయాద్రి...మఱి కొండవీడెక్కి...నటసాఁగి జమ్మి...గోన...గొట్టాన...కనకగిరి...గౌతమి...పొట్నూర మాడెములు...ఒడ్డాది...కటకపురిఁ గ్రాచె గజరాజు గలఁగి పఱవ...' (87) 'ధరఁ గెంధూళులు...వింధ్యగహ్వరముల్...వీరరుద్రగజరాట్శుద్ధాంత ముగ్ధాంగనల్....' (88)

'కృష్ణరాయఁడు...పొట్టునూరికడ నిల్పిన కంబము సింహాభూధరప్రభు కళింగమేదినీ...' (89); 'కవితా స్త్రీలోలునకుఁ' 45. 'నిమిషార్ధగృహీతకళింగరాజ తనయాగ్రణికిన్' 46. కవితాస్త్రీకి కవి తండ్రిగాని వల్లభుఁడు గాఁడు. దీనివలన రాయఁడు కవనరసజ్ఞుఁడుగాని కవి కాఁడని సూచితము. 'గంగాస్వచ్ఛ...నిరంతర ప్రతికలప్రౌఢిప్రియంభావుకా। గాంగేయాచల...వచో గాంభీర్య లీలాస్పదా। బంగాళాంగ కళింగ భూపసుభటాభ్రశ్రేణి ఝంఝానిలా' 81.

'మండలిక తపనశోభిత కుండలిపతి శయనకర్ణకుండలిత రసాఖండ కవికావ్య...' 82. [అతఁడే కవి యనమిచేత అప్పటికి రాయని నిజకృతిగా ఖ్యాతమైన యాముక్తము లేదని తెలియనగుచున్నది.] 'వరవర...ఆంధ్ర...అంగ వంగ సింగళేశ.' 83. 'శ్రీఖండ...విద్యాకేళనభోజ...' 2(1). 'నిస్తంద్రప్రతిభా...సుధీమత ... సైన్యస్థోమోత్థ రజోవ్రజస్థగిత కృష్ణా గౌతమీ మధ్యభూమ్యస్తోకోత్కల రాట్పురీహరణ...' 79. 'నల నృగురంతి...జయానక భాంకృతి భీమచపేటలుఠత్ కలబరగీకటకక్షితిరక్షక కన్నడరాజ్య రమారమణా' 81. 'హిందూరాజ్య యవనక్షోణీ ధవస్థాప నామందీభూత ... అసకృన్నాద్యత్కళింగాంగనా (కళింగేందిరా) బంది గ్రాహవిగాహితోత్తరకకుబ్ఘాటీ సమాటీకనా' 4(142), 'బహువీర...వహనభ్రమ...భుజయుగళ...గజప[illegible]హపహరణ తార్క్ష్య...'—4(122) 'అతులశాంతిగభీర...భోజక్షమాపతి విద్యాపరిపాక...[illegible]పాతిత కళింగ వశేశ.' 5(105).

'కర్పూర [illegible] 6(1) [ఈ. [illegible]]
'ద్వారాసమద్ధిర సంధిబంధ కటకాధ్యక్షాముగ [illegible]
క్ష్మాయగ్రాతళిదా విధాళిదురదోః ఖడ్గాగ్ర యాగ్రాహం
[illegible] కీర్తిభర ప్రపంచ, [illegible] రామామణీ
గేయా [illegible], పంకజద్విగంగీకార ధీరాకృతీ'_6(121)

ఆముక్తమాల్యద.

'సనకాది...తిరుగు హారిపురి...భృతకళబరిగనగర। సగరపురవర పరిబృఢ... యవనప్భృతిన భవదవి నని౯ జెగ' 1(41). తిరుమల్దేవియును...దనకుఁగూర్చ దేవేరులుగాఁ' 1(83).

['తొలుదొల్త నుదయాద్రి... గజరాజ గలఁగిపులు' 86. ఇందువలన నప్పటికి కటక కపతిరాజ కన్యావివాహమును భూతవృత్తము అని తెలియుచున్నది.] 'చిత్రము... జయము కటకరాజ కన్యావివాహమును [illegible]... విలింపకామినులవాడకుఁ గాపులువోదు రక్కలకు। త్రియ పాత్రులెల్ల...మాత్రము పన్నివారో బలకూడనుతిటికిఁ గొండవీటికిఁ'—37. 'హరిమిఁ గృష్ణరాయ నృపకుంజర,... చేరఁ గళింగ రాజ్యల। స్త్రీ రమణీలలామ...మోహనాలతో...వావిపెడఁజెందున సోదరుఁడైన రుద్రునిఁ'-88, 'కచసక్త ఫణికంచుకము...పాగ, మర్కట కీటకృతమైన మగ్గంబు నేత్రసంపద... అళిక విక్కటా ప్రపంకము చెంద్రమై తనులగ్నబర్హి బర్హంబు...మువ్వన్నె చుంగై...అచటు విడుచు గళ రాజ సీథాటి వింధ్యవాటి' 39. [=కాంతారపాలిత కాళింగ పతేశ]. 'అభిరతి...పొట్టునూరి కథ నిల్పిన కంబము సింహాభూధర...' 40. 'అలుకఁ...కట్టించి తా దృష్టి కేదుల ఖానోగ్ర కపాల మర్థపహారిద్యూభాంగల శ్రేణికిఁ' 42. 'సాహితీ సమరాంగణ సార్వభౌమ కృష్ణరాయేంద్ర' 44. 'ఇది కర్ణాట ధరాధృతిస్థిర భుజా హేవాకలబ్ధధరా దుదయార్వీధర' — 89 'ఇది భూమండన కొండవీటి...ధాంచద్భుజ'—2(111). 'ఇది పాత్రప్రహారేశ్వర ... గుప్త దివిస్పృక్పటుయంత్ర కొండపలి హృద్భావాసి...కృష్ణరాయ...' —3(98). 'ఇది సింహాచల దంభ కేసరిపదాళీస్థార్చనా లబ్ధభ్రాన్త్యా దురుట్టంకణపొట్టునూరి విజయస్తంభోత్కలోట్టంకితాంక... 4(269). 'ఇది...కంచావి...విఘాత క్రియా। స్పదసేనాగ్రగ కృష్ణరాయ' 5(160). 'ఇది సైరాతన యావనావని ధవాహీనాభ్రచుంబి...).

కృష్ణరాయ విజయము.

1 దిగ్విజయ ప్రస్థానము. 2 తిరుమలదేవి కర్పూర తాంబూల మిచ్చి పంపుట. 3 [illegible] [illegible] గజరాజ [illegible] జయించెను. 4 ఆదవని, ముదిగల్లు, రాయచూరు దుర్గము [illegible] సాధించెను. 5 కృష్ణకడ బీజాపూరు అహమదాబాదు గోలకొండ సుల్తానుల నోడించెను. 6 [illegible], 7 [illegible], 8 కొండవీడు, 9 కొండపల్లి, 10 [illegible] పట్టెను.—11 [illegible] 12 [illegible] [illegible] 13 పొట్టునూరు [illegible] 14 [illegible] 15 [illegible] 16 [illegible] 17 [illegible] 18 [illegible] 19 విద్యానగర ప్రవేశము. 20 [illegible]

రా య వా చ క ము.

అశ్వపతి గంగాతీరమువాఁడు - (అగరా?)

రాయఁడు వరుసగా - ఉదయగిరి, కొండవీడు, వినుకొండ, బెల్లముకొండ, అహమదాబాదు అను గూల్చెను. అటనుండి కటకమునకుం బోవుదారిలో చితాపుఖాను అను తురకం గూల్చెను. పొట్టునూరు సింహాచలముల కడ విడిసెను, కటకముకడకుంబోయెను.—భేదోపాయము.—ముకుంద గజపతి వింధ్యారణ్యమునకుం బలాయితుఁడగుట. తత్పుత్రిని జగన్మోహినిని రాయఁడు పెండ్లియాడుట. పొట్టునూరి విజయస్తంభము. నిజదేశమునకై మరలి వచ్చుచు తిరుపతికడనుండి కలబరగిమీఁదికి దాడిసేయును. దానింగూల్చును.

అనంతరము తిరుపతిలో వేంకటాచలపతి దర్శనము; కాలహస్తి, త్రిపురాసురులు కొలిచినదైవమును సేవించుట, నందీశ్వరుని దర్శించుట, మధుర.

ద ం డ యా త్ర.

అళఘురు, విలుఁబుత్తూరు, సంపఁగిమన్నారుస్వామి, కరవనల్లూరులో శంకరనారాయణస్వామి; తెన్కాశి - త్రికూటాచలము - ఆకాశగంగాస్నానము, చిత్రసభ - అనఁగా అగస్త్యపర్వతము, కృష్ణరాయ సముద్ర మనునగ్రహారమును నిర్మించుట. రామలింగస్వామి, పర్వతవర్ధన్యంబ, కాశివిశ్వేశ్వర - రామలింగ - గోకర్ణ బృహదంబ, శ్రీరంగపట్టణము, విద్యానగరము, చేరినదినము బహుమానములు; మఱునాఁడు పారిజాత మనుచరిత్రకృతుల నంకితంబందుట.

ఈయేనింటినిం బరిశీలింపఁగా పారిజాత మనుసంభ వాముక్తమాల్యదలు మూఁడును సర్వదిగ్విజయ తీర్థయాత్రానంతరమే రచితములనియు, దీనిలో మనుసంభవాముక్తమాల్యదల పౌర్వాపర్యము వంశవర్ణనోద్ధారముచేతఁ దప్ప ఒండుపాయమున సిద్ధాంతపడదనియు తెల్లమగును. లేదా ఆముక్తములోని కృష్ణరాయ తద్వంశ తద్విజయాది ప్రస్తావన సర్వమును పిమ్మట ఎప్పుడో ప్రక్షిప్తము గావలయు.

మఱి రాయఁడు కళింగదేశ విజిగీషా మనీషఁ దండెత్తిపోయి, ఇంకను మధ్యేమార్గము, విజయవాటికడనే కటకమునకు బహుయోజనములదూరమున ఇవతలనే ఉన్నప్పుడే, విద్వాంసులు అతనితో అతఁడు కళింగమును అప్పటికే జయించినట్లును గజరాజు వింధ్యవాటికిం బలాయితుఁ డయినట్లును వక్కాణించినారే, అది యెట్లు సంఘటిల్లును? ఇందులకు ఎవ్వరేని యీక్రిందియట్లు సమాధానముం బన్నుదురు గావలయు. 'అసకృన్మాద్యత్కళింగాంగనా' ఇత్యాది మనువాక్యముచే పెక్కు దండయాత్రలు ఉక్తములు. అందు కళింగాంగనా వివాహముతో ముగిసినట్టిది ఒకటి. ఇది దానితర్వాతిది మఱియొకటి, అని; కాని, అందులకు ఈ ప్రతివాతిం గనుఁడు. అసకృత్తను విశేషణము మాద్యత్తను శత్రంతమునకే. రాయఁడు స్వయముగాఁబోయిన దండయాత్ర ఒక్కటే; లేదా అవి యెన్నియైనను దీనికి పూర్వములే. ఆ యసకృత్త్వము వివాహమయిన దండయాత్ర ముగిసి మరల రాజధానిం జేరిన వెంటనే చెప్పినమాట. కావున నది ఆటుతర్వాతి వృత్తాంతములకుఁ జెల్లదు. మఱియు 'మున్నె కళింగదేశ విజిగీషామనీష' ఇత్యాది వాక్యంపుఘోరణింబట్టి ఒకటే తాఁకిన దండయాత్రగా తోఁచుచున్నది. కావున్ ఈదండయాత్రనాఁటికి, కాళింగులు రాయజితము అయిన తమ తొంటి దుర్గాదులను

మరల నాక్రమించినా రని, లేదా ఎట్లో ఉపద్రవపెట్టుచున్నా రని తద్దండనార్థము ఈ దండ యాత్ర యనియు, తేర్పడును. అపక్షమున 'విజిగీషా మనీషా' యను పదరచన సొంపారదు, 'దండనార్థము' అనియే యుండును. మఱియు అపక్షమున ఆ విద్వాంసులు అంఘునాలలో మనుజుడుపుల వర్ణనగా, భగ్నప్రాయము అయిన యా పూర్వజయములం బ్రస్తావించుట అరయుక చాలమిగా నుండును. అదియుం గాక వారి వాగ్ధోరణిచే ఆ జయములకు భంగము ఏమాత్రమును కలిగినట్లు కనఁబడదు. మఱియు రాయని కాలమున కనంతరము ఎప్పుడో తదీయచరిత్రమును రచించిన కృష్ణరాజవిజయ రాజవాచక కర్తలు జయము స్థిరపడని యీ వివాహ తీర్థయాత్రాంత దండయాత్రతోనే ఏల తమ ప్రబంధములను సమాప్తిఁ జెందింతురు? కావున సరియయిన సమాధాన మేమనఁగా ఈ విద్వదుక్తి రాయకర్తృకతా విశ్వాసోత్పాదనార్థ కల్పిత మయిన కథ. దీనితో దృఢసంబద్ధమయి యున్న స్వప్నంబును అట్టిదిగానే యున్నను ఉండవచ్చును.

మనువులో కలబరిగి జోలి లేదన్నట్లే, మనుచరిత్రనాఁటికి రాచూరిని రాయఁడు కొట్టలే దని ఒక ప్రతిపాదనము ఉపోద్ఘాతములో అంతర్గతముగా నున్నది. ఎట్లన రాయఁడు దిగ్విజయానంతరము మనువుం గృతినందె ననియు, దిగ్విజయారంభములోనే రాచూరిని (అప్పటి కింకను ఏదిల్ ఖానుని వశములో నుండినట్టిదానిని) రాయఁడు పట్టుకొనె ననియు, కృ. రా. వి. యందు చెప్పఁబడియున్నది. చూ.—

'అమ్మహీమండలాఖండలుండు తొంటి రఘుమహారాజు చందంబున నిఖిలరాజులు తనకు హస్తగతంబులు సేయ, నాదుకని, ముదిగల్లు, రాచూరు మొదలైన స్థలంబుల నిజబలంబు లుంచి మించి గోలకొండపురంబుపై నుద్దండ వేదండకాండ భట ప్రకాండంబులతో నురవడిం జనకసరంబున.' 2(9).

అప్పటికి రాచూరు రాయనివారిది కాదేని అచట వారు దండును కాపుంచి పోవుట యెట్లు ఘటించును? కావున ఈ యుపోద్ఘాత వాక్యమంతయు పటిమ చాలకయున్నది.

పెద్దనాదికాగోచరతా వాద పరామర్శ.

మఱియు బ్రాహ్మణజాత్యసంభావ్య మగు వర్ణ్యము నొక్కటిని ఆముక్తమునుండి యుదాహరించి, తన్మూలముగా రాయవాదులు రాయఁడే తత్కృతి గాని పెద్దన కానేరఁడని వాదించు చున్నారు. అవర్ణన :—తేఁపవేఁపుడము - "తారుణ్యాతిగ" 2(69); ఈ తేఁపవేఁపుడ పుఁగవనము మత్స్యభోజియే గాని యితరుఁడు అల్ల లేఁడఁట; అపక్షమున పరమశివుఁడు మెచ్చునట్లు సిరియాళుఁడు చేయించిన యతనివిసుఁగు నేష్మోని దివ్యపాకమును చక్కఁగా వర్ణించు [illegible] శ్రీనాథుఁడు అట్టివిసుఁగుల నెంతలను వండి భుజించియుండెనో!

శ్రీనాథుఁడు శృం. నైషధములో -

క. పేవించి కొకటి తోఁటగం। ద్రోవక జంబీరరసముతో మానియతో
నాకు చెట్టిన [illegible]। ధ్రాణావలయము అమృతమధుర రస ఖండంబుల్.

[illegible] అని పెండ్లి [illegible] వర్ణించినాఁడు. ఇందులమూలములో తరావాత్ర ప్రస్తావము లేదు - [illegible] విరుద్ధ [illegible] ంచినాఁ డని తోఁచుచున్నది. కావ్యానుశాసనములో [illegible]

[illegible]

'వరాహ శల్యాణి సపోదకాని। దధీని సున్నద్ధఫలాని చాత్ర।
సుకోమలాః సర్షపకద్దళీ[illegible]। భుక్త్వా జనో నిన్దతి వైద్యవిద్యామ్.'

అని చెప్పఁబడియున్నది - శ్రీనాథుఁడు ఈయడవిపందిపాల స్వారస్యమును స్వయముగా భుజించియే యెఱింగినవాఁడా? ఇట మూలములో ఆవ మాత్ర మున్నది, దాని కితఁడు పంది వధ్రను జేర్చినాఁడు. ఇది జాణతనము గాని మూఢత్వము గాదు.

ఎన్ని చేఁపలనో ఎందఱు శిశువులనో వండి భుజింపక ఈవర్ణనలస్వారస్యమును వ్యాఖ్యాతృ విద్యార్థి ప్రభృతులేనియు నెట్లు గ్రహింతురు? సారాయిమైకమును గ్రంథమున వర్ణించుటకై 'నీరు బొట్టు కలప నీక' గ్రుడ్లుఱుకునట్లుగా బుడ్డి సేవించి యొడ్డుగుడుచుచు కూర్చుండ నక్కఱలేదు. అట్లు కూర్చున్నచో వర్ణన కుదురదు. దానిని రంగమున ఆడుటకు నటుఁడును సారాయిపీపాయై ప్రవేశింప నక్కఱలేదు. ఈచేఁపకనరు వృత్తాంతపువర్ణనంబును అట్లె యని గ్రహించుట న్యాయ్యము. క్షత్రియాదులకు ఈకనరువోలె గౌదేతరవిప్రులకు ఆవకాయ కనరును కిచ్చిలియూరఁగాయకనరునుం గలవు. చల్లలోనగు పేయములచే దానిని శమింపంజేసికొనుటయుం గలదు. ఉత్తమజాతివివేకికి మిత్రగోష్ఠిలో ఉబుసుపోక కగుప్రసక్తానుప్రసక్తప్రస్తావములో ఈమాత్స్యచ్ఛేదపాకాదికము వంటివి రావచ్చును. అనంతరము వర్ణనార్థమై సూదసంవాదముచే పరిశీలనచేసికొనవచ్చును. పెక్కులు దృష్టములునుం గావచ్చును. పెద్దనగారు మనువులో నాలవయాశ్వాసమున మృగయానంతర పలలభేదవిభజన మర్యాదా పచనభర్జన నైపుణీ నివేదన భోజనాది విశేషములను మిక్కిలి హృద్యముగా వర్ణించినారు. ఇందుచే వారు పలలసేవి యనుట లేదు. ఆవిస్తరము నోలె నీమాత్స్యవృత్తాంతంబును విని కని యెఱుంగఁదగినదే.

కృష్ణరాయనివారు సహకారఫలరసముతోడి సారాయిని ఆస్వాదించు స్వారస్యమును స్వయ మనుభవింపకయే, అరెంటిపలపుల కదంబమును స్వయముగా మోవులం బరిశీలింపకయే, దానిని - ''సహకారఫలరస సౌరభ్యముఁగూడి। మాధ్వి మోవులఁ గదంబముగ వలవ'' 5(148) అని యెట్లు అగ్గించిరి? పరతత్త్వమును ఇన్నివిధముల నీగ్రంథమున నెలకొల్పిన యారాజర్షి సురాసేవియా! శాంతము పాపము!—

మఱియు వసంతములో మాధ్వీస్వారస్యమును, నిదాఘమందు 'నారికేళాసవప్రదీపు'ను, అని భేదముం బాటించి, రాణివాసములకుం గూడ త్రావించినారు గావలయు! కిరాతార్జునీయ శిశుపాలవధ కథాసరిత్సాగరములయందు సురాపానమహము విరివిగా వర్ణితము. అందువలనఁ దత్కర్తలు సురాపానరతు లని చెప్పఁదగునా? ఇదియునుం గాక ఇంత ముదిరినవైష్ణవములో మునుంగుచుం దేలుచున్న రాయనివారికి చేఁపకనరునోలె నారికేళాంబుపానమే సంధ్యావందనమా? లేక, ఆ నారికేళాంబువులతోనే కనరుం బోవు నట్లుగా సురలు హెచ్చునట్లుగా తియ్యని యాచమనీయములతో సందెను వార్చిరో?—

ఇదియునుం గాక కృష్ణరాయఁడు తనయింటికి తానే వంటవాఁడా? చేఁపవేఁపడమున ఇంత అవాంతరక్రమము నెట్లెఱింగినాఁడు? ఆయనకు చేఁపలవిషయమునమాత్రము స్వయంపాకనియమమా?

సాజముగా కృష్ణదేవరాయని కలవడని వర్ణనలు

1(56) కయవ్రాజాంబుజముల్. 59 సవలయధ్వనిగాఁగ. 76 ఎదురేఁగి సాష్టాంగ మొఱఁగి. 82 చట్టి (?) చుం యనునాదాలని కూరగుంపు [చట్టి - దీనిం జర్చించునది] - ఇంత శిష్టునియింట చట్టిలో కూర వంటయా ? 2(46) నిర్ఝరప్రబలవేణిక లింక, ['పెన్నేటం జెగయ' అనుట మేలు.] 53 నులివాడు నాఁచు. 54 మీటగు మీలనెల్ల. 68 తారుణ్యాతిగ చూత. 97 భక్తిఁ ద్రోవకు సాధ్వి. 4(127) ఇల్లిల్లు దిరుగ నొక్కింతబ్బు శిఖ. 118 తడి తల దిగ్గి ముంప జడతం దుదజెప్పల. 113 వసతు ల్వెల్వడి వానకై గొడుగు మోవక రాక. 134 కురుకుం జెంచలిఁ దుమ్మి. 117 మును ననల్ దమిఁబట్టి. 6(6) చమురైన తోల్యాబుసంబు. 18 ఇడిసిన యిడుపుల. 17 ఎలనీటిబొండలంబులఁ బోలె. 67 ఉండుదుఁ జోళభూమి. 69 మహాశద్ద్విజాన కల్పపుఁబాచితం బిడి. 71 వెలివాడపని క్రొత్తమలకడాల్. 77 పస లేదు నిల కోరి పాతకులా రని. 78 తోడువింటివాఁడు పన్రోవఁ బోవక.

—*ఉ ప సం హా ర ము*—

(1) ఆముక్తమాల్యదకు పెద్దనయే కర్త యను వారిచే రాయనివారికి, ఆముక్తమాల్యదలో మదాలసచరిత్ర, సత్యభామాప్రీణనము, జ్ఞానచింతామణి, సకలకథాసారసంగ్రహంబు, రసమంజరి అని నాలుగు సంస్కృత గ్రంథములు ఆరోపితములు; కాని ఇవి దేశములో ఎక్కడను లేవఁట. వ్యాఖ్యానాదులయందును ఎటను పరామృష్టములుం గావఁట ; అందొకదానిపేర భానుదత్తవిరచితము ఒక గ్రంథము రసమంజరి కలదు. (ఒకఁడు తన గ్రంథమునకుఁ బెట్టుకొన్న నామమును ఇంకొకఁడు తన గ్రంథమున కేల పెట్టుకొనును.?)

(2) మఱియు, రాయఁడు తెనుఁగును తెనుఁగువృపుల గోష్ఠిలో నేర్చినవాఁడే గాని, అది యా తనియింటి భాష గాదు, గురుశిక్షితమునుం గాదు; అట్టివాఁడు తన తెలుఁగుం గబ్బమును ఇట్లు వాఙ్మయమున కెల్ల, ముఖ్యముగా ఆంధ్రవాఙ్మయమున కెల్ల, ఎల్లయై యుండునట్లుగా రచించినాఁడటను విశ్వసనీయము గాదు. గురుశిక్షితుల కబ్బములందుఁ గలదోషములు ఇందు లేవు.

(3) రాయనికిని పెద్దనకును సమకాలికుఁడైన రామలింగకవి ఆముక్తము పెద్దన కృతమే యని తెలిపినాఁడు; ఈతఁడు తత్సమకాలికుఁ డని యితని యుద్భటారాధ్య చరిత్రమునం దెలియును.

(4) ఆముక్తము పెద్దనకృత మని రాయనివారికంటె అర్వాచీనుఁడైన యప్పకవి తెల్పుట:—
"ఆంధ్రకవితాపితామహుఁడు 'కానిరొ'యనుటకు 'కొను' నని చెప్పె...విష్ణుచిత్తీయమునందు, 'పూని ముకుందునాజ్ఞ కనుబొమ్మను గాంచి యజాండభాండముల్ । వానవు మీఁదఁ బోవ నడుచక్ గొనెఁ దన్నన." అప్పకవీయము (343, 345),

సీ. ప్రౌఢదీర్ఘసమాసపదములు గూర్చి శ్రీ। నాథుండు కలార్చె నైషధంబు,
దావితల్లిగ నల్లసాని పెద్దన తెల్పె। మది మది దప్పి యాముక్తమాల్య,
నూహించి తెలియరా కుండ నూరపరాజు। భ్రమఁ గళాపూర్ణోదయము రచించె,
నతి క్లేశకల్పనా నాదంబరం బొప్పఁ। వసు ఘటించెను మూర్తి వసుచరిత్ర,
తే. విట్టకృతుల [illegible] చాట్టుకొంటిఁ। చెప్పువాఁడ మఱియు చిత్రి [illegible]
[illegible] విజయమును బటిమ దవర। విష్ణుచరిత్రఘఁడను రామకృష్ణకవిని.

['ఆముక్తమాల్య'యన్నచో నాపైకదేశమున నామగ్రహణము. అతి=అత్యంతము 'ప్రతి' అని తెనుఁగుగా ఎట్టాప్రక్కడ ప్రయోగించినాఁడు, కావున తీకి గురుత్వము లేదు. పాండురంగకవి ఆముక్తమాల్యదా వసుచరిత్రలను పాండురంగకృతిలో ప్రస్తావించినాఁడు.]

'యమదండచండ మగుభుజాగమునకు వెఱచఱచి యాఖు కన్యక కమలా
రమణాంఘ్రిఁ జేరి గురుభీ। తమతికి నాముక్తమాల్యదకు నెన యగుచున్.' పాం.4(244)
'గిరికానువక్త్ర బుద్ధి ను। పరిచరునింబోలె నొక్క పన్నగ మొకనాఁ
డురవడి నెచ్చటనుండిరొ। మురమర్దనుదివ్య భవనమున కేతెంచెన్.'—242.

(5) వ్యాఖ్యాతృపరంపరయు దీనిని పెద్దనకృతమే యనుట.—
'ఉరు వసువిష్ణుచిత్తతన యోద్వహనంబును సంస్కృతాంధ్రవా
గ్గరిమ నలంక్రియారససుఖం బగునట్లుగఁ బెద్దనార్యుఁ డు
ద్ధురఫణితిన్ రచించె, నది దుర్ఘటబోధము గావునన్, ధరన్
స్థిర మగుచుండునట్లుగను జేసెదఁ డీక సవిస్తరంబుగన్.'—శ్రీనివాసవ్యాఖ్య.

(6) గుడిపాటి వేంకటకవి యని యొకప్రాచీనపండితుఁడు ఆముక్తమాల్యదకు టీకవ్రాసె ననియు, అందు ఉపోద్ఘాతమున ఇట్లు న్నదనియు, ఆంధ్రపత్రిక.—1916-28 ఆ.

చ. నను గుడిపాటివెంకన ననారతసద్గురు భక్తియుక్తునిన్
ఘనఘృణి కృష్ణపాటికుల కంధిసుధాఘృణి చెన్నమంత్రి
నందను గణి వేంకటాద్రిని బ్రధానశిఖామణిఁ బిల్వఁబంచి యి
ట్లనిరొ సుధారసంబు గురియన్ మధురోక్తుల నాదరించుచున్.

గీ. పేర్మి నల్లసానిపెద్దన్న యాముక్త। మాల్యదాఖ్యకృతి సమంచితముగఁ
జేసె, నీవు టీక సేయుము, చెఱకునఁ। బండుపండినట్లె యుండుఁ గాక.

క. ఏవంవిధ బహుసుగుణ। శ్రీవననిధి వైన నీవు చెలఁగి యభేద్యం
బౌవరకృతికిం జేయం। గావలయున్ డీక యనఁగఁ గడు ముద మయ్యెన్.

సీ. కరమర్థిఁ గవిరాయగండపెండేరంబు। చెల్లించుకొన్నట్టి బల్లిదుండు,
కవులలోపల నాంధ్రకవితాపితామహ। బిరుదాంకుఁ డైనగంభీరమూర్తి,
మనుచరిత్రాది సమ్యక్కావ్యరచనము। సలిపినవైష్ణవ చక్రవర్తి,
కృష్ణరాయఁడు తన కేల్దమ్మిచే నెత్తఁ। బల్లకీ యెక్కిన భాగ్యశాలి.

గీ. అలఘుఁ డలసానిపెద్దన, యాఘనుండు। మహిమఁ జేసినయాముక్తమాల్యదాప్ర
బంధ మేడ, మదీయధీపటిమయేడ, । నాకు శక్యంబె దానికిఁ డీక సేయ.

క. వినఁ దదీయ దయాసం। తానంబునఁ దోఁచినంత తద్దయుఁ దద్వ్యా
ఖ్యానము చేసెద నీమది। కానందం బైనఁజాలు నని హర్షమునన్.'
ఆముక్త ప్రథమముద్రణ పీఠికయందుఁ గల హెచ్చరిక వాక్యము బరికించునది.—

(7) 'దీని యాశ్వాసాంతములయందుఁ గరాటక దేశాధిపతిగా నున్న శ్రీకృష్ణదేవరాయఁడు దీనిని రచించినట్లున్నను, అతని సభయం దష్టదిగ్గజము అని బిరుదు వహించియున్న యష్ట

కవులలో నాంధ్రకవితాపితామహుం డని మతి కెక్కిన యల్లసాని పెద్దనగారు రచించినట్లు సంప్రదాయజ్ఞులైన పండితులు వాడుకొనుచున్నారు.'—శ్రీ వ్రాయుచుండుటయు;

(8) రాయకీర్తిప్రఖ్యాపనకొఱకే వ్రాసిన గ్రంథము అగు కృష్ణరాయవిజయ రాయ వాచకములలో రాయకృతము లన్నియు సంస్కృత గ్రంథములే యని ఆముక్తమాల్యద యని ప్రస్తావింపమియు;

(9) తిమ్మన పెద్దనలును ఏతత్కృత గ్రంథము నెదినిగాని పేర్కొనమి. కీర్తి తత్కృత గ్రంథముం బేర్కొనుటవలనఁ గలుగునట్లు సామాన్యస్తుతిచే కలుగదుగదా.

రాయనిని పెద్దనగారు ఎంతవర్ణించినను విద్యావంతుఁ డన్నారేగాని కవి యనలేదు. ఆయనకన్న పటువుగా తిమ్మనార్యుఁడు 'కవితాప్రావీణ్య ఫణీశ' అనలేదా? యందురేని—ఈ నుడియు రాయఁడు కావ్యాలంకార మర్మజ్ఞుం డని తెల్పుచున్నదే గాని, కృతి రచించినాఁ డన్నమాట గాదు. తిమ్మన్నగారే రాయని 'ఏకచ్ఛత్త్రిత సర్వభూవలయ' అని సంబోధించినారు; రాయఁడు అట్టిఁడా? అగునేని, ఢిల్లీసుల్తాను పారసీక యవన తురుష్కాంగ్లేయాది దేశముల ప్రభువుల మాట యేమి? 'కవితా ప్రావీణ్య ఫణీశ' అను తిమ్మనకృత విశేషణము 'కవితాస్త్రీలోలునకు' అను పెద్దన కృతవిశేషణమునకు సమార్థకము. అట్లే పెద్దనగారు 'భోజక్షమాపతి విద్యాపరిపాక,' 'ప్రతికళ ప్రౌఢిప్రియంభావుకా,' 'నిస్తంద్ర ప్రతిభా,' అనియు సంబోధించినారు గాని 'కవి' యనలేదు. మఱియు పెద్దన తాను రాయనిపైఁ జెప్పిన చరమ సంకీర్తనమందేనియు రాయఁడు ఆముక్తమాల్యదా కవి యను మహోన్నతిసూచక వృత్తాంతమున్న పిగ అనీయలేదు.

(10) ఆముక్తమాల్యదాకవి వీరవైష్ణవుఁడు. శివునిని శైవమును సహింపఁడు. రాయఁడు శివుని సహింపనివాఁడు గాఁడు, దిగ్విజయానంతరము శివక్షేత్రములనుంగూడ సేవించి సత్కరించినాఁడు.

గీ. 'కల్బరిగ కోటమీఁద అగ్గలకు నెక్కి । కార్య మొనరించి జయలక్ష్మిఁ గాంచి యచట,
నుండి తనరాజ్యమునఁగల్గు నొఱవుమీఱు । మంచి దేవస్థలములు వీక్షించి పెంచి.

సీ. శ్రీశైల కాళహస్తి చిదంబరాదిక । రమణీయ శైవస్థలములఁ జూచి,...
శ్రీరంగ కాంచికా శేషాచలప్రము । ఖములైన విష్ణుస్థలములఁజూచి,...
...విజయనగరంబు చేరె దిగ్విజయలీలఁ । బ్రజలు వర్ణింప నలకృష్ణ రాయనృపతి.'

అని కృ. రా. వి. - ఇంకను రాయవాచకమునం గనుఁడు. ఆముక్తము అట్టియుభయ దేవతాభక్తుని కృతి కాఁజేరదు.

(11) ఆముక్తములో రాజదినచర్యలో రాజునకు కావ్యరచనార్థము అవకాశము లేమి. ఆ.4(27) 'పాకశాయనిక.'

(12) రాజనీతి రాకే చేయ నక్కఱలేదు. చాణక్యుఁడు నీతిగురువులలో నగ్రేసరుఁడు, బ్రాహ్మణుఁడు. మఱియు ఈరాజనీతి ఘట్టమున పెక్కు భాగములు కాంతిపర్వ, శుక్రనీతి సార, చాణక్య నీతిశాస్త్రములనుండి గృహీతము లనియు, అకరము తెలియనివి కొంచెపాటివే యనియు, తెలియంగవలెను. మఱియు రాజులు మెచ్చెడు నయమార్గము నన్నిధావశక్తికి పెద్ద [illegible] తెలియుచునే యుండును.

(13) పెద్దనగారు మనుచరిత్రలో శివస్తుతియుఁ గావించినారు. వారు దీనికర్తయని యెట్లు తలంపవచ్చును? అని రాయలవారి పక్షము యాక్షేపము. అందులకు పెద్దనవాదులు ఇట్లు బదులు పల్కుదురు. 'పెద్దనగారు మనుచరిత్రలోనే తనవిశిష్టాద్వైతమును శఠకోపయతిని గురువుగాఁ జెప్పుకొనుటచేతను, కడపట 'శేషభూత సమస్తశేషి' అనుటచేతను, ప్రకటించికొన్నారు. లౌకికుల వైష్ణవము ఉన్నట్టే ఉండి మారుటయుం గలదు. అది మొదటివారలందఱియు శివనిరసనమును జరుపుదురు. అట్టి యుత్తర దశలో ఆముక్తమును వ్రాసియుండవచ్చును. 'మది మది దప్పి' అనియుం గలదు గదా.' అని.

(14) అధికత తత్త్వనికే గాని ఆముక్తరచన సాధ్యము గామియు, అట్టియధిగమనము నకు రాయనికి అవకాశము లేమియు,-ఎందును రాయఁడట్టిఁడని చెప్పమియు,—[ఇతని విద్యా విశేషము నుగ్గడించుతావుల "గజపతిగజ కూటపాకలేన విదిత నానాకలేన వదన విజితామ్నా లేన భోజే నాపరేణ కావ్యనాటకాలంకార మర్మజ్ఞేన ధర్మజ్ఞేన" - ఎందును రాయఁడు కృతి కావ్యుఁ డన్నమాట లేమియు,]

(15) రాయనివారికి ప్రాయికముగా గోచరింపని లోకవృత్తములే ఇందు పెక్కులు సవిశేషముగాను ఉండుటయు, పెద్దనగారు చరమ పద్యములోనేని రాయలవారిని ఆముక్తప్రణేత యనమియు,

(16) మఱియు ఆముక్తములో బ్రహ్మసూత్రములు శ్రుతులును ఉదాహృతములు. ఈరాజు అక్షత్రియాపుత్రుఁడనియు ప్రథ కలదు. తదనుగుణముగా, ఏతత్సహోదరుఁ డయిన యచ్యుత రాయలభార్యయొక్క సోదరి చెవిరెడ్డిభార్య, తత్సంతతి తంజావూరివిష్ణుపాద పద్మోద్భవ రాజోత్తములైరి. దీని కెల్లం బరికింప, అబ్రాహ్మవిద్యా సూత్రాద్యుదాహృతులు ఈయనవి కానేరవు, అనియు వాదింతురు.

(17) పెద్దనగారుదక్క వీరిసభలోఁగాని దేశములోఁగాని ఆకాలములో ఆముక్తమాల్యదఁ జేయఁగల పాటివాఁడు వేఱొకఁడు లేమియు, ఇవి యన్నియును-పెద్దనయే ఆముక్తకవి యని నిర్ధారించుసాధనములని పలువురు వాదింతురు.

వాదము లెట్టున్నను,—రాయనివారు తొంటిభర్తృహరివోలె మహాప్రతిభులు, కలావంతులు, కవితాప్రీలోలురును; కానిచో అష్టదిగ్గజములను ఏల చేర్చుదురు? వారి నేల నిరంతరము బహూకరింతురు? అట్టి కవితారసమగ్నులు కవనమును సహవాసబలముచేతనేనియు అల్లను గూడ సమర్థులగుదురు. వారే రచించినట్లు గ్రంథములో నున్నది. కొండంత స్వప్నకథయు నిబద్ధము. కావున దీనిని పెద్దనగారి తోడ్పాటున రాయనివారు రచించియుందు రనియు చెన్నవచ్చును. పెద్దనగారి యనుప్రవేశము తప్పదుగావున, ఇందు తప్పు లున్న వనుట న్యాయ్యము గాదు.

గ్రంథమున కర్త వీరవైష్ణవుఁడుగా నగపడుచున్నాఁడు. అంతటి మతావేశము శివస్తుతి చేసిన పెద్దనగారియందును, శైవక్షేత్రములకుఁ గొప్ప శాశ్వత కైంకర్యములు చేసిన కృష్ణరాయని యందును పొసఁగునా - అని కొందఱు ఆక్షేపింతురు. అందులకు కొందఱు, 'ఇరువురును జీవితములో ఉత్తరకాలమున వీరవైష్ణవులై ఆ విష్ణుపారమ్యాభినివేశముచే ఒండొరుల హెచ్చరికలు మెచ్చొంద ఈ ప్రబంధమును నిర్మింపఁ బోలుదు'రని వచింతురు. తెనాలిరామకృష్ణ కవీంద్రుఁ

కుడు ఆదిలో వీరశైవుఁడుగా నుండి ఉద్భటారాధ్య చరిత్రమును రచించి, అనంతరము వీరవైష్ణవుఁడై, పాండురంగ మాహాత్మ్యమును నిర్మించినట్లును, అతని జీవిత చరిత్రమువలనఁ దేటపడును. అతఁడు పెద్దనకాలమువాఁడే కావున ఆముక్తము పెద్దనరచిత మని అతఁడు ఆ సీసపద్యములో చెప్పినమాటను నమ్మకుండుటకు నిమిత్తము గానరాదు. రాయఁడును తాను పల్లకిలో నునిచి యెత్తిన యాంధ్రకవితా పితామహునికిం దెలియక ప్రచ్ఛన్నముగా నిట్టి లోకోత్తర మహాప్రబంధమును రచించునా - పెద్దనగారును తనకుం బ్రాణ మిత్రమయిన రాయనికి అకీర్తి కాకుండునట్లును, మహాకీర్తి యగునట్లును తదీయ కవనమును సంస్కరింపక యొప్పరికింతురా?

“మూఁడేండ్లకుముందు విశాఖపట్టణ మండలమున ‘ప్రపంచదర్పణ’ మను పేరుగల సంస్కృత గ్రంథమొకటి ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారమువారికి...దొరికినది. అందొకచోట

“అల్లసాని పెద్దనార్యేణ సత్యావధూపరిణయే:—
‘అఙ్గులీషు తరఙ్గాఢ్యా శోభతే ముద్రికావలిః।
ప్రోతేన బాణైః పుష్పేషో ర్న్యస్తా లక్ష్యపరమ్పరా॥’ అనియు, మఱొకచోట
“అల్లసాని పెద్దనార్యే ణా ప్యేవ ముక్తం రసమఞ్జర్యామ్:—
‘ఉడురాజ ముఖీ మృగరాజకటి ర్గజరాజగతిః స్తనభారనతా।
యది సా రమణీ హృదయే రమతే। క్వ జపః క్వ తపః క్వ సమాధిరతి॥’ అనియుఁ గలదు.

ఆముక్తమాల్యదలో ‘పలికితుత్ప్రేక్షోపమల’ ఇత్యాదిపద్యమున— ‘భావధ్వని వ్యంగ్య సేవధిగాఁగఁ జెప్పితివి సత్యావధూప్రీణనంబు మఱియు రసమంజరీముఖ్య మధురకావ్య రచన మెప్పించుకొంటి గీర్వాణభాష’ - అని కలదుగదా! ప్రపంచదర్పణోద్ధృతము అగు మీఁది శ్లోకము లీపద్యమందుఁ జేర్కొనఁబడిన సత్యావధూప్రీణన రసమంజరులలోనివి కాఁదగు నన వచ్చునుగదా! ఆముక్తమాల్యదలో నాగ్రంథములు రాయలు రచియించినట్లుండఁగా నిందుఁ బెద్దనార్యుని పేరనుండె నేమి?”

దుర్మతి మాఘ శు. ౧ శనివారపు టాంధ్రపత్రికలో మన్మిత్రవర్యులు బ్ర. శ్రీ. వేటూరి ప్రభాకర శాస్త్రులుగారు ప్రకటించిన పైవ్యాసము ఆముక్తము పెద్దనప్రణీత మను నాభాణకమునకు కైదండ యొసంగుచున్నది. సర్వజ్ఞులైన పెద్దలు ఈ విషయమున పరమసిద్ధాంతమును తెలకొల్పుదురుగాక’

ఆముక్తమాల్యదః పీఠికానుబంధము.

క్రీ.శ. 1914-వ సంవత్సరమునం బ్రకటింపఁబడిన యాముక్తమాల్యదా చతుర్థ ముద్రణములో అపూర్వము ఒక యుపోద్ఘాతము 79 పుటలది కన్పట్టుచున్నది. అందు మూఁడు ప్రధానవిషయములు ఉపన్యస్తములు. (1) మతవిషయము, (2) చరిత్రాది విషయము, (3) కవన విషయము. తొలిదాన అభ్యుపగంతవ్యములు సందడించుచున్నవి. కడమ రెంటను నా మతము వేఱుపడియున్నది. [ఆ పూర్వముద్రణోపోద్ఘాతమందు మతవిషయము తప్ప కడమ ప్రాంతయెల్ల-ఆముక్తమాల్యదా కర్త పెద్దన కాఁడనియు, కృష్ణదేవరాయఁడే యనియు, నిర్ధారించు నుద్యమములోడి యుపన్యాసముగా నగపడుచున్నది: అందు 54-వ పుటలో 'ఇందుఁ బ్రయోగింపఁబడిన సంస్కృతపదములు కాని ఆంధ్రపదములు గాని సంస్కృతభాషలోని యే చంపూ కావ్య నాటకాదులయందును తెనుఁగు ప్రబంధములయందును గానరావు. అట్టి శబ్దముల పట్టిక నొకదాని నీక్రిందఁ బొందుపఱచియున్నాను.' అని యున్నది. దీని కనంతరము 61 సంస్కృత పదములును, 43 తెలుఁగు పదములును, రెండు పట్టికలుగా ముద్రితము లై యున్నవి. పట్టికలలో ఆ పదములకు ఆశ్వాస గద్య పద్యాదిసంఖ్య నిరూపితముగా నుండ లేదు. అందువలన వానిని గ్రంథమందు కనిపట్టుట కరము క్లేశకరమయినది. కనిపట్టిన పిమ్మటను ఇందు భిన్నార్థములయందు పెక్కుతావుల నున్న యేకపదము ఏ యర్థమందు అప్రయుక్త మని యభిప్రాయమో, ఆ యన్ని యర్థములందును అప్రయుక్తమే యని యభిప్రాయమో, అదియు విదితము గాకయున్నది. పదములముద్రణములో అవి గ్రంథమున వచ్చిన క్రమమేనియు అనుసృతము గాదు; అకారాది క్రమమేనియు లేదు. ఇందు పదముల వర్ణక్రమము పెక్కింట మూలగ్రంథమునకు వేర్పడి యున్నది. మఱియు పట్టికలకు అవతారిక యగు నుద్ధృతవాక్యముం బట్టి, ఆముక్తమాల్యదలోని యేపదముగాని ఇతర కవులు ప్రయోగించినది కాదని, అనఁగా - 'పూని ముకుందునాజ్ఞ' ఇత్యాది పద్యములోనివి - పూనుధాతువు, ముకుందశబ్దము, ఆజ్ఞాశబ్దమును ఇత్యాదులు అనఁగా ఆముక్తమాల్యదలోని సకల శబ్దంబులును ఉభయ భాషలయందు (ఏకావ్యనాటకాదులయందును) లేవని యుపోద్ఘాత రచయితగారి యభిప్రాయముగాఁ గొనవలసివచ్చును. మఱియు ఈ యప్రయుక్తతాఖ్యాపనము గ్రంథమందు దోషారోపణకో గుణారోపణకో మఱి యేప్రయోజనమునకో అచట వ్రాయఁబడియుండలేదు. అయినను వైలక్షణ్యము గాన దోషారోపణకే, రాయకర్తృకతా స్థాపనకే, ఉద్దిష్టమని యెన్నఁదగియున్నది. పట్టికలం జదువఁగా అందలి పదములు ప్రాయికముగా అన్యగ్రంథ ప్రయుక్తములుగానే స్ఫురింపందొడంగినవి; కతిపయ పదములు ఇతర గ్రంథములందు ప్రయుక్తములు గామికి కారణము స్పష్టముగానే కనఁబడినది. అది యెల్ల నెట్లన్న—

85. ప్రథమపట్టికలో 'పాదూకావహాంక'[ఆపదములను సులువుగా నెఱుంగుటకై అకారాది క్రమముగా ఇందు ఆపట్టికలను అనువదించినాఁడను.] దీనియర్థము 'పాదరక్షలను మోచువానిని' అని; అనఁగా - 'తాను రాజసభలోనికి పోవునప్పుడు బయట వదలిన తమ పాదరక్షలను అపహృతములు గాకయుండునట్లు తనచేతం బట్టుకొనియుండి, తాను సభనుండి

మెలఁకువ కాఁగానే, తన పాదములకడ నిదురబట్టి తన సేవకుని' అని ప్రకరణానుసారియైన వివరణము. దీనికే తెనుఁగుపదములచే 'చెప్పులమోపరి' అని చెప్పనొప్పును; పాదూశబ్దము ప్రసిద్ధమే, వహాధాతువును ప్రసిద్ధమే. ప్రసక్త వివక్షితార్థబోధకై కవి కల్పించికొన్న యీనాఁడిపొత్తము మఱి యెందుఁ జేని ఏల యుండవలయునో దురూహముగా నున్నది. ఇది యిట్లు యౌగికముగా కూర్చుకోఁదగిన దనుటను ఈ క్రింది 'పాదుకాధారక' ప్రయోగము సూచించుచున్నది:— 'వేంచేయు నవసరంబున...తాంబూలిక తాళవృంతిక నరవాహక ఛాత్త్రిక చామరిక కాళాచిక కరదీపికాధారక కాంతారిక కరవాలిక పాదుకాధారక నర్తక గాయక వైణిక కాహళిక...' ప్ర. వేం. వి.వి. 78.

(14) ఇచ్చోట 'కస్థల(ము)' అర్థము—క=నీటియొక్క - స్థలము=తావు; ఇట్టిదే 'కవి' శబ్దము జలపక్షిపర్యాయము.


'కరబదరసదృశ మఖిలం। భువనతలం యత్ప్రసాదతః కవయః।
పశ్యన్తి సూక్ష్మమతయః। సా జయతి సరస్వతీదేవీ.' వాసవదత్త పీఠిక.
[కం జలం వీః పక్షీ తత్ర బహువచనమ్- కవయః జలపక్షిణః' అని దానిటీక.]
'కవి యల్లసాని పెద్దన। కవి తిక్కనసోమయాజి గణుతింపంగా,
కవి నేను రామకృష్ణుఁడఁ। గవి యనునామంబు నీరుకాకికి లేదే?'—రామకృష్ణుఁడు.

'కం శిరోఽమ్బునోః ఖే క్లీబం. కత్రైవ చ క మవ్యయమ్' అని నానార్థరత్నమాల. 'క-నా॥ ఇది శిరస్సునకును ఉదకమునకును సుఖమునకును పేరు. ఈ యర్థములయందే 'కమ్' అని యవ్యయమునుఁ గలదు.' అని తట్టీక. ప్రకృతమున 'కస్థల' అనునది 'నీటితావు' అను నర్థమున కవి కల్పించుకొనిన సమాసము. ఇది మఱి యేగ్రంథమందును లేదనుట పూర్వోక్తము వంటిదే. (21) 'ఘర్మగవి' ఇందులి పద్యము—

ఆ. 'తనువు గొరిజఁ గొమ్ముఁ గొనకొండ మలఁచుచుఁ। జప్పుడేఁచగఁ దోఁక నప్పళించి,
కోటితంబుఁ గ్రోలుచు నేర్పుమై ఘర్మ। గవిని గవికి నీడ్చు నవసరమున.'

'ఘర్మగవిః = యాగధేనువును' అని టీక. 'ఘర్మగవి' యను పొత్తమప్రయుక్తమనియో, 'ఘర్మ'శబ్దమప్రయుక్తమనియో, 'గో'శబ్దమప్రయుక్తమనియో, శంక పొడకట్టుచున్నది. పొత్తము పూర్వోక్తములవంటిదే. 'ఘర్మ'శబ్దమాత్రమే వివక్షితమేని అనుకూల్యాదులవలె గ్రహింపఁదగు నని మన్మతము. 'ధాన్యపానామపి క్వచిద్వ్యాపారాయాం ప్రయోగః'—'అధ్వర్యుక్రతుః' 'ఇతిజ్ఞాపకాత్' అని రామాశ్రమి. 'గిరిశ' శబ్దంబును నిట్టిది. [ఇదియే 8(19)లోని 'ఘర్మధేనువు' నకును సమాధానము.] కాళిదాసు 'త్రియమ్బకం సంయమినం దదర్శ' అని ప్రయోగించుకొనిన విధమున నని యేనియు సమాధానపడఁదగును.

(4) 'అయువిష్ట' అని యొకపదము; ఇందు టకారము తకారమునకు బదులుగా పొరఁబాటని గ్రహించిన, 'అయువిష్ఠ' అనునది. 'అయువిష్ఠ ధవళాతపత్రి దగునయ్యాగంబు' ఇత్యాది 4 ఆ. 165. పద్యములోనిది. 'అయువిష్ఠః = సుధాకరః విధి నిష్ఠచేతను. 'అయుష్మకారకో విధిః' అని యమరము. అని యందలి టీక. రఘు. (26) చూ. 'స గుప్తమూలప్రత్యన్తః శుద్ధపార్ష్ణి రయాన్వితః। షడ్విధం బల మాదాయ ప్రతస్థే దిగ్జిగీషయా.'



ఆముక్తమాల్యద; పీఠికానుబంధము

అందుల టీకలో "అయాన్వితః (అయేవ శుభావహావిధినా అన్వితో యుక్తః) శుభదైవాన్వితః । 'అయశ్శుభావహో విధిః' ఇత్యమరః," అని సందర్భకారపండితి ముద్రితము.

అట్లే కిరాతార్జునీయమున 5(20)-'సులభైః సదానయవతాయతవా' ఇత్యాది. ఇందుల మల్లినాథీయటీకలో — 'అయవతా భాగ్యవతా...'అయశ్శుభావహోవిధిః' అను పై రెండు ప్రయోగములును ఆప్తనిఘంటూదాహృతములు. మఱి అతి ప్రసిద్ధమైన నిష్ఠాశబ్దమునకుం గూడ ప్రయోగము వలయునా? ఆప్తనిఘంటువునుండి యుద్ధరించెద,—"మనో నిష్ఠాశూన్యం భ్రమతి చ కిమ ప్యాలిఖతిచ" మాలతీ 1(31). "శాస్త్రేషు నిష్ఠా సహజశ్చ బోధః" మాలతీ. 3(11). ఇట్లు నిష్ఠాశబ్దమునకు ఎన్నియేని సంకలింపవచ్చును. ఈ రెంటి సమాస మైన 'యయనిష్ఠ' అనుదానికై ప్రయోగాంతరాన్వేష మేలాకో గోచరింపకున్నది.

(47) 'వార్ధశ్రవస' ఇందు 'ర్ధ' అనియే ముద్రితము. ఇట రధలనడుమ దకారము లేదు. మఱి'వా(ర్ధక) శ్రవసః=కాకిరూపుగల జయంతునియొక్క' అని తట్టీక. వృద్ధశ్రవసుఁ డనఁగా ఇంద్రుఁడు, అతని యపత్య మైనపురుషుఁడు 'వార్ధకశ్రవసుఁడు' అని వ్యుత్పత్తి; ఇంద్రపుత్త్రుఁ డనుట; అతని పేరు జయంతుఁడు. ఇట్లు సుబోధ మైన తద్ధితాంత ప్రయోగమునకు ప్రయోగాంతర భావాభావ చింతవలనం బ్రయోజనమేమి? వాలియు నింద్రపుత్త్రుఁడే గావున తత్పరముగాను ఈ పదము ప్రయుక్తము. కం. పా. ఉ. రామాయణములో "విశ్రవసుసుతుండు కార్తవీర్యార్జున వార్ధకశ్రవసాదుల కోడిన విశ్రుతకథలు గలవు."106(177) చూ.అనుబంధము.

(33) 'పర్జనీ' _ ఇది 5(89) వది యగు సీసపద్యములోనిది. ఇందు స్నానీయ వస్తువులలో 'హారిద్ర' (పసుపు) చెప్పఁబడినది. మరల నప్పద్యమునందే పసుపునే చెప్పవలసివచ్చినంతట, చెప్పిన పదమునే చెప్పనేల యని 'పర్జనీ' శబ్దమును కవి ప్రయోగించియుండునేమో.

సీ. "హేమపాత్త్రిక హారిద్రామలకాద్యిక । స్నానీయవస్తువ్రజంబుగొనుచు...పర్జనీ లేక పూర్ణ సౌభాగ్యదాంగ । ధూళి చకచక లీరెండతోడ మాఱు।మలయ..."

పర్జనీశబ్దము నిఘంటువులలో హారిద్రా పర్యాయముగా పఠితముగాదు. 'దారుహారిద్రా' పర్యాయముగా పఠితము; దారుహారిద్ర యన మ్రానిపసుపు. దానినిగూడ ఇట్లు ఉపయోగించుట కలిగియుండెనేమో? 'నిశాహ్వా కాఞ్చనీ పీతా హారిద్రా వరవర్ణినీ' 'అథ పీతద్రు కాలేయక హారిద్రవః । దార్వీ పచమ్పచా దారుహారిద్రా పర్జనీత్యపి' అమ. 'హారిద్రా పృశదీ పీతా పిణ్డా గౌరీ నిశాహ్వయా' 'పర్ణినీ రజనీ దీర్ఘరాగా రోమశపర్ణికా'...'దార్వీ పచమ్పచా పీతదారు దారునిశాభిధా ।,కటఙ్కటా పర్జనీస్యాత్ కాలేయక కుసుమ్భికా' అభిధానరత్నమ్.

ఇట కవి పర్జనీశబ్దమును మ్రానిపసుపనెడి వాచ్యార్థమందుఁ బ్రయోగింపక లక్ష్యార్థముగా పసుపును జెప్పుటకు ప్రయోగించినాఁ డనియేని తలంపవచ్చును. ఇట్లే మఱియేకవియేని యాశబ్దమునే ప్రయోగించుట కాకతాళీయము గావున, అట్టి ప్రయోగ మన్యకవనములలో దుర్లభమైయున్నది. అయినను వాఙ్మయము నెల్ల చూచినవా రెవరు? పక్షాంతరము అభిధానరత్నమాలనుండి పై నుదాహరించిన హారిద్రా పర్యాయములలో 'పర్ణినీ' అని యొక శబ్దము గలదు. ఇట నదియే కవి ప్రయోగించినదిగా నుండి, లేఖకాదులచే 'పర్జనీ' అని మార్పఁబడి యున్న నుండును. అముక్తమాల్యదలో అట్టివి లేఖకాది ప్రమాదజము లెన్ని లేవు?

(35) 'చండాలిక'—అర్థము చండాలవీణ. 'చాణ్డాలికా తు కణ్డోలవీణా చణ్డాలవల్లకీ' అమ. ఆముక్తమాల్యదలోని చండాలుని కథకు మూలమయిన వరాహపురాణ చండాలకథలో వీణాప్రభావప్రాప్తసిద్ధి యైన చండాలుఁడు (వీణా మాదాయ నిర్యయౌ) 'వీణం గేలఁగొని బయలు వెడలెను' అని యున్నది. చండాలవీణను పై యమరవాక్యానుసారముగా 'చాండాలిక' యని ప్రస్తుతకవి వ్యవహరించినాఁడు. ఈ చండాలకథను ఈయన ప్రసక్తము గావించికొన్నందున ఈయనవలన ఈ పదము సుప్రసక్తమైనది. సంస్కృత గ్రంథములో ప్రసక్తమయినను వీణాశబ్దముచేతనే నిర్వాహమైనది. ఇతర కవులకు ఇట్లు ఈ కథయు ఈ వీణయు ప్రసక్తములే కాలేదు. ఆనుషంగికముగా నేనియు ఇది మత్ప్రతీత కతిపయ గ్రంథములలో ప్రయుక్తముగా లభింపమి వాస్తవమే. అంతమాత్రాన వాఙ్మయములో నుండనే యుండదని తలఁపఁజాల. ఇఁకనేని దొరకినను దొరకరాదా? ఆంధ్ర వరాహపురాణమున ఈకథ కనఁబడలేదు.

(31) 'ధామార్గవము' అది అవడకాయకును ఉత్తరేనికిం బేరు. ఆముక్తమాల్యదలో పై రెండవయర్థమున నున్న దని తట్టీక.

నా కనిన యలంతికావ్యములందు ఎటను ఇది ప్రస్తము కాలేదు. కాని ప్రసక్తిని బట్టి చరక సంహితలో ప్రయుక్తము.—'మదనం మధుకం నిమ్బం జీమూతం కృతవేధనమ్। పిప్పలీ కుటజేక్ష్వాకూణ్యేలాధామార్గవాణిచ, ఉపస్థితే శ్లేష్మపిత్తేవ్యాధా వామాశయాశ్రయే। వమనార్థం ప్రయుఞ్జీత భిషగ్ దేహ మదూషయన్.'—అపామార్గ తండులీయాధ్యాయము.

ఈచెప్పిన ౮-కి గాక కడమ 53-కిని బహుళప్రయోగములం జూపెద.

(41) 'మత్తల్లి (మతల్లికా రూపాంతరము)'-అని పట్టీక. [తద్రూపాంతర మేమో కాదు. పదమును అన్యత్ర ప్రయుక్తము. 'కాళియత్వేశమూ। రసలీ వృత్తమత్తల్లి హాల్లీసకా' 3(92)

౧ శా. 'కందర్పాస్త్రము లంచు, వంచితతటిత్కాండంబు లంచున్, సుధా
మందస్యందము లంచుఁ, గాంచనలతామత్తల్లు లంచున్,' పాం. రం.

౨. క. 'చెల్లఁ బో హిందోళకథ। మల్లడిఁ దియమోవి గలుగు మదిరాక్షీమ
త్తల్లికి ఫాణితవాణికి। వల్లెయొ యీజాటుకూటువలఁ బొనరింపన్.'

[ఇట నానుషంగికముగా నొకటి చెప్పెద:—ఉపోద్ఘాతములో (88) ఉపనిషద్వాక్యములు ఉద్ధృతములు. వానిలో 'తిష్టన్' అని 5 మాఱులు ముద్రించినారు. ఈపదమున ఠకారము గాని టకారము గాదు.

'మన్త్రో హీనః స్వరతో వర్ణతో వా। మిథ్యా ప్రయుక్తో న తమర్థ మాహ
స వాగ్వజ్రో యజమానం హినస్తి। యథేన్ద్రశత్రుః స్వరతో౽పరాధాత్.' అని]

౩ శా. '[illegible] సంపత్తిని
[illegible] శరత్సమయ, లీలోల్లాసి [illegible]
[illegible] రంగ రంగదసుహృద్ధాత్రీశ [illegible], మా
[illegible] సువర్ణాకార్య [illegible],' [illegible] 1(140)

[illegible] ...' [illegible] G. O. M. L.

౫ మ. 'క్షయకాలంబున సీధుసాగరరసాస్వాదాతిరేకంబునన్
నయనాబ్జంబులు ఘూర్ణితంబులుగ సంధ్యాకాళరాత్రీకర
ద్వయతాళానుగతిం బ్రమోదమున మత్తల్లీమహానృత్యమున్
బ్రియ మొప్పారఁగఁ జేయుభైరవుఁడు గల్పించున్ మహైశ్వర్యముల్' ప్ర.547.

ఈ ప్రయోగములలో కొన్నిటివలన 'మత్తల్లి' యనునది నృత్యవిశేష మని స్పష్టపడుచున్నది.

మత్తల్లిలక్షణము:—భరతనాట్య శాస్త్రము.

'వామదక్షిణపాదాభ్యాం ఘూర్ణమానోపసర్పణైః।
ఉద్వేష్టితాపవిద్ధైశ్చ। హస్తైః ర్మత్తల్ల్యుదాహృతమ్।
స్ఖలితాపసృతౌ పాదౌ వామహస్తశ్చ రేచితః।
సవ్యహస్తః కటిస్థః స్యా। దర్ధమత్తల్లి తత్ స్మృతమ్'

౬ మ. 'ఎలమిన్ శైశవయౌవనాంతరవయో హేలావిలాసంబు పై
నలమన్ గన్గొని జోస్యులుంచినశుభోదంచన్ముహూర్తంబునన్
జెలిమిన్ భూసురవృద్ధబాంధవజ నాశీర్వాద పూర్వంబుగాఁ
దలిమం బెక్కఁగఁ జేసెఁ దల్లి నను నుద్యన్మోదమత్తల్లియై.' వైజయంతీ వి. ఆ. ౨. ప ౬౯.

(ఉద్యన్మోద మత్తల్లియై మోదముప్పతిల్లుచున్న మత్తల్లి నృత్యము కలదై)

౭. 'ఖేలత్కుణ్డల మాకులాకులమణీహారం క్వణత్కఙ్కణ
శ్రేణీనూపురమేఖలం చలకుచం వల్గన్నితమ్బస్థలమ్
అన్యోన్యం మణిదణ్డికాహతివల న్నేత్రారవిన్దాఞ్చలం
ప్రక్రాన్తం యమినోమనోఽపి హరతే హల్లీసకక్రీడితమ్.' రతిమన్మథనాటక 3(88)

(60) హల్లీసక-'నృత్తమత్తల్లి హల్లీసకా' ఉ. ౮

౧. 'కుండలీదండలాసక...హల్లీసకాది నృత్యంబుల నవలోకించుచు.' భీమేశ్వరపురా. 1(117)

౨. సీ. 'గగనకల్లోలినీ కల్లోలమాలికా హల్లీసకములతో నవఘళించి' శృం. నైష. 1(37).

3. వ. 'చకాసత్కల్లోల హల్లీసక హల్లోహల తమసారంబును.' ప్ర. రా. వేం. వి. వి (561)

౪. వ. 'పట్టఁ జాలనిసంతోషంబు (న) హల్లీసకంబు సలుప.'—,,—569.

౫. వ. 'సముల్లోలకల్లోల హల్లీసక ప్రభూత ఝంఝానిలంబులు చఱచికొట్టినన్' వ. (121)

౬. వ. 'జలధిసముల్లోల హల్లీసక నిభార్భటి'—,, —10(21)

౭. వ. 'భూమణద్యుతుల హల్లీసకంబు లగు సువర్ణాంశుకంబులం...' కృ. రా. వి. 1(56)

౮. 'ఉదఞ్చత్కావేరీలహరిషు పరిష్వఙ్గరఙ్గే నటన్తః
కుహూకణ్ఠీ కణ్ఠీరవ రవలవత్రాసిత ప్రోషితేభాః
అమీ చైత్రే మైత్రావరుణి తరుణీకేళికక్కోలిమల్లీ
చలద్వల్లీ హల్లీసక సురభయ శ్చణ్డి చఞ్చన్తి వాతాః' ము. ర. భాం. 544(132)

(40) 'మణిధను'—ఉ. ౫

'అతిత మేఘస్థ మణిధనువు' 4(108); 'మణిధన్వో జ్జ్వలాసాధమున్' 105; 'చివికిన మణిధనువుఁ దొరసఁనని'—,,— 141; 'కరఁగుచుఁ బట్టుచుండుమణికార్ముకర క్రియ' 100.

౧ మ. 'అమరేం దత్స్పృతి నేఁగునీలమయచక్రాంకంబు లింద్రావరో
ధముఁ దప్పించుక ధాత్రిఁ జేరినసముద్యత్పుష్కలావర్తము
ఖ్యమహామేఘకులంబులో యనఁగఁ జక్కం గాండధారావిశే
షములన్ భూరిమణీ శరాసన విభాజాతంబులుం జూడఁగన్.' చంద్రికా. 1(159)
['భూరిమణీ=అధికమణులుఁగల, శరాసన=ధనువులయొక్క, భూరిమణీశరాసన = ఇంద్రధనువులయొక్క యని యర్థాంతము.' అని తట్టీక.]

౨. చ.'కలితమణీశరాసఘన కాండభృతిన్ వరవాజిసంగతిం
బొలుచు సువర్ణకూట మరిభూపవిదారణఁ జూడఁ గాంచనా
చలవిజయప్రయాణ పరిపన్నహనాత్మతఁ బూనుటల్ గదుం
దెలిపె మరుద్గతిధ్వనదు దీర్ణగుహాచయభేరికాధ్వనుల్' 2(11)

౩. సీ.'సన్మణిచాప మొసంగెదన్ గను నరి। మండలి కిది యాత్రి మన్ను మనుచు'
['ఇచ్చట సన్మణిచాపము=ఇంద్రధనుస్సు' - అనిటీక.]—,,—6(86)

౪. చ. 'అనుడుఁ బరశ్వధాయుధుఁ డహంకృతి చేతికి నిచ్చినట్టి విల్
దనకడకంటిచాయ మణిధన్వతఁ గన్పడ నెక్కువెట్టి సం
జనితగుణ ధ్వనిస్తనితసంగతి నొప్పె ఘనాఘనంబుపో
ల్కిని నరపుంగవుండు నరలేఖశిఖావళికోటి రంజిలన్'' ఆంధ్ర. చం.రా.ఆ. 3(150)

౫. వ. 'రామభద్రుఁడు...మరుచ్చటుల జవ నిరాఘాటఘోట కానుషంగం బగు శతాంగంబు మత్తుంగరంగ శ్యామశృంగంబు నారోహించు చంచలామణిధనురుదారధారాధరంబు డంబున మెఱయ నెక్కె.'

(13) 'కలంబ'—ఉ. ౯

'కలుషము లడంచుఁగాత లంకాపురాంగ।ణాంబర చరత్కలంబ కదంబకములు.' 4(27)

౧. 'పరస్పరోత్తాల నృపాలమాలా। కలమ్బజాలై ర్బలయో ర్ద్వయో స్సా
అకమ్పతాన్యోన్య విలోలచక్షుః। కటాక్షపాతై ర్యుగళీవ యూనోః.' బాల. కర్ణ (56)

౨. క. 'బిసరుహ నయనావిసర। ప్రసరకలంబముఁ డతండు పరితోషిత వి।
ప్రసతీకదంబ కానన। హసితైందవ బింబఁ గోనమాంబ వరించెన్.' కళా. 1(35)

౩. చ. ఘనగజదర్పభేదన మఖండసురారి పురప్రభంజనం।
బున లఘుధర్మఖండనముఁ బూనిచివేలుపు లెంచ నుగ్రవ।
ర్తనఁ దనరారు నమ్మనుజరాజకలంబము చిత్రవైఖరిన్
దనిపె నజాత్మజాంతర ముదారతరప్రమదోర్వివయ్యనిన్.' చంద్రికా. 3(115)

౪. వ. 'హరపురాసుర సమరాస్థానంబు పోలిక ననంత కలంబ విజృంభగుణంబై' 120(22పం.)

౫. చ. ...మద్భుజోగ్రధ। న్వతరుణభోగివాంత విషవహ్ని సమాన కలంబధారచేన్. 181

౬. వ. కంతుండు ప్రయోగించు నిర్వేలజ్వాలాకుల...కలంబ కదంబకంబులడంబున...' 6(48)

౭. వాఞ్ఛన్తి చేమే మమ మాతరం సతీ। మిత్యేవ కిం పంచశరేణ సద్రుధా
విద్ధాః కలమ్బైరవిలమ్బితం విధై। ర్యోధాయుధాయూర్చ్యః సకలాస్తదవశే' దక్ష. 4(28)
['కలమ్బైః=బాణైః' అని తట్టీక]

౮. నలినకలంబ వీరబలనాథుఁడు చైత్రుఁడు తద్బలోచితోజ్జ్వలలతికాకటీపటలిఁ జక్కఁగఁ బాళెము డించె నయ్యెడన్" చంద్రికా. 2(72) ౯. 'అపూర్వ కలంబ సమీకకేళి'—8(108).

(58) 'శృంగాటక.' ఉ 33.

కలసి యొకకొంతసేపు శృంగాటకముల। నగరిదెసఁ జూచుచును మంతనంబు లాడి
చనిరి విద్వాంసులిండ్ల(కు)' '[శృంగాటకము=నలుత్రోవలు గలిసెడుచోటు 4(8).]

౧. వ. 'అకటకట వికటకూటకోటి విటంక శృంగాటకా ఢౌకమాన జరదిందు బింబగళ దమృతబిందు దుర్దివార్ద్రీకృత' మను. 1(72).

౨. సీ. ఘనసానుశృంగ శృంగాటకంబులుగాంచి। యమరులు హేమాద్రి యనుచువ్రాల '3(11).

౩. గీ. 'ఘనశిరశ్శృంగ శృంగాటకములు వెంచి' కాశీ. 1(116).

౪. 'స్వాధీనే వాసనే పురీం విదధతీ మృత్యోః స్వకృత్యాత్యయ
క్రీడత్కింకర సంఘసంకట మహాశృఙ్గాటకా తాటకా' భోజచం. బాల. 80.

౫. గీ. అగజ భయమందఁ బ్రమథులు బెగడుగుడిచి, రుపనిషత్తులు ఘోషించె నొక్కపెట్టఁ,
గాలకంఠుని మాళి శృంగాటకంబు, గాండివంబునఁ దాటింపఁ బాండవుండు.'
హరవిలాసము. 7 (10).

౬. ఉద్యానే జీర్ణకూపే చ వటశృఙ్గాటచత్వరే... । ఏషుస్థానేషు యే దష్టాస్తే న జీవన్తి మానవాః.' కామరత్నము. సర్వవిషనివారణము. 4.

౭. శృంగాటకంబుఁ జైత్యము। నం గలమహీజంబుఁ బితృవనస్థలమును దు
ష్టాంగన నుద్యానవనం। బుంగదియఁగరాదు రే విబుధవర్యునకున్.' విష్ణువు.

౮. 'శ్రీరఙ్గార్య కవి ర్బభాణ లలితం శృఙ్గార శృఙ్గాటకం
భాణం కఞ్చన పఞ్చబాణ విజయారమ్భ ప్రియంభావుకమ్'—పఞ్చ. భాణ.

౯. 'శృఙ్గారీ నవయౌవనాభి రఞ్చతి సమం శృఙ్గాటకోపాన్తికమ్'—78.

౧౦. ధాతుశ్చతుర్ముఖీకణ్ఠ శృఙ్గాటకవిహారిణీం।
నిత్యప్రగల్భవాచాలా ముపతిష్ఠే సరస్వతీమ్.' మురారి. 1(11).

౧౧. పురా పురాం భేత్తు రిహ త్రినేత్రీ। శృఙ్గాటకే తుల్యరుపి స్థితేపి
దగ్ధగిత్యజ్వల దేశ మన్యే। తద్ధూమలేఖా మపినాసహేతామ్'—7(31).

౧౨. 'ఘనశృంగాటము నర్మదోర్మిపటలీ గర్జద్దిశాపేటమున్.'—2(13)

౧౩. 'కలకల నవ్వుమేడలు పాడుగాఁ ద్రవ్వి।
శృంగాటకంబులఁ జిన్నఁబుచ్చి'—రామాభ్యు. 6(201).

౧౪. దృశ్య శృంగాటక దీర్ఘిక నాభిగాఁ। బ్రహుతప్రచక్రంబు పిఱుఁదు గాఁగ'—103.

౧౫. 'శృంగాటకచంద్రశాలకొనఁ గాలిచి' — 246.

౧౬. 'కలిగిరా వెలుఁగు శృంగాటకంబులు'—7(31).

౧౭. 'యదత్ర కణ్ఠవర్తి న్యపి సువర్ణాభరణే నిఖిలగుణశృఙ్గాటకే రతిమన్మథ నామ్ని నాటకే అన్యతో గవేష్యతే'—రతిమన్మథనాటక ప్రస్తావన.

౧౭. ఉ. పాటిత దుష్టసత్త్వ ఘనఘాటక నిర్ఝరిణీధరాధర శృంగ ।
గాటక గ్రంథిల భ్రుకుటి గాఢ లాటక ఘోర తారకా ।
వాటక వాంత్రకాంచి పరిణద్ధశశ ప్రపతత్ప్రమిచ్ఛటా ।
కీటక రక్తసిక్త పటు ఖేటక దాటక గాంచిరయ్యొడన్, భాస్కరరామాయ.

౧౮. 'కదలి నిజకటకాంచితోత్కట గిరీంద్ర । కూటకందరవాటి శృంగాటకముల ।
చాటెలుచు నుందు రహితులే మేటివలన । నతఁడు వేంకటరామరాజాఖ్యవిభుఁడు.'
అభిషిక్తరాఘవము.

౨౦. సీ. 'అవనతాంగుష్ఠాగ్రవార్యనిర్యద్రత్న । ఖనిఘనాంతరిత శృంగాటకములు.' మను. 6(108).

౨౧. తే. అన్నపూర్ణ విశాలాక్షి యనెడు పేర్లఁ । గాశికామధ్య శృంగాటకములయందు
విశ్వపతిదేవి మధ్యాహ్న వేళఁ బెట్టు । నమృతపాయసదివ్యాన్న మనుదినంబు.' కాశీ.

౨౨. తే. అడ్డపెట్టెదఁగాక తీవ్రాంశురథము । ప్రహరిదియగక యుండంగ ధర్మగిరికిఁ ।
దరతరంబ యజాండ కర్పరము దాఁక । ఘనశిరశ్శృంగ శృంగాటకములు పెంచి' 1(16).

౨౩. 'నగరం హిమవత్తమివ...శృఙ్గాటోపచితమ్' కవికల్పలత - శ్లేష స్తబకము - ప్రకీర్ణము 21.
[పక్షే చతుష్పథేన ఉపచితమ్'—అని తట్టీక.]

౨౪. మదకుమ్భి కుమ్భ దమ్భ కుచకుమ్భ సంభావనీయరమోర్భరా పరీరమ్భ సంభార ఘుసృణ హారిణమద ఘనసార ప్రభృతి సురభిద్రవ్య సంపాదన చటులభుజంగ పుంగవ సంగత శృఙ్గాట కోత్సఙ్గ హృదయంగమాయాః శ్రీరఙ్గనగర్యాః' పంచబాణవిజయము.

౨౫. వ. వింధ్యంబు...విబుధశైలంబుతో స్పర్ధించి యూర్ధ్వాండ కర్పరంబు నిజశిరః శృంగ శృంగాటకంబుల నుద్ఘాటించు' కాశీ. 2(98).

౨౬. వ. 'కాంచన శిరః శృంగ శృంగాటకంబులం గమలభవాండ కటాహంబు నుద్ఘాటించుచు తనమేనిపొడవు పేలసపాటంబుగా వంచి'—1(59).

౨౭. సీ. 'అభ్రంకషము లైన యానీశిరఃశృంగ । శృంగాటకము లెట్లు చిఱుతపఱచి'—2(165).

౨౮. వ. 'పాటల జటాకిరీటుండు హాటకకూట శిఖరశృంగాటకాఖేటంబుల.' 3(57).

౨౯. మ. స్ర. 'అనివార ల్వెంట రాఁగా నరిగి సమతుమం దై పురోభాగభూమిన్
గనియెన్ నక్షత్రమార్గగ్రహిశ శిఖరశృంగాటక స్థాంథకస్ప
ర్ధి నిరాఘాట ప్రకాశ ద్విగుణితితిమ ఙ్దీప్యమానాశ్మరోచి
ర్ధని కల్పీభూత సర్వద్రుమజలధి చతుర్ముద్రి నారాజతాద్రిన్.' వరాహ. 6(82).

30. వ. 'సముత్తుంగ శృంగ శృంగాటక నటన్మయూరంబుల,'—3(6).

3౧. 'అమరమన్దిరైర్విరాజిత శృఙ్గాటకా' కాదంబరి. పూ. 108(8).

3౨. 'భ్రాతృశ్రీరాఘవశ్రీయనే శ్రేష్ఠిబాకలః భ్రాతృపాఙ్గరీ వాసహితో మార్గే శృఙ్గాటకే మృష్టోదక పూర్ణాం వాపీం విరిమాతే.'—ప్రా. లే. మా. 74.

33. 'యస్మిన్ [illegible] మస్తినహ్ । యస్మైత్రస్వాయంభూః స్వప్నాయ [illegible] తమో [illegible] లోచనయో [illegible] శృఙ్గాటకం నాటక మాతనోత్' ప్రతాప.

3౪. ఉ. [illegible] కంతర్భూం
[illegible] విరాజితము [illegible] శృం. [illegible]

(27) 'ఝాట.'—౧౭.

'తదుద్దామదీర్ఘ సటా ఝాటముఁ దెల్లగించుగతిఁ.' 4(22). 'విటపిఝాటమ్ములం బ్రతిశబ్దంబులు పుట్టింప'...(35). 'శాఖోపశాఖాఞ్చ ఝ్ఝాటచరన్మరుద్రయ...' 6(15). ['ఝాట=గుంపులయందు' అని తుదిదానిటీక.]

౧. 'అలమంగాని వెంటి చెలులాటములుఁ గూటములుఁ।
జలిపె నలిపక్షి మృగఝాటములుఁ గీటములు' రాఘవపాండ. 2(16).

౨. ఉ. 'శంబరవైరి వీవు...నిశాటఝాటద। ర్పం బడఁగించు బల్లిదునిపట్టివి నీవు' వసు. 4(48)

౩. సీ. 'ఒకచోట మునికూటసకల ప్రణుతిఝాటము' ప్ర. రా. వేం. వి. వి. 80.

౪. క. 'కనకోజ్జ్వల కూటఝాట ఘనగోపుర...' హంసవిం. 1

౫. సీ. 'మదచండవేదండమండలు ల్గాండలు। ఘోటకచ్ఛట లూర్మి ఝాటకములు' తా. 5(1)

౬. శా. 'భూపామౌక్తికకాంతి దేహరుచితోఁ బోరాట మాడ న్మరు
ద్వ్యాపారత్నకిరీట ఝాటసుషమా యోగాయుజ్యమానాంఘ్రిని
శ్శ్రేషశ్రీ విరిదమ్మి గద్దియసమాశ్లేషింపఁ గొల్వుండు నా
భాషాదేవిఁ దలంచెదన్ రసలసద్భాషా విశేషార్థి నై' నిరంకుశ. 1(7)

౭. వ. ఇట నతండును బ్రకటితవిటఝాట హాటక సంఘాట సముచ్చాటన నిరాఘాటంబైన వేశ
వాటంబు చేరి'—,,—2(110)

౮. వ. 'ప్రకట వటవిటపి ఝాట పటల వేల్లిత ఝిల్లికా ఝుంకార ప్రతిధ్వానచంగ రంగమం
టపంబును...నగునొక్క పాడుగుడిఁ గాంచి'—,,—3(6)

౯. సీ. 'కైటభాదినిశాటఝాట ఖండనపాట। వాటోపకరుమీఁది పాట అమర' కవల. 5(40)

౧౦. 'అమిత నృపాల సాయకచయంబు నిశాటచమూ తనుత్ర ఝా
టము వడిఁ దాఁకి పై కెగయుటల్ వినుతింపఁగ నయ్యె నౌర యు
త్తమనరకాముకచ్ఛట ముదంబునవచ్చె నటంచు నిర్జర
ప్రమదల కెల్లఁ జక్కఁ దెలుపం జనువెంపు వహించి యయ్యెడన్' చంద్రికా 3(114)

౧౧. 'ధారాస్ఫార కృపాణబాణపటలీ ధారాహతిం దచ్ఛతు
ర్ధిరీ శోణిత ఫాణిత ద్రవ నిపీతిప్రీతు లై తన్నుఁ జె
న్నారం బన్నగయక్షరాక్షసు లమర్త్యవ్రాత చేతః స్ఫుర
త్స్ఫార స్ఫోర విహార ఘోర నటనా ఝాటస్ఫుటాటోపు లై' ఉ. హ. 6(52)

౧౨. 'ఉత్తుఙ్గ తరఙ్గఝాటలుఠితఫణధరమణ్డలమూర్ధన్య మణీ మహాపుఞ్జ రఞ్జితాన్తరతయా.'
వేమ. 1(188)

౧౩. 'కోటిరవిప్రకాశములఁ గుందుఁగఁ జేయఁగఁదత్తనూప్రభా
ఝాటముతోఁ గుమారుఁ డిల జన్మము నొందినమాత్ర...' బసవపురాణము. 1(114)

౧౪. 'ముద్రిత శాటకసాత్కృతధీ।
విరచిత నాటక దండక ఝాట కవీంద్ర కిరీటకలాలలితా' తారాశశాంక 4(205)

౧౫. దం. 'హరిత్తురంగ ప్రభాఝాట పాటచ్చరోద్యన్మణీ కోటికోటీర' దశా.నృపిం. 153పుట.

౧౬. ఉ. 'వాటిపథ క్షితిపాటకమునం గనిరాం బితృకాటముల్ గుహా
కోటర కుంజపుంజగత కుంజర ఝాటము శాబరీకృతా
ఖేటము విఘ్నరాహుకర ఖేటము దివ్యమణి ప్రభానిరా
ఘాటము నిర్ఝరీలహరి కంకణకోరకి తార్క్ష్య ఘోటముల్.' వరాహ. 2(178)

౧౭. 'బల ఝాట క్షేమ చిత్రంబు.' చంద్రికా. 1(70)

౧౮. 'నాకలోకధునీవాటిక పద్మ ఝాటచరచక్ర క్రౌంచ చక్రాంగముల్' ఉ. రా. 1(12)

౧౯. 'తేగుడులతోఁ గరంబు మీటగుకూట ఝాటంబులం గ్రీడంచుచునప్పం క్తి కంధరుండు'
ఉ. రా. 108 (192)

౨౦. శా. "ధాటీఘోటకరత్న ఘట్టనమిళ ద్ధాత్రీషిమ్మకల్యాణ ఘుం
టాటంకార విలుంఠలుంఠితమహోన్మత్తాహితక్షోణి భృ।
త్కోటీఘోటితకుంభినీ ధరసముత్కూటాటవీ ఝాటక।
ర్ణాటాంధ్రాధిప సాంపరాయని తెలుంగా నీకు దీర్ఘాయువా"
శ్రీనాథుఁడు తెలుఁగురాయని మీఁద చెప్పిన చాటువు.

(18) 'కథ' ౧౯.

'పథకుహోకథముపై' 4(58), 'మణికేదికథ (థ)ంబుపయిన్' 6(96),

'కవచితకథా కర్బురలగు' 4(85) [ఇందులటీక—'కథా = పృష్ఠ స్తరణముల చేత- 'ప్రకే ణ్యాస్తరణం వర్ణః పరిస్తోమః కథో ద్వయోః' అనియమరము.']

౧. 'శరధి కాణ్డా। ఖేట కథ ఘుంటికాద్యలంకృతులఁ జెలువు। మెసఁగుగంభీర వేది భద్రేభశతము। నల్లునకు నిచ్చె గంధర్వవల్లభుండు.' మను. 5(98)

౨. 'అధ్యాసితాం కథా, మేకాం హంసచిత్రరథాత్మజే' కాదంబరీ కథాసారము. 5(58)

౩. 'తఱచుగ రత్నచిత్రితకథా పరివేష్టితదంతికాయముల్' శిశుపాల. 4(95)

౪. 'నిసర్గచిత్రోజ్జ్వలసూత్రపత్త్రయా। అసద్విపచ్ఛేద పిశాఙ్గసఙ్గయా
చకాసతం చారుచమూరు చర్మణా। కథేన నాగేన్ద్రమివేన్ద్రవాహనమ్' మాఘ. 1(8)

౫. 'కనకకక్ష్య కథ పటాథంబు లైన మదాంధగంధసింధుర సందోహంబులు...ఒక్కొక్క రొండున కొడిరమోటువడినం జూచి విదురుండు,' సభా. ఆ. 2(177)

౬. 'కథంబులతో...నాగంబులును' ఉ. హరి. 4(209)

౭. 'ధూతానిలేన సురసైన్యమహాగజానాం।సద్యః కతాని విధుతాని కకుద్ధ్వజాని' కమా.17(29)

౮. 'తత్రం తుర్యాపణచూర్ణయుక్త మథవా మద్యం హసన్తీం సతీం
కద్య త్కల్పకరల్లకా నథ కథాం కితాకురః కిలయేత్' లోలంబరాజీయము.

౯. 'కనకకాకథకంఠ రజ్జుఘుంటిక ప్రచ్ఛి' వరాహ. 4(120)

౧౦. పీ. 'ఘుంటాకథా ప్రముఖద్విపసన్నాహ। ధూలితర క్ష్వరాధోరణంబు. కళాపూ. 8(27)

౧౧. 'లక్ష్మీ ప్రతీకు కథ సైన్యగజప్రతేన.' మాఘ. 5(81) [కాశుబ. పూ. 181(4)

౧౨. 'అస్తోతిర ధూమిపాలసంతర్పితానాం చ కథానాం చ రత్నాకరాణాం చ కాతిథి'

౧౩. 'ఇభవిసద్ధ ఘటపాల్వర్ణా [illegible] కథాభిః'—,,—198(4)

౧౪. '[illegible] కథానాం బద్ధ'—,,—202(2)

౧౫. 'ఉచితకేళి విన్యస్తకథ ప్రసుప్తయా పత్త్రలేఖయా సహ' 287(7)
౧౬. 'వివిధకథాలాపధారాయాం కథాయాం నిపత్య'—,,—379(9)
౧౭. 'తురగాదవతారితం చ కథోపవిష్టం చ'—,,—502(9)
౧౮. 'కథంబులలోఁ బెటికిన మెఱుఁగుటమ్ముల' ఉ. హ. 4(218)
౧౯. 'శీర్ణోర్ణాశకల శిథిలమలినమలకన్థాశ్చ.'

(12) 'కర్బుర' ౨౫

'కవచితకథాకర్బురలగు కరివరకరేణు కంధరలకా' 4(85)
'కేయూరమణి కర్బురంబగు కూర్పరంబూని' 7(84)

౧. 'పురః కర్బుర కీర్తిరకిరణః కలచిత్రలః' కావ్యకల్పలతా. 2 శ్యామవర్ణః.
౨. 'కర్బురాకృతియు' వసు. 5(42)
౩. సీ. 'తనవాలదంభోళి కెనయౌకర్బురగోత్ర। గరిమ కర్బురగోత్రగరిమ గాఁగ' నరసరా.1 (7)
౪. 'కర్బురకోఽహిః పురుషే కృష్ణ మృత్' బృహత్సంహిత 54(42)
౫. 'ఇతి చైన మువాచ దుఃఖితా సుహృదః పశ్య వసన్త కిం స్థితమ్।
త దిదం కణశో వికీర్యతే పవనై ర్భస్మ కపోతకర్బురమ్' కుమా. 4(27)
౬. 'నీచెలికానిం జూడు కపోతకర్బురం బైనవాఁడు' హరవిలాసము. 3(98)
౭. 'సాధ్వజభూషాసుభగాబభాసే। సిద్ధార్థ దూర్వాఙ్కురకర్బురాఙ్గీ' బాలభార. విరా. 4(59)
౮. 'ఉర్వీం క్రామ న్నర్వతా కర్బురేణ' అమృతోదయ. 2(22)
౯. 'నిర్ణయావిషయ మస్య వాలతః। కర్ణికారనికురుమ్బకర్బురః।
విశ్వమేషగణ భాగ్యసంచయా। దున్నమేష భగవా నుమర్బుధః' భోజచంపువు, సుంద. 97
౧౦. 'అవధగకర్బురితకేతుచామరై। రపయాత మేవ హి విమానమణ్డలైః' ఉత్తరరామ. 6(4)
౧౧. 'పరావరక్రీడిత కర్బురాణి। ద్వేధాభవ ద్దౌహృదలక్షణాని' యాదవాభ్యుద. 2(2)
౧౨. 'అశ్వత్థజాత మనుయాతి న శర్వరీశః।
శ్యామాఙ్కకర్బురవపు ర్వదనాబ్జ మస్యా' నైష. 1(101)
౧౩. 'స్ఫురత్కుణ్డలరత్నౌఘమయూఖపదకర్బురః।
మేఘనాదోఽథ సంగ్రామే ప్రావృట్కాల ఇవాబభౌ' సరస్వతీకంఠా 2(869)
౧౪. 'నాగదన్తాద్వ్యజయ్యం గదాకర్బురమ్'—,,—2(415)
౧౫. 'సముద్భిన్నరోమాఙ్కురకర్బురః శరీరస్తుతి మకరోత్' హమ్మీర. ఉప 57.
౧౬. 'అస్రాణ్యమా న్యశ్లిష్టకర్బురాణి' - తపతీసంవరణ 5(7)
౧౭. 'ఒకయెడ నూత్న మేఘనిచ యోజ్జ్వలకర్బురవర్ణ తుల్యమై' -
దీనికూలమే మాఘమున 'క్వచి ల్లసద్ఘన నికురమ్బ కర్బురః' 17(56)
౧౮. 'కర్ణాటాన్ధ్రీవ్యతికరవశా త్కర్బురే గీతిభేదే' హంసస. 1(20)
౧౯. 'కదళీకదంబసంభూతియుఁ గర్బురాకృతియుఁ బుష్కరభూతియుఁ బూని' వసు. 5(42)
౨౦. 'శలనిస్వనకోకిలకర్బురకాననరేఖావంధ్య వింధ్యనగమున విడియక'' నిర్వచ. ఉ. రా.
౨౧. 'బర్బురవార్వాకకర్బురంబు' వరాహ. 1(64)
౨౨. 'సంధ్యాంశుభిన్న ఘనకర్బురితా న్తరిక్షా। [illegible] కర్త్రవస్య' మాఘ. 5(68)

౨౩. 'క్వచిల్లసద్ఘననికురమ్బకర్బురః । క్వచిద్ధిరణ్మయకణపుఞ్జపిఞ్జరః
క్వచిచ్ఛరచ్ఛశధరఖణ్డపాణ్డురః । ఖురక్షతక్షితితలరేణురుద్యయౌ—,,—17(56)
౨౪. 'దహ్యమానకాలాగురు ధూపపటలకర్బురేణ.' గద్యచింతామణి. 74 పు. 4 పం.
౨౫. 'మహావరాహ కేసరనికరకర్బురేణ' కాదంబ. పూ. 282(8)

(19) 'ఘుణ' (22)

"ఘుణ గణ విహారణఁ జివికిన । మణిధనువున' 4(41)
౧. క. 'ప్రతిపద్యము చోద్యము గాఁ । గృతి చెప్పిన నొప్పుఁ గాక కృతి నొకపద్యం ।
బతిమాధుఁ డైనఁ జిత్రత ।। బ్రతిపాదింపఁడె ఘుణాక్షరన్యాయమునన్' జ.వి.క్ర.1(1)
[ఘుణాక్షరన్యాయము వాఙ్మయములో పలుమాఱు ప్రస్తుతము.]
౨. 'న జాతమాత్రోఽపి హతోఽసి హా ధిక్ । శశాఙ్కవంశైకఘుణస్త్వ మేకః.' బా. 5(19)
౩. 'వంశే ఘుణఇవ న విశతి దోషో రసభావితే సతాం మనసి' ఆర్యాసప్తశతి 41.
౪. 'ఘనతర తిమిరఘుణోత్కర జగ్ధానా మివపత న్తి కాష్ఠానాం
ఛిద్రై రమీభి రుడుభిః కిరణవ్యాజేన చూర్ణాని.' మురారి 2(53)
౫. 'పరస్పరస్పర్ధిపరార్ధ్యరూపాః । పౌరస్త్రియో యత్ర విధాయ వేధాః
శ్రీనిర్మితిప్రాప్త ఘుణక్షతైక । వర్ణోపమావాచ్య మలం మమార్జ.' మాఘ 3(58)
౬. 'ఘుణజగ్ధం కాష్ఠమివ అవినీతరాజపుత్రం రాజ్య మభియుక్తమాత్రం భజ్యేత.' నీతి. వా.
౭. 'గుడం కరఞ్జబీజం చ ఘుణచూర్ణేన సంయుతం ।
సమం పానేఽథవా ధూపే మోహం ప్రకురుతే నృణామ్.' సిద్ధనాగార్జునకక్షపుటి, మోహ.
౮. 'పురుషా వివరం ప్రాప్య తేఽ ప్యలక్షితసంభవాః ।
దూషయన్తి మహావంశాన్ ముఖే తీక్ష్ణా ఘుణాఇవ' కవిరాక్షసీయము. 19.
౯. 'ఘుణేన ప్రోత్కీర్ణా త దహహ శిలా వజ్రఘటితా.' కంసవధ 2(13)
౧౦. 'శౌర్యరాశే రార్యస్య కశ్చిద్దధీత కోణపఘుణనిమిత్తాం నిపత్తిమ్' భోజ చం. అరణ్య 60.
౧౧. 'షట్చరణకీటజుష్టం । పరాగఘుణపూర్ణ మాయుధం త్యక్త్వా ।
త్వాం ముష్టిమేయమధ్యా । మధునా శక్తిం స్మరో వహతి' ఆర్యాస. షాది 1.
౧౨. 'త్రైలోక్యవిజయాద్ధస్య నిత్యదుర్లలితస్య సః ।
ఘుణాక్షరలిపి ప్రఖ్యః । కాదాచిత్కః పరాభవః' అద్భుతదర్పణము 7 అం.
౧౩. 'ఘుణాక్షరస్యేవ విధాన మత్ర । త్వం నిర్మితా దేవి తథా విధాత్రా
విధేస్తు జానామి కుశాశలత్వం । త్వద్రూపకల్పా యది దృశ్యతేఽన్యా' వి. ద్యా. కావ్య.
౧౪. 'అయం ఘుణాక్షరన్యాయో యద్విరాధో హతోఽమునా
శక్తిర స్యాస్తి చే ద్యోద్ధుం దర్శయ త్వేవ తాం మయి' _ జానకీపరిణయ 6 అం.
౧౫. 'శర మఞ్జరవదవదోషం । సహమానా మోక్ష మత్తమా సుతనుః ।
[illegible] విట భవన్తం । ఘుణ మన్తః సాలభఞ్జీవ' ఆర్యాసప్త. శాది 16
౧౬. 'లోకాశ్చ యో ఘణప మాదిసృష్టిః । ప్రస్తోద్ధ [illegible]
[illegible] ఘుణ [illegible] ఖాని.' నైష. 22(26)

౧౪. 'సత్యభామా తు త దాకర్ణ్య ఘుణాక్షర న్యాయాగతమిద రథసవాద మిమ మాకర్ణ్య మానా.'' పారిజాతాపహరణ చం 3.

౧౫. 'కా శ్లాఘా ఘుణ జర్జరేణ ధనుషా। కృష్టేన భగ్నేన వా' బాలరామాయణనాట. 1(51)

౧౬. కాష్ఠంబుగాని 'ఘుణకీటకం బగు' మార్కండేయ.

(9) 'కతక' ౧౪.

'కుంభసంభవుఁ డన్కతకంబు 4(146) 'నగాటవీకతక పరాగము' 5(138)

౧. ప్రకృతి ముపనయన్తి వారిధానీం। కతకరటాంసి రజోన్తరాపకర్షాత్' అమృతోదయ.4(77)

౨. 'వఞ్జుళతిల కామలకకుటజ లికుచ కతక తక్కోల...' భో. చ. సుం. 25.

3. 'కణచరభారతీకలుష కల్లోలినీ కతకక్షోద సందోహైః' పఞ్చబాణ.

౪. 'అజ్ఞానకలుషం జీవం జ్ఞానాభ్యాసా ద్వినిర్మలం।
కృత్వా జ్ఞానం స్వయం నశ్యే జ్జలంకతకరేణువత్' ఆత్మబోధ.

౫. 'కిన్ను ధ్వాన్తపయోధిరేవ కతకక్షోదైరి వేన్దోః కరై
రత్యచ్ఛోదయ మధ శ్చ పఙ్క మఖిలం ఛాయాపదేశా దధూత్
కింవా తత్కరక ర్తరీభి రభితో నిస్తక్షణా దుజ్జ్వలం
వ్యోమ్నై వేద మిత స్తత శ్చ పలితా శ్ఛాయాచ్ఛలేన త్వచః' అనర్ఘ. 2(75)

౬. 'అమలసరళనిచుళ...తిలక కతక కరక రుచిక'...మందార మకరందచంపువు.

౭. ఛా. 'శ్రీవస్తుపాలకీర్తి కతకక్షోద సంగమోల్లసితా।
అధరితరిపుకలపఙ్కా।జయతి మత స్తేజఃపాలస్య,' హమ్మీరమదమర్దననాటక - (5-1)

౮. కాతుకకన్కతక 'కేతకీకతక...' కా. క. ల, 118 పు.

౯. త. 'కురవ కాశోక వకుళ తక్కోల కేత। కీ కురంటక కుటజ కంకేళి కతక
శాక తిందుక కింశుక క్రముక తిలక।కాఞ్చనకదంబ కలితమకాననంబు' నిరంకు 6(67)

౧౦. 'ఫలం కతకవృక్షస్య య ద్య ప్యమ్బుప్రసాదనమ్।
న నామగ్రహణా దేవ తస్య వారి ప్రసీదతి' మనుస్మృతి 6(67)

౧౧. 'కతకం పఙ్కప్రసాదనాయ' వామనకావ్యాలంకార సూత్రము - 2(5)

౧౨. 'న హి కతకం పయస ఇవ పఙ్కస్య ప్రసాదనాయ ప్రభవతి'—,,—టీక.

౧౩. సీ. 'వానకాలమునాఁడు వండుకట్టిననీటి। కాలుష్య ముడిపెడు కతక ఫలము.' కాశీ. 2(160)

౧౪. కతకస్య ఫలం నేత్ర్యం జలనిర్మలతాకరమ్। వాతశ్లేష్మహరం శీతం మధురం తువరంగురు'
మదనపాల. 6(26.)

(55). 'పాడబ' ౪

'నానావిధపాడబములు। నానున్నపాహారము' 4(281) ['పాడబములన్ =రుచులతో'అని టీక.]

౧. 'పరమాన్నశర్కరా। పాడబగోఘృతేక్షురసశాకములన్' పాం. రం. మా. 2(105)

౨. 'పాడబరసావళీ రసావళీ పానకప్రచురంబును' భీమేశ్వ. పు. 2(144) 3. 'శాకపాకరసావళీ పాడబములు' కాశీ. 4(119) ౪. 'పాడబంబులతోడఁ బానకంబులతోడ'—,,—7(185)

(18). 'దివాకీర్తి' ౨ 'తనదివాకీర్తిజని నగుపరమార్తి' 6(10)

౧. 'ధిక్పుణ్డరీకత స్తు। ప్రాప్తోఽస్యేతాం దశాం య స్త్వమ్
మునితనయత్వే మహా త్మా। పతితః పాపో దివాకీర్తిః' అభినవకాదంబరి 232.

౨. 'అత్రైవ వ్యాఖ్యా పేటకురి ప్రకృతిభుయవ స్యేశ్వరవర్త్రే ర్ధి వాక్ త్రైర్న్వప్తా.'
ఆ.తి.ప్ర 408 పం. (14)

(86) 'ప్లవ' ౧౯

'కృతవాతధ్వజ దీర్ఘికాప్లవతపః క్రీడోత్సవాద్యుత్సుకా' 3(90) ['ప్లవ = ఈఁదులాట' అని టీక.] [తెప్పయగునా?] 'బట్టతల మించఁ బ్లవుఁ జేరఁ బాయు తెంచి' 6(46) ['ప్లవుఁ = అనురి యాతుని' - అని టీక,] 'అహారీప్లవనప్లవ భావభాక్' 6(49) ['ప్లవ = తెప్ప' టీక,] 'పులిందప్లవ బృందంబుల్ వనిఁ' 6(75)

౧. 'యస్మిన్ లాఙ్గలిగన్ధసారనివహాః సోద్వేగఘూర్ణ ప్లవాః।
శైలూషాశ్చ పలాశినః. - రుక్మిణీపాణిగ్రహణము. 9(8) ['ప్లవాః=చణ్డాలాః' అని టీక.]
౨. 'సిన్ధుః ప్రసన్నాప ఉదారభఙ్గః కీలాలపో గోపయతి ప్లవాదీన్' రుక్మి. పాణి; 1(69)
['ప్లవాదీన్=చణ్డాలాదీన్' - టీక.]
౩. 'ఇతి కోపనపద్మపన్నగీ గరళోద్గీర్ణ ప్లవకల్పయా గిరా
పరిపేతు రుపేతమూర్ఛనాః క్షితిపీఠే క్షితివల్లభాదయః' బాల. భార. కా. ప్రే. 1(7)
౪. 'మనోజ్ఞ హంసకులాధిరాజ రామాభిరామ ప్రస్థాన విశేషంబు గావున నకుంతితతరో విజృంభమాణ నానాప్లవగ వీరారాజకోలాహల లీలాచుళుకిత దిశాంతంబై' చంద్రికా. 4(68)
(888 పు.) (14 పం.) ['ప్లవ= తెప్పలయొక్క' టీక.]
౫. 'శకునకుమారీప్లవాది పురవారాః' రుక్మి. పాణి. 2(40)
['ప్లవాద్యాః=ప్లక్షాదయః...ప్లవాదయశ్చణ్డాలాద్యాః' - టీక.]
౬. సీ. 'జానకీరఘురామచంద్ర ఘోరవియోగ। కాండాకరప్లవదండవరము' ప్ర.రా.వేం.వి.వి.
౭. సీ. 'కాంతినిర్ఝరమిఁదు కామయౌవనముల।కుంభప్లవము లింతి కుచయుగంబు' శృం.నై.2(15)
౮. 'అబ్ధా ద్వీపాద్రిరత్నౌఘపోతయాదోజలప్లవాః' కవికల్పలత - వర్ణశిక్ష 18
౯. 'స్యాతౌ మాగధచరదూతమాతపోతప్లవనటాద్యాః' బృ. సం. 10(10)
౧౦. 'అన్నదీప్రవాహరత్నంబు...ప్లవాకీర్ణంబయ్యును బరమహంససేవితంబై.' శ్రీరం.మా. 1(88)
౧౧. 'దురితోదన్వదావర్త ఘూర్ణమానస్య దుఃఖ్యతః సమగ్రగుణసంపన్నః తారక స్త్వం ప్లవో మహాన్' యాదవాభ్యుదయ. 1(54)
౧౨. 'అకృతసేతు మనాకలితప్లవాం। జవనవీనసుధృఢప్లవ ముద్వహన్
రవిముఖా మతిలఙ్ఘ్య రమాపతిం। సపది ఘోషసమీప ముపానయత్'-''-3(44)
౧౩. 'ఇతి స్నుతస్తన్య రసా యశోదా। చిన్తార్ణవేన ప్లవమున్వవిన్దత్'—,,—4(66)
౧౪. 'స్వేదప్లవప్రణయినీ తవ రోమరాజిః' నైష. 11(123) ['స్వేదప్లవే=ఘర్మజలప్లావే'-టీక.]
౧౫. 'స్మరశరానవరోపణ [illegible] ప్లవకస్య [illegible]'—,,—2(81)
['ప్లవకస్య=పత్త్రిణస్య' - టీక.]
౧౬. '[illegible] ప్లవ[illegible]' వరాహ. 10(122)
౧౭. 'ప్లవోదితః క్రమానివినోల్లలనాకలిమ్పైః' మాఘ. 12(71)
౧౮. '[illegible] ప్రవీణా [illegible] మహాప్లవాః' గద్యచింతామణి. 184(18)
౧౯. '[illegible] ప్లవ[illegible]' [illegible] 8(68)

(24) 'చండాతక' ౮

'విట్టాతకంబు నభోమండలికిం జండాతకంబై' 4(85) ['చండాతకంబై = అర్ధోరుకంబై - 'టీక.]

౧. 'అర్ధాలక్ష్యమనోహరోరుయుగళీ చణ్డాతకాలమ్బనాత్ ।
వక్షః కఞ్చుటకేన పామిపిహితన్యక్తస్తనం బిభ్రతి' రసమన. 218

౨. 'హస్తోదఞ్చితదారుఖణ్డలతికాః కాసుమ్భచణ్డాతకాః
చణ్డాః కేవిజవేన సన్నదధతే పాదమ్బరాడమ్బరాః' పంచబాణవి. భాణ.

౩. 'శ్లథ్దరశైః స్తమ్భయుగస్య రమ్భయోః । చకాస్తి చణ్డాతకమణ్డితా స్మ సా.' నైష. 16(8)

౪. 'ధృతబర్హచణ్డాతక బర్హిణ వి తన్యమాన లలితలాస్యే' - వేమ. 6 (109 పు.)

౫. 'గమ్భీరేణ గర్జితాతోద్యరవేణ కలితకలాప చణ్డాతకాని గృహశిఖణ్డి మణ్డలాన్యకాణ్డ
తాణ్డవయ న్తమ్'—,,—3(127) పు.

౬. 'కుసుమ్భరాగపాటలం పులకబన్ధచిత్రం చణ్డాతక మాదధానా' హర్ష. (2)

౭. 'కార్దమిక చేల చీరిజానియమితోచ్చచణ్డాతక.'

౮. 'కేతకీగర్భపత్త్రపాణ్డురస్య చణ్డాతకస్య ఉపరి శ్యామతరీకృతకుక్షిః కక్ష్యాబన్ధంవిధాయ' (2)

(11) 'కర్కరీ' ౬ (కర్కరీ * కర్కటీ)

'ఘృతపిండనిభకర్కరీ ఖండములతోడ' 2(78) 'ముష్టికఠోరార్పణకర్కరీఫలితకేళిక్రూర...'3(90) [కర్కరీఫలిత = దోసపండుగాఁ జేయఁబడిన' అని పూర్వటీక.] 'పాకనిర్దళితమహాఫలౌఘ హరిత చ్ఛద కర్కరికావనాళికా' 4(140) ['కర్కరికా...=దోస...' - టీక.]

ఈశబ్దము నిఘంటువులందు ఎక్కడను నాయలంతి పఠనములో దోసకు పేరుగాఁ గనబడ లేదు. ఉన్నచోట దీనికి గిండివంటి మట్టిపాత్ర అర్థము. కర్కటీశబ్దము దోసవాచకము.

'కర్కర్యాళుర్గళన్తికా' అమర. 'కర్కరీ(?) భాణ్డభేదేనా(?) దర్పణేకఠినేత్రిషు' విశ్వ మేదిన్యౌ. దోసకునుం వేరయిన ఆ యర్థము ఇందుండవలదా?

ఋతుచక్రములో—పుట 68(229) 'అతిమధ్యకర్కరికాననములు' - చంద్రాంగద చరిత్రము. 'నెమ్మది గాదములోని దోసకాయలవలె' వరాహపురాణమున-24 'ఘుర్ఘరికల్' - 'కర్కరికల్' అనుటవు. 'కర్కటీ శీతలా రూక్షా గ్రాహిణీ మధురా గురుః కర్కటీ లోమశీ వ్యాళపత్త్రోర్వారు బృహత్ఫలా॥' మదనపాలనిఘంటువు.

'ఉర్వారుః కర్కటీస్త్రియౌ.' అమర. ఆముక్తమాల్యదయొక్క పూర్వటీకలో ప్రకృతోపయోగిగా ఈనిఘంటువాక్యమే 'కర్కరీస్త్రియౌ' అని యుద్ధృతము. 'ఉర్వారా కూశిమ్బ్యం చ కర్కటీ మర్కటీ క్రమాత్' అని టాంతములలో నానార్థరత్నమాల. (ఇందుల టీక.— కర్కటీ, మర్కటీ, సీ॥ ఈరెండును వరుసగా దోసకును దురదగొండిచెట్టునకును పేరులు.'

ఇట్లు 'కర్కరీ'శబ్దము దోసవాచకము కాదనియు, దోసవాచకము 'కర్కటీ'శబ్ద మనియు తేర్పడుచున్నది. ఆముక్తమాల్యదలోని తొలియుదాహరణములో కర్కరీశబ్దమున రీకారము యతిలోనున్నది. కాశీఖండమున-

౧. వ. 'పాయసంబులుఁ గర్కరీకారకేల్లి కూష్మాండనిష్పావక పటోలికా......'7(185) అని నవీనప్రాచీన ముద్రణంబులం సమముగ నున్నవి. మఱియు-

౨. 'కర్కరీ కళాచికా పీఠగండోపధానమణిముకుర శయ్యాకటాహారి (సనం?) బులకల్మియు' ౫(275) ఇట నిది గళంతికావాచకము.

3. 'కర్కరీపాదుకా వీటికాకరంక పేటికలు దాల్చి'-5(294) (గళంతిపరము)

ఇశ్లో- 'సుశీలోఽపి సువృత్తోఽపి యాత్యదానా దధోఘటః ।
పునః కుబ్జాపి కాణాపి దానాదుపరి కర్కరీ' పంచతంత్ర. 2(78)
'పిత్ర్యాత్మమిత్ర మత్రాగ్నిం దూరతః క్రూరతాం గతం ।
క్రూరతాం వాయవోఽప్యాపుః కర్కరీకృతపర్వతా॥' బాలభార. సాప్తి-1 (74)
[ఇట నిది ఇసుకవాచకమగు కర్కరశబ్దము గానోపు]

౪. 'వామ నేత్రాకరాంచలావర్జ్యమాన । కనకభృంగారకర్కరికాముఖాగ్ర
గళితగంధోదకంబులఁ గంసవైరి । చేతులకుఁదార్చుబాంధవశ్రేణితోడ.' పారి. 2(20)

౫. గురుశైలోన్నతగాత్రు లుద్ధతభుజోగ్రుల్ వజ్రపాషాణక
ర్కరురులర్కప్రతిమానతేజులు గుణాకల్పు ల్మహాకల్ప భీ
కరకాలాంతకకల్పు లాజినిపుణుల్ గర్వోన్నతుల్ బుత్రువా
నరవీరుల్ జనియించి రెల్ల యెడలఁ నాగాయుతప్రాణులై.
(కర్కర = కఠిన). భార. అర. ౬. పు 270 (292)

౬. కణ్టకితకర్కరీ చక్రాస్త తామ్రమఞ్చికాముషి తృషామ్...అటవీప్రవేశ ప్రపాణాం శైత్యేన త్యాజయన్తీమివ గ్రీష్మమ్-' హర్ష 77.

౭. అవిరహితరాజమాష త్రపుస కర్కటికా కూష్మాణ్డాలాబు బీజైః ...... అటవీకుటుమ్బినాం గృహైః' హర్ష 77.—కర్కటీశబ్దమునకు :-

౧. 'స చ పీవరత్వా ద్వృతిభఙ్గం విధాయకర్కటికాక్షేత్రే శృగాల సహితః ప్రవిశతి' పంచతంత్రము, అపరీక్షిత. 6-వ కథ; కావున దోసవివక్షితమేని 'కర్కటీ' యని పఠింపవలయు. యతిభంగమగును. 2(78) లో చెలుకు అర్థము.

౨. 'ఘనమూలో రసా లేక్షు గుడమూలా స్సుపత్త్రకః ।
కాన్తారః స్యా త్కర్కరికా పౌణ్డ్రికస్తు రసాలకః' అభిధానరత్నమాల.

ఉదాహృతకాశీఖండాది వాక్యములయందు కర్కటీ అనుటకు బదులు 'కర్కరీ' అనుపాఠము ప్రకృతాముక్తమాల్యదాపాఠమువలన భ్రమచేతనే ముద్రకకృత మనియు-ఇట కర్కరీశబ్దము (పౌండ్రక అనఁగా) తెల్ల జెఱకునకునకు వాచకమనియు తలంపవలయును. అటయిన 'రసదాడిగ నెలతోడ' అనుచో మరల చెఱకునకుఁ జెప్ప నేల అని యాక్షేపము. ఇట రసదాడి యనఁగా కదళివిశేషముగాని చెఱకు గాదు. దానికి కదళియు అర్థమే. అటయిన ఆదిలోనే చెప్పిన సురభిరంభాఫలములు ఎక్కడగాదా యనిన, అవి సుగంధియరఁటు అనుకదళీ విశేషము అనియు, కొనవచ్చును. అట్లు చేసినచో దోసను చెప్పవలదా ? ఏమిచెప్పకన్న ? అద్భుతమయిన కడము ఫలములరుచిని చెఱుపుటకా ?

(16) కికట (కీకట) శ.

(9) 'కీకట కరాళీకార వాణీభకద్ । దోయద్భ్రాంతకృపాణికాద్వితయు' 4(81).
['కీకట=బోయలయొక్క...కీకటదేశవాసులు బోయలు'—టీక.]

'అవభిజాతుఁ గీకటాలయుఁ'. 4(209). 'కీకటోర్వి' 4(263).

౧. 'ఇతండు కీకటాధీశ్వరుండు,' శృం. నైష. 4(158). ౨. 'కీకటాధిపః' నైష. 12(88).

౩. 'కుటుంబసహితుండై కీకటదేశంబునకుం బోవువాఁడై.' కాశీ. 7(249).

౪. 'తొల్లి । విష్టరకనామకీకటవిభునితోడ।...సంయ। మనుఁడు చేసినతర్కంబు వినుము నీవు.' వరాహ. 2(44).

౫. 'ఇంగలంబు చల్లఁగా నార్చి కీకటస్వామిపలికె.' —,,—(28)

౬. 'మఱియు వనదేవతా స్త్రీలు మహీరుహములఁ బుట్టిపెట్టెడు వివిధాన్నములకు నెడముఁ
జూపెఁ గీకటమునిపాత్రమూత్తమయ్యె మహిమ బహువిద్యలకుఁ గవిమనకువోలె' —,,—7(104)

౭. 'కీకటగ్రామణీవతంస'—,,—2(142). ౮. 'కీకటవరేణ్యుండు,'—,,—(151).

౯. 'కిమ్పచానాం ప్రథమగణ్యః కీకటానాముదాహరణ భూమిః' యశస్తిలక. 3(41).

(46) 'వారవాణ'—౧౫

'వారవాణీభవ । ద్దోరుద్భ్రాంత...'4(31)

౧. 'మురళామారుతోద్ధూత మగమత్కైతకంరజః । తద్యోధవారవాణానా మయత్న పటవాస
తామ్.' రఘు 4(55)

౨. 'అవారితవారవాణిసాహోనినాద'—చంద్రికా. 6(48) (571 పు. 13 పం.)
[''వారవాణి=కంచుకి—'కఞ్చుకో వారవాణోఽస్త్రీ' అని యమరము'' అని టీక.]

౩. 'సద్వీపినాం కిల మభూ న్మృగయాచికీర్షుః కాన్తారసీమని ఘనప్రభ వారవాణామ్
అగ్రే కదాచి దధిరూఢహయ స్సమిత్య తన్వ న్తనుం నవఘనప్రభవారవాణామ్' [దివ్యసూరిచ. 8(49)

౪. 'విపులాచలస్థలఘనేన జిగమిషుభి రఙ్గనాః ప్రియైః
పీనకుచతటనిపీడదళద్వరవారవాణమురసాలిలిఙ్గిరే.' మాఘ. 15(84)

౫. 'వళత్కుతరవారవాణోల్లసత్స్వేదల్ల' గద్యచింతా. 10(138)

౬. 'ఆగృహీతకనకవేత్రలతైఃసితవారవాణైఃసితకుసుమశేఖరైః' పూర్వకాదంబరి. 176 పు.

౭. 'మృగరుధిరలవశతశబలేన వారవాణేన ద్విగుణతర ముపజాతకాన్తిః'—,,—

౮. 'ఉపవిశ్యాసనే వారవాణ మవతార్య,—,,— 201 పు. 3 పం.

౯. 'కృతాభిషేకే వైరోచకే విమలముక్తామణి పరిక్షేప విరచిత చిత్రపటమయ వారవాణ
ప్రచ్ఛాదితశరీరే' ముద్రా. 2 ['' 'కఞ్చుకో వారవాణోఽస్త్రీ' ఇత్యమరః.''—టీక.]

౧౦. 'ఇతి బ్రువ న్దివ్యపటేన నిర్మితం । స వారవాణం మునయే దదౌ ముదా
అదర్శయ త్సోఽపి విజాఙ్గసఙ్గినం । మణిస్వరూపం ద్యుమణిప్రభోపమమ్.'దివ్య 8(5)

౧౧. 'ధవళ వారవాణధారిణం...పురుషమ్.' హర్ష. 1.

౧౨. 'తారముక్తా స్తబకిత స్తవరక వారవాణైశ్చ' హర్ష. 7.

౧౩. 'దేవ స్సవారవాణేన నళినీపత్త్రబన్ధునా
శ్యామజీమూత సన్నద్ధః కాఞ్చనాద్రిరి వాబభౌ.' పరిమళ 42(4)

౧౪. 'సంగ్రామానద్ధ వర్ధిష్ణు విగ్రహే పులకాఞ్చితే అపి త్వక్కవచవిచ్ఛేదో వీరాణాం మిళితాం మిథః.' ['కవచానాం వారవాణానామ్' టీక] కుమార. 16(5)

౧౫. 'కల్లరి సంకటమ్ములను గాంతురు కాంతలుగా యటంచు నా
బల్లిదురాలు చే దెఱచి పట్టిమగండును దాని చూడఁగా,
నల్లనివారవాణము గనంబడితే చెఱ గనవచ్చె దానిపై
చెల్లి కవుంగిలింపుతనియింపున నంటినపిండిముద్రయుఁజా.'

వేటూరి ప్రభాకర కవిచూడామణి "మూన్నాళ్ల ముచ్చట"

(20) 'ఖురళీ' ౨౬

['కపోల=గండస్థలము అనెడు-ఖురళీ=సాముచేసెడు ప్రదేశములయందు'-టీక]

౧. వ. 'సారంగంబుల ఖురళికారంగంబులు' మనుచ 4(37)

౨. 'శౌర్య । శిశుపుత్రవదీయదోః స్తంభ జృంభమాణ ఖురళిఁ గా త్తేయచాలనస్ఫురణ మెఱఁగ'- నరస. 5(218)

3. మ. 'కృతవిద్యాఖురళీపరిశ్రమకళాకేళీవిలాసున్' శ్రీరంగమ. 1(18)

౪. 'మల్లసంగ్రామఖురళీకామండనాయ । మానసానాపరిష్కార' శృం. నై. 5(5)

౫. 'కఱకఁబువు మొంగ్గ తూపులు।గితిశౌన్నమనోజఖురళికిం బ్రతినిధియై'.—,,—6(6)

౬. 'సాపి స్వైరం విశిఖఖురళీ కల్పితా మన్మథేన'-కర్ణసుందరి. 2(6)

౭. 'అస్త్రప్రయోగఖురళీకలహే గణానామ్' మహావీర. 2(33)

౮. 'పురాకల్పే దూరోత్పతనఖురళీకేళిజనితా
దళిప్రత్యాసక్తా త్వరితపతి గాత్రాణి తపసే'—,,—5(5)

౯. 'కుమారే శస్త్రశాస్త్రశ్రీకలాబలగుణోచ్ఛ్రియాః
వాహ్యాళీ ఖురళీ రాజభక్తిః సుభగతాదయః' శా. క. ల. 1(5)

౧౦. 'పరువు లిడంగ నాత్మఖురపాతములం గనకాద్రి వెంగటన్
గర మపరంజిరా మొరసు గట్టపు చేలలు జూర్ణితంబులై
ఖురళికలట్ల యాట బలఘోటకకోటికి నేదదేరఁగాఁ
జారలుట కయ్యెదన్ వెడకఁ బోవలదయ్యె రజఃప్రదేశముల్. కవికర్ణరసా. 2(100)

౧౧. 'ఏకే శోత్కృత్తకణ్ఠప్రతిసుభటనటారబ్ధనాట్యాద్భుతానాం
కష్టం ద్రష్టైవ నాభూ ద్భువి సమరసమాలోకిలోకాప్సు దేవి
అన్యే రప్వైరకేశైః కృతఖురఖురళీమజ్జుసంత్పద్యమాన
స్వాప్నపోత్తిష్ఠదన్ధంకరణరణధురారేణుధారాన్ధకారాత్.' నైష. 12(100)

౧౨. 'సాకే కళ[illegible] ధనుః కిము దళితేవా ।
[illegible] స్ఫురతి కోటర కరోథ నైశాన్ ।
[illegible] ప్రయుక్తము సుకేష్య త వాద్భుతార్థం ।
[illegible] ఖురళీం ఖలు తః కరోతు'—[illegible]. 8(466)

౧౩. 'కరలీకృతఖడ్గవల్లరీకః । ఖురలీ సీమ్ని సఖేటకః కుమారః ।
సుమనోధృత సంచలత్తరఙ్గో । జనితావర్త ఇ వాకరోజ్జలానామ్'. అచ్యు. 2(47)

౧౪. సీ. 'మినుకుబల్జటిపాదనకుసు నెవ్వాని । లాలిత (రసనవిలాస) ఖురళి' మల్ల. 1(40)

౧౫. సీ. 'తనకళాధంధవర్తకికి వేలాగోత్ర । పరివృతాచలచారు ఖురళి గాఁగ' చంద్రి.

౧౬. 'గురుహితజనావృతవిహార ఖురళి గాదు।శరగరిమఁజోప శాత్రవాంతరముగాని' 8(126)

౧౭. 'మల్ల ఖురళికా.' వసు. 4(74)

౧౮. 'భస్త్రాంకు రేతి ఖురలీ కలహే కుమార ।
మ ప్యాత్మపక్ష పరుషరోషమదాన్ధచేతాః' మురారి. 4(24)

౧౯. 'హల్లకశరమహాఖురలీనికాయ్యమివ' కువలయాశ్వ. 2(14)

౨౦. 'అస్త్రశస్త్రఖురలీషు వినిన్యే । శైవ్యకోఽపనమితా నమితౌజాః'—,,—నైష. 11(5)

౨౧. 'దిగ్ధాఙ్గే ఖురలీరజోభి రరుణైః కక్ష్యాపినద్ధోదరా ।
మల్లా మణ్డితమూర్ధ చఞ్చలశిఖా భూయః పరిక్రామతః' శృంగారతిలకభాణము. 149

౨౨. 'కథ మధిగతోపదేశరహస్యాః । ఖురలీ ఖేలిన ఇత ఏవ వర్తన్తే' బాలరా. నా. 4

౨౩. కైలాసశైలే ఖురలీ శిలావలయతోలనైః ।
మత్తో మాంసలదోర్దణ్డా ద్బలీయాన్ రఘునన్దనః' సా. రత్నా. ధ్వని. 45

౨౪. 'త్వ య్యాదదానే ఖురలీషు కేళిమ్'-తంజావూరిరాజులచరిత్రకు తొడిమ. 22 పు.

౨౫. 'సకలలోకములు నే జవసత్త్వసంపన్ను । ఖురళికాయాత్రకు గోష్పదంబు'
ప్రబంధరత్నావళి. 416

౨౬. 'కథం ఖురలీ ఖేలన ప్రసరత్పృషత్కపఙ్క్తీనాం త్రినయనాన్తేవాసినాం చేతసి విరచితం పదం పరస్పర స్పర్ధయా' బాలరామా. నాటక. 4

(39) 'మండ' ౩.

'దధిమండ' 4-35 ['మండ=మీఁగడచేత'-టీక.]

౧. 'దధిమండపాథోధిమండితంబు క్రౌంచ మనుదీవి సుగుణసంఘములనీవి'—శృం. నై. 5(52)

౨. యన్మణ్డలే స కిల పాణ్డుర సన్నివేశః ।
పూర శ్చకాస్తి దధిమణ్డమయః పయోధేః' నైష. 11(47)

౩. 'స్ఫురదాజాండఘటిన్నికాతపపయస్సుల్ పేరఁ బూర్వావనీ
ధరగోపాలతనూజమౌళి గని తోడ్తం జంద్రమండంబు వా
పి రహిం దద్దధిఖండ మూఁనె నన నొప్పెం గంటివే ప్రాగ్దిశా
ధరగోపాలతనూజవాసవిహారిత్పద్మావిలాసాబ్జమై. చంద్రి. 4(130)
['చంద్రమండంబు=చంద్రుఁడను మీఁగడను'-టీక.]

(38) 'భ్రుకుంస' ౧

'వివిధలాస్యస్పర్ధిసుభ్రూభ్రుకుంసులవాడు బ్బరిఁ దీర్చి' 4(86)
['భ్రుకుంసుల=నర్తకులయొక్క'-టీక]

౧. 'సర్వం తిష్ఠతు సంగతః పతి రసా సంధ్యాభ్రుకుంసో హరః' మల్లికా-ప్రస్తావన.

(54) 'శృంగిబేర' (శృంగబేర?) ౬

'శృంగి (గ?) బేర భంగంబులతో' 4(83) ['శృంగి (గ?) బేర=అల్లముయొక్క'—టీక.]

౧. 'సపిప్పలీ కేసరశృఙ్గబేరం। క్షుద్రోషణం గవ్యఘృతేన పీతమ్
వన్ధ్యాపి పుత్రం లభతే హి తేన। యోగోత్తమోఽయం మునిభిః ప్రదిష్టః.'
కామరత్నము-వన్ధ్యాగర్భధారణము—10

౨. 'దధిమధునవనీతం పిప్పలీశృఙ్గబేరం। మరిచ మపి చ కుష్ఠం చాష్టమం సైన్ధవం చ
యది దశతి సరోష స్తక్షకో వాసుకి ర్వా। యమసదనగతః స్యా దానయే త్తత్క్షణేన.'
కామరత్న - సర్పవిషౌషధ-4.

౩. 'గోక్షురం శృఙ్గవేరం చ బీజం వా కోకిలాక్షజమ్...' సిద్ధనాగార్జునకక్షపుటి. 27.

౪. 'సాజమోదలవణా హరీతకీ। శృఙ్గవేరసహితా చ పిప్పలీ
మద్యతక్ర తరళోష్ణవారిభి। శ్చూర్ణపాన ముదరాగ్నిదీపనమ్.' బృ. సం. కాందర్పికము. 11

౫. 'శృఙ్గబేరరసో యేన మధునా సహ సేవితః।
శ్వాసకాసభయం తస్య న కదాచి త్కృశోదరి.' లోలంబరాజీయము.

౬. 'రాజనలతోడ శృంగబేరములతోడఁ। జెఱుగడపుఁబెండలముతోడఁ జేమతోడ
నొప్పు నాలుగుపొలముల నుపవనముల। భువనసారము పీఠికాపురవరంబు.' భీమేశ్వ.2(56)

(45) 'వళక్ష' 33 'ప్రసాదమందస్మితవళక్షం బగు కటాక్షంబున' 4(38)

౧. 'వళక్షమోదితశ్రీః హిమాద్రి శ్శాన్తవత్' కా. క. ల. 8.

౨. వ. 'విరహభరసంచలితమానసు రై వళక్షేక్షుకోదండ...' ప్ర. రా. వేం. 540

౩. వ. 'వళక్షచామరజాలంబులు డిండీరికాధవళకల్లోలంబులు' కాళహస్తిమాహా. 1(142)

౪. 'శశధరవళక్షగరుతో దదర్శ గగనాధ్వజఙ్ఘికా న్హంసాన్'-మల్లి. (10)

౫. 'అథైమి హంసావళయో వళక్షా। స్త్వత్కాన్తికీర్తే శ్చపలాః పులాకాః' నైష. 8(85)

౬. 'ఉత్తాన మే వాస్య వళక్షపక్షం దేవస్య యుక్తం శశ ముద్య మాహ'-,,-22(82)

౭. 'వళక్షకిరణచ్ఛవిచ్ఛటావిస్ఫుటస్ఫటికపాషాణఫలకసోపానమార్గ...' శృంగారశా.

౮. 'అని నేతద్విభుసాయకాభిహతి మిన్నంటం బయిం బర్వి శ
త్రునృపాళీమకుటీవళక్షమణిపంక్తుల్ ద్రెళ్లుటల్ పొల్చు వ.
ర్ణన సేయం జెలి నిర్భరానకరవభ్రశ్య న్మహోదుస్థితా
ఘనశేఖోత్కరవర్షితాభ్రతురంగోత్కరకవ్యాపృతిన్'. చంద్రికా. 5(120)
['వళక్షమణి=రవలయొక్క'-టీక]

౯. 'వ్యుత్పన్నమితి గౌడీయై ర్నాతిరూఢమపీష్యతే।
యథానత్యర్జునాబ్జన్మసదృక్షాఙ్కో వళక్షగుః'. కావ్యాదర్శ. 1(46)

౧౦. 'సత్యం దాశరథే విభీషణ ఇతి భ్రాతాఽస్తి లఙ్కాపతేః
విద్రావిద్ముతి[illegible] చరతః శ్రీకమ్బుకర్ణస్య చ
దాక్షిణ్యా[illegible]పలక్షితః పిత్రుకలా కేశావళక్షాశయో
రహో లోక[illegible]కాం కలయతి ప్రత్యక్షలక్ష్మీ మయమ్' మహానాటక. 6(51)

౧౧. 'శచీచన్దనాలేపవిక్షోభదక్షం
వలక్షం యశోభిస్సహస్రాక్షవక్షః'-పారిజాతాపహరణ. చం. 4(28)

౧౨. 'త్వద్గమనదివసగణనా వలక్షరేఖాభి రఙ్కితా సుభగ
గణ్డస్థలీవ తస్యాః పాణ్డురితా భవనభిత్తి రపి.' —ఆర్యాసప్త. తాది 13.

౧౩. సీ. 'బిసఖండ । భక్షణాయాత వలక్షపక్షి.'—హంసవింశతి. 5

౧౪. వ. 'మిహిరమండలనిరోధి గృహస్థాపిత వలక్షకరోపలచ్ఛవిక్షాళితనక్షత్రపథశ్యామికంబును.'—వరాహ. 4(120)

౧౫. ఉ. 'తారహారగో । క్షీరసురాపగావిమలకీర్తివలక్షు' గొడ్లపర్తి వెంకన.

౧౬. 'ఆకాలిక తుషారవారిశీకరక్షోదవర్షేణేవ వలక్షితమన్తరీక్షమ్.'—గద్యచిం 3(58)

౧౭. 'విలసదమలఫేనపటలవలక్షేణ మహతా క్షేమేణ.'—,,—(68)

౧౮. 'వలక్షపటవేష్టితశిఖరస్య...వంశదణ్డస్య.—,,—9(126)

౧౯. 'వలక్షతర వారవాణోల్లసత్సౌవిదల్లవల్లభ...,—,,—10(137)

౨౦. 'మరాళమణ్డలపక్షైరివ వలక్షితమ్.'—,,—10(145) [—,,—11(167)

౨౧. 'సాన్ద్రచన్ద్రికా సబ్రహ్మచారిచారు నిజశరీరప్రభా విక్షేపేణ వలక్షయన్నన్తరీక్షమ్.'

౨౨. 'ద్విరద దన్త వలక్ష మలక్ష్యత । స్ఫురితభృఙ్గ మృగచ్ఛవికేసరమ్' సు. ర. భాం. 555(40)

౨౩. 'కైలాసవాస ముపసాద్య రసాభినన్దత్యా సమ్మితేఽబ్ద ఇవ మాఘవలక్ష పక్ష్యామ్ ।
యోఽరోదయత్కవివరాన్ గుణినో గుణజ్ఞాన్ సోఽయం జయత్యచలకీర్తి రిలావిలాసీ.'
సావిత్రీచరిత్రమ్.—అవతా. 8

౨౪. 'తతశ్చ సంపన్నవవహ్నివహ్ని।ధూమాయనే మోక్షవలక్షపక్షే'—హమ్మీర. 8(56)

౨౫. 'వలక్షాః కలుషీకర్తుం ద్విషత్కీర్తిపటీరివ ।
సస్రు ర్మదమషీధారావర్షిణః కరిణాం గణాః.' బాలభార. సభా. 2(6)

౨౬. 'మోక్షవలక్షలోచనసమున్నతి నారకు లెత్తఁగా'-బసవపురాణము 3(34)
'వలక్ష కమలాక్ష'—,,—1(42)

౨౭. 'శ్రుతివలక్షమణిమతల్లీ ఘృణీఘృణిప్రతిమల్లపుల్లకీర్తివిభవుండు'-కళా-పీఠిక. 84

౨౮. 'అవలక్షవలక్షపక్షయో । దధినక్షత్రవిలక్షణత్విషో
సుషమా పరిలభ్యతేఽధునా । ధృతముక్తామయమాలికాశ్రియా' సుభద్రాహరణ.

౨౯. 'లక్ష్మీకటాక్ష వలక్షోభయపక్ష విక్షిప్యమాణచామరపరమ్పరమ్.' (370) య. తి.

౩౦. 'హర్షాన్నేపాలవర్షే స్వరశరతురగైరఙ్కితే ఫాల్గునీయే.
పక్షే ప్రాప్తే వలక్షేఽసురగురుదివసే శంకరర్క్షే దశమ్యాం ।
చక్రే జమ్బూవదీయై ర్గురుతరకలశై ర్భాస్వరై రేకవింశై ।
ర్నేపాలక్షోణిపాలః ప్రథితభుజబలో భూషణం తన్తతస్య.' ప్రా. లే. మా. 40

౩౧. 'పక్షే వలక్షే పుష్యర్క్షే ద్వాదశ్యాం చ మహాతిథౌ' —,,—64

౩౨. '—,,—పౌర్ణమాస్యాం'—,,—149

౩౩. '...వలక్షేణ కాన్తికలాపేన నవలక్షేణ గుణవృన్దేన యుక్తః' శ్రీనివాస. (8 పు. 65)

(50) 'వైజనన' ౭

'శాలికనీకరాశకీవైజననంబు' 4(287) ['వైజననంబు=ఈనుపెల'-టీక]

౧. 'అథ వైజననే మాసి సా దేవీ దివ్యలక్షణం
నిరగ్ధ స్యాన్వయతరో రఙ్కురం సుమవే సుతమ్' రాజతరం. 1(74)

౨. సీ. 'సముదష్ట దాదినానామరుస్నాథంబు।వర్ణితాఖిలపుణ్యవైజననము' పాం. ర. 8(129)

౩. మ. 'స్వపురాద్వైజననక్రమాధిగతపుం స్వస్యత్యనుప్రాప్తసం
స్వపనాప్తప్రక్రియాబ్ధిమధ్యబహుపాత్రస్థసలీలాయిపుం
తపురాత్తోజ్జ్వలనాభిపద్మజనిత బ్రహ్మోదితాశేషవి
ష్టపరక్షాధికశక్తిశక్తి మదభీష్టవ్యక్తియై ప్రోచుతన్' శ్రీరాధాకృష్ణ సంవాదము. 1(5)

['వైజనన=ప్రసూతిమాసమందైన'-టీక.]

౪. 'అథ వైజననే దినే శుభేంయా । హారిణాక్షీ నృపతే రసూత సూనుమ్
వసుధాతిభరాపనోదహేతుం । వసుదేవప్రమదేవ వాసుదేవమ్.' అచ్యుత 2(17)

౫. 'మలయానిలవైజననే...వికాస మాసేదుషి వసన్తసమయే' వేమభూపాల. I-P 19

౬. 'మల్లికాప్రసవవైజననః...గ్రీష్మసమయః' వేమ. IV-P 160

౭. 'తాం ఖలు దేవీం ద్విమాత్రిం వైజననే మాసి ప్రసవాయ పితా పత్యుః పార్శ్వాత్
స్వగృహ మానాయయత్' హర్ష. I

(18) 'కృకలాసు' ౧౧

'కృకలాసములకను దృష్టి మిన్నులని నిలిచె' 4 (123)

౧. 'కంజముకుదం గృకలాసము నిల్చి నింగికై । యానన మెత్తె'-జక్కన.విక్ర. 4(28)

౨. 'అలవ యొకర్తు వగ్గుఁ గృకలాసముఁ జేరఁగ దెచ్చి'-శృం. నై. 6(111)

౩. 'తరుశిఖరోపగతాః కృకలాసాః । గగనతలస్థితదృష్టినిపాతాః
యదిచ గవాం రవివీక్షణ మూర్ధ్వం।నిపతతి వారి తదా న చిరేణ'-బృ.సం. 2(78)

౪. 'కృకలాసస్య దన్తాంస్తు సితసూత్రేణ వేష్టయేత్ ।
బాహౌ బద్ధ్వా విషం హన్తి విషం భుక్త్వా నబాధ్యతే' కామతంత్ర. సర్వవిష-50

౫. 'కృకలాసం గ్రామచిల్లీం కాకం రక్తం చ పార్షదం ।
పిష్ట్వా తద్భక్షణా దేవ మజ్జస్ఫోటకరం శిపేః'-సిద్ధనాగార్జున-వ్యాధిజననము-6

౬. 'బహురూపధరో యస్తు సంచూర్ణ్య కృకలాసకమ్'—,,—5

౭. 'కృకలాసోద్భవం చర్మ శిప్రమూత్రేణ పూరయేత్'—,,—8

౮. 'రక్తేన కృకలాసస్య'—,,—16

౯. 'గురుదారాభిమర్శీ చ కృకలాసో భవే ద్ధ్రువమ్'-పరాశర స్మృతి. వ్యాఖ్య.

౧౦. 'ఒకరేం కాం [illegible] హామున । నొకతుండమున మర్త్య మెఱుఁగ కుండునటులకాఁ
కృకలాస [illegible] । ద్వొకధాయఁ జరించుచుండె నొకనగరమునన్.'భో.జ.8(98)

౧౧. 'మృకస్య [illegible] ప్రపంకరః కుమన్యకస్థ' హర్ష. III

(84) 'పాటచ్చర' 30

'పాటచ్చర ప్రభులకు జరగదే' 4(28) 'ఇట్లు పాటచ్చరులు పెచ్చు పెరిఁగి.' 7(15)
['పాటచ్చరులు = చోరులు'—టీక.]

౧. 'దళితసౌగంధికమణిప్రభాపటలపాటవపాటచ్చరచటులచంచూపుట...మరాళ...'

౨. 'వాటపాటచ్చరాః' కంసవధ. 5(15) [శ్రీరంగము. 1(88)

౩. 'శాణ్డిక—శాభిక—పాటచ్చర—విట—విదూషక.'—నీతి_చారసముద్దేశము.

౪. 'అయ మపరః పాటచ్చర ఇవ దృఢబద్ధో మన్దురాయాం శాఖామృగః' మృచ్ఛకటి.

౫. 'ఖలః పాటచ్చరీం వృత్తి మనసా నేఽపినోజ్ఝతి'-అమృతోదయం. 2(23)

౬. 'భవపథపథికోఽసి వాటపాటచ్చర మితిరోఽసి విలుణ్ఠ సంపదో మే
అహ మపి భవదన్తరం ప్రవిశ్య ధ్రువ మచిరేణ హరామి తే విభూతిమ్' 4(68)

౭. 'అనుభవతి యువతోర్వై భాగ్యవతోర్వై నితాన్తం కుసుమవలయవేళాసఙ్గఖేలాసుఖాని।
మమ తు మధుకరాణాం వాటపాటచ్చరాణాం సపది పతతి ధాటీ పుష్పవాటీనివేశే.'

౮. 'గ్రామే గ్రామే పటుకపటినో ఘట్టపాలా య ఏతే [సు. ర. భాం. వసంత. 118.
యేఽర ణ్యానీచగిరిచరా వాటపాటచ్చరా శ్చ—'చైతన్య. 6.

౧౦. 'పుంభావాన్త నితాన్తతాన్త వనితాకాన్త స్తనా న్తస్థలీ' పంచబా. విజ.

౧౧. 'ప్రాతర్న్రుత్తపుణ్డరీకపరిమళ్ప్రాణ్డిత్య పాటచ్చరీ
దృష్టి ర్యం ప్రతి జాయతే వరతనో ర్వక్త్రా స శక్రాధికః' రసతరంగిణి,

౧౨. 'హరిత్తురంగప్రభాఝాటపాటచ్చరోద్యన్మణికోటికోటీర' దశా. స్వ. 158 పు.

౧౩. 'పాటితకరిదంతద్యుతి। పాటచ్చరగండఫలకభాగంబులపైఁ' మను. 3(92)

౧౪. 'నిలుపారిజాతపాటచ్చర' పారిజా. 5(8)

౧౫. 'అరి। తాటంకవతీకపోలతలకరిమకరీ। పాటచ్చర'-శృం. నై. 1(43)

౧౬. 'ఏటికి వచ్చె మనోభవ। పాటచ్చరుఁ డైనధరణిపతి మాకడకున్'-వరాహ. 4(16)

౧౭. 'అనేన ఖలు పద్మినీ పరిమళాపిపాటచ్చరైః
సమీర శిశుకై శ్చిరా దనుమితో దినేశోదయః'-రసగం. 446 పు.

౧౮. 'పాటచ్చరలుణ్ఠితే వేశ్మని యామికజాగరణమ్' ఖండనఖండఖాద్యము. P 45.

౧౯. 'న హి సహస్రేణా ప్యస్థైః పాటచ్చరేభ్యో గృహం రక్ష్యతే.'
న్యాయవార్తికము. 1. 2. 2. వాచస్పతి మిశ్రుని టీక.

౨౦. 'వచ్చె మునిధైర్యధనపా। టచ్చర శూర్పణఖ విధువిడంబకళాదీ
వ్యచ్ఛతురవదన మదనశ। రోచ్ఛ్రయసంతప్త యై రఘూత్తముకడకున్.' రామాభ్యు.

౨౧. 'ఒక్కఁడీయడవిలోఁ బాటచ్చరశ్రేణిబాధకు నుల్లంబున నోడి.' కేయూరబాహు. 4(69)

౨౨. 'కోపాటోపము విప్పిగంతులు నిజాకంఠీభవచ్చాపల్యకే
ళాపాండిత్య మయారె నీకును నమస్కారంబు లంకాపురీ
పాపగ్రంథివిలాంగనాకుచతటీ పైశాపత ద్గ్రావహా బా
హాపాటచ్చర రామదాస తవ దాసోఽహా మ్మరున్నందనా.' మరున్నందనశతకము.

౨౩. 'హాటకగర్భవధూటీ। లాటన చలితాంఘ్రి నూపురారావశ్రీ
పాటచ్చరములు తేనియ। తేటలు మాకూచిమంచి తిమ్మయమాటల్.'
నీలాసుందరీపరిణయ (గ్రంథమందలిపీఠిక.)

౨౪. ఛా. 'య దయం రథ్యాదృష్టచరో హృదయ పాటచ్చరో జనః.' మన్మథనాటకమ్.

౨౫. ఛా. 'నిష్కృపహృదయ బ్రహ్మహేమహారకపాటచ్చర కిమితితూష్ణీం భూతో౽సి'
ధర్మవిజయ నాటకమ్.

౨౬. ఛా. 'రతిః—[ఆలేఖ్యమన్మథం ప్రతిసోపాలమ్భమ్]హృదయపాటచ్చర ననుగృహీతో౽సి.'
రతిమన్మథనాటకమ్.

౨౭. 'మహేన్ద్రః—...కథం వా జాయతే కన్యాపాటచ్చరాపశదః' —,,—

౨౮. 'ఏష దాస్యాఃపుత్రః కుసుమలతాపాటచ్చర స్తత్రభవత్యా వదన మభిలషతి మధుకరః'
ఛాయా. శకున్తల.

౨౯. 'ప్రళయజలధర నికర...నిర్గతపరుష పవిశస్త్ర విహతి విఘటిత కఠినకులగిరి కటక రటిత పటుమహిమపాటచ్చరాః... సేనాపటహ ఝాఙ్కారాః' వేమభూపాల. 2. P. 47

౩౦. 'వాన్త స్వేదపయః ప్రవాహకణికా సంతానపాటచ్చరాః ...సమీరపృథుకాః'-పంచబాణ.

(6) 'ఉంభిత' [ఉంభన'] ౫

'కుచకుంభోంభితఘుసృణ'-1(46), 'కుంభోంభనోద్భూతాంబుధ్వని'-2(55)

౧. 'జలకుమ్భముమ్భితరసం సపది సరస్యాః సమానయన్త్యాస్తే
తటకుఞ్జగూఢసురతంభగవా నేకో మనోభవో వేద'-భామినీ. 2(144)

౨. 'గాన్ధర్వేణ వ్యవిధ్య త్తత్తీన్ద్రో౽థ నరాశనః।
సర్వమర్మసు కాకుత్స్థ మౌమ్భత్ తీక్ష్ణైః శిలీముఖైః'-భట్టి. 17(88)

౩. 'ఇతి వివిధవచోభి స్తేజయిష్య న్సపత్నీ [=ఈసుగొల్పువాఁడై]
ర్గుణగణగరిమాణం పారిజాతస్య తస్య
అపరయువతి దూతీకర్ణకుమ్భోమ్భనీయం।
విదధ దభిదధే తాం భీష్మజాం బ్రహ్మసూనుః' పారిజా. చం. 2(8)

౪. 'అస్యాః పద్మపలాశపేశలదృశః శృఙ్గారవారాం భరైః
కామః కామ మురోజకుమ్భయుగళం స్వైరం చిరా దుమ్భతి'—,,—14

౫. 'సంభృతశక్తిభావనఁ ద్రిసంధ్యమునందును నాతరంగిణుల్
శంభుఁ ద్రివిష్టపేశ్వరునిఁ జంద్రకళాధరుఁ దీర్ఘ మార్చు వి
స్రంభముకం గరాంబురుహసంగతమంగళశాతకుంభకుం
భోంభిత గంధసారరసయోగసుగంధనవాంబుధారలన్'-కాశీ. 7(270)

(56) 'సామి' ౧౪

'సామికార్యత్వుపకర'-1(46), 'సామిరంజితమూర్తి'-4(189)

౧. తే. '[illegible] సత్తౌకకడ సామిసంఫుల్లమల్లి పాటలీచంపకోత్పలప్రాభివములు'-పారి. 8(46)

౨. 'అక్రాన్తకుక్షిసాతపూతరసనావిర్భూతభూరిస్తవా
ర్వహ్నబ్రహ్మముఖౌఘవిఘ్నితవచస్వర్గక్రియాకేళికా

పూర్వం గాధితనూజసామిఘటితా ముక్తా ను మన్దాకినీ
యత్ప్రాసాదదుకూలవల్లి రనిలాన్దోలై రఖేల ద్దివి' - నైష-2(102)

౩. 'సామిస్రస్తం ప్రవాళారుణమివ శిరసా బిభ్ర దుష్ణీషభేదం
కస్తూరీచిత్రితాఙ్కం దధ దళికతలం కారితశ్మశ్రురేఖః
కక్ష్యాబద్ధావలగ్నః కనకమయతులాకోటిరమ్యైకపాదో
నిద్రాభఙ్గారుణాక్షః ప్రలపతి కిమపి గ్రామణీః కాముకానామ్.' శృఙ్గారతిలకము.-2

౪. 'అయి మతిసుకుమారకౌమారమధ్యేన సామి ప్రమితఇవ మృగాఙ్కో లోభనీయోఽఙ్గకేన
విలసతి నయనాన్తం చారయన్ వ్రీడనమ్రే మదనశబలనేత్రే మల్లికాయా ముఖేన్దౌ.'-మల్లి-6
['సామిప్రమితో మృగాఙ్కః అర్ధచన్ద్రఇ వేత్యర్థః'-టీక]

౫. 'ముక్తమూలలఘు రుజ్ఝితపూర్వః । పశ్చిమే నభసి సంభృతసాన్ద్రః
సామి మజ్జతి రవౌ న విరేజే । ఖిన్న జిహ్మ ఇవ రశ్మిసమూహః'-భారవి.-9(5)

౬. 'అర్ధాలక్ష్యమనోహరోరుయుగళీచణ్డాతకాలమ్బనాత్
వక్షః కఞ్చుకకేన సామిపిహితవ్యక్తస్తనం బిభ్రతీ' రససదన. 218

౭. 'సామివికసితచంపకకోరకంబును'-పాం. రం. 3(179)

౮. 'జనవరసార్వభౌము నెద సామ్యనుబింబితమై చెలంతయుం
చినసుమదామకంబు గనఁ జేర్చి ముదంబు'-చంద్రికా. 5(133)
['సామ్యనుబింబితమై=అర్ధము ప్రతిఫలించినదై'-టీక]

౯. 'ఉరసినివసేద్రమాహరేశ్చే । ద్వపుషిచసామిగిరే స్సుతాపురారేః
అధిముఖమధిపాగిరాంచ ధాతుః । కథమివ తే శిశిరవ్యథాం సహేరన్' దివ్యసూ. 15(135)

౧౦. 'సామిఖండితసముక్తాఫలమదావళకుంభపాళికల' వరాహ. 5(38)

౧౧. 'కనుఁగొని గారవంబును మొగంబునుఁ, గేలుఁ, బురఃప్రసారమున్,
దనువును నమ్రభావమును, దంతమరీచుల సామినిర్గమం
బును, దనలోఁ గడల్కొనఁగ' - భార. విరా. 1(310)

౧౨. 'సామిసంఫుల్లమల్లీవల్లీమతల్లి కాకుడుంగంబుల'-వరాహ. 3(64)

౧౩. 'అభివీక్ష్య సామికృతమణ్డనం యతీః । కరరుద్ధనీవి గళదంశుకాస్స్త్రియః
దధిరేఽధిభిత్తి పటహప్రతిస్వనైః । స్ఫుటమట్టహాసమివ సౌధపఙ్క్తయః' మాఘ. 13(31)

౧౪. 'సా నిర్జనాయాం విహితా ప్రపాయాం । కాన్తా కుచాన్తం పరిదర్శయన్తీ
పాన్థస్య యూనః కురుతే కరేఽమ్భో । ధారాం ముఖే సామిదృగన్తరీతిమ్'
మందారమకరందచంపువు. 1(17)

౧౫. 'ధన్యేయం యత్కామినీ పాన్థయూనః। పీయూషాభై రమ్బుభిశ్శీతశీతైః
సప్రేమార్తైః సామినేత్రాన్తపాతైః । ప్రీతిం పుష్ణా త్యుచ్ఛలద్భ్రూవిలాసైః.'—,,—1(20)

౧౬. 'ఈషత్తరళితమస్తకం సామిదష్టాగ్రరసనమ్'-శ్రీనివాసచం. I-2(10-11)

౧౭. 'సామిప్రబుద్ధస్య కుశేశయస్య । కోశే ముఖన్యాసనిరుద్ధదృష్టిమ్
స్పృష్టుం ప్రయేతే కలహంసబాలం । నిశ్శబ్దముత్ఖాతపదం కాచిత్'-జానకీ. 18(49)

(58) 'సేవధి,' ౧౭.

'భావధ్వనిశ్యంగ్య సేవధిగాఁగ' 1(13), 'శరణాగత సేవధీ' 4(287)
'విధిగ్ర్హాశుయవిత్త సేవధికి' 6(99)

౧. క. 'ఏవంవిధవివిధగుణ । శ్రీవారిధికళలకులజన సేవధికి'_వసు. 1(85)

౨. 'ప్రేయా మిత్రం బన్ధుతా వా సమగ్రా । సర్వే కామాః సేవధి ర్జీవితం వా
స్త్రీణాం భర్తా ధర్మదారాశ్చ పుంసా।మిత్యన్యోన్యం వత్సయో ర్జాత మస్తు' మాలతీ.6(18)

౩. 'మదనజనకే పీతాతజ్కే_మహాగుణసేవధౌ పరమపురుషే నిత్యాసక్తాం శ్రుతిం కమలామిత
బత పశుపతౌ కూలోపేతే మనోభవదాహకే నిహితహృదయాం శైవా జల్ప న్త్యభాగ్య
హాతాఇవ.' విశ్వగు. 517

౪. 'నవాగ్నిద్వార_ధూమఖణ్డ_చ్ఛిన్న రావణమస్తకాః ।
వ్యాప్తి ప్తన_సుధాఖణ్డ_సేవధ్యబ్జ_రసగ్రహాః'_క. క. అ. ప్రకీర్ణ_సంఖ్యా. 9

౫. 'అన్తర్హ్రతధ్వాన్తనితద్యుతీని । కృత్తాని లఙ్కాధిపతే శ్శిరాంసి
నవాపి లక్ష్మీ మ్మణి భాసురాణాం । దధు ర్నవానా మపి సేవధీనామ్.'—,,—27

౬. 'ఈదృగ్విధగుణమణిగణ । సోదధికిని మథితగర్విత్రోర్వీధవసే
నోదధికి భువనవినుతా । పాదదయాంబుధికి సాధుజనసేవధికిన్.' జైమి. భార. 1(47)

౭. 'ఏవంవిధవసుధాసం । భావితబహుకాకతాతిభాగీరథికిన్
గ్లావధికశిశిరనిజప్రీ । తావధికార్పణ్యబుధమహాసేవధికిన్.'—వరలయాశ్వ. 1(61)

౮. 'అఖిలగుణగణసేవధు లగు । ధవళాక్షులు కీడు దలఁచి దారాదరణ
వ్యవహృతికి మాఱు మెంగ మిడి । యవ్వఁగా దని కొన్నిమాటలాడితినతనిన్.'
పాం. రం. 5(208)

౯. 'స యామునేయేన సమం మహాత్మా । సమాసద ద్రఙ్గపురీం గరీయః
తం సేవధిం వో జగదేకకన్దం । రఙ్గేన ముద్దామ దయామ్బురాశిమ్.' దివ్యసూ. 16(79)

౧౦. 'శ్రీభవసదావిబుధసేవధిసుధాధవళశీలనిధిశోభితయశః శ్రీ.' ముకుందవిలాసము.

౧౧. 'హారిద్రృగ్బంధురా, హారయుక్కంధరా, నీరజాతేక్షణా, నిత్యసత్యక్షణా,
ధీర సానందితా, దివ్యరాడ్వందితా, భూరివిద్యానిధీ, భూమిజా సేవధీ.' కృ. వి. 1(65)

౧౨. 'దేవకీ వసుదేవసేవధి....కృష్ణుఁడు.' పాం. రం. 3(177)

౧౩. 'దృష్టో ద్రష్టవ్యః సేవధిః.' శ్రీనివాసచం. 2.

౧౪. 'నిర్వాణదారిద్ర్యనిర్విణ్ణుఁ డగువాని।ముంగటిసేవధి రంగశాయి.'_క.క. ర.[పీఠిక 91

౧౫. 'ఏతాదృశగుణగణమణి । వ్రాతాంబుధికిం బ్రపన్నపరసేవధికిన్.'—
[అచలాత్మజాపరిణయము. Tel. mss. Vol, II P. 424

౧౬. 'శ్రీ రామపాదాబ్జసేవధినిరవధి.' శేషకుఁడు, అముక్త. mss. Vol II P 495

౧౭. 'సేవకసేవధికి [illegible]తాపథికిన్' _ ఉ. రా. శంకంటి.

(28) 'ఘుసృణ' ౪౩

'ఘుసృ[illegible]' 1(46), 'ఘుటిమినఘుసృణములు' 5(148)

౧. '[illegible] । ఘుసృణకీసులయశం చేతిక[illegible]ఘ్ఘ

బంధుజీవజపారాగ బాంధవంబు । అన్నగంబున జరతారుజాళకములుం' మను. 8(11)

౨. 'ప్రసృతివిలోచనాకుసుమకాంత, దిశాలలనా
ఘుసృణ బటీరలేపకృతి గోవిద జాహ్నుతటీ.'—పారి. 1(140)

౩. 'కేళివిలోల బాలికాకుచ లికుచఘుసృణ పంకకషాయి తాంధఃపూరంబులగు
కాసారంబులవలనను.'—శృం. నై. 2(87)

౪. 'సంధ్యా । ఘుసృణసమాలంభకర్మకుతుకారంభ
వ్యసనసముజ్జృంభిత యగు । దిస.'—,,—4(37)

౫. 'ఘుసృణ సుమనఃశ్రేణిశోణం బగుపాదుపుసంజ.'—,,—8(14)

౬. 'పరిరంభలగ్నగిరిజా । సురుచిరకుచఘుసృణపట్టసూత్రాంకముతోఁ
దరళాక్షి, వీఁడు చంద్రా । భరణునటుల బ్రహ్మసూత్రపదవి భజించెన్.' 5(25)

౭. 'సుదతీజనమజ్జనార్పితై ర్ఘుసృణై ర్యత్ర కషాయితాశయా.'—నైష. 2(77)

౮. 'భర్త్రా । ఘుసృణేన సాయం దిశః సమాలమ్భనకౌతుకిన్యాః.'—,,—8(80)

౯. 'ఘుసృణసుమనఃశ్రేణిశ్రీణాం...భాసాం పత్యుః.'—,,—19(88)

౧౦. 'తాం విధాయ కతిచి ద్దినాని స । ప్రేయసీఘుసృణపఙ్కిలాం నదీం
చోళసమ్ముఖ మగాహ తాహవ । ప్రాప్తి దుర్లలితబాహు రాగ్రహాత్.'—
విక్రమాంకదేవ. 5(18)

౧౧. 'స్నానకేవ ఘుసృణారుణభాసాం । స్పర్శనాదివ నరేన్ద్రవధూనామ్
ప్రాప రశ్మి పటలీ దినభర్తుః । పాటలత్వ మథ సంఘటమానా.'—,,—10(1)

౧౨. 'త్రినయనచూడారత్నం । మిత్రంసిన్ధోః కుముద్వతీదయితః
అయ ముదయతి ఘుసృణారుణ । రమణీవదనోపమ శ్చన్ద్రః.'—సు. ర. భా.

౧౩. 'అమృతప్లవతలేశస్యన్దినీమౌలి కేయం స్తనఘుసృణవిమర్దైః పాటలా పక్ష్మలాక్ష్యాః
మదనదహనదగ్ధం జీవయ త్యఙ్గ మఙ్గం కుముద ముదయరక్తా కౌముదీ వార్కతప్తమ్.'—
మల్లికా. 1.

౧౪. 'వైరివధూస్తనాద్రి ఘుసృణా లేపారుణాస్తాచలః.'—పారి. చం. 1(10)

౧౫. 'ప్రవాళికే, సేచయ ఘుసృణరసేన ప్రవాళకాననమ్.'—వాసవదత్త.

౧౬. 'నవసరస ఘుసృణ మలయజాభిషిక్తప్రదేశంబును.'—శ్రీరం. 14.

౧౭. 'అయం మృదుమృణాలినీవనవిలాసవైహాసికః
త్విషాం విటపతే పతిః సపది దృశ్యమానా నిజాః
స్తనా పులకయన్తి చోత్పలదృశాం ప్రియోరస్థలీ
విపర్యసితవృత్తయో ఘుసృణపఙ్కపత్త్రాఙ్కురాః.' మురారి. 4(4)

౧౮. 'శోణస్నిగ్ధాఙ్గులిదళకులం మాద్యదాభీరరామా
వక్షోజానాం ఘుసృణరచనాభఙ్గరిఙ్గత్పరాగమ్
చిన్తాధ్వీకం నఖమణిమహః పుఞ్జకిఞ్జల్కమాలం
జఙ్ఘానాళం చరణకమలం పాతునః పూతనారేః.' చైతన్య. 6.

౧౯. 'ఘుసృణప్రసూనరసమునఁ । బసపుంజార్ణమునఁ జంద్రపాంసులముక్తా

విసరములు సుర లొనర్చిరి । పసగా శంఖాబ్జముఖ్యబహుచిత్రంబుల్.' భీమే. 5(28)

౨౦. 'కచిదఙ్గనా ఘుసృణ కపిశం... సరయూజలమ్.' సత్యహరిశ్చంద్ర. 1(9)

౨౧. 'మదవమ్భీవమ్భవచవమ్భసంభావనీయ రమ్భారూపరీరమ్భసంభారఘుసృణ హారిణ మద ఘన సార ప్రభృతి సురభిద్రవ్య సంపాదన చటుల భుజఙ్గపుఙ్గవసఙ్గతశృఙ్గాటకోత్సఙ్గ హృదయఙ్గమాయాః శ్రీరఙ్గనగర్యాః' పంచబాణ.

౨౨. 'స్ఫుటీచక్రే వీటీరసఘుసృణపాటీరభరితా
పటీ చేటీనీతా సురతపటిమానం సుతను తే.'—,,—

౨౩. 'అగురు ఘుసృణ పంకవ్యాప్త గంగాంబు గంధ
స్థగితదిగవకాశా దానవిద్యా నిధీశా.'—హరవిలా. 5(60)

౨౪. 'మసృణ ఘుసృణపఙ్కా భ్యఙ్గచఞ్చచ్చలాక్షీ
కుచకలశవిధానోద్దామకాసున్భకాన్తిః.' కా. క. ఐ. 156 పు.

౨౫. 'ఘుసృణాలేప మొనర్చి ధూప మిడి మ్రుగ్గుల్ వెట్టిరో నాఁ గరం
బెసఁగెన్ సంజయు నిర్లుఁ దారకలు భూయిష్ఠ ప్రకారంబునన్.' వసు. 6(4)

౨౬. 'ఘుసృణకుసుమమాలాకోటి పాటల్యలీలన్ - గిసలయముల దాయన్ గీరచంచూపుటశ్రీ
విసృమరసృమరోర్ణావిభ్రమప్రౌఢి మింటన్ బిసరుహహితుదీప్తుల్ పింగళత్వంబు నొందెన్.'
[కాళ. 4(116)

౨౭. 'ఈక్షోణి న్నినుఁ బోలుసత్కవులు లే రీ నాఁటికాలంబునన్
దాక్షారామచళుక్యభీమవరగంధర్వాప్సరోభామినీ
వక్షోజద్వయగంధసారఘుసృణద్వైరాజ్యభారంబు న
ధ్యక్షించుం గవిసార్వభౌమ, భవదీయప్రౌఢసాహిత్యముల్.'—,,—1(14)

౨౮. 'పటీరఘుసృణాగురుసౌరభలక్ష్మితోఁ బిసాళించుచు.'—,,—2(114)

౨౯. 'ప్రాచినొసలి । ఘుసృణలీలాలలామంబు బిసరుహాప్త
కేళిసారథి యొఱ్ఱనై తీఁడిరించె.'—,,—8(284)

౩౦. 'కుబ్జచేఁ గలపంబుగొనకున్న నిందిరా । కుచకుంభ ఘుసృణంబుకొదవెతనకు.'—
దశా. కృ. 827(12)

౩౧. 'ప్రత్యగ్రఘటిత ఘనతరఘుసృణ పఙ్కపటలపాటలే వక్షఃకవాటే'—గద్య. 68(18)

౩౨. 'ఘనతరఘుసృణ ఘనసారమృగమద పటవాసకుసుమ సౌరభమనోహారిణి మహతి మణ్డపే.'
—,,—112(15)

౩౩. 'సుకుమారతయాஉన యాశ్రయ ! ఘుసృణం మౌక్తికమణ్డనాని చ
రవిధామ సహిష్యతే కథం । భవతీ స్వేదలవాం శ్చ పావనే.'— బా. భా. సభా. 5(88)

౩౪. 'ప్రాగ్దిగాలిప్తఘుసృణాంగరాగ మనఁగ మెఱసె నరుణోదయపుదీప్తి.' - ప్రభా. ప్ర. 5(58)

౩౫. 'ఘనఘుసృణరసారుణితవాభికహరకాన్తి ష్వవతరత్సు కర్ణికారప్రసూనేషు.' యా. తి.

౩౬. 'హైర్నీతాః సౌధమధ్యే ఘనఘుసృణరసాలిప్తగాత్రైః ప్రకామం
కాన్తావక్షోజ[illegible]నవిజయిభుజై ర్దీర్ఘయామా స్త్రియామాః
విధ్యాతానఙ్గ[illegible]ప్రసుతధనికాపాణ్డవః పీణ్డ కేహ
[illegible] తవ నృప రిపవః శర్వరీం సర్వశేషు.'—యా. తి. 8(488)

౩౭. 'ఘనఘుసృణసరాగద్విగుణరమణీమనసి.'—య. తి. 3(480-481)
౩౮. 'పథి శ్రాన్తసీమన్తినీఘనఘర్మజలగళద్ఘుసృణరసప్రసాధితసంమార్జనాః.' య. తి.
౩౯. 'పూర్వం సరసకరజరేఖాకృతి రధరరుచి స్తతోఽరవి
స్తదను చ ఘుసృణపిణ్డద్యుతి రబ్జచయచ్ఛవి స్తతః
పునరయమరుణరత్నముకురశ్రీ రుదయతి రాగనిర్భరైః
పర్యక్ కలభిబన్ధూకమయీ మివ సృష్టిమంశుభిః.'—య. తి. 3(17)
౪౦. 'సిన్ధూరైరపి శఙ్కితం చ ఘుసృణైః ప్రస్తం చ కాశ్మీరజైః.'—శ్రీనివాస. 3(8)
౪౧. 'నవసరసఘుసృణమలయజాభిషిక్తప్రదేశంబును.'—శ్రీరంగ. 1(14)
౪౨. 'అర్ధోదితార్కమిషతో దివసశ్చకార ప్రాచ్యా ముఖే ఘుసృణపఙ్కలలాటికాం యత్
తే సాధునాభినవదీధితికైతవేన క్రోధాది వాపురవరాః కకుభోఽరుణత్వమ్.'—
౪౩. 'ప్రతిదిన ముపాయనీకృత గజతురగకనకమణి [హమ్మీరమదమర్దన. III—5
ఘుసృణకస్తూరికాహారిణ చన్ద్రికాన్తచమరవాలేన.'—వేమ. 4(పు. 150)

(57) 'సృణి' ౨౫.

'దనుజకరిసృణికిన్.' 1(47)
౧. '...రమ్యా పలాశావలీ
ఏతస్యాం హరిణారిపాణిజసృణిశ్రేణిశ్రియః కోరకా
గోపాయన్తి తపోవనం వనకరిక్రీడాకరాకర్షణాత్.'—మురారి. 2(27)
౨. 'దైత్యభర్తు రుదరాన్ధనివిష్టాం । శక్రసంపదమి వోద్ధరత స్తే ।
పాతు పాణిసృణిపఞ్చక మస్మాన్ । ఛిన్నరజ్జునిభలగ్నతదన్త్రమ్'. నైష. 21(58)
౩. 'నిష్ఠురసృణిపాతభేదిగజ.' దశకుమార. 4(112)
౪. 'పోతో దుస్తరవారిరాశితరణే, దీపోఽన్ధకారాగమే ।
నిర్వాతేవ్యజనం, మదాన్ధకరిణో దర్పోపశాన్త్యై సృణిః.' హితోపదేశ. సు. 117.
౫. 'ధార్త్యవదరికరిసృణికిన్ । మూర్త్యంబాగర్భశుక్తిముక్తామణికిన్.' విజయ. 1(63)
౬. 'ఉత్ప్లుత్యారువ్యా కుమ్భం దళయతి సృణినా.' కంస. 6(12)
౭. 'కాంతాంబాతనయమణికి ఖలగజసృణికిన్.'...రంగరాయ 1(55)
౮. 'ధనుర్బాణాన్ పాశం సృణి మపి దధానా కరతలైః
పురస్తా దాస్తాం నః పురమథితు రాహోపురుషికా.'—సౌందర్య. 7
౯. 'వీరారివారవారణ । వారణసృణికిన్ గవీంద్రవర్ణితవిద్యా
పారగతాదిమఫణికిన్ । నారాయణధరణియువతినాయకమణికిన్.' వవ. 1(65)
౧౦. 'మహోజినట । ద్దితిజసామజావళిసృణికిన్.'-కృష్ణ. వి. 1(37)
౧౧. 'దివిజారిసామజసృణీ.' పెద్దాడ. శకుంతల. 3(300)
౧౨. 'కుటిలాఖిలదనుజగజ । స్ఫుటసకలాసృణికి దేవచూడామణికిన్.' నిరంకు. 1(25)
౧౩. 'తంత్రవిదగ్రణీవికటదంతిభిదాసృణిసూక్తిధోరణీ.' తా. శ. వి. 5(168)
౧౪. 'శతకోరగబద్ధమహా । జఠరవినాయకపినాకిసుంభివజగతీ
శతకార్యవిఘ్నకారక । కుఠారసృణిపాశటంకగుంభితహస్తా.'-వరాహ 6(67)

౧౫. 'అరతిమగ్న మవమత్య సృణిం శితాగ్రాంకుశః పలాయత జవేన కృతార్థవాతః.'

౧౬. 'మదనకృతో భవతి సృణి । ర్భజన్తి తడితాగ్రశాఖాబాణత్వమ్ [మాఘ. 5(5)
పీడతి కరేణువర్గః । ప్రతిగజ మభిహాన్తు మత్ర సంవృత్తే.' ఉ. తి. 8(806)

౧౭. 'ఘృణిదినమణి, గుణి, యాదిమ । ఫణి ధరణీధరణపరణి, ప్రతిభటగజతా
సృణి, వితరణచింతా । మణిఁ దిరుమలభూమిపాలమణి వినుతింపన్.'- రామాభ్యు. 1(66)

౧౮. 'సృణికోణతః శిరసి హస్తిపకః । ప్రహరన్ పుర శ్చటులతో త్రికతమ్
అపథం నివాయ సమదం ద్విరదం । పరుషోదితేన పరిధావ్య జనాన్.'అచ్యుతరాయ. 5(15)

౧౯. 'గాన్ధారగన్ధసిన్ధురసృణిః.'—వేమభూపాల. 1(16పుట—పంక్తి 2 అడుగున.)

౨౦. 'సృణిర్దుర్దరిపుద్విరదానామ్.'—,,—ఠి పు (పు. 120)

౨౧. 'కచకలశకాన్తిచోరాణికుఞ్జరకుమ్భస్థలాని సృణిముఖతాడనేన దణ్డయన్తే.' —,,—146)

౨౨. 'మహతాం చ ఉపరినిపత న్నణు రపి సృణిరివ కరిణాం క్లేశః కదర్థనా యాలమ్.'- హర్ష .1.

౨౩. 'గమ్భీరవేదినః సృణి మగణయతః...ద్విరదస్య.' రఘువంశవ్యాఖ్య.

౨౪. 'పాతకసంఘాతనాగపటుతరసృణికిన్.' అంబరీషచరిత్రము.

౨౫. 'ముద్గరశరపాశకుంతసృణికార్ముకహస్తులు—రుక్మా. 1(10)

(15) 'కాశ్మీర' 3ఆ

"కెంపెక్కుదివిఁ గాశ్మీరతరాన్.' 4(119)

['కాశ్మీరత = కాశ్మీరదేశత్వము'—టీక.]

ఈపదము దేశవాచకముగా నప్రయుక్తమని యుపోద్ఘాతకుల యభిప్రాయమో కుంకుమవాచకముగాననియో సందేహము గలదు. రెండవయర్థమునకు ప్రయోగములు ఎన్నియేనియుం గలవు. గ్రంథవిస్తరభయంబుచేత వానిని మాని, దేశవాచకత్వమే వ్యాఖ్యాతగతమై యుండుటం బట్టి ముఖ్యముగా దేశవాచక ప్రయోగములనే ఈక్రిందఁ జూపుచున్నాఁడ. కుంకుమవాచకము అను సంశయము ఒక కొన్నిటిని ఉదాహరించితిని.

౧. 'అలంకృతిక్రై కాశ్మీరపంక మిడి.'—6(118)

౨. 'కాశ్మీరేషు ప్రవరపుర మిత్యస్తి ముఖ్యం పురాణామ్.'—విక్రమాంక. 18(1)

౩. 'కాశ్మీరేభ్యో వినిర్యాస్తం రాజ్యే కలశభూపతేః
విద్యాపతిం యం కర్ణాట శ్చక్రే పర్మాడి భూపతిః.' రాజతరం. 7(936)

౪. 'కాశ్మీరైరహితే' నైష. 16(130) [కాశ్మీరదేశీయైః.'—టీక.]

౫. 'కాశ్మీరనృపసభా కమలహేళి.'—శృం. నై. 1(16)

౬. 'కాశ్మీరమునకు నే కల్యాణనిధికీర్తి వారంబు మహనీయవజ్రపేటి.' చంద్రి. 1(47)
['కాశ్మీరమునకున్ = కాశ్మీరదేశము నెడు కుంకుమమునకు.'—టీక.]

౭. 'దేవ కాశ్మీరదేశే మహాద్రవ్యసంపన్నః కశ్చి ద్వణి గస్తి.'—విక్ర. 8-వ కథ.

౮. 'కాశ్మీరదేశే విపులం తటాకం । వణిక్కృతం పూరయితుం జలేన
బలిం ప్ర[illegible]ర్క్రై । శిరోమ వా జేతి నిగద్య తేఽద్య.'—,,—

౯. 'తపస్వీ [illegible] స్తోత్రై కాశ్మీరలిఙ్గ మేకం దత్త్వాబభాణ'

౧౦. 'ఏతా[illegible]ఙ్గం చిత్తకాని చిత్తాయుతేన తదానీ,
తస్మా[illegible]యాతిత్ ఇతి.—,,—14 వ కథ.

౧౧. 'అలికే కథకా మృదు ర్ద్రఢతరం తారుణ్యముద్యాఙ్గనాః
కాశ్మీరాగురులిప్తపీవరకుచాః కామం కరర్జీద్విశః'—కోలంబ.

౧౨. 'కర్ణాటకాశ్మీరకాంభోజగాంధార.'—కృష్ణ. వి. 1(20)

౧౩. 'వికాన్యాం మేరుకనష్టరాజ్య పశుపాలకీరకాశ్మీరాః'—బృ. సం. 49

౧౪. 'ఏకభోగంబు గాఁగ నేలేడు గరుసు । కడలివీమంబు గౌతమి గంగ యవధి
కప్పురపుఁగ్రోవి కాశ్మీరఖండ మవధి।యేలె విశ్వకుటుంబి భీమేశ్వరుండు.'—భీమేశ్వర. 5(88)

౧౫. 'ద్రవిడగాంధారకాశ్మీరధరణిపతుల.'—హంసవిం. 1(84).

౧౬. 'శూరసేనోత్కళ మరు కాశ్మీర బర్బ
ర కరహాటాదిదేశముల్ ప్రబలి తిరిగి.'—ప్ర. రా. వేం. 765.

౧౭. 'తతః కాశ్మీరదేశాన్ స్తుచుకుద్దనామాశవి రాగత్య ప్రాహ.'—భోజప్ర.

౧౮. 'అన్యదా కాశ్మీరదేవా త్కోఽపికాపీనావశేషః కవి రాగత్య ప్రాహ.'—,,—

౧౯. 'కేకయుకసాలికాశ్మీరకేరళములు' ఉత్తరహరివంశ. 5(138)

౨౦. 'కాశ్మీరంబునయందుఁ గుంకుమం బనునది దేశాపేక్షంబు.'—కాశీ. 2(143)

(10) 'కరండ' 76

'వీటీ కరండమున.' 2(88) 'ద్రుహిణాండకరండక.' 5(159)

౧. 'కుకుర కాశ కురు కరూశ కోస లాంధ్ర సింధు బా
హ్లిక శకాంగ వంగ సింహళేశ కన్యకామణీ
ప్రకరపాణిఘటితరత్నపాదుకా కలాచికా
ముకురవీటికా కరండ ముఖ్యరాజలాంఛనా.'—మను. 1(88)

౨. 'అజాండకరండంబు వెండిజలపూఁత గావించిన తెఱంగు నంగీకరించె.'—పారిజా. 2(52)

౩. 'ద్రుహిణాండ కరండంబునకు వెండిజలపోసనంబు దారింబ్రకాశించె.'—చంద్రికా. 4(107)

౪. 'కళఙ్కః కస్తూరీ రజనికరబిమ్బం జలమయం। కలాభిః కర్పూరై ర్మరకతకరణ్డం నిబిడితమ్।
అతస్త్వద్భోగేన ప్రతిదినమిదంరిక్తకుహరం।విధి ర్భూయోభూయో నిబిడయతినూనంతవకృతే॥'
సౌందర్యలహరి. 94

౫. 'అతఁడు మాలాలవాలగహ్వరకండ । కుండలీస్థాన గోకర్ణకలకలాప
తత్త్వదర్పకవర్ణాధిదైవతదళ । నిర్ణయం బెంత యంతయు నిజము గాంచి'.- పాం.రం. 2(8)

౬. 'భగ్నాశస్య కరణ్డపిణ్డితతనో ర్మ్లానేన్ద్రియస్య క్షుధా
కృత్వాఖు ర్వివరం స్వయం నిపతితో నక్తం ముఖే భోగినః
తృప్త స్తత్పిశితేన సత్వర మసౌ తేనైవ యాతః పథా
స్వస్థా స్తిష్ఠత దైవమేవహి పరం వృద్ధౌక్షయే కారణమ్.'—భర్తృ. సు.

౭. 'కాలిరి మూషకంబు వివరం బొనరించి కరండబద్ధమై
తిత్తిలి చిక్కి యాఁకఁ జెడి తెద్దయు దప్పినపాముపాలి సం
పాతము చెంద: దానిఁ దిని పాము తొలంగు బిలంబుత్రోవనే,
చేతకి హానివృద్ధులకు నెక్కుడిదైవమె కారణంబగుఁ.'

౮. 'ఏష రత్నకరణ్డకో నామ వామనకః.'—విద్ధసాల. అం. 1.

౯. 'ఏ షాపి తామ్బూలకరణ్డవాహినీ నాగవల్లీ.'—,,—

౧౦. 'గఙ్గాతీర...సంవిష్టాః...కరణ్డోజ్జ్వలాః...హరన్తి
ధనినాం చిత్తాన్యహో దామ్భికాః'—ప్ర. చంద్రో. 2(5)

౧౧. 'వీజన చామర వీటీకరండాది। కములు దిక్పతిసతీగణముదాల్చ.' పారిజా. 3(24)

౧౨. 'తరంగితమణి భృంగారక వీటికాకరండ.'—,,—(41)

౧౩. 'కనకమయకరణ్డగర్భలీనం। కరజముఖై ర్మృగనాభి మాదదానా
కరధృతముకురా కపోలబిమ్బే। కలయతి కాచన చారుపత్త్రవల్లీమ్.' శృం. తిలకము. 97 ప.

౧౪. 'రుద్రవీణ మేల్కట్లుభాగముల కరండంబు.' హంసవింశతి. 5.

౧౫. 'బహుకళాకర్పూరభానికరండంబు...మధుర.'—కేయూర. 1(16)

౧౬. 'ఇక్కరండనిగ్రహం బె ట్లుడిపెదవు.'—,,—4(108)

౧౭. 'అని నియమించి దానిశర మంజక యొక్క, కరండనిగ్రహంబనువుగఁ జేసి.' (110)

౧౮. 'క్షీరపూరితఘటము కర్పూరయుతకరండ ముద్యదిందుద్యుతిరమ్య మైన
కైరవాకర మనఁగ జగంబు మెఱయ భోజవిభు నిత్యకీర్తి విస్ఫూర్తిఁ జేసి.'-భోజరా. 7(246)

౧౯. 'క్రేవలను దశావతారములు వ్రాసినబిల్వకరండమందు రం
జిలు తిరుచూర్ణ మార్ద్రముగఁ జేసి శలాకను రేఖ దీర్చుచున్.' మల్ల. విప్ర. 2(28)

౨౦. 'విమత ధరణిపాల బాలికాకరధృత...కర్పూర పేటీ వీటికా కరండుండును.' 1(15)

౨౧. 'తిరుమజ్జనంపు బిందెలలోన శోధించి పుష్పకరండకంబులను నెమకి.' 5(6)

౨౨. 'కర్పూర కస్తూరికా పరిమళ కరండంబు అంటి.'—కేయూరబాహు. 4(198)

౨౩. కప్పురపుఁ గరండముం దెఱచిపుచ్చు వెలుంగున.' కావ్యాలంకారచూడామణి. 5(72)

౨౪. 'మహితభవదీయసత్కీర్తి...కమలజాండకరండంబు గడచి వెడలె.'—నరస. 5(101)

౨౫. 'పొలఁతి, యాతని కర్ణపుట కరండముల నీవాచామృతంబు దైవాఱఁ గాక.'—
జక్కనవిక్ర. 7(58)

౨౬. 'కర్పూర కరండమునకు నేర్పునఁ బ్రాణంబు లొసఁగి.'—,,—(8)

౨౭. 'ఘనసార కరండమునకు। ఘనసారస్వరము నిచ్చి కథ చెప్పింపన్.'—,,—(173)

౨౮. 'కాచి ద్బాలా రమణవసతిం ప్రేషయన్తీ కరణ్డం
దాసీహస్తా త్సభయ మలిఖ ద్వ్యాళ మ స్యోపరిష్టాత్
గౌరీకాన్తం పవనతనయం చమ్పకం చాత్ర భావం
పృచ్ఛత్యార్యో నిపుణతిలకో మల్లినాథః కవీన్ద్రః'-భోజప్ర.

౨౯. 'కీర్తికర్పూరకరణ్డీకృత' ఉన్మత్తరాఘవము.

౩౦. 'దుర్గాద్రివ్యాం యన్మహద్భి ర్నరవరవృషభైః సర్వమాయాకరణ్డం
స్త్రీయన్త్రం కేన లోకే విష మమృతమయం ధర్మనాశాయ సృష్టమ్.' పంచ. మిత్రభేద.(201)

౩౧. 'ఆశీవిషోపేతరత్న కరణ్డకప్రాభృతేన చ కరవాలకరాళం జఘాన.'
నీతివాక్యామృతము-దూతసముద్దేశము.

౩౨. 'ఏతాం లోమకరణ్డికా మవినయ ప్యాకాలధూతాం ఖలామ్' మృచ్ఛకటి8(36)

౩౩. 'బిల్వవృక్షోద్భవైః కాష్ఠైః కరణ్డం కారయే ద్బుధః' - సిద్ధనాగార్జున-వ్యాధిజననము.
౩౪. 'రామాభిరామ హేమదామకలితహారినీలమణికరండం బై.' శ్రీరంగమ.1(144)
౩౫. 'చామీకరముకురవీటికాకరండబిరుదధ్వజంబులు.' ప్ర. వేం. వి. వి. 605.
౩౬. 'ధత్తే రత్నకరణ్డమణ్డితకరా సంవేష్ట్యవీటీం సఖీ.' పంచబాణ. 1
౩౭. 'కనకలేఖాయాః కరణ్డవాహినీ.'—,,—
౩౮. 'అయి కరణ్డవాహినికే కోఽయం కథయ'—,,—
౩౯. 'కనిష్ఠికావివరనిహితరత్నకరణ్డకేన'—,,—
౪౦. 'అయికరణ్డవాహిని,కిం వదసి?'—,,—
౪౧. 'కులక్రమాగతం చామీకరకరణ్డనిక్షిప్తం మరకతలిఙ్గం విక్రీయ.' మదనవిజయభాణము.
౪౨. 'సరంబులు కర్పూరకరండముల్ పరిమళంబుల్.'-మల్ల. విప్ర. 4(4)
౪౩. 'కాపీనకాటికాకరండంబులను.' కాశీ. 2(86)
౪౪. 'తాంబూలకరండంబులపొంకంబును' 5(275)
౪౫. 'బ్రహ్మాండకరండోపరి' దశావ. వామన.
౪౬. 'అధరాధూళిపాళిచే నబ్జజాండ భాండము వహించె భూతి కరండలీల.' వరాహ. 3(32)
౪౭. 'కనకకరండభరితమకరందంబుల' ఉ. హ. 5(130)
౪౮. 'కంజభవాండకరండఖండమ్ముం। గోరఁగ బట్టి యీభువనకోటి గుటుక్కన మ్రింగిపుత్తునో.'
కవికర్ణ. 2(140)
౪౯. 'హంసరూపధూపకరండంబువలన.' చంద్రికా. 1(123)
౫౦. 'అంతరంగకరండాఖండరోషపారదోల్బణీ'—,,—3(105)
౫౧. 'అన్తర్గతతామ్బూలదళవీటికాశ్యామాయమానచామీకరణ్డమ్' గద్య. చిం. 4(74పు.)
౫౨. 'పాణితలప్రణయి తపనీయకరణ్డకగతే'—,,—(77పు.)
౫౩. 'కరగృహీతజామ్బూనదతామ్బూలకరణ్డాదర్శ—,,—6(104పు.) [చం. అం. 1
౫౪. 'లీనుం డయ్యె జగత్కరండకనిచోళీభావముం దాల్చుబోధానందైకమయుండు.' ప్రబోధ.
౫౫. 'దీపితతారమౌక్తికతతిఁ గగనాపణవాటిఁ బాపి కా
లాపణికుండు వేగ విపులాచ్ఛకరండమునందు నించి' హరి. నలో. 4(24)
౫౬. 'భయార్తవప్రాయితబాహుదణ్డః । సర్వాస్త్రవిద్యోపనిషత్కరణ్డః ।
లీలాపరాభూతసుపర్వరాజః । శ్లాఘ్య స్తతోఽరాజత వప్రరాజః' హమ్మీర. 1(72)
౫౭. 'తామ్బూలకరణ్డవాహినీ సతతప్రత్యాసన్నామకరికానామ' కాదంబరి. 127పు.
౫౮. 'గోరోచనాలిఖితభూర్జపత్రగర్భాఁ మన్త్రకరణ్డ కానువాహ' 135(4)
౫౯. 'పుష్పవనలతావినిర్మితబృహత్కుసుమకరణ్డకేన' 426(1)
౬౦. 'యశఃపూరకర్పూరపూరితబ్రహ్మాణ్డకరణ్డేన సమరచణ్డేన' ప్రా. లే. మా. 2(138)
౬౧. 'యః స్యాతినిర్మలతరేణ పరీత మేతత్ । బ్రహ్మాణ్డ మాశు యశసా నితరాం విభాతి
ధూమాబ్జధౌతకలధౌతకరణ్డభాణ్డ। మధ్యప్రవిష్టమివ విష్టపవల్లభస్య'. 3(31)
౬౨. భా. 'సోఽపి త్వయా ప్రేషిత ఆభరణకరణ్డకః అమ్బాయాః కపటకల్యాః పార్శ్వ
సంప్రేక్షిత.' హాస్యచూడామణి. 2(184)
౬౩. 'కదాచి దుద్ఘాటితసరస్వతీరహస్యముద్రాకరణ్డేషు మహాకవికావ్యకథాకాణ్డేషు'
య తి. 3(269—270)

౨౪. 'మణికరణ్డకవిన్యస్తకప్రుషా కృత్రిమే నాళికమివమధ్రేణ ధిమణోదుర్ధరం—జఘాన—'

౨౫. 'కనకకరండభరితమకరతంబుల'—ఉ. హ. 5(186) [యు. తి. పు550 (17)

౨౬. 'అమ్బరకరణ్డకాఖ్యవిభ్రమప్రవృత్తానామ్' శృంగారసర్వస్వభాణము.

౨౭. 'ఏకం కరణ్డక ముదస్యతి దక్షిణేన'—,,—

౨౮. 'ఏషా రత్నకరణ్డయుగ్మ మపరి ప్రక్షిప్య'—,,—

౨౯. 'సంగృహ్ణాతి సముత్క్షిప త్యపి మణిప్రాయం కరణ్డ ద్వయమ్'—,,—

౩౦. 'ఉపాయనీకృత దధిగుడఖణ్డకుసుమకరణ్డైః' హర్ష.

౩౧. 'దీపభాజన భ్రమరకరణ్డక ప్రభృత్యనేకోపకరణయుక్తో'-దశకు.

౩౨. 'హేమకరణ్డకా చ్చ వాసతామ్బూలవీటికామ్...ఉపయుజ్య' దశకుమార-అపహార.

౩౩. 'నిఖిలకవికులాభినన్ద్యమానౌదార్యధైర్యాదిజనితయశఃపూర కర్పూరపూరిత బ్రహ్మాణ్డకరణ్డేన సమరచణ్డేన' కృష్ణరాయశాసనము.

౩౪. 'కరగృహీతాభిషేకక్షీరసంపూర్ణభాండంబు పుష్పకరండకంబు' శ్రీకాళ. 18(94)

౩౫. 'భ్రమరకరణ్డకాదేకం ముఞ్చామి' స్వప్నవా. ద. పు. 58

౩౬. 'పుష్పకరణ్డకోద్యానమ్.' మృచ్ఛకటీ.

(43) 'మైరేయ' ౧౩.

'నృకపాలఖండవిగళన్మైరేయమున్ గ్రోలెదన్.' 6(25)

౧. 'మదముదావహదివ్య మైరేయధారేయ।గోత్రభిద్విటపి నిష్కుటయూతములు.' మను. 5(102)

౨. 'మైరేయ పానచ్యుతచేతసానామ్.' కీర్తికౌముది. 7(77)

౩. 'అబ్జవానితారుణమైరేయ నిఖాతభాణ్డకత్.' బాల. భార. ప్రీ. 1(68)

౪. 'పిబన్తో మైరేయం పునరపహరన్తశ్చ కనకమ్.' గంగాలహరి. 84.

౫. 'పాకపాల్యంబు కృషి మైరేయమున్ గూర్చుటయు.'—హంసవిం. 1.

౬. 'కృషియు మైరేయంబులు గూర్చువగలు.' ప్ర. రా. వేం. వి. 758.

౭. 'హిందోళంబునఁబాడి రచ్చరలు భీమేశుం ద్రిలోకాధిపున్
మందారద్రుమవాటియందు కుసుమో మైరేయమున్ గ్రోలుచున్.' భీమేశ్వర. 5(97)

౮. 'ప్రతిఫలితవిలోచనంబులై సంఫుల్లహల్లక సహితంబులై నకొలంకుల తెలంగున
మెఱయుపాత్రంబులలోని మైరేయం బాస్వాదించియు.' వరాహ. 4(155)

౯. 'అధిరజని వధూభిః పీతమైరేయరిక్తం। కనకచషక మేతత్.' మాఘ. 9(51)

౧౦. 'పౌరాణీభిరనేకవిభ్రమకథా గాథాభిరధ్యాపితాః
తే పీరస్య జయన్తి రాక్షసపతేర్గోః స్తమ్భదమ్భోళయః
యా సుశ్రీపృథ్వ్యావిశోషయన్త దమయం మైరేయమైరావణో
భూమౌ ప్రస్ఖలదధరద్వితయముపత్రోతీషు సాధారణః.' మురారి 8(59)

౧౧. 'పీత్వా మాంసోపదంశం ద్విరదగళగళ త్ప్రత్యక్షమైరేయధారాం
మత్తోన్మత్తక్ష్వేళాగ్నిర్దళితవృషభః కేసరైః సృష్టదంష్ట్రః
[illegible]మాలాం జనితజనభయో భైరవాకారఘోరః
[illegible]కార్పణ్యం కరీన్ద్రైర్బలివిధిమకరోద్వీరభద్రస్య ఖడ్గః' ప్రతాప. నా. 8.

౧౨. 'క్రమ్మఱ నిరయుక్కుచో నంబికాసమర్చ। నాసమద్భూతి మైరేయవాసనలును
లంకెం దోఁదోఁపులాడంగ లక్ష్మీదేవిపండు గేలందాఁ గన్నులపండువగుచు.' వైజయం. 3(80)

౧౩. 'విపుల మైరేయమణిక యాబృద్ధగణిక.'—,,—3(86)

(5) 'ఇరంమద' [పట్టికలో నిట్లు నున్నతో ముద్రితము]౬

'బాడబీకృతేరమ్మదములు భాస్వరేరమ్మదీకృతబాడబములు.' 1(3)

['ఇరమ్మదములు=మెఱుపులు కలవి.' టీక.]

'దృష్ట్య దిరమ్మదదావముల్.' ౹(86) ['ఇరమ్మద=మేఘజ్యోతియగునది.'—టీక.]

[మూలతద్వ్యాఖ్యానములలో ఈపదము 'మ్మ' కారముతో ముద్రితము.]

౧. 'అభ్రపంక్తులోఁ। బుట్టె నిరమ్మదాగ్నియును భూరితరామృతవృష్టి.' నన్నె 5(576)

౨. 'ఇరమ్మదమివ మేఘమాలా సకలలోకహృదయానన్దకారిణం విలాసవతీ సుత మసూత.' కాదంబ. పూర్వ.

౩. 'ఆసింధూత్తము కేరుకకా సరసి యుం దైరమ్మదీయంబు నా భాసిల్లుకా' కళాపూ. 3(203)

౪. 'దివ్య మైరమ్మదీయాఖ్యం సరో రాజత్యనుత్తమమ్.' ది. సూ. చ. 1(24) పు. 2

౫. 'పరాకృతైరమ్మదపాటవానక। ప్రణాదపారీణదరీ ప్రతిశ్రుతా
హరిష్యతి క్ష్మాధర మేష ఇత్యమీ। కులాచలాః శ్వైరిన మాచరన్నివ.' అచ్యు. 3(33)

౬. 'కాళీమూర్తి కరాళకాలరుచి యై గర్జోర్జితం బై మహా
భీలేరమ్మదభీమ మై ఘనతటిద్భిన్నాఖిలాకాంత మై
వ్యాలోలాశనిపాతదుష్ప్రసహ మై యంభోదబృందంబు నా
గాళీహస్తసమానధారజల మై యార్చెం దదస్త్రాగ్నులకా.' భాస్కర. యుద్ధ. 2041

(37) 'భల్లాతకి.' ౨౭

'పల్లచీమల వక్రభల్లాతకియుఁ బోలె.' 6(19)['భల్లాతకి=జీడిచెట్టు'—టీక.]

౧. 'భల్లాతకీ పారిభద్ర మధూక।పల్లకీకురవక సాల హింతాల.' హరిశ్చ 1(579)

౨. 'చూతకేతకభల్లాతకామ్రాతక.'—గజేంద్రమో.

౩. 'వ్రజతి గగనం భల్లాతక్యాః ఫలేన స హోపమామ్.' వామనకావ్యాలం. 3(1)

౪. 'జంబూదుంబరబిల్వతిర్థకదళీసౌవీరభల్లాతకీ జంబీరామ్ర...' శ్రీరంగమ. 3(378)

౫. 'సహకార భల్లాతక పారిజాత భూరుహారూఢ పికరాజకీర...' నన్నె. 3(465)

౬. 'భల్లాతకీరసాయనంబును.' హంసవింశ. 1.

౭. 'ఆమ్రైః క్షేమం భల్లాతకై ర్భయమ్.' బృ. సం. 29(11)

౮. 'తురగాణాం భల్లాతకకాలికుష్ఠసిద్ధార్థకా కణ్ఠేషు నిబధ్నీయాత్.'—,,—45(5)

౯. 'తిల కామ్రాతక వరుణక భల్లాతక బిల్వ తిన్దు కాజోల్కాః
ఏతే యది సుస్నిగ్ధా వల్మీకైః పరివృతా స్తత స్తోయమ్.'—,,—54(50)

౧౦. 'శ్రీవాసకరసగుగ్గులు భల్లాతక కున్దురూకసర్జరసైః
అతసీబిల్వైశ్చ యుతః కల్కోఽయం వజ్రలేపాఖ్యః.'—,,—(573)

౧౧. ౨౫. ఇంద్రజాల విద్యాసంగ్రహము 49(7), 61(8), 79(15), 88(2,3), 88(2), 89(2),125 (1,2)325(2,3)326(4),338 (11,12,13,14), 348(54). పుటలలో చూ.

౨౭. 'వంజులకుంజరాశనకరంజ భల్లాతకసల్లక చిరిబిల్వ ప్రముఖ వివిధవిటపి.' శృం. శాకుం. 3.
౨౮. 'తువరక భల్లాతక తైలే ఉష్ణే.' సుశ్రుత. సూత్ర. 40(177 పు.)

(52) 'శిఖ' ౨౧ 'స్నిగ్ధత్రిభాగముండితశిరశ్శిఖతోడ' 7(28)

'మలయముశిఖ' 4(178) [దీనికి 'మలయపర్వతాగ్రము, అని టీక.]

ఈపదమును పట్టికలో పఠించినయభిప్రాయ మేమో తేటపడ లేదు. శిఖాశబ్దము అగ్రవాచకము కా దనియో? అగ్రవాచక మయినను పర్వతశబ్ద విశేషవాచకములతో శృంగపరముగా తత్ప్రయోగములే దనియో? లేక జుట్టువాచకముగా శిఖాశబ్దము ప్రయోగములందు లే దనియో? ఈకడపటివికల్పమే ఉద్దిష్ట మేని "అగ్రశిఖ" ఇత్యాదికథను పరామర్శించుకొనునది.

'శిఖా శాఖా బర్హిచూడా లాఙ్గలి క్యగ్రమాత్రకే।
చూడామాత్రే శిఫాయాం చ జ్వాలాయాం ప్రపదేఽపి చ' మేదిని.

అగ్రవాచకమును అగుటచేత పర్వతనామఘటితమగుచో తచ్ఛృంగము నే తెలుపును. అయినను బ్రయోగములం జూపెద.

౧. 'శపియింపఁ దలఁచియును న। త్తపసి యుడిగెఁ గటవఁ దలఁచి తానెయుడుగుపా
ముపగిది శిఖవిడినంతనె।విపులామరవిపులకోపవిషముం దిరుగుఁ.' పాం. రం. 5(202)
౨. 'ముఖ మెత్తి నై బొమముడిపాటు గదుర, శిఖవీడ, బుస ముక్కుఁ జెరములు నిక్క.'
౩. 'అక్ష్ణిషితహరిణఖురశిఖాఘాతసంజాతరన్ధ్రరాకేన్దు [హరి. ద్వి. 2(941_2)
మణ్డలీనీరన్ధ్రనిరర్గళనిర్గళదమృతఝురీ'—పంచబాణ.
౪. 'కైతకశిఖాలీలాయితం సుస్మితమ్' భోజప్రబంధము.
౫. 'ఆలిఙ్గితః కమలవత్కరక స్త్వయాఽయం।
శ్యామః సుమేరుశిఖయేవ నవః పయోదః.' నైష. 11(96)
[ఇట శిఖాశబ్దము ఉపమార్థము స్త్రీలింగముకొఱకు; పర్వతశృంగపరమును.]
౬. 'కిసాలశిఖాకబళనతుష్టపరపుష్ట'—పంచబాణవిజ.
౭. 'విశ్వమ్భరాధరవియోగవతో మహైవ।సత్త్వం విలోకయితు ముత్సుకపాదచారః
తిగ్మాంశురంశువినివేశనిదానమేవ। పూషాధిరోహతిశిఖా ముదయాచలస్య.' సత్యహరి. 8(1)
౮. 'ఇనుఁడు వోయినదారిఁ గనఁ బూర్వగిరిశిఖా।
స్థల మెక్కి నిల్చినచక్రమనఁగ...పారపారివొలిచె.'—చంద్రికా 4(102)
౯. 'కశ్చిత్పూర్వశిఖోవిద్వాన్నారాయణపరాయణః'-దివ్యసూరి. 4(52)
౧౦. 'అన్యేఽపిసామశ్రుతిపాఠకాణ్డాః। స్వనన్తియత్రోర్ధ్వశిఖానివాసమ్.' 6(2)
౧౧. 'పురిఁ గ్రీడాశిఖరిశిఖా। మరకతమణిఘృణు లజాండమండలిఁ దాఁకన్
దరజిరతహరులు దూర్వాం।కురశంకఁ గడంక మేఁతగొన నూహించున్.'శృం.నై. 2(43)
౧౨. 'చెరువంగ కేర్చిరి శిఖల వెన్నడుములఁ।గమ్మనిక్రొత్త చెంగల్వవిరులు.'—కాశీ. 1(87)
౧౩. 'శిఖ శివుండు...సావిత్రికి'—,,—8(188)
౧౪. 'అంగు[illegible]ప్రస్ఫోటమాత్రంబునన్' కాశీ. 8(190)
౧౫. 'అత్రి[illegible]శార్దూలవాసశిఖాంతరంబునను' 4(301)
౧౬. '[illegible] శిఖయును [illegible]చపాదము'—,,—6(6)

౧౪. 'నగశిఖాశిల లెగసి నుఖేలురనఁ గూలి'—రామాభ్యు. 6(99)
౧౫. 'త్రికూటశిఖాతలశాఖిశాఖలన్,—,,—7(185)
౧౬. 'అత్యద్భుతై రభిసృతాజనభోగభాగ్యైః స్త్రైవ ప్రణున్న ఇవ సంప్రతి చణ్డరోచిః
అద్ధాపతత్యపరశైలశిఖాగ్రభాగ । విక్రీడదున్ముఖకరప్రకరావలమ్బః'.
[శిఖాగ్ర=అగ్రాగ్ర, కొట్టకొన] హమ్మీరమదమర్దననాటకమ్. 2(2)
౨౦. 'నన్దకులకాలభుజగీం । కోపానలబహులలోలధూమలతామ్
అద్యాపి బధ్యమానాం । వధ్యః కో నేచ్ఛతి శిఖాం మే' ముద్రారాక్షస 1(9)
౨౧. 'శిఖాం మోక్తుం బద్ధా మపి పున రయం ధావతి కరః'—,,—3(29)

(46) 'జంభల' ౨

'జంభలఫలత్వగ్గత' 5(148) [జంభలఫల=దూదినిమ్మపండ్లయొక్క'-టీక.]
౧. 'సహకారఫలాని పుష్పపాళీ । ర్విటపాళీషు విచిత్య వీర్యశాలీ
గిరిశృఙ్గతటాత్ శృఙ్గవేరో । డహుచిఞ్చాఫలజమ్భలాన్యలావీత్' ఉదార 9(17)
౨. 'లవణకుంభీజంభలరసానుయుక్త మా ।...పానీయశాలయొప్పె'—హంసవి. 2
3. 'నిమ్మయుంచనజంభలమ్ముదోఁచు'—ఆం. భా.
[సంస్కృతనిఘంటువేని శబ్దసిద్ధికే పరిత మన వచ్చును, ఆంధ్రనిఘంటువు గాన ప్రసిద్ధి చేతనే ప్రయుక్తమని నిస్సందేహము.]

(32) 'ధూమ్య' ౧౬

'మలయాహిగరధూమ్యలు 5(118) [ధూమ్యలు=ధూమసమూహములు' టీక.]
౧. 'వ్యోమ్ని స్తాపిఞ్ఛగుచ్ఛావళిభిరివ తమోవల్లరీభి ర్వ్రియన్తే
పర్యన్తాః ప్రాన్తవృత్త్యా పయసి వసుమతీ నూతనే మజ్జతీవ
వాత్యాసంవేగవిష్వగ్వితతవలయితస్ఫీతధూమ్యాప్రకాశం
ప్రారమ్భేఽపి త్రియామా తరళయతి నిజం నీలిమానం వనేషు.' మాలతి 5(6)
౨. 'ఏతద్వ్యోమవనీ వరాహవలయం విశ్వైకవీరస్మర
స్కన్ధావార మదాన్ధసిన్ధురకులం శ్యామావధూ కైశికమ్
చక్షుష్యాఞ్జన వస్తు ఘూకసదసాం విశ్లిష్ట చక్రాహ్వయ
స్తోమా న్తర్జ్వర ధూమకేతనమహో ధూమ్యా తమః స్త్యాయతే.' మల్లి. 7
3. 'విస్రమ్భాన్నికచారి బాలహరిణాః శాఖాశిఖాలమ్బిత
ప్రత్యగ్రావృత దర్భవల్కసమిధో నీవారపుఞ్జోజ్జ్వలాః
ధూమ్యాశ్యామలహోమమనిర్దభువః కన్యాజనక్రీడన
న్యస్తా మ్భస్తరశాలవాల బహులచ్ఛాయద్రుమా ఆశ్రమాః.' సత్యహరి. 1(15)
౪. 'వాసావస్థిత తామ్రచూడవయసా మాయామిభిః కూజితైః
దూరాదప్యనుమీయమానవసతి ర్గ్రామోఽయమన్తర్వణః
యత్రోద్దీప్తకులాలరాశివిసరద్ధూమ్యాఘనం ఘూర్ణతే
సన్ధ్యానోల్లసదచ్ఛభల్లపటలచ్ఛాయాజటాలం తమః.' సరస్వతీకంఠా. 5 (667)
౫. 'రణేషు యేన స్వశరామ్బుదేన । ప్రోల్లాస్యమానాసిలతాచకాసే
అన్తఃస్ఫురత్క్రోధకృశానుజాత ధూమ్యేవ సాక్షాద్విహరుల్లసన్తీ.' హమ్మీ. 2(68)

౬. 'వాత్యాప్రాగత చన్దనాద్రిభుజగ శ్వాసాగ్నిధూమ్యాగత
చ్ఛ్రీహేమన్త విముక్త బాష్పకణికాః పుష్పన్ధయానాం వ్రజాః
ఉద్యానేషు విహృత్య మాద్యతు సురభిస్వారమ్భణం కుర్వతే
హిన్దోళ స్తత సంప్రసన్నకమలాకాన్తాఙ్గరమ్యాంశవః.' మదనవిజయ. 26

౭. 'రక్షః స్త్రీవదనారవిన్దరజనీం విశ్వమ్భరాబర్హిణీ
వర్షారమ్భదశాం దశాననయశః కాదమ్బకాదమ్బినీమ్
వైధవ్యోచితవేషనిశ్చిత మనోలఙ్కావధూటీ జటాం
వైదేహ్యా స్త్రిజటాసమాం సమకిర ద్ధూమ్యాం హనూమాన్ దివి.' భోజచం. 104

౮. 'ఏతద్విక్రమవీక్షణేన జనితా మానన్దబాష్పోద్గతిం
రక్షోనాథభయా త్పిధాతుమనసాం విద్యాధరాణాం ముదా
వ్యాజవ్యాపృతయే యథా పరిణమే ద్ధూమ్యా త థోజ్జృమ్భతే
స్వర్లోకేఽపి కళిన్దశైలతనయా కల్లోలశఙ్కావహా.' —,,—105

౯. 'అదో నీలాంశుకశ్రీ స్తదను మరకతాబద్ధనీవీవిభూతిః
కస్తూరీపఙ్కభఙ్గీ క్షణమథ వికచేన్దీవరస్రక్సపత్నీ
పశ్చాత్స్నిగ్ధాఙ్గనాభా జఘనపటచతటీ కణ్ఠనేత్రేషు జాతా
దిక్కాన్తానాం తదానీం దశముఖనగరీదాహసంభూతధూమ్యా.' —,,—106

౧౦. 'ఆద్యాప్య యం కరిగిరేః పతి రాఙ్గకేళి । రాభాభి రమ్బుదకదమ్బవిడమ్బినీభిః
ఆభాతి వైధసమహోహయమేధయాగా । దావిష్కృతయా సమయసఙ్గతధూమ్యయేవ.'

౧౧. 'వ్రతనుత రమణీయతాళనాళం । శిఖికణదర్శిత కేసరాభిరామమ్ [దివ్యసూరి. 12(84)
వితతబహుశిఖాదళం సధూమ్యా । మధుకరపఙ్క్తిమహో ప్రదీపపద్మమ్.' 15(115)

౧౨. 'గురుతరజయధాటీఘోటకస్తోమచంచత్
ఖురపుటదళితక్ష్మాధూళి ధూమ్యాపలాయత్
పరనృపమశకాఘాతర్ష విధ్వంసితాఘా
నరవినుతచరిత్రా నారభూపాలపుత్రా.' కళాపూ. 7(268)

౧౩. 'కృతకలహేనేవ కృతధూమ్యారుచినా...రజోజాతేన విజృమ్భే.' వాసవదత్త.

౧౪. 'మఖధూమిగ్రై శ్శకమఖప్రముఖై । రయదన్యతోదిగధిపప్రమదాః
మఖధూమ్యయా నిరపవాదమతః । పరిబభ్రమే పిహితదిక్తటయా.' పృథ్వీ 8(10)

౧౫. 'అవితయువనితా తటిన్నటీనా । మలఘువితానమన స్తమణ్డపస్య' [ది. సూ. 15(64)
మదవశభుజగోత్తంసస్య ధూమ్యా । సమజనికా చన సంపదమ్బుదానామ్.' పు. 111

౧౬. 'సంధ్యారాగహుతాశదగ్ధచరమక్ష్మాభృద్వనీపంక్తిత
ధూమ్యా రా[illegible]ప్రహితదివసామ్భారాశ్యథః కర్దమః
పుష్పాస్త్రా[illegible] సుమద యాదృశ్యాఙ్జనం జ్యాయసీ
సంధూ[illegible] ప్రసరతి ధ్వాహా పృథివ్యా తమః.' మదనవిజయ. 160

౧౭. 'మరుదీశద్వి[illegible]ధ, [illegible]ధూమ్యా[illegible], గీ[illegible]
[illegible] ప్రశ, [illegible]కాంచద్దీధితిర్, [illegible]

శ్వరకేతుద్యుతి, మాతరిశ్వహరిణచ్ఛాయన్, ధవాభ్రద్యుతిని
అరుచిన్, ధూర్జటికంఠకాంతిఁ, దమముల్ వ్యాపించె దిక్తతులన్.' పారి. 4(46)

౧౮. 'దగ్ధం యేన పురాతనం తృణమివాయత్నా త్పురాణాం త్రయమ్
యస్య ప్రజ్వలతో వధస్థల మిదం ధూమాయతే సర్వతః
యత్ర త్రీణ్యపి విష్టపా న్యపయయుః సాన్నాయ్యలేశ శ్రియం
మోహా యస్య జలాత్మకం సగతవాన్ త్ర్యక్షస్య నేత్రానలః.' మోహ. 1(21)

(42) 'మిహికా' ౧౦

'మెలఁగుచు నాపోశనించె మిహికాజలధిన్.' 5(102) ['మిహికా=మంచనియెడు' - టీక.]

౧. 'బహురత్నద్యుతిమేదురోదరదరీభాగంబులం బొల్చుని
మ్మిహికాహార్యమునం జరింతు మెపుడున్.' మను. 2(45)

౨. 'ఓమిహికాంశువంశకలశోదధికౌస్తుభరత్న.' శృం. నై. 8(68)

౩. 'కామయేమహి మహీమిహికాంశో.' నైష. 5(99)

౪. 'విశతి యువతిత్యాగే రాత్రిముచం మిహికారుచమ్.' నైష. 19(35) [5(101)

౫. 'అమృతమూర్తికిఁ గళంకావాప్తి యెట్లని మిహికాంశునిఁ గళంకరహితుఁ జేయు.' వరస.

౬. 'తనులతమీఁద జిప్పవనింకి మిహికాంబు
కాండమెంతయు నిరాకారమయ్యె.' శకలయాశ్వ. 3 (158)

౭. 'నిజవరపరిరంభణమున । రజనీహారములు ద్రెస్సి రాలినముక్తా, [కవి. రసా. 4(193)
వ్రజము లాకో యనఁదగి భూ।మిజదళములఁ జెలువుగొలిపె మిహికాలవముల్.'

౮. 'శీతశైలహిమాధిదేవతావికీర్యమాణ మిహికా
ఘుటికాపటలసంవృతమూర్తియగు దక్షిణామూర్తి తెఱంగున.'-చంద్రికా. 6(48)
['మిహికా=మంచుయొక్క-ఘుటికా=బలపముయొక్క'-టీక.]

౯. 'ఈమిహికాచలవరుఁడు.' - వరాహ. 10(49) నృసిం. 2(20)

౧౦. 'ఒక్కట మైహికంబు లగునుత్తరమారుతముల్ శరీరమున్ వ్రక్కలుసేయ.'

(51) 'వైశికి' ౭

ఈపదము విష్ణుచిత్తీయములో నాకుం గనఁబడలేదు. 'మంగళనామకైశికిన్' అని 6(8) లో నున్నది. ఆ 'కైశికి'యే అచ్చుపొరఁబాటున ఇట్లు పడిన దేమో యని మొదటిసందేహము. 'వైశికముల్' అని 5(81)లో నున్నది. అదే యిట్లుపడినదో యని రెండవసందేహము. 'వైశికి' గ్రంథములో నెటనేనియుం గల దేమో యని మూఁడవసందేహము. కనఁబడినవానికి యథాయోగము ప్రయోగములు:—

౧. 'ఇందులకు వెలయుడుగ నేల విడు వైశికము' మను. 8(84)

౨. 'చంటిమీఁదిపటం । బెంటిఁగదలించు, వైశికప్రవిగ్గు నటించుచు జార ధారుణిన్.' వై.భార.

౩. 'ఇ త్యుక్త్వా తం క్షపితవిభవం కర్ప్యకాభం భుజఙ్గీ।
త్యక్త్వా గచ్ఛే త్సధన మపరం వైశికోపాయం సమాసః.' సమయమాతృక - 5(89)

౪. 'అత్యుత్కటిత బహుకామినీక వైశికనాయకపర పేటక్'

౫. 'అత ఏవ వైశికానాం వేశ్యానాం చ రసాభాస ఇతి ప్రాచీనమతమ్.' - రసతరంగిణీ.

౬. 'స్థిరభక్తితయా విడమ్బ్యయన్ శ్వపచం కైశిక గానలమ్పటమ్ ।
హృది రఙ్గపతిం గతిం పరా మపనీపద్యత గాయకాగ్రణీ.' ది. సూ. 7(20)

౭. 'కళశజలధికాయి దేవబోధ । ప్రదహరివాసరరాత్రిపశ్చిమాంశే
కళికజకథితాః పురేవ రఙ్గే । శ్వపచనుతా వ్యశృణోత్ స కైశికోక్తీః.' —,,— 15(88)
[6 ఆ. 3. టీకం జూడుము.]

(8) 'కడార.' ౧౦

'కైరవకదంబకడారపరాగపూగముల్.' 4(147) [కడార = పచ్చనైనటువంటి' - టీక]-
[కడారజైమినిః - జైమినికడారః - కడారాః కర్మధారయే - అను వ్యాకరణశాస్త్రవ్యాహారము పనికిరాదా?]

౧. 'పాతాళోదరకుఞ్జపుఞ్జితతమః శ్యామైర్నభో జృమ్భకై
రుత్తప్తస్ఫురదారకూటకపిలజ్యోతిర్జ్వలద్దీప్తిభిః
కల్పాక్షేపకఠోరభైరవమరుద్వ్యస్తై రథస్తీర్యతే
మీలన్మేఘతడిత్కడారకుహరై ర్విన్ధ్యాద్రికూటైరివ.' ఉ. రా. చ. 5(14)

౨. 'ఆజగ్ముః ప్రతత్ర వల్గత్తురగఖురపుటోద్ధూతధూళీకడారైః । చూడాప్రత్యుప్తభాస్వన్మణిరుచిరుచిరైః శోభమానాశిరోభిః । ...పార్థివేన్ద్రాః' - కాదంబరీకథాసారము. 8(96)

౩. 'తరళేతరతడిత్కాణ్డకడారలోచనార్చిరర్చితస్ఫులిఙ్గితదిగఙ్గణే నాన నేన'-[అమృతోదయ.1-

౪. 'ఉద్గర్భహూణతరుణీరమణోపమర్ద । భుగ్నోన్నతస్తననివేశనిభం హిమాంశోః ।
బిమ్బం కఠోరబిసకాణ్డకడారగౌరైః । విష్ణోః పదం ప్రథమ మగ్రకరై ర్వ్యనక్తి-'
సర. కం. 1(181)

౫. 'జీయా జ్జగజ్జలధిమగ్నగరిష్ఠచార శ్చక్రార్చిషా కృష్ణకడారకాయ
హారి ర్హిరణ్యాక్షశరీరహారీ ఖగేశగః శ్రీశ్రయణీయశయ్యః.' 2(373)

౬. ఛా. 'వికటతడిచ్ఛటాకడారకేసరసటాకలాపః...వరాహయూథాధిపతిః..-' చణ్డకౌశికము. [1-(82)

౭. 'దైత్యానా మధిపే నఖాఙ్కురకుటీకోణప్రవిష్టాత్మని ।
స్ఫారీభూతకడారకేసరసటాసంఘట్టఘోరాకృతేః ।
సక్రోధం చ సవిస్మయం చ సగురువ్రీడం చ సాన్తఃస్మితం ।
క్రీడాకేసరిణో హరే ర్విజయతే తత్కాల మాలోకితమ్.' శార్ఙ్గధరపద్ధతి. 84.

౮. 'కడారస్ఫారహారిద్రహారిరుక్ భద్రకద్రవః.' కా. క. ల. 2(8)

౯. 'వికటారకూటవల్లి కడారమగు పెద్ద । మకుటంబు లేయెండ జిగులనీన..' శృం. శాకుం. ౪.

౧౦. ''సంవివృత్య రమ్భరవిశానిచమూసమృద్ధం । పృథ్వీరజఃశరభకణ్ఠకడారమాశాః..' మాఘ. 5(8)

(44) 'వర్ధకి' 3

'హరి సుధా[illegible]కిఁ జూచి..' 4(32)

౧. 'నయ నయ[illegible] ర్ద్రాగ్ క్ష్మేయత్వం ప్రవిష్టవతీ రమాం ।
ర్భవన[illegible] వాశాఇ వార్కకరాఙ్గుళీః ।
భ్రమద[illegible]న్తా శాన్తి భ్రమన్త్యఇవ వాసు యాః ।
పునరపి [illegible] ర్ద్దే కింవా న వర్ధకినా దినః.'- నైష. 19(54)

౨. 'బృందారకవర్ధకి గోవర్ధనధరుని చేత ననుజ్ఞాతుండై యాత్మనిందున నావిద్యాప్రభావంబు చే'-
హరివం. ఉ. భా. 2

౩. 'అద్దివిజవర్ధకి యల్లనల్లన తేజోవర్ధను ద్రచ్చుచు నిట్లుస్తుతియింపందొడంగె' మార్కం.7(119)

(7) 'ఏధన' ౫౦.

'భవదేధస్వైధస్వైధితజనశక్తిః.' 4(19) [ఇది ఏధధాతునిష్పన్నము-కృదంతము - 'కృత్సు, ఏధనీయమ్। ఏధనమ్.' అని ధాతురూపాదర్శము. దీని ప్రయోగమునకు ఆక్షేపమేమో తెలియరాకున్నది. ప్రయోగములు ఏతద్ధాతునిష్పన్నములకు పుష్కలముగా నున్నవి. కనుండు.]

౧. 'కనఁ డితరంబు నా వినఁ డొకానొకవిప్రవరోక్తిఁ బల్కఁ డిం
పున నొకమాట నిట్టిదమభూషితుఁడై ముని నిశ్చలాంతరం
బెనసి యతృప్తికృజ్జపసమేధనవైఖరి మించుఁ దత్ప్రివ
ర్తన మిటు లయ్యె దీని నొకదాని నడంపఁగ జూడు మిత్తఱిన్.' చంద్రి. 2(88)

౨. 'సాంపరాయికలాలసాక్రమసమేధమానావఘనత్వఫలత్తనుత్రాణుండును.'—3(105)

౩. 'చంద్రికాయుతవలిమంజాకటాక్షసమేధితేందిరా।
తనయుమహాలయం బెపుడు దారునొకో యని కోర్కి మించఁగన్.' 182

౪. 'జలౌఘసమ్మార్చనమూర్ఛితస్వనః। ప్రసక్తవిద్యుల్లసితైధితద్యుతిః
ప్రశాన్తిమేష్యన్ ధృతధూమమణ్డలో।బభూవ భూయానివ తత్ర పావకః'-భారవి.16(59)

౫. 'స్వాదితః స్వయ మథైధితమానం। లమ్భితః ప్రియతమైః సహపీతః।
ఆసవః ప్రతిపదం ప్రమదానాం। నైకరూపరసతామివ భేజే.'—,,—9(55)

౬. 'క్వ వయం క్వ పరోక్షమన్మథో। మృగశాబైస్సమమేధితో జనః।
పరిహాసవిజల్పితం సఖే। పరమార్థేన న గృహ్యతాం వచః.' శాకుంత. 2

౭. 'బడబానలకాలకూటలక్ష్మీ। మకరవ్యాళగణైస్సహైధితః
రజనీరమణో భవేన్నృణాం। న కథం ప్రాణవియోగకారణమ్.' రసగంగాధరము. 2

౮. 'ప్రకృష్టవర్ణతః శుద్ధో। లబ్ధ్వాహారం సమేధితః
తరళత్వేన న త్యాజ్యో మణివజ్జాతిమాన్ ద్విజః.' - కవిరాక్షసీయము. 72

౯. 'ఏధతేయుశ్శ్రియాధికమ్.' కవిరహస్యము. 271
[ఏధవృద్ధౌ 'భ్వాదికః ప్రసిద్ధః' అని తట్టీక.]

౧౦. 'విద్వన్మణేః। పుత్త్రః శ్రీరఘునాథదీక్షితకవిః పూర్ణోగుణైరేధతే.' విశ్వగుణాదర్శము.
[ఏధతే=వర్ధతే'—టీక.]

౧౧. 'శివంభవద్దర్శనవారిదేన। భోఏధతాన్తాశమిదంనచిత్రమ్.' రుక్మి. పరి. 2(51)

౧౨. 'ఫాలస్థలేలోచనమేధమాన ధామాధరీభూతరవీన్దునేత్రమ్.' కుమారసం. 12(12)

౧౩. 'త్రైలోక్యే స్మిన్నహహ నికుమా రేధమానే విధాతుః,' మల్లి. 9

౧౪. 'వాసన్తికస్య మరుతో దయితః కుమారఃకుమ్భోద్భవేన మునినా స్వయ మేధితాఙ్గః.-,,-10

౧౫. 'సమేధమానో మధ్యాహ్నశిఖివదః' మదనవిజయభాణ. 103.

౧౬. 'మలయమారుతపోతసంఘాతసమేధితమదనవైశ్వానరేషు... మధువాసరేషు.'—,,—

౧౭. 'వహ్నిః సమిధా సమేధితః.' నైష. 16(44)

౧౮. 'దేవ తావకదయా విశేషతో విష్ణుచిత్తసుమతి స్సమేధతే.' ది. సూ. చ. 11(17)

౧౯. 'శ్రీకాంతాస్పదమై దమైకనిధియై శ్రీదేవతాసంతత
వ్యాఖ్యాప్రాధ్వరమై రమైధకసముద్యద్విక్రమక్షత్రియా
నీకప్రోల్లసమై సమైలబిలవాణిజ్యార్యశూద్రార్జితా
స్తోకార్థాదికమై జనులకెందుఁ జెల్వు మాద్వారక న్.' దశావతార. కృ. 386 పు.

౨౦. 'భీమతామపరోమ్బుధిసమేధితమహామహావే దాక్షే కోపః శివస్యేవ సమేధితమహామహావే-' మాఘ. 19(54) ['సమ్యగేధితమహాః సంవర్ధితతేజాః-' మల్లినాథటీక.]

౨౧. 'ప్రాశు రాశు హవనీయమత్రయత్ । తేన దీర్ఘమమరత్వమధ్వగః ।
ఉద్ధతానధికమేధితౌజసో । దానవాంశ్చ విబుధా విజిగ్యిరే.'—,,—14(81)

౨౨. 'తమత్విషానిర్దళితాన్ధకార । జాలః సబాలోఽన్వహమేధమానః
భృశం ప్రజానాం నయనామ్బుజానాం । భద్రఙ్కరో భానురివాజనిష్ట.' హమ్మీర. 2(76)

౨౩. 'ఏధన్తాం ప్రబలైః బలైః స్వబిరుదా నధ్యాపయన్తాం జనాన్
గాహన్తాం నయవర్త్మమధ్యమసమం స్ఫీతాం వహన్తాం ముదమ్
బాధన్తాం యుధి బాహుజేశనికరాన్ ప్రౌఢిం భజన్తాం తమా
మేకస్మిం స్త్వయి వీరవాక మయితే స్వైరం వరాకాః శకాః.'—,,—14(10)

౨౪. 'తన్త్రైవ దేహో జనిత స్స ఏవ । సమేధతే నశ్యతి కర్మయోగాత్
త్వమేతదీయా స్వఖిలాస్వవస్థా।స్వవస్థిత స్సాక్ష్యసిబోధమాత్రః.' సర్వవేదాంతసిద్ధాంత.765

౨౫. 'అక్లిష్టయౌవనోత్తేజకస్వరవిలాసయోః
ఏధతాం ప్రేమయువయో రిన్దుచన్ద్రికయోరివ' శృం. భూ. భాణ. 50

౨౬. 'అరవీటినగరీ విభోరభూ । ద్యస్య బుక్కధరణీపతి స్సుతః
యేన పాళువవృషింహరాజ్యమ।ప్యేధమానమహసా స్థిరీకృతమ్.' ప్రా. లే. మా. 2(48 పు.)

౨౭. 'కనకలేఖాదర్శనైధితేనరాగేణ'—దశకుమార. మంత్ర. 2 ఉచ్ఛ్వాసము.

౨౮. 'అధర్మేణైధతే తావ త్తతో భద్రాణి పశ్యతి ।
తత స్సపత్నాన్ జయతి సమూల స్తు వినశ్యతి.' మనుస్మృతి 4(174)

౨౯. 'పృషదాజ్యే నామిషయా చ సమేధితమహాసమ్. య. తి. 2(824)

౩౦. 'ప్రతిక్షణ మియం రక్షః పృతనా క్షీయతేతరామ్
యథాతథా ప్లవఙ్గానా మన న్తగుణ మేధతే.'—మహావీర. 6(55)

౩౧. 'అనాగతవిధాతా చ ప్రత్యుత్పన్నమతి స్తథా।
ద్వావేతౌ సుఖ మేధేతే యద్భవిష్యో వినశ్యతి-' పంచతన్త్ర.

౩౨. 'కన్యా ముదవహ ద్ధన్యాం కమలైధితవక్షసః
నవీనయౌవనః శారీనామతో నాథ నాయికామ్' ది. కూ. చ. 4(16)

౩౩. 'శ్రీవిభుపద్మనాభపరిశీలనమానసవృత్తి నుండెఁ జిం
చాలవిజంబుపేడ విరుపాధిసమాధిసమేధమానుఁడై.' పరమయోగి. 2(240)

౩౪. '[ప్రకాశం [illegible] ప్రతి] భవత్యా, అవిక్షమేధితఫలో కాంపఖ్యాతకుమారపచయః.' రతిరహస్య.

౩౫. 'తాన్తం [illegible] నితాన్త మధునా నూపేను యాపేష్వపి
ద్విత్రే [illegible] కరాగ్రతియుగే హస్తారుణే స్మైధితమ్...(15)

౩౬. 'జాతాం తనూజాం మమ లబ్ధజన్మా చిన్తా దురన్తా యమకాస్యవర్గే
సంవర్ధమానా మనుచైధమానా తస్యాద్గురూణాం హి మనోదునోతి.'—,,—2(8)

౩౭. 'నిద్రాముద్రితతార మంసవిగళద్ధమ్మిల్లభారం కుచ
ప్రత్యర్ప్యద్వసనాఞ్చలం దరగళన్నీవి స్ఫురజ్జృమ్భికమ్
ఉత్కూజన్మణిభూషణంచ శయనా దుత్థాతుకామాః శనైః
ఏణాక్ష్యోఽథ సమేధయన్తి సురతోత్కణ్ఠాం పునఃప్రేయసామ్.–'రతిమన్మథ. 8(10)

౩౮. 'స్వారాజ్యం దివిషన్నరాహిభువనోత్తంసీకృతాజ్ఞాక్షరం
సంపత్తి స్స్వవశీభవత్సురగవీచిన్తామణిస్పర్ధిమా।
కిం చాపూర్ణశతాశ్వమేధయజ్వై ర్దుస్సాధమేవం పదం
కస్మైతాదృగపౌరుషేయవచనోద్గీతం యశ శ్చేధతే.' రతిమన్మథనాటక. 8(19)

౩౯. 'చూష న్నమ్భాంసి సిన్ధోః సపది విదళయ న్నశ్మనో భూధరాణాం
కుర్వ న్నుర్వీం విశుష్కక్షితిరుహనివహాం ద్యాం విశీర్ణాం వితన్వన్
జ్వాలాభిః ప్రోజ్వలాభిః కిమపిచటచటత్కారిణీభి స్సమన్తాత్
రుద్ధానో హైధమానం హరితిధనపతే రేధతే హవ్యవాహః.'

౪౦. 'దేవీ—వత్స సానన్ద మేధధ్వమ్.'—,,—5

౪౧. 'మోదన్తాం హతశాత్రవా శ్చిరతరం ధాత్రీధరా ధార్మికాః
స్వైరోన్మీలితసస్యజాతసుభగం వర్షన్తు వర్షామ్బుదాః
ధీరోదారసుధీగృహేషు విహృతిం బధ్నాతు పద్మాలయా
చాతుర్వర్ణ్య మపి స్వధర్మనిరతం నిత్యోత్సవై రేధతామ్.'—,,—5(28)

౪౨. 'సమేధన్తే శ్వాసాః క్వనుపవనసంరోధనవిధిః
క్వచ స్తన్నామైవ స్పృశతి సతతం క్వాస్తి న జపః
తయాగ్రస్తం చిత్తం క్వచిదపి యయా కైటభరిపుః
దదౌ దీక్షా మన్యాం మమ కుసుమచాపోఽద్య భగవాన్.' హాస్యచూడామణి. 2(5)

౪౩. 'దినేదినే సమేధమానమాత్మజం ప్రతిపద మాలోక్య పార్థివో ముముదే' కేమ 8(115)

౪౪. 'సమేధితశ్రీ రభిత స్తలోత్థితైః స్ఫురన్మణిస్తోమమయూఖదామభిః
యుగాన్తజీమూతశతోదయార్పితైః పులోమకన్యాపతికార్ముకై రివ.' నవసాహ. 13(39)

౪౫. 'ఏధితయావనోత్థమతి నెద్దియుమిఁదెబుఁగంగలేక.' పాండురంగ. 4(291)

౪౬. 'మధురయామధుబోధితమాధవీ। మధుసమృద్ధిసమేధితమేధయా।
మధుకరాఙ్గనయా ముహురున్మదధ్వనిభృతా నిభృతాక్షర ముజ్జగే.'–మాఘ. (20)

౪౭. 'స కశ్యప స్సా జననీ సురాణాం। తమేధయామాసతు రాశిషాద్యా
తథాయథాసైకజగజ్జిగీషుం। జేతామృధే తారక ముగ్రవీర్యమ్.' కుమార. 13(46)

౪౮. 'పిబ న్స తస్యాః స్తనయోః సుధౌఘం। క్షణంక్షణం సాధు సమేధమానః
ప్రపాకృతిం తా మపి షడ్భిరేత్య। నిషేవ్యమాణః ఖలు కృత్తికాభిః.' 11(2)

౪౯. 'వత్సే, అవిధవా చిర మేధస్వ' సుభద్రాధనఞ్జయ.-5(198)

౫౦. 'శరధిసమాహవంబున విశాలసమేధితతేజుఁ డైన' శిశుపాల. 4(182)

(8) 'అధ్వనీన'—౨౩.

'అధ్వనీనకృతకూపకపంక్తులు..' 2(51) 'అధ్వనీనపరిషత్..' 5(128)

౧. 'కవిశిలాదృష్టాధ్వగమసాధ్వనీనుండు.' శృం. నై. 1(16)

౨. 'నిగమఘంటాపథికాధ్వనీనబుద్ధి..' పాం. రం. 2(6)

౩. 'చారణుల్వీరలో సఖి విచిత్రకథేతి । హేసజ్ఞ అఖిలలో కాధ్వనీనులు..' పారిజా. 2(92)

౪. 'ధిన్వన్త్యమూని మదమూర్ఛదలిధ్వనీని।ధూతాధ్వనీనహృదయాని మధోర్దినాని..' సా.దర్ప.

౫. 'అధ్వనీనోఽపాం కోఽపి తీర్థయాత్రాపరః.' విక్రమార్క..చ. ౧౪ కథ. [264 సూ.

౬. 'పఙ్క్తానుషఙ్గం పథి విస్తరన్తః । కథావశేషే చ పయోదబృన్దే
మార్గేషు చన్ద్రాశ్రితపచ్ఛిలేషు । పదేపదే చస్ఖలు రధ్వనీనాః.' సు. ర. భా. శరత్తు. 57

౭. 'అధునా ధునానా పాపాని సురధునీవాధ్వనీనతా । మయాసీత్.' కవి. క. ౧.

౮. 'అధ్వనీనులకు జదియంగ మోది' శ్రీరంగమ. 3(504) [26౯ నడుమ.]

౯. 'కోణాభిఘాత మూర్ఛిత మరుదుద్ధూయమాన విమానా ధ్వనీనేన.'-అమృతోదయ. 1(25

౧౦. 'శ్రమ యుతాధ్వనీన జరిజృంభమాణ నిష్టపముష్టింధయ సమీచీనా వాచీన శాలపవమానం బును.' ప్ర. రా. వేం. 561

౧౧. 'ప్రాణాం స్త్యజామి కిమునా కిమునా కరోమి ।
తత్పాదపఙ్కజయుగం నయనాధ్వనీనమ్.' చై. చం. 8

౧౨. 'తర్కవ్యాకరణాధ్వనీన మతయః । సాహిత్య పారఙ్గమాః.' మ. వి. భా. 5

౧౩. 'కర్పూరకదళికా కాంతారపవనంబు । అధ్వనీనుల క్రాంతి నపనయింప.' కాశీ. 1(94)

౧౪. 'వృన్దావనీభృదనిలాశ నభోగభీరం । కోదణ్డదణ్డ మతులం తదనీకినీనామ్
దృష్ట్వావభ్ర శ్చ రుచిధూతనభోగభీరం।కేవా న బిభ్యతి పథి స్ఫుటమధ్వనీనాః.' ది.సూ.చ. 8(45)

౧౫. 'యోధా నటీఘట దుదగ్రకృపాణపాణీ । దానేన ధూతసుమనోవిటపీవరేణ
సర్వాధ్వనీన ధనసంహృతయేసనాథో । దోస్తేజసా స నళినీవిటపీవరేణ.' అదే. (46)

౧౬. 'స్వైరం వ్యచారి కరవాలకరేణ తేన । క్షప్తాధ్వనీన నివహా ద్రవిణాదరేణ
కాన్తారవర్త్మ సకలం పరిపన్థిలోక । ధ్వాన్తాపనోదన బృహద్ర విణాదరేణ.' (48)

౧౭. 'చల్లంగా నెడరుచోఁ జలిపందిరులు వెట్టి । యధ్వనీనులదప్పి యార్చినారు.'—కాశీ. 4(66)

౧౮. 'అధ్వనీనులగుండియ లవియ వాఁడి చూపె'—వరాహ. 2(64)

౧౯. 'చటులతరాశాల శాలాంబుద । స్తనితధ్వాన పథాధ్వనీన గళగర్జక్రోడ నిష్ఠ్యూతవి ।
స్వనవిర్భగ్న నితాంతకాంత బహు సత్త్వస్వాంత కాంతార మై.' శృం. శా. ౭

౨౦. 'అతిప్రకర్షోఽంకుశకర్షణాజా మమర్షతోఽభూపతభీమసేనః ।
అనధ్వనీనాం శ్రవణధ్వనీనాం మమ ప్రతిజ్ఞాం శృణుత క్షితీశాః.' భా. సభా. 5(51)

౨౧. 'తర్కార్ణ యుగ్మాధ్వనాధ్వనీన । శూచే వచః శ్రీకచకేళికారః.'—,,—1(87)

౨౨. 'సుప్రాత మాపాదిత సంపదం త । ద్వన్ద్వారుభి స్సంస్తుతమధ్యయోధ్యమ్ ।
ఆశ్వీయరాజవ్రత [illegible] కాధ్య । మగా స్సరాజం బల మధ్వనీనమ్.' భట్టి. 2(49)

౨౩. 'ఒక్కడుఁ గ్ర [illegible] వడమ వధ్వనీనజవానీకముఁ గాంచి.' హ. స. 8(61)

౨౪. 'ఇంపారఁగ [illegible] నివహంబులకున్.' శంకర. హరిశ్చంద్ర. 2(14)
'విద్యాధ్వనీ [illegible]' రామాభ్యు. 7(292)

౨౫. 'ఒదవక లోధయుక్తమతి నొక్కజఘన్యజుఁ డధ్వనీనులన్
జదియఁగ మోఁది వారిధనజాలము చాలుపుగా హరించుచున్.'—శ్రీరంగ. 3(504)
౨౬. 'అధ్వనీన వితతాధ్వక్రాంత్యపాక్రియాధ్యక్షుంబై.' బసవపు. 4(280)
౨౭. 'సంచారిణశ్శ్వైర్యరసా ఇవాగ్రే। నేత్రాధ్వనీనా ఇవ నీతిసారాః
సజీవబద్ధా ఇవ సద్గుణౌఘాః। సౌజన్యముద్రా ఇవ సప్రతీకాః.' అచ్యుతరా. 1(21)
౨౮. 'అధ్వనీనశ్రమ శ్వయథునిశ్చలచరణేన.' హర్షచరిత్ర. 7

(1) 'అందూ.' ౫

'యోగాందూబద్ధ మధుద్విషద్ద్విరదుఁడు.' 1(77) ['అందూ = సంకెలలచేత'_టీక.]
౧. 'అందూపరిభ్రంశితద్విప మై' పారిజా. 4(64)
౨. 'అపరాంగలూన లగ్నాందూనినాదంబు।
లులియఁగంతులు వెట్టికలయఁబాఱి.' భాస్క. రామా. యుద్ధ. 1(151)
3. 'ప్రసృతం రభసా దయోఽభినీలా। ప్రతిపాదం పరితోఽభివేష్టయన్తి
తను రాయతిశాలినీ మహోహే। ర్గజ మన్దూరివనిశ్చలం చకార.' మాఘ. 90(51)
౪. 'అళినికరాందుశాప్తిఁ గిసలావళిరాంకవ పర్ణలబ్ధి ను
జ్జ్వలసుమ పద్మయుక్తి మధుపాతిరసాప్లుతి నొప్పిచైత్రభూ
తలవర కుంజరాజితవిధానముఁ గైనొనెఁ గాంచునీలకుం
తలవరకుంజరాజి వెఱ దార్చుచుఁ బాంథజనాక్షివీథికిన్.' చంద్రికా. 4(60)
౫. 'భద్రకరికోటులం వెల్వడె రాజువెంటఁ జయ్యనఁ
బదమేఘగాళితతు లందుకజాలకయుక్తిఁ బూనఁగన్.' 1(158)
[అథ శృంఖలా, అన్దుకో నిగడోఽస్త్రీ స్యాత్'...అన్ద్యతే నేన అదిబన్ధనే...(అన్దూదృమ్భూ"
ఇతికూః, స్వార్థేకన్..."స్వార్థికాః ప్రకృతితో లిఙ్గవచనావ్యతివర్తన్తేఽపి" ఇతి పుంస్త్వమ్...
త్రిణీ వేడీ ఇతి ఖ్యాతస్య అని రామాశ్రమి.]

(2) 'అగస్తి' ౧౧

'స్వస్తికృద్వాస్తవ స్తుత్యగస్తి' 2(89) 'హంసమున కగస్తి పరమహాసం బగుటన్.' 4(178)
౧. 'వ్యక్త చిహ్నైశ్చితో జాతి శబ్దోఽపి వ్యక్తివాచకః
యథాగస్తి నివాసాదిక్ దక్షిణాశా ప్రకీర్త్యతే.' కా. క. ల. 2
['అగస్తే ర్మని విశేషస్య' - టీక.]
3. 'అగస్త్యాగస్త్యవధ్వస్త న్యస్తత్రస్త సమస్తవసు.'—,,—3
౪. 'వాతాపినోఽగస్తిః ర్రాత్రేః ప్రభాతమ్.'—,,—139 పు.
౫. 'అగస్తిచారః' బృ. సం. 2. [ఉ. 'అగస్తితీర్థంబు'] కాశీ. 6(180)
'ఉపానయన్తి కలహంసయూథ। మగస్తిదృష్ట్యా పునతీ పయాంసి
ముక్తాసు శుభ్రం దధతీవ గర్భం। శరద్విచిత్రైశ్చరితై శ్చకాస్తి.' కావ్యాను.131(11)
౬. 'భిస్సాశ్వేతతరప్రగద్ధవిసర జ్యోత్స్నామహారిస్ఫుతయః
పూపవ్యూహా సుశష్కులీగణముఖ క్షోణీభ్రదమ్భోళయః

తత్రాప్యాదవదాన్య రుచ్యపరమాస్నా ద్యర్ణ వాగస్త్రయః
శిగ్ర్వాద్యాశను కూటనాగవారయో ధాసంశ్చ విప్రాదయః.' రుక్మి. పాణి
['అగస్తిః స్యాదగస్త్యవత్.' ఇతి ద్విరూపకోశః - టీక.] 68(1)

౭. 'గిరిజాఽగస్తి రిన్ద్రాగ్ని(?)శ్మా ద్వాపరో ద్వాపరాచ్యుతః—కా. క. ల.

౮. 'శరదీన్దురవిపటుత్వం జలాచ్ఛతా గస్తిహంసవృషదర్పాః
సప్తచ్ఛదపద్మనీతాభ్ర ధాన్యశిఖిపక్షమదపాతాః.' కా. క. ల.

౯. 'దీని నగస్తి వాఁబరఁగుదివ్యమునీంద్రుఁడు తొల్లి ప్రీతితో
భూనుత యగ్ని వేశుఁ డనుభూరిమునీంద్రున కిచ్చెవారలుక్
మానుగ వాఁడు నిచ్చిరి క్రమంబున నేనును నీకునిచ్చితిన్
దీనికి నీవ యర్హుఁడవు తేజమునం గడుఁబెద్ద గావునన్.'-భార. ఆది. 6(99)

౧౦. 'అట్టిసభయం దగస్తిమతంగాది సిద్ధమునులును...ఉందురు.' భార. సభా. 1(90)

౧౧. 'మనులే తెంచినవార్తఁ దెల్పు రఘురాముంజేరి నీవంచగ।
స్తినియోగించిన ద్వారపాలకుఁడు సముద్రేకత్వరంబోయి.' కం. ఉ. రా. 1(89)

(49) 'వితీర్ణి.' ౩౦

'దంభాపేతవితీర్ణి తోయములు' 2(35) ['వితీర్ణి=దానసంబంధులగు'_టీక.]

౧. 'వితీర్ణిమహిమార్ణవా విభవయోగ సంక్రందనా.'-శృం. నై. 2(146)

౨. 'ప్రకటిత మైనవిశ్వవిభుపాణికిఁ బుట్టె వితీర్ణి యా వితీర్ణి కనితకీర్తి గల్గె. కావ్యా. 6(26)

౩. 'సెతినఖిలాశా పూరిత మై తను మెచ్చెను।భూరివదాన్యులవితీర్ణిఁ బోల్పఁగఁబట్టె' జ.వి.5(195')

౪. 'వితీర్ణిమందారంబు.'-మార్కండేయపు.

౫. 'కర్ణనికంటె దాత...యంద్రు సం
పూర్ణవితీర్ణి మంత్రిజనపుంగవు సిద్ధయతమ్ముఁ గొమ్మనిన్'-దశకుమార. 1(71)

౬. 'వర్ణనీయకీర్తి వైభవప్రభూతభూతిద్ప। క్ప్కర్ణకుండలా, వితీర్ణికర్ణ, దీర్ణహృద్భ్రిము
దుర్దర్ణయారిమానహారి దుర్భరానకార్భటీ। ఘూర్ణమానకొండపల్లి కొండవీటిమండలా.'-
మను. 8(144)

౭. 'అత్మకుమవితీర్ణి ననురాగయుక్తి మై। విశ్వ మెల్లఁ బల్లవింపఁజేసి
యుదయశిఖరి పేరియున్నతనూత్న సిం। హాసనాగ్రసీమ నలరె నినుఁడు.' కవికర్ణ. 4(197)

౮. 'పాకనకుమనోహృదిష్టఫల వారవితీర్ణికలాచమత్కృతిన్.' చంద్రికా 5(98)
['వితీర్ణి = ఇచ్చుటయనెడు' - టీక.

౯. 'విరతసురతతి వర్ణ్యమానవితీర్ణి చాతురీపోపుష్యమాణంబులగు.'—,,—6(48)

౧౦. 'అభయవితీర్ణిధుర్యకరుణామృతవర్షము చూపు మేఘుసన్నిభునకు.'-క. క. ర. 6(210)

౧౧. 'వరుణుకుఁ జే సాఁచినసుఫలం బందని దివిజభూరుహము వితీర్ణియెంత.'-నారా.పంచ.పీఠి. 89

౧౨. 'తపనసూనుఁ[illegible] వితీర్ణి పెంపునన్.'-శకాపు. 1(41)

౧౩. 'పరస్పరా। [illegible]తస్థితకపోల ఫలకప్రతిబింబవిలోకనామృతా
శ్యాకవితీర్ణి[illegible]నరపామభవంబున [illegible]త్రికన్.'—,,—6(124)

౧౪. '[illegible]డు [illegible]య వితీర్ణివిహారుఁడు.'—,,—8(256)

౧౫. 'తూలించె బుధులలేములు। కీలించె వితీర్ణిచేతఁ గీర్తుల దిశలన్.'-శృం. శా. 4

౧౬. 'సకలవిద్వజ్జనాభివర్ణితోదీర్ణ వితీర్ణవిభవాధఃకృతరాజరాజ.'-కం. పా. గద్య. ఉత్త.

౧౭. 'అవితీర్ణఖనికి.'-శృ. రా. వి. 4(5)

౧౮. 'ఏవేళ మీజయశ్రీ వితీర్ణకళావివేక వైభవములు వినుచునుండు 4(7)

౧౯. 'వితీర్ణిధనదుఁడు.'-పెద్దాడ. శకుంత. 1(92)

౨౦. 'అచతుర్థకులసుధాంబుధి నుదయించె। నమితకాంతిచంద్రుఁ డవనిధరణ
దిగ్గజేంద్రమును వితీర్ణిమందారంబు। మల్లసైన్యవిభుఁడు మహితకీర్తి.' మార్కం-పీఠిక(80)

౨౧. 'భద్రగుణాభిరామ రిపుభంజనభీమ సమగ్రధైర్యహే
మాద్రిసదృక్ష సంతతదయారసరమ్యకటాక్ష కామినీ
భద్ర నితాంతభక్తిసముపాసితరుద్ర వితీర్ణికేళిక
ల్పద్రుమతుల్య భూరిభుజభాస్వరవైభవ నిర్జరేశ్వరా.' 3(893)

౨౨. 'భద్రవితీర్ణిసంపదలఁ బ్రస్తుతిఁ గాంచినయట్టినూత్న కల్పద్రులు'-శంకర-హరిశ్చం. 1(32)

౨౩. 'అహీనవితీర్ణినిదాను' 4(93) ౨౪. 'శ్రీరూపధృతవితీర్ణి। స్థారితవారిరుహాసాథ -,,- 5(1)

౨౫. 'తిరుమలరాయ శేఖరవితీర్ణియఁ జెక్కువిధంబు లొటఁ ద।
త్స్ఫురణముచేతఁ జుమ్ము హరిపాక్కిలిచేరె హిరణ్యగర్భుఁ డా।
హరియు నభోమణిం గదిసె నల్ల నభోమణి యుండసాగ నం
బరమున నంబరంబు గనుపట్టని దయ్యె విచిత్రరీతిగన్.'-అం. భా. 66

౨౬. 'వితీర్ణిఁ దగు కొన్నన్ నారసింహాధిపున్.'-రామాభ్యు. 1(106)

౨౭. 'త్రిపురాంతకునకు వితీర్ణిదీక్షానిధికిన్' హరవిలాసము-పీఠిక. 85

౨౮. 'కురంగనాభిగంధసార కుంకుమాదివాసనా।,
పరంపరావితీర్ణిశస్తభవ్యహస్తపల్లవా.'—,,—4(98)

౨౯. 'అనూనవితీర్ణి పెంపునన్ దైవతమేదినీధరము.' కళాపూర్ణ-పీఠిక 41(39)

౩౦. 'కామితార్థవితీర్ణికర్ణాయమాన పల్లవలోకపటుఝిల్లిలంజెతల్లి.' నిరంకుశ (41)

(59) 'హట్ట' ౨౦

'హట్టవీథస్తంభంబుల్.' 2(85) ['హట్ట = అంగళ్లయందు'-టీక]

౧. 'ఘనఘనాఘనఘటాకఠోర ఘర్ఘరధ్వానగోధూమ ఘరట్టంబు అగుహట్టంబులవలనను.'
శృం. నై. 2(87)

౨. 'ప్రతిహట్టపథే ఘరట్టజాత్ । పథికాహ్వానదసక్తుసౌరభాత్ ।
కలహాన్న ఘనాన్ యదుత్థితాత్ । అధునాఽపు వ్యజతిఘర్ఘరస్వనః.' నైష. 2(85)

౩. 'అట్టియట్టాలతోరణహట్టఘట్టమ...రమ్యంబు కరవీర మనుపురంబు.'-పాం. రం. 5(29)

౪. 'దిగ్పాలాకరకన్దుకః స్మరవధూపీయూషముక్తామణిః ।
కామక్షోణిపతేర్విహారకమలశ్రీనిర్వ్యూహాహాచారాకతః ।
హట్ట(ట్టే) వ్యోమ్ని వికీర్ణ తారకమణిః శ్యామావణిక్స్వభ్రమః
స్ఫారః స్ఫాటికసంపుటః కుముదినీ కాన్తోఽయ ముజ్జృంభతి.' సు. ర. భా. చంద్రో. 98

౫. 'సాటోప వ్యోమహట్టో పితరజనితణిద్నోయకోన్మక్తతారా
ముక్తాహారావహారా త్తరళఖగరవప్రోత్థితా కీర్తికాన్త్యై

కర్షన్నమ్భోజమ్భోదర విహరబహిర్నిస్సరత్షట్పదాళీ
కాలవ్యాళీం కరే నాకలయతు దినకృత్ కల్మషోన్మూలనం వః.' సుభా. ర. భాం. సూర్య. 18

౬. 'చట్టలు డప్పిమై నపురుసారయి ఛాత్రులు దారు కాశికా
హట్టమునందుఁ గూటికి నుపాయము లేక పరిభ్రమింప వా
రెట్టరి పోవ నిమ్మనుచు నించుకయేనియుఁ దాల్మి లేక యే
కెట్టు భుజించువాఁడ జలజేక్షణ యొక్కఁడ నీగృహంబునన్.' కాశీ. 7(180)

౭. 'వైశ్యుండు పదా । ర్థానయసార్థము పోయెం
దా నొక్కఁడు హట్టమునకుఁ దదవసరమునన్.'—,,— 5(63)

౮. 'ఎట్టెట్టూ; విన మైతి మింకనొకమా తేర్పాటుగాఁ జెప్పుమా
భట్టారా యని నందికేశ్వరుఁడు విస్పష్టంబుగాఁ బల్కినన్
పట్టెం గంఠబిలంబు చేయి దివియన్ రాదయ్యె వారాణసీ
హట్టస్థానమునందు వ్యాసునకు శిష్యశ్రేణి భీతిల్లఁగన్.' 7(10)

౯. 'భూతబేతాళ డాకినీ ప్రేతరంక భైరవ వ్రాతనిర్మితప్రాకార
వప్ర హట్టకుట్టిమంబగు పీఠాపట్టణంబుఁ బ్రవేశించి.' భీమే. 2(56)

౧౦. 'ఎట్టు పాసితి నవిముక్తహట్టభూమి యెట్టు షాసితి విశ్వేశు నిందుధరుని.'—,,—2(88)

౧౧. 'ఘట్టతరోద్ధతిం గరిముఖంబునఁ బీలిచి గౌతమీనదిం
బుట్టిన సత్ప్రవాహజలపూరముఁ ద్రుస్సన నూఁదుచుం బురీ
హట్టమున న్మహోత్సవవిహారము సల్పెను గౌరిదేవితో
ల్పట్టి గణేశ్వరుండు సురభామినులోలమునం దొదుంగఁగన్.' 5(116)

౧౨. 'సాళువరాజఘోరాహవహట్టంబునఁ బారసీకతురగఘట్టంబులంగనుపుగొట్టి.'' వరాహ 1(120)

౧౩. 'సప్తదశైవ సా లోభా ద్వాత్రింశా హట్టతోరణే
జనస్య పణ్యతాం నీతా లోకే జాలకధాభిధా.' సమయమాతృక. 2(6)

౧౪. 'ఏవంవిధైవ మార్గే । పరిశీలితహట్టచేట కటుకానాం
ప్రౌఢిః కట్టకతీక్ష్ణా । భవతి పరం పణ్యజీవన శిశూనామ్.' 8(14)

౧౫. 'ప్రాతర్విచిన్త్య యుక్తం । సా గత్వా హట్టభాణ్డశాలాగ్రం
కామిజనకస్య వణిజః । స్ఫీతార్థసమృద్ధిమద్రాక్షీత్.' 8(51)

౧౬. 'మృగమదనిదాన మటవీ కుఙ్కుమ మపి కృషకవాటికా వహతి
హట్ట విలాసిని భవతీ పర మేకా పౌరసర్వస్వమ్.' ఆర్యా. స. శ. మాది (9)

౧౭. 'హట్టే హట్టే పటోత్తమ్భ । స్తోరణం చ గృహే గృహే
పురుషే పురుషే ప్రీతిః సంప్రాప్తే తత్ర మన్త్రిణి.' కీర్తికౌముది. 4(8)

౧౮. 'హట్టంబులు మట్టుకోలు వట్టి.'—రామాభ్యు. 249

౧౯. 'కనకమయ కూటకుట్టిమ కాంతము.' హరవిలాసము 7(177)

౨౦. 'మహా[illegible] । హట్టతలంబునన్.' బసవపురాణము. 2(90)

౨౧. 'పట్టణవీథుల్లోఁదు నవపత్త్ర భవనంబులయందు డాకినీహట్టములందు.' రుక్మా. 1(169)

(16). 'కేరు' ౧౬ 'కానిం దంచును గేరు[illegible]' 2(28)

౧. 'తిరశ్చాం విహితే చైవ జాయతే కేకరేక్షణః.'-కర్మవిపాక. ౧౦
౨. 'పిత్రావివదమానశ్చ కేకరో మద్యపస్తథా...వర్జనీయాః ప్రయత్నతః' - మనుస్మృతి.
[కేకరః=తిర్యగ్దృష్టిః'-అని మాధవటీక.]
౩. 'విదితాభిప్రాయఇవ సతత మిన్ద్రాయుధ శ్చటులశిరః కేసర సటాహత్యా కూణిత కేకర తార కేణ తిర్యక్చక్షుషా విలోక్య' కాదంబ. పూర్వ.
[ఇదియు ఆముక్తమందుంబోలె అశ్వముంగూర్చియే చెప్పఁబడినది.]
౪. 'అరక్తకేకరతర కనీనికేన చ చక్షుషా' —,,—
౫. 'కాతరతా కేకరిత । స్మరలజ్జారోషమసృణమదిరాక్షీ ।
మోక్తుం నమోక్తు మథవా । వలతేఽసా వర్ధలబ్ధరతిః.' ఆ. స. కాది. 26
[కేకరితే = కుటిలీకృతే = జీవానందటీక.]
౬. 'కేకరాక్షి'-కాశి. 5(815) [ఆఙ్పూర్వకమనుట తమయాక్షేపములేదని వాదింతురేమో యని పైయనాఙ్పూర్వకముల నుదాహరించితిని. ఆఙ్పూర్వకములనుం గొన్నిటి నుదాహరించెద.]
౭. 'ప్రత్యగ్రోన్మేషజిహ్మా క్షణ మనభిముఖీ రత్నదీపప్రభాణా ।
మాత్మవ్యాపారగుర్వీ జనితజలలవా జృమ్భితైః సాఙ్గభఙ్గైః ।
నాగాఙ్కం మోక్తుమిచ్ఛోః శయన మురుఫణాచక్రవాలోపధానం ।
నిద్రాచ్ఛేదాభితామ్రా చిర మవతు హరేర్దృష్టి రాకేకరా వః.' ముద్రా 3(21)
['ఆకేకరా=ఈషత్సంకుచితా'-టీక.]
౮. 'న్యఞ్చత్కుఞ్చిత మున్ముఖం హసితవత్సాకూతమాకేకరం...
చక్షుస్సాస్త్రు చ వర్తతే రసవశాదేకైక మన్యక్రియమ్.' బాలరా. 2(19)
౯. 'క్రీడాక్రోడే నఖకోటిచఞ్చుపుటకవ్యాఘట్టనోట్టఙ్కిత ।
స్తన్యాః కున్తలకౌతుకవ్యతికరే సీత్కారసీమన్తితః ।
పృష్టాశిష్టదవామనీస్తనభరో త్స్వాఙ్కపాళీసుధా
పేకాకేకరలోచనస్య కృతినః కర్ణావతంసీభవేత్.' అలంకారసర్వ. స్వభా.
౧౦. 'అలసాలోలము లై యచంచలము లై యాకేకరాగ్రంబు లై ...
చెలువం బొందెడు చూపు లింతి నెరపెన్.'నరస. 3(35)
౧౧. 'స్మేరాకేకరతారయో స్తరళయో స్సాకూతయో స్సాశ్రుణోః ...
సోఽహం భాజనతా మగాం చిరతరం ద్రాఘీయసో ర్నేత్రయోః' మల్లిక. అం. 1
౧౨. 'నిమీల దాకేకరలోలచక్షుషాం, ప్రియోపకణ్ఠం కృతగాత్రవేపథుః ।
నిమజ్జతీనాం శ్వసితోద్ధతస్తనః । శ్రమో ను తాసాం మదనో ను పప్రథే.' భారవి. 8(53)
౧౩. 'శిష్టచీర్ణధర్మదూషకః కేకరాక్షః'-వృద్ధగౌతమః.
౧౪. 'కిఞ్చిత్కేకరవీక్షితం కి మపిచ భ్రూభఙ్గలీలాయితమ్'-య. తి. 2(219)
౧౫. 'వ్రాల్చె నెమ్మోము లజ్జాభరంబు పేర్మిఁ । గేకరాలోకనంబులఁ గల్గుమలఁగి.' హరవి.3(81)
౧౬. 'దృష్టం తస్యాశ్చిరపరిచితస్నిగ్ధ మాకేకరాక్షమ్' ప్రద్యుమ్నాభ్యుదయ (IV-85)

(61) 'హసన్తిక' ౨౬

'సాగరుహసంతి' 4(135) 'యువతి। కరవిధూతహసంతి కెంగారచయములు.' 5(115)
౧. 'సరభస జయధాటీ చండ వేదండకోటీ । కర కమథు హిమానీ కంపితా కావధూటీ

పరమహిత హసంతీ భావభా గ్స్ఫూర్తి తేజః । పరమదహనకీలా ప్రస్ఫురచ్చక్రవాళా.'

౨. 'కవిమతిరివ బహులోహా । సుఘటితచక్రా ప్రభాతవేళేవ [మను. 5(107)
హరమూర్తిరివ హసన్తీ । భాతి విధూమానలోపేతా.' భోజప్రబంధము.

3. 'నిర్ధూమాఙ్గారభరితహసన్తికాయన్త్రస్య చ సుభగఙ్కరః...
హేమన్తసమయః సమజృమ్భత.' భోజచం. అర. 80.

౪. 'మడుత పసిమిడి గింటెముల్ మంజిడిజిగిదోమతెరమంచములు హసంతులు జవాది
యగులుసిరులు చిన్నెలు గాఁగ నతఁడు గడపెఁ జలినెలలు తద్వధూకుచశరణుఁడగుచు.'
కళాపూ. 7(175)

౫. మాఘకావ్యమునకు గోపాలపండితకృత టీకపేరు 'హసన్తి.'

౬. 'విలసదగరుధూపితై ర్నికేతైః । కుటిలదృశాం కుచమణ్డలైశ్చ కోష్ణైః
కథమపి శిశిరవ్యథా మనైషుః।స్ఫురితహసన్తికయా చ కేఽపిధన్యాః.'-ది.సూ.చ. 15(137)

౭. 'ఉపాంవహాకారి తనూవిధూనన జనవ్యూహోపభూజృంభమా ।
ణహసంతీజ్వలనంబు... హేమంతంబు.'-హంసవిం. 8

౮. 'పరితనిర్ధూమవహ్నిహసంతులు... హేమంతవాసరములు.'—,,—

౯. 'కాలకళాదయాళి దినకాంతిహసంతికలోన యామినీ ।
బాలకసామ్మునేయుటకు భాస్కరుఁ డక్కటికంబుఁ గాఁచి.'—,,—

౧౦. 'అగ్రే నుపర్గ్రోత్థితశీతబాధా । మిన్ద్రో ర్ద్వయిన్ద్రో శ్చ సమన్వయేన ।
హర్తుం వహత్యగ్నిమయీం తృతీయాం।హరో హసన్తీమివహన్త దృష్టిమ్.' విశ్వ. 26(321)

౧౧. 'తక్రం త్ర్యూషణచూర్ణయుక్త మథవా మత్స్యం హసన్తీం సతీం ।
తద్వత్కస్తూరికల్లికా నథ కథాం । శీతాతురః శీలయేత్.'-రోలంబరాజీయము.

౧౨. 'భా. 'శిశిర పవనబాధాం నాశయన్తి ప్రియాణాం ।
కుచకలశహసన్తీ సేవనాలోఽప్యజస్రమ్.'' రససదనభాణము.

౧3. 'హసన్తీం వా హసన్తీం వా హసన్తీం వామలోచనాం ।
హేమన్తే యే న సేవన్తే తే నూనం దైవవఞ్చితాః.'-సు. ర. భా. హేమన్త. (5)

౧౪. 'జరీజృమ్భత్ప్రోషిత ద్యుమణి కర సందోహ సదృశ ।
స్ఫురద్దీప్తివ్రాత ప్రగుణ తరతారుణ్య సుభగాం ।
హసన్తీం హేమన్తే పరిజనయుతాం వా సువదనాం । ।
హసన్తీం సేవన్తే పరిణతమహాభాగ్యనిచయాః.'—,,—(27)

౧౫. 'హిమభయా న్నదనోఽపి హసన్తికా । మకృత సద్మని పద్మదృశో హృది ।
అపరథా కథ మాస్మమనోరమం । ప్రియసుఖాయ తదీయకుచద్వయమ్.'

శా. భా. వన. 8(90)

౧౬. 'కాన్తాం భజన్త ఉదయోగభృతో విధూమా ।
గ్నావ్యోక్త్యాం ప్రగేఽత్ర శివమూర్తిసభాం హసన్తీమ్ ।
వక్త్రం వికోణవికమ్య విపర్యయేణ ।
కమ్పావిః కాశవలిలాసతాం చ ధన్యాః' రు కి. హాని. 9(87)

౧౭. 'మరువక గంధిలంబులును మందరవిద్యుతులుఁ దుషారధా।
పరములు సర్వవాంఛితవసంతికముల్ సముదగ్రసారథా।
గరుపరిలిప్తభోగియువకంతతలంబులు నై తలిర్చు వా।
పరములు దంతపీత్కృతికరంబదముల్ తుహినాగమంబునన్' రామాభ్యు. 5(125)

౧౮. 'నిశి నిశి తుహినాంకుజ్యోత్స్నయా జాతజాడ్యా।
కృతిరివ రవిమూర్త్యా ముల్లసన్త్యాం వాసన్త్యామ్।
ఇహ కురగృహపఙ్క్తి ర్వాసరే వాసరేసా।
బత తపతి పతాకా హ స్తవిస్తారణేన.' హమ్మీరమదమర్దననాటక—V-24

౧౯. 'విరతహసన్తికా ఉయూథే...వికాసమానేదుషి వసన్తమాసే'-హేమభూపాల. I-పు. 19

౨౦. 'హసన్తికాధూపనిర్భర గర్భవేశ్మని.'—,,—IV పు. 143

(29) 'దాత్ర' ౧౬

'భక్తవృద్ధ్యై మ తృణదాత్ర' 2(98)

౧. 'ముగ్ధస్నిగ్ధ విదగ్ధ పాత్రగాత్ర దాత్ర' కా. క. ల. 1. ౨. 'తత్రదాత్ర క్షేత్ర.'-,,-8

౩. 'తీక్ష్ణాని ప్రతిభాస్త్రాణి కటాక్షా స్సూచికా నఖాః
దాత్రకల్లకశూలాని కుఠారః క్రకచ స్తథా.'—,,—4

౪. 'నళినవనగరగాత్ర తుత్త్ర నేత్రాస్థి దాత్రమ్.' కవి. క. ల.

౫. 'వక్త్రా ణ్యలక ఫాల భ్రూ నఖా జ్కాజ్కాక ఉష్ట్రికాః
ధగ్నకబ్కణ బా ణేన్దు దాత్ర కుద్దాల చన్ద్రికాః.'—,,—

౬. 'పీయూషప్రసృతి ర్న వా మఖభుజాం దాత్రం తమోలూనయే
స్వర్గజ్ఞావిమనస్కశోకవదనస్రస్తా మృణాళీలతా
ద్విర్భావః స్మరకార్ముకస్య కిముపి ప్రాణేశ్వరీసాగసా
మాశాతను రుదఞ్చతి ప్రతిపదిప్రాలేయభానో స్తనుః' అలం - రూప.

౭. 'ఇతరసచివ దాత్రం డిద్ధలక్ష్మీకళత్రుండు.' దశ. 1(120)

౮. 'అప్రపన్నదైత్యలతా దాత్ర భానుపుత్ర.' పాం. రం. 5(87)

౯. 'చనవున ధనమున మదమున జనపతి తమ్ములను దాఁపు జనులను గడవన్
మనిపెడుగృహప్రధానుఁడు, తనసంతతిలతకుఁ దాని దాత్రము జగతిన్' బద్దెన.

౧౦. 'కౌండిన్య గోత్రునకును।ద్దండాహితసచివ మతిలతా దాత్రునకున్
పండిత చింతామణికిఁ బ్ర।చండవచోవిభవ విష్ణుకయ్యాఫణికిన్.' శృం. శాకుం. 1

౧౧. 'ప్రోషితయువతి హృత్పుట భేదదాత్రంబు.' చంద్రవర్ణన.
శ్రీనాథుని వల్లభాభ్యుదయము - ప్రబంధరత్నావళి. 461.

౧౨. 'పక్షిరాజపత్త్ర రాతిసత్తృణదాత్ర।వంతి భయవిరామ కాంతిధామ
ఇంద్రనీలమూర్తి సాంద్రపాండురకీర్తి।' అప్పకవి 8 ఆ. 286

౧౩. 'ప్రవిమలచారిత్ర భవలతాశివదాత్ర'। బసవపురాణ. 7(277)

౧౪. 'మాషేణాదమతః ద్రా ఘ్దాత్రేణ ముఖమూసవూలకం లునీహి' హర్ష. 8.

౧౫. 'పతల్లోష్టలగుడ కోణకఠారకీలకుద్దాల ఖనిత్రదాత్ర యష్టిభిరపి'—హర్ష. 7

౧౬. 'పురాణపర్యాణైక దేశదోలాయమాన దాత్రైశ్చ—,,—

౧౪. 'భినత్తి చిత్తే దాత్రేణ లోకః.' ఇతి కల్పద్రుమః.
౧౫. విశదీకృష్టాంతికత । నటతిం మాటరయము దాత్రమై దలకంగా
విస్ఫురింగ ప్రకృతిని బురుషుని । వెలుంగజ్ఞానదృష్టి నవలోకించుచున్.
మహాభార. శాంతి, ఆ. 4(336)
౧౬. 'అలుకులు గాంగులు నాదిగాఁ గలభాండములును దీరములు కయ్యలును వోల్ల...
తే. కోకలలుఁ బట్టుకంబులు స్రుక్స్రువాద్య । పాత్రదండకమండలు దాత్రములును
లోనుగాఁ గల్గువస్తువుల్ శుద్ధిఁ జేసి । మయము లొక్కట నడపించె మనుజనాథ.
భార. అశ్వ. ఆ. 3(156)

(47) 'వార్ధ (ర్ధ్ర) క్రవసు' 'వార్ధ(ర్ధ్ర) క్రవస్సైకచేత్ర.' 2(99)

౧. 'గోకర్ణం గాహమానాః పృథుతరప్లవతగ్రాహిణః కమ్రరావాన్
ఆకర్ణ్య దిగన్తాన్ అపి చ విదధతః కర్దమం ప్రచారాన్
ఏతే ధావన్తి వార్ధ్రక్రవసమురధను రారయన్తః సమన్తాద్
దాప్యణ్యోఽభ్రవీథీ వనమివ శబరభ్రాన్తిభాజోఽమ్బువాహాః' సు. ర. భా. 557 (80)
౨. 'అక్రమమున ధరఁ దిరుగుచు; విక్రమమునఁ దుండు కార్తవీర్యార్జున వా
ర్ధ్రక్రవసాదుల కోడిన। విక్రమశకథలు గల వనియు వినుమనిపల్కెన్.' కం.పా. ఉ.రా.8-177
[ఇట నీశబ్దము సంబంధిపరము, ఆముక్తమందలిదియు అట్టి నిష్పన్నమై పుత్త్రపరమైన దని తలంపవచ్చును.]

(48) 'వార్ధుషిక' 3

'లీలావార్ధుషికా' ['విలాసము చేత...వడ్డికాసుల వాఁడా'—టీక] 2(99)
౧. 'తలార కిరాతాతుకాలిక, నియోగి వార్ధుషి శాహిరాష్ట్రకాః... తేషు సర్వే అన్యాయవృద్ధయో వార్ధుషికాః స్వన్తం కోశం దేశం చ వినాశయన్త్యన్తి.' నీతివాక్యామృతము-వార్త.
౨. 'ప్రతిరోద్ధా గురోశ్చైవ త్యక్తాగ్నిర్వార్ధుషిస్తథా' మనుస్మృతి.
3. 'చారా వార్ధుషికా దుష్టాః పరస్వానాం చ దూషకాః'—మనుస్మృతి.

(28) 'తృణతా' ౬

'మణిచిత్ర మురత్ప్రణతా చిరద్యుతి' 5(145) [మురత్ప్రణత(తా) = 'దేవధనువు' - టీక.] 'తృణతాను ధనుష్యపి' నానా.
౧. 'వస్త్రా యాదవసన్తతిః [illegible] తా చేతుం స కోనన్తరః
[illegible] స్తృణతాధరై రగతుంచ త్స్వద్ధా [illegible]
[illegible] బలభద్ర చక్ర మపి [illegible]
[illegible] జగీషు రఘ్నుణం స ప్రేరయ ద్వారణమ్' ర క్షి. పాండ. 3(40)
['సః = ర క్షి, వస్త్రాః = [illegible]' 'తృణతాయాః = ధనుషః' టీక.
౨. '[illegible] విశ్వం దధానా అపి
[illegible] తృణతాం లోకే [illegible]
[illegible]
[illegible] ర క్షి. పాండ. 6(21)
[తృణతాం = [illegible] - టీక.]

౩. 'స్వాగుణై రాఫలప్రాప్తే రాశ్రయ్య గణికా ఇవ
కాముకానివ వాళీకాం స్త్రీణతా స్సహసా౽ముచన్.' మాఘ. 19(60)
(ఇందలి వర్ణభేదమునకు ఈ విమర్శలో ఈశ్లోకముం గూర్చిన చర్చం బరికించునది.)

౪. 'అహం భువనయోని స్స భీమ స్సాత్యం ధనఞ్జయః
తృణతాలమ్బినో దగ్ధుం జాతా స్త్రీతాగ్ని తేజసః'
ఇది బాలభాగవతమున 5 (109)— (శ్రీకృష్ణభీమార్జునులు జరాసంధునికడకు మాఱు వేసములంబోఁగా, అతఁడు మీ రెవరని యడుగఁగా, కృష్ణుఁడు వచించినయుత్తరము)

౫. 'నిర్భిన్నం శతశ శ్శరై స్తవ వపు ర్బాణై ర్ద్వయోః పునః
సంధాస్య త్య చిరా జ్జరేతి విమతే మైనాం దురాశాం కృథాః
నో కామార్యపి పాలనం తవ పరా శక్తిః క్రియాతుం క్షమా
ప్రాణః స్యాత్ తృణతావలమ్బిని భవ త్యాకృష్ణవర్త్మా క్రియాత్.'
(తంపుంగూర్చి కృష్ణవాక్యము-జరా = రాక్షసీవార్ధకం చ...కామారీ = స్కన్దసంబన్ధినీ-శక్తిః = ఆయుధవిశేషః - అన్యత్ర - కామారీ శక్తిర్యౌవనబలమ్ - యౌవనశక్తిరేవత్వాం రక్షితుమశక్తా కిముతజరేతి ధ్వనిః - తృణతావలమ్బిని = ధనుర్ధారిణి. వి. 'ధర్మోసా తృణతా స్త్రీయామ్-అస్త్రియాం చాపధనుషీ వి'తి వైజయన్తీ. కృష్ణవర్త్మా-క్రియః-కృష్ణేనసహాకలహః (వానితో పోరుపెట్టుకొనుటను అనుటకు వానిదారిని పోవుట అందురు) అన్యత్ర తృణతా తృణత్వం తదవలమ్బిని తృణేన ఇత్యర్థః...అకృష్ణవర్త్మా క్రియాత్ అగ్నిసంపర్కపర్యన్తం ప్రాణ శ్శక్తిః స్యాదితి. చమ్పూ భాగవత 4(59) టీక.—'తృణతా తు ధనుష్య పీతి భాస్కరః.'

౬. 'అనూపస్థలమిల బహుతృణతానిబిడమ్ అనవధి
బలమథనదిశ మభి బల ముదచలత్. వేమ. III-పు. 128

ఇప్పటికి ఈ ప్రథమపట్టికలోనిపదములు మహాకవిప్రేష్ఠము లనియు, ఇవి వాఙ్మయకలశపాథోనిధిలోని యమృతంపుంగరుళ్లనియు, కవనమధువుకట్టిన కలకండపెళ్ల లనియు, భారతీదేవతాగ్రవేయక మహాభాస్వర ముక్తాఫలంబు లనియు, విశదీకరించితి నని తలంచుచున్నాను.

అప్రయుక్తము అని కడి పెట్టుటచేత నివి భావికవులకు ప్రయోగానర్హములై నష్టప్రాయములగు నని ఏతద్రక్షణార్థము ఈ యారంభముం గావించితిని గాక. ఈపట్టికంగూర్చి నా తెలిపిన సామాన్య మెల్ల ఇందలి రెండవపట్టికకునుం జెల్లుననియు హెచ్చరించు చున్నాఁడ.

ఇఁక రెండవపట్టిక నించుక విమర్శించెద.

అచ్చ తెలుఁగు పట్టికలోని శబ్దములలో - లాఁపరా, తూఁపరాణి, పాత్రేను - ఇందు తొలిరెంటికిని ఆంధ్రనిఘంటువులలో ఆముక్తమాల్యదా ప్రయోగములే ఉదాహృతములు; ఇవి రెండును లాపర, లాపరా, తూపరాణము, తూపురాపి అనురూపములతోను, 'జలనూత్రములో నాగబంధపుపలక' 'నీళ్లపారేతూము' అనువర్థములతోను బ్రౌనుదొరగారిచే పఠితములు. ఆ యర్థములకు వారు మామిడివెంకయ్యగారి యాంధ్రదీపికకు అనుబంధము గాఁదగు 'దేశీయతెలుగులు' అను నిఘంటువును ప్రమాణీకరించినారు.

'తూపరాణపుటచ్చుతూ మెంప్పరముజల । బారితుంచనఁగను తనరునుజల
నిర్గమము తన్మూలంబున నీటితోడ । వచ్చుతృణములఁ జొరనీని పలక పేరు
లాఁపరాయంచు జనులుపల్కుఁగను వెలయు.' ఆం. భా.

'పాత్రేను'నక సీతారామాచార్యులవారు (పాట్టి+రేను)—ఒకదినుసుచెట్టు అని వ్రాసి నారు. మఱియు, ఈమూఁడింటికిం గాక కడమ 40 టికిని బహుళప్రయోగములం జూపెదను.—

అచ్చతెనుఁగు పదముల పట్టిక

(1) 'అడ్డిగము' - అడ్డిగ(?) ౨

(ఈశబ్దము ఆముక్తమాల్యదలో లేదు. ఇది. శ. ర. మందును లేదు. ఇది 'అడ్డిగ'కు వచ్చిన పొరఁబాటు గావలయు.)

'నేతిలడ్డిగలు న.' (97) ('లడ్డిగలు - కూచిమూతి పిడతలు' - టీక.)

౧. 'నేతిలడ్డిగ నీళ్లునించినసొరకాయ.' హంసవిం. 1

౨. 'సరకులుంచినమాత్రసంచితో నంటఁగట్టినయట్టి నేతిలడ్డిగ దనర్చ.' బ్రౌను,

(23) 'జడి.' ౧౮

'గగనము నీరుబుగ్గ కెనఁగా జడివట్టిననాళ్లు.' 1(80) 'దివిఁ గ్రాయుమౌక్తికంబులజడి.' 4(96) 'నాగిలి రజ్జడిని గృహులు' 4(127); 'నాన్పఁ జేడ్పడ జడిమేఘుఁడు' 4(129) 'కంపటిమంచ మెక్కి—రి... రెడ్లజ్జడిఁ' 4(134) (ఇందెల్ల జడి యనఁగా ముసురు,వర్షము, A torrent of rain' అని బ్రౌను.)

౧. 'ఎం దుండుగురివెందపందిళ్ల పూఁదేనె। జడి యిందుశిలలందు జాలువాఱ.' మను.

౨. 'జడిగొనిసమ్మదాశ్రుకణ జాలములొల్కఁగ.' పారి. 3(5)

౩. 'వానయవశ్య। మింకబహువాసరముల్ జడివట్టునం చొగిఁ.' హరవిలాసము. 2(18)

౪. 'మూర్యోదువాసరంబు లకాలవర్షంబు। జడివట్టి; కురియఁ బర్జన్యుఁ బనిచి'—,,—

౫. 'జడివట్టి కుసుమవర్షములు గురియ.' శ్రీరం. మ. 2(382)

౬. 'జడిగొనుమధూళికా సారముల పూరముల' - రా. పాం. 2(6)

౭. 'నిచ్చలం బైన తేనియ వానజడిసొంపు। లాలితదానధారాళి గాఁగ.'—,,—౭

౮. 'వెడవిలుతు చేత వగునలజడియుఁ దేనె। జడియుఁ గమ్మని తెమ్మెర ల్దొడరుజడియు.' కువలయాశ్వ. 3(82)

౯. 'వెన్నెల జడివానగాఁ దలఁచి.' చంద్రికా. 4(107). ౧౦. 'జడిగొనిపరిప్లవత్వంబు'

౧౧. 'వానకాలము వచ్చె వర్షంబులందందు। జడివట్టికురిసె నాసావియందు.' కాశీ. 7(40)

౧౨. 'వృథాలాపప్రబంధంబులఁ । జడివెట్టం బని లేదు' 4(50)

౧౩. 'ముమ్మరపుం దేనియజడి । చెమ్మలవనవీథు లెల్లఁ జెన్నగుటఁ జామీ
కమ్మవిరితావి మోపరి । తెమ్మెర లొయ్యొయ్య వెలిచి తిరుగుట లెల్లన్.' శ. శ. ర.

౧౪. 'కంపితశాఖిశాఖాశిఖాపత్త్ర। కుసుమముల్ జడివట్టికొనికురియఁగ' దశావ-వ.

౧౫. 'హిమంబు పేరిటన్ । జడిగొన నొప్పునత్తుహినశైలము.' వామన.

౧౬. 'పెన్పగయు నీసున దోషము పెమ్మనంబులో। జడిగొనియుండుఁ గావున.' నృసిం.

౧౭. 'కెంజిగిన్ । జడిగొనుపద్మరాగమణిసౌధములం దలిరాకుమ్రాకులు.' కళాపూ. 8(216)

౧౮. 'ఈకమ్మపూఁదోఁట యీ తేనియలజల్లు। పీకోమలపుగాడ్పు లీవెన్నెలబయళ్లు' ప్రభా. 5(152)

(4) 'ఉలియ.' ౨

'గల్లుమం చులియు' 1(74) 'తూర్యములు లులియఁగ' 4(84) ['ఉలియఁగ = ధ్వనిచేయు చుండఁగా' - టీక.]

౧. 'కలకంఠి రొుత్రోవిఁ గాఁగిటిలోఁ జేర్చు। గంకణఝుణ ఝుణత్కారములియ.' విక్ర.8(64)
౨. 'ఘోరకోపవేగధీరోత్థ లలియంగఁ। బలుకు నిట్టు క్షేత్రపాలకుండు.' పాం. రం. 5(184)

(86.) 'బారాసి' [బారాది? బారసి?] 3

'బారాసిదినంబులు' [బారాసి = పంద్రెండు' - టీక.]

[ఈపదము శబ్దరత్నాకరములో లేదు. మూఁడువ్రాఁతప్రతులలో 'బారాది' అని యున్నది. శ. ర. లో 'బారాది' శబ్దమున్నది. దానికి 'అధికము' అర్థముగా తెలుపఁబడియున్నది.]

౧. 'ఎగువపాలిమేర బారాదియగుదూరం బేఁగఁ బోఁగువారించి.' మను. 4(87)
['బారాది = అధికము' - టీక.]

౨. 'బారాదిసొమ్ము లుండఁగ । హారముగైకొనుచుఁ జనియెనండజము.' పాం. రం. 4(232)
['హారముచే' - పా.]

శ. ర. లో బారాదిపదమునకు పై రెండర్థములును, అందులకుపై రెండుప్రయోగములును వ్రాయఁబడి యున్నవి. ఇందువలన ఆముక్తమాల్యదామూలటీకలయందు 'బారాసి' రూపము ప్రామాదికమనియు ఉపోద్ఘాతపట్టికయందు తదనువాదమాత్రత యనియు నెన్నఁదగియున్నది. పట్టికాకారులు 'బారసి'ని ప్రమాదవశంబున 'బారాసి' యని పఠించిరను పక్షమున-'బారసి పోసీదు' 4(50) [బారసి = ద్వాదశీవ్రతము' - టీక.]

3. 'బారసి దాఁటెడు భయమునసలిల । పారణ గావించెఁ బార్థివుం డంత.' [శ. ర.]

ఈరెంటను ద్వాదశీతిథియర్థము. పంద్రెం డనునర్థంబును దీనికిసంబంధించినదే; 'బారసికి' ప్రకృతి 'ద్వాదశి' యనియు పంద్రెండవ తిథియర్థమనియు వైకృతదీపిక. ఇచట 'బారసి పోసీదు' అనుచో ద్వాదశీవ్రత మని టీకలో నున్నది. వ్రతార్థము ఎక్కువగా లక్షణచే లబ్ధము. 'బారాసి'ని దీనికి రూపాంతరముగాఁ గొనువెడల, తద్భవములు అర్థమున ఇంచించుక మూలాతిక్రమణము నొందుట అపూర్వము గాదు; గావున 'బారాసి' అనఁగా పంద్రెండు అనియు నర్థము ఉండవచ్చును. మఱియు 3(15) పద్యములో బ్రౌనుదొరగారు 'బారాది' యనియే పఠించి దానికి పంద్రెండు అని టీక ప్రతిపాదించియున్నారు.

(22) 'చుయ్యంకి' ౧ 'డక్కచుయ్యంకిలోనగు...వాదిత్రతయపరంపరలు మొరయ.' 4(85) [ఇట బ్రౌనుదొరగారిపాఠము. 'ఢక్కచుయ్యంకి' - అని]

౧. 'తప్పెట గిడిబిడి తుడుము చక్కచుయ్యంకియును దాళ మహోత్తాళంబులును.' హంసవిం.4

41. 'సన్నగాళె' ౧ 'కిన్నెర సన్నగాళె వీణె ముఖవీణె' 4(85) [దీనికి శ.ర.లో ప్రయోగము లేదు]

౧. 'కాంస్యశృంగకాహాళంబులును సన్నగాళె నఫీరు కరకొమ్ము నాగసరము...' హంసవిం. 3.

(5.) 'ఎడకాండ్రు' ౪ 'తమకం బురికిం జనుదెంచినప్పు డెల్ల నెడకాండ్రగుట' 4(35) [వంటెనకాండ్రు' అని టీక.]

'మును వార్ధిఁ గూర్చునెడకాఁ డౌటన్.' 2(52) శ. ర.లో ఈపదముగలదుగాని, దీనికిం బ్రయోగము లేదు.

౧. 'అమరుఁ డెడకాఁడుగా నొకకె మక్కువఁగన్గొనె పిగ్గు ముందటన్
దిరుగఁ జలుక్యవిశ్వనృపతిన్.' కావ్యా. చూ. 2(28)

౨. 'అట మట మేలి కేలికొమంగవ; నంగదళంగు లయ్యెన
క్కట కటకంబు లింతి యెడకత్తెలు నీకడవాడి పాడిరే.'—,,—(78)

౩. 'వీతయుతవాతత్యమతియును నైనన్ను। గాలిక దా వెదక త్రై గాcx.' వశ. 6(180)
౪. 'ఎడకాలకనములు నడుచుక త్రైకాంద్ర। కిచ్చకమ్ములు గాcx మెచ్చు లానని.'
శ్రు. రా. కే. ఖి. ఖి. 675

(10) 'కక్కసము' ౨ 'కక్కసము గుదింప' [కక్కసము - కఠినము - టీక.]
'కక్కసాన నిటు మ్రొక్కించి' 4(85) ['కక్కసంబునన్ = బహుసంకటముచే]

౧. 'ఉక్కళ మైనమంచిమనువొప్పెడు నాహయరత్న మెక్కినన్
గక్కస మేమి లేక రవగాలము జోడన యడ్డపేరెముల్
దుక్కు దువాళి జంగనడలుం గనిపించుచుఁ బోయిపోయి రా
జక్కడ వన్నెసోఁకనటుపోయినినన్ గదలెన్ జరీలునన్.' సారంగ. 1(82)
౨. 'కక్కసపు వంకగోరులఁ ద్రొక్కిత్రొక్కి। కలుకు ముక్కున నందంద గఱచికఱచి
పూసరొయికటియుఁ బోఁగునఁ బొందనీక। చెఱిపె ముత్యాల పేరు విచ్చికపుఁ బులుఁగు.'
పాం. రం. 4(289)

ఈ ప్రయోగములును, శ. ర. లో ప్రదర్శింపఁబడిన యితరములును అన్నియు ఇంచుమించుగా తుల్యార్థములే.

(7) 'ఇజ్జింతలు' 3 'గృహాద్వైతంబు లిజ్జింతలింక' 4(48)
౧. ఎవ్వాఁడు వింధ్యాద్రి నిజ్జింత లింకించె। గంభీరహుంకార గర్జనమున' భీమే.
౨. 'కన్నుఁగోనలం దంకురితంబు లైనదరహాసలతంబులు పద్మనేత్ర యి
జ్జింతలు సేసెఁ బత్తుమలయారమిఁ గాటుకచిమ్ము చీకటిన్.' శృం. నై. 7(198)
౩. 'ఈక్షింపఁగా నేర్చె నిజ్జింతఁజూపుల। మోవిఁగూర్పఁగ నేర్చె మొలకనగవు.' శ.శ.ర.8(226)
ఈ యన్నిటను ప్రస్తుతశబ్దార్థము లించుమించుగా ప్రకృత్యనుగతములే.

(40) 'వింగడము' ౬ 'వింగడంబైనట్టి ముంగిట.' 4(50); 'వింగడమైన రొక్కవవవీథి.' 4(5)
ఈశబ్దమునకు నవే ప్రయోగములు శ. ర.లో నుదాహృతములు. ఇందు తొలిదానికి సుందర మనియు రెండవదానికి విస్తీర్ణమనియు శ. ర. నిరూపితార్థములు. ఈ భేదమునకుం బ్రమాణము శ. ర. లో నుపన్యస్తముగాదు. ఇది వికటశబ్దభవ మని సీతారామాచార్యులవారి సైకృతదీపికలో నున్నది. ఇట తొలిదానికి వ్యాఖ్యలో విరళ మని యర్థ మున్నది గాని, సుందర మని లేదు. శ. ర. లోని యర్థములు సైకృతదీపిక ప్రకారము తత్ప్రకృతియైన వికటశబ్దమునకు సంస్కృతమునందే కలవు. 'వికటః పృథుళే రమ్యే విశాలవికరాలయోః.' నానా. ఇందలి కడపటి యర్థమున వింగడ శబ్దమునకు ఈ క్రింది ప్రయోగము శ. ర. లో నే దత్తము:—

౧. 'అంగజహరుని ప్రసాదము। నం గలుగుచు వచ్చె సుతుఁడు నాఁ డాదిగ మా
వంగడమున వది యిప్పుడు। వింగడమై తాఁకు రుద్భవించె న్నారన్.' విజయ. 2(8)
'వింగడించు' అని ధాతువు గలదు శ. ర. లో సకర్మకముగా మాత్రమే పఠితము:—'వేఱు పఱుచు, విభజించు' అని యర్థము.
౨. 'అమర[illegible]వరాంచితవృత్తులు వింగడించి' - హ. న. 2 ఆ. శ. ర.
[illegible] అకర్మకముగాఁ గూడను ప్రయోగములు కలవు:—
౩. 'వివిధ[illegible] [illegible] లటు పెక్కుతెఱఁ [illegible]వింగడించుచున్
[illegible] [illegible] [illegible] దండెం నిల్పి [illegible]

విడికొలులాఁది పట్టుకొనిబిట్టుగఁ గేకలువేయుచున్ బోరుల్
మూడికొనఁ బిడ్డ గిటుచు సముద్రతిచేఁ జెయిపోక మాటుచున్.' ప్ర. వేం. శి. వి. 84.

౪. 'గిబ్బ చెదిర్చి కొమ్ముల ఘళీలు ఘళీలునఁ గుమ్ములాడు దా
రబ్బిక రొమ్ముచిత్తరువు వాత్తిఁబెనంగుచు బొందకోల బల్
దెబ్బలు ఫేటకోపరితతిన్ గళిపెట్టుగఁ దాఁకఁ బోరి చె
ల్లుబ్బుచు వింగళించి తగ నుద్దిగ నిల్వ బహూకరించుచున్.'—,,—92

ఈ రెంటను కేళుపడుట యర్థము ఈధాతువునకు, కృదంతమును గలదు.

౫. 'దండనిల్కడ కద లుదుటు కలయ మెలఁకువ వింగళింపు దిశాప దిశలు... మొదలగువిత్మ్ము
లెఱింగి'—,,—78

౬. 'బంగరుఁదాటి మ్రాఁకులకు బాసటబాహులు, రూప మారయన్
శింగము, సన్న చెన్నడుము, చెల్వగుఁ బ్రక్కలఁ దార్క్ష్యపక్షముల్
వింగడపుంగను ల్గలవు, విష్ణుఁడు గాఁదగునొక్కొ! నాదుక
న్నుంగవ నావరించెదు ననుంగు తెలుంగున నెవ్వఁడో గదా.'

['వింగడపు' విశాల మైన.] మధ్యమవ్యాయోగము. వేటూరి ప్రభాకరశాస్త్రి కృతము.

(82) 'నిట్రు' 3

'దశామినాఁ దేశధ(భు?)క్తముఁ జేసియవలినాఁ డోర్చి జాగరముతో నుండు నిట్రు.' 4(50) ['ఉండునిట్రు = ఉపవాసముండును.' టీక.] [ఈశబ్దమునకు శబ్దరత్నాకరములో ఇదే ప్రయోగము, వేఱు లేదు.]

౧. 'అక్కటా యేమిచెప్ప వింధ్యాద్రిదమన। కాశిలో నేడునాళ్లు నిష్కారణంబ
శిష్యులును నేను నిట్రుపాసెంబు వడితిమమర గంగానదీసైకతములయందు.' భీమేశ్వ.2(100)

నిట్రుశబ్దము విశేషణ మైనప్పుడు శుష్కవాచక మని శ. ర.; అందులకు నిట్రుపాసము అని అందే ఉదాహృతము. కావున నిట్రుశబ్దము వృక్షపర్ణాదులకు నిట్రువృక్షము నిట్రుపర్ణము అని శుష్కవాచకముగా విశేషణముగా ప్రయోగములుండవనియు, ఉపవాసమునకే విశేషణ మగు ననియు సూచితము. నిట్రువృక్షము, నిట్రుపర్ణము ఇట్టివ్యవహారము లేదు. ప్రకృతిలో నీశబ్దము అత్యంతార్థవాచకమయిన నగుఁగాక, రూఢిచే ప్రకృతార్థమున నియంత్రితము. దానంజేసి యిది విశేష్యత నొందినప్పుడు నిట్రుపాస మనఁగా శుష్కోపవాసరూపమయిన యుపవాస మని యర్థము; గావున పానరుక్త్యదోషము లే దని యెఱుంగ నగును.

'సతతంబు నిట్రుపాసములతో నుగ్ర। తపము గావించుచు' వరాహ. 7(78)

"ఎన్నఁడుఁ జూడకున్ వినము నిట్టిమహాద్భుత మేమి చెప్పుదున్
గిన్నరకంఠి పుట్టిడినకేలునఁ గాశిపురంబునందు భి
క్షాన్నము లేదు నీయదుగు లాన నిజంబుగ విన్నవించెదన్
నిన్నటినుండి యేము నిరసీఁగియు నుంటిమి నిట్టుపాసముల్" కాశి. 7(179)

'నిట్టుపాసముల్' అని కడపటిముద్రణము. ['నట్టుపాసముల్ - అని పూర్వముద్రణము.] నిట్టు నిట్రు శబ్దములు రెండునుం గలవు. నిట్టునకు నిట్రు రూపాంతర మని శ.ర. కావున ఈచోట పేరూరు మున్నగు వానిని ఇతరములకు గ్రాహకముగాఁ గొనవచ్చును.

(25) 'తపారంబు' ౧

'తపారపుఁజుంగులు' 2(75) 'వెలిదపారంబుమించు' 4(58) [తపారంబు = పాగా.]

[బ్రౌనుదొర తపారమనఁగ తపాళము రూపాంతరమనియు, పళ్లాయి యర్థ మనియు, తెలిపి, అందులకు.—౧. 'మూపునం బడిశము, జుంజుఱుం దలఁ దపాళము.' వెంగళరాజు పంచతం. (29) అను ప్రయోగము నుదాహరించినాఁడు.]

(7) 'ఎలగోలు' ౯

'ఎలగోలుజల్లు' ['మొదటవచ్చినవానజల్లు' - టీక] 4(91) 'గాలియెలగోలుచేఁ గొమ్మగదలి' ['ఎలగోలుగాలిచేతను' అని టీక.]

౧. 'అగుచుఁ దేఁటికదుపు లామనిఁ దలకూపెఁ। జూపుదనుక నెల్లచోటఁ దోఁట
యందు దాము యగుచు నమ్మరు నెలగోలు।పోఁజులనఁగఁ జూడ్కి పండు వగుచు.' పారి.3(51)

౨. 'మరుఁ డొనర్పఁగల కోల్తలకుం దివురు తమకపు ముంగలిపోఁజులు నిగిడించుక్రొవ్వాడి తూపులరూపున నొండొరువుల మఱుపెట్టి చూచు నెలగోలుచూపుల నితరేతరధైర్యంబులు గంటిపడ నొంటిం బచ్చెనయొూవరుల వపియించువధూవరులును'—,,—2(52)

౩. 'చెఱముకి యగ్గి జానకిత్రాటిమిడుఁగుఱు।గ్గార లెడునది యెలగోలుమూఁక.' కువలయా.2(127)

౪. 'అరిగి మహాభయంకరతరాహవదోహలబాహవప్రతా
పరుచులు వోలుచెందిరపుఁబావడచేఁ బుఱచేయి వీచి సు
స్థిరమతి నంపపెట్టుకొలఁదిన్ గజరాజము నిల్పి దానవే
శ్వరుఁ డెలగో లొనర్పఁగ నిశాచరుల న్నియమించినంతటన్.' 2(128)

౫. 'చిత్తజాని సేన లెలగోలు చేసినట్లు।కలుకఁబలుకులఁ జిలుకలకొలికి పలికె-' మల్ల.విప్ర.3(87)

౬. 'పుష్కలావర్తకాంభోధర వ్రాతంబు। లెలగోలువర్షించు నెన్నఁ దేని.'—,—కాశీ. (52)

౭. 'రాలఁ దుపాకులన్ బలుఫిరంగుల భంగము నొందఁ జేసి గ।
గ్గోలుపడం గడంగి యెలగోలు బలంబు చలం బెలర్పఁగన్' కృ. రా. వి. 3(71)

౮. 'అళగరన్న తాలూకు యెలగోలు తుపాకిజనం ఆరు వేలు।ఒడ్డుతీరితుపాకులచేత అని చేయసాగిరి'

౯. 'ఏకోజీవగైరా యెలగోలు తుపాకులజనం ఎనిమిదివేలున్ను' తంజా. రాజుల చరిత్ర.

(43) 'హదను' ౨ ('అహదనం జెలంగుజనము')

౧. 'పదను దొరకొనుఁడుఁ జెచ్చెర। వదలక వెదవెట్టుహాలిక వర్గమురీతిన్।
హదను దొరకొనుడుఁ గార్యము। వదలక తా నిర్వహింపవలయున్ బతికిన్.' బద్దెననీతి.

౨. 'చదువులకు మేర యెయ్యది?। చదివినమాత్రంబె చాలు సరసవచస్సం।
పద దా నేర్చినకొలఁదిని। హదనఁ గవితఁ జెప్పిహారికి నర్పింపఁ దగున్.'

పీఠిక ప ౧౫-అబ్బయామాత్యుని యనిరుద్ధచరిత్రము.

(9) 'ఓహరిసాహరి' ౫ 'ఓహరిసాహరిం బ్రభమ పెల్లెక్కుడుధారల.' 4(98)

౧. 'ఇట్లోహరిసాహరిం బెనఁగు హారార్జునులయందు' హరవిలా. 7(78)

౨. 'ఓహరిసాహరి మదయ్యాలచేరుగా।పెనుకొంచుఁ దొరలుచుఁ బెనగుకడలు' భార.విరా. 3(165)

౩. 'ఉభయబలంబులుం బరికొని యోహరిసాహరిం బెనఁగుచుండె' ద్రోణ. 3(140)

౪. 'అహరిఁబాచి పోటుల నహంకరణంబుల దైత్యసేవతో।నోహరిసాహరిం బెనఁగ' వరా.6(115)

౫. 'ఓహరిసాహరిం బెరసి యొండొరు లోర్వక యస్త్రశస్త్రని
ర్వ్యాహమునన్ రథద్విపతురంగపదాతులఁ బిల్కుమార్చున
య్యాహవసీమలం బ్రకపితాంతకునట్లు పరాక్రమించుచో
కోహటపాటు దోఁచెదు నయో! మది నిత్తఱి నేమి హేతువో?'

భాసునికర్ణభారము వేటూరి ప్రభాకరశాస్త్ర్యాంధ్రీకృతము.

(14) 'కెలసము' ౬ 'పుట్టరాఁ గెలసమొ నాఁగ' 4(96) [కెలసము=అక్కఱ, పని.]

౧. 'ఇంతటికెలసంబుఁ దీర్చవలదే' భార. అర. 6.—అని శ. ర.

౨. 'ఏను నీ చుట్టమనై భుజాబలమునొంపున నీకెలసంబుఁ దీర్చెదన్'—,,—5(228)

౩. 'అక్కలసం బెవ్వరి కెఱిగింతు'—సౌప్తి. 1(28)-అని బ్రౌణ్యము.

౪. 'చెలువ రతాంతవేళ బలుసిగ్గున నంగము దాఁచుకొంచు దు।
వ్వలువ గ్రహించి కట్టుకొన వల్లభుఁ డొయ్యఁ జెఱంగుపట్టి యో।
కలికిరో యింతసేపు పొడగానని సిగ్గుపు డెట్లువచ్చెనే।
కెలసము దీఱె నంచుఁ గనుగీటితొ మున్నడ నుండు ప్రీడకన్.' దశా. 7(161)

౫. 'మఱియున్ బెక్కుఋషులంబులఁ బట్టిరి । యక్కలసము మాని తనిసి
రది పండగుటన్'-వెంకటరాజపంచతంత్రము - అని బ్రౌణ్యము

౬. 'కెలసము చేసియు నవసియుఁ । గొలిచినబుణ మెట్ల యానివలయపలె యు
క్కొలు వేల యుత్తరోత్తర । ఫలసారమె రాజసేవ బద్దెనరేంద్రా.' బద్దె. నీతి. 70

౭. 'సమరంబున రావణు వధించి యందు నా కెలసంబునకు మెచ్చి' భా. అర. 3 అ. 131

(13) 'కిసరు' 'కన్కుసరుడుగం గావ నప్పగించెదుమాడ్కిన్' 4(175)

['కిసరు=కోపప్రయుక్తమైన నేత్రదోషము. ఈశబ్దము తెనుంగునను గలదు. మదరాసులో ఉత్తమకుటుంబములలోను వాడుకలో నున్నది. శిశువులు, నిద్ర పోక చిరవేడ్చుచుండిన 'కిసరు తగిలినది' అందురు; అందులకై దిగఁదుడుపులు, మంత్రితవిభూతిని లలాటాద్యవయవములందు పెట్టుట, లోనగుపరిహారములు సేయుదురు. కావున నిది కేవలము తులువబాసయొయనం బనిలేదు.]

(17) 'గండె' ౨

'జిగురుగండెలఁ బోలె నల్లుకొని'4(35) [ఇటజిగురు తర్వాత అరసున్నమూలగ్రంథములో ముద్రితముగాదు.] 'గండెయును నల్ల దాసరి గాఁడు కిరియు' 5(41) 'గండెయనుమత్స్యమును'-టీక.

ఇట రెండవప్రయోగమునే బ్రౌనుదొరగారు 'కండె' యని గ్రహించి మత్స్యవిశేషమర్థము అని తెలిపినారు. మఱియు దీనికి 'గండి'-గండియ-గండె-అనిరూపాంతరముల నిచ్చినారు. కాకి గండె-కాకిటిగండె అను తద్విశేషవాచకములను సయితము పఠించినారు.

హంసవింశతిలో భద్రసేన యనుధీవరజాయ కథలో-'కొరడు దాసరికొయ్య' అను సీసపద్యములో, మత్స్యజాతి విశేషపరిగణనములో, కుదను.—

'మోర పక్కెర దొందును గూరముక్కు । పుల్లరుజు గజ్జిగండయు బొమ్మడాయు
యల్లె దమ్ముప్పుఁజేఁపయు గొల్లదొందు।పరిగ రొయ్యాది యగు మీలఁ బట్టునతఁడు'

అనుగీతములో కవి 'గండె' నే 'గండ' యని పఠించినాఁడు. ఇది బ్రౌనుగారు చెప్పని మఱియొక రూపాంతరమేనియు నగును. ముద్రణములో నున్నదానిని ఉన్నట్లే 'గండ' యనియే

యుదాహరించినాఁడను; దోషభూయిష్ఠమైన యీముద్రణములో 'గండె' [టీక గండి 'గండియో గండె] గండ యని పడుట ఆశ్చర్యముగాదు. పయిగా ఈ రెుత్వాత్వములకు తుదకు చెంబడి వ్యవహారమే ప్రమాణము. ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసములో ప్రస్తుతరూపమే ప్రయుక్తమై యున్నది. ముద్రణమం దిట్లున్నది:—

౧. 'నల్లె గండె రొయ్య పర కాదిగ చేపల బట్టి బెట్టుగన్'

పట్టికలో 'జిగురుగండెలు' అను ప్రయోగములోని 'గండె,' యే యభిప్రేతమేని—

౨. 'స్వజాతిద్విజాతుల రాఁబిలుచు పులుఁగుల దీములు గట్టియు జిగురుఁగండె లమర్చియు చంద్రికా. 2(18) ఇట అరసున్నకలిమిలేములు సంపాదకమతభేదప్రయుక్తములు.

(19) 'గార' ౧ 'మహీసంరక్షకాగార యీబలె' 420 ['గార=గచ్చు'-టీక]

౧. 'చటులకృపీటసంస్థితరసాస్థలి ప్రీలక యుండ గార యి

చ్చుటకును బోలె శంఖమణికుక్షి కదంబము నుగ్గుగా.' మను. 6(105)

(16) 'కొడిమెలు' ౨ 'కొడిమెలు గట్టుకుఁడి' 5(58) ['కొడిమెలు=లేనినిందలు'-టీక.]

౧. 'జడముడి జాహ్నవీతటనికాకరపోతముఁ జూచి యెవ్వరీ

కొడిమలు గట్టి పెండ్లికొడుకుం గడియారము మోవఁ జేసి రం

చడుగ వివాహవేదిపయి నంబిక నెచ్చెలిఁ జూచినవ్వు నా

మృడుఁడు నృసింహశౌరికి సమిజ్జయముల్ దయసేయుఁగావుతన్.' జైమిని. 1(2)

ఇందలి తుదియత్వము ముద్రకప్రయుక్తము. ఎత్వమే సీతారామాచార్య పఠితము. ఏపాపమును ఎఱుఁగనివానిని పాపముచేసినాఁడనుటయే వట్టినింద. ఆముక్తమాల్యదటీకలో జైమినిభారతమునుండి యీప్రయోగము ఉదాహృతమైయున్నది. అట్లున్నను దీనిని అప్రయుక్తములపట్టికలో ఉపోద్ఘాతకారులు ఏల చేర్చిరో!

౨. 'మిగుల వెఱఁగంది యంతట నగుచు మీరు। సృష్టికర్తలె ట్టైనను జేయఁగలరు।

మదికి వలసినయట్లు సేయుదురుగాని।వట్టికొడిమెలు నాకును గట్టఁజనదు.' కళాపూ. 5(56)

(29) 'తాపెకత్తె' ౨ 'ఈలువుటాండ్రకుఁ దాపికత్తెవా' 5(70) (పట్టికలో పాకత్వము. ఇత్వముండవలయును. 'తాపికాఁడు. N. S, A Pimp. Satyabh. 8(115)' గ్రామ్యము.

౧. 'తాపికాఁడైన పాదలి మందడీఁడు' నవనాథోపాఖ్యానము.

౨. 'తాన చోరులకును దాఁపికాఁడై పేవ। ధారి మిన్నకేనిఁ దపముసేయు

చున్నయట్టు వలుకకున్నవాఁడని యెగ్గులాడి యారెకులు నయంబులేక' భార. ఆది. 4(268)

'కాకత్తియవర్ణకంబులు పుంస్త్వస్త్రీత్వంబుల మఱుబర్థంబునం దాటాదులకగు' బాల.

(11) 'కరుసులు' 'కంపలను వ్రేలెడుకరుసులు' 6(17) [పచ్చిచర్మము అని టీక.]

దీనిని చర్మార్థమున గ్రామ్యశబ్దరత్నాకరములు సరళాదిగా పఠించుచున్నవి.

(21) 'చావడము' 'గుజ్జుపుఁ జావడములమీఁద' 5(96) 'గోడిగల జావడంబులకున్'

ఇట రెంటను తట్టు అర్థము. ఈరెంటిలో 'చావడము' శ.ర.లో లేదు, 'జావడ'మున్నది.

(24) 'టెంకి'—

'చమురైకతోల్కుబుసంబు టెంకియును' 6(6) ['టెంకి=తల్లాయి' టీక] ఈశబ్దము ఈ యర్థమున శ.ర.లో లేదు. దానంజేసి యిది సీతారామాచార్యులవారు అంగీకరించినది కాదని

తెలియనగుచున్నది. దాసరిపళ్లాయికి వాచకముగా వారు 'టెక్కె' శబ్దమును పఠించియున్నారు. ఆంధ్రదీపికానుబంధంబునఁ 'టెంకి' యనుశబ్దము టోపికి వాచకముగా పఠితమని బ్రౌను దొరవారు తమ నిఘంటువులో తెలిపినారు. ప్రకృతవాక్యమున 'ఉబుసంపుఁటెక్కె' యని మదరాసు రాజకీయ పారస్త్య గ్రంథభాండాగారమందలి (G. O. M. L) రెండు వ్రాఁతప్రతులపాఠము. అందే మఱియొక వ్రాఁతప్రతిలో 'ఉబుసంపుఁడెక్కె' అని పాఠము. ఆముక్తముద్రణములోనే 'గాదగట్టుకపచేరుల టెక్కెయు' అని ప్రయోగమున్నది. అట 'టెక్కెయుఁ = పళ్లాయియు' అని టీక. ఇదియెల్లం బరికింపఁగా 'టెంకి' పాఠము సరిగాదనియు 'టెక్కె' యని పఠింపవలయు ననియు తోఁచుచున్నది.

(87) 'మరులుఁదీఁగ' ౨ 'మరులుఁదీఁగ మెట్టి'

శ. ర. లో 'మరలుఁదీఁగ' యని పఠితము. అందులకు ఈపద్యమే ప్రమాణీకృతము. ఇటం బట్టి కాతన్నూలములందలి యరకున్నలకలిమిలేములను పరికించునది. శ. ర. లో 'మరులుఁదీఁగ', మరులుజడ, మరులుమాతంగియు పర్యాయపదములు. మరులు గలిగించు(ట ప్రాతిస్వికగుణముగాఁ గలుగు)నోషధి గాన 'మరులుదీఁగ' యని యౌగికముగా ప్రయుక్తము. అట్లే తట్టీకలో 'వెఱ్ఱి తీఁగను' అని వివృతము. అదియు దానిసంజ్ఞాభేద మయినను గాఁదగును. యోగముచే ప్రకృతార్థస్ఫోరకముగాను ఉన్నది. ఇదియును నట్టే. ప్రసిద్ధ సంజ్ఞ 'మరులుమాతంగి' యనునది. అందులకుం బ్రయోగము.

౧. 'గంబూరమును జాజికాయ లుమ్మెత్త విత్తులు మర్లుమాతంగి కలువగడ్డ' హంసవిం. 5
౨. 'జాజికాయయుఁ గురాసానియోమమువస । చెంగల్వ మర్లుమాతంగి పచ్చయెన్నులు-''
ప్ర. రా. వేం. 640.

'మరులుఁదీఁగ' యను నీప్రస్తుతసమాసము 'ఇంద్రనీలము'నుటకు 'ఇంద్రమణి' యనుటవంటి దనియేని తలంపనగును.

(12) కాడువడి 3 తమిస్రఁ గాడుపడి పొలంబు లెల్లఁదిరిగి' 6(12)
['కాడుపడి=త్రోవఁదప్పి, కలవరపోయి'-టీక]

బ్రౌణ్యనిఘంటువులో 'కాడుపడుట, అనుపదమునకు 'దిగ్భ్రమపడుట' అని యర్థమును, అందులకు ఇదే ప్రయోగమును గలవు. శ. ర. లో కలఁతపడు' అని యీయర్థమే యీఁ బడినది. అందులకు ఈ క్రింది ప్రయోగము లుదాహృతములు:—

౧ 'ఈ డమ్మికొంద్రు జనములు । పాడబు లాగమును లమ్మ్రి బ్రదుకుదు రెండున్ ।
'కేడియ లమ్ముదురచ్చోటు । కాడుపడినకలియుగమునఁ గౌరవముఖ్యా.' హరివం. ఉ. 9
౨. 'కాలుకొన్నంతయుఁ గడువేగమునఁ బాఱి కనుకని దెసలందుఁ గాడుపడియు.' నిర్వ 4(76)
శ. ర. మందే ఈయర్థమునకే 'కాడ్పడు' అనురూపమునకుం బ్రయోగము:—
3. 'వృత్రునిఁ జంపినప్పుడె సురేంద్రుని మేకొని బ్రహ్మహత్య త ।
ద్గాత్రము కంపమొందె మది కాడ్పడియెన్.' ఉ. రా. 7.

(3) 'ఉరు.' 'ఎరవుగ నిచ్చునది మిథము రొట్టయిన నురున్'4(21) ఇది పోవుటే యురున్.6(28)
['ఉరున్ = మేలగును'-టీక.]

ఈధాతువునకు సీతారామాచార్యులవారు 'శ్రమగు, 2 'తగు' అని యర్థములు వ్రాసి

‘నమ్మిమియయురణ్’ అను ప్రయోగమును ప్రదర్శించినారు. ఈ ప్రయోగముగల పద్యము సటీక నీతిసంగ్రహములో నిట్లు కన్పట్టుచున్నది:—

౧. ‘నరవర సరసాన్నంబులుఁ। బరిమళసద్వస్తువులును బరమ శయన వి
స్తరములుఁ గాలాధీనత।నరుఁ బొందుం బాయు వాని నమ్మియ యురణ్.’

[‘ఉరణ్=తగును.’] ఇట నీ పదము మూలములో అలఘురేఫముతోను టీకలో లఘురేఫతోను ముద్రితము. ఆభేదము ప్రామాదిక మని చెప్పవలయునా ? ఈ యుదాహరణమందు లఘురేఫమునే సీతారామాచార్యులవారు పఠించినారు. వారు ‘ఉరవు’ అనుకృదంతరూపమును బట్టి దీనియందు లఘురేఫమును సాధించినారు. గుఱురేఫము సయితము ప్రయోగాంతరములచే సిద్ధము.

౨. ‘వెఱచితి రాఁగ దే యనిన వెండి కదా పగఁదీర్తు నీవు నా
వెఱపెటు లున్న నీరథికవీరులు వా పెద రొల్ల నిన్ను నీ
యుఱుకడకేఁగి తోడుపడు మొడ్లకు నెవ్వరి కేనినన్న నేద్రెఱ.’.........

భార. ఉద్యో. 4(179).

(6) ‘ఎఱవు.’ ౨ ‘పసులయెరవు టెఱలకు’ 2(53)

‘మేకెఱవుంగుంపటిమంచ మెక్కిరి’ 4(134)
‘ఎరవుగ నిచ్చునది మిథము నెళ్లైనురణ్’ 4(221)
‘ఎరవుగఁ బూవు సొమ్మిడి’ 5(124)

ఇట నీశబ్దము ఏయర్థమం దప్రయుక్తమనిపట్టికలోఁ జేర్చినారో. మఱి, పెంట యనునర్థమున అకారమధ్యముగా 2(53) లోను, ఉకారమధ్యముగా 4(134) లోను, ముద్రితమై యున్నది. ఇందేది నియతము? శ. ర. లో పెంటయర్థమున ఉకారమధ్యముగాని అకారమధ్యము గాదు. అకారమధ్యమున ఉపయాచితక మర్థము.

౧. ‘పద నెర వైనవా తెఱలు’ - జక్కన విక్ర. 5(37)
౨. ‘ఏను మీచెలి నింతేల యెరవుసేయ.’ శృం. శా. 2 [=లాఁతినిగాఁ జూడ]

(15) ‘కొంగవాలు’ ౨ ‘కొంగవాల్నఱకులు’ 6(85)

౧. ‘మదను ముద్గరంబు లన శంబరారి కఠారంబు లన సంగభవు కొంగవాలు లన’ భీమే. 1(117)
౨. కఠారమ్ము దరవలి కొంగవా రడిదమ్ము గండగొడ్డలి. ఉ. హ. 4(209)

(18) ‘గనపరాకులు’ ‘గనపరాకులు నిగిడ్చి చెప్పుటట్టలు శోధించి.’ 7(14)

[గన్నెరాకులవంటియమ్ములయలుఁగులను లోపలదూర్చి—,,—టీక.]

ఇచట పట్టికయందును మూలములోను టీకలోను ఈపదము గకారాదిగానే యున్నది. ఈ గ్రంథమునకు టీకను, అకారాదిగా పదములపట్టికను, వ్రాయించినవారగు బ్రౌనుదొరగారు దీనిని ‘కనపరాకులు’ అని కాదిగా తమ నిఘంటువులలో పఠించి, యీయర్థమునే ఒసంగినారు. ఈ పదము గాదిగానేని కాదిగానేని శ. ర. లో లేదు. ఈ తెలుంగుపట్టికలోని పెక్కుపదములకు ఆముక్తమాల్యదాప్రయోగములనే ప్రమాణించిన సీతారామాచార్యులవారు దీనిని పఠింపమికి కారణ మరయవలయును. వారిప్రతిలో ఈరెంట నేరూపము గాని లేదనియు, ఈరెండు రూపములును ప్రామాదికములని వారిమత మనియు, ఆప్రతిలో వారు నిఘంటువులో పఠించిన ‘గన్నెరాకమ్ము’ నకు పర్యాయముగా ‘గన్నెరాకు’ శబ్దమే యుండిన దనియు, నూహింపఁదగియున్నది. ‘గన్నెరాకము’ నకు.

౧. 'కులయాజులు ముత్యాలచవికలోన।
జలకమార్చిరి నిజకులాచారసరణిఁ।
బసిఁడిపీఠంబుపై నుంచి పద్మనయనఁ।
జెలువ మగుగన్నెరాకమ్ము చేతి కిచ్చి' శృం. నై. 6(88)
౨. 'అట్లు దాఁకిన నతండు దొరల గన్నెరాకమ్ములఁ జీకాకుపఱిచె' భార. భీష్మ. శ. ర.
'ఒంటె ప్రకృతమున గనపరాగోలలితికి' అనియున్నమేలు.

(8.) 'ఒరుదలకాఁడు' ౧

'ఒరుదలకానిం జెదరంగా వాడక' 4(220) [కొండెగాని-నని టీక.]
౧. 'ఒరుదలగా వచ్చి రొయిగి మఱుంగువడంగఁ। జెవి నిల్లుగట్టుక చెప్పిరేని—
పదర కధిపతి తెలియంగఁ బాడి యగును.' మల్ల. విప్ర. 5(40)

(42.) 'సరపణి' ౧౦

'నిజలక్ష్మి చే సరిపణుల్ మెరయంగ.' 2(15) 'సరపణు లజ్జనుల ట్లిడి పెంపఁగాబలెన్' 5(140) ['సరపణుల్=గొలుసులను'] 'చరణంపుసరపణి మెరపంబు' 7(30) [శ. ర. లో ఈశబ్దమునకు రూపాంతరములుగా 'సరిపణీ-సరిపెణ'లు పఠితములు.]

౧. 'సరపణులఁ బట్టి తెచ్చినజాగిలములు' మను. 4(31)
౨. 'సరిపెనతోడిసజ్జ బలుసందిటితాయితులు.' హంసవిం. 5
[ఈపుస్తకమందు అచ్చుతప్పులు మెండు. ఈపాదముననే 'తాయెతు' లనుటకు 'తాయితులు' అని ముద్రితము. అట్లే ఆదిపదములో ణకారమునకు నకారము పడియుండును. ఇది యాభరణవిశేషమునకుం బేరగుట, అది గొలుసుగా నుండుటంబట్టి. ఉ. మురిడీగొలుసులు, కాలి గొలుసులు, పురుచ్చేరిగొలుసులు. 'సరి+పెన...(సంధిని వర్ణవికారము)' శ. ర.]
3. 'పచ్చలకడెంబులును సరిపణులు పూని' క. క. ర. 3
౪. 'భ్రమరపంక్తులు పైసరిపణులు గాఁగ.' రాఘ. పాం. 2(5)
౫. 'అంకశపుటలుగుల క్రిందికొంకులములుకులు తగులుకొనిన యినుపసరిపెణల పెనఁకువ గలయిత్తికొమ్ముసింగోటుల గుప్పడులును.' ప్ర. వే. వి. 78.
౬. 'పసిఁడిగంటలకొలనూళ్లు బాహుపురులు।సరిపెణలు ముత్తియంపుముంగఱలుతాళి'-,,-278
౭. 'బుగడలు సానుగ్రోవులు తీఁగమెడనూలు। కలికంటు సరిపణ గుండ్లపేరు' హంసవిం. 2.
[ఇచట 'సరిపణ' అనురూపమును ముద్రణదోషముగా నేని, రూపాంతరముగా నేని ఎన్నఁదగును.]
౮. తళుకుగలమేల్మి సరిపెణుల్ దయనొసంగి'
[ఇది యథాముద్రితముగా నుద్ధృతము]-కృ. రా. వి. 1(31)
౯. 'మెఱుఁగుఁగడెంబులున్ దళుకుమించిన కంటసరుల్ కురాయులున్
సరిపెణ లుంగరంబులును నాల్గవగల్ చరణాంగదంబులున్
దురగము లాదిగాఁగ దయతో విసుదుల్ వెలయంగనిచ్చె—,,—2(145)
౧౦. 'మను పెడందయురంబునను తీనిసరిపెణల్।
మిన్న జన్నిదముతో మెలగొనంగ' దశావ. రామా.

(20.) 'గిరవుంచుట' ౬

'పురిఁ గిఱవుంచె వార్ధి నాఁ' 1(54)

పట్టికలో 'గిరవు' శబ్దమున లఘురేఫము ముద్రితము. గ్రంథములో మూలటీకలలో 'గిఱవు' అని గురురేఫము ముద్రితము. ఈశబ్దమున శ. ర. లో లఘురేఫమే. కుదువ యర్థము.

౧ 'కనుదోయి మెఱుఁగులు కంతుతూపులకడ ।
గిరవుగాఁ బెట్టితే హరిణీనయన.' జక్క. విక్ర. 7(62)

౨ 'పుత్త్రుల గిరవులు పుత్తెంచి బ్రదికిరి ।
కుంతలావంతీశకుకురవిభులు.' 4(60)

౩. 'పాంచాలభూపాలుఁ బ్రతిరోపితినిఁ జేసెఁ । గేరళాధిపునూను గిరవుకట్టె.' 5(98).

౪. 'హరిణ కరి హరి చమరంబు లత్మి కుంభ ।
మధ్య వాలాకృతులు దెచ్చి మనుపుకొఱకు ।
భిల్లపతియింటగిరవులు వెట్టె ననఁగ ।
దృక్కుచ వలగ్న చికుర చారిమల నొప్పు.' వరా. 2(113)

౫. 'నామాక్షర ప్రమాణదినంబులకుఁ దేర
గిరవున్న ముద్రయుంగరము చూచి.' శృం. శా. 4

౬. 'కోరి గిరవులు వెట్టి కొలుచుజగతీపతులు'—,,—3(రగడ)

(౪౩) 'పాగడము' ౨ ['పాగడపుఁబాదంబొప్ప' 1(56)]

౧. 'పాగడము పూస నాఁ మెట్టె బవిరి పడగ ।
చుక్కబొట్టనఁ జిటిపాటిసొమ్ము గలిగి' పంచ. వేం. ౪. ఆ—అని శ. ర.

౨. 'తొగరునూకుటడుగుల జోడించినపాలవెండి పాగడమ్ములు' ప్ర. రా. వేం. వి. 78

(31) 'దుసికిలుట' ౩

'హస్తము సెమర్ప సారెకు లస్తకంబు దుసికిలఁగ.' 2(65)
[దుసికిలఁగఁ = 'జాఱిపోఁగా']

౧. 'దుసికిల జాఱుచీకటుల దూకొనుచుం దెడుకీలుగండుపైఁ ।
బను పొనరించునిగ్గు గలఫాలతలంబున జాదుబొట్టు.' హంసవిం. 4
[దీని ముద్రణములో తప్పులు మెండు. 'దుసికిలఁబాఱు' అని యుండెంగావలయు.]

౨. 'జాతీన వెండ్రుకల్ సవరించి కట్టిన । పసిఁడివ్రాఁతరుమాలు దుసికిలంగ' నిరం. 2(21)

౩. 'ఎసఁగినబాహ్యసంచరణ మెల్లను మాన్చి మరల్చి యొద్దసం
దుసికలనీక సెమ్మనముతోఁ బిరిగొల్పినచూపు దేవతా
విసరశిరోవతంస మగువిష్ణుని పై నిడి నిస్సమీరణ ।
ప్రసరణదేశదీపరుచిత స్థితి నిశ్చలయోగయుక్తుఁ డై.' శ్రీరంగ. 2(296)

౪. 'బిసరుహ బంధువందనవిభీషణు లమ్మలికంబుతోడ వె ।
క్కసముగ శామ్పధార లొలుకం గని వీరవినోదచాతురీ ।
రసికుల రామలక్ష్మణుల రాజకుమారుల మోసపుచ్చె నే ।
దుసికిలి డాగిపోయి యొకతుచ్చుఁడు నేఁ డని చింతనొందుచుఁ.' రామాభ్యు. 8(20).

(84) 'వెరంజు' ౧౦

'కిన్కం వెరంజుసితక్రూరథవన్నభావకులు' 4(22)

[ఈశబ్దము ఇచట మూలటీకాపట్టికలలో మూఁటను పాదిగా ముద్రితము. శ. ర. లో ఇది పాది గాని పాది గాదు. వెరఁజుధాతువునను జవురుకొనుట యర్థము.

౧. 'వెలయాలివలపు కడుకో । వెలపన్ వగ లేక వాఁడు వెసఁ జీకటులన్ ।
గలవారియిండ్లచెలులకుఁ । గలవారపుసొమ్ము వెరఁజి కైకొనిఁజొచ్చెన్'-శేష. 4

౨. 'చక్కనిచొక్కపువెన్నెలరసంబు వెరంజి ప్రియాంగనాళికిన్ ।
గ్రక్కున నోరి కిచ్చి తమిఁ గౌఁగిటఁజేర్చుచు తెక్క లార్చుచున్
ముక్కున ముక్కుఁ గూర్చి రవముల్ నిగిడించుచుఁ దోన పాయుచున్,
ముక్కున డాయుచున్ గలసి మంపిలు నౌర చకోరదంపతుల్'-ప్ర. రా. వేం. 114

[దొరకిన ముద్రణములో 'బిరంజి' అని యున్నది. 'బిరంజి' 'పిరంజు' ధాతువులు శ. ర. పఠితములు గావు. 'బీరాంజు' అను సంభవమునకే 'వెరంజు' తెనుఁగు గానోపు.]

౩. 'ఈవె మన్నీఁడ నీ వీకాన వెరఁజుము'-౩౩. [3(53)

౪. 'జననియుగ్గునఁ దృప్తిసనక నిన్నటిదాఁక । వెరఁజితి ప్రేపల్లె వెన్నలెల్ల' - జై. భార.

౫. 'గురివెంద వదె గిలుబుకొనియెఁ బయ్యరదొంగ ।
విరులఁ గరికుంభకుచ వెరఁజు పై యర గ్రుంగ' మను. 8(84)

౬. 'గవిఁ దూతి యొక్కకుర్కురము తమంబులో వెరఁజి'—,,—4(52)

౭. 'మడు వెల్ల స్వైరఁజాడి మందుకయినన్ మత్స్యంబు లేకుండ' కేయూర. 3(161)

౮. 'క్రొత్తగ దీర్ఘికానికటకుంజగృహంబులఁ దల్పకల్పనా
యత్తము లైనమత్తకరు లాత్త కరాగ్రములెత్తి పల్లవో
త్పాత్తమనస్కతన్ వెరఁజియాడఁగఁ జొచ్చె బరిభ్రమించుభూ
భృత్తరువాటికావిటపబృందమిళజ్జరఠాతపంబులన్'-క. క. ర. 4(69)

౯. 'వెదకివెదకి కన్న వెరఁజాడుచున్నాఁడు ।
నీసుతుండు మమ్ము నిలువనీక' విష్ణు. 7(130)

౧౦. 'జలములు త్రిక్కఁగ సకలరత్నంబులు ।
వెరఁజి సాగరములు వీడుకొలిపి', నృసింహపు. 2(121)

(27) 'తెండి'

'అతివ పూర్ణేందుభీతిఁ దదక్షకాలఁ దెండి',5(146) [తెండి=శయనించి']

౧. 'నందినియఱ్ఱు నాకుచున్ ।బచ్చికఁ దెండి యున్నయది భామిని వేలుపుటావుఁ జూచితే.
[పారి. 2(95)]

శ్రీకృష్ణదేవరాయనివారు నిజపట్టాభిషేక మహోత్సవసమయమున

శ్రీ విరూపాక్షస్వామికిం గావించిన భూదాన శాసనము.

['శశోఽ]ప్య[వా]ర్యవీర్యః శ్రీకృష్ణరాయమహీపతిః
బిభర్తి మణికేయూరనిర్వి[శేషం] మహీం భుజే.
రోషకృత ప్రతిపార్థివదణ్డః । శేషభుజః క్షితిరక్షణశౌణ్డః
భాషగె తప్పువరాయర గణ్డ । స్తోషకృదర్థిషు యో రణచణ్డః'

హిన్దురాయసురత్రాణో । దుష్టశార్దూలమర్దనః
గజౌఘగణ్డభేరుణ్డ[ఇ] ఇత్యాదిబిరుదాన్వితః,
ఆలోకయ మహారాజ జయ జీ వేతి వాదిభిః
అఙ్గవఙ్గకళిఙ్గాద్యైః రాజభి స్సేవ్యతే చ యః

స్తుత్యోదార్య స్సుధీభి స్స్వవిజయనగరే రత్నసిం [హాసనస్థః]
క్ష్మాపాలాన్ కృష్ణరాయక్షితిపతి రధరీకృత్య నీత్యా నృగాదీన్,
ఆపూర్వాద్రే రథా స్త[క్షి]తిధరకటకాదా చ హేమాచలా న్తా
దానేతో దర్థిసార్థ శ్రియమిహ బహులీకృత్య కీర్త్యాసమిద్ధే.

ఇహ కిల జగతి నిఖిలకవిజన లాభినన్ద్యమా నౌదార్య ధైర్యాది జనిత యశఃపూర కర్పూర పూరిత బ్రహ్మాణ్డ కరణ్డేన సమరచణ్డేన విహసిత నృగ నల నహుష నాభాగ దున్దుమార మాన్ధాతృ భరత భగీరథ దశరథ రామాదిచరితేన కృతభూసురత్రాణేన పరిభూత సురత్రాణేన । గజపతిగజ కూటపాకలేన విది(త నానాక)లేన వదనవిజితామ్భోజేన భోజేనాపరేణ, కావ్యనాటకాలంకారమర్మజ్ఞేన ధర్మజ్ఞేన, ప్రతివర్ష ప్రవర్తి[త]కనకవసన్త మహోత్సవేన సవేన కృతార్థితవిప్రసార్థే[న]సార్థేన నిఖిలభూపతిమూర్ధన్యేన ధన్యేన, నాగామ్బికానరసనృపనన్దనేన నిఖిలహృదయానన్దేన,(నన్దనేన)। సమరముఖవిజయేన విజయేన దిశాం, విజయనగరే సింహాసన మారుహ్య శాసతా సకలాంభువం । భుజవిజితసామ్పరాయేణ కృష్ణదేవమహారాయేణ, భువనభరణసావధానాయ శ్రీవిరూపాక్షాభిధానాయ వినతజన వితీర్ణహేమకూటాయ హేమకూటాయతనశాలినే శూలినే మధురఫలాపూపాది హృద్యాయ నైవేద్యాయ సిఙ్గనాయకనహాలలీతి విఖ్యాతనామా చతురసీమాభిరామోగ్రామో దత్తో, విత్తోపకారిణా రవితనయానుకారిణా రఙ్గమణ్డపోఽపి విరచిత స్తస్యైవ దేవస్య తేనైవ ప్రకటితనరజనుషా ప్రమానథ[ను]షా ।

త దిద మవనీవనీపకవినుతధరాయస్య కృష్ణరాయస్య శాసన మతి బలశాసనతరుకర దానస్య [పా]పదానస్య స్వస్తి శ్రీవిజయాభ్యుదయ శాలివాహన శకవర్ష 1480 సందమేలె వడవ శుక్ల సంవత్సరద మాఘ శు. 14 లు శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీ వీర కృష్ణరాయ మహారాజరు పట్టాభిషేకోత్సవ పుణ్యకాలదలు శ్రీవిరూపాక్షదేవర 'ఇత్యాది దేశభాషయా మపి సర్వం ప్రాగుక్త మనూదితమ్.'

కృష్ణరాయనితల్లి నాగమ్మ (దీపాలి) నాగమాంబిక నాగలాదేవి;

తిప్పాజీనాగలాదేవ్యోః, కౌసల్యాశ్రీసుమిత్రయోః
దేవ్యోరివ నృసింహేన్ద్రాత్ తస్యా తృజిత్పురథాదివ.
వీరౌ వినయినౌ రామలక్ష్మణావివ నన్దనౌ
వీరశ్రీనరసింహేన్ద్రాత్ కృష్ణరాయమహీపతిః. ॥ కంచి కామకోటి-శాసన.

వ్యాఖ్యాతంగూర్చి ఆర్యోక్తి.

సీ. శృంగార నైషధ శ్రీ విరాజిల్లంగ సర్వంకషవ్యాఖ్య సలిపినాఁడు,
సర్వాంధ్రబుధపరిషత్ 'షకటప' మహోపాధ్యాయబిరుదంబు నందినాఁడు,
యువరాజుచేత రత్నోజ్జ్వలసౌవర్ణవలయంబు దుశ్శాలు వడసినాఁడు,
నెల్లూరునగర మనీషులచే నవమల్లినాథాఖ్య భాసిల్లినాఁడు,

గీ. పతిత్రితతిచేత దుర్గ్రహప్రౌఢికతనఁ
దవ్యక్తమయిన యాముక్తమాల్యదకు విపుల
వివరణంబును వేడ్కఁ గావించినాఁడు,
రసగరిష్ఠుండు వేంకటరాయశాస్త్రి.

[షకటప=1116 రూప్యములు.]

తే. నలువకుం బోలె నెవనికి నలువరాణి
తలఁపులోన మెలంగు సంతసము మీఱఁ
దత్కృతమ్ములు కవిలోకతారకములు
కలవు పంచాశదధికముల్ గ్రంథనిధులు.

గద్వాలసంస్థాన పండితాగ్రేసరులు శ్రీమాన్ పుల్లగుమ్మి వేంకటాచార్యులవారు. ఈ వ్యాఖ్యాతను గుఱించి రచించిన సూక్తిరత్నములలో నొకానొకటి.—

శ్లో. ఈదృగధీతీ శాస్త్రే । గైర్వాణగ్రన్థజాలే చ
అన్ధ్రగ్రన్థేషు తథా । నహి దృష్టః శ్రుతచరో వాపి.



ఉదాహృతగ్రంథములు

సంస్కృతగ్రంథములు

అజయనిఘంటువు
అనేకార్థకైరవాకరకౌముది
అభిధానరత్నమాల
అభిజ్ఞానశాకుంతలము
అభినవకాదంబరి
అమ. అమరము
అమృతోదయము
అలంకారసర్వస్వము
అచ్యుతరాయాభ్యుదయము
అద్భుతదర్పణనాటకము
అధ్యాత్మోపనిషత్తు
అవ్యక్తోపనిషత్తు
అశ్వశాస్త్రము
అష్టాంగహృదయము
అష్టాధ్యాయి
ఆదిత్యపురాణము
ఆత్మబోధ
ఆప్తినిఘంటువు
ఆర్యాసప్తశతి
ఇంద్రజాలతంత్రము
ఇంద్రజాలవిద్యాసంగ్రహము
ఈశోపనిషత్తు
ఈశ్వరకృష్ణకారికలు
ఉదారరాఘవము
ఉత్తరకాండము
ఉత్తరరామచరితనాటకము
ఋతుచక్రము
ఋతుసంహారము
ఋగ్వేదసంహిత
కంసవధనాటకము
కఠోపనిషత్తు
కథాసరిత్సాగరము
కవికల్పలత
కవికల్పద్రుమవ్యాఖ్య
కవిరాక్షసీయము
కర్ణసుందరి
కర్పూరమంజరి (ప్రాకృత)
కర్మవిపాకగ్రంథము
కల్యాణకావ్యము
కాదంబరి
కామందకము
కామరత్నము
కామశాస్త్రము
కాళికాపురాణము
కావ్యకల్పలత
కావ్యప్రకాశము
కావ్యాదర్శము
కావ్యానుశాసనము
కీర్తికౌముది ✓
కుమారపాలచరిత్ర (ప్రాకృ)
కుమారసంభవము
కువలయానందము
కృష్ణలీలాతరంగిణి
కైశికపురాణము
ఖండనఖండఖాద్యము
గంగాలహరి
గంగాధ్యానము
గంగాస్తుతి
గద్యచింతామణి
గాథాసప్తశతి (ప్రాకృ)
గీతగోవిందము
గోళాధ్యాయము
గౌడపాదకారికలు
ఘటకర్పరకావ్యము
చండకౌశికము
చంద్రాలోకము

చరకసంహిత
చాటువులు
చైతన్యచంద్రోదయము
ఛాందోగ్యోపనిషత్తు
జానకీపరిణయనాటకము
జానకీహరణము
తపతీసంవరణము
తర్కదీపిక
తార్కికరక్ష
తైత్తిరీయోపనిషత్తు
త్రికాండశేషము
దశకుమారచరితము
దశరూపకము
దర్శనోపనిషత్తు
దివ్యసూరిచరిత
దేవీపురాణము
దేశీనామమాల
దోహదశాస్త్రము
ధరణినిఘంటువు
ధర్మవిజయనాటకము
ధాతుపాఠము
ధ్యానబిందూపనిషత్తు
నవసాహసాంకచరితము
నక్షత్రసూత్రము
నానార్థరత్నమాల (పుదూరి వాండారి పాపన్న శాస్త్రులవారి టీక)
నారదసంగీతశాస్త్రము
నారాయణీయోపనిషత్తు
నీతివాక్యామృతము
నీతిశాస్త్రము
నైషధము
నైషధ మల్లినాథ వ్యాఖ్య
పంచతంత్రము
పంచబాణవిజయభాణము
పరాశరభట్టరు శ్రీసూక్తి
పరాశరస్మృతి
పద్మపురాణము
పాంచరాత్రము
పారిజాతాపహరణచంపువు
పాలకాప్యము
పురుషసూక్తము
పైఠీనసస్మృతి
ప్రతాపరుద్రకల్యాణనాటకము
ప్రపంచదర్పణము
ప్రబంధచింతామణి
ప్రబోధచంద్రోదయము
ప్రసన్నరాఘవము
ప్రాచీనలేఖమాలా (ప్రా. లే. మా.)
(ప్రాచీనశాసనముల సంపుటి. నిర్ణయసాగర ముద్రణము 1892)
బాలభారతము
బాలరామాయణనాటకము
బిల్హణీయము
బృహదభిధానము
బృహదారణ్యకోపనిషత్తు
బృహత్సంహిత
బృహస్పతి
బ్రహ్మసూత్రము
బ్రహ్మాండపురాణము
భగవద్గీత
భరతనాట్యసూత్రములు
భట్టికావ్యము
భర్తృహరి
భాగవతము
భామినీవిలాసము
భారతము
భారతచంపువు
భారవి (కిరాతార్జునీయము)
భావప్రకాశిక
భోజచంపువు
భోజప్రబంధము
మందారమరందచంపువు
మదనపాలనిఘంటువు
మదనవిజయభాణము

మనుస్మృతి
మయూరుని సూర్యశతకము
మల్లికామారుతము
మహానాటకము
మహావీరచరిత
మహోపనిషత్తు
మాఘము (శిశుపాలవధ)
మాత్స్యాదిపురాణములు
మాలతీమాధవము
మురారినాటకము
ముహూర్తప్రదర్శిని
ముక్తికోపనిషత్తు
ముగ్ధబోధము
ముద్గలోపనిషత్తు
ముద్రారాక్షసము
మృచ్ఛకటికము
మేఘసందేశము
మేదిని నిఘంటువు
మైత్రాయణ్యుపనిషత్తు
మోహముద్గర
యశస్తిలకము
యాజ్ఞికోపనిషత్తు
యాజ్ఞవల్క్యస్మృతి
యాదవనిఘంటువు
యాదవాభ్యుదయము
యోగకుండల్యుపనిషత్తు
యోగపాతంజలము
రఘువంశము (అనుగోద) చారిత్రవర్ధమాన వ్యాఖ్య
రతిరహస్యము
రతిసర్వస్వము
రతిమన్మథము
రథసుఁడు
రసగంగాధరము
రసతరంగిణి
రససదనభాణము
రత్నకోశము
రత్నావళి
రాజమార్తాండము
రామాశ్రమి
రుక్మిణీపరిణయము
రోలంబరాజీయము
లింగాభట్టీయము
లీలావతీగణితము
వరలక్ష్మ్యావాహనము
వరుణప్రార్థనము
వసంతతిలకభాణము
వామనకావ్యాలంకారము
వాసవదత్త
వాగ్భటము
వార్తికము
విక్రమోర్వశీయము
విక్రమార్కచరిత్ర
విదసాలభంజిక
విక్రమాంకదేవచరిత్ర
విజ్ఞానభిక్షు (సాంఖ్యము)
విద్వన్మోదతరంగిణి
విశ్వగుణాదర్శము
విశ్వనిఘంటువు
విష్ణుపురాణము
వేదార్థసంగ్రహతాత్పర్యదీపిక
వేదార్థసంగ్రహము
వేమభూపాలచరితము
వైజయంతి (నిఘంటువు)
వైశేషికము
వ్యాడి
శక్తిసంగమనీయతంత్రము
శారీరకభాష్యము
శాట్యాయనీయోపనిషత్తు
శార్ఙ్గధరపద్ధతి
శార్ఙ్గధరసంహిత
శాశ్వతుఁడు
శివధర్మోత్తరము
శుక్రనీతి
శృంగారతిలకభాణము
శేషధర్మములు

శ్రీగుణరత్నకోశము
శ్రీనివాసచంపువు
శ్రీభాష్యము
శ్రీసూక్తము
శ్వేతాశ్వతరోపనిషత్తు
షట్కర్మదీపిక
సనత్సుజాతీయము
సమయమాతృక
సరస్వతీకంఠాభరణము
సత్యహరిశ్చంద్రనాటకము
సర్వదర్శనసంగ్రహము
సర్వవేదాంతసిద్ధాంతసంగ్రహము
సర్వశబ్దసంబోధిని
సర్వజ్ఞసోమేశ్వరుఁడు
సాంఖ్యకారికలు
సాంఖ్యసారము
సావిత్రీచరితము
సాహిత్యదర్పణము
సాహిత్యరత్నాకరము
సిద్ధాంతకౌముది
సిద్ధనాగార్జునకక్షపుటి
సిద్ధర్షిచరితము
సుబాలోపనిషత్తు
సుభద్రాహరణము
సుభాషితరత్నభాండాగారము
సుశ్రుతము
సౌందర్యలహరి
స్మృతిచంద్రిక
స్మృతిముక్తాఫలము
స్వప్నశాస్త్రము
స్వప్నారిష్టములు
స్కాందపురాణము
హలాయుధము
హమ్మీరకావ్యము
హమ్మీరమదమర్దనము
హర్షచరితము
హారీతస్మృతి
హాలాస్యము
హాస్యచూడామణి
హితోపదేశము
హేమచంద్రనిఘంటువు

ఆంధ్రగ్రంథములు

అచలాత్మజాపరిణయము
అనిరుద్ధచరిత్ర
అప్పకవీయము
అభిషిక్తరాఘవము
అలంకారసారసంగ్రహము
ఆంధ్రభాషార్ణవము
ఆంధ్రమహాభారతము
ఆనుశాసనికపర్వము
ఉషానాటకము
ఉత్తరహరివంశము
ఉత్తరరామచరిత్రనాటకము
ఉత్తరరామాయణము
ఋతుచక్రము
కర్ణభారము
కవికర్ణరసాయనము
కళాధరోపాఖ్యానము
కళాపూర్ణోదయము
కావ్యాలంకారములు
కాశీఖండము
కువలయాశ్వచరిత్ర
కృష్ణరాయవిజయము
కేయూరబాహుచరిత్ర
క్షేత్రజ్ఞపదములు
క్రీడాభిరామము
గజేంద్రమోక్షము
చంద్రాంగదాపరిణయము
చంద్రికాపరిణయము
చమత్కారరామాయణము
చెన్నబసవపురాణము
జక్కనవిక్రమార్కచరిత్రము
జైమినిభారతము

జోగి జగన్నాథపండితుని యాముక్తవ్యాఖ్య
తంజావూరురాజులచరిత్ర
తారాశశాంకము
దశావతారచరిత్ర
నన్నెచోడీయము
నరసభూపాలీయము
నిరంకుశోపాఖ్యానము
నిర్వచనోత్తరరామాయణము
నీలాసుందరీపరిణయము
నృసింహపురాణము
పరమయోగివిలాసము
పంచతంత్రము, నారాయణకవి
పండితారాధ్యచరిత్ర
పాండురంగమాహాత్మ్యము
పారిజాతాపహరణము
ప్రబంధరత్నావళి
ప్రబంధరాజ వేంకటేశవిజయవిలాసము
ప్రభావతీప్రద్యుమ్నము
ప్రౌఢవ్యాకరణము ప్రౌ. వ్యా.
బద్దెననీతిశాస్త్రము (బద్దె. నీతి.)
బసవపురాణము, పిడుపర్తి సోమన. (బసవ)
బాలవ్యాకరణము
భక్తిబోధక సువ్విపాట
భాగవతము - ఆంధ్ర
భారతము (భార)
భాస్కరరామాయణము
భోజరాజీయము
భీమేశ్వరపురాణము
మధ్యమవ్యాయోగము
మనుచరిత్రము
మరున్నందనశతకము
మార్కండేయపురాణము
యయాతిచరిత్ర
రత్నశాస్త్రము
రాఘవపాండవీయము
రాధాకృష్ణసంవాదము
రామాభ్యుదయము
రుక్మిణీపరిణయము, కూచిమంచి (కూచి. రుక్మి)
లక్ష్మీసహస్రము
వనవిహారము
వసుచరిత్రము.
వరాహపురాణము
విక్రమార్కచరిత్ర
విజయవిలాసము
విప్రనారాయణచరిత్ర
విష్ణుపురాణము
వేంకటాచలమాహాత్మ్యము
వైకృతదీపిక బ. సీ.
వైజయంతీవిలాసము
శబరత్నాకరము
శబ్దార్థకల్పతరువు
శాంతిపర్వము
శృంగారనైషధము
శృంగారశాకుంతలము
శ్రీకాళహస్తిమాహాత్మ్యము
శ్రీరంగమాహాత్మ్యము
సారంగధరచరిత్ర
హంసవింశతి
హరవిలాసము
హరివంశము
హరిశ్చంద్ర ద్విపద (గౌరన)
హరిశ్చంద్రచరిత్ర (శంకరకవి)

ఇతరములు

సి. పి. బ్రౌనుదొరగారి నిఘంటువు- బ్రౌన్యము
శ్రీకృష్ణదేవరాయలవారి పట్టాభిషేకశాసనము
ఆప్తినిఘంటువు
ఆంధ్రదీపిక - మామిడి వెంకయ్య
ఆంధ్రపత్రికలో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారి వ్యాసము
O. Mss. L. Reports.
(ఇంకను ప్రకరణవశమున వ్యాఖ్యలును టీకలును ఉదాహృతములు)

శ్రీరస్తు

ఆముక్తమాల్యద

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతాస్తుత్యాదికము

ఉ. శ్రీకమనీయ హార మణిఁ జెన్నుగఁ దానును, గౌస్తుభంబునం
దా కమలా వధూటియు నుదారతఁ దోఁపఁ, బరస్పరాత్మలం
దాకలితంబు లైన తమ యాకృతు లచ్ఛతఁ బైకిఁ దోఁచి, య
స్తోకత నందుఁ దోఁచె నన, శోభిలు వేంకటభర్తఁ గొల్చెదన్. 1

శ్రీ ...... ణిన్, - శ్రీ = లక్ష్మియొక్క - కమనీయ = మనోహరమయిన (మణికి విశేషణము) - హార = ముత్తెపుఁబేరుయొక్క ('హారో ముక్తావళీ' అమ.) - మణిన్ = నాయకరత్నమందు ('మణిః స్త్రీపుంసయో రశ్మజాతౌ ముక్తాదికేపి చ' మేదిని.) చెన్నుగన్ = స్ఫుటముగా, తానున్ = వేంకట భర్తయు, కౌస్తుభంబునందున్ = (క్షీరసాగరోత్పన్నమై హరివక్షఃస్థలాలంకారభూతమయిన) కౌస్తుభాఖ్యమణివిశేషమందు, ఆ కమలా వధూటియున్ = ప్రసిద్ధురాలయిన లక్ష్మీ యువతియు ('లక్ష్మీః పద్మాలయా పద్మా కమలా శ్రీ ర్హరిప్రియా' అమ. 'వధూటచిరణ్టీ శబ్దౌ యౌవనవాచినౌ' వి. శా.), ఉదారతన్ = స్ఫుటముగా, తోఁపన్ = అగపడఁగా, పరస్పర ఆత్మలందున్ = ఒండొరుల హృదయములయందు ('ఆత్మా యత్న ధృతి స్వాన్త స్వభావ పరమాత్మసు । జీవ బుద్ధి శరీరేషు.' నానా.; 'చిత్తం తు చేతో హృదయం స్వాన్తం హృ న్మానసం మనః' అమ.), ఆకలితంబులు = నెలకొల్పఁబడినవి, ఐన - తమ యాకృతులు = మహాలక్ష్మీవేంకట భర్తలయొక్క స్వరూపములు, అచ్ఛతన్ = (దేహములయొక్క) స్వచ్ఛత్వముచేత, పైకిన్ = వెలుపలికి, తోఁచి = అగపడి, అస్తోకతన్ = గొప్పతనముచేత ('స్తోకాల్ప క్షుల్లకాః' అమ.) అందున్ = ఆనాయకమణియందును ఆకౌస్తుభమందును, తోఁచెన్ = అగపడినవి, అనన్ = అనునట్లుగా, శోభిలు వేంకటభర్తన్ = ప్రకాశించుచున్న వేంకటేశ్వరుని, కొల్చెదన్ = సేవించుచున్నాను. [వేం పాపం - కటతి అవృణోతి హరతి ఇతి వేఙ్కటః - వేంకటమని శేషశైలమునకు పేరు. పాపమును హరించును అని ఆపదమున కర్థము. ఆకొండకు దొర (అందు నివసించువాఁడు) గాన వేంకటభర్తయని భగవంతునికి పేరు.]

లక్ష్మీ వేంకటేశ్వరులు ఒండొరుల కెదురుగాఁ గూర్చున్నప్పుడు, లక్ష్మియొక్క ముత్యాల సరంపునాయకమణియందు వేంకటేశ్వరస్వామి స్ఫుటముగా ప్రతిబింబించెను, అట్లే వేంకటేశ్వరస్వామి హృదయమందలి కౌస్తుభమణియందు లక్ష్మీ చక్కఁగా ప్రతిబింబించినది. ఆ ప్రతిబింబించుట ఎట్టు లుంటె ననఁగా—ఆమెహృదయమం దున్న వేంకటభర్త ఆహృదయము స్వచ్ఛము గాబట్టి అందుండి వెలికి తోఁచి అట వెలుపల నున్న స్వచ్ఛనాయకమణియందు అగపడినట్లును,

ఆయనహృదయమందున్న లక్ష్మి ఆహృదయముయొక్క స్వచ్ఛతచేత వెలికి అగపడి అటవెలుపల కౌస్తుభమణియందు అగపడినట్లును ఉండెను. అట్లు లక్ష్మీయుక్తుఁడై మహానందములోనున్న వేంకటేశ్వరస్వామిని సకలమంగళప్రాప్త్యర్థమై కొలిచెదను.

ఇట లక్ష్మీనారాయణులు ఒండొరులను స్వాభిముఖవ్యక్త్యంతరములనుగా భావించుట గాదు. మఱి యేమన - పూర్ణతృప్త్యర్థమై అభేదభావన వహించి రనవలయు. అనఁగా శ్రీ తన్ను హరినిగాను హరి తన్ను శ్రీనిగాను భావించుట చెప్పఁబడినది. అట్లైననేగాని హరికౌస్తుభమందలి లక్ష్మీముఖమును, లక్ష్మీమణియందలి హరిముఖంబును బహిర్దృశ్యములు గావు.

(ఈపద్యమందు లక్ష్మీవిశిష్టుని వేంకటభర్తను ప్రధానీకరించుటచేత కవి ఈప్రబంధమందు విశిష్టాద్వైతమతము ప్రతిపాద్యమని సూచించినాఁడు.)

విష్ణువుయొక్కయవతారాది విశేషములు ఎన్నియో యుండఁగా అందు వేంకటభర్తనే కవి యిటం గొలుచుటకుం గారణము "నీ కల వేంకటపతి యిష్టమైనవే ల్పగుటన్" అని వక్ష్యమాణ భగవద్వాక్యము (౧ ఆ. ౧౬ ప.) చే స్పష్టము.

ఇందు శ్రీ హరుల యన్యోన్య సానందాభిముఖ్యావస్థను జెప్పుటచేత పరస్పరాత్యంతానురక్తి సూచితము.

ఇందు ప్రతిబింబములను పైకగపడిన మనోగత మూర్తులనుగా సంభావించినందున ఉత్ప్రేక్షాలంకారము; 'అనన్' - తద్వాచకము.

"ఫలతను హేతుత వస్తుత । నలరెడు సంభావనంబు లగు నుత్ప్రేక్షల్." అలం.

సకలశుభార్థము కావ్యాదిని శ్రీకారము ప్రయోగింపఁబడినది.—

"వేదములకెల్ల నోంకార మాదియైన । కరణిఁగృతులకునెల్ల శ్రీకార మాది;
కానఁ గవివరులెల్లను దానిఁదక్క । నితరవర్ణంబు లిడరు సత్కృతులమొదల."

"పదపడి శ్రీకారము కృతి । మొదల నిలిచి దోషపుంజము నడంచి శుభం
బొదవించుఁ బరుస మినుమును । గదిసి సువర్ణంబు సేయుకరణిన్ ధరణిన్."

"శుభదేవతాత్రయంబును । శుభఖచరత్రయము గలిగి శుభవాచకమై
యభినుతిఁగాంచినకతమున । శుభములు శ్రీకారమునను జొప్పడు టరుదే." అప్ప.

ఇందు ఉత్పలమాలావృత్తము.—

"ఉత్పలమాలలో భరన లొప్పును భారవలుం దిశాయతిన్."

కావ్యాదియందలి భగణమునకు ఫలము.—

"రసము హాస్యంబు, వన్నియ రజతనిభము, ఫలము ధన హేమ మణి వస్త్ర పశు తనూజ
పరిజనాశ్వాది సంప్రాప్తి, భగణమునకు దానవవినాశ కామెపల్లినికేశ." అప్ప.

ద్వితీయపాదమందు 'ఉదార' శబ్దమునందు 'ఉత్ ఆర' అని ఛేదము. 'ఉత్' అనునది యుపసర్గగాన దానిమీఁది యా (ఆ) కారమునకు ఉపసర్గయతి వచ్చినది.

'ఆంధ్రమునకుఁ జేరని పరాజపులు మూఁడు గాక తక్కిన యుపసర్గకముల తలల
స్వరము లడికిన గాని శబ్దములకు నిలుచు వచ్చుయిన హల్లయినఁ బ్రాదియతి యనంగ.' అప్ప.

ప్రతిబింబకల్పనచేత నలంకారకల్పన యితరగ్రంథములందునుం గలదు; అందులకు రెండుమూఁడు ఉదాహరణములు:—

'శ్రీలీలావతి దా నురోమణి సభాసింహాసనత్కౌస్తుభా
వేలాభా ప్రతిబింబితాంగి యగుచు న్వే ఱొక్కతెం దాల్చెనా
డా లే యంచుఁ దలంచునో యని యమందానందుఁడై లక్ష్మి నే
వేళం గౌఁగిటఁ జేర్చు శౌరి నరసార్వీనాయకుం బ్రోచుతన్.' నరస.

'శ్రీభూపుత్త్రివివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్థలీ
లాభివ్యక్త వరాంఘ్రిరేణుభవకన్యాలీల యంచున్ మదిన్
దా భావింప శుభక్రమాకలనచేఁ దద్రత్నముం గప్పు సీ
తాభామాపతి ప్రోచుత న్దిరుమలేంద్ర శ్రీమహారాయనిన్.' వసు.

'శ్రీరామాంశజయైన జానకి యురస్సీమాంత రాత్యంతవి
స్తారప్రోజ్జ్వలహారనాయకమణీసందర్శితం బౌ నిజా
కారం బారసి యన్యకాంత యనుశంకం జెందు నం చెంచి త
న్నారీరత్నము నంకపీఠి నిడు సీతాభర్త నన్ బ్రోచుతన్.' హంస.

'వక్షఃపీఠే నిరీక్ష్య స్ఫటికమణిశిలామణ్డల స్వచ్ఛభాసి
స్వచ్ఛాయాం సాభ్యసూయా త్వ మియ మితి ముహుః సత్య మాఖ్యాసి తాపి
వామే మే దక్షిణే స్యాః శ్రవసి కువలయం నాహ మి త్యాలప న్తీ
దత్తాశ్లేషా సహాసం మదనవిజయినా పార్వతీ వః పునాతు.'

మ. సిరి నొక్కప్పుడు కన్మొఱంగి, హరి ద న్జేర న్బ్రహర్షించు ను
ర్వరకు న్వంచనఁ గూడఁ గాఁ గలుగు భాస్వ చ్చంద్రశాలా పరం
పర లయ్యె న్బఱ పైన యెవ్వని ఫణా పంక్తు ల్భజింతు న్నిరం
తరముం దాంతుని నయ్యనంతుని నతీతబ్రహ్మకల్పాంతునిన్. 2

పఱ......క్తులు - పఱపు = విస్తీర్ణములు - ఐన - ఎవ్వని = ఏయనంతునియొక్క - ఫణా = పడగలయొక్క ('స్ఫటాయాంతు ఫణా ద్వయోః' అమ.) - పంక్తులు = వరుసలు, హరి = నారాయణుఁడు, సిరిన్ = లక్ష్మిని, ఒక్కప్పుడు = ఎప్పుడేని, కను మొఱంగి = కనుఁబ్రామి (అనఁగా లక్ష్మికి కనఁబడకుండ), తనున్ = తన్ను (భూమిని), చేరన్ = కలియఁగా, ప్ర......రకున్ - ప్రహర్షించు = సంతోషించునట్టి - ఉర్వరకున్ = భూమికి ('ఉర్వరాతు భూమాత్రే సర్వసస్యాఢ్య భువ్యపి' హేమ.), వంచనన్ = మోసముగా (అనఁగా లక్ష్మిని మోసగించి), కూడఁగాన్ = పొందుటకై, కలు......రలు - కలుగు = ఉన్నట్టి - భాస్వత్ = ప్రకాశముగల - చంద్రశాలా = మేడలయొక్క 'చన్ద్రశాలా శిరోగృహమ్.' హలా.), పరంపరలు = పంక్తులుగా, అయ్యెన్ = అయినవో (ఉపయోగపడినవో), దాంతునిన్ = ఇంద్రియనిగ్రహము కలవాఁడును, అతీ...తునిన్ - అతీత = దాఁటఁబడిన - బ్రహ్మ = బ్రహ్మయొక్క - కల్పాంతునిన్ = ప్రళయములు గలవాఁడును ('సంవర్తః ప్రళయః కల్పః క్షయః కల్పాన్త ఇత్యపి.' అమ.), (అయిన, ఆయనంతునిన్ = ఆశేషాహిని ('శేషోనన్తః' అమ.), నిరంతరమున్ = సర్వదా, భజింతున్ = సేవించెదను.

హరికి లక్ష్మియు భూమియు భార్యలు. అందు లక్ష్మి యెప్పుడును ఆయనయొక్క వక్షఃస్థలమందు ఉండును. కావున ఆమె యెఱుకలేక భూదేవిని కూడుట హరికి శక్యముగాదు. భూమిని హరి కూడుట లక్ష్మికి సవతికి ఇష్టము గాదు. ఇట్టిదశలో ఎప్పుడేని లక్ష్మికి తెలియనీయక హరి తన్ను కూడునేని అందులకై హర్షించుచు ఆయనం బొందుటకై భూదేవికి ఏయనంతుని విశాలపుం బడగలపంక్తులు ప్రకాశమానములయిన మేడల వరుస లనుట నొప్పుచున్నవో ఆయనంతుని జితేంద్రియుని బ్రహ్మకల్పముకన్న నెక్కుడు కాలముండువానిని ఎల్లప్పుడును సేవించెదను.

'ఒక్కప్పుడు' అనుటచే అరుదుగా ననియు, సిరిని కనుమొఱంగుట తఱచుగా ఘటిల్లదనియు, భా. మొఱంగుటకును చేరుటకును కర్తనుగా 'హరిని' జెప్పుటచే హరికి భూదేవియందుఁ గల ప్రేమాతిశయము సూచితము. ఆ ప్రేమాతిశయమునకే భూదేవి 'ప్రఁమిక్కిలి - హర్షించుట'. సర్వసస్యాఢ్యయను నర్థముగల 'యుర్వరా' శబ్దప్రయోగముచేత అలంకృత యని సూచితము. 'ప్రహర్షించు నుర్వర' యనుటచే సస్యరూపమైన రోమాంచము దాల్చినదనియు భా. వంచనక్'- వాస్తవమయిన చంద్రశాల లగునేని అందుందురని శంకగలుగును, పడగలుగావున అట్టిశంక గలుగదు; అట్లుశంకకు అవకాశము లేకుండఁ జేసికొనుటయే వంచన. 'భాస్వత్' - పగడలు మణులుగల వగుటచేత...దాంతునిఁ' - తనయందే భూహరులు విహరించుచున్నను నిర్వికారుఁడనుట. అట్టిమహనీయుఁడు గావునను, హరికిని భూదేవికిని అట్టిమహోపకారిగావునను తదనుగ్రహముచేత 'అతీతబ్రహ్మకల్పాంతుఁడు,' అవశ్యసేవ్యుఁడనుట.

ఇందు ఫణములను చంద్రశాలలనుగా సంభావించినందున ఉత్ప్రేక్షాలంకారము.

'కన్నుమొఱంగి' - 'కుఱి నులుల క్రింది నలలకు లోపంబు బహుళంబుగ నగు'. (బా. ప్ర. 8.) కావున 'కనుమొఱంగి' అని యేర్పడి, 'పదాంతంబుల యసంయుక్తంబు లయిన నులురుల యుత్వంబునకు లోపంబు బహుళంబుగ నగు.' (బా. ప్ర. 16) అను సూత్రముచే 'కన్మొఱంగి' అయినది._ 'తనుఁజేరక్' అనియుండఁగా, బా. ప్ర. 16. చేత ఉత్వలోపము రాఁగా, 'పాలఁతి' ఇత్యాదులయందు అత్వముతోఁగూడ తదాశ్రితమగువరసున్న పోయి 'పాల్తి' అయినట్లే, 'తన్జేరక్' అని యైనది - 'పఱపు' - స్త్రీసమంబులగు విశేషణంబులయు...బహువచనంబున నేకవచనంబు బహుళంబుగానగు' (బా. కా. 20); కావున 'పఱపులైన' యనియుం జెప్పనగు.- 'సిరిని కన్మొఱంగి' - ఇట ద్వికర్మకత్వ మంగీకర్తవ్యము. - 'పంక్తుల్' - బా. ప్ర. 16.

సీ. ఖ నట త్పయోబ్ధి వీక్ష్య రసాతలానోన్యన్య
పిండీకృ తాంగ భీ తాండజములు,
ధృత కులాయార్ధ ఖండిత సమి ల్లవరూప
చరణాంతికభ్రమ త్తరువరములు,
ఘన కుహా ఘటిత ఝాంకరణ లోకైక ద్వి
దుందుభీకృత మేరు మందరములు,
చటుల ఝంపా తర స్స్వ నగరీ విపరీత
[illegible]కోణ పరిబృఢములు,

తే. ప్రబలతర బాడబీకృతేరమ్మదములు,
భాస్వరేరమ్మదీకృత బాడబములు,
పతగ సమ్రాట్పతత్త్ర ప్రభంజనములు,
వృజినతూలౌఘములఁ దూల విసరుఁగాత. 3

1. ఖ......లు - ఖ = ఆకాశమందు - నటత్ = తాండవించుచున్న - పయః = నీరుగల - అబ్ధి = సముద్రమునందు - వీక్ష్య = చూడఁదగిన (కనఁబడుచున్న) - రసాతల = పాతాళమందు ('అధోభువన పాతాళ బలిసద్మ రసాతలమ్' అమ.) - అన్యోన్య = ఒండొకటితో - పిండీకృత = ముద్దగాఁ జేసికొనఁబడిన (చుట్టచుట్టుకొనఁబడిన)-అంగ=దేహములుగలవైన ('అఙ్గం గాత్రాన్తికో పాయ ప్రతీకేష్వప్రధానకే' నానా.) - భీత = భయపడిన - అండజములు = పాములు గలవియు ('పక్షిసర్పాదయోఽణ్డజాః' అమ.) - గరుత్మంతుని ఱెక్కల గాలిదెబ్బకు సముద్రములోనినీరంతయు ఎగసి మింట అల్లకల్లోలములుగా దుముకుచుండెననియు, అట్లు జలములేమిచే బయలైన పాతాళమందు గరుడునికి భయపడి పాములు ఒక దానినొకటి చుట్టుకొని ముడుంగుచు కనఁబడుచుండె ననియు భా. అత్యుక్త్యలంకారము. కొందఱుమతంబున సంబంధాతిశయోక్తి.

'శూరుప నద్భుతమిథ్యా । శూరత్వోదారతాది సాబ గత్యుక్తిః.' అలం.

భీతిచేత సర్పములొండొంటిం బెనఁచికొని చుట్టుకొనె ననుట స్వభావోక్తి.

2. ధృ......లు. - కులాయ అర్థ = గూఁటికొఱకు ('కులాయో నీడ మస్త్రియామ్' అమ.) - ఖండిత = విఱువఁబడినవై - ధృత = ధరింపఁబడిన - సమిత్ = చిదుగులయొక్క - లవ = లేశములయొక్క (చిన్నచిదుగులయొక్కయనుట - 'ఇన్ధనం త్వేధ ఇధ్మ మేధః సమిత్ స్త్రియామ్.' అమ.) - రూప = ఆకారమువంటియాకారము గలవై - చరణ = పాదములయొక్క - అంతిక = సమీపమందు - భ్రమత్ = చలించుచున్న - తరువరములు = శ్రేష్ఠవృక్షములు (మహావృక్షము లనుట) కలవియు - ఎగయుచున్న గరుడుని ఱెక్కలగాలికి మహావృక్షములు పెల్లగిల్లి యతని కాళ్లకడ సుడియుచు ఎట్లగపడిన వనఁగా, ఆయన గూఁడు కట్టుకొనుటకై చెట్లనుండి విఱుచుకొని కాళ్లలో ఇఱికించుకొని కొనిపోవుచున్న చిన్నచిన్నచిదుగులో యనునట్లుండెను. - 'సమిల్లవరూప' అనుసమాసముచేత ఔపమ్యము చెప్పఁబడినను సంభావనయందే తాత్పర్యముగాన నుత్ప్రేక్షాలంకారము. ['ప్రశంసాయాం రూపప్' అను సూత్రముచే 'ప్రశస్తమయిన సమిల్లవములు (=చిన్నచిదుగులు) అని యర్థముగా రూపప్ ప్రత్యయమేని యగుఁగాక.] ఆయుత్ప్రేక్ష- చెట్లుపెల్లగిల్లి గరుడుని కాళ్లకడ భ్రమించుచున్నవి అనెడు నతిశయోక్తిని నుపజీవించుచున్నది.

3. ఘన...లు - ఘన = గొప్పవైన - గుహా = గవులయందు ('దేవఖాతబిలే గుహా' అమ.) - ఘటిత = కూర్పఁబడిన (= కలిగింపఁబడిన) - ఝూంకరణ = ఝూంకారముచేత - లోక = విశ్వమునకు (అంతటికిని) ('లోకో విశ్వే జనే' హేమ.) - ఏక = ఒక్కటియే యగు - ద్విదుందుభీకృత = జంట భేరిగాఁ చేయఁబడిన (ద్విదుందుభి - సమాహారద్విగువు.) ('భేరీ స్త్రీ దుందుభిః పుమాన్' అమ.) - మేరు మందరములు = మేరుపర్వతమును మందరపర్వతమును గలవియు.— మేరుగుహాయందును మందరగుహాయందును ఱెక్కల గాలిచే ఝూంకరణము ఒక్కమాఱే ఆయెనని వేగాద్యతిశయవర్ణన. అప్రాఁతలోడి యారెండు పర్వతములును ప్రపంచమునకెల్ల నొక్కటే జంటభేరి రూపముగా నొప్పుచుండెనని భా. - రూపకము.

4. చటుల ... ములు.—చటుల = తీవ్రమయిన - ఝంపా = దాఁటుయొక్క - తరస్ = బలముచేత ('తరో జవే బలే' - హైమ.) - స్వ = తమ తమ - నగరీ = పట్టణములనుండి విపరీత - వ్యత్యాసముగా - పాతిత = వైవఁబడిన - ఆశా = దిక్కులయొక్కయు ('ఆశా దిగతి తృష్ణయోః' అమ.) - కోణ = మూలలయొక్కయు - పరి బృఢములు = ఏలికలుగలవి - ఈయన మహావేగముతో దాఁటులు దాటుచుండగా జనించినగాలిబలముచేత అష్టదిక్పాలకులును తమ తమ పట్టణములనుండి విపరీత దిక్పట్టణములలో పోయిపడిరఁట.—అత్యుక్తి.

"అరయ నద్భుత మిథ్యా శూరత్వోదార్యరచనను మత్యుక్తిన్" అలం.

ప్రబ ... ములు - ప్రబలతర = అతిబలిష్ఠములయిన - బాడబీకృత = బడబాగ్నులుగాఁ జేయఁబడిన - ఇరమ్మదములు = మేఘజ్యోతులుగలవియు, భాస్వ...లు — భాస్వర = ప్రకాశమానములైన - ఇరమ్మదీకృత = మేఘాగ్నులుగాఁ జేయఁబడిన - బాడబములు = బడబానలములు గలవియు (ఈయన తెక్కలగాలిదెబ్బకు మేఘములలోని జ్యోతి సముద్రమునడుగున బడబానలస్థానమునం బడెననియు, అచటిబడబానలము మేఘములందు జ్యోతిస్సుగాఁ బడెననియు భా. - అత్యుక్తి.), (ఇట్టివైన) పత...ములు - పతగసమ్రాట్ = పక్షిరాజుయొక్క (గరుడదేవునియొక్క) - పతత్త్ర = తెక్కలయొక్క ('గరుత్పక్షచ్ఛదాః పత్త్రం పతత్త్రం చ తనూరుహమ్' అమ.) - ప్రభంజనములు = వాయువులు, వృ...లన్ - వృజిన = పాపములనెడి ('కలుషంవృజినైనోఘమంహోదురితదుష్కృతమ్.' అమ.) - తూల = దూదియొక్క - ఓఘ = మొత్తములను ('ఓఘోబృన్దేఽమ్భసాం రయే' అమ.), తూలన్ = చెదరి పోవునట్లు, విసరుఁగాత = వీచును గాక (పాపములను పోనడంచును గాకయనుట.).

ఝమ్పా - ఇంగ్లీషు Jump - జంప్.*

—* విష్వక్సేనుని బెత్తమునకు వందనము సల్పుట *—

ఉ. పూని ముకుందు నాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి యజాండభాండము
లొ్పనను మీఁదఁ బోవ నడువ న్గొనెఁ ద న్నన నగ్రనిశ్చల
త్వానచలత్వనిష్ఠలె సమస్తజగంబుల జాడ్యచేతన
ల్గా నుతికెక్కు సైన్యపతి కాంచనవేత్రము నాశ్రయించెదన్. 4

ముకుందునాజ్ఞన్ = విష్ణువుయొక్క యానతిని, కనుబొమ్మనె = భ్రూసంజ్ఞచేతనే, కాంచి = కనిపట్టినదై, పూని = ప్రయత్న పూర్వకముగా, అజ అండ భాండముల్ = బ్రహ్మాండము లనెడు కుండలను, వ[న]న్ = చేయుటకును (సృజించుటకును), మీఁదన్ = పిమ్మట, పోవనడువన్ = పోఁగొట్టుటకును (సంహరించుటకును), తన్నున్ (= వేత్రమును), కొనెన్ = గ్రహించెను, అనన్ = అనునట్లు[గా] (ఉత్ప్రేక్షావాచకము), అగ్ర.....లె - అగ్ర = తనకొనయొక్క - నిశ్చలత్వ = కదలమి యొక్క[ను] - అవచలత్వ = కదలికయొక్కయు - నిష్ఠలె = వ్యవస్థలే ('నిష్ఠోత్పత్తి వ్యవస్థయోః' మేది.), సమస్త జగంబుల జాడ్యచేతనల్ = ఎల్లలోకముల యొక్కయు నిర్వ్యాపారతయు సవ్యాపారతయు, కా[న్] = అనునట్లుగా, నుతికెక్కు = పొగడ్త నొందుచున్నదైన - సైన్యపతి =

* 'గభీరే తే [నా]భీసరసి కృతఝమ్పా మనసిజః' సౌందర్యలహరి. 77

విష్ణుసేనా నాయకుఁడయిన విష్వక్సేనుని యొక్క - కాంచనవేత్రమున్ = సైనాపత్యాధికార సూచకమయిన బంగారపు బెత్తమును, ఆశ్రయించెదన్ = సేవించెదను.

శ్రీమన్నారాయణునియొక్క సేనాపతియై తదీయ సర్వకార్యనిర్వాహకుఁడయిన విష్వక్సేనుని చేతి బెత్తముయొక్క కొన కదలినప్పుడు లోకము లెల్ల చేతనం బొరయుటయు కదలక నిలిచినప్పుడు జడత్వము వహించుటయుం జూడఁగా, ఏమని సంభావింపఁ దగియున్న దనఁగా, ఆబెత్తమే నారాయణుని కనుబొమ సంజ్ఞనుగ్రహించి తనచివరయొక్క కదలికచేత సృష్టియు, కదలికను మానుటచేత సంహారమును చేయఁగల యంత మహిమగలది గదా, యని తలంచి దానిని ఆవిష్వక్సేనదేవుఁడు చేతఁబూనినాఁడా యని సంభావింపఁ దగియున్నది.-ఉత్ప్రేక్షాలంకారము.

ఇచట బ్రహ్మాండములు కుండలుగాను, వేత్రము కుమ్మరసారెం ద్రిప్పు కోలగాను, విష్వక్సేనుఁడు కుమ్మరిగాను రూపకము-ఏకదేశవివర్తి; తదనుప్రాణితము ఉత్ప్రేక్షాలంకారము. 'అనుచలత్వ' అను పాఠమందు తర్వాతి కదలికయని యర్థము. 'అనచలత్వ' అను పాఠమున నఞ్ద్వయము కలదు. అచలత్వమే నిశ్చలత్వము, దాని ప్రతిషేధము మొదటి నఞ్చేత తెలుపఁబడినది. 'వాను' ధాతువు కుండలు చేయుటయందు ప్రసిద్ధము. ముకుందుఁడు - ముకమ్=మోక్షమును దదాతి=ఇచ్చువాఁడు.

—* పాంచజన్యవర్ణన *—

మ. హరి పూరింపఁ దదాస్య మారుత సుగంధాకృష్టమై నాభిపం
కరుహక్రోడమిళిందబృంద మెదు రెక్కం దుష్క్రియాపంక సం
కర దైత్యాసు పరంపరం గముచురేఖం బొల్చు రాకా నిశా
కరగౌరద్యుతి పాంచజన్య మొసఁగుం గల్యాణ సాకల్యమున్. 5

హరి = శ్రీవిష్ణువు, పూరింపన్ = ఊఁదినప్పుడు, త...ము - తత్ = ఆయనయొక్క - ఆస్య = నోటియొక్క - మారుత = ఊరుపుయొక్క - సుగంధ = నెత్తావి చేత - ఆకృష్టము = లాగఁబడినది, వి, నా...ము - నాభి = బొడ్డునందలి - పంకరుహ = తామరయొక్క - క్రోడ = ఒడియందలి (లోనిప్రదేశమందలి యనుట - 'క్రోడో నా సూకరే క్లీబ మఙ్కస్థే వక్షసి ద్వయోః' నానా.) - మిళింద = తుమ్మెదలయొక్క - బృందము = మొత్తము, ఎదురువెక్కన్ = (పాంచజన్యమునకు) ఎదురుగా పోవుచుండఁగా, దుష్క్రి...రన్ - దుష్క్రియా=చెడుపనులయొక్క - పంక = పాపముతోడి ('పఙ్కో౽స్త్రీ కర్దమే పాపే' మేది.) - సంకర = కూడికగలదైన - దైత్య = అసురులయొక్క - అసు = ప్రాణములయొక్క ('పుంసి భూమ్న్యసవః ప్రాణాః' అమ.) - పరంపరన్ = వరుసను, కముచురేఖన్ = కప్పుకొను రీతిగా, పొల్చు = ప్రకాశించుచున్నట్టిది, రాకా...తి - రాకా = నిండుపూర్ణిమయందలి-నిశాకర = చంద్రునివలె - గౌర = తెల్లని - ద్యుతి= కాంతిగలది (ఉపమ), (ఐన), పాంచజన్యము = నారాయణునిశంఖము, కల్యాణసాకల్యమున్ = మంగళములయొక్క సమగ్రత్వమును (ఎల్లమంగళములను అనుట), ఒసఁగున్ =ఇచ్చునుగాక.

పంచజనుఁ డను నొకానొక దైత్యుఁడు శ్రీకృష్ణునికి ఎగ్గుచేసెను. అంత నాభగవంతుఁడు వానిని సంహరించి వానిమెడయెముకతో శంఖముచేసికొనెను. కావున ఆశంఖమునకు పాంచజన్యమని పేరు కలిగినది.

దైత్యారియగు శ్రీహరి దైత్యసంహారార్థము కడంగి పాంచజన్యమును ఊదుడు దానియందు నిండిన యాయనముఖవాయువుయొక్క నెత్తావికై పొక్కిటి తమ్మిలోపలినుండి తుమ్మెదలు బారులుగా నెగిరిపోయి యాపాంచజన్యము పైఁబడుట యెట్టు లుండు ననఁగా ఆపాంచజన్యము పాపకళంకితములయిన దైత్యప్రాణములవరుసలను గ్రసించుచున్నదో యనునట్లుండును. అట్లొప్పు చున్న యాపాంచజన్యము పున్నమరేయిటి చందురునివలె తెల్లనయినట్టిది సకలమంగళములను ఇచ్చునుగాక.

'క్రోడ'-ఒడి యనుటచేత లోపలిమకరందమును త్రాగుచున్నట్టి వని భా. 'అసు' - ప్రాణములు వాయుస్వరూపములు, వానికి రూపములేదు, అయినను వాని నంటియున్న పాపము నలుపుగావున నల్లనిప్రాణము లనున ట్లున్నవని తుమ్మెదలకు ఉత్ప్రేక్ష. 'కముచు' -దానిధ్వని కే ఎందఱోగుండె బ్రద్దలై చత్తురు గావున, అదియే వారిప్రాణములను గ్రసించుచున్నట్లున్నదని యుత్ప్రేక్ష. 'రాకానిశాకర' సామ్యము 'గౌర' త్వాతిశయద్యోతనార్థము. మఱియు, ఇట గౌరత మాత్రమే సామాన్య ధర్మముగా కంఠోక్తమయినను, పాపసంకీర్ణములయిన యసువులు కళంకము వలె నున్న వనియు భావము కలదు; కావున 'రాకా' ప్రయోగము కలంకోత్కట త్వార్థము కూడ. 'కల్యాణ' - దుష్క్రియాపంకము హృతమయినచో కల్యాణమునకు ఏలోపమునుండదు.

'పొల్చురాకా...ద్యుతి' - ఇందు 'రాకా...ద్యుతి' - అనునది బహువ్రీహిసమాసము. 'పాంచజన్య'మునకు విశేషణము; దానికి 'పొలుచు' అను తదర్థాద్యర్థకవిశేషణముతో విశేష ణోభయపదకర్మధారయసమాసము - 'పాంచజన్యము.' వ్యస్తపదము కానిచో 'రాకా... ద్యుతి' అను విశేషణమందు అవిమృష్టవిధేయాంశతాదోషము సంభవించును. 'ఒసఁగుత' - తదర్థాద్యర్థములలో ఆశీస్సుకూడఁ జేరియున్నది.

ఇందు వృత్త్యనుప్రాసములు గలవు.

—* నందకవర్ణన *—

మ. ప్రతతోర్ధ్వాధరభాగ పీఠ యుగళీ భాస్వత్త్సరు స్తంభ సం
స్థితిఁ దీండ్రించెడు జాళువా మొసలివా దీప్తార్చిగాఁ గజ్జ లా
న్వీత ధూమాసిత రేఖ పైయలుఁగుగా విజ్ఞాన దీపాంకురా
కృతి వందం బగు నందకం బఘులతాశ్రేణి చ్ఛిదం జేయుతన్. 6

ప్రత......తిన్ - ప్రతత = పఱపైన - ఊర్ధ్వ = మీఁది - అధర = క్రింది - భాగ = అవ యవములయిన - పీఠ = పీఠములయొక్క (గుండ్రని చదును భాగములయొక్క) - యుగళీ = జోయిచే - భాస్వత్ = వెలుంగుగలదైన ('భాస్వాన్ దీప్తేరపా మేది.) త్సరు = పిడియనెడి ('త్సరుఃఖడ్గాదిముష్టౌస్యాత్' అమ.) - స్తంభ = కంబమందు - సంస్థితిన్ = ఉనికిచేత, దీండ్రిం చెడు = వెలుంగుచున్న - జాళువా = బంగారపు - మొసలివా = మొసలినోరనెడి పేరుగల భాగము, దీప్తార్చి - దీప్త = జ్వలించుచున్న - అర్చి = జ్వాల ('జ్వాలా భాసో ర్నపుం స్యర్చిః' అమ. అర్చి శ్శబ్దము సకారాంతము), కాన్ = అగుచుండఁగా, పైయలుఁగు = మీఁది యినపచిదర, క...... త - కజ్జల = కాటుకతో - అన్విత = కూడుకొన్న - ధూమ = పొగయొక్క - అసిత = నల్లని - రేఖ = గీఱ (కాడి), కాన్ = అగుచుండఁగా, విజ్ఞాన దీప అంకుర ఆకృతిన్ = ఎఱుకయనెడు

దివ్వె మొలకయొక్కయాకారముతో, అందంబు అగునందకంబు = ఒప్పారుచున్న విష్ణుఖడ్గము, అ...దగ్ - అఘ=పాపములనెడు - లతా=తీఁగలయొక్క - శ్రేణి=వరుసయొక్క - ఛిదగ్ = కోఁతను, చేయుతగ్ = కావించును గావుత.

పిడికిటికి క్రిందుమీఁదులనుండు గుండ్రని చదునుబిళ్లలతోడిపిడి దీపస్తంభమువలెను, అటుపై మొసలివాయియాకారముగలదై మొసలివాయి యను పేరంబరఁగుచుండు బంగారపుభాగము దీపజ్వాలవలెను దానిపైనుండునట్టియలుఁగు దీపపుఁబొగరేఖవలెను ఒప్పుచుండఁగా, తాను విజ్ఞాన దీపాంకురమోయన నొప్పుచున్న నందకము పాపము లనెడి తీఁగల పరంపరను కోసివైచునుగాక యని ప్రార్థన.

ఇచట - నందకమందు విజ్ఞాన దీపాంకురత్వము సంభావింపఁబడినది, కావున ఉత్ప్రేక్షా లంకారము. దానిభాగములయందు దీపస్తంభత్వాద్యారోపము రూపకాలంకారము.

'కజ్జలాన్విత ధూమాసితరేఖ పైయలుఁగుగాగ్' అనుచో ప్రక్రమభంగముం బరికించునది.

—* కౌమోదకీవర్ణనము *—

ఉ. యాదవసార్వభౌమ భయదాయత బాహునియుక్తిఁ జేసి యెం
దే దనుజేంద్ర సాళ్వపుర హేమమణీవరణంబు సంగతం
బై దివి నాత్మకంకణము లం దొక కంకణ మయ్యె నట్టి కౌ
మోదకి మోదకీలిత సముజ్జ్వల కల్పకమాల్యఁ గొల్చెదగ్. 7

యాదవ...జేసి - యాదవ = యదువంశజుఁడయిన - సార్వభౌమ = సర్వభూమీశ్వరుని యొక్క (శ్రీకృష్ణునియొక్క అనుట) - భయద = బెట్టిదమయిన - ఆయత = నిడుపయిన - బాహు = భుజముయొక్క - నియుక్తిఁజేసి = ప్రయోగముచేత, ఎందేని = ఏకౌమోదకియందు, దను...బు - దనుజేంద్ర = దానవశ్రేష్ఠుఁడయిన - సాల్వ = సాళ్వునియొక్క - పుర = పట్టణముయొక్క - హేమ మణీ వరణంబు = బంగారముయొక్కయు రత్నములయొక్కయు (తన్ని ర్మితమయిన యనుట) ప్రాకారము ('ప్రాకారో వరణః సాలః' అమ.) సంగతంబు ఐ = అంటు కొన్నదై, దివిగ్ = ఆకాశమునందు, ఆత్మ = తనయొక్క (కౌమోదకియొక్క) - కంకణము లందుగ్ = వలయములనడుమ, ఒకకంకణము = తానును ఒకవలయముగా, అయ్యెగ్ = ఒప్పెనో, మో...ల్యగ్ - మోద = సంతోషముచేత - కీలిత = తగిలింపఁబడిన - సముజ్జ్వల = వెలుంగు చున్న - కల్పకమాల్యగ్ = ఈవిమ్మాని పూవులదండకలదైన, అట్టి కౌమోదకిగ్ = అటువంటి విష్ణుగదను ('కౌమోదకీ గదా' అమ.), కొల్చెదగ్ = సేవించుచున్నాను.

శిశుపాలుని మిత్త్రులలోనొకఁడు సాల్వుఁడనువాఁడు లోకమున యాదవులు లేకుండం జేసెదనని ప్రతిజ్ఞచేసి శివునిఁగూర్చి తపసించి వరముగా దేవాసురాదిదురాసదమును సౌభకమను వ్యోమగామిపురమును బడసి దానిలోఁ బోయి ద్వారకపైఁ బడెను. ఇంతలో శ్రీకృష్ణుఁడు ధర్మజరాజసూయమునుండి వచ్చి కౌమోదకితో సౌభకమును సాళ్వుని నుఱుమాడెను. ఆకథ నిట ననుసంధించికొనవలయును. శ్రీ కృష్ణులవారు కౌమోదకితో సౌభకమును గొట్టినప్పుడు ఆగద యుండఱ దానిప్రభావ మెందుఱకును కొఱగాక దానిహేమమణిప్రాకారము తన్ను భేదించిన యా

గదయందు తదీయాలంకారభూతములై యున్న వలయములతో తాను నొకవలయ మనునట్లుండెను. అట్టిజయోత్కృష్ట మగుటచే దేవతలు సంతోషముచే ఆగదను కల్పకమాల్యములు గురిసి యలంకరించినారు. అట్టి యాగదను సేవించెదను అని పద్యార్థము. ఈకామోదక్యాదిస్తుతులచేత శ్రీకృష్ణరాయల వైరులును ఆయాకామోదక్యాది దేవతా ప్రసాదముచేత రూపఱుదురుగాక యని కవి యాశయము.

ఇందు హేమరత్నమయమైన సాధకసాలము కామోదకీవలయముగా సంభావితము గావున నుత్ప్రేక్ష; వాచకములేనందున గమ్య. 'మోదకి మోదకీ' అనుచో వృత్త్యనుప్రాసము.

'ఎందు ఏని దనుజేంద్ర' అనియుండఁగా 'అపిశబ్దార్థ స్యేతః' అనుసూత్రముచే వికల్పముగా ఏనిశబ్దఇవర్ణమునకు లోపము రాఁగా, 'ఎందేన్ దనుజేంద్ర' అయి, అనంతరము సరళము పరమై యున్న కారణంబున ద్రుతలోపము కలిగి, 'ఎందేదనుజేంద్ర' అయినది.

'సార్వభౌమ' - సర్వభూమీశ్వరుఁడైన నారాయణుఁడు గాని 'యాదవ' మాత్రుఁడు గాఁడనుట. 'ఆయత' - (మహాపురుషుఁడు) ఆజానుబాహువనుట. 'దివిన్' - గద మిన్నంటునంత గొప్పది యనుట. 'సముజ్జ్వలములు' - అప్పుడే కోసిన పువ్వులతో రచితములు గావున. సాళ్వాదినాశము ఇట్లు దేవతలకుసయితము ప్రియతమ మయ్యెఁగావున వాఁడు అబల్లిదుఁడు దనుజమాత్రుఁడు గాఁడు, దను 'జేంద్రుఁడే'. సాలము వలయాకారమును, సౌవర్ణమును, మణిఖచితంబును; కంకణమును అట్టిదే; కావున సాలమునకు కంకణసామ్యము.

—* శార్ఙ్గవర్ణనము *—

చ. పిడికెఁడు కౌనుఁ గొప్పుఁ గని ప్రేమఁ ద్రివక్ర సమాంగిఁ జేసి, తేఁ
బిడికెఁడు కౌనుఁ గొప్పుఁ బయిఁ బెచ్చు గుణంబును గంటి నంచు, నే
ర్పడఁగ నిజత్రివక్రతయుఁ బాపఁగ మ్రొక్కెడు నా, సుమాలిపైఁ
జడిగొన నమ్ములీనుహరి శార్ఙ్గధనుర్లత గాచుఁ గావుతన్. 8

పిడికెఁడు కానన్ = పిడికిట నిముడు నడుమును - కొప్పున్ = తుఱుమును - కని, ప్రేమన్ = అనురక్తిచే, త్రివక్రన్ = (మూఁడువంకరలు కల దగుటచేత) త్రివక్రయను పేరొందిన గుజ్జుదానిని, సమ అంగిన్ = తిన్నని (ఆవంకరలులేని) మేనుగలదానినిగా, చేసితి = చేసితివి; ఏన్ = నేను, పిడికెఁడుకౌనున్ = పిడికిట నిముడునట్టి మధ్యమును, కొప్పున్ = అగ్రంబును, పయి పెచ్చు = అంతకన్న నధికముగా, గుణంబునన్ = మంచితనమును కూడను (అల్లెత్రాటిని కూడను - 'మౌర్వీ జ్యా శిఞ్జినీ గుణః' అమ.), కంటిన్ = పొందియున్నాను, అంచున్ = అని; ఏర్పడఁగన్ = స్పష్టపడుచుండఁగా, నిజత్రివక్రతయున్ - నిజ = తనదైన - త్రివక్రతయున్ = మూఁడువంకరలు గలదై యుండుటనుకూడ, పాపఁగన్ = పోఁగొట్టుమని, మ్రొక్కెడున్ నాన్ = (శ్రీహరికి) నమస్కరించుచున్నదో యనునట్లుగా (నమస్కరించుటయందు దేహము వంగును, బాణములం బ్రయోగించునపుడు ధనుస్సు వంగును, కావున నిట్లుచెప్పుట), సుమాలిపైన్ = సుమాలియను నసురునిమీఁద, జడిగొనన్ = నిరంతరముగా (దట్టంపువానగా), అమ్ములు ఈను = బాణములను ప్రేరించుచున్న—హరి = నారాయణునియొక్క - శార్ఙ్గ ధనుర్లత = తీఁగ వంటిదైన (అంత ములువుగా సన్నగా ఆయనచేత మెలఁగుచున్న) శార్ఙ్గ మనుపేరి విల్లు, కాచున్ కావుతన్ = రక్షించుచుగాక.

త్రివక్ర యనునది మథురాపతి యగుకంసునికి మైపూఁతలు సమకూర్చు దాసి, మఱుఁగుజ్జది. శ్రీరామకృష్ణులు మథురం జొచ్చుచో త్రివక్ర కంసునికి విలేపనములం గొనిపోవు చుండెను. శ్రీకృష్ణుఁడు వానిం దన కిమ్మని యడుగ నాకుబ్జ ప్రీతిపూర్వకముగా వానిని రామకృష్ణులకు సమర్పించెను. శ్రీకృష్ణులవారు వాని నలంది హర్షించి యా త్రివక్రను అవక్రను సుందరి గావించిరి.—

సీ. "తత్పదంబులమీఁదఁ దన పదంబులు ద్రొక్కి, । హస్తాంగుళి ద్వయ మబలగౌద
క్రింద విప్పుగ నిడి, కృష్ణుఁడు మీఁదికి । నెత్తిన, వక్రత లెల్ల మాని,
ఆ. చక్కనైన చిత్తజన్మబాణము క్రియఁ । గొమరు మిగిలి పిఱుఁదుఁ గుచయుగంబు
సొంపుసేయఁ, దరుణి సుందరమూర్తియై, । కమలనయనుజూచెఁ గాంక్షతోడ॥" భాగవతము

కుబ్జకు త్రివక్రత సరియే - శార్ఙ్గధనుర్లత కది యెట్లు? అమ్ములీనుటచేని అది కలుగును. ఈవిషయము ఇందలి ౫ (౧౪౫) పద్యములోని తృణతాశబ్దముం గూర్చి పీఠికలో నా వ్రాసిన విస్తరమువలన సయితము తెలియ నగును.

త్రివక్ర ద్వాపరాంతమది, సుమాలి కృతయుగమువాఁడు. ఇట కాలసంగతి కల్పాంతర సంగతిచే గ్రాహ్యము. ప్రతికల్పమందును బ్రహ్మ మునుపటివలెనే సృజించు నని శ్రుతి.

వంగుట మ్రొక్కుటగా సంభావింపఁ బడినది గావున నుత్ప్రేక్షాలంకారము.

శ్రీహరి సుమాలిపై అమ్ములు వర్షించునప్పుడు శార్ఙ్గము మండలీకృత మగుచుండెను. అట్లగుట శ్రీహరింగూర్చి మ్రొక్కుటయో యనున ట్లుండెను. మ్రొక్కుట యేలయన తన త్రివక్రతను బాపుమని. ఆదేవుఁడు త్రివక్రతం బాపునా యనిన కృష్ణావతారములోఁ గుబ్జకుం బాపలేదా? అటయిన కుబ్జకు పిడికెఁడు కానుక కొప్పును ఉండినవి. వానియందముచే ననురక్తుఁడై శ్రీహరి దాని త్రివక్రతంబాపెను, అట్టియోగ్యత నీయందు కలదా? యనిన, నాయందు అవియే గాక పైగా గుణముకూడ కలదు, కావున నా త్రివక్రతను తప్పక తీర్చును అని సంభావన. 'కుబ్జ ఉవిద, ఉవిదయందు అనురాగము సహజము, నీవో?' యనిన, 'నేనును ఉవిదనే, నేను ధనుర్లతను, మహిళాహ్వయనుగదా ('లతాగోవర్ధనీ గున్ద్రా శ్యామాతు మహిళాహ్వయా' అమ.), అందుకొఱకే లతాసామ్యమును లతాశబ్దమును తదీయ స్త్రీత్వమును ఘటితములు.

'జడిగొను' - జడిశబ్దముచేత శ్రీహరి సజలజలదశ్యాముఁడనియు, శార్ఙ్గము ఇంద్రధనుః సకాశమనియు, 'జడిగొన, ఈను' అనుటచే మేఘోదరమునుండి ధారాసంపాతమువోలె సంధాన మోక్షములు గానరాక ఒక్కమ్మడి లెక్కలేని యమ్ములు వెలువడుచుండె ననియు, స్ఫురణ.

—*సుదర్శనవర్ణన*—

చ. అడరు గళాస్రధారలు మహాముఖ వాంత సుధాంబు ధారలు
న్బొడవగు వహ్నికీలములుఁ బొంగును గాఁ, బెఱదైత్యకోటికి
న్వెడిదపుఁ గిన్కతో నెసరు వెట్టినపెద్దపనంటివోలె, నె
క్కుడు వెస రాహు మస్తకముఁ గొన్న సుదర్శన దేవుఁ గొల్చెదన్. 9

అడ...లున్ - అడరు = ఉబుకుచున్న (ఉఱుకుచున్న) - గళ = గొంతుయొక్క - అస్ర = నెత్తుటియొక్క - ధారలున్ = ప్రవాహములును, మ......లున్ - మహత్ = గొప్పదైన - ముఖ =

నోటిచేత - వాంత = క్రక్కఁబడిన - సుధా అంబు = అమృతోదకముయొక్క - ధారలున్ = ప్రవాహములును, పొడవు అగు = ఉన్నతములయిన - వహ్నికీలములున్ = నిప్పుమంటలును, పొంగునున్ = ఎసటియొక్క యుల్బణమును, కాన్ = అగుచుండఁగా, పెఱ దైత్య కోటికిన్ = కడమ యసుర సమూహమునకు, ఎసరు వెట్టిన = ఎసరెక్కించినట్టి - పెద్ద - పనంటిఁబోలెన్ = కుండనో యను నట్లుగా, వెడిదపుఁగిన్క తోన్ = కడిఁదికోపముతో, ఎక్కుడు వెసన్ = అతి శీఘ్రముగా, రాహు మ స్తకమున్ = రాహు (వను నసురు)ని శిరమును, కొన్న = ఖండించిన - సుదర్శనదేవున్ = (శ్రీహరియొక్క) చక్రాయుధ మనెడు వేల్పును, ('శఙ్ఖో లక్ష్మీపతేః పాఞ్చజన్య శ్చక్రం సుదర్శనం', అమ.) కొల్చెదన్ = సేవించుచున్నాను.

పూర్వము క్షీరసముద్రమథనోత్పన్న మయినయమృతమును నారాయణుఁడు మోహినీ రూపముదాల్చి అసురులను వంచించి దేవతలకు త్రాగ నొసంగుచున్న సమయమున రాహువను నసురుఁడు దేవతామండలములోఁ జొచ్చిమాయచే తానును దానిం ద్రాగం దొడంగెను. ఆమోసము నంతలో గ్రహించి నారాయణుఁడు అయ్యమృతము కంఠము దిగకముందే చక్రాయుధముచే వానితలం దెగ నేసెను; అప్పుడు వానినోటినుండి వెలికింబడిన యమృతము ఎసటిపొంగు వలెను, దేహమునుండి వేర్పడి ఎగసినశిరమునకుం గ్రింద గొంతునుండి ఊర్ధ్వముఖముగా దుముకుచున్న నెత్తుటిధారలు ప్రొయ్యినిప్పుమంటలవలెను, ఆశిరము కడమయసురులమొత్తమునకు బోనమువండుటకై ఎసరుపెట్టిన పెద్దవంటకుండవలెను, దానిని ఘోరకోపముతో చరాలునం గొనుట వైరు లగు నాయసురులకు అన్నము లేకుండఁ జేయుటకై వారి యావంటకుండను ఘోరకోపముతో చరాలున హరించుటవోలెను, ఒప్పెను. అట్టి మహిమాన్వితుని ఆసుదర్శనదేవుని సేవించెద ననుట.

మంట లెప్పుడును ఊర్ధ్వముఖముగానే యుండునుగావున తత్సామ్యసిద్ధికొఱకు నిలువుగా దుముకుట 'అడరు' శబ్దముచే చెప్పఁబడుచున్నది. 'మహోముఖ' - (మహత్తు) గొప్పది కావుననే 'పెద్ద' పనఁటివలె నున్నది. 'వాంత' - ఈపదము ఇచట వాస్తవముగాఁ గ్రక్కుటను చెప్పనందున గ్రామ్యము గాదు, మఱి ఖండితముఖమునుండి సుదర్శనహతివేగముచేత వెలి కొలికి పడిపోవుట అను గౌణార్థమునం బ్రయోగముగాన మనోహరమై యున్నది. 'పెఱ' - ఇతరులకొఱకు అనుటచే రాహువు అమృతమును సాధించిన తమకుం దెచ్చి యిచ్చు నని కడమయసురులు ఆస పెట్టుకొని యుండిరని స్ఫురణ. 'కిన్క' - మోసముచేసినందులకు. 'వెస' - అమృతము కంఠము దిగినచో వానికి అమరత్వము కలుగు నని. 'పొంగు'ను చెప్పుటచేత సిద్ధప్రాయ మని భా. 'కిన్కతో' కొనుట గాని, 'పెట్టు'ట గాదు.

రాహుమస్తకము పెఱదైత్యకోటికి ఎసరు వెట్టినపనంటిగా నుత్ప్రేక్షింపఁబడినది. అందుకు 'అడరు.....పొంగునుగాన్' అనురూపకము అంగ మయి యున్నది.

—* పన్నిద్దఱు సూరులం దలంచుట *—

మ. అల పన్నిద్దఱు సూరులందును సముద్యల్లీలఁ గా పున్న వె
గ్గలపుం దాపముఁ బాప నా, నిజమనః కంజాత సంజాత పు
ష్కలమాధ్వీకఝరి స్మరారి సొగియంగాఁ జొక్కి ధన్యాత్ము లౌ
నిల పన్నిద్దఱుసూరులం దలఁతు మోక్షేచ్ఛామతిం దివ్యులన్. 10

మురారి = శ్రీహరి, అల......లందునున్ - ఆ (ప్రసిద్ధులయిన) పదునిరువురు సూర్యుల యందును ('సూర సూర్యార్య మాదిత్య ద్వాదశాత్మ దివాకరాః' అమ.), సముద్యత్ లీలన్ = ఏచుచున్న విలాసముతో ('లీలా విలాస క్రియయోః' అమ. ఇట వివసించిన నెట్లుండునో చూతము అనుభవరూపాలము చేత ననుట), కాపు ఉన్న వెగ్గలపుం దాపమున్ = నివాసముచేసిన మిక్కుటంపు వేడిమిని, పాపన్ నాన్ = పోఁగొట్టుకొనుటకో యనునట్లుగా, నిజ......ఝురిన్ - నిజ = తమ వైన - మనః కంజాత = హృదయ కమలములందు - సంజాత = పుట్టినట్టి - పుష్కల = నిండారిన ('పుష్కలస్తు పూర్ణే శ్రేష్ఠే' హేమ.) - మాధ్వీక = మకరందముయొక్క ('మధు మాధ్వీక మద్యయోః' అమ.) - ఝురిన్ = ప్రవాహమందు 'ప్రవాహో నిర్ఝరో ఝురః' అమ. ఝురా... ఝురిః...ఝురీ చ' రామా.), సొగియంగాన్ = సుఖించుచుండఁగా, చొక్కి = (ఆనంద) పరవశులై, ధన్య ఆత్ములు ఔ = పుణ్యమూర్తులగునట్టి ('సుకృతీ పుణ్యవాన్ ధన్యః' - 'ఆత్మా యత్నో ధృతి ర్బుద్ధిః స్వభావో బ్రహ్మ వర్ష్మ చ' అమ.) - దివ్యులన్ = దేవతాస్వరూపులను, ఇల పన్నిద్దఱు సూరులన్ = భూమియందలి పన్నిద్దఱుజ్ఞానులను (పన్నిద్దఱాళ్వారులను), మోక్ష ఇచ్ఛామతిన్ = అపవర్గమందలి కోరికతోడి మనస్సుతో, తలఁతున్ = స్మరించుచున్నాను.

పన్నిద్దఱు సూర్యులు - 'ధాతామిత్రోర్యమారుద్రోవరుణఃసూర్యఏవచ । భగోవివస్వాన్ పూషాచ సవితాదశమఃస్మృతః । ఏకాదశస్తథాత్వష్టా విష్ణుర్ద్వాదశఉచ్యతే ॥'

పన్నిద్దఱు ఆళ్వారులు: - సరో - భూత - భక్తిసార - మధురకవి - శఠకోప - కులశేఖర - విష్ణుచిత్త - గోదాదేవి - భక్తాంఘ్రిరేణు - ప్రాణనాథ - పరకాళ - తిరుమంగ యోగులు. (చూ. పీఠిక పు. 4)

వీరిలో 'పెరియాళ్వా' రని నామాంతరముగల విష్ణుచిత్తులవారి దివ్యచరిత్రము ఈగ్రంథమున వర్ణితము. వారివలననే దీనికి విష్ణుచిత్తీయమని పేరువచ్చినది. వీరి కూఁతురే 'ఆండాళ్' అని నామాంతరముగలదైన గోదాదేవి. ఆమెయే ఆముక్తమాల్యద, ఇందు కథానాయికయు.

'సవితృమణ్డల మధ్యవర్తీ నారాయణః' ఇత్యాది శ్రుతిప్రమాణములచే నారాయణుఁడు సూర్యునియందు వసించును. సూర్యులు పన్నిద్దఱు. అట్లే నారాయణుఁడు ఆళ్వారుల హృదయము లందును వసించును, వారును పన్నిద్దఱు మహాత్ములు. 'హృదయకమలమకరంద ప్రవాహమందు సొగియుట' యనఁగా నచట నత్యంతప్రీతి వహించుట, - అనఁగా - 'సదా పశ్యన్తి సూరయః' అనుశ్రుతిప్రకారము ధ్యేయ మయినతనస్వరూపము వారిహృదయములయందు సదా ప్రస్ఫుటముగా నెలకొనుట. అందువలన వారు అత్యంత ధన్యులై యానందపరవశు లగుదురు. అట్లు ఆ పన్నిద్దఱు హృదయములయందును శ్రీహరి సొగియుట, ఆపన్నిద్దఱాదిత్యులయందు నివసించుటవలనం గలిగిన తాపముం బాపుకొననో యనున ట్లుండును. వీరి హృదయవసతి ఆదిత్యమండల వసతికన్న అంత యుత్కృష్టము. ఆసూరులు మోక్షసామ్రాజ్యధురంధరులు గావున మోక్షార్థమై కవి వారి నాశ్రయించుచున్నాఁడు.

ఇందు ఆళ్వారులహృదయములందు వసించుటకు ఫలము గానట్టిది ద్వాదశాదిత్యమండల నివాస తాపాపనోదనము ఫలముగాఁ జెప్పఁబడినది గావున ఫలోత్ప్రేక్ష; అట్టితాప తచ్ఛాంతులు లేవు గావున అసిద్ధవిషయ.

'సూరులందునున్' - ఇచట సముచ్చయ సువర్ణము కలదు, దానిచే ఆసూర్యులందఱియందు నని యర్థము లభించుచున్నది. 'అలపన్నిద్దఱుసూరులందును.' 'ఇలపన్నిద్దఱు సూరులన్' - 'సర్వ

చాను సంఖ్యాభిధాన తద్విశేష్యంబులం దియ్యది ముందుఁ బ్రయోగింపఁబడు దాని ద్వితీయాద్య
ఱకుం బ్రథమ బహుళంబుగా నగు.' నను (బా. వ్యా. కా. 26) సూత్రముచే తొలిదాన 'పన్ని
ద్దఱు' అని ప్రథమ వచ్చినది. రెండవదాన 'పన్నిద్దఱ' అని పా. కలదు.

వ. అని యిష్టదేవతావందనంబుఁ జేసి మున్నేఁ గళింగదేశ విజిగీషా మనీషం దండెత్తి పోయి విజయవాటిం గొన్ని వాసరంబు లుండి శ్రీకాకుళనికేతనుండగు నాంధ్రమధుమథను సేవింపం బోయి హరివాసరోపవాసం బచ్చటఁ గావింప నప్పుణ్యరాత్రచతుర్థయామంబున. 11

[ఇష్టదేవతావందనేత్యాది - ఇంతటివీరవైష్ణవుఁడు తనయాచార్యునిం బేర్కొనమియు, తన తెలుఁగు మునిషీనైనను తలంపమియు పూర్వకవిస్తుతి సేయమియు ఆశ్చర్యముగా నున్నది.]

......మున్ను = పూర్వము, ఏన్ = నేను, కళింగదేశ విజిగీషా మనీషన్ = కళింగదేశమును జయింప నిచ్ఛచేత, (కళింగదేశమునకు పూర్వకాలములో కళింగపట్టణమనునదే రాజధానిగా నుండెను. కృష్ణరాయ నిర్దిష్టమయిన కళింగదేశము ఇట గంజాముజిల్లాలోని యధిక భాగముతోఁ గూడిన యుత్కలదేశభాగము. జగన్నాథక్షేత్రము అందులోనిదే. దానియేలికకు గజపతియని బహుకాలపు బిరుదనామము. కృష్ణరాయఁడోర్చిన కళింగనాథుఁడు ముకుందగజపతి యనువాఁడు. నెల్లూరుజిల్లాలోని యుదయగిరివఱకు అతనిరాజ్యము వ్యాపించియుండెను.)... విజయవాటిన్ = బెజవాడయందు,...శ్రీకాకుళ నికేతనుండు = శ్రీకాకుళము (అను నగరము) నివాసముగాఁ గలవాఁడు ('గృహ గేహోదవసితం వేశ్మ నికేతనమ్' అమ. - అనఁగా - శ్రీకాకుళ క్షేత్రమందు వెలసియున్న దేవుఁడు.) అగు - ఆంధ్రమధుమథునున్ = తెలుఁగు విష్ణుని ('పద్మనాభో మధురిపు ర్వాసుదేవ స్త్రివిక్రమః' అమ. - ఆ స్వామికి తెలుఁగువల్లభరాయఁడని పేరు, కావున నాంధ్రవిశేషణము.),......హరివాసర ఉపవాసంబు = ఏకాదశి నిట్రు, అచ్చటన్ = ఆశ్రీకాకుళక్షేత్రమందు, కావింపన్ = చేసినంతట,ఆపుణ్యరాత్ర చతుర్థయామంబునన్ = పుణ్యమయిన యారాత్రియొక్క నాలవజామునందు, 'అహస్సర్వైకదేశసంఖ్యాతపుణ్యాచ్చ రాత్రేః' సూ. 5-4-87. రాత్రిశబ్దమునకు...పుణ్యశబ్దము పైని సమాసమందు అచ్ప్రత్యయము రాఁగా 'పుణ్యరాత్రము' అని అకారాంతరూపము ఏర్పడును.)

ఈశ్రీకాకుళము గంజాము జిల్లాలోనిది గాదు. ఇది ఈవచనమందే "విజయవాటిం గొన్ని వాసరంబు లుండి" అనుటంబట్టి బెజవాడ సీమలోనిదిగా నున్నది. - అది భోజరాజీయము ౧ (40) లో ఇట్లు ప్రస్తుతము:—

"సీ. విలసితం బగు కృష్ణవే ణ్య (ణి ?) మలాపహారిణి భీమరథి వా ధరిత్రియందుఁ
దనరు నదీత్రయాంతర్వేది యనుపావన క్షేత్రమున...

తే. నెమ్మిఁ బ్రత్యక్ష పరమపదమ్మనంగ
నొప్పు శ్రీకాకుళంబున కొడయఁడైన
యాంధ్రవల్లభ హరిసేవ నలరుచుండు..."

వచనమందలి షష్ఠ్యంతసమాసము క్రియావిశేషణముగా అనంతరపద్యములోని 'కలఁ ...ఁ డిట్లని యానతిచ్చె.' అనువాక్యముతో నన్వయించును. కల వచ్చిన కాలము

చతుర్థయామం బని తెలుపుటచేత ఆకల శీఘ్రములో ఫలించునట్టిదని యెఱుంగ నగును. స్వప్న శాస్త్రమం దిట్లు చెప్పఁబడినది.—

"స్వప్న స్తు ప్రథమే యామే వత్సరేణ విపాకభాక్,
ద్వితీయే చాష్టభి ర్మాసై, స్త్రిభి ర్మాసై స్తృతీయకే,
అరుణోదయ వేళాయాం దశాహేన ఫలం భవేత్
గోవిసర్జనవేళాయాం సద్యః స్వప్నఫలం భవేత్."

ఈవచనమందలి 'మున్ను' అను పదము 45వ వచనమునందలి క్రియాపదములతో నన్వయించును. మఱియు 'ఇష్టదేవతావందనంబుఁ జేసి' అను ప్రకృతవచనమునందలి 'చేసి' కి (క్త్వార్థకము నకు) 50-వ వచనములోని 'నావిన్నవింపం బూను' అను భాగముతో నన్వయము.

—* కలలో ప్రత్యక్షమైన తెనుఁగు వల్లభరాయని వర్ణన *—

సీ. నీలమేఘముడాలు డీలు సేయఁగఁ జాలు
మెఱుఁగుఁ జామనచాయ మేనితోడ,
నరవిందములకచ్చు లడఁగించుజిగి హెచ్చు
నాయతం బగు కన్నుదోయి తోడఁ,
బులుఁగురాయనిచట్టుపలవన్నె నొరవెట్టు
హొంబట్టుజిలుఁగు రెంటెంబుతోడ,
నుదయార్కబింబంబు నొఱపు విడంబంబు
దొరలంగ నాడుకౌస్తుభముతోడ,
తే. దమ్మికే లుండఁ బెఱకేల దండ యిచ్చు
లేము లుడిపెడు లేఁజూపులేమతోడఁ
దోలఁకుదయఁ దెల్పు చిఱునవ్వుతోడఁ గల ద
దంధ్ర జలజాక్షుఁ డి ట్లని యాన తిచ్చె. 12

1. నీలమేఘముడాలుఁ = నల్లమబ్బుకాంతిని (నీటితోనిండినమబ్బు నల్లఁగా నుండును నీ రెడలినం దెల్లఁబడును.), డీలుసేయఁగఁ = పసలేని దానినిగాఁ జేయుటకు, చాలు...... తోడఁ - చాలు = సమర్థమైన - మెఱుఁగు = తళుకుగల - చామనచాయ = శ్యామలవర్ణముగల - మేనితోడఁ = దేహముగలవాఁడై (సంస్కృతమందు వపుః శబ్దమెట్లో అట్లే తెనుఁగున మేను శబ్దము అందమైన దేహమునకుం బ్రయోగింపఁబడును, - చామనచాయ అనేకులకుండునుగాని దాన మెఱుఁగుమాత్రము శ్రీహరికే; మేఘశ్యాముఁ డనుట.)

2. అరవిందముల కచ్చులు = కమలములయొక్క గర్వములను, అడఁగించు జిగి = పోఁగొట్టునట్టి కాంతి, హెచ్చు = మిక్కుటముగా నున్నట్టియు - ఆయతంబు = దీర్ఘమును - అగు కన్నుదోయితోడఁ = నేత్రద్వయము కలవాఁడై - పుండరీకాక్షుఁ డనుట;

3. పులుఁగు రాయని చట్టుపల వన్నె = పక్షిరాజుయొక్క (= గరుత్మంతునియొక్క) ఱెక్కలయొక్క (చెట్టుపలు అని పా.) వర్ణమును, ఒరవెట్టు హొంబట్టు జిలుఁగు రెంటెంబు

తోడన్ = పరీక్షించునట్టి (అంతకన్న హెచ్చు వన్నె గలదైన) బంగారు తోడి (పసొన్ను = పొన్ను = బంగారము) పట్టు అయినట్టి సన్నని (రెట్టినేత) వస్త్రముగలవాఁడై; - పీతాంబరుఁడనుట;

4. ఉదయ......పుట్ - ఉదయ అర్క బింబంబు = పొడుపుసూర్యుని యొక్క ('ఉదయః పూర్వశైలే స్యా దున్నతేఽప్యుద్గతా వపి' నానా.) - ఒఱపున్ = సొంపును, విడంబంబు దొరలంగన్ = వెక్కిరింత మీఱ, అడు కౌస్తుభముతోడన్ = నిందించుచున్న కౌస్తుభమణి గలవాఁడై; ('ఉదయ' అనుట అరుణ్యార్థము; అరుణ్యము కౌస్తుభసామ్యార్థము; కౌస్తుభము పద్మరాగ మగుటచేత అరుణము.

'కౌస్తుభాఖ్య మభూ ద్రత్నం పద్మరాగో మహోదధేః
తస్మిన్ హరిః స్పృహాం చక్రే వక్షోఽలంకరణే మణౌ'. భాగవతము.

అత్ర కవ్యంతరసంవాదము;—

'జయన్తి జగతాం మాతుః స్తనకుఙ్కుమ బిన్దవః
ముకున్దాశ్లేషసంక్రాన్త కౌస్తుభశ్రీ విడమ్బినః.' వసంత.)

తమ్మికేలు = పద్మముతోడి హస్తము, ఉండన్ = అటుండఁగా, వెఱకేలన్ = వేఱుచేతితో, దండ = కైదండ, ఇచ్చు = ఒసంగుచున్నట్టి - లేములు ఉడిపెడు లేఁజూపులేమతోడన్ = దారిద్ర్యములను పోఁగొట్టెడు కటాక్షములు గల కోమలి (మహాలక్ష్మి యనుట) కలవాఁడై;

(మహాలక్ష్మి కేలఁ బద్మముం దాల్చియుండును.—

'కేలఁ దమ్మి ఘటించి పాలమున్నీటిలోఁ బొడమినజవరాలిఁబోలె నొకతె.' వసు.

'దివ్యానా మపి కృతవిస్మయాం పురస్తా । దమ్భస్తః స్ఫురదరవిన్దచారు హస్తామ్ ।
ఉద్వీక్ష్య శ్రియమివ కాఞ్చి దుత్తరన్తీ । మస్మార్షీ జ్జలనిధిమన్థనస్య శౌరిః.' మాఘ.

'నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాఙ్గల్యయుక్తా.' శ్రీసూక్తము.)

తొలఁకుదయన్ = పైకుబుకుచున్నకరుణను, తెల్పు చిఱునవ్వుతోడన్ = సూచించుచున్న మందహాసముకలవాఁడై, కలన్ = స్వప్నములో, తత్ ఆంధ్రజలజాక్షుఁడు = ఆ తెలుఁగు వల్లభరాయఁడు (జలజాక్షుఁడు = పుండరీకాక్షుఁడు - 'దైత్యారిః పుణ్డరీకాక్షో గోవిన్దః' అమ.), ఇట్లు అని = ఈపైఁ జెప్పంబడు ప్రకారమున, ఆనతి ఇచ్చెన్ = సెలవిచ్చినాఁడు.

మేఘశ్యాముఁడు పుండరీకాక్షుఁడు పీతాంబరుఁడు కౌస్తుభధరుఁడు నై శ్రీహరి మహాలక్ష్మియొక్క కైదండ నూఁదుకొని, ఆమె కడమకేల పద్మముం దాలిచి లేమి లుడుపుచూపులతో తనుం గటాక్షించుచుండఁగా, తాను దయాతిరేక సూచకమయిన లేఁతనవ్వునవ్వుచు స్వప్నమందు ఆ తెలుఁగువల్లభరాయస్వామి సాక్షాత్కరించి యీవక్ష్యమాణ ప్రకారమున ఆనతిచ్చెను.

ఇందు పీసపాదములందు ఉపమాలంకారము; 'డీలు సేయఁగఁ జాలు,' 'కచ్చు లడఁగించు' ఇత్యాదులు తద్వాచకములు.

'ఉపమయగు రెంట పొద్దు । శ్యపుసిరి వాచ్యముగ - మోము శశివలె వెలుఁగున్.' అలం.

'లేము లుడిపెడు లేఁజూపులేమ' యనుట మహాలక్ష్మి యనుటవ రమణీయ మయిన భంగ్యంతరము గావున పర్యాయోక్తాలంకారము.

'పర్యాయోక్తము మిష చేఁ గార్యాప్తియు నన్యభంగిఁ గవ్యుక్తియునున్.' అలం.

'హొంబట్టు' = 'హొన్ను + పట్టు' - 'చెందొవ' ఇత్యాదులందుంబోలె ప్రాంతాది కార్యము. బా. వ్యా. సం. 85, 86, ఇట్లే లేఁజూపు. 'పెచ్చు సాయకంబను కన్నుదోయి', 'ఇచ్చు లేమ లంచిపెదులేఁజూపు.'—ఈసమాసములందు 'పెచ్చు' 'ఇచ్చు' అను (తద్ధర్మార్థక) విశేషణములకును 'కన్నుదోయి', 'లేమ' అనియెడు త ద్విశేష్యములకును ఇతరపదములచే వ్యవధానము కలిగి యున్నది; 'ఇట్టిప్రయోగములు కవిత్రయమువారి కృతులందు దొరకినవి కావు.' అని ప్రౌ. వ్యా. సమా. 18.

ఈ పద్యముంబోలిన పద్యములు కళాపూ. ౧౩(౯౧), మను. ౬(౧౦౫), పరమయోగి. 3(౨౯౯) - ఉపోద్ఘాతమున నుద్ధృతములు.

—* భగవద్వాక్యము *—

సీ. పలికి తుత్ప్రేక్షోపమలు జాతి పెం పెక్క
రసికు లౌ నన మదాలసచరిత్ర,
భావ ధ్వని వ్యంగ్య సేవధి గాఁగఁ జె
ప్పితివి సత్యావధూప్రీణనంబు, *
శ్రుతి పురాణోపసంహిత లేర్చి కూర్చితి
సకలకథాసారసంగ్రహంబు,
శ్రోత్రఘుచ్చటలు విచ్చుగరచించితి సూక్తి
నైపుణి జ్ఞానచింతామణికృతి,
తే. మఱియు రసమంజరీ ముఖ్య మధురకావ్య
రచన మెప్పించికొంటి గీర్వాణభాష,
నంధ్రభాష యసాధ్యంబె యందు నొక్క
కృతి వినిర్మింపు మిఁక మాకుఁ బ్రియముగాఁగ. 13

1. ఉత్ప్రేక్షోపమలు = ఉత్ప్రేక్షాలంకారమును ఉపమాలంకారమును, జాతి = స్వభావోక్త్యలంకారమును, పెంపు = అతిశయమును, ఎక్కన్ = పొందునట్లుగా, రసికులు = రసజ్ఞులు, ఔను అనన్ = మెచ్చునట్లుగా, మదాలసచరిత్రన్ = (మదాలసయొక్క కథయైన) మదాలసచరిత్ర యను ప్రబంధమును, పలికితివి = రచించితివి;

ఉపమోత్ప్రేక్షల లక్షణములు పూర్వపద్యములలో చెప్పఁబడినవి. 'స్వభావోక్తిః స్వభావస్య జాత్యాదిస్థస్య వర్ణనమ్.' అను లక్షణము చేత జాత్యాది స్వభావ వర్ణనయే స్వభావోక్తి గాన అది జాత్యలంకార మనియు వ్యవహరింపఁబడుచున్నది.

2. భా......గన్ - భావ = అభిప్రాయము - ధ్వని = వాచ్యాతిశాయి యయిన వ్యంగ్యముగల రచన - వ్యంగ్య = లాక్షణికార్థ ప్రయోజన రూప ముఖ్యవ్యంగ్యార్థము - వీనికి - సేవధి = నిధి ('నిధి ర్నా సేవధిః' అమ.) - కాఁగన్ = అగునట్లుగా, సత్యావధూ ప్రీణనంబు = సత్యభామను ప్రీతిపొందించుట ఇతివృత్తముగాఁగల ప్రబంధమును ('తర్పణం ప్రీణ నావనే' అమ;

* ఈకాలమున నీకథ పలువుర నాశ్రయించినట్లున్నది. ఉదా. ముక్కుతిమ్మన పారిజాతాపహరణము. ఇంకే 'విబుధ ప్రబోధనంబు' అ. ౩-74.

సత్యయనఁగా సత్యభామ; 'శబ్దా అవయవే ష్వపి వర్తన్తే ఇతి న్యాయా దనుగోద మితి పద్యైకదేశప్రయోగో౽యం భీమోభీమసేనః సత్యాసత్యభామా ఇతి.' అని రఘువంశ చారిత్రవర్ధన వ్యాఖ్య.)

3. శ్రుతి పురాణ ఉపసంహితలు = వేదములు ('శ్రుతిః స్త్రీ వేద ఆమ్నాయః.' అమ.) పంచలక్షణములు (మత్స్యపురాణాదికములు - 'పురాణం పఞ్చలక్షణమ్' అమ.) ఉపపురాణములును, ఏర్చి = ఏర్పరించి, సకలకథాసారసంగ్రహంబు = ఆపేరి గ్రంథమును, కూర్చితి = రచించితివి;

4. శ్రో......లు - శ్రోతృ = వినువారి - అఘ = పాపములయొక్క - ఘటలు = సమూహములు, విచ్చుగన్ = చెల్లాచెదరగునట్లుగా, సూక్తి నైపుణిన్ = మంచిమాటల నేర్పుచేత, జ్ఞానచింతామణికృతిన్ = జ్ఞానచింతామణి యనెడు గ్రంథమును, రచించితి = చేసినాఁడవు;

మఱియున్ = ఇవిగాక, రసమంజరీ ముఖ్య మధుర కావ్య రచనన్ = రసమంజరి లోనుగాఁగల మనోహరకావ్యముల రచనచేత, గీర్వాణభాషన్ = దేవభాషయందు (సంస్కృతభాషయం దనుట), మెప్పించికొంటి = మెప్పుపొందితివి; (అట్టిసమర్థునికి నీకు) ఆంధ్రభాషన్ = తెనుఁగులో (కృతిరచించుట), అసాధ్యంబె = అశక్యమా, (కాదనుట), ఇఁకన్ = ఇటుమీఁద, మాకున్ ప్రియముగాఁగన్ = మా ప్రీతియే ప్రధానోద్దేశ్యముగా (అనఁగా మాకు ప్రియమయిన మాకథగా), అందున్ = ఆంధ్రభాషయందుఁగూడ, ఒక్కకృతిన్ = ఒక ప్రబంధమును, వినిర్మింపుము.

సంస్కృతమందు మదాలసచరిత్ర, సత్యావధూప్రీణనము, సకలకథాసారసంగ్రహము, జ్ఞానచింతామణి, రసమంజరి, లోనుగాఁగల యద్భుతప్రబంధములను రచించిన మహాకవికి నీకు తెలుఁగొకలక్ష్యమా? కాన తెలుఁగులోఁగూడ మాప్రీతికై యొక గ్రంథముం జేయుము.

'సంస్కృతమందే అట్టిప్రబంధములు రచించినవానికి ఆంధ్రభాషలో రచించుట యసాధ్యమా' అనుట యర్థాపత్త్యలంకారము.

'కైముత్యముచే నన్యా । ర్థామననము కావ్యపూర్వకార్థాపత్తిన్ ;
నీమోవి బంధుజీవము । నే మోడుచు నన్యజీవ మెడపుటయరుదే.' అలం.

ఉ. ఎన్నినుఁ గూర్తు నన్న, విను, మే మును దాల్చినమాల్యమిచ్చు న
ప్పిన్నది రంగమం దయిన పెండిలి సెప్పుము, మున్ను గొంటి నే
వ న్ననదండ యొక్క మగవాఁ డిడ, నేను దెలుంగురాయఁడ,
న్గన్నడరాయ, యక్కొదువఁ గప్పు ప్రియాపరిభుక్తభాక్కథన్. 14

ఎన్నినన్ = ఏనిన్ను, కూర్తున్ అన్నన్ = ఉద్దేశించినకథను వర్ణింతును అని యడుగుదువేని, వినుము = ఆకర్ణింపుమా; ఏన్ = నేనును, మునుదాల్చినమాల్యము ఇచ్చునప్పిన్నది = తాను ముందుగా ధరించినదండను నాకు పిమ్మట సమర్పించుచుండినయాబాలికయు (ఆముక్తమాల్యద యనుట. చూడి కుడుత్తనాచ్చారు' అని అఱవము. ఆమెపేరు గోదాదేవియని ఉత్తరగ్రంథములో తెలియును.), రంగమందున్ = శ్రీరంగమందు, అయినపెండిలి = చేసికొనిన వివాహమును, చెప్పుము = వర్ణింపుము; మున్ను = పూర్వము (కృష్ణావతారములో ననుట), ననదండ = పూలసరమును, ఒక్కమగవాఁడు = ఒకానొకపురుషుఁడు (సుదాముఁడను మాలికుఁడనుట), ఇడన్ = ఇయ్యఁగా, ఏకన్ = నాగుప్సతో, కొంటిన్ = గ్రహించితిని. నేను, తెలుంగురాయఁడన్ = తెలుఁగు వల్లభరాయఁడను; కన్నడరాయ = ఓయికర్ణాటరాజా, ప్రి...థన్...ప్రియా = వల్లభచేత - పరిభుక్త = చక్కఁగ అనుభవింపఁబడిన (చక్కఁగ ధరింపఁబడిన యనుట) దానిని -

భాక్ = పొందిన రంగమన్నారుస్వామియొక్క - కథన్ = కతచేత, ఆకొదువ = ఆకొఱఁతను, కప్పుము = ఆచ్ఛాదింపుము (తొలఁగింపు మనుట).

‘నీ యర్చావతారము లనేకములు, అందు ఏయవతారమును గూర్చి కృతిరచింతును?’ అని యడుగుదువేమో? విను; పూర్వము నేను కృష్ణావతారమందు సుదాముఁ డనుమాలాకారుఁడీయఁగా, పూదండలను మగవానిచేతినుండి కొనవలసివచ్చెను గదా యని మనస్సులో నేవగించుచు కయికొంటిని. ఆకొదువ యిప్పటికిని నామనంబున నున్నది. తా మున్ను దాల్చినమాల్యమును నాకర్పించిన చూడికుడుత్తదేవియు నేనును అయిన వివాహమును చెప్పుము. ప్రియాపరిభుక్తమాల్యముం దాల్చి నే నానందించిన యాకథచే పైఁజెప్పిన యాకొదువం దొలఁగింపుము. ఎంతటివానికొదువను అంతటివాఁడే తీర్ప సమర్థుఁడు. అట్లే నేను తెనుంగు రాయఁడను, నీవు నాయంతటి వాఁడవు కన్నడరాయఁడవు. ‘అవివాహముతో ఆకొదువ తీఱిపోలేదా? ఇంకనున్నదా?’ అందువేమో, వివాహముచేత సయితము తీఱనియాకొదువ నీచేయు తత్కథా వర్ణనముచేత తీఱును. నీకవనసౌభాగ్యము అట్టిది, కావున నిన్ను ఆ కృతి నడుగుచున్నాను.

‘గోదాదేవి’ యనక ‘మునుదాల్చినమాల్యమిచ్చునప్పిన్నది’ అని రమ్యతరభఙ్గ్యంతర స్వీకారముచే పర్యాయోక్తాలంకారము. ఈభంగిచేత ఆమెను దెలుపుచు భగవంతుఁడును ‘ఎవ్వఁడును భార్యను పేర్కొనరా’ దను లోకశాస్త్ర మర్యాదను గౌరవించినాఁడు.—

‘‘ఆత్మనామ గురోర్నామ నామాతికృపణస్య చ
శ్రేయఃకామో న గృహ్ణీయా జ్జ్యేష్ఠాపత్య కళత్రయోః’’

‘మాల్యము’ = మౌదలం దాల్చు పూదండ (‘మాల్యం మాలా స్రజౌ మూర్ధ్ని’ అమ. ఇట రామాశ్రమీయములో ‘మౌదల’ నని నిశ్చయము లేదను నర్థముగా ‘మూర్ధ్నిశిరసి, ఇద మతన్త్రమ్’ అని వివరింపఁబడియున్నను, ప్రయోగములును తదనుసారులుగానే యున్నను, ఆముక్తమాల్యద ౫ ఆ. ౪౯ ప.

సీ. ‘.........కట్టెడు కమ్మ చెంగల్వవిరుల
తోమాలె లలకలు దువ్వి కంతునకునా । ర్ద్రనిబద్ధ ఖేటకంబనఁగ నీల
తే. వృషకపద్రేఖ నెడమ కొక్కింత యొఱఁగ । నిడినధమ్మిల్ల వలయంబునడుగునందు
గొంతనే పఱిఁ గీలించి కూపవారి । నీడ నీక్షించి క్రమ్మఱ గూడనునుచు.’
‘పితృబద్ధలతాంతము లర్థిఁగొప్పునం । బూని యొకింతసే పునిచి పుచ్చి.’

ఇత్యాదికథాంశముచేత మూర్ధధార్యమే యిట చెప్పంబడిన దని యెన్నఁగును.) ‘తెనుంగు రాయఁడన్ కన్నడరాయ’ అని తుల్యసంజ్ఞా ప్రయోగము తుల్యప్రభావ ధ్వననార్థము. — ‘రాయ’ శబ్దము ఆచ్ఛికము మగాదిగణీయము; మగాదులకు డుబ్బగును గాని ఉత్వంబు లేదు, కావున ‘రాయఁడు’ అని రూపము గాని ‘రాయుఁడు’ అనిరాదు.

‘......కృష్ణరా । యనికిన్ వారణరాజవక్త్రుడు కృపాయత్తైక చిత్తాబ్జుఁడై.’ పారి.
‘..................................శ్రీకృష్ణరా
యల బాహామృగనాభిసంకుమదసాంద్రాలేపపంకంబునన్.’ మను.

ఇది బల్లిదాది గణీయముకానందున, సంస్కృతతుల్యంబు గాదు, కావున (బా. వ్యా. సూత్రమర్యాదచే సంబుద్ధిడుబ్బునకులోపంబురాదు; ‘మగఁడా’ అని సంబుద్ధిగాని ‘మగా’ అని

గాదు; అట్లే ఇటఁ 'రాయఁడా' యనవలయునుగాని 'రాయా' అనరాదు; అయినను పెద్ద వారల ప్రయోగములయందు దీనిసంబుద్ధి డుజ్ఞునకు లోపము గనఁబడుచున్నది—

'శ్రీకృష్ణరాయ గుణర । త్నాకల్పా' మను. ౪. ఆ. ౧ ప. 'శ్రీతిరుమలరాయ జయ । శ్రీ తరుణీరమణ' వసు. ౨ ఆ. ౧ ప. 'ధీరాద్భుత సాంపరాయ తిరుమలరాయా' వసు. ౪ ఆ. ౧ ప. ఇత్యాదిప్రయోగము లనేకములు గలవు.

'రాయగ్రామణి కృష్ణరాయ భవదుగ్రక్రూరఖడ్గాహిచే.' అప్ప. 'కృష్ణరాయ యభ్యుదయ మొంది.' 'భవదభి ననిఁదెగి కృష్ణరాయ.' 'శ్రీకృష్ణరాయ నిన్ను.' 'అభిరతిఁ గృష్ణరాయ.' అని యీగ్రంథమందే కలవు. ఇట్టి మఱికొన్ని యాచ్ఛికశబ్దంబులకును ఇట్టిసంబుద్ధి ప్రయోగములు అందం దగపడుచున్నది.—

'మారారి పదాబ్జభృంగ మామిడి సింగా.' శృం. నై.
'అలఘురణోత్సాహ సరస యాబళనరసా.' నరస.
'లోకములో నేకవి కగు । నీకవనపురీవి? యబ్బునే కూపనటద్
భేకములకు నాకధునీ । శీకరములచెమ్మ నందిపింగయతిమ్మా.'

ఆ. తెలుఁ గ దేల యన్న ? దేశంబు దెలుఁ, గేను
దెలుఁగు వల్లభుండఁ, దెలుఁగొ కండ.
యెల్లనృపులు గొలువ నెఱుఁగవే బాసాడి,
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స. 15

తెలుఁగు అది ఏల అన్నన్ = తెలుఁగులో కృతిసేయు మనుటయేలయనిశంకయేని. దేశంబు తెలుఁగు = ఇది తెలుఁగుదేశము, ఏను తెలుఁగు వల్లభుండన్ = నేను తెలుఁగువల్లభరాయ నామము కలవాఁడను, తెలుఁగొ = తెలుఁగు భాషయన్ననో, కండ = పులకండము, ఎల్ల నృపులున్ కొలువఁగన్, బాస ఆడి = సంభాషించి, దేశభాషలందున్, తెలుఁగు = తెలుఁగు, లెస్స = ఉత్కృష్టము, ఎఱుఁగవే = ఎఱుంగుదువుగదా.

'దేశంబు తెలుఁగు' - త్రిలింగ మని శ్రీశైల కాళేశ్వర దాక్షారామ లింగములు వెలసి యున్న దేశమునకు (ఆంధ్రదేశమునకు) పేరు.

'శ్రీక్షితిధర కాళేశ్వర । దాక్షారామంబు లనఁగ దనరారెడునీ
త్రిక్షేత్రంబుల లింగము । లీక్షితిని త్రిలింగసంజ్ఞ నెన్నిక కెక్కన్.' అప్ప,
ఆదేశముపేరే తెలుఁగని అచటిభాషకును వచ్చినది.

కన్నడరాయఁడవైన నిన్ను కన్నడములో చెప్పుమనక మఱియేభాషలోఁగాని చెప్పుమనక తెనుఁగుననే చెప్పుమనియెద వేల యనఁగా అందులకు ఈవక్ష్యమాణకారణము లున్నవి. ఒకకారణము - ఇది తెలుఁగుదేశము, రెండవకారణము - నేను తెలుఁదేశము నభిమానించిన వల్లభరాయఁడను, మూఁడవకారణము ఆరెంటికంటెను గొప్పది. అది ఏమన, తెలుఁగుబాసయనఁగా పులకండముగదా; నానాభాషలాడు రాజులు నిన్నుఁ గొలుచునప్పుడు వారితో నాయాభాషలాడి దేశభాష లన్నిటిలోను తెలుఁగుయొక్క యాయుత్కర్షము నీవు కనిపట్టియుండలేదా.

'కండ' - 'ఖండ' శబ్దభవ మనియు పులకండ మర్థమనియు బ. సీ. వైకృతదీపిక.

'సీ. చింతకాయ్కూరతో చేసెడి వడఁ గావు । నెయ్యైనకండ మందెగలుగాని.'

[వై. దీ. ఆ. శబ్దరత్నాకరధృతము.

'ఖణ్డోఽర్ధవికృతే । మణి దోషే చ.' హేమ.
'ఖణ్డోఽస్త్రీ శకలే చేక్షువికార మణిదోషయోః.' మేది.
'ఖణ్డ మస్త్రీ మణేర్దోషే శకలేక్షువికారయోః.' నానా.
'మత్స్యణ్డికా ఖణ్డసితాః క్రమేణగుణవత్తమాః.
యథాయథా హి నైర్మల్యం మధురత్వం తథా తథా.' వైశేషిక.
'వృష్యాః క్షతక్షీణ హితా రక్త పిత్తానిలాపహాః
మత్స్యణ్డికాఖణ్డసితాః క్రమేణగుణవత్తమాః.' వాగ్భట.

వ్యా. - మత్స్యణ్డికాదయస్త్రయో వృష్యాః తథా క్షతక్షీణహితాః రక్తపిత్తానిలాపహాశ్చ; తథా క్రమేణగుణవత్తమాః, ధాతగుడాదపి మత్స్యణ్డికా గుణవతీ నిర్మలతరత్వాత్, తతోఽపి ఖణ్డో గుణవత్తరః, ఖణ్డాదపి శర్కరా గుణవత్తమా నిర్మలతమత్వాత్.'

'ఆడి' - తెనుఁగును రాజులతో ఆడి నేర్చినే గాని చదివి నేర్చినవాఁడు గాఁడు - 'నృపులు' అనుటచే తెనుఁగు అతని ఇంటిభాష గాదు.

క. అంకితమో యన నీ కల, । వేంకటపతి యిష్టమైన వేల్పగుటఁ దదీ
యాంకితముసేయు మొక్కొక । సంకేతముగా కతఁడ రస న్నేఁ గానే. 16

అంకితమో = అంకితము ఎవరికి చేయనగును, అనన్ = అనిన, నీకున్ ...... వేల్పు = దేవత, అగుటన్ = అయినందున, తదీయ అంకితము = అతని సంబంధియగు నంకితమును, చేయుము, ఒక్కొక సంకేతముగాక = 'వేంకటపతి' 'వల్లభరాయఁడు' అని వేఱువేఱు సంజ్ఞలే గాని, రసన్ = భూమియందు ('రసా విశ్వమ్భరా స్థిరా' అమ.) నేన్, అతఁడన్ = ఆ వేంకటపతిని, కానే = కానా (అగుదును అనుట).

తే. పాత్త్ర మిటు సేయ నీ కుత్త రోత్తరాభి
వృద్ధి యని పోవ మేల్కని వెఱఁగుతోడి
భక్తిఁ దద్గృహగోపుర ప్రణతిఁ జేసి
వేగుటయుఁ గల్యకరణీయ విధులు దీర్చి. 17

ఇటు = పైఁజెప్పినప్రకారమున, పాత్త్రము = కృతిని, చేయన్ = చేసినంతట, నీకున్, ఉత్తరోత్తర అభివృద్ధి = అభ్యుదయము వెంబడి దానికన్న నభ్యుదయము, (కలుగును అని శేషము.) అని = అనిపల్కి, పోవన్ = ఆదేవుఁడు అంతర్ధానము కాఁగా, (నేను), మేల్కని, వెఱఁగుతోడి = ఆశ్చర్యముతోఁ గూడుకొన్న - భక్తిన్ = తత్పరత్వముచేత, తద్గృహగోపుర ప్రణతి = ఆస్వామియాలయముయొక్క ద్వారమునకు ('ద్వారమాత్రేతు గోపురమ్.' అమ.) నమస్కారము, చేసి, వేగుటయున్ = తెల్లవాఱినంతట, కల్యకరణీయ విధులు = వేకువయందు ('ప్రత్యూషోఽహర్ముఖం కల్యమ్' అమ.) కావింపవలసినసంధ్యావందనాద్యనుష్ఠానములను ('విధిర్విధానే దైవే చ' అమ.), తీర్చి = కావించికొని.

వ. నిండోలగం బుండి దండనాథ సామంత సందోహంబులం బిలిపించి బెండలకడన మందిరంబుల కనిపి వివిధ వేదాగమవిదులగు విద్వజ్జనంబులఁ గాని

పించికొని నమస్కరించి యాశుభస్వప్నంబు వినిపించిన హర్షించి వారును సవిస్మ
యస్వాంతులై 'దేవా, దేవదేవుండు విజయంబు చేసిన యాస్వప్నం బనేక
శోభనపరంపరలం దెలుపుచున్నయది. ఎట్లనిన, ప్రథమ మప్పద్మేక్షణుస్వప్న
సాక్షాత్కారం బితోధికభక్తియు, నతండు ప్రబంధనిబంధనంబుఁ గావింపు మనుట
యితోధికాగాధసారస్వతోద్బోధంబును, నతని దేవీసమాగమం బితోధి
కాఖండభాండాగారసమృద్ధియు, నతని యాసతిచేతి విశదశతచ్ఛదం బితోధికా
ద్వితీయసితచ్ఛత్రతయు, నతం డశేషనృపసేవం దత్తద్భాష లెఱుంగవె యనుట
యితోధిక సమస్తసామంత సమాజ సమాకర్షణంబును, ప్రియోపభోగ పరిశిష్ట
భోగం బింపనుట యితోధిక బహుప్రేయసీప్రాప్తియు, కృతిచెప్పు నుత్తరోత్తరాభి
వృద్ధియగుననుట యితోధికాపత్య పరమాయురవాప్తియు, నగు. నఖర్వమహి
మాతిధూర్వహుండగు తుర్వసువంశంబునం బుట్టినట్టి నీకిట్టి శోభనపరంపర లేమ
ద్భుతంబు, లవధరింపుము. 18

నిండు ఓలగంబు ఉండి=నిండుసభతీరి ('ఓలగంబు' - ఓలగంబుగా అని యర్థముగా క్రియా విశేషణముగా గ్రహింపవలయును), దం......లన్ - దండనాథ = సేనాపతులయొక్కయు - సామంత=అరిగాఁపు దొరలయొక్కయు - సందోహంబులన్ =బృందములను, పెందలకడన=ప్రాతః కాలమందే, మందిరంబులకున్ = ఇండ్లకు (బసలకు), అనిపి = పంపి; వివి......లు - వివిధ = పలువగల - వేద = శ్రుతులును ('శ్రుతిః స్త్రీ వేద ఆమ్నాయః' అమ). - ఆగమ = శాస్త్రమాత్రములును (లేక దేవపూజావిధాన తత్సంబన్ధి విషయములను తెలుపునట్టి పాంచరాత్రాది గ్రంథములను-

'సర్వవేదః క్రియామూలం ఋషిభి ర్బహు ధోదితః
కాలో దేశః క్రియా కర్తా కారణం కార్య మాగమః
సిద్ధం సిద్ధైః ప్రమాణై స్తు హితం వాత్ర పరత్ర వా
ఆగమః శాస్త్ర మాప్తానా మాప్తా స్తత్త్వార్థవేదినః
శృణ్వతాం జాయతే భక్తిః తతో గురు ముపాసతే,
స చ విద్యాగమాన్ వక్తి విద్యాయుక్ స్వాశ్రితో నృపః.')

విదులు = ఎఱింగినవారు - అగు విద్వజ్జనంబులన్ = పండితులను, కానిపించికొని = తనదర్శనము చేయించుకొని,......స......లు - సవిస్మయ = ఆశ్చర్యముతోఁ గూడుకొన్న ('విస్మయోద్భుత మాశ్చర్యమ్' అమ.) - స్వాంతులు=మనస్సుగల వారు ('స్వాన్తం హృ న్మానసం మనః' అమ.), ఐ, (ఆశ్చర్యపడి యనుట),......దేవా = ఓరాజా ('రాజా భట్టారకో దేవః' అమ. ఈసంబుద్ధి మొదలుకొని ౨౨-వ పద్యములో 'కృష్ణరాయేంద్ర కృతి వినిర్మింపుము' అనువఱకును విద్వాంసుల వాక్యము.), దేవ దేవుండు = నారాయణుఁడు, విజయంబు చేసిన = వచ్చిన......శోభన = కల్యాణ,......అప్ప...బు. - అప్పద్మేక్షణు = ఆపుండరీకాక్షునియొక్క - స్వప్న = కలలోని - సాక్షాత్కారంబు = అగపడుట (ఆపుండరీకాక్షుఁడు కలలో అగపడుట యనుట), ఇతఃఅధిక భక్తియున్ = ఇప్పటి తత్పరత్వముకన్న ఎక్కుడగు తత్పరత్వమును,

"దృశ్యతే భగవాన్ యస్య స్వప్నే సర్వశుభావహః
తస్మి న్నేవ దృఢా భక్తి ర్జాయతే తస్య సంతతమ్."

అతండు = ఆదేవదేవుండు, ప్రబంధ నిబంధనంబున్ = కావ్య రచనను, కావింపుము = చేయుము, అనుట = అని యానతిచ్చుట, ఇతో......ను - ఇతః = ఇప్పటి (విద్య) కంటె - అధిక = ఎక్కుడు - అగాధ = లోఁతయిన ('అగాధ మతలస్పర్శే' అమ.), సారస్వత = విద్యయొక్క - ఉద్బోధనంబును = ప్రాప్తియు, అత...బు - అతని = ఆ నారాయణునియొక్క - దేవీ = దేవియగు మహాలక్ష్మియొక్క - సమాగమంబు = రాక, ఇతో.....యున్ - ఇతః = ఇప్పుడున్నదాని కంటె - అధిక = ఎక్కుడగు - అఖండ = తెంపులేని - భాండ అగార = బొక్కసపుటిండ్ల యొక్క - సమృద్ధియున్ = నింపును, అత......బు - అతని (యొక్క) - ఆసలిచేతి = ఆభార్యచేత నున్న - విశద = తెల్లని ('శుక్ల శుభ్ర, శుచి శ్వేత విశద శ్యేతపాణ్డురాః' అమ.) - శతచ్ఛదంబు = నూఱు రేకులతామర ('సహస్రపత్త్రం కమలం శతపత్త్రం కుశేశయమ్' అమ.), ఇతో...యున్ - ఇతోధిక - అద్వితీయ = రెండవదికాని (మఱెవ్వరికిని లేని) - సిత = తెల్లని - ఛత్త్రతయున్ = గొడుగు కలిగియుండుటయును (ఏకచ్ఛత్త్రాధి పత్యమనుట. ఇంక ననేక దేశముల నేలుట యని భా.), అతండు, అశేష నృప సేవన్ = సకలరాజుల కొలువుచేత (ఎల్లరాజులును సేవించుచుండుటచేత ననుట), తత్ తత్ భాషలు = ఆయా దేశభాషలను, ఎఱుంగవే = తెలిసికొన్నవాఁడవు కదా, అనుట=అనిపలుకుట, ఇతో......బును - ఇతోధిక - సమస్తసామంత=ఎల్ల యిరుగు పొరుగు రాజులయొక్క - సమాజ = సమూహముయొక్క ('పశూనాం సమజోఽన్యేషాం సమాజః' అమ.) - సమాకర్షణంబును = రప్పించుకొనుటయు (వశపఱుచుకొనుటయు ననుట), ప్రియా.....ము - ప్రియా = కాంతయొక్క (చూడికుడుత్త దేవియొక్క) - ఉపభోగ = అనుభవమునుండి - పరిశిష్ట = మిగిలినదానియొక్క (ముందు ఆమెచే అనుభవింపఁబడినదై పిమ్మట ఈఁబడినదాని - అనఁగా అట్టిమాల్యముయొక్క యనుట) - భోగంబు = అనుభవము (ప్రియ ముందుగా ధరించినమాల్యమును తాను పిమ్మట ధరించుట), ఇంపు = ఇష్టము, అనుట = అని వచించుట, ఇతో...యున్ - ఇతోధిక - ఇప్పటివారికన్న ఎక్కువయగు - బహు = పలువురు - ప్రేయసీ = ప్రియతమలయొక్క - ప్రాప్తియున్ = లాభమును, కృతి = కావ్యమును, చెప్పన్ = రచించినచో, నీకున్, ఉత్తర ఉత్తర అభివృద్ధి = ఒకనాఁటికంటె ఒకనాఁటికి అభ్యుదయము, అగున్ అనుట = కలుగు నని చెప్పుట. ఇతః అధిక అపత్య పరమ ఆయుః అవాప్తియున్ = ఇప్పటికంటె ఎక్కువయగు సంతానముతోడి పూర్ణాయువు యొక్కప్రాప్తియును, అగున్ = అయియున్నది. ['అగున్' అనునీక్రియ 'భక్తి' 'ఉద్బోధనంబు' ఇత్యాదిపదములతో పై లఘు వాక్యములందెల్ల నన్వయించును; సాక్షాత్కారమే ఇతోధికభక్తి యగు ననుటచే, అనఁగా సూచ్య సూచకములకు అభేదము చెప్పుటచే, సాక్షాత్కారము తప్పకుండ ఇతోధికభక్తిని సూచించుచున్నదని భా. ఇట్లే యీకడమ వాక్యములందును అన్వయించుకొనవలయును.] అఖ......డు - అఖర్వ = పెల్లయిన - మహిమ = ప్రభావమునకు - అతిధూర్వహుఁడు = మిక్కిలి ధురంధరుఁడు (అత్యంతప్రభావశాలియనుట. 'ఖర్వో హ్రస్వశ్చ వామనః' అమ. ఖర్వమనఁగా కుఱుచది - దానికి విరుద్ధమయినది అఖర్వము - అనఁగా ఉన్నతమయినది - అనఁగా మిక్కిలి గొప్పది యనుట విరోధము కూడ నఘ్న నర్థము :—

'తత్సాదృశ్య మభావ శ్చ తద్విరోధ స్త దల్పతా।
తదన్యత్వం నిషేధ శ్చ నఞర్థాః షట్ప్రకీర్తితాః.')

అను - తుర్వసు వంశంబునన్ = తుర్వసుఁడను రాజుకులములో (తుర్వసుఁడు యయాతికొడుకు - యదువునకు తమ్ముఁడు. ఈశబ్దమును దకారాదిగా వ్యవహరించుట పొరఁబాటు), ...

సీ. కలశపాథోరాశిగర్భ వీచిమతల్లి
గడుపార నెవ్వానిఁ గన్నతల్లి,
యనలాక్షు ఘనజటా వనవాటి కెవ్వాఁడు
వన్నె పెట్టుననార్తవంపుఁబువ్వు,
సకలదైవత బుభుక్షాపూర్తి కెవ్వాఁడు
పుట్టు గామని లేని మెట్టపంట,
కటికి చీకటితిండి కరముల గిలిగింత
నెవ్వాఁడు దొగకన్నె నవ్వఁజేయు,
తే. నతఁడు వొగడొందు మధుకైటభారిమఱఁది,
కళల నెలవగువాఁడు చుక్కలకు ఱేఁడు,
మిసిమిపరసీమ వలరాజు మేనమామ,
వేవెలుంగులదొరజోడు రేవెలుంగు. 19

1. కల...ల్లి - కలశపాథోరాశి = పాలకడలియొక్క - గర్భ = కడుపులోని - వీచిమతల్లి = శ్రేష్ఠమయినకరుడు ('మతల్లికా మచర్చికా ప్రకాణ్డ ముద్ఘతల్లజౌ, ప్రశస్తవాచకాన్యమూని,' 'భఙ్గస్తరఙ్గ ఊర్మిః స్యాత్ స్త్రియాం వీచిః' అమ. 'గర్భవీచి' యనుటచే అంతఃపురకాంతారత్నమని ధ్వనించుచున్నది.), ఎవ్వానిన్ = ఏచంద్రుని, కడుపు - ఆరన్ = తనియునట్లుగా, కన్నతల్లియో (పాలసంద్రమునం బుట్టిన భాగ్యవంతుఁ డనుట); ['పాథః' = నీరు - 'ఉదకం పాథః' త్రచ్చుటకు క్షీరసాగరము కలశముగానుండెను గావున కలశాబ్ధి యిత్యాది పదములు క్షీరసాగరమును చెప్పు నని కొందఱిమతము;

'కడఁగి యమృతజలధిఁ గలశంబు గావించి
త్రచ్చువవసరమునఁ దలఁపు అమర.' శ్రీభాగ. 8 (192)

'కలషము' శసాభేదముచే అదియే కలశము, పాలసంద్రపు టమృతమును పోసియుంచుటకై విశ్వకర్మచే నిర్మింపఁబడిన ఘటము - దానికి సంబంధించినదిగాన కలశోదధి యనం బాలకడలియని మఱియొక మతము.

'సాగరే మథ్యమానే తు పీయూషార్థం సురాసురైః
పీయూష ధారణార్థాయ నిర్మితా విశ్వకర్మణా
కలాః కలా స్తు దేవానా మమితా స్తాః పృథక్పృథక్
యతః కృతా స్తు కలశా స్తత స్తే పరికీర్తితాః.' (కాళికాపు.)
'కలశస్తు త్రిషు ద్వయోః । ఘటః' అమ.

'తాలవ్యా అపి దన్త్యాశ్చ శమ్బ సూకర పాంశవః
కలశః శమ్బలం చైవ జిహ్వాయాం రశనా తథా.' రామా. శ్రమిధృతము.)

ఈపాదమున పరిణామాలంకారము. కనుటయను క్రియకొఱకు ఏచిమతల్లి విషయి తల్లిరూపమున పరిణతిం గోరుచున్నది.

2. ఎవ్వాఁడు = ఏచంద్రుఁడు, అన.....కిఁ - అనల = నిప్పు - అక్షు = కంటఁ గలవాఁడయిన ముక్కంటియొక్క - ఘన = దట్టమయిన ('ఘనం నిరన్తరం సాన్ద్రమ్' అమ.) - జటా = జడ లనెడి ('మూలే లగ్న కచే జటా' అమ.) - వనవాటికిఁ = అడవివరుసకు, వన్నె = శోభను - పెట్టు...వ్వు - పెట్టు = కలిగించునట్టి - అనార్తవంపు = ఋతుసంబంధి కానట్టి (తరులతాదులం దుద్భవించు పుష్పములకు ఋతునియమము కలదు, అట్టినియమము లేకుండ ఎల్ల ఋతువులయందును ఉండునట్టియనుట) - పువ్వు = పుష్పమో; (శివుఁడు చంద్రుని కొదలం దాల్చు ననుట.) రూపకము.

3. ఎవ్వాఁడు = ఏచంద్రుఁడు, సకల......కిఁ - సకల = ఎల్ల - దైవత = దేవతలయొక్క ('బృన్దారకా దైవతాని' అమ.) - బుభుక్షా = ఆఁకటియొక్క - పూర్తికిఁ = తీఱుటకు, పుట్టుక = మొలచుటయు, ఆమని = నుఱిపిడియు - లేని (చల్లక నుఱవక సిద్ధముగానున్న యనుట) - మెట్టపంట = మెరకపంటగానున్నదో (మెట్టపంట యనుటచే వఱపుచే చెడని దనుట. బ్రహ్మ చంద్రుని దేవతలకు ఆహారార్థము సృజించినాఁడు.—

'భక్ష్యార్థం సర్వ దేవానాం సోమః సృష్టః స్వయంభువా,
తత్రస్థ మమృతం చాపి సంభూతం సూర్య తేజసా;
త్రయశ్చ త్రిశతం చైవ త్రయస్త్రింశ త్తథైవచ
త్రయ శ్చ త్రిసహస్రా శ్చ దేవా స్సోమం పిబన్తివై.' దేవీభా.)

పరిణామాలంకారము.

4. ఎవ్వాఁడు = ఏచంద్రుఁడు, కటికి...తఁ - కటికి = గాఢమయిన - చీకటి = అంధకారము - తిండి = ఆహారముగాఁగల (అనఁగా గాఢాంధకారము నడంచునట్టి) - కరముల = కిరణములయొక్క (చేతులయొక్కయనియు - 'బలిహస్తాంశవః కరాః' అమ.) - గిలిగింతఁ = స్పృశించుటచేత (చక్కిలిగింతచేత), తొగకన్నెఁ = కలువమొగ్గను (కలువయనెడు కన్యను), నవ్వఁజేయుఁ = వికసింపించునో (నవ్వించునో - చంద్రకిరణములు సోఁకినఁ గలువమొగ్గ విరియును భా.) [తొగ యనఁగా కలువతీఁగ యని గ్రహించు పక్షమున దానిని నవ్వించుట యనఁగా దాని మొగ్గలను వికసిల్లం జేయుట. 'నవ్వు తెలుపని కవిసమయము గాన నవ్వించుట యనుమాట తెల్లగలువ వికాసమునకు మాత్రమైనం జెల్లును గాని, నల్లగలువలకును ఎఱ్ఱగలువలకును ఎట్లు చెల్లును?' అనగా.

'సామాన్య గ్రహణే వారిముచాం కృష్ణత్వ మేవహి
రక్తత్వ మేవ రత్నానాం పుష్పాణాం శౌక్ల్య మేవచ.' కా. క. ల.

[అనుటచే సామాన్యగ్రహణమందు పుష్పముల శౌక్ల్యేతరవర్ణములు అవివక్షితము లని తలంప వలయును;] రూపకాలంకారము.

మధు......ది - మధుకైటభ = మధువు కైటభుఁడు అనునసురులకు - అరి = శత్రువైన నారాయణునికి - తొఱఁది = భార్యయగు మహాలక్ష్మికి తోఁడఁబుట్టిన వాఁడు. జననక్రమముచేత అన్న:—

'చిన్ని వెన్నెలకందు వెన్ను దన్ని సుధాబ్ధిఁ బొడమినచెలువ తోఁబుట్టు మాకు.' మను.
'తతః శతసహస్రాంశు ర్మథ్యమానా త్తు సాగరాత్
ప్రసన్నాత్మా సముత్పన్నః సోమః శీతాంశు రుజ్జ్వలః
శ్రీ రనన్తర ముత్పన్నా ఘృతా త్పాణ్డరవాసినీ.' - భార. 1).

క......డు - కళలకు

('కళా స్యాన్మూల రైవృద్ధౌ శిల్పాదా వంశమాత్రకే
షోడశాంశే చ చన్ద్రస్య కలనా తాలమానయోః.' మేది)-

నెలవు = ఉనికిపట్టు - అగువాఁడు (చంద్రునికి పదునాఱుకళ లనియు అవి తిథిక్రమమున శుక్లపక్షమున ఒకటొకటి ఎక్కుచు కృష్ణపక్షమున ఒకటొకటి తగ్గుచు నుండు ననియు, ఒకకళ యెప్పుడును శివశిరమున నుండు ననియు ప్రసిద్ధి. ఇతిహాసాగమకావ్యాలంకారాదులకు నెలవది నాలుగు కళలకును ఉనికి అనఁగా మహావిద్వాంసుఁడనియు.), చుక్కలకున్ = నక్షత్రములకు - ఱేఁడు = ఏలిక, మిని......మ - మినిమి = కాంతికి - పర = అవతలి - సీమ = హద్దు. (ఇతనికన్న హెచ్చుకాంతి ఎవరికిని లే దనుట - 'సీమ సీమే స్త్రియాం క్షేత్రే కూల మర్యాదయో రపి' నానా.), వల...మ - వలరాజు = మన్మథునియొక్క (తల్లియగు మహాలక్ష్మికి తోఁబుట్టువు గావున) మేనమామ, - వేవెలుంగుల దొర జోడు = వేయికిరణములు గలవాఁ డగుప్రభువునకు (అనఁగా సూర్యునికి) ఉద్ది, అతఁడు రే వెలుంగు = ఆచంద్రుఁడుఁ 'జాబిల్లి రేవెల్గు చందమామ' ఆం. సం.). పొగడు = స్తుతిని, ఒందున్ = పొందును (మిక్కిలి యుత్కృష్టుఁ డనుట.)

ఈ పద్యమందు చంద్రునికి (రేవెలుంగునకు) చెప్పిన విశేషణములచేత క్రమముగా మహాకులీనత్వము సౌభాగ్యము ఔదార్యము రసికత్వము గొప్పబంధువులుకలిమి వైదుష్యము ఐశ్వర్యము దేహకాంతి సౌందర్యము గొప్పతనము సత్స్వభావమును సూచితములు.

తే. ఆసుధాధాము విభవ మహాంబురాశి
కుబ్బు మీఱంగ నందనుఁ డుదయ మయ్యె
వేద వేదాంగశాస్త్రార్థ విశదవాస
నాత్తధిషణాధురంధరుం డైనబుధుఁడు. 20

ఆసు......కిన్ - ఆ = పూర్వోక్తుఁడైన - సుధాధాము = చంద్రునియొక్క ('విధుః సుధాంశుః శుభ్రాంశుః' అమ.) - విభవ = ఐశ్వర్య మనెడు - మహాంబురాశికిన్ = గొప్పసముద్రమునకు, ఉబ్బు = పొంగు - మీఱంగన్ = అతిశయించునట్లుగా, నందనుఁడు = కుమారుఁడు, వేద......డు - వేద = (ఋగ్యజుస్సామాథర్వము లను నాలుగు) శ్రుతులయు ('శ్రుతి స్త్రీ వేద ఆమ్నాయః' అమ.) - వేద అంగ = (శిక్షా వ్యాకరణ చ్ఛందో నిరుక్త జ్యోతిష కల్పము లనెడి యాఱు) వేదాంగములయు - శాస్త్ర = తర్క వ్యాకరణ ధర్మ మీమాంసా జ్యోతిషము లను నాఱు) నియతమగు గ్రంథములయొక్కయు - అర్థ = అభిధేయములయొక్క ('అర్థోభిధేయ రై వస్తు ప్రయోజన నివృత్తిషు' అమ.) - విశద = స్వచ్ఛమయిన ('విశదః పాణ్డరే వ్యక్తే' హేమ.) - వాసనా = సంస్కారముచేత - ఆత్త = పొందఁబడిన - ధిషణా = బుద్ధియొక్క ('బుద్ధి ర్మనీషా ధిషణా' అమ.) - ధురంధరుండు = భారవాహి, ఐన - బుధుఁడు = బుధుఁ డను వాఁడు (బుధగ్రహము), ఉదయమయ్యెన్ = జనించెను.

చంద్రునిసుతుఁడు బుధుఁడు, అతఁడు సకలవేదవేదాంగశాస్త్రములయందు మహాప్రవీణుఁడు. కావుననే బుధధ్యాన శ్లోకమందు 'జ్ఞః' అని తద్విశేషణము :—

'ఉదఙ్ముఖో మాగధజో వారిప్ల శ్చాత్రేయగోత్ర శ్శరమణ్డలస్థః
స ఖడ్గచర్మోరు గదాధరో జ్ఞ స్త్వీశాన భాగే వరద స్సుపీతః
పీతామ్బరః పీతవపుః కిరీటీ చతుర్భుజో దణ్డధర శ్చ సౌమ్యః
చర్మాసిధృ త్సోమసుతః సుమేరుః సింహాధిరూఢో వరదో బుధ శ్చ.'

'విభవమహాంబురాశి' - రూపకము.

క. వానికిఁ బురూరవుఁడు ప్ర । జ్ఞానిధి జనియించె సింహసదృశుఁడు తద్భూభ
జానికి నాయువు తనయుం । డానృపతికి తనయుఁడై యయాతి జనించెన్. 21

వానికిన్ = ఆబుధునికి, ప్రజ్ఞానిధి = త్రైకాల్యజ్ఞానముకలవాఁడును
['స్మృతిర్వ్యతీతవిషయా, మతిరాగామిగోచరా,
బుద్ధిస్తాత్కాలికీ జ్ఞేయా, ప్రజ్ఞా త్రైకాల్యగోచరా,
ప్రజ్ఞాం నవనవోన్మేషశాలినీం ప్రతిభాం విదుః.']'

సింహసదృశుఁడు = (విక్రమమందు) సింహముతో తుల్యుఁడును, అగు - పురూరవుఁడు = పురూరవోమహారాజు, జనియించెన్ = పుట్టెను; తత్ భూజానికిన్ = ఆరాజునకు (భూమి జాయగాఁ గలవాఁడు భూజాని. బ. స.), ఆయువు=ఆయువనురాజు, తనయుండు=కొడుకై,...... ఆనృపతికిన్ = ఆయాయురాజునకు, తనయుఁడై = కొడుకుగా, యయాతి = యయాతి యను రాజు, జనించెన్ = పుట్టెను.

క. అతనికి యదు తుర్వసులను । సుతు లుద్భవమంది రహితసూదనులు కళా
న్వితమతులు వారిలో వి । శ్రుతకీర్తిన్ వహించెఁ దుర్వసుఁడు గుణనిధియై.

అతనికిన్ = ఆయయాతికి, అహిత సూదనులు = శత్రువులను మ్రందించువారు, కళాన్విత మతులు = శిల్పాదులతో కూడుకొన్న తెలివి గలవారును, (అయిన) - యదు తుర్వసులు = యదువు తుర్వసువు అను - సుతులు = కొడుకులు, ఉద్భవము అందిరి = పుట్టుకను పొందిరి (పుట్టి రనుట), వారిలోన్ = ఆయిద్దఱలో, తుర్వసుఁడు, గుణనిధి ఐ = గుణములకు నిక్షేపమై, విశ్రుత కీర్తిన్ = ప్రసిద్ధమైన కీర్తిని, వహించెను.

'అతనికి...సుతు లుద్భవమందిరి' - ఇట 'అపాయాది' సూత్రముచే 'అతనివలన' అని వలన వర్ణకంబు వచ్చును, తట్టికంబట్టి కి (కు) షష్ఠియు వచ్చును. బా. వ్యా. కా. 9.

ఇట తుర్వసువు అని తకారాదియు ఉకారాంతమును అగుఁ గాని, దకారాదియు అకారాంతమును గాదు; సంస్కృత భాగవతములో

'యదుం చ తుర్వసుం చైవ దేవయానీ వ్యజాయత.' ix - 18 (32)
'ప్రతీచ్యాం తుర్వసుం చక్రే.' ix - 19 (22)

తే. ఘనివంశంబు తుళువాన్వవాయ మయ్యె,
నందుఁ బెక్కండ్రు నృపు లుదయంబు నొంది

నిఖిల భువన ప్రపూర్ణ నిర్ణిద్రకీర్తి
నధికు లైరి తదీయాన్వయమునఁ బుట్టి. 23

వాని వంశంబు = ఆ తుర్వసుకులము, తుళువ అన్వవాయము = తుళువ [అను పేరుగలరాజ] సంతతి ('వంశోఽన్వవాయః సన్తానః' అమ.) అయ్యెను; అందుఁ = ఆతుళువ కులమందు, పెక్కండ్రు నృపులు = పలువురు రాజులు, ఉదయంబుఁ ఒంది = జనించి, నిఖిల...... ర్తిఁ నిఖిల = ఎల్ల - భువన = లోకములందు - ప్రపూర్ణ = నిండిన - నిర్ణిద్ర = ప్రకాశమానమయిన - కీర్తిఁ = ఖ్యాతి చేతను, అధికులు ఐరి = గొప్పవారుగా నుండిరి; తదీయ అన్వయమునఁ = ఆతులువరాజుల దైన వంశమందు ('సంతతి ర్గోత్రజనన కులా న్యభిజనాన్వయౌ' అమ.), పుట్టి (తర్వాతిపద్యముతో నన్వయము).

'తుర్వసు' అనుశబ్దమే వంశనామముగా తుళువ అని తద్భవమాయె నని కవిహృదయము.

మహాస్రగ్ధర.

ఘనుఁడై తిమ్మక్షితీశాగ్రణి శఠకమఠగ్రావ సంఘాతవాతా
శనరా డాశాంతదంతి స్థవిరకిరుల జంజాటము ల్మాన్చి యిమ్మే
దిని దోర్దండైకపీఠిఁ దిరముపఱిచి కీర్తిద్యుతుల్ రోదసిఁ బ
ర్వ నరాతు ల్నమ్రులై పార్శ్వములఁ గొలువఁ దీవ్రప్రతాపంబు సూపెఁ.

తిమ్మక్షితి ఈశ అగ్రణి = తిమ్మరాజశ్రేష్ఠుఁడు, ఘనుఁడు ఐ = గొప్పవాఁడై, శఠ...... టముల్ - శఠ = వంచకములయిన (చక్కఁగా మోచుటకు శక్తి లేకున్నను బడాయికై మోచుచు శ్రమపెట్టుట వంచన - 'నికృత స్త్వనృజుః శఠః' అమ.) - కమఠ = (ఆది) కూర్మము - గ్రావసంఘాత = కొండలసమూహము - ('గ్రావాణౌ శైలపాషాణౌ', - 'స్తోమౌఘ నికరవ్రాత వార సంఘాత సంచయాః' అమ.) - వాతాశన రాట్ = నాగశ్రేష్ఠుఁ డయిన శేషుఁడు (వాత = గాలి - అశన = ఆహారముగాఁ గలవి, వాతాశనములు సర్పములు - 'ఉరగః పన్నగో భోగీ జిహ్మగః పవనాశనః' అమ. సర్పములకు రాజు వాసుకి గాని అనంతుఁడు గాఁడు, కావున నిట రాట్ఛబ్దమునకు శ్రేష్ఠార్థత చెప్పఁబడినది. - 'శేషోఽనన్తః వాసుకిస్తు సర్పరాజః' అమ. భూమిని మోచువాఁడు అనంతుఁడుగాని వాసుకి గాఁడు.) - ఆశా అంత దంతి = దిగంతములందలి యేనుఁగులు ('దిశస్తు కకుభః కాష్ఠా ఆశాశ్చ హరితశ్చతాః,' 'దన్తీ దన్తావలో హస్తీ.' అమ.) - స్థవిర కిరుల = ముసలి పంది ('ప్రవయాః స్థవిరో వృద్ధః,' 'వరాహః సూకరో ఘృష్టిః కోలః పోత్రీ కిరిః కిటిః' అమ.) - అనువానియొక్క - జంజాటముల్ = ఆటోపములను, మాన్చి = మాన్పించి, ఇమ్మేదినిఁ = ఈ భూమిని, దోః దండ ఏక పీఠిఁ = దండమువంటి (దక్షిణ) బాహు వనెడి ఒకపీటయాసనమందు, తిరము పఱిచి = కుదురుగా నెలకొలిపి, కీర్తిద్యుతుల్ = యశముయొక్క కాంతులు (దానాది ప్రభవము కీర్తి యనియు ప్రతాపప్రభవము యశమనియు భేద మున్నను కవులు ప్రాయికముగా దానిం బాటించుట లేదు.- 'శోభా కాంతి ర్ద్యుతి శ్ఛవిః' అమ.) రోదసిఁ = భూమ్యాకాశములయందు ('ద్యావాపృథివ్యౌ రోదస్యౌ' అమ.), పర్వఁ = వ్యాపింపఁగాను, అరాతుల్ = శత్రువులు ('అభియాతి పరారాతి ప్రత్యర్థి పరిపన్థికః' అమ.) నమ్రులు ఐ = మ్రొక్కినవారై, పార్శ్వములఁ = ప్రక్కలయందు, కొలువఁ = తన్ను సేవించుచుండఁగా, తీవ్ర ప్రతాపంబు = తీక్ష్ణమయిన తేజమును ('స ప్రతాపః ప్రభావ శ్చ యత్తేజః కోశదణ్డజమ్' అమ.), చూపెఁ = ప్రకటించెను.

కులంచవంశములోఁ బుట్టి తిమ్మరాజు గొప్పవాఁడై యేమిచేసె ననఁగా - ఆదికూర్మము, ఏడు కులపర్వతములు, అనంతుఁడు, ఎనిమిది దిగ్గజములు, ఆదివరాహము - ఈపదునెనిమిదియు భూదేవిని మోవలేక మోవఁజాల మని చెప్పక బడాయికై మోచుచు శ్రమపడుచుచుండఁగా వారి యాడంబరమును తొలఁగించి యామెను దండమువంటి తనదక్షిణ బాహు వనెడి యొకచే యాసనమందు హాయిగా నెలకొల్పి, లోకమందంతట తనకీర్తి నెగడించినవాఁడై, శత్రువులు తనకు మ్రొక్కుచు తనపార్శ్వములందు కొలుచుచుండునట్లుగా తీక్ష్ణమయిన తేజమును ప్రకాశింపఁజేసెను.

'తిమ్మఁడు = తిరుమల+ఁడు' అని శబ్దరత్నాకరము. మేదిని = మేదముగలది - 'మేదమ్' అని మేదశ్శబ్దము అకారాంతమునుం గలదనుటకు - 'మదఘ్నో మేద కుష్ఠహా' అని శాలిహోత్ర వచనము రామాశ్రమ్యుద్ధృతము.- 'మధుకైటభదానవేన్ద్రమేదః ప్లవవిప్రావిష మైన మేదినీయమ్.' అని మురారి. 'తిరము' - స్థిరశబ్దభవము. - పద్యపూర్వార్ధములో 'చక్కఁగా పరిపాలించినాఁ' డను గమ్యమును భంగ్యంతరమునం జెప్పినందున పర్యాయోక్తాలంకారము.

క. వితరణఖని యత్తిమ్మ। క్షితిపగ్రామణికి దేవకీదేవికి నం
చితమూర్తి యీశ్వరప్రభుఁ। డతిపుణ్యుడు పుట్టె సజ్జనావనపరుఁడై. 25

వితరణఖని= ఈవికి గని (మిక్కిలి ఇచ్చువాఁడు - 'ఖనిః స్త్రియా మాకరః స్యాత్' అమ.), (అగు), అత్తిమ్మక్షితిపగ్రామణికిన్ = ఆతిమ్మరాజోత్తమునికిని ('గ్రామణీ ర్నాపితే పుంసి త్రిషు శ్రేష్ఠేఽధిపే త్రిషు.' అమ.), దేవకీదేవికిన్ = దేవకీదేవి యనెడిపేరి యాతని దేవేరికిని, అంచితమూర్తి = మహనీయమయిన మేనుగలవాఁడును ('పూజితేఽఞ్చితః' 'స్త్రియాంమూర్తి స్తను స్తనూః.' అమ.), అతిపుణ్యుఁడు= అత్యంతసుకృతము కలవాఁడును (పుణ్యంతు సున్దరే। సుకృతే పావనే ధర్మే' మేది.), (అయిన) - ఈశ్వరప్రభుఁడు = ఈశ్వరరాజు, సజ్జన అవన పరుఁడు ఐ = సాధుజనులరక్షణము ఉత్తమముగాఁ గలవాఁడు (సాధుజనరక్షణాసక్తుఁడనుట— 'దూరానాత్మోత్తమాః పరః' అమ.)

దేవకీదేవికిని తిమ్మరాయలకును మహానుభావుఁడు ఈశ్వరరాయలుజనించెను.

'వితరణఖని' - అని షష్ఠికిం బ్రథమ. 'ఒకానొకచో విశేషణంబులషష్ఠికిం బ్రథమ విభాషనగు.' బా. వ్యా. కా. 27.

చ. బలమదమత్తదుష్టపురభంజనుఁడై పరిపాలితార్యుఁడై
యిలపయిఁ దొంటియీశ్వరుఁడె యీశ్వరుఁడై జనియింప రూపఱెన్
జలరుహనేత్రులన్ దొలఁగి శైలవనంబుల భీతచిత్తులై
మెలఁగెదు శత్రుభూవరులు మేనులఁ దాల్చిన మన్మథాంకముల్. 26

బల......డై - బల = సామర్థ్యముచేతనైన ('స్థౌల్యసామర్థ్యసైన్యేషు బలం నా కాకసీరిణోః' అమ.) - మద=హర్షముచేత ('మద స్రేతసి కస్తూర్యాం గర్వే హర్షేభదానయోః' అమ.)- మత్త=పొగరెక్కినవారైన - దుష్ట=చెనఁటులయొక్క (చెడ్డరాజులయొక్క - అసురులయొక్క యనియు ధ్వా.) - పుర = పట్టణములను (త్రిపురముల నని మహేశ్వర పరము.) - భంజనుఁడు = కూల్చినవాఁడు - ఐ, పరి...డై - పరిపాలిత=రక్షింపఁబడిన (ఏలఁబడిన) - ఆర్యుఁడు=సత్పురు

షులుకలవాఁడు (మహాకుల కులీనార్యసభ్యసజ్జన సాధవః.' అమ. మహేశ్వర పరముగా పార్వతి కలవాఁ డని యర్థము—'ఆర్యా దాక్షాయణీ చైవ.' అమ.) - ఐ, ఇల పయిన్ = భూమిమీఁద ('గౌరిలా కుమ్భినీక్షమా' అమ.), తొంటి యీశ్వరుఁడే=పురాణపురుషుఁడైన యామహేశ్వరుఁడే ('శివః శూలీ మహేశ్వరః ఈశ్వరః శర్వ ఈశానః' అమ.), ఈశ్వరుఁడై = ఈశ్వర రాయలుగా, జనియింపన్ = పుట్టఁగా (అవతరింపఁగా), [ఏమివిశేషము జరిగె ననఁగా ?] జలరుహనేత్రలన్ = కాంతలను, తొరఁగి = విడనాడి, శైలవనంబులన్ = కొండలందును అడవులయందును, భీత చిత్తులు ఐ = (ఈతనివలన) భయపడిన మనస్సు గలవారై, మెలఁగెడు శత్రుభూవరులు = సంచరించెడువైరిరాజులు, మేనులన్ = దేహములయందు, తాల్చిన = ధరించిన - మన్మథ అంకముల్ = (కాంతాలింగనాదులచేఁ గలిగిన కుచకస్తూరీముద్రాదులయిన) మదనచిహ్నము లనెడు మన్మథుని గుర్తులు, రూపఱెన్ = క్షయించెను. మహేశ్వరపక్షమున మదనుఁడు గుర్తులేకుండ తెగటాఱె నని యర్థము.)

పూర్వము శివుఁడు అసురులత్రిపురములను దహించి పార్వతిని ఏలినాఁడు, అట్లే ఇప్పుడు ఈశ్వరరాయలు దుష్టవైరుల పురములను కూల్చినాఁడు, సాధువులను కాపాడినాఁడు; శివునిచేత మన్మథుఁడు గుర్తే లేనట్లుగా తెగటాఱినాఁడు, ఈశ్వరరాయలకు వెఱచి వైరులు కాంతలను విడిచి అడవులంబట్టి కామక్రీడా చిహ్నరహితు లయినారు.

శ్లేషానుప్రాణితమయిన రూపకాలంకారము.

సీ. నిజభుజాశ్రిత ధారుణీ వజ్రకవచంబు
దుష్ట భుజంగాహితుండికుండు,
వనజేక్షణా మనోధన పశ్యతోహరుం
డరిహంస సంసదభ్రాగమంబు,
మార్గణగణపిక మధుమాస దివసంబు
గుణరత్న రోహణ క్షోణిధరము,
బాంధవసందోహ పద్మవనీ హేళి
కారుణ్యరసనిమ్న గా కళత్రుఁ,
తే. డన జగంబుల మిగులఁ బ్రఖ్యాతిఁగాంచె
* ధరణిధవదత్తవివిధోపదా విధాస
మార్జిత శ్రీవినిర్జిత నిర్జరాల
యేశ్వరుఁడు తిమ్మభూపతి యీశ్వరుండు. 27

ధరణి...రుఁడు - ధరణిధవ=రాజులచేత - దత్త=అర్పింపఁబడిన - వివిధ=పలుదెఱంగుల - ఉపదా = కానుకలయొక్క ('ఉపాయన ముపగ్రాహ్య ముపహారస్తథోపదా' అమ.) - విధా = పెంపుచేత ('విధా గజాన్నే బుద్ధౌచ ప్రకారే వేతనే విధా' విశ్వ.) - సమార్జిత=సంపాదింపఁబడిన - శ్రీ = సంపదచేత ('అథసంపది । సంపత్తిః శ్రీశ్చ లక్ష్మీశ్చ' అమ.) - వినిర్జిత = ఓడింపఁబడిన - నిర్జర ఆలయ = స్వర్గముయొక్క ('స్వ రవ్యయం స్వర్గ నాక త్రిదివ త్రిదశాలయాః

* పీసాంతమున బిగువు - చూ. పీఠిక పు. 7.

అమ.) - ఈశ్వరుఁడు=ఏలికయయిన యింద్రుఁడు కలవాఁడు - ఐశ్వర్యమందు ఇంద్రుని మించినవాఁడనుట), (అయిన) - తిమ్మభూపతి యీశ్వరుండు=తిమ్మరాజు కుమారుఁడైన యీశ్వరరాజు,—

1. నిజ...బు - నిజ=తనదైన (ఈశ్వరరాజుదైన) - భుజ=బాహువును - ఆశ్రిత=అండగొన్నట్టి - ధారుణీ = భూమికి - వజ్రకవచంబు = మగరాతిమైమఱువు (ఈతఁడేలు దేశమును పరు లెవ్వరును ఎంతమాత్రమును పీడింపలే రనుట); దుష్ట...డు - దుష్ట=చెనటుల నెడి - భుజంగ=పాములకు - అహితుండికుండు = పాములవాఁడు. (పాములవాఁడు పామును నిర్విషముం గావించినట్లు దుష్టులను దండించి సాధువులనుగాఁ జేసినాఁడనుట. - అహితుణ్డేన దీవ్యతీతి అహితుణ్డికః ఆహితుణ్డికశ్చ; అహితుణ్డమనఁగా పాముపడగ, దానితో క్రీడించువాఁడు అహితుండికుఁడు, ఆహితుండికుఁడును. అహితుండి కాపమానోక్తి చేత దుష్టులను తానుకష్టపడక ఆటగానే దమించినాఁడనుట.)

2. వన.....డు - వనజేక్షణా = తామరసనేత్రలయొక్క (సొబగుకత్తెలయొక్క) - మనః = చిత్తమనెడు - ధన = లిబ్బికి - పశ్యతోహరుండు = పచ్చెపుదొంగ (స్త్రీలు ఇతనిం జూచిన మాత్రాన ఇతనిని వలతు రనుట, అత్యంత సుందరుఁ డనుట - వట్టి దొంగయనక పచ్చెపు దొంగయనుటచే సౌందర్యాతిశయము ఫలించుచున్నది. - పశ్యతోహరః = పశ్యన్త మనాదృత్య హరతి = చూచువానిని ఏమఱించి హరించువాఁడు), అరి.....బు - అరి = వైరు లనెడి - హంస = అంచలయొక్క - సంసత్ = సమూహమునకు ('సభాసమితిసంసదః' అమ.) - అభ్ర ఆగమంబు = మేఘములరాక (వర్షర్తువనుట. - జలదసమయే మానసం యాన్తిహంసాః' - అని కవిసమయము; వర్షర్తువురాఁగా హంసలు మానసమున కేఁగును. - ఇతనిశత్రువులు పటాపంచలై పోయినా రని భా.)

3. మార్గ...బు - మార్గణ = యాచకులయొక్క 'వనీపకో యాచనకో మార్గణో యాచకార్థినౌ' అమ.) - గణ = సమూహ మనెడు - పిక = కోయిలలకు - మధుమాస = చైత్రముయొక్క
('మధు ర్మద్యే జలే క్షీరే మద్యే పుష్పరసే మధుః
దైత్యే చైత్రే వసన్తే చ జీవాశోకే మధుద్రుమే.' విశ్వ.) -
దివసంబు = దినము (కోయిలలకు చైత్రమాసపుదినమువలన ఎట్లు చూతపల్లవమకరందాద్యభీష్టభోజనము తనివి తీఱ దొరకునో అట్లే ఈరాజువలన యాచకులకు సకలాభీష్టములును తనివి తీఱ దొరకు ననుట); గుణ.....ము - గుణ = సుగుణము లనెడు - రత్న = మణులకు - రోహణక్షోణిధరము = రత్నపర్వతము ('రత్నాచలో రోహణాద్రిః' అని నైషధ వ్యాఖ్యలో మల్లినాథుఁడు. - ఈరాజు సకలసుగుణనిధి యనుట.)

4. బాంధ.....హేళి - బాంధవ = చుట్టాలయొక్క (బంధువులే బాంధవులు - సందోహ=సమూహమనియెడు ('సమూహ నివహ వ్యూహ సందోహ విసర వ్రజాః'అమ.)-పద్మవనీ = తామరతంపరకు - హేళి = సూర్యుఁడు ('హేళి రాలిఙ్గనేఽర్కే చ' నానా. సూర్యునికి పద్మములతోడి మైత్రి కవిసమయ ప్రసిద్ధము - ఈశ్వరరాజు సకలబంధుపోషకుఁ డని భా.)-కారుణ్య......డు - కారుణ్య = దయయనెడు (కరుణయే కారుణ్యము) - రస = జలమునకు 'రసో గన్ధరసే జలే' హేమ.) - నిమ్నగాకళత్రుఁడు = సముద్రుఁడు (నిమ్నగలు కళత్రములుగాఁ గలవాఁడు - అనఁగా నదులు భార్యలుగాఁ గలవాడు - 'సముద్రోఽబ్ధి రకూపారః పారావారః సరిత్పతిః' అమ. - అపార మయిన కరుణకలవాఁ డనుట.)

అనన్ = అని, జగంబులన్ = లోకములలో (పా. 'అన జనంబులు' - జనంబులు = లోకులు-అనన్ = అని వచించుచుండఁగా), ప్రఖ్యాతిన్ = కీర్తిని, కాంచెన్ = పొందెను.

రాజులిచ్ఛకానుకలచేత ఈశ్వరరాజు ఇంద్రునివలె నైశ్వర్యవంతుఁ డాయెను. ఆ రాజు తన రాష్ట్రమును వైరులనుండి రక్షించెను, దుష్టులను సాధువులనుగాఁ జేసెను; ఆయన అత్యంత సుందరుఁడు, శత్రువులను పాఱఁదోలినాఁడు, మహాదాత, సకల సుగుణములుం గలవాఁడు, బంధురంజకుఁడు, కరుణానిధి ఇట్లని లోకములందు కీర్తిఁ జెందినవాఁడు.

ఇందు సీసపాదములందు మాలారూపకము, గీతమందు ఉపమ, ఆరెంటికిని సంసృష్టి. 'వినిర్జిత' అనునది ఉపమావాచకము.

క. ఆయీశ్వర నృపతికిఁ బు। ణ్యాయతమతియైన బుక్కమాంబకుఁ దేజ
స్తోయజహితు లుదయించిరి। ధీయుతు లగునారసింహ తిమ్మనరేంద్రుల్. 28

ఆయీశ్వర (నృపతికిన్ =) రాజునకును, పుణ్య ఆయతమతి = పుణ్యములయందు (పుణ్యములు చేయుటయందు) - ఆయత = దీర్ఘమయిన ('దీర్ఘమాయతమ్' అమ.) - మతి = మనస్సు గలది (పుణ్యములు సేయుటయందు మిక్కిలి ఆసక్తి కలదియనుట), ఐన - బుక్కమాంబకును, తేజ......లు - తేజః=దీప్తిచేతను - తోయజహితులు = సూర్యులగువారు (సూర్యసమతేజులు)ను, ధీయుతులు = ప్రజ్ఞావంతులును ('ధీః ప్రజ్ఞా శేముషీ మతిః' అమ.), అగు - నారసింహ తిమ్మ నరేంద్రుల్ = నరసరాజును తిమ్మరాజును, ఉదయించిరి = పుట్టిరి.

పుణ్యకర్మలు సేయుచుండెడి బుక్కమదేవియందు ఆయీశ్వరరాజునకు సూర్యతేజులును ప్రజ్ఞావంతులు నగు నారసింహరాజును తిమ్మరాజును జనించిరి.

'బుక్కమాంబ' - బుక్క + అమ + అమ్బా అని శబ్దనివృత్తి. అంబ యన అమ్మయే గాన ఇట్టి ప్రయోగములు పునరుక్తిదూషితము లని కొందఱి యభిప్రాయము. నామాంతావయవమయిన 'యమ్మ' శబ్దమునకు పూజ్యవాచకత్వము వివక్షాధీన మగుటచే తదవివక్షాపక్షమందు పూజార్థము వేఱు అంబాశబ్దము అనుప్రయుక్త మయినందున పౌనరుక్త్యదోషము లేదనుట యొప్పును. 'నృపతికి...బుక్కమాంబకు...ఉదయించిరి ఇందలి షష్ఠికై బా. వ్యా. కా. 9. టీకను చూ.

క. అందు నరసప్రభుఁడు హారి। చందన మందార కుంద చంద్రాంశు నిభా
స్పంద యశస్తుందిల ది। క్కందరుఁడై ధాత్రి యేలెఁ గలుషము లడఁగన్. 29

అందున్ = ఆయిరువురయందు, నరసప్రభుఁడు = నరసరాజు, హారి......డు - హారిచందన = చందనవిశేషము.

'హారిచన్దన మస్త్రీ స్యాత్త్రిదశానాం మహీరుహే
నపుంసకంతు గోశీర్షే జ్యోత్స్నాౕ కుఙ్కుమయో రపి.' మేది.)-

మందార = కల్పవృక్ష పుష్పములు - కుంద = మొల్లలు - చంద్రాంశు = చంద్రకిరణములు-(వీనితో)-నిభ = సమానమయిన - అస్పంద=కదలని (స్థిరమయిన) - యశః = కీర్తిచేత - తుందిల = పొట్ట పెరిఁగిన - దిక్ = దిక్కులయొక్క - కందరుఁడు = గుహలు (ప్రదేశములు) గలవాఁడు, ఐ, కలుషములు = పాపములు, అడఁగన్ = నశించునట్లుగా, ధాత్రి = భూమిని, ఏలెన్ = పాలించెను.

నరసరాజు శుభ్రకీర్తి గలవాఁడై పాపము లడఁచి భూమిం బరిపాలించెను.

'హరిచందన' - చందనవృక్షములకు పూవులను చెప్పఁగూడదు - 'న చ కుసుమ ఫలే గన్ధసారద్రుమాణామ్' సా. ద.- 'మందార' - 'ఫలేలుక్' - 'పుష్పమూలేషు బహుళమ్' అను సూత్రవార్త్తికములచే మందారపుష్పము అర్థము కాఁదగును; కావ్యకల్పలతలో 'ప్రాసాద సౌధ కైలాస మన్దారద్రు హిమాద్రయః' అని శుభ్రగణములో మందారవృక్షము పఠింపఁబడియున్నది.- ఇట్టి తావులం గల యిట్టి యుపమానాధిక్యముచేత అపుష్టార్థతాదోష మని వామనోక్తి.- ఇందు ఉపమాలంకారము, వృత్త్యనుప్రాసంబును గలదు.

సీ. అంభోధి వసన విశ్వంభరావలయంబు
ఘనబాహుపురి మరకతముఁ జేసె;
కకుబంత నిఖిల రాణ్నికరంబుఁ
జరణ మంజీరంపు సాలభంజికలఁ జేసె;
మహనీయ నిజ వినిర్మల యశస్సరసికి
గగనంబుఁ గలహంసకంబుఁ జేసె
నశ్రాంత విశ్రాణ నాసారలక్ష్మికిఁ
గవికదంబముఁ జాతకములఁ జేసె;
తే. నతిశిత కృపాణ కృత్త మత్తారివీర
మండలేశ సకుండల మకుటనూత్న
మస్తమాల్య పరంపరా మండనార్చి
తేశ్వరుండగు నారసింహేశ్వరుండు. 30

అతి......డు - అతిశిత=మిగులవాఁడియైన ('నిశిత క్ష్ణుత శాతాని తేజితే' అమ.) - కృపాణ=కత్తిచేత - కృత్త=ఛేదింపఁబడిన - మత్త=పొగరెక్కిన - అరివీర=వైరిశూరులగు - మండలేశ = మాండలికులయొక్క (మండలాధీశ్వరులయొక్క) - సకుండల మకుట = చెవిపోఁగులతోను కిరీటములతోను గూడుకొన్న - నూత్న=క్రొత్త (అప్పుడే నఱికిన) - మస్త=శిరములయొక్క (తన్మయమయిన) - మాల్య = సిగదండల ('మాల్యం మాలా స్రజౌ మూర్ధ్ని' అమ.) - పరంపరా = శ్రేణియనెడి - మండన = అలంకారముచేత - అర్చిత = పూజింపఁబడిన - ఈశ్వరుండు = శివుఁడు గలవాఁడు (మత్తులై యుండుట సంహారణకారణము - సకుండలమకుటత్వముచే పూజాద్రవ్యోత్కర్ష - 'నూత్న' మనుటచే వాడని దనుట - ఈశ్వరుఁడు పునుకపేరుదాల్పు గావున ఈమండనము ఆయనకు ప్రియమయిన దనుట), అగు - నారసింహేశ్వరుండు = నరసింహదేవ రాయలు - [ఈగీతము 'మండలీకరమేఘమార్తండ బిరుద' పారి. ౧ ఆ ౧౩, 'మండలీకభాస్కర' పారి. 3 ఆ. ౭౦, 'మండలికతపన' మను. ౧ ఆ. ౮౩. ఇత్యాది బిరుదములకుం దెలివిడి.]

1. అం......బుగ - అంభోధి=సముద్రము - వసన=వస్త్రముగాఁ గలదైన - విశ్వంభరా=భూమియొక్క - వలయంబుగ = చక్రమును (భూమి యెల్ల ననుట), ఘన......ముగ - ఘన = గొప్పదైన (గొప్పదగుట బాహుపురియొక్క వలందతనముచేత) - బాహుపురి = భుజకీర్తియందలి - మరకతముగ=పచ్చగా, చేసెగ; [కొందఱు 'మరతకము' అను రూపము నవలం

టించి 'తనబాహుపురి' అని పఠింతురు. 'మరకత' పర్యాయము 'మరతక' శబ్దముం గలదు. దానికి 'మరం తక త్యనేన' - దీనిచే మరణమును కొట్టును - అని వ్యుత్పత్తి; విషహర మనుట. మరకత మణి శుభప్రదమని రత్నశాస్త్రము:—'శుక వంశపత్త్ర కదలీ శిరీషకుసుమప్రభం గుణోపేతమ్। సురపితృకార్యే మరకత మతీవ శుభదం నృణాం విధృతమ్.' బృ. సం. 'మరకతము' అను రూప మునకు 'మరకం తరన్త్యనేన' అనఁగా 'దీనిచే మరణమును దాఁటుదురు' అని వ్యుత్పత్తి; ఐనను ప్రకృతము తనబాహుపురియే గావున 'తన' యని నిర్దేశము మందము, అపుష్టార్థకమును; 'ఘన' యనుటచే పీవరతయు దానిచే వైరివిజయమును సూచితము లగుటచే అర్థపుష్టి కలదు. అలంకార ముగా ధరించె ననుటచే మహీమండలమునెల్ల ఏలుటయందు అశ్రమయు, ప్రీతియు, సొంపును భావములు. మరకతత్వారోపము భూమికి నైల్యముచేత. - మనుచరిత్రలో ప్రథమపద్యంబున కస్తూరిముద్ర భూదేవిగా తోఁచునట్లు వర్ణన కలదు. సంవాదార్థము:—

> 'దృష్టస్దైత్యనితమ్బినీజన మనఃసంతోష సంకోచనః
> పర్యాప్య ద్విశ్వ మనశ్వరం స భగవా న్క్రోడావతారో హరిః
> యద్దంష్ట్రాఙ్కురకోటి కోటరకుటీ కోణాన్తర స్థాయినీ
> పృథ్వీభా త్యవదాత కేతక దళాలీనేవ భృఙ్గాఙ్గనా.' సు. భా, 27 (28)]

—రూపకాలంకారము.

2. కకు...బుల్ - కకుప్ = దిక్కులయొక్క - అంత = తుదలయొక్క - నిఖిల = సకల మయిన - రాట్ = రాజులయొక్క ('రాజ్ఞి రాట్ పార్థివ క్ష్మాభృ న్నృప భూప మహీక్షితః' అమ.) - నికరంబుల్ = సమూహమును ('స్తోమౌఘ నికర వ్రాత వార సంఘాత సంచయాః' అమ.), చర... అల్ - చరణ = పాదములయొక్క - మంజీరంపు = గండపెండేరముయొక్క ('పాదాఙ్గదం తులా కోటి మఞ్జీరో నూపురోఽస్త్రియామ్.' అమ.) - సాలభంజికలల్ = బొమ్మలనుగా ('సాలభ ఞ్జికా స్త్రియాం వేశ్యాయాం కాష్ఠాది పుత్త్ర్యా' మితి శబ్దాబ్ధిః అని నైషధమల్లినాథవ్యాఖ్య - గండ పెండేరమందు వారిశిరములను చెక్కించె నని చరిత్రము.) ఈపాదమందు వస్తుకథనమేగాని రూపకముగాదు. రాజులకును తదీయప్రతిమలకును అభేదోపచారము, (వారినెల్లను జయించినాఁ డని యెఱుంగునది).

3. మహ......సికిన్ - మహనీయ = పూజనీయమైన ('మహ పూజాయామ్' ధా. పా.) - నిజ = తనదైన - వినిర్మల = మిక్కిలి శుభ్రమైన - యశః = కీర్తియనెడి - సరసికిన్ = కొలనికి ('కాసారః సరసీ సరః' అమ.), గగనంబున్ = ఆకాశమును ('నభో న్తరిక్షం గగనమ్' అమ.), కలహంసకంబున్ = రాజహంసనుగా ('కలహంసస్తు కాదమ్బే రాజహంసే నృపోత్తమే' మేది.), చేసెన్. (ఈతని యశస్సు ఆకాశమునకన్నను ఎన్నియో మడుంగులు ఎక్కుడువిరివిగలది యనుట. రూపకాలంకారము; అధికాలంకార సంకీర్ణము; ఆధేయమయిన గగనముకన్న ఆధారమయిన కీర్తియందు మహత్త్వము చెప్పఁబడినది గావున అధికాలంకారము.)

4. అక్రా......కిన్ - అక్రాంత=ఎడతెంపు లేని ('సతతా నార తాక్రాన్త సంతతా విర తానిశమ్.' అమ.) - విశ్రాణన = ఈవియనెడి ('విశ్రాణనమ్ వితరణమ్' అమ.) - ఆసార = జడి వానయొక్క ('ధారాసంపాత ఆసారః' అమ.) - లక్ష్మికిన్ = సమృద్ధికి, కవికదంబముల్ =

కవుల సమూహమును ('కదమ్బం నికరమ్బే స్యా న్నీప సర్షపయోః పుమాన్' మేది. - కవులకు నిరంతరము మితిలేనిధన మిచ్చుచుండె ననుట.) - రూపకము.

దుష్టులయిన వైరి మాండలికుల శిరములం దునిమి వానిని సిగదండగా గ్రుచ్చి ఆసిగదండను పూజార్థము శివుని శిరమందు సమర్పించిన వాఁడయిన నరసరాజు భూమండలము నెల్లను అవలీలగా నేలినాఁడు, దిగంతములనుండు సకలరాజులను తనకు పాదాక్రాంతులం గావించి కొన్నాఁడు, ఆకసముకంటెను విరివియగు కీర్తిని సంపాదించినాఁడు, కవులకు నిరంతరము మహాధనము వర్షించినాఁడు.

తే. ఆనృసింహప్రభుండు తిప్పాంబవలన
నాగమాంబికవలన నందనులఁ గాంచె,
వీరనరసింహరాయభూవిభుని నచ్యు
తాయతాంశజు శ్రీకృష్ణరాయ నిన్ను. 31

తిప్పాంబా నాగాంబలు నరసింహరాజు దేవేరులు. అచ్యుత ఆయత అంశజున్ = శ్రీ కృష్ణునియొక్క ఎక్కుడయిన యంశమువలనం బుట్టినవాఁడ వైన. శ్రీకృష్ణరాయ - దులోపమునకు ౧౭ ప. టీకను చూ.

క. వీరనృసింహుఁడు నిజభుజ। దారుణ కరవాల పరుష ధారాహత వీ
రారి యగుచు నేకాతప। వారణముగ నేలె ధర నవారణమహిమ్. 32

వీరనృసింహుఁడు, నిజ......రి - నిజ = తనదయిన - భుజ = బాహువు నందలి - దారుణ = భీషణమయిన ('దారుణం భీషణం భీష్మమ్.' అమ.) - కరవాల = కత్తియొక్క ('కౌక్షేయకో మణ్డలాగ్రః కరవాలః కృపాణవత్' అమ.) - పరుష = కఠినమయిన - ధారా = వాదరచేత.

('ధారా పుః కాపి సేనాగ్రం పతదమ్బ్వాది సంతతిః
ఖడ్గాది నిశిత ప్రాన్తే తురఙ్గగతి పఞ్చకే.' నానా.)-

హత = నఱకఁబడిన - వీర = శూరులగు - అరి = శత్రువులు గలవాఁడు, అగుచున్, ధరన్ = భూమిని, అవారణమహిమన్ అడ్డులేని ప్రభావముతో, ఏక ఆతప వారణముగన్ = ఒకచే గొడుగుగా (తనగొడుగునకు ఎదురుగొడుగు లేకుండ), ఏలెన్.

క. ఆవిభునకంతరంబ ధ। రావలయముఁ బూని తీవు రహిమై దిరుమ
ల్దేవియును నన్నపూర్ణా। దేవియుఁ గమలాబ్జముఖియు దేవేరులుగాన్. 33

ఆవిభు నకంతరంబ = వీరనరసింహరాయల తర్వాత, ...ఈవు, తిరుమల దేవియు, అన్నపూర్ణాదేవియు, కమలా అబ్జముఖియున్ = కమలయనెడి కమలవదనయు (లేక చంద్రవదనయు), దేవేరులుగాన్ = రాణులుగా, రహిమైన్ = హర్షముతో, ధరావలయమున్ = భూమండలమును, పూనితి = బుజమునంగొంటివి (మోవందొడంగితి, ఏలందొడంగితి ననుట.)

పూర్వముద్రణమందు 'కమలాబ్జముఖులు' అనిపాఠము. దానికి 'కమలము వంటియు చంద్రునివంటియు ముఖము గలవారు.' అని యర్థము. దేవేరుల వదనముల యుపమానములయందు చెప్పఁబడిన యీభేదమునకు నిమిత్త మగపడదు. మఱి యీవిశేషము లేకున్నను లోపములేదు. 'తిరుమల్దేవి' - ఇందు అకారముపై అకారమునకు లోపమునకును పీఠికం జదువుఁడు.

సీ. తొలఁగెను ధూమకేతుక్షోభ జనులకు,
నతివృష్టి దోషభయంబు వాసెఁ,
గంటకాగమభీతి గడచె, నుద్ధత భూమి
భృత్కటకంబెల్ల నెత్తువడియె,
మాసె నఘస్ఫూర్తి, మరుభూములందును
నెలమూఁడు వానలు నిండఁ గురిసె,
నాబాల గోపాల మఖిల సద్వ్రజమును
నానందమున మన్కి నతిశయిల్లెఁ,
తే. ప్రజల కెల్లను గడు రామరాజ్యమయ్యెఁ,
జారుసత్త్వాఢ్య, యీశ్వర నారసింహ
భూవిభుని కృష్ణరాయ యభ్యుదయమొంది
పెంపుతో నీవు ధాత్రిఁ బాలింపఁగాను. 34

చారు......రాయ - చారు = మేలయిన - సత్త్వ = వ్యవసాయముచేత ('ద్రవ్యాసు వ్యవసాయేషు సత్త్వమస్త్రీ తు జన్తుషు' అమ.) - ఆఢ్య = ధనికుఁడయిన (- సత్త్వాధికుఁ డయిన - 'ఇభ్య ఆఢ్యో ధని' అమ.) - ఈశ్వరనారసింహ భూవిభుని కృష్ణరాయ = ఈశ్వరరాజు కొమరుఁ డయిన నారసింహరాజుయొక్క కుమారుఁడ వయిన కృష్ణరాయఁడా, నీవు, అభ్యుదయము = మేలును, ఒంది = పొంది.

('పూపె నెగసెఁ బొదలెఁ బొనరెఁ బొందె నటన్న । పలుకులందు మొదలఁగలుగు నట్టి
వ్యంజనంబు అడఁగి వానిపై స్వరములు । నిలుచు వలయునపుడు నీరజాక్ష.' అప్ప.),

పెంపుతోన్ = అభివృద్ధితో, ధాత్రిన్ = భూమిని, పాలింపఁగాన్ = ఏలుచుండఁగా (ఇంపుగాగమలోలుభులు 'పాలింపుచుండ' అని పఠించికొందురు. ఇంచుగాగమమందు చకారమునకు పత్వము వచ్చిన రూపములంగని లక్ష్యమాత్రప్రమాణకంబుగా కొందఱు ఇంపుగాగమమును గల్పించి కొన్నారు;)

1. జనులకున్, ధూమకేతు క్షోభ = తోఁకచుక్క బాధ ('అగ్న్యుత్పాతౌ ధూమకేతూ' అమ.), తొలఁగెను; అతివృష్టిదోష భయంబు = అధికవర్షము నెడు దోషమువలని వెఱపు, వాసెన్ = పోయెను. - అతివృష్టి ఈతిబాధలలో నొకటి - ౨ ఆ (౪౩) చూ.

2. కంట......తి - కంటక = (పిండారి దండు వంటి) క్షుద్రశత్రువులయొక్క ('కణ్టకః పులకే వేణౌ ద్రుమాఙ్గే క్షుద్రవైరిణి' నానా.) - ఆగమ = రాకవలని - భీతి = భయము, కడచెన్ = పోయెను; ఉద్ధ......లన్ - ఉద్ధత = గర్వించిన - భూమిభృత్ = రాజులయొక్క - కటకంబు ఎల్లన్ = రాజధాని అన్నియు (లేక - శిబిరము లన్నియు - లేక - సేన లన్నియు - 'కటకః శిబిరమ్' అని మాఘములో [5-59] మల్లినాథవ్యాఖ్య - 'కటక స్త్వద్రి నితమ్బే బాహా భూషణే। సేనాయాం రాజధాన్యాంచ' హేమ.), ఎత్తువడియెన్ = బలహీనము లయ్యెను; (కటకంబు ఏకవచనమయినను ఎల్ల శబ్దముచేత బహుత్వమర్థ మగుచున్నది.)

3. అఘస్ఫూర్తి = పాపముయొక్క ('అంహో దుఃఖ వ్యసనే ష్వఘమ్' అమ.) ప్రసారము మాసెన్ = అడఁగిపోయెను; మరుభూములందునన్ = నిర్జలప్రదేశములందు సయితము ('మరు ర్ధన్వా గిరి ధన్వనోః' మేది.), నెలన్ మూఁడు వానలు = నెలకు మూఁడేసి వర్షములు, నిండన్ = తనివితీరు నట్లుగా, కురిసెన్ = వర్షించినవి.

4. అఖి......యన్ - అఖిల = సమస్తమయిన - సత్ = మంచి - వ్రజమునన్ = జనులును (సజ్జనులసమూహ మంతయు అనుట), ఆబాలగోపాలము = పసులకాపరిపిల్లవాండ్రు మొదలుగా, ఆనందమునన్ మన్కిన్ = సంతోషముతోడి బ్రదుకుచేత, అతిశయిల్లెన్ = వర్ధిల్లెను, ప్రజలకెల్లన్ = జనుల కందఱకును, కడున్ = మిక్కిలి, రామరాజ్యము = శ్రీరాముల వారి రాజ్యమువలె అకాలమరణాదిరహితమై సుఖమైన రాజ్యము, అయ్యెను.

క. తునియలు తొమ్మిది యఁట పదు
నెనమండ్రఁట మోచువా రనేకప కిటి కూ
ర్మ నగాహులు లేటి లావరు
లని తావకబాహు వొకటి యవని భరించెన్. 35

తునియలు = (భూమియొక్క) ఖండములు, తొమ్మిది యఁట (కొంచెపాటివే యని తిరస్కారము అఁటశబ్ద భా.) మోచువారు, అనేకప కిటి కూర్మ నగ అహులు = ఎనిమిది దిక్కులయేనుఁగులు (దన్తీదన్తావళో హస్తీ ద్విరదోఽనేకపో ద్విపః' అమ.) - పంది ('వరాహః సూకరో ఘృష్టిః కోలః పోత్రీ కిరిః కిటిః' అమ.) - తాఁబేలు ('కూర్మే కమఠ కచ్ఛపౌ' అమ.) - ఏడు పర్వతములు - ఆదిశేషుఁడును - పదునెనమండ్రఁట (అసమర్థులని హేళనము అఁటశబ్ద భావము.), ఏఁటిలావరులు = ఏపాటిబలవంతులు (ఇసీ కేవలము దుర్బలు లనుట), అని = అనుకారణముచేత, తావకబాహువు = నీ (దక్షిణ) భుజము, ఒకటి, అవనిన్ = భూమిని, భరించెన్ = మోచెను.

ఓకృష్ణరాయఁడా నీవు చక్కఁగా సకల భూమిని పాలింపం దొరకొంటివి అని భా.

గమ్యమైన యీయేలుటను భుజమున మోచుటయని అంతకన్న చారుతరంబైన విధమునం జెప్పుట చేత పర్యాయోక్తాలంకారము; ఆమోచుటకు అనేకపాదు లందలి తిరస్కారము కారణముగాఁ జెప్పుటచేత హేతూత్ప్రేక్ష; రెంటికిని సంకరము. వానికన్న బాహువు బలాధికమని వ్యతిరేకాలంకారము వ్యంగ్యము.

'తునియలు' - 'ఇన్ద్రద్వీప కశేరు తామ్ర గభస్తి నాగ సౌమ్య గన్ధర్వ చారణ భారతాఖ్య నవఖణ్డ మణ్డితే' అని మహాసంకల్పము. అష్టదిగ్గజములు—

'ఐరావతః పుణ్డరీకో వామనః కుముదోఽఞ్జనః
పుష్పదన్తః సార్వభౌమః సుప్రతీకస్తు దిగ్గజాః.' అమ.

సప్తకులపర్వతములు.—

'మహేన్ద్రో మలయః సహ్యః శుక్తిమా నృక్షపర్వతః
విన్ధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః.'

సీ. తొలునోల్ల సుదయాద్రిశిలఁ దాఁకి కెరలు నీ
యసి లోహమున వెచ్చనై జనించె;

మఱికొండవీ డెక్కి మార్కొని నలిర్వైన
యల కసవాపాత్రు నంటి రాఁజె;
నటసాఁగి జమ్మిలోయఁ బడి వేఁగ దహించెఁ,
గోన బిట్టేర్చెఁ; గొట్టానఁ దగిలెఁ;
గనకగిరి స్ఫూర్తిఁ గరఁచె; గౌతమిఁ గ్రాఁచె;
నవుల నాపొట్నూర రవులుకొనియె;
తే. మాడెములు వ్రేల్చెఁ; నొడ్డాది మసి యొనర్చెఁ;
గటకపురిఁ గాల్చె గజరాజు గలఁగి పఱవఁ
దోఁక చిచ్చన; నౌర నీ దురవగాహ
ఖేలదుగ్రప్రతాపాగ్ని కృష్ణరాయ. 36

కృష్ణరాయ (సంబుద్ధి), నీ......గ్ని - నీ (యొక్క) - దురవగాహ = చొరరానిదై - ఖేలత్ = క్రీడించుచున్న - ఉగ్ర = తీక్ష్ణమయిన - ప్రతాప = తేజమనెడు - అగ్ని = నిప్పు, తోఁకచిచ్చు = నిడుదనిప్పు (పొలములో చల్లాఱకుండుటకు పిడక వెంబడి పిడకగా పెట్టిన నిప్పు), అనన్ = అనునట్లుగా,—

1. తొలుదొల్తన్ = మొట్ట మొదట, ఉద...రన్ - ఉదయాద్రి = ఉదయగిరి దుర్గమనెడి (ఇది నెల్లూరుజిల్లాలోనిది) - శిలన్ = చెకుముకి రాతిని, తాఁకి = తగిలి, క...నన్ - కరలు = తీండ్రించిన - నీ (యొక్క) - అసి = కత్తియనెడు - లోహమునన్ = ఇనుమునందు, వెచ్చన ఐ జనించెన్ (దళసరియైన యినుపరేకుతో చెకుముకి రాతిమీఁద కొట్టిన నిప్పు జనించు విధముగా కృష్ణరాయని కత్తి ఉదయగిరిం గొట్టఁగా అతని ప్రతాపము జ్వలింపఁదొడంగె నని యర్థము; - ఆతఁడు దిగ్విజయములో తొలుత ఉదయగిరి దుర్గముం బట్టెనని భా. 'వెచ్చనై జనించెన్' - ప్రతాపమున 'వెచ్చనం' జెప్పుట కవిసమయము. - 'ప్రతాపే రక్తతోష్ణత్వే' - శా. క. ల.)

2. మఱి = పిమ్మట, కొండవీడు = కొండవీటి దుర్గమును, ఎక్కి (కర్త - ప్రతాపాగ్ని) (కొండమీఁది యింటిని తగులుకొని అనియును), మార్కొని = ఎదిరించి (కర్త - కసవాపాత్రుఁడు), నలిర్వైన = యుద్ధములో నుగ్గునూచమయిన (పొడుము అయిన అనియు) - అల = ఆ (ప్రసిద్ధుఁడయిన) - కసవాపాత్రున్ = ఆ పేరి గజపతిరాజ సేనానిని (కసవయిన యాపాత్రుని అనియు), అంటి, రాఁజెన్.

3. అటన్ = అచటినుండి, సాఁగి = జరగి, జమ్మి లోయన్ = జామి యనుపురముతోఁ గూడు కొన్న పల్లపునీమయందు (జమ్మిచెట్లు గల పల్లపువాటియందు అనియు), పడి = చొచ్చి, వేగ = వడిగా ('వేఁగి' అనిపా. వేఁగిదేశము నని యర్థము.), దహించెన్ = కాల్చెను; కోనన్ = కోనసీమను (అడవిని అనియు), బిట్టు = తీవ్రముగా, ఏర్చెన్ = కాల్చెను, కొట్టానన్ = కొట్టము అను పేరి పురమును (పసుల కొట్టము అనియు), తగిలెన్ = అంటుకొనెను;

4. కనకగిరి స్ఫూర్తిన్ = కనకగిరి దుర్గముయొక్క (బంగారపుఁ కొండయొక్క - అనఁగా బంగారుముద్దయొక్క అనియు) ప్రకాశమును, కరఁచెన్ = కరఁగించెను; గౌతమిన్ = సప్త గోదా

వరములో గౌతమలవారు తెచ్చుకొన్న ప్రాయుదగు గౌతమిని, క్రాఁచెన్ = కాఁగఁజేసెను (గౌతమీ తీరదేశమును జయించెను - నీటిని కాఁచె ననియు); అవులన్ = అటుపిమ్మట ('అవలన్' అనుటకు రూపాంతరము జఘన్యము - 'అవలన్' అని ప్రాయికము, 'అవలనన్' అనుదానికి క్షీణరూపము), అపొట్నూరన్ = పొట్టునూరను పేరి ప్రసిద్ధపట్టణమున (ఉముక గలయూర ననియు ఊరు శబ్దము వలన ఔపవిభక్తికకార్యము), రవులుకొనియెన్ = మండెను.

మాడెములు = మాడెము లనెడుసీమను (మాడుగు * లని ఇప్పటివ్యవహారము - ఈరూపము నకు పేడ లనియు అర్థము), ప్రేల్చెన్, ఒడ్డాదిన్ = ఆపేరినగరమును (ఒడ్డు = వైరులసేనావ్యూహమును, ఆదిన్ = తొలుతను), మసిఒనర్చెన్ = దగ్ధము చేసెను; గజరాజు = ఉత్కల కళింగ దేశముల యేలికయైనగజపతి (పరికాఁ డనియు), కలఁగి = బెదరి - పఱవన్ = పలాయితుఁ డగునట్లు (పలాయిత మగునట్లు), కటకపురిన్ = ఉత్కల రాజధానియైన కటకమును (కటక మనఁగా శిబిరమునుం గావున శిబిరపుఁ బురమును అనియు - లేక - పురివంటి సైత్తము ననియు), కాల్చెన్ = దహించెను; ఔర = ఆశ్చర్యము.

ఇందు ప్రతాపము వాలాగ్నిగా నుత్ప్రేక్షింపఁబడినది; 'అనన్' తద్వాచకము. అందులకు రూపకము అంతటను అంగముగా నున్నది. 'ఉదయాద్రిశిల' 'అసిలోహము' ఇత్యాదులందు శబ్దభేదముచేతను, 'కొండవీఁడు,' 'నళి' ఇత్యాదులందు శ్లేషచేతను ఆరూపకము నిరూఢమయినది.— 'వెచ్చనై జనించె' 'రాఁజె' లోనగు క్రియాపదములు దాహ వాచకములు, ప్రతాప పరముగా వానికి శత్రువిజయమే అర్థము.

కృష్ణదేవరాయలు కళింగవిజయములో క్రమముగా - ఉదయగిరి, కొండవీఁడు, జమ్మి, కోన, కొట్టాము, కనకగిరి, గౌతమి, పొట్నూరు, మాడెములు (మాడుగులు), ఒడ్డాది, కటకము - వీనిని జయించెను. - ఈధాటి ఉదయగిరిమొదలు కటకమువఱకు ఋజురేఖగా నుండక వడియొడములకు జరుగుచును కొన్నిసమయములలో వెనుకకుంగూడ కొంతకొంత నడచుచును కావింపఁబడినది గావున వంకరలంబట్టియు తోఁకతోఁ బోల్చుట.

ఉ. చిత్రము కృష్ణరాయనృపశేఖర నీదగు ధాటి కోడి స
 ర్వత్ర నిలింప కామినుల వాడకుఁ గాఁపులు వోయి రుత్కల
 క్షత్రియపాత్రులెల్లఁ గసుగందని మేనులఁ దొంటిపెద్ద లే
 సూత్రముఁ బన్నినారొ బలసూదనువీఁటికిఁ గొండవీఁటికిన్. 37

కృష్ణ.....ర = రాజోత్తముఁడ వైనకృష్ణరాయా, ఉత్కలక్షత్రియపాత్రులు ఎల్లన్ = పాత్రబిరుదాంకితు లయినయోధక్షత్రియులు అందఱును, నీది = నీయది - అగు - ధాటికిన్ = దాడికి ('శత్రుసేనా వమర్దాయ సద్యః సుభట ఘోటకైః। విజిగీషోః ప్రవృత్తిర్యా సా ధాటీతి నిగద్యతే.' 'నీజయధాటికిన్' అని పా.), సర్వత్ర = ఎల్లెడలను (బా. వ్యా. తత్స. 23 లో 'సర్వత్ర విభాషనగు' - అనుటచే సర్వత్ర ప్రయోగార్హమైనది), ఓడి = పరాజితులై, నిలింప కామినుల వాడకున్ = దేవాంగనల గృహపంక్తికి (వీరస్వర్గమున. కనుట - పిమ్మట బలసూదనువీడనుటచేత రాజమహేంద్రవరము చెంగటి యడవులలోని శబరస్త్రీల గూడెముల కనియు -

* 'కలశమిడ్డట్లుగా వెంగమాడు। వమరంగ శ్రీయుద్ధమల్లుఁడెత్తించె'
యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము. (తమిళము 'మేడై' 'మాడి.')

'సురపతి ర్వలారాతిః శచీపతిః' అమ.), కసుగందని = కసురుఁదనము (లేఁతదనము చెడని - యుద్ధపుగాయములు తగులని) - మేనులన్ = దేహములతో, కాఁపులు పోయిరి = కాఁపురములు పోయినారు; చిత్రము = ఇది చిత్రముగా నున్నది; తొంటిపెద్దలు = పూర్వకాలపు మహానుభావులు కొండవీఁటికిన్ = కొండవీఁటి దుర్గమునకును, బలసూదనువీఁటికిన్ = ఇంద్రునిపురమునకును (స్వర్గమున కనుట - రాజమహేంద్రవరమున కనుటయు - కొందఱు అమరావతి కనియు, కొందఱు అమరారామమున కనియు అర్థము చెప్పుదురు.), ఏసూత్రము = ఏరహస్యమార్గమును, పన్నినారో = కల్పించినారో ('శీఘ్రబుద్ధిః పలాయన' మను రాజనీతి సూత్రము నని భా.)

కృష్ణరాయనిదాడికి ఎల్లయెడలను ఓడి ఓఢ్రదేశపుఁ బాత్ర బిరుదాంకిత క్షత్త్రియు లందఱు కొండవీటినుండి ఇంచుకేనిపోరి గాయములు పొందకయే వీరస్వర్గమున సురాంగనల యిండ్ల కేఁగిరి. లోకములో వీరులు పోరితమున ఎదురుగాయములుపడి మృతులై స్వర్గమున సురాంగనలం గూడుట ప్రసిద్ధము. వీరు అట్టి శ్రమ లేకయే వారిం గూడుట చిత్రముగా నున్నది. కొండవీఁటినుండి ఆయింద్రపురికిం బోవుటకు వీరిపెద్దలు ఏ రహస్యమార్గమును కల్పించినారో గదా. పలాయితులై రాజమహేంద్రవరపుఁ గానలలో చెంచుగూడెములలో దాఁగి రని భా.

వీరస్వర్గపర మయిన యర్థమున విరోధము శబరపల్లీపర మయిన యర్థముచేత ఆభాసించి నందున విరోధాభాసాలంకారము.

'కసుగందని మేనులన్'-పూరిగఱవని దేహములతో నని యితరులు వ్రాసిన యర్థము కసవు శబ్దములేనందున పొసఁగమిచే త్యక్తవ్యము. -

ఇచట జోగిజగన్నాథ పండిత వ్యాఖ్య. - 'కృష్ణదేవరాయలవారు కొండవీటి దుర్గముం బుచ్చుకొని ఆపట్టణమందు ధర్మధ్వజమెత్తించి దానిక్రిందికి వచ్చిన వారికి అభయప్రదాన మని ఘోషింపఁ జేసినారు, అని ప్రసిద్ధము గనుక ఉత్కల దేశాధీశులు యుద్ధభయ భ్రాంతులై ఆజెండా క్రిందికి వచ్చియుండు వఱకు, ఆయూనికియే దేవతాస్త్రీలవాడకు కాపులు ఉన్నట్టుగా నున్నది; ఎందుచేతననఁగా, ప్రబలు లయిన వీరే జడిసిరి గనుక, ఇతరదేశాధీశులు మానుకొని అరియప్పనములు ఇచ్చిరి గనుకను, లోకములో యుద్ధము లేకపోయినందున దేవతాస్త్రీలవాడకు ఎవరును వెళ్ళు వారు లేకుండఁ జేయుటకు కారణము వీరే గనుకను, కొండవీటియందు ఉనికియే యింద్రపట్టణమునకు కాఁపు ఆయెను. కనుక ఆశ్చర్యము అనుట.' - ఈయూహ కొంత చమత్కారముగా నున్నను, కాఁ పుండుటకు కసుగందవలసిన నియమము లేనందునను, ఈయర్థమునకు 'కాఁపులు పోయి' రనుటకన్న 'కాఁపులు నిల్చిరి' అనవలసియుండుట చేతను, ఈమతము త్యక్తవ్యము.

ఉ. కూరిమిఁ గృష్ణరాయ నృపకుంజర చేరెఁ గళింగ రాజ్య ల
క్ష్మీ రమణీ లలామ నిను మిన్నులు ముట్టిన మోహనాలతోఁ,
గారణ మట్ల లక్ష్మి గసుగందని వేడుకఁ గృష్ణరాయనిం
జేరునకాక, వావి సెడఁ, జెందునె సోదరుఁ డైన రుద్రునిన్? 38

కృ.....ర = కృష్ణరాయ రాజోత్తమా (కుంజరశబ్దము ఉత్తరపదమైనప్పుడు పుల్లింగంబున శ్రేష్ఠార్థగోచర మగును. 'స్యురుత్తరపదే వ్యాఘ్ర పుఙ్గ వర్షభ కుఞ్జరాః సింహ శార్దూల నాగాద్యాః పుంసి శ్రేష్ఠార్థగోచరాః' అమ., నృపకుంజర - ఉపమానోత్తర కర్మధారయము -

కావున పూర్వపద ప్రధాన మయినది. దానం జేసి ఉదంత పుల్లింగ మహద్వాచక కార్యములు ఉత్వాదుజ్ఞులు సంబుద్ధ్యకారము, దుజ్లోపము లోనగునవి.), కళింగరాజ్య లక్ష్మీ రమణీలలామ = కళింగరాజ్య లక్ష్మియనెడి సుందరీతిలకము -

['అశ్వ భూషా పుణ్డ్రి పుచ్ఛ శ్రేష్ఠ శృఙ్గార కేతుషు
లిఙ్గే ప్రభావే పురుషే లలామోఽ స్త్రీ లలామ చ.' నానా.

లలామ శబ్దము నకారాంత మయినను అకారాంత మయినను తెలుఁగున 'లలామము' అని మువర్ణకముం బొందవలయును; అట్లు పొందమిని చరితాదిగణ పాఠముచేత నైనను, 'అత్తేమ నిజంత' సూత్రమందలి బహుళ గ్రహణము చేతనైనను సాధింపవచ్చును.], కూరిమిన్ = ప్రేమచేత - మిన్నులు ముట్టిన మోహనాలతోన్ = ఆకసమంటిన యేనుఁగులతో (కళింగరాజు గజపతి గావున కృష్ణరాయనికి అత్యున్నతము అయిన యేనుఁగులను కానుక పెట్టెనని భా.- టెక్కెములతో నని యొకటీక - 'మోహనే కేతు మూర్ఛ స్త్రీ' వైజయన్తి - అనురాగముతోడి యాసలతో ననియు,- 'మోహనా' లనఁగా కోటయందలి శత్రునిరసనసాధనము లని కొందఱుటీక. ఆపత్తున వానిం బెఱికి తెచ్చినాఁడని భా. - దేవాలయపుద్వారముమీఁది తాతిదూలమునకు మోహనరాయి యని పేరు.), నినున్ చేరన్ = వచ్చి నిన్నుఁ గూడినది; కారణము అట్ల = ఇందుఅకు కారణము సరిగానున్నది; (ఎట్లన) - లక్ష్మి, కసుగందని వేడుకన్ = వాడిపోనియనురాగముతో, కృష్ణరాయనిన్ = సామియైన శ్రీకృష్ణుని (కృష్ణదేవరాయలను అనుటయు,) చేరునకాక = పొందుటేకాని, వావిచెడన్ = వరుస చెడిపోవునట్లుగా, సోదరుఁడైన రుద్రునిన్ = తోఁబుట్టువయిన రుద్రుని (కళింగరాజయిన వీరరుద్రుని అనుటయు), చెందునె = కూడదు.

కృష్ణరాయా, కళింగలక్ష్మి తాను లక్ష్మి గావున కృష్ణుఁడవైన నిన్నుఁ గూడినది, రుద్రుఁడగుటచేత తనకుం దోఁబుట్టువయిన కళింగరాజును (వీరరుద్రుని) కూడదాయెను. ఇట్లు చేయుటకు వావి సరియైన కారణమే కదా.

కళింగలక్ష్మీప్రాప్తికి కారణము గానట్టి వావిని తత్కారణముగాఁ జెప్పుటచేత హేతూత్ప్రేక్షాలంకారము - అందులకు కృష్ణరాయ వీరరుద్రులకు కృష్ణరుద్రులతోడి యభేదరూపకము అంగముగా నున్నది.

సీ. కచసక్తఫణికంచుకము మౌళి వీరకే
దారంపుఁ బాగ చందంబు నొందఁ,
గలయ వంగమున మర్కటకీటకృత మైన
మగ్గంబు నేత్రసంపద వహింప,
ధ్వాంత గహ్వర శిలాతాడితాళికచిక్క
ణాస్రపంకము చంద్రమై పొసంగఁ,
దను భృశ క్రాంతవేష్టన లగ్నబర్హి బ
ర్హంబు పువ్వన్నె చుంగై చెలంగ,
తే. చిత్ర ముల్కాంచి, సెలయేట నీడఁ గాంచి,
గోపవేషంబు నిడి, తొంటి భూపవేష

క

మగుట యవ్వనమహిమగా నలికి యచటు
విడుచు గజరాజు నీధాటి వింధ్యవాటి. 39

నీధాటిన్ = నీయొక్క విజయ యాత్రయందు, వింధ్యవాటిన్ = వింధ్యారణ్యమందు, గజ రాజు = (పలాయితుఁడై దాఁగియున్న) కళింగరాజు,

1. కచ......ము - కచే = తలవెండ్రుకలయందు ('కచః కేశః శిరోరుహః' అమ.) - సక్త = అంటుకొన్న - ఫణికంచుకము = పాఁప కుబుసము ('సమౌ కఞ్చుక నిర్మోకౌ' అమ.), మౌళిన్ = శిరమునందు, వీర కేదారంపుఁ బాగ చందంబున్ = వీరకేదార మనెడి (వీరకేదార మనఁగా రణరంగోచిత మయిన శిరస్త్రము అని శ్రౌణ్యము.) తలపాగయొక్కతీరును, ఒందన్ = వహింపఁగా (అట్టిపాగగా అగపడఁగా అనుట),

2. కలయన్=అంతటను, అంగమునన్=దేహమందు, మర్కటకీట కృతము=సాలెపురుగు చేత చేయఁబడినది ('లూతా స్త్రీ తన్తువా యోర్ణనాభ మర్కటకాః సమాః' అమ.), ఐన - మగ్గంబు = నేఁత, నేత్రసంపదన్ = వలిపముయొక్క ('స్యాజ్జటాంశుకయో ర్నేత్రమ్' అమ.) సొంపును, వహింపన్ = తాల్పఁగా (వలిపవస్త్రముగా నగపడఁగా ననుట),

3. ధ్వాంత......ము - ధ్వాంత=చీఁకటితోడి ('అన్ధకారోஉస్త్రియాం ధ్వాన్తమ్' అమ.) - గహ్వర = గుహయందలి ('దేవఖాతబిలే గుహా । గహ్వరమ్' అ.) - శిలా = ఱాతిచేత - తాడిత = కొట్టఁబడిన - అళిక=నుదుటి యందలి ('లలాట మళికం గోధిః' అమ.) - చిక్కణ=చిక్క నయిన ('చిక్కణం మసృణం స్నిగ్ధమ్' అమ.) - అస్ర = నెత్తుటి యొక్క ('అస్రః కోణే కచే పుంసి క్లీబ మశ్రుణి శోణితే' మేది.) పంకము=బురద, చంద్రము ఐ=సిందూర (తిలక)మై, పొసఁగన్ = ఒప్పఁగా - రాత్రి దాఁగుటకై దూఱిన చీకటిగుహలో నుదురు ఒక ఱాతికి తగులఁగా గాయమై కాఱి పేరుకొన్న నెత్తురు సిందూరతిలకమువలె నొప్పుచుండె ననుట;

4. తను......బు - తను=దేహముయొక్క - భృశ=మిక్కుటమైన - శ్రాంతి=బడలిక చేత నయిన - వేష్టన = పొర్లిగింతలయందు - లగ్న = అంటుకొన్న - బర్హి బర్హంబు = నెమలి పురి, మువ్వన్నెచుంగు ఐ=నీల రక్త పీతము లనెడి మూఁడు వన్నెలుగల యుత్తరీయపుఁజెఱఁగుగా, చెలఁగన్ = ఒప్పుచుండఁగా, నిద్ర మేల్కాంచి, నెలయేటన్ = కొండవాఁకయందు, నీడన్ = తన ప్రతిబింబమును, కాంచి=చూచి, గోపవేషంబు=(చొప్పుమార్చుటకై తాను ధరించి యుండిన) గొల్లవేషము, చెడి = మాఱి, తొంటి భూపవేషము = తన పూర్వపురాజవేషము, అగుట=కలుగుట, అధ్వన మహిమగాన్ = ఆయరణ్యముయొక్క ప్రభావముచేత నని, అలికి = భయపడి, అచటు = ఆప్రదేశమును, విడుచున్ = త్యజించును. (అచట నుండక యెటకేని యేగును.)

కృష్ణరాయని దాడికి వెఱచి గజరాజు గోపవేషమున వింధ్యారణ్యముంబట్టి పలాయితుఁ డగుచు రాత్రి దాఁగుటకై ఒక చీఁకటి గుహం జొరఁబాఱి అటనిద్రించి సూర్యోదయవేళ మేలు కొని నెలయేట తననీడను చూచుకొనఁగా అతనికి గోపవేషము పోయి తొంటి భూపవేషమే వచ్చినట్లు భ్రమజనించెను. అందులవివర మెట్లనఁగా - రాత్రిగుహలో జుట్టున కంటుకొన్న పాఁప కుబుసము వీరకేదారంపుఁ బాగగా నగపడెను, ఒడలనంతట సాలెపురుగు అల్లినపట్టు వలిపంపు వలువగా నగపడెను, చీకటిలో నుదురు ఱాతికి తగులఁగా కాఱిపేరిన నెత్తురు సిందూరతిలక మూగా దోఁచెను, శ్రమచే తాను పొర్లినప్పు డంటుకొన్న నెమలిపురి మువ్వన్నెచుంగుగాఁ దోఁచెను.

అట్లు భ్రమపడి యారాజా అవనమం దేదో తెచ్చికోలు వేసముం బోనడఁచి వాస్తవవేష మును గలిగించు మహిమ కల దని తలంచి భయమున అచ్చోటు వదలి మతియొక చోటికిం బలాయితుఁ డాయెను.

'విడుచు గజరాజా నీధాటి వింధ్యవాటి' రాయఁడు అప్పటికి గజరాజాను (కటకపురీశుని=కాళింగుని) కొట్టినాఁడా? దాడికి ముందేగదా స్వప్నము? ఈదాదులు పెక్కులు. 'అసత్య స్వాద్యత్కాళింగాంగనా బందీగ్రాహ.' మను. 'కాంతారపాతిత కాళింగ వశేశ' మను.

నిర్జోకాదులు సామ్యమహిమచేత వీరకేదారాదులుగా తోఁచినందున భ్రాంతిమ దలంకారము.

చ. అభిరతిఁ గృష్ణరాయ, విజయాంకము లీవు లిఖించి తాళస
న్నిభముగఁ బొట్టునూరికడ నిల్పిన కంబము సింహభూధర
ప్రభుతిరునాళ్లకుం డిగు సురప్రకరంబు కళింగమేదినీ
విభు నపకీర్తి కజ్జలము వేమఱు పెట్టి పఠించు నిచ్చలున్. 40

కృష్ణరాయ, ఈవు, విజయఅంకములు=(నీ) గెలుపు బిరుదములను ('అజ్కో నాటక విచ్ఛేదే సంఖ్యాయాం యుధి భూషణే । సమీపే రూపకే స్థానే మన్తా వుత్సఙ్గ చిహ్నయోః.' నానా.), లిఖించి,=చెక్కించి, పొట్టునూరికడన్ = పొట్టునూరను పురము చెంత, తాళసన్నిభముగన్ = తాటిచెట్టులో సమానముగా (అంతపొడవుగా), నిల్పిన కంబము = నాటించిన స్తంభమును (అనఁగా స్తంభమందలి వ్రాఁతను), సింహ......కున్ - సింహభూధర = సింహాచల మనెడు క్షేత్రముయొక్క - ప్రభు = స్వామియయిన యప్పనియొక్క - తిరునాళ్లకున్ = ఉత్సవములకు, డిగు = స్వర్గమునుండి యవతరించు - సురప్రకరంబు = దేవసమూహము, కళిం.........మున్ - కళింగమేదినీవిభు = కళింగరాజయిన గజపతియొక్క - అపకీర్తి = దుర్యశమనెడి - కజ్జలమున్ = కాటుకను ('అఞ్జనం కజ్జలమ్' హేమ.), వేమఱు = పలుమాఱు, పెట్టి = (అక్షరములు స్పష్టముగా తెలియుటకై) పూసి, నిచ్చలున్ = సర్వదా, అభిరతిన్ = ఆసక్తితో, పఠించున్.

కృష్ణరాయఁడా, నీవు పొట్టునూరియొద్ద తాటిచెట్టు నంతపొడవుగలదిగా నిలిపిన నీజయ స్తంభమునందు నీవు చెక్కించిన నీజయ శాసనములను సింహాద్రియప్పని యుత్సవములకై వచ్చెడి యింద్రాదిదేవతలు అక్షరములు స్ఫుటముగా తెలియుటకై కళింగరాజయిన గజపతియొక్క యపకీర్తి కాటుకను పలుమాఱు చమరి సర్వదా ప్రీతితో పఠింతురు. - అజయస్తంభ శాసనములచేత నీకీర్తియు అతని యపకీర్తియు స్పష్టము అని భా.

సురలు కజ్జలము పెట్టి పఠించుట యబద్ధముగాన సంబంధాతిశయోక్తి; దానికి 'అపకీర్తి కజ్జల' మనుచో రూపకము అంగము. [రాయ - ఇట్లు దేశ్యములకు సంబుద్ధిదుర్లోపము కృష్ణరాయాదులకాలపుఁ గవనములలో ప్రచురము.]

సీ. సనకాది దివిజ మస్కరి ఫాల గోపి చం
దనపుండ్రవల్లిక ల్నాకి నాకి,
సెలసి హాహాహూహూ వాద్యుల దండియల తంత్రి
ద్రెవ్వ సింగిణులుగాఁ దివిచి తివిచి,

సప్తర్షికృతవియద్ఘర వాలుకాలింగ
సమితి ముచ్చెలకాళ్లఁ జమరి చమరి,
రంభాప్రధానాప్సరఃపృథూరోజకుం
భంబు లెచ్చటఁ గన్నఁ బట్టి పట్టి,

తే. తిరుగు హరిపురి సురతరు సురల మరగి
బహుళ హళహళి భృత కలబరిగనగర
సగర పురవర పరిబృఢ జవన యవన
పృతన భవ దసి ననిఁ దెగి కృష్ణరాయ. 41

కృష్ణరాయ, అనిన్ = యుద్ధములో, భవత్ అసిన్ = నీకత్తిచేత, బహు...తన - బహుళ = అధికమయిన - హళహళి = సందడితో - భృత = నిండిన - కలబరిగనగర = కలబరిగపట్టణము యొక్కయు-సగరపురవర = సాగరు పట్టణముయొక్కయు - పరిబృఢ = సుల్తానుయొక్క (ప్రభుః పరిబృఢోఽధిపః' అమ.) - జవన = వడిగల - యవనపృతన = తురకదండు ('పృతనా వాహినీ చమూః' అమ.), తెగి = ఖండితమయి, హరిపురిన్ = ఇంద్రుని పట్టణమందు (అమరావతియందు - వీరస్వర్గమం దనుట), సురతరు సురలన్ = కల్పవృక్షపు సారాయులను, మరగి = రుచిగని;

1. సన...కల్ - సనక = సనకముని - ఆది = లోనగు - దివిజమస్కరి = వేల్పుయతుల ('భిక్షుః పరివ్రాట్ కర్మన్దీ పారాశర్యపి మస్కరీ' అమ.) - ఫాల=నొసళ్లయందలి - గోపిచందన పుండ్ర వల్లికల్ = తీఁగలవంటి గోపిచందనపు నిలువుబొట్లను, నాకినాకి = మాటిమాటికిని నాకి;

2. హాహా హూహూవుల దండియలన్ = హాహాఁడు హూహూవు అనెడి దేవగాయనుల యొక్క వీణలను ('హాహా హూహూ శ్చైవమాద్యాః గన్ధర్వా స్త్రి దివౌకసామ్.' అమ.), పెలసి = ఒడిసికొని, తంత్రి తెగ్వన్ = తంతువులు తెగునట్లుగా, సింగిణులు గాన్ = కొమ్ముపిండ్లు అగునట్లుగా, తిగిచి తిగిచి = మాటిమాటికిని లాగి;

8. సప్త.....తిన్ - సప్తర్షి = (కశ్యపాదులగు) యేడుగురు సత్యవచసులచేత (ఋషయః సత్యవచసః' అమ,—'కశ్యపోఽత్రి ర్భరద్వాజో విశ్వామిత్రశ్చ గౌతమః జమదగ్ని ర్వసిష్ఠ శ్చ సప్తైతే ఋషయః స్మృతాః') - కృత=చేయఁబడిన (లింగములకు విశేషణము) - వియద్ఘర= ఆకాశ గంగయందలి ('వియ ద్విష్ణుపదమ్', 'ప్రవాహోఽని ర్ఝరో ఝరః' అమ.) - వాలుకా లింగ సమితిన్ = ఇసుక లింగములయొక్క సమూహమును ('సికతాః స్యు ర్వాలుకా అపి' అమ.), ముచ్చెల కాళ్లన్ = పైజారు తొడ్గిన పాదములతో, చమరి చమరి=మాటిమాటికి త్రొక్కి;

4. రం...లు - రంభా=రంభయను నచ్చర - ప్రధాన=ముఖ్యురాలుగాఁ గల - అప్సరః= అచ్చరలయొక్క - పృథు = గొప్ప - ఉరోజకుంభంబులు = చనుగుండెలను, ఎచ్చటఁ గన్నన్ = కనఁబడిన చోటనెల్ల, పట్టిపట్టి = పిసికిపిసికి,-తిరుగున్ = సంచరించును - (కర్త పృతన).

ఓ కృష్ణరాయా, కలబరిగెయొక్కయు సాగరుపట్టణముయొక్కయు తురకరౌతుల రాణువ తురకలు నీకత్తిచేత అనిలో మడిసి, స్వర్గమును చేరి అచట తమ ; పూర్వవాసన : [illegible], కల్పవృక్షపు సురలం ద్రాగి సనకాది దివ్యయతుల [illegible]ంగములందలి గోపిచందన త్రిపుండ్రములను నాకి

వాడుచు, దేవగాయకులచేతి వీణలను ఒడిసి పుచ్చుకొని కొమ్మువిండ్లవలె గుండ్రముగా వగునట్లు గాను తంతులు తెగునట్లుగాను చెడ లాగుచును, ఆకాశగంగా సైకతములయందు సప్తరులు చేసి కొన్నయిసుకలింగములను పైజారుకాళ్లతో చెడఁ ద్రొక్కుచును, రంభాది సురాంగనల పెద్ద చనుఁగుండలు ఎక్కడ కనఁబడిన నక్కడ చెడఁ బిసుకుచును, తిరుగుచుందురు.—స్వభావోక్త్యతిశయోక్తులకు సంకరము.

మ. అలుక న్ఘోటక ధట్టికా ఖురపుటీ హాల్యన్ఖురాసాని పు
చ్ఛలు వోఁ దున్ని, చలచ్చమూ గజ మదాసార ప్లుతి న్కీర్తి పు
ష్కల సస్యం బిడి, యేకధాటి బళిరా కట్టించి తౌ దృష్టి కే
దులఖానోగ్ర కపాల మర్థప హరిద్భూ జాంగల శ్రేణికన్. 42

(కృష్ణరాయఁడా నీవు) అలుకన్ = కోపముతో, ఏకధాటిన్ = ఒకటే దాడిచేత, అర్థ.....కన్ - అర్థప=కుబేరుని - హరిత్=దిక్కునందలి - భూ=భూమియనెడి - జాంగల = మెట్టచేలయొక్క ('జాఙ్గలో జలనిర్ముక్త దేశే' విశ్వ.) - శ్రేణికన్ =వరుసయందు, ఘో...ల్యన్ - ఘోటక=గుఱ్ఱములయొక్క - ధట్టికా=సేనలయొక్క - ఖురపుటీ=గొరిజడొప్పలనెడు - హాల్యన్ = నాఁగేటిమొత్తముచేత ('లాఙ్గలం హలమ్', 'హల్యా హలానామ్.' అమ. - హలానాం సమూహో హాల్యా = హలముల మొత్తము హాల్య), ఖురాసాని పుచ్ఛలు = ఖురాసాన్ దేశపు పుచ్ఛకాయల వంటి వగు సశిరస్త్రమ్లేచ్ఛశిరస్సులను, పోన్ = పోడగునట్లు, దున్ని, చల.....తిన్-చలత్ = నడుచుచున్న-చమూ=సేనయందలి-గజ=ఏనుఁగులయొక్క-మద=దానజలముయొక్క - ఆసార = జడివానయొక్క - ప్లుతిన్ =తడుపుతో, కీర్తి.....బు - కీర్తి=యశస్సనెడి - పుష్కల=నిండయిన - సస్యంబు = పైరును, ఇడి = పెట్టి, ఏదులఖాన ఉగ్రకపాలము = బిజాపురపుసుల్తానయిన యేదులషాహు అను వానియొక్క భయంకరమైన పుఱ్ఱెను, దృష్టికిన్ = దృష్టిదోషపరిహారార్థమైన పెంటిబొమ్మగా, కట్టించితి (వి), బౌన్ బళిరా=బౌరా బళి=ఆశ్చర్యముగా నున్నదిసుమా.

కృష్ణరాయనిమీఁదికి బీజాపురపుసుల్తాను ఏదులషా అనువాఁడును గోలకొండ నిజాము సాహును అహమదునగరసుల్తానును కలసివచ్చి యతనిచే కృష్ణకడ నిహతులైరి. ఆవృత్తాంతము ఇట ననుసంధింపఁబడియున్నది.

కృష్ణరాయఁడా నీప్రతాపము నేమని పొగడుదును! నీవు ఒక్కదాడిలో తురకల శిరములను పుచ్చతోఁటలనుం బోలె - గుఱ్ఱముల గొరిజలతో నాఁగేళ్లతోనుం బోలె - దున్ని వైచి యేనుఁగు దండుల దానధారలచేత వర్షముచేతనుం బోలె-ఉత్తరదిగ్భాగములను మెట్టచేలనుంబోలె- తడిపి, ఆవదనలో కీర్తిని పైరునుంబోలె-నాటి, అచట ఏదులషాయొక్క తలకాయను దృష్టిపిడతం బోలె - నిలిపితివి. రూపకాలంకారము.

'ఖురాసానులనెడు మ్లేచ్ఛుల' ననువ్యాఖ్య సంగతము కాదు, ఖురాసాని దేశము కాబూలునకు పూర్వోత్తరమున నున్నది. కనుక ఖురాసాని పుచ్ఛలన్నచో ఆదేశపు భటులు ఏదిలఖానుని సేనలో నుండి రని తలంపనగును. మఱియు * కృష్ణరాయని దాడి దక్కనును దాఁటలే దని తదీయ

---

* ఇటీవలి శోధనచే రాయఁడు ఆర్యావర్తమును జయించినట్లే - చూ. నందితిమ్మన గయకార్జునము, నేలటూరి వెంకటరమణయ్యగారి వ్యాసము భారతి, అక్టోబరు, 1959.
ఈ తిమ్మనయే 'ఏకచ్ఛత్రిత సర్వభూతలుఁడు' అన్నవాఁడు.

చరిత్రకారులు వ్రాసినను, అందులకు "బంగాళాంగ కళింగభూప సుభటాభ్రశ్రేణి ఝంఝానిలా" అనుమనుచరిత్రగత రాయ విశేషణము భంజకము. 'అర్థపహారి ద్భ్యాజాంగళ' మన్నందులకు 'కురుజాంగలములు' అను భారతవ్యవహారముం బరికింపుఁడు.

చ. సుమతిఁ బునఃపునా రచిత షోడశదాన పరంపరా వసం
తములఁ ననంత విత్తము ననంత ననంత మహాగ్రహార బృం
దమును నొసంగు నిన్నొరసి తారెన రాక కదా నిలింప భూ
జములు వహించు దుర్యశము షట్పద కోకిల కైతవంబునన్. 43

పునః...లన్ - పునః పునః=మాటిమాటికి - రచిత=కావింపఁబడిన - షోడశ=పదునాఱు - దాన=ఈవులయొక్క-పరంపరా=వరుసయనెడి - వసంతములన్ = ఆమనులయందు, అనంత = కడ లేని-విత్తమున్=ధనమును, అనంతన్=కడలేని (అమహత్త్వ్రిలింగ విశేషణముగాన పాక్షికస్త్రీత్వము.) - అనంతన్ = భూమిని ('భూ ర్భూమి రచలానన్తా' అమ.), మ...నున్ - మహత్ = గొప్ప-అగ్రహార=నల్లిండ్లయొక్క (బ్రాహ్మణగ్రామములయొక్క. 'అగ్రం బ్రాహ్మణ భోజనం, తదర్థం హ్రియన్తే రాజధనాత్ పృథక్క్రియన్తే తే క్షేత్రాదయః'-నీలకణ్ఠః; 'గ్రామభేదశ్చ'-తారానాథ తర్కవాచస్పతిః.) - బృందమునున్=సమూహమును, సుమతిన్=ప్రీతితో, ఒసంగు (=ఇచ్చెడు) నిన్ను, ఒరసి = ద్వేషించి, తారు = తాము (అనఁగా కల్పవృక్షములు), ఎన=సాటి-రాక కదా = రానిహేతువుచేతఁ జుమా, నిలింప భూజములు = దేవ తరువులు (=కల్పవృక్షములు), షట్పద కోకిలకైతవంబునన్ =తుమ్మెదలు కోయిలలు అనెడి మిషచేత, దుర్యశమున్=అపకీర్తిని, వహించున్ = తాల్చియున్నవి.

ఓకృష్ణరాయఁడా, మాటిమాటికి నీవు రచించెడి షోడశ మహాదానము లనెడి వసంతర్తువుల యందు అనంత మయిన ధనమును భూమిని అనంతమయిన గొప్ప యగ్రహార సమూహమును ప్రీతితో ఇచ్చువాఁడ వయిన నీతో దానమందు స్పర్ధవహించి సాటిరాలేకకదా కల్పవృక్షములు తమ యపకీర్తిని తుమ్మెదలు కోయిలలు అను మిషచేతఁ దాల్చియున్నవి.—అపకీర్తి నలుపనియు, తుమ్మెదలును కోకిలలును వసంతర్తువునందు వృక్షములందు మెండుకొను ననియు ననుసంధించుకొన వలయును.

ద్వితీయపాదమున బిందుయతి, అందులకు 'అనంత' యనునది నఞ్సమాస మగుటచే పాక్షికముగా నంగీకృత మయిన వ్యంజన యతియైనది.

'పనిఁ బూని నిలుచుఁ దమతమ యనునాసికములకు బిందుయతు లన వెనుకన్
గనుపట్టు వాల్గు లిఘులును బెను సున్నలు తమకు డాసి పిఱుఁద గదియుచోన్.' అప్ప.

* 'షోడశదాన పరంపరా వసంతములన్' - రూపకము; కడమ హేతూత్ప్రేక్ష సాపహ్నవ; 'ఎనరామి' ప్రతీప విశేషము.

తే. ప్రబల రాజాధిరాజ వీరప్రతాప రాజపరమేశ్వ రార్థదుర్గానటేశ
సాహితీసమరాంగణసార్వభౌమ కృష్ణరాయేంద్ర కృతి వినిర్మింపు' మనిరి. 44

---

* షోడశదానములు — గో, భూ, తిల, హిరణ్య, రత్న, విద్యా, కన్యా, దాసీ, శయ్యా, గృహ, అగ్రహార, రథ, గజ, అశ్వ, ఛాగ, మహిషీ, దానములు. శ. ర.

ప్రబ...లేశ - ప్రబలరాజాధిరాజ=ప్రబలు లయినరాజులకు పై రాజవును - వీరప్రతాప - వీర = శ్రేష్ఠమయిన (సర్వాతిశాయియైన) ప్రతాప= తేజము కలవాఁడవును - రాజపరమేశ్వర = రాజులకు పరమశివుఁడవును - అర్ధ......శ - అర్ధ=పురుషార్థము లనెడి - దుర్గా=పార్వతికి - నలేశ=శివుఁడవును - పా......మం - † పాహిశీ=పైదుష్యమందును - సమరాంగణ=యుద్ధక్షేత్రమందును - సార్వభౌమ = చక్రవర్తివియు - నయిన ('చక్రవర్తీ సార్వభౌమః' అమ.) - కృష్ణరాయేంద్ర=కృష్ణరాయప్రభుఁడా, కృతి=ప్రబంధమును, విని ర్మింపుము=రచింపుము, అనిరి [కర్త (౧౮) వచనములో 'విద్వజ్జనంబులకు' పరామృశించుచున్న 'వారు' అనునది - ఆ విద్వాంసులి ట్లని రని భా.].

'ప్రబల...భౌమ' - ఇదంతయు నాల్గు బిరుదాంకముల సమాసము - 'ప్రబలరాజాధిరాజులైన వీరప్రతాపులైన రాజపరమేశ్వరు లనెడి అర్ధ దుర్గా=అర్ధశరీరమైన పార్వతికి - నలేశ= రుద్రునివంటివాఁడా.' అని శ్రీనివాస వ్యాఖ్య.

వ. అంతఁ బ్రహృష్టాంత రంగుండ నై. 45

అంతన్ = వా రట్లు హెచ్చరింపఁగా ('అనివిన్నవించినన్' అని పూర్వముద్రణపాఠము - వివిధ వేదాగమవిదు లగు విద్వజ్జనులు తనకు 'విన్నవించి' రని కృష్ణరాయఁడు చెప్పుకొనుట నిజావినీతి స్ఫోరకమైయున్నది. కావున 'అంతన్' అని మార్పు చేసికొనఁబడినది), ప్ర......డన్ - ప్రహృష్ట = సంతోషపడిన - అంతరంగుండన్ = హృదయము కలవాఁడను;

—* షష్ఠ్యంతములు *—

క. అంభోధి కన్యకా కుచ । కుంభోంభిత ఘుసృణమసృణ గురువక్షునకున్
జంభారి ముఖాధ్యక్షున । కంభోజాక్షునకు సామి హర్యక్షునకున్. 46

అం......నకున్ - అంభోధి = సముద్రముయొక్క - కన్యకా = కూఁతు రయిన లక్ష్మి యొక్క - కుచకుంభ = చనుగిండులయందు - ఉంభిత = నింపఁబడిన (నిండుగా పూయఁబడిన - 'ఉమ్భ పూరణే' ధా. పా.) - ఘుసృణ=కుంకుమముచేత - మసృణ=నిగ్గుగల ('మసృణం కర్కశేతరే' నానా.) - గురు=విశాలమయిన ('గురుస్త్రీలిఙ్గ్యాం మహతి దుర్జరా లఘునోరపి' మేది.) - వక్షునకున్ = టొమ్ముకలవానికి, జం...కున్ - జంభారి = ఇంద్రుఁడు ('జమ్భభేదీ హరిహయః స్వారా ణ్ణముచిసూదనః' అమ.)-ముఖ=ప్రధానుఁడుగాఁ గలవారికి (ఇంద్రాదులకు అనుట - అధ్యక్షునకున్ = దొర యగువానికి, అంభోజ అక్షునకున్ = కమలములవంటి కన్నులు గలవానికి ('దైత్యారిః పుణ్డరీకాక్షో గోవిన్దో గరుడధ్వజః' అమ.), సామిహర్యక్షునకున్=సగమునింగమైన వానికి (నరసింహావతారుని కని భా. - 'సామి త్వర్ధే జుగుప్సితే,' 'సింహో మృగేన్ద్రః పఞ్చాస్యో హర్యక్షః కేసరీ హరిః' అమ.) - అంత్యానుప్రాసము; వృత్త్యనుప్రా.

క. మర్దితకాళియఫణికిఁ గ । పర్దభృ దజ బింబితాచ్ఛపదనఖఘృణికిన్
దోర్దండశార్ఙ్గకిణి కఘ । కర్దమదినమణికి దనుజకరివరసృణికిన్. 47

---

† పట్టాభిషేకము నాటికే 'సమరచణ్డుఁడు' 'కావ్యనాటకాలంకారమర్మజ్ఞుఁడు' చూ. శిలశాలలో పట్టాభిషేకశాసనము.

మ...కిన్ - మర్దిత=మర్దింపఁబడిన ('మృద క్షోదే' ధా. పా. నుగ్గునేయుట) - కాళియ= (యమునయందలి మడుగులోని) కాళియుఁ డనెడి - ఫణికిన్ = పాము కలవానికి, కప...కిన్ - కపర్దభృత్ = శివుఁడు (కపర్దమును అనఁగా జటాజూటమును ధరించినవాఁడు - 'కపర్దోఽస్య జటాజూటః.' అమ.) - అజ = బ్రహ్మ ('అజా విష్ణు హర చ్ఛాగాః' అమ.) - (అనువారిచేత) - బింబిత=సంజాత ప్రతిబింబ మయిన (వారు ప్రతిబింబించి రనుట - 'బిమ్బం తు ప్రతిబిమ్బే స్యాన్మణ్డలే బిమ్బికాఫలే' హేమ.) - అచ్ఛ= అమల మయిన ('ప్రసన్నోఽచ్ఛః' అమ.) - పదనఖఘృణికిన్ =పాదములయొక్క గోళ్లయొక్క కాంతులు గలవానికి ('అగ్న్యర్చిషోర్ఘృణిః' నానా. - బ్రహ్మయు శివుఁడును వేంకటాచలపతిపాదములకు నమస్కరింతు రనుట. ఈయర్థమునే మనోహర మయిన ప్రకారాంతరమునం జెప్పినందున పర్యాయోక్తాలంకారము.), దో......కిన్ - దోర్దండ= కఱ్ఱవంటి ('దణ్డోఽస్త్రీ లగుడేఽపి స్యాత్' అమ.) బాహువు నందలి ('భుజ బాహూ ప్రవేష్టో దోః' అమ.) - శార్ఙ్గ = శార్ఙ్గ మనెడి ధనుస్సుయొక్క ('చాపః శార్ఙ్గం మురారేస్తు' అమ. విష్ణుదేవునివింటికి శార్ఙ్గ మని పేరు.) - కిణికిన్ =(నారి దెబ్బల) గాయపుఁగాయలు గలవానికి ('కిణో మాంసగ్రన్థిః వ్రణజం చిహ్నంచ' రామాశ్రమి), అ...కిన్ - అఘ = పాపమనెడి ('అంహో దుఃఖ వ్యసనే ష్వఘమ్' అమ.) - కర్దమ = బురదకు ('పఙ్కోఽస్త్రీ శాద కర్దమౌ' అమ.) - దినమణికిన్ = సూర్యుఁడయినవానికి ('ప్రద్యోతనో దినమణిః ఖద్యోతో లోకబాన్ధవః' అమ. - సూర్యుఁడు బురదను పోఁగొట్టునట్లు శ్రీహరి పాపమును హరించు నని భా. - రూపకము.), ద...కిన్ - దనుజ = అసుర లనెడి ('అసురా దైత్య దైతేయ దనుజేన్ద్రారి దానవాః' అమ.) - కరివర=మేటియేనుఁగులకు - సృణికిన్ =అంకుశమయినవానికి ('అఙ్కుశోఽస్త్రీ సృణిః స్త్రియామ్.' అమ. అంకుశము ఏప్రకారము ఏనుఁగులను దండించునో ఆప్రకారము అసురులను దండించువాఁడని భా. రూపకము; అంత్యానుప్రాసము స్పష్టము.

క. గుహాపుష్కరిణీతటఘన । గహనగుహాఖేటవంచకపులిందునకున్
ద్రుహిణాండతుందున కయా । వహదీర్ఘాపాంగదృక్కృపాస్యందునకున్. 48

గుహ...నకున్ - గుహ=కుమారస్వామియొక్క ('పార్వతీనన్దనః స్కన్దః సేనానీ రగ్నిభూర్గుహః' అమ.) పుష్కరిణీ=కోనేటియొక్క ('పుష్కరిణ్యాంతు ఖాతంస్యాత్' అమ.) - తట= గట్టునందలి ('కూలం రోధ శ్చ తీరంచ ప్రతీరంచ తటం త్రిషు.' అమ.) - ఘన = దట్టమయిన ('ఘనం నిరన్తరం సాన్ద్రమ్' అమ.) - గహన=అడవియందును ('గహనం కాననం వనమ్' అమ.) - గుహా=గవులయందును - ఆఖేట = వేటలాడుటయందు - వంచక పులిందునకున్ = మాయ బోయ యయినవానికి, ద్రుహిణ అండ తుందునకున్ = బ్రహ్మాండములు బొజ్జలోఁ గలవానికి ('ధాతాబ్జయోని ర్ద్రుహిణః,' - పిచణ్డకుక్షీ జఠరోదరతున్దమ్' అమ.), అ...నకున్ - అయ = శుభములను ('అయః శుభావహో విధిః' అమ.) - ఆవహ = సమకూర్చెడు - దీర్ఘ = [illegible] - అపాంగ = కడకంటి - దృక్ = చూపుయొక్క - కృపా = కనికరముయొక్క - స్యందునకున్ = ఓడిక గల వానికి ('కరుణాకర స్యందునకున్', అనిపూర్వముద్రణపాఠము. దయావాచకము 'కరుణా' అని స్త్రీలింగము, [illegible] 'కరుణ' అని పుల్లింగము, అని [illegible] - 'కరుణో రసవృక్షభేదయోః । కరుణా తు కృపాయాం స్యాత్' హేమ. [illegible]

శ్రీరస్తు

ఆముక్తమాల్యద

ద్వితీయాశ్వాసము

క. శ్రీనయనకువలయుగళీనూనజ్యోత్స్నాయితస్మితోజ్జ్వలముఖ దై
త్యానీతసురశ్రీ పునరానయనక్రమణ వేంకటాచలరమణా. 1

శ్రీ...ఖ - శ్రీ = లక్ష్మీదేవియొక్క - నయనకువల = కలువలవంటి నేత్రములయొక్క - ('కువలం చోత్పలే ముక్తాఫలేఽపి బదరీఫలే' మేది.) - యుగల=ద్వయమునకు - అనూన=కొఱవడని - జ్యోత్స్నాయిత=వెన్నెలవలె నాచరించుచున్న - స్మిత=మందహాసముచేత -ఉజ్జ్వల= వెలుంగుచున్న - ముఖ=వదనముకలవాఁడా, దై...ణ - దైత్య=దానవునిచేత (బలిచేతననుట)- ఆనీత = అపహరింపఁబడిన - సుర = దేవతలయొక్క - శ్రీ = సిరియొక్క (సిరిని) - పునః = మరల - ఆనయన = తెచ్చునదైన - క్రమణ = అడుగు కలవాఁడా ('క్రము పాద విక్షేపే' ధా. పా. - వామనావతారవృత్తాంతము ననుసంధించుకొనవలయును - పాదముతో తెచ్చినవాఁడా అని స్వారస్యము),

వ. అవధరింపు మాసమయంబునఁ బాండ్యమండలంబున. 2

అవధరింపు = చిత్తగింపుము, ఆసమయంబునన్ = (విష్ణుచిత్తుఁడు ఆవిధమున అతిథిపూజలు సల్పుచు సుఖంబున్న) యాకాలమందు, పాండ్యమండలంబునన్ = పాండ్యదేశమందు

('స్యాన్మణ్డలం ద్వాదశరాజకే చ దేశే చ బిమ్బే చ కదమ్బకే చ
శ్వప్రభేదేఽప్యుపసూర్యకే చ భుజఙ్గభేదే శుని మణ్డలః స్యాత్.' విశ్వ.).

సీ. ఏవీట సతులపాలిండ్లపై గంబూర
నవహారములచిప్పకవ్వుచు మూన్చు,
మలయజం బేవీటఁ దోలుఁజెక్క డులిచి మే
డల కిడ్డమిగులు భూములకు డిగ్గుఁ,
గలఁచు నేవీటిసింహళగజంబులగాలి
చైత్రవేళ సుదగ్ధిశాగజంబుఁ,
దాల్తు రేవీటి ప్రాక్తనభూపనిర్మాల్య
మరకతంబులు పెఱధరణిపతులు,

తే. కపివర నియుక్త గిరిసపృ గ్ఘననిలయ
గాత్రగాహితకవకముక్తాకవాట

గోపురావేదితోచ్చతాళోత్థవప్ర
దనరు దక్షిణమధుర సాంద్రద్రుమధుర. 3

1. ఏ...ర - ఏవీటన్ = ఏమధురాపట్టణమందు, సతులు = వెలఁదులయొక్క ('సతీ సాధ్వీ పతివ్రతా' అమ. - ఇట లక్ష్యార్థము) - పాలిండ్లపైన్ = స్తనములమీఁద, గంబూర = కర్పూరము (గంబూరము - గంబురా - గంబురము - అని రూ.), న...చున్ - నవ = నూతనమైన (ముక్తాకరమైన తామ్రపర్ణీనదిసమీపమునఁ గనుక ముత్తెపుఁ జిప్పలనుండి ముత్తెములను తీసి అప్పుడే గ్రుచ్చుకొన్నట్టి యనుట) - హారముల = ముత్తెపుఁ బేరులయొక్క - చిప్పకవుచున్ = ముత్తెపుఁ జిప్పలయొక్క వీచువాసనను (ఇంకను ముత్తెములనుండితొలఁగనట్టిదానిని), పొస్పున్ = పోఁగొట్టును.—ఆదేశమునంటిన తూర్పుసంద్రములోను ఆదేశమున బాఱు తామ్రపర్ణిలోను ముత్తెములు పుట్టును. కావున ఇతరులకు దుర్లభములయినముత్తెములు వీరికి అత్యంత సులభములు - వీరిభాగ్యము అంతగొప్పది అని భా. కాచువదలకముందే ధరించుట అటనే పుట్టుటచేతను అపూర్వగుణవిశేషముచేతను - సంబంధాతిశయోక్తి.

2. ఏవీటన్ - మలయజంబు = చందనము ('గంధసారో మలయజో భద్రశ్రీ శ్చందనోఽస్త్రియామ్.' అమ.), తొలుఁదెక్క = మొదటి చెక్కను, దులిచి = తివిచి, మేడలకున్ - ఇద్దములు = మేడలం గట్టుటకు వినియోగింపఁగా శేషించినభాగము—(అచట మేడలన్నియు గంధపుఁగొయ్యలతోఁ గట్టిన వనుట-గంధపు మ్రాఁకుల యడవులుగల మలయపర్వతము ఆదేశములోనిది గావున అట్లు జరుగును.) భూములకున్ = ఇతరదేశములకు, డిగ్గున్ = వచ్చును;- సంబంధాతిశయోక్తి.

3. ఏ...లి - ఏపట్టణమందలి - సింహళ గజంబుల = సింహళద్వీపమునుండి తేఁబడిన యేనుఁగుల (మదముయొక్క వాసనతోఁ గూడుకొన్నట్టి) గాలి, చైత్రవేళన్ = చైత్రసమయమందు (వసంతారంభమందు అనుట) ఉదగ్దిశాగజంబున్ = అంగన యను పేరి యుత్తర దిగ్గజమును, కలఁచున్ = క్షోభపెట్టును:- ఏనుఁగులు తమకన్న బలిష్ఠమైన యేనుఁగుయొక్క మద వాసన సోఁకినచో కలంగి పలాయితములగును -

'సప్తచ్ఛద క్షీరకటుప్రవాహ మసహ్య మాఘ్రాయ మదం తదీయమ్
విలఙ్ఘితాధోరణతీవ్రయత్నాః సేనాగజేన్ద్రా విముఖా బభూవుః.' రఘు. 5-48.

చైత్రమాసమందు గాలి దక్షిణమునుండి ఉత్తరమునకు వీవ నారంభించును; అంతకుముందు ఉత్తరమునుండి దక్షిణమునకు వీచుచుండును. చైత్రమారుతము సింహళగజముల మదవాసనతో ఉత్తరమునకు వీవఁగా ఆవాసనకు ఆయుత్తర దిగ్గజము భయపడును. వసంతమందెల్ల దక్షిణపు గాలియే వీచుచున్నను అందులో పూర్వభాగమైన చైత్రముం జెప్పుట ఆరంభములో కలఁక ఎక్కువ గావునను, అనంతరము అలవాటై పోవునుగావునను; ఇచటి గజములు దిగ్గజముల కన్న బలిష్ఠములని భా.

'సింహళగజంబులు' - సింహళదేశమందు ఏనుఁగులయుత్పత్తి ప్రసిద్ధము; ఆగజముల గాలి యావీటినుండి వీచునదనుటచేత ఆదేశము ఈదేశపురాజు క్రింద నున్న దనియు అంతలియుత్తమ గజములు తనవి వాహనాలయందే యున్నవనియు భా.—కలఁచుట అశాస్త్రముగాన సంబంధాతిశయోక్త్యలంకారము. సింహళగజములుగాన సింహళాధిపునిగజము లనుటచే అనుకున్నము.

4. ఏ...ఱు - ఏరిటి - ప్రాక్తనభూపతులెొంటిరాజులయొక్క - నిశ్శ్యాస=ధృతశ్వక్త్రము అయిన - మరకతరంజులు = పచ్చలను, సెలు ధరణీపతులు = కడమరాజులు, శాఖల్లో...పచ్చ లను సింహాళమందు పుట్టును; అందును అచ్చటి తొంటిరాజులు ధరించి అంతకన్న మే లయినవి దొరకినప్పుడు పారవైచిన మనుపటి పచ్చలు మాత్రమే ఇతరరాజులకు దొరకు నమట; - సంబంధాతిశయోక్తి.

కపి...వప్ర - కపివర = సుగ్రీవుని చేత - నియుక్త = పనుపుపెట్టఁబడిన - గిరిసదృక్ = కొండలవంటి (కొండలంతలేసి) - గహననిలయ = కోఁతులయొక్క (గహన = అడవి - నిలయ = నివాసస్థానముగాఁ గలవి) - గాత్ర = దేహములచేత - గాహిత = ప్రవేశింపఁబడిన - కనకముక్తా కవాట = బంగారము తోడి ముత్యాల తలుపుగలదైన (మధురాపురమునకు కవాటము ముక్తామయమనుటకు 'ముక్తా కవాటం పాణ్డ్యానాం తత్ర ద్రక్ష్యథ వానరాః' అని వానరులం గూర్చిన సుగ్రీవోక్తి నరయునది) - గోపుర = పురద్వారముచేత ('పురద్వారంతు గోపురమ్' అమ.) - ఆవేదిత = తెలుపఁబడిన - ఉచ్ఛ్రితా = ఔన్నత్యముచేత - అక్షోభ్య = దుర్ధర్షమైన - వప్ర = ప్రాకారము (కోట) గలదియు ('వప్రః ప్రాకార రోధసోః' హేమ.), పాం...ర - సాంద్ర = దట్టమైన - ద్రుమ = వృక్షములయొక్క ('పలాశీ ద్రు ద్రుమాగమాః' అమ.) - ధుర = భారముకలదియు. ఏన - దక్షిణ మధుర (శూరసేన దేశమందు యమునయొడ్డున నున్న మధుర = ఉత్తరమధుర), తనరుచున్ = ఒప్పుచున్నది.

* 'మధుర' - రూ. మథురా. పీఠికచూ. మధుర మోక్షదాయకపురములలో నొకటి;—

'అయోధ్యా మథురా మాయా కాశీ కాఞ్చ్య వన్తికా
పురీ ద్వారవతీచైవ సప్తైతా మోక్షదాయికాః.'

ఒండె శూరసేనరాజధాని కానిది ధశారమధ్యనామకము ఉత్తరమున నొకటియుండి తదపేక్షచేత దీనిని దక్షిణమధుర యని ధశారమధ్యనామకముగానే కవి వ్యవహరించి వాఁడని యేని తలంపవలయును. కడపట అంత్యానుప్రాసము.

క. శమనరిపుత్రిపురభిదో । ద్యమవద్దోర్వర్జ్యవలయితస్వర్ణగిరి
భ్రమదంబై కాంచనవ । ప్రముదీప్రంబగుచు నప్పురంబున కొప్పున్. 4

అప్పురంబునకున్ = ఆ మధురానగరమునకు, కాంచన వప్రము = బంగారపుఁగోట, దీప్రంబగుచున్ = ప్రకాశమానమై, - శమ......బై - శమనరిపు = శివునియొక్క (శమన = యమునియొక్క - రిపు = శత్రువైన - శివుఁడు శమనరిపుఁడు) - త్రిపుర = అసురులవైన (బంగారుపురము, వెండిపురము, ఇనుపపురమును అయిన) మూఁడుపురములయొక్క - భిదా = భేదనమందు - ఉద్యమవత్ = ప్రయత్నవంతమయిన - దోః = బాహువుచేత - వర్జ్య = వి... (125).

* తమిళ 'సంగం' వాఙ్మయములో నేటి మధురకు ఉత్తరమధుర యని... మధుర సముద్రమున మునిఁగి పోఁగా పాండ్యులు కపాటపురమును నిర్మిం... మునిఁగిపోఁగా భగవంతుఁడు సర్పాకారమున చూపిన గీతపై ఈ మధుర... అందుచేత తిరువాలవాయి యనియు ఉత్తరమధుర యనియు పే... 7
ప్రాసినట్లు కానరాదు. అక్లే జావా ద్వీపమున నొక మధురకలదు. - కద్రావ అపత్యాని = కద్రువ యొచట శూరసేనరాజధాని దే హృదయమందుంచుకొని ...కొనంగన్ = ఆక్రమించుటకై, ఉరగ

వలయిత = మండలీ కృతమయిన (మిక్కిలి వంపఁబడిన) - స్వర్ణగిరి = బంగారుకొండ (మేరు పర్వతము) యొక్క - భ్రమ = భ్రాంతిని - దంబు = ఇచ్చునది, వి, ఒప్పార.

పురిచుట్టును బంగరుకోట యొట్లున్న దనఁగా—త్రిపురములపై దాహార్థము బాణమేయుటకై శివుఁడు మండలాకారముగా ఆకర్షించి దాహమైన పిమ్మట నిట పాఱవైచిన మేరుచాపము సుమా యిది అను భ్రమను కలిగించుచున్నది. ఈయర్థమునకు 'వర్య' కన్న 'త్యక్త' అనుట మేలు.- ఉత్ప్రేక్షాలంకారము. 'ద్యమవద్దోర్దండవలయిత,' 'ద్యమదోర్దండైకవలయిత,' 'ద్యమవద్దోర్వ్యక్రవలయిత' అని పా.

తే. సొరిదిఁ గనుపట్టు హేమరశ్మలు సెలంగఁ
బొడవుకతమున సూక్ష్మమై పొల్చుఁ జూడఁ
బట్టణము కోటకొమ్మలపంక్తి గగన
మండలశ్రీకి సంపంగిదండవోలె. 5

పట్టణము కోట కొమ్మల పంక్తి = ఆ యూరి కోట బురుజులవరుస, సొరిదిన్ = క్రమముగా, కను...లు - కనుపట్టు = అగపడెడి - హేమ = బంగారపు - రశ్మలు = కాంతులు ('రశ్మిః పుమాన్ దీధితౌ స్యా త్పక్ష్మప్రగ్రహయో రపి' మేది.) చెలంగన్ = ఒప్పుచుండఁగా, పొడవుకతమునన్ = ఔన్నత్య కారణముచేత, సూక్ష్మమై = చిన్నవస్తువుగా కనఁబడుచు, చూడన్ = చూచుటకు (దృష్టికి), గగనమండల శ్రీకిన్ = ఆకాశప్రదేశ లక్ష్మియొక్క, సంపెంగ పూవుల దండవోలెన్, పొల్చున్.

ఆపురి కోటకొమ్మలు సౌవర్ణములు, సంపెంగపువ్వులును బంగారువన్నె కలవి, దూరపు వస్తువులు చిన్నవిగా నగపడును. ఆబంగారపు కోటకొమ్మలు అత్యౌన్నత్యము (అతిదూరము) చేత (సంపెంగపువ్వులవన్నెతో) సంపెంగపువ్వులంతలేసిగాను దూరముచేతనే దగ్గఱదగ్గఱగా వరుసగాను అగపడుటచేత అవి ఆకాశలక్ష్మియొక్క సంపెంగ పూదండయో యనున ట్లొప్పును.— కోట అత్యున్నత మని భా.—ఉత్ప్రేక్షాలంకారము. 'సొరిదిఁ గనుపట్టుట' - గ్రుచ్చినట్లుండుటకు. 'సంపంగిదండవోలె' - సంపంగిదండ కచధార్యము, కావున ఆకాశమెంత యున్నతమో కోట అంతకన్న నున్నత మని భా.—'పట్టణముకోట' - మువర్ణకంబునకు పుంపులు 'కర్మధారయంబులయందు' మాత్రమే విహితము లయినను, 'కర్మధారయంబులందు' అను బహువచనంపు స్వారస్యముచే అన్యసమాసములందును గన్పట్టుచున్నవి; 'పరిపరివిధంపు జన్నంపుఁ బరికరంపు [illegible]ప్పు సంపద' మను. 'పా[illegible]ంపుఁ బుణ్యంపుఁ గంపుల' అను. కావున 'పట్టణపుఁగోట' అని [illegible]త్తరమునుగాఁ జెప్పవచ్చును.

గాలియే వీ[illegible] [illegible]శిఖరం దత్పురకామినీజనము లంభఃకేళిసల్పంగఁ ద
ఎక్కుడ గావునను [illegible]త్కోరుహ లిప్తసంకుమదకస్తూరీమిళచ్చందనా
బలిష్ఠము అవి భా. [illegible]బుల సౌరభంబులఁ జూమీా కుంభీనసావాస ని
'శింకాశగజంబులు'
గాలి యావీదినుండి [illegible] [illegible]ను భోగవతి నాఁ జన్నంజ్ఞ గల్గె న్నగర్. 6

[illegible] ఆపట్టణపు యువతీబృందములు, పరిఖన్ = అగడితయందు [illegible] [illegible]. శింకాశగజ[illegible]తే ఇతిపరిఖా. వర్గద్వితీయ మధ్యముగాని వర్గచతుర్థ

మధ్యమము గాదు), అంభః కేళిన్ = జలక్రీడను, సల్పంగన్ = కావించినందువలన, తత్...లన్ - తత్ = ఆయువతులయొక్క - గురు = గొప్పదైన - వక్షోరుహ = స్తనములయందు (వక్షః = ఱొమ్మున - రుహ = మొలచునట్టివి) - లిప్త = పూయఁబడిన - సంకుమద = జవ్వాజిలోను - కస్తూరీ = మృగనాభిలోను - మిళత్ = కూడుచున్న - చందన = మంచి గంధములయొక్కయు - అగురు = అగరుగంధము యొక్కయు - పంకంబుల = బురదలయొక్క (మైపూఁతలయొక్క) - సౌరభంబులన్ = పరిమళములచేతను, చుమీ, కుం...కిన్ - కుంభీనస = పాములయొక్క (చిన్నకుంభమువంటి ముక్కు కలది 'శలి హానో ద్విరసనో వ్యాళః కుమ్భీనసో హరిః' అమ.) - ఆవాస = నివాస = నివాసస్థానమైన పాతాళమందలి - నిర్జరకల్లోలినికిన్ = దేవనదికి, అందున్ = ఆపాతాళమందు, భోగవతి

('గృహం శయ్యా చ వస్త్రం చ తథాభరణ మేవ చ
స్త్రీ పుష్పం గన్ధ తామ్బూలే అష్టౌ భోగాః ప్రకీర్తితాః'

అనెడి యష్టభోగములలోనిదైన గంధము కలదిగావున) భోగము కలది ('నదీ నగర్యో ర్నాగానాం భోగవతీ' అమ.) - సంజ్ఞ = అనఁబొప్పు పేరు - తగన్ = ఉచితముగా, కల్గెన్.

మధురాపుర యువతులు అగడ్తలో జలక మాడఁగా జవ్వాజియు కస్తూరియు కలసిన చందనాగురువుల మైపూఁత వారికుచములం దలందికొన్నట్టిది, కరఁగి ఆనీటం గలయఁగా, ఆనీటిలో కలసియున్న పాతాళగంగకు అష్టభోగములలో నొకటియైన యాగంధముయొక్క సంపర్కము చేత భోగవతి యను నన్వర్థనామము కలిగినది.—పరిఖ అరసాతలగంభీర మని భా.—కావున అతిశయోక్తి ధ్వని; భోగవతీశబ్దమునకు యోగముచే నర్థాంతరకల్పన చేసినందున నిరుక్త్యలంకారము. 'యోగముచే నామములకు। బా గగు నన్వర్థకల్పి పరఁగు నిరుక్తిన్.' అలం.

'కామినీ' అనుట అకామినులగు వృద్ధాదులకు ఈ చెప్పిన మైపూఁతయుండదు గావున. కామినులు గావుననే 'కేళి' యు; 'నిర్జర కల్లోలిని'—దేవనదియే మూఁడు లోకములందును మూఁడు నామములం బరఁగుచున్నది.—

'దేవ స్యాత్మభువః కమణ్డలు జల ప్రోతాంసి మన్దాకినీ
గఙ్గా భోగవతీమయాని పునతే యావ త్త్రిలోకీ మిమామ్.' అనర్ఘ.

'చన్సంజ్ఞ = చనుసంజ్ఞ - 'అను కొను లోనగు ధాతుజవిశేషణముల యంత్యోకారమునకు హల్లుపరం బగునపుడు లోపంబు వైకల్పికంబు,' ప్రౌ. వ్యా. 'అగురు' - రూ. అగరు.

"చం. మరువకగంధిలంబులును మంద రవిద్యుతులుం దుపార ధూ
సరములు సర్వవాంఛిత వసంతికముల్ సముదగ్ర సార భా
గరు పరిలిప్త భోగియువకంతతలంబులునై తలిర్చె వా
సరములు దంతసీత్కృతి వశంవదముల్ తుహినాగమంబునన్." రామాభ్యు. 5 (125).

తే. కాద్రవేయులు భూమియుఁ గైకొనంగ
నురగలోకంబు వెడలి తత్పరిఖనీట
నెగసి తోడనె క్రుంకుదు ర్నిలువ లేక
తత్తటాబద్ధగారుత్మతముల కులికి. 7

కాద్రవేయులు = నాగులు ('నాగాః కాద్రవేయాః' అమ. - కద్ర్వా అపత్యాని = కద్రువ యొక్క సంతతి(, భూమియున్ = భూలోకమునుగూడ, కైకొనంగన్ = ఆక్రమించుటకై, ఉరగ

లోకముల్ = నాగ ('ఉరగః పన్నగో భోగీ' అమ.) లోకమునుండి (పాతాళ లోకమునుండి) తత్...వేల్ - వెడలి=కదలి, తత్ = ఆపరిఖయొక్క - తట = దరులయందు - ఆబద్ధ=అంతటను, (మెట్లుగా) కట్టఁబడినట్టి - గారుత్మతములన్ = గరుడపచ్చలను, ఉలికి = భయపడి నిలువలేక, తోడతోడ = వెంటనే, క్రుంకుదుర్ = క్రుంకుదురు = మునుఁగుదురు.

నాగులు భూలోకమునుగూడ ఆక్రమించుటకై పాతాళలోకమునుండి అగడ్తనీటి దారిని పైకి వచ్చి దానిదరులను మెట్లుగా కట్టఁబడియుండు గారుత్మతములం గాంచి భయపడి మఱి యట నిలువలేక వెంటనే మునుఁగుదురు.

'యాన్' - పాతాళమునే గాక యనియర్థము. గరుడపచ్చలు సర్పవిషమును హరించుటయు వానికి సర్పములు భయపడుటయు ప్రసిద్ధము.—

'యస్మిన్మరదాలి వివరం భూమిః ఫూత్కార మాత్ర భీతేవ
ఆశీవిషః సదైవా ద్దౌమ్బకరణ్డే స్థితం సహతే.' సు. భా.

దౌమ్బ కరణ్డే = గారుత్మత కరణ్డే, అని తట్టీక. 'నెగయు' - రూ. ఎగయు - 'బంధవంబు లెల్లఁ బాయుడు భీముండు। నీరిలోననుండి నెగయుదెంచె.' - భార. ఆది ౫(౧౨౩). అప్ప. - అతిశయోక్తి.

తే. తరుణశైవాలజలజపత్త్రములు వొదువ
మరకతచ్ఛాయఁ బోల్పఁ దత్పరిఖజలము
కోట బంగారు సేయుటకొఱకు మున్ను
బ్రహ్మ పిడిచినమందాకు పస రనంగ. (8)

తత్ పరిఖజలము=ఆయగడితనీరు, తరు...లు - తరుణ=లేఁతవైన - శైవాల=నాచులును ('జలనీలీతు శేవాలం శైవలః' అమ) - జలజపత్త్రములు = తామరాకులును, పొదువన్ = కప్పుకొనఁగా, కోటన్ = ప్రాకారమును, బంగారు సేయుటకొఱకు (పా. బంగారుగాఁ జేయుకొఱకు), మున్ను = పూర్వము, బ్రహ్మ పిడిచిన మందాకు పస రనంగన్, మరకతచ్ఛాయన్ = పచ్చలకాంతితో, పోల్చున్. లేఁతనాచును తామరాకులును కప్పుకొనియుండుటచేత ఆయగడ్త నీరు గరుడపచ్చలవన్నె గలిగి ఎట్లుండు ననఁగా, అకోటను బంగారుకోటఁగాఁ జేయుటకై బ్రహ్మ పూర్వము పిడిచిన మందాకుపసరో యనునట్లు ప్రకాశించుచుండును.—ఉత్ప్రేక్షాలంకారము; 'మరకత చ్ఛాయన్ బోల్చున్' అనుట పదార్థవృత్తి నిదర్శన. శైవాల జలజినీ పత్త్ర చ్ఛాయ జలమునకుఁ గలుగుట తద్గుణాలంకారము.

'జలజపత్త్రములు'—'బిసినీచ్ఛదములు' - అని పా. కల్పించుకొనవచ్చును. - 'వా పుంసి పద్మం నళినమ్...పుష్కరా మ్భోరుహాణిచ' అమ. 'పద్మశబ్దము మొదలు 16 తామర పువ్వుల పేరులు' అని లింగా. 'నళిన్యాంతు బిసినీపద్మినీముఖాః' అమ. 'నళినీశబ్దము మొదలు 8 పద్మములు గలదేశమునకుఁగాని పద్మసమూహమునకుఁగాని తామరతీఁగకుఁగాని పేరులు. ముఖ మన్నందున అబ్జినీ కమలినీ సరోజిన్యాది శబ్దములు గ్రహింపఁబడుచున్నవి.' లింగా.—ఇందువలన తామర రేకులను జలజపత్త్రము అనియు, తామరాకులను జలజినీపత్త్రము అనియు వ్యవహరించుట న్యాయ్యము. పత్త్రశబ్దము రేకులకును వాచక మగుట సహస్రపత్త్ర శతపత్త్ర శబ్దములవలన స్పష్టము. అట్లే బహుళ ప్రయోగములు గానంబడెడిని.

'... [illegible] ... దీర్ఘ ...
... [illegible] ... రపాఙ్గై । రఙ్గ ... ప్రకాశా యువానః.' భోజప్ర.

మ. 'అతఁ డావాతపరంపరాపరిమళవ్యాపారలీలన్ జనా
న్వితమిచ్చోటని చేరఁబోయి కనియెన్ విద్యుల్లతావిగ్రహన్
శతపత్త్రేక్షణఁ జంచరీకచికురన్ జంద్రాస్యఁ జక్రస్తనిన్
నతనాభిన్నవలా నొకానొక మరున్నారీశిరోరత్నమున్'. మను.

'స్థిత మురసి విశాలం పద్మినీపత్త్ర మేతత్
కథయతి నతథాన్త ర్మన్మథోత్థా మవస్థామ్
అతిశయ పరితాపగ్లాపితాభ్యాం యథాఽస్యాః
స్తనయుగపరిణాహం మణ్డలాభ్యాం బ్రవీతి.' రత్నా.

'ఆ నీరమె ముక్తమట్లు నళినీదళసంస్థితమై తనర్చు-' తె. భ. హ.

'నళినీదళగతజల మతి తరళం । తద్వజ్జీవిత మతిశయచపలమ్.'

'ఉత్సృజ్యకుసుమశయనం । నళినీదళకల్పిత స్తనావరణమ్
కథమాతపే గమిష్యసి । పరిబాధా పేశలై రఙ్గైః.' శాకుంత.

'క్లాన్తో మన్మథలేఖ ఏష నళినీ । పత్త్రే నఖై రర్పితః' శాకుంత.

'యత్స్నేహా దనరాళనాళ నళినీ । పత్త్రా తపత్త్రం ధృతమ్'. ఉ. రా. చ.

అయినను ప్రకృతపద్యగత ప్రయోగము శిష్టసమ్మతముగాను ప్రకరణముచే సుగమముగాను ఉన్నది కావున ఆక్షేపణీయముగా కున్నది - ఎట్లన -

'సౌవర్ణే రాజతే పాత్రే తామ్రే పద్మ పలాశయోః
భోజనే భోజనే చైవ త్రిరాత్రఫల మశ్నుతే.' పైఠీనసిస్మృతి.

'య ఇచ్ఛే దూర్ధ్వగామిత్వం పరం స్థానం చ శాశ్వతం ।
పద్మపత్త్రేతు భోక్తవ్యం మాస మేకం నిరన్తరమ్.'—స్మృతిచంద్రికలో పురాణవచనము.

'నైవేద్య పాత్రం వక్ష్యామి కేశవాయ మహాత్మనే
హైరణ్యం రాజతం కాంస్యం తామ్రం మృణ్మయ మేవ వా
పాలాశం పద్మపత్త్రం వా పాత్రం విష్ణో రతిప్రియమ్.' పద్మపురాణము.

'మరకతచ్ఛాయ', 'పసుర'—'కమలినీ హారితై స్సరోభిః' శాకుంతలము.

చ. అడుగున నుండియు న్బదిలమై చద లంటెడుకోట నొప్పు ప్రో
ల్చెడనికడంక దంచనపుఁ జేతుల గంగను గాసెఁ దూఱఁగా
నడుమన యున్కిఁ జేసి యల నాకపురిన్ సరికై పెనంగి లా
వెడలఁగఁ బట్టిప్రేయుటకు నెత్తె నన న్గను మల్లుపోరిలోన్. 9

అడుగున నుండియున్ = పునాది మొదలుకొని, పదిలమై = దృఢమై, చదలు అంటెడు కోటన్ = ఆకాశమును ఒరయు ప్రాకారముకలదై, ఒప్పు ప్రోలు = శోభిల్లుచున్న యాపట్టణము, దంచనపుఁ జేతులు = కోటమీఁది పెద్దపిరంగు లనెడు చేతులు, గంగన్ గాసెన్ = మిన్నేఱనెడి కట్టి

లోకము, తూలఁగ=చొరఁగా, (ఎట్లున్నదనఁగా), (అప్రోలు), సరికి=తనతో పోటి నటించినందులకై, అనాకపురిఁ = అస్వర్గపట్టణమును (అమరావతిని), వెడని కడంకన్ = అప్రతిహతమైన పూనికతో, మల్లు పోరిలోన్ = జెట్టి యుద్ధమందు, అడుగుననుండియున్ = అడుగిడి నిలిచిన విధము మొదలుకొని, పదిలమై = తన్ను కాచికొనుచు, చదలు అంటెడుకోటన్ = కోట వంటి మహోన్నత కాయములో (ఒప్పుచు), నడుమన్ అ=(తన) దంచనపుఁ జేతుల మధ్య ప్రదేశములోనే, ఉక్కిఁ జేసి = (అనాకపురి) ఉండుటంబట్టి (తనబాహువులకు అనాకపురిపట్టుబడినందున) - గంగ అను కాసె నాకపురీ దేహవలగ్నమందు ఉన్నందున అనియు, పెనఁగి = పెనఁచికొని, లావు ఎడలఁగన్ = నాకపురియొక్క బలము క్షీణింపఁగా, (దానిని), వ్రేయుటకున్ = నేల వ్రేసికొట్టుటకై, పట్టి=కాసెలో పట్టుకొని, ఎత్తెననన్ జనున్ = ఎత్తినదో యను ట్లొప్పుచున్నది.

ఆకాశగంగ స్వర్గపట్టణమును అగడ్తవలె చుట్టుకొని యున్నది. మధురాపురికోటబురుజుల మీఁది పెద్దపిరంగులు ఆగంగకును స్వర్గమునకును నడుమ చొచ్చుకొన్నవి. ఊరికోట పునాది మొదలు దృఢమై మహోన్నతమై యున్నది. స్వర్గము ఆపిరంగుల నడుమ ఇఱుకుకొని యూర్ధ్వమందున్నది.—ఈతీరెల్ల సెట్లుగానున్నదనఁగా—మధురాపురి యను మహోన్నత దృఢకాయుఁడగు జెట్టి స్వర్గపుర మను జెట్టిని తనతో సాటినటించినందులకై జెట్టిపోర సాధింపం గడంగి, అడుగిడు విధములోఁగూడ తన్ను కాచుకొనుచు, కోటకొమ్ములందలి పెద్ద పిరంగులనెడి తనహస్తములను స్వర్గపుజెట్టియొక్క కాసెయగు గంగకును ఆజెట్టిదేహములకును నడుమ చొప్పించిన - ఈప్రకారము తన చేతులనడుమ పట్టువడిన-యాజెట్టిని తనచేతులతో పట్టి పెనఁచి, బలమెడలిన యాతనిని నేలవైచి కొట్టుటకు అతనిదేహమునడుమ నున్న యాకాసెచే బట్టి పైకెత్తెనో యనునట్లున్నది. మధురాపుర సౌధములు మహోన్నతము లనియు అపురి స్వర్గమునకన్న భోగవంతమనియు భా.—రూపకానుప్రాణితమైన యుత్ప్రేక్ష.

'దంచనములు' అనఁగా పరమారకయంత్రవిశేషణము అని యొకవ్యా., ఇనుప గొలుసుల తోడిపాషాణ విశేషములని మఱియొక వ్యా.; పెద్దపిరంగు అని బ. సీ; సీ. 'ఎవని మారురు లగ్గలెక్కుకుండంగఁ దా । ర్చినకాంచనంపు దంచనపుఁజేతు । లు' కువలయాశ్వ. 8 (18). 'గంగను కాసెన్' - 'గంగ + అను' అని విడఁదీయుచో పూర్వకావ్యంబుల నప్రసిద్ధం బయిన సంస్కృతీయ సంధి సంభవించును. స్వర్గము మొదట క్రింద నుండినది, ఈపురము దానిని పాఱవైచ నెత్తినది. చందనములకు ఆకాశగంగ క్రిందనుండినది. 'నాక' - (న + అక) - 'నాకాదులు నిత్య సమాసనము లండ్రు బుధుల్' అప్ప. నిత్యసమాసయతి అచ్చునకేని చెల్లునుగావున విటహల్లున కిడఁబడినది. 'పోరునన్' అను పూర్వముద్రణ పాఠమున పోరు శబ్దమునకు ఔపవిభక్తికమునకు అనౌపవిభక్తికరూపము.

తే. ఉదుటుగుబ్బలు గలతల్పుటురము సూచి
గందపట్టెలు సూచి బంగారు సూచి
పీటవాకిటిచోటనే విడువ కెపుడు
సుట్లు వెట్టుచు నుందురు సోమరవులు. 10

సోమరవులు=చంద్రసూర్యులు, ('అబ్జో జైవాతృకః సోమో గ్లౌ ర్మృగాఙ్కః కలానిధిః' 'తపన స్సవితా రవిః' అమ), ఉ......లు - ఉదుటు=నిక్కఁ బొడుచుకొనియున్న - గుబ్బలు=

చంద్రవిశ్లైబొనగలశైన మేకుతలలు - అనెడి - నుబ్బాలు = వృత్తస్తనములు, కలితల్పోటురము = కలదైన తలుపనెడి వక్షమును, చూచి, గండపట్టెలు=తలుపుమీఁద నమర్చిన యడ్డుకొయ్య అనెడి - గండపట్టెలు=గండపు గీఱలను, చూచి, బంగారు=తలుపున తాపఁబడిన బంగారు తగడులనెడి - బంగారు = బంగారుపునగలను, చూచి, పీటివాకిటి చోటనే = పురద్వారము కడనే = (ఊరనెడి నాయికయొక్క యింటివాకిటి ప్రదేశముననే), విడువక = వదలక, ఎపుడుఁ = సర్వదా, చుట్లు పెట్టుచు నుందురు = చుట్టురా దిరుగుచున్నారు.

లోకములో ఎటనేని ఎన్నికగన్న వన్నెలాడియున్నచో కాముకులు దాని గడపవెంటనే నిరంతరము ఇటునటు సంచరించుచు సారెసారెకు తదీయదర్శనము ననుభవించుచుండుట ప్రసిద్ధము. సూర్యచంద్రులు అట్లే మధురాపురీనాయికాసౌందర్యాకృష్టులై నిరంతరము ఆపురి వాకిటనే సుడియుచుందురు.—శ్లిష్టరూపకోత్థాపితోత్ప్రేక్ష.

'పీటివాకిటిచోట'—ఊరిగోపుర మత్యున్నత మగుటచేత దానిని సోమరవులు దాఁటలేక (అయన భేదములచే) దానికొకప్రక్కనే సంచరింతురు. సోమరవులయందు విటత్వమును పురియందు నాయికాత్వంబును ఘటితములు. సోమరవులకు విటత్వము చెప్పుటచే సామాన్యులకు తేరి చూడరాని శోభావతి యని భా. ఎపుడును వాకిటనే చుట్లుపెట్టుచునుందు రనుటచే పురీనాయిక వారిని సరకుకొనదే దని విశదము.

మ. స్థిరసౌధాగ్రవిహారి యౌవతరతిచ్ఛిన్నాచ్ఛహారస్ఫుర
ద్గురుముక్తావళిఁ జేటిక ల్విరులతోఁ గూడంగఁ ద్రోయ, న్నిజో
దరలగ్నం బగుదాని, నెమ్మొగి లధస్థంబై తఱిఁ రాల్ప, నా
కర మభ్రం బని యంద్రుగా కుదధిఁ దక్క న్బుట్టునే ముత్తెముల్. 11

(ఆ మధురాపురమందు), సౌధా...లిఁ - సౌధ=మేడలయొక్క - అగ్ర=తుదలయందు విహారి = క్రీడించుచుండు - యౌవత = యువయువతీసమూహములయొక్క - రతి = కామకేళుల యందు - ఛిన్న = పెరిగిన (యౌవనముగనుక రతిలో నుత్సాహ మెక్కువ - కావుననే పేరులు పెరిగిపోవుట) - అచ్ఛ= తేటయైన (అనఁగా తళతళని నీరుగల) - హార=ముత్తెపుఁ బేరులయొక్క - స్ఫురత్ =తారళ్యవంతము అయిన - గురు= పెద్దపెద్ద ('గురుస్త్రిలిఙ్గ్యాం మహతి దుర్జరాలఘునో రపి' మేది.) - ముక్తా = ముత్తెములయొక్క - ఆవళిఁ = మొత్తమును, చేటికలు = పరిచారికలు ('భృత్యే దాసేర దాసేయ దాస గోప్యక చేటకాః' అమ.), విరులతోఁ గూడంగఁ = (ఆదంపతులు రాత్రిధరించి వేకువను త్యజించినవి లోనగు) పువ్వులతోఁగూడ, త్రోయఁ = (ఆసౌధాగ్రములనుండి) తుడిచి పాఱవైవఁగా, మొగిలు = మేఘము, అధస్థంబు = (ఆ సౌధాగ్రములకు) క్రిందిప్రదేశములందు ఉన్నట్టిది, ఐ, నిజ ఉదర లగ్నంబు = తనకడుపులో తగులు కొన్నట్టిది, అగుదానినే=అయిన యాముత్తెపు మొత్తమునే, తఱిఁ=వర్షఋతువునందు (వానతోఁగూడ ననుట), రాల్పఁ=కురియుటంజేసి, స్థిరఁ =భూమిలో (అనఁగా లోకులు - 'భూ ర్భూమి రచ లానన్తా రసా విశ్వమ్భరా స్థిరా' అమ.), అభ్రంబు = మేఘము ('అభ్రం మేఘో వారివాహః' అమ), ఆకరము = ముత్తెములకు జన్మస్థానము ('ఖని, స్త్రియా మాకరః స్యాత్' అమ.) అని, అంద్రు

కాక = అందముగాని, ముత్తెములు, ఉదధి = సముద్రమందు ('ఉదన్వా నుదధి స్సింధుః సరస్వా
న్సాగరోఽర్ణవః' అమ.), తక్కక = తప్ప (కాకపోవుట), పుట్టాకే = పుట్టవు.

ముత్తెములకు జలధరాద్యాకరములు పెక్కు చెప్పఁబడియున్నవి (౧౫అ. ౭౦ శ్లో. బృ.), కాని సముద్రమొక్కటియే వానికి వాస్తవమయిన యుత్పత్తిస్థానము. కడమ తావులందు అవి పుట్టవు. అందులో మేఘమందు పుట్టునని లోకులు భ్రమించుటకు కారణమును వినుఁడు; మధురాపుర సౌధాగ్రవిహారులగు యాదవతరుణులయొక్క రతిరయచ్ఛిన్నసూత్రగళితము అయిన ముత్తెములను వేకువను నిర్మాల్య కుసుమములకుప్పతోఁగూడ చేటికలు క్రిందికి ఊడ్చివేయఁగా ఆముత్తెములు క్రిందనున్న మేఘములపైఁబడి వాని కడుపులోనికిం జొచ్చి వానితోఁగూడ క్రిందికి రాలఁగా గాంచి జనులు అవి మేఘోత్పన్నములే యని భ్రమించుచున్నారు. - అతిశయోక్తి - కొందఱు మతంబున అత్యుక్తి.

'గురుముక్తా'—గొప్పవని చెప్పుట యేలయన, మేఘోద్భవము లయిన ముత్తెములు పెద్దవిగా నుండును,—

'వర్షోపలవ జ్జాతం వాయుస్కంధాచ్చ సప్తమా ద్భ్రష్టమ్
హ్రియతే కిల ఖా ద్దివ్యై స్తటిత్ప్రభం మేఘసంభూతమ్,' బృ. సం.

'వర్షోపలవత్' అనుటచే పెద్దదనియు మేఘోద్భవమనియు తెలియ నగుచున్నది. దానిని ఆకాశమందే దేవయోనులు హరింతు రనియు అది, మెఱుపుకాంతిగలయట్టి దనియు తాత్పర్యము. ఈక్రింది పారిజాతాపహరణ పద్యములో 'నాణీయస్తర' మనుటచేతను విద్యాధర ధార్యము లనుటచేతను మేఘోద్భూత ముక్తాఫలములే కథితములు.—

శా. 'ఏణీశాబవిలోల నేత్రకనఁ గొంటే వీరు విద్యాధరుల్
మాణిక్యోజ్జ్వలకర్ణకుండలులు సంబద్ధాసిధేనుల్ రణ
ద్వీణాపాణులు చంద్రికామల శిరోవేష్టు ల్త్రిపుండ్రాంకితుల్
నాణీయస్తర తారహారులు శివధ్యానైక నిష్ఠాపరుల్.' పారిజాతాపహరణము.

అణీయస్ = కడుంజిన్నది - న అణీయస్ = నాణీయస్ = కడుంబెద్దది - నాణీయస్తరములు = మిక్కిలియుంబెద్దవి = వర్షోపలములంతలేవి. 'నాణీయస్తన' అను బజారుముద్రణమును మదీయముద్రణంబున 'నాణీయస్తర' అని సవరించితిని. 'ఈయసు' మీఁద 'తరప్పు' వచ్చిన యుదాహరణాంతరము'—

"అస్తి తాహీంద్రకయ్యా దవీయస్తరప్రస్థితాంఘ్రిం శ్రితవ్రాత చేతోఘటా
కస్థలప్రస్ఫురత్కాళియత్స్వైరమూర్ధస్థలీనృత్తమత్తల్లిహల్లీసకా.' '—అము. 8 ఆ. 92.

ఉ. ఘనసౌధాళి వియద్ధునీజలధి వీఁక న్నావలై నీడ దోఁ
ప నెలంత ల్వణిగాకృతి న్సరకు మార్పన్గోలల న్గట్టి యి
చ్చు నిబద్ధీపవిచిత్రపట్టవసనస్తోమంబు నాఁ బొల్చుఁ బె
ల్లనిలావర్జితవక్రవిమర్మితపన్నగరనానానేక కేతుచ్ఛటల్. 12

ఘనసౌధ అళి=(మధురాపట్టణమందలియొక్క) గొప్పమేడల పంక్తి, వియ...ధుని - వియత్ ధుని = మిన్నేఱు ('వియ ద్విష్ణుపదం వా తు పుం స్యాకాశ విహాయసీ', 'తరఙ్గిణీ [illegible]

[illegible] ప్రోషిత ధుని' అమ.) - అబ్ధిన్ = సముద్రములో, [illegible] = (మేడలు) ప్రతిబింబించుచు, [illegible] = [illegible], నాకపై = మీదలుగా, తోఁచెన్ = అగపడుచుండగా, [illegible] = [illegible] నున్న ప్రతిబింబములు (మధురాపురి) యొక్క [illegible] సరకు లిచ్చి [illegible] బదులుగా సరకులం గైకొనుటకై, కోలన్ = గడలను, కట్టి, ఇచ్చు (వట్టి) - విచిత్ర పట్ట వసన [illegible] నాకన్ = [illegible] ([illegible]) [illegible] యద్భుత పట్టువస్త్రముల మొత్తమో యనునట్లు, అవి...ర్థి - అనిల = గాలిచేత - అన్యోన్య = ఒడిదొంటివి - వినుర్మి = ఒకరికొకరిచ్చుచున్న - తన్నగర = ఆ (మధురా) పురము యొక్కయు - నాక = స్వర్గముయొక్కయు - అనేక = పెక్కులయిన - కేతు = జెండాలయొక్క - ఛటలు = సమూహములు, పెల్లు = మిక్కిలి, పొల్చున్ = ప్రకాశించును.

సముద్రములో ఒకదీవి వర్తకవాడలు మఱియొక దీవి వర్తకవాడలను తారసిల్లినప్పుడు, ఒక దీవి యోడవర్తకులు తమదీవిసరకులను మచ్చుకై ఒకపట్టువలువలో ముడిఁచి ఆమూట నొక గడకుంగట్టి రెండవదీవి యోడవర్తకులకు వారియోడ మీఁదికి వ్రాల్చుటయు, వారు వీనిం గయి కొని అందులకు బదులుగా తమసరకుల మచ్చును, నట్లేకట్టి వీరి యోడమీఁదికి వాల్చుటయు, (బేరము కుదిరిన యనంతరము సరకులం గొని సరకు లిచ్చుటయు) ప్రసిద్ధము. మధురాపురి మేడలు మిన్నేటికన్న మున్నతము లగుటచేత తమయందలి స్త్రీజనముతోఁగూడ, తమ జెండాలతోఁ గూడను, ఆమిన్నేటం బ్రతిఫలించినవి. నాకపురిమేడలును అట్లే అచ్చరలతోఁగూడ తమ జెండాలతోఁగూడను ఆమిన్నేటం బ్రతిబింబించినవి. మఱియు వాయువశమున నాకపురిమేడల జెండాల ప్రతిబింబములు మధురాపురి మేడల జెండాల ప్రతిబింబముల మీఁదికిని మధురాపురి మేడల జెండాల ప్రతిబింబములు నాకపురిమేడల జెండాల ప్రతిబింబముల మీఁదికిని, వ్రాలుచుండును. ఈవృత్తమెల్ల నెట్లున్నదనఁగా— మిన్నేఱు సముద్రమువలెను, మేడల ప్రతిబింబములు ఓడలవలెను, అందు జెండాల ప్రతిబింబము వర్తకులవలెను, నాకపుర సౌధప్రతిబింబములు ఒక దీవి యోడలుగాను మధురాసౌధ ప్రతిబింబములు మఱియొకదీవి యోడలుగాను, ప్రతిబింబమందు ఈజెండాలు ఆజెండాలకును ఆజెండాలు ఈజెండాలకును తగులుచుండుట సరకు మార్చుకొనుటకై ప్రతిదీవి వర్తకులు తమసరకుల మచ్చులను విచిత్రపట్టవస్త్రములందు ముడిఁచి గడలకుఁగట్టి కడమ దీవివర్తకుల కడకు వ్రాల్చుటగాను, ఉండును.— ఉత్ప్రేక్షాలంకారము.

ఉ. సోరణగండ్ల రాఁ గొదమచుక్కలు పట్ట సతుల్ కవాటము
ల్చేరుప మౌక్తికంబు లని చిల్లులు వుత్తురు దమ్మటంచుఁ బొ
ల్పారువితానహారములయం దొగి హారత వ్రేలి ప్రొద్దువోఁ
గా రతి దన్సి గాద్పులకుఁగాఁ దెలివ జ్ఞను విచ్చి మేడలన్. 13

మేడలన్ = మేడలయందు, కొదమ చుక్కలు = పిల్లనక్షత్రములు, సోరణగండ్లన్ = గవాక్ష మార్గమున, రాన్ = మేడలలోఁ జొచ్చినప్పుడు, సతుల్ = అందలి స్త్రీలు, పట్టన్ = ఆనక్షత్రములను పోనీక పట్టుకొనుటకై, కవాటముల్ = (కిటికీలయొక్క) తలుపులను, చేరుపన్ = మూసినంతట, తమ్ముడ్ = అనక్షత్రములను, మౌక్తికంబులు అని = ముత్యాఫలము లని భ్రమించి, చిల్లులు వుత్తురు = బెజ్జము పొడుతురు, అటంచున్ = అనిభయపడి, పొ...దున్ - పొల్పారు = అంద మయిన - వితాన = మేకట్టుయొక్క ('అస్త్రీ వితాన ముల్లోచః' అమ.) - హారములయందున్ = ముత్తెపు సర

[illegible], [illegible] = క్రమముగా, హారతక్ = వరుసగాను, శ్రేణి = శ్రేణులు, [illegible] [illegible] మయినట్లుగా, రతిక్ దప్పి=(అలసటవలన) [illegible] [illegible] [illegible], గాడ్పు[illegible] = చల్లగాలికై, తెలవక్ = (కిటికీలయొక్క) తలుపులను తెరవగానే, విచ్చి = విరిగిపోయి (అనఁగా హారరూపమును మాని చెదరి) చనుక్ = తప్పించుకొని పోవును.

మధురాపురమందు మేడలు నక్షత్రమండలము నతిక్రమించి యుండుటచేత పిల్లనక్షత్రములు మేడ అడ్డము కాఁగానే కిటికీలవలన ఆమేడలలోనికిం జొరఁబడును; అంతట నచటి విలాసవతులు [illegible] బట్టుటకై తలుపులు మూయుదురు. అంతట నవి తమ్ము వారు ముత్తెము లనుకొని పట్టి ధరించుటకై బెజ్జము పొడుతు రని భయపడి, వారిచేతినుండి తప్పించుకొనుటకై మేలుకట్టులలో [illegible] హారములోఁగూడ తాము ఒక హారముగా వ్రేలును, వారు అందులకు ఏమంటి పోదురు. పిమ్మట వారు కొంతసేపటికి రతిక్రీడలచే నలసి చల్లగాలికై తలుపులు తెరతురు; ఆసమయమున ఈపిల్లచుక్కలు హారరూపమును మాని చెదరి, దేని దారి నది చూచుకొని పాఱిపోవును. 'కొదమ' అనఁగా పిల్ల; పిల్లలు గానిచో మేడలోఁ దూఱవు; పట్టుదు రని యూహింపుకొని మేడకు ఒకప్రక్కగా [illegible] [illegible] శబ్దమునకు యౌవనము పొడమినట్టిదియనువర్థము గాన అపత్యమును [illegible] వచ్చి, కొదమలుగావున, ఉత్ప్రేక్షయును వన్నెఁగలిగిన దని సమాధానము. 'ఒగి హారతక్' - 'ఒకహారతక్' అని పూర్వముద్రణపా. హారత సంఖ్యేయముగాదు. 'ఒకహారము' అను తెనుఁగు సమాసముపై మతుప్ప్రత్యయము ఘటిల్లదు. పైగా 'ఒకటి' యని నియమమేలకో - అత్యుక్తి.

ఉ. ఆపురి సౌధవీథి నధరాధరభూముల గర్జ మున్నుగా
నాపయికి న్వినంబడనియట్లుగ వ్రాలుఘనాలిఁ దార్చి లీ
లాపరతక్ ఘటింపుదురు లాస్యము సేయఁగ మేఘరంజి నా
లాపము సేసి పోషితకలాపిఁ గలాపికలాపకుంతలల్. 14

ఆపురిక్ = మధురలో, సౌధవీథిక్ = మేడలపంక్తియందు, కలా...ల్ - కలాపి = నెమళ్లయొక్క - కలాప = పురులవంటి ('కలాపో భూషణే బర్హే తూణీరే సంహతౌ వపి' అమ.)- కుంతలల్ = కేశపాశముకల స్త్రీలు (విలాసినులనుట), అధర అధర భూములక్ = క్రిందిక్రింది ప్రదేశములందు ('భూమిః క్షితౌ స్థానమాత్రే' హేమ. - లేక - నిలువులయందు - నిలువులకడ ననుట), గర్జ = ఉఱుము, మున్నుగాక్ = మొదలుకొని (పిడుగులతో ననుట), ఆపయికిక్ = ఆవిలాసినులున్నపై భూమికలకు, వినంబడని యట్లుగ, వ్రాలు ఘన ఆలిక్ = క్రిందికి దిగియుండునట్టి మేఘపంక్తిని, మేఘరంజిక్ = మేఘరంజియను రాగమున, ఆలాపము చేసి=పాడి, తార్చి= [illegible]మున్నయున్నత భూములకు ఆకర్షించి, పోషితకలాపిక్ = పెంపుడు నెమలిని, లాస్యము సేయఁగ ఘటింపుదురు = నాట్యమాడింతురు.

* మేఘరంజిరాగము నాలాపించిన మేఘములు వచ్చును. మేఘగర్జ విన్న నెమలి యాడును. మేడ[illegible] [illegible] వాని పై నిలువులకు మిక్కిలి క్రిందినిలువులకడనుండు మేఘములగర్జ వినఁబడనందున, ఆ పైనిలువులలోని నెమళ్లు నర్తింపకుండఁగా, అచటి విలాసినులు మేఘరంజి పాడి, క్రింది[illegible] [illegible] పైకి లాగి గర్జింపఁజేసి అగర్జచే నెమళ్ల నాడింపుదురు.—[illegible]

* 15 వ [illegible]—[illegible] - [illegible] [illegible] - ౧౪౫.

[illegible] అని చెప్పఁబడినది.

'మధురోద్ధత భేదేన నృత్యం ద్వివిధం పునః
లాస్య తాణ్డవరూపేణ నాటకా ద్యుపకారకమ్.' దశ.

లాస్య తాండవములు క్రమముగా మృదూద్ధతములు స్త్రీపురుషోచితములు అనుటకు ప్రమాణము.—

'పర్యాప్త ముద్ధతం నృత్త్వా స్వప్రయుక్తం తతో హరః
తణ్డునా స్వగణాగ్ర్యేణ భరతాయ న్యదీ దిశత్
లాస్య మస్యాగ్రతః ప్రీత్యా పార్వత్యా సమదీ దిశత్.' భర.

ఆటను మగనెమలిదే ('కలాపి' = కలాపము అనఁగా పించె కలది.) వలయును, (ఆఁడు నెమలికి పించె లేదు. *పించె లేనియాట వెక్కిరించిన ట్లుండును.), అయినను కేశపాశము బర్హాల పోలంగును ధూపణంబులుం బోలె పించె వెలుంగుటంబట్టి మగనెమలికి స్త్రీనృత్యమే చెప్పఁబడినది; ఆడించువారు విలాసినులు గావునను, నెఱజాణలునుం గావునను, సొంపు హెచ్చునట్లుగా నే సరిపఱుతురు.—అతిశయోక్తి.

చ. అనిమిషపట్టణంబు పురహర్మ్యపతాకలు మువ్వమ్రోఁతతోఁ
దనగృహపంక్తిపైఁ గలశతామరసంబులఁ గప్పఁ గ్రింద నుం
డును నిజలక్ష్మి చేసరిపణుల్ మొరయంగఁ దదీయలక్ష్మి శం
కను మొగ మెత్తి చూచుతఱిఁ గన్నులు కేళికి మూయఁగా బలెన్. 15

అనిమిష పట్టణంబు = దేవపురము (స్వర్గమనుట.—'అనిమేష శ్చానిమిషో౽ప్యేతౌ ద్వౌ సుర మత్స్యయోః' నానా.), పుర హర్మ్యపతాకలు = మధురాపుర సౌధముల జెండాలు ('హర్మ్యాది ర్ధనినాం వాసః,' 'పతాకా వైజయన్తీ స్యాత్కేతనం ధ్వజ మస్త్రియామ్' అమ.), మువ్వ మ్రోఁతతోన్ = చిఱుగంటల నిస్వనములతో, తన...లన్ = తన (స్వర్గ పురముయొక్క) యిండ్ల వరుస మీఁది తామర మొగ్గల వంటి గిండులను, కప్పఁగా, క్రిందన్ = ఆమధురా సౌధముల పతాకల క్రింద, (ఎట్లుండు ననఁగా), నిజలక్ష్మి = స్వర్గలక్ష్మి, చేసరిపణుల్ = చేతిబంగారుగొలుసులు, మొరయంగన్ = శబ్దింపఁగా, శంకన్ = ఎవరెవరో ఇచ్చట మీఁద వచ్చియున్నది అను తలంపు తోడి జిజ్ఞాసచే, మొగ మెత్తి చూచుతఱిన్ (= సమయమందు), తదీయలక్ష్మి = మధురాపురలక్ష్మి, కేళికిన్ = వేడుకకై, కన్నులు = స్వర్గలక్ష్మియొక్క నేత్రములను, మూయఁగా బలెన్ = మూసి యున్నట్లుం బోలె, (క్రిందను) - ఉండును.—అతిశయోక్త్యను ప్రాణితమయిన యుత్ప్రేక్ష.

స్వర్గపురగృహపంక్తిపై తామరసాకారము లయిన కలశములు కలవు మధురాపుర హర్మ్య పతాకలు ఆకలశములను మువ్వమ్రోఁతతోఁ గప్పఁగా ఆపతాకల క్రింద స్వర్గపట్టణముండుట ఎట్లున్న దనఁగా, పై మువ్వమ్రోఁతను విని స్వర్గపురలక్ష్మి ఎవరెవరో చేసరిపణుల మ్రోఁత, సుమీ ఇది

* చూ. శృంగార నైషధ సర్వంకష వ్యాఖ్య పుట 712. 'అరాళారయముల్' [illegible]

యని జ్ఞానులచేత తనతలయెత్తి చూడఁగా, ఆమధురాపురలక్ష్మి తన చేతులతో స్వర్గపురలక్ష్మికన్ను లను మూసికొని మూయఁగా, ఆచేతులను క్రిందనుండుట కలిగియున్నది.—ఇట పుర్యప్రోత సౌధ ములప్రోతములు, పతాకలు హస్తములుగాను, కలశతామరసంబులు కన్నులుగాను, కప్పుట కేలికి మూయుటగాను, కలశతామరసంబులు నిక్కియుండుట మొగమెత్తి చూచుటగాను, ఉత్ప్రేక్షింపఁబడినవి.—మధురాపుర గృహపతాకలు స్వర్గపురగృహకలశములకంటె పైకి నిగిడిన వనుట. పురసౌధౌన్నత్యవర్ణనము. అతిశయోక్తి; తదనుప్రాణిత మైన యుత్ప్రేక్షయు.

ఘనగతశంపఁ గంచ మిడి కాటుకఁ దీర్చి, పునుం గినోష్మ ద
ట్టినది యలంది కైశికము తేనఁ బ్రభాతశశాంకు మోప వి
చ్చిననవహల్లకాళిఁ గయిసేసి, సతు ల్పతితో రమింతు, ర
మ్మునిజరఠాంగన ల్కలహముల్ కృప నేడ్వురుఁ దీర్ప మేడలన్. 16

మేడలన్ = మధురాపుర సౌధములయందు, సతులు = స్త్రీలు, ఆ ముని జరఠ అంగనల్ ఏడ్వురున్ = సప్తర్షులయొక్క (భార్య లయిన) యావృద్ధస్త్రీలు ఏడుగురును, కృపన్ = (సామీప్యపరిచయముచేతనయిన) వాత్సల్యముచేత, కలహములు తీర్పన్ = దంపతుల పొలయలుకలను మంచిమాటలచేత పోఁగొట్టఁగా, ఘన గత శంపన్ = మేఘమును ('మేఘే పుమాన్ ఘనః' నానా.) పొందినట్టి (మేఘమండలి) - మెఱుపునందు ('శమ్పా శత హ్రదా' అమ.), కంచమున్ = పళ్లెమును ఇడి=ఉంచి, కాటుకఁదీర్చి=ఆకంచమున కంటినట్టి కాటుకను కన్నులకుం బెట్టుకొని; (ప్రేయసి కాంతుని అనలంకృతగాఁ గలయఁగూడదు గావునను, పొలయలుక తీఱిన హర్షముం దెలుపుటకును, యథాసిద్ధమైన యలంకృతిం దాల్చుట), ఇన ఊష్మ దట్టినది పునుంగు = త్వరలో నుదయించువాఁడై ఊర్ధ్వమయూఖుఁడై వచ్చుచున్న సూర్యుని వేఁడి సోఁకి కరఁగినట్టి పునుఁగును (ఇట్లు చేఁత అతినాగరికవృత్తిని సూచించుచున్నది - వారి జాణతనమును గూడ), అలంది = పూసికొని, కైశికమున్ = కేశపాశమును ('తద్బృన్దే కైశికం కైశ్యమ్' అమ.), ప్రభాత శశాంకున్ = ప్రాతఃకాలపుఁ జంద్రునికి ('ప్రత్యూషోఽహర్ముఖం కల్య ముషః ప్రత్యూషసీ అపి, ప్రభాతంచ', 'ద్విజరాజః శశధరో నక్షత్రేశః క్షపాకరః' అమ.), మోపన్ = తగిలింపఁగా, విచ్చిన నవ హల్లక ఆళిన్=వికసించిన క్రొత్త చెంగలువల సమూహముతో, తేవన్=ఒప్పుగా, కయిసేసి=అలంకరించికొని, పతితోన్=మగనితో, రమింతురు (కర్త 'సతుల్' అని బహువచన మైనను 'పతులతో' అని బహువచనముం బెట్టమి అశ్లీలార్థస్ఫూర్తిం దప్పించుటకు).

మధురాపురసౌధములయందు యువతులు రాత్రియెల్ల పొలయలుకలోనే గడచిపోయినందునను, తెల్లవాఱినపిమ్మట కామక్రీడ కూడదు గావునను, తమ ప్రణయ కలహములను, సప్తర్షుల భార్య లయిన ముగసలి పేరటాండ్రు ఇరుగుపొరుగుల మీఁది వాత్సల్యముచేత తీర్పఁగా, ఆదర బాదర క్షణములో సిద్ధించెడి సాధనములచే అలంకరించుకొని,—అది యెట్లన్న, మేఘమండలి మెఱుపుజ్వాలమీఁద కంచ ముంచి దాని కంటినమసితో కాటుక పెట్టుకొని, పునుఁగును ఉదయింపనున్న సూర్యునియొక్క యూర్ధ్వముఖమయూఖములకు చూపి, ఆవేఁడికిం గరంగినంతట దానిని అలందుకొని, చెంగలువ మొగ్గలను చంద్రుని కంటించి వికసింపఁజేసి, వానితో నొప్పుగా కొప్పు నలంకరించుకొని,—పతితో క్రీడింతురు. సప్తర్షిమండలపర్యంతము మేడలు వ్యాపించియున్న వని భా.—అతిశయోక్తి.—మేడలు మహోన్నతము లనుట.

'జలజ'—మనుజులు గావున చీవాట్లు పెట్టుటకును అధికారులు. 'ఊష్మ' సోఁకించుట మెత్తఁబడియున్న పూవులకుఁ దగదు, కాని తర్వాదు. ['ఈ నాగమంబు లేమి నాంతఃస్థుల యక్షరంబులకుం గ్రత్యైకవచన లోపంబులేదు.' అనుటవలన 'ఊష్మము' అనవలయును, మలోపమును చరిత్రాది కార్యము గానో, ఇమనిజంతసూత్రగత బహుళ గ్రహణము చేతనో సాధింప వలయును;]. 'ప్రభాత' మగుటచే ముకుళించుకొన్నందున విరియించుటకై మోపవలసి వచ్చినది, రాత్రి శశాంకుఁడయిన దూరమునుండియే విరియించియే యుండును; 'మోపుట' = తగిలించుట;—ప్రాతస్సన శశాంకుఁడు గావున దుర్బలుఁడు. అందువలన గట్టిగా అదిన నేగాని విరియింపఁజాలఁడని, 'నవ' ఆరాత్రిదే అనుట. 'హల్లక'—కలువను రాత్రి వికాసముగాన; కమలమునం జెప్పమి యేలన - అది పెద్ద దగుటచే ధమ్మిల్ల ప్రవేశనార్హము కానందునను, రాత్రి దానికి వికాసము లేనందునను. 'ఏద్వురఁగ' - అలుక మిక్కుట మని సూచించుచున్నది. 'తీర్పఁగ' - వీరిమంచి మాటలు అలుకతీయుటకు బయటికారణము, వాస్తవకారణము 'ప్రభాత'మే. 'సతుల్' అలుక వీరిదే యని సూచన. 'దానిని చూచితివి దీనిని వలచితివి' అని సతి పతిపై అలుగుట రసముగాని, 'వానిం గంటివి, వీనిం దగులుకొంటివి' అని పతి సతింబట్టి దట్టించుట సరసముకాదు. 'పతితోఁ' - జాత్యేకవచనమని యొక వ్యాఖ్య. జాత్యేకవచనమయినచో బహుత్వమే వివక్షిత మగునుగావ అట్టి రసాభాసార్థ స్ఫూర్తి కాకుండుటకై యీయేక వచనప్రయోగ మని మదీయమతము.

చ. రవి యనుదివ్వెఁ గేతువు చెరంగున మూసి ధుతోర్ధ్వయంత్రవా
రవిరళఘర్మయై కలరవాల్పరవోక్తుల వాంతధూపరా
జివరనిశ స్సనస్మదనచేతులఁ జాతురి నెయ్యపుంగురుం
జువిదలు దార్ప విష్ణుపద మొత్తుఁ బురీగృహలక్ష్మి నూత్న నాఁ. 17

కనఁ = చూడఁగా, పురీగృహ లక్ష్మి = మధురాపుర మందిర శ్రీ, నూత్న నాఁ = నవోఢయో (అనఁగా క్రొత్త పెండ్లికూఁతురో) యనునట్లుగా, వాం...శఁ - వాంత = వెలువరింపఁబడిన - ధూపరాజి = పరిమళద్రవ్య ధూప మనెడి - వరనిశఁ = మంచిరాత్రిలో, నెయ్య...లు - నెయ్యపు = ప్రేమయుక్తలైన - కురుంజు = దూరములమీఁది గుజ్జు లనెడి - ఉవిదలు = చెలులు, చాతురిఁ = నేర్పులో, మదన చేతులఁ = కురుఁజులమీఁద నుంచెడు పట్టె లనెడు చేతులతో, తార్పఁ = పెనిమిటి యగు విష్ణునికడకు చేర్పఁగా, రవియనుదివ్వెఁ = సూర్యుఁ డనెడి దీపమును, కేతువుచెరంగునఁ = జెండాపంచ యనెడి కొంగుతో ('కేతు ర్నారుక్ పతాకారి గ్రహో త్పాతేషు లక్ష్మణి' మేది.), మూసి = కప్పి, ధు...ర్మ—ధుత = చిమ్మఁబడిన - ఊర్ధ్వ = మీఁది - యంత్ర = (జలమును పైకి దుమికించెడి) యంత్రములయొక్క - వాః = నీ రనెడి (జలయంత్రములనుండి పైకెగయుచున్న నీ రనెడి) - అవిరళ = దట్టమైన - ఘర్మ = చెమట గలది ('ఘర్మః స్యాదాతపే గ్రీష్మేఽప్యుష్ణ స్వేదామ్బునో రవి' అమ.), ఐ, కల...లఁ - కలరవ = పావురములయొక్క ('పారావతః కలరవః కపోతః' అమ.) - అల్పరవ = మెల్లనికూఁత లనెడి - ఉక్తులఁ = పలుకులతో (పావురముల రవము లనెడి మాటల తోను మణితములతోను అనియు స్ఫురణము). విష్ణుపదము = ఆకాశమనెడి మహావిష్ణుచరణమును, కనన్మదన - కనత్ = ప్రకాశించుచున్న - మదన = కామముకలదై (ఉదయుత్కాముకయై), చేతులఁ = హస్తములతో (అని శ్లేష), ఒత్తుఁ = పట్టుచున్నది (ఆకాశమును త్రోయుచున్నదని శ్లేష).

మధురాపురలక్ష్మి క్రొత్త పెండ్లి కూతురో యనునట్లుగా, కరికాలమనెడి యామంగుఁ జెలి కత్తెలు మదనచేతులనెడి చేతులతో ఆమె పెనిమిటియైన విష్ణుచిత్తుని కడకు తీసికొనిపోయి పరిమళ ధూపములనెడి నిశలో చేర్పమైఁ దార్పఁగా, ప్రకాశముగా ఆయనతో విహరించుటకు లజ్జించి, అప్రకాశార్థమై సూర్యుఁడను దీపమును (దీపమును, అర్పఁగూడదు గావున) కొంగుతో మఱుఁగుపఱచి, సౌధశాలాల నీటి కుంభురులనెడి నిండుక్రొంజెమటలు గలదై, పావురముల నునుఁబల్కులేయనెడి తనపల్కులు గలదై, ఆకాశమనెడి యామతో విష్ణుపదయుక్త పదమును ఒత్తుచున్నది.

లోకములో నవోఢ రాత్రిసమయమున చెలికత్తెలు పడుకటింట భర్తకడకు నేర్పు మెయిం జేతితో లాగికొని పోయి తార్పఁగా, ఎట్టకేలకుం జేరి దీపమునకు చాటుచేసి చెమర్చుచు పావురముల పలుకులవంటి నునుఁబల్కులు పల్కుచు చేతులతో భర్తపాదములొత్తును. మధురాపుర గృహలక్ష్మివృత్తమును అట్టిదియున్న దని భా.—అతిశయోక్తి రూపకోత్థాపితోత్ప్రేక్ష.

'రవి...మూసి' - పురసౌధములు సూర్యమండాలాతిగాము లనుట. 'ఘర్మ' - ఇంతికి కాంతునిం గదిసినప్పుడు సత్త్వవికారముచే నుదయించు సెనిమిది సాత్త్వికభావములలో నొకటి, అయెనిమిదియు—

'స్తమ్భ ప్రళయ రోమాఞ్చాః స్వేదో వైవర్ణ్య వేపథూ
అశ్రు వైస్వర్య మిత్యష్టౌ సాత్త్వికాః పరికీర్తితాః.'

'కలరవ'—సౌధవలభులయందు పారావతయు లుండుట ప్రసిద్ధము—'తాం కస్యాంచి ద్భవన వలభౌ సుప్త పారవతాయామ్' - మేఘ. మణితము కపోతరవములవలె నుండు ననుటకు.—

'తచ్ఛ లావక కపోత కోకిలా హంస కోక సదృశై రుతక్రమైః
మిశ్రితం ప్రహరణే ప్రయుజ్యతే చాన్యథాపి రుత మిష్యతే బుధైః'. కామశా.

మేఘములో 1 (42) 'తాంకస్యాంచిత్' ను శ్లోకము క్రింద మదీయ టీకం గనుఁడు. 'వాంత' - 'క్రక్కఁబడిన' అని వాచ్యార్థము - అది గ్రామ్యము. ఇట గౌణార్థంబునం బ్రయుక్తముగాన నతిసుందరము.—

'నిష్ఠ్యూతోద్గీర్ణ వాన్తాది గౌణవృత్తివ్యపాశ్రయమ్
అతిసున్దర మన్యత్ర గ్రామ్యకక్ష్యాం విగాహతే'. దండి.

'వర - జ్యోతిశ్శాస్త్రము ప్రకారము శుభకాలమునం గలయుట ప్రసిద్ధము. మదనచేతులు వరుఁ కాలపై నుండు నవి గావునను, గృహలక్ష్మి మదనచేతుల పయిని గూడ సాక్షాద్విష్ణుపదము కడకు పోవుచున్నది గావునను, వరుంజులను చెలులనుగాను, మదనచేతులను గృహలక్ష్మిని పడుకగదిలో పెనిమిటిచరణములకడకు నెట్టెడు (వయ్యారిదల) చేతులనుగాను, వర్ణించుట హృద్యముగా నున్నది. 'ధూపము' నలుపుగావునను, 'నిశ'యు చీకటిచే నలుపుగా తోఁచును గావునను, సామ్యము. 'ధూమ్యౌర్ధ్వ' - చెమరును ఉన్నట్లుండి వెలికి ఉబుకునదిగదా. రూపకానుప్రాణిత మైన యుత్ప్రేక్ష.

'వరంజుల' - [illegible] శ్రీ వావిలాలాచార్యులవారు 'చెఱంగు' అని శకటరేఫ ముగా పఠించినారు. [illegible] ప్రమాణముగా శ్రీనాథప్రయోగము [illegible]

'[illegible]' 'చెలంగు' అని ఒక్క దానినే యుదాహరించినారు. మఱియును 'చెలంగు [illegible] లఘురేఫము గాదె' యని [illegible] వ్రాసి, [illegible] ప్రయోగము [illegible] 'చెలంగె' యేమో? మఱియు 'అవిక' యందలి శకటరేఫమును 'చెలంగు' లోని యతిచేతను 'చెరంగు' లోని శకటరేఫమును 'అవిక'లోని యతిచేతను సాధింపఁ జూచినారు. ఇట్లు అన్యోన్యాశ్రయదోష దూషితం బగుటచే [illegible] ప్రయోగము అసాధకమైనది. భారతాదిప్రమాణములచే శకటరేఫవంత మని నిర్ణీతమైన [illegible] యతిలో 'క్రేణుల్ గట్టి నభోంతరాళమునఁ బారెం బత్తులు' అని మనుచరిత్రలో పెద్దన్నగారు ప్రయోగించి వారు. [illegible] కడమతావుల రఱలకు మైత్రి చెప్పని వారైనందున [illegible] లఘురేఫమనియే తలంచి రని ఎన్నవలసి యున్నది. రఱయతికై పీఠికం గనుఁడు.

ఉ. గిఱికొను గోపురాగ్రపరికీలితపంకజరాగరశ్మిఁ గ
ట్టెఱ్ఱ యగుచాయఁ బొల్చుదివసేంద్రుఁడు నక్కనమింటఁ బోవుచో
మఱచి విధాత పాటలిమ మధ్యమసంధ్యకుఁ జేయలేని యా
కొఱఁతయుఁ దీర్చుకోఁ దొగరు కొల్పినవాఁడన బట్టణంబునన్. 18

విధాత = బ్రహ్మ ('విధాతా విశ్వసృ డ్ద్రుహిణః' అమ.), మఱచి=పరాకుచేత, (సూర్యునికి); మధ్యమసంధ్యకున్ = నడిమిసంధ్యయందు (మధ్యాహ్నసంధ్యలో), పాటలిమన్ = అరుణ్య ఎఱ్ఱదనమును, చేయలేని యాకొఱఁతయుఁ దీర్చుకోన్ = చేయనట్టి యాలోపమును దిద్దుకొనువాఁడై, తొగరు కొల్పినవాఁడన్ = ఎఱుపెక్కించినవాఁడో (ఎఱ్ఱవానినిగాఁ గావించినవాఁడో) యను నట్లుగా, పట్టణంబునన్ = మధురయందు, దివస ఇంద్రుఁడు=దినవాథుఁడు (సూర్యుఁడు - 'సూర సూర్యార్య మాదిత్య ద్వాదశాత్మ దివాకరాః' అమ.), చక్కనన్ మింటఁ బోవుచోన్=సరిగా అయిూరిమీఁది యాకాశమునం బోవునపుడు, గిఱి...శ్మిన్ - గిఱికొను=ఆవరించుచున్న (రశ్మికి విశేషణము - గిఱి = వలయాకారరేఖ) - గోపుర = గవనుయొక్క ('గోపురం ద్వారి పూర్ద్వారి' మేది.) - అగ్ర = కొనను - పరికీలిత = తాపింపఁబడిన - పంకజ రాగ = పద్మరాగ మణుల యొక్క (పద్మరాగము ఎఱుపు - 'శోణరత్నం లోహితకః పద్మరాగః' అమ.) - రశ్మిన్ = కాంతులచేత ('కిరణ ప్రగహా రశ్మి' అమ.), కట్టెఱ = మిక్కిలి యెఱుపు, అగుచాయన్ = అగునట్టి కాంతిచేత, పొల్చున్ = ప్రకాశించును.

సూర్యుఁడు మధ్యాహ్నకాలమున నడిమింట ఆపురిగవనుమీఁదుగా పోవునపుడు అందు తాపింపఁబడిన పద్మరాగముల కాంతులు తన మెయిచుట్టుం బర్వుటచే కట్టెఱ్ఱని వాఁడుగా నగపడును. అక్కడికి రాఁగానే అట్లు అగుట యెట్లున్న దనఁగా, సృష్ట్యాదిలో బ్రహ్మ సూర్యునికి సాయం ప్రాతః సంధ్యలయందు ఎఱుపుంజేసి మధ్యాహ్నసంధ్యయందు చేయం బరాకుపడిన లోపమును తీర్చుకొనువాఁడై అట్లు ప్రతిదినము ఆసంధ్యయందు సూర్యుని నెఱుపుగావించు చున్నాఁడో యనున ట్లున్నది.

సూర్యుఁడు తనభాస్వత్[illegible] గోలుపోయి పద్మరాగము[illegible] భాస్వరపాటలిమను గొందుట [illegible]

'సంధ్యకుఁ' - సప్తమ్యర్థమందు 'కు' షష్ఠి. 'కొంచెరయుఁ' - యుశబ్దము వాక్యాలంకారము. 'తీర్చు కోఁ' - 'ఋజు పరంబగు నప్పుడు కోశబ్దంబు కొమునకు బహుళంబుగా నగు' - బా. వ్యా. క్రి. 60. 'కన్గోఁజాల విజృంభితస్తనయుగ్మంబు' అని వసు. - ఈపద్యమునందు శకటరేఫ ప్రాసము నిర్వహింపఁ బడినది. 'గిలికొను' -

"చ. చలిబడి తీవ్రఘర్షణ వశంబున నొక్కటఁ దీఁగచుట్లు నె
త్తులు లయియున్న పాపరతి త్రాటిమలంకల నిర్ఝరాంబువుల్
గిలికొని మీఁదనుండి డిగఁ గిన్నరకింతి, పయోధిఁ ద్రచ్చు న
త్తఱి ఫణిరాజు చుట్టినవిధంబున నున్నది చూడు మిగ్గిరిన్."

—* పుష్పలావికలు *—

సీ. వెలఁది, యీనీదండ వెలయెంత ? నాదండ
కును వెలఁ బెట్ట నెవ్వనితరంబు ?
కలువఁదావులు గాన మలికదంబక వేణి ?
కలువ తావులు వాడకయ కలుగునె ?
కడివోదు నాకిమ్ము పడఁతి యీగేదంగి
నన, గడివోమి ముందఱికిఁ జూడు.
జాతు లేవంబుజేక్షణ ? పద్మినులు నైత
మును నున్న యెడ జాతు లునికి యరుదె ?
తే. యనుచుఁ దొలి నుడి నభిలాష లెనయ మూఁగి
పలుకుతోడనె నర్మగర్భంబు గాఁగ
నుత్తరము పల్లవశ్రేణి కొసఁగు చలరు
లమ్ముదురు పుష్పలావిక లప్పురమున. 19

విటులయు పుష్పలావికలయు సరసోక్తులు.—

1. విటప్రశ్న.—వెలఁది=ఓచెలువా, ఈనీ * దండ వెల=నీదయిన యీపూల సరమునకు (బాహువునకు అనియు - వానికి దండలు తిరిగియున్నవి, దండకడియములు ఇత్యాది వ్యవహారము ప్రమాణము) విలువ. ఎంత ? పుష్పలావి కోత్తరము.—నాదండకున్ = నాపూల సరమునకు (నాబాహువున కనియు),...ఎవ్వనితరంబు=ఎవనికి శక్యము (ఎక్కువ వెలగల దని భా. నాతోడి పొందునకు తగినధనమును ఎవఁడును ఇయ్యలేఁడు - అనఁగా నా పొందు మిక్కిలి దొడ్డది అని భా. - పూర్వులు దండశబ్దమునకు బాహ్వర్థమును వ్రాయక సామీప్యార్థమును వ్రాసిరి. ఆ పక్షమందును పొందే అర్థము. బాహువును ఆలింగన ముఖముగా పొందుటే తెలుపుచున్నది.)

---

* "ప్రాయపుగాయకుల్ వెలనెపాన నెగాదిగఁ జూడ, 'తీర్పురా
రాయివి ! దండమీఁద గొసరం దొరకొంటిరి ! మంచిసాములే !
పో ! యిటులైనచో సరసులన్ గవ పిఁకిపు' డంచు నప్పురిన్
గాయజుతూపులమ్ముదురు కొందఱుపూఁటలఁ బుష్పలావికల్." చేమకూర. విజయ ౧-౩౯.

[illegible] కలువ [illegible] (ప్రదేశములు అనియు) - కలువ [illegible] - 'స్వ [illegible]' - కలువ [illegible] - [illegible] ద [illegible]; అనినట్లు కలుసు ధాతువువలన [illegible] అర్థము -

"[illegible]

కలుగ [illegible] గన్గలవు [illegible] వీవి గాఁ

గలజ స్తంభాన..." అనియు. ౨ ఆ. - శబ్దరత్నాకరము). తావులు=పరిమళములు (ప్రదేశములు అనియు), కానము = చూడము (అగపడలేదు అనుట) - పూర్వులు 'కలువతావులు' అని పఠించి కలువకు స్థానములయిన సరస్సు అనియు దానిచే విషయనిగరణమువలన నాభులు సూచితము లనియు వ్రాసినారు. ఈపక్షమున బహుత్వము అవివక్షితము. గాంభీర్యమును బట్టి నాభికి సరస్సుపమ ప్రసిద్ధము. 'మెఱసె నాభి గభీరజలాశయంబనఁగ' వసు. 2 ఆ. 46. 'నాభి హ్రదైః పరిగృహీతరయాణి' మాఘ. 5 స. 29. 'గభీరే తే నాభీసరసి కృత ఝంపో మనసిజః'- సౌందర్యలహరి. 77 శ్లో. [ఒండె, కలువతావులు = సంగమ స్థానములు, కానము - మనకు సంగమించుటకు తావెక్కడ? (కలువ = సంగమము అని నన్నెచోడుని ప్రయోగము కలదు)]. పు. - కలువతావులు = ఉత్పల పరిమళములు (పూర్వోక్త విధమున నే నాభులు అనియు), వాడకయ కలుగు నె=పువ్వు వాడుమూపకుండఁగా నే (పరిచయము లేకయే) కలుగవు - (వాతో మైత్రి చేసి కొందుకేని ఎన్నింటి నేని మనకూటమికిం దగిన రహస్యప్రదేశములను నేను చెప్పఁగలను అనుట).

3. వి.—పడఁతి = ఓ చెలఁదీ, కడిపోదు = పరిమళము చెడదు, (నీపొందులేక నాకు కబళము దిగకయున్నది అనియు), ఈ గేదఁగి ననక = ఈ పైఁడి మొగలి పువ్వును (ఈనీవరాంగమును అనియు), నాకుక ఇమ్ము; పు.—కడిపోమిక = పరిమళము చెడమిని ... [ఇప్పుడు కబళము దిగని మాట లేమి నమ్మంగవసి యొడఁబాపినంతట కబళము దిగ నే దిగదు అనుటయు. —"కబళ పరిమళ తీర్థ్యర్థములయందుఁ। గనుపట్టుచుండును గడియనంగ," ఆం. భా. 3 (61).*

"క. పడఁతికి గవ్వా ధర్మం

వెడలిచఁ గొఱయగునె వెండి? యెవ్వం డైనఁ

గడివోయిన పువ్వులు మఱి

ముడుఁచునె రవిఁకుఁ డగునాఁ డమోఘవిచారా." భోజ. 4 (224).]

4. వి.—అంబుజ ఈక్షణ = తామరవంటికన్నులు గలదానా, జాతులు = జాతులు (పద్మిని, హస్తిని, శంఖిని, చిత్రిణి అను స్త్రీజాతులు), ఏది = కలదా? (నీవు అజాతులలో ఏజాతియందు చేరిన దానవు?) పు. - పద్మినులు పైకముక = తామరల మొత్తములు కూడను ('పద్మినీ పద్మసంఘాతే స్త్రీ విశేషే సరోఽమ్బుజే' మేది. పద్మినీజాతి స్త్రీలు కూడను—తల్లక్షణము రతిరహస్యమున—

'కమలముకుళమృద్వీ ఫుల్లరాజీవగన్ధిః। సురతపయసి యస్యాః సౌరభం దివ్య మఙ్గే,

చకితమృగ దృగాభే ప్రాన్త రక్తే చ నేత్రే। స్తనయుగళ మనర్ఘ్య శ్రీఫల శ్రీవిడమ్బి,

వ్రజతి మృదు సలీలం రాజహంసీవ తన్వీ। త్రివళిలలితమధ్యా హంసవాణీ సుకేశా,

మృదు శుచి లఘు భుఙ్క్తే మానినీ గాఢలజ్జా। ధవళ కుసుమ వాసో వల్లభా పద్మినీ స్యాత్.'),

ఉన్నయెడఁ = ఉన్నతావున, జాతులు = జాజిపువ్వులు (హస్తినీ శంఖినీ చిత్రిణీ జాతులు), ఉనికి = ఉండుట, అరుదె = ఆశ్చర్యము గాదు (తప్పక [illegible].)

---

* తమిళములో కూడ [illegible] గఱ్ఱ, ఇంగ్ల. a bite = food, a mouthful.

అనుచున్=ఇట్లని, అప్పురమునన్=మధురలో, అభిలాషలు=పురుషులమీఁదను (పుష్పలావికలమీఁదను) కోరికలు, ఎనయన్=పుట్టుచుండఁగా, మఱఁగి=ఆపుష్పలావికలను కస్తూరి తొలి నుడిన్=మొదటి మాటను, పలుకుతోడనె=విటులు వచించిన వెంటనే (లేక మాటవెంబడినే), నర్మగర్భంబుగాఁగన్=లోపలపరిహాసముగల యట్లుగా (పైకి పువ్వులం గూర్చియే పలికినట్లును లోపలికి ఎగతాళి యర్థ మగునట్లును—‘ద్రవకేళిపరీహాసాః క్రీడా ఖేలా చ నర్మ చ, అమ.), పల్లవశ్రేణికిన్=విటరాజికి (‘అథ పల్లవః। అస్త్రీ ప్రవాళే నా షిద్గే’ నానా. ‘శ్రేణిః స్త్రీపుంసయోః పఙ్క్తౌ సమాన శిల్పి సంహతౌ’ మేది.), ఒసఁగుచున్=ఇచ్చుచు, పుష్పలావికలు=పువ్వులుకోసి యమ్మెడు స్త్రీలు, అలరులు=పువ్వులను, అమ్ముదురు.

“ఇట వ్యాజోక్తి—

క. తేజరిల వేడ్కతోన। వ్యాజసముద్భూత మైన వస్తువు నెలమిన్
వ్యాజముగఁ జేసి పలికిన, । వ్యాజోక్తి యనంగఁబరఁగు నది యెట్లన్నన్.”

అని జోగి జగన్నాథ పండిత వ్యాఖ్య.

చ. సరసులనర్మ మింపుల నొసంగఁ గదంబపుదండఁ గట్టుచోఁ
గరఁగుటఁ దెల్పుదృక్తరళకాంతులు నుత్తర మిచ్చునంతరాం
తరముల నవ్వులు న్గలువతండము మొల్లలు నంచు మిన్ను గ్రు
చ్చి రహిని రిత్తనూ లొసఁగి సిగ్గు వహింతురు పుష్పలావికల్. 20

పుష్పలావికల్=పువ్వులు కోసెడు (కోసియమ్మెడు) స్త్రీలు, సరసుల నర్మము=రసికు లయిన విటులయొక్క పరిహాస (వాక్య)ము, ఇంపులన్ ఒసఁగన్=తమకు ప్రీతిని గావించుచుండఁగా, కదంబపు దండన్=(ఆవిటులకై) మిశ్రమాల్యమును, కట్టుచోన్=తాము గ్రుచ్చునప్పుడు, కరఁగుటన్=ఆవిటుల సరసోక్తులకు తమ మనస్సు కరంగి నందులకు, తెల్పు...లున్—తెల్పు=సూచకములయిన - దృక్=కన్నులయొక్క - తరళ=తళుకుగల (‘తరళం చఞ్చలే షిద్గే భాస్వరేఽపి త్రిలిఙ్గకమ్’ మేది.) కాంతులున్=ప్రభలును, ఉత్తరము=విటులమాటలకు జవాబు - ఇచ్చునంతరాంతరముల నవ్వులున్=చెప్పునట్టి [ప్రత్యుత్తరమైన నడిమినడిమి హాసితంబులను, కలువతండము=తొగమొత్తము, మొల్లలున్=కుందములును (పా. మల్లెలు), అంచున్=అని భ్రమించి (తమ దృగ్రోచులను నల్లగలువలను గాను తమ నవ్వులను మొల్లలనుగాను భ్రమపడి - యని క్రమాన్వయము - తత్తత్సాదృశ్యము ప్రసిద్ధము), మిన్నుగ్రుచ్చి=ఆకాశమును (అనఁగా ఆదృగ్రోచులను ఆనవ్వులను అవి స్పర్శహీనము లగుటంజేసి మింటివంటివే - దానిని) పూమాలగా గ్రుచ్చి, రహిన్=ఆసక్తితో, రిత్తనూలు=(పూమాలయను భ్రమచేత) పువ్వులులేని వట్టి దారమును, ఒసఁగి=ఆవిటులకిచ్చి, సిగ్గు వహింతురు=అంతలో (తమపొరఁబాటు తమకుం దెలియఁగా) లజ్జపడుదురు.

ఆపురమందు పుష్పలావికలు కడుధూర్తలైనను, విటపుంగవులు వారిని సంయతమోహము పాలుసేయునట్టి సరసభాషణు లనుట.—భ్రాంతిమదలంకారము, యథాసంఖ్యంబును.

సీ. పద్మాస్య, పురి వసుభవితకు నీవ యె
త్తులు వెట్టె దనఁగ తావలసె నిటమ్ము

తెలుపుమా, జాముండు నల రింపొ ఘటికాద్వ
యం బుండు నల రింపొ కంబుకంఠి!
యే వేడుకకు నీవు ఋతు వేళ చెప్పెద?
వువిద, మే మందాఁక నోర్వఁగలమె?
చేరఁగా రాదె, బాసికము గే లొసఁగిన,
యంతనే చెడునె యేణాయతాక్షి?
తే. యనుచుఁ, బరిభాషఁ బోలెఁ ద మ్మాస దొరల
నాడ, మోవిఁ జెలిం గిడి, యూఁగు నవ్వు
కంట నిగుడ, విరు ల్మానుచ్చుకరణిఁ జల్లు
సరసపుజలంబె జాణల మరులు కొల్పు. 21

1. పద్మ ఆస్య = ఓతామరస వదనా, పురిఁ = ఈయూర, అనుభవితకుఁ = భోగించు వానికి, నీవ = నీవే, ఎత్తులు పెట్టెదు = పూవుటెత్తులు (మాల్యములు) కట్టెదవు, అనఁగఁ ఇట కుఁ రావలసెఁ = అని విని నీకడకు వచ్చితిని (ఈయూర మాల్యము లనుభవించువారికి నీవూ వుటెత్తులే శ్రేష్ఠములు అని విని నీవలన వాని విలిచికొన వచ్చితిని అనుట - ఎత్తు = ఎదురు - అనఁగా వలపుకత్తెయే తన విటునికిచ్చు ధనము - కావున - నిన్ననుభవించువానికి నీవే ధనమిచ్చెద వని విని నిన్ను తనియించి నీవలన ఎదురు కైకొనఁగలవాఁడనై నీకడకు వచ్చితిని - అనియర్థాం తరము;)—'అనుభవిత' - అనుభవితృ శబ్దము ఋకారాంతము; నీవ' - అశబ్దమునకు అవధారణా ర్థము వలపుకానివలన ధనముం గైకొనక యని భా. 'ఎత్తులు పెట్టెదు' అనఁగా ప్రయత్న ములు చేసెదవు అని కొందఱు అర్థము చెప్పుదురు; 'అనుభవితకుఁ'-'అనుభవతకుఁ' అను పా. పొరఁబాటు, దానికి అనుభవమునకు అనునర్థమును రాదు, అందలి తల్ప్రత్యయము అప్రసక్తము అంతర్గడువు; 'అనుభవమున కీవ' అని సీతారామాచార్య పా.

2. కంబుకంఠి = శంఖమువంటి కంఠముకలదానా, జాము ఉండు నలరు ఇంపొ = జాము సేపు (ఏడు నర గడియలకాలము) పరిమళము చెడక (వాడక) యుండునట్టి పుష్పము మనోజ్ఞమో, ఘటికాద్వయంబు = రెండుగడియలకాలము మాత్రమే - ఉండు నలరు ఇంపొ = పరిమళము చెడక (వాడక) యుండునట్టి పువ్వు మనోజ్ఞమో, తెలుపుమా = చెప్పుమా; (నీపువ్వులు చాల సేపు చెడకయుండును గావున మాకు అవియే వలయు ననుట) - (గూఢార్థము. - అలరు అనఁగా సంతోషము - సంభోగము అత్యము - నీకు జామసేపు ఉండునట్టి సంభోగము మనోజ్ఞమా - అనఁగా అది కావలయునా, రెండు గడియలే యుండునట్టి సంభోగము మనోజ్ఞమా - అనఁగా ఇది కావలయునా, చెప్పుము. — ఒరులు రెండు గడియల సంభోగమునే యొసంగుదురు, నేను జాముసేపుండుసంభోగము నొసంగుదును గావున నన్నే సేవింపు మనుట;

'ఏక వారావధి ర్యామో రతస్య పరమో మతః
చణ్డ శక్తిమతో ర్యామో రుద్భట క్రమవర్తినోః' రతిసర్వస్వము.

3. ఉవిద = ఓజవరాలా, ఏల = నేను చేయుటకు గోవిందునకు, నీవు ఋతుతో = వసంతాది ఋతుకాలము రానిమ్ము అని, చెప్పెదవు, ఏమి, ఋతువు, అందాఁక = అయాఋతువు వచ్చునంతవఱకు ('గ్రీష్మాదా ప్రీరజ స్వృతుః.' నా.) ఓర్వఁ గలెను = ఓర్వలేను (పోఁగడ నడిగిన వసంతము రాని మ్మని, తామర నడిగిన శరత్తు రాని మ్మని, - ఇట్లు అయా పుష్పములకు అయాఋతువు వఱకు వేచి యుండు మని చెప్పుచున్నావు, మాకు అది ఇప్పుడే కావలయును, నేను వేచనేరను, కావున దోహద విశేషముచే నీవు ఇప్పుడే పుష్పింపఁజేసి యా పుష్పములను మా కిమ్ము అని యర్థము;)—(గూఢార్థము — నేను నీతోడి పొందుకు గోవిందునకు ఋతుస్నానము సమయమునందును నన్ను నీవు మనియెదవే, నేను అందాఁక వేచఁజాలను, కావున ఇప్పుడే నాకు సంభోగం బొసంగుము.); ['ఋతువు + ఏల' అనియేని గ్రహింపవచ్చును. లోలుకు అభేదము కలదు.]

4. ఏణ అయత అక్షి = లేడివలె వాలిక కన్నులు గలదానా ('దీర్ఘమాయతమ్' అమ. 'కృష్ణ సార రురు న్యఙ్కు రఙ్కు శమ్బర రౌహిషాః గోకర్ణ పృష తై ణ ర్శ్య రోహితా శ్చమరో మృగాః.' అమ.), చేరఁగారాదె = నేను నీతావుచేయవలు రాఁగూడదా, కేలు సోఁకినయంతనే = నా చేయి తగిలిన మాత్రానకే, కానికము = నీవు గ్రుచ్చి చక్రయార్థమై పెట్టుకొని యున్న యీ కానిక కుండ (వివాహకాలమందు వధూవరుల కొసటుం గట్టఁబడునది మూఁడు ప్రక్కలు తీరినట్టి సోరవి కేతము), చెడునె=నాశము పొందునా, - (గూఢార్థము.—నిన్ను నేను తగులఁ గూడదా, నీకానికము అనఁగా యౌవనమూలము నాచేయి తగిలిన మాత్రాన వికృతి నొందునా?—అభిప్రాయము మాఫించు కొనవది.);

అనుచుక్ = పూర్వోక్త ప్రకారంబున, పరిభాషఁ బోలెక్ = సంకేతపు మాటలచేతనుం బోలె, తమ్ముక్ (పువ్వు లావికలను గూర్చి), ఆస దొరలక్ = కోరిక పొరలుచుండఁగా అత్యంతాభిలాషతో ననుట), ఆడక్ = విటులు పలుకఁగా, (అపువ్వులావికలు), మోవిక్ చెఱంగు ఇడి [= తమ యధరోష్ఠమును పైఁటచెఱంగుతో కప్పుకొని, అఁగు నవ్వు = అఁపుకొనుచున్న హాసితము, కంటక్ = కన్నులయందు, నిగుడక్ = వెలువడఁగా, విరులు = పువ్వులను, నాన్పు కరణిక్ = తడుపుట కనుమిష చేత, చల్లు = విటులమీఁదనుం బడునట్లు చిలుకరించు నట్టి, కరసపు జలంబె=సయ్యాట నీళ్లే (పకపా లాడుటగా చల్లిన నీళ్లే), జాణలక్ =రసజ్ఞా (లయిన యావిటు) లను, మరులుకొల్పక్ = మోహింపఁజేయును (వశపఱుచుకొను ననుట.)

ప్రకృతవస్తు గోపనార్థమైన యవాస్తవ హేతూక్తి కానందున వ్యాజోక్తి కాదు, శ్లేష మాత్రము. 'నాన్పుకరణిక్' - కైతవాపహ్నుతి.

'ఏల ఋతువు'—'ఋ ఌ వర్ణంబులు రల తుల్యంబులు' బా. వ్యా. - కావున సంధి లేదు. 'అందాఁకక్' = అంత + దాఁకక్ (=వఱకుక్), మోవిం జెఱంగిడుట నవ్వును దాఁచుటకు, నవ్వును దాఁచుట తను బెట్టు చెడకయుండుటకు. 'జాణఁడు' మగాడుల లోనిది.

సీ. ఇంటి మన్త్రజే వంతకుందాభఁ గూడి ని
చ్చలపుఁజూపులు మున్న సంభ్రమింపు,
వెల యొప్పు కవలఁ బో విఱుచుమోవియఁ గోప
[illegible] వెడుచూపు మోమోటఁ ద్రిప్పఁ,

తిరిగినఁ బస్మితోక్తియుక్తిఁ జూపు టొయ్యార
ములఁ బలుకఁ గాదు వను పలుకు లుడుప
నవి గాని కావో నీ కను పరసాపత్న్య
సంపాదనం బుబ్బ నింపుఁ బెనుపఁ,
తే. చతురవచనవిలాసాంగసౌష్ఠవములఁ
బసిఁడిఁ దా నిచ్చినట్టి యప్పుణఁతి మఱవఁ
బతికిఁ గైదువు లందిచ్చు రతివిధమున
విటుల కిత్తురు మాఱి వారు విరులు పురిని. 22

1. ఇంతకు = పుష్పాలు ఇవిగో పుచ్చుకొనుము, అన్నతఱి = అనెడు సమయమందు, కుం......భర - కుంద = మొల్లలవంటి - దంత = పండ్లయొక్క, - అభర=కాంతిని, కూడి = కలసికొని, నిచ్చలపుఁ జూపులు = నిర్దోషము లైన చూపులు, మున్న = ఆదిలోనే, సంభ్రమింపఁగ = పండువు సేయఁగా;

2. వెల, ఒప్పక = ఎక్కువయని, అవల = మఱియొక పువ్వులాడిక కడకు, పోవ = విటుఁడు పోయినంతట, విఱుచు మోవియు = పెదవిని విఱుచు తీరును, కోప మొదవెడు చూపుల = (అవిటునిమీఁద) కోపముతోఁ గూడిన పువ్వులాడిక చూడ్కియు, మొమోటక త్రిప్పఁగ = దాక్షిణ్యము గలవాఁడై వెనుకకు వచ్చునట్లు చేయఁగా (అచూడ్కి చేతను ఆమోవి విఱుపుచేతను అతఁడు మొమోటపడి మరల ఆపువ్వులాడిక కడకే వచ్చు నని భా.);

3. తిరిగినఁ = మరల తనకడకే అవిటుఁడు రాఁగా, సస్మిత ఉక్తియుక్తిఁ = చిఱునవ్వుతోఁ గూడుకొన్న మాటయును, చూపు టొయ్యారములఁ = చూపుయొక్క విలాసములును, అగుఁ గాదు అను పలుకులు ఉడుపఁ = వెల సరి యనియైన హెచ్చు అనియైన పలుక నీయక చెప్పిన వెలకే కొనునట్లు చేయఁగా (అట్లు వశీకరించుచుండఁగా);

4. నీకుఁ, అవి గాని=అపుష్పాలేగాని, కావో = వేఱుపుష్పాలు పనికి రావా (గూఢార్థము — నీవు దాని పుష్పాలేగాని నాపుష్పాలు పనికి రావా - అపువ్వులాడికలను మరులుకొని నన్నొప్పుతి కించెదవు అని భా.), అను=అని, పరసాపత్న్య సంపాదనంబు=అన్యపువ్వులాడికతో తనకు సవతి తనమును కల్పించు కొనుట (అదియు తానును అవిటునికి విటకత్తెలు అని కల్పించుట), ఉబ్బఁ = గర్వమును, ఇంపుఁ = ప్రీతిని, పెనుపఁ = వర్ధిల్లఁ జేయుచుండఁగా;

చతుర...లఁ — చతురవచన=చదురు మాటలు - విలాస=ఒయ్యారములు - అంగసౌష్ఠవములఁ=అవయవసౌందర్యము - అనువాని (మూఁటి) చేతను, తాను=అవిటుఁడు, పసిడి ఇచ్చి నట్టి అప్పుణఁతిఁ = ఎవతెను పుష్పాలకొఱకు ముందుగా బంగారము సంచకారముగా ఇచ్చి యున్నాఁడో అవనితను, మఱవఁ=అవిటుఁడు మఱచి పోఁగా, పతికిఁ=మన్మథునికి, కైదువులు= ఆయుధము లయిన పుష్పాలను, అందిచ్చు రతి విధమునఁ=కైత్రయాత్రకై తెచ్చి చేత నుంచు రతివలె, వారు=ఆయూరి పువ్వులాడికలు, విటులకుఁ, విరులు=పుష్పాలను, ఇత్తురు. (రతి [illegible] [illegible] [illegible], కైదువు లిచ్చుట [illegible] ద్రష్టలకు [illegible]

తే. [illegible] [illegible] [illegible] [illegible],
పరపథగజధ్వనికిఁ బో[illegible] [illegible] [illegible],
దృక్పుటలు వైరులకుఁ బంపు కృత్యలన వ
[illegible]నుగతిఁ జేరు వెలిఁ గరు లగ్గలికల. 24

1. [illegible]=ఏనుఁగులు, ఉపరి...కిఁ - ఉపరి = (మెడ) [illegible] - [illegible] = ([illegible]) [illegible] - జన=మనుష్యునియొక్క (మావటివానియొక్క యనుట) - [illegible] = [illegible] [illegible] (అట్లు చేయవలదు అని వదలింపుచు), చెవిదార్చి = చెవియొగ్గి విని, అగ్రాగంబై= [illegible]వైపు మొగముంచి (తలపైకెత్తి), బయల్ చిమ్మిచిమ్మి = ఆకాశమును [illegible] [illegible];—చెవిదార్చుట మదమెక్కియుండుటచే అప్రయత్నముగా మావటీనిమాట వినఁబడనం [illegible]; అగ్రోగంబై బయల్చిమ్ముట నివారణసేయఁ గూడ దను నభిప్రాయమును అతనికి [illegible]టను; 'చిమ్మిచిమ్మి'—ఆమ్రేడనము ముహుర్థకము.

2. మిన్ను అవియఁగ = ఆకాశము బ్రద్దలగునట్టుగా (పా. మన్నవియఁ=భూమి బ్రద్దలగునట్టుగా), త...రుఁగ - [illegible]ంచు = అదలించుచున్నట్టి - తోత్రధరుఁ = బరిగోల ('తోత్రం వైణుకమ్' అమ.) పూనినవానిని, గవను=పురద్వారము, మెన్ను=తనవీపును, ఒరయఁగ = రాచు [illegible]నట్లుగా, బందపుదాంట్లఁ=[illegible]లుగలకాళ్లతో దాంట్లు వైచుచు, [illegible] = [illegible] మాటికి [illegible]; [మిన్నవియ బిగ్గరగా దట్టించుట ఇతఁడు కడుబల్లిదుఁడు చావఁగొట్టును అని [illegible]; గవను వెన్నొరయుట దాంట్లచేత; దాంట్లు బందముల చేత.]

3. ద్వారవేదులు = వాకిళ్లకడనుండు తిన్నెలను, చలువచేఁ = అచ్చటి చల్లఁదనముచేత, ఎఱింగి, నిల్చి, తత్ జనజిఘృక్షకుఁ = అందలిమనుష్యులను పట్టుకొనునిచ్ఛచేత, కేలు = [illegible] మును, సాఁచిసాఁచి=మరలమరలపొడిగించి; 'చలువ'—కల్లా[illegible]నగు కారణముల చేత; చలువచే వెలుంగ వేళ, కంటికి కనఁబడవా యనిన, మదమెక్కియుండుటచే ముందువేదులవైపు సరిగా చూడలే [illegible], చలువచే వేదు అవి తెలిసిన [illegible]నంతరము అటు చూచిన [illegible] [illegible] 'జిఘృక్షు' మదముచేత.

4. గండ అల్పదానము=చెక్కులలోని యించుక మదజలము, [illegible] = [illegible] గిడిగిడియను వాద్యముయొక్క ధ్వనుల (ను ఏనుఁగు వినుట) చేత, [illegible] = [illegible] - అనఁగా - మిక్కుటముగా, ఉబ్బఁ = ఉప్పొంగఁగా, [illegible] = [illegible], [illegible] = [illegible]తో, [illegible] = మాటిమాటికిం గొట్టి; - [illegible]ధ్వనిచే ఏనుఁగులకు కోపము వచ్చినందున దాన ముబ్బుటయు [illegible] [illegible] గొట్టుటయు.

[illegible] [illegible] = [illegible] [illegible]చేత, [illegible] [illegible] [illegible] = [illegible] [illegible] [illegible] వచ్చి మరల మెలుకడి, పరపథగజధ్వనికిఁ = [illegible]లోని [illegible] [illegible]చేత, [illegible] = ఊరు వెడలిపోక, తిరిగితిరిగి=మరలమరల ఊరిలోనికి ప్రవేశించి, [illegible] అనుగతిఁ =[illegible] ('[illegible] [illegible] [illegible]' అమ. [illegible]=ఆఁడుమృగము.) వెంబడించుటచేత, [illegible] = [illegible], అగ్గలికలఁ = ఉత్సాహములతో, దృక్పుటలు = చూడ్కులనెడి[illegible], వైరులకు = శత్రు [illegible], బంపుకృత్యలఁ అనఁ =[illegible] పంపెడు సంహారక [illegible] అనునట్లు [illegible] [illegible] ([illegible]. 'కృత్యా క్రియా [illegible], [illegible]. '[illegible] [illegible] [illegible] [illegible].

*భార్గవ విక్రీతమైన కృత్యచేతం బంపింప బడకట్టిన అని తత్ర విష్ణుపురాణ ప్రయోగము.),
చేరన్ = పోవును. [విలిరేయనుఁగులు లేనుపలి కేఁగుటవి గావి ఒందువిధమున కేఁగింప బడివిగా దని
భా. అపాండ్యునికి అట్టి మదపుటేనుఁగులు పెక్కులు గల వని భా.—మత్తగజస్వభావోక్తి.]

'ఏఱులుగన్ - ఇచ్చట క్రియావిశేషణము నకు నుబ్యంతం బగుధాతువు అనుప్రయుక్తమై హ్రస్వమును బొందినది. 'ఏఱులుకాఁగా' అనఁగా ఏఱులై ప్రవహింపఁగా అని యర్థమగునట్లుగా 'ఏఱులు' క్రియావిశేషణముగాక నుబ్యంతముగనుం గర్తయగునేని, అపక్షంబున 'కన్' అని హ్రస్వంబురాదు; కావున 'ఏఱులుగన్' అనునది ఉబ్బుటకు (క్రియా)విశేషణము కావలయును. పూర్వకాలికంబునకు 'ఉబ్బి' కి 'ఉబ్బి' తో సమానాశ్రయత్వము లేమింజేసి ఇప్రత్యయము ఘటిల్లదు, అందుకై 'ఉబ్బన్' అనియే పఠింపవలయును.

ఆపురమున మదపుటేనుఁగులు తమ్ము ఇచ్చవచ్చినట్లెల్ల పోనీయక మావటీఁడు అదలించు నందులకు కెరలుచు, బరిగోలతో పొడుచువానిని బందాలలోనే యుండియు దాంట్లతోనే మాటి మాటికి తఱుముచు, చలువచే ఇండ్లవాకిళ్ల తిన్నెల నెక్కి అందుండువారిని పట్టఁబోవుచు, డిండి మధ్యనికి గండమదము ఏఱులవలె నుబ్బుచుండఁగా, ఆడిండిమవాదకుని తాల యూప్పుచు, వెదుర కోలలపెట్లకు వీడు వెడలియు, ఊరిలోనే వేఱుదారిం బోవు నేనుఁగు ఘీంకారము విని మరల ఊరిలోనికి తిరుగుచు, తుదకు పిడియేనుఁగు కనఁబడఁగా ఊరివెలుపలికి దానివెంట మహోత్సాహముతో పరువిడుచు, వైరిభయంకర మయినచూపులు చూచుచు పోవును.

ఉ. పై ననిశంబు సల్లుకొను పాంసువుపై ఖగతుండఖండితా
లానమహామహీరుహఫలచ్యుతబీజము లుత్థిపత్కరాం
భోనిబిడాప్లుతి న్మొలవఁ బొల్చు నగమ్యతఁ దూలుచు న్పురో
ద్యానముల న్మదేభములు ప్రాణముతోడినగంబులో యనన్. (25)

పుర ఉద్యానములన్ = ఊరి తోఁపులయందు, మద ఇభములు = మత్తగజములు, పైన్ = తమ యొడలిమీఁద, అనిశంబు = సర్వదా ('సతతానారతాశ్రాన్త సన్తతావిరతానిశమ్' అమ.), చల్లుకొను పాంసువుపైన్ = తాము తొండముతో చల్లుకొనెడి దుమ్మమీఁద ('రేణుర్ద్వయోః స్త్రియాం ధూళిః పాంసు ర్నా న ద్వయో రజః' అమ. పా. పాంశుః), ఖగ...లు - ఖగ = పక్షుల యొక్క ('ఖగే విహఙ్గ విహగ విహఙ్గమ విహాయసః' అమ.) - తుణ్డ = నోళ్లచేత ('వక్త్రాస్య వదనం తుణ్డ మాననం లపనం ముఖమ్' అమ.) - ఖండిత = కొఱుకఁబడిన (ఫలవిశేషణము) - ఆలాన = (ఏనుఁగులకు) కట్టుఁగంబ మయిన ('ఆలానం బన్ధన స్తమ్భే' అమ.)—మహామహీరుహ = పెద్దచెట్టు యొక్క ('వృక్షో మహీరుహః శాఖీ' అమ.) - ఫల = పండ్లనుండి - చ్యుత = రాలిన - బీజములు = గింజలు, ఉత్...తిన్ - ఉత్థిపత్ = మీఁదచల్లుకొనెడి - కరఅంభః = తొండపునీటియొక్క - నిబిడ = దట్టమయిన - ఆప్లుతిన్ = తడుపుటచేత, మొలవన్ = మొలకలెత్తఁగా, అగమ్యతన్ = సమీపింప రానివై (కొండలును అట్టివే), తూలుచున్ = ఊఁగులాడుచు, ప్రాణముతోడి నగంబులో యనన్ = ప్రాణముగలవై సంచరించుచున్న కొండలో యనునట్లు, పొలుచున్ = ఒప్పారుచుండును.

ఆపురమందు, ఊరితోఁపులలో మత్తేభములు - తాము నిరంతరము తొండములతో దేహముమీఁద చల్లుకొనెడి దుమ్ములో, తమకు కట్టుఁగంబములై యున్న మహావృక్షముల పండ్లను పక్షులు కొఱుకటంజేసి, వానిగింజలు పడఁగా, తాము తొండములతో ఎత్తి పయిం జల్లుకొనెడి నీటి

పట్టంపుఁ బడిచేత మొలకలెత్తఁగా, ఆస్థితిలో చేయవలసిన పనికిని శక్యముగాక, ప్రాణముతోడి వడగొండలవలె ఊఁగులాడుచు సంచరించుచుండును.—ఉత్ప్రేక్షాలంకారము.

శా. మౌనిక్రోధవిధూతపత్త్రముల మా మాతో సపత్త్రుల్గదా
కానీ రం డని కేకరాక్షిరుచి మొక్కల్ ప్రక్కల న్శార్ఙ్గతూ
ణానల్పాహిపకల్పకాండతతులం దారం బురిం బొల్చు నా
జానేయంబులు ఫేనహాస మిడి కైజామోర లల్లార్చుచున్. 26

పురిన్=మధురాపురమందు, ఆజానేయంబులు=ఉత్తమజాతిగుఱ్ఱములు ('ఆజానేయాః కులీనాస్స్యుః' అమ.), మౌ...లము—మౌని = శాలిహోత్రమునియొక్క - క్రోధ = కోపముచేత - విధూత=పోఁగొట్టఁబడిన - పత్త్రములము=ఱెక్కలుగలవారము (అనఁగా - ఱెక్కలులేనివారము— 'పత్త్రం వాహనపక్షయోః' అమ.), ఔ మాతోన్, సపత్త్రుల్గదా = ఱెక్కలులేనివారలుగదా, కానీ రండు=వచ్చి వేగముచూపుఁడు, అని=అనుటయర్థముగా, కే...క్కల్ - కేకరఅక్షి=మెల్ల కంటియొక్క ('వలిరః కేకరే' అమ. - అపాంగముకడకు ఒఱగిన తారక కలిగినకన్ను మెల్లకన్ను - ఆకేకరదృష్టిలక్షణము.-

'ఆకుఞ్చిత పుటాపాఙ్గసంగ తార్ధనిమీలితా
ముహుర్వ్యావృత్తతారాచ దృష్టి రాకేకరా మతా.')—

రుచి=కాంతులయొక్క - మొక్కల్=అంకురములు, ప్రక్కలన్=పార్శ్వములయందు, శా...లన్—శార్ఙ్గ=సింగిణి విండ్లతోఁ గూడిన - తూణ=అమ్ముల పొదులయందలి - అనల్ప=గొప్ప - అహిపకల్ప = పాపతేండ్లవంటి - కాండ = బాణములయొక్క - తతులన్ = సమూహములయందు, తారన్ = చొచ్చుచుండఁగా, ఫేనహాసము = నురుగనెడి నవ్వును, ఇడి = నవ్వి, కైజామోరలు = కళ్లెము పైకెత్తి బిగఁగట్టిన ముఖములను, అల్లార్చుచున్=ఊంకించుచు, పొల్చున్=ఒప్పుచున్నవి.

గుఱ్ఱములకు కడకంటి పార్శ్వదృష్టియు, నోటఫేనంబును, కళ్లెమెత్తి బిగఁగట్టినప్పుడు తల యూంకించుచుండుటయు స్వాభావికము. మఱియు వారికి పూర్వము ఱెక్కలుండి మునిశాపము వలనం బోయినవి. బాణములకు ఱెక్కలు గట్టియుండును. ఆపురియందలి యుత్తమజాత్యశ్వముల యాకేకరదృష్టులు తమప్రక్కలం గట్టియున్న సింగిణి విండ్లతోడియమ్ములపొదులలోని పాఁపతేండ్ల వంటి బాణములమీఁదికి ప్రసరించుటయు, ఫేనంబును, తలయూంకించుటయు నెట్లున్న దనఁగా, 'మాకు మునిశాపమువలన ఱెక్కలుంపోయినవి, మీకు ఉన్నవి, అయినను మీరు వేగములో మాతో రండు' అని యాబాణములను పరిహాసపూర్వముగా పందెమునకు పిలుచుచున్నవో యనునట్లున్నది. అందలి గుఱ్ఱములు శరములకన్న వేగవంతము లని యర్థము. మహావేగము లనుట. - వాచకము లేమిచే గమ్యోత్ప్రేక్ష; 'అహిపకల్ప' - ఉపమ; 'ఫేనహాసము' - రూపకము.

'మౌని క్రోధ విధూతపత్త్రములము.'—

''పురా సపక్షా వాజినో విచేరుః ఖేచరాః కిల,
గన్ధర్వైః సముత్పన్నాః సదా స్వచ్ఛన్దచారిణః.
తేషాం వా య్వాప్సదగ్రై ర్గర్ధైర్విలక్షణాః
తస్య శక్రో జగా దేదం శాలిహోత్రం మహామునిమ్.

భిన్ద్ధి పక్షా నమీషాం త్వం యథా స్యు ర్వాహనాని మే;
ఇతీశాస్త్రేణ సోఽప్యేషాం పక్షాం స్తత్ప్రికయోఽచ్ఛినత్.
తతః ప్రసాదితస్తైస్తు ప్రాదా ద్వర మిమం మునిః
యుష్మత్పృష్ఠోపహో వేగ శ్చరణానాం భవిష్యతి,
యూయం శక్రాదిదేవానాం వాహనత్వం గమిష్యథ,
తథా భూమి పతీనాం చ గౌరవేణ సమన్వితాః.'' శార్ఙ్గధరుఁడు.

'సపత్త్రల్' - స్త్రీత్వము తతులు అను మహతీతర స్త్రీలింగమునకు విశేషణమగుటచేత; పాక్షికముగా 'సపత్త్రములు' అనవచ్చును. 'సపత్త్రుల్' అను పా. అసాధువు. 'శార్ఙ్గ' మ్ముం జెప్పుట వైణవమున కన్న శార్ఙ్గము బలిష్ఠముగావున; తదీయబాణములు దృఢతరములును వేగవత్తరములును గావున అంతకన్న వేగవంతము లగుట గుఱ్ఱములకు పరమోత్కర్ష. 'ఆజానేయంబులు' - 'ఆజాన' అని ఆఫ్రికాఖండములో నొకదేశము, అందు ఉత్తమాశ్వము లుత్పన్నములై యితర దేశములకుం దేఁబడును. ఆజానదేశ భవములు గావున, ఆజానేయసంజ్ఞ. అయినను 'అజగతి క్షేపణయోః - ఆజేన క్షేపేణ ఆనేయాః ప్రాపణీయాః ఆజానేయాః' అని నిఘంటువ్యాఖ్యాతలును,

'శక్తిభి ర్భిన్న హృదయాః స్ఖలన్త శ్చ పదేపదే
ఆజానన్తి యతః సంజ్ఞా మాజానేయా స్తతః స్మృతాః.'

అని అశ్వశాస్త్రకారులును వ్యుత్పత్తిని కల్పించుకొన్నారు. 'కానీ' = 'కానిమ్ము' ఇట్లది ఏకవచన మైనను అవ్యయమైపోయి యంగీకారమాత్రమును దెలుపుచున్నందున 'రం' డను బహువచనముతో ప్రయుక్తమైనది. 'కైజా' - 'ఖైజ్' అను పారసీక శబ్దమునుండి వచ్చిన దని బ్రౌను దొరగారు. 'శార్ఙ్గ' - వేగపుఁబందెములో సింగిణి విండ్లుచేరకున్నను వీని ప్రేరణలేక బాణమునకు వేగము కలుగదుగావున వీనిం జెప్పుట.

చ. చలమున సింగిణీతరకసంబులఁ గట్టక మాన, రంపపె
న్నెలగతి మాగతి న్వెనుకఁ జిక్కక మానదు, తప్పిదారి వె
న్నొలసినఁ దారు ము న్నెఱుఁగకుండుట నొచ్చెము సాదికోటికిం
చలమినచింతఁ ద్రవ్వికొను నంఘ్రితుద న్బురిలోనివాహముల్. 27

పురిలోనివాహముల్ = ఊరిలోని గుఱ్ఱములు ('వాజి వాహార్వగన్ధర్వ' అమ.), (ఇట్లు తలపోసిన వఁట) - చలమునన్ = వైరులమీఁది రోషముచేత, సింగిణీతరకసంబులన్ = సింగిణివిండ్లతోడి యమ్ములపొదులను, కట్టకమానరు = (మారౌతులు తప్పకుండ మాపార్శ్వములకు) కట్టుదురు; అంపపెనుపెలగతి = బాణములయొక్క పెద్దయలుఁగుయొక్క గమనము, మాగతిన్ = మాగమనములో, వెనుకఁ జిక్కకమానదు, తప్పిదారి = ఒకవేళ, వెన్నొలసినన్ = (వీఁపునకు అప్రయోగించిన) బాణంపుటలుఁగు తగిలెనా, తారు మున్ను ఎఱుఁగకుండుట = ఇట్లు అగు నని ఆరౌతులు తాము ముందుగా నూహించుకొనమి, సాదికోటికిన్ = ఆరౌతులసమూహమునకు ('అశ్వారోహాస్తు సాదినః' అమ.), ఒచ్చెము = కొఱఁత, అందున్ = ఇట్లని, అలమినచింతన్ = కమ్ముకొన్న విచారముచేత, అంఘ్రితుదన్ = పాదాగ్రముచేత, త్రవ్వికొనున్ = నేలను ద్రవ్వుకొనుచుండును.

లోకములో చింతాక్రాంతులయినవారు పాదాగ్రముతో నేలను గీచుచుండుట ప్రసిద్ధము; గుఱ్ఱములకు గొరిజలతో నేలఁ ద్రవ్వుచుండుట స్వాభావికము; కావున ఆపురిలోని గుఱ్ఱములు

అట్లు గొరిజలతో నేలం ద్రవ్వుచుండుటయె ట్లున్నదనఁగా— మారౌతులు శత్రువులమీఁది కోపము చేవారిని సంహరించు సాధనము లయిన సింగిణులతోడి యమ్ములుఁగల పొదులను మా ప్రక్కలం గట్టుకొనక మానరు. మఱి వారు దవుడు సేయుచు బాణములం బ్రయోగించిన, ఆబాణములు మావేగములో వెనుకఁబడుట తప్పదు. అట్లు వెనుకఁబడి వచ్చుచుండుటలో ఒకవేళ ఎట్టకేలకు (మమ్మువారు నిలుపుట లోనగు కారణములచేత) ఏదేనొకబాణము వీరివీఁపునకుం దగిలెనా, అట్లు అది తగులు నని తాము ముందుగా నూహించుకొనమి, అనఁగా మావేగము బాణవేగముకన్న నెక్కుడని సమయాన తలంచుకొనని కొఱఁత, మాదొరలయిన రౌతులకుం గలుగును; అయ్యో! ఇందులకేమి సేయ నగు! — అని మెండుకొన్న విచారముచేత నేలను గొరిజలతో త్రవ్వుచున్నవో యన్నట్లుండును.— హేతూత్ప్రేక్ష-గమ్య.

'సింగిణీ తరకసంబులు' - 'అచ్ఛికంబుతోడ స్త్రీసమంబు ప్రాయికంబుగా ద్వంద్వంబగు' బా. అట్లయినట్టి ద్వంద్వసమాస మిది. 'మానరు' అను వ్యతిరేక ప్రయోగముచేత 'కట్టక' అనఁగా కట్టుట యని భావార్థమే పర్యవసించినది. 'సెల' - ఈపదము సమూహార్థకమని పూర్వ ముద్రణవ్యాఖ్య, కాని ఆకరములందు ఆయర్థము లేదు, బాణపుములికి యను నర్థము కలదు. * 'తప్పిదారి' - ఇట అప్రథమపై దాదేశము గసడదవాదేశ సూత్రమందలి బహుళగ్రహణము చేత సిద్ధము. ఇట్లే లోకమందు ఈప్రయోగము.—

'ఆషాఢ శుద్ధపఙ్చమ్యాం వచ్చెనే వృద్ధగౌతమీ
అథవా తప్పిదారేణ ద్వాదశ్యా మదితప్పదూ'.

నరసభూపాలీయములో యమకమున త్వార్థకారము పై తాక దాదేశము కలదు:—

'కపురాల వన్నెచొక్కపురాల నగుమేని । కపురాలఁబోలుబింకంబు వణఁచి
దనరుచులు లోకములు నిండఁ దనరుచుండు.'

'తారు మున్నెఱుఁగకుండుట'—'తారు వెన్నెఱుఁగకుండుట' అని పూర్వముద్రణము. 'మాఱు వెన్నెఱుఁగకుండుట' అని ఒక పా. దానికి 'మాఱువెన్ను=వీఁపునగాయము' అని వ్యా. వ్రాయఁబడియున్నది. కాని ఆయర్థము ఆపదములకు ఆకరములం దెక్కడను గనఁబడలేదు. 'వెన్నొలసిన' ఒచ్చె మేమి యన, యుద్ధమునం బలాయితు లయి వచ్చువారికి వైరులు తఱుముకొనివచ్చికొట్టుచో వెన్నున గాయము లేర్పడును; గాన ఈరౌతులు అట్లు పలాయితులై వచ్చి రని ఆవెనుగాయములం జూచువారు తలంతు రను నొచ్చెముగాని నొప్పికైన యొచ్చెముగాదు. 'మాఱువెన్ను' అనుపాఠముతో - వైరులకు అనభిముఖముగా నున్నవెన్నును వారి కభిముఖముగా మార్చుట, అనఁగా వైరులనుండి పాఱివచ్చుట, దాని నెఱుంగకుండుట ఆకార్యము ఎన్నఁడును చేయకుండుట. అప్పుడప్పుడు రణమునుండి పలాయితు లగువారికి వెనుగాయము అలవాటుపడి యుండుటచే ఒచ్చెము గాదుగాని అట్లు పలాయనము చేయ మని నియమముగల వీరులకు అది యొచ్చెము, తమరౌతులు అట్టి నియమము గ్గలవారు గాన వారికి వెనుగాయము ఒచ్చె మని అగుఱ్ఱములచింత. - అని వ్యాఖ్య చేయవచ్చును.

ఉ. అంజ సమానవాయుగణ మంతయు ఖంజతఁ జిక్క, నాజవో
ష్మం జని యుబ్బి చిక్కనిసమానపువాయువు లో నొకండు గ

* చూ. నన్నెచోడ. 'తప్పన దాయలేక' 5-75. (= తెలిసియూ తెలియకయూ చేసి.)

ల్పిం జనియించు దుర్యశము మేల్కొని లేవానవేళ వాజు లూ
ర్పం జెడుమాణిబంధముకురంబుల కాలిమపేరఁ గార్కొనున్. 28

వాజులు=ఆపురియందలి గుఱ్ఱములు, అంజన్ =అంగలో (అంగ వేసినమాత్రననే), సమాన వాయుగణము=తమకు సమానములని వాడఁబడిన గాడ్పులయొక్క సమూహమంతయు, ఖంజతన్ =కుంటుఁదనంబుచేత (వేగము చాలమిచేత ననుట-'ఖోడే ఖఞ్జః' అమ.), చిక్క=వెనుకఁబడఁగా, ఆ జవ ఊష్మన్ = ఆ వేగమువలని వేఁడితో, చని = పోయి (పర్విడి యనుట), ఉబ్బి= అజయమునకు కరము సంతోషించి, చిక్కని=వెనుకఁబడనట్టి, సమానపువాయువు=సమానమను పేరిగాలి (తమకు సాటియైన గాలి), ఒకండు = ఆ జితవాయుగణములోనిది గాక వేఱొకటి, లోన్ =తమ కడుపులోనే, కలిన్ =ఉండుటవలన, జనియించు దుర్యశము = పుట్టునట్టి యపకీర్తి, మేల్కొని=నిద్రలేచి, లేవానవేళన్ =(ఉప్పుగండ్లను) నాకెడు సమయమున, ఊర్పన్ = (ఆగుఱ్ఱములు) శ్వాసమును పైకి పొలయింపఁగా, చెడు...లన్ - చెడు = వన్నె మాయునట్టి - మణిబంధ ముకురంబులన్ = అద్దములవంటి సైంధవలవణంపుఁ బెళ్లలయందు ('సైన్ధవోఽస్త్రీ శీతశివం మాణిబన్థం చ సిన్ధుజే' అమ. - మణిబంధ మను గిరిలో పుట్టినది.), కాలిమపేరన్ = నలుపనియెడి మిషచేత, కార్కొనున్ = మెండుకొనును.

ఆయూరి గుఱ్ఱములు, ప్రతివాఁడును తాను తన సమానులలో నుత్తముఁడు కావలయు నని కోరునుగాన, అట్లే తమకు సమానము లని ప్రసిద్ధము లయిన వాయుగణముల నన్నిటిని తొలియంజలోనే కుంటుపఱిచి, వెనుక విడిచియు, ఆవేగమువలని వేఁడిచే సంతోషంబునం బరువిడుచుండియు, సమాన మనుపేరు గలదగుటచే సమానమైన మఱియొక వాయువు తా మెంతవడిగా పర్విడినను వెనుకఁ బడనట్టిది తమ కడుపులోనే యున్నదను నపకీర్తిని కడుపులో వహించి యున్నవి. అది ప్రాతఃకాలమందు అవి నాకెడు సైంధవలవణంపుఁ బెళ్లలయందు వానియూర్పుల చేత నలముకొన్నట్టి దట్టంపు నలు పనెడి మిషచేత స్పష్టపడుచున్నది. - కైతవాపహ్నుతి.

'గణ' మనుట - ఆవహప్రవహాది సప్త భేదములం బట్టి.—

'భూవాయు రావహ ఇహ ప్రవహ స్తదూర్ధ్వః
స్యా దుద్వహ స్తదను సంవహ సంజ్ఞకశ్చ
అన్య స్తతోఽపి సువహః పరిపూర్వకోఽస్మాత్
బాహ్యః పరావహ ఇమే పవనాః ప్రసిద్ధాః'. గోశా.

'జవోష్మన్' - 'జయోష్మన్' అన్నను మెఱుఁగే 'జని యుబ్బి' - 'జనియించు' అని పూర్వ ముద్రణ పా. 'జని యుబ్బఁ జిక్కని' అని మఱియొకపాఠము. సమానవాయువు పంచప్రాణములలో నొకటి, దేహమున ఎప్పటికి నుండునదిగాని అప్పుడప్పుడు జనించునదికాదు. కావున 'జనియించు' పా. సరిగాదు. 'లో నొకండు'—

'ప్రాణోఽపానః సమాన శ్చోదానవ్యానౌ చ వాయవః,
హృది ప్రాణో గుదేఽపానః సమానో నాభిసంస్థితః
ఉదానః కణ్ఠదేశస్థో వ్యానః సర్వశరీరగః.' అమ.

'లేవానవేళ' - ప్రాతః కాలము - 'లవణస్యాదౌ సమాస్వాదాయ విలేహ్యమాన మాణిమంథ శిలాశకలంబులు' అని నైష. 8 ఆ. 14 లో 'విభాత లక్ష్మీవిలాసు'మునకు విశేషణము.

'దీర్ఘేష్వమీ నియమితాః పటమణ్డపేషు
నిద్రాం విహాయ వనజాక్ష వనాయుదేశ్యాః
వక్త్రోష్మణా మలినయన్తి పురోగతాని
లేహ్యాని సైన్ధవశిలాశకలాని వాహాః.' రఘు. 5 (73).

'కల్తిం జనియించు' - 'వర్గయుక్సరశములు పరములగునపు డొకానొకచో ద్రుతమునకుఁ బూర్ణబిందువును గానంబడియెడి.' బా. కావున నిట సరశము పరముకాఁగా ద్రుతమునకు పూర్ణబిందువు. 'కాళిమ' - అపకీర్తి నలుపని కవిసమయము.

మ. ఇలఁ బాదద్వయి రాయ నల్కొసఁగు నెంతేఁ బాఱుచోఁ, నంకెవ
న్నెలు రెండై లఘువం దకీర్తియిడు మున్నే యెక్కుచోఁ, నిందు నెం
దుల కే మౌదు మటంచు సాదు లలయన్, దూర్ణోచ్చము ల్వాజు లం
దలరున్ బాహ్లికపారసీకశకధట్టారట్ట ఘోట్టాణముల్. 29

(ఈగుఱ్ఱములు), పాఱుచోన్=పర్విడు సమయమందు, ఇలన్=నేలమీఁద, పాదద్వయి=మా రెండడుగులును, రాయన్ = రాచుకొనుటచేత, (మాకు), ఎంతేన్ = ఎంతేని = మిక్కిలి, అల్కు=భయమును, ఒసఁగున్=కలిగించుచున్నవి; మున్నే=ఆదిలోనే, ఎక్కుచోన్=మేమెక్కునప్పుడు, అంకెవన్నెలు రెండు ఐ=(అంకెవన్నె యనఁగా రౌతు కా లుంచి యెక్కుటకుఁగాను గుఱ్ఱమునకు పార్శ్వమున వ్రేలఁగట్టెడి యినుప వలయముతోడి వాఱు) అంకెవన్నెక్రింద అంకెవన్నెయున్నవే గాని ఎక్కుట కసాధ్యంబై, లఘువందున్ = ఇంచుకలో (లేక - గంతునందు), అకీర్తి యిడున్ = మాకు సామర్థ్యము చాల దని అపకీర్తిని కలిగించుచున్నవి; ఇందున్ ఎందులకున్ ఏమి ఔదుమె=ఈ రెండుకష్టములలో దేనిచే నేమికీడుం బొందుదుమో, అంచున్=అని, సాదులు=రౌతులు, అలయన్=ఆయాసపడునట్లుగా, తూర్ణ ఉచ్చముల్=వేగవంతములును పొడవులు నయిన, వాజులు=గుఱ్ఱములు, బాహ్లిక పారసీక శక ధట్టా ఆరట్ట ఘోట్టాణముల్=ఈచెప్పిన బాహ్లికాది దేశోద్భవములు, అందున్ = ఆపురమందు, అలరున్ = ఒప్పుచున్నవి.

ఉత్తమాశ్వములు అతివేగముగా పర్విడునప్పుడు దేహము దీర్ఘమై కడుపు నేలకు తగులునట్లు తగ్గుటయు, అత్యున్నతాశ్వములకు నిచ్చెనవలె ఎక్కుటకై ప్రక్కకు రెండేసి అంకెవన్నెలు వేయుటయుం బ్రసిద్ధము; అతగ్గుటచేత రౌతునకు కాళ్లు నేలకు తగులునని భయము కలుగును, ఒక యంకెవన్నెనుండి ఇంకొక యంకవన్నెమీఁదుగా నిచ్చెన మెట్లెక్కినట్లు ఎక్కుటలో రౌతునకు లగువు లేనివాఁడని యపకీర్తి గలుగును. అతి వేగముచేతను అత్యోన్నత్యముచేతను పైఁజెప్పిన భయాకీర్తులను వానివలని చింతను రౌతులకు కలిగించునట్టి గుఱ్ఱములు బాహ్లికాది దేశోద్భవములు ఆపట్టణమందు ప్రకాశించుచుండును. - అల్కొసఁగుట, అకీర్తియిడుట, అలయుటయు— అతిశయోక్తి.

'ఒసఁగు' పా. 'ఒదవు.' 'ఎంతే' - పా. 'ఎండే' 'లఘువందు' - పూర్వముద్రణ తద్వ్యాఖ్యలలో 'లఘిమందు' అని పా. 'లఘిమయందు' అని రూపము సిద్ధించునుగాని 'లఘిమందు' అని సిద్ధింపదు. 'లఘువు' అను శబ్దమునకే గంతు అను నర్థమును బ్రౌనుదొరగారు వ్రాసియున్నారు. అపక్షమున దీనిని ఆంధ్రవ్యవహారములో అర్థము మాఱిన సంస్కృతశబ్దములలో నొకటిగా భావింపవలయును; లగువను తద్భవశబ్దమునకును సప్తమిలో 'లగువందు' అని రూపము సిద్ధింపదు ;

'అభియుతా వినీతి' అని పఠించిన నిర్దోషము. 'తూర్ణోచ్చములే' - పూర్వముద్రణ పా. 'రూపోచ్చములే'; - ఇందు, అల్కుచనకుఁ గారణమును 'ఇందు సెందులకు' అని పరామర్శింపఁబడినదియు నగు తూర్ణతాగుణము రానందున ఈ పా. సరిగాదు. 'బాహ్లీక...ణములే' - ప్రాయికముగా ఆయా దేశములనుండి తేఁబడిన యశ్వములకు భేదసూచకములుగా భవాద్యర్థక తద్ధిత ప్రత్యయ ఘటితములైగాని కాకగాని ఆయాదేశనామములే వ్యవహరింపఁబడుట ప్రసిద్ధము; ఇందు 'శక' 'థట్ట' 'ఘోట్టాణ' శబ్దములు తత్తద్దేశవాచకములు తత్తద్దేశజాతాశ్వ వాచకములు నై యున్నవి.

'వనాయుజాః పారసీకాః కామ్బోజా బాహ్లికా హయాః
ఆరట్టజాశ్చ తౌఖారాః సైన్ధవాశ్చేతి వాజినః.'

అన్యదేశ్యములందును ఇట్లు గలదు. టాంక్విక్ దేశపు గుఱ్ఱము పేరులు - తంగణా, తాకణా, తింగణా; ఈశబ్దములు పొట్టితనముచేత పొట్టివానికిని బాలునికికూడ వాచకమైనవి. ఇందులోనే 'సంగతిరొ రోరాయి యిసుమంత తింగణావు' ర (౬౦); 'థట్టారట్ట' - 'ధారారట్ట' యని పూర్వముద్రణపా. తట్టుశబ్దము థట్టదేశపు గుఱ్ఱమునకు పేరుగానుండి. కుత్సితాశ్వమాత్రమునకు పేరయినదని యూహింపఁ దగియున్నది. ధార యనునది భోజరాజు రాజధాని.

—* పణ్యయువతులు *—

సీ. ముడివిప్ప నడుగుఁదమ్ములనె వ్రాలుటఁ దేంట్లు
నెఱికురు లగుట సందియము గలదె?
కన నెంతవాని లోఁగొనుట నాదర్శంబు
నెమ్మొగం బగుట సందియము గలదె?
ఇఱిగొను మింటిపై మెఱయుటఁ జక్రద్వి
తయి చన్ను లగుట సందియము గలదె?
పొలసు దోర్లఁగఁ జూచు కలికిచూపులమీలు
దెలిగన్ను లగుట సందియము గలదె?
తే. పొలసిననె తావి బుగులుకో నలరుఁదీఁగ
తిన్ననికరీర మగుట సందియము గలదె?
యనఁగఁ జెలువొందె సురత వైయాత్య నిధులు
పణ్యయువతులు పొలుతు రప్పట్టణమున. 30

1. ముడివిప్పఁగ = కొమ్ముడిని విప్పఁగానే, అడుగుఁదమ్ములనె = పాదకమలములమీఁదనే, వ్రాలుటన్ = పడుటచేత (దేహ మెంతపొడువో అంతనిడుద అని తలవెండ్రుకల ప్రాశస్త్యవర్ణనము - కమలములమీఁద వ్రాలుట తేంట్ల ధర్మముగావున), తేంట్లు=తుమ్మెదలు, నెఱికురు లగుట= (తీయంగవల) కుటిల కుంతలము లగుటయందు, సందియము గలదె = సందేహములేదు. 'అడుగుఁదమ్ములు' - రూపకము.

2. కనన్ = తమ్ము చూడఁగానే, ఎంతవానిన్ = ఎంతటి ధీరు నేనియు, లోఁగొనుటన్ = వశపఱచుకొనుటచేత (అద్దంబుకూడ ఎంతటి గొప్పవస్తువులనైనను ప్రతిబింబరూపమున తన

యుండఁ బెట్టుకొనును, 'కొండ యద్దమందు కొంచమై యుండదా, విశ్వ.' - కావున), అదర్శంబు = అద్దము, సెమ్మొగంబు = అందమయిన వదనము,...

3. ఇఱి...పైన్ - ఇఱిగొను = ఇఱియు (ఇఱియు = సన్నగిల్లెడు) కొను = సన్నని వడువు అనియెడి - మింటిపైన్ = ఆకాశముమీఁద, మెఱయుటన్ = ప్రకాశించుటచేత (చక్రవాక మిథునములును పక్షు లగుటచేత ఆకాశముమీఁద మెఱయును, కావున), చక్రద్వితయి = జక్కవ దంపతులు,...; 'ఇఱిగొను మిన్ను' - రూపకము.

4. పొలసు = కౌటిల్యము (మత్స్యపరముగా- దాని దేహముమీఁదిపొట్టు), దొర్లఁగన్ = పొరలి వచ్చునట్లుగా (మత్స్యపరముగా - పొరలి వచ్చుచుండఁగా), చూచు కలికిచూపులన్ = చూచెడి మనోజ్ఞమైన చూపులు గల వగుటచేత (మత్స్యంబును పొలసు దొర్లుచుండఁగా మనోజ్ఞమయిన చూపులు చూచునది - కావున), మీలు = మత్స్యములు, తెలిగన్నులు = తెల్లకాంతులు గల యావనితల నేత్రములు...;

పొలపినన్ = సమీపించినమాత్రాననే, తావి = పరిమళము, బుగులుకొనన్ = బుగులుకొనన్ = గుప్పని కమ్ముకొనుచుండుటచేత (అలరుఁ దీఁగయు నట్లే), అలరుఁదీఁగ = పువ్వువల్లి, తిన్నని శరీరము = అందమయిన మేను,......; అనఁగన్=అనునట్లుగా, చెలువు ఒంది = సౌందర్యముగలవారై, సురతవైయాత్యనిధులు=కామకేళియందలి దిట్టతనమునకు స్థానములయిన ('ధృష్టే ధృష్ణగ్వియాతశ్చ' అమ.), పణ్యయువతులు = వెలజవరాండ్రు, ఆపట్టణమునన్ = మధురాపురియందు, పొలుతురు = ఒప్పుచుందురు.

ప్రతి పెద్దపాదమందును గీత పూర్వార్ధమందును ఉత్ప్రేక్షాలంకారము. - గీతములోని 'అనఁగన్' తద్వాచకము.

మనోహరమయిన యీపద్యమున ఉపలబ్ధ పుస్తకములలో 'దమ్ములపైనెవ్రాలుఁ బెన్నెఱులు తేంట్లగుట' యని పా. ఉన్నది. కడమ యన్నిపాదములందును కారణము మొదటిదిగాను ఉపమానము రెండవదిగాను, ఉపమేయమయిన వనితావయవము మూఁడవదిగాను ఈ క్రమమున చెప్పఁబడియున్నది. ప్రథమపాదమున ఆక్రమము తప్పియుండుట అందముగా నుండనందున, 'దమ్ములనె వ్రాలుటఁ దేంట్లు నెఱికురులగుట' అని మార్పు చేయఁబడినది. ఈమార్పునందు 'నెఱికురులు' అనఁగా కుటిలకుంతలములు - 'కురులుశబ్దము ముంగురులనే గాక వెండ్రుకలను గూడ చెప్పును' అని సీతారామాచార్యులవారు,

'కొప్పు మెల్లనె విచ్చి కురుల చిక్కెడలించి
తలయంటె నేర్పుతోఁ బొలఁతి యొకతె.' య. ౪ ఆ.

అను నుదాహరణముతోఁగూడ వ్రాసియున్నారు. ఇంక నుదాహరణములం బెక్కింటి నటనటం గనవచ్చును. కేశకుటిలత శోభన మనుటకు—

'స్నిగ్ధ నీల మృదు కుఞ్చితైకజా । మూర్ధజాః సుఖకరాః (సమం శిరః.), బృ. సం.
'సస్మార కుస్తరమతిః ప్రతిపైషధీయం । తత్రామరాలయమరాళమరాళకేశీ.' నైష.
'అపరాధిని మయి దణ్డం । సంహరసి కి ముద్యతం కుటిలకేశి.' విక్రమో.

('కుటిలకేశి' అని ఊర్వశికి సంబోధన.)

మ. ప్రతత ప్రాంత పిశంగ కుంకుమ జటాపాళీ కురంగీమదా
ంకిత వీణాశిలస్వనంబు లెసఁగం జెన్నారు కస్తూరికన్

జ తతు ల్కంటికి నారదత్వముగ మించ న్గామినీ కామి సం
తతి కేలా యెడ త్రెచ్చుఁ గంతుకలహాస్వాదంబు లా ప్రోలునన్. 31

అ - ప్రోలునన్ = పట్టణమందు, ప్రత...లు - ప్రతత = విస్తీర్ణములగు (జటలకు విశేషణము) - ప్రాంత = కొనలయందు - పిశంగ = ఎఱుపుమించిన పసుపువన్నె కలవియు నయిన - కుంకుమ = కుంకుమ పుష్పములనెడి - జటా = జడలయొక్క - పాళీ = సమూహమును - కురంగీమద = కస్తూరియనెడి - అసితవీణా = నల్లనివీణయందలి - అళి = తుమ్మెదయొక్క - కలస్వనంబులు = అవ్యక్త మధురధ్వను లనెడి - అళి స్వనంబులు = తుమ్మెద (ధ్వని) వలె నవ్యక్తమధురమైన ధ్వనులును, ఎసఁగన్ = ఒప్పుమీరుచుండఁగా, చె...ల్ - చెన్నారు = మనోహరము అయిన - కర్పూర = పచ్చకర్పూరముయొక్క - పుంజ = రాసులయొక్క - తతుల్ = సమూహములు, కంటికిన్ = దృష్టికి, నారదత్వమునన్ = నారదమునిగా, మించన్ = అతిశయించుచుండఁగా, కామినీ కామి సంతతికిన్ = వలపు కత్తెలయొక్కయు వలపు కాండ్రయొక్కయు సమూహమునకు, కంతు కలహ ఆస్వాదంబులు = మరు దురముల యుద్రేకములు (కామక్రీడాడంబరము లనుట), ఏలా ఎడ త్రెచ్చున్ = ఎందువలన విరమించును - (విరమింపవనుట.)

ఆపురమున కాముకులయిన స్త్రీ పురుషులకు కంటియెదుట కలహములు పెట్టుటకు సమర్థుఁడైన నారదమహాముని కుంకుమపూ మొత్తములనెడి యెఱ్ఱకొసల నిడుద జడలతోను, కస్తురి వీణయనెడి కస్తురి వీణయొక్క, తుమ్మెదల మధురనాదము అనెడి తుమ్మెదలనాదమువంటి, మధురనాదంబుతోను, పచ్చకర్పూరపురాశిరూపమున ప్రత్యక్షమై యుండఁగా మదనకలహములకు ఏమి కొఱఁత ?

కుంకుమపువ్వు కస్తురివీణలు అళినాదములు నను వీనితోడి పచ్చకర్పూరపు రాసులు కామోద్దీపకములు గావున (కంతు) కలహముం జేయించును; నారదుండును కలహము లాడించువాఁడు గావున అట్టి యాకర్పూరరాసులు నారదులుగా నుత్ప్రేక్షింపఁబడినవి. అందులకు కుంకుమ జటాది రూపకములు అంగములు.

'ప్రోలునన్' - ఔప విభక్తిక కార్యము రామికి పీఠకం గనునది. 'పిశంగ' - 'పిశఙ్గః పద్మధూళివత్' - తమ్మిపుప్పొడివంటి వర్ణము. 'కుంకుమ' - కుంకుమపూవు సన్నగా ఎఱ్ఱగా కేసరములుగా జడలవంటి కలదవలె నుండును, మొత్తము జటలవలె పెనఁచికొనియు నుండును. 'కురంగీమదాసిత వీణా' - ఇట 'కురంగీ' యని స్త్రీత్వము అవివక్షితము. కస్తూరి మగమృగము నుండి వచ్చును గాని ఆఁడుదానినుండి రాదు. అట్లుండ, 'కురంగ మద' అనక 'కురంగీమద' అనుట చాపలము. ఇట్లే ముక్కుతిమ్మనగారును—

చ. 'అలఫణిభోగరత్నములు నాదిగిభోత్కటగండగంధముల్
తలఁపునఁ గాతె నవ్వ వసుధాసతి దా భుజకీర్తిమౌక్తిక
చ్ఛలమునఁ గృష్ణరాయనృపచంద్రుని బాహువునందు భూమణో
జ్జ్వలమణులన్ మృగీమదము వాసనయుం గని; ధూర్త లంగనల్. పారి. 1. (20.)

కస్తురివీణె యనఁగా - 'కస్తూరి మృగముయొక్క కస్తురి యుండెడిబొడ్డుకాయ.' అట్టి కస్తురివీణె లనెడి కస్తురి వీణెలు వివక్షితములు. అకాయకు వాచకమయిన వీణెశబ్దమునుబట్టి యాశ్యవహారము కలిగినది. 'అళి కలస్వనములు' - కస్తురికడ నళులు శబ్దించు చుండుటకు.—

'[illegible]
[illegible]' నైష. 2 (92.)

'[illegible]' - నారదమహాముని తెల్లనివాఁడు కావున కర్పూర సామ్యము.—

'[illegible]
[illegible] బలనారదః.' శా. క. ఉ.

మఱియు, 'దధాన మమ్భోరుహ కేసర ద్యుతీః జటాః శరచ్చన్ద్ర మరీచి రోచిషమ్' అని మాఘ కావ్యములో నారదవర్ణనము.

తే. నింగి యిటుఁ ద్రిశంకుకతన మాతంగవాటి
యయ్యె, నిఁక నుండఁ దగ దని యవని కరిగి
నట్టినక్షత్రతారాగ్రహాలి యనఁగఁ
గాంతనవరత్నరాసు లంగళ్లఁ బొలుచు. (32)

అంగళ్లన్ = అంగడులయందు, కాంత నవరత్నరాసులు = మనోహరము అయిన తొమ్మిది మణులయొక్క ప్రోవులు, - నింగియు = పావనమయిన యాకాశము సయితము, ఇటు = ఈవిధముగా, త్రిశంకుకతనన్ = త్రిశంకుఁడను రాజు మూలముగా, మాతంగవాటి = మాదిగ వాడ ('మాతఙ్గః శ్వపచే గజే' మేది.), అయ్యెన్ = అయినది, ఇఁక నుండఁదగదు = ఇటు మీఁద మనము నివసింపఁదగినచోటు గాదు, అని = అను కారణంబున, అవనికిన్ = భూమికి, ఎఱఁగినట్టి = దిగి (వచ్చి) నట్టి, - నక్ష...లి = నక్షత్ర తారా గ్రహములయొక్క సమూహము, అనఁగన్ = అను నట్లుగా, పొలుచున్ = ప్రకాశించుచుండును.

త్రిశంకుని నివాస మగుటచేత ఆకాశము మాదిగవాడ యైనది, ఇఁక నందు మనము నివసింపఁ గూడదు, అని ఆలోచించుకొని భూమికి దిగి వచ్చిన నక్షత్ర తారా గ్రహసమూహములో యనునట్లు ఆపురమున అంగళ్లయందు అసంఖ్యాక దేదీప్యమాన నవరత్న రాసులు విక్రయార్థము ఉండును. - ఉత్ప్రేక్షాలంకారము.

'నింగిటు' = నింగి+ఇటు - ఇత్వసంధి - 'వానికాఁగి లది (కాఁగిలి+అది) యొక్కఁడ' మను. 3 ఆ. 4. 'తెలివొందు' నైష. 2 ఆ. 49. అను ప్రయోగము వంటిది. 'తెలివు+ఒందు' అని కల్పించు పక్షమునను, 'వాని కాఁగిలది' యనుచో 'వానిఁ గౌఁగిలుట' యని మార్పవచ్చును అను పక్షమునను, ఇటను 'నింగియు' అని మార్పవచ్చును. యు శబ్దముచేత 'పరమ పవిత్రమయిన యాకాశము కూడ' అని యర్థవిశేషము స్ఫురించును. 'త్రిశంకు' - త్రిశంకుఁడు హరిశ్చంద్రుని తండ్రి. బొందితో స్వర్గమునకుం బోవలయు నని కోరి, అందులకు సాధకమయిన యాగమును తనచే చేయింపు మని వసిష్ఠుని వేఁడఁగా, ఆయన తిరస్కరింపఁగా, తత్పుత్రులను మార్గరను వేఁడఁగా వారును తిరస్కరింపఁగా, వారిని అతఁడు దూషించినాఁడు. అందుచేత వారు కినిసి యాతని చండాలుఁడవు కమ్మని శపించినారు. ఆ చండాలత్వములోనే ఉండి విశ్వామిత్రుని సాహాయ్యమున యాగంబుం గావించి స్వర్గమునకుం బోఁగా ఇంద్రుఁ డటనుండి తలక్రిందుగా [illegible]యఁగా, ఆకాశమున దక్షిణ దిక్కున విశ్వామిత్ర సృష్టమయిన స్వర్గాంతరములో నివసించు చున్నాఁడు. ఈ కథ నిట సమన్వయించుకొన వలయును. ఇతనికి [illegible], చండాలత్వము, [illegible] అని మూఁడు శంకులు, అనఁగా [illegible]

[illegible] ... చరించుచో ... [illegible] ... [illegible] ... నక్షత్రములు [illegible]

'కామం నృపాః సన్తు సహస్రశోఽన్యే । రాజన్వతీ మాహు రనేన భూమిమ్;

నక్షత్ర తారాగ్రహ సంకులాపి । జ్యోతిష్మతీ చన్ద్రమసైవ రాత్రిః.' రఘు. 6 (22).

'నవరత్నములు' - 'ముక్తా మాణిక్య వజ్ర వైడూర్య గోమేధిక పుష్యరాగ నీల ప్రవాళ మరకతములు. ఇవి నానా వర్ణములు, అట్లే నక్షత్రాదులును, కావున సామ్యసంపద. 'గ్రహాళు' అనియును బహువచనము గావించిన సామ్యము మెఱుఁగెక్కును. రాశికి 'రాసుల'ని బహువచనమున సాదేశము.

చ. చిరసముపార్జితాగ్ని తడిఁ జెంది నశించు నటంచునో, కృతా
ధ్వరతఁ దదగ్ని మై నునికి దాన నొకంగము గాచుచేతనో,
పురధరణీసురు ల్నిగమభూధరము ల్జపయజ్ఞశీలు రా
హరిధనదాదు లైన వలహస్తము సాఁపరు దానధారకున్. 33

నిగమభూధరముల్ = వేదపర్వతములును (అనఁగా అనంతవేదములను ఆధారముగా అధ్యయనము చేసినవారును. 'శ్రుతిస్త్రీః పురం వేదో నిగమః' అమ.), జపయజ్ఞశీలురు = మంత్రావర్తనములు యజ్ఞములు చేయుంచుట స్వభావముగాఁ గలవారును, (అగు) - పురధరణీసురుల్ = ఆపట్టణపు బ్రాహ్మణులు ('ద్విజాత్యగ్రజన్మ భూదేవ బాడబాః' అమ.), (దాతలు), ఆ హరి ధనదాదులు = ఇంద్రుఁడు కుబేరుఁడు లోనగుమహనీయులు, ('యమానిలేంద్ర చన్ద్రార్క విష్ణు సింహాంశు వాజిషు। శుకాహి కపి భేకేషు హరి ర్నా కపిలే త్రిషు.', కుబేరస్త్ర్యమ్బకసఖో యక్షరాడ్గుహ్యకేశ్వరః। మనుష్యధర్మా ధనదో రాజరాజో ధనాధిపః.' అమ.), ఐనన్ = అయినను, దానధారకున్ = దానోదకధారను గ్రహించుటకు, వలహస్తమున్ = కుడిచేతిని, - చిర సముపార్జిత అగ్ని = చిరకాలమునుండి గడించుకొనియున్న నిప్పు, తడిఁజెంది = తడిసి, నశించున్ అటంచునో = ఆఱిపోవు నను కారణంబునో, కృత అధ్వరతన్ = చేసిన యజ్ఞము కలవా రగుటచేత (యజ్ఞము చేసినవారైనందున — 'యజ్ఞః సవోఽధ్వరో యాగః సప్తతన్తు ర్మఖః క్రతుః' అమ.), తదగ్ని = ఆయజ్ఞాగ్ని, మైన్ = తమదేహమందు, ఉనికిన్ = ఉన్నందువలన, దానన్ = ఆదక్షిణహస్తమందును, ఒక - అంగము = అవయవము (ఇచట ఆయగ్నియొక్క దక్షిణహస్తమనుట), కాచు చేతనో = ఇమిడ్చుకొని యున్నందుననో, - చాఁపరు.

వేదపారగులును జపయజ్ఞతత్పరులు నయిన యీ మథురాపుర బ్రాహ్మణులు ఆయింద్ర కుబేరాదులు ఇచ్చెద మన్నను దానము పుచ్చుకొనరు, (బ్రాహ్మణుల దక్షిణహస్తమందు అగ్ని యుండునని వేదప్రమాణము గావున) దానోదకధారాగ్రహణార్థమై కుడిచేతిని చాఁపరు; ఏకారణముచేత ననఁగా, - చిరకాలమునుండి అగ్నికర్తచేత గడించుకొనఁగా దక్షిణహస్తమందు నెలకొనియున్న యగ్ని ఉదకధారచేత తడిసి చల్లాఱిపోవునను కారణముచేతనో, లేక - యజ్ఞము చేసినవారైనందున ఆయజ్ఞాగ్ని తమ దేహమం దుండుటంబట్టి యథోచితముగా ఆయగ్నియొక్క దక్షిణహస్తము తమ దక్షిణహస్తమందు ఇమిడి యున్నందున తమ కుడిచేతిని తాము చాఁచుటచేత ఆ యగ్నిచేత [illegible] దక్షిణహస్తము దానధారాగ్రహణార్థము చాఁచక చేసినవారై అపరాధు లగుదురను [illegible]

[illegible].— హేతూత్ప్రేక్ష. వికల్పితకారణ సందేహమేగాని సాదృశ్య హేతుకమయిన విషయి విషయ విషయక సందేహముగావందున సందేహాలంకారము లేదు.

'చిర' - జవనయావనమయినప్పటినుండి. 'ఆపయుక్షు శీలురు' - అతిశత దీర్ఘకార్యాలోచన మహత్తు గాన విభక్తి లకారమునకు రేఫము. బా. తత్స - ౫౮. 'హరి ధనదా' - ఎంతటివారు ప్రార్థించినను మాటమాటమిం జెందక తమ మహిమచే కాపాడుకొందురనుట. 'దల' - దానధారను సంప్రదానముయొక్క దళ హస్తమునం బోయుదలయును. 'హరి ధన దాదికైన' - (అనఁగా వారే వచ్చినను) అని పఠించిన వక్తవ్యము ఇంత కన్న స్ఫుటపడును.

మ. ఉరవడిఁ బోరికై కవచ మొల్లరు మంత్రములందుఁ దక్క, సు
స్థిరభుజశక్తి నైదుపది సేయరు దత్తిన తక్క, మంటికై
పొరల రధీశుఁ డీ కమలబుద్ధి ఖళూరికఁ దక్క, వజ్రదోః
పరిఘవశీకృతాన్యనరపాలకు లప్పురి రాకుమారకుల్. 34

అప్పురిన్ =మధురాపురమందు, వజ్ర...లు - వజ్రాయుధమువలె (=పిడుగువలె) దారుణమైన (వజ్రోఽస్త్రీ పవి హీరయోః' నానా.) - దోః పరిఘ= చేతి దెబ్బచేత ('భుజబాహూ ప్రవేష్టదోః' అమ. - 'పరిఘో యోగభేదేఽస్త్రీ విశేషేఽర్గళ ఘాతయోః' మేది.) - వశీకృత = లోఁగఁదీయఁబడిన - అన్యనరపాలకులు = ఇతరరాజులు కలవారు, (అయిన) రాకుమారకుల్ = రాచ కుమారులు, కవచము=పై మయివును ('ఉరశ్ఛదః కఙ్కటకో జగరః కవచోఽస్త్రియామ్' అమ.), మంత్రములందున్ తక్కన్ =మంత్రోపాసనలయందు ధరింతురేగాని, ఉరవడిన్ = వేగమున, పోరికై = యుద్ధము కొఱకు, ఒల్లరు = అంగీకరింపరు; దత్తిన్+అ+తక్కన్ = దానమందుఁ దప్ప (అనఁగా దానము సేయునప్పుడు అయి దీవలపివచోట పదిగా ఇత్తురు - రెట్టిగా నిత్తురుగాని), సుస్థిర భుజశక్తిన్ = ఎప్పుడును తప్పని బాహు బలముచేత (అట్టి బాహుబలము కలవారగుటచేత - అనఁగా - వైరిని కొట్టి జయింపఁగలవారగుటచేత వైరినుండి), ఐదు పది సేయరు = వెనుకంజవేయరు (ముందు పాదమును వెనుక కిడుటచేత అనఁగా రెండుపాదములు ప్రక్క ప్రక్కగా నుంచి నిలుచుటచేత అయిదయిదుగానున్న వ్రేళ్లను పదిగా చేయరు - 'అయిదు పదిసేప వెనుకముందయ్యె జాణిగ' అని ఆంధ్రనామశేషము - వైరిని శరణు వేఁడుటగా రెండుచేతులను జోడింపరు అని యొక వ్యాఖ్య.), ఖళూరికన్ తక్కన్ =గరడీలోఁ దప్ప (గరడీలో నేల దొర్లుదురుగాని), మంటికై = భూ జీవనములకొఱకు (జాగీరులు సామంత రాజ్యములుఁ నిమ్మని), అమల బుద్ధిన్ =పరిశుద్ధ చిత్తముతో (అట్టి చిత్తము గలవారై), అధీశుఁడు ఈశ=ఏలిక ఇయ్యవప్పుడు, పొరలరు = (ఇచ్చినప్పుడు కైకొందురు గాని ఎట్లయినను అతని హృదయమును కరఁగించి వానిని సంపాదించుకొందమని కాలఁబడి దండాలుపెట్టరు.

ఆయూరి రాజపుత్త్రులు పిడుగులవంటి దెబ్బదవు గ్రుద్దులచేతనే ఇతరరాజులను లోఁగఁదీసినవారు, మంత్రోపాసనలయందు మంత్రకవచములను పఠింతురేగాని, యుద్ధమున కేఁగుచో దేహరక్షణార్థమయి పై మయివుం దాల్పరు, తాము దానములు సేయుచో రెట్టింపుగా నిత్తురుగాని పోరిలో వైరినుండి వెనుకంజ యిడరు, గరడీలలో కాలఁబడి పొరలుదురేగాని తమయేలిక తమకు సామంతరాజ్యములు [illegible] విలంబించుచున్నయెడల ఎట్లయినను అతని దయపడకై వానిని

సంపాదించుకొంచు మని అందురై దండాలు పెట్టక ముందే మహమ్మునఁ గలవారై యుండేరే ఇచ్చు వచ్చునంచి రేదిచ్చుకొందురు. - పరిసంఖ్యాలంకారము.

'కావులై' - కేవల ఆరక్తిగము - 'కావలసై' అనఁగూడదు. 'ఒల్లరు' - వలంచుధాతువు- 'వలచరు' అని అర్థ. 'దత్తి' - దా (దానే) + క్తి - స్త్రీ లింగము. 'ఖరూరికల్' గరడీ అరో పొర్లుట ప్రసిద్ధము. 'వజ్ర దోః పరిఘ' - వజ్రమువంటి దోః పరిఘము అని విగ్రహించు టకు సంస్కృతములో ఉపమాన పూర్వపద కర్మధారయము లేదుంచేసి 'వజ్రదారుణమైన దోః పరిఘ' మని మధ్యమపద లోపి సమాసముగా విగ్రహింపవలసి వచ్చినది. 'పరిఘ' - దీనికి దెబ్బయు వినుపకట్ల గడియయు నర్థములు. కొందఱు ఇట నీరెండవ యర్థముం జెప్పుదురు. 'అన్య నరపాలకులు' - తను దేలికరై యని యూహ్యము. 'రా కుమారకుల్' - 'రా' - వృత్తి యందు 'రాచ' శబ్దమునకు లుప్తశేషము, 'రాజ' శబ్దమునకు కాదు; ప్రాఁతాది గణోక్త లోపము గాదు, అట్లగుచేని 'రాఁ గుమారకుల్' కావలయును. 'దత్తి' = దానము - 'తనుభృత దమ నజ సుకృతము। ధనదత్తిన గొనఁగ వలయు.' ర (౨౮౦).

శా. దంభాపేతవితీర్ణితోయములు రథ్యం దొట్టి హాటస్థిత
స్తంభంబుల్ చిగిరించుచున్నవి యన ధర్మైకనిత్యార్జనా
సంభూతం బగు పైఁడికోటి కొకటై నానాఁటికిన్ హెచ్చు చ
య్యంభోదావళిఁ గప్పఁ గేతువులు వైశ్యశ్రేణి పొల్చున్ బురిన్. 35

పురిన్ = మథురయందు, వైశ్యశ్రేణి=కోమటులవీథి ('వీథ్యాళి రావళిః పఙ్క్తిః శ్రేణీ' అమ.), దం...లు - దంభ అపేత = వ్యాజమునుండి తొలఁగినట్టి (వ్యాజములేనట్టి - 'కపటోఽ స్త్రీ వ్యాజ దమ్భోపధయ శ్ఛద్మ కైతవే' అమ.) - వితీర్ణి = దానముయొక్క (వితీర్ణిః = వితర ణమ్) - తోయములు = ధారాజలములు, రథ్యన్ = నగరమధ్య మార్గమందు ('రథ్యా ప్రతోళీ విశిఖా' అమ. 'త్రిశి గ్రామమధ్యమార్గస్య.' రామా.), తొట్టి = ఎగఁదొట్టి, హాటస్థిత స్తంభం బుల్ = అంగడి వీథియందు ('హట్ట ఆపణః' అని రామాశ్రమి.) ఉన్నట్టి కంబములు, చిగిరించు చున్నవి=చిగురు లెత్తుచున్నవి (ఎత్తిన చిగురులో), అనన్ =అనునట్లుగా, కేతువులు= టెక్కె ములు, ధ...నన్ - ధర్మైక = ధర్మ ప్రధానమయిన - అర్జనన్ =సంపాదనచేత, సంభూతంబు= కలిగినట్టిది (లభించినట్టిది), అగు - పైఁడి = బంగారముయొక్క (వరహాలయొక్క అనుట) - కోటికిన్ =కోటిసంఖ్యకు, ఒకటి ఐ = ఒక జెండా చొప్పున, నానాఁటికిన్ = దినదినమునకు, హెచ్చుచున్ = సంఖ్య ఎక్కువ యగుచు, ఆ యంభోద ఆవళిన్ = ప్రసిద్ధమయిన మేఘపంక్తిని, కప్పన్ = ఆవరించుచుండఁగా, పొల్చున్ = శోభించును.

ఆపురమందు కోమట్లు న్యాయమార్గమునచే ధన మార్జించువారు, మహాదాతలు, దినదినము కోటి వరాల లాభమునకు ఒక పడగ చొప్పున పడగ లెత్తుచుందురు. వారు పారమార్థికముగా దానము లిచ్చునప్పుడు గ్రహీతలచేతంబోయు జలధారలు వీథి ఎగఁదట్టి యుండును. అందువలన వారు దినదినంబును ఎత్తెడు నాపడగలు (జెండాలు) ఎట్లున్నవనఁగా—ఆదానజలధారలవెల్లువ ఎగఁదట్టుటచే బజారులోని కొయ్యస్తంభములు చిగురుపెట్టి దినదినము వేసిన క్రొత్త చిగుళ్లా అనునట్లున్నవి.

గొప్పవర్తకులు కోటికి పడగలెత్తుటయు, గొప్ప కోట్యధిపతులు [illegible] ప్రసిద్ధము. చిరుశ్లత (కెంజాయ) సన్నని రొట్టె వస్త్రములతో సామ్యము [illegible].
'ధన్యాః కల్పద్రుమ కిసలయా స్యందనా పద్యచారాః' [illegible] ఉత్ప్రేక్షాలంకారము.

'అంత' – ఇట్లు మహాదానములు చేసినవారు [illegible] రా చేసేని [illegible] వచ్చువరకును ఇచ్చుచుగాక, లోభముచే ధనము నారొద్ద దాఁచు కొనుచుగాక, [illegible] సెల్ల నొక్కటే పెద్దమొత్తముగా పాలించి చివాలా తీయుచుగాక అని సంకల్పించుట [illegible]. 'ధర్మ' - స్వవృత్తి ప్రకారముగ బోంకకయు— 'క్రయ విక్రయముల బొంకక సర్వజనుల్కై నెక్కొందు గాంచుఁ గైశ్యపదవి.' జై. భా. 'నానాఁటికిఁ హెచ్చుచుఁ' – 'చెట్లు చిగుర్చునప్పుడు చిగుళ్లను నానాఁటికి హెచ్చుచుండును. 'కప్పు కేతువులఁ' అని పా. 'అంభోవాహకీ గప్పుఁ' - వృక్షములను కదంబర్వి మేఘములం గనఁబడనీయమియు ప్రసిద్ధమే. ఇట అతిశయోక్తి.

తే. నృపులపదహాలరేఖల కెల్ల మాంభు
జాగ్రహాలరేఖలే మూల మనుచుఁ గోటి
కొండలుగ ధాన్యరాసులు పండువీట
సుజనభజనైకవిఖ్యాతి శూద్రజాతి. 36

కోటి కొండలుగఁ = లెక్కకు మీఱినవియు పర్వతముల వంటివియుంగా (అంతలేసి యగుట), ధాన్యరాసులు = వరిప్రోవులు, పండువీటఁ = ఫలించుచున్నట్టి యాపట్టణమున, శూద్రజాతి, నృపుల పదహాల రేఖలకెల్లఁ = రాజుల చరణములయందలి నాఁగేటి రేఖలకంతయు, మాంభుజ అగ్ర హాలరేఖ=మాయొక్క బుజములమీఁది నాఁగేళ్లచాళ్లే ('లాఙ్గలం హాలం గోదారణంచ సీరం స్యాత్' అమ.), మూలము=కారణము, అనుచుఁ, సుజన భజన ఏక విఖ్యాతి = సాధుజనులను సేవించుటచేత నయిన ముఖ్యకీర్తి గలదై, 'ఉన్నది' అని శేషము.

ఆపురిలోని శూద్రులు కొండలంతలేసి ధాన్యరాసులను కోటానకోట్లుగా పండించుచు, మాబుజాలమీఁది నాఁగేళ్లచాలుచేతఁ గదా రాజులయొక్క పాదములలో నాఁగేటిరేఖలు ఉండుట అని సంతోషించుచు పెద్దలను సేవించుటచే కీర్తి పొందుచు నుందురు.

'పదహాలరేఖ' - పాదమందు హాలరేఖ పంచమహాపురుషలక్షణములలో చెప్పఁబడినది. –
'హల ముసల గదాసి శఙ్ఖ చక్రైః ద్విప మకరాబ్జ రథాఙ్కితాఙ్ఘ్రి హస్తః
విభవ మపి జనో౽స్య భోక్ష్యతీతి క్షమతి హి న స్వజనం స్వతన్త్రబుద్ధిః.' బృ. సం.
హాలరేఖచే మహావిభవము చెప్పఁబడినది. పంటలు లేనిచో అది యెట్లు కలుగును? కావున రాజుల హాలరేఖలకు రైతుల నాఁగేటి రేఖలే మూలము. 'పండఁ' అని పా. సమన్వితము గాదు. 'భజన' - 'శూద్రస్య శుశ్రూషా ఇతరేషాం వర్ణానాం' అని ధర్మశాస్త్రము. 'రేఖలేమూలము' – రేఖలు మూలము గావు, పంటయు మూలము గాదు, ఆపంటలకే రాజుల పాద హాలరేఖలు మూలము. – మూలముకాని దానికి మూలత్వముం జెప్పుట అసంబంధంబున సంబంధాతిశయోక్తి.

చ. ఉమియుఁగఁ దన్ను దవ్వ నునునొచ్చెము గాంచిన కొన్ని మ్రాఁకు లా
ప్రమదల నవ్వ్వఁగింపఁ దని రంభలు చేతలు గన్న చెట్లకుఁ

[illegible]
స్వయముఁ గొని నా వెలిఁ శుకపికాదులఁ గేళివనాళి పొల్పగుల్. 37

[illegible] చెట్లను పుష్పింపఁజేయుటకై దోహదములు చేయుటలో, - ఉమియఁగల్ = ఉమియుటచేతను, తన్నక్ = తన్నుటచేతను, నవ్వక్ = నవ్వుటచేతను (పరిహసించుట చేత నని యర్థాంతరము), అనక్ = పలుకరించుటచేతను (మాట అనుటచేత నని యర్థాంతరము), ఒచ్చెము = అవమానము, కాంచిన కొన్ని మ్రాఁకులు = పొందిన కొన్ని చెట్లు, ఆ ప్రమదలక్ = తమ్ము ట్లవమానించిన ప్రమదలను (పొగరుఁబోతు స్త్రీలను - మదితలను - 'ప్రమదః సమ్మతే మత్తే స్త్రియాముత్తమ యోషితి', మేది.), అప్పగింపుఁడు = మాకు స్వాధీనపఱుపుఁడు, అని, రంజిలు చేఁతలు = ఏచేఁతలచేత చెట్లు రంజిల్లునో ఆచేఁతలు (అనఁగా ఆలింగనాదులు - అట్టి కమనీయ దోహదములను), కన్న = పొందిన - చెట్లకల్, తమకల్, అలిశృంఖలల్ = తుమ్మెదలనెడి గొలుసును, పెనఁచి = కట్టి, నమ్మక = అప్పటికిని ఆచెట్లు వారిని తమకు అప్పగించు నని విశ్వసింపక, పురంబుల్ = ఆపట్టణము నే, కంతుసైన్యముఁ గొని = మదనుని సేనను తోడు తెచ్చుకొని, వెలిక్ = ఊరిబయట, ముట్టెక్ వాల్ = ముట్టడి వైచిరో యనునట్లుగా, శుక పిక ఆళుల = చిలుకలచేతను కోయిలలచేతను సందడించుచున్నట్టిది - కేళి వన ఆళి = క్రీడోద్యానములపంక్తి, పొల్పు అగుల్ = సొంపారుచుండును.

ప్రమదలు ఆకాలమున పుష్పింపఁజేయుటకై పదిజాతులచెట్లకు పది విధముల చేఁతలు చేయుదురు. అది యెట్లన.—అశోకమును తన్నుదురు, పొగడపై నోటిమర నుమియుదురు, గోరంటను కవుంగిలింతురు, బొట్టుగుఁ జెట్టును చూతురు, మామిడిని చేతం దాఁకుదురు, చంపకముం గూర్చి ముఖమున రాగమూనుదురు, కొండగోఁగుతో సల్లాపింతురు, వావిలిపై ఊర్పుఁ బుత్తురు, ప్రియాళముకకు (= మోరటి చెట్టునకు) పాడుదురు, సురపొన్నకు నవ్వుదురు. ఇందులకు కారిక —

'అశోకశ్చరణాఘాతా ద్బకుళో ముఖసీధునా। ఆలిఙ్గనా త్కురవక స్తిలకో వీక్షణేన చ॥
కరస్పర్శేన మాకన్దో ముఖరాగేణ చమ్పకః। సల్లాపతః కర్ణికారః సిన్దువారో ముఖానిలాత్॥
గీత్యా ప్రియాళు ర్నిశరాం నమేరు ర్హాసితేన చ.'

ఇందు బకుళాశోకనమేరు కర్ణికారములకు క్రమముగా ఉమియుట తన్నుట నవ్వుట (శ్లేషచే పరిహసించుట) పలుకుట (శ్లేషచే దూషించుట) అనునవి కరము అవమానకరమైన దోహదములు; కడమ కురవకాదులు అతెంటికి ఆలింగనాదులు అభిలషణీయమైన చేఁతలు. ఈ చెట్ల కన్నిటికిని వారు దోహదము చేయఁగా, అందులో అవమానపు దోహదము లొందిన బకుళాది వృక్షములు ఆ ప్రమదలను దండించుటకై వారిని తమ కప్పగింపుఁ డని వారిచే మంచి చేఁతలు పొందిన కురవకాదులకు తుమ్మెద బారులనెడి గొలుసులంకట్టి ఆచెట్లు తప్పించుకొనిపోక యుండునట్లు ఆగొలుసుల రెండవకొనను తమకే కట్టుకొని, అప్పటికిని అవి యప్పగించునను నమ్మకము లేక, ఆపట్టణమును 'నీవే ఆప్రమదలను మాకు అప్పగింపుము' అని యడలించి మదనుని రాజువను పాయము తెచ్చుకొని దానితో ముట్టడి వేసినవా ! యనునట్లు ఊరి వెలుపల మదనసైన్యమునుబోలు శుకపికములు గలవై ఊరిమంచి రాకపోకలకు సందులేనియట్లుగా తుమ్మెదగొలుసు కట్టినచెట్లును గలవై క్రీడోద్యానములు శోభిల్లుచుండును. - ఉత్ప్రేక్షాలంకారము.

'ప్రమదలక్' - ప్రమదలే కాక దోహదా ద్యవ్యాపారముగావి బాలలకును వృద్ధలకును ఇది యెక్కడిది? తమకు ఒచ్చెము గావించినందుకు వృక్షములు 'ప్రమదలు' అనఁగా పొగరు

కోతులు అనుట. 'రంజిలు...చెట్లకన్' - ఆచెట్లకు వారితో మైత్రి గావున ఇవి వారినిసాధించి యుండఁగల వని భా. 'తమకున్' - ఆచెట్లు తప్పించుకొని పోకుండుటకు అదోకారములచేత తమకుఁ గూడ పూఁతగలిగి తుమ్మెదపిండు వాకట్టించినది గావున. 'నమ్మక' - వారిమిత్రములుగాన వారిని పట్టియీక వారిని ఎక్కడికేని తప్పించుకొనిపోం డని హెచ్చరించు నని సందేహము. 'ముట్టిన్' - పురమును ముట్టుట పురమునుండి వారు దాఁటి పోకుండుటకు. 'వెలిన్' - వైరిరాజులు వచ్చి యొకరాజుపురమునకు ముట్టడిగా బయట విడిసి యున్నట్లుగా; శుకపికములు మదన సైన్యము. 'అళిశృంఖల' - అళులు దట్టముగా క్రమ్ముట తత్పేయమైన మకరంద సమృద్ధిని దానచే పుష్ప సమృద్ధిని తెల్పుచున్నది. 'శుకపికాళుల' - ఇంతవఱకు వేఱుపదము, 'కేళివనాళి'తో ఏకసమాసము గాదు; ఏకసమాసమైనచో అవిమృష్టవిధేయాంశతా దోషము ఘటిల్లును. శుకములచే ఫలములయు పికములచే చిగుళ్లయు పెంపు సూచితము. కేళీవనములు ఫలకుసుమ కిసలయసంభృతములై శుకపికాళులములై మన్మథస్కంధావారముగా సర్వేంద్రియాహ్లాద కరముగా నున్న వని భా.

సీ. మదగంధతారతమ్యము యామ్యకరికిఁ ద
త్కరులకుం గనబలెఁ గటము లొరసి,
సురతశ్రమజ మరాటఁ జూపోపకయుబలెఁ
గామినీమృదుగండఘర్మ ముడిపి,
పరిమళవాహేచ్ఛఁ బ్రాణమిాబలెఁ బించు
మృగనాభిచర్మభస్త్రికలు దూఱి,
అహితపన్నగభేదు లనిబలె గృహావిటం
కపుఁగలాపుల నొయ్య గఱులు నిమిరి,

తే. వీటిసామగ్రిఁ గనుఁగొన వేగపడక,
నడవఁ దనదిక్కుపుష్పదంతద్విపంబు
నెక్కెనో యన జడగతి నెపుడుఁ బొలయు
నందుఁ జందనశిఖరిమందానిలుండు. 38

అందున్ = మథురాపురమందు, చందన శిఖరి మందానిలుండు = గంధపుఁ గొండయొక్క మెల్లని తెమ్మెర (మంద మలయానిల మనుట),

1. యామ్యకరికిన్ = దక్షిణ దిగ్గజమయిన వామనమునకును, తత్ కరులకున్ = ఆ యూరి యేనుఁగులకును, మద గంధ తారతమ్యము = దానజలముయొక్క పరిమళముయొక్క హెచ్చుతగ్గులను, కనన్ బలెన్ = పరీక్షించుటకో యను నట్లుగా, కటములు = ఆయూరియేనుఁగుల గండస్థలములను ('గజగణ్డ కటీ కటౌ' అమ.) ఒరసి = రాచుకొనుచు; 'యామ్య' = యమ సంబంధియయిన - యమదిశాసంబంధి యయిన యనుట;

"ప్రాచ్య మాఞ్జహిపాశ్చాత్యే ప్రహస్తో రావణాజ్ఞయా
ద్వారం తరజ్ఞతు ర్యామ్యం మహాపార్శ్వ మహోదరా." భట్టి.

'గంధ' - ఏనుఁగు మదమునకు గంధము గలదు—

"సప్తచ్ఛదక్షీరకటుప్రవాహ మసహ్య మాఘ్రాయ మదం తదీయమ్
విలఙ్ఘి తాధోరణ తీవ్రయత్నాః సేనాగజేన్ద్రా విముఖా బభూవుః."   రఘు.

అయ్యూరి యేనుఁగులం జూచిన దిగ్గజములకు పాటి యనియు ధ్వ.

2. సు...ము - సురత = కామక్రీడచేత నయిన - శ్రమ = బడలిక చేత - జము = పుట్టినది, ఘోటక్ = అగుటచేత, చూపు ఓపకయ బలెన్ = చూడలేనందున (కనికరముచేత) అను నట్లుగా (యను శబ్దము వాక్యాలంకారము), కా...ము - కామినీ = కాముక కాండ్రయొక్క - మృదు = కోమలములైన - గండ = చెక్కిళ్లయొక్క - ఘర్మము = చెమటను ('ఘర్మః స్యాదాతపే గ్రీష్మే ఉష్ణస్వేదామ్బునోరపి' మేదిని.), ఉడిపి = ఆర్పి;

3. పరిమళ వాహ ఇచ్ఛన్ = తావిని గ్రహించు కోరికచేత, ప్రాణవిహా బలెన్ = ప్రాణమిచ్చుటకో యనునట్లు, ఛిం...లం - ఛించు = ఛింపఁబడిన - మృగ = కస్తూరి మృగముయొక్క - నాభి = బొడ్డు లనెడి - చర్మ భస్త్రికలు = తోలు సంచులను ('భస్త్రా చర్మ ప్రసేవికా' అమ.), దూఱి = చొచ్చి; - ఇది బ్రదికినయెడల వీనికి వెండియు నాభియందు కస్తురి యుద్భవించును, అంతట దాని పరిమళమును నేను వహింపుదును గాక అను కోరికచేత కస్తూరి మృగములకు ప్రాణమిచ్చుచున్నదో యనునట్లుగా వానియొక్క ఛింపఁబడినట్టి నాభిసంచులయందుఁ దూఱి; నాభిసంచులం జించుట అందలి కస్తూరిని గ్రహించుటకు.

4. అ...లం. - అహిత = తనకు వైరు లయిన (తన్ను భక్షించెడు) - పన్నగ = పాము లను - భేదులు = భేదించునవి (భక్షించునవి), అని బలెన్ = అనుకారణముచేత నను నట్లు, గృ...లన్ - గృహ = ఇండ్లయొక్క - విటంకపు = కొణిగల యందలి - కలాపులన్ = నెమళ్లను, ఓయ్యన్ = మెల్లనగా, గఱులు నిమిరి = పంచెలను నివిరి, వీటి సామగ్రిన్ = ఆయూరి సంపత్సమృద్ధిని, వేగపడక = నింపాదిగా (సమస్తము చక్కఁగాఁ దెలియు నట్లుగా), కనుఁగొనన్ = చూచుటకై, తనదిక్కు పుష్పదంత మను (గజగమనము మెల్లన గావున గజము నెక్కుట, తన దిక్కది తనకు స్వాధీనముగాన దాని నెక్కుట), ఎక్కెనో యన, జడగతిన్ = మంద ప్రచారముతో, ఎపుడున్ = సదా, పొలయున్ వీచును. సదా మలయమారుతము వీచుట ఆదేశము నకే ఆపురిసమీపముననే మలయాచల ముండుటచేత.—'క్రీడాచలీకృత శ్రీఖండగిరిరాజా' 39.

ఇచట మలయానిలమందు కవిసంప్రదాయమునబడి శైత్య మాంద్య సౌరభంబులు చెప్పఁబడినవి; - కామినీ గండ ఘర్మముచేత శైత్యమును, గఱుల నిమురుటచేత మాంద్యంబును, కరిమద మృగమదములచేత సౌరభంబును కలిగినవి.—అంతటను ఉత్ప్రేక్షలు. 'కటములు' - ఏనుఁగుయొక్క మదస్థానము లేడింటిలో గండము ప్రధానస్థానము. 'కరాత్...' చూ. పుటలు 68-69 'ఛించు' - నాభిలోని కస్తూరికై కస్తూరి మృగమును చంపుదురు, దానినాభిని కోయుదురు.

'చర్మణి ద్వీపినం హన్తి దన్తయోర్హన్తి కుఞ్జరమ్
కేశేషు చమరీం హన్తి సీమ్ని పుష్కలకో హతః.'
'ఐరావతః పుణ్డరీకో వామనః కుముదోఞ్జనః
పుష్పదన్తః సార్వభౌమః సుప్రతీకశ్చ దిగ్గజాః.' అని దిగ్గజములు.   అమ.

—* మత్స్యధ్వజుఁడు *—

సీ. ద్విద్వదూపాయ ధీవిద్వద్వతంసంబు,
షాడ్గుణ్యచాతురీ చక్రవర్తి,

క్రీడాచలీకృత శ్రీఖండగిరిరాజు,
కనకాద్రిముద్రణ గ్రంథకర్త,
యందూనిబద్ధాశ్వబృంద వేదండాళి,
వననిధిస్తంభ నాథునికరఘువు,
తామ్రపర్ణ్యమలపాథఃకేళిహంసంబు,
లంకామైత్రీప్రియంకరుండు,
తే. స్వస్తికృద్వ్యాస్తవస్తుత్య గస్తి, మఘవ
మకుటమోటన శరకోటి మంత్రభృత్య
భూతభూతాత్తకాంథవ భూమికుండు
దత్పురం బేలుఁ బాండ్య మత్స్యధ్వజుండు. 39

తత్పురంబు = ఆమధురాపురమును, పాండ్య మత్స్యధ్వజుండు = పాండ్యదేశరాజు మత్స్యధ్వజుఁ డను వాఁడు, ఏలుఁ. ఆరా జెట్టివాఁ డనిన.—

1. ద్వి...బు-ద్వి=రెండు-ద్వయ=జంటల - ఉపాయ = (సామదాన, భేదదండము, అనెడి నాల్గు) ఉపాయముల ('సామదానే భేదదణ్డా వి త్యుపాయ చతుష్టయమ్' అమ.- ఇందు శత్రువున కనుకూలములయిన సామదానములు రెండును ఒకజంట, శత్రువునకు ప్రతికూలమయిన భేదదండములు మఱియొకజంట; కావున నాలుగు అనక 'రెండుజంటలు' 'ద్విద్వయ' అనుట) - ధీ=చింతయందు - విశ్వద్వతంసంబు=పండితశ్రేష్ఠుఁడు (వతంసంబు=అవతంసంబు); షా...ర్తి - షాడ్గుణ్య=సంధి విగ్రహ యా నాసన ద్వైధీభావ సమాశ్రయములయొక్క ('సంధిర్నా విగ్రహో యాన మాసనం ద్వైధ మాశ్రయః । షడ్గుణాః' అమ. -షడ్గుణాః ఏవ షాడ్గుణ్యమ్) - చాతురీ= నేర్పునందు - చక్రవర్తి = సార్వభౌముఁడు (అందఱికంటె పైవాఁ డనుట - 'చక్రవర్తీ సార్వభౌమః' అమ.);

2. క్రీ...జా. - క్రీడాచలీకృత=ఆటకొండఁగాఁ జేయఁబడిన - శ్రీఖండగిరి రాజు=చందన పర్వతరాజము కలవాఁడు. (మలయగిరి తన రాజ్యములోనిది గావున దానియందు క్రీడించువాఁడు. 'క్రీడాచలీకృత శ్రీఖండగిరిరాజు' - ఇట నుపసర్జనత్వంబున రాజా అనురూపము ఎట్లు ? అందురేని, ఇట ఉపసర్జనత్వము లేదు. క్రీడాచలీకృత శ్రీఖండగిరి ర్యాసౌ రాజా చేతి - కర్మధారయసమాసము.); కనకాద్రి ముద్రణ గ్రంథకర్త=బంగరు కొండపై (తన బిరుదములను) ముద్రించిన కవి-
('ఉదీచీం దిశమాక్రమ్య పాణ్డ్యః పరమధార్మికః
ప్రాప్య మేరుగిరిం తస్మిన్ లిలేఖ బిరుదాన్ స్వకాన్.' హాలాస్యము.
'అతఁడు మహో దిగంత విజయం బొనరించి సురాద్రియాల ను
న్నత విజయావహాంధన మెంతప్పుటకై గిరిరాజుఁ ద్రిప్ప న
ద్రతిమ తటీమ కోట్యగ ధరద్రమితాచల శృంగమంగళా
మితవ్య మూర్తి నేడును ధ్రమించుఁ దనగ్రకరోద్గ్రహోద్ధతిన్,'
అని పరమశివలీలలలో కరికాలచోలుని వర్ణన.);

3. [illegible] - గొలుసుల చేత - [illegible] - [illegible]
[illegible] - ఏనుఁగులంత్రు గలవాఁడు (ఏనుఁగుల [illegible]
[illegible] సంకెలలు [illegible]),
సను...త్రు - సముద్రము యొక్క - సేతుబంధన = కట్టుబడియందు - అధునా = ఇప్పుడే - [illegible]
శ్రీరాముఁడు (రఘుకులజుఁడైన రాముని యుపచారముచే రఘు[illegible] - అధునా = ఇప్పుడు - అధునికి = ఇప్పుడే - 'ఏతర్హి సంప్రతీదానీ మధునా' అమ. - సముద్రమునకు అడ్డముగా [illegible] కట్టు కట్టినాఁ డనుట.)

4. తా...ను. - తామ్రపర్ణీ = తామ్రపర్ణీ నదియొక్క - అమల = నిర్మలమయిన - పాథః = నీటియందు - కేళి = ఆటకల - కౌంకుంబు = రాయంచ (తామ్రపర్ణి నది తన రాజ్యములోనిది గాన అందు జలవిహారము సల్పువాఁ డనుట. - రూపకము.), లంకేశమైత్రీ ప్రియంకరుండు = లంకా పతియైన విభీషణునికి చెలిమిచేత ఇష్టము సేయువాఁడు;

స్వస్తి...స్తి - స్వస్తికృత్ = ఆశీర్వాదము చేయుచున్న ('స్వ స్త్యాశీః క్షేమ పుణ్యాదౌ' అమ.) - వాస్తవస్తుతి = సత్యమయిన పొగడ్తగల (సత్యమయిన పొగడ్త చేయునట్టి) - అగస్తి = కుంభసంభవముని గలవాఁడు (అగస్త్యాశ్రమము ఈతని రాజ్యమందున్న దనియు, అగస్తిముని ఈతనికి మేలు కోరుచుండు ననియు భా. - అగమస్య తిగ్యగస్తిః - వింధ్యపర్వతమును త్రోసిన వాఁడు. 'అథాగస్త్యః కుమ్భయోని రగస్తిః కలశీసుతః' శబ్దార్ణవము.); మఘ...తి - మఘవ = ఇంద్రునియొక్క ('ఇన్ద్రో మరుత్వాన్ మఘవా' అమ.) - మకుట = కిరీటమును ('అథ మకుటం కిరీటం పున్నపుంసకమ్' అమ.) - మోటన = నుగ్గుచేయునట్టి ('ముట సంచూర్ణనే' ధా. పా.) - శరకోటి = బాణములసమూహములు కలవాఁడు. (అతిశయోక్తి), మం...డు - మంత్ర = మంత్రములచేత - భృత్యభూత = సేవకు లయినట్టి - భూత = బూచులచేత (బూచుల మూలముగా) - ఆత్త = పొందఁబడిన - కాంధవ = శివసంబంధియైన - భూమికుండు = వేసములవాఁడు (భూతములను పనిగొనుచు అపరశివుఁడో యన నున్నాఁ డనుట. - ఉపమ.).

నాలుగు ఉపాయములు ఆఱు గుణములు యథాయోగము ప్రయోగింప సమర్థుఁడు, మలయ పర్వతమందు విహరించువాఁడు, మేరువుపై తన మీనలాంఛనమును చెక్కించినవాఁడు, ఏనుఁగులం బోలె మేఘములను గొలుసులం గట్టివైచినవాఁడు, రామునివలె సముద్రమున కొండొకచో కట్టు కట్టినవాఁడు, తామ్రపర్ణిలో జలకేళి సలుపువాఁడు, విభీషణుని చెలికాఁడు, అగస్తిమునియొక్క యాశీర్వచనంబులం బొందువాఁడు, ఇంద్రుని దండింపఁగల విలుకాఁడు, మంత్రములచే బూచులను వశీకరించి పనిగొనుచు అపర మహేశ్వరుఁడో యన నొప్పువాఁడు పాండ్య మత్స్యధ్వజుఁడు ఆపురము నేలుచుండెను.

ఉ. ఇందుకులావతంస మతఁ డేలఁగ నేతరిగాఁ డరిం బ్రజ
ల్కుందఁ గోవం; డోరుం డోరుతల నివ్వెఱపించినమాట కొందముం
జెంద ముదంబు దక్కి చెడఁ జేయఁ డోదు; నివ్వటాస్యుఁ డా నుతిం
పం దనుఁ; బంధనం బ్రోఁచెత వల్కఁడు కూరతఁ దాను మించియున్. (40)

ఇందుకుల [illegible] [illegible], [illegible], [illegible] =
[illegible], [illegible], [illegible] ప్రజ[illegible] - [illegible], [illegible] - [illegible],

అశక్యాంతన్నను, కొండన్ పరులు ఎఱుఁగేని, పరులకు = మునిరొంకనివారిక, విని ఓంచినమాట = చెప్పినదాని దేయు, డెందము కెంతక = తన మనస్సునకు తగులఁగా (అంగీకరించి), ముదంబు దక్క = కోపము సహించి (ముదంబు = సంతోషము - 'ముత్' అని ప్రాతిపదికము), పరుల = తనయెడలమొకనిని, చెడఁ జేయఁడు = చెఱుపఁడు ('చేయఁడు' అను క్రియాపదముందలి వ్యతిరేకార్థము, దానితోఁ జేరిన పూర్వధాతువులకును అన్వయించును; దానం జేసి, డెందము కెంత సేయఁడు, ముదంబు దక్కఁడు అని యర్థము.); తనుఁ = తన్ను, నుతింపఁ = పొగడఁగా, వినత ఆస్యుఁడు ఔ = వంగిన ముఖము కలవాఁడు అగును (మొగము వాంచును - 'మహాత్మాం తు బాహూంచ పురఃస్తోత్రం నహి ప్రియమ్' అన్నట్లు ముఖస్తుతి సహింపక తలవంచుకొను ననుట;), శూరతఁ = శౌర్యముచేత, తాను, మించియుఁ = అతిక్రమించియును, పందముఁ = పిఱికివానిం గూడ, కొంచెపఱుకుఁడు = న్యూనముగా పలుకఁడు.

చంద్రవంశభూషణమైన యామత్స్యధ్వజ మహారాజు ఎప్పుడును నీతి తప్పఁడు, ప్రజలను నొవ్వకుండ పన్ను కైకొనును, కొండెములు విని ఎవరికిని చెఱుపు చేయఁడు, తన్ను ఎవరైన ముఖస్తుతి చేసినయెడల లజ్జచే మొగము వాంచును, పరాక్రమమందు తానధికుఁడయ్యును పందను పరులను న్యూనముగా మాటలాడఁడు. - ధీరోదాత్తుఁ డనుట. - తల్లక్షణము—

'మహాసత్త్వోఽతి గమ్భీరః క్షమావా నవికత్థనః
స్థిరో నిగూఢాహంకారో ధీరోదాత్తో నిగద్యతే.' దశరూపకము.

వృత్త్యనుప్రాసము.

సీ. పాటీరగిరివనీ వాటిఁ గ్రీడించియు
నహిభయం బెఱుఁగఁ డావంతయైన;
నత్యంతమితభాష నవికత్థనుం డయ్యుఁ
బరులఁ గేరడమున భంగపఱుచుఁ;
బ్రేమఁ దాఁ దామ్రపర్ణికి నాథుఁ డయ్యును
సద్గోష్ఠిచే స్తనంజనత మెలఁగు;
మహనీయమహిమఁ దా మధురాస్పదుం డయ్యు
లావణ్యకలన నుల్లాస మొందు;
తే. విషధిలహరిభిదోత్పతత్పృషతజటిల
వలదురుక్రమతిమివర వాలపతన
తులితపరబలశరశిరస్త్రనలసముత్థ
బహులశిఖిముక్తావిముక్తాసిపాతుఁ డతఁడు. 41

అతఁడు = మత్స్యధ్వజుఁడు, విష...తుఁడు - విషధి = సముద్రముయొక్క (విష=జల- 'విషంతు గరళే జలే' నానా. ర. 'విషం జలధరైః పీతం మూర్ఛితాః పథికాఙ్గనాః' చంద్రా.)- లహరి = పెద్ద యలల (పెద్ద కరటముల) యొక్క - భిదా = విఱుగుటవలన ('భిదాః స్ఫుటనం' అని ...) - ఉత్పతత్ = ఎగయుచున్న—పృషత = నీటి బొట్టులచేత ('పృషన్తి బిన్దు

[illegible] [illegible] అని.) - బహుల = బహుళమగుచున్న (దట్టముగా నీటి బొట్టులను లేచుచున్న అనుట - ఇది 'బాలపతన'మునకు విశేషణము) - వలత్) = వెనుకకు మరలుచున్న - శిత = గొప్ప - క్రమ = దాటుగల - తిమివర = మహామత్స్యవిధిని చేయు మేటియొక్క - బాలపతనతోఁ (కపాటు (తోఁకదెబ్బ) తో - తులిత = పంబాత సామ్యమునొందిన (పోటిదైన - 'తులా కాకి? పటకతే సామ్యే౽పి' నానా. ఇది అసిపాతమునకు విశేషణము) - పరబల = శత్రుసైన్యముయొక్క - కరి = ఏనుఁగులయొక్క - శిరఃస్థల = కుంభస్థలములనుండి - సముత్థ = ఎగురుచున్నట్టి - బహుళ = మెండయిన - ముక్తా = ముత్తెములచే - అవిముక్త = విడువఁబడని (అముత్తెములతోఁ గూడుకొన్న అనుట - 'పరిత్యక్తే౽పి ముక్తః స్యాన్ముక్తా ముక్తాఫలే స్త్రియామ్' నానా.) - అసి = కత్తియొక్క - పాతుఁడు = పడుటకలవాఁడు (అట్లుగా కత్తితోఁ గొట్టువాఁడు), (అయిన) ఆతఁడు = ఆరాజు,—

పరబలము మహాసముద్రము వంటిది, అందులో అతని బాహువు తిమివంటిది, కత్తి తిమివాలమువంటిది, ఏనుఁగులు మహాతరంగముల వంటివి, వాని కుంభస్థలములు ఆ తరంగముల పైభాగంపు విఱుపుల వంటివి, కొట్టినప్పుడు కత్తితోఁగూడ బాహువు వెనుకకు వచ్చుట తిమి తోఁకతో అలంగొట్టి వెనుకకు మరలిచి పెద్దదాఁటు దాఁటుట వంటిది, కత్తితో ఏనుఁగు శిరమును గొట్టుట తోఁకతో అలయొక్క విఱుపుం గొట్టుట వంటిది, కత్తిదెబ్బకు ముత్తెములు దట్టముగా లేచుట తోఁకదెబ్బకు నీటిబొట్టులు లేచుట వంటిది.—ఇందు ప్రతిపదమునకును ప్రయోజనము కలదు, దానిని ఇయ్యుపమయందలి సాదృశ్యలత్తని మలంపుగా నరసికొనవచ్చును.—ఉపమాలంకారము.

'లహరి' - 'లహరి (రీ) స్త్రీ. లేవ - ఇన్ద్రోలేవ హ్రియతే ఊర్ధ్వగమనాయ - హ్ర - కర్తరి ఇన్-నా లీప్ - మహాతరఙ్గే' శబ్దస్తోమ మహానిధి. 'తరఙ్గ భఙ్గ వీచ్యూర్మ్యుత్కలికా లహరి స్త్రియః। లహా ర్యుల్లోలాః' హేమ. - ఇందువలన లహరి శబ్దము హ్రస్వాంతము కూడ; దీనికి కొందఱు వ్రాసిన ప్రవాహార్థము గాణంబున గజోపమితికి పనికి రానిదియుంగా నున్నది. 'వలత్'—'యాన్త్యా ముహుర్వలిత కన్ధర మాననంత దావృత్త వృన్త శతపత్త్రనిభం వహన్త్యా.' మాలతి. 1. 82. 'వలిత కన్ధరం పరివర్తిత గ్రీవం అతఏవ ఆవృత్త వృన్త శతపత్త్రనిభం కుసుమబన్ధనా దపవృత్త వికచ పుణ్డరీక సదృశ మాననమ్' త్రిపురారి వ్యా. - ఇట్టిదే 'ఆసీ ద్వివృత్త వదనా చ విమోచయన్తీ' ఇత్యాది శాకుంతల పద్యములో 'వివృత్త వదనా' అను విశేషణము. 'తిమివర'—

'అస్తి మత్స్య స్తిమి ర్నామ శతయోజన మాయతః
తిమి స్త్వం గిళతి మత్స్య స్తు తతః ప్రోక్త స్తిమిఙ్గిలః
తిమిఙ్గిల గిలో౽ప్యస్తి తద్గిలో౽ ప్యస్తి రాఘవః'

మహామత్స్యములు సముద్రములో నీటిని తోఁకతోఁ గొట్టుటయు ఆదెబ్బకు జలధార లెగయుటయు అవి ముత్తెపు రాసులవలె తెల్లగా నుండుటయు ప్రసిద్ధము.—

'కమఠ మత్స్యంబనై నీవు కడలి నడుముఁ। బుచ్ఛ ముల్లాస్య నెగసిన భూరిజలము
మింటఁ గడుఁదెల్లనై పొలుచుండుఁ గాని। యత్ర వడిఁయని వర్ణించె నఖిల జగము.'
వైజ. 6 ఆ. [illegible]

[illegible] గంధములనుండి మరి కైమలు పుట్టును - ౧౩౬. ౪౦. వ్యా. మా. [illegible]
పా. 'ఉత్ప్లవత్'

1. పా...టిన్ - పాటీర గిరి = గంధపుఁగొండయగు మలయ (చందనపర్వత [illegible] పర్వతమునందలి) - వనివాటికన్ = అడవుల త్రోవలో, క్రీడించియున్ = విహరించియు, [illegible] (అహ + అంత) విశకన్ = ఇంచుకేనియు, అహి భయంబు = పాములవలని వెఱపును (తన వాని వలననే కల్గు భయమును - 'రాజ్ఞా మహీభయం ప్రోక్తం స్వపతః ప్రథమం భయమ్', 'భుజగో౽హి ర్భుజఙ్గమః' అను.) ఎఱుఁగఁడు—

మలయములు నాలుగు, - అందు మొదటిది,—

'ఆమూలయష్టేః ఫణివేష్టితానాం సచ్ఛదనానాం జననన్దనానామ్
కల్కోల శైలా మరిచై ర్వృతానాం జాతీతరూణాం చ స జన్మభూమిః.,'

రెండవ మలయము,—

'యస్యోత్తమాం మౌక్తిక కామధేను రుపత్యకా మర్చతి తామ్రపర్ణీ,
రత్నేశ్వరో రత్న మహా నిధానం సమ్బోధ్యత స్తం మలయం ప్రయాతి.'

మూఁడవది మఱియొకటి; నాలవది లంకాపురము. అన్నింటియందును (సర్పవేష్టితములు) చందన ద్రుమములు కల వని 'మలయ శ్చన్దనాలయః' అను నమరోక్తిచే నెఱుంగనగు. చందనద్రుమము లున్నచో పాము లుండును గాన (ద్వితీయ) మలయ వనములలో చరించియు పాములవలని భయ ద్రవ మెట్టిదో ఎఱుంగమి విరోధము, అహిభయశబ్దమునకుంగల స్వపతనమువలని భయము అను నర్థముచే తత్పరిహారము. కావున విరోధాభాసాలంకారము.

2. అత్యంత మితభాషణన్ = మిక్కిలి అల్పసంభాషణచే (మిక్కిలి కొంచెముగా మాటలాడువాఁ డగుటచేత), అవికత్థనుండు=ఆత్మశ్లాఘా విముఖుఁడు ('అవికత్థనః=ఆత్మశ్లాఘా విముఖః' ప్రతాపరుద్రీయ మందర వ్యాఖ్య), అయ్యున్, పరులన్=ఇతరులను (వైరులను), కేరడములన్= పరిహాసపు మాటలయందు (కేరడదేశమం దవియు - కడల కభేదము), భంగపఱుచున్ = ఓడించును. - అవికత్థనునికి పరపరిహాసపటిమ విరోధము, అర్థాంతరముచే నది పరిహృతము; కావున విరోధాభాసాలంకారము.

3. ప్రేమన్ = అనురాగముతో, తాను, తామ్రపర్ణికిన్ = ఆపేరి పడమటి దిగ్గజభార్యకు (ఆపేరి నదికి అనియు), నాథుఁడు అయ్యున్, సద్గోష్ఠిచేన్ = మంచి (వారితోడి) సహవాసము చేత, అనంజనతన్ = అంజన గజము కామిచేత (అంజనము అనఁగా అంటు, అదే మాలిన్యము, అది లేనివాఁడై) మెలఁగున్ = వర్తించును.

తామ్రపర్ణియను కరేణుకకు పెనిమిటియై అంజనమను పడమటి దిగ్గజము కాకుంట విరోధము, నదీ నిర్మాలిన్యార్థములచే తత్పరిహారము విరోధాభాసాలంకారము. అష్టదిగ్గజములను ౩౭ వ్యాఖ్యలో చూ. తద్భార్యల [illegible],—

'కరిణ్యో౽భ్రము కపిలా పిఙ్గళా౽నుపమా క్రమాత్
తామ్రపర్ణీ శుభ్రదన్తీ చాఙ్గనా చాఞ్జనావతీ.' అను.

[illegible]...డు - [illegible] - మహిమన్ = ప్రభావముచేత, తాను, మధుర అప్పుడుండు= [illegible] కావు (మధుర శబ్దము మధురరసములకును అది కలదానికిని పేరు—

'[illegible] [illegible] మధురా' [illegible]
[illegible] రహః స్థలీ తద్వత్ప్రమదా [illegible]' అను
మధురా = మధురాపురము [illegible] = [illegible]), [illegible], [illegible]
కలనా - [illegible] = [illegible] (దేహకాంతి [illegible] -
'[illegible] ప్రకాశ్య [illegible]
ప్రతిభా [illegible] [illegible] [illegible] [illegible].' - శబ్దకల్పద్రుమము.) -
కలనా = ప్రాప్తి చేత, ఉల్లాసము = ప్రకాశమును, పొందుట - తీపు [illegible] చేసిన [illegible] [illegible] [illegible] వనుట విరోధము; మధురాపుర దేహకాంత్యర్థములచే తత్పరిహారము గాన విరోధాభాసాలంకారము.

ఇట 'మధుర' అని పాండ్యనగర నామము వర్గచతుర్థ మధ్యముగానున్నది. ఈ గ్రంథమందు మఱియొకచోట 'విధినిషేధంబు లెఱిఁగితే మధురకరిగా' అని ద్విప్రాసమును, ఇందే 'తనరు దక్షిణ మధుర పాండ్య ద్రుమధుర' అని అంత్యానుప్రాసరూపయమకమును కలవు. శ్రీమజ్జగద్గురు ప్రణీత సౌందర్య లహరీస్తోత్రమందును,

'విశాలా కల్యాణీ స్ఫుటరుచి రయోధ్యా కువలయైః
కృపాధారాధారా కిమపి మధురా భోగవతికా
అవన్తీ దృష్టిస్తే బహునగర విస్తార విజయా
ధ్రువం తత్తన్నామ వ్యవహరణ యోగ్యా విజయతే.'

శ్లేషలో ధమధ్యమే కలదు. ఉణాదిసూత్ర నిష్పన్నమయిన మధురా (రూ. మథూరా) శబ్దము వర్గద్వితీయమధ్యము ఒకటికలదు. అది శ్రీకృష్ణలవా రుండిన పట్టణమునకు పేరుగా సుప్రసిద్ధమై యున్నది. తదనుగుణముగానే దానికి 'మట్రా' అని యింగ్లీషున వ్యవహారము, 'మద్రా' అని కాదు. కావున అది దానికిని ఇది పాండ్యనగరికిని పేరు లని భేదము గ్రహింత మన్న - ఇందు లోనే 'దక్షిణమధుర' అని వ్యవహరించినందునను,

'మధురం విషే । మధుర స్తు ప్రియేస్వాదౌ రసేచ రసవ త్యపి
మధురా మథురాపుర్యాం యష్టీమేదామధూలిషు
మధు కర్కటికాయాంచ మిశ్రేయాశత పుష్పయోః', హేమ.

అను నిఘంటువునందు మధురా మథురా శబ్దములకు పర్యాయత్వమే చెప్పఁబడినది. ఉత్తర మథురయు మధుం నా మాసురం రా తీతి అనువ్యుత్పత్తిచే ధ మధ్యముగాను అంగీకృతము. ఈరెండు నామములను రెండుపట్టణములకును గ్రహించుట యుచితము. *

శా. దానత్యాగపత్రమై తొలుపత్త్రం బంబుధార న్సదా
నానం, దళ్పితకీర్తిహంసి చను బింటం; గ్రొత్త నా నేల, నా
నాసీరార్ధ్రిపత్త్ర యయ్యు వడి మింటం బొలు తజ్జాతి కే
లా నిల్పు న్గలి, యన్యపత్త్రిగతిఁ బత్త్రీశప్రదేశాప్తతిఁ! 42

దా...త్ర - దాన=ఉదకధారా పూర్వకమయిన యీవియు - త్యాగ=అప్రార్థితముగా ఉదకధారలేకయే యిచ్చునవియు - పత్త్రము = [illegible] గలది, వి, త...వి - తన్ =

* చూ. పుట 98. అధోజ్ఞాపిక.

ఆరాజారొయుక్క - సిత = తెల్లని - కీర్తి = విఖ్యాతి యనెడి - హంసీ = అంచ పెంటి, తోయపత్త్రంబు = పెంపటఁ జేర్కొనంబడిన తెక్క (అనఁగా దానము), సదా = సర్వదా, అంబుధారన్ = నీటి ధారచేత, నానన్ = ఊరినను, మింటన్ చనున్ = ఆకాశమున పోగయును; క్రొత్త నాన్ ఏమి = ఇది వింత యనవలదు, నా...త్ర - నానా = పెక్కు ('నానా నేకో భయార్థయోః' అమ.) - నీర = నీళ్ల చేత - ఆర్ద్రి = తడిసియున్న - పతత్త్ర = తెక్కలుగలది, అయ్యున్ = అయినప్పటికిని, వడిన్ = వేగముతో, మింటన్ పాఱు - తజ్జాతికిన్ = ఆహంసజాతికి, అన్యపత్త్రిగతిన్ = వేఱు పక్షికింబోలె, ప...తిన్ - పత్త్ర = తెక్కలయొక్క - ఏకప్రదేశ = ఒకభాగముయొక్క - ఆప్లుతిన్ = తడియుటచేత, గతి = సంచారము, ఏలా నిల్చున్ = నిలుచదు.

ఉదకధారా పూర్వకమయిన యీవి ఒకతెక్కగాను అప్రార్థితముగా (=అడుగఁబడకే ఉదకధారలేకయే ఇచ్చునట్టి యీవి రెండవతెక్కగాను కలదైన యాతేవి తెల్లని కీర్తిహంసి, ఆతొలితెక్క ఎల్లప్పుడును ఆనీటి ధారచేత నానుచున్నను ఆకాశమున సంచరించుచునే యున్నది; ఇది యొక వింతయని తలంపవలదు, ఏలయన,—రెండుతెక్కలును నానాజలములలో నానుచున్నను వడిగా మింటంజను నాహంసజాతికి ఇతరపక్షులకుంబోలె ఒక్కతెక్క తడిసినమాత్రాన సంచారము ప్రతిబద్ధము కానేరదు.—రూపకానుప్రాణితమయిన కావ్యార్థాపత్త్యలంకారము.

'కీర్తి'—'దానాదిప్రభవా కీర్తిః ప్రతాపప్రభవం యశః' - ఇట ఆదిశబ్దముచేత త్యాగము గ్రహింపఁబడును. 'కీర్తి' స్త్రీలింగముగాన భిన్నలింగతాదోషనివారణార్థము 'హంసి' యని స్త్రీలింగముం జెప్పుట. హంసినిగాఁ జెప్పుట ధావళ్యముచేతను దూరమేఁగుటచేతను. కీర్తి ధవళ మని కవి సమయము, కీర్తి దూరమేఁగుట యనఁగా దూర దూర దేశములవారు ఆయీవిని ప్రశంసించుట. 'అన్యపత్త్రిగతిన్' స్థలపక్షులు తెక్కతడిసిన నెగురనేరవు. 'పత్త్రి' - పత్ + ష్ట్రన్, 'పతత్త్రః - పతత్ + త్రై + కః (పతన్తం త్రాయతే) అనువ్యుత్పత్తులచే ఈరెండు శబ్దములందును తకారద్వయరేఫ సంయోగము. తదనుగుణము 'పత్త్రి' యందు నట్లే.

సీ. శుకకదంబము గొలుసులచే నిబద్ధమై
వారాంగనాగారకారఁ బడఁగ,
గిరికాని కాయంబు లరిశూన్యబహుపుర
హర్మ్యవాటికలఁ జెండాడుచుండఁ,
గ్రందుగా నితరేతరంబు రాయిడి సేయు,
రాజులు దననూపురమున నొదుఁగ,
నెగడు ననావృష్టి నిజబలేభస్ఫూర్తి
సమదాన్యకరటి గండములఁ జేర,
తే. దానవేళల నతివృష్టి తనకు హస్త
గతము గాఁగఁ, బ్రతాపాగ్నిఁ గ్రాఁగిపోవు
కంటకులయింటఁ జలభీతి గలయ వడఁగ,
నేలు నాపాండ్యుఁడు మహి నిరీతి గాఁగ.

1. [illegible] (‘శదమ్యుం నిబిడ [illegible] పుమాన్’ [illegible].), గొలుసులచేత, నిబద్ధము=కట్టఁబడినదై, వా...రన్ - వార అంగనా = వేశ్యా స్త్రీలయొక్క (‘వారస్త్రీ గణికా వేశ్యా రూపాజీవా’ అమ.) - అగార=ఇండ్లనెడి (ఝా. అగార- ‘భవనాగారమన్దిరమ్’ అమ.) - కారన్ = చెఱసాలయందు (‘కారా స్యాద్ బన్ధనాలయే’ అమ. - ‘వారాంగనాగారకారన్’ - రూపకాలంకారము.), పడఁగన్ = పడినందునను; - వారాంగనలు విలాసవతులు గావున వారు శుకాదులం బెంచుట ప్రసిద్ధము.

2. గి...బు-గిరికా=చిట్టెలుకలయొక్క (‘గిరికా బాలమూషికా’ అమ. - “క్షుద్రత్వాత్ బాలావాసౌ మూషికా చ - ‘ఖర్వాఖు ర్బాలమూషికా’ ఇతిదుర్గః” రామాశ్రమి) - నికాయంబులు=సమూహములు (‘అథ సధర్మిణాం స్యాన్నికాయః’ అమ.), అ...లన్ - అరి=శత్రువులచేత - శూన్య = రిక్తములయిన (‘శూన్యంతు వశికం తుచ్ఛ రిక్తకే’ అమ. - శత్రువులు త్యజించిపోయినందున పాడుపడిన యనుట) - బహు = పెక్కు - పుర = పట్టణములయందలి - హర్మ్యవాటికలన్ = మేడలవరుసలయందు, చెండాడుచుండన్ = చెండుచుండన్ = సమస్తమును కొఱికి నాశము చేయుచున్నందువలన (‘వేఁటాడుచుండన్’ అని పా.);

3. క్రందుగాన్ = ఉపద్రవముగా, ఇతరేతరంబు=ఒండొరులతో, రాయిడిసేయు = ఘర్షణపడు - రాజులు, తన - నూపురమునన్=గండపెండారములో (అందులో వారి ప్రతిమలు చెక్కఁబడి యుండుటచేత), ఒదుఁగన్=అణఁగి పోయినందునను; (అత్యాపన్నులగు రాజులెల్లరు నణఁగి పోయినందునను; వారొండొరుల నొరసికొనుట ప్రతిమారూపమున నీతనియందె యుండె గాని బయట లేదనుట.)

4. పొగడు అనావృష్టి = మిక్కుటమగుచున్న వఱపు, ని...లన్ - నిజ = తనదైన - బల = దండులోని - ఇభ = ఏనుఁగులతో - స్పర్ధి=పోటిసేయు - సమద=మదించిన - అన్యకరటి = ఇతరుల గజములయొక్క (‘కా కేభగణ్డౌ కరటౌ’ అమ. కరటమనఁగా ఏనుఁగు గండస్థలము - అది కలది ఏనుఁగు.) - గండములన్ = చెక్కిళ్లయందు, చేరన్ = ప్రవేశించినందునను (ఈతని గజములను చూడఁగానే భీతిచే వైరిగజములమదము ఇంకిపోయిన దని భా.);

అతివృష్టి = మితిమీఱినవర్షము, దానవేళలన్ = ఉదకధారాపూర్వకమయిన యీవుల సమయమందు, తనకు హస్తగతము గాఁగన్-తనచేతిలో నుండఁగా (అమితముగా దాన మిచ్చుట చేత అమితముగా నుదకధార ప్రవహించు నని భా.), శలభత = మిడుత తనము, ప్రతాపాగ్నిన్ = తన ప్రతాప మనెడి నిప్పులో, క్రాఁగిపోవు = మండి పోవుచున్న - కంటకుల యందున్ = క్షుద్ర శత్రువులయందు (‘కణ్టకః పులకే వేణౌ ద్రుమాఙ్గే క్షుద్ర వైరిణి’ నానా.), కలయన్ = ఎల్లయెడలను, అడఁగన్ = అణఁగిపోయి నందువలను (శలభములు అగ్నిలో పడి మడియుట ప్రసిద్ధము), ఆ పాండ్యుఁడు= ఆపాండ్యరాజు, మహిన్ = భూమిని, నిరీతిగాఁగన్= ఈతిబాధలు లేనియట్లుగా, ఏలున్ = ఏలుచుండెను.

‘అతివృష్టి రనావృష్టి ర్మూషికాః శలభాః శుకాః
అత్యాసన్నాశ్చ రాజానః షడేతా ఈతయః స్మృతాః.’

ఇచట శుకాదీతిబాధలు అయిన అయాచెప్పిన తావుననేగాని వే ఱెక్కడను లే వని భావము గావున అంతటను పరిసంఖ్యాలంకారము. మఱియు ప్రసిద్ధ సాహచర్యము గలవయిన యీతులు అన్నియు నిటం జెప్పఁబడుట రత్నావళ్యలంకారము.

క. ఆమ్మహీవల్లభుం డివ్విధంబున సామ్రాజ్యవైభవంబు లనుభవించుచుండఁ గొంతకాలంబున. 44

ఆమ్మహీవల్లభుండు = ఆరాజు, సామ్రాజ్యవైభవంబు = రాజాధిరాజైశ్వర్యమును —

'యేనేష్టం రాజసూయేన మణ్డలస్యేశ్వరశ్చ యః
శాస్తి యశ్చాజ్ఞయా రాజ్ఞః స సమ్రాడితి కీర్తితః'.

రాజసూయకర్త మండలేశ్వరుఁడు రాజాధిరాజు ముగ్గురును సమ్రాట్టులే యని కొంద రందురు. [illegible] మకారమునకు సున్న రాదు, 'దాన్తేమోఽసమ్రాడ్వాసేనుః' అని ముగ్ధబోధము.

తే. పాటలవసుంధరారుహా భాగధేయ
మాతతమరీచికాంబువర్షాగమంబు
ధరణిఁ బొడసూపె నంత నిదాఘసమయ
మడటుతో శాల్మలీఫల విదళనంబు. 45

అంతన్ = అట్లు జరుగుచుండఁగా, పా...ము - పాటల వసుంధరారుహా = కలిగొట్టు చెట్లయొక్క ('పాటలా పాటలా స్త్రీ స్యా దస్యాః పుష్పే పునర్నవా' మేది.) - భాగధేయము = భాగ్యమును ('దైవం దిష్టం భాగధేయం భాగ్యం స్త్రీ నియతి ర్విధిః' అమ. భాగ్యమే భాగధేయము.), ఆ...బు - ఆతత = విస్తీర్ణమయిన - మరీచికా = ఎండమావు లనెడి ('మృగతృష్ణా మరీచికా' అమ.) - అంబు = నీటికి - వర్షా = వర్షాకాలమునకు - ఆగమంబు = రాకయు ('స్త్రియాం ప్రావృట్ స్త్రియాం భూమ్ని వర్షాః' అమ. వర్షాకాలము వచ్చిన వానలనీరు ఎట్లువచ్చునో అట్లు వేసవి వచ్చిన నీళ్లవలె నగపడెడి యెండమావులు పొడచూపును.—ఆ...బు - రూపకము.), శాల్మలీ ఫల విదళనంబు = బూరుగు పండ్లను పగులఁగొట్టునదియు ('పిచ్ఛిలా పూరణీ మోచా స్థిరాయుః శాల్మలి ర్ద్వయోః' అమ.) - ద్వయోః అనుటచేత 'శాల్మలిః' అని పుల్లింగంబును 'శాల్మలీ' అని స్త్రీలింగంబును గలవు), (అయిన), నిదాఘసమయము = వేసవికాలము ('నిదాఘో గ్రీష్మకాలే స్యా దుష్ణస్వేదాంబునోరపి' మేది. - 'సమయాః శపథాచార కాలసిద్ధాన్త సంవిదః' అమ.), అడటుతోన్ = గర్వముతో అనఁగా తీవ్రతతో, పొడసూపెన్ = వచ్చి కనఁబడెను.

వేసవి రాఁగానే పాటలవృక్షములు పూచును, ఎండమావులు అగపడును, బూరుగుపండ్లు పగులును; అట్టి యా వేసవి ఆసంవత్సరము అతితీవ్రతతో వచ్చినది. - స్వభావోక్తి.

'అడటు' - 'ఉదుటు' అని పా. = ఉద్ధతి.

సీ. నిర్ఝరప్రబలవేణిక లింకఁ జట్రాల
చేరినప్రాఁచి పెన్నేటు లెగసె;
నెఱుకులు పడియనీ రివుర కువ్వాలఁ బట్టఁ
బోయునీ రాడాడఁ బొలము నెఱసె;
సుడిగాలి దవదగ్ధ తరుపర్ణతతి రేఁపఁ
బావురా లని డేగపదుపు దాఁటె;
నిస్త్రింశద్రుచ్ఛాయ నిలువక యురగ వెం
బడిన యధ్వగ పంక్తి పాద[illegible]

చ. [illegible]త్ర [illegible]
పాకెరపులగములయ్యె సకలదిశలుఁ
దెలు[illegible]చు నెండమావుల బయళ్లఁ;
గండె [illegible] వన దిక్కుఖములు రఁజె. 46

1. వి[illegible]విర్ధక[illegible] పెంరల్లె[illegible] ('[illegible] ప్రవాహో [illegible] [illegible]' [illegible]. - '[illegible] ప్రవాహస్య - పఞ్చాపి పర్యాయా ఇత్యన్యే.' [illegible]) - ప్రబల = పెల్లిదమయిన - [illegible] = ప్రవాహములు ('[illegible] ప్రవాహే సరిత్యాపి' [illegible]) ఇంకఁగ = ఇగిరిపోఁగా, చట్రాలఁగ = (ఏటిలోని) చాఁపతాలమీఁద, [illegible] = దట్టమయిన - ప్రాఁచి, పెన్పేటులు = పెద్దపెద్ద [illegible] (బీఁటలు అని పా. పుస్తు), [illegible] = లేచినది.

చట్టు తాలు = చట్రాలు.

శా. 'ఎట్రా శేషుఁడు పోతరించి సభలో పెగ్గాదెనా? రత్న మీఁ
డట్రా? వాసుకి తక్షకాది ధృతరాష్ట్రామాత్య కర్కోటకుల్
చుట్రా నిల్వరుగాక, నన్ను సమర క్షోణిన్ విజృంభించి యా
గట్రా చూలి విధుం దెదిర్చి నహంకారంబు వారించెదన్.' జైమినిభార. 7 (92).

ఇచట ప్రాసాక్షరముగల శబ్దములు - ఎట్రా (ఎటు+రా), అట్రా (అటు+రా), చుట్రా (చుట్టు+రా), గట్రా చూలి (గట్టు+రా చూలి) అనునవి. ఇందు రేఫపరకమయినంతట టకారద్వయములో నొకటికి 'ప్రాసః సర్వత్ర చైక ఏవ స్యాత్' అను నియమమున కనుగుణముగా లోపము చేయఁబడినది. లోపమునకు తెనుఁగున సూత్రము లేదందురేని, 'సర్వత్ర' 'ఏవ' అను పదముల స్వారస్యముచేత ఉక్తసూత్రము ప్రబల మగుటంజేసి ప్రయోగశరణముగా లోపమును కల్పించుకొనవలయును. అట్లే ఈ జైమినిభారత పద్యమును బ. సీతారామాచార్యులవారు తమ నిఘంటువులో ఏక టకారరేఫ ప్రాసముతోనే ముద్రించినారు. 'చట్రాయి' శబ్దమునుకూడ అట్లే ఏక టకార రేఫములతో ముద్రించినారు. 'పెన్పేటులు' - పెనుపు+పేటులు - వృత్తిలో పెనుపు శబ్దమునకు పులోపము. అనంతరము ఉదంతస్త్రీ సమకార్యము. 'పెనుఁబేటులు' - అనంతరము పదాంత సువర్ణముమీఁద ఉకారలోపము బహుళము - ఆశ్రయ లోపముతో ఆశ్రయియైన యర్ధబిందువునకును లోపము - 'ఎగసె' - 'ఎగయ' అని పూర్వ ముద్రణపాఠమున ప్రక్రమభంగము.

2. ఎఱుకలు=బోయవాండ్రు (పిట్టలను పట్టెడు నొకజాతి), పడియనీరు=నీరునిలిచిన చిన్న పల్లముల జలము (పల్వలోదకము), ఇవురఁగ = ఇగురఁగ = ఎండిపోఁగా. గువ్వలఁబట్టఁగ = అడవి పావురములను పట్టుకొనుటకై, పోయునీరు=పోసియుంచెడి జలము, అడాడఁగ=అక్కడక్కడ, [illegible]=అడవిని, [illegible] పెక్=వ్యాపించెను - పడియలో నీరు లేనందున ఈనీటింగాంచి యుందుకై వచ్చి పట్టఁబడును నని ఇతరత్ర నీళ్లు పోసి పెట్టుట. —

'ఇవురఁగ' - 'క్వచి ద్గకారో[illegible]'. 'అడాడఁగ' —

'[illegible] విలోప్యమై యోందు నట్టి పలుకు! గ్రామ్య మన నొప్పు నది యపభ్రంశకంబు రూపాంతరముఁబడు, [illegible] [illegible] [illegible] [illegible] ! [illegible] నున్న శకారంబు నుడువవన్న'. ప్పై వామును అర్థములఁ, శబ్దమును గ్రామ్యముగాఁ జెప్పినను, 'ఏ వేడ నిం ద్రాడు లేడ' అను సరణ్యా ధానము వున్నట్లు [illegible] [illegible] యిదియు సాధువనియే గ్రాహ్యము. సీతారామాచార్యుల

వారును దీనిని అగ్రామ్యముగానే 'అక్కడ' యొక్క రూపాంతరముగా పఠించి శివచరిత్ర రగడనుండి యీప్రయోగము నుదాహరించినారు:—

'అఱిమినను జివురునకు నగునె కంటక మాడఁ
జాలుక మనె వేఱొక్కచోటఁ గంటక మాడ.'

3. సురగాలి = సుడిగాలి, ద...తిఁ - దవ = దావాగ్నిచేత ('దవదావౌ వనారణ్యవహ్నీ' అమ.) - దగ్ధ = కాల్పఁబడిన - తరు = చెట్లయొక్క - పర్ణ = ఆకులయొక్క - తతిఁ = సమూహమును, రేపఁ = ఎగురఁగొట్టఁగా, పావురాలు (పా. పారువాలు) అని = ఆయాకులను పావురము లనుకొని, డేగ పదుపు = డేగల తండము - తూఁటెఁ = ఎగురుచున్న యాయాకుల నడుమును ప్రవేశించెను.

'మిడుతలగతి సురగరువలిఁ । బొడమిన కారాకు గముల పోలికి తెక్కల్
వడసిన భుజగంబులకై । వడిఁ దఱచుగ నమ్మ లేయువారము దివికిన్.' భోజ 5 (21).

భ్రాంతిమదలంకారము.

'పావురాలు' - కాలినదానికి పావురము వన్నె కలుగును—

'ఇతి చైన మువాచ దుఃఖితా సుహృదః పశ్య వసన్త కిం స్థితమ్
తదిదం కణశో వికీర్యతే పవనై ర్భస్మ కపోత కర్బురమ్.'

అని కుమారసంభవములో దగ్ధ మదనుని భస్మరాశి వర్ణనము. డేగ పావురములను *వేఁటాడును.—

'...సహస్రాంశుండు వైచెఁ గరశ్యేనవ్రాతము...
ను । డ్డీనం బయ్యె నుడువ్రజంబు పరిపాటిం బారువాలో యనన్.' శృం. నై. 8 ఆ. 8.

4. ని......య - నిద్రిత = నిద్రితులయొక్క = నిద్రఁ బొందిన వారియొక్క - ద్రు = చెట్లయొక్క ('పలాశీ ద్రు ద్రుమాగమాః' అమ.) - ఛాయ = నీడ, నిలువక = స్థిరముగా నొక చోటనే యుండక, జరగన్ = అవలికి పోఁగా, వెంబడిన్ అ = ఆనీడ వెంటనే, అధ్వగపంక్తి = బాటసారుల వరుస, పొడలువెట్టెన్ = పొరలి జరుగుచుండెను; చెట్లక్రింద నిద్రించుచుండు బాటసారులు వాని నీడ అవలికి జరగఁగానే తామును దాని క్రిందికే పొరలి జరగుచుందు రనుట.

సకలదిశలున్ = దిక్కులన్నియు, తెలు...ళ్లన్ = తెల్లనివిగా నగపడుచున్న యెండమావులు గల బయళ్లచేత, క్షేత్రపాలునికిన్ = భైరవస్వామికి, ఉదికిన - చీరలు = వస్త్రములు - ఆఱు = ఎండుచున్న - చాకిరేవుల (యొక్క) - గములు = సమూహములు, ఆయ్యెను.

[భైరవుఁడు శివునియొక్క యవతార విశేషము.

'త్వం భైరవ సమాగమ్య పుణ్యక్షేత్రాణి పాలయ
క్షేత్రపాల ఇతి శ్రీమన్ త్రిషు లోకేషు విశ్రుతః.' స్కాందము.

అను ప్రమాణముంబట్టి పుణ్యక్షేత్రపాలనాధికారమును క్షేత్రపాలసంజ్ఞయు. అతఁడు శివుఁడు గాన దిగంబరుఁడు, కావున తెల్లనివిగా నగపడు బయళ్లు అతని యుదికిన ధోవతులుగాను దిక్కులు ఆధోవతులు ఆఱవైచిన చాకిరేవులుగాను ఉత్ప్రేక్ష; ఎండమావులు - నిత్యబహుళ.]

దిఙ్ముఖములు = దిక్కుల ప్రారంభము లనెడి భాగములు (పరిత్యక్తమైన దిగ్భాగములు), ఎండన్ = ఎండచేత, కందె నవన్ = నలుపెక్కె ననునట్లుగా, రాఁజెన్ = పొగచినవి. - ఉత్ప్రేక్ష.

పీఠములో ప్రథమ ద్వితీయ చతుర్థ పాదములందు స్వభావోక్తి.

---

* చూ. శిబిచక్రవర్తి కథ.

చ. నశియగు నిట్టివెట్ట నివి సర్వము నంచు నటమీఁది సృష్టికై
శరధిప దిఙ్మరు జ్జ్వలిత చండతరాతపవహ్ని నాఱఁగాఁ
గరువు లజుండు వీనిపయిఁ గట్టె ననఁ గనుపట్టె వెచ్చల
న్గరి కిరి కాస రాంగములఁ గప్పిన యొంపులు నంటి యాఱఁగన్. 47

వెచ్చలన్ = ఎండలచేత, కరి...లు - కరి = ఏనుఁగులు - కిరి = వరాహములు ('వరాహః సూకరో ఘృష్టిః కోలః పోత్రీ కిరిః కిటిః' అమ.) - కాసర=దున్నలు ('లులాయో మహిషోవాహ ద్విషత్కాసర సైరిభాః' అమ.) - అను వానియొక్క - అంగములన్ = దేహములను, కప్పిన - ఒంపులున్ = బురదలుకూడ, అంటి = వానికి అంటికొనియే, ఆఱఁగన్ = ఎండుటం జూడఁగా, (ఎట్లు కనఁబడె ననఁగా,) అజుఁడు = బ్రహ్మదేవుఁడు ('అజా విష్ణు హరచ్ఛాగాః' అమ.), ఇట్టి వెట్టన్ = ఇంత తీక్ష్ణమయిన వేఁడిమికి, ఇవి సర్వమున్ = ఈజంతువులన్నియు, నశియగున్ = నష్టమైపోవును, అంచున్ = అని భయమంది, అటమీఁది సృష్టికై = ఈవేసవి యణఁగిన తర్వాత వీనిని మరల సృజించుకొనుటకై, వీనిపయిన్ = ఈకరికిరికాసరాంగములపై, శర...హ్నిన్ - శరధిప = సముద్రపతియైన వరుణుని - దిక్ = దెసయైన పడమటి - మరుత్ = గాలిచేత - జ్వలిత = మండింపఁబడిన - చండతర = అతితీక్ష్ణమయిన - ఆతప = ఎండయనెడు - వహ్నిన్ =నిప్పుచేత, ఆఱఁగాన్ = కాలునట్లుగా, ['ఁగాలఁగా' అనియే పఠించుట యొప్పు] కరువులు = మూసలను, కట్టె ననన్ = కట్టినాఁడనునట్లుగా, కనుపట్టెన్ = అగపడెను.

బ్రహ్మదేవుఁడు ఆవేసవి వేంద్రమునకు ఆ కరికిరి కాసరము లెల్లను మాడిపోవు నని భయపడి ఆవేసవి తీఱినతర్వాత మరల వానిని సృజించుకొనుటకై ఇప్పుడు వాని దేహములపై మూసలు కట్టి ఆమూసలను పడమటిగాలిచే మండుచున్న యెండ యనుగాఢతరాగ్నిలో కాల్చుచున్నాఁడో యనునట్లుగా ఆజంతువుల దేహములకు దట్టముగానంటిన యొంపిపూఁత ఆదేహముల మీఁదనే ఆవెట్టలకు ఆఱుచుండెను. - ఉత్ప్రేక్ష. 'ఆతపవహ్ని' - రూపకము.

కరి కిరి కాసరములే ఆవెట్టకు నశించు నని బ్రహ్మ భయపడుట అవి వేఁడిని బొత్తిగా ఓర్వలేని వగుటచేత - ఓర్వలేనందుననే అవి వేసవిలో నిరంతరము చలువకై యొంపిలో మునింగి యుండుట. 'వెట్ట నివి సర్వము' - 'వెట్టలను సర్వము' - అని పా. 'శరధిప దిఙ్మరుత్' - పడమటి గాలి వీచుటచే ఎండ వేఁడి దుస్సహతరమగుట యనుభవసిద్ధము. 'జ్వలిత'-గాలియు అగ్నియు చెలికాండ్రుగాన, పడమటిగాలి ఎండ నిప్పును జ్వలింపఁజేయుచున్నది. 'వాయుసఖః' అను వహ్ని నామమును, 'విభావసుః సారథినేవ వాయునా' అను రఘువంశమందలి వర్ణనమును అర యునది. 'వీనిపయిన్' - వానిపైని అచ్చులు గట్టిననే వాని యాకారము సరిగా వచ్చును. 'కరువులు' గనుక వానిపైనే అఱవలయును, ఆఱకముందు తీసినచో అచ్చుచెడును, అందలిపోఁత వీని రూపమునకు సరిపడక పోవును. 'నంటి'-పా.—'యొంపులున్ + అంటి' అని కొందఱు విభజించిరి. శబ్దరత్నాకరాది నిఘంటువులందును 'నంటు' ధాతువు కనఁబడలేదు, కాని 'అంటుకత్తె' 'అంటుకాఁడు' 'అంటు' ఈమూఁడు శబ్దములకును 'నంటుకత్తె' 'నంటుకాఁడు' 'నంటు' అని రూపాంతరములు వకారాదిశబ్దములలో నున్నవి. ఈమాఁటికిని స్నేహితురాలు స్నేహితుఁడు స్నేహమును అర్థములు. స్నేహముకూడిక చేతనేగావున ఈయ (అ) కారాదులకుమూలముగా అంటు ధాతు వున్నట్లు వకారాదులకు మూలముగా నంటుధాతు వుండె నని యూహింపఁ దగియున్నది.

[illegible] 'సెగయు' 'పొగయు' అంటన్లో 'ఎగయు' 'నెగయు' [illegible], [illegible] '[illegible]' 'వంటో' అయి యుండు నని యొక్కదరి యున్నది; కావున నిట 'వంటి'యు [illegible] 'తొంగలించ' - నిరంతరము నీట నుండుటానివి కూడ నను సముచ్చయము నిద్దాన్ క్రొ[illegible] దెలుపుచున్నది.

మ. దవధూమంపుఁదమంబులోఁ దమరస ద్రవ్యంబుఁ బంకేజబాం
ధవభానుప్రతతుల్ హరింపఁ గుయివెంట న్వ్రేళ్లు శూన్యోరుధూ
పవితానం బనఁ జూడఁ జూడఁ బుడమి న్పాటిల్లి పైవిప్పులై
యవసం బంచుల నాడఁగా నెగసె వాత్యాళీ రజశ్చక్రముల్. 48

తమ రస ద్రవ్యంబున్ = తమయొక్క (కూపములయొక్క యనుట) - రస = జలమనెడి ('శృఙ్గారముఖ్య మధురాది సువర్ణ రేతో నిర్యాస రాగ గరళ ద్రవపారదేషు ఆస్వాదన ధ్వని సుధాంబు రసాఖ్యధాతు ష్విష్ట రసో౽థ రసనా ధరణీరసాఖ్యాత్.' నానా.) - ద్రవ్యంబున్ = ధనమును ('ద్రవ్యం విత్తే గుణాశ్రయే' నానా.) పం...తుల్ - పంకేజ బాంధవుఁ=సూర్యునియొక్క. ('అర్కేసహస్రాంశు ఖరప్రభృతే రపి ఉష్ణేభ్య శ్చాంశవశ్చక్రాబ్జ దినేభ్యో౽పి బాన్ధవః.' శా. క. ల. - చక్రాబ్జదినములపై బాంధవశబ్దము సూర్యునిం జెప్పును.)— భాను=కిరణముల ('భానుః కరో మరీచిః స్త్రీ పుంసయో ర్దీధితిః పుమాన్' అమ.) - ప్రతతుల్ = సమూహములు, దవధూమంపుఁ దమంబులోన్ = దావాగ్నియొక్క పొగయనెడి చీకటిలో, హరింపన్ =దోఁచుకొనఁగా, కుయివెంటన్ = మొఱ యనెడుకార్యముకై (మొఱవెట్టుకొనుటకై), వె...బు - వ్రేళ్లు = ఏఁగుచున్నట్టి - శూన్య = పాడు - ఉరు = గొప్ప - ధూప = సాతులయొక్క - వితానంబు=సమూహమో ('క్రతు విస్తారయో రస్త్రీ వితానం త్రిషుతుచ్ఛకే' అమ.), అనన్ = అనునట్లుగా, వాత్యాళిన్ =సుడిగాడ్పుల సమూహముచేత, రజః=ధూళియొక్క - చక్రముల్ = వలయములు (వలయాకారమయిన ధూళులు), చూడఁ జూడన్ =చూచిన కొలందియు, పుడమిన్ = భూమియందు, పాటిల్లి=జనించి, పైన్ =ఊర్ధ్వ భాగములందు, విప్పులు ఐ=విశాలములై, యవసంబు = గడ్డి ('ఘాసో యవసమ్' అమ.), అంచులన్ = కొనలయందు, ఆడఁగాన్ = చలించుచుండఁగా, నెగసెన్ = మింటి కెక్కెను.

సుడిగాడ్పులవలన నేలనుండి ధూళిచక్రములు లేచి పైని విరివిచెంది అంచులలో గడ్డి యంటుకొని చలించుచుండఁగా మింటి కెగయుట యెట్లుండె ననఁగా, పెద్దబావులు జల మనెడి తమధనమును సూర్యుని కిరణములు దావాగ్ని పొగ యనెడి చీకటిలో దోఁచుకొనిపోఁగా సూర్యుని కడకు మొఱవెట్టుకొనుటకు పోవుచున్నవో యనునట్లు ఉండెను - రూపకానుప్రాణితోత్ప్రేక్ష.

వేసవిలో సూర్యకిరణములు జలాశయములలోని జలమును ఆవిరిగా మార్చి పీల్చుటయు ఆయావిరి మింట మేఘమై జలమై వృష్టిరూపమున మరల జలాశయములం జేరుటయు ననుభవసిద్ధము. ఆవిషయము [illegible] ననుసంధించుకొనవలయును. 'దవ' - దావాగ్నివ్యాప్తి నిరండె [illegible] టకు కరము సహాకార మొనర్చునదని భా. 'తమంబు' - దొంగతనమునకు సాహ్యకారణములలో [illegible] చీఁకటిరాత్రి అనుకూలకాలము. 'ఎరుకలి పొగయో అట్టి రాత్రిగా సూర్యకిరణము [illegible] దొంగ

[illegible] 'భాంధవు' - సూర్యుఁడు తామరలకు మిత్త్రుఁడు, తామరకు [illegible] [illegible] [illegible] [illegible] తెలవను; తన కిరణములచేతఁ దూరాకర్షణముచేత తనమిత్త్రము లయినతామరలు నశించునని పరిత పించి సూర్యుఁడు [illegible] విష్ణువెంటనే కిరణములకలనమండి అరుద్రవ్యము [illegible] [illegible] ఇప్పించు నని భా. అనిరు మరల వర్షము కురియును గావునను 'ఆదిత్యాజ్జాయతే వృష్టిః', అనుటచేతను అట్లుచెప్పుట. దొడ్డప్రభువు తన నౌకరులు తన ప్రజలలో నెవ్వరినేని కొల్లఁ బెట్టినయెడల, అనేకులను దండించి వారిచేత ఆప్రజలకు ద్రవ్యధనమును మరల నిప్పించునట్లు అని భా. '[illegible] వెంటఁ' - వెంట యనఁగా కార్య మనుటకు —

'[illegible] భారంబు సర్వంబు నాయందు సమర్పించి తాను నిర్భరులై యిష్టవిహారంబు

లు, [illegible] ఏ నెల్ల వెంట నప్రమత్తుఁడనై వర్తింతు.' భార. ఆర. ౫ ఆ. ౪. ర.

ఇటం గొండఱు 'వెంట' అనఁగా కార్యమని యర్థ మెఱుంగక, యతిభంగమునుం గావక 'కయి పెట్టఁ' అని పాఠము కల్పించుకొని, 'కయి వెంటఁ' అనుదానిని పాఠాంతర మని వ్రాసినారు. 'ధట' లకేని 'ండట' లకేని యతిమైత్త్రి లేదు. 'ంధంట' లకు రెండును అనుస్వార సంబద్ధములగు టచే అనుసంబంధముచే సామ్యమేకలిగి యతిమైత్త్రి కలుగును. అప్పకవి అనుస్వారసంబంధయతి నిట్లు వివరించినాఁడు. —

'ఆది పూర్ణయుతములై తట వర్గాక్ష । రములు తుదను గలుగు వ్రాలు దక్కఁ

బొసఁగు నొకటి కొకటి భువి ననుస్వార సం । బంధయతులు నాఁ బ్రబంధములను.'

ఇందులకు అతఁడు ఉదాహరించిన మూఁడు ప్రయోగములలో ప్రకృత పద్యమొకటి, కడమ రెంటను అనుస్వార సంబంధము రెండు తావులనుం గలదు, కావున ఇందు నట్లేయని యూహింపఁ దగును. మఱియు, ప్రయోగములం దెందును ఒకటమాత్రము నిందుసున్నయున్న టత వర్గమైత్త్రి లేదు. కావున ఇతరు లన్నపాఠాంతరమే వాస్తవ పాఠము. 'వెల్లు' - 'వెడలు' ధాతువే ఇట్లు ఇంచుక అర్థాంతరముం బొందినది; ఇట్లే 'నడలు' 'నల్లు' అయినది. 'కూన్య' - రసమంతయు కొల్లఁ బోయె ననుట, కావున తప్పకపోయి మొఱపెట్టుకొనవలసి వచ్చినది. 'ఉరు' - అనుటచే దిగుడు బావులు సూచితములు, అవియే ఉక్త రజశ్చక్రములకలె క్రింద కొంచెముగాను పైని విరివిగాను ఉండును. వానియం దైన తామరలు నుండును; - కూపమాత్రములయందు అవియుండవు. 'వితానంబు' - ఇచట శబ్దముచేతనే బహుత్వము కథితము. 'చక్రముల్' అను పదమున బహువచనము చేత నది కథితము. 'పుడమిఁ' - బావులు నేల నుండునవిగాన [illegible] [illegible]. 'యతనము' - ఇది పరా[illegible] చిహ్నము. తూరి గఱచికొని రేఁగుటచే శరదార్తి సూచితము. 'అంచులఁ' - కోళ్లయందు. 'వాత్యా+అలిఁ' - వాతానామ్ సమూహో వాత్యా - 'పాశాదిభ్యోయః.' 'తృణసమూహః'. వాతసమూహ మనుటచే సుడిగాలియు వాత్య యనఁబడును. 'వాత్యా వాతస్య [illegible]' [illegible].

'వాత్యా సంతేన [illegible] [illegible] [illegible] ప్రాకారం

[illegible] త్రి[illegible] [illegible] [illegible] [illegible].' [illegible]

'వాత్యానాం [illegible] [illegible]' అని త్రి[illegible] వ్యాఖ్య.

'[illegible] [illegible] [illegible] । [illegible] [illegible] [illegible] [illegible],

వాత్యా[illegible] [illegible] । [illegible] [illegible] [illegible] [illegible]. [illegible]

'[illegible]' [illegible] [illegible]. [illegible] రజ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]చున్న [illegible] [illegible].

చ. పడమర వెట్టునయ్యుడుకు ప్రాశన మొల్లక కూటిపేద లై
బడలిక నూడు నచ్చిలువ ప్రగ్గములన్ రవియాజ్ఞ మాటికిన్
ముడియిడఁ బిచ్చుగుంటు రథము న్నిలుప న్బయనంబు సాగమిన్
జడను వహించె నాఁగ దివసంబులు దీర్ఘము లయ్యె నత్తఱిన్. (19)

(అయ్యెడన్ - పా.) అత్తఱిన్ = ఆగ్రీష్మకాలమందు, పడమర వెట్టు నయ్యుడుకు ప్రాశనము = పడమటిదిక్కు పెట్టుచున్న యా వేఁడి యన్నమును [పడమటినుండి వీచుచున్న వేఁడి గాలి ననుట; గాలి పాములకు ఆహారము, సూర్య రథముయొక్క ప్రగ్గములు పాములు; 'ఉరగః పన్నగో భోగీ జిహ్మగః పవనాశనః' అమ. 'ఉరగీ శిశవే బుభుక్షవే త్వ దిశ [illegible] మానసా నిలేన' భర.

'రథ స్యైకం చక్రం భుజగయమితాః సప్త తురగా
నిరాలమ్బో మార్గ శ్చరణవికలః సారథి రపి
రవి ర్యాత్యే వాన్తం ప్రతిదిన మపారస్య నభసః
క్రియాసిద్ధిః సత్త్వే భవతి మహతాం నోపకరణే.' భో. ప్ర.]-

ఒల్లక = అంగీకరింపక (నోరు కాలుం గావున తినలేక), కూటిపేదలై, బడలికన్ = సొమ్మసిల్లుట చేత, ఊడు నచ్చిలువ ప్రగ్గములన్ = వీడిపోవుచున్న యా పాపత్రాళ్లను, రవియాజ్ఞన్ = సూర్యుని పంపున, పిచ్చుకుంటు = అనూరుఁడు ('సూర్యసూతో ఽరుణో ఽనూరుః' అమ.), ముడియిడన్ = ముడులు వేయుటకు, రథమున్ = సూర్యరథమును, మాటికిన్ = పలుమారు, నిలుపన్ = ఆఁపుటచేత, పయనంబు, సాగమిన్ = జరగనందున, జడను వహించెన్ నాఁగన్ = అలస్యమును పొందినవో యనునట్లుగా, దివసంబులు = పగళ్లు ('ఘస్రో దినా హనీ' అమ.), దీర్ఘములు అయ్యెన్ = నిడుద లాయెను (వేసవిలో రాత్రులకు పొడవు తగ్గును, పగళ్లకు హెచ్చును), - హేతూత్ప్రేక్షాలంకారము.

సూర్యుని తేరి ప్రగ్గములైన పాములు పడమటినుండి వచ్చుచున్న వేఁడిగాలి తినలేక ఉపవసించి సొమ్మసిల్లి పట్టుదప్పి పోవుచుండఁగా సూర్యుని యాజ్ఞచేత అనూరుఁడు ఆ పాప ప్రగ్గములకు ముడులు వైచుటకు మాటిమాటికిని రథమును నిలుపుచుండినందున ఉదయాద్రినుండి అస్తాద్రికిం బోవు మింటి పయనము నడుమ నడుమ ఎడపడుచుండినందుననో యనునట్లు పగళ్లు దీర్ఘములైనవి.

'పడమర వెట్టు' - 'పడమర వెట్టన్' పా. 'ఉడుకు ప్రాశనము' - ఇట 'ఉడుకు' శబ్దార్థక విశేషణము; 'ఉడు కెక్కినది' ఇత్యాది వాక్యములందు [illegible] [illegible] 'ఉడుకుఁ బ్రాశనము' అనవలయును. 'కూడు తింటిని' 'కూడు పెట్టినాడు' ఇత్యాది వ్యవహారము గ్రామ్యంబగుటను '[illegible]' ఇత్యాదులు శిష్టవ్యవహారముచే అగ్రామ్యంబులు; 'కూడుతింటి' నిత్యాదులు రూపకములందు నీచపాత్రవ్యవహారమున సూచితములే. 'కూడు' - దేవాము [illegible] సొమ్మసిల్లుట చేత నొకటి నొక [illegible]. 'రవియాజ్ఞ' - అది లేక రథ [illegible] అస్వతంత్రత. రవి [illegible] కాలనియతు [illegible]. "[illegible] ప [illegible] [illegible] [illegible]" - రత్నా-

[illegible]
భా. [illegible] దినము [illegible] భా.

క. తరణిఖరకిరణశిఖిచే | [illegible]ంపఁగఁ బొడము గాలి నెగసిన ధనిత
త్కరమ నఁగ శాల్మలితరు | పరిణతఫలతూలమర్కపథమున నెరసెన్. 50

త...ఖి - తరణి = సూర్యునియొక్క ('ద్యుమణి స్తరణి ర్మిత్రః' అమ.) - ఖర = తీక్ష్ణమైన ('తిగ్మం తీక్ష్ణం ఖరమ్' అమ.) - కిరణ = వెలుఁగు అనెడి - శిఖి = నిప్పు ('శిఖినా వహ్ని బర్హిణౌ' అమ.), జగము = లోకమును, ఎరియింపఁగన్ = కాల్పఁగా, పొడమి = ఉత్పన్నమై, గాలిన్ = గాలిచేత, ఎగసిన - ధ...ము - ధనిత = బూదిదయొక్క (నిగులయొక్క) - ఉత్కరము = సమూహము, అనఁగన్ = అనునట్లుగా, శా...ము - శాల్మలీ = బూరుగు - తరు = చెట్టుయొక్క - పరిణత = పండిన - ఫల = కాయలయొక్క - తూలము = దూది, అర్కపథమునన్ = సూర్యమార్గమున ('ఆకాశమున ననుట - 'అర్కః స్ఫటిక సూర్యయోః' అమ.) నెరసెన్ = వ్యాపించెను. ('పథమున నెగసెన్' - పా.)

సూర్యకిరణము లనెడి నిప్పుచే లోకమెల్ల మండి దాని నిగులు గాలి నెగసినదో యను నట్లుగా పండి పగిలిన బూరుగుకాయల దూది ఆకాశమంతట వ్యాపించెను. - రూపకానుప్రాణితవస్తూత్ప్రేక్ష.

'అర్కపథమున నెరసెన్'—ఆకాశ మంతటను వ్యాపించినందున జగమెరియింపఁగ ననుట. అర్క పథమునుండి చూచిన జగము కనఁబడుట లేదు తూలమే కనఁడుచున్న దని భా. 'పరిణత' - బూరుగుకాయ పక్వముకాకున్న పగులదు. బూరుగు దూది కడుం దేలిక యగుటచే చిరము మింటనే యెగయుచుండి యెట్టకేలకు నేలకు దిగును, కావున మింటనే నెరసె ననుట.

చ. భరితని[illegible]లంబుబింబితవిభాకరబింబవిజృంభితప్రభాం
కురములు [illegible]ధ్వనీనకృత్తిరూపకపంక్తులు వోల్చె నభ్రరా
[illegible] ప్పొడముచెప్పుకు కాంతి యొనర్ప వాహినీ
[illegible] దట్టముగఁ దాల్చినము తేలుఁ బేరులో యనన్. 51

అ...లు. - [illegible] = బాటసారుల చేత ('అధ్వనీనోఽధ్వగోఽధ్వన్యః పాన్థః పథిక ఇత్యపి' అమ.) - కృత్త = చేయఁబడిన - రూపక = చెలములయొక్క ('రూపకాస్తు విదారకాః' అమ.) - పంక్తులు = వరుసలు, భ...లన్ - భరిత = నిండిన (బింబమునకు విశేషణము.) [illegible] = తమదైన - అంబు = [illegible]డు - బింబిత = ప్రతిబింబించిన - విభాకరబింబ = సూర్యమండలముయొక్క ('[illegible] భాస్కరబ్రధ్న ప్రభాకర విభాకరాః' - 'బింబోఽస్త్రీ మండలం త్రిషు' అమ.) - [illegible] = వ్యాపించిన - ప్రభా అంకురములన్ = దీప్తులయొక్క [illegible] [illegible]చేత, (ఎట్లు శోభిల్ల నడఁగా), [illegible] [illegible] [illegible] ('[illegible] [illegible] [illegible] [illegible]' [illegible], '[illegible] [illegible] [illegible]' అమ.) అది...నన్ - [illegible]
[illegible] - [illegible] - [illegible]
[illegible] ('[illegible] [illegible]' అమ.), [illegible] [illegible] = [illegible],

కాంతి నుపర్చన్ = శమనము చేసికొనుటకై, మేనన్ = తమ దేహమందు, దట్టముగన్, తాల్చిన (=ధరించిన), ముత్తెపు - పేరులో యనన్, పొల్చెన్ = శోభిల్లెను.

ఏళ్లలో బాటసారులు త్రవ్వుకొన్న చెలమలు అందలి సూర్యబింబ ప్రతిబింబముచేత దేదీప్యమానములై యొట్లు పొలిచిన వనఁగా, ఆయేళ్లు తమకు తమ పతియైన సముద్రునితో, గలిగిన వియోగాతిశయమువలని తాపమును చల్లార్చుకొనుటకై దట్టముగా ధరించిన ముత్తెసరములా యనునట్లు పొలిచినవి. - వస్తూత్ప్రేక్ష.

‘భరిత’ - దీనిని బింబములకు విశేషణముగాఁ గొనుటవలన ప్రతిబింబము చెలమకు నిండి యున్నదనుట. అప్పటికప్పుడు అధ్వగులు త్రోడుకొన్న వగుటచేత చెలమలు చిన్నవి, అందలి నీరంతయు సూర్యప్రతిబింబముచేత ఆక్రాంతమై ప్రతిబింబమాత్రమే అగపడుచున్నది. దాని చుట్టు మన్నే గాని నీరులేదు - అని భా. అందువలన ఏఱును ఏఱు ధరించిన ముత్తె (సర) ములును గనఁబడునే గాని ముత్తెముల చుట్టును అప్రసక్తమయిన జలము కనఁబడదు. అందువలన వానికి సూర్యప్రతిబింబము లగుటచేత గుండ్రదనము సిద్ధముగాన అణిముత్తెముల సామ్యమును, విజృంభిత ప్రభాంకురములం జెప్పుటచే (భావ మేమన-) రత్నాకరుని భార్య లయిన నదులకు లేని యుత్తమ రత్నములు మ ఱెవ్వరికి నుండవు కావున, మిక్కిలి శ్రేష్ఠమయిన పాణి సుపాణి ముత్తెముల సామ్యమును, లభించుచున్నవి. ‘పంక్తులు’ అనుటచే పెక్కు పేరులు సూచితములు, పెక్కులుగా ధరించుట త్వరగాను దేహమంతటను తాపము శమించుటకు. ‘విరహ’ - ఏళ్లకు సముద్రునితో విరహము, ఈఋతువులో ఏటిప్రవాహము సముద్రమువఱకుం బోక నడుమనే అంతరించుట; అట్టి చిన్నయేళ్లయందే చెలమల ప్రసక్తి. ‘తరుణులు’ గాననే విరహాధరము. ‘దట్టముగా’ - పేటలనేకము అనుట, అవే ఆ ‘పంక్తులు.’

మ. అతివృష్టి న్మును వార్ధిఁ గూర్చునెడకాఁ డౌటం దమిం గూర్చున
న్నతి లంచంబుగ హేమటంకములు మింటం బొల్చుపర్జన్యదే
వత కీ నెత్తినకేలనాఁ బొలిచె నిర్వారిప్రవంతి న్వయ
శ్చ్యుతి వప్రచ్ఛదదృశ్యకర్ణికములై యున్నాళనాళీకముల్. 52

మును=పూర్వము (వర్షర్తువులో ననుట), (ప్రవంతిని), అతివృష్టిన్ = అధికవర్షములచేత, వార్ధిన్ = సముద్రుని, కూర్చు ఎడకాఁడు=చేర్చునట్టి కుంటెనకాఁడు, ఔటన్ = అగుటంబట్టి, తమిన్ = కామాతిరేకము గలదైనందున, కూర్చు ననుమతిన్ = ఇప్పుడును తన్ను సముద్రునితో కూర్చును అనెడి యూహచేత, లంచంబుగన్ = ఉత్కోచముగా, హేమటంకములు=బంగారపు నాణెములను, మింటన్ = ఆకాశమందు, పొల్చు = ఉండెడి, పర్జన్యదేవతకున్ = మేఘదేవునికి, (‘పర్జన్యౌ రసదబ్దేన్ద్రౌ’, ‘బృన్దారకా దైవతాని పుంసి వా దేవతా స్త్రియామ్’ అమ.), ఈన్ = ఇచ్చుటకై, ఎత్తిన, కేలు అనాన్ = చేతులో యనునట్లు, నిర్వారి ప్రవంతిన్ = నీళ్లులేని యేటి యందు (‘ఆపః స్త్రీ భూమ్ని వా ర్వారి’. ‘ప్రవన్తీ నిమ్నగాపగా’, అమ.), ఉన్నాళ నాళీకముల్ - ఉత్ = ఉద్గత=పైకి వెడలిన - నాళ=కాండ్లు కలవైన (‘నాళో నాళమ్’ అమ.) - నాళీకముల్ = కమలములు (‘నాళీకం త్వబ్జే క్లీబం శరే పుమాన్’ నానా.), వ...తిన్ - వయః=నీటియొక్క - చ్యుతిన్ = జాఱిపోవుటచేతను, వప్ర...లు - వప్ర=వాలిపోయిన - ఛద=రేకులుకలవై -(అందు

చేత కో) - దృశ్య = కాంగనబడెడి - కర్ణికములు = దుద్దులందు ('కర్ణికా కర్ణభూషణే, కరిహస్తాం గుళౌ పద్మ బీజకోశ్యామపి' అమ.), వి, రాజిచెఁ = శోభించినది.

పూర్వము అతివృష్టి చేత తమ్ము సముద్రునితోఁ గూర్చిన కంటెనగాఁ డయిన మేఘుఁడు ఇప్పుడును అంచ మిచ్చిన మరల నట్లే కూర్చు నని తమిచే నూహించి, యేళ్లు మింట నున్న యాతని కిచ్చుటకై బంగారు నాణెములు కరచేతం బెట్టుకొని చాఁచుచున్న బాహువులో యన, నీరు లేని యేళ్లలో నీ రడఁగినందున వెనుకకు తేకులు వాలిపోఁగా దుద్దు లగపడుచున్న తామరపువులు గాన్పించుచుండెను. - ఉత్ప్రేక్ష.

అతిగతమైన అనఁగా అధికమైన తృప్తిగలవాఁడైన వార్ధిని అని యోజించిన, 'ప్రవంతులు' తృప్తస్యంతు అని భావ మేర్పడుచున్నది, 'అతి' - అతివృష్టి చేతం గలుగు రథసౌఖ్యట సంయోగము తృప్తిమాత్రమునకుం గలుగదు. కావున కరముజాణయైన కంటెనగాఁ డనుట. 'తమిఁ' అప్పుడు కాలముగాన కూర్చెవాఁడు, ఇప్పుడు కాలము గాదు, ఎట్లు కూర్చును? అని యూహింపమియు, కూర్చు నవియే యూహించుటయు, 'తమి' చేత. 'అంచము' - సం. అఞ్చః. 'కేలు - నిత్యైకవచనాంతము, కావున నాళికము లనుబహుత్వమునకు సరిగా చేతులు అని బహుత్వము గల యర్థము. రూపమున ఏకత్వము. అర్థము యథాయోగము అనుట 'పయశ్చ్యుతిఁ' - నాళము లోని నీరు, తేకులయందలి నీరు, సమస్తము క్రిందికి జారి పోయినందున, 'నమ్రచ్ఛద' - తేకులు వెనుకకు వ్రాలిపోఁగా, తామర, వ్రేళ్లు చాఁచిన యరచేతివలె నున్నది. 'వ్రేళ్లు చాఁచుట' - చేత నున్నలంచము పర్జన్యునికి కంటి కగపడి యాతని చిత్తము నావర్జించుటకు. అందులకే లంచముగా ఎక్కువ విలువగలదైన ('హేమ') బంగారము ఈఁబడినది. 'ఉన్నాళ' - చాఁచిన బాహువువలె నుండుటకు, 'నాళికము' - హస్తము; 'కర్ణికము' - అరచేయి; - అందలి బీజములు హేమటంకములు.

సీ. నులివాఁడునాఁచువల్లుల గొంతొగర్చి లేఁ
బోల వల్చు గాలి వే పోక నెఱేఁగి,
కడకు వెళ్లఁగ నొక్కకడనుండి త్రొక్కుచు
నులచలఁ జిలుతగుల్లల నమలుచు,
నెండ్రికా లితికిన నెగసి యొక్కించుక
తొలఁగి కితత్రోటిఁ దూఁటి తినుచుఁ,
దడి యింకునిలఁ జేమమడివోని తమ్మిగుం
పులను జెలుగుల నెండలు గడపుచుఁ,
తే. దనరుబకపంక్తులకు జానుదఘ్న మయ్యెఁ
జెరువుగమి; యుదుము లన రేల్దిరిగెఁ గుక్క
వసికి చావులఁ బడుటకుఁ బసులరొరువు
టెఱలకు నెఱసళ్లు; మలుఁగుమిాన్పొఱియఁ దూఱె 53

1. ను...లఁ - నులి = ఇంచుక - వాడు = వాడిన - నాఁచువల్లులఁ = నాఁచుతీఁగల చేత (అనఁగా వానిం దినుటచేత), గొంతు, ఒగర్చి = ఒగరుగలదై, లేఁ బాల = లేత చేఁప

[illegible], [illegible] = [illegible] (తెలక [illegible]) [illegible] గా, పోక = చవక, చెఱకు = [illegible] ([illegible] అను [illegible] మంచి [illegible] [illegible] అది చెలంగరుచున్నది [illegible] దిమ్మటకు [illegible] [illegible] [illegible] – [illegible])

'[illegible]' – [illegible] వాడిన అపౌరుగరండయు, ఏతచ్చిరము [illegible] '[illegible]' అని [illegible] అనగా బొబ్బర అని కుద్వ్యాఖ్య, బొబ్బరయనగా [illegible]. ఇట్లు [illegible] పూర్వముద్రితలు 'వల్లు' అనుట ప్రామాదిక మని 'వల్పు'లఁ బెట్టికొని 'ఓలుపు' శబ్దమునకు 'ఓలఁపు' [illegible] 'ఒద్ది' [illegible] 'ఒద్ది' నుం బోలె గ్రహించియుండ నోపుదురు. 'ఓలఁపు' = [illegible] [illegible] = [illegible] = బొబ్బర. ఒత్వమునకు వత్వము. ఒకఁడునకు వకఁడు అను తీరున గ్రామ్యము. [illegible] '[illegible]' శబ్దము అర్థముయము, [illegible]...[illegible] వలన అది మంచి తిండిగాదు, గావున అతిథికిపోఁ గమకిం [illegible], [illegible] పొలవల్పు చేత ఆటనే మంచి తిండితోనచేప దొరకు నని [illegible] [illegible] – 'పొల వల్పు గారికిఁ బోక [illegible]' అని [illegible] పా.–'పోక చెఱకిగి' యని శబ్దరత్నాకర ధృతపాఠము; – '[illegible]' అనఁగా [illegible]; ఇది ఎఱియు (=మందు) వలె వ్యవహార ప్రసిద్ధమైన [illegible] ధాతువు. [illegible] [illegible] ధాతు [illegible], [illegible] (= వేగుతతె) యని '[illegible]' ను [illegible] [illegible] కల్పించికొని రని తోఁచుచున్నది.

2. కడుపుల వెళ్లఁగల = [illegible], ఒక్కకడనుండి = ఒకచోటనుండి, త్రొక్కుచుల = ఏతేని బురదలో అణఁగియున్నవో యని త్రొక్కిచూచుచు, ఉలుచలల = ఆ పేరి చిన్నమీలను, చిఱుతగుల్లలల = చిన్న నత్తగుల్లలను, నమలుచుల; – 'ఉలుచ = మిక్కిలి చాపల్యముగల మత్స్యము' అని శబ్దరత్నాకరము.

3. ఎంద్రి = ఎండ్రకాయ, కాలు ఇఱికిన్ల = కాలిని పట్టుకొన్నయెడల, ఎగసి, ఒక్కించుక తొలఁగి = కొంచెముగానే అవలికిఁ జని, శితత్రోటిల = వాఁడిముక్కుతో ('దుర్భలే నిశితేస్యాతాం శిత శాతౌ విమాత్రిషు' రభసుఁడు. – 'చఞ్చుస్త్రోటి రభే స్త్రియా' అమ.), దూఁటి = పొడిచి, తినుచుల; – 'ఇఱికిన్ల' – ఇఱుకుధాతువు అకర్మకంబును సకర్మకంబును; ఎగయుట 'యేలయన' ఎగయకున్న ఎండ్రి తనముంగాళ్లతో కాలిని కత్తిరించి వైచును; 'ఒక్కించుక' ఏలయన ఎండ్రి తప్పించుకొని పోకుండుటకు;

4. తడియింకనిల్ల = తేమ యిగిరిపోయిన ప్రదేశమందు, చేమమడివోని = చేమ కాఁడల పొలమువంటిదైన – తమ్మిగుంపుల్ల = తామరగుబురులందును, (ఉపమాలంకారము), [illegible] = [illegible] చెట్లయందును, ఎండలు = ఎండవేళలను, కడపుచుల; ఏ రిగిరిన చేమ మడి వివక్షితము, అద్భుతమైన యుపమానము. తడి లేదు, ఆకులు పసరుకన్నె గలిగి [illegible] తామరాకులవలెనే ఉండును, వానికాఁడలు నీరులేనిచోటి తామరతూండ్లవలె నిగిడియుండును. తామరవలెనే చేమయు మందముగా నుండును; అందు ఆకులు ఎండను గుడారములవలె నివారించును; '[illegible]' – అమూపజములు, నీటికద నుండును, కావున సమీపగతములు.

తవరు [illegible] = [illegible] వర్తించు కొంగ [illegible], [illegible] = [illegible] [illegible], [illegible] = [illegible] – [illegible] ([illegible] ఇఱిరిపోయిన [illegible]); [illegible] = [illegible] [illegible] = ఉదుములో [illegible] ([illegible] [illegible] [illegible]

[illegible] (…ముల్లు పొ… బుడ్డ…) [illegible] (కొన్ని పొంకల్లు [illegible] … పొంగనలు [illegible] … కొన్ని పొంకల్లు [illegible] … బయుట, అనుట), [illegible] = [illegible] (పొంకల్లు [illegible] … పొంకొని … ఇన్ని …) [illegible] = [illegible], [illegible] = పాఁపచేపలు ([illegible] …గా నుండునవి), [illegible] = ([illegible]) [illegible] చూచినవి. - 'చెరువు' - ఇందు అనురేఫంబును గలదు. మా. శ. ర.—స్వభావోక్తి.

ఉ. మీఁ టగుమీలనెల్ల ముదు మ్రింగి క్రమంబున నానె, నెండపె
న్బీటికవెంటఁ దోఁచుతోఁగవేరుబడి న్గొడుపై చెలంగఁగాఁ
గ్రోటికఁ గర్దమద్రవముతో నెనయించిన బొమ్మిడాయ డా
త్యూటకులంపు లేకొన బకోటకులం బజలహ్రదంబులన్. 54

బకోటకులంబు = వాలుగొంగల ('బకోటస్తు మహాబకః') సమూహము, అజలహ్రదంబులన్ = నీళ్లులేని మడుగులలో ('జలాశయో జలాధార స్తత్రాగాధ జలేహ్రదః' అమ.), ముదు = ముందుగా, మీఁటు అను మీలన్ ఎల్లన్ = పెద్ద వగు చేపల నన్నింటిని, మ్రింగి = భక్షించి, క్రమంబునన్ = ఆరయసగా చివరకు, ఎండ పెన్బీటిక వెంటన్ = ఎండచేత నేర్పడిన పెద్ద పగుళ్లలో, తోఁచుతోఁగ వేరుబడిన్ = అగపడుచున్న కలువవేరు వెంబడి, గొడుపు ఐ = గొప్పగా, చెలంగఁగాన్ = ఒప్పుచుండఁగా, కర్దమ ద్రవముతోన్ = బురద తడితో ('నిషద్వరస్తు జంబాలః పంకోఽస్త్రీ శాదకర్దమౌ' అమ.) - ఎనయించిన = కలిపిన - తో…లేవన్ - బొమ్మిడాయ = చిన్నచేపలయు ('బొమ్మిడాయః సూక్ష్మమత్స్య దాత్యూట స్త్రికమత్స్యకః' - [illegible].) - దాత్యూట = చేదుచేపలయు - కులంపు = సమూహముయొక్క - లేకొనన్ = లేత గ్రుడ్లసమూహమును, క్రోటికన్ = ముక్కుతో ('చఞ్చుస్త్రోటి రుభేస్త్రియా' అమ.), ఆనెన్ = త్రావెను. - 'క్రమంబున నైనదొండె', 'కర్దమద్రవముతోనె నశించిన', 'దాత్యూట కులంబులం దినె' పా. - ఎండచేత దినదినమునకు హెచ్చుచుండిన పెద్ద పగుళ్లలో బొమ్మిడాయ దాత్యూటముల సమూహమునే తినెను అని యర్థము.

నీళ్లులేని మడుగులలో పెద్దకొంగలు ముందుగా మంచిమంచి చేపల నన్నిటిని తిన్నవి, తరువాత బురద ఎండుటలో తడి ఎంత క్రిందికిపోయిన బొమ్మిడాయిలును చేదుచేపలును అంత క్రిందికి పోయి ఒదుగుచుండినవి, తడి యున్న [illegible] వరకు అవియు రూపతినవి; వాని గ్రుడ్ల సమూహము ఎండ బీటికలలో కలువ వేరువెంబడిని ఒక గొప్పవలె నుండఁగా, ఆ కొంగలు ఆ గ్రుడ్ల సమూహమును, ముక్కుతో లోఁగి నోట చప్పరించి తడియున్న ద్రవమును పీల్చి [illegible] నవి. - పా. [illegible] బురద [illegible] మడుగులలో ఎండకు బీటికలు పడుచుండినట్టి బొమ్మిడాయిలును ('[illegible]') చేదుచేపలును బీటికలలో ([illegible]) క్రిందికి [illegible]. [illegible]

చేటలో ద్రవము నిశ్శేషముగాఁగా చలుకకై కలంచవేయు కొంచెం అది విశ్వంటముగా కొప్పెరలో చేరియుండఁగా దానిని ఆపెద్దకొంగలు ముక్కుతో లాగికొని భక్షించెను. - స్వభావోక్తి.

'బకోట' - పెద్దకొంగ గాన, 'పిటు' - పెద్దపిలు వలయును. 'ఎల్ల' - అది నిశ్శేషముగా నంతట, బొమ్మిడాయి చేఁపలను (నూక్ష్మమత్స్య విశేషములను) తినుట సరియే - 'బలప్రాణం బులక' అని పూర్వముద్రణ పా. ఈబొమ్మడాయశబ్దము అనేక సంస్కృత నిఘంటువులలో లేదు. దేశ్యమునుండి ఇట్లు సంస్కృతమునం జేరినట్లు తోఁచుచున్నది. సంస్కృత మయినచో 'బా' అని దీర్ఘ ముండవలయును. శబ్దరత్నాకరములో 'బొమ్మడాయ' అని దేశ్యరూపము, ఆంధ్ర నిఘంటువులో 'బొమ్మడాయు' అనునదిగాక 'బొమ్మిడము' 'బొమ్మిడాయి' యుం గలవు.

శా. ప్రాతర్వేళల నట్టివెట్ట సొగసై పాటిల్లెఁ గుంభోంభనో
ద్భూతాంబుధ్వనివాద్యమై మరుదధఃపుంజీభవత్పాటల
వ్రాతామ్రేడితసిక్తభూసురభిళారామాంబుకుల్యాబహు
స్రోతస్సంధుల సంధుయంత్రనతికృత్ప్రోద్గీతగేయౌఘముల్. 55

ప్రాతర్వేళలన్ = ప్రభాత సమయములయందు, అట్టివెట్టన్ = అట్టి యావేసవియందు, మరు...లన్ - మరుత్ = గాలిచేత ('మరుతౌ పవ నామరౌ' అమ.) అధః = క్రింద - పుంజీభవత్ = రాసులగుచున్నట్టి (అనఁగా దట్టముగా రాలుచున్న - 'పుఞ్జ రాశీ తూత్కరః కూట మస్త్రియామ్' అమ.) - పాటల = పాదిరి పువ్వులయొక్క - వ్రాత = సమూహముచేత - ఆమ్రేడిత = రెండు మూఁడు మాఱులుగా ('ఆమ్రేడితం ద్విస్త్రిరుక్తమ్' అమ.) - సిక్త = తడుపఁ బడిన - భూ = నేలచేత - సురభిళ = పరిమళవంత మయిన - ఆరామ = తోఁటలయొక్క - అంబుకుల్యా = నీటి కాలువలయొక్క ('కుల్యాల్పా కృత్రిమా సరిత్' అమ.) - బహు = అనేకములయిన, స్రోతః = ప్రవాహములయొక్క ('స్రోత ఇన్ద్రియే నిమ్నగారయే' అమ.) - సంధులన్ = మధ్య ప్రదేశముల యందు, అం...ల్ - అంధు = బావులయొక్క (బావుల కడ నుండు - 'పుంస్యేవాన్ధుః కూపః' అమ) - యంత్ర = ఏతములకు - నతికృత్ = వంగుటను చేయువారిచేత (ఏతములను త్రొక్కువారి చేత) - ప్రోద్గీత (ప్ర + ఉత్ + గీత) = మిక్కిలి ఉచ్చైః స్వరముగా పాడఁబడిన - గేయ = పాటలయొక్క - ఓఘముల్ = సమూహములు ('ఓఘో బృన్దేఽమ్భసాం రయే' అమ.) కుం...ని - కుంభ = బానలయొక్క, ఉంభన = ముంచుటచేత - ఉద్భూత = పుట్టిన - అంబుధ్వని = నీటి శబ్దము, వాద్యము ఐ = మద్దెలవాద్యము కాఁగా, సొగసు ఐ = మనోహరముగా, పాటిల్లెన్ = ఒప్పెను.

అట్టి వేసవియందు తోఁటలలో ఏతము త్రొక్కువారు మిక్కిలియు ఊర్ధ్వస్వరమున పాడుచుండఁగాను, ఏతపుబానలు నీటిలో మునుఁగునట్టి శబ్దము మృదంగ వాదన ధ్వనివలె నొప్పు చుండఁగాను, మడవ కాలువల నడిమిప్రదేశములయందు పాటల వృక్షములనుండి రాలి దట్టంపు మొత్తములైన తత్పుష్పముల చేత పరిమళించుచు, వాని మకరందముచేత రెండు మూఁడు తడులు తడిసిన చలువనేలలయందు ఉండి, మిగుల మనోహరముగా నుండును. - స్వభావోక్తి. సొగసై పాటిల్లుట యనఁగా మనోహరంబగుట, గేయమునకు మనోహరత్వమును వాద్యము సంపాదించును, గావున, నిట, అంబుధ్వని, వాద్యరూప పరిణామము నపేక్షించుచున్నది గావున పరిణామాలంకారంబును గలదు. పాటలపుష్పమకరందముచేత ఆమ్రేడిత సిక్తమనుటచే 'పాటల ఘ్నవతం దేనియ పోనఁ గూర్చె.' ఉ. కి. ము.

తే. మెండుమీఱిన పగటి బీఱెండ దాఁకి । యొల్లఁబోయిన లేఁబొండుమల్లెపొదల
తుదలఁ జప్పటలై కడుదొడ్డ లగుచు । దోఁచె మొగ్గల గము లగ్గిబొబ్బలట్లు. 56

మెండుమీఱిన పగటి బీఱెండ = మిక్కిలి తీక్ష్ణమయిన పగటి మిడిరెండ, దాఁకి = తగిలినందున, ఒల్లబోయిన = మూర్ఛిల్లిన (వాడినట్టి) - లేఁబొండు (= లేఁతబొండు) - మల్లెపొదల - తుదలన్ = కొనలయందు, (మనుష్యుల దేహములమీఁదనుంబోలె), అగ్గిబొబ్బలట్లు = కాలిన బొబ్బలో యనునట్లుగా, మొగ్గల - గములు = సమూహములు, చప్పటలై = అణంగినవై, కడున్ = మిక్కిలి, దొడ్డలు అగుచున్ = పెద్దవై, పొడమెన్ = పుట్టెను. - ఉత్ప్రేక్ష.

ఆ వేసవియందు పగటి బీఱెండచే వాడిన లేఁతబొండుమల్లెపొదల తుదలయందు చప్పటలును దొడ్డవియు నగు మొగ్గలు ఎండ యనెడి జ్వాల తగిలినందున దట్టముగా అగ్గిబొబ్బలు లేచినవో యనునట్లు జనించినవి.

'అగ్గిబొబ్బ' అనుటచేత 'బీఱెండ' అగ్నిజ్వాలవలె నున్నదని భా. "బీఱ+ఎండ=బీఱెండ - 'బీఱ = పెద్ద'" అని సీతారామాచార్య వివృతి.

'కసటువో బీఱెండఁ గరఁగి కజ్జల వంటి । గమగమవలచు చొక్కపుజవాజి' మను. 2 ఆ.

'నిప్పుదీపం బైన నీ ప్రతాపంబుతో । హెచ్చుకుందారె బీఱెండ వేఁడి.' నైషధ. 8 ఆ.

'ఒల్లఁబోయిన' - ఎవతెయేని సుకుమారి జ్వాలతగిలి మూర్ఛిల్లినట్లు అని భా. 'లేఁతఁదనము' ఒల్లఁబోవుటకు ముఖ్యకారణము. తుదల చప్పట తనము దొడ్డతనమును అగ్గిబొబ్బలకు సిద్ధము. 'గములు' ఆబొబ్బలును మెండుగా లేచును.

మ. సుడి నాభిచ్ఛలన, న్సరోజములు చక్షుఃప్రక్రియ, న్నాఁచు క్రొ
మ్ముడి దంభంబునఁ, జక్రఫేనపటలంబు ల్చన్నులు న్నవ్వుఁగా,
నడరంజేసి నిదాఘభీతి సలిలం బాగామిబీజార్థ మై
కడవం బెట్టిన వారిదేవతలు నాఁ గాంతాలి యొప్పు న్ప్రపన్. 57

ప్రపన్ = చలిపందిళులయందు, కాంతా ఆళి = ప్రమదల (ప్రపాపాలికల) సమూహము, - సుడి = ఆవర్తమును, నాభిచ్ఛలనన్ = పొక్కిలియను మిషచేతను, సరోజములు - తామరసములను, చక్షుఃప్రక్రియన్ = నేత్రములనెడు ప్రకారముచేతను, నాఁచు = శైవాలమును, క్రొమ్ముడి దంభంబునన్ = కొప్పనెడి వ్యాజముచేతను, చక్రఫేనపటలంబుల్ - చక్ర = జక్కవలయొక్క ('కోకశ్చక్రశ్చక్రవాకో రథాఙ్గాహ్వయనామకః' అమ.) - ఫేన = నురుగుయొక్కయు ('డిణ్డీరోఽబ్ధికఫః ఫేనః' అమ. - లక్షణచే ఎల్లనురుగునకును పేరు.) - పటలంబుల్ = సమూహములను ('ఛదిర్నేత్రరుజోః క్లీబం సమూహే పటలం న నా' అమ.) చన్నులున్ నవ్వున్ కాన్ (చక్రములు చన్నులుగాను ఫేనము నవ్వుగాను అగునట్లుగా అని క్రమము), అడరంజేసి = అమరునట్లు కావించికొని, నిదాఘభీతిన్ = వేసవివలని భయముచేత (వేసవి ఈపూర్వోక్తములను వక్ష్యమాణమయిన సలిలమును సర్వమును రూపుమాపునను భయముచేత ననుట - సలిలమును రూపుమాపుటచేత ఈచెప్పినవన్నియు రూపుమాయును అనియు - 'నిదాఘో గ్రీష్మకాలే స్యాదుష్ణస్వేదామ్బునో రపి' - అమ.), ఆ...మై - ఆగామి = రాఁగల కాలమున - బీజార్థమై = విత్తనము కొఱకు (లోకమునవారు వరియొనంత జలమును మరల ధాన్యాదులవలెంబోలె వృద్ధిచేసికొని

వని యుండుట), కడలి = తుంటలు; పట్టి = గ్రహించి యుంచుకొన్న ([illegible]) [illegible] = నీరు గల దేవతలు (జలాధిష్ఠాన దేవతలు [illegible]); [illegible] = [illegible], [illegible] = శోభించెను.

[illegible] చే జలములన్నియు ఇగిరిపోవు నని భయపడి జలము లనెడి దేవతలు - వారే [illegible] దేవతలు - [illegible] జలసమృద్ధిం గావించుకొనుటకై చిత్రముగా కడలలో [illegible] సుంచుకొన్నవారై, [illegible], [illegible], [illegible], [illegible], నురుగు [illegible] దేహములలోనే, నాభులు, కన్నులు, [illegible], స్తనములు, [illegible] ఇట నున్న నిదాఘభీతి యుండ దని అచలిపందిరులలో ప్రవేశించినవారో యనునట్లుగా కడవ లలో నీ రుంచుకొని యటం గాచియుండు ప్రపాపాలికలు కన్నులపండువులై అధ్వగులకు [illegible] శాంతి గావించుచుండిరి. - సాపహ్నవోత్ప్రేక్ష.

'ప్రపఁ' - అక్కడనైన నిదాఘమును జయింపవచ్చు నని వారి దేవతలు సంయితము వాని నాశ్రయించునంత చల్లఁగ నున్నవి. ప్రపాపాలికలను వారిదేవతలతోం బోల్చిన ప్రయోజన [illegible] మదిఁగా [illegible] రున్నచోటు చలువలు వెదచల్లుచున్న దనుట. దేవతలతోం బోల్చుటచేత వారు సౌందర్యమున దేవాంగనలవంటి వారనియు, దేవతలు ప్రత్యక్షమై వరములిచ్చి రక్షించినట్లు కరుణాపూరిత చిత్తలై ఆదర పూర్వకముగా జలము లిచ్చి ప్రాణరక్షణము చేయుచున్నారనియు భా. 'వర్వ' - దయాసూచకము. 'బీజ' - జలములలో శ్రేష్ఠమంయిన దనుట. [illegible] నీళ్లలో ఉత్తమోత్తమములను సేకరించి రని భావము. 'క్రొమ్ముడి' = 'క్రొత్త + ముడి' అని పీతాంబరా చార్య ప్రముఖులు. కొన్ని వ్రాఁతప్రతులలో 'క్రమ్ముడి'యని కానిపించినది. 'క్రంగు + ముడి' అనియేని మఱియొట్లని వ్యుత్పాదించి 'క్రమ్ముడి'ని గ్రహింత మన్న, 'క్రొవ్వెద' ను గూడ 'క్రవ్వెద' యని మార్చుకొనవలసి వచ్చును. 'క్రొత్త + వెద (=కొప్పు) = క్రొవ్వెద' అని పూర్వ లాక్షణికుల వివరణము.

సీ. సెగ కుల్కి మఱుఁగుఁ జొచ్చినజవ్వనులవిజల
సరణి మల్లెలతోడిజడలు మెఱయ,
వలిచన్నుగొమరు మ్రుచ్చిలిన దిమ్మను లెఱుం
గున ముంచుగరిగ కాఁగుల ముమ్మంగ,
ధారలోఁ దోఁచు కన్దళికలు వాపితో
త్పలపత్త్రపతనసంభ్రాంతి నొసఁగ,
దెలిమోముపస మెచ్చి తలయూఁచు లొఱఁగి మా
నక నవ్వునేర్పు దెందములఁ గరఁప,
తే. [illegible] [illegible] నీరు వోయుపందిరియ చేరి
[illegible] [illegible] పిపాసకుం బ్రియమునంగుఁ
[illegible] జొచ్చఁ గల్లగుట్టమర వారి
[illegible] లోఁచి యుదవిడియముల పేర. 38

1. పొగలన్ = పేరిటి, ఉల్కి = భయపడి, [illegible] [illegible] = ప్రపాపాలికలు [illegible] ప్రవేశించిన (వారిని కరము చూచ్చినట్టి), జహ్నుతపనతనూజలన్ - జహ్ను [illegible] మునివలనను, రవి = సూర్యుని వలనను, జని = పుట్టినదైన గంగా యమునలయొక్క, సరణిన్ = మార్గమున (గంగా యమునల యనునట్లుగా-'గఙ్గా విష్ణుపదీ జహ్నుతనయా సురనిమ్నగా'- 'కాలిన్దీ సూర్యతనయా యమునా శమనస్వసా,' - అమ.—'పేరాహ శర్కరాకాలి దుగ్ధగఙ్గా సుధాజలమ్' అని ఉత్తరగణమందును, 'మషీమత సురావారి యమునా సాఞ్జనాశ్రవః' అని కృష్ణగణమందును శా. క. ల.) మల్లెలతోడి జడలు, మెఱయన్ = ప్రకాశించుచుండఁగా; - ఉత్ప్రేక్ష.

2. వలిచన్నుదోయి = చల్లని స్తనములయొక్క సౌందర్యమును [చల్లన యెట్లనఁగా: -

'కూపోదకం వటచ్ఛాయా తామ్బూలం తరుణీ స్తనమ్
శీతకాలే భవే దుష్ణ ముష్ణకాలే చ శీతలమ్.'

లేక వలి = వలుద (-అట్లని బ్రౌనుదొర గారు), లేక, వలి=వట్రువ-అని కొందఱు వ్యాఖ్యాతలు.

'వలిచక్కవల పెక్కువలు తక్కువగ నిక్కు । చనుదోయి కోకవింత చాయ దోఁచె.' పారి. ఈ ప్రయోగంబున పెక్కువ అని యుండుటచేత వలిశబ్దమునకు వట్రువయను నర్థమే సరిపడుచున్నది. నీట నుండుమాత్రాన చలువ ఘటిల్లదు], ముచ్చిలించినది = దొంగిలించినదానిని (ఇట గాఁగుదొంగ), ఇమ్మను తెలుంగునన్ = ఇమ్మని సోదించుచున్నారో యనునట్లుగా, ముంచు గరిగ = అర్ఘ్యగులకు జలమిచ్చుటకై కాఁగునీట ప్రపాపాలిక ముంచుచున్నట్టి చిన్నపాత్రము.- (లోకములో 'గరిగ' యని వ్యవహారము, 'గరగ' యని శబ్దరత్నా. బ్రౌనునిఘంటువులో రెండును గలవు.), కాఁగులన్ = పెద్ద బానలయందు, మునుంగన్ = నీళ్లలోనికి దిగుచుండఁగా; (కాఁగు వలిచంటిదోయి దొంగిలి లోపల నెక్కడ దాఁచుకొనియున్నదో యని లోపల గరిగతో శోధించుట.);

3. ధారలోన్ = బాటసారికి పానార్థము పోసెడి నీటిధారలో, తోఁచు = అగపడునట్టి, కన్గొనలు = ప్రపాపాలికల నేత్రధాళధళ్యములు, వా...తిన్ - వాసిత = వాసనార్థమయిన, ఉత్పలపత్త్ర=కలువతేకులయొక్క, పతన=పడుటయొక్క (ఆకలువఱేకులు పడుచున్నవనెడి) - భ్రాంతిన్ = భ్రమను, ఒసఁగన్ = కలిగించుచుండఁగా; - భ్రాంతిమదలంకారము.

4. తెలిమోముపసన్ = (ప్రపాపాలికలయొక్క) ప్రకాశమాన మయిన ముఖముయొక్క కాంతిని, మెచ్చి = (జలమానువాఁడు) మెచ్చుకొని, తల ఊఁచుట = మెప్పునకు సూచకముగా శిరఃకంపము సేయఁగా, ఎఱిఁగి=(ఈశిరఃకంపము మెప్పుచేతఁగాని, దప్పితీఱుటచేతఁ గాదు, అని యావనితలు) తెలిసికొన్నవారై, మానక = నీరుపోయుటను విలుపక, నవ్వుసేర్పు = (అతని యానడువడికి ఆస్త్రీలు) హసించునట్టి చాతుర్యము, డెందములన్ = ఆయర్ధ్వగుల హృదయములను, కరఁపన్ = కరఁగునట్లు చేయుచుండఁగా; - సూక్ష్మాలంకారము.

'రూపింపఁగఁ బరహృదయ । వ్యాపరపాకూతచేష్ట యగు సూక్ష్మము నాఁ
ఆ పద్మనయన నేఁ గనఁ । బాపట రతనమును గప్పెఁ బనివడి కురులన్.' అలం.

తెలువలు = స్త్రీలు, ఇటు నీరుపోయ, పందిరియ = చలిపందిరిసే, అనఘుఁడు = మదనుఁడు, చేరి=ప్రవేశించి, అథలన్=ఇతరస్థలములందు, కొఱగాక=కార్యసాధకుఁడు గా నేరక (కామా

ప్రేమతో ఇచ్చిన తాంబూలము చేత), ఇచ్చుటయు విచారించినదై (తలంగానిదై), కట్టెట్టు అమరక = తమ గౌరవము ఒప్పునట్లుగా (లేని అధికారమును చెల్లించుచున్నవారై), వారికి = ఆ చెలువలకు అర్ఘ్యములు = అర్ఘ్యపాద్యములు, లొంచి = కాంక్షించి (ప్రీతితో నని యర్థము. ఇది ప్రాచీనపాఠము. "లొంచి" యని సీతారామాచార్య పాఠము - 'ఉద్రేకించి' యని యర్థము - చూ. శ. ర. అనుబం.), ఇడు విడెములచేరక = పెట్టునట్టి తాంబూలముల మిషచేత అనుభుక్తోజ్ఝిత = 'సుంకము ప్రచ్ఛన్నముగా నుపక్రమించెను.' - సాపహ్నవోత్ప్రేక్ష - వాచ్యము లేనందున గమ్య.

గంగా యమునలు ఆవేసవికి ఎండిపోదు మని భీతిల్లి వచ్చి ఆ ప్రపాపాలికలను శరణుఁ జొచ్చినవో యనునట్లు వారి మల్లెలతోడి జడలు ఒప్పుచుండెను; మా వట్రువ కుచముల సౌభాగ్యములు మీరు దొంగిలిన దానిని ఎక్కడ దాఁచినారు తెండని సోదించునట్లుగా బాటసారులు కరి గళను ముంచుట ఒప్పుచుండెను; పోయు నీటిధారలో వారి నేత్రముల ధావళ్యములు ప్రతిబింబించుచు పరిమళాఢ్యమై ఆనీళ్లలో దైచియున్న కలువల ఱేకులనెడి భ్రమను గొలుపుచుండెను; ప్రకాశమానము లయిన వారి మోములను జూచి జలమానుచున్న యధ్వగులు తలయూఁచఁగా, ఆ తలయూఁచుట తమవదనసౌందర్యమునకేగాని దప్పి తీరినందువలనఁ గాదని ఆ చెలువ లెఱింగి, అయొంకకనే నవ్వుచు, నీరుపోఁత మానక పోయుచునే యున్నందుల అధ్వగుల హృదయము లనితరల విషయమై కరఁగుచుండెను.

ఈవిధముగా మదనుఁడు మఱిరొంటను ఈసమయములో తన ప్రతాపము సాగనందున ఆసమర్థుడై స్త్రీలు నీళ్లుపోసెడి పందిరులలో చేరి తన గౌరవమును కాపాడుకొనుచు, ఆ తెరువరులు ఉద్రేకముతో ఆ యువిదల కిడు తాంబూలముల మిషచేత సుంకము గైకొనుచుండెను.

చ. తొడిఁబడ నమ్మ లక్క లని తూలుచు దీనత దోయి లొగ్గుచుఁ,
వడ మఱి తేరఁదేర, నలవాక్యము లెన్నక, మోము గుబ్బలుఁ
గడుకొనుకక్షుదీప్తులు నెగాదిగఁ గన్గొనుచిట్టకంపుఁద్రాఁ
గుడుఁ గని సన్నల న్నగిరి క్రోల్పక పాంథుఁ బ్రపాప్రపాలికల్. 59

తొడిఁబడక = తొట్రుపడునట్లుగా, అమ్మలు అక్కలు అని = అమ్మలారా అక్కలారా అని, తూలుచుఁ = నిలువలేక తూఁగిపడుచు, దీనతఁ = ఆర్తతతో, దోయిలి = (నీళ్లకై) దోసిటిని, ఒగ్గుచుఁ = తూర్చి సమీపమున పట్టుచు, వడ = దప్పి, మఱి తేరఁదేరఁ = క్రమముగా తీరిన కొలంది, అలవాక్యములు = అనవితలను అమ్మా అక్కా అని పిలుచుటను, ఎన్నక = లెక్క సేయక (అమ్మను అక్కను సౌందర్య పరీక్ష సేయరాదుగాన ఇట్లుచెప్పుట), మోముఁ, గుబ్బలుఁ (స్తనములను), కడుకొను = పెంపుకొనుచున్నట్టి, కక్షదీప్తులుఁ = చంకలకాంతులను, ఎగాదిగ (రూ. ఎగదిగ) = ఎగువకును దిగువకును, కన్గొనుచిట్టకంపుఁ ద్రాగుడుఁ = చూచుచున్న కపటపుఁ ద్రాగుటను, కని, పాంథుఁ = ఆ తెరువరిని, క్రోల్పక = నీళ్లు గ్రోలింపక, ప్రపాపాలికలు, సన్నలన్నగిరి = ఒకరికొకరు సంజ్ఞలచే నాతని వృత్తము తెలుపుకొని నవ్విరి.

ఒక తెరువరి దప్పిచే తూలితూలి పడుచు లేచుచు వచ్చి 'అమ్మా దయంతయిన పోయుడు, అక్కా దయంతయిన పోయుడు,' అని అతి వినయముతో దోసిలి పట్టెను. వారును నీరు పోయఁగా వాఁడు దప్పితీరకొలఁది, అమ్మ అక్క అని మున్నాతఁ డేసిన యాసంబోధనలో, అమ్మ అక్క

[illegible]

[illegible] టకై పచ్చగిలుచుండె [illegible] తెలుపుగాని కప్పుకొనెను. — [illegible]లంకారము.

[illegible] ధ్వానం బొందియున్నది:—

'[illegible] [illegible] పథికా [illegible]

తథా ప్రపాపాలి [illegible] ధారాం [illegible].'

'అఙ్గుళ్యగ్రవిరోధిత స్తనతరాం ధారా మియం కుర్వతీ

కర్పూరాణ్య న పరం పయో నిపుణికా దాతుం ప్రపాపాలికా

విశ్లిష్టాఙ్గులికా కరేణ దళనాపీడం కథా పాన్థ, హే

నిప్పన్దోర్ధ్వవిలోచన స్త్వ మపి హా జానాసి పాతుం పయః.'

'త్రోల్పక' - 'నీటిపోఁతను మాని' అని చెప్పక 'త్రోల్పక' అనుటచే త్రోయుటకు చాలునంత పోయక బొట్టుబొట్టుగా సన్నసన్నగా పోయుచునేయుండి దర్శనసుఖమును దీర్ఘీకరించి రని స్వారస్యము. 'దోయి లొగ్గుచుఁ' - ఇత్వసంధి, 'కాఁగిలది' 'తెలివొందు' ఇత్యాదుల వంటిది. 'త్రోల్పక'—'కొందఱు' అను పా. నీరసము. 'కతుదీప్తులు వెగా' - పా. 'కతుదీధితు లెగా'

తే. ఎసఁగు కట్టావిక్రియ నావి రెగయ బగటి
రెండ యుడుకాఱకుండ భూమండలమునఁ
బొలిచె మాపటఁ బండువెన్నెల చకోర
పోతవితతికిఁ జాఁపట్టు వోసినట్టు. 60

ఎసఁగు = రేఁగునట్టి, కట్టావిక్రియఁ = పెనముమీఁద అట్లపిండి పోయఁగా లేచునట్టి పొగవలె, ఆవిరి = నేలనుండి పైకి లేచిపోవుచున్న సూక్ష్మరూపఘ్రఁదేమ, ఎగయఁ = లేచుచుండఁగా, పగటిరెండ (వలని) యుడుకు(= వేఁడి), అఱకుండు = అఱక యున్నట్టి, భూమండలమునఁ = భూతలముమీఁద, మాపటఁ = రాత్రియందు, పండువెన్నెల = రాత్రియందలి తెలివివెన్నెల, చకోరపోతవితతికి = వెన్నెలపులుగులపిల్లల సమూహమునకు ('పోతః పాకోऽర్భకో డిమ్భః పృథుకః శావకః' అను.), చాఁపట్టు = చాఁప అట్టు = వెడల్పయిన దోసె, వోసినట్టు, పొలిచెను.

రాత్రివేళ ఐ భూమినుండి ఆవిరి లేచుచునే యుండుటయు, ఎండవేఁడి యింకను అఱకున్నట్టి భూమండలమం దంతటను తెలివివెన్నెల పర్వియుండుటయు, నెట్లుండె ననఁగా - కాలుచున్న పెనముమీఁద అట్లపిండి పోసి కట్టావి రెగయుచుండఁగా చకోరశాబకసమూహమునకై ఎక్కడిది అక్కడనే తినుటకు అనుకూలముగా విశాలమైన పలుచని యట్టుం గాల్చిపెట్టిన ట్లుండెను. - వస్తూత్ప్రేక్షాలంకారము.

'[illegible]కుండు'—[illegible] ప్రాయిమీఁద కాలుచున్న [illegible] [illegible] వను. 'మండలమున'—మండలమనుటచే ప్రాయికముగా [illegible] [illegible] [illegible]

లబుడు. వెన్నెలపోవుట వెన్నెలవచ్చుట లేదు గావున, ఒకయట్టే చెప్పఁబడినది. 'చాఁపట్టుతో' జెవ్వాటు పోతములతోఁగాన పలుచఁదనమునకు, దళసరిగా నున్న నవి తినలేవు. 'చాఁపట్టు' — పెన మెంత విశాలమో ఇంచుక తక్కువగా అంతవిశాలము గావున, పుడమియంత పెనముగాఁదని అంత పెద్దదిగావునను, ఎక్కడి చకోరశాబములు అక్కడనే దానిఁ గొఱికి తినవచ్చును.

'ఆవిరెసఁగ' — పా. 'కావిరెసంగ' — ఇత్వసంధి. 'ఉడుకాఱుకుండు' — పా. 'ఉడుకాఱు కుండ.' 'మాపటఁ' — 'మాపటి' యని పూర్వముద్రణ పా. మాపటఁగాక పగలు పండువెన్నెల యెక్కడిది? 'మాపటఁ' అనుట పగలు ఎండయెంత మెండుగాఁ గాసెనో రాత్రి వెన్నెల అంత దండిగాఁ గాసె నని దీటుం జూపుటకు.

సీ. పవ లెల్ల దీర్ఘికాంబువుచల్లుపోరాట
నలసి, మృణాళికాజడము లైన
బాహువు ల్తమదుకూర్పరముల కెదురుగా
మలఁచి మూఁపులఁ గరతలము లునిచి,
ప్రాల్మాలి మిగుల నార్పని కమ్మ క్రొమ్ముడిఁ
దని మొగ్గవిరవాదిదండ విరియ,
ఘాతగంధామోదిశీతల స్తనముల
వాండఁ గౌఁగిళ్లతో బోరగిల్లి,
తే. నారికేళాసవపుఁదీఁపుటూరు పొలయ,
వలిపెరయొంటొల్లెతో నురస్థ్సలులఁ గూర్కు
ప్రియలవేకువఁ దొడ నెచ్చరించి కలసి
రెలమి ధన్యులు దఱిపివెన్నెలబయళ్ల. 61

1. పవలెల్లఁ = పగలంతయు, దీ...టఁ — దీర్ఘికా = డిగ్గియలోని — అంబువు = నీటి యొక్క—చల్లు=ఒండొరులపై నీరుచల్లుట యనెడి — పోరాటఁ = కయ్యమాడుచుండుటచేత, అలసి = బడలి, మృ...లు — మృణాళికా = తామరతూఁటివలె ('అ థాస్త్రియాం మృణాళం బిసమ్' అని అస్త్రీలింగముగాఁ జెప్పియు అమరుఁడు 'స్త్రీ స్యాత్క్వచి న్మృణాళ్యాది వివక్షాపచయే యది' అని అపచయవివక్షయందు స్త్రీత్వమును చెప్పినాఁడు. దానంజేసి గౌరాది జీష్ ప్రత్యయము వచ్చినది. అటుపైని స్వార్థక క ప్రత్యయము వచ్చి 'మృణాళికా' అని రూపము సిద్ధించినది;

'మృణాళికాపేలవ మేవమాదిభి । ర్వ్రతైః స్వ మఙ్గం గ్లపయ స్త్యహర్నిశమ్.'

కుమా. 5 స. 29.) —

జడములు = చల్లనివి ('శీతంగుణే తద్వదర్థాః సుశీమః శిశిరో జడః' అమ.) — 'అలసి...జడము' అని లడలకు అభేదప్రాసము;

'పెద్దకాళకు దవకు నభేద మగుట । లళలకు నభేద మట్లన గలుగుకతన
డీతిని మూఁడవ పరశులు యతులఁ బ్రాస । ములను లఘ్వలఘులకారములను నిలుచు.' అప్ప.

'మృణాళికోజ్జ్వలములైన, అని పూర్వముద్రణ పా.

2. బిస - బాహావ్రులన్ = ప్రియులభుజములను, తమదు = తమయొక్క (శీతాంతకుండలి భవ్యులయొక్క-'యూష్మ దస్మ దాత్మార్థంబుల శత్రర్థంబులు పరంబగునప్పుడు దుగాగమంబు విభాషనగు' బా. వ్యా. కృదం. 11—బహువచనమందుం బ్రయోగములు విరళములు)-కూర్పరము లకన్ = మోఁచేతులకు, ఎదురుగా, మలఁచి = మరల్చి, మూఁపులన్ = బుజములపై (= అంసము లపై), కరతలములు = అఱచేతులను, ఉనిచి = ఉంచి;

3. ప్రాల్మాలి = బద్ధకించి, మిగులన్ = ఎక్కువగా, అ...డిన్ - అర్వని = తడియాఱఁ జేయనట్టి, కమ్ర = పరిమళించుచున్న. క్రొమ్ముడిన్ = కొప్పునందు, తని...డ - తని = సన్న పాటి-మొగ్గవిరవాది=విరజాజిమొగ్గలయొక్క - దండ=సరము, విరియన్=వికసించుచుండఁగా;

4. ధా...లు - ధౌత = కడుగఁబడిన, గంధ = పరిమళ ద్రవ్యములు గలవి యయ్యు, ఆమోది = పరిమళించుచున్న, శీతల=చల్లని, స్తనములు, పొందన్ = తగులునట్లుగా, కాఁగిళ్లతో (నే), బోరగిల్లి = బోర్లుమునఁ బరుండి;

నారికేళ ఆసవపుఁ దీఁపుటూరుపు = టెంకాయ సారాయియొక్క ('మైరేయ మాసవః శీధుః' అమ.) తియ్యని శ్వాసము, ఒలయన్ = కదియుచుండఁగా, వలిప ఒంటి ఒల్లెతోన్ = సన్నని యేకవస్త్రముదాల్చి, ఉరఃస్థలులన్ = ఎదల ప్రదేశములయందు, కూర్కుప్రియులన్ = నిద్రించు దంపతులను, వేకువన్ = వేగుజామున, తోడన్ = తోడం గదలించుటచేత, (పా. తోడ లెచ్చరించి), ఎచ్చరించి=హెచ్చరికచేసి, తఱపి వెన్నెలబయళ్లన్=దట్టమైన వెన్నెలగల మైదానములయందు, ఎలమిన్=సంతోషముతో, ధన్యులు=కృతార్థులైన విలాసవంతులు, కలసిరి=కూడిరి.

కాంతలు కాంతులతో పగలంతయు వెట్టను చేరనీకుండుటకై, దిగుడు బావులలో ఒండొరులపై నీరుచల్లు పోటీలోఁ గడపి, ఆకారణంబున అలసి అట్లు నీటనే యుండుటచే తామర తూఁడ్లవలె చలువలైన తమ బాహువులను కాంతుల మోఁచేతులకు ఎదురుగా మరలించి, కాంతుల బుజములయందు తమ యఱచేతులనిడి ప్రాలుమాలికచేత చక్కఁగా తడియార్చుకొని కొప్పులో సన్నపాటి విరజాజిమొగ్గలసరము వికసింపఁగా, మేనం దాల్చిన కలపము నీటం గరఁగి పోయినను మనోహర పరిమళము శేషించియున్న చలువ చనుదోయి కాంతుల బోర్లమున నంటించి కాఁగిలితోనే బోరగిల్లి, టెంకాయ సారాయిచేత తీఁపులయిన యూర్పులం బుచ్చుచు, సన్నని యొంటివలువ దాల్చినవారై, కాంతుల బోర్లములమీఁదనే నిద్రించుచుండ, వేగుజామున దట్టంపు వెన్నెల మైదానములందు ధన్యులయిన యాకాంతులు ఆజవ్వనులను తమ తోడం గదల్చుటచే నెచ్చరించి కూడిరి. - స్వభావోక్తి.

'పోరాడన్' - పా. 'పోరాడి'; 'అలసి' - పా. 'సొలసి'. - 'అర్వని', 'విరియ' - వికసించుటకు ఇంచుక లేమ యుండవలయును. 'విరవాది' (= నోమాలి అ) = గ్రీష్మ కుసుమము.

'ఫుల్లంచ ధూళికమ్పం । తేణ ఫుడాచే అ గిమ్మ సిరీ.' 5. [ఫుడాచే అ = లక్ష్యీకృత్య]

'ఫుల్లచ్చ సుగన్ధచ్చి అ । అయాణ నోమాలిఅ బలే రమ్మా

జాకిర మల్లీ, జా ఇర । జవా, తేమయణ బాణా'. 6. కుమారపాల (4).

దీనికిని మల్లెకుంబోలె సాయంకాలము వికసన సమయము. 'తని' - సన్నఁదనము అచెలువల నాగరకతా విశేషముం దెలుపుచున్నది. 'శీతల స్తనములు' - శైత్యము నీట నున్నందున నేగాక, యుత తులవిగావునను ఉష్ణకాలమందు చల్లఁగా నుండును. - చూ. ౫౪ వ్యా. 'నారికేళాసవము' -

[illegible]
'[illegible]' - ఇట్టి [illegible] గల్గుటచేతనే [illegible].

చె. హృదయము లెప్పుడు న్గదియకే తఱచౌ వెడకౌఁగిలింతలున్
గదిరెడు మేలుకార్యములఁ గల్గక మాటలయందె కల్గుపె
న్నదురులు వట్టిశైత్యములుఁ జాల ఘనం బయి మందు వేసవిన్
బొదలఁగ నిల్చె దంపతుల పొందు లనార్యులపొందు కైవడిన్. 62

- దంపతుల పొందులు = భార్యాభర్తల కూటములు, మందు వేసవిన్ = కాలుచున్న యా వేసవి కాలమందు, హృదయములు ఎప్పుడున్ కదియకే = (ఉక్కచేత) రొమ్ములు ఒకమాత్రైనను అంటకయే (భ్రాంతిగా మనస్సులు కలియకయే - అన్యోన్యానురాగము ఇంచుకేనియు లేకయే - అని అనార్యపరము - 'ఉరస్యపిచ పుంస్యాం హృదయం మానసేఽపిచ' త్రి. శే.), తఱచు = బహుళము, ఔ = అగునట్టి, వెడకౌఁగిలింతలున్ = వికృతపుఁ బరిరంభములును, కదిరెడు మేలు కార్యములన్ = సంప్రాప్తమయిన మోహపుంబనులయందు (మంచిపనులయందు అని అనార్యపరము), కల్గక = సంభవింపక, మాటలయందె = నుడువులయందు మాత్రమే, కల్గు, పెన్నదురులున్ = మిక్కుటంపు చాతుర్యములును (వాగాడంబరములును అని యనార్యపరము), వట్టిశైత్యములున్ = (కామకేళిం గూర్పని వగుటచేత) వ్యర్థముగా (సమకూర్పఁబడిన) చలువలును (క్రియలేని తియ్యఁదనంబులును అని యనార్యపరము), చాలన్ ఘనంబు అయి పొదలఁగన్ = మిక్కిలి ఎక్కువగా వర్ధిల్లుచుండుటంబట్టి, అనార్యుల పొందు కైవడిన్ = దుర్జనుల చెలిమివలె, నిల్చెన్ = ఉండెను.

వేసవియొక్క కేంద్రము రాత్రులందును వ్యాపించి యుండుటచేత, రొమ్ములు తగులనే తగులనట్టి వికృతాలింగనముల చేతను, మేలుపనిలో లేక మాటలయందు మాత్రమే గల నేర్పుల చేతను, వట్టి చలువల చేతను, దంపతుల పొందు, మనస్సులు కలియని యాలింగనములును పని సున్న యయిన రచ్చమాటలును కపటానురాగంబులును మెండయిన దుర్జనుల కూటమివలె నుండెను. - ఉపమాలంకారము.

'దంపతులు' - జాయయుం బతియు దంపతులు - ఈ ద్వంద్వసమాసమందు జాయా శబ్దమునకు దమ్భావము. 'అనార్యులు' శబ్దము పుల్లింగముగా నున్నను స్త్రీలో పురుషులో అవివక్షితము. స్త్రీయును పురుషుఁడు నని వివక్షయేని అనార్యయు అనార్యుఁడును అనార్యులు అని ఏకశేష వృత్తి చేయవలయును. ఆయర్థముకన్న సామాన్యముగా మానిసులని గ్రహించుటయే సరసముగా కానిపించుచున్నది.

ఉ. తీలగు కంతు వెంబడినె తెమ్మెరలు న్రవిదీప్తి కల్కి పా
కోళముఁ బట్టుచుండఁ దమకావులు ముచ్చిలఁ బట్టి యోషధీ
పాలున కప్పగించె వవఁ బై సురభిశ్వసనంబు నించెఁ గాం
తా[illegible]క్తసీమ విటు లార్చు నుశీరపుఁదాళవృంతముల్. 63

[illegible] కాం...ముల్ - కాంతా = స్త్రీలయొక్క, [illegible]
[illegible] ('[illegible]' [illegible]

అన్ని [illegible] తాళవృంతములం దుంచబడియున్న వట్టివేళ్ల [illegible] ('[illegible] ఉశీరం [illegible] ఉశీర [illegible]' - 'వ్యజనం తాళవృంతకమ్' అమ.), తేలం [illegible] = [illegible] (తేలం = [illegible]) మన్మథుని కొంటె ([illegible]). కెమ్మెరలన్ = మలయమారుతములను, రవిదీప్తికిన్ = సూర్యుని వేడిమికి (ఎండ కవుట), [illegible] = [illegible], పాతాళముఁ బట్టుచుండఁగ = పాతాళలోకమునకు పోవుచుండఁగా, తమ తావులు = ఆయుశీర తాళవృంతములయొక్క పరిమళములను, మ్రుచ్చిలిన = (కెమ్మెరలు) దొంగిలించినందు లకై, వట్టి = (ఆ కెమ్మెరలను) పట్టుకొని, ఓషధీశాలంకనకు = రాజు (వట్టివేరులు) ఓషధులు గావున తమ దొరయైన చంద్రునికి ('ఓషధీశో నిశాపతిః' అమ.), అప్పగించె ననన్ = [illegible] మని ఒప్పగించినవో యనునట్లుగా, పైన్ = (ఆ కాంతలముఖము) మీఁద, సురభిశ్వసనంబు = తావిగాలిని, నించెన్ = పొలయించెను.

వేసవిలో మన్మథుఁడు ప్రతాపహీనుఁడై అడఁగఁగా అతనికి తోడయియుండిన మలయ మారుతంబును ఎండలకు వెఱచి పాతాళమునకుం బోవుచుండఁగా, విటులు కాంతలయొక్క యాల సిన సెమ్మోమునందు వీచుచున్న వట్టివేళ్ల వీవనలు తమ పరిమళముతోడి వాయువును కాంతా ముఖమందు నిండించుట ఎట్లుండె ననఁగా - వట్టివేళ్లు ఓషధులుగావునను, కాంతాముఖము చంద్రుఁడు గావునను, మలయమారుతము గంధవాహ మగుటచే తమపరిమళములను దొంగిలించి నదిగావునను, దొంగిలించి పాఱిపోవుచున్న యాదొంగను దొంగిలించిన యాసొత్తుతోఁగూడ పట్టితెచ్చి తమ యేలికకు అప్పగించుచున్నవా యనునట్లు ఉండెను. - ఉత్ప్రేక్ష.

'కంతు వెంబడిసె' పోవుట అతనితో డగుటచేత.

'ఉపవనతరు సృత్యా ధ్యాపకో లబ్ధవర్ణో । విరచిత జలకేలిః పద్మినీ కామినీభిః
ప్రియమువ్ప్రా దపమేషా రాయయా యోగియోగ । స్థితివిదళనదక్షో దక్షిణో గన్ధవాహః.'

'మలయశిఖరాదా కైలాసం మనోభవశాసనా
ద్భువనవలయం జేతుంవాఞ్ఛన్ వసన్తసమీరణః
విహితవసతిం కైలాసాగ్రే భుజఙ్గధరం హరం
మనసి విమృశన్ భీతః కర్ణ్యా ప్రయాతి శనైః శనైః.'

'పాతాళముం బట్టుట' - అచట రవిదీప్తి యుండదుగాన. 'ఓషధీశాలంకనకున్' - 'విధుః సుధాంశుః శుభ్రాంశు రోషధీశో నిశాపతిః' అమ. 'అప్పగించె' - పా. 'ఒప్పగించె.' - 'అర్కు' - 'ఆడు' వికృతి. 'తాళవృంతముల్' - ఉశీర నిర్మితంబయినను తాళవృంతమనుట రూఢిచేత, రూఢికిం గారణము ఆదిలో విసనకఱ్ఱలను తాటితోడనె చేయుచుండినందున. 'ఖం వీజ్యతే మణిమయై రిహ తాళవృన్తైః.' మృచ్ఛకటి.

చ. సమసి కథావశిష్టమగు చందనశైలసమీరణంబుఁ గృ
త్రిమగతి నింద్రజాలమునఁ దేఁ దొడఁగెఁ గభువిఁ దాలవృంతజా
లము; లది మాయ యాటకుఁ దలంప దవీయమయారపింఛికా
భ్రమణము పాటిగాదె, మకరంబున నట్టిమతిం దేసవిన్. 64

నగరంబునన్ = మధురాపురములో, అట్టి, కడిందివేసవిన్ = వెట్టిదమయిన వేసవికాలము నందు, సమసి = చచ్చి, కథా అవశిష్ట = కథయందుమాత్రమే మిగిలియున్నట్టిది, అగు, చందన శైల సమీరణంబున్ = మలయ మారుతమును ('మలయ శ్చన్దనాచలః' అమ.) తాలవృంత జాలములు = విసనకఱ్ఱల సమూహములు ('వ్యజనం తాలవృన్తకమ్'-'జాలం సమూహ ఆనాయ గవాక్షక్షారకా వపి' అమ.), భువిన్ = భూమిలో, ఇంద్రజాలమునన్ = కనుకట్టు విద్యచేత కృత్రిమగతిన్ = కపట ప్రకారముచేతను, తేన్ తొడఁగెన్ = తెచ్చుటకు ఆరంభించెను; అది = అట్లు మలయానిలమును తెచ్చుట, మాయ పొటకున్ = శాంబరి యయినందులకు ('స్యాన్మాయా శామ్బరీ' అమ., 'ద్వే ఇన్ద్రజాలాదిమాయాయాః' రామాశ్రమి), తలంపన్ = ఆలోచించి చూడఁగా, తదీ...మె - తదీయ = ఆతాళవృంతములదైన, మయూరపింఛికా = నెమలిపురుల యొక్క, భ్రమణమె = తిరుగుటయే, సాక్షిగాదె = తార్కాణగదా.

ఆపట్టణమునందు ఆవేసవిచేత మలయమారుతము స్వరూప నాశముం బొందినది. అంతట దానిని కపటముగా కనుకట్టువిద్యచేత భువిలో విసనకఱ్ఱలు తేఁదొడంగినవి. ఆతెచ్చుట మాయ యనుటకు ఆవిసనకఱ్ఱలు ఆడించెడు నెమలిపురి తార్కాణము గదా.

'సమసి' - ఇదియే 'కథావశిష్ట' మగుటకుం గారణము. దానికథయైనను లేనియెడల దానిం దెప్పించు యత్నముండదు, 'ఇంద్రజాలమునన్' - తత్స్వరూప మెట్టిదన:

'అదేశకాలా పరోక్ష్యం పరోక్ష స్యైవ వస్తునః
య త్రౌషధాదిభిః సోఽయ మైన్ద్రజాలవిధిః స్మృతః.'

'భువిన్' - భూలోకమం దెక్కడను చందనశైల మారుతము లేకపోవుటయు, ఉండెనా ఈ కనుకట్టు విద్యచేతనే వచ్చుటయు భా. 'తాళవృంతజాలములు' - విసనకఱ్ఱలను నెమలిపురుల తోనుం జేయుదురు. 'మయూర పింఛికాభ్రమణమె సాక్షి' - ఇంద్రజాలమునకు నెమలిపురి యొక సాధనము :—

'ఆభాతి యత్కృతి రనేక విధప్రపఞ్చ। వ్యాజేన్ద్రజాల విధిసాధక పిఞ్ఛికేవ' - భో. చం.
'పఞ్చసాయక మహేన్ద్ర జాలినా। పాణిపద్మ సముదఞ్చితా స్వయమ్
బద్ధనాయ మనసః ప్రగల్భతే। పిఞ్ఛికేవ మమ చఞ్చలేక్షణా.' మల్లిక. 1 అం.
'...బర్హి పిఞ్ఛేన సంస్పృశ్యో ల్లోలయేత్తు మహాఽనిలే.' ఇంద్రజాలశాస్త్రము.

'విశ్వేశ్వరుఁడు (ఐంద్రజాలికుఁడు)...వాద్యములు మ్రోఁగుచుండఁగా...పాటకత్తియలు పాటరక్తిచే సామాజిక చిత్తవృత్తులను రంజించుచుండఁగా, నెమలికుంచె యాడించి పరివారములోడి మహారాజును మోహపెట్టుచు-' దశకుమారచరిత్ర. 5. ఆ. అది చూచువారి మనస్సును కట్టునని ఇంద్రజాలమంత్రఖండమం దున్నది. 'కథావశిష్టమా' - పా. 'కళావశిష్టము.'

తే. అట్టివేసవి బెడిదంపు వెట్టకలన
వాస్తము నెమర్చి సారెకు లస్తకంబు
దుసికిలఁగఁ గాదె సవరింప వసము గాక
పుష్పబాణుని చెఱకువి ల్వ్రాడమిఁ బడియె?. 65

అట్టి, వేసవిన్ = గ్రీష్మమందు, కఠినంబు కెట్టకతఁన్ = కఠోరమయిన వేఁడిచేత, హస్తము = (మదనుని) చేయి, చెమర్చి = చెమట పట్టినందున, పొరిఁకన్ = మాటిమాటికిని, అస్త్రకంబు = వింటిపిడికట్టు ('అస్త్రకస్తు ధనుర్మధ్యమ్' అమ.), దుసికిలఁగన్ గాద = (అతని పిడికిటి నుండి) జాఱిపోయి నందువనే, సవరింపన్ = చేతనిలుచునట్లు చేసికొనుటకు, వసమూ = శక్యము, గాక = కానందున, పుష్పబాణుని = పూవుటమ్ములవాని (=మన్మథుని) - చెఱకువిల్లు, పుడమిఁ బడియెన్ = నేలఁబడిపోయెను. (నిష్ప్రయోజన మాయెననుట).

ఆవేసవివెట్టకు మదనునిచేయి చెమర్చుచుండినందువలన చెఱకువింటి పిడికట్టు చేతినుండి జాఱిపోయినందున చెఱకువిల్లు నేలం గూలిపోయెను. - అది చెఱకు నఱకుడుకాలము గాన నట్లు వర్ణించుట. - హేతూత్ప్రేక్ష.

మ. 'తరుణుల్ తల్లియొఱన్ గుచంబు లునుపం దచ్ఛైత్యము ల్దీములై
పెరరేఁపం జనుదెంచెఁగాక! రవిదీప్తిం గ్రుంగి పాతాళగ
హ్వరముల్ తూఱినవారి నీయదుకుఁ ద్రాళ్లా తెచ్చు?' నా దీర్ఘత
చ్చిరకృష్టిం గనునీటిశైత్య మలరించె న్నూతులం దత్తఱిన్. 66

అత్తఱిన్ = అ (వేసవి) కాలమందు, నూతులందున్ = బావులలో, తరుణుల్ = జవ్వనులు, తల్లియొఱన్ = పైరొఱమీఁద, కుచంబులు = స్తనములను, ఉనుపన్ = ఉంచినంతట, తత్ శైత్యముల్ = ఆస్తనములయొక్క చలువలు (చూ. ౫౮ వ్యా.), దీములు = ఆకర్షకములు(పక్షిమృగాదుల నాకర్షించుటకు వేటకాఁడు పెంచియుంచుకొను తత్తజ్జాతి పక్షిమృగాదులు.), ఐ, పెరరేఁపన్ = ప్రేరింపఁగా (ఆకర్షింపఁగా), చనుదెంచెఁగాక = వచ్చినవి గాని, రవిదీప్తిన్ = సూర్యుని దీధితికి (ఎండకు), క్రుంగి = అణఁగిపోయి, పాతాళ గహ్వరముల్ = పాతాళలోక గుహలందు ('గుహాదమ్భౌ గహ్వరే ద్వే' అమ.), తూఱినవారిన్ = చొచ్చియున్న జలమును ('ఆపః స్త్రీ భూమ్ని వా ర్వారి సలిలం కమలం జలమ్' అమ. - చొచ్చియున్నట్టి జనులను అని యర్థాంతరము), ఈయదుకుఁ ద్రాళ్లా తెచ్చున్ = ముడులువైచిన యీత్రాటిత్రుంపులు తేఁగలవా, నాన్ =అనునట్లుగా, దీ...ష్టిన్ - దీర్ఘ = నిడుదలైన - తత్ = ఆ చేఁత్రాళ్లయొక్క - చిర = చాలసేపయిన - కృష్టిన్ = లాగుటచేత, కను...ము - కను = ప్రాప్తమగునట్టి (కంటఁ జూడనబ్బునట్టి), నీటి = నీళ్లయొక్క - శైత్యము; అలరించెన్ = సంతోషపెట్టెను.

ఆవేసవియందు బావులలో జలము మిక్కిలి లోఁతునకుం బోయియుండెను; మిక్కిలి నిడివియైన త్రాటితో చాలసేపు చేఁదినం బయికి వచ్చుచుండెనే గాని, త్వరగా రాకుండెను; అదియె ట్లుండెననఁగా—సూర్యతేజమునకు భయపడి పాతాళముం బట్టియున్న యాజలశైత్యము, పిట్టను దీమయిన పిట్ట ఆకర్షించినట్లు యువతులు తల్లియొఱపై నుంచిన కుచముల శైత్యములు ఆకర్షింపగా పయికి వచ్చినదే గాని, ఆయదుకుల చేఁత్రాళ్లతో చేఁదుటచేతఁ గాదు అనున ట్లుండెను. అట్టి యాజలశైత్యము లోకులకు హర్షము నొసంగెను. - హేతూత్ప్రేక్ష.

'తరుణులు' - ఇతరుల కుచములందు కాలభేదముంబట్టి ఉష్ణశీతభేద ముండదు; కావుననే, 'తరుణీకుచా' అన్నాఁడు. తరుణులు వేఁటకాని వంటివారు. కుచశైత్యము దీము. శైత్యము దీముగాన శైత్యమునే ఆకర్షించినది. 'పాతాళ...'-కావుననే త్రాడు నిడుద, కావుననే చిరకృష్టి

[illegible] అటం [illegible]

[illegible]

మ. [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఉగ్ర = భయంకరమైన - నిదాఘుకై [illegible] [illegible]

[illegible] ('గ్రీష్మ [illegible]' [illegible]) [illegible] - [illegible] -

కనత్ = ప్రకాశించుచున్న - అనిల = అంతటను నల్లనైన - కచ అగ్రము [illegible] - [illegible]

తుదల వరుసను ("కున్తలా మూర్ధజా స్త్వస్రా శ్చికురా శ్చిహురాః కచాః' ఇతి దుర్గః." రామా శ్రమి.), వెఱియల్గాఁ = చీలికలుగా, పాపఁగాఁ = విడఁదీయఁగా, పాటలల్ = కలిగొట్టు పువ్వులు ('పుష్పేక్లీబేఽపి పాటలా' అమ.). ఘనతఁ = దట్టముగా (అధికతచేత - అనఁగా ఔదార్యముచేత ననియు—

'కతివాధిక సాన్ద్రేషు వాద్యమధ్యమ న్పత్రయోః
ముస్తాముద్గర మార్తేషు త్రిషుమేఘే ప్రమాణ ఘనః.' [illegible]),

తేనియసోనఁ = మకరంద వర్షముచేత, కూర్చెఁ = అకదాగ్రములను మరల [illegible]; అది అట్లు కలుపుట, ఔఁగా = సరియేకదా, నాభియఁ = విషమును ('నామైకదేశ గ్రహణే నామగ్రహణ' మ్మను న్యాయంబున, నాభియు వత్సనాభి), నిర్విషంబుగు = [illegible], తోఁబుట్టువు అయ్యెఁ = సాగరోత్పన్నము లగుటచేత అన్నదమ్ము లయ్యెను, కూర్పదఁ = [illegible] నట్లు, గుణంబుల్ = ఒకటి చంపెడు గుణమును రెండవది ప్రాణమిచ్చుగుణమును, చూపెడి = చూపుచున్నవి కదా.

గ్రీష్మఋతువులో ఉచిదలు మల్లెలను పాటలములను కొప్పులోఁ దాల్తురు. అందు మల్లెలు తమ కారణమైన గ్రీష్మమెట్లు సర్వమును వెఱియలు వాపుచున్నదో అట్లే తాము తమ యౌన్నత్యము చేత ప్రమదల తలవెంట్రుకల యగ్రములను చీల్పం దొడంగుచు, ఉదారచిత్తము గలవైన పాటలలు తాము గ్రీష్మకారణములే అయ్యెను, గొప్ప మనస్సు గలవై తమ మకరంద వర్షముచేత అదీరికలను మరల కూర్చినవి. ఇది సరియే. తోఁబుట్టువుల కిట్లు విరుద్ధగుణము లుండుట యనిశ, [illegible], సాగరోత్పన్నము లగుటచేత తోఁబుట్టువు అయిన కాలకూటామృతములయందు విరుద్ధ గుణములు ప్రసిద్ధములే కదా.

ఇట మల్లిపాటలల విరుద్ధగుణము లనెడి విశేషమునకు తోఁబుట్టువుల విరుద్ధగుణము లనెడి సామాన్య మనుకృతమై, అసామాన్యమునకు ఉదాహరణముగా నెందియు కాలకూటామృత విరుద్ధగుణము లనెడి విశేష మనుకృతము గావున విశ్వనాథాలంకారము.

[illegible] 'నిదాఘ' - [illegible] కారణము తెన్నియున్నను గ్రీష్మము తప్పినరోగాని పుష్పించ [illegible]

[illegible]

(ఉంపఁబడినట్టి) - హిమ = చల్లని - అంతర్నారికేళ = టెంకాయలోపలి - అంబుల్ = నీళ్లు, అర్చున్ = పోఁగొట్టును.

ఆవేసవియందు భోగులు మధ్యాహ్నమున దోరమామిడికాయలముక్కలతో చుంచ్యాని శబ్దాయమానమైన మానెపోతతాలింపు వైచి సిరిదడి యిగురఁగాచే తీసిన చేఁపబద్దల యిగురుతో భుజించిరి. సాయంకాలమున అభోజనము తీర్ణమగునప్పుడు ఆచేఁప బద్దల కసరుఁ ద్రేన్పులు వచ్చుచుండినవి. అవి, చలువగొల్పుటకై యిసుకలో పెట్టియుండి అప్పుడుపగిల్చిన టెంకాయల లోని చల్లనినీళ్లను త్రాగుటచేత శాంతించినవి. - స్వభావోక్తి.

'శాయత్యాతిగ' - 'అతిగ' దాఁటుట రుచ్యతిశయమునకు; 'పండినదేని ఇగురు కూరకు పనికిరాదు; కలవి ముద్దయై పోవును, బద్దబద్దగా భుజించుటకు వలనుపడదు. 'నూత్న'-అప్పుడు కోసిన - నవక మెడలని; 'అంబు' - మత్స్యఖండములలోనిది. 'వాలుకా' - ఇసుకలో నుంచుట చెట్టుకొన నెండలో నున్నం గలుగు వేఁడి తగ్గుటకు.

క. గ్రామగ్రామంబున నొక । సామంతున కిడినచలువ చప్పరములు త
న్నైప మేదినిఁ గుంపటిలోఁ । దామరలుంబోలె వట్టిరతి నొప్పారెన్. 69

అట్టిరతిన్ = ఆకాల గ్రీష్మసమయమందు, గ్రామగ్రామంబునన్ = ప్రతియూరను, ఒక సామంతునకున్ = ఒకదొరకై, ఇడిన చలువ చప్పరములు = వైచిన చల్లని పందిళ్లు, [illegible]

గ్రామంబునఁ గ్రామంబునఁ = గ్రామ గ్రామంబునఁ - ఆమ్రేడితము పరమైనందున విభక్తిలోపము. బా. వ్యా. సం. 40. ప్రతిగ్రామంబునకు నొక సామంతుఁ డుండునా యనిన, ప్రతిదానియందును లేకున్నను పెక్కుగ్రామములం దుండు ననుట, ఏలయన కతిపయ గ్రామపతి సామంతుఁ డనంబడును. 'సామన్తసంభావనయైవ' - రఘు. 5, 28. 'సామన్తః కతిపయ గ్రామపతిః.' అని హేమాద్రివ్యా. 'సామన్తశిఖామణీనామ్' - రఘు. 6, 33. 'ద్విత్రిగ్రామాధీశః సామన్తః.' హేమాద్రివ్యా. 'ఇడిన' అనుట అతని గ్రామములలోనివారు అతనికై కానుకలు తెచ్చి పందిళ్ల వైచి రని భా. 'తన్పు' - తర్పై అని పూర్వముద్రణ పా. తఱచనుట 'గ్రామ గ్రామంబున' నను ద్విర్భావముచే గతార్థము.

'కలిగొట్లు ప్రాకు కేడ్కలె నీకుఁ దఱచెదను।
నలినాక్షి కడిమిగండమునకే వెఱచెదను.' మను. ౩౪౮.

అను ప్రయోగమువలన 'తఱచు' అని అకారమధ్యముగానే యుండవలయు ననియు, కొందఱు 'తఱుచు' అని ఉకారమధ్యముగా వ్యవహరించిరిగాని అందులకుం బ్రమాణము కానరా దనియు శబ్దరత్నా. ఎటయినను అకారలోపముచేఁగాని ఉకారలోపముచేఁగాని సంయోగమందు ఱాకు రా రాఁగా 'తర్చు' అయినది; కాని యిట్లు అకారలోపము విరళము. 'కుంపటిలోఁ దామరలుం బోలె' - కుంపటిలో తామరలుండి, కుంపటి మండుచునేయుండి, తామర శీతలముగా యథాప్రకారమే ఉండిన ఆయునికి యెట్లుండునో మండుచున్న ధూమండలములో చల్లని యాచప్పరము లుండుట అట్టిదిగా నుండెను. 'కుంపటిలోఁ దామరలుంబోలె' అను నీసాటి కవిప్రియము:- పీఠికం జూచునది. మఱియు, బసవపురాణము. 5 (101).

'వినఁగఁ గల్గునె వెలివాడ వేదఘోష? । వసుధ జీమూత కుష్మరావమునఁ గలదె?
అలరియుండునె కుంపటి నంబుజంబు? । గతవివేకుండ నాయందుఁ గలదె గుణము?'

తే. తోఁటఁ బగ లుండి, మల్లెలు దుఱిమి, కావు
లమర మాపైన నిక్షుయంత్రముల కొయ్యఁ
జేరుప్రజ వోల్చె భావివృష్టికిని గ్రుడ్డు
తో మధురిమేచ్ఛ డిగునెఱ్ఱచీమ లనఁగ. 70

తోఁటన్=తోఁటలో, పగలు=పగటివేళ, ఉండి, మల్లెలు=మల్లెపువ్వులను, తుఱిమి = చెరువుకొని, కావులు = తాము దాల్చియున్న కావివస్త్రములు, అమరన్ = ఒప్పుచుండఁగా, మాపు పైనన్ = రాత్రి రాఁగానే, ఇక్షుయంత్రములకున్ = చెఱకుగానుఁగలకడకు, ఒయ్యాన్ = వరుసగా, చేరుప్రజ = మూఁగుచున్నజనులు, భావివృష్టికిన్ = రాఁగల వర్షమునకు భయపడి, గ్రుడ్డుతోన్ = గ్రుడ్లను మోచుకొని, మధురిమ ఇచ్ఛన్ = తీఁపునందలి కోరికచేత, డిగు = వచ్చుచున్నట్టి, ఎఱ్ఱచీమలు, అనఁగన్ = అనునట్లుగా, పొలిచెన్ = ఒప్పెను.

పగలంతయు చలువకై తోఁటలోనే కడపి, మల్లెలు శిరంబులం దాల్చి, కావివలువలతో చెఱకుగానుఁగలకడకు వరుసగా చేరుజనులు, రాఁబోవువానకు సూచకముగా గ్రుడ్డుమోచుచు మాధుర్యకాంక్షచేత అగానుఁగల కడకుం జేరుచున్న యెఱ్ఱచీమ లనునట్లు ఒప్పిరి. - ఉత్ప్రేక్షాలంకారము.

'పగలు' - 'కాలాధ్వములకుం బ్రాయికంబుగాఁ బ్రథమయగు.' శా. వ్యా. కా. 25. - 'మల్లెలం' దుఱుముట అవి గ్రీష్మములను తోఁటలో సులభములను భోగ్యములు నగుటచేత. *'కావులు' దాల్చుట చలువకై - 'హిమాంబు పూరంబులం గర్పూర పటీర కర్దమాపారంబులం జెంగావుల మృణాళభంగంబుల నంగంబులకుం జలువఁబుట్టింప' - మను 8 ఆ. 52. 'కావుల మర' పా. కావువిమిత్తమై అని తద్వ్యాఖ్య. 'మాపైనన్' - రాత్రి తనులనీడలందు శయనింపరాదు గావున 'ఇక్షుయంత్రములకున్' - చెఱకుపాలను త్రాగుటకు. 'భావివృష్టికిన్' - చీమలు గ్రుడ్డుమోచుట వెంటనే వాన వచ్చు నని సూచించును.—

'వినోపఘాతేన పిపీలికానా మణ్డోపసంక్రాన్తి రహివ్యవాయః
ద్రుమాధిరోహశ్చ భుజఙ్గమానాం వృష్టే ర్నిమిత్తాని గవాం ప్లుతం చ.' బృ. సం.

'డిగు' - ఉన్నచోట వర్షమువలన గ్రుడ్లకు ఉపద్రవము కలుగు నని వెఱచి వానిని చీమలు పదిలమైన మఱియొక తావునకుం గొనిపోవుట.- ప్రజను గ్రుడ్డుమోచెడు చీమలనుగా సంభావించుటచేత వారియవస్థ చూచినను వాన వచ్చు ననియే యూహ్య మని భా.—

'తదహాని పరుతేఽమ్భ స్తోయకాలే వివస్వాన్
ప్రతపతి యది వోచ్చైః ఖం గతోఽతీవ తీక్ష్ణః.' బృ. సం.

రవితీక్ష్ణతచేతనే వారు దినమెల్లను ఇండ్లయం దుండలేక తోఁటలం దుండుట. మల్లెలు తెల్లని గ్రుడ్లవంటివి. కావులు దాల్చినందున వారు ఎఱ్ఱచీమలవంటివారు అని భా.

—* పరదేశి విప్రుఁడు *—

క. అప్పెనువేసవి విభవము। విప్పుగఁ దన్నగరనికటవృషగిరి హారికిం
దెప్పతిరుణాళ్లు రా ముద। మొప్పన్బరదేశివిప్రుఁ డొక్కఁడు భక్తిన్. 71

అప్పెను వేసవిన్ = ఆమండువేసంగియందు, విభవము - విప్పుగన్ = విస్తారముగా (మహావిభవముతో నగుట), తత్ నగర నికట వృషగిరి హారికిన్ = ఆపట్టణమునకు (మధురకు) సమీపమందలి అళఘిరిసుందరబాహుస్వామికి, తెప్పతిరునాళ్లు = ప్లవోత్సవము, రాన్ = రాఁగా, భక్తిన్ = భక్తిచేత, ముదము ఒప్పన్ = సంతసము మీఱ, పరదేశి విప్రుఁడు = వైదేశికుఁడైన బ్రాహ్మణుఁడు ఒక్కఁడు, (ముందటి కన్వయము.)

క. సేవించి పోవుతఱి మధు। రావిభవముఁ జూడ వచ్చి శ్రాంతిమెయిన్ మా
పా వైఘనీటఁ గృతసం।ధ్యావిధి యై నృపపురోహితావాసమునన్. 72

సేవించి = సుందరబాహుస్వామిని కొలిచి, పోవుతఱిన్ = మరల తన దేశమున కేఁగువప్పుడు, శ్రాంతిమెయిన్ = బడలికచేత, మాపు = రాత్రియందు, ఆవైఘనీటన్ = ప్రసిద్ధమైన వైఘానదినీళ్లతో, కృతసంధ్యావిధి ఐ = చేయఁబడిన సంధ్యాకర్మగలవాఁడై (సాంధ్యస్నానము గావించికొని), నృపపురోహిత ఆవాసమునన్ = తేని పురోహితుని యింటియందు (ముందటి కన్వయము).—

సీ. పరిపక్వసురభిరంభాఫలంబులతోడ,
దళమెక్కు పనసపెండొలలతోడ,

* చూ. పారి. 'సన్నఁగావు లీవెంచును మోవతేవు.' ౧౧౧౫.

ఘృతపిండనిభ కర్కారీఖండములతోడఁ,
బలుదెఱంగుల మావిపండ్లతోడ,
గోస్తనీమృదుగుళుచ్ఛస్తోమములతోడఁ,
గప్పులేఁతివ వడప్రప్పుతోడ,
సుమధురస్థూలదాడిమబీజములతోడ,
దనుపారు రసదాడిగనెలతోడఁ,
తే. బానకం బతిథుల కిడ్డఁ, దానుఁ గ్రోలి,
యర్చనాదత్త చందన చర్చఁ దేలి,
విరులు సిగఁ దాల్చి కర్పూరవీటిఁ జౌరు
గొట్టుచు ద్విజుండు వెన్నెల బిట్టుగాయ. 73

1. ప...డఁ - పరిపక్వ = చక్కఁగా పండిన, సురభి రంభా ఫలంబులతోడఁ = సుగంధి యరఁటి పండ్లతోను ('రమ్భా కదళ్యప్సరసోః' మేది.), ద...డఁ - దళ మెక్కు = లావైన (తొనలకు విశేషణము) - పనస పెందొలలతోడఁ = పెద్దపెద్ద పనసతొనలతోను;

2. ఘృ...డఁ - ఘృతపిండనిభ = (పేరిన) నేతిముద్దలవంటి (కాచిపెట్టిన గడ్డనేతి ముక్కలో యనుట యనుట) - కర్కారీ ఖండములతోడఁ = తెల్ల చెఱకుముక్కలతోను పలుదెఱంగుల = (*పీతర్, దిల్ఖుసంద్, దాడీఫసంద్, అంటుమామిడి లోనగు) పెక్కుజాతుల...; [కర్కారీ×కర్కటీ - చూ. పీఠిక. పట్టిక.]

3. గో...డఁ - గోస్తనీ = ద్రాక్షయొక్క, మృదు = మెత్తనయియున్న - గుళుచ్ఛ = గుత్తులయొక్క - స్తోమములతోడఁ = సమూహములతోను ('మృద్వీకా గోస్తనీ ద్రాక్షా' అమ.) క...డఁ - కప్పులు = నల్లనివానిని (గింజలు పొట్టు లోనగువానిని), ఏఁతిన = ఎత్తివేసి వైచినట్టి, వడప్రప్పుతోడఁ = వడను అనఁగా తాపమును పోఁగొట్టునట్టి నానఁబెట్టిన పెసర ప్రప్పుతోను;

4. సు...డఁ - సు మధుర = లెస్సగా తీఁపైన, స్థూల = లావుపాటి - దాడిమబీజముల తోడఁ = దానిమ్మగింజలతోను, తనుపు ఆరు = చల్లనైన - రసదాడి = ఆపేరుగల యరఁటిపండ్ల యొక్క - గనెలతోడఁ = ఖండములతోను, అతిథులకు - ఆగంతుకులకు ('ఆగన్తురతిథిర్నా గృహాగతే' అమ.), పానకము, ఇడ్డఁ = ఇయ్యఁగా, తానుఁ గ్రోలి = తాను ద్రాగి, అ...ర్చఁ - అర్చనా = పూజార్థము - దత్త = ఈఁబడిన - చందనచర్చఁ = మంచి గందంపు మైపూఁతయందు, తేలి = మునిఁగి లేచి (నిండుగా చందన మలందుకొని), విరులు = పూవులను, సిగఁ = జుట్టునకు, తాల్చి = ధరించి, కర్పూరవీటిఁ = పచ్చకప్పురముతోడి వీడెమును, చౌరు గొట్టుచుఁ = నములుచు, వెన్నెల, బిట్టు = మిక్కిలిగా, గాయఁ = ప్రకాశించుచుండఁగా, ద్విజుండు = ఆ బ్రాహ్మణుఁడు (ముందటి కన్వయము).

'సుర[illegible]' - సుగంధియరఁటియని యర్థము వ్రాయుటకుఁ గారణము వాలకపాదమున 'రసదాడిం' బెట్టుట. 'దళము' - కుభోజ్యమును సుపుష్టికరమును అగుటకు. 'ఘృతపిండనిభ' -

* చూ. ఆంధ్ర భాషార్ణవ వ్యాఖ్యావిశేషార్థ నిఘంటువులు పు. 10.

ఉపను - కోటపై చిక్కిన కరఁగిపోవునట్టి మృదువు గలిగిన భాగ 'చంద్రకాంతపుల' - ఒక్కొ కొలఁకయిన నెక్కుడుగా భుజింపరు. 'మృదు'శబ్దము ప్రత్యక్షము, 'కష్టదోషకి' పూ. ము. పా. 'మధుర' పుల్లనిదైనను కాని శత్యముకాదు. 'కడాల' - రసము మెండుగా నుండుటకు, 'కవు పాసు' - పా. 'వసుపాలు', 'కవరారు' పూర్వముద్రణపా. 'గవెలతోడఁ' సులువుగా భుజించుటకై ముక్కలుగా తఱిగిపెట్టుట. 'తేలి' యనుట సమృద్ధిం దెలుపుచున్నది. 'చారు'- ప్రకృతోపయోగ్యార్థమున తెలుఁగుమ. ఏరూపమునను శబ్దరత్నాకరములో లేదు. 'జబురు' అని పూర్వముద్రణపా. దానికి తద్వ్యాఖ్యలో 'జబురు' కొట్టుకొనుచు అని యాపదమే యర్థముగా వ్రాయఁబడి యున్నది. శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువులో 'చారుకొట్టుట' 'చారుకొనుట' 'జబురు కొనుట' అనఁగా తెగఁదినుట అని ఆంధ్రదీపికానుబంధమునుండి వ్రాసి యీప్రయోగము నే యుదాహరించినారు.—స్వభావోక్తి.

తే. మాత్రసంచి తలాడగా, మార్గవేది| నొక్కఁ డార్యలు, గీతలొండొకఁడు, దాసు
భాషితంబులుగాఁ, దోడి బ్రాహ్మణౌఘ|ముబుసుపోకకుఁ జదువఁ బరున్న వేళ. 74

మాత్రసంచి=అసిమిసంచి (భుజమున మోచికొనుటకు అనుకూలముగా రెండువైపులందును రెండుసంచు లగునట్లు నడుమ అడ్డముగా కట్టిన నిడుపుసంచి), తలాడ=తలగడ, కాఁగా=కాఁగా (తలక్రింద దిండుగా పెట్టుకొని), మార్గవేదిక=దారిలోని యొకతిన్నెమీఁద, తోడి బ్రాహ్మణౌఘము=కూడనున్న బ్రాహ్మణుల సమూహములో, ఒక్కఁడు=ఒక బ్రాహ్మణుఁడు, ఆర్యలుఁ=ఆర్యావృత్తములను, ఒండొక్కఁడు=మఱియొక బ్రాహ్మణుఁడు, గీతలు = భగవద్గీతలును, దాఁ = పూర్వోక్త పరదేశిబ్రాహ్మణుఁడు, సుభాషితంబులుఁగాఁ = నీతివాక్యంబులుగాను, ఉబుసు పోకకుఁ = పనిలేనికాలము కడచుటకై, చదువఁ = పఠించుటకు, పరున్న వేళఁ = అందఱు శయనించియున్న సమయంబున; (ముందఱి కన్వయము.)

—* రాజు భోగినికడకుం బోవుట *—

సీ. పన్నీటితోఁ గదంబము నేసి పూసిన
మృగనాభిపస రాచవగరు దెలుపఁ,
బాటలానిలము లార్పఁగఁ దపారపుఁజొంగు
లలరుఁదావికి మూఁగు నళులఁ జోఁప,
గర్ణడోలామౌక్తికచ్ఛాయ లెగఁబ్రాఁకు
సురుహారరుచులఁ బ్రస్తరికిఁ దన్న,
శశికాంతి చెంగావి దళ మలంచిన కేల
స్వర్ణత్సరువువాఁడి వాలు మెఱయ,
తే. మెలఁత యడపముఁ దేఁ బఱస్తేఁగు వనఁగ
దలవరులు గొంద ఱొలసి ముంగలఁ జనఁగ,

• ఇది చర్చ్య ధారుణమై యున్నది. సంశోధ్యము కొంటూఁచర్చ్యని మేఁగాదా.

సర్థి రథ్యాన్త రాంతఃపురాంతరమున
భోగినీసంగతికి రాజు వోవుచుండి. 75

1. పన్నీటితోఁ = హిమాంబువుతో, కదంబము చేసి = మిశ్రముగావించి, పూసినమృగనాభిపస = అలందినకస్తూరి గమగమ,. రాచనగరు = రాజమందిరమునుండి వచ్చుచున్నాఁడని, తెలుపఁ (రాజునకేగాక అట్టి కస్తూరిమైపూఁత మఱియొకరికి అలవడ దనుట);

2. పాటల అనిలములు = కలిగొట్టుపువ్వుల (మీఁది) వాయువులు, అర్పఁగఁ = ఆడించుచుండుటం జేసి *తపారపుఁజాంగులు=టోపియొక్క వచ్చెకొనలు, అలరుఁదావికిఁ=(పిగ) పువ్వుల పరిమళమునకై, మూఁగు (చున్న) - అళులఁ=తుమ్మెదలను, చోఁపఁ=తోలివైచు చుండఁగాను;

3. కర్ణ...లు - కర్ణ=చెవులయందు - డోలా=ఊఁగులాటలతోడి (లేక - ఉయ్యెలలైన=ఉయ్యెలలవలె నూఁగుచున్న) - మౌక్తిక=ముక్తాఫలములయొక్క - ఛాయలు=కాంతులు, ఎగఁబ్రాఁకు (చున్న) - ఉరు హార రుచులఁ = గొప్ప ముత్తెపుఁబేరుల కాంతులను, త్రస్తరికిఁ = క్రిందికి ('త్రస్తరి = క్రిందు' అని ఆంధ్రదీపికానుబంధము - లేక - పరిహాసమునకు బలె), తన్నఁ = తన్నుచుండఁగా;

4. శశి...శఁ - శశికాంతి=(ఉదయించుచున్న) చంద్రుని కాంతివంటి కాంతిగలదైన-చెంగావి = ఎఱ్ఱవస్త్రముయొక్క - దశఁ = అంచును ('దశావస్థా దీపవర్త్యోర్వస్త్రాన్తే భూమ్ని యోషితి' మేది.), మలంచినకేలఁ = మఁడిచినహస్తమందు, స్వ...లు - స్వర్ణ = బంగారపు - త్సరువు=పిడితోడి - వాఁడి - వాలు=కత్తి, మెఱయఁ=ప్రకాశించుచుండఁగా (మహాప్రభువుగాన ఎప్పుడును ఆర్తరక్షణార్థము దుష్టశిక్షణార్థంబును కత్తింబూనియే యుండును);

మెలఁత=చెలువ (అడపకత్తె యనుట), అడపము=తాంబూలకరండమును, తేఁ=కైకొని కూడవచ్చుచుండఁగా, కొందఱు తలవరులు=ఆరక్షకులు, ఒలసి=వ్యాపించి, ముంగలఁ=ముందఱ, చనంగఁ=పోవుచుండఁగా, చరత్ మేరువు=సంచరించుచున్న బంగరుకొండయో, అనఁగఁ=అనునట్లుగా రాజు = ఆమత్స్యధ్వజ మహారాజు (ఇతనికి పరమయోగివిలాసమున వల్లభదేవుఁ డని పేరు), అర్థిఁ = కోరికతో, ర...నఁ - రథ్యాన్తర = మఱియొకవీథిలోని - అంతఃపుర - అంతరమునఁ=కేఱు అంతఃపురమునందు, భోగినీసంగతికిఁ=పట్టాభిషేకము పొందని భార్యతోడి కూటమికై ('విహాయమహిషీ మన్యరాజయోషితి భోగినీ' మేది.), పోవుచుండి (ముందటి కన్వయము.).

'పస' - 'పని' పా; 'త్రస్తరికి' - 'త్రస్తరికె' పా. 'దశమలంచిన' - 'దపిలిమించిన' పూర్వముద్రణ పా.

'దపిలీ' అనఁగా శబ్దరత్నాకరమందు 'ఒక దినుసుపట్టు' అని యర్థము కలదు, ప్రయోగము అందులేదు. గ్రామ్యమిశ్రభాషా నిఘంటువులో - 'దసరి, దుశరి, దశరీపంచె, దవిరీపట్టుపంచె' అను పదములును 'ఒకతెరహా పట్టుపంచె' అని యర్థంబును కలవు; - ఈపూర్వముద్రణ పాఠమున అప్రశస్తమయిన శసప్రాసము సంభవించును 'రథ్యాంతరము' (అన్యమయినరథ్య) - 'అంతఃపురాంతరము' (అన్యమయిన యంతఃపురము) అని విగ్రహములు.

చ. వినిరొ, నెల ల్చతుర్ద్వయిని వృష్టిదినాళికి, రాత్రికై దివం
బున, [illegible]కై వయస్సునను, బూని, పరంబున కిప్పు, దుద్యమం

* విజయనగర రాజకులం ఒకవిధమైన కుళ్లాయిని ధరించుట మనకు చాప్పులలో ప్రత్యక్షమే.

బనువుగఁ జేయఁగా వలయు' నంచుఁ బురోహితధర్మ మాత్మఁగీ
ల్కొనఁగ నలవిప్రుఁ డాద్విజాలలోన సుభాషితము పఠింపఁగన్. 76

పూని = పూనికతో - సృష్టిదిన అతిశీ = వానదినములు సమూహమునకై, కెలన్ చతుర్ద్వయిన్ = ఎనిమిది నెలలయందును (చతుర్ణాం ద్వయానాం సమాహారః చతుర్ద్వయీ, లేక చతస్రూణాం ద్వయీనాం సమాహారః చతుర్ద్వయి - సమాహార ద్విగువు), రాత్రికై, దివంబునన్ = పగటియందును, జరకై = ముదిమికాలమునకై, వయస్సునన్ = యౌవనమందును, పరంబునకై = పరలోకమునకై, ఇప్పుడున్ = ఈలోకమందున్న యీకాలమందును, ఉద్యమంబు = ఉద్యోగమును, అనువుగన్ = చక్కఁగా, చేయఁగావలయున్, అంచున్, పు...ము - పురః = ముందటికి - హిత = మేలయిన - ధర్మము = నడువడి, ఆత్మన్ = మనస్సునందు, కీల్కొనన్ = నాటునట్లుగా, ఆద్విజాలలోనన్ = (మార్గమందలి తిన్నెమీఁదఁ బరుండియున్న) యాబ్రాహ్మణులలో, అలవిప్రుఁడు = (తిరువాళ్లకు పోయివచ్చిన) యాబ్రాహ్మణుఁడు, అప్పుడు = రాజు ఆదారిని బోవుచున్న యాసమయంబున, సుభాషితమున్ = నీతివాక్యమును, పఠింపఁగాన్, వినియెన్ = (పూర్వపద్యములలోని 'రాజు' కర్త.).

రాజు భోగినీగృహమునకుఁ బోవుచుండఁగా, పూర్వోక్త బ్రాహ్మణులలో సుభాషితము పాడఁబూనిన బ్రాహ్మణుఁడు ఇట్లుపాడెను. - మనుష్యుఁడు వర్షాకాలమునకు వలయు సామగ్రిని కడమ యెనిమిది నెలలలోను, రాత్రికి వలయుదానిని పగటను, ముదిమిలో వలయుదానిని యౌవనములోను; చేర్చుకోవలయును; అట్లే పరలోక సుఖమునకు సాధకమయిన కార్యములను ఇహలోకములో నున్నప్పుడే చేసికొనవలయును; - అని. రాజు ఆసుభాషితమును వినెను.

ఈపద్యము ఈక్రింది శ్లోకమునకు ఆంధ్రముగా నున్నది.

'వర్షార్థ మష్టౌ ప్రయతేత మాసాన్, నిశార్థ మర్థం దివసే యతేత,
వార్ధక్య హేతో ర్వయసా నవేన, పరత్ర హేతో రిహజన్మనాచ.'

దీనికి తెనుంగయిన యిందలి చంపకమునకు ప్రతిగా, పరమయోగి విలాసమున ఒకసీస మున్నది - పీఠికం గనుఁడు. కవనభేదముకూడ తెలియును.

'పరంబున కిప్పు డుద్యమంబు' - పా. 'పరంబునకై యిహోద్యమంబు.' 'అలవిప్రుఁడు' - పా. 'అతఁడప్పుడు.'

క. విని, తద్గ్రంథార్థము నె। మ్మనమున నూహించి, తెలిసి, మ్రాన్పడి, కడకుం
దనమోసమునకు భయపడి, । జనపతి యటు చనక నిలిచి, సంతాపమునన్. 77

గ్రంథఅర్థము = ఆసుభాషితవాక్యముయొక్క భావమును, ... మ్రాన్పడి = తెచ్చవడి (ఏమియుఁ దోఁపక), కడకున్ = అంతమునన్, తన మోసమునకున్ = తనకుం దాఁ జేసికొన్న వంచనకు (పరలోక సాధకకార్యములను చేసికోనందులకు). ... అటు = భోగినీ గృహమునకు, చనక = వెళ్లక, సంతాపమునన్ = ఖేదముతో (ముందటి కన్వయము).

ఉ. "ఎక్కడిరాజ్యవైభవము? లెక్కడిభోగము? లేటిసంభ్రమం!
బక్కట! బుద్బుదప్రతిమ మైనశరీరము నమ్మి మోహపుం

జక్కి గణింపకుంటి; యుగసంధుల నిల్చియుఁ గాలుచేతిబల్
త్రొక్కుల నమ్మనుప్రభృతులుం దుద రూపఱ కుండ నేర్చిరే! (73)

వైభవములు = ఐశ్వర్యములు, ... భోగములు = విషయ సుఖానుభవములు, ఏటి సంభ్రమంబు = ఎక్కడి వేగిరపాటు (సహా సంవేగ సంభ్రమా' - అమ.), అక్కట = అయ్యో, బు... ము - బుద్బుద = నీటిమీఁది బుడగ ('బుద్బుదో జలవికారః' రామాశ్రమి) - ప్రతిమము = పాటిగాఁగలది (క్షణభంగుర మనుట),... మోక్షపుం జక్కిన్ = అపవర్గ మార్గమును, గణింపక = విచారింపక,...యుగసంధులన్ = యుగములందు మాత్రమేగాక యుగసంధ్యలయందుం గూడ (సంధ్యా సంధ్యాంశల యందుఁగూడ—

'చత్వా ర్యాహుః సహస్రాణి వర్షాణాంతు కృతం యుగమ్
తస్య తావచ్ఛతీ సంధ్యా సంధ్యాంశ శ్చ తథావిధః.' - మను.

అను ప్రకారంబున కృతయుగమగు 4000 వర్షములుమాత్రమేగాక పైగా 800 వర్షములుకూడ అనుట) - నిల్చియున్ = బ్రదికియుండియు (అత్యంత దీర్ఘజీవులై యుండియు నని భా.), తుదన్ = కడపట (అంత్యకాలమందు), అమ్మనుప్రభృతులున్ = ప్రసిద్ధు లయిన మను మాంధాత్రాదులు సయితము, కాలుచేతి బల్ త్రొక్కులన్ = యమునిచేత నగునట్టి గొప్ప యాపదలచేత, రూపు అఱక ఉండన్ = చావకయుండుటకు, నేర్చిరే = సమర్థు లయినారా.

అయ్యో! ఈరాజ్యైశ్వర్యములవలన నేమిప్రయోజనము! ఈవిషయ సుఖానుభవము ఏల? వీనికై యీ వేగిరపా టేమి? నీటిబుడగవలె ఏక్షణమో పగిలిపోయినదైన యీ దేహమును నమ్మికొని, మోక్షమార్గమును ఆరయకుంటిని! యుగములకొలఁది జీవించిన యామనుమాంధాత్రాదులుకూడ కడపట యమునిచే చావక యుండఁగలిగినారా? మరణము రాకముందే మోక్షమార్గము నారయవలసినది.

'మనుప్రభృతులున్' సముచ్చయముచేత, నేను వాశరీరము అనుమాట చెప్పవలయునా యని కావ్యార్థాపత్త్యలంకారము.

'ఎక్కడి' - అక్కడ, ఇక్కడ, ఎక్కడ అను శబ్దముల కడపట వృత్తియందు ఇకారము వచ్చు నని శబ్దరత్నాకరము. 'ఏటి సంభ్రమంబు' - ఏమిశబ్దము ఔపవిభక్తికము, 'ఏటిని - ఏమిటిని' ఇత్యాదిరూపములు గల్గును. సమాసమందు 'ఏమి' యనియు నిలుచును. 'ఏమి ఫలంబున వాఁడొకో' విరా. ౧. ఆ. - శబ్దరత్నాకరము. 'ఏటి' యను రూపము నిందనుంగూడఁ దెలుపును. 'మోక్షపుంజక్కి' - పుంపు విధాయకసూత్రములో 'కర్మధారయంబులందు' అను బహువచనము చేత ఇతర సమాసములందును ము వర్ణకమునకు పుంపులగు; ఉ. 'పరిపరి విధంపు జన్నంపుఁ బరికరంపు సొంపు సంపద.' మను. 'మను' - యుగసంధు లనుట ఉపలక్షణమాత్రము - మనువుల యాయుష్కాలము,—

'శక్తే ర్థాతో శ్చ నిష్పన్నా చ్ఛిష్టశబ్దం ప్రచక్షతే
మన్వన్తరే తు యే శిష్టా ఇహ తిష్ఠన్తి ధార్మికాః
మనుః సప్తర్షయ శ్చైవ లోకసన్తాన కారిణః
తిష్ఠ న్తీహ చ ధర్మార్థం తాఞ్ఛిష్టా న్సంప్రచక్షతే.' మాత్స్యపు.

క. ఉన్నట్ల యుండ నద్దరి। కి న్నరులను నావ చేర్చుక్రియ వెసఁ దాఁ బో
కున్నట్ల యుండి కాలం। బు న్నరులకు వయసుఁ బుచ్చి మోసముఁ దెచ్చున్. 79

ఉన్నట్లయుండఁ = లోనివారికి అవిదితగతియై, నరులన్ = తనలోఁ గూర్చున్న జనులను, అద్దరికిన్ = అవతలిదరికి, నావ = పడవ, చేర్చు క్రియన్ = చేర్చెడువిధముగా, కాలంబున్ = కాలము కూడ, తాను, ఉన్నట్లయుండి, నరులకున్. వయసు = ఆయుస్సును, పుచ్చి = కడపి, పోఁగను తెచ్చున్ = మృతి నొసంగును.

ఏవిధముగా దోని తనకడుపులోనివారిని వారికి తెలియకుండఁగనే తెచ్చి, యేటి యవలి గట్టునం జేర్చునో, ఆప్రకారమే, కాలము, నరులకు తెలియకుండఁగనే, వారి యాయుష్కాలమును గడపి, మృతి నొడఁగూర్చును. కావున త్వరపడి మోక్షమార్గ మరసికొనవలయు ననుట. — ఉపమ. - 'నరులకున్' అను నప్రస్తుత సామాన్యమునకు ప్రస్తుత మయిన వక్తృవిషయమే ఆశ్రయముగావున అప్రస్తుతప్రశంసయును.

చ. సగరు నలుం బురూరవుఁ ద్రిశంకుసుతు న్బురుకుత్సుఁ గార్తవీ
ర్యు గయుఁ బృథుం భగీరథు సుహోత్రు శిబిం భరతుం దిలీపునిన్
భృగుకులు యౌవనాశ్వ శశిబిందు ననంగుని నంబరీషుఁ బూ
రుగురుని రంతి రాఘవు మరుత్తునిఁ గాలము కోలుపుచ్చదే? 80

సగరున్, నలున్, పురూరవున్ (రూ. పురూరవసున్ సకారాంతము), త్రిశంకుసుతున్ = హరిశ్చంద్రుని, పురుకుత్సున్, కార్తవీర్యున్ = కార్తవీర్యార్జునుని, గయున్, పృథున్, భగీరథున్, సుహోత్రున్, శిబిన్, భరతున్, దిలీపునిన్, భృగుకులున్ = భార్గవుని (= పరశురాముని), యౌవనాశ్వున్ = యువనాశ్వ పుత్త్రుఁడైన మాంధాతను, శశిబిందున్, అనంగున్, అంబరీషున్, పూరుగురునిన్ = పూరుని తండ్రియగు యయాతిని, రంతిన్, రాఘవున్ = దశరథరాముని, మరుత్తునిన్, కాలము, కోలుపుచ్చదే = చంపలేదా.

కాలము, సగరాది షట్చక్రవర్తులను, గయాది షోడశమహారాజులను, కోలుపుచ్చ (= మృతి నొందింప) లేదా?

'హరిశ్చన్ద్రో నలో రాజా పురుకుత్సః పురూరవాః
సగరః కార్తవీర్యశ్చ షడేతే చక్రవర్తినః.'
'గయామ్బరీషౌ శశిబిన్ద్వనఙ్గౌ పృథు ర్మరుత్తో భరత స్సుహోత్రః
రామో దిలీపో నృగ రన్తి దేవౌ యయాతి మాన్ధాతృ భగీరథాశ్చ.'

ఇందు షట్చక్రవర్తులును షోడశ మహారాజులును పేర్కొనఁబడి యున్నారు. ప్రసిద్ధ సాహచర్యము గలవారు గావున రత్నావళ్యలంకారము. తన్నుంగూడఁ గోలుపుచ్చునని ప్రకృతము అభిప్రాయము గావున అప్రస్తుతప్రశంసాలంకారంబును.

పరిగణనములో శ్లోకమందలి నృగునకు మాఱుగా ఇందు శిబి పఠితుఁడు; ఇది మతభేదముగా నోపు. పూర్వముద్రణమున వ్యాఖ్యాతలు 'షోడశమహారాజులు' అని పదునేడుగురను చూపినారు. 'పూరుఁ గురుని' అని పఠించి, 'పూరుని కురుమహారాజును,' అని యిద్దఱును గా విడఁదీసినందున పదునేడుగురైరి. ఈ లెక్క తప్పేగాక లఘువుపై సాధకాబిందు గ ప్రాస మొకటి కలిగినది.

క. కానఁ దటిచ్చల మగు రా । జ్యానందము మఱగి యింద్రియారాముఁడ నై
పోఁ; నింతనుండి పరలో । కానందంబునకె యత్న మాపాదింతున్. 81

కావున్ = కాఁబట్టి, తటిత్ చలము = మెఱుపువలె ('తటి త్సౌదామనీ విద్యుత్' అమ.) అస్థిరము - అగు - రాజ్య ఆనందముల్ = రాజ్యసుఖమును, మరగి=అలవాటుగొని, ఇంద్రియ ఆరామ[illegible] ఇంద్రియార్థములందు క్రీడించుచున్నవాఁడనై, పోను = పోకుండెదను, ఇరతనుండి ఇఁకమీఁద, పరలోక ఆనందమునకే = ఆముష్మిక సుఖమునకే, యత్నము = ఉద్యమము, [illegible] డింతున్ = ఒనర్చెదను.

అంతటి మహాత్ములకే కాలగతి తప్పలేదు, నాకుం దప్పదు, కావున, మెఱుపువలె నస్థిర మయిన రాజ్య సుఖమును ఇఁక వదలెదను. ఇంద్రియముల వశమున నిఁకనుండను, ఇఁకమీఁద ఆముష్మికానందమునకై యత్నించెదను.

'తటిచ్చలము' - ఉపమ; అనంతరోక్త నిశ్చయమునకు ఇది హేతువుగాన కావ్యలింగా లంకారమును. 'కావున్' - ఇది ద్రుతప్రకృతికము; ఇందులకుం బ్రయోగము—

'రసవత్ప్రియము లూర్జ। స్వి సమాహితములను నిచట వివరింపఁగ లే
దసమరను ప్రకరణమున। రసభావాద్యుపనిబద్ధ రసములు గావున్.' నరస. 5 ఆ. 230.

క. వర్గత్రయపరత ముహు। స్స్వర్గక్ష్మామధ్యమాధ్వజఙ్ఘాలకతా
దుర్గతియు నొల్ల; మఱి యప। వర్గదుఁ డేవేల్పొ యెఱింగి వాని భజింతున్." 82

వర్గత్రయ పరతన్=ధర్మార్థ కామములనెడి త్రివర్గమే ప్రధానముగాఁ గలవాఁడ నగుటచేత (దీనికి 'ఒల్లన్' అను వ్యతిరేక క్రియతోఁడ సంబంధముగావున - ఇఁకమీఁద వర్గత్రయ పరుఁడను కాకుండెదను గావున- అని యర్థము సిద్ధించుచున్నది); ము...యగు్ - ముహుః=మాటిమాటికి - స్వర్గ = సురలోకమునకును - క్ష్మా = భూలోకమునకును - మధ్యము=నడిమి - అధ్వ = మార్గమందలి ('అయనం వర్త్మమార్గాధ్వపన్థానః' - అమ.) - జంఘాలకతా - ధావకత్వము (పరుగెత్తుట-జఙ్ఘా= పిక్క - జఙ్ఘా వేగవతీ అస్త్యస్య - లచ్ -।జఙ్ఘాలః - పిక్కవడిగలవాఁడు - స ఏవ జఙ్ఘాలకః - తస్యభావః జఙ్ఘాలకతా) - అనెడి - దుర్గతి యున్ = నరకమును సైతము 'నిరయో దుర్గతిః స్త్రియామ్' - అమ.), ఒల్లన్ = అంగీకరింపను, మఱి = అటుగాక, అపవర్గదుఁడు=మోక్షమిచ్చు వాఁడు ('మోక్షో౽పవర్గః' అమ.), ఏవేల్పొ = ఏదేవుఁడో, వానిన్ = ఆదేవుని, ఎఱిఁగి=తెలిసి కొని, భజింతున్ = కొలిచెదను.

త్రివర్గము కోరను, దానిం గోరువారిగతి 'క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి' అను నియమముచేత, స్వర్గమునుండి భూమికి భూమినుండి స్వర్గమునకుం బరువు లెత్తుచుండుట. అదియు నరకప్రాయమే గావున, దానిని సయితము సేయ గోరను. మోక్షమును ఏవేల్పొసంగునో ఆవే ల్పును సేవించి ముక్తుఁడ నయ్యెదను - 'జంఘాలకతా దుర్గతి' - రూపకము. 'భజింతున్'- పా. 'సుతింతున్.'

క. అని తలఁచి మెచ్చి, యవ్వి। ప్రునకు వీటీకరండమున ముద్రితమై
యునిచినయోకముదు పార। తునిచే నిప్పించి, నగరు సొచ్చి, నిశి చనన్. 83

మెచ్చి = అబ్రాహ్మణునింగూర్చి ప్రీతుఁడై,...వీటీకరండమునన్ = తాంబూలపుఁబెట్టె యందు ('భగాన్నకస్య కరణ్డ పత్రికాసో...భోగినః' భర్తృ.), ముద్రితమై = ముద్రవేయఁబడి

[illegible], మడుఁగు = మడ్డి, అరతమునిచేతన్ = తలఁపుచేత ([illegible]) ...నిశ = రాత్రి, చనన్ = కడచిన యనంతరము (తెల్లవాఱినపిమ్మట యనుట - ముంతటి కన్వయము.), ['నిశ' - ఇందులకు 'నిశి' యని పూర్వముద్రణపా. అపపాఠము - 'నిశా నిశీథినీ రాత్రిః' - అమ.]

క. కొలువై బహుసమయంబుల । మెలఁగెడు కోవిదులఁ గూర్చి 'మీమీశాస్త్రం
బులలో నెవ్వఁడు మోక్షం । బెలయించునొ చూచి నిశ్చయింపుఁ' డటంచున్. 84

కొలువు ఐ = ఓలగంబుండి, బహుసమయంబులన్ = నానా సిద్ధాంతములందు ('సమయాః శపథాచార కాలసిద్ధాన్త సంవిదః' అమ.), మెలఁగెడు కోవిదులఁగూర్చి = సంచరించుచున్న విద్వాంసులను ('విద్వాన్ విపశ్చిద్దోషజ్ఞః సన్ సుధీః కోవిదో బుధః' అమ.), మీమీశాస్త్రంబులలోన్ ఎవ్వఁడు = ఎవరిశాస్త్రములో ఏదేవుఁడు, మోక్షంబు = ముక్తిని, ఎలయించునో = పొందించునో, చూచి = పరికించి, నిశ్చయింపుఁడు=ఆదేవుని నిర్ధారణచేయుఁడు., అటంచున్ = అనిపలికె. (ముంతటి కన్వయము).

తే. వాద మొనరించి గెలిచి తత్త్వంబు దెలుపు । వాని కని బీఱపువ్వులఁబోని టంక
సాలవాటులు నించి యాస్థానిఁ గట్టెఁ । గాలసర్పముగతి వ్రేలుజాలెఁ జూచి. 85

తత్త్వంబు = (అపవర్గదుఁడైన వేల్పు ఇతఁడే యని సిద్ధాంతమును, - తెలుపువానికిన్ = ఈటంకసాలవాటులు ఆతత్త్వమును తెలిపెడివానికి ఇచ్చుటకై ఇటం గట్టఁబడినవి, అని = అని చెప్పి, బీఱపువ్వులఁబోని టంకసాలవాటులు=బీఱపువ్వులవలె ప్రకాశించుచున్న (క్రొత్తవసుట-వానికాంతి ఆహ్లాదకము-ఉపమ)బంగారు నాణెములను, నించి=(జాలె)నిండించి, ఆస్థానిన్ = సభలో ('సభా సమితి సంసదః । ఆస్థానీ క్లీబ మాస్థానమ్'-అమ.), కట్టెన్ = వ్రేలఁగట్టఁగా, కాలసర్పముగతిన్ = నల్లత్రాచువలె, వ్రేలు - జాలెన్ = వలసంచిని, చూచి, (చూచినవారు ఆపండితులు - వలసంచిగావున గదులు గదులుగా నుండుపాఁపదేహమును పోలియుండును. ఆదేహమందు గదులుపోలె ఇందులోని నాణెములు తళతళ మెఱయుచున్నవి. జాలె నాణెములబరువుచేత తలక్రిందుగా వ్రేలుచున్న పామువలె క్రింద లావుగాను పైని అఁదొకగాను ఉండును. ఉపమ.)

రాజు వరాలసంచిని కంబమునకుం గట్టించె నని-పరమయోగివిలాసము.—

చ. 'అనుటయు మేదినీ రమణుఁ డానిగమాంత రహస్య కోవిద
త్వనిధులఁగూడఁ బెట్టుటకుఁ దా నొక త్రోవ గణించి చూచియున్,
గనకపుమూట యెంతయు ఘనంబుగ నాత్త సభాగృహంబునన్
దనరెడు నొక్క కంబమునఁ దద్దయుఁ గట్టఁగఁ బంచి యిట్లనున్'. 4(18).

క. 'అనునంతలోనె యాయన । ఘనిమయిండటఁ బడిరాఁ గొలువునాటపుఁ గంబం
బునఁ గట్టినట్టి యుజ్జ్వల । కనకపుఁ బెనుముడుపు జారఁ గడు పొంగందన్.' 4 (32).

క. మారు నొకఁ డన, మురు నొకఁ డన,
హరి నొకఁ డన, శిఖి నొకఁ డన, నర్కు నొకఁ డనన్,

గరిముఖు నొకఁ డన, రజనీ
శ్వరు నొకఁ డన, నజు నొకఁ డన, వా దైనతఱిఁ. 86

ఒకఁడు = ఒక్క విద్వాంసుఁడు, హరుఁ డనఁ = (మోక్షప్రదుఁ డైనవేలుపు) శివుఁ డని చెప్పఁగా, ఉమఁ = శక్తిని ('శక్తి రస్త్రాన్తరే గౌర్యామ్' - మేది.)...శిఖిఁ = అగ్నిని, ('వాయుసఖః శిఖావాన్' అమ.), అర్కుఁ = సూర్యుని,...కరిముఖుఁ = గజవదనుని = గణపతిని ('అ ప్యేకదన్త హేరమ్బ లమ్బోదర గజాననాః' - అమ.),...రజనీశ్వరుఁ = నిశాపతిని = చంద్రుని (విధుః సుధాంశు శ్శుభ్రాంశు రోషధీశో నిశాపతిః' - అమ), అజుఁ = బ్రహ్మను ('విరిఞ్చో౽జో విరిఞ్చనః' అమ.) - వాదు = వాదము, ఐనతఱిఁ = కలిగిన సమయమునందు. 'వాదు' ప్ర. వాదః.

తే. విల్లిపుత్తూరిలోనల్ల విష్ణుచిత్తుఁ। డతులతులసీసుగంధిమాల్యమును మూల
మంత్రమున నక్కు నేర్పఁబో మన్ననా రు।దారమధురోక్తి నవ్విధ మానతిచ్చి. 87


విల్లిపుత్తూరిలోన్, అల్ల విష్ణుచిత్తుఁడు = విష్ణుచిత్తుఁడను నాపూర్వోక్త భాగవతోత్తముఁడు, అతు...ను - అతుల = సాటిలేని - తులసీ = తులసీదళములయొక్క - సుగంధి = పరిమళయుక్తమైన - మాల్యమును = దండను, మూలమంత్రమునన్ = అష్టాక్షరీనామక ప్రధానమంత్ర జపపురస్సరంబుగా, అక్కు చేర్పఁబోన్ = స్వామియొక్క వక్షఃస్థలమున నర్పింపనుండఁగా, మన్ననారు = మన్నారు స్వామి, ఉదార మధుర ఉక్తిన్ = గంభీరమయిన తియ్యనిమాటగా, అవ్విధము = మధురలో రాజాస్థానియందు వాదమయిన ప్రకారము, ఆనతిచ్చి = సెలవిచ్చి (ముందఱికన్వయము).

శ్రీవిల్లిపుత్తూరిలో ఆవిష్ణుచిత్తుఁడు తులసీమాల్యమును అష్టాక్షర మహామంత్రోచ్చారణపురస్సరంబుగా స్వామియొక్క వక్షమునం జేర్ప నుండఁగా, స్వామి ఆతనికి మధురలో రాజసభలో జరుగుచున్న యావాదమును తెలిపి;

ఆనతిచ్చి - ఆనతి + ఇచ్చి = ఇత్వసంధి - అనేకమహాకవి ప్రయోగసిద్ధము. 'అతుల.' - పా. 'అమల' 'చేర్పఁబోన్' - పా. 'చేర్చుచో',

ఉ. 'నేఁడు, మహామతీ, మధుర నీవు రయంబునఁ జొచ్చి, యందుఁ బాం
డీఁడు దివాణము న్నెఱయ నించినఁ బ్రేలెడు దుర్మదాంధులన్
బోఁడిమి మాన్చి, మన్మహిమముం బ్రకటించి హరింపు శుల్కముఁ
వాఁడును గోసినాఁ డిహాము; వైష్ణవుఁగా నొనరింపు సత్కృపన్'. 88

మహామతీ = మహాప్రజ్ఞుఁడా, ('మతి రాగామిగోచరా' - మతి ప్రజ్ఞకు ఉపలక్షణము), రయంబునన్ = వేగముగా ('రంహ స్తరసీ తు రయః స్యదః' - అమ.),...అందున్ = ఆమధురలో, పాండీఁడు = పాండ్యరాజు, దివాణమున్ = కొలువుకూటమును, నెఱయన్ = అంతటను, నించినన్ = నిండింపఁగా,...దుర్మద అంధులన్ = కడింది పొగరుచేత గ్రుడ్డియైనవారిని, పోఁడిమి మాన్చి = రూపు మాపి, మత్ మహిమమున్ = నాప్రభావమును, ప్రకటించి = వెల్లడిచేసి, శుల్కమున్ = విద్యకై యాతఁ డేర్పరించిన యాజాలెలోని ధనమును; హరింపుము = కైకొనుము, వాఁడును =



అపొందెడువు, ఇహముక్ = ఈలోకమున, రోసినాఁడు = ఏవగించినాఁడు, (వానిని), సత్కృతిక్ = నిందుదయచేత, వైష్ణవుగాక్ = విష్ణుభక్తునిగా, ఒనరింపు = చేయుము.

తే. అనిన వడవడవడఁకి సాష్టాంగమెఱఁగి, । సమ్మదాశ్రులు పులకలు ముమ్మరింప
వినయవినమితగాత్రుఁడై విప్రవరుఁడు । వెన్నునకు భక్తి నిట్లని విన్నవించె. 89

అనినక్=స్వామి యిట్లుపలుకఁగా, సాష్టాంగము - (చూ. ౧ ఆ. ౭౭), ఎఱఁగి=నమస్కరించి. ... (తనతో స్వామి భాషించి తనకు బనుపిడినందులకు) - సమ్మద అశ్రులు=ఆనంద బాష్పములు, పులకలు=రోమాంచములు, ముమ్మరింపక్=అగ్గలింపఁగా; - వినయ వినమిత గాత్రుఁడు ఐ = అణఁకువచేత ముందటికి వంపఁబడిన దేహముకలవాఁడై (వినయముతో ముందటికి వంగి), విప్రవరుఁడు = ఆబ్రాహ్మణోత్తముఁడు, వెన్నునకు = ఆవిష్ణు దేవునికి;...

'ముమ్మరింప' - 'ముమ్మరముగ' పూ. ము. పా. - ఇందు 'కక్' అనుదానికి అశ్రులు పులకలునుం గర్తలైన 'కాక్' అని యుండవలయును, 'కక్' అనియే యున్న 'ముమ్మరము' అనునది క్రియావిశేషణ మగును, అపక్షమున సమన్వయము లేదు.

శా. 'స్వామీ, నన్ను, నితఃపురాపఠితశాస్త్రగ్రంథజాత్యంధు, నా
రామక్ష్మాఖననక్రియాఖరఖనిత్రగ్రాహితోద్యత్కిణ
స్తోమాస్నిగ్ధకరు, న్భవద్భవనదాసు, న్వాదిఁ గాఁ బంపుచో
భూమీభృత్సభ నోట మైన నయశంబు ల్మీకుఁ గాకుండునే? 90

స్వామీ=ఓ భగవానుఁడా, ఇతః...ధుక్ - ఇతః = ఇంతకు - పురా = మున్ను - అపఠిత= చదువఁబడని - శాస్త్రగ్రంథ = తర్క వేదాంతాది శాస్త్రసందర్భములందు - జాత్యంధుక్ = పుట్టుగ్రుడ్డిని, ఆ...రుక్ - ఆరామ = (మీపూజకై వలయు పుష్పములకొఱకైన) యుద్యాన వనము యొక్క - క్ష్మా=భూమిలో - ఖనన=త్రవ్వుటయనెడు - క్రియా=పనియందు - ఖర = కఠినస్పర్శ గలదైన ('ఖరో రక్షోఽన్తరే తీక్ష్ణే దుఃస్పర్శే రాసభేఽపిచ' హేమ.) - ఖనిత్ర-గడ్డపాఱను లేక గుద్దలిని - గ్రాహిత = పట్టుకొనువాఁడ నగుటచేత - ఉత్యత్ = పొటమరించుచున్న - కిణ = కాయలయొక్క - స్తోమ = సమూహముచేత - అస్నిగ్ధ = నునుపులేని (గఱుకయిన) - కరుక్ = చేయిగలవానిని, భవత్ భవనదాసుక్ = మీయాలయంపు టూడిగీనిని, నన్నుక్, వాదిఁగాఁ బంపుచోక్ = శాస్త్రవాదములు సేయుటకై పంపుపక్షమున, భూమిభృత్ సభక్ = (ఆ) రేని యాస్థానిలో, ఓటము = అపజయము, ఐనక్ = సంభవించెనేని, అయశంబుల్ = మిక్కుటమైన యపకీర్తి, మీకుక్, కాక ఉండునే = సభవింపక ఉండునా.

స్వామీ నేను ఇంతకు మున్నెన్నఁడును శాస్త్రములు చదివినవాఁడనుగాను. కేవల మజ్ఞుఁడను. మీకొఱకయిన పూదోఁటలో గడ్డపాఱతో పనిచేసి చేత కాయలు కాచినవాఁడను గదా; మీదేవళపు టూడిగపువాఁడను, అట్టి నన్ను రాజసభకు వాదమునకుం బంపిన నాకు ఓటము కలిగిన మీకు మిక్కిలి యపకీర్తి కలుగదా.

ఈచెప్పిన విశేషణములు అసామర్థ్యాభిప్రాయ గర్భంబులుగావున పరికరాలంకారము. 'జాత్యంధుక్' - చదివి మఱచినవాఁడుకాఁడు, చదువనే లేదు అనుట. 'కిణస్తోమ' -

నిరంతరము తరానుకృత్యపరతం దెలుపుచున్నది. 'భూమిభృత్సభఁ' - 'సభా రాజా మనుష్య పూర్వా' అను సూత్రముచే సభాశబ్దము షష్ఠీసమాసమున రాజపర్యాయపూర్వపద మగునప్పుడు నపుంసకలింగ మగును. కావున 'భూమిభృత్సభమునఁ' అని కావలయును:

'శాలార్థాపి సభా రాజా మనుష్యార్థా దరాజకాత్
దాపీసభం నృపసభ రక్షఃసభ మిమా దిశః.' అను.

అట్లుగాక స్త్రీలింగముగానే యుండుట, దశబాణములు శతశరములు ఇత్యాదులయందుంబోలె, ఆంధ్రకవుల సమాసశాస్త్రోల్లంఘనములో చేరుచున్నది. 'భూమిట్సన్నిధి' అని మార్చిన పై యాక్షేపముండదు. 'జాత్యంధు' పా. - 'జాత్యంధు'. 'అయశంబులీను' - 'అయశంబున్నీను' అని పూ. ము. పా. ఇందు సముచ్చయ మప్రయోజకము. 'అయశంబుల్' - బహుత్వము ఉత్కటత్వముం దెలుపును.

మ. గృహసమ్మార్జనమో, జలాహరణమో, శృంగారపల్యంకికా
వహనంబో, వనమాలికాకరణమో, వాల్లభ్యలభ్యధ్వజ
గ్రహణంబో, వ్యజనాతపత్రధృతియో, ద్రాగ్దీపికారోపమో,
నృహరీ వాదము నాకు? లేరె యితరుల్ నీ లీలకుం బాత్రముల్? 91

గృహసమ్మార్జనమో = దేవళముయొక్క యూడ్చుటయో, జల ఆహరణమో = తీర్థముయొక్క తెచ్చుటయో, శృంగారపల్యంకికా వహనంబో = విలాసార్థమయిన (నీ) పల్లకియొక్క మోచుటయో, వ...మో - వనమాలికా = పాదములవఱకు వ్రేలెడి మాలయొక్క రచించుటయో ('ఆపాదపద్మం యామాలా వనమాలేతి సా స్మృతా' ఇతి కళిఙ్గః - రామాశ్రమి.), వా...బో - వాల్లభ్య = అధ్యక్షతచేత (కోవెలలో నొకయధికారి నగుటచేత - 'వల్లభో దయితేఽధ్యక్షే సల్లక్షణ తురఙ్గమే' మేది.) లభ్య = పొందఁదగినదైన - ధ్వజ = (నీ) టెక్కెముయొక్క - గ్రహణంబో = మోచుటయో, వ్యజన ఆతపత్ర ధృతియో = వీవనయొక్కయు గొడుగుయొక్కయు తాల్చుటయో, ('ఛత్త్రం త్వాతపత్రమ్' అను. 'ఆతపాత్ త్రాయత ఇత్యాతపత్రమ్'), ద్రా...మో - ద్రాక్ = వడిగా ('ద్రాఙ్ మఙ్క్షు సపది ద్రుతమ్' అను.) - దీపికా = దీపములయొక్క - ఆరోపమో = పెట్టుటయో, (ఇట్టి పను లయిన నాకుం దగునుగాని), నృహరీ = ఓ నారసింహస్వామీ, వాదము నాకు = వాదమునకుఁ బోవుమని అనకుము, నీ లీలకుఁ = నీ క్రీడకు, పాత్రముల్ = తగినవిద్వాంసులు ('యోగ్యభాజనయోః పాత్రమ్' అమ.), ఇతరుల్ లేరె = వే రెవ్వరును లేరా?

మీ దేవళము నూడ్చుట, మీకు స్నానార్థము తీర్థము దెచ్చుట, విలాసార్థము మీ రెక్కు పల్లకిని మోచుట, మీకై ఆపాదపద్మప్రాలంబి యగుమాలికను రచించుట, కోవెలలో నధ్యక్షుఁడ నైన భాగ్యముచే ధ్వజమును మోచుట, మీవింజామరను మీగొడుగును బూనుట, వడిగా మీకై దివ్వెను వెలిగించియుంచుట, ఇవి మీకోవెల యూడిగీఁడ నయిన నాచేత నగుపనులు. ఇందులో ఏది చెప్పినను చెప్పుము, నేను చేసెదను; కాని వాదమునకుఁ బొమ్మనకుము. నీ విలాసములకు తగినవిద్వాంసుల నెవ్వరి నేని వాదమునకు పంపుము.—'లభ్యలభ్య' ఛేకానుప్రాసము.

'ద్రాక్-' 'ప్రాక్' పూ. ము. పా. మందుగా. 'నాకు' = అనకుము - 'అగున కను కనులకు ముజ్జీతులు పరం బగునప్పుడు కా, ణా, కానలు విభాష నగు' బా. వ్యా. క్రి. 98. - 'వాదము నాకు' - 'వాదము లేల' - పూ. ము. పా.

—* మన్నారు విష్ణుచిత్తు ననుగ్రహించుట *—

తే. అనినఁ దద్భక్తి కెద మెచ్చి యచ్యుతుండు
మొలకనగ వొప్ప శ్రీదేవి మోము సూచి,
'వా దితనిచేనె గెలిపింతు; నాదుమహిమ
మువిద కను' మని ప్రాభవంబొప్పఁ బలికె. 92

అనినన్ = విష్ణుచిత్తుఁ డిట్లు చెప్పఁగా...అచ్యుతుండు = నారాయణుఁడు, మొలకనగవు = అంకురమయిన నగవు = మందహాసము,...ఉవిద = ఓయువతీ, ఇతనిచేన్ ఎ = శాస్త్రము తెలియంగని యీ భక్తునిచేతనే, వాదు = వాదమును, గెలిపింతున్ = జయింపింతును, నాదుమహిమము = నా ప్రభావమును,...ప్రాభవంబు = దొరతనము,...పలికి (ముందఱికన్వయము).

'ఇతనిచేనె' - 'ఇతనిచేత' పూ. ము. పా. 'మహిమ యువిద' పూ. ము. పా. 'పలికె' - 'పలికె' పూ. ము. పా.

క. 'నీయిచ్చయె! మిన్నక పో। వోయి; మునిప్రవర, నిన్ను నొప్పింతును భూ
నాయకుసభ; నిందులకై। యేయడ్డము వలవ, దవల నే నున్నాఁడన్.' 93

మునిప్రవర = తాపసవరేణ్యా, నీయిచ్చయె = నీయిష్టమా, మిన్నక = ఊరక, పోవోయి = వెళ్లవోయి, నిన్నున్, భూనాయకుసభన్ = ఆ తేనియోలగములో, ఒప్పింతున్ = అంగీకరించునట్లు చేసెదను. (నిన్నెయొప్పింతును) ఇందులకై ఏయడ్డమువలవదు = వాదమునకుంబోవు విషయమై ఏమియు అడ్డమాడకుము. అవలన్ = నీ వటకుం బోయిన యనంతరము, ఏను ఉన్నాఁడన్ = నీకు నాతోడుగలదు.

ఓయి మునీంద్రుఁడా, నీకిష్టమయిన పనియే నీకు పెట్టుదుమా ? స్వస్థచిత్తుఁడవై అటకుం బొమ్ము. ఆ తేని సభలో నీమాటనే యతఁ డంగీకరించునట్లు నేను చేసెదను. ఈపనుపునకు అడ్డము చెప్పకు; అట నేను నీకు సకల విద్యలను ఒడఁగూర్చెదను.

'ఒప్పింతును' - 'మెప్పింతును' అను పూ. ము. పాఠమున యతిభంగము. 'నొప్పింతునె' = 'పరాజయము నొందునట్లు చేయుదునా' అని మఱియొక పా. ఇందును నొచ్చుధాతువుగావున యతిభంగమే, 'ఏయడ్డము' - 'నీయత్నము' పూ. ము. పా. 'ఏయడ్డ' మనుపాఠమున ఏను శబ్దములోని యేకారముతో యతి. (భూనాయకుసభ - చూ. టీక. ప్రకీర్ణము.)

ఆ. అనిన, మాఱు వలుక నలికి యయ్యాళువా
రియ్యకొనియెఁ బోవ; నింతలోనఁ
బద్మనయనుఁ డతని పయనంబుఁ దూఁగింపు
మనుచు నంబితోడ నానతిచ్చె. 94

అలికి = వెఱచి,...ఆళువారు = భక్తుఁడు,...ఇయ్యకొనియెన్ = అంగీకరించెను,... పద్మనయనుఁడు = పుండరీకాక్షుఁ డయిన శ్రీహరి,...అతని పయనంబు తూఁగింపుము = అతని

79. 80. 81. 82.

ప్రయాణమునకుఁబలయు సన్నాహము చేయుము,...నంబితోడన్ = (విష్ణు) పూజారితో, అనతి యిచ్చెన్ = ఆజ్ఞాపించెను.

—* విష్ణుచిత్తుఁడు మథుర కేఁగుట *—

క. ఆనతిఁ బడి, శ్రీభండా । రాన స్సంబడముఁ దనదు ప్రాఁతందలమున్
స్థానికుఁ డొసంగి పనుపం । గా, నానతిబడిన నిమితకాంద్రు వహింపన్. 95

అనతిన్ = శ్రీహరి నంబితో చెప్పినయాజ్ఞను, పడి = పొంది, స్థానికుఁడు = పారుపత్తెకాఁడు, శ్రీభండారానన్ = సంపద్యుక్తమయిన (స్వామి) బొక్కసమునుండి, సంబడమున్ = దారిబత్తెమును, తనదు ప్రాఁత అందలమున్ = తనదైన ప్రాఁతపల్లకిని, ఒసంగి = యిచ్చి, పనుపంగాన్ = పంపఁగా, అనతిబడిన్ అ = (స్థానికుని) యాజ్ఞప్రకారమే, నిమితకాంద్రు = బోయలు, వహింపన్ = పల్లకిలోఁ గూర్చుండనిచ్చి మోచుచుండఁగా, (ముందటికన్వయము).

నంబివలన హర్యాజ్ఞనుపొంది పారుపత్తెకాఁడు విష్ణుచిత్తునికి కోవెల బొక్కసమునుండి దారిబత్తెంబిచ్చి తన ప్రాఁతపల్లకియు నిచ్చి తరలింపఁగా ఆపారుపత్తెకాని యాజ్ఞ చేత బోయలు అవిష్ణుచిత్తుని మోచికొనిపోయిరి.

క. లావు గలయద్దిగుఱ్ఱపుఁ । జావడములమీఁద మాత్రసంచులు దూలన్,
గ్రేవల నేకాంగులు రా, । వీవధముల నతిసె లవనివిభునకుఁగొనుచున్. 96

లావుగల = బలముగల - అద్దిగుఱ్ఱపు జావడములమీఁదన్ = బాడిగ గుఱ్ఱపుదట్టలపైని, మాత్రసంచులు = అవిమిసంచులు (చూ. ౭౪. టీక), దూలన్ = ఊఁగుచుండఁగా, క్రేవలన్ = పార్శ్వములయందు, ఏకాంగులు = పుత్త్రమిత్త్ర కళత్త్రాదులం బరిత్యజించి కావివస్త్రములంగట్టి భగవత్కైంకర్యమే చేయుచుండు విరక్తులు, రాన్ = వచ్చుచుండఁగా, అవనివిభునకున్ = రాజుకై, వీవధములన్ = కావళ్లలో ('పర్యాహారశ్చ మార్గశ్చ వివధా వీవధా చ తౌ' అమ.) అతిసెలు = అతిరసము లనెడు భక్ష్యములను, కొనుచున్ = పట్టించుకొని (కర్త విష్ణుచిత్తుఁడు);

అద్దె గుఱ్ఱపుఁ దట్టులమీఁద వలయుసామగ్రి మాత్రసంచులలో వచ్చుచుండఁగాను, ఇరుప్రక్కలయందును కోవెల యధికారులు అయిన యేకాంగులు వచ్చుచుండఁగాను, రాజునకై కావళ్లలో భగవత్ప్రసాదములైన అతిసెలం గానుకగా మోపించుకొని (ఆయాళ్వారేఁగెను.)

'అద్దె' - 'అట్టె', పూ. ము. పా. 'వీవధముల' - 'వివిధముల' పూ. ము. పా.

సీ. భక్తిఁ ద్రోవకు సాధ్వి పరికరంబులు వెట్టి
కట్టిన పొరివిళంగాయ గమియు,
నెసటిఁపోతలు గాఁగ నేర్పరించినచిరం
తనపుశాలిక్షేమతండులములు,
వడిఁబెట్టి లోఁ జెటికడము సాఁబా లూన్పఁ
జెలఁగు సంబారంపుఁ జింతపండు,

శ్రీరస్తు

ఆముక్తమాల్యద

తృతీయాశ్వాసము

క. శ్రీ క్షితి నీళా వర, దను
జోక్షప్రాణహర, దంష్ట్రికోత్కృత్తహిర
ణ్యాక్షక్షపాచర, కృపా
వీక్షాదృతబాహులేయ, వేంకటరాయా. 1

శ్రీ...వర - శ్రీ = లక్ష్మీదేవి - క్షితి = భూదేవి - నీళా = నీలాదేవి - అను వారికి - వర = భర్తవైనవాఁడా, దనుజ ఉక్ష ప్రాణ హర = అసురుఁ డయిన ('అసురా దైత్య దైతేయ దనుజేన్ద్రారి దానవాః' అమ.) ఎద్దుయొక్క ('ఉక్షా భద్రో బలీవర్ద ఋషభో వృషభో వృషః' అమ.) అసువులను హరించినవాఁడా, దం...ర - దంష్ట్రికా = కోఱలచేత - ఉత్కృత్త = ఎగ నఱుకఁ బడిన - హిరణ్యాక్ష = ఆపేరి - క్షపాచర = రాక్షసుఁడు కలవాఁడా ('రాక్షసః కౌణపః క్రవ్యాత్క్రవ్యాదోఽస్రప ఆశరః। రాత్రిఞ్చరో రాత్రిచరః' అమ.), కృ...య - కృపా=దయతోడి - వీక్షా=చూపుచేత - ఆదృత = ఆదరింపఁ బడిన - బాహులేయ = కుమారస్వామికలవాఁడా ('బాహులేయ స్తారకజి ద్విశాఖ శ్శిఖివాహనః' అమ.). వేంకటేశ్వరుఁడా.

'నీళాదేవి కుంభకుఁ డను గొల్ల దొరకూఁతురు; కాలనేమికొడుకు లాఁబోతులై పుట్టి జగమును బాధించుచుండఁగా, వాని నుక్కడంచువానికిఁ దన తనయ నిచ్చెద నని కుంభకుఁడు చాటించెను. పలువురుగొల్లలు పట్టంబోయి భంగపడఁగా, శ్రీకృష్ణుఁడు ఆ యాలఁబోతులం గడపి నీలం బెండ్లియాడెను. - 'దనుజోక్ష' - అరిష్టుఁడను నసురుఁడు వృషభరూపమున మందమీఁదికి రాఁగా శ్రీకృష్ణులవారు వానిని సంహరించిరి. - 'హిరణ్యాక్ష' - సనకాదిమునుల శాపంబున వైకుంఠ ద్వారపాలకు లగు జయ విజయులు దితిగర్భంబున హిరణ్యాక్ష హిరణ్యకశిపులుగా నుద్భవించిరి. అందు హిరణ్యాక్షుఁడు యజ్ఞవరాహమూర్తియైన నారాయణు నెదిరించి యాదేవునిచేత కోఱలతో నిహతుండయ్యె.

'దంష్ట్రికా' - హ్రస్వా దంష్ట్రా - దంష్ట్రాంకురము, - దంష్ట్రాగ్రము దంష్ట్రాలేశముచేతనే అవలీలగా నని భా. - 'క్షపాచర' - దానవులు, అసురులు, దైత్యులు, రాక్షసులును వెవ్వేఱు తెగ లయినను కవులు అభేదముగా వ్యవహరించుటయుం గలదు; క్షపా = రాత్రియందు - చరః= సంచరించువాఁడు. - 'బాహులేయ' - కుమారస్వామి విష్ణుభక్తుఁ డని పురాణములందు ప్రసిద్ధము.- 'బహులానాం కృత్తికానా మపత్యం బాహులేయః'.

వ. అవధరింపు. మ ట్లరిగి యవ్విష్ణుచిత్తుండు. 2

అవధరింపుము = చిత్తగింపుము, అరిగి = పోయి.

—* విష్ణుచిత్తుఁడు రాజసభ కేఁగుట *—

శా. నిత్యంబు న్బ్రతిహారి వాద మగుట న్విజ్ఞప్తి లే కంపఁ, దా
నత్యూర్జస్వలుఁ డౌట భూపతియు సభ్యవ్రాతము న్శంకమైఁ
బ్రత్యుత్థానముఁ జేసి నిల్వఁగ, సభాభాగంబు సొత్తెంచి యౌ
న్నత్యప్రోజ్జ్వల రాజదత్తవరరత్నస్వర్ణ పీఠస్థుఁడై. 3

నిత్యంబున్ = ప్రతిదినమునను, వాదము = తేనియెదుట పండితుల వాదము, అగుటన్ = జరగుచుండుటచేత, ప్రతిహారి=దౌవారికుఁడు ('ద్వారి ద్వాస్థే ప్రతీహారః ప్రతిహార్యప్యన న్తరే' అమ.), విజ్ఞప్తి = 'విష్ణుచిత్తులవారు వచ్చియున్నారు' అని ప్రభువునకు విన్నపము, లేక = చేయకయే, అంపన్ = సభలోనికి పంపఁగా, తాన్=ఆవిష్ణుచిత్తుఁడు, అతి ఊర్జస్వలుఁడు = మిక్కిలి తేజోవంతుఁడు ('ఊర్జస్వల స్స్యా దూర్జస్వీ యఊర్జాతిశయాన్వితః' అమ. బలవంతుఁడు), ఔటన్ = అయినందున, భూపతియున్ = రాజును, సభ్యవ్రాతమున్ = సభాసదుల ('సభాసద స్సభాస్తారాః సభ్యా స్సామాజికాశ్చతే' అమ.) సమూహంబును, శంకమైన్=జంకుచేత, ప్రత్యుత్థానము = ఎదురుకొని లేచుటను, చేసి = కావించి, నిల్వఁగన్ = నిలిచియుండఁగా, సభాభాగంబు = ఆస్థానప్రదేశమును, చొత్తెంచి = ప్రవేశించి, ఔ...డు - ఔన్నత్య = ఎత్తుచేత-ప్ర ఉజ్జ్వల=మిక్కిలి ప్రకాశించుచున్నదైన - రాజ దత్త = రాజుచేత ఈఁబడిన - వర=శ్రేష్ఠమయిన - రత్న = మణులయు - స్వర్ణ = బంగారముయొక్కయు - పీఠ = ఆసనమందు-స్థుఁడు = కూర్చున్నవాఁడు, ఐ (ముందఱి కన్వయము).

ప్రతిదినమును రాజసభలో మోక్షప్రద దేవతానిర్ధారణార్థమై విద్వాంసులకు వాదము జరగుచుండుటచే దౌవారికుఁడు ముందుగా రాజానుమతి నొందకయే లోనికిం బోనీయఁగా, ఆ విష్ణుచిత్తుఁడు ఆస్థానిం దఱియుచుండఁగా, ఆయనయొక్క యాదివ్యతేజముం గాంచి రాజును సభవారును జంకుపొంది ఆయన నెదుర్కొని లేచి నిలుచుండిరి. అంత నాతఁడు సభలోఁ బ్రవేశించి రాజనిర్దిష్ట మయిన సమున్నత జాజ్వల్యమాన రత్నఖచిత హేమపీఠమందు ఆసీనుఁడాయెను.

'ప్రతిహారి' - రూ. ప్రతీహారి - ఈరెండును పురుషుఁ డర్థమేని నకారాంతములు, ఇవే స్త్రీ యర్థమగునేని ఈకారాంతములు. 'నిల్వఁగన్' - పా. 'మ్రొక్కఁగన్'; 'ఔన్నత్య ప్రోజ్జ్వల' - ఉన్నత మయిన దానిప్రకాశము మిక్కిలి బాగుగఁ గాన్పించును.

క. ఆతిథ్యము గొని, హరి తన। చేతోగతి నొలయ, రంతు సేయని విద్వ
ద్వ్రాతంబుఁ జూచి,'లాఁతుల। మా తరవా యుడుగ? మాట లాడుం' డనుచున్.

ఆతిథ్యమున్ = అర్ఘ్యాద్యతిథిసత్కారమును ('క్రమా దాతిథ్యాతిథేయే అతిథ్యర్థేఽత్ర సాధుని' అమ.), కొని = స్వీకరించినవాఁడై, తన (యొక్క), చేతోగతిన్ = చిత్తవృత్తియందు హరి = నారాయణుఁడు, ఒలయన్ = కదియఁగా, రంతు = శబ్దము, సేయని చేయకున్నట్టి (ఊరకున్నట్టి) - విద్వత్ వ్రాతంబున్=విద్వాంసుల సమూహమును, చూచి = విలోకించి, తర వాయి = ఉపక్రమమును (మీరు ఆరంభించినదానిని), ఉడుగన్ = ఇట్లు మానియుండుటకు, లాఁతులమా = మనమేమి ఒకరికొకరము పరాయిలమా (లేక - మేమేమి మీకు అన్యులమా),

మాటలాడుండు = భాషింపఁడు (చేయుచుండిన వాదమును జరుపఁడు), అనుచున్ = అని (ముందటి కన్వయము.),

ఆయనకు అర్ఘ్యపాద్యాద్యాతిథ్యసత్కారములు రాజు కావించెను. అనంతర మాయన శ్రీహరిని స్మరించినవాఁడై తనరాకచే వాదముమాని యూరకయున్న యాపండితులంజూచి 'తరవాయి యేల నిలిపితిరి? నేనేమి మీకు లాఁతివాఁడనా? ఉపక్రమమును కొనసాగింపుఁడు' అని హెచ్చరించెను.

'ఆతిథ్య' = అతిథికొఱకైనది. 'తరవా యుడుగ' - ఇత్వసంధి; 'తరవాయి డిగ' అని పఠించిన నిర్బాధము. చతుర్థపాదమున ప్లుతయతి.

తే. కతిపయోక్తులలోనె తత్ప్రతిభఁ దెలిసి,
నగవు దళుకొత్త రాజు నెమ్మొగముఁ జూచి,
'యీవు మాధ్యస్థ్యమున నున్న నేము గొన్ని
నొడివెదము మాట' లని తదనుజ్ఞ వడసి

కతిపయ ఉక్తులలోనె = ఒక కొన్నిమాటలలోనే ('వ్యాహార ఉక్తి ర్లపితం భాషితం వచనం వచః' అమ.), తత్ ప్రతిభన్ = వారి ప్రజ్ఞావిశేషమును, తెలిసి = గ్రహించినవాఁడై, నగవు = నవ్వు - తళుకు ఒత్తన్ = అంకురించుచుండఁగాఁ చిఱునవ్వు నవ్వుచు ననుట), రాజు నెమ్మొగము = ఱేనియొక్క మనోజ్ఞవదనమును, చూచి, ఈవు = నీవు, మాధ్యస్థ్యమునన్ = మధ్యస్థభావమునందు - ఉన్నన్ (నీవు మధ్యవర్తివిగా నున్నయెడల), ఏము కొన్నిమాటలు, నొడివెదము = చెప్పెదము, అని = అనివచించి, తత్ అనుజ్ఞ = ఱేని యంగీకారమును, వడసి = పొంది, (ముందటికన్వయము.)

అంత నాయాళ్వారు నాలుగైదు వాక్యములు వారినోట రాఁగానే వారితెలివి యింతియ గదాయని గ్రహించినవాఁడై, లేఁతనవ్వు నవ్వుచు రాజుతో 'నీవు మధ్యవర్తివిగా నుందువేని కొన్ని మాటలు చెప్పెదము' అని చెప్పెను. రాజు అందుల కంగీకరించెను.

'ప్రతిభ' - వాదమందు అవశ్యము వలయును,—చూ. పుట 27 'స్మృతి...ప్రతిభాం విదుః'. 'నెమ్మొగము' = నెఱి + మొగము. 'మాధ్యస్థ్యము' = మధ్యస్థునిభావము - 'మధ్యస్థుఁడు' = నడుమనుండువాఁడు - వాదప్రతివాదముల సారాసారముల నిర్ణయించువాఁడు. 'తళుకొత్తు' = తళుక్కు మనుట - ఇంచుక యంకురించుట - ఎక్కువ నవ్వుట అధమలక్షణము, ఆయన మహాపురుషుఁడుగాన ఆయనకు ఉండదు.

—* విష్ణుచిత్తుల వాదము *—

సీ. అందులో నొకమేటి కభిముఖుం డై యాతఁ
డనిన వన్నియును ము న్ననువదించి;
తొడఁగి యన్నిటి కన్ని దూషణంబులు వేగ
పడక తత్సభ యొడఁబడఁగఁ బల్కి;

ప్రక్కమాటల నెన్న కొక్కొకమాటనె
నిగ్రహస్థాన మనుగ్రహించి;
క్రందుగా రేఁగినం గలఁగ కందఱఁ దీర్చి
నిలిపి; యమ్మొదలి వానికినె మగిడి;
తే. మఱి శ్రుతి స్మృతి సూత్ర సమాజమునకు
నైకకంఠ్యంబు గల్పించి, యాత్మమతము
జగ మెఱుంగఁగ రాద్ధాంతముగ నొనర్చి;
విజితుఁ గావించి దయ వాని విడిచి పెట్టి. 6

1. అందులోన్ = ఆవాదులలో, ఒకమేటికిన్ = గొప్పవాని కొకనికి, అభిముఖుండు = ఎదురుమోముగా నున్నవాఁడు, ఐ,...అనువదించి = తాను మరలవచించి, (అట్లు వచించుట ఆమేటి వచించినది ఇదియే అని నిశ్చయము చేసికొనుటకు);

2. తొడఁగి = (ఖండనసేయుటకు) ఆరంభించి, అన్నిటికిన్ = అతఁడుచెప్పిన సకల విషయములకును, అన్నిదూషణంబులు = ప్రతివిషయమునకును ఒక్కొక్క దోషోద్ఘాటనమును, వేగపడక = తొందరపడక, (తొందరపడుటచే మతి తప్పి తనవాదమే చెడును, అన్యులకును తనయందు గుఱితప్పును, మచ్చరమెచ్చును.), తత్సభ = ఆసభ (లోనివారు), ఒడఁబడఁగన్ = ఈయనమాట సాధువని అంగీకరించునట్లుగా, పలికి;

3. ప్రక్కమాటలన్ = ఇతరులు నడుమనడుమ వచించు వాదాంశములను, ఎన్నక = సరకుగొనక, ఒక్కొకమాటనె = ఒక్కని మాటకు ఒక్క బదులుమాటచేతనే, నిగ్రహస్థానము = పరాజయ హేతువును, అనుగ్రహించి = అనుగ్రహపూర్వకముగా ఉద్ఘాటించి;

4. క్రందుగాన్ = (పలువురు ఒక్క మొగిని) దొమ్మిగా, రేఁగినన్ = వాదింపం జొరఁగా, కలఁగక = కలఁతపడక, అందఱన్, తేర్చి = సమాధానపఱిచి, నిలిపి = ఊరకుండునట్లుచేసి, ఆమొదలివానికిన్, మగిడి = మరలి;

మఱి = విశేషించి, శ్రుతి స్మృతి సూత్రసమాజమునకున్ - శ్రుతి = వేదములయు ('శ్రుతిః స్త్రీ వేద ఆమ్నాయః' అమ.)-స్మృతి = ధర్మశాస్త్రములయు ('స్మృతిస్తు ధర్మసంహితా' అమ.) - సూత్ర = బ్రహ్మసూత్రములయు - సమాజమునకున్ = సమూహమునకు, ఐక కంఠ్యంబు = ఏక కంఠత్వము = ఏకవాక్యత్వము = ఏకాభిప్రాయత్వమును, కల్పించి = వివరించి, ఆత్మమతమున్ = తనమతమును, జగము ఎఱుఁగంగన్ = లోకమెల్ల నెఱుంగునట్లు, రాద్ధాంతముగన్ = సిద్ధాంతముగా, ఒనర్చి = చేసి, వానిన్ = ఆవాదిని, విజితున్ = ఓడినవానింగా, కావించి, దయన్ = కరుణచేత, విడిచిపెట్టి.

ఇందు క్రమముగా పూర్వపక్షోపన్యాస తదనువాద తద్దూషణ స్వమతస్థాపనములు చెప్పఁబడినవి. 'అనుగ్రహించి' - ప్రక్కమాటలకు ఉత్తరము చెప్పవలసినన్యాయము లేకున్నను చెప్పుట యనుగ్రహముచేత. 'నిగ్రహస్థానము' - పరాజయహేతువు, ఎట్టిదోషమున్నం బరాజయము కలుగునో అట్టిదోషము:—

'అఖణ్డితాహంకృతినా పరాహంకార ఖణ్డనమ్
నిగ్రహ స్తన్నిమిత్తస్య నిగ్రహస్థాన ముచ్యతే.'   తా. ర.

'విశకంఠ్యము'-శ్రుతి స్మృతి సూత్రములకు విరోధములు అజ్ఞులకుం గాన్పించుచుండును; ప్రాజ్ఞులకు వానివాని వాస్తవాభిప్రాయము తెలియుటవలన వికమత్యమే గాన్పించును.

'బల్కు'-పా. 'జెప్పి.' 'ప్రశ్న' - పా. 'పెక్కు.' 'దేర్చి.' - పా. 'దీర్చి.'

క. 'నీ వే మంటివి ర'మ్మం। చావలివానికిని మగిడి యట్లనె వానిం
గావించి; యొకఁ డొకఁడు రా। నా విప్రుఁడు వాదసరణి నందఱ గెలిచెన్. 7

కావించి = (విజితుం) గావించి,...వాదసరణిన్ = వాదక్రమమున.

—* అన్యమత నిరసనము *—

సీ. 'జగదుద్గతికిని బీజము ప్రధాన' మన నీ
క్షత్యాది వీకు నశబ్దవాదిఁ,
బోరి 'నీశుఁ డేన నా భోగమాత్రే త్యాద్య
దాహృతిస్ఫూర్తి మాయావివాది,
'ఫలియించుఁ గ్రియయ' నా ఫలమత యిత్యాది
సర్వేశుఁ గొనని యపూర్వవాది,
'శాస్త్రయోనిత్వా'ది సరణి 'నీశ్వరునిఁ దె
ల్పెడు ననుమాన' మన్పీలువాది,
తే. 'నిత్యులం దెల్ల నిత్యుఁ' డన్న శ్రుత్యురూక్తి
క్షణికసర్వజ్ఞ తేమి సౌగత వివాది,
'ననుపపత్తేర్న' యనుసూత్ర మాది యైన
వాణి నృపతీశుఁ బ్రత్యక్ష వాది, గెలిచె. 8

1. జ...కిన్ - జగత్=లోకముయొక్క ('అథో జగతీ లోకో విష్టపం భువనం జగత్' అమ.) - ఉద్గతికిన్=పుట్టుకకు, ప్రధానము=ప్రకృతి ('ప్రధానం ప్రకృతిః స్త్రియామ్' అమ.), బీజము = కారణము ('హేతు ర్నా కారణం బీజమ్' అమ.), అనన్ = అని సాంఖ్యుఁడు వాదింపఁగా, వీకున్ = విగతేశుని - అనఁగా ఈశ్వరుఁడు జగత్కారణము కాఁడనువాఁడును, అశబ్దవాదిన్ - అశబ్ద = (దేనికి వేదశబ్దమే ప్రమాణము కాదో అది) ప్రధానము - వాదిన్ = జగత్కారణ మని వాదించువాఁడును అగు నాసాంఖ్యుని, ఈక్షత్యాదిన్ = 'ఈక్షతేర్నాశబ్దమ్' లోనగు సూత్రములచేతను, గెలిచెన్; సాంఖ్యమతము సంక్షేపముగా నిట్లు:—

'సంఖ్యాం ప్రకుర్వతే చైవ ప్రకృతిం చ ప్రచక్షతే
తత్త్వాని చ చతుర్వింశత్ తేన సాంఖ్యాః ప్రకీర్తితాః.'   భార.
'సంఖ్యా సమ్యగ్వివేకే నాత్మకథనమ్.'   విజ్ఞానభిక్షువు.

'మూలప్రకృతి రవికృతి ర్మహదాద్యాః ప్రకృతివికృతయః సప్త ।
షోడశకస్తు వికారో న ప్రకృతి ర్న వికృతిః పురుషః.' ఈశ్వరకృష్ణుఁడు.

అర్థములు నాల్గుతెఱఁగులు; ఒకటి కేవలప్రకృతి - అదియె ప్రధానాపరనామకము. ఏడుప్రకృతివికృతులు (=తదుభయములు) - అవి మహత్తు అహంకారము పంచతన్మాత్రలును. పదునాఱు కేవలవికృతులు - పంచమహాభూతములు (=పృథివ్యప్తేజోవాయ్వాకాశములు), పంచజ్ఞానేంద్రియములు (= త్వక్చక్షుఃశ్రోత్రజిహ్వాఘ్రాణములు), పంచకర్మేంద్రియములు (= వాక్పాణిపాదపాయూపస్థములు), అంతఃకరణము, అనునవి. - ఈయిరువదినాల్గును చతుర్వింశతి తత్త్వము లనఁబడును. ప్రకృతియు వికృతియుఁ గానిది (= అనుభయము) పురుషుఁడు. పురుషులు పెక్కండ్రు. ఈశ్వరుఁడు లేఁడు; ప్రకృతి సృష్టికర్త్రి. దుఃఖత్రయాత్యంతికనాశము ముక్తి.

'అజా మేకాం లోహితశుక్లకృష్ణాం । బహ్వీః ప్రజాః జనయన్తీం సరూపాః
అజో నిత్యో జుషమాణోఽనుశేతే । జహాత్యేనాం భుక్తభోగా మజోఽన్యః.' శ్వేతా.

'రఙ్గస్య దర్శయిత్వా నివర్తతే నర్తకీ యథా నృత్యాత్
పురుషస్య తథాత్మానం ప్రకాశ్య వినివర్తతే ప్రకృతిః.' ఈశ్వరకృ.

ఈమతమును నిరసించిన ప్రకారము:—

బ్రహ్మసూత్రము:-"ఈక్షతే ర్నాశబ్దమ్.' 1; 1, 5 - యస్మిన్ శబ్ద ఏవ ప్రమాణం న భవతి తదశబ్దమ్ ఆనుమానికం ప్రధాన మిత్యర్థః - నతజ్జగత్కారణ వాదివాక్యప్రతిపాద్యమ్ - కుతః - ఈక్షతేః - సచ్ఛబ్దవాచ్యసమ్బన్ధి వ్యాపారవిశేషాభిధాయిన ఈక్షతేర్ధాతోః శ్రవణాత్ - శ్రు. 'త దైక్షత బహుస్యాం ప్రజాయే యేతి.' ఈక్షణక్రియాయోగ శ్చాచేతనే ప్రధానే న సంభవతి - అతః ఈదృశేక్షణక్షమ శ్చేతనవిశేష స్సర్వజ్ఞ స్సర్వశక్తిః పురుషోత్తమ స్సచ్ఛబ్దాభిధేయః - తథా చ సర్వే ష్వేవ సృష్టిప్రకరణే ష్వీక్షాపూర్వి కైవ సృష్టిః ప్రతీయతే - శ్రు. 'స ఈక్షత లోకా న్నుసృజా ఇతి స ఇమా ల్లోకా నసృజత'. - శ్రు. 'స ఈక్షాం చక్రే' స ప్రాణ మసృజ తే' త్యాదిషు." శ్రీభాష్యము.

సృష్టిప్రకరణములందెల్ల జగత్కారణమునకు ఈక్షణక్రియాయోగము చెప్పఁబడి యున్నది. ఈక్షణము అచేతన మయిన ప్రధానమునకు సంభవింపదు, కావున అది జగత్కారణముగాదు; మఱి తాదృశేక్షణక్షముఁడు చేతనవిశేషము, సర్వజ్ఞుఁడు సర్వశక్తి పురుషోత్తముఁడు, 'శ్రు. సదేవ సోమ్యేద మగ్ర ఆసీ దేక మే వాద్వితీయమ్...త దైక్షత బహుస్యాం ప్రజాయే యేతి' ఇత్యాదులగు శ్రుతులయందలి సచ్ఛబ్దమునకు వాచ్యుఁడు జగత్కారణము.

2. పొరిన్=దృఢముగా, ఈశుఁడు=ఈశ్వరుఁడు, ఏన=నేనే (జీవాత్మ పరమాత్మలకు అభేదము), నాన్ = అని (యద్వైతి) వాదింపఁగా, మాయావివాదిన్ = మాయయే అనఁగా భ్రమయే జగత్కారణ మని వాదించు నాయద్వైతిని, భో...త్రిన్ = 'భోగమాత్ర సామ్యలిఙ్గాచ్చ' (ముక్తాత్మలకు జగత్సృష్ట్యాది వ్యాపారములేదు, భోగమాత్రమందే ఈశ్వర సామ్యము) అను సూత్రమును ఉదాహరించెడు స్ఫురణచేత, గెలిచెన్; అద్వైత మతసంక్షేప మెట్లన:—

మాయ జగత్కారణము, ఆత్మ కాఁడు. పరమాత్మ యొక్కఁడే కలఁడు, ఇతర మేమియు లేదు. జీవాత్మ పరమాత్మలకు భేదము లేదు. దృశ్యమెల్లను (నానాత్వమును భేదబుద్ధియు) ఎండమావులవలె అసత్తు. సత్తనబోధ భ్రమచేత; ఆభ్రమయొక్క అత్యంతిక నివృత్తియె మోక్షము:

'స్వప్నమాయే యథా దృష్టే గన్ధర్వనగరం యథా
తథా విశ్వ మిదం దృష్టం వేదాన్తేషు విచక్షణైః.'
'జీవాత్మనో రనన్యత్వ మభేదేన ప్రశస్యతే
నానాత్వం నిన్ద్యతే యచ్చ తదేవం హి సమఞ్జసమ్.'
'నేహ నానేతి చామ్నాయా దిన్ద్రో మాయాభి రిత్యపి
అజాయమానో బహుధా మాయయా జాయతే తు సః.'
'సతో హి మాయయా జన్మ యుజ్యతే న తు తత్త్వతః
తత్త్వతో జాయతే యస్య జాతం తస్య హి జాయతే.'
'అసతో మాయయా జన్మ తత్త్వతో నైవ యుజ్యతే
వన్ధ్యాపుత్రో న తత్త్వేన మాయయా వాపి జాయతే.'
'స్వప్నదృక్ప్రచరన్ స్వప్నే దిక్షు వై దశసు స్థితాన్
అణ్డజాన్ స్వేదజాన్ వాపి జీవాన్ పశ్యతి యాన్ సదా.
స్వప్నదృక్చిత్తదృశ్యా స్తే న విద్యన్తే తతః పృథక్;
తథా తద్దృశ్య మే వేదం స్వప్నదృక్చిత్త మిష్యతే;
చరన్ జాగరితే జాగ్ర ద్దిక్షు వై దశసు స్థితాన్
అణ్డజాన్ స్వేదజాన్ వాపి జీవాన్ పశ్యతి యాన్ సదా,
జాగ్రచ్చిత్తే క్షణీయా స్తే న విద్యన్తే తతః పృథక్;
తథా త ద్దృశ్య మే వేదం జాగ్రత శ్చిత్త మిష్యతే.' గౌడ. కారి.

'తత్త్వమసి' 'అహం బ్రహ్మాస్మి' ఇత్యాది మహావాక్యములుం గలవు.

పద్మపురాణమందు శివుఁడు పార్వతికి శైవాదిశాస్త్రముల యసత్త్వము నిట్లుబోధించినాఁడు:-

'శృణు దేవి ప్రవక్ష్యామి తామసాని యథాక్రమమ్,
యేషాం శ్రవణమాత్రేణ పాతిత్యం జ్ఞానినా మపి.
ప్రథమం హి మయైవోక్తం శైవం పాశుపతాదికమ్
మచ్ఛక్త్యావేశితై ర్విప్రైః సంప్రోక్తాని తతః పరమ్.
కణాదేన తు సంప్రోక్తం శాస్త్రం వైశేషికం మహత్,
గౌతమేన తథా న్యాయం, సాంఖ్యం తు కపిలేన వై.
ద్విజన్మనా జైమినినా పూర్వం వేదమయార్థతః
నిరీశ్వరేణ వాదేన కృతం శాస్త్రం మహత్తరమ్.
ధిషణేన తథా ప్రోక్తం చార్వాక మతిగర్హితమ్.
దైత్యానాం నాశనార్థాయ విష్ణునా బుద్ధరూపిణా
బౌద్ధశాస్త్ర మసత్ప్రోక్తం నగ్ననీలపటాదికమ్,
మాయావాద మసచ్ఛాస్త్రం ప్రచ్ఛన్నం బౌద్ధ మేవ చ
మయైవ కథితం దేవి కలౌ బ్రాహ్మణరూపిణా.
అపార్థం శ్రుతివాక్యానాం దర్శయన్ లోకగర్హితమ్.
కర్మస్వరూపత్యాజ్యత్వ మత్ర చ ప్రతిపాద్యతే.

సర్వకర్మపరిభ్రంశా న్నైష్కర్మ్యం తత్ర చోచ్యతే;
పరాత్మ జీవయో రైక్యం మ యాత్ర ప్రతిపాద్యతే.
బ్రహ్మణోఽస్య పరం రూపం నిర్గుణం దర్శితం మయా;
సర్వస్య జగతోఽప్యస్య నాశనార్థం కలౌ యుగే,
వేదార్థవ న్మహాశాస్త్రం మాయావాద మవైదికమ్
మ యైవ కథితం దేవి జగతాం నాశకారణాత్.'

దీనిని నిరసించినప్రకారము:—

బ్ర.సూ.—"భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ." 4.4.21. 'బ్రహ్మయాథాత్మ్యానుభవరూపభోగమాత్రే ముక్తస్య బ్రహ్మసామ్య ప్రతిపాదనా చ్చ లిఙ్గా జ్జగద్వ్యాపారవర్జమి త్యవగమ్యతే.- శ్రు. 'సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితే' తి. అతో ముక్తస్య పరమపురుషసామ్యం సత్యసంకల్పత్వం చ పరమపురుషాసాధారణనిఖిలజగన్నియమనశ్రుత్యానుగుణ్యేనవర్ణనీయ మితి జగద్వ్యాపారవర్జ మేవ ముక్తైశ్వర్యమ్." శ్రీభాష్యము.

3. క్రియయ = జ్యోతిష్టోమాదికర్మయే (ఈశ్వరుఁడు కాఁ డనుట), ఫలియించున్ = (ఆకర్మవలన నిష్పన్నమగునట్టి అపూర్వమనునది ద్వారముగా) ధనమొసంగును, నాన్ = అని మీమాంసకుఁడు వాదింపఁగా, సర్వేశున్ = ఈశ్వరుని - కొనని = అంగీకరింపనట్టి - అపూర్వవాదిన్ = అపూర్వమును వాదించెడు మీమాంసకుని, ఫలమత ఇత్యాదిన్ = (ఫలమ్=కర్మఫలము, అతః = పురుషోత్తమునివలన కలుగును, ఏలన, ఉపపత్తేః = అతఁడిచ్చు ననుటయే యుక్తియుక్తముగా నున్నందున - అను నర్థముగల) 'ఫలమత ఉపపత్తేః' అను సూత్రముచేత గెలిచెను.

సంక్షిప్తముగా మీమాంసక మతస్వరూపము:—

లోకమునకు కర్తయు భర్తయు హర్తయు నగుదేవుఁ డెవఁడును లేఁడు; సకలజనులును నిజకర్మానురూప మయినశుభాశుభఫలములను పొందుదురు. వేదమునకు కర్త లేఁడు, ఏల యన, శబ్దములు నిత్యములు దానికూర్పును నిత్యమే; దాని ప్రామాణ్యము దానివలననే సిద్ధము; అనాదిసిద్ధ మగుదానికి ఇతరమునుండి ప్రామాణ్య మెట్లు కలుగును ? ఆద్యంతశూన్య మయిన యీలోకప్రవాహమునందు జనులకు బీజాంకురన్యాయముచేత కర్మవలననే క్రియయెల్లఁ గలుగును,కర్మయు క్రియవలనఁ గలుగును, కావున ఆక్షేపము లేదు.

యజమానుం డొసఁగు నాహుతిని గ్రహించు బ్రహ్మాదిదేవతలు ఆయామంత్రములే యనియు, అవియే అన్నియు చరాచరమునకు కార్యవశమున భోగముం గలిగింతురనియు తెలివిడి.

'దేవో న కశ్చి ద్భువనస్య కర్తా। భర్తా న హర్తాపి చ కశ్చి దాస్తే;
కర్మానురూపాణి శుభాశుభాని। ప్రాప్నోతి సర్వోఽపి జనః ఫలాని.
వేదస్య కర్తా న చ కశ్చిదాస్తే,। నిత్యా హి శబ్దా, రచనాస్య నిత్యా
ప్రామాణ్య మస్మిన్ స్వత ఏవ సిద్ధమ్,! అనాదిసిద్ధేః పరతః కథం తత్.
ఆద్యన్తశూన్యేఽత్ర జగత్ప్రవాహే। క్రియాభవే త్కర్మత ఏవ సర్వా;
కర్మాపి పుంసాం భవతి క్రియాతో। బీజాఙ్కురన్యాయతయా న దోషః.
యాగాదికార్యాహుతిభాగభాజో। మన్త్రాత్మకా దేవగణా నిరుక్తాః
బ్రహ్మాదయః కార్యవశేన భోగం। కుర్వన్తి సర్వేఽపి చరాచరస్య.' విద్వన్మోద.

మీమాంస ఈశ్వరునొల్ల దనుట నైషధములో ఉపమలో నిట్లు చమత్కారముగా చెప్పఁబడినది,-

'వేదై ర్వచోభి రఖిలైః కృతకీర్తిరత్నే । హేతుం వి నైవ ధృతనిత్యపరార్థయత్నే
మీమాంస యేవ భగవ త్యమృతాంశుమౌళౌ । తస్మి న్మహీభుజి తయానుమతి ర్న భేజే.'
11 స. 64.

ఈమతమును నిరసించిన ప్రకారము.—

బ్ర. సూ. - "ఫల మత ఉపపత్తేః' - '...తుల్యన్యాయతయా శాస్త్రీయ మైహికాముష్మిక మపి ఫలమ్ అత ఏవ. పరస్మాత్ పురుషాద్భవ తీతి సామాన్యేన. - శ్రు. 'ఫలమత ఇత్యుచ్యతే శతఏతత్ - (ఉపపత్తేః) స ఏవ హి సర్వజ్ఞః సర్వశక్తి ర్మహోదారో యాగదానహోమాదిభి రుపాసనేన చారాధిత ఐహికాముష్మిక భోగజాతం స్వస్వరూపావాప్తిరూప మపవర్గం చ దాతు మీష్టే - న హ్యచేతనం కర్మ క్షణధ్వంసి కాలాన్తరభావిఫలసాధకం భవితు మర్హతి."

4. ఈశ్వరునిన్, అనుమానమే = 'క్షిత్యఙ్కురాదికం సకర్తృకం కార్యత్వాత్ ఘటవత్' అనునట్టి యనుమితి కరణమే (శబ్దప్రమాణము కాదనుట), తెల్పెడుఁన్, అన్ = అను = అని వాదించునట్టి - పీలువాదిన్ = పరమాణు సంయోగక్రమమున జగత్తు ఏర్పడును అని వాదించు వైశేషికుని ('పీలుః ప్రసూనకాణ్డేభద్రుభేద పరమాణుషు' నానా.), శాస్త్రయోనిత్వ అది సరణిన్ = 'శాస్త్రయోనిత్వాత్' ఇత్యాది సూత్రముల మార్గములచేత, గెలిచెను.
అనుమానమే ఈశ్వర సద్భావమునకు ప్రమాణ మనుటకు తర్కదీపికయందు ఇట్లు విస్తరము :—

"న నీశ్వరస్య సద్భావే కిం ప్రమాణమ్? న తావత్ప్రత్యక్షమ్; తద్ధి బాహ్య మాభ్యంతరం వా? నాద్య మరూపిద్రవ్యత్వాత్; నాన్త్య మాత్మసుఖాది వ్యతిరిక్తత్వాత్. నా ప్యనుమానమ్; లిఙ్గాభావాత్. నాపి శబ్దః, శబ్దస్య వేదాత్మక స్యేశ్వరోక్తత్వేన ప్రామాణ్యా దీశ్వరాసిద్ధౌ తత్ప్రామాణ్యాసిద్ధే రితి చే న్న; క్షిత్యఙ్కురాదికం కర్తృజన్యం కార్యత్వా ద్ఘటవ దిత్యనుమానస్య ప్రమాణత్వాత్, ఉపాదానగోచ రాపరోక్షజ్ఞాన చికీర్షాకృతిమత్త్వం కర్తృత్వమ్, ఉపాదానం సమవాయికారణమ్; సకలపరమాణ్వాది సూక్ష్మదర్శిత్వా త్సర్వజ్ఞత్వమ్."

పీలువాదము:—

వైశేషికమతము - పరమాణువులు నిత్యములు, వానిసంయోగమువలన పృథివ్యాదిమహాభూతములు జనించును, తద్విభాగమువలన నశించును; తత్క్రమముం జెప్పుచున్నాఁడు.

'నభస్వదన్తాః పరమాణురూపా । నిత్యా, అనిత్యా ద్వ్యణుకాదిరూపాః,
పఞ్చాపి నిత్యా గగనాదయోఽమీ । మనోఽణు రేషాం విభవః పరే తు.' వి. మో. త.

"ఇదానీం కార్యరూప పృథివ్యాది చతుష్టయ స్యోత్పత్తివినాశక్రమః కథ్యతే. ఈశ్వరస్య చికీర్షావశా త్పరమాణుషు క్రియా జాయతే। తతః పరమాణుద్వయసంయోగే సతి ద్వ్యణుక ముత్పద్యతే । త్రిభి ర్ద్వ్యణుకై స్త్ర్యణుకమ్ । ఏవం చతురణుకాదిక్రమేణ మహతీ పృథివీ మహత్య ఆపో మహ త్తేజో మహాన్ వాయు రుత్పద్యతే। ఏవ ముత్పన్నస్య కార్యద్రవ్యస్య సంజిహీర్షావశా త్పరమాణుషు క్రియా । క్రియయా పరమాణుద్వయవిభాగే సతి ద్వ్యణుకనాశః। తత స్త్ర్యణుకనాశః । తత శ్చతురణుక స్యే త్యేవం మహాపృథివ్యాదినాశః । అసమవాయికారణనాశా ద్ద్వ్యణుకనాశః। సమవాయి కారణనాశా త్త్ర్యణుకనాశ ఇతి సంప్రదాయః."తర్కదీపిక.

నాశక్రమము శారీరకభాష్యమున నిట్లు చెప్పఁబడియున్నది:-"విపర్యయేణ తు క్రమోఽత ఉపపద్యతేచ. 2. 3. 14. ...విపర్యయేణ తు ప్రళయక్రమోఽత ఉత్పత్తిక్రమాద్భవితు

పర్యాప్తి; తథాహి - లోకే దృశ్యతే యేన క్రమేణ సోపానమారూఢ స్తతో విపరీతక్రమే ణావ రోహ తీతి; అపిచ దృశ్యతే మృదో జాతం ఘటకరకా ద్యప్యయకాలే మృద్భావమప్యేతి, అద్భ్యశ్చ జాతం హిమకరకా ద్యబ్భావ మప్యేతీతి। అత శ్చోపపద్యత ఏతద్యత్పృథివ్యద్భ్యో జాతా సతీ స్థితికాల వ్యతిక్రాన్తౌ వపోఽపీయాత్, అప శ్చ తేజసోఽజాతాః సత్యస్తేజ అపీయుః, ఏవం క్రమేణ సూక్ష్మం సూక్ష్మతరం చానన్తర మనన్తరతరం కారణమపీత్య సర్వం కార్యజాతం పరమకారణం పరమసూక్ష్మంచ బ్రహ్మాప్యేతీతి వేదితవ్యమ్ ।''

పీలువాదిమతము శ్రీభాష్యమున నిట్లు నిరస్తమైనది:—

''శాస్త్రయోనిత్వాత్. 1.1.3. శాస్త్రం యస్య యోనిః కారణం ప్రమాణం తచ్ఛాస్త్ర యోని - తస్యభావః శాస్త్రయోనిత్వమ్ - తస్మాత్ బ్రహ్మజ్ఞానకారణత్వాత్ శాస్త్రస్య - తద్యోనిత్వం బ్రహ్మణః. అత్యన్తాతీన్ద్రియత్వేన ప్రత్యక్షాది ప్రమాణా విషయతయా బ్రహ్మణ శ్శాస్త్రైక ప్రమాణకత్వాత్ ఉక్తస్వరూపం బ్రహ్మణః - శ్రు. 'యతో వా ఇమాని భూతానీత్యాదివాక్యం బోధయత్యేవే త్యర్థః''-'ప్రత్యక్షాది' అన్నచో ఆదిశబ్దముచేత ననుమానము గ్రాహ్యము.

క్షణిక సర్వార్థతా ఈషిణ్-క్షణిక=క్షణమాత్రము ఉండునవైన - సర్వ = సకలమైన - అర్థతా = పదార్థముల భావమును, ఈషిణ్ = చూచువాఁడైన (సకలవస్తువులును క్షణికము లని తలంచునట్టి- ఈషగతి హింసా దర్శనేషు, ధా. పా.), సౌగతవివాదిన్ =బౌద్ధమతమునువాదించువానిని - బౌద్ధుని ('సర్వజ్ఞ స్సుగతో బుద్ధః' అమ.), నిత్యులం దెల్ల నిత్యుఁడు అన్ = 'నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానామ్' అనెడి-శ్రుతి ఉరు ఉక్తిన్ = వేదముయొక్క మహావాక్యము చేతను, గెలిచెన్. - 'సర్వార్థతేషిన్' - పా. 'సర్వజ్ఞతేశ'.

సంక్షేపముగా బౌద్ధమతస్వరూపము:—

''తేచ బౌద్ధా శ్చతుర్విధయా భావనయా పరమపురుషార్థం కథయన్తి। తేచ మాధ్యమిక యోగాచార సౌత్రాన్తిక వైభాషిక సంజ్ఞాభిః ప్రసిద్ధా బౌద్ధా-యథాక్రమం సర్వశూన్యత్వ, బాహ్యశూన్యత్వ, బాహ్యార్థానుమేయత్వ, బాహ్యార్థప్రత్యక్షత్వ-వాదా నాతిష్ఠన్తే।సర్వం క్షణికం క్షణికం, దుఃఖం దుఃఖం, స్వలక్షణం స్వలక్షణం, శూన్యం శూన్యమితి భావనా చతుష్టయ ముపదిష్టం ద్రష్టవ్యమ్ ।'' ఇందులకు కారికలు:—

''బౌద్ధానాం సుగతో దేవో విశ్వం చ క్షణభఙ్గురమ్;
ఆర్యతత్త్వాఖ్యయా తత్త్వ చతుష్టయ మిదం క్రమాత్;
దుఃఖమాయతనం చైవ తతః సముదయో మతః
మార్గ శ్చేత్యస్య చ వ్యాఖ్యా క్రమేణ శ్రూయతా మతః.
దుఃఖం సంసారిణః స్కన్ధా స్తేచ పఞ్చ ప్రకీర్తితాః;
విజ్ఞానం వేదనా సంజ్ఞా సంస్కారో రూప మేవచ;
పఞ్చేన్ద్రియాణి శబ్దాద్యా విషయాః పఞ్చమానసమ్.
ధర్మాయతన మేతాని ద్వాదశాయతనానితు;
రాగాదీనాం గణోఽయః స్యాత్ సముదేతి నృణాం హృది
ఆత్మా[illegible]స్వభావాఖ్యః స స్యాత్ సముదయః పునః.
క్షణి[illegible]ర్వసంస్కారా ఇతి యా వాసనా స్థిరా
స మార్గ ఇతి విజ్ఞేయః స చ మోక్షోఽభిధీయతే.

ప్రత్యక్షమనుమానంచ ప్రమాణద్వితయం తథా.
చతుః ప్రస్థానికా బౌద్ధాః ఖ్యాతా వైభాషికాదయః.
అర్థో జ్ఞానాన్వితో వైభాషికేణ బహు మన్యతే;
సౌత్రాన్తికేన ప్రత్యక్షగ్రాహ్యోఽర్థో న బహిర్మతః;
ఆకారసహితా బుద్ధిర్యోగాచారస్య సమ్మతా;
కేవలాం సంవిదం స్వస్థాం మన్యన్తే మధ్యమాః పునః;
రాగాది జ్ఞానసంతాన వాసనా చ్ఛేద సంభవా;
చతుర్ణామపి బౌద్ధానాం ముక్తిరేషా ప్రకీర్తితా.
కృత్తిః కమణ్డలు ర్మౌణ్డ్యం చీరం పూర్వాహ్ణ భోజనమ్.
సంఘో రక్తాంబరత్వం చ శిశ్రియే బౌద్ధభిక్షుభిః''.

బౌద్ధులు సర్వము క్షణికము దుఃఖము స్వలక్షణము శూన్యము అని వాదింతురు. ప్రత్యక్షానుమానములు మాత్రమే వారికి ప్రమాణములు. రాగాదులయు జ్ఞానసంతానముయొక్కయు వాసనాచ్ఛేదమువలన ముక్తి కలుగును.

క్షణికత్వవాదమును ఆత్మనిత్యత్వమును చెప్పెడు శ్రుతులచే ఖండించెనని భా. ఉక్తశ్రుతి:—

''నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్
త మాత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరా స్తేషాం శాన్తి శ్శాశ్వతీ నేతరేషామ్'' కఠ. 5(13).

నృపతి ఈశుఁడు = రాజే ఈశ్వరుఁ డని తలంచునట్టి, ప్రత్యక్షవాదిన్ = ప్రత్యక్షమే ప్రమాణమని వాదించువానిని, 'అనుపపత్తేర్న' అను సూత్రము ఆదియైన - వాణిన్ = వాక్కుచేత (వాక్యములచేతను), గలిచెన్.

నృపతీశుఁడు చార్వాకుఁడు - తన్మతము సంగ్రహముగా:—

'అగ్నిహోత్రం త్రయో వేదా స్త్రిదణ్డం భస్మగుణ్ఠనమ్
బుద్ధి పౌరుష హీనానాం జీవి కేతి బృహస్పతిః'.

''అత ఏవ కణ్టకాదిజన్యం దుఃఖమేవ నరకమ్, లోకసిద్ధో రాజా పరమేశ్వరః, దేహోచ్ఛేదో మోక్షః, దేహాత్మవాదే చ కృశోఽహం కృష్ణోఽహ మిత్యాది సామానాధికరణ్యోపపత్తిః। మమ శరీర మితి రాహోశ్శిర ఇత్యాదివ దౌపచారికః''. సర్వ. ద. సం.

'న స్వర్గో నైవ జ న్మాన్య దపి న నరకో నాప్యధర్మో న ధర్మః
కర్తా నైవాస్య కశ్చిత్ ప్రభవతి జగతో నైవభర్తా నహర్తా
ప్రత్యక్షాన్యన్నమానం న సకలఫలభు గ్దేహాభిన్నోఽస్తి కశ్చిత్
(మిథ్యాభూతేసమ స్తేఽప్యనుభవతిజనః సర్వమేతద్ధి మోహాత్.)' స. ద. సం.

ఏతన్మత నిరసనము:—

బ్ర. సూ. - ''అనుపపత్తే స్తు న శారీరః'', 1. 2. 3. ''త మిమం గుణసాగరం పర్యాలోచయతాం ఖద్యోతకల్పస్య శరీరసంబన్ధ నిబన్ధనా పరిమితదుఃఖసమ్బన్ధయోగ్యస్య బద్ధముక్తావస్థస్య జీవస్య ప్రస్తుత గుణలేశసంబన్ధగన్ధోఽపి నోపపద్యత ఇతి నాస్మిన్ ప్రకరణే శారీరపరిగ్రహాశఙ్కా జాయత ఇత్యర్థః''.

శా. విద్వద్వ్యందితుఁ డాతఁ డిట్లు సుఖ సంవిత్తత్త్వబోధైకచుం
చుద్వైపాయనసూత్రసత్కృతుల నీశు న్మన్ని రూపించి, పైఁ

దద్విష్ణుత్వము దాని కన్య దివిషద్వ్యావర్తనంబు న్విశి
ష్టాద్వైతంబును దేటగాఁ దెలుప మాటాడె న్ప్రమాణంబులన్. 9

విద్వత్ కందితుఁడు అతఁడు=కోవిదులచేత ('విద్వా న్విపశ్చి ద్దోషజ్ఞః సన్ సుధీః కోవిదో బుధః' అమ.) పొగడఁబడిన ('వది అభివాదన స్తుత్యోః' ధా. పా.) యావిష్ణుచిత్తుఁడు, ఇట్లు = (౮ - వ పద్యములోఁజెప్పిన) యీప్రకారంబున, సుఖ...లన్ - సుఖ ఆనంద (స్వరూప) మును - సంవిత్ = జ్ఞాన (స్వరూప) మును - ఐన - తత్త్వ = బ్రహ్మముయొక్క ('తత్త్వం విలమ్బ మానేస్యా త్స్వరూపే పరమాత్మని' నానా.) - బోధైకచుంచు = ముఖ్యబోధచేత ప్రఖ్యాత మైన (బోధవు ముఖ్యప్రఖ్యాత సాధనము లయిన - 'తేన విత్త శ్చుఞ్చుప్చణపౌ' సూ.) - ద్వైపాయన = వ్యాసులయొక్క ("ద్వీప మయనం జన్మభూమి ర్యస్య ద్వీపాయనః - సఏవ - ప్రజ్ఞాద్యణ్ - 'ద్వీపే న్యస్త స్తయా బాల స్తస్మాద్ ద్వైపాయనోఽభవత్' ఇత్యుక్తే వ్యాసే") - సూత్ర = బ్రహ్మస్వరూప ప్రతిపాదక గ్రంథముచేతను —

('అల్పాక్షర మసందిగ్ధం సారవ ద్విశ్వతోముఖమ్
అస్తోభ్య మనవద్యం చ సూత్రం సూత్రవిదో విదుః.')—

సత్ = మంచి (=అసందిగ్ధార్థము లయిన) - శ్రుతులన్ = వేదవాక్యములచేతను, మున్ = తొలుత, ఈశున్ = ఈశ్వరుని, నిరూపించి = తెలిపి, పైన్ = తర్వాత, తత్ = ఆయీశ్వరుని యొక్క - విష్ణుత్వము = వ్యాపకత్వమును (వేవేష్టీతి విష్ణుః - విష్ఌ వ్యాప్తౌ - వ్యాపించువాఁడు - సర్వాంతర్యామి యనుట), దానికిన్ = ఆవ్యాపకత్వమువలన, అన్యదివిషత్ వ్యావర్తనంబున్ = ఇతరదేవతలయొక్క భేదమును, విశిష్ట అద్వైతంబును = ఆతఁడు తద్విశిష్టుఁ డగుటచేత తద భిన్నుఁడుగా నెన్నఁబడుటయు, తేటగాన్ = స్పష్టముగా, తెలుపన్ = బోధించుటకు, ప్రమాణంబులన్ = ప్రమాకరణ వాక్యములచేత, మాట ఆడెన్ = ఉపన్యసించెను.

విద్వత్పూజితుఁ డైన యావిష్ణుచిత్తుఁడు ఉక్తప్రకారంబున సచ్చిదానందస్వరూపుని పర. మాత్ముని బ్రహ్మసూత్రోపనిషద్వాక్యములచేత నిరూపించి, అనంతరము ఆపరమాత్మయొక్క సర్వ వ్యాపకత్వమును, తదితర దేవతలయొక్క తదాశ్రితత్వమును, తద్విశిష్టుఁ డగుటంబట్టి యాతఁడు తద భిన్నుఁడుగా వ్యవహరింపఁబడుచున్నాఁ డనియు, బహుప్రమాణములచేత స్పష్టముగా బోధించెను.

సీ. ఆదినారాయణుం డాయె నొక్కఁడ; బ్రహ్మ
లేఁడు, మహేశుండు లేఁడు, లేదు
రోదసి, లేఁడు సూర్యుఁడు, లేఁడు చంద్రుఁడు,
లేవు నక్షత్రము, ల్లేవు నీళ్లు,
లే దగ్ని; యట్లుండ 'లీల నేకాకిత
చనదు; పెక్కయ్యెద ననుచు నయ్యెఁ
జిదచిద్ద్వయంబు సొచ్చి' యని ఛాందోగ్యంబు
దెలిపెడు; నంతరాదిత్యవిద్య

తే. నర్కులోఁ బుండరీకాక్షుఁ డతఁడ యగుట
కక్షిణీ యని యష్టదృక్త్ర్యక్ష దశశ
తాక్ష విధి రుద్ర శక్రాదులందు నొకఁడు
కామి కాశ్రుతియే విలక్షణతఁ దెలిపె.

ఆదిఁ = తొట్టతొలుత, నారాయణుండు, ఒక్కఁడ = ఒక్కఁడే, ఆయెఁ = అయి యుండెను; బ్రహ్మ = చతుర్ముఖుఁడు,...మహేశుండు = శివుఁడు,...రోదసి = భూమిగాని ఆకాశముగాని, లేదు,...లీలఁ = విలాసముచేత, ఏకాకిత = ఒంటితనము, చనదు = తగదు,...చిత్ అచిత్ ద్వయంబు - చిత్ = చేతనము అయిన జీవులును - అచిత్ = జడములయిన యితరములును - ద్వయంబు = అను నీ రెండుతెగలయందును, చొచ్చి, పెక్కు, అయ్యెఁ = ఆయెను,...ఛాందోగ్యంబు = ఛాందోగ్యోపనిషత్తు, తెలిపెడుఁ = బోధించుచున్నది. అంతరాదిత్యవిద్యఁ = అంతరాదిత్య మనెడి విద్యయందు, అర్కులోఁ = సూర్యునియందలి - పుండరీకాక్షుఁడు అతఁడ = ఆనారాయణుఁడే, అగుటకును, అష్ట...దుఁ - అష్టదృక్ = ఎనిమిదికన్నులవాఁడు - త్ర్యక్ష = ముక్కంటి - దశశతఅక్ష = వేగంటియు నయిన - విధి = బ్రహ్మ - రుద్ర = శివుఁడు - శక్ర = ఇంద్రుఁడు - ఆదులందుఁ = లోనగువారిలో, ఒకఁడు, కామికిఁ = కానందులకును, ఆశ్రుతియే = ఆఛాందోగ్యోపనిషత్తే, అక్షిణీ = రెండుకన్నులు, అని, విలక్షణతఁ = భేదమును, తెలిపెఁ.

పద్యమందు పరామర్శింపఁబడిన యుపనిషద్వచనములు.—

"స దేవ సోమ్యేద మగ్ర ఆసీ దేక మే వా ద్వితీయమ్ ... త దైక్షత బహు స్యాం ప్రజాయేయేతి। త త్తేజోఽసృజత త త్తేజ ఐక్షత బహు స్యాం ప్రజాయేయేతి త దపోఽసృజత... తా ఆపఐక్షన్త బహ్వ్య స్స్యామ ప్రజాయేమ హీతి తా అన్న మసృజన్త..."
ఛాందో, 6, (2).

ఇందు సచ్ఛబ్దముచేత చెప్పఁబడినవాఁడు నారాయణుఁడే అనుటకు నారాయణోపనిషత్తునందు:—

"ఓమ్। అథ పురుషో హ వై నారాయణోఽకామయత। ప్రజాః సృజే యేతి। నారాయణా త్ప్రాణో జాయతే మన స్సర్వేన్ద్రియాణి చ ఖం వాయు ర్జ్యోతి రాపః పృథివీ విశ్వస్య ధారిణీ। నారాయణా ద్బ్రహ్మా జాయతే। నారాయణా ద్రుద్రో జాయతే నారాయణా దిన్ద్రో జాయతే। నారాయణా త్ప్రజాపతిః। ప్రజాయతే। నారాయణా ద్ద్వాద శాదిత్యా రుద్రా వసవ స్సర్వాణి చ్ఛన్దాంసి నారాయణా దేవ సముత్పద్యన్తే। నారాయణా త్ప్రవర్తన్తే। నారాయణే ప్రలీయన్తే। ఏత దృగ్వేదశిరోఽధీతే॥"

ఛాందోగ్యములో అంతరాదిత్య విద్యలో ని ట్లున్నది. "య ఏషోన్తరాదిత్యే హిరణ్మయః పురుషోదృశ్యతే హిరణ్యశ్మశ్రు ర్హిరణ్యకేశ ఆప్రణఖా త్సర్వ ఏవ సువర్ణ స్తస్య యథా కప్యాసం పుణ్డరీక మేవ మక్షిణీ త స్యోదితినామ। స ఏష సర్వేభ్యః పాప్మభ్య ఉదిత ఉదేతి హ వై సర్వేభ్యః పాప్మభ్యో య ఏవం వేద." 1, 6, (6 - 7).

'లేఁడు మహేశుండు' ఇత్యాది—

'ఏకో హ వై నారాయణ ఆసీ న్న బ్రహ్మా నేశానో నాపో నాగ్నీషోమౌ నేమే ద్యావా పృథివీ న నక్షత్రాణి న సూర్యో న చన్ద్రమాః.' మహోప. 1 అ.

'లీల నేకాకిత చనదు'—

'స ఏకాకీ న రమేత, తస్య ధ్యానాన్తఃస్థస్య...జాయన్తే దశేన్ద్రియాణి.' మహోప. 1 అ.

'ప్రజాపతి ర్వా ఏకోఽగ్రేఽతిష్ఠ త్స నారమ తైక స్స ఆత్మాన మభిధ్యాయ బహ్వీః ప్రజా । అసృజత్.' మైత్రా. ఉ. 2.

'పెక్కయ్యెద ననుచు నయ్యె'—

'సోఽకామయత బహు స్యాం ప్రజాయే యేతి । స తపోఽతప్యత స తపస్తప్త్వా ఇదగ్ సర్వ మసృజత । య దిదం కించ । తత్సృష్ట్వా తదే వానుప్రావిశత్ । త దనుప్రవిశ్య । సచ్చ త్యచ్చాభవత్ ।' తై. ఉ. 2, 6.

'ఏకో దేవో బహుధా నివిష్టః । అజాయమానో బహుధా విజాయతే.' ముద్గలోపనిషత్తు.

'అనే నైవ జీవే నాత్మ నానుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్.' ఛాం. 6, 3.

మ. తుల లేకుండు స్వరూప రూపగుణ భూతుల్ దోఁచు నేతచ్ఛ్రుతిన్;
దల మై లో వెలిఁ దానె యున్కిఁ దెలిపె న్నారాయణం; బారుణం
బుల సామాన్యవిశేషరీతి నిఖిలంబు న్శబ్దజాలంబు ని
ర్మలనారాయణశబ్దమందునె తుద న్బర్యాప్త మయ్యె న్శ్రుతిన్. 11

ఏతత్ శ్రుతిన్ = ఈ ఛాందోగ్యోపనిషత్తునందు, తుల = సాటి - లేకుండు = లేనట్టి - స్వ...ల్ - స్వరూప = (నారాయణునియొక్క) స్వరూపమును - గుణ = గుణములును-భూతుల్ = ఐశ్వర్యములును, తోఁచున్ = అగపడుచున్నవి. దలమై = నిండి, లోన్ = సకల చరాచరములయొక్క లోపలను, వెలిన్ = వెలుపలను, తానె = నారాయణుఁడే, ఉన్కిన్ = ఉండుటను, నారాయణంబు = నారాయణ మనుశ్రుతి, తెలిపెన్ = బోధించెను. శ్రుతిన్ = వేదమందు, ఆరుణంబులన్ = ఆరుణము లనెడి భాగములలో, అఖిలంబున్ శబ్దజాలంబు = (బ్రహ్మేంద్రాది) శబ్దసమూహ మంతయు, సామాన్యవిశేషరీతిన్ = (విశేషశబ్దము లన్నియు సామాన్యమునే చెప్పునవెడి) సామాన్యవిశేషన్యాయముచేత, నిర్మల నారాయణ శబ్దమందునె = కేవల నారాయణ శబ్దమందే, తుదన్ = కడపట, పర్యాప్తము అయ్యెన్ = పర్యవసాయము బొందెను.

'నారాయణశబ్దమంత్రముతుదన్' - పా.

ఈ ఛాందోగ్యముచేత నారాయణునియందు సాటిలేనివి దివ్యస్వరూప దివ్యమంగళ విగ్రహానంతకల్యాణగుణైశ్వర్యములు బోధపడినవి. నారాయణీయయాజ్ఞికోపనిషత్తుచేత నారాయణుఁడు అన్నిట లో వెలిఁ దాన యై యున్నాఁ డని తెలిసినది;—

"యచ్చ కించి జ్జగ త్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా
అన్త ర్బహి శ్చ త త్సర్వం వ్యాప్య నారాయణః స్థితః"

శ్రుతియందు ఆరుణములలో బ్రహ్మేంద్రాది సకలశబ్దములును సామాన్యవిశేషముచేత నారాయణశబ్దమందే పర్యవసించుచున్నవి:—

"దేవాదిశబ్దానాం పరమాత్మపర్యన్తత్వ ముక్తం తత్త్వముక్తావళ్యాం చతుర స్తరే చ ।
'తేషాం [illegible] వదతి తత్పృథక్ స్సిద్ధభావాభిధానం ।
నిష్కృ[illegible]ష్టో బహు రిహ చ దృష్టో లోకవేదప్రయోగః ।

ఆత్మా సంతతశాలి [illegible] రసరగతా [illegible]।
శ్రీవాస్తాన ప్రతీతా జగతి విభు రపి వ్యాకరో న్నామరూపే:'' స. శ. సం.

శ్రీమద్రామానుజ విరచిత వేదార్థసంగ్రహంబున:—

''సర్వే శబ్దాః అచిజ్జీవవిశిష్టపరమాత్మనో వాచకాః ఇ త్యుక్తమ్ 'నామరూపేవ్యాకరవాణి' ఇత్యత్ర.''

క. వా 'దపహతపాప్మా ది। వ్యో దేవ' యనంగఁ బరఁగు సూక్తులమీఁదం
బా దగు నారాయణపద। మే దేవాంతరము లేమి కీ శ్రుతిఁ దీర్చెన్. 12

'అపహతపాప్మా దివ్యో దేవ' అనంగన్ పరఁగు సూక్తులమీఁదన్ = 'ఏష సర్వభూతా న్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః [ఏషః = ఈతఁడు, సర్వభూత అన్తరాత్మా = ఎల్లభూతములయు లోపలియాత్మ (అంతర్యామి) - అప...ణః - అపహత = పోఁగొట్టఁబడిన - పాప్మా = పాపములు గలవాఁడు ('అస్త్రీ పఙ్కం పుమా న్పాప్మా' అమ.) - దివ్యః = స్వర్గసంబంధి యైనవాఁడు, ఏకః దేవః = ఒక్కదేవుఁడు, నారాయణః = నారాయణుఁడు] - అను నిత్యాది - సూక్తులమీఁదన్ = మంచి మాటలమీఁద, పాదు అగు నారాయణ పదమే = పదుదుకొనియున్న నారాయణశబ్దమే, ఈశ్రుతిన్ = సుబాలోపనిషత్తులోని పై వాక్యమందు, దేవాంతరము లేమిన్ = నారాయణునికన్న వేఱుదేవుఁడు లేనందున (ఏకశబ్దముచేత లేఁ డని చెప్పఁబడినందున), వాదు = వాదమును, తీర్చెన్ = ముగియఁజేసెను.

అపహతేత్యాది (='సఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః.') సుబాలోపనిషద్వాక్యమందలి నారాయణశబ్దముచేత నారాయణునికన్న వేఱుదేవుఁడు లేఁ డని విష్ణుచిత్తుఁడు సిద్ధాంతము చేసెను.

వ. (1) ''తొల్లి జామదగ్న్యభయంబునఁ బరిత్యక్తరాజ్యుం డై వైరాగ్యంబున దివోదాసాత్మజుం డగు ప్రతర్దనుండు జనార్దను నెఱుంగక యపవర్గకాంక్ష నింద్రు నారాధించిన వతండు సన్నిహితుం డై 'మా ముపాస్వ' యనుటయు; (2) ముందు గర్భమునందుండియు నఖండిత తపస్స్ఫురిత వామదేవుం డగు వామదేవుండు సూర్యోఽహం మను రహం కక్షీవా నహమ్మని శరీరవాచక శబ్దంబు శరీరిపర్యంతంబు పోవుటంచేసి చిదచిచ్ఛరీరకుం డగు నప్పరమాత్ముంగూర్చి యనుసంధించెననియుఁ దెలిసి; (3) చేతనుండైన తా జగత్కారణంబు గామి విబుధులందెల్ల విజ్ఞానవృద్ధుం డగు నా పద్మశ్రవుండు తదనుసంధాన న్యాయంబున నుపదేశించె నని శ్రుతిసూత్ర ముఖంబుల నిగమాంతశాస్త్ర పక్కికఁ జాల వక్కాణింపంబడు; నాత్మయు నవనియు ననల పవన గగన కాల మృత్యు ప్రభృత్యఖిల చిదచిత్ప్రపంచంబు లతనిశరీరంబు లనియు నందె వినంబడు; నట్లగుట నశేష దివిషచ్ఛరీరంబు లన్నారాయణ శరీరంబులే కదా, (4) యని ముముక్షువున కప్పుండరీకాక్షుఁ డొక్కఁడె వ్యక్తి నైన నుపాసింపవచ్చునే! విష్ణునకుఁ దత్తత్కాల విగ్రహంబు లగుటం

బ్రహ్మాద్యర్జున వ్యాస భాను భార్గవాది భజనంబు త్రైవర్గికులకుం గాక యపవర్గ కాంక్షుల కయుక్తం బని స్మృతి చెప్పు; నదియునుంగాక, యీశ్వరునకుఁ జేతనునకు నిత్యసంబంధంబు 'మాతా పితా భ్రాతా నివాస శ్శరణం సుహృద్గతి ర్నారాయణ' యని సమస్తంబునకుఁ బరాయణంబుగా నతనిం బ్రతిపాదించు శ్రుత్యంతరంబు గల; దట్టి పరమేశ్వరుం గనుటకుం దగిన యోగంబుఁ జెప్పెద; ఖాండిక్య కేశిధ్వజ సంవాదంబు విను" మని యిట్లనియె.

1. తొల్లి = పూర్వకాలములో, జామదగ్న్య భయంబునన్ = పరశురామునివలని వెఱపుచేత, పరిత్యక్త రాజ్యుండై = వదలఁబడిన రాజ్యముకలవాఁడై (రాజ్యము వదలినవాఁడై), దివోదాస ఆత్మజుండు = దివోదాసుని కొడుకు ('ఆత్మజ స్తనయః సూనుః' అమ.),...జనార్దనున్ = శ్రీహరిని, అపవర్గకాంక్షన్ = మోక్షేచ్ఛచేత,...సన్నిహితుఁడై=సమీపగతుఁడై (ప్రత్యక్షమై), మామ్ = నన్ను, ఉపాస్వ = కొలువుము, అనుటయున్ = అన్నవృత్తాంతమును, [తన్నే కొలిచిన వానితో తన్నే కొలువుమనుటయందు అర్థవిశేష ముండవలయును, - తనకంతర్యామి యైన నారాయణుని కొలువు మని యర్థము అని అనంతరవాక్యమున తెల్ల మగుచున్నది - ఈ యింద్రప్రతర్దన వృత్తాంతము ఋగ్వేదమందు కౌషీతకి బ్రాహ్మణోపనిషత్తున 'ప్రతర్దనో హ వై దైవోదాసి రింద్రస్య ప్రియం ధా మోపజగామ యుద్ధేన పౌరుషేణ చ। తం హేంద్ర ఉవాచ ప్రతర్దన వరం తే దదామీతి...మా మేవ విజానీ హ్యేత దే వాహం మనుష్యాయ హితతమం మన్యే యన్మాం విజానీయాం త్రిశీర్షాణం త్వాష్ట్ర మహనమ్...స యో మాం విజానీయా న్నాస్య కేన చ కర్మణా లోకో మీయతే న మాతృవధేన న స్తేయేన న భ్రూణహత్యయా.' ఇత్యాది గ్రంథమునం జెప్పఁబడియున్నది.]

2. ...గర్భమునందున్ = తల్లికడుపునం గూడ,...అ...డు - అఖండిత = ఎడతెగని - తపః = కృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సులచేత - తులిత = పోలఁబడిన - వామదేవుండు = శివుఁడుగలవాఁడు ('వామదేవో మహాదేవో విరూపాక్ష స్త్రిలోచనః' అమ.),...వామదేవుండు = ఆపేరిముని, అహమ్ = నేను, సూర్యః = సూర్యుఁడను, మనుః = చంద్రుఁడను, కక్షీవాన్ = కక్షీవంతుఁడను పేరిఋషిని ('సోమానం స్వరణం కృణుహి బ్రహ్మణస్పతే, కక్షీవన్తం య ఔశిజః' అను శ్రుతికి నిరుక్తము - 'కక్షీవన్త మివ య ఔశిజః కక్షీవాన్ కక్ష్యావా నౌశిజః ఉశిజః పుత్త్రః') ['అహ మ్మని' - అనుకరణంబునం దహమాదుల మకారంబునకు ద్విరుక్తి విభాషనగు.], శరీరవాచకశబ్దంబు = దేహమునకు పే రయిన (దేహమును తెలుపున దయిన) శబ్దము, శరీరిపర్యంతంబు = దేహాధిష్ఠాత యైనయాత్మవఱకును, పోవుటంజేసి = అన్వయించుటచేత (దేవదత్తుఁడు బలవంతుఁ డనుచో దేవదత్తశబ్దము దేహమును చెప్పినది, క్రోధనుఁడు అన్నచో ఆత్మను చెప్పినది; అట్లే). (ఇంద్రవాక్యమునందలి 'మామ్' అను నస్మచ్ఛబ్దము), చిత్ అచిత్ శరీరకుండు అగు = చిత్తు లగుజీవులును అచిత్తులగు శరీరములును తన శరీరముగాఁ గలవాఁ డైన - పరమాత్మం గూర్చి, అనుసంధించెన్ = అన్వయించుకొనెను, అని తెలిసి = (ఇంద్రుఁడు) ఎఱింగి,...

వామదేవుఁడు తల్లికడుపులో నున్నప్పటినుండియు జీవన్ముక్తుఁడు జ్ఞాని యని ఋగ్వేదీయైతరేయోపనిషత్తు చెప్పుచున్నది; - '...గర్భఏవై తచ్ఛయానో వామదేవ ఏవ మువాచ। స ఏవం విద్వా నస్మా చ్ఛరీరభేదా దూర్ధ్వ ఉత్క్రమ్యాముష్మిన్ లోకే సర్వాన్ కామా నాప్త్వాఽమృతః సమభవత్.'

సకలనామధేయములును ప్రజ్ఞానరూప మయిన పరమాత్మకే చెప్పుచున్నవని - నామ దేవాద్యాచార్య పరంపర నిర్ణయించినట్లు ఆయుపనిషత్తునందే తృతీయాధ్యాయమునందు చెప్పఁబడి యున్నది.

'చిదచిచ్ఛరీరకుం డగు నప్పరమాత్మునంగూర్చి'—

'ఈశ్వరశ్చిదచి చ్చేతి పదార్థత్రితయమ్;హరిః ఈశ్వర,శ్చిత ఇత్యుక్తా జీవా,దృశ్య మచిత్ పునః.'

'అశేష చిదచిద్వస్తు శేషిణే శేషశాయినే, నిర్మలానన్త కల్యాణ నిధయే విష్ణవే నమః.'

వే. సం. మంగళము.

3. చేతనుండు జీవమాత్రుఁడు,...తాను = ఇంద్రుఁడు,...కామిన్ = కాఁడని, విబుధు లందు నెల్లన్ = ఎల్ల దేవతలయందును (లేక - ఎల్ల విద్వాంసులయందును),...వి జ్ఞాన వృద్ధుండు = విశిష్ట జ్ఞానముచేత ముసలి (జ్ఞానాధికుఁ డనుట),...వృద్ధశ్రవుండు = ఇంద్రుఁడు ('వృద్ధశ్రవా స్సునాసీరః పురుహూతః పురన్దరః' అమ. - వృద్ధేభ్యః శృణోతి - లేక - వృద్ధేషు శ్రవః యశోఽస్య - సాంతముగాన వృద్ధశ్రవసుండు అనియు రూ.), తత్ అనుసంధాన న్యాయంబునన్ = ఆపరమాత్మయందు అన్వయ మనుమార్గమున, ఉపదేశించెన్ = ప్రతర్దనునికి నేర్పెను, అని శ్రుతిసూత్రముఖంబులన్ = వేదములును సూత్రములును ద్వారములుగా, నిగమ అంత శాస్త్ర ఫక్కికన్ = వేదాంతశాస్త్ర మార్గమందు, చాలన్ = పెల్లుగా, వక్కాణింపఁ బడున్=చెప్పఁబడియున్నది. ఆత్మ = జీవాత్మ, అవని = భూమి, అన...బు = అగ్ని గాలి ఆకాశము కాలము మృత్యువు మొదలయిన సమస్త చిదచిత్ సమూహములు, అతని = నారాయణుని యొక్క,...అందే = ఆశ్రుతి సూత్రములందే...ఆశేష దివిష చ్ఛరీరంబులు = సకలదేవతాదేహములు,...శరీరంబుల = దేహములే.

'అన్తఃశరీరే నిహితో గుహాయా మజ ఏకో నిత్యో యస్య పృథివీ శరీరం, యః పృథివీ మన్తరే సంచరన్ యం పృథివీ నవేద, య స్యాప శ్శరీరం,...యస్య తేజ శ్శరీరం, ... యస్య వాయుః శరీరం, ...య స్యాకాశః శరీరం,...యస్య మనః శరీరం,...య స్యా వ్యక్తం శరీరం,...య స్యాక్షరం శరీరం,...యస్య మృత్యుః శరీరం,...స ఏష సర్వ భూతా న్తరాత్మాఽ పహతపాప్మాదివ్యో దేవ ఏకోనారాయణః.' సుబాలోపనిషత్తు.

4. ముముక్షువునకున్ = మోక్షము కోరినవానికి,...ఏవ్యక్తియైన = ఏమూర్తినిగాని, ఉపాసింపన్ వచ్చునె = సేవింపఁదగదు. తత్తత్కాలవిగ్రహంబులు=ఆయాసమయపుదేహములు, అగుటన్ = అగుటవలన, బ్రహ్మ...బు = చతుర్ముఖుఁడు, హరుఁడు, అర్జునుఁడు, వ్యాసుఁడు, సూర్యుఁడు, పరశురాముఁడు, లోనగువారిసేవ (శాస్త్ర వీర్యార్జునోపాస్తి ప్రసిద్ధము), త్రైవర్గికున కుంగాక = త్రివర్గశీలురకు (ధర్మార్థకామములు కోరువారికి) తగినదిగాని, అపవర్గకాంక్షులకున్ = మోక్షేచ్ఛువులకు,...స్మృతి = ధర్మశాస్త్రము,...చేతనునకున్ = జీవునకు,...మాతా = తల్లి - పితా = తండ్రి - భ్రాతా = సహోదరుఁడు - నివాసః = ఇల్లు, శరణమ్ = రక్షకుఁడు - సుహృత్ = చెలికాఁడు - గతిః = గమ్యపదము - నారాయణః = నారాయణుఁడే (ఈసంస్కృతవాక్యము సుబాలోపనిషత్తులోనిది),...పరాయణంబుగాన్ = పరమాశ్రయముగా ('పరాయణ మభిప్రేతే తత్పరే పరమాశ్రయే, అమ.), అతనిన్ = నారాయణుని, ప్రతిపాదించు = తెలుపునట్టి-శ్రుత్యంతరము = వేఱుశ్రుతి (సుబాలోపనిషత్తు 6.),...యోగంబు = ఉపాయమును ('యోగః సన్నహనోపాయ ధ్యానసంగతి యుక్తిషు, అమ.),...అనియెన్ (కర్త విష్ణుచిత్తుఁడు).

పూర్వము ప్రతర్దనుఁ డనురాజు పరశురామునికి వెఱచి రాజ్యము విడిచికొని పోయి మోక్షార్థమై ఇంద్రు నారాధింప, నాతఁడు ప్రత్యక్షమై 'నన్నుఁ గొలువుము' అని వచించెను. తన్నే కొలుచుచుండఁగా, తన్నుఁ గొలువు మన్న యభిప్రాయము తన కంతర్యామియగు నారాయణుని గొలువు మనుట. అందులకు ఉపపత్తిగా - శరీరవాచకము శరీరిపర్యంతముం బోవు ననియు, చిదచిద్రూపము లన్నియు నారాయణుని శరీరంబు లగుటం జేసి ఇంద్రాదివాచకంబు లన్నియు తచ్ఛరీరి యగు నారాయణునిం జెప్పు ననియు, వామదేవముని యభిప్రాయము. ఇట్టివి శ్రుతిసూత్రములందు స్పష్టీకృతము. ఆనారాయణుని సాక్షాదుపాస్తి మోక్షము నొసంగు ననియు, తత్తత్కాల విగ్రహంబులగు బ్రహ్మరుద్రాదుల భజనంబు త్రివర్గఫలము నిచ్చునేగాని మోక్షము నీయం జాల దనియు, స్మృతి చెప్పుచున్నది. మఱియు సమస్తమునకు నతఁడే పరమాశ్రయ మనియు, తల్లి తండ్రి సోదరుఁడు ఇల్లు రక్షకుఁడు చెలికాఁడు గంతవ్యుఁడును నారాయణుఁడే యనియు, సుబాలోపనిషత్తు చెప్పుచున్నది. ఇట్లని పాండ్యునికి బోధించి విష్ణుచిత్తుండు ఆతనికి నారాయణ దర్శనోపాయముం జెప్పెద నని యీ ఖాండిక్య కేశిధ్వజ సంవాదముం జెప్పం దొడంగెను.

—* ఖాండిక్య కేశిధ్వజ సంవాదము *—

మ. జనకాఖ్యాఖిలరాజ మొప్పు నిమివంశం; బందు ధర్మధ్వజుం
డను భూజాని మితధ్వజాఖ్య వసుధాధ్యక్షుం జగద్రక్షణా
వనజాతాక్షుఁ గృతధ్వజాఖ్యుఁ గనియెన్; వారిద్దఱు న్గర్మఠున్
ఘనవిజ్ఞానుఁ గ్రమంబునం గనిరి తత్ఖాండిక్యుఁ గేశిధ్వజున్. 14

జనక ఆఖ్య అఖిలరాజము = జనకు లనెడి సామాన్యనామము గలవారగు సకలరాజులుం గలది, నిమివంశంబు = నిమియను రాజుయొక్క సంతతి, ఒప్పున్ = ఉండెను; అందున్ = ఆవంశములో, ధర్మధ్వజుండు అను భూజాని = ధర్మధ్వజుఁడను పేరిభూపతి, మితధ్వజ ఆఖ్య వసుధా అధ్యక్షున్ = మితధ్వజుఁడను పేరిభూపతిని, జగత్ రక్షణా వనజాత అక్షున్ = లోకము నేలుటయందు పుండరీకాక్షుఁ డయిన (విష్ణుతుల్యుఁడైన) - కృతధ్వజ ఆఖ్యున్ = కృతధ్వజుఁ డను పేరు గలవానిని. కనియెను; వారు ఇద్దఱును, క్రమంబునన్ = వరుసగా, కర్మఠున్ = యాగాది కర్మశూరుఁ డైనట్టి, తత్ ఖాండిక్యున్ = ప్రసిద్ధుని ఖాండిక్యుఁ డనువానిని, ఘనవిజ్ఞానున్ = ఎక్కుడుజ్ఞానము గలవాఁ డయిన, కేశిధ్వజున్ = కేశిధ్వజుఁ డను వానిని, కనిరి.

నిమి యనురాజు సంతతిలోని రాజుల కందఱకును జనకు లని సామాన్యనామము. ఆవంశములో ధర్మధ్వజుఁ డనువానికి మితధ్వజుఁడు కృతధ్వజుఁడు అని యిరువురు తనయులు గలిగిరి; మితధ్వజునికి కర్మశూరుఁ డగు ఖాండిక్యుండును, కృతధ్వజునికి మిక్కిలి బ్రహ్మజ్ఞానియగు కేశిధ్వజుఁడును కలిగిరి. - యథాసంఖ్యాలంకారము. 'జగద్రక్షణా వనజాతాక్షున్' రూపకము. 'భూజాని' - భూమి జాయగాఁ గలవాఁడు - బ. స.

క. వా రిరువురు దమలోపల । వేరముగొని, రాజ్యకాంక్ష విజిగీషువులై
హోరాహోరిగఁ బోరిరి । బారాదిదినంబు లవని ప్రజలు దలంకన్. 15

వారిరువురు = ఆఖాండిక్య కేశిధ్వజులు, రాజ్యకాంక్షన్ = ఒకరిరాజ్యము ఒకరు హరింప వలయునని, తమలోపలన్ = ఒండొరులమీఁద, వేరముగొని = ద్వేషమువహించి (పా. వీరము

గొని = పరాక్రమము చూపించి), విజిగీషువులు ఐ = జయింపఁ గోరినవారై, బారాదిదివసంబులు = పెక్కుదినములు, అవనిప్రజలు = భూమిలోని జనులు, తలంకన్ = భయపడునట్లుగా, హోరాహోరిగన్ = ఎడతెంపు లేకుండ, పోరిరి = యుద్ధము చేసిరి.

ఆఖాండిక్య కేశిధ్వజులు ఒండొరుల రాజ్యమును హరింపఁగడంగి పెక్కుదినములు జన భయంకరమైన యుద్ధము చేసిరి.—

'బారాది' - 'క. బారాది సామ్ములుండఁగ । హారముఁ గైకొనుచుఁ జనిరి నండజము' పా. 4 ఆ. - పా. బారాసి. 'తగు నవిచ్ఛిన్నార్థముగను హోరాహోరి' ఆం. 3 (72).

చ. పలపల వేగ నిచ్చలును బౌఁజులు దీర్చి యతండు నాతఁడున్
వెలువడి వచ్చి, యిక్షుమతివేణిక యేపిరిగాఁగ వీఁగుచున్
దలపడుచుం బెనంగఁగఁ, గృతధ్వజనందన సైనికావళీ
హాళహాళికిం జెడ న్విఱిగె నార్తి మితధ్వజనందనుం డనిన్. 16

అతండున్ ఆతఁడున్ = ఆఖాండిక్య కేశిధ్వజులు, నిచ్చలును = నిత్యమును (ప్రతిదినము), పలపలవేగన్ = తెల్లవాఱఁగానే, పౌఁజులు తీర్చి = దండులను వ్యూహించుకొని, వెలువడి = స్కంధావారమునుండి తరలి, ఇక్షుమతి వేణిక = ఇక్షుమతీనదీప్రవాహము ('వేణీ సేతు ప్రవాహయోః దేవతాదే కేశబన్ధే' హేమ.), ఏపిరిగాఁగన్ = హద్దుగా, వీఁగుచున్ = యుద్ధమునుండి పాఱుచును, తలపడుచున్ = మరల యుద్ధమారంభించుచును, పెనంగఁగన్ = పోరఁగా, అనిన్ = యుద్ధములో, కృ...కిన్ - కృతధ్వజనందన = కృతధ్వజునికొడుకైన కేశిధ్వజునియొక్క - సైనిక = సేనాంగములయొక్క - ఆవళీ = సమూహముయొక్క - హాళహాళికిన్ = ధాకకు, ఆర్తిన్ = పీడ చేత, మితధ్వజ నందనుండు = ఖాండిక్యుఁడు, చెడన్ విఱిగెన్ = ఓడి పలాయితుఁ డాయెను.

వా రిరువురును ఇక్షుమతీనదికి ఇద్దరిని అద్దరిని విడిసిరి. తెల్లవాఱఁగానే విడిదలలనుండి తమతమ బలములను వ్యూహించుకొని వెలువడి తాఁకుచు రణరంగమునుండి మరల విడిదలల కేడ యుచు నిత్యము పోరుచుండఁగా, తుదను కేశిధ్వజుని సేనాంగముల ధాకకు ఖాండిక్యుఁడు ఆఁగ లేక ఆపన్నుఁడై పాఱిపోయెను.

'పౌఁజులు' - పౌఁజుశబ్దము హిందుస్థానీ - దండు అర్థము - బారుగాదు, దండు బారులు తీరి యుండునుగాన బారు లక్ష్యార్థము గానోపు. 'తీర్చి' = జయోచిత క్రమముగా రచించి. 'ఏపిరి'- ఈశబ్దము శబ్దరత్నాకర గ్రాన్యములందు లేదు - ఎల్ల అర్థ మని యొకవ్యా. కేవల పిరిశబ్దమేనియు ప్రకృతోపయోగ్యర్థమునం గానఁబడదు. 'విడిపోవు' అనునర్థమున 'పిరియు' అని అచ్చ ధాతువు కలదు - తజ్జన్య కృదంతము 'పిరి' (= ఎడఁబాయుతావు) అని ఊహ్యము; ఆపక్షమున ఏకారము అవధారణార్థకము.

క. చెడ విఱిఁగి యడవిఁ బడి, యెడ
నెడఁ గట్టులతుదలఁ గోటి యిడి, లోఁగడకున్
దడుకు వొడిపించి, యాఁకుల
గుడిసెల వసియించె మంత్రిగురుభటయుతుఁడై. 17

చెడ విఱిగి = పలాయితుఁడై, అడవిఁ బడి=అడవింబట్టి, ఎడ పడఁగ = అక్కడక్కడ, కట్టుకొండలఁ = కొండలకోనలయందు, కోటి ఇడి = కోటనుంచి, లోఁగడఁగ = అంతరాత్ముఁడై, తదుపరి పొడివించి = (పాళెమున కావరణముగా) వెలుఁగు నాటించి, అకల గుడిసెలఁ = పర్ణకుటీరములయందు, మంత్రి గురు భట యుతుఁడు = మంత్రులతోను గురువులతోను బంటుల తోను కూడుకొన్నవాఁడు, ఐ, వసియించెఁ = కాఁపుర ముండెను.

ఖాండిక్యుఁడు పరాజితుఁడై అడవికి వలసపోయి దారిపొడుగునను శత్రువులరాకలు తను తెలుసుకొనుటకై కొండలకోనలయందు కోటకాండ్రను ఉంచి (మొదటికోటకాండ్రు శత్రువులరాకం గాంచి పెద్దజ్వాలచేతనో కాఁతలచేతనో అవలికోటికిం దెలుపుదురు. వారు నట్లే అటుపైకోటికిం దెలుపుదురు; ఈతీరున అవృత్తాంతము త్వరగా వలసపాళెమున కందును.), ఒక చోట పాళెమున కావరణముగా వెలుగునాటించి, ఆవరణములోపల ఆకుగుడిసెలలో ముఖ్య జనులతోఁగూడ నివసించుచుండెను. - 'కోటియిడి' - ఇది పెక్కువ్రాఁతపుస్తకములకు సమ్మతమైన సీతారామాచార్యపాఠము, 'కోవులిడి' అని పూ. ము. పా. ప్రకృతోచితార్థమున 'కోవు' శబ్దము మృగ్యము.

శా. ఆ కేశిధ్వజుఁ డంత నా నృపునిరాజ్యం బెల్లఁ జేర, న్ఫలం
బాకాంక్షింపక 'గెల్తు మృత్యువు నవిద్య, న్బుట్టకుందుం, దుదన్
జా కుందు న్వడి' నంచు యోగనియతిం జ్ఞానాశ్రయుం డై మఖా
నీకంబు ల్రచియించు చం దొకటికిం దీక్షించి తా నున్న చోన్. 18

...అనృపుని=ఆరాజుయొక్క (ఖాండిక్యునియొక్క)... చేరన్=తనకురాఁగా, ఫలంబు= యజ్ఞాదికర్మలయొక్క ఫలమైన స్వర్గభోగమును, ఆకాంక్షింపక = కోరనివాఁడై, వడిన్ = త్వరగా, అవిద్యన్ = అగ్నిహోత్రాది కర్మచేత, మృత్యువున్ = స్వాభావిక ప్రమాదమును, గెల్తున్ = జయింతును, పుట్టకుందున్ తుదన్ చాకుందున్ = జననమరణప్రవాహరూప మయిన సంసారమును, తలంగెదను, అంచున్ = అని సంకల్పించుకొని, జ్ఞాన ఆశ్రయుండు ఐ = బ్రహ్మ జ్ఞానమునకు అవలంబమై (బ్రహ్మజ్ఞానము నవలంబించి), నియతిన్=నియమములో (పా. నిరతిన్= శ్రద్ధతో), మఖ అనీకంబులు = జన్నముల ('యజ్ఞః సవోఽధ్వరో యాగః సప్తతన్తు ర్మఖః క్రతుః' అమ.) పరంపరను, రచియించుచున్=కావించుచు, అందున్=అజన్నములో, ఒకటికిన్= ఒకజన్నమునకు, దీక్షించి = దీక్షవహించి, తాను, ఉన్నచోన్ = ఉండఁగా.

ఇట్లు రెండురాజ్యములును తనకే చేరఁగా, ఆకేశిధ్వజుఁడు త్వరగా శ్రౌతకర్మచేత స్వాభావిక ప్రమాదమును జయించెదనుగాక, జననమరణ ప్రవాహరూపమై దుఃఖదంబయిన యీసంసారమును దాఁటుదుంగాక, అనఁగా అపవర్గముం బొందెదఁగాక యని, అందుకై బ్రహ్మజ్ఞానాశ్రయుఁడై, స్వర్గభోగాది ఫలాపేక్షమాని, యజ్ఞములు సేయుచుండి, అం దొక్కటికి దీక్షితుఁడై యుండఁగా:—

'కాఙ్క్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధి ర్భవతి కర్మజా.'
'న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా
ఇతి మాం యోఽభిజానాతి కర్మభి ర్న స బధ్యతే.

'ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్.
యస్య సర్వే సమారమ్భాః కామసంకల్పవర్జితాః
జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం తమాహుః పణ్డితం బుధాః.
త్యక్త్వా కర్మ ఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః
కర్మ ణ్యభిప్రవృత్తోఽపి నైవ కిఞ్చిత్కరోతి యః.' భగవద్గీత.

ఇందువలన కర్మఫలము కోరి చేయువారికి ఆఫలము కలుగును, దానిం గోరక చేయు బ్రహ్మజ్ఞానులకు అపవర్గము కలుగును అని తెల్లము.

అవిద్యచే మృత్యువును జయించును, విద్యచే (=జ్ఞానముచేత) మోక్షముం బొందును:—

'విద్యాం చావిద్యాం చ యస్తద్వే దోభయగ్ం సహ
అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృత మశ్నుతే.' ఈశోపనిషత్తు.

చ. పులు మఖశాలికానికటభూముల మేయుచు వేటివెంటఁబె
ల్లలమెడునీరముం దఱిసి యామ్యపతాకన ఘర్మధేను వా
కెళవున నాడువాలభుజగిం గని గోండ్రని యంగలార్చుచున్
గళగతఘంటమ్రోయ నుఱుకం బిడుగుం బలె దాఁకి యుద్ధతిన్. 19

ఘర్మధేనువు = జన్నంపుగోవు ('యజ్ఞః...ఘర్మః - ఇతి పఞ్చదశ యజ్ఞనామాని' - నిరుక్తము), మఖ శాలికా నికట భూములన్ = యజ్ఞశాలకు చెంగటి ప్రదేశములందు, పులు = (రూ. పుల్లు, పిల్లు) పచ్చికను, మేయుచున్, ఏటి వెంటన్ = నది పొడుగునను, పెల్లు = మిక్కుటముగా, అలమెడు = కమ్ముకొనియున్న - ఈఱమున్ = పొదను, తఱిసి = సమీపించి, ఆకెళవునన్ = ఆప్రక్కయందు, యామ్యపతాకన్ అ = యమసంబంధియైన ధ్వజమునే (దానివలె ప్రాణభీతిం గొల్పుచున్న దాని ననుట. - రూపకాలంకారము.), ఆడువాల భుజగిన్ = చలించుచున్న ఆఁడుఁబాముంబోలిన (పులి) తోఁకను (ఉపమేయము), కని = చూచినదై, గోండ్రు అని అంగలార్చుచున్ = అఱచుచు, గళగతఘంట = మెడనుబొందిన (అలంకారార్థము మెడలోఁ వ్రేలఁగట్టిన) గంట, మ్రోయన్ = మ్రోఁగునట్లుగా, ఉఱుకన్ = (ఆవు) దుముకఁగా, (ఆపులి), పిడుగుంబలెన్ = పిడుగో యనునట్లుగా (ఉత్ప్రేక్ష), తాఁకి = కొట్టి, ఉద్ధతిన్ = ఉదుటుతో (అని ముందటి కన్వయము).

యజ్ఞశాల సమీపమున ఏటివెంబడి యజ్ఞధేనువు గడ్డిమేయుచుంబోయి ఒక దట్టంపుం బొదను దఱిసి అచెంత యమునికేతనమో యన చలించుచున్న పులితోఁకను, ఆఁడుఁద్రాచుం బోనిదానిని కాంచి ప్రాణభీతిచే అఱచుచు దాఁటెను. పులియు పిడుగువలె గోవుం దాఁకెను.

'పతాకన' - 'పతాక అనన్' అని భేదించుటలో సంస్కృతీయంబునకు సంధి ప్రశస్తము గాదు, కావున వ్యస్తరూపకముగా గ్రహింపఁబడియె. 'ఘర్మ' శబ్దము ఇట యాగపరముగా వైదికార్థమునం బ్రయోగింపఁబడినది:—'ఘర్మస్వేదేభి ర్ద్రవిణం వ్యానట్' (ఋ. సం. 8. 2, 16, 1), 'ఘర్మైః కవ్యైః పితృభిర్ఘర్మసద్భిః' (ఋ. సం. 7, 6, 18, 4). ధర్మశబ్దము అధ్వరవాచకంబును అగుటగాన 'ధర్మః' అని యేనియు పఠించుకొనవచ్చును - 'అథ ధర్మోఽస్త్రీ పుణ్యే పామాన్య

భావయోః। చాపన్యాయాధ్వరాహింసాయజ్ఞాచార యమేషు వా'. నానా. 'కొళవునన్' - 'కొల వునన్' అని పూ. ము. పా. ఏకవచనమే మేలు, 'భుజగికన్' స్త్రీత్వము చలనాద్యతిశయోచితము.

ఇచట యాగపశువుగా గోవుం జెప్పుట త్రేతాయుగచరిత్రమున అవిరుద్ధము. గవాలంభము కలియుగమునకు నిషిద్ధ మని స్మృతి:—

'అశ్వాలమ్భం గవాలమ్భం సన్న్యాసం పలపైతృకమ్
దేవరాచ్చ సుతోత్పత్తిం కలౌ పఞ్చ వివర్జయేత్.'

పూర్వయుగములలో మహారాజులు పెల్లుగా గవాలంభములు సేయుచుండిరి. చర్మణ్వతీనది ఆకారణముననే ఆనామముం బొందినది.

'వ్యాలమ్బేథాః స్సురభితనయా లమ్భజాం మానయిష్యన్
స్రోతోమూర్త్యా భువి పరిణతాం రన్తిదేవస్య కీర్తిమ్'. మేఘ. ౧-౪౯.

ఉ. గబ్బు సమక్షికం బయి మొగం బడువ, న్తరుపర్ణము ల్పడన్
ద్రొబ్బుచుఁ, గార్మొగిళ్లరొదతోఁ జెఱలాడెడు బొబ్బరింతగా
డ్పుబ్బి విసంజ్ఞగాఁగఁ జెవు లూఁదిన, వల్లవుఁ డుర్విఁ ద్రాలఁగా,
బెబ్బులి గొంతుక్రోల్గఱచి పెల్లున మార్మెడ ద్రెళ్ల దాఁటుచున్. 20

గబ్బు = పులినోటిగవులు, సమక్షికంబు = ఈఁగలతోఁ గూడుకొన్నది, అయి, మొగంబు అడువన్ = ఆయావునకు మొగమును మొత్తుచుండఁగాను (శ్వాసమును నిరోధింపఁగా), తరు పర్ణ ముల్ = చెట్లయాకులు, పడన్ = రాలునట్లుగా, ద్రొబ్బుచున్ = (ఆవును చెట్లబోదెల మీఁదికి) పడఁద్రోయుచు, కార్మొగిళ్లరొదతోఁ జెఱలాడెడు (పా. బురణించెడు) బొబ్బరింత గాడ్పు = నీలమేఘముల యుఱుముతో పాటివచ్చెడు గర్జనగాలి, ఉబ్బి = ఉబికి, విసంజ్ఞగాఁగన్ = విగత సంజ్ఞయగునట్లుగా (సంజ్ఞపోవునట్లుగా - చేతన యుడలునట్లుగా), చెవులు ఊఁదినన్ = (గొల్ల వాని) చెవులలోఁదూఱి శబ్దించుటవలన, వల్లవుఁడు = గొల్ల ('వల్లవః సూపకారే స్యాద్భీమసేనే చ గోదుహి' విశ్వ.), ఉర్విన్ = నేలమీఁద, వ్రాలఁగాన్ = పడిపోవుడు, బెబ్బులి = ఆయుగ్ర వ్యాఘ్రము, గొంతుక్రోల్ = ఆవుయొక్క కంఠనాళమును, కఱచి = కొఱికి, పెల్లునన్ = చెంగున, మార్మెడ = మెడ వెఱ్ఱుప్రక్కకు తిఱుగునట్లుగా, త్రెళ్లన్ = ఆవు నేలంగూలునట్లు, దాఁటుచున్ = (ఆపులి) దాఁటువైచుచు (ముందటికన్వయము.)

'గబ్బు' - పచ్చిమాంసమే ఆహారమై తల్లేశములు దంతములసందున నిఱికికొని చిరకాల ముండుటచేత గవులు; అందు జనించియుండు పురువులనేని దానినయేని తినుటకై ఈఁగలు ముసురుకొనుటచే 'సమక్షికము'. - చూ. మను.

సీ. 'సెలవుల వనదంతములు మూఁగి నెఱెవెట్టఁ।
గ్రొవ్వులు ల్పొదరిండ్ల గుఱుకలిడఁగ.'

'కార్మొగిళ్ల' - నీరుండుటచే నలుపు, నీరిచేతనే ఉఱుము, నీరులేని శరదభ్రమునకు ఉఱు ముండదు; నీరెక్కువయగుకొలఁదిని ఉఱుమునకు గాంభీర్యము హెచ్చు. బహువచనము ఫురి రొలుంగునంతొలె శబ్దధ్వనిభేద మిశ్రార్థము. 'చెరలాడెడు బబ్బరింత' - అని త్రానుదొరగారి

పా., వ్రాఁత ప్రతులన్నిఁటను, - 'పురటించెడు బొబ్బరింత' పూ. ము. పా. 'బొబ్బరింత' శబ్దరత్నాకరమందు లేదు, 'విసంజ్ఞ' సంజ్ఞానాశము కలిగినందుననే పల్లవుఁడు వ్రాలుట. 'వ్రాలఁగా' - వ్రాఁత పుస్తకముల పా, 'కూలఁగా' - పూ. ము. పా.; 'క్రోలు' - రూ. క్రోలి. 'మార్తాడ ద్రెళ్ల దాఁటుట' - రక్తము అధికముగా మొత్తముగా తననోటిలోనికి వచ్చుటయును, ఆవుకొమ్ములు తనకు తగులకుండుటయును, ఆవు త్వరగా చచ్చుటయును.

'బెబ్బులి' - దీనికి 'పెద్ద+పులి' అని సీతారామాచార్యులవారి వ్యుత్పత్తి. చిఱుతపులి పెద్దపులి యనునవి పులిజాతులు. 'బెబ్బులి' శబ్దము జాతిమాత్ర వాచకముగాఁ దోఁపదు, ఉగ్ర వ్యాఘ్ర వాచకముగాఁ దోఁచుచున్నది; పులిశబ్దము బహుదేశభాషాసాధారణము. ప్రాకృతమందలి దేశిభాగములోనుం గలదు. 'వగ్ఘ - సీహయా - పుల్లీ.' హేమ. దేశినామమాల 'పుల్లీ వ్యాఘ్రః సింహశ్చ' తట్టీక. అఱవమందును తెనుఁగునందును వేఁడిమి యర్థముగా 'వెప్పు' అని శబ్దము కలదు; 'ఉప్పు వెప్పునుంగల యప్పిశిత ఖండంబులు' మను. 'వెప్పులి' అని ఉగ్ర వ్యాఘ్ర వాచకము అఱవమునం గలదు. అందలి 'వా' కు ఇందు 'బా' యుండుటయుం గలదు - తె. బెండకాయ - అ. వెండక్కా. తె. బండి - అ. వండి. అట్లే అ. 'వెప్పులి' ఇందు 'బెప్పులి' యై బ సాహచర్యముచేతను, ఆంధ్రోచిత సారళ్యముచేతను, 'బెబ్బులి' యైయుండును.

పులి తాఁకఁగానే ఆవునకు దానినోటి గవులుచేతను దానినోటిమీఁది యీఁగలు తన మొగాన ముసురుకొనుటచేతను రోఁతగలిగి ఊపిరి తిరుగకుండెను. దానిని పులి పడఁద్రోయుటలో అది చెట్ల బోదెలమీఁద పడఁగా వానియాకులు రాలుచుండెను. బెడిదంపు టుఱుమువంటి దాని గర్జన చెవులలో ఘూర్ణిల్లినంతట ఆయావును మేపుచున్న గొల్లవాఁడు విసంజ్ఞుఁడై నేల వ్రాలెను. పులి ఆవుగొంతుకపీకను ('పీక' అని శ. ర.) కొఱికి మార్తాడ పడునట్లు చేసెను. స్వభావోక్తి. పద్యభావము ప్రత్యక్షమువోలె నద్భుతముగా నున్నది.

ఆ. తనువుఁ గొమ్ము గొరిజ గొనకుండ మలఁపుచుఁ,
జప్పు డెసఁగఁ దోఁక నప్పళించి,
శోణితంబు గ్రోలుచునె నేర్పుమై ఘర్మ
గవిని గవికి నీడ్చు నవసరమున. 21

(పులి), తనువున్ = తనదేహమునకు, కొమ్ము = ఆవుకొమ్ము, గొరిజ = ఆవుగిట్టయు, కొనకుండన్ = తగులకయుండునట్లుగా, మలఁపుచున్ = ఆవుదేహమును త్రిప్పుచు, చప్పుడు ఎసఁగన్ = శబ్దము కలుగునట్లుగా, తోఁకన్ = తోఁకతో, అప్పళించి = చఱచి, శోణితంబు = రక్తమును ('రుధిరేఽసృగ్లోహితాస్రరక్తక్షతజ శోణితమ్.' అమ.), క్రోలుచునె = త్రాగుచునె, నేర్పుమైన్ = నిపుణతచేత, ఘర్మగవిన్ = యజ్ఞధేనువును, గవికిన్ = గుహకు, ఈడ్చునవసరమునన్ = ఈడ్చుకొనిపోయెడి సమయమునందు.

పిమ్మట ఆపులి తనదేహమునకు ఆగోవుయొక్క కొమ్ముగాని గొరిజగాని తగులకుండునట్లు ఉపాయముగా దానిని త్రిప్పుచు, శబ్దమగునట్లుగా తోఁకతోఁ గొట్టుచు దానిని నిర్వ్యాకులముగా భుజించుటకై గుహలోని కీడ్చుకొని పోవుచుండెను. ఆసమయమునందు,

'అప్పళించు' తద్భవము, 'ఆస్ఫాలించు' తత్సమము.

చ. పొలమరు లంది కూఁత లిడ, భూసురు లన్న దిలోన వార్చి, ప్రాఁ
కుల తుద లెక్కి, చప్పటలు గొట్టి యదల్పఁగ, సాహిణీలు మా
వులఁ బఱపంగ, వైచి సెలవు ల్వెస నాకుచుఁ బోయె వృక్షమం
డలికయి తేలుచున్ గుటగుటధ్వని సారె మలంగి చూచుచున్. 22

పొలమరులు = పొలము కాపరులు ['పొలమరియనఁగఁ గాపును వితమరిదోఁచు' ఆం. 8 (వాశా. 49)], అంది = సమీపించి, కూఁతలిడన్ = కేకలు వేయుటచేతను, భూసురులు = బ్రాహ్మణులు, అన్నదిలోనన్ = ఆయిత్నమతియందు, వార్చి,... సాహిణీలు = రౌతులు, మావులన్ పఱపంగన్ = గుఱ్ఱములనెక్కి పులిదెసకు వేగముగా తఱిమినందునను, వైచి = (పులి గోవును) విడిచిపెట్టి; సెలవుల్ = పెదవుల మూలలను, నాకుచున్, గుటగుటధ్వని, సారెన్ = మాటిమాటికి, మలంగిచూచుచున్ = వెనుకకుఁదిరిగి పరికించుచు, వృక్షమండలికయి = చెట్లజీబునుగూర్చి, తేలుచున్ = పొడసూపుచు, వెసన్ పోయెన్ = వడిగా నేఁగెను.

పొలము కాపరులుకూడి యఱచినందునను, బ్రాహ్మణులు ఆపన్నివారణార్థము కృతాచమనులై చెట్లతుదలకెక్కి చప్పటలుకొట్టి బెదరించుటచేతను, రౌతులు గుఱ్ఱముల నెక్కి తనమీఁదికి తఱుముకొని వచ్చుటచేతను, పులి గోవును వదలి మాటిమాటికి వెనుకకుఁదిరిగి చూచుచు, గుటగుట ధ్వనిసేయుచు, పెదవిమూలలను నాకుచు, తటాలున చెట్లజీబులోనికి పాఱిపోయెను. 'వార్చుట' - ఆపన్నివారణోప్సిత సిద్ధ్యర్థము.' 'సాహిణీలు' - దీర్ఘాంతరూపము మఱెచ్చటను గనఁబడలేదని శబ్దరత్నాకరము. 'మావుల' - 'తూపులన్' అని పా. సెలవు... చూచుచున్' - ఇందుస్వభావోక్తి కలదు, 'సెలవులు నాకుట' తిండికై నోరూఱుటచేత - 'ధ్వని' కోపముచేత, 'మలంగి చూచుట' - మరలంబోయి తెచ్చుకొనుట సాధ్యమో యని కనుంగొనుటకు, 'మండలికి' - కాన రాక తప్పించుకొనుటకు - 'గుటగుట ధ్వని' - ఇది సిద్ధసమాసము; కాదేని రెండవటాకు గురుత్వమురాదు. 'ఘుటఘుటధ్వని' - పూ. ము. పా.

క. జాఱుజాఱుకని నెత్తురు వెలి
కుఱుకుచు రొదసేయ, నఱితి యొడపినె యూర్పుల్
పఱవ, మిడిగ్రుడ్ల వణఁకుచుఁ,
గొఱప్రాణముతోడఁ దన్నుకొను నమ్మొదవున్. 23

జాఱుజాఱుకు అని = జాఱుకు జాఱుకు అను శబ్దముతో, నెత్తురు, వెలికిన్ = దేహము నుండి, బయటికి, ఉఱుకుచున్ = ఉబికిపాఱుచు, రొదసేయన్ = చప్పుడుగావించుచుండఁగా, అఱితి యొడపిన్ ఎ=గొంతుగండినుండియే, ఊర్పుల్ = నిశ్వసితములు, పఱవన్ = వడివడిగా ప్రసరించుచుండఁగా, మిడి గ్రుడ్లన్ = మందఱిఱిఱికిన కనుగ్రుడ్లయందు, వణఁకుచున్ = కంపిల్లుచు, కొఱప్రాణముతోడన్ = కొనయూపిరులో, (గుడిగుడిజీవముతో), తన్నుకొను, అమ్మొదవున్ = ఆధేనవును - స్వభావోక్తి.

'జాఱుజాఱు కని' - ఐ. పీ. పా. 'చుఱుచుఱుకన' పూ. ము. పా. ఈశబ్దము ఈయర్థమున శబ్దరత్నాకరములో లేదు.

సీ. విన్నవించుటయు ఋత్విజులఁ బ్రాయశ్చిత్త
మడిగె రా; జడిగిన నడుగు మనిరి
వారు కసేరువుఁ దా రెఱుంగక పోయి;
యతఁడును శునకుని నడుగు మనియె;
నతఁడు దాను నెఱుంగ నని పల్కి, 'నృప, విను;
మా ఋత్విజులపిండు నాకసేరు
వేను నెఱుంగ లే; మిఁక నొక్కఁడే మెఱఁగ,
దిల మఱి యెవ్వఁడు నెఱుఁగఁ; డెవ్వఁ
తే. డేని సప్తాంగములు నీకు నిచ్చి చెట్లు
వట్టి పెన్రాలతిప్పలు వట్టి తిరుగు,
నట్టిఖాండిక్యుఁ డొక్కఁడ యరయ నెఱఁగె
నే నెఱుఁగు; వేఁడు మది కర్జమేని' యనిన. 24

ఋత్విజులన్ = యజమానునివలన ధనసత్కారము పొంది యజ్ఞము చేయించు బ్రాహ్మణులు, ప్రాయశ్చిత్తము = యజ్ఞపు మొదవిట్లు హత మయినదోషమును పోఁగొట్టుకొనునట్టి క్రియ, కసేరువున్ = కసేరు వను పేరి విద్వాంసుని, శునకునిన్ = శునకుఁ డను పేరి విద్వాంసుని, పిండు = సమూహము, సప్తాంగములు = స్వామ్యమాత్య సుహృత్కోశరాష్ట్ర దుర్గబలములు, నీకు నిచ్చి = నీకు లోఁబఱిచి (స్వామి యయినతాను లోఁబడుటయే స్వామినిచ్చుట), చెట్లు = వృక్ష సమూహములను - వట్టి = శూన్యములయిన - పెనురాలతిప్పలు = పెద్దశిలలకొండలను (పా. విరిగి|చెట్టుచెన్నాళ్లు తిప్పలు), పట్టి = ఆశ్రయించి, అరయన్ = మే మాలోచించి చూడఁగా, అది = అతని వేఁడుట, కర్జమేని = కార్యమేని = చేయఁదగినపనియేని, వేఁడుము = అతనిం బ్రార్థింపుము.

యజ్ఞగవి వ్యాఘ్రహత యైనందులకు రాజు ప్రాయశ్చిత్త మడుగఁగా ఋత్విక్కులును కసేరువును తమకు తెలియ దనిరి. శునకముని ఖాండిక్య నడుగు మనియె.

చ. నరపతి పల్కె, 'మౌని వర, నారిపు నిష్కృతి వేఁడఁబోయిన
న్ధర హతుఁ జేసెనేని సవనంపు ఫలం బొడఁగూడుఁ; గాక మ
త్సరగతిఁ జెప్పె నేని మఖతంత్ర మతంత్రముఁ గాక పూర్ణ మౌ;
నిరుదెఱఁగు న్మదీప్సితమె యేఁగెద' నంచు రథాధిరూఢుఁ డై. 25

మౌనివర = ఓశునకముని, నారిపున్ = నావైరిని (ఖాండిక్యుని), నిష్కృతి = ప్రాయశ్చిత్తము, వేఁడఁబోయినన్ = నే నడుగఁబోయినంతట, (అతఁడు నన్ను), ధరన్ హతుఁ జేసెనేని = నేలంగూల్చెనేని (= చంపినయెడల), సవనంపుఫలంబు = యజ్ఞఫలము ('సవనం త్వధ్వరే స్నానే సోమనిర్దళనేఽపి చ' మేది.), ఒడఁగూడున్ = నాకుం జేకుఱును; కాక = అటుగాక (నన్ను చంపక), మత్సరగతిన్ = ఒకరిమీఁదను ఓర్పుమార్గమున (ద్వేషబుద్ధిలేక - 'మత్సరోఽన్యశుభ ద్వేషే తద్వత్కృపణయో రపి' అమ.), చెప్పెనేని = ప్రాయశ్చిత్తమును తెలిపినయెడల, మఖ

తంత్రము = వాయజ్ఞప్రయోగము; అతంత్రము = వికలము, కాక,...మత్ ఈప్సితమె = నాకు ఇష్టమె,...అంచుఁ బల్కి = అని వచించి, రథ అధిరూఢుఁడు = తేరు ఎక్కినవాఁడు...ఐ - (ముందటి కన్వయము).

కేశిధ్వజుఁడు 'ఓ మునీంద్రా, నేను ఖాండిక్యుని ప్రాయశ్చిత్త మడుగం బోఁగా అతఁడు నన్ను చంపెనా నాకు క్రతుఫలము దక్కును, సాధుత్వముచే ప్రాయశ్చిత్తము చెప్పెనా నాక్రతువు సంపూర్ణముగా ఈడేఱును. రెండువిధములను నాకు మేలే, కావున ఆతనికడకే పోయెదను' అని పలికి రథ మెక్కెను. - వికల్పాలంకారము.

ఈపద్యములో 'పల్కె.' అని సమాపకక్రియగా పూ. ము. పా.; ఆపాఠమున 'రథాధిరూఢుఁడై' అనుచోట అగుధాతువునకుం గర్త యుండదు; పల్కుటయే పూర్వకాలికము గావలయు, కావున 'పల్కి' అని మార్పు చేయఁబడినది.

క. హరిణాజినోత్తరీయుఁడు
నిరాయుధుఁడు నగుచు నతని నెల వగు నడవిన్
జొరఁ, గొట్టికాండ్రు దెక్కముఁ
బరికించి, యెఱింగి, కలయఁబడి, కూఁత లిడన్. 26

హరిణ...డు. - హరిణ అజిన = జింకతోలు - ఉత్తరీయుఁడు = పైవస్త్రముగాఁ గలవాఁడును, నిరాయుధుఁడును = కైదువులులేనివాఁడును, అగుచున్ (కేశిధ్వజుఁడు కర్త), అతని నెలవు = ఖాండిక్యునిమనికి, అగు = అయిన - అడవిన్ = అరణ్యమును, చొరన్ = ప్రవేశింపఁగానే, కొట్టికాండ్రు = వేగులవాండ్రు [పా. కోటి], టెక్కమున్ = ఇతని తేరిజెండాను, పరికించి = కని, ఎఱింగి = ఇతఁ డని తెలిసికొని, కలియఁబడి = కలసి మొత్తముగా, కూఁత లిడన్ = వలసవారికి తెలియునట్లుగా కూఁతలు పెట్టఁగా.

కేశిధ్వజుఁడు జింకతోలు ఉత్తరీయముగాఁ దాల్చి, కైదువులేక ఖాండిక్యుని నివాసమయిన యడవి కేఁగఁగా, కొండకోనల నున్నకొట్టికాండ్రు జెండాను చూచి యితఁ డని యెఱిఁగి కూఁతలిడి వలసవారికిం దెలియఁబఱిచిరి.

ఆ. వలస బెదర, నృపతి కలఁగక ప్రజవగ
లార్పఁ బనిచి, కనుమలందు నిలువ
వేలు వేఱ యేర్చి విలుమందిఁ బనిచి, తాఁ
దడుకు పెండె మలుక వోడమ వెడలి. 27

వలస = వలసవచ్చియున్న జనులు, బెదరన్ = భయపడఁగా, నృపతి = ఖాండిక్యుఁడు, కలఁగక = కలఁతపడక, ప్రజవగలు = ప్రజయొక్క దుఃఖములను [- పొగలు పా. పొగలు అని నామవాచకము వ్యర్థము], ఆర్పన్ = పోఁగొట్టుటకు, పనిచి = తగినవారిని నియమించి, కనుమలందున్ = [illegible]దలసందులలోపలందు, నిలువన్ = వైరులను ఎదురుటకై కనుపెట్టుకొనియుండుటకు, వేలువేఱ = వెవ్వేఱుగా, విలుమందిన్ = విలుకాండ్రబలమును, ఏర్చి = ఏర్పరించి (ఈయాకనుమలయందు ఇరువిరు ఉండవలసిన దని నిర్ధారించి), పనిచి = ఆయా కనుమలకుం బంపి-

తోఁ, అలుక, పొడమఁగ = పుట్టఁగా (కోపముతోఁ గూడుకొన్నవాఁడై), తదుపరి పెంరెము వెడలి = వెలుగునటు చేసిన పలుగాఁడితలుపును తెఱచికొని వెలువడి.

కలసవచ్చియున్నవారు తమ్ము సంహరింప శత్రువు వచ్చుచున్నాఁడని భయపడఁగా ఖాండిక్యుఁడు వారిభయమును తీర్చుటకు కొందఱ నియమించి వైరిసేనలరాక నడ్డగించుటకై వేఱువేఱు కనుమలకు వేఱువేఱు విలుకాండ్రను పంపి తాను కోపోద్దీపితుఁడై కంపకోటయొక్క పెంరెముం దెఱచికొని వెడలినవాఁడై.

క. వచ్చు రిపుఁ జూపులనె చుఱు
వుచ్చుచు, సిరిఁ గొనుట మగుడఁ బొడముట రుష ము
చ్చిచ్చున లావెచ్చఁగ వి
ద్యుచ్చలచాపమునఁ దూపు దొడుగుచుఁ బలికెన్. 28

వచ్చు (చున్న) - రిపున్ - పగతుని, చూపులనె=తనదృష్టులచేతనే, చుఱువుచ్చుచున్ = కాల్చుచు, సిరిన్ = (తన అనఁగా ఖాండిక్యుని యైశ్వర్యమును, కొనుటన్=హరించుటచేతను, మగుడన్ = వెండియు, పొడముటన్ = జనించుట (వచ్చుట) చేతను, రుషన్=కోపముచేతను, ముచ్చిచ్చునన్ = ఈమూఁడు ననెడి మూఁడుచిచ్చులచేత, లావు ఎచ్చఁగన్ = బలము అతిశయింపఁగా, వి...నన్ - విద్యుత్ = మెఱపువలె - చల = చలించుచున్న - చాపమునన్ = వింటియందు (ఒండె - చాపలతన్ = తీఁగవంటి వింటియందు), తూపు దొడుగుచున్ = అమ్మును సంధించుచు, పలికెను.

వచ్చుచున్న శత్రువును చూపులచేతనే దహించుచు, తనసిరిం గొనుటచేతను, మరల తన మీఁదికి వచ్చుటచేతను, తనకోపముచేతను - ఈమూఁడునిప్పులచేతను కలిగిన బలముకలవాఁడై మెఱుపువలె చంచల మయినవింట నమ్మేర్చుచుం బలికెను. 'సిరిఁగొనుట...ముచ్చిచ్చునన్' వ్యస్త రూపకము.

'ముచ్చిచ్చునను వెచ్చమరి' పూ. ము. పా. (వెచ్చ = వేఁడి - అమరి = కలిగి. - 'ముచ్చిచ్చున లావెచ్చఁగ' అనియు పా.); 'చాపలత' - 'చాపజ్య' పూ. ము. పా. ఇందు 'జ్యా'శబ్దము ఏకాక్షర మగుటచేత 'జ్య' - అని హ్రస్వము అశాస్త్రీయము. మఱి 'చాపలతన్' అనుపాఠములో నారిని చెప్పవలదా యనిన, వలదు; 'వింట నమ్మేర్చి బోయ వెస్వెంటఁ దఱుము' అని పాండురంగమాహాత్మ్యము. 'విద్యుచ్చలధను మార్వి' అనియేని పఠింపవచ్చును. ధనుశ్శబ్దము ఉకారాంతమును గలదు. 'ధనుః పుమాన్ రాశిభేదే ప్రియాళద్రౌ శరాసనే' ఇతి సాన్తేషు మేదినీ.' - అని రామాశ్రమి. పీఠికయందు దీనిచర్చం గనుఁడు.

మ. ధన ధాన్య ద్విర దాశ్వ గోగణ సమేతం బెల్ల సామ్రాజ్యముల్
గొనియుం జాలక తాటకేయ పలభుక్కూటాకృతిం జింకతో
లున నాచ్ఛన్నుఁడవై ప్రశాంతుగతి మాలోఁ జొచ్చి ప్రాణంబులున్
గొన నేతెంచెదె? దుర్మతీ, కెడపెద న్గ్రూరంపు భల్లంబునన్. 29

దుర్మతీ = ఓరిదుష్టబుద్ధీ, ధన...బు = ధనములు ధాన్యములు ఏనుఁగులు (ద్వౌ రదౌ యస్య సః = రెండుకోఱలు కలది) గుఱ్ఱములు పసులమందలు - వీనితో కూడుకొన్నట్లుగా, ఎల్ల

సామ్రాజ్యమున్ = సకలైశ్వర్యమును, కొనియున్ = హరించియును, చాలక = తనివి తీఱక, తా...తిన్ - తాటకేయ = తాటకాసురుఁడగు మారీచుఁ డను - పలభుక్ = పొలదిండియొక్క (‘పలం మున్మానమాంసయోః’ నానా.) - కూట ఆకృతిన్ = మాయ రూపుతో

[‘మాయానిశ్చలయన్త్రేషు కైతవానృతరాశిషు।
అయోఘనే శైలశృఙ్గే సీరాఙ్గే కూటమస్త్రియామ్.’],

జింకతోలునన్, ఆచ్ఛన్నుఁడవు = కప్పఁబడినవాఁడవు, ఐ, ప్రశాంతుగతిన్ = కామక్రోధాద్యరిషడ్వర్గము ఉడిగినవానివలె,...కొనన్ = హరించుటకు, ఏతెంచెదె = వచ్చుచున్నావా? క్రూరంపుభల్లంబునన్ = తీక్ష్ణమయిన బల్లెముతో, కెడపెదన్ = నిన్ను పరిమార్చెదను.

ఓయిదుష్టుఁడా, ధనధాన్యాదికమయినమదీయైశ్వర్యము నంతయు హరించియుం దనియక, మారీచాకృతిగా జింకతోలు దాల్చి ప్రశాంతవేషంబున మాలోఁ జొచ్చి తటివేచి మా ప్రాణములంగూడ హరింప వచ్చుచున్నావా? ఇదె నిన్ను వాఁడిబల్లెముతోఁ గూల్చెదను.

‘గోగణ’ - ‘గోధన’ అను పూ. ము. పాఠమున ధనశబ్దము రెండుమార్లు వచ్చిన దని ఇందు ‘గణ’ అని మార్పఁబడినది. ‘సామ్రాజ్య’ - పా. ‘సామగ్రి.’ ‘తాటకేయ పలభుక్కూటాకృతిన్’- పదార్థవృత్తి నిదర్శన. మారీచుఁడు జింకవేషమున వచ్చి శ్రీరాములను వంచించినకథ నిట ననుసంధించుకొనవలయును. ‘ఏతెంచెదె’ - పా. ‘ఏతెంచితె’

మహాస్రగ్ధర

అనినం, జేయెత్తి, “యోహో, యలుగక విను; కా నాతతాయి, న్ప్రమాదం
బున వైకల్యంబు యాగంబునకుఁ బొడమ, నే భూసురశ్రేణి వేఁడన్,
నిను నావేదించి పంపె; ‘న్నృప, యతఁడెఱుఁగు న్నిష్కృతి; న్వాఁడు పోపొ’
మ్మని, కోప మ్మైన ర్గోప మ్మయిన విడువు; మె క్కైన మే లింక” నన్నన్. 30

అనినన్ = ఖాండిక్యుఁడు ఇట్లు పలుకఁగా, (కేశిధ్వజుఁడు), చే = హస్తమును,...కాను ఆతతాయిన్ = చంపవచ్చినవాఁడను (‘ఆతతాయీ వధోద్యతః’ అమ.) కాను, ప్రమాదంబునన్ = మాయేమఱుపాటుచేత, యాగంబున వైకల్యంబు పొడమినన్, నేన్...శ్రేణిన్ = సమూహమును, వేఁడన్ = (ప్రాయశ్చిత్తమును) అడుగఁగా, (ఆభూసుర సమూహము), నినున్ ఆవేదించి = నిన్ను నిర్దేశించి, పంపెన్ = నన్నుపంపెను,...రోపమ్ము = బాణము (‘పత్త్రీ రోప ఇషు ర్ద్వయోః’ అమ.)...

ఖాండిక్యుఁ డిట్లు పలుకఁగా, కేశిధ్వజుఁడు చే యెత్తి ఇట్లు బదులు చెప్పెను;—నేను నిన్ను చంప రాలేదు. నాకు ప్రమాదంబున యాగములో వైకల్యము సంభవించినది. అందులకుం బ్రాయశ్చిత్తము నేను ఋత్విగాదుల నడుగఁగా, వారు నీ వయినం జెప్పఁగల వని తెలిపి నీకడకు న న్నంపిరి. ఇది వృత్తాంతము; నీవు నాపై కోపము విడిచి ప్రాయశ్చిత్తము చెప్పినను సరియే, వైరి నగుట నన్నుఁ జంపినను సరియే.

‘చేయెత్తుట’ - హెచ్చరికకొఱకు. ‘పంపెన్’ - శ్రేణి కర్తగాన ఏకవచనము.—‘కోప మ్మయిన రోపమ్మయిన విడువుము’ - వికల్పాలంకారము.

ఆతతాయిని కా నని చెప్పుకొనుట యేలన, ఆతతాయిని అవిచారితముగా పరిమార్పవలయు నని ధర్మశాస్త్రము.

'గురుంవా బాలవృద్ధౌ వా బ్రాహ్మణం వా బహుశ్రుతమ్
ఆతతాయిన మాయాన్తం హన్యా దే వావిచారయన్.' మనుస్మృతి.
(ఈ క్రింది యాఱుగురకు ఆతతాయిసంజ్ఞ —
'అగ్నిదో గరదశ్చైవ శస్త్రోన్మత్తో ధనాపహః
క్షేత్రదారహరశ్చైతాన్ షడ్విద్యా దాతతాయినః.' శుక్రనీతి).

'పోపొమ్ము' = పొమ్ముపొమ్ము - 'ఆమ్రేడితమందు మధ్యమ ముదుబులకు లోపము విభాష నగు.' బా. వ్యా. సం. 48.—ద్విరుక్తి ఆదరాతిశయముచేత.

వ. అనిన, నతండు తరుషండంబు సొచ్చి, మంత్రి పురోహిత ప్రభృతి సుహృజ్జనంబులకుఁ దద్వృత్తాంతం బంతయుం జెప్పి, మంతనంబునకుం జొచ్చిన మంత్రు లి ట్లనిరి. 31

అతండు = ఖాండిక్యుఁడు, తరు షండంబు = వృక్షమండలిని ('షణ్డః స్త్రీలో బలీవర్దే షణ్డం తు కానసే భవేత్' అజయ.),...మంతనంబునకుఁ = ఆలోచనకు,...

క. "పాలుగలవాఁడు మన కొక | జాలి యిడక తానె తారసానకు వచ్చెన్;
వేళ యిదె, లెమ్ము, నృప, కృప | చాలు, న్గారాకు మేపి చంపకు ప్రజలన్. 32

పాలుగలవాఁడు = దాయాదుఁడు, ... జాలి = ఖేదమును, ఇడక = కలిగింపక, తార సానకున్ = సమీపమునకు,...కృప చాలున్ = వైరిమీఁద కరుణ వహింపకుము,...కారాకు = ముదురాకులు.

దాయాదుఁడు మన కేశ్రమయు కలిగింపక సమీపమునకు వచ్చియున్నాఁడు, వానిం గూల్చుట కిదియే సమయము; ఓరాజా, వానిపై కరుణింపకుము. వానివలన ఈ ప్రజలు ఇట బ్రదుకకై కారాకులు మేయుచున్నారు. వానిం గూల్చి వీరి కీకష్టమును తొలఁగింపుము.

'కారాకు' - అడవిలో మంచిభోజనము దొరకక ఆకలములు మేసి జీవించుచున్నా రనుట.

ఉ. అంటలు గట్టి చెల్కలకు నాండ్రును బిడ్డలుఁ గూరఁగోయఁ బోఁ,
గంటకము ల్పదాబ్జములఁ గాఁడ నొదర్చిన నొప్పిఁ గూయిడన్,
గంటికి నిద్రగానకొదుఁగంబడి వేఁగెద మిందు; నొక్కమా
కంటయ కాదు; నీవు వడునట్టియవస్థ వచింప శక్యమే? 33

ఆండ్రును = (మా) భార్యలును, బిడ్డలును, అంటలు గట్టి = గుంపులు కూడి, చెల్కలకున్ = చెలకలకున్ = బీటి నేలలకు,...కంటకముల్ = ముండ్లు, పద అబ్జములన్ = అడుగుఁదమ్ములయందు, కాఁడన్ = గ్రుచ్చుకొనఁగా, ఒదర్చిననొప్పిన్ = ఊడలాగిన బాధచేత, కూయిడన్ = ఏడ్చుచుండఁగా, ఒదుఁగంబడి = ఒదిఁగి, వేఁగెదము = తపించుచున్నాము, ఇందున్ = మనలో, ఒక్కమాకున్ అంటయకాదు = మాకుమాత్రమే ఈకడగండ్లనుటయే గాదు....

మాభార్యలును బిడ్డలును బీళ్లకు కూరఁ గోసికొనుటకు పోఁగా, కాళ్లలో ముండ్లు గ్రుచ్చుకొనఁగా, వానిని ఊడలాగిన నొప్పిచే వారు రాత్రి అంతయు నేడ్చుచుండుటచేత, మాకు నిద్ర

పట్టుట లేదు. ఈకష్టము మాకుమాత్రమే అని మేము చెప్పుకొనుటగాదు, నీవు పడుచున్న దుర వస్థను వర్ణింపఁదరమా? - మాకొఱకును నీకొఱకునుంగూడ ఈపగతుని సంహరింపు మనుట. - స్వభావోక్తి.

'చెల్కులకుఁ' - 'చేలకును' పూ. ము. పా. 'పదాగ్రముల' పూ. ము. పా. 'పదాబ్జముల' సీ. పా. - స్త్రీలయు బిడ్డలయు పాదములుగాన మృదుత్వమును సూచించుటకు అబ్జోపమ; అగ్రమునకే కంటకములు గ్రుచ్చుకొను నను నియమము లేదు. 'కాఁడ నొదర్చిన' - వ్రాఁత ప్రతులపా., సీ. పా.; 'కాఁడఁగఁదూసిన' పూ. ము. పా. 'కూయిడకుఁ' - ఇత్వసంధి - 'కూయుడుకుఁ' అని పఠించిన సరిపడును. 'అయ్యోడుకుఁ' అని యొక పా.

తే. స్వామ్యమాత్య సుహృత్కోశ జనపద బల
దుర్గములు స్వామి గలిగినఁ దొలుతఁ గలవు;
అంగి సుఖియైన నంగంబు లటకు మును పె
చాల సుఖు లౌట మనకు దృష్టంబు గాదె? 34

స్వా...లు - స్వామి = ఱేఁడు ('స్వామీ త్వీశ్వరః పతి రీశితా' అమ.), అమాత్య = మంత్రులు ('మన్త్రీ ధీసచివోఽమాత్యః' అమ.) - సుహృత్ = మిత్రులు ('అథ మిత్రం సఖా సుహృత్' అమ. - సుహృద్దుర్హృదౌ మిత్రామిత్రయోః' సూ. - అన్యత్ర సుహృదయః దుర్హృదయః' - అని సి. కౌ.) - కోశ = బొక్కసము ('కోశోఽస్త్రీ కుట్మలే ఖడ్గపిధానేఽర్థౌఘ దివ్యయోః' అమ.) - జనపద = రాష్ట్రము - బల = చతురంగబలములు ('బలం సైన్యం' రామాశ్రమి.) - దుర్గములు = కోటలు, (అనునివి), స్వామి గలిగినఁ = ఱేఁడు ఉండెనేని, తొలుతఁ కలవు = అంతకుముందే సిద్ధముగా నుండును; అంగి = అవయవి (శరీరి = ఆత్మ), సుఖి ఐనఁ = సుఖముగా నుండినయెడల, అంగంబులు=అవయవములు,...దృష్టంబు = ప్రత్యక్షాను భూతము...

సప్తాంగములలో రాజు కలిగెనేని కడమయంగములు అప్పుడే కలవు. ఆత్మ సుఖముగా నున్న అవయవములు సుఖముగా నుండుట ఎఱిఁగినదేగదా. - కావున నీసిద్ధిని ముందుగా చూచు కొనవలసిన దని భా. - అప్రస్తుతప్రశంస, అర్థాంతరన్యాసంబును.

క. అతనిపని దీర్ప రాజ్య । ద్వితయము నినుఁ జేరు; నెట్టివెరవున నైనన్
క్షితిపుల కరిజయము ధనో । న్నతియుఁ బ్రజాసదయరక్షణము ధర్మంబుల్. 35

అతనిపని దీర్పన్ = అతనిం జంపినయెడల, రాజ్య ద్వితయము = రాజ్యములదోయి=రెండు రాజ్యములును,...వెఱవునన్ = ఉపాయముచేత,...క్షితిపులకున్ = భూపతులకు, అరిజయము= శత్రువులను జయించుటయు, ధన ఉన్నతియున్ = ధనవృద్ధియు, ప్రజా సదయ రక్షణమున్ = ప్రజలను దయతోఁ గాపాడుటయు, ధర్మంబుల్ = విహితకృత్యములు.

అతనిం గడపెదేని రెండురాజ్యములును నీకే వచ్చును. ఏయుపాయముననేని వైరులం దును ముటయు, ధనవృద్ధి గావించుకొనుటయు ప్రజలను దయతోఁ గాచుటయు రాజధర్మములు.— కావున అవి నీకును ధర్మములు అనుట. అప్రస్తుతప్రశంస.

'సదయ' వ్రాఁతపా. - 'నీతి' పూ. ము. పా.

క. అన్యాయంబున దుస్సహామన్యుం । డగు ప్రబలరిపుని మడియించిన ధ
ర్మన్యక్కృతి కగు నిష్కృతి । సన్యాయంబుగఁ బ్రజాళి సంరక్షింపన్. 36

దుస్సహామన్యుండు=సైఁపరాని క్రోధముగలవాఁడు ('మన్యుర్దైన్యే క్రతౌ క్రుధి' అమ.)' అగు - ప్రబలరిపుని=బల్లిదుఁడయినశత్రువును, మడియించిన ధర్మన్యక్కృతికిన్ = పరిమార్చినందుచేత నగు నధర్మమునకు (ధర్మ - ధర్మముయొక్క - న్యక్కృతి = క్రిందుపఱుచుట), ప్రజాళిన్ = జనసమూహమును, సన్యాయంబుగన్ = సమంజసముగా, సంరక్షింపన్ = పరిపాలించుటచేత, నిష్కృతి = ప్రాయశ్చిత్తము, అగున్.

ద్రోహియు బల్లిదుఁడు నయిన శత్రువును అన్యాయముగా వధించినపాపము ప్రజలను చక్కఁగా పాలించుటచేత తొలఁగును. సామాన్యముగా చెప్పినమాట విశేషముగా ఈరాజునకును ఇతని యావైరికిని అన్వయించుచున్నదిగాన అప్రస్తుత ప్రశంసాలంకారము.

'అన్యాయంబునన్' - ఇచట నఞునకు విరోధ మర్థము - న్యాయవిరుద్ధముగా ననుట.

క. తనరాష్ట్రము చెడ వచ్చిన । ననిమిషపతి విప్రుఁ డనక యాచార్యుఁ ద్రిశీ
ర్షునిఁ దునుమఁడె? విడువుము దయ; । నిను నమ్మిన ప్రజలు నవయ నీ దయ యేలా?

అనిమిషపతి=ఇంద్రుఁడు, తనరాష్ట్రము = ఇంద్రునిదేశము, చెడన్ వచ్చినన్=చెడునట్లు సంభవింపఁగా, విప్రుఁడు అనక = బ్రాహ్మణుఁ డని సంకోచింపక (బ్రహ్మహత్యకు వెఱవక), ఆచార్యున్ = గురువైనట్టి, త్రిశీర్షునిన్ = విశ్వరూపుని, తునుమఁడె = కడపలేదా ('తం హేన్ద్ర ఉవాచ...య స్త్వాం విజానీయాం త్రిశీర్షాణం త్వాష్ట్రమహనమ్' అని కౌషీతకి బ్రాహ్మణోపనిషత్తు.), దయన్ = పగతునిమీఁది కృపను, ...నవయన్ = (అన్నములేక) కృశించుచుండఁగా, ...

ఇంద్రుఁడు త్రిశిరునిచేత తనదేశమునకు చేటు కలుగనుండఁగా, వానిని విప్రుఁ డనియేని గురుఁ డనియేని విచారింపక తునుమలేదా? అట్లే నీవును ఇతనిం దునుమవలయును. నీజనులకు ఇతనివలన అన్నలోపము కలుగుచుండఁగా ఇతనియందు నీవు దయయుంచుట సరిగాదు. సమయాన నుపయోగపడని నీదయ నీ ప్రజలమీఁద నీకు ఉన్నమాత్రాన నేమి ప్రయోజనము?

క. శిష్టు నిను నింతఁ జేసిన । దుష్టాత్మునిఁ బిలుకు మార్చి, దురితము పిదపన్
నష్టంబుగ, భూవల్లభ, । యిష్టాపూర్తములు సేసి యొసఁగఁగ రాదే? 38

భూవల్లభ = ఓరాజా, శిష్టున్ = సదాచారసంపన్నుని,...పిలుకుమార్చి = పరిమార్చి, దురితము = ఆపాపము, పిదపన్ = పిమ్మట, నష్టము కాన్ = పోయిన దనునట్లుగా (తొలంగుటకుఁగాను), ఇష్టాపూర్తములు = క్రతువులును తటాకాది నిర్మాణములును, ('ఇష్టం చ పూర్తం చ = ఇష్టాపూర్తే - 'క్రతుకర్మేష్టం పూర్తం ఖాతాది కర్మచ' అమ.),...

మహారాజా, సదాచారసంపన్నుని నిన్ను ఇట్టి పాటొందించిన యాదుష్టుని రూపుమాపి ఆపాపమును పిమ్మట ఇష్టాపూర్తములచేత పోఁగొట్టుకొమ్ము.

'దురితము' పోరనివానిని నిరాయుధుని దీక్షితుని చంపుటగాన.

తే. ఇంక రెన్నాళ్లు సూచి, నీవంకఁ దెగువ
గలుగ కుండినఁ బ్రజ లూళ్లు దలఁచి పోవ,

మౌని వగుటయె యొండె, విహీనసంధి
నతనిఁ గను టొండె గా కొండు మతము గలదె? 39

రెన్నాళ్లుచూచి = కొన్నిదినములు ప్రతీక్షించి, నీవంకన్ = నీవలన, తెగువ = సాహసము,... ఊళ్లు తలఁచి = వారివారి గ్రామములను స్మరించుకొని, పోవక = పోయినపిమ్మటఁ, మౌనివి = అడవిలో తపస్సుచేసికొనుచుండు వాఁడవు, అగుటయె ఒండెన్ = అగుటయొగానీ, విహీనసంధిన్ = ఎదిరికి మహాఫలంబును తనకు అల్పఫలంబును అగు నొడంబడికచేత,...ఒండు మతము = వేఱుమార్గము (ఆరెండుమార్గములును సరిగానందున ఇప్పుడు తెగువ వహించి వైరిం బరిమార్పుము అని భా.), - వికల్పాలంకారము.

'రెన్నాళ్లు' కొలఁదిదినము లనుటకు లోకోక్తి, 'రెన్నాళ్లు' - 'అన్యంబులకు సహిత మిశ్రార్థ్యంబులు కొండొకచోఁ గానంబడియెడి.' బా. వ్యా. సం. 38. ఇట్లే 'రెన్నెల్లు', 'మూన్నాళ్లు.'

క. జనవర, తపమునకుం జొ । చ్చినఁ గన్నులు మూసికొంటె సెల; వింతియకా
క నిదిధ్యాసకు బ్రహ్మం । బెనయునె! పరిభవపుశల్య మెదలో మెఱమన్. 40

జనవర = ఓరాజా, పరిభవపుశల్యము = అవమాన మనెడి యలుఁగు ('శల్యం శఙ్కౌ శరే వంశే కమ్బి కాయాం చ తోమరే' విశ్వ.), ఎదలోన్ =గుండెలో, మెఱమన్ = మెదలుచుండఁగా, తపమునకుం జొచ్చినన్ = తపస్సు చేయం బూనినచో,... సెలవు = ఉపయోగము,... నిదిధ్యాసకున్ = ఏకాగ్రధ్యానమునకు, బ్రహ్మంబు = పరమాత్మ, ఎనయునె = చేకూఱునా.

ఓరాజా తపస్సునకుం బూనెదవేని, అవమాన మనెడియలుఁగు హృదయములో మెదలుచుండఁగా, కన్నులు మూసికొన నగునేగాని ధ్యానమునకు బ్రహ్మము నిలుచునా.—ఈయవమాన దుఃఖము నీతపస్సునకు బాధకము కావున నీకు తెగువకన్న వేఱుమార్గము లేదని భా. - పరిసంఖ్యాలంకారము. 'పరిభవపుశల్యము' - రూపకము. 'మెఱము' సకర్మకము, ఇట అకర్మకము.

క. అవమతిఁ బితృఘ్ను లగు భూ । ధవుల వెదకి పిల్లపిల్లతరము దునిమి భా
ర్గవుఁడు ముని యయ్యెఁ; మఱి వై । భవము వలదు శాంతి కైనఁ, బగ దెగకగునే?

భార్గవుఁడు = పరశురాముఁడు (భార్గవః పుంసి రేణుకాసుత శుక్రయోః' నానా.), అవమతిన్ = అవమానముచేత, పితృఘ్నులు = (తన) తండ్రినిచంపినవారు, అగు - భూధవులన్ రాజులను, వెదకి, పిల్లపిల్లతరము=పిల్లలనుసయితము వరుసగా, తునిమి = చంపి, ముని=తపముం బూనినవాఁడు,... వైభవము = ఐశ్వర్యము....

పరశురాముఁడు తనతండ్రిం జంపిన రాజులను ఆయవమానముచేత పిల్లపిల్ల వరుసగా వెదకి వెదకి సంహరించి పగ దీర్చుకొని తర్వాత తపస్సునం బ్రవేశించినాఁడు. అట్లే పగతీర్చుకోవంతకాలము వైభము కలుగదు సరియేగదా. శాంతి సయితము కలుగదు. కావున నీవు వైభవమును వదలుకొని శాంతికే కోరుదువేనియు పగతీర్చుకొనక తప్పదు. కావున ఈతనిని వెంటనే తునుముము. - అప్రస్తుతప్రశంస, అర్థాంతర న్యాసంబును. పగతుం దునుమక భద్రము లేదని కామందకము:—'రూఢవైరి ద్రుమోత్ఖాత మకృత్వైవ కుతః సుఖమ్?'

తే. పగయును వగయును లేక యేపాటి గన్న
నలరు సామాన్య సంసారి యగుట మేలు;
మఱి తగిలెనేని శాంతిచే మఱవఁ దగదు
రాజ్యభూమికఁ దాల్చిన రాజునకును. 42

...,వగయున్ = దుఃఖమును, లేక = వహింపక,...కన్నన్ = పొందినను (దొరకినదానికే)' అలరు = సంతోషించునట్టి - సామాన్యసంసారి = సాధారణ గృహస్థుఁడు,...అటుగాక, రాజ్య భూమికన్ = దొరతన మనెడు వేషమును ('అన్యరూపై ర్యదన్యస్య ప్రవేశః సతు భూమికా.' భరతుఁడు.),...తగిలెనేని = పగయు వగయుం గలిగినయెడల, శాంతిచేన్ = ఓర్పుచేత, మఱవఁ దగదు = మఱచుట ఉచితముగాదు.

సామాన్యగృహస్థుఁడు పగను వగను మఱచి యథాలాభసంతుష్టుఁడై యుండుట తగును గాని, దొరతనము వహించిన రాజు ఆప్రకారము పగను వగను ఓర్పుచే మఱచుట తగదు.—నీవు సామాన్యగృహస్థుఁడవు కావు, రాజవు, కావున శాంతిచే పగను వగను మఱచుట నీకు తగదు అని అభిప్రాయము. పరిసంఖ్యాలంకారము, అప్రస్తుతప్రశంసయు.

'మఱి' అని వ్రాఁత పా. 'మదిన్' పూ. ము. పా.

క. పులి మల డిగి యూళ్లకు న
త్తులరుజరా జనము మాన్పు కోఁ బనిచి, గవిన్
నెలకొన సురియలు గొని చని
పొలియునొ? యూరఁ గుయి రేఁగి పొడుచునొ? చెపుమా. 43

పులి, అత్తులరుజన్ = కనులవ్యాధిచేత [కనులకలఁక చేత ననుట, 'స్త్రీ రుగ్రుజాచోపతాప రోగ వ్యాధి గదామయాః' అమ.' మలన్ = కొండనుండి, డిగి = దిగి, ఊళ్లకున్, రాన్ = వచ్చినంతట, జనము = ఊళ్లజనులు, మాన్పుకోన్ = అకన్నులకలఁకను నివారించుకొమ్మని, పనిచి = మరల కొండకుం బంపి, గవిన్ నెలకొనన్ = (అది కనులకలఁక మాని స్వస్థముగా తన) గుహలో నివసించియుండఁగా, సురియలు = చురకత్తులు, కొని, చని = ఆపులితో పోర నేఁగి, పొలియునో = నాశమొందునో, (లేక దానిని పోనీక), ఊరన్ = గ్రామమందు, కుయి రేఁగి = కేక లిడుచు లేచి, పొడుచునో = పొడిచి చంపునో, చెపుమా = చెప్పుమా.

పులికి ఈనినప్పుడు కనులకలఁక వచ్చును, అప్పుడు అది కొండనుండి ఊళ్లలోనికి దిగి వచ్చును; అప్పుడు ఊరిజనులు దానిని 'అమ్మా, నీవు పోయి కన్నుల కలక కుదుర్చుకొమ్ము' అని బోధించి పంపినవారై, అది పోయి కన్నులు స్వస్థమై గుహలో నివసించియున్నప్పుడు చురకత్తులు గొనిపోయి దానిం జెనకి దానిచేత చత్తురో, లేక - ఊరిలోఁ గనఁబడఁగా లేచి దానిని మడి యింతురో చెప్పవయ్యా. - నీవు ఇప్పు డితనిని చెనకక పంపి పిమ్మట ఇతనియాగమై ఇతఁడు మహోన్నతదశలో నుండునప్పుడు ఇతనిమీఁదికి పోయి ఇతనిచే మడియుట సరిగాదు, ఇపుడే ఇతనిని రూపుమాపుము. అని ప్రస్తుతమర్థము. - అప్రస్తుతప్రశంస.

'రుజరా' - 'రుజఁజన' పా. - 'నెలవుకొన సురియ చేఁగొని' పా.

క. ఈవేళ బలియు నతనిం । బో విడిచితి పొమ్ము పాఁడి, బోయినరాజ్యం
బేవిధిఁ గ్రమ్మఱు? నావెర । వీవెర వని వ్రేలు మడిచి యేర్పడఁ జెపుమా. 44

బలియుఁడగా = బల్లిదుని,...పాడిగా = ధర్మముప్రకారము, పోవిడిచితి పొమ్ము = పోనిత్తు చేని,... వెరవు = ఉపాయము,...

ఇప్పుడు నీవు బలవంతు నతనిని, ధర్మము నవలంబించినవాఁడవై పోనిత్తుచేని, పిమ్మట నీ నష్టరాజ్యము నీకు మరల వచ్చునట్టి యుపాయాంతరమేమో చెప్పుము. - ఇప్పు డితనిం జంపినచో నీరాజ్యము నీకు వచ్చునుగాని వేఱు విధమున రా దనిభా. - 'వ్రేలు మడిచి' - లోకోక్తి.

'బలియుఁడు' - పిమ్మట నాతని నీవు జయింపలే వని భా.

'పాడిఁబోయిన' - 'వాఁడు పోయిన' పూ. ము. పా.

తే. అలసతఁ బరున్న మనుజుండు కలియుగంబు;
ద్వాపరం బెన్నఁ గూర్చున్నవాఁడు; త్రేత
యుత్థితుఁడు; యాయి మఱి కృతయుగ; మ టన్న
నముచిదమనోక్తి ఋగ్బ్రాహ్మణమున వినమె? 45

అలసతన్ = సోమరితనము చేత,...ఎన్నన్ = ఆలోచింపఁగా. ద్వాపరంబు = ద్వాపరయుగము,...ఉత్థితుఁడు = లేచినవాఁడు, త్రేతాయుగము, మఱి = అటుగాక, యాయి = నడచుచున్నవాఁడు,...నముచి దమనఉక్తి = ఇంద్రవచనము ('జమ్భభేదీ హరిహయః స్వారాణ్ణముచిసూదనః' అమ.),...ఋక్ బ్రాహ్మణమునన్ = ఋగ్వేదముయొక్క బ్రాహ్మణ మనెడి భాగములో,...విన మె = మనము వినలేదా.

పనిచేయక పరున్నసోమరి కలియుగమువంటివాఁడు, కూర్చున్నవాఁడు ద్వాపరమువంటివాఁడు, లేచినవాఁడు త్రేతవంటివాఁడు, నడచుచున్నవాఁడు కృతయుగమువంటివాఁడు; సోద్యముఁడు సర్వోత్కృష్టుఁడు, నిరుద్యముఁడు సర్వాధముఁ డనియు భా. కావున నీవు సోద్యముఁడవు గావలసినదని యుపదేశము. అప్రస్తుతప్రశంసా రూపకములు.

'కృతం త్రేతా ద్వాపరం చ కలిశ్చేతి చతుర్యుగమ్.' విష్ణుపురా.

క. ఛిద్రప్రహారి, రాష్ట్రో । పద్రవ పరిహారి, యాప్తభాషణ రుచి, వే
ళోద్రిక్తుండు, నవేళా । నుద్రిక్తుఁ, డనల్పకాల ముర్వి భుజించున్. 46

ఛిద్రప్రహారి = దోషస్థానమందు కొట్టువాఁడు, రా...రి - రాష్ట్ర = (తన) దేశముయొక్క - ఉపద్రవ = హానివడిని - పరిహారి = తొలఁగించుకొనువాఁడు, ఆ...చి - ఆప్త = యథార్థవక్తలయొక్క - భాషణ = మాటలయందు - రుచి = ఇచ్ఛగలవాఁడును, వే...డు - వేళా=(తన కనుకూల మయిన) కాలమందు - ఉద్రిక్తుండున్ = వైరిమీఁదికి లేచువాఁడును, అ...డు - అవేళా = అనుకూలముకానిసమయమున - అనుద్రిక్తుఁడు = లేవనివాఁడు, అనల్పకాలము = చిరకాలము, ఉర్విన్ = భూమిని, భుజించున్ = ఏలును.

వైరిని అతిఁ బెదిరించి పోరుటకు శక్తుఁడు గానట్టిదోషస్థానమందు కొట్టువాఁడును, తన రాష్ట్రమునకుం గలిగెడి యుపద్రవములను తొలఁగించుకొనువాఁడును, ఆప్తులమాటను వినువాఁడును,

తన కనుకూలముగ నుండునటువంటి వైరియైన యితని విక్రమించువాఁడును, తనకనుకూలుఁడు కానిసమయమున విక్రమించువాఁడును, చిరకాలము భూమి నేలును. పూర్వముద్రితవ్యాఖ్యయందు 'ఛిద్రప్రహారి' అనఁగా 'తనరాజ్యమందుఁ బుట్టిన దోషంబులను పోఁగొట్టువాఁడు' అని యర్థము వ్రాయఁబడియున్నది. ఈయర్థము గాదు, ఎట్లనఁ;—'ఛిద్రం వివరరన్ధ్రవత్ గర్తేదోషే' హేమ.

'అపథూలం త మాసాద్య లవణం లక్ష్మణానుజః
శత్రోఘ్న సంముఖీనోహి జయోరన్ధ్రప్రహారిణామ్.' రఘు. 15-17.

'రన్ధ్రప్రహారిణాం రన్ధ్రప్రహరణశీలానామ్; అపథూలత్వమేవాత్రరన్ధ్రమ్' అనిమల్లి వ్యా. దీనికే- "తదా యాయా ద్విగృహ్యైవ వ్యసనే చోత్థితే రిపోః' ఇతివచనాత్ పరవ్యసనే ఆక్రమణం విజిగీషోః సిద్ధికారకమ్ । యథామాఘే - 'ఆత్మోదయః పరగ్లాని ర్ద్వయం నీతి రితీయతే.' అథవా - 'స్వశక్త్యుపచయే కేచిత్ పరస్య వ్యసనేఽపరే.' తథాహి - 'అవ్యుణోత్యాత్మనో రన్ధ్రం రన్ధ్రేషు ప్రహరన్ రిపూన్' " - అని హేమ. వ్యాఖ్య.

వ. లే లె" మ్మనుటయుఁ బ్రధానులకు భూనాథుం డిట్లనియె. 47

క. "మీ నొడివినయది కార్యం । బౌ; నిప్పని సేయ రాజ్య మంతయు మనకున్,
వానికిఁ బరలోకము జిత । మౌ నొక్కటఁ; నిందు వాసు లరయఁగ వలయున్.48

మీ నొడివిన యది = మీరుచెప్పినపనిని, కార్యంబు బౌన్ = చేయవలసినదే; ఇప్పని = శత్రుహననమును, చేయన్ = కావించుటచేత, ఒక్కటన్ = ఏకకాలములో, రాజ్యమంతయున్ = ఇరువురరాజ్యంబును, మనకును, పరలోకము = స్వర్గము, వానికిన్ = వానికిని, జిత మగును = లభించును; ఇందున్ = ఈరెండుఫలములయందును గల, వాసులు=తారతమ్యము లను, అరయఁగ వలయున్ = ఆలోచింపుఁడు.

అతనిం జంపుటచే, ఒక్కమాటే మనకు సర్వరాజ్యమును, అతనికి స్వర్గమును వచ్చును; ఈరెండు ఫలములలో అతనికిం గలుగునదే ఉత్కృష్టమో మనకుం గలుగునదే యుత్కృష్టమో అరయుఁడు.-అవానినే అనంతరపద్యమందు చెప్పుచున్నాఁడు.

క. పరలోక సుఖము శాశ్వత । మరయ; మహీరాజ్యసౌఖ్య మల్పానేహః
పరిభోగ్యం; బిందులకై । దురితము కావించి తొలఁగుదునె పరమునకున్. 49

అరయన్ = ఆలోచింపఁగా, పరలోకసుఖము, శాశ్వతము = చిరకాలము ఉండునది, మహీరాజ్యసుఖము = భూమియందలి దొరతనపుసౌఖ్యము, అ...బు - అల్ప = కొంచెమయిన - అనేహః = కాలమే - పరిభోగ్యంబు = అనుభవింపఁ దగినది; ఇందులకై = ఈయల్పకాలరాజ్య సౌఖ్యముకొఱకు, దురితము = పాపమును ('అంహో దురిత దుష్కృతమ్' అమ.), కావించి = చేసి, పరమునకున్ = స్వర్గమునకు, తొలఁగుదునె = దూరమగుదునా.

మీరు చెప్పినపాపకృత్యమును నేను జేసినచో నాపగతునికి శాశ్వతమయినపరలోకసుఖమును, నాకు స్వల్పకాలభోగ్య మగుమహీరాజ్యసుఖమును కలుగును, స్వర్గము నాకు తప్పును, కావున అపాపమును నేను చేయను.

శాశ్వతత్వమును అల్పానేహః పరిభోగ్యత్వంబును అదురితము గావింపమికి కారణంబులు గాన కావ్యలింగాలంకారము.

క. 'బద్ధాంజలిపుటు దీనుఁ । గ్రుద్ధుండై శరణు చొరఁగఁ గూల్చుట కడుఁ గీ,
డుద్ధతి పరలోకార్జన । బుద్ధికి ననుకణ్వవాక్యములు దలఁప రొకో!" 50

దీనుఁ = గర్వ ముడిగినవానిని, బ...టుఁ - బద్ధ = కూర్పఁబడిన, అంజలిపుటుఁ = మోడ్చు కేలిదోన్నె గలవానిని (దోన్నెవలె కేలుమోడ్చినవానిని), శరణు చొరఁగ = శరణు చొచ్చినప్పుడు, క్రుద్ధుండు = కోపించినవాఁడు, ఐ, కూల్చుట = చంపుట, పరలోకఅర్జన బుద్ధికిఁ = స్వర్గమును గడించుటయందు తలంపు గలవానికి, కడుఁ కీడు = మిక్కిలి చెఱుపు, అను - కణ్వ (మహాముని) వాక్యములు, తలంప రొకో = మీరు తలంపరా యేమి.

శరణాగతుని దీనుని చంపుట మహాపాప మనెడు కణ్వమహాముని వచనములను స్మరింపుడు. - ఇది సామాన్యోక్తి - ఈదీనుని తాను చంపుట మహాపాతక మని విశేషము - అప్రస్తుత ప్రశంస. 'క్రుద్ధుండై శరణు' - 'పా. క్రుద్ధతఁ దనమఱుఁగు,' 'క్రుద్ధుండైమఱుఁగు.'

ఆ. అనుచు వెడలి వచ్చి, యారాజు నడిగి, త
ద్ధర్మనైచికీవధక్రమంబు
దెలిసి, తగిన నిష్కృతి వచింప, నాతండు
మగుడఁ గ్రతువు సాంగముగ నొనర్చి. 51

...వెడలి = (మంత్రాలోచనకై చొచ్చినతరుషండమునుండి) వెలువడి,...ఆ రాజుఁ = కేశిధ్వజుని,...త...బు - తత్ = అతని - ధర్మనైచికీ = యజ్ఞధేనువుయొక్క ('ఉత్తమా గోషు నైచికీ' అమ.) - వధ = కొలయొక్క - క్రమంబు = ప్రకారమును, తెలిసి = ఎఱిఁగి, ... నిష్కృతి = ప్రాయశ్చిత్తమును, ... మగుడఁ = వెండియు, ... క్రతువుఁ = యజ్ఞమును, సాంగముగఁ = సంపూర్ణముగా, ఒనర్చి = చేసి (ముందటి కన్వయము).

ఆ. అవభృథాప్లుతోత్తమాంగుఁడై, ఋత్విక్స
దస్యగణముఁ బూజఁ దనిపి, పిదప
సూత మగధ వంది వైతాళిక ప్రభృ
త్యర్థికోటి కభిమతార్థ మొసఁగి. 52

అ...డు - అవభృథ = యజ్ఞాంతస్నానముచేత ('మేధ్యే నావభృథా దపి' రఘు. 1 (84). 'అవభృథాదపి - అవభృథస్నానాదపి' మల్లి. వ్యా.) - ఆప్లుత = చక్కఁగా తడుపఁబడిన - ఉత్తమాంగుఁడు = శిరస్సు కలవాఁడు ('ఉత్తమాఙ్గం శిర శ్శీర్షమ్' అమ.), ఐ, ఋ ... ముఁ - ఋత్విక్ = ఋత్విజులయొక్కయు, - సదస్య = సభ్యులయొక్కయు - గణముఁ = సమూహమును, పూజఁ = సత్కారముచేత, తనిపి = తృప్తి పొందించి, పిదపఁ = తర్వాత, సూతవంది మగధ వైతాళిక ప్రభృతి అర్థికోటికిఁ = సూతాదియాచకసమూహమునకు, అభిమత అర్థము = ఇష్టమయిన ధనమును, ('అర్థోభిధేయ రై వస్తు ప్రయోజన నివృత్తిషు' అమ.), ఒసఁగి = ఇచ్చి.

కేశిధ్వజుఁడు యజ్ఞము ముగించుకొని ఋత్విక్కులను దక్షిణలచేతను సదస్యులను సంభావనలచేతను తనియించి సూతాదియాచకసమూహమునకు ఇష్టధనము లొసంగెను.- సూతాది భేదము:-

'సూతాః పౌరాణికాః ప్రోక్తా । మాగధా వంశశంసకాః
వన్దిన స్త్వమలప్రజ్ఞాః । ప్రస్తావసదృశోక్తయః'.
'వైతాళికా బోధకరాః.' అమ.

తే. మఱియుఁ గోరినవారియక్కఱలు తీర్చి
యును మనఃపూర్తి చాల కొయ్యనఁ దలంచి,
'యకట గురుదక్షిణ యొసంగ నయితి' నంచు
మగుడఁ జని, శంక నతఁడు సంభ్రమపడంగ. 53

మఱియున్ = ఇంతియగాక,...మనఃపూర్తి = తనమనస్సున సంతుష్టి,...ఒయ్యనన్ = క్రమముగా, ... అఖాండిక్యుఁడు, శంకన్ = భయముచేత ('శఙ్కా త్రాస వితర్కయోః' నానా.), అతఁడు = అఖాండిక్యుఁడు, సంభ్రమపడంగన్ = తొట్రుపడుచుండఁగా ('సమౌ సంవేగసంభ్రమౌ' అమ.)

ఇంకను కోరినవారి కోరిక లెల్ల దీర్చినప్పటికిని, ఆకేశిధ్వజునికి మనస్సు సంతుష్టి చెంద కుండినది. అంత నాతఁడు గురుదక్షిణ యీయనైతి నని జ్ఞప్తికి తెచ్చుకొని, యిచ్చుటకై మరల ఖాండిక్యునికడ కేఁగెను. ఇతఁడు తనతో పోరవచ్చె నేమో యని భయపడి ఖాండిక్యుఁడు త్రొక్కటపడసాగెను.

క. వారించి, 'నీకు నెయ్యది । కోరిక? యేతెంచినాఁడ గురుదక్షిణ యీ,
భూరమణ, వేఁడు' మనుటయు, । నారాజన్యుండు మఱియు నాప్తులతోడన్. 54

కేశిధ్వజుఁడు అఖాండిక్యునిసంభ్రమమును ఆఁపి 'ఓరాజా నీకు గురుదక్షిణ యిచ్చుటకై వచ్చితిని; నీ కేమి వలయునో వేఁడు' మనెను. అంత ఖాండిక్యుఁడు తనహితైషులతోఁ గూడి (ఆలోచించెను).

క. 'గురుదక్షిణ యిచ్చుట కీ । నరవరుఁ డేతెంచె; మీరు నా కనురక్తుల్;
పరికించి పదింబదిగా । నరయుఁడు మది నెద్ది మేలు ప్రార్థించుటకున్. 55

......పదింబదిగాన్ = చక్కఁగా, పరీక్షించి, అరయుఁడు = విచారింపుఁడు.

ఈరాజు గురుదక్షిణ యిచ్చుటకై వచ్చియున్నాఁడు, మీరు నాకు ఆప్తులు, చక్కఁగా పరీక్షించి మనకు వేఁడుటకు ఏది మంచిదో ఆలోచించి చెప్పుఁడు.

అతనిరాకయు వీరియనురక్తియు పరికించుటకు నరయుటకును కారణములు గావున కావ్యలింగాలంకారము.

ఉ. నావుఁడు, వార లమ్మనుజ నాథున కిట్లని రుబ్బి; 'నేఁడుగా
దైవము గల్గె? వేగ గురుదక్షిణగాఁ జతురర్ణవీవృతో
ర్వీవలయం బశేషమును వేఁడుము, భూవర; మమ్ము నందఱన్
బ్రోవుము; బాంధవాప్తజనపోషణకన్నను బుణ్య మున్నదే? 56

దైవము=భాగ్యము, వేగ = శీఘ్రముగా, చతు...బు - చతురర్ణవీ = నాలుగుసముద్రముల మొత్తముచేత - వృత=ఆవరింపఁబడిన - ఉర్వీవలయంబు = భూమండలమును, అశేషమును= సమస్తమును, ప్రోవుము = పోషింపుము.

ఖాండిక్యుఁడు ఇట్లు చెప్పఁగా, ఆయాప్తులు మిక్కిలి సంతోషించి అతనిని కిట్లు ఉత్తరము పలికిరి; - ఓరాజా, ఈదినమునఁగదా, అదృష్టము ఫలించినది? ఈక్షణమె అవనిని నాలుగు సముద్రములచే పరివేష్టింపఁబడియున్న యీసమస్తభూమండలమును గుణదక్షిణగా వేడుము; మమ్ము నందఱను పోషింపుము. బంధువులను ఆప్తులను పోషించుటకంటె పుణ్యము కలదా? - పుణ్యమగుట ప్రోచుటకు కారణముగాన కావ్యలింగాలంకారము.

వేఁగ - ఇదికళ - 'వేఁగ తెగంబాఱుట' భార. లుప్తమధ్యమ మయిన 'వేఁగ' శబ్దమే ఇట్లు ప్రయోగింపఁబడుచున్నది. 'చతురర్ణవీ' = చతుర్ణా మర్ణవానాం సమాహారః - ద్విగుసమాసము. 'బాంధవ' - బంధువే బాంధవుఁడు. 'కన్నను బుణ్య' - 'కంటెనుధర్మ' పూ. ము. పా.

ఉ. ఎన్నఁడు లావు గూడు మన? కెన్నఁ డగు న్దతి? యయ్యె నేని పో
రెన్నిక యౌనె? పోరిన జయింపనె చెప్పిరె? నీదుభాగ్యసం
పన్నతఁ జేరెఁ గార్య మిటు;బంధు సుహృత్తతి కొక్కకీడు రా
కున్నటు లుండఁగానె. సిరు లూరక చావక నోవ కబ్బునే?. 57

ఎన్నఁడు = ఎప్పుడు, లావు = బలము, కూడుఁ = కలుగును [తనకు బలము కలిగినప్పుడు దండెత్తు మని శాస్త్రము. - మాఘములో శ్రీకృష్ణులవారింగూర్చి బలరామ వచనము —
'స్వశక్త్యుపచయే కేచిత్, పరస్య వ్యసనేఽపరే,
యాన మాహు; స్తదాసీనం త్వా ముత్థాపయతి ద్వయమ్.' మాఘ.
'ఉత్కృష్టబలవీర్యస్య విజిగీషో ర్జయైషిణః
గుణానురక్తప్రకృతే ర్యాత్రా యాన మితి స్మృతమ్.' కామందకము.].
తతి = అనుకూలకాలము;
('రాత్రౌ వులూకో వినిహన్తి కాకం, కాకోఽప్యులూకం రజనీవ్యపాయే,
ఇ తీవ కాలం ప్రసమీక్ష్య యాయాత్, కాలే భవ న్తీహ సమీహితాని.' కామంద.),
ఎన్నిక = యోగ్య మని గణింపఁబడినది (పోరు యోగ్యము కా దని కామందకము:—
'సంధి మిచ్ఛే త్సమే నాపి, సందిగ్ధో విజయో యుధి,
న హి సంశయితం కుర్యా, ది త్యువాచ బృహస్పతిః,'),
పోరినఁ = యుద్ధముచేసినయెడల, జయింపనె చెప్పిరె = జయమే కలుగు నని శాస్త్రకారులు చెప్పినారా, భాగ్యసంపన్నతఁ = అదృష్టము కలసి వచ్చుటచేతను, కార్యము = నీవు సాధించుకొనవలసినట్టిది, ఇటు = అశత్రువే నీవు కోరిన దెల్ల నీకిచ్చువట్లుగా, చేరెఁ = చేకూడి యున్నది,...తతికిఁ = సమూహమునకు.

మనకు పగతునిపై తరలుటకు ఎప్పుడు బలము కలుగును? అనుకూలకాల మెప్పుడు వచ్చును? వచ్చినను, పోరు ప్రశస్త మెట్లగును? ఏలయన పోరిలో జయమే కలుగు నని నిశ్చయమేమి? నీబంధుసుహృత్సమూహము చావక గాయపడక నీకు వచ్చువట్లుగా నీకార్యము చేకూడి యున్నది.

చ. అనువుఁడు నల్ల నవ్వి మనుజాధిపుఁ డిట్లనుః- 'మీార లర్థసా
ధకపరతంత్రకోవిదులు దక్క, ముముక్షుపదాంబు మోక్షమా

ర్గనయవిచారకోవిదులు గా, నతిచంచల రాజ్యలక్ష్మి నే
మని చని వేఁడు వాఁడఁ బరమార్థము వేఁడక యమ్మహామతీ? 58

అనవుడున్ = ఇట్లు ఆ ప్రశ్నలు చెప్పఁగా, అల్లన్ నవ్వి = మందహాసము చేసి, మనుజ అధిపుఁడు = రాజు,...మీరలు = మీరు, అ...,కన్ - అర్థ = ప్రయోజనముయొక్క - సాధన = సాధించుట - పర = ముఖ్యముగాఁగల దైన - తంత్ర = శాస్త్రమందు - కోవిదులు, దక్షుల్ = పండితులు గాని, మ...లు - మహాసుఖ = గొప్పసుఖమును - దాయి = ఇచ్చునదైన - మోక్షమార్గ = కైవల్యముయొక్క దారికి - నయ = కొనిపోవునట్టి - విచార = చింతయందు - కోవిదులు గారు, చని = పోయి, అమహామతీన్ = అమహానుభావుని, పరమ అర్థము = సర్వోత్కృష్ట ప్రయోజన (మైనమోక్ష) మును, వేఁడక; అతి చంచలన్ = అత్యంతము అస్థిర మగుదానిని, రాజ్యలక్ష్మిన్ = దొరతనపుశ్రీని, ఏమని వేఁడువాఁడన్ = ఎట్లు వేఁడుదును.

అందులకు రాజు చిఱునవ్వు నవ్వి యిట్లనియె. - అయ్యామీరు అర్థశాస్త్రపండితులుగాని మోక్షమార్గవిచారపండితులు గారు. నేను పోయి ఆమహానుభావుని మహాసుఖము నిచ్చు మోక్షమార్గము నడుగక అతిచంచల మయిన రాజ్యలక్ష్మి నెట్లడుగుదును. - మహాసుఖదాయిత్వము వేఁడుటకును, అతిచంచలత్వము వేఁడమికిని, కారణములు గావున పదార్థహేతుకకావ్యలింగము.

క. నిమివంశోత్పన్నుల మఁట,
మముబోఁటుల కకట రాజ్యమా లక్ష్యము? వాఁ
డమలిన యోగాశ్రయుఁ; డు
త్తమయోగము గొనుట యురవో, ధరఁ గొను టురవో? 59

నిమివంశ ఉత్పన్నుల మఁట = నిమిచక్రవర్తి సంతానమందు పుట్టినవార మఁట,...అమలిన యోగ ఆశ్రయుఁడు = పొచ్చెములేని రాజయోగమునకు తావలమైనవాఁడు,...ఉరవో = ఉచితమో,......నిమివంశమునఁ బుట్టినవార మనుటచే మిక్కిలి జ్ఞాన వైరాగ్యాది దివ్యగుణసంపన్ను లని భా. ఆవంశపువాఁడు జనకుఁడు. పలువురు మునులకు బ్రహ్మవిద్యాగురు వని రామాయణమున ప్రసిద్ధము. శ్రీరాములవారు పిమ్మట విఱిచిన వింటిని నిమికి అఱువదిరమువాఁ డయిన దేవరాతునియొద్ద మహేశ్వరుఁడు ఇల్లడ యుంచుటగూడ ఆవంశమువారి ప్రభావమునకు తార్కాణము.—'ఉరవో' - 'ఎరవో' అనిపూ. ము. పా. ఎరవు శబ్దము ఈయర్థమున నిఘంటువులందు కనఁబడదు.

సీ. విడుఁ.' డనివీడు వెల్వడి వచ్చి ఖాండిక్యుఁ,
డారాజుఁ గనుఁగొని గారవమున,
'గురునిష్క్రియంబు నిక్కువముగా నొసఁగదే?'
యని పల్క, 'యిత్తుఁ దథ్యముగ' నన్న;
'నవనీతశేంద్ర, నీ వధ్యాత్మరతుఁడవు;
దక్షిణ గురున కీఁ దలఁచితేని,

సకలభవక్లేశ సంక్షయం బెయ్యది
యవ్విద్య బోధింపు' మనిన, నవ్వి,
తే. 'యహహ! నిష్కంటకాస్మదీయాధిరాజ్య
మడుగ నొల్లక యిది యేటి కడిగి తిపుడు!
క్షత్త్రియుల కెల్ల రాజ్యంబు కంటె మఱి ప్రి
యంబుగలదె?' యటన్న ని ట్లనియె నతఁడు. 60

...ఆరాజున్ = కేశిధ్వజుని - గురునిష్క్రియంబు = గురువుయొక్క వెలను (గురుదక్షిణను). నిక్కువముగా = నిక్కముగా = సత్యముగా. తథ్యముగన్ = సత్యముగా. అవనీతలేంద్ర = ఓభూతలపతీ (రాజాయనుట), అధ్యాత్మగతుఁడవు = బ్రహ్మవిద్యాతత్పరుఁడవు. స...బు - సకల = అఖిలమైన - భవక్లేశ = సంసారదుఃఖములయొక్క ('భవః క్షేమేశసంసారే సత్తాయాం ప్రాప్తి జన్మనోః' మేది.) - సంక్షయంబు = నాశకము, ని...ము - నిష్కంటక = శత్రురహితమైన - అస్మదీయ = నాదు - అధిరాజ్యము = సామ్రాజ్యమును, ఒల్లక = వలవక = కోరక, ఏటికిన్ = ఏమిటికి = ఏల.

మ. 'విను, కేశిధ్వజ, ధాత్రి వేఁడమికి నావేదించెద న్హేతు; వ
జ్ఞునకుం గాక వివేకి కేల జనియించున్ లౌల్య మెందున్? రణం
బునఁ బాడిన్ రిపు గూల్చువాఁడియుఁ బ్రజాపోషంబు ధర్మంబు రా
జున కౌ; నైన నశక్తుఁ ద్వద్విజితరాజ్యు న్న న్నఘుంబంటునే! 61

...ధాత్రిన్ = భూమిని, వేఁడమికిన్ = వేఁడనందులకు, హేతువు, ఆవేదించెదన్ = తెలిపెదను; ఎందున్ = ఎచటనైనను, అజ్ఞునికిన్ దక్కన్ = అవివేకికేగాని, వివేకికిన్ = దేహాత్మభేద జ్ఞానముకలవానికి, లౌల్యము = ఆశ ('లోలశ్చల సతృష్ణయోః' అమ.),...రణంబునన్ = యుద్ధములో - పాడిన్ = ధర్మముచే (ధర్మయుద్ధముచే నమట), రిపున్ = వైరిని, గూల్చువాఁడియున్ = కూల్చునట్టి పరాక్రమమును, ప్రజాపోషంబు = ప్రజలను పోషించుటయు, రాజునకు, ధర్మంబు ఔను, అయినన్ = అట్లయినను, అశక్తున్ = శక్తిలేనివానిని, త్వ...జ్యున్ = నీచేత జయింపఁబడిన రాజ్యము కలవానిని, నన్ను, అఘంబు = పాపము, అంటునే = తగులునా.

వినవోయి కేశిధ్వజుఁడా; నేను రాజ్యము వేఁడమికిం గారణము చెప్పెదను, రాజ్యతృష్ణ అవివేకికి కలుగును గాని వివేకికి కలుగదు. మఱి పరాక్రమంబున వైరులం గూల్చుటయు ప్రజలం బ్రోచుటయు రాజునకు ధర్మములే యైనను అట్లు చేయనిదోషము నీచేత విజిత రాజ్యుఁడనైననన్ను అంటదు.

సీ. నరనాథ, యీరాజ్యపరిపాలనారాత
హననాదికృతరూప యగునవిద్య
యనధికారికి విసర్జనముఁ గావింపంగఁ
గలుషంబు రా; దధికారి యైన

వాఁడు విసర్జింప వచ్చు వర్ణాచార
    లోపంబుచే నగు పాపలేప;
మైన నేనిత్తుఁ గొ మ్మనఁ గొనుధరణి భో
    గమునకుఁ గాక ధర్మమున కగునె ?
తే. కాన సత్క్షత్త్రియులకు భైక్షంబు కీడు;
మత్ప్రధానులు వేఁడు సామ్రాజ్య మనెడు
పలుకు ధర్మచ్ఛలంపులోభం, బయుక్త
మిది యెఱింగి రాజ్య మడుగ నే నిచ్చగింప. 62

నరనాథ = ఓ కేశిధ్వజుఁడా, (వినుము), ఈ...ద్య - ఈ - రాజ్యపరిపాలన = రాష్ట్రము నేలుట - అరాతిహనన = శత్రుసంహారము - ఆది = లోనగుకృత్యములచేత - కృత రూప = చేయఁబడిన స్వరూపము గలది - అగు - అవిద్యన్ = అజ్ఞానమును ('అవిద్యాహమ్మతిః స్త్రియామ్' అమ.), విసర్జనము కావింపన్ = త్యజించుటచేత, అనధికారికిన్ = అసమర్థునికి, కలుషంబు = పాపము, రాదు = కలుగదు; అధికారి = సమర్థుఁడు - ఐనవాఁడు, విసర్జింపన్ = త్యజించెనేని, వ...ము - వర్ణ = క్షత్త్రియజాతియొక్క - ఆచార = (రాజ్యపరిపాలన శత్రుహననాది రూప) స్వధర్మముయొక్క - లోపంబుచేన్ = అననుష్ఠానముచేత - అగు (నట్టి) - పాపలేపము = కిల్బిషముయొక్క పూఁత, వచ్చున్ = (అధికారికి) కలుగును; ఐనన్ = అటులైనను,...భైక్షంబు = భిక్ష = యాచన. ... మత్ ప్రధానులు = నామంత్రులు ('మహామాత్రాః ప్రధానాని' అమ. 'మహామాత్రః సమృద్ధే చామాత్యే హస్తిపకాధిపే' మేది.),...ధర్మచ్ఛలంపు లోభంబు = ధర్మమనెడి మిషతోడి కాంక్ష,...ఇచ్చగింపన్ = కోరను.

ఓరాజా, ఈ రాజ్యపరిపాలనము శత్రుసంహారము అనురూపముల విలసిల్లుచున్నయవిద్యను త్యజించుటచేత అధికారికి క్షత్త్రియధర్మలోపపాపము కలిగినను అనధికారికి కలుగదు. పైగా క్షత్త్రియునికి దానముగా కైకొన్నభూమి భోగమునకు అగును గాని ధర్మమునకు కానేరదు; ఇట్లు ధర్మమునకుఁ గాక భోగమునకు మాత్రమె యగుటచేత నీరాజ్యభిక్ష క్షత్త్రియులకు చేటు. నా ప్రధానులు వేఁడు మనెడి యీసామ్రాజ్యము ధర్మ మనెడి మిషకలిగిన రాజ్యకాంక్ష, నాకు అనర్థము అని యెఱుఁగుదును గాన, రాజ్య మడుగుట నే నంగీకరింపను.

'ఈరాజ్య పరిపాలనారాతి హననాది కృతరూప' - సిద్ధసమాసగతపదములతో తద్భిన్న పదంబులు అన్వయించుట కవిత్రయేతర గ్రంథములందు చూపట్టెడి నని ప్రౌఢవ్యాకరణము. 'రాజ్య...విద్య' - వ్యవహారమెల్ల అవిద్యా విలాస మని జ్ఞానిమతము. క్షత్త్రియునికి స్వభావజ మయిన ప్రజాపరిపాలనాదికమును మానుటవలన చేటు గలుగును:- భగవద్గీతయం దిట్లున్నది.—

'శమో దమ స్తప శ్శౌచం క్షాన్తి రార్జవ మేవ చ ।
జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్.'
'శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధే చా ప్యపలాయనమ్ ।
దాన మీశ్వరభావ శ్చ క్షాత్త్రం కర్మ స్వభావజమ్'

'శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః.'
'అథ చేత్ త్వ మిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి
తతః స్వధర్మం కీర్తిం చ హిత్వా పాప మవాప్స్యసి'. భగవద్గీత.

క్షత్రియునికి 'దానము' చెప్పఁబడినది. ఆదానము చెప్పఁబడలేదు, కావున 'ఆదానము' భయావహము. 'ప్రధానులు' - 'ప్రధాను'డు' అని ఏకవచనము - మిత్త్రాది గణములో చేరినందున విభాషగా పుల్లింగ తుల్యత; ఒండె, ప్రధాన శబ్దము 'మహామాత్రః ప్రధానః స్యాత్' అని పుంస్కాండమందు వోపాలితుఁడు పఠించినందున పుల్లింగమును కల దని రామాశ్రమి.

తే. ఆసపడుదురె బుధులు రాజ్యంబు, మమత
మానని జడాత్ములట్లహంమానపాన
మత్తులకుఁ గాక యది యేల, మాదృశులకు ?'
నసిన హర్షించి మెచ్చి యజ్జనకుఁ డనియె. 63

బుధులు = కోవిదులు ('స స్సుధీః కోవిదో బుధః' అమ.), మమత = మమకారము (నాది యను భావము),...జడ ఆత్ములట్లు = మూఢమతులవలె, అహమ్ మాన=అహంకార మనెడి-పాన= త్రాగుడుచేత - మత్తులకున్ =కై పెక్కినవారికి. అది = రాజ్యము. మాదృశులకున్ =మాబోంట్లకు.

మమకారము ఉడుగని మూఢమతులవలె పండితులు రాజ్యమునకు ఆసపడుదురా? అహంకార మమకారము లుడిగిన మాబోంట్లకు రాజ్యమేల? - అని ఖాండిక్యుఁడు చెప్పెను. అందులకు ప్రీతుఁడై ఆకేశిధ్వజజనకుఁడు ఇట్లు ఉత్తరము చెప్పెను. - బుధత్వము ఆసపడమికిని, మమత, జడాత్మత, ఉక్తమత్తతయు ఆసపడుటకును కారణములు గాన పదార్థహేతుక కావ్యలింగము.

ఆ. "ఏ నవిద్యవలన మృత్యువుఁ దరియింప,
ననఘ, రాజ్యములు మఖాదికములుఁ
జేయుచున్నవాఁడ; క్షీణింపఁ జేయుదుఁ
బుణ్యఫలము భోగభుక్తిచేత. 64

అనఘ = పాపరహితుఁడా, ఏన్ = నేను, అవిద్యవలనన్ =మఖాదికర్మచేత, మృత్యువున్ = ప్రమాదమును, తరియింపన్ = దాఁటుటకై, రాజ్యములున్, మఖ ఆదికములున్ = యజ్ఞము లోనగు కర్మలును, చేయుచున్నవాఁడన్ = చేయుచున్నాను; పుణ్యఫలమున్ =(కర్మవలని) అదృష్టముయొక్క ఫలమును, భోగభుక్తిచేతన్ = భోగముల ననుభవించుటచేత, క్షీణింపఁ జేయుదున్ = నాశ మొందించెదను.

నేను స్వాభావికమైన బ్రహ్మనిష్ఠనుండి కలిగిన ప్రమాదమును దాఁటం గోరి, అందులకు సాధనముగా యజ్ఞములు చేయుచున్నాను. అయినను పూర్వకృతకర్మఫలము సంసారమును బలపఱుచుచుండదా, దానివలననుండి ముక్తియొక్కడిది, అనిన, ఆఫలమును భోగముచేత క్షయమొందించుటకై రాజ్యము లేలుచున్నాను.

అవిద్యయనఁగా మఖాదికర్మ. 'అవిద్యవలన' - కరణార్థమున 'వలన' సాధువుగాదు, అవిద్య 'చేత' అనఁదగును.

'ప్రమాదం వై మృత్యుమహం బ్రవీమి' అను సనత్సుజాతీయవాక్యప్రకారమును,

'ప్రమాదో బ్రహ్మనిష్ఠాయాం న కర్తవ్యః కదాచన ।

ప్రమాదో మృత్యు రిత్యాహ విద్యాయాం బ్రహ్మవేదినః.'

ఇత్యాద్యార్యోక్తులవలన వ్యాఖ్యానములచేతను మృత్యు వనఁగా బ్రహ్మనిష్ఠనుండి ప్రమాదపడుట. వరుఁడు అవిద్యచేత మృత్యువుం దరించు నటుల—

'విద్యాం చావిద్యాం చ య స్తద్వేదోభయగ్ం సహ
అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృత మశ్నుతే.' ఈశా. ఉ. 11.

'యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాత్మశుద్ధయే.' భ. గీ. 5. 11.

'యజ్ఞో దానం తప శ్చైవ పావనాని మనీషిణామ్.' భ. గీ. 18,5.

మఖాదులు చేయుటచే తత్ఫలానుభవరూప మయిన సంసారము బలపడును గదా యనిన, 'సఙ్గం త్యక్త్వా' అనుటచే ఫలాపేక్ష లేక చేయువానికి ఫలానుభవ రూపబంధము ఉండదు. ఇంతకు ముందు చేసియున్న కర్మయొక్క ఫలము—

క. 'విను కర్మం బొనరించును । జననము మరణంబు, నదియు సౌఖ్యము దుఃఖం
బును గావించును, దనచే । సినదానం బడకపోవ శివునకు వశమే ?'

'జ్ఞానోదయా త్పురాఽఽరబ్ధం కర్మ జ్ఞానా న్నసశ్యతి
అదత్త్వా స్వఫలం, లక్ష్య ముద్దిశ్యోత్సృష్టబాణవత్.
వ్యాఘ్రబుద్ధ్యా వినిర్ముక్తో బాణః పశ్చాత్తు గోమతౌ
న తిష్ఠతి ఛినత్త్యేవ లక్ష్యం వేగేన నిర్భరమ్.' అధ్యాత్మోపనిషత్తు

అన్నట్లు, తనకు తప్పదు గదా, అరూప మయిన సంసారమునకు క్షయ మెట్లనిన, అందులకే, 'ప్రారబ్ధం భోగతో నశ్యే' త్తను కారణంబున రాజ్యభోగములచే దానిని క్షయ మొందించు చున్నాను, అని చెప్పినాఁడు.

క. మన యీ నిమివంశము పా । వన మగుభాగ్యమున, మనుజవర, తత్త్వవివే
చనచింత నీకుఁ బొడమెను; । విను మింక వినిపింతు నే నవిద్యావిధమున్. 65

మనుజవర = మనుష్యశ్రేష్ఠుఁడా, పావనము = పవిత్రము ('పవిత్రం పావనం పూతమ్' హేమ.), భాగ్యమునన్ = అదృష్టముచేత, త...త - తత్త్వ = పరమాత్మయొక్క ('తత్త్వం పరాత్మని వాద్యభేదే స్వరూపేచ' హేమ.), అవిద్యావిధమున్ = అజ్ఞానముయొక్క ప్రకారమును.

'నేను విద్యా' అని పూ. ము. పా. 'నే నవిద్యా' అని వ్రాఁతప్రతుల పా. ఇదియే సమంజసముగాఁ గాన్పించుచున్నది. చూ. 82 (2).

ఆ. ఆత్మ కాని మేన నాత్మబుద్ధియును న । స్వంబునందు మిగుల స్వత్వమతియు,
నవనివర, యవిద్య యను మహాతరువు ను । త్పత్తి కీద్వయంబు విత్తు మొదలు.

అవనివర = ఓరాజా, ఆత్మ = తాను
('ఆత్మా కళేబరే యత్నే స్వభావే పరమాత్మని ।
చిత్తే ధృతౌ చ బుద్ధౌ చ పరవ్యావర్తనేఽపి చ' ధరణి.),

కాని మేనన్ = కానట్టి దేహమందు, ఆత్మబుద్ధియున్ = తా ననెడితలంపును, అస్వంబునందున్ = తనదిగాని దానియందు ('స్వోఽజ్ఞాతా వాత్మని స్వం త్రిష్వాత్మీయే స్వోఽస్త్రియాం ధనే' అమ.), మిగులన్ = మిక్కిలి, స్వత్వమతియున్ = తనది యనెడు భావంబును, ఈ - ద్వయంబు = దోయి, అవిద్య = అజ్ఞానము, అను = అనెడు - మహా తరువు నుత్పత్తికిన్ = గొప్ప వృక్షముయొక్క పుట్టుకకు, విత్తు మొదలు = ఆది బీజము.

ఓరాజా, తానుగానట్టి దేహమందు తా ననెడి తలంపును, బంధుమిత్రకళత్రపుత్రాదులు తనవి అను తలంపును, ఈరెండును అజ్ఞానమహావృక్షమునకు ఆదిబీజము. - రూపకాలంకారము.

ఈపద్యమునకు మూలమైన విష్ణుపురాణశ్లోకము:—

'అనాత్మ న్యాత్మబుద్ధి ర్యా అస్వే స్వ మితి యా మతిః
అవిద్యా తరుసంభూతి బీజ మేత ద్ద్విధా స్థితమ్'.

బీజము దళద్వయరూపముగా నుండును గాన అహంకార మమకారములు రెండును బీజ మనుటచే అవి ఒకటొకటియు ఒక్కొక్కదళ మని భా.

క. నరనాథ, పాంచభౌతిక। శరీరమున దేహి మోహ సాంద్రతమతమః
పరివృతుఁడై, 'యే, నిది నా। పరికర' మని యవధి లేనిభ్రమఁ బడి తిరుగున్.

నరనాథ = ఓరాజా, పాం....నన్ = పృథివ్యప్తేజో వాయ్వాకాశము లనెడి పంచభూతముల పరిణామ మగుదేహమందు, దేహి = జీవుఁడు, మో...డు - మోహ = అవిద్యవలని ('అథ మోహో వృలిఙ్గః స్యా దవిద్యాయాం చ మూర్ఛనే' మేది.) - సాంద్రతమ = మిక్కిలి దట్టమైన - తమః = చీకటిచేత - పరివృతుఁడు = ఆవరింపఁబడినవాఁడు, వి, ఏను = నేను అనెడి భావమును (అహంకారమును), ఇది నాపరికరము = ఈవస్తువు నాసొత్తు, అని = అనెడి - అవధి లేని = హద్దులేనట్టి - భ్రమన్ = తిరుగుడులో ('భ్రమో భ్రమా' అమ.), పడి, తిరుగున్ = సుడియుచుండును.

ఓ రాజా పంచభూతాత్మకమయిన శరీరమందు జీవాత్మ అవిద్యవలని దట్టంపు టిరులుచే ఆవరింపఁ బడినవాఁడై అహంకార మమకారము లనెడి యనవధికభ్రాంతిలో పడి తిరుగుచుండును. అవిద్యచే తమస్సునం బడు నని శ్రుతి.—

'అన్ధం తమః ప్రవిశన్తి యేఽవిద్యా ముపాసతే.' ఈశా.

క. జలవసుధాంబరపవన। జ్వలనంబులకంటెఁ దా నజస్రంబు వెలిన్
వెలుఁగొందునాత్మ యుండఁగఁ। గళేబరము నెవ్వఁ డాత్మగాఁ దలపోయున్?

ఆత్మ = జీవుఁడు, జల వసుధా, అంబర పవన జ్వలనంబులకంటెన్ = నీరు మన్ను ఆకాశము గాలి అగ్ని అను వానికంటె, తాను, వెలిన్ = వేఱయి, అజస్రంబు = సర్వదా, వెలుఁగొందుచున్ = ప్రకాశించుచు, ఉండఁగాన్, కళేబరమున్ = (జలాది వికారమయిన) దేహమును, ఆత్మగాన్, ఎవ్వఁడు, తలపోయున్.

ఆత్మ పృథివ్యప్తేజోవాయ్వాకాశములకంటె వేఱయి సర్వదా ప్రకాశించుచుండఁగా, పృథివ్యాదిమయ మయిన దేహమే ఆత్మయని యెవ్వడును తలంపఁడు.

సీ. వపు రుపభోగ్యముల్ నృప గృహక్షేత్రాదు;
లవి బొంది వోఁగాక యాత్మ వగునె?
య ట్లన పుత్త్రపౌత్త్రానీకములు నాత్మ
కాని మైఁ బుట్టుటఁ గావు తనవి;
గాన మృత్యువుఁ గను కాయంబున జనించు
పుత్త్రాదులెడ స్వత్వబుద్ధి దగదు;
ఎపుడేని యాత్మ వేఱే యనునప్పుడె
యడరు భోగంబు లీయాత్మ కంట;
తే. వట్లుగా కీయొడలె యాత్మ యన్న నంటు;
మృద్గృహము నిల్చు నె ట్లల్కు మృజ్జలాది
నట్లు భౌతికభోగాశనాది భౌతి
కాంగములు నిల్చు; భోగ మిం దాత్మ కెద్ది? 69

1. నృప = ఓరాజా, గృహ క్షేత్ర ఆదులు = ఇండ్లు భార్యలు (లేక - పొలములు) లో నగునవి ('క్షేత్రం పత్నీశరీరయోః' అమ.), వ...ల్ - వపుః = దేహమునకు - ఉపభోగ్యములు = అనుభవింపఁదగినవి: అవి = ఆగృహక్షేత్రాదులు, బొందివి = దేహమువి, పోఁగాక = అవును గాని, ఆత్మవి = జీవునివి, అగునె = కావు;

2. అట్లన = ఆప్రకారముగానే, పుత్త్రపౌత్త్ర అనీకములున్ = కొడుకులయు కొడుకుల కొడుకులయు సమూహములు, సైతము, ఆత్మ కాని మైన్ = జీవుఁడు కానట్టి దేహమందు, పుట్టుటన్ = జనించుటవలన, తనవి = జీవునివి, కావు.

3. కానన్ = కావున, మృత్యువుఁ గనుకాయంబునన్ = మృతిం బొందున దైన దేహము నందు,...స్వత్వ బుద్ధి = తనవా రనెడి తలంపు, తగదు;

4. అడరు భోగంబులు = అతిశయించు విషయానుభవములు, ఆత్మ మేనికి వేఱే ఎపుడేని, అపుడె = ఆత్మ దేహమునకన్న భిన్నుఁ డయిన కారణంబుననే,...

...అల్కు-మృత్ జల ఆదిన్ = దేనితో నలుకుదురో - మన్ను నీళ్లు లోనగు నావస్తువుచేత, మృత్ గృహము = మట్టియిల్లు, ఎట్లునిల్చున్ = ఎట్లునిలుచునో, అట్లు, భౌ...దిన్ - భౌతిక = పంచ భూతమయములయిన - భోగ = భోగ్యవస్తువులును - అశన = అన్నమును - ఆదిన్ = లోనగుదానిచేత, భౌతిక అంగములు = పంచభూతవికారము లగునట్టివి దేహములు, నిల్చున్.

ఓరాజా, ఇండ్లు కళత్రములు లోనగునవి దేహమునకు భోగ్యములు, కావున అవి దేహమునకే చెందునుగాని, ఆత్మకు చెందవు, అట్లే దేహమువలన జనించిన పుత్త్రపౌత్త్రాదికము దేహముదే గాని ఆత్మది గాదు. కావున జీవాత్ముఁడైన తనకు మృతిఁబొందున దైన దేహమున జనించిన పుత్త్రాదులయందు తనవారు అనెడి తలంపు తగదు. దేహమే ఆత్మయగునెడల దేహముయొక్క భోగములు ఆత్మ కంటునుగాని, దేహము ఆత్మ కానందున అవి ఆత్మకు అంటవు. మట్టియిల్లు

మట్టితో నలికిన నిలుచును, అట్లే పాంచభౌతిక మయిన శరీరము పాంచభౌతిక భోగాభిభవముల చేత నిలుచును. భౌతికము కానట్టి యాత్మకు భౌతికములయిన యీభోగములు అంటవు.

మ. జనిసాహస్రబహుప్రయాణ మగు సంసారంపుఁ ద్రోవ న్సదా
చనుచుండు న్ఘన మోహభేద మలమ న్సంసారి పాంథుండు, వా
సన లన్ ధూళి ముసుంగు గాఁగ; నెపుడేన్ జ్ఞానంపుటుష్ణోదకం
బునఁ దత్క్షాళన సేయు, వాని కపు డమ్మోహశ్రమంబు న్జనున్. 70

సంసారి పాంథుండు = సంసరణశీలుఁ డనెడి నిత్యపథికుఁడు, జ...ము - జని = పుట్టువుల యొక్క - సాహస్ర = వేలసమూహము అనెడి - బహు = పెక్కు - ప్రయాణము = పయనములు (మజిలీలు) గలది, అగు = సంసారంపుఁద్రోవన్ = జననమరణ ప్రవాహమనెడు మార్గములో, వాసనలు = అనాదికర్మ సంస్కారములు, అన్ = అను = అనియెడి - ధూళి = పరాగము, ముసుంగు గాఁగన్ = పైకప్పుగాఁగా, ఘనమోహభేదము = దట్టమయిన యవిద్యవలని శ్రమ, అలమన్ = ఆక్రమించుచుండఁగా, సదా, చనుచుండున్ = నడచుచుండును; ఎపుడేని = ఎప్పుడైనను, జ్ఞానంపు టుష్ణోదకంబునన్ = విద్య యనెడి వేడినీళ్లతో, త...న - తత్ = ఆవాసనా ధూళి ముసుఁగుయొక్క - క్షాళన = కడుగుటను, చేయున్ = కావించునో, అపుడు, వానికిన్ = ఆసంసారి పాంథునికి, అమ్మోహశ్రమంబున్ = ఆయవిద్యారూపమోహమువలని యాశ్రమకూడ, చనున్ = తొలఁగును.

సంసారియైన జీవుఁడు వేలకొలంది జన్మము లనెడి పెక్కు పయనములు (మజిలీలు) గల సంసార మార్గమందు అనాదికర్మవాసన లనెడి ధూళిలో బ్రుంగుచు అవిద్యయనెడి సొలపువలని శ్రమలో మునింగి సర్వదా పయనము నడచుచుండును. ఎప్పుడు విద్యయనెడి వేఁడినీళ్ల (స్నానము) చేత ఆకర్మవాసనాధూళిని కడిగికొనునో అప్పుడు అవిద్యారూపమయిన సొలపువలని యాబడలికయు తీఱిపోవును. - అనాదికర్మ వాసనంజేసి అవిద్యావశుఁడై సంచరించుచున్న జీవుఁడు విద్యచే ఆవాసనను జయించి ఆనందమును బొందును; అని భా. రూపకాలంకారము.

ఈయర్థమే గీతయందు ఇట్లు చెప్పఁబడినది:—
'యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసా త్కురుతేఽర్జున
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసా త్కురుతే తథా.' భ. గీ. 4, 37.
'జ్ఞానంలబ్ధ్వా పరాం శాన్తి మచిరే ణాధిగచ్ఛతి.' భ. గీ. 4, 39.

తే. అట్టి మోహశ్రమం బాఱ నాశరీరి
స్వస్థుఁడై తా ననన్యాతిశయ మబాధ
మనఁగ విలసిల్లు నిర్వాణమును భజించు;
ననఘు తొల్లియు నిర్వాణ ఖనియ కాన. 71

అనఘు = పాపరహితుఁడు, కాను, తొల్లియున్ = ఆదిలోఁగూడ, ని...య - నిర్వాణ = ముక్తికి ('ముక్తిః కైవల్య నిర్వాణ శ్రేయో నిఃశ్రేయసామృతం । మోక్షోఽపవర్గః' అమ.) ఖనియ = గనియే ('ఖనిః స్త్రియా మాకరః స్యాత్' అమ.), కానన్ = అగుటం జేసి, అశరీరి = అశరీరుఁడు, అట్టి - మోహశ్రమంబు = అవిద్యారూప మయిన యలసట, ఆఱన్ = [illegible]

స్వస్థుండై = నిర్వికారుండై, అనన్య అతిశయము = తనకంటె నధికము లేనిదియు, అబాధము = దుఃఖములేనిదియు, అనంగ నిలిచిల్లు = అని వర్ణింపఁబడినదై యొప్పుచున్న - నిర్వాణము = మోక్షమును; భజించును = పొందును.

అట్టి యీ యవిద్యాశ్రమము తీఱఁగానే జీవుఁడు తొలుత తానెట్లుండెనో అట్లే స్వస్థుఁడై నిరతిశయ నిర్బాధమైన మోక్షసామ్రాజ్య మనుభవించుచు నుండును.

వ. (1) విను జనేశ్వర; జలం బస్పృష్టదహనం బయ్యుఁ దదీయ యోగంబునఁ గలశోదరంబున నునికిం దా నతిశీతలం బయ్యు నుడికి, శబ్దోద్రేకాది ధర్మంబులం బొందున, ట్లాత్మయుం బ్రకృతి సంబంధంబున నహమ్మానాది దూషితుండై, ప్రాకృతంబు లగు ధర్మంబులం బొందు; (2) వీని కత్యంత విలక్షణుండు నక్షయుండు నాత్మ; య ట్లగుట నింత యనర్థమూలం బగు నీ యవిద్యాబీజంబు నీ కెఱింగించితి. నేవం విధంబు లగు సకల క్లేశంబులకును సంక్షయకరంబు యోగంబుదక్క మఱియొం డుపాయము లే." దనుటయుఁ బ్రీతుం డై, ఖాండిక్యుండును "మహాత్మా, యిన్నిమి వంశంబున విజ్ఞాత యోగ శాస్త్రార్థుండ వీవు; నాకు న య్యోగంబు సమస్తంబు విస్తరింప వలయు." ననినఁ, గేశిధ్వజుండు కృపాళుం డై, "మహీపాలా, విను మెందేని సంస్థితుండై ముని మఱి పునర్భవంబునకు రాక బ్రహ్మసాధర్మ్యంబుఁ బొందు నట్టి యోగంబుఁ జెప్పెద, సావధానుండవై విను." మని యిట్లనియె. 72

1. జనేశ్వర - ఓరాజా...అస్పృష్టదహనంబు అయ్యున్ = తాఁకఁబడని నిప్పు గలది అయి నను (నిప్పునకు తగులకయే యుండియు), తదీయయోగంబునన్ = దాని కూడికలో, (నిప్పుమీఁద నున్న) కలశ ఉదరంబునన్ = కుండకడుపులో, ఉనికిన్ = ఉండుటచేత, తాను = జలము, అతిశీతలంబు = (స్వభావముచేత) మిక్కిలి చల్లనిది, అయ్యున్ = అయినప్పటికిని, ఉడికి, శబ్ద ఉద్రేక ఆది ధర్మంబులన్ = (గుడగుడ) ధ్వని - పై కుబుకుట లోనగు గుణములను, పొందునట్లు, ఆత్మయున్ = జీవుఁడుకూడ, ప్రకృతి సంగంబునన్ = ప్రధానముతోడి కూటమిచేత, అహమ్మాన ఆది దూషితుండై = అహంకారము మమకారము లోనగు ధర్మములచేత మలినుఁడై, ప్రాకృతంబులు = ప్రకృతిసంబద్ధములు, అగు - ధర్మంబులన్ = గుణములను, పొందున్ ; (ఉపమాలంకారము - ఆత్మకును జలమునకును, ప్రకృతికిని అగ్నిసంయుక్త కలశమునకును, అహంకారాదులకును క్వథన శబ్దోద్రేకాదులకును సామ్యము.)

2. ఆత్మ = జీవుఁడు, వీనికిన్ = అహంకారాది ప్రాకృత ధర్మములకు, అత్యంత విలక్షణుఁడు = కేవలము విరుద్ధమయిన లక్షణములు కలవాఁడు, అక్షయుండున్ = నాశములేని వాఁడును ('నిలయాపచయాక్షయా' అను.); అట్లు అగుటన్ = ఆత్మయొక్క వాస్తవ స్వరూపంబు అట్టిదై యున్నందున, ఇంత - అనర్థమూలంబు = చెఱుపునకు కారణమైన - అవిద్యా బీజంబు = అజ్ఞానవృక్షము దేనినుండి మొలచినదో ఆబీజమును (అహంకార మమకారము అనుట), ...ఏవంవిధంబులు = ఇట్టిప్రకారము కలవి, అగు = సకల - క్లేశంబులకును = దుఃఖములకును ('అవిద్యాస్మితారాగద్వేషాభినివేశాః క్లేశాః' అని పాతంజల సూత్రము), సంక్షయకరంబు =

ధ్వంసము చేయునది,...యోగంబు = అష్టాంగము,...విజ్ఞాతయోగశాస్త్రుండవు = ఎఱుఁగఁబడిన యోగశాస్త్రము కలవాఁడవు (యోగశాస్త్రము నెఱుంగువాఁడవు),...కృపాళుండు = దయగలవాఁడు,...సంస్థితుండై = మృతుఁడై ('పరాసు ప్రాప్తపఞ్చత్వ పరేత ప్రేత సంస్థితాః । మృత ప్రమీతౌ త్రిష్వేతే' అమ.)...ముని=జ్ఞాని ('మున జ్ఞానే' ధా. పా.),...పునర్భవంబునకుఁ రాక=పునర్జన్మమునకు రాక (మరలఁ బుట్టక), బ్రహ్మసాధర్మ్యంబు = బ్రహ్మతోసమానధర్మము కలవాఁ డగుటను (బ్రహ్మధర్మములను), పొందు నట్టి యోగంబు = ఏయోగమువలనఁ బొందునో ఆ యోగమును, స అవధానుండవై = హెచ్చరిక కలవాఁడవై,...

పూర్వముద్రణమున 'ఎందేని సంస్థితుఁడై = ఏయోగ శాస్త్రమందైన నున్నవాఁడై' అని వ్యాఖ్య. ఇట్టి ప్రకరణములో చావును చెప్పుటయు ప్రసిద్ధమే అయి యున్నది:—

'జీవన్ముక్తశ్చ భవతి దేహాన్తే తమసః పరం ధామ ప్రాప్నుయాత్ ...న చ పునరావర్తతే.' అధ్యాత్మోప.

'తనుం త్యజతు వా తీర్థే శ్వపచస్య గృహేఽథవా
జ్ఞానసంప్రాప్తి సమయే ముక్త ఏవామలాశయః.
న మోక్షో నభసః పృష్ఠే న పాతాళే న భూతలే
సర్వాశా సంక్షయే చేతఃక్షయో మోక్ష ఇతి శ్రుతేః.' సాంఖ్యసార.
'జీవన్ముక్తపదం త్యక్త్వా స్వదేహే కాలసాత్కృతే
విశ త్యదేహముక్తత్వం పవనోఽస్పన్దతా మివ.' [యోగకుం. ముక్తికోప. మహోప.]

ఆ. "ప్రాణికోటి కెల్ల బంధంబు మోక్షంబు। చేరుటకును మనసు కారణంబు;
విషయసంగి యైన, విను బంధకారి; ని। ర్విషయ మైన, ముక్తివిభవకారి. 73

విను, ప్రాణికోటికిన్ ఎల్లన్ = జంతువుల సముదాయమున కంతటికిని, బంధంబున్ = సంసారరూప మయిన కట్టును, మోక్షంబున్ =ఆకట్టునుండి విడుదలయును, చేరుటకున్ = కలుగుటకు, మనస్సే, కారణంబు; (ఆమనస్సు), విషయసంగి=విషయములతోఁ గూడినట్టిది, ఐనన్ = అయె నేని, బంధకారి = (పైని చెప్పిన) బంధమును చేయును, నిర్విషయము = విషయరహితము, ఐనన్ =అయె నేని, ముక్తి విభవకారి=మోక్షరూప మయిన యైశ్వర్యమును కావించును.

ప్రాణులకు బంధమోక్షములకు మనస్సే కారణము, ఆమనస్సు సవిషయ మైనచో బంధముం జేయును, నిర్విషయ మైనచో మోక్షముం జేయును.

ఈపద్యము శాట్యాయనీయాది బహూపనిషత్తులందుఁ గల యీశ్లోకమునకు అనువాదము :—
'మన ఏవ మనుష్యాణాం కారణం బన్ధమోక్షయోః ;
బన్ధాయ విషయాసక్తం; ముక్త్యై నిర్విషయఙ్ స్మృతమ్.'

సీ. విజ్ఞానమునఁ జేసి విషయాదివలన నె
మ్మన మాహరించి బ్రహ్మముఁ బరేశుఁ
జింతింపవలయు నిశ్శ్రేయసంబున; కట్లు
చింతింప నతఁడు తచ్చింతకునకు

నాత్మభావం బిచ్చు, నాకర్షకము వికా
 ర్యశ్మసారముఁ దార్చునట్లు; యోగ
మన, యమాదివిషయమైనది యాత్మ ప్ర
 యత్నంబున కధీన యైన సాత్త్వి
తే. కపుమనోగతి యెయ్యది గలదు దాని
 బ్రహ్మసంబంధినిఁగఁ జేయు ప్రౌఢి సూవె:
 యిట్టి వైశిష్ట్యధర్మ మెందేని గలుగు
 నట్టి యోగంబు గలిగిన యతఁడె యోగి. 74

నిఃశ్రేయసంబునకుఁ = ముక్తికై, విజ్ఞానమునఁ జేసి = విశిష్టమయిన మోక్షోపయోగి జ్ఞానముచేత ('మోక్షేధీర్జ్ఞానమ్' అమ.), నెమ్మనము = నిండుమనమును, విషయాదివలనఁ = రూప గంధాదులగు నింద్రియార్థములవలననుండి ('రూపం గన్ధో రస స్పర్శ శబ్దాశ్చ విషయా అమీ। గోచరా ఇన్ద్రియార్థాశ్చ' అమ.), ఆహరించి = వెనుకకు లాగి, పరేశుఁ = పరమేశ్వరుఁ డైన - బ్రహ్మముఁ, చింతింపవలయుఁ = ధ్యానింపవలయును; అతఁడు = బ్రహ్మము, తచ్చింతకునకుఁ = ఆబ్రహ్మధ్యాయికి, ఆకర్షకము=సూదంటురాయి ('ఆకర్షకస్త్వయస్కాన్తో విశేషా శ్చుమ్బకాదయః'), వి...ముఁ - వికారి. = (శస్త్రాది రూపముగా) మార్పునొందున దైన-అశ్మసారముఁ = ఇనుమును ('లోహో స్త్రీ శస్త్రకం తీక్ష్ణం పిణ్డం కాలాయసాయసీ। అశ్మసారః' అమ.), తార్చునట్లు = తనకడకు ఈడ్చుకొనునట్లు, ఆత్మభావంబు = తన స్వరూపమును, ఇచ్చుఁ;

యోగము అనఁ = యోగ మనఁగా, యమాదివిషయము = యమాదులను గూర్చినట్టిది (యమాదులను సాధించుటకుఁ గాను చేయఁబడుచున్నట్టిది), ఐన - ఆత్మ ప్రయత్నంబునకుఁ = తన (జీవుని) జతనమునకు, అధీన = వశము, ఐన - సా...తిఁ - సాత్త్వికపు = సత్త్వగుణముచేత నిర్వృత్తమయిన - మనోగతి = మానసవృత్తి, ఎయ్యది; కలదు = ఉన్నదో, దానిఁ = ఆసాత్త్వికవృత్తిని, బ్రహ్మసంబంధినిగాఁ = బ్రహ్మకు చెందినదానినిగా, చేయు (నట్టి) - ప్రౌఢి సూవె = నేర్పుసుమా.

ఇట్టి - వైశిష్ట్యధర్మము = బ్రహ్మానుసంధాన రూపమయిన విశిష్టత్వ మనెడు లక్షణము, ఎందేని గలుగుఁ = ఏయోగములోఁ గలుగునో, అట్టియోగి = ఉత్తమసాధకుఁడు.

మోక్షమునకై సాధకుఁడు శబ్దస్పర్శాదివిషయభోగమునుండి మనస్సును వెనుకకు లాగుకొని, పరమాత్మను ధ్యానించెనేని, కత్తిగా కటారిగా మారఁదగిన యినుమును సూదంటురాయి ఏవిధముగా ఆకర్షించునో, ఆవిధముగా ఆపరమాత్మ ఆధ్యాయికి తనస్వరూపము నొసంగును. యోగ మనఁగా నేమో వినుము - యమనియమాదులచే నిర్మలీకృతమయిన సాత్త్వికచిత్తవృత్తిని బ్రహ్మముమీఁదికి నడపుట (-అనఁగా ఇతర చింతలేక బ్రహ్మమునే చింతించుటయందు నేర్పు) యోగ మనఁబడును. అట్టి విశిష్ట బ్రహ్మధ్యానము ఏయోగమునం గలుగునో ఆయోగము గలవాఁడే యోగి.

'యమాది' - ఆదిశబ్దముచేత 'నియ మాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణా సమాధులు' గృహీతములు. 'సాత్త్వికపు' - మనస్సు సత్త్వ రజ స్తమస్సులని మూఁడుగుణములు

మొత్తమై యున్నది; సత్త్వము ప్రకాశసుఖధర్మము, రజస్సు ప్రవృత్తిదుఃఖధర్మము, తమస్సు స్థితిమోహధర్మము;

'ధర్మాఖ్యం జ్ఞాన సమాహ్వయం చ । వైరాగ్య మైశ్వర్య మతో విరోధాః
ధర్మాదికానాం. పురత శ్చతుర్ణాం । సత్త్వాంశతో భూతి రుదీరి తైషా,
తత్ర ద్విశో ద్వైకజాహా మధర్మా । దీనాం చతుర్ణాం తమసః సకాశాత్
సత్త్వాత్ సుఖం స్యా ద్రజసోఽతిదుఃఖ । మాచ్ఛాదకత్వాత్ తమసో విమోహః.' వి. త.

వ. (1) మఱియు, బ్రహ్మచర్యాదులగు యమంబు లేనును, స్వాధ్యాయాదులగు నియమంబు లేనును, నిష్కాముండై యోగి యగు వాఁడు మనోనైర్మల్య సంపాదనకు నాచరింపవలయు; నివి కామ్యంబు లైన, విశిష్టఫలదంబులు; నిష్కాములకు ముక్తిదంబు, లగు. (2) నట్టి యమనియమంబులు వదలక భద్రాసనాదులందు నొకటి నవలంబించి ప్రాణాభిధానం బగు పవనంబు నభ్యాసవశంబున వశ్యంబు సేయవలయు; నదియె ప్రాణాయామ మనంబడు; నట్టి ప్రాణాయామంబు సబీజ నిర్బీజ సంజ్ఞలం బరఁగు; నదియె ప్రాణాపానంబుల మిథోనురోధంబుల నుభయ నిరోధనంబున రేచకాది త్రైవిధ్యంబునుం బొందు; (3) మొదల నా చెప్పిన సబీజనిర్బీజ సంజ్ఞలందు నంతస్థ్సాల రూపావలంబి యగునదియ సబీజం, బితరం బబీజంబు; మఱి శబ్దాది విషయంబులం బ్రవణంబులగు నింద్రియంబులం ద్రిప్పి మానసంబున కధీనంబులు సేయుట ప్రత్యాహారం; బిట్టి ప్రత్యాహారంబు ముముక్షున కవశ్యకర్తవ్యంబు; దీనివలన నతిచంచలంబు లగు నింద్రియంబులకు నాత్మవశ్యత గలుగు; నివి గన వశ్యంబులు గాకుండిన నాయోగి యోగసాధకుండు గానేరండు; ప్రాణాయామంబునఁ బవనంబులు, ప్రత్యాహారంబున నింద్రియంబులు, వశంబు లైన పిమ్మటఁ జిత్తంబు శుభాశ్రయంబునం దిడునది." యనుటయు ఖాండిక్యుఁ డిట్లనియె. 75

1. బ్రహ్మచర్య ఆదులు = ఉపస్థనియమము లోనగునవి, యమంబులు = అహింసాదులు, ఏవన = అయిదును ('అహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యాపరిగ్రహా యమాః' - పాతంజలము.) స్వాధ్యాయ ఆదులు = ప్రణవపూర్వము లైనమంత్రములను జపించుట లోనగునవి ('స్వాధ్యాయః స్యాజ్జపః' అమ. ప్రణవపూర్వాణాం మన్త్రాణాం జపః' అని రాజమార్తండము. 'శౌచ సంతోష తపః స్వాధ్యా యేశ్వర ప్రణిధానాని నియమాః' పాతంజ.),...నిష్కాముండై = కోరికలు లేనివాఁడై,...మనోనైర్మల్యమునకు = చిత్తశుద్ధికొఱకు. ఇవి = ఈ యమనియమంబులు; కామ్యంబులు = ఫలముకోరి ఆచరింపఁబడినవి. విశిష్టఫలదంబులు = ఎక్కుడయిన ఫలముల నిచ్చునట్టివి; నిష్కాములకు = కోరిక లేనివారికి, ముక్తిదంబులు = మోక్షము నిచ్చునట్టివి.

2. భద్రాసనాదు - ఆసనములు అనంతములు - అందు 84 ప్రధానములు, అందు ప్రధానములు 4.

'ఆసనాని చ తావన్తి యావన్త్యో జీవజాతయః...
సిద్ధం భద్రం తథా సింహం పద్మం చేతి చతుష్టయమ్.' ధ్యానబిందూపనిషత్తు.
'గుల్ఫౌ తు వృషణ స్యాధః సీవన్యాః పార్శ్వయోః క్షిపేత్,
పార్శ్వపాదౌ చ పాణిభ్యాం దృఢం బద్ధ్వా సునిశ్చలః
భద్రాసనం భవే దేతత్ సర్వవ్యాధి విషాపహమ్.' వసిష్ఠ.

ప్రాణ అభిధానంబు = ప్రాణ మను పేరు గలది—
'హృది ప్రాణో గుదేఽపానః సమానో నాభిసంస్థితః
ఉదానః కణ్ఠదేశస్థో వ్యాన స్సర్వ శరీరగః'.— అని అంతరవాయు భేదములు.

పవనంబు = వాయువును. అభ్యాసవశంబునన్ = అలవాటుచేత, వశ్యంబు = స్వాధీనము.
ప్రాణాయామంబు = ప్రాణవాయువుయొక్క నిరోధము—
('ప్రాణాఖ్య మనిలం వశ్య మభ్యాసాత కురుతే తు యత్ ।
ప్రాణాయామః స విజ్ఞేయః రేచపూరక కుమ్భకైః.'),
సబీజ నిర్బీజ సంజ్ఞలన్ = (ఇవి మూలములోనే వివరింపఁబడినవి.), ప్రాణాపానంబుల = ప్రాణవాయువుయొక్కయు అపానవాయువుయొక్క - మిథోనురోధంబులన్ = ఒకటిచేత నొకటిని అనుసరించుటచేత—

'పరస్పరేణాభిభవం ప్రాణాపానౌ యదానిలౌ।
కురుతః స ద్విధా తేన తృతీయః సంయమా త్తయోః'. విష్ణుపురాణము.
'అపానేఽస్తంగతే ప్రాణో యావ న్నాభ్యుదితో హృది।
తావత్ సా కుమ్భకావస్థా యోగిభి ర్యానుభూయతే.
బహి రస్తంగతే ప్రాణే యావన్నాపాన ఉద్గతః।
తావత్పూర్ణాగ్ సమావస్థాం బహిష్ఠం కుమ్భకం విదుః.' ముక్తికోప.

౪. రేచకాది త్రైవిధ్యంబును = రేచక పూరక కుంభకము అనెడు మూఁడు ప్రాణాయామములను, - ఊర్పును వెలిఁబుచ్చుట రేచకము, పీల్చుట పూరకము, అఁపివైచుట కుంభకము. అంతః స్థూలరూప అవలంబి = స్థూలరూపమును ధ్యానించునది. సబీజంబు = స్థూలరూపధ్యేయము గలది. అబీజంబు = స్థూలరూపధ్యేయములేనిది. ప్రవణంబులు = అసక్తములు ('ప్రవణో వా చతుష్పథే । త్రిషు తు క్రమనిమ్నోర్వ్యాం ప్రహ్వే తత్పరదత్తయోః' నానా.), ఆత్మవశ్యత = తనకు (సాధకునికి) అధీనములై యుండుట. చిత్తంబున్ = స్వార్థానుసంధాన పరమైన చేతస్సును, శుభ = కల్యాణమయిన, ఆశ్రయంబునందున్ = అవలంబంబునందు (ధ్యేయమునందు).

మలినచిత్తమున వస్తుస్వరూపము స్ఫుటపడదుగాన, శుభాశ్రయమునందు చిత్తమును ప్రాణాయామాది యోగాంగాభ్యాసముచే శుద్ధమైన పిమ్మటనే యుంపు మని యుపదేశించుట.

'కుంభక స్యోత్తమే ప్రాజ్ఞః ప్రాణాయామే సుఖీ భవేత్ ।
ప్రాణాయామేన చిత్తం తు శుద్ధం భవతి సువ్రత।
చిత్తే శుద్ధే శుచిః సాక్షాత్ ప్రత్యగ్జ్యోతి ర్వ్యవస్థితః।
ప్రాణశ్చిత్తేన సంయుక్తః పరమాత్మని తిష్ఠతి.' దర్శనోప.

క. 'హృదయమున కెద్ది శుభా శ్రయ, | మనఘ, యెఱింగింపు, మఱి సమస్తాధారం
బనఁ జను యద్వస్తువు? య | న్మనన మశేషోరుదుఃఖ మండలిఁ జెఱుచుఁ జుమ్!' 76

అనఘ = ఓయి పాపరహితుఁడా, మనమునకున్, శుభ ఆశ్రయము = మంగళ మయిన తావు (ధ్యేయము), ఎద్ది = ఏదో, మఱి = ఇంతియగాక, సమస్త ఆధారంబు అనన్ = ఎల్లవస్తువులకును తావలము అనునట్లుగా, యత్ వస్తువు = ఏపదార్థము, చనున్ = ఒప్పుచున్నదో, యత్ మననము = దేని చింతనము, అ...లిన్ - అశేష = సమస్తమయిన - ఉరు = గొప్పవైన - దుఃఖ = శోకములయొక్క - మండలిన్ - సమూహమును, చెఱుచున్ = పోనడచునో, ఆ ధ్యేయ పదార్థమును, ఎఱింగింపుము = తెలుపుము.

ఓపుణ్యాత్ముఁడా, మనస్సునకు మంగళ మయినధ్యేయ మేదో, ఏది అఖిలమునకును ఆధారమో, దేనిని చింతించిన సకల మహాదుఃఖములును శమించునో దానిం జెప్పుము.

తే. అనినఁ, గేశిధ్వజుఁడు వాని కనియెఁ; 'బ్రహ్మ
మాశ్రయంబు మనంబున; కదియ పరము
నపరము ననంగఁ బోలుచు; నం దపర మనఁగ
మూర్తము, పరం బనంగ నమూర్త మనఘ. 77

పరము = పైది; అపరము = క్రిందిది; మూర్తము = దేహము కలది ('మూర్తం స్యాత్రిషు మూర్ఛాలే కఠినే మూర్తిమ త్యపి' మేది. 'స్త్రియాం మూర్తి స్తను స్తనూః' అమ.) మూర్తము అమూర్తము నని బ్రహ్మమునకు రెండు తెఱంగులు—
'ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తం చై వామూర్తం చ...' బృహ. ఉ. 4, 3, 1.

మ. మును నాచెప్పిన రెంటిలోఁ బర మనన్ ముక్తాత్మ; దూరం బుపా
సనఁ గావింప నమూర్త; మింక పరసంజ్ఞం; బబ్జగర్భాది బ
ద్ధనికాయం బది మూర్త మైనను బరిత్యాజ్యంబు శశ్వత్త్రిభా
వనలం గూడుట నారురుక్షున కసేవ్యం బీద్వయంబు న్వదన్. 78

...నా చెప్పిన = నేను చెప్పినట్టి - పరము = పరబ్రహ్మము, అనన్ = అనఁగా, ముక్త ఆత్మ = ముక్తి ననుభవించుచుండు (ప్రకృతియోగము లేని) బ్రహ్మము, అమూర్తము = దేహము లేనిది, ఉపాసన = ధ్యానాదిరూప మయినభజనము, కావింపన్ = చేయుటకు, దూరంబు = అశక్య మయినది; ఇంకన్ = ఇది గానిది, అది అపరసంజ్ఞంబు = అపరబ్రహ్మ మని పేర్కొనంబడినట్టిది, అ...బు - అబ్జగర్భ = హిరణ్యగర్భుఁడు - ఆది = లోనగునట్టి - బద్ధ = బంధమునం బడియున్న (=అముక్త) జీవులయొక్క - నికాయంబు = సమూహము ('నికాయస్తు పుమాన్ అన్యే సధర్మిప్రాణిసంహతౌ' మేది.), అది = అపరబ్రహ్మము, మూర్తమైనను = శరీరగలదియైనను, శ...లన్ - శశ్వత్ = మాటిమాటికిని - త్రిభావనలన్ = వక్ష్యమాణ భావనాత్రయముతో, కూడుటన్ = చేరుటచేత (అభావనలు కలది యుండుటచేత), పరిత్యాజ్యంబు = విడువదగినట్టిది; ఈద్వయంబు = ఈపరాపరబ్రహ్మము, ఆరురుక్షునకున్ = (ఎక్కం గోరువానికి) ముముక్షునకు, వదన్ = వర్ణకాలమందు, అసేవ్యంబు = ఉపాసనకు అర్హము కాదు.

[illegible] [illegible] [illegible] బ్రహ్మము [illegible] నుండు నని చెప్పియుంటిమి గదా; [illegible], అందు, [illegible] - [illegible] మూర్తమైయున్న యామూర్త - అమూర్త మగుటం జేసి ఉపాసనకు [illegible] కాదు; మఱి హిరణ్యగర్భాదిరూపంబుల నుండు బద్ధజీవ సంఘాత మగు నపరబ్రహ్మ [illegible] [illegible]త్రిమంత మగుటం బట్టి ఉపాసింప శక్య మయినను భావనాత్రయముకలదై యుండుటం జేసి ఉపాస్యార్హము కాదు, త్యక్తవ్యమ యగును. - ఇట్లు ముముక్షువునకు పరాపరములు రెండును త్యక్తవ్యములే అగును, ఇటఁ జెప్పిన భావనాత్రయ స్వరూపము:—

'త్రివిధా భావనా, భూప, విశ్వ మేత న్నిబోధ తామ్;
కార్యాఖ్యా బ్రహ్మసంజ్ఞా చ తథాచై వోభయాత్మికా.
కర్మభావాత్మికా హ్యేకా, బ్రహ్మభావాత్మికా పరా.
ఉభయాత్మికా తథై వాన్యా, త్రివిధా భావభావనా.
సనన్దనాదయో బ్రహ్మ భావభావనయా యుతాః.
కర్మభావనయా చాన్యే దేవాద్యా స్థావరావరాః;
హిరణ్యగర్భాదిషు చ బ్రహ్మకర్మాత్మికా ద్విధా;
అధికారబోధయుక్తేషు విద్యతే భావభావనా,
అక్షీణేషు సమస్తేషు విశేషజ్ఞానకర్మసు.'

'అనుష్ఠేయవిషయః అన్తరప్రయత్నః భావనా,' 'భావః అనుష్ఠేయః, అనుష్ఠేయవిషయా [భావనా] అన్తర ఉద్యోగః [భావభావనా]. సా [కర్మభావాత్మికా] కర్మరూపానుష్ఠేయవిషయా, [బ్రహ్మభావాత్మికా] ఉపాసన రూపానుష్ఠేయవిషయా [ఉభయాత్మికా] కర్మోపాసనరూపోభయానుష్ఠేయవిషయేతి [త్రివిధా] ఇత్యర్థః' అని వేదార్థసంగ్రహతాత్పర్యదీపిక.

వ. ఆభావనాత్రయం బెద్ది యనినఁ జెప్పెదః—(1) బ్రహ్మభావనయుం గర్మభావనయు బ్రహ్మకర్మోభయభావనయు; నందు బ్రహ్మభావనాయుతులు సనందనాదులు, దేవాది స్థావరావరు లగుప్రాణు లందఱు కర్మభావనాభావకులు, హిరణ్యగర్భాదు లుభయభావనాపరు; లీమూఁడు తెఱఁగులవారు భావనాత్రయాన్వితులు గావున నీత్రివిధాత్మక రూపంబ సేవ్యంబు; సనందనాదులునుం బ్రాగ్బ్రహ్మ కల్పంబుల సంసరించుట భావనాబద్ధులై; యిబ్భావనాత్మకం బగు విశ్వంబు సంస్థితికి నవధి; దేవమనుష్యాది విశేషజ్ఞాన కర్మంబులు క్షీణించుటయ; (2) యట్టి విశ్వంబై తోఁచు హిరణ్యగర్భాదులకంటె నన్యంబు పరాఖ్యం; బిది ముక్తరూపంబమూర్తంబై యుండు నని మొదల సూచించితిం గదా; తదాకారంబుఁ దేటపఱిచెదః పూర్వోక్త దేవాది భేదరహితంబై తద్భేదరాహిత్యంబున నిట్టి దట్టి దని వచించుటకు గోచరంబుగాక యపక్షయాది రహితంబును సచ్ఛబ్దవాచ్యంబును నాత్మసంవేద్యంబును నై, జ్ఞానైకనిరూపణీయం బగుచు జ్ఞానశబ్ద వాచ్యంబునుందానయై బ్రహ్మాత్మకం బగుట బ్రహ్మసంజ్ఞయుం గాంచి యొప్పు; (3) మఱి భావనాత్రయాత్మక విశ్వవైలక్షణ్యంబె లక్షణంబుగాఁగల యారూపంబభ్యస్యమాన యోగుండగు

యోగికిం జింతింప నశక్యంబు; మఱి యపరంబని చెప్పంబడిన హిరణ్యగర్భుండు వాసవుండు ప్రజాపతులు మరుత్తులు వసువులు రుద్రులు ఆదిత్యులు తారకంబులు గ్రహంబులు గంధర్వ యక్ష రక్షో దైత్యాది సమస్త దేవయోనులు మనుష్యులు పశువులు అద్రులు సముద్రంబులు ద్రుమంబులు వెండియు నేకపాద ద్విపాద బహుపాదాపాదంబు లగు నితర భూతంబులుం దదుత్పత్తి హేతువులునుగా విలసిల్లు నట్టి ప్రధానాది విశేషాంత చేతనా చేతనాత్మక ప్రపంచభావం బగు స్థూల రూపం బుపక్రాంత యోగునకుఁ జింతింప శక్యంబు. (4) శక్యమేనియుఁ దద్భావనా త్రయాత్మకం బగుట నశుభాశ్రయంబుగావున ముక్తిసాధనంబుగా; దీ చెప్పఁబడిన సకల ప్రపంచంబును విష్ణుశక్తి సమన్వితంబై యతనికి శరీరంబునై యుండు; నట్టి విష్ణుశక్తులు మొదల నేఁజెప్పిన పరాపరాఖ్యలను దదతిరిక్తయగు కర్మాఖ్యనుం ద్రివిధములై యుండు; నందుఁ గర్మాఖ్య శక్తిచేత వేష్టితయై యపరాఖ్య యగు క్షేత్రజ్ఞశక్తి జన్మ జరామరణా ద్యనేక సంసారతాపంబు లనుభవించుచుఁ దత్తత్కర్మానుగుణ శరీరంబు లెత్తి విజ్ఞాన తారతమ్యంబుల నొందుఁ; దత్ప్రకారం బాకర్ణింపుము. 79

1. బ్రహ్మభావన = బ్రహ్మమును భావించుట,...సనందన ఆదులు = సనందనుఁడు మొదలగు మహాయోగులు. బ్రహ్మభావనాయుతులు = బ్రహ్మభావనతోఁ గూడుకొన్నవారు (బ్రహ్మచింతన పరులు). దేవ ఆది స్థావర అవరులు = దేవతలు మొదలుగా స్థావరములు కడపటివిగాఁ గలవారు (స్థావరము అనఁగా ఉన్నచోటనుండి అవలికి పోనివి - స్థావర ప్రాణులు వృక్షాదులు - 'స్థావరో జఙ్గమేతరః' అమ). కర్మభావనా = కర్మభావనచేత - భావకులు=భావించుచుండువారు. ఉభయ భావనాపరులు = బ్రహ్మభావనయందును కర్మభావనయందును రెంటియందును ఆసక్తులు,...త్రివిధాత్మక=సనందనాది హిరణ్యగర్భాది దేవాది భేదములచేత త్రివిధస్వరూప మయిన-రూపంబు= అపరబ్రహ్మరూపము,...ప్రాక్ బ్రహ్మకల్పంబులన్ = తొంటి బ్రహ్మకల్పములందు, సంసరించుటన్ = సంసారులే అయి యుండినందున, భావనా ఆత్మకంబు = భావనయే స్వరూపముగాఁ గలది (భావనానుగుణముగా పుట్టుచుం జచ్చుచు సతత ముండునట్టిది). విశ్వంబు = ప్రపంచము యొక్క ('విశ్వం కృత్స్నే చ భువనే' విశ్వ.),...అవధి=మేర. దేవ...లు - దేవ = దేవతలు - మనుష్య = నరులు - ఆది = లోనగు - విశేష = భిన్నప్రాణులయొక్క - జ్ఞానకర్మంబులు = జ్ఞానమును కర్మయు.

2....తోఁచు = అగపడెను. దేవాది = సురనరతిర్యక్స్థావరాదు లనెడి - భేద = భేదము చేత - రహితంబు = కాఁబడినది (ఆభేదములు లేనట్టిది). రాహిత్యంబునన్ = లేమిచేత (లేనందున). అపక్షయ = నాశము. సత్ శబ్దవాచ్యంబును = సత్ అను శబ్దమునకు అర్థభూత మయినట్టిది (సత్ = ఉనికి గలది - భావపదార్థ మనుట).

['దేవాది' - 'ఇట్టిదట్టిది', 'అపక్షయాది' -
'రూపవర్ణాది నిర్దేశ విశేషణ వివర్జితః'
'అపక్షయ వినాశాభ్యాం పరిణామర్ధి జన్మభిః
వర్జిత శ్శక్యతే వక్తుం యః స్సదాస్తీతి కేవలమ్.' వి. పు. ప్ర. ౨.

“వర్గః = జాతిః, దేవవర్గో మనుష్యవర్గ ఇతి వర్గరూపత్వా త్తస్యాః...షడ్భావవికారరాహిత్యా దుక్తా ‘అపక్షయా’ ఇతి.”], ఆత్మ = జీవునికి - సంవేద్యంబు = ఎఱుంగనగునట్టిది. (ఇంద్రియాదులకు గోచరింపదనుట.). జ్ఞానైక నిరూపణీయంబు = కేవలజ్ఞానముచేత (జ్ఞానముచేత మాత్రమే) కనఁదగినది. జ్ఞానశబ్దవాచ్యంబును = జ్ఞాన మను శబ్దమునకు అర్థము అయి యున్నదియు (ఇందులకు ‘ప్రజ్ఞానం బ్రహ్మ’ ఐ. ఉ. 3, 5; ‘సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ’ తై. 2, 1; ‘జాత ఏవ న జాయతే కో న్వేనం జనయేత్పునః । విజ్ఞాన మానన్దం బ్రహ్మ’ బృ. ఉ. 5. 9, 28. ఇత్యాది శ్రుతులు ప్రమాణము).

(3)...విశ్వవైలక్షణ్యంబె = విశ్వముయొక్క లక్షణములకు విరుద్ధము అయిన లక్షణములు కలిగియుండుటయే. ఈరూపంబు = అమూర్త బ్రహ్మ స్వరూపము. అభ్యస్యమాన యోగుండు = నేర్పఁబడుచున్న యోగముకలవాఁడు (యోగమును నేర్చుకొనుచున్నవాఁడే గాని ఇంకను అందు కడతేరినవాఁడు కాఁడు.). వాసవుండు = ఇంద్రుఁడు. ప్రజాపతులు = దక్షాదులు. మరుత్తులు = మరుత్తు లనెడి యొకతెగ దేవతలు (‘మరీచి ర్మరుతా మస్మి’ భ. గీ.), (అష్ట) వసువులు, (ఏకాదశ) రుద్రులు, (పన్నిద్దఱు) ఆదిత్యులు, తారకంబులు = నక్షత్రములు (‘నక్షత్ర మృక్షం భం తారా తారకా ప్యుడు వా స్త్రియామ్’ అమ. ‘తారక’ అని నపుంసకలింగముం గలదు; ‘సంధ్యానట స్తారకరాట్కిరీటః’ నైష.), (సప్త) గ్రహంబులు=గగనగతిలో నక్షత్రములకన్న వెనుకఁ జిక్కు సూర్యాదులు. గంధర్వ = హాహా హూహూ ప్రభృతిదేవగాయనులు (‘గన్ధర్వో దేవగాయనే’ అమ.), యక్ష = కుబేరుని ప్రజలగు దేవయోని విశేషములు - రక్షః = రాక్షసులు - దైత్య = అసురులు...దేవయోనులు = దేవాంశకులు. అద్రులు = కొండలు. ద్రుమంబులు = చెట్లు. అపాదంబులు = పాదములులేని జంతువులు (‘యుక్తే క్ష్మాదా వృతే భూతం ప్రాణ్యతీతే సమే త్రిషు’ అమ.),...తత్ ఉత్పత్తి=హిరణ్యగర్భా దీతరభూతాంతమై యయిన సకలమునకును పుట్టుటకు. ప్రధానాది విశేషాంత = ప్రకృతిమొదలుగా ఏకైకవ్యక్తియందుమాత్ర ముండెడి (మఱియొక వ్యక్తియందు ఉండనట్టి) గుణములు తుదిగాఁ గలవియగు - చేతన అచేతన ఆత్మక = చేతనములును అచేతనములు స్వరూపముగాఁ గలదైన - ప్రపంచ = ప్రపంచముయొక్క - భావంబు=స్వరూపమె తన స్వరూపముగాఁగలది (ప్రపంచరూపముగా నున్నట్టిది),...ఉపక్రాంత యోగునకుఁ = ఆరంభింపఁబడిన యోగము కలవానికి (యోగాభ్యాస మారంభించినవానికి).

‘చెప్పంబడిన’ - ఇది ‘స్థూలరూపము’ నకు విశేషణము - ఇందలి సందర్భయోగ్యపదవ్యవధానమునకు శ్రా. వ్యా. సమా. 18. చూ.

(4) అశుభాశ్రయంబు = అశుభ మయిన నెలవు.

‘హిరణ్యగర్భో భగవాన్ వాసవోఽథ ప్రజాపతిః
అశుద్ధా స్తే సమస్తా స్తు దేవాద్యాః కర్మయోనయః.’ వి. పు. 6. 7 - 77.

‘అతనికి శరీరంబు నైయుండుఁ’—

‘జగ త్సర్వం శరీరం తే స్థైర్యం తే వసుధాతలమ్.’ రా. యు. కా. 20-26.

‘యత్కిఞ్చి త్సృజ్యతే యేన సత్త్వజాతేన వై ద్విజ
తస్య సృజ్యస్య సంభూతౌ తత్సర్వం వై హరే స్తనుః.’ వి. పు. 1. 22 - 39.

...పర అపర ఆఖ్యలఁ = పరము అపరము అను పేరులచేతను, తత్ అతిరిక్త = వానికంటె

గా నయినది. కర్త అత్మ్యాక్ = కర్తము అను పేరిటేరడు, కర్త అత్మ్య శక్తి చేత = కర్తయను పేరి శక్తిచేత (కర్త శక్తి చేత), వేష్టిత = చుట్టఁబడినది. క్షేత్రజ్ఞశక్తి = అవశక్తి = ('క్షేత్రజ్ఞ ఆత్మా పురుషః' అమ.). జరా = ముదిమి - విజ్ఞాన తారతమ్యంబునక్ = జ్ఞానమందు ఎక్కువ తక్కువలను (కర్తకృత జన్మానుగుణముగా ఎక్కువగాని తక్కువగాని అగు జ్ఞానమును).

సీ. ఈందు నప్రాణులం దొక్కించు కాశక్తి;
స్థావరశ్రేణిఁ దజ్జాతికంటె;
నెఱ్ఱి రోఁకటిబండ జెఱ్ఱి మన్దిండిము
న్నగు సరీసృపములం దంతకంటె;
ఖగముల యందంత కంటె మృగావలి
యందు నూహింపంగ నంతకంటె;
దంతి గోముఖ పశుతతి నంతకంటె, మ
ర్త్యకదంబకములయం దంతకంటె,

తే. యక్ష గంధర్వ నాగాళి నంతకంటె,
నంతకంటె నిలింపులం, దంతకంటె
హరిహయునియందు, దక్షునం దంతకంటె,
నాద్యుఁడు హిరణ్యగర్భునం దంతకంటె. 80

1. ఆశక్తి = క్షేత్రజ్ఞశక్తి....స్థావరశ్రేణిక్ = తావు దలఁగని వగు తరు గుల్మాది ప్రాణియందు, తజ్జాతికంటెక్ = అప్రాణిజాతియం దున్నంతటికంటె ఎక్కువగా, (ఈందు వని అధ్యాహార్యము);

2. మన్దిండి = (మనుదిండి = మన్ను దిండి) ఒకజాతిపాము, మున్నగు = మొదయిన - సరీసృపములందుక్ = పాములయందు, అంతకంటెక్ = స్థావరములందున్నంతటికంటె ఎక్కువగా నుండును.

3. ఖగములయందుక్ = పక్షులయందు ('శరార్కు విహాగాః ఖగాః' అమ.)...మృగ అవళియందుక్ = పశు సమూహమునందు (లేక - లేళ్లయందు—'పశవోఽపి మృగాః' అమ.).

'ఖగముల మఱివానికంటె' అని పూ. ము. పా. ఇందు 'ఖగములక్' అని అజడమునకు సప్తమ్యర్థమందు ద్వితీయయు, 'అంతకంటె' నను ప్రక్రమమునకు భంగంబును, 'వానికంటెక్' అనగా 'వానియందలియాశక్తికంటె' అని డొంక తిరుగుడుగా అర్థము వాకర్షించుటయుం గలవు: అజడమునకును బహుత్వమున తృతీయా సప్తమ్యర్థములందు ద్వితీయకలదుగాని, ఏకము విరళము.

'ఈశ్వరః స్వరూపే నైవ సుర నర తిర్యక్ స్థావ రాది భేదే వావస్థితః' అని వేదార్థ సంగ్రహమందు చెప్పఁబడియున్నది. ఇట అయిదును గత్తదవాంతర భేదములను విపరీతక్రమమువం జెప్పఁబడినవి. ఆదిశబ్దముచేత అప్రాణిగ్రహణము.

4. దంతి = ఏనుఁగు ('దన్తీ దన్తావలో హస్తీ' అమ.) - గో = ఆవు - ముఖ = లోనుగాఁగల - పశు తతిక్ = చతుష్పాత్సమూహమందు, ...మర్త్యకదంబకములయందుక్ = మనుష్య

[illegible] ('[illegible] [illegible] మర్త్యా [illegible] [illegible] సరాః', 'స్త్రీణాం తు [illegible] [illegible] [illegible]' అమ.).

...[illegible] = [illegible]యందు ('నిలిమ్పా దేవతాబరా')...హరిహయునియందు = ఇంద్రునియందు ('అప్యాఖేడి హరిహయః స్వారా ణ్ణముచిసూదనః' అమ.),...ఆద్యుఁడు = [illegible] మునకెల్ల మొదటివాఁ డయిన, హిరణ్యగర్భునందు = బ్రహ్మయందు ('హిరణ్యగర్భో లోకేశః స్వయంభూ శ్చతురాననః' అమ.).

ఆ. ఇట్టిరూపకోటు లెల్ల నవ్విష్ణుని । తనుచయంబు సుమ్ము ధరణినాథ,
యతఁ డచింత్యశక్తి నఖిలభూతముల నా । కసమువోలె నిండి యెసఁగుఁ గాన.

ధరణినాథ = ఓరాజా, అతఁడు = అవిష్ణుఁడు, అఖిల భూతములన్ = సకలవస్తువులం దును ('భూ సత్తాయామ్' ధా. పా. - సత్తా = ఉనికి - ఉన్నదెల్ల భూతము), ఆకసమువోలెన్ = ఆకాశమువలె, అచింత్యశక్తిన్ = అపరిమేయప్రభావముచేత, నిండి, ఎసఁగుఁగానన్ = ఒప్పు చుండును గావున, ఇట్టి - రూపకోటులు = మూర్తవస్తువుల మొత్తములు, ఎల్లన్ = అన్నియును, అవ్విష్ణుని - తనుచయంబు సుమ్ము = శరీరసముదాయము సుమా.

ఆకాశ మెట్లు సకలమందును నిండియుండునో, అట్లే విష్ణుదేవుఁడును సకలమూర్తముల యందును తనయప్రమేయప్రభావముచేత నిండియుండును, కావున ఇట్టిమూర్తము లన్నియు అతని శరీరములు సుమా. - ఉపమ.

ఈశ్వరుఁడు శరీరి, చేతనాచేతనాత్మక మెల్ల నతని శరీరము అని భా.—

'ఏకస్యైవ బ్రహ్మణః శరీరతయా ప్రకారభూతం సర్వం చేతనాచేతనాత్మకం వస్త్వితి సర్వస్యాత్మతయా సర్వప్రకారం బ్రహ్మైవావస్థితమ్'. స. ద. సం.

పద్యోత్తరార్ధము 'ఆకాశవత్సర్వగతశ్చనిత్యః' అనుశ్రుతిని అనుసంధించుచున్నది.

సీ. ము న్నెన్నిన పరాఖ్యమునకు ద్వితీయమై
విష్ణుసంజ్ఞునకు నుదీర్ణలీల
యోగిహృద్ధ్యేయ మై యొప్పు నమూర్తరూ
పం బొందు; సత్సంజ్ఞఁ బ్రాజ్ఞకోటి
దాని వచించు; నేతద్రూపమె సమస్త
శక్తుల కెల్ల నాశ్రయతఁ బొంది,
ప్రాగుక్త విశ్వరూపవిలక్షణతఁ గాంచి,
కల్యాణ గుణభూతి గరిమఁ దనరి,

తే. యతిమహాత్త్వంబుచే వెల్గు; నట్టి శక్తి
నలరు బ్రహ్మంబు దేవతిర్యఙ్మనుష్య
నామచేష్టావదవతరణముల నాత్మ
లీల జగదుపకృతికిఁ గల్పించుచుండు.

ఉర్వీతలేశ = ఓరాజా, విష్ణుసంజ్ఞాకమై = విష్ణునామముగల బ్రహ్మమనఁగ, మున్ను = మునుపు, ఎన్నిన = వచించినట్టి - పరాఖ్యమనఁగ = పరసంజ్ఞక మయినయమూర్త (బ్రహ్మ) మనఁగ, ద్వితీయమై = రెండవదియై, యోగి హృద్ ధ్యేయము = యోగులయొక్క హృదయమందు ధ్యానింపఁదగినది, ఐ, అమూర్తరూపంబు = తనువులేని యాకారము, ఒండు = ఒకటి, ఒప్పారున్ = కలదు; ప్రాజ్ఞకోటి = జ్ఞానిసముదాయము, దానిన్ = అద్వితీయరూపమును, సత్ సంజ్ఞన్ = సత్తు అనెడి నామముచేత, వచించున్ = పేర్కొనును; ఏతద్రూపమె = ఈరూపమే, సమస్తశక్తులకు ఎల్లన్ = సకల మయినసామర్థ్యములకును, ఆశ్రయతన్ పొంది = తావల మగుటను పడసి=తావలమై, ప్రా...తన్-ప్రాక్=మున్ను = ఉక్త= చెప్పఁబడిన - విశ్వ = ప్రపంచ మనెడి రూప = అబ్రహ్మరూపముకంటె, విలక్షణతన్ = విపరీతలక్షణములు గల దగుటను - కాంచి = పొంది, క...మన్ - కల్యాణగుణ = మంగళధర్మములు - భూతి = ఐశ్వర్యములు - అను - వీని యొక్క - గరిమన్ = అతిశయముచేత, తనరి = ఒప్పి, అతిమహత్త్వంబుచేన్ = మితిలేని మహిమగలదై, వెల్గున్; అట్టిశక్తిన్ అలరు బ్రహ్మంబు = అట్టిసామర్థ్యముతోఁ గూడుకొన్నదై యుండు బ్రహ్మము, ఆత్మలీలన్ = తనవిలాసముచేత, జగత్ ఉపకృతికిన్ = లోకోపకారారమై, దే...లన్-దేవ = దేవతలయు - తిర్యక్ = అడ్డముగాఁబోవు జంతువులయు - మనుష్య = నరులయు - నామచేష్టావత్ = సంజ్ఞలును వ్యాపారములును కలవైన - అవతరణములన్ = అవతారములను, కల్పించుచుండున్.

పూర్వము నేను చెప్పిన పరసంజ్ఞకమనఁగ రెండవదియై యోగులకు హృదయమునందు ధ్యానోపయోగియై అమూర్తమైనమఱియొక రూపము విష్ణునామకము కలదు. దానినే ప్రాజ్ఞులు సత్తని వ్యవహరింతురు. ఆరూపమే సమస్తశక్తులకును ఆశ్రయమై మున్ను వచించిన ప్రపంచరూపమునకంటె విపరీతలక్షణము కలదై కల్యాణగుణములు అనంతవిభూతులును గలదై మహిమాతిశయముచే నొప్పుచుండును. అట్టిశక్తిగలదైన యాబ్రహ్మము లోకరక్షణార్థము తనలీలమెయి దేవతిర్యఙ్మనుష్యాది నామ రూప చేష్టలతో నానావతారము లెత్తుచుండును.

'విష్ణుసంజ్ఞానకు' - 'సమస్తహేయ రహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్.' వి. పు.

'భగవత్స్వరూపం పరమప్రాప్యత్వా దేవ పరమం పదమ్.' అని వేదార్థసంగ్రహము.

'విష్ణునామా స వేదేషు చ గీయతే.' వి. పు.

'సమస్తశక్తులును' - 'పరాఽస్య శక్తి ర్వివిధైవ శ్రూయతే,

స్వాభావికీ జ్ఞానబలక్రియా చ.' శ్వే. ఉ. 6-8.

'సమస్తాః శక్తయ శ్చైతాః నృప యత్ర ప్రతిష్ఠితాః।

తద్విశ్వరూపవైరూప్యం రూప మన్యద్ధరే ర్మహత్.' వి. పు.

'విశ్వరూపవిలక్షణత'-ఇదియే 'విశ్వరూప వైరూప్య' మ్మని చెప్పఁబడినది. మఱియు-

'ద్వా విమౌ పురుషౌ లోకే క్షర శ్చాక్షర ఏవ చ

క్షర స్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే

ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః

యో లోకత్రయ మావిశ్య బిభ ర్త్యవ్యయ ఈశ్వరః.' భ. గీ. 15 - 16.

[illegible]

స సర్వభూతప్రకృతిం వికారాన్ గుణాదిదోషాంశ్చ మునే వ్యతీతః,
అతీతసర్వావరణోఽఖిలాత్మా తేనాస్తృతం యద్భువనాన్తరాళే,
సమస్తకల్యాణగుణాత్మకోఽసౌ స్వశక్తిలేశోద్ధృతభూతసర్గః.' వి. పు.

'దేవ...జగదుపకృతికిఁ' —

'ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః సంసాధితాశేషజగద్ధితోఽసౌ,
తేజోబలైశ్వర్యమహావబోధ సువీర్యశక్త్యాదిగుణైకరాశిః,
పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయ స్సన్తి పరావరేశే,
స ఈశ్వరో వ్యష్టిసమష్టిరూపః వ్యక్తస్వరూపః ప్రకటస్వరూపః;
సర్వేశ్వరః సర్వదృక్సర్వవేత్తా సమస్తశక్తిః పరమేశ్వరాఖ్యః
సంజ్ఞాయతే యేన తదస్తదోషం శుద్ధం పరం నిర్మల మేకరూపం
సందృశ్యతే వా ప్యధిగమ్యతే వా తజ్జ్ఞాన మజ్ఞాన మతోఽన్యదుక్తమ్.' వి. పు.

'భూరిగరిమ' —

'శుద్ధే మహావిభూత్యాఖ్యే పరే బ్రహ్మణి శబ్ద్యతే।
మైత్రేయ భగవచ్ఛబ్దః సర్వకారణే.' వి. పు. 6 - 5 - 72.

'దేవ' - ఉపేంద్రావతారము: 'తిర్యక్' - మత్స్య కూర్మ వరాహావతారములు, 'తిర్యఙ్మనుష్య-' నరసింహావతారము, 'మనుష్య' - పరశురామాద్యవతారములు. 'జగదుపకృతికిఁ'-

'యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత।
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజా మ్యహమ్'.
'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం!
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే.' భ. గీ. 4.

ఆ. కర్మభుక్తికొఱకుఁ గా దిట్టి తల్లీల; । యతఁడు సకలజాతులందుఁ బుట్టుఁ;
బుట్టినట్టి యతని భూరిచేష్టితము ల । వ్యాహతములు రావణాదివలన. 83

ఇట్టి - తల్లీల = అతని క్రియ ('లీలా విలాస క్రియయోః' అమ.), కర్మభుక్తికొఱకు = కర్మఫలము ననుభవించుటకై,...సకలజాతులందుఁ = దేవతిర్యఙ్మనుష్యాది సమస్తజాతులందును, భూరిచేష్టితములు = అనంతవ్యాపారములు, రావణాదివలనఁ = రావణాదులయొద, అవ్యాహతములు = భంగపడనివి.

ఆపరమేశ్వరుఁడు దేవాదిరూపములం బుట్టుట అస్మదాదులవలె పూర్వకర్మఫలానుభవార్థము కాదు, అతనిని కర్మలు అంటవు. మఱి యాతనికి ఎట్టి బలవంతునిమీఁద నయినను జయమే కాని భంగము లేదు.

ఇందలి పూర్వార్ధమునకు 'జగతా ముపకారాయ న సా కర్మనిమిత్తజా' అని వి. పు.
'న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా,
ఇతి మాం యోఽభిజానాతి కర్మభి ర్న స బధ్యతే.' భ. గీ.

అట్లే 'స్వలీలయా జగదుపకారాయ స్వేచ్ఛావతారః' అని వే. సం. అందులకు "అస్యేషాం జన్మనో హేతుఫలే కర్మతత్ఫలానుభవౌ,...'స్వలీలయా జగదుపకారా యే' తి హేతుప్రయోజన వైలక్షణ్య ముక్తమ్, నతుకర్మణా తత్ఫలానుభవా యే త్యర్థః" అని తాత్పర్యదీపిక.

వ. అట్టి పరమేశ్వరునకు బద్ధముక్తాది రూపంబు లనేకంబులు గలిగిన ముముక్షునకు జ్ఞానసిద్ధికిఁ బరమవ్యూహ విభవాది రూపంబులే చింతనీయంబులు; ప్రజ్వలితశిఖుం డగుపవనసఖుండు నీరస నికుంజంబు నెట్లు దహించు, నట్లు చిత్తస్థుం డగు నవ్విష్ణుండు యోగిజనంబుల సకలకిల్బిషంబులు నిర్దహించుఁ, గావున సకల శక్త్యాశ్రయుం డైన యప్పరమాత్మునియందుఁ జిత్తంబు నిల్పుట విశుద్ధయగు ధారణ యనంబడు; సర్వసంగంబునఁ జలాత్మకం బగు చిత్తంబునకుఁ ద్రిభావభావనాతీతుం డగు నద్దేవుండు శుభాశ్రయుండై ముక్తికరుం డగు; నేతద్వ్యతిరిక్తు లగుబ్రహ్మాదిదేవతలు కర్మయోను లగుట నశుద్ధులు గావునఁ జిత్తంబున కవలంబనీయులుగారు; మఱి నిరవలంబధ్యానంబు పొందుపడదు. గావున, ధారణాధ్యాన విషయంబై శుద్ధంబగు స్థూలరూపాంతరం బయ్యనంతునకుం గలదు, దాని సవిస్తరంబుగాఁ జెప్పెద నాకర్ణింపుము.

బద్ధ ముక్త ఆది రూపంబులు - (౪౭ వ పద్యమును చూ.) - బద్ధ = 'అపరసంజ్ఞంబు అబ్జగర్భాదిబద్ధనికాయంబు మూర్తము' - ముక్త = 'పరము ముక్తాత్మ అమూర్తము' - ఆది = 'పరాఖ్యమునకు ద్వితీయమై యోగిహృద్ధ్యేయమై యొప్పు నమూర్తరూపంబొండు' (౭౨ వ - పద్యమును చూ.) - రూపంబులు=స్వరూపములు. పర...లే - పరమ=ఉత్కృష్టము అయిన - వ్యూహ = వ్యూహములు - విభవ = విభవములు - ఆది = ఆదిగాఁగల - రూపములే. (ఆదిశబ్దముచే సూక్ష్మమయిన యంతర్యామి గ్రాహ్యము.), చింతనీయంబులు = ధ్యానింపఁ దగినవి;—

["వాసుదేవః స్వభక్తేషు వాత్సల్యాత్ తత్తదీహితమ్
అధికారానుగుణ్యేన ప్రయచ్ఛతి ఫలం బహు.
తదర్థం లీలయా స్వీయాః పఞ్చ మూర్తీః కరోతి వై;
ప్రతిమాదిక మర్చా స్స్యా, దవతారా స్తు వైభవాః;
సంకర్షణో వాసుదేవః ప్రద్యుమ్న శ్చానిరుద్ధకః
వ్యూహ శ్చతుర్విధో జ్ఞేయః; సూక్ష్మం సంపూర్ణషడ్గుణమ్,
త దేవ వాసుదేవాఖ్యం పరం బ్రహ్మనిగద్యతే.
అంతర్యామీ జీవసంస్థో జీవప్రేరక ఈరితః;
య ఆత్మ నీతి వేదాన్త వాక్యజాలై ర్నిరూపితః;
అర్చోపాసనయా క్షిప్తే కల్మషేఽధికృతో భవేత్,
విభవోపాసనే పశ్చా, ద్వ్యూహోపాస్తౌ తతః పరమ్,
సూక్ష్మే తదను శక్తః స్యా దన్తర్యామిణ మీక్షితుమ్."] స. ద. సం.

ప్రజ్వలిత శిఖుండు = మండుచున్న జ్వాలలు గలవాఁడు,...దహన శిఖుండు = అగ్ని ('రోహి-తాశ్వో వాయుసఖః శిఖావా నాశుశుక్షణిః' అమ.), నీరసవిటపిసంఘంబుల = తడిలేని (ఎండు) చెట్లను ('విటపీ వృక్షో శాఖీ శిలే అనాది పిహితోదరో' అమ.)...దహించుచున్ = కాల్చుచు, చిత్తస్థుండు = చిత్తమందు ఉన్నట్టివాఁడు,...సర్వసంగంబులన్ = నిఖిలవస్తువులతోడి సంపర్కము చేత, చల ఆత్మకంబు = చంచల స్వభావము గలది ('ఆత్మా యత్నో ధృతి ర్బుద్ధిః స్వభావో వర్ష్మ చ విగ్రహః' అమ.),...త్రిభావభావనాతీతుండు=(౭౯ చూ.) బ్రహ్మభావన - కర్మభావన - ఉభయ భావన - అని త్రివిధభావనను దాఁటినవాఁడు. ... ['వ్యతిరిక్తలు' అని స్త్రీలింగము. 'దేవతలు' అనుని శేష్యము స్త్రీలింగముగాన]...కర్మయోనులు = కర్మమే కారణముగాఁ గలవారు ('యోనిః కారణే భగ తోయయోః' హేమ.) అమదులు ౭౮ (౪) చూ.]...సువిస్తరంబుగాన్ = విరివిలోఁ గూడుకొన్నట్లుగా ('విస్తారో విగ్రహో వ్యాసః స చ శబ్దస్య విస్తరః' అమ.).
'ధారణా...గలదు' —

'స్యాద్రూపం కృతక మనుగ్రాహ్యం తచ్చేతసామ్ ఐశ్వర్యాత్ -
రూపం వాఽతీన్ద్రియ మన్తః కరణ ప్రత్యక్షనిర్దేశాత్'. వే. స. లో వాక్యకారవాక్యమ్.
'న చక్షుషా గృహ్యతే నాపి మనసా తు విశుద్ధేన.' వే. సం. లో శ్రుతి.

సీ. శరదిందుచకచకస్మయజిత్ప్రసన్నాస్యు,
దొడ్డకెందమ్మికన్దోయివాని,
నతికమ్రగల్లభాగాభోగఫాలాఢ్యు,
మకరాంకరత్నకర్ణికలవానిఁ,
గాంబవోద్యచ్ఛ్రీవిడంబివృత్తశిరోధి,
సిరి పొల్చుమచ్చ పేరురమువాని,
నతనాభియుత వళిత్రితయశాతోదరు,
జానులంబిచతుర్భుజములవానిఁ,
తే. కరివరకరోరు, రుచిరజంఘామనోజ్ఞు,
సమతబొందిన పదపల్లవములవాని,
హైమవసనుఁ గిరీటహారాంగదాది
కలితు, శంఖరథాంగాదు లలరువాని. 85

1 శర....స్యున్ - శరత్ = శరదృతువునందలి - ఇందు = చంద్రునియొక్క - చకచక = ధాళధళ్యముయొక్క - స్మయ = గర్వమును - జిత్ = గెలుచునట్టి - సానుగ్రహమయిన - ఆస్యు = ముఖము గలవానిని, దొ...నిన్ - దొడ్డ = పెద్దదయిన - కెందమ్మి = ఎఱ్ఱదామరల వంటి - కన్దోయివానిన్ = కన్నుఁగవ గల వానిని;—
'శరత్' - శరదృతువున చంద్రునికి ధాళధళ్యమధికము.—
'పశ్చా దావాం విరహగణితం తం త మాత్మాభిలాషం
నిర్వేక్ష్యావః పరిణతశరచ్చన్ద్రికాసు క్షపాసు'. ఉ. మే.

'కెంతమ్మి' - 'తస్య యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ'. (ఛా. 1 - 6.) అనిశ్రుతియందు పుండరీకము అనఁగా 'పుండరీకం సితాంభోజే' అను నమరోక్తిప్రకారము తెల్లదామర. శ్రీవిష్ణు నేత్రములకు ఉపమానముగా చెప్పఁబడియుండఁగా, ఇట 'కెంతమ్మిం' చెప్పుట విరుద్ధ మని శంకింపనవసర మేలయన, పుండరీకశబ్దము కమలమాత్రవాచక మని వ్యాఖ్యాది వచనము.

2. అతి...ఢ్యుక్ - అతి = మిక్కిలి - కమ్ర = కమనీయమైన - గల్ల = చెక్కిళ్లయొక్క భాగ = ప్రదేశములతోను - ఆభోగ = పరిపూర్ణతగలదైన ('ఆభోగః పరిపూర్ణతా' అమ.) - ఫాల = లలాటముతోను - ఆఢ్యుక్ = కూడుకొన్నవానిని, మ...నిక్ - మకర అంక = మొసలి చిహ్నములు గలిగినట్టి - రత్నకర్ణికలవానిక్ = మణులు తాపించిన కుండలములు గలవానిని ('కర్ణికా కర్ణభూషణే' అమ.);

[గల్లశబ్దప్రయోగమును ఆలంకారికులు గ్రామ్య మని దోషములలోఁ జేర్చిరి;
'పామరుల భాష గ్రామ్యము । భామిని కటిగల్లములు విభాసిల్లునవన్.' వరప.
అయినను మహాకవులు సరసముగనే ప్రయోగింతురు;—
'పాతాళప్రతిమల్లగల్లవివర ప్రక్షిప్త సప్తార్ణవం
వన్దే నన్దితనీలకణ్ఠపరిష ద్వ్యక్తర్ద్ధి వః క్రీడితమ్.' మాలతి.].

3. కాం...ధిక్ - కాంబవ = శంఖసంబంధియైన ('శఙ్ఖః స్యా త్కమ్బు రస్త్రియామ్' అమ.) - ఉద్యత్ = ఒప్పారుచున్న - శ్రీ = శోభను - విడంబి = వెక్కిరించుచున్నట్టి (అంత కన్న అందమైన) - వృత్త = వట్రువయైన - శిరోధిక్ = మెడగలవానిని, ('గ్రీవాయాం శిరోధిః కన్ధరే త్యపి' అమ.), సిరి=లక్ష్మి, పొల్చు=ప్రకాశించుచున్న - మచ్చ=శ్రీవత్స మనెడుచిహ్నము తోడి - పేరు ఉరమువానిక్ = విశాలవక్షము కలవానిని (విశాలవక్షమున లక్ష్మియు శ్రీవత్సమును గలవానిని);

[శ్రీవత్సము = శ్రీతోడివత్సము - వత్సమనఁగా మహత్త్వలక్షణము - 'వదతిమహత్త్వమ్ వత్సః - శ్రియుక్తో వత్సః శ్రీవత్సః - మహత్త్వలక్షణం శ్వేతరోమావళిరేఖః' రామాశ్రమి.]

4. నత...దరుక్ - నత = లోఁతయిన - నాభి = పొక్కిటితో - యుత = కూడుకొన్న - వళి = ముడుతల - త్రితయ = మూఁడుగల - శాత = సన్నని ('నిశిత క్ష్ణుత శాతాని తేజితే' అమ.) - ఉదరుక్ = కడుపుగలవానిని, జా...నిక్ - జాను = మోకాళ్లవఱకు-లంబి = వ్రేలుచున్న - చతుర్ = నాలుగు - భుజములవానిక్ = బాహువులు గలవానిని;

కరివర కర ఊరుక్ = గజేంద్రముయొక్క తొండమువంటి తొడలు గలవానిని, రుచిర జంఘామనోజ్ఞుక్ = సుందరమైన పిక్కలచే ('జఙ్ఘా తు ప్రసృతా' అమ.) మనోహర మయిన వానిని, సమతక్ = సమత్వమును (ఒండొంటికి సమముగా నుండుటను) - పొందిన - పదపల్లవములవానిక్ = చిగురుటాకులవంటి చరణములు కలవానిని, హై...తుక్ - హైమ = బంగారపుదైన - వసన = వస్త్రమును - కిరీట (ము) - హార (ములు) - అంగద = బాహుపురులు ('కేయూర మఙ్గదం తుల్యే' అమ.) - ఆది = లోనగాఁగలవానితో - కలితుక్ = కూడినవానిని, శంఖ రథాంగ అరిక్ = పాంచజన్యశంఖమును సుదర్శనచక్రంబును లోనగువానిచే, అంచితునిక్ = ఒప్పుచున్నవానిని, శ్రీవిష్ణుక్ = శ్రీయుతుఁడైన విష్ణుదేవుని - [అని అనంతర పద్యములోనికి అన్వయము.]

శరత్కాలచంద్రుని భాతిభవ్యగర్వము నడచుచున్న ప్రసన్నవదనమును, గొప్ప తెల్ల తామరలవంటి కనుదోయియు, అతిసుందరము లయిన చెక్కిళ్లును, విశాల మయిన లలాటంబును, రత్నఖచిత మకరకుండలములును, శంఖసౌందర్యముగల కంఠప్రదేశమును, శ్రీదేవి శ్రీవత్స లక్ష్మములచే శోభించుచున్న విశాలవక్షమును, లోతయిన నాభితోడి వళిత్రయముచే శోభించుచున్న పొట్టకడుపును, ఆజానులంబి చతుర్భుజములును, గజేంద్రుని తొండమువంటి తొడలును, సుందరములైన పిక్కలును, పద్మము వలె చిగురింపబోలిన పాదములును, బంగారు వస్త్రము, కిరీటము, హారములు, కేయూరములు, ఇత్యాద్యాభరణములును, శంఖచక్రాద్యాయుధములును, కలవానినిగా శ్రీవిష్ణుదేవుని ధ్యానింపవలయు నని భావము.

'రుచిరజంఘామనోజ్ఞ' అని వ్రాతప్రతులం దెల్ల పా. 'రుచిరజంఘరమణీయ' అని పూర్వముద్రణ పా. జంఘాశబ్దము కలదుగాని జంఘశబ్దము లేనందున ఈ పా. సరిగాదు. ... జంఘయా = ... జంఘచేత అని వ్యస్తముగా చేసికొనుటయు, ఏకత్వమునకు జాత్యేకత్వము కల్పించుకొనుటయు, లోనగు సరళాన్వయము ప్రక్రమానుగుణము వలసియున్నది.

ఇది వర్ణనోద్యమముగాక వస్తుకథనోద్యమమాత్రమైనందున 'మానవా మౌళితో వర్ణ్యాః దేవా శ్చరణత స్తథా' అను సమయ మిట ననుసరింపబడలేదు.

మఱియు, 'దేవాః' అను బహువచనముచే కర్మబద్ధదేవసామాన్యము చెప్పఁబడినది; కావున తద్విలక్షణుఁ డయిన పరబ్రహ్మమునకు ఆ కవిసమయము చెల్లదు. పరబ్రహ్మమునకు భక్తానుగ్రహార్థమైన రూపము వే. సం. లో శ్రుతి స్మృతి రామాయణాదులనుండి ఇట్లు చెప్పఁబడియున్నది:...

"పరస్య బ్రహ్మణో రూపవత్త్వం సూత్రకారోఽపి వదతి అన్తస్తద్ధర్మోపదేశాదితి - యోఽసావాదిత్య మణ్డలాన్తర్వర్తీ, తప్తకాఞ్చనగిరివరప్రభః, సహస్రాంశు శతసహస్రకిరణః, గమ్భీరామ్భస్సముద్భూతసుమృష్టనాలరవికరవికసితపుణ్డరీకదళామలాయతేక్షణః, సుభ్రూలలాటః, సునాసః, సుస్మితాధరవిద్రుమః, సురుచిరకోమలగణ్డః, కమ్బుగ్రీవః, సమున్నతాంసవిలమ్బిచారురూపదివ్యకర్ణకిసలయః, పీనవృత్తాయతభుజః, చారుతరాతామ్ర కరతలానురక్తాఙ్గులీభి రలంకృతః, తనుమధ్యః, విశాలవక్షస్స్థలః, సమవిభక్త సర్వాఙ్గః, అనిర్దేశ్య దివ్యరూపసంహననః, స్నిగ్ధవర్ణః, ప్రబుద్ధపుణ్డరీకచారుచరణయుగళః, స్వానురూపపీతామ్బరధరః, అమలకిరీటకుణ్డలహార కౌస్తుభకేయూరకటకనూపురోదరబన్ధనాద్యపరిమితాశ్చర్యానన్త దివ్యభూషణః, శఙ్ఖచక్రగదాసిశార్ఙ్గ శ్రీవత్సవనమాలాలంకృతః, అనవధికాతిశయసౌన్దర్యాహృతాశేషమనోదృష్టివృత్తిః, లావణ్యామృతపూరితాశేషచరాచరభూతజాతః, అత్యద్భుతాచిన్త్యనిత్యయౌవనః, పుష్పహాససుకుమారః, పుణ్యగన్ధవాసితానన్తదిగన్తరాళః, త్రైలోక్యాక్రమణప్రవృత్త గమ్భీరభావః, కరుణానురాగమధురలోచనావలోకితాశ్రితవర్గః, పురుషో దృశ్యతే - సః నిఖిలజగదుదయవిభవలయలీలః, నిరస్తసమస్తహేయః, సమస్తకల్యాణగుణనిధిః, స్వేతరసమస్తవస్తువిలక్షణః, పరమాత్మా, పరం బ్రహ్మ, నారాయణ, ఇత్యవగమ్యతే."

సీ. శ్రీవిష్ణు నీగతిఁ జింతింప వలయుఁ ద
న్మయుఁ డయి యోగి క్రమంబుతోడ;

నొక్కయంగము మున్ను చిక్క లో భావించి,
యది దృఢం బగుటయు నవలియంగ
కము మఱి చింతింపఁ గాఁదగు; నట్టి య
భ్యాసంబువలన నయ్యవయవి మఱి
నడచిన నున్న మానక యెద్దియేనియుఁ
జేయుచున్నను మదిఁ బాయఁడేని,

తే. యతనిసామ్యంబు గని ముక్తుఁ డగు; సురాది
భేదసంజనకాజ్ఞాన మేదఁ బిదప
నలము కల్యాణగుణముల హరికిఁ దనకు
లేని భేద మెవ్వాఁడు కల్పింపఁగలఁడు ! 86

యోగి = ధ్యానించువాఁడు (భక్తుఁడు - 'యోగ స్సన్నహ నోపాయ ధ్యాన వైరాగ్య యుక్తిషు' అమ), శ్రీవిష్ణుఁ తన్మయుఁడు అయి=తదేకచిత్తుఁడయి... ఈగతిఁ=పూర్వపద్యములో చెప్పిన రూపముకలవానినిగా, క్రమంబుతోడఁ = ఒకకరుసతో, చింతింపవలయుఁ = ధ్యానము సేయువలయును; అంగము = అవయవము,...చిక్కఁ = స్వాధీనపడునట్లు, లోఁ = మనస్సులో,...అయ్యవయవి = అవయవములు గలవాఁడైన యాశ్రీవిష్ణుఁడు, నడచినఁ = [తాను యోగి శ్రీవిష్ణుని పూర్వపద్యములో చెప్పిన రూపమున తదేకచిత్తుఁడై క్రమముగా ధ్యానింప వలయును; అక్రమ మెట్టి దనిన; ముందుగా భగవంతుని యవయవము నొకదానిని ధ్యానాభ్యాస పాటవముచేత మనస్సున స్థిరీకరించుకొని, తర్వాత దానివెంబడి నింకొకయంగమును సాధింప వలయును. ఇట్లే క్రమముగా సకల మూర్తిని చేతస్సులో నాటుకొనవలయును; అనంతరము ఆయోగి] నడచుచున్నను, ఊరకున్నను అవిరామముగా ఏదైనం బనిచేయుచున్నను అతనిచిత్తమును అయవ యవములుగలవాఁడైన యాభగవంతుఁడు పాయఁడేని ఆయోగికి తాను అమరుఁడు నరుఁడు అను నిత్యాదిభేదములను (సంజనక =) పుట్టించునదైన యవిద్య (ఏదఁ =) నశింపఁగా పిమ్మట ఆనారాయణునియొక్క సామ్యము కలిగి ముక్తి కలుగును. అటుపిమ్మట తనకు (అలము =) కలిగడు నట్టి కల్యాణగుణములచేత తనకును హరికిని భేదము లేక యుండఁగా, లేనిభేదమును ఎవఁడును కల్పింప నేరఁడు.

'అవయవిమతి' - వ్రాఁతప్రతులందలి పా. 'అవయవములు' పూ. ము. పా.

క. నరవర, యిటు బంధచ్యుతి | కర మగు నంగాష్టకాఖ్య ఘనయోగము వి
స్తరముగఁ జెప్పితి, నింకఁ | గరణీయం బెద్ది నాకుఁ గల్పింపు' మనఁ, 87

నరవర = ఓయిరాజా ఖాండిక్యుఁడా, ఇటు, బంధచ్యుతికరము = అవిద్యాబంధమునకు విడుదల చేయునది (సంసారమును తొలఁగించునది), అగు...అం...ము - అంగ = అంగముల యొక్క - అష్టకము = ఎనిమిదిసంఖ్య పరిమాణముగాఁ గలది అను-ఆఖ్య = పేరుగలదైన - ఘన = ఉత్కృష్టమయిన - యోగము = చిత్తవృత్తినిరోధవిద్యను, విస్తరముగఁ = విరివిగా, ఇంకఁ =

వేఱుగా, కరణీయంబు = చేయుదగినది, రేమేని, నాకు, కల్పింపుము. యోగాంగములను 83 లో చూ.

'కాలకను సంగాప్తకార్య గురుయోగము' అని పూ. ము. పా. దీనియందు రఅ ప్రాసము గును. 'గిరికాను గోపురాగ్ర...' ౫౫.౧౫., 'పరిఖండత్పుర'-౫ ౫. ౯. 'స్థిరసౌధాగ్ర'-౨.౧౧ ఇత్యాదులందు పెక్కింట గురు లఘు రేఫములను ప్రాసమందు ఒండొంటితో సంకీర్ణముగావి యట్లు రచించిన కవి యిటను దద్విరుద్ధ మాచరించి యుండఁ డను తలంపుచే 'కరమగు...ఘనయోగము' అని మార్పుచేయఁబడినది.

తే. 'నృప, కృతార్థుండ నైతి; నా కింతకంటె
నర్థనీయంబు మఱి యెద్ది?' యనుచు నతని
కర్చఁ గావించి వల దన్న నతఁ డొసంగు
తనదు తొంటిరాజ్యంబునఁ దనయు నిలిపి. 88

అంతట ఖాండిక్యుఁడు 'ఓరాజా, నీవు గావించిన యుపదేశముచేత కృతార్థుఁడ నయితిని; ఇంతకన్న వేఱుగా నాకు (అర్థనీయంబు=) కోరఁదగినది ఏమియును లేదు' అని పలికి ఆ కేశిధ్వజునికి గురుపూజ యొనర్చెను. అంతట ఇతఁడు వలదన్నను కేశిధ్వజుఁడు ఇతని తొంటిరాజ్యమితనికే యాగ పశుబాధ ప్రాయశ్చిత్త కథనమునకు దక్షిణగా నిచ్చెను. అంతట నితఁడు ఆ రాజ్యమునందు తన కుమారుని నిలిపి—

వ. (1) పురోహిత ప్రధానుల నప్రాప్తయౌవనుం డగు నతని వినీతుంగా మెలపికొం డని నియోగించి; వారల దానసమ్మానాదులం బ్రోవు మని కుమారునకు నప్పగించి; గోవింద చరణారవింద విన్యస్తమానసుండై ఖాండిక్యుం డుభయ కర్మంబు లుడిపి; యవ్వనంబ తపోవనంబుగాఁ గొంతకాలంబు కేశిధ్వజోపదిష్ట భక్తి యోగానుసంధానంబున మధుమథన సాధర్మ్యంబునొందెఁ, (2) గేశిధ్వజుండును దత్పుత్త్రునిఁ దత్ప్రధానులఁ దదీయ రాజ్యపరిపాలన కనిచి, మగిడి మిథిలాపురంబు ప్రవేశించి, యోగాశ్రయుఁడై భోగంబులం బుణ్యంబులు, తదితరంబుల దురితంబులు, ప్రక్షీణంబులుగా క్షోణీతలం బేలుచుండెం; (3) గావున ముముక్షువ కుపాశ్రయణీయుం డధోక్షజుండు; పాండ్యక్షితీశా, నీ వతని భజియింపు, మిదియె భక్తి యోగంబు, దీనియందు నొక్క కొఱఁతగల, దంతరాయంబు నొందినఁ బునర్భవంబుఁ బొందించి మఱి ముక్తిఁ జేర్చు; నట్లగుట నింతకంటె సులభోపాయం బాయోధనంబున నయ్యధోక్షజుండు గాండీవి కుపదేశించిన శరణాగతధర్మంబ నిరపాయధర్మం." బని పరిణతాంతఃకరణుం డగు నతనికి మూలమంత్రపూర్వకంబుగా ద్వయము ప్రసాదించి భాగవత ప్రధానుం గావించిన. 89

1. పురోహిత ప్రధానులకు = పురోహితుఁడు లోనగువారిని, అప్రాప్త యౌవనుండగు = యౌవనము పొందినవాఁడు కానట్టి - అతనికి = తనయొక్క యువరాజుని, వినీతుఁ

గాఁగా = అన్వీక్షిక్యాది విద్యలను నేర్పుచున్నవాఁడగా, మొనసెనొందు = వసించుచుండి, [illegible] నియోగించి = ఆజ్ఞాపించి, వారలన్ = ఆపురోహిత ప్రముఖులను, దానవస్త్రాద [illegible] [illegible] సత్కారము లొసఁగు వానిచేత, ప్రోత్రము = పోషితధ్రుము, అని,...గోవిందచరణారవింద [illegible] నారాయణుని పాదకమలములందు నుంపఁబడిన చిత్తము కలవాఁడై, [illegible] కర్మంబులు = పుణ్యపాప కర్మములను రెంటిని, ఉడిపి = క్షయమొందించి[illegible] ('[illegible] పా.)...అనుసంధానంబునన్ = అనుష్ఠానముచేత, మధుమథనసాధర్మ్యంబున్ = నారాయణుని తోడి సామ్యమును, ఒందెన్ = పొందెను.

2. ...తత్పుత్త్రునిన్ = ఖాండిక్యునియొక్క తనయుని, తత్ - ప్రధానులన్ = మంత్రులను, తదీయ = అతని (ఆబాలునియొక్క)...అనిచి = పంపి,...భోగంబులన్ = సుఖములు అనుభవించుటచేత, పుణ్యంబు = ప్రాక్కృతపుణ్యకర్మలయొక్క పుణ్యఫలములును, ఇతర్ ఇతరంబులన్ = కష్టములు అనుభవించుటచేత, దురితంబులు = పాపఫలములును, ప్రక్షీణంబులు = నశించినట్టివి, కాన్ = అగుచుండఁగా, క్షోణీతలంబు = భూవలయంబును,...

3. ... ముముక్షునకున్ = మోక్షముంగోరిన వానికి, అధోక్షజుండు = నారాయణుఁడు ('అధోనక్షీయతేజాతు యస్మాత్తస్మా దధోక్షజః' ఉద్యోగపర్వము.) ... అంతరాయంబున్ = విఘ్నమును ('విఘ్నోన్తరాయ ప్రత్యూహాః' అమ.)...పునర్భవంబున్ = పునర్జన్మమును,... ఆరాధనంబునన్ = యుద్ధమునందు ('యుద్ధ మాయోధనం జన్యమ్' అమ.)...అయ్యధోక్షజుండు = శ్రీకృష్ణుఁడు, గాండీవికిన్ = అర్జునునికి (అర్జునునికి అగ్నిదేవుఁడు ఖాండవదహనమందు తన్ను ఇంద్రునివలననుండి కాచినందులకై బహుమానముగా నిచ్చినధనుస్సు పేరు గాండీవము, దానింబట్టి యర్జునునికి గాండీవి సంజ్ఞ కలిగినది.)...శరణాగతిధర్మంబ = శ్రీకృష్ణుని శరణుఁజొచ్చుట యనెడి యోగమె, నిరపాయధర్మంబు=పునర్జన్మ మనెడి యపాయము రానట్టియోగము, ...పరిణత అంతఃకరణుండు = పరిపక్వచిత్తము కలవాఁడు...అతనికిన్ = ఆపాండ్యరాజునకు, మూలమంత్ర పూర్వకంబుగాన్ = ముందు మూలమంత్రము (శ్రీమదష్టాక్షరీమంత్రము) కలుగునట్లుగా, ద్వయంబు=వాక్యద్వయమును, ప్రసాదించి = అనుగ్రహముచే నుపదేశించి, ...

మ. వకుళాలంకృత యోగిహృన్నిలయు, భాస్వత్పాండు భాస్వన్మయాం
బకు, నాభీజలజాతసూత విధి సంప్రాప్తస్మరారిష్ట, ము
ష్టిక తోరార్పణ కర్కటీఫలిత కేశి క్రూర రక్షోంగకా,
శ్రకవాయుధ్వజ దీర్ఘికాప్లవతప క్రీడోత్సవాద్యుత్సుకా. 90

వ...యు - వకుళ = పొగడపువ్వులచేత ('కేసరే వకుళః' అమ. వృక్షవాచకము పుల్లింగము, పుష్పవాచకము నపుంసకలింగము - 'ద్విహీనం ప్రసవేసర్వమ్' అమ.) - అలంకృత = అలంకరింపఁబడిన - యోగి=శఠకోపుఁడనెడి యోగియొక్క - హృత్ = హృదయము - నిలయు=ఇల్లుగాఁగలవాఁడా, భా...క - భాస్వత్ పాండు భాస్వత్ మయ = సూర్యచంద్రులే అయిన - అంబక = నేత్రములు కలవాఁడా ('[illegible]స్వద్వివస్వత్సప్తాశ్వ హరిదశ్వోష్ణరశ్మయః' అమ. పాండుభాస్వాన్ = తెల్లనికాంతులు [illegible]వాఁడు - చంద్రుఁడనుట - అటుపై మయట్ప్రత్యయము - 'అన్యోన్యం [illegible] [illegible]...ష్ట - నాభీ = బొడ్డియందలి - జలజాత = కమలముచే - సూత = కనఁబడిన - [illegible] బ్రహ్మచేత - సంప్రాప్త = పొందఁబడిన - స్మర అరిష్ట=(మదనుని [illegible])

శివుఁడు కలవాఁడా ('స్మరానిష్ట శా.), ము...కా - ముష్టి = పిడికిలిగ్రుద్దుయొక్క - కఠోర = క్రూరమయిన - అర్పణ = ఇచ్చుటచేత - కర్కటీఫలిత = దోసపండుగాఁ జేయఁబడిన - కేశి = కేశియను పేరుగల - క్రూరరక్షః = దారుణుఁడైన రాక్షసునియొక్క - అంగకా = దేహముకల వాఁడా, కృ...కా - కృకవాకుధ్వజ = *కోడి చిహ్నముగాఁ గలవాఁ డయిన కుమారస్వామి యొక్క ('పతాకా చిహ్న ఖట్వాఙ్గ మేఢ్రేషు ధ్వజ మస్త్రియామ్' నానా.) - దీర్ఘికా = పుష్కరిణియందు - ప్లవ = తెప్పచేతనగు - తపక్రీడా = వేసవియాట యనెడు ('ఊష్మాగమః తపః' అమ.) - ఉత్సవ = పండువునందు - అత్యుత్సుకా = అత్యంతాసక్తి కలవాఁడా.

నమ్మాళ్వారు నిన్ను సదా ధ్యానించుచుండును, సూర్యచంద్రులు నీనేత్రములు, నీనాభీ కమలమునుండి పుట్టినబ్రహ్మవలన స్మరహరుఁ డైన రుద్రుఁడు జనించినాఁడు, నీపిడికిలి పెనుగ్రుద్దు నకు బల్లిదుఁ డయిన కేశిరాక్షసుఁడు దోసపండువలె చిదిగిపోయినాఁడు, నీవు స్కందపుష్క రిణిలో వేసవిలో తెప్పయుత్సవమును అతిప్రీతితో ననుభవింతువు - అట్టి యోభగవానుఁడా - వేంకటేశ్వరుఁడా - ఈమూఁడుపద్యములకును నాలవదానితో నన్వయము.

క. ఊరీకృతపాండవరథ । సారథ్య, సయూథ్యగోపశాబకసహ కే
లీరత, భక్తప్రహ్లా । దారచితస్తోత్రపులకితాంచితగాత్రా. 91

ఊ....థ్య - ఊరీకృత = అంగీకరింపఁబడిన - పాండవ = అర్జునుని - రథ = తేరి - సారథ్య = సూతత్వముకలవాఁడా ('సూతః క్షత్తా చ సారథిః' అమ. = రథముతోలువాఁడు - తత్కృత్యము సారథ్యము), స...త - సయూథ్య = తోడిచెలికాండ్రయిన - గోప = గొల్ల - శాబక = బాలకులతోడి - సహకేళీ = కూడియాడుటయందు - రత = ఆసక్తుఁడా, భ...త్రా - భక్త = ఉపాసకుఁడైన - ప్రహ్లాద = హిరణ్యకశిపుతనయుఁ డైన - ప్రహ్లాదునిచే - ఆరచిత = నిండుగా చేయఁబడిన - స్తోత్ర = స్తుతిచేత - పులకిత = గగుర్పాటు గలదైన - అంచిత = ఒప్పు చున్న - గాత్రా = దేహముకలవాఁడా.

అర్జునునికి రథముతోలినవాఁడా, తోడిగొల్లబాలురతో ప్రీతితో ఆడుకొన్నవాఁడా, నరసింహావతారమందు ప్రహ్లాదుఁడు చేసినస్తుతిచేత కోపము శమించి అనుగ్రహించి సంతోష భరితుఁడ వైనవాఁడా -

ఇందలి విశేషణములు మూఁటిచేతను భగవంతుని భక్తవత్సలత ద్యోతితము - 'ఊరీకృత' అనుటచే అది ధ్వనితము - వాత్సల్యముచే రథచోదకకృత్యమును అంగీకరించుటయేగాని, కానిచో అర్జునుఁడెక్కడ ? పరబ్రహ్మావతారుఁ డయినశ్రీకృష్ణుఁ డెక్కడ ? అని భా. 'ప్రహ్లాద' - హిరణ్యక శిపుం జీల్చిభగవంతుఁడు అక్షీణక్రోధభయంకరుఁడయి యుండఁగా భక్తాగ్రేసరుఁ డయిన ప్రహ్లా దుఁడు భగవంతునిం దఱిసి స్తుతించి శాంతుం జేసె నని భాగవతమందుం గన నగు.

'సయూథ్య' - యూథశబ్దము - 'యూథం తిర్యక్సమూహేఽస్త్రీ' మేది., 'యూథ స్త్రిషు చ్పుంపున్న పుంసకమ్' అమ. - అని తిర్యగ్జంతువులకే రూఢ మైయున్నను - గొల్లపిల్లలు అట్టివారే అగుటచేతను అట్టివారియందుఁగూడ భగవంతుఁడు వయస్యభావమును వహించె నని భగవంతుని కరుణావిశేష స్ఫూర్తికొఱకును గౌణముగా నిట ప్రయుక్తము.

---

* కోడియు నెమలియు కుమారస్వామి వాహనములు, చూ. "హా! కుమారస్వామి యాప వాహ్యములార...కోడిపుంజులార" క్రీడాభిరామము.

స్రగ్విణి. ఆస్థితాహీంద్రశయ్యా, దవీయస్తర
ప్రస్థితాంఘ్రీ, శ్రితవ్రాతచేతోఘదా,
కస్థలప్రస్ఫురత్కాళియక్ష్వేళమూ
ర్ధస్థలీనృత్తమత్తల్లిహల్లీసకా. 92

ఆ...య్యా - ఆస్థిత = అధిష్ఠింపఁబడిన - అహి ఇంద్ర = నాగేంద్రుఁ డనెడి - శయ్యా = పాన్పు గలవాఁడా, ద...ఘ్రీ - దవీయస్తర = మిక్కిలిదూరతరముగా - ప్రస్థిత = ఏఁగినట్టి - అంఘ్రీ = పాదములు కలవాఁడా, శ్రి...దా - శ్రిత = ఆశ్రితులయొక్క - వ్రాత = సమూహముయొక్క - చేతః = హృదయములయొక్క - అఘ = పాపమును - దా = ఖండించువాఁడా [‘అగదా’ అనుపాఠాంతరమున - అగదా = మందయినవాఁడా ‘భేష జౌషధ భైషజ్యాన్యగదో జాయురిత్యపి’ అమ.], క...కా - క = నీటియొక్క - స్థల = నేలను - ప్రస్ఫురత్ = అంటుచున్న - కాళియ = కాళియుఁ డనెడి నాగునియొక్క - క్ష్వేళ = విషముతోడి మూర్ధ = పడగ లనెడి - స్థలీ = నేలప్రదేశమందు - నృత్త = ఆడఁబడిన - మత్తల్లీనృత్యమును - హల్లీసకా = మండల నృత్యమును కలవాఁడా.

స్వామీ, నీవు, నాగేంద్రుఁ డయిన యనంతునిపై పవళించువాఁడవు, వామనావతారమందు నీపాదమును పాతాళమునుండి స్వర్గమువఱకుం జాఁచితివి, భక్తసమూహములమానసపాపములను ఖండించువాఁడవు (- పా. మనోరోగములకు నీవే మందుగ నున్నావు - నిన్ను ధ్యానించుటచే వారిమానసదోషము లన్నియు శమిల్లును), యమునాహ్రదములో క్రింది నేలవఱకు నిగుడఁ దన్నుకొని నిలిచియున్న కాళియనాగునిపడగ లనెడి యపూర్వప్రదేశమున నేలయు నీరును గానిచోట మత్తల్లీ హల్లీసక నృత్యము లాడినవాఁడవు, అట్టి యో వేంకటేశ్వరుఁడా - (అవధరింపుము).

స్రగ్విణీవృత్తము - స్రగ్విణీ రారరల్ శైలవిశ్రాంతియుక్.

దవీయస్తర - అతిశాయనార్థకమయిన ‘ఈయస్’ ప్రత్యయముమీఁద తదర్థకమే ‘తర’ ప్రత్యయమును ఇట్లు ప్రయోగింపఁ దగునా ? యనిన, పెద్దలు ప్రయోగించి యున్నారు కావున అంగీకరింప వచ్చును,

“యావన్తి భువి శస్త్రాణి తేషాం శ్రేష్ఠతరం ధనుః
ధనుషో గోచరే తాని న తేషాం గోచరే ధనుః” య. తి. 8 (465).

“శ్రేష్ఠ తమాయకర్మణే” శ్రుతి. “నాణీయస్తరతారహారులు” పారి. 2 (90). మదీయ విమర్శవినోదము 52, 53, 54 పుటలంగనుఁడు.

“విధూపితాస్థానసభం కుభైషీ శ్రీజైత్రసింహం రిపుకుమ్భిసింహమ్
గత్వా కుమారో ఽథ ముదానమస్యా మాసానణీయస్తరభక్తినమ్రః” హమ్మీర. 8 (86).

‘మత్తల్లి’ - ఇదియొకనృత్యవిశేషము. పూర్వవ్యాఖ్యాతలు దీనితత్త్వము నెఱుఁగక తత్ శబ్దమును ‘మతల్లికా’ శబ్దమునకు రూపాంతర మని తలంచి శ్రేష్ఠార్థమున వ్రాసినారు - మత్తల్లీనృత్యమునకుం బ్రమాణములు—చూ. అనుబంధము.

“కు. [illegible]లంబున సీధుసాగరరసా స్వాదాతిరేకంబునన్
[illegible]బింబులు ఘూర్ణితంబులుగ సంధ్యాకాళరాత్రీకర

ద్వయతాళానుగతిం బ్రమోదమున మత్తల్లీ మహానృత్యముం
బ్రియమొప్పారఁగఁ జేయు భైరవుఁడు గల్పించు మహైశ్వర్యముల్."
కాశీఖం. 5 - 83. ప్రబంధరత్నావళి. 547

'వామదక్షిణపాదాభ్యాం ఘూర్ణమానోఽపసర్పణైః
ఉద్వేష్టితాపవిద్ధశ్చ హస్తైరత్ర ల్యుదాహృతమ్
స్థలితాపసృతౌ పాదౌ వామహస్తశ్చరేచితః
సవ్యహస్తః కటిస్థ స్స్యాదర్థ మత్తల్లి కత్స్మృతమ్.'

'హల్లీసకనృత్యము' - కోలాటము.—

"ఆటయంచనఁగ నాట్యంబొప్పఁ గోలాట
మనఁగ హల్లీసకం బలరుచుండు". ఆంధ్రభాషార్ణవము. (180).

"గగన కల్లోలినీ కల్లోలమాలికా। హల్లీసకములతో నవఘళించి" శృం. నైష.

"మణ్డలేనతు య న్నృత్యం హల్లీసక మితి స్మృతమ్
ఏక స్తత్ర తు నేతా స్యా ద్గోపస్త్రీణాం యథా హరిః." హేమచంద్రుఁడు.

మ. ఇది పాత్రప్రహారేశ్వరప్రభృతి బంహిష్ఠోత్కలానీక గు
ప్త దివిస్పృక్పటుయంత్రకొండపలి హృద్బాహాసి కద్రూజదీ
వ్యదుదారోద్యమకృష్ణరాయనృప సంజ్ఞాస్మత్కృతాముక్తమా
ల్యద నాశ్వాసము హృద్యపద్యము తృతీయంబై మహిం బొల్పగుఁ. 93

హృద్యపద్యము = మనోహరములైన పద్యములుగలది - ఇది = ఈపూర్వోక్తగ్రంథ భాగము, పా...దక్ - పాత్రప్రహారేశ్వర = ప్రహారేశ్వరపాత్రుఁడు - ప్రభృతి = లోనగు - బంహిష్ఠ = మిక్కిలి పలువురయిన - ఉత్కల = ఓఢ్రుల - అనీక = సమూహముచేత = గుప్త రక్షింపఁబడినదియు, దివిస్పృక్ = మింటినంటుచున్నదియు, పటు = సమర్థములయిన - యంత్ర = యంత్రములు గలదియు - అగు - కొండపలి = కొండపల్లి దుర్గమును - హృత్ = హరించెడు - బాహా = భుజమునందలి - అసి = కత్తియనెడు - కద్రూజ = పాముచేత ('నాగాః కాద్రవేయాః' అమ.) - దీవ్యత్ = వెలుఁగుచున్న - ఉదార = గొప్ప - ఉద్యమ = ప్రయత్నము కలిగిన - కృష్ణరాయ నృపసంజ్ఞ = కృష్ణరాయఁడను పేరి - అస్మత్ = నాచేత - కృత = రచింపఁబడిన - ఆముక్తమాల్యదక్ = ఆముక్తమాల్యద యనెడి ప్రబంధమునందు, తృతీయంబు ఆశ్వాసము ఐ = మూఁడవ యాశ్వాసమై, మహిక్ = భూమిలో పొల్పుఅగుక్ = ఒప్పారును.

'పాత్ర' - ఒడ్డె క్షత్త్రియులకు పాత్రులని గౌరవబిరుదము, 'బంహిష్ఠ' బహుళశబ్దమునకు తరబర్థమున 'బంహీయస్' అనియు, తమబర్థమున 'బంహిష్ఠ' యనియును రూపంబులు గలవు. 'దివిస్పృక్' - అలుక్సమాసము, 'దివి' అని సప్తమ్యేకవచనము. 'దీవ్యత్'-'దీప్యత్' అని పూ. ము. పా. దీపధాతువు ఆత్మనేపదిగావున 'దీప్యమాన' అని వచ్చునుగాని 'దీప్యత్' అని రాదు, కావున అది త్యక్తమై పరస్మైపదియైన 'దివు' ధాతువు స్వీకరింపఁబడినది.

తృతీయాశ్వాసము
సమాప్తము.

శ్రీరస్తు

ఆముక్తమాల్యద

చతుర్థాశ్వాసము

క. శ్రీమందిరభుజమధ్యమ, । గోమండలకర్షి వేణుగుంభన, దృప్య
ద్భౌమాహృతసురజనయి । త్రీమణితాటంక, వృషగిరిస్థ, ఖగాంకా. 1

శ్రీ...మ-శ్రీ=లక్ష్మికి - మందిర = ఇల్లయిన - భుజమధ్యమ = వక్షము కలవాఁడా ('న నా క్రోడం భుజాన్తరమ్' అమ. - మధ్యమ - 'మధ్యాన్తః' సూ.) గో...న - గో = గోవుల యొక్క - మండల = సమూహమును, - కర్షి = ఆకర్షించునట్టిదైన - వేణు=పిల్లనఁగ్రోవియొక్క - గుంభన = ఊఁదుట గలవాఁడా, దృ...క - దృప్యత్ = గర్వించుచున్న - భౌమ = భూపుత్త్రుఁ డయిన నరకాసురునినుండి - ఆహృత = తేఁబడిన - సు...క - సురజనయిత్రీ = దేవమాత యయిన యదితియొక్క - మణితాటంక = మణులుచెక్కిన కర్ణభూషణములు కలవాఁడా. వృ...స్థ - వృషగిరి = వేంకటాచలమందు - స్థ = వెలసియున్నవాఁడా, ఖగ అంకా = పక్షి లాంఛనా = గరుడధ్వజా.

మహాలక్ష్మి నారాయణుని వక్షఃస్థలమునందు వసించును; శ్రీకృష్ణుఁడు వేణు వూఁదునపుడు తన్నాదాకృష్టములై ఆలమందలు అతనిం బరివేష్టించి యుండిన వని భాగవతమున స్పష్టము. నరకాసురుఁడు అదితికుండలములను హరింపఁగా శ్రీకృష్ణుఁడు వానిని సంహరించి ఆకుండలములం దెచ్చి పారిజాతముం దేర దివికేఁగినపుడు ఆమెకు సమర్పించె నని భాగవతకథను *పారిజాతాపహరణకావ్యమందుం గన నగును. ఇందలి విశేషణములు పైవిషయముల ననుసంధించున్నవి.

మణిఖచితములైన తాటంకములు మణితాటంకములు అనిమధ్యమపదలోపి సమాసము. "టంక - గాంకా" యని అంత్యానుప్రాసము.

'శ్రీమందిర' - అట్టియాతనిం గొలుచుటచేత భక్తులకు లక్ష్మీకటాక్షము సిద్ధ మనుట. 'కర్షి' - ఆవేణుగానము వినఁబడఁగానే గోవులు మైమఱచి మేఁతమాని వచ్చి శ్రీకృష్ణులవారిని చుట్టువాఱుకొను ననుట; ఆవేణుగానము అట్లు వానిని మైమఱవఁ జేయఁగల యట్టిది అని తన్మహిమ సూచితము. - "శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణీ" యనుసూక్తి ననుసంధించుకొన వలయును - 'దృప్యత్' - అదితితాటంకములను నరకుఁడు హరించినందులకు కారణము వానిదర్పమని (గర్వము) చెప్పఁబడినది. 'సుర'-తమతల్లి తాటంకములను నరకునివలననుండి ఇంద్రాదిదేవతలు కాపాడుకొనను తెచ్చుకొనను నేరరైరి, వానిని శ్రీకృష్ణులవారు తెచ్చి యిచ్చి రనుటచే ఎల్లదేవతలకన్న శ్రీకృష్ణులవారు పైదైవతమని సూచితము. 'వృష' - వృష మనఁగా ధర్మంబును

* 'అదితి మెఱుంగు కుండలము లానరకుండు హరించె...' పారి. ఆ. ౧ - ౨౮

కావున నారాయణమూర్తి ధర్మమునం దుండువాఁ డనియు సూచన. ధర్మము స్థిరము గావున గెలిచెంటిది.

వ. అవధరింపు మాసమయంబున. 2

అవధరింపుము = చిత్తగింపుము, ఆసమయంబునన్ = విష్ణుచిత్తుఁడు వైష్ణవమతమును నెలకొల్పి పాండ్యునికి శరణాగతిధర్మం బుపదేశించిన యావేళయందు.

—* విష్ణుచిత్తుని విజయము. *—

మ. బలిమిం ద్రెంపఁగఁ బోలెఁ బాయపడుచుం బర్యాయభంగంబుగాఁ
గలనూ లెల్లను నంటు మోవఁ దెగి రాఁగాఁ గొంతసే పుండి, తాఁ
బెలుచ న్గంటు పుటుక్కునం దునిసి వే పృథ్విం బడె న్జాలె, మి
న్నుల మ్రోసె న్సురదుందుభు, ల్గురిసెఁ బె న్సోనై విరు ల్బోరునన్. 3

బలిమిం ద్రెంపఁగఁబోలెన్ = బరువుచేత త్రెగుట గాదు. - మఱియే మన - అదృశ్య రూపుఁ డెవఁడో దారములను తనబలమంతయు వైచి త్రెంపుటగా, పాయ పడుచున్ = రెండుగా వీడిపోవుచు, పర్యాయ భంగంబునన్ - పర్యాయ = క్రమముచేత (క్రమముగా ఒకదారము తర్వాత నొకటిగా - 'పర్యాయోఽవసరే క్రమే' అమ.) - భంగంబుగాన్ = తునియుటవలన, కలనూలు ఎల్లన్ = ముడిలోని పోఁగు లన్నియు, అంటుమోవన్ = తుదిపోఁగు సయితము తెగియు ఇంచుకంత అంటుకొని మాత్రము ఉండునంతవఱకు, తెగిరాఁగాన్ = ఛిన్న మయిన యనంతరము, జాలె తాను = ఆవరహాలచిక్కము, కొంతసేపు ఉండి = పైని త్రాటిపట్టులేకున్నను తాను బరు వయ్యును క్రిందఁ బడక మునుపటియట్లు అంతరాళమున నిలిచియుండినదై, అంతట, గంటు=వర హాలసంచిని దూలమునకు వ్రేలఁగట్టిన త్రాటిముడి, పెలుచన్ = బిగ్గరగా (ఈయర్థమునకుం బ్రయోగము. - 'పెలుచ నోకర్ణ యోకృప యోసుయోధన...అని పలికి' భార. ద్రో. ౫ ఆ. - 'పాంచజన్యంబు పెలుచఁబూరించి' నిర్వ. 3. ఆ. - ఈశబ్దము నల్లాదులవంటిది - పెలుచనిది.), పుటుక్కునన్ = పుటు క్కనుధ్వనితో, తునిసి = తెగిపోయి (గంటు కర్త), వే = తటాలున, పృథ్విన్ పడెన్ = క్రిందఁ గూలెను, (జాలె కర్త); సురదుందుభుల్ = వేల్పులభేరులు, మిన్నులన్ = ఆకాశభాగములయందు, మ్రోసెన్ = శబ్దించెను. విరులు = (నందనోద్యాన వృక్షముల) పువ్వులు, పెనుసోన ఐ = వ్యాపించినపున్న వానగా ('అల్పవర్షము సోన యనఁగఁబరఁగు' ఆం. భా.), వరిసెన్ = వర్షించెను.

వాదారంభనియమముప్రకారము జయ మేర్పడినంతట వరహాలజాలె చేతముం జెందవల సినదేగాని వ్రేలుచుండవలసినదిగాదు గావున, సర్వసాక్షియై యదృశ్యభూతుఁ డైన శ్రీమ న్నారాయణుఁడు సభాసదులకు అప్పటికి ఎఱుకపడియే యున్న యాజయమును మఱింత దృఢప ఱచువాఁడై, జాలెను, రాజాజ్ఞనొందిన సేవకులు పైముడివిప్పి దింపుటగాఁ గాక, ఎవరో అదృ శ్యులు పైత్రాటిముడిని చూపఱకుఁ దోఁచునట్లుగా త్రెంపి రని తెగి క్రిందఁ బడంజేసెను. అనఁగా, ఎవరేని ప్రయత్నపూర్వకముగా త్రెంపునప్పుడు, త్రాటిని క్రిందినుండి మీఁది కెత్తుట ప్రక్కలకు లాగుట ఇత్యాదికృత్యములు జరుగునుగదా, అట్టివి ఆసమయమున ఆత్రెగుటలో జరిగిన

వని తాత్పర్యము. - త్రాటిపట్టు లేనియప్పుడుగూడ జాలె క్రిందఁబడక కొంతసేపట్లె యంతరాళమందు వ్రేలుచుండుట అజయనిశ్చయము ఎల్లవారికిని మఱింత హృదయములందు నాటుటకును, భగవదంగీకారానుగ్రహములు ప్రసిద్ధము లగుటకును. ఇందులకు హర్షాతిరేకముచేత దేవతలు దుందుభులను మిక్కుటముగా వాయించి, చాలసేపు విరులవాన గురియించిరి.

'బలిమిం ద్రెంపుట' - ఇఁక క్షణమేని వ్రేలవలసిన పని లేదని తెలుపుటకు. 'పోలెన్' అనుట ఆత్రెంపినవా రగపడమిచేత.- 'అంటుమోవఁ దెగి' నను 'కొంతసేపు' వ్రేలుచునేయుండుట పరమపురుషునియనుగ్రహము సత్యులకు తార్కాణపడుటకు. - 'పెను సోనై' - 'అల్పవర్షము సోన యనఁగఁ బరఁగు' అని ఆంధ్రభాషార్ణవమందుఁ జెప్పఁబడియున్నది, 'ఇట 'పెను' అనువిశేషణముచేత ఆయల్పత పోయినది. సంతతత్వముచేత ఆయల్పతయే యనల్పతగా పరిణమించిన దనియభిప్రాయము.-'సుర'అనుట సురలు అదృశ్యులై వాదముం బరికించుచుండిరనియు, జాలె క్రిందఁబడిన యావిధములో భగవదిచ్ఛాంగీకారమును వారు గ్రహించిరనియు భావము. 'మిన్నుల'- బహువచనముచేత గగనవాసా భాగగతులై 33 కోట్ల దేవతలును ఉక్తహర్షసూచనము చేసిరని భావము. - 'త్రెంపఁగఁబోలెన్' - ఇట సాదృశ్యమాత్రమే ఉద్దిష్టముగాని సాదృశ్యలక్ష్మి కానందున ఉపమ గాదు. - 'జాలెపడుట' దుందుభిధ్వన్యాదికమునకు హేతువుగావున వాక్యార్థహేతుక కావ్యలింగాలంకారము. - గంటు - పా. గట్టు, గుట్టు.

శా. ఆవేళ న్పతి పారితోషికము లీ నందంద పంపన్, భ్రమ
త్సేవివ్రాతముచే ద్రుతస్ఖలిత దీవ్యన్మణిస్వర్ణభూ
షావాసశ్ఛటజానుదఘ్ని యగుచు న్సంసచ్చతుశ్శాలికా
రై వేశ్మాంతరపద్ధతి న్నెరసె గోత్రాచిత్రమాల్యం బనన్. 4

ఆవేళన్ = విష్ణుచిత్తుని యావిజయసమయమందు, పతి = ఆపాండ్యరాజు, పారితోషికములు=బహుమానములు [పరితోషః ప్రయోజన మస్య ఇతి పారితోషికమ్ - దేనికి పరితోషము ప్రయోజనమో అది పారితోషికము], ఈన్ = ఇచ్చుటకు, అందంద = అప్పుడప్పుడే, పంపన్ = (సేవకులను) పంపినంతట, భ్రమ...చేన్ - భ్రమత్ = తిరుగుచున్న (పోయివచ్చుచున్న) - సేవి = సేవకులయొక్క - వ్రాతము = సమూహముయొక్క ('స్తోమౌఘ నికర వ్రాత వార సంఘాత సంచయాః' అమ.) చేన్ = హస్తములనుండి (జాత్యేకవచనము), ద్రుతస్ఖలిత - ద్రుత = పరుగుచేత, [వారు వడివడిగా సంచరించుచుండుటచేత - ఇట భావార్థమందు క ప్రత్యయము - 'ద్రు గతౌ' ధా. పా.], స్ఖలిత=జాఱినది, ఐ, దీవ్య...ట - దీవ్యత్ = మెఱయుచున్న - ('దివు క్రీడా విజిగీషా వ్యవహార ద్యుతి స్తుతి మోద మద స్వప్న కాన్తి గతిషు' ధా. పా.) - మణి=రత్నాలయొక్కయు [రత్నాలు ప్రధానముగాఁ గలవియు ననుట - కడియములు లోనగు కొన్నిట రత్నాలు తాపింపఁబడియుండును.]-స్వర్ణ=బంగారముయొక్కయు (బంగారముతోఁ జేయఁబడినవి యనుట- అట్టివైన), - భూషా = నగలయొక్కయు - వాసస్ = వలువలయొక్కయు ['వస్త్ర మాచ్ఛాదనం వాస శ్చేలం వసన మంశుకమ్' అమ.] - ఛట=సమూహము, గో...బు - గోత్రా=భూమియొక్క ('గోత్రా [illegible] వృథివీ పృథ్వీ' అమ.) - చిత్ర = పలువన్నెలుగల (చిత్రం కిర్మీర కల్మాష శబలైతాశ్చ కర్బు[illegible]' అమ.) - మాల్యంబు=సిగబంతియో (మాల్యం మాలా స్రజౌ మూర్ధ్ని' అమ.)

ఆసక్ = అసనట్లుగా, సభ...ద్ధతిక్ - సభసత్ చతుశ్శాలికా = సభామందిరమునొక్కయు ('సభా సమితి సంసదః', 'చతుశ్శాలం తు మన్దిరమ్' అమ.) - రైవేశ్మ = ధనాగారమునొక్కయు (=బొక్కసమునొక్కయు - 'శాః కుంపి స్వర్ణ విత్తయోః' మేదిని.-'గృహం గేహో దవసిత వేశ్మ సద్మ నికేతనమ్' అమ.) అంతర = మధ్యదియైన

('అన్తర మవకాశావధి పరిధానా న్తర్ధి భేద తాదర్థ్యే
ఛిద్రాత్మీయ వినా బహి రవసర మధ్యేఽన్తరాత్మని చ.' అమ.) -

పద్ధతిక్ = దారియందు ('సరణిః పద్ధతిః పద్యా' అమ.), జానుదఘ్న్ని = మోకాటిబంటి ('దఘ్నచ్' ప్రత్యయము నిలువుకొలతం దెలుపును.), అగుచుక్, నెరపెక్ = వ్యాపించెను.

విష్ణుచిత్తునికి జయము కలిగిన యాసమయమందు పాండ్యరాజు విద్వాంసులకు పరితోషార్థము బహుమానములు ఇచ్చువాఁడై ఒక్కొక్కరికొలకును మణికనకవస్త్రాదికమును బొక్కసపు గృహమునుండి తెమ్మని మాటిమాటికిం బంపిన సేవకులు తత్క్షణమే పోయి వానిం గొనివచ్చు త్వరలో వారిచేతులనుండి ఒకటి రెండుగా జాతి బొక్కసమునకును సభాభవనమునకును నడిమి దారిపొడుగునను మోఁకాలిలోఁతుగా పడిన యామణిభూషాదిశ్రేణి యెట్లుండెననఁగా - భూదేవియు హర్షోత్కర్షముచే ఆసమయమున నానావర్ణముల పుష్పములమాల్యమును శిరమునం దాల్చెనో యనున ట్లుండెను. 'జానుదఘ్న' అనుటచే 'సరకుసేయఁబడక రాలినవే యింత మిక్కుట మై యుండఁగా, వినియోగము నొందినవి యెంత మిక్కుటములో', యని వాని పెక్కువ మితిలేని దని తెలియ నగుచున్నది. ఉత్ప్రేక్షాలంకారము.

'(సేవివ్రాతము) చేతక్' - చే అని చేయిశబ్దమునకు రూ. దాని కిది ద్వితీయారూపము - చేతినుండియని యర్థము. 'ఛటా' శబ్దము, మహతీతర స్త్రీలింగ మగుటచేత తద్విశేషణములకు 'ద్రుతస్ఖలిత' 'జానుదఘ్ని' అను వానికి వికల్పముగా స్త్రీత్వము వచ్చినది. 'జానుదఘ్న' యని పూర్వముద్రణము అపశబ్దము. 'టిడ్ఢాణ ఞ్'ఇత్యాదిసూత్రముచే జీప్పు రావలయును. 'చతుశ్శాలికా' - చతుశ్శాలమే చతుశ్శాలిక; స్వార్థమున కప్రత్యయము; స్వార్థికములు ప్రకృతిలింగముకంటె భిన్నలింగము దాల్చుటయుం గలదు గావున స్త్రీలింగము. 'మాల్యంబు' - అమరమందలి 'మూర్ధ్న' యను పదము అతంత్ర మయినను ఇచట మాల్యమును సిగపూదండ గానే గ్రహించుట సముచితముగా నున్నది - 'దీవ్యన్మణి' అని పరముద్రణపాఠము - దీపధాతు వాత్మనేపదిగావున 'దీప్యత్' అని రూపసిద్ధి లేమిం జేసి - 'దీవ్యత్' అని పరస్మైపది 'దివ' ధాతువు గ్రహింపఁబడినది.

ఆ. వేదవేద్య మైన విష్ణుతత్త్వం బిట్లు। వాది గెలిచి, తెలిపి, వసుమతీశు
భక్తి నోలలార్చి, భగవత్ప్రపన్నుఁగాఁ। జేసి, లోకహితము సేయుటయును.౯

ఇట్లు = పూర్వోక్తవిధమున, వాది = వాదము చేయుచున్న యావిష్ణుచిత్తుఁడు, గెలిచి = ఇతరమతస్థులను ఓడించి, వేదవేద్యము - వేద = వేదములచేత (ఉపనిషత్తులచేత ననుట) - వేద్యము = తెలిసికొనఁబడినది, ఐన - విష్ణుతత్త్వంబు = సర్వాంతర్యామి (అయిన నారాయణుని) స్వరూపమును, తెలిపి = బోధించి, వసుమతీశుక్ = (ఆపాండ్య) రాజును, భక్తిక్ = భగవంతునియందలి తాత్పర్యమునందు, ఓలలార్చి = క్రీడించునట్లు చేసి, భ...గాక్ - భగవత్ = శ్రీమన్నారాయణునియందు - ప్రపన్నుఁగాక్ = శరణాగతునిఁగా, చేసి, లోక హితము = జగత్తునకు మేలు, చేయుటయుక్ = చేసిన యంతట.

'ఓలలార్చి' - 'అడు' నకు ప్రేరణము 'ఆర్చు'; - ఓల యనునది జలక్రీడాసమయమునందు ప్రేరేపించుటకై వాడెడు శబ్దము. తత్ప్రయోగముచేత 'భక్తి' యనునది యొక మహారస ప్రవాహమువంటి దని స్ఫురించుచున్నది. 'భక్తి' నవవిధములు. - శ్రవణము, కీర్తనము, స్మరణము, పాదసేవనము, అర్చనము, వందనము, దాస్యము, సఖ్యము, ఆత్మనివేదనము. 'వేదవేద్యము' అను విశేషణముచేత వేదబాహ్య ప్రమాణము కా దనియు సూచిత మగుచున్నది.

'వాది' - షా. 'వాదు'. 'లోకహితులు' - లోకు లెల్లరును 'యథారాజా తథాప్రజా' యను న్యాయముచేత, పూర్వోక్తములచేత ఈమతమునే విశ్వసించి ఇతరమతములను త్యజించి క్షేమపడుదురు గావున ఒక్కరాజునకు చేసిన హితమే లోకమున కెల్ల చేసిన హిత మయినది.

శా. అద్ధావాగ్విబుధం, బహోవచన కవ్యాహార, మాహోషచ
స్సిద్ధం, బాః కృతతాం గతః కలి రితి శ్రీసూక్తివిద్యాధరం,
బిద్ధౌద్ధత్య మగా ల్లయం హి కుధియా మిత్యున్నద త్కిన్నరం,
బద్ధీరాగ్రణి గెల్పుటుత్సవమునం దయ్యె న్నభం బంతయున్. 6

అద్ధి...దున్ - అధీరాగ్రణి = విద్వచ్ఛ్రేష్ఠుఁ డయిన యావిష్ణుచిత్తునియొక్క ['ధీరో మనీషీ జ్ఞః ప్రాజ్ఞః సంఖ్యావాన్ పణ్డితః కవిః' అమ. 'అగ్రేసరం సత్తమ ముత్తమం చ గ్రామణ్య మగ్ర్య ముదాహరన్తి' హలా.] - గెలుపు = జయముయొక్క (జయమువలని) - ఉత్సవమునందున్ = ఉద్రేకమునందు (ఉద్రేకముచేత ననుట - 'ఉత్సేకామర్షయో రిచ్ఛా ప్రసవే మహ ఉత్సవః' - అమ.) - నభంబు = ఆకాశము, అంతయున్ = సమస్తంబును, - అద్ధా...బు - అద్ధా = సరి! అనెడి ('తత్త్వే త్వద్ధాఽఞ్జసా ద్వయమ్' - అమ.) - వాక్ = మాటగల - విబుధంబు = దేవతలు గలది, అహో...ము - అహో = ఆశ్చర్యము అనెడి - వచన = పలుకులు గల - కవ్యాహారము = పితృదేవతలు గలది (కవ్యాహారులు అనఁగా పితృదేవతలు - 'హవ్యకవ్యే దైవపైత్రే' అమ. పిత్రన్నమునకు కవ్య మని పేరు), అః....బు - అః = ఆహాహా (ఆశ్చర్యము), కలిః = కలియుగము - కృతతామ్ = కృతయుగత్వమును - గతః = పొందినది - ఇతి = అనెడి - శ్రీ = శోభతోడి, ('శ్రీర్వేష రచనా శోభా భారతీ సరళ ద్రుమే' మేదిని.) - సూక్తి = మంచి మాటగల - విద్యాధరంబు = విద్యాధరులు గలదియు, కుధియామ్ = చెడుబుద్ధిగల వారియొక్క (అద్వైతాది మతస్థులయొక్క యనుట), ఇ...మ్ - ఇద్ధ = ప్రకాశితమయిన - ఔద్ధత్యమ్ = గర్వము - ('ఉల్బణ ముద్ధత ముత్కట ముద్భట మితినాతి నానార్థాః' హలా.), లయమ్=నాశము ('లయ స్తూర్య త్రయీసామ్యే సంశ్లేషణ వినాశయోః' హైమ.) - అగాద్ధి (అగాత్ + హి) = పొందెను గదా ('హి హేతా వవధారణే' అమ. - హి అను నవ్యయము నిశ్చయమును తెలుపును.) - ఇతి=ఇట్లని - ఉన్నదత్ (ఉత్+నదత్)=బిగ్గరగా అఱచుచున్న - కిన్నరంబు= కిన్నరులు గల్గది ('స్యాత్ కిన్నరః కింపురుష స్తురఙ్గవదనో మయుః' అమ.), అయ్యెన్.

విష్ణుచిత్తుని జయమునకు హర్షించి ఆకాశమం దంతటను దివ్యులునిండి ఈక్రిందియట్లు సాధువాదములు పలికిరి.__దేవతలు 'బళిబళి' యనిరి; పితరులు 'అహో' యనిరి; సిద్ధులు 'ఆహా' యనిరి; విద్యాధరులు 'ఆహా కలియుగము కృతయుగ మయినది' అనిరి; కిన్నరులు 'దుర్మతుల యొక్క పొంగిన పొగరు నాశ మయినది గదా' అని యఱచిరి. - కలియుగము కృతయుగ

మయున దనుటచే అద్వైతాది మతములు కలిమాయచే సుత్పన్నము లనియు, వైష్ణవమతము సత్యయుగమందు నెక్కుడై యుండె ననియు భా.

'ఇత్థంభవదత్' పూర్వముద్రణ పా. ఇది 'ఇత్యున్నదత్' అనుదానికి ప్రామాదికము కానోపును. అద్ధిరాగ్రణి' - ఇందు - 'అధీరాగ్రణి' అని యుండఁగా గలిగిన వ్యాకరణ కార్యములో, పూర్వ ధకారము దకారముగా మాఱుటకు తెనుఁగు వ్యాకరణములో సూత్రము లేక పోయినను మొత్తమున పూర్వ ధకారముయొక్క యొత్తు వినఁబడక ఉత్తర ధకారముయొక్క యొత్తుమాత్రమే వినంబడుటచేతను, అట్టి కారణముచేతనే సంస్కృతమందు పూర్వ ధకారము దకారముగా మాఱునట్లుగా వ్యాకరణసూత్రము లుండుటం జేసియు, మహాకవులును.—

“క. వృద్ధు లౌకలతు యున్నను । బుద్ధియె యెవ్వరికి వారిఁ బూజింపంగా,
నిద్ధరణీశులలో గుణ । వృద్ధవి పూజించితిమి త్రివిక్రమ భక్తిన్.” సభాపర్వము.

అని యిట్టి ప్రాసములం బ్రయోగించుటచేతను, ప్రక్రియా లాఘవార్థమై ఆంధ్రంబునను పూర్వ వర్ణమునకు ఒత్తు లేనిదిగా మార్పు అంగీకర్తవ్యము. దీనిచే ఇబ్బంగిత్యాదులును రక్షితంబు లగును.

సీ. సెలవులు నాకుచు వెలియరంగులు సూడ
కరిగి పాదూవాహు నరయువారు;
తమమ్రోల నుండునందలముఁ గానక దాఁటి
పేరెలుం గిడి బెస్తఁ జీరువారు;
నగరు వెల్వడుదాఁకఁ దెగి పోయి మఱి నిల్చి
తోడివిద్వాంసులఁ గూడువారు;
నెదురైన తమవాని గృహకృత్య మడిగి వాఁ
డనునవి తప్ప నూఁకొనెడివారు;
తే. 'వాద మేమాయె?' నన్న, 'భూవరునిపత్త
పాత మాదసరికిఁ గల్గి బ్రతికె', ననెడు
వారు; 'నౌ లెం, డిటు విమర్శ దూరమైన
వాకిట వసించు నెవ్వఁ' డన్వారు నగుచు. 7

తర్వాతి పద్యములోని 'విద్వాంసులు' అనుపదముతో నన్వయము.—

1. విద్వాంసులు=(ఓడిపోయిన) పండితులు, సెలవులు=పెదవుల మూలలను, నాకుచున్ = నాలుకతో తడుపుకొనుచు - వెలియరంగులు = బయటి తిన్నెలను, చూడక, అరిగి = పోయి, పాదూవాహున్ = తమచెప్పులు మోచువానిని ('అథ పాదుకా పాదూ రుపానత్ స్త్రీ' అమ.), అరయువారు = వెదకువారు;

2. తమమ్రోలన్ = ఎదుట, ఉండు = ఉన్నట్టి - అందలమున్ = ఆందోళికను (అందళ మనఁగా - పార్శ్వములందు మూఁతలేని పల్లకి - టాఙ్జాన్), కానక, దాఁటి = అవలికి పోయి, పేరెలుంగు ఇడి = పెద్దకేక వేసి [మిక్కిలి బిగ్గఱగా - పా. చేవెలుంగిడి = (చేవ + ఎలుంగు)

వలెనూగం కంఠస్వరము చేసికొని – పా. చేయొలుం గిడి=చేతిలో కూడుకొన్న రొలుంగు గావించి – చేయెత్తి వూకవేసి అనుట, మఱియు అత్యము—

క. "దీవించి, యతని వదనము । చేవెలుఁ గిడి చూచి యేమి చెప్పెదు, చెప్పుమా,
యీవిసుల వినఁ గావున । నీ వొత్తుచుఁ జెప్పు చెప్పుదేని మహాత్మా." హారవిలా.

బెస్తన్ = బోయను (జాత్యేకవచనము – బోయల ననుట, 'భారవాహకు పేరు పరఁగుచుండును బెస్తవాఁడని బోయఁడు బోయి నాఁగ' – ఆం. ద్వి. 288.), చీరువారున్ = పిలుచునట్టివారును;

3. నగరు వెల్వడుదాఁక = రాజగృహమునుండి వెలికిపోవుదనుక, తెగిపోయి = ఒకరి నొకరు విడిపోయి; మఱి = వెల్వడిన యనంతరము, నిల్చి, తోడివిద్వాంసులఁ గూడువారున్;

4. ఎదురు అయిన (=ఎదురుపడిన) – తమవానిన్, గృహకృత్యము = తమ యింటిపనిని, అడిగి, వాఁడు, అనునవి = చెప్పునట్టి యుత్తరములను, తప్పన్ = ఒకటిచెప్పిన మఱియొకటిగా, ఊఁ గొనెడువారున్ = 'ఊఁ' 'ఊఁ' అనుచు వినువారు;

వాదము ఏమి ఆయెన్ = వాదములో ఎవరు జయించినారు, అన్నన్ = అని ఎవరే నడిగి నంతట, ధూవరుని = తేనిరెుక్క – పక్షపాతము, ఆదాసరికిన్ = ఆపాడు వైష్ణవునికి (దాసరి యనఁగా విష్ణుభక్తుఁ డయిన శూద్రుఁడు, ఇట బ్రాహ్మణుఁ డగు విష్ణుచిత్తుని ఇతరమతస్థులు దాసరి యనుట తిరస్కారము చేత),కలిగిన=కలిగినందున, బ్రతికెన్=(ఆదాసరి) మావాదములనుండి తప్పించుకొనెను, అనెడువారును, ఔన్ లెండు = ఔను లెండి, ఇటు, విమర్శ = విచారణ, దూరము అయినవాకిటన్ = లేనిహజారమందు, ఎవ్వాఁడు వసించును = ఎవఁడు నిలుచును, అను వారును, అగుచున్ = అయి.

ఓడిన పండితులు వాదమందయిన ఓటమిదుఃఖముచే పెదవిమూలలను నాలుకతో మాటి మాటికి నాకుకొనుచు, తమసేవకుని తమపాదరక్షలను చేత నుంచికొనియుండు వానిని, ఆపాని వెలుపలి యరంగులమీద తమకై కనిపెట్టుకొనియున్న వానిని, తమ తత్తఱపాటులో చూడకయే దాఁటిపోయి, అక్కడ వెదకుచుండిరి; తమతబ్బిబ్బులో ఎట్టయెదుట నేయున్న తమయందలమును చూడక దాఁటిపోయి అక్కడ బిగ్గరగా బోయీలను పిలువఁదొడంగిరి; రాచనగరు వెలువడు దనుక తమతోడి పండితులను విడిపోయి అచటనిలిచి మరల కలసికొనిరి; కొందఱు తమయింటి వాఁ డెవఁడేని అగపడఁగా, వానిని ఇంటిపను లడిగి వానియుత్తరమును ఒకటిచెప్పిన మఱియొక టిగా వినిరి: – 'వాద మేమయిన దయ్యా? అని ఎవరేని యడిగిన, 'ఆ రాజు ఆపాడువైష్ణవుని మీఁద పక్షపాతము వహించినాఁడు, గావున్న వానిని నోరెత్త నిత్తుమా?' అనిరి. 'ఏమి ప్రయో జనము విమర్శలేనియీలేని యాస్థానికి ఇఁక నెవఁ డేఁగును?' అనియు పల్కిరి.

ఇందు తృతీయపాదము – పెక్కువ్రాతప్రతులలో చతుర్థపాదముగా నగపడుచున్నది. – స్వభావోక్త్యలంకారము.

తే. కలిసి యొకకొంతసేపు శృంగాటకముల
నగరి దెసఁ జూచుచును మంతనంబు లాడి,
చనిరి విద్వాంసు లిండ్లకుఁ గజ్జనవిభుండు
రూఢి కతని మహాగజారూఢుఁ జేసి. 3

శృంగాటకములన్ = చదుకములయందు, ('శృఙ్గాటక చతుష్పథే' అమ.), నగరికడన్ = రాజగృహముకడ,...మంతనంబులు = రహస్యములు,...అజ్జనవిభుండు = ఆరాజు, రూఢికిన్ = ప్రకటనకై,...మ...భున్ - మహాత్ = గొప్పదైన, గజ = ఏనుంగును, ఆరూఢున్ = ఎక్కినవానిఁగా, చేసి, - (ఏనుఁగు మీఁద నెక్కించి అనుట).

మ. 'పురి యేఁగించి తదీయ మైననగరంబుం జేర్పుఁ' డంచు న్బడిన్
దొరలన్ రాజకుమారులన్ బనుపఁగాఁ, దూర్యస్వనంబు ల్నిరం
తరవందిస్తుతులుం గజేంద్రహయఘంటావారకాంతాంఘ్రినూ
పురము ల్మ్రోయఁగఁ, గొల్చి వా రిరుగడం బో మార్గమధ్యంబునన్. 9

పురియేఁగించి = ఊరేఁగించి, తదీయము అయిన నగరంబునన్ = ఆవిష్ణుచిత్తునిది అగుపురమునకు (విల్లిపుత్తూరికి), చేర్పుఁ డంచున్, బడిన్ = అతనివెంబడిని, దొరలన్ = సామంతరాజులను, రాజకుమారులన్, పనుపఁగాన్ = ఆపాండ్యరాజు పంపినంతట, తూర్యస్వనంబులు = వాద్యధ్వనులును, నిరంతరవందిస్తుతులున్ = ఎడతెంపు లేని స్తుతిపాఠకుల స్తోత్రములును, ['వన్దినః స్తుతిపాఠకాః', 'స్తవః స్తోత్రం స్తుతి ర్నుతిః' అమ.], గజే...ముల్ - గజేంద్ర = ఉత్తమము అయిన ఏనుఁగులయు - హయ = గుఱ్ఱములయు, - ఘంటా = గంటలును, వారకాంతా = వేశ్యల - అంఘ్రి = పాదముల, నూపురముల్ = అందెలును, ['స్యురుత్తరపదే వ్యాఘ్ర పుఙ్గవర్షభ కుఞ్జరాః సింహశార్దూల నాగాద్యాః పుంసి శ్రేష్ఠార్థగోచరాః' అమ. - ఆద్యశబ్దముచేత ఇంద్రాదిశబ్దములు గ్రాహ్యములు - 'వారస్త్రీ గణికా వేశ్యా', 'పదఙ్ఘ్రి శ్చరణోఽస్త్రియామ్' - 'పాదాఙ్గదం తులాకోటి ర్మఞ్జీరో నూపురోఽస్త్రియామ్' అమ.], మ్రోయఁగన్ = శబ్దించుచుండఁగాను, వారు = ఆదొరలును రాజకుమారులును, ఇరుగడన్ = ఆభక్తుని రెండుపార్శ్వములయందును, కొల్చి = సేవించుచు, పోన్ = కూడఁజనుచుండఁగా, మార్గమధ్యంబునన్ = నడిదారిలో. - (వైపద్యముతో నన్వయము.)

పాండ్యరాజు విష్ణుచిత్తుని పూర్వోక్తప్రకారంబున గొప్పయేనుఁగుపై నెక్కించి, ఊరేఁగించెను; ఆర్వాత అట్లే ఆయనను తద్వాసస్థాన మయిన విల్లిపుత్తూరికి చేర్పుఁ డని ఆయనవెంట సామంతరాజులను రాజకుమారులను పంపఁగా, వాద్యధ్వానములును, ఎడతెంపులేని స్తుతిపాఠకుల స్తోత్రములును, ఏనుఁగులయు, గుఱ్ఱాలయు గంటలును, వేశ్యాయువతుల యందెలును మ్రోఁగుచుండఁగా, ఆదొరలును రాజకుమారులును ఆభక్తునివెంట ఇరుపార్శ్వములందును, గొలిచి పోవుచుండఁగా, నడిదారిలో (వక్ష్యమాణము జరిగెను.). - వారకాంతలను గజేంద్రహయములతో చేర్చి చెప్పుటచే వారకాంతలు గజేంద్రగామినులును గజలగుఱ్ఱములునుగా నుండి రని సూచన. మధ్యమధ్య సానిమేళముల నాడించుచు నడచి రనియు భావము. - రాజాదులను కూడఁ బంపుట ఆభక్తునియందలి భక్త్యతిశయముచేత. 'నిరంతర' అనుటచే అవందులే భక్త్యావేశ పారవశ్యముచే తెంపులేక నుతించి రనుట.

'బడిన్' - పూ. పా. వడిన్; - 'ఇరుగడ' - ద్విగుసమాసము. - 'పురియేఁగించి' ఊరేఁగించుట యనువ్యాపారమున 'ఊరు'పదంబోలె ఇట 'పురి' కిం బ్రథమ అర్థభావనచేత వచ్చినది. ఇట్టిచో ద్వితీయ కలదు. - పరమయోగివిలాసమున 8 (808)

క. 'నిచుళేశుఁడు నద్భుత మెం । దుచు నాదిప్రనవ భక్తితోఁ బ్రొక్కి నుతిం
చుచుఁ దాను బల్లకీపై । చుచు నేఁగించెన్ విభూతి శోభిల్లఁ బురికిన్'.

ఇట 'పురికిన్' సప్తమ్యర్థకము గాఁదగు. పరమయోగివిలాసమున నే నిట్టిపట్టునం బ్రథమయొం
గలదు.

గీ. 'మఱియునిజవైభవం బెల్ల మెఱసి తనదు । పట్టపేనుంగు మీఁదటఁ బెట్టి యతనిఁ
బురము గలయ నేఁగింపఁగ వారి సమస్త । సురలుగొలువఁ దద్విభవంబుఁ జూడవచ్చె.4(85)

—* విష్ణుచిత్తునకు భగవంతుఁడు సాక్షాత్కరించుట *—

ఉ. ఇంగిలికంబునం దడిపి యెత్తు కసీసపు రెంటెమో యన
న్నింగి గరుత్పరంపరలనిగ్గున లేఁదొగ రెక్కఁ; నంత వీ
చెం గలశాబ్ధిమీఁగడల జిడ్డెఱఁగించెడు కమ్మగాడ్పు; నిం
డెం గడు మ్రోఁత; పెన్దిరువడిం గని; రాఖగరాజు మూఁపునన్. 10

ఇంగిలికంబునన్ = ఇంగిలీకమునందు, (ఇంగిలీకము కలిపిననీటియందు దనుట), తడిపి = తోఁచి, ఎత్తుకసీసపురెంటెమో = ఎత్తుచున్ననల్లనిజంట నేఁతవస్త్రమో, అనన్ = అనునట్లుగా. నింగి = ఆకాశము, గరు...నన్ - గరుత్ = (వక్ష్యమాణుఁ డైన ఖగరాజుయొక్క) తెక్కల యొక్క ('గరు త్పతత్ చ్ఛదాః పత్త్రం పతత్త్రం చ తనూరుహమ్' అమ.) - పరంపరల = పంక్తుల యొక్క - నిగ్గునన్ = ధాళధళ్యముచేత, లేఁదొగరు ఎక్కన్ = లేఁతయెఱుపుం బొందెను. అంతన్ = వెంటనే, కలశాబ్ధి మీఁగడలజిడ్డు = పాలసముద్రపు మీఁగడలజిడ్డుస్పర్శను, ఎఱఁగించెడు కమ్మగాడ్పు = తెలుపుచున్న తావిగాలి, వీచెన్ = ప్రసరించెను. (అంతన్), కడున్ మ్రోఁత = గొప్ప ధ్వని, నిండెన్ = పర్విను, (అంతన్), పెన్దిరువడిన్ గరుత్మంతుని, (ఆజనులు) కనిరి. (అంతన్), ఆఖగరాజుమూఁపునన్ = ప్రసిద్ధుఁ డయిన యాగరుత్మంతునిబుజముల మీఁది ('గరుత్మాన్ గరుడస్తార్క్ష్యో వైనతేయః ఖగేశ్వరః' అమ.), తరువాతి కన్వయము. - (ప్రథమపాదమున - 'దడిపి యెత్తినసీసపురెంటెమో' అని పా. - ఆపాఠముతో 'రెంటె'మనఁగా జేబు అని వ్యాఖ్యయున్నది.

వా రట్లు పోవుచుండఁగా మధ్యదారిలో మహావిష్ణువు వారికి అభక్తునిమూలముగా దివ్య దర్శన మొసంగెను. దానివివర మెట్లనఁగా - మొదట ఆకాశము భగవద్వాహన మయిన గరుత్మంతుని తెక్కల యెఱ్ఱకాంతిచేత ఇంగిలీకపునీటఁ దడిపియెత్తుచున్న నల్లదుప్పటియో యన లేఁతయెఱు పుం బొందెను; పిమ్మట ఆయనతెక్కలగాలి వానియందలి పాలసంద్రపు మీఁగడలజిడ్డును వారి యొడళ్లకు ఇంచుకతగిలించుచు అపరిమళమును వారిమీఁదికి వీచెను. అతఁడు ఇంకను సమీ పింపఁగా రింగని యాతెక్కలమ్రోఁతఁ వినబడం దొడంగెను. పిమ్మట అతఁడు కనులకుం దోఁచెను. ఇంకను సమీపగతుఁ డైనంతట అతనిమీఁదఁ గూర్చున్న భగవంతుఁడు ప్రత్యక్షుఁ డాయెను.

'ఎత్తు' అను తదర్థారకరూపముచేత క్రియ జరుగుచునే యున్నదశ తెలుపఁబడినది; అందువలన ఆకాశమున క్రమముగా క్రిందినుండిపైకి అంతటను తొగరు పర్వె నని భా. పాల సముద్రపు మట్టమునుండి పైకి లేచుటవలన ఆయెఱుపు క్రిందినుండి పైకి పర్వినది.

'ఎఱిఁగించెదు' అనుటచేత విస్తారముగాఁ గాక ఇంచుకయే ఎఱిఁగించెదు అని భా. – 'కప్పు' – ఆజిడ్డు తావి గలది యనుట – పద్యమందు క్రమముగా గరుత్మంతుఁడు దూరమునుండి వారి తావునకు వచ్చుటయు, పైనుండి క్రిందికి వచ్చి వారికి సమీపగతుఁ డగుటయు దెలుపఁబడినవి. 'కసీసపు' – కసీసము అనఁగా నల్లనిది, దీనికి ప్రకృతి 'కాసీసము.' కాసీస మనఁగా మైలంతుత్తము; అది నలుపుగావన దీనికి ఈయర్థము వచ్చినది. ఆకాశమున వర్ణము కసీస మని మనువులోనూ గలదు:—

క. 'కుంజరశతాంగ హయభట । రంజితమై పైరజఃపరంపర లలమన్
మంజులకాంతిఁ గసీసపు । మాంజిష్ఠమువోలె గగనమండప మమరెన్'. 5 (42).

'పరంపరల' అనుటచేత ఱెక్కలను చాఁపి మింటం బర్వుచున్నాఁ డని భా. 'ఎక్క' అని శబ్దరత్నాకర పా. దానికి పా. ఎక్కు – 'పోక' అని పూర్వపద్యమం దున్నటుమున్నర్థకమునకు 'ఎక్కెన్', 'వీచెన్' అను సమాపకక్రియలతో నన్వయము. 'జిడ్డు' – ఇది గరుత్మంతుని ఱెక్కలవి, అతఁడు సర్వదా పాలసముద్రపుమీఁగడలమీఁద శేషశాయిసన్నిధిలో వేచియుండుటచేత అంటుకొన్నట్టిది. వానివాడించుటచేత ఆజిడ్డును ఆపరిమళమును ప్రసరించినవి. 'కలశాబ్ధి' – కలశము (రూ. కలసము) అనఁగా పాలకడలియొక్క యమృతమును పోసియుంచుటకై విశ్వకర్మచే సృజింపఁ బడిన ఘటము, దానికి సంబంధించినది గాన కలశాబ్ధియన పాలకడలి. 'పెన్దిరువడి' – ద్రావిడభాషయందు – పిరియ = పెద్దవాఁడైన – తిరు = శ్రీ = పూజ్యమయిన – అడి = పాదముగలవాఁడు, – పెద్దపూజ్యపాదుఁడు అనుట – ఇది గురుత్మంతునికి పేరు, ఇట్లే ఆంజనేయునికి సిఱియతిరువడి యని పేరు 'రెంటెమోయనన్' – ఉత్ప్రేక్షాలంకారము: పద్యములో స్వభావోక్తియు స్ఫురించుచున్నది.

సీ. చివురుఁబోట్లపుదోయి జెందమ్ము లనఁ దార్క్ష్య
హస్తోదరముల దివ్యాంఘ్రు లమర,
నునుఁగప్పుమేనఁదోఁచిన తదూర్ధ్వచ్ఛాయ
లీలఁ దాల్చుపసిండిచేల మెఱయ,
వ్రాలిన యోగివర్గము నిర్మలాంతఃక
రణములువోలె హారములు దనర,
సిరికిఁ బుట్టింటినెచ్చెలు లౌట మనవికి
డాసె నా మకరకుండలము లమర,
తే. శ్రిత సిత చ్ఛద వాత్యాభిహత పరాగ
వలయమండిత కల్పశాఖలో యనంగ
శంఖచక్రాంచితోరుహస్తములు దనరఁ,
దోఁచెఁ గమలేక్షణుండు చతుర్భుజుండు. 11

(శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమగుటను కవి వర్ణించుచున్నాఁడు). – చివురుఁబోట్లపుదోయి చెందమ్ములు అనన్ = చిగుళ్లు పొట్లాలజంటలోని యెఱ్ఱదామరలు అనునట్లుగా, తా...లు –

తార్క్ష్య = గరుత్మంతునియొక్క ('గరుత్మాన్ గరుడ స్తార్క్ష్యః' అమ.) - హస్త = చేతుల యొక్క - ఉదరములు = తలములయందలి - (అరచేతులయందలి అనుట) - దివ్యతామ్రాఙ్ఘ్రులు = లోహితము అయిన పాదములు ('పదఙ్ఘ్రిశ్చరణోఽస్త్రియామ్' అమ.), అమరన్ = ఒప్పు చుండఁగాను;

సుసుఁగప్పుమేనన్ = సన్నని నల్ల దేహమందు, తో...లీలన్ - తోఁచిన = అగపడిన - తత్ = ఆతార్క్ష్యునియొక్క - ఊర్ధ్వచ్ఛాయలీలన్ = మీఁదికిఁ బ్రసరించుకాంతిరేఖయైన [పా. తదర్వ - తత్ = ఆ - అర్వ = గుఱ్ఱముయొక్క (వాహన మయిన గరుత్మంతునియొక్క యనుట-'వాజి వా హార్వ గన్ధర్వ హయ సైన్ధవ సప్తయః' అమ.)-ఛాయ= ప్రతిబింబముయొక్క ('ఛాయా సూర్యప్రియా కాన్తిః ప్రతిబిమ్బ మనాతపః' అమ.), లీలన్ = విలాసములో] పొల్చుపసిండిచేల = ధరించిన బంగారువలువ, మెఱయన్ = ప్రకాశించుచుండఁగాను;

వ్రా...వోలెన్ - వ్రాలిన = వచ్చి పైఁబడినవైన - యోగివర్గము = సంయముల సమూహముయొక్క ('బృన్దభేదా స్సమై ర్వర్గః' అమ.) - నిర్మల = పరిశుద్ధము అయిన - అంతఃకరణములు వోలెన్ = మనస్సులో యనునట్లుగా, హారములు = ముత్యాలపేరులు, ('హారో ముక్తావలీ' అమ.) తనరన్ = ఒప్పుచుండఁగాను;

సిరికిన్ = మహాలక్ష్మికి, పుట్టింటినెచ్చెలులు = పుట్టినిల్లయిన సముద్రమందలి యనుఁగుఁ జెలులు, ఔటన్ = అయినకారణమున, మనవికిన్ = ఏమో చెప్పఁగొనుటకై, డాసెన్ నాన్ = సమీపించినవో (సమీపించిన మకరములో) యనునట్లుగా, మకరకుండలములు = మకరాకారము గలవైన కర్ణాభరణములు, అమరన్;

శ్రి...లా - శ్రిత = ఆశ్రయించిన - సితచ్ఛద = హంసలు గలవి - ('హంసాస్తు శ్వేతగరుతః' - అమ.) - వాత్యా = సుడిగాలిచే (వాతానాం సమూహో వాత్యా) - అభిహత = శేఁపఁబడిన - పరాగ = పుప్పొడియొక్క - వలయ = చక్రముచేతను, మండిత = అలంకరింపఁబడినవియు నగు - కల్పశాఖలా = తావిమ్రానికొమ్మలో, అనంగన్ = అనునట్లుగా, శం...లు = శంఖ = పాంచజన్యంబును - చక్ర = సుదర్శనమును ('శఙ్ఖో లక్ష్మీపతేః పాఞ్చజన్య శ్చక్రం సుదర్శనమ్' - అమ.) - అనువానిచే - అంచిత = ఒప్పుచున్న - ఉరు = గొప్ప - హస్తములు = చేతులు, తనరన్, కమలేక్షణుండు - కమల = పుండరీక (ములవంటి) - ఈక్షణుండు = నేత్రములు గలవాఁడైన, చతుర్భుజుండు = (నాలుగుచేతుల దేవుఁడయిన) నారాయణుఁడు, తోఁచెన్ = ప్రత్యక్షుఁడాయెను. (౧౦ వ పద్యములో 'మూఁపునన్' అను పదము ఈ క్రియాపదముతో నన్వయించును.)

తార్క్ష్యుని మూఁపునం గూర్చుండియున్న శ్రీమన్నారాయణుని దివ్యపాదములను తార్క్ష్యుఁడు తన యరచేతులయందు మోచుచుండెను. పాదములు ఎఱుపులై యొప్పు తామరసములవలె నుండెను. వానికి సుఖస్పర్శగా అతికోమలములై యొప్పువియునై తార్క్ష్యుని అరచేతులు చిగుళ్లపొట్లములవలె నుండెను. తార్క్ష్యుఁడు అరచేతులను ఆదివ్యపాదములకు సుఖస్పర్శకై, అట్లు గావించుకొనె ననుట.

తళతళని నల్లని తన (మేని) నిగ్గులో సువర్ణచ్ఛాయుఁడైన తార్క్ష్యుని ప్రతిబింబము తోఁచుచున్నదా యన భగవంతుని మేన పీతాంబరము వెలుఁగొందుచుండెను.

భగవంతునిపై వ్రాలిన వైన యోగీశ్వరులయొక్క ధ్యానాంతఃకరణముల పరంపరలో యన భగవంతుని యూరువులందు అతిముక్త్యాల హారములు వెలుఁగుచుండెను. ఒక్కొక్కముత్తెము ఒక్కొక్క యోగి యంతఃకరణమువలె నుండె ననుట, ఇత్యాది. సముద్రములోనే పుట్టిన దగుటచేత శ్రీదేవికి పుట్టినింటి సొమ్ములు అగుటచేత, ఆచారముచేత ఏమో మనవిచేసికొనుటకై చెవులఁ దగిలిన మకరములో యన మకరాకారము అయిన కుండలములు భగవంతునికర్ణములందు భాసిల్లుచుండెను. (వరము లిచ్చున వయిన) దీర్ఘబాహువులు కల్పశాఖలవలెను, అందలి శంఖచక్రములు హంసలవలెను సుడిగాలికి రేఁగిన పుప్పొడి చక్రమువలెను ఉండెను.

నేత్రములు కమలములవలె నుండెను. ఈతీరున నాలుగు భుజములు గలవాఁడైన శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమాయెను.

ఇందు అంతటను ఉత్ప్రేక్షాలంకారము. 'చేల'-పాఠికముగా హంసాదిగణకార్యమయిన మలోపము. మకర కుండలములు - మధ్యమపదలోపిసమాసము. గీతాదిలో - 'శ్రితసిత మరాళ' అని ఉపలబ్ధ పాఠము. - అందు 'సితమరాళ' యనునది అపుష్టార్థతాదోషోపహత మగుటచే లేఖకాది ప్రమాదజనితమై యుండనోపు నను తలంపున నాచే 'సితచ్ఛద' అని మార్పఁబడినది.

క. ఎప్పుడు హరి గని రమరులు । ముప్పదియును మూఁడుకోట్లు మునిఁ గనుఁగొనువా
రప్పుడు తత్కరములతో । విప్పిన గొడుగులును మింట వేగమ మొగిడెన్. 12

మింటన్ = ఆకాశమందు, మునిఁ గనుఁగొనువారు = విష్ణుచిత్తునిఁ జూచుచున్న, ముప్పదియును మూఁడు కోట్లు అమరులు,—ఎప్పుడు = ఏక్షణమున, హరిన్, కనిరి = చూచినారో అప్పుడు = అక్షణమందే, తత్కరములతోన్ = వారి చేతులతోఁగూడ, విప్పిన గొడుగులును = వారు విప్పి ధరించియున్న ఛత్త్రములును, వేగమ = తటాలున, మొగిడెన్ = ముకుళితములాయెను.

ఆకాశమందు వచ్చి నిల్చి విష్ణుమత స్థాపకుని అవిష్ణుచిత్తుని కాంచుచున్న ముప్పది మూఁడు కోట్ల దేవతలును శ్రీహరి కనఁబడఁగానే తమ తాల్చియున్న గొడుగులను ముడిఁచి అంజలి చేసిరి. - సహోక్త్యలంకారము:—

'వరసహిత సహోక్తి; మహీ । వరుకీర్తి దిగంత మేఁగె వైరులతోడన్'. అలం.

'కోట్లు' = కోటులు—'తత్సమంబులం గోటి పిప్పలి శబ్దంబుల కీకార్యంబు చూపట్టెడు.' బా. వ్యా. ఆ. 7 వృత్తి. ఈకార్యంబు అనఁగా ఉత్వలోపము.

తే. సమ్మదదిదృక్షుఖస్థరక్షఃపిశాచ । పుంజ మహిభుక్పతత్త్రప్రభంజనములు
సోఁకఁ వెలిఁ బాఱెఁ గల్లాన ఘూర్ణవాత । ఘట్టనల బాఱు పెనుఁబొల్లకట్టు వోలె.

సమ్మ...ము - సమ్మద = హర్షముచేత (లేక హర్షమును) - దిదృక్షు = చూడఁగోరి(న) - ఖస్థ - ఖ = ఆకాశమందు స్థ = ఉన్నట్టి-రక్షఃపిశాచపుంజము = రక్కసులయు దయ్యములయు సమూహము('పుఞ్జ రాశీ తూత్కరః కూట మస్త్రియామ్' అమ.), అహి...లు = అహిభుక్ = నాగభోజి యయిన తార్క్ష్యునియొక్క ('నాగాన్తకో విష్ణురథః' అమ.)- పతత్త్ర = ఱెక్కలయొక్క ('గరుత్పక్ష చ్ఛదాః పత్త్రం పతత్త్రంచ తనూరుహమ్' అమ.) - ప్రభంజనములు = వాయువులు ('నభస్వ ద్వాత పవన పవమాన ప్రభఞ్జనాః' - అమ.), సోఁకన్ = [illegible]

వెఱన్ = భయముచేత, కళ్లానన్ = ధాన్యము నూర్చెడుచోట, తూ...లన్ - తూర్పు = చేటలయొక్క - వాత = గాలియొక్క - ఘట్టనలన్ = దెబ్బలచేత, పా...లెన్ - పాఱు = ఎగిరిపోవునట్టి - పెను = పెద్ద - పొల్లకట్టువోలెన్ = గింజపట్టని ధాన్యముయొక్క (తఱకలయొక్క) మొత్తమువలె, పాఱెన్ = పలాయితమాయెను.

విష్ణుద్వేషులయిన రక్షః పిశాచాదులు ఆచిత్రమును దేవతలతోఁగూడ చూచుచున్నవారై అంతలో గరుడుని ఱెక్కలగాలి సోఁకఁగానే భయపడినవారై చేటలగాలికి కళ్లాన తఱకలం బోలె పరారి యైరి.

ఇట పద్యాదిలో 'సామర దిదృక్షు' అని పాఠాంతరము కలదు. - సామర = దేవతలతోఁ గూడుకొన్నవారై - దిదృక్షు = చూడఁగోరువారైన, అనియర్థము, ఈపాఠమున - స + అమర అను ఛేదము కలదు; 'క్షః' అనుచోట శబ్దచ్ఛేదములేదు, కాన యతిభంగము. 'పిశాచ' అను శబ్దమున 'పిశిత మశ్నాతి' అను వ్యుత్పత్తిచేత - 'పిశ + అచ' - అని శబ్దచ్ఛేదము కలదు గావున - 'సామర దిదృక్షు రక్షః పిశాచ ఖస్థ' అని పఠించిన యతి సరిపడును. 'సామర' పాఠపక్షమున మంచిధాన్యమువలె దేవతలు నిలిచినారనియు, పొల్లువోలె రక్షః పిశాచులు పాఱిపోయిరనియు భావము. 'కళ్లానన్' - 'కళ్లమునన్' అనుటకు 'మానుగ ధృతరాష్ట్రుఁడు ప్రా। ణానం గలుగంగ' అను నిత్యాది ప్రయోగములంబట్టి వచ్చిన రూపాంతరము. 'పాఱుపెనుఁబొల్లు'-పా. పాఱిచనుపొల్లు.

క. నీరంధ్రకుసుమధారా। సారచర చ్చంచరీక సంకుల కల ఝం
కారానుకారి సంస్తవ। కారి మునిస్తోమ సామగానం బెసఁగెన్. 14

నీరం...బు - నీరంధ్ర=దట్టమయిన (నిర్ + రన్ధ్ర=సందులేని=దట్టమయిన) - కుసుమ = పువ్వులయొక్క - ధారా ఆసార = తెంపులేని వర్షమందు ('ధారా సంపాత ఆసారః' అమ.) - చరత్ (పా. సరత్) = సంచరించుచున్న - చంచరీక = తుమ్మెదలయొక్క ('ఇన్దిన్దిర శ్చఞ్చరీకః' - అమ.) - సంకుల = కలగొనిన ('అథ సంకులం। పరస్పరాహతవచ స్యుత్కీర్ణే వ్యాకులేఽపి చ' - నానా.) - కల = అవ్యక్త మధురమైన - ఝుంకార = జుంజుం జుమ్మనెడి ధ్వనిని, - అనుకారి = పోలిన (సామగానమునకు విశేషణము) - సంస్తవకారి = స్తోత్రములు చేయుచున్న ('స్తవః స్తోత్రం స్తుతి ర్నుతిః' అమ.) - మునిస్తోమ = నారదాదియోగిబృందముయొక్క ('స్తోమః స్తోత్రేఽధ్వరే బృన్దే' అమ.) - సామగానంబు = సామవేదముయొక్క పాట ('సామ క్లీబ ముపాయస్య భేదే వేదాన్తరేఽపి చ' అమ.), ఎసఁగెన్ = ఒప్పెను.

ఆసమయమందు మహామును లచ్చోటికి విచ్చేసి భగవంతుని దర్శించి సామగానము చేసిరి. దేవతలు పూలవానలు గురిసిరి. ఆగానము అప్పుడు ఆపుష్పవర్షములోని తుమ్మెదల ఝుంకారమునకు అనుకరణమువలె నుండెను.

'వేదానాం సామవేదోఽస్మి' - 'అనఁగా వేదములలో నేను సామవేదమను' అని గీతలో భగవంతుఁడే చెప్పుకొనియుండుటచేత సర్వవేదశ్రేష్ఠమయిన సామవేదమును, భగవంతుఁడు సామగానలోలుఁ డగుటచేత, తత్ప్రీత్యర్థము భక్తిచే పాడి రనుట. తుమ్మెదలు ఎట్లు శ్రుతి హెచ్చించుచును, తగ్గించుచును శబ్దించునో, అట్లే మునులును గానములో శ్రుతి మార్చుచుండి రనియు, ఎల్లతుమ్మెదల రావములును ఒకటేరావ మైనట్లు ఎల్లమునులును ఒక రారంభించిన

పాటయందే కడుమంచిరుచులను పాడి రనియు, సామ్యసంపద. ఆపాటలలో మాధుర్యమున్నమాత్రమే గాక, ఈ స్తోత్రములు పంకజములగాను ప్రేమముగాను పాడుట సామ్యమును మఱియు పోషించుచున్నది. - ఉపమాలంకారము; వృత్త్యనుప్రాసము.

తే. అట్లు ప్రత్యక్షమైనపద్మాక్షు నంత
రిక్షమునఁ గాంచి, ముని ప్రమోదాక్షిజలము
నిగుడఁ బులకించి, కరటిఘంటికలె తాళ
ములుగ ని ట్లని యమ్మహాత్ముని నుతించె. 15

అట్లు, ప్రత్యక్షమైన పద్మాక్షున్ = కమలముం బోలిన కన్నులుగల శ్రీహరిని ('దైత్యారిః పుణ్డరీకాక్షో గోవిన్దో గరుడధ్వజః' అమ.), అంతరిక్షమునన్ = ఆకాశమందు కాంచి, ముని = విష్ణుచిత్తుఁడు, ప్రమోద అక్షిజలము = ఆనంద బాష్పములు ('ముత్ప్రీతిః ప్రమదో హర్షః ప్రమోదా మోద సమ్మదాః। స్యాదానన్దథు రానన్దః శర్మ శాత సుఖాని చ' అమ.), నిగుడన్ = ఉప్పతిల్లఁగా, పులకించి = గగుర్పాటుని, కరటిఘంటికలె = ఏనుఁగుయొక్క ఘంటలనాదములే ('కరటో గజగణ్డే స్యాత్' మేది. - కరట మనఁగా ఏనుఁగుయొక్క గండస్థలము, అది కలది గావున ఏనుఁగుకరటి - ఘంటికాశబ్దమునకు లక్షణచేత తన్నాద మర్థము.), తాలములుగన్ = (స్తోత్రముం బాడుటలోని) కాలక్రియలయొక్క కొలఁత కాఁగా ('తాళః కాల క్రియామానమ్' అమ.), ఇట్లు అని = ఈవక్ష్యమాణ పద్యార్థములచేత, ఆమహాత్మునిన్ = పరమాత్మయైన యా మహావిష్ణువును, నుతించెన్.

'కరటిఘంటికలె తాళములుగన్' - అనఁగా ఏనుఁగుమెడలో వ్రేలుచున్న గంటలనే తాళముగా చేతులం దాల్చి వాయించుచు భగవంతుని స్తుతులు పాడెను - అనుట. ఆకరములయం దట్లే యున్నది:—

'తాళాన్ గృహీత్వా కరిరాజఘంటే తన్మంగళాశాసనగేయ మాహ.' దివ్యసూరిచ. 5 (69).

'ఈసాబ గీవిలాసకళ లీపిరు లింతవహించు నీగుణో
ద్భాసికి దృష్టిదోషములు దాఁకక పోవలె నంచుఁ బ్రేమవీ
క్షాసమవాప్తిఁ దాళములుగా గజఘంటలు పూని మంగళా
శాసనమప్పు డిట్లనుచుఁ జల్పె మనోహరగానలీలలన్'. పరమయోగి. 4 (37).

'ఘంటికల' - అని ఏకవచనపాఠమే పెక్కువ్రాఁతప్రతులయందు అగపడుచున్నది. కాని అది మూలమునకు విరుద్ధము.

—* విష్ణుచిత్తుఁడు శ్రీమహావిష్ణువును స్తుతించుట *—

కవిరాజ విరాజితము

జయ జయ దానవదారణకారణ శార్ఙ్గరథాంగగదాసిధరా,
జయ జయ చంద్రదినేంద్రశతాయుత సాంద్రశరీరమహఃప్రసరా,
జయ జయ తామరసోదరసోదర చారుపదోద్ధృతగాంగఝరా,
జయ జయ కేశవ కేశినిషూదన శౌరి శరజ్జలజాక్ష హరీ. 16

తా... తా - దానవ = అసురులయొక్క ('అసురా దైత్య దైతేయ దనుజేన్ద్రారి దానవాః' అమ.) - దారణ = చీల్చుటకు (సంహారమునకు) - కారణ = కరణములయిన (సాధనము లయిన - 'కారణం ఘాతకే హేతౌ కరణే' - హైమ.) - శార్ఙ్గ = (శృంగ) ధనుస్సు ('చాపః శార్ఙ్గం మురారేస్తు' అమ.) - రథాఙ్గ = (సుదర్శన) చక్రము ('చక్రం రథాఙ్గమ్' అమ.) - గదా = (కౌమోదకియను పేరి) గుదియయు - అసి = (నందక మను పేరు) కత్తియు - ఏనిరొక్క (ఏనిని) - ధరా = తాల్చువాఁడా, జయజయ = సర్వోత్కృష్టుఁడవుగా నుండుము. [ఆదరాతిశయముచేత రెండు మారులు చెప్పుట]; చంద్ర - చంద్రులయొక్కయు,... దినేంద్ర = సూర్యులయొక్కయు - శత = నూరులయొక్క (నూఱులకొలఁది) - అయుత = అయుతములవంటి (అయుత మనఁగా పదివేలు) - సాంద్ర = దట్టమయిన - శరీర = దేహముయొక్క, మహః = తేజస్సుయొక్క ('మహ స్త్వుత్సవతేజసోః' - అమ.) - ప్రసరా = వ్యాప్తి కలవాఁడా, జయజయ. తా ... రా - తామరస = పద్మముయొక్క ('తామరసం పద్మే తామ్ర కాఞ్చనయో రపి' - మేది.) - ఉదర = లోపలనికి సోదర = తోఁబుట్టువైన (అనఁగా తత్తుల్య మయిన) - చారు = అంద మయిన - పద = అడుగుచేత, ఉజ్ఝిత = వెలువరింపఁబడిన - గాంగ = గంగాసంబంధియైన - ఝరా = ప్రవాహముకల వాఁడా, జయజయ; కేశవ = బ్రహ్మశివులకు ఉత్పత్తికారణమైనవాఁడా [కః = బ్రహ్మ - ఈశః = శివుఁడు - కేశౌ = బ్రహ్మశివులను - వాతి = పొందువాఁడు, - వాగతౌ. - ('శంభోఃపితామహో బ్రహ్మపితా' అని పద్మపురాణములో మహావిష్ణువర్ణనము), కేశి - నిషూదన = కేశి (యనురక్కసుని) సంహరించినవాఁడా, శౌరి = శూరుఁ డనువాని వంశమునఁబుట్టినవాఁడా, శరత్ జలజ అక్ష = శరత్కాలంపుఁ గమలములవంటి నేత్రములు గలవాఁడా, హరీ = నారాయణుఁడా;

దానవులను సంహరించుటకు సాధనము లగు చాప చక్ర గదా ఖడ్గములు ధరించువాఁడా, చంద్రసూర్యుల నూఱులకొలఁదియయుతముల కాంతితో సమాన మయిన దేహకాంతి గలవాఁడా, గంగానదికి జన్మస్థానమయిన యడుగుఁ దామర గలవాఁడా, బ్రహ్మశివులకు మూలమైనవాఁడా, కేశియను దానవుని సంహరించినవాఁడా, శూరుఁడను యాదవుని వంశమున జనించినవాఁడా, శరత్కాలపుఁ దామరలవంటి నేత్రములు కలవాఁడా, పాపమును హరించువాఁడా, నీవు సర్వోత్కృష్టుఁడవుగా నుండుము.

'ధరా' 'ప్రసరా' ఇత్యాది సంబుద్ధి దీర్ఘములచేత ఈపద్యము తెలుఁగేగాని సంస్కృతము గాదని తెలియ నగుచున్నది. అట్లుండఁగా, 'జయ' అనునది మాత్రము తెలుఁగుకవులు ఇట్టి స్తోత్రములందు వాడిన సంస్కృతపదము - ఇందు ద్వితీయపాదమున దండిమతమున అధూతోపమ, దర్పణకారాదిమతమున ఉత్ప్రేక్ష.

'సర్వపద్మ ప్రభాసారః సమాహృత ఇవ క్వచిత్
త్వదాననం విభా తీతి తా మధూతోపమాం విదుః.' దండి.

ఇది కవిరాజవిరాజిత వృత్తము, ఇందులకు అప్పకవిలక్షణము—

'రహిన జనద్వ మునకు గవిరాజవిరాజిత మష్టధరాధ్రిగిరుల్' - నజ జజ జజ జ వ గణములు - ౮, ౭, ౭. అక్షరములయందు యతులు. ఈపద్యము మనుచరిత్రమందునుం గలదు. యతి ఒకటియే.

—* మత్స్యావతారము *—

ఉ. దివిజద్వేషి సుదారవారిచరమూర్తిం జించి, చాతుర్య మొ
ప్పవడిం జౌకపుఁదెల్లకాచుగమి దంభం బొంద మైఁ దాల్చి, వే
దవిశుద్ధాక్షర పంక్తిఁ గ్రమ్మఱఁగ వేధం జేర్చెదో నాఁగ, న
ద్భువనం బబ్ధిసితాంబుబిందు లలమం బ్రోద్యద్రుచి దాఁటవే. 17

దివిజద్వేషిన్ = సురశత్రువగు సోమకుని, ఉ...ర్తిన్ - ఉదార = గొప్పదైన ('ఉదారో దాతృ మహతోః' - అమ.) - వారిచర = మీనముయొక్క - మూర్తిన్ = దేహముచేత ('స్త్రియాం మూర్తి స్తను స్తనూః' అమ.) - చించి = చీల్చి, చాతుర్యము = నేర్పు, ఒప్పన్ = తగియుండఁగా - చౌకపుఁదెల్లకాచుగమిదంభంబు ఒందన్ = చతురశ్రమైన తెల్లని పొలుసుల సమూహముయొక్క మిషకలుగునట్లుగా ('కపటోఽస్త్రీ వ్యాజ దమ్భోపధయశ్ఛద్మ కైతవే' అమ.), మైన్ = (నీ) దేహమున, తాల్చి = ధరించి, వేదవిశుద్ధ అక్షరపంక్తిన్ = వేదములయొక్క తెల్లనైన వర్ణముల వరుసను, వడిన్ = శీఘ్రముగా, క్రమ్మఱఁగన్ = మరల - వేధన్ చేర్చెదో నాఁగన్ = బ్రహ్మకు కొనిపోయి యిచ్చెదవో యనునట్లుగా, తద్భువనంబు = ఆబ్రహ్మయొక్క లోకమును ('అథో జగతీ లోకో విష్టపం భువనం జగత్' అమ.), అబ్ధిసిత అంబుబిందులు=సముద్రముయొక్క తెల్లని ('అవదాత స్సితో గౌరో వలక్షో ధవళోర్జునః' అమ.) నీటిబొట్టులు, అలమన్ = కమ్మునట్లుగా, ప్రో...చిన్ - ప్రోద్యత్ = మిక్కుటముగా పైకి పర్వుచున్న - రుచిన్ = కాంతితో, దాఁటవే = దాఁటిపోవా.

స్వామీ, నీవు వేదచోరకుఁడైన సురారిని సోమకుని మహామత్స్యాకృతిం దాల్చి సంహరించి సత్యలోకముమీఁదుగా నీలోకమైన వైకుంఠమునకుం జన్న నాఁటి నీవృత్తమెట్లుండె ననఁగా; - వేదవిశుద్ధాక్షర పంక్తులను తెల్లని చచ్చవుకపుఁ బొలసుబారుల రూపమున నీవు నీమేనఁదాల్చినవాఁడవై, మహార్ణవమునందలి నీయాదాంట్లచేత లేచి బ్రహ్మలోకమెల్ల నలమిన నీటిబొట్లరూపమున బ్రహ్మకు వెండియు ఇచ్చుటయో యనునట్లుగా నొప్పారుచుండెను.

'చౌకపు' - దేవనాగరాక్షరములు చచ్చవుకముగా నుండును గావున ఆసామ్యముకై యీవిశేషణము పెట్టఁబడినది. - 'సిత' - 'అభాస్వరం శుక్లం జలే' అని తార్కికులు చెప్పుదురు. ఆశుక్లవర్ణమును ఇటం జెప్పుట అక్షరములు శుద్ధములు గావున తత్సామ్యబోధకము. - 'ప్రోద్యద్రుచిన్' - ఆయుప్పునీటి మెట్లచేతను వైకుంఠమున కేఁగుచున్న యీమహాతేజముచేతను బ్రహ్మాదులకు మహావిష్ణువు సోమక సంహారముం గావించి నిజలోకమున కేఁగినాఁడని యెఱుకపడుటయు, అంతట వారికి వేదములు మరల ఆవిర్భవించుటయుం, గలిగెనని భావము. - సాపహ్నవోత్ప్రేక్షాలంకారము. ఈపద్యము మనువులోనుం గలదు.

చ. ఎలమి యుగాంతవారి కెదు రెక్కుతఱిన్ వడిఁ బాలుగహ్వారం
బులఁ జనునీటివెల్లి బడిఁ బోవు సపక్ష నగోరువాశ్చరం
బులు దనుఁ దాఁకఁ దద్గతత మ్రోయు నజాండమ దైత్యు వేదపం
క్తులు గొని కూల్చినట్టి జయదుందుభిఁ జేసితి కా మురాంతకా. 18

మురాంతకా = మురాసురుని సంహరించినవాఁడా, (నీవు), ఎలమిన్ = సంతోషముతో, యు...కిన్ - యుగాంత = ప్రళయమందలి ('సంవర్తః పరివర్తః క్షయో యుగాన్తో జగద్వినాశశ్చ' హలా.) - వారికిన్ = నీళ్లకు, ఎదురెక్కుతతిన్ = ఎదురుగా నీదెడు సమయమందు, వడిన్ = వేగముగా, తా...లన్ - తాలు = దవుడలయొక్క - గహ్వరంబులన్ = గుహలలోనికి (గుహలవంటి పుక్కిళ్లలోనికి అనుట - 'గుహాదమ్భౌ గహ్వరే ద్వే' - అమ.), చనునీటివెల్లిబడిన్ = ప్రవహించుచున్న నీళ్లవెల్లువతోఁగూడ, పోవు సపక్ష నగ ఉరు వార్చరంబులు = ప్రవేశించుచున్న ఱెక్కలతోడి కొండలును గొప్ప జలచరములును ('శైల వృక్షౌ నగా వగౌ' - 'ఆపః స్త్రీ భూమ్ని వార్వారి' అమ.), తద్గతతన్ = దానిని పొందిన దగుటవలన (అపుక్కిటియందున్న దగుటవలన), తనున్ - బ్రహ్మాండమును, తాఁకన్ = తగులఁగా, మ్రో...మ - మ్రోయు = మొరయుచున్నట్టి - అజాండము = బ్రహ్మాండమునే, దైత్యున్ = వేదముల హరించిన సోమకాసురుని, వేదపంక్తులు గొని = వేదములవరుసలను (ఎల్లవేదముల ననుట) ఒడిచికొని, తూల్చినట్టి జయదుందుభిన్ = సంహరించినందులకైన గెలుపుం దెలిపెడు, భేరినిగా ('భేరీ స్త్రీ దున్దుభిః పుమాన్' అమ.), చేసితిగా = ఒనర్చితివిగదా.

నీవు మత్స్యమూర్తివై సోమకాసురునివలననుండి వేదములం దివిచికొని వానిని సంహరించి ప్రళయజలప్రవాహమునకు ఎదురీఁదుచున్నప్పుడు, అప్పటివఱకు సముద్రములో దాఁగియుండిన ఱెక్కలతోడి మైనాకాది పర్వతములును తిమి తిమింగిల తిమింగిలగిలాది మహామత్స్యములును ఆప్రవాహముచే వివశములై కొట్టుకొనివచ్చి గుహలవంటి నీపుక్కిళ్లలోనికిఁ జొచ్చి, నీవు నీ పుక్కిళ్లలోనే పిమ్మటికై పదిలముగానుంచుకొనియున్న బ్రహ్మాండమునకే దవాలునం దగులఁగా, ఆమొరయుట ఆవేదగ్రహణసోమకాసురసంహారరూపజయమునకైన దుందుభి వాదనముగా నొప్పెనుగదా. - ఆబ్రహ్మాండధ్వానముచేత నీవిజయము ప్రకటమాయె నని భా.—

పూర్వము పర్వతములకు ఱెక్కలుండిన వనియు, ఇంద్రుఁడు వజ్రాయుధముతో ఆఱెక్కలను పడఁగొట్ట దొరంకొనఁగా, మైనాకాదిపర్వతములు సముద్రములో దాఁగి, తమ ఱెక్కలను కాపాడుకొన్న వనియు, పురాణకథ. ప్రస్తుత జలప్రవాహము ప్రళయసంబంధి యైనను శ్రీహార్యవతారమైన మహామత్స్యము మత్స్యజాతిస్వభావోచితముగా దానికి ఎదురెక్కినదిగాని, ఆవెల్లి సర్వనాశక మగుటచేత, ఇతరమహామత్స్యములు అట్లు ఎదురు పోలేవాయెను సరియేగదా, అవశములై దానితోఁగూడఁ గొట్టుకొని పోయినవాయెను; - అని స్వభావోక్తి. జయప్రకటనరూపక్రియార్థమై అజాండమునకు దుందుభిరూపపరిణామము చెప్పినందున పరిణామము.

తద్గతత - పా. (1) గద్గదత, (2) గ్రక్కదల. ఈపద్యము మనువులోనుం గలదు.

చ. మితి గడవం దిమింగిలత మెయ్మెయిఁ బెంచిన నీదు వాతఁ గు
త్సితపలలాశియైనచిఱుఁజేఁపది ద్రెళ్లుట నీవు మ్రింగుటే?
శ్రుతు లగునూరుపుల్మగుడఁ జొచ్చుతఱి న్భవదేధనైధన
స్థిత జవశక్తి నీడ్చికొని తెచ్చుటకాక తదల్పతాల్పతన్. 19

తిమింగిలతన్ = మహామత్స్యత్వమున - (మహామత్స్యమూర్తివి అని భావము), - తిమింగిలాది స్వరూప మిట్లు చెప్పఁబడి యున్నది.—

'అస్తి మత్స్యస్తిమి ర్నామ శతయోజన మాయతః,
తస్తం గిలతి మత్స్యస్స తిమిఙ్గిల ఇతీరితః,
తిమిఙ్గిల గిలోఽప్యస్తి తద్గిలోఽప్యస్తి రాఘవః.'

మిలిగడతఱ = కల్పము ముగియఁగా, మెయ్మెయిఁ = అవలీలగా, పెంచిన (నీవు), నీమువాతఁ = నీనోటిలోపలికి, తత్పిత పలలాశి ఐన చిఱుఁజేఁప అది = ముక్కుడి రక్కసుం డయిన యాచిన్న చేఁప ('పలాశి వృత్త రక్షసోః, మేది. - 'పిశితం తరసం మాంసం పలలం క్రవ్య మామిషమ్', 'స్యాచ్చామిషే పలమ్' అమ.), తెగ్గుట=దొరకుట, (ఏమనఁగా?), శ్రుతులు అను ఊరుపుల్ = వేదము లనెడు (నీ) నిశ్వాసములు ('శ్రుతిఃస్త్రీ వేద ఆమ్నాయః' అమ.), మగుడఁ జొచ్చుతఱిఁ = మరల నీ నోటం బ్రవేశించునప్పుడు, భ... క్తి - భవత్ = నీయొక్క - ఏధనవేధన = ఒక్కొక్క పెంపుచేతను (పెరిఁగిన కొలఁదియు) - ఏధిత = పెంపఁబడిన ('ఏధ వృద్ధౌ' ధా. పా.) - జవ = వేగముయొక్క ('రంహ స్తరసీ తు రయః స్యదః జవః' అమ.) - శక్తిఁ = బలముచేత, త...తఁ - తత్ = ఆపలలాశియొక్క - అల్పతాల్పతఁ = మఱియు మఱియు చిన్నదగుటచేతను, ఈడ్చికొని తెచ్చుటకాక = నీనోటిలోనికి బలాత్కారమున కొట్టుకొని వచ్చుటగా నున్నదిగాని, నీవు, మ్రింగుటే = మ్రింగుట యేమోగాదు (ఏకారము ప్రశ్నార్థకము).

ప్రళయకాలమందు నీవు నీతిమింగిలమూర్తిని అపరిమేయముగా అవలీలగా పెంచుకొన్నవాఁడవై, మహావిపులమైన నీనోట వేదచోరకు సాతుద్రరక్కసుని ఒక చిన్నచేఁపంబోలె మ్రింగుట ఎట్లుండెననఁగా - మ్రింగుటవలె నుండలేదు, వాఁడు చోరించిన వేదములైన నీయూర్పులు నీవు మహత్తరముగా పెరిఁగిన కొలందియు ప్రవాహవేగముచే హెచ్చినవై మరల నీనోరం బ్రవేశించునప్పుడు వానినిగూడ నీనోటిలోనికి కొట్టుకొనివచ్చుటగా నుండెను. వేదములు భగవంతుని తొలియూర్పులనుండి వెడలినవని పురాణములందు ప్రసిద్ధము. 'తస్మాత్తేఽపానాత్త్రయో వేదా అజాయన్త' అని శ్రుతి. - సాపహ్నవోత్ప్రేక్షాలంకారము. - 'మెయిమెయి' అనుచో 'చెద్దము' లోనగుదానియందుంబోలె ఇత్వలోపముచేప 'మెయ్మెయి' అని అయినది. - 'మేటిమగల్బలంబెడలి మెయ్మెయి మార్కొనలేక పాఱినఁ' ఇత్యాది ప్రయోగములు నిర్వచనోత్తర రామాయణ భారతాదులందు కలవు.

—* కూర్మమూర్తి *—

మ. జలపూరప్లవమానమృణ్మయమహీసంరక్షకై గార యీ
బలె ముక్తామణిశుక్తిశంఖనికురంబం బెల్లఁ జూర్ణంబుగా
బలభిద్వజ్రసదృక్షజోపరిపరిభ్రామ్యన్మహామందరా
చలసంఘృష్టిఘురట్ట మైనకమఠస్వామి న్నినుం గొల్చెదఁ. 20

జల...క్షకై - జలపూర = నీటి ప్రవాహమందు ('పూరో జలప్రవాహేస్యాద్ వ్రణ సంశుద్ధి భక్ష్యయోః' - మేది.) - ప్లవమాన= తేలుచున్న - మృణ్మయ=మట్టియొక్క వికారమైన - మహీ= = భూమియొక్క - సంరక్షకై = కాపుదలకొఱకు, గారయీబలెఁ = గచ్చుచేయుటకో యనునట్టుగా, ముక్తా...ంబు - ముక్తామణి = ముత్తెము లనెడి మణులు - శుక్తి=ముత్తెపుఁజిప్పలు - శంఖ = సంకులు (అను వీనియొక్క.) - నికురంబంబు - సమూహము ('స్త్రియాం తు సంహతి

ర్పృష్ఠం విపులమప్యుం కఠమప్యుకమ్' అను.), ఎల్లన్ - సమస్తమును, చూర్ణంబుగాన్ = నుస్న మగునట్లుగా ('చూర్ణో ధూళౌ క్షారభేదే' అని.), బల...ము - బలభిత్ = ఇంద్రునియొక్క - వజ్ర=వజ్రాయుధముతో - సదృక్ = సమానమైన - నిజతనుపరి = తనపైభాగమందు - పరిభ్రామ్యత్ = తిరుగుచున్న - మహాత్ = గొప్పదైన - మందరాచల=మందరపర్వతముతోడి - సంఘృష్టి = ఒరపుడికచే, - ఘరట్టము = (క్రింది) తిరుగలి ('గోధూమాది పేషణ పాషాణో ఘరట్టః' అని సైమథ వ్యాఖ్య)- వన - కమఠస్వామిన్ = తాఁబేటి దొరవు ('కూర్మే కమఠ కచ్ఛపౌ' అను. 'స్వామీ ప్రభువిశాఖయోః' అని.) నిమన్, కొల్చెదన్.

సాగరమథనకాలమందు ఆదికూర్మము వీఁపుపై మందరపర్వతము తిరుగుడువడుచుండుటయు వానివడుము ముత్తెములు ముత్తెపుంజిప్పలు శంఖములును సున్నమువలె నలిగిపోవుటయుం జూడఁగా నెట్లుండె ననఁగా, మట్టి మొత్తమయినభూమి నీటివెల్లిలో తేలుచుండుటచేత దినదినమునకు వాని కరఁగి పోవునే యని, స్థిత్యధికృతుఁడ వైన నీవు శంకించినవాఁడవై, అట్లు కరంగనీక కాపాడుటకై భూమికి గారవూయుటకై, ఓస్వామీ, నీవు, కమఠరూపివై వజ్రాయుధమువలె కఠినమైన నీ వీఁపును క్రింది తిరుగలిగా నుంచి మందరమును పైతిరుగలిగా చేసి ఆముక్తాశుక్తి శంఖములను సున్నముగా నూరించుచున్నావో యనున ట్లుండెను. - ఉత్ప్రేక్ష.

ముక్తాశుక్తిశంఖములు సున్నమగుట ప్రసిద్ధము. 'బలభిద్వజ్రసదృక్' - అంతకఠినము కాదేని అది మందరపర్వతమునకును దానిరాపిడికిని ఆఁగదు. తాఁబేటివీఁపుయొక్క కఠినత విదితమే. ఈపద్యము మనువులో కలదు.

—* వ రా హ మూ ర్తి *—

చ. ఒకమఱి బుడ్డగింప విలయోదకము ల్పయి కుబ్బి, చిప్ప వ్ర
చ్చుకొని, మహాభ్రవీథిఁ జన, సూకరత న్మెయి వెంచి, వెండి క్రిం
దికిఁ గయివ్రాలు తత్సలిలనిర్మలధార నదఃపరస్ఫుర
త్ప్రకృతికి నీ యజాండమునె బంగరు ముంగఱఁగా నొనర్పవే. 21

(స్వామీ నీవు) - సూకరతన్ = వరాహత్వమందు - మెయి = శరీరమును, పెంచి, ఒక మఱి = ఒక్కమాఱు, బుడ్డగింపన్ = ముట్టెతో కెళ్లగింపఁగా, విలయోదకముల్ = ప్రళయజలములు, పయికిన్, ఉబ్బి = లేచి, చిప్ప = బ్రహ్మాండపు గుల్లను, వ్రచ్చుకొని = దూసి, మహాభ్రవీథిన్ = ఆవెలుపలియాకాశమార్గమందు, ('అభ్రం మేఘే చ గగనే ధాతుభేదే చ కాఞ్చనే' అని.), చనన్ = పోఁగాను, వెండి = మరల, క్రిందికిన్, క...రన్ - కయివ్రాలు = వంపుగా వాలిపడుచున్న - తత్ సలిల నిర్మలధారన్ = ఆనీటియొక్క స్వచ్ఛమైన పడుచున్న పరంపరచేత ('సలిలం కమలం జలమ్' అను.- 'ధారా ఘోటకాపి సేనాగ్రం పతదమ్బ్వాది సంతతిః' నానా.), అ...కిన్ - అదః=బ్రహ్మాండమునకంటె - పర=అవలిదైన - స్ఫురత్ = ప్రకాశించుచున్న - ప్రకృతికిన్ = మాయకు, ఈయజాండమునె = ఈబ్రహ్మాండమునే, బంగరు ముంగఱగాన్ = బంగారపు ముక్కుఱగా, ఒనర్పవే = చేసితివిగదా.

భగవంతుఁడా! వరాహావతారమందు దేహమును మహత్తరముగా పెంచుకొని ప్రళయపు నీటివెల్లిని ఒకమాఱు ముట్టెతో పొడిచి యెగఁజిమ్మఁగా, అప్పుడు ఆపొడిచిన వేగముచేత నీరు

బ్రహ్మాండమును తన్ను పైకి ఎగచిమ్ముచుండి క్రిందికి పడుచున్నప్పుడు, అకేటపుటి ధారతోడి యీ బ్రహ్మాండము సకలసృష్టికిం గారణభూతురాలై దానికి జలిగాయున్న ప్రకృతికాంతకు భగవంతుండు చేయించిపెట్టిన బంగారపు ముంగఱయో యన నొప్పుచుండెను.- ఉత్ప్రేక్షాలంకారము. అతిశయోక్త్యనుప్రాణితము.

ఇట 'ముంగఱ' అనునది - సన్నపాటి బంగారపుఁగాఁడకు కాఁడ కనఁబడనియట్లుగా సన్నముత్తెములు గ్రుచ్చి నడుమ పెద్దబంగారపుఁ బూసను గ్రుచ్చినదిగా నుద్దేశింపఁబడినది. 'నిర్మలధార, అనుటచేత సన్నముత్తెములు గ్రుచ్చినది యని లభించుచున్నది. కాఁడకుం బూసకుం జేర్చియు ముంగఱ యని వ్యవహారము; ప్రాధాన్యముచేత పూసకు మాత్రమె అభ్యవహారము కలదు.—'అధర మాధుర్య భిక్షాగతం బగుసుధా ఘుటికనా ముంగఱ కదురుపఱచి' - శృం. నై. బంగరుకాఁడకు ముత్తెములు గ్రువ్వకయే పెద్దపూసగామాత్రము ఒకపెద్ద ముత్తెముం గ్రుచ్చుటయుం గలదు. ఇట బంగరుపూసగా చెప్పుటకుం గారణమే మన బ్రహ్మాండము బంగారుగ్రుడ్డు-

'అప ఏవ ససర్జాదౌ, తాసు వీర్య మపాసృజత్,
త దణ్డ మభవ ద్ధైమం, సహస్రాంశు సమప్రభమ్.' మనుస్మృతి.

'బుడ్డగించుట' వరాహచేష్ట - దానిని భగవంతుఁడు కావించుట ప్రళయజలమును తీర్చి భూమిని రక్షించుటకు. వశీకృతయైనభగవంతుని కాంతునిఁ గాను, ప్రకృతిని తత్కాంతఁగాను, భావించుట ప్రసిద్ధము; కాంతుఁడు కాంతకు నగలుచేయించి పెట్టుటయుం బ్రసిద్ధమే. 'మెయివెంచి'- ఒకమాఱు బుడ్డగించినమాత్రాన ప్రళయజలమెల్ల ఎరిగిపోవునంతటి మహత్తరరూపమును వరాహభగవంతుఁడు దాల్చె నని భావము. - 'బుడ్డగించుట' - బుడ్డవలె అనఁగా తోరంపుమొత్తముగా లేచునట్లు పొడిచి యెత్తుట. - 'మహత్' అనుటచే బ్రహ్మాండమునకు లోనిదైన యాకాశము గాదు, వెలుపలిది అని భావము. మనువులోని సూకరావతారవర్ణనము దీనింబోలియున్నది.

—* నృసింహమూర్తి *—

మ. అసురేంద్రాశయకుండికాచ్ఛరుధిరవ్యాప్తస్వకచ్ఛాయఁ గాం
చి సముద్యత్ప్రతిసింహమత్సరమిళచ్ఛేష్టఁ దదుద్దామదీ
ర్ఘసటాఘాటముఁ బెల్లగించుగతి నాంత్రశ్రేణిఁ గిన్కఁ వెరం
జు సితక్రూర భవన్నఖావళులు ప్రోచు న్మర్త్యపంచాననా. 22

మర్త్యపంచాననా = ఓనరసింహా - ('మనుష్యా మానుషా మర్త్యా మనుజా మానవా నరాః' - 'సింహో మృగేన్ద్రః పఞ్చాస్యః' - అమ.), అసు...యఁ - అసురేంద్ర = దానవ రాజయిన హిరణ్యకశిపునియొక్క - ఆశయ = హృదయము నెడు ('ఆశయా స్థాన తాత్పర్యే' నానా.— లక్షణచేత తాత్పర్యస్థాన మగు హృదయమును చెప్పుచున్నది) - కుండికా = కుండమునందలి ('కుణ్డం పిఠరే తోయాధారవిశేషేచ వహ్నౌ గర్తేచ' - నానా.) - అచ్ఛ = తేటయయిన - రుధిర = నెత్తుటియందు - వ్యాప్త = పర్వియున్న - స్వక = తనదైన ('స్వో జ్ఞాతా వాత్మని స్వం త్రి ష్వాత్మీయే స్వోఽస్త్రియాం ధనే' అమ. స్వైకస్వకా.) - ఛాయఁ = ప్రతిబింబమును ('ఛాయా సూర్యప్రియా కాన్తిః ప్రతిబిమ్బ మనాతపః' అమ.) - కాంచి = చూచి, స...ష్టఁ - సముద్యత్ = (తన) మీఁదికి వచ్చుచున్న - ప్రతిసింహ = వైరిసింహము నెడి - మత్సర = క్రోధముతో ('మత్సరా

మంకీ కాయాం స్యా త్సాత్సర్య క్రోధయోః ప్రమాణే' మేది.) - మిళత్ = కూడుకొన్న, చేష్టక = వ్యాపారముగా, త...ము - తత్ = అప్రతిసింహముయొక్క - ఉద్దామ = ఉత్కటము మయిన - దీర్ఘ = విడుదలైన - సటా = జూలుయొక్క ('సటా జటా కేసరయోః' మేది.) - ఘటమున = సమూహమును, పెల్లగించుగతిన = పెఱికివైచురీతిగా, ఆం...త్రిన అంత్ర = ప్రేవులయొక్క ('అన్త్రం పురీతత్' అమ.) - శ్రేణిన = వరుసను, కిన్కన = కోపముతో వె...లు - వెరంజు = జవురుకొనుచున్న - సిత = తెల్లని - క్రూర = కఠినమైన ('క్రూరా నృశంస ఘోరోష్ణ కఠినాః' హైమ.) - భవత్ నఖ = నీగోళ్లయొక్క, ఆవళులు = పంక్తులు ('వీథ్యాళి రావళిః పఙ్క్తిః' అమ.) - ప్రోచుత = (మమ్ము) రక్షించునుగాక.

నరసింహమూర్తి హిరణ్యకశిపునిగుండియం జీల్చి, ప్రేవులం బెల్లగించివైచుట యెట్లుండె ననఁగా, విశాలమును లోఁతు నయిన భగవంతునిచేష్టచేత చర్మాదిరూపయిన పైకప్పు ఎడలిన యాతని యాహృదయము ఒకనెత్తుటి కుండ అనునట్లుగా నుండెను; అందునుండి భగవంతుఁడు ఆంత్రములం బెకలించి వైచుట, అందు తన ప్రతిబింబమునే తాఁగాంచి, అది తనకు వైరి సింహ మనియు తనమీఁదికి దుముక నుంకించుచున్నదనియు భ్రమిసి దానిజూలును తాఁ బెకలించుట యనునట్లుగా నుండెను.

'కుండిక' యనుటచే హృదయముయొక్క విరివియు పెల్లును లోఁతును నెత్తుటిపెక్కువయు వానిచే అసురుని మహాబలాఢ్యతయు తెలియుచున్నవి. - 'అచ్ఛ' అనుట ఛాయాసిద్ధికి. - 'సముద్యత్' - తాను ఆరుధిరమున కభిముఖుమైనప్పుడు తనఛాయ తన కభిముఖ మగును. తా నెట్లు చేష్టించిన నదియునట్లే చేష్టించును. - 'సిత' - ఉత్తరకాయము సింహమగుటచేత; నరుఁడుగానే యుండిన ఎఱుపుగలిగి యుండును. 'క్రూర'తయు సింహముగో ళ్లగుటచేత. - ఉత్ప్రేక్ష - భ్రాంతిమ దనుప్రాణితము.

ఉ. మునుము న్దెల్పును, దూఱదూఱ మఱి కెంపు, న్వెండియుం దూఱఁ గం
దనగాయం గలనల్పుఁ, దోఁప నఖకోణశ్రేణిచే విక్రమం
బున వాఁ డుగ్రతఁ గొన్నయట్టి విలసన్మూర్తిత్రయీతేజముం
గొను లీల న్విదళింపవే యసురవక్షోభిత్తి మిథ్యాహరీ. 23

మిథ్యాహరీ = ఓమాయాసింహమా ('మృషా మిథ్యా చ వితథే' - 'సింహో మృగేన్ద్రః పఞ్చాస్యో హర్యక్షః కేసరీ హరిః' అమ.), మునుమున = మొదలమొదల, తెల్పును, మఱి = అనంతరము, తూఱదూఱన = చొచ్చినకొలందియు, కెంపున = ఎఱుపును, వెండియున తూఱన = ఇంకనుం జొచ్చి పోఁగా, కందనగాయన = గుండెకాయయందు, కల (=ఉన్నట్టి), నల్పును, తోఁపన = అగపడుచుండఁగా, విక్రమంబునన = పరాక్రమముచేత, వాఁడు = ఆహిరణ్యకశిపుఁడు, ఉగ్రతన = భయంకరత్వముచేత, కొ...మున - కొన్నయట్టి = అపహరించిన - విలసత్ = ఒప్పుచున్న - మూర్తిత్రయీ = ముమ్మూర్తులయొక్క (బ్రహ్మ విష్ణు మహేశ్వరుల యొక్క - 'త్రయీ త్రిమూర్తి వేద్యాం త్రితయే పురన్ధ్ర్యాం సుమతావపి' హైమ.) - తేజమున = తేజస్సును, కొనులీలన = మరలఁ బుచ్చుకొనుచున్నవో యనునట్లుగా, నఖకోణశ్రేణిచేన = గోరికొనల వరుసతో ('కోటిః కోణాగ్ర రేఖా స్యాత్' నానా.), అ...త్తిన - అసుర = అదానవునియొక్క -

నఖోద్భిత్తిక = గోడవంటిదైన, ఱొమ్మును - ('భిత్తిః స్త్రీ కుడ్యమ్' అమ.), విదళింపఁగ = చీల్చి తివిఁగా.

ఱొమ్ముం జీల్చునపుడు తొలుత చర్మపుంగోర తెల్లఁగాను, దానివెంబడిమాంసము ఎఱ్ఱఁగాను, దానివెంబడి గుండెకాయ నల్లగాను, ఉండును గావున, నరసింహమూర్తి హిరణ్యకశిపుని ఱొమ్ముగోడను చీల్చినప్పుడు ఆవరుసను ఆవర్ణములు అగపడుట యెట్లుండె ననఁగా - ఆరక్కసుఁడు విక్రాంతుఁడై ఔద్ధత్యముచేత హరించి తనయందు దిముడ్చుకొన్నవానిని - తెల్లని శివతేజమును, ఎఱ్ఱని బ్రహ్మతేజమును - మరల గోటికొనలచే కైకొనుటయోయన నొప్పారెను. - ఉత్ప్రేక్షాలంకారము.

—* వా మ న మూ ర్తి *—

మ. బలిదైతేయభయాంధకారభరితబ్రహ్మాండగేహంబులోఁ
పలఁ బై మండెడితత్ప్రతాపమయదీపజ్వాల డింద, న్గడుం
దలమై మింటికి గ్రక్కున న్నెగయునుద్యత్తన్మహాచ్ఛాయ నాఁ
గలనీలాంగము శింశుమార మొరయంగాఁ బెంపవే వామనా? 24

వామనా, బలి...పలన్ : బలి = బలిచక్రవర్తి యనెడు - దైతేయ = అసురునివలన, ('అసురా దైత్య దైతేయ దనుజేన్ద్రారి దానవాః' అమ.) - భయ = వెఱపనెడి - అంధకార = చీకటిచేత - భరిత = నిండిన - బ్రహ్మాండ = బ్రహ్మాండ మనెడి - గేహంబులోపలన్ = ఇంటియందు, పైన్ = ఊర్ధ్వభాగమందు, మం...ల - మండెడి = వెలుఁగుచున్న, తత్ = ఆబలియొక్క - ప్రతాపమయ = తేజోరూప మయిన - దీపజ్వాల = దివ్వెమొగ్గ, డిందన్ = అణఁగిపోఁగా, కడున్ = మిక్కిలి, దలమై = దట్టమై, మింటికిన్ = ఆకాశమునకు, గ్రక్కునన్ = తటాలున, నెగ...య - నెగయు = లేచునట్టి - ఉద్యత్ = పైకిలేచి పోవుచున్న (అణఁగిపోవుచున్న) - తత్ = ఆదీపముయొక్క - మహాచ్ఛాయ = గొప్పచీకటి, నాన్ = అనునట్లుగా, కలనీలాంగమున్ = ఒప్పుచున్న నల్లనిదేహమును, శింశుమారము = మొసలియాకృతినున్న, జ్యోతిశ్చక్రమునకు - ఒరయంగాన్ = రాచుకొనునట్లు, పెంపవే = వర్ధిల్లఁ జేసితివి గదా.

ఓ వామనమూర్తీ! బ్రహ్మాండ మనెడియింటిలో బలిచక్రవర్తివలనిభయ మనెడియంధకారము నిండియుండఁగా, నీవు నల్లనిదేహమును క్రిందినుండి పైశింశుమారచక్రమువఱకును పెంచి వ్యాపించుట యెట్లుండె ననఁగా-ఆదానవుని ప్రతాపము-బ్రహ్మాండగేహములో ముల్లోకములపైని ప్రకాశించుచున్నట్టిది - ఉన్నట్టేయుండి యాఱిపోఁగా దాని క్రీనీడ పెన్జీకటియై పైకిం బర్వుటయునుట్లుగా నుండెను. వామనవిజృంభణముచేత భయాంధకారము పోయి ప్రతాపనిర్వాణాంధకారము వ్యాపించె నని భా. - రూపకానుప్రాణితోత్ప్రేక్షాలంకారము.

'శింశుమారము' - శ్రీమన్నారాయణుఁడు నక్షత్రమండలములో మొసలియాకారపునక్షత్రసంఘరూపమున యోగనిద్రం బొందుచున్నాఁడని విష్ణుపురాణ శ్రీమద్భాగవతములందు చెప్పఁబడియున్నది. 'శిశూన్ మారయతీతి శింశుమారః ... శిశువులనుచంపునది.' రూ. శిశుమారః. 'శింశుమార' అను రూపమున అనుస్వారము పృషోదరాదిత్వముచే సాధ్యము. మదీయశృంగారనైషధవ్యాఖ్య 8. (28) చూ.

—* పరశురామావతారము *—

మ. శమితక్షత్త్రకళత్త్రనేత్రజలవర్షావేళ నీకీర్తిహం
సము క్రౌంచస్ఫుటతావకాంబకసుషిం జాఁగంగ నీక్షించి, వ
ర్షము రా నంచలు నంద నేఁడుఁ జను నిచ్చ న్నాటి తచ్చేష్ట వా
యమిఁ; దిర్యక్తతి దా గతానుగతికం బౌఁగా కుఠారీ హరీ. 25

కుఠారీ హరీ = గండ్రగొడ్డలిగలవాఁడ వయిన ('ద్వయోః కుఠారః స్వధితిః పరశుశ్చ పరశ్వథః' అమ.), శమి...శన్ - శమిత = సంహరింపఁబడిన, క్షత్త్ర = క్షత్త్రియులయొక్క, కళత్త్ర = భార్యలయొక్క ('కళత్త్రం శ్రోణి భార్యయోః' అమ) - నేత్రజల = అశ్రులచేత నైన ('అశ్రు నేత్రాంబు రోదనం చాస్ర మశ్రుచ' అమ.), వర్షావేళన్ = వర్షాకాలమందు (ఆయశ్రువులు వర్షములవలె నమితముగాఁ గురిసినందున ఆకాలమున వర్షాకాలమువలె నుండె ననుట - 'స్త్రియాంప్రావృట్ స్త్రియాంభూమ్ని వర్షాః' - అమ.) - నీకీర్తిహంసము = నీయొక్క విజయఖ్యాతి యనెడి హంస ('యశఃకీర్తిః సమజ్ఞాచ' - అమ.), క్రౌం...షిన్ - క్రౌంచ = క్రౌంచపర్వతమునందు - స్ఫుట = స్పష్టమయిన, తావక = నీదైన, అంబకసుషిన్ = బాణంపు రంధ్రమునందు ('రన్ధ్రం శ్వభ్రం వపా సుషిః' అమ.), జాఁగంగన్ = ఏఁగఁగా, ఈక్షించి = చూచి, వర్షము రాన్ = కానవచ్చినప్పుడు. ('వృష్టిర్వర్షమ్' - అమ.) - అంచలు = హంసలు, ఇచ్ఛన్ = మనస్సునందు, - తత్ = ఆకీర్తిహంసయొక్క - చేష్ట = క్రౌంచ రంధ్రమార్గగమన వ్యాపారము, నాటి = పొడుకొని (అనఁగా స్వాభావికమై), పాయమిన్ = వదలిపోకుండుటచేత, అంద = అదారినే, నేఁడున్ = ఇప్పటికిని, చనున్ = పోవుచున్నవి. తిర్యక్తతి - తిర్యక్ = కడుపును నేలపైఁ బెట్టుకొని చరించు (నవైన పశుపక్ష్యాది) జంతువులయొక్క, తతి = సమూహము, తాను, గతానుగతికంబు = పోయినదాని వెంబడిం బోవునది, బౌఁగా = అగునుగదా.

ధనుర్విద్యలో శివశిష్యుఁడైన పరశురాముఁడు తనసహాధ్యాయియు శివపుత్త్రుఁడును నైన కుమారస్వామితోడి పందెములో, క్రౌంచమనుపర్వతమును ఒక్కబాణమున తూఁటువడ జేసెను. ఆతూఁటువలన అతని కోదండవిద్యాపాండిత్యకీర్తి వ్యాపించుటను కవి ఇట కీర్తిహంసము ఆరంధ్రముదారిని నిర్గమించుటగా వర్ణించినాఁడు; హంస తెలుపుగావునను - 'మాలిన్యంవ్యోమ్ని పాపే యశసి ధవళతా వర్ణ్యతే హాసకీర్త్యోః' - సా. ద. అను కవిసమయముంబట్టి, కీర్తియు తెలుపుగావున కీర్తినిహంసగాఁ జెప్పుట. - ('జలధర సమయే మానసంయాన్తి హంసాః' సా. ద.-అనఁగా - 'వర్షాకాలమందు హంసలు మానససరోవరమునకుం బోవును' అనియు, కవిసమయము; - 'వీరః క్రౌఞ్చగిరిస్వభేదాత్కృతధరణితలాపూర్వహంసావతారః'' మహావీర. - ''హంసద్వారం భృగుపతియశోవర్త్మయత్ క్రౌఞ్చరన్ధ్రమ్'' మేఘసం. - ఇత్యాదివ్యవహారముచేత హంసములు క్రౌంచరంధ్రము మార్గముగా రాకపోకలు గావించునవియు కవిసమయము. - వీని నెల్ల నిట వనుసంధింపవలయును.) పరశురామమూర్తీ, తిర్యగ్జంతువులు స్వతంత్రమార్గముల నవలంబింపక, పోయినదాని వెంబడినే పోవునవి, అట్లే మున్ను నీకుఠారముచే నిహతులయిన రాజన్యుల [illegible] తద్భార్యలు [illegible] గాఁ గల్గినకడియశ్రువు ధారావర్షములు కురియుచుండిన [illegible] వర్షాకాలమందు నీకీర్తిహంస క్రౌంచరంధ్రమార్గమున వెడలుటంబట్టి హంసజాతి [illegible]

శ్రీ [illegible]

[illegible] అస్త్రశస్త్రమార్గమున [illegible] శ్రీ [illegible]
గూల్చెదను' - అని సారాంశము - [illegible]
[illegible]

[illegible] శ్రీ. [illegible] శబ్దము. అ. వపుం. [illegible]
[illegible] - రూ. [illegible] కదార్థకము.

—* శ్రీ రా మా వ తా ర ము *—

మ. పవిధారాపతనంబుఁ గైకొనని యప్పౌలస్త్యు మై సప్తధా
తువులం దూఱు పరిశ్రమంబునకు నుద్యోగించె నా, సప్తసా
లవిభేదం బొనరించి నిల్వక సలీలన్ జన్న యుష్మన్మరు
జ్జవనాస్త్రం బొసఁగు న్సిరుల్ రఘుకులస్వామీ రమావల్లభా. 26

రఘుకులస్వామీ = రఘువంశప్రభూ, రమావల్లభా = లక్ష్మీకాంతుఁడా (శ్రీరాముఁడా యనుట), ప ... బున్ = పవి = వజ్రాయుధముయొక్క - ధారా = వాదరయొక్క - పతనంబున్ = పాటును (వ్రేటు ననుట), కై...లన్ - కైకొనని = సరకుసేయని (పైకి విశేషణము) - ఆపౌలస్త్యు = ఆరావణునియొక్క - మై = దేహముయొక్క - సప్తధాతువులన్ = వస (= కడుపులో బొడ్డుక్రింద ఉల్లి పొరవలెనుండు క్రొవ్వు) నెత్తురు మాంసము ఎముకలోని నేయి ఎముక మెదడు శుక్రము అనెడు ఏడుధాతువులను - (సకలదేహమును అనుట), దూఱుపరిశ్రమంబునకున్ = చొచ్చెడు నలవాటునకు, ఉద్యోగించెన్ నాన్ = దొరంకొనెనో యనునట్లుగా, స...బు - సప్త = ఏడైన - తాళ = (తాటి) చెట్లయొక్క - విభేదంబు = చీల్చుటను, ఒనరించి = జేసి, నిల్వక, సలీలన్ = క్రీడగా, చన్న...స్త్రంబు - చన్న = పోయిన - యుష్మత్ = నీయొక్క - మరుత్ = గాలివలె జవన = వడిగలదైన - అస్త్రంబు = బాణము, సిరుల్ = సంపదలను, ఒసఁగున్ = ఇచ్చునుగాక.

రఘువంశమున శ్రీరాముఁడవుగా అవతరించిన యోమాధవా, ఇంద్రుని వజ్రాయుధంపు వాదరల పెట్టును సరకుకొనని దైన యారావణాసురుని దేహమందలి సప్తధాతువులను చొచ్చి చీల్చెడు నేర్పును ముందుగా అలవాటు చేసికొనుచున్నదో యనునట్లుగా ఏడుతాటిచెట్లను ఒక్కుమ్మడి దూసి ఆటునిలువక వడిగా వెలువడిన నీవాయువేగి బాణము సంపదల నిచ్చుఁగాక.

ఇట కిష్కింధాకాండములోని యీకథ ననుసంధించుకొనవలయును. - వాలిం గూల్చి సుగ్రీవునికి కపిరాజ్య మొసంగఁగల మహావీరుఁ డని శ్రీరామునితో సఖ్యము చేయింప ఆంజనేయుఁడు యత్నింపఁగా, సుగ్రీవుఁడు రాముని బలమందు సందేహము గొన్నవాఁడై 'ఈయన ఇదిగో ఈయేడు తాటిచెట్లను ఒక్కబాణమాతిం గూల్చినచో వాలిం గూల్చుపాటి బల్లిదుఁ డని నమ్మెద' నని చెప్పఁగా, శ్రీరాముఁడు అట్లే అతనికార్యానకై ఒకచే అంబువ్రేటున ఆయేడు తాళములను గూల్చెను. ఆబాణము వానియందు నిలుకక ఉచ్చి పాతి రసాతలమంటివచ్చి యాతని యంబులపొదిం జొచ్చెను. సుగ్రీవునికి సిరులిచ్చుటయే భక్తులకెల్ల నిచ్చు ననుటకు తార్కాణము. ఉపాంగము ఉపేయముఖ్య[illegible] కొంతవడం గూడదు గావున, ఏడుధాతువులను ధ్యాయునకై ఏడు

కోశమునకు దూరయుట; రామబాణము అతిపవిత్రమనుట; రావణునిం జంకలోఁ ముంచుకొని జపము సేయుచున్నవాని గొట్టఁగలదైన బాణము ఆరావణుని గూల్చుటలో సందేహమా అని యూహ వంగికము. 'సలీలక' అనుటచే భోగవత్త్వవర్ణనము సూచితము.

పులస్త్యునియొక్క గోత్రాపత్యము పౌలస్త్యుఁడు. 'వసిష్ఠాంగుష్ఠాక్షి పేరుక్షుగ్రాతి భావకః.' భారతప్రకాశము. ఇప్పద్యము మూఁడవ పాదములోని దుష్టయతితప్ప కడమయెల్ల తుము చరిత్రములోనిదే [6-110]; 'సలీలక' అనుట యతిని సరిపఱచుటకు. (చూ. పీఠిక, 'జపం జన్నట్టి' పూ. ము. పా.)...ఉత్ప్రేక్షాలంకారము.

సీ. (1) స్యందనస్థితబిడౌజఃక్షత్తృజాడ్యకృ
ఝంఝామరుద్గరుజ్ఝాత్కృతములు,
(2) క్రవ్యాశిరాడ్గాత్రకనదసృగ్గాహన
స్ఫుటశల్యహవ్యభుగ్ఘాత్కృతములు,
(3) యోధవర్మితహృత్పుటోత్క్రాంతనిజపాత
సాలాశ్మకృతముహుస్థాత్కృతములు,
(4) పతితోగ్రరక్షఃకబంధభారభృశార్త
భుగ్నభోగఫణీంద్రఫూత్కృతములు,
తే. శ్రాంతరథ్యనిరంతరచ్ఛాయదములు,
దివ్యతాపకకార్ముకోత్ప్రేరితములు,
కలుషము లడంచుఁగాత లంకాపురాంగ
ణాంబరచలత్కలంబకదంబకములు. 27

1. [దేవా = ఓ స్వామీ (శ్రీరామా)] - స్యం...లు - స్యందన = తేరియందు, స్థిత = ఉన్నట్టి, బిడౌజఃక్షత్తృ = ఇంద్రసారథి (యైన యామాతలి)కి - జాడ్య = జడిమను (జడతను - బెఱ్ఱితనము) - కృత్ = చేయునట్టి - ఝంఝా = తుపానువంటి - మరుత్ = గాలిగలదైన - గరుత్ = ఱెక్కలయొక్క, ఝాత్కృతములు = ఝాత్కారము అనఁగా ఝాత్ అనెడు మ్రోఁత గలవియును;

2. క్ర...లు - క్రవ్యాశి = రాక్షసులయొక్క - రాట్ = ప్రభువయిన రావణుని యొక్క - గాత్ర = దేహమందు - కనత్ = వెలుంగుచున్న - అసృక్ = నెత్తుటిని - గాహన = చొచ్చుటచేత - స్ఫుట = స్పష్టమయిన - శల్య = అలుఁగుల - హవ్యభుక్ = నిప్పుయొక్క - ఘాత్కృతములు - ఘాత్ ఘాత్ అనెడు మ్రోఁతగలవియు;

3. యోధ = జోదులయొక్క - వర్మిత = కవచముగలిగిన - హృత్ = గుండియల - పుట = సంపుటమునుండి - ఉత్క్రాంత = దుమ్కిన - నిజ = తమయొక్క (= తాము) - పాత = పాటు చేత (= పడుటచేత) సాల = ప్రాకారముయొక్క - అశ్మ = ఱాలయందు - కృత = చేయఁబడిన - ముహుః = తఱచైన - ఠాత్కృతములు = ఠాత్ అనుశబ్దముకలవి;

4. ప...లు - పతిత = కూలిన - ఉగ్ర = భయంకరములైన - రక్షఃకబంధ = రాక్షసుల మొండెములయొక్క - భార = బరువుచేతనైన - భృశ = మిక్కుటమైన - ఆర్త = పీడచేత -

భుగ్న = వంగిన - భోగ = పడగలుగల - భుజేంద్ర = శేషాహియొక్క - ఫూత్కృతములు = ఫూత్ అనెడు ధ్వనులు (బుసలు) కలదియు—

క్రాం...లు - క్రాంత = డస్సిన - రథ్య = తేరి గుఱ్ఱములకు - నిరంతర = దట్టము అయిన తరువులయొక్క - ఛాయ = నీడను - దదానా = ఇచ్చునదియు, (ఐన) - తా...లు - తావక = నీయొక్క - కార్ముక = వింటినుండి - ఉత్సృష్టములు = ప్రయోగింపఁ బడినట్టివి. లం...లు - లంకా = లంకయనెడి - పుర = పట్టణముయొక్క - అంగణ = ముంగిటియొక్క - అంబర = ఆకాశమందు - చలత్ = సంచరించుచున్న - కలంబ = బాణములయొక్క, కదంబకములు - సమూహములు, కలుషములు = పాపములను, అడంచుఁగాతక = పోఁగొట్టునుగాక.

రామ రావణయుద్ధమందు రావణునితోఁ బోరుటకై శ్రీరాములవారికి దేవేంద్రుఁడు తన రథమును తనసారథి మాతలి వశమునం బంపెను. అందుండి శ్రీరాములవారు పోరుచుండిరి. అప్పుడు వారివింటినుండి ప్రయోగింపఁబడిన బాణపరంపర లెట్లుండె ననఁగా - బాణములకు పిడికడ టెక్కెలు కట్టుదురు. ఆకాశములో ఆబాణములు రైయని పోవునప్పుడు ఝుంఝూమారుతములం బోలిన యాటెక్కెఝూత్కారములచేత రథము తోలుచున్న మాతలికి చెవులు గింగురు మని బుదికి జడత సంభవించెను. ఆబాణముల యలుగులనుండి ఆకసమున గాలితోడి యొరయిక చేత పొడమిన యగ్నిజ్వాలలు రావణాసురుని నెత్తుటం జొచ్చి, చుంయిచుంయి అని స్ఫుట ముగా శబ్దించుచుండెను. బోదుల మైమఱువుతోడి హృదయములను భేదించుకొని అవలికి దుస్సి ప్రహరిలోని శిలలకుం దగిలి- ఠాత్ ఠాత్ అని మాటిమాటికి మ్రోఁగుచుండినవి. చలించుచున్నట్టే ఉండి భయంకరపు రక్కసిమొండెములు నేలం జాఁపకట్టుగాఁ బడఁగా ఆభారమునకు నొప్పిఁ జెంది పడగలు క్రుంగి ఆదిశేషుఁడు పెల్లుగా బుసకొట్టుచుండెను. ఆపోరాటపు హుటాహుటి పరువులలో బడలనీయక తేరిగుఱ్ఱములకు ఆబాణములు క్రిక్కిఱిసిన తమ నీడల నొసంగుచుండి నవి. అట్లు లంకాపట్టణంపు ముంగిటి యాకాశంబున చరించుచున్న యాబాణపరంపరలు పాప ములను పోఁగొట్టునుగాక. అట్టి యారక్కసులను, వారి తేనిని గూల్చినట్టివి గావున తప్పక కలుష ములనుగూడఁ గూల్చునని సూచన.

సా. 'బుభుక్షుక్షత్త్ర' - ఈపాఠమును హృద్యమే - 'బుభుక్షు' శబ్దము ఇంద్రవాచ కము అకారాంతము కలదు. 'క్షత్త్ర' - 'క్షత్తా స్యాత్సారథౌ ద్వాస్థే క్షత్త్రియాయాం చ శూద్రజే' అను. 'ఝుంఝూమరుత్' - ఝుంఝుమంటి గాలిగలది అని గరుత్తులకు విశేషణము. ఇందలి పీఠపాదములు బహువ్రీహులు, కదంబకములకు విశేషణములు. 'ఛాయదములు' - ఇందు ఛాయా శబ్దమున హ్రస్వ మెట్లయినది? 'ఇక్షుచ్ఛాయ నిషాదిన్యః' ఇత్యాది ప్రయోగంబు లందుంబోలె నిరంతరములయొక్కఛాయ = నిరంతరచ్ఛాయము - అని షష్ఠీసమాసముగా గ్రహింప వలయు—

'షష్ఠ్యన్త ప్రాక్పదా స్సేనా చ్ఛాయా శాలా సురానిశాః
స్యు ర్వా నృసేనం శ్వనిశం గోశాల మితరే చ దిక్.' అను.
'విభాషా సేనా సురా చ్ఛాయా నిశానామ్' సూ.

[illegible]

'అధారి పద్మేషు తదంఘ్రిణా ఘృణా । క్వ తచ్ఛయచ్ఛాయలవోపి పల్లవే.' నైష.

'తస్య పతస్య శరౌఘా హస్తు తస్యార్చ్ఛాయా తచ్ఛాయాచ్ఛాయం తస్యాంతో [illegible]... 'తస్య చ్ఛాయా' ఇతి 'విభాషా సేనా' ఇత్యాదినా నపుంసకత్వమ్' అని వ్యాఖ్యాతలు.

ఏతత్సదృశ వర్ణనము. మాఘకావ్యము 20 (16).

'విశిఖాంకితభాను తాప మేకం సకలప్యాపి మురద్విషో బలస్య
శరజాల మయం సమం సమస్తా దురుపద్రేక వరాధి పేన తేనే.'

'పతితో గ్రహతః కబంధ' - ఇటువిస్మృత భారాతిశయమును చెప్పినందున ఈరయు గ్రతకు మహోత్సాహచేతం గలిగినదానినిగానే ఎన్నుట యొప్పును గావున 'ఉగ్ర' అనుటకు మారు 'ఊర్ధ్వ' అని పఠించుట మెఱుఁగుగాఁ దోఁచెడిని. 'ఊర్ధ్వ' యని పఠించినను బాణములచే పై చిమ్మబడిన మొండెము లనిగాని, మింటనుండియే పోరువారి తలదెగి క్రిందపడుచున్న మొండెము లనియైన యర్థమగును. ఆపక్షమున క్రొత్త బరువు తటాలునంబడుటయు అందువలన శేషునికి తట్టాకువ తలలకు దెబ్బ మెడకు విఱుపును సంభవించుటయు ఒప్పారును, 'వర్తిత' - అనుటచేత ముందు ఉక్కుటిరాను చించుకొని తర్వాత పుటము (అనఁగా దొప్ప) వంటి గుండెను భేదించి తర్వాత మరల టిరాను భేదించి తర్వాత ప్రహారిపణఁకులకు తగిలి పెనుతాత్కారము చేయునంతటి విసరు గలది అని బాణప్రయోగ బలాతిశయ వర్ణనపరము. మాతలికి 'జాడ్యకృత్' అనుటచేత ఇంద్రుని యుద్ధములలో ఇట్టి శరపరంపరా ప్రయోగములను ఆయన యెఱుంగఁ డని సూచితము.- 'ఝంఝా' సాదృశ్యము చేత ఆకాశమెల్ల అట్లు మ్రోఁగుచుండెననుట.

—* బలరామావతారము *—

చ. 'క్షితి హాలకృష్టిఁ బుట్టి యడఁగెఁ క్షితియందునె సీత' యంచుఁ ద
త్సతి విరహార్తిఁ బాండిమముఁ దాలిచి రామశరీర మెత్తి, యా
క్షితిఖనక్రియ న్మగుడఁ జెందఁగఁ గాక, కళిందజాతటిఁ
క్షితి దున నేటికి న్హాలము చేఁగొని నీకవశాత్మత న్హాలీ? 28

హలీ=ఓ బలరామస్వామీ, సీత = జానకి, క్షితిఁ = భూమినుండి, హాలకృష్టిఁ = హాల = నాఁగటి చేతనైన - కృష్టిఁ = దుక్కి చేత, పుట్టి = జనించి, క్షితియందునె = భూమియందే, అడఁగెఁ = లయమొందెను, అంచుఁ = అనెడి తలంపుఁగొన్నవాఁడవై, విరహార్తిఁ - విరహ = ఎడఁబాపుచేతనైన - ఆర్తిఁ = వెగులుచేత, పాండిమముఁ = వెల్లందనమును (పాలిపోవుటను అనుటయు), తాలిచి = ధరించి, రామ శరీరము = బలరామ దేహమును (శ్రీరామదేహము ననుటయు) ఎత్తి = తాలిచి, తత్సతిఁ = ఆపతివ్రతను, ఆక్షితిఖనక్రియఁ - క్షితి = భూమిని - ఖనన = త్రవ్వుట యనెడి, ఆ=మునుపటి, క్రియఁ = వ్యాపారము చేత, మగుడఁ = మరల, చెందఁగఁ గాక మతి = పొందుటకే కానియెడల, కళిందజాతటిఁ =యమునయొడ్డున, హలము = నాఁగటి[illegible] చేఁ = చేతియందు, కొని = గ్రహించి, నీవుఁ, అకవాత్మతఁ - అకశ = స్వాధీనముకానట్టి - ఆత్మతఁ =మనస్సుకలవాఁడవై (త్రాగుడుచే ఒడలు తెలియనివాఁడవై యనుట; గట్టిపూనిక కలవాఁడవై యనుటయు), క్షితిఁ = భూమిని - దున నేటికిఁ = ఏల దున్న వలసివచ్చినది.

పూర్వము [illegible] మహారాజు యజ్ఞముచేయువాఁడై అందుకై కావలసిన [illegible] దున్నించఁగా [illegible] [illegible] [illegible]. [illegible] సీత [illegible]

గావున అంబుప్రక్షేపణమున అమెకు సీత యని పేరుపెట్టిరి. అమె పిమ్మట శ్రీరామునికి భార్యయై భూమియందే అయిక్యమొందెను. - నారాయణుని పదియవతారములలో శ్రీరామావతారమునకు వెంబడిది బలరామావతారము. బలరాముడు తెల్లనివాడు, అయనకు నాగలి ముఖ్యాయుధము, అతఁడు కురాపానపరాయణుఁడును. సాంబుఁడను కృష్ణపుత్త్రుఁడు సుయోధనుని కూఁతును లక్షణ యను దానిని హస్తినాపురినుండి బలాత్కారముగా దీసికొని పోవుచుండెను. దానిం గని కౌరవులు వెంటనంటి పట్టితెచ్చి చెఱం బెట్టిరి. వానిని విడిపించుకొని వచ్చువాఁడై బలరాముఁడు హస్తినాపురంబున కరిగి వారిని నెయ్యంబున నడుగ వారు కయ్యంబునకే కడంగిరి. బలరాముఁడు వారిని దండించువాఁడై కరిపురిని గడ్డగానే యమునలోనికిం ద్రోయుటకై నాఁగటికఱ్ఱు గ్రుచ్చి యార్చెను. ఊరు ఒడ్డగడపై వారలు ఘోషిల్ల భీష్మాదులు వచ్చి అనునయించి బలుని పాదములకుం బ్రొక్కి వస్తువాహనాదిసత్కారపూర్వకంబుగా లక్షణా సాంబులను దెచ్చి అయన కప్పగించి తమ నగ్రహంబు వడసిరి. - ఈకథల నిట అనుసంధానము చేసికొనవలయును.

ఇట ఈతనిపాండిమ సీతావిరహపాండిమగాను, నాఁగటితో భూమిని కర్షించుట భూమిలో నడంగియున్న యామెను వెలువరించుటకైన జతనముగాను, తానును రాముఁ డగుట ఆమె రామానురక్త గావున రాముఁడు తనకై పాటుపడుటం గాంచిన ఆమె ఒప్పరికింపక తప్పక వచ్చునను తలంపుచేత ననియు, పానమత్తత విరహవైవశ్యముగాను ఉత్ప్రేక్షితములు. 'హలమ'- ఏవకారార్థకమైన అకారము ఏల యన - ఏసాధనమున మున్ను సిద్ధి గల్గెనో ఇపుడు అసాధనమే యగుటకు. 'కళిందజాతట' మన నేల యనిన-పావన ప్రదేశముగాన, వటపైనయెడల నాపావని సీత పాదము నిచ్చగించును, కార్యము సిద్ధించును. అని; హలము అనఁగా నాఁగలి, అది యాయుధముగాఁ గలవాఁడు గావున బలరాముఁడు 'హలి' యనంబడెను. కళిందమని యొక పర్వతమునకుం బేరు. అందు జనించినదిగాన యమున 'కళిందజ'; 'దునహ' - దున్నన నలోపమునకు పీతికంగనుఁడు. 'తటీక + క్షితి' - ఇట ద్రుతమునకు క్షితిశబ్దమందలి కకారము పరమైయున్నది; ద్రుతకార్యము వచ్చినచో - తటీఙ్గ్షితి, తటింగ్షితి, తటీఁగ్షితి అను మూఁటిలో నొకరూపము వచ్చును. అంతియ కాని తటీక క్షితి అనురూపము ఉండదు. ఇట వ్యవస్థ యెట్లు? ఇది సంయుక్తాక్షరము - గాని వర్ణాంతరము గాదు - కావున సేవృక్షము, పక్షము, అను పదములు భగణములు. ఇందు కకార షకారములు కలవు. ద్రుతకార్యము రావలసినదే, 'సాక్షిదిక్షకారముఁ గూడఁగఁ । సరి నేఁబదియయ్యె వర్ణసంఖ్యాధరిత్రిఁ' అను ననంతునిమతము అగ్రాహ్యమనియు, ఆగమికులు క్షను వర్ణాంతరముగాఁ జేకొనిరి గాని అది శబ్దసరణి గా దనియు అప్పకవి తెల్పినదే సాధువు. అట్లున్నను క్షకారస్థలమున ద్రుతకార్యమురామికి శిష్టాచారమే ప్రమాణము. ఇట్టివే ఛందశ్శాస్త్రమున తత్సమము లందలి పరసవర్ణానునాసికమునకు నున్న చుట్టుట శిష్టాచారము. ఇదియు నట్టిదేయని గ్రహించుట యొప్పును. ఋ ౠ వర్ణంబులు ర ల తుల్యంబు లగుట, అద్రుచువిద్రుచు ఇత్యాదులందు సంయోగపరకమునకు గురుత్వము లేమియు, అను విశేషములు భాషలోఁ గలవు.

హలి యేమి యంత తెలియనివాఁడా? అప్పుడు ఏకారణవిశేషముచేత నాఁగటి చాలింప జనించెనో గాని ఇప్పుడును అట్లు జనించునా? జనింప దని అంతమాత్రము ఊహించుకొనలేఁడా? యను ప్రశ్నకు - కవి 'అకస్మాత్తుతక' అని యుత్తర మొసంగినాఁడు. 'కామార్తాహి ప్రకృతి

కృపయా ప్రేరితా చేత సేవ.' అను కాళిదాసోక్తికి ఇది సమానము. - 'పాలయ చేతా' ని - పా. 'పాలము చే మతి.'

అట్టి దివ్యచారిత్రుఁడవు నీవు మమ్ముఁ గావుము అని భావము.

—* కృష్ణావతారము *—

ఉ. ఆయతయుష్మదాకృతి కరాగ్రనగాంచలవాంతవారిధా
రాయుతచంద్రకాంతఫలకావళిబింబిత యై చెలంగ,నా
రాయణమూర్తివర్మ్యకవచరత్నముచేఁ బరిరక్షఁ గాంచె నా
నోయదువీర, వృష్టిఁ బసి నూఱడఁ బ్రోవవె సప్తరాత్రముల్. 29

ఓ యదువీర = ఓ యాదవశ్రేష్ఠుఁడా (శ్రీకృష్ణా యనుట), ఆయ...తి - ఆయత = పొడవైన - యుష్మత్ = నీయొక్క - ఆకృతి = స్వరూపము, కరా...బిత - కర = (నీ) చేతి - అగ్ర = కొనయందలి - నగ = (గోవర్ధన) పర్వతముయొక్క - అంచల = అంచుచేత - వాంత = క్రక్కఁబడిన (అంచునుండి క్రిందికి ఉరలుచున్న - కురియుచున్న - అనుట) - వారి = నీళ్లయొక్క - ధారా = క్రిందికిపడు చాలులయొక్క - ఆయుత = దశసహస్రము లనెడు - చంద్రకాంతశిలలయొక్క - ఫలక = పలకలయొక్క - ఆవళిన్ = వరుసయందు - బింబిత = ప్రతిబింబములుగలది, ఐ చెలంగన్ = కాఁగా, నా...చేన్ - నారాయణమూర్తిమత్ = నారాయణుని శరీరముగలదైన - కవచరత్నముచేన్ = మేలి మైమఱువుచేత (నారాయణకవచ మను పేరి పాత్యముచేత), పరిరక్షన్ = సంరక్షణను, కాంచెన్ నాన్ = పొందినదో యనునట్లు - పసిన్ = గోగణమును సప్తరాత్రముల్ = ఏడు అహోరాత్రములు, ఊఱడన్ = సుఖముగా నుండునట్లు - ప్రోవవె = కాపాడలేదా (కాపాడితివిగదా యనుట).

గోకులంబున నందాదులు ప్రతివత్సరము ఒకనాఁడు ఇంద్రుం బూజించుచుందురు. శ్రీకృష్ణులవారు ఆయింద్రయాగసమయమున నందాదులకు ఇంద్రపూజ వల దనియు తమకును తమ గోవులకు సమస్తము నిచ్చుచున్న గోవర్ధనగిరినే పూజింప వలసిన దనియు బోధించిరి. గొల్లలందఱును వారిమాటనే నెఱవేర్చిరి. అంతట ఇంద్రుఁ డలిగి ఏడు అహోరాత్రములు వారికి సర్వగోనాశము కలుగునట్లు ఱాలతోడి గాలివాన కొట్టించుచుండెను. అంతట శ్రీకృష్ణులవారు ఆ గోవర్ధన పర్వతమును తన వ్రేలం గొడుగుంబోలె నెత్తిపట్టి దానిక్రింద గోవులను నిలిపి ఆమహా వృష్టినుండి రక్షించి యింద్రుని వినతుం గావించిరి. — ఈకథ నిట అనుసంధించుకొనవలయును.

గొడుగు నంచునుండియుం బోలె ఆకొండయంచునుండి క్రిక్కిఱిసి దిగఁబాఱుచున్న వర్షధారలు సందులేకుండ ఒండొకటితోఁ గూడి శ్రీకృష్ణులవారిచుట్టును చంద్రకాంతపుటద్దముల వరుసవలె నుండుటయు, అందులో వారి ప్రతిబింబములు నారాయణునిమూర్తులవలె నుండుటయుం జూడఁగా - ఇక్కట్లు తొలంగుటకై భక్తులు నారాయణకవచమును పారాయణము సేయుట ప్రసిద్ధముగావునను, అట్లుచేయు భక్తులకు ఆనారాయణుఁడు అన్నివైపులందును తానిలిచి వారిని రక్షించుటయు ప్రసిద్ధముగావున, ఆప్రకారము ఆగోవులు నారాయణకవచమును ధరించినవో యనున ట్లుండెను - ఉత్ప్రేక్ష. - భక్తవత్సలుఁడవు మమ్ముఁ గావు మనుట.—

'ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః
తా యద స్యాయనం పూర్వం తేన నారాయణః స్మృతః.' మనుస్మృతి.

నారాయణుఁడు నీట నుండువాఁడు గావున నారాయణమూర్తి గలది నీరు. నారాయణపదమైన యానీరే కవచముగా ధరించినవో అనునట్లుగా అవియును స్వారస్యము. నారాః = నీరు, అయనమ్ = తావుగాఁగలవాఁడు, అను వ్యుత్పత్తి చేత కలుగుచున్నది.

'ఆయుత' - కడు నచ్ఛాయముగల తనువుం దాల్చుట తిక్కరాగ్రమున నున్న గోవర్ధనము క్రింద ఆరోగ్యహర్ష ప్రదమయిన మిక్కుటంపుటకాశముండుటకును, 'భయములేదు, రక్షింపఁ గలవాఁడే' యని గొల్లలు కూడియుండుటకును. - 'వాంత' - గౌణవృత్తియందు అతిసుందరము, అన్యత్ర గ్రామ్యకత్వావగాహి.—

'నిష్ఠ్యూతోద్గీర్ణవాన్తాది గౌణవృత్తివ్యపాశ్రయమ్
అతిసున్దర మన్యత్ర గ్రామ్యకక్ష్యాం విగాహతే.' దండి.

'సాకిలాశ్యానితా చణ్డీ ధర్త్రా తత్సంశ్రుతా వరా
ఉద్వావా మేన్దిసిక్తా భూ ర్బిలమగ్నా వివోరగా.' రఘు.

'వారిధారాయుత' - ఇందు 'యుత = కూడియున్న' అను ఛేదము సరిగాదు, అందువలన యతి భంగము కలిగియున్నది. ధారాశబ్దములోని రాకారమునకును 'ఫలకావళి' లోని కాకారము మీఁది యా (అ) వళిశబ్దాద్యాకారమునకును యతిచెల్లదు; కావున అవ్యాఖ్య త్యక్తవ్యము. - 'ఆకృతి' స్త్రీలింగము గావున తద్విశేషణము 'బింబిత' అని తెనుఁగున పాక్షికముగా స్త్రీలింగము. 'ఆయుత' అనుట సంఖ్యానియమముకొఱకుం గాదు. అపరిమితత్వాభిప్రాయకము. ప్రతిబింబ మూర్తులు కనంబడుటకు వెలుతురు వలయును, ముసురులో వెలుతు రెక్కడిది? అనిన - ఎంత ముసు రయినను పగలు వెలుతురు గలదు, రాత్రులందు ఆయింద్రుఁడే కల్పించుచున్న మెఱుపుఁ దీఁగలవెలుతురే మఱియు స్ఫుటముగాఁ దోఁపింపఁజేయును. - 'వీర' - 'వీరో జినే భటే శ్రేష్ఠే' అని హేమచంద్రుఁడు. 'సప్తరాత్రముల్' - ఏడురాత్రుల మొత్తము సప్తరాత్రము. - 'అహః సర్వైకదేశసంఖ్యాత పుణ్యాచ్చరాత్రేః' అను సూత్రముచేత రాత్రిశబ్దమునకు సమాసాంతము అచ్ప్రత్యయము వచ్చినది. - సమాహారద్విగువు 'సప్తరాత్రమ్' అని ఏకవచనాంతముగా నుండ వలయును. 'సప్తరాత్రముల్' అను బహువచనము లక్షణోక్తముకానట్టి తెలుఁగుమర్యాద ఏకవచనంబు సరియే. 'నా। రాయణ...రత్నము' - నారాయణశబ్దమున 'నార + అయన' (నీరు తావుగాఁ గలవాఁడు) అని పరిచ్ఛేదము ఉన్నను - నిత్యసమాసయతిగా ఇట నిరుదెఱంగులను యతి రావచ్చును. 'పసి' ఏకవచనమందు గోగణ వాచకంబు నగు.

—* బౌద్ధావతారము *—

మ. తరుణత్వోత్సుతబాణపంచకమునం దైత్యాబలాశ్రేణి త
ద్వరసందోహము యుష్మదాత్మకజరద్బాణంబు లొకంట నైదఁక?
ద్వరఁ గావించితి వేటికో? యహహా, బుద్ధం బయ్యె నీభావ మ
త్తరుణీశీలతనుత్ర మేరికి నసాధ్యం బౌటఁగా కేశవా ? 30

కేశవా = ఓ నారాయణుఁడా, తరు...నక్ - తరుణ = యౌవనవంతుఁడైన - త్వత్ = నీ - సుత = కొమరుని (అనఁగా మన్మథునియొక్క) - బాణ = అలుఁగుల - పంచకమునక్ = ఏనింటి

గమిచేత, దై...ణి - దైత్య అబలా=అసురస్త్రీల - శ్రేణి=రాజియు, యు...బు - యుష్మత్ = నీవే - ఆత్మక = స్వరూపముగాఁ గలదైన - జరత్ = ముది - బాణంబు = ములికి, ఒకొంటన్ = ఒక్కదానసే, త...ము - తత్ = ఆయసురస్త్రీల - వర = భర్తల - సందోహము = సంహతియు, చెడన్ = ధ్వంసమొందునట్లు, త్వరతావించితివి = వడిగొంటివి, ఏటికో = ఏకారణమునకో, అహహా = ఆశ్చర్యము, నీభావము = నీయొక్క యభిప్రాయము, బుద్ధంబు అయ్యెన్ = తేటపడినది, అ...ము - అ - తరుణీ = యువతులయొక్క - శీల = ఆచారమనెడి - తనుత్రము = కవచము, ఏరికిన్ = ఎవరికిఁగాని, అసాధ్యంబు = అభేద్యము, ఔటన్ కా = అగుటవలనఁ గదా! [పా. ఒకొంటన్ = ఒక + ఒండు - తృ. = ఒకటినే ఒకట ననుట.]

కేశవుఁడు = మంచికేశములు కలవాఁడు అని వ్యుత్పత్తి, క = బ్రహ్మయు - ఈశ = శివుఁడును. పుత్త్రుఁడుగాను పౌత్త్రుఁడుగాను గలవాఁడు అని యుండె, వ వర్ణము మత్వర్థీయప్రత్యయము - సూ. 'కేశాద్వః'. అబలలైన దైత్యాంగనలమీఁదికి తనపుత్త్రుని బల్లిదుని యౌవనవంతుని

('అరవిన్ద మశోకం చ చూతం చ నవమల్లికా
నీలోత్పలం చ పఞ్చైతే పఞ్చబాణస్య సాయకాః.' అమ.)

అను పెక్కుబాణములతోఁ బంపిన తాత్పర్య మేమన - వారు అబలలైనను వారిశీలము ఎవ్వరికిని అభేద్యము గావున. మఱియు వారిపైకి కాముని బంపుట ఏలయన - కామునిమాయలకు లోఁబడనివా రుండరుగావున; కామావేశముచేత వారిని వ్యభిచారముపాలు సేసి యని తాత్పర్యము. మఱి సమర్థులైన తద్భర్తలమీఁదికి తన్నే ఒకటే ముదుక చివుకు బాణముగాఁ గొని అభియోగము సేయుటయందు తాత్పర్యమే మన తదంగనల శీలము భ్రంశమొందినంతట ఆ వీరులు నిష్ప్రభావులును నిస్సారులును అగుదురు. అప్పుడు వారిని కూల్చుట సుకర మని. - 'తనుత్రము' - తనుం త్రాయతే = తనువును కాచునది, కవచము. - 'దైత్య' - 'దానవాసురదైత్యానా మైక్యమేవాభిసమ్మతమ్.' కావ్యకల్పలత. హేతూత్ప్రేక్ష. 'బుద్ధంబయ్యె' నను వాక్యములో నీవు బుద్ధదేవుఁడవుగదా ! అని సూచ్యార్థ సూచనము ముద్రాలంకారము.

'ప్రకృతగ పదములచే సూ । చ్యకథనమె ముద్ర, పతియె సతి కంద మనన్.' అలం.

—* కల్క్యవతారము *—

శా. ఘోరాపారమహాఘపంచకముఁ జక్కుల్ సేయఁగా నేర్చు నా
ధారాపంచకధావనం జెలఁగుగంధర్వంబుఁ ద్రొక్కించు బ
ల్బీరంపున్నెఱరౌతుఁ గీకటశరాళీవారవాణీభవ
ద్ఘోరుద్భ్రాంతకృపాణికాద్వితయవిద్యుద్గ్రంథి నిన్ గొల్చెదన్. 31

ఘో...మున్ - ఘోర=దారుణమును - అపార = మేరలేనిదియు - అగు - మహాఘ (మహత్ + అఘ) = మహాపాతకముల - పంచకమున్ = ఏనింటిగమిని, చక్కుల్ సేయఁగాన్ = చక్కడుటకు, (మఱుమాడుటకు - నాశముసేయుటకు), నేర్పున్ వాన్ = నేర్చుచున్నాఁడో యనునట్లుగా, ధా...వన్ - ధారా = (గుఱ్ఱపు) గతులయొక్క - పంచక = ఏనింటిగమిచేతైన - ధావనన్ = పఱుపున, చెలఁగన్ = ఒప్పునట్లుగా, గంధర్వంబున్ = గుఱ్ఱమును, త్రొ...తున్ - త్రొక్కించు = నడిపించునట్టి - బలు = మేటి - బీరంపు = పరాక్రమముగల - నెఱరౌతున్ = నిండు

బాహాంత్రుసు, కీ...థిక్ - కీకట = మ్లేచ్ఛులయొక్క - శర = బాణముల - ఆళీ = పరంపరవలన ఘండి - వారవాణీ = కవచముగా - ధరత్ = ఆచరించుచున్న - దోః = బాహువుల చేత - ఉద్భ్రాంత = ఉత్కటముగా తిరుగుడు గొనుచున్న - కృపాణికా = పట్టాలయొక్క - ద్వితయ = జంటయనెడు - విద్యుత్ = మెఱుపులయొక్క - గ్రంథిక్ = ముడికలవాఁడవైన, నిక్, కొల్చెదన్.

కలియుగము ముదిరినంతట లోకమెల్ల మ్లేచ్ఛులవతరించి సాధువులను చంపుచు సకల దురాచారములను గావించుచు అధర్మము నడుపుచుందురు. ఆసమయమున విష్ణువు కల్కియను పేర బ్రాహ్మణ శిశువుగా నవతరించి, అశ్వారూఢుఁడై, పుడమియందు మ్లేచ్ఛులనెల్ల సంహరించి మరల ధర్మము నెలకొలుపును - అను పురాణకథ నిట ననుసంధించుకొనవలయును.

'మహోఘములు' - మహాపాతకములు. అవి యైదు.—

'బ్రహ్మహత్యా సురాపానం స్తేయం గుర్వఙ్గనాగమః
మహాన్తి పాతకా న్యాహు స్తత్సంయోగ శ్చ పఞ్చమమ్.'

బ్రాహ్మణునిఁ జంపుట, సారాయి త్రాగుట, బంగారును దొంగిలుట, గురుభార్యను గవయుట, అట్టివారితో సావాసముసేఁతయు, పంచమహాపాతకములు.

'ధారాపంచకము' - గుఱ్ఱముయొక్క యైదుగతులు, ఆస్కందితాదులు:—

'ఆస్కన్దితం ధౌరితకం రేచితం వల్గితం ప్లుతమ్
గతయోఽమూః పఞ్చ ధారాః' - అమ.

వానికి వరుసగా తెనుఁగున రవగాలు, జోడన, బవిరి, చౌకళింపు, దువాళము, అని పేరులు.

'రవగా ల్రవాలు నా రాజిల్లు నాస్కంది । తము జోడన యనంగ ధౌరితకము;
వెలయును బేరము వేడెము జాలెము । బవిరి నా రేచితంబు విలసిల్లుఁ;
జౌకళిం పనఁగను దూఁకు డనంగను । వల్గిత మగును, దువాళి మన దు
వాళి యనఁగను బ్లుతముగా వఱలుచుండు.' ఆం. భా. 2 (198).

'కీకటులు' - ఒకతెగ మ్లేచ్ఛులు - 'కీకటా మగధాహ్వయాః' హేమ. - 'తావత్కీకట దేశః స్యాత్తదన్త ర్మగధో భవేత్' అని శక్తిసంగమ తంత్రము. - 'కీకటేషు గయాపుణ్యా' అని పురాణవచనము. పద్యములో కీకటశబ్దము మ్లేచ్ఛసామాన్యపరము. - దశావతార చరితము (కల్క్యవతారము).

'దరత్తురుష్కయవనాప (ఫ) గానశకనన్దనైః
సంకోచ మేష్యతి మహీ హస్తై రివ విసర్పిభిః. 10 (34)
మ్లేచ్ఛాచ్ఛాదితసర్వాశా కృపణాక్రన్దవాదినీ
మేదః కర్దమినీ క్లేదం రక్తై ర్యాస్యతి మేదినీ. (35)
తస్మిన్ కాలే నిరాలోకే లోకే పాపతమోమయే
ఉత్పత్స్యతేఽర్కసంకాశః శిశుః కల్కి కులేద్విజః. (36)
విష్ణు ర్భూభారశాన్త్యర్థీ సోఽథవిష్ణుయశాః శ్రితా
చరిష్య త్యశ్వ మారుహ్య మ్లేచ్ఛసంక్షయదీక్షితః.' (37)

'కృపాణికా' - కృపాణమే కృపాణకము - అది స్త్రీలింగమున కృపాణిక.

కల్కిదేవుఁడు గుఱ్ఱమెక్కి దానిచే అయిదు తెఱంగుల గతులను ద్రొక్కించుట దానికి అయిదు మహాపాతకములను నుఱుముసేయ నేర్పుటయో యనున ట్లుండెను. కల్కిదేవునిగుఱ్ఱము

[illegible] పాతేములు పలాయన మగుటు, పాశ్రులు నశింతురు అనుట. ఇటి మ్లేచ్ఛులు కనఁగ [illegible] ప్రయోగించుచో ఆయన రెండుచేతులతోను తనచుట్టు త్రిప్పుచుండు పట్టాకత్తి మెఱుపులయల్లికవలె వెల్గుచు ఆదేవుని దేహమును కనఁబడనీక మఱుఁగు పఱచుచు కవచమువలె ఆబాణ నిచయములను వారించుచుండును.

'నేర్పువాఁ' - ఉత్ప్రేక్ష. 'వారవాణీభవత్' - పరిణామాలంకారము.—
'ప్రకృత మితరాత్మతం జెం। ప్రకృతాత్మతఁ గోరఁ గ్రియకుఁ బరిణతి యగు మా;
పకీఁ దేర్ప మనువు నానుడి। సకి నన్నుఁ బ్రసన్న నేత్రజలజములఁ గనెఁ.' అలం.

చ. అని వినుతింపఁగా హరి సుధాశనవర్ధకిఁ జూచి 'పాండ్యుఁడి
చ్చినధన మిమ్మునీశ్వరుఁ డశేషము భాగవతాస్మదీయగే
హనివహసాత్కరించి, యకటా! కదు రిక్తత నొందు; నేతదీ
యనిలయ మప్పురి న్మణిమయంబును సార్థముఁ జేయు' నావుడున్. 32

అని, వినుతింపఁగాన్ (విష్ణుచిత్తుఁడు) స్తుతిసేయఁగా, హరి = ప్రత్యక్షుఁడైయున్న నారాయణుఁడు, సుధాశనవర్ధకిన్ = దేవశిల్పిని = విశ్వకర్మను, చూచి, (ఓయి విశ్వకర్మా), ఇమ్మునీశ్వరుఁడు = మునివరేణ్యుఁ డయిన యీవిష్ణుచిత్తుఁడు, పాండ్యుఁ డిచ్చిన ధన మశేషము = పాండ్యరాజు ఒసంగిన ధనము నంతయు, భాగ...రించి - భాగవత = భగవద్భక్తులయొక్కయు (హరిభక్తులయొక్కయు - వైష్ణవులయొక్కయు ననుట) - అస్మదీయ = మాదైన - గేహ = ఇండ్లయొక్కయు (విష్ణ్వాలయములయొక్కయు ననుట) - నివహసాత్ కరించి=సందోహముల యధీనము చేసి (అనఁగా వైష్ణవులకును విష్ణ్వాలయములకును ఇచ్చి), అకటా = పాపము! కదున్ రిక్తతన్ = మిక్కిలి దారిద్ర్యమును, ఒందున్ = అనుభవించెడును ['ఒందె' నను పాఠమున - ఇప్పటికే అధన మెల్ల నేమియు మిగులనీయక ఇచ్చివైచినాఁడు, అనియర్థము.], (కావున), అప్పురిన్ =అపురిన్ = ఆనగరమందు (అనఁగా విల్లిపుత్తూరునందు, ఏ...ము - ఏతదీయ = ఇతనిదైన - నిలయము = ఇంటిని, మణిమయంబును = రత్నసమృద్ధమును - సార్థమున్ =పదార్థములతోఁ గూడినదానిఁగాను, చేయుము, నావుడున్ = అని అనఁగా.

'నుతియించు' - నామధాతువు. 'సుధాశనవర్ధకి' = సుధ యనఁగా నమృతము, అది అశన ముగా అన్నముగాఁ గలవారు - అమృతపానముచేఁ జీవించువారు సుధాశనులు - దేవతలు అనుట - 'సాత్' - సంప్రదానముపై వచ్చుప్రత్యయము. మూఁడవపాదమున ప్లుతయతి.

తే. విశ్వకర్మయు నట్ల కావించె; నంత। నంబుజాక్షుఁడు నమ్ముని నాదరించి,
యీక్షణాగోచరుం డయ్యె; ఋషియు నేఁగి। పౌరులు భజింపఁగా నె పుత్తూరికరిగె.

అంబుజాక్షుఁడు = నారాయణుఁడు...ఆదరించి = అనుగ్రహించి, ('ఆమంత్రించి' అని యుండెనేమో, ఆమంత్రించి = వీడుకోలు పలికి) - ఈ..., డు - ఈక్షణ = చూపులకు - అగోచరుండు = [illegible] (అగపడనివాఁడు) - ఋషియున్ = విష్ణుచిత్తుఁడును, [illegible] ఏఁగి (ఊరేగింపుగాఁ [illegible]) - పౌరులు భజింపఁగాన్ = మధురాపురపౌరులు విల్లిపుత్తూరి కుం [illegible] అయునితోఁ [illegible] వచ్చుచు సే యుండి రనుట, పుత్తూరికిన్ = విల్లిపుత్తూరికి. 'విశ్వకర్మయున్' =

[illegible] - [illegible] విలంబితని కార్యసిద్ధిం దెలుపును. ఇట్టిదే 'శీఘ్ర ప్రాప్తి [illegible] బహుశో [illegible] భూరుహః' కుమార.

—* విష్ణుచిత్తునిస్వపుర ప్రవేశము. *—

క. స్థానికులు దన్ముని దిదృ। క్షానందితు లగుచుఁ బురము గైసేసి, ప్రజ
ల్తోనడువ నాగవాసము। తో నెదురుగ నేఁగి; రంత తూర్యము లులియన్. 34

స్థానికులు (=స్థానమందు నియుక్తులు విల్లిపుత్తూరి దేవస్థానమందలి యధికృతులు, త...లం-తన్ = ఆ - ముని = విష్ణుచిత్తునియొక్క - దిదృక్షా = దర్శనేచ్ఛచేత (విష్ణుచిత్తుం జూడ నైన కోరికచేత) - నందితులు = ఉత్సాహవంతులు, అగుచున్ = అగుచు, పురము = విల్లిపుత్తూరి నగరమును, కై సేసి = అలంకరించి, ప్రజలు = విల్లిపుత్తూరిజనులు, తోన్ = కూడ, నడువన్ = నడచిరాఁగా, నాగవాసముతోన్ = వేశ్యలమేళముతోఁగూడ, ఎదురుగన్, ఏఁగిరి, అంతన్, తూర్యములు = వాద్యములు, ఉలియన్ = శబ్దింపఁగా.

విష్ణుచిత్తమునిని చూడ నువ్విళ్లూరుచు విల్లిపుత్తూరిదేవస్థానాధికృతులు నగరాలంకారములు చేయించి, పౌరబృంద సమేతులై వేశ్యల మేళముతోఁగూడ అయనకు ఎదురేఁగిరి. అంతట వాద్యములు మ్రోఁగుచుండఁగా.

'నాగవాస' మనఁగా వేశ్యాసమూహము:—

సీ. 'ననుపుకాఁడై వేల్పునాగవాసముఁ గూడి,
మహిమఁ గోల్పడియెనే మాండకర్ణి.' మను. 2 (73).

మాండకర్ణి యనుమునీంద్రుఁడు ఏవు రచ్చరలం గూడి పంచాప్సరం బనుసరోవరంబున వినోదముల ననుభవించుచుండును. - ఈకథకై రామా. ౧ వ ఆ. ౧౧ వ నగు.

వ. (1) ఇట్లెదుర్కొని పట్టపవిత్ర భగవత్ప్రసాదతీర్థంబు లుపాయనంబులుగాఁ బ్రణామంబు లాచరించి లేచి, ప్రాంజలులై, ధర్మపరికర్మవర్మితం బగు బ్రహ్మరథంబున నబ్భాగవతవతంసంబు నునుచుకొని పోవుసమయంబునఁ, బరస్పరసమేతంబు లగు పౌరజానపదజనంబులు గలసి మెలసి నడచునెడ; (2) మృదంగం బుపాంగం బావజంబు దండె తాళం బురుమ కిన్నెర సన్నగాళె వీణె ముఖవీణె వాసి గ్రోలు డోలు మౌరి భేరి గౌరు గుమ్మెట తమ్మెటం బుడుక్క డక్క చుయ్యంకి లోనగు నసంఖ్యాతవాదిత్రత్రితయపరంపరలు మొరయ; (3) నెడనెడఁ బడఁతుకలు మలఁపుఁగొనఁ, బట్టణాగతగజఘట్టఘోట్టాణఘోటక ఘంటాకదంబఘర్ఘరఘోషంబు లనుప్రాసంబులై, విలాసినీ మంజు మంజీరంబు లెలుఁ గియ్య నల్లనల్లనం జాఁగుతఱిఁ; (4) గెలంకులఁ గవచితకుథాకర్బుర లగు కరివరకరేణుకంధరలం గనకాంకుశంబులు కేలంబూని సేవించి పోవుసామంతభూకాంతకుమారఘట్టంబులంబట్టు గాంచి, తొండాతఁ గడవ సంభ్రమించుచు, మ్రొక్కి నిక్కి చేయెత్తి రొయ్యెత్తి నేత్రంబు లుత్తానతరళతారకంబులుగా నుడిగి నుడిగి పొగడుచుం బోవుతఱిఁ

(5) దద్రాజకదంబకం బచ్చటిపడంతుకలకుం దమకుం బురికిం జనుదెంచునప్పు డెల్ల నెడకాం ద్రగుట మేలమాడఁబోలు నాప్రోలిమేళంపుఁ గళావతుల వైచునెపంబునం గ్రామగ్రామగ్రామణు లొసంగు నారంగమాతులుంగ జంబీర కుంద కందుకాదులం బూర్వానుభుక్త లగున క్తంకరముఖుల వైవ; (6) ధళధళత్తరళతాటంకంబును నంకురితవిస్మయంబును గా, నాతన్ముఖప్రేంఖోళితస్మిత సాకూతవిభ్రమాకేకరాపాంగ విలోకనంబును నాచలితధమ్మిల్లంబునుం గా, మొగంబులు తివిచికొని సమ్మర్దంబునం జనుమార్దంగికుల మూఁపుల మఱుఁగులం డాఁగి, యన్నాగవాసంబులు నాగరక విలోకనంబునం జెలఁరేఁగి, మొగంబులు బిగించికొని, వేదు రెత్తిన గతి నరిదియెత్తఁ బ్రతిపదంబును మర్దలముఖావమర్దనకుఁ గ్రుంగుటయు, బయటఁ బడి చేయునది లేక యాకడకు మగిడి తుఱుము దిద్దుచుఁ, దద్వారణాభినయవత్పరాచీనకరాబ్జలై సుడివడు నెడం బొడము కర్ణకుసుమావతంసకపోల ఖురళీకించిచ్చలనోపలక్ష్య వైరత్యహాసకుందంబులు సాంద్రతరచంద్రికాకందంబులం దీటు కొలుపఁ; (7) జాటూక్తివాచాట లగుజరఠవనితలు తమకు మ్రొక్కం దారు మ్రొక్క కొక్కించుక యోరమోమిడి, వారియిరుపక్కియల నొదిఁగి తొంటి యంటుఁ దలంచి తలవాంచిన, వంచనం గటాక్షించి యెక్కసక్కెంబునకుఁ దమచేత మ్రొక్కించుకొను వేడ్క నక్కడం బుడమితేఁడు లేమి సామాన్యమానవులం గైకొనక, సుమాళంబు వేద్యంబుగా విద్యావయోవృద్ధుల రగుమీరు మ్రొక్కఁగా దారు మ్రొక్కమి యెట్లు మ్రొక్కింపుం డనుటయు; (8) గ్రక్కనం బొడము మొలకనగవుల మోముఁదమ్ములకు వేఱొక్కవింత తెలివి యెక్క, మ్రొక్క కక్కడఁ గెడఁగూడి నడచుతోడి చేడియల కద్దొరలకుఁ దమకుం దద్దయుం బొందు గల దనుపెద్దఱికం బెఱుకపఱుపఁ గెమ్మోవులు మలంచి లోలోన నొయ్యనొయ్యన నుచుక్కన నక్కిలెఱింగి దక్కొ సొమ్మని తమ్ము నమ్ముదుసల్లు ముందఱికి నూకి 'యక్కక్క, మ్రొక్కవే మనపాలివేలు' పని బుజ్జవించియు బొమలుగొని జంకించియు నెట్టకేలకు నొడంబఱిచినఁ; (9) ద్రపాతరళనయనలై విరళవిరళాంగుళాంజలి బంధంబుగా మ్రొక్కి, కక్కసాన నిట్లు మ్రొక్కించి, హెచ్చి, యచ్చయ్యాట మెడపడకయుండఁగాఁ జిగురుగండెలువోలె నల్లుకొని గొల్లన నగు నల్లోలాంగనలఁ గల్లకోపంబునం గొట్టి కసరుఁజూపునా రాజసంఘంబుమీఁద నిగుడ, మఁగుడ మఱుపడు కొమిరెహరిణలోచనలచలితకంకణసంకులక్రేంకారంబు లాలనా మోద మేదురాళి ఝుంకారంబులబింకంబు లడంపఁ; (10) జెవ్రులసగకులు లోవంకభుజంబులు కొంకిసిగలు గావిదుప్పటులు నొప్ప, నిమ్ము దెప్పరంబై ముప్పున వప్పారంబుఁ జేరి, రసికజన

బాంధవంబున బంధుని యోగంబు మఱచి, గంధకలనా కుసుమ స్రగ్గ్రథనాదుల నాంధ్యంబు లే కలరు నంధ్రదేశీయు లగు గంధకారులు పాటిపాటి పద్యంపు ముత్రుక్కులతో వెట్టివెట్టి కై వారంబులు గౌరుతత్తడులపై వచ్చు రాచవారిపై నాఁడు వారిపై నాళువారిపైఁ జల్లగాఁ జల్లఁ, బెల్లెగసి సృష్టియెల్లను ముష్టీకరించుచు, నస్పష్టభేదము గుపరిమళసమష్టిం బెట్టు పిష్టాతకంబు నభోమండలికిం జండాతకంబై చండకరకిరణంబుల మాటు పఱుపఁ, బన్నీరు నించిన తన్నీరుతిత్తులొత్త; వియత్తలంబునం బాఱె కైవ్రాలు ధారల వాద్యంబులు దడిసిన విద్యోపజీవులు పుష్కరంబులు గ్రాఁపనగ్గి రోయుచుండ; (11) నమ్మొత్త మత్తాఱె నృత్తంబుఁ జూడ నిలిచి మెత్తమెత్తన నడచుచుండు మిండతండబునుం దారు నప్పిండు పుండరీకాస్య లవకాశంబు గాంచి కాశకుసుమప్రతిఫలనపాండురంబులై పద్యాతి హృద్యపార్శ్వద్వయోద్యాన పాదపంబులకు బాఱు చెంగలువకాలువలకుడిగ్గి, కాసరీదధిమండమాసరంబులుగాఁ బిసికి యారంబెట్టిన నారంగశృంగబేరభంగంబులతోఁ గట్టిన కలమాన్నంపుఁజలిది పోకపొత్తులం గుడువఁ గూర్చుండ వీక్షించి; (12) కుక్షింభరిత్వంబున క్షుత్క్షాములై తిరిగితిరిగి వేసరి యోసరిలిన దాసరిగుంపు వారిపాల గోపాలభిక్ష భిక్షించి భక్షింపఁ దీరక్షోణుల నిలిపినతోరంపు దివెదారికోలల రంధ్రగోళంబుల నుత్కీలంబులై మండు ధగధని జగజ్జోతిదీపజాలంబులమధ్య ధూపకుండికాంగారంబుల నీరాజనఁ గ్రాఁచి, నాదుఁ బరికింప వాయించు ధిమిధిమిధ్వానంబులకుం బెదరి యీవలియుపవనశుకంబు లావలి కావలి యుపవనశుకంబు లీవలికి దట్టంబుగాఁ గట్టనితోరణంబులై పఱవఁ, దలలు విసరుటయు నోరు దెఱచుటయుఁ గేలు సఱచుటయుఁ దక్క మిక్కుటం బగు న క్కోలాహలంబున నేపాటియుం బాట వినరాక మూకగట్టిన భాగవతజాతంబు లేతేర; (13) నూఁగూరిసంతకుం దిరుగఁ బెద్దలింటింటసంతరించిన పిలుకువాటుగోడిగల జావడంబులకుం బుట్టి కొల్లట్టి విడువనెత్తంబున మెత్తని గఱిక మేసి పోసరించి మాపుమాపున మేపుసజ్జకవణంపు మేపునఁ బిడుక గొఱపంబు తోమకంబునఁ బుటపుటనై కఱియకఁబడి ప్రాఁతఁ గనిగ్రైన నీడం గనిగ్రైనం బెదరు కొదమతట్టువగుంపు కాలికొలందికి వ్రేలు లాలుకుంచెలు గీలించిన గవ్వదంటల గంటల నలంకరించి, మోలుగుమడ్డిం దోఁచి మూర కొక్కండును జేనకొక్కండునుగాఁ గుట్టినడొల్లు టుల్లారు లుల్లసిల్లంబల్లించిన పల్లంబులపైఁ జిల్లతైలంబును వాసనకొడుపులం బూసినమణుంగుఁ జంద్రికచేలలె రవణంబులుగానెదురుగా వేడుకం జూడవచ్చిన యవ్వీటి మేటిసాలె యగసాలె పటుసాలె వానెనైజాతి సాతు లేతులకొమరులు తుములమై వచ్చు తచ్ఛుమూసామజంబులం

జూచి తోఁచినవెల్లం దమయొక్కింత దెక్కికొని వాకిలి యురగేలం గుడియంబట్టి నిలువ కయ్యుత్సవం బీక్షింపవచ్చిన ప్రజలం ద్రొక్కుచుం బోవఁ; (14) దన్మధ్యవృద్ధ వథ్యాతురాదులు దిట్ట నిట్టట్టనలేక ప్రాణంబులు పిడికిటం బట్టుకొని పోవుచు, నవీన సవిధకేదారంబులం ద్రెళ్లి చట్టలు దిగంబడి వెడలలేకుండం దాఁట దిగ నిమ్ముకే పిమ్మటఁగొని నలుదెసలంజూడం, జూచి కేలు సఱచి కోహో యని గేలిసేయు గణికాకదంబంబుల చప్పటులు నిబిడనిష్కుటవిటపిఝాటంబులం బ్రతిశబ్దంబులు పుట్టింప; (15) నిట్లనూన విభవంబు చిగురొత్తఁ దిరుపతి సొచ్చి యచ్చక్రధరునగరి వాకిసల నిలుచుటయు, నవ్విష్ణుచిత్తుండు దద్రథావతరణంబు చేసి, ధరణీధవస్థానిక సమూహంబు వెంటరా నవ్వైకుంఠు సేవించి, తత్ప్రసాదలబ్ధం బగు పరివట్టంబున నలంకృతుం డై, నానాలంకారసహితంబును రత్నకాంచనమయంబు నగు నాత్మీయ భవనంబుం గాంచి విస్మితుండై పుండరీకాక్షుమహిమాభిలబ్ధవైభవంబుగాఁ దెలిసి తత్రత్యధాత్రీకళత్రవర్గంబుల ననిపి ప్రవేశించి, తొంటికంటె శతగుణంబుగా భాగవతపూజాప్రవణుండై యుండె నంత. 35

1. (స్థానికులు) ఇట్లు = ప్రజలు కూడరాగా నాగవాసములును కూడరాఁగా తూర్యములు ఉలియఁగా, ఎదురుకొని = ఎదురుసని, పట్ట...బులు - పట్ట = తిరుప్పరివట్టము (విష్ణుప్రసాదముగా గ్రహించి తలం జుట్టుకొను పట్టు)ను - పవిత్ర = పాపహరములయిన - భగవత్ప్రసాదతీర్థంబులు=భగవంతుని యభిషేకోదక నిర్మాల్యాదులును, ఉపాయనంబులు కాఁ = చేకానుకలుగా సమర్పించి, ప్రణామంబులు = నమస్కారములు, ఆచరించి = చేసి, ప్రాంజలులై = రచింపఁబడిన చేమోడ్పు గలవారై, భర్మ...ంబు - భర్మ = బంగారముయొక్క (బంగారముతోఁ జేయఁబడిన) - పరికర్మ = అలంకారముచేత - వర్మితంబు = కవచితము - అగు - బ్రహ్మరథంబునన్ = బ్రాహ్మణులు మోసెడువాహనమందు, అభ్భాగవతవతంసంబునున్ = భగవద్భక్తశేఖరుఁడైన యావిష్ణుచిత్తుని, ... పరస్పరసమేతంబులు = ఒండొకటితోఁ గూడుకొన్నవి, అగు - పౌర ... బులు - పౌర = పట్టణసంబంధులు - జానపద = పల్లెటూళ్ల సంబంధులును అగు - జనంబులు,...

2. మృదంగంబు = మద్దెలల, ఉపాంగంబు = సుతిపోసెడి తిత్తి, ఆవజము = రుంజ ('ఆవజంబననొప్పు నావజంబు' ఆం. భా. 1-127), దండె = తంబుఱ ('దండె దండియయును దండవాద్యం బొప్పు' ఆం. భా. 1-127), తాళంబు = తాళమువైచెడు కంచువాద్యము ఉరుము = చర్మవాద్యవిశేషము, కిన్నెర = తంత్రీవాద్య విశేషము, సన్నగాళె = తిరుచ్చిన్నము ('కాళె కాళయనంగఁ గాహళి విలసిల్లు' ఆం. భా. 1-128.), వీణె = వీణ, ముఖవీణె = మొగవీణ, వాసెగ్రోలు = పిల్లంగ్రోవి ('కాహళీ భేదము ల్గ్రాలఁ బిల్లనగ్రోవి, వాసెగ్రోలనఁగను వంశనాళము' ఆం. భా. 1 - 129.). డోలు = ప్రసిద్ధ చర్మవాద్య విశేషము ('డోలు వాఁగను విలసిల్లు డోలపేరు.' ఆం. భా. 1-127.), కూరి = నాగస్వరము, భేరి = దుందుభి, గౌరు = పెద్దకాళె ('గౌరవ పేరుఁగు కాహళి విలసిల్లు' ఆం. భా. 8-44), గుమ్మెట (-గుమ్మెత) = ఉడుకు ('గుమ్మెత యనఁగను [illegible] వాద్యము [illegible]' ఆం. భా. 1-128.),

...స్వానంబులు = దక్కా, ఢుక్క - ఢక్కి - చక్కి = వాద్యవిశేషములు, ఘుమ్మంత్ = [illegible] ('ఘనఘుమ్మంత్ కైవడి యనఁగఁ దాళము' ఆం. శా. I-128.), ...అసంఖ్యాతవాదిత్ర త్రితయ పరంపరలు = లెక్కకు మీఱిన వాద్యత్రయములయొక్క వరుసలు, [illegible] = శబ్దించుచుండఁగా;

3. ఎడనెడన్ = నడుమ నడుమ, పడఁతుకలు = నట్టువచెలువలు, మలఁపుఁగొనన్ = ఎదురు తిరిగి నాట్యము సేయుచుండఁగా, పట్ట...బులకున్ - పట్టణ = నగరములనుండి - ఆగత = వచ్చిన - గజఘట్ట = ఏనుఁగు తండములయొక్కయు - ఘోట్టాణ ఘోటక = ఘోట్టాణ దేశపు గుఱ్ఱములయొక్కయు - ఘంటాకదంబ = గంటల సమూహములయొక్క - ఘర్ఘర ఘోషంబులకున్ = ఘర్ఘరధ్వనులకు, అనుప్రాసంబులై = సమానధ్వనులుగా, విలా...బులు - విలాసినీ = ఎక్కెకత్తెలయొక్క - మంజు = మనోహరములయిన - మంజీరంబులు = అందియలు, ఎలుఁగు ఇయ్యన్ = శబ్దించుచుండఁగా, అల్లనల్లనన్ = మెల్లమెల్లఁగా, చాఁగుతఱిన్ = పోవుచున్న సమయమందు;

4. కెలంకులన్ = పార్శ్వములందు, కవ...లు - కవచిత = కవచములుగా చేయఁబడిన - కుథా = (ఏనుఁగుపై పఱచు) రత్నకంబళముల చేత - కర్బురలు = చిత్రవర్ణముగలవి, అగు - కరివర కరేణు కంధరలన్ = పోటి మగ యేనుఁగులయు పిడియేనుఁగులయు మెడలయందు, కనక అంకుశంబులు = బంగారపు టంకుసములు, కేలన్ పూని = చేతం దాల్చి (ఇది సేవా చిహ్నము), సేవించి పోవు - సామంత కుమారఘట్టంబులన్ = సీమను చుట్టుకొనియుండు జమీన్దారులైన రాజకుమారుల సమూహములను, బిట్టు=ఎక్కువగా, కాంచి=చూచి, ఒండొరున్ = ఒకరినొకరు, కడవన్ = అతిక్రమించి ముందు పోవుటకు, సంభ్రమించుచున్ = త్వరపడుచు, మ్రొక్కి = నమస్కరించి, నిక్కి = నిగిడి, చే ఎత్తి = ఉద్ధృత హస్తులై, ఒత్తిలి = ఓసరిల్లి - ఒదిఁగి, నేత్రంబులు = కన్నులు, ఉ...గాన్ - ఉత్తాన = వెదకిలిన - తరళ = చంచలమైన, తారకంబులుగాన్ = కనుపాపలు గలవి యగునట్లుగా, మగిడి మగిడి = తిరిగి తిరిగి, పొగడుచున్ = స్తుతించుచు;

5 తత్ రాజకదంబకంబు = ఆరాజుల సమూహము, అచ్చటి పడంతుకలకున్ = ఆపట్టణంపు వెలయాండ్రకును, తమకును, పురికిన్ చనుదెంచునప్పుడెల్లన్ = ఆవిల్లిపుత్తూరికి ఎప్పుడు వచ్చినను, ఎడకాండ్రు = తార్పుకాండ్రు, అగుటన్ = అగుటవలన, మేలమాడఁ బోలు = పరిహాసముసేయుట కుచితమైన - ఆప్రోలి మేళంపుఁ గళావతులన్ = ఆనగరపు నాట్యపు మేళముల విద్యావతులను, వైచు సెపంబునన్ = కొట్టెడు మిషచేత (ఆరాజకుమారులు), పూర్వానుభుక్తలగు = పూర్వము తా మాయూరికి వచ్చినప్పుడు అనుభూతలైన - నక్తంకరముఖులన్ = నిశాకరవదనలను (చంద్రముఖులను), గ్రామ గ్రామ గ్రామణులు = ఊరూరి నాగరకులు, ఒసంగు=కానుకపెట్టెడు - నారం...దులన్ - నారంగ = నారింజపండ్లు - కుంద = మొల్లలు - కందుక = బంతులు - ఆదులన్ = లోనగు వానిచేత, వైవన్ = కొట్టఁగా;

6. ధళ...బును - ధళధళత్ = ధళధళమని - తరళ = మెఱయు - తాటంకంబును = కమ్మలుగలవియు, అంకురిత విస్మయంబును = మొలకెత్తిన దరహాసముకలవియు, కాన్ = అగు నట్లుగా, ఆ...బును - ఆననస్మిత = అవిటులవదనములవలన - ప్రేంఖోళిత = డోలాయమాన

మందుల (ముందుముందుకు చలించుచున్న) - స్ఫీత = విశాలమయిన - పాళీ = పాళీప్రా[illegible] మైన - విభ్రమ = విలాసముతోడి - ఆకేకర = ఇంచుక ఓరగా చూచుచున్న - అపాంగ = నేత్రాంతములయొక్క - విలోకనంబుల = చూపులుగలవియు, ఆచలిత ధమ్మిల్లంబులన్ = ఇంచుక కదలుచున్న కొప్పుగలవియు, కాన్ = అగునట్లుగా, మొగంబులు = ముఖము లను, తిప్పికొని = త్రిప్పుకొని (త్రిప్పుకొన్నవారు వక్త్రాంకరముఖులు), సమర్దంబునన్ = సంభ్రమతో, చను = పోవుచున్న - మార్దంగికుల మాటుపులమటుగులన్ = మద్దెలగాండ్రు[illegible] చాటునందు, డాగి = లీనలై, అన్నాగవాసంబు = ఆయాటకత్తెలు, నాగ...లన్ - నాగరక = పౌరవిలాసవతులయొక్క - విలోకనంబునన్ = చూచుటచేత (పౌరయువతులు చూచిన దున), చెలరేగి = ఎక్కువగా ఉత్సాహించి, మొగంబులు బిగించికొని = ముఖములు మూయు చుకొని, కేదురు ఎత్తినగతిన్ = పిచ్చిపట్టినదా యనునట్లు ('వెత్తి యనంగను బిచ్చియనంగ నున్మాద మనంగ నున్మాదసంజ్ఞ' ఆం. భా. 1-186.), అరిది ఎత్తన్ = ఆశ్చర్యమగునట్లుగా (పా. అరులెత్తన్ = వాత్సల్యము గలుగునట్లుగా - 'అర్మిలి యంచన నరులు నా నర్లన, వాత్సల్య సంజ్ఞయై పరగుచుండు.' ఆం. భా. 1 - 187. 'దరువు పట్టుటకు' అని కొందఱు.), ప్రతి పదంబును = అడుగడుగునకును, మర్ద...కన్ - మర్దలముఖ = మద్దెలయొక్క ముఖముయొక్క, అవమర్దనకున్ = వాయించుటకు, క్రుంగుటయున్ = క్రుంగఁ బాఱుటవలన (అనఁగా మార్దంగికులు దిగువకు వదియుటవలన వారిచాటున నుండిన యావేశ్యలు), బయటఁబడి = (మార్దంగికులచాటు తొలఁగినందున ఆరాజాదుల) కన్నులకు గోచరించినవారై, చేయునది లేక = అదృశ్యతం బొందుటకు మఱి యేయుపాయంబును లేనందున, ఆకడకున్ = ఆనారంగా దులను వైచినవారికి అభిముఖముగా, మగిడి = తిరిగి, కుఱుము దిద్దుచున్ = కొప్పు చక్కఁజేసి కొనుచు, తద్వా...లు - తత్ = ఆవారంగ కందుకాదులయొక్క - వారణ = తప్పించుకొనుట యందలి - అభినయవత్ = అంగహారము (కాయికచేష్ట - లేక - అంగవిక్షేపము) కలదైన - పరా చీన = పెడమువెట్టిన - కరాబ్జలు = కేలుదమ్మిగలవారు, ఐ, సుడివడు నెడన్ = ఘూర్ణిల్లునపు డరంబున, పాడము...దంబులు - పాడము = గోచరించిన - కర్ణ = చెవియందలి - అవతంస = ఆభరణ పుష్పంబులయు, కపోల = గండస్థలము నెడు - ఖురళీ = గరడీయొక్కయు - చలన = కదలికతో - ఉపలక్ష్య = కనఁబడుచున్న - వైలక్ష్య = అచ్చెరువుతోడి - హాసకందంబులు = నవ్వుమొల్లలు [అనఁగా - ఘూర్ణిల్లినతఱిని కర్ణకుసుమావతంసమునకు గరడియైన చెక్కుల కద లికతోఁ గూడి వారివైలక్ష్యస్మితములు (వెడనగవుమొల్లలు) అగపడిన వనిభా.], పాం...లన్ - పాంద్రతర = మిక్కిలి దట్టమయిన - చంద్రికా = వెన్నెలలయొక్క - కందంబులన్ = దుంప లను, దీటుకొలుపన్ = సరిపోలుచుండఁగా;

7. చా...లు - చాటు = చతురములైన - ఉక్తి = మాటలయందు-వాచాటలు = బహు భాషిణులు (గర్వాకారము ఇచట నవివక్షితము), అగు - జరఠవనితలు = ముదిచెలువలు, తమకున్ = విటులైన యారాజకుమారులకు, మ్రొక్కన్ = కేలుమోడ్పఁగా, తారు = చెండుదెబ్బలుతిన్న యాగుబ్బెతలు, మ్రొక్కక = దండము పెట్టక, ఒక్కించుక = కొంచెము, ఓరవారా మిడి = మోము మరల్చి, వారియిరుపక్కియలన్ = [illegible] చెలులకు రెండుప్రక్కలను, ఒదిఁగి = ఒత్తిగిల్లి, [illegible] = తమకు ఆరాజకుమారులతో పూర్వము కలిగియుండిన సురుసంగాతము,

[illegible] = [illegible], తల, వాంచినన్ = వంచఁగా, [illegible] = వారు (ఆ రాజకుమారులు), [illegible] నమస్కరింపక అట్లు నిలిచిన యారీతియు, కటాక్షించి = [illegible] [illegible], ఎక్కసక్కెంబునన్ = పరిహాసమునకై, తమచేతన్ = ఆయువకులచేత, మ్రొక్కించుకొనుకొరకున్ = దండము పెట్టించుకొను ఉత్సాహముచేత, అక్కడన్, పుడమి ఱేఁడు = సర్వదేశాధీశ్వరుఁడు [illegible]నమహారాజు, తెమిన్ = తినందున, సామాన్య[illegible]న్ = సామాన్య జనులను, ఱైఁగొనక = లెక్కసేయక, కుమారకంబు = చిత్తోత్సాహము, వేద్యంబుగాన్ = తెలియునట్లుగా, వి...లు - విద్యా = నాట్య గీత సాహిత్యాదులచేతను - వయః = వయస్సు చేతను - వృద్ధలు = పెద్దవారు, మీరు = ఆ ముదుక వేశ్యలు, మ్రొక్కఁగా = నమస్కరింపఁగా, తారు = జవరాండ్రయినతాము, మ్రొక్కమి యెట్లు = నమస్కరింపకుండుట తగునా ? మ్రొక్కింపుఁడు, అనుటయున్ = ఆయువకులచేత వృద్ధలయిన మీరు మాకు దండము పెట్టింపుఁడు అని యారాజకుమారులు హెచ్చరింపఁగా;

8. గ్రక్కునన్ = తటాలున, పాదము మొక్కనగవులన్ = మొలక నవ్వులచేత, మోము దమ్ములకున్ = ముఖపద్మములకు, వేఱొక్కవింత తెలివి = అప్పటికేయున్న దానికంటె ఎక్కువగా ఒక యపూర్వ మయిన తేజము కలుగఁగా, మ్రొక్కక, అక్కడన్, కడఁగూడి=ఒకపార్శ్వ మునఁ గలసి, నడచు తోడిచేడియలకున్ = కూడవచ్చుచున్న తోడిచెలికత్తెలకు [దీనికి 'ఎఱుక. పఱుపన్' అను దానితో నన్వయము], ఆదొరలకున్, తమకున్ = ఆదొరలతో నమస్కరింపని యాజవ్వనులకు, తద్దయున్ పొందు గల దనుపెద్దతికంబు = ఎక్కుడు తగులము ఉండెనన్న సౌభాగ్యాతిశయమును, ఎఱుకపఱుపన్ =ఆతోడిచేడియలకు తమ సౌభాగ్యాతిశయమును తెలియఁ జేయుటకుగాను, కెమ్మోవులు=ఎఱ్ఱని పెదవులు, మలంచి=విఱిచి, లోలోనన్, ఒయ్యనొయ్యన్ = మెల్లమెల్లఁగా, ఊచుకొనన్ = అనాదరశబ్దము సేయఁగా, అక్కలు = అసందర్భముగా, ఎఱింగి = గ్రహించి, అమ్ముదుసళ్లు, సొమ్ము = ధనము, మనకుఁదక్కెన్ = దొరకినది (ఈదొరలు మన కపారధన మిత్తురు), అని = అనిపలికి, తమ్మున్ = వయసుగుబ్బెతలను, ముందఱికిన్, నూకి = త్రోసి, అక్కఅక్కమ్రొక్కవే = ఓసీ అక్కా - అక్కా - మ్రొక్కవే, మనపాలివేలుపు = ఈదొర మనకు సకలభాగ్యము లిచ్చుదేవుఁడే, ('అక్కక్క' మొదలు 'వేలుపే' అనువఱకు ఆకొమరాండ్రంగూర్చి ముదుసళ్లు పలుకువాక్యము), అని = అనుచు, బుజ్జగించియు = లాలించియు, బొమలు = కనుబొమ్మలు, కొని = ముడిచి, జంకించియు = జంకెనలు గావించియు (బెదరించి యనుట), ఎట్టకేలకున్ = మహాకష్టముచేత, ఒడంబఱిచినన్ = ఒప్పింపఁగా;

9. త్ర...నలు - త్రపా = సిగ్గుచేత - తరళ = చంచలములైన - నయనలు = నేత్రములు కలవారు, ఐ, (ఆకొమరాండ్రు), విరళవిరళ అంగుళిబంధంబుగాన్ = వ్రేళ్లు ఎడమెడముగా కూడునట్లుగా ['విరళవిరళాంజలిబంధంబుగాన్' అని పా. = ఎడమెడ మయిన (వ్రేళ్లుగల) కేల్మోడ్పుగునట్లుగా], మ్రొక్కి నట్లు, కక్కసానన్ = బలవంతముగా. మ్రొక్కించి = మ్రొక్కఁ జేసి, హెచ్చి = అతిశయించి, అసయ్యాటము = అత్రగాయము, ఎడపడక ఉండఁగాన్ [illegible] పడకయుండునట్లు, చిగురుగండెలుతోలెన్ = పక్షులంటుటకై చిగురుపూసిన కొయ్యలవలె, అల్లంగాని = చుట్టుకొని, గొల్లనన్ నగు = గొల్లుమని నవ్వుచున్న - ఆలోలాంగనలన్ = ఆ వృద్ధవేశ్యలను, కల్లకోపంబునన్ = అబద్ధపుఁగోపముతో, కొట్టి (కొట్టినవారు ఆకొమరాండ్రు).

కపురంబాళ్వు = కోపదృష్టి, ఆరాజసంఘంబుమీఁదఁ = ఆరాజకపుఘోరపశువులమీఁదను నిగుడఁగ = పర్వఁగా, మగుడఁ = మరల, మఱు...బులు - మఱుపడు = ఆరాజకపుపాలం గగపడకుండ చాటున కేఁగునట్టి - కొమిరె = ప్రాయపు - హరిణలోచనల = లేడికన్నులవంటి కన్నులుగల యాయింతులయొక్క - చలి...బులు = చలిత = కదల్పఁబడిన - కంకణ = చేతి కడియములయొక్క - సంఘల = ఒండొకటిం గూడుకొన్న - క్రేంకారంబులు = క్రేఁ క్రేఁ అనెడిధ్వనులు, ఆన...పఙ్ - ఆనన = ముఖములయొక్క - ఆమోద = పరిమళము చేత - మేదుర = దట్టమయిన - అళి = తేంట్లయొక్క - ఝుంకారంబుల = ఝుంఝుం ధ్వనులయొక్క-డింకంబులం = అతిశయములను, అడంపఁగ = అతకరింపఁగా; (ఇప్పటికి కొమిరె వేశ్యలవృత్తము సరి).

10. (బుక్కావాండ్రవర్ణన.) - చెవులసంఘలు = శంఖనిర్మితకర్ణాభరణములును, లోవంక భుజంబులు = లోపలి ప్రక్కకు వంగిన బాహువులును, కొంకిసిగలు = వంకరజుట్టుముడులును, కావిదుప్పట్లుఁ = జేగురువన్నె కప్పడములును, ఒప్పఁ = పొందుపడియుండఁగా, ఇమ్ము = తమతోంటి నివాసస్థానము, దెప్పరంబు = అపకాప్రాప్తము, ఐ = అయినందున, ముప్పానఁ = ముసలితనమందు, అప్పరంబు = అవిల్లిబుత్తూరియందు, చేరి = ప్రవేశించి, రసికజనబాంధ వంబునఁ = రసజ్ఞ లయినవిల్లిబుత్తూరిజనులచెలిమిచేత, బంధువియోగంబు = తొంటిస్థానమందలి బంధువులతో ఎడఁబాపును, మఱచి = స్మరింపక, గంధ...లఁ - గంధకలనా=పరిమళ ద్రవ్య ములం గూర్చుట - కుసుమస్రక్ = పూదండలయొక్క - గ్రథన = కూర్చుట - ఆదులఁ = లోనగు పనులయందు, ఆంధ్యంబు = గ్రుడ్డితనము (పొరఁబాటు), లేక, అలరు = ఒప్పుచున్న - ఆంధ్రదేశీయులు = తెలుఁగువాఁటివారు, అగు - గంధకారులు = బుక్కావాండ్రు, పాటి... లతోఁ - పాటిపాటి పద్యంపు = చిన్నచిన్న పద్యములోఁ గూడిన - మ్రొక్కులతోఁ = నమ స్కారములతో, వెట్టివెట్టి = వికృతచేష్టాసమేతమయిన - కైవారంబులుఁ = స్తోత్రములు చేయుచు (చేయువారు ఆబుక్కాదాసరులు), గొరుతత్తడులపైఁ = ఏనుఁగులమీఁదను గుఱ్ఱములమీఁదను, వచ్చు - రాచవారిపై = దొరలమీఁదను, ఆళువారిపైఁ = విష్ణుచిత్తస్వామిమీఁదను, ఆడు వారిపైఁ = ఆయనమ్రోల నాడుచువచ్చుచున్న ఆటగత్తెలమీఁదను, చల్లగాఁ = శీతలముగా, చల్లఁ = చల్లినంతట, పెల్లు ఎగసి = మిక్కుటముగా రేఁగి, సృష్టియెల్లఁ = ప్రపంచమంతయు, ముష్టీకరించుచుఁ = పిడికిటం బట్టినట్లుగా చేయుచు - అస్పష్టభేద = వస్తుభేదము తెలిసియుం డలియనట్లుగా అంతయు బుక్కాగానే చేయుచున్నది, అగు - పరిమళసమష్టిఁ = సుగంధ ముల మొత్తములో, పెట్టు = ముంచుచున్న - పిష్టాతకంబు = బుక్కాము, నభోమండలికిఁ = ఆకాశచక్రమునకు, చండాతకంబు = చల్లాడము, ఐ, చండకర కిరణంబులఁ = సూర్యుని వెలుఁ గులను (ఎండ ననుట), మాటుపఱుపఁ పన్నీరునించిన యన్నీరుతిత్తులు (తన్నీరను పా. ప్రామా దికము) = హిమాంబు పూరితములైన ప్రసిద్ధములైన నీటిసంచులను (పన్నీటికూజాలకు బదులుగా నుపయుక్తములయిన తోలుసంచులు సరంధ్రములు), ఒత్తఁ = పిసుకఁగా, వియత్తలంబునఁ = మింటికి, పాఱి = ఎగసి, కైవ్రాలు = వంపుగా పడుచున్న - ధారలఁ = పన్నీటిచాలుపాటు చేత, వాద్యంబులు (మద్దెళ లోనగునవి) తడిసినఁ (తడిసినవాద్యములు చక్కగా శబ్దింపమి ప్రసిద్ధము)- విద్యా ఉపజీవులు = ఆవాద్యములను వాయించువిద్దచేత జీవించువారైనజనులు, పుష్కరంబులం = వాద్యముఖములను, క్రాఁపఁ = కాఁచుకొనుటకు, అగ్గి రోయుచుండఁ =

నన్ను [illegible]చుండఁగా. జనస్తోమము = జనసమూహము, అత్తఱి = వాద్యగాండ్రు, వాద్య ములం [illegible]గాఁ చూపుచుండు సమయమున; (ఇంతవఱకు [illegible]దాసరులవృత్తము.)

11. వృత్తి రంబు = బోగమాటను, చూడన్ = చూచుటకై, నిలిచి, మెత్త మెత్తన = మెల్ల మెల్లఁగా, నడచుచుండు = నడచుచుండిన - విండెతండంబును = విటసమూహమును, తారన్ = తమరును (అనఁగా ఆ దాసరులును), అప్పుండు పుండరీకాస్యలు = అగుంపునందలి కమలాననలు, అవకాశంబు గాంచి= తెలిపి గనిపట్టి, కాశ కుసుమ ప్రతిఫలన పాండురంబులై = రెల్లుఁబువ్వుల ప్రతిబింబములచేత తెల్లనివై, పద్యా...లకున్ - పద్యా = దారులయొక్క - అతి హృద్య = కడు మనోహర మయిన - పార్శ్వద్వయ = ఇరుప్రక్కలయందలి - ఉద్యానపాదపంబు లకున్ = తోఁటచెట్లకు, పాటుచెంగలువ కాలువలకున్ = ప్రవహించు సెంగలువ కాలువలకు, డిగ్గి = దిగి (దిగినవారు ఆమిండ తండము పుండరీకాస్యలును), కాసరీ...గాన్ - కాసరీదధి = గేదె పెరుగుయొక్క - మండ = మీఁగడచేత - మాసరంబులుగాన్ = చిక్కనగా, పిసికి, ఆరం బెట్టిన - నారంగశృంగబేరభంగంబులతోన్ = నారింజపండ్లయొక్కయు అల్లముయొక్కయు తునియలతో, కట్టిన కలమాన్నంపుఁ జలిది=మూటకట్టిన వరియన్నపుఁ జలిదిని, పోకపొత్తులన్ = పోకపట్టలలో, కుడువన్ = భుజించుటకై, కూర్చుండన్ = (ఆమిండతండము) ఉపవేశింపఁగా, వీక్షించి (చూచినవారు దాసరిగుంపు);

12. కుక్షింభరిత్వంబునన్ = పొట్టఁబోసికొను భావముచేత, క్షుత్క్షాములై - క్షుత్ = ఆఁకటి చేత - క్షాములై = కృశించినవారై, తిరిగితిరిగి = వలసినంతయు ఒకచోటనే దొరకనందున పలు తావులకు పలుమాఱు పోయిపోయి, వేసరి = విసికినవారై, ఓసరిలిన దాసరిగుంపు = ఒకప్రక్క కొదిఁగియున్న దాసరులసమూహము, వారిపాలన్ = ఆచలిది భుజించుచున్నవారివలన, గోపాల భిక్షన్ = మధుకరమును (దాసరులు తమకు ఇడిన యన్నకబళముచే గోపాలదేవునికి ప్రీతియగు నను భావమున - 'గోపాలభిక్ష,' 'గోపాలభిక్ష' యని కబళము యాచింతురు; దానినే సందెగోపాల మనియు పలువురు పేర్కొందురు.), భిక్షించి = యాచించి, భక్షింపన్ = భుజించువారై, తీర క్షోణులన్ = ఆకాలువల దరినేలలయందు, నిలిపిన = ఉంచిన - తోరం...లై - తోరంపు = లావు పాటి, దివెదారికోలల = దివ్వెకంబములయొక్క [పా. తిరువిళక్కోలల - తిరు=శ్రీ - విళక్కు= వెలుఁగు=దీపముయొక్క - కోలల=కఱ్ఱల (కంబముల) యొక్క] - రంధ్రగోళంబులన్ = గుండ్రని బొక్కలయందు, ఉత్ కీలంబులు=ఉద్ధృతమయిన జ్వాలలు కలవి, ఐ, ధగ...ధ్యన్ - ధగధగని= ధగధగ యనుచు - మండు=వెలుంగుచున్న - జగజ్జోతి=ఆపేరం బ్రసిద్ధమయిన - దీప=దివ్వెల - జాలంబులమధ్యన్ = సమూహముల నడుమను (జగజ్జోతి యని ప్రమిదెలో నూనెకును వత్తులకును బదులుగా నూనియం దడిపిన వస్త్రఖండములను వైచి వెలిగించు దీపము. - 'జగజ్జోతి' యని తద్భవశబ్దము - జగజ్జోతి పేరి దీపజాలములు అని మధ్యమపదలోపి సమాసము), ధూపకుండికా అంగారంబులన్ = పరిమళ ధూపార్థమైన పాత్రములలోని నిప్పుకణమీఁది, నీరాఱన్ = తడిపోవు నట్లు, కాఁచి, వాదు పరికింపన్ = వాదమును పరీక్షించుటకై, వాయించు ధిమధిమి ధ్వానంబులకున్ = పూర్వము చెప్పిన పన్నిటికి తడిసిన వాద్యములను ఆవాద్యజీవులు వాయింపఁగా వయిన ధిమిధిమి శబ్దమునకు, బెదరి = భయపడి, ఈవలి యుపవన శుకంబులు = ఈప్రక్కనున్న తోఁటలోని చిలు కలు, అవలికిన్ = ఆప్రక్కకును, ఆవలి యుపవన శుకంబులు ఈవలికిన్, దట్టంబుగాన్, కట్టని

తోరణంబులై = ఒకరు గ్రుచ్చని తోరణములుగా (చిలుకలు వచ్చి వరుసగా వ్రాలియుండుటచే మామిడాకులతోరణములవలె నుండును, గాన వానిచూచి మామిడియాకుల తోరణంబులవలె నుండును, గాన కవి వర్ణించినాఁడు); ... [తలలు విసరుట హ్వారస్య గ్రహణచేత, నోరు తెఱచుట ఆశ్చర్యానందములచేత, కేలుసఱచుట తాళమునకై], కోలాహలంబు = కలకలధ్వని, మూక గట్టిన = మూఁగకట్టిన వహించిన [ఎంతబిగ్గఱగా పాడినను వినఁబడనందున పాటమాని యూరకుండిరనుట], భాగవత జాతంబులు = భగవద్భక్త సముదాయంబులు, ఏతేరక = రాఁగా;

18. ఊరూరి సంతసంతకు = ప్రతియూరి ప్రతిసంతకును, తిరుగక = పోవలసినవారగుటం జేసి పోవుటకై, పెద్దలు, ఇంటింటకు, సంత...లకు - సంతరించిన = పెంచియుంచిన - పిల్లవాటు గోడిగల జావడంబులకు = పిల్లలను ఈనెడి యాఁడుగుఱ్ఱపుఁదట్టులు, పుట్టి, కాలు గట్టి విడువక = విడుపైన త్రాటిని కాలికి కట్టి వదలివైవఁగా, నెత్తంబునకు = ఊర నెల్లవారికిని సామాన్యమయిన ప్రదేశమందు, మెత్తని = మృదువైన - గఱికకు = దూర్వను, మేసి = భక్షించి, పోసరించి = పోతరించి = పొగరెక్కి, మాపు మాపునకు = ప్రతిసాయంకాలమందును, మేపు = మేపునట్టి - సజ్జకవణంపు మేపునకు = గంటెదాణా తినుటచేతను, పిడు... నకు - పిడుక = పిపికి గుండ్రగా తట్టి యెండఁబెట్టిన పేఁడ - గొఱపంబు = గుఱ్ఱమును తోముసాధనము - వీవితోడి - తోమకంబునకు = తోముటచేత, పుటపుటనై = నిగనిగయై. కఱియకంబడిపాఁత = నల్లని గొంగళిపేలికను, కనిరయేనను = చూచినను, నీడం గనిరయేనను, బెదరు తట్టుకగుంపు = భయపడునట్టి లేఁత వత్సితాళ్వముల సమూహముయొక్క - కాలికొలందికి = కాలి పొడుగునను, వ్రేలు లాలువంచెలు = వ్రేలాడుచుండు నెఱవచ్చులు, కీలించిన గవ్వదంటలకు = కట్టినగవ్వదండలతోను, గంటలకు = గంటలతోను, అలంకరించి, మొలుగు (రూ. మొలుగు) మడ్డికి = నల్లచాయ చెక్కను శ్రాఁపఁగా నేర్పడు చిక్కని నల్లమడ్డిలో, తోఁచి = నానిచి, మూరకుఁ = మూరెఁడు దూరమునకు, ఒక్కండును = ఒకటియు, జేనకు = జేనెఁడు దూరమునకు, ఒక్కండునుంగా, కట్టిన డొల్లుటుల్లారులు = కట్టినట్టి వ్రేలుడు జాలరులు, ఉల్లసిల్లఁ = శోభిల్లునట్లుగా, పల్లించిన పల్లంబులపైఁ = పన్నినట్టి పల్యాణంబుల మీఁద (జీనుల మీఁద అనుట), చిల్లతెలంబు = ఇందుపుగింజలనూనెను, వాసనకొడుపులకు = పరిమళ ద్రవమును వస్త్రాదులకు పట్టించెడు వంచెలతో, పూసిన మణుంగుచంద్రిక చేలలె = పట్టించిన యుదికిన ధవళవస్త్రములె, రవణంబులుగాఁ = అలంకారములు కాఁగా, ఎదురుగాఁ = అజన సమూహమునకు అభిముఖముగా, వేడుకఁ = సంబరమును,...అవ్వీటి = ఆయూరియొక్క - మేటి = గొప్ప - సాలె = తంతువాయులు (వస్త్రములు నేయువారు) - అగసాలె = సౌవర్ణులు - పటుసాలె = పట్టుసాలీలు - వానె = ఒకజాతి కోమటులు - వైజాతి = పలుపవాండ్రు (కోమటులు అని కొందఱందురు?) - పాఁతులు = గోనెలు నేయువారు (పెరికెలు) - ఏతుల = చాప లల్లువారు - ఈజాతుల - కొమరులు = వయసువాండ్రు [పా. కొమిరెలు = వయసుస్త్రీలు], గుములమై = గుమిగూడి, తచ్చు - తత్ చమూ సామజంబులకు = ఆ (రాజులతోడి) సేనలయందలి యేనుంగులకు, చూచి, పేచిన వెఱకు = ఉద్రిక్తమయిన భయముచేత, తమ - ఎక్కిరింతలు వాహనములు, (వానిని తామ) ఎక్కి కాని = అధిరోహించి, వాగెలు = కళ్లెలు (ప్రగ్గములు = కళ్లెములు), ఇరుగేలకు [illegible] చేతులతోను, పదియం బట్టినకు = బిగియఁగాగవను, విలుకొల = విలువనివై (ఇందులకే 'ఎక్కిరింతలు' కర్త.)...త్రొక్కుచుఁ బోవఁ (కర్త 'ఎక్కిరింతలు')

14. [illegible] - తత్ = [illegible] - మధ్య = [illegible] - [illegible] వధూ [illegible] = [illegible] స్త్రీలు రోగులు [illegible], తిట్టక = [illegible] మీఁదికి ఎక్కించినా రని [illegible] కవింపఁగా, ఇట్టు అట్టు అనరేక = ఏల [illegible] తిట్టెదరు అని యాక్షేపింప న్యాయములేక, ప్రాణములు పిడికిటం బట్టుకొని పోవుచుఁ = గుఱ్ఱములమీఁదనున్న యాపురుషులు తమ్మెక్కడ నవి యేయాపదలోఁ ద్రోయునో అని దిగులుపడుచు, నవీన సమిత కేదారంబులకు = క్రొత్తవైన చెంగటి వరిపొలములలోఁ, పడి దొరలి, చట్టలు = పిఱుఁదులు, దిగంబడి = చేనిలోఁ పూడిపోయి, వెడల లేకుండక = పైకి లేచి రాలేనివారై, తారు దిగుటకు ఇమ్ములేక = గుఱ్ఱములమీఁదనున్న యావస్త్రకారాదులు ఎటువైపునను గుఱ్ఱమునుండి దిగుటకు చోటు లేనందున, పిమ్ముటఁగొని = వ్యథపడుచు, నలుదెసలం జూడక = ఆసాలెరాతులు చేయునదిలేక అన్నివైపులను చూచుచుండఁగా, చూచి = (ఆవేశ్యలు) కని, కేలుసఱచి = చేతులు తట్టి, కోహో (ఇది పరిహాసశబ్దము) యని గేలి (= హేళనము) సేయుగణికా (= వేశ్యా) కదంబంబుల (= సమూహముల) చప్పటులు (= కరతాడధ్వనులు), నిబి...బులక - నిబిడ = దట్టమయిన - నిష్కుట = ఉపవనములయొక్క - విటపి = చెట్లయొక్క - ఝూటంబులక = సమూహములందు, ప్రతిశబ్దంబులు = ప్రతిధ్వనులను, పుట్టింపక = కల్పింపఁగా;

15. ఇట్లు, అనూనవిభవంబు = కొఱవడని యైశ్వర్యము, చిగురొత్తక = విజృంభింపఁగా, అతిరుపతిక = దివ్యక్షేత్రమైన యావిల్లిపుత్తూరు, చొచ్చి = ప్రవేశించి, అవిష్ణుచిత్తుండు = ఆపెరియాళ్వారు, తత్ రథ అవతరణంబు = ఆబ్రహ్మరథమునుండి దిగినవాఁడై, ఆచక్రధరు = ఆనారాయణునియొక్క - నగరి = మందిరముయొక్క - మొసలక = ముఖశాలయందు, నిలుచుటయుక = నిలిచి, ధర...ంబు - ధరణీధవ = రాజులయొక్కయు - స్థానిక = దేవాలయాధికారులయొక్కయు - సమూహము = బృందము, వెంట రాక, ఆవైకుంఠుక = ఆమహావిష్ణువును, సేవించి, తత్ = ఆవైకుంఠునియొక్క - ప్రసాద = అనుగ్రహముచేత - లబ్ధంబులు = పొందఁబడినవి, అగు, పరివట్టంబునక = భగవత్ప్రసాదముగా దత్తమై శిరమునకుం జుట్టుకొనునదియైనపట్టుతో, అలంకృతుండై = కైసేయఁబడినవాఁడై, నానా అలంకార సహితంబును = అనేక భూషణములతోఁ గూడుకొన్నదియు, రత్నకాంచన మయంబును = మణిహేమ వికారంబును, అయిన - ఆత్మీయ భవనంబుక = తనయింటిని, కాంచి, విస్మితుండై = ఆశ్చర్యపడినవాఁడై, పుండరీ...గాక - పుండరీకాక్ష = ఆవైకుంఠునియొక్క - మహిమ = ప్రభావముచేత - అభిలబ్ధ = పొందఁబడిన - వైభవంబుగాక = ఐశ్వర్యముగా, తెలిసి = గ్రహించి, తత్ర...లక - తత్రత్య = అటనున్న - ధాత్రీకళత్ర = భూనాయక (రాజ) - వర్గంబులక = సముదాయములను, అనిపి, ప్రవేశించి = (యథావిధిగా) చొచ్చి,...శతగుణంబుగాక = నూఱుమడుంగులుగా, భాగవత = భగవద్భక్తులయొక్క (శ్రీవైష్ణవులయొక్క) - పూజా = అర్చయందు - ప్రవణుండు = తత్పరుండు, ఐ, ఉండెక...

ఈవచనములో - స్థానికులు అవిష్ణుచిత్త స్వామిని ఎదుర్కొని పరమభక్తి పురస్సరంబుగా సత్కరించి, బ్రహ్మరథంబున పట్టణములోనికిం గొనిపోయి, మహావిష్ణుని యాలయమున తక్సేవ చేయించి, భగవదనుగ్రహావశంబున మహావైభవసమృద్ధమైయున్న యాభక్తునియింటం జేర్చిరి. వరుసగా సాగనంపవచ్చిన రాజకుమారులు, నానానగరజనపదములనుండి తద్దర్శనార్థము వచ్చిన

రాజకుమారులు, మేళములంగట్టి విష్ణుచిత్తమహాయోగిని వేడింపవచ్చిన వేశ్యలు, గ్రామగ్రామ గ్రామణులు, రాజకుమారులు ఆవేశ్యలతో తచ్చనలాడుట, ఆంధ్రదేశాగతులైన బక్కబాపనయ్యలు, పిండిగాండ్ర తండములు, చలిదిభోజనములు, ఆగపాలెలు లోనగువారు వారికైన గుజ్జులు సేనాగతములైన కుంజరబృందములం గని వెఱచి సకల జనములం ద్రొక్కుకొనం బెట్టుట, ఆపాలె వీరలే గుజ్జములతోఁగూడ పొలములలో పడి కొంతదేహము పూడుకొనిపోవుట, పిమ్మట ఆమహా యోగిని స్థానిక ప్రభృతులు తన్మందిరముం జేర్చుటయు లోకాతీతప్రజ్ఞతో వర్ణింపఁబడినవి.

మ. ఉలుపాల్పట్టినయిండ్ల మజ్జననృపార్హోదారభుక్తిక్రియో
జ్జ్వలులై, రే హరికొల్వునన్ వివిధలాస్యస్పర్ధిసుభ్రూభ్రమం
సులవాదు ల్సరిదేర్చి పుచ్చి, మణివాసోభూషణగ్రామమున్
జలజాతాక్షునకున్ సమర్పణము నిష్ఠం జేసి, యవ్వేళువన్. 36

ప్రభువులు,=దొరలు, (తరువాతి పద్యమునుండి తెచ్చుకోవలయును), ఉలుపాలు=కానుకలు, పట్టినయిండ్లన్ = ఎవరు పెట్టి దర్శించినారో వారియిండ్లయందు, మ...లు - మజ్జన = స్నానము - నృప = రాజులకు - అర్హ =తగిన - ఉదార = శ్రేష్ఠమయిన - భుక్తి క్రియా = భోజనకృత్యము అనువీనిచేత - ఉజ్జ్వలులు = మెఱయుచున్నవారు, ఐ, రే = ఆరాత్రియందు, హరికొల్వునన్ = నారాయణుని సేవయందు, (గుడిలో భగవత్సేవగా జరుగు నృత్యములో), వివి...దుల్ - వివిధ = పలుదెఱంగులైన - లాస్య = నర్తనములందు - స్పర్ధి = ఒండొరుల నోడింపఁ గోరుచున్న - సుభ్రూ = లావణ్యవతులయు - భ్రమంసుల = నట్టువులయు - వాదుల్ = వాదములను, సరి తేర్చి = సరియైనదానిని ఏర్పఱించి, పుచ్చి = వారిం బంపి, ఆజలజాతాక్షునకున్ = ఆనారాయణునకు, మణి...మున్ - మణి = రత్నములయు - వాసస్ = వస్త్రములయు - భూషణ = నగలయు - గ్రామమున్=సమూహమును, నిష్ఠన్ = భక్తితో - సమర్పణము=అప్పనము, చేసి, ఆ వేళువన్=రాత్రి వేగునప్పుడు - ('అరిగిరి' అను ననంతర పద్యములోని క్రియతో నన్వయము).

విష్ణుచిత్తమునిని సాగనంప వచ్చిన దొరలు మాయింట విందునంగీకరింపవలయునను ప్రార్థనగా తమ్ము కానుకలుబెట్టి దర్శించిన యాయావిల్లిపుత్తూరి పౌరులయిండ్లయందు రాజార్హము లయిన మజ్జనభోజనాద్యుపచారముల ననుభవించి ఆరాత్రి యచ్చటి భగవత్సన్నిధిలో అన్యోన్య జయేచ్ఛచే తమప్రోలను నిజలాస్య విద్యానైపుణిం జూపించుకొన్న యాటకత్తెలయు అట్టి నట్టువులయు తారతమ్యములను నిర్ధారించి చెప్పి వారిని సమాధానపఱిచి బహుమతులిచ్చి పంపినవారై ఆభగవంతునికి భక్తిపూర్వకముగా రత్నవస్త్రభూషణసంహతుల నర్పించి తెల్లవాఱనున్నంత తమ నగరములకుం దరలిపోయిరి.

'ఉలపా' - (ఉలుపా) అన్యదేశ్యము 'రే' - కాలవాచకముగావున సప్తమ్యర్థమున వికల్పముగా ప్రథమ. 'రేన్' అనిసప్తమ్యర్థద్వితీయగానేని ఛేదము చేసికొనవచ్చును. 'లాస్య' - 'తాణ్డవం నటనం నాట్యం లాస్యం నృత్యం చ నర్తనే' అను. లాస్యము సుకుమారము తాండవము ఉద్ధతము, అని భేదము; భరతశాస్త్ర మి ట్లున్నది:—

'తత శ్చ [illegible] సార్థం గన్ధర్వాప్సరసాం గణైః,
నాట్యం నృత్యం తథా నృత్త మగ్రే [illegible] ప్రయుక్తవాన్;

తస్యాస్తు ముగ్ధం స్మృత్వా స్వప్రయుక్తం తతో హారః
తద్బువా స్వగళాగ్రజ్యా భరతాయ న్యదీదిశత్,
తాస్య ముఖ్యాగ్రతః శ్రీత్యా పార్వత్యా సముదీదిశత్.'

'కరిజేర్చి' - ఆడువారలు ఇట్టి కళావిశేషములందు కుశలు లని సూచన. సంపన్నులయిన విలాసులకు ఇది సిద్ధమేగదా. 'సుభ్రూః' - సుభ్రువు - శోభనమైన కనుబొమలు కలది - అందగత్తె యనుట - 'భ్రుకంసుఁడు' - 'భ్రువా కంసో భాషణ మస్య - భ్రువాకంసయతి వా' రామాశ్రమి. "భ్రకుంసశ్చ భ్రుకుంసశ్చ భ్రూకుంస శ్చేతి నర్తకః । స్త్రీవేషధారీపురుషః". అని అమరమున ఈశబ్దము స్త్రీవేషధారి పురుషునికే పేరుగా పఠితమైనను, లోకములో నటమాత్రపరముగాఁ గనఁబడు చున్నది: - "సర్వం తిష్ఠతు సంసదః పతి రసౌ సంధ్యాభ్రుకుంసో హారః" - మల్లికా.

'వాదు' - వాదశబ్దమునకు వైకృత మనితొందఱు.

తే. ప్రభువు లరిగిరి క్రమ్మఱఁ బాండ్యనగరి, । కమ్మునియు నట్లు వైష్ణవాభ్యర్చనంబుఁ
దన చిరంతన తులసికాదామకరణ । దాస్యమును జేసికొనుచుఁ దత్పరత నుండె.

క్రమ్మఱన్ = మరల, పాండ్యనగరికిన్ = పాండ్యదేశరాజధానియైన మధురాపురికి, అరిగిరి = పోయిరి. అమ్మునియున్ = ఆవిష్ణుచిత్తుఁడును, అట్లు = యథాపూర్వముగా, వై...బున్ - వైష్ణవ = విష్ణు భక్తులయొక్క - అభ్యర్చనంబున్ = పూజను, తన...మును - తన = భగవంతునికి తానుచేయుచుండిన - చిరంతన = చిరకాలమునుండి జరుగుచున్న - తులసికాదామ = తులసీమాల్యముల - కరణ = రచన (గ్రుచ్చుట) యనెడు - దాస్యమును = సేవను, చేసికొనుచున్, తత్పరతన్ = భగవత్పరాయణత్వముతో, ఉండెన్.

'చిరంతనము' - 'చిరంభవమ్' భవార్థమున ట్యుల్ప్రత్యయము. ఇట్లే సాయంతనము, సాయంభవము - ఇవి విశేష్యనిఘ్నములు, కావున 'ప్రతిపూర్ణిమాసాయంతనమునఁ బ్రకటింపఁబడును' అనుట దుష్టము. 'దాస్యము' - దాసస్య కర్మభావో వా. 'చేసికొనుట' = ఫలమను భవింపఁ గోరిచేయుట గావున ఆత్మనేపదము.

వ. ఒక్కనాఁడు మధ్యాహ్నసమయ మాలికా సమారోపణానంతరంబున మందిరంబునకు బోవునతనిం బ్రసాదమందస్మిత సుందరవళక్షం బగుకటాక్షంబున వీక్షించి పక్షిపుంగవకేతనుండు పుండరీకనికేతన కిట్లనియె. 38

ఒకనాఁడు, మ...నన్ - మధ్యాహ్నసమయ = నడిపగలింటికాలపు - మాలికా = దండయొక్క - సమారోపణ = (స్వామికంఠంబున) చక్కఁగా నుంచుటకు - అనంతరంబునన్ = తర్వాత, మందిరంబునకున్ = తనయింటికి, పోవునతనిన్ = చనుచున్న యాపెరియాళ్వారును, పక్షి...నుండు - పక్షిపుంగవ = పక్షిశ్రేష్ఠుఁడైన గరుత్మంతుఁడు - నికేతనుండు = చిహ్నముగా గలవాఁడు - ఐన నారాయణుఁడు, ప్రసా...బు - ప్రసాద = కరుణతోడ - మందస్మిత = చిఱునగవుచేత, సుందర = అందంబుగా, వళక్షంబు = తెల్లనిది, అగు, కటాక్షంబునన్ = కడకంటిచూపుతో, వీక్షించి = చూచి, పుం...కున్ - పుండరీక = తెల్లదామర - నికేతనకున్ = ఇల్లుగాఁ గలదైన లక్ష్మితో, ఇట్లు = ఈచెప్పఁబోవు ప్రకారమున, అనియెన్ = వచించెను.

ఒకనాఁడు ఆవిష్ణుచిత్తుఁడు వాఁడుక ప్రకారము మధ్యాహ్నకాలంపు దండను భగవంతుని కంఠంబున నలంకరించి యింటి కేఁగుసమయాన ఆయనను భగవంతుఁడు కరుణతోడి మందహాస

మునే తెల్లదనము మీఱుచున్న కడకంటి చూపుతో విలోకించి మహాలక్ష్మితో నిట్లు వక్కాణించెను.

'మాలికా' మాలయే మాలిక - 'మాల్యం మాలా స్రజౌ మూర్ధ్ని' - 'అమ. ఇట్లు ఈశబ్దములు పిగదండకు పేర్లుగా కోశమం దున్నను దండకే పేర్లుగా వ్యవహరింపఁబడుచున్నవి.

"మద్వాక్యనిష్పన్దతనో ర్వధోథూదుష్ప్రిరమప్యానయతి స్మ తస్యాః
మధూకమాలామధురం కరంపా కణ్ఠోపకణ్ఠం వసుధాసుధాంశోః." నైషధ. 14 (47).

"అన్తరిత ప్రార్థన మనిశక్షం జయన్త ముద్వీక్ష్య దరస్మితేన
అమృష్టవక్షోహరిచన్దనాఙ్కా మన్దారమాలా హరిణాపినద్ధా." శాకున్తల. అం. 7.

"దూర్వాఙ్కురాఢ్యాం నలకణ్ఠనాళే వధూ ర్మధూక స్రజ ముత్ససర్జ."

"సా నిర్మలే తస్య మధూకమాలా। హృది స్థితా చ ప్రతిబిమ్బితా చ
కియ త్యమగ్నా కియతీ చ మగ్నా। పుష్పేషుబాణాళి రివ వ్యలోకి."

'సిత'ము ధవళ మని కవిసమయము -

"యశసి ధవళతా వర్ణ్యతే హాస కీర్త్యో శ్చ తద్వత్" సా. ద.

'పక్షిపుంగవ' - పుమాంశ్చాసౌ గౌశ్చేతి పుఙ్గవః - ఎద్దు - ఆశబ్దము ఇట శ్రేష్ఠార్థగోచరము:-

'స్యు రుత్తర పదే వ్యాఘ్ర పుఙ్గవ ర్షభ కుఞ్జరాః
సింహ శార్దూల నాగాద్యాః పుంసి శ్రేష్ఠార్థగోచరాః' - అమ.

'నికేతనము' - ఇల్లు - "గృహం గేహోదవసిత వేశ్మ సద్మ నికేతనమ్" అమ. 'వళక్ష' - 'వళక్షో ధవళోర్జునః - అమ. 'పుణ్డరీక' - 'పుణ్డరీకం సితామ్భోజే' అమ. పుండరీకశబ్దమును కోశకారులు తెల్లదామరకే పేరుగా పఠించినను మహాకవులు కమల సామాన్యవాచకముగాఁ గూడ వ్యవహరింతురు; 'సింహాసనము చారుసితపుండరీకంబు' అని శృంగారనైషధాదిలో సరస్వతీస్తుతి.

—* యామునాచార్యచరిత్రము *—

తే. 'యామునాచార్యుఁ డొక్కఁడు నీమహాత్ముఁ
డొక్కఁడును గాదె దర్శనం బుద్ధరించి
రస్మదీయకృపాతిశయమున,' ననిన
నిందిరాదేవి తనభర్త కిట్టు లనియె. 39

మహాత్ముఁడు - మహాత్ = గొప్పదైన - ఆత్ముఁడు = చిత్తము గలవాఁడు (జ్ఞానియనుట), ('ఆత్మా యత్నో ధృతి ర్బుద్ధిః స్వభావో బ్రహ్మ వర్ష్మ చ' అమ.) దర్శనంబు = (సత్యమైన) వాయుతమును (అనఁగా విష్ణువ నైనవేనే పరమాత్మను అనెడు మతమును), ఉద్ధరించిరి = లేవనెత్తిరి (శైవాదిమతములవలన అడుగంటిన విష్ణుపారమ్యమతమును సాధువుల యాచరణకుం దెచ్చిరనుట). ఇందిరా = లక్ష్మి.

క. 'ఇతనికథ యెఱిఁగినది కా,। యతఁ డేమి యొనర్చె?' ననిన నబ్జాక్షుం డా
శతపత్త్రనిలయ కిట్లను,। 'వతివ' కలం డొకఁడు మత్పదాశ్రితుఁ డాదిన్. 40

కా = [illegible]క్షుండు = పద్మనయనుఁడు - విష్ణువు, శతపత్త్రనిలయకు = లక్ష్మికి (శతపత్త్ర మనఁగా నూఱు రేకులు గలది. పద్మ మనుట, అది నిలయముగా అనఁగా ఇల్లుగాఁ గలది

[illegible] కలదు = ఉండెను, అదిగో = తొల్లి, మత్పద భక్తుండు = [illegible] - సార్థకుఁ డనుట.

ఆ. అతఁడు చిఱుతనాఁడె యాచార్యకులమున
వేదశాస్త్రముఖ్యవిద్య లభ్య
సించుచుండ, నపుడు చెలువ, యిప్పటి పాండ్య
నృపతి పూర్వవంశ్యుఁడే యొకండు. 41

అతఁడు, చిఱుతనాఁడె = బాల్యమందే, ఆచార్యకులమునన్ = గురువునింట, వేదశాస్త్రముఖ్యవిద్యలు = వేదములును శాస్త్రములును ప్రధానముగాఁ గల విద్యలను - అభ్యసించుచున్ = నేర్చుకొనుచు, ఉండన్ - ఉండఁగా, చెలువ=ఓయింతీ (ఓలక్ష్మీ యనుట), అపుడు=ఆకాలమందు, ఇప్పటి యీపాండ్యనృపతి పూర్వవంశ్యుఁడు=ఈపాండ్యరాజునకు పూర్వుఁడు ఈవంశమువాఁడే.

వేదములు - ఋగ్యజుస్సామాథర్వములు ౪, వేదాంగములు ౬ - శాస్త్రములు - మీమాంసా న్యాయ పురాణ ధర్మశాస్త్రములు ౪ - అని విద్యలు ౧౪—

'శిక్షా వ్యాకరణం ఛన్దో నిరుక్తం జ్యోతిషం తథా
కల్ప శ్చేతి షడఙ్గాని వేద స్యాహు ర్మనీషిణః.'
'అఙ్గాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః
పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతా శ్చతుర్దశ.'

విద్యలు ౧౮ అనుమతమున ఈనాలిగింటిని చేర్చుకొనవలయును:—

'ఆయుర్వేదో ధనుర్వేదో గాన్ధర్వ శ్చేతి తే త్రయః
అర్థశాస్త్రం చతుర్థం తు విద్యా అష్టాదశ స్మృతాః.' విష్ణుపు.

విష్ణుచిత్తుఁడు యామునాచార్యులకన్నం బూర్వుఁడై యుండఁగా నిట భగవంతుఁడు యామునాచార్యుఁడే పూర్వుఁ డని చెప్పినందులకు - 'ధాతా యథాపూర్వ మకల్పయత్' అనఁగా 'బ్రహ్మ మునుపటివలెనే మరల సృజించెను' అను ప్రమాణముచే, ఆపూర్వసృష్టిలోని యామునాచార్యుఁడు ఇప్పటి యీవిష్ణుచిత్తునికన్నం బూర్వుఁడే కావున స్వామి యట్లువచించె నని పెద్దలు సమాధానము చెప్పుదురు.

తే. వెఱ్ఱిశైవంబు ముదిరి మద్వినుతి వినఁడు,
నతి యొనర్పఁడు మామకప్రతిమలకును,
హరుఁడె పరతత్త్వ మను, మదీయాలయముల
నుత్సవంబుల కులుకు, నెయ్యురును నల్లె. 42

వెఱ్ఱిశైవంబు - వెఱ్ఱి = చిత్తవిభ్రమమైన - శైవంబు = శివుఁడే పరమాత్మ యనెడు మతము, ముదిరి = బలపడి, మత్ వినుతిన్ = నాస్తుతిని, వినఁడు, మామకప్రతిమలకున్ = నా దైవవిగ్రహములకు, నతి = నమస్కారము, ఒనర్పఁడు = చేయఁడు, హరుఁడె = శివుఁడె, పరతత్త్వము - పర = శ్రేష్ఠమైన - తత్త్వము = ఆత్మ, అనున్ = అనిపలుకును. మదీయ ఆలయములన్ = నాదైన గుడులందు, ఉత్సవంబులకున్ = తిరునాళ్లకు, ఉలుకున్ = భయపడును, నెయ్యురు = వానిమిత్త్రులుకూడ, అల్లె = వానివలెనే.

దుర్బోధనలు సేయున దైన శైవమతమును ఆరాజా కడుదృఢముగా అవలంబించి వాహాగ్రద్దలు విన నొల్లఁడు, నావిగ్రహములకుఁ మ్రొక్కఁడు, హరుఁడే పరమాత్మ యనివాదించును, నాదేవళములందలి యుత్సవములకు ఉలికిపడును, ఆతనిమిత్త్రులును అట్లే చేయుచుండిరి.

'వినఁడు', 'ఒనర్పఁడు'-భూతకాలవిశిష్టమైన వ్యతిరేకార్థములు. 'అమర్', 'ఉలుకర్' భూతమంజెప్పుతద్ధర్మార్థకములు. - 'పరఃశ్రేష్ఠారిదూరా । న్యోత్తరే క్లీబం తు కేవలే' మేదిని. 'తత్త్వం పరాత్మని । వాద్యభేదే స్వరూపేచ.' హైమము.

సీ. అశ్రాంత జంగమార్చాసక్తి వర్తిలు
వేదవిద్ద్విజపూజ వీటిఁ గలిపి;
భౌమవారపు వీరభద్ర పళ్లెరమిడు
గృహదైవతంబు లిఱ్ఱింకు లింక;
షణ్ణవతిశ్రాద్ధచయ మారఁ బెట్టు సం
కరదాస మయ్య భక్తప్రతతికి;
నాద్యంబులైన దేవాలయంబులు వ్రాల
నవని నిరాళ మఠాళి నిలుపుఁ;
తే. జందె ముత్తరశైవంబుఁ జెంది త్రెంచుఁ;
బతితు లారాధ్య దేవళ్లె ప్రాప్యు లనుచు
నుపనిషత్తులు వారిచే నుబ్బి వినుచు,
వెండి యే జంగ మెత్తిన వెరఁగుపడును. 43

వే...జ - వేద = వేదములను - విత్ = ఎఱుంగువారైన - ద్విజ = బ్రాహ్మణులయొక్క - పూజ = సత్కారము, వీటిఁ గలిపి = నష్టము కావించి, అ...క్తిఁ - అశ్రాంత = తెంపులేని - జంగమ = జంగముదేవరలయొక్క - అర్చా = పూజయందలి - ఆసక్తిఁ = అభినివేశముతో - ('అత్యంతజంగమా' అను పాఠమందు - జంగమార్చయందు అత్యంత మయిన అనఁగా మిక్కుటమైనయాసక్తితో అని యర్థము.), వర్తిలుక్ = వ్యవహరించును; గృహదైవతంబులు = ఇలువేల్పులు, ఇఱ్ఱింకులుఇంకఁ = నిప్పుస్తులచే ఇగిరిపోవుచుండఁగా, భౌమవారపువీరభద్రపళ్లెరము = ప్రతియంగారకవారమునను వీరభద్రునికి నైవేద్యపుఁబళ్లెము ఒసంగి ప్రమథగణముల కర్పించుటగా జంగములకు సంతర్పణ సేయును; సంకరదాసమయ్య భక్త ప్రతతికిఁ = శంకరదాసమయ్య లని పేర్కొనంబడు శివభక్తుల సమూహమునకు, ఆరఁ = తృప్తికరముగా, [ఆఱఁ = నశింపఁగా అని కొందఱు] షణ్ణవతి శ్రాద్ధచయము = తొంబదియాఱు శ్రాద్ధములసమూహమును, పెట్టును; ఆద్యంబులు = ఆదికాలంబునుండి యున్నట్టివి యైన, దేవాలయంబులు = దేవళంబులు, వ్రాలఁ = పూజానైవేద్యములు లేక పడి పోఁగా, అవనిఁ = భూమియందెల్ల, నిరా...ళిఁ - నిరాళ = నిరాళసంజ్ఞ లైన జంగాలకు - మఠ ఆళిఁ = మఠముల సమూహములను, (నిరాళమఠములు వీరశైవులలో [illegible] తెగవారిమఠములు) నిలుపుఁ = కట్టించును.

ఉత్తరశైలము = శైవమతమునందలి పైపడికట్టును, చెంతి = పొంది (గురూపదేశము వలన నవలంబించి), జందెము త్రెంచుక = యజ్ఞోపవీతమును త్రెంపివైచును; పతితులు = సదాచారమునుండి పడిపోయినవారైన, ఆరాధ్య దేవళ్లె = లింగధారి బ్రాహ్మణస్వాములే, ప్రాప్యులు = శుశ్రూషింప నర్హులు, అనుచుక = అనిభావించి, వారిచేక = లింగధారులవలన, ఉపనిషత్తులు = వేదాంతములను, ఉబ్బి = సంతోషించి, వినుచుక, వెండి = మఱి, ఏజంగము = బ్రాహ్మణేతరుఁడైన శైవుఁడు, ఎత్తినక = (ఉపనిషదర్థములు చెప్పుటకు) పూనుకొన్నను, వెరఁగుపడును = ఆశ్చర్యమొందును.

దక్షయాగధ్వంసానంతరము పరమశివుఁడు వీరభద్రుని అంగారకగ్రహముగాఁ గావించినాఁడు. భౌముఁ డనఁగా భూపుత్త్రుఁడైన యంగారకుఁడు గావున భౌమవార మనఁగా అంగారకవారము. అట్లు ఆదినము వీరభద్రునివార మగుటచేత నాఁడు అతనికి పళ్లెర మెత్తుట.

'షణ్ణవతి' - ఆఱును తొంబదియు. శైవము లేనప్పుడు 96 దినముల శ్రాద్ధములను వేదవిద్ద్విజముఖముగా గావించుచుండినవాఁడు, పిమ్మట శైవంబుకతన జంగాలముఖముగా చేయుచుండె ననుట.

'అమాయుగమనుక్రాన్తి ధృతిపాత మహాలయాః
తిస్రోఽష్టకాశ్చ విజ్ఞేయాః షణ్ణవత్యః ప్రకీర్తితాః,'

'సంకరదాసమయ్య' అనుచో శవర్ణమునకు సవర్ణ మిడుట దురర్థము లని వారిపైఁగల తిరస్కారముచేత. 'ఎత్తిన' - ఇట నీపదము ద్రావిడమందు గల స్తుతిపర మని కొందఱనిరి. స్తుతి కన్న పూనికయే ప్రకరణోచితముగా నున్నది. ఇందులకు సదృశమైన ప్రయోగము.

తే. 'తండ్రి యిది యొక యత్యద్భుతంబు వినుము, దయ యొకింతయు లేక యుదగ్రవృత్తి
శాప మిచ్చె; నెక్కడనైన జనని ప్రజల కింత కీడొనరింపఁగ నెత్తికొనునె?'

మార్కం. 5. 346.

'జంగము' లనఁగా సంచరించుచుండువారు, సంచరించుచుండు పరమశివులు, అని శైవులలో తొలుతం గలిగిన భక్తిపూర్వకవ్యవహారము లోకమునం బర్వినది. 'గృహదైవతంబులిత్థింవులు' - ఋకారమునకును ఇంతశబ్దములోని యికారమునకును యతి.

'వీరభద్రపళ్లెరము', 'శంకదాసమయ్య', 'ఆరాధ్యదేవళ్లు' - ఇవి ఆమతమువారి సాంకేతికపదము లగుటచేత వీనియందలి లక్షణదోషములు కవిని బాధింపవు.

ఆరాజు వేదజ్ఞులైన బ్రాహ్మణులను పూజించుటమాని జంగముదేవరలను పూజించుటయందు అమితాసక్తి వహించెను. ఇలువేల్పులను పస్తుపెట్టి ప్రతిమంగళవారమునను వీరభద్రునికి పళ్లెరముపెట్టెను. షణ్ణవతి శ్రాద్ధములందు భోక్తలనుగా బ్రాహ్మణులకు బదులు శంకరదాసమయ్యలను కూర్చుండఁబెట్టెను. బహుకాలమునుండి యున్న దేవళములను పాడుపెట్టి స్థిరజంగములకు మఠములు కట్టించెను, శైవములోను పైశైవమునం బ్రవేశించి జందెమును త్రెంపి వైచెను. పాపాత్ముఁ డయిన యారాధ్య దేవరలే గురుస్వాము లని వారివలన ఉపనిషత్తులను వినుచుండెను. జంగ మెవఁడైన వానిని వచింపఁ బూనినా ఆశ్చర్యపడి వినుచుండెను.

క. శివలింగముఁ దాల్చినజన। నివహం బేమైనఁ జేయనిది పాపము గా
నవుఁగా దనఁ; డానమయము। నవు నను విప్రులక యగ్రహారము లిచ్చున్. 44

జననివహంబు = మనుజులసమూహము, చేయనిదిపాపము = చేయకపోవుటయే వారిలోపము; అవుఁ గాదు అనఁడు = ఒప్పు తప్పు అని భేదము పలుకఁడు, అసమయము = అయాచారము (శైవుల చెడుకృత్యములందు తప్పు పట్టకయుండుట), అవును = సరి (ఉచితము); విప్రులకున్ = బ్రాహ్మణులకు, అగ్రహారములు = నల్లిండ్లు.

ఎవఁడైనను శివలింగమును ధరించినం జాలు; అట్టివాఁడు ఏపాపకృత్యముగాని చేయకుండుటయే వానిపాపము గాని చేసినచో ఆరాజు అందు తప్పెన్నఁడు; అనదుకడి సరియే యని చెప్పెడు-బ్రాహ్మణులకు అగ్రహారము లిచ్చును.

'నివహం బేమయినఁ జేయనిదిపాపము' - ఇట 'చేయక్ +ఇది' (చేయఁగా ఇది) అను పదచ్ఛేదముసరిగాదు. అందు యతిభంగము. ఇట 'చేయని యట్టియది' (=చేయమి) అని యర్థముగా 'చేయని' అనువ్యతిరేకార్థకవిశేషణమునకు 'అది' యను తచ్ఛబ్దార్థకముతోడి కర్మధారయసమాసమున సంధిలో తచ్ఛబ్దార్థకాకారమునకు లోపము రాఁగా విశేషణము తుదినున్న నివర్ణముతో యతిగా గ్రహింపవలయును.

'చేయనిది పాపము' - ఏయకృత్యమైనను నిర్భయముగాఁ జేయవచ్చును, ఏమిచేసినను వారింపించువారు లేరు, అనుటకు ఇది వాడుకశైలి. - 'సమయ' మనఁగా ఆచార మనుటకు 'సమయాః శపథాచార కాల సిద్ధాన్త సంవిదః' అమ.

'అగ్రహారములు' - 'అగ్రః బ్రాహ్మణభోజనం తదర్థం హ్రియన్తే రాజధనాత్ పృథక్ క్రియన్తే తే క్షేత్రాదయః' నీలకణ్ఠ.

తే. అతఁడు రాజ్యంబుఁ బాలించునవసరమునఁ। దనవశం బైనయట్టియత్తామ్రపర్ణిఁ
గలుగు నలపుట్టరాని ముక్తామణికు। లంబు మాహేశ్వరుల కంధలకునె తీఱె. 45

అతఁడు = ఆరాజు, రాజ్యంబు = తనయేలుబడిదేశమును, పాలించు అవసరమునన్ = ఏలెడుకాలమందు, తనవశంబు = అతనిస్వాధీనము, ఐన - తత్తామ్రపర్ణిన్ = ఆతామ్రపర్ణీనదియందు, అల = అ, పుట్టరాని = మఱి యెక్కడను పుట్టని దైన - అనఁగా భూమిలోని ముత్తెములమొత్తములలో నెల్ల శ్రేష్ఠమైన - ముక్తామణికులంబు = ముత్తెపుఫలముల మొత్తము, మా... కున్ = మహేశ్వరభక్తులయొక్క కంఠములకే, తీఱెన్ = సరిపోయెను.

[పా. 'ముక్తామణివర ఫలము మహేశ్వరుల కంధరలకుఁ దీఱె.' - ముక్తామణివర = శ్రేష్ఠమయినమౌక్తికఫలములయొక్క - ఫలము = మొత్తము,...కంధరలకున్ = కంఠములకు అనఁగా మెడలోఁ దాల్చు రుద్రాక్షతావళములో నడుమనడుమ గ్రుచ్చుకొనుటకు].

ఆరాజు పాండ్యదేశమును ఏలుచుండఁగా ఆదేశమందు ప్రవహించెడి తామ్రపర్ణీనదిలో పుట్టెడు ముత్తెముల మొత్తమును లోకములోని ముత్తెములన్నిటిలోను శ్రేష్ఠముయినట్టివానిని శివభక్తులు అతనివలనను బడసి గొంతులలో అలంకారార్థము కట్టించుకొనుచుండిరి, అనఁగా అట్టియాయపూర్వ[illegible] అన్నిటిని అతఁడు వారికే ఇచ్చివేచుచుండెను; అని అతనియపాత్రవినియోగమును [illegible]భిమానమును దూషించుట.

కాప్రసన్నమగుట నుత్తరమున పుట్టుట ప్రసిద్ధము.

ఉ. 'మాణికము లాత్మ శక్యతరశుక్తిపుటాంతరదృశ్యరూక్షతా
ప్రాకటమై తెలుంగు గరుడంపుఁగొటారుల నొప్పఁ తామ్రప
ర్ణీతటమట్లు తీర్ణశశిబ్యంబ సమావృతపాండురప్రభా
వాలిమనోజ్ఞమౌళిముల వర్ధిలెసంగు మధూకపాలముల్.' మను. 3 (80).

'నియమో యథా। ముక్తా స్తామ్రపర్ణ్యామే వాబ్ధి ష్వేవ మకరా నపి' అని కవిసమయమూలంపు కావ్యకల్పలత.

'మణిః' - 'మణీ' అని రూపాంతరము. మహేశ్వరునియందు 'భక్తులు మాహేశ్వరులు.' 'శివతేజ' అనుటచే ఇచ్ఛివైచె నని భా.

'అలపుట్టరానిముక్తామణికులంబు'-'అల'అనుపదము కులమునకు విశేషణము; నడుమ పుట్టఁగ, అనివ్యస్త పదము కలదు. కొందఱుమహాకవు లట్లు ప్రయోగించిరి గాని యిది శాస్త్ర సమ్మతము గాదు.

తే. అప్పు డిచ్ఛకులగుచు బ్రాహ్మణులు కొంద
ఱాత్మజనిభూమి విడువలే కలిక భూతి
గడ్డముల నాన రుదురాక లిడ్డసంది
సూతసంహిత లిఱికించి చొరఁ దొడఁగిరి. 46

అప్పుడు = అంతడిట్లు శైవపక్షపాతము వహించినయాదినములలో, కొందఱు బ్రాహ్మణులు, ఆత్మ ... మి - ఆత్మ = తమయొక్క - జని = పుట్టువుయొక్క - భూమి = దేశమును, విడువలేక, ఇచ్ఛకులు = అతనియిచ్ఛప్రకారము నడచుకొనువారు, అగుచున్ = అయి, అలికభూతి = నుదుటివిభూతి, గడ్డములన్ అనన్ = గడ్డములకు తగులుకొనుచుండఁగా, రుదురాకలు = రుద్రాక్షలు, ఇడ్డ సందిన్=ధరించినసందిటియందు, సూతసంహితలు=సూతసంహిత యను పేరిశైవగ్రంథంపుఁ బుస్తకములను, ఇఱికించుకొని, చొరఁదొడఁగిరి = అతనియోలగమునం బ్రవేశింప సాగిరి.

ఆశైవోత్కర్ష దినములలో కొందఱు బ్రాహ్మణులు అమతము నొల్లనివారైనను జన్మభూమి వదలి పోలేక అతనికి ఇచ్ఛకముగా తాము మెండుశివభక్తిం జూపుటకై దండిగా ఫాలంబున గడ్డముతాకు విభూతి పెండెకట్లు ధరించి సందిటఁగూడ రుద్రాక్షలు కట్టుకొని, సందిటిలో సూతసంహితా పుస్తకముల నిఱికించుకొని అతనిదర్శనమునకు తత్సభాభవనంబున దినదినము ప్రవేశించుచుండిరి.

'ఇచ్ఛకులు' - ఇచ్ఛాశబ్దవైకృతము. 'ఇచ్ఛగులగు బ్రాహ్మణౌఘమెల్ల' అని యొక పా. అందు విశేషణవిశేష్యములకు భిన్నవచనతాదోషము; ఉపలబ్ధములైన వ్రాఁతప్రతులయందు 'అగుచు బ్రాహ్మణులు కొందఱు' అనియేయున్నది. 'జని రుత్పత్తి రుద్భవః, అలాట మలికం గోధిః' 'భూతి ర్భస్మని సంపది' అమ.—'రుదురాక' - రుద్రాక్షశబ్ద వైకృతము.

'సంది' - సందిలి - సందిదండ, సందికడియము ఇత్యాదుల వృత్తివశమున లివర్ణలోపముచే నేర్పడిన దని యొకమతము; 'సందిలి' కి 'సంది' యని రూపాంతర మని యొకమతము. 'సూత సంహిత'-ఇది స్కాందపురాణములో నొకభాగము. శంకరాచార్యులవారు ప్రస్థానత్రయ భాష్యములురచించుటకు పూర్వము దీనిని తొమ్మిదిమాఱులు పఠించి రని తన్మతస్థులయొతిహ్యము. దాని నిఱికించుకొని పోవుట నిరంతరము దానినే చదువుచున్నట్లు తోఁపించుటకు.

క. శీలముఁ బట్టియు గంజా । హాల లుపాంశున భుజించునధముల బైటం
జాలఁడు వైవన్ విప్ర । స్ఖాలిత్యము బైలుసేసి కనుగిఱపు సభన్. 47

(ఆరాజు), శీలము=జంగమాచారమును, పట్టియున్=స్వీకరించినవారయ్యును, ఉపాంశునన్ = రహస్యముగా, గంజాహాలలు = గంజాయిని సారాయులను, భుజించునధములన్ = సేవించెడి నీచులను, బైటన్ వైవన్ జాలఁడు = మీరు ఇట్టి దురాచారము చేయుచున్నారు అని వారిని ప్రకటించుటకు అశక్తుఁడగును (లేక - శైవమండలినుండి తొలఁగింపనేరఁడు). విప్రస్ఖాలిత్యము = బ్రాహ్మణులపొరఁబాటును, సభన్ = కొలువులో, బయలు సేసి = ప్రకటించి, కనుగిఱపున్ = శైవసభ్యులకు కన్నుగీటును.

శైవదీక్ష వహించినవారయ్యును నీచులు లోలోపల గంజాయిని సారాయులను సేవించుచుండుట తానెఱింగియు అతఁడు అగుట్టు బయటవైవఁడు; మఱి బ్రాహ్మణులయందు ఏపాటి పొరఁబాటు కలిగినను దానిని సభలో ప్రకటించి వారిని హేళనము చేయుఁడని శైవులకు కన్నుగీటును. 'పట్టియున్' - ఇందలి 'యు' శబ్దము అశీలమునకును గంజాహాలలసేవ నిషిద్ధమే యని తెలుపుచున్నది. 'గంజాహాలలు' - హాలాశబ్దము దేశభాషాపద మయ్యును సంస్కృతమున అతిప్రయుక్తమగుటచేత గ్రాహ్య మయినది. 'అతిప్రయుక్తం దేశభాషాపదమ్' అని వామన సూత్రము; - 'అతీవ కవిభిః ప్రయుక్తం దేశభాషాపదం ప్రయోజ్యమ్ । యథా - రోషి నిత్యభిలాష న హాలామ్ ఇత్యత్ర హాలేతి దేశభాషాపదమ్.' - 'హిత్వా హాలామభిమతరసాం రేవతీలోచనాఙ్కామ్' అని మేఘములో కాళిదాస ప్రయోగము. - 'సురాహలిప్రియాహాలా పరిస్రుద్వరుణాత్మజా' అమ. ఇట్లీపదము సంస్కృతమందుం జేరినందువ 'నామంబులతుది దీర్ఘమునకు హ్రస్వం బగును' అను సూత్రముచేత 'హాల' అను రూపము నిష్పన్నమైనది. కావున దీనిని తత్సమముగా గ్రహింపవలయును. అట్లయిన, 'గంజాహాలలు' అని అచ్చతెలుఁగు పదముతో దీనికి ద్వంద్వసమాస మెట్లు అని యాక్షేపమేని, దీనిని, వ్యస్తముగానే కైకొనం దగును. 'గంజా' - 'గంజాయి' అని ప్రసిద్ధరూపము, కలంజశబ్దమునకు వైకృతము.—'గంజాయి దిననేమి కలుద్రావనేమి । యంజక ధనమిచ్చునతఁడె నా మెచ్చు' - హరిశ్చంద్ర ద్వి. 2.

'ఉపాంశునన్'-'ఉపాంశు ర్జపభేదే స్యాదుపాంశు విజనేఽవ్యయమ్' మేదిని. రాహ్వాదులలో చేర్చుకొని 'వు' లోపమును సాధింపవచ్చును. ఇట్టిదే 'పరశు' - 'తునియునో పరశుచేఁ దునియదో వృక్షంబు' - ఉ. హ. వం. 2 (170).

క. ఆరాజుమహిషి యేని మ । దారాధనపరత నుండు; నట్టుండియు దు
ర్వారవ్యథకుం గానదు । పారము, విభుఁ డస్మదంఘ్రిభక్తుఁడు గామిన్. 48

ఆరాజుమహిషియేని = ఆతేనిపట్టపుదేవియున్ననో, మ...తన్ - మత్ = నాయొక్క - ఆరాధన = ఉపాసన - పరతన్ = ముఖ్యముగాఁ గలదానిభావమునందు (నాకొలువునందు అత్యంతాసక్తురాలై యున్న దృఢభక్తితోఁ గొలుచుచు అనుట), ఉండున్ = వర్తిల్లును. అట్లు ఉండియు, విభుఁడు = తనవల్లభుఁడు, - అస్మ...డు - అస్మత్ = నాయొక్క - అంఘ్రి = అడుగులయందు భక్తుఁడు = తత్పరుఁడు, కామిన్ = కానందున, దుర్వారవ్యథకున్ = తొలఁగింపరాని దుఃఖమునకు, పారము = అవలిదరిని, కానదు.

అతని పట్టపురాణి అతనివలెఁ గాక నారాయణుని భక్తురాలై నమస్కారించుచుండెను. అంతట కాంతుఁడు సుత్పరిత్తభక్తుఁడు కానందులకై నిరంతరము విక్కి వగచుచుండెను.

'కృతాభిషేకా మహిషీ' అను. మదారాధనం పరం యస్యాస్సా తస్యాభావః సదా రాధనపరా - "దూరాన్నాత్యో త్తమాః పరాః," - 'సీతాబాధాద్యథాదుఃఖమ్'; "పారా శారేపరార్యాదీ తీరే" అను.

వ. మఱియు నప్పురంధ్రీరత్నంబు. 49

పురంధ్రీరత్నంబు = ఆయుత్తమకుటుంబిని. "స్యాత్తు కుటుంబినీ పురన్ధ్రీ," "రత్నం స్వజాతిశ్రేష్ఠేఽపి" అను.

సీ. వింగడంబైనట్టి ముంగిట నెలకొన్న
బృందావనికి మ్రుగ్గు వెట్టుఁ దాన;
దశమినాఁ డేకభుక్తము సేసి, యవలినాఁ
డోర్చి జాగరముతో నుండు నిట్రు;
బారసి పోనీదు,పై నిద్రఁ బాఱుట
క్కలుపాడు మత్పుణ్యకథలఁ ద్రోయు;
నేమంపుమూనాళ్లు కామింప దధినాథు;
మఱునాఁడు కన్నను మనసుఁ దనియ
తే. నారజపువన్నెఁ బ్రియుపెజ్జ కరుగుఁ గూర్మిఁ;
నరుగుచో నాభిఁ దుడిచి కప్పురపు నాభిఁ
బెట్టు; నిట్టుల మద్భక్తి పుట్టియును ని
జేశునెడ భక్తి చెడదు నుదిష్ట మగుట. 50

వింగడము = సుందరము, ఐనట్టి (బృందావనికి విశేషణము) - ముంగిటన్ - నెలకొన్న బృందావనికిన్ = ప్రాంగణమందు ఉన్నట్టితులసీవనికి, తాన = తాను స్వయముగానే, మ్రుగ్గుపెట్టును, దశమినాఁడు = దశమీతిథియందు, ఏకభుక్తము చేసి = ఒక్కపూట భోజనము చేసి - అవలినాఁడు = దానిమఱునాఁడు అనఁగా ఏకాదశినాఁడు, ఓర్చి = సహనముకలిగి, జాగరముతోన్ = నిద్రపోక, నిట్రు = శుష్కోపవాసము, ఉండును. బారసి = ద్వాదశీ వ్రతమును, పోనీదు = మానదు. పైన్ = వ్రతానంతరము, వచ్చునట్టినిద్రను, పాఱుటక్కలు = బ్రాహ్మణస్త్రీలు, పాడు (నట్టి) - మత్పుణ్యకథలన్ = పావనములైననాచరిత్రములను వినుచు, త్రోయున్ = పోఁగొట్టుకొనును. నేమంపుమూనాళ్లు = దశమి ఏకాదశి ద్వాదశి యనెడు నావ్రత దినములు మూఁటను, అధినాథున్ = పతిని, కామింపదు = పొందదు. మఱునాఁడు = అనంతర దినమున (అనఁగా త్రయోదశియందు), కూర్మిన్ = అనురాగముతో, కన్నను మనస్సునున్, తనియన్ = సంతుష్టిఁజెందునట్లుగా, ఆరజపువన్నెన్ = మనోహరమయిన శృంగారముతో, ప్రియుపెజ్జకున్ = కాంతునికయ్యకు, అరుగున్ = పోవును; అరుగుచోన్, నాభిన్ = కస్తూరీ తిలకమును, తుడిచి (వైచి) కప్పురపునాభిన్ = కర్పూరపు బొట్టును, పెట్టున్ = ధరించును,

ఇట్టులన్ = ఈవిధముగా, మద్భక్తి = నాయందు ప్రపత్తి, పుట్టియున్ = కలిగియు, విభుని పొడఁ = తనపతియందును, భక్తి = పాతివ్రత్యమును, మదిన్ మగుటన్ = పతిభక్తి నాకు ప్రియ మయిన కారణమునన్నే, చెడదు = వదలదు.

అతని పట్టపురాణి ముంగిట నున్న యందంపు బృందావనమునకు తానే మ్రుగ్గులు పెట్టును. దశమినాఁడు ఒక్కప్రొద్దు ఉండి, ఏకాదశినాఁడు ఓపికతో శుష్కోపవాస ముండును; ఆరాత్రి జాగరము సేయును; ద్వాదశీవ్రతము తప్పక జరుపును. ఆపై వచ్చెడి నిద్రను బ్రాహ్మణస్త్రీలు పాడెడు పుణ్యకథలచే తొలఁగించుచుండును. ఇట్లు దశమ్యేకాదశీద్వాదశీతిథులందు వియ్య మొసఁగు పతిని పొందదు. మఱునాఁడు చతుర్దశీప్రియ మగునట్లుగా మనోహర మయిన శింగారము చేసికొని అనురక్తితో ప్రియుని శయ్యం జేరును. అట్లు చేరునప్పుడు కస్తూరినామము తుడిచి వైచి కర్పూరతిలకము ధరించును. అంతియగాని విభూతి తిలకముం బెట్టదు. ఈవిధముగా నాయందు భక్తి గలిగియు పాతివ్రత్యము నాకిష్ట మగుటచేత పతిభక్తిని వదలదు.

'బింగడము' - వికటశబ్దమునకు వైకృతము - బృందావనికి విశేషణము. ఈయన్వయమును 45-వ పద్యములో 'అలపుట్టరాని' ఇత్యాది వాక్యమునందుంబోలె గ్రహింపవచ్చును. 'బారసి' - ద్వాదశికి వికృతి. 'అక్క'. పూజ్యస్త్రీపరము. 'కన్నను మనసు దనియఁగ' - 'యస్యాం మన శ్చక్షుషోర్నిబన్ధ స్తస్యామృద్ధిః' అని యంగిరోవచనము. 'సెజ్జ' - శయ్యకు వైకృతము. 'చెడదు' - సకర్మకమువోలె ప్రయుక్తము. 'కరుణ కలుగుమమ్మ కమలనయన' అన్నట్లు. 'నాభి' - (కస్తూరి) నామము వైష్ణవచిహ్నముగాన పతి కప్రియ మని దానిని తుడుచుట. 'కర్పూరపుబొట్టు, విభూతి యని యాతఁడు తలంచుటకు. 'భక్తి చెడదు' - భక్తిద్వితీయార్థ.

క. వనజజరుద్రాదులు మ । త్తనువులె; తత్పూజనంబు తథ్యము మత్పూ
జనమె; తదీప్సితఫలదా । తను నేనె; యట్లైనఁ గలవు తరతమవృత్తుల్. 51

వన...లు - వనజజ = బ్రహ్మ - రుద్ర = శివుఁడు - లోనగువారు, మత్ తనువులె = నా దేహములే, తత్ పూజనంబు = వారియర్చన, తథ్యము = వాస్తవముగా, మత్ పూజనమె = నా యర్చనయే, త ... తను - తత్ = ఆబ్రహ్మ శివాద్యుపాసనయొక్క - ఈప్సిత = కోరఁబడిన - ఫల = సిద్ధియొక్క - దాతను = ఇచ్చువాఁడను, నేన, అట్లైనను, తరతమవృత్తుల్ = తారతమ్యములు - క్రిందుమీఁదులు, కలవు.

బ్రహ్మ శివాదిదేవతలు నాశరీరములే, కావున వారి నుపాసించుట వాస్తవముగా నన్ను నుపాసించుటయే, వారియాయుపాసనలకు కోరిన ఫలముల నిచ్చువాఁడను నేనే. అట్లయినను వారిని కొలుచుటకన్న నన్నే కొలుచుట మేలు.

'తరతమవృత్తుల్' - తరప్ తమప్ ప్రత్యయద్యోతితార్థములు భావములు - 'వనజజ' - వన జము = నీటఁ బుట్టినది - కమలము, దానినుండి - జ = పుట్టినవాఁడు - బ్రహ్మ.

క. కేవలశరీరదృష్టిన । దేవతల న్వేఱ కలుగఁ దెలిసినజడులన్
నావాఁడు దేవతాస్థితి । భావింపనిపూజ సాంత ఫలమై త్రిప్పున్. 52

కేవలశరీరదృష్టిన - కేవల = ప్రధానమయిన - శరీర = బ్రహ్మ రుద్రాదిదేవతల దేహముల యొక్క - దృష్టిన = పరికించుటచేతనే - బ్రహ్మ రుద్రాది దేవతలదేహములు చూచుటచేత

[illegible] = [illegible]దేవతలను, తేం = వారికన్న భిన్నముగా, కలంగొని = [illegible], [illegible] = [illegible] మూర్ఖులు, వాసుదేవతా వితి = ఎవనియందు సమస్తమును వసించునో సమస్తమునందు ఎవ్వఁడు వసించునో అట్టివాఁడవైన యాయందునునికిని, భావింపనిపూజ = తలంపనియర్చన, సాం ... ము - సాంత = అంతముతోఁ గూడిన, (శాశ్వతము గాని యనుట) - ఫలము = సిద్ధి కలది, వి, త్రిప్వాః = మరల పూర్వస్థితికే తెచ్చును.

ఇతరదేవతల దేహములం గని వారు వాస్తవముగా వారికన్న వేఱుదేవతలు అని తలఁచి, వారు వాశరీరములేగాని, నాకన్న వేఱుగా రని యెఱుంగక, సమస్తమునందును నేనును నాయందు సమస్తమును కల దని తలంపక, ఇతరదేవతలను ఉపాసించి సిద్ధులుపొందువారికి ఆసిద్ధులు శాశ్వతములు గావు, అంతము గలవి; తదనుభవ మైనపిమ్మట ఆయుపాసకులు మరల తమతొంటి హీన దశకే వత్తురు:—

'వాసుదేవుఁడు'—

'సర్వత్రాసౌ సమస్తం చ వసత్యత్రేతి వై యతః
తతోఽసౌ వాసుదేవేతి విద్వద్భిః పరిగీయతే.' విష్ణుపురాణము.
'త్రిప్వాః' - 'క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి.'

వ. మఱియు నీరహాస్యంబుఁ దెలియ కబ్జాపతి తామసుండై, మామకీనంబులగు జనంబుల సామాన్యబుద్ధిం జూచుచుఁ, దదన్యాత్తుల కగునుపద్రవంబుల నుపేక్షించుచు, రక్షావిముఖుండై యుండ వీక్షించి; కలియుగంబున ద్రవిడ మండలంబునఁ గృతమాలా తామ్రపర్ణీతటంబుల మద్భక్తులు తఱచగుటను, దద్దేశంబున కొడయం డతం డగుటను, రక్షణశిక్షణంబులు రాజముఖంబునం గాక నేన సాక్షాత్కరించి చేయుమియుఁ దద్రక్షణేచ్ఛ యస్మదాభిముఖ్యంబునం గాని పొడమమియు, నాయాభిముఖ్యంబు సంవాదంబునంగాని పుట్టమియు, నే విచారించి, తదాభిముఖ్య కరణార్థంబుగ నాస్థానంబెక్కి వాదిజయంబు నేయవలయు ననుతలంపు పవిత్రకుమారునకుం బుట్టింప; నతం డేఁగి నానాదేశాగతదీనానాథవృద్ధభూసురకుటుంబంబులకు ధాన్యాజినపటాదులు, వటువులకుం బెండ్లిండ్లు, కనుపనీతుల కుపనయనంబులకుఁ, బఙ్గ్వంధబధిరాదులకు సౌరభేయాదియానంబులు; మఱియుఁ జెఱువు గడమపడియె ననియు, వేదగుడులకుఁ బూజ నడువ దనియు, నెడవునం జలిపంది రిడియెద ననియుఁ, దిథి చిక్కె ననియుఁ దీర్థయాత్రఁ జనియెద మనియును, వ్రతోద్యాపన కనియును, వ్యాధి మాన్పుకో ననియును, జెప్పి పంప, నారాణివాసంబు గుప్తాగుప్త ప్రకారంబులం బంపుద్రవ్యంబుఁ దెచ్చి యిచ్చుముదుస ల్లగువర్ష ధరులచేతులకుం గ్రందుకొని చేసాఁచిన సందిటితోరణంబులై తోఁచు నేకదండి త్రిదండి బ్రహ్మచారుల యున్నమితదండంబుల నిండారు కాషాయకద్రువస్త్ర కౌపీనపటంపరలం గ్రమ్మి, కావళ్లపడగలజాడఁగొని, కేవలకార్పణ్యంబు విద్యగాఁ దక్కినవిద్య

తెలుంగక వేఁడు నీదృగ్విధానేకప్రాణుల కాధారంబగు పడమటిద్వారంబుఁ [illegible]; ప్రతిదినాస్మత్పాదభజన కథాశ్రుతపూర్వ యగు నాయుర్వీధవుదేవి కాశీర్వచనాక్షతంబులు దౌవారికముఖంబునం బంపి; 'వైదేశికుండ, వైష్ణవ వటుండ, వాది గలిగిన విష్ణుతత్త్వంబె పరతత్త్వం బనివాదించి గెలిచెద, వసుధావరుండు విష్ణుభక్తివిముఖుండు, గావున వైష్ణవునిమనవి విన్నవింప నెవ్వారు వెఱతురు; నీవు విష్ణుభక్తిపరాయణవు, పతిహితాచారవుం గావున నీకు విన్నవించి పంపితి; నీవిభుఁడు నీకు విధేయుండు, విన్నవించి నన్ను రప్పించి వాదంబు సేయింప నోపుదేని వాదించి గెల్చి, నీదుభర్తకు భగవద్భక్తి పుట్టించి కృతార్థుం గావించెద, నని విన్నవింపంబంచిన. 53

రహస్యంబు='ఇతరదేవత లందఱు నాశరీరంబులే' అను నిత్యాది, తామసుఁడు=తమోగుణప్రధానుఁడు, మామకీనంబులు = మద్భక్తులు,...సామాన్యబుద్ధిన్ = ఉత్కర్ష లేనివా రనుతలంపుతో, వృత్తులకు = జీవనములకు (క్షేత్రాదికమును), అగు నుపద్రవంబుల్ = సంభవించునట్టి కీడులను, ఉపేక్షించుచున్ = ప్రతీకారము చేయక విడిచిపెట్టుచు, రక్షావిముఖుండై = రక్షించుట మాని,...కృతమాలా తామ్రపర్ణులు రెండునదులు, తటంబులన్ = తీరదేశములందు, తఱచు = పెక్కురు, అగుటను = అగుటవలనను...ఒడయండు = ఏలిక..., రాజముఖంబునన్ = రాజాచేత చేయింతునేగాని, నేన సాక్షాత్కరించి చేయమియున్ = నేనే ప్రత్యక్షముగా చేయను గావునను, (అతని హృదయమందు) తద్రక్షణేచ్ఛ = ఆమద్భక్తుల జీవనములను రక్షింపవలయు ననుకోరిక, అస్మత్ అభిముఖ్యంబునం గాని పొడమమియున్ = నాయందుభక్తుఁడైననే గాని పుట్టదు గావునను, ఆయాభిముఖ్యంబు = మత్ప్రీతి, సంవాదంబునంగాని పుట్టమియున్ = పారతత్త్వము ఎట్టిదో తెలిసి మనస్సునకు ఎక్కిననేగాని జనింపదు గావునను, నేన్, విచారించి = తలపోసి, తత్ అభిముఖ్యకరణ అర్థంబుగన్ = అతని మత్ప్రీతునిం గావించుటకై, ఆస్థానంబు ఎక్కి = రాజసభం బ్రవేశించి,...అజిన = (కృష్ణాజినములోనగు) తోళ్లు - పట = వస్త్రములు - వటువులకున్ = బ్రహ్మచారులకు, అనుపనీతులకున్ = ఉపనయనము కానివారికి, పంగు అంధ బధిర = కుంటి గ్రుడ్డి చెవిటి - సౌరభేయ ఆదియానంబులు = ఎడ్లు లోనగువాహనములు, కడమపడియొక్ = కొంతపనిరై నిలిచిపోయినది, ఎడవునన్ = మరుదేశమందు, [ఎడవు - పా. ఎడరు దీనికి ఎడారి యర్థము. కొందఱు ఎడవునకు ఎడారియర్థమును గ్రహింతురు] తిథిచిక్కన్ = శ్రాద్ధము మునిఁగిపోవును, వ్రతఉద్యాపనకున్ = వ్రతమును ముగించుకొనుటకు, గుప్త అగుప్త ప్రకారంబులన్ = రహస్యముగాను ప్రకటముగాను, వర్ష ధరుల = హెగ్గడికాండ్రయొక్క..., క్రందుకొని=మూఁగి, చేసాఁచిన = హస్తము నిగుడించినట్టి - సందిటితోరణంబులై = హెగ్గడికాని సందిటికిం గట్టిన తోరణమా అనునట్లుగా (అయాచకులచేతులే మామిడియాకులుఅనుట), ఏకదండి త్రిదండి బ్రహ్మచారి = స్మార్తసన్న్యాసులు - వైష్ణవసన్న్యాసులు - వటువులు వీరియొక్క - ఉన్నమితదండంబులన్ = ఎత్తినకోలలయందు - విండారు = నిండుగా కట్టియున్నట్టి - కాషాయ = కావి - కద్రు = పసిమి - [illegible] = కాటికలయు - కౌపీన = గోచులయు - పరంపరలన్ = సమూహముల చేతను, క్రమ్మి [illegible], కాళ్లుపడగల జాడఁగొని = కావలియుం దెడు ధ్వజములును తెలిఁగి

తేజఃకార్శ్యాంబు=చారిద్ర్యముమాత్రమే,... కేడు=ప్రార్థింపబడినారయిన - తద్వ్యక్ విధి=ఈప్రకారముగని - ఆ పేశప్రాణులకు = పలువురునరులకు, ఆధారంబగు = ప్రాపయిన - పడమటి ద్వారంబుచేరి (కర్త ఆవిప్రకుమారుఁడు), ప్రతి...ర్వ - ప్రతిదిన = దినదినంబును - అష్టత్ = వారియొక్క - పాద = చరణముల - భజన = సేవయొక్క - కథా శ్రుతపూర్వ = శ్రుతపూర్వము లయినయట్టికథలు కలది అగు - ఆయుర్వీధవుదేవికిన్ = ఆమహారాజు పట్టపురాణికి, ఆశీర్వచన అతంబులు = దీవెనఁబ్రాలు;...

తే. గ్రీష్మసమయనిరుత్సాహ కేకిరమణి । నవఘనధ్వని కలరుచందమున నలరి,
యేకతమ నర్మగోష్ఠిఁ బ్రాణేశుతోడ । నతని విధ మెఱిఁగింప, నిట్టట్టు వడుచుఁ

(ఆరాణి), గ్రీ...ణి - గ్రీష్మసమయ = వేసవికాలమందు - నిరుత్సాహ = ఉల్లాసము లేనట్టిదియైన కేకిరమణి = నెమలికొమలి (ఆఁడునెమలి), నవఘనధ్వనికిన్ = క్రొత్తమేఘంపు టుఱుమునకు, అలరుచందమునన్ = సంతోషించువిధముగా (అంతసంతోషముతో ననుట), ఏకతమ = ఏకాంతమందు, నర్మగోష్ఠిన్ = మేలంపు సల్లాపమందు, ప్రాణేశుతోడన్ = ప్రాణ ప్రియుఁ డయినభర్తతో, అతనివిధము = ఆయామునాచార్యుని ప్రకారమును, ఎఱిఁగింపన్ = చెప్పఁగా, (భూవల్లభుఁడు), ఇట్టట్టుపడుచున్ = తత్తఱమొందుచు.

ఆరాణి ఆవృత్తాంతమునకు అనఁగా తనభర్తకు విష్ణుభక్తి పుట్టింప నొకఁడు వచ్చె నన్న వార్తకు - వేసవికి సపిచెడియున్న నెమలికొమ్మ తొలకరి మేఘంపుటుఱుమునకు ఎంతసంతోషించునో అంతసంతోషించినదై - ఒకప్పుడు భర్తతో ఏకాంతమున సరససల్లాపములు సల్పుచున్నదై ఆనడుమ ఈవార్తను అతనికిం దెలిపెను. అది తనశైవమతమునకు విరుద్ధమగుట చేత దానికి ఆరాజు తత్తఱపడుచు.

ఇచట - వర్షము భర్తకుంగలుగనున్న విష్ణుభక్తికిని, దానిందెలుపునదైన యుఱుము యామునాచార్యవార్తకును, అతని విష్ణుభక్తి లేమికి డీల్పడియున్నరాణి నెమ్మికొమ్మకును, ఉపమేయములు.—రమణిని చెప్పుట లింగవ్యత్యయదోషముం దప్పించుటకు; ఇంతియగాక, రమణి యగుటచే అబలగావున మగదానివలె గ్రీష్మబాధకు ఓర్వదు గావున అట్లే రాణియు అబల గావున పైనిచెప్పిన కారణముచేత అత్యంతము ఖిన్నురాలై యుండె నని సూచించుటకును.

'కేకి' = కేకగలది - నెమలి - 'కేకావాణీ మయూరస్య' అమ. 'నిరుత్సాహ' - వ్యస్త పదము విధేయార్థకము. 'నవ' - తొలి యుఱుమును తొలిమబ్బును ప్రియతమములు. 'నర్మ గోష్ఠిన్' - ఆసమయమున నైన అభిముఖుఁడై వినును అని అప్పుడు ప్రస్తావించుట. 'ప్రాణ' - ప్రాణ ప్రియుఁడుగావున నతని శ్రేయమునకై యింతలాలస.

క. భూవల్లభుఁ 'డెట్టెట్టూ! తా వాదము సేసి శివమతంబు జయింపం
గా వచ్చెనో? చూతముగా, రావింపు' మటన్న నాఁటిరాత్రి చనంగన్. 55

రాజు, 'ఏమీ ఏమంటివి? నీబ్రహ్మచారి తాను వాదముచేసి శివమతమును జయింప వచ్చినాఁడా? చూతముగాక, అతనిని రప్పింపుము.' అని బదులు పలికెను. అట్లు ఆరాత్రి కడచెను.

'ఎట్టెట్టూ' - ఎట్టూ - ఎట్టెట్టూ - అని ప్రశ్నార్థమందు దీర్ఘాంతముగా ప్రయోగాంతరములు కలవు. ఎట్టూ అనుపదము ఆమ్రేడితమందు 'ఎట్టెట్టూ', 'ఎట్టెట్టూ' అనియును అగును.

'అకటకట చెట్టటూ తెలుపు మచ్చ మహోత్సుక.' ఆ. ౯. ౭౬.
'ఎట్టటా భిన్నమైతి మింక నోక నా కేర్పాటుగాఁ జెప్పుమా.' శాం. ౯. ౭౬.

వ. ప్రభాతంబునం బరిమితజనం బగు నాస్థానంబునం గొలువున్న భర్త మ్రోలఁ దా నుండి యయ్యిందువదన యతనియనుమతిం బ్రతీహారిచేతఁ బిలువఁ బంచిన, నబ్భూనిలింపకుమారుండు. 56

ప్రభాతంబునన్ = (మఱునాఁడు) ప్రాతఃకాలమందు, పరిమితజనంబు = కొంఁడెపాటి జనములుగలది, అగు - ఆస్థానంబునన్ = రాజసభయందు, కొలువు ఉన్నభర్తమ్రోలన్ = పేరోగం బున్న పతియెదుట, తాను ఉండి, ఆ - ఇందువదన = చంద్రునివంటి ముఖముగలదైన యాపట్టపు రాణి, అతని యనుమతిన్ = అతని యంగీకారము నొంది, ప్రతీహారిచేతన్ = ద్వారపాలక ముఖముగా, పిలువం బంచినన్ = పిలిపింపఁగా, ఆ - భూనిలింప కుమారుండు = భూమిదేవ (బ్రాహ్మణ) పుత్త్రుఁడు ('ద్వారిద్వాఃస్థే ప్రతీహారః ప్రతీహా ర్య ప్యనన్తరే' అమ.).

'అబ్భూనిలింప' అనుచో పూర్వభకారమునకు బకారాదేశము వచ్చును. 'అద్ధిరా గ్రణి' ఇత్యాదులయందుంబోలె నెఱుంగునది. 'నిలిమ్పా దేవశబరా' నానా.

—* యామునాచార్యుఁడు పాండ్యసభం జేరుట *—

క. ద్వారంబు సొచ్చి, కీలిత । గారుడమహీ వజ్రవేదికం జివురులఁ గెం
పారు నొకపిప్పలముఁ గని, । యా రావి న్వాదసాక్షికై వలగొనుచున్. 57

ద్వారంబు సొచ్చి = రాజగృహద్వారమునం బ్రవేశించి (కడప దాఁటివచ్చి యనుట), కీ... హిన్ - కీలిత = తాపింపఁబడిన - గారుడ = గరుడపచ్చలుగలదైన - మహిన్ = నేలయందు, వజ్రవేదికన్ = వజ్రపుటరంగునందు, చివురులన్ = చిగురుటాకులతో, కెంపారునొకపిప్పలమున్ = ఎఱ్ఱగానొప్పుచున్న యొకరావిచెట్టును, కని ఆరావిని, వాదసాక్షికిన్ ఐ = వాదమునకు సాక్షిగా నుండు మని, వలగొనుచున్ = ప్రదక్షిణీకరించి.

ద్వారము దాఁటగానే ఆచట గరుడపచ్చలు తాపించిన నేలయందు చుట్టును వజ్రపుఁదిన్నె గలదై, యెఱ్ఱని చిగుళ్లతో నొకరావిచెట్టు సొంపారుచుండెను. ఆయామునాచార్యుఁడు ఆరావిని తాఁ చేయఁబోవు వాదమునకు సాక్షిగా నుండు మని వేఁడుకొని ప్రదక్షిణము గావించెను.

'కీలిత' - 'బద్ధేకీలిత సంయతౌ,' - 'బోధిద్రుమశ్చలదళః పిప్పలః కుఞ్జరాశనః' అమ. 'ఆరావిన్ వాదసాక్షికై వలగొనుచున్' - అనుపాదమున 'సాక్షికిన్ + ఐ, అను ఛేదముచే స్వరయతి - కై ప్రత్యయమునకు స్వరయతి చెల్లుటకును ఈచెప్పినదే సమాధానము. అట అశ్వత్థమును పెంచుట ప్రదక్షిణార్థము. దానిని సాక్షిగా నుండు మనుట, అది 'వృక్షాలలోనెల్ల విశేషమైన । యశ్వత్థవృక్షంబు నేనె కిరీటి'; అను కృష్ణవాక్యముచే అశ్వత్థము నారాయణుఁడే గావున. 'అశ్వత్థం సర్వవృక్షాణాం' అనఁగా 'వృక్షములలోను నేను అశ్వత్థవృక్షము ను' అని గీతలో భగవద్వాక్యము. [ఉనికి అస్పష్టం]యుఁడుని మతము నే నాను స్థాపింపఁ బోవుచున్నాఁడు గావున ఆదేవుఁడు తప్పక తన[అస్పష్టం] నెఱిఁగిచ్చు నని విశ్వాసము. 'గారుడమహీ వజ్రవేదిక' - ...

[illegible] భక్తిచే [illegible] నెలకొల్పుట. 'శివశాస్త్ర [illegible] నారుకం [illegible] [illegible]. అశ్వత్థవృక్షము [illegible] కుథకరము—

'శ్వానాః శ్వపచాః [illegible] దాడిమా [illegible]
ఏతే [illegible] వృక్షా ఆరోప్యా మజ్జక ప్రదాః.' మహార్థప్రదర్శిని.

సీ. పసిఁడిగ చ్చమర సోపానముల్ మూఁటఁ దుం
గిత విశాలితయుఁ జిత్రితయు నైన
సభ మహాకుథము పై శార్దూలచర్మఖం
డావృతుల్ జటిలులు నైన జరఠ
మాహేశ్వరులు చుట్టురా, హారసంధి రు
ద్రాక్షాయుతముఁ దాల్చి యళికభూతి
సురటిగాడ్పుల రాల, నరుణాయతాక్షుఁడై
కుఱుగద్దె బిల్లఁ బ్రకోష్ఠ మునిచి,
నంది ముద్రితపాణి యందుఁ జెక్కూఁది యా
గమములు వినుచు, హేమము పొదివిన

తే. యలఁతి రుద్రాక్షగమి కుట్టులందు మెఱయ,
వెలితపారంబు మించ దువ్వలువ గప్పి,
యడపమును వాఁడివా లొక్కయతివ దాల్ప,
భార్య వింజామ రిడ, నొప్పుపాండ్యుఁ గనియె. 58

పసిఁడిగచ్చు = బంగారపుగార, అమరన్ = ఒప్పుచుండఁగా, సోపానముల్ మూఁటన్ = మూఁడుమెట్లచేత, తుంగిత విశాలితయున్ = ఎత్తుసేయఁబడినదియు, విశాలముసేయఁబడినదియు, చిత్రితయున్ = చిత్రరువులుగలదియు, ఐన-సభన్ = కొలువుకూటమునందు, మహాకుథముపైన్ = రత్నకంబళముమీఁద, శార్దూల చర్మఖండ ఆవృతుల్ = పులితోలుకేలచే (దుప్పటికే కన్నట్లు) కప్పఁబడినవారు (పులితోలు కప్పుకొనియున్నవారును), జటిలులున్ = జడలుగలవారును, ఐన - జరఠమాహేశ్వరులు = ముదుకశైవులు, చుట్టున్ = తనచుట్టును, రాన్ = ఉండునట్లుగా, హారసంధిన్ - హార = ముత్తెపుంపేరులయందలి - సంధిన్ = ఎడమున, రుద్రాక్షఆయుతమున్ = రుద్రాక్షల పెల్లిదమును (పెక్కురుద్రాక్షలను), తాల్చి = ధరించి, అళికభూతి = లలాటమందలి విభూతి, సురటిగాడ్పులన్ = వింజామర వాయువులచేత, రాలన్ = రాలుచుండఁగా, అరుణ ఆయత అక్షుఁడు = ఎఱ్ఱనివిశాలమైన నేత్రములుగలవాఁడు, ఐ, కుఱుగద్దెన్ = కుఱుచపీఠము నందు, బిల్లన్ = సుంద్రపుఁ దలగడయందు, ప్రకోష్ఠము = మోఁచేతిని, ఉనిచి = ఉంచుకొని, నంది ముద్రితపాణిన్ = నందీశ్వరుని ప్రతిమగలదైన యుంగరముతోడి యరచేతియందు, చెక్కు = గండస్థలమును, ఊఁది = ఊనుకొని, ఆగమములు = శైవశాస్త్రములు, వినుచున్, హేమము = బంగారము, పొదివిన అలఁతి రుద్రాక్షగమి = చుట్టిన చిన్నరుద్రాక్షలగుంపు, కుట్టులందున్ =

చెవులు జట్టుచుండు, మెఱయఁగ = తళతళ లాడుచుండ, కెల్లతపారంబు = తెల్లనిపాగా మం, మించఁగ = అతిశయించునట్లు (పాగామీఁదికి వచ్చునట్లు), దుప్పటిమును, తమ్మ అడపమును = తాంబూల కరండమును, వాఁడివాలును = పదనుగలకత్తిని, ఒక్క అతివ = ఒక స్త్రీ, తాల్పఁగ చేతఁబట్టుకొనియుండఁగా, భార్య = ఇల్లాలు, వింజామర ఇడఁగ = తెల్లచామరమును వీచుచుండఁగా, ఒప్పు - పాండ్యుఁడు, కనియెను,

యామునాచార్యుఁడు పాండ్యరాజును కాంచెను. ఆరాజు మూఁడు మెట్లుగలదై ఉన్నతమును విశాలమును చిత్రములుగలదియునైన కొలువుకూటమునందు పెద్దతివాసిమీఁద నున్న బలుచగద్దెమీఁద కూర్చుండియుండెను. చుట్టురా అతివాసిమీఁద వృద్ధులు జటాధారులు నయి పులితోలు ఉత్తరీయముగా ధరించిన వృద్ధశైవులు కూర్చుండియుండిరి. రాజు ముత్తెపుఁబేరులతోఁ గూడ నడుమనడుమ లెక్కలేని రుద్రాక్షలను ధరించియుండెను; లలాటంపువిభూతి సురటీల గాలికి రాలుచుండెను. అతని నేత్రములు రాగయుక్తమై విశాలములై యుండెను. ఆయన ఒక గుండ్రని ద్రిండుపై మోఁచేతిని నందీశ్వరప్రతిమం జెక్కిన యుంగరముతోడి చేతియందు గండస్థలమును ఊనుకొనియుండెను. చెవులయందు బంగారము చుట్టినచిన్నరుద్రాక్షలయంటుజోడు మెఱయుచుండెను; తెల్లనిపాగను దాల్చి దానిమీఁదికి వచ్చునట్లుగా దుప్పటము కప్పుకొనియుండెను. చెంతనొకబోటి అడపమును వాఁడికత్తిని చేతఁ బట్టుకొనియుండెను. పట్టపుదేవి వింజామర వీచుచుండెను. ఈతీరున నున్న యారాజును యామునాచార్యుఁడు కాంచెను.

'తుంగిత' - 'విశాలిత' - నామధాతువులు క్తాంతములు; 'చిత్రిత' - సంజాత చిత్ర అని యర్థముగా ఇతచ్ప్రత్యయాంతము. కుథము - 'కుథః స్త్రీ పుంసయో ర్వర్ణకమ్బళే పుంసి బర్హిషి' మేదిని. 'సోపానము' - 'ఆరోహణం స్యాత్ సోపానమ్'. 'బొంత' - 'కంథా' అని పా. బొంత - 'కన్థామృణ్మయభిత్తౌ స్యా త్తథా ప్రావరణాన్తరే' మేదిని. 'జరఠ' - 'జరఠా జీర్ణకర్కశౌ' నానా. 'చుట్టురాఁగ' - ఇది చుట్టూర అనువాదుకవి కాలము. చుట్టిరాఁగ అను పా. వాస్తవ మనిలోఁప లేదు. 'అయుత' - 'శతం సహస్ర మయుతం లక్ష మానన్త్యవాచకమ్.' 'అరుణ' - నేత్రారుణ్యకరమయిన కోపకారణము ఇంకను గలుగలేదు; కావున ఐశ్వర్యలక్షణ మయిన నేత్రసహజారుణ్యమే యిట వివక్షితము.

చ. 'ఉరమున నున్న కుంకుమ మదుజ్జ్వలరోషకషాయవీక్షణ
స్ఫురదరుణాంశుపుంజమని బొంకిలి, కన్గవకెంపు భాగ్యబం
ధురసహజారుణత్వ మని నూల్కొన నాడిలి వెట్లు; దాఁచె దీ
పరిమళ వాసనాలహరి పర్వెడుమేన నృసింహభూవరా.' నరసం.

'కుఱు' - 'చిఱు' అనుపాఠమున యతిభంగము. 'ప్రకోష్ఠః కూర్పరాదధః' అమ. 'నందిముద్రిత' - 'పాక్షారాఙ్గులి ముద్రా సా' అమ. 'అడపమును వాఁడివా లొక్కయతివదాల్ప' - ఇవి రాజచిహ్నములు.

'కుకుర కాశ కురు కరూశ కోస లాంధ్ర సింధు బా
హ్లిక శకాంగ వంగ సింహళేశ కన్యకామణి
ప్రకరపాణిఘటితరత్నపాదుకాకలాచికా
ముకురవీటికాకరణ్డ ముఖ్యరాజలాంఛనా' మను. ౧-౭౩.

'అందలంబు గొడుగు పడగలును జేర్చుట్టు...
ఎసఁగు రాచపదవు లెల్లఁబడసె.' - పోతన దశమస్కంధ. 8.

'రాజునకు' - 'కిరాటీ చామరధరా యవనీ శస్త్రధారిణీ' అని శబ్దార్ణవము. 'వింజామర' - తెల్లజల్లి, ఇదియు రాజచిహ్నము.

'ప్రీతః శ్వేతాతపత్రం కనకవిరచితం దణ్డమాఖణ్డలాభో
వ్యోమ్ని క్షౌమం వితానం సకలనృపజన ప్రార్థ్యసింహాసనార్ధమ్.
నానావాదిత్రశబ్దధ్వనిభి రభిమతాం మఙ్గళాలఙ్కృతాం చ
ప్రాదా ద్గ్రామాత్మజోఽస్మై తుహినరుచిసితే చామరే చారురూపే.' ప్రా. లే. మా.

"వెల్ల+చామర...(సంధివిషర్ణ వికారము - అంతమున వెణ్‌చామర మందురు - ఇది మంగోపము వంటిది.)" అని. శ. ర. 'వింజామరిడ' - ఇట తత్సమాకారమునకు సంధిగనఁబడుచున్నది. 'వింజామరము' మిశ్రమయినను, జా తాలవ్యముగానే ఉచ్చరింపఁబడుచుండుట చేత తత్సమత్వము చెడలేదు, 'చామరమునకు' చామరము చామర అని తత్సమమున రెండు రూపములు. ఇట సమాధానమెట్లు? 'భార్య చామర మిడ నొప్పు', అనియేని భార్య వింజామరం' విడు అని యేని పాఠమైన నిర్దోషము. శ్వేతత్వము అనుక్తమయినను దోషముకాదు. 'శశిప్రభంఛత్త్ర, మూభేచ చామరే,' 'ఏతాసా మరవిన్దసున్దరదృశాం ద్రాక్చామరాన్దోళనా । దుద్వేల్లద్భుజవల్లికఙ్కణఝణత్కారః క్షణంవార్యతామ్.' ఇత్యాదులందు శ్వేతత్వము ఉక్తముగాదు, ఏతద్గ్రంథ ముద్రకుల పీఠికలో 'మూలమును లేఖక ప్రమాదాదులచేత నానావిధపాఠములుగా నుండెను.' అను వాక్యము నరయవచ్చును. మనుచరిత్రలో ఇందీవరాక్షుఁ డనుగంధర్వరాజు మునిశాపముచే స్వరోచిచే నిహతుఁడై మరల తొంటిస్థితిని బొందినప్పటి యతనితీరును వర్ణించు లయవిభాతిలో 'మృగనాభి ఘుమఘుమ లెసఁగఁ జామరలు మగుడ లిడ' ననుచో 'చామరలు=వింజామరలు' అని జూలూరి యప్పయ్యపంతులవారిటీక. అందే ప్రథమాశ్వాసము - 'ఇందీవరంబుల నీను క్రాల్గన్నుల । శరదిందు ముఖులు చామరము లిడఁగ' - ఇటను 'చామరములు = వింజామరలును' అనియే జూ. అ. టీక.

వ. కని వినీతుండై చేర నరిగి యజ్ఞోపవీతంబు గాను కిచ్చి కూర్చున్న నాదరింపక సంరంభి యై యవ్విశ్వంభరాభర్త యిట్లనియె. 59

(యామునాచార్యుఁడు), కని = రాజును చూచి, వినీతుండు ఐ = వినయముగా, చేరన్ అరిగి = సమీపించి, యజ్ఞోపవీతంబు = జన్నిదము, కానుక ఇచ్చి = ఉపహారముగా నొసంగి, కూర్చున్నన్ = ఉపవిష్టుండు కాఁగా, విశ్వంభరాభర్త = భూపతి, ఆదరింపక = గౌరవింపక, సంరంభి = వేగిరపాటుగలవాఁడు, ఐ, ఇట్లు = చెప్పఁబోవు ప్రకారము, అనియెన్ = పలికెను.

'కానుక' యిచ్చుట 'శూన్యహస్తేన నోపేయా ద్రాజానం దైవతం గురుమ్' అను స్మృతి ననుసరించి. 'యజ్ఞోపవీతము' తద్ధారణమువలన శ్రౌతస్మార్తకర్మానుష్ఠానయోగ్యత సిద్ధించును గావున బ్రాహ్మణుఁడు రాజున కిచ్చుటకు మిక్కిలి తగినకానుక. దీనికి - 'నీవు వైదికకర్మనిష్ఠుఁడ వగుదువుగాక' యని యాశీర్వచనము భావము. జందెము త్రెంపినవాఁడు గావున రాజు దీనిని సరకుగొనక మతద్వేషముచేత ఉత్తలంపడెను. 'ఉపవీతం యజ్ఞసూత్రం ప్రోద్ధృతే దక్షిణే కరే,' - 'భూర్యాభిమ రచ లావన్తా రపా విశ్వమ్భరా స్థిరా,' అమ.

తే. 'సంగతియె యోయి, యిసుమంత తింగణావు,
తత్త్వనిర్ణయవాదంబు దరమె నీకు?
నోడితేనియుఁ బట్టి మొఱ్ఱో యనంగ
లింగమును గట్ట కుడుగ, నెఱింగి నొడువు. 60

ఓయి=ఓవడుగా, సంగతియె=ఇది యుక్తమా, (నీవు) ఇసుము అంత తింగణావు=రవంత చిన్నవాఁడవు. నీకున్, త...బు - తత్త్వ=పరమాత్మయొక్క (పరమాత్మను) - నిర్ణయ=నిర్ధారించుటయొక్క - వాదంబు=వాదు, తరమె=సాధ్యమా, ఓడితేనియున్=నీవు ఓడినట్లాయెనా, నిన్ను, పట్టి=బలాత్కారమున పట్టుకొని, మొఱ్ఱో అనంగన్=మొఱ్ఱో యని నీవు ఏడ్చుచుండఁగా, లింగమును, కట్టక = నీ మెడకు కట్టక, ఉడుగము = మానము, ఎఱింగి, నొడువు = పలుకుము.

ఓయి నీకు ఈ సాహసము తగదు, నీవు చిన్నబాలుఁడవు. శివుఁడే పరతత్త్వమో విష్ణువే పరతత్త్వమో వాదించినిర్ణయించుటకు నీతరముగాదు. నీవుగనుక ఓడితివా నిన్ను బలాత్కారమునఁ బట్టుకొని నీ మెడకు లింగమును కట్టక మానముసుమా. ఆమాట ఎఱిఁగి పిమ్మట వాదమునకుఁ దిగుము.

'ఇసుమంత' = ఇసుకరవపాటి (కడుబాల్యమును దెలుపుట). 'తింగణా' - టాంక్వేను అనియొకదేశము. దానినుండి యీదేశమునకు ఒకజాతి పొట్టిగుఱ్ఱములు దిగుమతి యగుచుండినవి. టాంక్వేనే తింగణా. సాధారణముగా గుఱ్ఱములకు వానియుత్పత్తి దేశనామములే నామములు. అట్లు ఆజాతి పొట్టి గుఱ్ఱములపేరయిన తింగణా శబ్దమునకు పొట్టివాఁడు, చిన్నవాఁడు, అనునర్థములు వచ్చినవి. ఇట్టిపదము అన్యదేశ్యము. 'మొఱ్ఱో' = మొఱ్ఱ + ఓ (మొఱ్ఱపెట్టుకొనుచున్నాము వినుండో అని భా.).

తే. వాదుల మటంచుఁ జెప్పించి వత్తు; రోట। మైన దయ నీరె యేమైన నని విలజ్జ
జూటుఁదనమున సభ లెక్కఁ జొరవకాండ్రు;। పాఱువారలసుద్ది సెప్పంగ నేల? 61

(పాఱువారలు), వాదులము=శాస్త్రవాదము సేయువారము, అటంచు, చెప్పించి=చెప్పించుకొని, (రాజసభలకు), వత్తురు, ఓటము=(తమకు) అపజయము, అయినన్=కలిగినచో, దయన్=పాపము ఇంతదూరము వాదించినాఁడు అని కనికరించి, ఏమయినన్ ఈరే = ఏదైనను కొంచెము ధనము ఇయ్యరా, అని, యాలోచించుకొని, విలజ్జన్=లజ్జలేమిచేత, జూటుఁదనమునన్=మోసముచేతను, సభలు ఎక్కన్ చొరవకాండ్రు = రాజాస్థానములందు చొచ్చునట్టి సాహసికులు, పాఱువారలసుద్ది = బ్రాహ్మణులమాట, చెప్పంగనేల = చెప్పవలయునా.

బ్రాహ్మణులు సాహసికులు, శాస్త్రవాదము చేసెద మని సిఫారసులు చేయించుకొని వత్తురు. ఓడితిమా అప్పుడును దయచేత ఏమయిన ఇయ్యరా? అని మోసపుఁదలంపుతో లజ్జాహీనులై రాజసభలందు ప్రవేశము సంపాదింతురు. వారిమాటచెప్పనేల యెల్లవారికిని తెలిసినదే.

'ఓటమైన' - ఇత్వసంధిగా వాదింపం బనిలేదు. ఓటము అని ముకర్ణకాంతము గలదు. 'దురోదరపరాయణుండైన యన్నారాయణుండు గెలుపు నోటంబు సరిగా నద్దేవిద్యయంబుతో వినోదించుచు' ఉ. హరి. ౪. శ. ర. 'కందర్పుఁ డోటం బెఱిఁగి తఱిమి నీపేపెనానంటుతోటన్' ఆము. 'విలజ్జన్' - ప్రగతః ఆచార్యః ప్రాచార్యఃఅన్నట్లువిగతాలజ్జా విలజ్జా అని విగ్రహము చేసికొనవలయును. అట్లే 'నిరాశ' యు; 'నిరాశచేసికొని' అని చిన్నయసూరి నీతిచంద్రికలోఁ బ్రయోగములు. 'జూటుఁదనంబు'-స్వార్థమున 'తన' ప్రత్యయము అని. శ. ర. 'సుద్ది'-సం. సూక్తి.

వ. అని పలికి దరహాసంబుతో దేవిదెసఁ జూచి యిట్లనియె. 62

దరహాసంబుతోన్ = చిఱునగవుతో - 'దరో స్త్రియాం భయశ్వభ్రయోర్దరేఽల్పేచ గుహా దరీ । దర త్వవ్యయ మల్పార్థే,' నానా.

క. 'అస్మన్మతస్థుఁడోడిన । భస్మము రుద్రాక్షములును బాసి యితనిచే
విస్మయముగ సాప్తము మురఘస్మరచక్రాంకితుండఁ గాఁ గలవాఁడన్. 63

అస్మత్ మతస్థుఁడు = మామతమందున్నవాఁడు (శైవమతమువాది), ఓడినన్, (నేను), భస్మము = విభూతియు, రుద్రాక్షములును, పాసి = త్యజించి, విస్మయముగన్ = ఆశ్చర్యముగా, ఇతనిచేన్ = ఈనీవాదిచేత, సాప్తము = నాయాప్తు లయినశైవులతోఁగూడ, ము...తన్ - మురఘస్మర = విష్ణువుయొక్క, చక్ర = చక్రముచేత, అంకితుండన్ = చిహ్నితుఁడను, కాఁగలవాఁడన్ = అయ్యెదను.

ఈవాదమున నామతమువాది ఓడెనేని, నేను, అందఱు నాశ్చర్యపడునట్లు, విభూతిరుద్రాక్షలను త్యజించి, నాయాప్తులతోఁగూడ నీతనివలన తప్తముద్రాంకనముం బొందెదను. శైవదీక్ష త్యజించి వైష్ణవుఁడ నయ్యెద ననుట.

'మురఘస్మరుఁడు' - మురు = మురుని (మురుఁ డనెడి యసురుని) యొక్క, ఘస్మరుఁడు = భక్షకుఁడు - మురదానవసంహారి - మురారి - నారాయణుఁడు అనుట. 'భక్షకో ఘస్మరోఽద్మరః, అమ. 'చక్రాంకము' - వైష్ణవచిహ్నము.

తే. ఉవిద, యీనీదువిద్వాంసుఁ డోడెనేని । నీకు నితని కేనన్న పూనికయ' యన్న,
'నొప్పితిమి దేవ రానతి దప్పకున్నఁ । జాలు మఱి పంచభూతము ల్సాక్షిగాఁగ.'

ఉవిద = ఓయువతీ, ఈనీదు విద్వాంసుఁడు = నీవు తెచ్చిన యీపండితుఁడు, ఓడెనేని = పరాజితుఁడాయెనా, ఇతనికి ఏను అన్నపూనికయ = ఇతనికి లింగము కట్టించెద నని చెప్పితినిగదా ఆప్రతిజ్ఞయే, నీకున్ = నీకుఁ గూడ (జరుపుదుము), అనన్ = అని రాజు పల్కఁగా, పంచ భూతములు = పృథివ్యాదు లయిన యయిదు భూతములును, సాక్షిగాఁగన్ = సాక్షులై కనుచుండఁగా, ఒప్పితిమి, మఱి, దేవర = ఏలినవారు, ఆనతిన్ = ఈచేసిన ప్రతిజ్ఞను, తప్పకున్నఁ జాలును.

రాజు - 'ఓచెలువా, నీవాది యైన యీతఁడు ఓడినయెడల మున్ను నే నీతనికిం జెప్పిన శివమత ప్రవేశమే నీకును కావించెదను. ఇందులకు నీవు ఒప్పుకొందువేని, ఇతనిని వాదమునకు దిగు మనుము' అని వక్కాణించెను. అంతట రాణి 'దేవరా, పంచభూతములును సాక్షులుగా మీరు చేసిన యీనియమమునకు ఒప్పుకొంటిని. మఱి మీరును అట్లే ఈమీనియమమును తప్పకుండ వలయును' అని యుత్తరము చెప్పెను.

'ఉవిద' - సం. యువతిః. 'నీదు' - దుగాగమము-చూ. బాలవ్యా. సమా. ౧౧. 'నీకున్ + (ను)' - ఇందు సముచ్చయమునకు ముందున్నవిభక్తిద్రుతమునకు స్థిరపరత్వముచే సంధిలో లోపము వచ్చినది. 'పూనికయ' = పూనిక + అ - అకారము అవధారణార్థము.

వ. అని పలుకు నయ్యిరువుర ప్రతిజ్ఞలాకర్ణించి. 65

తే. అతఁడు మృగకృత్తి పెళపెళ యనఁగ, బసుపు
గోచి కట్టిన మోదుగుఁగోల నెగయఁ,
బ్రాంజలి వినీతుఁడై విన్నపం బటంచు
నర్థయుక్తాసనతనిట్టు లనియె ధృతిని. 66

అతఁడు = అయామునాచార్యుఁడు, మృగకృత్తి = కృష్ణాజినము, పెళపెళ యనఁగన్ = పెళపెళ యనుశబ్దము చేయుచుండఁగా, పసుపు గోచి కట్టిన - మోదుగుఁగోల = ఆషాఢదండము, నెగయన్ = పైకి లేచుచుండఁగా, ప్రాంజలి = మోడ్పుఁగేలు గలవాఁడును' వినీతుఁడు = వినయవంతుఁడును, ఐ, విన్నపంబు అటంచున్, అర్ధయుక్త ఆసనతన్ = సగము విడువఁబడిన పీఠము గలవాఁడు అగుచు, ధృతిని = సంతోషముతో (లేక ధైర్యముతో), ఇట్టులు = వక్ష్యమాణ ప్రకారముగా, అనియెన్.

అంతట యామునాచార్యుఁడు తా ధరించిన కృష్ణాజినము పెళపెళ మని శబ్దింప, పసుపు గోచికట్టియున్న మోదుగు దండము చేతితోఁగూడ లేవఁగా. తనయాసనమునుండి కొంచెము లేచి కేలుమోడ్చి, వినయముతో 'దేవరా, విన్నపము జేసెదను, చిత్తగింప వలయును' అని పలికి, వక్ష్యమాణ ప్రకారమున చెప్పందొడంగెను. 'అజినం చర్మకృత్తిః స్త్రీ' అమ.

'మృగకృత్తి' - మృగ మిట కృష్ణమృగము - వల్లయిజ్జే. 'కార్ష్ణరౌరవ బాస్తాని చర్మాణి క్రమశో ద్విజాః వసీరన్నాను పూర్వేణ;' అని మనుస్మృతి.

'ధృతిని'-సంతోషము తన వాదము వినుటకు అంగీకరించినాఁడు గదా యని; ధైర్యము తనకు జయము కలుగు నను నిశ్చయబుద్ధి చేత. 'ధృతి ర్యోగాన్తరే ధైర్యే ధారణాధ్వర తుష్టిషు' విశ్వ.

క. 'దేవా, యిట్లని యానతి। యీ వల, దేఁ గడుపుఁగూటి కిట రా, నాడం
బేవారిఁ బ్రోవ? భిక్షా। జీవిక వర్ణికిని విధి సృజించెనె గాదే? 67

దేవా = ఓప్రభూ, ఇట్లని = 'జీవనోపాధికై డబ్బు సంపాదించుకొనుటకై వాది వని వచ్చితి' వని, అనతి యీవలదు = సెల వియకుము, ఏన్ = నేను, ఇటన్ = ఈసభకు, కడుపుఁ గూటికిన్ = కడుపునకు అన్నము సంపాదించుకొనుటకై, రాన్ = వచ్చినవాఁడను గాను, నాడంబు = నావేషము, ఏవారిన్ = ఎవరిని, ప్రోవన్ = కాపాడుటకు, విధి = బ్రహ్మ, వర్ణికిన్ = బ్రహ్మచారికి, భిక్షాజీవికన్ = యాచన యనెడు బ్రదుకుఁదెరువు, సృజించెనెగాదే= పుట్టకముందే విధించియున్నాఁడుగదా.

నేను కుటుంబినిగాను, బ్రహ్మచారిని, ఒకరిని పోషించుటకై మోసపువేసము వేయవల సినపని నాకులేదు. నాపాట్టకు నేను పుట్టకమునుపే బ్రహ్మచారికి బ్రహ్మవిధించిన మధుకరవృత్తి యున్నది. కావున డబ్బు గడించుకొనుటకై వచ్చితి నని దేవరవారు తలంపవలదు.

'యాచ్ఞా భిక్షార్థ నార్దనా', 'వర్ణినో బ్రహ్మచారిణః' అమ. కడుపుఁగూ డనుపదములచే దానియుచ్ఛత స్ఫురించుచున్నది.

తే. ఎవ్వఁడే బ్రహ్మభూతస్థుఁ డిత్తెఱంగు। నరుఁను బ్రేరేఁచె, నతనియానతియె తెచ్చు
నెఱిఁగినవి నాల్గునొడువ నేమేని లెస్స;। యతఁడ కొంకిన నేమిసేయంగ వచ్చు?

సర్వభూతస్థుఁడు = సమస్తప్రాణులం దున్నవాఁడు, లేక పృథివ్యాది - సకలభూతములం దున్నవాఁడు, ఎవ్వఁడేని = ఎవ్వఁడైన, ఈతెఱంగునను = ఈప్రకారమునను, (అనఁగా ప్రపంచము ఈరీతికి వచ్చునట్లుగా), ప్రేరేచెన్ = ప్రేరణచేసినాఁడో, అతని, అనతియె = ఆజ్ఞయే, తెచ్చెన్ = నన్ను ఇటకు వాదమునకై కొనివచ్చినది, అతఁడు = ఆసర్వాంతర్యామియే, బొంకినన్ = అసత్యమాడెనేని, ఏమి సేయంగ వచ్చున్ = నే నేమి చేయ నేర్తును, ఎఱిఁగినవి, నాల్గు = కొన్ని వాదములు, నొడువన్ = చెప్పినంతట, ఏమేని లెస్స = ఏమిపర్యవసించినను మంచిదే.

సర్వభూతములకు అంతర్యామియై యీవిశ్వమును ఈతీరున నడువ నెవ్వఁడు ప్రేరేపించుచున్నాఁడో ఆభగవంతుఁడు, నన్ను ఇందులకుఁ దెచ్చినాఁడు. నేను స్వతంత్రుఁడను గాను, నాముఖంబుగా నాతఁడే పలుకును, అతని యాపలుకులు బొంకు అయిన నే నేమి చేయుదును. కావున నాకుఁ దెలిసిన కతిపయవాదములను నేను గావించెదను, అందులకు ఏపర్యవసాయము కలిగినను సంతోషమే.

'ఎవ్వఁడేసర్వ' - (ఎవ్వఁడు + ఏని సర్వ) - ఇట 'వికల్పేన తే విను' అను ప్రయోగంబునందుంబోలె ఏనిశబ్దమందు ఏకారము శేషించినది. 'భూత' - 'యుక్తేక్ష్మాదావృతేభూతం ప్రాణ్యతీతే సమే త్రిషు' - అమ.

తే. పంతమైనను గానిమ్ము పార్థివేంద్ర, । యుక్తులను నిగ్రహస్థాన మొదవెనేని,
యమ్మ దెచ్చినవిద్వాంసుఁ డనఁగ వలవ, । దెట్లు గావింప వలయు నట్లట్ల చేయు॥

పార్థివ ఇంద్ర = రాజోత్తమా, పంతమైనను = నేను స్వతంత్రించి పంతగించుచున్నా నని యే తలంతువేని, కానిమ్ము = అటులే తలంపుము. ఉక్తులన్ = నామాటలయందు, నిగ్రహస్థానము = పరాజయహేతువు, ఒదవెనేని = కలిగినయెడల, నన్ను, అమ్మ = దేవిగారు, తెచ్చిన విద్వాంసుఁడు, అనఁగ వలదు = అని కనికరింప నక్కఱలేదు...

ఓరాజోత్తమా నానోట భగవంతుఁ డుండి పలుకు నని బొంకుచున్నా ననియు, నేనే పంతమున వాదమునకు వచ్చితి ననియు తలంతువేని, మంచిది. అట్లే తలంపుము. మఱియు నావాదమునందు నాయపజయమునకు కారణ మగపడెనేని, అమ్మగారు తెచ్చినవాఁడ నని ఆమెకొఱకు నన్నుఁ గనికరించి వదలక నీయిచ్చప్రకారము చేయుము.

'పార్థివ + ఇంద్ర' - పృథివికి ఈశ్వరుఁడు పార్థివుఁడు, పార్థివుఁడును ఇంద్రునివంటివాఁడును నని పార్థివేంద్రుఁడు పార్థివశ్రేష్ఠుఁ డనుట. 'పరాజయహేతు ర్నిగ్రహస్థానమ్' అని తర్కభాష. 'ఉక్తులను' - 'యుక్తులను' అనియేని - ఆపక్షమున యుక్తివాదములయందు అని యర్థము.

వ. అని యులుకు విడిచి పలికి,మగుడం గూర్చుండి,యతని యనుమతి వాదంబునకుం దొడంగి, 70

ఉలుకు (పా. అలుకు) = జంకు. అనుమతిన్ = అంగీకారముచేత, తొడఁగి = పూని.

—* అన్యమత ఖండనము. *—

* సీ. అందులో నొకమేటి కభిముఖుండై యాతఁ
డనిన వన్నియును మున్ననువదించి

* విష్ణుచిత్తుని పద్యమే పునరుక్తము చూ. ఆ 8 - 6.

తొడఁగి యన్నిటి కన్నిదూషణంబులు వేగ
పడక తత్సభ యొడఁబడఁగఁ బల్కి;
ప్రక్కమాటల నెన్న కొక్కొకమాటనె
నిగ్రహస్థాన మనుగ్రహించి;
క్రందుగా రేఁగినఁ గలఁగ కందఱఁ దీర్చి
నిలిపి; యమ్మొదలివానికినె మగిడి;
తే. మఱి శ్రుతిస్మృతిసూత్రసమాజమునకు
నైకకంఠ్యంబు గల్పించి, యాత్మమతము
జగమెఱుంగఁగ రాద్ధాంతముగ నొనర్చి;
విజితుఁ గావించి దయ వాని విడిచిపెట్టె. 71

మేటికిన్ = సమర్థునికి. అభిముఖుండు = ఎదురువాది, అనినవి = వచించినట్టియుక్తులను, మున్న = ముందుగా, తొలుతన్, అనువదించి = తాను మరల చెప్పి, తొడఁగి = ప్రారంభించి; తత్సభ ఒడఁబడునట్లుగ = ఆసభలోనివారెల్ల సరి యనునట్లుగా, అన్నిటికిన్ = అన్నియుక్తుల లోను, అన్నిదూషణంబులు = అన్నిదోషములు, వేగపడక = తొందరపడక, చెప్పి, ప్రక్కమాటలన్ = ప్రక్కనున్నవారు పల్కుయుక్తులను, ఎన్నక = లక్ష్యపెట్టక, ఒక్కొకమాటనె = ఒక్కొక్కయుక్తిచేతనే, నిగ్రహస్థానము = పరాజయహేతువును, అనుగ్రహించి = ఒసంగి, క్రందుగా రేఁగినన్ = ఏకకాలమందే పలువురు దొమ్మిగా విజృంభింపఁగా, కలఁగక = కలఁతపడక, అందఱను = ఆరేఁగినవారినెల్ల, తీర్చి = ఉద్రేకము శమించునట్లు పలికి, నిలిపి = ఊరకుండునట్లుచేసి, అమ్మొదలివానికినె = ఆమొదటిమేటినేగూర్చి, మగిడి = మరల వాద మారంభించి, మఱి = వెండియు, శ్రు...కున్ - శ్రుతి = ఉపనిషత్తులయు - స్మృతి = ధర్మశాస్త్రములయు - సూత్ర = బ్రహ్మసూత్రములయు - సమాజమునకున్ = సమూహమునకు, ఐకకంఠ్యంబు = ఐకమత్యమును, కల్పించి = సాధించి, ఆత్మమతము = తనదైన వైష్ణవమతమును, రాద్ధాంతముగన్ = సిద్ధాంతముగా, ఒనర్చి = చేసి, విజితుఁ గావించి = (ఆమేటిని) ఓడించి; దయన్ = కరుణచే.

ఆవాదులలో నొకప్రౌఢునికి తాను బదులువాదియై అతఁడు పల్కినయుక్తులలో నొక్కొక్కదానియందును తమకపడక ఒక్కొక్కదోషమును సభ్యులెల్ల సమ్మతించునట్లుగా చూపించి, పార్శ్వవర్తులు నడుమనడుమ పలుకు యుక్తులను ఒక్కొక్కయుక్తితోనే ఖండించినవాఁడై, వారు పలువు రొక్కుమ్మడి, విజృంభించి పలుక తాను కలంగఁబాఱక వారిని శాంతపడంజేసి నిలిపి, వెండియు, ఆతొంటి వాదితోనే పూసుకొని, శ్రుతి స్మృతి సూత్రసమూహములో పరస్పర భేదములు లేవు, అవన్నియు ఒక్కవస్తువును చెప్పుచున్న వని సాధించి, తనమతమును సిద్ధాంతముగా ఒప్పుకొనునట్లు చేసి, వానిని దయతో విడిచిపెట్టె (నాఁడు).

'సమాసిద్ధాన్తరాద్ధాన్తౌ' అమ. రాద్ధ = సిద్ధమయిన - అన్తః = అంతము గలది.

క. *'నీ వేమంటివి రమ్మం' । చావలివానికని మగిడి యట్లనె వానిం
గావించి; యొక్కఁడొకఁడు రా । నావిప్రుఁడు వాదసరణి నందఱఁ గెలిచెన్. 72

*అ 3 - 7[illegible]రల.

సుగమము.

వ. ఇట్లు బయలుంచి విష్ణుదేవుండె పరతత్త్వం బనియు విశిష్టాద్వైతంబ మతంబు నగుటయుం బ్రతిష్ఠించిన. 73

విశిష్టాద్వైతంబు విశిష్టములయొక్క యైక్యము - అనఁగా స్థూలచిదచిద్విశిష్టమైన పరమాత్మునకును సూక్ష్మచిదచిద్విశిష్ట పరమాత్మునకును ఐక్యము.

క. ఆయెడను నొక్కపలు కెదు | రై యుండెడు పిప్పలమున నాయెను విన, 'నో
హో, యిది నిక్కము నృప, నా | రాయణుఁడె పరంబు, గొల్వు మతని' నటంచున్.

ఆయెడన్ = ఆసమయమున, అట్లు = మున్ను చెప్పినప్రకారము, ఎదురు ఐ యుండెడు పిప్పలమునన్ = ఎదుటఁ గనఁబడుచున్న రావియందునుండి, ఓహోనృప = ఓయిరాజా, వినుము, ఇది నిక్కము = యామునాచార్యుఁడుచేసిన యీసిద్ధాంతము వాస్తవము, నారాయణుఁడె - పరంబు=సర్వనియామక మయిన తత్త్వము - అతనిం గొల్వుము అటంచున్, ఒక్క - పలుకు= వాణి, ఆయెను = జనించెను. (పా. విననాయెను = వినఁబడెను).

వ. అప్పలుకులు విని ఖిన్నులై యక్కూడినపాషండషండంబు దలవంచుకొని పోయిన, నాయుర్వీధవుండు నతని మాహాత్మ్యంబునకు సంతోషించి సాష్టాంగ మెఱఁగి, హర్షాద్భుతరసోత్తరంగితాంతరంగుండై, భుజగశయన చరణకుశేశయ భక్తి వాడమి కృతార్థతం బొంది, పాండ్యమండలమునకు భాగినేయుండ పట్టాభ్యుండు గావునఁ బాత్రంబని బ్రహ్మచారి యగునతనికిఁ దనకడగొట్టు చెలియలిం బరిణయంబు సేసి, యరణంబుగ నమ్మహాత్మునకు ధారాపూర్వకంబుగా నర్ధరాజ్యం బిచ్చి, యువరాజుం జేసి, యధీతసాంగవేదుండగునతనికి నథర్వశిరస్సుభృష్టం బని యొఱింగి, యందు దివ్యాస్త్ర మంత్రంబుల కలిమియుం దెలిసి, యమ్మహాత్మున కెచ్చరించి దుస్సాధంబగువిరోధియూధంబు సాధింపు మని దండయాత్రం బనిచిన, నయ్యార్యమునుండును సన్నద్ధుం డగుతఱిఁ దత్పురోహితప్రధానమంత్రివర్గంబు సన్నిహితంబు లగునివ్వార్షిక దినంబులు గడపి శరత్సమయంబున విద్విషత్సంహారంబునకు విజయంబు సేయు మనుటయు, నత్తెఱంగు రాజున కెఱింగించి తత్సమ్మతంబున నిలిచె నంత. 75

పాషండ షండంబు = వేదబాహ్యమతస్థులసంఘము, [పాం=వేదధర్మమును - ఖణ్డయన్తి = ఖండింతురు - కావున పాఖణ్డాః - పా. పాఖండులు. పృషోదరాది 'పాషణ్డ' అనియును.
'పాలనాచ్చ త్రయీధర్మః పాశబ్దేన నిగద్యతే
తం ఖణ్డయన్తి తే యస్మాత్ పాఖణ్డాస్తేన హేతునా.'],
ఎఱఁగి = నమస్కరించి, సాష్టాంగంబు—
'కరయుగములు చరణంబులు | నురము లలాటస్థలంబు నున్నతభుజముల్
సరిధరణిమోప మ్రొక్కినఁ | బరువడి సాష్టాంగ మండ్రు పరమునీంద్రుల్.'

ఉత్తరంగిత = అలలు లేచుచున్న, భుజ... క్తి - భుజగశయన = పాపరాజు పానుపుగాఁ గలవాని - చరణ కమల పదనీరజములయందు - భక్తి = తాత్పర్యము. భాగినేయుండు = సోదరీ పుత్త్రుఁడే, పట్ట అర్హుండు = పట్టమునకు (పట్టాభిషేకమునకు = రాజ్యమునకు) తగినవాఁడు (అధికారి. పట్ట మనఁగా పలుధర్మ శాస్త్రోక్త పద్ధతి ప్రకారము పలుచఁగాను విరుప్రగాను చేయఁబడి రాజా వకును రాణికిని రాజ్యాభిషేకసమయమందు లలాటమున అడ్డముగా కట్టునట్టి బంగారపు రేకు.), పాత్రంబు = తగినవాఁడు. కడగొట్టు = కడపటి. పరిణయంబు = వివాహము. అధర్వశిరస్సు = నాలవ వేదము. అరణంబు = యౌతకము (వివాహసమయమందు అల్లునికి మామగారు ఇచ్చు ధనాదికము.), అందుఁ = అధర్వ శిరస్సునందు. వార్షిక = వర్షాకాలపు.

—* వర్షాకాలవర్ణనము *—

ఉ. కర్కశుఁ డంట కోర్వ, కుదకంబులు వాఃపతి గూర్చినట్లు న
య్యర్కుఁడుఁ దానుగూర్చి, మఱి యాసలాధిపచిహ్న వాహతం
బేర్కలగంగ నాతఁ డెలమి న్మకరస్థితిఁ గన్నఁ నీర్ష్యఁ దాఁ
గర్కటకస్థుఁ డయ్యె ననఁ గర్కటకస్థితిఁ గాంచె నత్తఱిన్. 76

అత్తఱిన్ = గ్రీష్మసమయానంతరంబున, అర్కుఁడు = సూర్యుఁడు, కర్కశుఁడు అంట కున్ = తాను (సూర్యుఁడు) తీక్ష్ణుఁడు అని లోకులు పలుకుటను, ఓర్వక = సహింపక, వాఃపతి = వరుణుఁడు, ఉదకంబులు = జలములను, కూర్చినట్లు = కూడఁబెట్టినరీతిగా, తానున్ = సూర్యుఁడును, కూర్చి = ఆవిరిరూపమున సేకరించుకొని, మఱి = ఇంక, అతఁడు = ఆవరుణుఁడు, ఆ - స ... తన్ - సలిలాధిప = వరుణునియొక్క - చిహ్న = గుర్తయిన మొసలి - వాహతన్ = తనకు వాహనముగాఁగలది, అని, పేరు = నామము, కల గంగన్ = వహించినదైన (ప్రసిద్ధయైన) గంగానది యందు, ఎలమిన్ = ప్రీతితో, మకరస్థితిన్ = మొసలియందు ఉనికిని, కన్నన్ = పొందఁగా, ఈర్ష్యన్ = వరుణునిమీఁద నీసువహించి, తాన్ = సూర్యుఁడు, కర్కటకస్థుఁడు = ఎండ్రియందు ఉన్నవాఁడు, అయ్యెన్, అనన్ = అనునట్లుగా, ఎలమిన్ = ప్రీతితో, కర్కటకస్థితిన్ = కర్కటకరాశియందు ఉండుటను, కాంచెన్ = పొందెను.

ఆ బెట్టిదపు టెండల తర్వాత సూర్యుఁడు కర్కటకరాశికి వచ్చుట యెట్లుండెనన - సూర్యుని కీ ఆ గ్రీష్మకాలమందు క్రూరుఁ డనునింద రాఁగా, అతఁడు దానికి కంటగించి, వరుణునికి వచ్చిన చల్లనిదొర యనుపేరు తాను తెచ్చుకొనఁ గోరినవాఁడై, ఆవరుణుఁడు ఎట్లుగా, 'నదీనాం సాగరోగతిః' అన్న ప్రకారము నదులన్నియు సముద్రమునఁ బడుటంజేసి, సముద్రరూపమున జలములను కూడఁబెట్టుకొనునో, అట్లే తానును పుడమిలోని నదులు చెఱువులు లోనగు జలాశయముల జలము నెల్ల ఆవిరిరూపమున మింటం గూడఁ బెట్టుకొన్నవాఁడై అంతటితో తనియక ఆవరుణునితో ఇంకను పోటీకై ఆవరుణుఁడు గంగలో గంగకు వాహనమైన మకరము తనకును వాహనమగుట చేత గంగయందు సుఖముగా నుండఁగా, (సూర్యుఁడు) తానును గంగచెంత మొసలివలెనే జల జంతువైన కర్కటకమందుఁ బ్రవేశించి సుఖముగా నున్నాఁడో యనున ట్లుండెను. వర్షరుతువు వచ్చె నని భావము. ఉత్ప్రేక్షాలంకారము.

'కర్కశః [illegible] కర్కశో నిర్దయః క్రూరః ఖర స్పర్శశ్చ సాహసీ' నానా. 'వాః పతి'-'సలిలాధిప' - సముద్ర [illegible] పర్యాయములలో 'ప్రచేతా వరుణః పాశీ యాదసాంపతి రప్పతిః'

అని అమ. 'అర్కుఁడు' - 'అర్కో మహోని స్ఫటికే తామ్రే భాస్కరే హా హా.' - 'సలి లాధిపచిహ్న' - వరుణునికిని సముద్రునికిని మకరము, అయినను ఇట వరుణచిహ్నార్థమే ఉచిత తరముగాఁ గనఁబడుచున్నది.

'సంప్రాప్తం మకరధ్వజేన మరణం త్వత్తో మదర్థే పురా
తద్యుక్తం బహుమార్గగాం మమ పురో నిర్లజ్జ వోఢుం స్త్రియ
తా మే వాసునయస్వభావకుటిలాం హేకృష్ణకణ్ఠగ్రహం
ముఞ్చేత్యాహ రుషా య మద్రితనయా లక్ష్మీశ్చ పాయాత్సవః.' రత్నావళి.

వేల్పులకు ప్రాయికముగా వాహనమే ధ్వజము - ఉ. గరుడధ్వజుఁడు, వృషధ్వజుఁడు. వరుణునికి మొసలి వాహనంబును సిడమును.

మ. మరుదీశద్విపదానశోభ, శిఖిధూమ్యారోచిఁ, గీనాశకా
సరదేహప్రభ, రాక్షసాలితిలకాంచద్దీధితిన్, వారిధీ
శ్వరకేతుద్యుతి, మాతరిశ్వ హరిణచ్ఛాయన్, ధనాధ్యక్షునీ
లరుచిన్, ధూర్జటికంఠకాంతిఁ దమముల్ వ్యాపించె దిగ్భిత్తులన్. పారి 4 (46).

'చిహ్న' - 'కళఙ్కాఙ్కౌ లాఞ్ఛనం చ చిహ్నం లక్ష్మ చ లక్షణమ్'. అమ. 'చిహ్నం లక్ష్మ పతాకయోః' మేదిని. 'వాజి వాహార్వ గన్ధర్వ హయ సైన్ధవసప్తయః' అమ. 'ఆసలిలాధిప చిహ్నవాహతం బేర్కొల గంగ' - ఈసమాసమున ఆశబ్దము గంగకు విశేషణము. నడుమ వ్యస్త పదంబుల కలిమికి; ప్రౌఢవ్యా. సమాస. ౧౭ వ సూ. ను జూచునది. అందు 'ఈ కన్నులు తెలు వని శిశువు' భోజ. ౬ ఆ. అని త్రికమునకును, 'గగన మనురుద్రభూమి సేకతమ తిరుగు । నదరు లుమిసెడు కొలువిదయ్యంబు వీఁడె' అని నైష. ౨. ఆ., 'బలిమిఁ గుబేరునిన్ గెలిచి బాగుగఁ గొన్న రవిప్రకాశమై। యలరుచు నున్న పుష్పకమునందు రమింపుము కోర్కు లారఁగన్,' రామా. ఆర. ౨ ఆ., అని ధాతుజవిశేషణములకును, ప్రయోగములం జూపినారు. మకరము గంగకు వాహనమనుటకు - 'మకరేశ్వర పృష్ఠాధిశయిత చరణకిసలయే' అని గంగాస్తుతిలో, క. క. ల.

'ఆలిఖ్య సఖ్యాః కుచపత్త్రభఙ్గీ । మధ్యే సుమధ్యా మకరం కరేణ
యత్రాలప త్తామిద మాళి యానం । మన్యేత్వదేశావళి వాకనద్యాః' నైష. 6 (69).

అందు టీకలలో మల్లినాథ నారాయణులు 'గఙ్గామకర వాహినీ ఇతి ప్రసిద్ధిః' అని వర్ణించినారు. వరుణునికి మకరము వాహనము - 'వరుణాయ జలాధిపతయే మకరవాహనాయ పాశ హస్తాయ' అని వరుణప్రార్థనగతము.

'నవోద్య దమ్భోధర ఘోరదర్పనే । యుద్ధాయ రూఢో మకరే మహత్తరే
దుర్వారపాశో వరుణోరణోల్బణస్తమన్వియాయ త్రిపురాన్తకాత్మజమ్॥' కుమార. 4(9).

గంగయందు తద్వాహనము మకర మున్నది గాన మకరవాహనుఁడు వరుణుఁడు నున్నాఁడనుట. అట్లు గంగయందు సూర్యుఁడు లేఁడే యన్న? 'గంగన్' అనఁగా ఈపక్షమందు 'గఙ్గాయాం ఘోషః' అనువాక్యమందుంబోలె 'గంగకడ' అని సామీప్యార్థమును చెప్పుకోవలయును. మఱియు నిట నదిలోనికర్కటమునకును కర్కటరాశికిని అభేదోపచారము. నాలుగు వ్రాఁత ప్రతులయందు ఇతరత్ర భేదములు మెండుగానే యున్నను, ఇచటమాత్రము పాఠము 'పేర్కొలగంగ' అనియే యున్నది.

'సితమకరనిషణ్ణాం శుక్లవర్ణాం త్రినేత్రాం । కరధృతకమలోద్యత్పాశపాశాంకుశాద్యాం ।
విధిహరిహరరూపాం సేందుకోటీరజూటాం । కలితసితదుకూలాం జాహ్నవీం త్వాం నమామి.
గంగాధ్యానము.

తే. వనతతివరాహ వాహారివాయుభుగ్వి
రోధివారణవర్షాభు లాధిఁ దొఱఁగె
నెండ్రి రవి చేర; మూఁడవ యెడకుఁ జేరు
తరణి ధరణిం బ్రమోదసంధాయి గాఁడె? 77

ఎండ్రిన్ = కర్కాటకరాశిని, రవి = సూర్యుఁడు, చేరన్ = ప్రవేశించినంతట, వన...భులు - వన తతి = అడవుల సమూహములు - వరాహ = (అడవి) పందులు - వాహ అరి = దున్నలు - వాయుభుక్ విరోధి = (గాలిని భుజించునవైన) పాముల - శత్రువులు - వారణ = ఏనుఁగులు - వర్షాభులు = కప్పలును, ఆధిన్ = మనోవ్యాధిని, తొఱఁగెన్ = విడిచినవి, ధరణిన్ = లోకములో, మూఁడవయెడకున్ = జన్మరాశినుండి మూఁడవదియగు రాశిని, చేరు, తరణి = సూర్యుఁడు ప...యి - ప్రమోద = సంతోషమును - సంధాయి = కూర్చువాఁడు, కాఁడె = కాఁడా - అగు ననుట.

వనాదికముల జన్మరాశియైన వృషభమునకు మూఁడవదైన కర్కాటకమందు సూర్యుఁడు ప్రవేశింపఁగానే వాని సెగలు తీఱినది. జన్మరాశికి మూఁడవరాశియందుండు సూర్యుఁడు శ్రేయః కరుఁ డగుట లోక ప్రసిద్ధమేగదా! వనములు వానచే అలరుటయు, వరాహాదులు మిక్కుటముగా వానను చలువను గోరుటయు, ప్రసిద్ధము. సామాన్యముచేత విశేషసమర్థనరూప మయిన యర్థాంతరన్యాసము.

క. 'భాషింపఁగ సామాన్య వి । శేషము లర్థాంతరాఖ్యఁ జెన్నగుతోడ నౌ;
పూషుని శాము గ్రసించున్ । భాషాపతివ్రాలు దాఁట వశ మెవ్వరికిన్.' అలం.

గ్రహస్థితిని విచారించుటకు జన్మనక్షత్రము తెలియనప్పుడు దానికిబదులు నామనక్షత్రము నవలంబించుట జ్యోతిశ్శాస్త్ర సమ్మతము. జన్మరాశికి మూఁడవ రాశియందుండు సూర్యుఁడు మేలు సేయు నని జ్యోతిశ్శాస్త్రోక్తము. 'షట్త్రిదశస్థో భానుః'...అప్పుడు సూర్యుఁడు కర్కాటమునకు వచ్చెను. అది వృషభమునకు మూఁడవది. వనత్యాదులనామముల యాద్యక్షరము వా యగుటచేత (హ్రస్వదీర్ఘ భేదము అవివక్షితము); 'ఓవావీవూ రోహిణీ' అను సూత్రముచేత వానినామ నక్షత్రము రోహిణి యగును. 'కృత్తికాపాదత్రయం రోహిణీ మృగశిరార్థం వృషభః' అను సూత్రముచేత రోహిణి వృషభరాశిలోనిది.

'ఆధి - 'పుంస్యాధి ర్మానసీ వ్యథా' అమ. వనతతికి మన స్సెక్కడిది? దానికి మానస వ్యాధి యనుట అసంబద్ధము కాదా? యనిన - లతావృక్షముల సముదాయమే వనము, వానికి చైతన్యమును సుఖదుఃఖములను మనువు చెప్పియున్నాఁడు. 'అన్తస్సంజ్ఞాభవన్త్యేతే సుఖదుఃఖ సమన్వితాః' అట్లే కాళిదాసుఁడు:—

'త్వాం రక్షసా భీరు యతోఽపనీతా । తం మార్గమేతాః కృపయా లతా మే.
అదర్శయ న్వక్తు మశక్నువత్యః । శాఖాభి రావర్జిత పల్లవాభిః.' రఘు. 13 - 24.

'వాహారి' - 'లులాయో మహిషో వాహద్విషత్కాసర సైరిభాః' అమ. 'వాయుభుగ్విరోధి' - సర్పనామములలో 'ఉరగః పన్నగో భోగీ జిహ్మగః పవనాశనః' అనియు, నెమలి [illegible]

'సిలకణ్ఠో భుజఙ్గభుక్' అనియు అమ. 'భేకే మణ్డూక వర్షాభూ శాలూర ప్లవ దర్దురాః' అమ. - వర్షా = వర్షాకాలమందు - భూః = పుట్టినట్టిది - కప్ప.

తే. వనధిగమనజగ ర్భార్కజనిత ఘృణులు
మఱి ప్రసూతికి నతనిధామంబుఁ జేరె;
ఘనతఁ జొచ్చినయిండ్లను దనుజ లుండి
కాన్పునకుఁ బుట్టినిల్చేరు క్రమము గనమె? 78

వన...లు - వనధి = సముద్రునియొక్క (సముద్రుని) - గమన = పొందుటచేత - జ = పుట్టిన - గర్భ = చూలుగలవైన - అర్క = సూర్యుని వలననుండి - జనిత = పుట్టినవైన - ఘృణులు = కిరణములు, మఱి = మరల, ప్రసూతికిన్ = కాన్పుకై, వర్షించుటకై, అతని - ధామంబున్ = స్థానమును, (ఇంటిని అనియు - మింటిని అనుట), చేరెన్; తనుజలు = కొమారితలు, ఘనతన్ = గౌరవముతో, చొచ్చిన యిండ్లన్ = భర్తయింట, ఉండి = కాపురముచేసి, కాన్పునకున్ = బిడ్డను గనుటకు, పుట్టినిల్లు = తన్నవారియింటికి, చేరుక్రమమున్ = పోవురీతిని (పోవుటను), కనమె = ఎఱుఁగమా.

సూర్యునిఘృణులు సముద్రునిం గవసి గర్భముఁ దాల్చి ప్రసవమునకు మరల సూర్యునియింటికి చేరినవి. లోకములో కొమారితలు అల్లునింట గౌరవముగా కాఁపురముచేసి గర్భిణు లయినంతట తన్నవారియింటికి కాన్పుకై వచ్చుట ప్రసిద్ధమేగదా. - సముద్రోదకము సూర్యకిరణములచే (ఎండచే) ఆవిరియై యెగసి మింట నిండియుండినది, వర్షము గురియుచున్నది; అని భావము.—అర్థాంతరన్యాసము.

'గమన' - గమధాతువు గత్యర్థకంబును రత్యర్థకంబు నగు. 'గర్భ' - ఇట జలరూపము. 'ధామంబు' - 'గృహ దేహ త్విట్ప్రభావాధామాని' అమ. 'ఘృణులు' - ఇది పుంలింగము. ఇట తనయాభావమునకు బాధకమైనందున 'అర్కజని ఘృణితతి' అని పఠించుట యుచితము - అర్క = సూర్యునివలన - జని = పుట్టుకకలదైన, ఘృణితతి = కిరణసమూహము, 'జనిరుత్పత్తిరుద్భవః' - 'కిరణోఽస్రమయూ ఖాంశు గభస్తి ఘృణి ఘృష్టయః' అమ. లేదా 'ఘృణులు' అనుటకు 'రుచులు' అని పఠించినను సరిపడును. 'రుచి స్తు కిరణే కాన్త్యా వభిషఙ్గాభిలాషయోః' నానా. సంవాదార్థము ఈ క్రిందిమయూరోక్తిం గనఁదగు.—

'ఆవృత్తిభ్రాన్తవిశ్వాః శ్రమ మివ దధతః శోషిణః స్వోష్మణేవ
గ్రీష్మే దావాగ్నితప్తా ఇవ రస మసకృ ద్యే ధరిత్ర్యై ధయన్తి ।
తే ప్రావృ ష్యాత్తపానాతిశయరుజ వోద్వాన్తతోయా హిమార్తా
మార్తణ్డ స్యాప్రచణ్డా శ్చిర మశుభను దేఽభీశవో వో భవన్తు.'

ఇక్కడ గర్భధారణము చెప్పలేదు గావున కిరణపరముగా స్త్రీలింగపదము ప్రయుక్తము కాదు, దానిం జెప్పుసందర్భమున స్త్రీలింగపదములను ప్రయోగించిన కాళిదాసుని రసికతం గనుఁడు.

'గర్భం దధ త్యర్కమరీచయోఽస్మాత్' రఘు. 14 (4)
'తాభి ర్గర్భః ప్రజాభూత్యై దధ్రే దేవాంశ సంభవః
సౌరీభి రివ నాడీభి రమృతాఖ్యాభి రమ్మయః.' రఘు. 10 (58).

సూర్యకిరణములయొక్క క్రియాభేదములు:—

'తాసాం శతాని చత్వారి రశ్మీనాం వృష్టిసర్జనే,
శతత్రయం హిమోత్సర్గే తావద్ఘర్మస్య సర్జనే,
ఆనన్దా, శ్చ, హి, మేధ్యాశ్చ, నూతనాః పూతనా ఇతి
చతుశ్శతంవృష్టివాహా స్తా స్సర్వా అమృతాః స్త్రియః.' యాదవః.

తే. ఉర్విఁ గాదంబినుల యలయుమ్మనీరు। దొరుఁగఁ గేకులు కేకలు తోన సేసె,
ద్విజత నారణ్యకధ్వని వినఁగఁ జేసి।గర్భము సుఖచ్యుతము సేయఁ గడఁగె ననఁగ.

ఉర్విన్ =భూమిమీఁదికి, కా...రు - కాదంబినుల = మేఘపంక్తులయొక్క - అల=ప్రసిద్ధమైన - ఉమ్మనీరు = ఉబ్బనీరు (ప్రసవజలము), తొరుఁగన్ = స్రవించినవెంటనే, కేకులు = నెమళ్లు, ద్విజతన్ = తాము బ్రాహ్మణు లగుటవలన (పక్షు లగుటవలన), ఆరణ్యకధ్వనిన్ = ఆరణ్యక మనెడి వేదభాగముయొక్క శబ్దమును, వినఁగఁజేసి = వినిపించి, గర్భము = కాదంబినులయొక్క గర్భమును (అనఁగా వృష్టిని); సుఖచ్యుతమున్ =సుఖముగా జాతినదానినిగా, చేయన్ = చేయుటకు, కడఁగెన్ అనఁగన్ = ఆరంభించెనో యనునట్లు, తోన (తోన్+అ) = వెంటనే, కేకలు చేసెన్ = కూఁతలను గావించినవి (కూయం దొడంగినవి).

'కాదమ్బినీ మేఘమాలా' అని. 'కేకా వాణీ మయూరస్య' అని. నెమలికూఁతకు కేకయని పేరు. 'దన్త విప్రాణ్డజా ద్విజాః' అని. 'కేకులు' - కేకగలది కేకి 'మయూరో బర్హిణో బర్హీ నీలకణ్ఠో భుజఙ్గభుక్ । శిఖావళః శిఖీ కేకీ మేఘనాదానులాస్యపి' అని. 'ఆరణ్యకధ్వని' - వేదభాగవిశేషణము - 'అరణ్యేఽధ్యయనా దేవ ఆరణ్యక ముదాహృతమ్' - అరణ్యమందు అధ్యయనము సేయవలసిన దగుటచేత ఆరణ్యక మనఁబడును. దీనిని ఇంటిలో చెప్పరు. ఏలయన దీనిని విన-గర్భిణులకు గర్భస్రావ మగును. ప్రసవసమయమందు స్త్రీ వినునట్లుగా దీనిని పఠించిన సుఖప్రసవ మగును. ప్రసవమేకాక, నొప్పులేపడుచున్నను, అప్పుడు బ్రాహ్మణులు దీనిం బఠింతురు. దీనిని వినుటచేత శీఘ్రమే సుఖప్రసవ మగును. 'ఉమ్మ' - ఉష్మశబ్దవైకృతమని సీతారామాచార్యుల వారి యభిప్రాయము. ఉల్బశబ్దము సంస్కృతమునం గలదు, దానికి మావి యర్థము. ఇది తత్ప్రకృతికమునుంగా నోపు నని నాతలంపు, 'ఉబ్బ' - ఉబ్బనీరు పడఁగానే నెమళ్లు హర్షముతో కూయుందొడంగును. మేఘపంక్తులనుండి యుమ్మనీరు, నేలకు స్రవింపఁగానే, నెమళ్లు కూయం దొడంగుట - తాము (ద్విజతన్) పక్షులగుటచేత (బ్రాహ్మణు లగుటచేత) ఆరణ్యక వేదభాగమును కాదంబినులకు వినిపించి సుఖప్రసవము చేయించుటకో యనున ట్లుండెను.

నెమళ్లు ఉన్నతప్రదేశములం జేరి కూయును. అట్లుచేయుట తమకేక ఆకాదంబినులకు సామీప్యముచే వినంబడునుగాక యనున ట్లుండె ననుటయుం గలదు. - ఉత్ప్రేక్ష.

ఈపద్యమున గర్భిణిని (స్త్రీని) చెప్పుటలో కాదంబినులు అని స్త్రీలింగశబ్దప్రయోగము సముచితముగా నున్నది.

వర్షరుతువునందు నెమళ్లు కూయం దొడంగును, శరత్తున మానును.

'వర్షాసు ఘనశిఖి స్తయ । హంసగమాః పఙ్కజనద్యో ద్భిదా
జాతి కదమ్బ కేతక ఝఞ్ఝానిలనిమ్నగా హాలిప్రీతిః.' కా. క. ల.

ఉమ్మ ప్ర. ఉల్బమ్. - "అతనిం బొదివిన యుల్బంబు మేరునగంబును, జరాయువు పర్వతంబులును, అయుమ్మనీరు సముద్రంబులు నయ్యె." మార్కండేయపు.

మ. అలపర్జన్యుఁడు భానుఁ డన్కొలిమిలో నభ్రంపుఁ బెన్గొప్పెరన్
జల మాఁగన్ బిడుగుక్కు జాత్యపుటయస్కాంతంపు నత్తున్కలో
పలఁ జూప, న్మహిమీఁదిలోహరజముల్ పైఁ బర్వెనా, లేచె వా
త్యలఁ బ్రాగ్దావమషు ల్మొగి ల్మొదల గ్రద్దంతై దివిన్ లేచినన్. 80

అలపర్జన్యుఁడు = ప్రసిద్ధుఁడైన దేవేంద్రుఁడు, భానుఁడు = సూర్యుఁడు, అనుకొలిమిలోన్, అభ్రంపుఁబెన్గొప్పెరన్ = ఆకాశ మనెడి పెద్ద యినుప కటాహమందు, జలము ఆఁగన్ = నీటిని కాఱిపోకుండ నిలుపుకొనుటకై, పిడు...న్కన్ - పిడుగుక్కు = పిడుగుసంబంధియైన కృష్ణాయసముయొక్క, జాత్యపు = ఉత్తమజాతిదియైన - అయస్కాంతంపు = సూదంటురాతియొక్క - అతున్కన్ = (అ) తునియను, లోపలన్ = ఆకటాహములోపల, చూపన్ = పెట్టఁగానే, మహిమీఁది లోహరజముల్ = నేలయం దున్న యినుపరేణువులు, పైన్ = మీఁదికి (ఆకప్పెరలోనికి), పర్వెన్ నాన్ = వ్యాపించినవో యనునట్లుగా, మొగిల్ = మేఘము, మొదలన్ = ఆదిలో, గ్రద్ద అంత ఐ = గద్దంత యాకారముగలదిగా, దివిన్ = ఆకాశమందు, లేచినన్ = లేవఁగానే, వాత్యలన్ = సుడిగాడ్పులచేత, ప్రా...ల్ - ప్రాక్ = మునుపటి (వేసవికాలపు) - దావ = కార్చిచ్చులయొక్క - మషుల్ = మసులు, లేచెన్ = పైకెగసెను.

సూర్యుఁడు వెలుంగుచుండఁగా, ఆకసములో నొక్కడ రవంత (గద్దంత) మొగిలు ఏర్పడెను; వెంటనే విసరుగాలి లేచి సుడియుచు పైకి వీవందొడంగెను. దానిచే కడచిన వేసవి కాలపుఁ గార్చిచ్చులమసులును భూతలమునుండి మింటికెగసిపోయెను. ఇదియెల్లం జూడ నెట్లుండె ననఁగా, సూర్యుఁడు కొలిమి గాను, ఆకాశము వర్షాధిదేవత యైనయింద్రుఁడు యథాకాలము యథామతి వృష్టి నొసంగుటకై నీరుపెట్టుకొన్న యినుపకళాయిగాను, ఉండెను. మఱి పదినెలల నుండి నీరునింపక పడవైచియున్నందున త్రుప్పెమయినంబట్టి బెజ్జములుపడి అతుకులు నోరు దెఱచియున్నయెడల కళాయిలోనినీరు నిలువక కాఱిపోవునుగాన కళాయిని ఆకొలిమిలోకాల్చి మరమత్తుసేయుటలో కరము దిట్టపఱుచుటకై దానిలో పెట్టిన పిడుగుజాతియుక్కుసంబంధియైన సూదంటురాయిగాను, వెంటనే సుడిగాలి వీచుటయు దానిచే భూతలమునుండి కడచిన వేసవి కార్చిచ్చులమసులు మింటికి (ఆమొగిలుకడకు) ఎగసిపోవుటయు ఆసూదంటురాతిచే ఆకృష్టములై భూమిమీఁది యినుపరజములు ఎగసిపోయి ఆరాతితునుకమీఁదపడి దానికంటుకొనుటయు, అను నట్లుగాను ఉండెను. రూపకోత్థాపితోత్ప్రేక్షాలంకారము.

'పర్జన్యుఁ'డన ఇంద్రుఁడు, ఆయన వర్షాధిదేవత; 'పర్జన్యో మేఘనిర్ఘోషే వాసవే గర్జదమ్బుదే' నానా. 'తవ భవతు బిడౌజాః ప్రాజ్యవృష్టిః ప్రజాసు' అని శాకుంతలము. 'నవవర్ష వర్షాణిద్వాదశ-దశశతాక్షః' దశకుమార. 'భానూ కిరణభాస్కరౌ,' 'నభః స్వర్గామ్బుదే ష్వభ్రమ్' నానా. 'లోహోఽస్త్రీ శస్త్రకం తీక్ష్ణం పిణ్డం కాలాయ సాయసీ। అశ్మసారః' అమ. 'వాత్యా వాతస్య మణ్డలీ' హలాయుధుఁడు. 'వాత్యాసాహ్ మణ్డలాకార వాతాసాహ్' అని మాలతిటీకయందు త్రిపురారి. 'ఆఁగన్'-అకర్మకమయిన జలము కర్త, సకర్మకమైన ఇంద్రుఁడు కర్త. ఇంద్రునియందు కమ్మరితనము నారోపించుట సమంజసముగాదు, జలమాఁచికొనుట స్వార్థమే, కటాహము తనదే. ఈకర్తయందు కమ్మరితనముగా చెప్పం దలంచేని (ఇంద్రాజ్ఞచేత) కాలపురుషుఁ డను లోహకారుఁ డిట్లు చేసె నని వర్ణించియుండఁదగును. 'పెను' - లోకమునకంతయు చాలినంతనీరు నింప

వలయును గావున. 'అయస్కాంతము'-ఇనుములో విశేషము. పిడుగుకూడ ఉక్కయని ప్రసిద్ధి. అది పడినచోట ఉక్కుముక్కగా దొరకు ననియువాడుక. 'అయస్కాన్త' - 'అయసాం మధ్యే కాన్తః రమణీయః' సర్వశబ్దసంబోధిని. అది యినుమునే ఆకర్షించును, ఇనుపపాడిని చెప్పవలసినదే లేదు. 'తునక' - అదిచిన్నదైనను దానిశక్తి చిన్నదిగాదు. 'అయోధాతుంయద్వత్ పరిఘు రయస్కాన్తశకలః' ఉ. రా. చ. (4. 21). శకలమనుటం బరికింపుఁడు. 'రజముల్' - ఆకర్షణ కుంభము. 'దూపఁ' - లోపలఁ బెట్టినం జాలును, అదుక నక్కఱలేదు; దానియాకర్షణశక్తిచేత అది కటాహంబునకు అంటుకొనియే యుండును, కటాహమును ఎక్కడిభాగము అక్కడ అంటుకొనియే యుండును. ఎండ కాయుచుండుట, రవంత మొగిలు మింటఁ దోఁచుట, విసరుగాలి వోడముట, బుగ్గిదుమారము లేచుటయు, వరుసగా కలిగినది. 'ఆఁగఁ' అనుటచే ఇంకను వర్షము కురియలే దని భావము' 'అభ్రంపుఁబెగ్గొప్పెర' - రూపకసమాసము; కర్మధారయవిశేషముగాన మువర్ణమునకు పుంప్వాదేశము.

తే. ఇలకు డిగి , చుట్టిచుట్టి, దుమ్మెత్తి, యెగసి
పోయి, తము ముంచుసుడిగాలిపుష్కరములఁ
గడలినీ రభ్రకలభము ల్గ్రాసె, ధరణి
నభ్రకరిశిక్ష దివిఁ గాంచినట్టికరణి. 81

ఇలకుఁ = నేలకు, డిగి = తగిలి, చుట్టిచుట్టి = వర్తులాకారముగా ముణుఁచుకొని, ఎగసి పోయి = పైకిలేచి, తముఁ = అభ్రకలభములను, ముంచు = కప్పునట్టి - సుడిగాలి పుష్కరములఁ = సుడిగాలి యనెడి తుండాగ్రములతో, అభ్రకలభముల్ = కొదమమేఘము లనెడి స్వర్గకరియువలు, దివిఁ = ఆకాశమందు (ఆకాశగంగయం దనుట), అభ్రకరిశిక్షఁ = నాకగజ మయిన యైరావతముయొక్క యుపదేశమును, (కాంచెనో యన్నవిధముగా), కడలినీరు = సముద్రోదకమును, ధరణిఁ = భూమిమీఁద, గ్రాసెఁ = వెడల నుమిసెను.

తుండాగ్రములతో జలాశయములనుండి నీరిని గ్రహించుటయు, మరల వెడలఁ గ్రాయుటయు, ఏనుఁగులకు స్వాభావికము. స్వాభావికవ్యాపార మయినను ఆదిలో తడఁబాటుగానే యుండును. పెద్దదానిశిక్ష చేత చిన్నదానికి దృఢపడును. అట్లే కొదమమబ్బు లనెడు స్వర్గపు గున్న యేనుఁగులు సముద్రోదకమును తుండాగ్రములతోఁ బీల్చి భూమిపైఁ జల్లినవి. అదియెట్లు? కొదమ మబ్బులు గున్నయేనుఁగు లెట్లగును? వీనికి తొండములు లేవే? యనిన - లేకేమి? నేలకు తగులు నట్లుగా క్రిందికి వీచి దుమ్మెత్తుకొనిపోయి ఆకొదమ మబ్బులపై నించు సుడిగాడ్పులే వాని తొండములు. ఆటయిన సరియే; మఱి యివి యింకను తడబాటులోనే ఉండవలసినట్టి లేఁబ్రాయముచే సముద్రోదకమును ఆతుండాగ్రములతో పీల్చి భూమిపై ఏతడఁబాటును లేక యెట్లు వెడలఁ గ్రాసినవి? అనుదురేని, అవి ఆపనిని మింటియందు అచటి ముదుర గజమైన యైరావతమువలన అలవాటు పడినవి. గంగోదకమును ఐరావతము తుండాగ్రముతోఁ బీల్చి క్రాయుచుండఁగా, మాటిమాటికిం గాంచి తామును అట్లు సేయ నేర్చినవి.—రూపకానుప్రాణితమైనయుత్ప్రేక్ష.

'డిగి' - దిగినట్టివి - సుడిగాలిపుష్కరములు. 'దుమ్మెత్తి యెగసి' - తమ్ము ముంచుటం జెప్పుట పుష్కరత్వసిద్ధికేగాని, దుమ్మెత్తి చల్లుట యభ్రకరియొద్ద నేర్చిన దని చెప్పుటకుఁగాదు. మఱి దానియొద్ద నేర్చినదెల్ల సముద్రోదకమును పీల్చి చల్లుటయే. అది యెట్లనిన, అది ఆకాశగంగలో

నేయుటకట్టి చేష్టలను క్రమముగా చూచుటచేత. అది వీనికేల నేర్పినది? ఇవి దానికడ నేల నేర్చి నవి? అని యడుగుదురు గాఁబోలు! దానికనువులే యివి. అదియభ్రకరి, ఇవి యభ్రకలభములు - అని ధ్వారస్యము.

'పుష్కరం కరిహస్తాగ్రే వాద్యభాణ్డముఖే జలే
వ్యోమ్ని ఖడ్గఫలే చైవ తీర్థావధివిశేషయోః' అమ.

'నభః స్వర్గామ్బుదే వ్యభ్రమ్' నానా. 'కలభః కరిశాబకః' అమ.

మేఘపక్షమున కలభ శబ్దప్రయోగము ఎట్లు సరిపడుననఁగా - గౌణలక్షణచేత సరిపడును - ఉదా:-

'కవీనాం సందర్భస్తబకమకరన్దైకరసికం
కటాక్షవ్యాక్షేపభ్రమరకలభౌ కర్ణయుగళమ్
అముఞ్చన్తౌ దృష్ట్వా తవనవరసాస్వాదతరళౌ
అసూయాసంసర్గాదళికనయనం కిఞ్చిదరుణమ్.' సౌన్దర్యలహరీ. 50.

'యద్యపి కలభశబ్దః కరిడిమ్భవచనః, మహాకవిప్రయోగ ప్రాచుర్యవశాత్ విశేషసామాన్య లక్షణౌ భ్రమరకలభావితి.' వ్యాఖ్య.

'కరణిఁ' = వలెఁ; ఇదిసంస్కృత శబ్దము:—

'అథ చైత్రసింహనృపతౌ ధరణిం । కరణిం దివః శ్రితవహేః స్వజతి
ఉదజృమ్భత ప్రియసుహృత్సురభిః । సుమసాయకస్య కిల విశ్వజితః.' హమ్మీరకా. (5.1)
[కరణిమ్ = ప్రతిచ్ఛందంబుగా].

ఈశబ్దము ప్రాకృతమందునుం గలదు:—

'అహాసరసదన్తమణ్డల కపోలపడిమాగఓమ అచ్ఛీఏ
అన్తోసిన్దూరిఅసంఖవత్తకరణింవహఇ చందో.' గాథాసప్తశతి. 3 (100).

ఛా. 'అసౌసరసదన్తమణ్డలకపోల ప్రతిమాగతో మృగాక్ష్యాః
అన్తః సిన్దూరితశఙ్ఖపాత్రసాదృశ్యంవహతి చన్ద్రః.

మేఘములు సముద్రోదకమును త్రాగుట ప్రసిద్ధము:—

'ప్రవృత్తమాత్రేణ పయాంసి పాతు । మావర్తవేగాత్భ్రమతా ఘనేన,
ఆభాతి భూయిష్ఠ మయం సముద్రః ప్రమథ్యమానో గిరిణేవ భూయః'. రఘు 13 (14).

'పాటోపమూర్వీ మనిశం వదన్తో । యైః ప్లావయిష్యన్తి సమన్తతోఽమీ
తాన్యేకదేశాన్నిభృతం పయోధేఽస్సోఽమ్భాంసి మేఘాఁ పిబతోదదర్శ.'

తే. కృతపయఃపాననవమేఘపృథుకములకు
రాలె నొయ్యన వడగండ్లపాలపండ్లు;
మఱి బలాకాద్విజాళిసంప్రాప్తి గలిగెఁ,
బెరుఁగ బెరుఁగంగ ధ్వనియు గంభీర మయ్యె. 82

కృ...కుఁ - కృత = చేయఁబడిన - పయః పాన = నీరు త్రాగుట (పాలు త్రాగుటయు) కలవైన - నవ = క్రొత్త (పసితనంపు) - మేఘపృథుకములకుఁ = మబ్బుపిల్లలకు (పిల్లమబ్బు లకు) - ఒయ్యనఁ = క్రమముగా, వడగండ్లు పాలపండ్లు = పాలు త్రాగు వయస్సులో మొలచు

వని వడగండ్లనెడి దంతములు, రాలెన్ = ఊడిపోయెను. మతి = కెండియు, బలాకాళీ = ఆళి = బెగ్గురుపక్షు లనెడి దంతములయొక్క - సంప్రాప్తి = లాభము, కలిగెన్; పెరుఁగఁ బెరుఁగంగన్ = క్రమముగా వర్ధిల్లినకొలఁది, ధ్వనియున్ = ఉఱుముకూడ (వాక్కుకూడ), గంభీరము = బిగ్గర, అయ్యెన్.

స్తన్యపానము మానినపసిబిడ్డలకు క్రమక్రమముగా పాలపండ్లు రాలునట్లుగానే, నీరుత్రాగి యైన క్రొత్తమబ్బులకు క్రమక్రమముగా వడగండ్లు రాలుచుండెను. తర్వాత ఆశిశువులకు మరల పలువరుసలు మొలచునట్లే ఈక్రొత్తమబ్బులకు బెగ్గురుపక్షులవరుసలు వచ్చి కూడుకొన్నవి. ఆశిశువులకు వయస్సు వచ్చినకొలఁది నోరు హెచ్చినట్టు ఆమబ్బులకు ఆకారము హెచ్చినకొలఁది ఉఱుము బిగ్గర యగుచుండెను. - శ్లేషానుప్రాణితమయిన రూపకాలంకారము.

'పయః పానీయ దుగ్ధయోః,' - 'పృథుకః శాబకః శిశుః' - అమ - వడగండ్ల పాలపండ్లు - రూపకసమాసమున షష్ఠీసమాసకార్యము; లేదా, పక్షాంతరమున కనకకలశయాదులయందుంబోలె షష్ఠీసమాసముగానే గొని ప్రకృతార్థనిర్వాహము చేయవచ్చును. శ్వేతిమాది సామ్యముచేత వడగండ్లను పాలపండ్లనుట. 'బలాకా బిసకణ్ఠికా' అమ. బలాకా శబ్దముపుంలింగంబును కలదు.

'మేఘో జలార్ద్రమహిషోదర భృఙ్గనీలో విద్యుత్ప్రభారచిత ధౌతపటోత్తరీయః
ఆభాతి సంహత గృహీత బలాకశఙ్ఖః । ఖంకేశవోఽపర ఇవాక్రమితుం ప్రవృత్తః.'
మృచ్ఛ. 5 - 2.

మ. తనతోయం బినరశ్ము లెత్త, నిల వాత్యారేణుమూర్తి న్మహేం
ద్రునకుం జెప్పఁగ, నుచ్చుఁ బట్ట దివమందు న్విల్ఘటింపం, భయం
బునఁ దద్రశ్మిసహస్రము న్వెస డిగెం బో డాఁగి వే గ్రుమ్మరిం
ప, ననం ధారలు దోఁచె మించు వెలిగింప న్మబ్బుల న్వెల్లిపై. 83

ఇల = భూమి, తన - తోయంబు = జలమును (వింతవస్తువును), ఇనరశ్ములు = సూర్యకిరణములు, ఎత్తన్ = అపహరింపఁగా, వాత్యారేణుమూర్తిన్ = సుడిగాలిలోని దుమార మనెడి రూపము దాల్చిపోయినదై, మహేంద్రునకున్ = దేవేంద్రునితో, చెప్పఁగన్ = పిర్యాదుచేసికోఁగా, అతఁడు, ముచ్చున్ = సూర్యరశ్ము లనెడి యాదొంగలను, పట్టన్ = పట్టుకొనువాఁడై దివమందున్ = మింటియందు, విలు = ధనస్సును, ఘటింపన్ = తాల్పఁగా, తత్ రశ్మి సహస్రమున్ = ఆవేయి కిరణంబులును, భయంబునన్ = (మరణదండన యగునని) భయపడినవై, వే = వడిగా, గ్రుమ్మరింపన్ = ఆతోయమును క్రిందికి పోసివైచుటకై, డాఁగి = తాము కనఁబడక, డిగెన్ పో = దిగినవి సుమా; అనన్ = అనునట్లుగా, మబ్బులన్ = మేఘములయందునుండి, మించున్ = మెఱుపును, వెలిఁగింపన్ = జ్వలింపఁజేయఁగా, వెల్లిపైన్ = జలపూరముమీఁద, ధారలు = నీటియోడికలు, తోఁచెన్ = అగపడినవి.

లోకములో చౌర్యము జరుగఁగానే చోరితులు ప్రభువునొద్ద (పిర్యాదు) సేయుటయు, అంతటఁ దొంగను వధించి చోరితులకు ఆచోరితకమును ఇచ్చువాఁడై ప్రభువు పాయుధుఁడై తరలుటయు, ఆయుద్యమమును సెఱింగి దొంగ వెంటనే తాను తప్పించుకొనుటకై అగపడకుండ ఆచోరి

[illegible] తెచ్చి దో[illegible]టనే వైచుండగా, ఇంతలో దీపము వెలిగించినచో [illegible] దివ్యు [illegible] సుగంధమగునే. అట్లే ప్రకృతమున భూమియొక్క [illegible] (అభూతో పమయము మాత్రము) సూర్యునికిరణములు దొంగిలించినవి. అంతట భూమి సుడిగాలికి లేచిన ధూళి రూపమున మింటికిబోయి దేవేంద్రునితో చెప్పుకొన్నది; అంత వాడు ఆదొంగలను గుర్తించి భూమికి ఆతోయమును మరల తెచ్చియిచ్చువాడై ధనుస్సుబాల్చి తరలెను. ఆసం [illegible] ఆకిరణములు తాము ప్రాణము తప్పించుకొనువారై ఆయున [illegible] మబ్బులో దాగి అందుండి [illegible] తోయమును ధారలుధారలుగా క్రమ్మరించి క్రింద వెల్లువ గావించుచుండినవి. ఇంతలో దీపము వెలిగింపగా కిరణములు దాగినవి. తోయంపువెల్లి మాత్రము ఉండెను. - వర్షాధిదేవత యైన దేవేంద్రుడు సువృష్టిం గురిపించె ననుట - ఉత్ప్రేక్ష.

'రేణుమూర్తిన్' - రూపాంతరమున నేగుట దొంగలకు తెలియకయుండుటకై; సూర్యునితో చెప్పుకొనమి అతనికిరణములపై అతడు పక్షపాతము వహించు నని; ఇంద్రునితోఁ జెప్పుకొనుట ఆయన ముల్లోకములకును దొరయగుటవలనను, సూర్యునికింగూడ దొరగావునను. 'దిన మందున్' - ఇనరశ్ములు ఉండెడి తావగుటవలన; 'మ్రచ్చున్' - సామాన్యముగాఁజెప్పుట. 'విల్' - విల్లుశబ్దములో క్రింది లకారము లోపింపఁగా విలు - 'తుదినులుల క్రిందినలలకు లోపంబు బహుళంబుగ నగును.' బాల. ప్రకీ. 7. 'విల్ - సహస్రమున్' - పదాంతాసంయుక్త లువర్ణంబుగాన ఉత్వలోపము. బాల. ప్రకీ. 16. 'పో' - నిశ్చయార్థకము.

'వే' - ఇది కళ - ద్రుతప్రకృతికముగాదు - 'వే చనియుచటికిఁ గొనిర । మ్మా చూతము గాక నీగమనవేగంబున్' భార. విరా. 'వెల్లి' - అప్పటికి క్రమ్మరించినజలము. 'ధారలు' - ఆకిరణములు క్రమ్మరింపఁగా క్రిందఁబడుచున్న జలము - కిరణములు వేయియేగదా ధారలు - అసంఖ్యేయములేల? అనిన - ఒక్కొక్కకిరణము ఎన్నెన్నియో ధారలం గురియు చున్న దని తలంపవచ్చును. 'మబ్బులన్' - మబ్బులలో కిరణములు డాఁగినవి. దీనికి మ్రబ్బు అని రూపాంతరము; అదియే తొలి రూపముగా నుండును. 'వెలిఁగింపన్' - దీపము వెలుఁగఁగా ధారలు దోఁచిన వనుటచే రాత్రి సమయముగా భావితము. కావుననే సూర్యకిరణములు డాఁగిన వని చెప్పినాఁడు. రాత్రికాలమున ఇంద్రధను స్సుండునా యనిన:—

'జలమధ్యేఽనావృష్టి, ర్భువి సస్యవధ స్తరౌ స్థితే వ్యాధిః,
వల్మీకే శస్త్రభయం, నిశి, సచివవధాయ ధను రైన్ద్రమ్.' బృహత్సంహిత.

ప్రాయికముగా గడిదొంగలుపురుషులేగాన నిచట పుంలింగం బయినరశ్మిశబ్దము సాంపుగా ప్రయుక్తము.

భూమిలో నీళ్లిగురుట, సుడిగాలి లేచుట, దుమార మెగయుట, ఇంద్రధనుస్సు తోఁచుట, మబ్బులు, ధారలు, వెల్లి అను నీక్రమము స్వభావోచితముగానే యున్నది.

చ. తొలితొలి వచ్చుధారల నెదుర్కొని, తచ్ఛటఁ దీఁగచుట్టుగా
నలముచు, ధాత్రి లేచి, పొలుపారె మలీమసబాష్పవల్లు; ల
త్తొలితొలిధారకే వెఱచి, తోన ఘనోఘము వానకాళ్లకుం
బలరిపుఁ డా లయాభ్రముల భంగినె సంకెల లూన్చెనో యనన్. 84

మలీమస బాష్పవల్లులు = మలినములైన యావిరి తీవలు, ధాత్రిన్ = భూమినుండి, తొలి తొలితొలి = మొదలమొదలనే, వచ్చుధారలన్ = దిగుచున్న ధారలను, ఎదుర్కొని, తత్ = ఆధారల - ఘటన్ = సమూహమును - ఆవానకాళ్లను, తీఁగచుట్టుగాన్ = తీఁగచుట్టుకొన్న రీతిగా, అలముచున్ = పరివేష్టించుచు, (ఎట్లుశోభించె ననఁగా;) బలరిపుఁడు = ఇంద్రుఁడు, ఆతొలితొలిధారకే=ఆమొదటిమొదటిధారలకే, వెఱచి=భయముఁ జెంది, తోన (తోన్ + అ) = వెంటనే, ఘ...కన్ - ఘన = మేఘముల - ఓఘము = సమూహముయొక్క - వానకాళ్లకున్ = వర్ష ధార లనెడికాళ్లకు - ఆ లయాభ్రములభంగిని = ప్రసిద్ధము లయిన ప్రళయకాలపు మేఘములకాళ్లకుం బూన్చినరీతిగానే, సంకెలలు = నిగళములు, ఊన్చెనో = తగిలించినాఁడో, అనన్ = అనునట్లుగా, పొలుపారెన్ = శోభిల్లెను.

మేఘములనుండి తొలితొలివర్ష ధారలు నేలకు దిగఁగానే, నేలనుండి, నల్లనియావిరి యెదురు లేచి యావర్ష ధారలయడుగుభాగములకు తీఁగలుచుట్టుకొన్నట్లు అలముకొన సాగినవి. అట్లగుట ఎట్లుండెనో వినుఁడు. - ప్రళయకాలమందు పుష్కరములు, ఆవర్తకములు, నను మేఘములు ఎల్లెడలను సంరించుచు మహావర్షములచేత లోకమును ఏకార్ణవము సేయును; ఇతరకాలమునందు అట్లు చేయకుండునట్లుగా దేవేంద్రుఁడు ఆసంచారమును మాన్పుటకై వానికాళ్లకు సంకెలలు వైచియుంచును. అట్లే ఇప్పుడును ఇంద్రుఁడు మేఘముల తొలి తొలి ధారల జలవిస్తారముం గని, వీనిని ఉపేక్షించితినా ఇవి ఆపుష్కరావర్తకములవలె పుడమియెల్ల ఏకార్ణవ మగునట్లు అనఁగా జలప్రళయ మగునట్లు వర్షించునుబో యని భయపడినవాఁడై, ప్రకృత మేఘసమూహములయొక్క వానకాళ్లనెడు కాళ్లకు, పూర్వము ఆప్రళయ మేఘముల కాళ్లకు వైచినట్లు, ఇనుపసంకెలలు వైచెనో యనున ట్లుండెను.—ఉత్ప్రేక్షాలంకారము.

'ఘటన్' - 'పాలిచ్ఛటాచ్ఛాయలిరులుకొనఁగ' - మను. ౧. 'మలీమస' అనుట ఇనుప (సంకెల) వర్ణముకొఱకు - 'మలీమసం తు మలినమ్' అమ. 'వల్లులు' - సంకెలవలయముల సామ్యము కొఱకు. 'బాష్ప' - 'బాష్పమూష్మాశ్రు' అమ. ఘనౌఘము - 'ఘనో మేఘే మూర్తగుణే త్రిషు మూర్తే నిరన్తరే', 'ఓఘో బృన్దేఽమ్భసాం రయే.' అమ. 'బలరిపుఁడు' - 'వాస్తోష్పతి స్సురపతి ర్బలారాతి శ్శచీపతిః' అమ. 'లయాభ్రములు' - 'నాశే సంశ్లేషణే తౌర్యత్రికసామ్యే భవే ల్లయః' నానా. ప్రళయాభ్రములకు - పుష్కరావర్తకసంజ్ఞ.

'పుష్కరా నామ తే మేఘా బృహన్త స్తోయ మత్సరాః।
పుష్కరావర్త కా స్తేన కారణే నేహ విశ్రుతాః॥ వి
నానారూపధరా స్తే తు మహాధీరస్వనా స్తథా।
కల్పాన్తే వృష్టికర్తారః సంవర్తాగ్నే ర్నియామకాః॥' బ్రహ్మాండపు.

సంకెలలకు.—

'ఇత్థం మఘవ తాజ్ఞప్తా మేఘా నిర్ముక్తబన్ధనాః।
నన్దగోకుల మాసారైః పీడయామాసు రోజసా॥' శ్రీమద్భాగవతమ్.

మఘవతా ఇన్ద్రేణ - నిర్ముక్తం బన్ధనం యేషాం తే - ప్రళయభియా యే బద్ధా ఆసన్ తే నిర్ముక్తబన్ధనాః సన్తః...' శ్రీధరీయవ్యాఖ్య.

'సంకెల' - 'శృంఖల'కు వై. 'శృంఖలనామంబు చెలఁగు సంకెల యన' ఆం. భా. ఊన్చెన్' - పూను అ. క్రి., పూనుచు స. క్రి., రూ. - ఊన్చు,

'పూని సెగ పెఁ బొదవెఁ బొనరెఁ బొందె వటన్న । పుట్టలందు మొదలఁ గలుగునట్టి వ్యంజనంబు లుండు వలయుచో, నేగుమ.' అప్పకవి. –

పూనుపొదవుల కాదిలోపం బొకండు వక్కాణించె, నది నిరాకరంబు; అను బాల వ్యాకరణ వచనమునకు కారణ మగపడదే దని సీ. వారు. శ. ర. లో తెలిపియున్నారు.

చ. ఎడపక మున్ను మింటిపయి నేతగులంబును లేక మూకతన్
వెడలెడుచోఁ గఠోరఘనబృందము లడ్డము వడ్డ, వానిమే
యుడియ జవోష్మఁ బొటెడు రవీందులదట్టపుబండికండ్లచ
ప్పుడుగతి, మ్రోసె రేవగలు భూరిభయంకరగర్జ లత్తఱిన్. 85

ఎడపక = వారక (ఎల్లప్పుడు), మున్ను = పూర్వము, (వర్షర్తువు రాకముందు), మింటిపయిన్ = ఆకాశముమీఁద (ఆకాశము పైభాగమున), ఏతగులంబును = అడ్డు ఏదియును (ఎదురుపాటు ఏమియు) లేక, మూకతన్ = నిశ్శబ్దముగా, వెడలెడుచోటన్ = చనునట్టి ప్రదేశముల యందు, క...లు – కఠోర = కఠినమయిన – ఘన = మేఘములయొక్క – బృందములు = సమూహములు, ఇప్పుడు, అడ్డము – పడ్డన్ = రాఁగా (కాఁగా), (పోనీయక యెదురొడ్డఁగా), వానిమేను = ఆమేఘబృందముల దేహములు, ఇడియన్ = చిదిగిపోవునట్లుగా, జవ ఉష్మన్ = వేగముయొక్క వేఁడితో, పొటె...గతిన్ – పొటెడు = ఉరవడిగాఁ జనియెడు – రవి ఇందుల=సూర్యచంద్రుల యొక్క – దట్టపు = సంహతములైన (దృఢములైన) – బండికండ్ల = రథచక్రముల, చప్పుడు గతిన్ = మ్రోఁతలో యనునట్లు, ఆతఱిన్ = ఆవర్షారంభదినములలో, భూరి...లు – భూరి = మెండయిన – భయంకర = బెట్టిదమయిన – గర్జలు = ఉఱుములు, రే పగలు = రేయుం బవలు, మ్రోసెన్ = ఉలియుచుండెను.

వర్షాకాలము రాకముందు లేని యుఱుములు, ఇప్పుడు, అనఁగా వర్షాకాలమందు, మ్రోయుచుండుట ఎట్లు తలంపనైయుండె ననఁగా – సూర్యచంద్రులరథములు పూర్వము మింట ఏచోటను ఏమియు దారికి అడ్డముగా తమకు తగులనందున నిశ్శబ్దముగా చనుచుండినవి. ఇప్పుడు ఆచోట్లనే మేఘసమూహములు అడ్డపడుటవలన వానిం జీల్చుకొని ఆరథములు దాఁటుటలో జనించిన మ్రోఁతలో యనునట్లు, ఉఱుములు భయంకరముగాను మెండుగాను రేయుంబవలు వినఁబడుచుండెను. – వస్తూత్ప్రేక్ష.

'ఎడపక'—

'సదా చరతి ఖే భానుః, సదా వహతి మారుతః,
సదా ధత్తే భువం శేషః, సదా ధీరోఽవికత్థనః'.

'మింటిపైన్' మింట ఘనరవీందుల వేఱు వేఱు;

'గిరౌ మయూరాః, గగనే పయోదాః; లక్షాన్తరేఽర్కశ్చ, జలే చ పద్మమ్,
ఇన్దుర్ద్విలక్షం కుముదస్య బన్ధుః; యో యస్య మిత్రం న హి తస్య దూరమ్.'

సీ. 'పక్షులు చరియించుపదవి నుల్లంఘించి, । ఘనములు దిరుగుమార్గంబు గడచి,
విద్యాధరశ్రేణి విహరించుపథ మెక్కి, । కరువలి యేఁగెడుకక్ష్య సొచ్చి,
గ్రహరాజు వాటెడుఘంటాపథము దాఁటి, । చుక్కలు వొడతెంచుచక్కి వెడలి,
చదలేఱు ప్రవహించుచాయను దిగనాడి, । ధ్రువమండలంపుఁ బెంద్రోవ నడచి,

తే. ఊర్ధ్వలోకంబునకుఁబోవుచున్నవారు, వాసవుండాదిదైవగీర్వాణులును.' హైమ.౩ (87).

ఇట్లుండ రవీందుల తేరులకు ఘుమఘుమంతము ఏర్పడెననుట ప్రసిద్ధము కాదా యనిన - ప్రసిద్ధమయినను ఉత్ప్రేక్షలో సత్యమే. ఇదిగాక కవీశ్వరులు యథావృష్టముగా వర్ణింతురు. 'తేర్' - బాహ్యైకవచనము. ఇట్లే 'మే' కూడ. 'ఇడియుక్' - ఇది ద్రావిడదేశీయ మని పూర్వటీకయం దున్నది; కాని అట్లు తలంచుటకు నిమిత్త మగపడదు. 'ఇండ్లు ఇడియఁగొట్టుట', 'గోడలు ఇడియఁ గొట్టుట', అను వ్యవహారము ఆంధ్రదేశమున సిద్ధమే. తెనాలిరామలింగకవియు ఆంధ్రదేశమువాఁడు దూరమువాఁడు దీనిం బ్రయోగించినాఁడు:- 'మారుతాహతి రాలునారికేళఫలాళి । నిడిసిజల్లించు వుండ్రేక్షువులను' శ. ర. పాండురంగ. ౧. ఆ. అట్లే వేంకటపతికవియు;—'ఇవి చిల్కపోటుల నిడియుదాడిమఫలం । బులజాఱురసముచాల్ పారలువాక (లు)' చంద్రభానుచరిత్రము. శ. ర.

'ఊష్మన్' - వేఁడిమి మంచుగడ్డనుంబోలె మేఘమును సైతము కరఁగించి భేదించును; 'ఊష్మ' శబ్దము నకారాంతము - 'నాంతంబుల కస్త్రీలింగంబులకుం బ్రథమైకవచన లోపంబు లేదు,' అను బాలవ్యాకరణసూత్రింబట్టి - ఊష్మమునన్ అనిరావలయును; అయినను ఈశబ్దము లుప్త 'ము' వర్ణకముగా పెక్కుతావులం బలువురు కవులచేత ప్రయుక్తంబగుటంబట్టి దీనిని చరితాదులలో చేర్చుకొనుట యుక్తము. కర్తృశబ్దమును ఇట్టిదె - కర్త - కర్తలు అని శిష్టవ్యవహారముబహుళము. - 'రవీందులబండికండ్ల' - రవికి తేరుండుట ప్రసిద్ధము, చంద్రునికి తేరు గలదా అనిన - కలదు: ఇతఁడును ఆతేర నెడపక చనుచునే యుండును:—

> 'రవిహయమ్ములట్ల రవలయాపృనివారు । ధమ్ము లొక్కమటి రథమ్మునకుఁ ద
>
> గుల్పఁ గడఁక నొక్కకల్పము చనుదాఁక । బడలుపడక తేరు గడపుచుండు.' విష్ణుపు.

'తేరగలు' - రాత్రి చంద్రుఁడు లేనప్పుడును ఉడుములు ప్రొయును, పగలు చంద్రుఁడును మింట నేఁగుచుండును. కావున పగలే రవియు రాత్రియే చంద్రుఁడును ఏఁగుదు రని నియమము లేనందున రవీందు క్రమమున తేరగల్లు నిర్దిష్టములు గావు.

> చ. దినములవెంబడిం జడనిధి స్మను గ్రోలిననీరిలోనఁ బే
>
> రినలవణంపుఘుట్టముల దృప్యదిరమ్మదదావము ల్దవు
>
> ల్కొని పెటిలించునార్భటు లొకో, యన నౌ సతటిద్భయంకర
>
> స్తనితములన్ సృజించె నతిసాంద్రఘనాఘనగర్భగోళముల్. 86

అతి...ల్ - అతి = మిక్కిలి - సాంద్ర = దట్టమైన - ఘనాఘన = వర్షించుచున్న మేఘములను - గర్భగోళముల్ = ఉదరమండలములు, దినములవెంబడిన్ = అనేకదినములనుండి, మును = పూర్వము, జడనిధిన్ = సముద్రమునందు, గ్రోలిననీరిలోనన్ = త్రాగినజలములోనుండి, పే...లన్ - పేరిన = అడుగునంజేరి పెరింగిన - లవణంపు = ఉప్పుయొక్క - ఘుట్టములన్ = ప్రదేశములను, దృ...ల్ - దృప్యత్ = విజృంభించుచున్న - ఇరమ్మద = మేఘజ్యోతులనెడు - దావముల్ = కార్చిచ్చులు, పెటిలించు ఆర్భటులు ఒకో = కార్చి పగిలించునప్పుడు గలుగు ప్రోఁతలా యేమి, అనన్ = అని తలంచుటకు, ఔ...లన్ - ఔ = తగినట్టి - సతటిత్ = మెఱుపులతోఁ గూడిన - భయంకర = బెట్టిదపు - స్తనితములన్ = గర్జితములను, సృజించెను = కలిగించెను.

అప్పుడు వర్షించుచున్న మేఘములయొక్క కడుదట్టములైన యుదరమండలములనుండి ప్రొయుచున్న యురుములు ఎట్టివనగా మండె ననఁగా, - ఆమేఘములు పెక్కుదినములనుండి

ప్రతిదినము గ్రాసమునకువచ్చిన సముద్రపు టుప్పునీటిలో తీయనినీరును ఉప్పును కలవుగదా, అందు ఎండలో ఇందుపట్టింపఁగలదను కలిసిన వంటనీటిలోని మంచినీరు పైకి లేచి వందు క్రిందికి దిగి పట్టుగా, దినదినము తీయనీరు పైకి లేరఁగా, (అదియే వానసీరు). దినదినము అడుగునకు దిగిన యుప్పు - మొన్నటిదానితో నిన్నటిది నిన్నటిదానితో నేఁటిది యిట్లు మెండుకొని చిట్టెముగట్టి పట్టు కాఁగా, మేఘములకడుపులోపలి యాచిట్టెములకు మేఘజ్యోతు లనెడుదావాగ్నులు అంటు కోఁగా, అయుప్పుచిట్టెములు కాలి పగులునప్పుడు పుట్టినట్టి యారాదులో యనఁదగినవిగా నొప్పుచుండెను. - ఉత్ప్రేక్షాలంకారము.

నిప్పుచేత ఉప్పు కాలి పేట్లుట అనుభవసిద్ధము; కావుననే ద్వేషమున 'ఉప్పునిప్పు' అను సామెత. 'పేరుట' యనఁగా నిట నీరు చలిచే గడ్డగట్టినట్టు గడ్డకట్టుట యర్థముకాదు, మఱి ఏకున, కొంతతో ఇంకకొంత, దానితో మఱికొంత, చేరి, మెం డగుట. అదియు ఒకచే మొత్తముగా నుండుటచే గడ్డగానే యగును. 'దృప్యదిరమ్మదదావముల్' - 'దృప్యత్' అనుటచే 'ఉన్న చోట నుండక దుముకుచు దాఁటుచు నున్న' యని యర్థము. అగి దావాగ్ని సామ్యముకొఱకు - 'మేఘజ్యోతి రిరమ్మదః' అను. 'దవ దావౌ వనారణ్యవహ్నీ' అను. ఇట దావశబ్దమును లక్షణచే అగ్ని సామాన్యవాచకముగా నేని గొనవలయును. మఱి తటిత్తులే ఇరమ్మద దావములుగాను, గర్జితములే ఉప్పు పెటిలు నార్భటులుగాను, సంభావన. 'భాభాభయంకరార్భటీదీర్ణ దిగ్భిత్తులు', 'దుర్భరానకార్భటీ ఘూర్ణమాన కొండవీటి కొండపల్లి ఖుండలా' అవియు మను. 'స్తనితం గర్జితం మేఘనిర్ఘోషే రసితాదిచ' అను.

మ. ఇనరశ్ముల్తృష వార్ధిఁ జేరి జల మొక్కింత లాన, నాత్మోష్మఁ జు
య్యని వెంటం బొగ ముంచికో నెగసి, వాతాఘూతతత్సంధులం
గన నౌచుం, గళదశ్రులై వడఁకురేఖం దిక్తటప్రోత్థిత
స్తనయిత్నుచ్ఛటఁ జంచలల్మెఱసె నాసారంబు దోరంబుగన్. 87

ఇనరశ్ముల్ = సూర్యకిరణములు, తృషన్ = దప్పిచేత, వార్ధిన్ = సముద్రమును, చేరి = కలిసి, జలము = నీటిని, ఒక్క_ఇంత = ఇంచుక, ఆనన్ = క్రోలఁగా, వెంటన్ = తత్క్షణమే, ఆత్మోష్మన్ = ఆత్మ = తమయొక్క_ ఊష్మన్ = వేఁడి (యనెడి నిప్పుచేత), చుయ్యని = నిప్పుమీఁద నీరు పోసినం గలుగునట్టి చుయ్యి శబ్దము చేయుచు, పొగ, ముంచికోన్ = తమ్ము (చంచలలను) క్రమ్ముకొనఁగా, ఎగసి=పైకిలేచినవై, వా...లన్-వాత=గాలిచేత-ఆఘూత=కొంచెము కదలింపఁబడిన - తత్ = ఆపొగయొక్క - సంధులన్ = నడిమిసందులయందు, కనన్ ఔచున్ = కనఁబడుచు, గళ...లు - గళత్ = రాలుచున్న - అశ్రులు = కన్నీళ్లుగలవి, ఐ, వడఁకురేఖన్ = వణఁకురీతిగా (వణఁకుచున్నవో అనునట్లుగా), ది...లు - దిక్ = దెసలయొక్క - తట = దరులయందు, ప్రోత్థిత = లేచిన, స్తనయిత్ను = మేఘములయొక్క - ఛటన్ = సమూహమునందు, చంచలల్ = మెఱుపులు, ఆసారంబు = ధారాసంపాతము, దోరంబు = మెండు, కాన్ = అగుచుండఁగా, మెఱసెన్ = ప్రకాశించెను.

ఆసమయమున దిక్తటములయందు మేఘములు లేచుట, మేఘమున నడుమనడుమ సందులు పడి అందుండి మెఱుపులు చలించుచు మెఱయుటయు, ధారలు పడియుటయుం, జాడ పెట్టుండెననఁగా - సూర్యకిరణములు తాము వేసవికాంద్రమునకు దప్పికొన్నవై సముద్రమునకు దిగి నీరు

కాంచెముగా త్రాగుడు తమకేఁడియనెడు నిప్పు సోఁకి సముద్రపునీటినుండి పొగలేచి దానిని క్రమ్ముకొనఁగా వీనికన్నులు ఎరియుందొడంగుడు, ఇవి, నిలువలేక తప్పించుకొనుటకై పై కెగసినవై పిమ్మట ఆపొగమొత్తములు గాలియూఁపులచే సందులుపడఁగా, ఆసందులలో ఆసూర్యకిరణములు కంటిమంటచేత వణఁకుచు కన్నీరువిడుచుచు, కానిపించుచున్నవో యను నట్లుండెను.

'తృషఁ' - ఉప్పునీళ్లు త్రాగిన తృష హెచ్చునేగాని తీఱునా యనిన - సూర్యకిరణములు వానిని ధారాళముగా త్రాగునవేగావున వానికి అవి దప్పితీర్చు ననియే యెన్నవలయును. సూర్యకిరణములు నిప్పా? అవి తగిలిననీటినుండి పొగ లేచునా? అనిన - 'దగ్ధుం విశ్వం దహనకిరణైః నోదితా ద్వాదశార్కాః' వేణీసంహారము. 'వడఁకు' - చంచలాశబ్దద్యోతితము - చంచలయందుఁ గల చాంచల్యమునకు ప్రతి. - 'ప్రోత్థిత' - పొగయు పైకిపోవు స్వభావముగలది, మేఘములును సముద్రమునుండి పైకి లేచునవి అని సామ్యము. 'దిక్తట - ' భూమిచుట్టును సముద్ర మున్నది, కావుననే భూమికి అబ్ధిమేఖలయనిపేరు, 'జగతీ రత్నగర్భాచ భూతధాత్ర్యబ్ధిమేఖలా' అమ. శే. 'ఉదధిశ్యామసీమాం ధరిత్రీమ్' అని శాకుంతలము. కావున సూర్యకిరణములు యౌగపద్యమున సముద్రోదకమును పీల్చవచ్చును, కావున చుట్టును మేఘములు లేచిన వనుటయు పొగలేచిన దనుటయు సంగతపడును. - 'తోరంబు' - స్థూలశబ్దవైకృతము.

మ. ఇలకుం గల్గినజీవనంబుల నిజానిష్టోగ్రమార్తాండమం
డల మానం, దన వైరివైరి సఖుఁ డౌటం దద్రవిం బీల్చి, య
య్యిల కొక్కుమ్మడిఁ గుమ్మరింపఁ దగుఁదా నెంతైన, నంతైన మం
డలముల్ రాహు పొసంగఁ దాల్చుగతి *మింటంబర్వెఁ గాలాభ్రముల్. 88

రాహు = రాహుగ్రహము, ఇలకుఁ = భూమికి, కల్గినజీవనంబులఁ = ఉన్నట్టియుదకములను, (బ్రదుకుసాధనములయిన ధనాదికములను), ని...ము - నిజ = తనకు (అనఁగా రాహువునకు) - అనిష్ట = వైరియైన - ఉగ్ర = క్రూరమయిన - మార్తండ = సూర్యునియొక్క - మండలము = బింబము, ఆనఁ = త్రాగఁగా (అపహరింపఁగా), దయఁ = భూమిమీఁది దయచేత, వైరివైరి = ద్వేషియొక్క ద్వేషి (రాహువునకు ద్వేషి యైన సూర్యునికి ద్వేషిణియైనభూమి), సఖుఁడు = (రాహువునకు) మిత్త్రము, ఔటఁ = అగుకారణముచేత, తత్ రవిఁ = ఆసూర్యుని, పీల్చి - తాను చప్పరించి, ఆయిలకుఁ = ఆభూమికై, ఒక్కుమ్మడిఁ = ఒక్కమాఱుగా, కుమ్మరింపఁ = కుమ్మరిలంజేయుటకు, తాను = రాహువు, ఎంతైనఁ దగుఁ = ఎంత ఆకారముతాల్చిన శక్యమగునో, అంత, ఐన మండలముల్ = అంతటిది అయినట్టి బింబములను (ఆకారములననుట) పొసంగఁ = బాగుగా, తాల్చుగతిఁ = ధరించుచున్నాఁడో యనునట్లుగా, కాలఅభ్రముల్ = నల్ల మొగిళ్లు, మింటఁ ఆకాశమందు, పర్వెఁ = వ్యాపించెను.

భూమియొక్క జలరూపమయిన సొత్తును, సూర్యబింబము త్రాగివైవఁగా - లోకములో ఒకరాజునకు వైరి ఎవఁడో వానివైరి ఆమొదలివానికి మిత్త్రుఁ డగుట సహజము - కావున ఆప్రకారము రాహువు వైరియయిన సూర్యబింబమునకు వైరిణియైనభూమి రాహువునకు ఆప్తురాలు అయినదిగావున ఆభూమిమీఁద దయవహించినవాఁడు, ఆభూమికి శత్రువయిన సూర్యబింబమును కబళించి, పిప్పిఁగాఁ బిల్చి అది మున్ను త్రాగిన యాజలమును మరల తాను ఒక్కుమ్మడిగా క్రమ్మరించుటకై తాను ఎంతపెద్ద యాకారములను దాల్చిన సులభ మగునో అంతపెద్ద యాకారములను

* 'మింటంబర్వెనీలాభ్రముల్' నన్నెచో. 6-96.

గాల్చెనాఁడా యనునట్లు ఆకసమున నల్లమబ్బులు వ్యాపించెను. సూర్యబింబము మఱుఁగుచుండెను. మహావర్షము గురియుచుండెను. - ఉత్ప్రేక్షాలంకారము.

తే. పుట్ట వదలి నభోభిత్తిఁ బట్టు శక్ర
కార్ముకపుఁ బెద్ద పలువన్నెకట్లజెఱ్ఱి
దైన నడచెడి కాళ్లగుం పనఁగ గాలి
*గార్కొని దిగంతముల వానకాళ్లు నడచె. 89

పుట్టన్ = వల్మీకమును, వదలి = త్యజించి ['పుట్ట వెడలి' పా. = వల్మీకమునుండితరలి], నభోభిత్తిన్ - నభః = ఆకాశమనెడి, భిత్తిన్ = గోడను, పట్టు...ది - పట్టు = ఎక్కుడి, శక్రకార్ముకంపు = ఇంద్రధనుస్సనెడు - పెద్ద = గొప్పదైన, - పలువన్నె = పెక్కువర్ణములు గలదైన - కట్లజెఱ్ఱిది = కట్లుగల జెఱ్ఱికి చెందినది, ఐన - నడచెడి కాళ్లగుంపు = ప్రాకుచున్న కాళ్ల సమూహమో - అనఁగన్ = అనునట్లుగా, వానకాళ్లు = వర్షధారలు, గాలిన్ = వాయువుచేత, గార్కొని = దట్టమై, దిగంతములన్ - దిక్ = దెసయొక్క, అంతములన్ = తుదలయందు, నడచెన్ = చరించెను.

అప్పుడు, పుట్టనుండి యింద్రధనుస్సు లేచుటయు, దాని క్రింద ఆకసమున వలువై పులను వానకాళ్లు గాలితోఁ పుడుచేత దట్టపడుచుచీకట్లు గ్రమ్ముచు, కంపిల్లుచు నడచుచునుండుట ఎట్లుండె ననఁగా - మహత్తరాకారముఁగలదైన నానావర్ణముల కట్లజెఱ్ఱియొకటి (రోదసియనెడి యింట) తనబొక్కలోనుండి వెలువడి ఆకాశమనెడి గోడమీఁద ప్రాకుచున్నదోయనునట్లును క్రింద దాని కాళ్లగుంపు క్రిక్కిఱియుచు ఇరులుగొనుచు చలించుచు నడచుచునున్నదో యనునట్లును ఉండెను. - రూపకోత్థాపితమయిన యుత్ప్రేక్ష.

'పుట్టవదలి' - ఇంద్రధనుస్సు పుట్టనుండియుఁ బుట్టును. 'వల్మీకాగ్రాత్ప్రభవతి ధనుః ఖణ్డమాఖణ్డలస్య' అని మేఘసందేశంబున కాళిదాసు. ఇట వల్మీకమనఁగా పుట్ట గాదనియు, ఇట పుట్టనుండి యింద్రధనుస్సు వెడలుట అబద్ధము, 'వల్మీక స్సాతపో మేఘః' అని నిఘంటువు కలదు, ఇట వల్మీకశబ్దమునకు సాతపమేఘార్థము గొనవలసినది, అనియు నాక్షేపము. 'వల్మీకే శస్త్రభయం నిశి సచివవధాయ ధనురైన్ద్రిరవమ్' అనుబృహత్సంహితా వచనముచేత రాత్రిసయితము ఇంద్రధనుస్సు జనించుటచేత పైయాక్షేపమునిరస్తమైనది; కాన నిట వల్మీకము పుట్టయే యనుట నిరాక్షేపము. జెఱ్ఱిపక్షమున పుట్ట యనఁగాదానితావలమైన గోడక్రిందిబొఱియ. 'ఇన్ద్రాయుధం శక్రధనుస్తదేవ ఋజు రోహితమ్,' అను.

'నభోభిత్తి' - భిత్తి నెత్తిమీఁద నుండదు గావున, భూమ్యాసన్నమయిననభోభాగమే, అక్కడి దిగంతమే, ఇట నిర్దేశింపఁబడినది. 'పలువన్నె' - ఇంద్రాయుధమును పలువన్నెలు గలదే.

'రత్నచ్ఛాయా వ్యతికర ఇవ ప్రేక్ష్య మేత త్పురస్తాత్
వల్మీకాగ్రాత్ప్రభవతి ధనుః ఖణ్డమాఖణ్డలస్య—.' మేఘ'

'పెద్ద' - మింటిగోడకు చాలినంత; ఇంటిగోడకు మింటిగోడ ఎన్నిరెట్లో అన్లే ఇదియు ఇంటి జెఱ్ఱికి అన్నిరెట్లు. 'నడచెడు' - వర్షధారలు గాలికి కదలుచుండును. ఆకంపమునకును జెఱ్ఱి నడకకును సామ్యము. ఈసామ్యము మిక్కిలియు పొందియున్నది. కట్లజెఱ్ఱికాళ్లు నడచునపుడు వేఱు వేఱుగా కనఁబడక మొత్తముగాఁ గనఁబడును; వానకాళ్లును అట్లే. జెఱ్ఱికాళ్లును వన్నె

* చూ. వన్నెచో. 6 - 97. '...కాళులనవెల్లదెస వానకాళులమరె.'

చేతను చలనముచేతను ఇరులుగలెనే యుండుటను, వానకాళ్లను అట్లే. 'కార్కొను' - 'కార్కొన్న కటికి చీకటి మొగి ల్గాత్రంబు గురిసిన వడగండ్లనుం వనంగ' పారి. 'కట్లజెట్టి' - (శతపతి - పుం.) ఇట కట్లశబ్దము ఉద్దిష్టమయినజెట్టిజాతి యిది యని విశేషము తెలియుటకే గాని, కట్లు సామ్యములోఁ జేరినవి గావు.

'దిగంతమునకా' - ఏకకాలమున పెక్కు శక్రధనుస్సులు ఉండవు గావునను, జెట్టియునియు ఏకవచనమే కలదు గావునను, దిగంతమునకా అని ఏకవచనమే సమీచీనము. 'శక్రకార్ముకపుఁ జెద్ద పట్టుకొన్నకట్లజెట్టి' - రూపకసమాసంబును కర్మధారయవిశేషమే గావున ఇట ప్రయోగమువచ్చినది.

చ. ఒకచినుకు న్ససస్య యగు నుర్వికి డిగ్గఁగ నీవు మూఁగి చా
తకము, లటంచు లోఁ గనలి దట్టముగా నలమేఘుఁ డాడు చుం
డక చన నూఁదఁగాఁ దొరఁగు నాళపుటుండలు వోలె రాలెఁ ద
క్కక పడువర్షధారల ముఖస్థము లై కరకానికాయముల్. 90

చాతకములు = వానకోయిలలు, మూఁగి = తనచుట్టును దట్టముగాఁ గ్రమ్ముకొన్న వై, సస్య - పైరులతోఁ గూడుకొన్నట్టిది, అగు - ఉర్వికిక = భూమికి, ఒకచినుకుక = ఒకబొట్టయినను, డిగ్గఁగక ఈవు = దిగనీయకున్నవి, అటంచుక = అనుకారణముచే, అలమేఘుఁడు = ప్రసిద్ధుఁడైన జలధరుఁడు, లోక = మనస్సులో, కనలి = కోపగించినవాఁడై, దట్టముగాక = చినుకులు నేల రాలుటకు సందులేనియట్లుగా, ఆడుచుండక = ఇటునటుం జరించుచుండుటను మాని, చనక = పోవునుగాక యుని, ఊఁదఁగాక = ముఖవాయువుతో ప్రేరణ సేయఁగాఁ, తొరఁగు నాళపుటుండలువోలెక = రాలుచున్నగొట్టపు గుళికలో యనునట్లుగా, క...ల్ - కరకా = వడగండ్లయొక్క - నికాయములు సమూహములు, పడు వర్షధారలక = కురియుచున్నవర్షధారలయందు, ముఖస్థములై = అగ్రమున నున్నవై, తక్కక = వారక, రాలెక = పడెను.

వానకోయిలలు చినుకులకై మేఘముకడ మూఁగుటయు, వడగండ్లు తాము ముందును తమ వెంట వర్షధారలునుంగా రాలుటయు నెట్లుండె ననఁగా, మేఘుఁడు 'ఈవానకోయిలలు నన్ను దట్టముగాఁ జుట్టుకొని ఒకచినుకైనను సస్యయయినభూమికి దిగనీయక నావాన నంతయు తామే కాఁజేయుచున్నవి', అని వానిపైఁ గోపగించి, వాన క్రిందికి దిగునట్లు వానిని ఎడమెడముగా తఱుమువాఁడై, నోటిగాలితో గొట్టపుగుళికలను ఊఁదఁగా ఆగొట్టములనుండి ఆగుళికలు రాలుటయో యనున ట్లుండెను. - ఉత్ప్రేక్షాలంకారము.

'ఒక చినుకక' - భత్స్యలేశవిశేషసామ్యభావన. 'ససస్య యగునుర్వి' - బిడ్డలతల్లివంటిదని ధ్వని, లేదా, గర్భిణివంటి దనియేని. 'డిగ్గఁగనీవు' - ఎంతదట్టముగా నున్న వనఁగా పైని వెల్లువగొన్నను నీటిచుక్క క్రిందికి జాఱనంత; 'నువ్వులు చల్లినం గ్రిందరాలనట్లు' అన్నట్లు. 'లోక' - పైకి చెప్పలేదనుట, ఉఱుము లేదనుట. 'దట్టముగా ఆడుచుండక చనక' - మేఘుఁడు చాతకములయందును సదయుఁడే, వానిని వర్షమున కడ్డపడక యుండునట్లుగా ఎడమెడముగా నుండునట్లు నిలుపుటకే అతనియుద్యమముగాని, వానికి జలమే లేకుండంజేయ దొరంకొన్నవాఁడు కాఁడు అని భా. చాతకములు వానచినుకులకు మేఘునిం జుట్టుకొన నేల? ఏఱ్లలో నీళ్లు త్రాగరాదా యనిన, వానికి నేలఁ బడిననీరు వ్యాధికరము. అట్లే మేఘటీక - "సత్యంకుహోపతితమమ్బుచ

[illegible] ఇతి శాస్త్రా ద్భుకృష్టపటశ్య [illegible] – ఎక్కడ [illegible] అక్కడికెల్ల చరించుచుండుటచేత. 'నాళవృత్తుండలు' – పిట్టకేటకాండ్రు నోటఁ గొన్నిరాయుండల నుంచుకొని, వానిని ఒకకొన నోటం బెట్టుకొన్న రాంకగొట్టము ద్వారముగా ఊపిరి గాలి త్రోపుడుచే పిట్టలమీఁదికి ఊఁది వానిని గూల్చుట ప్రసిద్ధము. ఆవిధముగా మేఘుఁడు ధార లనెడిగొట్టములతో వడగండ్లనియెడి యుండలను వానకోయిలలను గుఱిపెట్టి యూఁది వానిం జెదరఁగొట్టె నని భావము.

'శతజక్కువలు వాయఁ గరనాళములఁ జందు। రుండూఁదుపటికెంపు టుండ లనఁగ.' పాఠ. ధారలే నాళములయి ట్లందురేని ధారలు లెక్కకు మిక్కుటములు, అన్ని నాళములను చెప్పినట్లు గదా అగును; వేఁటరి ఒకనాళముతో నేగదా పిట్టలం గూల్చును; అనిన మేఘుఁడు మహాకాయుఁ డగుటచే సన్నగొట్టములే చాలియుండుటచేత ఒక్కుమ్మడిని పెక్కుసన్నగొట్టములను నోట మోఁదఁగలఁడనియు, సన్నగొట్టములేగాన ధారలవి సాటియే యనియు, తలంపవచ్చును. 'ముఖ' - ఇది గొట్టమునుండి వెలువడుటను సూచించుచున్నది. 'పడు' - నాళసాదృశ్యవిషయమున అధోముఖముగా గుఱిపెట్టఁబడిన - 'వర్ష ధారలఁ' - అని వ్యస్తము చేయుటచే ముఖశబ్దముతో నేకదేశాన్వయము తప్పును. 'ముఖస్థములై' - వేఁటరినోటనే నాళ ముండఁగా, ఉండమాత్రమే గుఱి మీఁదికిం బోవును; (ఇట క్రిందఁబడును అనుదము.) అసాదృశ్యము వడగల్లు ముందుగానే పడు నేని కలుగును. అట్లు ధారనుమీఱి ముందుగా వడగల్లు పడునా? అనిన - వాస్తవముగా బరువు - తేలిక, గడ్డ - ద్రవము, అను భేదము లేక సకలపదార్థములును పైనుండి క్రిందికి సమకాలములోనే పడును. అయినను బరువెక్కువది త్వరగానే పడు ననియు, బరువుతక్కువది ఆలస్యముగా పడు ననియు విమర్శహీన మయిన భ్రమ. గొప్పగణకులకును ఈ భ్రమయుండినది.

'భూః ఖేఽధః ఖలు యాతీతి బుద్ధి ర్బోద్ధ ముధా కథమ్
జాతా యాతం తు దృష్ట్వాపి ఖేయత్ క్షిప్తం గురు క్షితిమ్.'

యది భూరధోయాతి తదా శరాదిక మూర్ధ్వం క్షిప్తం పున ర్భువం నైష్యతి । ఉభయో రధోగమనాత్ । అథ భూమే ర్మన్దా గతిః శరాదేః శీఘ్రా । తదపి న । యతో గురుతరం శీఘ్రం పతతి । ఉర్వ్యతి గుర్వీ । శరాది రతిలఘుః । రేబోద్ధ ఏవం దృష్ట్వాపి భూ రధో యాతీతి బుద్ధిః కథ మియం తవ వృథోత్పన్నా ।' అని గోళాధ్యాయములో భాస్కరాచార్యుని వచనము. 'కరకా' - 'వర్షోపలస్తు కరకా' - అమ.

సీ. ఎలగోలుజల్లులు మున్నెళపెళ నేటవా
ల్పడి గాలి నట్టిండ్లఁ దడిపి చనఁగ;
నట్టె తో వడగండ్లకట్టావులు దుమార
మావుల రేఁచి రెండవదియుఁ జన;
మఱి మూఁడవది నిల్చి మెఱసి బిట్టుఱిమి శీ
కరవారి సృష్టిఁ జీకటిగ నలమ;
నుయ్యేలచేరుల యోజఁ బైపై వెండి
జల్లులపెజల్లు పెల్లలుకొనఁగ;

తే. భూభిదాపాది దుర్భరాంభోభరంపు
వడి మరుజ్ఝంఝఁ దెరలక కడవ వంచి
నట్లు హోరని ధారౌఘ మైక్య మొంది
విన్ను మన్నును నొకటిగా వృష్టిబలసె. 91

ఎలగోలు జల్లు = మొట్టమొదటివాన, ముకా = ముందుగా, పెళపెళ = పెళపెళ, ధ్వనితో, గాలిఁ = గాలికారణముగా, ఏటవాలుపడి = అయిమూలగా దిగి, నట్టిండ్లఁ = ఇంటిమధ్యప్రదేశములను, తడిపి = తడియఁజేసి, చనఁ = నిలిచిపోఁగా, తోఁ = వెంటనే వడగండ్ల కట్టావులు = వడగండ్లయొక్క (వడగండ్లవలనం గలుగునట్టి) ఆవిరులను, దుమారము= దుమ్మును, ఆవులఁ = (చాలియుం జాలని చినుకులు రాలి నేల తడిసీయుం దడియక యుండఁగా మట్టివాసన కొట్టుచు లేచునట్టి) యావిరులను, రేఁచి = రేఁగఁజేసి (లేపి), రెండవదియుఁ = రెండవజల్లును కూడ, అట్లె = అతొలిజల్లువలెనే, చనఁ = నిలువక యే పోఁగా, మఱి = అటు గాక, మూఁడవది = మూఁడవజల్లు, నిల్చి = నిలుకడగా నుండి, మెఱసి = మెఱుపులు దాల్చి, చిట్టు = పెల్లుగా, ఉఱిమి = గర్జించి, శీకరవారిఁ = తువ్వరనీటిచేత, సృష్టి = విశ్వము, చీకటిగఁ = ఇరులుకొనునట్లు అలమఁ = ఆవరింపఁగా, ఉయ్యెలచేరులయోజఁ = ఉయ్యాల గొలుసులవైఖరిగా (అనఁగా - ఇటువాలిన జల్లు ఇట్టే నిలువక అటు జరుగుచు, అటునుండి మరల నిటు జరుగుచు), పైపైఁ = మీఁదమీఁద, వెండి = మరల, జల్లుపెఁ = వానమీఁద, జల్లు = వాన, పెల్లు = మిక్కుటముగా, అల్లుకొనఁగఁ = పెనఁచుకొనఁగా, భూ...డిఁ - భూ = నేలకు - భిదా = భేదనమును - ఆపాది = కలిగించునట్టి - దుర్భర = సహింపరాని, అంభః = నీటియొక్క - భర = పెల్లిదముయొక్క - వడిఁ = వేగముచేతను, మరుత్ఝంఝఁ = గాలి యొక్క విసరుచేతను, తెరలక = తెఱపిలేకుండ, కడవ = బానను, వంచినట్లు = వంచినరీతిగా, ధారా ఓఘము = నీటి బృందము, ఐక్యము = ఏకభావమును, ఒంది = పడసి, విన్ను = ఆకసంబును, మన్నును = నేలయు, ఒకటిగాఁ = ఐక్యమొందునట్లుగా, వృష్టి = వాన, బలసెఁ = అంతటను వ్యాపించెను.

మొదట ఒకవాన పెళపెళధ్వనిపూర్వకముగా వచ్చి గాలిచే ఏటవాలై, ఇండ్లలోనికిచొచ్చి, నట్టిండ్లను తడిపి, పోయినది; పిమ్మట రెండవది వడగండ్లతోఁగూడ వచ్చి వడగండ్లచలువయు భూమియొక్క కాఁకయుం గలియఁగా జనించునావిరితోడి మట్టిధూళిని, (మట్టివాసనతో లేచెడి యావిరిని రేఁగఁజేసి), అతొలివానవలెనే తానును అంతటితో నిలిచిపోయినది; మూఁడవజల్లు ఆరెం డింటివలెఁగాక నిలుకడవహించి మెఱుపులు మెఱసి పెల్లుగాగర్జించి, తువ్వరయై విశ్వమంతయు ఇరులుకొనునట్లు కమ్ముకొన్నది. పిమ్మట క్రిందిజల్లు ఎక్కువవిరివియు దానిమీఁదిజల్లు అంతకన్నం దక్కువవిరివియు, ఆమీఁదిజల్లు మఱియుం దక్కువవిరివియుం గలిగి, ఉయ్యాలచేరు లేవిధముగా ఊర్ధ్వమున ఒకముడిగా కలసియుండి క్రిందికివచ్చినకొలఁదియు విశాలత హెచ్చి, ఇటునుండి యటు, అటునుండి యిటు ఊఁగుచుండునో, ఆప్రకారము జల్లులదొంతర డిగి అన్నియు నొండొం టితో పెనఁచికొని మబ్బుమొదలుకొని యొకట్టే జల్లయినవి, అనంతరము నేలను బ్రద్దలుసేయు నట్టి నీటిమొత్తంపు భారముయొక్క వేగముచేతను గాలియొక్క విసరుచేతను, పెక్కుపెక్కు ధారలుకూడి ఒక్కొక్క మహాస్థూలధారగా అగుచు అట్టి స్థూలధారలు నీటికడవ వంచినట్లు

-పాఱు మహాధ్వనితో పడుచు, తాము నడుమ సందులేనియట్లుగా క్రిక్కిఱియుచు, ఆకసమున నుండు నేలకును నడుమ యెడముపోయి ఆ రెండు ఒకటైయగునట్లు వర్షము కురిసినది.—స్వభావోక్త్యలంకారము. 'ఉయ్యాలచేరులయోజన్' - నిదర్శన, 'ధూళిదా' - అతిశయోక్తి, 'కడవ వంచినట్లు' - ఉత్ప్రేక్ష. 'మిన్ను...ఒకటిగా' - అతిశయోక్తి.

'ఎలగోలు' - ప్రథమప్రసరణము - ఈపదము ఆదిలో సేనాముఖప్రసరణమునకుం జేరుగా నుండి పిమ్మట గౌణలక్షణచే ఇంచుక యర్థభేదములం బొందిన దని తోఁచుచున్నది. 'నట్టిండ్ల' వలికినుచొచ్చుట ఏటవాలుచేత.

'ఆవులు రేఁచి రెం × డవదియోఁజన' - అవగాగ్రమమునకు స్వరయతి;—

చ. 'గవిలో బెబ్బులి డాఁగి గ్రుడ్డుమెఱుమంగాఁ గాంచి రాజేసె నే
యవడి న్బాణము వెంటనే నిగిడి పైకట్లేచి రా నేసె రెం
డవకాండంబుఁ దదస్త్రముం గొనక డాయన్ వచ్చి కాత్మీయక
ప్రవిభిన్నం బయి నేలఁ గూలెఁ బవిధారాభిన్నశైలాకృతిన్. మను. ४. ఆ.

'అట్టె' - సామ్యము చనుటయందే; 'అదియున్' - ఇందలి యుశబ్దంబునకును చనుటయందే అన్వయము, 'మఱి' - భేదార్థకము: 'సృష్టి' - ఇట సృజింపఁబడిన ప్రపంచము అర్థముగాని, సృజించుట అర్థముగాదు. 'ఉయ్యాలచేరులయోజన్'—

'ఉయ్యాలచేరు లనఁగా ౹ నయ్యిరువాగులును దఱిమి యటు దిరుగుచు బ
ల్కయ్య మొనరించి యించుక ౹ డయ్యక యొడ్లపయిఁ బెట్టుటయు నట్టియెడన్.
కువలయాశ్వ. 2. 182.

'ఓవారి సావారి నుయ్యాలచేరుగా
వెనుకొంచుఁ దెరలుచుఁ బెనఁగు నెడలు.' భార. విరా. 3 (165).

'భరంపువడి' - బరువెక్కు వయినకొలఁది క్రిందికి పడుటలో వడి యెక్కువ యగు నని కవియభిప్రాయము. 'మరుజ్ఝంఝ' - 'ఝంఝావాతః సవృష్టికః' అమ. వానతోడిగాలికి ఝంఝ యని పేరు.; కావున నిట మరుచ్ఛబ్దము ఎక్కువ, కావున ఝంఝకు విసరు అని లక్ష్యార్థము చెప్పవలసి వచ్చినది. 'కడవ వంచినట్టు' - కడవకు నోరు కడుపుకన్నం గాని కడుపునంతగాని వెడల్పుగావున, దానిని వంచినచో లోనినీరెల్ల ఎంతవంచిన నంత క్రిందికి కుమ్మరిల్లును. - ఆవిధముగా అతిస్థూలముగా మబ్బులోని నీరంత ఒక్కమ్మడినే కుమ్మరిల్లునట్లు అని భావము.

మ. అలపర్జన్యుఁడు కేకిపాత్రములగుం పాడించుచో మేఘమం
డలపున్ మద్దెళ ప్రుంగ లేవను, మరున్మార్దంగికుం దర్థి నొ
త్తలలిన్ నేలకు వ్రాలుచు న్నెగయుచుం దారాడున త్తెల్లజ
ల్లులుఁ గెంగుచ్చులు నయ్యె, ధారలును దల్లోలేంద్రగోపంబులున్. 92

అలపర్జన్యుఁడు=ప్రసిద్ధుఁ డయినయింద్రుఁడు, కే...పు - * కేకి = నెమలిసెడు - పాత్రముల = నట్టువులయొక్క - గుంపు = సమూహమును, ఆడించుచున్ = నాట్యమాడించునప్పుడు, మేఘమండలపున్మద్దెళ = మబ్బులమొత్తమనెడుమృదంగమును, మరున్మార్దంగికుఁడు = గాలియనెడుమద్దెళగాఁడు (దేవమార్దంగికుఁడనియు), అర్థిన్ = ఉత్సాహముతో, క్రుంగన్ = క్రిందికి

* చూ. వసుచ° '...కేకిపాత్రములాడె...' 6-103.

వన్నెవట్టినను, లేయు = పైకిలేచునట్లును. ఒత్తక = త్రొక్కగా, ధారలును, [illegible] = ఆధారలయందు - రోల = రక్తములైన - ఇంద్రగోపంబులుక = ఆరుద్రపురుగులు, [illegible] = అంతటను గాగా, నేలకుక = భూమిపైకి, వ్రాలుచుక = దిగుచును, ఎగయుచుక = పైకిపోవుచును, తా...లు - తారాడు = తిరాడు (చుట్టునట్లు), ఆ తెల్లబల్లులుక = తెల్ల యూనాలరులుగాను, కెంగుచ్చులుక = ఎఱ్ఱనిగుచ్చులుగాను, అయ్యెక = ఒప్పినవి.

దేవేంద్రుఁడు నెమళ్లనెడి పాత్రములను గుంపుగా నాట్యమాడించునప్పుడు మద్దెలగానుండు మేఘమండలమనెడి మద్దెలను నటనానుసారముగా క్రిందికిని మీఁదికిని దించుచును ఎత్తుచును ఉండఁగా, ఆమేఘమండలముతోఁగూడ క్రిందికి వచ్చినప్డు (భూమికి) చేరువనుండియు, అది పైకిం బోయినప్పుడు (భూమికి) దవ్వుననుండియు, మేఘమండలమునుండియే వ్రాలుచుండు వర్షధారలను వానితుదినుండెడి యారుద్రపురుగులును, మృదంగము క్రిందికివచ్చినను పైకిపోయినను మృదంగమునుండియే వ్రేలుచుండు తెల్లజాలరులును వానితుదినుండెడి యెఱ్ఱనిగుచ్చులుంగా నొప్పుచుండినవి. రూపకాలంకారము. 'త్రుంగను లేవను,' 'వ్రాలుచున్నెగయుచుక' అని యథాసంఖ్యాలంకారము.

'మేఘమండలపుమద్దెల' - ముగంతపూర్వపదము, కర్మధారయవిశేషమయిన రూపకసమాసము: కర్మధారయముగాన మువర్ణకంబునకు ప్వాదేశము. - (బాల. సంధి 81). నుగాగమంబు పుంపులకు పరుసరళమలకుమండే విహితమైనను 'గరుతపున్నురువు' అను ప్రయోగంబునందుం బోలె నిటవచ్చినది. (బాల. సంధి. 24). 'ఇంద్రగోపంబులు' - ఇంద్రుఁడు గోపుఁడుగా (రక్షకుఁడుగా) కలవి - వర్షాకాలమందు పుట్టునట్టివిగాన ఆపేరు. 'కెంగుచ్చులు' - కెంపు+గుచ్చులు - ప్రాతాదికార్యము.

ఉ. ఓహారిసాహారిం బ్రథమ మొల్కెడుధారల గాడ్పు లేటవా
ల్గా వాతి నీడ్చి, వీఁగుప్రజలం గలఁప, న్మొగి లొందె నంబుభృ
ద్వాహచలద్రథత్వము, మొద ల్మెఱుఁ గక్ ధ్వజ మెత్తె నాటఁగా
నాహాదనం జెలంగుజన మాంతము నూళ్లకుఁ బోవ రామియుక. 93

ఓహారి సాహారిక = తండోపతండములుగా, ప్రథమము = తొలుత, ఒల్కెడుధారలక = పడుచున్ననీటిధారలను, గాడ్పులు = వాయువులు, వాతిక = కొట్టుటచేత (వడిగా వీచుటచేత), ఏటవాలుగాక = వంపుగా, ఈడ్చి = లాగుచు, వీఁగుప్రజలక = దిట్టలుకాని జనులను, కలఁపక = కలఁతపెట్టఁగా, మొగిలు = మేఘము, అం... - అంబుభృద్వాహ = మేఘవాహనుఁడయిన యింద్రునియొక్క - చల ద్రథత్వము = నడచుచున్న తేరితనమును - ఒందెక = పొందినది, మొదల్ = ప్రథమమందే, మెఱుఁగు అనుధ్వజము = మెఱుపనెడి టెక్కెమును, ఎత్తనాటఁగాక = ఎత్తుటచేత, ఆహాదనక = ఆసమయమందు, చెలంగుజనము = ఆటనున్న జనులు, అంతము = తుదికంటు, ఊళ్లకుక, పోవరామియుక = పోఁగూడక యుండుటను పయిరము, (ఒందెక).

ఆ కేవమూహా తొలుతం గురియుచున్న ధారలను గాలికొట్టి యేటవాలుగా లాగఁగా మేఘము ఇంద్రుని సంచరించుచున్న రథమో యనునట్లుండెను. దిట్టలుగాని జనులు వర్షమువలం గలంగఁ బడుట అరథ [illegible]క్కుడునకు జడియుటయో యనునట్లుండెను. వర్షప్రతిబంధకముచే జనులు ఊళ్ళకు [illegible] నిలుచుట మొదటనే మెఱుఁగనుధ్వజము నెక్కించినయట్లున [illegible]

...మునందు ...మునందు ఉత్ప్రేక్షింపఁబడినది యని తాత్పర్యము.— ...
...ఉత్ప్రేక్షాలంకారము.

ఇట మేఘము ఇంద్రరథముగాను ధారలు దానిని లాగుటకైన త్రాళ్ళుగాను, వానయందలి ఉరుములు జనులుగాను, ధారలు సాగుటచేత మేఘము గమించుచుండుట రథము నడచుచుండుటగాను, చినుకులచే జనులు తడిసి కలఁతఁబడుట, రథమీఁదఁ బ్రొక్కుటమునకు జడిసి అవలికి జరుగుటగాను, వర్షము వెలియుటకు బయటికి రాక ఒదిఁగియుండుట ఉత్సాహాంతమునకు ఊళ్ళకుపోక ఉత్సవస్థలమందే ఉండుటగాను ఉత్ప్రేక్షితము.

‘ఓహారసాహారక’—

‘అహామహామిక పేరు రహిఁ బెక్కు నోహారి సాహారి యనఁగను’ ఆం. భా. 2 (221)

అంబువు=నీరు - అంబుభృత్తు=మేఘుఁడు - తద్వాహుఁడు=(తద్వాహనుఁడు) ఇంద్రుఁడు, ‘సంక్రన్దనో దుశ్చ్యవన స్తురాషా ణ్మేఘవాహనః’ అమ. - ‘అన్ధ్వజము’ = అనుధ్వజము, తద్ధారక విశేషణము అగు నను కొనుటకు ఉత్వలోపము ప్రయోగసిద్ధము—‘సార్వభౌముఁడ వారిశ్చంద్రుఁడవ్వాఁడ’ గౌ. హరి. ‘ఆంతము’ - ఆ + అంతము - అవ్యయీభావ సమాసము. ‘ఆ’ శబ్దము అభివిధివాచకము.—సూ. ‘ఆఙ్మర్యాదాభివిధ్యోః’ - ‘మర్యాదాయా మభివిధౌ క్రియాయోగే పదర్థయోః । య ఆకారః స జిత్ప్రోక్తో వాక్య స్మరణయో రజిత్॥. ఆత్మబోధా ద్యైకదేశా దాలోక్య పరస్తైర్వ రిః । ఆ ఏవం తత్త్వమర్యాదా ఆ ఏవం తత్కృతం మయా॥’

తే. మిగుల నామనిఁ బచ్చచాంపేయకముల
నమ్మి, కడపటఁ దము వైచి, నాఁడు మగుడ
నాసపడువారి నవ్వున ట్లల్ల విచ్చెఁ
గలయ మూతులు కేతకీగహనతతులు. 94

ఆమనిన్ = వసంతర్తువునందు, పచ్చచాంపేయకములన్ = పసుపువన్నె సంపెంగలను, మిగులన్ = అధికముగా, నమ్మి = తమకు ఎప్పటికిని అవి యుండు నని నమ్ముకొని, తమున్ = గేదంగులను, కడపటన్ = అంతములందు (ఆరామముల వెలుగులయందు), వైచి = పాఱవైచి, నాఁడు = ఆవర్షర్తు దినములయందు, మగుడన్ = మరల, ఆసపడువారిన్ = కోరెడువారిని, నవ్వునట్లు = పరిహసించుచున్నవో యనునట్లు, కేతకీగహన తతులు = మొగలిపొదలకలసమూహములు, కలయన్ = ఎల్లెడలను, మూతులు = నోళులను, అల్లన్ = ఒయ్యన, విచ్చెన్ = తెఱచినవి.

పూర్వము వసంతములో సంపెంగలు పూఁగా వానిని ధరించి, అవి శాశ్వత మని నమ్ముకొని గేదంగులను తిరస్కారముచే దూరముగా వైచినవారు ఇప్పుడు సంపెంగలు లేనందున తెలివితెచ్చుకొని, ఇప్పటి యీ గేదంగులనే కోరుటం గని గేదంగిపొదలకాటికలు వారిని చూచి హేళనముగా నవ్వుచున్నవో యనునట్లు కంచెలలో నెల్లయెడలను గేదంగులలో పూలు వికసించెను.—ఉత్ప్రేక్షాలంకారము.

‘ఆమని’ - ‘పంట యొబ్బిడి సేయించుకొని వసంత । మనువిభాసిల్లుచుండు నామని యనంగ’ ఆం. భా. 8(51). ‘చాంపేయకములన్’—‘చాంపేయశ్చమ్పకో’ అమ, చంపకము అనఁగా సంపెంగ, వసంతర్తువునం బూచును. ‘కడపటన్’ - ముందుగ యాకులదిగాన మొగలి తోఁటలకు వద్ద కంచెలలో నాటఁబడును. అట్లు నాటుటనే దూరానవైచుటగా నుత్ప్రేక్షించుట. ...

శరాభ్యుష్పము: 80వ పద్యముటీకం జూచునది. మొగలిపువ్వు తెలుపు - నవ్వునం దెలుపు గావున హాసమునకైన నవ్వుగా నుత్ప్రేక్షితము.—'యశపిధవళతా వర్ణ్యతే హాసకీర్త్యోః' సా. ద. — 'మూతులు' - మూతులయాకారముగలవైన పుష్పములు.

చ. అనయము నందనంపు దివియందునె యుండి, ప్రసూనవాసనల్
గనిఁ పఱతెంచి పోవునలకారుమెఱుంగులె పోవ రాక చి
క్కెనొ నవగంధలుబ్ధభుజగీపరివేష్టన నా, మొగళ్లపిం
డునఁ జెలఁగెం బసిండితగడుం దెగడుం బువురేకు మొత్తముల్, 95

అనయము = ఎల్లప్పుడు, నందనంపు దివియందు నె = నందనవనములోఁడి యాకాశమందే (స్వర్గమందే యనుట), ఉండి = కాలము గడపి, ప్రసూనవాసనలు = నందనవనపుష్పముల పరిమళములను, కని = పొంది, పఱతెంచి = పఱుగునవచ్చి, పోవు అలకారుమెఱుంగులె = మరలమింటికేఁగ నుద్యమించిన యావర్షాకాలపు మెఱుపులే, నవ...నన్ - నవ = క్రొత్తవైన, గంధ = పరిమళములయందు - లుబ్ధ = ఆసగొన్నవైన - భుజగీ = ఆఁడుఁబాములయొక్క, పరివేష్టనన్ = చుట్టుకొనుటచే, పోవరాక = పోవశక్యముగాక, చిక్కెనో = భూమియందే నిలిచినవో, నాన్ = అనునట్లుగా, మొగళ్ల పిండునన్ = మొగలిడొంకల సమూహమునందు, పసిండితగడున్ = బంగారపురేకును, తెగడుంబువురేకు మొత్తముల్ = నిందించునట్టి పువ్వులరేకుల సమూహములు, చెలఁగెన్ = సొంపారినవి.

ఆసమయంబున గేదంగిపొదలయందు బంగారువన్నె పువ్వులు మెండుగా పూచినవి; వానిరేకు లెట్లుండె ననఁగా - వర్షాకాలపు మెఱుపులు నందనవనములోఁడైన యాకాశమందు చిరకాలము ఉండి ఆనందనోద్యానపుదివ్యపుష్పములపరిమళములను సంగ్రహించుకొన్నవై, తమ కాధారమయిన మేఘములు వర్షించుటకై నేలకు ఈ మొగలిడొంకలకడకు దిగినప్పుడు, వానితోఁగూడ తామును వచ్చి, యిట తమ యాయపూర్వదివ్య పుష్పసౌరభమున కాసగొన్న మొగలినాగువులు ఆఁడువి తమ్ముం జుట్టుకొనఁగా మఱిపోవుటకు శక్తిలేనివై, యిటనే నిలిచిపోయినవో, అనునట్లుండెను. - ఉత్ప్రేక్షాలంకారము. 'పసిండితగడుం దెగడుం బువురేకుమొత్తముల్' - ఉపమ.

మొగలిడొంకలలో మొగలినాగువులును మల్లెతోఁటలలో మల్లెనాగువులును అని సర్పవిశేషముండుట ప్రసిద్ధము. 'పఱతెంచు' - అమరద్రవ్యాపహరణముకావించినందులకు అమరులు దండింతురను భయముచేత వడివడిగా పలాయన మగుటయు, మెఱుపుయొక్క అతిశీఘ్రమయిన గతియు సూచితములు. - 'భుజగీ' - స్త్రీలింగముచేతను, ఆలింగనార్థకమయిన పరివేష్టనశబ్దముచేతను, ధనముసంపాదించుకొని వచ్చినవానిని కవ్వబొఱుఁగుకొను చేడియలవ్యాపారము ఆఁడుఁబాములందును, వారివలలలోఁబడి వదలిపోలేక చిక్కుకొను లంపటుని వ్యాపారము మెఱుంగుల యందును ధ్వనించుచున్నది. - 'పసిండి' - ఇట కాంచనకేతకి చెప్పఁబడినది; దానిపువ్వులరేకులు బంగారు వన్నెగలవి.— తెగడు - ఇది యుపమా వాచకము.

'స్పర్ధతే జయతి ద్వేష్టి ద్రుహ్యతి ప్రతిగర్జతి
ఆక్రోశత్యవజానాతి కదర్థయతి నిన్దతి.
తస్య చానుకరోతీతి శబ్దాస్సాదృశ్యవాచకాః;
ఉపమాయాం సమే ప్రోక్తా కవీనాం బుద్ధిసౌఖ్యదాః.'

'తెగడుంబువ్వు' - 'తెగడు' అనుపదము తద్ధర్మార్థక క్రియాజన్యవిశేషణము, అట్టి యాదంతమునకు అచ్చు పరమగునపుడు నుగాగమము విహితముగాని, హల్లుపరమైనపుడు విహితముగాదు. చూ. బాల. సంధి. 32 - మఱి దీనికి గతియేమన:—

'ప్రభలు నభోవిటంకమున భానుమరీచులఁ బ్రోదిసేయఁ గా
స్తుభనిభనూత్నరత్నపరిశోభిత మై గరుడాశ్మవేదిక
గ్విభవము పొల్పగుం జవిక విద్రుమపాద సువర్ణపీఠిపైఁ
బ్రభుత దలిర్ప మామ వనుపన్ వసియించె నుదంచితస్థలిన్.'

అను మనుచరిత్ర పంచమాశ్వాసస ప్తతితమపద్యమందలి 'పొల్పగుంజవిక'కు ఏగతియో దీనికిని అదే గతి. దానిని 'పొల్చుక్రొంజవిక' యనిమార్చద మందురేని, ఇట 'దెగడన్ బువు' అని మార్చి కొని, తెగడుటకై అని అర్థము చెప్పుకొని తెగడునట్టివి యనిభావము గ్రహింపవచ్చును. 'ఊరుం గాయలు'ను ఇట్టివే. మార్పు సమ్మతమేని 'తగడున్నగు క్రొంబువు' అనిమార్చుకొనుఁడు.

చ. బలుసెక నించువి ల్లడుగుఁ బట్టినదే యిపు డాకుబూదికెం
పులఁ ద్రిరుచిత్వ మూఁది, మరుముష్టిబిగిన్ దివిఁ గ్రాయుమౌక్తికం
బులజడి జుమ్మనం దొరఁగుఁ బో; యిది యింద్రునిదేని, పుట్టరాఁ
గెలసమొ నాఁగ బోల్విలుజిగిం గరకాస్రుతి నొప్పె మేఘముల్. 96

ఇంచువిల్లు = మన్మథుని విల్లయినచెఱకుగడ, బలుసెకన్ = దుస్సహ మయిన వేసవి వేండ్రములో, అడుగుఁబట్టినదే = నాశమైనట్టిదే (నేలఁ బాతఁబడినట్టిదే), ఇపుడు = వర్షర్తువు నందు, ఆకుబూదికెంపులన్ = ఆకులచేతను బూడిదచేతను ఎఱ్ఱనితోలుచేతను, త్రిరుచిత్వము = మూఁడువర్ణములు కలది యగుటను, ఊఁది = వహించి, మరుముష్టిబిగిన్ = మన్మథుని పిడికిటి యొత్తుచేత, దివిన్ = మింటియందు, క్రాయుమౌక్తికంబులు = వెలిగ్రక్కు మొత్తములే, జడిన్ = వానయందు, జుమ్మనన్ = జుమ్మనెడు శబ్దముతో, తొరఁగుఁబో = రాలుచున్నవి సుమా; ఇది = ఈధనుస్సు, ఇంద్రునిదేని = ఇంద్రునిదే అగునేని, పుట్టన్ = వల్మీకమునుండి, రాన్ = లేచు టకు, కెలసమొ = పనియేమి, నాఁగన్ = అనుటకు, పోల్ = తగినట్టి - విలుజిగిన్ = ధనుః కాంతితోను, కరకాస్రుతిన్ = వడగండ్లురాలుటచేతను, మేఘములు, ఒప్పెను.

ఆవర్షర్తువునందు మేఘమున మూఁడువన్నెలతోఁడి యింద్రధనుస్సు ఒప్పారుటయు, వానితోఁగూడ వడగండ్లురాలుటయు, నెట్లుండె ననఁగా?- గ్రీష్మర్తువులో నాటినచెఱకు ఇపుడు ఆకులపచ్చవన్నె - కణుపులం గ్రమ్ముకొనియుండు బూడిదయొక్క తెలుపు - తోలుయొక్క యెఱుపు - అనెడు మూఁడువన్నెలతో పెద్దగడగా ఎదుఁగఁగా, అది తన విల్లగుటచేత మన్మ థుఁడు దానితో నొక్కమ్మడి లోకము నెల్లం గుఱిపెట్టుటకై దానిం గైకొని పిడికిట బిగువుగాఁ బట్టుకొనఁగా, ఆబిగువుచేత అందుండి ముత్తెములు వెలి వరలి మింటినుండి వర్షముతోఁగూడ రాలుచున్నవి. తెలియనివారు ఆమువ్వన్నెవింటిని ఇంద్రుని దందురు. ఇంద్రుని దైనచో పుట్ట నుండి యేల వచ్చును? వడగండ్లతత్త్వము నెఱుంగరు; అవి మదనుని యాచెఱకువింటిము త్తెములు; ఇట్లని వచించుటకు తగియుండెను. హేత్వపహ్నవానుప్రాణితోత్ప్రేక్షాలంకారము.

'సెక' - చెఱకును ఎండఁగొట్టి నాశము చేసిన దనుట - సెగ వేసవిధర్మము, చెఱకును వేసవిలో నాటుదురు. 'అడుగుఁ బట్టుట' - నేలంబాదుకొనుటయు నాశమగుటయు. 'బూది' -

[illegible] జాతివనలె నానావిధమయిన ధూళి చెందకగడ కలుగనియుండును, [illegible] అంటుకొనును. 'త్రిదశచిత్ర్యము' - ఇంద్రధనుస్సాధ్యమునకు. సృష్టిచిత్ర కాలప్రయోగ [illegible] సూచితము. అప్పుడు విల్లు వంగియుండును, ఇదియు ధనుస్సాధ్యమునకు. లోకమునకు పిక్క మాలు గుటియిడువాఁడై మరుఁడు దివిం జేరినాఁడు; కావున అతనివిల్లును దివియం దున్నది. ఇదియు ఇంద్రధనుస్సామ్యార్థము: గడలు మిక్కిలి నిడుపుగా ఎదిగిన వని సూచితోక్తి యరు. 'మౌక్తికంబుల' - చెఱకున ముత్తెములు పుట్టును:—(చూ. పద్య. 1-70, 2-11, 4-45, 168 వ్యాఖ్య.)

సీ. 'జలజముల్ స్థలజాతములు నాఁగ మౌక్తిక । జాతి ద్వివిధ మయి జగతి వెలయు;
బలదానవునిదంతపంక్తి వజ్రోద్ధత । ఘూతప్రకీర్ణమై భూతలమునఁ
బడుమూఁడుతావులఁ బడియె; 1శంఖంబున । 2ఝషశిరస్స్థలమున 3జలధరమునఁ
గామినీవరహారికంఠ 4వంశ వరాహ । 5దంష్ట్రగ 6ఫణిభృ7దంతములను

గీ. క్రౌంచ8గళములఁ 9బుంద్రేక్షు 10ఘన సుపర్వ । శాలి సు11స్తంబ12శుక్తుల సైంధవకర
ట13భుజములయందు బహువర్ణనిభము లయ్యె । వానిఁ దెలిపెద ననిపల్కు వైశ్యవరుఁడు.'
'వంశజము కరకాభంబు వరము, పోత్రి । దంష్ట్రజాతంబు రక్తంబు, దందశూక
జంబు నీలప్రభంబు, కుంజరవరేణ్య । దంత పుండ్రేక్షుజంబు పీతప్రభంబు.' హాలాస్యము. 3. ఆ.
ఇంద్రధనుస్సు పుట్టం బుట్టు ననుటకుం బ్రయాణమును రాఘవ టీకలో చూ. 'కెలసము' - పని యర్థము 'పని' శబ్దమువలెనే సందర్భవశమున హేతువుం జెప్పును. 'పొమ్ము' - ఇది పోవుధాతువు యొక్క ప్రార్థనార్థకైకవచనము. క్రియాపదములకు అనుప్రయుక్తమై నిశ్చయముం దెలుపును; హాలశసానంబులు పరంబు అగునపుడు 'పో' యనియు నగును.

చ. అతిజల మబ్ధిఁ గ్రోలె నితఁ, డంతయు రా నతివృష్టిదోష మౌ;
మితి నిపు డబ్దతం బరిణమించినతోయమె చాలుఁ బంట; క
న్నతి నలధాత గట్ట గగనంబున, వర్తులత న్సమంతతో
వృతి యగు సేతుమండలము శ్రీ పరివేషము సుట్టె భానునిన్. 97

ఇతఁడు = ఈసూర్యుఁడు, అబ్ధిన్ = సముద్రమునుండి, అతిజలము = మిక్కుటమయిన యుదకమును, క్రోలెన్ = త్రాగినాఁడు, అంతయున్ = ఆయుదకమెల్ల, రాన్ = వచ్చినయెడల (కురిసినయెడల), అతివృష్టిదోషము = అతివర్షమనెడుచెఱుపు, ఔను = సంభవించును, ఇపుడు, మితిన్ = పరిమితముగా, అబ్దతన్ = మేఘరూపమున, పరిణమించినతోయమె = మారినజలమే, పంటకున్ = సస్యపరిపాకమునకు, చాలును = సమృద్ధము, అను మతిన్ = అనుతలంపుచేత, అలధాత = ఆబ్రహ్మ, గగనంబునన్ = ఆకాశమునందు, కట్టన్ = నిర్మింపఁగా, వర్తులతన్ = గుండ్రముగా, సమం...తో - సమంతతః = చుట్టురా - వృతి = ఆవరణము, అగు - సేతుమండలము శ్రీన్ = కలయాకారమయిన యానకట్టో యనునట్లుగా, పరివేషము = గాలిగుడి; భానునిన్ = సూర్యుని, చుట్టెన్ = పరివేష్టించెను.

ఈసూర్యుఁడు సముద్రమునుండి చాలనీరు త్రాగియున్నాఁడు, అందు ఇప్పటికి మితముగా మేఘరూపమున పరిణమించిన నీరే సస్యములకు చాలును, ఇంకను మేఘములై కురియు నేని వర్షమునిత్యమై భూమికి చేటు గలుగును; అని యూహించినవాఁడై బ్రహ్మదేవుఁడు కడమజలము

సూర్యునినుండి వెలువడకుండుటకై అతనిచుట్టును కట్టినయావరణమో యనునట్లు మింటియందు సూర్యునిచుట్టును అన్నివైపులను గాలిగుడి పరివేష్టించినది. - ఉత్ప్రేక్షాలంకారము.

'అతివృష్టి' - ఈతిబాధలలో నొకటి, ఈతులు కృష్యుపద్రవములు:—

'అతివృష్టి రనావృష్టి ర్మూషకాః శలభాః శుకాః
అత్యాసన్నాశ్చ రాజానః షడేతా ఈతయ స్స్మృతాః'

'పరివేషము' - 'పరివేష స్తు పరిధి రుపసూర్యకమణ్డలే.' అమ. 'సేతు' - 'సేతురాళౌ స్త్రియాం పుమాన్' అమ.

తే. గగనరంగస్థలంబున మిగులఁ బ్రౌఢి
మమునఁ గాళిక నీలికోలము నటింపఁ,
బోరి మొగంబున రాలునిప్పుక లనంగ
గుంపులై రాలె మహి నింద్రగోపకములు. 98

గగ...నన్ - గగన = ఆకాశమనెడి - రంగస్థలంబునన్ = నాట్యప్రదేశమందు, కాళిక = మేఘజాల మనెడికాళికాదేవి, మిగులన్ = ఎక్కుడు, ప్రౌఢిమమునన్ = నేర్పుతో, నీలికోలము నటింపన్ = నీలిచీరకట్టుకొని నాట్య మాడఁగా, పోరిన్ = మెండుగా, మొగంబునన్ = ముఖమునుండి, రాలు నిప్పుకలు అనంగన్ = పడుచున్న యగ్నికణములో యనునట్లుగా, ఇంద్రగోపకములు = ఆరుద్రపురుగుల సమూహములు, గుంపులై = మొత్తములై, మహిన్ = నేలమీఁదికి, రాలెన్ = పడెను.

అపుడు మిన్ననెడునాట్యభవనమునందు మేఘతతి యనెడికాళికాదేవి ఎక్కుడు కౌశలముతో చీకట్లు గ్రమ్ముచు చరించుట యనెడి నీలవస్త్రధారణపూర్వక నాట్యమును ఆడఁగా మెండుగా ఆమెముఖమునుండి రాలెడు నిప్పుకణములో యనునట్లుగా ఇంద్రగోపకీటకములు మొత్తము మొత్తముగా నేలరాలినవి. - రూపకోత్థాపితోత్ప్రేక్షాలంకారము.

'రంగము' - 'రఙ్గం త్రిపుణి రఙ్గో నా రాగే నృత్తస్థలే రణే' నానా; 'ప్రౌఢిమము' - ప్రౌఢ శబ్దముపై ఇమనిచ్ప్రత్యయము రాదు, అనఁగా ఈశబ్దము సాధువుగాదు; - అని వామనసూత్రము. ఆంధ్రకవులు కొందఱు దీనిం బ్రయోగించుట పొరఁబాటు. - దీనికిబదులు 'కౌశలమున' లేక 'పాటవమున' అని పఠించిన నిర్దోషము. 'కాళిక' - 'మేఘజాలేచ కాళికా' అమ. 'శివా భవానీ రుద్రాణీ కాళీ హైమవ తీశ్వరీ' అమ. కాళ్యేవ కాళికా. 'నీలికోల' ముం జెప్పుట మేఘజాలము నీలముగావునను, కాళికయు నీలవస్త్రము ధరింపనిచో సంపూర్ణసామ్యము కలుగదు గావునను. 'కోలము' = వేషము - శ. ర., 'నీలికోల' మనియే శ. ర. పాఠము. 'నిప్పుకలు' రాలుట ఉగ్రదేవతగాన నాట్యమందలి రౌద్రావేశముచేత ఆమెకు సుసంభవము. చూ. 'అప్పుడు క్రోధము కన్నుల నిప్పులు రాల్పంగ' భార. శ. ర. 'నిప్పుకలు' - కప్రత్యయము స్వార్థమున విహిత మయిన ను ఈశబ్దమున పాక్షికముగా అల్పార్థమున వచ్చును, అట్లే ఇట అగ్నికణములు అర్థము. కణములు కావేని ఏకైకేంద్రగోప సామ్యోక్తి సరిపడదు. 'గుంపులు' - 'తతులు' అనుపాఠమున పౌనరుక్త్యము తోఁచుచున్నది, అత్యంత ప్రాచుర్యమును చెప్పుటయందు వర్ణనాసౌభాగ్యంబును గానిపింపదు; కావున 'ఇంద్రగోపకములు' అని పఠించుట మేలని యట్లు మార్పు చేయఁబడినది; ఇంద్రగోపమే ఇంద్రగోపకము. - స్వార్థమున కప్రత్యయము. ఈరూపము మహాకవిప్రియమే.—

'బిభ్రాణా మృదుతాం శిరీషకుసుమశ్రీహారిభిః శాద్వలైః
సద్యః కల్పితకుట్టిమా మరకతక్షోదైరివ క్షాళితైః,
ఏషా సంప్రతి బన్ధనా ద్విగళితై ర్బన్ధూకపుష్పోత్కరై
రద్యాపి క్షితి రిన్ద్రగోపకశతై శ్ఛన్నేవ సంలక్ష్యతే.' ప్రియదర్శిక.

శతశబ్దముచేత ఇవి గుంపులుగా రాలుటయు సూచితము.

ఇట్లే కణార్థమునకు - 'అవి నిప్పుకలుగావు మిడుంగుఱుం బురువులు' చిన్నయ్యసూరి. నీతిచంద్రిక. 'కురిసెన్ । గనగనగన మనుచు నిప్పుకలు కుప్పలుగాన్', పాండు. ౩. ౪.

క. ద్యుమణికరాళి మొగిళ్లయి
*యమవస శశి గలయఁ గూర్చి హాద నౌటయు, న
య్యమృతపుబిందులె క్రమ్మఱ
నుమిసెడు ననఁ గలయఁ గరక లుడుగక రాలెన్. 99

ద్యుమణి కర ఆళి = సూర్యుని కిరణములసమూహము, మొగిళ్లు అయి = మేఘములుగా పరిణమించి, అమవసన్ = అమావాస్యనాఁడు, శశి = చంద్రుఁడు, కలయన్ = తమ్ము (అనఁగా సూర్య కిరణములను) కూడినప్పుడు, (అతనివలననుండి), కూర్చి = సేకరించికొని, హాదను ఔటయున్ = వర్షణ సమయము వచ్చినందున, ఆయమృతపు బిందులె, క్రమ్మఱన్ = మరల, ఉమిసెడున్ = క్రాయుచున్నవి, అనన్ = అనునట్లు, వానన్ = వృష్టియందు, కరకలు = వడగండ్లు ఉడుగక = ఎడతెగక, రాలెన్.

ప్రతియమావాస్యయందును చంద్రుఁడు సూర్యునియందుఁ బ్రవేశించును; ఆసూర్యకిరణములు ఆసమయమున చంద్రునియమృతము త్రాగినవై, పిమ్మట మేఘములుగా పరిణమించి, వర్షాకాలము వచ్చినప్పుడు వానతో ఆయమృతపుబిందువులనుగూడ ఉమియుచున్నవో యనునట్లు వడగండ్లు అనవరతము రాలుచుండెను. - ఉత్ప్రేక్షాలంకారము.

'మొగిళ్లయి' - 'దత్తానన్దాః ప్రజానాం సముచిత సమయాకృష్టసృష్టైః పయోభిః' సూర్యశతకమున సూర్యకిరణవర్ణనము; దీనిచే సూర్యకిరణములు మేఘము లగుట చెప్పఁబడినది. చంద్రునియందు అమృతము గలదు. చంద్రుఁడు అమావాస్యయందు సూర్యమండలముం బ్రవేశించును.

ఉ. 'వంచనఁ బొంచి చేరువకు వచ్చినచంద్రునిజింక నేసి హ
రించియుఁ దత్సుధారసనిషేచనచే నది చావకున్కి నీ
క్షించియు, నేటు దప్పె నని చేవిలు నమ్ములుఁ బాఱవైచి ల
జ్జించి చరించుచుండుదురు చెంచెత లగ్గిరిసానుభూములన్.' పారి. హిమవద్వర్ణనము.

'కలాః షోడశ సోమస్య శుక్లే వర్ధయతే రవిః
అమృతే నామృతం కృష్ణే పీయతే దైవతైః క్రమాత్ ...
కలావశిష్టోనిష్పీతః ప్రవిష్టః సూర్యమణ్డలమ్
అమాయాం విశతే రశ్మౌ అమావాసీ తతః స్మృతా.' దేవీపురాణము.

---

* 'ఏమిదిని పెపిలెవి కపితము...యమవసళశి య సెడుమటను అలసని పెదవా' తెనాలిరామ. చాటువు. చూ. పీఠిక.

'బిందులై'-వడగండ్లు బిందువులుగాఁ జెప్పఁబడినవి. బిందువులు ద్రవముగానుండును, వడగండ్లు గడ్డగానుండును. కావుననే వడగల్లు అని పేరు, కల్లనఁగా ఱాయి, అమృతబిందువులు నీళ్లతో గలసిపోక వేఱుగానుండునా? అనిన మేఘమందలి జలశైత్యముచేత అవి ఘనీభవించి గుటికలై వేఱుగానే ఉండి వేఱువేఱుగానే రాలు నని యెఱుంగునది; కావున సామ్యము స్పష్టమె.

చ. స్ఫురణ మొగిళ్ళపై మొదలఁ బోల్చి, జలస్రుతి నాఁడునాఁటికిం
గరఁగుచుఁ బుట్టుచుండుమణికార్ముకరక్తిమ యెల్ల వెల్లిఁ గె
న్నురువులు గట్టెనట్టులు గనుంగొన నొప్పెఁ దదింద్రగోపముల్
గరఁగినవిండ్లయప్పసరుకై వడిఁ దెట్టువగట్టుపచ్చికన్. 100

మొదలన్ = ఆదిలో, మొగిళ్లపైన్ = మబ్బులమీఁద, స్ఫురణన్ = ప్రకాశముతో (డాలుతో), పోలిచి = ఒప్పారి, జలస్రుతిన్ = నీటిస్రవణముచేతను, నాఁడునాఁటికిన్ = ఏదినమునకు ఆదినము, కరఁగుచున్ = నీరైపోవుచు, నాఁడునాఁటికిన్ = ఏదినమున కాదినము, పుట్టుచున్, ఉండు (నట్టిదైన) - మణికార్ముకరక్తిమ = ఇంద్రధనుస్సులయొక్క యెఱుపు, ఎల్లన్ = అంతయును, వెల్లిన్ = జలపూరమునందు, కరఁగిన విండ్ల యప్పసరుకై వడిన్ = అట్లే దినదినము నీరైపోయిన యామణిధనువుల పసరువన్నెయో యనునట్లుగా, తెట్టువగట్టుపచ్చికన్ = ఒక ప్రక్కకు చేరుకొనియున్న తృణజాలమందు, కెన్నురువులుగట్టెనో = ఎఱ్ఱనినురువు లాయెనో యనునట్టుగా, తత్ ఇంద్రగోపముల్ = ఆవెల్లువలోని యాయాయింద్రపురుగులు, కన్గొన నొప్పెన్ = చూడ రమణీయములుగా నుండెను.

ఏదినమున కాదినమే పుట్టుచు కరఁగిపోవుచు నున్న యింద్రధనుస్సుల బహుదినముల పసరంతయు వెల్లియందు తెట్టువగట్టినదో యన తృణజాలంపుఁదెట్టువ యొప్పుచుండెను; అట్లే కరఁగిన బహుదినముల యెఱుపంతయు ఎఱ్ఱనురుగులైనదో యన నాజలపూరమందలి పచ్చికతెట్టువల యందు ఇంద్రగోపములు దర్శనీయములుగా నొప్పుచుండెను. - ఉత్ప్రేక్షాలంకారము.

'నాఁడునాటికిన్' - నాఁటికినాఁడు - ఏదినమునకు ఆదినము; ఆమ్రేడితముగాఁ గొన్నచో కొన్నినాళ్లకు అని యర్థము కలుగును - 'నానాఁటికిఁ దీసికట్టు నాగంబట్లూ.' అన్నట్లు; అది యిటంబొసఁగదని అనామ్రేడితముగా నన్వయించుట. 'పుట్టుచుండు మణికార్ముకరక్తిమ' - కార్ముకమట్లేయుండి రక్తిమమాత్రము ఏదినమున కాదినము పుట్టుటలేదు గావున 'ఉండు' అనుతద్ధార్థక విశేషణ మిట కార్ముకముతో మాత్రము అన్వయింపవలయును; ప్రౌఢవ్యాకరణమందు సమాసపరిచ్ఛేదమున - 'కొన్నియెడల సిద్ధసమాసమధ్యగతపదంబులతోఁ దద్భిన్నపదంబుల కన్వయంబు చూపట్టెడు' అని సూత్రంబును (35), 'వారి యస్తదీయోరుచమూసమూహములు' అని వారివంశమునందుండి యుదాహరణంబును గలవు. ఈయుదాహరణముతోడి యితరోదాహరణముల వలన ఈసూత్రమందలి 'మధ్య' శబ్దమునకు ఆదిశబ్దముకూడ అర్థమయ్యెనను, ఈయన్వయము మనోహరముగాదు; కావున ఈయేకదేశాన్వయమును తప్పించుటకై 'మణికార్ముక సంతతి కెంపు' అని పఠించుట రమణీయము. 'కెన్నురువులు' - ప్రాఁతాదికార్యము.

చ. పెళపెళ మబ్బు బిట్టుఱుము, భీతి విదూరశిలాంకురచ్ఛటో
త్పులకిని యై ప్రియు న్నిదురవోవుహరి న్వడిఁ గౌఁగిలింపఁగాఁ,

దలరి ధరిత్రి సాఁచుగఱుడాలుపుఁగేళ్లనఁ గంకణంపుఁబ్రోఁ
తలఁ బులు దేల వండు పయిఁ దాల్చి నదుల్వెసఁ జొచ్చె వారిధిన్. 101

మబ్బు = మేఘము, పెళపెళ = పెళపెళయని, బిట్టు = పెల్లుగా, ఉఱుమన్ = గర్జింపఁగా, ధరిత్రి = భూదేవి, విదూ...ని - విదూరశిలా = వైదూర్యములయొక్క - అంకుర = క్రొమ్మొలకల - ఛటా = సమూహములచే - ఉత్పులకిని = మొలతెంచిన పులకములు కలది, వి, ప్రియున్ = కాంతుని, నిదురవోవుహరిన్ = (సముద్రమందు) నిద్రించుచున్న నారాయణుని, వడిన్ = తటాలున, కౌఁగిలింపఁగాన్ తలరి = ఆలింగనముసేయుటకై యూంకించి, చాచుఁగఱుదాలుపుఁగేళ్లు అనన్ = (భూదేవి) చాఁపుచున్న గరుర్పాటువహించిన చేతులో యనునట్లుగా, కంకణంపుఁబ్రోఁతలన్ - కంకణంపు = కంకణాయు (అను పేరిజలపక్షు) లనెడి (పసిఁడి) గాజులయొక్క, ప్రోఁతలన్ = రొద లనెడిశింజితములతో, పులు = పచ్చిక, తేలన్ = తేలియుండఁగా, (తేలియున్నట్టి), వండు = వండలిసీటిని, పయిన్ = ఉపరిభాగమునందు, తాల్చి = ధరించి, నదుల్ = ఏళ్లు, వెసన్ = వడిగా, వారిధిన్ = సముద్రమునందు, చొచ్చెన్ = ప్రవేశించినవి.

ఉన్నట్లే ఉండి నదులు పెచ్చుపెరిఁగివవై సముద్రముం జొచ్చుటను వర్ణించుచున్నాఁడు:- మేఘము పెళపెళయని కఠోరముగా నుఱుమఁగా భూదేవి భయముచే నదరినదై వైదూర్యమణి మొలకలనెడి పులకలు మేనంగలదై తనప్రాణేశ్వరుని సాగరమందు నిద్రించుచున్న శ్రీహరిని తటాలున కౌఁగిలించుటకై చాఁచెడుచేతులో యనునట్లుగా గందపుంబూఁతవలె చిక్కని వండు సీరొప్ప, ఆపూఁతయందుదలయెత్తిన గగుర్పాటువోలె ఆవండు నీటిమీఁద పచ్చిక తేలుచుండఁగా, పసిఁడిగాజులప్రోఁతవోలె కంకణాయు లనుపేరి నీటిపులుఁగులరొద మించఁగా, నదులు వడిగా సముద్రముం జొచ్చినవి.

స్త్రీలు భీరువులుగావున ఆకస్మికమహాధ్వనికి దద్దరిల్లుట సహజము: అట్టితఱిని కాంతుఁడు చెంతనున్న, నాతనిం దటాలున భయముతోఁ గౌఁగిలించుటయు సహజము. అట్టి ప్రియాస్వయంగ్రాహమునకు కాంతులు మిక్కిలి హర్షము నొందుదురు;—

‘త్వా ముద్వీక్ష్య స్తనితసమయే మానయిష్యన్తి సిద్ధాః,
సోత్కణ్ఠాని ప్రియసహచరీ సంభ్రమాలిఙ్గితాని.’ మేఘ.

‘పతపతా యటంచుఁ బవి ప్రోఁగ భీరువు
లులికి తావు దప్పు టుర్వి నిజము;
అట్లె యుతిమి నీవు వనఘూర్ణ యూరలింపు
మాపను నాదు పేరుటురమునకును.’ మదీయముపానాటకము.

‘విదూరశిలా’ - వైదూర్యమణి మేఘధ్వనిచే నంకురించునఁట—

‘విదూరభూమి ర్నవమేఘశబ్దా దుద్భిన్నయా రత్నశలాకయేవ.’ కుమార.

విదూర మని యొకపర్వతమునకుం బేరు, అందు వైదూర్యము ఉద్భవించును. ‘ఉత్పులకిని’ - ఉత్ = ఉద్గతములైన (మహాశబ్దము విన్నవెంటనే దేహమునం బొడమిన). ‘నిదుర’ = నారాయణుఁడు వర్షాకాలమునందు నిద్రలో నుండును; ఆషాఢశుద్ధైకాదశి మొదలు కార్తికశుద్ధైకాదశి పర్యంతము నారాయణునికి నిద్రాసమయము. ఆషాఢశ్రావణభాద్రపదాశ్వయుజకార్తికమాసములలో శ్రావణభాద్రపదమాసములు వర్షర్తువుగావున, వర్షర్తువు ఆ నిద్రాకాలములోనిది.

‘గణు’ - ఇదే ఫులు. ‘కంకణంపు’ - కంకణాయి జలపక్షి గావున దానికి జలాశయముచే ఉత్సాహము, దానిచేత కూఁత లెక్కువ. ‘వండు’ - మున్నె తాల్చియున్నట్టి దని మంచిగందంపుమైపూఁత పక్షమున భావించుకొనవలయును; నీటిపక్షమున అప్పుడే వచ్చిన దని భావించుకొనవలయును; భేదమును గణింపఁగూడదు. ఇట ఏకదేశవివర్తి రూపకము. ‘తేలఁగ’ - వండుచిక్కనిది గావున దానియందు పుల్లు తేలును. ‘పయిఁగ’ - క్రింద ప్రాఁతనీరు తేఁటదియున్న నుండుఁగాక యని ‘పయి’ ననుట; మఱి యిట విది చర్చనీయము.

ఆలింగనార్థమై బాహువులను ముందటికిఁ జాఁచిన నవి కడమదేహమునుండి కొంతదవ్వు చనును. ఇట సంభ్రమవశమున భూమియే కావున సంభ్రంబునం బడినపిమ్మట నదియే రూపమును గావునను, చాఁచె ననుట యెట్లు ఘటిల్లును? అని యాక్షేపము. సంభ్రములోఁగూడ కొంతదవ్వు నదీప్రవాహము చొచ్చుకొని పోవుచునే యుండును; పసిమిచే వండలి తెలియవచ్చుచునే యుండును; కావున చాఁచె ననుట సంగతమే. ‘వారిధి’ - హరినిద్రించుతావు:—

‘క్షీరామ్భోధే ర్జఠరమభితో దేహభాసాం ప్రరోహైః
కాలోన్మీలత్కువలయదళాద్వైత మాపాదయన్తమ్.
ఆతన్వానం భుజగశయనే కామపి క్షౌమగౌరే
నిద్రాముద్రాం నిఖిల జగతీరక్షణే జాగరూకామ్.’ భోజ. చం.

తే. కేకిషడ్జంబె దక్కఁ గోకిలపుఁబంచ
మం బఱుటఁ, దోయిపదరులు మఱి పొసఁగమి,
నదియుఁ బ్రియుఁ గూర్ప నదులచో నమృత మయ్యెఁ
బ్రోషితల చేరువకు నంపుబోటివోలె. 102

కేకిషడ్జంబె = నెమలియొక్క షడ్జస్వరము, దక్కఁగ = మిగిలియుండఁగా, కోకిలపుఁబంచమస్వరంబు = కోకిలయొక్క పంచమస్వరము, అఱుటఁగ = నశించిపోయి నందునను, తోయిపదరులు = మేఘముయొక్క గద్దింపుమాటలు, మఱి = అటుగాక, పొసఁగమిఁగ = అప్రియము అగుటచేతను, నదులచోఁగ = నదులకు, ప్రోషితలఁగ = దేశాంతరగతభర్తృకలైన చెలువలను, చేరువకుఁగ = భర్తకడకు, అంపుబోటివోలెఁగ = పంపెడుచెలివలె; అదియు = ఆకేకిషడ్జము సైతము, ప్రియుఁగ = కాంతుఁడైన సముద్రుని, కూర్పఁగ = పొందించుటకు, అమృతమయ్యెఁగ = హితమాయెను.

లోకములో భర్త దేశాంతరగతుఁడై రాకుండెనేని, తద్విరహాసహయైన భార్యను కుంటెనకత్తె యెవతెయేని తోడ్కొనిపోయి అతనితోఁగూర్చును; లేదా కోకిలకూజచే నుద్దీపితకామయై యాభార్య తానే తరలి యాతనికడకుం బోవును. ఆపక్షమున ఆకోకిలకూజయే దూతి.-అట్లు, గ్రీష్మకాలంబున నిగిరిపోయినవై, సముద్రమువఱకుం బోక నడుమనే యిగిరిపోయిన నదులు ప్రోషితభర్తృకలే - జలము తఱిఁగినందున విరహకృశలే-నదీభూతలైన యాప్రోషితభర్తృకలను తద్భర్తయైన సముద్రునికడకుం దోడ్కొని పోవుటకు కుంటెనకత్తెగా మఱియొకనది లేనందున కోకిలకూజాదియే విరహోద్దీపనముం గావించి భర్తకడకుం జేర్చుకృత్రిమదూతిగా నాచరింపవలయును. అది ఆకోకిలకూఁత యీఋతువున లేదాయెను. మఱి మేఘధ్వనులకే అట్లు ఈనదులు తరలిపోయి సముద్రుని కూడరాదా యనిన, అట్లుకదలించువస్తువులు అతిమనోహరములుగా నుండవలయును.

వాని దర్శన శ్రవణాదులచే సంభోగేచ్ఛ జనింపవలయును, అందువలన భర్తకడకుం బోవుట సంభవించును. మేఘధ్వనులు ఈఋతువున నున్నను కటువులేగాని ఇంపుగావు, కావున వానిని వినుటచేత తరలుట సంభవింపదు: మఱి సముద్రముకడకుం బోయినవే, దేనిచే పోయినవి అనిన, నెమలి కూఁతచేత ఉద్దీపితకామలై తరలి సముద్రునిం గలసినవి కావున కేకికేకయే వీనికిదూతి యైనది. - అనఁగా యీఋతువున కేకికూజ పికరుతియంత యింపుగా నున్నను, ఒకపాటి యింపుగానే యున్నది. ఉఱుము కటువుగా మ్రోయుచుండినది, నడుమనడుమనే యిగిరి పోయిన నదులు వెల్లిగొని సముద్రమునం బడినవి; అనిభావము - ఉపమాలంకారము.

'నిషాద ర్షభ గాన్ధార షడ్జ మధ్యమ ధైవతాః।
పఞ్చమశ్చే త్యమీ సప్త తన్త్రీకణ్ఠోత్థితాః స్వరాః॥
షడ్జం మయూరో వదతి పికః కూజతి పఞ్చమమ్.' అమ.

షడ్జము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, ధైవతము, నిషాదము, అని సంగీతశాస్త్రమున ఏఁడుస్వరములు చెప్పఁబడినవి. ఆసప్తస్వరములే 'సరిగమపదని' యను నక్షరములచే వ్యవహరింపఁబడుచున్నవి. అందు షడ్జమును నెమలి కూయును, పంచమమును కోకిల కూయును. 'తోయి' - తోయము అనఁగా జలము, అది కలదితోయి - మేఘము. 'అదియుఁ' - అది కూడ అనుటచే పంచమస్వరముకన్న షడ్జస్వరము ఇంపు తక్కువది యని సూచితము. అట్లే అనుభవంబును, కవివచనంబులును:—

'దాత్యూహాః సరసం రసన్తు, సుభగం గాయన్తు కేకాభృతః,
కాదమ్బాః కల మాలపన్తు, మధురం కూజన్తు కోయష్టయః,
దైవా ద్యావ దసౌ రసాలవిటపిచ్ఛాయా మనాసాదయన్
నిర్విణ్ణః కుటజేషు కోకిలయువా సంజాతమానవ్రతః.' సు. ర. భా.

'అమృతము' - మహోపకారక మనుట - గౌణలక్షణ - 'ప్రోషిత' - 'దేశాంతరగతే కాన్తే ఖిన్నా ప్రోషిత భర్తృకా' - ప్రోషిత భర్తృక యనుటకే ప్రోషితయనుట. నెమళ్లు వర్షర్తువునం గూయునని ఇంతకుముందే ప్రమాణము దత్తము. కోకిల వసంతర్తువునం గూయును:—

'కాకః కృష్ణః పికః కృష్ణః కో భేదః పికకాకయోః?
వసన్తకాలే సంప్రాప్తే, కాకః కాకః పికః పికః'.
'సురభౌ దోలాకోకిలమారుత సూర్యగతి తరుదలోద్భేదాః
జాతీతరపుష్పచయా మ్రమఞ్జరీ భ్రమరఝఙ్కారాః.' కా. క. ల.
'కలకంఠనికురుంబకములకు వాకట్టు విడిపింపవచ్చిన వెజ్జనంగ...
వసంతమేతెంచె సంతతోత్సవ మెలర్ప.' విక్రమార్క. 5. (3)
'భద్రం కృతం కృతం మౌనం కోకిలై ర్జలదాగమే,
దర్దురా యత్ర వక్తార స్తత్ర మౌనం హి శోభనమ్.'
'తథా వసన్త ఏ వాన్యభృతానాం ధ్వనితోద్భవమ్,
వర్షా స్వేవ మయూరాణాం రతం నృత్తం చ వర్ణయేత్.' కా. క. ల.

తే. తతతనువు రాహు సోమామృతంబు మ్రింగఁ
జక్రి దునిమినకొండగంటిచాయఁ బొలిచె,

నసితమేఘస్థమణిధను వాసుదర్శ
నం బనఁగ నింగిఁ బ్రతిసూర్యబింబ మలరె. 103

అసి...వు - అసిత = నల్లని - మేఘ = మబ్బునందు - స్థ = ఉన్నట్టి - మణిధనువు = ఇంద్రధనుస్సు, (ఎట్లొప్పె ననఁగా), తతతనువు - తత = విస్తీర్ణమయిన - తనువు = దేహము గలవాఁడయిన - రాహువు, సోమామృతంబుఁ = చంద్రుఁడనెడియమృతమును (అనిమేఘపరము), చంద్రుఁడు సన్నచే శ్రీహరికి తెలియఁబఱిచిన యమృతమును (అనిరాహుపరము), మ్రింగఁ = కబళింపఁగా, చక్రి = నారాయణుఁడు, తునిమిన మెడగంటిచాయఁ = ఖండించిన రాహు కంఠపుగాయంబో యనునట్లుగా, పొలిచెఁ = ఒప్పెను, ఆసుదర్శనంబు = నారాయణునియొక్క యాచక్రాయుధము, అనంగఁ = అనునట్లుగా, నింగిఁ = ఆకాశమందు, ప్ర ... ము - ప్రతి సూర్యబింబము = సూర్యబింబముయొక్క ప్రతిబింబము, అలరెఁ = ఒప్పెను.

మహాకాయ మయిననల్లమేఘము అమృతమువంటి చంద్రునిం గబళించుట, మహాకాయుఁడైన రాహు వనెడి నల్లని రాక్షసుఁడు మోహినీ రూపంబున నున్న శ్రీహరికి సన్నచే చంద్రుఁడు ఎఱుకపఱిచిన యమృతమును పానముచేయుటయో యనునట్లుగాను, ఆమేఘమునందలి యింద్ర ధనుస్సు శ్రీహరి చక్రాయుధముతో ఆరాహువు కంఠమును దెగనేయఁగా నయిన గంటియో యనునట్లుగాను, మింట ఆచెంతనున్న సూర్యుని ప్రతిబింబము రాహుకంఠమును శ్రీహరి తెగనేసిన యాయుధమైన సుదర్శనచక్రమో యనునట్లుగాను, ఒప్పుచుండెను. - ఉత్ప్రేక్షలు.

శ్రీహరి మోహినీరూపమున దేవతలకు అమృత మొసంగుచుండఁగా రాహు వనురాక్షసుఁడు దేవతలపంక్తిలో వారివేసమునం గూర్చుండి తానును అమృతపానము సేయుచుండఁగా, సూర్య చంద్రులు ఆమోసమును ఆమోహినీరూపంపు శ్రీహరికి సన్నలచే తెలుపఁగా నాతఁడు చక్రముచే వానిని మెడదునిమి రెండుతుండెములు గావించె ననియు, తునుమునపుడు అమృతము గొంతు దిగక ముందే తునిమినందున, శిరముమాత్రము అమృతపానముచేత యమరత్వ మొందెననియు, మొండెము నేలం బడిన దనియు భాగవతకథ, నిట ననుసంధానము చేసికొనవలయును.

'అమరవ్రాతములోనఁ జొచ్చి దివిజుండై రాహు పీయూషపా
నము సేయం, గని, చంద్రభాస్కరులు సన్న ల్సేయ, నారాయణుం
డమరారాతిశిరంబు చక్రహతిఁ దున్మాడెఁ; సుధాసిక్తమై
యమరత్వంబును జెందె మూర్ధము; తదన్యాంగంబు నేలం బడెఁ.'

ఆంధ్రభాగవతము. ౮. స్కం. 321

'చక్రి' - చక్రములోఁ దునిమె నని ధ్వని, 'గంటి' - ఇంద్రధను స్సంత పెద్దదిగా నుండునా యనిన, అందులకే 'తతతను' వనుట, మేఘుఁడును తతతనువే. మేఘుఁడు అమృతసదృశుని చంద్రుని మ్రింగుట యనఁగా చంద్రు నగపడనీయక మఱుఁగుపఱుచుటయే. 'అసిత' - రాహుసామ్యముకై; రాహువు నల్లనివాఁడు - 'కృష్ణాని కేశవః సీరి చీర చన్ద్రార్క రాహవః' కా. క. ల. 'మెడ' - మెడ గుండ్రముగాన దానిగంటి వలయాకారము, ఇంద్రధనుస్సును అట్టిదే. ఇంద్ర ధనుస్సు అర్ధవలయమే యనిన, - గంటి మన కెదురుగా నున్నది, అదిగల మొండెము నేలంబడి యున్నది. అందలి యాగంటిలో పైభాగమే మన కగపడును, క్రిందిభాగము నేల కంటుకొని యుండునట్టిది పర్వతాదులయడ్డముచేత మన కగపడదు;అని యూహించుకొనవలయును. 'తతతనువు'

అనటచే మొందెము పెద్ద దని తెలియుచున్నది. అందువలననే గంటియు వికాలమని యేర్పడు-చున్నది. - చక్రాయుధముగా సూర్యుం జెప్పక ప్రతిసూర్యకమును చెప్పుటయేమి? సూర్యునికి-ఉదయాస్తమయసమయములం దప్ప నెత్తుటం దోఁగినరూప ముండదు. ప్రతిసూర్యకమెందయి-ననో రక్తము అంటి జాతిపోవుచు వాదరయందు దోఁచుచును ఉన్నరూపము సిద్ధము. 'గంటి'ం జెప్పుట దానికి మణిధనువునకుంబోలె మూఁడువన్నె లుండును గావున; ఇంద్రధను రూపమ్ముచే గంటియందు ఆవన్నెలు తోఁచుచున్నవి; అవి ఎండినగంటియం దుండవు, మచ్చకట్టినదానియందు-చెప్పనే అక్కఱలేదు, కావున ఖండించినవెంటనే ఉండుతీరు చెప్పఁబడినది. ప్రతిసూర్యక లక్షణము.—

'ప్రతిసూర్యకః ప్రశస్తో దివసకృదృతువర్ణసప్రభః స్నిగ్ధః
వైదూర్యనిభః స్వచ్ఛః శుక్లశ్చ క్షేమసౌభిక్షః.
పీతో వ్యాధిం జనయ, త్యశోకరూపశ్చ శస్త్రకోపాయ,
ప్రతిసూర్యాణాం మాలా దస్యుభయాతఙ్కనృపహన్త్రీ,
దివసకృతః ప్రతిసూర్యో జలకృ, దుదగ్దక్షిణే స్థితోఽనిలకృత్,
ఉభయస్థః సలిలభయం నృప ముపరి నిహ న్త్యధో జనహా.' బృ. సం.

'సోమామృతంబు' - సోమునిం జెప్పిన కతమున రాత్రివృత్తమే యిటం జెప్పఁబడిన దని తలంప వలసినది లేదు. పగలును ఒకకొంతసేపు సోముఁ డగపడుటయుం గలదు.

చ. స్వరుఖరతాంబ్రసాహిరిపుజాలమదాచిరరుక్శిఖిప్రభా
కరకబకాచ్ఛవాస్స్రుతులకై లవణేక్షుసురాజ్యదధ్యుదా
కరములు దుగ్ధశుద్ధజలకంధులు నాఁ గలయట్టి సప్తసా
గరములు మేఘుఁ డానెనొకో కా యనఁగాఁ గనుపట్టె వీనిచేన్. 104

మేఘుఁడు, స్వరు...లకై - స్వరు = పిడుగునకు - ఖరతా = తీక్ష్ణతయు - అప్ = జలమునకు - రస = స్వాదుతయు - అహిరిపు = పాములశత్రువులైన నెమళ్లయొక్క - జాల = సమూహమునకు - మద = పొగరును - అచిరరుక్ = మెఱుపనెడి - శిఖి = అగ్నికి - ప్రభా - దీప్తియు - కరక = వడగండ్లును - బక = కొంగలును - అచ్ఛవాః = శుద్ధోదకముయొక్క - స్రుతులకై = కురియుటయు - అను వీనికొఱకు, లవ...లన్ - లవణ = ఉప్పు - ఇక్షు = చెఱకు - సురా = కల్లు - ఆజ్య = నేయి - దధి = పెరుఁగు - ఉదాకరములు = (వీనియొక్క) సముద్రములును, దుగ్ధ... యు - దుగ్ధ = పాలయొక్కయు - శుద్ధజల = మంచినీళ్లయొక్కయు - కంధులు = సముద్రములు, నాన్ = అని, కలయట్టి = ప్రసిద్ధములయిన - సప్తసాగరములున్ = ఏడుసముద్రములను, ఆనెనొకొకా = త్రాగినాఁడేమోగదా, అనఁగాన్ =అనియూహింపఁ దగినట్లుగా, వీనిచేన్ =పూర్వోక్తమైనస్వరుఖరతాదులచేత, కనుపట్టెన్ = తోఁచెను.

పిడుగు తీక్ష్ణతయు, నీటిమాధుర్యంబును, నెమళ్లమదంబును, మెఱుపుటగ్నుల దీప్తియు, వడగండ్ల (సంభవము), బకముల (యభివృద్ధి), స్వచ్ఛోదకవర్షణంబును, ఎట్లొప్పుచుండె ననఁగా, వానిని మేఘుఁడు లవణేక్షు సురా ఘృత దధి క్షీర శుద్ధోదక సముద్రములను త్రాగుటచే సాధించెనో యనునట్లొప్పుచుండెను. - హేతూత్ప్రేక్ష - యథాసంఖ్యాలంకారమును గలదు.

'లవణేక్షు సురా సర్పి ర్దధి క్షీర జలార్ణవాః' అని సప్తసముద్రములు పురాణప్రసిద్ధములు. వర్షర్తువున కాకులకును కొంగలకును కాంతి హెచ్చుట అనుభవసిద్ధము. 'వాఃస్రుతులకై' - ఇట 'వాఃస్రుతికిఁగా' అనిపూర్వముద్రిత పాఠము. ఇందలియేకవచనము 'వీనిచేఁ' అనుబహువచనాంతపదపరామర్శకు తగియుండదు కావున దానిని 'దీనిచేఁ' అని మార్పవలయును. అమార్పుచే అర్థగ్రహణమున ప్రయాసకలుగు నని 'వాఃస్రుతికిఁగా'అను నేకవచనపాఠము అందుసిద్ధమైయున్న బహుత్వముం బట్టి, బహువచనముగా 'వాఃస్రుతులకై' అనిమార్పఁబడినది. మత్పూర్వముద్రకులు నాలుగువ్రాఁతపుస్తకములందు 'లోనగు' ననియున్నపాఠమును 'నాఁగల' యని మార్చినారు. నేను ఈయేకవచనపాఠమును బహువచనముగాఁ బఠించినాఁడను. 'కరక', 'బక' అనుచో రాలుటయు శోభిల్లుటయు అనుక్తములే సందర్భానుసారమున నూహ్యములు. 'ఆసెనొకొ'-ఖరతాదులు వేఱుప్రకారమున నలవడనియంత స్ఫుటముగా నుండె నని భావము.

మ. తనిమం బచ్చ మెఱుంగుగోచియు మణీధనుర్వోజ్జ్వలాషాఢముం
గొని, పుట్టం గొడు గబ్బ నెమ్మిపురియాకు ల్విప్పి శబ్దంబు మిం
చ, నతస్ఫారరజోబలిత్వమున నుచ్చస్ఫూర్తి మిం దన్ని వే
ఘననీలాంగుఁడు గాంచెఁ బాదపతితౌఘంబుఁ మరుత్సృష్టముఁ. 105

ఘననీలాంగుఁడు = మేఘుఁ డనెడు నల్లనయ్య (నారాయణుఁడు - వామనమూర్తి యనుట) తనిమఁ =సన్నఁదనముతోడి (సన్నపాటి దైన), పచ్చ మెఱుంగు గోచియుఁ =పసుపువన్నె గల మెఱపనెడి (పసుపుకాంతిగల) కాపీనంబును, మ...ముఁ-మణీధన్వ=ఇంద్రధనుస్సనెడి,ఉజ్జ్వల= ప్రకాశమానమయిన, ఆషాఢముఁ = మోదుగుఁగోలయును, కొని = గ్రహించి, పుట్టఁ = పుట్టయందు - గొడుగు పుట్టగొడుగనెడి గొడుగు, అబ్బఁ = దొరకఁగా (దానిని ధరించి), నెమ్మిపురియాకుల్ = నెమలిపురు లనెడి (పుస్తక) పత్త్రములను, విప్పి, శబ్దంబు మించఁ = బిగ్గరగా ఉఱుముట యనెడి చదువుటతో కూడుకొన్నవాఁడై, నత...నఁ - నత = అణఁగిన - స్ఫార = మిక్కుటమైన,రజః = దుమారమనెడి (రజోగుణముగలవాఁడైన) - బలిత్వమునఁ = బలిచక్రవర్తి కలవాఁ డగుటతోఁ గూడుకొని, ఉచ్చస్ఫూర్తిఁ = ఉన్నతమయిన స్ఫురణముతో (ఉన్నతముగా పెరుఁగుటతో), మిఁ = ఆకాశమును, తన్ని = అధఃకరించి, వే = శీఘ్రముగా. మ...ముఁ - మరుత్ = గాలియనెడి (దేవతచేతను - బ్రహ్మదేవునిచేత ననుట), సృష్టముఁ = సృజింపఁబడినదైన, పాద...బుఁ - పాద = వానకాళ్లచే (పాదములయందు) - పతిత = పడిన - ఓఘంబుఁ = జలప్రవాహమును, కాంచెఁ =పడసెను.

నీలమేఘుఁ డనెడు వామనమూర్తి మెఱపనెడిపచ్చగోచి దాల్చి, ఇంద్రధను స్సనెడు ప్రకాశమాన పాలాశదండంబులం బూని,పుట్టగొడుగనెడుగొడుగు ధరించి నెమలిపురు లనెడుపుస్తకపత్త్రములను విప్పి, ఉఱు మనెడిపఠనధ్వని మించుచుండఁగా, రేఁగిన పెనుధూళి యనెడి రేఁగిన రజోగుణాతిశయముగల బలిచక్రవర్తిని అణంచి, ఎత్తుగా మింటం జెలంగుట యనెడి ఊర్ధ్వముగా మింటిపైకిఁ బెరుఁగుట కలవాఁడై, గాలి కదిలించుటచేత వానకాళ్లుగా రాలుచున్ననీటివెల్లి యనెడి దేవతాదత్తమయిన పాద్యజలప్రవాహమును పొందెను.—రూపకాలంకారము.

'తనిమ' - 'సూక్ష్మం దభ్రం కృశం తను' అమ. 'మణిః' - రూ. మణీ - 'ధను శ్చాపౌ ధన్వ శరాసన కోదణ్డకార్ముకమ్' అమ. 'నీలాంగుఁడు' - కేశవుఁడు నీలాంగుఁడు - 'కృష్ణాని కేశవః నీతి

తీర దద్వార్విక్కారాహః' శా.క.అ. 'ఓఘంబు' - జలప్రవాహము. 'పాతపలితౌఘంబుల' - ఓఘ శబ్దములోనే పలితార్థ మున్నందున 'పలిత' యనుపాఠము స్వీకరింపఁబడినది; 'ఓఘో బృన్దే ఽమ్భసాం రయే' అమ. 'మరుత్సృష్టముల' - బలినిబర్హణార్థము వామనమూర్తి పాదమును స్వర్గము పైకెత్తినప్పుడు బ్రహ్మ ఆతనిపాదములను తనకమండలూదకముతో కడిగినాఁడు:-

'తనపుట్టిల్లిది పొమ్మటంచు నజుఁడుం దన్నాభిపంకేరుహం
బు వీక్షించి నటించి యున్నతపదంబుం జూచి తత్పాదసే
చనముం జేసెఁ గమండలూదకములం జల్లించి, తత్తోయముల్
వినువీథిం బ్రవహించె దేవనదినా విశ్వాత్మకీర్తిప్రథన.' భాగవతము. ౮ (౬ - ౨౮).

క. ఘనవృష్టికతన ఘను లే । పున నలవల్మీకరంధ్రములు మూయఁగ నె
త్తినగొడుగు లనఁగ ఛత్త్రా । కనికాయం బవని నెల్లకడలం బొడమెన్. 106

ఫణులు=పాములు, ఘనవృష్టి కతనన్ = పెనువాన కారణముగా, ఏపునన్ = హెచ్చుగా, అలవల్మీకరంధ్రములు = వానిపుట్టలబొక్కలను, మూయఁగ నెత్తినగొడుగు లనఁగన్, ఛత్త్రాకనికాయంబు - పుట్టగొడుగుల సమూహము, అవనిన్ = భూమియందు, ఎల్లకడలన్ = అంతటను, (పుట్టలందెల్ల), పొడమెన్ = మొలచినది.

పాములు వానవెల్లును తమపుట్టలలోఁ జొరనీయక వాని క్రంతలను మూయుటకు పూనికతో నెత్తినగొడుగులో యన పుట్టలం దెల్ల పుట్టగొడుగులు పొడమినవి.—ఉత్ప్రేక్షాలంకారము.

'ఏపునన్' - సమయస్ఫూర్తితో నని భావము. 'వల్మీక' - అవి తమయిండ్లు గావున, అవి వెల్లి యయిన నివసించుట కష్టమగు నని; 'నికాయో నిలయో లక్ష్యే సముదాయే సధర్మిణామ్.' నానా.

ఉ. సారెకు మింట మేఘుఁడు నిజస్ఫురణం బడఁ గ్రూర మౌపురోం
గారకయోగ మూఁది తిరుగ, న్సకుటుంబముఁ దద్గ్రహంబు నెం
తే రుష ద్రొబ్బ నంతలును నింతలు నై పడు తన్నభశ్చ్యుతాం
గారశిఖప్రతానములకై వడి రాలె సురేంద్రగోపముల్. 107

మేఘుఁడు, మింటన్, సారెకున్ = మాటిమాటికి, నిజస్ఫురణంబు = తనయొక్క యేపు, అడన్ =నశించునట్లుగా, క్రూరము=కీడు గలిగించునది, ఔ=అగునట్టి - పురోంగారకయోగము= పురోంగారక మను పేరిగ్రహయోగము, ఊఁది = పూనికతో, తిరుగన్ = తనకెదురుగా సంచరించుచుండఁగా, ఎంతేని రుషన్ = అమిత కోపముతో, తద్గ్రహంబు = ఆయంగారకగ్రహమును, సకుటుంబము = కుటుంబముతోఁ గూడ, ద్రొబ్బన్ = పడఁద్రోయఁగా, అంతలును = పెద్దగుంపులును, ఇంతలును = చిన్నగుంపులును, ఐ, పడు = పడుచున్న - తత్ నభః చ్యుత అంగార శిఖ ప్రతానముల కైవడిన్ = ఆయాకసమునుండి అంగారకగ్రహముయొక్క నిప్పుఁగుల సమూహములు జాఱినవో యనునట్లు, సురేంద్రగోపముల్ = ఆరుద్రపురుగులు, (ఇంతలును అంతలును ఐ = చిన్న మొత్తములును పెద్దమొత్తములునుంగా), రాలెన్ = నేలకు రాలినవి.

పురోంగారకయోగముచేత అనావృష్టి కలుగును, అది మేఘునికి చేటు. అట్లు అతనికి చేటగునట్లు అంగారకుఁడు మాటిమాటికిఁ బురోంగారకయోగముగా చరించుటం గాంచి మేఘుఁడు

ప్రోధమునే ఆగ్రహములు కుటుంబములుగా కెలసి పడమటఁగా గ్రహమాత్రము మిక్కిలి చిన్న గుంపులు చిన్నగుంపులుగాను పెద్దగుంపులుగాను కలసి గూడినవో యనునట్లు ఆరుద్రపురుగులగుంపులు కాలినవి. - ఉత్ప్రేక్ష.

పురోంగారకగ్రహము గుండ్రముగా ఎఱ్ఱఁగా దప్పిడిమంత యుండఁగాను, దాని శిశువులు దానికన్నం జిన్నవిగాను, అట్లే గుండ్రనివిగాను, దాన్నికన్న ఎఱ్ఱఁగాను ఉండును; ఆరుద్రపురుగులును, గుండ్రముగా చిన్నవిగా ఎఱ్ఱఁగాను నుండును. కావున, వానిని అశిశువులకే పోల్చుట మిక్కిలి సొంపు. శిశువులు తునియలేని, తునియలు ఆరుద్రపురుగులవలెనే గుండ్రముగా నుండునని నిశ్చయము లేదు. మఱియు క్రిందఁబడి యివి చలించుచున్నవి, తునియలు చలింపనేరవు. కావున 'ఇంతలు నంతలు' ననుపదమునకు తునియలను అర్థముగాఁ జెప్పుట సరిపడదు. అంగారకేంద్రగోపములు రక్తవర్ణములు. "శోణాని భౌమభీమానాః ... తామ్రంవిద్రుమకుఙ్కుమే। ... । నక్షేన్ద్రగోపఃఖద్యోతాః ... శుకమర్కటయో ర్ముఖమ్." కా. క. ల. 'పురోంగారకయోగ' - 'పురోఙ్గారేత్వనావృష్టిః పురః శుక్రే ప్రవర్షతి.'

క. కాకోదరాహితుల వ । ల్మీకంబులఁ దూర్చె మెఱసి మేఘుం, డని గుం
పై కవగొని పొగడె ననఁ । భేకధ్వను లెసఁగె వృత్తభేదానుకృతిఁ. 108

మేఘుఁడు, కాకోదర అహితులఁ = తమకు శత్రువు లయినపాములను, మెఱసి = మెఱుపొంది, వల్మీకంబులఁ = పుట్టలయందు, తూర్చెఁ = తూఱునట్లు కావించెను, అని = అనెడు కృతజ్ఞతగలవై, గుంపు ఐ = సంఘీభవించి, కవగొని = రెండు తరగతులుగా ఏర్పడి, పొగడెను అనఁ = మేఘుని స్తోత్రము చేయుచున్నవో యనునట్లుగా, భేకములు = కప్పలు, వృత్తభేద అనుకృతిఁ = వేఱువేఱు ఛందోవృత్తములను అనుకరించుచు, ధ్వనించెఁ = అఱచెను.

మేఘుఁడు కప్పల శత్రువు లయినపాములను మెఱపు మెఱయించి పుట్టలోఁ దూర్చె నని కృతజ్ఞతవహించినవై కప్పలు గుంపై మేఘునిఁగూర్చి సంఘమై రెండు బృందములుగా ఏర్పడి ఒక బృంద మొకయించుక పలుకఁగా రెండవబృందము మఱియొకయించుక పలుకుటయు, మరల మరల నట్లే స్తుతించినవో యనునట్లుగా వేఱువేఱు వృత్తముల నవలంబించి ధ్వనింపం దొడంగినవి.—ఉత్ప్రేక్ష.

ఆసమయమున కప్పలు ఎదురెదురు బృందములుగా అఱచుచుండుట యెట్లుండె ననఁగా - మునిపీడాకరుని లవణాసురుని శత్రుఘ్నుఁడును, అట్టివానిని నరకాసురుని శ్రీకృష్ణులవారును, వధించిరే. అట్లే ఏప్రభువేని సాధుబాధకులను తెగటార్చిన, బాధపడినయాసాధువులు సంఘముగా పోయి యాప్రభువు నెదుర్కొని, తాము రెండుబృందములై వేదానువాకములను చిన్నచిన్న భాగములుగా త్రుంచుకొని, ఒకబృందము ఒకభాగముం బలికినవెంటనే రెండవబృందము రెండవ భాగము బలుకుటగాను, ఒకబృందము పలుకునప్పుడు రెండవది విశ్రాంతికై యూరకుండుటయుంగా, ఆపాలకుని ఎట్లు స్తుతింతురో అట్లే మహోపకారిని మేఘుని కప్పలు తమశత్రువులయిన పాములను పుట్టలలోఁ దూర్చివైచినందులకుఁగాను కృతజ్ఞతచే నుతించుచున్నవో అనునట్లుండెను; అని తెలివిడి.

'వల్మీకంబులఁదూర్చె' - పుట్ట నెక్కుట = పరాజయమును ఒప్పుకొని శరణువేఁడుటయే. రణరంగములో మొఱ్ఱవినఁబడదు గావున ఇట్టిపాడుకలు కల్పింపఁబడినవి. కావున నిట పరాజయ

కాలంగించి యనిభావము. ఈచేత బెట్టిదముగా పోరాడియిట్లోర్చెవాయనిన - 'మెంటసి' (శేకి క్కని), అనఁగా దృష్టమాత్రుఁడై; కనఁబడఁగానే కాకోదరుల వెడి భేకశత్రువులు పరాజయ మొప్పుకొని శరణు వేఁడందొడంగిరని యితని ప్రతాపోత్కర్ష వర్ణనము; మెఱుపును పాములు చూడ లేవు, దీపపు వెలుతురుంగూడఁజూడ లేవు. రాత్రి యింటం బాము కనఁబడిన, అది ఎటుకదలిన నటు దీపము నడ్డునూపి, పోనీయక ఆఁపి, కొట్టుట కెవరేని వచ్చునందాఁక రెండుగోడలమూల నిలిచియుండునట్లు చేయుట ప్రసిద్ధము. మెఱపు మెఱయఁగానే చూడలేక పాములు పుట్టలలోఁ జొచ్చును. 'గుంపై' - భేకజాతికెల్ల ఏకైకశాకోదరంబును ప్రబలశత్రు వగుటచేత అజాతివి అన్నియుఁ బొగడం జేరెననుట. వృత్తభేదము లెట్లనఁగా - 'ముద్దపవ్ ముద్దపవ్' - ఇవి మృగీ వృత్తమున రెండు పాదములు; 'తీసుకరా, తీసుకరా' - ఇవి బింబవృత్తమున రెండుపాదములు; 'తేరాపో తేరాపో' - ఇవి నారీవృత్తమున రెండుపాదములు. మండూకవృత్తములు ప్రాయికముగా సమవృత్తములుగానే యుండును. 'వాయు దుగ్ధ దీప మణ్డూకాదీనాం సర్పాః శత్రుః' అని కా. క. ల.

తే. మొగిలు మైచీకటుల నెక్క జిగిమెఱుఁగులఁ
బగలు రాతిరి రాతిరి పగలు చేసె;
సకలమును నిద్రపుచ్చు కేశవుని నిద్ర
పుచ్చుఘనునకు నిట్టి దద్భుతమె తలఁప? 109

మొగిలు=మేఘము, మైచీకటులన్=తన మేనియిరులు చేతను (నైల్యము చేత ననుట), ఎక్క జిగిమెఱుఁగులన్ = నిగుడుచున్న వైనడాల్గల మెఱపుల చేతను, పగలు = పగటిని, రాతిరి = రేయి గాను, రాతిరి=రేయిని, పగలుగాను, చేసెన్=కావించెను, తలఁపన్=అరయఁగా, సకలమును= సమస్తమును, నిద్రపుచ్చు కేశవునిన్ = నిద్రింపఁజేయు (లయమొందించు) నారాయణుని, నిద్ర పుచ్చుఘనునకున్ = నిద్రింపఁజేయు మేఘునికి (అతనికన్నను మహిమోన్నతుని కనియు), ఇట్టిది = ఈపాటికాలవిపర్యయము గావించుట, అద్భుతమె = ఆశ్చర్యమా (అశక్యము కాదనుట).

మేఘుఁడు తనయొడలినలుపనెడి చీకటిచేత పగటిని రాత్రిగా మార్చెను; అట్లు నిగుడు చున్న తన జిగి మెఱపులచేత రాత్రిని పగలుగా చేసెను. ఆలోచింపఁగా ఎల్లలోకములను నిద్ర పుచ్చువాఁడైన శ్రీహరిని నిద్రపుచ్చు మహిమోన్నతునికి మేఘునికి ఈపాటి కాలవిపర్యయ కర ణము ఒక యెక్కువ పనిగాదు. - కావ్యార్థాపత్త్యలంకారము - యథాసంఖ్యంబునుం గలదు.

మబ్బునలుపుచే పగలు రాత్రివలె చీకటిగా నుండెను, మెఱపులచే రాత్రి పట్టపగటివలె వెలుతురు గలిగియుండెను - అని భావము. నిద్రపుచ్చుట కేశవ పక్షమున లయమొందించుట.

'నాభిప్రరూఢామ్బురుహాసనేన । సంస్తూయమానః ప్రథమేన ధాత్రా
అముం యుగాన్తోచితయోగనిద్రః । సంహృత్య లోకాన్ పురుషోఽధిశేతే.' రఘు.
'సంభక్ష్య సర్వభూతాని కృత్వా చైకార్ణవం జగత్
బాలః స్వపితి యశ్చైక స్తస్మై మాయాత్మనే నమః.'

కావ్యార్థాపత్త్యలంకారము:—

'కైముత్యమునఁ దే నవ్యా । ర్థామననము కావ్యపూర్వ కార్థాపత్తిన్
నీమోవి బంధుజీవము । నే మోడుచు నన్యజీవ మెడపు టదిరియే.' అలం.

మేఘము కేశవుని నిద్రపుచ్చు ననుట - వర్షర్తువున ఆదేవుఁడు నిద్రించుచుండును. ఇందులకు ౧౦౧. టీక చూ.

తే. ధూళి యడఁగిన మఱి మింటఁ దోఁచె శంప,
జలధరద్రోణి మన్ను పర్జన్యుఁ డెత్తి
ఖనది ఖశ్రీవిభూషేచ్ఛఁ గడుగ మెఱయు
మృదుమహీగతవసురజోరేఖ యనఁగ. 110

ధూళి = దుమ్ము, అడఁగినన్ = రూపఱఁగా, మఱి = వెంటనే, పర్జన్యుఁడు = ఇంద్రుఁడు, జ...ణిన్ - జలధర = మేఘమనెడు, ద్రోణిన్ = దోనెయందు, మన్ను = మట్టిని, ఎత్తి = ఎత్తిపెట్టుకొని, ఖ నదిన్ = మిన్నేటియందు, ఖ శ్రీవిభూషా ఇచ్ఛన్ = ఆకాశలక్ష్మికి భూషణముచేయఁ గోర్కిగలవాఁడై, కడుగన్ = జలగడుగఁగా, మె...ఖ - మెఱయు = అందులో మెఱయుచుం గానిపించిన - మహీగత = భూమియం దుండినదైన - మృదు వసురజః = మెత్తని పసిఁడి పరాగముయొక్క - రేఖ = చాలు, అనఁగన్ = అనునట్లుగా, మింటన్ = ఆకాశమందు, శంప = మెఱపు, తోఁచెన్ = అగపడెను.

భూమిలో ధూళి ఎగసిపోవుటయు, అనంతరము మేఘమున మెఱపు మెఱయుటయు ఎట్లుండె ననఁగా - దేవేంద్రుఁడు ఆకాశలక్ష్మికి నగలు చేయించుటకై భూమిలోనిమంటిని ఎత్తి మేఘమనెడు దోనెలోఁ బెట్టుకొని ఆంకాశగంగలో జలగడుగఁగా, అందలిబంగారపు రేణువులు ఒక్కడం గూడుకొని రేఖగా మెఱయుచుం గానిపించెనో యనున ట్లుండెను. - ఉత్ప్రేక్షాలంకారము, రూపకానుప్రాణితము.

'శంప' - 'శమ్పా శత హ్రదా హ్రాది న్యైరావత్యః క్షణప్రభా' అను. 'ద్రోణి' - దోనె - జలగడుగువాఁడు మన్నుంచుకొని నీళ్లు మాటిమాటికిం బోయుచు గాలించుటకు ఆధారభూతమై దొన్నెయాకారముగా నుండునొకపాత్రవిశేషము. - ఆకాశలక్ష్మికి నగలు ఇంద్రుఁడు చేయింప నేమి యన - ఇంద్రుఁడు ఆకాశమునకు పతి: —

'రజ్జువల్లరి మీఁదఁ బ్రణయంబు గలదేని । యంతరిక్షంబేలు హరివరించు.' శృం.నై.4(78).
'యది త్వ ముద్బధ్నుమనా వినా నలం । భవే ద్భవన్తీం పతి రన్తరిక్షగామ్,
దివి స్థితానాం ప్రథితః పతి స్తతో । హరిష్యతి న్యాయ్య ముపేక్షతే హి కః' నై. 9.

'ఖలక్ష్మి' - 'నభోన్తరిక్షం గగన మనన్తం సురవర్త్మ ఖమ్' అను. 'ఖనదిన్' - ఆకాశగంగయందే - ఆకాశలక్ష్మియెదుటనే.

తే. స్థూలపరిపక్వకాననోదుంబరాగ్ర
రంధ్రముల వాననీరు సొరంగ వెడలె
మశకపంక్తులు దావధూమంబు లనఁగ
రచ్చ సేయంగ వెడలె విశ్రాంతి కనఁగ. 111

స్థూ...లన్ - స్థూల = వలుదలు - పరిపక్వ = పండినవియునైన - కానన ఉదుంబర = అడవిమేడిపండ్లయొక్క - అగ్ర = ఊర్ధ్వభాగమందలి, - రంధ్రములన్ = కన్నములనుండి,

వాననీరు, చొరంగన్ = దూఱఁగానే, మశకపంక్తులు = దోమలవరుసలు - దావధూమంబులన్ = కార్చిచ్చుల పొగలు, అణఁగన్ = రూపఱఁగానే, విశ్రాంతికై = శ్రమదీర్చుకొనుటకై, రచ్చసేయంగన్ - వెలువడినవో యనునట్లుగా, వెడలెన్ = వెలువడినవి.

లావులై పండిన యడవి మేడిపండ్లలోనికి వాననీరు సెత్తికన్నపుదారిని దిగఁగా, అందున్న దోమలు అచొక్కులలోనుండి బాఱుబాఱుగా వెలువడుట యెట్లుండె ననఁగా, దావాగ్నులు చల్లాఱి వానిపొగ లణఁగిన వని తెలిసికొన్నవై ఆదోమలు సుఖముగా విశాలప్రదేశములందు శ్రమతీఱ రచ్చచేయుద మని వెడలినవో యనున ట్లుండెను.

'స్థూల' - వర్షోదకము దొరగాయమీఁదం బడి యుంటటచే కాయ పెద్దదిగా ఎదుగును. 'కాననోదుంబర' - వర్షాకాలపుఁ జల్లగాలికి అడవిమేడి పండును.

'త్వన్నిష్యన్దోచ్ఛ్వసితవసుధాగన్ధసంపర్కరమ్యః
స్రోతోరన్ధ్రధ్వనితసుభగం దన్తిభిః పీయమానః
నీచై ర్వాస్యత్యుపజిగమిషో దేవపూర్వం గిరిం తే
శీతో వాతః పరిణమయితా కాననోదుమ్బరాణామ్.' మేఘ.

'ఉదుమ్బరో జన్తుఫలో యజ్ఞాఙ్గో హేమదుగ్ధకః' అమ. జంతుఫల మనుటకే 'మేడిపండు చూడ మేలిమై యుండును। పొట్టవిచ్చి చూడఁ బురుగు లుండు' అనుట. 'అగ్ర' - వానపరియుట పైనుండి గాన ఊర్ధ్వభాగమునందలి బిలములదారినే నీరు సొచ్చును. 'చొరంగ వెడలె' - నీరు నిండిన నిలువం జోటుండదు గావునను, నిలిచిన, మునుకచేతనో చలిచేతనో చావు గలుగునుగావునను. 'పంక్తులు' - కన్నము సన్నముగావున ఒకటివెంబడి నొకటిగానే వెలువడవలయును. - 'ధూమంబులణఁగన్' ధూమములు వానికి ప్రాణహరములు గావున.

'అటు చూడు మితని బాహారణికలు। వైరిధరణీశమశకసంహారమునకు...... ।
కారణం బైనధూమరేఖయునుబోని। ఘనశరాసనగుణకిణాంకము ధరించు.' శృం. 5 (౪6)
'అణఁగన్' - అడఁగిన వని దోమలకు ఎట్లు తెలిసినది? వాననీరు చొరఁగా తెలిసినది. 'ధూమంబు లడఁగన్' అంతవఱకు పొగచే కన్నులు మండు నని వెఱచి దాఁగియుండినవి. 'రచ్చ' - పూర్వము పండ్లలో ఇఱుకటములో నుండునవిగావున సుఖగోష్ఠి లేదు; వెలుపల నిపుడు కలిగినది. 'విశ్రాంతి' - పండ్లలో నున్నంతసేపు ఇఱుకటముచేత శ్రమమే. 'రచ్చ' - రథ్యాశబ్దభవము.

స్రగ్ధర. గ్రావాలం గేతకీకోరకకుటజరజోరాజి దూర్వాంకురశ్రీ
తో వీక్షింపన్ దినానుత్రుటి మఱుపడుచుం దోఁచు, చిట్లా తిరోభా
వావిర్భావంబులం బొయక పొరయ నభస్యాభ్రము ల్గప్పి, పై నెం
తే విప్పై పింఛికల్ బర్హిణులు దిరుగఁ, బెల్లింద్రజాలంబుఁ జూపెన్. 112

నభస్యాభ్రముల్ - నభస్య = భాద్రపదమాసంపు - అభ్రముల్ = మేఘములు, (పా. 'నభస్సభ్రముల్' - అభ్రముల్ = మేఘములు, నభస్సు = ఆకాశమును), కప్పి = ఆవరించి, గ్రావాలన్ = కొండలయందు, పైన్ = ఊర్ధ్వప్రదేశమందు, బర్హిణులు = నెమళ్లు, పింఛికలు = తమపురులు, ఎంతేని = మిక్కిలి, విప్పైవి = విప్పఁబడినవై (పురులను విప్పుకొని), తిరుగన్ = సంచరించుచుండఁగా, వీక్షింపన్ = జనులుచూచుచుండఁగా, దిన అనుత్రుటిన్ = పట్టపగలు ప్రతిక్షణమునను, కేత...జి - కేతకీకోరక = మొగలిమొగ్గలయొక్క (పుష్పములయొక్క

యనుటవలె) - కుటజ=కొండమల్లెలయొక్క-యు - శణ=శణాగముయొక్క - రాజి = పంక్తియు, దూ...లోక - దూర్వా = గరికయొక్క - అంకుర = మొలకయొక్క - శ్రీలోక = శోభలోక, మఱుంగుచుండక = కనఁబడకపోవుచును, తోఁచుచుండక = కనఁబడుచును, ఇట్లు = మఱుఁగుపడు నట్లును దోఁచునట్లును, ఔ = అగుటయనెడు, తిరోభావ = రూపుమాయుటను, ఆవిర్భావంబులక = పొడముటను, పాయక=నిరంతరము, పొరయక=పొందునట్లుగా, (పొందించుట యనెడి) ఇంద్రజాలంబు = కనుకట్టువిద్దను, పెల్లు = అగ్గలముగా, చూపెక.

మేఘము ఆకాశము నావరించుటయు, నెమళ్లు పురివిచ్చి ఆడుటయుం గలిగినయాసమయము నందు కొండలలో మొగలి కొండమల్లెల పుష్పాదియు గరికయొక్క పసరువన్నెయును పట్టపగలే చూచుచుండఁగానే క్షణము మఱుఁగిపోవుట,క్షణములో మరలం గనఁబడుటయు నెట్లుండెననఁగా, మేఘము గారడీవానివలెను, పురులువిప్పిన నెమళ్లసంచలనము వాఁడు నెమలికుంచె నాడించుట వలెను, ఆపుష్పాదియు గరికవన్నెయు పగలే క్షణక్షణము దృశ్యాదృశ్య మగుచుండుట వాఁడు తనవిద్యావిశేషముచే వానింబుట్టించుటవోలెను మాయముచేయుటయుం బోలెను ఒప్పుచుండెను. ఒకుమంబును గరికయు నెమలికుంచెలును ఇంద్రజాలసాధనములు.—రూపకాలంకారము.

ఆపుష్పాడియు ఆగరికవన్నెయు అదృశ్య మగుట మేఘము వర్షించుచున్నప్పుడును వానికి ఎండ వెలుతురు తగులనప్పుడును, దృశ్యము అగుట వర్షణము లేనప్పుడును ఎండవెలుతురు అంది నప్పుడును అని యూహించునది. 'గ్రావాణౌ శైల పాషాణౌ' అమ. 'కోరక' - మొగ్గలోని పుష్పాడి పర్వదు, వికసిల్లి విస్తృతమైనపువ్వులోనిది పర్యాను, కావున లక్షణచే పువ్వని యర్థము చేసికొనవలయును. 'కలికా కోరకః పుమాన్' అమ. కేతకి వర్షాకుసుమ మని చెప్పియున్నాము. కుటజంబు నట్టిదే:—చూ. కావ్యానుశాసనము.—

'దళత్కుటజకుట్మలః స్ఫుటితనీపపుష్పోత్కరః। నవప్రసవబాన్ధవః ప్రథితమఞ్జరీ ఖఞ్జనః
కదమ్బకలుషామ్బరః కలితకేతకీకోరకః। చలన్నిచుళసంచయోహరతిహన్త ఘర్మాత్యయః'-

'నభస్యము'-'స్యు ర్నభస్య ప్రౌష్ఠపద భాద్ర భాద్రపదాః సమాః' అమ.- 'నభస్యాభ్రములు' - శ్రావణభాద్రపదమాసములు రెండును వర్షర్తువగుటచేత ముదిరినవర్షామేఘము లనుట. మాకు దొర కిన వ్రాఁతపుస్తకములం దన్నిటను ఈపాఠమె యున్నది. 'ఇంద్రజాలము' - ఇంద్రునిమాయ అని వ్యుత్పత్త్యర్థము. 'జాలం గవాక్ష ఆనాయే క్షారకే దమ్భ బృన్దయోః' మేది.

తే. గిరులఁ దటజంబుతరువులఁ దొరఁగుపండ్లఁ
బుట్టె జంబూనదులు; గానఁ బొదవు మొగిలు
మేన నవి సోఁకునెడలు గామితేఁ దటిచ్ఛ
లంబునను శుద్ధజాంబూనదంబు లయ్యె. 113

గిరులక = కొండలయందు, తట జంబు తరువులక = దరులయందలి నేరేడు వృక్షముల నుండి, తొరఁగుపండ్లక=రాలుఫలములనుండి, జంబూనదులు=జమ్మేటులు, పుట్టెఁగానక=జనించి నవి గాన, పొదవు మొగిలు మేనక=ఆగిరులను కమ్ముకొనెడి మేఘము నొడలియందు, అవి=ఆపండ్లు, సోఁకునెడలు=తగిలినట్టిప్రదేశములు, గామితక=క్రమముగా, తటిత్ ఛలంబునక = మెఱుపనెడి మిషచేత, శుద్ధజాంబూనదంబులు = మేలిబంగారములుగా, అయ్యెక=మారినవి. [కొండలు -

కానన్ = అడవిలో, గిరులతటజంబుతరువులన్ = కొండలదరులయందలి నేరేడుచెట్లనుండి - అని యన్వయింతురు.]

కొండల దరులందలి జంబూవృక్షములపండ్లు రాలఁగా తద్రసముచేత జంబూనదులు పుట్టినవి గావున మేఘములు ఆగిరులను కమ్ముకొనఁగా వాని ఆఫలములు సోఁకఁగా, ఆసోఁకినతొడలు మెఱపు లనెడి మిషచేత బంగార మాయెను.—కైతవాపహ్నుత్యలంకారము.

'గిరుల ... అయ్యెన్' - గోళాధ్యాయమున—

'జమ్బూఫలావళిగళద్రస సంప్రవృత్త జమ్బూనదీజలయుతా మృదభూత్సువర్ణమ్।
జామ్బూనదం హి తదతః, సురసిద్ధసంఘాః శశ్వత్పిబ న్త్యమృతపాన పరాఙ్ముఖా స్తత్.'

ఒక్కనది అట్లు జనించినను ఈచెప్పిన బహుత్వము కవిప్రౌఢిసిద్ధము. ఈ క్రిందిభాగవతోక్తినిట ననుసంధించుకొనునది.—

ఆ. 'మేరుమందరములమీఁద జంబూఫలంబులు మహాగజాభములుగ వ్రాలి
యవిసినంతఁ దద్రసామృతంబల్లిన నమ్మహానగంబునందుఁ బొడమి.'

క. 'అనుపమ మగు జంబూనది యనుపేరను వెలసి లీల నరుగుచు నంతన్
ఘనత నిలావృతవర్షము పనుపడఁ దడుపుచును ధరణిఁ బ్రవహించుఁ దగన్.'(25).

ఉ. 'ఆనదినీటఁ దోఁగి పద నైనసుమృత్తి నిలార్కసంస్పృశన్
బూని కడు న్విపాకమునఁ బొందుచు శుద్ధసువర్ణ మైనజాం
బూనదనామ మొంది సురముఖ్యుల కెల్లను భూషణార్థ మై
మానుగ వన్నె మించి కడు మంచిదియై విలసిల్లు నెంతయున్.'

'త్వ య్యాసన్నే పరిణతఫలశ్యామ జమ్బూవనాన్తాః'
సంపత్స్యన్తే కతిపయదినస్థాయిహంసా దశార్ణాః' మేఘ.
'జమ్బూకుఞ్జప్రతిహతరయం తోయ మాదాయ గచ్ఛేః.' మేఘ.
'ఫలభరపరిణామశ్యామజమ్బూనికుఞ్జ। స్ఖలితతనుతరఙ్గా ముత్తరేణ స్రవన్తీమ్।
ఉపరివిఘటమానప్రౌఢతాపిఞ్ఛనీలః। శ్రయతి శిఖర మద్రే ర్నూతన స్తోయవాహః.'

అనిమాలతి.

'జంబూనది' = జమ్మేటు = నేరేటేఱు; (జంబువు వార్షికము.—)
'గామితిన్' - 'సురముఖ్యుల...యున్' అనునుద్ధృత భాగవతోక్తిని సూచించుచున్నది;
'కామితిన్' అనుపదములు నిస్సారములుగా నుంటచే పాఠ మిట్లు ఊహింపఁబడినది. శ్లేషము అనువర్థము శబ్దరత్నాకరసమ్మతము. ఎడలుగాన్ మితిన్ = చోట్లుగా మితిగా అని కొందఱు చెప్పుదురు.

తే. సురభిబడిఁ జన్న సప్తలాశోకకమల
కువలయామ్రాళికిఁ గదంబకుటజనీప
కకుభయూథిక లను సాయకములు మరున
కేను గల్గి గేదఁగిసురె యెక్కుడయ్యె. 114

మరునకున్ = మన్మథునికి, సురభిబడిన్ = వసంతమువెంబడి, చన్న = పోయిన - సప్త... కిన్ - సప్తలా = విరజాజి - అశోక = కంకేళి - కమల = తామర - కువలయ = కలువ - ఆమ్ర = మావి - అళికిన్ = అను[illegible]పువ్వుల- బాణముల) సమూహమునకు, (బదులుగా వర్షర్తువు నందు).

కదం...లు - కదంబ = కడిమి - కుటజ = కొండమల్లె - నీప = ధారాకదంబము - కకుభ = మద్ది - యూథికలు = అడవిమొల్లలు, (ఈపువ్వులు), అను - సాయకములు = బాణములు, పసు= పుడు, కలిగి = లభించి, కేతకిగుంచె = బంగారుమొగలి (రేకు) కటారి, ఎక్కుడు = అధికము (అంతరయాయుధము), అదియ్యెన్.

ఈఋతువులో మదనునికి విరహులగుండియల నవియించుటకు వసంతఋబాణభూతము అయిన నవమాలికాది పుష్పములు అయిదును లేకపోయినను, వానియంతజయము కలిగించు బాణములుగా కదంబాదికుసుమములు, ఐదు కలిగెను; ఇవిగాక కరకర కోయుటకు పసిండి మొగలియను చురకత్తి యొకటికూడ దొరకెను.—పరిణామాలంకారము. ఆయామని పువ్వులు ఐదింటివలె ఈవానకాలుపువ్వులు అయిదును కామోద్దీపకము లనియు, పైగా మొగలి వాని కన్నను నుద్దీపక మనియు భా. వసంతముకన్న వర్షర్తువే విరహిదుస్సహముగా నుండె ననుట.

'అరవిన్ద మశోకం చ చూతం చ నవమాలికా

నీలోత్పలం చ పఞ్చైతే పఞ్చబాణస్య సాయకాః.' అమ.

మొగలిపూవులకు - 'విరహిజనహృదయచ్ఛేదనక్రియా క్రకచంబులు వియోగి మర్మవిదారణ వ్యాపారకర్ణినారాచంబులు పాంథజనహృషీకమూచకశలాకలు నగు కనకకేతకీజాతంబులఁ జేరం జనుదెంచి' అని నైషధములో మొగలిపూవువర్ణన. 'ధారాకదమ్బో నీపఃస్యా ద్వ్రత్తఅస్తు కదమ్బకః' అని నీపకదంబములకు భేదము. మఱియు - 'త్వత్సంపర్కా త్పులకితఇవ ప్రౌఢపుష్పైః కదమ్బైః'; 'నీపం దష్ట్వా హరితకపిశమ్', 'వ్రజ వననదీతీరజాతాని సిఞ్చ న్నుద్యానానాం నవజలకణై ర్యూథికాజాలకాని' అను మేఘవచనముల చేత నివి వార్షికము లని స్పష్టము. - 'కకుభమును' వార్షికమే;

'సోయం శైలః కకుభసురభి ర్మాల్యవా న్నామ యస్మిన్

నీలః స్నిగ్ధః శ్రయతి శిఖరం నూతన స్తోయవాహః.' ఉ. రా. చ. 1

'సురెకటారి పిడెం బనశోభిలునుగ । రాని నామంబులై నిటలాగ్ని నేత్ర' ఆం. భా. 2 - (214)

క. నటనపర కేకిపాత్ర । స్ఫుటయవనిక లన మొగిళ్లు పొదవెన్ భూభృ

త్తటుల, నవి యాకు దిను చిట । పాటరవము సెలంగెఁ దాళములచప్పుడు నాన్.

నట...లు - నటనపర = నాట్యమందు వ్యాపృతము లైనట్టి (నటించుచున్న - అనుట) - కేకి = నెమళ్లనెడి, పాత్ర = నట్టువులయొక్క - స్ఫుట = వ్యక్తమైన, యవనికలు = పరదాలు, అనన్ = అనునట్లుగా, మొగిళ్లు = మేఘములు, భూ...లన్ - భూభృత్ = కొండలయొక్క (తేండ్లయొక్క అనియు) - తటులన్ = చఱియల (నెడునాట్యశాలల)ను, పొదివెన్ = కప్పెను, అవి = ఆమేఘములు, ఆకు దిను చిటపాటరవము = చెట్లయాకులను భక్షించుటలో కలుగునట్టి చిటపాట యనెడుశబ్దము, తాళములచప్పుడు నాన్ = కాలక్రియామానముల శబ్దములోయనట్లు చెలంగెన్ = ఒప్పెను.

కొండ లనెడిరాజుల చఱియ లనెడిప్రేక్షాగృహములందు ఆడుచున్న నెమళ్లనెడిపాత్రముల తెరలో యనునట్లు మేఘము లొప్పుచుండెను; అవి చెట్లయాకులను మేసెడిచిటపాటశబ్దము తాళము వేయు చప్పుడో యన నొప్పుచుండెను.—రూపకానుప్రాణితోత్ప్రేక్షాలంకారము.

'యవనికలు' - 'ప్రతిసీరా జవనికా స్యాత్తిరస్కరిణీ చ సా' అమ. 'యవనికా' అని యాంధ్రలిపిపుస్తకములోనిపాఠము - 'యవ న్త్యస్యామ్' దీనియందు కలసికొందురు - అని, వ్యుత్పత్తి. 'యుల్ మిశ్రణేఽమిశ్రణే చ' కవికల్పద్రుమము. - 'జవనికా' - 'జవ న్త్యస్యామ్' దీనియందు త్వరపడుదురు. - 'జారంపాపి' క. క. ద్రు. యవనికాశబ్దముంబట్టి హూణవిద్యాప్రవిష్టులిదానీంతనులు కొందఱు రూపకరచనాప్రయోగములను మనపూర్వులు యవనుల (గ్రీకుల) నుండి నేర్చినా రని వచింతురు. కాని యీరెండుశబ్దములను సంస్కృతధాతువులనుండియే వ్యుత్పన్నములనుగా పూర్వులు తెలిపియున్నారు. 'భూభృత్' - 'భూభృ ద్భూమిధరే నృపే' అమ. 'కటులన్' - ఈశబ్దముచేత ఏకదేశవివర్తి రూపకమర్యాదచే రంగప్రదేశములు సూచితములు.

'ఆకుదిను' - పెద్దలు ఒకానొకరు, మబ్బు ఆకులను తినునా? యని శంకించి, 'ఆకుదను' అని పఠింపఁదలఁకొనిరి. 'తిను' పాఠమే సరిగాని 'తను' పాఠము సరిగాదు. 'మేఘములు కొండలలో మేయును, సముద్రములో నీరు త్రావును' అని లోకులు చెప్పుదురు. తదనుగుణముగా నిటం గవనము. తినుట వాస్తవమే; ఎట్లన - కొండజనులు వర్షాకాలమున విస్తరులకుఁగాను అమ్ముకొనుటకు ఆకులకట్టలం దెచ్చిన, అయ్యాకులయందు మొఱ్ఱులును ఉండును; కడమకాలములందు అవి యుండవు; వారిని మంచియాకులను తెమ్మన్న, 'దొరకవు, ఇప్పుడన్నియు మబ్బుతిన్నయాకులే' అని చెప్పుదురు. మేఘములయొక్క జలబిందుల శైత్యాతిశయముచే అవి పడినచోట్ల ఆకు మాడును; మాడినచోట్ల బొక్క లేర్పడును. 'తాళముల' - ఒక్కొక్కదానిశబ్దంబును ప్రత్యేకముగా తెలియునట్లు రాలుచున్న వానచినుకులను చిటపొటచినుకు లందురు. ఆకులమీఁద పడినచో ఆశబ్దము అట్లే (చిటపొట) అనియే తప్పక వినఁబడును. వానిని తినుశబ్దమను లోకవ్యవహారము ననువదించి కవి తాళధ్వనిగా నుత్ప్రేక్షించినాఁడు. మఱి యీతాళములు ఖంగు ఖం గనిమ్రోఁగు కంచుతాళములు గావు; మ్రానిపలకతోఁ జేసిన చిటితాళములు, అట్లని చిటపొటధ్వనిసాదృశ్యముచేఁ దెలియుచున్నది.

చ. జలధర ముప్పుతోఁ బులు పొసంగు రసం బని యప్పయోధి నిం
పొలయఁగఁ గ్రోలి, పై దధిపయోధియుఁ గ్రోలఁగఁ, బ్రాఁచి దొటఁ బె
న్బులుసుఁ గరుళ్లు గ్రాయ, నవివో వడగండ్లన రాలెఁ, గానిచో
నిలఁ బడ వానిఁ దిన్నయపుడే చలిపండ్లు వడంగ నేటికిన్? 116

జలధరము = మేఘము, ఉప్పుతోన్ = ఉప్పుగలిపిన, పులుసు = పులుపు, రసం బొసంగు నని = రుచిని ఇచ్చును (రుచిగానుండును) అని, అప్పయోధిన్ = ఆ (యుప్పునీటి) సముద్రమును, ఇంపు ఒలయన్ = ప్రీతి వ్యాపించునట్లుగా (ప్రీతిపూర్వకముగా), క్రోలి = త్రాగి, పైన్ = దాని మీఁద, దధిపయోధియున్ = పెరుఁగుసముద్రమునుగూడ, క్రోలఁగన్ = త్రాగి, ప్రాఁచిదిబొటన్ = (ఆదధిసముద్రము) పురాతనమది అయినందున, పెనుబులుసుఁగరుళ్లు = రొద్దుఁబులుపుగల గడ్డలు, గ్రాయన్ = వెడలనుమియఁగా, అవివో = అగడ్డ సుమా, వడగండ్లు అనన్ = వడగండ్లను పేర, రాలెన్ = పడినవి; కానిచోన్ = ఆమాటసరిగాదేని. ఇలన్ = భూమిమీద, పడఁగానే, వానిన్ = ఆవడగండ్లను, తిన్నయపుడే = భక్షించినతక్షణమే, చలిపండ్లుపడంగన్ = పండ్లు గిట్టుకొనిపోవుటకు, ఏటికిన్ = వేఱుకారణములేదు.

ఫుల్లనిభోజ్యము ఉప్పుతో మిశ్రమయినచో కరము రుచించును గావున, అతలంపుతో సముద్రుఁడు ముందుగా ఉప్పుసముద్రమును త్రాగి పిదప పెరుఁగుసముద్రమును జుఱ్ఱఁగా, ఆ పెరుఁగు పేనాఁటి ప్రాఁచిది ఆగుటచేత దానిపులుపును ఆసముద్ర ప్రసిద్ధియుప్పు భేదింపలేమిచేతను, ఆ ప్రాఁచిపాసనయు ప్రాఁచిరుచియు దుస్సహ మగుటచేతను, వెంటనే మేఘుఁడు దానికరుళ్లను (అనఁగా త్రాగునప్పుడు పెద్దపెద్దగడ్డలచే పెరుఁగుగడ్డ గండము రాకుండ నమలి చిన్నచిన్న కండలుగాఁ జేసి మ్రింగిన యాకండలను) వాంతిచేసికొనఁగా, అవే వడగండ్లను పేర నేల రాలినవి. ఈమాట నిజముకానిచో ఆవడగండ్లను నోట వైచికొనఁగానే చలిపండ్లు పడుటకు కారణము లేదు.

‘అప్పయోధిఁ’ - ‘అ + పయోధిఁ’ అని ఛేదము చేయవలయును, ‘అప్ + పయోధిఁ’ అను ఛేదము సరిగాదు. శుద్ధోదకసముద్రము వేఱే యున్నందున, పయోధిశబ్దము రూఢిచే సముద్రమాత్ర వాచకముకావున ‘దధిపయోనిధి’ యనుట నిరాక్షేపము. పయస్ + ధి=పయోధి=‘ఇంపు’ - పెరుఁగును రుచిరుచిగా జుఱ్ఱవచ్చుననువాశచేఁ గలిగిన ప్రీతి - ‘ఒలయు’ ... ఇంపొలయు, ‘రసంబు’ - ‘రసో గన్ధరసే స్వాదే తిక్తాదౌ విషరాగయోః। శృఙ్గారాదౌ ద్రవే వీర్యే దేహధాత్వమ్బుపారదే.’ మేదిని. ‘త్రాయ’ - గౌణవృత్తిప్రయుక్త మగుటచే నిష్ఠ్యూతోద్గీర్ణాదికారికోక్త ప్రకారంబున అతిసుందరముగా నున్నది. ‘పెన్బలుసు’- ప్రాఁతాదికార్యముచే సరళాదేశము. ‘షా’ నిశ్చయార్థకము - ఉత్ప్రేక్షావాచకము. ‘చలిపండ్లు పడుట’ - చలివస్తువుతో సంపర్కముచేత పండ్లు దుస్సహవేదనాది వికారములపాలగుటకు చలిపండ్లుపడుట యని వ్యవహారము; కావున ‘చలిఁబండ్లు’ అని పఠించుట సమంజసముగాదు.

తే. అపు డసల్లకు డిగక మేఘాళి పొదువు
నచలములపైనె దొడ్డిక ట్టగుమృగాళి
జాడ చూపట్టె మీఁదిపర్జన్యధన్వి
నృపున కగుతెరవేఁటయాయిత మనంగ. 117

అపుడు = అవర్షములలో, అసల్లకుఁ = క్రింది బురదనేలలకు, డిగక = దిగిరానిదై (మృగాళికి విశేషణము), మేఘ ఆళి పొదువు అచలములపైనె = మేఘముల పంక్తి కప్పియున్న కొండలమీఁదనే, దొడ్డికట్టు అగు మృగ ఆళి జాడ = దొడ్డిలో ఆఁపుదలచేసినట్లు నిలిచియున్నట్టి జంతువుల సమూహముయొక్క ప్రకారము, (ఎట్లు చూపట్టెననఁగా), మీఁది పర్జన్యధన్వి నృపునకుఁ = ఆకాశమందున్న యింద్రుఁ డనెడి రాచవిలుకానికి (విలుకాఁడై యింద్రుఁడను పేర ఆకాశమం దున్న రాజునకు), అగు = ఏర్పడిన - తెరవేఁట యాయితము = తెరవేఁట సిద్ధముగుటయో, అనంగఁ = అనునట్లుగా, చూపట్టెఁ = కనఁబడెను.

ఆవర్షాదినములలో, క్రిందినేలలు బురదతో నిండియుండుటంబట్టి, బురదలో నుండలేని మృగములు క్రిందికిదిగక గుంపులుగా కొండలమీఁదనే దొడ్డిలో నున్నట్లు ఉండుటయు, ఆగుంపులచుట్టును కొండపై మేఘములు ఆవరించికొని యుండుటయును, ఎట్లుండె ననఁగా - మీఁద విల్లు ధరించి వేఁటాడ సిద్ధముగానున్న యింద్రుఁ డనెడిరాజునకు తెరవేఁటకై చేసినయాయితమో యనున ట్లుండెను. - ఉత్ప్రేక్ష.

‘అసల్లు’ - ఏ వ. అసలు. ‘దొడ్డికట్టు’ - పశుస్వాములు పసులను దొడ్డిలోనికిం దోలి పెండెము బిగించుట ప్రసిద్ధము. ‘పర్జన్యౌ రస దబ్దేన్ద్రౌ’, అమ. ధన్వము గలవాఁడు ‘ధన్వి’; ధన్వఁ’

'ధన్విక' అని పాఠాంతరములు. 'నృపునకు' - రాజునకే ఇట్టిది సాధ్యము, సామాన్యులకు సులభము కాదు. 'తెరవేఁట' - వేఁడు వేఁటాడుటకై పరిజనులు కొంత ప్రదేశమును తెరలతో నావరించి అందులోనికి జంతువులను తోలియుందురు. ఆవేఁట తెరవేఁట. 'అయితము' - ప్రాయికముగా విశేష్యనిఘ్నము, ఇచ్చటంబోలె విశేష్యముగా నయితము వ్యవహరింపఁబడును. 'చూడ (బర్జన్యధన్వి)' యను పూర్వపాఠమున యతిభంగము.

చ. తడి తల డిగ్గి ముంప, జడతం దుదఱెప్పలఁ గన్ను వీడి, పు
లొప్పొడుచుచు నీరు ముంగఱలపోలిక ముక్కులఁ గూడ, నోరఁ గొం
తొడియుచు గూఁటికట్ల సగ మొత్తుచు ఱెక్కవిదుర్పు మున్నుగా
వడఁకుటె గాక చేష్ట డిగె వక్షము పక్షులు జానువుల్ చొరన్. 118

ఆవర్షములలో గూండ్లలో పక్షులస్థితి - తడి=నీరు, తల డిగ్గి=తలమీఁదుగా జాఱి, ముంప=ఒడలంత వ్యాపింపఁగా, జడతన్ = కదలలేమిచే, తుదఱెప్పలన్ = ఱెప్పలతుదలయందు, కన్ను వీడి = వివృతముకాఁగా [పా. విచ్చి = తెఱచి], పుల్పొడుచుచున్ = ఱెప్పవేయక చూచుచు, నీరు, ముంగఱలపోలికన్ = ముంగఱ లనెడియాభరణవిశేషములవలె, ముక్కులన్ = ఊపిరి రంధ్రములయందు, కూడన్ = చేరఁగా, నోరన్ = నోటిదారిని, కొంత=సగము (కొంతపాటి నీటిని), ఒడియుచున్ = స్వీకరించుచును, సగము = ఆశేషించిన నీటిని, గూఁటికట్లన్ = గూఁటికట్లయందు, ఒత్తుచున్ = అద్దుచు, వడఁకుటెగాక = వణఁకుచుండుటయే గాక, ఱెక్కవిదుర్పు మున్నుగాన్ = ఱెక్క విదిలించుట సయితము లేకుండ, పక్షులు, జానువుల్ = మోఁకాళ్లు, వక్షము, చొరన్ = దూఱఁగా, చేష్ట = సంచలనాది క్రియను, డిగెన్ = మానినవి.

గూండ్లలో పక్షులు ఒడలంత ముణుఁచుకొని చలితీఱుటకుగా మోఁకాళ్లను ఱొమ్మునం బెట్టుకొని ఱెక్కనైనఁ గదలింపక ఏచేష్టయు లేక యుండినవి. అందుల విస్తరము - వాననీరు మున్నుగా తల తడిపి, పిమ్మట తలమీఁదుగా ఒడలంతయుం దడిపినది. అందువలన వానికి ఒడలు కొయ్యవాఱినది; ఆనీరే తలమీఁదుగా కన్నులం జొరఁగా అట దానిని సహింపలేకున్నను, వార్చివైచుటకు కన్ను తెఱవలేకుండినవి. లోని నీటిపోటుచే ఱెప్పలు కొంచెము తుదలను వీడఁగా పక్షులును ఆనీరు వడియుటకుఁగాను రవంతసేపు కనుదెఱచికొనియే యుండఁగా, ఆనీరు ముక్కు రంధ్రములమీఁదికి దిగఁజాఱి ముంగఱలవలె నచట నిలిచినది. అందువలన ఊపిరితిరుగక ఆనీటిని నోరుదెఱచి అందులోనికి కొంతస్వీకరించి తొలఁగించినవి; నోటిలోనికి రాక మిగిలి ముక్కు రంధ్రములకడనే యున్న నీటిని గూఁటికట్టెయకు అద్దివైచినవి. చలికి వణఁకుచుండినవి. - స్వభావోక్తి యలంకారము.__'ముంగఱల పోలికన్' - ఉపమ.

'పుల్పొడుచుట' నీరువడియుటకు. 'ముంగఱ' - సాధారణముగా ఒకటే ముత్తెముతో లేక ముత్తాదికముల గుత్తముగా, నుండును. పక్షికి శ్వాసము నాఁపుటకు ఒకబొట్టే చాలును. పెద్ద బొట్టని చెప్పవలసినదే లేదు. - 'ఒడియుచు' - ఒడియుట వెలువరించుటకే - ఒడిసి వెలువరించు నని భావము. 'చేష్టుడిగె' నని యొక పూర్వపాఠము - (ఉడిగెన్ = మానెను) తత్సమాకారమునకు సంధి దుష్టము), ఈరెండుపాఠముల గుణదోషపరీక్షను పీఠికయందుఁ గనునది. 'జానువుల్' - పక్షులకు మోఁకాళ్లు వెనుకకు వంగును, అవి వక్షముం జొచ్చుటయెట్లు? అనిన ఆమోఁకాలికోణము ఱొమ్మునకు తగులునట్లుగా నని భా. ముడ్డుకు గతిలేనివానికి జానువులచే పైకము చలి తీఱును.

'కాశ్మీరం జాయ ద్దివా కాంతః కృశాను స్సంధ్యయా రవిః ।
ఏకం శీతం తయా నీతం జాయతాంత్య కాంతభిః.'

'ఫుల్కొదుచు' - 'పులిపొదుచు' [= తెప్ప వేయక చూచు] అని పూర్వరూపము.

క. 'చప్పుడు సేయక సుజ్ఞతఁ । జప్ప ట్లిడుకొంచుఁ గొండ కురియల వెంటన్
జప్పళ్లకు బులబొడుచుచుఁ । జొప్పరయు మనీల వెట్టుచును శబరభటుల్॥' భల్లా. 8 ఆ. శ.ర.

క. చెందు నెఱసంజ కుంకుమ । క్రందునఁ గెంపెక్కు దివికి గాశ్మీరత రా,
నిందుశిలాత్వము రవి గని । యెం; దోయముఁ గురియ నేల యిటు గాకున్నన్?

చెం...నన్ - చెంది = ప్రాపించిన - ఎఱసంజ = ఎఱ్ఱని సంధ్య (సంధ్యారాగము) అనెడు - కుంకుమ = కుంకుమపువ్వుయొక్క - క్రందునన్ = దట్టంపుఁదనముచేత, కెంపు ఎక్కు = ఎఱ్ఱబాఱుచున్న - దివికిన్ = ఆకాశమునకు, కాశ్మీరత = కాశ్మీరదేశత్వము, రాన్ = కలుగఁగా, రవి = సూర్యుఁడు, ఇందుశిలాత్వము = చంద్రకాంతమణి భావమును, కనియెన్ = పొందెను; ఇటు గాకున్నన్ = ఈమాట మీరు సరిగా దందురేని, తోయము గురియ నేల = (సూర్యుఁడు) నీళ్లను దొఱఁగుటకు కారణ మేమి?

సంధ్యారాగమనెడు కుంకుమగానుండుటంబట్టి ఆకాశము కాశ్మీరదేశ మాయెను. అందువలన సూర్యుఁడు చంద్రకాంతశిల యాయెను. కాకున్న నీటిని గురియుటకు కారణమేమి?

కుంకుమపువ్వు కాశ్మీరంబునం బుట్టును, అందుననే దానికి కాశ్మీరజన్మ, కాశ్మీరము అని పేరులు వచ్చినవి. 'అథ కుఙ్కుమం । కాశ్మీరజన్మాగ్నిశిఖం వరం బాహ్లీకపీతనమ్' అమ.

"కాశ్మీరే జన్మాస్య ... 'కాశ్మీరం కుఙ్కుమేఽపిస్యాత్ టఙ్కపుష్కర మూలయోః'" మేదిని.—ఇందుశిలయు కాశ్మీరదేశోద్భవమే.

ఇందుశిల రాత్రిగదా స్రవించును; సూర్యుఁ డుండఁగా నదియెట్లు? అనిన సూర్యుఁడే ఇందుశిల యైనందున సూర్యుఁడు లేమిచే పగలుకానందున స్రవించుటకు ఆక్షేపములేదు. 'ఇందుకాంతంబుల నెబ్బంగిఁ గురిసెనో । నిష్యంద కీలాలనిర్ఝరములు.' శృం. నై. 8. (198).

చ. అలజలరాశినీటఁ బగ లర్కకరావళి చూలు దాల్పఁగా,
నలమిన యీర్ష్య రాత్రి ధవళాంశుకరాళులు తాము దాల్పఁ, ద
జ్జలముల నాన మూఁగికొనుచాడ్పున నాడి వహించెఁ జూలు మ
బ్బుల నిల ముంచునీలఘనపుంజమువల్ల బలాకమాలికల్. 120

పగలు = పగటియందు, అర్క కర ఆవళి = సూర్య కిరణ సమూహము, అలజలరాశి నీటన్ = ఆసముద్రుని నీటిచేత, చూలు దాల్పఁగాన్ = గర్భము ధరింపఁగా, అల...ర్ష్య - అలమిన = ముంచిన - ఈర్ష్యన్ = ఈసుచేత, రాత్రి = రాత్రియందు, ధవళాంశు కర ఆళులు = చంద్రకిరణ సమూహములు, తామును, తాల్పన్ = చూలు ధరింప గోరినవై, అంబులన్ = నీళ్లచేత, ఇలన్ = భూమిని, ముంచు నీల ఘన పుంజము వల్లన్ = నించునట్టి నల్లని మేఘముల సమూహముచేత, తజ్జలములకున్ = మేఘములలోని యాసంద్రంపు నీళ్లకు, ఆనన్ = త్రాగుటకు (లేక తగులునట్లుగా), మూఁగికొను చాడ్పునన్ = కమ్ముకొనుచున్నవో యనునట్లుగా, బలాక మాలికల్ = బెగ్గురుబారులు, ఆడి = సంచరించి (కామకేళిం దేలి అనియు), చూలు వహించెన్ = గర్భము దాల్చినవి.

పగలు సూర్యకిరణపంక్తి సముద్రోదకముచలన గర్భము ధరించుట కని, రాత్రి చంద్రకిరణపంక్తులు తాము కూడ జలముచే భూమిని ముంచెడి మేఘములు త్రాగి తెచ్చిన యాసముద్రోదకముచేత గర్భముదాల్చుటకై ఆమేఘముల యాజలములకు తగులునట్లు (జలములను త్రాగుటకై) మూఁగినవో యనునట్లు బలాకాశ్రేణులు మేఘములకడ జాడి (మేఘములతోఁ గ్రీడించి) చూలుఅం దాల్చినవి.—ఉత్ప్రేక్షాలంకారము.

జలరాశినీట అర్కకరావలి చూలుదాల్చును. - 'గర్భం దధత్యర్కమరీచయోఽస్మాత్' అని రఘు. 13వ సర్గలో సముద్రవర్ణనము. 'ధవళాంశు' - 'విధు స్సుధాంశుః శుభ్రాంశుః' అమ. 'శుభ్రాంశుండు సహస్రధారకలశస్ఫూర్తిన్ విజృంభించె' శృం. నై. ౩. ఆ. 'తజ్జలములన్' - మేఘమండలిజలము సముద్రముదే.

'ప్రవృత్తమాత్రేణ పయాంసి పాతు। మావర్తవేగా ద్భ్రమతా ఘనేన
ఆభాతి భూయిష్ఠ మయం సముద్రః। ప్రమథ్యమానో గిరిణేవ భూయః.' రఘు. 13 (14).

'జలములనానన్' అని పూర్వముద్రణ పా. 'జలముల కానన్' అని మూఁడువ్రాఁతపుస్తకముల పా. ఇందలి ఉపమిత్తియొక్క స్వారస్యము తెలుంగుటకై,—

'గర్భం బలాకా దధతేఽభ్రయోగా న్నాకే నిబద్ధావళయ స్సమన్తాత్.'

అను ప్రమాణమందలి 'యోగ' శబ్దమును—

'గర్భాధానక్షణపరిచయా న్నూన మాబద్ధమాలాః
సేవిష్యన్తే నయనసుభగం ఖే భవన్తం బలాకాః.'

అను మేఘశ్లోకమందలి 'గర్భాధాన' ప్రయోగమునుం బరికింపందగును. 'బలాక' - అమరకోశమందు 'బలాకా బిసకణ్ఠికా' అని స్త్రీలింగము పఠితమైనను, ఇట పుంలింగముగా నున్నది. ఇందుల కును బ్రయోగంబులు గలవు.—

'మేఘో జలార్ద్రమహిషోదరభృఙ్గనీలో। విద్యుత్ప్రభారచితపీతపటోత్తరీయః
ఆభాతి సంహతగృహీతబలాకశఙ్ఖః। ఖం కేశవోఽపరఇవ క్రమితుం ప్రవృత్తః.'మృచ్ఛ.

'అంబుల నిల ముంచు'-సముద్రముకూడ ప్రళయకాలమందు నీటిచే భూమిని ముంచునదే; చూలు దాల్చు ప్రస్తావముగాన, కవి 'ఆవళి,' 'ఆళులు,' 'మాలికల్' అని స్త్రీలింగశబ్దములం బ్రయోగించినాఁడు. 'వల్ల' - ఇది పంచమీ ప్రత్యయముగాదు, ప్రదేశవాచక మయినవలనుశబ్దమునకు రూపాంతరము; - పజ్జ, చెంత, కడ - అనువానివలె సామీప్యవాచకమైన శబ్దవిశేషము; - 'వల్లకాడు' - ఊరిప్రక్కనుండు కాడు అని వ్యుత్పత్త్యర్థము. 'చలిమల వల్ల (నుల్లసిలు చల్లఁదనంబు)' - 'మంచుకొండ ప్రదేశమందు' అని యర్థముగాని 'మంచుకొండ కారణమున' అని యర్థముగాదు. 'ధవళాంశుకరావళి' అని ఏకవచనపాఠము 'తాము' అను బహువచన సర్వనామముతోడి పరామర్శకు అనుకూలము గాదు, కావున కరాళులు, అని మార్పు చేయఁబడినది.

క. ఉఱుము విని యలకకై దివి। వెఱఁ బఱచుమరాళపటలి విడిచినఁ బడున
క్కఱచిన బిసలవవిసరము। తెఱఁగున వడగండ్లు ధవళదీధితి రాలెన్. 121

ఉఱుము విని, అలకకై = అలకాపురముంగూర్చి, దివిన్ = ఆకాశమందు, వెఱన్ = భయముచేత, పఱచు[illegible]పటలి = వేగమునం బోవుచున్న హంసలసమూహము, విడిచిన = వదలిన, ఆక

ఱచిన బిస లవ విసరము రెఱఁగునన్ = కఱచినట్టి యాతామరతూఁటి ఖండముల సమూహమో యనునట్లుగా, వడగండ్లు, ధవళ దీధితిన్ = తెల్లని కాంతిగలదై, రాలెన్ = రాలినవి.

ఉఱుమును విని దానికి భయపడి అలకాపురమునకు మింట వడివడిగా పఱతెంచుచున్న హంసల సమూహములు, తినుటకై కఱచియు, భయకారణముచేత తినక క్రిందికి వదలిన తమ్మితూఁడల తునియలమొత్తములో యనునట్లుగా వడగండ్లు తెల్లఁగా రాలినవి.—ఉత్ప్రేక్ష.

'హంసా నదన్మేఘభయా ద్ద్రవన్తి', 'హంస సంసదపి మానసంప్రతి ప్రస్థితా వియతి మానసం ప్రతి' - ఘటకర్పరుఁడు. అలకానగరంబును మానససరస్సును కైలాసమం దున్నవి.
'అ స్యోద్యానం చైత్రరథం పుత్రస్తునలకూబరః। కైలాసః స్థాన మలకా పూః' అమ.

'కైలాసశిఖరే రామ మనసా నిర్మితం సరః।
బ్రహ్మణా ప్రాగిదం యస్మాత్ త దభూ న్మానసం సరః.'
'హేమాంభోజ ప్రసవి సలిలం మానస స్యాదదానః...।
నానాచేష్టై ర్జలద లలితై ర్నిర్విశే స్తం నగేన్ద్రమ్.' మేఘ.
('నగేన్ద్రం కైలాసమ్.' టీక.)
'త స్యోత్సఙ్గే ప్రణయినఇవ స్రస్తగఙ్గాదుకూలాం।
న త్వం దృష్ట్వా న పున రలకాం జ్ఞాస్యసే కామచారిన్॥' మేఘ.
('తస్యకైలాసస్య' అని టీక.)

క. తటిదుత్సారితఫణభృ । త్పటలి నిరన్నంబు లయ్యుఁ దక్కవు బర్హుల్
నటన; మతిహర్ష హేతూ । త్కటలాభం బిడునె మది క్షుధ న్నిర్వ్యట్టున్? 122

బర్హుల్ = నెమళ్లు, తటి...లిన్ - తటిత్ = మెఱపులచేత - ఉత్సారిత = తఱిమివైవఁబడిన - ఫణభృత్ = పాములయొక్క - పటలిన్ = సమూహముచేత, నిరన్నంబులు = అన్నహీనములు, అయ్యున్, నటనము = ఆటను, తక్కవు మానవు, మది = అట్లేలయన, అతి...బు - అతి = మిక్కుటమయిన - హర్ష = సంతోషముయొక్క - హేతు = కారణముయొక్క - ఉత్కట = మెండయిన - లాభంబు = ప్రాప్తి, క్షుధన్ = ఆఁకటిని, నిర్వట్టున్ = దప్పిని, ఇడునె = కలిగించునా.

నెమళ్లకు పాములు ఆహారములు; ఆపాములు మెఱపులకు వెఱచి బొఱియలందు దాఁగినవి. అందువలన నెమళ్లకు మేఁత లేకపోయినది. అట్లు పస్తులోనుండియు నెమళ్లు నటనము మానలేదు. అది ఎట్లన - అతిసంతోషకారణము కలిగినప్పుడు ఆఁకలిదప్పులు తోఁపవు. అట్లేవానికి మేఘోదయము, ఉఱుములు, మెఱుములు, వానలుం గలిగినందున ఆఁకలి దోఁపలేదు. - అర్థాంతరన్యాసాలంకారము, విభావనాలంకారంబునుం గలదు

'కామరుగ సామాన్య విశే । షము లన నర్థాంతరన్యసనభూషణ మా
ద్యుమణిని బాము గ్రసించున్ । గమలభవుని వ్రా లెవండు గడవఁగ నేర్చున్.' అలం.
'కారణములేక యసకల । కారణమునకు బ్రతిబంధకంబుండ నత
త్కారణమునను విరుద్ధపుఁ । గారణమునఁ గృతి జనింపఁగ విభావన యా.' _ అలం.

సీ. (క). రవిఁ జూచి కుడుచువారలకును గృకలాస
 ములకును దృష్టి మిన్నులనె నిలిచె;
(ఖ). సంధ్యార్ఘ్యదాయిద్విజశ్రేణి కిలు సేరు
 మొదవులకును భ్రాంతి మది జనించె;
(గ). హాలజీవిసందోహములకు బలాకికా
 విసరంబులకు మంచి వేదలు దొరకె;
(ఘ). నెలమిఁ బొల్పయూధికలకు సంతలకూట
 ములకును మఱి విచ్చుమొగ్గ లొదవె;
తే. (ఙ). నతిథిసంఘంబునకు నీవినట్టిగొనుప
 కడుపులేఁగలగుమికి వాకట్టు లెసఁగె;
(చ). మట్టమిద్దెలవారికి మరుపనులకు
 నెలఁతఁ బాసినవారికి నిదుర చెడియె. 123

(క). రవిన్ = సూర్యుని, చూచి, కుడుచువారలకును = భుజించువారికి (సూర్యుని చూచి ననే గాని కుడువనివ్రతము గలవారికి అనుట), కృకలాసములకును = తొండలకును, దృష్టి = చూడ్కి, మిన్నులనె = ఆకాశమువంకనే, నిలిచెన్ = ఉండెను;

పూర్వోక్తవ్రతవంతులు మేఘావరణము తొలఁగినదేమో సూర్యుఁడు పొడచూపుచున్నాఁడేమో కనుంగొనుటకు మింటిని మాటిమాటికి చూచుచుండిరి; ఈఋతువున ఉన్నతప్రదేశము లెక్కి నిక్కి సూర్యుని చూచుచుండుట తొండలకు సహజప్రవృత్తి; దీనిచేత ఆసన్నవృష్టి సూచితము;-

'తరుశిఖరోపగతాః కృకలాసాః । గగనతలస్థితదృష్టినిపాతాః
యది చ గవాంరవివీక్షణ మూర్ధ్వం । ప్రపతతి వారి తదా న చిరేణ'. బృ. సం. 27 (8).

(ఖ). సం...కిన్ - సంధ్యా = సంజతఱియందలి - అర్ఘ్య = అర్ఘ్యోదకమును - దాయి = ఇచ్చువారైన - ద్విజ = విప్రులయొక్క - శ్రేణికిన్ = వరుసకును (సమూహమునకు ననుట), ఇల్లుచేరు - మొదవులకునున్ = పాడియావులకును, మదిన్ = మనస్సునందు, భ్రాంతి = సంధ్యాకాలముయొక్క భ్రమ, జనించెను.

'శుచిర్వాప్యశుచిర్వాపి కాలే సంధ్యాం సమాచరేత్' అనువిధిచేత ద్విజులకు కాలమున సంధ్యవార్చుట ప్రధానముగావునను, పాడియావులు సంజవేళ దూడలకు పాలిచ్చుటకై త్వరపడుచుండును గావునను, ఆధ్యానముచేతను సూర్యుఁ డగపడమిచేతను ఆభ్రమ కలుగును.

(గ). హాల...కున్ - హాల = నాఁగటిచేత - జీవి = జీవించువారియొక్క (సేద్యగాండ్రయొక్క) - సందోహములకున్ = సమూహములకును, బలాకికావిసరంబులకున్ = బెగ్గురులసమూహములకును, మంచి వేదలు = అనుకూలమైన చల్లకములును (ఇవి హాలజీవులకు), గర్భాధానంబులును (ఇవి బలాకలకు), దొరకెన్ = లభించినవి.

సేద్యగాండ్రు భూమి తడిసియుండుటచేత చక్కఁగా దున్ని విత్తనములు చల్లిరి; బలాకలు కలుగులేక మేఘము లుఱ్ఱలుచున్నందున చక్కఁగా గర్భముధరించినవి. - 'వెద' యనుశబ్దము తిర్య

గ్జంతువుల గర్భాధానమునకే పేరుగాని మనుష్యాదుల గర్భాధానమునకు పేరుకాదు. 'బలాక' యే బలాకిక. 'సమూహ నివహవ్యూహ సందోహ విసర వ్రజాః' అను.

(ఘ). మఱి = మఱియు, ఎలమిన్ = ఇంపుగా, పొల్చు అగు యూథికలకున్ = చెన్నారెడు నడవిమొల్లలకును, సంతలకూటములకును = సంతలకూడికలకును, విచ్చుమొగ్గలు = (మొల్లల పక్షమున) వికసిల్లుటయు - (సంతలపక్షమున) జనులు సంతవదలి ఎక్కడివారక్కడకి పోవుటయు, ఒదవెన్ = కలిగెను.

యూథికలు వార్షికము లని నిరూపితమే. 'కూటములు' - ఏ. వ. కూటమి - కూడుధాతువునకు కృదంతము.

(జ). అతిథి సంఘంబునకున్=భోజనార్థమై ఒకరియింటికిం బోవు తెరువరుల సమూహమునకును, ఈనినట్టి - ఎనుప కదుపు లేఁగల గుమికిన్=గేదెల మందయొక్క లేఁగదూడల మొత్తమునకును, వాకట్టులు = నోటికట్టులు, ఎసఁగెన్ = కలిగినవి.

వర్షప్రతిబంధకముచేత అతిథులు అన్నమిడుగృహస్థులయిండ్లకు పోలేక ఏచావడిలోనో పస్తు పడియుండిరి. గేదెల లేఁతదూడలు చలికి దవుడలును నాలుకయు జడనుపడినందున పాలు కుడుచుకొనలేక పస్తుండినవి.

'అతిథి' - 'స్యురావేశిక ఆగన్తు రతిథిర్నా గృహాగతే' అను., 'అతతి గచ్ఛ తీ త్యతిథిః' అని వైయాకరణులు; అస్థితిచే అతిథి యనఁబడు నని మనువు;

'ఏకరాత్రం తు నివస న్నతిథి ర్బ్రాహ్మణః స్మృతః
అనిత్యం హి స్థితో యస్మా త్తస్మాదతిథి రుచ్యతే.' 3 (102).

'కదుపు' = ఏకజాతి పశుపక్ష్యాది సమూహము; 'ఈనినట్టి' - దూడలు మిక్కిలి లేఁత వనుట.

(చ). మట్టిమిద్దెల వారికిని, మరుపనులకున్=మదనవ్యాపారములకై, నెలఁతన్=కాంతను, పాసినవారికిని,...

గచ్చుచేసిన మిద్దెలు వానకు ఉరియవు; మట్టిమిద్దెలలో క్రిందఁబరున్నవారిపై ఆమట్టితోడి వాననీళ్లు పడుచుండును. అందువలన వారినిద్ర చెడును. అన్ని ఋతువులలోను వర్షర్తువు ఎక్కుడుగా కామోద్దీపకము గావున అఋతువులో కాంతావియుక్తులకు నిద్రపట్టదు.

సీసమందలి ప్రతిపాదమందును గీతార్థములందును తుల్యయోగితాలంకారము, పద్యమున ఉపమాలంకారము వచ్చినది. సీసద్వితీయపాదమున భ్రాంతిమంతము కాదు, సాదృశ్యకారణముచేత ఒక వస్తువును మఱియొకవస్తువుగాఁ గొనుట భ్రాంతిమదలంకారముగాని భ్రమయెల్ల భ్రాంతిమదలంకారము కాదు.

'ఒకటని ధర్మము నుడువుట । ప్రకృతములకె యితరములకె; ప్రగుణుల కెనచే
యుకథన; మఱిమిత్త్రులయెడ । నొకచేవర్తనము, తుల్యయోగిత సాల్గా.
తోఁగ విరహిమగయూ బ్రబలెన్, । మగువజిగికి పెంపుఁగు నెలయు మనకలు, నీచే
నగు దానమె చెలి కరికిన్, । దొఁగచెలి మరుఁడీవు రూపధుర్యులు భూపా.' అలం.

ఉ. కాలునిదున్న నంది నయి గంటలు దున్నక మంటి నా, సుహా
కాలునినంది దున్న నయి కర్దమమగ్నత లేక మంటి నా,

హాలికు లెన్నఁడుం దెగనియౌరులచేలును జౌకుమళ్లనుం
గా లలి నేరు సాఁగి రిలఁ గల్గుపసిం గొని పేద మున్నుగన్. 124

కాలునిదున్న=యముని దున్నపోతు, నందిని అయి=(నేను) నందీశ్వరుఁడ నయి, గంటలు= అవురుదుబ్బులను, దున్నక, మంటిన్ = బ్రతికితిని, నాన్ = అనునట్లును, మహాకాలుని = శివునియొక్క - నంది - దున్నను అయి = (నేను) దున్నపోతనుగా నుండి, క...త - కర్దమ = బురదయందు - మగ్నత = దిగఁబడుట, లేక, మంటిన్ = బ్రతికితిని, నాన్ = అనునట్లుగా, హాలికులు = సేద్యగాండ్రు, పేద మున్నుగాన్ = పేదలు సయితము, ఎన్నఁడున్ = అంతకు పూర్వ మెప్పుడును, తెగని ఔరులచేలును = నాఁగటికి పెల్లగిల్లని యవురుగడ్డిగలపొలములును, జౌకుమళ్లునున్ = బురదకయ్యలును అగునట్లుగా, ఇలన్ = పుడమిలో, కల్గుపసిన్ = ఉన్నపసరములను అన్నిటిని, కొని = పూంచి, లలిన్ = సంతోషముతో, ఏరు సాగిరి = ఏరువాక గావించిరి.

ఆసువృష్టులచేత పల్లపునేలలుమాత్రమే గాక మెఱకబీళ్లుగూడ మెత్తఁబడినందున, భూమి యెల్ల దుక్కికి అలవియైనది. అందువలన, నెఱవేఱిన యపరిమితపు దుక్కి యె ట్లుండెననఁగా:— యమునిదున్న తాను నందియై యుండెనేని సేద్యగాండ్రు తన్నుం దోలుకొనిపోయి నాఁగటికి కట్టి యవురుగంటలు దున్నింతురు, నందిని కానందున ఆకష్టము తనకుఁ దప్పినదనియు; పరమశివునినంది తాను దున్నయై యుండిన తనచేత దమ్ము దున్నింతురు, అది కానందున ఆకష్టము తనకు తప్పినదనియు, సంతసించుచుండిన వనునట్లుగా ఎక్కడెక్కడి పసరములనుం దోలుకొనివచ్చి నాఁగటికి కట్టి దున్నుటలో ఎన్నఁడును నాఁగటికి తెగనియవురుగడ్డిదుబ్బుల పొలములను దున్నుటకు పరమశివునివాహన మయిననందినిం గూడను, దమ్ముదుక్కికిఁగాను యమునివాహనమయిన దున్నను సయితము, కొనిపోయికట్టి దున్నిరి;—అను నట్లుండెను.

దున్నలకు మెఱకదుక్కి కష్టము, ఎడ్లకు రొంపిదుక్కి కష్టము. వెలిదుక్కికి ఎడ్లను ఎక్కడెక్కడివానిని హాలికులు తెచ్చుకొనువిధమును చూడఁగా నంది తన్నుంగూడఁ గొనిపోవుదురని భయపడునట్లును; రొంపిదుక్కికి దున్నలను కొనిపోవువిధము చూడఁగా యమునిదున్న తన్నుం గూడఁ గొనిపోవుదు రని భయపడునట్లును ఉండెను. భూమిలో నొక్కదున్న నేని ఒక్కయెద్దు నేని వదలక ఉన్నవానినెల్ల కట్టి దున్నిరని భావము. తమ్ముం గొనిపోవుదు రని యారెండును తలంచెనోయనునట్లు అనుట.—ఉత్ప్రేక్ష.

ఈబుద్ధిచే శ్రీయామునాచార్యులవారి ధర్మపరిపాలనమును పాండ్యాదులు వైష్ణవులైనందులకు తద్దేశముపై శ్రీహరికిం గలిగిన కృపాతిశయమును సూచితములు.

‘హాలికులు’ - ‘ఖనతి తేన తద్వోఢా స్యేదం హాలిక సైరికౌ’ అమ. (హలముతో త్రవ్వెడు వాఁడు అని వ్యు.). ‘గంట యనఁ బైరుదుంపయు ఘంట యొప్పు’ ఆం. భా. నానా. (58). ‘ఏరణాభిద మౌరునా వెలయు’ ఆం. భా. 2 (75).

క. వరఁజొబడి రొంపిఁ ద్రొక్కం, । జరణంబులఁ జొట్టి పసిఁడి చాయకడుపులం
బొరి నీరుకట్లె లమరెను, । బిరుదులు హాలికులు దున్నఁ బెట్టిరొ యనఁగన్. 125

హాలికులు = నాఁగటితోదున్నెడు వాండ్రు, దున్నన్ = దున్నుటకు, బిరుదులు = ఉత్కర్ష చిహ్నమాలైన పెంధేరములను, పెట్టిరో = తొడిగినారో, అనన్ = అనునట్లుగా, (రొంపి

దుక్కిలో), కరఁజాబడిన్ = గనిమవెంబడి, రొంపిన్ = బురదను, త్రొక్క = త్రొక్కఁగా, నీరుకట్టెలు = నీరుకట్ట్రపాములు, చరణంబులన్ = హాలికులపాదములకు, చుట్టి = చుట్టుకొని, పసిఁడి చాయకడుపులన్ = బంగారువన్నెగల కడుపులతో, పారిన్ = మిక్కిలి, అమరెన్ = ఒప్పారెను.

హాలికులు రొంపిదుక్కిలో గనిమ వెంబడి దున్నుచుం బోవుచుండఁగా, నీరుకట్టెపాములు వారిపాదములకు చుట్టుకొన్నవి. వానికడుపులును బంగారువన్నెగా నుండెను; అవి కడుపు వెలికగపడునట్లు చుట్టుకొనెను. ఆస్థితిలో అవి యెట్లుండెననఁగా - ఆహాలికులు దున్నుటలో తమకు సాటిలేరని ధరించిన బంగారపు గండపెండేరములో యనునట్లుండెను.—ఉత్ప్రేక్ష. ఆహాలికులు దున్నుటలో కరము నేర్పరు లనియు, హాలికులు సయితము బంగారపుఁ బెండేరములు ధరింపఁగలిగినంత సుభిక్షముగా ఆదేశము ఒప్పుచుండెను, అనియు, భా.

'వరఁజాబడి' - నీరుతుట్టెలు గనిమవెంబడి నంటుకొనియుండును; రొంపిలోనే ఉండును. మెట్టపొలములలో నుండవు. 'బిరుదు' - బిరుదశబ్దమునకు వైకృతము.

క. నాని శిఖి వంటచెఱకుల । చే నఱ, నవి వెండి వంటచెఱకులె యగుటం
బోనంబు ప్రజకు జక్కుల । బోనంబులె యయ్యెఁ బ్రాయ్యి పాగయమి వృష్టిన్.

శిఖి = నిప్పు, వంటచెఱకులచేతన్ = (తడిగల) వంటకట్టెయలచేతను, నాని = తడిసి, అఱన్ = నశింపఁగా (ఆఱిపోఁగా), అవి = ఆవంటచెఱకులు, వెండి = మఱి (ఆలోచింపఁగా), వంటచెఱకులే = బెల్లమువండుటకుఁ దగినరసముగల యిక్షువులే అగుటచేత (వానిని ప్రాయ్యిలో నుంచుటచేత), ప్రాయ్యి, పాగయమిన్ = రాఁజనందున, ప్రజకున్ = జనులకు, బోనములు = భోజనములు, జక్కులబోనంబులె = విష్ణుపాదోద్భవులయిండ్ల వివాహోద్యుత్సవసమయములందు జక్కులవాండ్రు శూన్యంపుటరివేణికుండలను నెత్తినుంచుకొని 'బోనాలో బోనాలో' యని పల్కుచుం బోవు నబద్ధపు బోనములుగా నుండెను.

వర్షములలో వంటచెఱకులు ఎండువి దొరకక బెల్లపువంటకై మంచి రససమృద్ధిగల చెఱకుగడ లనునర్థముచే నన్వర్థము లయినతడివంటచెఱకులే దొరకఁగా, వానిచేత ప్రాయ్యి రాఁజుటకు బదులుగా నిప్పే ఆఱిపోఁగా, ప్రజలకు బోనములు జక్కుల బోనము లాయెను, అనఁగా లేకపోయెను.—నిరుక్త్యలంకారానుప్రాణితమైన మిథ్యాధ్యవసిత్యలంకారము.

క. 'యోగముచే నామములకు । బాగగు నన్వార్థకప్తి పరఁగు నిరుక్తిన్;
ఈగతి వేఁపుదు వీవు వి । యోగుల దోషాకరాఖ్య యొప్పద నీకున్?' అలం.

క. 'మిథ్యాధ్యవసితి కించి । న్మిథ్యార్థస్థాపనకు సమీహ పొడమినన్
మిథ్యార్థాంతర మల్లుట । మిథ్యయ త్రయి నీవు నన్ను మించెద వేనిన్.' అలం.

సీ. ఇల్లిల్లు దిరుగ నొక్కింత తెబ్బు శిఖి; యబ్బె
నే నింటిలోఁ బూరి యిడి విసరక
రాఁజదు; రాఁజిన రవులుకో ల్పొనాలఁ
గాని కల్గదు;మఱి దానఁ గలిగె

నేని కూడగుట మం; దైనఁ బెన్పొగ సుఖ
భుక్తి సేకూర; దాభుక్తి కిడినఁ
బ్రాగ్భోక్తలకె తీఱు బహుజనాన్నము; దీఱ
నారుల కొదవుఁ బునఃప్రయత్న;
తే. మాజ్యపటముఖ్యలయ మెన్న; రాలయాంగ
దారులయ మెన్న రంతిక; కారజనిక
పచన వాంధోగృహిణి రామిఁ బడుక మరుఁడు
వెడవెడనె యార్ప నొగిలిరజ్జడిని గృహాలు. 127

అజ్జడిని = ఆవర్షములయందు, ఇల్లు ఇల్లు = ప్రతియిల్లు (ఎన్నియోయిండ్లకు), తిరుగక = పోయిన, శిఖి = నిప్పు, ఒక్కింత = కొంచెపాటి, అబ్బక = దొరకను, అబ్బెనేని = అబ్బినప్పటి కిని, ఇంటిపూరి = ఇంటికప్పులోనిగడ్డిని, ఇడి = ఆనిప్పులేశముమీఁదఁబెట్టి, విసరక = విసరిననే గాని, రాఁజదు = పొగరాదు, రాఁజినఁ, రవులుకోలు = రగులుకొమట, వాసాలఁ గాని = ఇంటివాసములు విఱిచి ప్రొయిలో పెట్టిననేగాని, కల్గదు, మఱి = పిమ్మట, దానఁ = అట్లు వాసాలు విఱిచిపెట్టుటచేత, కలిగనేని = రగులుకోలు అయినచో (రగు ల్కొనినయెడల), కూడ గుట మందు = అన్నము పచన మగుట దుర్ఘటము, ఐనను = అన్నమాయెనేని, పెనుబొగఁ = అధికధూమముచేత, సుఖభుక్తి = సుఖముగా భుజించుట, చేకూరదు = సమకూరదు, ఆభుక్తికిఁ = ఆయసుఖభోజనమునకు, ఇడినఁ = పెట్టఁగా, బహుజన అన్నము = పలువురకై వండినవంట, ప్రాగ్భోక్తలకె = తొలిపంక్తి వారికే, తీఱుఁ = అయిపోవును, తీఱఁ = అట్లు అయిపోఁగా, నారులకుఁ = స్త్రీలకు, పునఃప్రయత్నము = మరలవంటచేయుట, ఒదవుఁ = సంభవించును, (ఆనారులు), అంతికకుఁ = ప్రొయ్యికై, ఆజ్యపటముఖ్యలయము = నేతిగుడ్డలులోనగువాని నాశము, ఎన్నరు = గణింపరు, ఆలయ అంగ దారు లయము = ఇంటి యవయవము లయిన కొయ్యల నాశమును, ఎన్నరు, ఆ...ణి – అరజనిక = రాత్రివఱకును – పచన = ఇతరులకే వండుటచేత, న అంధస్ = అన్నములేని – గృహిణి = ఇల్లాలు, రామిఁ = పడుకకురానందున, మరుఁడు = మన్మథుఁడు, పడుకఁ = శయనమందు, వెడవెడఁ = వెక్కిరించుచునే, ఆర్పఁ = ఆడింపఁగా, గృహాలు = గృహస్థులు, నొగిలిరి = నొచ్చిరి.

ఆవర్షములయందు స్త్రీలు వంటకై పడుపాట్లను చెప్పుచున్నాఁడు.—ఎన్నియో యిండ్లకు తిరిగిననేగాని యించుకనిప్పు దొరకదు, దొరకినదిపో, ఇంటియొండుపూరి పెట్టక అది రాఁజదు; పూరిపెట్టం దామనించిన అది యాఱిపోవును: రాఁజినను ఇంటివాసాలు ప్రొయ్యిలో పెట్టిననే గాని ఆనిప్పు రగుల్కొనదు, రగుల్కొన్నను దానిచే అన్నము పచనముగాదు: అయ్యెనేనియు, ఆయన్నము క్రొత్తవారెవరైన వత్తురోయని పలువురకై చేసినదేయైనను తొలిపంక్తికే సరిపోవుట చేతను, స్త్రీలు తమయాఁకటికై వెండియు రాత్రిపడువఱకు వంటచేసికొనుచుందురు. అకంటలో ఇంటియంగము లగు కొయ్యలను సయితము ప్రొయిలోవైచుటకు వెనుదివియరు. గుడ్డలను నేతిలోఁ దడిపి ప్రొయిలో వేతురు. పిమ్మట వారికి ఎంగిలెత్తుట, ఇల్లుశుద్ధిచేసి అలుకుకొనుట, (అంట్లు తోముకొనుట), [illegible] చేసికొనుట, లోనగుపనులచే ఎంతరాత్రికిని తవభోజనము కానందున

ఇల్లాలు పడుకకు రానందున మరుఁడు వెడవెడ వాడించుచున్నందున గృహస్థులు ఖేదమందిరి. - స్వభావోక్త్యలంకారము.

క. 'పన్నినజాత్యాదికగుం । బన్న మగుస్వభావ మా స్వభావోక్తి యనన్;
తిన్నఁగ తిక్కించి చెవుల్ । గన్నులు గుడియంగ వన్నుఁ గవిరె మృగంబుల్.' అలం.

ఏకావళ్యలంకారంబునుం గలదు:—

క. 'ఏకావళి యర్థావళి । కైకొన ధృతముక్తభంగిఁ, గమనీరజముల్
ఆకర్ణంబులు, కర్ణము । లాకలితభుజములు, భుజము లాజానువు, లా
యాకృతిచే జానువులు ని । రాకృతమణిదర్పణంబు లానరపతికిన్.' అలం.

ద్వి. తృ. పాదములం బాఠభేదము: - 'రవులు కొల్పాపలెకాని కల్గదు కూడు దానఁగలిగె నేని కూరగుట మందగు.' 'కూడు' - అట్లు సిద్ధమైనయన్నము సౌష్ఠవహీనంబును వ్యంజనాది హీనంబును అగుటచే దానిపై తిరస్కారముగాన 'కూడు' అనుట. 'బహుజనాన్నము ప్రాగ్భుక్తలకే తీఱుట' - వారికి భోజనకాలము అతీతమగుటవలనను, పూర్వదినమందును మంచిభుక్తి లేమియే ప్రాయికము గావునను, ఆఁకలి మెండగుటం బట్టియు, అయిల్లాండ్రు వీరికి తృప్తిగాఁ బెట్టుదురేగాని, తమకు మిగుల దనిచూడరు గావునను, ఆకస్మికముగా భోజనసమయమున వచ్చిన యతిథులకుం జుట్టాలకును పెట్టుటచేతను. 'అశ్మన్తముద్ధాన మధిశ్రయణీ చుల్లిరన్తికా' అను. 'భిస్సా స్త్రీభక్తమన్ధోన్నమోదనోఽస్త్రీ సదీదివిః' అను. 'అర్పన్' - 'ఆడోడుకూడుల తకారంబునకుం జక్కపరంబగునపుడు రేఫం బగు. బా. వ్యా. క్రి.

చ. పిడుగుల కల్కి లోఁ దొలఁచి భీరులు కంచముఁ, జల్లుదీధితు
ల్గడపల వెళ్ళరాఁ, బొగలకావిరి బ్రుంగిన పుల్లుహంబు లె
ల్లెడఁ గనుపట్టె నీళ్ల నిలయెల్లను ముంచి రసాతలంబుపై
విడియఁగ దండు డిగ్గినసవిద్యుదురుస్తనయిత్నులో యనన్. 128

భీరులు = భయస్వభావలగుస్త్రీలు, పిడుగులకున్ అలికి = వెలుపలపడుచున్న పిడుగులకు భయపడి, కంచమున్ = భోజనపుఁగంచుపాత్రను, లోన్ = ఇంటిలోపలనే, తొలఁచి = కడిగి, చల్లు దీధితుల్ = ఆకడిగిననీరు గడపవెలుపలికి పాఱఁబోయు (నప్పుడు పిసాళించు) కంచపుఁ గాంతులు, కడపలన్ = దేహళులనుండి, వెళ్లరాన్ = బయటికి దాఁటిపడఁగా, పొగలకావిరిన్ = ధూమములయొక్కనలుపులో, బ్రుంగినపుల్లుగృహంబులు = మునిఁగియున్న పూరియిండ్లు, (ఎట్లు కనుపట్టె ననఁగా), నీళ్లన్ = జలములతో, ఇల ఎల్లన్ = భూమినంతయు, ముంచి, రసాతలంబుపైన్ = పాతాళము మీఁద, విడియఁగన్ = పోయిపడుటకై - దం...లో = దండు డిగ్గిన, (మధ్యదారిలో) ససైన్యముగా మజిలీచేసినట్టి - సవిద్యుత్ = మెఱపులతోడి - ఉరు = గొప్ప - స్తనయిత్నులో = మేఘములా, అనన్ = అనునట్లు, ఎల్లెడన్ = ఎల్లతావులందును, కనుపట్టెన్ = కనఁబడినవి.

భయస్వభావలైన కోమలులు, అక్కడక్కడ పడుచున్న పిడుగులకు భయపడి, కంచములను తొలఁచుటకు ద్వారము వెడలిరాక, ఇంటిలోపలనే వానిని తొలఁచి, వెలికి అతొలఁచిన నీటిని, విసరి పాఱఁబోయునపుడు, తిండ్రించిన యాకంచములకాంతులు ద్వారములవెలికి వచ్చు


చుండఁగా, పొగలసలుపులో మఱఁగియున్న పూరియిండ్లు ఎల్లచోట్లను ఎట్లుండిన వనఁగా, నీళ్ల చే పుడమినెల్ల ముంచి, యిఁక పాతాళమును ముంచుటకై పయన మేఁగుచు నడుమ సప్తసైన్యములుగా విడిసినట్టి మెఱపులతోఁడి గొప్ప మేఘములో యనున ట్లుండెను:—ఉత్ప్రేక్ష.

భూలోకమునకెల్ల వాన పెల్లుగాఁ గురిసిన దనుట - పొగ గప్పినపూరియిండ్లు మేఘముల వలెను, కంచముల దీధితులు మెఱుములవలెను, ఉండెను. భీరువులుగాన ఎక్కడనో పడుచున్న పిడుగులకు భయపడుట, ఈభీరువులు మబ్బును పిగిల్చుకొని వెలువడక లోలోపలనె మెఱయుచున్న విద్యుదంశములు, కంచములకాంతులు మబ్బునుండి వెలువడిన విద్యుదంశములు. తొలఁచిన కంచమునకు కాంతి హెచ్చు. 'కడపల' - ద్వారమునుండియే వెళ్లివచ్చినను కూర్చుండియో వంగియో యుండి పోయుదురు గావున ఆనీరుకడపకే చేరుపుగా వెలువడుటం బట్టి కడప అనుట; పుల్గ్రాంబులు పొగ గ్రమ్మిన ట్లుండుట స్వభావోక్తి. 'దండుడిగ్గిన' - దండుతో విడిసిన అనుసరథముగా శబ్దపల్లవము. 'విశేషాస్త్వఙ్గనా భీరూః కామినీ వామలోచనా' అమ. 'వెళ్లు' - దీనికి 'వెడలు' తోంటిరూపము. - 'అధోభువన పాతాళ బలిసద్మ రసాతలమ్.' అమ.

చ. గొడుగుల గాలిఁ గూల్చి, మఱి కోలలతోడనె పాఱ, నాన్చెఁ జే
ద్వడ జడి మేఘుఁ; డ ట్లకట పాంథులపైఁ దన కెంతవైరమో?
తడిసిన మేన నింకి యది దారవియోగజవహ్నిఁ గొంత కొం
తుడిపె, విధాతరక్ష విష మొక్కొకమా టమృతంబు సేయఁగన్. 129

మేఘుఁడు, గొడుగులన్ = పాంథుల ఛత్త్రములను, గాలిన్ = వాయువుచేత, కూల్చి = ఎగురఁగొట్టి, మఱి = పిమ్మట, కోలలతోడనె = వట్టికాములతోనే, పాఱన్ = ఆపాంథులు పఱతెంచుచుండఁగా, జడిన్ = వానచేత, చేద్వడన్ = చేటొందునట్లుగా, నాన్చెన్ = నానఁ జేసెను, అకట = అయ్యో పాపము, అట్లు = అవిధముగా (చేయుటకు), తనకున్ = మేఘునికి పాంథులపైన్ = తెరువరులమీఁద, ఎంత - వైరమో = ద్వేషమో; (అయినను), తడిసినన్ = అట్లునానఁగా, అది = ఆజడి, మేనన్ = దేహమందు, ఇంకి = దిగి, విధాతరక్ష = బ్రహ్మచేయు సంరక్షణము, ఒక్కొకమాటు = కొన్నిసమయములలో, విషమున్ = (చంపునదైన) గరళమును, అమృతంబు = (బ్రదికించునదైన) సుధగా, చేయుటన్ = కావించుటం బట్టి, దార...హ్నిన్ - దార = భార్యతోడి - వియోగ = ఎడఁబాపువలన - జ = పుట్టిన - వహ్నిన్ = చిచ్చును, కొంత, కొంత = ఒకపాటిగా, ఉడిపెన్ = తగ్గించెను.

జడిలో పాంథులపాట్లను వర్ణించుచున్నాఁడు. - ఎంతత్వరలోఁ బోయి ప్రేయసిం గలయుదునా యని ఆతురపడుచు వియోగిబాటసారి వానలో గొడుగువైచికొని దారి నడచుచుండఁగా మేఘుఁడు పాంథులపై పగఁబూనినవాఁడుం బోలె, ముందుగా వారి గొడుగుకప్పలను గాలిచే ఊడఁగొట్టి యెత్తుకొని పోయి దూరాన పాఱవైచినాఁడు; పిమ్మట వట్టికాములతోనే పోవుచుండఁగా, ఒడలెల్ల నీళ్లలో నానిపోవునట్లు జడిగురిసినాఁడు; కాని బ్రహ్మదేవుఁడు రక్షించువిధములో విషమునయితము ఒక్కొక్క సమయమందు అమృతముగానే పరిణమించును గావున, ప్రకృతమందు వారికి ఆజడి మేలే చేసినది; ఎట్లన అది వారిదేహములలో ఇంకి ప్రేయసీవిరహాగ్నిని ఒకపాటి ఆర్పినది.



ఇందు 'ఎంతకౌరమో' అనునెడ ఉత్ప్రేక్షయు, మేఘుఁడు పాంథులను పీడింప కంచి చేసిన చెఱుపు వారికి మేలే యగుటచే విషమాలంకారభేదమును, పాంథపరమైనవిశేషమునకు తుదిని సామాన్యమును చెప్పుటచే అర్థాంతరన్యాసంబును గలవు:—

'ఇష్టముకై యత్నింపఁగ । నిష్టము గలుగమియును ననిష్టసంప్రాప్తియునుఁ.' అలం. అని యొక విషమభేదము. ద్వేష్యుఁడయిన పాంథునికి అనిష్ట మనితలంపఁదగును.

'కొంత కొంత' - అటుగాక నీళ్లకే శమించు వియోగవహ్ని ఏపాటిది? 'విధాతరత్న విష మెక్కొకమా టమృతంబుసేయుటఁ' - ఇందులకు సంవాదము:—

'స్రగియం యది జీవితాపహా హృదయే కిన్నిహితా న హన్తి మామ్?
విషమ ప్యమృతం క్వచి ద్భవే దమృతంవా విష మీశ్వరేచ్ఛయా.' రఘు. 8(46).

'దారవియోగ' - 'దారాఃపుంసి చ భూమ్న్యేవ' దారశబ్దము పుల్లింగమును నిత్యబహువచనాంతంబును. - 'రత్న' - చేయుటకు కర్త.

తే. దవులఁ జల్లని తూఱ నంతక మునుపటి
జల్లునీ రూని వచ్చునాజల్లు, మొదలి
గాలి యెలగోలుచేఁ గొమ్మగదలి జల్లు
దలపడకమున్న వంగుళ్లఁ దడిపెఁ దరులు. 130

దవులఁ = దూరమందు, జల్లు = వానవచ్చుచున్నది, అని, తూఱఁ = (చెంతనున్న చెట్ల క్రింద) చొరఁగా, అంతక మునుపటి జల్లునీరు = అంతకు మునుపే కురిసినజల్లుయొక్క జలమును ఊని = వహించినదై, వచ్చునాజల్లు మొదలిగాలి యెలగోలుచేఁ = దూరాన వచ్చుచున్న యా జల్లునకు ముందుగా వచ్చు గాలియొక్క దెబ్బచేత, కొమ్మ గదలి, తరులు = చెట్లు, జల్లు = దూరానవచ్చుచున్నయాజల్లు, తలపడకమున్న = కురియ దొరకొనకముందే, వంగుళ్లఁ = నీటిబొట్లతో, (పాంథులను) తడిపెను.

తెరువరులు మింట దూరమునుండి జల్లు దిగనుండుటం గాంచి, అవలచె ట్లేమియు లేనందున ఆజల్లులో తడియవలసివచ్చు నని ఊహించినవారై, తా మున్నచోటనే చెట్లుండఁగా వానిక్రింద ఆజల్లునఁ దడియకుండుటకై చొచ్చిరి. ఇంతమాత్రాన వారి కెక్కువ మేలు కలుగలేదు, ఏలన ఆజల్లు రాకముందే తత్పూర్వము వచ్చిన జల్లులనీరు కొమ్మలందుండినది; ఇప్పుడాదూరపు జల్లునకు ముందు వచ్చుచున్నగాలిచే ఆకొమ్మలు కదలఁగా అందున్న పూర్వపు జల్లుయొక్క జలము వారిపై వంగుళ్లుగా రాలి వారిని తడిపినది. ఇందు స్వభావోక్తియు నొకవిషమభేదముం గలవు.

'వంగుళ్లఁ' - 'తే. వాన వెలసియుఁ జూరునఁ బడిననీరు । బొట్లు వంగుళ్లు నాఁగ నట్లొట్లు నాఁగఁ । బేరులు వహించు నొర కర్పూరగౌర.' ఆం. భా.

చ. రయమున వృష్టికై యొదిఁగి రచ్చలపై, విధియింతు రుగ్రతఁ
హయపతిమీఁద దంతిపతి నాతనిపై నృపతిం గజాదిని
ర్ణయముల మొత్తులాడుదురు, మ్ర బ్బొక యింతయు విప్ప విచ్చుమొ
గ్గయి మఱి పాసిపోదురు సమస్తదిశాగతులైనయధ్వగుల్. 131

సమస్త దిశా ఆగతులు = ఎల్ల దిక్కులనుండియు వచ్చినవారు, పథ - అధ్వగులు = తెరువరులు, వృష్టికై = వచ్చుచున్న వానకై, రచ్చలపైన్ = రచ్చచావడులయందు, రయమునన్ = వేగముగా, ఒదిఁగి=ఇమిడికగా (చేరి, పిమ్మట వృత్తాంతములం జెప్పుకొనం దొడంగి), ఉగ్రతన్ = అగ్రహముతో, హయపతిమీఁదన్ = అశ్వపతిమీఁద, దంతిపతిన్ = గజపతిని, అతనిపైన్ = ఆగజపతిమీఁద, నృపతిన్ = నరపతిని, పిఠియింతురు = చెప్పుదురు, గజ ఆది నిర్ణయములన్ = ఏనుఁగులు గుఱ్ఱములు కాల్బలము ఇత్యాదులయొక్క సంఖ్యను నిర్ణయించుటలో, పొత్తులాడుదురు = కొట్టుకొందురు, మ్రబ్బు = మేఘము, ఒకయింతయున్ = కొంతపాటియేని, విప్పన్ = చెదరిపోయినయెడల, మఱి = వెంటనే, పాసి = ఒండొరులను వీడి, పోదురు.

నానాదేశపుబాటసారులును మేఘము వర్షింపం దొడంగినా, తటాలున ఒకరచ్చచావడిలో ఇముడుకొనియుండి, అటుపై లోకవృత్తాంతములు భాషింపందొడంగి, అశ్వపతికన్న గజపతి గొప్పవాఁడనియు, గజపతికన్న నరపతి గొప్పవాఁడనియు, పట్టుదలతో పలుకుదురు. వారివారి గజాది సంఖ్యలు నిర్ణయించుటలో ఒకరుచెప్పినసంఖ్య నొకరు కాదని వాదించి కొట్టుకొందురు. ఇంతలో మేఘము కొంచెము చెదరెనా, ఒండొరులంబాసి ఎవరిదారిని వారు పోవుదురు.—'స్వభావోక్తి.'

'రచ్చలపై' - పై యనుటచే కప్పులేనిచావళ్లు గావలయు, కప్పు ఉన్నను గోడలు ఉండవు. 'హయపతి' - అగ్రప్రభువు; దంతిపతి = కటకరాజు; నృపతి = నరపతి; 'నరపతివిజయముం' గనునది. - 'అధ్వనీనోధ్వగోధ్వన్యః పాన్థః పథిక ఇత్యపి,' అమ. ఇట పూర్వముద్రణములో 'మ్రబ్బు' అనుటకు మాఱుగా మబ్బని యున్నది, అందువలన యతిభంగము. ఆశబ్దమునకు రెండురూపములుం గలవు. చూ. శ. ర.

క. తనరె బలిభుక్తతులు నిం। డినగ్రామశ్రీల కటితటనీలము లగుటం
గనియెఁ దృణగ్రాహిత ననఁ। గొనుకసవులఁ జైత్యతరుల గూండ్లిడుభ్రమణన్.

బలిభుక్ తతులు=కాకుల సమూహములు, చైత్య తరులన్=రథ్యావృక్షములందు, గూండ్లు ఇడుభ్రమణన్ = గూండ్లు కట్టుకొనుటకై సంచరించుటయందు, కొనుకసవులన్ = (నోటం) గొనిపోవునట్టి తృణములచేతను, నిండిన గ్రామశ్రీలకున్ = సంపన్నులయిన గ్రామలక్ష్ములకు, అటితటనీలములు = కంఠంపునీలమణులు, అగుటన్ = అగుటచేత, తృణగ్రాహితన్ = కసవును గ్రహించెడుభావమును, కనియెన్ = పొందినవి, అనన్ = అనునట్లుగా, తనరెన్ = ఒప్పెను.

వర్షర్తువున కాకులు కసవుతోను పుల్లలతోను గూండ్లు కట్టుకొనును. అట్లు గూండ్లు కట్టుకొనుటకై అవి కసవును గఱచుకొని పెద్దవీథులందలి చెట్లమీఁదికి రాకపోకలుసేయునప్పుడు, ఎట్లు ఒప్పారిన వనఁగా - తాము భాగ్యవంతురాండ్రయిన గ్రామలక్ష్ములకు మెడలోనిహారంపునీలమణు లగుటచేత తృణగ్రహణము సేయుచున్నవో యనున ట్లుండెను.—ఉత్ప్రేక్షాలంకారము.

''ధ్వాఙ్క్షాత్మఘోషపరభృద్బలిభుగ్వాయసా అపి' అమ. 'చైత్య మాయతనే బుద్ధబిమ్బే చోద్దేశపాదపే' విశ్వ. నీలములు తృణమును ఆకర్షించును. 'అటితి' - అజ్ఞు శబ్దము. 'గ్రామశ్రీలకున్' - 'లక్ష్మీసంపదలకు' అభేదము కవిసమయము.

'కమలా సం[illegible] కామధ్వజే మకరకుత్స్వయో॥...
దానవాసుర[illegible]సా మైక్య మేవాభిసమ్మతమ్॥ [illegible]. ౪. ౧.

'పాణ్డుచ్ఛాయోపవనవృతయః కేతకైః సూచిభిన్నై
ర్నీడారమ్భై ర్గృహబలిభుజా మాకులగ్రామచైత్యాః
త్వయ్యాసన్నే పరిణతఫలశ్యామజమ్బూవనాన్తాః
సంపత్స్యన్తే కతిపయదినస్థాయిహంసా దశార్ణాః.' మేఘ.

పొలము తృణగ్రాహియనుట కితరకవివాక్యసంవాదములు:—

'సీ. తనయడుగుదమ్ములను రాచనెట్టెంపు(। బులుదిండిరాతుమ్మెదలు మెలంగ.' యయా.

'చికిలిపుల్దిండి రాలవ మెప్పు నికకప్పు ।
తొగతేనినగ నొప్పు మొగముచొప్పు.' చెన్నబసవ. ౪ (౨౭౫).

'చెలిమరుల్ పులుదిండి చలుపలౌ మామక ।
స్వాంతతృణగ్రాహు లయ్యెఁ గాన'. చంద్రాంగదా. ౪ (౧౨౭).

మ. వసతుల్ వెల్వడి, వానకై గుడిసె మోవన్ రాక తానానియే
పసగాన్ నిల్చినజమ్ముగూడఁ బొల మంబళ్లోమ్రుచుం బట్టిపె
న్ముసురన్ నీఁగెడుకాఁపుగుబ్బెతలపెన్గుబ్బల్ పునాస ల్వెలిం
బిసికిళ్లుం బిసికిళ్లు హాలికుల కర్పించె న్నభస్యంబునన్. 133

నభస్యంబునన్ = భాద్రపదమాసమందు, వసతుల్ = ఇండ్లనుండి, వెల్వడి = వెడలి, (పొలమునకు), అంబళ్లుమోచుచున్, వానకై = వర్షధారానివారణార్థమైన, గుడిసె పొలము లోనికుటీరము, మోవన్ = తగులఁగా, రాక = గుడిసెలోనికి రానందున, తాన్ = గూడ, ఆనియే = చక్కఁగా గుడిసెద్వారమునకు తగులుకొనియే, పసగాన్ = పసిగా, నిల్చిన జమ్ముగూడన్ = ఎప్పుడును కదలక పడిపోకయుండినదైన జమ్ముగూడను, పట్టి = ధరించి, పెన్ముసురన్ = బలువానను, నీఁగెడు కాఁపు గుబ్బెతలపెనుగుబ్బల్ = నిస్తరించుచున్న కాఁపు జవరాండ్రవలుదస్తనములును, పునాసల్ = పునర్వసుకార్తెలో చల్లఁగా నిప్పటికి పండియున్న సజ్జలులోనగు (పునాస) ధాన్యములును, వెలిన్ = ఊరిబయట, పిసికిళ్లున్ = (కుచ) మర్దనములను, పిసికిళ్లున్ = కంకులు నలుపుటలను, హాలికులకున్ = సేద్యగాండ్రకు, అర్పించెను = ఒసంగినవి. 'తానానియే' - 'తామ్రానిపై' 'పట్టిపెన్ముసురునీఁగెడు' - 'పంటచే న్ముసురం దీఁగెడు', అని బ్రౌన్‌దొరగారి పాఠములు. 'ముసురందీఁగెడు' అనుపాఠమున - పెన్ముసురు = బలుజడిని, అందున్ = ఆగూడ యందు, ఈఁగెడు = నివర్తించుకొనెడు, అని యర్థము చెప్పుకొనవలయును. 'పంటచేన్' అను పాఠమున 'పొలము' అనుపదము వ్యర్థ మగును.

భాద్రపదమాసమందు, కాఁపు వెలఁదులు ముసురులో పంటచేనియొద్ద గుడిసెలో కాపున్న భర్తలకై గూడవైచికొని అంబలి కొని పోవుదురు. గుడిసెలోనికి తాము దూఱినప్పుడు గూడ ద్వారమునకుం దగుల్కొని అటనే చక్కఁగా నిలిచియుండును. లోపల భర్తలు సజ్జలు లోనగు పునాసపంటల కంకులను నలుపుచు గింజలను వేఱు సేయుచు నుందురు. ఆచెలువలు రాఁగానే ఆభర్తలు వారు తెచ్చినయంబలి త్రాగి వారిస్తనములను మర్దించి పంపుదురు. - స్వభావోక్తి.

'అంబళ్లు మోయు' - అంబళ్ల మోయు = అంబళ్లోమ్రయు. 'నిల్చిన జమ్ముగూడ' - గూడ అప్రకారము నిలుచుట వారికి అనుభూతపూర్వము. గూడను గుడిసెలోనికిం దెచ్చిన, గుడిసెయంతయు

తడియునుు, చైట నుంచిన నది క్రిందికి జాలి అటుపై లోవమునకు తడిసి పోవును; 'గుడిసు' - ఇది 'గొడుగు' అని యుండవలయును. గ్రంథవిస్తరభీతిచే ఉపపత్తిని సంక్షిప్తముగాఁ జెప్పెద. అంబటిచేయి బరువయి నొప్పికలిగిన రెండవచేతికి గొడుగును గాలిలో మోచుకొనిపోవుట కష్టము. గొడుగుం దాల్చిన ఒకచేయి దాని కర్రిత మగుమ, అంబటిని మార్చుకొనుటకు ఆరెండవచేత గొడు గుండుటవలన శక్యముగాదు. గొడుగు తానుగా తానే తలమీఁద అని నిలువదు. గూడతోఁ డీ యీకష్టమేమియు నుండదు. దానిం దాల్చినరెండుచేతులు స్వాధీనముగానే యుండును. కావున 'గొడుగుమోవక' అని పఠించుకొనుట శ్రేయము. గుబ్బెత లగుటచేత నే పిసికిళ్లు గలుగును. 'పునా సలు' - జొన్నలు చోళ్లు సజ్జలు లోనగు ధాన్యములు. సూర్యుఁడు పునర్వసు నక్షత్రములో నుండఁగా చల్లునవి గావున వానికి ఆపేరు. అవియిప్పుడు కాపు కాచుచున్నపంటకు ముందేపండి నవి. పునాసకంకులను వలిపి ఊచబియ్యమును రాల్చుచున్నా రని భా. ఇప్పుడు కాచుచున్నవి వరిచేలు. 'పిసికిళ్లు' - ఇది నిత్యబహువచనాంతము; 'నులుచు' నుండి 'నులిపిడి' ంబోలె 'పిసుకు' నుండి 'పిసికిడి' అని ప్రాతిపదికమును కల్పించుకొనవలయును.

మ. గురుగుం జెంచలిఁ దుమ్మి లేఁదగిరిసాకుం దింత్రిణీపల్లవో
త్కరముం గూడఁ బొరంటి నూనియలతోఁ, గట్టావికుట్టారుగో
గిరము ల్మెక్కి, తమిం బసుల్పొలము వోఁ గ్రేఁపు ల్మెయి న్నాక, మే
కెరువుం గుంపటి మంచ మెక్కిరి ప్రభుత్వైకాప్తి రెడ్లజ్జడిన్. 134

అజడిన్ = అవర్షములో, రెడ్లు = రెడ్డి అనుబిరుదు గలకాఁపులు, ప్రభుత్వ ఏక ఆప్తిన్ = దొరతనముయొక్క ముఖ్యప్రాప్తిచేతను, గురుగున్ = గురుగాకును, చెంచలిన్ = చెంచలి యాకును, తుమ్మిన్ = తుమ్మియాకును, లేఁదగిరిసాకున్ = లేఁత తగిరిసయాకును, తింత్రిణీ పల్లవ ఉత్కరమున్ = చింతచిగురు మొత్తములో, కూడన్ = చేర్చి, నూనియలతోన్ = తిలతైలసమృద్ధితో, పొరంటి = నీ రిగురఁ బొగిచి వండి, కట్టా...ల్ - కట్టావి = వేఁడివేఁడిగానున్న - కట్టారుగ ఓగిరముల్ = చిన్నారుగ బియ్యపుటన్నమును, మెక్కి=తృప్తిగా భుజించినవారై, పసుల్ = గొడ్లు, పొలము = పొలమునకు, పోన్ = పోయియుండఁగా, క్రేఁపుల్ = దూడలు, మెయిన్ = (రెడ్ల) దేహమును, నాకన్ = నాకుచుండఁగా, మేఁక ఎరువుకుంపటిమంచము = మేఁక యెరువుతో రాఁజుచున్న కుంపటితోడి మంచమును, ఎక్కిరి.

అవర్షములలో రెడ్డిదొరలు నిశ్చింతమైన స్వతంత్రభూజీవనము కలవారై సుఖముండు వృత్తమును వర్ణించుచున్నాఁడు:-అప్పుడు వారు చిన్నారుగయన్నమును గురుగాకు చెంచలాకు తుమ్మియాకు లేఁతతంగేపాకు ఆనెడియాకులతో చింతచిగురు చేర్చి సమృద్ధిగా నూనె పోసి కూరలు కలుపుకొని తృప్తిగా భుజించినవారై, క్రిందమేఁకెరువుతో కుంపటి రాఁజుచున్నమంచ ముపై పరుందురు. పేదకులు వీరి పశువులను పొలములకు మేఁతకై తోలుకొని పోవుదురు. దూడలు వీరిదేహమును నాకుచుండును. అట్లు అవి నాకుట వీరికి అలవాటును, హితమును. - స్వభావోక్తి.

'గురుగు' లోనగుశాకములన్నియు ఒక్కటిగానే వండుదురా? వేఱువేఱుగా నాలుగు కూరలా? యనిన, [illegible] అన్నిటను చింతచిగురు వేయరు; రుచిభేదమునకై కొన్నిట మాను దురు. ఇం దొకటియందు చింతచిగురులేక రుచింపదు, కావున ఒక్కటే కూర యని యొఱుంగవలయు.

ఇది తప్పుకొనుటకై పలుకుటం గాదు, ప్రపన్నతకై తీర్పు గాదు, ఆ రెంటికిం బదులు ఇది యొక్కటే. దీనిని అత్యంతరుచ్యముగాఁ జేయునది నూనెతోఁ బోరంటుట. 'నూనియలతో' అను బహువచనము సమృద్ధిని తెలుపును. రెడ్డిగారికి సమృద్ధి గాక యేమి కొదువ? సామాన్యపుఁగృషీవలులైన నూనె చూపకయో చూపియుం జూపకయో ఉడుకబెట్టినవి తినుదురు; నేయియేలగాదు? నూనెచే రుచి కరము హెచ్చును; దేహమునకు బలమునుం గలుగును. అరుగయన్నము తిననేల? రాజనములోనగు శ్రేష్ఠ ధాన్యములను పండించువారు తామే వానియన్నమును మాని ఈపాదు బియ్యపుటన్నముం దిననేల? అనిన - రుచి యెఱుఁగని వాజాకు లేని అనాదిసిద్ధమైన మోటుఁదనముచేతను, లోభముచేతను. 'కట్టావి' - కడు + ఆవి. 'కట్టారుగ' - కడు + ఆరుగ. 'కడు చిఱు కడు నడు నిడు శబ్దముల యడల కచ్చు పరంబగునప్పుడు ద్విరుక్తటకారం బగు.' బా. వ్యా.

'లేఁతతగిరిస' - మాదిరె నేని భోజనమునకుఁ బనికిరాదు. 'ఓగిరంబులు' - అని సౌష్ఠవసూచకమైన శబ్దముం బ్రయోగించుటచే వారికి ఆభోజనము ప్రియముగాను రుచిమంతముగాను ఉన్న దనుట ద్యోతితము. - 'ఓగిరంబులు మంచి మే లోగిరంబు లావటించెదఁ బదఁడు మీరారగింప' శ్రీకాళ.మా. 'మెక్కి' - ఇష్టముగా తృప్తిగా భుజించి యనుట - హేళనముకై యీ పదముం బ్రయోగించుట. పశుప్రాయు లనుట యగునుగాన 'మేసి' యని పఠించుట సరిగాదు. 'మేఁకరువుంగుంపటి' - మేఁకది సర్వము అత్యంతారోగ్యకరము—ముఖ్యముగా క్షయరోగనివారకము; ఆకుంపటి మండక ఆఱక హితమితోష్ణముగా రగులుచునే యుండును; దానివలన చలి పోయి ఇంచుక వేఁడి కలిగి హాయిగా నిద్రపట్టును. వారికి మేఁకల సమృద్ధియుం గల దనియు సూచితము; వరిపొలములు లోనగువానికి ఎరువుకట్టుటకై రెడ్లు మేఁకలమందలను ఉంచుకొందురు. 'మెయిస్నాక' వానకుఁ దడియకుండ దూడలను మంచముకడకే పిలుచుకొందురు. అవి మంచము మీఁది వారియొడలిని నాకుచుండును; అలవాటులేనివారు సహింపలేరు. 'క్రేఁపులు' - ముఖ్యముగా పాఁడియావుల దూడలు; తల్లితోఁ దోలినచో ఇవి నిరంతరము పాలు కుడుచుచునే యుండును, అది వానికి మంచిదిగాదు: పైగా ఇంటివారికి పాలుండవు, కావున వీనిని ఇంటనే కట్టుట. 'పసుల్' - పా. కొమల్ - ఆపత్కమున పైరుపంట గొడ్డుగోద విచారించుటకు రెడ్డిసానులే పొలమునకుం బోవుచుండి రని భావము.

సీ. గురు గటం చన్నను గురి యటన్న । ములు గటంచన్న నర్ఘదఫలి మనుచుండు'
'చను మానపర్ణి చెంచలి యనఁగను' ఆం. భా. 2 (64)

ఇచట నీపద్యములలో కవి రెడ్లను హేళనముచేయుటయు రాజులం బొగడుటయుం బరికింపుఁడు; విస్తరము పీఠికలోఁ గనుఁడు.

సీ. మణియష్టిఁ గేలిబర్హిణపడ్జసుధ వీను
లోలాడఁ బ్రొద్దెక్కి మేలుకాంచి,
గమగమవత్సుమగంధరాజాంగమ
ర్దనపైఁ జిరోష్ణమజ్జనము లాడి,
మిసిమిదువ్వలువ బన్నసరంబు మొగలిఱే
కులు దాల్చి జామెక్కి కొలువు వొసంగి,

జాంగలామిషముతోఁ శాల్యన్న మధికహై
యంగవీనంబుగా నారగించి,
తే. మృగమదము మించుతములంపుటిరులమోవి
దళముగా సాగరుహసంతివెలుఁగ, సౌధ
శిఖరవాతాయనాగతాచిరరుగంశు
నతదృగవరోధములతోడ నగిరి నృపులు. 135

నృపులు = రాజులు, మణి...ధన్ - మణియష్టి = రత్నంపు దండమండలి - కేలిబర్హిణ = ఆట నెమలియొక్క - షడ్జసుధన్ = షడ్జస్వరమనెడి యమృతములో, వీనులు = కర్ణములు, ఓలాడన్ = జలక మాడఁగా (శ్రవణామృతముగా షడ్జస్వరము విని), ప్రొద్దెక్క, మేలుకాంచి = నిద్ర మండి లేచి, గమ...పైన్ - గమగమవత్ = గమగమయని పరిమళించుచున్న - సుమ = పువ్వులతోఁ జేయఁబడిన - గంధరాజ = గంధరాజ మనెడి పరిమళద్రవ్యముయొక్క - అంగమర్దన పైన్ = ఒడలినలుఁగునకు తర్వాత, చి...లు - చిర = చాలసేపు - ఉష్ణమజ్జనములు = వేఁడి (నీళ్ల) స్నానము, ఆడి = కావించి, మిసిమిదువ్వలువ = కాంతిగల దోవతియు, బన్నసరంబు, నానావిధమణుల హారంబును, మొగలిరేకులు, తాల్చి, జాము ఎక్క = జాము ప్రొద్దయినంతట, కొలువు ఒసంగి = సేవకుసమయము అనుగ్రహించి; శాలిఅన్నము = రాజనపు భోజనమును - జాంగల ఆమిషముతోన్ = కౌఁజు పూరేఁడు అడవిపంది లోనగు నడవి జంతువులమాంసముతో, అధికహైయంగవీనంబుగా = నిన్నటివెన్న గాచిన నేయి మెండగునట్లుగా, ఆరగించి, మృగమదము = కస్తూరి, మించుతములంపుటిరులు = అతిశయించుచున్న తాంబూలముయొక్క నలుపు, మోవిన్ = పెదవియందు, దళము = దట్టము, కాన్ = కాఁగా, సాగరుహసంతి = అగరు చెక్కలతోడి - బండిసంపటి, వెలుంగన్ = ప్రకాశించుచుండఁగా, సౌధ...డన్ - సౌధ = మేడలయొక్క, వాతాయన - కిటికీలవలన - ఆగత = వచ్చిన - అచిరరుక్ = మెఱుపులయొక్క అంశు = కిరణములకు - నత = వ్రాలిన - దృక్ = చూపులుగల, అవరోధములతోడన్ = అంతఃపురస్త్రీలతో, నగిరి = ఆనందించిరి.—స్వభావోక్తి.

'మణియష్టి' - (సాటికి)—

'తన్మధ్యే చ స్ఫటికఫలకా కాఞ్చనీ వాసయష్టి
ర్మూలే బద్ధా మణిభి రనతిప్రౌఢవంశప్రకాశైః
తాళైః శిఞ్జావలయసుభగై ర్నర్తితః కాన్తయా మే
యా మధ్యాస్తే దివసవిగమే నీలకణ్ఠ స్సుహృద్వః'. మేఘ.

'వృక్షేశయా యష్టినివాసభగ్నాః । మృదఙ్గశబ్దాపగమా దలాస్యాః
ప్రాప్తా దవోల్కాహతశేషబర్హాః । క్రీడామయూరా వనబర్హిణత్వమ్॥' రఘు. 16 (14).

'షడ్జసుధన్' - 'షడ్జం మయూరో వదతి' అమ. 'గన్ధరాజ ... న...చన్దనే కణగుగ్గులౌ స్వనామఖ్యాతేపుష్పవృక్షేచ,' సర్వశబ్దసంబోధిని. 'చిర' - 'శీఘ్రభోజీచిరస్నాయీ'. 'బన్నసరంబు' - పంచసరశబ్దమునకు వైకృతము. 'మొగలిరేకులన్' - శిరస్త్రుపగుటవలన. 'కొలువు' = 1. సేవ, 2. ఆస్థానము - అందు అందఱును రాజును సేవింతురు గావున. 'జాము' - యామశబ్దవైకృతము. 'జాంగల' - 'జాఙ్గలం నిర్జలస్థానే త్రిషు మాంసే నపుంసకమ్' నానా. 'పలలం క్రవ్య

మామిడివిచో' అమ. 'లఘునో జాఙ్గలా హితాః,' 'వర్షాసు ... భజేత్ ... జాఙ్గలం పిశితమ్ - వర్తిదు ధవళం, శాలి మన్నియాజ్ఞాఙ్గలైః పలైః' వాగ్భట. 'సౌధ - శాల్యన్నము' - 'హర్మ్యపృష్ఠే వసేత్ బాష్ప శీతశీకరవేదినా' వాగ్భట. — 'నవద్రుక్' - ధీమత్వముచేత, తత్తు హైయఙ్గవీనం స్యాద్ధ్యోగోదోహోద్భవం ఘృతమ్' అమ. ఆరగించు - ఆహారశబ్దమునకు వైకృతము; ఆహారించు - తత్సమము. 'మృగనాభిర్మృగమదః కస్తూరీచ', 'అఙ్గారధానికాఙ్గారశకట్యపి హసన్త్యపి' అమ. రెడ్లకు కుంపటిచెప్పి రాజులకు హసంతికం జెప్పటలో విశేషము కలదు, రెడ్లకుంపటి మట్టిది, రాజుల హసన్తికయొక్క స్వరూపము:—

'కవిమతిరివ బహులోహా సుఘటితచక్రా ప్రభాతవేళేవ
హరమూర్తిరివ హసన్తీ భాతివిధూమానలోపేతా.'

'అగరు'-పరిమళమునకు. 'అచిరరుక్'-'శమ్పా శతహ్రదా హ్రాదిన్యైరావత్యః క్షణప్రభా' అమ.

'అచిరరుచా విలసన్త్యా అమృతము చాభావి ఘర్మబిన్దుముచా
పయోముచా ప్రసవముచా। విరుచా కిం చాపి తారహారముచా'.

'అవరోధములతోడఁ' - 'శుద్ధాంత శ్చావరోధశ్చ' అమ.-అవరోధ మనఁగా ఘోషాస్త్రీ - ఘోషాయాచారము మనుస్మృతిలోనే చెప్పఁబడినది. తురకలం గని హిందువులు నేర్చుకొన్నారని చెప్పుట సరి గాదు, చూ. మనుస్మృతి. (374-378).

వ. ఇట్లు సాంద్రసలిలధారాసారమాసరంబులగు వార్షికవాసరంబులు ప్రశాంతం బగుటయుఁ; దదనంతరంబ. 136

సాంద్ర...లు - సాంద్ర = దట్టమయిన - సలిలధారా = నీటిబొట్టులకోవలయొక్క - ఆసార = తెంపులేని పాతముచేత - మాసరంబులు = అతిశయముకలవి,..., వార్షికవాసరంబులు వర్షాకాలపు దినములు, ప్రశాంతంబులు = కడచినట్టివి. - 'మాసరంబులు'—

'మహిమ హిమవేళలందు నమ్మానవతికి। మాసరము లయ్యెఁ దలఁపంగ వాసరములు.' నైష. 1(75).

'ఆసార' - 'ధారా సంపాత ఆసారః' అమ. 'వాసరంబులు' - 'ఘస్రో దిననాహనీ వాతు క్లీబే దివస వాసరౌ' అమ.

—*శరదృతువర్ణన*—

ఉ. రాజమరాళలబ్ధగిరిరంధ్రము, శాలివనీశరావలీ
వైజననంబు, యజ్వహుతవాజహుతాశము, భాస్వదిందిరాం
భోజసమాగమం, బుదితబోధభుజంగశయోపచారనీ
రాజనఫుల్లహల్లకసరం, బుదయించె శరద్దినం బిలన్. 137

రాజ...ము - రాజమరాళ = రాజహంసలచేత - లబ్ధ = పొందఁబడిన - గిరి = క్రౌంచపర్వతముయొక్క - రంధ్రము = సొరంగముకలదియు, శాలి...బు - శాలివనీ = వరిపొలములయొక్క - శర ఆవలీ = రెల్లుసమూహములయొక్క - వైజననంబు = పుట్టుకసెల (అయినదియు), యజ్వ...ము - యజ్వ = యజమానులచేత - హుత = వేల్వఁబడిన - వాజ = అన్నము గలదైన - హుతాశము = అగ్నిగలదియు, భాస్వ...బు - భాస్వత్ = ప్రకాశము గలిగిన - ఇందిరా = లక్ష్మియొక్క - అంభోజసమాగమంబు = కమలములలోనికి వచ్చుట కలదియు, ఉది...బు - ఉదిత = కలిగిన -

బోధ = మేలుకొనగలవాఁ డైన - భుజంగశయ = పాఁపశయ్యఁ డైన నారాయణునికి - ఉపచార = సేవార్థమయిన - నీరాజన = నివాళియైన - ఫుల్ల = వికసించిన, హల్లక = ఎఱ్ఱగలువల (కలదైన) - సరంబు = సరస్సుగలదియు నైన, శరద్దినంబు = శరత్కాలము, ఉదయించెన్ = అవతరించినది.

శరత్కాలము వచ్చినది, క్రౌంచరంధ్రము దారిని హంసలు రాఁదొడంగినవి; వరి పండుమ తెల్లు పూవను ఆరంభించినవి; యజమానులు అగ్నియందు అన్నము వేల్చిరి; తామరతీవలయందు పూవులు పాదమి వికసింపమొదలిడినవి; దానంజేసి మహాలక్ష్మి వానియందు నివసింపంబొచ్చినది. ఎల్లెడలను అప్పుడు పాదమి వికసిల్లిన యెఱ్ఱగలువలతోడి సరస్సులు అప్పుడే నిద్ర మేల్కొన్న శ్రీమన్నారాయణమూర్తి కెత్తిన నివాళి పళ్లెరంబులో యన నొప్పుచుండినవి.—కడపటి విశేషణమున ఉత్ప్రేక్ష.

శరదృతువునఁ గలుగు విశేషములు కొన్ని యిట వర్ణితములు:—

'శరదీన్దు రవి పటుత్వం । జలాచ్ఛతాఽగస్తి హంసవృషదర్పాః

సప్తచ్ఛదపద్మసితా । భ్రధాన్యశిఖిపక్షమదపాతాః.' కా. క. ల.

'రాజమరాళలబ్ధగిరిరంధ్రము' - మహావీరచరిత్రములో జామదగ్న్యవర్ణనము:—

'సోఽయం త్రిస్సప్తవారా నవికలవిహతక్షత్రతన్త్రప్రచారో

వీరః క్రౌఞ్చస్య భేదా త్కృతధరణితలాపూర్వహంసావతారః.'

'వైజననంబు'-'మూతి మాసో వైజననమ్' అమ. 'వసి' యనుట సమృద్ధించెలుపును. 'శరావళి':—

'కాశాః క్షీరనికాశాః దధిసరవర్ణాని సప్తపర్ణాని

నవనీతనిభ శ్చన్ద్రః శరధి చ తక్రప్రభాజ్యోత్స్నా.' శార్ఙ్గధరపద్ధతి.

'పుణ్డరీకాతపత్రస్తం వికసత్కాశచామరః

ఋతుర్విడమ్బయామాస న పునః ప్రాప తచ్ఛ్రియమ్.' రఘు. 4.

'యజ్వాహుతవాజహుతాశము' - 'యజ్వాతు యజమానః స్యాత్' అమ. 'ఇందిరా...బు' - 'శరత్ప్రబ్కజలక్షణా' రఘు. 'లక్ష్మీః పద్మాలయా' అమ. 'ఉదితబోధ' - నారాయణుఁడు ఆశ్వయుజశుద్ధైకాదశినాఁడు నిద్ర మేల్కొనును; ఆశ్వయుజకార్తికమాసములు శరదృతువు. 'నీరాజన' - దీపజ్వాల ఎఱుపుగావున హల్లకసామ్యము - 'హల్లకం రక్తసంధ్యకమ్' అమ. 'సరంబు' - పయస్సరశబ్దములకు సలోపము లేదని బా. వ్యా. తత్స. 80. అందులకు ఉపసర్జనత్వమందుఁ గలుగు నని వ్యవస్థచేసికొనవచ్చును; లేదా, ఇట మాలావాచక మయిన సరశబ్దముగాఁ గొనవచ్చును; 'అయంకణ్ఠే బాహు శ్శిశిర మసృణో మౌక్తికసరః' ఉ. రా. చ. 'వాజో ... ఘృతయజ్ఞాన్నవారిషు' మేదిని.

క. శరము పొగ రెక్కె నంబర, । మురువిద్యుద్దీపకళిక లుమిసిన ధూమ

స్ఫురణఁ బొగచూరె ననఁగా । హరిమణిజంబూఫలాసితామలరుచులన్. 138

అంబరము = ఆకాశము, ఉరు విద్యుత్ దీప కళికలు = గొప్పవైన మెఱపు అనెడి దీపపు మొగ్గలు, ఉమిసిన = వెలిఁబుచ్చిన, ధూ...ణన్-ధూమ = పొగయొక్క-స్ఫురణన్ = ఔత్కట్యము చేత, పొగచూరెన్ అనన్ = పొగచేత నలుపు ఎక్కెనదో యనునట్లుగా, హరిమణి జంబూఫల అసిత అమలరుచులన్ = ఇంద్రనీలములును నేరేడుఁబండ్లును అనువానియొక్క నల్లని కాంతులతో, శరము = మొక్కెక్కి పొగరు ఎక్కెన్ = నలుపుమీఱెను.

శరదృతువులో ఆకాశము నైల్యాతిశయమునొంది ఇంద్రనీలమణులయు, పేరేడుబండ్లయు కాంతివంటి నల్లని నిర్మలకాంతి గలదై మెఱుపు లనెడి పెద్ద పెద్ద దివ్వె మొగ్గలు వెలిఁబుచ్చిన పొగ వ్యాపించుటచేత పొగ చూరినదో యన నొప్పుచుండెను. రూపకానుప్రాణితోత్ప్రేక్షయు, నిదర్శనయు సంకీర్ణములు.

'బింబ ప్రతిబింబత్వ । ప్రస్తంబు లగువిశేషణములు దాల్చిన యిరుధ
ర్మంబుల కైకోక్తియు, న । న్యంబున సామాన్య మన్యమం దిడుట, స్వకృ
త్యంబులచేఁ గీడును మే । లుం బోధించుటయు రాజిలు నిదర్శన లై.
ఎది దాతసామ్యతరుఁడు య । ల్లద సెఁ శశి మచ్చలేమి; యబ్జరుచి న్నీ
వదనము దాల్చును పెలరాఁ। జెదిసె నిరులు రాజవైరి సమయు నటంచున్.' అలం.

'పొగరు' = గర్వము - శ. ర., అందులకు అందలి ప్రయోగము - 'అగరు ధూపపుఁ బొగల్ పొగ రారు కరులుగా., రామా. ౫ ఆ. ఈరెండుతావులను వలు పని గ్రహించుటయే ప్రకరణోచిత ముగాఁ గనఁబడుచున్నది. 'హరిమణి' - ఇంద్రనీలమునకు ఈపేరు వచ్చుటకుం గారణము - 'ఏ నీలంబులకు మధ్యభాగమున నింద్రాయుధసంకాశం బగుకాంతి రాజిల్లు నవ్వి యింద్ర నీలఖ్యాతి గాంచి బహుమూల్యంబులును, దుర్లభంబులును నవు.' హాలాస్యము, 3. ఆ.

ఆ. సాంధ్యరాగలహరి సామిరంజితము లై । తిరిగె మింట నిదుర తెలిసినట్టి
యిందిరాధిపతికి నెత్తుకర్పూరనీ । రాజనంబు లన శరద్ఘనములు. 139

శరత్ ఘనములు = శరత్కాలపు మేఘములు, సాంధ్యరాగ లహరిన్ = సంజకెంజాయ యొక్క పెద్దయలచేత, సామి రంజితములు = సగముభాగము ఎఱుపు చేయఁబడినట్టివి, ఐ, నిదుర తెలిసినట్టి = అప్పుడే నిద్రమేల్కొన్నవాఁడైన, ఇందిరా అధిపతికిన్ = మాధవునికి, ఎత్తు కర్పూరనీరాజనంబులు = ఎత్తినట్టి కపురంపు నివాళులో, అనన్ = అనునట్లుగా, మింటన్ = ఆకాశమందు, తిరిగెన్ = సంచరించెను.

సంధ్యారాగమహాతరంగముచేత సగముభాగము ఎఱ్ఱఁబాఱినవై కడమసగము స్వాభావిక మయిన ఆతెలుపువన్నెయే గలవై, శరత్కాలమేఘములు ఆకాశమున సంచరించుచు ఎట్లుండె ననఁగా—అప్పుడు నిద్రమేల్కొన్నట్టి శ్రీహరికి ఎత్తఁబడి త్రిప్పఁబడుచున్న కర్పూరపు హారతులో యన నొప్పుచుండెను.—ఉత్ప్రేక్ష.

'లహరి' - 'మహాతరఙ్గే' సర్వ. సం.

'కరోత్విత్రాస్తే జనని విజయన్తాం లహరయః' గంగాలహరి. 40.

'ఇమాం పీయూషలహరీం జగన్నాథేన నిర్మితామ్' ,, 53.

'సామి' - 'సామి త్వర్ధే జుగుప్సితే' అమ. కర్పూరపు బిళ్లను వెలిఁగించిన ఒకభాగము ఎఱ్ఱఁగా జ్వలించుచుండఁగా, కడమభాగము సహజధావళ్యముతో వెలుంగుచుండును. 'మింట' - మిన్ను విష్ణుపదముగాన - 'వియ ద్విష్ణుపదం వా తు పుం స్యాకాశవిహాయసీ' అమ.

'ఏకాదశ్యాం శుక్లపక్షే వ్యాషాఢస్య సురోత్తమః
స్వపాయయా పవిత్రాఙ్గ్యా నిద్రయా వర్తతే ప్రభుః'. శేషధర్మ.

[illegible]ద్ర నాలుగు మాసములు.

'ప్రసన్న మూర్తిర్భగవాన్ కార్తిక్యాం భవతి ప్రభుః,
తస్య ప్రసన్నదివస ముత్థానాఖ్యం విదుర్బుధాః;
ఉత్థితే దేవదేవేశే శేషపర్యఙ్కశాయిని,
పూజయే త్తం ప్రయత్నేన భూజాభి స్తత్పదం వ్రజేత్.' శేషధర్మ.

చ. అళిగరుదంచలామల తదంతరబింబిత యయ్యెఁ బాకని
ర్దళితమహాఫలౌఘహరితచ్ఛదకర్కటికావనాళి నాఁ,
గలమవనభ్రమచ్ఛుకనికాయములోపల సాంధ్యరక్తిమం
బలఁతిగఁ దాల్చి మింటఁ గన నయ్యె విపాండుపయోదఖండముల్. 140

విపాం...ముల్ - విపాండు = తెల్లని - పయోద = మేఘములయొక్క - ఖండముల్ = తునియలు, మింటన్ = ఆకాశమందు, కల ... లన్ - కలమ = వరిపైరుయొక్క - వన = పొలములంగూర్చి - భ్రమత్ = సంచరించుచున్న - శుక = చిలుకలయొక్క - నికాయములోపలన్ = గుంపునడుమ, సాంధ్యరక్తిమంబు = సంధ్యాకాలసంబంధమైన యెఱుపును, అలఁతిగన్ = కొంచెముగా, తాల్చి = ధరించి, పాక...ళి - పాక = పండుటచేత - నిర్దళిత = మిక్కిలిపగిలిన - మహాత్ = గొప్పదైన - ఫల = పండ్లయొక్క - ఓఘ = సమూహములును - హరిత = పసరువన్నెగల - ఛద = ఆకులును గలదైన - కర్కటికా = దోసతీవలయొక్క - వన = తోఁటల - ఆళి = సమూహము, అళి...త - అళి = తుమ్మెదలయొక్క - గరుత్ = ఱెక్కలయొక్క - అంచల = తుదలవలె - అమల = నిర్మలమైన - తత్ = ఆయాకాశముయొక్క - అంతర = లోపల - బింబిత = ప్రతిబింబించినట్టిది, అయ్యెన్ నాన్ = అయినదో అనునట్లుగా, కనన్ అయ్యెన్ = కనఁబడినవి.

మింట వరిచేలంగూర్చి పాఱుచున్న చిలుకలగుంపును వానిలో నడుమనడుమ ఒకపాటిగా సంధ్యారాగమును దాల్చిన పాండువర్ణపు శారదమేఘఖండములును ఎట్లు కనఁబడినవనఁగా-పచ్చని యాకులును, విరియంబాఱినపండ్లునుంగల దోసతోఁటలు తుమ్మెదఱెక్కవాదరవలె నిర్మలమైననలుపులో సొంపారుచున్న యాయాకాశమందు ప్రతిఫలించినవో యనునట్లు కనంబడెను.—ఉపమానుప్రాణిత మయిన యుత్ప్రేక్ష.

'అళిగరుదంచలామల' - 'భిన్నాఞ్జనప్రచయకాన్తి నభోమనోజ్ఞమ్' ఋ. సం. శరత్తు. - 'గరుత్పక్షచ్ఛదాః పత్త్రం పతత్త్రం చ తనూరుహమ్' అమ. 'పత్త్రంపలాశం ఛదనం దళం పర్ణం ఛదఃపుమాన్' అమ. 'అమల' - ప్రతిబింబముం దాల్చుటకు. 'మహాఫల' - దోసపండ్లు పెద్దవిగానుండును, పెద్దవని చెప్పుట మేఘఖండసామ్యమునకు; ఆపండ్లును విరిసినప్పుడు లోన ఇంచుక యెఱుపుగలపిన తెలుపుగానుండును; పండ్లు నేలను ఆకులు పైగాను ఉండును. వాస్తవముగా మేఘములు నేలకుదవ్వుగాను చిలుకలు వానికి ఈవల నేలకు చేరువుగాను ఉండును. చిలుకలను మేఘఖండములు తాల్చుట యనుట చిలుక యడ్డపడినంతమేర మేఘఖండ మగపడదు. దూరమునుండి చూచువారికి ఆచిలుకలును మేఘఖండములును అంటుకొనియున్నట్లే యుండును. 'కర్కారికా × కర్కటికా' - దీనిం గూర్చి పీఠికలోని పట్టికం గనునది: ఈశ్లోకముంగూడ కనవచ్చును.

'అర్థం మష్టో [illegible]
ప్రోద్దూతాసవ్యాత్ప్రహ్లో మధు[illegible] వాక్ [illegible] ప్రబు[illegible]
[illegible]
[illegible]చ్ఛధారం వ [illegible] మద్దర్భ్యాః.'

[illegible] - '[illegible] గాథర [illegible] యుండదు; అట్లే శర[illegible].

క. ఘనగణవిహరణఁ జివికిన । మణిధనువునఁ దొరఁగు నుసి సమానములై ద
ర్పణనిభనభమునఁ బరిణత । శణకణహారిణములు పాండుజలదము లొలసెన్.

పరి...లు - పరిణత = పెలుముదిరిన - శణ = జనుమొక్క - కణ = లేశములవలె - హారిణములు = తెల్లనివైన, పాండు జలదములు = తెల్లమేఘములు, దర్పణ నిభ నభమునన్ = అద్దముతో సమానమైన యాకాశమందు, ఘన...ణన్ - ఘన = ప్రావృట్కాలపుదు పురువుల యొక్క, గణ = సమూహములయొక్క, విహరణన్ = తొలుచుట చేత, చివికిన మణిధనువునన్ = నానుట చేత సారముచచ్చిన యింద్రధనుస్సునందుండి, తొరఁగు నుసిసమానములు ఐ = రాలుచున్న ధూళియో యనునట్లుగా, ఒలసెన్ = పర్వెను.

అద్దమువలె నిర్మలముగా నున్న యాకాశమందు, జనుపకాఁడం ద్రుంచిన అలోనం గనుపట్టు పీచువోలె తెల్లనైన మేఘములు, కొయ్యదొలుపుడు పురుగులు దొలువఁగా రాలుచున్న యింద్రధనుస్సుయొక్క చివుకుడు వెదురుపిండి మొత్తములో యున పర్వుచుండెను.—ఉపమోత్ప్రేక్షల సంసృష్టి. 'సమాన' శబ్దము ఉపమయే యనఁగూడదు; ఏలన, లోకసామాన్య మయిన నుసిం జెప్పక ప్రకృతసిద్ధ మయిన మణిధనువునుసిం జెప్పినందున తాదాత్మ్య సంభావనమందే తాత్పర్యముగాని కేవలౌపమ్యకథన మందుం గామిచేత. ఇందువృత్త్యనుప్రాసము నున్నది.

'దర్పణ' - 'దర్పణే ముకురాదర్శౌ' అమ. 'కణ' శబ్దము అత్యణచే కణాంతర్గతధవళతాలపరము. 'పాండు' అని చెప్పియు 'హారిణము' లనుటచే ఆపాండిమయొక్క విశేషము చెప్పఁబడినది.—'హారిణః పాణ్డురః పాణ్డుః' అమ.

క. రవిశశిముకురములు శర । ద్యువతి మెఱుఁగుఁబెట్టుభూతియో యనఁ బర్వెన్
బవనాహతసప్తచ్ఛద । నివహపరాగంబు దివికి నిర్మలకాంతిన్. 142

దివికిన్ = మింటికి, పవ...బు - పవన = గాలిచేత, ఆహత = కొట్టఁబడిన - సప్తచ్ఛద నివహ = ఏడాకులయరంట్లసమూహముయొక్క - పరాగంబు=రజస్సు, శరత్ యువతి = శరదృతువనెడియువిద, రవి శశి ముకురములు = సూర్యచంద్రులనెడి యద్దములకు, మెఱుఁగుఁబెట్టు భూతియో అనన్ = మెఱుఁగిడునట్టి బూడిదయో యనునట్లుగా, నిర్మలకాంతిన్ = స్వచ్ఛ మయిన ప్రకాశముతో, పర్వెన్ = వ్యాపించెను.

శరదృతు వనెడి జవరాలు సూర్యచంద్రు లనెడియద్దములకు మెఱుఁగుపెట్టుచున్న బూడిదయో యనునట్లుగా నిర్మలకాంతితో ఏడాకుల యరఁటులరజస్సు గాలిచేత ఆకాశమున పర్వుచుండెను. - రూపకానుప్రాణితోత్ప్రేక్ష.

'శరత్కాలమున' - 'రవీందు[illegible]' [illegible] చూ. [illegible] టీక. - శరదుదయ ప్రభావమునఁ జంద్రదినేంద్రుల తేజ[illegible] [illegible]

'హస్త ఇవ భూతిమలినో । యథాయథా లఙ్ఘయతి ఖల సుజనమ్,
దర్పణమివ తం కురుతే తథాతథా నిర్మలచ్ఛాయమ్.'

'ముకురములు' - పూర్వకాలమున అద్దములను ప్రాయికముగా కంచుతో చేసికొనుచుండిరి. వానిని సన్నపాటివిభూతితో తోమి నిర్మలీకరించుకొనుచుండిరి. విభూతి కడుంగడుసన్నము కానిచో దర్పణము గీఱలుపడి పనికిరాక పోవును. 'సప్తచ్ఛద'-'దధిసరవర్ణాని సప్తపర్ణాని.' చూ. ౧౩౪ టీక. 'కపురపుటనఁటి నాఁ గాను కేడాకుల యనఁటి నా సప్తపర్ణాఖ్య దనరు.' అం.భా. 2 (42).

స్రగ్ధర. సంభూతజ్ఞప్తి వాతాశనశయనము విశ్వంభరుం డూఁది లేవం,
గంభీరప్రక్రియామగ్నత డిగు జగతిం గ్రందుగాఁ దోఁచువర్షా
దంభోళిస్థూలరంధ్రోద్గతసితపృథుపాతాళజాతాంబుధారా
స్తంభంబు ల్పోలె నెన్ను ల్ధవళరుచి శరస్తంబపంక్తిం జనించెన్. 143

సంభూతజ్ఞప్తిన్ = సంజాత మయిన మెలఁకువచేత (నిదుర మేల్కాంచి), విశ్వంభరుఁడు = నారాయణుఁడు, వాతాశనశయనమున్ = పాఁపసెజ్జను, ఊఁది = ఊనుకొని, లేవన్ = లేచి నిలువఁగా, గంభీ...తన్ - గంభీర = లోఁతయిన - ప్రక్రియా = ప్రకారముచేత - మగ్నతన్ = మునిఁగినదయినందున, డిగుజగతిన్ = క్రిందికిపోవుచున్న భూమియందు, క్రందుగాన్ = దట్టముగా, తోఁచు... పోలెన్ - తోఁచు = అగపడుచున్న - వర్షా = వర్షాకాలపు - దంభోళి = పిడుగులయొక్క (పిడుగులు చేసిన) - స్థూల = లావైన - రంధ్ర = బొక్కలనుండి - ఉద్గత = పైకి లేచిన - పృథు = గొప్ప - సిత = తెల్లనివైన, పాతాళజాత = పాతాళమందుఁ బుట్టిన - అంబుధారా = నీటిధారలయొక్క - స్తంభంబుల్ పోలెన్ = కంబములో యనునట్లుగా, ఎన్నుల్ = పువ్వులు, ధవళరుచిన్ = తెల్లకాంతితో, శరస్తంబ పంక్తిన్ = రెల్లుకాఁడల వరుసయందు, జనించెన్ = పుట్టినవి.

శ్రీహరికి మెలఁకువ రాఁగానే పాఁపసెజ్జను వదలి క్రింద పాదమూని నిలువఁగా, ఆయన విశ్వంభరుఁ డగుటచే (అనఁగా కడుపులో లోకములను మోచువాఁడగుటచే ఆతనిబరువువలన) భూమి లోఁతుగా దిగిపోయినది; అంతట కడచిన వర్షర్తువులో పడినపిడుగులు పాతాళమువఱకు చేసినబొక్కలలోనుండి లావుపాటి తెల్లని యాపాతాళగంగనీటికంబములు లేచినవో యను నట్లుగా ఎటఁజూచినను తెల్లనికాంతులతో రెల్లుకాఁడలయందు వెన్నులు పుట్టినవి. ఉత్ప్రేక్షా అంకారము.

శ్రీహరి శరత్తులో మేల్కాను నని ఇప్పటికే టీకలో చూపఁబడియున్నది. 'వాతాశన' - పరుండుటకు గాలి యూఁదిన రబ్బరుపఱుపువలె మెత్తగా నుండు నని సూచించుటకు. శయన మును విడిచి శ్రీహరి లేచును.

'నాగాఙ్కం మోక్తు మిచ్ఛోః శ్శయన మురుఫణా చక్రవాలోపధానం
నిద్రాచ్ఛేదాభితామ్రా చిర మవతు హరే ర్దృష్టి రాకేకరా వః.' ముద్రా. 8

'వాతాశనశయనము' - నారాయణునికి శయనము శేషాహి.

'ఏకాభార్యా ప్రకృతిరతితా, చఞ్చలా చ ద్వితీయా,
పుత్రో ఽనఙ్గ స్త్రిభువనజయా మన్మథః పఞ్చబాణః

'శేష శ్శయ్యా శరణ ముదధి ర్వాహనం పన్నగారిః
స్మారంస్మారం స్వగృహచరితం దారుభూతో మురారిః.'

'శిత పాతాళజాతాంబు' - పాతాళనది యైన భోగవతియు గంగయే గావున దానిజలమును తెలుపే; కావున నది శరత్పుష్పములకు మంచి యుపమానము. 'స్తంబ' - 'అప్రకాణ్డే స్తమ్బ గుల్మౌ' అను. _ 'శరో దధ్యాద్యగ్రసారే బాణే కాణ్డే తృణాన్తరే' నానా.

'స్రగ్ధర.—చాలుఁ బర్భన్యయా లప్తయతియుగళముఁ స్రగ్ధరావృత్త మందుఁ.'

తే. నీరజేక్షణుఁ డవ్వేళ నిద్ర దెలిసి
యడుగుఁ దనమీఁద మోపనో యవనిరమణి
కంటకితగాత్రి యయ్యె నాఁగా విపాక
పరుషకంటకశాలిమంజరులు వొలిచె. 144

ఆవేళఁ = ఆశరదారంభంబునందు, నీరజ ఈక్షణుఁడు = పుండరీకనేత్రుఁ డయిన శ్రీహరి, నిద్ర దెలిసి = నిదురనుండి మేల్కొని, తనమీఁదఁ = భూదేవిమీఁద, అడుగు మోపనో = పాదం బూనినకతంబునవా యేమి, అవనిరమణి = భూకాంత, కం...త్రి - కంటకిత = గగుర్పాటు గొన్న - గాత్రి = దేహముగలది, అయ్యెఁ=అయినది, నాఁగాఁ = అనునట్లుగా, విపా...లు - విపాక = పంటచేత - పరుష = గట్టిపడిన - కంటక = ముండ్లుగలవైన - శాలి=వరి యొక్క - మంజరులు = వెన్నులు, పొలిచెఁ = ఒప్పెను.

ఆసమయాన వరియెన్నులముండ్లు పంటచే గట్టిపడి యెల్లెడల నొప్పుచుండుటం జూడఁగా నెట్లుండె ననఁగా, నారాయణుఁడు నిద్రలేచి, శేషపర్యంకమును వీఁడువాఁడై భూమిపై పాద మంచినకారణంబున నాభూదేవియొడలు గగుర్కొన్నదా యనున ట్లుండెను.— ఉత్ప్రేక్షాలంకారము.

'అవనిరమణి' - నారాయణుని రమణియైన యవని, కానిచో గగుర్పాటుం బొందదు. 'కంటకిత'— సంజాతకంటకమైన - తారకాదికి చెప్పఁబడిన ఇతచ్ప్రత్యయము. ''కణ్టకః పులకే వేణౌ ద్రుమాఙ్గే క్షుద్రవైరిణి'' నానా. తారకాదులు:—'తారకా పుష్పకల్లోల తరఙ్గ శరపల్లవాః । బుభుక్షకణ్టకాఙ్గార శృఙ్గారజ్వరకన్దరాః...'; 'గాత్రం ప్రతీకే దన్త్యగ్ర జఙ్ఘాభాగే వపుష్యపి.' నానా.

మ. స్ఫుటభూయోహృతిశంక వార్ధి నినరశ్ము ల్మిన్ను చేర్పం, దటి
చ్ఛట లౌర్వంబుగఁ గారుకొంచు, ఘనమై క్ష్మాఁ దీఱ వర్షింప, న
చ్చోటనుం దోఁచి గ్రసింపఁ బోలుఁ గలశీసూనుండు! గాకున్న నొ
క్కొట దారాగ్రహాభాస్కరేందుమణిశుక్తు ల్వ్యక్తమై తోఁచునే? 145

స్ఫుట...కఁ - స్ఫుట = ఉత్కటమైన - భూయః = మరల - హృతి = (అగస్త్యులు) హరింతు రను - శంకఁ = భయముచేత, ఇనరశ్ముల్ = సూర్యకిరణములు, తటిత్ ఛటలు = మెఱపులసమూహములు, ఔర్వంబుగఁ = సముద్రమునందలి బడబాగ్ని యగునట్లుగా, వార్ధిఁ = సముద్రమును, మిన్ను చేర్పఁ =మింటఁ జేర్పగా, (మింటంజేరినయాసముద్రము) కారుకొంచుఁ = నల్లఁబాఱి, ఘనము ఐ = మేఘముగా మాఱి, క్ష్మాఁ = భూమియందు, తీఱఁ = (అసము

త్రము) అంతయు, వర్షింపఁగ = వర్షమైరూపముఁగా, (ఎట్లుండెనఁగా). ఆపోశనుఁడ = అక్కడను (అనఁగా మింటను) కూడ, తోఁచఁబడఁగఁబడి (ప్రవేశించి), కలశీసూనుండు = అగస్త్యుఁడు, గ్రసింపఁబోలుఁడ = వార్ధిని త్రాగియుండుము, వాఁ ఉన్నఁడ = ఆయువారోఁ, ఒక్కటఁడ = ఒక్కరోజుగా, తారాగ్రహ భాస్కర ఇందు మణీసంతల్ = నక్షత్రములు అంగారకాదిపంచగ్రహములు సూర్యచంద్రులు నను నీదు రత్నములును ముత్తెపుఁజిప్పలును, స్ఫుటస్పష్టముగా, తోఁచునే = కనఁబడును, (అను నట్లుండెను).

అగస్త్యనక్షత్రోదయ మాయె ననియు, నీటిమబ్బులు వర్షించి రూపుమాసి పోయిన వనియు, నక్షత్రములకును సూర్యచంద్రాదిగ్రహములకును దీప్తి వచ్చినదనియు భావము. - సూర్యకిరణములు తమకు త్రాగుటకు వలసియున్న సముద్రమును అగస్త్యమహాముని మునుపటివలెనే మరల త్రాగివేయు నని భయపడిన వై ఆసముద్రమును తమతామైన మింటం జేర్చుకొనఁగా, మెఱుపులే బడబానలముగా ఆసముద్రము భూమియందుండుటను వర్షించి మాయమగుటయు, నక్షత్రములకును అంగారకాది పంచ గ్రహంబులకును సూర్య చంద్రులకును దీప్తి హెచ్చుటయు నెట్లుండె ననఁగా - అమహాముని నక్షత్రరూపమున అప్పుడు మింట నుదయించినాఁడుగావున ఆయన అట గూడ ఆసముద్రమును త్రాగివైచినాఁడు సుమా - అనునట్లును, ఆనక్షత్రాదులే ఆసముద్రము నడుగునఁనుండు రత్నములును ముత్తెపుంజిప్పలునుంజుమా యనునట్లును ఉండెను. - ఉత్ప్రేక్షాలంకారము; తుదిపాదమున రూపకము. మత్తేభవిక్రీడిత వృత్తము:—'సభ విశ్రాంతియు నభ్రనమ్మవములుఁగ మత్తేభవిక్రీడయా.' 'భూయః' - ఇంతకుమునుపు అగస్త్యమహాముని సముద్రమును త్రాగివైచినాఁ డని సూచన. ఒకమాఱు త్రాగెను గావుననే మరల త్రాగు నను శంక. 'శఙ్కా-త్రాస వితర్కయోః' నానా.

కాలకేయు లను నసురులు సముద్రమునందు దాఁగియుండి, అప్పుడప్పుడు వెలువడుచు దేవతలను బాధించుచుండఁగా, దేవతలప్రార్థనచే అగస్త్యమహాముని సముద్రమును అరచేతంగొని ఆపోశనించెను. సూర్యమరీచులకు వార్ధితో నేమిపని? అవి యాతనివలన గర్భమును ధరించును; సముద్రజలమును అవి త్రాగునవి. కారుకొంచుఘనమై తిఱ వర్షించుటయే సమయుట. 'అచ్ఛోట' - దీని రూపముల క్రమము—అచోట - అచ్చోట - అచ్చొట - అచ్చట - అచట - అట.

'ఔర్వము'-'ఔర్వస్తు । వాడబో బడబానలః' అను. 'త్వాష్ట్రవని ర్మేదినీ మహీః' అను. "ఔర్వుఁడు చ్యవనమహర్షి పుత్త్రుఁడు, భృగువంశ్యుఁడు; కార్తవీర్యులు భార్గవవంశము నెల్ల నాశము చేయ సమకట్టి స్త్రీలగర్భములనుసయితము ఛేదముసేయం దొడంగిరి. వారిలో చ్యవనభార్య తనగర్భమును తొడలో దాఁచుకొన్నది. దానం జేసి ఆగర్భము శిశువుగా జనించి ఔర్వుఁడను పేరం బరఁగినది. అతనిం గన్నంత కార్తవీర్యులకుం గన్నులు పోయినవి. అతనికోపమునుండి అగ్నిజ్వాల పొడమి లోకము నెల్ల భస్మీకరింపుచుండినది. అంత నాతఁడు తనపితృదేవతలైన భార్గవులు వేఁడఁగా దానిని సముద్రమున వైచెను. అట నది గుఱ్ఱపుమొగమును బొందియున్నది. అందువలన దానికి (ఔర్వానలము) బడబానలము అనియును పేరు" అని పురాణకథ. 'కలశీసూనుండు' - 'అగస్త్యః కుమ్భసమ్భవః' అను. శరత్తున అగస్త్యోదయమునకు చూ. ౧౩౪ టీక. 'తారలు' - "నక్షత్ర మృక్షం భం తారా" అను. గ్రహములు రాశులయందు సంచరించునట్టి సూర్యాదులు ఏడు. ఇట్టి సూర్యచంద్రులను వెండియుం జెప్పుట కుక్తిసాధృశ్యముకొఱకు; రత్నాకరుండు రత్నాకరుఁడనఁగా సముద్రుఁడు - 'రత్నాకరో జలనిధిః' అను. 'ఇచ్చోట' - ఒక్క [illegible]

[illegible] [illegible] "ఇట్టు [illegible] [illegible] [illegible]" [illegible] "ఇట్టు వచ్చుదూతనిదియు [illegible] [illegible] [illegible] దన్నుఁ గొంచి వచ్చుడగాఁ" [illegible] 3. (70).

ఉ. అలమలయాద్రి కుంభభవుఁ డన్కతకంబు శరత్తు కుండమం
డలి ప్రతిబింబకైతవమునం దమ కిచ్చిన, వారిదేవత
ల్లోలకులకేలఁ దాప నిడి తోమఁ, గలం కడఁగెం, దదీయత
త్ఫలతకు హ్రస్వమౌట కరి, తారక లంబువుఁ దేర్చునే యనన్. 146

శరత్తు = శరదృతువు, అలమలయాద్రి కుంభభవుఁ డను కతకంబున్ = మలయపర్వతమందలి యగస్త్యుఁ డను పేరి యొకయిందుపుగింజను, కుండమండలి ప్రతిబింబకైతవమునన్ = సరస్సుల సమూహమందలి (యగస్త్యనక్షత్ర) ప్రతిబింబమనుమిష చేత, తమకున్ = జలదేవతలకు, ఇచ్చినన్ = ఈయఁగా, వారిదేవతల్ = (ఆ) జలదేవతలు, లోలఁకులకేలన్ = అలలనెడి చేతితో, దాపన్ = మెట్టుమీఁద, ఇడి = ఉంచి, తోమన్ = అరగఁదివియఁగా, తదీ...కున్ - తదీయ = ఆయగస్త్యుని దైన, తత్ఫలతకున్ = ఆకతకఫల మైయుండుటకు, హ్రస్వ మౌట = చిన్నదిగా నుంటయే, కరి = సాక్షి, తారకలు = నక్షత్రములు, అంబువున్ = నీటిని, తేర్చునే = నిర్మలముగా చేయఁగలవా, అనన్ = అనునట్లుగా, కలంకు = మాలిన్యము, అడంగెన్ = క్రిందికి [illegible]ను.

శరదృతువులో అగస్త్యనక్షత్రోదయము కాఁగానే నీరుమిలోనంతటను వండు క్రిందికి అణఁగిపోయి నీళ్లు తేరుట యెట్లుండె ననఁగా - నక్షత్రములు నీటిని తేర్చుట వట్టిమాట, శరదృతువే మలయపర్వతమునుండి అగస్త్యుఁ డను పేరం బరఁగునట్టి యొకయిందుపుగింజను తెచ్చి కొలఁకులలోని అగస్త్యనక్షత్ర ప్రతిబింబము అనుమిష చేత జలదేవతలకు ఇయ్యఁగా, వారు అకొలంకుల మెట్టుమీఁద పెట్టి అరగఁదీయఁగా వచ్చినజిగురు కలియుట చేత నీరు తేరినది - ఆ ప్రతిబింబము అగస్త్యుఁ డనుటకు గుర్తేమనిన, అగస్త్యుఁడు హ్రస్వుఁడని వినలేదా, ఆ ప్రతిబింబము హ్రస్వమే గదా? ఇదేగుర్తు అనునట్లుగా నుండెను.-రూపకానుప్రాణిత కైతవాపహ్నుత్యుత్థాపితోత్ప్రేక్ష.

మలయపర్వతము దక్షిణదిక్కున నున్నది; దానం దామ్రపర్ణి పుట్టుచున్నది. అందే అగస్త్యులవారు నివసింతురు.—

'యస్యోత్తమాం మౌక్తికకామధేను రుపత్యకా మర్చతి తామ్రపర్ణీ
రత్నేశ్వరో రత్నమహానిధానం తమ్బోధ్భవ స్తం మలయం పునాతి.' అని మల్లినాథటీక.

'వ్యక్తచిహ్నైక్కతో జాతిశబ్దోఽపి వ్యక్తివాచకః
యథాగస్తినివాసా దిక్ దక్షిణాశా ప్రకీర్త్యతే.' కా.క.ల.

అగస్త్యుఁడు మలయవాసి గావున అతనిని మలయాద్రిలోని కతకముగా కవి చెప్పినాఁడు. 'శరద్రు' అని వ్రాఁతపుస్తకముల పాఠము. ఆపక్షమున 'తెల్లని పూచుబుతువు - అనఁగా శరదృతువు' అని యర్థము చేసికొనవలయును. 'శరద్రుకుండమండలిన్' అని యొకటే సమాసముగాఁ గాని, 'మలయాద్రి'ని కర్తం జేసికొనవలయును. అయినను శరోపలక్షణమును చెప్పినఫల [illegible] లేదు గావున 'శరత్తు' అనుపాఠమ్మే శ్రేయము. శరద్ఋతువే కర్తగా అన్వయించుకొ[illegible] చున్న ప్రథమైకవచన (వు విభక్తి) లోపమునకు గతిని రామబాహులకుంబోలె కల్పించు[illegible]

వలయును. అగస్త్యోదయము శరత్తులో నని ౧౩౭ టీకలోని శాలికవలనం దెలియును. ఆ దీయా స్తమయకాలములు – బృ.సం.అగస్త్యచారమున:—'దృశ్యతే స కిలహాస్తగతేఽర్కే రోహిణీముపగతేఽస్తముపైతి.' అగస్త్యోదయ మగుడు, జలాశయములందలి నీరు తేటపడును;

'ప్రససాదోదయా దమ్భః కుమ్భయోనే ర్మహౌజసః' రఘు. 4.

'కతకము' నీటిని దేర్పగింజ యనుటకు – ఉపోద్ఘాతమున శబ్దముల పట్టిక చూ.

'ఖణ్డం పిత రే లోయాధార విశేషే. చ వహ్నౌ గర్తే చ.' నానా.

'స్యా న్నణలం ద్వాదశరాజకే చ దేశే చ బిమ్బే చ కదమ్బకే చ.' విశ్వ.

'కొలఁకుల కేలన్' 'రూపక సమాసమున షష్ఠీసమాస కార్యము' – 'వడగండ్ల పాలపండ్లు' అను ప్రయోగమువలె. – 'కరి' – 'శ్యామలవర్ణంబు సాక్షియు మర్యాద। పరఁగుచునుండును గరి యనంగ;' ఆం. భా. 3.(61) 'ఈమాట నొ్బరపొచ్చెము। లేమికి నీశ్వరుఁడ కరి నిలింపవిరోధీ.' అము. 6 (53).

చ. ఇలకు సుధాసమత్వము రహింప శరజ్జలజాక్షి కుండమం
డలి సలిలంబుఁ గల్మష మడంగ మొగిల్విరియొండఁ గాఁచుచోఁ
జిలుకు నిశారజఃపటలి చెన్ను వహించెఁ దరంగపంక్తిపై
దళదరవిందకైరవకదంబకడారపరాగపూగముల్. 147

దళ...ముల్ – దళత్ = వికసించుచున్న – అరవింద = కమలములయు – కైరవ = తెల్లఁగలువలయు – కదంబ = సమూహముయొక్క – కడార = పసుపుఁ బచ్చనైన – పరాగ = పుప్పొడియొక్క – పూగముల్ = మొత్తములు, తరంగపంక్తిపైన్ = అలలవరుసమీఁద, (ఎట్లొప్పె ననఁగా), శరత్ జలజాక్షి = శరత్తనెడిచెలువ, ఇలకున్ = భూమికి – (రలల కభేద మగుటం బట్టి – ఇలకున్ = ఇరకున్ = నీళ్లకు అనియు), సుధాసమత్వము – సుధా = అమృతము చేత – సమత్వము = దేవలోకతుల్యత, రహింపన్ = సొంపారునట్లుగా, కుండ...ము – కుండ = కొలంకు లనెడి కుండలయొక్క – మండలిన్ = సమూహమునందు – సలిలంబున్ = నీటిని, కల్మషము = కాలుష్యము, అడంగన్ = పోవుటకుఁగాను, మొ...డన్ – మొగిలు = మబ్బు – విరి = తొలఁగినదైన – ఎండన్ = ఆతపముచేత, కాఁచుచోన్ = ఆనీటిని కాఁగఁజేయుచుండఁగా, చిలు...న్ను – చిలుకు = చల్లుచున్న – నిశా = పసుపుయొక్క – రజః = పొడుముయొక్క – పటలి = మొత్తముయొక్క – చెన్ను = రీతిని, వహించెన్ = తాల్చెను.

శరదృతువున మబ్బువిడిచినయెండ తీక్ష్ణముగా కాయుచుండుటయు, సరస్సులలో తామరలయు కలువలయు పసుపువన్నె పుప్పొడిమొత్తములు (గాలికి రేఁగి) అలలపై పడుచుండుటయు, నెట్లుండె ననఁగా,—శరదంగన భూమికి (నీళ్లకు) సుధయొక్కయుత్కర్షను సంపాదించునదై (స్వర్గమునకు సుధచేకల్గినయుత్కర్షను భూమికి నీళ్లచే సంపాదించునదై), సరస్సు లనెడి కుండల సమూహములో నీటికాలుష్యము తొలంగి యది అమృతతుల్యమగునట్లుగా మబ్బువిరియెండచేత ఆనీటిని కాఁచుచు, అందు పసుపుఁబొడుమును రాల్చుచున్నదో యనున ట్లుండెను.—ఉత్ప్రేక్షాలంకారము.

అప్పుడు నీళ్లు తేటలై అమృతమువలె స్వాదువులును ఆరోగ్యకరములును ఆయె నని భా. 'కుండ' – చూడు. ౧౩౭ టీ. 'ఇరా భూ వాక్సురాప్సుస్యాత్' అమ. 'సమత్వము' కు "సమా-

స్త్రీ యస్యాశ్ సాధు సర్వేషామ్యతుస్త్రీషు." నానా. 'రహింపు' - 'వహింపు' అని పూర్వముద్రణ పాఠము. 'నిశా' - "త్రియామా రాత్రి హరిద్రా యామవతీ శర్వరీ దుర్గా తమోగుణా" నానా. రాత్రి పేరు లన్నియు పసుపునకుం జెల్లును - "నిశాహ్వా కాఞ్చనీ పీతా హరిద్రా వరవర్ణినీ" అను. 'కైరవ' - కలువపువ్వు రాత్రియందలో కైరవము వికసిల్లునా? వికసిల్లక దానికి పుప్పొడి పర్వుట ఎట్లు? అని ఆక్షేపము. కైరవము రాత్రి వికసిల్లఁగా అప్పుడందుండి వెలువడిన రజస్సే కొలనిమీఁద అప్పటినుండి గాలికి లేఁగుచు, అణఁగుచు నుండిన దని తలంపవచ్చును. "కడారః కపిలః పిఙ్గ పిశఙ్గే కద్రు పిఙ్గళౌ," "పూగః క్రముక బృన్దయోః" అను. బావినీటికి మాధుర్యము కలిగించుటకు వైద్యము మిడి యొండవేళలో పసుపుఁబొడుమును దానిలో చల్లుట; ఇంక నిట్టియోగము లనేకములు గలవు.—

> "అఞ్జనముస్తోశీరైః సరాజకోశాతకామలకచూర్ణైః
> కతకఫలసమాయుక్తై ర్యోగః కూపే ప్రదాతవ్యః
> కలుషం కటుకం లవణం విరసం సలిలం యదివా శుభగన్ధి భవేత్ ।
> త దనేన భవ త్యమలం సురసం సుసుగన్ధి గుణై రపరైశ్చ యుతమ్॥" బృ. సం.

ఉ. హెచ్చినమైత్రిఁ బద్మినుల కెల్ల ఘనాత్యయకారుకుండు సొ
మ్మచ్చుపడంగఁ జేయుటకునై యల క్రౌంచనగంబుపేరి క
మ్మచ్చున నీడ్చుశర్వగిరియందలి వెండిశలాకపిండు నా
వచ్చి మరాళమాలికలు వ్రాలెఁ గొలంకులఁ జక్రచంకృతిన్. 148

ఘనా...డు - ఘనాత్యయ = శరత్కాల మనెడు - కారుకుండు = శిల్పి - (కంసాలి - విశ్వకర్మ), హెచ్చినమైత్రిన్ = అధికప్రేమతో, పద్మినులకెల్లన్ = తమ్మికొలంకులకు (పద్మినీజాతిస్త్రీలకు) అన్నింటికిని (అందఱకును), అచ్చుపడంగన్ = చక్కఁగా, సొమ్ము = ఆభరణములను, చేయుటకునై, అల క్రౌంచనగంబుపేరి కమ్మచ్చునన్ = ఆక్రౌంచగుబ్బలియను పేరుగలదైన బెజ్జములయొక్కఁదగటి (బెజ్జము) లోనుండి, ఈడ్చు = ఈడ్చుచున్న - శర్వగిరియందలి = కైలాసములోని - వెండి = రజతముయొక్క - సలాక = తీవలయొక్క - పిండు = మొత్తము, నాన్ = అనునట్లుగా, మరాళమాలికలు = హంసలబారులు, వచ్చి = అరుదెంచి, కొలంకులన్ = సరస్సులయందు, చక్రచంకృతిన్ - చక్ర = వలయాకారగతిచేతనైన, చంకృతిన్ = చంశబ్దముతో (పా. ఝంకృతిన్ = ఝమ్మను శబ్దముతో), వ్రాలెను.

శరదృతువునందు క్రౌంచరంధ్రముదారిని హంసలు వచ్చి తమ్మికొలంకులలో వ్రాలుట యెట్లుండె ననఁగా.—శరత్కాల మనెడు విశ్వకర్మ పద్మసరస్సు లనెడి పద్మినీజాతి స్త్రీలమీఁద ఎక్కువ మక్కువ వహించినవాఁడై, (వారికై), కాళ్లకు కడియములు, చేతులకు వెండిగాజులును, చేయుటకై కైలాసంపువెండిని క్రౌంచశిఖర మను కమ్మచ్చులోఁ బెట్టి కమ్ములు లాగి ఎవరికై లాగిన కమ్ములు వారికడ నుంచుచున్నాఁడో యనున ట్లుండెను. - శ్లిష్టరూపకానుప్రాణితోత్ప్రేక్ష.

'పద్మినులకున్' - 'పద్మినీ కరిణీ శ్రీ స్త్రీ సరోజబ్జనళినీషు చ' నానా. - 'ఘనాత్యయ' - ఆరోప్యమాణుఁడు పురుషుఁడు గావున స్త్రీలింగమైన శరచ్ఛబ్దముం జెప్పక ఈపుల్లింగశబ్దమును చెప్పినాఁడు. ఘన = మేఘములయొక్క - అత్యయ = విరామము - కారకుండు = అగసాలవాఁడు, అని పాఠంబును టీకయుం గలవు; అయినను శిల్పిపరముగా 'కారు' శబ్దము ఉపలబ్ధము

గాని, కార - కారక శబ్దములుగావు; కావున నీ వాక్య [illegible] కీర్తనా. అటుపై సార్థమునకు ప్రత్యయము. 'క్రౌంచరంధ్రము' - 'హంసద్వారం భృగుపతి [illegible] వర్త్మ యత్ క్రౌంచరంధ్రమ్' మేఘ. 'హంసక్రౌంచస్య భేదా [illegible] తారః' మహావీరచరిత్ర. 'శర్వుఁడు' = 'శర్వః శర్వో ఈశాన శ్శంకర శ్చంద్రశేఖరః' అమ. ఈ [illegible] నికి నివాసమైన గిరి కైలాసము, వెండికొండ; - 'కైలాసస్య స్ఫటికశిలా క్రాంత్యా [illegible] ప్రాహిత్వే నేదము క్తమ్' అని మేఘటీకలో మల్లినాథుఁడు, 'చక్ర' - పక్షులు [illegible] వచ్చుడు చక్రప్రమాణముగా దిగును - 'దమయంతీ వదనచంద్రబింబంబు సేవింపం బాయకగాని వచ్చుపరివేషంబు చాడ్పున వలయాకారంబున నవతరించుచు... వ్రాలిన' అని నై. 1. (44). లో దమయంతికడ హంస వ్రాలినవిధము వర్ణితము.— వెండికమ్మియు కమ్మచ్చున లాగినపొంట నే చుట్ట చుట్టుకొనును, కావున సామ్యము.— "కమ్మి యటం చనఁగా లోహాలకయొప్పఁ గమ్మచ్చు వాఁగఁ దక్కరణయంత్ర మొప్పు." ఆం. భా. 2 (౪00)

తే. కుంభజుఁడు వార్ధితోఁ గ్రోలి కుక్షి నున్న
మించుముక్తాచ్ఛటలె క్రమ్మరించె ననఁగ
జలజదళములఁ దేటలుఁ జవులు నయిన
యరబుకణములు పొలిచెఁ బద్మాకరముల. 149

కుంభజుఁడు = అగస్త్యుడు నక్షత్రరూపమున మింట నున్నవాఁడు, వార్ధితోన్ = సముద్రముతో, క్రోలి = త్రాగి, కుక్షిన్ = కడుపులో, ఉన్న - మించుముక్తాఛటలె = ప్రకాశమానములైన ముత్తెములసమూహమును మాత్రమే, క్రమ్మరించెన్ అనఁగన్ = క్రిందికి దిమ్మరించెనో యనునట్లుగా, పద్మాకరములన్ = తమ్మికొలఁకులయందు, జలజదళములన్ = తామరాకులయందు, తేటలున్ = స్వచ్ఛమైనవియు, చవులున్ = స్వాదిమయు తూనికయుఁగలవియు, కణములు = నీటిబిందువులు, పొలిచెన్ = సొంపారెను.

అప్పుడు తమ్మికొలంకులయందు తామరాకులమీఁద తేటలును స్వాదువులును నగునీటి బిందువులు ప్రకాశించుచుండుట ఎట్లుండె ననఁగా, అగస్త్యులవారు సముద్రజలములోఁగూడ అందులోని ముత్తెములనుత్రాగి, పిమ్మట నీటిని కడుపులోనే ఉంచుకొని, కడుపులోనుండి స్వచ్ఛములును తూనికగలవియు ప్రకాశమానములును అయినట్టి యాముత్తెములనుమాత్రము క్రిందికి ఈకొలంకులలోనికి క్రమ్మరించినారా యేమి అను నట్లుండెను.—శ్లేషానుప్రాణితోత్ప్రేక్ష.

'జలజదళముల'—చూ. 2 (8) టీక. 'ముక్తాచ్ఛటలె' - ఎకారముచేత ముత్తెములను మాత్రమే తా నిచ్చెనుగాని వానిలోఁగూడ ఉప్పునీటిని రానీయలేదు - అని భా.

'కుంభజుఁడు' (ముక్తాచ్ఛటలు గుమ్మరించెన్) అనుట కుంభజోదయ దినములలో నీరు తేటపడుటవలన. 'మించు' అనుటచే ధావళ్యము సూచితము. అభావముచే జలబిందువులస్వాదుత్వము వర్ణితము. 'తేటలు' - మేలైన ముత్తెములయందలి ఛాయాతారళ్యమనబడు నీ రనివ్యవహారము; అది గలవి యని మఱొకపక్షమున నర్థము:—

"దుఃఖాయ గ్రీష్మసమయో మహారాజన్య! సంప్రతి—
[illegible] మతి ప్రతేః స్వధన [illegible] పరిత్యవధా
[illegible] పక్షలక్ష్య [illegible]

[illegible] — [illegible]

'[illegible]' - [illegible]:—

[illegible]

[illegible]

[illegible]

[illegible] అది, భా.

చ. కెరలు స్రవంతిఁ బైయిసుక క్రిందగువేళ నినుండు మేఘపుం
దెర సనఁ జల్లఁగా, విరహదీప్తకరప్లుత మౌ సజీరకో
త్కరగుడ మట్ల పద్మినులఁ గ్రమ్మఁ సకేసరమాధ్వి పొల్పెఁ, బైఁ
గర మరుదారెఁ దేంట్లు పెకఁ గందినముత్తెపుసేసలో యనన్, 150

కెరలు స్రవంతిన్ = విజృంభించుచున్న యేటియందు (డమరుకరూపమైన యిసుకగడియారమును వనియు స్ఫురించుచున్నది), పైయిసుక = ప్రవాహములోని పైభాగమందలి యిసుక, క్రిందు అగు వేళన్ = క్రిందికి దిగుసమయమున (గడియారములో పైసగమందలి యిసుక నడిమి బెజ్జముదారిని క్రిందిసగమునకు జేరు సమయాన అనియు), ఇనుండు = సూర్యుఁడనెడురాజు, (పెండ్లికుమారుఁడు), మేఘపుందెర = మబ్బనెడు తెరచీర, చనన్ = పోవుచుండగా, చల్లఁగా = ఉండఁగా, విర...ము - విరహ=వలవంత చేత (అయోగవిప్రలంభముచేత) - దీప్త = వేడియైన - కర=అర చేతియందు - ప్లుతము=ద్రవీభూతమై పెలికొలుకుచున్నట్టిది, ఔ సజీరక ఉత్కర గుడము అట్లు = జీలకఱ్ఱ పొత్తముతోఁగూడిన బెల్లపుముద్దయునట్లుగా, పద్మినులన్ = తామరతీవలనెడు పద్మినీజాతిస్త్రీలను, క్రమ్ము సకేసర మాధ్వి = అలముకొన్న యుకరువులతోడి మకరందము, పొల్పెన్ = సొంపారెను, పైన్ = అతీవలమీఁద, తేంట్లు = తుమ్మెదలు, పెకన్ = అపద్మినుల విరహాగ్ని చేత, కం...లో - కందిన = నల్లఁబడిన - ముత్తెపుసేసలో = ముత్యాలతలంబ్రాలో, అనన్ = అనునట్లుగా, కరము = మిక్కిలి, అరుదు ఆరెన్ = వింత గొల్పుచుండెను.

మున్ను పొంగి పొరలి పాఱుచుండిన యేళ్లలో పైవఱకుం గలసి కొట్టుకొనిపోవుచుండిన యిసుక, శరదృతువునందు నదీవేగము తగ్గుటచేత క్రిందికి అడఁగిపోవును. మబ్బులు తొలఁగును; మఱియు ఏటిలో తామరలు పొడమి వికసిల్లి, అకరువులతోడి మకరందంబు పొంగి పొరలి నీటిపై తేలుచుండును. తామరతీఁగలపై నల్లఁగా తేంట్లు ముసురుకొనుచుండును. అట్టియాశరత్తును కవివర్ణించుచున్నాఁడు. ఏటిలోని పైయిసుక క్రిందికి దిగి అడంగిపోవుసమయమే గడియారములోని పైగిన్నెయందలి యిసుక క్రిందికి దిగిపోవు సమయముగా నొప్పఁగా, అనఁగా, సుముహూర్తము కాఁగా, సూర్యుఁడనెడిరాజు, అతఁడే వరుఁడు, పద్మలత యనెడు పద్మినీజాతి స్త్రీని పెండ్లియాడుటలో మబ్బనెడు తెరతొలఁగఁగా, తనకొఱకైన వలవంతచిచ్చుచే దీపించుచున్న పెండ్లికూతురైన పద్మలత యనెడిపద్మినీజాతిసుందరియొక్క తమ్మికేల, వివాహాంగముగా జీలకఱ్ఱతోడి బెల్లము నుంపఁగా, అది యాచేతి విరహదీప్తిచే కరఁగి పాకమై పొరలి పిలుకుచున్నదో యనునట్లుగా, అకమ్మియందలి యుకరువులతోడి మకరందము ఒప్పారుచుండెను. పైని ముసురుకొనుచున్న

తేంట్లు ఎట్లుండెననఁగా ఆపెండ్లికుమారుఁడు ఆపెండ్లికూఁతు శిరమందు పోయఁగా తదీయశిరము లోస్థితమైన (అనఁగా నల్లఁబడిన) ముత్యాలతలంబ్రాలో యను నట్లు ఒప్పుచుండెను.— శ్లిష్టరూపకానుప్రాణితమైన యుత్ప్రేక్షాలంకారము.

నళినీసూర్యులకు నాయికానాయకభావము— "ఇనోభగోధామనిధిః పద్మినీవల్లభో హరిః" అమ. అధికసా. శరత్తున నదులందలి పైకాలువ్యము క్రిందికి పోవుటయే నది ప్రసన్నమగుట — 'గఙ్గాం శరన్నయతి సింధుపతిం ప్రసన్నామ్.' అని ముద్రా. 'ప్రవన్తీ నిమ్నగాపగా' అమ. 'ప్రవన్తీ' అనఁగా ప్రవించునది అని వ్యు: ఇసుకగడియారము బుడబుడక్కల వారిచేతి (డమరు) వాద్యము వాకారముగా నుండును; క్రిందను మీఁదను మూయఁబడియుండును; దానిసన్నపాటి నడుమునందు సన్నపాటిబెజ్జము ఉండును. దానిలో సమభాగములగు రెండుగిన్నెలలో ఒకటి నిండునట్లుగా ఇసుకయుండును; పైగిన్నెలోనియిసుక యంతయు, ఆబెజ్జముదారిని క్రిందిగిన్నెలోనికి దిగఁగానే దానిని తలక్రిందుచేసి పెట్టుచుందురు. ఒకమాఱు క్రిందిగిన్నె నిండిన ఒకఘటిక యని కొలఁత యేర్పఱుచు కొందురు. దీనివలన సజీరకగుడనిక్షేపమునందలి గడియలను లెక్కించు కొందురు. అట్లే వివాహప్రయోగమునం జెప్పఁబడియున్నది:—

'సావధాన — సుముహూర్తే — దైవజ్ఞోఘటికాయన్త్రేణ ముహూర్తం సమ్యగవలోక్య... సుముహూర్తే వధూ వరయో శ్శిరసి సజీరకగుడం నిక్షిపేత్ — 'ధ్రువం తే రాజా వరుణో...శన్నో భవద్విపదే శం చతుష్పదే — (ఆవరణవస్త్ర మపాస్య).' ఇందు — ఉపాధ్యాయుఁడే వధూవరుల శిరమునందు సజీరకగుడమును నిక్షేపించి మంత్రము పఠించును. అనంతరము వధువునావరించియున్న తెరం దొలఁగింతురు' అనియున్నది, ఆచారములందు ఇంచించుక భేదములును కలవు. 'కిఞ్జల్కః కేసరోఽ స్త్రియామ్.' అమ. 'అకరువు'లతుదలు లావుగా జీలకఱ్ఱవలెను, కడమ సన్నవిభాగములు జీలకఱ్ఱయొక్కముండ్లవలెను ఉండును. 'విరహాదీప్త' — దీనిం జెప్పుట బెల్లము కరఁగుటకు, జీరకగుడంబులు కేల నుంచుట:—ఇందే 6 (131) యందును, ప్రబంధరాజవేంకటేశ్వర విజయవిలాసము 578 లోను, చంద్రికాపరిణయము 6 (68) లోను, చూ. 'మాధ్వి' — సం. వి. ఈ 1. మద్యము; 2 మకరందము.' శ. ర. 'నేస'—కేసాశబ్దవైకృతము.

నదులయందుతామరయుండుట కవిసమయము. — 'సరిదుదధిగతం పఙ్కజేన్దీవరాది.' సా. ద. 7. పరి.

చ. జలజదళస్థతోయములు సందులఁ గ్రందుగఁ దోఁచుమింటినీ
డలుఁ గనుపట్టె నత్తఱిఁ దటాకముల న్లఘిమంబు రెంటిలోఁ
దెలియఁ దరంగ పైకెగయు తేఁటులచేరులఁ దూన్పఁ దోయము
ల్వలుచనఁ దేలెఁ; మి న్నడుగుఁబట్టెఁ గడుం దళమాటనో యనన్. 151

జలజదళస్థతోయములున్ = తామరాకులయందున్ననీళ్లును, సందులన్ = (తటాకములలో) ఆవిలేని తావులయందు, క్రందుగన్ =దట్టముగ, తోఁచుమింటినీడలును (ఎట్లు కనుపట్టిన వనఁగా), అత్తఱిన్ = ఆశరదృతువునందు, తటాకములన్ = కొలఁకులయందు, రెంటిలోన్ = తోయాకాశములలో, లఘిమంబు = తేలికతనమును (ఏది తేలికయో), తెలియన్ = ఎఱుంగుటకొఱకు, తరంగ = అల, పైకిన్ ఎగయు తేఁటుల చేరులన్ = మీఁదికి లేచుచున్న తేంట్లతో వల్లిక గొలుసులకట్టు,

తూన్పఁగా = తూఁకొనుచుండఁగా, తోయముల్ = నీళ్లు, పలుచనన్ = పలుచఁదనముచేత, తేలెన్ = పైకితేలెను, మిన్ను = ఆకాశము, కడున్ దకేను = మిక్కిలి చిక్కన, ఔటన్ = అగుటవలన, అడుగుపట్టెనో = అడుగునకుం బోయినదో యనునట్లుగా, కనుపట్టెన్ = అగపడెను.

ఆసమయమున తటాకములలో నీళ్లుగలతామరాకులు పైకి తేలుటయు, వానినడుమ ప్రతిబింబితమైనయాకాశము క్రింద నుండుటయు నెట్లుండెననఁగా, - ఆకాశమే తేలికయో నీళ్లే తేలికయో చూతముగాక యని పైకిలేచుచున్న తేంట్లచేరులలో తరంగ తూన్పఁగా, పలుచన యగుట చేత నీళ్లుపైకి తేలినవో యనునట్లును, చిక్కనైనందున ఆకాశము క్రిందికి పోయినదో యనునట్లును, ఉండెను. — నీరు అతిస్వచ్ఛమై కరము తేలికగా నుండె నని భావము. - ఉత్ప్రేక్షాలంకారము.

'జలజదళ', — చూ. 2 (6) టీక. 'తేఁటులచేరులు' — రూపకసమాసముగా సాధించుట సులువుగాదు, మధ్యమపదలోపిసమాసముగా గ్రహింపవచ్చును. తఱినే కర్తగాఁ గొనిన తరంగ హస్త స్థానీయ మగును. జలజపత్త్రగతజలము పైకి తేలినను కడమతటాక జలమెల్ల క్రిందనే యుండలేదా యనిన, లేదు, ఆకాశప్రతిబింబమే అగపడును గాని దానికి ఆధారమైన జలము అగపడదు; ఆకాశము నీటనెల్లం బ్రతిబింబిత మగును. పైకెగయుట తరంగచేత ననునన్వయము సొంపుగాదు, తరంగము తూఁచుకర్తనుగానేని అట్టికర్తయొక్క హస్తమునుగానేని కొనుటకుఁ దగినట్లు అన్వయించుకొనవలయును. తేంట్లు చేరులైనవి. తులయొక్క గిన్నె లేవి? తామరాకులు - ఇవి - నీరుంచినగిన్నెలు; ఆకాశ ముంచినగిన్నె లేవి; బరువుచే క్రిందికి పోయినవి గానఁ గనఁబడకున్నవి. 'నీడలుఁ గనుపట్టెనత్తఱిఁ దటాకములన్' - ఇట 'తటమ్ అకతి - అకవక్రగతౌ' అనువ్యుత్పత్తిపక్షమున 'తట+అక' అని పదచ్ఛేద ముండఁగా వ్యంజనయతి యెట్లు? అని ప్రశ్నమేని అప్పకవి చెప్పిన నిత్యసమాసయతిగాఁ గొనవలయును.

మ. ఇలకున్ వ్రేఁగుగఁ బండితీరవనపుండ్రేక్షుచ్ఛటల్ తీపు ల
గ్గలమై వ్రాల, నురుస్వనంబు లెసఁగంగాఁ ద్రిప్పు రాట్నంపు గుం
డ్రలు నాఁ దేనెకొలంకులం బొరలి పాఱ న్విచ్చు పంకేరుహం
బుల నాడెం దొలుసంజఁ దేఁటివలయంబు ల్తారఝుంకారముల్. 152

ఇలకున్ = భూమికి, వ్రేఁగుగన్ (కాన్) = భారమగునట్లుగా, పండి = ఎదిగి, తీరవన పుండ్ర ఇక్షు ఛటల్ = (కొలంకుల) దరియందలి చెఱకుఁదోఁటలలోని నామాల చెఱకుల సమూహములు, తీపులు అగ్గలమై = మాధుర్యము మెండై (అనఁగా చక్కఁగా పండి), వ్రాలన్ = వంగి కొలంకులలోని కమలములమీఁద పడఁగా, విచ్చుపంకేరుహంబులన్ = వికసిల్లుచున్న కమలములనుండి, తేనె = ఆకమలములయందలి మకరందము, పొరలి = కమలములనుండి వెలికిపొంగి, పాఱన్ = ప్రవహించుచుండఁగా, తారఝుంకారముల్ = బిగ్గరయైన ఝుంకశబ్దము కలవైన, తేటివలయంబుల్ = తుమ్మెదల చక్రములు, తొలుసంజన్ = ప్రాతస్సమయమందు, (ఎట్లు ఆడె ననఁగా), ఉరుస్వనంబులు = బిగ్గరయగుధ్వనులు, ఎసఁగంగాన్, ఒప్పుచుండఁగా, = త్రిప్పురాట్నంపు గుండ్రలునాన్ = (కమలము లనెడి ఆచెఱకురాట్నములలో ఆవ్రాలినచెఱకుల రసములను దించుటకై) త్రిప్పఁబడుచున్న చెఱకుగానుగకంబములో యనునట్లు, ఆడెన్ = సుడిసినవి.

కొలంకులయందు కమలము లుండినవి; వానిదరులందు చెఱకుఁదోఁటలలోని నామాలచెఱకులం జేలకు బరువగునట్లుగా మధురతమమైన మెండురసముతో పండి తమబరువునకు తామే వంగి

[illegible] అత్యుత్తమములైనవి, ప్రాతివి. అందువలన, [illegible] నిండియున్న మకరందము పారఁబోయుచున్నవి. ప్రాతః సంధ్యయందు ఆకాశమున [illegible] దిగ్గన [illegible] జాఱిపోయినట్లు, తేంట్లగుంపులు ముడిఁగిన [illegible] దిగినవి. ఆకాశతలము ఆ చెఱకులను [illegible] గానుగలంగాను, అందుండి కారఁబోయుచున్న మకరందము ఆ చెఱకుల యందుండు రసముగాను, [illegible] ఘటాహములుగాను, పైనుండియున్న తేంటిగుంపులు ఆ గానుగలలో త్రిప్పఁబడుచున్న గానుగకంబములుగాను, ఉత్ప్రేక్షింపఁబడినవి.—ఉత్ప్రేక్షాలంకారము.

'క్రేఁగుఁబండి' - పెద్దపెద్దగడలుగా ఎదిగి; రసపుష్టము అగుటచేత క్రేఁగువారు; 'సిరి' - సిరి యగుటచే వానికి జలసమృద్ధి. అందువలననే క్రేఁగుబండినవి; 'క్రేఁగు [illegible] [illegible] వెలయుచుండు' ఆం. భా. ౪ (40). 'శిఖి లగ్గమై' - పుండ్రేక్షువు గాఢము.

'తత్ర పౌండ్రక । కైశ్యప్రకాశ మాధుర్యార్యర స్తమన వాంశికః
కాంతహర్యత కాన్తార నైపాళాద్యా స్తతః క్రమాత్' అష్టాంగహృదయము.

పౌండ్రకమే ఇక్షువిశేషమును చెప్పవలసినప్పుడు దానినే చెప్పుదురు.

'చతుర్భుజే చంద్రకలావతంసే । కుచోన్నతే కుంకుమరాగశోణే
పుండ్రేక్షుపాశాంకుశ పుష్పబాణహస్తే నమస్తే జగదేకమాతః.' శ్యామలాదండకావతారిక.

'[illegible] పుండ్రేక్షుకోదండము.' శృం. నైషధ.

'ఉరుస్వనంబులు' - చెఱకు నలుగునప్పుడు గానుగలోనుండి ఒరసికొనుటచే నగునట్టి నిడుదకీఁచు ధ్వనులు. 'కాల' - 'కాలోత్కృష్టే' అను. 'విచ్చు' తోలుసంజకావున; - 'తోలు సంజ' - తొలుసంజవికసించుసమయముగావున; అప్పుడు వికసింపఁగానే కటాలిన మకరందమును త్రాగుటకై తమకముతో తేంట్లు ముసరును; ముందువచ్చిన తేంట్లు త్రాగివైచుటలోనగు కారణములచేత పిమ్మట తమకు తేనె దొరకునో దొరకదో అనుశంకచే అన్నియు ముందే మూఁగుటకు జాగ్రత్తపడు వనుట. 'వలయంబుల్' అనుట రాట్నముతో తిరుగుచుండు గుండ్రలసాదృశ్యముతోఁజేసి.

సీ. (క). వాల వమత్కుడళ కందాభ తిర్యక్ప్రా
స్యమునఁ గొమ్మొకటి మోపనఁగఁ గ్రుంగఁ;
(ఖ). గటముల డిగి చిబుకమున రే పేరిన
మద మంజనగ్రంథిమాడ్కి మెఱయ;
(గ). ఛిద్రోత్థహాతవలత్కద్రూజ మనఁ జొట్టు
తో విప్పుతో దరిఁ దొండ మాడ;
(ఘ). తెల్లఁదెల్లలు నీటఁ ద్రెళ్లి ఫేనము వండు
నయి పుటప్రావృడాశయము నొనఁగ;
తే. (ఙ). ఘువరజోవృష్టికై మీఁదికన్ను మొగుడఁ,
గటి దెవలు నిక్క, బరితోలు గదలఁ, గీలు
[illegible]వము తిక్కత నదుల కీఁ, దదమ్మద్ర్వ
[illegible] [illegible], [illegible]

([illegible]). [illegible] - [illegible] = [illegible], - [illegible] = [illegible] - [illegible] [illegible] = [illegible] - [illegible] = ప్రకాశ[illegible] ప్రకాశము [illegible] - [illegible] = [illegible] - [illegible] = [illegible] = [illegible], [illegible] [illegible] = [illegible] ([illegible]), [illegible] = [illegible] అనునట్లుగా, [illegible] = [illegible] గ్రుచ్చి[illegible];

(ఖ). [illegible] = గండ[illegible]నుండి, [illegible] = [illegible], [illegible] = గడ్డ[illegible], [illegible] = రాత్రి[illegible], [illegible] = [illegible]విధానము, అంజన గ్రంథి[illegible] = [illegible] [illegible]యనునట్లు, [illegible] = ప్రకాశించుచుండఁగా; తొండము, దరిఁ = నదియొడ్డుమీఁద, ఛిద్రో...ము - ఛిద్ర = బొక్కనుండి - ఉత్థ = లేచినట్టిదై - హార = కొట్టఁబడినదై - వలత్ = చుట్టుకొనుచు కొట్టుకొనుచు నున్న, కద్రూజము = పాము, అనఁ = అనునట్లుగా, చుట్టులోఁ విప్పతోఁ = చక్రాకారముగా చుట్టుకొనుచును నిడివిగా విడిపోవుచును, [illegible] = చలించు చుండఁగా;

(గ). తెల్లఁబెళ్లలు = తెల్లనోడి మట్టిగడ్డలు, నీటఁ = నీటిలోనికి, త్రెళ్లి = దొరలిపడి, ఫేనము వండును అయి = తెల్లఁబువ్వులు నురుగుగా నై - పెళ్లకరఁగి నీరువండలి యై పునః ప్రావృట్ ఆశయముఁ = మరల వర్షాకాలము (వచ్చినదో) అనుతలంపు, = ఒసఁగఁ = కలి గించుచుండఁగాను;

(ఘ). ఘనరజః వృష్టికై = దట్టమయిన పుప్పొడియొక్క వర్షమును కంటిలో పడకుండ నివారించుటకై, మీఁదికన్ను = మింటివైపు నున్నకన్ను, మొగుడఁ = మూసికొనఁగా, కటి = పిఱుఁదు, దెసలు నిక్కఁ = దిక్కులవైపు విగుడుచుండఁగా, బరితోలు = ప్రక్కచర్మము, కద లఁ = చలించుచుండఁగా, కీలుమదము = ఓడకీలువలె నల్లనిదియు చిక్కనిదియునైన దానము, నదులఁ = ఏళ్లను, తిక్తతఁ = సుగంధితను (చేఁదుఁదనమును), ఈఁ = ఒసఁగుచుండఁగా, తత్ అనుకృత్ వృష ఆళితోఁ = ఆయేనుఁగులను అనుకరించుచున్న యాఁబోతులతోఁగూడ, తేంట్లు = మదముకై యేనుఁగుచెక్కలను ముసురుకొనుచుండు తేంట్లు, పఱవఁ = పలాయనమగు నట్లుగా, కరులు = ఏనుఁగులు, కోరాడేఁ = దంతములను అడ్డముగా త్రిప్పుకొని వానితో [illegible] [illegible] త్రెళ్లగించుచుండినవి.

ఏనుఁగులు [illegible]లయొడ్లను కోరాడుచుండినవి. ఎట్లనఁగా, ఒకకన్ను క్రిందను ఒకకన్ను మీఁదను ఉండునట్లుగా [illegible]ను వంచినవి. అస్థితిలో [illegible] నాఁగటికి పెళ్లగిల్లి ఒరగిపడిన [illegible]నుండెను; ఏనుఁగు క్రిందివైపునను[illegible] కొమ్మును నేలలో గ్రుచ్చినది. అంత వా [illegible] ఆయొఱగిన [illegible]యొక్క వ్రేళ్ళ నేలను తగులుచున్న దను నట్లుండెను; తొండమును చుట్టుచు విప్పుచు దరిమీఁద పైచి చాఁచినప్పుడు, అది అప్పుడే బొక్కనుండి లేచి దెబ్బ తిని చుట్టుకొనుచు చుట్ట[illegible]కొనుచు నున్న పామో యనునట్లుండెను; [illegible] దరులం గోరాడుచున్న [illegible] [illegible] గని [illegible] [illegible]చుండఁగా, [illegible] మదముకై [illegible] తేంట్లుగూడ [illegible] [illegible] [illegible]లతోఁగూడ [illegible] [illegible]యేనుఁగులు [illegible]లను కోరాడుచుండినవి. [illegible] [illegible] - [illegible] [illegible].

'[illegible]' అను '[illegible]' [illegible] - [illegible] [illegible] '[illegible]' [illegible] స్త్రీలింగ[illegible] '[illegible]' [illegible]

కాఁబట్టి 'కలశి కంద' అని ఇకారము (హ్రస్వము) సిద్ధింపదు, అందువలన 'కలశ కందాథ' అని [illegible]. 'మోసనఁగఁ గ్రుంగ' - వ్రాలిపడిపోయిన యనఁటి దుంపలయొక్క [illegible] [illegible] [illegible]చుండును. 'అంజన గ్రంథిమాడ్కిన్' - కాటుక కరుడోయను నట్లుండెను, అని యర్థము.— 'కద్రూజము' - కద్రువ (కద్రూశబ్దము) నాగమాత - ఆమెవలనం బుట్టినవి గాఁబట్టి కద్రూజములు నాగములు; 'అనన్' ఉత్ప్రేక్షావాచకము. 'తెల్లు...నొసఁగ' - రజః = సప్తచ్ఛదాదుల పుప్పొడి-చూ. 143. 'తిక్తత' - ఏనుఁగుమదము ఏడాకుల యరఁటిపాలతావి గలది.

'సప్తచ్ఛదక్షీరకటుప్రవాహ । మసహ్య మాఘ్రాయ మదం తదీయమ్।
విలఙ్ఘితాధోరణ తీవ్రయత్నా । స్సేనా గజేన్ద్రా విముఖా బభూవుః.' రఘు.
[వ్యాఖ్య - 'కటుః సురభిః'-'కటుతిక్త కషాయాస్తు సౌరభ్యేఽపి ప్రకీర్తితాః'ఇతియాదవః]
'తస్యా స్తిక్తై ర్వనగజమదై ర్వాసితం వా న్తవృష్టి
ర్జమ్బూకుఞ్జ ప్రతిహతరయం తోయ మాదాయ గచ్ఛేః.' మేఘ.
[వ్యా. 'తిక్తైః—సుగన్ధిభిస్తిక్తరసయుక్తైర్వా,']
'పాఁగడపూవంటి కంపులమదాంబువులఁను' అని గంభీరవేది గజవర్ణనమున మనుచరిత్ర.
మదవర్ణములు.—భద్రస్య వర్ణో హరితో మదస్య మన్దస్య హారిద్రకసన్నికాశః
కృష్ణో మద శ్చాభిహితో మృగస్య సంకీర్ణనాగస్య మదో విమిశ్రః.' బృ. సం.
'కోరాడెన్' - 'కోరాడెఁ జరిమెను గొండాడె నాగను దుమ్మురేఁచె నటంచుఁదోఁచుచుండు,' ఆం. భా. 3. 182. గీతమందు స్వభావోక్తి.

శా. గండద్వంద్వగళత్కరాళమదరేఖల్ ఫుల్లసప్తచ్ఛదా
ఖండక్షోదసితల్ ప్రకీర్ణకములై కర్ణద్వయిన్ మించఁగాఁ,
గొండల్ద్రవ్వినమున్ను కత్తులగతిం గొమ్ముంగొనల్ముంప, వే
దండంబుల్ చవుదంతులౌటఁ దెలిపెం దండెత్తభూపాలికిన్. 154

గండ...ఖల్ - గండ = చెక్కిళ్లయొక్క - ద్వంద్వ = జంటయందు (రెండుచెక్కుల యందు) - గళత్ = జాఱుచున్న - కరాళ = దట్టమైన - మద = దానముయొక్క - రేఖల్ = చాళ్లు, ఫుల్ల...ర్ - ఫుల్ల = వికసించిన - సప్తచ్ఛద = ఏడాకులయరఁటి పూవులయొక్క - అఖండ = విస్తారమయిన - క్షోద = ధూళిచేత - సితల్ = తెల్లనైనట్టివి, ప్రకీర్ణకములు వి = చామరములై (వ్యాప్తములై అనియేని), కర్ణద్వయిన్ మించఁగాన్ = గండములవు ఎక్కువై రెండు చెవులమీఁదికింగూడ వ్యాపింపఁగా, కొండల్ త్రవ్వినమున్న = కొండలను గోరాడఁగా వంటుకొనినమున్న, కత్తులగతిన్ = కత్తులవలె, కొమ్ముం గొనల్ = కొమ్ములయొక్క యగ్రములమ్, ముంపన్ = కప్పియుండఁగా, వేదండంబుల్ = ఏనుఁగులు, భూప ఆళికిన్ = రాజుల సమూహమునకు, దండు ఎత్తన్ = దిగ్విజయార్థము తరలుటకు, చవుదంతులు = తాము నాలుగు దంతములు గల యైరావతగజములు, ఔటన్ = అగుటను, తెలిపెన్ = బోధించినవి.

అప్పుడు ఏనుఁగులు ఇంద్రుని యైరావతగజమువలె నాలుగు దంతములు గలవై యుద్ధసన్నాహముగా కోరలకొనలందు [illegible]ంచాల్చి, చెవులందుఁ జామరములు గలిగినవై ఆతిరుచేత, రాజులను 'లెండి [illegible] తరలుఁడు, దండయాత్రకిది సమయము' అని బోధించినవి. అది

వెల్లన వికసించిన రేలచెట్ల యెఱ్ఱంటిపూవులయొక్క ధవళధూళి యుదగండములందును మీదుచున్న తెల్లనివగు మదరేఖలను అంటుకొనఁగా, ఆరెండు రేఖలును హెచ్చుగా రెండు మూఁడవ దంతములు కలిగినవవలె నొప్పుచుండెను. ఆతెల్లని రేఖలే మాటిమాటికి చెవులను ఏనుఁగు ముందునకును వెనుకకును వీచుచుండుటచేత ఆగండములనుండి చెవులకు సంక్రమించిన ధవళచామరములుగా నొప్పుచుండెను. కొండలం గోరాడఁగా కొమ్ముల కొనలయందు నిండుగా అంటుకొనియున్న మన్ను ఎండి కత్తులుగా నుండెను. ఈరీతిచేత ఏనుఁగులు రాజులకు 'లెండి.—దిగ్విజయమునకు తరలుఁడు మీకు జయమునొడఁగూర్చుటకై ఈశ్వరుఁడు మమ్ము ఐరావతములనుగావించినాఁడు; మాకొమ్ములకు కత్తులనుగూడ కట్టినాఁడు.' అని బోధించునట్లొప్పినవి. 'కొండల్ద్రివ్విన' యనుటచే వజ్రాయుధము తోడి సాటి సూచితము. - ఉత్ప్రేక్షాలంకారము.

'కరాళ' - కరాళో దన్తురే తుఙ్గే,' అమ.—దట్ట మనుట లావుగా విషాణములవలె నుండుటకు. 'ఫుల్ల' - వికసించినందుననే తోదము విస్తారముగా నున్నది. 'సితల్' - ఏడాకులయరఁటి పుష్పాదివర్ణము తెలుపు; చూ. ౧౪౩ '(నిర్మలకాంతిన్),' 'దధిసరవర్ణానిసప్తపర్ణాని,' - విషాణము తెలుపు-తత్సామ్యముకై దానిం జెప్పుట. 'ప్రకీర్ణములు' - ప్రకీర్యతేస్మ - కౄాళ్ విక్షేపే - 'ప్రకీర్ణకం చామరే స్యా ద్విస్తరే వా తురఙ్గమే' - మేదిని. ఇందువలన దానికి రెండర్థములు.

'అరుగుదెంచెఁ । గాశినగరికి నికటభాగప్రకీర్ణ । గగనగంగాతరంగిణీకనకకమల ।
పరిమళోద్గారిణికి మహాభైరవుండు.' కాశీ. 5 (21).

ఏనుఁగుల చెవులకు అలంకారముగా ధవళచామరములం గట్టుదురు. 'కత్తులగతిన్' - యుద్ధమునకుం బోవు నేనుఁగులదంతములకు కత్తులం గట్టుదురు. 'చవుదంతులు' - నాలుగు దంతములు గలయేనుఁగులు - ఐరావతమునకు నాలుగు దంతములు; అది యింద్రుని గజము - తల్లక్షణముం దాల్చుటచేత అప్పుడు తమ్ముం బురస్కరించుకొని దండెత్తువారికి ఆయనకుం బోలె వైరిజయమును అఖండైశ్వర్యమును లోకాధిపత్యంబును గలుగు ననుట.—'కటిజేజెయన్న విను ప్రో । ద్దార చాదంతియొకిమీఁదు తూరుపుదొర' ఆం. భా. 'వేలుపులగొరు చాదంతి వెల్లయేనుఁ । గనఁగ నైరావతంబున కాఖ్య యమరు,' ఆం. నా. సం. 'వేదండంబుల్' - వేదము అండముగా అనఁగా తమ జన్మస్థానముగాఁ గలవి. సామవేదమునుండి యేనుఁగులు పుట్టినవి; అందువలన వానికి సామజము లనిపేరు - వేద+అండ = శకంధ్వాదిత్వమువలన 'వేదండ' అని పరరూపసంధి వచ్చినది.

తే. అప్పు డన్యోన్యవిజిగీషు లైనదొరల
కవ దొనలనుండి లబ్ధలక్ష్యతఁబడసిన
స్వకులశరపాళిచేఁ గీర్తిచాలఁగనెనొ
యన వనాళిఁ బ్రఫుల్లశరాళి మెఱసె. 155

అప్పుడు = ఆశరత్సమయమందు, అన్యోన్య విజిగీషులు = ఒండొరులను జయింపఁ గోరినవారు, ఐన - దొరల కవదొనలనుండి = రాజుల యమ్ముల పొదుల జంటలనుండి, లబ్ధలక్ష్యతన్ = తగిలినగురి గలవి యగుటను, పడసిన = పొందిన - స్వకుల శరపాళిచేన్ = తమవంశమువి అయిన బాణముల సమూహముచేత ['స్వాన్వయశరాళిచేఁ జాలయశము' అని పా.], చాలన్ = మెండుగా, యశము = కీర్తిని, గనెనో = పొందెనో, అనన్ = అనునట్లుగా, వనాళిన్ = అడవులవరుసయందు, ప్రఫుల్ల శర ఆళి=నిండార వికసించిన రెల్లుల సమూహము, మెఱసెన్ = ప్రకాశించెను.

[illegible] ... తన వంశమునకు బుట్టినట్టి రాజులకు [illegible] ... వెల్ల జేయు నాతం [illegible] ... యనుటట్లుండెను.—ఉత్ప్రేక్షాలంకారము.

'శరదోవలు' - ఈభుజముమీఁద నొకటి ఆభుజముమీఁద నొకటి. 'స్వకంశరకాశ' [illegible] కాఁడెంతో ధానములం జేయుదురు, అందువలననే రెంటికిని శర మనియే పేరు:—

'అతఃపరం ప్రవక్ష్యామి శరాణాం లక్షణం శుభమ్;
మూలం వచాతి సూక్ష్మం చ న వక్రం న పథూమికం,
హీనగ్రన్థి విదీర్ణం చ వర్జయే త్తాదృశం శరమ్;
పూర్ణగ్రన్థి సుపక్వం చ పాణ్డురం సమయాహృతం
కఠినం వర్తులం కాణ్డం గృహ్ణీయా త్సుప్రదేశజమ్.' శార్ఙ్గధరుఁడు.

ఈపద్యమున ఉపలబ్ధపాఠమున 'లబ్ధలక్ష్యంబు లయిన...శరాలి' అనుచో విశేషణ విశేష్యములకు వచనభేదంబును, తృతీయపాదమున - 'స్వాన్వయ...జాలఁగనెనో' - యతిభంగంబును గలవు; అవి యీపాఠమున సవరింపఁబడినవి. 'దానాదిప్రభవా కీర్తిః ప్రతాపప్రభవం యశః' అనుటచే ఇట ప్రతాపప్రభవమే ఉద్దిష్టమైనను 'యశోయదప్యాజని' అన్నందునకు 'జనించినమహాకీర్తి ప్రవాహంబు' అన్నట్లుం బోలె కీర్తి యశశ్శరమే యని గ్రహించునది. యశము తెలుపని కవిసమయము గావున తెల్లఁబూతను యశముగా నుత్ప్రేక్షించుట:—'యశసి ధవళతా వర్ణ్యతే హాస కీర్త్యోః' సా. ద.

తే. దరులతడివందు పొదువుమూఁపురము లంటు
తెల్లగంటల నాఁబోతు లుల్లసిల్లె,
గిరుల ఘోరుల సవి సముద్గీర్ణసలిల
జలధరచ్ఛేదములు వ్రాలఁ మెలఁగుకరణి. 156

ధరుల తడి వందు = ఏళ్ల యొడ్డుల యార్ద్రమృత్తిక, పొదువు మూఁపురంబులు = కప్పుకొనియున్న కకుత్తులకు, అంటుతెల్ల గంటలన్ = అంటుకొన్న తెల్లదుబ్బులచేత - 'గంటయనఁ జెఱ దుంపయు ఘంటయొప్పు' ఆం. భా. 3 (58), ఆఁబోతులు = మహోక్షములు, (ఎట్లు ఉల్లసిల్లె ననఁగా), గిరులమోరులసవి = కొండల శిఖరములే అని, సముద్గీర్ణసలిల జలధరచ్ఛేదములు = వెలువరించిన నీరుగల మబ్బులయొక్క ఖండములు, వ్రాలన్ = మీఁద దిగఁగా, (వానితోనే), మెలఁగుకరణిన్ = సంచరించుచున్న విధమున, ఉల్లసిల్లెన్ = ఉత్సహించు చుండినవి.

ఆసమయమున ఆఁబోతులు ఏళ్లదరులను కోరాడఁగా, అందలి పచ్చివందు మూఁపురములకుం బొదువుటయు, దానిమీఁద తెల్లదుబ్బులు అంటుకొనియుండుటయు, ఈతీరుతో ఆఁబోతులు సంచరించుచుండుటయు, ఎట్లుండె ననఁగా - వానిని కొండ లనియు వాని మూఁపురములను శిఖరము లనియు తలంచి నీరొడలిన తెల్లని శరత్కాల మేఘఖండములు వచ్చి ఆమూఁపురములపై వ్రాలఁగా, వానితోనే ఆయాఁబోతులు సంచరించు చున్నవో యనునట్లుండెను.—ఉత్ప్రేక్షాలంకారము.—ఆఁబోతులు కొండంత లనియు, వానిమూఁపురములు శిఖరములంత లనియు, [illegible] తెల్లగంటలు మబ్బులంత లనియు వర్ణన.—[illegible] గంట

అంటుకొనుటవలన 'ధూమధ్వజ ధూళిమలినము' గానిచో తెల్లగ ఉండుటచేత తెల్లగా నుండవు. 'ధవళములు' - ఒక్కొక్క ఖండము ఒక్కొక్క గంట, శరత్తున మేఘములు సంహతముగా నుండక, పలు తుంటెలుగా నుండుట ప్రసిద్ధము.

'వ్యోమ క్వచిద్రజతశంఖమృణాలగౌరై
స్త్యక్తాంబుభిర్లఘుతయా శతశః ప్రయాతైః
సంలక్ష్యతే పవనవేగచలైః పయోదైః
రాజేవ చామరశతై రుపవీజ్యమానః.' ఋ. సం. శరత్తు.

ఇందు 'శతశః ప్రయాతైః' అనుటం గనునది.

కరణి—ఇది సంస్కృతసమము. 'మోరుఅగువి' ఇది సమాసముగాదు, చూ. ౪ (౭౧) 'సవి' దే. అవ్య. అని, ఎ. గీ.—

'వాడు నిచ్చియున్న నామెడ హారంబు।
నిజనఖాంకురముల నిగిడికొనుచు
సరభసముగఁ జనియె సవి రాత్రికేఁగల।
కంటి, నపుడ మేలుకంటి వనఘ.' లక్ష్మీ. 3 ఆ. ౪. ర.

తే. గగనలక్ష్మి నిజోరు నక్షత్రమాలి
కలు వియన్నది జలములఁ గడుగఁ బిసుక,
నెఱయు కుంకుడుఁబండులనుఱువు లనఁగఁ
బలపలనిపాండురాంబుదపంక్తు లమరె. 157

గగనలక్ష్మి = ఆకాశశ్రీ, నిజ ఉరు నక్షత్ర మాలికలు = తనవైన గొప్ప చుక్కల సమూహము లనియెడి యిరువదియేడు ముత్యాల పేరులను, వియత్ నదిన్ = మిన్నేటియందు, కడుగన్ = శుద్ధిచేయుటకై, పిసుకన్ = చేతితో మర్దింపఁగా, నెఱయు = వ్యాపించుచున్న, కుంకుడుఁ బండుల నుఱువులు అనఁగన్, పలపలని పాండుర అంబుద పంక్తులు = ఇంచించుక ఎడ మెడముగా నున్న తెల్లమబ్బు వరుసలు, అమరెన్ = ఒప్పెను.

ఆసమయమున నక్షత్రములు మెఱుఁగెక్కుటయు మింట ఇంచుక విరళములుగా తెల్లని మబ్బులు పర్వుటయు నెట్లుండె ననఁగా,-ఆకాశలక్ష్మి తనయిరువది యేడేసి ముత్యాలుగల నక్షత్ర సంఘము లనెడి ముత్తెపుంపేరులను పులు గడుగుటకై ఆకాశగంగలో కుంకుడుఁగాయలను పిసుకఁగా వాని నుఱుగు మింటనెల్ల దగ్గఱ దగ్గఱఁగా గాలికి వ్యాపించుచున్నదో యనున ట్లుండెను.- శ్లేషానుప్రాణితమైన యుత్ప్రేక్షాలంకారము. అశ్విన్యాది నక్షత్రములు ఇరువదియేడుగావున, ఇరువదియేడుముత్యాలహారమునకు నక్షత్రమాల యని పేరువచ్చినది. 'సైవ నక్షత్రమాలా స్యాత్సప్తవింశతి మౌక్తికా.' అమ. 'ఉరు' లక్ష్మికి పెద్దముత్యముల పేరులకేమి కొదువ; ముత్తెములు పెద్దవి గానిచో ఇంత దూరమునకు అగపడవు, పైగా నక్షత్రములు సామాన్యపు ముత్తెములకన్నఁ బెద్దవిగానే అగపడును. పండులకును నుఱు గెక్కువగా వచ్చును. నుఱువు గావున పలపలన (పలుచం దనము). 'అంబుద' - ఇటరూఢిచే మబ్బును మాత్రము చెప్పును గాని జలము నిచ్చునని తెలుపదు. 'పలపల యన వెలితి యనన్ పలుచన యన విరళ సంజ్ఞ భాసిల్లును'. ఆం. భా.

శా. అప్పుల్ వారిధిచేతఁ బుచ్చుకొని, కార్యంబైన, మున్గొన్న య
య్యప్పుల్ దా చనియు న్సవృద్ధికముగా నవ్వార్ధికే తీర్పఁగా,
నప్పుణ్యాతివిశుద్ధజీవులు నిజాచ్ఛాంగంబులం దోఁచు న
ట్లొప్పారె న్శశిబింబగర్భితములై ద్యోచారిశుభ్రాభ్రముల్. 158

అప్పుల్=జలముల (ఋణముల)ను, వారిధిచేతన్=సముద్రునివలన, పుచ్చుకొని=కైకొని, కార్యంబు ఐనన్=ఎందులకై అప్పు పుచ్చుకొన్నాఁడో యా కార్యము నెఱవేఱినపిమ్మట, మున్ కొనిన అయ్యప్పుల్ = తొలుత పుచ్చుకొన్న యా జలములను (ఋణములను), దా = దవ్వు = దూరదేశములకు, చనియున్=పోయియు, సవృద్ధికముగాన్=పుచ్చుకొన్న దానికన్న హెచ్చుగా (వడ్డితోఁగూడ), ఆవార్ధికే = ఆసముద్రమునకే, తీర్పఁగాన్ = ప్రత్యర్పణముచేసి, అప్ పుణ్య అతివిశుద్ధ జీవులు = జలమే పవిత్రమైన యతినిర్మలమైన ప్రాణముగా గలవారైన, అనఁగా జల ప్రధానములైన మేఘులు (పుణ్యమును అతి విశుద్ధమునైన యాత్మ గలవారైన యాయుత్తమర్ణులు - అనఁగా ఋణస్థులు), నిజ అచ్ఛ అంగంబులన్ = (అద్దమువలె) నిర్మల మయిన తమదేహములతో, తోఁచునట్లు = అగపడురీతిగా, శశిబింబ గర్భితములు ఐ = లోపల చంద్ర మండలము కలవై, ద్యోచారి శుభ్ర అభ్రముల్=మింటం జరించుచున్న తెల్లమబ్బులు, ఒప్పారెన్=ప్రకాశించినవి.

నీరే ప్రాణముగాఁ గలవారైన మేఘులు, సముద్రునివలన నీళ్లను ఋణముగాఁ గైకొని, సముద్రునికి దూరముగా నున్నయెడ దేశాంతరమున కేఁగియు, వెట్టం దీర్చుట, చాతక బలాకాదు లకు మేలుసేయుట, ఇత్యాది కార్యమయిన యనంతరము, తొలుత కొన్నదానికంటె ఎక్కువగా అనఁగా వడ్డితోఁ గూడ ఆనీటి ఋణమును తీర్చినవారై, ఆకారణంబున, విశుద్ధాత్ములును, విశుద్ధ దేహులును ఐ, గౌరవముగా ఉన్నతులై సంచరించుచున్నారో యను నట్లుగా, చంద్రబింబాధిష్ఠితములై శుభ్రాభ్రములు మింటం జరించుచుండెను.—శ్లేషానుప్రాణితోత్ప్రేక్ష.

అప్పుగొని వడ్డితోఁదీర్చి శుద్ధాత్ముఁడై శుద్ధదేహుఁడైన సజ్జనుని సామ్యము మేఘములయందు చెప్పఁబడినది. ఆత్మశుద్ధి యాకారమం దగపడును; సుకృతముచే ఆత్మశుద్ధియు ఆకారశుద్ధియు కలుగును.

ఎన్ని శుభ్రాభ్రములో అన్నిటియందును చంద్రబింబ మున్నదా యనిన, ఒక్కొక్క దానికిని చంద్రుని కడ్డముగా వచ్చినప్పటి తీరే యిట వివక్షితము.

'దా' = దవు = దవ్వు - "ఇత్యాదు లక్కటాదులు" అనుటంబట్టి దీనిని అందుం జేర్చు కొనవచ్చును.—'వృద్ధి'కి వైకృతము 'వడ్డి'; 'వార్ధికే' - ఇచ్చినవానికే, తదీయులకుఁ గాదనుట.— 'ద్యోచారి' - ఋణవిముక్తుఁడు నలుగురలో తలయెత్తుకొని తిరుగుట సూచితము; ఋణము తీఱక మునుపు ఆత్మ శుద్ధము కాదు, కావున దీపింపదు, అట్లే నీటి మబ్బులోని చంద్రుఁడు అగపడఁడు; నల్లమబ్బు తెల్లఁబడుటయే ఋణవిముక్తి, సుకృతముచేత నైన భవ్యాకారము.

చ. విశద పయోదపుంజధారలవేష్టనచే నొకమై నభోమణిక్
లకుషపటంబు వొందుట మనంబున నారసి, కాంచి, విష్ణుఁ డ
య్యశివతకై పదంబు వలయంబునఁ బాపి, యవస్తులోభక
త్వకృతఁ బ్రబోధ మొంది, సిరిఁ గాంచి చెలంగెఁ బయఃపయోనిధిన్. 159

[illegible] = నారాయణుఁడు, పద్మాంకిత = సూర్యుఁడనెడి, మణిని = పద్మరాగమణికి, [illegible]... వేళ - [illegible] = తెల్లనైన, పయోధరము = మేఘము అనెడు - పారాత = ఆవరణ [illegible] [illegible] - [illegible] = [illegible]నట చేత, - ఒకమైని = ఒక ప్రక్కను, లశునపటంబు = లశునపట మనెడు దోషము, ఒందుటను = కలుగుటను, (కలిగినదని) సువంబునను - ఆరసి = ఆలోచించి, కాంచి = తెలిసికొని, ఆ, యాశిరకై = విడుగును పొందుకొనుటకుఁ గాను, పదంబు= తన పాదమయిన యాకాశమును, వలయంబునఁ బాసి= గాలిగుడియను నందియ లేని దానిని గా చేసి, అవ...లశ = వస్తువందలి లోభము చేతనైన కతిపల లేమి చేత (వస్తులోభము మాని సంతుష్టుఁడై), ప్రబోధ మొంది = నిద్ర మేల్కొనుట యనెడు తెలివిని పొంది, పయఃపయోనిధిని = పాలసముద్ర మందు, సిరిని = లక్ష్మీదేవిని (భాగ్యమును), కాంచి = చూచి (పడసి); చెలంగెను = సుఖముండెను.

తా - లోకములో బుద్ధిమంతుఁడు తన పాదమందలి పెండారములోని పద్మరాగమున లశునపట మను దోషమున్నదని తెలియవచ్చెనా, వెంటనె యా పెండారమును వదలి, లోభములేక సంతుష్టి గలవాఁడై, తెలివి గలిగి, భాగ్యమొంది సుఖముండును. అట్లే శ్రీనారాయణుఁడు తన పాదమయిన యాకాశములో, పరివేషమను నందియలో, సూర్యుఁడనెడి పద్మరాగమున ఒక ప్రక్కను తెల్లమబ్బుల యావరణమనెడి లశునపట దోషముం గనిపట్టి, వెంటనే పరివేష మనెడి యా యందియను తన పాదమయిన యాకాశమునుండి, తొలఁగించి, వస్తులోభములేక సంతుష్టుఁడై తనతావలమయిన పాలసముద్రమునందు నిద్ర మేల్కొనుట యనెడి తెలివింబొందినవాఁడై మహాలక్ష్మి యనెడి భాగ్యముం బడసి సుఖముండెను.—రూపకము.

'ఒకమైని' - సూర్యునికి క్రిందిప్రక్కను మాత్రమే మేఘములుండుట చేత. "ద్యుమణి స్తరణిర్మిత్రః" అమ. 'లశునపటంబు' - "లశునము...1 వెల్లుల్లి; 2 కెంపునందలి దోష విశేషము (అనఁగా పాలు పైఁబూసినట్లుండెడు తెల్లడాలు)," శ. ర.; ఉల్లిపొరవంటి తెల్లడాలు లశున పట మనఁబడును. అట్టి రత్నమును ధరించిన సిరి తొలఁగును, దానిని ధరించుట మానిన సిరికలుగును; కావుననే దానిని పదమునకుం బాసి సిరిఁ గాంచినాఁడు. 'లశున పటత్వము' - ఇట త్వదోషార్థము లేదు, కావున లశునపటంబు వొంద అనిమార్పు. "పరివేషస్తు పరిధి రుపసూర్యక మణ్డలే" అమ.

ఉ. అంబరవాసు లగ్నిఁ గ్రియకై ద్యుమణిస్ఫటికోపలంబునం
దుం బడయ న్శరజ్జలదతూలపరంపరఁ గొంత పై ఘటిం
పం, బెలుచం జనించి, యొక మట్టున నిల్వక యాక్రమించెఁ గాఁ
కం బరితాప మూన, వనఁ గానె మొగిల్వరియెండ లత్తఱిన్. 160

అత్తఱిని = ఆశరత్కాలమందు, అంబరవాసులు = మింటికాపులు, (అనఁగా దేవతలు), క్రియకై = అగ్ని కార్యములు నెఱవేర్చుకొనుటకై, ద్యుమణి స్ఫటిక ఉపలంబునందున్ = సూర్యకాంతశిలయందున్, అగ్నిని = నిప్పును, పడయన్ = పొందుటకుఁగాను, పైన్ = సూర్య కాంతశిలపయిఁగా, కొంత = ఒకపాటిగా, శరత్ జలద తూల పరంపరను = శరత్కాలపు మేఘము లనెడు దూదిదొంక్కు దొంతిని, ఘటింపన్ =కూర్పఁగా, (అగ్ని) పెలుచన్ = మెండుగా, జనించి = పుట్టి, మటి = తర్వాత, (ఆయంబరవాసులు), కాఁకన్ = ఆవేడిచే, పరితాపము

ఖేదపడన్ = ఖేదమొందునట్లుగా, ఒకమట్టునన్ = పరిమితిలో, నిల్వక, అక్రమించెన్ = వ్యాపించెను, అనన్ = అనునట్లుగా, మొగిల్విరియెండలు = మబ్బువిడిచిన యెండలు, కాసెన్.

దేవతలకు హవ్యము గొనిపోవువాఁడైన యగ్ని శరత్తువునందు మందగింపఁగా, వారు శర దృతువున అయాయగ్నికార్యములకై అగ్నిని సంపాదించువారై మందుచున్న సూర్యకాంతశిలలకు కొంతమీఁదుగా తెల్లనిశరన్మేఘము అనెడి దూదిని పలచపలచఁగా పట్టుకొనఁగా అందు నిప్పు జనించి, మఱి వారు కోరిన పరిమితిలో నిలుకనిద్ర, 'ఏల దీనిని పుట్టించితిమా' యని వారు ఖేద పడునట్లుగా, అంతటను కాఁకలు చల్లుచు వ్యాపించినదో యనునట్లుగా దుస్సహములై, మబ్బు విడిచినయెండలు కాయుచుండెను.—ఉత్ప్రేక్షాలంకారము; రూపకానుప్రాణితము. సూర్య కాంతశిల ఎండకు మండందొడంగును.

సీ. 'రవికరస్పర్శమాత్రంబున వహ్నిఁ। గ్రక్కుడునది సూర్యకాంత మనెడి
స్ఫటికంబు;శశికరస్పర్శమాత్రంబున।జలము గ్రక్కుడుశిల చంద్రకాంతము.' హాలాస్య.8.

'ప్రత్యగ్రజ్వలితైః పతఙ్గమణిభి ర్నీరాజితా భానవః
పావిత్ర్యః కురువిన్దకన్దళరుచః ప్రాచీ మలంకుర్వతే'. అనర్ఘ.

'ప్రాచీం వాసకసజ్జికా ముపగతే భానౌ దిశాం వల్లభే
పశ్యైతా రుచయః పతఙ్గదృషదా మాగ్నేయవాడిన్ధమాః.' అనర్ఘ.

'న తేజ స్తేజస్వీ ప్రసృత మపరేషాం విషహతే,
స తస్య స్వో భావః, ప్రకృతి నియతత్వా దకృతకః;
మయూఖై రశ్రాన్తై స్తపతి యది దేవో దినకరః,
కి మాగ్నేయో గ్రావా నికృత ఇవ తేజాంసి వమతి?' ఉ.రా.చ.

'వ్యా. తేజాంసి = అగ్నిజ్వాలాః, ఆగ్నేయో... గ్రావా = సూర్యకాన్త ఇత్యర్థః.'

క. కంజహితాస్తోదయముల। సంజ కడల, నడుమఁ గప్పు, సంధిల, మిన్నొ
ప్పెం జూడఁ బ్రకృతిశబరీ। గుంజానాసావిభూష కొమరు భజింపన్. 161

కంజహిత అస్త ఉదయములన్ = సూర్యుని క్రుంకుటయందును పొడుపునందును, కడలన్ = (మింటి) యెనిమిది దిక్కులందును, సంజ=సంధ్యారాగంబును, నడుమన్ = మధ్యప్రదేశమునందు (అనఁగా మింటి యూర్ధ్వభాగమునందు), కప్పున్ = నైల్యంబును, సంధిలన్ = సమకూడఁగా, మిన్ను = ఆకాశము, ప్రకృ...రు - ప్రకృతి = మూలప్రకృతియనెడు - శబరీ = చెంచెతయొక్క - గుంజా = గురిగింజతోఁ జేయఁబడిన - నాసావిభూష = ముంగఱయొక్క - కొమరు=సొంపును, భజింపన్ = పొందఁగా, చూడన్ = చూచుటకు, ఒప్పెన్ = ప్రియముగా నుండెను.

ఆబులుతువునందు ఆకాశము అష్టదిక్కులయందును సాయంప్రాతస్సంధ్యారాగముల చేత ఎఱ్ఱనై ఊర్ధ్వభాగమునందు నీలమై మాయయనెడు చెంచెత ధరించిన గురిగింజ ముంగఱయో యన నొప్పుచుండెను.

అష్టదిక్కులనియు దశదిక్కులనియు చతుర్దిక్కులనియు మతములు - ఇట అష్టదిక్కు లనుమతము స్వీకృతము:—

'ఏకం జ్యోతి [illegible] ద్వే త్రిజగతి గదితా న్యబ్జజాస్యై శ్చతుర్భిః
భూతా [illegible] యా న్యల మృతుషు తథా షట్సు నానావిధాని।

యూష్మాకం కాని సప్త త్రిదశమునిసుతా న్యష్టదిగ్భాజి భానో

ర్జ్యోతీంషి త్రాణ్యష్టా శతర్వ్యం దశ దిశతు శివం దీధితీనాం సహస్రమ్.' మయూరుడు.

'శత' - శాస్త్రాదిశబ్దకృతము - 'దిశస్తు కకుభః కాష్ఠా ఆశాశ్చ హరితశ్చతాః' అమ.-'సంజ.' - సంధ్యాశబ్దవైకృతము, సంధ్యాకాలమాచకము యందునను అరుణచే తదీయారుణ్యమును చెప్పుచున్నది.

'సంధ్యా శోణామ్బరవనితా, యామినోః ప్రేమ కాట్యం,

సాన్ద్ర(?) శ్యామ్యద్భ్రమరవితతం, మారిషః కోఽపి కాలః,

తారాః పుష్పాఞ్జలి మిహ కిరన్, నాచయన్ పుష్పకేతో

ర్నృత్యారమ్భం, ప్రవిశతి సుధాదీధితి ర్సూత్రధారః.' రసతరఙ్గిణి.

'ప్రకృతి' - పరమాత్మను ఆశ్రయించినదై అనాదియై ప్రపంచమునకు మూలభూతమై ప్రపంచరూపముగా పరిణమించినట్టి దైన మూలతత్త్వము. 'గుంజా' - మిన్ను ఊర్ధ్వమందు నలుపు క్రింద ఎనిమిదివై పులను ఎఱుపునుం గల గురిగింజవలె నున్న దనుట. గుంజ ఇంచుక, మిన్ను అతిమహత్తు, సాటి యొప్పునా? యనిన, అందులకే ప్రకృతిని జెప్పుటయు, ఆమె ప్రపంచస్వరూపురాలు గావున తనయాకారమునకు తగినంత పెద్ద గుంజను తానే కల్పించుకొనఁగలది గావునను ఆమె ధరించిన గుంజం జెప్పుటయు; ఆప్రకృతిని మింటియూర్ధ్వమున శిరంబును, భూమికి సమానముగా నడుము, భూమి క్రింద నెటనో పాదములునుంగా భావింపవలయును. 'సంజ' - తూర్పు సంజకెంపు నడిమివఱకును వ్యాపించును, పడమటి సంజకెంపును నడిమివైపు వ్యాపించును, వీనిచే మింటి నెత్తమదప్ప కడమయెల్ల నరుణ మగును, గావున నలుపు పైకుండునట్లుగా ధరింపఁబడిన గుంజతో సామ్యము చెప్పఁబడినది.

'అస్తోదయపెఱసంజ' అను పాఠమున టంగాగమము రామి ప్రశస్తము గాదు. 'శబరీ' - చెంచెతలులోనగు నడవిమెలఁతలే గుంజాభూషణంబులను ధరింతురు.

తే. గూండ్లకై శాలిమంజరు ల్గొనుచు, మూఁగి,

యంబరంబునఁ బఱచు కీరాళు లొప్పెఁ,

బసరుటొండొంటియాకుతోఁ బండఁ బాతి

ఛేదభయమున నెగసిన చే లనంగ. 162

శాలిమంజరుల్ = వరివెన్నులను, గూండ్లకై = తమ గూండ్లకు, కొనుచున్ = కొనిపోవుచు, అంబరంబునన్ = ఆకాశమందు, మూఁగి = ఒకదాని కొకటి దగ్గఱఁగా కూడుకొని, పఱచు = వడిగా నెగయుచున్న - కీర ఆళులు = చిలుకలగుంపులు, పసరు టొండొంటి యాకుతోన్ = పసురువన్నెమాఱనట్టి యొక్కొక్క యాకుతో, పండఁబాతి = పండినవై, ఛేదభయమునన్ = కోఁతవలని (కోఁత కోయుదు రను) వెఱపుచేత, ఎగసినచేలు = ఎగిరి పోవుచున్న వరిపొలములో, అనంగన్ = అనునట్లుగా, ఒప్పెన్ = చెన్నారినవి.

అప్పుడు నోట వరివెన్నులం గఱచికొని గుమిగుమిగా గూండ్లకు ఆకాశమున నెగసిపోవుచున్న చిలుకల సమూహము ఎట్లొప్పె ననఁగా, వరివెన్నులు పండి ఒక్కొక్క పసరుటాకుతో నొప్పుచు తమ్ము కాఁపులు ఇఁక వచ్చి కోఁత కోయుదు రని భయపడి యెటకేనియు విరతాయ మైనతావునకు ఆకాశమార్గమున వలసపోవుచున్న వరిచేలో అనునట్లు ఒప్పుచుండెను.-ఉత్ప్రేక్ష.- 'మూఁగి' - స్వభావోక్తి.

'మూఁగి' - ఆకాశమున ఎన్నియో చిలుకలు గుంపులుగాఁ బోవుచుండెను; ఒక్కొక్క గుంపు ఒక్కొక్క వరిచేనిపై నుండె నని భావము. మూఁగినచోఁ జిలుకలకు కొస్సున్మక్కొక్క చేని యందు వరిచేని సాదృశ్యము రాదు. - 'గూండ్లకై' - గూండ్లలోఁ బెట్టుకొని దినముల వెంట తినుచుందురు. ఎండోంటి యను టెట్లు? తెక్కలు రెంటఁ దేవిగదా? యనిన దూరమునకు ఆరోపించుట. 'చేలు' - ఏ. వ. చేను: ఇట్లె మాను×మ్రాను. వరి వెన్నులం గూండ్లలోఁ బెకలించి పెట్టు కొనుట చిలుకలకు స్వభావము.— 'నీవారా శ్శుక గర్భకోటరముఖభ్రష్టా స్తరూణా మధః' అని కాళిదాసు. - ఒక కవియు భారవియు దీనిని ఇంద్రధనుస్సుగా వర్ణించినారు.

'స్ఫుటం స్ఫుటపలాశవత్సుభగభావిచక్షూచ్ఛ్రితే
విపాకకపిశీకృతాః కలమమఞ్జరీ ర్బిభ్రతీ,
బభౌ దివి శుకావలిః పవలయుచ్ఛవి ర్జగ్గమా
స్వభావహృదయఙ్గమా విబుధచాపలక్ష్మీరివ.'
ముఖై రసౌ విద్రుమభఙ్గలోహితై । శ్శిఖాః పిశఙ్గీః కలమస్య బిభ్రతీ
శుకావళి ర్వ్యక్త శిరీషకోమలా । ధనుఃశ్రియం గోత్రభిదోఽనుగచ్ఛతి.'

సీ. శ్రీలు దా రౌట నాశ్రితపద్మకర్ణికా
కృతిఁ జెవు ల్కమలకర్ణికల మెఱయ;
నతనుసారథ్యకృద్రతిరేఖ మంచపై
నదలించు రౌద చిల్కపదుపుఁ బఱపఁ;
దొఁగ మొగ్గలను వైవ దూర మేఁగమిఁ బెట్టు
చప్పట్లఁ జన్నులు జడలు గదల;
వెడత్రోవ మును చెప్పి, వడి నవ్వ, దిరుగు న
ధ్వగుఁ గొలందినె యపత్రపయు మరల;
తే. నధర రదనప్రసాదంబు నడుగ నోరు
దెఱచె ననఁ బండి ప్రీలి ముత్తెములు తోఁచు
చెఱకు జంఘులఁ బోలమి శిరసు వాల్చు
రాజనముఁ గాచు గోపికారాజి వొలిచె. 163

చెఱకుఁదోఁటలయు వరిపొలములయు కావలిపడంతులను వర్ణించుచున్నాఁడు: - చెవుల్ = వారిచెవులు, తారు = తాము, శ్రీలు = మహాలక్ష్ములు, (శ్రీ యనునది రమణులె నుండునవి అను టయు), అగుటన్ = అయినందున, ఆశ్రి...తిన్ - ఆశ్రిత = ఆశ్రయింపబడిన (మహాలక్ష్మికి ఆశ్రయమైన) - పద్మ = కమలములయొక్క - కర్ణికా = దుద్దులయొక్క - ఆకృతిన్ = ఆకారముతో (లక్ష్మినివాసకమల కర్ణికలో యనునట్లుగా తోఁపుచున్న) - కమలకర్ణికలన్ = అలంకారార్థము ధరించిన తామరదుద్దులతో, మెఱయన్ = ప్రకాశించుచుండఁగా;

- అత...థ్య [illegible] = మన్మథునికి - సారథ్యకృత్ = తేరు తోలెడుపనిం జేయుచున్న - రతిరేఖన్ [illegible] యనున ట్లుండఁగా, మంచపైన్ = పిట్టలం దోలుటకై వేసిన

[illegible] చప్పరమునందు, అదలించుచుఁ గొరఁదఁ = చిలుకలను తోలుచు, హెచ్చరికబ్బుమో యనునట్లుగా నొప్పుచున్న యదలింపు, చిలుకపదుపుల్ = చిలుకలగుంపును, పలుకన్ = పలుకుచుండునట్లు చేయుచుండఁగా;

తోఁగ మొగ్గలను = కలువకళికలను, వైవన్ = ఆ చిలుకలంగూర్చి వేయఁగా, దూరము పోఁగమిన్ = ఆకలువ మొగ్గలు దూరమునకు పోనందువలన, పెట్టుచప్పట్లన్ = పొలములోని దూరపుఁ జిలుకలను తోలుటగా చప్పట్లు చఱచఁగా, చన్నులను జడలను, కదలన్ = చలించుచుండఁగా; (తెరువరికి) మును = మొదట, వెడత్రోవన్ = తప్పుదారిని, చెప్పి, వడిన్ = (ఆమాట నమ్ముకొని ఆతప్పుదారిని ఆ తెరువరి పోయిన) వెంటనే, నవ్వన్ = (తమ కుచ్చితము నెఱవేఱినందులకు తాము) నవ్వఁగా, తిరుగు అధ్వగు కొలందిని = వెనుకకు బాటసారి మరలిన కొలఁదిగా నే, అపత్రపయున్ = (తప్పుదారిని చెప్పినప్పుడు పోయిన) లజ్జకూడ, మరలన్ = తమకడకు రాఁగా;

అధ...బు - అధర = తమ మోవియొక్కయు - రదన = దంతములయొక్కయు - ప్రసాదంబున్ = అనుగ్రహంబును, అడుగన్ = వేఁడుకొనుటకు, నోరుదెఱచెన్ అనన్, పండి = నిండుగా పక్వమై, ప్రీలి = పగిలి, ముత్తెములు, తోఁచు = అగపడుచున్న - చెఱకున్ = ఇక్షువును, జంఘలను పోలమిన్ = తమపిక్కలకు సాటి కానందున, శిరసు = తలను, వాల్చు = తమ పాదముల కడ చేర్చుచున్న - రాజనమున్ = రాజనపు కాఁడలను, కాచు = (మన్నించుచున్న) రక్షించుచున్న, గోపికారాజి = కావలి యింతులయొక్క సమూహము, పొలిచెన్ = ఒప్పెను.

తా.-వారు తమచెవులు శ్రీ (కారము) లగుటచేత శ్రీదేవి తమ్ముదుద్దు సింహాసనమున కూర్చుండునుగాన ఆదుద్దో యనునట్లు చెవులయందు ఆభరణములుగా దాల్చిన తమ్ముదుద్దు మెఱయుచుండఁగా, (ఉత్ప్రేక్షాలంకారము); మదనునికి తేరుదోలుచున్న రతీదేవి అతని తేరిగుఱ్ఱము లైన చిలుకలను తేరు వడిగా లాగుఁ డని హెచ్చరికగా అదలించు శబ్దమో యన నొప్పుచున్నట్టి వారి కంఠశబ్దములకు చిలుకలు పలుకుచుండఁగా, (ఉత్ప్రేక్షాలంకారము); చేనిలోని చిలుకలను తఱుమఁ గొట్టుటకై వానికేసి విసరిన కలువమొగ్గలు అంతదూరము పోక నడుమనే పడినందున చప్పట్లచే నైన తఱుమఁగోరి చప్పట్లు చఱచుటచే చన్నులును జడలును కదలఁగా, (స్వభావోక్తి); తెరువరి దారి యడుగఁగా వానికి తప్పుదారి చెప్పి అతఁడు ఆతప్పుదారిని బోఁగా పక్కున నవ్విన వారై ఆనవ్వుచే నాతఁడు అతచ్చన నెఱిఁగి వెనుకకు మరలఁగా లజ్జపడుచు, (తుల్యయోగిత); వారియధరమందలిమాధుర్యమును వారిదంతముల కాంతియు తమపాలయందును తమముత్తెముల యందును లేనందున వానిని ఇంచుక దయసేయుం డని వేఁడుచున్నవో యన నిండుగా పండి చీలి రస మొలుకుచు ముత్తెములు గానవచ్చుచున్న చెఱకుల తోఁటలను, (ఉత్ప్రేక్ష); వారి పిక్కలను తమపొట్టలు పోలలేమికి లజ్జితములై, తమ గర్వమును మన్నింపుఁ డనుచు వారి పాదములకు నమ్రములైనవో యన తలవాల్చియున్న వరికాఁడలు గల వరిచేలను, (ఉత్ప్రేక్ష); రక్షించుచున్న (అనఁగా ఆచెఱకులను మన్నించుచున్న)ట్టియు తెరువరిపైనను దొంగలపాలు పక్ష్యాదులపాలుం గానీక కాచుచున్నట్టియు, కావలిచెలువలు చెన్నారుచుండిరి.

'శ్రుతి శాశ్రుతి ధూమసజే కాష్ఠమధ్యాజుకే హాస్తికహస్తాగ్రే చ వరాటకే' నాహా.—ఈ కావలి చెలువల అదలింపును విని మదనరథరథ్యము లైన చిలుకలు రతీదేవిగొంతుకల్పి యని

తలలూచి, వడిగా వంగుచున్న వని స్వారస్యము. 'పంచా' - ఇది తేకి పదము. 'ప్రసూ[illegible]-
[illegible] త్రిదా' రత్నకోశము. పండిన పైరు లీల వ్రాల్చును:—

'కలమాః పాకవినమ్రాః మూలకలితాభ్రాతసురభికహ్లారాః
పవనాకమ్పితశిరసః ప్రాయః కుర్వన్తి పరిమళశ్లాఘామ్.' శ్లో. త్ర-
'నమితాః ఫలభారేణ న మితాః శాలిమఞ్జరీః
కేదారేషుహి పశ్యన్తః కే దారేషు విన్స్పృహాః?' కు.ర.శ్లా-

చెంగల్వ ముత్తెములకు చూ. ౪౯. టీక.

తే. నింగి యత్తఱిఁ దా మహానీల మైన
గరిమకుం దగ బహుతృణగ్రాహి యయ్యె,
ననఁగఁ బరిణత కలమాది యవసరాశి
తతులు గిరు లన నభ్రంకషతఁ జెలంగె. 164

అత్తఱిన్ = ఆశరదృతువునందు, నింగి = ఆకాశము, తాన్, మహానీలము = మిక్కిలి నల్లనిది (గొప్పనీలమణి), ఐన గరిమకుం దగన్ = అయినట్టి పెంపకమునకు తగినట్లుగా, బహుతృణగ్రాహి=విస్తారము కసవు నాకర్షించునట్టిది, అయ్యెను, అనఁగన్=అనునట్లుగా, పరి...లు - పరిణత = పండిన - కలమ = వరి - ఆది = లోనగువానియొక్క - యవస = గడ్డియొక్క - రాశి = మేటులయొక్క - తతులు = సమూహములు, గిరులు అనన్ = కొండలంతలేసిగా, అభ్రంకషతన్ = మింటి నొరయుటచేత, చెలంగెన్ = ఒప్పుచుండెను.

ఆశరదృతువునందు మింటి నంటుచు కొండలంతగా వరి లోనగుపైరుల గడ్డిమేటులు (వాములు) మెండుకొన్నవి.

'మహానీలమ్' - చూ. ౧౩౨ - నీలము తృణగ్రాహి - గరిమకుం దగినట్లుగా - అనఁగా త్రైరాశికగుణితమునకు సరిగా - నీలము తృణగ్రాహి యైన మహానీలము బహుతృణగ్రాహి యని త్రైరాశికగుణితసిద్ధము. - 'శాలయః కలమాద్యాశ్చ షష్టికాద్యాశ్చ,' - 'ఘాసో యవసమ్' అమ. 'అభ్రఙ్కషః - అభ్రంకషతి పీడయతి తుఙ్గత్వాత్ (ఖచ్ ము మాగమశ్చ = మింటనొరయు). అనఁగా అత్యంతోన్నత మయినది అని యర్థము.

మ. అయనిష్ఠన్ ధవళాతపత్రి దగునయ్యాగంబు సాగంగ, నం
దు యమిశ్రేణులు రాఁగఁ, బుంగవకకుత్స్థుం డల్ల వర్షాదినా
త్యయరాముండు సలక్ష్మణుం డినున కోజోవాప్తిగా, విల్లు ని
ర్దయుతం ద్రుంపఁ, బ్రభగ్నశౌల్యవని సీతాలబ్ధి గాకుండునే. 165

అయనిష్ఠన్ - అయ=శుభావహవిధియందు - నిష్ఠన్=పదుపుపాటుతో, ధవళాతపత్రిది - ధవళ=తెల్లని-ఆతపత్రిది=(పుండరీక మనెడు) గొడుగుగల దైన శరదృతువునకు సంబంధించినట్టిది (ఇట ధవళశబ్దము లక్షణచేత పుండరీకమును తెలుపుచున్నది. - పుండరీకమును శరదృతువునకు గొడుగుగా కాళిదాసు వర్ణించినాఁడు - శ్వేతచ్ఛత్త్రము రాజచిహ్నము గావున ధవళాతపత్రి అనఁగా రాజు - [illegible] చే రాజయిన జనకుఁడు - ఆయన కావించినట్టిది), అగు - అయ్యాగంబు= (శరత్పక్షమున) [illegible] చేయఁదగినము (శరత్కాలమున బ్రాహ్మణులు గావించుచున్న [illegible] మలు)

(జనకమహారాజు పక్షమున) ఆయన కావించుచున్న యాగయజ్ఞము, పొగంగన్ = పెంపొందఁగాఁ, అందుకన్ = ఆయజ్ఞమునకు, యమిశ్రేణులు=(శరత్.) హంసపంక్తులును - (జనక.) మునిబృందంబు లును, రాఁగన్, పుంగవ కకుత్థ్సుండు = (శరత్.) కకుత్థ్సునివంటి ఎద్దుగలవాఁడైన శరత్పురు షుఁడు - (జనక.) ఎద్దువలె నుత్కృష్టుఁ డయిన - కకుత్థ్సుండు = కకుత్థ్సుని సంతతిలోనివాఁ డయిన, అల్ల = అ - వర్షా దిన అత్యయ రాముండు = (శరత్.) వర్షాకాలదినముల పోకచేత మనోహరుఁడైన శరత్పురుషుఁడు - (జనక.) వర్షాదినముల పోకడవలె రమణీయుఁడైన శ్రీరా ముఁడు, సలక్ష్మణుండు = (శరత్.) పెంటిబెగ్గురులతోఁ గూడుకొన్నవాఁడు - (జనక.) (తమ్ముఁడైన) లక్ష్మణునితోఁ గూడుకొన్నవాఁడు, ఇనునకున్ =(శరత్.) సూర్యునికి - (జనక.) జనకమహారాజు నకు, ఓజోవాప్తి - ఓజః = (శరత్.) దీప్తియొక్కయు - (జనక.) ప్రతాపముయొక్కయు - అవాప్తి = ప్రాప్తి, కాన్ = కలుగునట్లుగా, నిర్దయతన్ = (శరత్.) ఇంతయందముగా నున్నదే దీని నెట్లు ధ్వంసముచేయుదును అని కనికరింపక - (జనక.) ఇంత దృఢమైనదే దీని నెట్లుధ్వంసిం తును అని కనికరింపక, విలు=(శరత్.) ఇంద్ర ధనుస్సును - (జనక.) శివధనుస్సును, త్రుంపన్ = (శరత్.) రూపుమాపఁగా -(జనక.) విఱిచివైవఁగా, ప్రభగ్న కాలి అవనిన్ =(శరత్.) కోయఁ బడిన వరిచేనియందు - (జనక.) ప్రభగ్న=విఱువఁ బడినదానిచేత (ధనుస్సుచేత) - కాలి=ఒప్పు చున్న - అవనిన్ = ప్రదేశమందు (భూదేవియందు), సీతాలబ్ధి - (శరత్.) సీతా = నాఁగటి (జనక.) జానకియొక్క - లబ్ధి = ప్రాప్తి, కాకుండునే = తప్పక కలుగును.

అప్పుడు శుభకర్మయందలి పట్టుదలతో శ్రోత్రియులు - యాగముం గావించుటయు పుండ రీకములు శ్వేతాతపత్రమువలె వికసించుటయు, హంసశ్రేణులు వచ్చుటయు, కకుత్థ్సులవంటి యెద్దుగలవాఁడై వర్షాదినముల పోకడచే మనోహరుఁడైన శరదృతుపురుషుఁడు పెంటిబెగ్గురులు గల వాఁడు సూర్యునికి దీప్తి కలుగునట్లుగా ఇంద్రధనుస్సును రూపుమాపఁగా ఆశరత్పురుషునికి కోఁత యైన రాజనపుఁజేనియందు నాఁగటి చాలు కలిగినది. అది యెల్ల దేనివలె నుండె ననఁగా - శుభ కర్మయందు నిలుకడతో జనకమహారాజు యాగముచేయఁగా, అందులకు మునిబృందములురాఁగా, కాకుత్థ్సశ్రేష్ఠుఁడైన శ్రీరాముఁడు జడిదినముల పోకడవలె మనోహరుఁ డైనవాఁడు లక్ష్మణసమే తుఁడు జనకరాజునకు ప్రతాపము హెచ్చునట్లుగా శివధనుస్సును ద్రుంపఁగా, ధనుర్భంగము గావించిన యాభూమియందు ఆయనకు సీత దొరకుటంబోలె నుండెను. - శ్లేషాలంకారము, ఉప మాధ్వనియు.

'అయః శుభావహోవిధిః' అమ. 'ధవళాతపత్రి' - 'పుణ్డరీకాతపత్ర స్తం వికసత్కాశ చామరః ఋతు ర్విడమ్బయామాస' అని రఘు. 4. శ్వేతాతపత్రము ప్రధానమలైన రాజచిహ్న ములలో నొకటి - 'ఆదేయ మాసీత్త్రయమేవ భూపతే శ్శశిప్రభం ఛత్రముభే చ చామరే' రఘు. 'యమి' - ఇట యమిశబ్దముచేత తత్పర్యాయ మయిన హంసశబ్దమునకు వాచ్యము లయినహంసలు సూచితములు. 'శ్రేణులు' - హంసలు శ్రేణులుగా నుండును. - 'హంసశ్రేణీ రచిత రశనా నిత్య పద్మా నళిన్యః' మేఘ. 'హంసశ్రేణీషు తారాసు కకుద్వత్సు చ వారిషు। విభూతయ స్తదీయానాం పర్యస్తా యశసా మివ.' రఘు. 'రామః పశౌ జామదగ్న్యే బలరాఘవయో శ్చ నా। సితాసిత మనోజ్ఞేషు త్రిషు రామా తు భామినీ.' నానా. 'హంసస్యయోషిద్వరటా సారసస్య తు లక్షణా,' 'ఇన స్సూర్యే ప్రభౌ రాజ్ఞి' అమ. 'సీతా సస్యే నభోనద్యాం జానక్యాం లాఙ్గలాధ్వని.' నానా.

క. తొఁగిలువిరియెండవేఁడిమి । నిగుడ, శుకశ్రేణి పసరు నింగి న్నిండఁగ,
బెగడెఁ బ్రజ, హారితవాజుల । గగనమణిస్యందనంబు గదిసెనొ యనుచున్. 166

తొంగిలు విరియెండవేఁడిమి = మబ్బు విడిచిన యాతపముయొక్క వేఁడి, నిగుడన్ = భూమిమీఁదికి వ్యాపింపఁగా, నింగిన్ = మింట, శుకశ్రేణిపసరు = చిలుకలగుంపుయొక్క పసరువర్ణము, నిండన్=వ్యాపింపఁగా, ప్రజ=జనము, హారి...బు - హారిత=పసరువర్ణంపు - వాజుల=గుఱ్ఱములు గలదైన - గగనమణి = సూర్యునియొక్క - స్యందనంబు = రథము, కదిసెనొ అనుచున్ = చేరువకు వచ్చినదా యని, బెగడెన్ = భయపడెను.

మబ్బు విడిచినయతితీక్ష్ణంపు శరత్కాలపుటెండ తమపై కడువేఁడిగా కాచుచుండుటయు, మింట ఆకుఁబసరువన్నె గుఱ్ఱాలు పూంచినదైన సూర్యుని రథము చేరువకు వచ్చినదో యని జనులు భయపడిరి.—అసంబంధమున సంబంధముం జెప్పుటయును నతిశయోక్తి భేదము; లేనిబెగడుట యున్నట్టు చెప్పఁబడినది.

సూర్యాశ్వములు శ్యామములు. 'పత్త్ర శ్యామా దినకరహయ స్పర్ధినో యత్ర వాహాః' మేఘ.
'పాద్రశ్యామాశ్వమూర్తి ర్ద్రకతకటకే క్లిష్టసూతా సుమేరోః
మూర్ధ న్యావృత్తిలబ్ధ ధ్రువగతి రవతు బ్రధ్నవాహావళి ర్వః.' సూ.శ.
'శ్యామాః'—'పలాశకుకశైవాల దూర్వాబాలతృణం బుధః ।
వంశాఙ్కురో మరకతే ద్దీ నీలార్కహయాదయః.' శా.క.ల.
సూర్యాశ్వములు ఏడు—'సప్త పాతాళ భువన ముని ద్వీ పార్కవాజినః ।
వా రాద్ధి స్వర రాజ్యాఙ్గ ధ్రీహి వహ్నిశిఖాదయః.' శా.క.ల.
'గగనమణి' - 'ద్యుమణి స్తరణి ర్మిత్రః' అమ. స్యందనంబు - చూ. 2 (49) సూర్యస్యందన మిట్లు వర్ణితము:—
'రథ స్యైకం చక్రం భుజగయమితా స్సప్త తురగాః
నిరాలమ్బో మార్గ శ్చరణవికలః సారథి రపి ।
రవి ర్యాత్యే వాన్తం ప్రతిదిన మపారస్య నభసః
క్రియాసిద్ధి స్సత్త్వే భవతి మహతాం నోపకరణే.' భో. ప్ర.

తే. భువి పరఃశైరవశ్రేణి పోవఁ దోల,
దివిఁ గనద్గ్రహనక్షత్రదీప్తి దఱుమఁ,
గృష్ణపక్షపువాసి లేకిరులు దనదు
వలుపునను గూడె నన నైల్య మొలసె నభము. 167

భువిన్ = భూమినుండి, పరఃశైరవశ్రేణి = కొలఁకులయందలి తెల్లగలువలయొక్క వరుస, పోవఁదోలన్ = తఱిమివైవఁగా, దివిన్ = ఆకాశమునుండి, కన...ప్తి - కనత్ = ప్రకాశించుచున్న - గ్రహ=అంగారకాది రాశిచరములయొక్క - నక్షత్ర=తారకలయొక్కయు - దీప్తి=కాంతి, దఱుమన్ = [illegible], ఇరులు = చీకటి, కృష్ణపక్షపు = బహుళపక్షపురేలు - వాసి = బలిమి, లేక = లేనందున, తనదువలుపునన్ = తనచెలిమియందు, కూడె ననన్ = చేరి పోయినదో యనునట్లు, నభము = ఆకాశము, నైల్యము = వలుపు, ఒలసెన్ = పొందెను.

[illegible] ఆకాశమునకు నలుపు హెచ్చెను. ఆహెచ్చుట ఎందువలన ననఁగా; కృష్ణపక్షపు రాత్రులందు అంధకారము లోకమంతటను ఆక్రమించి గాఢమై యుండును, ఇప్పుడు ఆరాత్రులయందే దానిని భూమియందలి కొలఁకుల తెల్లకలువలు తఱిమినవి, మింటియందలి గ్రహనక్షత్రములు తఱిమినవి. కావున అంధకారము ఎక్కడను నిలుచుటకు అస్పదము లేక ఆకాశముయొక్క నలుపులో కలసిపోయినందుననో యనునట్లు ఆకాశమునకు నలుపు హెచ్చెను.— హేతూత్ప్రేక్ష. భువి, దివి - భూ దివ్ శబ్దములకు తత్సమములు.

క. క్రేపుఁదలఁచి పసి మేయుచుఁ। జేపినపా ల్గలయ నెండచేఁ బాంథజనుల్
దూపింపమి కజుఁ డంపిన। యాపాగా యనఁగ నదుల నంచలు మెఱసెన్. 168

పసి = ఆవుల సమూహము, మేయుచున్ = పొలాన పచ్చిగడ్డి తినుచు, క్రేపున్ = దూడను, తలఁచి = స్మరించి, చేఁపినపాల్ = స్రవించిన క్షీరము, కలయన్ = నదులలో చేరఁగా, ఎండచేన్, పాంథజనుల్ = తెరువరులు, దూపింపమికిన్ = దప్పిచే పీడనొందకుండుటకై, అజుఁడు = బ్రహ్మ, అంపిన ఆపాగా = పంపినట్టి తనగుఱ్ఱపుఁదబేలా (అనఁగా తనతబేలాలోని గుఱ్ఱము లన్నియు), అనఁగన్ = అనునట్లుగా, నదులన్ = ఏళ్లయందు, అంచలు = హంసలు, మెఱసెన్ = ప్రకాశించెను.

ఎండలో దప్పిగొన్నవారు పాలు త్రాగినచో దప్పి తీఱుటయేగాక రోగముకూడ కలుగును. కురిసిన నిండువానలచేత ఎల్లెడలను మంచిపచ్చిక సమృద్ధిగా నుండును, ఏళ్లయొడ్డున పచ్చిక మఱియు ప్రశస్తముగాను, సమృద్ధముగాను ఉండును. అట్టిపచ్చికను మేయుటచేత ఆవులు మిక్కుటముగా పాలుపడి, ఏళ్లయొడ్డున మేఁతసమయములో ఇంట నున్న లేఁగలు జ్ఞప్తికిరాఁగా పొదుగులు చేపి ఏటిలోనికి ప్రవహించును. పాలుగలిసిన యానీళ్లను దప్పిగొన్న తెరువరులు త్రాగినచో వారికి పైఁజెప్పినచెఱుపు గలుగు నని ఆపాలను అందుండి వేఱు చేసి త్రాగివైచుటకై బ్రహ్మ తనగుఱ్ఱములు హంసలుగావున తనగుఱ్ఱపుపాలలోని హంసల నన్నిటిని, ఈయేళ్లకు పంపివాఁడో యనునట్లు వీనియందు హంసలు మిక్కుటముగా మూఁగియుండెను.—ఫలోత్ప్రేక్ష.

'చేఁపు' ఇందు శ.ర.లో అరసున్నముద్రితమేగాని అందులకు ప్రమాణము దర్శితముగాదు.

తే. వెదమొదవుకూడఁ బోలేనివెచ్చ గ్రొవ్వు
కల్ప మెడచాఁప వెడలెనో యనఁగ, నెట్ట
కేలకును గ్రుంగి తెచ్చు అంకెలు నిగుడఁగ
మందగతి గున్కె వృషభము ల్మందపిఱుఁద. 169

వృషభముల్ = ఆఁబోతులు, వెదమొదవు కూడన్ = ఋతువులో నున్న పాడియావుతో కూడ, పోలేనివెచ్చ = పోలేనందునఁ గలిగినతాపము, గ్రొవ్వు = మెడకఱకు లోపలనున్న క్రొవ్వును, కల్పన్ = కరఁగునట్లు చేసినంతట, మెడచాఁపన్ = కంఠమును దీర్ఘకరించినందున, వెడలెనో = (అంకె) బయటికి వచ్చినదో యనునట్లు, ఎట్టకేలకున్ = ఎంతయు ప్రయాసపడి, క్రుంగి = క్రిందికి తలవంచి, తెచ్చు అంకెలు = బయటికి రప్పించుచున్న వృషభధ్వనులు, నిగుడఁగన్ = వెలువడుచుండఁగా, మంద పిఱుఁదన్ = పసులగుంపునకు వెనుక, మందగతిన్ = మెల్లని నడకతో, గునిసెన్ = పోయెను.

ఆవు వెద అరయ్యాను (ఎద్దును కోరిన దయ్యాను) కొంచెము తప్పించుకొని పోవుచుండును, తుదకు దానికి వశపడును. మందలో ఆవు సులువుగా ముందు వడిగాఁబోవును, అఁబోతు స్వదేహభారముచేత అంతవడిగాఁ బోలేక వెనుఁబడును. కడమ పసులన్నియు తేలికగా పోవుటచేత అఁబోతు ప్రాయికముగా మందకంతయు వెనుక నుండును. దానికి అంకె సులువుగా రాదు. అంకె వేయునప్పుడు అది మెడ చాఁచి తల నేలవైపు వంచి అంకతో ఎత్తును. ఆచేష్టచేత అంకె వచ్చుట యెట్లుండె ననఁగా - వెద మొదవులోఁగూడ అది పోలేని యందులకు కలిగిన తాపము, ఆకంత పరిపూర్తిగా దానికి దేహములో ఉండి కంఠమున శబ్దద్వారమునకు అడ్డపడియున్న క్రొవ్వును సందువిడునట్లు కరఁగింపఁగా, అప్పటికి అడ్డుతీతి, మెడ సాఁగఁగా, శబ్దము ఆసందున వచ్చెనో యనున ట్లుండెను.—అంకె వచ్చుటకు తాపము క్రొవ్వును కరఁగించుట హేతువుగాదు, దానిని హేతువుగా చెప్పినందున హేతూత్ప్రేక్ష; ఉత్తరభాగమున స్వభావోక్తి. 'వెడలెనో యనఁగ నెట్ట'—ఇట యతిభగ్నము. 'వెడలెఁగాక యననెట్ట' అని పఠింపవచ్చు నని తోఁచెడిని.

తే. శరధిజల మెల్ల రిత్తగాఁ గురియ, నుప్పు
డొక్కఁ బేరిన, నత్తెల్పె చిక్కి మీఁద
గాన నగుచున్న దచ్ఛతచే, ననంగఁ
బఱచు శరదభ్రములమేని పాండు వమరె. 170

పఱచు శరత్ అభ్రములమేని పాండువు = (మింట) వడిగాఁ బోవుచున్న శరత్కాలపు మేఘములయొక్క దేహధావళ్యము, (ఎట్లు అమరె ననఁగా), రిత్తగాన్ = తమకడుపు వట్టిది యగునట్లుగా, శరధిజల మెల్లన్ = సముద్రోదకమ నంతయు, కురియన్ = వర్షింపఁగా, ఉప్పు, డొక్కన్ = కడుపులో, పేరినన్ = సాంద్రీభూతము కాఁగా, ఆతెల్పె = ఆయుప్పుయొక్క ధావళ్యమే, చిక్కి = శేషించి, అచ్ఛతచేన్ = ఆమేఘములయొక్క స్వచ్ఛగుణముచేత, కానన్ అగుచున్నది = వెలికి (మనకు) కనఁబడుచున్నది, అనంగన్ = అనునట్లుగా, అమరెన్ = ఒప్పెను.

శరదభ్రములు తెల్లఁగానుండుటకు కారణమును కల్పించు చున్నాఁడు.—మేఘములు తాము సముద్రములో త్రాగిన జలమునెల్ల ఉప్పుమాత్రము శేషముగా తమకడుపులో మిగత లేకుండ వానగా కురియఁగా, ఆశేషించిన యుప్పు ఆనీటినుండి క్రిందికురికి డొక్కలో ప్రతి దినము కొంతకొంతగా చేరి దట్టంపు మొత్తమై, ఆమేఘముల యద్దమువంటిస్వచ్ఛదేహములనుండి వెలికి కనఁబడుచున్నదో యన ధవళదీధితులతో ప్రకాశించుచుండెను.—హేతూత్ప్రేక్ష.

సముద్రోదకములోనియుప్పు విఱిగి డొక్కలో నిలిచిపోయినందుననే మనకు తియ్య నీళ్ల వానలు కురిసినవి. 'శరం తు నీరే' నానా. జలవాచకశబ్దములకు 'ధి' చేర్చిన సముద్రవాచకము అగును:—

'అబ్ధౌ నదీభ్యో వారిభ్యః స్రోతసో యాదసోఽధిపః
అద్భ్యశ్చ విధ్యాశయా రాశి ర్ధి రుగాదేః పరేఽర్ణవాః' కా.శ.౧.

'రిత్త'—'రిక్త' కవై. 'ప్రసన్నోఽచ్ఛః' అమ. 'పాండిమయమరె' అనుపాఠమున సంధి దుష్టము. 'పాండువమరె' అని పఠించుట సరి. పాండువు = పాండిమము:—

'శుక్ల శుభ్ర శుచి శ్వేత విశద శ్యేత పాణ్డరాః।
హరిణః పాణ్డుర [illegible] రీషత్పాణ్డు స్తు ధూసరః।
గుణే శుక్లాద[illegible] పుంసి గుణిలిఙ్గా స్తు తద్వతి.' అమ.

క. శరనిధి మును గ్రోలిన ని
ర్ఝరజలములు గురిసి, మేఘభావం బఱి, య
క్కరములు కరములె కా, జిగి
నొరిమె, ననఁ రవియు మెఱసె, నుడిగెను మొయిలుల్. 171

శరనిధిన్ = సముద్రములో, మును = పూర్వము, గ్రోలిన నిర్ఝరజలములు = త్రాగినట్టి మిక్కుటపు నీళ్లను, గురిసి = వర్షించి, మేఘభావంబు = మేఘత్వము, అఱి = నశించి, ఆకరములు = ఆ కిరణములు, కరములె = వట్టికిరణములే, కాన్ = కాఁగా, జిగిన్ = కాంతిచేత, ఒరిమెన్ = చులుకొక్కినాఁడు, అనన్ = అనునట్లుగా, రవియున్ = సూర్యుఁడు, మెఱసెన్ = తేజరిల్లెను, మొయిలుల్ = మేఘంబును, ఉడిగెన్ = రూపటెను.

వర్షరువులో తన కిరణములు మేఘములుగా మాఱినందున సూర్యుఁడు తేజోహీనుఁడుగా నుండి, శరదృతువులో ఆమేఘముల నీరంతయు వర్షరూపమున తమ్ము వదలిపోవుటయే ఆమధ్య కాలములో వచ్చియుండిన మేఘభావము పోవుట కాఁగా, తాము మరల ఎప్పటి కిరణములుగా మాఱినందున సూర్యునికి అవర్షరువులో తగ్గియుండిన తేజస్సు ఇప్పుడు మరల కలిగినదో యను నట్లుగా సూర్యుఁడు మిక్కిలి చులుకొక్కి తేజరిల్లుచుండెను. మేఘముల కలిమిలేములు కారణమై యుండఁగా కిరణముల మేఘత్వామేఘత్వములు కారణములుగా కల్పింపఁబడినవి గావున హేతూత్ప్రేక్ష. 'పరఁగుఁ జులుకయ్యె ననుమాట యొరిమె ననఁగ' ఆం. భా.

క. ప్రాశించిననీ రంతయుఁ। బో, శరదభ్రములు మగుడఁ బూరింపఁగ, నా
వేశించెఁ గొలంకుల ననఁ, । గాశప్రతిబింబపటలి కడు నొప్పారెన్. 172

శరదభ్రములు=శరత్కాల మేఘములు, ప్రాశించిననీరు = త్రాగినజలము, అంతయున్ = సర్వమును, పోన్ = వ్యయితము కాఁగా, మగుడన్ = మరల, పూరింపఁగన్ = నీరుత్రాగి కడుపు నిండించుకొనుటకై, కొలంకులన్ = చెఱువులయందు, ఆవేశించె ననన్ = ప్రవేశించిన వనునట్లుగా, కాశ ప్రతిబింబ పటలి = (చెఱువుగట్టులోని) ఱెల్లు (పుత్తము)ల యొక్క ప్రతిబింబముల సమూహము, కడున్ ఒప్పారెన్ = మిక్కిలి సొంపొందెను.

ఆశరత్కాలమందు మేఘములు తాము మున్ను సముద్రములోఁ ద్రావిన జలమంతయు తమకు నిలువక పోయినందున రిత్తలై, మరల కడుపునిండ నీరు త్రాగుదుముగాక యని చెఱువులలో ప్రవేశించిన వేమో యనునట్లుగా, చెఱువులయందు వానిగట్టులలోని ఱెల్లుల ప్రతిబింబముల పుత్తములు ఒప్పుచుండెను.

'పటలి' - జాత్యేక వచనము, ఒక్కొక్క పటలి ఒక్కొక్క శరన్మేఘ మని భావన. 'కాశ' - వికసించిన పువ్వులే ఇట ప్రధానము గావునను, పువ్వు మిక్కిలి నిడుపుగా నుండుట చేతను, ధావళ్యాతిశయముచేత ప్రతిబింబమందు అదియే యుత్కటముగా కనిపించును గావునను, పద్యమున పువ్వుమాటే ప్రత్యేకించి చెప్పలేదు; మఱియు ఈమేఘములు సముద్రమునకే పోరాదా యనిన, సముద్రజలము నెల్లను పూర్వమే త్రాగి వైచినవిగావున ఇఁక నచట జలము లే దని అటకుం బోలేదు.

తే. కొలనఁ గరిదంపతులు పద్మకళిక లొకటి
యొకటి యీ నెత్త, మకరంద మొలుక, నమరె
నల శరత్పద్మనిలయకు నెలమితోడఁ
గవగ నభిషేకమున కెత్తు కడవ లనఁగ. 173

కొలనన్ = తమ్మిచెఱువునందు, పద్మకళికలు = తామరమొగ్గలు (అమరె నను క్రియకుఁ గర్త), కరిదంపతులు = భార్యాభర్త లయిన యేనుఁగులు, ఒకటికొకటి = భార్యకు భర్తయు భర్తకు భార్యయు, ఈన్ = ఇచ్చుటకై, ఎత్తన్ = ఏకసమయమందే యెత్తఁగా, మకరందము = తేనె, ఒలుకన్ = ఆకళికలనుండి క్రిందికి దుమ్మరిల్లుచుండఁగా, (ఆకమల కళికలు ఎట్లు అమరిన వనఁగా), ఎలమితోడన్ = ప్రీతితో (భక్తితో ననుట), అభిషేకమునకున్ = స్నానము చేయించుటకై, ఎత్తుకడవలు అనఁగన్ = ఎత్తిన ఘటములో యనునట్లు, అమరెన్ = ఒప్పారెను.

కొలనిలో దంపతు లయినయేనుఁగులలో పిడి మగదానికిని మగది పిడికిని ఇచ్చుటకై ఏకకాలమున తామరమొగ్గలను ఎత్తినవి. ఏకకాలమున అట్లు చేసినందున రెండింటి తుండాగ్రములును ఆకళికలతోడివి పైకి నిగిడి ఒక్కచోట కలసికొనినవి. ఈయఁబోవునప్పుడు ఆకళికలు నిలువుగానే ఉండవు గావునను, ఉత్పాటనమందును వానికి కలిగెడి కదలికలచేతను, అందుండి మకరందము దుమ్మరిల్లుచునే యుండెను. అప్పుడు ఆజంటకళిక లెట్లొప్పె ననఁగా, ఆగజములు ప్రీతితో కవగూడి శరల్లక్ష్మికి అభిషేకము గావించుచున్న కడవల జంటయో యనున ట్లుండెను.— ఉత్ప్రేక్ష.

'లక్ష్మీ ర్దివ్యై ర్గజేన్ద్రై ర్మణిగణఖచితైః స్నాపితా హేమకుమ్భై
ర్నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాఙ్గల్యయుక్తా' అని శ్రీసూక్తము.

శరల్లక్ష్మి కొలనిలో నున్నదా యనిన. 'శర త్పఙ్కజలక్షణా,' 'లక్ష్మీః పద్మాలయా' అను వచనముల ననుసంధింపవలయును. గజద్వంద్వమును సూక్తములో చెప్పలేదే యనిన ఎలమిగల దాంపత్యభాగ్యమును కోరినవై ప్రకృతకరేణుకరులు అట్లుగావించిన వని తలంచునది.

తే. పంక మడుగంటి తేటిన బావు లెల్లఁ
బంకములె చేసెఁ గ్రమ్మఱఁ బంకజములు
గళితమకరందయుతరజఃకర్దమమునఁ;
గారణగుణంబు గలుగదే కార్యమునను. 174

పంకము = బురద, అడుగు అంటి = క్రిందికిపోఁగా; తేటినబావులు ఎల్లన్ = నీరుతేట పడినట్టి డిగ్గియల నన్నిటిని, పంకజములు = తామరపువ్వులు, గళి...నన్ - గళిత = ఒలికిన - మకరంద = తేనెతో - యుత = కూడుకొన్న - రజః = పుప్పొడియొక్క - కర్దమమునన్ = బురదచేతను, క్రమ్మఱన్ = మరల, పంకములన్ = బురదగానే, చేసెన్; కార్యమునన్ కారణగుణంబు కలుగదే = జన్యమందు జనకమునొక్క గుణము తప్పక కలుగును.

శరత్కాలమందు డిగ్గియలలో [illegible] డంతయు క్రిందికి దిగి నీరు తేరినది. అయినను ఆ తేట నీటిని తామరలు తమ [illegible] మకరందముచేత మరల బురదగానే గావించినవి. ఇది న్యాయ్యమే. లోకములో కారణ[illegible] గుణము కార్యమం దుండుట నియతము. ఎట్లన— [illegible]

మంచి పరిమళమును, పుట్టినచోటయిన మట్టిమీఁదను ఉండుట నిదర్శనముగాఁడా; అట్లే ప్రకృతమున తామరపుష్పము పంకజము కావున అనఁగా బురదనుండి పుట్టినది (పఙ్కాత్ జాతమ్) కావున తనకారణమయిన పంకముయొక్క గుణమును తానుం జూపినది. అనఁగా కొలనిచెల్లె మకరందరజఃపంకమును గావించినది. "కారణగుణాః కార్యే సంక్రామన్తి" అని న్యాయము.— సామాన్య విశేషములను చెప్పుటచే అర్థాంతరన్యాసము.

క. ఒసఁగి రగస్త్యార్ఘ్యములం । గొసరి జను, లాబ్ధినీరు గ్రోలితి వీసీ
ర్పసికై మా కిమ్మని క । న్నొసరుడుగం గావ నప్పగించెడుకరణిన్. 175

జనులు = లోకులు, ఈవు = నీవు, వార్ధినీరు = సముద్రోదకములను, గ్రోలితివి = త్రాగి వాఁడవు, ఈనీరు = భూమిలోనున్న యీనీటిని, మాకున్, పసికై = పైరులకై (లేక క్షేమముకై), ఇమ్ము = త్రాగక వదలిపెట్టుము; అని, కనుకసరు = ఒకరికలిమిని చూచుటచే కలిగెడు కోపవికారము, ఉడుగంగాన్ = శమింపఁగా, కావన్ = భూమిలోని నీటిని తాను త్రాగకుండ వదలుటకై, అప్పగించెడు కరణిన్ = అందులో కొంతకప్పముగా నొసంగుచున్నారో యనునట్లుగా, కొసరి = తమకముతో, అగస్త్య అర్ఘ్యములన్ = (నక్షత్రరూపమున ఉదయించిన) యగస్త్యుల వారికైన యర్ఘ్యోదకాంజలులను, ఒసఁగిరి = ఇచ్చిరి.

జనులు "స్వామీ; అగస్త్యుఁడా, నీవు సముద్రజలమును త్రాగివైచితివి. నీవు దానితో సంతుష్టిఁజెంది భూమిమీఁదనున్న యీమిగతజలమును పైరులకై (లేక మా క్షేమముకై) మా కుండనిమ్ము, దీనిని నీవు త్రాగకుము," అనిప్రార్థించుటగా, వీరికి ఇంత నీ రుండనేల? యనెడి యీర్ష్యతోఁ గూడుకొన్న తదీయకోపవీక్షణదోషము శాంతించునట్లుగా ఆయనకు కప్పముగా కొంతజలము ఇచ్చుచున్నారో యనునట్లు అప్పుడు నక్షత్రరూపమున దక్షిణదిక్కున నుదయించి యున్న యగస్త్యులవారికి అర్ఘ్యప్రదానముం గావించిరి.—ఫలోత్ప్రేక్ష.

'అగం విన్ధ్యాచలం స్త్యాయతి స్తభ్నాతి ఇత్యగస్త్యః' - వింధ్యాచలమును స్తంభింపఁ జేసినవాఁ డని వ్యు. అగస్త్యునికి (నక్షత్రరూపునికి) అర్ఘ్యమిచ్చుటచేత మహాఫలము చెప్పఁబడి యున్నది. ఆయనకు అట్టిమహిమ విష్ణువరమునం గలిగినది:—

"పురా యుగసహస్రం తు విష్ణుర్నారాయణోవ్యయః
ఆరాధితః ప్రసాదార్థం; తస్మై ప్రాదా ద్వరం హరిః.'
'దక్షిణాశాం పురస్కృత్య త్వం ప్రతిష్ఠస్వ వారుణే,
వారుణే తే భవిష్యన్తి లోకేఽస్మిన్నర్ఘదా స్తవ,
అప్రాప్తే భాస్కరే కన్యాం త్రిభి ర్భాగై స్త్రిభి ర్దినైః
పుష్పై ర్మాల్యైః ఫలై ర్భక్ష్యైః కారదైశ్చ సుగన్ధిభిః
పఞ్చరత్న సమాయుక్తం హేమరూప్య సమన్వితమ్
సప్తధాన్యం సమాదాయ అర్ఘ్యం దద్యు ర్ద్విజాతయః,'
'కాశ పుష్ప ప్రతీకాశ అగ్నిమారుత సంభవ
మిత్రావరుణయోః పుత్ర కుమ్భయోనే నమోస్తు తే'...
దత్త్వార్ఘ్యం మునిముఖ్యాయ తోషయిత్వా జనార్దనం
విష్ణులోక మవాప్నోతి నరో నా స్త్యత్ర సంశయః." రాజమార్తాండము.

"పసి' — 'పసి యనఁగాను సస్యము చెలంగు' ఆం. భా.

క. పరుషాతపతప్తం బగు । ధరణీపాత్రమునఁ బడుట దళ మయ్యెఁ జుమీ,
పరిపక్వంబై, యనఁగా, । శరదిందుజ్యోత్స్న రేల సాంద్రతఁ గాసెన్. 176

శరత్ ఇందు జ్యోత్స్న = శరత్కాలపు జంద్రుని వెన్నెల, పరుష ఆతప తప్తంబు = తీవ్రమయిన యెండచేత వేఁడెక్కినది, అగు = అయిన - ధరణీ పాత్రమునన్ = భూమి యనెడు పాత్రమందు, పడుటన్ = పడినందువలన, పరిపక్వంబై = చక్కఁగా గ్రాఁగినదై, దళము అయ్యెన్ చుమీ = చిక్కఁబడ్డది సుమా, అనఁగాన్ = అనునట్లుగా, రేలన్ = రాత్రులయందు, సాంద్రతన్ = దట్టముగా, కాసెన్ = ప్రకాశించెను.

గట్టినిప్పుచే కాఁగిన పెనముమీఁద అట్లపిండి పోసిన అదియెట్లు పక్వమై చిక్కఁబడునో, అవిధముగా తీవ్రాతపముచే పగలెల్లం గ్రాఁగిన ధరణీపాత్రమునం బడుటచే గ్రాఁగి, చిక్కఁబడెనో యనునట్లు రాత్రులయందు శరత్కాలపు వెన్నెల దట్టముగా కాయుచుండెను.—హేతూత్ప్రేక్ష.

తే. వృష్టితఱి నిడ్డజెనఁ ద్రావఁ గ్రింద నుండి
తేట నదినీటఁ దనవెంటఁ దేలుమీల
తళుకుతో నాఁచులత దోఁచె వెలికి, జమిడి
వెండి మీఁ లెక్కు వెంద్రుకవిల్లువోలె. 177

నాఁచులత = నాఁచుతీవ, వృష్టితఱిన్ = వానకాలమందు, ఇడ్డ జెనన్ = పెట్టినగ్రుడ్ల సమూహమును, త్రావన్ = త్రాగుటకై, తేట నది నీటన్ = స్వచ్ఛమయిన యేటిజలమందు, క్రిందనుండి = అడుగునుండి, తన వెంటన్ = నాఁచుతీవ వెంబడి, తేలుమీలతళుకుతోన్ = పైకి వచ్చుచున్న చేఁపల ధాళధళ్యముతో, (నాఁచుతీవ) వెలికిన్ = బయటికి, (ఎట్లు తోఁచె ననఁగా), జమిడిన్ = జమిడి యను వాద్యమందు, వెండిమీలు, ఎక్కు = ఎక్కుడు - వెంద్రుకవిల్లువోలెన్ = వెంద్రుకవిల్లో యనునట్లుగా, తోఁచెన్ = అగపడెను.

వర్షాకాలములో నాఁచుతీఁగపొదుగునను చేఁపలు జెన (గ్రుడ్లు) పెట్టును; వానిని తర్వాత శరత్కాలములో భక్షించివైచును. చేఁపలు అట్లు తినుచు ఏటిలోని తేటనీటిలో తళతళలాడుచు నాఁచులత పొదువునను క్రిందినుండి పైకి వచ్చుచుండఁగా నాఁచులత యెట్లుండె ననఁగా- జమళిక వాద్యములోని వెంద్రుక పొదువునను క్రిందినుండి పైకి తళతళలాడుచు వెండిచేఁపలు ఎక్కినట్టి వెంద్రుకవిల్లో యనునట్లుగా నొప్పెను. 'తేట' - వెలికిం గనఁబడుటకు. అన్యతాదాత్మ్య సంభావన కనఁబడుచున్నది గావున ఉత్ప్రేక్ష. ఉపమయే యని కొందఱు తలంతురు.

క. హంసము క్రౌంచముతొలి రా,
మాంసలరుచి వచ్చెఁ దాను మలయము శిఖఁ; బాల్
హంస విఱువ, నీ రివ్విఁ జెను,
హంసమున కగస్తి పరమహంసం బగుటన్. 178

హంసమునకున్ = హంసకన్న ఎక్కువవాఁడుగా, అగస్తి = అగస్త్యమహాముని, పరమహంసం బగుటన్ = శ్రేష్ఠహంసము (పరమహంస యనెడి యుత్తమసన్న్యాసి) యగుట చేతను, హంసము = హంస, క్రౌంచముతొలిన్ = క్రౌంచరంధ్రమూదారిని, రాన్ = రాఁగా, తాన్ (అగస్తి),

హంసలరుచిఙ్ = వృక్కలమయిన కాంతితో, మలయాచల శిఖఙ్ = మలయపర్వతముయొక్క శిఖరము నుండి, వచ్చెఙ్, హంసకు = హంసము, పాల్విడిచెఙ్ = (పాలలోని నీటిని త్రోసివేయఁగా) నీళ్లతోఁ గలసిన పాలను వేఱుపేయఁగా, (తాను), నీరు విడిచెఙ్ = వందునుండి నీటిని వేఱు చేసెను. (నీటిని తేర్చె ననుట).

హంసము పట్టిహంసము - అగస్త్యుఁడు పరమహంసము, కావున హంసమునకన్న అగస్త్యుఁడు ఎన్ని మడుంగులో గొప్పవాఁడు. అందువలన హంసముకన్న ఎక్కువ ప్రభావమును చూపించినాఁడు; అది యెట్లనఁగా—హంసము క్రౌంచాద్రియొక్క శిఖరమువఱకు నెగయలేక నడుమ నేదోయొక రంధ్ర ముండఁగా ఆదారినే వచ్చినది, ఈయన మలయాద్రియొక్క శిఖరమునుండి వచ్చినాఁడు; హంస పాలు విడువఁగా, తాను అంతకన్న పలుచనయైన నీటినే విడిచినాఁడు. వ్యతిరేకాలంకారము.

'చతుర్విధా భిక్షవ స్తే కుటీచక బహూదకా
హంసః పరమహంస శ్చ యో యః పశ్చా త్స ఉత్తమః.' మహాభారతము.

అగస్త్యుఁడు భిక్షువు గాఁడే యనిన, ఆశ్రమముకన్న యోగ్యత ముఖ్యము గాన యోగ్యతనుబట్టి పరమహంసగా గణనీయుఁడు.

తే. క్రౌంచ మొకకొన్ని గ్రుడ్డులు గాంచె మింట,
నవి యహంసచ్ఛదాచ్ఛాదనానుభూతి
హంసతతు లయ్యెఁ; గా దన్న, నరుణచూడ
గుప్తభుజగాశనాండము ల్గులులు గావె? 179

క్రౌంచము = క్రౌంచపర్వతము, మింటఙ్ = ఆకాశమున, ఒకకొన్ని గ్రుడ్డులు = కొన్ని యండములను, కాంచెఙ్ = పడసెను, అవి = ఆయండములు, అ...తిఙ్ - అహంస = హంసేతరపక్షులయొక్క - ఛద = టెక్కలయొక్క - ఆచ్ఛాదన - కప్పుటయొక్క, అనుభూతిఙ్ = అనుభవముచేతను, (ఇతరపక్షులచేత పొదుగఁబడినవై), హంసతతులు = మరాళసమూహములు, అయ్యెఙ్, కాదు అన్నఙ్ = అదివాస్తవము కా దని ఆక్షేపింతురేని, నరుణ...ముల్ - నరుణచూడ = కోళ్లచేత - గుప్త = పొదుగఁబడిన - భుజగాశన = నెమళ్లయొక్క - అండముల్ = గ్రుడ్లు, గులులు కావే = తార్క్ష్యణము కావా?

క్రౌంచరంధ్రములో (పరశురాముఁడు క్రౌంచాద్రిలో చేసినరంధ్రముదారిని) హంసలు ఇక్కడికిని మానససరోవరమునకును రాకపోకలు గావించును గాన, నడుమ ఆ రంధ్రములో కొన్నిహంసలు గ్రుడ్లుపెట్టఁగా, ఆగ్రుడ్లు హంసేతరపక్షులు పొదుగఁగా, హంససమూహము లైనవి. అట్లు జరుగునా, ఒకజాతి పక్షిగ్రుడ్లు మఱియొకపక్షి పొదిగినచో పిల్ల లగునా యని ఆక్షేపమేని, కోళ్లు పొదుగఁగా నెమలిపిల్ల లయిన నెమలిగ్రుడ్లు నిదర్శనము చూచుకొనుఁడు.

ఇట్లు శరత్తులో హంసలు జలాశయములం దెల్ల సంఖ్యాతీతము లగుటకు కారణ మేమనఁగా- మానసములోని హంసలు మాత్రమే గాక క్రౌంచాద్రిలోనివి సయితము వచ్చుట; క్రౌంచములో హంస లెక్కడి వనఁగా - మానసమునకును పోవుహంసలు కొన్ని క్రౌంచములో గ్రుడ్లిడఁగా, వానిని క్రౌంచములోని యితర జాతిపక్షులు పొదుగఁగా, అచట కొన్ని హంసతెగలు పుట్టి సంఖ్యాతీతముగా వర్ధిల్లినవి. అవియును వచ్చుటచేత ఇపుడు ఇట్లు మెండుకొన్నవి. కడమ చెప్పినదే.

మ. కలయంగ వారిదేవతలు గాంచుసరోవరబంధదర్పణం
బులపయి దట్టపుంజిలుము వోవఁగఁ దా మలకంచు గీయఁగా
బలె నలువంకలం గలయఁ బాయక తేలుచుఁ బద్మరేణువు
ల్కొలఁకులఁ బాసి పోఁ జెలఁగి క్రేంకృతు లిచ్చు మరాళమాలికల్. 180

కలయఁగన్ = ఎల్లెడలను, వారిదేవతలు = జలదేవతలు, కాంచు సరోవరబంధ దర్పణంబులపై దట్టపుంజిలుము = ముఖమును చూచుకొనునట్టి సరః శ్రేష్ఠము అనెడు వ్యాజముగల అద్దముల మీఁది సాంద్రంపులోహమాలిన్యము, పోవఁగన్ = తొలఁగునట్లుగా, తాము=మరాళమాలికలు, అల కంచున్ = ఆ కంచుటద్దములను, గీయఁగా బలెన్ = కీచుమని ధ్వనిచేయునట్లుగా తోముచున్నవో యనునట్లు, నలువంకలన్ = సరస్సులలోని నాలుగుప్రక్కలయందును, కలయన్ = తోముట సెలవేయునట్లుగా, పాయక = మధ్యలో విరమింపక, తేలుచున్ = సరస్సులో మునుఁగక నీటిపైనే ఉండి, కొలఁకులన్ = తమ పార్శ్వములయందు, పద్మరేణువుల్ = తామరల పుప్పొడి, పాసిపోన్ = చెదరి యెడలునట్లుగా, చెలఁగి = వర్తించి, మరాళమాలికల్ = హంసపంక్తులు, క్రేంకృతు లిచ్చెన్ = క్రేంకారముం గావించెను.

సరస్సులు సరస్సులుగావు, మఱియే మన్న జలదేవతలు ముఖముం జూచుకొనెడు కంచుటద్దములు; వానిపై (వర్షర్తువులో) దట్టముగా చిలుము పేరినది. హంసశ్రేణులు ఆచిలుమును తోముచున్నవో యన ఆసరస్సులలో మునుఁగకయే ఇటునటు అంతటం గలయునట్లుగా సంచరించుచుండినవి. అట్లు తోముటవలన చిలుము ఎడలి యెగిరి పోవుచున్నదో యనునట్లుగా పద్మరజస్సు ఇవి పోయినకడ నెల్ల రేఁగుచు కొలఁకుల వెలికి ఎగసి పోవుచుండినది. ఇవి కడుదిటవుగా తోముటచేఁ గలిగిన కీచుశబ్దములో యన వీనిక్రేంకారములు ఒప్పుచుండెను. - కైతవాపహ్నుత్యుత్థాపితోత్ప్రేక్షాలంకారము.

ఈ దేశములో పూర్వకాలమున కంచుటద్దములు ప్రసిద్ధములు. సదాచార పరాయణులు గాజుటద్దములు మట్టివిగావున మడుంగు గావని వానిని తాఁకక కంచుటద్దములనే యుపయోగించుచుండిరి. వానిని దినదినము సన్నని బూదితో తోమి నిర్మలీకరించుకొనుచుండిరి. ఆయాచారము ఇట ననుసంధించి కవి యిట్లు వర్ణించినాఁడు.—చూ. వాసవదత్త—

‘హస్త ఇవ భూతిమలినో । యథా యథాలఙ్ఘయతి ఖల స్సుజనమ్,
దర్పణ మివ తం కురుతే । తదాతదా నిర్మలచ్ఛాయమ్.’

‘బంధ’ అనుటచే కైతవాపహ్నుతి, ‘కాబలెన్’ - ఉత్ప్రేక్షావాచకము. ‘కాంచు’ - మొగము జూచుకొను. ‘తేలుచు’ - తోమునవి కంచులో మునుఁగవు గావున మునుక నివారితము. ‘పద్మరేణువుల్’ - తోముటచే తెకతెకముగా ఊడి యెగసి పోవుచున్న చిలుము. ‘కంచుగీయుట’ - ‘అకాంచన హంసంబు కంచుగీసిన తెఱంగున నెలుంగించుచు’ శృం. నై. 1 (108).

సీ. అర్కమండలి కభ్ర మద్దమై నెనంతేని,
యొఱమాని మోము బిట్టెత్తి చూచి;
ఘుమఘుమధ్వని గాలి గుహఁ జొరఁ, బురి యొకిం
చుక యొత్తి కని తలంచుకొని వంచి;

నిష్పుష్ప కేతకీ నేత్రాంబు వొత్తి, కే
కపుఁదెంకి పడియచోఁ గర్ణ మొగ్గి;
కేకవుఁ ద్ర్యవనతగ్రీవ మై రాక యొ
క్కింత యార్చి, వాత నేమేమొ కమిచి;
తే. వెడలు బీటెండకును శరద్వ్రతి నీఁగి,
వార్షికమె యెక్కి, త్రోటి నిర్వంకఁ బక్ష
తులను నివురుచు, వెఱ్ఱిచూపుల నురంబు
కెలఁకులఁ గనుంగొనుచుఁ గానఁ గేకు లుండె. 181

శరదృతువు నందలి కేకుల యవస్థను వర్ణించుచున్నాఁడు:—కానఁ = అడవియందు, కేకులు = నెమళ్లు, అర్కమండలికిఁ = సూర్యబింబమునకు, అభ్రము = మేఘము, అడ్డము వినంతనె, ఎఱ = మేఁత, మాని, మోము = వదనమును, బిట్టు = మిక్కిలిగా, ఎత్తి, చూచి; ఘుమఘుమ ధ్వనిఁ = ఘుమఘుమ యనుశబ్దముతో, గాలి, గుహాఁ = గుహాలోనికి, చొరఁ = ప్రవేశింపఁగా, పురి = పించె, ఒకించుక = కొంచెము, ఎత్తి, కని = చూచి, తలంచుకొని = ఊఱుము గాదని తెలిసికొని, వంచి = పించెను దించి, నిష్పుష్ప కేతకిఁ = పూవులు లేనిదైన మొగలియందు, నేత్ర అంబువు = కన్నీళ్లను, ఒత్తి = అద్ది (తుడుచుకొని), కేక...చోఁ - కేకపు = కప్పల యొక్క - టెంకి = నివాసమైన - పడియచోఁ = పల్వలముదగ్గఱ, కర్ణము ఒగ్గి = చెవి యొడ్డి, కేకవుఁ = కూఁతకూయుటకు, త్ర్య...ము - త్రి = మూఁడు (మాఁపులు) - అవనత = వంపఁబడిన - గ్రీవము = మెడగలది, ఐ, రాక = కేక సరిగా రానందున, ఒక్కింత = కొంచెము, అర్చి = శబ్దించి, వాతఁ = నోటితో, ఏమేమొ = ఏదేదో (నోటికి దొరకిన దానిని), కమిచి = పట్టి (కఱచుకొని); వెడలు బీటెండకును = మబ్బు విడిచి కాయుచున్న మిడియెండకై, శరద్వ్రతిమ = శరత్కాలమునఁ బూచునదైన యేడాకుల యరఁటిని, ఈఁగి = వదలి (పా. డిగి = వదలి), వార్షికమె = (వర్షర్తువులో వర్ధిల్లునదైన) గుమ్ముడు చెట్టునే, ఎక్కి, త్రోటిఁ = చంచువులో (ముక్కుతో ననుట), ఇర్వంకఁ = రెండు ప్రక్కలను, పక్షతులను = రెక్కల మూలములను, నివురుచుఁ = నిమురుచు (సవరించుచు), వెఱ్ఱిచూపులఁ = వికారపు దృష్టులతో, ఉరంబు = రొమ్ముయొక్క - కెలఁకులఁ = ప్రక్కలను, కనుంగొనుచుఁ, ఉండెఁ.

ఆసమయమున అడవిలో నెమళ్లు ఎట్లుండిన వనఁగా:—సూర్యబింబమునకు మేఘము చాటయిన మాత్రాన మంచి మేఘము వచ్చినదేమో, వర్షించునేమో, అనెడి యాశచేత మేఁత మాని, మొగమును పైకి నిగుడ్చి చూచుచుండును. ఘుమఘుమ యను శబ్దముతో గుహాలలోనికి గాలి చొచ్చుచుండఁగా ఆశబ్దము ఉఱుము మని భ్రమపడి సంతోషించి నృత్యము చేయుటకై పించె కొంచెము ఎత్తి ఇంతలో మీఁద చూచి, 'మేఘము లేదు ఉఱుము గాదు' అని తెలిసి[illegible] కొని పించెను వంచుకొనును; పూత నిలిచిపోయిన మొగలిం గని దుఃఖించి, వచ్చిన కన్నీ[illegible] ఆ మొగలి చెట్టునకే అద్దివైచి, కప్పలు ప్రాయము నేని వర్షము వచ్చును గావున దానికూఁత [illegible] మని వినఁబడునా యను నాశచే కప్పలుండు తావయిన పడియకడ చెవియొగ్గును; [illegible] కూయుటకుఁగాను మూఁడు మాఁపులు మెడవంచియు కూఁత రానందున, ఏమో యుంచ[illegible]

నోటితో ఏదేని చెంత నగపడిన దానిని కప్పుచుండును;—ముట్టె విడిచి కాయుచున్న మిడిరియందే నోర్వలేక, నీడకై శరత్కాలమందు పుష్పించి విజృంభించునది యైన యేడాకుల యరఁటికడకుం బోక, వర్షర్తువునందు రెక్కొనున దైన గుమ్మడువృక్షము ఎక్కును;—ముక్కుతో ఇరువంకలను తెక్కల మొదళ్లను సరిదిద్దుకొనుచు, అర్థములేని వెట్టిచూపులతో బొమ్మ ప్రక్కలను చూచుకొనుచు, ఉండును.—స్వభావోక్తి; ద్వితీయ పాదమున భ్రాంతిమంతము ధ్వనితము.

'ఎఱమాని' - ఎఱకన్న మేఘము ప్రియ మగుటచేత. 'మోము' - చూచుటకుఁ గావున, తలయనక మో మనుట. 'బిట్టు' - ఆత్రముచేత. 'ఘుమఘుమ' - మేఘముయొక్క మంద్రధ్వని యట్లుండును. 'నిష్పువ్వు' - వర్షాకాలమందు మాత్రమే పూచునది గాన;

'వర్షాసు ఘన శిఖిస్తయ హంసగమాః పఙ్క కర్దళోద్భిదా!
జాతీ కదమ్బ కేతక ఝఞ్ఝానిల నిమ్నగా హలిప్రీతిః' కా.క.ల.

దానిం జూచుట దాన నేమేని పువ్వు లున్న ఇంకను వర్షర్తువు కల దని, లే కున్న లే దని యెఱుంగుటకై. 'నేత్రాంబువు' - కేతకిలో పువ్వులేనందున ఋత్వపగమనము నెఱింగి అందునం గలిగిన దుఃఖముచే కన్నీళ్లు విడిచె ననుట; పైగా తనదుర్దశవంటి దుర్దశయే ఆకేతకికిని కలిగినందులకై తనకు కలిగిన కనికరముచేతను కన్నీళ్లు వచ్చిన వనుట. 'భేకపుఁడెంకి' - 'భేకే మణ్డూక వర్షాభూ శాలూర ప్లవ దర్దురాః' అమ. కప్పలయఱపులు సద్యోవృష్టిని సూచించును.

'పవన విగమః పోప్లూయన్తే ఝషాః స్థల గామినః
రసన మసకృన్మణ్డూకానాం జలాగమహేతవః.' బృ.సం.

'డిగి' - దిగియని యర్థముగాదు, నెమలి దానిమీఁద ఎక్కనే ఎక్కదు. 'శరద్వృక్షము' - 'సప్తపర్ణే విశాలత్వక్ శారదో విషమచ్ఛదః' అమ. 'శరది పుష్ప్యతీతి శారదః' అని రామాశ్రమి. 'వార్షికమె' - 'వార్షికం త్రాయమాణా స్యాత్త్రాయన్తీ బలభద్రికా' అమ. 'వర్షాసు భవం వార్షికమ్' అని టీక. ఎకారము ఏవకారార్థకము, తనవలెనే వర్షాప్రియ మని దానియం దభిమానమును శారదమందు ద్వేషమును ఎకారము తెలుపుచున్నది.—శారదమును చెప్పుట - అది ఎండను నివారింపఁ గలది. 'విశాలత్వక్కు' - వెడలుపయిన యాకులుకలదైనను దాని నొల్లమిం దెలుపుటకు.

క. వెలుతు రస లంటి యెండియు, । లలి, విప్పమిఁ, జెడక, శిఖికలాపము వని వ
ర్తిలెఁ, బర్జన్యుఁడు నటన । మ్ముల మెచ్చి మెఱుంగుఁగాసె ముద్రించె ననన్. 182

వనిన్ = అడవియందు, శిఖికలాపము = నెమలిపించె, వెలుతురు = ప్రకాశముగల నీడ, అంటి = తగులుటచేత, అసలు = తనయం దంటుకొన్న యడుసు, ఎండియున్ = ఇగిరినదై, లలిన్ = హర్షముతో, విప్పమిన్ = (నెమలి) విప్పకోనందున (హర్షహీన మగుటచే నెమలి పించెము విప్పకయే యున్నందున), చెడక = ఆయసలు చెడక అట్లే యున్నందున (ఎట్లుండిన దనఁగా), పర్జన్యుఁడు = వర్షాధిదైవత మైన దేవేంద్రుఁడు, నటనమ్ములన్ = ఆశిఖియొక్క నాట్యమును, మెచ్చి, మెఱుంగుఁ గాసెన్ = ప్రకాశమాన మయిన కాసె కొంగును, ముద్రించెను అనన్ = ముద్రాంకితము చేసెనో యనునట్లుగా, వర్తిలెన్ = ఒప్పెను.

వనములో నెమలికి ముఱిఁగిన పించెపై బురద అంటుకొన్నది, అది చెట్ల నీడలలో క్రమక్రమముగా ఇగిరినది. శరదృతువులో వర్షము లేమిచేత నెమలి ఆడందలంపమి కారణంబుగా, పించెము విప్పనందున దానికంటుకొనియున్న యాబురద అట్లే చెడక యుండినది. అది చూడ

వెల్లురౌ వరుసగా, నెమలిఱెక్క ఆటను మెచ్చి దేవేంద్రుఁడు తన మెప్పుదలకు సూచకముగా ముద్రను నెమలిఱెక్క కాసెగోఁగుపయిని అక్కలో వ్రొత్తినాఁడో యనువట్లుండెను.— ఉత్ప్రేక్షాలంకారము.

విప్పుమీఱ కర్త శిఖి,— నెమలి అసలు.— 'కలాపో భూషణే బర్హే తూణీరే సంహతావపి' అమ. 'కర్తిలేఖ' – ఇందుల కర్త కలాపము. 'వనిక' – అడవినెమలిగాక పెంపుడు దైన రాజుల పెంచువారు అయుడుగుసు తొలఁగింతురు. 'పర్జన్యుఁడు' – 'పర్జన్యో మేఘనిర్ఘోషే వాసవే గర్జదమ్బుదే' నానా. – 'మెఱుఁగుఁ గాసె' – ఆ మెఱుఁగుతోఁగూడ ఈముద్రయుం బ్రకాశించుటకు. 'కాసె' – 'అచటి వెలయాండ్రు రంభాదులైన నౌరయఁ గాసెగోఁగున వారించి గడపఁ గలరు.' మను. 'అడుగు' – లక్కముద్రవలె నున్న దనుట. 'కలాపము' జల్తారు, పట్టు, పువ్వులబుటాలు లోనగువాని మెఱుంగు గల కాసెవలె నున్న దనుట. ఎండ యనక 'వెలుతు' రనుట శిఖి యెండ నోర్వదు, ఎండలో నుండదు, కాన నయ్యడుగు ఛాయాశుష్కమైన దనుట. ఎండ కెండినచో పగిలి ఊడి పోవును, ఊడకున్నను ముద్ర సనిపడదు.

సీ. చక్రస్తనప్రకాశమునకు ఫేనంపుఁ
గొంగిడి గొనగొనఁ గోళ్లఁ గొణఁగి;
యశ్మనితంబంబు హంసహారమును బ
రాగరేఖాస్వర్ణరశనముగను
జలశాటిపులినంపుజఘనంబుపై జాఱ
వ్యస్తవేతసభుజస్వస్తిక మిడి,
తనిమతో వెచ్చనై తటశరప్రతిబింబ
హాసాళి బాష్పలుచ్ఛ్వాసములకు
తే. నగుఁచు, జెందొవకంటను నలిగి, తమ్ము
లంటుకై యొత్తు పదనతి నలరి, కువల
మధులహారి నభ్రిఁ జెంది పైమగతనముల
నొక్కెడలఁ గూడుచు స్రవంతు లుబ్బు వెనిచె. 183

స్రవంతులు=నదులు, చక్రస్తన ప్రకాశమునకున్=(కవ) జక్కవలు అను కుచముల ప్రకటనకై (అనఁగా - అవి కనఁబడుటకై), ఫేనంపుఁగొంగు=నురు వనెడి పయ్యంటను, ఇడి=జార్చి, గొనగొనన్=గొనగొన అని అవ్యక్తముగా, కోళ్లన్=బొల్లికోళ్లను పేరి నీటికోళ్లచేత, గొణఁగి= అస్పష్టముగా పలికి, అశ్మనితంబంబు=(చాఁప)రా లనెడు పిఱుందులు గలుగునట్లు (గాను), హంసహారమును = అంచ(బారు) లనెడి ముత్యాలపేరులు గలుగునట్లుగాను, పరాగరేఖాస్వర్ణ రశనముగను = పూధూళి రాజి యనెడి బంగారపు మొలత్రాడు గలుగునట్లుగాను, జలశాటి = నీ రనెడు పావడ, పులినంపు జఘనంబుపైన్ = ఇసుకదిన్నె యనెడు మొలమీఁదనుండి, జాఱన్ = స్రస్తమగుచుండఁగా, వ్యస్త వేతస భుజ స్వస్తికము = చెదరిన (బంధమునకు విశేషణము) నీటిప్రబ్బలనియెడు బాహువులయొక్క బంధవిశేషమును, ఇడి=కావించి, తనిమతోన్=నీరుతగ్గుట యనెడి

విరహకార్శ్యము గలిగి, వెచ్చనై = శరత్కాలపు [illegible] కాంచుట యనెడి [illegible] గలవై, తట...లు - తట = ఒడ్డులయందలి - శర = తెల్లనియొక్క - ప్రతిబింబ = ప్రతిఫలనములు (నీటిలోని నీడలు) అనెడి - హాసా = నవ్వుగలదియు - అళి = తుమ్మెద అనెడు - అక్ష్ణులు = (కాటుకచే నల్లనయిన) కన్నులు గలదియు, ఉచ్ఛ్వాసములతో = కలుజు అనెడి ఊపిరి గాలి బుచ్చుటలతో - ఆనుచున్ = అనుకూలించుచు, చెందొవ కంటను = ఎఱ్ఱగలువ అనెడికనుచూపు, ఆలిగి = కోపగించి, తమ్ములు = తమకములుగలవి, అంటు = తాఁకెడు - కై = సముద్రుఁడు [illegible] యనెడు చేతితోడి - ఒత్తు = పట్టుటయనెడి - పదనలిన్ = తమ పాదములతో (సముద్రుఁడు చేయు) ప్రణామముచేత, అలరి = సంతోషమొంది, కవలమధులహరిన్ = కలువలయొక్క మకరందముయొక్క పెద్దయలచేత, అబ్ధిన్ = సముద్రుని, చెంది = కలసి, పైపుగతనములన్ = పైనిదేలుట యనెడి పూరుషాయితములచేత, ఒక్కెడలన్ = ఒక్కొక్కసమయాన, తొడుచున్ = కలయుచు, (సముద్రునికి), ఉబ్బు = (పొంగు సంతోషమును), పెనిచెన్ = వర్ధిల్లఁ జేసినవి.

సముద్రుఁడు 'సరిత్పతి' యగుటంజేసి, నదీ సముద్రులకు నాయికా నాయకభావము. శరన్నదులు ఒక్కొక్కతావున అతనిచిత్తము నాకర్షించుటకై చక్రవాకము లనియెడి స్తనముల ప్రకాశము అతనికనుఁగవం దనియించునట్లుగా నురు వనెడి పయ్యెంటను ఎడలించి బొల్లికోళ్ల గొనగొనధ్వను లనెడి వ్యాజమున అవ్యక్తముగా ఏమో గొణఁగుచుఁ దఱిసి, తాబండ లనెడి పిఱుందులుగా హంసశ్రేణు లనెడి ముత్యాలపేరులును పూధూళిరేఖ యను బంగారు మొలత్రాళ్లను గలవై, మొలమీఁదినుండి నీ రనెడి పావడ జాఱిపోవుచుండఁగా ప్రబ్బలిచేతులు ఆలింగనార్థము చాఁచి, శారదకార్శ్య మను విరహకార్శ్యముతోను, శరదాతపముతలని వేఁడియనెడు వలకాఁకతోను, తుమ్మెద లనెడుసాంజనంపు టానందబాష్పములతోను, కూడుకొన్నవై, పంటకాలువలకొఱకైన కలుజు లనెడు నిట్టూర్పుగలవై, ఎఱ్ఱగలువలనెడి యలుకచూపులుదాల్చినవై, సముద్రుఁడు తనకాలువ యనెడుచేతితో తమ తామర లనెడి పాదములను తాఁకుట యనెడి నమస్కారము చేయఁగా సంతోషపడినవై, కలువల మకరందపుఁ బెద్దయలచేతపోయి యాతనిపైఁ బడి, పూరుషాయిత క్రీడచే నాతనికి నీరు ఉబుకుట యనెడి యుబ్బులాటను పెంచినవి. - రూపకాలంకారము.

'ఫేనంపుఁ గొంగు జాఱు' టను చెప్పుట, శరదృతువునందు ఫేనము తగ్గిపోవును గాన; లేదా, ఫేనము జక్కవలపై నిలువదు గావున అందుచేత; అట్లుచేయుట సముద్రుని వలపించుటకు. 'కోళ్లన్' - ఇట నజడంబు తృతీయకు ద్వితీయ. చూ. ప్రౌ. వ్యా. కా. ౧౭. అందులకు నిమిత్తము హీనమయిన సాధనమాత్రముగా నుపయోగపడుటయే.—అశ్మనితంబాది సమాసత్రయ మిట సంకల్పక్రియావిశేషణముగాఁ బ్రయుక్తము. "అశ్మనితంబలు హంసహారలును బ। రాగరేఖాస్వర్ణరశనలు నయి" అని పఠించుట మేలు.—కాటీ = కాటః = కాటకః -

'రక్తో హి జాయతే భోగ్యో నారీణాం కాటకో యథా
ఘృష్యతే యో దశాలమ్బో నితమ్బే వినివేశితః.' పంచతంత్రము.

'జలకాటి పులినంపు జఘనంబుపై జాఱ' -

'దర్శయన్తి శరన్నద్యః పులినాని శనైశ్శనైః
నవసంగమసవ్రీడా జఘనానీవ యోషితః.' రామాయణము.

'భుజ స్వస్తికము' - వ్యత్యస్త కంఠదత్తస్వస్తికాకారభుజయుగళము. చూ. [illegible] 4(10).

'జఘనస్థలీషు నఖలక్ష్మ విభిన్నాన్నకాభిః పరిగత తటభూమిషు ప్యామజా[illegible]శాభిః।
రుధిరకనకకన్యా శ్రీకుదాశోగతుల్య । స్తనవివిహితకా ప్రవ్యక్తి ర్వధూభిః'
'అంకురిత కృతలతా తనుబాహు । వ్యక్తి రావిహితమగ్గధచాగ్రా
భిన్నశిఖరలతాం కరిణేత్రా । పర్యరమ్భి రథసా [illegible]ధా।' మాఘ. 10(48).

'చేరసి' - 'అథ చేరసే । రథాశ్ర ప్రవ్పవిమల శీతవానీరవజ్జులా' అమ. చేతసమును హస్తముగా కాళిదాసుఁడుకూడ వర్ణించినాఁడు—

'తస్యాః కిఞ్చిత్కరధృతమివ ప్రాప్తవానీరశాఖం
హృత్వా నీలం సలిలవసనం ముక్తరోధోనితమ్బమ్
ప్రస్థానం తే కథమపి సఖే లమ్బమానస్య భావి
జ్ఞాతాస్వాదో వివృతజఘనాం కో విహాతుం సమర్థః.'

తటతరప్రతిబింబవోహాళ్చ తా అలిబాష్పాశ్చ అని విశేషణోభయపదకర్మధారయము.-'జలోచ్ఛ్వాసాః పరీవాహాః' అమ. 'కువల' - 'కువలం బదరే ముక్తాఫలే కువలయేఽపిచ' నానా. 'మధులవారి నబ్ధిపైఁ జెంది'—మకరందము నీటిపై తేలును గాన పైనిబడుట, 'ప్రవంతులు' - వాహిప్రాయము. 'మగతనములఁ' = ఏటినీరు సముద్రములో వచ్చిపడిన వేగములో తొలిదొలి పైనే యుండును గావున. 'ఉచ్ఛ్వాసములకు నగుచుఁ' - వడిగావచ్చిన వెల్లువగత్తె గావున నిట్టూర్పులు.- 'చెందొవకంట అలుగుట' - అలుకచే కంట నెఱుపు. 'అలుక' - తాను తమకడకురాక తమ్ము అలయించినందులకు ఇది శరత్ప్రియోక్తతనిమకార్య వర్ణన.

—* యామునప్రభుని దిగ్విజయము *—

వ. ఇట్లు శరత్సమయం బెసంగిన నంగీకృతక్షత్త్రధర్ముండు గావున దిగ్విజయ యాత్ర ధర్మంబని యానీతబలషట్కంబుగా నాకృష్టసామంత రాట్కంబు గా వెడలి.

ఎసంగినఁ = ప్రవర్తిల్లఁగా. అంగీకృతక్షత్త్రధర్ముండు = స్వీకరింపఁబడిన క్షత్త్రియధర్మము కలవాఁడు (వైరివిజయ ధర్మస్థాపనాది క్షత్త్రియధర్మము నవలంబించినవాఁడు). యాత్ర=ప్రయాణము, ఆనీతబలషట్కంబుగాఁ = తోడ్కొనఁబడిన బలములయొక్క యాఱువిధములమొత్తము గలవాఁడుగా (ఆఱువిధము లయిన బలముం దోడ్కొని).

'మౌల భృత్య సుహృచ్ఛ్రేణి ద్విష దాటవికం బలమ్'

అని బలము షడ్విధము. దానిం దోడ్కొని పోవలయు నని నీతిశాస్త్రము:—

'దేవా నభ్యర్చ్య విప్రాం శ్చ గురూం శ్చ శుభవాసరే ।
షడ్విధం తు బలం వ్యూహ్య ద్విషతోఽభిముఖం వ్రజేత్.' నీతిశాస్త్రము.

ఆకృష్టసామంతరాట్కంబుగాఁ =ఆకర్షింపఁబడిన సామంతరాజులు గలుగునట్లుగా;-'సామన్తః'- 'కతిపయ గ్రామాధిపతిః' హేమచంద్రుఁడు; యామునాచార్యుఁడు అధీశ్వరుఁడు - 'రాజా తు ప్రణతాశేషసామన్తః స్యా దధీశ్వరః' అమ. సామన్తాః—'స్వదేశాన న్తరరాజాః' అని, 'సమన్తాయాః స్వదేశావ్యవహితభూమే రిమే రాజానః' అనియు, రామాశ్రమి.

మ.స్ర. గజఘోటస్యందనాళీకబలితధరణిం గాద్రవేయా ధిరాణ్మా
ర్గజరత్నశ్రేణు లంతర్మణులసవతు లై మ్రగ్గఁ, బౌబాతకుంత

ధ్వజవాతాఘాతఘూర్ణద్వనధులరవము ల్వాద్యముల్మీఱఁగాఁ, ద
ద్ద్విజరాజన్యుండు విద్విడ్విదళన మనిఁ గావించె దిగ్జైత్రయాత్రన్. 185

గజ...లీన్ - గజ = ఏనుఁగులు - ఘోట = గుఱ్ఱములు - స్యందన = తేరులు - అనువాని యొక్క - ఆళీ = సమూహములచేత - కబళిత = మ్రింగఁబడిన (ఆక్రాంతమైన) - ధరణిన్ = భూమియందు, కాద్ర...లు - కాద్రవేయ = నాగులయొక్క - అధిరాట్ = ఏలికయైన (వేలు పయిన) శేషునియొక్క - మూర్ధ = శిరములందు - జ = పుట్టినవైన - రత్నశ్రేణులు = మణిపంక్తులు, అంతర్మణుల పగతులై = భూమిలోని మణులకు తోడులై, మ్రగ్గన్ = భూమియందు చొచ్చికొని నష్టములుకాఁగా, పాదా...ముల్ - పాదాత = కాల్బలములయొక్క - కంత = ఈఁటెలయొక్క (ఈఁటెలకుఁ గట్టిన) - ధ్వజ = టెక్కెపు వస్త్రములయొక్క - వాత = గాలియొక్క - ఆఘాత = దెబ్బలచేత - ఘూర్ణత్ = కల్లోలపడుచున్న - వనధుల = సముద్రముల - రవముల్ = శబ్దములను (మ్రోఁతలను), వాద్యముల్ = వాద్యధ్వనులు, మీఱఁగాన్ = అతిశయించుచుండఁగా, ఆ ద్విజరాజ న్యుఁడు = బ్రాహ్మణుఁడయినయారాజు (యామునాచార్యుఁడు), దిక్ జైత్ర యాత్రన్ = దిగ్విజయ యాత్రయందు, అనిన్ = యుద్ధమందు, విద్విట్ విదళనము = శత్రువులయొక్క ఛేదనమును, కావించెన్ = చేసెను.

అంతట తేఁ డయిన యాబ్రాహ్మణుఁడు అనఁగా యామునాచార్యుఁడు, రథగజహయ సేనలు భూమినెల్ల నాక్రమింపఁగా వానిభారముచేత శేషుని పడగలయందలిమణులు భూమి లోనికి చొచ్చి భూమిలోని మణులకు తోడుగా నిలిచిపోఁగా, కాల్బలములయొక్క యీఁటె లకుం గట్టిన టెక్కెపువస్త్రముల గాలిదెబ్బలకు ఘూర్ణిల్లుచున్న సముద్రపు వాల్లకల్లోలపు మ్రోఁతను నిజసేనావాద్యములమ్రోఁత మించఁగా, దిక్కులందు క్రమమయిన విజయయాత్రం గావించి యుద్ధములుచేసి శత్రువుల సంహరించెను.- శేషునిమణులు మ్రగ్గుట వట్టిది, అట్లే ఈఁటెల వస్త్రములగాలికి సముద్రములు వాల్లకల్లోలములై మ్రోఁతమ్రోఁగుటయు వట్టిదే, - కావున అసంబం ధంబున సంబంధము చెప్పుటయను నతిశయోక్తి.

'నాగాః కాద్రవేయాః' అమ. నాగులయీశ్వరుఁడు శేషుఁడు. 'తదీశ్వరః । శేషో౽ నన్తః' అమ. 'అంతర్మణుల' పగతులు - భూమి రత్నగర్భగావున - 'జగతీ రత్నగర్భా చ భూతధా త్ర్యబ్ధిమేఖలా'అమ. 'వాద్యముల్' - యుద్ధమునకుం దరలుసేనలో వాయించువాద్యములు - భట్టికావ్యము. 14 సర్గ

'కమ్బూ నథ సమాదధ్మః కోణై ర్భేరీ ర్నిజఘ్ని రే,
వేణూ న్పుపూరిరే గుఞ్జా జుగుఞ్జుః కరఘట్టితాః,
వాదయాంచక్రిరే ఢక్కాః పణవా దధ్వను ర్హతాః,
మృదఙ్గా ధీర మాస్వేను, ర్హతైః స్వేనే చ గోముఖైః,
ఘణ్టాశ్శిశిఞ్జిరే దీర్ఘం, జహ్రాదే పట హైర్భృశమ్.' (2-4).

'ద్విజరాజన్యుండు' - యామునాచార్యుఁడు రాజాపత్యము కాకున్నను మూర్ధాభిషిక్తుఁడు గావున ఔపచారికముగా రాజన్యుఁ డనుట - 'దిక్' - ప్రాగాది క్రమమున భూప్రదక్షిణముగా జైత్ర యాత్ర చేయవలయునని ధర్మశాస్త్రము. 'పాదాత' = పదాతులసమూహము.

క. జన్నములు చేసి, దానము । ల న్నానాదేశవిప్రులం దనుపుచు సం ।
పన్నత ననిశము బహుభో । గోన్నతుఁడై, యాదమఱచి యుండె నశంకన్.

జన్నములు = యజ్ఞములు, చేసి, దానములన్ = షోడశమహాదానములులోనగు నీవిచేత, నానాదేశ - విప్రులన్ = బ్రాహ్మణులను, తనుపుచున్ = తృప్తులం గావించుచు, సంపన్నతన్ = సంపదగలవాఁ డగుటచేత, అనిశము = ఎల్లప్పుడును, బహుభోగ ఉన్నతుఁడై = పెక్కుసుఖానుభవముల చేత అధికుఁడై, అశంకన్ = నిర్భయముగా, ఆద మఱచి = నిర్విచారముగా, ఉండెన్ = వర్ధిల్లెను.

తా. - జ్ఞానభక్తి వైరాగ్యములను మఱచె ననుట.

వ. 1. మఱియు నతనిరాజ్యంబునఁ గసవుఁ గఱచి చే యెత్తి మొఱవెట్టుట కరుల యంద, 2. యట్లట్లువడ మెడఁ బట్టి త్రోయుట వెడవెడం బోవుపల్లవులం బండువ తలంటులకు నింటికిం దెచ్చుపణ్యాంగనా భ్రాతలపరిహాసచేష్టలయంద; 3. సున్న మెత్తుటయుం బట్టుకారులంబట్టుటయు సౌధసౌవర్ణభూషాదినిర్మాణంబుల యంద; 4. కాసెకట్టుటయుఁ గత్తిదాల్చుటయుఁ గృకవాకుల కలహంబులయంద; 5. యతుల్యతులనాదిఘర్షణాదిదోషంబులు జాంబూనద పరీక్షాదులయంద; 6. యేదేనియుం గన్నువేయుట మృదంగాదివాదిత్రంబులయంద; 7. ధాతువాదంబులు తఱచగుట శాబ్దికులయంద; కాక, యితరస్థలంబుల లేకుండ రాజ్యపరిపాలనంబు సేయుచుండె. 187

(1). కసవుకఱచుటయు, చేయెత్తి మొఱయిడుటయు, ఇవి యుద్ధపరాజితుఁడు శరణము వేఁడు ప్రకారములు, - ఇవి యేనుఁగునకు స్వాభావికచేష్టలు (ఏనుఁగుపక్షమున - చేయి=తుండము. మొఱపెట్టుట = ఘీంకారము చేయుచుండుట.); ఇవ్వాక్యమున అంతట పరిసంఖ్యాలంకారము—

'పరిసంఖ్య యొకటఁ గాదని । పరమున వస్తువు విధింపఁ బరఁగును; దీపో

త్కరములనె గాక స్నేహము । తరుణులయెడ నించుకేని తఱుఁగని దాయెన్'. అలం.

పరాజయములు లేవు, కావున శరణుఁజొచ్చుట లేదు.

(2). అట్లట్లువడ మెడఁబట్టి త్రోయుట మైత్రీకోపములకు సామాన్యము. - పణ్యాంగనా భ్రాతల = వెలయాండ్ర సహోదరులయొక్క - పల్లవులన్ = విటులను. కొట్లాటలు లేవు, పండుగలుమెండు.

(3). సున్నము ఎత్తుట, మోయించుట-దండ్యులకు ఒకశిక్ష. (మేడలకు సున్నము-అనఁగా గచ్చు - పూయుదురు.) పట్టుకార్లతో పట్టుట దండన విశేషము. సౌధ=మేడలు - సౌవర్ణభూషా= బంగారునగలు (సొన్నారులు నగలను పట్టుకార్లతో పట్టుదురు.) - దుష్టులు లేరు, కావున శిక్షలు లేవు. జను లైశ్వర్యసంపన్నులై అలంకారములు సేయించుకొనుచుండి రనుట.

(4). కాసె కట్టుటయు, కత్తి దాల్చుటయు జోదులకృత్యములు: కోడిపందెములలోను ప్రసిద్ధములు. — జనులలో పోరాటములు లేవు, ఉత్సాహముతో కోడిపందెములు చిత్తగించుచుండిరనుట.—కృకవాక కలహంబులు = కోడిపందెములు.

(5). అతు...బులు - అతుల్య = సమముకాని వానివి - తులనా = సమముసేయుట - ఆది = లోనుగాఁగల - ఇచ్చుకోలులోను పుచ్చుకోలులోను సరిపఱుచుట - ఘర్షణ ఓరయికచే వచ్చె నెఱుఁగుట లోనగునవియు - అగుదోషంబులు - అనఁగా, రూపాయతూనికయని అర రూపాయతూనికయే యిచ్చుట. జాంబూనద పరీక్షాదులయందు = స్వర్ణశోధనాదులయందే.

(6). కన్ను వేయుట = అన్యులవస్తువును అభిలషించుట (మృదంగాదులకు వాద్యముఖము నడునడుమ నల్లగా బిళ్లవలె నొకకట్టి పూఁత వేయుట).

(7). ధాతువాదంబులు = మోసములు (భూవాది ధాతువులను గుఱించినవాదములు), శాబ్దికులు = వైయాకరణులు....

తే. తత్పితామహుఁ డైననాథముని శిష్యుఁ
డైనశ్రీపుండరీకాక్షుననుఁగుశిష్యుఁ
డైనశ్రీరామమిశ్రాఖ్యుఁ డార్తిఁ దనదు
పరమగురుపౌత్త్రునకు నిట్టిబంధ మెట్లు? 188

తత్పితామహుఁడు = ఆయామునాచార్యుని తండ్రితండ్రి, ఐన - నాథమునిశిష్యుఁడు = నాథమున్యాచార్యునికి ఛాత్త్రుఁడు, ఐన - శ్రీరామమిశ్రాఖ్యుఁడు = శ్రీరామమిశ్రుఁ డనుపేరు గలవాఁడు, ఆర్తిన్ = పీడతో (మనంబున నెగులొంది), (ఇట్లుచింతించెను), తనదు పరమ గురుపౌత్త్రునకున్ = తన యాచార్యుని యాచార్యునిపుత్త్రపుత్త్రుం డయినయామునాచార్యునికి, ఇట్టి బంధము = ఇటువంటి రాజ్యభోగ రూపమయిన సంసారబంధము, ఎట్లు = ఏలాగున సంభవించి నది. 194 లో 'అని వితర్కించి' అనుదానితో నన్వయము.

ద్రావిడములో పుండరీకాక్షయోగికి 'అయ్యకొండాన్' అనియు, శ్రీరామమిశ్రునికి 'మనక్కాళనంబి' యనియు పేరులు.—'ఛాత్త్రాన్తేవాసినౌ శిష్యే', 'ఆఖ్యాహ్వే అభిధానం చ నామధేయం చ నామ చ' అను.

వ. యోగసామ్రాజ్యంబు మఱచి సామ్రాజ్యంబునం దాసక్తుఁ డయ్యె; నట్టి మహాత్మువంశంబునం బుట్టినట్టి యితం డిట్లగుట యతివ్యతిక్రమంబు. 189

(ఈ యామునుఁడు), యోగసామ్రాజ్యంబు = శక్తిజ్ఞానప్రపత్తులచే త్రివిధమైనయోగము యొక్క యైశ్వర్యమును, మఱచి = స్మరింపక, సామ్రాజ్యంబునందున్ = సమ్రాట్టుభావమందు, ఆసక్తుఁడు = తగులు కొన్నవాఁడు, అయ్యెన్ = అయినాఁడు, అట్టిమహాత్మువంశంబునన్ = అట్టి మహాత్ముండైన శ్రీమన్నాథమునిసంతతిలో, పుట్టినయితఁడు, ఇట్లగుట = యోగముమాని రాజ్య తంత్రమందు తగుల్కొనుట, అతివ్యతిక్రమంబు = మిక్కిలి అతిక్రమము.

'సమ్రాట్టు' — 'యేనేష్టం రాజసూయేన మణ్డలస్యేశ్వరశ్చ యః
శాస్తి యశ్చాజ్ఞయా రాజ్ఞః స సమ్రా డితి కథ్యతే.' అను.

సీ. వృషశైలరఘురవారిఁ ద్రిషవణస్నానంబు । నిష్ఠఁ గావించి, యాహ్నికముఁ దీర్చి,
యేకాంతగుహ తత్తటీకుశాసనమున । నుండి, లక్ష్మీశాంఘ్రిపుండరీక
మంకురత్పులక [illegible]శ్రువై దహరపు । ష్కరమున భావించి, సవిత దిరుగ
యజ్ఞోపవీతప[illegible]మాలికలతో । యోగపట్టికఁ గూడి యురము మెఱయ,

తే. శౌరిఁ దద్ధరణీధ్రవాస్తవ్యుఁ గొలిచి, । సతియు నాలర్కశాక మంచితము వండ,
నిల్ముకుందున కర్పించి, వేల్మిఁ దీర్చి, । యిట్లు తనుయాత్ర నడపు మున్నితనితాత.

మున్ను = పూర్వము, ఇతనితాత = ఈయామునుని పితామహుఁడైన శ్రీమన్నాథముని, నిష్ఠన్ = నియమముతో, వృషశైల ఝరవారిన్ = ఘటికాచలముయొక్క సెలయేటి నీటను, త్రిషవణస్నానంబు = మూఁడు సవనంబులయందును (వేళలయందును) స్నానమును, కావించి = చేసి, ఆహ్నికము = పగలు చేయవలసిన సంధ్యావందనాదికృత్యమును, తీర్చి = నెఱవేర్చి;

ఏకా...నన్ - ఏకాంతగుహా = విజనమైన గుహలు కలదైన - తత్ = ఆవృషశైలము యొక్క - తటీ = దరులయందు - కుశ ఆసనమునన్ = దర్భాసనమునందు, ఉండి = కూర్చుండి, లక్ష్మీ... ము - లక్ష్మీశ = మహాలక్ష్మికి భర్తయైన శ్రీమన్నారాయణునియొక్క - అంఘ్రిపుండరీకము=పద్మమువంటి పాదమును, అంకు...వు - అంకురత్ = మొలచుచున్న - పులక=గగుర్పాటును-హర్ష అశ్రువు=ఆనంద బాష్పములను గలవాఁడు, ఐ, దహరపుష్కరమునన్=హృత్పుండరీకమునందు, భావించి = ధ్యానించి, సవిత = సూర్యుఁడు, తిరుగన్ = పడమటికి మరలఁగా, యజ్ఞో... తోన్ - యజ్ఞోపవీత=జన్నిదముయొక్కయు - పద్మాక్ష=తామరగింజల - మాలికలతోన్ = సేవళము లతో, యోగపట్టికన్=యోగధార్యమయిన పట్టుపట్టెడను; కూడి, ఉరము=ఱొమ్ము, మెఱయన్ = ప్రకాశింపఁగా, తత్...డు - తత్=ఆ - ధరణీధ్ర = కొండయొక్క - వాస్తవ్యున్ = నివాసియైన - శౌరిన్=నారాయణుని (సుందరబాహుస్వామిని), కొలిచి=సేవించినవాఁడై, సతియున్ = పతివ్రత (యైన తద్భార్య), అంచితము = ప్రశస్తమయిన, ఆలర్క శాకము = ముండ్లముస్తెకూరను, వండన్ = పచనము సేయఁగా, (దానిని) ఇల్ ముకుందునకున్ = ఇంటి (తనగృహదేవతార్చనలోని) నారాయణమూర్తికి, అర్పించి = అర్పణముచేసి = నివేదన గావించి, వేల్మిన్ = హోమమును (అగ్నిహోత్రమును), తీర్చి = నెఱవేర్చి, ఇట్లు = ఈప్రకారముగా, తనుయాత్రన్ = దేహయాత్రను, నడపున్ = జరుపును.

ఇతనితాతయైన శ్రీమన్నాథమునియోగి ప్రతిదినము ఘటికాచలమందు సెలయేట నిష్ఠతో మూఁడువేళలయందును స్నానము చేయును. ఆహ్నికముం దీర్చుకొని, ఆకొండదరిని ఏకాంతగుహయందు దర్భాసనమునందుఁ గూర్చుండి, లక్ష్మీపతియొక్కచరణకమలమును ఆనందముచే ఒడలు గగుర్కొనుచుండ బాష్పములు రాలుచుండ హృదయకమలమందు ధ్యానించి, అపరాహ్ణము రాఁగానే జన్నిదముతోను తామరపూసలతావళముతోను యోగపట్టముతోను ఱొమ్ము ప్రకాశించుచుండఁగా నేఁగి, ఆకొండలో నివాసియైన సుందరబాహుస్వామిని సేవించుకొని వచ్చినవాఁడై, ఇంట పతివ్రతయైనభార్య ముండ్లముస్తెకూర వండఁగా తనదేవతార్చనలోని నారాయణమూర్తికి దానిని నివేదనచేసి, అగ్నిహోత్రముం గావించుకొని, యీవిధమున దేహయాత్ర గడపుచుండెను.

'త్రిషవణము' = మూఁడుసవనములు = మూఁడుస్నానములు; 'ఆహ్నికము' - అహస్సున (=పగలు) చేయవలసినకర్మ. 'పుండరీకము' - ఇచట కమలమాత్రపరము. 'పుష్కరము' - 'పుష్కరం కరిహస్తాగ్రే వాద్య భాణ్డముఖేజలే । వ్యోమ్ని ఖడ్గఫలే పద్మే తీర్థౌషధి విశేషయోః' అమ. 'సవిత' - 'తపనః సవితా రవిః' అమ. సవితృశబ్దము. 'యజ్ఞోపవీత పద్మాక్షమాలికతోడి' - మాలికలతోడి యని బ. వ. ఉండవలయు; అట్లు పఠించిన ఛందస్సు తప్పును; కావున 'మాలికలతో' అని మార్పు చేయఁబడినది. 'శౌరి' - శూరుఁ - డనెడి యాదవుని గోత్రాపత్యమాగాన.

శ్రీకృష్ణుఁడే నారాయణుఁడు - 'ధరణీభృ' - 'శైలే భూభృద్ధరాః క్ష్మాభృత్' నా.శ.
'అలర్కకాకము' - ముండ్లయుచ్చింత అని కొందఱు; ఇది జ్ఞానవైరాగ్యకారి.

క. తొడిఁబడి, విషయాతురు నవి । విడు మనియెడుకంటెఁ గలదె వేఱే పగ? నే
ర్పడరఁ గథాదుల నొకవెం । బడి దోఁపం బలికి మైత్త్రిఁ బాపుట యొప్పున్. 191

తొడిఁబడి = తొట్రుపడి, విషయ ఆతురున్ = శబ్దాదు లయినయింద్రియార్థములచేత, ఆతురున్ = రోగియైనవానిని (అనఁగా - అవి లేనియెడ దుఃఖపడువానిని - విషయాసక్తుననుట), అవి = ఆవిషయములను, విడుము అనియెడుకంటెన్ = వదలుమని యుపదేశించుటకంటె, వేఱే పగ = ఇతరమైన ద్వేషము, కలదే = లేదు, నేర్పు = నిపుణత, అడరన్ = ఒప్పునట్లుగా, కథాదులన్ = కథలు లోనగువానిచే, ఒకవెంబడిన్ = ఒకక్రమమున, తోఁపన్ = అతనికే తెలివి వచ్చునట్లు, పలికి = వచించి, మైత్త్రిన్ = విషయముమీఁదియాసక్తిని, పాపుట = తొలఁగించుట, ఒప్పున్ = తగును.

విషయాసక్తుని ఏవిధముగా బాగుచేయం దెలియక, త్వరపడి వానిని (=విషయములను) వదలవోయి అనిబోధించుటవలన అతనికి ఆదేశికునిమీఁద గాటమయినద్వేషము కలుగును. మఱి ఏమి చేయవలయు ననఁగా అతనికే తెలివిగలిగి వానిని విడిచిపెట్టునట్లుగా కథలు లోనగు వాని మూలముగా బోధింపవలయును. విషయములు అయిదు.—శబ్దస్పర్శరూపరసగంధములు.

క. వసుధం బుత్త్రాదికదు । ర్వ్యసనము సైతమును దండ్రి వారించుటకున్
వసపడ దఁట, మఱి రాజ్య । వ్యసనము వారింప నెంతవాఁ డెవ్వాఁడున్? 192

వసుధన్ = లోకములో, తండ్రి, పుత్త్ర ఆదిక దుర్వ్యసనము సైతమున్ = కుమారుఁడు లోనగువారియొక్క చెడు నాసక్తికూడను, వారించుటకున్ = మాన్పించుటకు, వసపడదఁట = వశముగాక యుండఁగా, రాజ్యవ్యసనమున్ = రాజత్వాసక్తిని, వారింపన్, ఎవ్వాఁడున్ = ఎవఁడైనను, ఎంతవాఁడు = ఏపాటిసమర్థుఁడు,

లోకములో, కన్నతండ్రియే తనపుత్త్రాదుల స్వల్పదుర్వ్యసనములను మాన్పలేక యుండఁగా, పరుఁ డెవఁడో రాజ్యవ్యసనమును మాన్పుటకు శక్తుఁ డగునా? కాఁడని భావము.— కావ్యార్థాపత్త్యలంకారము.

'కైమత్యముచే నర్థా । ర్థాగమనము కావ్యపూర్వకార్థాపత్తిన్
నీమోవి బంధుజీవము । నే మాలుచు నన్యజీవ మెడపుటయరుదే.' అలం.

'వ్యసనములు' ఏడు - 'పానం స్త్రీ మృగయా ద్యూతం వాక్పారుష్యం దణ్డపారుష్య మర్థదూషణమ్.'

ఆ. నల్లగ్రోల నిచ్చి మెల్లనె చివ్వంగి । నోరి జింకఁ దివియు నేరు పొదవు
వేఁటకాఁడువోలె విషయాళివలనఁ ద । త్తృష్ణఁ దీఱ నిచ్చి త్రిప్పు టొప్పు.

నల్ల = రక్తమును, గ్రోలనిచ్చి = త్రాగనిచ్చి, మెల్లనె = నింపాదిగా (త్వరపడక యనుట), చివ్వంగినోరిజింకన్ = సివంగినోటనున్న యిఱ్ఱిని, తివియు నేరుపు = లాగునట్టి నైపుణి, ఒదవు వేఁటకాఁడువోలెన్ = కలిగియున్న మృగయునివలె, విషయ ఆళివలనన్ = విషయ సమూహము వలననుండి, తత్ తృష్ణన్ = ఆతనియాసను, తీఱనిచ్చి = తీఱువఱకు ఊరకుండి పిమ్మట, త్రిప్పుట = మరలించుట, ఒప్పు = మంచియుపాయము.

జింకను గొంతు కొఱికి నెత్తురు త్రాగుచున్న సివంగిని త్రాగుచున్నప్పుడే తఱుమఁ బోయిన నది జింకను కఱచుకొనియే పోవును, తఱుమువానిని మీఁదఁబడి చంపనుం జంపును; కావున అది

తవిధితీయ వెత్తురు త్రాగినపిమ్మట జింకం దెచ్చుకొనుట మంచిది. దానికాటుచే నయిన గాయము నకు మందుచేసి జింకను చావకుండం గాచుకొనవచ్చును.—ఉపమాలంకారము.

ఇట. వక్త తాను వేటకాని వంటివాఁడు, విషయగ్రామము ఘాతక మైన సివంగివంటిది, యామునప్రభువు జింకవంటివాఁడు రక్షణీయుఁడు; విషయగ్రామము ఇతనిని లోఁగొనుట సివంగి నెత్తురు త్రాగుటవంటిది, విషయగ్రామము ఇతనిని వదలుట సివంగి తనిసి జింకను వదలుట వంటిది - అని సాదృశ్యమున కవివివక్షను అనుసరింపవలయును.

వ. కావున, నట్లయిన నితని నింక నుపేక్షింపరా; దుపాయంబునఁ జొచ్చి యొక్క రీతిం ద్రిప్పవలయు; నుర్వి నాహార దోషంబు విజ్ఞాననాశంబునకు మూలం బని వితర్కించి. 194

కావునన్, అ ట్లయినను = అట్లు ఓర్చియుండుట మంచియుపాయమే అయినను..., చొచ్చి = మనస్సునకెక్కి,...ఉర్విన్ = లోకములో, ఆహారదోషంబు = తినువస్తువుల చెడు గుణము, విజ్ఞాననాశంబునకున్ = తెలివిచెడుటకు, మూలకారణంబు = మొదటిహేతువు, అని వితర్కించి = ఇట్లని యాలోచించుకొని. ఈవితర్కము ౧౮౯వ పద్యములో నారంభమయినది, ఇందు ముగిసినది.

క. ముల్లు దలకొననినవకపుఁ। బల్లవములతోడ ముక్తిభామచెవులకుం
బల్లేరుఁబువ్వులగుపువు । లుల్లసిలునలర్క శాక మొదుగుగఁ గొనుచున్. 195

తే. తెచ్చి, యొకవైష్ణవుఁడు గానుకిచ్చె, ననుచు
బానసపు బాడబులచేతఁ బంపుటయును,
నతఁడు ప్రియపడి వండించి యారగింపఁ
దెచ్చు నిచ్చఁ, గొన్నా ళ్లిట్లు తెచ్చుచుండ. 196

ముల్లు, తలకొనని = తలనూపని (పొడమని) - నవకపుఁబల్లవములతోడన్ = మృదువులైన చిగుళ్లతో, ముక్తిభామచెవులకున్ = ముక్తి (మోక్షము) అనెడి సుందరియొక్క కర్ణములకు, పల్లేరుఁ బువ్వులు = పల్లేరుఁబువ్వు లనెడి తొడవులు, అగు - పువ్వులన్ = పుష్పములతో, ఉల్లసిలు అలర్క శాకము = చెలువారుచున్నముండ్లయుచ్చింతకూరను, ఒదుగుగన్ = సమృద్ధిగా, కొనుచున్ = సమకూర్చి; - రూపకాలంకారము.

తెచ్చి, ఒకవైష్ణవుఁడు కానుక ఇచ్చెన్ అనుచున్, బానసపు బాడబులచేతన్ = వంట బ్రాహ్మణులచేత నిచ్చి, పంపుటయును = (ఆశ్రీరామయోగి యామునప్రభువునకు) పంపఁగా, అతఁడు = ఆయామున ప్రభువు, ప్రియపడి = ఆసగొని, వండించి, ఆరగింపన్ = భుజింపఁగా, నిచ్చన్ = ప్రత్యహము (దినము తప్పక), కొన్నాళ్లు, తెచ్చున్ = (శ్రీరామయోగి) తెచ్చు చుండెను; ఇట్లు, తెచ్చుటయున్ = తేఁగా.

ముక్తికాంతవీనులకు పల్లేరుఁబువ్వు లనెడి యాభరణములైన పువ్వులతోడి ముండ్లయుచ్చింత కూరను, ముల్లు ఇంకను మొలవనట్టి లేఁతదానిని, సమృద్ధిగాఁ గొనిపోయి యామున ప్రభుని వంట బ్రాహ్మణులచేతి కిచ్చి, 'ఇదియొక బ్రాహ్మణుఁడు ఏలినవారికి కానుక పెట్టినాఁడు' అని వారిచేత చెప్పింపఁగా, ప్రభువు దానిపై ప్రియపడి వండించి భుజించెను. ఈ ప్రకారము ఆయోగి దినము

తప్పక ఇచ్చుచుండెను. ఇట్లు కొన్నాళ్లు జరుగఁగా, 'నరకము - ఉ.ధ.దే.వి. = మృత్యువుతో' శ.ర. 'అలర్కము=ముండ్లయుచ్చింత' శ.ర.—శానసము మహానసశబ్దమునకు వై. - 'బాడబులు, - 'ద్విజా త్యగ్రజన్మభూదేవ బాడబాః। విప్రశ్చ బ్రాహ్మణః' అమ.

వ. ఒక్కనాఁ డతండు భోజనసమయంబున సకలశాకాస్వాదనంబు సేయుచు వచ్చి, తచ్ఛాకంబు నంజుచుం దలంచుకొని, 'యేతదానేతయగు భాగవతు భోజ నానంతరంబ మమ్ముం గాన్పింపుం' డని పలికి, పాణిపాదప్రక్షాళ నాచమనానంత రంబ యతనిం గాన్పించుకొని, నమస్కరించి, వచ్చిన ప్రయోజనం బడుగుటయు, నతం డిట్లనియె. 197

ఆస్వాదనంబు = రుచిచూచుట. తత్ శాకంబు = ఆయలర్క శాకమును, నంజుచుక్ = నంజుకొనుచు. ఏతత్ ఆనేత = దీనిని తెచ్చువాఁడు. భాగవతుక్ = భగవద్భక్తుని. పాణిపాద ప్రక్షాళనము = (ఎంగిలి) చేతులను పాదములను కడుగుకొనుట. ఆచమనము = చూపుడువ్రేలు పొడవుగా నిలిపిన పుడిసిట జలముగ్రహించి మూఁడుమార్లు పుచ్చుకొనుట. ఈయలర్కశాక దానవృత్తాంతము దివ్యసూరిచరితంబున, నించుక భిన్నముగా నున్నది.

'తం రామమిశ్రోఽభ్యగమ ద్వినేతుం స్వచిత్తఖేల త్పరమార్థ దానాత్।
అలర్కపత్త్రం తదభీష్ట మాషణ్మాసం కరే ప్రాదిత పాచకస్య.
విలోకనం దైవవశా న్న తస్య యత్నేన చాపం మహా తేతి ఖిన్నః
య త్రాహ్ని నాదిక్షు దలర్కపత్త్రం తస్మిన్ స పౌరోగవ మి త్యువాచ.
నాస్మిన్ దినే దత్త మలర్కపత్త్రం త్వయా కథం వాభ్యవహారహేతోః...'

[పిమ్మట యామునప్రభువు పాచకునివలనఁ బత్త్రానేతను విని రప్పించి ఆతనితో సంభా షించెను. అనంతర వృత్తాంతమందు]

'న్యస్తో నిగూఢం భవదీయపూర్వై। ర్నిధి ర్మయి స్థాస్యతి తం గృహాణ,
స యామునేయేన సమం మహాత్మా। సమాసద ద్రఙ్గపురం గరీయః,
తం సేవధిం వో జగ దేకకన్దం। రఙ్గేన్దు ముద్దామదయామ్బురాశిమ్
ప్రాదర్శయ త్తం భవదీయపూర్వై। స్సమార్జితోఽయం నిధి రి త్యముష్మై'.

మీపెద్దలు గూర్చిన దనుట యామునప్రభువు తన సొత్తేగదా అని శ్రద్ధతో విని సాధించుటకై తప్పక కడంగునుగాక యని.

క. 'మీపెద్దలు గూర్చినని। క్షేప మొకటి సహ్యజాత సింధు జ లాంత
ర్ద్వీపమున నుండ నీకుం। జూపంగా వచ్చితిని వసుమతీనాథా. 198

వసుమతీ నాథా = పుడమిఱేఁడా, మీపెద్దలు = మీపూర్వులు, కూర్చిననిక్షేపము = కూఁడబెట్టి (భక్తితోఁ గొలిచి అనియు) ఉంచిననిధి, సహ్య...నక్ - సహ్య = సహ్యపర్వతములో - జాత = పుట్టిన - సింధు = నదియొక్క - జల = నీటి - అంతః = నడిమి - ద్వీపమునక్ = దీవిలో;...'సేవించిన[illegible]ఁడు' అను వాక్యార్థమునకు మాఱుగా కూర్చిననిధి యని ప్రతిబింబమును ప్రస్తుతమందు చెప్పినందున లలితాలంకారము.

'వచనీయ ప్రతిబింబము। రచియించినఁ బ్రకృతమునఁ బరఁగు లలిత మనక్.
విచికిలగంధిరొ సేతువు। రచియించెద నీవు గత శరమ్మున కనఁగాక్.' అలం.

క. నా కేటికి నిక్షేపము। నాకు, నిధియు నాకరంబు నరనాథుల పో
ష్మే కాన విన్నవించెద, । నాకర్ణింపుము తదీయ మగువిధ మెల్లన్. 199

నాకు నిక్షేపము ఏటికి నాకు = నేను ప్రభువను నాకు సమస్తంబును కలదు - ఈనిక్షేపము నాకేల - అనకుము..., ఆకరంబు = గని..., తదీయము = దానికిం జెందినది...

'నాకుము' - 'అనకుము'నకు రూపాంతరము చూ. "ఓ నావే భవబంధముల్ చెఱుపవే యోదేవకీనందనా" - ఉ. హరి ౭(129). 'అగునకనుకనులకు ముజ్జీత్తులు పరంబులగు నపుడు కానా కానలు విభాషనగు'. బా.వ్యా. క్రి. ౯౭.

సీ. స్ఫటల మణుల్గ్రాల శాంత మై శ్వేత మై। నట్టిత్రాఁ చొక్కటి చుట్టియుండు;
రక్షోగృహీత మన్పృథ తొల్లి గల, దది। పొలయ దందే డాఱు నెలలు గాని;
యేపాటిబలి యైనఁ జేపడుఁ బ్రాణిహిం। సాదిపూజనముల కాసపడదు;
తనవెలుం గొగి నిరంజనదృష్టికినె లక్ష్య। మై యుండు, నయ్యు నింతంత గాదు;
తే. రత్న మొక్కటి పై ననర్ఘంబు మెఱయుఁ;
గలదు పద్మంబు శంఖంబు; పలుకు లేటి
కక్షయ, మనంత, మాద్య మేకాంతమందు,
భూప; నీ కొక్కనికె కాక చూపరాదు'. 200

శ్రీరంగనాథుని నిధిగా చెప్పినాఁడు గావున నిధిధర్మములను ఆయనయందు శ్లేషభంగిచే వర్ణించుచున్నాఁడు:—పాము చుట్టుకొనియుండుట, రాక్షసులు స్వీకరించియుండుట, బలిం గోరుట, వెలుంగు కలిగియుండుట, సాంజనవిశేషదృష్టి కగపడుట, రత్నము లుండుట, మహా సంఖ్యగల ధనము అం దుండుట—ఇవి నిధిధర్మములు:—

భూప=ఓయిరాజా, (మదుక్త మయిన యానిధిని), స్ఫటలన్=పడగలయందు, మణుల్= రత్నములు, గ్రాలన్ = ప్రకాశించుచుండఁగా, శాంత మై = ప్రసన్న మై, శ్వేత మైనట్టి త్రాఁచు ఒక్కటి = ఒక తెల్లత్రాఁచుఁబాము, చుట్టియుండున్ = పరివేష్టించియుండును, (శ్రీరంగనాథ స్వామి మణి ప్రభాభాసమున సహస్రఫణాధరుఁడును, శ్వేతవర్ణుఁడు నై చుట్టచుట్టుకొని యుండు శేషాహిపై శయనించియుండు ననుటయు);

రక్షో గృహీతము=రక్షస్సుచేత స్వీకరింపఁబడినది, అనుప్రథ = అనెడు ప్రసిద్ధి, తొల్లి= పూర్వము, కలదు = ఉండెను, (అయినను ఇప్పుడు), అది = ఆరక్షస్సు, అందున్ = ఆనిధికడకు, ఏడు ఆఱునెలలు గాని=సంవత్సరమునకో ఆఱుమాసములకో గాని, పొలయదు=(కడమ కాలముల యందు), చేరదు. (విభీషణుఁడు దానిని సంవత్సరమునకొ ఆఱునెలలకొ ఒకనాఁడువచ్చి సేవించు కొని పోవు ననుటయు);

ఏపాటి బలి యైనన్ = ఏమాత్రపు పూజకైనను, చేపడున్ = వశ మగును, ప్రాణిహింసా ఆది పూజనములకున్ = జంతువులను చంపి ఉపహార మొసంగుట (నరప్రభృతిబలులవైచుట) లోనగు నర్చనలకు, ఆసపడదు; భక్తిపూర్వక మైన సాత్త్వికపూజ, కొంచెమే అయినను దానికి సంత సించి వర మిచ్చునుగాని తామసపూజకు ఎంత ఎక్కుడుదానికైనను అనుగ్రహింపఁ డనుటయు);

తనవెలుంగు, ఒగిన్=చక్కఁగా, నిరంజన దృష్టికినె=నిర్వ్యంజనము లేనికంటికే, లక్ష్యమై= అగపడునదై, ఉండున్, అయ్యును = అటులైనను, ఇంత అంత కాదు = కొంచెము గాదు;

(రంగధాముని మహస్సు - నిరంజనుఁ డనఁగా పరమాత్ముఁడు గావున - పరమాత్మబుద్ధిచేత ధ్యానించిన నేగాని తెలియదు, మఱియు, ఆమహస్సు అనంత మయినట్టిది అనుటయు;

పై = అనిధిమీఁద, అనర్ఘంబు = వెలలేనిదైన, రత్నము ఒక్కటి = ఒకమణి, మెఱయును (కౌస్తుభమణి యురఃస్థలమందు దీపించుచుండు ననుటయు), పద్మంబుకలదు = పద్మసంఖ్యగల (ధనము) వరహాలు ఉన్నవి, శంఖంబు = శంఖసంఖ్యగల (ధనము) వరహాలు ఉన్నవి, (నాభియందు పద్మ మున్నది - కరమున పాంచజన్య మున్నది - అనుటయు); పలుకు లేటికి = పెక్కువర్ణన లేల, (అది), అక్షయము = తఱుఁగనిది, అనంతము = అపారము, ఆద్యము = శ్రేష్ఠమైనది, (నాశములేనివాఁడు - సర్వవ్యాపి పురాణపురుషుఁడు - అనుటయు), నీ కొక్కనికె కాని = (నీది గావున) నీకు తప్ప మఱి ఎవ్వరికిని, చూపరాదు = చూపఁగూడదు. (ఏకాంతమందు నీకు తద్రహస్యము నుపదేశింప వలయు ననుటయు); - శ్లిష్టరూపకము.

ఈనిధి సామాన్యనిధివలెఁ గాక సులభమై యున్నది; చుట్టినపాము శాంతము, రక్కసుఁడు నిరంతరము దానిం గాచుచుండఁడు, ప్రాణిబలి వలదు, అంజన మక్కఱలేదు, వెలుఁగు అమితము, పైనే మహారత్నము. దీన నొకదాననే పద్మశంఖము లున్నవి. - అని వ్యతిరేకాలంకారంబునుం గలదు.

'స్ఫుటలమణుల్' - వేయిపడగలును వేయిమణులును, - 'వేయిమానికపు దివ్వెలతోడఁ బడగలు మ్రాల్చు నేదేవునిమలకపాన్పు' ఉ.వా. 2 (144).

'శ్వేతమై.'—'అతన్వానం భుజగశయనే శామపి క్షౌమగౌరే
నిద్రాముద్రాం నిఖిలజగతీరక్షణే జాగరూకామ్.' భోజ.
'శుభ్రాణి భారతీ ధర్మశే షేశ తరుణేన్దవః.' కా.క.ల.

"విభీషణుఁడు.—'విభూషణోఽభూ ద్ధర్మాత్మా భక్తానా మగ్రగః ప్రభుః,
శ్రీరామచన్ద్రో భగవాన్ సీతయా లక్ష్మణేన చ;
త త్రాహూయ రఘుశ్రేష్ఠో విభీషణ మరిన్దమమ్,
దదౌ పూజాం స ఇక్ష్వాకో ర్ధ్వారే రంశా త్తు ముక్తిదామ్.
సోఽపిపూజాం సమాదాయ గచ్ఛం స్తస్మై ప్రణమ్య చ
చన్ద్రపుష్కరిణీతీరం ప్రాప్తవాన్ ధర్మనన్దన.
తత్ర శజ్కానివృత్త్యర్థం తం దేవం తు శుభే తటే,
నిక్షిప్యాచమ్య వై గన్తు శుద్ధాత్మా హ్యన్వియేష సః
త ముత్థాపయితుం గృహ్యా న్న శశాక విభీషణః.
'విభీషణ మహాభాగ, శృణు మే పరమం వచః,
అత్ర మేఽస్తు వనే వాసః కావేర్యా పరివేష్టితే;
అత్రైవాగత్య మాం నిత్య మర్చయ త్వం విభీషణ,
షణ్మాసే వాఽపి పౌలస్త్య ప్రత్యబ్ద మథవా కురు.,''— శేషధర్మ.

'శఙ్ఖ స్త్వహా నిధౌ । లలాటాస్థ న్యస్త్రీయాం తు పంఖ్యా వలయ కమ్బుషు' నానా.
'పద్మోఽస్త్రీ పద్మకే వ్యూహా నిధి సంఖ్యాన్తరే మ్బుజే'. మేదిని.

నారాయణుఁడు కేల పద్మముం గూడధరించును?—

'పాశాఙ్కుశాహిడమరూకకపాలశూలైః । ఖట్వాఙ్గశఙ్ఖశరచాపయుతై ర్భవన్తి
అన్యోన్యహస్తకలితైః కతి మూర్తిభేదాః । శమ్భో ర్హ్వరే రపి గదారిసరోజశఙ్ఖైః.' లీలావతి.

వ. అని విన్నవించిన సంతసించి, సేనాసమేతుండై యతండు మున్నుగా శ్రీరంగంబున కరిగి కావేరీచంద్రపుష్కరిణులఁ దీర్థం బాడి రంగనాథు సేవించి సాభిప్రాయంబుగా నతనిం గటాక్షించిన నతం డిట్లనియె. 201

క. 'మీ పెద్దలు గూర్చినని । క్షేప మ్మిది గొ మ్మటంచు శ్రీరంగపతి
శ్రీపదయుగ్మముఁ జూపిన । నాపృథ్వీపతియుహఠనిరస్తభ్రముఁ డై. 202

కూర్చిన = కూడఁబెట్టిన (ప్రేమతో భక్తితో కొలిచిన). శ్రీరంగపతి శ్రీపదయుగ్మము = లక్ష్మీసమేతుఁడైన రంగనాథునియొక్క శోభాయుక్త పాదద్వంద్వమును. ఆపృథ్వీపతియు=యామున భూపతియు, హఠ నిర స్త భ్రముఁడు=బలాత్కారమున ఎడలింపఁబడిన ప్రమాదము కలవాఁడు.

పూ. ము. 'హఠా దపాస్త' - 'ప్రసభం తు బలాత్కారో హఠః' అమ. కాని 'బలాత్' అని యవ్యయము 'బలాత్ ఇతి నిపాతో హఠార్థకః' ఇతి స్వామి' - అని రామాశ్రమి, కావున 'బలాదపాస్తభ్రముఁడై' అని పఠించుట యొప్పును. హఠశబ్దమే వలయు నన్న - 'ఆ పృథ్వీపతియు హఠనిరస్తభ్రముఁడై' అని పఠింపఁదగును: 'శ్రీ ర్వేష రచనా శోభా సంపత్సరళ శాఖిషు । వాణీ లక్ష్మీలవఙ్గేషు విషే బిల్వేపి.' నానా.

వ. గ్రక్కునఁ దనపూర్వదశఁ దలంచి యిన్నాళ్లు దనప్రమాదంబునకుం బరమనిర్వేదన నొంది 'నీ వెవ్వండ?' వనుటయు, 'నే మీపితామహాలుం డగునాథ మునిప్రశిష్యుండ, నయ్యోగివరుండు భావి భవజ్జన్మం బెఱింగి భాగవతవతంసుం బగు నీచేత నివ్విశిష్టాద్వైతంబు సకలభూతహితంబుగా వెలయంగలయది యని నిశ్చయించి, నీకు ద్వయం బుపదేశింపు మని, తనశిష్యుఁడగు పుండరీకాక్షున కుపదేశించిన, నతండు భోగాసక్తుండ వైన నిన్ను పాయంబున దెలిపి, నీ కుపదేశింపు మనుటయుఁ, బనివింటి.' ననిన, సాష్టాంగంబుగాఁ బ్రణమిల్లి, యతనిచేతం బంచసంస్కారసంస్కృతుండై, యంత నిలువక తురీయాశ్రమంబునకు రాఁగలవాఁడై స్కంధావారంబునకు మగిడి వచ్చి, కుమారునందు రాజ్యభారంబుఁ బెట్టి, బంధుమిత్త్రామాత్య సమేతం బగు బలచతుష్టయంబును బ్రకృతివర్గంబును నతని కొప్పగించి యిట్లనియె.

ప్రమాదంబు = బ్రహ్మనిష్ఠావిస్మరణము. నిర్వేదన = దుఃఖము, ప్రశిష్యుండన్ = శిష్యుని శిష్యుఁడను, భావి = రాఁగల ద్వయమంత్ర లక్షణము—

'నేతృత్వం నిత్యయోగం సముచితగుణజాతం తనుఖ్యాపనం చో
పాయం కర్తవ్యభాగం త్వథ మిథునపరం ప్రాప్యమేవం ప్రసిద్ధం ।
స్వామిత్వం ప్రార్థనాంచ ప్రబలతరవిరోధిప్రహాణం దశైతాన్
మన్తారం త్రాయతే చే త్యవిగతనియమం షట్పదోఽయం ద్విఖణ్డః'.

నిన్నున్ తెలిపి = నీకు నిన్నుఁగూర్చినజ్ఞానముం గలిగించి, పనివింటిన్ = వచ్చితిని. పంచ సంస్కారంబులు = తాప పుండ్ర నామ మంత్ర యాగములు—

'తాపః పుణ్డ్రః స్తథా నామ మన్త్రో యాగశ్చ పఞ్చమః.
అమీ పరమసంస్కారాః పరమైకాన్తహేతవః.'

శరీరయాత్రయుంబు = శాలవయాత్రయును. స్కంధావారంబునకున్ = పాళెమునకు, బలచతుష్టయము = రథ గజ తురగ పదాతులు.

—* రా జ నీ తి *—

క. 'ఏపట్టున విసువక ర। క్షాపరుఁడవు గమ్ము ప్రజలచక్కి; విపన్ను
ల్గూపెట్టిన విని తీర్పుము; । కాపురుషులమీఁద నిడకు కార్యభరంబుల్. 204

ఏపట్టునన్ = ఏసమయమందైనను, విసువక = వేసరక, ప్రజలచక్కిన్ = జనులయెడ, రక్షాపరుఁడవు = సంరక్షణయందు ఆసక్తుఁడవు, కమ్ము = అగుము. విపన్నుల్ = ఆపన్నులు, కూపెట్టినన్ = మొఱయిడఁగా, విని = విచారించి, తీర్పుము = ఆపదను తొలఁగింపుము. కార్యభరంబుల్ = పనులనిర్వాహములను, కాపురుషులమీఁదన్ = దుర్జనులమీఁద, ఇడకు = మోపకుము.

ఎట్టికష్టమునుండియేనియు విసుగుకొనక ప్రజలను కాచుచుండుము. ఆపదలో పడ్డవారు మొఱ్ఱపెట్టుకొన్నప్పుడు, ఆమొఱ్ఱను చక్కఁగా విని ఆపదలం దొలఁగింపుము; కార్యముల నిర్వాహమునకు దుర్జనులను నియోగింపకు.

'రక్షాపరుఁడు' - రక్షా = కాచుట - పరుఁడు = శ్రేష్ఠముగాఁ గలవాఁడు.—
'శ్రేష్ఠాన్య దూర శ్రేష్ఠేషు పర స్స్యా ద్వాచ్యలిఙ్గకః।
పరోఽరిః పరమాత్మాచ కేవలే పర మవ్యయమ్.' నానా.

'కూపెట్టు...కూయి+పెట్టు' క.ర. 'కాపురుషః' - రూ. కుపురుషః.

తే. రాష్ట్రవర్ధన మెదఁ గోరు రాజు మేలు
రాష్ట్రమును గోరు; దానఁ గార్యమె యనంగ
రాదు; బ్రహ్మోత్తరము లైన ప్రజలయేక
ముఖపుఁగోర్కిఁ దదంతరాత్ముం డొసఁగఁడె? 205

రాష్ట్రవర్ధనము = ప్రజలయొక్క శ్రేయస్సును, ఎదన్ = హృదయములో, కోరురాజు మేలున్ = అభిలషించెడి తేని శ్రేయస్సును, రాష్ట్రమును, ప్రజలును, కోరున్ = అభిలషింతురు, దానన్ = అందువలన, కార్యమె = ప్రయోజనమా, అనగన్ రాదు = అని యాక్షేపింపఁగూడదు, బ్రహ్మఉత్తరములు = బ్రాహ్మణులు ముఖ్యముగాఁ గలవారు, ఐన - ప్రజల ఏకముఖపుకోర్కిన్ = జనులయొక్క ఏకరూప మయిన యభిలషితమును, తత్ అంతర్ ఆత్ముండు = వారి లోపలి పరమాత్ముఁడు, ఒసఁగఁడె = ఇయ్యఁడా (ఇచ్చు ననుట).

రాజు ప్రజల మేలు కోరిన, ప్రజలును రాజుమేలు కోరుదురు; అందువలన రాజున కేమి ప్రయోజనము, అని యడుగుట సరిగాదు. ఏల యన ఏకరూపముగా బ్రాహ్మణాదిప్రజలు కోరు కోరికను తదంతర్యామియైన పరమాత్ముఁడు తప్పకతీర్చును. 'రాష్ట్రం స్యా దుపవర్తనే ఉపద్రవే క్లీబపుంసోః.' మేదిని. లక్షణచేత రాష్ట్రగతు లయిన ప్రజలు అర్థము. 'ఉప ర్యుదీచ్య శ్రేష్ఠే ష్వ ప్యుత్తరః స్యాత్' అమ.

ఆ. ఆజ్ఞవలయు నృపతి, కాభీరభిల్లాది। కంపకోల నూల నాజ్ఞ చెల్లు
నంట; సార్వభౌము డైనభూపతియాజ్ఞ। కెల్లవారుఁ దల్లడిల్ల వలదె? 206

నృపతికిన్ = రాజునకు, ఆజ్ఞ = ఉత్తరువు, వలయున్ = ఆవశ్యకము, ఆ...కిన్ - ఆభీర = గొల్లలు - భిల్ల = బోయలు - ఆదికిన్ = మొదలయినవారికి, అంపకోలన్ = బాణముం గట్టిచేతను,

నూలన్ = దారపుఁ బ్రోఁగుచేతను, ఆజ్ఞ = ఉత్తరువు, చెల్లుచుంట = చెల్లుచుండుట, సార్వభౌముఁడు = ఎల్ల భూమికిని ఏలిక, వన-భూపతియాజ్ఞకున్ = రాజుయొక్క ఉత్తరువునకు, ఎల్లవారలున్ = ప్రజలందఱును, తల్లడిల్లవలదె = భయపడవలదా (తప్పక భయపడవలయును).

అడవిగొల్లలు బోయలు లోనగువారెగాండ్రకు అడవిలో ఆజ్ఞ చెల్లును, ఎట్లనఁగా వారు ఎవనికైన అభయమిచ్చినచో వాని చేతికి ఒకయంపకట్టెనుగాని నూలిపోఁగునుగాని గుర్తుగా నిత్తురు, దానిం గని వారి ప్రజలైనదొంగలు వానిని చెనకరు; అని ప్రసిద్ధి; అట్టివారికే ఆవిధముగా ఆజ్ఞ చెల్లుఁగాని సర్వభూమిని ఏలెడు దొరయాజ్ఞకు జనులందఱు తల్లడిల్లవలదా?—కావ్యార్థాపత్త్యలంకారము.

‘అమ్ము+తోల’ = అంపతోల. ‘నూలన్’ – నూలుశబ్దము ఔపవిభక్తికము, ఇది తృతీయైక వచనము, కాలన్, వ్రేలన్ ఇత్యాదులవలె. ‘గోపే గోపాల గోసంఖ్య గోధుగాభీర వల్లవాః’ అమ. ‘భిల్ల’ – కిరాత. ‘కిరీటిఁ బాశుపతదివ్యశరార్థ్యునిఁ జేయుశాంబరీ । భిల్లుఁడు’ మను. ‘మృగనాభినికరంబు మెయినిండ నలఁదిన మాయాకిరాతి మైచాయఁ దెగడి’ మను.

‘అతిపరిచయా దవజ్ఞా । సంతతగమనా దనాదరో భవతి
మలయే భిల్లపురన్ధ్రీ । చన్దనతరుకాష్ఠ మిన్ధనీకురుతే.’

ఇత్యాదులందు భిల్లకిరాత శబ్దములకు ఏకార్థవాచకత్వము కనఁబడుచున్నది. సర్వభూమియొక్క ఈశ్వరుఁడు సార్వభౌముఁడు.

క. దుర్గము లాప్తద్విజవర । వర్గమునకె యిమ్ము; దుర్గవత్తత్తతిక
త్యర్గళధరాధిరాజ్యవి । నిర్గతసాధ్వసత పొడమ నిలుపకు కొలఁదిన్. 207

దుర్గములు = కోటలను ఆప్తద్విజవరవర్గమునకె = ఇష్టు లయిన బ్రాహ్మణశ్రేష్ఠుల సమూహమునకె, ఇమ్ము = ఒసంగుము. దుర్గవత్ తత్ తతికిన్ = దుర్గములు కలవా రైన యాబ్రాహ్మణులయొక్క సమూహమునకు, (అత్య...త - అత్యర్గళ = అఁకకుమీఱిన - ధరా = భూమియొక్క - అధిరాజ్య = అధిపత్యముచేత - వినిర్గత = పోయిన - సాధ్వసత = భయము కలిగియుండుట, పొడమన్ = జనించునట్లు, కొలఁదిన్ = కొంచెపాటిని, నిలుపకు = ఉంపకుము.

దుర్గములను నీ కాప్తులయిన బ్రాహ్మణోత్తముల కిమ్ము, వారిమీఁదికి ఎట్టిశత్రువులు వచ్చినను వారిని నిర్భయులై తెగటార్చుటకు వారికి నీయనర్గళాధిరాజ్యమువలన ఆదుర్గములందు వలసిన సేనాదులను సమృద్ధిగా నుంపుము, అల్పముగా నుంపకుము; లేదా, వారికి రాజ్యగర్వముచేత నీయెడలం గూడ భయము తప్పునట్లు సైన్యాదికమును ఎక్కువగా ఇయ్యకుము.—అని కొందఱు. బ్రాహ్మణులే అధికృతులుగా నుంట శ్రేయ మని 209-217 పద్యములందును చెప్పినాఁడు. దుర్గములు అయిదు విధములు:—

‘ఔదకం పార్వతం వార్క్షం హైరిణం ధాన్వనం తథా
ప్రశస్తం శస్తమతిభి ర్దుర్గం దుర్గోపచిన్తకైః.’ కామందకి.

‘దన్తవిప్రాణ్డజా ద్విజాః’, ‘దేవా ద్వృతే వరశ్శ్రేష్ఠే త్రిషు క్లీబం మనాక్ప్రియే,’ ‘కవాట మరరం తుల్యే తద్విష్కమ్భోఽర్గళం నవా,’ ‘భీతి ర్భీస్సాధ్వసం భయమ్’ అమ.

ఆ. మొదలఁ బెనిచి, పిదపఁ గుదియింప, నెవ్వాఁడుఁ
దనదు తొంటిపేదతనముఁ దలంపఁ,

డలుగుఁ, గాన శీల మరయుచుఁ గ్రమవృద్ధిఁ
బెనిచి, వేళవేళఁ బనులు గొనుము. 208

ఎంతమంచివానినేని మొదలనే గొప్పస్థితిలో ఉంచి తర్వాత స్థితి తగ్గించినచో వాఁడు ఆ గొప్పస్థితి రాకముసుపటి తనహీనదశను స్మరింపఁడు; మఱి తనకు ఇప్పుడు స్థితి తగ్గించినందులకై ప్రభువును ద్వేషించును. కావున ఎవనినేని వానినడవడిం గనుపెట్టుచు క్రమముగా వృద్ధికి తెచ్చుచు, సమయములయందెల్ల పనిగొనుచు, ఉండవలయును.—

పెనిచి = గొప్పస్థితికి తెచ్చి, కుదియింపక = తక్కువస్థితికి దించినయెడల; శీలము = నడువడి, పనులు గొనుము = పనిచేయింపుము.

ఆ. అనభిజాతుఁ, గీకటాలయు, నశ్రుతు, । నలుకు మాని బొంకు పలుకువాని,
నాతతాయి, గడుసు నన్యదేశ్యు, నధర్ము, । విడుము విప్ర నేల వేఁడితేని. 209

ఏలవేఁడితి ఏనిక = నీరాజత్వమును కాపాడుకొనుటకు కోరుదువేని, విప్రుక = బ్రాహ్మణుఁడైనను, అనభిజాతుక = ఉత్తమకులజుఁడు కానివానిని (నీచకులజుని), కీకట ఆలయుక = బోయపల్లె నివాసముగాఁ గలవానిని, అశ్రుతుక = శ్రుతములేనివానిని (గురువువలన వినికి లేనివానిని), అలుకుమాని = భయమువిడిచి..., ఆతతాయిక = చంప నుద్యుక్తుఁ డయినవానిని, గడుసుక = ధృష్టుని (పాపరాధుఁడై యలుకనివానిని), అన్యదేశ్యుక = పరదేశిని, అధర్ముక = ధర్మవర్తనహీనుని, విడుము = విడువుము.

నీదొరతనము నీకే ఉండవలయు నని కోరెదవేని బ్రాహ్మణుఁడైనను, నీచకులజుఁడు, బోయల నడుమ జీవించువాఁడు, గురుశుశ్రూష చేయనివాఁడు, అనృతవాది, చంప నుద్యుక్తుఁడు, తప్పు చేసియు అలుకనివాఁడు, పరదేశాగతుఁడు, అధర్మపరుఁడు, అగు వానిని చేర్పకుము.

'అభిజాతః'—'అభిజాతస్తు కులజే బుధే' అమ.

'కీకట'—'అశ్వే మితమ్పచే నీచే దేశభేదే చ కీకటః' నానా.

'చరణాద్రిం సమారభ్య గృధ్రకూటాన్తికం శివే
తావత్ కీకటదేశ స్స్యాత్ తదన్త ర్మగధో భవేత్॥

అని శక్తిసంగమతంత్రమునఁ జెప్పఁబడినది. - 'ఆలయః' = గ్రామము. 'పక్కణః శబరాలయః' 'ద్వే భిల్లగ్రామస్య.' - అని రామాశ్రమి. 'ఆతతాయి'—'ఆతతాయీ వధోద్యతః' అమ.

'అగ్నిదో గరద శ్చైవ శస్త్రపాణి ర్ధనాపహః
క్షేత్రదారాపహర్తా చ ష డేతే హ్యాతతాయినః.'

క. తక్కుము మిగులఁ బథిచ్యుత । పక్కణవర్ధితులఁ; దొల్లి భ్రష్టగు విప్రుం
డొక్కం డలుగఁడె ప్రోచిన । కొక్కెరపై నొక్కపూఁట కూటికిఁ గాఁగన్?

పథి...లక - పథి = దారికి - చ్యుత=ఎడలిన - పక్కణ = బోయపల్లెలో - వర్ధితులక = పెరిఁగినవారిని, మిగులక = తప్పక, తక్కుము = (బాపనవారినైనను) వదలుము (చేర్పకుము), తొల్లి = పూర్వము, భ్రష్టు = చెడిపోయినవాఁడు, అగు - విప్రుండు = బ్రాహ్మణుఁడు, ప్రోచిన కొక్కెరపైక = తనకు అన్న మిడిన కొంగమీఁద (కొంగను చంపువాఁడై), ఒక్కపూఁట కూటికిఁగాఁగక = ఒకపూఁట ఆహారము నిమిత్తమై, అలుగఁడె = కోపావేశము తెచ్చుకొనలేదా; - సామాన్య విషయములు చెప్పినందున అర్థాంతరన్యాసము.

గౌతముఁ డని యొక బ్రాహ్మణుఁడు భ్రష్టుఁడై, బోయలం గలసి, బోయత యిల్లాలుగా, బోయపల్లెయందు జీవించుచు, ధనాతురుఁడై, యొకసాతుం గలసి, కానం బోవుచు, వనగజముచే సాతు మథితముకాఁగా, నొక్కవటమూం దతియఁగా, అందు నాళీజంఘుఁ డను కొంగ యుండి, ఆ బ్రాహ్మణునికి ధన మిచ్చి, యన్న మిడెను; పిమ్మట నాతఁడు మఱునాఁటి పయనమునకు అన్నముకై ఆకొంగను నిద్రితమును చంపి తెక్కలూడ్చి మాంసము గుడ్డలో మూటకట్టి కొనిపోయెను. - ఈకథ భార. శాంతి. 8 ఆ.లో నున్నది. దీనినిట ననుసంధించుకొనునది—జాతి భ్రష్టుఁ డైన బ్రాహ్మణుఁడు అధర్మపరుఁడే అయి, పరులకు ద్రోహమే చేయుచుండును, గావున, వానిం జేర్పవల దనుట.

'భ్రష్టు' - (రూ. భ్రష్టుఁడు) - వృద్ధు, నీచు, మూర్ఖు అనువానివలె రూపసిద్ధి. 'పక్కణాః శబరాలయాః' అమ. 'పథిచ్యుత' = ఎప్పుడును సత్సంగతికి అవకాశములేక యని భా.

చ. చదివి యధర్మభీతి నృపశాస్త్రవిధిజ్ఞతల న్వయస్సు డె
బ్బదిటికి లోను నేఁబదికి బాహ్యము నై యరుజస్వపూర్వులై,
మదమఱి రాజుప్రార్థన నమాత్యతఁ గైకొని తీర్చు పాఱువా
రొదవిన నంగము ల్మిగుల నూర్జిత మౌటకుఁ బూఁట సాలదే. 211

చదివి = విద్యనేర్చి, అధర్మభీతి నృపశాస్త్ర విధిజ్ఞతలన్ = అధర్మమువలని వెఱపుతోను రాజనీతి విధానముయొక్క ఎఱుకకలిమితోను (కూడి), వయస్సు, ఏఁబదికి బాహ్యము = ఏఁబదియేండ్లకు పైఁ బడ్డదియు, డెబ్బదిటికి= డెబ్బదికి, లోను=తక్కువయు, ఐ=కలవారై, అరుజస్వపూర్వులై = రోగములులేని తమపూర్వులు గలవారై, మదము అఱి = అహంకారము ఉడిగి, రాజుప్రార్థనన్ = తేని వేఁడికోలుచేత, అమాత్యతన్ =మంత్రిపదమును, కైకొని = అంగీకరించి, తీర్చు పాఱువారు = (రాచకార్యముల) నెఱవేర్చెడు బ్రాహ్మణులు, ఒదవినన్ = దొరకినయెడల, అంగముల్ = రాజ్యాంగములు, మిగులన్ = ఎంతయును, ఊర్జితము = బలపడినట్టివి. ఔటకున్, పూఁట = ఒకదినము, చాలదే = చాలును.

'నృపశాస్త్రము' - శుక్రనీతి చాణక్యనీతి కామందకనీతి ఇత్యాదిరాజనీతి. 'చదివి' - 'బాహ్యమునై' అనుదానం గలక్త్వార్థకముతో చేరును. ఏఁబదింటికి బుద్ధి చక్కఁగా పరిపాకముం జెంది డెబ్బదివఱకు పటిమ గలిగియుండు నని భావము. - 'అరుజస్వపూర్వులు' - శాశ్వత రోగములు లేని సంతతిలోనివాఁ డగుటచేత నతనిపూర్వులు పాపులుగారు, అతఁడునుం గాఁడు, అనుటయు, అతనికి కార్యపటిమ కొఱవడ దనియు భావము. - 'అరుజత్' అని పా. నఞ్ + రుజ్ - భ్వాది - శతృ. - లేక 'అరుజ' అనుబహువ్రీహి - నామధాతువు - శతృ. - అర్థతాత్పర్యములందు విశేషము లేదు; నరుజన్తః = అరుజన్తః; ఒండె, అరుజా ఇవ ఆచరన్తః = అరుజన్తః. రాజుప్రార్థనచే వచ్చినవాఁడు స్వార్థపరుఁడు గాఁడు, కావున అధర్మము చేయఁడు, రాజహితము మానఁడు, రాజవైరుల భేదోపాయములకు లోనుగాఁడు, అనుట, 'పారువాఁడు' - శ్రోత్రియుఁ డనుట. ఇట్టినే నియమించుకొనుటకు ఉపపత్తికై చూ. ౨౧౫. 'అంగములు' 'స్వామ్యమాత్యసుహృత్కోశ రాష్ట్ర దుర్గ బలాని చ; రాజ్యాఙ్గాని ప్రకృతయః' అమ.

వ. అట్టిమంత్రివర్గంబు దొరక దేని. 212

శా. నీతిం దాన తలంచి చేయఁ బని గాక కాకపోనీ, బల
ప్రాతార్థాఢ్యత నెమ్మి నుండ కొరుఁ బ్రోవ న్మంత్రి యంచుం గుణా
తీతుం, గుమ్మడి కాయ యంత యగుమాత్రం బై మనం బేర్పఁ, న
ట్లే తా నాతనిచేతిలో బ్రదుకువాఁడే యౌఁ జుమీ యీఁదటన్. 213

తాన=రాజే, నీతిన్ = రాజనీతిని, తలంచి = మనంబున నుంచుకొని, పని చేయన్ = పనులు గావించుకొనవలయును, (అట్లు చేసికొన్నచో ఆయాపనులు), కానీ కాకపోనీ = అయినను కాకున్నను అట్లే చేసికొనవలయును, (అట్లుగాక), బలవ్రాత అర్థ ఆఢ్యతన్ = సేనలసమూహము చేతను ధనముచేతను సంపన్నుం డై, నెమ్మిన్ = సుఖముగా, ఉండక, మంత్రి యంచున్, ఒరున్ = అన్యుని, గుణ అతీతున్ = గుణములను దాఁటినవానిని (గుణహీను ననుట), ప్రోవన్ = పోషింపఁగా, (అతఁడు), గుమ్మడికాయ యంతయగుమాత్రంబు ఐ = ధరించుటకు శక్యముగాని మణి - అనఁగా ఆజ్ఞాపించి పనిగొనుటకు వశ్యుండు గానియధికారిగా పరిణమించి, మనంబు ఏర్పన్ = మనస్సును ఎరియఁ జేయఁగా, అట్లే, ఈఁదటన్ = వాఁడు నాటుకొన్న తర్వాత, తాను = ప్రభువు, ఆతని చేతిలోన్ = ఆమంత్రి వశములో, బ్రతుకువాఁడే ఔను జుమీ.

అట్టి దొడ్డమంత్రులు దొరకరేని, రాజు తానే రాజనీతి శాస్త్రము ననుసరించి పనులు గావించుకొనవలయును; ఆపనులు నెఱవేఱినను నెఱవేఱకున్నను సరియే, అట్లుగాక, పూర్వ పద్యములలో చెప్పిన గుణములు లేనివానిని పరుని తెచ్చి మంత్రి యని పోషించినయెడల, వాఁడు త్వరలోనే ఆజ్ఞకు లోఁబడక సర్వమునకుం దానే స్వతంత్రుఁ డగును. రాజు వాఁడు నడిపినట్లు నడచుకొనుచు వాని నాశ్రయించి బ్రతుకవలసినవాఁ డగును. కావున, మంత్రి లేకయే యుండ వచ్చునుగాని గుణహీనుని మంత్ర్యధికారమున నుంచుకొనం గూడదు.

'గుమ్మడికాయయంత మాత్రమై' - లలితాలంకారము. 'కానీ', 'పోనీ' - ఇందలివి ఈకారములు హల్లు పరంబగుడు మువర్ణకలోపం బొందిన యిచ్ఛధాతు ప్రార్థనాద్యర్థకమధ్యమ పురుషైకవచనములు.—గుమ్మడికాయ యంతమాత్రంబు ఎట్లును ధర్తవ్యము గాక మనం బేర్చును.

క. ఒక్కనివిరివికినె దొర । లెక్కండ్రే, నొక్కనొకని వెంబడి ననుఁగు
లెక్కండ్రు నిలువఁ బను లగుఁ; । గక్కసము గుదింపఁ, బెంపఁగాఁ గాకుండున్.

ఒక్కని - విరివికినె = కార్యాతిశయమునకే, దొరల్ = అధికారులు,...అనుఁగుల్ = వానివాని యాశ్రితులు,...నిలువన్ = తోడ్పడి పని సేయఁగా...గుదింపన్ = (అధికారమునుండి) తగ్గించినచో, కక్కసము = కష్టము, (అగును) పెంపఁగాన్ కక్కసము ఉండదు.

ఒకదొరయే సేయవలసిన గొప్పకార్యమునకు పలువురుదొరలను నియమించుట మంచిది. ఆపలువురలో ఒక్కొక్కనికి వానివానియాప్తులు తోడ్పడుటవలన పనులు చక్కఁగా నెఱవేఱును; క్రమముగా దొరల సంఖ్యను హెచ్చించినచో వారు హర్షింతురు, తగ్గించినచో తగ్గిన వారు దుఃఖింతురు. ఇతరులును పనియంతయు తమమీఁదనే పడిన దని దుఃఖింతురు. - పూర్వార్థోక్తమునకు, (అనఁగా, పెక్కండ్రను నియమించుటకు) నిమిత్తము ఉత్తరార్థము సూచించుచున్నది గావున వాక్యార్థహేతుక కావ్యలింగము. 'కక్కసము' - 'కర్కశ' మునకు వై.

క. ధనముఖ్యము కేవల మే । పనియుం గా, దాప్త గలిగి పలువురు ప్రభువుల్
పని సేయక, తద్వశ్యం । బునకు నలో భాన్యశంస్యముల్ బుత్తముఁ జెరుల్. 215

పలువురు - ప్రభువులు = దొరలు (అధికారులు), అప్పగలిగి = అక్కఱతో, పనిసేయక = పని సేయవలయును గాక ఒండు విధముగా, ఏపనియుఁ = ఏపనియైనను, కేవలము ధన ముఖ్యము = ధనమే ప్రధానముగా (కేవలధనసాధ్యముగా), కాదు = నెఱవేఱదు, తత్ వశ్యంబునకుఁ = వారిని వశపఱుచుకొనుటకు, అలోభ అనృశంస్యములు = (వారికి ధన మిచ్చుటలో) పిసినితనము లేమియు కూశతనము లేమియును, ఋతముఁ = సత్యమును, చెలుల్ = మిత్రములు (అనఁగా తోడ్పడు ననుట).

గొప్పపని యేదియు కేవలధనముచేతనే సాధ్యము కాదు, పలువురు దొరలు పనిబడి దానిని సాధింపవలయును. వారు తనకు వశ్యు లగుటకు వారికి తోఁడు ధనము హెరాళముగా నీవలయును, వారియెడల తాను కూశతనమును వహింపఁగూడదు, సత్యముగా వ్యవహరింపవలయును. 'తత్ వశ్యంబునకుఁ' (వారివశీకరణమునకు.) వశ్యశబ్దమునకే వశీకరణార్థమున బహుళ వ్యవహారము కలదు.

'కుణ్డం సులక్షణం కృత్వా మేఖలాత్రయశోభితమ్
యోనివృత్తం త్రిమాత్రైః స్యా త్తత్ర హోమ స్తు కారయేత్.
వశ్యే తు చతురస్రం చ ఆకర్షణే త్రికోణకమ్
తథై వోచ్చాటనే ప్రోక్తం షట్కోణం మారణే స్మృతమ్.
వశ్యే మేషాసనం ప్రోక్తం కర్షణే వ్యాఘ్రచర్మణి,
శాన్తౌ మృగాసనం ప్రోక్తం, గోచర్మ స్తమ్భనే స్మృతమ్.'
'సంరమ్భే చౌరసఙ్ఘే ప్రహరణసమయే బన్ధనే వారిమధ్యే
వహ్నౌ వాదే వివాదే ప్రకుపితనృపతౌ దివ్యకాలే నిశాయామ్।
వశ్యే వా స్తమ్భనే వా రిపువధసమయే నిర్జనే వా వనే వా
గచ్ఛం స్తిష్ఠం స్త్రికాలం యది పఠతి శివం ప్రాప్నుయా ద్దాశు ధీరః.'

ఇట్టి యుదాహరణము లెన్నియేని దొరకును. 'వశాయ = వశీకరణాయ సాధు' = వశీకరించుటకు తగినది. అందులకు సాధనము అలోభాదికము.

క. భాండాగారహయాద్యము। లుండియు నను వగుమనుష్యు లొదవమి నవియర్;
మండలి నవయ నరి కొదిఁగి। యుండిన సింహాసనంబు లుర్వి న్వినమే? 216

ఉర్విన్ = లోకములో, భాండ అగారహయ అద్యములు = కూలధనముయొక్క గృహములు గుఱ్ఱములు మొదలుగాఁ గలవి, ఉండియుఁ = ఉన్నప్పటికిని, అనువు = అనుఁగులు (ఆప్తులు), అగు మనుష్యులు, ఒదవమిన్ = దొరకనందున, అవియఁ = (ఆభాండాగార హయాద్యములు) క్షయింపఁగా, మండలి = దేశము, (ఆకారణముచేత), నవయఁ = చెడిపోఁగా, అరికిన్ = శత్రువునకు, ఒదిఁగి = అణఁగి, ఉండిన - సింహాసనంబులు = (లక్షణచే) సింహాసనస్థులను (రాజుల ననుట), వినమే = మనము వినలేదా.

ధనములు సైన్యములు మొదలయిన రాజ్యాంగములు కలిగియు, తగిన మంత్రులు లేమిం జేసి శత్రువులకు లోఁబడి పడియుండెడు రాజులను మనము వినియున్నాము గదా. రాజు మంచి యమాత్యాదులను సంగ్రహించుకోవలయు ననుట. 'భాండ'—'స్యా ద్భాణ్డ మశ్వాభరణేఽమత్రే మూలవణిగ్ధనే' అను. 'మనుష్యు లొదవమి నవియఁ ...మండలము నవియ నరి కొదిఁ। గుండిన' అని పూర్వముద్రణ పాఠము,

తే. బాహుజాంఘ్రిజముఖవిడంబనకు నయినఁ
గొలిచి మనువిప్రధర్మంబు దెలిసి యైనఁ,
బూని సంకటముల నిల్పుఁ గానఁ దఱచు
బ్రాహ్మణునిఁ బ్రభుఁ జేయుట పతికి హితము. 217

బాహుజ అంఘ్రిజ ముఖ విడంబనకున్ ఐనన్ = క్షత్రియులు శూద్రులు లోనగువారి పరిహాసమునకు (వెఱచి) యేనియు, కొలిచి = సేవించి (సేవచే ననుట), మను = జీవించెడు - విప్రధర్మంబున్ = బ్రాహ్మణులవృత్తిని, తెలిసియైనన్ = ఎఱింగియేనియు, పూని = భారము వహించి (పూనిక గలవాఁడై), సంకటములన్ = ఇక్కట్టు వచ్చినప్పుడు...

రాజు బ్రాహ్మణుని గొప్ప యధికారమందు నియమించుకొనుటచేత మేలొందును; ఏల యన బ్రాహ్మణుఁడు తానుసంకటములలో నిలువక తప్పినచో తన్నుక్షత్రియశూద్రాదులు పరిహసింతు రనియు, తనవలె రాజులకడ దొరలై సేవించు నితరబ్రాహ్మణుల వర్తనమును జూచి దాని నవలంబించియు, సంకటములయందు పూనికతో నిలిచి వానిని తొలఁగించును.

'ఐనన్' అని పక్షాంతరముగా చెప్పుటలో ఒక్కొక్కటియు అతని పూనికను దృఢపఱుచుటకు చాలు నని భావము. 'విడంబన'—

'ఇయ ఞ్చ తేఽన్యా పురతో విడమ్బనా । యదూఢయా వారణరాజహార్యయా
విలోక్య వృద్ధోక్ష మధిష్ఠితం త్వయా । మహాజనః స్మేరముఖో భవిష్యతి.' కుమార.
'విడమ్బనా పరిహాస ఇత్యర్థః' - మల్లి. టీక.

'కొలిచి మను విప్రధర్మంబు' - మనునట్టి విప్రులయొక్క యని గ్రహించిన ఏకదేశాన్వయ మగును, ఏవిప్రధర్మముచే కొలిచి మనుదురో అవిప్రధర్మము అని యన్వయించుకొనిన ఏకదేశాన్వయము కానేరదు. విరాట్పురుషునియొక్క ముఖబాహూరుపాదములనుండి క్రమముగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు జనించినా రని శ్రుతి.

ఇచట ఊరుజనులను చెప్పమికి కారణ మరసి కొనునది.

ఉ. ఆయతికాని కీడు మమరాలయముఖ్యము, లాతఁ డర్థతృ
ష్ణాయుతుఁడై నిజోర్వి నగునష్టికిఁ దద్ధనముం దొరల్చి, రా
జాయతనంబుఁ జేర్చు; మఱి యట్టి దపథ్యము, కాన నొంటిగాఁ
డే యధికారి గావలయు, నించుక తిన్నను వాఁడె రూపఱున్. 218

అమర ఆలయముఖ్యములు=దేవగృహములు లోనగునవి, ఆయతికానికిన్=నీకై ధన మార్జింప వలసిన వానికి, ఈడుము, అతఁడు, అర్థతృష్ణాయుతుఁడు ఐ = ధనార్జనాశతోఁ గూడుకొన్న వాఁడై, నిజ ఉర్విన్ = రాజుయొక్క భూమియందు, అగునష్టికిన్ = కలుగునట్టి లోటునకు, తత్ ధనమున్ = ఆదేవాలయాదుల పైకమును, దొరల్చి = పూర్తిచేసి, రాజ ఆయతనంబున్ = తేనియింటికి, చేర్చున్=పంపును, మఱి అట్టిది = అట్టిదైననో, అపథ్యము=అహితము, కానన్= అగుటంజేసి, ఒంటిగాఁడే = ఏకాకియే, అధికారి = దేవాలయములమీఁదిదొర, కావలయున్, ఇంచుక, తిన్ననున్ = స్వామిసొత్తు ననుభవించినను, వాఁడె, రూపఱున్ = నశించును.

నీకై ధనమార్జింపవలసిన యధికారమును దేవాలయాదిధర్మాధికారమును రెంటిని ఒకనికే ఈడుము. అతఁడు, ధనార్జనకై తేనిభూమిలో నష్టివచ్చెనా, అనఁగా - అరదుండే ధనార్జన కై

పోయెనా, దేవాలయాది ద్రవ్యమును ఆనష్టికి బదులుగా తేనియింటికి పంపును. కావున అయుక్తాధికారములేని వానికి ధర్మవిచారణ యనునొంటియధికారమే ఇమ్ము. అతఁడు చెడుబుద్ధి పుట్టి దేవాది ద్రవ్యమును కొంత హరించెనా, వాఁడే చెడును; గాని ఆదేవాదిద్రవ్యము కోశ్యసము చేరదు గావున నీకుఁ జెఱుపు కలుగదు.

'దేవద్రవ్యోపజీవీ చ స భవే దపబాహుకః
దేవద్రవ్యం స్వయం యేన భుక్తం స తు సదా భవేత్.
రసజ్ఞావిధురః కుబ్జః కణ్డూ సర్వాఙ్గదుఃఖితః.' శివధర్మోత్తరము.

'ఆయతనము' - 'స్నేహా స్త్ర దేకాయతనం జగామ.' కుమార 7. (5).

'ఆయతి స్తు స్త్రియాం దైర్ఘ్యే ప్రభావాగామి కాలయోః.' మేదిని.

ఆయతికాఁడు = ధనార్జనము సేయువాఁడు—'ఆయతికాఁడు వలయు నర। నాయకునకు; వాని కల్లనరులుం జేటుం, జేయఁ దలంతురు; దా నవ। ధాయకుఁ డై కావవలయు ధరణిపుఁ డతనిన్' శాంతి. 2 (363). 'తృష్ణా' - తృష్ణే స్పృహాపిపాసే ద్వే' అమ.

చ. మును దనసీమ చేసికొని, ముల్లిడి, గుద్దట వెండి చేనిమె
త్తనకయి వేరు వెల్లఁకియుఁ ద్రవ్వెడుకర్షకునట్లు, శత్రుతో
నెనసియ యైన దుర్గబలమే కొని యైన, నిజాత్మ చింత లే
క నెగడఁజేసి, లోన మఱి కంటకశోధనఁ జేయు టొప్పగున్. 219

మును = ముందుగా, తన - సీను = క్షేత్రముగా, చేసికొని = స్వాధీనపఱుచుకొని, ముల్లు ఇడి = సరిహద్దుగా ముండ్లకంచెను నాటి, వెండి = తర్వాత, చేని మెత్తనకయి = పొలము మెత్తఁబడుటకొఱకు, వేరు వెల్లఁకియున్ = మూలములును గడ్డలును, గుద్దటన్ = గుద్దటితో, త్రవ్వెడు - కర్షకునట్లు = సేద్యగానివలె, (రాజు) శత్రుతోన్, ఎనసియయైన = కూడియే యైనను, దుర్గబలమే కొనియైనను=గడిదుర్గముల సేనాబలము చేతనే యేనియు, [మును తనసీమ=తన హద్దును, చేసికొని=రూఢిగా ఏర్పఱుచుకొని, పదిలపఱిచికొని], నిజాత్మ=తన మనస్సు, చింతలేక నెగడన్ = నిర్విచారముగా నుండునట్లు, చేసి, మఱి=పిమ్మట, లోనన్=తనదేశములో, కంటక శోధన = క్షుద్రశత్రువులను వెలార్చుటను, చేయుట, ఒప్పగున్ = తగును.

సేద్యగాఁడు ముందుగా పొలమును స్వాధీనముచేసికొని, తర్వాత దానికి ఎల్లఁగా ముండ్ల వెలుగు నాటి, అనంతరము చేను దుక్కికి అలవడుటకై దానిని మెత్తఁబఱుచుటకుఁగాను వేరులును గడ్డలును గుద్దటితో త్రవ్వివైచును; అట్లే ఱేఁడును ముందుగా దేశమును స్వాధీనముచేసికొని, ఎల్లలం గాపాడుకొని దానిపై బయటి రాజులు రాకుండునట్లుగా శత్రువులతో చెలిమి గావించియేని, తనదుర్గముల బలమునే ఆశ్రయించియేని, బయటిభయము లేనివాఁడై తనరాష్ట్రములోని క్షుద్రశత్రువులను నిర్మూలింపవలయును. - ఉపమాలంకారము.

ఇందు - పొలము, కర్షకుఁడు, కంపవెలుగు, గుద్దలి, వేరువెల్లఁకి, ఇవి యుపమానములు - వీనికి క్రమముగా - రాష్ట్రము, రాజు, చెలిమినొందినవైరిరాజు - లేక - గడిదుర్గములసేనాబలము, అభియోగము, కంటకులును, ఉపమేయములు. 'సీమ' - 'సీమ సీమే ఇమే క్షేత్ర కూల మర్యాద

[illegible]రవి.' వావా. * 'వెల్లఁకి' - 'వెదకి తేరాపోయి వేరు వెల్లంకి' (గర్భమొందినకన్య విటుని వేఁడుకొనుట). క్షేత్రజ్ఞ.—

'ఆత్మా యత్న ధృతి స్వావన్త స్వభావ పరమాత్మసు । జీవ బుద్ధి శరీరేషు' - వావా.
'సూచ్యగ్రే క్షుద్రశత్రౌ చ రోమహర్షే చ కణ్టకః' అమ.

క. మొదలనె యొరుదలకానిం । జెదరంగా నాడ కాత్మఁ జింతింపు; పదిం
బదిగ మృష యేని మఱి విడు । ముదస్తుఁగాఁ గాక యుండ నొక్కమతమునన్.

ఒరుదలకానిన్ = కొండెగానిని, మొదలనె = తొలుతనె, చెదరంగా నాడక = నీకడకు రాకయుండునట్లు, తూలనాడక, ఆత్మన్ = నీమనస్సులో, చింతింపుము = అరయుము, పదింబదిగన్ = అన్నివిధములను నిశ్చయముగా, మృషయేని = వానిమాట అసత్యమేయైనచో, మఱి = అంతట, ఉదస్తుఁగాఁగాక = పనినుండి తొలఁగింపఁబడినవానిని చేయక (వానిపనినుండి వానిని తొలఁగింపక), ఒక్కమతమున నుండఁన్ = ఒకపక్షముగా నుండునట్లు, విడువుము.

కొండెగానిని అసత్యము పలుకుచున్నాఁడని నీవుం దోఁపఁగానే, తూలనాడి నీకడకు రాకుండం జేయకుము. వానిమాట సత్యమో కాదో నీమనస్సులో చక్కఁగా ఆలోచించి పయిగా పలుమాఱు పరిశోధించి అసత్యమే అని నిశ్చయ మాయెనేని వానిని వాని నియోగమునుండి తొలఁగింపక పక్షాంతరముగా నుంపుము.

క. ధరణి నసాధ్యనగాటవు । లిరవుగ భూపీడ సేయునెఱుకుల పొరుగూ
ళ్లిర వగు నస్థితికూరుల । కెరవుగ నిచ్చునది మిథము నెట్లయిన నురున్. 221

ధరణిన్ = భూమిలో, అసాధ్య నగ అటవులు = సాధింపశక్యముగాని కొండలును అరణ్యములును, ఇరవుగన్ = నివాసస్థానములుగాఁ గలిగి, భూపీడ = రాష్ట్రమునకు బాధ, చేయు ఎఱుకుల పొరుగు ఊళ్లు = కావించునట్టి కిరాతులకు ప్రక్కనుండు గ్రామములును, ఎరవు అగు = అన్యు లయిన (అనఁగా నీవాండ్రు గానట్టి). అస్థితికూరులకున్ = స్థితిలేని వీరులకు, ఎరవుగన్ = తాత్కాలిక జీవనముగా, ఇచ్చునది = ఇమ్ము, మిథము = వారును ఎఱుకులును పరస్పరము. ఎట్లైనన్ = ఏమయినను, ఉరున్ = ఒప్పును.

చొచ్చి సాధింప శక్యముగాని పర్వతారణ్యములయందు నివసించుచు రాష్ట్రపీడ చేయుచుండునట్టి కిరాతుల నివాసములపొరుగు గ్రామములను, స్థితిలేని పరాయికూరులకు తాత్కాలిక జీవనార్థము ఇమ్ము. ఆయెఱుకులును ఈకూరులును పరస్పరము ఏమయినను అనఁగా వారిచే వీరు మడిసినను వీరిచేతవారు కెడసినను నీకు మంచిదే.

'అస్థితికూరులు'=ఒకచోట సేవలో కుదురుపడి స్థిరముగా నుండువారు గారు. 'పొరుగూళ్లు' - సామీప్యముచేత ద్వేషములు రాక మానవు. 'ఎరవుగన్'=శాశ్వతముగా ఇచ్చినచో వారును తద్వంశ్యులును తేనికే కంటకు లగుదురు. - 'శూరో వీర శ్చ విక్రాన్తః' అమ. 'సాంతంబులకుది కుకారంబునకు లోపంబు బహుళంబుగా నగు' బా. శ. ౨౦ అనుసూత్రమునం గల బహుళగ్రహణముచే మిథశ్శబ్దమునకు అవ్యయమునకు సలోప ముపర్ణకములు. 'మిథోఽన్యోన్యం రహస్యపి.' అమ.

* చూ. నన్నెచో. 'పాయక వేరువెల్లఁకియయుఁ బందులు నొందులు' కమా. 6-35 చూ. నన్నెచోడ కవిత్వము పు. 168.

వ. విశేషించియు నపార్వతీయబలంబు లోనం గూడకయు రాజునకుం బ్రజాబాధ దలుఁగ; దెట్లని బెదరు వాపి వారలం జేకూర్చుకొనవలయు; నవిశ్వాసంబును విశ్వాసంబును, నలుకయు నెలమియు, నతివైరంబును నత్యానుకూల్యంబును, నల్పులగుట నల్పంబునన యగు; నెట్లంటేని. 222

విశేషించి = ముఖ్యముగా, అపార్వతీయబలంబు = అకొండవాండ్రసేన, లోనంగూడక ఉన్న రాజునకు = తనలో చేరనట్టివానికి, ... తలుగదు = తగ్గదు, ఎట్లని = ఏయుపాయమునం గాని,...అవిశ్వాసంబు = నమ్మికలేమి (నమ్మమి), విశ్వాసంబు = నమ్ముట,...ఎలమి = ప్రీతియు, అతివైరంబును = ఎక్కువపగయు,...అల్పంబునన = స్వల్పకారణముచేతనే....

శా. విల్లుం దానును భిల్లుఁ డొక్కఁ డరుగ, న్విం దింట దుగ్ధాన్నమున్
భిల్లుం డన్యుఁడు వెట్ట, నార యుడుక న్వీక్షించి, దొబ్బంచు వాఁ
డెల్ల న్వమ్ముగఁ జేసి, త న్ననుప రా, నెందేఁ దెగం జూడఁగా
నుల్లంబై, 'చన నంపు, నార చెడు' నా, నూహించి పో నంపఁడే. 223

భిల్లుఁ డొక్కఁడు = ఒక్క బోయ, విల్లుం దానును = తాను విల్లు కేలఁ బూని, అరుగన్ = పోఁగా, భిల్లుండన్యుఁడు = వేఱుబోయ, ఇంటన్ = తనయింట, దుగ్ధ అన్నమున్ = పాలతోడి యన్నమును, విందుపెట్టన్ = ప్రీతి పూర్వకమయిన భోజనముగా ఇడఁగా, వాఁడు = ఆయాగంతుకుఁడు, నార యుడుకన్ = (ప్రొయ్యిమీఁద) నార యుడుకుచుండఁగా, వీక్షించి = చూచి, దొబ్బ అంచున్ = అది ఉడుకుచున్న మాంసమే యని తలంచి, ఎల్లన్ = తనకు పెట్టిన విందంతయు, వమ్ముగఁ జేసి = గణింపక, తన్నున్ అనుప రాన్ = (విందుపెట్టిన బోయ) తన్ను సాగనంపుటకుఁ గూడరాఁగా, ఎందేని తెగం జూడఁగా ఉల్లంబు ఐ = వానిని ఎక్కడనో ఒక చోట తెగటార్ప నుద్దేశించినవాఁడై యుండఁగా, చనన్ అంపుము నారచెడున్ నాన్ =(సాగ నంపవచ్చిన యాభిల్లుఁడు) 'నన్నుఁ బంపుము' _ అనఁగా _ 'నే నింటికి పోయెదను. నాకు సెల విమ్ము _ ఇంట ప్రొయ్యిమీఁద నుడుకుచున్న నార ఎక్కువఁగా ఉడికి చిమిడి పోయెడును' అని పలుకఁగా, ఊహించి = (ఆయాగంతుక భిల్లుఁడు తాను ప్రొయ్యిమీఁద నుడుకుచుండం జూచినట్టిది నారగాని మాంసముగా దని) యెఱింగి, పో నంపఁడే = ఆయన్న మిడినవానిని చంపక ఇంటికి పోవ సెలవొసంగ లేదా.

ఒకబోయ విల్లు కేలఁ బూని మిత్రునింటి కరిగెను. మిత్రుఁడు వీనికి తనయింట పాలతోడి యన్నము విందుపెట్టెను. ప్రొయ్యిమీఁద కుండలో నార యుడుకుచుండెను. ఆగంతకుఁడు అది మాంస మనియు ఉడుకుచున్న దనియు తలంచెను. ప్రీతితో పెట్టినదెల్ల గణింపక ప్రొయిమీఁది దానిని తనకు పెట్టఁ డాయెఁగదా యని ఆగంతుకుఁడు పగఁబూనెను; పిమ్మట వానిని సాగనంపుటకు ఆమిత్రుఁడు కూఁడపోఁగా, విందు గుడిచినభిల్లుఁడు వానిని దారిలో తెగటార్ప నిశ్చయించుకొని పోవుచు, ఒక్కెడ అందులకు ఉంకించు తఱిని, మిత్రుఁడు 'ప్రొయ్యిమీఁద నార చిమిడిపోయెడిని, నాకుం బోవసెల విమ్ము' _ అని పలికెను. అంత నాయాగంతకుఁడు తాను మాంసమని తలంచినట్టిది నార గాని మాంసము గాదనియు తనమిత్రుఁడు తన కేమియు కొదువ చేయలే దనియు తెలిసికొన్నవాఁడై వానిని చంపక ఇంటికి పోవుటకు సెలవిచ్చెను. _ అది దీనికి

పూర్వమందున్న (౨౨౨) వచనములో చెప్పినట్లు ఆటవికులకు అల్పకారణంబుననే అవిశ్వాస విశ్వాసాదులు కలుగు, నన్నందులకు ఉదాహరణము.

క. ఆపాలకూటనే నిజ । మేపాటియుఁ దప్పు రాడిరే; నెరసునఁ గొం
తేపాటి గన్న నలుగుదు; । రీపని యెంత నక వెడఁగుటెద నాటవికుల్. 224

ఆటవికుల్ = అడవిమనుష్యులు (బోయలు చెంచులు లోనగువారు), ఆపాలకూటనే = అన్నమునకే, అడిరేని = ఒకమాట పలికిరా, నిజము, ఏపాటియుఁ దప్పరు, నెరసునక్ = దోషము విషయమై, కొంత ఏపాటి కన్నన్ = ఎంత కొంచె మగపడినను, వెడఁగు ఎదన్ = వికృతబుద్ధిచేత, ఈపని ఎంత అనక = ఇది ఏపాటిపని యని ఆలోచింపక, అలుగుదురు = ద్వేషింతురు.

బోయలు చెంచులు లోనగు నడవిమనుష్యులు పాలన్నము పెట్టిన మాత్రాననే ఆపెట్టిన వారియెడ సత్యము తప్పక ప్రవర్తింతురు. అయినను ఏయించుక అతిక్రమము కనఁబడినను వెఱ్ఱిబుద్ధిచే – ఇది యొకతప్పా అని దానిని ఉపేక్షింపక పగపట్టుదురు – వారికి స్వల్పముననే స్నేహద్వేషములు కలుగు ననుట.

తే. ఆటవికవశ్యకలన సత్యమున, వైరి । మనుజపతిమైత్రి దూతసమ్మానమునను,
గూర్మి దఱిభృతిఁ గాల్వురకును, సపారి।తోషికపుసేవ నెలమి రౌతులకుఁ గలుగు.

ఆటవికవశ్యకలన = భిల్లాదులయొక్క వశ్యస్థితి, సత్యమునన్ = వారియెడ మాట తప్పమిచేత, కలుగును, వైరి మనుజపతి మైత్రి = శత్రురాజుయొక్క చెలిమి, దూతసమ్మానమునను = అతని దూతను సత్కరించుటచేతను, (కలుగును), కాల్వురకున్ = కాల్బంట్లకు, కూర్మి = (తేని యెడల) అనురక్తి, తఱిన్ = సమయమందు, భృతిన్ = జీత మిచ్చుటచేతను, (కలుగును), రౌతులకున్ = అశ్వారోహులకు, కూర్మి = తేని మీఁదప్రేమ, సపారితోషికపు సేవన్ = బహుమానములతోఁ గూడిన కొలువుచేతనుం (గలుగును).

సత్యము తప్పనిరాజునకు ఆటవికులు వశ్యులుగా నుందురు, వైరిభూపుని దూతను సమ్మానించినచో ఆభూపుఁడు చెలిమివహించును, అనఁగా – దూతను సమ్మానించినచో దూతపోయి ఈరాజు గుణములను తనరాజునొద్ద పొగడి ఆయనను ఈతనికి అనుకూలునిం గావించును. కాలుబంట్లకు సమయాన జీత మిచ్చుచున్నయెడల వారు రాజునం దనురక్తులుగా నుందురు, రౌతులకు బహుమానములతోఁ గూడినకొలువు పెట్టుచున్నచో వారు రాజుపై కూరిమి వహింతురు.

'భృతి' – 'కర్మణ్యాభువిధా భృత్యా భృతియో భర్మవేతనమ్', అమ. 'పారితోషికము' – పరితోషము దీనికి ప్రయోజనము.

క. మే లగుఘోటకమును శుం । డాలంబును నాప్తసుభటునకె యిమ్ము; తఱి
న్మే లగుమెలపున మందురఁ । బాలింపుము; దొరలపాలు పఱుపకు మెప్పుడున్. 226

ఘోటకమును = గుఱ్ఱమును. శుండాలంబును = ఏనుఁగును. ఆప్తసుభటునకె = ఆప్తుఁడయిన జోదునకే ... మందురన్ = తబేలాను. మెలపునన్ = జాగ్రత్తతో....

ఉత్తమాశ్వమును ఉత్తమ గజమును నీయాప్తయోధునికే యిమ్ము. అందువలన సమయము వచ్చినప్పుడు నీకే మేలు గలుగును. అనఁగా, దానిని అతఁడు నీసేవకే తెచ్చును. అశ్వశాలను గజశాలను జాగరూకతతో కాపాడుము; ఎప్పుడును వానిని అధికారుల వశమున విడిచిపెట్టకుము.

'ఘోటకము' - 'ఘోటకే నీతి తురగ తురఙ్గాశ్వ తురఙ్గమాః' - అమ. తుండ (=తొండము) కలది తుండాలము (=ఏనుఁగు).

తే. కార్య మొక్కఁడు గనిన మాత్సర్యమున నొ
కండు గా దని ఖండించుఁ; గన్నె ఱింగి,
యిరువురను గా దనక కొల్వు విరిసి, మీఁద
నల్లవాఁ డెన్నినది సేయ నగు శుభంబు. 227

మాత్సర్యమునన్ = ద్వేషముచే. కన్ను = జాడను. కొల్వు విరిసి = సభను చాలించి.

ఒకఁడు ఒకపనిని సరిగా కనిపట్టి సభలో నీకు తెలుపఁగా, వానిమీఁది ద్వేషముచే మఱి యొకఁడు దానిని కా దనెనేని, ఆజాడను కనిపట్టి ఆ యిరువుర మాటలను నిషేధింపక, సంభాళించి, పిమ్మట ఆ మొదటి వాఁడు చెప్పినదానినే అవలంబించినచో మేలు కలుగును.

క. పగ వెలిఁ గొని, లో దస్యులఁ । జిగిరింపఁగఁ జేసి, నృపతి చిక్కఁ బడఁ బను
లెగి సేయక, తా రే ది । క్కుఁగ నడతు రశంక నల్లుకొని దుస్సచివుల్. 228

దుస్సచివుల్ = చెడుమంత్రులు, వెలిన్ = రాష్ట్రమునకు బయటనున్న, పగన్ = ద్వేషమును (ఒండె - ద్వేషిని), కొని = వశపఱచుకొని (పా. కని = తెలిసికొని), లోన్ = రాష్ట్రము లోపల, దస్యులన్ = దొంగలను, (కొల్లగాండ్ర నుట), చిగిరింపఁగన్ = వర్ధిల్లునట్లు, చేసి, నృపతి, చిక్కపడన్ = రాజు తమకు వశుఁ డగునట్లుగా, పనుల్ = తాము చేయవలసినరాజ కార్యములకు, తెగి = తటాలున చేయక, తామే, దిక్కుగన్ = శరణముగా, అల్లుకొని = అంతటం ప్రవేశించి, అశంకన్ = నిర్భయులై, నడతురు = వర్తింతురు.

దుష్టసచివులు తమయేలికమీఁదికి రాష్ట్రముబయటివైరిరాజులను రేఁపి, రాష్ట్రములోపల కొల్లగాండ్రను పెంచి, రాజును తమచేతులలో ఇఱుకుకొనునట్లు చేసి, అతనికి తాము తప్ప వేఱు రక్షకులు లేనియట్లుగా చేసికొని, భయములేక వ్యవహరింతురు. వారి నేమి చేయవలయునో ౨౩౦ యందు చెప్పినాఁడు.

"పగ. వై. వి. 1. విరోధము; విరోధి; 'క. మనకున్ । బగ యింద్రుఁడ కాఁడె యెల్ల భంగులఁ దలఁపన్.' నిర్వ. ౫. ఆ.'

క. ఇప్పింతు రాత్మవశులకుఁ । దప్పింతురు పరుల; కార్చి తప్పింతురు; రా
జిప్పగిది వాఁడె యని వే । చెప్పినఁ బెఱవారు నమ్మి చేరకయుండన్. 229

దుష్టసచివులు ఆత్మవశులకున్ = తమకు వశమయినవారికి, ఇప్పింతురు, - మఱియు నేమి సేయుదు రనఁగా, - ఆర్చి = ఆడించి = రాజుచేత మాటయిప్పించి, తప్పింతురు = రాజు దానిని నెఱవేర్పక యుండునట్లు చేయుదురు. వే = త్వరగా, నమ్మి;...

దుష్టసచివులు తమవారికి రాజుచేత ఇప్పింతురు. 'రాజు ఇట్టివాఁడు సుమా, కేవలము అయోగ్యుఁడు', అని తాము చెప్పినచో సాధువులు నమ్మి రాజుకడ చేరకయుండుటకై ఇంకను ఏమేమి చేయుదు రనఁగా—తమవారు కానియన్యులకు రాజుచేత మాటయిప్పింతురు, మాట యిప్పించి దానిని చెల్లింపనీయరు.'

'ఆర్చి' - 'ఆడోడుకూడుల డకారంబునకుం జుక్క పరంబగునపుడు రేఫం బగు'—బా. వ్యా. క్రి. (81).

ఆ. వాఁడిఁ బొదలు జఠరవైశ్వానరుఁడు గఫ। ప్రముఖదోషయుక్తి బలిమి చెడిన,
వెలి మహౌషధంబు బల మిచ్చుగతిఁ, బ్రతి। సేయ, వారిమదముఁ జెఱుచుఁ బరుఁడు.

వాఁడిన్ = తైక్ష్ణ్యముతో, పొదలు జఠరవైశ్వానరుఁడు = వర్ధిల్లుచున్న యుదరాగ్ని, కఫప్రముఖదోషయుక్తిన్ = శ్లేష్మము లోనగు దోషములయొక్క కూడికచేత, బలిమి చెడినన్ = మందము కాఁగా, వెలిమహౌషధంబు = బయటి గొప్పమందు (సొంటియేని), (జఠరాగ్నికి) బలమిచ్చు గతిన్, ప్రతిచేయన్ = బదులుగా పరునొకని సమర్థుని నియమించిన, పరుఁడు = ఆ యితరుఁడు, వారి మదమున్ = వారిపొగరును, చెఱుచున్ = అణఁచును.

చక్కఁగా దీపించుచుండిన జఠరాగ్ని కఫాదిదోషప్రకోపముచే మంద మయినప్పుడు బయటిమందు ఆదోషము నణఁచి ఆమాంద్యమును పోనడఁచి వెండియు జఠరాగ్నికి దీప్తి కలిగించునట్లుగా, ఱేఁడు తన కుపద్రవకారులైన దుష్టసచివులస్థానములో సమర్థు నొకని యోగ్యుని నియమించిన, ఆనవీనుఁడే వారి నణఁచి రాజును తొంటియట్లు దేజరిల్లం జేయును,—ఉపమాలంకారము. రాజు జఠరాగ్నివలె, దుస్సచివులు కఫాదిదోషములవలె, సమర్థుఁ డగు నవీనసచివుఁడు మందువలె - నని తెలివిడి. - 'అథ శుణ్ఠీ మహౌషధమ్' అమ.

'పిచణ్డకుక్షీ జఠరోదరతుణ్డమ్', 'అగ్నిర్వైశ్వానరో వహ్నిః' అమ. 'దోష'—
'వాయుః పిత్తం కఫ శ్చేతి త్రయో దోషా స్సమాసతః;
వికృతాఽవికృతా దేహం ఘ్నన్తి తే వర్తయన్తి చ
'రోగ స్తు దోషవైషమ్యం దోషసామ్య మరోగతా.'—వాగ్భటము

వాతపిత్తశ్లేష్మములకు దోషము లని పేరు; అవి సమముగా నుండిన రోగ ముండదు, వానిలో నేదేని మితిని మీఱిన, రోగము కలుగును. కఫప్రకోపముచే అగ్నిమాంద్యము కలుగును, - 'శ్లేష్మాగ్నిసదన ప్రసేకాలస్య గౌరవమ్,' 'వాగ్భటము - (వృద్ధ స్తు కురుతే అని అధ్యాహార్యము.)

వ. వారిమిగిలి ప్రతిసేయనెట్లంటేని. 231

ఆదుష్టసచివుల నతిక్రమించి వేఱొకనిం దెచ్చి వారికి ఉద్దిసేయుట యెట్లనఁగా,—

క. భండారముతో హయమద। శుండాలఘటాళి దనదు సొమ్మై, పాగా
నుండిన, నాతడ వాయదె। పండితుఁడును బిరుదునైన పతికిని బయలై. 232

పండితుఁడును = ప్రజ్ఞావంతుఁడును, బిరుదును = వీరుఁడును, ఐనపతికిన్ = అగురాజునకు, భండారముతోన్ = బొక్కసముతో, హయమదశుండాలఘటా ఆళి = గుఱ్ఱములయు మదపుటేనుఁగులయు సమూహముల వరుసలు, తనదు సొమ్మై = తన ధనమై (తనస్వాధీనమై), పాగాన్ ఉండినన్ = తబేలాలో ఉండినయెడల ['పాగా యనఁగా నశ్వపంక్తి విరాజిల్లు' ఆం. భా. (౧౯౬)] ఆ తడ=దుష్ట సచివులవలని యూ నిరోధము, బయలై=బట్టబయలుగా, పాయదె=పోదా.

ప్రజ్ఞావంతుఁడును పరాక్రమియు నైనరాజునకు తనబొక్కసమును తనగుఱ్ఱపుబారుల తబేలాలును, తనయేనుఁగుతండములయొకరాలును తనకుస్వాధీనముగా నుండఁగా, ఆదుష్టసచివుల వలని నిరోధము మాయమైపోదా! అనఁగా రాజు చతురంగబలమును వశములో నుంచుకొన్నచో ఆదుష్టసచివులను ఆబలములచేత పట్టించి తెప్పించి, తగిన దండన సేయవచ్చును కదా! అనఁగా రాజు ఎప్పుడును దండును తనవశములో నుంచుకొన్నచో దుష్టనిగ్రహసమర్థుఁడగును - అనుట.

క. కడుపున నొకకడి దఱిఁగినఁ। జెడఁ జూచుటొ, కాక పలికిఁ జెలియుం గలఁడే?
ఒడిదండ విడువఁజెల్లునె? । నడప వలయు నేర్చినట్లు నమ్మకయె కృపన్. 233

కడుపునన్ [పా. కడుపునకున్ = భోజనమునకు,] ఒక - కడి = కబళము. ఒడిన్ = ప్రక్క నుండి, దండన్ = పట్టుబడినవాని భుజమును...[ఒడిదండ - పా. ఇడ నని]. 'విడువఁ' - పా. విడువం.

అధికారులు తమజీవనమునకై తేనిం గొలుతురు, వారిరాబడిలో ఏమాత్రము తగ్గించినను ఏలికను చెఱుప యత్నింతురేగాని, వాస్తవముగా అతనికి మిత్రులు గారు; వారిదౌష్ట్యము భరింపలేక వారి నణంచినను వారిని స్వతంత్రులుగా పోనీయఁగూడదు; పట్టికట్టిన దొంగను దండ విడిచిన, వాఁడు తప్పించుకొనిపోవును. అట్లు పోనీయక వానిదండను పట్టుకొనియే వానిని నేర్పుగా నడిపించుకొనిపోవునట్లు వారిని నడుపుచుండవలయును. వారిని మరల నమ్మకయే వ్యవహరించుచు నుండవలయును. జీవనభంగము చేయక దయతో కాపాడుచునె యుండవలయును.

చ. ఒకటికి రోయకుంటఁ గను మున్నవియుం, ద్రుపదుండు మారణే
ష్టికిఁ బసిఁ జూపి వేఁడ, మునిసింహుఁ డొకండు తమన్న వేల్చుఁ? బం
డొకఁ డపవిత్రభూమిఁ గని యొల్లక యేఁ జనఁ దా గ్రహించె రో
యకనియెఁ. దాన నెల్లెఱుఁగ నోఁ జనుసర్వముఁ గాన శక్యమే? 234

ఒకటికిన్ = ఒక యకార్యమునకు, రోయక ఉంటన్ = ఏవగింపక యుండుటను, కని = ఎఱింగి, ఉన్నవియున్ = కడమవర్తనములను గూడకనుము = ఊహించుకొనుము, (అది ఎట్లన-) ద్రుపదుండు,=ద్రుపదరాజు, మారణ ఇష్టికిన్=ఒకానొకనిచంపుటకైనయజ్ఞమునకై, పసిన్= గోగణమును, చూపి=(ఇచ్చెదనని) చూపించి, వేఁడన్ = ప్రార్థింపఁగా, మునిసింహుఁడొకండు= ఒకానొకమునీంద్రుఁడు (ఉపయాజుఁడనుమునీంద్రుఁడు తాను ఆయజ్ఞమునుచేయించుటకు ఒప్పుకొనక), అన్న = తనజ్యేష్ఠభ్రాత (యాజుఁడు), వేల్చున్ = ఆహోమముచేయును, (అది యెట్లనఁగా), పండొకఁడు = ఒకపండు, అపవిత్రభూమిన్ = అశుచియైన నేలయందు, కని, ఏన్ = నేను, ఒల్లక=దానిని గోరక (పుచ్చుకొనక), చనన్=పోఁగా, తాన్=మాయన్న, రోయక= ఏవగింపక, గ్రహించెన్, అని అనెన్ కానన్=అని చెప్పినాఁడు గావున, అట్లు=అప్రకారము ఒకటి చూచి కడమ యన్నియు, ఎఱుఁగ నోన్ = తెలిసికోవలయును, అంతియుకాని, చను సర్వము = జరుగుచుండుసమస్తమును, కానన్ = చూచి యెఱుంగుట, శక్యమే = సాధ్యముగాదు.

ఈకథ భారతము, ఆదిపర్వము సప్తమాశ్వాసారంభమునం గలదు:—ద్రుపదరాజు ద్రోణాచార్యుం జంపఁగల కుమారుఁడు తనకు జనించునట్లు తనకై యొక క్రతువు చేయు మని, లక్ష గోవులను దక్షిణ ఇచ్చెద నని, యాజోపయాజు లనుమునిభ్రాతలలో నుపయాజుని వేఁడఁగా, అతఁడు తాను ఆమారణక్రతువును చేయుటకు ఒప్పుకొనక, తనయన్న యాజుఁడు చేయు నని చెప్పెను. అనంతరము యాజుఁడు ద్రుపదప్రార్థితుఁడై ఆక్రతువుం గావించెను. దానిచే అగ్నికుండమునుండి ధృష్టద్యుమ్నుఁ డుద్భవించెను. అన్న చేయు నని తా నెఱింగినందులకు తార్కాణగా ఉపయాజుఁడు ద్రుపదునికి ఈకథను చెప్పెను.—ఒకటి చూచి కడమ యెల్ల నూహించుకొనవలయు ననుట.—అర్థాంతరన్యాసము.

క. వీఁ డెడరునఁ గీ డెన్నిన । వాఁ డని, జయ మైన, హింస వదలి కొనుము శ్రీ
పోఁడి; యహి యేమి గొఱ బ । ల్వాఁడి సెడిన, నట్టిదయకు వైరియు నమ్మున్. 235

ఎడరునన్ = ఇక్కట్టులో, కీడు ఎన్నినవాఁడు = చెట్ట చేయఁ దలపెట్టినవాఁడు....జయమునిన్ = నీకు ఆయిక్కట్టు తీఱి గెలుపు కలిగినంతట. హింస = (ఆకీడు దలఁచిన వానిని) చంపుట....శ్రీపోఁడి=సిరియొక్క సొంపును, కొనుము=హరింపుము. అహి=పాము....పల్యాఁడి=కోఱల తైక్ష్ణ్యము...

నీయిక్కట్టులో నీకెవఁడు చెఱుపు సేయ నుద్యమించునో వానిని, నీకు ఆయిక్కట్టు తప్పి గెలుపు కలిగినయంతట, హింసింపకుము. మఱి వానిసిరినిమాత్రము కైకొనుము, అంతట వాఁడు మద మణఁగి, కోఱలు పెఱికిన పామువలె మఱేమియు కీడు చేయలేక పడియుండును. అట్టి నీదయకు నీవైరియు నిన్ను నమ్మును, నీపక్షము వాఁడే యగును. - దృష్టాంతాలంకారము, దుష్టుని ధనమును హరించుటకును పాముకోఱలు పెఱుకుటకును బింబ ప్రతిబింబభావము.

'కృతి దృష్టాంతము బింబ। ప్రతిబింబతఁ గీర్తి నీదె; ప్రభ చంద్రునిదే.' అలం.

'ఎడరు నా సందు కట్టెసఁగుచుండు' ఆం. భా. ౨ (3౨).

'పోఁడిమహి' అని పూర్వముద్రణము, సంధిప్రశస్తముగాదు; పోఁడి = పోఁడిమి - 'చచ్చియుంబోఁడి దొఱఁగ కున్నవాఁడు' భార. స్త్రీ. ఆ. ౨.

తే. దేశవైశాల్య మర్థసిద్ధికిని మూల,। మిల యొకింతైన, గుంటకాల్వలు రచించి,
నయము పేదకు నరిఁ గోరునను నొసంగి,। ప్రబలఁ జేసిన నర్థధర్మములు పెరుఁగు. 236

దేశవైశాల్యము = రాష్ట్రపు విరివి, అర్థసిద్ధికిని మూలము = ధనప్రాప్తికి కారణము, ఇల ఒక ఇంత ఐనన్ = చిన్నభూప్రదేశములకు సయితము, గుంట కాల్వలు = చెఱువులను పంటకాలువలను, రచించి = త్రవ్వించి, పేదకు, అరిన్ = ధనరూపమైన పన్నునందు, కోరుననున్ = సస్యరూప మయిన పన్నునందును, నయమును ఒసంగి = సులువు అనుగ్రహించి, ప్రబలన్ = పేదవర్ధిల్లునట్లు, చేసినన్, అర్థధర్మములు=అర్థము ధర్మము రెండును, పెరుఁగున్ = అతిశయించును.

దేశ మెంత విస్తీర్ణమయిన అంత ఆదాయ మెక్కువ. ఆయాదాయమునకుఁగాను ఎంతచిన్న భూభాగమందైనను జలాధారములు నిర్మించి పంటకాల్వలు త్రవ్వింపవలయును. పేదకు అరిగోరులు ఇతరులకన్న తక్కువగా నిర్ణయింపవలయును. అట్లు చేసి వానిని వర్ధిల్లంజేసిన, వానివలన నిండుగానే అరిగోరులు వచ్చును. వానిని బాగుచేసినధర్మముకూడ తేనికి అబ్బును.

తే. ప్రజ నవసి చన్నఁ బిలువ, కప్పసులఁ గొలుచు।నమ్మి, యిండ్లింధనంబుల కాయె,ననెడి
కలనినక్కైన యధికారిగల నృపతికి। నేడు దీవులు గొన్న సమృద్ధి లేదు. 237

ప్రజ = కాపులు, నవసి = నాదారుపడి, చన్నన్ = సేద్యము మానుకొని పోయిన తర్వాత, పిలువక = వారలను మరల రప్పింపక, అపసులన్ = వారు వదలిపోయిన గోగణమును, కొలుచున్ = ధాన్యమును, అమ్మి, ఇండ్లు = వారిగృహములు, ఇంధనంబులకున్ = వంటచెఱకులకు, ఆయెన్ = పనికివచ్చెను. అనెడు - కలనినక్క = రణరంగజంబూకము...ఏడుదీవులున్ = సప్తద్వీపములును (పృథివి అంతయు ననుట), కొన్నన్ = జయించినను, సమృద్ధి = సంపద, లేదు = ఉండదు.

నష్టపడి సేద్యములు మాని పసులను ఇండ్లను ధాన్యమును వదలుకొని పోవుజనులను అధికారులు ఉపేక్షింపఁ గూడదు. వారిని రప్పించి సాయపడి సేద్యమునకు సులువు లొసఁగి, కోల్కొనం జేయవలయును. అంతియకాని వారిని రప్పించి ఆదుకొనక పసులను ధాన్యములను అమ్మి వారియిండ్లు కలప వంటచెఱకుగా నుపయోగింపవచ్చు నని సంతసించునధికారిని కలనినక్క

యనుట - అట్టి యధికారులున్న ప్రజలు త్వరలో చెడిపోవుదురు, రాజునకు నాయతియు త్వరలోఁ జెడున్నయనుట. అట్టివారి చేతిలో ఏడు దీవులను జయించియుడినను దేనికి సంపద కలుగదు. ఒకపాటి రాష్ట్రమువలన కలుగదని చెప్పవలయునా?-అధికారిని కలనినక్క యనుట లోకోక్త్యలంకారము.

మ. స్ర. ఉరవౌచాగంబు భోగం బుభయము నొకపా లుగ్రసేనావనార్థం
బిరువా ల్నిండారుబండారిలు చొర నొకపా లిట్లుగా నాయ మొప్పం,
జరదృష్టి న్వైరిపక్షేక్షణము సచివషట్స్వపక్షేక్షణంబుం [238
ధరణీనాథుం డొనర్పం దగుఁ, దగుఁ దునుమం దస్కరాళి న్నిజోర్విన్,

ధరణీనాథుండు = రాజు, ఆయము = తనయాదాయము, ఉరవు=గొప్పది, ఔచాగంబు= అగునట్టిత్యాగము, భోగంబు = స్వానుభవము, ఉభయమునకున్ = అను నీ రెండింటికిని, ఒక పాలు = నాలవభాగము, ఉగ్రసేనా అవన అర్థంబు = తీక్ష్ణమైనదండుయొక్క రక్షణకొఱకు, ఇరువాల్ = రెండుపాళ్లు, (అనఁగా ఆయతిలోసగము), నిండారు బండారు ఇలు=నిండియుండు భాండాగారము, చొరన్ = ప్రవేశించుటకు, ఒకపాలు = నాలవపాలు, ఇట్లుగాన్, ఒప్పన్= వినియుక్తము కాఁగా, చరదృష్టిన్=చారు లనెడి చూడ్కిచేత, వైరి పక్ష ఈక్షణము=శత్రువుల యందు అనురక్తులగువారిని చూచుటయు, సచివ షష్ స్వ పక్ష ఈక్షణంబున్ = మంత్రులు ఆఱవ యంగముగాఁ గల తనపక్షమువారిని (అమాత్యాది షడంగములను - పా. 'సచివముఖ్య') చూచుటయు, ఒనర్పం దగున్ = చేయవలయును, నిజ ఉర్విన్ = తన భూమియం దుండునట్టి, తస్కర ఆళిన్ = దొంగలసమూహములను, తునుమం దగున్ = సంహరింపవలయును.

రాజు తనయాదాయమును సమముగా నాలుగుపాళ్లు చేసి, అందు సమృద్ధమైన త్యాగమునకును స్వానుభవమునకును ఒకపాలును, జైత్రములగు చతురంగబలముల భరణార్థము రెండు పాళ్లును, సకల ధనసమృద్ధమయిన బొక్కసము నిండించుటకు ఒకపాలునుం గా, వినియోగము సేయవలయును; చారులమూలముగా, వైరిపక్షమువారియొక్కయు, తనమంత్రులు మొదలయిన వారియొక్కయు, రహోవృత్తమును పరికించుచుండవలయును. తనరాష్ట్రములోని దొంగలను తునుమాడవలయును. 'చాగంబు'—త్యాగశబ్దమునకు వై. 'త్యాగో విహాపితం దాన ముత్సర్జన విసర్జనే' అమ. 'ఇరువాల్' - ద్విగువు. - 'ద్విగువున కేకవచనంబు ప్రాయికంబుగ నగు, మిశ్రం బునకుఁ గాదు' బా.వ్యా. స. ౧౫. 'బండారు' - బండారము - 'భణ్డారశబ్దవైకృత' మని సీతా రామాచార్యులవారు; కాని భణ్డార శబ్దము సంస్కృతములో నెచటం గానిపింపదు; భాణ్డార శబ్దము ఆప్టిలోఁ గలదు కావున బండారము భాండారశబ్దమునకు వైకృతము గానోపు. తెనుఁగున సిద్ధసమాసములయందు కొన్నిచోట్ల 'భండార'యని యున్నది. కాని ఆప్రయోగములు విచార ణీయములు. 'చాతుర్యములు లేవే శారదాభండార చోరకార శ్రీకిఁ జోరవుగాక' - నరస రాజీయము. ఇట్టి ప్రయోగముల నే సీతారామాచార్యులవారు లక్ష్యములుగాఁగొన్నారు గావలయు. ఇట 'శారదా భాండార' అనియు పఠింప వలసు కలదు. స. శ. సం. లో 'భాణ్డారిన్' శబ్దము కలదు; దానికి 'భాణ్డ మిచ్ఛతి' అని వ్యుత్పత్తి దత్తము.-'ఆయము' - 'అర్థాగమో భవే దాయః'- అపస్పశ శ్చరః స్పశః । చార శ్చ గూఢ పురుషః' - అమ.

ఇప్పద్యమున తృతీయపాదమున పూర్వపాతమున యతిదుష్టము.

క. లాలన నారక్షులగమి నేలి, తెలిసి మ్రుచ్చు, నాజ్ఞ యిడ కతఁడు చెఱం
బో, లాఁతి నిడ, నయశ మెంతే లేవదె శూలపృథువణిఙ్న్యాయమునన్.

లాలనన్ = బుజ్జవముతో (బహుమతులతో), ఆరక్షులగమిన్ = తలవరుల సమూహమును, ఏలి = ప్రోచి, (వారివలన), మ్రుచ్చున్ తెలిసి = దొంగను తెలిసికొని, ఆజ్ఞ యిడక = దండన చేయక అసడ్డచేసినయెడల, అతఁడు = ఆ దొంగ, చెఱన్ = కారాగృహమునుండి (పా. సెలన్ = శూలమునుండి), తప్పించుకొని, పోన్ = పోయినయెడల, లాఁతిన్ = అన్యుని, ఇడన్ =(వానికి బదులుగా ఆరెకులు) చెరలో నుంచినచో, శూలపృథువణిక్ న్యాయమునన్ = కొఱత స్థూలకాయుఁడైన వణిజుని వైచిన విధమునంబోలె, ఎంతేని = మిక్కిలి యధికముగా, అయశము = అపకీర్తి, లేవద = అల్లుకొనదా.

ఆరెకులను బహుమతులతో బుజ్జగించి వారివలన దొంగను తెలిసికొని వెంటనే వానిని దండింప వలయును. అట్లు చేయక వానిని తెలిసినవెంటనే చెఱయందుమాత్ర ముంచి, దండన విధించుటలో ఆలస్యము చేసినచో, వాఁడు ఈలోపల కొఱ్ఱుతప్పించుకొని పాఱిపోవును. పోనిచ్చిన యజాగ్రత్తకై తమ్ము రాజు దండించునని వెఱచి ఆతలవరులు మఱి యెవనినైనం దెచ్చి చెఱ నుంతురు. ఆమార్పు తెలియక రాజు. దండన విధించిన, ఆదండనకు ఆబదులువానిని పాత్రము సేయుదురు. ఇట్లు జరిగిన కొఱతను వైవఁబడిన లావుపాటిసెట్టి న్యాయంబునంబలె రాజునకు అమితమయిన యపకీర్తి కలుగును. కావున దొంగ దొరకినవెంటనే వానిని దండింపవలయును.— ఉపమాలంకారము.

పంచమహాపాతక పట్టణంబులో, అవకతవక ప్రభువుకడ, నొకఁడు తాను ఇల్లుకట్టుకొను టకు మట్టిగోడ పెట్టుకొనఁగా, వర్షముగురిసి గోడ కూలిపోయిన దనియు, అపరాధిని దండింప వలయుననియు, మొఱయిడెను. ఈ తప్పు ఎవరి దని రా జడుగఁగా, మేఘుని దని అవివేకపుఁ బ్రధానము చెప్పెను. మేఘుని కొఱతవేయుఁ డని రాజు తలారులకు ఆజ్ఞాపించెను. 'పొగవలన మేఘుఁ డయినాఁడు, పొగది తప్పుగాని మేఘునిది గాదు,' అని ఆరెకులు చెప్పిరి. 'పొగను కొఱత వేయుఁ డని రాజు ఆజ్ఞాపించెను.' 'పొగకు కారణము కుమ్మరయావము' అని యొకసభ్యుఁడు చెప్పెను. 'ఆవమును వేయుఁడు' అని రాజు ముదల యిడెను. 'ఆవము లేదు, దానిని బెట్టిన కుమ్మరి యున్నాఁడు' అని మఱియొక సభ్యుఁడు చెప్పెను. అంత కుమ్మరి కాజ్ఞ అయినది. కుమ్మరి— 'అయ్యా! వారియింటి పెండ్లి, నేను అరివేణికుండలకై ఆవ మిడితిని, మీరు పెండ్లికుమారుని వైవ వలయును గాని, నన్ను వైచెద రేమి?' అని యారెకులతో వాదించెను. వారీమాట రాజుతోఁ జెప్పఁగా రాజు పెండ్లికుమారుని కాజ్ఞయిడెను. పెండ్లికుమారుని పీఁటమీఁదినుండి కొఱ్ఱుకిం గొని పోయిరి. అతఁడు కొఱ్ఱుం జూచి—'అయ్యా, కొఱ్ఱు లావుగా నున్నది, నేను సన్నపాటివాఁడను, నన్ను వైచెద రేమి?' అని వాదించెను. ఆవాదమును ఆరెకులు రాజుతో చెప్పఁగా, రాజు ఆలోచించి, 'అవును, ఆకొఱ్ఱుకి తగిన లావుపాటి వానినే వైవవలసినది, ముమ్మాటికి ఇదే సెలవు. మఱి రాకుఁడు.' అని ముగించెను. అంతట ఆరెకులు లావుపాటివానిని సెట్టి నొకనిని కొఱ్ఱుకడకుం గొనిపోయిరి. అతఁడు ధన మిచ్చెద నన్నను 'మేము రాజాజ్ఞ మీఱుదుమా? లంచము గొందుమా? ధర్మస్థాపన జరుగవలదా?' అని వాదించి వానిని కొఱతం దివిచిరి.—ఇ దయ్యా శూలపృథువణిఙ్న్యాయము.

చ. ఎఱుఁగ నగుఙ్ స్వశక్తి నవనీశుఁడు నాలుగుపాళ్ల మూఁడుపా,
ళ్లెఱుఁగక మోచినట్టిపని కిష్టసుహృత్తతి దెల్ప నొక్కపా,
లెఱుఁగ నగు న్నయాఢ్యమతి, నిట్లు నిరాగ్రహుఁ డైనఁ జేయు నె
త్తఱి విపదుగ్రదండపరతంత్రుఁడు గాక చిరంబు రాజ్యముఙ్. 240

అవనీశుఁడు=రాజు. నయాఢ్యమతిఙ్=నీతిచేత ధనవంతమైన (నీతినిపుణతకల) తెలివితో, నాలుగు పాళ్లఙ్ మూఁడుపాళ్లు = (తెలిసికోవలసిన) విషయములలో ముప్పాతికపాలు, స్వశక్తిఙ్ = తనసొంతప్రజ్ఞచేత, ఎఱుఁగ నగుఙ్ = తెలిసికోవలయును. ఎఱుఁగక మోచినట్టి పనికిఙ్ = తత్త్వము తెలియక సంభవించిన పనింగూర్చిన, ఒక్కపాలు = ఆశేషించిన నాలవ భాగమును, ఇష్ట సుహృత్ తతి తెల్పఙ్=ఆప్త మిత్ర బృందము తెలుపఁగా, ఎఱుఁగ నగుఙ్ = ఇట్లు = ఈవిధముగా తెలిసికొనుచు, ఎత్తఱిఙ్ = ఏసమయమందును, నిరాగ్రహుఁడు ఐనఙ్ = స్వాభిమానములేనివాఁ డాయెనా, విపత్ ఉగ్రదండ పరతంత్రుఁడు = ఆపదలకును క్రూరదండ నకును అధీనుఁడు, కాక, చిరంబు రాజ్యముం జేయును.

రా జెప్పుడును నీతిమార్గమును వదలఁగూడదు. ఎఱుఁగవలసిన విషయములలో ముప్పాతిక పాలు తానే స్వయముగా ఎఱుఁగవలసినది, అప్పటికిని తెలియక సంభవించిన విషయములం గూర్చి ఆశేషించిన నాలవపాలు ఆప్తమిత్రబృందమువలనం దెలిసికొనవలయును. ఇట్లు చేయుచు తన మతమే జరుగవలయు ననుదురభిమానము ఎప్పుడును వహింపక, తనకు ఆపద లయినచో పరా ధీనుఁడునుం గాక, దండన చేయుటయందు ఉగ్రత వహింపకయు నుండెనేని చిరకాలము సుఖ ముగా రాజ్య మేలును.

తే. క న్నొకటి నిద్ర వోఁ బెఱకంట జాగ
రంబు గావించు భూరుహాగ్రంబుమీఁది
యచ్ఛభల్లంబుగతి భోగ మనుభవించు
నెడను బహిరంతరరులపై దృష్టివలయు. 241

(రాజునకు), భోగము అనుభవించు నెడను = (రాజ) భోగములను అనుభవించుచు ఉండు నప్పుడే, కన్ను ఒకటి నిద్రపోఁ, పెఱకంటఙ్ = రెండవకంటితో, జాగరంబు = మెలఁకువ, కావించు - భూరుహ అగ్రంబుమీఁది అచ్ఛభల్లంబు గతిఙ్ = చెట్టుకొనమీఁది యెలుఁగు బంటి విధమున, బహిః అంతః అరులపైఙ్=బయటి (తనదేశమునకు వెలుపలి) శత్రువుల మీఁదను (తన దేశము) లోపలి శత్రువులమీఁదను, దృష్టి వలయుఙ్.

ఏవిధముగా యెలుఁగుబంటి చెట్టుకొనను పరుండి ఒకకన్ను మూసి నిద్రించుచునే ఒక కన్ను తెఱచి మేల్కొనియుండునో, ఆవిధముగా రాజు రాజభోగముల ననుభవించుచునే వెలి శత్రువులమీఁదను లోపలిశత్రువులమీఁదను దృష్టి యుంపవలయును. రాజు భోగములను అనుభ వించుచు ప్రమత్తుఁడై యుండునేని అంతశ్శత్రువులును బహిశ్శత్రువులును అతనిం బైకొందురు, ఆవిషయమున రాజు జాగరూకత కలవాఁడై వాని నెల్ల నెఱుంగుచు తప్పించుకొనుచు నుండవల యును.- భోగము లనుభవించుట ఒకకంట నిద్రపోవుటవలె, అంతర్బహిశ్శత్రువులను కనుపెట్టియే యుంట ఒకకంట జాగరము సేయుటవలె, రాజు భల్లూకమువలె నని యుపమ.

'అథ భల్లూకే ఋక్షాచ్ఛభల్ల భాలూకాః' అమ.

ఉ. అక్షరపక్షపాతమున నర్థము నూళ్లు నొసంగ, నుబ్బువన్
భిక్షుజటాధరాదికులు భిన్ననిజవ్రతు లౌదు; రైన దు
ర్భిక్షరుజా శిశుచ్యుతులు పెక్కగు; భక్తియ చాలు, దానఁ ద
త్ప్రక్షుభితత్వ మేయఘముఁ దార్పదు, శంకఁ దలంగు మయ్యెడన్. 242

అక్షరపక్షపాతమునన్ = విద్యయందలి ప్రీతిచేత, అర్థమున్ = ధనమును, ఊళ్లన్ = గ్రామములను, ఒసంగన్ = ఇచ్చినయెడల, ఉబ్బునన్ = గర్వించి, భిక్షు జటాధర ఆదికులు = సన్న్యాసులు జడదారులు లోనగువారు, భిన్న నిజవ్రతులు = చెడిన తమ నియమము కలవారు, ఔదురు, ఐనన్ = వా రట్లగుటచేత, (దేశములో), దుర్భిక్ష రుజా శిశుచ్యుతులు = కఱవులు రోగములు బాలమరణములు, పెక్కు అగున్ = పెల్లుగా సంభవించును, (కావున, వారియందు), భక్తియ = పూజ్యభావమే, చాలున్, (అంతియకాని వారికి అర్థములు గ్రామములును ఈనక్కఱలేదు), దానన్ = వాని నీయమిచేత, తత్ ప్రక్షుభితత్వము = (కలుగునట్టి దైన) వారియాయాస పడుట, (రాజునకు), ఏయఘమున్ = ఏ పాపమును గాని, తార్పదు = కలిగింపదు, అయ్యెడన్ = ఆవిషయమున, శంక = భయము (లేక సంశయము), తలంగుము = వదలుము.

సన్న్యాసులు జడదారులు లోనగు నేకాంగులకు వారి విద్యకు మెచ్చి ధనములు గ్రామములు ఈకుము. ఇచ్చితివేని వారు గర్వించి బ్రహ్మచర్యప్రభృతు లగునిజనియమములం బాయుదురు. పాసిన నేమి? యనిన - దేశమందు కఱవులు రోగములు శిశుమరణములు, ఇట్టి కీడులు సంభవించును; కావున, అట్టివారిని ధనాదు లీయకయే పూజించుటయే చాలును. వారు తృష్ణాపరులై నీవేమియు గొప్పగా ఈలే దని నీమీఁద క్షోభపడుదు రేని ఆక్షోభ నిన్నేమియుం జేయదు. ఆ విషయమందు సందేహము లేదు.

'అక్షర' - లక్షణచేత విద్య యర్థము. 'భిక్షు' - 'భిక్షుః పరివ్రాట్ కర్న్దీ పారాశర్యపి మస్కరీ' అమ. 'కృషి తో నాస్తి దుర్భిక్షమ్' అని సూక్తి - 'స్త్రీరుగ్రుజా చోపతాప రోగవ్యాధి గదామయాః' అమ. 'భక్తి' - 'పూజ్యేష్వనురాగో భక్తిః'. 'ప్రక్షుభితత్వము' - 'క్షుభసంచలనే' ధా. పా.- ఈపద్యమున నాలవపాదమున 'దానన్ । తత్క్షుభితత్వ' అనుపూర్వపాఠమున క్షత్ప్రాసమై ప్రాసభంగ మైనది. కావున, మార్పు చేయఁబడినది. 'చాలుఁ దత్ప్రభూ। తక్షుభితత్వ' అనియైన పఠించికొన వచ్చును; - తత్=వారి యొక్క - ప్రభూత=ఎక్కుడైన,...అని యర్థము.

క. మును వారత్రయవిజ్ఞా । పన కోర్వుము వధ్యకోటిపట్టునఁ జెదరం
దన కప్పుడె కీ డగు నను । జనముం బట్టుటకుమునుపె శస్త్రమచాలున్. 243

మును=ముందుగా, వధ్యకోటి పట్టునన్=వధార్హు లయిన యపరాధుల సమూహముల విషయమున, వారత్రయ విజ్ఞాపనకున్=ముమ్మాఱు మన్నింపు వేఁడుటకు, ఓర్వుము=క్షమింపుము, చెదరన్=తప్పించుకొని పోయెనా, తనకున్=నీకు,...మునుపు=మును పే, శస్త్రము=ఆయుధమే....

వధదండన కర్హులైనయపరాధులు మన్నింపు వేఁడుకొనుటకు మూఁడుమాఱులు అవకాశమిమ్ము. ఏవధ్యుఁడు తప్పించుకొనిపోయినచో వానివలన వెంటనే అపాయము కలిగెడునో అట్టి వధ్యునికి అట్టిముమ్మాఱు సెలవు ఈ నక్కఱలేదు. వానిని పట్టియుం బట్టకమును పే తల గొట్టింప వలసినది. 'నివహో వసరా వారౌ' అమ.

'సో ఽయం త్రిస్పృష్ట వాతా నవికలవిజాతక్షత్రత్ర ప్రవారః' ము. శ్రీ. చ.
'వారాం శ్రీ వశీషుణ్యాతే విదధతే వస్త్యైః శరీరస్థితీః'. అ. రా.

క. శూరాలాపములకు వతి। శూరుఁడు దా నయ్యు నృపతి సోఁకోర్వఁ దగున్;
వా రుబ్బుదు రందున, నిజ। శూరత దొరలందుఁ గనుట సూ కార్యమిలన్. 244

నృపతి = రాజు, తాను, అతి శూరుఁ డయ్యున్, శూర అలాపములకున్ = వీరులయొక్క చంటుందనంపు గరువంపు మాటలకు, సోఁకు ఓర్వఁ దగున్ = విసుగు నోర్వవలయును, అందువన్ = అట్లు ఓర్చుటవలన, వారు = శూరులు, ఉబ్బుదురు = ఉత్సాహము తగ్గకయుందురు, ఇలన్ = లోకములో, నిజశూరతన్ = తనబీరమును, దొరలందున్ = తన యధికారులయందు, కనుట సూ కార్యము = చూచుట సుమా పని.

రాజు తాను అతివీరుఁ డయ్యును తనకొలువున నుండుదొరలు తమ బీరముం బొగడుకొన్నచో వారియాపల్కులను విసువక వినవలయును. అట్లు విననియెడల వారి యుత్సాహము తగ్గిపోవును; విన్నచో వర్ధిల్లును. తన యధికారులు పరాక్రమము నూపుటయే, అనగా - తన పరాక్రమమువలన వారిని పరాక్రమింపం జేయుటయే - రాజు చేయవలసినపని.

'సోఁకోర్వ' - ఇది శ. ర. లో లేదు. - ఇందే రెండియు 285 వచనములో వచ్చును.

శా. రేవు ల్మావు మతంగజంబును మణిశ్రీఖండముక్తాదియున్
రా, వాణిజ్యము పెంచి యేలఁగ నగు; న్వర్షంపులెవ్వన్ రుజన్
హావళ్లన్ దిగు నన్యభూప్రజల రా జాయాయిజాత్యౌచితిన్
బ్రోవంగాఁదగుఁ; దోఁట దొడ్డి గను లాప్తు ల్సూడఁ బంపం దగున్. 245

మావు = గుఱ్ఱములును, మతంగజంబును = ఏనుఁగులును, మణి శ్రీఖండ ముక్తా ఆదియున్ = రత్నములు చందనదారుఖండములు ముత్తెములు లోనగునవియు, రాన్ = దిగుమతి యగునట్లుగా, వాణిజ్యము పెంచి = వార్తను వృద్ధిచేసి, రేవుల్ = రేవులను, రాజు, ఏలఁగన్ అగున్ = పరిపాలింపవలయును; వర్షంపు ఏవన్ = వర్షము లేమిచేతను, రుజన్ = రోగములచేతను, హావళ్లన్ = ఉపద్రవములచేతను, దిగు నన్యభూప్రజలన్ = ఓడలమీఁద వచ్చి ఆ రేవులలో దిగువట్టి యితర దేశముల జనులను, ఆయాయిజాతి ఔచితిన్ = వచ్చినవారిజాతులకు తగినట్లుగా, ప్రోవంగాన్ తగున్ = ఏలవలయును, తోఁట = ఆరామములను, దొడ్డి = పసులపట్టులను, గనులు = ఆకరములను, ఆప్తుల్ = తన హితైషులు, చూడన్ = విచారించునట్లుగా, పంపందగున్ = పంచి ఒప్పగింపవలయును.

రాజు, తనదేశమునకు వెలిదేశములనుండి గుఱ్ఱములు, ఏనుఁగులు, రత్నచందన మౌక్తికాదులును వచ్చునట్లు వర్తకమును పెంచి, రేవులయందు దిగుమతికి సౌకర్యములు కలుగఁజేయవలయును. అనావృష్టివలనను, రోగములవలనను, ఉపద్రవములవలనను, బయటిదేశముల జనులు తనదేశమునకుం దిగివచ్చినచో, వారిని వారివారిజాతికి తగినట్లు ప్రోవవలయును. తన యారామములను, పసులమందలను, స్వర్ణరత్నాది ఖనులను, ఆప్తులు విచారించునట్లుగా పంచి వారిస్వాధీనము చేయవలయును. మావు, మతంగజంబు, రుజ—ఇవి జాత్యేకవచనములు. 'హావడి యావడి। యను మపద్రవసంజ్ఞ యలరుచుండు' ఆం. భా. ౨ (౨౨౭).

ఆ. హదను వచ్చుదాఁక నపరాధిపై రోష । మాఁగి చెఱుపవలయు హదను వేచి,
లక్ష్యసిద్ధి దాఁక లావున శర మాఁగి । కాఁడ విడుచు నంపకాఁడువోలె. 246

హదను = సమయము, ఆఁగి = ఆఁపుకొని, లక్ష్యసిద్ధి = గుఱివశపడుట, లావునన్ = బలముచే, శరము = బాణమును. ఆఁగి = విడువక పట్టి. కాఁడ = బాణమును. అంపకాఁడు [పా. వింటివాఁడు] = విలుకాఁడు, - ఉపమ.

హదను వచ్చుట లక్ష్యసిద్ధి కాఁకుటవలె, అపరాధి లక్ష్యమువలె, రోషము బాణమువలె, చెఱుచుట బాణము విడుచుటవలె, రాజు విలుకానివలె, అని సాదృశ్య ప్రపంచము.

శా. పోవం బోలు లఘుప్రయాణత దినంబు ల్గొన్ని, యొండొంట నే
కా వైరిక్షితి కంబువు ల్వెఱద రాఁగా నిల్చు జాలుంబలెం,
ద్రోవన్ సైన్యము గూడ వైరి బలసాంద్రుం డైనఁ బూజాదులం
బోవం బోలుఁ, జరోక్తిచేత నసదేఁ బో కావరింపం దగున్. 247

(జిగీషు వైనరాజు) వైరిక్షితికిన్ = శత్రునిభూమికి, కొన్నిదినంబుల్ అంబువు ల్వెఱద రాఁగా నిల్చుజాలుంబలెన్ = వెనుకనుండి వచ్చు వఱద తాఁకువఱకు నిలుచుచు, తాఁకినంతట పాఱుచునుండు ప్రవాహమువలె; సైన్యములు, ఒండొంట నేకాన్ = ఒకటొకటిగానే అగునట్లు, త్రోవన్ గూడన్, లఘుప్రయాణతన్ = చిన్నమజిలీలుగా, పోవంబోలున్ = నడవవలయును, వైరి, బలసాంద్రుండు = దండుచే దట్టమయినవాఁడు (అనఁగా - గొప్పదండు గలవాఁడు), ఐనన్ = అగునేని, పూజా ఆదులన్ = ఆ వైరి కావించునట్టి సేవ లోనగువానిచేతనే, పోవంబోలున్ = తానును మరలి స్వదేశమునకుం బోవలయును; చర ఉక్తిచేతన్ అసదుఏని = వేగుల పల్కుచేత వైరి అల్పుఁడని తెలిసెనా=పోక మరలియరుగక, ఆవరింపం దగున్=అతనిని ముట్టడింపవలయును.

రాజు అల్పుఁడయినవైరి ఱేనిదేశము మీఁదికి తాను దండెత్తిపోవునప్పుడు కొన్నిదినములు చిన్నచిన్న పయనములు చేయుచు, వెనుకనుండి వఱదవచ్చుచున్నయేఱు ఆవఱద వచ్చి తాకువఱకు నిలుచుచు తాఁకినంతట ప్రవహించుచు నుండునట్లుగా, తనసైన్యములు ఒకటొకటిగావచ్చి, దారిలో కలియువఱకు ఆఁగుచు, కలసినంతట తరలుచు, పోవలయును. ఆవైరి బలవంతుఁడాయెనా, అతఁడు చేయు సత్కారమునకు సంతసించి తాను వెనుకకు మరల వలయును. చారులవలన అల్పుఁ డని తెలిసెనా, పోయి వానిని చుట్టవైచికొనవలయును.—ఉపమాలంకారము.

'అసదు' - 'అసత్' శబ్దవైకృతము.

చ. ద్రవిణము నొవ్వఁ గొంట, నొఱ ద్రాబలతో నిడుచుంట, భూమి గొం
తవలికి నిచ్చుచుంటఁ, బ్రథమాప్తతఁ జూడక శంక నుంట, లోఁ
బొవయు నృపాళికై యభయము న్మణిభూషలు గుప్తిఁ బంపి, భూ
ధవుఁ డరియం దిడం దగు భిదం, దనయం దివి మాన్పుకోఁ దగున్. 248

ద్రవిణము = ధనమును, నొవ్వన్ = బాధపెట్టి, కొంటన్ = గ్రహించుటచేతను, ద్రాబలతోన్ = నీచులతో, ఒఱ ఇడుటన్ = ఆలోచనచేయుచుండుటచేతను, భూమి కొంత అవలికిన్ ఇచ్చుచుంటన్ = కొంతకొంతగా తనదేశభాగములను ఇతరరాజులకు ఇచ్చుచుండుటచేతను, ప్రథమ ఆప్తతన్ = మొదటి హితైషిత్వమును, చూడక = ఎన్నక, శంకన్ ఉంటన్ = శంకించు-

చుండుటచేతను, లోన్ = మనస్సులలో, పాపయు నృపాళికై = రాజుచున్న సామంతరాజులకు, అభయముల్ = అభయదానమును, మణిభూషలున్ = రత్నాభరణములును, గుప్తిన్ = రహస్యముగా, పంపి, భూధవుఁడు = రాజు, అరియందున్ = శత్రువునందు, భిదన్ = భేదమును, ఇడన్ తగున్ = కల్పింపవలయును, తనయందున్, అవి = పూర్వోక్తదోషములను నాల్గింటిని, మాన్పుకోఁ దగున్ = తొలగించుకొనవలయును.

వైరినృపుఁడు—బాధించి ధనము కైకొనుట, నీచులతో ఆలోచనచేయుట, తనదేశములో భాగములను తనమీఁకి దండెత్తి వచ్చినవారికి ఇచ్చి సమాధానపఱుచుకొనుచుండుట, పూర్వము తనకు హితము కావించినవారిని ఆహితమును మఱచి తనకు అహితు లని శంకించుచుండుట, - ఈ దోషములు కలవాఁ డగుటచేత, అట్టి యావైరినృపునిమీఁద అతని సామంతరాజులు లోలోపల రాజుచు నుండఁగా, వారికి జిగీషు వయినరాజు రహస్యముగా అభయోక్తిపూర్వకముగా రత్నాభరణములు పంపి వారిని ఆవైరినుండి చీలఁదివియ వలయును; తనయందు అట్టి దోషములు లేకుండఁ జూచుకోవలయును.

క. అహితుఁడు వేఁడిన, నేలెడు । మహి సగమే నిచ్చి, తెగనిమైత్రి గొని, విభుం
డహిభయము మాన్పికోఁ దగు; । నహిభయ మహిభయముకంటె నధికము గాదే.

మహి = భూమి; తెగని = దృఢమైన; కొని = సంపాదించికొని; అహిభయమున్ = తన పక్షమువారివలని భయమును; అహిభయముకంటెన్ = పామువలనిభయముకంటె.

రాజునకు బయటి శత్రుఁడు చేయఁగల చేటుకన్న తనపక్షమువారే పగఁబూనిరేని, వారు చేయఁగలచేటు అధికము; అది పామువలని భయముకన్నను చెడుది. కావున బయటివైరి కోరెనేని రాజు తా నేలు భూమిలో సగ మిచ్చియైనను అతనితో దృఢసఖ్యము చేసికొని, ఆబయటిభయమును మాన్పుకొని, స్వపక్షమువలని భయమును ఉన్మూలించుకొనవలయును.

'అహి ర్వృత్రాసురేసర్పే' - విశ్వ.,
'రాజ్ఞా మహిభయం ప్రోక్తం స్వపక్షప్రభవం భయమ్' - అమ.
'దృష్టస్సానష్టా దసురవిజయీ నాకినాం చక్రవర్తీ,
మాతోస్యైన్యాయః కథయతి యథా వారుణీ దణ్డనీతిః;
పాతాళే ద్రాగహిభయ మథా స్త్యేవ నిత్యానుషక్తం,
తన్నః పుణ్యై రజని భవతా వీర రాజన్వతీ భూః' అ. రా.

చ. పలుకులు వేయు నేమిటికిఁ? బార్థివుఁ డాత్మభుజాభృతక్షమా
తలమున గుట్టుకీడు బహుధా యరయించి యడంచి, చంచలా
క్షులగమిలో మెలంగు పురుషుండును బోలె నశంక నించుచున్
మెలఁగఁడ యేని, రాజ్యఫలమే యది? రాజ్యము దుఃఖలబ్ధికే? 250

పలుకులు వేయు నేమిటికిన్ = వేయిమాట లేల, పార్థివుఁడు = రాజు, ఆత్మభుజాభృతక్షమాతలమునన్ = తాను ఏలుచుండెడు భూమి మీఁద, గుట్టుకీడు = గూఢశత్రువులను, బహుధా = పలుదెఱంగుల, అరయించి = వెదకించి తెలిసికొని, అడంచి = కొడపి, చంచలాక్షుల గమిలో మెలంగు పురుషుండును బోలెన్ = స్త్రీలగుంటులబృందములో చరించుచుగవానివలె, అశంకన్ = నిర్భయముగను,

గణించుచున్ = మనంబున వహించి, మెలఁగఁడయేని = వర్తింపఁడేని, అది = అట్టిపథ్యమువర్తనము, రాజ్యఫలమే = దొరతనపుంబ్రయోజనమా, రాజ్యము, దుఃఖలబ్ధికే = దుఃఖప్రాప్తి కొఱకా?

వేయిమాటలేల? రాజు ఎన్నియుపాయములనేని తనరాజ్యములోని కంటకులను వెదకి కసంగొని అణఁచి సుందరీబృందంబు నడుమనుంబోలె నిర్భయముగా మెలంగుచుండవలయును. అట్లు చేయఁడేని తనకు దొరతనమువలన సుఖములేమియేగాక దుఃఖమే కలుగును.—ఉపమ.

'గుట్టుకీడు'—ఇది బ్రౌనుదొరగారి పాఠము; పా. 'కట్టుపేడు.' ఆంధ్రభాషార్ణవమున ముద్రితపుస్తకములో కంటకులకు 'కట్టుతేళ్లు' అని పేరు కలదు.—"కట్టుతేళ్లనఁ గంటక క్షుద్రులగుదురు." ఈ తేళ్లు పేళ్లనుటకు వచ్చినదేమో విచారణీయము.—ఒండె - నేలలో గూఢమై యుండి గ్రుచ్చుకొనెడుపేడు - గ్రుచ్చుకొనెడి నని ముందుగా తెలియనట్టిది.—అట్టివాఁడు గాన కంటకుఁడును కట్టుపేడు.

తే. బెదరి చేరని బలియుని బిగియఁ బట్టఁ
కతనిమైవడినే వచ్చి హత్తఁ జేతఁ
క్రమము, పెనఁగెడు బలుమీను త్రాటఁ జేఁదు
నొడ్డుగాలంపువేఁటకాఁ డుపమ గాఁడె? 251

బలియునిన్ = బలవంతుని, అలిగియున్, అతని మైవడిన్ ఏ = ఆ బలియుని సమ్మతిచేతనే, హత్తన్ = చేరునట్లు, చేఁత = చేయుట, క్రమము = నీతి, పెనఁగెడు బలుమీనున్ = వెనుకకు లాగుచున్న బలిష్ఠమైన మత్స్యమును, త్రాటన్ = గాలపుఁద్రాటితో, చేఁదు...డు - చేఁదు = లాగికొనెడు, ఒడ్డు = నిడుదయైన - గాలంపు = గాలముగల - వేఁటకాఁడు = చేఁపవేఁటకాఁడు, ఉపమ = సాటి.

ఏప్రకారము గాలంపుఁజేఁపవేఁటకాఁడు బలిష్ఠమైనచేఁప గాలానఁ బడి వెనుకకు లాగికొనుచుండెనా, దానిని అట్లే వెనుకకుం బోనిచ్చి, అది కదుర్కొని మరల ముందునకు వచ్చినప్పుడు లాగి, గట్టున వైచికొని, గ్రహించునో, ఆప్రకారముగా, బలవంతుఁ డొకఁడు తనతోఁ జేరక బెదరి కేడించుచుండెనేని, వాని నప్పు డట్లే ఉండనిచ్చి, పిమ్మట వాఁడే వచ్చునట్లుగాఁ జేసి, అట్లు వాఁడు వచ్చినంతట చేర్చుకొనుట నీతి.—ఉపమ.

సీ. (1). దండపారుష్యంబు, కొండెంబున నతర్క,
మరిసంధి కెడయీక మరలఁబడుట,
(2). యవలిత ప్పెన్ని కన్న విదేశ్యుఁ జెలుచుట,
ప్రతిప్రవర్తకున కే ర్పడఁగఁ జేఁత,
(3). జనునవిశ్వాసంబు గనుఁగొని మెలఁగుట,
విశ్వసనీయుని వేర్పఱుచుట,
(4). మోమోట మంత్రంబుచో మిక్కిలిడుకొంట,
మంత్రభేత్తకు నాజ్ఞ మఱచియుంట,
తే. (5). వింత పుట్టినఁ గనుగల్గి చింతసేయ
కుంట, మాన్యులపట్టున నొక్క చూపె
చూడకుంట, విహీనులఁ గూడుకొంట,
వ్యసనియై యుంట, చలముంట, వలదు పతికి. 252

(1). రాజు వక్ష్యమాణ దోషములను చేరనీయఁ గూడదు:—దండపారుష్యంబు=దండనయందు క్రౌర్యము (అనఁగా క్రూరత వహించి తప్పిదమునకు మించిన దండన విధించుట), కొండెంబునన్ అతర్క్యము = కొండెగాండ్రు కొండెము చెప్పినప్పుడు ('వీరిమాటలు సత్యమా? వీరు గిట్టక చెప్పినారా?' అని) అరసికొనమి, అరిసంధికిన్=శత్రువులయొక్క సమాధానపడుటకు (అనఁగా శత్రువు సంధి కోరినప్పుడు), ఎడయీక మరలఁబడుట = అందులకు అవకాశ మొసఁగక వికటించుట.

(2). అవలితప్పు=తనకు దేశాంతరరాజు చేసిన చెఱుపును, ఎన్ని కన్న విదేశ్యున్=పరికించి చూచి వచ్చి తనకుం జెప్పిన పరదేశప్రజనుని, చెఱుచుట=అపకరించుట - వానిని వానిదేశపు రాజునకు పట్టియిచ్చుట లోనగు విధమున వానికి చెట్టచేయుట, ప్రతిప్రవర్తకునకున్ = తనకు విఘటించిన మంత్రికి, ఏర్పడఁగన్ = తెలియునట్లుగా, చేఁత = తాను పనులుచేయుట.

(3). జనునవిశ్వాసంబు = జనునియొక్క నమ్మకములేమిని (తనయందు విరక్తుఁడు ద్వేషి అని), కనుఁగొని = ఎఱింగియు, మెలఁగుట = వానితోఁ గలసి వ్యవహరించుచుంట, విశ్వసనీయునిన్ = నమ్మఁదగినవానిని, వేఱుపఱుచుట = దూరము సేయుట.

(4). మంత్రంబుచోన్=మంత్రాలోచనయెడల, మిక్కిలి=ఎక్కువగా, మోమోట ఇడుకొంట=దాక్షిణ్యము వహించుట (అనఁగా మంత్రులు చెప్పిన మాటను వారిమనస్సు నొచ్చునను భయముచే చక్కఁగా చర్చింపకయే అంగీకరించుట), మంత్రభేత్తకున్ = మంత్రాలోచనను వెలిఁబుచ్చిన వానికి, ఆజ్ఞ మఱచియుంట = దండనచేయక యుపేక్షించుట.

(5). వింత = ఉత్పాతము, పుట్టినన్ = కల్గెనేని, కనుగల్గి = దానిని చక్కఁగా పరికించి - చింత సేయకుంట=అందులకు శాంతి చేయింపం గడంగమి [అనఁగా...పరికింపమియు...కడంగమియు], మాన్యులపట్టునన్ = పూజ్యులవిషయమున, ఒక్కచూపె చూడకుంట = ఒక్కవీక్షణమయినను చాఁగింపకుండుట (పూజ్యుల నెప్పుడును పూజింపకుండుట), విహీనులన్=నీచులతో, కూడుకొంట = చేరుట (నీచులను సావాసగాండ్రనుగా చేర్చుకొనుట), వ్యసనియై యుంట = పానాదిసప్తవ్యసనములలో పడియుండుట, చలము ఉంట = మాత్సర్యము వహించియుండుట, పతికిన్ = ఱేనికి, వలదు = పనికి రాదు.

ఇందు ఒక్కొక్కటియును కూడదు అనునభిప్రాయమున 'వలదు' అని యేకవచనప్రయోగము. పైఁజెప్పిన దోషము లున్నయెడల రాజ్యము దక్క దని భా. 'ప్రతి' - ఇదియిట 'సదా' ఇత్యాదులవలె తెలుఁగుపదముగా ప్రయుక్తము. 'ప్రతిప్రవర్తకునకు' - ఇదిసాధ్యసమాసముగావున 'తిప్ర' అనుచో, 'తి' గురువుగాదు. 'వ్యసనములు' - పాన స్త్రీ మృగయా ద్యూత వాక్పారుష్య దండపారుష్యార్థ దూషణములు.

క. త్రివిధోత్పాతము లొదవిన, । నవనివిభుఁడు విడువవలయు నధికద్రవ్యం
బవనీసురముఖ సురముఖ। పవనసఖముఖముల భుక్తి బలిహోమవిధిన్. 253

త్రివిధ ఉత్పాతములు = దివ్యములు ఆంతరిక్షములు భౌమము లనెడు మూఁడువిధముల వింతలు, ఒదవినన్ = పుట్టెనేని, అవనివిభుఁడు = భూపతి, అధిక ద్రవ్యంబు = ఎక్కువధనమును, అవ...లన్ - అవనీసురముఖ = బ్రాహ్మణ ముఖముగాను - సురముఖ = దేవతా ముఖముగాను - పవనసఖముఖ = అగ్ని ముఖముగాను - భుక్తి = భోజనములు - బలి = పూజలు - హోమ=వేల్పులు - విధిన్ = వీనిచేఁతచేత, విడువ వలయున్ = వ్యయము సేయవలయును.

త్రివిధోత్పాతములు కలిగినప్పుడు తచ్ఛాంతికై రాజు బ్రాహ్మణులకు భోజనములు, దేవతలకు పూజలు, అగ్నికి హోమములు, చేయించుటకుఁగాను బహు ద్రవ్యమును వినియోగింప వలయును.—యథాసంఖ్యాలంకారము. 'త్రివిధోత్పాతములు' - "ప్రకృతేరన్యత్వముత్పాతః" బృ. సం. "లోకస్వభావమునకు విపరీతమైనది ఉత్పాత మనంబడును". - తత్స్వరూప శాంత్యాది బృ. సం. లో నిట్లు చెప్పఁబడినది.—

"అపచారేణ నరాణా ముపసర్గః పాపసంచయా ద్భవతి,
సంసూచయన్తి దివ్యాన్తరిక్షభౌమా స్త ముత్పాతాః;
తత్ప్రతిఘాతాయ నృపః శాన్తిం రాష్ట్రే ప్రయుఞ్జీత.
దివ్యం గ్రహర్క్షవైకృత, ముల్కానిర్ఘాతపవనపరివేషాః
గన్ధర్వపుర పురన్దరచాపాది యదాన్తరిక్షం తత్,
భౌమం చర స్థిరభవం తచ్ఛాన్తిభి రాహతం శమ ముపైతి.
నాభస ముపైతి మృదుతాం, శామ్యతి నో దివ్య మి త్యేకే.
దివ్య మపి శమ ముపైతి ప్రభూతకనకాన్నగోమహీదానైః;
రుద్రాయతనే భూమా గోదోహాత్ కోటిహోమాచ్చ.
ఆత్మ సుత కోశ వాహన పుర దార పురోహితేషు లోకేషు
పాక ముపయాతి దైవం పరికల్పిత మష్టధా నృపతేః".

'దివ్యోత్పాతము' - అపూర్వములైన గ్రహనక్షత్రాదులు అగపడుట. - 'అంతరిక్షము' - ఉల్కానిర్ఘాతగంధర్వనగరాదులును, అకాలమున ఇంద్రాయుధ పరివేషాదులును. 'భౌమము' - అపూర్వములైన స్థలజల చరజంతూత్పత్త్యాది, చరస్థిరవైకృతము.—

'బలిఃపూజోపహారే చ కరే దైత్యాన్తరేఽపిచ' నానా.

'విధి ర్విధానే దైవేఽపి' అమ.

ఉ. స్పర్థ పరస్పరంబు దొరపట్టున యోధునిపట్టున న్నృపుల్
వర్ధన మొందఁ జేయఁ దగు; వారిహితాహితచర్య లొంద వం
తర్ధి; మిథోవ్యథావహ హిత ప్రథమానసమానతా ప్రథా
ధూర్ధరతాదులం దగిలి ద్రోహపుఁజింతఁ దలంప రేమియున్. 254

నృపుల్ = రాజులు, దొరపట్టునన్ = దొరలలోను, యోధునిపట్టునన్ = జోదులలోను, పరస్పరంబు = ఒకరిమీఁద నొకరికి (ఒకదొరమీఁద నింకొకదొరకును, ఒకజోదుమీఁద నింకొక జోదునకును), స్పర్ధ = పోటిని, వర్ధనము ఒందన్ = పెరుఁగునట్లు, చేయఁదగున్ = చేయవలయును, (అట్లుచేయుట వలనిప్రయోజనము లేవన), వారి హిత అహిత చర్యలు = ఆదొరలయు ఆజోదులయు రాజానుకూలములు రాజప్రతికూలములును అగువ్యవహారములు, అంతర్ధిన్ ఒందవు = దాఁగవు, (మఱియు), (వారు), మిథో...లన్ = మిథః = పరస్పరము - వ్యథాఆవహ = వెత గూర్చునట్టి - హిత = రాజహితము చేయుటచేత - ప్రథమాన = ఖ్యాతిపొందుచున్న - సమానతా = రాజకృతసత్కారములో కూడియుండుటయొక్క - ప్రథా = కీర్తియు - ధూర్ధరతా = ధురంధరత్వము - ఆదులన్ = లోనగు వ్యాసంగములయందు, తగిలి = తగుల్కొని, ద్రోహపుఁజింత = రాజద్రోహము చేయు నుద్యమము, ఏమియున్ = బొత్తిగా, తలంపరు.

రాజు తన గొప్పయధికారులయందును గొప్పజోదులయందును, ఒకరిమీఁద నొకరికి, పోటీలు పెట్టవలయును. అందువలన వారు రాజునకుం జేయునట్టి హితములును అహితములును బయటంబడుచుండును - అనఁగా, వారే వానిగుట్టు వీఁడును వీనిగుట్టు వాఁడును రాజునకెఱుక పఱుచుచుందురు. మఱియు వారు ఒకరినిమించి యొకరు రాజునకు హిత మాచరించి సన్మానములం బొందఁ గోరెడినవారై అతనికి అహితము సేయం దలంపకయుందురు.—

'దొర' - 'యోధుని' - ఇవి జాత్యేకవచనములు.

"అన్తర్ధా వ్యవధా పుంసి త్వన్తర్ధి రపవారణమ్." - అమ.

చ. ధరణిపుఁ డెందునేఁ దగదు తాఁ జన, నూఱట కొక్కనిం దగుం
దొర నొనరించి పంప, నరి దుర్బలుచేఁ జెడఁ, డాతఁ డర్థభూ
కరితురగర్ధిఁ లేక కొఱగాఁ, డటు సేయ ద్విజాన్యుఁ డల్కఁ గన్
నెరవగు, నాతఁడుం వలయు, నిండినదుర్గబలోర్వి యీఁ దగున్. 255

ధరణిపుఁడు = రాజు, ఎందునేనియున్ = ఎల్లతావులకును, తాన్, చనఁదగదు = పోఁగూడదు. ఊఱటకున్=తనకు విశ్రాంతికై, ఒక్కనిన్, దొరన్ ఒనరించి=అధికారినిగా నియమించి, పంపఁదగున్ = పంపవలయును, అరి=వైరి, దుర్బలుచేన్ = బలహీనునిచేత, చెడఁడు= నిహతుఁడుకాఁడు, అతఁడు = వైరిమీఁదికిఁ బంపఁబడినట్టి యాయధికారి, అర్థ భూ కరి తురగ ఋద్ధి=ధనము భూమి ఏనుఁగులు గుఱ్ఱములు అనువాని సమృద్ధిలేక, కొఱగాఁడు=కార్యసమర్థుఁడు కానేరడు, అటుచేయన్=అవన్నియు ఇచ్చి కార్యసమర్థుంగావించినచో, ద్విజాన్యుఁడు=బ్రాహ్మణేతరుఁడు, అల్కన్ = (రాజుమీఁదనే) కోపమునకు, నెరవు=అగ్గము, అగున్=అగును; అతఁడున్=అద్విజాన్యుఁడును, వలయున్=వలసియేయుండును, (వైరిమీఁదికింబంపెడు బ్రాహ్మణునికి), నిండిన=సమర్థమైన - దుర్గ బల ఉర్విన్=దుర్గముతోను దండుతోను కూడుకొన్న భూమిని, ఈఁదగున్=ఇయ్యవలయును.

ఎల్లయరుల మీఁదికిని, రాజు తాను స్వయముగా వెడలం గూడదు; అందువలన తనకు విశ్రాంతిగా, తనకు మాఱుగా, దండెత్తిపోవుటకు నొకని దొరగా నేర్పఱుచుకొనవలయును. ఆదొరకు వలయు సాధనములు లేవేని అతనిచేత వైరి నిహతిం జెందఁడు, కావున ఆదొరకు సర్వవస్తుసమృద్ధమై దుర్గము దండుంగల భూమిని ఈయవలయును; అట్టియధికారమును బ్రాహ్మణేతరునికిచ్చినచో, నాతఁడు రాజుమీఁదనే అలుక వహించి తిరుగఁబడును, కావున దానిని బ్రాహ్మణునికే ఈవలయును; ద్విజాన్యుఁడును వలసియే యుండును, కావున, అతనింగూడ చేపట్టియే యుండవలయును.

క. అడవులు గడి దేశములవి । దడములుగాఁ బెంపు; మాత్మ ధరణీస్థలికిన్
నడుములవి పొళ్లుపొళ్లుగఁ।బొడిపింపుము దస్యుబాధ పొందక యుండన్. 256

గడిదేశములవి=ఎల్ల (సరిహద్దు) ప్రదేశములవియైన - అడవులు=వనములను, దడములుగాన్ = దట్టములనుగా, పెంపుము=వర్ధనచేయుము, ఆత్మ ధరణీస్థలికిన్ =నీదైనభూ ప్రదేశమునకు, నడుములవి=మధ్య మధ్య నుండునట్టి యడవులను, దస్యుబాధ=దారిదొంగలపీడ, పొందక ఉండన్ =లేక యుండునట్లుగా, పొళ్లుపొళ్లుగాన్ =పొడిపొడిగా, పొడిపింపుము=ఛేదనము చేయింపుము.

నీదేశపు బెల్లలయందలి యడవులను వృద్ధి చేయింపుము. నీ దేశము నడిమి యడవులను అందు నెలకొని దారిదొంగలు బందిపోటుదొంగలు ఇత్యాదులు జనులకు బాధ కలిగింపకుండునట్లుగా ఛేదించి బయలు చేయింపుము. 'గడి'—

"పొలిమేర నగడి యనఁగాఁ । బొలిమెర యన నెల్ల యనఁగఁ బోలును సీమా ।
స్థల నామధేయములు." ఆం. భా. — 'గడికొల్లలు' (257), 'గడివృత్తులు' (259).

చ. క్షమఁ గుఱుమన్నెపుం గహనచారి జనంబెడ దోషదృష్టి కు
డ్యము గడుగంగఁ బూన్కి; దెగ దల్గిన సర్వము; బాస నీగి వ
శ్యముగ నొనర్ప దాడికగు; నౌ గడి కొల్లలకు; న్శతాపరా
ధమును సహస్రదండము నతర్క్యము సర్వము నేలువానికిన్. 257

క్షమన్ = లోకములో, కుఱు మన్నెపుం గహనచారి జనంబెడన్ = చిన్న మన్నెములలో నుండెడు వనచరజనుల యెడల, దోషదృష్టి = తప్పెన్నుట, కుడ్యముల్ కడుగంగన్ పూన్కి = మట్టి పోవుటకై మట్టి గోడను కడుగు ప్రయత్నము వంటిది, అల్గినన్ = కోపించి దండించినయెడల, సర్వము = దోషమెల్ల, తెగదు = నిర్మూలము కాదు, బాసన్ = సత్యవాక్కు చేతను, ఈగిన్ = ఈవి చేతను, వశ్యముగ నొనర్పన్, దాడికిన్ = ధాటికిని (దండెత్తి పోవుటకును), అగున్ = పనికి వచ్చును, గడికొల్లలకున్ = సీమాదేశములను దోఁచుకొనుటకును, ఔన్ సర్వమున్ ఏలువానికిన్ = సమస్తమును పరిపాలనచేయు రాజునకు, శతాపరాధము = నూర్గుర నేరమియు (అనఁగా పెక్కురు చేయు నేరములును), సహస్రదండమును = వేగురు జనులకు దండనయు, అతర్క్యము = ఊహింప నలవిగానివి.

అడవిలో దుర్గమప్రదేశములయందు తిరిగెడు మన్నెపు జనులయందు తప్పిదములు ఎన్ని యేనియుండును. మట్టి గోడను ఎంతకడిగినను మట్టి నిశ్శేషము కాని యట్లు వారిని ఎంత దండించినను తప్పిదము నిశ్శేషముగాదు. అట్లుగాక వారితో వస్తువాహనములు బహుమతి యిచ్చి సత్యము తప్పక వర్తించి చెలిమి చేసికొనుట మంచిది. అట్లు చేసికొన్న తాను వైరులపై దాడి వెడలు నప్పుడు వారిమన్నెపుదండు తోడుగా వచ్చును. మఱి తనవైరు లయిన పొలిమేర రాజులభూములను వీరిచేత కొల్ల పెట్టింపవచ్చును. ఇంతేగాని జనశతములు అపరాధు లగుటయు జనసహస్రములను దండించుటయు, సర్వము నేలెడురాజునకు తలపెట్టఁదగినది గాదు.— నిదర్శనాలంకారము.

'బింబ ప్రతిబింబత్వా।ప్తంబులగు విశేషణములఁ దాల్చినయిరు ధ
ర్మంబుల కైకోక్తియు నా।న్యంబున సామాన్య మన్య మందిడుట స్వశ
క్త్యంబులచేఁ గీడును మే।లుం బోధించుటయు రాజిలు నిదర్శనలై.'
'ఎదిరాత సౌమ్యతయె యుల్లదె నెఱికి మచ్చలేమి; యబ్జరుచి న్నీ
వదనము దాల్చును నెఱరాఁ।జదిపె నిరులు రాజవైరి సమయునటంచున్ ।
ఉదయంబందుచు నోయి।చ్చెదినేంద్రుఁడు పద్మములకు సిరి నధికముగాన్
విదితంబుగఁ జేయుచును సు।హృదనుగ్రహమే ఫలము సమృద్ధుల కనుచున్'. అలం.

'క్షమ' — 'క్షితిక్షాన్త్యోః క్షమా యుక్తే క్షమం శక్తే హితే త్రిషు' — అమ.

'మన్నె మనఁ గొండె మనఁగను మారె మనఁగ
దుర్గములకు పేరై తోఁచుచుండు.' ఆం. భా.

'అటవ్యరణ్యం విపినం గహనం కాననం వనమ్',
'భిత్తిః స్త్రీ కుడ్యమ్' అను.

'శతాపరాధమునకు సహస్రదండనము' - లోకోక్త్యలంకారము - బహ్వపరాధము బహుతర దండనము అని భావము.

తే. సింధుర మహాశ్వముఖ్యము ల్చేర్చు దాల
దీవి వణిజుల కూళ్లు సద్గృహములు పురిఁ
గొలువుఁ దేజంబు వెల మేలు గలుగఁ బ్రాఁత
వారిఁగాఁ జేయు నరి నవి చేరకుండ. 258

సింధురమహాత్ అశ్వముఖ్యముల్=ఏనుఁగులు గొప్ప గుఱ్ఱములు లోనగువానిని, చేర్చుదాల దీవి వణిజులకున్ = తెచ్చునట్టి దూరపు ద్వీపాంతర వర్తకులకు, అరికిన్ = నీవైరికి, అవి = ఆసింధురాదులు, చేరకుండన్ = చెందకయుండునట్లు, ఊళ్లు = గ్రామములు, పురిన్ = నీరాజధానియందు, సద్గృహములు=మంచిలోఁగిండ్లు, కొలువున్=నీదర్శనంబును, తేజంబున్=ఉన్నతమయిన మర్యాదలును, వెలన్=వెలయందు, మేలు=లాభంబును, కలుగన్=నీవలన చేకూడునట్లుగా, ప్రాఁతవారిఁగాన్=చిరపరిచితులంబోలె (మిత్రులనుగా), చేయు=వివేకియైనరాజు చేయును;

దా = దవు = దవ్వు - "అక్కటాదులజడ్డకు లోపంబు విభాష నగు' బా. వ్యా. ప్ర. ౦.
'దీవి' - ద్వీపశబ్దమునకు వై.

తే. గడి నృపులరాయబారులయెడఁ గొలువున
సరససల్లాపములు రాజు సలుపవలయుఁ;
గార్యఖడ్గము లనుచరు ల్గానఁ బలుక
వలయు; నవి మైత్రిఁ దాఁ దేలఁ బలుకవలయు, 259

రాజు, కొలువునన్=ఓలగంబునందు, గడినృపుల రాయ బారులయెడన్=ప్రక్కదేశముల రాజులదూతలతోడ, సరస సల్లాపములు=చెలిమితోఁ గూడిన మాటలు, సలుప వలయున్=ఆడవలయును, అనుచరుల్=తననియోగులు, కార్యఖడ్గముల్=కర్తవ్యాంశములను యుద్ధ ప్రసక్తులను (అనఁగా - ఆ గడిరాజులు తనకు చేయవలసియుండి చేయకున్నట్టి కార్యములను - వారిపై అందు నిమిత్తము తనకుం గలయుద్ధప్రసక్తిని), కానఁ బలుకవలయున్=తనమాటలచే హెచ్చరిక చేయవలయును, అవి = ఆహెచ్చరిక మాటలను గూర్చి, మైత్రిన్ = తాను నటించుచున్న చెలిమిచేత, తాను, తేలఁబలుకవలయున్ = 'అవి ఏదో పొరఁబాటున అట్లు జరిగిపోయినవేగాని, వారు (ఆగడినృపులు) మనకు వలయునని చేసిన యపకృతులుగావు' అని అసడ్డగా మాటలాడ వలయును.

'రాయబారి'—రాజ్యభారి శబ్దమునకు వై.

తే. తా నవంబుగ దొరఁజేయువాని మంత్ర
మునకు వేగమె లోఁజేయఁ జనదు; వాఁడు
క్రొత్తమన్నన రహిఁ వనుఁగులకుఁ జెప్పఁ,
నయిన నదిచెడు, మఱి వాఁడు వడఁగుఁ గాన. 260

దొరఁజేయువానిన్, తాను, నవంబుగన్=క్రొత్తగా, మంత్రమునకున్=రహస్యాలోచనమునకు, వేగమె = వెంటనే, లోఁజేయన్ = ప్రవేశపెట్టుట, క్రొత్త మన్నన రహిన్ = నూతనమయిన గౌరవముయొక్క యుత్సాహముచేత, అనుఁగులకున్=తనమిత్రులకు, చెప్పన్=ఆరహస్యాలోచనలను (అతఁడు) చెప్పఁగా, అది=ఆకార్యము, అయినన్=నెఱవేఱినను, చెడున్ కానన్=భంగమొందును గావునను, వాఁడున్=అట్లు మంత్రము బయ ల్పుచ్చిన యాక్రొత్తదొరయు, అడఁగున్ కానన్=చెడును కావునను, చనదు=తగదు.

క్రొత్తగా నధికారమునకు తెచ్చినవానిని వెంటనే మంత్రాలోచనలోఁ జేర్పఁ గూడదు; చేర్చినచో, అతఁడు తననూతనగౌరవమువలని యుబ్బుచేత ఆమంత్రమును తనమిత్రులకుం జెప్పును; క్రమముగా అది అంతట నల్లుకొనును, అందువలన ఏకార్యముకై యామంత్రము జరిగినదో అది కొనసాఁగినను మరల చెడిపోవును; మంత్రము బయలుచేసిన యాదొరయుం జెడును.

సీ. హితబహుశ్రుతధర్మరతశూరతాస్వపూ । ర్వతల మన్ద్విజుల దుర్గముల నిలిపి,
పులిజున్ను మొదలుగాఁ బురుషాయుషావధి । కం దుండ సవరణ ల్పొందుపఱిచి,
చీమంత యైనను సామంతకోటికి । మితము దప్పక యుండ క్షితు లొసంగి,
యాయాధికవ్యయా నధికంబునుం బ్రజా । విరుజంబుఁగాఁగ బండరువుఁ గూర్చి,
తే. క్షీణరిపుధాత్రిఁ జరదృష్టిచేతఁ జూచి,
బకహఠగతిగ్రహించి, తాఁ బ్రజయు నొవ్వ
కయ పగఱగాత్రములనె చీకాకుపఱుచు
నృపతి డెందానఁ జేయిడి నిద్రవోవు. 261

హిత బహుశ్రుత ధర్మరత శూరతా స్వపూర్వతలన్ = హితులును మహావిద్వాంసులును వేదవిధితత్పరులును వీరులును అగుటతోను తనకుపూర్వు లగుటతోను, మను ద్విజులను=జీవించు బ్రాహ్మణులను, దుర్గములన్=కోటలయందు, నిలిపి=ఉంచి, పులిజున్ను మొదలుగాన్=పులిజుంటితోఁగూడ. పురుషాయుష అవధికిన్=పురుషుని జీవితకాలముయొక్క పూర్ణపరిమితికి (అనఁగా నూటేండ్లవఱకు చాలునట్లుగా), సవరణల్=సామగ్రి, అందున్=ఆదుర్గమందు, ఉండన్, పొందుపఱిచి=సమకూర్చి, చీమంతయైనను=ఇంచుకయేని, సామంతకోటికిన్=జమీన్దారులసమూహమునకు, మితులు=పరిమాణములు, తప్పకయుండన్=ఎక్కువతక్కువలం బొందకుండునట్లు, క్షితులు ఒసంగి=భూములు ఇచ్చి, ఆయ అధిక వ్యయ అనధికంబునున్ (కాన్)=రాబడిచేత ఎక్కువైనదియు వ్యయముచేత తక్కువైనదియు (నగునట్లుగాను), ప్రజావిరుజంబునున్ కాఁగన్=జనులచేత నొప్పిలేనిదియు నగునట్లుగా, బండరువు=బొక్కసమును, కూర్చి;

క్షీణరిపు ధాత్రిన్ = క్షయించిన శత్రుని భూమిని, చరదృష్టిచేతన్ = వేగువాండ్రనెడు కంటితో, చూచి=కని, బకహఠగతిన్=కొంగయొక్క యాకస్మిక బలాత్కారముతో (కొంగపట్టుగా), గ్రహించి=పట్టుకొని, తానున్=తానును, ప్రజయున్=తనదేశపు జనులును, నొవ్వకయ=నొప్పిచెందకయే, పగఱగాత్రములనె=శత్రువుల యంగములనే, చీకాకు పఱుచున్నపతి=కలఁత పెట్టునట్టిరాజు, డెందానం చే యిడి=ఱొమ్మునందు చేయి యుంచుకొని, నిద్రవోవున్.

రాజు, తనమేలు కోరువారు, మహావిద్వాంసులు, వేదోక్తవిధులనతిక్రమింపక నడచుకొనువారు, శూరులు, తనకు కులక్రమాగతులై జీవనము సల్పెడు వారును, అగుబ్రాహ్మణులను దుర్గాధి

పటుతనముగా నేర్పఱుపవలయును; ఆదుర్గములందు పులిజుంటివంటి యపూర్వవస్తువులతోఁగూడ కావలసియుండు సకలపదార్థములను నూఱేండ్లకు సరిపడునట్లుగా నిండింపవలయును. ఇంచుక యేనియు హెచ్చుతక్కువలు రాకుండ సామంత రాజులకు భూమి లీయవలయును. బొక్కసమును ఎట్లు కూర్పవలయు ననఁగా,—అందులోనికి వచ్చు ధనము హెచ్చుగాను, అందుండి వ్యయమగునది తక్కువగాను, దానికై ప్రజలను పీడింపకయు, కూర్పవలయును; వైరిరాజును, అతఁడు క్షయించియున్నాఁడని, వేగులవలన ఎఱింగి, తాను నొవ్వకయు, తనప్రజయు నొవ్వకయు కొంగ (లటుక్కన) చేపం బట్టునట్లు ఆకస్మికముగా పోయి పట్టి అతని రాజ్యాంగములే చీకాకుపడునట్లు చేయవలయును. అట్లు చేయురాజు అత్యంతసౌఖ్యము ననుభవించుచు నిశ్చింతగా నుండును.

'పులిజున్ను' _ ఇది కడుదుర్లభము, దీనిం జెప్పుటచే అట్టి దుర్లభవస్తువులం గూడ నని భావము. పురుషునియొక్క యాయుస్సు 'పురుషాయుషము'. అది నూఱేం డ్లని శ్రుతి.

"పురుషాయుష జీవిన్యో నిరాతఙ్కా నిరీతయః
యన్మదీయాః ప్రజా స్తస్య హేతు స్త్వద్బ్రహ్మవర్చసమ్." రఘు. 1(63).

'బండరువు' _ బండారు, బండారము, ప్రకృతి "భండారః" అని వైకృతదీపిక. చూ. 238 టీక.

'చరదృష్టి' _ 'రాజానశ్చార చక్షుషః' _ 'యథార్హవర్ణః ప్రణిధి రపసర్ప శ్చరః స్పశః। చారశ్చగూఢపురుషః' అమ.; 'అమిత్ర జి న్మిత్ర జిదోజసా స యత్। విచార దృక్చారదృ గప్యవర్తత.' నైష.

'గాత్రములు' _ అంగములు _ రాజ్యాంగములు. _ 'డెందానంజేయిడి' _ లోకోక్త్యలంకారము _ 'లోకోక్తి లోకవాదం। బే కన్నులు మూసికొని సహింపు మిరుసెలల్' అలం.

క. ఎచ్చో గజఘోటక్రయ। తచ్చర్వణసుభటజీవితద్విజసురపూ
జోచ్చనిజభోగముల కగు। వెచ్చము వెచ్చంబుగాదు విత్తంబునకున్. 262

విత్తంబునకున్ = తేనిధనమునకు, ఎచ్చోన్ = ఎక్కడను, గజ...కున్ _ గజ = ఏనుఁగులయు _ ఘోటక = గుఱ్ఱములయు _ క్రయ = కొనుగోలునకును _ తత్ = వాని _ చర్వణ = మేఁతకును _ సుభట _ బంట్లయొక్క _ జీవిత=జీతములకును _ ద్విజ = బ్రాహ్మణులయు _ సుర= దేవతలయు _ పూజా = సత్కారమునకును, ఉచ్చ = ఉత్కృష్టమైన, నిజ = తనయొక్క భోగములకున్ = సుఖానుభవములకును, అగు, వెచ్చము = వ్యయము, వెచ్చంబు గాదు.

గజహయముల వెలకు, వానిమేఁతకు, బంట్ల జీతములకు, బ్రాహ్మణ సత్కారములకు, దేవపూజలకు, ఆత్మభోగములకును అగునట్టి ధనవ్యయమును, వృథావ్యయ మని తలంపఁగూడదు. ఆవ్యయమును ధారాళముగా చేయవలసినదే.

ఆ. ప్రతిన వలదు వైరిపట్టున నృపతికి,। దండువెడలఁ దీఱకుండుఁ దీఱుఁ;
గాక యుండియుండి కాలాంతరమున నౌఁ;'గార్యకాఁడొ యంక కాఁడొ నృపుఁడు.

రాజు వైరిమీఁద ప్రతిజ్ఞ చేయఁగూడదు; వైరిమీఁదికి సేనను నడుపుకొనిపోయినచో, ఆకార్యము తీఱినం దీఱును, తీఱకపోయినను బోవును; కాక అట్లేయుండి యుండి కాలాంతరమునఁ దీఱును. అట్లు అనుకూలకాలము నెదురు సూచుట మంచిది. రాజు కార్యపరుఁడుగా నుండఁదగునే కాని కలహప్రియుఁడుగా నుండఁ దగదు.

'ప్రతిన' - వై. ప్రతిజ్ఞ. 'కాలాంతరము' _ అన్యమయిన కాలము _ వేఱుసమయము. *'అంక కాఁడు' _ (అంకము+కాఁడు) - అంకము = యుద్ధము _ లేక _ చలము; అంకకాఁడు = చలకాఁడు.

'అఙ్కో నాటకవిచ్ఛేదే సంఖ్యాయాం యుద్ధ భూషణే
సమీపే రూపకే స్థానే మన్తా వుత్సఙ్గ చిహ్నయోః.' వావా.

క. పోరానిపట్లఁ బొడుచుట । వైరిబలము దిరుగ జయమొ స్వర్గమొ యగు నా
నారూపయంత్రతత్ప్రా । కారాదులపట్లఁ బ్రజనె కవియింప నగున్. 264

పోరాని పట్లన్ = అవలికి పోవ దారిలేనితావులకు శత్రువును తత్సైన్యమును తఱిమి, పొడుచుటన్ = కొట్టుటచేత, వైరిబలము = శత్రుసైన్యము, తిరుగన్ = మరలఁబడెనా, జయమొ స్వర్గమొ అగున్ = గెలుపైనను వీరస్వర్గ మయినను (రణమరణ మనుట) కలుగును; నానారూప యంత్ర తత్ ప్రాకార ఆదుల పట్లన్ = బహువిధము లయిన మారకయంత్రములు కలిగిన ఆవైరి యొక్క కోటయు దాని ప్రాకారమును లోనగు తావులకు, ప్రజనె = తనదండునె, కవియింప నగున్ = తగిలింపవలయును.

జిగీషు వయినరాజు తనవైరిని అతఁడు తప్పించుకొని పోవుటకు దారిలేని మూలలకు తఱిమి కొట్టవలయును; అట్లుచేయుటచేత అతనిసైన్యము చేయునది లేక తిరుగంబడి పోరం దొడంగినచో ఆపోరియందు జిగీషువు గెలిచినను గెలుచును, చచ్చినను జచ్చును; జయ నిశ్చయము లేదు. మఱియు, వైరులకోటలలో బహువిధముల మారణయంత్రము లున్న తావులకు జిగీషుఁడు తాను పోఁగూడదు. తన దండునే తగుల్కొలుపవలయును.—అభిప్రాయము సుగమము.

చ. మనమున కొండు రెండు మఱుమంత్రముల న్సరిపోవఁ జెప్పినం
జనపతు లాతనిం బిలువ సాగుదు; రాగతి సారెఁ బిల్చున
చ్చనువునకే ధనాదిఁ గొని సంగతి గానివి క్రొవ్వి చేయఁ జె
ప్పు; నృపతి దద్బహిశ్చరితముం జరుచేఁ బరికింపఁగాఁ దగున్. 265

రాజులు, మనమునకున్, సరిపోవన్ = నచ్చునట్లుగా, ఒండు రెండు = ఒకటి రెండు, మఱుమంత్రములన్ = రహస్యాలోచనలను, చెప్పినన్ = తమకు ఎవఁడేని చెప్పినయెడల, పిలువ సాగుదురు = వానినే రహస్యాలోచనకై రప్పించుచుందురు; ఆగతిన్ = ఆవిధముగా, సారెన్ = మాటిమాటికిని, పిల్చునచ్చనువునకున్ = రాజులు పిలిచెడి యా మాటసాగుబడికి, ధన ఆదిన్ = ధనము లోనగు వానిని, ఈన్ = రాజునెడ కార్యముగలవారు తమకార్యము నెఱవేర్చుటకుఁ గాను లంచము లీయఁగా, కొని = గ్రహించి, (అతఁడు), క్రొవ్వి = గర్వముచేత, సంగతికానివి = ఉచితము కానట్టిమంత్రములను, చేయన్ = చేయుమని, చెప్పున్ = రాజునకుం బోధించును, (కావున), నృపతి = రాజు, తత్ బహిశ్చరితమున్ = ఆతనిబయటి వృత్తమును, చరుచేన్ = చారులమూలముగా, పరికింపఁగా, దగున్ = విచారించుకొనవలయును.

---

* తులాద్యూతమందు యుద్ధమొనరించువాఁడు. చూ. రాజశేఖరుని బాలరామాయణము
"త్వత్కాఙ్కకారవిజయే త్వయిరామలఙ్కా, । సీతాచ తేపునరియం భవతోస్తుదారాః,
మత్కాఙ్కకారవిజయేతు మహాధిపత్యం, । తస్యాంచ తే పురి కలత్రజనేచరత్ర."
ఇట్టివారు ప్రాచీన రాజాస్థానములలో పలువురుండిరి. వీరే రాజుల లెంకలు. 'కన్నులం బుట్టిన కొడుకులు'

ఎవ్వఁడేని ఒకటిరెండు ఆలోచనలు మనస్సునకు వచ్చునట్లుగాఁ జెప్పెనేని రాజులు వానిని మంత్రాలోచనకై మాటిమాటికిం బిలుతురు. దానిం గని రాజుకడ కార్యముకలవారు తమకార్యములు రాజుతో చెప్పి సాధింపు మని ఇతనికి ధనాదికములను లంచ మిత్తురు; దానిం బుచ్చుకొని యూతఁడు తనమాట సాగు నమగర్వముచే రాజునకు వారి నిమిత్తమై యసంగతపు మంత్రములం జెప్పును. కావున రాజు అట్టివాని పరోక్షవృత్తమును తన చారులమూలముగా కనిపట్టుచుండ వలయును.

'మఱు' - 'మఱుఁగు' (చాటు) శబ్దమునకు వృత్తియందు 'మఱు' అనిరూపము. - 'సరి' - సదృశ శబ్దమునకు వికృతి.

క. గడివాఁడు చెడునయేఁ దగుఁ। జెడఁ జేయుట; చెడఁడయేని చెల్మియె తగుఁ; బై
గడివాఁడే పనికగుఁ దన। గడి వాఁ డరియైనఁ, దనకె గడి కావఁబడున్. 266

గడివాఁడు = తన యెల్ల కవలిరాజు, చెడునయేని = తప్పక చెడునెడల, చెడఁజేయుట తగున్ = చెటునట్లే చేయుట నీతి, చెడఁడయేని = చెడనివాఁడుగా నుండెనేని, చెల్మియే తగున్ = వానితో స్నేహమే తగును, తన గడివాఁడు = తన యెల్లనంటినరాజు, అరియైనన్ = తనతోడి చెలిమి నొల్లక తనకు విరోధియైనచో, పనికిన్ = వానిని అణఁగఁ గొట్టుటకు, పైగడివాఁడే = వానిదేశమునకు అవలనుండు రాజే, అగున్ = ఉండును, తనకె గడి కావఁబడున్ = తనకై యె గడిరక్షింపఁబడును.

నీదేశము వెంబడి నుండురాజు నీయనంతరుఁడు చెడునేని వానిం జెడనిచ్చుటయే సరి. చెడఁడేయేని వానితో చెలిమియే సరి; వాఁడు విరోధించెనేని తదనంతరుఁడు వానిని పని దీర్చును, తదనంతరుని విరోధించి వానితో పోరాటములో చిక్కుకొనిన యనంతరుఁడు తన యెల్లజోలికి రాఁడు.

'అరి ర్మిత్ర మరే ర్మిత్రం మిత్ర మిత్ర మతః పరం।
తథారిమిత్ర మిత్రం చ విజిగీషోః పురః స్థితాః.' కామంద.

తే. రాష్ట్ర మెరియింపు, కొనుము దుర్గములు, తదవ
రోధ మగపడ్డఁ బుట్టింటిరూఢి నెరపు,
పరుసములు తద్రిపులరాయ బారు లెదుటఁ
బలుకకుము, సంధి యొకవేళ వలసియుండు. 267

రాష్ట్రము = పగతుని దేశపుఁ బ్రజలను, ఎరియింపుము = కష్టములపాలు జేయుము, (అతని) దుర్గములు, కొనుము = పట్టుకొనుము, తత్ అవరోధము = వారిరాణులు, అగపడ్డన్ = దొరకిరేని, పుట్టింటిరూఢిన్ = వారికి వారిపుట్టింట నెట్టు జరుగునో ఆమర్యాదను, నెరపు = జరుపుము, ఒకవేళ శత్రురాజుతో, సంధి = చెలిమి, వలసియుండును, (కావున), తత్ రిపుల రాయబారుల ఎదుటన్ = ఆ శత్రురాజులరాయబారులతో, పరుసములు = (ఆ రాజులం గూర్చి) క్రూరవచనములు, పలుకకుము.

'అవరోధము' - 'అవరోధ స్త్రిరోధానే రాజదారేషు తద్గృహే' మేదిని. - జాత్యేకవచనము. 'అగపడు' - అగ్గపడు - స్వాధీనపడు - ''ముంగికి గూబకు నగపడి। యంగంబులు వడఁకు చున్నయవి'' - శాంతి. 3(206) అని శ. ర.— ''హితుఁడగు మంత్రిం గుటిలుల। యతి కపటో

పాయయులకు నగపడి చెఱుప। న్నతిఁ దలఁతురె'' శాంతి. 3(78)_అగపడు _ అగ్గపడు=అగ్గమగు _ ''అగ్గమయ్యెను లోనయ్యె ననఁగ స్వవశ। మయ్యె ననుట దనర్చు వేదాంతవేద్య''. ఆం. భా. ''చిక్కుపడియె దొరకెఁ జేపడె నగపడెఁ। దవిలెఁబట్టుబడియెఁ దగులుపడియె। వచ్చెనన గృహీత మయ్యె ననం దగు'' ఆం. భా. ''వైరియవరోధ మగ్గమయిన ఫుట్టింటి రూఢినడపు'' అను నీతి వాక్యము నతిక్రమించి కృష్ణరాయని యల్లుఁడు రామరాజు ఏమయినదియు అతని పాటువలన దక్షిణాపథ హిందూరాజ్యము ఏమయినదియు లోకవిదితము. హిందువుల కందఱకును శోచ్యమును అవమానకరమును అగు నాతని యీ యపకృష్టవర్తనమును నాటక మల్లి యాడించుచున్న కవి తల్లజాలయొక్క రసజ్ఞతకు వలసినంత యాశ్చర్యపడఁగలమా !

ఆ. అభిచారి ఘనగరాంబుదూషితరుజ్ని। రంతరాద్రిగహనదంతురోగ్ర [268
కీకటోర్వి మేరుగిరిసమార్థము వచ్చు। నేనిఁ జొరకు, పంపె యిడుము కొనఁగ.

అభి...ర్విఁ _ అభిచారి = మారణాదిక్రియలు సేయువారిచేత _ ఘన = సాంద్రమును _ గరఅంబు=విషయుక్తమయిన నీళ్లచే _ దూషిత = చెఱుపఁబడినదియు _ రుక్ నిరంతర=రోగముల చేత క్రిక్కిఱిసినదియు _ అద్రిగహనదంతుర=కొండలచేతను వనములచేతను నిండుకొన్నదియు _ ఉగ్ర=క్రూరమయిన _ కీకట=మ్లేచ్ఛులుకలదియు (నైన)_ ఉర్విఁ _ భూమియందు,(దేశమందు) మేరు గిరి సమ అర్థము=మేరు పర్వతముతో సమానమయిన ధనము, వచ్చునేని(ఁ)=దొఱకునట్లు న్నను, చొరకు = ఆదేశములో నీ వడుగు పెట్టకుము. కొనఁగఁ = ఆదేశముం బట్టుటకు, పంపె ఇడుము = ఒకసేనాభాగము నే పంపుము.

'అభిచార' _ 'హింసాకర్మాభిచారః స్యాత్' అమ. _ 'ద్వేమారణాదిక్రియాయాః' రామా శ్రమి. అభిచార మే అభిచారము; అది కలవాఁడు అభిచారి, హోమాదిక్రియలచేత చంపువాఁడు._ 'గరము'.__'స్థావరం జఙ్గమం చేతి విషం ప్రోక్త మకృత్రిమం। కృత్రిమం గరసంజ్ఞం తు క్రియతే వివిధౌషధైః' వాగ్భటము.

క. రాణింపఁ బల్కి తనపని। జాణై కొనుఁ, గొలుచు సంతసపుఁదఱిఁ, దొలఁగుం
ద్రాణ చెడఁ గవుడుమానిసి;। నాణె మెఱుఁగ బచ్చుగాఁగ నరపతికిఁ దగుఁ.

కవుడుమానిసి = కపటము గలమనుష్యుఁడు, రాణింపఁ = మనోరంజకముగా, పలికి = ఇచ్ఛకము లాడి, జాణ ఐ= నేర్పరియై, తనపని కొనుఁ=తనకోరికను నెఱవేర్చుకొనును, సంతసపుఁ దఱిఁ = ప్రభువు ఉత్సాహవంతుఁడై యున్నప్పుడు (అనఁగా తనవలన నేమియు ప్రభువునకు కావలసినపని లేక_తనకోర్కెలను ప్రభువుతీర్చు సమయమున), కొలుచుఁ=ప్రభువును సేవించును, త్రాణచెడఁ=ప్రభువు బలిమి తప్పినా, తొలఁగుఁ = ప్రభువును విడిచిపోవును, నాణెము = అట్టిసేవకుని యోగ్యత అనెడు నాణకమును, ఎఱుఁగఁ = ముందే తెలిసికొనుటకు, నరపతికిఁ = రాజు, బచ్చు కాఁగఁ తగుఁ = నాణెము చెల్లునో చెల్లదో చూచినవెంటనే తెలిసికొనునట్టి సరాబువలె, నేర్చియుండవలయుఁ. _ పరిణామాలంకారము.

'త్రాణ' _ త్రాణము _ హింసాదిగణోచితమగు పాఠ్కకములోపము _ 'ఆర్తత్రాణాయ వ శ్శస్త్రం న ప్రహర్తు మనాగసి.' శాకుంతల. 'నాణెము'_నాణకశబ్దభవ._'ఏసా నాణక మోషికా మ కశికా మత్స్యోదికా బాసికా' మృచ్ఛకటి. _ 'తులా శాసన మానానాం కూటకృన్నాణ కస్య చ' _ ఇతి స్మృతిః _ అని ప. సం.

సీ. తజ్జ్ఞమండలిఁ గూర్చి, ధాతువుల్ దెలిసి, హే।మాదులఁగొని, ప్రకృత్యనుగుణాల్ప
జీవనాహృతులచేఁ జెలఁగి, మహాబలో। ద్రేకంబు మర్దన రిత్తఁజేసి,
స్నేహార్ద్రుఁ డగుచు నశేషంబుఁ బోషించి, । నరవర్ణములతప్పసరణు లుడిపి,
సతతద్విజప్రతిష్ఠాశాలియై బలి। యించుపట్టులు బలియించి, పలుచఁ
తే. జేయుపట్టులు పలుచఁగాఁ జేసి తేజ। మెసఁగ శోధన మఱవక యెసఁగ వలయు
సాంగరాజ్య మొకెత్తుగ స్వాంగరాజ్య। మొక్కయెత్తుగ నృపతి యాయుష్యపరత.

నృపతి = రాజు, ఆయుష్యపరతన్ = తన యాయుస్సుయొక్క హితము కోరినవాఁడై - తత్ జ్ఞ = దాని దాని నెఱిఁగిన వారియొక్క (లోహాదుల స్వరూపాదుల నెఱిఁగిన వారియొక్క, రోగస్వరూప చికిత్సాదుల నెఱిఁగిన వైద్యులయొక్క) - మండలిన్ = సమూహమును, కూర్చి = రప్పించి, ధాతువుల్ = కనకలోహాదులను - వాతపిత్తశ్లేష్మములను, తెలిసి, హేమాదులు = (ఖన్యాదులనుండి) సువర్ణాదులను - స్వర్ణభస్మము లోనగుమందులను, కొని = స్వీకరించి (సేవించి), ప్ర... చేన్ - ప్రకృతి = ప్రజలకు - దేహతత్త్వమునకు - అనుగుణ = అనుకూలమయిన - అల్పజీవన = జీవన స్వల్పభాగములను - మితభోజనములను - ఆహృతులచేన్ = కైకొనుటచేత - భుజించుట చేతను, చెలఁగి = వర్తించి, మ...బు - మహాబల = కడుబల్లిదులయొక్క - వాతముయొక్క - ఉద్రేకంబు = ఉద్రిక్తవర్తనమును - ప్రకోపమును, మర్దనన్ = దండనచేతను - ఒడలు పట్టించుకొనుటచేతను, రిత్త చేసి = వ్యర్థపఱిచి - నిర్మూలింపంజేసి, స్నే...డు - స్నేహ = అనురాగముచేత - నూనెచేత, ఆర్ద్రుఁడు = చల్లనివాఁడు - తడిసినవాఁడు - (అనఁగా అభ్యంగము చేయించుకొన్నవాఁడు), అగుచున్, అశేషంబు = ఎల్లజనులను - ఒడలినెల్ల, పోషించి = ప్రోచి, పుష్టి పొందించి, నర = మనుజులయొక్క - వర్ణముల = జాతులయొక్క - తప్పసరణులు = దుష్పథ ప్రవర్తనములును - (నరన్ = పలితమును - వర్ణముల = ఒడలి వన్నెలయొక్క - తప్పసరణులు = తప్పిన విధములను), ఉడిపి = మాన్చి, స...లి - సతత = ఎల్లప్పుడును - ద్విజ = బ్రాహ్మణులయొక్క - ప్రతిష్ఠా = పూజచేత - శాలి = ఒప్పుచున్నవాఁడు (సతత = ఆమరణము - ద్విజ = దంతముయొక్క - ప్రతిష్ఠా = స్థిరత్వముచేత - శాలి = ఒప్పెడువాఁడు), ఐ, బలియించు పట్టులు = జనులను హెచ్చుచేయ (= చేర్ప) వలసిన ప్రదేశములను - పుష్టి నొందింపవలసిన దేహావయవములను, బలియఁజేసి = జనసమృద్ధములం గావించి - పుష్టి నొందించి, పలుచఁజేయు పట్టులు = జనమును తగ్గింపవలసిన తావులను - కృశములుగా నుండవలసిన దేహావయవములను, పలుచఁజేసి = అల్పజనంబులం గావించి - కృశములనుగాఁ జేసి, తేజమెసఁగన్ = పరాక్రమము మీఱ - దేహదీప్తి యొప్ప, శోధన = దేశమును నిష్కంటకముగా చేయుటను - దేహమును శుద్ధి చేసికొనుటను, మఱవక, సాంగరాజ్యము = స్వామ్యాద్యంగములతోఁ గూడుకొన్న దొరతనము ఒకయెత్తును, స్వ అంగరాజ్యము = తనదేహముపై దొరతనము (అనఁగా దేహము బడలక కర్తృత్వమ మగుట), ఒకయెత్తుగన్ = రెండును సమానముగా, ఎసఁగవలయున్ = వర్ధిల్లవలయును.

'హేమాదులు':—

'సువర్ణం శీతలం వృష్యం బల్యం గురు రసాయనం
కాన్తికృచ్చ విపాస్నాద త్రిదోష జ్వర శోష జిత్'- మదనపా.

'ధాతువులు':—

'రసాదయస్సప్త కఫాదయ స్త్రయో...లోహం స్వభావః కనకం చ ధాతవః' - నానా. 'ప్రకృతి'—'ప్రకృతి ర్గుణసామ్యేస్యా దమా త్యాది స్వభావయోః। యోనా లిఙ్గే పౌరవర్గే— మేదిని. - 'స్నేహ' - 'అబ్ధిశేషగుణే స్నేహ స్తైలసౌహార్దయో రపి' - నానా. 'మహాబ...జేసి' - ''అభ్యఙ్గ మాచరే న్నిత్యం స జరాశ్రమవాతహా'' వాగ్భట. 'ద్విజ'-'దన్త వి ప్రాణ్డజాః'-అమ. 'నరక్ ' - 'చూర్ణం శ్వదంష్ట్రామలకామృతానాం లిహాన్ ససర్పిర్మధు భాగ మిశ్రం। వృషః స్థిరః కాన్త వికారదుఃఖః సమాః శతం జీవతి కృష్ణకేశః' వాగ్భట.

రాజు తన జీవితకాలమున సుఖముగా రాజ్యము జరుగుటకు గాను, తెలిసినవారివలన, తన దేశములో, స్వర్ణాది లోహముల గనులెక్కడ నున్నవో, కనిపట్టి, స్వర్ణాదిలోహములను గ్రహించి, ప్రజలయాదాయములో కొంచెపాటియే పన్ను గొనుచు, పొగరెక్కిన బల్లిదులను దండనచేత అణఁగఁ ద్రొక్కుచు, దయ గలవాఁడై, ఎల్లవారిని పోషించుచు వర్ణాశ్రమధర్మములను తప్పి పోకుండ కాపాడుచు సతతము బ్రాహ్మణులను గౌరవించుచు, జనహీన ప్రదేశములకు జనసమృద్ధి కలిగించి, చోటుచాలని ప్రదేశము లందలి జనులను జనులు లేని ప్రదేశములకుఁ బంపుచు, క్షుద్ర శత్రువులను నాశనముచేయుచు, సమృద్ధ మయిన రాజ్యమును తన దేహముతో సప్తాంగసమాన ముగా కాపాడుకొనవలయును.

రాజు తనయాయుస్సునకు హితము కోరినవాఁడై ధాతువులు తెలిసిన వైద్యులచేత ధాతు స్థితిని తెలిసికొని, స్వర్ణ భస్మాది భైషజ్యములు సేవించుచు, దేహమునకు అంతటికిని పుష్టి కలిగించు కొనుచు, బలియవలసిన భుజహృదయా ద్యవయవములు బలియునట్లును, కృశముగా నుండవలసిన మధ్యాద్యవయవములు సన్నపడునట్లును, వ్యాయామాదులు గావించుచు, దేహశుద్ధి ఏమఱక, తన దేహమును తన రాజ్యమును సమానముగా కాపాడుకొనవలయును. - శ్లిష్టోపమాలంకారము.

సీ. సౌఖశాయనిక భిషక్పూర్వకము కల్య। వేళఁ గార్తాంతిక ద్విజులగోష్ఠి,
జాము వోవ నమాత్య సామంతపూర్వకం। బర్థార్జనస్థకాయస్థగోష్ఠి,
దినమధ్యమమున మర్దనమల్లపూర్వకం। బగు సూదసూపకృన్మృగయుగోష్ఠి,
యపరాహ్ణమున దేవ తార్చనాపూర్వకం। బార్యధర్మాధికృద్యతులగోష్ఠి,
తే. భుక్తిమీఁదవిదూషక పూర్వకము పు। రాణకవిగోష్ఠి, చారపూర్వకము సంజ
జాము గాయకగోష్ఠి, నిశన్సుషుప్తి। పూర్వకము ప్రేయసీగోష్ఠి పొసఁగుఁ బతికి.

పతికిన్ = రాజునకు, కల్యవేళన్ = ప్రాతః కాలమునందు, సౌ...ము - సౌఖశాయ నిక=సుఖముగా శయనించితివా అని యడుగువారు - భిషక్=వైద్యులు - పూర్వకము=మొదలుగా, కార్తాంతిక ద్విజుల గోష్ఠి=దైవజ్ఞులైన (జ్యోతిష్యులైన యనుట) బ్రాహ్మణులతోడి సల్లాపము - జాము=ఒకయామము, పోన్=జరిగిన తర్వాత, అ...బు - అమాత్య=మంత్రులు - సామంత= దొరలు - పూర్వకంబు = మొదలుగా, అ...ష్ఠి - అర్థ = ధనముయొక్క - అర్జన = సముపార్జనట యందు - స్థ = ఉన్నట్టి కాయస్థ = కరణాలయొక్క - సల్లాపము, దినమధ్యమునన్ = రెండు జాముల తర్వాత, మర్దనమల్ల పూర్వకంబుగన్=ఒడలునలుపుట, జెట్టులు మొదలుగా, సూ...ష్ఠి - సూద=వంటవాండ్రు - సూపకృత్=పప్పువండువాండ్రు - మృగయు=వేఁటకాండ్రు - వీరితో -

సంగతి; అపరాహ్ణమునఁ = మధ్యాహ్నముమీఁద, దేవతాఅర్చన పూర్వకంబు = దేవతాపూజ మున్నుగా, ఆ...ష్ఠి - ఆర్య = పెద్దలయొక్కయు - ధర్మాధికృత్ = ధర్మాధికారులయొక్కయు - యతులు=సన్న్యాసులయొక్కయు - గోష్ఠి=సాంగత్యము; భుక్తిమీఁదన్ - భోజనమైన తర్వాత, విదూషక పూర్వకము = హాస్యగాఁడు మున్నుగా, పురాణ కవిగోష్ఠి = పురాణములు చెప్పువారి యొక్కయు కవులయొక్కయు సభ; సంజజాము = సంధ్యాయామము, చారపూర్వకము = వేగులు మొదలుగా, గాయకగోష్ఠి = గాణలసభ, నిశన్ = రాత్రియందు, సుషుప్తిపూర్వకము = నిద్ర మొదలుగా, ప్రేయసీ గోష్ఠి = కాంతతో సల్లాపము, పొసఁగున్ = ఒప్పును.

రాజునకు దినచర్య ఇట్లుండవలయును - ప్రాతఃకాలమందు సుఖనిద్ర నడుగువారును వైద్యులును, జ్యోస్యు లగు బ్రాహ్మణులును రాజును దర్శింపవలయు. రాజు వారితో సల్లపించి యారోగ్యమునకును గ్రహానుకూల్యమునకును వలయు విశేషములు ఎఱుంగవలయు; జాముప్రొద్దు ఎక్కినంతట మంత్రిసామంతులతోను ధనార్జననియుక్తు లయిన కరణాలతోను కొంతసేపు గోష్ఠినుండి మంత్రాలోచనాదికము కావించి ఆయవ్యయవిశేషము లెఱుంగవలయును. అంగమర్దనము, మల్లురతో వ్యాయామము, వంటవాండ్రతోను వేటకాండ్రతోను, తెచ్చిన మాంసములను తేవలసిన వానిని విచారించుకొని, తెచ్చినవానిని వండవలసిన ప్రకార విశేషములనుగూర్చి యాజ్ఞాపింపవలయును; అపరాహ్ణమున దేవతార్చన సమయాన పెద్దలతోను ధర్మాధికారులతోను సన్న్యాసులతోను సల్లాపము, భోజనానంతరము విదూషకుని వినోదమును, పౌరాణికులతో కవులతో గోష్ఠి; నాలవజామున చారులకు దర్శనము, పాటకచ్చేరి; రాత్రి సుఖనిద్ర ప్రేయసీ సల్లాపములు.

'సౌఖశాయనిక'-సుఖశయనం పృచ్ఛతీతి సౌఖశాయనికః. ఇట్లే సౌఖసుప్తికః-సౌస్నాతికః.

'యోగనిద్రాన్తవిశదైః పావనై రవలోకితైః
భృగ్వాదీ ననుగృహ్ణాన్తం సౌఖశాయనికా న్మునీన్.' రఘు. 10 (14).

'ఇతి సౌఖశాయనికానాం సూక్తగీతామృతరసం కర్ణపూరతాం నయన్' యశస్తిలకము. 2 (22 - 23) గద్యము. 'రోగహా ర్యగదఙ్కారో భిషగ్వైద్య శ్చికిత్సకే'—అమ.

'కార్తాన్తికో లక్షణజ్ఞః' వైజయంతి. 'స్యుర్మౌహూర్తిక మౌహూర్త జ్ఞాని కార్తాన్తి కా అపి' అమ. 'సభాసల్లాపయో ర్గోష్ఠీ' నానా. 'ప్రత్యూషోఽహర్ముఖం కల్యమ్' అమ. 'కాయస్థుఁడు' - 'లిపికరవృత్తౌ జాతిభేదేచ' సర్వ. సం. "కాయస్థ ఇతి లక్ష్మీమాత్రా" ముద్రా. 'కాయస్థో లేఖకః' అని దానిటీక.

'స్యా న్మర్దనం సంవాహనమ్.' అమ. - 'మల్లః పాత్రే కపోలే చ మత్స్యభేదే బలీయసి'. మేదిని.

'సూపకారా స్తు బల్లవాః । ఆరాళికా ఆన్ధసికాః సూదా ఔదనికా గుణాః' - 'మృగయుర్లుబ్ధక శ్చ సః' - అమ.

సూదసూపకారులకు భేదము నిఘంటువులలోఁ గనఁ బడకున్నను, ఇట రెండుపదములు భిన్నవాచకములుగాఁ బ్రయుక్తములు - సూప మన్నం బ్రప్పుగాన తదాదులు సూపకారుఁడును భక్ష్యవిశేషములు సూదుఁడును చేయునట్లుగా భేదము గ్రహింపవచ్చును.

'ప్రాహ్ణోపరాహ్ణమధ్యాహ్నా స్త్రిసంధ్యమ్,'
'యేనిర్జితేన్ద్రియ గ్రామా యతినో యతయ శ్చ తే' - అమ.

విదూషక - "కుసుమవసన్తాద్యభిధః కర్మవపుర్వేషభాషాద్యైః
హాస్యకరః కలహరతి ర్విదూషకః స్యాత్ స్వకర్మజ్ఞః" సా. ద.
"నటవిటగాయక గణికా । జ్యోతిషముఖకన్దరాణియదివస్యుః
వైయాకరణకిరాతా । దపశబ్దమృగాః క్వను యాన్తి."

క. హితులు హితాహితులు సదా । హితులును నై రాజునెడల నిటు త్రివిధములన్
క్షితి ననుచరు లుందురు సం । తతముల్; మఱి వారిఁ దెల్పెదన్ విను మనఘా. 272

అనఘా = ఓయిపాపరహితుఁడా, రాజునెడలన్ = రాజుంగూర్చి, అనుచరులు = సేవకులు, సంతతముల్=ఎప్పుడును - హితులు=ఆప్తులు, హిత అహితులు=ఆప్తులును అనాప్తులును (ఉభయగుణములుం గలవారు), సదా అహితులును = ఎప్పుడును అనాప్తులే, (అని), త్రివిధములన్ = మూఁడు తెఱఁగులవారుగా, ఉందురు, మఱి = ఇఁకను, వారిన్ తెలిపెదన్ = వారి స్వరూపములను వివరించెదను వినుము.

చ. హితులు భిషగ్గ్రహజ్ఞబుధబృంద కవీంద్రపురోహితుల్ హితా
హితులు ధనార్జనాదినృపకృత్యనియుక్తులు వెండి కేవలా
హితులు దశావశార్పితసమృద్ధరమాహరణేచ్ఛు; లౌటనా,
హితమును నట్లు గాఁ జతురవృత్తిఁ జరించుట నీతి తేనికిన్. 273

తేనికిన్=రాజునకు, భిషక్ గ్రహజ్ఞబుధబృంద కవీంద్ర పురోహితుల్=వైద్యులు జ్యోతిషికులు విద్వత్సమూహములు కవీశ్వరులు పౌరోహితులు, హితులు=ఎప్పుడును తేని మేలుకోరువారు, ధనఅర్జనఆదినృపకార్య నియుక్తులు=ధనముకూర్చుటలోనగు రాచకార్యములందు నియమింపఁబడినవారు, హితాహితులు = హితులు నగుదురు అహితులును అగుదురు; వెండి = మఱి, దశా...లు - దశావశ = తమయొక్క యవస్థకు వశ్యులై - అర్పిత = రాజున కీయఁబడిన - సమృద్ధ = నిండారు - రమా = సంపదను - ఆహరణ = మరల అతనివలననుండి రాఁబట్టుకొనుటయందు - ఇచ్ఛులు = కోర్కికలవారు, కేవల అహితులు = ఎప్పుడును అనాప్తులే, ఔటన్ = ఇట్లగుటంబట్టి, తేనికిన్=రాజునకు, అహితమునున్=ఆయాపూర్వోక్తులయందు తాను చూపునట్టి యాప్తతయును, అట్లకాన్=వాస్తవము వాస్తవావాస్తవము కేవలావాస్తవమునుంగా, చతురవృత్తిన్=చదురుమెయి, చరించుట = తాను నడుచుకొనుట, మేలు = శ్రేయము.

రాజునకు వైద్యులు జ్యోతిషికులు పండితులు కవులును పురోహితులును, ఎప్పుడును మేలే కోరుచు చేయుచు నుందురు. ధనార్జన లోనగు రాచకార్యముల యధికారులు హితులునగుదురు; రాజద్రవ్యమును హరించుటచేతను కనిపట్టి దండించునోయను భయముచేతను అహితులు నగుదురు; ఎవరి ధనసమృద్ధిని వారి దుర్వృత్తినడంచుటకుఁగాను రాజు స్వీకరించియున్నాఁడో వారు ఎట్టులైన నాతనివలన మరల దానిం బడయుటకు కోరుచు అతనిని మదిలో ద్వేషించియే యుందురు. కావున ఈమూఁడు తెఱఁగుల యనుచరులవిషయమై తానును హితుఁడు హితాహితుఁడు కేవలాహితుఁడుగా నడచుచు పైకి హితుఁడుగానే అగపడుచు నేర్పుమెఱసియుండుట శ్రేయము.

ఆ. పాత్రభూతు లెస్స పరికించి, యతఁడడు
గకయు నొకఁడు చెప్పకయు మునుపుగఁ

బనసపండ్లు దిగిన పరిగ, స్వప్నము గన్న
నెఱిగ, నొసఁగి వెఱఁగుపఱుచు టొప్పు. 274

పాత్రభూతుఁ=సత్కారమునకు అర్హుఁ డగునని, లెస్స పరికించి=చక్కఁగా కనిపట్టి, చెప్పకయును=మునుపు=రాజు నీకు సత్కారము చేయు నున్నాఁ డని అతనితో ఎవ్వఁడును చెప్పక ముందే, పనసపండ్లు దిగిన పరిగఁ=ఉన్నట్టె ఉండి ఒకక్షణములో పనసచెట్టునిండ పనసపండ్లే దిగఁబడిన నెట్లుండునో ఆవిధముగాను, ఒసఁగి = ఇచ్చి, వెఱఁగుపఱుచుట = ఆశ్చర్యపెట్టుట, ఒప్పుఁ = తగును.

పాత్ర మయినవానిని అట్టివాఁ డని చక్కఁగా తెలిసికొని, అతనికి, ముందుగా ఏవిధమ నను తెలియ నీక, ఒక్కుమ్మడిగ తలంపునకు అందనంత ద్రవ్యజాతమును, ఒసంగి, ఆశ్చర్య మగ్నుని చేయుట తగును. అభూతోపమ. 'పనసపండ్లుదిగిన పరిగ' - కడుమెండుగా కోర్కికి మించిన ప్రియద్రవ్యజాత మనుట.—'స్వప్నము గన్న నెఱిగ' - ఆకస్మికముగా ననుట. - ఉపమ.

ఈ యుపదేశము కృతయుగ ధర్మాతీతముగా నున్నది:—

"అభిగమ్య కృతే దానం, త్రేతా స్వాహూయ దీయతే
ద్వాపరే యాచమానాయ, సేవయా దీయతే కలౌ." పరాశర.

"కృతే ప్రదీయతే గత్వా త్రేతాస్వానీయతే గృహే.
ద్వాపరే చ ప్రార్థయత, కలౌ వనుగమాన్వితే" బృహస్పతి.

"అభిగమ్యోత్తమందాన, మాహూయైవ తు మధ్యమమ్
అధమం యాచమానాయ, సేవాదానం తు నిష్ఫలమ్" పరాశర.

క. పితృదేవక్రియలను విధిఁ। బితృక్రియలె సూక్ష్మ లగుటఁ బితృభక్తుఁడ వై
శ్రుతిశీలతపశ్శాంతా। చ్యుతభక్తుల కొసఁగి పనుపు మున్నతగతికిఁ. 275

విధిఁ=శాస్త్రముచేత, పితృదేవక్రియలఁ=పితృక్రియలు (కవ్యములు)ను దేవపూజలు=(హవ్యము)ను నను నీ రెండు తెఱఁగుల కర్మలలో, పితృక్రియలె = పితృప్రీతికరములైన శ్రాద్ధములే, సూక్ష్మలు = సూక్ష్మబుద్ధితో నిర్వహింపవలసినవి, అగుటఁ = అగుటవలన, పితృభక్తుఁడవు ఐ=పితృదేవతలయందు భక్తిగలవాఁడ వై, శ్రుతి...కుఁ - శ్రుతి=వేదాధ్యయనము - శీల= సదాచారము - తపః=వ్రతానుష్ఠానము - వీనిచేతి - శాంత=శమముగలవా రయిన - అచ్యుతభక్తులకుఁ = విష్ణుభక్తులకు, ఒసఁగి = శ్రాద్ధదేయమును ఇచ్చి, (నీపితృదేవతలను) ఉన్నత గతికిఁ పనుపుము = ఊర్ధ్వలోకములకు పంపుము.

హవ్యములకన్న కవ్యములే సూక్ష్మధర్మము లగుటచేత, వేదాధ్యయన సదాచార చాంద్రాయణాదివ్రతములచే శాంతచిత్తు లయిన వైష్ణవులకు శ్రాద్ధ(దేయ)ముల నిచ్చి నీపితృదేవతకు ఉత్తమగతిం గలిగింపుము, అధముల కిచ్చినయెడల శ్రాద్ధము ఫలింపదు; పితరులకు ఉత్తమగతి కలుగదు. కవ్యము నుపేక్షించిన మహాప్రత్యవాయము కలదు; హవ్యము ఫలింపదు. యజ్ఞముసేయనివాని నేమియు నవరుగాని తద్దినము మానినవానిని ఇంటికి రానీయరుగదా.

'పితృపూజసమగ్రము దై । వతపూజనమునకు మనుజవల్లభ, పితృదే
వతలఁ గొనియాడుదురు దే । వతలాదిగఁ గల్గు నెల్లవారలు భక్తిఁ.' అనుశా.

'దైవికకృత్యంబులను । భూవర భూసురుల నూత్మముగ శోధింపం
గావలదుగాని పితృవూ । జావిధికి బరీక్షవలయు సమ్యగ్భంగిన్.' అను శా. 3 (171.)

క. దానము ద్విజరక్షణకును । జ్ఞానము నిజరక్షణకుఁగ శరణము చొరు మెం
తే; నారాయణు 'రాజ్యా । న్తే నరకం ధ్రువ' మటంట' దీఱునె యొంటన్. 276

దానము=ఉదకస్పర్శ పూర్వకముగా నీవు ఇచ్చెడియీవి, ద్విజరక్షణకున్ = బ్రాహ్మణుల ప్రోపునకును, జ్ఞానము=పరతత్త్వస్వరూపము నెఱుంగుట, నిజరక్షణకునున్=ఆత్మరక్షణమునకును, కాన్ = అగుచుండఁగా, ఎంతేని = మిక్కిలి, భక్తితో, నారాయణున్ శరణము చొరుము= శ్రీ విష్ణుని రక్షకునిగా నాశ్రయింపుము; రాజ్యాన్తే=రాజ్యము తుదియందు, నరకం=రౌరవాది నరకప్రాప్తి, ధ్రువమ్=తప్పదు, అటంట=అనువాక్యమునం జెప్పఁబడిన యనుభవము, ఒంటన్= నారాయణాశ్రయణమునం దక్క మఱియొకయుపాయముచే, తీఱునె=తప్పిపోదు.

నీవు ధారాపూర్వకముగా చేయునట్టి షోడశమహాదానములు బ్రాహ్మణ పోషణమునకును నీయొక్క పరతత్త్వజ్ఞానము నీక్షేమమునకును అగునట్లుగా, వర్తించుచు, రాజవైనందున జ్ఞానాజ్ఞానపూర్వకరాష్ట్రకృత స్వకృతాది బహుపాప సముచ్చయము కతంబున నీకు రాజ్యాంతమునందు తప్పక కలుగునట్టిదైన నరకపాతమునకు నివృత్తి కొఱకు శ్రీమన్నారాయణుని చరణములను శరణముం బొందుము. దానం దప్ప వేఱొంట ఆనరకము తప్పదు.—

"దశ సూనాసహస్రాణి అహ్నా రాజా కరోతి వై।
తాన్యేవ కురుతే రాత్రౌ ఘోర స్తస్య పరిగ్రహః"—హారీతస్మృతి.

తే. ఆలిపతిభక్తి, స్త్రీపుంసపాళి వావి, । యతి వశిత్వము, దిగుజాతు లగ్రజాతి
ననుసరించుట, హితవృత్తి నధిపునకి।భృత్యుఁడొదవుట, నృపదండభీతిఁ జుమ్ము.

ఆలిపతిభక్తి=భార్యభర్తను భక్తితో ననువర్తించుట, స్త్రీపుంసపాళివావి = స్త్రీ పురుషుల సమూహము వావి (నతిక్రమింపకుండుట), యతి వశిత్వము = సన్న్యాసి ఇంద్రియనిగ్రహము కలవాఁడై యుండుట, దిగుజాతులు = క్రిందిజాతివారు, అగ్రజాతిన్ = తొలిజాతివానిని, అనుసరించుట = అనువర్తించుట, భృత్యుఁడు = సేవకుఁడు, అధిపునకిన్ = దొరకార్యమునకు, హితవృత్తిన్ = అనుకూలమైన వర్తనతో, ఒదవుట = ఉపయోగపడుట, ఇవన్నియు, నృపదండభీతిఁ జుమ్ము=రాజదండనవలని భయముచేతఁ జుమా - కావున అతిక్రమములను తప్పక దండించుచుండవలసిన దనుట.

"అదణ్డ్యాన్ దణ్డయన్ రాజా దణ్డ్యాంశ్చైవా ప్యదణ్డయన్
అయశో మహ దాప్నోతి నిరయం చాధిగచ్ఛతి."

సముచ్చయాలంకారము:—

"అగువర్ణింపనేకము। యుగపద్భావాశ్రయము సముచ్చయమున నీ
పగతురు వెఱతురు పఱతురు। వగతు రని విడుదురు పుట్టమై నిలుతు రనిన్." అలం.

ఆ. చంపిధార్మికుండు, సతిఁబొంది మఱి బ్రహ్మ। చారి, బొంకి సత్యశాలి, యార
గించి సదుపవాసి, కేడించి శూరుఁడు,। చింది ధనియు, నగు విచిత్రసరణి. 278

(రాజు), విచిత్రసరణిన్ = వింతప్రకారముచేత (వింతగా), చంపి=(వధ్యులను) సంహరించి, ధార్మికుండు=ధర్మ మాచరించువాఁడును (వధ్యులను వధించుటయే ధర్మాచరణ మనుట),

మఱి = మఱియు - సతిన్ = సాధ్వియగు భార్యను, (పర్వాది వర్జముగా ఋతుకాలమందు) - పొంది - బ్రహ్మచారి = బ్రహ్మచర్య వ్రతస్థుఁడును (అట్లు నియతి గలిగియుండుట బ్రహ్మచర్యమే యనుట), బొంకి = (ఒకనిప్రాణము కాపాడుటలో నగు సన్నిమిత్తములచే), అనృతమాడి, సత్యశాలి=సత్యముచే ప్రకాశించువాఁడును - (ఆబొంకు సత్యమువలె ఫలప్రదమనుట), ఆరగించి = (ఎప్పుడుపట్టిన నప్పుడెల్ల భోజనముచేయక రెండుపూటలే) భోజనముచేసి - సదుపవాసి = మంచి యుపవాసములు చేయువాఁడు - (అనఁగా ఆభోజననియమము ఉపవాసములో సమానఫల మనుట), కేడించి = (పెద్దలమీఁదికి నడవక) తొలఁగి - శూరుండున్ = వీరుఁడును (పెద్దలమీఁద పోరకుంట శూరులను కూల్చుటతో సమానమనుట), చింది=ధనమును (సత్కార్యములకై)వ్యయించి - ధనియు=ధనవంతుఁడును (రాజు సద్వ్యయముచేసినధనముచేత ధనిగాని, బొక్కసములో ధనము మూల్గుచుండుటచేత ధనిగాఁడు-అనుట) - విరోధాభాసాలంకారము.

"తొలుత నగపడి విరోధ మ। వల నర్థాకలనమువలన నడఁగినన్
బొలుచు విరోధాభాసము। చెలఁగు శివుం డయ్యు నితఁడు శ్రీపతియై నాన్." అలం.

'చంపి ధార్మికుండు'—

"నదణ్డయే దదణ్డ్యాన్ యః। సమ్యగ్దణ్డ్యాంశ్చ ఘాతయేత్
ఇష్టం స్యాత్ క్రతుభి స్తేన సమాప్తవరదక్షిణైః." యాజ్ఞవల్క్యః.

"గరదుని గృహదాహకు మం। త్రరహస్యవిభేది నాతతాయిఁ బరసతీ
హరు బంధుఘాతిఁ బరధన। హరణపరునిఁ జంపి పుణ్యుఁడగు నృపుఁ డనఘా" శాంతి.

"తనతోఁ దుల్యుం డైనను। మనుజాధిప యధికబలసమగ్రత్వము గ
ల్గిన నని శత్రు నివధియిం। చిననరపతి పుణ్యలోకసిద్ధిం బొందున్. శాంతి. 5 (516)

"పరబలముపై నడరి సైత్తురు వత్తులు వాఱఁజంపుదురు దురమునన
ప్పురుసఁదనంబును; బుణ్యో। త్తరమని వేదములు సెప్పు దనుతరమధ్యా" అనుశా. 5 (64).

'సతిఁబొంది సద్బ్రహ్మచారి':—

"పంచదశిని జతుర్దశిఁ బద్మమిత్ర। వసుతిథుల జన్మ తిథులందు వలయు బ్రహ్మ
చర్య, మడుగులొండొంటితోఁ జనదు తోమ, । దోషములు కొండియుముక్రూరభాషణంబు".

"ఋతౌ వృతౌ స్వదారేషు సంగతి ర్యా విధానతః।
బ్రహ్మచర్యం త దేవోక్తం గృహస్థాశ్రమవాసినామ్।
రాజ్ఞ శ్చైవ గృహస్థస్య బ్రహ్మచర్యం ప్రకీర్తితమ్." - యాజ్ఞవల్క్యోపనిషత్తు.

'బొంకి సత్యశాలి':—

సీ. "సత్యంబు వలుకుట సర్వధర్మములకు మిక్కిలి, యనృతంబు మేటిపాత
కము; తద్విశేషంబు గలదు; చెప్పెద, నొరునర్థంబుఁ బ్రాణంబు నపహరింపఁ
జూచుపాతకులతో నూనృతం బాడుట పాపంబు, బొంకులు వలికి యట్టి
వారి హింసించుట వరధర్మ; మిది యొక్కఁ డేల? భూతములకు హితము సేయు
తే. బొంకు లెల్లను ధర్మముల్; భూతబాధకంబు లగునిక్కములు పాతకములు వినుము.
శాంతి. 3 (45).

'ఆరగించి సదుపవాసి'—

వ. "అనశనవ్రతంబులందును జాలుకని తెఱం గెఱింగించెద.—

చ. "పగలును రేయుఁ గుడ్చి, జలపానము లోనుగఁ గుర్చునట్టి తు
ష్టిగ నొనరించి, మర్త్యుఁ డొకటిన్ నడుమన్ మతియొప్పు నంటకే
మి గలిని చాపముం బోరయమిం దలకొల్చుచు హోమకార్యముం
దగుమెయిఁ జేయుచున్న దిను తంగటిఁ జన్నగు నూర్ధ్వలోకముల్." అనుశా. 4 (164)

ఆ. ప్రణిధి స్వపురగృహియు, భాషావిదుఁడు ప్రణి। ధ్యంతరావిదుండు నగుచు నతఁడు
లింగమాత్రకృశుఁడు లిప్సాతిగద్రవ్య। దానధనియుఁ గాక తఱియఁ జొరఁడు.

ప్రణిధి= వేగువాఁడు, స్వపురగృహియున్ = తేని నగరమందు ఇల్లు గలవాఁడును, భాషావిదుఁడున్ = పెక్కు భాషలు తెలిసిన వాఁడును, ప్రణిధ్యంతర అవిదుండు = కడమ వేగులెవరికో ఎఱుఁగనివాఁడును, అతండు = ఆజనుఁడు, లింగమాత్రకృశుఁడు = ఎల్లలింగములును (అనఁగా గుర్తులును) లేనివాఁడును, అగుచున్ = కావలయును, (అతఁడు) లిప్సా అతిగ ద్రవ్యదానధనియున్ = కోరికను దాఁటి పోవునట్టి ధనమునొక్క యీవిచేత ధనికుఁడును (అతనిని రాజు వానికోరినంతకన్న హెచ్చుగా ఇచ్చి ధనికునిఁ గావింపవలయును), (అమితధన మిచ్చిననే గాని), తఱియన్ = అవృత్తియందుఁ జొచ్చుటకు, చొరఁడు = ఇచ్చగింపఁడు, - వేగుఁదనమునకు తగినవాఁడైయుండి విశేషధనముం గొన్నవాఁడే గాని యావృత్తికి రాఁడు. 'ప్రణిధిః ప్రార్థ నేచరే' అమ.

చరుఁడు తేనియూరనిల్లు గలవాఁడును నానాభాషావిదుఁడును తేనియితరచరుల నెఱుఁగనివాఁడును వారికి ఎఱుకపడని వాఁడునుంగా నుండవలయును. అతఁడు నానావేషములు ధరింపఁ గలవాడునుం గావలయు. అట్టివాఁడు అమిత ధనమిచ్చిననే గాని ఆపనికి రాఁడు; ఎంతధనమైన నిచ్చి అట్టివేగులను సంపాదించుకొనవలసినది అనుట.

ఇప్పద్యమున 'లింగమాత్ర కృశుఁ' డను పాఠంబును 'ప్రణి...దుండు=దేశాంతరపు వేగరులనుదాఁ దెలిసినవాఁడును' అను టీకయు విచారణీయములు. వేగులు సర్వలింగధారులుగాను ఒండొరుల నెఱుంగకయుండు నది యని నీతిసారము. ఈవిషయములు ముద్రారాక్షస నాటకమున సునిరూఢములు.

'అరులకడనిజభూమియం దనుజతనుజ। బాంధవామాత్యమిత్త్రులపాల వేష
ధరుల వేగులఁ గాఁ బెట్టి ధరణిభునకు।వలయు నొండొరు నెఱుఁగనివారిఁ గాఁగ.' శాంతి.

"తపస్విలిఙ్గినోధూర్తాః పణ్యశిల్పోపజీవికాః। చరాశ్చరేయుః పరితః పిబన్తోజగతాంమతమ్।
జడమూకాన్ధబధిరచ్ఛద్మానః షణ్డకా స్తథా।కిరాతావామనాఃకుబ్జా స్తద్విధాయేచకారకాః।
భిక్షుకాశ్చారణాదాస్యోనానాకార్యకళావిదః।అన్తఃపురగతావార్తామాహరేయురలక్షితాః"


"తీక్ష్ణః ప్రవ్రజితశ్చైవ సత్త్రీ విషద ఏవచ
ఏతేజ్ఞేయాస్తు సఞ్చారాః సర్వేనాన్యోన్య వేదినః." కామందకి.

'లింగమాత్ర'—"మాత్రంస్యా। దవధారణ కార్త్స్న్యయోః." నానా.

"శ్రియఃకురూణా మధిపస్యపాలనీం। ప్రజాసువృత్తిం యమయుఙ్క్త వేదితుమ్
సవర్ణిలిఙ్గీ విదితః సమాయయౌ యుధిష్ఠిరం ద్వైతవనేవనేచరః." భారవి.

"వర్ణిలిఙ్గీ... బ్రహ్మచారి వేషవా నిత్యర్థః" అని మల్లి-టీక.

క. తనుభృతి దమనజ సుకృతము। ధనదత్తిన కొనఁగవలయుఁ దత్త్వదృతుకమ
ర్దన మజ్జన భోజన లే। పన వసన ప్రసవవహన పరతం బతికిన్. 280



యామున ప్రభు రాజనీతి

పతిన్ = ధర్మపరిపాలన చేయు ప్రభువు, తత్...తన్ - తత్ = ఆయా - ఋతున్ = ఋతువులందు తగిన - మర్దన = సంవాహనము - మజ్జన = స్నానము - భోజన = ఓగిరము - లేపన = మైపూఁత, వసన = వస్త్రములయు - ప్రసవ = పువ్వులయు - వహన = తాల్చుట - వీనియందు, పరతన్ = ఆసక్తుఁ డగుటచేత, (ఆసక్తుఁడైయుండి), తను...మున్ - తను = దేహముయొక్క, భృశ = అధికమయిన - దమన = క్లేశపెట్టుటవలన - జ = పుట్టునదైన - సుకృతమున్ = పుణ్యమును, ధనదత్తిన = ద్రవిణముయొక్క యీవిచేతనే, కొనఁగవలయున్ = ఆర్జింపవలయును.

రాష్ట్రమును యథాధర్మముగా పరిపాలనచేయు రాజు సకలభోగములను సదా అనుభవించుచునే యుండవచ్చును, దేహదమనకారియగు తపస్సు చేయ నక్కఱలేదు, అందుల పుణ్యమును దానములచేతనే ఆర్జింపవలయును. 'దత్తి = దానము' - "ఐదు పది సేయరు దత్తిన దక్కన్" 2(84)

"తపః పరం కృతయుగే। త్రేతాయాం జ్ఞాన ముచ్యతే
ద్వాపరే యజ్ఞ మిత్యాహు। ర్దానమేకం కలౌ యుగే" పరాశర.
"అధ్యాక్రాన్తా వసతి రమునాప్యాశ్రమే సర్వభోగ్యే
రక్షాయోగాదయమపితపః ప్రత్యహం సంచినోతి." అని కాళిదాసుఁడు.

'పతి' - "పాతి రక్షతీతి పతిః." రక్షించువాఁడని వ్యు.

"పుణ్యకర్మముల్ సేయుచు భూసురులకు । వివిధధనములు ప్రీతితో వినయ మొప్ప
నొసఁగుచుండెడువారు పూర్వోపచితము। లైనకిల్బిషములఁ బాతురవనినాథ." శాంతి. 1(318)
"తపోమూల మిదం సర్వం దైవ మానుషకం సుఖమ్" మనువు.
"య ద్దుస్తరం య ద్దురాపం య ద్దుర్గం య చ్చ దుష్కరం.
సర్వం తు తపసా సాధ్యం తపోహి దురతిక్రమమ్." - మను.
"బ్రాహ్మణస్య తపోజ్ఞానం। తపః క్షత్రస్య రక్షణమ్"
"న దానా దధికం కిఞ్చి ద్దృశ్యతే భువనత్రయే।
దానేన ప్రాప్యతే స్వర్గః శ్రీర్దానేనైవ లభ్యతే -
దానేన శత్రూ న్జయతి వ్యాధి ర్దానేన నశ్యతి।
దానేన లభ్యతే విద్యా దానేన యువతీజనః
ధర్మార్థ కామ మోక్షాణాం సాధనం పరమం స్మృతమ్" ఆదిత్యపురాణము-పరాశర. 32.

క. నానావిధషాడబముల । నాను నృపాహార మెపుడు, నపరాహ్ణమునం
గాని మఱి శుద్ధకోష్ఠతఁ। గాని, తమిన్భుక్తి యెపుడుఁ గడుఁ బథ్య మగున్. 281

నానావిధ షాడబములన్ = పలుదెఱంగుల రుచులతో, ఆను నృప ఆహారము = భుజింపఁబడు రాజభోజనము, ఎపుడున్ = ఎప్పుడును, అనున్ = కూడియుండును. అపరాహ్ణమునన్ = మధ్యాహ్నమునకు అనంతరమే గాని, మఱి = మఱియు, శుద్ధకోష్ఠతఁగాని = ఆమాశయపక్వాశయశుద్ధిం జెందిగాని, తమిన్ = ఆఁకటితో, భుక్తి = తినుట, ఎపుడున్ = సదా, కడున్ = మిక్కిలి, పథ్యమగున్ = దేహమునకు హిత మగును.

రాజ భోజనములు నానావిధ మధురాది రసయుక్తము లయిన గురుపదార్థములతో నిండియుండునవి గావున, అపరాహ్ణముననేగాని ఆమపక్వకోశశుద్ధి చెందిగాని, ఆఁకటితో భుజించుట రాజునకు మిక్కిలి హితకారి; ఆఁకలిలేక భుజింపఁగూడదు, ఆఁకటితో భుజించినది చక్కఁగా జీర్ణమై దేహమునకు బలారోగ్యములు కలిగించు ననుట.—

'పాడబము' - ఉపోద్ఘాతమందలి శబ్దపట్టికం జూచునది.

క. విను, వర్గసమత నృపుఁ డు । న్నను, ధర్మాంశంబె హెచ్చినా, వెలమడి కె
త్తిననీరును దెగి యలరా । జనపుమడికి నెక్కినట్లు చను ముద మందన్. 282

విను = ఈచెప్పఁబోవు మాటను చక్కఁగా గ్రహింపుము, నృపుఁడు = నరపాలకుఁడు, వర్గసమతన్ = మూఁడు పురుషార్థములయందు సమదృష్టికలిమితో, ఉన్నను = ఉన్నప్పటికిని, ధర్మ అంశంబె = ధర్మమునకు వ్యయమగు ధనభాగమే, హెచ్చినా = అధికమైనయెడల, వెలమడికిన్ = వేలుచేనికి, ఎత్తిననీరును=ఏతముతో చల్లిన జలముకూడ, తెగి=గనిమ తోఁతఁబడి, అలరాజనపుమడికి నెక్కినట్లు=ఆరాజనపువరిచేనికి పాఱిన నెట్లో అట్లు, ముదము=సంతోషము, అందం జనున్ = పొందవలయును.

మూఁడు పురుషార్థములకును రాజు సమముగా ధనవ్యయము చేయవలయును; అందు ధర్మార్థమైన వ్యయము హెచ్చినా అందులకు మిక్కిలియు సంతోషింపవలయును; మూఁటిలోను ధర్మమందే అధికాసక్తి నుంపవలయు ననుట. - ఉపమాలంకారము.

"త్రివర్గో ధర్మకామార్థై శ్చతుర్వర్గః సమోక్షకైః"—అమ.

"ధర్మార్థకామా స్సమమేవ సేవ్యా యోహ్యేకసక్త స్సజనో జఘన్యః" భారవిటీక.

"అసక్త మారాధయతో యథాయథం । విభజ్య భక్త్యా సమపక్షపాతయా,
గుణానురాగా దివ సఖ్య మీయివాన్ । నబాధ తేఽస్య త్రిగణః పరస్పరం." భారవి. (11)

"ధర్మార్థావిరోధేన కామం సేవేత । ...సమం వా త్రివర్గం సేవేత...।

"ధర్మార్థకామానాం యుగప త్సమవాయే పూర్వః పూర్వో గరీయాన్" సోమదేవుఁడు.

"అర్థసిద్ధికంటె నరయ నెక్కుడు ధర్మ । సిద్ధి, దాన సకలసిద్ధులును । బ్రశస్తభంగిఁజేరు, శాశ్వతకీర్తియు।సంభవించుఁగలుగు సద్గతియును." శాంతి. 2(403) చూ(274) "పాత్రభూతు" టీక

క. వెలయించునట్టి యొకమణి । వెలుఁ గానం గొనుము, ధరణి వెండి సువేష
జ్జ్వలతకు వలదే వాసర । ముల మణులవిభూషణములు భూపతి దాల్పన్. 283

వెలయించునట్టి యొకమణిన్ = శ్రేయః ప్రదమైన యొకరత్నమును, వెలుఁగు ఆనన్ = వెలుఁగొందుటకై, భూమిలో, వెండి (యున్)=పైగా, భూపతి=రాజు, సువేష ఉజ్జ్వలతకున్ = మంచి కైసేఁతచేత వెలుఁగొందుచుండుటకై, వాసరముల మణులవిభూషణములన్ = ఏడువారముల రత్నాభరణములను, తాల్పన్ వలదే = తప్పక ధరింపవలయును.

నీవు ఉజ్జ్వలుఁడవై యుండుటకుగాను, మేలు కలిగించునదైన యొకమణిని ధరింపుము; ఇంతియగాక రాజు వారవారము వేఱువేఱు రత్నాభరణముల మంచి కైసేఁతచే వెలుంగుచుండవలయును.

"రత్నేన శుభేన శుభం భవతి నృపాణా మనిష్ట మశుభేన ।
యస్మా దతః పరీక్ష్యం దైవం రత్నాశ్రితం తజ్జ్ఞైః" బృ. సం.

"ఏమి చేయవలయు నేఁకమీఁద రత్నమెం । క్కటియుఁగానరాదు, కడువిచార
కరము గాదె, యితఁడు కడువడి రాజ్యాధి । పత్య మూనకున్న, వసుధ చెడదె?"

"యుష్మాకి యమాత్యులార, యతిహారిసువర్తుల రత్నరాజి మీ
రాతని కై । కొనుండనిన హర్షమునన్ వరమౌళిరత్న సంభార మను గ్రహించుఁ డన"

"శని శశి కుజ శిశిరరశ్మిజ గురు శుక్ర రవితనూభవ వాసరములయందు।
మాణిక్యమౌక్తికమహితవిద్రుమ మరకతపుష్యరాగంబుల వజ్రనీలముల్ ధార్యముల్"
హాలాస్యము - 8 ఆ.

క. చేయునది రాజ్య మఁట, యఘు। మే యవధిగ నీఁగువార మే, మనఁ జన; దా
మ్నాయంబు నశక్యాను। ష్ఠేయముఁ జెప్పదు; స్వశక్తిఁ జేయఁగఁ జెప్పున్. 284

చేయునది రాజ్య మఁట - (అనంత పాపప్రద మగుట), ఏము = మేము, అఘము = పాపమును, ఏ యవధిగన్ = ఏకాలమునకు, నీఁగువారము = నివర్తింప నేర్తుము? అనన్ చనదు = అని వెనుదివియ వలదు, ఆమ్నాయంబున్ = వేదము సైతము, అశక్య అనుష్ఠేయమున్ = శక్యము గాని కార్యమును, చెప్పదు = విధింపదు, స్వశక్తిన్ = కర్తయొక్క శక్తి కొలంది, చేయఁగన్ = చేయునట్లుగా, చెప్పున్ = విధించును.

రాష్ట్ర మేలువానికి అనంతపాపము తప్పదుగదా, 'రాజ్యము ఏల నేల? పాపము కట్టుకో నేల? ఆపాపము ఏనాఁటికి తీఱును? దానివలన శాశ్వతనరక మనుభవించుచుండ వలసినదే గదా? అందు కొఱకా రాజ్య మాళించుట?' అని వెనుదివియఁ గూడదు. శక్తికొలఁది అధర్మము చొరనీయక రాజ్యము సేయవలయును. తెలియక మించి సంభవించు పాపములకు పరిహారములునుం గలవు. వేదము అశక్యకరణమును విధింపదు. కావున ఆచింతవలదు.

"అవధిస్త్వవధానే స్యాత్సీమ్ని కాలే బిలే పుమాన్" - మేదిని.

వ. మనుదండధరాదులు విశేషించి దోషం బెఱింగి దండించియె ధర్మపరులనఁబరఁగిరి; ప్రజాపరిపాలనంబు పనిగాఁ బ్రజానాథుండు బహుముఖంబులం బుట్టింపం బుట్టి విరాట్సమ్రాట్ప్రభృతి వేదోదితశబ్దవాచ్యుం డై దేవసదృశుం డగు మూర్ధాభిషిక్తుఁడు సోఁకోర్చి యిలకు నగునలజళ్లు తీర్చినంగాక జన్మంబు సఫలం బగునె? కేవలేంద్రియప్రీతి బందీకృత పరకళత్ర పథికపరిషత్ప్రహారణ ప్రాప్తవిత్తములఁ బాటచ్చర ప్రభులకు జరగదే? యింత లాంపట్య మేమిపని యని యవనియెడ నవన వైముఖ్యంబు చెల్ల; దె ట్లనినఁ దొల్లి కృతయుగంబునఁ గృతవీర్యనందనుండగు సహస్రబాహుం డాత్మీయదోస్తంభ సంభృత యగు నీవిశ్వంభర నేద్వీపంబున నేనాఁట నేవీట నేత్రోవ నేక్రేవ నేవేళ నెవ్వఁ డేమి సేయం దలంచు నప్పు డందందు నసి ముసల చాపాది శస్త్రాస్త్రధారియై తోఁచి యాజ్ఞయిడు; నట్లాజ్ఞయిడ నంతిమం బగు నీయుగంబున యుగానుసారంబుగా మితసారం బగురాజలోకంబునకు శక్యంబుగాదుగదా? యొక్క రాజలోకంబునకన నేల? యిక్కాలంబునందలి భూసురులకు నక్కాలంబునందలి భూమిదివిజులకుఁ గలశక్తియున్నదె? యొక్కబాడబుండు కడలినీరు గ్రుక్కంగొనియె, నొక్కవిప్రుండు స్రష్టసృష్టికిఁ బ్రతిస్రష్టయయ్యె, నొక్కబ్రాహ్మణుండు బ్రహ్మదండంబున బ్రహ్మాస్త్రంబు వారించె, నట్టియనుష్ఠానంబు మాకు లే దిందేమి ప్రయోజనం, బని శక్త్యనుష్ఠానంబు వీరికి విడువవచ్చునే? వీ రితరుల కుపాసనీయులు గాకపోయిరె? కావున సావధానుండ వై శక్తికొలఁది శ్రుత

దృష్టంబు లుపేక్షింపక రక్షణశిక్షణంబు లాచరించుచు నశక్యంబున కార్తశరణాగత రక్షకుం డగు పుండరీకాక్షుమీఁద భారంబిడి యనహంకృతిఁ బ్రవర్తిల్ల నెల్లసంసిద్ధులు కరస్థంబులగు. నది యట్లుండె, నట్లయిన పట్టబద్ధుండగు రాజు ధర్మంబునంద దృష్టియిడి నడవవలయు; వరుణ వైశ్రవణ వాయు వైశ్వానర వాసవాదులజన్మంబులును బహుభవారబ్ధక్రియాలబ్ధంబుల భూర్భువస్స్వరాదులగు నిజ్జగంబులును ధర్మప్రతిష్ఠితంబులు కావునఁ దదాచరణచణుండవై ఋణత్రయంబును నీఁగి సమానులం దుత్తమశ్లోకుండవై రాజ్యపరిపాలనంబుసేయుమని యభిషిక్తుం జేసె. నిది మదీయభక్తప్రభావం" బని యంబుజాలయకానతిచ్చె.

మను దండధరాదులు=మనువు యముఁడు లోనగువారు, ప్రజానాథుఁడు=రాజు, విరాట్ సమ్రాట్ ప్రభృతి=విరాట్టు సమ్రాట్టు మొదలుగాఁగల, వేద ఉదిత శబ్ద వాచ్యుండు=వేదమందు చెప్పఁబడిన శబ్దములచే పేర్కొనంబడినవాఁడు, సోఁకోర్చి = ప్రయాసను సహించినవాఁడు, ఆలజళ్లు = ఉపద్రవములు, కేవ...మ్ములఁ - కేవల ఇంద్రియ = ఇంద్రియమాత్ర - ప్రీతి = హర్షముకై - బందీకృత = బందిగా చేయఁబడిన - పరకళత్ర - పరభార్యలయు - పథిక = బాటసారుల - పరిషత్ = సమూహమును - ప్రహరణ = కొట్టి దోఁచుకొనుటచేత - ప్రాప్త = పొందఁబడిన - విత్తమ్ములఁ = ధనములచేత, పాటచ్చరప్రభులకుఁ = దొంగదొరలకు,...లాంపట్యము= లోలుభత్వము ... ఏమి పనియని = ఏలయని, ... అవనియెడఁ = భూమివిషయములో, అవన వైముఖ్యంబు = రక్షించు విషయమున విముఖత - ఆజ్ఞ యిడుఁ = దండించును. అట్లాజ్ఞయిడ శక్యంబుగాదు అని యన్వయము. భూమిదివిజులకుఁ = బ్రాహ్మణులకు, బాడబుండు = బ్రాహ్మణుఁడు (అగస్త్యుఁడు), బ్రహ్మదండంబునఁ = బ్రాహ్మణులపై దురాయిపెట్టుటచేత, ఒక బ్రాహ్మణుండు=వసిష్ఠమహాముని, శ్రుతదృష్టంబును=విన్నవియు, కన్నవియు - బహు...ల - బహు = పెక్కు - భవ = జన్మములందు - ఆరబ్ధ - కావించిన - క్రియా = తపః క్రియచేతను - లబ్ధంబుల = పొందఁబడినవే. ఆచరణ చణుండవు = ఆచరించుటచేతఁ బ్రసిద్ధుండవు (ఆచరించుటలో సమర్థుఁడవు), ఋణత్రయంబుఁ = దేవఋణ ఋషిఋణ పితౄణములను,

ఆశ్వాసాంతము

శా. దుగ్ధాంభోధిమహాగృహోత్సుక, సుధాంధోబృందచూడామణీ
రుగ్ధారాశబలీకృతాంఘ్రియుగ, కారుణ్యాంబుసింధూభవ
ద్దృగ్ధామా, ధృతమంథ, సింధురవరార్తిక్షేపిదోశ్చక్ర, శ్రీ
ముగ్ధాలాపరసాదరా, కృతపలాన్మూర్ఛస్వనోద్యద్దరా. 286

దుగ్ధ అంభోధి మహాగృహ ఉత్సుక = పాలసముద్ర మనెడు గొప్పయింటికై ఉవ్విళ్లూరెడువాఁడా, సుధా...గ - సుధాంధస్ = దేవతలయొక్క - బృంద = సమూహములయొక్క - చూడ = సిగలయందలి - మణీ = రతనములయొక్క - రుక్ = ప్రభయొక్క - ధారా = ప్రవాహములచేత - శబలీకృత = పలువన్నెలుగలదిగాఁ జేయఁబడిన - అంఘ్రి = పాదములయొక్క - యుగ = ద్వంద్వముకలవాఁడా, కారు...మా - కారుణ్య = కనికర మనెడి - అంబు = జలమునకు - సింధూభవత్ = సముద్రముగా నొప్పుచున్న - దృక్ - చూపుయొక్క - ధామా = తేజస్సుకలవాఁడా, ధృతమంథ = మోయఁబడిన కవ్వము (మందర మనుట) కలవాఁడా, సింధురవర ఆర్తి

క్షేపితోచ్చక్ర=గజేంద్రునియొక్క పీడను మీఁటివైచునట్టి చేతి సుదర్శనము కలవాఁడా, శ్రీముగ్ధ ఆలాపరస ఆదరా = లక్ష్మియొక్క మనోహరవాక్కుల సార్వరస్యమందు తగులము కలవాఁడా, కృత ... రా - కృత = చేయఁబడిన - పలాశ్ = రాక్షసులయొక్క - మూర్ఛ = సొమ్మసిల్లుట కలదైన - స్వన=మ్రోఁతతో - ఉద్యత్=విజృంభించుచున్న - దరా=శంఖము (పాంచజన్యము) కలవాఁడా. [ఈసంబుద్ధులకు 5(2)లోని "అవధరింపు"ము అను క్రియతో నన్వయము].

క్షీరాబ్ధిమహాగేహప్రియా, ప్రణతులైనసురల కిరీటరత్నముల వెలుఁగు జాలుల చిత్రవర్ణములతో నీపాదములు తేజరిల్లుచున్నవి, నీక్రేఁగంటి దీప్తియందు కడలియంత కనికరము ప్రవహించుచున్నది. కవ్వపుఁ గొండయైన మందరమును మోచి అమృతము దొరకునట్లు గావించి దేవతలం బ్రోచితివి, నీచేతి చుట్టువాలు విసరి గజేంద్రుని యార్తిని మీఁటివైచితివి, మహాలక్ష్మియొక్క మనోహర సరసాలాపములను విన్నకొలఁదియు వినంగోరుచున్నావు, నీచేతి శంఖమును ఊఁది ఆమ్రోఁతచే రక్కసులను మూర్ఛిల్లఁ జేసెదవు, (అట్టి నీవు మమ్ముం బ్రోచుట యేపాటి అని కవి ప్రార్థన). ఇందు రెండురూపకములు కలవు.

"అమర్త్యా అమృతాన్ధసః",—స్యు - ప్రభారుగ్రుచిస్త్విడ్భా భాశ్ఛవిద్యుతి దీప్తయః," "చిత్రకిర్మీర కల్మాష శబలైతాశ్చ కర్బురే", "దేశే నద విశేషేఽబ్ధౌ సింధుర్నా సరితి స్త్రియామ్," "గృహాదేహాత్విట్ప్రభావా, ధామాని".అమ. "ఆర్తిః పీడాధనుః కోట్యోః", "ముగ్ధస్సున్దరమూఢయోః"అమ. "దరోఽస్త్రీ కమ్బుభయయోః"నానా. పలాశ్ - పల=మాంసమును - అద్=భక్షించువాఁడు. నారాయణుని చక్రము 'సుదర్శనము', శంఖము 'పాంచజన్యము','శఙ్ఖో లక్ష్మీపతేః పాఞ్చజన్యశ్చక్రం సుదర్శనమ్" అమ. గజేంద్రుం బట్టిన మకరమును నారాయణుఁడు చక్రాయుధముతో ఖండించె నని భాగవతకథ.

"కరుణాసింధుఁడు శౌరి వారిచరముం ఖండింపఁగాఁ బంపె స
త్వరతాకంపిత భూమిచక్రము మహోద్యద్విస్ఫులింగచ్ఛటా
పరిభూతాంబరచక్రముం బహువిధబ్రహ్మాండ భాండచ్ఛటాం
తరనిర్వక్రముఁ బాలితాఖిలసుధాంధశ్చక్రముం జక్రముం."
"భీమంబై తల ద్రుంచి ప్రాణములఁ బాపెం జక్ర మాకు క్రియం
హేమక్ష్మాధరదేహముం జకితవన్యేభేంద్ర సందోహముం
గామ క్రోధనగేహముం గరటిరక్తస్రావ గాహంబు ని
స్సీమోత్సాహము వీతదాహము జయశ్రీమోహముం గ్రాహముం". భాగ. 8(111).

క. కరధృతదరారివితరణ। పరిపాలిత తొండమాన్నృపాలక, పునరు
త్తరిత నరనప్తృబాలక, । శరణాగతసేవధీ, భుజంగాశరథీ. 287

కర...లక - కర=నీచేతియందు - ధృత=తాల్పఁబడిన - దర = శంఖముయొక్కయు - అరి=చక్రముయొక్కయు - వితరణ = ఈవిచేత - పరిపాలిత = కాపఁబడిన - తొండమాన్ = తొండమానుఁడను - నృపాలక=రాజుగలవాఁడా, పు...క - పునః=మరల - ఉత్తరిత = ఉజ్జీవితుఁడైన - నర=అర్జునుని, నప్తృ=మనుమఁడైన-బాలక=బాలుఁడు గలవాఁడా, శరణఆగత సేవధీ - రక్షణార్థులై వచ్చిన వారియొక్క నిధానమా, భు...థీ - భుజంగాశ = గరుడుని చేత - రథీ = అరదము కలవాఁడా.

స్వామీ, నీవు నీ భక్తుఁడైన తొండమానురాజును నీచేతి శంఖ చక్రములను ఇచ్చి రక్షించితివి; అర్జునుని మనుమఁడైన పరీక్షిత్తుఁ తల్లిగర్భములో అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మాశిరో

నామక మహాస్త్రముచే మృతుఁడు కాఁగా ఆ శిశువును బ్రతికించితివి, శరణాగతులకు నిధివి, గరుడు టెక్కెఁ నీవు ఎల్లెడలఁను జరింతువు.

"అరం తు శీఘ్రే చక్రాఙ్గే శీఘ్రగామినికుత్రిషు" నానా. 'అరములు' = చక్రాంగములు=చక్రపుటాకులు - అవి కలది అరి చక్రము—దరారి దర అరి-"అరిదర కరుఁడై" అని నరసరాజీయము, - ఉత్తరిత, తౄప్లవనతరణయోః-తరణం తరః - తరము=దాఁటుట - లక్షణచే - చైతన్యము - ఉత్తరుఁడు = ఉద్గతమయిన చైతన్యము కలవాఁడు - పునరుత్తరితుఁడు = పునఃప్రాప్తచైతన్యుండుగాఁ జేయఁబడిన వాఁడు, నామధాతువు - మరల బ్రదికింపఁబడినవాఁడు. "నప్తృ - నపతన్త్యనేన నప్తా పౌత్రో దౌహిత్రశ్చ" సి.కౌ.ఉణాది—"నిధిర్నా సేవధిః" అమ.

చంద్రవంశ్యునికి సుధర్ముఁడను రాజునకు పట్టమహిషి యందు ఆకాశరాజను పుత్రుండును, ఒకానొక నాగకన్యయందు తొండమాఁన్ చక్రవర్తియు జనించిరి, ఆకాశరాజునకు పుత్రకామేష్టిచేత పద్మావతియను నయోనిజయు వసుధానుం డను సుతుండును జనించిరి. వేంకటాచలమందు ఎఱుకదొరగా నుండి శ్రీనివాసమూర్తి పద్మావతిం బరిణయ మాయెను, ఆకాశరాజు ననంతరమందు పితృవ్యభ్రాతృవ్యులు రాజ్యముకై పోరాడు నపుడు శ్రీనివాసుఁడు తన భక్తుఁడైన తొండమానునకు విజయార్థము తన శంఖచక్రము లిచ్చెను, చక్రముతో తొండమానుఁడు వైరి నోడించెను.

ఉత్తరాగర్భస్థుని అభిమన్యుపుత్త్రుని పరీక్షిత్తును అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మశిరమనునస్త్రమునుండి శ్రీకృష్ణులవారు కౌమోదకిచేఁ గాచిన కథను భాగవతంబునం గనవచ్చును.

మత్తకోకిల. కుండలిద్విషదుదగ్రకేతన, గోత్రభిద్ద్రుమ హారి దో
శ్చండిమోత్పులకీకృతాంగకసత్య, దౌత్యకురూక్తవా
క్పండితత్వ, యశోనిధీకృతపాండవేయ, కపర్దికో
దండఖండనపాటవాంచదుదారదారసమాగమా. 288

కుం...న - కుండలిద్విషత్=నాగ శత్రువు (గరుత్మంతుఁడు) - ఉదగ్ర=ఉన్నతమైన, కేతన = ధ్వజమునందుఁగలవాఁడా, గోత్ర...త్య - గోత్రభిత్ = ఇంద్రుని - ద్రుమ = వృక్షమయిన పారిజాతమును - హారి=హరించున దైన - దోశ్చండిమ=బాహువులయొక్క తీవ్రతచేత - ఉత్పులకీకృత = ఉద్గత మైన గగుర్పాటు కలయవయవములు కలదైన - సత్య = సత్య భామ కలవాఁడా, దౌ...త్వ దౌత్య=దూతభావమందు (రాయభారమందు) - కురు = కౌరవులచేత, ఉక్త=ప్రశంసింపఁబడిన - వాక్=భాషణమందలి - పండితత్వ=పాండిత్యము కలవాఁడా, య...య - యశః=కీర్తికి - నిధీకృత=నిక్షేపముగాఁ జేయఁబడిన - పాండవేయ=పాండు పుత్త్రుఁ డయిన ధర్మరాజు కలవాఁడా, కప...మా కపర్ది=శివునియొక్క, కోదండ=వింటియొక్క - ఖండన=త్రుంచుట యందలి - పాటవ=నేర్పుచేత - అంచత్=ఒప్పుచున్న - ఉదార=మహాత్మురాలయిన - దార = భార్యయొక్క - సమాగమా = ప్రాప్తికలవాఁడా, [5 (2) "అవధరింపుము," అను క్రియతో నన్వయము].

ఓనారాయణమూర్తీ, ఎత్తయిన నీటెక్కెమందు గరుడుఁడు వెలుఁగుచున్నాఁడు; నీవు నీబాహుబలముచేత నందనమునుండి పారిజాతవృక్షమును పెల్లగించి ఇంద్రు నోడించి తెచ్చియిచ్చి ఒడలెల్ల గగురుపొడుచునట్లు సత్యభామను అలరించితివి. రాయబారమున నీవాక్పటిమను

కారవులుకూడ మెచ్చుకొనిరి. పాండుపుత్త్రుఁడయిన ధర్మరాజునకు కీర్తి కలిగించితివి. అట్టి యోపరమపురుషా, మమ్ముం బ్రోవుము.

"కుణ్డలీగూఢపాచ్చక్షుః శ్రవాః కాకోదరః ఫణీ;" 'గరుత్మాన్ గరుడస్తార్క్ష్యో వైనతేయః ఖగేశ్వరః। నాగాన్తకో విష్ణురథ" - "ఉచ్చప్రాంశూన్నతోదగ్రోచ్ఛ్రితాస్తుఙ్గే" - అమ. - "కేతనం గేహ చిహ్నజ్ఞకృత్యామన్త్రణకేతుషు," నానా., "సుత్రామా గోత్రభిద్వజ్రీ వాసవో వృత్రహా వృషా-" అమ. "చణ్డో దైత్యవిశేషే యమదాసే త్రిషు తీవ్రకోపనయోః" నానా. 'ఉగ్రః కపర్దీ శ్రీకణ్ఠః శితికణ్ఠః కపాలభృత్' అమ. "ఉదారో దాతృమహతోః" - అమ. పాండవేయు = పాండవ.—

"సురలవరప్రసాదమునఁ జూవె సుపుత్త్రులఁ బాండు రాజు భా
సురముగఁ గాంచెఁ దత్సుతులఁ జూతము రండని పౌరులెల్ల నొం
డొరులకుఁ జెప్పుచుం దెరలి యొండొరులం గడవంగ వచ్చి చూ
చిరి భుజ విక్రమాధరితసింహకిశోరులఁ బాండవేయులన్". ఆది. 5. (150).

శా. ఇది సింహాచలదంభకేసరిపదాభీష్టార్చనాపుణ్యల
బ్ధదురుట్టంకణ పొట్టునూరివిజయస్తంభోపలోట్టంకితాం
కదృఢేష్టాక్షర కృష్ణరాయనృపసంజ్ఞాస్మత్కృతాముక్తమా
ల్యద నాశ్వాసవరంబు నాలవది హృద్యంబై మహిం బొల్పగున్. 290

ఇది=ఈయాశ్వాసము, సిం...దన్ - సింహాచల=సింహాద్రి యను క్షేత్రమందలి - దంభకేసరి=నృసింహావతారముయొక్క - పద = చరణములయొక్క - అభీష్ట=ప్రియమైన - అర్చనా=పూజచేతనైనట్టి - పుణ్య - సుకృతముచేత - లబ్ధ = పొందఁబడినట్టి - దురుట్టంకణ = చెక్కుటకు శక్యముకాని - పొట్టునూరి=పొట్టునూరను గ్రామమందలి - విజయ=గెలుపును సూచించునట్టి - స్తంభ = కంబమైన - ఉపల = ఱాతియందు - ఉట్టంకిత - చెక్కఁబడిన - అంక=చిహ్నమైన - దృఢ = స్థిరమైన - ఇష్ట = ప్రియమైన - అక్షర = వర్ణములు కలిగిన - కృష్ణరాయ నృపసంజ్ఞ = కృష్ణరాయ భూపతి యను పేరు కల్గిన - అస్మత్ = నాచేత - కృత = రచింపఁబడిన - ఆముక్తమాల్యదన్ = ఆముక్తమాల్యద యను ప్రబంధమందు, నాలవయాశ్వాసము, హృద్యంబై = మనోహరముగా, మహిన్ = భూమిలో, పొల్పగున్ = ఒప్పుచుండును.

శ్రీకృష్ణదేవరాయలు కటకమును జయించినప్పుడు దారిలో ఈపొట్టునూరికడ తన విజయాంకమైన శాసనమును చెక్కించెను. చూ. మను. 'అభిరతిఁగృష్ణరాయ ... ఇత్యాది పద్యమందు చెప్పఁబడియున్నది.

ఈసింహాద్రి విశాఖపట్టణము జిల్లాలోనిది. ఆస్వామికి అప్పఁడని సంజ్ఞ. కావుననే ఆ సీమలో ననేకులకు అప్పఁడను పేరు ఇప్పటికిని ఎప్పటికిని ప్రసిద్ధము.

'అంక...క్షర' - అంక 'దృఢిష్ఠా' అని పా. అగపడుచున్నది. 'ద్రఢిష్ఠ' అని సాధురూపము. 'శార్ఙ్గమివ ద్రఢీయః' మాఘ.

చతుర్థాశ్వాసము
సమాప్తము.

శ్రీరస్తు

ఆముక్తమాల్యద

పంచమాశ్వాసము

క. శ్రీ నీళా జాంబవతీ । మానస తామరస విహరమాణమిళిందా
భా నద్యుదయ కళిందా । నానాంఘ్రిశిరోక్ష శేషనగ హర్యక్షా. 1

శ్రీ...దా - శ్రీ = మహాలక్ష్మి - నీళా = నీళాదేవి - జాంబవతీ=జాంబవతీదేవి - వీరియొక్క - మానస = హృదయములనెడి - తామరస = కమలములయందు - విహరమాణ = క్రీడించుచున్న - మిళిందా=తుమ్మెదా, భా...దా - భా=(దేహ) కాంతియనెడి - నది=(యమునా) నదియొక్క - ఉదయ=పుట్టుకకు - కళిందా = కళిందపర్వతమైనవాఁడా, నా...క్ష - నానా=పెక్కులయిన - అంఘ్రి=పాదములు - శిరః=తలలు - అక్షి=కన్నులు గలవాఁడా, శే...క్షా - శేష=శేషమనెడు (పేరుగల) - నగ = కొండయందలి (అనఁగా శేషాద్రియందలి) - హర్యక్షా = సింహమా:— ఇవన్నియు వేంకటాచలపతికి విశేషణములు.

తా.—శ్రీదేవి నీళాదేవి జాంబవతీదేవి అనెడి పట్టపుదేవుల హృదయములయందు తుమ్మెద ఎట్లు తామరలయందు (మకరందార్థము) విహరించుచుండునో అట్లు విహరించుచుండువాఁడా (వారిచే ధ్యానింపఁబడుచుండుననుట); కళిందపర్వతమునుండి నల్లని యమునానది జనించి ప్రవహించురీతిగా దేహమునుండి జనించి వ్యాపించెడు నల్లకాంతికలవాఁడా; లెక్కలేని పాదములు, లెక్కలేని తలలు, లెక్కలేని నేత్రములుం గలవాఁడా; ఏదేని కొండయందు సింహముండునట్లు వేంకటపర్వతమందు ఉండువాఁడా.- రూపకాలంకారములు. శ్రీకృష్ణభగవంతునికి రుక్మిణీ - సత్యభామా - జాంబవతీ - కాళిందీ - భద్రా - సుదంతా - మిత్రవిందా - లక్షణలు అని ఎనమండ్రు పట్టమహిషులు. అందు రుక్మిణి శ్రీదేవియొక్క యవతారము; జాంబవతి జాంబవంతునికూఁతురు; నీళాదేవి యనియొక గొల్లకూఁతురును శ్రీకృష్ణులవారిభార్య. ఆమె తండ్రి కుంభుఁడను గొల్లదొర యాలమందలలో కాలనేమి యను దానవుని కొడుకులు ఇరువురు ఆఁబోతులుగానుండి జనుల కపాయము సేయుచుండఁగా వారిం బరిమార్చు వానికి తన కూఁతునిచ్చి పెండ్లిచేసెదనని యాతఁడు ప్రతినచేసి అట్లు ప్రకటించెను. ఎవ్వరును కోడెలంగూల్ప నేరరైరి. అంతట శ్రీకృష్ణుఁడు వచ్చి వానిరెంటిం బరిమార్చి నీళను పెండ్లియాడెను. వైకుంఠవాసి నారాయణుని దేవేరులలోను నీళ గలదు.

"అచ్చెరువుగ నాచెంతకు । వచ్చెను సిరి వచ్చె నీళ వచ్చెను గిరియున్
వచ్చెను బరివారము నా । కిచ్చట సంసార మింక హెచ్చు నటంచున్.

అని యజ్ఞవరాహస్వామి సంతసించుచున్నంత" అని వేంకటాచలమాహాత్మ్యము.

హృదయము అధోముఖ పద్మాకారముగా నుండును.—

"హృది స్థానే స్థితం పద్మం, తస్య వక్త్ర మధోముఖమ్
ఊర్ధ్వనాళ మధోబిన్దు తస్య మధ్యే స్థితం మనః." ఉపనిషత్తు

నారాయణమూర్తి నల్లనివాఁడగుటచేత ఆయనయందు ఆరోపితమయిన భృంగత్వము మిక్కిలి సొంపుగానున్నది. విశ్వరూపమందు శిరోంఘ్ర్యక్షులు సంఖ్యాతీతములు.

యమునానది కళిందపర్వతమునుండి పుట్టుటగాన కాళిందియనఁబడును; యమున నలుపు:—

"కృష్ణాని కేశవః పీఠి చేల చన్ద్రాభ్జ రాఘవః... వైకృతము. 'చెంగట' - తులసీవృత్తి
మహీ మధ సురావార్ధి యమునా స్నాజ్ఞా నాత్రు చ.|గావున తదీయపావనతం దెలుపును.
"రూపం మహత్తే బహువక్త్ర నేత్రం । మహాబాహో బహూరుపాదం" బహుళనదని సూచన. 'శుభాంగిక' -
బహూదరం బహుదంష్ట్రం కరాళం । దృష్ట్వా లోకాః ప్ర - రక' - దంతములను జెప్ప
"సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్." పురుషసూ ద్విశనమయిన కడలందు
శేషుఁడు వేంకటాచలమైనాఁడు గావున ఆకొండకు శేషనగ మనియుం బ...
చాఁగిలంబడి వైకుంఠునికి సాష్టాంగదండప్రణామంబు చేయుచు పర్వతాకారంబునొందె; అట్టు
శేషాఖ్యనొందిన మహాగిరి ఫణాప్రదేశం బహోబలంబును బుచ్ఛప్రదేశంబు శ్రీశైలంబునగుచు
నుండ,..." వేంకటాచల మహాత్మ్యము.

'సింహో మృగేన్ద్రః పఞ్చాస్యో హర్యక్షః కేసరీ హరిః' అమ.

వ. అవధరింపు మవ్విష్ణుచిత్తుండు. 2

'విష్ణుచిత్తుండు' - కర్త, 4-వ పద్యములో 'కనుంగొనెను' అనుక్రియతో నన్వయించును;
ఆ కనుంగొనుటకు అధికరణము 'తోఁట'; అది 3-వ పద్యములో వర్ణితము.

మ. స్ర. ఒకనాఁ డామ్రాంకు రౌఘం బురు కుసుమకుడం గోదరశ్రోణిఁ దల్ప
ప్రకరం బై కాంతుచే ము న్పతులఁ బదరి పైఁబ్రౌఢి వాటించి నిట్టూ
ర్పెకదొట్టన్ డస్సి పీరాయిత మఱి మఱి తా రెట్లు ము న్నట్ల యౌనా
యికలం గందర్పుఁ డోటం బెఱిఁగి తఱిమి వీఁపేసెనా నంటు తోఁటన్. 3

ఒకనాఁడు, ఆ - బు - ఆమ్ర = మామిడి - అంకుర = చిగురులయొక్క - ఓఘంబు = మొత్తము, ఉరు-ణిక - ఉరు=గొప్పవైన (విశాలములైనయనుట) - కుసుమకుడంగ=పూఁబొదరిండ్లయొక్క - ఉదరశ్రోణిక=నడిమిప్రదేశమునందు, తల్ప ప్రకరంబు=సెజ్జలసమూహము, ఐ, కాంతుచేఁ = ఆశతో, ముక్ = మొదల, పతులక్ = కాంతులను, పదరి = గద్దించి, పైప్రౌఢి = ఉపరిసురత కౌశలమును (లేక = పైఁబ్రౌఢి, పైక = పైగా, ప్రౌఢి = సురతనైపుణ్యమును), పాటించి = నెఱపి, నిట్టూర్పు = ఉచ్ఛ్వాసము, ఎకదొట్టక = అతిశయింపఁగా, డస్సి = అలసి, పీరాయితము = పూరుషాయితము (ఉపరిసురతము), అఱి = ఉడిగి, మఱి = పిమ్మట, మున్ను తారు ఎట్లు = తొలుత తామెట్లు ఉండిరో, అట్ల = ఆప్రకారమే (అనఁగా తాము క్రిందివారుగానే), ఔ నాయికలక = అయినట్టి కామినులను, ఓటంబు = (వారి) పరాజయమును, ఎఱిఁగి తఱిమి, కందర్పుఁడు = మన్మథుఁడు, వీఁపు ఏసెక్ నాక = వెన్నునంగొట్టినాఁడో అనునట్లుగా, అంటు తోఁటక = తగుల్కొనుచున్న (అనఁగా మామిడిచిగుళ్లు ఏయారామమందు ఓడి యధఃస్థితలైన నాయికల వీఁపున అంటుకొన్నవో ఆ) యారామమందు, [తర్వాతి కన్వయము].

తా.—వసంతర్తువు వచ్చినది. పొదరిండ్లు నిండారం బూచినవి. వానిలోపలి విశాలప్రదేశములందు లేమావి చిగుళ్లమొత్తములును ఆ పొదల పువురాసులును పాన్పులుగా నొప్పుచుండఁగా అందు నాయికలతో నాయకులు మదనక్రీడలం జెలంగుచుండిరి. అట్లుండుటలో నాయికలు తొలుత సమరతియం దున్నవారు నాయకులను బెదరించి పూరుషాయితమునకుం జొచ్చి అబల లగుటవలన నిట్టూర్పుగఁ దట్టఁగా నలసి పూరుషాయితమును మాని తొలుత తాముండిన విధముగా ఉత్తానశయానలే అగుచుండిరి. సెజ్జలోని మావిచిగురు చెమటచిత్తడిచేత వారి వీఁపునకు అంటుకొనుచుండెను.

జివుళ్లతో వారు మెలంగుట యెట్లుండెననఁగా, వారు మరు మరుఁడు వారిని తఱిమి వీఁపునంగొట్టెనో యనునట్లుండెను.—

ఆనంటుకొనియున్న యెఱ్ఱని మావిచిగురు కత్తిపెట్టుచేతనయిన పెద్ద

ఁడ ననుట. రణమునుండి తొలఁగుబంటులను వారి సేనాపతులు వెనుకనుండి

... ప్రసిద్ధము. 'ఉరు' - ఉదరశ్లోణికిఁగాని కుడంగమునకుగాని విశేషణము. 'కుడంగకము' - "వృక్షలతాగృహ మితి స్వామి" రామాశ్రమి. రూ. కుటంగకము. "తల్పంశయ్యాట్టదారేషు" అమ. 'వీఁపు' - వెన్నున గాయము పలాయన సూచకము. 'ఒకనాఁడు' - దీనికి తర్వాతి పద్యములో "కనుంగొనెన్" అను క్రియతో నన్వయము. ఇట్లు 2, 3, 4 - ఇవి మూఁడును ఏకవాక్యము. ఇప్పద్యములో నాయికలు క్రమముగా సమ విరాయిత సమరతములను మూఁటిని అనుభవించినట్లు వర్ణన. "ప్రకర" మనుటచే వేయువేయురతము వేయువేయు తల్పమున ననుభూత మని ధ్వనితము. "ముక్" - పదరి, పాటించి, అటె అనుకర్త్వార్థకములతో నన్వయించును.

గో దా దే వి

ఉ. వింగడ మైన యొక్క వన వీథిఁ గనుంగొనె నీడ సున్నపుక్
రంగుటరంగు పచ్చల యరం గయిపో వెలిదమ్మి బావికిం
జెంటగ నుల్లసిల్లు తులసీ వనసీమ శుభాంగి నొక్క బా
లం గురువింద కందళ దళ ప్రతిమాంఘ్రికరోదరాధరన్. 4

వింగడము = విశాలము, వన - ఒక్కవనవీథికన్ = ఉద్యానవృక్షశ్రేణుల నడిమిబాటయందు, వెలిదమ్మిబావికిన్ = తెల్ల తామరలడిగ్గియకు, చెంగటన్ = సమీపమున, నీడన్ = ఆకుజొంపముల ప్రతిఫలనముచేత, సున్నపు న్రంగుటరంగు = పాలగారచేత తళతళలాడుచున్నట్టి తిన్నె, పచ్చల యరంగు అయిపోన్ = మరకతపు వేదికవలె నొప్పుచుండఁగా, ఉల్లసిల్లుతులసీవనసీమన్ = సొంపారుచున్న బృందావన ప్రదేశమందు, (అట్టి యరంగుమీఁద), శుభాంగిన్ - శుభ = మంగళకరములయిన లక్షణములతోఁ గూడుకొన్న - అంగిన్ = అవయవములుగలదానిని, కురు - రన్ - కురువింద = పద్మరాగముయొక్క - కందళ = మొలకయొక్క - దళ = కోఁతకు - ప్రతిమా = సాటియైన - అంఘ్రికరఉదర = పాదములయు చేతులయు లోపార్శ్వములును మోవియు కలదానిని, ఒక్కబాలన్ = ఒక్కయాఁడు శిశువును, కనుంగొనెన్ = చూచెను.

తా.—ఆవిష్ణుచిత్తుఁడు విశాలమయిన యొక వృక్షవాటికయందు ఒక తెల్లతామరకొలని చెంత తులసితోఁటయందు చెట్లనీడల ప్రతిబింబముచేత పచ్చరాలవేదికయోయన నొప్పుచున్న పాలగచ్చు తిన్నెమీఁద నొక చిన్ని యాఁడునిసుఁగును సద్యోదళితపద్మరాగాంకురవర్ణములగు నఱకాళ్లును అఱచేతులును మోవియుంగలదానిని చూచెను:—తద్గుణము, ఉపమయు.

"స్వగుణము విడిచి యొకటియ । న్యగుణంబుం గొనుట తద్గుణాలంకృతి యా
మగువసరం బధరంపు । న్నిగిచేతం గొనియెఁ గెంపుసింగారంబున్." అ. సా. సం.

ఆకనఁబడిన శిశువు దేవత గావునఁ దదుచితమైన యునికిలో దొరకనది. "పచ్చలయరంగయిపోన్" మణిహేమమయప్రాసాదములయందు వసింపఁదగినదని సూచన. 'వెలిదమ్మి' పుండరీకనిలయ

యొక్క సాన్నిధ్యముం జూపుచున్నది. 'బావి' - వాపీశబ్దవైకృతము. 'చెంగట' - తులసీవృక్షములకు జలసమృద్ధి కలుగునట్టుగా. 'తులసి' - ఆశిశువు పేల్పుగావున తదీయపావనతం దెలుపును. మఱియు, తోమాలెకై తులసిం దెచ్చుకొనఁబోయినప్పుడు దొరకినదని సూచన. 'శుభాంగిన్' - శుభలక్షణ యగుటంబట్టి కొనిపోయి పెంచుకొనె ననుట. 'అంఘ్రి - రదన్' - దంతములను జెప్పనందున స్తన్య మెఱుఁగనిదిగా దొరకిన దని భా. 'దళ' - మణులకు దళనమయిన కడలందు తేజ మెక్కువ; చూ:—

"ఇన్ద్రాయుద్ధళితేన్ద్రనీల శకలశ్యామం దరీదృశ్యతే ।
తత్సాన్ద్రం నిశి పీతమన్తమసం కుక్షిస్థ మాచక్ష్మహే." బిల్హణ.
"పాదౌ (తథా) కమలకాన్తి తలౌ చ యస్యాః ।
స్తా ముద్వహేద్యది భువోఽధిపతిత్వ మిచ్ఛేత్." బృ. సం.
"మత్స్యాఙ్కుశాబ్జయవ వజ్రహలాది చిహ్నౌ
వస్వేదనౌ మృదుతలౌ చరణౌ ప్రశస్తౌ."   —,,—
"బన్ధుజీవ కుసుమోపమోఽధరో । మాంసలో రుచిర బింబరూపధృత్
కున్దకుట్మల నిభా స్సమా ద్విజా । యోషితాం పతి సుఖామితార్థదాః" —,,—

కురువిందము పద్మరాగభేదము, అది నృపజాతి పద్మరాగము, "కురువిందము నృపజాతి" హాలాస్యము "సిందూరసంతప్తలోహరుచులు, పుడమిశశరక్త గుంజాభములగు నృపులు" హాలాస్యము. 'సున్నపుర్రంగు' - ఇట నుగాగమమును 'గరువపుస్సురువు' అను ప్రయోగంబునం బోలె సాధించునది. "అరంగు" - వాడుకలో "అరుగు" అనిరూపము.

చ. కనుఁగొని విస్మయం బొదవఁగాఁ గదియం జని సౌకుమార్యముం
దను రుచియు న్సులక్షణ వితానముఁ దేజముఁ జెల్వుఁ గొంత సే
పనిమిష దృష్టిఁ జూచి యహహా! యనపత్యున కమ్ముకుందుఁ డే
తనయఁగ నాకు నీశిశువుఁ దాఁ గృప నేసె నటంచు హృష్టుఁడై.   5

కనుఁగొని = ఆ శిశువునుచూచి, విస్మయంబు = ఆశ్చర్యము, ఒదవఁగాన్ = జనింపఁగా, కదియంజని = దగ్గఱంబోయి (సమీపించి), సౌకుమార్యమున్ = కోమలత్వమును, తను రుచియున్ = మేనివన్నెను, సులక్షణ వితానము = శుభలక్షణముల సమూహమును, తేజమున్ = ప్రకాశమును, చెల్వున్ = సౌందర్యమును, కొంతసేపు, అ నిమిష దృష్టిన్ = తెప్పపాటు లేని చూపుతో, చూచి, అహహా = ఎంతపుణ్యము, అనపత్యునకున్ = బిడ్డలులేని వాఁడనైన, నాకున్, అమ్ముకుందుఁడే = ఆ నారాయణుఁడే, తనయఁగన్ = కూతుఁనుగా, ఈశిశువున్ = ఈనిసుఁగును, తాన్, కృపనేసెన్ = ఇచ్చినాఁడు, అటంచున్, హృష్టుఁడై = సంతోషించి.

తా.—ఆ శిశువును జూచి యాశ్చర్యమొంది, చెంతకేఁగి, ఆకోమలత్వమును, మేనివన్నెను, శుభలక్షణముల సముదాయమును, తేజును, కొంతసేపు తెప్పవాల్పక పరికించి, 'అహహా! ఏమి నాపుణ్యము, నేను బిడ్డలు లేనివాఁడనని నామీఁద కరుణించి ఆ నారాయణమూర్తి నాకు కూఁతుంగా ఇచ్చినాఁడు' అని తలంచి, సంతోషముతో—

"విస్మయో ద్భుత మాశ్చర్యమ్" అమ - "అస్త్రీ వితానముల్లాభవిస్తారమఖపద్మసు । తుచ్ఛే మన్దేత్రిషు" నానా. "ముకమిత్యవ్యయం మాన్తం నిర్వాణమోక్షవాచకం । యస్తద్దాతి

థ క్తేభ్యో ముకున్దస్తేన కీర్తితః''. "ముకున్దకున్దరా విష్ణౌ పారద నిధిరత్నయోః". నానా. "అపత్యంతోకం తయోస్సమే" అమ.

క. కొని పోయి ధర్మగేహిని। కనురక్తి నొసంగఁ బొంగి యాయమయును జేఁ
పు నిజస్తన్యంబున లలిఁ। బెనిచె న్గోమొప్పునిట్లు పెరుఁగఁ గ్రమమునన్. 6

కొనిపోయి, ధర్మగేహినికిన్ = తనయిల్లాలికి, అనురక్తిన్ = ప్రేమతో, ఒసఁగన్ = (ఆయన) ఈయఁగా, ఆయమయును, పొంగి = సంతోషముతో నుప్పొంగినదై, చేఁపునిజస్తన్యంబునన్ = ప్రస్నుతములగుచున్న తన చనుఁబాలతో, లలిన్ = అనురక్తితో, గోము ఒప్పన్ = సౌకుమార్యము సొంపారునట్లు, పెనిచెన్, - క్రమమునన్ = కాలముబడి(వయస్సంధి రాఁగాననుట).

స్తనములు చేఁపుట ఆ శిశువు వారికి పుత్త్రిగా భగవన్నిర్ణీతయగుటం దెలుపుచున్నది. కానిచో పోఁతపాలతో పెంచి యుండును.

సీ. వాతెఱ తొంటికై వడి మాటలాడదు, కుటిలవృత్తి వహించె గుంతలములు
అక్షులు సిరులు రా నఱగంటఁ గనుఁగొనె, నాడించె బొమగొని యాననంబు,
చనుగొమల్నెగయ వక్షము పేక్షఁ గడకొత్తెఁ, బాణిపాదములెట్టవాఱఁ దొడఁగె,
సారెకుమధ్యంబు దారిద్ర్యములచెప్పె, ఔచ్చోర్వికటు లోఁగఁ జొచ్చె మేను,
తే. వట్టిగాంభీర్య మొక్కఁడు వెట్టుకొనియె, నాభి, నానాఁటి కీగతి నాఁటిప్రియము
చవుకయైనట్టి యిచ్చుటఁ జనదు నిలువ, ననుచుజాఱెనకరణి బాల్యంబు జాఱె. 7

బాల్యము జాఱినదని వర్ణించుచున్నాఁడు:—వాతెఱ=మోవి, తొంటికైవడిన్=యథాపూర్వము, మాటలాడదు=సంభాషింపదు (పలుకరింపదనుట)(అవిచారితముగా వెల్లుగా మాటలాడుచుండెడు నభ్యాసము తప్పినదనుటయు), కుంతలములు=తలవెండ్రుకలు, కుటిలవృత్తిన్=కుత్సితపువర్తనను (వంకరతనమును అనఁగా ఉంగరములుగా నుండుటను), వహించెన్=అవలంబించినవి;

అక్షులు=నేత్రములు, సిరులురాన్=ఐశ్వర్యము కలుగఁగా (డాలు హెచ్చఁగాననుటయు,) అరగంటన్ గన్గొనెన్ = చక్కఁగా మైత్రితో చూచుటను మానినవి (క్రేఁగంటంజూచుటీరు వచ్చిన దనుటయు), ఆననంబు=ముఖము, బొమగొని ఆడించెన్=బొమ్మయొక్కటి చేతఁబట్టుకొని చూపించి కనుల కడ ఆడించుటచే హేళనము చేయసాగినవనుట (కనుబొమలకు సొంపు హెచ్చఁగా మదిలోని యభిప్రాయములను తెలుపుటగా కనుబొమలను ముడువనేర్చిన దనుటయు);

వక్షము=ఉరము, చనుగొమల్ నెగయన్ = స్తనములనెడి కొమ్మలు విజృంభింపఁగా, ఉపేక్షన్ కడకున్ ఒత్తెన్=అనాదరముతో ఒక ప్రక్కకు త్రోసివైచెను (చన్నులు తలయెత్తిన గర్వముచే బాల్యమును సరసకు రానీయక ఓసరిలంద్రోచినది. స్తనములు విజృంభింపం దొడంగుడు వాని నొప్పరికింపక కప్పుకొనం దొడంగినదనుటయు,) పాణిపాదములు = చేతులును అడుగులును, ఎఱ్ఱవాఱఁదొడఁగెన్=కోపారుణతను వహింప నారంభించినవి (యౌవనోదయ ప్రయుక్తమయిన యారుణ్యాతిశయముం దాల్చినవనుటయు);

మధ్యంబు=నడుము, సారెకున్=మాటిమాటికిని, దారిద్ర్యములె చెప్పెన్=లేమినే చెప్పుకొనెను (చెలిమి[illegible]రితో కలిమినే లేమిగాఁ చెప్పుకొనుట వాడుక, ఆవర్తన యిప్పుడు వచ్చిన దనుట)—(యౌవనోదయముచేత నడుము సన్నగిల్లెననుటయు), మేను=శరీరము, ఔచ్చోర్వికన్=

ఒరులసంపర్కము సైఁపక (అనఁగా దగ్గఱకు రానీక, తాఁకనీక)—(మాలిన్యమునొల్లక అనుటయు), ఇటు=ఈవిధముగా (ప్రత్యక్షముగా), లోఁగఁ జొచ్చెన్=ముణుఁచుకొనఁ దొడంగినది;

నాభి=పొక్కిలి, వట్టిగాంభీర్య మెక్కుఁడు పెట్టుకొనియెన్=లేని బెట్టుఒకటి వహించినది (శూన్యతారూపమయినలోఁతును దాలిచినది. యౌవనముచే పొక్కిలి లోఁతయినదనుటయు), ఈగతిన్ = ఈవిధముగా, నానాఁటికిన్ = దినక్రమమున, నాఁటిపొందు = మునుపటిచెలిమి, చవుకయైనట్టి యిచ్చటన్=పలుచనయైనట్టి యీ బాలయందు, నిలువఁ జనదనుచున్, జాతినకరణిన్= సన్నసన్నగావదలి దూరమేఁగినదో యనునట్లుగా, బాల్యంబు జాఱెన్=శైశవము అపసరిల్లినది.

ఇందు యౌవన ప్రాదుర్భావలక్షణములు శ్లేషభంగిచేత బాల్యమును తిరస్కరించు నడవడిగా వర్ణింపఁబడినవిగావున శ్లేషోత్థాపితోత్ప్రేక్షాలంకారము.

'బొమ' - మొదటిరూపము 'బొమ్మ.' 'కొమ' - మొదటిరూపము కొమ్మ. 'పాణి పాదములు' - ప్రాణ్యంగముల సమాహార ద్వంద్వమగుటచేత పాణిపాదము అని ఏకవద్భావము రావలయును. అట్లే 'పాణిపాదం బెట్టువాఱఁ దొడఁగె' అని పఠింపవచ్చును గాని, ఆంధ్రకవులు పెక్కింటిని సమాసాశ్రయవిధులను పాటించుట లేదు.

శా. హేమాభాంగ విభాధరారుణిమవక్త్రేందు ప్రభాశ్రీలఁ ద
ద్భామారత్నము పొంద దయ్యె మును దత్తద్వర్ణ యుక్తాఖ్యలన్,
శ్యామాంకం బళి గర్వధూర్వహకచ చ్ఛాయాచ్ఛటం గాంచె, నౌఁ
గా మున్నుర్వి 'శిరఃప్రధాన' మను వాక్యం బెమ్మెయిం దప్పునే. 8

తత్ భామా రత్నము=ఆరామామణి, మును = మొదలను, హేమా - లన్ = హేమ ఆభ=బంగారువంటి వన్నెకలదైన - అంగ = దేహముయొక్క - విభా = ప్రకాశము - అధరఅరుణిమ=మోవికెంపు - వక్త్ర ఇందు ప్రభా=ముఖచంద్రుని వెలుఁగు - వీనియొక్క - శ్రీలన్=శోభలచేత, తత్ తత్ వర్ణయుక్త ఆఖ్యలన్ = ఆయావర్ణములతోఁ గూడుకొన్న పేరులను, పొందదయ్యెన్=పొందలేదు, అళి - టన్ - అళి=తుమ్మెదలయొక్క - గర్వ=పొగరుయొక్క - ధూః=భారమును - వహ=వహించెడు - కచ=కేశపాశముయొక్క, ఛాయా=వన్నెయొక్క - ఛటన్=సమూహము మూలముగా, శ్యామాంకంబున్, శ్యామా=నల్లనిది (యౌవనమధ్యస్థ యనుటయు) - అంకంబున్=అనెడి పేరిని, కాంచెన్=పొందెను; ఔఁగా=ఇదియొప్పునుగదా, మున్ను=పూర్వము, ఉర్విన్ = లోకములో, శిరః ప్రధానమ్ = 'సర్వస్య గాత్రస్య శిరః ప్రధానమ్' అనఁగా సకలదేహములోను శిరము ప్రధానమైనది, అనువాక్యంబు = అని పెద్దలు చెప్పినమాట, ఏమెయిన్ = ఏవిధమునను, తప్పునే = తప్పిపోవునా (పోదనుట.)

తా.—ఆమెకు మొదటినుండియున్న దేహసువర్ణచ్ఛాయచేతఁగాని, మోవికెంపుచేతఁగాని, ముఖచంద్ర ధావళ్యముచేతఁగాని, అనఁగా పసుపు ఎఱుపు తెలుపు అను వన్నెలలో దేనినిగాని తెలుపునట్టి పేరు రాదాయెను. ఇప్పుడు యౌవనోదయమువలన శిరోజముల కెక్కిన నీలిమాతిశయముచేత శ్యామ యని పేరు వచ్చినది. ఇది యుచితమే, 'దేహమున కెల్ల శిరస్సు ప్రధానము' అనెడు నానుడి తప్పదుగదా. యౌవన ప్రాదుర్భావముచేత శిరోజములయందు నీలిమ హెచ్చెనని భా. హేతూత్ప్రేక్షాలంకారము.

'శ్యామాయౌవనమధ్యస్థా' అను వాక్యమునం జెప్పినట్లు యౌవనముచేవచ్చిన శ్యామాసంజ్ఞను కవి శిరోజనైల్యాతిశయముచే వచ్చినట్లు చెప్పినాఁడు. అర్థాంతరన్యాసంబును వృత్త్యనుప్రాసంబును.

'శ్యామాత్వంబలిగర్వ' అని పూర్వపాఠము; అందు పుంవద్భావప్రాప్తికి ప్రక్రియ కడుం బెరుగుడుగాక ఘటిల్లదుగావున 'శ్యామాంకంబలిగర్వ' అని పఠింపనయినది. అంక శబ్దమును శాకటి నామధేయపరముగా ప్రయోగించియున్నాఁడు.

"భూసురవంశ్య పుణ్యజన పుణ్యజనాంకము తావకీనమే
పో సమకూడెడిం గులముపాత్తున దైత్యులకెల్ల నంకతన్" 6 (51)

"భామారత్నము - 'రత్నంస్వజాతి శ్రేష్ఠేపి' 'కృష్ణే నీలాసితశ్యామకాలశ్యామలమేచకాః,' అమ.

క. ఆయతభుజైకచక్రుం । డా యదుపతి దొమ్మి గెలువ నడరు మరుని కా
లాయసచక్రపరంపర । లో యన నుంగరపుఁగురులు యువతికి నమరున్. 9

ఆయతభుజ ఏకచక్రుండు = దీర్ఘమయిన బాహువునందలి యొకచక్రముకలవాఁడైన, ఆయదుపతిన్ = ఆశ్రీకృష్ణుని, దొమ్మిన్ = క్రందుకయ్యమున, గెలువన్ = జయించుటకు, అడరు మరుని కాలాయస చక్రపరంపరలో అనన్ = తరలుచున్న మదనునియొక్క యుక్కుఁగుడుసుఁ గైదువులయొక్క వరుసలోయనునట్లుగా, ఉంగరపుఁగురులు = కుటిలకుంతలములు, యువతికిన్ = ఆదేవికి, అమరున్ = చెన్నారెను.

తా.—ఆమెయొక్క యుంగరపుఁగురులు నలుపుమిగిలినట్టివి ఎట్లు ఒప్పెననఁగా ఆమెవలచిన నారాయణుని దీర్ఘబాహువునందు ఒక్కచక్రాయుధము దాల్చియున్నవానిని దొమ్మిపోరిలో గెలువఁ గోరినవాఁడై మదనుఁడు పెల్లుగా నలవరించుకొన్న యుక్కుఁజక్రాయుధముల వరుసలో యనునట్లు ఒప్పారెను. ఆ యుంగరపుఁగురులు నారాయణునికి కడుంజిత్తమోహకములుగా నుండెనని భా. ఉత్ప్రేక్ష.

'దీర్ఘమాయతమ్. అమ. యదుపతి = శ్రీకృష్ణుఁడు, ఆయన నారాయణుఁడే, నారాయణుఁడే విలుపుత్తూరి పెరుమాళ్లు, అతఁడే రంగనాయకుఁడును; 'దొమ్మి' - ఒక్కచక్రము నతఁడు వైచులోపల ఇన్నిటితో నతనింగొట్టి వశపఱచుకొనుటకై; 'కాలాయసమ్'=కాలం చ తత్ అయశ్చ = నల్ల యినుము = ఉక్కు.

తే. సకల సీమంతినీలోక సమతిశాయి । భాగ్యవర్ణావళులు వ్రాసెఁ బద్మగర్భుఁ
డనఁగ గర్పూరతిలక రజోవదాత । ఫాలమునఁ గుంతలశ్రేణి పడఁతికలరు. 10

పద్మగర్భుఁడు = బ్రహ్మ, పడఁతికిన్ = ఆచెలువకు, సక - లు - సకల = ఎల్ల - సీమంతినీలోక=సుందరీ జనులను - సమతిశాయి=మించునట్టి - భాగ్య=అదృష్టముయొక్క - వర్ణ=అక్షరముల - ఆవళులు=పంక్తులను, వ్రాసెనన్=లిఖించినాఁడనునట్లుగా, క...న్ - కర్పూర=కప్పురంపు - తిలక=బొట్టుయొక్క - రజః=ధూళిచేత - అవదాత=తెల్లనయిన - ఫాలమునన్=లలాటమందు, కుంతలశ్రేణి = కురులపంక్తి, అమరున్ = ఒప్పుచున్నది.

తా.—కప్పురంబుబొట్టుయొక్క దీధితిచేత ధవళమైయున్న యామెలలాటమందు ముంగురుల వరుసలు భాగ్యములో ఈమె ఎల్లయంగనాజనులను అతిశయించునని బ్రహ్మవ్రాసినయక్షరపంక్తులో యనునట్లు చెన్నారును;—తెల్లకాగితముమీఁద నల్లనిసిరాతో వ్రాసినట్లు అనుట. ఆమె కురులు లోకాతీతభాగ్య సూచకములుగా నుండెనని భా.—ఉత్ప్రేక్ష.

'సీమంతినీ'=పాపటకలస్త్రీ, 'సీమన్తమస్త్రియాం మస్తకేశవీథ్యాముదాహృతమ్; వీథ్యాళిరావళిః పఙ్క్తి' 'భాగ్యస్త్రీనియతి ర్విధిః.' 'పద్మగర్భుఁడు' - 'ధాతాబ్జయోని ర్ద్రుహిణః' అమ. 'అవదాతస్సితో గౌరో వలక్షో ధవళోఽర్జునః' అమ.

శా. సైరంధ్రుల్ పయికెత్తి కజ్జలముఁ బక్ష్మశ్రేణికం దీర్ప వా
లారుం గన్నుల మీఁదు చూచు తఱి ఫాలాంచచ్చతుర్థీనిశా
స్ఫారేందుం గనె వక్త్ర; మక్కనుటఁ గాఁ బర్వేందుఁ డాత్మప్రభా
చోరుం డుండఁగఁ దన్నుఁ దద్గతవిభాచోరం బనున్ లోకముల్. 11

వక్త్రము = ఆమెముఖము, సైరంధ్రుల్ = అలంకరించెడు చెలువలు, పైకిన్ ఎత్తి = మీఁదికి త్రిప్పి, కజ్జలము = కాటుకను, పక్ష్మశ్రేణికన్ = ఱెప్పలపొడుగునను, తీర్పన్ = దిద్దుచుండఁగా, వాలారుంగన్నుల, మీఁదుచూచుతఱిన్ = (ఆముఖము) పైకి చూచునప్పుడు, చతుర్థీనిశాస్ఫారఇందున్ = చవితినాఁటిరాత్రియొక్క స్ఫుటమయిన జాబిల్లిని (అనఁగా అలంకరించుచున్న సైరంధ్రి ముఖమును), కనెన్ = (ఆమె ముఖము) చూచినది; అక్కనుటన్ కా = అట్లు చూచినందు వలనఁగదా, ఆత్మప్రభాచోరుండు=తనయొక్క (ఆదేవివక్త్రముయొక్క), కాంతియొక్క దొంగ, పర్వఇందుఁడు=పూర్ణిమాచంద్రుఁడు, ఉండన్=ఉండఁగా, (వానినిదొంగయనక) లోకముల్=జనులు, తన్నున్=ఆమె ముఖమును, తద్గతవిభాచోరంబు=అతనిని చెందియున్న కాంతియొక్క దొంగ, అనున్ = అని వచింతురు.

తా.—అలంకరించు చెలువలు ఆమెముఖమును వెదకిలంద్రిప్పి కనుఱెప్పలవెంటఁ గాటుక తీర్చుచుండఁగా, ఆ ముఖము వారిముఖ మనెడిచవితిరాత్రిచంద్రుని చూచినది, ఆదోషముచేత ఆమె ముఖమునకు దానికాంతిని దొంగిలించిన చంద్రుఁడుండఁగా అతనికి ఏనిందయు రాక, తా నాతని కాంతిని దొంగలించిన దని లోకములో నింద కలిగినది. రూపకాపహ్నుత్యనుప్రాణితోత్ప్రేక్ష.

'అఞ్జనంకజ్జలేచాక్తౌ' మేదిని, 'వాలారుంగన్ను'లు, ఇటనుగాగమమునకు ఉపపత్తియిట్లు, 'వాలారులైనకన్నులు' అని విగ్రహము, 'వాలారు' శబ్దము సుబంతము, 'వాలారులై కరజంబుల్ నిగిరించె' పారి. 5 (46); పెద్దనగారును 'వాలారుం గొనగోళ్ల నీవలసతిన్ వాయించుచో' అని ప్రయోగించియున్నారు. 'ఫాల' ఫాలము మాత్రమే కనఁబడుటకొఱకు పైకి కజ్జలము తీర్చెడి యీసమయ విశేషము చెప్పఁబడినది. 'చతుర్థీ' ముప్పాతిక బింబము వెలుఁగుచుండు కృష్ణపక్షచంద్రుని కిని ఫాలరేఖకుసునిందు సామ్యములేదు, కావున, శుక్లచతుర్థి యిట నుద్దిష్టము, అందును భాద్రపద శుక్లచతుర్థి, నాఁడు వినాయక వ్రతకల్పోక్త కథను చెప్పకొనక చంద్రదర్శనము చేయువారికి నిరప నిందవచ్చును. వ్రతకల్పమందు ఆకథంగాంచునది. 'సైరంధ్రి' యనఁగా పరగృహనివాసినియై అందలి వారికై గంధమలఁదుచుట పూలుగ్రుచ్చుట కైసేయుటలోనగు శిల్పములు గావించుచుండు నట్టి స్వతంత్రురాలు. 'శ్రేణికన్' శ్రేణియనుట దైర్ఘ్యాభిప్రాయముచేత, లేదా వెంటను అనియే.

చ. కనుఁగవఁ దన్ను గెల్వఁగ మృగం, బల సూడున కిందు రేఁతు నే
నని రుచిదక్కఁ దత్పరిమళాఢ్యత లేమి నతండు గొంకఁ, దా
నినుపఁ జనన్, బగం దనదు నెత్తుటఁ బొట్టిడుకొంటకాక వా
సనక యనన్మొగం బమరుఁ జానకు ఫాలము పచ్చికస్తురిన్. 12

మొగంబు = ఆమెవదనము, కనుఁగవన్ = నేత్రయుగళముచేత, తన్నున్ = కస్తూరిలేడిని, గెల్వఁగన్ = జయించినందున, మృగంబు = కస్తూరిలేడి, అలమాడునకున్ = ఆపగసాధించుటకై, నేను ఇందున్ రేఁతున్ అని = తాను ఆ మొగముమీఁదికి చంద్రుని పురికొల్పుదునుగాక

యని సంకల్పించినదై, అతండు=ఆచంద్రుఁడు, రుచితక్కన్=(తనకు ఆముఖముయొక్క) కాంతి మాత్రమే ఉన్నదిగాని, తత్పరిమళ ఆఢ్యత లేమిన్ = ఆ ముఖముయొక్క సౌరభ్యసంపన్నత్వము లేదే అని, కొంకన్ = మొగముమీఁద వైరమూనుటకు వెనుదివియఁగా, తాన్ = కస్తూరిమృగము, వినుపన్=అతనియందు పరిమళమును నిండించుటకై, చనన్=పోయి అతనియందు ప్రవేశింపఁగా, పగన్=అట్లుచేసినందులకై ఆలేడిమీఁదిద్వేషముచేత, తనదునెత్తుటన్=ఆలేడియొక్క రక్తముతో బొట్టు ఇడుకొంటగాక = (ఆ ముఖము) తిలకము ధరించుటయేకాని, వాసనక = దానిపరిమళము కొఱకా (కాదనుట), అనన్=అనునట్లుగా, చామకున్=ఆశ్యామకు, ఫాలము పచ్చికస్తురిన్ = అలాటమందు మొదటితడియాఱని కస్తూరి (బొట్టు) చేత, అమరున్=(ఆమె మొగము) ఒప్పుచున్నది.

[కస్తూరి ఒకజాతి లేడియొక్క యండకోశమందు జనించును. దానిని అశ్లీలతా పరిహారార్థము నాభిజమందురు. వేఁటరులు ఆ మృగమునుచంపి కస్తూరిందెచ్చియిత్తురు. ఆ కస్తూరికి ఆఱికమందు పరిమళము హెచ్చు, దానిని బుద్ధిమంతులు లలాటమందు బొట్టుపెట్టుకొందురు. లోకములో పగఁబూనినవారు వైరినిచంపి వానినెత్తుటితో బొట్టుపెట్టుకొనుట ప్రసిద్ధము. లోకులు చంద్రుని మచ్చను లేడియందురు. ఈ విషయముల నిట ననుసంధించుకొనవలయును.]

తా.—ఆమెముఖము తన కనుఁగవచేత మృగమును జయించినది, అనఁగా దానికనుఁగవకన్న ఆ ముఖమందు కనుఁగవ తారళ్య వైపుల్యాది గుణములచేత నుత్కృష్టముగానుండెను. అందువలన మృగము ఆ ముఖముపై పగఁబూని, దానిని గెలువుమని చంద్రుని పురికొల్పినది. అతఁడు ఆ ముఖమందలి కాంతిమాత్రమే తనకు కలదుగాని అందలి పరిమళము తనకు లేదు అని తెలివిగలిగి ఆ ముఖముమీఁద వైరమువహించుటకు ఒప్పుకొనఁడాయెను; అంతట మృగము 'ఇదిగో ఆ పరిమళలోపమును నేను తీర్చెదను, దానిచే సమృద్ధుఁడవై నీవు ఆ మొగముమీఁదికి దాడి తరలుదువుగాక,' అని చంద్రుని బోధించి, తానేపోయి అతనియందు బ్రవేశించినది. అంతట మొదట తనపై మృగము అంత పగసాధించినందులకై దానిపై అధికద్వేషము పూని దానినెత్తురయిన పచ్చికస్తూరితో ఫాలమున బొట్టుపెట్టుకొన్నది. అంతియకాని పరిమళము ఆ ముఖమున సహజముగా నేయున్నది. — ఉత్ప్రేక్ష.

'పచ్చి' యనుటచే, ఆమెయొక్క దివ్యత్వకారణంబునను, విష్ణుచిత్తస్వామికి శ్రీమన్నారాయణమూర్తి యొసంగిన యఖండైశ్వర్యముచేతను, ఆమెకు లేని భోగ్యవస్తువు లోకములో లేదని సూచన.

తే. కడిఁదివిలుచేఁదిగుఱి కీలకఱచినిలుపు । మరునికువలయశరముకంపములఁబోలుఁ
దారకడకంటిపై సారె చేరిచేరి । వేగ మగుడ సలజ్జదృగ్విభ్రమములు. 13

సలజ్జదృక్ విభ్రమములు=లజ్జాన్వితములయిన చూడ్కులవిలాసములు, తార = కంటి నల్లగ్రుడ్డు, సారెన్=మాటిమాటికి, కడకంటిపైన్=కంటితుదమీఁదికి, (పా. కడకంటికై) చేరిచేరి, వేగ=వడిగా, మగుడన్=యథాస్థానమునకు మరలఁగా, కడిఁదివిలు=దృఢమయినవింటిని, చేఁదిన్=ఆకర్షించి (అనఁగా వింటినాఱినిలాగి), గుఱికిన్ = లక్ష్యము సరిగా కుదురుటకు, ఈలకఱచి = ప్రాణము బిగఁబట్టుకొని, నిలు—లన్ - నిలుపు=బాణమును వదలక నారియందే పట్టుకొనియున్న - మరుని = మన్మథునియొక్క - కువలయశరము కంపములన్ = కలువబాణముయొక్క చలనములను, పోలున్ = అనుకరించును.

తా.—ఆమెయొక్క కనీనిక కంటితుదకు నిగుడుచు మగుడుచు నున్నలజ్జాన్వితదృష్టివిలాసములు ఎట్లున్నవనఁగా, మదనుఁడు లక్ష్యభేదనముచేయుటకై దిట్టమయిన వింటిని ఎక్కువెట్టి

గుతెంగూర్చి ఊపిరి బిగఁబట్టుకొని నిలిపియున్న కలువతూపుయొక్క చలనములను (అనఁగా చలించుచున్న కలువ తూపును) పోలియుండెను.—ఉత్ప్రేక్ష.

'ఈలకఱచు'—రూ. ఇలకఱచు. చూ. శ. ర.—స్త్రీనేత్రములకు కువలయసామ్యము కవిసమయప్రసిద్ధము. నీలోత్పలసామ్యము అత్యంతసమ్మతము. ఇట నదియే కవిహృదయము. 'తార' = 'తారకాక్ష్ణః కనీనికా.' అమ. మదనబాణసామ్యము చెప్పుటచేత ఆదృగ్విభ్రమములు రంగధామునికి అత్యంత కామోద్దీపకము లగునని భా.

తే. నవ వయస్సీధు మదముచే శ్రవణ కూప
ములఁ బడెడు శంక నలువ చాపలము లుడుగ
నిడియె శృంఖల లనఁ గాటు కిడిన దీర్ఘ
పక్ష్మ రేఖలఁ గనుదోయి పడఁతి కొనరు. 14

పడఁతికిన్ = ఆదేవికి, కనుదోయి = కనుఁగవ, కాటుక ఇడిన దీర్ఘపక్ష్మరేఖలన్ = కజ్జలము తీర్చినవియు నిడుదలును రేఖలవంటివియు నయిన ఱెప్పలచేత, (ఎట్లు ఒప్పారెననఁగా), నవవయః సీధుమదముచేన్ = క్రొత్తగావచ్చిన ప్రాయమనెడు సురచేతఁగలిగిన కైపుచేత, శ్రవణకూపములన్ = కర్ణములనెడి నూతులలో, పడెడుశంకన్ = పడునని యూహచేత, చాపలములు = తుందుడుకుఁజేఁతలు, ఉడుగన్ = నిలిచిపోవునట్లుగా, నలువ = బ్రహ్మ, శృంఖలలు ఇడియెను అనన్ = సంకెలలువైచెను అనునట్లుగా, ఒనరున్ = ఒప్పెను.

తా.—యౌవనోదయముచేత కనులకు విభ్రమమును చాంచల్యమును కలుగుటయు, అవి ఆకర్ణాంతాయతములును అగుటయు, శ్రవణములవైపు నిగుడుచుండుటయు, వాని కాటుకరేఖలును, ఎట్లుండెననఁగా—యౌవనమనెడి మద్యమును సేవించి ఆ కన్నులు కైపుచే ఒడలు మఱచి చాపల్యముచేత పోయి ఆ చెవినూతులలోఁబడియెడునని, నలువభయపడినవాఁడై వానిని ఆ బావులలోఁ బడనీక అఁపుటకై సంకెలలువైచినాఁడో యనునట్లుండెను. ఉత్ప్రేక్ష, రూపకానుప్రాణితము. మదమెక్కిన యేనుఁగును గొలుసుల బంధించినట్లు అని ఉపమాధ్వని.

'శీధుః రూ. సీధుః' 'మైరేయమాసవః సీధుః' అమ. ''శీధు రిక్షురసైః పక్వై, రపక్వైరాసవో భవేత్ । మైరేయం ధాతకీపుష్ప గుడధాన్యామ్బు సంహితమ్''. అని రామాశ్రమిధృతము. ''శృంఖలలు'' - 'అథశృఙ్ఖలా । అన్దుకో నిగడోఽస్త్రీ స్యాత్' అమ.

చ. అనయము రాగ మొప్ప సహజానన చంద్రకటాక్ష పంక్తి ప
ర్వినఁ నఘ శంకఁ గణ్న మను శ్రీ మఱుపెట్టుఁ జెలంగి చెండుఁ గొ
ట్ట నవనిఁ బడ్డ కమ్మ మగుడం గొను నంతకు నంసపాళి నం
గన యిడి దాఁచు పేరఁ బెర కర్ణము కమ్మ పయిం దళుక్కునన్. 15

సహజ ఆనన చంద్రకటాక్షపంక్తి = తోఁబుట్టువైన ముఖచంద్రునియొక్క కడగంటిచూపుల వరుస, అనయము = అత్యంతము, రాగము = అనురక్తి (సౌభాగ్య సూచకమయిన యెఱుపు గీఱలు అనియు), ఒప్పన్ = చెన్నుమీఱఁగా, పర్విన్ = (శ్రీదేవిమీఁద) పొలసినయెడల, అఘశంకన్ = (ఆచంద్రునికి) పాపముకలుగునను వెఱపుచేత, అంగన = ఆదేవి, చెలంగి = ఉల్లాసముతో,

చెండుఁగొట్టన్ = బంతిని (నేలఁ) గొట్టినపుడు, అవనిన్ = భూమియందు, పడ్డకమ్మన్ - రాలిన కర్ణపూరమును, కొనునంతవఱకున్ = తాను వెండియుఁ గైకొని కర్ణమందు ధరించువఱకును, వెఱకర్ణము కమ్మ = రెండవ చెవియందలి కర్ణపూరము, పయిన్, తళుక్కు అనన్ = తళతళలాడుచుండఁగా, అంసపాళిన్ = భుజాగ్రమునందు, ఇడి=ఉంచి, దాఁచు పేరన్ = దాఁచుటయనుమిషచేత, కర్ణము అనుశ్రీన్ = (కమ్మ రాలిపోయిన) చెవియనెడి లక్ష్మిని (శ్రీకారమును), మఱుపెట్టున్ = ఆ (ముఖ) చంద్రునికి కానరానీయక చాటుసేయును.

తా.—బంతియాటలో ఒకచేతితో బంతిని గొట్టునప్పుడు దానియవలిబుజముమీఁద చెవి మోయునట్లుగా శిరమును వాంచుట సహజము. కర్ణాభరణహీనురాలైన సహోదరిని సహోదరుఁడు చూఁడ గూడదు; చూచిన నతనికిం బాపము కలుగును. ఆదేవికర్ణము రూపసామ్యముచేత శ్రీకారము - 'శ్రీ' అనఁగా మహాలక్ష్మియే. ఆమెవదనము మహాలక్ష్మికి అన్నయైన చంద్రుఁడే. కనుక ఆకర్ణము కమ్మలేనప్పుడు ఆముఖము చూడఁగూడదు. అందువలన ఆమె బంతియాటలో విసరుగా బంతిని నేలకుం గొట్టునప్పుడు చెవిలోనికమ్మ జాఱిపడిపోయినంతట కమ్మలేని చెల్లెలి (చెవి)ంజూచు దోషము (ఆ శ్రీకిఁ దోఁబుట్టువయినముఖ) చంద్రునికి కలుగకయుండునట్లుగా, ఆమె తా నాటనిలుపకయే ఆటమిషచేత శిరమును ఒఱగంజేసి కమ్మమెఱయు రెండవచెవి పైకి వచ్చి అతనికిం గానవచ్చునట్లుగాను, కమ్మలేనిచెవి అతనికిం గనఁబడకుండ బుజముమీఁద మోచునట్లుగాను, చేయునో యనునట్లుగా తీరయి, ఆటక్రమములోనే కమ్మను గైకొని ఆ చెవిలోఁ దాల్చును.—రూపకోత్థాపిత కైతవాపహ్నుతిసంసృష్ట గమ్యోత్ప్రేక్ష.

'ఇమ్ములఁ బేరగుఁ దాటం । కమ్ములకున్ లేఖలకును గమ్మలనన్.' ఆం భా.

'రాగోనురాగే మాత్సర్యే లాక్షాదౌ రక్తిమత్విషోః । గాన్ధారాదౌ రఞ్జనేచ'—నానా.

శా. నాసా చంపకత న్సుగంధ మచటన్ రా భృంగముల్ గ్రోల సం
త్రాసం బందియుఁ బల్కుచో నలము వక్త్రం బేల నా నేటి కం
దే సౌరభ్యము లేదు కుందములు గా వే దంతము ల్గానినాఁ
డాసక్తిన్ బ్రతిబింబ దంభమున నే లా వ్రాలఁ దజ్జాతికిన్. 16

నాసాచంపకతన్ = నాసిక సంపెంగ యగుటవలన, అచటన్ = అందు, సుగంధము = పరిమళము, రాన్ = రాఁగా, గ్రోలన్ = ఆనుటకు, భృంగముల్ = తుమ్మెదలు, సంత్రాసంబు = భయమును, అందియున్ = పొందినవయ్యును, పల్కుచోన్ = ఆమె భాషించునప్పుడు, వక్త్రంబు = నోటిని, ఏల అలమున్ = ముసురుకొనుటకుఁ గారణమేమి, నాన్ ఏల = అని ప్రశ్నింపవలసిన పనిలేదు, అందున్ = ఆనోటియందు, ఏసౌరభ్యము = ఏనెత్తావి, లేదు, దంతములు, కుందముల్ గావే = మొల్లలు గావా, కానినాఁడు = కానిచో, తత్ జాతికిన్ = ఆతుమ్మెదజాతి, ఆసక్తిన్ = తగులముతో, ప్రతిబింబకైతవమునన్ = ప్రతిఫలనమనెడి మిషచేత, వ్రాలనేల = ఆదంతములయందు ఏల వ్రాలును.

తా.—ఆమెయొక్క నిశ్వాసమందు దివ్యసౌరభము వచ్చినను నాసికచంపకమగుటంబట్టి తుమ్మెదలు ఆసౌగంధ్యమును గ్రోలక అపసరిల్లియు, ఆమె సంభాషించునప్పుడు నోటిపై నలమును; ఇందులకు కారణ మడుగనేల? ఆనోటియందు సకల సౌగంధ్యములుం గలవు. అందుల కొక నిదర్శనము ఆదంతములు మొల్లమొగ్గలగుటయే. అందులకేమి తార్కాణమని ప్రశ్నయేని ఆ తుమ్మెదలు తమ ప్రతిబింబములనెడు మిషచేత అందు వ్రాలుటయే. నాసిక చంపకమువలెను, దంతములు మొల్ల

మొగ్గలవలెను, ఉన్నవనియు; నిశ్శ్వాసమందును నోటిమారుతమందును దివ్యసౌరభములుకలవనియు, దంతములు తమయందు తుమ్మెదల ప్రతిబింబములు సంక్రమించుచున్నట్లు స్వచ్ఛములై నిగనిగ మెఱయుచున్నవనియు భా.—రూపకము, ఉత్ప్రేక్ష, సంబంధాతిశయోక్తి, కైతవాపహ్నుతియు నలంకృతులు.

'సౌరభ్యము'—'సురభిస్తు గవి స్త్రియాం। వసన్త చైత్రయోః పుంసి త్రిషు సౌమ్యసుగన్ధినోః' నానా. 'మాఘ్యం కున్దమ్' అమ. 'మొల్ల యనం గుందము చెలంగును' ఆం. భా. తుమ్మెద సంపెంగ తావికి సొమ్మసిల్లును—

'చరణ వనాన్తే నవమఞ్జరీషు స షట్పదో గన్ధఫలీం న జిఘ్రతి
సా కిం న రమ్యా స చ కిం న రన్తా బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా.'

'వెలఁది యిచ్చటి సంపెంగవిరులు గహన। దేవతల యిండ్ల నెత్తిన దీపశిఖలు
కాకయుండినఁ బంచబంగాళ మగుచుఁ। బాఱునే మత్తమధుకరపటలతమము.' మను.

'తనుఁ గనుఁ బ్రామి యొండొకలతం బతి వేఁడొక తేఁటిబోటి ఘా
త్తున విరిదేనె గ్రోలఁగ నెదుర్పడి సంపెఁగ తావి వెల్లిలోఁ
గనలునఁ గూలఁబోవు నళికామిని సాహస మేమిచెప్ప! న
య్యనుఁగుఁ బ్రియుండు నెచ్చెలులు వాఁగిన మాన దరాళకుంతలా.' పారి.

కుందములమీఁద తుమ్మెదలు మకరందముకొఱకు వ్రాలును.

'భ్రమర ఇవ విభాతే కున్దమన్తస్తుషారం
న చ ఖలు పరిభోక్తుం నైవ శక్నోమి హాతుమ్.' శాకుంత.

'కపటోఽస్త్రీ వ్యాజదమ్భోపధయశ్ఛద్మకైతవే'—అమ.

దంతములకు కుందసామ్యము మహాసంపచ్చిహ్నము—

కున్దకుట్మలనిభాస్సమా ద్విజాః। యోషితాం పతిసుఖామితార్థదాః' బృ. సం.

తే. శంఖ సామ్యంబు రా మున్ను జలజభవుఁడు।సరసిరుహపత్త్రనేత్ర కంధర యొనర్చెఁ;
జవ్వనము వచ్చి వెండి సాక్షాత్కరించు।శంఖమున చేసె నును గంధసారచర్చ. 17

జలజభవుఁడు=తమ్మిచూలి, మున్ను=మొదల, సరసిరుహ పత్త్రనేత్రకంధర=ఆకమల దళాక్షి యొక్క కంఠమును, శంఖసామ్యంబురాన్=కంబువుతో సాటివచ్చునట్లుగా, ఒనర్చెన్=సృజించి నాఁడు, వెండి=పిమ్మట, జవ్వనము=యౌవనము, వచ్చి, నునుగంధసారచర్చన్=పలుచని చందనపుఁ బూఁతచేత, సాక్షాత్కరించు శంఖమున = ప్రత్యక్షమయిన కంబువుగానే, చేసెన్.

తా.—ఆమెకంఠము పుట్టుకలో కంబువువలె నుండినది. పిమ్మట యౌవనమున చందనంపు నునుఁ బూఁతచేత కంబువే అయినది. యౌవనము బ్రహ్మను మించినదని స్వారస్యము. ఉపమాగమ్యోత్ప్రేక్షలు.

'గ్రీవాయాం కన్ధరా మతా' విశ్వమ్.' 'శఙ్ఖః స్యాత్కమ్బుర స్త్రియామ్' 'సాక్షాత్ప్రత్యక్షతుల్యయోః' అమ. 'శంఖమున' (అ = అవధారణార్థకము). 'చర్చాతు చార్చిక్యం స్థాసకః.' 'గ్రీవాచ కమ్బునిచితార్థసుఖాని ధత్తే' బృ. సం. "రేఖాత్రయాఙ్కితా గ్రీవా కమ్బుగ్రీవేతి కథ్యతే" "రేఖాత్రయవత్త్వాత్ కమ్బుకణ్ఠీ దమయన్తీతి భావః" మల్లి.

క. కమలదళేక్షణ సంగీ | తమున నెగడు మంద్ర మధ్య తార త్రిస్థా
నములకుఁ దీర్చిన రేఖల | క్రమ మగు రేఖాత్రయమునఁ గంఠం బమరున్. 18

కమలదళ ఈక్షణ సంగీతమునన్ = తమ్మిరేకులవంటి కన్నులుగల యావెలఁదియొక్క పాటయందు, నెగడు మంద్రమధ్య తార త్రి స్థానములకున్ = విలసిల్లుచున్నట్టి గంభీరము నడితరము అత్యుచ్చము అను మూఁడు తావులకును, తీర్చిన రేఖల క్రమము = సవరించిన గీఱలవరుస, అగు రేఖాత్రయమునన్ = అనఁదగిన మూఁడు గీఱలతో, కంఠంబు, అమరున్.

తా.—ఆమెకు పాటకై మంద్రస్వరము ఇంతవఱకు, దానిపైని మధ్యస్వరము ఇంతవఱకు, దానిపైని తారస్వరము ఇంతవఱకు, అని మూఁడు స్వరములకును ఏర్పడిన మూఁడుస్థానముల హద్దులో యనునట్లు ఆమెకంఠమున రేఖాత్రయము ఒప్పెను. ఉత్ప్రేక్ష.

"అయం త్రయాణాం గ్రామాణాం | నిదానం మధుర ధ్వనిః,
రేఖాత్రయ మితీ వాస్యాః | సూత్రితం కణ్ఠ కన్దళే." సు. ర. భా.

తే. లలన మృదుబాహుయుగబిసలతలు గడఁగి
బిసలతాశ్రీల నెల్లను వెస హరించె,
మఱి హరింపంగ నవి నెఱి విఱిగి కాదె
సారెఁ దనుయాత్రఁ దంతులఁ జరపుచుండు. 19

లలనమృదుబాహుయుగబిసలతలు = ఆ వెలఁదియొక్క నున్నని చేతుల ద్వయమనెడి తామరతూఁటికాఁడలు, కడఁగి = పూనికతో, వెసన్ = వ్రేల్మిడిగా, బిసలతాశ్రీలనెల్లన్ = తమ్మితూండ్లసిరులనన్నిటిని, హరించెన్ = కొల్లగొనెను, మఱి = మఱియు, హరింపంగన్ = సిరిం గైకొన్నందువలన, అవి=ఆబిసకాండములు, నెఱి విఱిగి కాదె=ఆచారము తప్పిగదా (పూర్తిగా త్రుంగినప్పుడుగదా అనియు), తనుయాత్రన్=దేహధారణము, సారెన్=తఱచుగా, తంతులన్= నూలువడుకుట చేత (సన్న పోఁగులను ధరించి), జరపుచుండున్ = నెఱవేర్చుకొనును.

తా.—ఆమె బాహువులు తామరతూండ్ల సిరిని హరించినవి, ఆకారణంబున తామరతూండ్లు నూలువడుకుకొని జీవించుచున్నవి. అదే వానిని విఱిచినచో సన్నపాటి దారములు వచ్చుట.

రూపకము, ఉత్ప్రేక్షయు. 'మృణాళం బిసమ్,' 'సూత్రాణి నరి తన్తవః' అమ.

మ. తళుకొత్తు న్భుజకీర్తి వజ్రఘృణి సూత్ర స్యూత హారస్ఫుర
త్కళికా చిత్ర కుచద్వయోపరిగళాధస్స్వల్పవిస్తారదై
ర్ఘ్యలసత్తిర్యగురస్తటం బను వివాహాంచ న్మనోజాత పా
టలదంతచ్ఛదబోడబాసికముదండ ల్వోలెఁ గేల్లింతికిన్. 20

ఇంతికిన్=ఆచామకు, కేల్లు=బాహువులు, భుజ...బు - భుజకీర్తి=బాహుపురులయొక్క - వజ్ర=మగరాలయొక్క - ఘృణి=కిరణములనెడి - సూత్ర=దారమున - స్యూత=గ్రువ్వఁబడిన - హార=పూవులసరములయందు - స్ఫురత్ = ప్రకాశించుచున్న - కలికా = మొగ్గలచేత - చిత్ర = పలువన్నెలుగలదైన - కుచద్వయ = చనుఁగవకు - ఉపరి = ఊర్ధ్వమందును - గళ=కంఠమునకు - అధః=క్రిందను - స్వల్పవిస్తార=కొంచెమయిన - వెడల్పు చేతను - దైర్ఘ్య=నిడివిచేతను - లసత్ = ఒప్పుచున్న - తిర్యక్=అడ్డముగానుండు - ఉరస్తటంబు=వక్షఃప్రదేశము, అను=అనెడి, వివా...

వోలెఙ్ - వివాహ = పెండ్లియందు - అంచత్ = ఒప్పుచున్న - మనోజాత = మన్మథునియొక్క - పాటల దంతచ్ఛద = కెమ్మోవి గలదానియొక్క (అనఁగా భార్యయయిన రతీదేవియొక్క) - బోడబాసికము = శిఖరములేని బాసికముయొక్క - దండల్ వోలెఙ్ = దండలో యనునట్లుగా, తళుకొత్తుఙ్ = ప్రకాశించును.

తా.—ఆమె బాహువులను వర్ణించుచున్నాఁడు. ఆమె బాహువులయందు బాహుపురులుండెను; వానియందు వజ్రములుండెను; ఆ వజ్రముల కిరణములు కుచములమీఁది పూసరముల కలికలలోనికి సూత్రములుం బోలె చొచ్చుకొనియుండినవి. అందువలన ఆసరములు ఈ బాహువునుండి ఆబాహువునకు బాహువులనంటి కుచములపై నుండినవి. కుచములకు ఉపరిగా గళమునకును ఉరోభాగము వెడల్పు తక్కువగాను అదే బాహువులనడుమ దీర్ఘముగాను బంగారపుందగటివలె వెలుంగుచుండెను. అందువలన అతిర్యగురోభాగము రతీమన్మథుల వివాహమందలి రతీదేవియొక్క బోడబాసికముగాను, భుజములు ఆ బాసికపు దండలుగాను, ఒప్పారుచుండెను—ఉత్ప్రేక్ష.

రతి మదనునికడ నుండును. మదనుఁడు జనహృదయనివాసి, కావున ఆమెయు ఆయమ్మవారి హృదయమందుండుటచేత ఆ హృదయ భాగము రతియొక్క బోడబాసికముగా చెప్పఁబడినది. బాహుపురులందు వజ్రములుండుట ప్రసిద్ధము.

"ఉరవడి నేఁగుచోట నొక యుగ్గలియొల్లెచెఱంగు మేదినీ
శ్వరుని భుజావిభూషణము వజ్రములం దవులంగఁ బాఱినఙ్." శృం. నైష.
'వజ్రం న కిఞ్చిదపి ధారయితవ్య మేకే। పుత్త్రార్థినీభి రబలాభి రుశన్తి తజ్జ్ఞాః'

అను శాస్త్రము నుల్లంఘించి ఆమెకు బాహుపురులందు వజ్రముల నేల తాపించిరి, అని శంకయేని, ఇంకను వివాహము కానందున పుత్త్రార్థినియనం బ్రసక్తి లేమిచేత నని యెఱుంగునది. 'ఘృణి సూత్రస్యూత' అనుటచే ఆ బాహువులును కుచములమీఁది పూలసరంబులును అన్నియు నొక్క పేసరముగా నుండె నని యభిప్రాయము. 'బోడబాసికము' "వివాహకాలమునందు వధూవరులకు నొసటఁగట్టెడు మూఁడుప్రక్క లేర్పడిన మౌక్తికాది హారవిశేషము, లలామకము." శ. ర. పూర్వమిది మూఁడుప్రక్క లేర్పడినదిగా నుండెననియు, ఇప్పటి వాడుకయందు అర్ధచంద్రాకారముగాఁ గనఁబడుచున్నదనియు. శ. ర. చూ. - "వసురాజన్యకిరీట..." వసు. "బోడబాసికపుఁ శిఖరములేని ఫాలపట్టికయొక్క" అనియు, పురుషులు ధరించుదానికి బాసికమనియే పేరనియు, స్త్రీలు ధరించునది బోడబాసికమనియు, బ్రౌను దొరగారి నిఘంటువు. చూ. బోడబాసికము. ఇందువలన పురుషధార్యమునకు శిఖరము లుండుననియు స్త్రీధార్యమునకు ఉండవనియు విశదము. 'కేళ్లు' - శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులవారు 'ఇరులు' 'కేలు' శబ్దములు బహువచనాంతంబులు - అనుమతము అసాధువని ప్రౌఢవ్యాకరణంబున హెచ్చరించి కేలునకు కేలులు అని బహువచనము నుదాహరించినారు.

"ఉపధానవినిమయం బొండొండచూపుటఁ। బెఱకేలు లణఁకువఁ బ్రిదిలి బిగియ" - కవిక. ర.

[ఇప్పద్యము ఇప్పటి ముద్రణమున ౧౪౦ యవది; అందు అణఁకువ'కు 'అక్కున' అని ముద్రితము.] కావున 'కేళ్లు' అను బహువచనము అంగీకర్తవ్యము.

చ. ఒదవెడు జవ్వనంబు వెలి కొత్తఁగఁ, బయ్యెద సిగ్గుఁ గూడి బి
ట్టదుమఁగ, లేఁత లౌట దిగ నాఁకకు మీఱను లేక; వక్షపుం

జడుమునఁ బ్రక్కల న్మెఱసి చప్పట లై మఱి లావు గూడఁ బైఁ
బొదలె ననంగఁ బిక్కటిలెఁ బొల్తుకచన్నులు నాఁడునాఁటికిన్. 21

పొల్తుక చన్నులు = ఆ కెలఁతకుచములు, ఒదవెడు జవ్వనంబు = (దేహములోపల) జనించు చున్న యౌవనము, వెలికిన్ ఒత్తఁగన్ = బయటికి త్రోయఁగాను, పయ్యెదసిగ్గున్ గూడి = పైఁటయు లజ్జయు రెండును కలసి, బిట్టు=మిక్కిలిగా, అదుమఁగన్ =(దేహములోపలికి) అణఁగఁ ద్రొక్కఁగా, లేఁతలు = మదురనివి, ఔటన్ = అయిన కారణమున, దిగన్ = దేహములోనికి చొచ్చుటకుఁగాని, ఆఁకకున్ మీఱనున్ =పైఁటయొక్కయు సిగ్గుయొక్కయు ఆఁపుదలను ఉల్లంఘించుటకుఁగాని లేక=శక్తములుగాక, వక్షపున్ చదుమునన్ =బొమ్మయొక్క చదును ప్రదేశమందు, ప్రక్కలన్ = తమ పార్శ్వములయందు, మెఱసి = మిణుకు మిణుకు మనుచుండి (తమ చుట్టునుంబర్వి), చప్పటలు ఐ=(తర్వాత) అణఁగినవై (దళమెక్కి విరివిం జెందినవై), మఱి=క్రమముగా, లావుకూడన్ =బలమురాఁగా, పైన్ పొదలెన్ =మీఁదికి వర్ధిల్లినవి, [పా. పొదివెన్ =కమ్మకొనెను], అనంగన్ = అనునట్లుగా, నాఁడునాఁటికిన్ = దినదినమునకు (దినక్రమమున), పిక్కటిలెన్ = విజృంభించెను.

తా.—ఆమెకు యౌవనమురాఁగానే స్తనములు పొటమరించినవి; వానినొరులు చూతురని ఆమెకు సిగ్గుకలిగినది. అందుకై ఆమె వానిని పైఁటతోఁ గప్పుకొనుచుండినది. పిమ్మట నవి వక్షఃపార్శ్వములందు కుదురొంది క్రమముగా బొమ్మ నడిమికేగి దట్టపడి, అటుపిమ్మట పైకి పొడుచుకొని వచ్చినవి. ఈప్రకారముగా పొటమరించుట వానిని యౌవనము ఒడలిలోనుండి వెలికి నెట్టుటగాను, అవి వక్షమునందు ప్రక్కలయందు మెఱయుట సిగ్గునకును పైఁటకును జడిసి యొడసి యొదిఁగియుండుటగాను, బొమ్మ నడిమివైపు వ్యాపించి దళమెక్కియు చప్పటగానేయుండుట ఆ రెంటికి అణఁగియుండుటగాను, తరువాత ప్రవృద్ధములై యున్నతింబొందుట క్రమముగా బలమురాఁగా వానిని సరకుసేయక ధిక్కరించివిఱ్ఱవీఁగుటగాను కవి వర్ణించినాఁడు. బలవద్వైరిభీతుఁడు ఓసరిలి ఒదిఁగి చేరి అణఁగినముద్రై యుండి బలము కూడఁగానే విజృంభించినట్లు అని ధ్వనితము. ఉత్ప్రేక్ష.

'చప్పటలై'—పా. 'చప్పటివై' 'పైని నెదనున్కివక్రోక్తిఁ బయ్యెదయ్యె' అప్పకవి. 'చదుము' ఈరూపము శ. ర. లో లేదు, గ్రామ్యములో నున్నది. ఇట 'చదును' అని శ. ర. పాఠము. 'పొల్తుక' = పొలఁతుక. 'నాఁడు నాఁటికిన్', రూ. నానాఁటికిన్.

తే. ధృత రఘూత్తమ శాప మొక్కింత విడిచి|విడిచి కడ కేఁగ నప్పు డప్పుడ కలిసెడు
చక్ర యుగ మన బొమ్మెల్ల నాక్రమించెఁ|గోమి రెచన్నులు లేఁగప్పు కొనల నలర.

ధృతరఘూత్తమశాపము=రాముఁడుపెట్టిన సాపెన అనుభూతమయి, ఒక్కింత=కొంచెము, విడిచివిడిచి=తీఱితీఱి (తీఱినకొలఁది), కడకున్ ఏఁగన్ =తొలఁగిపోఁగా, అప్పుడప్పుడ=కొంచెకొంచెము తీఱఁగానే, కలిసెడు చక్రయుగము = ఒండొకటిందఱియుచున్న జక్కవకవయో, అనన్ =అనఁదగినవై, కొమిరెచన్నులు=ఆకుమారికుచములు, కొనలన్ =అగ్రములందు (చూచుకములందుఅనుట), లేఁగప్పు = ఇంచుకనైల్యము, అలరన్ = ఒప్పుచుండఁగా, బొమ్మెల్లన్ = వక్షమునంతయు, ఆక్రమించెన్ = పొదివెను.

తా.—శ్రీరాములవారు సీతావియోగ శోకాతురులై యున్నట్టి తమ ప్రోల నిరనుక్రోశముగా కామక్రీడలం దేలుచున్న చక్రవాక మిథునములను రాత్రియెల్ల వియోగముం బొందునట్లుగా శపించిరఁట. శాపము [illegible] వర్షములకు క్రమక్రముగా క్షీణబలమగునని పెద్దలువచింతురు. ఆయమ్మ వారి కుచ

యుగము తొలుత ఎడమెడముగా నుండినట్టిది క్రమప్రవృద్ధమై దటిసి దటిసి క్రిక్కిఱియుట రామ శాపము క్రమక్రమముగా తీఱిన కొలంది చక్రవాక మిథునము చేరువకు జరగుట యనునట్లును, ఒండొంటిం గవ్వుట ఆశాపము బొత్తిగా తీఱిపోయినంతట ఆచక్రవాకమిథునము ఒండొంటిం గవ్వుట యనునట్లుగాను, ఉండెను. చనుఁగొనలు వాని ముక్కులవలె నుండెను.—ఉత్ప్రేక్ష.

"త్యజచక్రవాకిశోకం । బధాన ధైర్యం సహస్వ సమయ మముమ్,
అయమేవ వాసరమణిః । హరిష్యతి శాప మార్చాం తే."

'పృథుచూచుకముల' అని పూర్వముద్రణపాఠము. పృథుచూచుకత్వము బాలెంత లక్షణము గాన ఆపాఠము త్యక్తము. కన్యకు చూచుకములు ఇంచుకయే నీలిమం బొరసియుండును, కావున 'లేఁగప్పు' అనుట.

స్తనములకు చక్రవాకసామ్యము ఆకారణమందేగాక వర్ణమందు సయితము కలదు.— కర్పూరమంజరినుండి—(చాయ).—

"హంసీం కుఙ్కుమ పఙ్కపిఞ్జర తనుం కృత్వా యద్వఞ్చితః
తద్భర్తాకిల చక్రవాక గృహి ణ్యే వేతి మన్యమానః
ఏత త్త న్మమ దుష్కృతం పరిణతం దుఃఖానాం శిక్షకమ్
ఏకస్థోఽపినయాతియేన విషయం దృష్టి త్రిభాగస్యాపి."

కుచములు హేమవర్ణములు—బిల్హణీయమునుండి—

"ఖగా వా గుచ్ఛా వా కనకకలశౌ వా కిము కుచౌ."

క. తా రెట్లట్లుగఁ దమ్ముం। జేరిన ముత్తెంపు సరులఁ జేడియ చన్నుల్,
లోరెంట లుడిపె ఘన మగు। వారు నిజార్జవముఁ జేరువారికి నీరే? 23

చేడియచన్నుల్ = ఆయింతికుచములు, తారుఎట్లు అట్లుగక్ = తామెట్లో అట్లే తమ్ముం జేరిన ముత్తెంపుసరులక్ = తమ్ము నాశ్రయించిన (తాము తాల్చినయనుటయు) ముత్యాలపేరుల యందు, లోరెంటలు=లోపలి విరోధములను (ఎడమెడముగా నుండుటననుటయు), ఉడిపెక్ = పోఁజేసెను, ఘనమగువారు=గొప్పవారు (సాంద్రమయినవారు అనియు), నిజఆర్జవము=తమ సాధు వర్తనమును, చేరువారికిక్ = తమతో సాంగత్యము చేసినవారికి, ఈరే? = ఒసఁగరా?

తా.—లోకములో ఒద్దికకలిగియుండు దొడ్డవారు తమ సంగడీలంగూడ తమవలెనే ఒద్దిక కలవారినిగాను దొడ్డవారినిగాను చేయుదురు. అట్లే గొప్పవయిన యామె కుచములు తమలో తాము ఎట్లు వేఱుపాట్లులేక - ఎడమెడముగా నుండక - ఒద్దికకలిగి ఒకటితోనొకటి క్రిక్కిఱిసి యున్నవో అట్లే తమ్ము నాశ్రయించిన అనఁగా తాము ధరించియున్న ముత్తెపుసరములను ఒద్దిక కలిగి కలసిమెలసి యుండునట్లుగా అనఁగా సరములు ఎడమెడముగానుండక ఒకటిగా కలసి యుండునట్లుగా కావించినవి.—స్తనములు క్రిక్కిఱియఁగానే వానిపైనుండు ముత్యాలసరములును వాని సందులోఁ బడి పేటలన్నియు కలసి ఒక్కటే అయినవని భా.—అర్థాంతర న్యాసము. 'ఆర్జవ'—'ఋజావజిహ్మప్రగుణౌ'—అమ.

సమవృత్త సాంద్రస్తనములు అర్థసుఖ ప్రదములని స్త్రీ లక్షణము:—

"మధ్యంస్త్రియాస్త్రివళిసార్థ మరోమశం చ । వృత్తౌ ఘనా వవిషమౌ కఠినావురస్యౌ
రోమాపవర్జిత మురో మృదుచాఙ్గనానాం । గ్రీవాచకమ్బునిచితార్థ సుఖానిధత్తే" బృ. సం.

"పరిచ్యుతస్తత్కుచకుమ్భమధ్యాత్ । కిం శోషమాయాసి మృణాళహార
నసూక్ష్మతన్తోరపి తావకస్య । తత్రావకాశో భవతః కథంస్యాత్." రత్నావళి.

తే. విరహితతిమీఁదఁ గోపాన మరుఁడు దివియ
వేగమై పైఁడి యొఱలోన విసరఁ, గుట్లు
దునిసి బైటికి నసిధార దోఁచె ననఁగఁ
గనకరుచి మధ్యలత నారు కాంత కలరు. 24

కాంతకున్ = ఆముగుదకు, విరహి తతి మీఁదన్ = వియోగుల గుంపు పై, కోపానన్ = క్రోధముచేత, మరుఁడు = మన్మథుఁడు, తివియన్ వేగము ఐ = ఒరనుండి వెలికీడ్చుటకు కలుగునట్టి కాలవిలంబము నోర్వలేనంత త్వరగలిగి, పైఁడియొరలోన = బంగారపుఁ గోశములోనే, విసరన్ = విసరివైవఁగా, కుట్లు = ఒఱయొక్క దారపుఁగుట్లు, తునిసి = తెగిపోఁగా, అల అసి ధార=ఆ లోపలి కత్తివాదర, బైటికిన్=వెలికి, తోఁచెననఁగన్=అగపడినదో యనునట్లు, కనక రుచిన్=బంగారపుఁ గాంతిగలదైన, మధ్యలతన్=కౌఁదీఁగయందు, ఆరు=రోమావళి, అలరున్.

తా.—మన్మథుఁడు విరహిసమూహముమీఁద అతికోపము వహించినవాఁడై కత్తిని పైఁడి యొఱనుండి తివియుటకు అగునట్టి విలంబము నోర్వక త్వరాతిశయముచేత పైఁడి యొఱలోనే విసరివైవఁగా దాని కుట్లు తెగిపోయి లోని నల్లనికత్తివాదర పైకి కనఁబడుచున్నదో యనునట్లు ఆ దేవి యొక్క బంగరువన్నె కౌఁదీఁగయందు నూఁగారు వెలయుచుండెను. ఉత్ప్రేక్ష.

'కనక' 'పైఁడి' యను విశేషణములను బరికించునది. 'పైఁడి' యని విశేషించుట సామ్యసిద్ధికై, 'లత' యనుట సన్నఁదనముం దోఁపించుటకు, సన్నఁదనము ఒఱతోడి సామ్యపుష్టికి, కత్తివాదరకుం బోల్చుట నలుపు తళతళకాంతికిను, సూక్ష్మతకాంతికిను; ఋజుత్వముకాంతికిను, సూక్ష్మత శుభలక్షణము.—

"తస్యాః ప్రవిష్టా నతనాభిరన్ధ్రం రరాజ తన్వీ నవరోమరాజిః,
నీవీ మతిక్రమ్య సితేతరస్య తన్మేఖలామధ్యమణేరివార్చిః." —కుమార. 1 (38)
"తన్వీ=సూక్ష్మా" మల్లి, టీక. । 'కోపానన్'=కోపమునన్. చూ. ర. ఆ. ౧౩. టీక.

క. అండజ గామిని యూరుపుఁ। బిండువలపు లాన నాభిబిలము వెడలి చ
న్గొండల నడుముగఁ బ్రాఁకెడు। కుండలియో యనఁగ నారు కొమరొప్పారున్. 25

అండ...లు - అండజగామిని = హంసవలె నడచునదైన యా కోమలియొక్క - ఊరుపు= నిశ్వాసములయొక్క - పిండు = సమూహముయొక్క - వలపులు = పరిమళములను, ఆనన్=క్రోలుటకై, నాభిబిలమున్=పొక్కిలియనెడు కలుగునుండి, వెడలి=తలచూపి, చన్గొండలనడుముగన్= స్తనములనెడి పర్వతముల మధ్యమార్గముగా, ప్రాఁకెడు కుండలియో యనఁగన్=అయూరుపులవైపు ప్రాఁకుచున్న పామో అనునట్లుగా, ఆరు = నూఁగారు, కొమరు ఒప్పారున్ = సొంపుమీఱును.

తా.—ఆమెయొక్క నూగారు తదీయ శ్వాసవాయువుల పరిమళమును క్రోలుటకై నాభి యను కన్నములోనుండి వెడలి చన్నులనెడి కొండలనడుముగా ప్రాఁకుచున్న పామోయనునట్లు కొమరారెను.—రూపకానుప్రాణితోత్ప్రేక్ష.

'అండజగామిని' - అండజము = గ్రుడ్డునుండి జనించినట్టిది. 'పక్షిసర్పాదయో౽ణ్డజాః' అను. పక్షిగావున హంసయు అండజమే. హంసగామిత్వము 'వ్రజతి మృదు సలీలం రాజహంసీవ తన్వీ' అని పద్మినీజాతి లక్షణమందు చెప్పఁబడినది.

'వళులు' - పాములకు ఆహారమయిన గాలి ఎల్లెడలను ఉన్నను ఇట ఊర్పులంగూర్చి పోఁగుట పరిమళ కారణముచేత. ఊర్పు చనుగొండలవఱకు వచ్చుటంబట్టి అటనే దాని వలపు అలవడును గావున ఆ కొండలనడుమును దాఁటి పయికిఁ బోనక్కఱలేదు. 'కుణ్డలీ గూఢపాచ్చక్షుశ్శ్రవాః కాకోదరః ఫణీ' - అమ.

క. అంగన నిలిచిన బాహా।వు। లుం గౌనును నేఱుపఱుచు లోకమునకు ర
త్నాంగద కాంచీభేదము। లుం గెళవుల నడుమ నునికియు న్నూఁగారున్. 26

అంగన=ఆశోభనాంగి, నిలిచినన్=నిలుచున్నయెడల, లోకమునకున్=జనులకు (తెలియునట్లుగా), బాహువులుం గౌనును = చేతులును నడుమును, రత్నఅంగద కాంచీభేదములున్ = మణిమయములైన బాహుపురులయు మొలనూలియు వేఱుపాట్లును, కెళవులన్ = ప్రక్కలయందును, నడుమన్=మధ్యలోను, ఉనికియున్=ఉండుటయును, నూఁగారున్=రోమరాజియును, ఏఱుపఱుచున్ = ఇది బాహువు ఇది నడుము అనిభేదముగా తెలుపును.

తా.—ఆమె లేచి నిలుచున్నప్పుడు సన్నఁదనమున బాహువులును నడుమును సమానములగుటవలన వానిభేదము మఱుఁగుపడియున్నను, ప్రక్కల నుండుటచేతను రత్నాంగదము లుండుటచేతను అవి బాహువులనియు, నడుమనుండుటచేతను నూఁగారు కాంచియునుండుటచేతను ఇది నడుమనియు, భేదము లోకులకుం దెలియును.— విశేషకాలంకారము.

"అగపడ భేద విశేషము। లగు నున్మీలిత విశేషకాలం కృతముల్
ఇగము తగిలి యెఱుఁగును దా। నగజాపతి నీయశోబ్ధి నడఁగినమామన్." అలం.

కల్యాణాన్యఙ్గాన్యస్యాః ఇత్యఙ్గనా - కల్యాణములయిన యంగములుగలది యంగన.

క. తను మధ్య వళీభంగము। లనుగూర్పఁగ నవియుఁ దత్కులములయగుటఁ గం
తుని యిడినపత్తితే కనఁ। జను నొడ్డాణమునఁ గౌను చామకు నమరున్. 27

తనుమధ్యవళీ భంగములను = దేహము నడిమి ముడుఁత లనెడితునియలను, కూర్పఁగన్ = అతుకుటకై, అవియున్=అవళులును, తత్కులములై అగుటన్=చెప్పఁబోవు నాయొడ్డాణంపు (బంగారు) జాతియే యగుటచేత, కంతుని యిడినపత్తితేకు అనన్ = మదనుఁడు పెట్టి అదికినట్టి బంగారు జాతి తగడోయనునట్లుగా, చను ఒడ్డాణమునన్=ఒప్పుచున్న యొడ్డాణముచేత, కౌను= నడుము, చామకున్ = ఆశ్యామకు, అమరున్ = ఒప్పారును.

తా.—ఆ చామయొక్క దేహమునడుమ వళిత్రయమనెడు విఱుపులు కనఁబడఁగా వానిని కలిపి బిగువుచేయుటకై అవి యేవన్నె బంగారమో ఆ వన్నెబంగారపుఁదగటిని పత్తితేకగా పెట్టి మదనుఁడు అదికించినాఁడో యనునట్లుగా, ఆమెకు నడుమునందు పదియార్వన్నె బంగారపు టొడ్డాణము మెఱయుచుండెను.—ఉత్ప్రేక్ష.

ఒడ్డాణమును పత్తితేకనుటచేత వళిత్రయమే మెఱుఁగుపెట్టిన పదియార్వన్నె బంగరు టొడ్డాణముకన్న ప్రకాశమానముగా నుండె నని భా. 'కాయో దేహః క్లీబ పుంసోః స్త్రియాం మూర్తి స్తను స్తనూః' అమ. 'వళిర్వళీ చాప్యుదర రేఖాచామరదణ్డయోః' - నానా. 'కంతుని యిడిన = కంతుఁడిడిన. చామ' - ప్ర. 'శ్యామా'.

క. లేఁ గౌఁ దీఁగ నితంబము। ప్రేఁగునఁ ద్రెంపుటయుఁ గని విరించి బిగింపన్
లోఁగి ముడి యిడియె వదలుగ। నాఁ గోక స్తని గభీర నాభి చెలంగున్. 28

లేఁగౌఁదీఁగన్ = కౌనసెడు లేఁతతీఁగను, నితంబము=పిఱుందు, ప్రేగునన్=తనబరువుచేత, త్రెంపుటయున్=త్రెంపఁగా, విరించి=బ్రహ్మ, కని=చూచి, బిగింపన్ లోఁగి=బిగువుగా ముడిపెట్టుటకు వెనుదివిసి, వదలుగన్ ముడియిడియెన్ నాన్=సడలికగా ముడివైచినాఁడో యనునట్లుగా, శో...భి - శోక=జక్కవలవంటి - స్తని=కుచములుగల యా మెయొక్క - గభీర=లోఁతయిన - నాభి = పొక్కిలి, చెలంగున్ = శోభిల్లును.

తా.—నడుమనెడు లేఁదీఁగ పిఱుందుబఱువుచేత తెగిపోఁగా చూచి బ్రహ్మదేవుఁడు ముడిని బిగించినచో ఆ బిగించుటలోనే ఆ తీఁగ మరల తెగి మఱి ముడి కందదోయను జంకుచేత వదులు వదులుగా వైచిన మాడియో యనునట్లుగా ఆమెకు లోఁతయిన పొక్కిలి చెన్నారుచున్నది.—ఉత్ప్రేక్ష.

స్త్రీకి గురునితంబమును గభీరనాభియు ప్రశస్తములు.——

"విస్తీర్ణమాంసోపచితో నితమ్బో గురుశ్చ ధత్తే రశనాకలాపమ్
నాభి ర్గభీరా విపులాఽఙ్గనానాం ప్రదక్షిణావర్తగతా ప్రశస్తా." బృ. సం.

'లేఁదీఁగ' - గావుననే త్రెచ్చుట. 'విరించి' - చేసినవాఁడు కావున మొదటికే మోసము రాకుండ సరిచేసికొన్నాఁడు. 'త్రెంపుటయున్'=త్రెంపుడున్=త్రెంపిన యనంతరము. 'వదులు' గావుననే 'గభీర' ము - బిగువయినచో నాభిరంధ్రమేయుండదు. 'శోకస్తని' - యువతిగావున. స్థితికర్త విష్ణువుగదా, ఆయన ఆపొక్కిటిని సరిచేయక బ్రహ్మచేయుటయేమి? అనిన - బ్రహ్మ ఇంకను యౌవనసృష్టిని ముగింపలేదు ఇంకను దిద్దుచుఁ దీర్చుచునే యున్నాఁడు - ఆమె ఉదయద్యౌవన, వయస్సంధి ప్రాప్త.

క. వెలఁది కటిపేర నిల నొక | పులినము డిగఁబడియె సింధు పులినపు పఙ్క్తిన్
నలువ యది వడఁగఁగాదే | తెలియుట కంచపదము దిరముగ నిలిపెన్. 29

సింధుపులినపుఁబంక్తిన్ = నదులయొక్క (లేక సముద్రములయొక్క) యిసుకదిన్నెల శ్రేణియందు చేరినట్టి, ఒక పులినము = ఒక యిసుకదిన్నె, వెలఁదికటిపేరన్ = ఆ చెలువయొక్క పిఱుందనెడు మిషచేత, ఇలన్ = భూమిలో, డిగఁబడియెన్ = నిలిచిపోయినది, అది పడుటన్ కాదే = ఆ పులినము అట్లు నష్టమయినకారణమునఁ గాదా, నలువ=బ్రహ్మ, తెలియుటకున్ = ఆనష్టి బోధపడుటకై, అందున్=శేషించియున్న యిసుకదిన్నెల శ్రేణియందు, అంచపదమున్= హంసపాదమును, తిరముగన్ = అనిశమును, నిలిపెన్ = వ్రాసెను.

తా.—నదులలోని యిసుకదిన్నెలలో ఒకదిన్నె ఆ తరుణి పిఱుఁదనెడు వ్యాజమున నది నుండి యివలికి వచ్చి యిట నేలమీఁదనే నిలిచిపోయినది. ఆవిధముగా ఒకదిన్నె నదులలో నష్టమయి పోయినదని తెలియుటకై బ్రహ్మదేవుఁడు ఆ దిన్నెలయందు హంసపాదమును వ్రాసి స్థిరముగా అటనుండునట్లు పెట్టినాఁడు.—సాపహ్నవోత్ప్రేక్ష.

వ్రాఁతలో పంక్తి నడుమ ఏదేని కొంత నష్టమయినచో అచట+ఈగుర్తును వ్రాయుట వాడుక. ఇది హంసపదచిహ్నమువలె నుండును, కావున దీనికి వ్రాఁతలో హంసపాదమని పేరు. ఏళ్లయందు పులినములలో హంసలు సంచరించుట సహజము.=చూ. శాకుంత. ౩ అం.—"కార్యా సైకతలీనహంసమిథునా స్రోతోవహా మాలినీ." 'దేశే నదవిశేషేఽబ్ధౌ సిన్ధు ర్నా సరితి స్త్రియామ్'—అమ.

తే. కదలి దివియించె నాగ్రాంఘ్రికంబు తొడల
పెనుపు నెట్లన్నఁ బొరల సోదవ నడంచు

కొన్న యూఁదోఁక పాటును గొప్పు విప్పు
మెఱయు గోళ్ముచ్చులును గెంపు గుఱులు గావె. 30

కదళి=అరఁటి, ఆగ్రాంఘ్రికంబు=మునిపాదములతోఁగూడ (పాదములతుదివఱకు అనుట), తొడలపెనుపుఁ = ఆమె యూరువులయొక్క భాగ్యమును, తివియించెఁ = దోఁపించినది, ఎట్లన్నఁ = అందులకు తార్కాణ మేమనఁగా, పొరల సోదనఁ = పట్టలను (వస్త్రపు ముడుఁతలను అనియు) ఒలిచి సోదా చూచినయెడల అందులో, అడంచుకొన్న యూఁదోఁకపాటును=దాఁచుకొనియుండెడి యానుపూర్వ్యత్వమును (ఆవుతోఁకవలె క్రమముగా స్థౌల్యము తగ్గియుండుట అనుట), కొప్పుఁ = కొప్పువలెనుండునదైన యరఁటిపువ్వును (ఇంటికప్పును అనుటయు), విప్పుఁ = విడఁదివిసి చూడఁగా, మెఱయు=ప్రత్యక్షమగుచున్న - గోళ్ =గోళ్లుఁ =గద్దగోళ్లనియు గోళ్లనియు వ్యవహరింపఁబడు కదళీపుష్పావయవములును (గద్దగోళ్లను పేరి చౌర్యసాధనములును అనుటయు), ముచ్చులును = దొంగలని వ్యవహరింపఁబడు కదళీపుష్పావయవములనెడు చోరులును, కెంపుఁ = పూడొప్పలలోని యెఱుపును (పద్మరాగంబును అనుటయు), గుఱులు = గుర్తులు, కావె = కావో.

తా.—అరఁటి యనెడి దొంగలయేలికసాని ఆ దేవి యూరువుల సౌందర్యమున ఒక లేశమును మునిపాదముల తుదివఱకును దోఁపించి తెప్పించికొన్నది. అందులకు గుర్తేమి యనఁగా—దొంగిలిన వస్తువులతోఁగూడ దొంగలును దొంగలపనిముట్లును అరఁటికడ దొరకుటయే. అది యెట్లన, అరఁటి పొరలను ఒలిచి సోదాచూడఁగా (అదే వస్త్రపు ముడుఁతలను తివియించి సోదా చూచుట, అట్లు చేయఁగా), ఆ పొరలలోపల ఆమె యూరువుల యూఁదోఁకపాటు దొరకినది, ఆ యరఁటియొక్క కొప్పువంటి పువ్వును డొప్పలు విడఁదివిసిచూడఁగా, (అదే దానియింటి నడికొప్పును వెలుతురుకై విప్పి అటకపై సోదాచూచుట - అట్లు చూడఁగా నచట) గోళ్లు గద్దగోళ్లు అను పేర్లుగల యరఁటి పుష్పావయవవిశేషములనెడివి గోళ్లు - గద్దగోళ్లు - నని పేళ్లుగల చౌర్యసాధన విశేషములు దొరకినవి; దొంగ లనుపేరు గల యరఁటి పుష్పావయవములనెడి దొంగలు దొరకినారు; అరఁటి డొప్పల యెఱ్ఱఁదనమనెడిది ఆమె యడుగుఁదమ్ముల కెంపును అదే తదీయధనములోనిదైన పద్మరాగము - అదికూడ దొరకినది.

ఇవె ఆచౌర్యమునకు గుర్తులు.—అనుమానాలంకారము.

ఆమెయూరువులయందు ఆఁదోఁకపాటును, అడుగులయందు కెంపును, అట్లే ఉన్నవే, చోరితము లాయె ననుట యెట్లనఁగా—ఆమెయందు అవి అక్షయ్యములని యెఱుంగునది. మఱి యాపట్టుఁబడినట్టివి యామెవే యని తెలియుట యెట్లన—వాని యుత్కర్షచేత అట్టి తత్తదుత్కర్ష ఆమెయందుఁగాని మఱియెందును ఉండదని నిశ్చయముగాన.—'కదళీ' శబ్ద స్త్రీలింగస్వారస్యముచేత దొంగలరాణి యని స్త్రీత్వము చెప్ప నొప్పుచున్నది. 'తివియించె' నను ప్రేరణార్థక రూపముచేత దొంగలచేత చౌర్యము చేయించిన దని చెప్పుట; అంఘ్రిగతమయిన కెంపును తుదిని చెప్పుటయు ఊరుగతమయిన పెనుపును ముందు చెప్పుటయు వ్యుత్క్రమ దుష్టముగాదా యనిన,—కాదు. 'ఆగ్రాంఘ్రికంబు' అనుపదము 'తివియించె' నను క్రియకు విశేషణము, పెనుపునకు విశేషణము గాదు; ''అగ్రాంఘ్రికంబు తొడల'' అని ద్వంద్వసమాసము కుదురదు, వ్యస్తముగా 'పెనుపు'తో నన్వయింపదు. కావున 'అగ్రాంఘ్రికంబు' అనుపాఠము సాధువుగాదు. వ్రాఁతపుస్తకములలో ''ఆగ్రాంఘ్రికంబు'' అని పాఠము ఉన్నది. ''అగ్రాంఘ్రికము''—అవ్యయీభావసమాసము—

ఇట 'అ' అనునది అభివిధ్యర్థకము, "ఆబాలగోపాలము" అన్నట్లు.—పెనుపు = సిరి - కెంపు—'ఖురువిందకందళదళ ప్రతిమాంఘ్రికరోదరాధరకా' అని 8 పద్యములోను,—'పాణిపాదము లెల్లఁ వాఁడఁగా' అని 7 లోను, ఉన్నదిగదా.

"స్నిగ్ధోన్నతాగ్రతను తామ్రనఖౌ కుమార్యాః। పాదౌ సమోపచితచారునిగూఢగుల్ఫౌ
శ్లిష్టాఙ్గులీ కమలకాన్తితలౌ చ యస్యాః। స్తాముద్వహే ద్యది భువోఽధిపతిత్వ మిచ్ఛేత్."
బృ. సం.

"అనుమాన మగును సాధ్యం। బును దల్లింగమును మాత్రము వచింపంగా" అలం.

తే. వసుధలోఁ నెట్టి శ్రీ గల వారివేని
కరభములు దాస్యములు సేయు సరసిజాక్షి
యూరువుల కెట్లటన్నఁ బైఁ దారు మోచు
గొడుగులును నల్ల కలశముల్ గుఱులు గావె? 31

వసుధలోఁ = లోకములో, ఎట్టి శ్రీగలవారివేని = ఎంతటి శ్రీమంతురాండ్రవయినను, కరభములు=మనికట్టుమొదలు చిటికెన వ్రేలివఱకుంగల చేతిబయటిభాగము, సరసిజాక్షి యూరువులకు=ఆసారస నేత్రతొడలకు, దాస్యములకా చేయుఁకా=సేవలొనర్చును. ఎట్లు అటన్నకా= ఇందులకు తార్కాణమేమి యనఁగా, తారు=ఆకరభములు, పైకా=మీఁద, మోచుగొడుగులుకా= మోచుచున్న ఛత్రములును (ఛత్రరేఖలనుట), అల్లకలశముల్ = ఆ కుంభములును (కలశరేఖలనుట), గుఱులుగావె = గుర్తులుకావా.

తా.— సేవకులు ప్రభువును గొడుగుపట్టియు జలకలశమును తెచ్చియు సేవించుట ప్రసిద్ధమే. అట్లే మహాభాగ్యవంతురాండ్ర కరభములలో రేఖారూపముగా గొడుగులును కలశములును కనఁబడుచున్నవి, కావున నాకరభము లామెయూరువులకు సేవసేయుననుట స్పష్టము.—ఊరువులు కరభసదృశములనుట,—అనుమానాలంకారము; చూ. 30 టీక.

'మణిబన్ధా దాకనిష్ఠం కరస్య కరభో బహిః' అమ.

"కదళీ కదళీ కరభః కరభః। కరిరాజకరః కరిరాజకరః
భువనత్రితయేఽపి బిభర్తి తులా। మిదమూరుయుగం న చమూరుదృశః"-ప్రస. రాఘ.

రాజ్ఞీపదమధిష్ఠించువారిచేతులలో గొడుగురేఖ కలశరేఖ ఇత్యాదిరేఖా విశేషములుండును:—

"భృఙ్గారాసన వాజికుఞ్జర రథ శ్రీవృక్షయూపేషుభి
ర్మాలాకుణ్డల చామరాఙ్కుశయవైః శైలై ర్ధ్వజై స్తోరణైః
మత్స్యస్వస్తిక వేదికావ్యజనకైః శఙ్ఖాతపత్రామ్బుజైః
పాదే పాణితలేఽపివా యువతయో గచ్ఛన్తి రాజ్ఞీపదమ్."—బృ. సం.

ఈ చిహ్నములు మహాభాగ్యమును సూచించునుగదా, అవికలవారు ఒకరికి దాస్యము చేయుట యెట్లు ఘటిల్లును? అని ప్రశ్నయేని ఆమెకై యూడిగముసేయుట అట్టి రేఖలుగల భాగ్యవంతురాండ్రకేగాని ఎల్లవారికిని దొరకదనుట. మోయు - తమకై వహించుటగాదు, కొలువుగా వహించుట కావున 'తాల్చు' అనక 'మోయు' అనుట.

క. వలరాజు కుటుంబము న। గ్గలముగఁ బోషించుకలమ గర్భము లయ్యెన్
బోలఁడొడొకె జంఘ లతిశ్యా। మల మంజీరస్థ నిబిడ మరకత కాంతిన్. 32

పొలఁతుక జంఘలు=ఆ యువిదయొక్క పిక్కలు, అతి...తిన్-అతి=మిక్కిలి-శ్యామల=ఆకుపచ్చనిదైన-మంజీర=అందెలయందు-స్థ=ఉన్నట్టి-నిబిడ=దట్టమయిన-మరకతకాంతిన్=పచ్చల కిరణముల చేత, వలరాజుకుటుంబమున్=మన్మథుని యాలుబిడ్డలులోనగు బృందమును, అర్గలమున్=అవ్వారిగా, పోషించు కలమగర్భములయ్యెన్=ప్రోచు రాజనపు వరిపొట్టలాయెను.

తా.—స్వర్ణచ్ఛాయములైన యామె పిక్కలు నాణెకాండ్రలోను నాణెకాఁడయిన వలరాయని కుటుంబమునకు భోజ్యమయిన ఉత్తమోత్తమంపురాజనపు వరిపొట్టలవలెను, వానిచుట్టును అందియలనుండి పైకి పొలసిన దట్టంపు మరకతకాంతులు ఇంకను పసిమి తిరుగని వరియాకులవలెను ఉండెను.—ఉత్ప్రేక్ష.

వరిపొట్టలు నిండుకొని పండునప్పుడు ఆకులు కొన్ని పసుపు తిరుగకయ యుండును:—

"గూండ్లకై శాలిమంజరుల్ గొనుచుమూఁగి। యంబరంబునఁబఱచు కీరాళి వోలిచె
బసరుటాం టొంటి యాకుతోఁ బండఁబాఱి। ఛేదభయమున నెగసిన చేలనంగ" ర (౧౬.౨).

కావున నిట మరకతకాంతికి పసుపువన్నెతో అభేదమును సాధించుట యనావశ్యకము. "జఙ్ఘే చ రోమరహితే విశిరే సువృత్తే" అని ప్రశస్తజంఘాలక్షణము; ఇది కలమగర్భోపమానముచేత నిగూఢము. 'పాదాఙ్గదం తులాకోటి ర్మఞ్జీరో నూపురోఽస్త్రియామ్'-అమ.

తే. ఉవిద నిద్దంపుజంఘల సవతుఁ గోరి
కలమగర్భంబు లడఁచు లోఁ గంటకములు,
చాతురుల మించి మఱి దివసక్రమమున
నిలువ కవి బాహిరము లైనఁ దలలు వంచు. 33

కలమగర్భంబులు=వరిపొట్టలు, ఉవిద నిద్దంపు జంఘలసవతున్=ఆయువ్మలియొక్క నున్నని పిక్కల సామ్యమును, కోరి=అపేక్షించి, చాతురులన్=నేర్పులచే, మించి=అతిశయించి, కంటకములు=ముండ్లను, లోన్=పొట్టలో, అణఁచున్=అదిమికొనును, మఱి=పిమ్మట, దివసక్రమమునన్=కొన్నిదినములకు, అవి=ఆముండ్లు, నిలువక=లోపల అణఁగియుండక, బాహిరములు=బయల్పడినట్టివి, ఐనన్=కాఁగా, తలలువంచున్=(ఆయవమానమునకు) శిరములు వాంచును:—

తా.—ఆమె పిక్కలు అరోమశములు, కలమగర్భములు సకంటకములు; ఆ పిక్కలతోడి సాటికై వరియెన్నులు నేర్పుమీఱ ముండ్లను కడుపులోనే దాఁచుకొనును. ఆముండ్లు లోపల నిమడక వెలికివచ్చినంతట పిక్కలతో తాము సాటియని విఱ్ఱవీగుటయెల్ల పరిహాసాస్పదమాయెనని అవమానమునకు తలలు వంచుకొనియుండును.—ఫలోత్ప్రేక్షా హేతూత్ప్రేక్షల సంసృష్టి.

'నిద్దము'.—ప్ర. స్నిగ్ధము. 'బాహిరము'—ప్రాకృతము 'బాహిరమ్.'

చ. ఇలఁగల వస్తుసంతతుల కెల్లను గచ్చిదు మాస్వభావ పా
టల రుచి కేమొ వేఱ యొక డాలిఁక వచ్చునె? లక్కనీట మ
మ్మలమిన దెంత ముగ్ధ యిది యంచుఁ బదాబ్జము లంగుళీముఖం
బుల నగు నట్లు మించునఖము లైఱియన్ గొమ రాకు నింతికిన్. 34

ఇంతికిన్=ఆయెలనాగకు, పదాబ్జములు=తామరలవంటి యడుగులు, ఇలన్=భూమిలో, కలవస్తుసంతతులకున్ ఎల్లన్=ఉన్నట్టి పదార్థసమూహముల కన్నిటికిని, గచ్చు=పూఁకను, ఇదుమాస్వభావ పాటలరుచికిన్=పెట్టునదైన మా నిసర్గశ్వేతరక్తకాంతికి, ఏమొ [illegible] ఒక

డాలు=ఏదో వేఱే హెచ్చుతళుకు, ఇఁక, వచ్చునె = రాదు, ఇది = ఈ చెలువ, లక్క నీటన్ = లత్తుకజలములో. మమ్మున్, అలమినది అని, అంగుళీముఖంబులన్ = వ్రేళ్లనెడు వదనములతో, నగునట్లు మించునఖముల్ = నవ్వుచున్నట్లు తళుకుగోళ్లు, మెఱయన్ = ప్రకాశించుచుండఁగా, కొమరారున్ = సొంపుమీఱును.

తా.—మేము లోకములోని యెల్లవస్తువులకును మాస్వాభావిక పాటలకాంతిచేత ఎఱ్ఱవన్నె యొసంగుదుము, అట్టిమాకు ఇంతకన్న హెచ్చుడాలు ఏ యుపాయమునను గలుగదు. ఈ యువిద మాకు వన్నె హెచ్చునని లత్తుకనీరు పూయించుచున్నది! ఎంత తెలియనిది! అని అలంకరణార్థమై లత్తుక నీటిపూఁత నొందుచున్నయామె పాదములు వ్రేళ్లనెడు ముఖములతో నవ్వుచున్నవో యన తళుకుగోళ్ల ధవళప్రకాశముచే నొప్పారుచుండెను.—ఉత్ప్రేక్ష.

ఆమె పాదములు పాటలిమ మించియున్నవి: గోళ్లు ధవళతరములై యున్నవి. _ అని భా.

'స్వభావ'—"అప్యలాక్షారసాసిక్తం రక్తం తచ్చరణద్వయమ్." చంద్రాలోకము. 'శ్వేతరక్తస్తు పాటలః...' అమ. నఖములు రక్తగణపతితములు "స్నిగ్ధోన్నతాగ్రతను తామ్రనఖాః కుమార్యాః. పాదా..." అని మహాభాగ్యవతీలక్షణమునఁ జెప్పఁబడియున్నది. హసితము శ్వేతగణపతితము— "నిర్మోకచీరడిణ్డీర చన్దనం హసితం హిమమ్." ఇట్లుండఁగా నఖములను హసితముగా నుత్ప్రేక్షించుట యెట్లు? అని ప్రశ్న. గణపాఠమేగాక పైగా లాక్షారసముంగూడ పూసియున్నారు; అయినను స్వాభావికపాటలిమయే గణపాఠాభిప్రాయము; స్వభావముచేతను వాని కాంతి కేవలము శ్వేతము గానందున ఆ నవ్వును తాంబూలము నమలిన నోటినవ్వుగా నెన్నందగును.—'ముగ్ధః సున్దరమూఢయోః' అమ. లత్తుకనీటిచేత వన్నె హెచ్చదనుట అతిశయోక్తి. 'అలమినది'—ఆమె స్వయముగా పారాణి పూసికొన్నదా? అని ప్రశ్న. అలమించుకొనుటయే అలముట యని ఔపచారికప్రయోగముగా నెన్నవలయు.

క. లలనోపరిపద కచ్ఛప। ములు బలిమిమెయిన్ గజ ప్రభూతగతి శ్రీ
విలసనముఁ గొనఁగఁగాదే। కలిగెన్ గజకచ్ఛపోగ్ర కలహం బుర్విన్. 35

లల...లు - లలనా = ఆరమణి యొక్క - ఉపరిపద = మీఁగాళ్లనెడి - కచ్ఛపములు = తాఁబేళ్లు, గజప్రభూతగతి శ్రీవిలసనమున్ = ఏనుఁగులయొక్క యుత్కృష్టమయిన నడకయొక్క సంపదయొక్క విలాసమును, బలిమిమెయిన్ = బలాత్కారముచేత, కొనఁగన్ గాదే = హరించినందు వలనఁగదా, ఉర్విన్ = లోకములో, గజకచ్ఛప ఉగ్రకలహంబు = ఏనుఁగునకును తాఁబేటికిని ఘోరమయిన పోరు, కలిగెన్ = సంభవించెను.

తా.—ఆమెయొక్క మీఁగాళ్లనెడు తాఁబేళ్లు ఏనుఁగుయొక్క నడకసొంపును బలాత్కారమున హరించినందున నాఁటినుండి లోకములో గజకచ్ఛపకలహమను పేరఁ ప్రసిద్ధమయిన పోరు గజములకును కచ్ఛపములకును గలిగినది.—మీఁగాళ్లు తాఁబేళ్లవలెను, నడక యేనుఁగునడకవలెను, ఉన్నవని భా.—హేతూత్ప్రేక్ష రూపకోత్థాపిత.

గజకచ్ఛప కలహమునానుడికి అవాస్తవమయిన కారణ మిటం జెప్పఁబడినది.—'ప్రభూతం ప్రచురం ప్రాజ్య మదభ్రం బహుళంబహు"—అమర. ఉత్కృష్టార్థము 'ప్రభూత' శబ్దమునకు లాక్షణికము; ప్రభూత ముద్ధతే ప్రాజ్యే - హేమ. శ్రీ - లక్ష్మీసంపదలకు అభేదము కవిసమయసిద్ధము.—

"కమలాసుకదోః కామధ్వజే మకరమత్స్యయోః । దానవాసుర దైత్యానామైత్యతే వాభిసమ్మతమ్." శా. క. 'కూర్మే కమఠకచ్ఛపౌ'—అమ.

తే. తరుణి తను కాంతియెదుట నూతనహారిద్ర
తులకు రాలేక యత్యంత మలిన యయ్యె
నౌటఁగా రాత్రియన నిశ యనఁ దమిస్ర
యన నిశీథిని యన క్షప యనఁగఁబరగె. 36

తరుణి తనుకాంతియెదుటన్ = ఆయువతి దేహచ్ఛాయముందర, నూతనహారిద్ర - క్రొత్త పసుపు (అనఁగా పచ్చిపసుపు), తులకు రాలేక=సాటికాలేక (త్రాసులో తూఁచుటకు రాక అనుటయు), అత్యంతమలినము అయ్యెన్ = మిక్కిలి నల్లఁబడినది (ఎండినప్పుడు పసుపుఁగొమ్ముల వెలిపైపు ఒకపాటి మలినవర్ణముం జెందుననుటయు), ఔటన్ గాన్=అట్లయినందువలనఁగదా, (పసుపు), రాత్రి = రేయి, (వ్యాపారములను హరించునది), అనన్ = అనియు, నిశ = రాత్రి (వ్యాపారములను మిక్కిలి తగ్గించునది), అనన్, తమిస్ర=చీకటిరాత్రి (చీకటికలది), అనన్, నిశీథిని = రాత్రి (అర్ధరాత్రముకలది), అనన్; క్షప = రాత్రి (చేష్టనుక్షయింపఁ జేయునది), అనన్, పరఁగెన్ = పేర్లుపొందెను.

తా.—పచ్చిపసుపు ఆమె దేహకాంతికి సాటిరాలేక, తూనికకురాలేక, మిక్కిలి మలినమయినది, ఎండి పైని నల్లనైనది; ఆ కారణముచేతఁ గదా పసుపునకు చేష్టాహీనత అంధకారము ఇత్యాది దోషములు కలదైన రాత్రియొక్క పేరులు వచ్చినవి.—హేతూత్ప్రేక్ష.

రాత్రి పేరులు పసుపునకును పేరులని నిఘంటువు - 'నిశాహ్వా కాఞ్చనీ పీతా హారిద్రా వరవర్ణినీ' అమ. 'నిశాపదేన తత్పర్యాయా గృహ్యన్తే' అని టీక. రాత్రిః = రాతి వ్యాపారాన్ గృహ్ణాతి, నిశా=నితరాం శ్యతి తనూకరోతి వ్యాపారాన్, తమిస్రా=తమోబహుళ మస్త్యస్యామ్, నిశీథినీ=నిశీథః అస్త్యస్యామ్, క్షపా=క్షపయతిచేష్టామ్, అని వీనికి వ్యుత్పత్తులు. ఈ వ్యుత్పత్త్యర్థములచే ఈ పదములు క్రమముగా పూర్వపూర్వముకన్న ఉత్తరోత్తరము మాలిన్యాతిశయమును తోఁపించును. దానంజేసి సారాలంకారమును గలదు.

"సారమగు నుత్తరోత్తర । సారత్వ నిబంధనంబు; చక్కెర కన్నన్
సారము సుధ సుధకన్నన్ । సారములు కవీంద్రవచన సందర్భంబుల్." 'అలం.

- 'ప్రమదా మానినీ కాన్తా లలనా చ నితమ్బినీ'—అమ.

హారిద్రాకాంతిని ఇంతుల దేహచ్ఛాయకు ఉపమానముగాఁ జెప్పుట కవిసంప్రదాయమే.—ప్రసన్నరాఘవమున సీతావర్ణన—

"కేయం శ్యామోపలవిరచితోల్లేఖహేమైకరేఖా । రక్తై రక్తైః కనకకదళీకన్దళీగర్భగౌరైః
హారిద్రామ్బుద్రవసహచరం కాన్తిపూరం వహద్భిః। కామక్రీడాభవనవలభీదీపికేవావిరస్తి."

'పరఁగె' - 'కరఁగె' అని పా.—ఇన్ని మార్పులుచెంది తుదకు (కొలనితాపపై స్త్రీలు అరఁగఁదివియుటచే) ద్రవరూపముం జెంది నీటం గలసి రూపఱె ననిభా.

సీ. అయ్యిందువదన ధరాంగన గావునఁ । బ్రాహ్మైత్రిఁ బొరుగుల భాగవతుల
గృహములందు మరాళి కై కావళిహారి । ణీమనోజ్ఞా స్రగ్వి ణీసమాఖ్య

లమర జనించి వయస్యలై నాగక। న్యలు పుత్త్రికావివాహములయందుఁ
బాడు పద్మాలయా పరిణయామేయగే। యముల ననంతు కల్యాణగుణము

తే. లద్భుతం బొప్ప విని విని యతనిఁ గవయు। బుద్ధి ప్రాగ్జన్మ సంస్కారమున జనింపఁ
దదవతారానుమేయ కథాసుధాను। కలిత లీలానుకృతుల వర్తిలుచు నుండి. 37

ఆఇందువదన=ఆచంద్రముఖి, ధరాఅంగన=పుడమిచెలువ (భూదేవియొక్క యవతార మనుట), కావునన్, నాగకన్యకలు, ప్రాక్మైత్రిన్=పూర్వజన్మపుఁ జెలిమిచేత, పొరుగుల భాగవతుల గృహములందున్=ఇరుగు పొరుగుల భగవద్భక్తుల యిండ్లయందు, మరాళికా - ఏకావళీ - హారిణీ - మనోజ్ఞా - స్రగ్విణీ - సమాఖ్యలు=మరాళికాది నామములు, అమరన్, జనించి=పుట్టి, వయస్యలు ఐ=ఆమెకు చెలికత్తెలై, పుత్త్రికా = బొమ్మల - వివాహములయందున్ - పాడు పద్మాలయా పరిణయ అమేయగేయములన్=గానముచేయునట్టి లక్ష్మీకల్యాణముయొక్క లెక్కింప శక్యముగాని పాటలయందు, అనంతుకల్యాణగుణములు, అద్భుతంబు ఒప్పన్, విని విని = తఱచుగా ఆలకించి, ప్రా...నన్ - ప్రాక్‌జన్మ=పూర్వపుఁ బుట్టువునందలి, సంస్కారమునన్=ఆహితగుణముచేత, అతనిన్ కవయుబుద్ధి=ఆ దేవుని పొందవలయునను కోరిక, జనింపన్=పొడముఁగా, తదవ...కృతులన్=అతనియవతారములచే ఊహ్యములైన కథామృతములతోఁగూడిన [పా. తత్ అవతార కథా గోష్ఠిన్=ఆయనయొక్క (మత్స్యాది రూపముల) అవతరించుటయొక్క చరిత్రలంగూర్చిన సల్లాపములందు, తత్ అవతారకలిత లీలా అనుకృతులన్=ఆ యవతారములయందు - (ఆయనచేత) కావింపఁబడిన] క్రీడలను మరల మరల చెప్పుకొనుటయందు, వర్తిలుచున్ = కాలము గడుపుకొనుచు, ఉండి (తరువాతి పద్యముతో నన్వయము).

తా.—ఆమెకు పూర్వజన్మములో చెలులయిన నాగకన్యలు ఆమె నెడఁబాయక పొరుగిండ్ల వైష్ణవుల కూఁతులుగా జనించి ఆమెకు వయస్యలైరి. అందఱునుంగూడి గావించు బొమ్మలపెండిండ్లలో వారు లక్ష్మీకల్యాణ గీతములను పాడఁగా ఆపాటలలో ఆమె శ్రీమన్నారాయణుని కల్యాణ గుణ వర్ణనములను నిరంతరము వినుటచేతను, పూర్వజన్మమందు తన మనస్సున కెక్కియున్న తజ్జాయాత్వ సంస్కారముచేతను, ఆదేవునిఁ దాను వివాహము కావలయునని కోర్కి వహించినది. ఆయనయొక్క అవతారచరిత్రములను వారివలన వినుచు పిమ్మట వానినే తలపోసికొనుచు వర్తిల్లుచుండి—

'భాగవతుల'-ఈమె చెలులు గావున విష్ణుభక్తుల యిండ్ల జనించినారు. పొరుగు కానిచో సార్వకాలిక సాంగత్యము కలుగదు, అది లేక మైత్రి నిండారదు. 'మరాళికా'దులు ఈ జన్మమున వారి నామములు.—అన్నియు ఉత్తమురాండ్రని తెలుపునవి.—'మరాళికా'=హంసి, 'ఏకావళీ'= ఒంటిపేట ముత్తెపుఁబేరు. 'మనోజ్ఞా' = మనస్సు నెఱుంగునది, 'స్రగ్విణీ' = పూలసరములు కలది. 'హారిణీ'=బంగరుబొమ్మ "యోషిద్వ్రాత్యాప్సరోభేదాః సువర్ణ ప్రతిమా మృగీహారిణీ." నానా.

సీ. తమతండ్రి శ్రీశ దత్తశ్రీలు గృహమునఁ। ద్రవ్వితండములయ్యుఁ దనదుతొంటి
స్రగ్వినిర్మాణదాస్యం బనుత్సేకత। జరపుచుఁ బ్రజ్ఞ వైష్ణవపురాణ
సంహితావ్యాఖ్యా రచనఁ బ్రొద్దుఁ గడపుచుఁ। గట్టెడుకమ్మచెంగలువ విరుల
తోమాలె లలకలు దువ్వి కంతునకుబా। ర్థానిబద్ధఖేటకం బనఁగ నీల

తే. వృషకకుద్రేఖ నెడమ కొక్కింత యొఱగ। నిడిన ధమ్మిల్ల వలయంబు నడుగునందుఁ
గొంతసే పర్థిఁ గీలించి కూపవారి। నీడ వీక్షించి క్రమ్మఱ గూడ నునుచు. 38

తమ తండ్రి = తన్నుం బెంచుకొనుచున్న యా విష్ణుచిత్తుఁడు, శ్రీ ఈశదత్తశ్రీలు = లక్ష్మీభర్త చేత (నారాయణునిచే ననుట) ఇయ్యంబడిన సిరులు, గృహమునన్ = ఇంటను, త్రవ్వితండములు అయ్యున్ = అతిశయములుగా నున్నప్పటికిని, అనుత్సేకతన్ = గర్వము లేమిచేత, తొంటి స్రగ్వినిర్మాణదాస్యంబు=(భగవంతునికై) తోమాలెలను చేయుట యనెడు మునుపటి యూడిగమును, జరపుచున్ = చేయుచునే, ప్రజ్ఞన్ = జ్ఞానముచేత, వైష్ణవ పురాణ సంహితా వ్యాఖ్యారచనన్ = విష్ణుసంబద్ధమైన పూర్వచరిత్రల గ్రంథములయొక్క వివరణములను రచించుటచేత, ప్రొద్దుకడపుచున్ = కాలము పుచ్చుచు, కట్టెడు కమ్మ చెంగల్వ విరుల తోమాలెలు = గ్రుచ్చెడు సెత్తావి యొత్తు గలువపూవుల దండలను, అలకలు=తన తలవెండ్రుకలను, దువ్వి=దువ్వుకొని, కంతునకున్ = మన్మథునకు, బార్హ...బు - బార్హ = నెమలి పురులతో చేయఁబడినదియు - నిబద్ధ= (అతని చేతికి) కట్టఁబడినదియు - నయిన - ఖేటకంబు= కేడెము, అనఁగన్, ఒప్పారుచు, నీల వృష కకుత్ రేఖన్ = నల్లయాఁబోతు మూఁపురము తీరుతో, ఎడమకు ఒక్కింత ఒఱగ = ఎడమ ప్రక్కకు ఇంచుక వాలునట్లు, ఇడిన ధమ్మిల్లవలయంబు నడుగునందున్ = రచించుకొన్న గుండ్రని కొప్పు క్రింద, కొంతసేపు= ఇంచుక కాలము, అర్థిన్ = ఆసతో, కీలించి= చెరివి, కూపవారిన్ = నూతి నీటియందు, నీడన్ = తన ప్రతిబింబమును, వీక్షించి = చూచుకొని, క్రమ్మఱన్ = వెండియు, గూడన్ = పూలబుట్టలో, ఉనుచున్ = పెట్టును.

తా.—ఆవిష్ణుచిత్తుఁడు మహావిష్ణుదత్తములైన సంపదలు ఇంట అతిశయముగా నిండియున్నను, గర్వితుఁడుగాక, ఎప్పటి యట్లే భగవంతునికి తోమాలెలు రచించుచు, (పాండ్యరాజును దరింపఁజేయుటకై భగవంతుఁడు తన కనుగ్రహించిన జ్ఞానముచేత) విష్ణుమహిమ ప్రతిపాదకము లయిన పురాణగ్రంథములకు వ్యాఖ్యానములు వ్రాయుచు, ప్రొద్దుఁబుచ్చుచుండును. ఆదేవి భగవంతునికై తండ్రి కట్టిన యాతోమాలెలను ఏమి చేయుచు వచ్చినదనఁగా తాను తలదువ్వుకొన్నదై నెమలి పురులతో మదనునికై చేయఁబడి అతని చేతికి కట్టంబడిన డాలోయన నొప్పునట్లుగా కొంచెము ఎడమప్రక్కకు ఒఱగునట్లుగా గుండ్రని కొప్పు పెట్టుకొన్నదియునై ఆ కొప్పుక్రింద ఆతోమాలెలను ధరించి, కొంచెముసేపు ఉంచుకొని, బావినీటిలో తన నీడను చూచికొని తనిసి, తీసి, మరల పూలబుట్టలోనే పెట్టుచుండినది.

'త్రవ్వితండములు' = అపరిమితములు:—

చ. "అలరులతోఁటలోనివిరు లన్నియుఁ గోసితి రంచు బోటులన్
సొలయఁగ నేల బాల, యిటు చూడఁగదే తిలకావనీరుహం
బులదెసఁ ద్రవ్వితండములు పువ్వులు లున్నవి యంచుఁ బ్రోడయై
పలుకువయస్య నేర్పు కలభాషిణు లెల్లరు మెచ్చి రిచ్చలన్" - జక్కన.

స్రక్ = స్రజము - 'మాల్యం మాలా స్రజౌ మూర్ధ్ని'? అమ.
మూర్ధ్ని అనుట నియమార్థము గాదు. ఉత్సేకము=గర్వము—
"తేషాం సదశ్వభూయిష్ఠా స్తుఙ్గ ద్రవిణరాశయః
ఉపదా వివిశుః శశ్వ న్నోత్సేకాః కోసలేశ్వరమ్" రఘు.

"ఉత్సేకాః=గర్వాః"-మల్లి.-అలకలు = పరిమళితములైన కుంతలములు. 'అలకాశ్చూర్ణకున్తలాః' అమ. చూర్ణ మనఁగా వాస (అధివాస=పరిమళి) యోగము_ 'వాసయోగస్తు చూర్ణం స్యాత్' హైమ. 'అలకములు' అనుటకు 'అలకలు' అనుట చరితాదిగణకార్యము._ 'బార్హ' = బర్హవికారము బార్హము - 'ఖణ్డశ్చ పిఞ్ఛబర్హే నపుంసకే' - అమ. 'బార్హ'మనుట కుంతలకాంతి

వర్ణనము. 'ఖర్పరబద్ధ' అని పా. 'కాఁచేతికిఁ గట్టఁబడిన'='ఖేటక' మనుటచేత నే వీలిము స్ఫురించునని యీపాఠమున హృదయము, "ఖేటః కఫే గ్రామభేదే చర్మణ్య ప్యధమే త్రిషు"-మేదిని. 'నిబద్ధ' యనుటచే మోహాకముగా నున్నదనుట; ఎక్కడనో గట్టుటకన్న చేతికి కట్టినచే ఉపయుక్తికి సులభతరము గావున చేతికేయని గమ్యమగుచున్నది. 'ఎడమకుఁ' - ఇది ద్రావిడాచారము. కుడికి ఒఱగుట ఆంధ్రాచారము. 'అడుగునందుఁ'=సులువుగా ఉంచుటకును తీయుటకును, నలుగక యుండుటకును. 'కూప' - అద్దపుఁబిళ్ల మడి గాదు, అందుఁ జూచికొనుటలో ఒరులకుం దెలిసిపోవును.

ఉ. ఆ నవలా యలంతి పసు పాడి, దుకూలముఁ దాల్చి, గుబ్బచన్
గోనలఁ దావు లుప్పతిలఁ గుంకుమ తేటల నిగ్గు దేరఁ గ
ప్రాసన నాభిఁ దీర్చి, పితృ బద్ధ లతాంతము లర్థిఁ గొప్పునన్
బూని యొకింత సేపునిచి పుచ్చి చెలిం గని వెచ్చ నూర్పుచున్. 39

ఆనవలా=ఆ యెలనాగ, అలంతి పసుపు ఆడి = కొంచెమే పసుపు పూసికొని జలకమాడి, (పా. నవలావలంతి=స్త్రీరత్నము), దుకూలము = సన్నవలువను, తాల్చి = ధరించి, గు...లన్ - గుబ్బ=గుండ్రమయిన - చన్=చన్నుల - కోనలన్=కొనలయందు, తావులు=పరిమళములు, ఉప్పతిలన్ = జనించునట్లుగా, కుంకుమ తేటల నిగ్గు తేరన్ = తేటగా (కదుంబలు చనఁగా) నలందిన కుంకుమపూఁతయొక్క కాంతి పర్వుచుండఁగా, కప్రాసన=కప్పురముతోనే, నాభిన్=తిలకమును, తీర్చి=సవరించి, పితృబద్ధ లతాంతములు=తండ్రిచేతఁ గ్రువ్వఁబడిన పువ్వులను, అర్థిన్=అభిలాషతో, కొప్పునన్ పూని=కొ్ముడియందు ధరించి, పుచ్చి=తీసినదై, చెలింగని, వెచ్చన్ ఊర్పుచున్=వేఁడి నిట్టూర్పు నిగిడించుచు (తరువాతి పద్యముతో నన్వయము.)

తా.—ఆమె కడుసన్నముగా పసుపుఁ బూసికొని జలకమాడి, సూక్ష్మవస్త్రము దాల్చి, తావులు పర్వునట్లుగా వక్షోజముల యగ్రములందు కుంకుమ నిగ్గులుకొల్పి, కప్పురముతో తిలకము తీర్చుకొని, స్వామికై తండ్రి గ్రుచ్చిపెట్టియున్న విరిదండను ప్రియపడి కొప్పునం జెరివి,కొంచెము సేపు ఉంచి, తివిచి, చెలిం గని వెచ్చనూర్చుచు (నిట్లు వచించెను).

'అలంతి'-దట్టముగాఁ దాల్చుట నాగరకముగాదు-'ఒరపి యొత్తిన మణుం గొందకమేన నిగ్గులువాఱఁబసుపాడి జలకమాడ?' అని। (60)లో ఉండలేదా? అట్లే 'నిగ్గులు దేరన్' అనుటయు. 'దుకూలము'-దుకూలం తు క్షౌమే సూక్ష్మాంశుకేచ తత్' వానా.—'కప్రాసన్'=కపురాసన్ - కప్పురాసన్-కప్పురమునన్. — 'లతాంతము'=పువ్వు-కమ్మనిలతాంతములవి మ్మొనసి వచ్చుమధుపమ్ముల సుగీత నినదమ్ములెసఁగెన్" అని నన్నపార్యప్రయోగము. 'కోన'='కొన' మూల; కొండయందలి మఱుఁగుచోటు, దేశవిశేషము, ఆడవి - 'కోణః' అని వైకృతదీపిక. నాభి=తిలకము అని శ. ర.

క. మీ పాడిన హరిచందము। లే పాడిగఁ దలఁప వచ్చు? నితఁ డేసతులం
గాపాడినవాఁ డనుఁగై। త్రోపాడినఁ దన్ను వలచి తొయ్యలులారా? 40

తొయ్యలులారా=ఓ చెలువలారా, మీపాడిన హరిచందములు=మీరు గానముచేసిన హరియొక్క ప్రకారములు, ఏపాడిగఁ దలఁపవచ్చున్=ఏమి ధర్మముగా చెన్నవగును (ధర్మ్యములుగావనుట), ఇతఁడు=హరి, తన్ను, వలచి=కామించి, త్రోపాడినన్=తన్నుఁ బైకొనఁగా, ఏసతులన్=ఏ కామినులను, అనుఁగై = చెలిమి వహించి, కాపాడినవాఁడు = రక్షించినవాఁడు, (వలచి వచ్చినస్త్రీలను ప్రేమింపక రక్షింపక తిరస్కరించినవాఁడనుట)—పా. 'తనకుఁ గలిమిన్' = తనకు

తలచినందును చెలువలున్నారన్న గర్వముచేత - కడమ యథాపూర్వము, స్త్రీలయందును గనికరము లేనివాఁడు కఠినుఁడని భా. ఆ కాఠిన్యమును వక్ష్యమాణ గ్రంథముచే వివరించుచున్నది.

తే. తాను సురమౌని నృపతనుల్ దాల్చి యకట। కామినీతతి నుడికించుకంటె నట్టె
గండెయును నల్లదాసరిగాఁడు కిరియు।హరియునై పోవుటయె మంచిదనుయుగంబు.

తాను = హరి, అనుయుగంబు = ప్రతియుగమందును. సురమౌని నృపతనుల్ = దేవ ఋషి రాజదేహములను (అనఁగా వామన పరశురామ రామ దేహములను), దాల్చి=ధరించి, అకట= అయ్యోపాపము, కామినీ తతిన్=వలచిన చెలువలను, ఉడికించు కంటెన్=దుఃఖపెట్టుటకంటె,- అట్టె=అటువలనే, గండెయున్=మత్స్యంబును, నల్లదాసరిగాఁడున్ = తాఁబేలును, కిరియున్= వరాహంబును, హరియున్=సింహంబును, ఐ పోవుట=ఐ ఉండిపోవుట, మంచిది=మేలు.

తా. అయ్యో! ఈయన ప్రతి చతుర్యుగమందును దేవ తాపస రాజావతారములు అనఁగా వామన జామదగ్న్య శ్రీరామావతారములెత్తి తన్ను వలచిన ముగుదలను వలవంతపాలు సేయుట కన్న అంతకు ముందెత్తిన మత్స్య కూర్మ వరాహ నారసింహావతారములలోనే శాశ్వతముగా నుండిన మేలుగా నుండును.—లేశాలంకారము.

క. "దోషమున గుణత గుణమున। దోషత ఫలముఁగని చెప్ప దుగ లేశములౌ;
కడమవిహంగము లెల్లన్। బుడమిన్ స్వేచ్ఛావిహారభూతి వహింపన్
వడిఁ బంజరబంధంబున్। బడసితి శుక, మధురవచన ఫల మిదియ కదా." అలం.

'అనుయుగంబు'=ప్రతియుగమందును, అవ్యయీభావసమాసము. గండె, నల్ల దాసరిగాఁడు అను నామములలోనే తిరస్కారము స్ఫురించుచున్నది. అట్లే కిరియుహరియు ననుప్రాసమందును.

క. ఆతనువుల లేరు గదా। నాతులు; మఱి కాక కలిగిన, న్వగఁ దిర్య
గ్జాతికి నీజాతికిఁ గల। యాత్రీవ్రత గలదె యెఱుఁగ కి ట్లేల లంటిన్? 42

ఆ తనువులన్=ఆ మత్స్యాది దేహములయందు (ఆ మత్స్యాద్యవతారములయం దనుట), నాతులు = (ఆ మత్స్యాది మూర్తులను వలచిన మత్సీ ప్రభృతి) స్త్రీలు, లేరుగదా; మఱికాక = అట్లుగాక, కలిగినన్=ఉండిరేనియు, వగన్=వలవంతయందు, తిర్యక్ జాతికిన్ = (నిలువుగాఁ గాక) అడ్డముగాఁ బోవు జంతువులకు, ఈ జాతికిన్=ఈ మనుష్యజాతికి, కలయాత్రీవ్రత=ఉన్నట్టి యింత వేగిరపాటు, కలదె=ఉండదు. (ఆ! అట్లుగాదు), ఎఱుఁగక=తెలియనిదాననై, ఏల ఇట్లంటిన్=ఏల యిట్లు పలికితిని.

తా.—శ్రీహరి మత్స్యాద్యవతారములందే శాశ్వతముగానుండినచో వలపుకత్తెల నేఁచుట యుండదు. ఆ తనువులను ఆయన దాల్చినప్పుడును ఆయా తిర్యగ్జాతి వలపుకత్తెలే (మత్సీ కమఠీ వరాహీ సింహీ స్వరూపవుఁ గామినులు), ఉండరుగదా! అట్లుగాక ఒకవేళ ఉన్నను తిర్యగ్జంతువు లగుటచేత వానికి ఈ నరజాతి స్త్రీలకుం గల కామాతిరేక ముండదుగదా! ఆ! ఉండకేమి తెలియని దాననై ఉండదని తలఁచి అట్లంటిని; అది పొరఁబాటు - ఆక్షేపాలంకారము.

క. "తనమాటఁ దా నరసి వల। దన నాక్షేపము, నిషేధ మాభాసింపం
గ నదద, నిషేధము గమ్యం। బును విధి వాచ్యమయిన నదె. మూఁడగు నెల్లన్."
తనఁబడు మోయి కళానిధి, । పని లే దున్నయది దయితవదనం బిదిగో;
వినుమ నే దూతిని గా నల। వనితవిరాళిఁ గనలేక వచ్చితిఁ దెలుపన్;

క. చను నీవు చనినపైత్తుణ । మున దయిత మదీయతాపము శమించు వెసన్.

లేరని తలంచుటకు కారణము కలరని పురాణములయందుఁ జెప్పమియే, నరజాతికన్న తిర్యగ్జాతికి బుద్ధికుశలత తక్కువ గావున వగయు తక్కువేయని తలంచుట. అట్లు తొలుతం దలంచినను ఎక్కువే యనుటకు కారణము స్ఫురించినది. - 'తిర్యక్కు' - (తిరస్ అఞ్చతి ఇతి తిర్యక్) అడ్డముగా అనఁగా కడుపు నేలవైపు ఉంచి చరించునది, పశుపక్షి మత్స్య సరీసృపాదికము.

తే. "ఆత్మవ త్సర్వభూతాని"యనుట బొంకె। ముద్దియలకైన వలవంత ముచ్చటలను
నాట పాటలఁగతలఁ గొంతమరుఁగాని। నోరు లేని జంతువులకె నొప్పి ఘనము.

సర్వభూతాని = ఎల్లజంతువులను, ఆత్మవత్ = తనవలెనే, అనుట = అనుసుద్ది, బొంకె = బొంకా - బొంకుకాదు సత్యమే అనుట, ముద్దియలకున్ ఐనన్ = నరజాతి స్త్రీలకైననో, వలవంత = మదనవ్యథ, ముచ్చటలను = ఉబుసులాడుట చేతను, ఆటపాటలన్ = క్రీడలచేతను గానములచేతను, కతలన్ = కథలచేతను, కొంత అడఁగున్ = అంతయుఁ బోదుగాని కొంతయేని తగ్గును, కాని = అట్లుగాక, నోరు = వాక్కు, లేని జంతువులకె, నొప్పి = వగ, ఘనము = అధికము.

తా.__నాకెట్లో ఒరులకెల్లను నట్లే అని నే నూహించుకొని యుండవలసినది. నరజాతి స్త్రీలకు ముచ్చటలచేతను ఆటపాటలచేతను కథలచేతను వలవంత కొంత శమిల్లును, నోరులేని జంతువులకన్ననో శమించు కారణమే లేదు, కావున వానికే వలవంత హెచ్చు. కావున హరియామత్స్యాది రూపములందే శాశ్వతముగానున్న మంచిదని నేను మొదల నన్నమాట సరికాదు. అని పూర్వపద్యమందుఁ జెప్పిన నిషేధమునకు ఈపద్యము అరయిక. - అప్రస్తుతప్రశంస - "నాకువంత కొంత తీఱును, ఆమత్స్య ప్రభృతులకు తీఱదు." అని ప్రస్తుత మర్థముగాన సామాన్యము విశేషాశ్రయి యనునప్రస్తుతప్రశంసాభేదము. 'ఆత్మవత్సర్వభూతాని.' __ "మాతృవ త్పరదారాంశ్చ । పరద్రవ్యాణి లోష్టవత్ । ఆత్మవ త్సర్వభూతాని । యః పశ్యతి స పశ్యతి". అని నిండు శ్లోకము.__'ముద్దియ' - ప్ర. ముగ్ధా__'వలవంత' - వలపు+వంత. 'ముచ్చటలు' - మూఁడుచోటుల వృత్తాంతములు (చెప్పుకొనుట.) 'కొంత' - అంతయు నడఁగుటకు అతఁడే రావలయును.- 'నోరు' - నోరున్నచో చెలులతో చెప్పుకొనుటచేత కొంత దుఃఖోపశాంతి చేసికొనవచ్చును. "స్నిగ్ధజనభక్తంహిదుఃఖం సహ్యవేదనంభవతి"__శాకుంతలము.

"అప్రస్తుతప్రశంసల । నప్రస్తుతవచము ప్రస్తుతాశ్రయమ యగున్;
విప్రేంద్ర, యొకఁడె కృతి ప। త్రిప్రతతి నెది తిరియ దొరు దివిజపుఁదక్కన్." అలం.

మ. ధరపై నీతఁడు పూర్వ కల్పముల సక్తస్త్రీవిశాలాంబకాం
బురుహశ్రేణి జలంబుమైఁ బులకలున్ బూరించుచున్ వేఁచు దు
ర్భరకర్మం బలమంగ వచ్చుజలజత్వ స్తబ్ధరోమత్వ కే
సరిత ల్భార్యవతార దంభమున నాచ్ఛాదించుఁ దాఁ బ్రౌఢిమై. 44

ఈతఁడు = ఈహరి, పూర్వకల్పములన్ - మునుపటి బ్రహ్మదినములయందు, సక్త...ణిన్ - సక్త = తన్నువలచిన - స్త్రీ = ఇంతులయొక్క - విశాల = వెడందలైన - అంబక అంబురుహ = నేత్రకమలములయొక్క - శ్రేణిన్ = వరుసయందు, జలంబున్ = బాష్పోదకమును, మైన్ = దేహమునందు, పులకలున్ = గగుర్పాటును, పూరించుచున్ = నిండించుచు, వేఁచుదుర్భరకర్మంబు = తపింపఁజేసిన భరింపరాని కర్మఫలమైన పాపము, అలమంగన్ = (తన్ను) చుట్టుకొనఁగా, వచ్చు = ప్రాప్తించిన -

జలజత్వ=నీటఁ బుట్టునదైన మత్స్యకూర్మముల భావమును - స్తబ్ధరోమత్వ=వరాహభావమును - కేసరితల్ = సింహభావమును, భూరి = మెండయిన, అవతార = మత్స్యాద్యవతారముల - దంభమునన్ = మిషచేత, తాన్, ప్రౌఢిమైన్ = నేర్పుచేత, ఆచ్ఛాదించున్ = కప్పిపుచ్చును.

తా.—ఈయన పూర్వచతుర్యుగములయందు, తన్నువలచిన యింతులకు పెదపెద్ద కనుదమ్ముల వరుసలయందు బాష్పజలప్రవాహములను, వారిదేహములయందు గగుర్పాటును మిక్కుటముగా బుట్టించి వారిని వియోగదుఃఖము పాలుచేసిన కడిందిపాపములవలన తనకు నీటిజంతువుల జన్మమును వరాహజన్మమును సింహజన్మమును రాఁగా, వానిని అవతారములనెడు బలుమిషచేత కప్పిపుచ్చినాఁడు.—ఉత్ప్రేక్షాక్షిప్తాపహ్నుతుల సంసృష్టి.

''కల్పః శాస్త్రే విధౌ న్యాయే సంవర్తే బ్రహ్మణో దినే''—శాశ్వతుఁడు. 'పొండవతార దంభమున' అని పూర్వముద్రణపాఠము. అందు 'పొండు' అని 'ఒండు' శబ్దమునకు రూపాంతరముగ టిప్పణి యున్నది. కొందఱు 'పొందివతార' అని పఠించి, వతారమన అవతారమని అల్లోపము 'వష్టిభాగురి' కారికచే సాధింపఁజూతురు.

తిర్యగ్జంతు జన్మప్రాప్తికి కారణముకాని కామినీతిరస్కారణమును తత్కారణముగాఁ జెప్పినందున హేతూత్ప్రేక్ష - ఆకామినులకు అత్యంత విరహదుఃఖముల బాహుళ్యము ద్యోతితము - బాష్పములకై మత్స్యకూర్మజన్మములు, మైపులకలకై వరాహకేసరి జన్మములు, అని విశేషము. పందికి వెండ్రుకలు నిక్కఁబొడుచుకొని యుండును, సింగము కోపగించినప్పుడు జూలు నిక్కఁబొడుచును.—'స్తబ్ధరోమా' - స్తబ్ధ=నిక్కఁబొడుచుకొన్న - రోమా=వెండ్రుకలుగలది. కేసరీ=కేసరములు (జూలు) గలది.—''సింహాశ్వయోశ్చ కేశేషు కిఞ్జల్కః కేసరోఽస్త్రియామ్.'' నానా. క్వార్థేకారసంధిప్రియులు 'పొందవతార' అని పఠింతురు. స్తబ్ధరోమశబ్దము ఇట పులకోత్పాదన పాపఫలత్వసూచకముగా అన్వర్థముగా ప్రయోగింపఁబడినది. కర్మవిపాకము కృతపాపకృత్యానుగుణముగా నుండును. అట్లే అంబురుహములను పీడించినందున (అంబు=నీళ్లలో - రుహ=మొలచునదైన) నీటిజంతు జన్మములు, పులకలు గలిగించినందులకు పులకలవంటి నిక్కువెండ్రుకలు గల వరాహసింహముల జన్మమును వచ్చినవని సంబంధము. కేసరిజూలు నిక్కనుటకు వాసవదత్తలోని యీ సింహవర్ణనముం గనుడు.

''పశ్చోద్యదఞ్చ దవాఞ్చ దఞ్చితవపుః పూర్వార్ధ పశ్చార్ధభాక్
స్తబ్ధోత్తానిత పృష్ఠ నిష్ఠిత మనాగ్భుగ్నాగ్ర లాఙ్గూలభృత్
దంష్ట్రాకోటి విశఙ్కటాస్య కుహరః కుర్వన్ సటా ముత్కటా
ముత్కర్ణః కురుతే క్రమం కరిపతౌ క్రూరాకృతిః కేసరీ.''

క. అనిమిష ముని మను జాధిప|జననంబుల నీతఁ డెట్లు జలజాక్షులఁ గూ
ర్చిన వారి నేఁచె దయలే|కనిన వినుఁడు మీఁదుపాటలంద తెలిపెదన్. 45

తా.—ఈ హరి వామన పరశురామ శ్రీరామజన్మంబులందు తనయం దనురక్తలయిన చెలువలను ఎట్లు దయలేక వెతఁగుడిపెనో ఆవృత్తాంతమును మీఁదుపాటలవలననే తెలిపెదను వినుఁడు.—

'అనిమిష' - సురమత్స్యా వనిమిషౌ' అమ. 'మీఁదు' - ఈ దుగాగమము లక్షణగ్రంథములలో ఏకవచనమందు మాత్రమే ఉదాహృతము; బహువచనమందును దీనికిం బ్రయోగములు గలవు.—''మీ రీమీఁద లెఱుఁగ కివియె మీఁదు విమర్శల్''—భోజరాజీయము.

— శ్రీమన్నారాయణునికి భార్యావియోగదుఃఖము గలుగునట్లు వాల్మీకి శాపంబును గలదు—. 'మానిషా' దిత్యాది శ్లోకమునకు ఆ శాపమును అర్థమనియు, ఆ వేటకాఁడు నారాయణుఁడే అనియు, స్కాందమున వివృతము. "వాల్మీకి నాథ భృగుణా శప్తోసి కిల లక్ష్మణ" అని వాల్మీకమందు రామవాక్యము. ఇట ననంతరవిష్ణుచిత్తీయపద్యములో పా. "లావెద వటువయ్యె" (=దృఢచిత్తముతో బ్రహ్మచారియయ్యెను) అనుటచేత (అనఁగా వటువనుటచేత) భృగుశాపఫలము వామన పరశురామావతారములయం దనుభూతముగా పద్యభావ మగపడుచున్నది. పై యాకరములయందు శ్రీరామావతారమందే భృగుశాపము అనుభూత మయినట్లు చెప్పఁబడియున్నది. ఈ విరోధము వరసికొనునది. వాల్మీకి శాపఫలము శ్రీరామావతారమందే పైకొన్న దనుట నిర్వివాదము.

చ. మొదల నుపేంద్రుఁ డై యితఁ డమోఘహతిన్ భృగు పత్నిఁ ద్రుంచి, య
మ్ముదుసలి గేహినీ విరహముం దన యట్లన పొందు మన్న, నా
కదియును దేవకార్యమున కయ్యెడు నంచు వహించి, త్రోఁచు లా
గెద వటువయ్యు లచ్చి మది కెన్నఁడుఁ బాయని జాలి నింపఁడే? 46

ఇతఁడు=ఈ హరి, మొదలన్=తొలుత - ఉపేంద్రుఁడై=వామనమూర్తియై, - అమోఘహతిన్ = వమ్ముగాని వ్రేటుచేత, భృగుపత్నిన్ = భృగుముని భార్యను, త్రుంచి = సంహరించి, ఆముదుసలి=వృద్ధుఁడైన యా భృగువు, తనయట్లె=తనవలెనే, గేహినీ విరహమున్=ఇల్లాలితోడి (= ఇల్లాలినుండి) యెడఁబాపును, పొందుము అన్నన్ = అనుభవింపు మని శపింపఁగా, నాకున్, అదియును = భార్యావియోగముకూడ, దేవకార్యమునకే = దేవతల ప్రయోజనముకొఱకే అయ్యెడున్ అంచున్ = ఉపయోగపడును అని, వహించి=ఆ వియోగమును అనుభవించి, త్రోఁచులాగు ఎదన్=తియమొందించెడు ప్రకారము కలిగినమదితో, వటువు అయ్యున్=బ్రహ్మచారియై, లచ్చిమదికిన్=లక్ష్మీదేవి మనస్సునకు, ఎన్నఁడున్ బాయనిజాలిన్=శాశ్వతమయిన వంతను, నింపఁడే= నిండింపఁడా.

"జగదపకారిణి యగునా। భృగుపత్నిం దునిమె శౌరి పృథ్వి హరింపం
దెగినవిరోచనసుత యగు। మగువఁ బురందరుఁడు దునిమె మఱియు ననేకుల్." భా. రా.

"శృణు రాజన్ ప్రవక్ష్యామి తదా దైవాసురే యుధి। దైత్యాః సురైః భర్త్స్యమానా భృగుపత్నీ ముపాశ్రితాః। తయా దత్తాభయా స్తత్ర న్యవస న్నిర్భయా స్తదా; । తయా పరిగృహీతాంస్తాన్ దృష్ట్వా క్రుద్ధ స్సురోత్తమః। చక్రేణ శితధారేణ భృగుపత్న్యా శ్శిరోఽచ్ఛినత్; । తత స్తాం నిహతాం దృష్ట్వా పత్నీం భృగుకులోద్వహః। శశాప సహసా క్రుద్ధో విష్ణుం రిపుకులార్దనమ్; । యస్మా దవధ్యాం మె భార్యా మవధీః క్రోధమూర్ఛితః। తస్మా త్త్వం మానుషే లోకే జనిష్యసి జనార్దన। తత్ర పత్నీ వియోగం త్వం ప్రాప్స్యసే బహువార్షికమ్..., । తతోఽబ్రవీ ద్దేవదేవః ప్రీతిమాన్ భక్తవత్సలః,...లోకానాం తు హితార్థాయ శాపం తం ప్రాహ్య ముక్తవాన్, । ఇతిశప్తోమహాతేజా భృగుణా పూర్వజన్మని। ఇహాగతోహి పుత్రత్వం తవ పార్థివ సత్తమ, । రామ ఇత్యభివిఖ్యాత స్త్రిషు లోకేషు మానద।తత్ఫలం ప్రాప్స్యతే చాపి భృగుశాప కృతం మహత్ । అయోధ్యాయాః పతీ రామో దీర్ఘకాలం భవిష్యతి। తత్ర పత్నీవియోగం చ దీర్ఘకాలం భవిష్యతి." ఇతి ఉత్తరకాణ్డే 51 సర్గే.

ఈయర్థమే ఉ. రామాయణమున దుర్వాసుఁడు దశరథునితో వక్కాణించుట.

మ. "ధరణీశుల్ చెడఁబాసి రామవసుధాధ్యక్షుండు పెక్కేండ్లు త
ద్విరహం బొందెడికారణంబు గల దావృత్తాంత మేమంటివా?
పరిపాటి న్వినిపింతు విన్ము దివిజుల్ భంగించినన్ దైత్యు లా
తురు లై ముని భృగుపత్నిమఱ్ఱు సొర నెంతో గూర్తి నక్కాంతయున్.

ఆ. వారి కభయ మిచ్చి వైరుల వారింప । నసురవైరి చేరి యప్పురంధ్రి
శిరము చక్రధార ఛేదించి దైత్యుల । సంహరింప భృగువు చాలఁగినిసి.

ఉ. దేవుఁడ వంచు నిన్ను వినుతింపుదు రందఱు, నింత క్రూరతన్
స్త్రీవధ మెట్లు చేసితివి, శ్రీధర యాశ్రాల చెంద వుండఁగాఁ
బోవునె? మానవత్వమున భూమిని నీ విఁకఁ బుట్టి యాత్మప
త్నీవిరహార్తి నందుదు మనేకదినంబు లటంచుఁ దిట్టినన్.

క. ఆభృగుశాపము వారిజ । నాభుఁడు వహియించి నీవు నందనుఁ డయ్యెన్;
నీభాగ్య మెంచఁ దగునె క । దా భూవర, రాముఁ డొందుఁ దత్ఫల మింకన్".

మ. ప్రళ యార్కోగ్ర కుఠార కోణము నృపత్రైవిధ్యవత్పీఠికా
ఖ్యల త్రిస్థానము లేడుమార్లు వరుసన్ ఘట్టించు దోశ్శక్తిఁ గీ
ర్తిలసద్వల్లకి మ్రోయ రక్తయయి యెం తే వశ్యయా భూ సతీ
తిలకంబుం దుదిఁ ద్రోవఁ గశ్యపున కార్తిం బిడ్డ యైపోవదే? 47

ప్ర...ము - ప్రళయ=లయకాలపు - అర్క=సూర్యునివలె - ఉగ్ర=తీక్ష్ణమైన - కుఠార=గొడ్డలి యనెడు - కోణము=వీణవాయించు కోడుపు, నృప...లు - నృప=రాజులయొక్క - త్రైవిధ్యవత్=శత్రు మిత్రోదాసీనులనెడు మూఁడు విధములుగల - పీఠికా=సింహాసనములనెడు—ఆఖ్యల=పేరులుగలిగిన - త్రిస్థానములు=మంద్ర మధ్య తారములనెడు స్వరస్థానములు, ఏడుమారులు—ఏడు పర్యాయములు (ఏడు స్వరములకును ఏడుపర్యాయములు), వరుసన్ = క్రమముగా, ఘట్టించు శక్తిన్ = బాహువుయొక్క యేశక్తి చేత కోణము ఘట్టించునో ఆ శక్తి చేత, కీర్తిలసత్ వల్లకి = యశస్సనెడి ప్రకాశమానపు వీణ, మ్రోయన్=శబ్దింపఁగా, రక్తయయి=అనురక్తురాలై (నెత్తుట నెఱ్ఱనిదై), ఎంతేని=కరము, వశ్య=వశవర్తిని (వలచినట్టిది), ఔ - భూసతీ తిలకంబున్=సాధ్వులకు బొట్టయిన అనఁగా సాధ్వీమతల్లియయిన భూమిని, తుదిన్ = చివరను, త్రోవన్ = తొలఁగించుకొనఁగా, కశ్యపునకున్ = కశ్యపమహామునికి, ఆర్తిన్ = వంతచేత, బిడ్డయైపోవదే = కూఁతురై యుండలేదా.

తా.—పరశురాములవారు శత్రుమిత్రోదాసీనులుగా ముత్తెగలై సింహాసనాధిష్ఠాతలయిన రాజులను ఒక్కొక్క తెగను ఏడుమాఱులుగా మొత్తమునకు ఇఱువదియొక్కమాఱులు, ప్రళయకాలపు సూర్యునివలె తీక్ష్ణమయిన గొడ్డటి వాదరతో, బాహుబలంబు మెయి మోఁది సంహరించి భూమినెల్లను వారిరక్తమును పాఱింపఁగా ఆయనకీర్తి ఎల్లెడలను మ్రోఁగి భూమియెల్ల ఆయనకు వశమయినది; అట్లు వశమయిన భూమిని ఆయన కశ్యప ప్రజాపతికి దానము చేయఁగా ఆ భూమి నాఁటినుండి కశ్యప పుత్త్రియై కాశ్యపియను పేరంబరఁగుచున్నది. ఈ వృత్తాంతమును పరశురాముని యందు దోషారోపణముగా విష్ణుచిత్తపుత్త్రి వర్ణించుచున్నది: ఎట్లనఁగా ఆయన మంద్ర మధ్యమ తారములనెడి మూఁడేవి స్వరస్థానములందును ("వ్యవహారేత్వసౌ త్రేధా హృదిమన్ద్రో ఖిధీయతే ।

కణ్ఠేమధ్యేమూర్ధ్ని చ తారో ద్విగుణశ్చోత్తరోత్తరః'' అని సంగీతరత్నాకరము. ఏడు స్వరములను మొత్తము ఇరువదియొక్క మూర్ఛనలగునట్లుగా ప్రళయకాల సూర్యునివలె తీక్ష్ణమయిన గోడుపుతో క్రియగూడి వీణను వాయింపఁగా ఆ హస్తలాఘవమునకును ఆ వాదనమునకును మెచ్చి అనురక్తయై వశ్యయయినభూదేవిని తుదకు స్వీకరింపక తొలఁగించుకొనువాఁడై కశ్యప ప్రజాపతికి ఇచ్చివేయఁగా, ఆ సాధ్వీమతల్లి ఆయనకు దూఁతురై ఈతనితోడి విరహభారమును అనుభవింపలేదా.— శ్లేషోత్థాపితమైన లేశాలంకారము. రూపకోజ్జీవితము.

పరశురాములవారు నారాయణుని ఆఱవ యవతారము. ఈయన జమదగ్నియను మహాముని కుమారుఁడు. జమదగ్నిని కార్తవీర్యుఁడను రాజుకొడుకులు చంపివైవఁగా ఆ పగచే నితఁడు లోకమెల్ల నిఃక్షత్త్రియము చేయం దొడఁగి ఇరువదియొకమార్లు రాజులను సంహరించి, వారిరక్తము శమంతపంచక మను నైదుమడుగులు కాఁగా దానితో పితృతర్పణము గావించెను. ఇట్లు పుడమినెల్ల జయించి అశ్వమేధయాగము చేసి అందు గురుదక్షిణగా కశ్యప ప్రజాపతికి భూమినంతయు దానము చేసెను. తానేఁగి పడమటి కనుమలనంటియుండిన సముద్రమును ఒక బాణమున దూరముగా తఱిమి అట్లు బయలయిన యా నేలయందు పడమటి కనుమలకుం బడమట నివసించుచుండెను. ఆయన శాశ్వత బ్రహ్మచారి. పిమ్మట శ్రీరాములవారికి తన విష్ణుతేజమును సంక్రమింపఁజేసి తాను తపస్సు గావించుచున్నాఁడు. ఆ కథ నిట ననుసంధించుకొనవలయును. ఇందలి ప్రధానవిషయములు ఈ శ్లోకమున నున్నవి!:—

"ఉత్ఖాతక్షితిపాలవంశగహనా స్త్రిస్సప్తకృత్వో దిశః
కృత్వా విశ్రుతకార్త్తికేయ విజయశ్లాఘ్య శ్చ బాహ్వో ర్బలాత్
సద్వీపా మథ కశ్యపాయ గురవే దత్త్వాశ్వమేధే మహీ
మస్త్రన్యస్త సముద్రదత్తవిషయం లబ్ధ్వా తప స్తప్యతే.''—మహావీరచరిత్ర. 3 (17).

'సంవర్త్తః ప్రళయః కల్పః క్షయః కల్పాన్త ఇత్యపి', 'ద్వయోః కుఠారః స్వధితిః పరశుశ్చ పరశ్వధః' 'క్వాణో వీణాది వాదనమ్,'—'వీణా తు వల్లకీ' 'సతీ సాధ్వీ పతివ్రతా,'— 'క్షోణీ జ్యా కాశ్యపీ క్షితిః;' - అమ.

మ. తన సౌందర్యము చెప్పఁగాఁ గరఁగి పద్మాకాంత రప్పించి మో
హనకంజంబున వైచి తియ్యమిడు నెయ్యం బొప్పఁ బైకొన్న, మీ
ఱి నృశంసత్వమునం దొఱంగి చని వెట్టిం జేసె, గాకుత్స్థుఁ డై
న నిలింపారివిదారిచందములు డెం దాన న్విచారింపుఁడా. 48

(ఓ చెలులారా, ఈహరి), తన సౌందర్యము = ఈతని సొబగును, చెప్పఁగా = చెలికత్తెలు వర్ణింపఁగా, విని=విన్నదై, పద్మాకాంత=లక్ష్మీదేవి, రప్పించి=తన కడకు పిలిపించుకొని, కరఁగి= ద్రవీభూతమైన హృదయముకలదై (ఇతనిని వలచినదై), మోహనకంజంబునన్=మోహింపఁ జేయు కమలముతో, వైచి=వేసి, తియ్యము ఇడు నెయ్యంబు ఒప్పన్=ప్రియము గావించునట్టి యనురక్తి మీఱ, పైకొన్నన్=కవయరాఁగా, మీఱి=ఆ దేవిని అతిక్రమించి, నృశంసత్వమునన్=క్రూరతచేత, తొఱంగి=త్యజించి, చని=పోయి, వెట్టిన్=ఉన్నతురాలినిగా, చేసెన్=కావించినాఁడు, కాకు...ములు - కాకుత్స్థుఁడు = కకుత్స్థవంశోద్భవుఁడు - ఐన - నిలింప అరి విదారి = (దేవశత్రువులయిన) యసురులను పరిమార్చిన రామునియొక్క - చందములు = ప్రకారములను, డెందానన్ - మీ హృదయములందు, విచారింపుఁడా - పరామర్శించుకొనుఁడు.

తా.—ఈయన కకుత్స్థ వంశములో శ్రీరాముఁడుగా అవతరించినప్పుడు ఇతని గుణ సంపదచే ఇతనియందు అనురక్తి మెయిం బ్రజలు ఇతనికి రాజ్యలక్ష్మిం గూర్ప యత్నింపఁగా పట్టాభిషేక మహోత్సవము సర్వసిద్ధమై యుండఁగా (అదియే రాజ్యలక్ష్మి యితని సౌందర్యమును విని మరులుకొని రప్పించి కంజమునవైచి కవయనుంకించుట), ఆ రాజ్యలక్ష్మిని క్రూరహృదయుఁడై తొలంగి కాటికింజని ఆమెకు (ప్రజలకు) ఉన్మాదముం గలిగింపలేదా, చక్కఁగా ఆలోచించుకొనుఁడు, ఈతని కఠినత మీకే తెలియును.— లేశాలంకారము.

'నృశంసో ఘాతుకః క్రూరః'—అమ. 'నిలిమ్పా దేవశబరా.'

చ. చెలువముఁ దాల్చి త న్గవయఁ జేరిన రాగిణి రావణస్వసన్,
నలువురు నవ్వ న త్తెఱఁగొనర్పక యేలిన, వియ్య మై యతం
డలుగఁడ, సీత కిట్టి తలఁ పాత్మఁ దలంపక యాయమ న్వృథా
కలహమునం దనుం దొఱఁగు కాఁకకు నాఁకకు లోను సేయఁడే. 49

చెలువమున్ = సౌందర్యమును (సుందర రూపమును), తాల్చి = ధరించి, తన్ (తన్ను) = రాముని, కవయన్ = పొందుటకు, చేరిన రాగిణిన్ = వచ్చిన కాముకురాలిని, రావణస్వసన్ = రావణుని చెల్లెలైన (శూర్పణఖను), నలువురున్ = ఎల్లవారును, నవ్వన్ = పరిహసించునట్లుగా, అత్తెఱఁగు = ఆ విధమును (అనఁగా నాసాకర్ణచ్ఛేదమువలని వైరూప్యమును), ఒనర్పక = చేయక, ఏలినన్ = భార్యనుగా పొందినయెడల, అతఁడు = రావణుఁడు, వియ్యము ఐ = వివాహసంబంధపుఁ జుట్టమై (అనఁగా బావమఱఁదియై), సీతకున్ = సీతమీఁద - అలుగఁడ = కోపింపనే కోపింపఁడు (అనఁగా పగతీర్చుకొనుటకై సీతను హరింపఁడు), (రాముఁడు) ఇట్టి తలఁపు ఆత్మన్ తలంపక = ఇట్టి యాలోచన మనస్సులో చేసికొనక, వృథాకలహమునన్ = శూర్పణఖతోడి వ్యర్థపు జగడముచేత, ఆయమన్ = ఆ సీతను, తనున్ = రాముని, తొఱఁగు కాఁకకున్ = ఎడఁబాసియుండెడు వలవంతకును, ఆఁకకున్ = ఆ రావణుని కావించిన నిరోధమునకును, లోను చేయఁడే = పాలు కావింపలేదా?

తా.—రావణుని చెల్లెలు శూర్పణఖ రాముని వలచినదై అతఁడు తన్నుం గామించుటకు తగినట్లుగా తాను తన రక్కసిరూపమును వదలి అద్భుతమయిన సుందరరూపమును ధరించి, ఆతనిం గవయరాఁగా, ఆతఁడు ఎల్లవారును నవ్వునట్లుగా దానికి ముక్కుం జెవులుం గోయించి, విరూపం జేయించినాఁడు; తన్ను సరకుగొనక తనచెల్లెలికి ఇట్టిచెట్టం గావించినందులకు రావణుఁడు రామునిపై పగఁబూని రామభార్యను సీతను కొనిపోయెను. అందువలన ఆమె రామవియోగమును రావణకృతనిరోధమునుఁ బొంది దుఃఖములలో మునింగెను. రాముఁడు ఆశూర్పణఖం బొందుట కంగీకరించియుండిన యెడల ఆయనకు రావణుఁడు బావమఱఁదియై ఆయనతో చెలిమి గలిగియుండును, సీతకు ఆకడగండ్లు కలుగవు. ఆమెక్షేమమునకై శ్రీరాముఁడు ఆపాటియాలోచన చేసికొన్నవాఁడు కాఁడాయెను. ఇందువలనం దెలిసికొనుఁడు, అతనికి ఆమెపైఁగల యసడ్డయు, చిత్తకాఠిన్యమును.—లేశాలంకారము.—

'రాగిణి' = రాగముకలది - కామిని. 'భగినీ స్వసా' అమ. అక్కగాని చెల్లెలుగాని, ఇక్కడ చెల్లెలే. 'చెలువము,'—

శూర్పణఖ రాఘవులకడకు వచ్చినతీరు:—

"దధానా వలిభం మధ్యం కర్ణజాహవిలోచనా। వాక్త్వచే నాతిపర్వేణ చన్ద్రలేఖేవ పక్షతౌ॥
సుపా ద్ద్విరదనాసోరూ ర్మృదుపాణితలాఙ్గులిః। ప్రథిమానం దధానేన జఘనేన ఘనేన సా
ఉన్నసం దధతీ వక్త్రం శుద్ధద ల్లోలకుణ్డలం। కుర్వాణా పశ్యత శ్శంయూన్ ప్రస్విన్నే సుకా

'అలుఁగఁడ' = అలుఁగఁడు + అ (ఏవార్థకము.) [సానసా." భట్టి.

శా. ఫీట్కార స్రవదస్రమై పెదవి కంపింప, న్మోఱ ల్గిట్టి ప్రా
వృట్కాలాంబుద గర్జ గెల్వఁగ, వల చ్ఛ్రీఖండశాఖాసిత
త్విట్కుంభీనసరేఖఁ గేలసిలతా ధృద్బాహు వేష్టింప, ముఁ
రాట్కంఠీరవ మై యొనర్చె వడి సోణా, లంట ఘోణాచ్ఛిదన్. 50

ఫీట్కార స్రవత్ అస్రము = (ముక్కుయొక్క యెముక తెగునట్టి ఫీట్టనెడిశబ్దముతోఁ గూడ కాఱుచున్నరక్తము కలది, ఐ=అగుచు, పెదవి = శూర్పణఖ పెదవి, కంపింపన్ = వణఁకుచుండఁగా, మోఱల్ = దాని యార్తాలాపములు, కిట్టి = తగిలి, ప్రావృట్ కాల అంబుద గర్జన్ = వర్షా సమయంపు మేఘంపు టుఱుమును, గెల్వఁగన్ = అతిక్రమింపఁగా, కేలు = దానిచేయి, వల...ఖన్ - వలత్ =చుట్టుకొనుచున్న - శ్రీఖండ=చందనపు - శాఖా=కొమ్మయందలి - అసిత= నల్లని - త్విట్=కాంతిగల - కుంభీనస రేఖన్ =పాము తీరున, అసి లతా ధృత్ బాహున్=తీగ వంటి కత్తిని ధరించియున్న భుజమును, వేష్టింపన్ =చుట్టవైచికొనఁగా, మున్ =పూర్వము, రాట్ కంఠీరవమై=రాజ సింహుఁడై, వడిన్ =తటాలున, సోణాలు అంటన్ =ముక్కు సెముకలు తగులు వఱకు (అనఁగా ముక్కును సమస్తమును అనుట,) ఘోణా ఛిదన్ =ముక్కుయొక్క కోఁతను, ఒనర్చెన్ = కావించెను.

తా.—శ్రీరామునియాజ్ఞచేత లక్ష్మణుఁడు కత్తిం గేలఁ గొని శూర్పణఖముక్కును తన్మూలమందలి యెముకతోఁగూడ ఫీట్టమశబ్దము కలుగునట్లుగా తటాలునం గోసివైచెను. ఆచేఁతలో ముక్కునెత్తురు దొడదొడ పెదవిపై కాఱుచుండెను. పెదవి కంపిల్లుచుండెను. అది పెట్టిన మొఱలు వర్షాకాలపుమేఘముయొక్క గర్జనలవలె బిగ్గరగా నుండెను. కోయనీయకుండ అఁపుటకై అది లక్ష్మణునిచేతిని తన చేతులతోఁచుట్టి పట్టుకొనఁగా కత్తితోఁడి యాతని యాచేయి లతతోఁడి చందన శాఖవలెను, దానింజుట్టుకొన్న యారక్కసిచేయి ఆశాఖం జుట్టుకొన్న నల్లత్రాచువలెను, ఉండెను. ఇది సుమా రాజాధిరాజుగా లోక మేలుచు శ్రీరామమూర్తి చేయించినపని - లేశాలంకారము, ఉపమలును.

'ఫీట్కారము'=ఎముకకు కత్తి దగిలినందున - 'అశ్రు శోణితయో రస్రమ్' - నానా. - 'పెదవి కంపింపన్' - స్వభావోక్తి - 'ప్రావృట్కాల' - అప్పుడే ఉఱుములు బలము. 'గెల్వఁగన్' - ఉపమావాచకము. - 'వలత్' కుంభీనసమునకు విశేషణము. 'శ్రీఖండ'=చందన, - "చందనాచల కటీ శ్రీఖణ్డసంవేష్టి తృ। వ్యాళస్ఫారఫణాకఠోరవిష నిశ్వాసాగ్నిపాణింధమం। బేలానాపయి దక్షిణానిలము" - శృం. నై. 'కృష్ణే నీలాసిత శ్యామ కాల శ్యామల మేచకాః' 'స్యుః ప్రభా రు గ్రుచి స్త్విడ్భా భా శ్ఛవి ద్యుతి దీప్తయః-' అమ. "అ థాబ్బతో ద్విరసనః సమకోల శ్చ భేకభుక్ కుమ్భీనసః కుణ్డలీచ-" త్రికాండ శేషము; లక్ష్మణబాహువును చందనశాఖకును శూర్పణఖాబాహువును సర్పమునకును పోల్చినస్వారస్యముం గనునది. వృక్షశాఖలమీఁద ప్రాయికముగా లతలుం బర్వునుగాన, కత్తిని అట్టిలతకుం బోల్చుట హృద్యముగా నున్నది. 'బాహు' - రాహు

శాహ్వాదిశబ్దములకు కొన్నిటికి ఏకత్వమందు సైతము పులోపము వైకల్పికము; "ఖా హాప్పళించి" అని భారత ప్రయోగము. "రాట్కంఠీరవము" - ఇది దెప్పరము. అతని గొప్పతనమునకు అపని అనుచితమని భా; 'సోణాంటక' - క్రూరతరత్వ సూచన. 'నాసాచ్ఛిదక' అని బ్రౌనుదొర గారిపాఠము. ఇట 'ఫీట్' అను పాఠమందలి యొత్తును, "సోణాఘోణా" అను ణకారముతోడి వృత్త్యనుప్రాసంబును సుకుమారములు గానందున గోదాదేవివాక్కునకు అర్హములుగావు. మొత్తము అక్కఱకు రాని రామలక్ష్మణక్రూరతచేత; కోసినవాఁడు లక్ష్మణుఁడే యయినను ప్రభువు రాముఁడు గావున రాముఁడే చేసినట్లు చెప్పుట.

తే. ఒల్లఁ బొమ్మన్నఁ బోదె, తా నుల్లసముల
నేఁప? నది రక్కసియయాట యెగ్గ? వలచి
స్త్రీలు దలవంపఁ దాన వచ్చె, నది చాల
కాటదాని బజీతు సేయఁగవలయునె? 51

ఉల్లసములన్ = పరిహాసములచేత, తాను = రాముఁడు, ఏఁపన్ = ఏఁచుటకు, ఒల్లను = నిన్ను నేను కామింపను, పొమ్ము అనన్ పోదె, అది = ఆ శూర్పణఖ, రక్కసియ = రాక్షసియే అగుట, ఎగ్గ=దోషమా! స్త్రీలు తలవంపన్=స్త్రీజాతి కెల్ల అవమానము కలుగునట్లుగా, ఆ శూర్పణఖ తాన వలచి వచ్చెన్, అది చాలక = ఆ యవమానములో పోనీయక, ఆటదానిన్ = స్త్రీని, బజీతు చేయఁగ వలయునె = అల్లరిచేయవలయునా?

తా.—అది పొమ్మన్నం బోనియెడల దానిని గేలిసేయుట న్యాయ్యముగానుండును, అట్లు దానిని పొమ్మనను లేదు, అది పోక పోను లేదు. మఱి అది రక్కసియగుటయే యపరాధమా? రక్కసియని యిట్లు క్రూరముగా భంగపఱుచుట న్యాయ్యముగాదు. స్త్రీజాతికెల్ల అవమానమగునట్లుగా అది తనయంతట తాను వలచి అతని మీఁదికిం బోయినది. దానికి ఆచర్యవలని యవమానము చాలదా! ఇంకను దానిదోషమును ఇట్లు అల్లరి చేయవలయునా? - అర్థాంతరన్యాసము, లేశాలంకారంబును. 'ఒల్లను' - వలచు ధా. రూ. వలవను. 'ఆట దాని' - "ఆటదానికి వసమమ్మ యీ మేటి, కోటలు దాఁట నీ గోడలు దాఁట" - గౌరన. 'బజీతు' - 'బజీతి' అని బ్రౌను దొర గారు - 'భఙ్జిత' అనుదానివైకృత మని వైకృత దీపిక - అన్యదేశ్య మని బ్రౌను దొరగారు; పా. బజాఱు. 'చేయఁగవలయునె' _ పా. 'సేయంగ నగునె.'

మ. తను నంటన్ సతులౌటఁ గోరు మునిబృందంబుం దదాపాది ప
ద్వనజక్షోదము గల్గియు, న్వెఱజనిం దా వల్లవస్త్రీలుగా
జననం బందఁగఁ జేసి కూడియు, స్వసంసక్తాత్మలం గాందినీ
తనయప్రేరణఁ బాసె భోజపుర యాత్రారంభ సంరంభి యై. 52

తనున్ = శ్రీరాములను, అంటన్ = కవయుటకై, సతులు ఔటన్ = స్త్రీత్వమును, కోరు ముని బృందంబున్ = అభిలషించిన తాపస సమూహమును, తత్ ఆపాది పత్ వనజ క్షోదము = ఆ స్త్రీత్వమును కలిగించెడు పాదకమలంపు దుమ్ము, కల్గియున్=తనకుండినను, తాన్=ఆరాముఁడు, వెఱ జనిన్=వేఱు జన్మంబున (కృష్ణజన్మమెత్తినప్పుడు), వల్లవ స్త్రీలు కాన్=గొల్ల కొమరాండ్రుగా, జననంబు అందఁగన్ చేసి=పుట్టునట్లు గావించి, కూడియున్=పొందియు, స్వ సంసక్త

ఆత్మలన్ = తనయందు తగులొక్కన్నట్టి చిత్తముగలవారైన యాదవల్లవాంగనలను, గాందినీ తనయ ప్రేరణన్ = గాందిని యనువానిపుత్రుఁడైనయక్రూరుని బోధనచేత, భోజ పుర యాత్రా దంభ సంరంభియై=కంసుని పట్టణ మయినమథురకు పోవుట యనెడుమిషచేత త్వరగలవాఁడై, పాసెన్ = విడిచిపోయెను.

తా.— శ్రీరామునిదేహసౌందర్యము పురుషులనుసయితము సోక్కించుచుండినది. అట్లే పలువురు మునులుసయితము అతనిని గవయంగోరిరి. ఆయన వారికోరికను జన్మాంతరమందు దీర్చెదనని వర మిచ్చి, కృష్ణావతారమునందు వారిని గొల్లభామలుగా జనింపఁజేసి వారితో వలరాయని క్రీడలం దేలుచుండెను. ఆరీతిని తానే లోకముగా తనయం దాసక్తలైనయాగొల్లకొమ్మలను ఉన్నట్టేఉండి అక్రూరునిబోధనచేత మథురాపురమునకుం బోవుట యనెడువ్యాజముచేత వదలిపోయినాఁడు.— లేశాలంకారము, కైతవాపహ్నుతియు.

'సతులు'- వేఱొకపురుషునిం దలఁపనివారుగా రామునే భర్తనుగా శుశ్రూషించుచుండెడు పతివ్రతలు.— 'సతీసాధ్వీపతివ్రతా'— అమ. 'తదాపాదిపద్వనజక్షోదము'— శిలం దాఁచి యహల్యంగాఁ జేసినతౌర్క్యాణముచే నిట్లు చెప్పుట— అనఁగా ఆజన్మమందే వారిని తనపాదధూళిచే స్త్రీలంగావించి వారిమనోరథముం దీర్చియుండుట శక్యమే అయినను అట్లుచేయఁడాయెను; కనికరములేనివాఁడు అని నింద. 'పెఱజనిన్'— అయినంతవిలంబమగునుగాకయని— 'వల్లవస్త్రీలు గాన్'— కపటవుచోద్యము లెఱుఁగని యుత్తానహృదయులుగా ననుట, సులువుగా నమ్మించి వంచించుట కని భావము;— 'కూడియును'— కూడకున్న అంతదుఃఖము గాదు, కూడి సక్తిఁ బుట్టించి వంచించుట దుర్భరదుఃఖకారణమని భావము— కన్నుపోయినవానిదుఃఖము పుట్టుగ్రుడ్డికి ఉండదు. 'గాందిని' అని అక్రూరునితల్లిపేరు (కాందిని గాదు), కంసుఁడు బృందావనమునుండి రామకృష్ణులను మథురకుఁ దనకడకు తోడ్కొని రమ్మని అక్రూరునిం బంపినాఁడు. అతనితో వారటకుం బోయిరి.

కంసుఁడు భోజవంశమువాఁ డయినందున నతనికిని 'భోజుఁ' డని పేరు. అతనిపురము 'మథుర', శూరసేనదేశమునకు రాజధాని, దానికే మధుపురియనియుం బేరు. ''కోష్ఠపాలః— అహహ. అసమఞ్జసమ్! కథం వినిహత ఏవ కువలయాపీడః! కువలయాపీడో మహారాజవిజయవైజయన్తీ. త దిదానీం నాశంసే భోజకులకుశలాయ.'' కంసవధనాటకము.

'కూడియునుసక్తస్వాంతలన్'— అను పూర్వముద్రణపాఠమున యతిభంగము. యతికై కూడియు స్వసంసక్తాత్మలన్' అని మార్పు. 'పదఘ్నిశ్చరణోఽస్త్రియామ్'. 'కపటోఽస్త్రీవ్యాజదమ్భోపధయ శ్ఛద్మకైతవే' అమ.

చ. హతలనొనర్చె మోహితల నల్ల యయోముఖి నాపులస్త్యభూ
సుతను, విరూప లౌట ననుచో, ముసలి న్వెను నిట్ట తాటిమై
యతివ రమించెఁ దా ముసలి యయ్యు, రహిన్ మఱుగుజ్జు ప్రేష్యకై
ధృతిసెడి యుగ్రసేనునకుఁ బ్రేష్యత నొందియు దిద్ది యేలఁడే? 53

మోహితలన్ =వలపుగొన్నవారయిన - అల్ల అయోముఖిన్ = అయోముఖి = (ఇనుపమొగముది) (అనునారక్కసి)ని - ఆ పులస్త్య భూ సుతన్ =పులస్త్యుని కొడుకయిన విశ్రవసుని పుత్రియైన శూర్పణఖను, విరూపలు ఔటన్ = కురూపలు అయిన కారణమున, హతలన్ ఒనర్చెన్ = కొట్టఁబడినవారినిగా చేసెను (అనఁగా కొట్టిపంపెను), అనుచోన్ = అని వాదింతురేని, ముసలిన్ =

వృద్ధను, పెను నిట్ట తాటిమైయతిరన్ = పెద్ద నిడివిగల తాటిచెట్టుతీరు గలస్త్రీని, తాన్, ముసలి అయ్యున్ =(ఆమెతోడ సామ్యము కొఱకును, భార్యకన్న భర్త చిన్నవాఁడుగా నుండఁగూడదు గావునను)=వృద్ధుఁడు కూడనై (రోఁకలి యాయుధముగాఁగలవాఁడై), రహిన్ = తమితో, రమించెన్ =కూడెను. మఱిఁగుజ్జు ప్రేష్యకై = కుబ్జయైన సేవకురాలికై, ధృతి పెడి = ధైర్యము తూలి, (దానితో సామ్యము కొఱకును తల్లబ్ధి కొఱకును), ఉగ్రసేనునకున్ =క్రూరమయిన దండుగలవానికి (ఉగ్రసేనుఁ డను పేరిరాజునకు అనఁగా కంసునితండ్రికి), ప్రేష్యతన్ =దాసత్వమును, ఒందియున్ =సంపాదించికొనియు, దిద్ది-దానికుబ్జత్వమును చక్కఁబఱిచి (పోనడఁచి), ఏలఁడే=పొందలేదా.

తా.—ఇప్పద్యమందుం జెప్పిన తొలి యిరువురురక్కసిపొలఁతులు లక్ష్మణదండితలు, మూఁడవది బలరామభార్య, నాలవది కుబ్జ శ్రీకృష్ణానుగృహీత; లక్ష్మణబలరాములు ఇరువురును శేషాహియవతారము లగుటచేతను, రామకృష్ణులు ఇరువురును శ్రీహరియేయగుటంబట్టియు, అన్నదమ్ముల యైకమత్యముచేత వారిలో ఎవ రేమిచేసినను అది ఇతరుఁడును చేసినట్లే; ఇట్టి భావముచే ఆదేవి పలుకుచున్నది,—అయోముఖిని శూర్పణఖను రక్కసిచెలువ లనియు ఘోరరూప లనియు దండించి తఱిమెనని వాదమేని, బలరాముఁడు రేవతి నేల గ్రహించినాఁడు? తనకన్న ఆమె వయస్సున పెద్దది తాటియంత పొడవుదియుంగదా. ఆమెకై ముసలి తానును ముసలియైనాఁడు. ఆకుబ్జ యొక సేవకురాలు, దానికై శ్రీకృష్ణుఁడు ఉగ్రసేనునకు సేవకుఁడై దానివంకరలు దిద్ది దానిం గూడినాఁడు. ఇట్టివాని నీతులను మెచ్చుట యెట్లు? కావున ఈహరి నింద్యవర్తనుఁడే యనుట, లేశాలంకారము. అయస్సు అనఁగా ఇనుము. దానివంటి ముఖముగలదిగాన అయోముఖి, అయోముఖిని లక్ష్మణుఁడు ముక్కు చెవులు స్తనములుంగూడ కోసివైచెను. [శూర్ప = చేటలవంటి - నఖ=గోళ్లు గలది] శూర్పణఖను స్తనములు కోయలేదు, ఈ వృత్తాంతములను రామాయణము అరణ్యకాండయందుం గనవచ్చును.—బలరాముని కన్న రేవతి ఇరువదియేడు చతుర్యుగములు పెద్దది. 'రేవతీరమణో రామః కామపాలో హలాయుధః' అమ., కకుద్మి యనువానికూఁతురు. బ్రహ్మనియోగమున బలరామున కీయఁబడినది. 'కుబ్జ' పేరు 'త్రివక్ర' - కంసునిసేవకురాలు, దానికథ భాగవతమునం గనవచ్చును. 'నిట్ట తాటివంటతిరు' అని పూర్వులు కొందఱు ఇత్వసంధికై పఠించుకొన్నపాఠము.—'నియోజ్య కిఙ్కర ప్రేష్య భుజిష్య పరిచారకాః' అమ.

తే. తనకు నందఱుఁ గూర్పు బృందావనమున,
నొకతె రతిఁ దేల్చి, కాఁక నొం డొకతెఁ బ్రేల్చి,
యంత రాధకు మేలువాఁ డై మురారి
యెల్ల సతులకు నెద నుడు కే యిడండె. 54

మురారి = (మురదానవునికి శత్రువైనయా) హరి, బృందావనమునన్ = బృందయను పేరి యడవియందు, అందఱున్ = గొల్లయువతు లెల్లరును - తనకున్ గూర్పన్ = తనయం దనురక్తురాండ్రై యుండఁగా, (వారిలో), ఒకతెన్, రతిన్ = కామక్రీడయందు, తేల్చి = పూర్ణానుభవము కలదానినిగాచేసి, ఒండొకతెన్ = ఇంకొకదానిని, కాఁకన్ = వలవంతచేత, ప్రేల్చి = వేఁగఁజేసి, అంతన్ = ఉన్నట్టేయుండి, రాధకున్ = రాధయను గొల్లదానికి, - మేలువాఁడై = వలపుకాఁడై, ఎల్లసతులకున్ = ఆగొల్లయువతుల కందఱకును, ఎదన్ = మదిలో, ఉడుకే = దుఃఖమునే, ఇడండె = పెట్టలేదా.

ఈవారి, బృందావనములోని గొల్లయువతులు అందఱు తనయందు అత్యంతానురక్తలై యుండఁగా, తాను వారిలో పక్షపాతములువహించి, కొందఱను సంభోగములం దేల్చి, కొందఱను విరహతాపములపాలు గావించి, తుదకు రాధకు కాముకుఁడై, పూర్వోక్తుల నందఱను, దుఃఖమునముంపలేదా. - లేశాలంకారము. బృందయని మథురకు కొంతదూరమున నొకవనము. దానికడ యశోదానందులు బలరామకృష్ణులును నివసించిన గోకులము. - మురారి = మురుఁడను నసురుని శత్రువు. 'మేలువాఁడు' - 'నెయ్యము నెయ్యమి నెమ్మి నేస్తము నెన । రెలమిమేల్కూరిమిచెలిమియరతి । బాళిప్రేముడిమచ్చికమక్కువయనఁ బ్రేమదోఁచును'. ఆం. భా.

వ. అని యిట్లు త్రపాభరంబున నుపాలంభదంభంబుగాఁ జేయు పునఃపునస్స్మరణంబున నంతఃకరణరాగంబు దేటపడం దెలిసి బోటులీబోటి కైటభారియెడ నాటుకొన్న కన్నెకూర్మి లజ్జావశంవద యై వెలివిరియంగానీక పుటపాక నికాశం బగు కాఁకఁ జీకాకుపడి నాఁడునాఁటికి నగుచున్నట్లు గిటగిటనగుచున్నదింత నియ్యింతి యెరవు మాన్చి మనలను గుట్టెఱుంగనీయని యింగితం బెఱుక పఱుచుకొని చింతాపనోదనంబు సేయకున్నం బ్రమాదం బని నవ్వుచు నర్మగర్భంబుగా నిట్లనిరి. 55

త్రపా భరంబునన్ = లజ్జాతిశయముచేత, ఉపాలంభ దంభంబుగాన్ = నిందామిషచేత,... పునఃపునః స్మరణంబునన్ = మాటిమాటికిని జ్ఞప్తిసేసికొనుటచేత, అంతఃకరణ రాగంబు= హృదయములోని యనురక్తి, తేటపడన్ = ప్రకటముకాఁగా, తెలిసి=ఎఱింగినవారై, బోటులు= చెలికత్తెలు, ఈ బోటి = గోదాదేవి, కైటభారి=శ్రీహరి (కైటభుఁ డనునసురునికిశత్రువు)... కన్నెకూర్మి = క్రొత్త నెయ్యమును, లజ్జావశంవద=సిగ్గునకులోఁబడినట్టిది (సిగ్గుచేత అనుట); వెలివిరియంగానీక=బయల్పడనీయక, పుటపాక నికాశంబు=పుటమున వండుటతో సమానమైనట్టిది; వన్నె హెచ్చుటకై బంగారమును పుటము వేయుదురు. పుటపాకంబు—

"అనిర్భిన్నగభీరత్వా దన్తర్గూఢమహావ్యథః
పుటపాకప్రతీకాశో రామస్య కరుణో రసః." ఉ. రా. చ.

"వెలికిఁ బ్రిదులదు గాంభీర్యవృత్తికతన, గూఢముగ లోన వెతఁ బెట్టు రూఢగరిమఁ,
బుటమునం బాకముం బొందుదిటము దోఁప, నెరయుచున్నది రామునికరుణరసము."
ఉ. రా. చ. మదీయము.

నాఁడునాఁటికి = దినదినమునకు - రూ. నానాఁటికిన్, నగుచున్నట్లు = నవ్వుచున్నట్లె, గిటగిటన=కృశము,... ఎరవు=మనలను గుట్టెఱుంగనీయమిని (వేఱిమినిఅనుట), రహస్యములో చేర్చుకొనమి - లాఁతితనము—చూ.

క. "చిరకాలమైత్రి నీయెడ । జరగంగా నింటి కరుగఁజాలక నేఁ డ
ట్లరిగిన నచ్చటినాయి । ల్లెరవై మదిఁ దోఁచె నిలువ నెట్లగుఁ జెపుమా॥ పం. తం. లబ్ధ. 86.

క. "తనబిడ్డల సంభావిం । చినక్రియ సంభావనంబు సేయక యుపలా
లనలీలాదుల సంజ్ఞాం । గనబిడ్డలవలన నెరవకాఁ జరియించున్." మార. 5. ఆ. 341.

ఇంగితంబు = మదిలోనిభావము (గుట్టు-'ఇఙ్గితంహృద్గతోభావః' అమర శేషము,) చింతాపనోదనంబు=దుఃఖనివారణము,... ప్రమాదంబు=చెట్ట, ...నర్మగర్భంబుగాన్=పరిహాససమేతముగా ('ద్రవకేళిపరీహాసాః క్రీడా ఖేలా చ నర్మ చ'-అమ.)

ఉ. ఎవ్వరు నట్లపో నేరసు లెన్నకమానరు ప్రాణభర్తలం
దవ్వుల నున్నఁ గాఁకకతన, న్మఱి వారలు వశ్యులైనఁ దా
రెవ్వరి నొల్ల కొక్కటయి యింద్రుఁడు చంద్రుఁ డటంద్రు, బోటిదా
నివ్వలఁ దేరకత్తె యగు, నిట్టివి నీతలవేగెనే చెలీ. 56

చెలీ=ఓచెలికత్తియా, ఎవ్వరుక్ = ఎల్లస్త్రీలును, అట్లపో = ఇట్లేసుమా, ప్రాణభర్తలక్ = ప్రాణేశ్వరులను, దవ్వులక్=దూరమందు, ఉన్నక్=ఉన్నసమయమందు, కాఁకకతనక్=విరహతాపముచేత, నెరసు లెన్నక మానరు=తప్పు పట్టుచునే యుందురు, మఱి=అటుపిమ్మట, వారలు=ఆప్రాణేశ్వరులు, వశ్యులు=స్వాధీనులు, అయినక్ = అయినప్పుడు, తారు = ఆస్త్రీలు, ఒక్కటి అయి = ఆప్రాణనాథులతో ఐక్యమయిపోయి, ఎవ్వరిక్=ఒరులను (చెలికత్తెలు లోనగువారిని), ఒల్లక=ప్రేమింపక, ఇంద్రుఁడు చంద్రుఁడు అటంద్రు = తనప్రాణనాథుని ఇంద్రునంతవాఁడు చంద్రునంతవాఁడు అని పొగడుచుందురు, ఈవలక్=ఇటు పిమ్మట, బోటి=తమ్మిరువురను గూర్చిన చెలికత్తె, తేరకత్తె = పనిలేనిది (అక్కరలేనిది), అగుక్, ఇట్టివి = ఇట్టినడవడులు, నీతలక్=నీయొక్క తె శిరమునందే, వేగెనే= తెల్లవాఱెనా ?

తా.—ఉవిదలెల్ల ఇట్లే దూరగతుఁడైనప్రాణనాథునియందు విరహతాపము సహింపలేక తప్పులు చెప్పుచుందురు. విరహము తీఱి ప్రాణేశ్వరుఁడు వశుఁడైనపిమ్మట తా మతనితో నొకటై కడమ ఎవ్వరిం దలపెట్టక అతనిని అంతవాఁడు లేఁడు ఇంతవాఁడు లేడు అని పొగడుచుందురు. తమ్ముక్లేశపడి కూర్చినచెలి అటుపిమ్మట పనిలేని దగును. ఇట్టినడవడి సాధారణమే. నీయందు మాత్రమే గలయట్టిది కాదు-నీవును అతనింగూడినపిమ్మట మమ్ము సరకుగొనవు.-అప్రస్తుత ప్రశంసాలంకారము; లోకోక్తియు.

"నెరసులెన్ను"-సకర్మకధాతువుపోలె ప్రయుక్తము, కావున 'ప్రాణభర్తలక్'అని ద్వితీయ. 'ఇంద్రుఁడు చంద్రుఁడు' అనుట గొప్పవాఁడు సరఁసుడు అనుటకు లోకోక్తి.

"లోకోక్తి లోకవాదం । బే కన్నులు మూసికొని సహింపు మిరుసెలల్". అలం.

క. అనుటయు నెలనగ వడఁచుచుఁ। గనలించుక తెచ్చి యోడు గఱచుచునయ్యం
గనలక్ కందుక నికరముఁ। గొని వ్రేయుచుఁ గెలనుచూచు కొనుచుంబలికెక్. 57

అనుటయు=వారట్లు దెప్పిపొడువఁగా, ఎలనగవు=మందహాసమును, అడఁచుచుక్=వారికి తెలియనీయక అఁపుకొని, కనలు=కోపము, ఇంచుక=కొంచెము, తెచ్చి=కల్పించుకొని, ఔడు గఱచుచుక్=క్రిందిపెదవి క్రిందిచోటు కఱచుచు, అయ్యంగనలక్ = ఆకుభాంగులను. కందుక నికరముక్=చెండుల మొత్తమును, కొని వ్రేయుచుక్=కొట్టుచు, కెలను=పార్శ్వము.

తా.—వారిట్లు చెప్పఁగా ఆయమ్మవారు లేఁతనవ్వు బైటంబడనీక అఁపుకొని వారిపై కోపము కల్పించుకొని, పెదవిం గఱచుకొనుచు, ఆచెలువలను బంతులతో కొట్టుచు ఇటునటుం జూచుకొని ఇట్లు వక్కాణించెను.-స్వభావోక్తి.

'ఎలనగవు'-తనగుట్టు వారు కనిపట్టిరిగదా అని దాని నణఁచుట—వారిమాట సత్యమని తా నొప్పనట్లు కనఁబడుటకు—'ఇంచుక' - చెలులుగావుస, తెచ్చి = వాస్తవకోపము గాదు గావున తెచ్చుకోవలసివచ్చినది; 'ఔడు కఱచుట'-కోపమును సూచించుటకు, 'వ్రేయుచు'=కల్లపల్కిరని దండించుట; 'కందుక'-సుకుమారసాధనముతో; కెలను చూచుట తనరహఃభాషితమును ఎవ్వరేని పరులు వినువా రున్నచో తాను పలుకక యూరకుండుటకు.

క విడువక మీ గానము సొగ । సిడుటయు, మఱి పాడుఁ డనుట యెగ్గే? పాసెం
బడిగిన వారే పేదలె? । కొడిమెలు గట్టకుఁడి యతనిఁ గొని పని యేలా? 58

మీ గానము, విడువక, సొగసుఇడుటయున్ = ప్రియముగా నున్నందున, మఱి=ఇంకను, పాడుఁడనుట, ఎగ్గే=తప్పా, పాసెం బడిగినవారే పేదలె=పాయస మడిగినవారే దరిద్రులా, కొడిమెలు కట్టకుఁడి=నిందలు మోపకుఁడు, అతనిఁగొని పనియేలా=అతనితో నాకేమియు పనిలేదు.

'పాసెంబడిగినవారే పేదలె'-పేద లయ్యు అడుగకయున్నచో వారు పేదలు గారా? పేదలు కాకున్నను పాయసము బాగుగా నున్నదని ఇంకకొంచెము వడ్డింపు మనువారు పాయసముకై మొగమువాచినదరిద్రులా? లోకోక్తి—అట్లే పాట బాగుగా నున్న దని మరలం బాడు మన్నందున ఆపాటలో వర్ణితుఁ డైనయాతనిపై నాకు తగులము కట్టెదరా? అట్లు చేయకుఁడు, పాటకై యడిగితినిగాని తగులుచే అడుగలేదు, అనుట.

కొడిమెలు-చూ. పదపట్టిక, అచ్చతె, "బూతు నా బూమె నా బూక నాబూటక । మ్మనఁగను వేడబ మనఁగఁ గొడిమె । యనఁగను నబద్ధసంజ్ఞయై యలరుచుండు." ఆం. భా.

శా. పోనిం డన్న, వయస్యలిట్లని రగుం బో నిక్క, మిం కిప్పుడే
కాని, మ్మిం కొక కొంత సేపటికి నే కానీ సఖి, యెల్లి యే
కానీ నీనుడిఁ దన్మనోజ్ఞ గుణముల్గానీ, తదన్యాయము
ల్గానీ, చిందినఁ జింత నీ కతనిపైఁ గా కెవ్వరిం దేల్చె దే? 59

పోనిండు=అతనిమాట మానుఁడు, అన్నన్=అని యాదేవి పలుకఁగా వయస్యలు=చెలులు, ఇట్లనిరి=ఈ చెప్పఁబోవుమాటలను పలికిరి, సఖీ=చెలీ, అగున్ పో నిక్కము = నిశ్చయముగా నీమాట సత్యము సుమా; ఇంకన్=ఇటుతర్వాత, ఎప్పుడేని కానిమ్ము, ఇంకొక-కొంత=రవంత-సేపటికి నేకానీ, ఎల్లియేఁగానీ=రేపైనను గానీ, తత్ మనోజ్ఞ గుణముల్ గానీ = అతని కల్యాణ గుణము లేవి, తత్ అన్యాయముల్ కానీ=అతనివి న్యాయము దప్పినపనులైనంగానీ, నీనుడిన్=నీవాక్కున, చిందినన్=రాలెనా, చింత=తలపోఁత, నీకు అతనిపైఁ గాక=అతనిమీఁద నున్న దని చెప్పవచ్చునుగాని (అట్టి యేతాత్కారణంబును లేక యిప్పు డెట్లు చెప్పవచ్చును), ఎవ్వరిం దేల్చెదే=ఇట్లుటక్కులు పలికి నీ వెవ్వరిని తేలఁపఱిచెదవు?

తా.—ఇఁక నతనిమాటమానుఁడు, అని యామె పలుకఁగా, చెలు లనిరి; 'సఖీ' నీమాట వాస్తవమే, నీ వేమయిన అతనింగూర్చి స్తుతిగాని నిందగానీ, ఇప్పుడేగానీ, ఇంక ఇంచుకసేపటికిఁ గానీ, రేపేగానీ పలుకుదువేని అప్పటికి నీచింత అతనిమీఁద నే ఉన్నదని, మేము చెప్పవచ్చును గాని, ఇప్పుడెట్లు చెప్పనగును? అనఁగా, నీగుట్టు మే మెఱుఁగమా, అతనిమాట వల దని మాకు ఆఁక పెట్టితివి; చక్కఁగా బొంకఁగలజాణవే. ఇప్పుడే గాని, ఇఁకను రవంతసేపటికేని రేపేగానీ నీవతనింగూర్చి మరల గుణదోష ప్రస్తావములు చేయకయుండఁగలవా? నీ చిత్తము ఎప్పుడును తదేకాయత్తమై యున్నది, మమ్ము వా తేలఁబలికి ఏమార్చెదవు?

సీ. నఖముఖోజ్ఝిత పరాఙ్ముఖముక్త బాష్పాంబు । పటిమ దీపపుఁజిటచిటలు దెలుపఁ,
బొరినుపాంశూత్సృష్టపూత్కృతుల్కృశమధ్య । పార్శ్వముహుః ప్రకంపములు దె
నొదవెడు గాద్గద్య మఱిదిపాటునఁ బల్క । రింపఁ బుట్టెడు కేకరింత దెలుప, [లుప,

వలవంత విసువు కాంతల పుట్టు దూషించు। కారణంబుల తొంటి కతలు దెలుపఁ,
తే. నలఁతఁ బానుప్పైఁ బొరలాట దెలుపఁ, । దెగువలోలోన నే నవ్వనగవు దెలుపఁ,
గలఁక మామీఁదిపనిలేని కసరు దెలుపఁ,। బొలఁతి రేలు నీయున్కియే పులుగుగాదె.

పాలతి=ఓకలికీ, నఖ...ముక్ - నఖముఖ=గోళ్లకొనలచేత - ఉజ్జిత=తొలఁగఁ జిమ్మఁబడిన-పరాఙ్ముఖ=అవ్వలిమోముగా-ముక్త=విడువఁబడిన-బొప్ప అంబు=కన్నీళ్లయొక్క,- పటిమక్=పెను పును, దీపపు చిటచిటలు = దీపశిఖయందు జనించిన చిటచిటశబ్దములు, తెలుపక్=తెలియఁజేయు చుండఁగాను;

2. పొరిక్=వరుసగా, ఉపాంశు ఉత్సృష్ట ఫూత్కృతుల్=రహస్యముగా (ఎవరికిం దెలియకుండ) విడువంబడిన నోటి యూర్పులను, కృశ...లు-కృశ = సన్నమయిన - మధ్య = నడుము యొక్క-పార్శ్వ = ప్రక్కలయొక్క-ముహుః=తఱచయిన - ప్రకంపములు=వణకులు, తెలుపక్ = చెప్పుచుండఁగాను;

3. ఒదవెడు గాద్గద్యముక్ = పుట్టుచున్న గద్గదస్వరమును, అదిరిపాటునక్=ఆకస్మికముగా, పల్కరింపక్ = మాటలాడించినప్పుడు, పుట్టెడు - కేకరింత = గొంతుసరిచేసి కొనెడు శబ్దము, తెలుపక్;

4. వలవంతవిసువుక్=విరహశోకమువలని వైరాగ్యమును, కాంతల పుట్టు=స్త్రీ జన్మమును, దూషించుకారణంబుల తొంటి కతలు=దూషించుటకై యేర్పడిన పూర్వకథలు, తెలుపక్;

అలఁతక్=విరహాయాసమును, పానుపుపైక్=సెజ్జమీఁద, పొరలాట=పొరలుట, తెలుపక్; తెగువక్ = మరణోద్యోగసాహసమును, లోలోననే = నీలోనీవే అప్రకటముగా, నవ్వనగవు = నవ్వెడుహాసము, తెలుపక్; కలఁకక్=బుద్ధికి కలిగినకలఁతను, మామీఁది=చెలికత్తెలమైన మమ్ము గూర్చిన, పనిలేని కసరు = నిమిత్తము లేనికోపోక్తి, తెలుపక్; రేలు = రాత్రులయందు, నీయున్కి = నీవు పడునవస్థయే, పులుగు కాదె = హరిమీఁది నీమరులునకు గుర్తు గాదా.

తా.—నీవు దాఁచినను రాత్రులందు నీయవస్థ మాకు తెలియుచునే యున్నది:—అది యెట్లన-మాకు తెలియకుండుటకై అవ్వలిమొగమై నీవు విడుచుకన్నీళ్లను నీవు కొనగోటితో చిమ్మఁగా అవి దీపముమీఁద పడినప్పుడు కలుగు చిటచిటశబ్దమే వానిని మాకు ప్రకటించుచున్నది; నీవు రహస్యముగా బుసకొట్టుట సన్నని నడుము ప్రక్కలకంపముచేత తెలియుచున్నది; నీగద్గదస్వరము మేము ఆకస్మికముగా పలుకరించునప్పుడు నీవు గొంతు సరిచేసికొనుశబ్దముచేత తెలియుచున్నది; నీవు విరహశోకము భరింపలేక వహించువైరాగ్యమును స్త్రీజన్మము దూషించునవిగా నీవు చెప్పెడి పురాణకథలే తెల్పుచున్నవి; విరహాయాసము పాన్పుపై నీవు పొరలుటచేతనే తెలియుచున్నది; నీప్రాణత్యాగోద్యమసాహసము నీలో నీవే నవ్వుకొనుటచేతనే తెలియుచున్నది; నీవు మమ్ము వృథాగా కసరుటచేతనే నీ బుద్ధిలోని కలఁక తెలియుచున్నది;—ఈతీరున రాత్రులందు నీ పడునవస్థయే నీవలవంతకు గుర్తుగాదా?-అనుమానాలంకారము.

'రహశ్చోపాంశు చాలీకే' - అమ.-'గాద్గద్యము' -గద్గదముయొక్క భావము:—

"ఏతే తే కుహరేషు గద్గదనదద్గోదావరీవారయో:
మేఘాలమ్బితమౌళినీలశిఖరాః క్షోణీభృతో దక్షిణాః" ఉ. రా. చ.

ఇందు క్రమముగా అశ్రు-విషాద - వైస్వర్య - నిర్వేద-ఆలస్య - సాహస - చపలతా-భావములు వర్ణితములు.

చ. ఎఱుఁగరుగా యొకద్భుతము నీచెలి దీర్ఘికఁ దీర్థ మాడ నా
యఱుతఁ దగిల్చి పోవుఁ దన హారము; వోయిన నేనుఁ బోవుదు
న్మఱువ వెంటఁ బోవ జలమగ్నత నౌ నది సున్న, మైనఁ దాఁ
గఱకఱిఁ బెట్టి సొమ్ముడుగుఁ గాని నిజార్తి యెఱుంగ దేమియున్. 61

ఒకసఖి కడమసఖులతో చెప్పుచున్నది.—ఒక అద్భుతమున్ =ఒకవింతను, ఎఱుఁగరుగా= మీరెఱుఁగరుగదా, ఈచెలి, దీర్ఘికన్ =డిగ్గియకు, తీర్థము ఆడన్ =నీరాడుటకు (పోవుచు), తన హారమున్ = తన మెడలోని ముత్యాలపేరును, నాఅఱుతన్ = నా మెడలో, తగిల్చి = ప్రేలవైచి, పోవున్ =పోయినది, పోయినన్ =పోఁగానే, నేనున్ = నేనుకూడ, పోవుదున్ = పోయితిని, మఱువక = (నా మెడలో ఆముత్తెపుంబేరుండుటను) మఱచి, వెంటఁబోవన్ = నేను ఆమె వెనుకఁ బోఁగా, జలమగ్నతన్ = (పోయి) నీటమునుంగుటచేత, అది = హారము, సున్నము, ఔన్ = అయినది, ఐనన్ = సున్నమైనందులకు, (ఈమె), నన్ =నన్ను, కఱకఱిఁబెట్టి సొమ్ము అడుగున్ కాని = తననగను (హారమును) తెమ్మని నిక్కచ్చి చేయునుగాని, ఏమియున్ =ఇంచుకైనను, నిజ ఆర్తిన్ =తనసెగులును, ఎఱుంగదు.

తా.—ఈమె డిగ్గియకు జలకమాడఁబోవుచు, తన (ముత్యాల)హారమును నా మెడలో వైచి పోయినది. నేనును ఈమెవెంటనే హారము నా మెడనున్కి మఱచి నీరాడ డిగ్గియలోనికి పోయి మునింగితిని. అంత నాముత్తెసరములోని ముత్తెములు సున్నమై పోయినవి. అటుపైని ఈమె తన హారము తెమ్మని నన్ను ఇబ్బందిసేయ నారంభించినదేగాని తనదేహము ఎట్లు ఉడికిపోయినదో యాకాఁకను ఎఱుంగదాయెను.—అతిశయోక్తి.

ఇందు అప్రాసము నిరూఢము.—'అఱుతన్'-అఱ్ఱుశబ్దము 'కఱకఱి' 'బాధ (కరకరి=క్రౌర్యము). ఏమియున్-అత్యంతము ముగ్ధురాలనుట; కాలినసున్నపురాలను నీట వైచిన సున్నమగును, అట్లే ఇటను నెఱుంగునది. 'మఱువక'-మెడలో హారమున్నజ్ఞప్తి యున్నచో దానిని తీసి పెట్టి నీటిలో దిగును. తీసిపెట్టుట చిక్కులు పడకయు తెగిపోకయు నుండుటకు;—చూ.—

"ఆకమలాకరంబున విహారము సల్పఁగ నుత్సహించి శో
భాకరనూత్నరత్నసముదంచితకాంచనదివ్యభూషణా
నీకములం దొలంగ నిడి నీరజలోచన లొప్పి రోలిఁ గా
రాకుల నుజ్జగించి చెలువారెడు మవ్వపుఁదీవలో యనన్"-జక్కన. విక్ర. 5(44).

'మఱవక' అని శ. ర. పా. 'కఱకఱిఁబెట్టి'-కేవలము ముగ్ధయనుట.

చ. అనిన మరాళి పల్కె, విన వా హరిణీ, యొకనాఁడు కస్తురిం
గొని యిదు బొట్టు నా కనుచుఁ గూర్మి నొసంగినఁ, బెట్టు చుండఁ, జు
ఱ్ఱనుచు మొగంబు వ్రేసినటు లౌ తనయూర్పుల నింకి యింకి పో
యిన పలు బేంట్లు గోరఁ గొని యొత్తనె పట్టెను మాటిమాటికిన్. 62

అనినన్ = ఆచెలి యట్లు పలుకఁగా, మరాళి = మరాళి యను చెలికత్తె, పల్కెన్ =ఇట్లు చెప్పెను, హరిణీ = ఓహరిణీ, వినవా=వినుము, ఒకనాఁడు, కస్తురిన్ కొని=కస్తూరిని తెచ్చినదానవై, నాకున్, బొట్టు ఇదు అనుచున్ =ఆ కస్తూరితో తిలకము పెట్టుమని, కూర్మిన్ = నెయ్యముతో, ఒసంగినన్ =తనచేతికి ఇయ్యఁగా, పెట్టుచుండన్ =ఈమె నాకు బొట్టు పెట్టుచుండఁగా, చుఱ్ఱు

అనుచున్ = కాల్చు రీతిగా, మొగంబు వ్రేసినటులు = మొగానఁ గొట్టినట్లుగా, ఔ తన యూర్పులన్ = సాకు తగులుచున్న తన శ్వాసములచేత, ఇంకి పోయిన; పలుఁబేంట్లు-పలు = పెక్కులయిన-పేంట్లు=బెల్లులను, మాటిమాటికిన్=పలుమాఱు, గోరన్=గోటితో, కొని=పట్టి, ఎత్తనె = ఎత్తుటకే, పట్టెను = కాలము సరిపోయెను.

తా.—మరాళి చెప్పుచున్నది:—వినవే హారిణీ; ఒకనాఁడు నేను కస్తూరి ఈమెచేతి కిచ్చి నాకు బొట్టు పెట్టుమంటిని; ఈమె పెట్టం దొడంగినది. ఆ పెట్టుటలో ఈమె వేఁడిశ్వాసములే చుఱ్ఱుమని నా మొగమునకు వ్రేటులుగా తగులుచును, ఈమె పెట్టిన బొట్టు ఆ కస్తూరిని ఇగురఁ గొట్టుచును, ఉండినవి. ఎంతసేపు పెట్టినను బొట్టు ఇగిరిపోవుటయూ ఆ యిగిరిన పేంట్లను గోళ్లతో ఎత్తివైచి మరల వేఱే యిగురని కస్తూరితో బొట్టు పెట్టుటయూ ఇదేపనిగా నుండెను. అంతియకాని ఎంతసేపటికిని బొట్టు కుదర దాయెను.—ఈమెదేహమందు అంతకాఁక యుండెను. ఆ కాఁకను ఈమె యెఱుంగక యుండెను.—అతిశయోక్తి.

'కస్తురి' - ప్ర - కస్తూరీ - 'కూర్మి' = కూరిమి, కూరుచు కృ. - 'చుఱ్ఱు' - కాలుటయం దగు ధ్వని కనుకరణము.

మ. అనినన్ స్రగ్విణి పల్కెఁ, దన్నుఁ జెలులారా, నే లతాడోలఁ జి
క్కన నూపం దెగి వ్రాల, దీని చనువ్రేకంబే క్రియం దాల్తునో
యని పట్టం, దిన మధ్య మార్క రుచి శీర్యన్మంజరు ల్పోని వా
డిన పాలిండ్లను బెండుబొమ్మగతి నుం డెన్సందిటం జుల్కనై. 63

అనినన్=మరాళి యట్లు పలుకఁగా, స్రగ్విణి=స్రగ్విణి యను చెలి, పల్కెన్ = ఈ క్రింది యట్లు వచించెను, చెలులారా, నేను, తన్నున్ = ఈ మన నెచ్చెలిని, లతాడోలన్ =తీఁగ యుయ్యెల యందు ['ఉయ్యాల యనఁగను నుయ్యెల యనఁ దొట్ల । యన లాలి యన డోల దనరుచుండు. ఆం. భా.], చిక్కనన్ =విసరుగా, ఊఁపన్ =ఒకవేళ ఊఁపుదునేని, తెగి = ఆయుయ్యెల త్రుంగి, వ్రాలన్ = ఈమె క్రిందికి జాఱెనేని, దీని చనువ్రేకంబు = (ఈమెను ఎత్తుకొనునపుడు) ఈమె కుచముల భారమును, ఏ క్రియన్ దాల్తునో = నేను మోవఁగలనో లేనో, అని = కను గొనుటకై, పట్టన్=ఈమెను ఎత్తుకొని చూడఁగా, (ఈమె), సందిటన్ = నా సందిటియందు, దిన...రుల్ - దిన మధ్యము = పగటి నడిమి, - అర్క = సూర్యుని - రుచిన్ = తేజముచేత - శీర్యత్ =వాడు చున్న-మంజరుల్ = పూగుత్తులను, పోని వాడిన పాలిండ్లన్ =పోలిన వాడిన కుచములతో, బెండు బొమ్మగతిన్ =బెండుతో చేసిన బొమ్మ వలె, చుల్కనై= తేలికగా, ఉండెన్.

తా.—మరాళీ ఆ యమ్మవారి విరహతాపమును వర్ణింపఁగా, స్రగ్విణి తదీయవిరహకార్శ్యమును వర్ణించుచున్నది:—చెలీ! ఈయమపాలిండ్లభారము చూడఁగా నామనస్సులో ఒక శంక గలిగినది. ఏమనఁగా, ఈమెను నేను తీఁగయుయ్యాలలో ఊఁపుదునేని, అప్పుడు ఈపాలిండ్లబరువుచే ఆ తీఁగెలు తెగి యీమె క్రిందికి జాఱునేని, అంతట నేను ఆపాలిండ్లభారముతోడి యీమెను ఎత్తుకొనఁ గలనో లేనో అని; అంతట ఆసందేహము తీర్చుకొనుటకు ఈమెను నేను నాసందిట నెత్తుకొని చూచితిని. అట్లు చూడఁగా ఈమె పాలిండ్లు మట్టమధ్యాహ్నపుటెండకు వాడిన పూగుత్తులవలె వాడి బరు వెడలి యుండెను; ఈమె నా సందిట బెండుబొమ్మవలె తేలికయై యుండెను.—ఉపమలు.

ప్రథమపాదమున ప్లుతయతి.—'తెగి' - తెగుటకు చిక్కన నూఁపుట యొక కారణము, చనువ్రేకం బింకొక కారణము; వట్టి యుయ్యెల ఎంత యూఁపినం దెగదు గదా. 'దీని' —

దీని అనుట చెలులయొక్క సమర్థ్యముచేత. 'మధ్యమ' - తైక్ష్ణ్యాతిశయము కాఁబోలు. 'మంజు రుల్' - సహజకోమలత్వముం దెలుపును. 'వాడిన పాలిండ్లఁ'- కాళిదాసు ఈ తీరునే - "కాఠిన్య ముక్తస్తనమ్" అని వర్ణించినాఁడు.

"క్షామక్షామకపోల మానన, మురః కాఠిన్యముక్తస్తనం,
మధ్యః క్లాన్తతరః ప్రకామవినతా వంసౌ, ఛవిః పాణ్డురా,
శోచ్యా చ ప్రియదర్శనా చ మదనక్లిష్టేఽ మాలక్ష్యతే,
పత్త్రాణా మివ శోషణేన మరుతా స్పృష్టా లతా మాధవీ".—శాకుంతలము.

మదీయ విమర్శవినోదము పుట 17, కాఠిన్యముక్తస్తనమ్" అనుశీర్షికం దిలకింపుఁడు.—

వ. అని తన యవస్థఁ దోఁప నాఁడిన ననాదరయుంబోలె వారల కిట్లనియె.

అవస్థ = విరహదశ, = తోఁపఁగ = స్ఫురించునట్లుగా, ఆడినఁ = పలుకఁగా, అనాదరయుం బోలెఁ = ఆ మాటలను సరకు సేయనిది వోలె.

క. ఆర్పఁగఁ దీర్పఁగ మిక్కిలి। నేర్పు గల వయస్య లట్లు నెలఁతలు మీ మీ
నేర్పునఁ బలికెద రక్కఱ। యేర్పడ మీ కీ విచార మేటికిఁ జెప్పుఁడీ. 65

నెలఁతలు = ఓ చెలువలారా ! ఆర్పఁగన్ = శమింపఁ జేయుటకును, తీర్పఁగన్ = సరి చేయుటకును, మిక్కిలి నేర్పుగల వయస్య లట్లు=ఎక్కువ నైపుణ్యము గల చెలులవలె, మీ మీ నేర్పునన్ = మీకు ఒకొకరికిం గల నేరిమితో, అక్కఱ = ఆదరము, ఏర్పడన్ = స్పష్టపడునట్లు, పల్కెదరు = వచించుచున్నారు.

వ. అని మేలంబు వేసికొని తేలి పోఁబలికి పుటపాక ప్రకారంబగు వియోగ దవథుభరం బవ్వధూరత్నం బడంచికొనియుండియు నుండలేక నిశాసమయంబుల నొక్కొకమాటు తనలోన. 66

మేలంబు = పరిహాసము. తేలిపోఁ బలికి = ఆ ప్రస్తావము మానునట్లుగా వచించి, పుటపాక ప్రకారంబు = పుటములో కాల్చిన విధము గలది. అగు—...బు - వియోగ = ఎడఁబాపు చేతనైన, దవథు = కాఁక యొక్క, భరంబు = అతిశయమును, ఆ వధూరత్నంబు = ఉత్తమురాలైన యా బోటి, ..."గ్రేణి యసఁ దచ్చన యనంగఁ గేరడ మన । గేలి యన మేల మన మందెమేల మనఁగ, నాట యనఁ ద్రస్తరియనంగఁ హాళియనఁగఁ।బొలుచుఁ బరిహాసములు మాత్ర భూతలింగ." ఆం. భా. 'పుటపాక'—"పుటపాకప్రతీకాశో రామస్య కరుణో రసః" ఉ. రా. చ.—"రత్నంస్వజాతిశ్రేష్ఠేఽపి"—అమ.

సీ. అభినవ కువలయ శ్యామకోమలమైన। డామూఁపు మకర కుండలముఁ దాల్ప,
నిస్తులాస్యశ్రీవయఃస్తంభ నిక్షిప్త। నింబచ్ఛద భ్రూవునిక్కుసుంత,
పరువంపు మంకెన విరి వంపు నరవంపు। వాతెఱ చెంద్రంపు వాన గురియ,
నడ్డంపు మెఱుఁగువా లారు కన్గవచూడ్కి। శ్రవణకుండల కాంతి సవతుగాఁగ,
తే. సప్తభువ నాంగ నానురంజనకు సప్త। విధ పరీవాహముగ గాన సుధ వెలార్చు
మాడ్కి వేణువుపై వ్రేళ్లుమార్చిమార్చి। మరులు కొలిపితె గోవింద మందసతుల.

(1) గోవింద = ఓ గోపాలుఁడా! అభి—లము-అభినవ = వికసించుచున్న - కువలయ = నీలోత్పలమువలె - శ్యామ = నల్లనిదియు - కోమలము = మృదులంబును, ఐన - డామూఁపు = ఎడమ

భుజము, - మకరకుండలమున్ = మొసలియాకృతిగల కర్ణాభరణమును, తాల్పన్ = ధరింపఁగా, (2) నిస్తు...శ్రీ-నిస్తుల=సాటిలేని-ఆస్య=వదనముయొక్క-శ్రీ=శోభయనెడు-శ్రీ=లక్ష్మియొక్క - వయః = వలఁబ్రాయముయొక్క - స్తంభ = స్తంభనము కొఱకు అనఁగా స్థిరీకరణము కొఱకు - నిక్షిప్త = ఉంపఁబడిన-నింబచ్ఛద = వేఁపా కనునట్లుగా - భ్రూవు = కనుబొమ్మ, సుంత=ఇంచుక, నిక్కన్=ఎగురఁగా (3) పరు...ఱ-పరువంపు=చక్కఁగా వికసించిన-మంకెనవిరి=బంధూకపుష్పమునకు-వంపు=అవమాన మయిన-నెఱవంపు=పూర్ణమైన యరుణవలయముగా నున్న-వాతెఱ=ఓష్ఠము, చెంద్రంపువానన్ = సిందూరవర్ణమును, వరియన్ = వరించుచుండఁగా, (4) అ...డ్కి - అడ్డంపు=అడ్డముగా నున్నట్టిదియు, మెఱుఁగు=తళుకు గలదియు - వాలారు=తీక్ష్ణమును (అయిన)- కన్గవ = కనుదోయియొక్క-చూడ్కి = చూపు, శ్రవణకుండలకాంతి సవతు గాఁగన్=కర్ణకుండలముయొక్క కాంతికి సమానముగా నొప్పుచుండఁగా;

స...కున్-సప్త=ఏడయిన-భువన = లోకములయొక్క - అంగనా = శుభాంగులయొక్క - అనురంజనకున్ = ప్రీణనమునకు, సప్తవిధ పరీవాహముగన్ = ఏడు తెఱఁగుల పొర్లుకలుజాలు గలుగునట్లుగా, గానసుధన్=పాట యనెడి యమృతమును, వెలార్చు మాడ్కిన్=వెలిఁబుచ్చు రీతిగా, వేణువుపైన్=పిల్లనగ్రోవి మీఁద, వ్రేళ్లు=వ్రేళ్లను, మార్చిమార్చి = పలుమాఱు రంధ్రములమీఁదికిని రంధ్రములనుండియు పోనిచ్చి, మందసతులన్=గొల్ల వెలఁదులను, మరులు కొలిపితె=వలపించితివే.

తా.—ఓయి గోపాలుఁడా! నీవు వికసించుచున్న నల్లగలువవలె శ్యామలమును కోమలమును ఐన నీ యెడమబుజముమీఁద నీ యెడమచెవి యందలి మకరకుండలము మోచునట్లుగా, శిరమును ఎడమప్రక్కకు వంచినవాఁడవై సాటిలేని నీ ముఖశోభను ఎప్పటికిని ప్రకాశించుచునే యుండునట్లు స్తంభనము చేయునట్టి వేఁపాకో యన నొప్పుచున్న నీ కనుబొమ్మను ఇంచుక నిక్కించినవాఁడవునై పగువ మందున్న మంకెనపూవు వంపునకు తలవంపు నొసంగునట్టి వంపు గలదైన నీ కెమ్మోవి సిందూరము వరించుచున్నదియుం బోలె ప్రకాశించుచుండఁగా, నీ వెడంద మెఱుఁగు వాఁడి కన్గవ చూపు శ్రవణములమీఁదికి ప్రసరించి అందలి కుండలపుంగాంతితో దానియుద్దిగా నొప్పారుచుండఁగా, ఏడు లోకములయు సుందరీమణులను వలపించుటకై నీ గానామృతపువెల్లిని ఏడు విధముల పొర్లుకలుజాలం బాఱించుటయో యనునట్లుగా వేణురంధ్రములపై వ్రేళ్లను నానా క్రమంబుల నిగిడ్చి నిగిడ్చి ఏడు స్వరములం బుట్టించుచు వలపించితివి గదా. తెలియని యువిదలను ఇట్లు బుద్ధిచెఱుచుట నీకు తగదనుట. ఇందు వరుసగా నాలుగు పాదములందు ఉపమ, ఉత్ప్రేక్ష, 3 పా. ఉపమ, ఉత్ప్రేక్ష; ఉపమ; గీతమున ఉత్ప్రేక్ష.

'కువలయ'-'స్యా దుత్పలం కువలయమ్' - అని ఉత్పలమాత్రపర్యాయముగా పఠితమయినను ఈ శబ్దము నీలోత్పలపర్యాయముగాఁ గూడ ప్రయోగములందుఁ గానఁబడుచున్నది.

"కువలయదళశ్యామోఽప్యఙ్గం దధ త్పరిధూసరం
లలితవికటన్యాసః శ్రీమాన్ మృగాఙ్కనిభాననః"—మాలతీ.

'అభినవ'=వాడని=ఉత్కట స్వకాంతియయిన; 'నింబదళము' - సంస్కారవిశేషముచేత వేఁపాకు వయఃస్తంభము చేయునని ప్రసిద్ధి.—భ్రూవు'-'భ్రూశబ్దము, భ్రుకుటి, భ్రకుటి, భ్రుకుంస, భ్రకుంసశబ్దము లందు భ్రూశబ్దమునకు హ్రస్వమును అత్వమును పాక్షికముగా విహితములు, అంతటఁ గాని భ్రుశబ్దము లేదు; ఈకారణముచేత 'నిక్షిప్తనింబచ్ఛదభ్రు వల్పంబు' అను పాఠము నప్పలిపి

ప్రతినిధిగా నెవరో కల్పించిన దనుతలంపున నిట్లు మార్పు సేయఁబడినది. 'వాతెఱ' - (వాయి+తెఱపి.) 'వాలారు'-తద్ధర్మార్థకవిశేషణము గాదు.—"వాలారులై కరజంబుల్ శిగిరించె" - పారి.—సప్తభువనములు-భూర్భువస్సువర్మహోజన స్తపస్సత్య లోకములు. - షడ్జ ఋషభ గాంధార మధ్యమ పంచమ ధైవత నిషాదములు సప్తస్వరములు.—'గోవిందుఁడు' - (గాః విన్దతి = ఆవులను పొందువాఁడు, వాని యొడయఁ డనుట.)

"నిస్తులాస్య శ్రీవయః స్తంభ"—ఇందు ఒకవిధ మయిన సంయోగప్రాసవిశేషము. గణభేదము లేని యట్లు శ్రుతిభేదము తెలియని యట్లును కొన్ని ప్రాసములందు ద్విత్వము కలిమియు కొన్నిట లేమియు భంజకములు కావు.

ఉ. అక్కట రాధ నీకుఁ దగ వా మగవారల నత్తమామలం
దక్కి ముకుంద వేణు కలనాదపు టీలకు లేటిమొత్తమై
త్రెక్కొను కాఁకమై సడికి రే లరుదెంచిన గోపికావళిన్
బొక్కఁగ జేసి తద్రుచిర భోగము గుత్తగ నీవ కైకొనన్. 68

రాధ=ఓ రాధా, మగవారలన్=భర్తలను, అత్తమామలన్, తక్కి=విడిచి, ము...ళన్ - ముకుంద=కృష్ణునియొక్క - వేణు=పిల్లనగ్రోవియొక్క - కల=మధురమైన - నాదపు=నాదమనెడి - ఈలకున్ = సంకేత నినదమునకు, లేటిమొత్తము ఐ=లేళ్లమందవలెనై, త్రెక్కొను కాకమైన్ = ఒడలిని త్రుంగించుచున్న కామతాపముచేత, సడికిన్=పగలువచ్చిన పలువురు నెఱింగి నిందింతు రను భీతిచేత, రేలు=రాత్రులయందు, అరుదెంచిన గోపికా ఆవళి = కృష్ణునిఁగూర్చి వచ్చిన గొల్ల భామలసమూహమును, పొక్కఁగఁ జేసి=దుఃఖముపాలు గావించి, తత్ రుచిర భోగమున్=ఆతని మనోహరమయిన పొందును, గుత్తగన్ = మొత్తపుఁ గొనుగోలుగా, నీవ=నీ వొకతెవే, కైకొనన్ = స్వీకరించుట, నీకున్, తగవా=న్యాయ్యమా, అక్కట=అయ్యో.

తా.—అయ్యో; రాధా నీ వెంత అన్యాయ మాచరించితివి! ఈ నీ శ్రీకృష్ణుని వేణునాదముచే కామోద్రేకము నొందినవారై ఆ నాదమే రమ్మని పిలిచెడి యీలగా గొల్లయువతులు భర్తలను అత్తమామలను కనుమొరంగి వేఁటకాని గీతమునకు లోభపడి లేటిమొత్తములు వానిం దరిసినట్లు వేణునాదముచే నాకృష్టలై పగలు పోయిన వెల్లడియై నిందపాలు గావలసి వచ్చునని రాత్రి వేళ గొందగొని మొత్తముగాఁ బోయిచేరఁగా, వారిని తద్వియోగదుఃఖమున ముంచి నీ వొక్కతెవే తదీయభోగమును గుత్తమొత్తపుబేరముగా ననుభవించితివి! ఇది నీకు తగునా—రూపకము. లేళ్లు గీతము విన నిచ్చగించుట అనుభవసిద్ధము.

"శుచిః శప్పాఙ్కురాహారో విమార క్రమణక్షమః
లుబ్ధకా ద్గీతలోభేన మృగో మృగయతే వధమ్"—కామంద.

'అక్కట' - ప్ర. ఆః కష్టమ్. 'రాధ' - శ్రీకృష్ణుని పెంచిన నందునిచెల్లెలు. అత్తమామ లనుట ఆడుబిడ్డలు లోనగువారికి ఉపలక్షణము.—'ముకుందుఁడు' = ముకుం దదా తీతి ముకున్దః = భక్తులకు మోక్షము నిచ్చువాఁడు.

"ముకు మి త్యవ్యయం మా న్తం నిర్వాణమోక్షవాచకం
య స్త ద్దదాతి భక్తేభ్యో ముకున్ద స్తేన కీర్తితః."

'కల మవ్యక్తమధురధ్వనౌ స్యా ద్వాచ్యలిఙ్గకః' - నానా.

"ఊళ యన జంబుకధ్వని యొప్పు నీల యనఁగఁ దస్కరసంకేతనినద మెసఁగు."-ఆం. భా.

"అడికి రేవ మీసడ మీసడింపు తెగడు తెగడిక । యాఱడి యపసడి యగ డౌరు దూఱు దూ । రు దిసంతు సడి రోయి రోఁత రొచ్చు । నేగింపు పెగ్గము సె గ్గవగింపు నా । నపవాదసంజ్ఞలై యాలరుచుండు."—ఆం. భా. ['నడికిరేలు' అనుట మెఱుఁగు]

ఉ. అక్కమలాక్షుఁ డొక్కతె ని జాంసమునం దిడి కుంజపుంజపుం
జక్కికిఁ గొంచుఁ బోవఁ బెఱ చాన లినాత్మజవెంట వ్రేఁగున
న్మిక్కిలి డిగ్గు పాదసరణిం జని రోయుదు రట్టె రోసి తా
రక్కడఁ గాంచు టేమి వల దా యభిమాన మొకింత యింతికిన్? 69

ఆ కమలాక్షుఁడు=ఆ హరి, ఒక్కతెన్=ఒక గొల్లబోటిని, నిజ అంసము నందున్=తన దైన బుజముమీఁద, ఇడి=ఉంచుకొని, కుం...కిన్ - కుంజ=పొదరిండ్ల యొక్క, పుంజపు = సమూహము యొక్క, చక్కికిన్=తావునకు, కొంచున్ పోవన్=కొనిపోఁగా, పెఱచానలు=కడమ యొలవాగలు, ఇన ఆత్మజ వెంటన్=సూర్యపుత్రి యైన యమునానది వెంబడిని, వ్రేఁగునన్=బరువు చేత, మిక్కిలి దిగ్గు పాదసరణిన్=మిక్కిలి లోఁతుగా దిగిన యడుగుజాడను బట్టి, చని=పోయి, రోయుదురు = వెదకుదురు, అట్టె = ఇది యాశ్చర్యముగా నున్నది. రోసి = వెదకి, తారు = తాము, అక్కడన్ = ఆ కుంజపుంజము చక్కియందు, కాంచుట ఏమి = ఏమి చూతురు? ఇంతికిన్ = స్త్రీలకు, అభిమానము = ఆత్మగౌరవము, ఒకింత = కొంచెము, వలదా = అక్కఱలేదా!

తా.—ఆ కృష్ణుఁడు ఒక యొమ్మెలాడిని బుజానఁ బెట్టుకొని యమునదరిని దట్టంపుఁబొదరిండ్ల కడకుం గొనిపోఁగా కడమయువతులు, యమునవెంట యిసుకలో ఇరువుర బరువుచే కడు లోఁతుగా దిగఁబడిన యాతని యడుగుజాడఁ బట్టి పోయి వెదకి అట నా పొదరిండ్లయందు ఏమి చూతురు! ఆశ్చర్యము; అట్లు పోయి చూచుటకు వారికి మన స్సె ట్లొప్పినది. ఇంతులకు రవంత యాత్మగౌరవము వలదా!—అట్టి యా లోలత ఆ స్త్రీలకు అట్లు అప్రియపర్యవసాయి యైనది. స్త్రీజాతి కెల్లను లోలత చెట్టయే గదా.—అర్థాంతరన్యాసము.

చ. ఇలుగలనైన వెల్వడని యీలువుటాండ్రకుఁ దాఁపికత్తెవై
యులు కెడలించి శౌరి తను యోగపు వాచవిఁ జూపి మీఁదఁ బె
ల్లలము వియోగవహ్ని భవ దంతర సైకతపంక్తి పొంత వం
తలఁ బొరలించి తౌదు శమనస్వస వుగ్ర మయూఖనందనీ? 70

ఉగ్రమయూఖ నందనీ=వేఁడివెలుఁగులవాని కొమారి యైన యో యమునా, కలనైనన్=స్వప్నములో నయినను, ఇలు వెల్వడని=ఇంటినుండి వెలికి రాని, ఈలువుటాండ్రకున్=మానవతులకు, తాపికత్తెవై = (ప్రియులం గూర్చు) కుంటెనకత్తెవై, ఉలుకు = జంకు, ఎడలించి = తీర్చి శౌ...విన్ - శౌరి - శ్రీకృష్ణునియొక్క - తను=దేహముతోడి - యోగపు=కూటమియొక్క - వాచవిన్=రుచిని, చూపి=ఆస్వాదింపఁ జేసి, మీఁదన్=అటుపిమ్మట, పెల్లు= అతిశయముగా, అలము వియోగవహ్నిన్=చుట్టుకొనుచున్న యెడఁబాపునిప్పు చేత (విరహతాపముచేత ననుట), భ...తన్ - భవత్=నీయొక్క - అంతర=నడిమి - సైకత=ఇసుకదిన్నెలయొక్క - పంక్తిన్=వరుసయొక్క - పొంతన్=పార్శ్వ మందు (నీటికి చేర్పయిన చల్లని భాగములందు) వంతలన్=దుఃఖములలో (దుఃఖావిష్టలను గా), పొరలించితివి=పొరలునట్లు చేసితివి, శమనస్వసవు=యముని సహోదరివి, ఔదు=అగుట నిశ్చయము.

తా.—ఓయమునా ! నీవు ఎప్పుడు ఇలు వెడలని మానవతు లయిన గొల్లసతులకు దూతివై ఆ కృష్ణునిపాం దొనఁగూర్చి, పిమ్మట వారిని వియోగతాపముపాలు గావించి, నీ యిసుకదిన్నెల కచ్ఛములలో పొరలు చుండునట్లు చేసితివి కదా! ఈ క్రూరకృత్యము నీకు వేఁడికిరణములవాని కూఁతురవును చంపెడువాని చెల్లెలవును వినందులకు తగియే యున్నది. - ఇట యమునానిందచేత ఆ కృష్ణుఁడు అంత ధూర్తుఁడు ఆ గొల్లమానవతులను ఆకర్షించి పొంది విడనాడి వియోగార్తలం గావించినాఁడు. - అని తన్నిందస్ఫురించుటచేత వ్యాజనిందాలంకారము.

"నిందను నింద బయల్పడ । నంద మగుక వ్యాజనింద యనఁదగువానిక
సుందరి నీకెవఁడెంగం । బుం దలిరులఁ జేసి చేసె బుద్ధిని రాతక"

'శమనస్వస వౌదు' అనుట విధ్యలంకారము.—

"విధియింపఁగ సిద్ధమునే। విధి యగు మధుమాసమందుఁ బికము పిక మగుక." అలం.సా.సం.

'ఉగ్రమయూఖనందనీ', శమనస్వసవు,— తండ్రిగుణము సంతతి కుండుటయు, సోదరు లకు తల్లిదండ్రుల మూలముగా, ఒకరిగుణము లొకరి కుండుటయు, సహజము.—'ఈలంపు టాండ్రు' - 'కర్తృధారయంబులందు' అను బహువచనసామర్థ్యముచే షష్ఠీసమాసమున టుగా గమము; ఇట్లే 'మదపుటేనుఁగు,' 'వేల్పుటావు,' ఇత్యాదులు; 'తాపికత్తె' - మహద్రూపము 'తాపికాఁడు,' "తాపికాఁడైన పొదలి మందడీఁడు" నవనాథోపాఖ్యానము. 'వాచవి' - నోటికి రుచి అను ప్రకృత్యర్థము.—'అంతర' =లోపలి అనుట చలువకొఱకు. 'పొంత' - నీటిదాపు - చలువకై. 'పంక్తి' - చిత్తముయొక్క అనవస్థితిని తెలుపుచున్నది, ఏకచ్ఛమునను తాపము తీఱదాయె ననుట - 'పొరలించితివి-' పొరలుట వంతచే సహజము, దేహమునకెల్ల చలువ యంటుటకును పొరలుదురు. "సైకతం సికతామయమ్" - "కాళిన్దీ సూర్యతనయా యమునా శమనస్వసా" - అమ.

వ. అని యొంటి పాటునం దనలోనం బలుకు పలుకు లాలించి పొంచియున్న వయస్య లాస్యంబు లపహాస్యచంద్రికాతుందిలంబులుగాఁ దోఁచి భామ, యే మేమిః నీ మనం బెఱింగియే కదా మును మున్న యతనిమాటలు మానలేవంటి' మని మూదలించినం గించి దవన తాననయై నెమ్మొగంబు వెలవెలపాటు లేనగవున నడంచి మఱి మొఱంగ ననువుపడక యందంబుగూడుకొని వారి కిట్లనియె. 71

వయస్యలు=చెలులు (వయస్సుచే తుల్య లని వ్యు.), ఆస్యంబులు=ముఖములు, అప...లు - అపహాస్య=పరిహాసమనెడు - చంద్రికా - వెన్నెలచే, తుందిలంబులు=బలుపు చెందినవి (నిండినవి - తుంద మనఁగా బొజ్జ - బొజ్జ గలది తుందిలము) - కాక =అగుచుండఁగా - తోఁచి=అగపడి (పరిహాసముగా నవ్వుచు ఎదుటికిం బోయి అనుట), భామ=ఓ భామినీ, ఏ మేమి = ఏమంటివి, మునుమున్న = తొలుతనే ('అంటివి' అను క్రియకు విశేషణము), మానలే వని = అతని ప్రస్తావమును నీవు విడువలే వని, మూదలించినక =మదలకింపఁగా (జ్ఞప్తి సేయఁగా), కిం...న - కించిత్ = ఇంచుక - అవనత = వంగిన - ఆనన = ముఖము గలది, ఐ (మొగ మించుక వంచుకొని), నె... ట్టుక - నెమ్మొగంబు = నెమ్మోమునందలి - వెలవెలపాటుక = వెల్లంబోవుటను (అనఁగా తాను వారిని వంచించి వందులకుం దన మొగంబున నిపుడు గలిగిన వెలవెలపాటును), లే నగవునక = మందహాసముచేత, అడంచి = కప్పిపుచ్చి, మఱి మొఱంగక = ఇంకను తనగుట్టును దాఁచుటకు, అనువుపడక = వలనుగామి చేత, అందంబుగూడుకొని = వారిని తనతోఁ గలుపుకొని.—

‘అందంబుగూడుకొని’-చూ.-“అందంబుఁగూడుకొని ఛందోవర్తనపరుండై....” ఆము.6(86).

తే. ‘నాఁడు మన మున్న నెట్లొ పూఁ బోఁడులార,’
యనిన, వారలు మగుడ నా యమకు ననిరి
‘యింతి, నాఁ డుండ కెందుఁ బో యితివి నీ?’ వ
టన్న నచ్చెరువడి వారి కతివ పలికె. 72

పూఁబోఁడులార = ఓ కుసుమకోమలాంగులారా! నాఁడు = ఆ గోపికాకృష్ణుల సహవాస కాలమందు, మనము, ఉన్నన్ = ఉంటి మేని, ఎట్లో = ఎట్లుండునో, అనినన్ = అని యామె చెప్పఁగా, - మగుడన్ = మరల, ఇంతి = ఓ చెలువా!

‘నాఁడు’ - ఇందలి ఆకారము నుచ్చరించు (ప్లుత) ప్రకారవిశేషముచేత ‘ఆదినము’ అను నర్థము వచ్చుచున్నది; ‘మనము’ - అనుట అందంబుకూడుకొన్నందున; ‘పూఁబోఁడి’ = పూవు వంటి మేనుగల స్త్రీ,—ఇట మేనునకు పోఁడి యాదేశము, అటుపై సమాసకార్యము (అర)సున్నయు బకారాదేశమును; ‘అచ్చెరువడు’ = అచ్చెరువుపడు (వులోపము పాక్షికము. - ‘అచ్చెరువు’ - ప్ర. - ఆశ్చర్యమ్ (సం.), అచ్చేరమ్ (ప్రా.)

తే. సకియలార. త్రైకాలిక జ్ఞానవంతు
లైన ఋషులట్ల పలికెద రంత యెఱుక
యెదఁ గలిగెనేని యెఱిఁగింపుఁ, డేను మొదల
నెవ్వతె నటన్న; మఱి వార లిట్టు లనిరి. 73

సకియలార = ఓ చెలులారా! - త్రై...లు - త్రైకాలిక = మూఁడుకాలములది యైన (వర్తమాన భూత భవిష్యత్తు లనెడి మూఁడుకాలములకును సంబంధించిన) - జ్ఞానవంతులు=జ్ఞానము గల వారు, ఐన - ఋషులట్ల=సత్యవచసులవలెనే, పలికెదరు=వచించుచున్నారు, అంత, ఎఱుక= జ్ఞానము, ఎదన్ = మీ హృదయమందు, - మొదలన్ = తొలుత (అనఁగా ఆ కాలమందు).—

‘ఋషయ స్సత్యవచసః’ అమ. - ఋషులు పల్కినది తప్పదు - “ఋషీణాం పున రాద్యానాం వాచ మర్థోఽనుధావతి.” అని ఉ. రా. చ. లో శ్రీరామవాక్యము. తప్పమి వారికి త్రైకాలిక జ్ఞానము సిద్ధమగుటంబట్టి - అప్పుడు నే నుంటినని మీకు తెలిసెనేని ఎవ్వతెనుగా నుంటినో అదియుం దెలియఁదగును గావున దానిం జెప్పుఁడు, అనుట;

మ. దివిజద్రుప్రసవంబుఁ గాంచిన సపత్నిం జూచి, చూపోవ, కిం
తవుజిల్గుంబని యంత సేసి. మది నీ ర్ష్యాక్రోధము ల్సందడిం
ప, విరిం బోక, ద్రుమంబుకైకొని, పతి న్మందన్న మ్రా నెల్లఁ దే
నవధిం బెట్టిన సత్య వీ వహహా! కావా? భామినీ నావుడున్. 74

భామినీ=ఓ భామా! అహహా=ఆహా, ఈవు=నీవు, ది...బు - దివిజ = వేల్పులయొక్క - ద్రు=చెట్టుయొక్క - ప్రసవంబున్ = పువ్వును, కాంచిన సపత్నిన్=పొందినసవతిని (రుక్మిణీ దేవిని), చూచి, చూపు ఓపక = ఓర్వలేమిచే, ఇంత అవు జిల్గుంబని అంత చేసి=సరకుసేయఁదగని స్వల్పకార్యమును మహాకార్యముగా కావించి, మదిన్ = మనస్సులో, ఈర్ష్యాక్రోధముల్ = ఈసును కోపంబును, సందడింపన్=సమర్దపడుచుండఁగా, విరిన్ = పువ్వుతో, పోక=విరమింపక,

ద్రుమంబుకై = చెట్టే కావలయు నని, కాని = హఠమూని, పతిన్ = భర్తయైన శ్రీకృష్ణుని, మందు అన్నన్ మ్రాను ఎల్లన్ = మందు వలసి యుండ మ్రాని నంతయును, తేన్ = తెచ్చునట్లు, అవధిన్ = హద్దులో (నిర్బంధముచే), పెట్టిన సత్యవు పనిగొన్న సత్యభామవు, కావా = అగుదువు కదా, నావుడున్ = అని చెప్పఁగా.

తా.—రుక్మిణీదేవి యింట శ్రీకృష్ణులవారికి నారదమహాముని ఒక పారిజాతపుష్పమును కానుకయిచ్చెను. దానిని ఆయన రుక్మిణీదేవికి ధరింప నిచ్చెను. ఒక చెలివలన సత్యభామ అవృత్తాంతము నెఱింగి, ఆ పుష్పము ఆమె కియ్యనేల, తెచ్చి తనకేల యియ్యలేదు, అని శ్రీకృష్ణులవారిపై యలిగి ఆయనచే ఒక పుష్పమునకు బదులు స్వర్గమునుండి ఆచెట్టును చెట్టుగానే తెప్పించుకొని తన పెరటిలో నాటించుకొన్నది. ఆ కథ నిట ననుసంధించుకొన వలయును, అట్లుచేసిన యా సత్యభామవు నీవేసుమా అని చెలులు ఆమెకు బోధించిరి.

"మందన్న మ్రానెల్ల" - లోకోక్తి - 'అవధి' - హద్దు అనఁగా - దానిని తెచ్చి యిచ్చువఱకు నీతో నాకుం బనిలే దను నిర్బంధము. - 'సత్య' - సత్యభామ - నామమునకు బదులుగా నామైకదేశమును వ్యవహరించుటగా నెఱుంగునది; రఘువంశములో - "అత్రానుగోదం మృగయానివృత్తః" అను శ్లోకమునకు చారిత్రవర్ధనవ్యాఖ్యలో నిట్లున్నది:—"శబ్దా అవయవే ష్వపి వర్తన్తే" - ఇతి న్యాయాత్ అనుగోదమితి పదైకదేశప్రయోగోయమ్ - భీమో భీమసేనః సత్యా సత్యభామా ఇతి." అట రఘువులో గోదావరీ అనుటకు గోదా అని ప్రయోగము - "గోత్రభిద్ధరి మహారిపోశ్చండిమోత్పలకీకృతాంగక సత్య." ఆము. 4(288). ద్రు - రూ. ద్రుమ - 'పలాశీ ద్రు ద్రుమాగమాః,' 'అఙ్ఘ్రిర్నాస్త్రీ' - అమ. - భామినీ - అనఁగా కోపస్వభావురాలు - ఈ పదముచే నిచట ఆమెయొక్క కోపస్వభావము సూచితము. 'కోపనాసైవ భామినీ' - అమ.

వ. గ్రక్కునం బ్రత్యుత్పన్నవిజ్ఞానయై, గృహదీపికారోపణంబునం గృహగత పదార్థంబు లొక్కమాటె దృగ్గోచరంబు లగునట్లు, జన్మాంతరంబున నయ్యనంతుని తోడి క్రీడాప్రపంచంబు సద్యస్సమనుభూతం బైన తెఱంగునం దోఁచిన. 75

గ్రక్కునన్ = తటాలున, ప్రతి ఉత్పన్న విజ్ఞాన = స్ఫుటముగా ఉదయించిన (పూర్వజన్మ) జ్ఞానము కలది, ఐ, గృహదీపికా ఆరోపణంబునన్ = ఇంటి దీపమును ఉంపఁగానే (వెలిఁగింపఁగానే), దృక్ గోచరంబులు = కంటికి విషయములు (అగపడునట్టివి),...అనంతునితోడి = కృష్ణునితోడి,...క్రీడాప్రపంచంబు = ఆటలయొక్క పెల్లిదము, సద్యః సమనుభూతంబు = జ్ఞానోదయమయిన కాలమందే చక్కఁగా అనుభవింపఁబడి నట్టిది పూర్వ మెప్పుడో అనుభవించినట్లు గాక అప్పుడే అనుభవించినట్లు అయిన దని భావము.—'గృహదీపికా... తెఱంగు' - ఉపమాలంకారము.

ఉ. వాలిక కన్నులం బొడము వారి సకజ్జల మాశ్రితశ్రవో
గోళక మై తదంతికపుఁ గుంతలవల్లికిఁ దల్లితోడుగా
మైలవలి న్నన ల్లిగుడు మైఁ బులక ల్లిగుడన్ శ్లథాంగియై
సోలినఁ జూచి డెందములు సుట్టిన హాయనిబోటు లర్మిలిన్. 76

వాలికకన్నులన్ = విశాలము లైన నేత్రములయందు, పొడము వారి = జనించిన (బాష్ప) జలము, సకజ్జలము = కాటుకతోఁ గూడుకొన్నట్టిది, ఆ...మై - ఆశ్రిత = పొందఁబడిన - శ్రవః = చెవులయొక్క - గోళకము = రంధ్రములు కలది (కర్ణరంధ్రములలోఁ బడి వానిని నించినది), ఐ,

తత్ అంతికపు ఘంటలల్లికిన్ = వాని సమీపమందలి తీఁగలవంటి తలవెండ్రుకలకు, తల్లితోడు గాన్ = పోషకమును ప్రాపకమును కాఁగా (తన నైల్యముచే వాని నైల్యమును పెంచుచుండఁగా), మై లవలిన్ = ఏలకితీఁగవంటి దైన దేహమందు, ననల్ = మొగ్గలు, నిగుడు మైన్ = పొటమరించు రీతిగా, పులకల్ = గగుర్పాటు, నిగుడన్ = పొడువఁగా, శ్లథ అంగి = సడలిన యవయవములు గలది, ఐ, సోలినన్ = పడిపోఁగా, బోటులు = ఆ చెలులు, చూచి, డెందములు = హృదయములు, చుఱ్ఱు అనన్ = ఎరియఁగా, హా = అయ్యో, అని = అని పలికి, అర్మిలిన్ = ప్రేమతో.

తా.—తాను ఆ సత్యభామ యని తెలియఁగానే, ఆమెకు కృష్ణునితోడి క్రీడలస్మరణచే ఏలకి తీఁగలో మొగ్గలు పొటమరించునట్లు తన దేహ మంతటను పులకలు నిగుడఁగా, ఆయనతోడి యిప్పటి వియోగము మనంబున స్ఫురించి దుర్భరము కాఁగా ఆమెకు బాష్పము లుప్పతిల్లి కాటుకచే నలుపులై ఆయతనేత్రముల తుదలనుండి ప్రవహించి కర్ణరంధ్రములు నిండి ఆ చెంగటి తల వెండ్రుకల నీలిమను పెంచుచుండఁగా, ఆమె సోలి పడిపోయినది. అంతట ఆ చెలులు దిగులుపడి ప్రేమతో (అవలి పద్యమందు చెప్పినట్లు శైత్యోపచారములు గావించిరి.) – ఉపములు. లవలి – ఏలకితీఁగ యని కొందఱు చెప్పుదురు, ఇది తెల్లగా నుండును:—

"లింగనిషిద్ధుఁ గల్వలచెలిం గని, కర్దమదూషిత న్మృణా
లిం గని, సంగతాళిలవలిం గని నీలకచన్ విధాతృనా
లిం గని, కృష్ణచేలుని హలిం గని, మేచకకంధరుం, ద్రికూ
లిం గని, రామలింగకవిలింగనికీర్తి, హసించు దిక్కులన్." అని చాటువు.

ఈలత కరము మనోహర మైనది:—

"అభినవరాగరసోఽయం । భవతోః కృతకౌతుకః పరిష్వఙ్గః
లవలీలవఙ్గయో రివ । నియతిమహోవాత్య యా నిహతః." మాలతి.

ఇందు అశ్రువు పులకము అనుసాత్త్వికభావములును మూర్ఛయను మదనావస్థయు చెప్పఁబడినవి. స్తంభ ప్రళయ రోమాంచ స్వేద వైవర్ణ్య వేపథు బాష్ప స్వరభంగములు అని సాత్త్విక భావములు ఎనిమిది. మదనావస్థలను ౪౫ ప. టీకలోఁ గనునది.

ఉ. ఎంతకుఁ దెచ్చెనే సరసిజేక్షణ చెయ్దము! లిందుమీఁద జ
న్మాంతర వర్తనంబు హృదయంబున కిత్తఱి నెచ్చరించి గో
రంతలు గొండలంత లగు నట్లుగఁ జేసితి, మంచుఁ గూపికో
ద్వాంత సతాళవృంత మృదు వాత హిమాంబుకణాళిఁ దేర్చినన్. 77

సరసిజేక్షణ చెయ్దములు = తామరసాక్షి యైన యీ చెలియొక్క చేఁతలు, ఎంతకున్ తెచ్చెనే = ఎంత యాపదను గలిగించినవే (మొదలనే ఈచెలి దుస్సహవిరహతాప మనెడి యాపదలోఁ బడియుండినది), ఇందుమీఁదన్ = ఇంతటితో నుండనీక మనము హెచ్చుగా, జన్మాంతర వర్తనంబు = ఈమెయొక్క పూర్వజన్మ చరిత్రమును, ఇత్తఱిన్ = ఈసమయాన, హృదయంబునకున్ = ఈమె మనస్సునకు, ఎచ్చరించి = జ్ఞప్తి చేసి, గోరంతలు = స్వల్పక్లేశములు, కొండలంత లగునట్లుగన్ = మహాక్లేశము లగునట్లుగా, చేసితిమి, అంచున్, కూ...లిన్ – కూపికా = కూజా నుండి – ఉద్వాంత = పైకి చిలికింపఁబడినవియు – స తాళవృంత మృదు వాత = వీవనల మెల్లని గాలితో కూడుకొన్నవియు నైన – హిమ అంబు = పన్నీటి – కణ = బొట్టులయొక్క – ఆలిన్ = మొత్తముచే, తేర్చినన్ = మూర్ఛ తేర్పఁగా.

తా.—ఆమె యిట్లు మూర్ఛిల్లఁగానే చెలులు "మొదలనే ఈమె హరిపై మరులుకొని విరహవేదనం బొగులుచుండినది. మనము అందుపై పూర్వజన్మమందు తాను సత్యభామ యని తెలిపి ఈమెను ఇంతయాపదకుం దెచ్చితిమి." అని దిగులుపడి త్వరపడి కూజాలతో పన్నీరు చల్లి వీవనలతో చల్లఁగా వీచి మూర్ఛఁదేర్చిరి. "గోరంతలు కొండలంత అగునట్లు"—లోకోక్తి.

'చెద్దము' - 'చైదము' అనురూపము సాధువు గాదు - మొదటి రూపము 'చెయిదము.', 'ఇందు' మీఁద - 'ఇది' శబ్దమునకు కొన్నియెడల ఇందు అని యాదేశము పాక్షికము - 'దీనిమీఁద' అనియు నగును. 'జన్మాంతరము-' అన్యమయినజన్మము - అని విగ్రహము. 'గోరంతలు' = గోటి యంతలు - ఇట మిన్నేలు ఇత్యాదులయందుంబోలె ఔపవిభక్తికము రాలేదు; 'ఉద్వాంత' - ఇది గౌణవృత్తి ప్రయోగమగుటచేత, అనఁగా క్రక్కిన యని యర్థము గానందున గ్రామ్యముగాదు.

"నిష్ఠ్యూతోద్గీర్ణవాన్తాది గౌణవృత్తివ్యపాశ్రయమ్
అతిసున్దర మన్యత్ర గ్రామ్యకక్ష్యాం విగాహతే"—దండి.

క. తెలిసి కను దెఱచి వెండియు । జలజేక్షణ తన్ముకుంద చరణస్మృతిని
శ్చలతఁ గను మొగిచి మఱి య । శ్రులు తెప్పలఁ ద్రోవఁ దెఱచి చూచి సఖులతోన్.

తెలిసి=మూర్ఛఁదేరి, కను దెఱచి, వెండియున్ = మరల, జలజ ఈక్షణ=కమలములవంటి కన్నులు గలదైన యా యమ్మవారు, త...తన్ - తత్ = ఆ - ముకుంద = శ్రీకృష్ణునియొక్క - చరణ=పాదములయొక్క, స్మృతి=ధ్యానముయొక్క - నిశ్చలతన్=ఏకాగ్రతచేత, కను=కన్నులను, మొగిచి = మూసి, మఱి = పిమ్మట, అశ్రులు = బాష్పములు, తెప్పలన్, త్రోవన్ = పైకి త్రోయఁగా, తెఱచి = కన్నులు దెఱచి, చూచి, సఖులతో (ఇట్లనియె నని పై కన్వయము).

క. మీ రెవ్వ రనుటయును, శృం । గారిణి, మే మురగకన్యకల, మింతకు ము
న్ధారుణి కేతెంచితి; మన । నారామలఁ గౌఁగిలించి, యార్తి న్బలికెన్. 79

మీరు ఎవ్వరు, అనుటయున్ = అని యామె యడుగఁగా, (వారు), శృంగారిణి = ఓ శృంగారవతీ (ఓ సుందరీ), మేము, ఉరగ కన్యకలము=నాగ కుమారికలము, ఇంతకు మున్=ఇప్పటికి పూర్వమే, ధారుణికిన్=భూలోకమునకు, ఏతెంచితిమి=వచ్చితిమి, అనన్=అని చెప్పఁగా, (ఆ యమ్మవారు), ఆ - రామలన్=బోటులను, కౌఁగిలించి, ఆర్తిన్=(అట్టి యా మురారిని బాసి తా నున్నందులకైన) వెగులుతో, పలికెన్.

ఉ. అట్టి మురారి కప్పు డనుఁగై, మఱి యీకలివేళఁ గ్రమ్మఱం
బుట్టి వియోగవేదనలఁ బొక్కెడు నీ తను వేల? తండ్రి దా
నిట్టగు నన్ను నింకొకని కియ్యక తొల్తన యోగశక్తిఁ బోఁ
బెట్టెద దీని, వెండియు నుపేంద్రపదాంబురుహంబె పట్టెదన్. 80

అట్టిమురారికిన్ = అనంతకల్యాణగుణుఁడైన యాకృష్ణునికి,...అనుఁగు ఐ = అనుఁగవై= ప్రేయసివై యుండి, మఱి = అందులకు విపరీతముగా, ఈ కలివేళన్ = పాపభూయిష్ఠమయిన యీ కలియుగమందు, క్రమ్మఱన్=మరల, పుట్టి=తనువెత్తి, వియోగవేదనలన్=విరహబాధలచేత, పొక్కెడు ఈ తనువు=పొగులుచున్న యీ దేహము, ఏల=ఏ ప్రయోజనమునకు, ఇట్టగు నన్ను= ఇట్టి శ్రీకృష్ణానురక్తనైన నన్ను, తండ్రి తాను=మా నాయన, ఇంకొకని కియ్యక తొల్తన=వేఱొకనికి ఇయ్యకమునుపే, యోగశక్తిన్=యోగబలముచేత, దీనిన్=ఈ తనువును, పోఁబెట్టెదన్=

మాయించెదను, వెండియున్ = మరల, ఉపేంద్ర = ఆ నారాయణునియొక్క - పద అంబుజహంతెన్ = పాదకమలములనే, పట్టెదన్ = ఆశ్రయించెదను.

తా.—ఆకాలమందు ఆశ్రీకృష్ణులవారికి ప్రియతమనైయుండి ఈ కలికాలములో జనించితిని. ఆయనం బాసిన దుఃఖము ననుభవించుచున్న యీ దేహమేల? నన్ను మా నాయన ఇంకొకనికి ఇచ్చుటకుముందే యోగవిద్యచేత ఈ దేహమును మాయించెద; ఆమురారిపాదములనే వెండియు నాశ్రయించెద.

'మురారి' - మురుఁడనెడి దానవునికి అరి. 'కలివేళ' - శ్రీకృష్ణులవారు ఈలోకమునుండి నిర్యాణమయిన దినమందే కలియుగము ప్రారంభమైనది; "యస్మిన్ కృష్ణో దివం యాత స్తస్మిన్నేవ తదాహని। ప్రతిపన్నం కలియుగం, తస్య సంఖ్యాం నిబోధత." విష్ణుపురాణము.

'యోగశక్తి' - తాను సత్యభామ యని యెఱింగినవెంటనే తానే భూదేవియుం గావున తన దివ్యశక్తు లన్నియు తనకు నావిర్భవించినవి. 'మాయించెదన్' - పూర్వము దక్షయాగమున సతీదేవి యోగముచే తనదేహమును మాయించినట్లు.

క. అది యొండె భక్తి, యెవతే। నెద విశ్లేషైకభీరు వృత్తిఁ బ్రియాలా
భదశ మెయిఁ దొఱఁగించిన। హదనన యదిగాక యున్న యవి వైశికముల్. 81

ఎవ్వతెన్ = ఏ స్త్రీయైనను, ఎదన్ = మనస్సులో, విశ్లేష ఏక భీరు వృత్తిన్ = ఎడఁబాపునకు మిక్కుటముగా వెఱచిన భావముచేత, ప్రియ అలాభ దశన్ = వల్లభుఁడు ప్రాపింపని యవస్థయందు, మెయిన్ = దేహమును, హదనన = ఆసమయాననే (అనఁగా తత్క్షణమే), తొఱఁగించినన్ = త్యజించినచో, అది ఒండె = ఆచిత్తవృత్తియొకటే, భక్తి = తత్పరత్వ మనఁదగును, అది కాక, ఉన్నయవి = కడమ చిత్తవృత్తులు. వైశికముల్ = టక్కులు.

తా.—ఎవ్వతెయేని ప్రియునిఁ బాసిన యప్పుడు తద్వియోగమహాభీతిచేత తత్క్షణమే దేహమును త్యజించెనేని దానిచిత్తవృత్తిని భక్తి యనందగును. ఆదిగాక కడమయనురాగము లన్నియు మాయలేగాని భక్తి గావు.—విధియు, ఆక్షేపమును.

"త్రస్నా భీరు భీలుక భీలుకాః—" అను. 'తొఱఁగు' = పడు - దానికి ప్రేరణార్థకము 'తొఱఁగించు' = (పడఁజేయు - అనఁగా రాల్చివేయు - త్యజించు.)—'హదనన్' - ఔపవిభక్తికము. 'భక్తి' - భక్తిలక్షణము నవవిధము - శ్రవణము, కీర్తనము, స్మరణము, పాదసేవ, అర్చనము, వందనము, దాస్యము, సఖ్యము, ఆత్మనివేదనము.

విధియింపఁగ సిద్ధముచే। విధియగు మధుమాసమందుఁ బికము పికముగన్।
(1) "తనమాట తా నరసి వల। దన నాక్షేపము (2) నిషేధ మాభాసత నొందినను,
(3) నిషేధము గమ్యంబును విధి వాచ్య మయిన నదె। మూఁడగు నెల్లన్."
(1) కనఁబడు మోయికళానిధి। పనిలే దున్న దిదె దయితవదనం బిదిగో.
(2) విను నే దూతినిగా నల। వనితవిరాళి గనలేక వచ్చితిఁ దెలుపన్.
(3) చను నీవు చనినపైక్షణ। మున దయిత మదీయతాపము శమించు వెసన్. అలం.

తే. అనిన వారలు పల్కి, రా యదువతంస
మెందుఁ జన్నాఁడు? విను రంగ మంద నిల్చె;
వేగపా టేల? యతఁడ నీ విభుఁ డగుటకు
నర్చనాదుల నిప్పాటి హరి భజింపు. 82

ఆ యదువరేంగసము = యాదవశ్రేష్ఠుఁ డయిన యా శ్రీకృష్ణుఁడు, ఎందుఱ్ = ఎక్కడికి, చన్నాఁడు = పోయినాఁడు,...రంగమంద = శ్రీరంగమందే, నిల్చెన్ = నిలిచి యున్నాఁడు, తెగపాటు ఏల = దేహము త్యజించుటకు త్వరపడనేల, అతఁడే, నీ - విభుఁడు, = పతి,...ఇప్పటి హరిన్ = ఈయూరి(అనఁగా విల్లుపుత్తూరి)వడ ప్పెరుంగోవి లుడయరును (అనఁగా ఆ పేరి శ్రీహరిని), అర్చన అడుఱన్ = పూజ లోనగు కైంకర్యముల చేత, భజింపు = కొలువుము.

తా.—'నీవు ప్రాణత్యాగసాహస మేల చేసెదవు; నీవల్లభుఁ డయిన శ్రీహరి శ్రీరంగ క్షేత్రమం దున్నాఁడు; అతఁడు నీ కిపుడు పతియగునట్లుగా ఈయూరి శ్రీహరిని భక్తితో సేవింపుము' అని చెలులు చెప్పిరి.

చ. అలుకకును మన్నఁ దేఱె; మఱి యంతటనుండియు వేళవేళనె
చ్చెలు లిడు తెల్వులు న్మగుడఁ జింతల సంతమసంబులు న్సమా
కలితత మించె సొమ్మిడని కార్శ్యమునన్ హృదయంబున న్సదా
పలపలగాఁగ నీలముల బన్నసరం బయి నిర్మలాంగికిన్. 83

అలుకకును = వెఱవకుము, అన్నన్ — అని వారు చెప్పఁగా, తేఱెన్ = (ఆయమ్మవారు) స్వస్థపడెను, మఱి = పిమ్మట, అంతటనుండియున్ = ఆ తేఱినప్పటినుండియు, వేళవేళన్ = సర్వదా, నెచ్చెలులు ఇడు తెల్వులున్ = చెలులు కలిగించు నెఱుక లనెడు - తెలుపులున్ = వెలుంగులును, మగుడన్ = ఆ తెలివిని తప్పించి వెండియుం గమ్ముకొను - చింతల సంతమసంబులున్ = వితర్కము లనెడి పెనుచీకటులును, సమాకలితతన్ = వరుసఁగా (సోలికఁగా) కూడుకొనుటచేత, సొమ్ము ఇడని కార్శ్యమునన్ = నగలు ధరింపని యా కృశత్వమందు, నిర్మలాంగికిన్ = శుభ్రదేహ యయిన యాయమ్మవారికి, సదా = ఎల్లప్పుడును, హృదయంబునన్ = మనస్సునందు (ఉరమునందు - స్తనముల పైని అనుట), పలపలగాఁగన్ = ఎడమెడముగా, నీలములబన్నసరంబు = నీలములతో కూర్చినహారము, ఐ, మించెన్ = ఒప్పెను.

తా.—చెలు లిట్లు చెప్పఁగా ఆమె స్వస్థచిత్తురా లాయెను. కాని అప్పటినుండియు 'నీకు శ్రీరంగనాథుఁడు పతి యగునులే' అని చెలులు కొలిపెడు తెలివి యనెడు స్వాభావికదశయు, మరల ముంచుకొని వచ్చెడు వియోగదుఃఖము లనెడి చీకటులను, ఆ నిర్మలగాత్రికి అలంకార మొల్లని యా కార్శ్యావస్థయందు, హృదయమందు నీలములను ఎడమెడముగా గ్రుచ్చిన బన్న సరమో యన నొప్పుచుండెను.

కైసేఁత యనెడి ప్రకృతక్రియార్థము ఎడమెడమైన నీలమణుల బన్నసరముగా పరిణతి నపేక్షించినందున పరిణామాలంకారము. ఇందు అరతి యను మదనావస్థ చెప్పఁబడియున్నది.

పలపల యన వెలితి యనన్ । బలుచన యన విరళసంజ్ఞ భాసిల్లును'' ఆం. భా.— 'ధ్వాన్తేగాఢేఽన్ధతమసం క్షీణే ఽవ తమసం తమః । విష్వక్సంతమసమ్' - అమ. 'బన్నసరము' - ప్ర. 'పఙ్క్తిసరః' - అని వైకృతదీపిక.

తే. ఎలసి యే ప్రొద్దుఁ గనువొంద నీక మరుఁడు
కలహమున కంకకాఁ డయి కాలుద్రవ్వఁ
బొందుబవాళికౙపాపరంపరలు వెడల
కింటిలో నేడుముల్లయ్యె నిందుముఖికి. 84

ఎలసి = పొంచియుండి, ఏప్రొద్దుఁ = ఎల్లప్పుడును, కనుమోడ్చనీక = నిద్రఁబోనీక, మరుఁడు = మదనుఁడు, అంకకాఁడు అయి = చలపాదియై, కలహామునకుఁ గాలుద్రవ్వుఁ = జగడమునకు పిలిచెడు పాదసంజ్ఞను చేయఁగా (అనఁగా జగడమునకు దీకొనఁగా - అనఁగా ఏచుచుండుట చేత), పొందు బహుళ క్షపా పరంపరలు = శుక్ల కృష్ణ పక్షముల వరుసలు, విడలక = వదలిపోక, ఇందుముఖికిఁ = ఆయమ్మవారికి, ఇంటిలో ఏదుముల్లు = ఇంటఁగ్రుచ్చిన ఏదుముల్లుగా, అయ్యెఁ = పరిణమించినవి.

తా.—ఏదుముల్లు ఉన్నయింట కలహంబులు కలుగుచుండుట ప్రసిద్ధము. ఆమెకై మన్మథుఁడు రాత్రులందు నిద్రపోనీయక పోరాడుచుండుటకు ఆశుక్లకృష్ణపక్షరాత్రిపరంపర ఇంటిలోని యేదుము ల్లైనది.—ఆమెకు రాత్రులందు విరహతాప మధికముగా నుండెను. నిద్ర రాదాయెను అని భావము. ఇట మదనుని పోరుట యనెడి ప్రకృతక్రియకొఱకు, ప్రకృత మైన శుక్లకృష్ణ పక్షక్షపాపారంపరీ పరిణామ మపేక్షితమగుచున్నది - పరిణామాలంకారము.

"ప్రకృతం బప్రకృతాత్మతఁ। బ్రకృతాత్మత నప్రకృతము పరిణతిఁ గోరఁ
బ్రకృతక్రియోపయోగం। బుకొఱకుఁ బరిణామయోగము పొలుపువహించుఁ" - అలం.

ఇందు జాగర మను మదనావస్థ చెప్పఁబడి యున్నది. మదనావస్థలు—దృక్సంగ మనస్సంగ సంకల్ప జాగర కృశ తారతి హ్రీత్యాగోన్మాద మూర్ఛా మరణములు అని పది. - ఇందు కవులు వ్యర్థమని (మనస్సంగాదివర్ణనచే గతార్థ మగునని) దృక్సంగమును వదలుదురు, విరసమని మరణమును వర్ణింపరు.

మ. తలిరుంగైదువుజోదునానతి వధూ ధైర్యంపుఁ బెన్గోటఁ గం
దళితాహర్ముఖయంత్రకారుఁ డలుక న్నానాఁటికిం ద్రెళ్లఁ గో
మలమార్తాండమరీచిదీపకళికోష్మం జూడి యేయుం దళ
ద్దళపాథోరుహలోహనాళకుహరోద్యచ్చంచరీకాశ్మముల్. 85

తలిరుం గైదువు జోదు నానతిఁ = చిగురాకు ఆయుధముగాఁ గలవాఁడైన మన్మథుఁడు అను జిగీషునియొక్క యాజ్ఞచేత, కందళిత అహర్ముఖయంత్రకారుఁడు = పొటమరించిన (ఉత్సాహము వహించిన) ప్రాతఃకాల మనెడి ఫిరంగివాఁడు, వధూధైర్యంపుఁబెన్గోటఁ = ఆ యమ్మవారి ధైర్య మనెడి కడిందికోటను, - త్రెళ్లఁ = డొల్లిపడంజేయుటకై, నానాఁటికిఁ = దినదినము, అలుకఁ = కోపముతో, కో...మ్నఁ - కోమల = మృదువయిన - మార్తాండమరీచి = సూర్యకిరణమనెడి - దీపకళికా = దివ్వెమొగ్గయొక్క - ఉష్మఁ = వేఁడితో, చూడి = కాల్చి, దళ...ముల్ - దళత్ = విరియుచున్న - దళ = రేకులుగలదైన - పాథోరుహ = తామరలనెడి - లోహనాళ = నిడుదయుంబోలు నయిన యినుపయంత్రముయొక్క (అనఁగా ఫిరంగియొక్క) - కుహర = గొట్టమునుండి - ఉద్యత్ = దూఁటుచున్న - చంచరీక = తుమ్మెదలనెడి - అశ్మముల్ = గుండ్లను, ఏయుఁ = ప్రయోగించుచుండెను.

తా.—ఆమెకు, సూర్యోదయములయందు తమ్మికొలంకులలోని తమ్ములపై సూర్యకిరణములు విగుడుటయు, ఆతమ్ములు వికసిల్లుటయు, వానినుండి తుమ్మెదలు వెలువడుటయుం, జూడఁగా వలరాజానచే వేకువయను ఫిరంగివాఁడు ఆమె ధైర్యమనెడి కోటను గూల్పఁ బ్రతిదినము కోప

మునో కాలమార్యనిర్ణ మనెడు సన్నని దివ్వెముగ్గను తనచేతిలో ఆ తామర అనెడి ఫిరంగుల వెనుక కంటించి, అందునుండి ఆ తుమ్మెద అనెడి యినుపగుండ్లను ప్రయోగించుచుండెనా యనున ట్లుండెను. దానంజేసి ఆ మెకు విరహతాప మతిశయించుచు ధైర్యము తూలిపోవుచుండెను. రాత్రులం దెట్లో అట్లే ప్రాతఃకాలములందును, వియోగభావము దుస్సహముగానే యుండెనని భావము.—రూపకాలంకారము. 'జోదు' - ప్ర. యోధః; 'అనటి'-ప్ర.-అజ్ఞప్తిః; 'వహూ'-"వధూ ర్జాయా స్నుషా స్త్రీచ"-అమ. 'కోట'-ప్ర. కోట్టః-ప్రా.వ్యా. సంజ్ఞా. ౧౧. 'యంత్రకారుఁడు' = యంత్రముం బ్రయోగించువాఁడు; 'అలుకక' - ఎన్నాళ్లకును తెల్లదాయె ననియు, చివరలోఁ ద్రెళ్లించువానిబంటవై ఫిరంగులతోఁ ద్రెళ్లింపలేకవ్వా ననియును, అలుక. 'పెను' - గొప్పది కావు నవే కాలకున్నది. కామతాపము ఎంతమిక్కుటమైనను, మహనీయురాలైన యమ్మవారు, ఆత్మ నిగ్రహమును సడలింపదు, అనుట. 'కోమల' - నిప్పువలె సెఱ్ఱఁగా నుండుటకు, 'మార్తండ' = మృతమయిన యండమున పుట్టినవాఁడు 'మార్తండుఁడు'-'మార్తాండుఁడు'ను; - 'వికర్త వార్క మార్తణ మిహి రారుణ పూషణః' - 'భానుః కరో మరీచిః' అమ. 'ఊష్మక' - నకారాంతశబ్దము- "నాంతంబులకు అస్త్రీవిషయంబులకు ప్రథమైకవచనలోపంబు లేదు." - కావున ఊష్మము అనఁ దగును, అయినను చరితాదిగణపాఠముచే ము లోపము పాక్షికముగా నగును, ఈ గ్రంథమునం బలుమాఱు ము హీనముగానే ప్రయుక్తము.— "ఊష్మాతప నిదాఘయోః 'ఇతి నాస్తే వోపా లితః' - అని రామాశ్రమి. 'పాథోరుహ' - పాథసి రోహతీతి. 'అథ కుహరం సుషిరం వివరం బిలమ్'-అమ. "నాళం తు నస్త్రియాం కాణ్డే" నానా. "ఇన్దిన్దిర శ్చఞ్చరీకో రోలమ్బో బమ్భ రో౽ళి పః'-అమ. తుమ్మెదలను వర్తులత్వనైల్యములంబట్టి ఫిరంగిగుండ్లకుం బోల్చుట మనోహరముగా నున్నది. గుండు వెనుక జ్వాల యగపడును, అదే ఆ వికసిల్లిన తామరలోపలినుండి తటాలునం గాని పించునట్టి యెఱ్ఱకాంతి. 'మరీచి' అనుట నిడుదయై అగ్ని శిఖాగ్రమయిన జానకిత్రాటివలె నుండుటకు.

తే. పొంత ఘటయంత్రసరముఁ ద్రిప్పుచు జపించు
మగువధృతి దూల మధ్యాహ్న మంత్రవాది
సురుచిరవితానదంభకౌసుంభధారి
తుహినధారాగృహాంగి బిందువులు సెదర. ౮౬

మగువధృతి = ఆ ముగ్ధయొక్క ధైర్యము, తూలక = చలించునట్లుగా, పొంతక = సమీపమున, మధ్యాహ్నమంత్రవాది = మధ్యాహ్న మనెడి మాంత్రికుఁడు, తు...గి - తుహిన= మంచువలెచల్లనైన-ధారాగృహ=శీకాకాలి-అంగి=దేహముగాఁగలవాఁడును, సు...రి-సురుచిర= ప్రకాశమానమైన - వితాన=మేలుకట్టనెడు-దంభ=మిషగల - కౌసుంభ=కుసుంబావర్ణ మద్దిన వస్త్ర మును - ధారి=ధరించినవాఁడును, ఐ, ఘటయంత్రసరముఁ=కుండలయేతా మనెడు జపమాలను, త్రిప్పుచుఁ = లెక్కకై జరిగించుచు, బిందువులు = ధారాగృహజలబిందువు లనెడి జపోచ్చారణ ద్రప్సలు (తుంపర అనుట), చెదరఁ=రేఁగు చుండఁగా, జపించుఁ=జపమొనరించుచుండెను.

తా.—మధ్యాహ్నకాలమందు సేవింపఁబడునవి—కుండల పరంపరచే కృతము అయిన యేతములయు ధారాగృహములయు శీతలోపచారములును, తదర్థమై ధారాగృహమునందు కట్టం బడిన కాషాయంపు మేలుకట్టును, చలువలు వెదచల్లు చల్లని శీకాకాలులును, అందు తొనకుచున్న చలినీటిబొట్టును, ఆ [illegible]తాపమును అర్చుటకు మోయుఁగా, దానిని పెంచుచునే యుండె నవి.—రూపకాలంకారము.

ఘటయంత్రమనఁగా ఒక్కత్రాటికి వరుసఁగా కట్టియుంచు పెక్కుఘటములలో ఒక ప్రక్కనుండు ఘటములు తటాకములోని నీటిని ముంచుకొనుచుండఁగా, రెండవప్రక్క నుండు నవి నిష్క్రమించుచుండుటయు; ఆ ప్రక్క ఘటములు పైకివచ్చి క్రమ్మరించుచుండు నప్పుడు ఇవి క్రిందికిదిగి ముంచుకొనుచుండుటయునుంగా, చేత నపసరముగోరి ఒక చక్రముపై తిరుగుచుండు పెక్కుఘటముల పోలికను. కుండలతోడి యా త్రాడు ఏతములో ఒక చక్రముపై దొరలుచుండును, కుండలు పూసలవలె నున్నవని హృదయము.—'ప్రత్యూషో ఽహర్ముఖం కల్యమ్'-అమ.— కుసుమ్భేన రక్తం కౌసుమ్భమ్-ఇది వశ్యకర్మప్రయోగము గావున కౌసుంభవస్త్రమును ధరించుట; వశ్యకర్మయందు ధ్యేయముసైతము రక్తవర్ణముగా నుండవలయును. 'వశ్యాకర్షణయో ర్ధ్యానమ్' అని శా. క. అ. యందు రక్తగణములో పఠితము; పాథ్యాచారమందు శ్వేతవస్త్రము ధార్యము-"సర్వరాగవాసాంసి వర్జయేత్" ఆపస్తమ్బః-అస్యార్థః-కుసుమ్భాదయః సర్వరాగవాసాంసి వర్జనీయాః"-అని స్మృతిముక్తాఫలము. ఇది యాభిచారికకృత్యము గావున ఇందు కౌసుంభవస్త్రము చెప్పఁబడినది:—

"వసనం లోహితం ప్రోక్త ముష్ణీషం లోహితం స్మృతమ్
జపహోమాదౌ సంకల్ప్య తదాచరణ మాచరేత్".

అని షట్కర్మదీపికయందు ఆభిచారికకర్మకం జెప్పఁబడియున్నది.—'వితాన'-ధారాగృహమున మేలుకట్టు చలువకై కౌసుంభముగాఁ గట్టఁబడును. "చెంగావుల మృణాలభంగంబుల నంగంబులకుం జలువఁ బుట్టింప"—మనుచ. "వలిపంపుఁ జెంగావిచలువఁ గప్పు చకోరి" అని దమయంతీ శైత్యోపచారము. బిందువులు సెదరునట్లు జపించుట అభినివేశమును త్వరను సూచించును. ప్రాతఃకాలమే గాక మధ్యాహ్నకాలము గూడ విరహోద్దీపకముగానే యుండె ననుట. 'తుహినధారాగృహ'-తుహినశీతలం ధారాగృహమ్ అని విగ్రహము.-మధ్యమపదలోపిసమాసము.

ఉ. తామరసాప్తతామ్రముఖి దంష్ట్రిత విస్ఫుట మల్లి హల్లక
స్తోమరజశ్ఛటాంగక మధుద్యుతితార వియద్ద్రుచంక్రమో
ద్దామ పితృప్రసూ ప్లవగి దైన్యరుతోత్థ రథాంగ పోత చిం
తామయ నిద్రలం బొలసి తాపముసేయఁ దొడంగె నింతికిన్. 87

తా...ఖి-తామరసాప్త=పద్మబంధువయిన సూర్యుఁడనెడి-తామ్ర=ఎఱ్ఱని,-ముఖి=మొగము కలదియు, ద...ల్లి-దంష్ట్రిత=దంష్ట్రలుగా చేయఁబడిన-విస్ఫుట=వికసించిన-మల్లి=మల్లెపువ్వులు గలదియు, హ...క-హల్లక = ఎఱ్ఱగలువలయొక్క-స్తోమ=సమూహముయొక్క - రజః = పరాగము యొక్క-ఛటా=మొత్తమనెడి - అంగక=దేహముగలదియు, మ...ర-మధుద్యుతి=తేనెవర్ణమువంటి వర్ణముగలదైన - తార=నక్షత్రములనెడి - తార=కనుగ్రుడ్లుకలదియు, వి...మ - వియత్=ఆకాశమనెడు-ద్రు=చెట్టునందు-చంక్రమ=భ్రమణమందు-ఉద్దామ=విశృంఖలయును - దైన్యరుత ఉత్థ=దైన్యముతోడి కూఁతతో లేచినట్టి - రథాంగ = జక్కవలనెడి - పోత = శిశువులుగలదియు నైన,-పి...గి - పితృప్రసూ=సాయంసంధ్య యనెడి - ప్లవగి=ఆఁడుఁగోఁతి, ఇంతికిన్=ఆ గోదాదేవికి, చింతా ఆమయ నిద్రలన్ = చింతవలని వ్యాధియనెడి నిద్రలయందు, పొలసి = అగపడి, తాపముసేయఁ దొడంగెన్.

తా.—ఆమెకు సంధ్యావేళకూడ పీడాకరముగానే యుండెను.—స్వప్నమందు క్రోఁతి కనఁబడుట చెఱుపు, అట్లే సంధ్యావేళ ఆమెకు పీడగలిగించినదిగావున క్రోఁతిగా వర్ణింపఁబడి నది. ఎఱ్ఱగలువలపుప్పొడిమొత్తము దానిదేహము, సాయంసూర్యుఁడు దానియెఱ్ఱనిమొగము, మల్లెపువ్వులు దానిపండ్లు, తేనెవన్నె నక్షత్రములు దానికన్నులు, ఆకాశము దానిచెట్టు, అందు అది ప్రసరించుట దానికొమ్మలపై దుముకుట, ఏడ్చుచున్న చక్రవాకములు దానిశిశువులు, ఆమెయొక్క చింతావ్యాధియే ఆమెయొక్క నిద్ర, అందు ఈసాయంసంధ్య తోఁచుట కలలో క్రోఁతి వచ్చుట.—రూపకాలంకారము.

'తామరసాప్త'-సాయంసూర్యుఁడుగాన నెఱ్ఱఁగా కోఁతిముఖమునకు సాటిగానుండును "కియాహో హంసచఞ్చ్వఙ్ఘ్రి శుకమర్కటయో ర్ముఖమ్" శా. క. ల. అని రక్తగణపఠితము. కోఽయం తామ్రముఖః కపిః"అని హనుమంతుం గూర్చి సీతాదేవ్యుక్తి. 'దంష్ట్రిత' యనుటచే 'పిత్ప్రమాప్లవగి' మల్లీరూపదంష్ట్రలను ఇగిలించుచున్న దని భావము. మల్లి సాయంకాలమందు పూచి దంష్ట్రాసామ్యముంబడయును. శృంగారనైషధములో—"చరమసంధ్యాకాలసంఫుల్లమల్లికా। స్తబకపంక్తులతోడ సరసమాడి" అని మామిడిసింగనామాత్యునికీర్తివర్ణనము; 'హల్లక'-'హల్లకం రక్తసంధ్యకమ్'-అమ., హల్లకము కలువజాతిగావున రాత్రియందు (సాయంకాలము మొదలు గానే) వికసించును, వికసించినప్పుడు పుప్పొడిదొరఁగునుగావున హల్లకము చెప్పఁబడినది. ఆ పుప్పొడిపెల్లిదము (స్తోమచ్ఛటా) వ్యాప్తమగును గాన ప్లవగీదేహముగాఁ జెప్పఁబడినది; "అహ్న్యమ్భోజం నిశాయాం వికసతి కుముదం చన్ద్రికా శుక్లపక్షే." సా. ద. ప్రాతస్సాయారంభంబుల కొన్నికొన్నియే నక్షత్రములు మధుద్యుతులుగా నగపడును.—హల్లకపరాగము పిశంగవర్ణము, అదియు క్రోఁతివర్ణమునకు సమమే - 'మధువు' - "హిఙ్గులం మధురత్నాని స్ఫులిఙ్గా హస్తిబిన్దవః" అని రక్తగణపఠితము, మధుద్యుతితార - సంజకెంజాయ వ్యాప్తిచే ప్రథమోదితకతిపయ నక్షత్రములు మధువర్ణములుగా నుండును.—'ద్రు' - "పలాశిద్రుద్రుమాగమాః" అమ. 'దైన్యరుతము'- ఇఁక వియోగము కలుగు ననుదుఃఖముచేత.— "శోకవ్యాధిగదామయాః" - అమ. స్వప్నములో కోఁతిదోఁచినం జెఱుపనుటకు సుందరకాండలో సీతావాక్యము.—"స్వప్నే మయాయం వికృతోఽద్య దృష్టః। శాఖామృగః శాస్త్రగణై ర్నిషిద్ధః." "జనకతనయా తస్యాం శాఖాయాం శాఖామృగ ముద్వీక్ష్య దుఃస్వప్నబుద్ధ్యా చకితహృదయా" అని భోజచంపువు, 'కోక శ్చక్ర శ్చక్రవాకో రథాఙ్గాహ్వయనామకః' అమ.; 'ప్లవగి' - ఆఁడుది గాన శిశువులు చెప్పఁబడినవి. క్రోఁతి చెట్లపై దుముకునప్పుడు పిల్ల తనతల్లి కడుపును పట్టుకొనియుండును. "స్వప్నారిష్టా న్యేవ మామ్నాయన్తే। అథ స్వప్నాః - పురుషం కృష్ణం కృష్ణదన్తం పశ్యతి స ఏనం హన్తి, మర్కట ఏన మాస్కన్దయతి..." పరాశరమాధవీయము. 'సంధ్య' స్త్రీలింగము గావున ప్లవగి యని స్త్రీని జెప్పుట; అంతయేగాని స్వప్నమందు చెట్టను సూచించువిషయములో ఆఁడుఁగోఁతియొక్క విశేష మేమియు లేదు. నిషేధవాక్యములందు మగదానిం జెప్పుట ఆఁడుదానికిని ఉపలక్షకమే.

సీ. పద్మాస్య ప్రతిదిన ప్రత్యూషమును మాన। నియతి మేల్కని, సఖీచయము వ్రాల
హేమపాత్రిక ఝారి ద్రామలకాద్యదిక। స్నానీయవస్తువ్రజంబుఁ గొనుచు,
ధౌతాంశుకంబులు తడి యొత్తులును దేర,। నంతఃపథంబున నరిగి, నిజగృ
హారామదీర్ఘిక ననుసంహితద్రావి। డామ్నాయయై స్నాన మాచరించి,

పర్జనీలేశ పూర్ణ సౌభాగ్యదాంగ । ధూతి చకచక లీరెండతోడ మాఱు
మలయ, నిడువెండ్రుకలగుంపు మలఁచివైచి । వేగ వెడవెడ దడియొత్తి, విధియుతముగ.

పద్మాస్య-పద్మ=పద్మమువంటి-ఆస్య=ముఖముగలదైన గోదాదేవి, ప్రతిదిన ప్రత్యూషమున=ప్రతిదినమును ప్రాతఃకాలమందు, మౌన నియతిన్ - మౌన=పలుకకయుండుటయను - నియతిన్ = నియమముతో (ఎవరితోను ఏమియుం బలుకక), మేల్కాంచి, ముంగలన్=తనయెదుట, సఖీచయము=చెలికత్తెగుంపు (అనఁగా ఆ నలువురు చెలికత్తెలును), హేమపాత్రికన్ = బంగారపుఁ బళ్లెరమందు, హరి...బున్ -హరిద్రా=పసుపు - ఆమలకీ - ఉసిరికపొడుము - ఆదిక=లోనగు - స్నానీయ=స్నానోపయోగములయిన - వస్తు=ద్రవ్యములయొక్క - వ్రజంబున్ = మొత్తమును, కొనుచున్ = చేతఁగొనియు, ధౌత అంశుకంబులున్=ఉదికిన వలిపంబులును, తడియొత్తులున్ = స్నానానంతరము తడితుడుచుకొనుటకు వలసిన వస్త్రములును, తేరన్ = కొనిరాఁగా, అంతఃపథంబునన్= (తోఁటయొక్క) లోపలిత్రోవలో, అరిగి = పోయి, నిజగృహ ఆరామ దీర్ఘికన్ = తనయింటి తోఁటలోని దిగుడుబావియందు, అనుసంహిత ద్రావిడ ఆమ్నాయ ఐ=పఠింపఁబడిన యఱవవేదము కలదై (అనఁగా తిరువాయిమొళ్ళిని పఠించి), స్నానము ఆచరించి=జలకమాడి, పర్జ...లు-పర్జనీ=పసుపుయొక్క-లేశ=ఇంచుకకు-పూర్ణ సౌభాగ్య=సమగ్ర సౌందర్యమును-ద=ఇచ్చునట్టి-అంగ=అవయవములయొక్క-ధూతి=చలనము చేతనయిన - చకచకలు = నిగనిగలు, ఈరెండతోడన్ = ప్రాతఃకాలపు నీరెండతో, మాఱుమలయన్ = ఎదిరించుచుండఁగా (అనఁగా వానిం బోలుచుండఁగా), నిడువెండ్రుకలగుంపున్ = దీర్ఘమయిన కేశపాశమును, మలఁచి వైచి = వెనుకకు కట్టివైచుకొని, వేగ=త్వరత్వరగా, వెడవెడ=కొంచెకొంచెముగా, తడియొత్తి=తడితుడుచుకొని, విధియుతముగన్=శాస్త్రోక్తమార్గమున (ఈ క్రియా విశేషణమునకు అనంతరశ్లోకముతో నన్వయము.)

తా.—ఆ గోదాదేవి ప్రతిదినము వేకువను మౌనముతో మేల్కాన్నదై, సఖులు తన ముందు బంగారుపళ్లెరములో పసుపు, ఉసిరికయటకలి, లోనగు స్నానార్థవస్తువులను, ఉదికిన మడుఁగు వలువలను, తడి తుడుచు వస్త్రములను, కొనిరాఁగా, తమయింటి తోఁటలోనే లోపలి దారిని పోయి అందలిదిగుడుబావిలో ద్రావిడవేదమును పఠించి జలకమాడి, తాఁ బూసికొని స్నానమాడినయించుక పసుపునకు తనదేహప్రభ నిండుసౌభాగ్యము నొసంగుచుండ, తన యవయవముల నుండి తచ్చలనముచేత ఒలయుచున్న నైగనిగ్యము తత్కాలపు నీరెండకాంతిని మించుచుండఁగా కేశపాశమును వెనుకవైపునకుం ద్రోచి, తడియొత్తులతో వడివడిగా తడి తుడుచుకొని, పిమ్మట విధ్యుక్తముగా వక్ష్యమాణముం గావించును.—గీతమందు ఉపమలు.

'ప్రత్యూషమునన్' - 'ప్రత్యూషోఽహర్ముఖంకల్యమ్' - అమ. ఇట *బ్రాహ్మముహూర్తమని భావము. అప్పుడు మేల్కాంచుట సిద్ధికరము-"య దీచ్ఛే చ్ఛాశ్వతీం సిద్ధిం యమ స్యాదర్శనం తథా । సతతం తేన కర్తవ్యో బ్రాహ్మే కాలే ప్రజాగరః । ప్రత్యూషకాలే నిద్రాంచ కురుతే సర్వదాతు యః । అశుచిం తం విజానీయా దనర్హ స్సర్వకర్మసు । బ్రాహ్మే ముహూర్తే యా నిద్రా సా పుణ్యక్షయకారిణీ" అని స్మృతి. సూర్యోదయమునకు ముందరి యరజాములో రెండుముహూర్తములు, అందు తొలిది బ్రాహ్మము, రెండవది రౌద్రము, అని పరాశరవచనము.—నిద్ర లేవఁగానే ఇష్టదైవమును మనస్సున నమస్కరింపవలసినట్లు స్మృతిగావున 'మౌననియతి' వలయును.—

* చూ. రాయవాచకము.

'హేమ పాత్రిక' - నారాయణ ప్రసాదలబ్ధమయిన దైవొశ్వర్యాతిశయము చేత.— దీనింజెప్పుట యుదాత్తాలంకారము. 'ఆమలకి' పంపన్నులు తలయిద్దుకొనుటకు (సీకాయకు బదులు) దీనినే ఉపయోగింతురు.

"తామరదోయిలోఁ దగిలి దాఁటెడుతేఁటులఁ బోలఁ వెన్నెలల్,
వేమఱు చేతులం బిడిచి విప్పి విదిర్చి నఖాంతరంబులం
గోమలలీల దువ్వి తెలిగొజ్జఁగినీ రెడఁ జల్లిచల్లి గం
ధామలకంబు పెట్టె నొకయంగన కాళియనాగభేదికిన్ ".పారి. ఆ. ౨-౧౦.

ఆదిశబ్దముచే సున్నిపిండి లోనగునవి గ్రాహ్యములు. 'ధౌతాంశుకంబులు'- నిన్న ఉతికి ఆఱవైచినవి, ఇది ద్రావిడాచారము. ఆంధ్రులకు నేఁటివేగాని పనికిరావు. 'అంశుక: సూక్ష్మవస్త్రే స్యాద్వస్త్రమాత్రోత్తరీయయోః'-మేదిని.—'అంతఃపథము'.—అంతర్గతమైన పథము అని విగ్రహము; అంతఃపదంబున తెలుపుట పామరజన దృష్టిని పరిహరించుటకు. ద్రావిడవేదపఠనమునకు మహాపావనత్వము చెప్పఁబడినది:—"ద్రవిడోపనిషద్గాథాం పఠత శ్చ ద్విజస్య వై। యోవై పాదోదకం పాతి స పునాతి వసుంధరామ్" 'శ్రుతి స్త్రు వేద ఆమ్నాయః' అమ.

'పర్జనీ' శబ్దము మ్రానిపసుపునకుం బేరు, ఇట లక్షణచే పూఁతపసుపునకే చెప్పఁబడినది; దీనింగూర్చి పీఠికం జూచునది.—'లేశ'-అనుట నాగరకతావిశేషమును సూచించుచున్నది,ఆ దేహమునకు ఎక్కువగా అక్కఱలేమియును సూచితము; "అలంతి—పసుపాడి" అని 39.-'వేగ'-అనంతర కర్తవ్యమయిన పూజాదికమునకు విలంబము కాకుండుటకును, ఆరోగ్యార్థంబును.

ఉ. కుందరదాగ్ర నెన్నొసల గుమ్మడిగింజతెఱంగు పాండుమృ
ద్బిందువుఁ దీర్చి, చెందిరము పేచకిశీర్షముపై బలె న్గటిం
జందుర కావిజీ బమరఁ జల్లని రేయిటి తట్టుపు న్గళి
న్విందులఁ దేల్ప, నూనెముడి వెండ్రుకలు న్దడితావు లీనఁగన్. 90

కుందరదాగ్ర - కుంద = మొల్లమొగ్గలవంటి - రద=దంతములయొక్క - అగ్ర=తుదలుగలదైన-యాదేవి, నెన్నొసలన్-నెఱి=అందమైన - నొసలన్=ఫాలమందు, గుమ్మ...వు-గుమ్మడిగింజ-తెఱంగు = రూపముగల - పాండు = పాండురవర్ణమయిన - మృత్ = మట్టియొక్క - బిందువున్ = బొట్టును, తీర్చి = చక్కఁగా పెట్టుకొని, పేచకి శీర్షముపైన్ = ఏనుఁగుయొక్క కుంభద్వయిమీఁద, చెందిరంబుబలెన్ = సిందూరము వోలె, కటిన్ = నితంబముపై, చందురకావిజీబు = సిందూరవర్ణపు జిలుఁగు వలువ, అమరన్=ఒప్పుచుండఁగా, నూనెముడిన్ =దూముడియందు, చల్లని రేయిటితట్టు పున్గు= రేయిధరించిన మేలిపునుఁగుయొక్క చలువవాసనలు, అళిన్ = తుమ్మెదలను (జాత్యేకవచనము), విందులన్ = ఆతిథ్యములో, తేల్పన్ = తృప్తినొందించుచుండఁగాను [పా. అళుల్ విందులఁదేల], నూనెముడి = నూనెపూసి ముడిచిన - వెండ్రుకలున్ = కేశపాశంబును, తడితావులు = తడివలపులను [పా. వెండ్రుకలన్ - అని, వెండ్రుకలయందు, తడి (కర్త)-తావులు = పరిమళములను], ఈనఁగన్ = వెలువరించుచుండఁగా.

తా.—మొల్లమొగ్గలవంటి దంతాగ్రములు గలదైన యాదేవి అందమయిన ఫాలమునందు విధ్యుక్తప్రకారము నిలువుగా గుమ్మడిగింజయాకారముగా బొట్టు దిద్దికొని, గజకుంభములవలె సిందూరముం బమరినరీతిగా పిఱుందులపై చందురకావివలువ ధరించి, కేశపాశము తడివలపులు చల్ల

యుండఁగా దానిక్రిందినుండి అందు అలందినపుష్ప ఇపుడు స్నానార్ద్రమై చలువవాసనలు గ్రమ్ముచు కురులకు విందు లొసంగుచుండఁగా (గుడికేఁగును అని యనంతరశ్లోకముతో నన్వయము.)

స్వభావోక్తి.—ఉపమలు. "నూనె... ఈనఁగన్" ఈనఁగన్ - గ్రామ్యముగాదు, గౌణ వృత్తిచే మనోహరము.

'కుందరదాగ్ర' - శిఖరిదంతయనుట - "దన్తాశ్శిఖరిణో యస్యాశ్చిరం జీవతి తత్పతిః" - అని సాముద్రికము. 'పాండుమృద్బిందువు' - "మృదులతర గౌరమృద్బిందువదనచంద్ర" - అని స్నానమయిన నలునివర్ణన; -'పాండు' = గౌర, 'పాండుమృత్' = గంగాతీరానీతమైన గోపీచందనాదికము. 'పేచకి'=పేచకముకలది - (కుంభిఅన్నట్లు)-'ఉలూకే కరిణః పుచ్ఛమూలోపాన్తే చ పేచకః'-అమ. 'గుమ్మడిగింజతెలుంగునన్'_తిలకమునకు ఈయుపమానము మహాకవిమార్గసిద్ధము—"గీరుచు గుమ్మడిగాజు నామము దీర్చు" అని కువలయాశ్వవిలాసము 4 (188) [ఇందు 'గాజు' అని 'గింజ' కు ప్రామాదికముగా నుండును.] 'తట్టుపున్గు' - ఈ పదంబును మహాకవిప్రయోగసిద్ధము.—చూ. కువల. 4 (187)

చ. హడపము వీణె కిన్నెర హిమాంబువు నించినగిండి చల్వపా
వడలుఁ గురంగనాభియు జవాదియుఁ దట్టుపునుంగు వీవనల్
మడివిరు లద్దముల్ సురటులుం దెలిదంతపుదువ్వెనల్ మదం
బడర ధరించి యూడిగపుటబ్బురపుం వలిగుబ్బెతల్ దగన్."

'లేయిటి' — ఔపవిభక్తికమును పరికించునది. 'నూనెమడి' — "నిడుదవేనలినూనెమడి వీడఁజిగురాకుఁ బోడఁ దూకు, గార్చిచ్చుఁ గదియు కరణి"_మనుచ.

తే. బోటి గట్టిన చెంగల్వ పూవుటెత్తుఁ
దరు పరిణతోరు కదళి మంజరియుఁ గొనుచుఁ,
బోయి, గుడి నంబి విజనంబుఁ జేయఁ జొచ్చి
మ్రొక్కి వేదికఁ బలువన్నె ముగ్గు వెట్టి. 91

కట్టిన చెంగల్వ పూవుటెత్తు = ఆ దేవి తాను స్వయముగా గ్రుచ్చిన యెఱ్ఱగలువపూవుల దండను, తరు పరిణత ఉరు కదళీ మంజరిని=చెట్టునం బండిన పెద్ద యరఁటి గొలను, బోటి=చెలి, కొనుచున్ = తేఁగా, పోయి=తా నేఁగి, గుడి=కోవెలను, నంబి=అర్చకుఁడు, విజనంబు సేయన్ = జనులు లేని దానినిగా నొనర్పఁగా, చొచ్చి = లోపల ప్రవేశించి, మ్రొక్కి=స్వామికి నమస్కరించి, వేదికన్=తిన్నెయందు, పలువన్నె ముగ్గు = పెక్కువర్ణములు గలదైన రంగవల్లిని, పెట్టి = రచించి (అని అనంతర పద్యముతో నన్వయము).

తా.—గోదాదేవి తాను రచించిన హల్లకమాల్యమును, చెట్టునం బండిన పెద్దయరఁటి గొలను, తనచెలి కొనిరాఁగా, గుడికిఁబోయి, అంత నట నంబి గుడిలో మఱియెవ్వరును లేనియట్లు చేయఁగా స్వామికి నమస్కరించి, తిన్నెయందు పంచవర్ణముల ముగ్గులు పెట్టును.

'చెంగల్వ'_తామరలం గ్రుచ్చుట కింకను అవకాశము లేనందునను, ప్రాతఃకాలము కావున హల్లకము లింకను ముకుళించుకోనందునను, అవిస్వామికి గ్రాహ్యములేగావునను, చెంగల్వదండ సర్పించుట.— 'తరుపరిణత' - చెట్టునంబండినపండు మధురతరము. 'ఉరు'- భగవత్ప్రీత్యతిశయ

ర్ణము. 'కదళిమంజరి'_ఇట 'కదళి' యను పాఠమున ఇకారమునకు గతి కనఁబడలేదు; 'కబ్దపూ కదళి' అని; "నదిసుత గురుకర్ణ శల్యనాగపురీశుల్"_అను పాదమున_"నదీజగురు" అనియాట బతిఘఁ డగియుండుటంబట్టి, దానిని ప్రమాణీకరించి "కొన్నియెడల దీర్ఘసమాసములందు జెప్పవలె హ్రస్వమగును." అని కల్పించుకొనుట సమంజసము కాదని కొందఱిమతము.—'కదళ' పాఠము నర్థము—

"కదళా కదళీ పృశ్న్యాం కదళీ కదళీ పునః
రమ్భాభృక్షే చ కదళీ పతాకా మృగభేదయోః" - మేదిని.

మ్రుగ్గులు వెట్టుట లోనగునది భగవత్కైంకర్యము. 'పూవు పెత్తు' - టుగాగమము 'నెత్తురు బేటు' వందుంబోలె. 'కొనుచు' అను పాఠమున దేవి మోచునదియు బోటి చేయునదియు నగును, సమంజసము కాదు.

తే. కపిలగవి సర్పిఁ బృథుదీప కళిక దీర్చి। ద్వ్యయముతో వక్షమునఁ గల్వాదండ సేర్చి
యగరు ధూపంబు లిడి శర్క రాజ్యయుక్త।హృద్యకదళీఫలాళి నైవేద్య మొసఁగి.

క...ర్పిఁ_కపిలగవి=పుల్లావుయొక్క_సర్పిఁ=నేతితో, పృ...కఁ - పృథు=దొడ్డ-దీప కళికఁ=దీపపుమొగ్గను, తీర్చి=రచించి, ద్వ్యయముతోఁ = ద్వ్యయమంత్రోచ్చారణపూర్వకముగా, వక్షమునఁ=స్వామియురమందు, కల్వాదండఁ = తాను గ్రుచ్చిన యా చెంగల్వసరమును, చేర్చి= అర్పించి, అగరుధూపంబుఁ = అగరుతోడి ధూపమును, ఇడి=పెట్టి, శర్క...ళిఁ - శర్కరా = చక్కెరతోను - ఆజ్య=నేతితోను - యుక్త=కూడుకొన్న - హృద్య=మనోహరమయిన-కదళీఫల= అరఁటిపండ్లయొక్క - ఆళిఁ =వరుసను, నైవేద్యము ఒసఁగి = నివేదనగావించి.

'కపిల' - "మొదవులలోపలం గపిలవరిష్ఠ" - బాల. వ్యా. కావున తద్ఘృతముతో చేసినం బుణ్యమెక్కుడు. అట్లే పృథుత్వము చేతను. 'ద్వయము' - 2 (87) టీకం జూ. అగురు - రూ. అగరు 'సర్పి' సర్పిస్-శబ్దము.

క. ఖండిత పూగీ నాగర। ఖండంబులు ఘన శశాంక ఖండంబులచే
హిండితమగు తాంబూల। మఖండస్థిరభక్తి నొసఁగి కదలి చెలులతోఁ. 93

ఖండి...లు - ఖండితపూగీ = తునకలుగావించిన వక్కలును (అనఁగా పోకచెక్కలును)- నాగర=సొంటియొక్క-ఖండంబులు=తునియలును, ఘన...చే-ఘన=పెద్ద-శశాంక=కర్పూరపు - ఖండంబులచేఁ=తునియలచే, హిండితము=వ్యాప్తము (అనఁగా వానితోఁగూడినది-తన్మిశ్రము), అగుతాంబూలము=ఐనతాంబూలమును, అఖండ స్థిర భక్తిఁ=సంపూర్ణ నిశ్చల తాత్పర్యముతో, ఒసఁగి=స్వామి కర్పించి, చెలులతోఁ, కదలి=తరలి (అని తరువాతి కన్వయము,)

తా.—ఆమె పోకచెక్కలను సొంటితునియలను కర్పూరపుఁజెక్కలతో కలిపిన తాంబూలమును స్వామి కర్పించి, చెలులతోఁగూడి తరలెను.

'ఖండితఖండంబులు' అనుచో పౌనరుక్త్యము గాదా? 'పూగః క్రముక బృన్దయోః'-అను. క్రముకవాచక పూగశబ్దము స్త్రీలింగంబునుం గలదు. "పూగీఫలసమాయుక్తం నాగవల్లీదళైర్యుతం। కర్పూరచూర్ణసంయుక్తం తామ్బూలం ప్రతిగృహ్యతామ్". పూగఫల నాగరఖండ కర్పూరఖండ తాంబూలదళముల సమాహారమునకును తాంబూల మనిపేరు—"నాగరం ముస్తకే శుణ్ఠ్యాం విదగ్ధనగరోద్భవే -" మేదిని. 'శశాంక' - 'ఘనసార శ్చన్ద్రసంజ్ఞః'-అను. ఇందువలన

చంద్రుని పేరు లన్నియు కర్పూరమునకుం జెల్లును.—'హిండితము' - దీనింగూర్చి పీఠికం జూచునది.—ఈపద్యమున పూర్వముద్రణములలో "హింఠితములు గావించి య। ఖండస్థిర" - అని యున్నది; ఆ పాఠములో ఆమె ఒసఁగినది 'తాంబూల' మన్నమాట లేదు.

తే. చెలువ గర్భగృహ ప్రదక్షిణముఁ జేసి, వినతయైమౌళి శఠకోపమును ధరించి
చరణతీర్థముఁ గొని తత్ప్రసాదలబ్ధ, మయిన మాల్యముఁదాల్చి గేహమునకరుగు.

చెలువ = గోదాదేవి, గర్భగృహప్రదక్షిణము చేసి = స్వామి యుండెడు గృహమును వలగొని, వినతయై = వంగినదై, మౌళిన్ = శిరమునందు, శఠకోపమును ధరించి = శఠకోపమును స్వీకరించి, చరణతీర్థము గొని = స్వామియొక్క పాదతీర్థమును పుచ్చుకొని, తత్ ప్రసాదలబ్ధ మయినమాల్యమున్ = స్వామియొక్క యనుగ్రహముచే ప్రాప్తమయిన పూదండను, తాల్చి, గేహమునకున్ = ఇంటికి, అరుగున్ = పోవును.

క. ప్రతిదినము నిట్లు చనియ। చ్యుత పూజ యొనర్చి వచ్చి సుదతి వియోగ
చ్యుతధైర్య యగుచు నయ్యదు। పతిగుణములు ద్రవిడభాషఁ బాడుచునుండున్.

అచ్యుత = వడపెరుంగోవిలుడయరుయొక్క... సుదతి = ఆయింతి, వియోగ చ్యుతధైర్య = విరహముచేత జాఱిపోయిన దిట్టతనము గలది; అయదుపతి = యాదవనాథుఁడయిన యాహరియొక్క.

ఆమె శ్రీకృష్ణునింగూర్చి తిరుప్పావై నాచ్చియార్ తిరుమొழி అను ప్రబంధములను రచించి పాడినది:—

"గోపికాభావ మాస్థాయ తద్వ్రతార్థప్రకాశకమ్
ప్రబన్ధం ప్రాహ సా గేయం త్రింశద్గాథాభి రుజ్జ్వలమ్,
కామేన భూయసా భూయో గోదా చక్రే యథాశ్రుతమ్
గాథాద్విగుణసప్తత్యా ప్రబన్ధం రసబన్ధురమ్."
"కన్యయా విష్ణుచిత్తస్య కలితాఽభూత్ కృతిద్వయీ
జన్యధ్వ ఖేదనోదాయ జగదుజ్జీవనాయ చ." - దివ్యసూరిచరితము.

వ సం త ర్తు వు

తే. మొదల నాముక్తమాల్యద మదనతాప
తరణి పెనువెట్ట వేఁగిన దక్షిణాశ
మత్కృతోష్మకుఁ దుదముట్ట మాఁడు ననుచుఁ
దొలఁగె నవ నుత్తరాశకుఁ దొలఁగెఁ దరణి. 96

తరణి = సూర్యుఁడు, మొదలన్ = అప్పటికే, ఆము...ట్టన్ - ఆముక్త = తాను ధరించిన - మాల్య = దండను - ద = శ్రీహరికి ఇచ్చునదైన యా యమ్మవారియొక్క - మదనతాప = కామజ్వర మనెడి - తరణి = సూర్యునియొక్క - పెనువెట్టన్ = బలువేఁడిచేత, వేఁగినదక్షిణ ఆశ = తపమైన దక్కినదిక్కు (మంచిదిక్కనుటయు), మత్ కృతఊష్మకున్ = నాచేత (అనఁగా సూర్యునిచేత) చేయఁబడినవేఁడికి, తుదముట్టన్ = నిశ్శేషముగా, మాఁడున్ అనుచున్ = కాలిపోవునని వెంచిన

నాఁడై, తొలఁగెన్ అనఁగా = దక్షిణదిక్కును విడిచి పోయినాఁడో యనునట్లుగా, ఉత్తర ఆశకున్ = ఉత్తరదిక్కునకు, తొలఁగెన్ = వెడలిపోయెను.

ఉత్తరాయణవర్ణనము.—సంవత్సరములో సూర్యుఁడు ఆఱుమాసములు నిరక్షరేఖనుండి ఉత్తరమునను ఆఱుమాసములు దక్షిణమునను సంచరించును. ఆ సంచారమునకు ఉత్తరాయణము దక్షిణాయనము, నని సంజ్ఞలు. మకరసంక్రాంతి మొదలుకొని ఉత్తరాయణము: కర్కాటక సంక్రాంతి మొదలుకొని దక్షిణాయనము.

తా.—అప్పుడు ఉత్తరాయణము వచ్చెను. సూర్యుఁడు ఉత్తరదిక్కునకు పోయెను. అది యెట్లుండె ననఁగా:—'దక్షిణాయనము, చల్లనికాలము, అట్టికాలములోనే ఆముక్తమాల్యదాదేవి యొక్క విరహమహాతాపముచేత ఈ దక్షిణదిక్కు వేఁగియున్నది. ఇఁక రాఁగలది వేండ్రపుఁ గాలము, అప్పుడు నాకు వేఁడి ఎక్కువ, అప్పుడు ఆవిరహతాపమునకు నా వేఁడియుం దోడ్పడి ఈదిక్కు మిగులు లేకుండ మాడిపోవును అని తలంచుకొని సూర్యుఁడు ఆచెఱుపును మాన్పుటకై ఆదిక్కును వదలిపోయినాఁడో యనునట్లుగా ఉత్తరాశకుం బోయెను. రూపకోత్థాపితఫలోత్ప్రేక్ష.

దక్షిణశబ్దమునకు మంచిస్వభావము గలదియు నర్థముగావున ఆదిక్కుయొక్క మంచితనముచేత సూర్యుఁడు దానిపై కనికరించె నని స్వారస్యము. 'ప్రాచ్యవాచీ ప్రతీచ్యస్తాః పూర్వదక్షిణపశ్చిమాః'-'దక్షిణే సరళోదారౌ,' 'ఆశా దిగతితృష్ణయోః'-'ద్యుమణి స్తరణి ర్మిత్రం చిత్రభాను ర్విభావసుః-'అమ.

'ఉత్తరఆశకున్'=దక్షిణదిక్కు కాలిపోకయుండునుగదా యని పిమ్మటికి ఆస వహించుటకుఁగాను, అని స్వారస్యము. 'తాపతరణి'-అనుటచే ఆమె తాపము సూర్యతుల్యముగా నుండె ననుట. ఇరువురు తరణులలో ఒకఁడు తగ్గుట దక్షిణదిక్కునకు మిక్కిలి క్షేమకారి యని స్వారస్యము.— 'ఊష్మకున్-ములోపమునకు గతి చరితాదులకుంబోలె. వేఁగుటకును 'కుదమట్టమాఁడుట' కును తారతమ్యమును అరయునది; ఒకతరణికి 'వేఁగును', ఇరువురు తరణులకు 'మాఁడును' అని భేదము. విరహతాపము అంతమిక్కుటముగా నుండె నని భావము.

చ. తెలియఁగ వచ్చె నట్టితఱిఁ దిగ్మకరుండు ధనాధిపాశకై
తొలఁగినకారణం, బతివ దుర్వహ దీర్ఘవియోగవహ్ని పె
ల్లలమిన తద్దిశం దగిలి నట్టి తనూష్మ ఘనీభవన్మహా
జలమయశంకర శ్వశుర శైలము కోనల చల్వఁ దీర్చుకోన్. 97

తిగ్మకరుండు= వేఁడివెలుఁగు (అనఁగా సూర్యుఁడు), అట్టితఱిన్ = ఆ సమయమందు, ధనాధిప ఆశకై =కుబేరుని దిక్కునకు (అనఁగా ఉత్తరదిక్కునకు), తొలఁగిన కారణంబు= వెడలిపోయినందులకుంగల నిమిత్తము, తెలియఁగవచ్చెన్ =బోధపడినది. అతివ దుర్వహ దీర్ఘ వియోగవహ్ని= అవనలాయొక్క ఓర్వరాని చిర విరహాగ్నియొక్క, పెల్లు = అతిశయము, అలమిన తత్ దిశన్ = కమ్ముకొన్నట్టి యాదక్షిణదిక్కునందు, తగిలినట్టి - తను ఊష్మన్ = తనకు (అనఁగా సూర్యునికి) సోఁకినదైన మేనికాఁకను, ఘనీ...ల్వన్ - ఘనీభవత్ = గడ్డకట్టుచున్న - మహాజలమయ = నీటిపెల్లుయొక్క మాఱురూపమయిన - శంకర శ్వశుర శైలము = ఈశ్వరుని మామయైన పర్వతము (హిమవంతుని) యొక్క - కోనల = మఱుఁగు ప్రదేశములయొక్క - చల్వన్ = శైత్యముచేత, తీర్చుకోన్ = తీర్చుకొనఁ గోరుట (యే ఆ నిమిత్తము.)

తా.—వేఁడివెలుఁగు అప్పుడు దక్షిణాశను వదలి ఉత్తరాశకుం బోయినందులకుం గలిగిన నిమిత్తము, ఆహా తెలియవచ్చినది. ఆయమ్మవారి విరహతాపము వ్యాపించిన దక్షిణదిక్కునందు తానుండినందున ఆమెదేహతాపము తనకు సయితము తగులఁగా ఓర్వలేక అతఁడు దానిబాప్పు కొనుటకుఁ గాను పలాయితుఁడై కరడుగట్టినజలమే అయిన హిమవత్పర్వతంపు మంచుఁగుఁ బ్రదేశములలో, పడి దొరలుటకై యట్లు పోయినాఁడు.—ఫలోత్ప్రేక్ష.

ఆమెయొక్క వియోగజనితదేహతాపము సూర్యునికి, తానే వేఁడివెలుఁగయినను, తాను భరింపలేనంత వేఁడిగానుండె నని తెలుపుటకు 'తిగ్మకర' శబ్దప్రయోగము, తిగ్మ=తీక్ష్ణములయిన-కరుండు=కిరణములుగలవాఁడు. 'ధనాధిపాశ'-ధనాధిపుఁడు కుబేరుఁడు, అతఁడేలుదిక్కు ధనాధిపాశ, అదే ఉత్తరము:—'ఇన్ద్రో వహ్నిః పితృపతి ర్నైరృతో వరుణో మరుత్ । కుబేర ఈశః పతయః పూర్వాదీనాం దిశాం క్రమాత్'-అను.

'శోష'-ప్ర. శోణః-'ఊష్మణ'-ములోపము. చరితాదికార్యము. 'జలమయః'=జలస్య వికారః-'ఉత్తరదిక్కు'-'హిమాలయము' అనక 'ధనాధిపాశ'-'శంకరశ్వశుర శైలము'-అను టయందు విశేషమేమన:—కుబేరుని సిఫారసుచేత ఈయనను శంకరుఁ డవలంబించును, ఆయనకు కుబేరుఁడు సఖుఁడు గావున, ''కుబేర స్త్ర్యమ్బకసఖః''-అను. శంకరుని సిఫారసుచేత ఆయన మామ మంచుకొండ ఈయనకు తాపమార్చుకొనుటకు చోటిచ్చును; అని స్వారస్యము. మొదల కుబేరుఁ డేల ఈయన నవలంబించును? అని యాక్షేపమేని, ఈయన ఆరోగ్య మిచ్చువాఁడు-''ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేత్'' అని స్మృతి, మఱి కుబేరుఁడు ఆరోగ్యవిషయములో కొదువ గలవాఁడేగదా; కనుక ఆరోగ్యాశచే కుబేరుఁడు ఈయన నవలంబించును; అని సమాధానము. ఇందువలన ఎల్లవారికి ఆరోగ్యమీఁగలవాఁడు సయితము ఆరోగ్యార్థము పరుగులిడునట్లు చేసినట్టిది అది యెంతతాపమో అని తదతిశయము స్ఫురించుచున్నది.

తే. కినిసి వలఱేఁడు దండెత్తఁ గేతు వగుట
మీన మిలఁ దోఁచు టుచితం బ, మేష మేమి
పని యనఁగనేల? విరహాఖ్యఁ బాంథయువతి
దాహమున కగ్గి రాఁగఁ, దత్తడియు రాదె?. 98

కినిసి = విరహులమీఁద కోపం బూని, వలరాజు (పా. వలఱేఁడు) = మదనుఁడు, దండెత్తన్ = దాడివెడలుడు, కేతువు = అతనిటెక్కెము, ఔటన్ = అయినందున, ఇలన్ = భూమిలో, మీనము = మత్స్యము (మీనరాశి యనియు), తోఁచుట = అగపడుట, ఉచితంబ = న్యాయ్యమే, మేషము = మేఁక (మేషరాశి), ఏమిపని = ఎందులకు వచ్చినది, అనఁగనేల = అనియడుగ నక్కఱ లేదు, అగ్గి = వహ్ని, విరహ ఆఖ్యన్ = వియోగమనెడు పేర; పాంథయువతి దాహమునకున్ = వియోగినులైన గుబ్బెతలను చూడుటకు, రాఁగన్ - తత్తడియున్ = అగ్నికిగుఱ్ఱమయిన మేషము కూడ, రాదె = రాదా, (గుఱ్ఱము నెక్కి రాకు వచ్చు ననుట).

తా.—సూర్యుఁడు ముందు మీనరాశిలోను, పిమ్మట మేషరాశిలోను, ప్రవేశించుటయే ముందు మీనరాశి వచ్చుటగాను, పిమ్మట మేషరాశి వచ్చుటగాను, చెప్పఁబడును. ఉత్తరాయణము వచ్చినప్పటినుండి క్రమముగా మదనునికి బల మెచ్చిన దనియు తత్కృతవిరహబాధ దుస్సహ మయిన దనియు భావము. మదనుని టెక్కెమున మీన ముండుటను, అగ్నికి వాహనము మేషము

ఉత్తరాయణమందు మీనమేషరాసులువచ్చును (అనఁగా రవి మీనమేషరాసులం జొచ్చును); తనపెక్కు మెత్తి దాడివెడలుట ఆచారము, కావున మీనోదయమునకు కారణముకలదు, అట్లే రాజు గుఱ్ఱమునెక్కి వచ్చుట కలిగినదే కావున, విరహ మను పేరియగ్ని తనవాహనమయిన మేషము నెక్కి వచ్చినాఁడు.—మీనమేషరాసుల యుదయములకు కారణము కానట్టి మదన వైశ్వానరాగమనములను కారణములనుగాఁ జెప్పినాఁడు, కావున హేతూత్ప్రేక్ష, వాచకము అప్రయుక్తము గాన గమ్య;

"కేతు ర్గ్రహే ధ్వజే చిహ్నే కిరణోత్పాతవహ్నిషు"-నానా. పాంథుఁడనఁగా ఎప్పుడును దారినడచుచుండువాడు,—"పన్థానం నిత్యం గచ్ఛతి" అని విగ్రహము. "పన్థో ణ నిత్యమ్" అని సూత్రము. అట్టివానిభార్య ఎప్పుడును వియోగినియే గదా. అందులోను యువతి యాయె నేని దాని దుఃఖము చెప్పవలయునా? కడమ ఋతువులకన్న వసంతము కామోద్దీపకతరముగాన వసంతమున మదనుఁడు దండెత్తునట్లు కవి రచించినాఁడు—ఇలన్ = ఇలనున్నవారి కగపడుటచేత ఇలందోఁచి నట్లు చెప్పినాఁడు, అంతియకాని మీనమేషము లనెడు నక్షత్రరాసులు భూగతములుకావు. ఇట దండెత్తుటయు దహించుటయు క్రమముగా మీనమేషమాసములయందుఁ జెప్పఁబడినవి. పాంథ భార్య మీనమాసమంతయు వేచినది. పాంథుఁడు రాఁడాయెను, ఇఁక మేషములోను ఆమెకు దాహముకాక మఱియేమున్నది.

చ. ప్రియ పరిరంభణ ద్రఢిమపె ల్లిఁక నామని వచ్చి చేయుఁగా
వ్యయ మని సీతునంద చెలువ ల్పెదవు ల్దడుపంగ వచ్చెఁ దా
రయమునఁ బేర్చి యా ఋతువు రాఁ జలి విచ్చి తొలంగి ర య్యవ
స్థ; యుచితమే కదా 'విపది ధైర్య' మనం జనుమాట యింతకున్. 99

ఇఁకన్ = ఇటుతర్వాత, ఆమని = వసంతుఁడు (పా. చైత్రుఁడు), వచ్చి, ప్రియ...ల్ల - ప్రియ = వల్లభులయొక్క - పరిరంభణ = కౌఁగిలింతయొక్క - ద్రఢిమ=బిగువుయొక్క-పెల్లు=అతి శయమును, వ్యయము సేయుఁగా = పోఁగొట్టునుసుమా, అని = అనుభయముచేత, సీతునంద = చలి కాలమందే, చెలువల్ = ఇంతులు, పెదవుల్ తడుపంగన్ =దిగులుపడుచుండఁగా (చలికి చీలినపెద వులను నాలుకతో తడుపుకొనుచుండఁగా అనియు), ఆఋతువు = వసంతర్తువు, రయమునన్ =వడి గా, తాన్ =తాను, పేర్చి=విజృంభించి (మలయమారుత కోకిలకూజిత భృంగరావ పుష్పదళంబు లతో నమట,) వచ్చెన్ = అరుదెంచెను, రాన్ = వచ్చినంతట, చలి విచ్చి = భయము తీఱి (చలి లేనందున అనియు,) అయ్యవస్థ = ఆ పెదవులు తడుపుచుండుటనుకిని, తొలంగిరి = మానిరి, ఇంత కున్ =ఇందులకు, విపది=ఆపదవచ్చినప్పుడు, ధైర్యమ్=ధైర్యమూనవలయును, అనన్ చనుమాట = అను ప్రసిద్ధసూక్తి, యింతయున్ = మిక్కిలి, ఉచితమేకదా = యుక్తమేకదా.

తా.—చలికాలములో ఇంతులు 'ఇటుపిమ్మట వసంతర్తువు వచ్చును, చలిచేత నిప్పుడు లభించుచున్న ప్రియగాఢాలింగనములు అప్పటిపెట్టదినములలో సడలుబడిపోవును', అని భయ ముచే పెదవులు తడుపుచుండిరి. ఇట్లుండఁగానే ఆఋతువు పూర్ణవిజృంభణతో రానే వచ్చినది. అంతట, ఆ యాపత్కాలమందు భయపడినయాయింతులు అయ్యాపద వచ్చినపిమ్మట ధైర్యమే అవ లంబించి, పెదవులు తడుపుట మానిరి. విపత్తువచ్చినప్పుడు ధైర్యమవలంబింపవలసిన దను సూక్తి కదుదొడ్డదికదా - శ్లేషోత్థాపితమయిన యర్థాంతరన్యాసాలంకారము.

పెదవులను నాలుకతో తడుపుకొనుట భయముచేతనుం గలుగును. కవి చలికార్యమును భయకార్యముగా చమత్కరించినాఁడు, చలి వచ్చుట యన భయము తీఱుటయు శీతర్తువంత మొందుటచే వెట్టదినములు వచ్చుటచే చలిపోవుటయు, ఇట కవి ఋత్వపగమకార్యమును భయాపగమకార్యముగా చమత్కరించినాఁడు.—'పరిరంభణము'-'పరిరమ్భః పరిష్వఙ్గః సంశ్లేష ఉపగూహనమ్'-అమ. 'ద్రఢిమ' దృఢముయొక్క భావము,- నకారాంతము- ఇమని చ్ప్రత్యయాంతము - రూ. ద్రఢిమము_సీతు. రూ. సీతువు, ప్ర. శీత. "అపారంబిడుఁ సీతునఁ "-1 (82); "సృష్టబహువ్రణంబయిన సీతునకళ్కి"5 (100); వ్యయము సేయు=వ్యయించు; ఆ ఋతువు-"ఋగ్వర్ణంబులు రలతుల్యంబులు" - బా. వ్యా.—"విపది ధైర్యమ్":—"విపది ధైర్య, మ థాభ్యుదయే క్షమా। సదసి వాక్పటుతా, యుధి విక్రమః, యశసిచాభి రుచి, ర్వ్యసనం శ్రుతౌ। ప్రకృతిసిద్ధ మిదం హి మహాత్మనామ్" అని సంపూర్ణవాక్యము.

ఉ. సృష్టబహువ్రణం బయిన సీతున కళ్కి నిజోష్ఠపల్లవో
చ్ఛిష్టముఁ గొన్న దిమ్మధు వి సీయన కింతులు మోవిఁ దన్మధూ
చ్ఛిష్టముఁ గొన్న యొచ్చె మఱఁ జేసిన, వారు కృతం బెఱింగి వి
స్పష్టముగా నొనర్చిరి వసంతున కూఱట దోహదంబులన్. 100

ఇంతులు = మగువలు, సృ...కన్ - సృష్ట = చేయఁబడిన _ బహు = పెక్కు - వ్రణంబు = గాయములుగలది (అనఁగా మోవియందు పెక్కుగాయములు కావించినట్టిది), _ యిన సీతునకున్ = అయినట్టి చలికి, అళ్కి - వెఱచినవారై - నిజ...మున్ _ నిజ = తమదైన - ఓష్ఠపల్లవ = మోవిచిగురుయొక్క - ఉచ్ఛిష్టమున్ = ఎంగిలిని, ఇమ్మధువు = ఈతేనె, కొన్నది = అనినది, ఇసీ=ఇస్సీ. అనక= అనిరోయక, మోవిన్ = తమ పెదవియందు, తత్ మధుఉచ్ఛిష్టమున్ = ఆతేనెయొక్కయెంగిలి (మైనము ననుట), కొన్నయొచ్చెము = గ్రహించినహీనతను, అఱఁజేసినన్ = (వసంతుఁడు) పోఁగొట్టఁగా, వారు = ఆస్త్రీలు, కృతంబు = వసంతుఁడు చేసినయుపకారమును, ఎఱింగి = చక్కఁగా మనస్సున భావించి, వసంతునకున్ = ఆమనికి, ఊఱటన్ = విశ్రాంతికలుగునట్లుగా, దోహదంబులన్ = పుష్పోత్పాదనక్రియలను, విస్పష్టముగాన్ = స్ఫుటముగా, ఒనర్చిరి = కావించిరి.

తా, _ చలికాలమున స్త్రీలు పెదవులందు చలివలనిపగుళ్లకు నివారకముగా మైనము పూసికొందురు. మైన మన మధూచ్ఛిష్టము _ [మధూచ్ఛిష్టం తు సిక్థకమ్' అమ. 'మయినము' తేనెం గొనఁగా మిగిలినతేనెపెఱ గావున దానికి మధూచ్ఛిష్ట మని పేరు. "మదనాః సిక్థ దుత్తూర వసన్త ద్రుమ మన్మథాః" - నానా.—"మదన _ పు. ఇదిమైనమునకు ఉమ్మెత్తచెట్టునకును, వసన్తర్తువునకును, మ్రంగచెట్టునకును, మన్మథునకును పేరు." — అని వాండారిపాపనశాస్త్రులవారిటీక:] అనఁగా తేనె యెంగిలి, మఱి యాతేనెయెట్టిదన, తాము పానముసేయునపుడు తమమోవియెంగిలిచే మధురిమం బొందినట్టిది. అట్లు అది తమయెంగిలి దిన్నదై యుండ, దానియెంగిలిం దాము మరల పెదవులందు స్వీకరించుట ఆయింతులకు మిక్కిలి లజ్జాకరముగాదా. ఇంతలో వసంతర్తువు వచ్చి చలిని పోఁగొట్టును, మఱి పెదవులు పగులవు; కావున మఱి పెదవులకు మైనముం బూసికో నక్కఱలేదు, ఆవిధముగా మైనమును మాన్పించి, దానిందాల్చెడు నవమానమును తమకు వసంతుఁడు తప్పించినందులకుఁగాను, వారు కృతజ్ఞత గలవారై అతనికి విశ్రమముకలుగునట్లుగా చెట్లను పూవం జేయుటయనెడి యతనిపనిని, తాము పాద తాడనాదిదోహదములచేత నెఱవేర్చుచున్నారు. ఆశ్చర్యాలంకారము.—

‘‘అన్యోన్యోపకృతియె యు। న్యోన్యము కవిచేత నృపతి యశముఁ గవి నృపుచేతన్.’’ అలం.

‘‘మధు మద్యే పుష్పరసే క్షౌద్రేఽపి’’ - అమ. ఇంతులు చలికాలమున మావియందు మైనముం దాల్చుటయు వసంతము రాఁగానే మానుటయు ప్రసిద్ధము:—కర్పూరమంజరి ౧-వ జవనికాంతరము.

ఛా.—‘‘బిమ్బోష్ఠే బహుళం న దదతి మదనం, నో గన్ధతైలావిలా
వేణీ ర్విరచయన్తి, దదతి న తథాఙ్గేఽపి కూర్పాసకమ్,
యద్బాలా ముఖకుఙ్కుమేఽపి ఘుసే వర్తన్తే శిథిలాదరాః
తన్మన్యే శిశిరం వినిర్జిత్య బలాత్ప్రాప్తో వసన్తోత్సవః.’’

‘దోహదంబులన్.’—

‘‘తరుగుల్మలతాదీనా మకాలే కుశలైః కృతం,
పుష్పాద్యుత్పాదకం ద్రవ్యం దోహదం స్యాచ్చ తత్క్రియా.’’

ఆ క్రియలు దశవిధదోహదములు:-ఎట్లన:—

‘‘అశోక శ్చరణాహత్యా, వకుళో ముఖసీధునా,
ఆలిఙ్గనా త్కురవకః, సిన్దువారో ముఖానిలాత్,
కరస్పర్శేన మాకన్దః, ముఖరాగేణ చమ్పకః,
గీత్యా ప్రియాళు ర్నితరాం నమేరు ర్హాసితేన చ’’

‘ఒచ్చెము’ = పొచ్చెము-ప్ర. పుచ్ఛమ్.

మ. మునుపే చంద్రబలంబు గల్గి మలయంపుంగమ్మలేగాడ్పుఁదే
రున నేతెంచు లతాంత బాణునకు సూర్యుండు న్మహిం గ్రొత్తగా
ననుకూలించెఁ జలంబున న్విరహిణీప్రాణాపహారంబు సే
యన యూహించు విధాత కృత్య మది యేలా మాను నెప్పట్టునన్? 101

మునుపే = మొదలనే, చంద్రబలంబు = గ్రహసంచారవశమునైన చంద్రబలము-కల్గి=కలవాఁడై (చంద్రమిత్రుఁడగుటచేతను చంద్రునియందు కలవాఁడై అనియు), మల...రునన్ - మలయంపున్=మలయగిరిదైన (మలయగిరినుండి వచ్చుచున్న)-కమ్మ=పరిమళవంత మైన-లేగాడ్పు=మందమారుతమను - తేరునన్=రథమందు, ఏతెంచు లతాంత బాణునకున్ = వచ్చుచున్న పూవిల్తునికి, సూర్యుండున్ = సూర్యుఁడుకూడ, మహిన్=భూమిలో, అనుకూలించెన్=సాయపడెను, (గ్రహగతిచే ననుకూలుఁడాయెను - శిశిర ఋతువునలేని తైక్ష్ణ్యమును ఇప్పుడు పొంది దాహకుఁడాయెనను టయు), చలంబునన్ = పగపట్టి,-విరహిణీప్రాణ అపహారంబు = వియోగినులయొక్క ప్రాణముయొక్క హరణమును, చేయన = చేయుటకే, ఊహించు విధాత కృత్యము = ఉద్యోగించుచున్న బ్రహ్మయొక్క పని, అది, ఎప్పట్టునన్=ఏ సమయానమైనను, ఏలా తప్పున్=తప్పక నెఱవేరును.

తా.—ఏదైనను కార్యము తల పెట్టుకొన్నవారికి గ్రహగతి ప్రకారము చంద్రబలము లేక అది సిద్ధింపదు. ప్రకృతమందు విరహిణీబాధనమునకుం దొడంగిన మన్మథుని చెచ్చెలియగుటంబట్టి చంద్రుఁడు తనబలముతో తోడ్పడుట సిద్ధము.—అదియే గ్రహసంచారరీతిచేత నయిన చంద్రబలముగా నిటం జెప్పఁబడినది. ఇదియుం గాక శిశిర ఋతువునందు సూర్యచంద్రులు మంచుమూలముగా మందప్రకాశులై యుందురు. ఇప్పుడు-అనఁగా - వసంతములో, మంచడంగుటంబట్టి,—ఉగ్ర

సూర్యునకు తేజ మెచ్చునుగావునను, చంద్రుఁడు వియోగులను క్రాఁచువాఁ డగుటంబట్టియు చంద్రునిబలము మన్మథునికి ఇనుమడి యైనది. ఇట్లు చంద్రసహాయసంపదగలవాఁడై మదనుఁడు విరహిణులపై వారికి దుస్సహ మయినమందమలయానిల మనెడి తేరిని నెత్తావితోడిదానిని ఎక్కి దాడిసరలినాఁడు; అట్టి యాతనికి పాపగ్రహమయిన సూర్యుఁడుకూడ, శిశిరఋతువులో మందతేజుఁడై యుండినవాఁడు, ఇప్పుడు క్రొత్తగా భూమిలో విరహిణులకు శీతలోపచారములం గూడ ఫలింపనీయని చిచ్చుఅయియుండం దాల్చి, తోడ్పడినాఁడు; అట్లు అతఁడనుకూలించుటయు గ్రహసంచారవశముచేతనే; కావున అతఁడును గ్రహగతివశమునను తనకార్యముచేతను రెండు తెఱంగులను మన్మథునికి సహాయుఁడే అయినాఁడు. ఇందువలన విరహిణీప్రాణనాశమును దైవము సంకల్పించినాఁ డని స్పష్టముగా తెలియుచున్నది, ఇఁక నది నెఱవేఱక తప్పునా? కావున ఆ కాలమందు ఆ యమ్మవారు అత్యంతమదనపీడ నొందుచుండినదని విశదము.—ఇట అప్రస్తుతసామాన్యోక్తి ప్రస్తుత విష్ణుచిత్తపుత్త్రీ రూపవిశేషపరముగాన అప్రస్తుత ప్రశంసాలంకారము, దానికి అర్థాంతరన్యాసము అంగముగానున్నది.

'మలయంపు' - గాలి దక్షిణదిక్కునుండి వచ్చుచున్నదనుట....'కమ్మ' - మలయమునందలి చందన ద్రుమములయు నడిమియుద్యానముల నానాపుష్పములయు పరిమళముం దెచ్చుచున్నదనుట,-'శీ' - అనుటచే తుషారాదిభారముచేత, మందముగా సంచరించుచున్నదనుట: — అని మలయవాయువునందు వర్ణ్యము లైనశైత్య మాంద్యసౌరభములు చెప్పఁబడినవి.'తేరునన్''తేరన్, అనునవి ఔపవిభక్తికము వచ్చినరూపము, అరుదుగా ఔపవిభక్తికములు అనౌపవిభక్తికములుగాను ప్రయుక్తము లగుట కలదు:- 'లతాంత'- ''కమ్మనిలతాంతములకు మ్మొనసివచ్చు మధుపమ్ముల సుగీత నినదమ్ములెసఁగెన్-''ఆదిపర్వము.-'చలంబు'-ప్ర. ఛలమ్. చతుర్థపాదమున ప్లుతయతి.

క. మలయ కట కోటజస్థిత | కలశీసుత సేవ నిట్టు గనెనో తదాశా
నిలుఁ డనఁగ నలసవృత్తిన | మెలఁగుచు నాపోశనించె మిహికాజలధిన్.102

మల...ధిన్ - మలయ = మలయాద్రియొక్క-కటక=నెత్తమందలి - ఉటజ=పర్ణశాలలో_ స్థిత=నివసించుచున్నట్టి - కలశీసుత = కుంభసంభవునియొక్క = (అగస్త్యునియొక్క) - సేవన్ = శుశ్రూషచేత, తత్ ఆశా అనిలుఁడు=ఆ కుంభసంభవుని దిక్కునుండి వచ్చుగాలి (అనఁగా దక్షిణపుగాలి,) ఇట్లు కనెనో అనఁగన్ = ఈవిద్యను నేర్చెనో అనునట్లుగా, అలస వృత్తిన=మందతతోనే, మెలఁగుచున్=సంచరించుచు, మిహికా జలధిన్=మంచుసముద్రమును, ఆపోశనించెన్= ఆచమించెను (అనఁగా త్రాగివైచెను.)

తా.—మలయమారుతము మెల్లఁగానే వీచుటయు సముద్రమంతటిమంచు మాయమగుటయు నెట్లుండెననఁగా - మున్ను సముద్రమును అరచేతిలోఁ గొని ఆపోశనము పుచ్చుకొన్న యగస్త్యులవారు ఆ మారుతమునకు జన్మభూమి యైనమలయపర్వతము నెత్తమున పర్ణశాలలో నివసించుచుండుటంబట్టి వారియొద్ద ఆ మలయమారుతము ఆ సముద్రపానవిద్యను శుశ్రూషాపూర్వకముగా నేర్చినదై తమ కగపడకయే అవలీలగా ఆ మంచుసముద్రమును ఒక్క గుక్కతో ఆపోశనము పుచ్చుకొన్నదో యనునట్లుండెను.—రూపకానుప్రాణితమయిన యుత్ప్రేక్ష.

"కటకోఽస్త్రీ నితమ్బోఽద్రేః".— పర్ణశాలోఽటజోఽస్త్రియామ్" - "అగస్త్యః కుమ్భసంభవః-అమ.— అగస్త్యులవారు సముద్రమును అరచేతిలోనికి గ్రహించి త్రాగివైచినకథ ప్రసి

ధము:—"అగస్త్యః పాథోధిం యదకృత కరామ్భోజకుహరే క్రియాసిద్ధి స్సత్త్వే భవతి మహతాం నోపకరణే" భోజప్రబంధము. 'అగస్త్యులు మలయవాసి, యనుటకు చూ. 4 (147) టీక.

'ఆపోశనించె'-నామధాతువు-ఆపోశనము-అప్పకవిలో నీక్రిందివి యుదాహృతములు:—

"తత్తరమున నాపోశన మెత్తఁబోయి భూసురుం డెత్తు నుత్తరాపోశనంబు" శృంగారషష్ఠము.

"ఓశశిముఖి లోపాము। ద్రేశుఁడు కలశభవుఁ డుండు నిట నతఁడు తపో

రాశి మహాత్ముఁడుమును పాఁపోశనముగఁ గొనియె సాగరాంబువు లెల్లన్."-చమత్కారరామా.

'అవశ్యాయ స్తు నీహార స్తుషార స్తుహినం హిమం

ప్రాలేయం మిహికాచాథ హిమానీ హిమసంహతిః' - అమ.

క. మలయతరు న్యాయమ యిలఁ। గల తరువుల కెల్లఁ జేయఁగా వలచెఁ జుమీ

యలరించు నెపంబునఁ బరి। మళితములుగ ననఁగ నచటి మారుత మొలసెన్. 103

మలయతరున్యాయము - మలయములోని చెట్లగుణమే (అనఁగా పరిమళమే), ఇలన్ గలతరువులకున్ ఎల్లన్ = భూమిలోని చెట్ల కన్నిటికిని, చేయఁగాన్ = కావించుటకు, అచటి మారుతము = ఆ మలయపర్వతపు గాలి, వలచెన్ చుమీ = కోరినది సుమా, అనఁగన్ = అనునట్లుగా, అలరించు నెపంబునన్ = చెట్లను పుష్పింపఁజేయు మిషచేత, పరిమళితములు కాన్ = సంజాతపరిమళములు అగునట్లుగా, ఒలసెన్ = వీచెను.

తా.—మలయపర్వత మారుతము—ఆ మలయములోని చందనతరువుల గుణమును అనఁగా పరిమళమును లోకములోని తరువుల కన్నిటికిని కలిగింపం గోర్కి వహించినదో యనునట్లుగా చెట్లనన్నిటిని పరిమళవంతములగునట్లు పుష్పింపఁజేయుచు వీచెను.— దక్షిణమారుతము వీచెను, చెట్లు పూచి పరిమళవంతము లైనవి అని, భా. 'మలయతరున్యాయము' - మలయతరువులు చందన వృక్షములు, చందనములకు కవులు పుష్పములను వర్ణింపరు, "న చ కుసుమఫలే గన్ధసారద్రుమాణామ్," సా. ద. కావున వాని పరిమళము కొయ్యది గాని పువ్వులది గాదు.—'పరిమళితములు'— సంజాతార్థమందు ఇతచ్ ప్రత్యయము, "విమర్ద్దోత్థే పరిమళో గన్ధే జనమనోహరే." - అమ. 'అలరించు' -ప్రేరణార్థకము. కన్ = కాన్ = అగునట్లుగా.

ఉ. కుప్పసము ల్వదల్చి, వలి గుబ్బల నొత్తిరి హత్తి వేగుజా

మిప్ప లలర్చు గాడ్పుల కధీశుఁ, గ్రమంబున ఘర్మ శంక మైఁ

నుప్పతిలంగ దోమతెర లుప్పర మెత్తిరి, దక్కి రూష్మముల్

దెప్పరమైన లోహళకటీ ప్రకటీకరణంబుఁ గామినుల్. 104

(ఆ ఋతువునందు), కామినుల్ = వలపుగత్తెలు, వేగుజాము = రాత్రి చరమ యామమున, ఇప్పలు = ఇప్పచెట్లు, అలర్చుగాడ్పులకున్ = పూచెడు తెమ్మెరకు (అనగా ఇప్పలను పూవఁజేసి ఆ పూవుల నెత్తావివి తెచ్చుచున్న వేగుజాము తెమ్మెరలచేత నుద్దీపితకాములై), కుప్పసముల్ వదల్చి = రవికలను ముడి విప్పి యెడలించి, అధీశున్ = కాంతుని, హత్తి = కవ్వి, వలిగుబ్బలన్ = చలువ గల కుచములతో (పా. ఇతిగుబ్బలన్ = క్రిక్కిరిసిన బిగువుకుచలములతో), ఒత్తిరి = అదిమిరి (పా. ఒత్తిలి = ఒత్తిగిల్లి), క్రమంబునన్ = కొంతసేపటికి, మైన్ = మేనియందు, ఘర్మశంక = చెమట పోసినదను సందేహము, ఉప్పతిలంగన్ = జనింపఁగా, దోమతెరలు = దోమలను లోనికి రానీకుండుటకై మంచముచుట్టును వ్రేలఁగట్టిన తెరలను, ఉప్పరము = పైకి, ఎత్తిరి = పైచిరి,

ఉష్ణములో = వేడి, దొప్పరమయినన్ = గాటము కాఁగా, లోహ శకటీ ప్రకటీకరణంబున్ = ఇనుపబండి (కుంపటిని) ఉపయోగించు కొనుటను, తక్కిరి = మానిరి.

తా.—ఆమనిలో కామినులు ఇప్పచెట్ల నలరం జేసి, వానిపువ్వులపరిమళమును తమవంకకుఁ దెచ్చుచున్న వేగుజామగాలిచే నుద్దీపితకాములై అవిక సడలించి భర్తను కలిసి వలిగుబ్బలతో నొత్తిరి. ఆవెనఁకవచేత చెమరుపుట్టెల్లె నని శంకించి దోమతెరలను మంచపుమేలుకట్టుపైకి ఎత్తివైచిరి. వేట్టలు గాటములు కాఁగా, మంచముక్రింద ఇనుపకుంపటులను పెట్టుకొనుట మానివైచిరి.—స్వభావోక్తి.

వలిగుబ్బలు—

"కూపోదకం వటచ్ఛాయా తామ్బూలం చేష్టకాగృహం
శీతకాలే భవే దుష్ణ ముష్ణకాలే తు శీతలమ్."—

అనుసూక్తిప్రకారము ఆమనియందు తరుణీకుచములు చలువగా నుండును.—ఇప్ప వసంతమునం బూచును:—

"త త్తేజ స్తరణే ర్నిదాఘసమయే, త ద్వారి మేఘాగమే,
త జ్జాడ్యం శిశిరే, య దేకశరణై స్సోఢం పురా యై ర్ద్రుమైః,
అయాతోఽప్యధునా ఫలస్య సమయః కోఽయం వినా తై రితి
స్మృత్వా తాని ను చేవ రోదితి గళత్పుష్పై ర్మధూకద్రుమః."

'కుప్పసము'-ప్ర. కూర్పాసః - 'జాము' - ప్ర. యామః - 'శంక' - అప్పుడప్పుడే ఆఋతువులో నూతనముగా నుప్పతిల్లుటచేత - ఇంక కొన్నాళ్లు జరిగిన, శంకగాదు, నిశ్చయమే కలుగును. - 'ఉప్పరము' - ప్ర. అభ్రమ్ - అని వైకృతదీపిక - 'ఉప్పరము' - ఉప్పరమునకు అని వ్యుత్పత్త్యర్థమున ప్రథమ 'లోహశకటి' - చిన్నయినుపబండిగానుండు కుంపటియని యెఱుంగునది; - కుంపటికి చక్రములుండుటకు:—

"కవిమతి రివ బహులోహా సుఘటితచక్రా ప్రభాతవేళేవ
హరమూర్తి రివ హసన్తీ భాతి విధూమానలోపేతా.—"భో. ప్ర.

"బండికుంపటి (చిల్కు పరఁగు గొల్లెమసంగ)" ఆం. భా. 'కామినుల్' - అనుట సంభోగేచ్ఛ కలవా రని తెలుపుటకు.

మ. అరుణాంశుండు హిమర్తువన్ రజని డీలై క్రుంకి పుష్పర్తువా
సర కల్యోదితుఁ డౌచు మున్న యిడుట న్శ్యామాకుచాలేప సం
కరసాంద్రాగ్ని శిఖారుణప్రభఁ గొనెన్ గాకున్నఁ గాలజ్ఞప
త్రి రుతం బెట్లు చెలంగు మానకుపిత స్త్రీ కర్ణ దంభోళియై. 105

అరుణాంశుండు - అరుణ = ఎఱ్ఱని - అంశుండు = కిరణములు గలవాఁడైన సూర్యుఁడు, హిమర్తువు = హిమఋతువు = చలికాలము, అన్ (అను) రజనిన్ = అనెడి రాత్రియందు, డీలువి = డిల్లపడి, క్రుంకి = అస్తమించి, పు...డు - పుష్పర్తు = పుష్పఋతువు = ననకారు - అనఁగా వసంతము అనెడు - వాసర=పగటియొక్క - కల్య=ప్రాతఃకాలమందు (అనఁగా వసంతారంభమందు)- ఉదితుఁడు = ఉదయించినవాఁడు, ఔచున్ = అయి, మున్న = పూర్వమే (అనఁగా తాను అస్తమించునప్పుడే - అనఁగా చలికాలము మొదలనే), ఇడుటన్ = ఇల్లడ యుంచినందున, శ్యామా...

భక్ - శ్యామా = జవ్వనులయొక్క - కుచ = స్తనములయొక్క, - ఆలేప = కలపముయొక్క - ఘుంకర = మిశ్రమండలి - సాంద్ర = దట్టమయిన - అగ్నిశిఖ = కుంకుమపువ్వనెడి - అగ్నిశిఖా = అగ్నికీలయొక్క - అరుణప్రభక్ = ఎఱ్ఱనికాంతిని, కొనెక్ = మరల స్వీకరించెను, కాక ఉన్నక్ = అట్లు అది రాత్రి తెల్లవాఱుట కానియెడల, మా...లి - మాన = ఈసుచేత - కుపిత - కినిసిన - స్త్రీ = చెలువలయొక్క, - కర్ణ = చెవులకు, దంభోళి = పిడుగు, ఐ, కాల...బు - కాలజ్ఞపత్త్రి = కాలమెఱిఁగిన పక్షియొక్క (అనఁగా కోకిలయనెడు కోడియొక్క) - రుతంబు = కూఁత, ఎట్లు, సెలంగుక్ = ఉప్పతిల్లును?

తా.—ఆసాయము పాటుపడి అలసిసొలసినవాఁడు తనయమాల్యాభరణమును అప్పునికడ ఉంచి తెల్లవాఱఁగానే వెండియుం గైకొని ధరించి వెలువడుటయు, మానకుపితస్త్రీలకు వేగుఁజామకోడి కూఁత వినఁగా అయ్యో ఈ రాత్రి యంతయు అలుకచేత పొందు పోఁగొట్టుకొంటిమి గదా యని దుఃఖించుటయు, కోకిలకూఁతను వినఁగానే కాముకులకు విరహ ముద్రేకించి కఠోరదుఃఖమును గలుగుటయు, కామినులు చలికాలమందు కుచములకు కుంకుమతోడి యంగరాగమును ధరించుటయు, వసంతము రాఁగానే యంగరాగమును కుంకుమను మానుటయు, వేగుఁజామను కోళ్లుకూయుటయు, వసంతము రాఁగానే కోకిలలు కూయ నారంభించుటయు ప్రసిద్ధములు: సూర్యుఁడు చలికాలమందు మందతేజుఁడై యుండి, వసంతము రాఁగానే మరల స్ఫుటతేజస్కుఁడగుటయు, దినాంతమందు తనతేజస్సును అగ్నియం దుంచుటయు శాస్త్రసిద్ధములు.—ఈ వృత్తము లిట సుప్రయోగింపఁబడి యున్నవి. అట్లే అరుణకిరణుఁడైన సూర్యుఁడు శరత్కాలమనెడి పగలెల్ల దీపించి యలసి శిశిరర్తువను రాత్రియెల్ల నిద్రితుఁడై, వసంత మనెడి పగటియొక్క వేకువను మేల్కాన్నవాఁడై శరత్తను పూర్వదినము కడపట తాను నిద్రింపఁబోవుచు చామలపాలిండ్ల కలపమందు ఉంచిన కుంకుమ యనెడి వహ్నిజ్వాల యొక్క యరుణతేజమును మరలం బుచ్చుకొని దీపింపం దొడంగెను. అట్లు వసంతారంభము వేకువ ప్రొద్దు కాదనఁగూడదు, అది యా వేకువప్రొద్దే యనుటకు మానకుపితయువతులకు కర్ణకఠోరముగా అప్పు డుప్పతిల్లుచున్న కోకిలరుత మనెడి కోడికూఁతయే తార్కాణము. రూపకము, తదుత్థాపితమైన యనుమానంబును.

'హిమర్తువు' - హిమమును చలియు హేమంతశిశిరముల రెంటను నుండుటఁ గావున ఇట హేమంత శిశిరఋతువులు రెండును గ్రాహ్యములు. 'డీలై' - డీలగుట క్షణమేని విరామములేని సంచారముచేత, పా. (రజనిఁ) దీలై, "సదా చరతి ఖే భానుః", -"భాను స్సకృ ద్యుక్తతురఙ్గ ఏవ".—

"మ్రొగ్గ డొంకెఁ గుందెఁ దగ్గెఁ దీలయ్యెను। స్రగ్గ మడిఁగ డొంగ సమసె స్రుక్కెఁ

గ్రుంగ డస్సె డిందెఁ గుదిసెఁ దూలె నణంగ। నన(ఁగఁ దగ్గననుట యలరు నభవ." ఆం. భా.

'పుష్పర్తు'- 'వసన్తః పుష్పసమయః సురభిః'. 'ఘస్రో దినాహనీ వా తు క్లీబే దివస వాసరౌ'

'ప్రత్యూషో௨హర్ముఖం కల్యం' అమ. 'శ్యామా' - "శ్యామాషోడశవర్షా స్త్రీ" - నానా.-లక్షణచేత తరుణీమాత్రమునకు పేరు. 'అగ్నిశిఖ' - "అథాగ్నిశిఖ ముద్దిష్టం కుసుమ్భే కుఙ్కుమే௨పిచ"- మేదిని. అరుణాంశుఁడు గావున అరుణప్రభ నుంచినాఁడు, అరుణప్రభనే పుచ్చుకొన్నాఁడు; సాయం ప్రాతస్సమయములందు సూర్యుఁడు ఎఱ్ఱగా నుండును గాన అరుణ యనుట; మఱియు విశేషము ఏమన శ్యామలు చలికిఁగాను కుంకుమపూవుల యంగరాగమును కుచములయందు చలికాలములోనే తాల్తురు.

"ప్రాలేయాశైలశిఖరానిలసంప్రయోగః। ప్రోత్ఫుల్లకున్దముకరన్దహృతాళిబృన్దః
కాలోఽయ మాపతతి కుఙ్కుమపఙ్కపిఙ్గః ప్రోత్తుఙ్గరమ్యరమణీకుచ సఙ్గయోగ్యః." సు.ర.భా.

అమని రాఁగానే మానుదురు గావున, వంటకు మానవప్పుడు దాని యరుణప్రభయు దానితో పోయినదేగావున. అపోకనే సూర్యుఁడు పెండియుం గైకొనుటగా కవి వర్ణించినాఁడు. "సౌరం తేజః సాయ మగ్నిం సంక్రమతే। ఆదిత్యో వా అస్తం యన్నగ్ని మనుప్రవిశతి। అగ్నిం వా ఆదిత్యః సాయం ప్రవిశతి" అని శ్రుతి.

"స రాజ్యం గురుణా దత్తం ప్రతిపద్యాధికం బభౌ।
దినాన్తే నిహితం తేజ స్సవిత్రేవ హుతాశనః." రఘువు.

ఆకారణముచేతనే అగ్నికి పగలు లేని తేజము రాత్రి కల్గునని యుక్తి. 'కాలజ్ఞ పత్త్రి'-కోడి జాముజామును ఎఱిఁగి తదంతములందు కూయుట విదితమే. కోకిలయు వసంతమునకుకు కూయుచుండి:-

"కాకః కృష్ణః పికః కృష్ణః కో భేదః పికకాకయోః।
వసన్తే సముపాయాతే కాకః కాకః పికః పికః."—

అది రాఁగానే కూయుటచే అదియు ఆకాలమును ఎఱిఁగిన దనియే తలంపవలయును. "కాలజ్ఞౌ పిక కుక్కుటౌ" శాశ్వతుఁడు. వేగుతఱిని కుక్కుటరుతము కాంతుని కౌఁగిలిని విడిచిపోవలసిన దని కాంతను హెచ్చరించును.—

"అయి విజహీహి దృఢోపగూహనం, । త్యజ నవసంగమభీరు, వల్లభం,
అరుణకరోద్గమ ఏష దృశ్యతే, । వరతను, సంప్రవదన్తి కుక్కుటాః."-జానకీహరణము.

కోకిలరుతము స్త్రీలకు విరహతాపముం బెంచి మానభంగము కావించును.—

"చూతాఙ్కురాస్వాదకషాయకణ్ఠః। పుంస్కోకిలో యన్మధురం చుకూజ
మనస్వినీమానవిఘాతదక్షం। తదేవ జాతం వచనం స్మరస్య" -కుమారసంభవము.

తే. మృగమదాలేపమును మాని రగరుకలనఁ। జన్నుఁగవ మీఁదికొప్పిరి బన్నసరము,
నొంటి కురువేరు పోఁచకుఁ గంటగింప। రైరి తుఱిమెడు సరపువ్వులం దళివలు.

అళివలు = స్త్రీలు, అగరుకలనన్ = అగరుమైపూఁతవలన, మృగమద ఆలేపమును = కస్తూరి మైపూఁతను, మానిరి = వదలివైచిరి, చన్నుఁగవమీఁదికిన్, బన్నసరమున్ = ముత్యాలపేరును, ఒప్పిరి = అంగీకరించిరి, తుఱిమెడుసరపువ్వులందున్ = కొప్పులలో చెరువుకొనుటకై దండగాఁ గ్రుచ్చిన పువ్వులనడుమ, ఒంటి కురువేరుపోఁచకున్ = ఒక్కటే కురువేరుపోఁచకు, కంటగింపరైరి = అప్రియ పడకుండిరి.

తా.—స్త్రీలు పూర్వము చలికాలమందు వెచ్చఁదనమునకై సేవించుచున్నవానిని ఇప్పుడు మాని, సమశీతోష్ణములను దాల్పందొడంగిరి. అందువలన అగరుచందనములోడి కలపమును అలందందొడంగి, కస్తూరికలపమును మానిరి; చన్నుఁగవమీఁద శిశిరర్తువులో మానిన ముత్యాల పేరును ఇప్పుడు వసంతమున తాల్ప నిచ్చగించిరి; తుఱుములోఁ దాల్చు పూదండలలోపల కురువేరుపోఁచను ఇంచుక చేర్చుకొనుటకు అప్రియపడరైరి.—స్వభావోక్త్యలంకారము.

'కంటగింపరైరి'-ప్రియపడి రనక ఇట్లు చెప్పుట అది సురభిశీత మయినను పోఁచయగుటచేత. అందువలననే ఒక్కపోఁచనే చేర్చుట. అట్లే ఒప్పి రనుట యర్ధాంగీకారమును తెలుపుచున్నది. అందులకు కారణము ఎండ లింకను ముదురమియే.—'కంటగించు' - ప్ర. కంటకము (తటాలున నంగలిగిన యప్రీతికి రోమహర్షణము కలుగును;)-'సరపువ్వులు'-'దినవెచ్చము'నంబోలె ములోపము.

"మృగనాభి ర్మృగమదః కస్తూరీచ" - అమ. - 'అగరు' - రూ. అగరు:—

"అగురు రతి వదతు లోకో। గౌరవ మత్రైవ భువనమహం మన్యే
దుర్జనగుణైక వృత్తి। ర్యస్య జనే జనిత దాహేఽపి" - సు. ర. భా.

చ. చిలువసుధారసాధరల చెల్వపుఁ బుక్కిటితావిఁ దీయనై,
వలపుల నందు తత్ప్రియుల వక్త్రవిషజ్వలనోష్మ నొట్టనై,
వెలువడి తద్గుణద్వితయ వేధఁ జుమీ యన మ్రానుపట్టుటల్
తలిరులు పుట్టుటల్ గలుగఁ దార్కొనెఁ జందనశైలవాతముల్. 107

చందనశైలవాతముల్=మలయమారుతములు, చిలు...లన్ - చిలువ సుధా రస అధరల = అమృత రుచిఁగోడి యధరోష్ఠములుగలవారైన త్రాచుకోమలులయొక్క - చెల్వపు=మనోజ్ఞమైన - పుక్కిటితావిన్ = పుక్కిళ్లయొక్క పరిమళముచేత, తీయన ఐ=మాధుర్యము కలదై, వలపులన్ = ఆనాగాంగనల తీయని పుక్కిటితావిలోని పరిమళములను, అందు = అనుచున్న - తత్...ష్మన్ - తత్ = ఆనాగాంగనలయొక్క - ప్రియుల=వల్లభులయొక్క - వక్త్ర = నోటి-విషజ్వాలలయొక్క - ఊష్మన్ = వేఁడిచేత, ఒట్టన ఐ=కారపురుచిం బొందినవై, వెలువడి=ఆగంధపుఁ గొండనుండి తరలి, తత్ గుణ ద్వితయ వేధన్=ఆ రెండుగుణములును సోఁకుట, చుమీ, అనన్=అనునట్లుగా, మ్రాను పట్టుటల్ = ఆకులు రాలి చెట్లు మోడులగుటయు, తలిరులు పుట్టుటల్ = చిగుళ్లుపొడముటయు, కలుగన్ =సంప్రాప్తించుచుండఁగా, తార్కొనెన్ =సమీపించెను.

తా.—చందనశైలవాయువులు వీవం దొడంగుడు, చెట్లు మందున్న యాకులు రాలిపోవుటచే వట్టిమ్రాకు లగుటయు చిగిర్చి సొంపొందుటయు ఎట్లున్న దనఁగా, ఆవాయువులు చందనశైలమందలి చందన వృక్షములయందున్న యాఁడుఁబాముల యమృతరసములమోవినుండి వాని పుక్కిళ్లపరిమళముచేత తీపొంది, ఆపరిమళమును తమ ప్రియులపుక్కిటి దగుటచేత తమితో వానిని వానియందుం మగలయిన పాములనోటి విషజ్వాలలచేత కారమై, ఈరెండుగుణంబులతో ఆచెట్లను సోఁకుటచే ఆ చెట్లయందు పూర్వోక్తమయిన యారెండుకార్యములు అనఁగా ఆకులు రాలుటయు తలిరులు పెట్టుటయుం గలిగెంజుమీ యనునట్లుండెను.—హేతూత్ప్రేక్ష.

చందనశైలము మలయమే, అయినను ఇట మలయ మనక చందనశైల మనుట వక్ష్యమాణ సర్పములు ఆ తరువులయందలి వని తెలుపుటకు:—"గంధపుమ్రానితావి గొనఁగాఁ బెనగొన్న భుజంగికైవడిన్—" జై. భా.

"మూలం భుజఙ్గైః, శిఖరం ప్లవఙ్గైః, శాఖా విహఙ్గైః, కుసుమాని భృఙ్గైః,
నాస్త్యేవ త చ్చన్దన పాదపస్య, య న్నాశ్రితం సత్త్వవరైః సమస్తాత్."

ఈపద్యమున కారణములను చెప్పినక్రమమున కార్యములను చెప్పలేదు. తలిర్చుట అధర సుధా కార్యము, మోడులగుట విషజ్వలనోష్మకార్యము, ఇందువలన నిట యథాసంఖ్యాలంకారము తప్పిపోయినది.

మ. మదనస్యందనతా ప్రవృత్తిఁ దెలిపెం బాటీర భూభృద్వల
న్మృదువాతం [illegible]పక్వ పాదప లతా వృంతావలీ మూల రం
ధ్రదళ త్పంక[illegible]ళ్లి కాగణ వారి ద్రాఘంగ భా భాసుర
చ్ఛదన చ[illegible]వర్తి కాంచన కన చ్చక్రచ్ఛటాచిత్కృతిన్. 108

టీ...బు - పాటీరభూభృత్ = చందన శైలమునుండి (అనఁగా మలయపర్వతమునుండి) వలత్ = సంచరించుచున్న - మృదువాతంబు = మందమారుతము, అతి...తిక్ - అతిపక్వ = మిక్కిలి పండినటువంటి - పాదప = చెట్లయొక్కయు - లతా = తీఁగలయొక్కయు - వృంత = తొడిమలయొక్క - ఆవళీ = సమూహములందలి - మూలరంధ్ర (తమకు అనఁగా ఆకులకు) మూల = పుట్టుతావులైన - రంధ్ర = గండ్లనుండి - దళత్ = ఊడిపోవుచున్న (ఆకులకు విశేషణము) - పంకజకర్ణికా = తామర దుద్దుల - గణ = సమూహముయొక్కయు - హారిద్రాభంగ = తునియించిన పసుపుయొక్క తునియల యొక్కయు - భా = కాంతితో - భాసుర = ప్రకాశించుచున్న - ఛదన = ఆకులనెడి - ఛద్మ = మిషచేత - వివర్తి = సుడియుచున్న - కాంచన = బంగారముయొక్క - కనత్ = ప్రకాశమానమయిన - చక్ర = బండికండ్లయొక్క (అనఁగా ప్రకాశమానమైన బంగారపు బండిగండ్లయొక్క) - ఘటా = సమూహముయొక్క - చీత్కృతిక్ = చీత్కారముచేత, మద...త్తిక్ - మదన = మన్మథునియొక్క - స్యందనతా = రథత్వమునందలి - స్వ = తనయొక్క (అనఁగా మలయానిలముయొక్క) - వృత్తిక్ = వ్యాపారమును, తెలిపెక్ = వెల్లడిచేసెను.

తా.—చందనశైలమునుండి వీతెంచుచున్న మందమారుతము - చెట్లనుండియు తీఁగలనుండియు తమతొడిమలగండ్లనుండి యూడి, తామరదుద్దుల కాంతితోను, పసుపుఁగొమ్మును విఱిచిన విఱుపులో మెఱసెడి కాంతితోను, ప్రకాశించుచున్న - పండుటాకు లనెడు బంగారపు బండిచక్రములే గిఱగిఱసుడియుచుం జేయుచున్న చీత్కారశబ్దముచేత - తాను మదనునికి రథమయిన తనవ్యాపారమును చాటుచున్నట్లుండెను. కైతవాపహ్నవోత్థాపితగమ్యోత్ప్రేక్ష. నిదర్శనాసంసృష్టి. పంకజకర్ణికా హారిద్రాభంగముల భా చందనమందు చెప్పఁబడినది గావున పదార్థవృత్తినిదర్శన.

వ. తదనంతరంబ. 109

మలయమారుతము మదనునిరథ మని కవిసమయము; కామోద్దీపకము గావునను, దాని సుళ్లు చక్రములవలె నుండును గావునను, అట్లు సమయ మేర్పడినది.

"ధనుః పౌష్పం, మౌర్వీ మధుకరమయీ, పఞ్చ విశిఖాః,
వసన్తః సామన్తో, మలయమరు దాయోధనరథః,
తథా ప్యేకః సర్వం హిమగిరిసుతే, కా మపి కృపా
మపాఙ్గా త్తే లబ్ధ్వా జగ దిద మనఙ్గో విజయతే." సౌందర్యలహరి.

పా. 'స్యందనిత' = స్యందనముగాఁ జేయఁబడిన - నామధాతువు - నిష్ఠాంతము.— 'స్వవృత్తి' - చక్రభ్రమణముచే సంచరించుట, అతిపక్వము లగుటచేత తమంతట యూఁడినవి, బంగారు వన్నెనుం బొరసినవి. 'కాంచనచక్ర' - లక్ష్మీపుత్త్రునికి లేనివిరి మఱియెవరి కుండును ? శ్రీమంతుఁడు గావున తనబండికి బంగారుచక్రములు చేయించుకొన్నాఁడు.—'చీత్కృతి' - బండి నడచునప్పుడు చక్రములలో గల్గు చప్పుడు, కందెన లేమిచే వగు కీఱుశబ్దము గాదు.

సీ. త్విషావశారక్త రాంకవ, మరణ్యానీమ। ధూదిశారుణిమ, వల్ల్యురగరసని
కోద్గతి, తరుగరుత్మ ద్గరుద్గణము, క్రీ। డాహార్యటీమాత రోహితంబు,
నవమిళిందప్రాఘుణకనిమంత్రణ శోభ। నాతుతప్రతతి, వాయస విభక్త
పరభృతౌఘుప్రాప్త పత్త్రిక, మాలతీ। త్రాపామయావహార్ద్రితుతజము,

తే. ప్రమదవన వనదేవతా సముదయాంగ। రాగ, మినజ హరిజ్జగత్ప్రాణ శాణ
కషణదళితదళాంతసంక్రాంత కాంతి। ఘనమణిశలాక, చిగురాకుగలయ మొలిచె.

చిగురాకువర్ణనము. (1) క్ష్మా...ము-క్ష్మా=భూమియనెడి-వశా=పెడియేనుఁగుయొక్క - రక్త=ఎఱ్ఱని-రాంకవము=బూర్నీసు, అర...మ - అరణ్యానీ=మహారణ్య మనెడి సుందరియొక్క-మధు=చైత్రమాస మనెడి - మధు=సుర చేత - ఉదిత=జనించిన - అరుణిమ=ఎఱుపు, వ...తి - వల్లి=తీఁగ లనెడి - ఉరగ=పాములయొక్క - రసనికా=నాల్కలయొక్క - ఉద్గతి=వెలికి నిగుడుట, (2) తరు...ము-తరు=చెట్లనెడు-గరుత్మత్=గరుడులయొక్క - గరుత్=ఱెక్కలయొక్క - గణము=సముదాయము, క్రీడా...బు - క్రీడా అహార్య=క్రీడా పర్వతము లనెడి - జీమూత=మేఘములయొక్క - రోహితంబు=కొరడు, (3) నవ...తి-నవ=క్రొత్త (గావచ్చిన) - మిళింద=తుమ్మెద లనెడి-ప్రాహుణక=అతిథులయొక్క (అతిథులను) - నిమంత్రణ=భోజనార్థము రమ్మని యిచ్చెడు-శోభన=మంగళమైన-అక్షత=పగులని బియ్యపుగింజలయొక్క-ప్రతతి=సమూహము, (4)వా...క-వాయస=కాకుల నుండి-విభక్త=వేఱుపోయిన, పరభృత=కోయిలల-ఓఘ=సమూహము చేత - ప్రాప్త=పొందఁబడిన-పత్త్రిక=విభాగలేఖము, మా...ము - మాలతీ=జాజికి - త్రాస = భయమనెడి - ఆమయ=వ్యాధిని - ఆవహ=కలిగించెడు - అర్ద్రితక్షతజము=పచ్చిరక్తము, ప్రమ...ము - ప్రమదవన=అంతఃపురోద్యానముల-వనదేవతా=వనదేవతల-సముదయ=సమూహముయొక్క-అంగరాగము=మైపూఁత, ఇన...క-ఇనజ=సూర్యపుత్త్రుఁ డయిన యముని-హరిత్=దిక్కైన - జగత్ప్రాణ=గాలియనెడి - శాణ=సాన చేత - కషణ=ఒరిపిడి చేత - దళిత = ఊడిపోయిన - దళ = (పండిన) ఆకులనెడు - దళ = పేటుల యొక్క - అంత=నాశము చేత - సంక్రాంత=కూడుకొన్న - కాంతి=తేజుగల - ఘన=గొప్ప - మణిశలాక=రత్నపుఁగోపు, (అయినట్టి) చిగురాకు, కలయన్ = ఎల్లెడలను, మొలచెన్.

తా.—భూమి యనెడి యాఁడేనుఁగునకు ఎఱ్ఱకంబళియు, మహారణ్య మనెడి విలాసినికి మధుమాసాగమన మనెడి మద్యపానము చేతనయిన యారుణ్యంబును, తీఁగ లనెడి పాములు క్రోయుచున్న నాలుకలును, చెట్లనెడి గరుత్మంతుల ఱెక్కలసమూహములును, క్రీడాపర్వతము లనెడి మేఘముల యందలి తిన్నని యింద్రధనుస్సులును, క్రొత్తగా వచ్చిన తేంట్లనియెడు నతిథులకు (మకరంద) భోజనమునకు రమ్మని పిలుచుచు ఇచ్చెడి మంగళాక్షతలు, కాకులతో వేర్లుపోయిన కోకిలలకు విభాగపత్త్రికలు, మాలతిని జడిపించుటకుఁ బోసిన పచ్చిరక్తమును, ప్రమదవనములందలి లేక ప్రమదవన మనెడి వనదేవతలు ధరించిన మైపూఁతలు, దక్షిణానిలమనెడు సానం బెట్టఁగా, పండుటాకు లనెడు పైపైపేటులు ఎగిరిపోఁగా, వన్నెమీఱిన పద్మరాగశలాకలును, అయినట్టి చిగురాకులు ఎక్కడఁ జూచినను పొడమూపినవి. మాలాపరంపరితరూపకము.

'వశా' - ఆఁడేనుఁగుం జెప్పుట క్ష్మాతో ఏకలింగతకొఱకు, "గోత్రా కుః పృథివీ పృథ్వీ క్ష్మావని ర్మేదినీ మహీః", - "కరిణీ ధేనుకా వశా" - అమ. 'రాంకవము' = రంకుసంబంధియైనది - రంకువనఁగా-హరిణవిశేషము, దాని బొచ్చుతో నేసినదనుట.—'రాఙ్కవం మృగరోమజమ్' - అమ.

"కృష్ణసార రురు న్యఙ్కు రఙ్కు శమ్బర రౌహిషాః।
గోకర్ణ పృషతైణర్శ్య రోహితా శ్చమరో మృగాః" - అమ.

అరణ్యానీ - 'మహారణ్య మరణ్యానీ' - అమ. మధు -

"మధు [illegible]ద్రే జలే క్షీరే మద్యే పుష్పరసే మధుః।
దై[illegible]త్రే వసన్తే చ జీవాశోకే మధుద్రుమే" - విశ్వః.

అరణ్యానీశబ్దగత స్త్రీలింగముచేత స్త్రీత్వము భావనీయము. సురాపానముచే మొంగ మెఱ్ఱఁబాఱుట ప్రసిద్ధము.—"క్రోధః క్రుద్ధవపు ర్మదః - కా. క. ల.—

"గణ్డభిత్తిషు పురా సదృశీషు। వ్యాఞ్జి వాఞ్జితదృశాం ప్రతిమేదుః
దావపాటలితకాన్తిషు పశ్చా। ల్లోధ్రచూర్ణతిలకాకృతి రాసీత్." మాఘము ౧౦ (౩౧).

వసంతము రాఁగానే కోకిలకూఁతలచేత కోకిలలును కాకులును వేఱుపడును.

'రసనికా'-రసనా-'రసజ్ఞా రసనా జిహ్వా'-అమ. గరుత్మంతుఁడు ఎఱుపు:—"కుఙ్కుమాఙ్కితవర్ణాయ కున్దేన్దుధవళాయ చ। విష్ణువాహ నమ స్తుభ్యం పక్షిరాజాయ తే నమః."

'ఘన జీమూతముదిర జలము గ్ధూమయోనయః' "ఇన్ద్రాయుధం శక్రధను స్తదేవ ఋజురోహితమ్,"-అమ. "శూర డన రోహితంబు దోఁచు" - ఆం. భా.

ప్రాహుణక = ప్రాఘుణక = ప్రాఘుణిక = ప్రాఘూర్ణక = ప్రాఘూర్ణిక = ప్రాఘుణ; శోభనము గావున ఎఱ్ఱనియక్షతలు. వృక్షాదులు తుమ్మెదలకు చిగుళ్ల నొసంగును, పిమ్మట పుష్పరసమును భుజింపం బెట్టు నని భావము.—"ఆవేశికః ప్రాఘుణికః ఆగన్తు రతిథి స్తథా"-హలాయుధుఁడు. "ప్రాఘుణిక స్త్వతిథిర్ద్వయోః", - త్రికాండశేషము.—'నవ' - అతిథి క్రొత్తవాఁడుగా నుండవలయును, 'వనప్రియః పరభృతః కోకిలః పిక ఇత్యపి,' 'సుమనా మాలతీ జాతిః,' 'రుధిరేऽసృగ్లోహితాస్ర రక్త క్షతజ శోణితమ్,' అమ. జాతి వసంతమందు పూవదని కవిసమయము-"నస్యా జ్జాతిర్వసన్తే"-సా. ద. మెండురక్తము కనిన భయజ్వరము కలుగుట సహజము. ఎక్కడను అది పూవకుండుటకై ఎల్లెడలను నెత్తురులు చల్లఁబడినవి.—'ఆర్ద్ర'-పచ్చిరక్తమైన అప్పుడే ఎల్లెడలను చావులంపు లగుచున్నవి గాన తాను తలచూపిన తనకును వెంటనే మృతి కలుగునని భయపడును; 'స్యాద్దేవ ప్రమదవన మన్తఃపురోచితమ్.' అమ. ఈవిశేషణములు జాత్యేకవచనము లని యరయునది. 'మణి'-సామాన్యగ్రహణంబున రత్నములకు ఎఱుపువర్ణ మే.—చూ. 144 టీక. ఇట ప్రకరణవశంబున లక్షణచే పద్మరాగము నే గ్రహింపవలయును. విభాగపత్రికను మధ్యవర్తులు మంగళార్థమై కుంకుమ పూసి యిత్తురు. అంగరాగము చందనకుంకుమాదిమిశ్రమగుటంబట్టి యెఱ్ఱగా నుండును.

తే. శరనిధుల మాఘ్యములు దీఱె మరున, కిట్టి
యనరున జయింతు మని కదా యద్దినాళిఁ
గ్రూరతిథిఁ గృష్ణరజనిఁ ద ద్వైరిఁ గనియుఁ
బెద్ద లివురాకుఁ బట్టిన పెట్టువడిరి. 111

మరునకుఁ=మన్మథునికి, శరనిధులఁ = అమ్ములపొదులయందు, మాఘ్యములు = మొల్లలు, తీఱెఁ=వ్యయమై పోయినవి (మాఘ్యము అనఁగా మాఘమాసమం దుండునవి, అనఁగా శిశిరఋతువు నందుండునవి, వసంతమం దుండవు), ఇట్టియనరునఁ=ఈ సంకటమునందు (ఆ యుత్తమబాణము లేని యిబ్బందిసమయమందు), జయింతుము=(దీనిచేత మన్మథుని) గెలుతుము, అని కదా=అను కోరికచేతఁ గదా, పెద్దలు అద్దినాళిఁ=మాఘ్యములుండని యామధుమాసదినములలో, క్రూరతిథిఁ=మహామాంసవిక్రయములు ప్రాణిబలులు ఇత్యాదిక్రూరవిధానములకు ఏర్పడిన తిథియైన, కృష్ణరజనిఁ=కృష్ణచతుర్దశీరాత్రియందు, తద్వైరిఁ=ఆమన్మథునికి వైరియయిన శివుని, కనియుఁ=దర్శనము చేసికొనియు, ఇవురాకుఁ బట్టిన=చిగురుటాకు వెడి పలకచేతనే, పెట్టువడిరి=దెబ్బ తినిరి.

తా. — శరధులు మాఘమాసమందు పూచునవి. మాఘఫాల్గునములు శిశిర ఋతువు. ఆ వెంబడి చైత్రవైశాఖములు వసంత ఋతువు, వసంత ఋతువున శరధులు లుండవు. శరధులు అనఁగా అంబులపొదులు, అవి మదనునికి జయప్రదములైన యుత్తమబాణములు; అవి లేనప్పుడు, అనఁగా వసంతదినములలో సాధనహీనుఁ డయినమన్మథుని తాము జయింపవలయు నని, పెద్దలు ఇక్కట్టులోని వైరిని జయించుట నీతి శాస్త్రోపదిష్టము గావున, అట్లే అందులకు ఉపాయముగా తాము కోరిన యాజయము ప్రారకృత్యము గాన ప్రారంభోద్యమములకు సిద్ధిప్రదమై ప్రాణిబల్యాదివిధానములచే ప్రారమయిన కృష్ణచతుర్దశి యైన శివరాత్రియందు ఆ మదనుని వైరియైన శివునిదర్శనము చేసికొనిరి. ఎప్పుడును వైరికివైరి యైనవాఁడు తనకు మిత్త్రుఁడు గదా, అందులో ఈవైరివైరి ఆమదనుని జయించినవాఁడు కూడ. ఇట్లు ఆదేవుని యనుగ్రహమున అనుకూల్యమును వారు పడసినను, పిమ్మట వసంతము రాఁగా, అతనికి శరధులు లేకపోయిన నేమి? అతని ప్రభావము అవ్యాహతము. అతఁ డా వసంతమందు చిగురాకుఁబట్టితోనే ఆ పెద్దలకు పెట్లు పెట్టి తనయాజ్ఞలో నిలిపినాఁడు. వసంతమందు చిగురాకు అతి శాత్రోద్దీపకముగా నుండినది, అని భావము —విషాదనాలంకారము.

'అలరారు విషాదన మై । వెలయింపఁగ నిష్టమాణవిపరీతాప్తిక్

ఎలుక యొకఁడు భక్ష్యాశ న । హులబుట్టం గొరికి వాని కోగిర మయ్యెన్' అలం.

'శరనిధుల'-''దేవం వన్దే శరధిశరధిమ్'' అని శివస్తుతి. ''ఇషుధి.'' కి పర్యాయము 'శరధి' (శరనిధి) బహువచనముచేత మాఘ్యములు బొత్తిగా లేవని సూచన.—'మరుఁడు' - ప్ర. స్వరః- 'అదరు'-పా. 'అదరు'— 'పట్టిన' - పలకతో నె-తాటికమ్మతో గొడ్లను బాదినట్లు బాది పెద్దలపాఁగ రణఁచివాఁడని ధ్వని.—అపజయము అంత యవమానము గాదుగాని గొడ్లవలె కొట్టుపడుట అత్యంతావమానము; వారి యుద్యమమునకు ఫలముగా అది కలిగినదనియు ధ్వనితము. 'మాఘ్యం కున్దమ్'- అమ. పా. 'అదరునక్'-ఈశబ్దమునకు శ. ర. లో అధిక్యము అర్థముగా నున్నది. మరునికి సాధన హీనత కలుగుటయే పెద్దలకు అధిక్యము, ఆ యాధిక్యము తమకుఁ గలిగిన యా దినములయందు అని గ్రహింపవచ్చును.

తే. అవని నపుడు నవోదితుం డైన యట్టి । మరునకుం గుసుమర్తు వ న్మంత్రసాని
బొడ్డుగోసిన కొడవలి వోలె విరహి । దారకం బయ్యెఁ గింశుక కోరకంబు. 112

అపుడు=ఆ చైత్రమాసమందు, అవనిన్=భూమిలో, నవోదితుండు-నవ=నూతనముగా=ఉదితుండు=పుష్పాయుధసమృద్ధి చేత అభ్యుదయము నొందినవాఁడు (జనించినవాఁడనియు), ఐన=ఐన యట్టి - మరునకున్=మన్మథునికి, కుసుమఋతువు = వసంతము, అను మంత్రసాని=సుఖముగా ప్రసవింప నుపాయము చేసెడి చికిత్సకురాలు, బొడ్డుకోసిన - కొడవలివోలెన్ = కొడవలి యనునట్లు, కింశుకకోరకంబు=మోదుగుమొగ్గ, విరహిదారకంబు=వియోగులను కోయునది, అయ్యెన్.

తా.—అప్పుడు భూమిలో క్రొత్తగా పుష్పశరసమృద్ధిచేత నైన యభ్యుదయ మనెడి జననమును పొందిన - (అనఁగా అభ్యుదయములో అప్పుడే పుట్టిన) మన్మథశిశువునకు పుష్పఋతువనెడి మంత్రసాని బొడ్డుకోసిన కొడవలియో యన మోదుగుమొగ్గ వియోగులగుండెలను కోయం దొడంగినది, అనఁగా వారికి దుస్సహతాపమును కలిగించినది.—రూపకానుప్రాణితోత్ప్రేక్ష.

శిశువు జనింపఁగానే బొడ్డుగోయుట ప్రసిద్ధము. మోదుగుమొగ్గ కొడవలియంచువలె వంపుగానుండును.—''కలికా కోరకః పుమాన్''-అమ. ఈకుసుమము నిర్గంధము.—అప్పుడే కోసినందున నాళరక్తముచే తడిసి యెఱ్ఱగా నున్నదని భా.

"రూపయౌవనసంపన్నా విశాలకులసంభవాః ।
విద్యాహీనా న శోభన్తే నిర్గన్ధా ఇవ కింశుకాః." హితోప.

'కాడవలె'-కత్తితో కోయు నొప్పికన్న కాడవటితో కోయు నొప్పి హెచ్చు. శిశువునకు నాళమును చెఱక్కని కోసివైచుట గాన నొప్పి తెలియదు.-"పలాశే కింశుకః పర్ణో వాతపోథః"- అమ. పలాశకుసుమమును కాళిదాసు వక్రతను శోణతనుం బట్టి నఖక్షతమునకు పోల్చినాఁడు.

"బాలేన్దువక్రాణ్యవికాసభావాత్ । బభుః పలాశాన్యతిలోహితాని
సద్యో వసన్తేన సమాగతానాం । నఖక్షతానీవ వనస్థలీనామ్" - కుమార.

"పలాశముకుళభ్రాన్త్యా శుకతుణ్డే పతత్యళిః । సోఽపి జమ్బూఫలభ్రాన్త్యా తమళిం హర్తుమిచ్ఛతి" అని యొకకవి దానిని చిలుకముక్కునకుం బోల్చినాఁడు,

చ. కుసుమము లెల్లఁ గామినుల కొప్పుల నుండ నటుండ లేమి సి
గ్గెసఁగఁగ వంగినట్లు జనియించె నన ల్మఱి వంగి, జీవితే
శ సమితి గొమ్ములం గరఁచి చల్లఁ గుచక్షణి కాంగరాగ మౌ
టసదె యటంచు రాగిలిన యట్టులు రాగిలి విచ్చెఁ గింశుకిన్. 113

కుసుమములెల్లన్=కడమ పువ్వులన్నియు, కామినుల కొప్పులన్=ఎమ్మెలాండ్ర తురుములయందు, ఉండన్=ఉండఁగా, అటు ఉండలేమిన్ = తాము ఆప్రకారము ఉండలేనందునకు, కింశుకంబునన్=మోదుగునందు, ననల్=మొగ్గలు, సిగ్గు ఎసఁగఁగన్=లజ్జ కలుగఁగా, వంగినట్లు, మఱి=మిక్కిలి, వంగి=వంపు గలవై, జనియించెన్=పొడమెను, జీవిత ఈశ సమితి=ప్రాణనాథుల సమూహము, కరఁచి=తమ్ము (అననలను) నీళ్లలో నూఱి కలిపి, ఆ యెఱ్ఱనీటిని, కొమ్ములన్=చిమ్మన గ్రోవులతో, చల్లన్=వసంతము లాడుటయందు కామినులమీఁద చల్లగా, కుచక్షణిక అంగరాగము=స్తనములయందు క్షణకాలపు మైపూఁత, ఔట=అగుట, అసదె=స్వల్పభాగ్యమా (మహాభాగ్యము కాదా), అంచున్=అని, రాగిలినయట్లు=రంజిల్లినవో యనునట్లుగా, రాగిలెన్=ఎఱ్ఱఁబాఱినవి.

తా.— కింశుకములయందు మొగ్గలు కడమపువ్వులవలె తమ్ము కామినులు కొప్పులందు ధరింపరైరను సిగ్గుచేత వంగినవో యన వంపుగలవై జనించినవి, అయినను తమ్ము నీటంగరంచి ప్రాణనాథులు కామినులకుచములపై చిమ్మన గ్రోవులతో వసంతములు చల్లుటచేత ఆ కుచములయందు తాము క్షణకాలము మైపూఁతగా నుండెడు మహాభాగ్యము తమకు కలిగినది గదా యను గౌరవముచేత రాగిల్లినవో యనునట్లు రాగిల్లినవి. మోదుగుమొగ్గలు వంపుగాను ఎఱ్ఱగాను ఉన్న వని భావము.—హేతూత్ప్రేక్షాద్వయసంసృష్టి.

'కామినులు'-కామము లేనిచో కుసుమముల ధరింపరు. వారి కొప్పులందు కూర్చుండుట గౌరవము. అది లేమి లజ్జాకరము. లేమికి కారణము తమగంధహీనత. 'జీవితేశ' - వారిప్రాణనాథులు తమ్ము ఉపయోగించుట ఎట్టిభాగ్యము! అందులోను, కుచాంగరాగము కావించుట ఎట్టిమహాభాగ్యమో చెప్పవలయునా? చిరము కొప్పుమీఁద నెక్కుటకన్న క్షణము కుచమెక్కుట భాగ్యము గాదా! 'వంగు'=లోఁబడు - వంపుఁజెందు; రాగిలు=హర్షించు, ఎఱ్ఱఁబాఱు; 'కుచ' - విలాసులు విలాసినుల కుచములను గుఱిచేసి చిమ్మనగ్రోవితో వసంతము కొట్టుట ప్రసిద్ధము. మనంబున వహించు రాగంబును ఎఱుపే-" "రక్తా చక్రోధరాగా" - శా. క. ల.

ఉ. నైపుణిఁ జందనాద్రి గహనద్రుమ సౌరభ వీచిఁ దామ్రప
ర్ణీపరిలబ్ధ మౌక్తికమణిప్రకరంబులు దోఁచి దక్షిణా
శాపవనుండు సల్లువెదఁ జల్ల జనించెన కాక వీనికే
లా పొడమంగ నప్పొలప మప్పుడు నా వనిఁ దోఁచెఁ గ్రొన్ననల్. 114

దక్షిణ ఆశా పవనుండు = దక్షిణ దిగ్వాయువు, నైపుణిన్ = నేర్పుతో, తామ్ర...బులు-తామ్రపర్ణీ=తామ్రపర్ణీ యను నదియందు-పరిలబ్ధ = దొరకిన-మౌక్తికమణి = ముక్తాఫలములయొక్క. ప్రకరంబులు = సమూహములును, చం...చిన్-చందన అద్రి =చందనశైలముయొక్క, (అనఁగా మలయాచలముయొక్క) - గహన=అడవులయందలి - ద్రుమ = చెట్లయొక్క - సౌరభ=పరిమళముయొక్క,వీచిన్ =లహరియందు, - తోఁచి=నాన్చి, చల్లు వెదచల్లన్ =ఆముత్తెములనే విత్తనముగా పిడికిళ్లతో నంతటం గలయఁ జల్లునట్టి చల్లకముగా చల్లినందున, జనించెన = మొలచినవే, కాక= అటుగాక, వీనికిన్ = ఈననలకు, అప్పొలపము = అందమైన వర్తులరూపంబును పరిమళంబును అగపడి పొలుపు, అప్పుడు=ఆ వసంతకాలమందు, పొడమంగ నేలా=కలుగుటకు కారణ మేమియు లేదు, నాన్ = అనునట్లుగా, వనిన్ = వనములయందు, క్రొన్ననల్ = క్రొత్త మొగ్గలు, తోఁచెన్ = అగపడినవి.

తా.—వసంతమందు తత్పూర్వఋతువులలో వనములయందు లేని పరిమళముతోను గుండ్రని యాకారముతోను క్రొత్త మొగ్గలు ఎల్లెడలను పొడముట యెట్లుండె ననఁగా, దక్షిణానిలుఁడు తోఁటమాలిగా తనపుట్టుతా వయిన చందనశైలమునందలి తామ్రపర్ణిలోని ముక్తాఫలములను మొత్తము మొత్తముగా చందనముల పరిమళలహరులందు నేర్పుతో నానఁబెట్టి తెచ్చి ఎల్లెడలను గొర్తివెదగాఁ గాక చేతిచల్లకముగా వెదచల్లఁగా ఆ ముత్తములే సపరిమళముగా గుండ్రక్రొన్ననలుగా మొలచినవి: ఇది నిశ్చయము: కానిచో ఇప్పటి యీననలకు పూర్వర్తువుల ననలకు లేని యీ సువృత్తరూప పరిమళాతిశయములు ఏల కలుగును? అనునట్లు ఉండెను.—హేతూత్ప్రేక్ష.

మలయము చందనవృక్షములకును తామ్రపర్ణీనదికిని స్థానము, ఆనదిలో ముత్తెములు పుట్టుట ప్రసిద్ధము, కవిసమయము.— "భూర్జద్రుమా హిమవత్యేవ, మలయేష్వేవ చన్దనమ్, । తామ్రపర్ణ్యా మేవ ముక్తాః । మకరా నర్ణవే తథా-" క. క. ల.

ముక్తాసామ్యము వర్ణమందు ఘటింప దని ఆక్షేపింపఁగూడదు. సామాన్యోక్తియందు పుష్పములకు శ్వేతవర్ణము కవిసమయసిద్ధము:—"సామాన్యగ్రహణే వారిముచాం కృష్ణత్వ మేవ హి । రక్తత్వ మేవ రత్నానాం పుష్పాణాం శౌక్ల్య మేవ చ-" కా. క. ల.

'చల్లువెద' గొర్తివెద అని చల్లకము ద్వివిధము-చల్లువెద పిడికిళ్లతో నెత్తిచల్లుట. గొర్తివెద అధోరంధ్రవంతము లైనపాత్రములందు విత్తనములంబోసి, వానిని ఒక దున్నెడు యంత్రములో నమర్చి, ఆయంత్రమును అనఁగా గొర్తిని, దున్నిన పొలముమీఁద సాగించుట. అట్లు చేయుటలో ఆ పాత్రములోని గింజలు పొలమునందు చాలుగా పడును. బీజములను కొన్ని ద్రవ్యములతో భావనచేసియు సంస్కరించియు నాటుట ప్రసిద్ధము, అట్టిదే యిట చందనపరిమళలహరియందు భావనచేయుట. 'పొలప మప్పుడు' -అన్ని ఋతువులయందును ఏవో కొన్ని పువ్వులున్నను వానికి వసంతపుష్పముల పొలపము లేనందున వసంతమునకు మాత్రమే 'పుష్పర్తు' వను పేరు వచ్చినది. అప్పుడు కలిగినది గనుకనే దక్షిణాశాపవనుని చేఁతగా తర్కితము.

క. వీరుద్ద్రుమిథునమేళన । కై రతిపతి యేయ దుస్సి హారితద్యుతిఁ బై
నారెగయఁ బొటమరించిన । నారసముల తుద లనంగ నన లవి మించెన్.

వీరు...కై - వీరుత్=తీఁగలయొక్కయు - ద్రు=వృక్షములయొక్కయు - మిథున=ద్వంద్వములయొక్క - మేళనకై=సంయోజనముకొఱకు, రతిపతి=మన్మథుఁడు, ఏయన్=ప్రయోగింపఁగా, దుస్సి=వానిదేహములందు దూసి, హారిత ద్యుతిన్=పసరువన్నెతో, పైనార=దేహమున త్వక్కుగానున్న నార, ఎగయన్=తమకు మొనకప్పుగా లేచునట్లు, పొ...లు-బాణము గ్రుచ్చికొన్న వైపునకు వెనుకటివైపున (అనఁగా ఱొమ్ము గాడ చేసినచో వీఁపున)-పొటమరించిన = తలచూపిన - నారసముల=బాణముల - తుదలు=మొనలు, అనంగన్ = అనునట్లుగా, ననలు అవి = ఆ మొగ్గలు, మించెన్ = అతిశయించెను.

తా.—లత యనుభార్యను వృక్షమనుభర్తనుం గూర్చుటకై మదనుఁడు బాణములు ప్రయోగింపఁగా, అవి యాలతా వృక్షదంపతులదేహములయందు తగిలినవైపునుండి అవ్వలివైపునకు దూయఁగా అచట వానియలుఁగులు ఆదేహములకు పైన పసరువన్నె నార తమకు మూఁత యగునట్లుగా నెగయఁగా పొటమరించినవో యనునట్లు, క్రొన్నన లొప్పారినవి.-రూపకోత్థాపితోత్ప్రేక్ష.

'వీరుద్ద్రు'శబ్దముల స్త్రీలింగపుంలింగములం బట్టియు వానిస్వరూపములం బట్టియు వానియందు జాయాపతిభావము చెప్పఁబడినది. 'వీరుత్'-విశేషేణ రోహతీతి వీరుత్ అప్పుడప్పుడే పొటమరించిన ననలు ఇంకను పసరువన్నె మాఱకయే యుండును; 'నారస' - ప్ర. నారాచః (ఉక్కుబాణము) 'పాలాశో హరితో హరిత్' - 'లతా ప్రతానినీ వీరు ద్గుల్మి న్యులప ఇత్యపి' - 'పలాశి ద్రు ద్రుమాగమాః' - 'స్త్రీపుంసౌ మిథునం ద్వన్ద్వమ్' - అమ.

చ. తనయుదరంబునం బొడమి తామ్రరుచిచ్ఛట లుల్లసిల్లఁ గో
ల్కొను ధరణీజ సంతతికిఁ గోరక దంతము లించుకంత ని
క్కినయది యాదిగాఁగఁ జెలఁగెన్ వనలక్ష్మి; గడుం జెలంగఁగాఁ
జనుఁ బ్రియుఁడైన మాధవుని సంగతి మీఁదటఁ జాలఁ గల్గుటన్. 116

వనలక్ష్మి-వనశోభ యనెడిలక్ష్మి, తన ఉదరంబునన్ పొడమి=తనకడుపునం బుట్టి, (వనమున, జనించినవనియు తనకు బిడ్డలై యనియు), తామ్ర...లు-తామ్ర = ఎఱ్ఱని - రుచి=కాంతియొక్క - ఛటలు=మొత్తములు (చిగుర్చుటచే చెట్లు ఎఱ్ఱగా నుండును-శిశువులు సహజముగా ఎఱ్ఱగానుందురు), ఉల్లసిల్లన్=ప్రసరింపఁగా, కోల్కొను=వర్ధిల్లిన - ధరణీజ=భూమిజములయొక్క - సంతతికిన్ = సమూహమునకు, - (భూమిజము లనెడిబిడ్డలకు అనియు), కోరక దంతములు=మొగ్గలనెడి దంతములు, ఇంచుక అంత=కొంచెము, నిక్కినయది యాదిగాఁగన్=నిగిడి నప్పటినుండియు, చెలఁగెన్=ఉత్సాహమొందెను, మీఁదటన్=అటు పిమ్మట, ప్రియుఁడైన - మాధవుని సంగతి=వసంతునితోడి కూటమి (హరితోడి సంగమము అనియు), చాలన్ = మెండుగా, కల్గుటన్ = లభించును గావున, కడున్=మిక్కిలి, - చెలంగఁగాఁ జనున్=ఉత్సహించుట యుచితమే.

తా.—స్త్రీలు తమకడుపునం బుట్టిన బిడ్డలకు దంతములు మొలచినపిమ్మట వెండియుం బురుషసంగముం బొందుదురు, అందువలన సంతోషము గలుగును. అట్లే వనలక్ష్మి యనెడి మహాలక్ష్మి తనభూమి యనెడి నిజగర్భమున, జనించిన వృక్షముల వరుస యనియెడి తనసంతతి, చిగుళ్లదా లనెడి ఎఱ్ఱనికాంతి పెరిఁగి, కోల్కొని, మొగ్గ లనెడి దంతములను కొంచెము పడయఁగానే,

శోభాతిశయ మనెడి సంతోషాతిశయమును, పొందెను. అట్లు మిక్కిలియును పొందవచ్చును, ఏల యన, అప్పటినుండియు వసంతుఁ డనియెడి వారితోడి పొందు సమృద్ధిగాఁ గలుగును గావున-శ్లేషానుప్రాణితరూపకములు.

వనమునకు ఉదరము వనభూమియే, తామ్రరుచి వృక్షములకు చిగుళ్లచేత-అన్యత్ర శైశవము చేత, 'ధరణీజ' అనుటచే 'వనధరణీజ' అని యేర్పడి వనమునకు బిడ్డ అను భావమునకు పోషణ గలుగుచున్నది. 'కోరకములు' దంతములవలెనే ఉండును, అందువలననే దంతకుట్మలములు దంత కోరకములు అని కవులు వర్ణింతురు.—మాధవ—మధువే మాధవుఁడు - అనఁగా - వసంతుఁడు; మా అనఁగా లక్ష్మి-ఆమెయొక్క ధవుఁడు 'మాధవుఁడు' శ్రీహరి. 'కోల్కొను' = కోలుకొను, కోలునకు కొను ప్రకృతి [ఇచ్చుకోలు పుచ్చుకోలు.]

సీ. మును నన ల్దమిఁ బట్టి ముంగాళ్ల, ముక్కుజో । డనలఁ బీలిచి పసర్కొనిన విడిచి,
పరువంపు విరిగొందు లరసి, చాలై త్రోవఁ । బెట్టి యీరము లీఁగు పిండుఁ దగిలి,
క్రొవ్విరి దొలుత నొక్కఁడు గని యది వ్రాలు । తఱి దాని నిలఁ బడఁ దాఁకి గ్రోలి,
యాకురాలుపుగండ్ల నానెడు నాస నిం । తడు గూడి బంకంటి యంగలార్చి,
తే. యెట్టకేలకు నొకఁ డబ్బఁ బొట్టనిండఁ । గ్రోలి యది గాలిఁ గదలినఁ గూలు నగుచుఁ
బ్రమదవనపాలికలు వేడ్కఁ బట్టనగుచు । మధుదినాదిక్షుధాభ్రమన్మధుపచయము.

(1) మధు...క్షు-మధుదిన=వసంతకాలములో-ఆదిన్ = తొలుత - (అనఁగా-వసంతారంభమందు)-క్షుధా=ఆఁకటిచేత-భ్రమత్=తిరుగుచున్న - మధుప=తుమ్మెదలయొక్క - (చయము పా. కులము)=సమూహము, మును, ననల్=మొగ్గలను, తమిన్=ఆసతో, ముంగాళ్లన్=ముందటి కాళ్లతో, పట్టి=పట్టుకొని, ముక్కు జోడనలన్=జంటముక్కులతో, పీలిచి=(ఆ ననల లోని రసమును) నోటిలోనికి ఆకర్షించుకొని, పసర్కొనినన్=పసరువాసన రాఁగా, విడిచి=(ఆననలను) వదలి;

(2) పరువంపు విరి గొందులు=పక్వములైన పూవులుగల చాటుప్రదేశములను, అరసి=కనిపట్టి, చాలు ఐ = బారై, త్రోవఁబెట్టి=దారి ఏర్పఱిచి, ఈరములు=ఆ విరిగొందు లున్న పొదలను, ఈఁగు పిండున్ = దూరెడు గుంపును, తగిలి = కలసికొని చని.

(3) ఆ గొందిలో, ఒక్కఁడు=ఒక తుమ్మెద, క్రొవ్విరిన్ = క్రొత్తపువ్వును, తొలుతన్ = తక్కిన తుమ్మెదలకన్న ముందుగా, కని=కనిపట్టి, అది=ఆ తుమ్మెద, వ్రాలుతఱిన్ = ఆ విరిమీఁదికి దిగుసమయమున, దానిన్=ఆ తుమ్మెదను, ఇలన్ పడన్ తాఁకి=క్రింద పడునట్లుగా ముట్టి, క్రోలి= ఆ విరిలోని రసమును త్రాగి;

(4) ఆకురాలుపు గండ్లన్ = రాలినయాకుల తొడిమలుండిన బిలములను (అందలి ద్రవము ననుట), ఆనెడు ఆసన్ = త్రాగఁగోరి, ఇంత=ఇంచుక, అడుగు ఊఁది = కాలు మోపి, బంక= తొడిమ యూడిన యాగండిలో ఊరియున్న జిగురు, అంటి=కాలి కంటుకొని (కాలు రాకయుండఁగా), అంగలార్చి = భయముచే వణఁచి;

ఎట్టకేలకున్ =అతిప్రయాసమున, ఒకఁడు=ఒకపూవు, అబ్బన్ =దక్కఁగా, పొట్టనిండన్ =కడుపు తనియునట్లుగా, క్రోలి = అందలి మకరందమును త్రాగి, అది = ఆపుష్పము, గాలిన్ = గాలికి, కదలినన్ = చలింపఁగా (పొట్టనిండం ద్రాగిన యాయాసముచేత చివ్వన ఎగిరిపోలేక), ప్రమదవనపాలికలు = అంతఃపురోద్యానములను కాచెడు యువతులు, వేడ్కన్ = వినోదార్థము,

నగుచుఁ = దొరకినవి గదా యని హసించుచు, పట్టఁ = పట్టుకొనుటకు, అగుచుఁ = వశపడుచు, కూలుఁ = ఆ పువ్వునుండి జాఱిపడును.

తా. — వసంతారంభములో నాఁకలిగొని తిండికై తిరుగుచుండు తుమ్మెదలు ఈ క్రిందియట్లు వర్తించును. — ముందుగా మొగ్గలమీఁదికిం బోయి వానిని ముందటికాళ్లతో పట్టుకొని, అందలి రసమును తమ జంటతొండముతో పీల్చి, అందు పసరువాసనయు పసరురుచియు రాఁగా దానిని విడిచిపెట్టి;

అనంతరము మొగ్గలలో మంచిరసము ఉండ దని వానిని ఒప్పరికించి, గొందిగొంది వెదకి, పక్వమైన పువ్వములుండెడు గొందిం గనిపట్టి, బారుగట్టి, పొదలం దూరెడు గుంపుతోఁ గలసి చని, ఆగొందిలో తొలుత నొక తేఁటి ఒక క్రొవ్విరిని కనిపట్టి దానిపై వ్రాలునాలోన ఆ తేఁటిని నేలఁబడునట్లు తటాలున త్రోసి, ఆ విరిలోని రసమును తాము త్రాగి;

తొడిమలతోకూడ ఆకులు రాలిపోఁగా ఆతొడిమ లుండిన గండ్లయందు ఊరియున్నట్టి బంకను రస మనుకొని దానిం ద్రాగుటకై ఆ గండ్లలో కాలుమోపఁగా ఆబంక కాలికంటుకొనుటయు కాలు రాక అఱచి ఎట్టో కాలు లాగికొని ఎగిరిపోయి;

అతి ప్రయాసముమీఁద ఒక పువ్వు దక్కఁగా దానిరసమును కడుపార త్రాగి, అంతలో ఆ పువ్వు గాలికి కదలఁగా, పొట్ట నిండిన యాయాసముచేత తటాలున ఎగిరిపోలేనివై, అదే సమయమని తోఁట కావలియువతులు తుమ్మెదలు తమచేతికి దొరికినవని సంతోషముచేత నవ్వుచు పట్టుకొనునట్లు వారికి కైవస మగుచుఁ, గూలును. — స్వభావోక్తి.

'తమి' - తిండి లేక ఆఁకట నెందుచుండుటచేత. 'ముంగాళ్ల' నుట; ఆఱుకాళ్లలో ముందటివనుట - 'ముందు+కాళ్లు' = ముంగాళ్లు (ప్రాఁతాదికార్యము); ముక్కు - జోడన - ఇట్టి తెక్కపురుగులకు ముక్కు జంటతొండమువలె నుండును, - 'జోడన' జంట, 'పీలిచి' - ఒక్కొక్కతొండంబును సన్నగొట్టముగా నుండును. 'పసరొక్కనుట' ఇంకనుం బక్వము కానందున, పక్వమయినచో రసము మధుర మగును; 'చాలగుట - విశాలమయిన దారిలేనందున; 'తగులుట' వెనుకఁబడినచో తనకు దొరక దనుభయముచేతను, ఆఁకటిపెల్లుచేతను; 'క్రొవ్విరి' - ఏ తుమ్మెదయు అప్పటికి తాఁకని విరి - రస మెడలనిది: — 'తాఁకి' - నీచజంతువులకు తమకడుపే కావలసినది గాని ధర్మాధర్మచింత యెక్కడిది? — 'ఇలఁబడఁ' = నేలమీఁద వెదకిలం బడునట్లు - వెదకిలంబడినట్టిది సులువుగా తెప్పిరిల్లి లేచిరాలేదు, అది యట్లు సనిపడి వచ్చునంతలో ఆ త్రోసిన తేఁటి ఆ పువ్వులోని మకరందము త్రాగివైచును, అట్లు చేయుటకే అది అవలికి నెట్టక నేలంబడునట్లు నెట్టినది; 'బంక' - ఈ బంక ఊరుటయే ఆకునకు పట్ట విడుటకును అది రాలిపోవుటకును కారణము, అదియు ద్రవరూపముగా మెఱయుటచేత మకరందమో యనుభ్రమ తుమ్మెదకుం గలుగును. 'ఎట్టకేలకుఁ' - పేరుటామని గాక తదారంభకాల మగుటచేత ఇంకనుం బుష్పవికాసమరందసమృద్ధి అవ్వారి గానందున; - 'పొట్టనిండఁ' - కఱవు దీఱునట్లు - కఱవులో అన్నాతురులు అన్నమును లేక లేక దొరికినప్పుడు మితిమీఱం దిని అపాయము చెందుదురు. 'పట్ట నగుచుం గూలుట' - భుక్తాయాసముచేత; భుక్తాయాసము క్రొత్తఁగా బ్రాహ్మణార్థము చేసినవారికి చక్కఁగా తెలియును; ఎఱ మ్రింగినపాము ఆయాసముచే కదలక పడియుండును, అప్పుడు దానిని సులువుగా కొట్టి చంపుదురు. 'పేడ్కఁ' - పెంచుటకుఁగాని అమ్ముటకుఁగాని కాదనుట.

సీ. మరుదూఢ మలయాహి గరధూమ్య లనుగళ | న్మనసిజ రథప దాంజనకళికలు
త్రాసథావచ్ఛిశిరత్యక్తబాష్పముల్ | పికపంచమస్వరోద్భేద వీణ

లబ్దాగమన్మరం దాసార జంబువుల్ । హిందోళ సాక్షా న్ముకుందరోచు
లభిసారికాంశుకోద్యన్నీలగుళికలు । జాత్యనుల్లసనాత్త శాపతతులు
తే. చైత్రసంజీవనౌషధీ జాతచేత । నాత్మజని హేతు తరు పునర్యాయి యువతి
కరవిధూతహసంతికేంగాలచయము । లళుల పంక్తులు వనుల నట్టాడఁ దొడఁగె.

గ్రీష్మరుచున్న తేఁటిపిండు వర్ణనము.—

(1) మరు...లు-మరుత్ =(దక్షిణపు) గాలిచే - ఊఢ = మోచి తేఁబడిన-మలయఅహి = మలయములోని (చందనవృక్షములయందలి) పాములయొక్క - గర = విషముయొక్క - ధూమ్యలు = పొగమొత్తములు, అను...లు-అనుగళత్ = మాటిమాటికి పడుచున్న (కణికలకు విశేషణము)- మనసిజ = మన్మథునియొక్క - రథపద = తేరిచక్రములయొక్క - అంజన = కందెనయొక్క - కణికలు = లేశములు;

(2) త్రాస...ల్ - త్రాస = (వసంతమువలని) భయముచేత - ధావత్ = పాఱిపోవుచున్న - శిశిర = చలిచేత - త్యక్త = విడువఁబడిన - బాష్పముల్ = కన్నీళ్లు (కాటుకకన్నీటి బిందువు లనుట), పిక...లు-పిక = కోయిలలయొక్క - పంచమస్వర = పంచమ మని సంగీతశాస్త్రమందు సంజ్ఞగలదైన స్వరముతోఁ గూడుకొన్న ధ్వనియొక్క - ఉద్భేద = ఉచ్చారణకు అనుగాములైన - వీణలు = కోయిలలు వాయించు చిన్న నల్లవీణెలు.—

(3) అబ్దా...ల్ - అబ్ద = మేఘములయొక్క - ఆగమత్ = రాకగా (అనఁగా వర్షరుతువుగా) కొప్పుచున్న - మరంద ఆసార = మకరంద ధారాసంపాతముయొక్క (అనఁగా మకరందవర్షమనెడి వర్షాకాలముయొక్క) - జంబువుల్ = నేరేడుఁబండ్లు, హిం...లు - హిందోళ = హిందోళరాగము పాడినంతట-సాక్షాత్ = ప్రత్యక్షమయిన - ముకుంద = నారాయణునియొక్క - రోచులు = (దేహ) కాంతులు;

(4) అభి...లు-అభిసారికా = కాంతుంగూర్చి సంకేతస్థానమునకు పోవు కామినులయొక్క - అంశుక = వలువలయందు-ఉద్యత్ = ఉదయించుచున్న - నీల = నీలిమ గలవైన (అనఁగా నీలిమను కలిగించుచున్న) - గుళికలు = సిద్ధగోళకములు, జా...లు - జాతి = జాజితీఁగలచేత - అనుల్లసన = పూవనిహేతువుంబట్టి-ఆత్త = (వసంతునిచే) పొందఁబడిన-శాప = తిట్లయొక్క - తతులు = సమూహములు;

చైత్ర...లు - చైత్ర = చైత్రమాసమనెడి-సంజీవన ఓషధీ = ప్రాణమొసంగెడి తీఁగచేత - జాత = వచ్చిన - చేతన = చైతన్యము గలవై - ఆత్మ = తమకు-జనిహేతు = జన్మకారణములైన - తరు = వృక్షములంగూర్చి - పునః = మరల - యాయి = పోవుచున్నవైన-యువతి కర విధూత = ఉవిదల చేతులచే పాఱఁబోయఁబడిన - హసంతికా = కుంపట్లయందలి - ఇంగాల = బొగ్గులయొక్క - చయములు = సమూహములు, (ఐనట్టి) - అళుల పంక్తులు = తుమ్మెదల బారులు, వనులన్ = వనములయందు, అట్టాడఁ దొడఁగెన్ = సంచరింప సాఁగినవి.

తా.—అప్పుడు వనములయందు సంచరించుచున్న తుమ్మెదగుంపు లెట్లుండిన వనఁగా-ఇవేమి దక్షిణపుగాలి తెచ్చిన మలయశైలమందలి చందన తరువులలోని పాముల విషధూమచయములా? ఆ మదనుని బండిచక్రమునుండి జాఱిపడుచున్న కందెన ముద్దలా? వసంతమునకు వెఱచి యేడ్చుచు పలాయన మగుచున్న [illegible]ర్తుయువతియొక్క కాటుకకన్నీళ్లా? కోయిలలు పంచమస్వరమునం బాడుచు తోడుగా వా[illegible]చు తదుచితపరిమాణ తద్వర్ణ వీణలా? మకరందపుజడి యనెడి వర్షరుతువున జనించిన నేరేడుఁ[illegible]? యువతులు పాడెడు హిందోళ రాగమునకు మెచ్చుకొని ప్రత్యక్షమైన

నారాయణుని దేహకాంతులా? అభిసారికలు అదృశ్యకరణిగా నలువలయందుఁ దాల్చిన సద్యోనీలిమోత్పాదక సిద్ధతిలగోళములా? జాజితీఁగలు తమ్ము వసంతుఁడు పూవనీయఁడేదని పెట్టిన పొగపరంపరలా? చైత్రమనెడి సంజీవనౌషధి సోఁకఁగా మరల ప్రాణముం బొందినవై తమకు కారణభూతములైన వృక్షములంగూర్చి మరల వచ్చుచున్నట్టివై యువతులు చలిలేమిచే ఇండ్ల వెలుపల పాఱఁబోసినట్టి కొయ్యబొగ్గులా? అనునట్లు ఉండినవి.—మాలారూపకము.

పొగయే నలుపు-పొగమొత్తము కారునలుపు; కావున 'ధూమ్యా' యనుట-'ధూమ్యా'-ధూమానాం సమూహః—పీఠికయందలి పట్టికం జూచునది. 'మనసిజరథము' మలయమారుతము, అది ఇప్పుడిప్పుడే తరలినదిగావున, దీనికి ఇప్పుడే వైచినకందెన ప్రయాణారంభములో ముద్దముద్దగా పడుచున్న దనుట - 'బాష్పములు' అళిసామ్యముకై నల్లనివిగా అనఁగా కాటుకకలవిగా నుండవలయుం గావున, శిశిరర్తువునందు స్త్రీత్వము నారోపించుకొనవలయును. వసంతము రాఁగానే శిశిరధర్మములు పోవుననుట యనుసంధేయము; పికములు చిన్నస్వరూపము గలవి గావున, అవి తాము నోటంబాడునట్టి పంచమ స్వరస్వనమునకు అనుసరణముగా వాయించువీణలును వానికి అలవిగా చిన్నవిగా నుండవలయును; మఱియు తమవర్ణమే తమకు ప్రియము గాన, ఆ వర్ణమే, వీణెలకును సాధింపబడిన దనుట - 'పికః కూజతి పఞ్చమమ్' - అమ. కోయిల పంచమస్వరమును కూయును:—వర్షర్తువున నేరేడు చెట్లు పండును.

“ఫలభరపరిణామశ్యామ జమ్బూనికుఞ్జ। స్ఖలితతనుతరఙ్గా ముత్తరేణ ప్రవన్తీమ్
ఉపచితఘనమాలః ప్రౌఢతాపిఞ్ఛనీలః। శ్రయతిశిఖర మద్రేర్నూతనస్తోయవాహః.” మాలతి.

* 'హిందోళ'_వసంతాదియందు హిందోళరాగముఁ బాడుదురు.—“శిశిరస్య వసన్తస్య సన్నాహిన్దోళరాగకః”_“హిందోళంబునఁ బాడిరి। బృందారకసతులు, విరహిబృందార్తిగఁ ద్రేఁ। చెంచేఁటులు, వాసంతిక। విందునఁ, బికశిశువు దాది వెడలం ద్రోచెన్”— వసంతంబున ఇష్టదైవతమును హిందోళరాగంబునం గీర్తింతురు.

“సందుగ్ధార్ణవచంద్రమండలశిఖిజ్వాలాతటిద్వల్లరీ
కందర్పేంద్ర శరాసనాచ్యుతతనూగంధర్వవంశోద్భవల్
హిందోళంబునఁ బాడి రచ్చరలు భీమేశుం ద్రిలోకాధిపున్
మందారద్రుమవాటియందు సుమనోమైరేయముల్ గ్రోలుచున్”. భీమేశ్వరపురాణము.

షడ్జ ఋషభ గాంధార మధ్యమ పంచమ దైవతనిషాదములు అని సంగీతమున సప్తస్వరములు ప్రసిద్ధములు నిరుక్తములును; హిందోళరాగమున ఋషభ పంచమములు ఉండవు; కడమ అయిదును ఉండును. అయిదు ఆఱు ఏడు స్వరముల రాగములకు క్రమముగా ఔడవ షాడవ సంపూర్ణములు అని పేర్లు. ఏతదనుగుణముగా వసుచరిత్రలో వసంతవర్ణనలోని యీపద్యముం బరికించునది;—

“అరిగాఁ బంచమ మేవగించి నవలా లక్ష్మీశ హిందోళమై
ఖరిఁ జూపం బికజాత మాత్మరవ భంగవ్యాకులం బై వనీ
ధర వాలంబిత పల్లవవ్రతవిధు ల్దాల్పం దదీయధ్వనిన్
సరిగాఁ గైకొనియెన్ వసంతము మహాసంపూర్ణభావోన్నతిన్.”

ఆరాగముచే ఇష్టదైవతమును గీర్తింతురుగాన నిట వారిని కీర్తించినట్లు గ్రహింపవలయును.

---

* సమగమధనిస _ సనిధమగస.

'నీలగుళికలు'-గుళికాసిద్ధిచేత అదృశ్యతం జెందుట ప్రసిద్ధము. అట్లే అగులు అభిసారికలు కలువలను మెండుకొని చీకటిగా క్రమ్మినవై వారిని ఒరులకంటి కగపడకుండఁ జేసెనని భా. అదృశ్యతకై గుళికను సాధించు నొక విధానము:—"శ్వేతాపరాజితామూలం గ్రాహ్యం చన్ద్రగ్రహేసతి, బాలాక్షౌద్రేణసంయుక్తాం గుటికాం మూర్ధ్నికారయేత్ ।వక్త్రేహస్తేచ సా గ్రాహ్యా దేవైరపి న దృశ్యతే." - సిద్ధనాగార్జునకక్షపుటి. 'కాపము'-పాపము గావున నలుపు:—"మాలిన్యం వ్యోమ్ని పాపే"-సా. ద.-'హాసన్తికా'- పీఠికయందలి పట్టికం జూచునది.- 'ఇంగాల'-ఇదిసంస్కృతశబ్దము గాదు, అంగారశబ్దమునకు ప్రాకృతము; "ఆదేరతః"- "ఇదీషత్పక్వస్వప్నవేతసవ్యజనమృదఙ్గాఙ్గారేషు" అను వరరుచిసూత్రద్వయముచే నిష్పన్న మయినది. సంస్కృతము కాకపోయినను మహాకవి శ్రీహర్షునిచే నైషధమునం బ్రయుక్తము.

"స్ఫురద్ధనుర్నిస్వన తద్ఘనాశుగ ప్రగల్భవృష్టివ్యయితస్య సంగరే ।
నిజస్య తేజఃశిఖినః పరశ్శతా వితేను రిఙ్గాలమి వాయశః పరే॥"

'ఇంగాలో భాషాశబ్దః' అని నారాయణటీక. "అతిప్రయుక్తం దేశభాషాపదమ్"- వామన సూత్రము; "అతీవ కవిభిః ప్రయుక్తం దేశభాషాపదం ప్రయోజ్యమ్ । యథా-'యోషి దిత్యభిలలాష న హాలా' మి త్యత్ర హాలేతి దేశభాషాపదమ్"— అని వృత్తి.— హాలాశబ్దమువంటిదే ఇంగాలశబ్దంబును; సంస్కృతమున మహాకవిప్రయుక్తముగావున నిట తెనుఁగుప్రబంధమున సిద్ధసమాస మధ్యమునం బ్రయుక్తము.—'ఇఙ్గాలః' - వై. ఇంగలము. - "అఙ్గారః - ఇంగాలో - ఇంగలము" అని ప్రాకృతభవములందు బాలవ్యాకరణము.

తే. ద్విజతఁ గాంచియు మధుసేవ విడువలేక । జాతిఁ బాసిన తేంట్లనిస్వనము గూడు
కొనుటనో యనఁ గోకిల స్వనము సెలఁగెఁ । దనకుమఱి పంచమత్వంబు దప్పకుండ.

ద్విజతఁ గాంచియున్ = విప్రత్వమును పొందినదయ్యు (అండజమయ్యు ననుటయు - ఇది కోకిలకు అన్వయించును-తర్వాతిది తేంట్లవఱకు 'తేఁట్ల'కును అన్వయించును), ద్విజతఁ గాంచియు మధుసేవ విడువలేక=విప్రత్వ మొందినవయ్యు మద్యపానమును మానలేనివై (అండజములై మకరందపానమును మానలేనివై), జాతిఁబాసిన = అవిప్రతను కోలుపోయిన [తేంట్లకు విశేషణము- వసంతమున జాతి (అనఁగా జాజి)పూవదు గాన దానిని త్యజించిన అనియు]- తేంట్ల నిస్వనమున్ = తుమ్మెదలయొక్క శబ్దమును, కూడుకొనుటనో, యనన్ = చేరుటవలననో యనునట్లు, కోకిలస్వనము= కోయిలకూఁత, తనకున్, మఱి=ఇఁక, పంచమత్వంబు=అయిదవ మహాపాతకి భావము (సప్తస్వరములలో పంచమ మనుపేరి స్వర మగుట), తప్పకుండన్=మానక యుండునట్లుగా, చెలఁగెన్ = వర్తించెను.

తా.—బ్రహ్మహంత, సురాపాయి, స్వర్ణస్తేయి, గురుభార్యాగామి, అగు ద్విజులు నలువురు మహాపాతకులు; వీరితోఁ జేరుద్విజుఁడు పంచమ మహాపాతకి; శాస్త్రమిట్లుండుటచేత:— తేంట్లు అండజములయ్యును మరందపానము మానినవి గావు, వసంతమునం బూవని దగుటచేత జాతిని (జాజిని) త్యజించినవి, వీని స్వనముతో అండజమయిన కోకిలయొక్క స్వనము కూడుకొన్నది, ఆ కోకిలస్వనమునకు పంచమస్వరత్వము తప్పినదిగాదు; ఈవృత్తమును కవి యిట్లు ఉత్ప్రేక్షించుచున్నాడు:— ద్విజ మయిన (అనఁగా విప్రజాతియైన) కోకిలయొక్క స్వనము ఏమిచేసిన దనఁగా - ద్విజములే (అనఁగా విప్రజాతివే) అయ్యును సురాపానమును మానక జాతిని పోఁగొట్టుకొన్న (జ్ఞాతి బహి

ప్రాకారము బొందిన) తేంట్లయొక్క స్వనముతోఁ గూడుకొన్నది. అందువలనఁ గాఁబోలు దానికి పంచమ మహాపాతకిత్వము తప్పినది గాదు.—శ్లేషోత్థాపిత మయిన హేతూత్ప్రేక్ష.

మద్యపాన మను వర్ధమున మధుసేవను కోకిలకుం జెప్పుటలో స్వారస్యము లేదు; ఏలయన - మధుసేవచేతనే పాఠ్యస్త్ర మహాపాతకిత్వము సిద్ధమైయుండఁగా దానిం బ్రధానీకరింపక సంయోగ మాత్ర కార్యమగు పంచమ మహాపాతకిత్వముం బ్రధానీకరించుట సమంజసము గాదు.-మధుసేవయే పంచమహాపాతకములందు చెప్పఁబడినది గాని జాతింబాయుట కాదు, జాతిం బాసినవారి సాంగత్యము పంచమహాపాతకిత్వకారణముగాఁ జెప్పఁబడ లేదు, అట్లుండఁగా నిట పంచమత్వకారణముగా జాతింబాయుటం జెప్పనేల? ఏలయనఁగా, జాతింబాసిన అనుటచే శుద్ధికై ప్రాయశ్చిత్తములు చేసికొనక మరల స్వజాతిం బడయక అని భావము-అందువలన మద్యపానమహాపాతకము చేయుచునే యుండుట సూచితము. - కావున తేంట్లయందు అనపోహితమహాపాతకములయందు అది సిద్ధమగుటచే తత్సంయోగికి పంచమమహాపాతకిత్వము తప్పదు. పంచమహాపాతకములలో సురాపానము ముఖ్యముగా ద్విజులకు మనువు నిషేధించినాఁడు. "సురా వై మలమన్నానాం । పాప్మా చ మల ముచ్యతే । తస్మాద్బ్రాహ్మణరాజన్యౌ వైశ్యశ్చ న సురాం పిబేత్."

మఱియు మధుసేవ విడువనిది తేఁటి గాని దాని స్వనముగాదు. తేఁటిం గూడినచో పంచమహాపాతకిత్వము కలుగును గాక, దానిస్వనముతోఁ గూడిన నెట్లు గలుగును? అట్లే ద్విజత గాంచినది కోయిలగాని దానిస్వనము గాదు. ఇటనుం గూడ సమాధాన మెట్లు? అనిన తేఁటికిని తత్స్వనమునకును, అట్లే కోయిలకును తత్స్వనమునకును, అభేదము గ్రహింపవలయును-"దన్తవిప్రాణ్డజా ద్విజాః"- "మధు మద్యే పుష్పరసే క్షౌద్రేఽపి,"-అమ. కోకిలపంచమస్వరమునకు:—

"షడ్జం రౌతి మయూరస్తు గావో నర్దన్తి చర్షభమ్। అజావికం తు గాన్ధారం
క్రౌఞ్చో వదతి మధ్యమం । పుష్పసాధారణే కాలే కోకిలో రౌతి పఞ్చమమ్"-నారద.

పంచమహాపాతకములు:—"బ్రహ్మహత్యా సురాపానం స్తేయం గుర్వఙ్గనాగమం । మహాన్తి పాతకా న్యాహు స్తత్సంయోగం చ పఞ్చమమ్".

ఉ. పూచినమావులం దవిలి పూవిలుజోదున కమ్మె మాధవుం
డేచిన శంక; నాతఁ డవియే కొనియే పథికావళీజయ
శ్రీచణుఁ డయ్యె; నట్టిద; యకృత్యముచే నగునట్టిపీడయుం
గోచర మౌనె, దైవ మనుకూలము నైనఁ, బరుమేలుఁ దీఱినన్. 120

మాధవుండు=వసంతుఁడు, పూచినమావులన్=పుష్పించిన మామిడిచెట్లనెడు-పూచినమావులన్=వన్నెమాఱిన గుత్తులను, ఏచిన శంకన్=(వానిని తా నుంచుకొన్నయెడల తనకు కీడు గలుగునని) ప్రబలమైన భయముచేత, తగిలి=పూనుకొని, పూవిలుజోదునకున్=పుష్పచాపుఁ డనెడి యోధునికి, అమ్మెన్=విక్రయించెను. అతఁడు=ఆ పూవిలుజోదు, అవియే=ఆ పూచిన మామిడిచెట్లనెడి పూచిన గుత్తులనే, కొనియే=సాధనములనుగా నవలంబించియే, పథి...డు-పథిక=పాంథులయొక్క-ఆవళీ=సమూహములయొక్క - జయశ్రీచణుఁడు=గెల్పుసిరిచేత ప్రసిద్ధుఁడు, అయ్యెన్; అట్టిద=అది సరియే, దైవము=పూర్వజన్మ కలితకర్మఫలము, అనుకూలమునై=అనుకూలము కూడ అయి, పరుమేలు=ఎదిరియొక్క శ్రేయము (మంచికాలము), తీఱినన్=ముగిసినా, అకృత్యములున్=తప్పుపనిచేత, అగునట్టి పీడయున్=కలుగఁదగిన కీడు సయితము, గోచరము కౌనె=కనఁబడదు (ప్రాప్తింపదు.)

తా.—వసంతునికడ వికసించినమామిడిచెట్లనెడి వన్నెమాఱిన గుఱ్ఱములు ఉండినవి. గుఱ్ఱములకు వన్నెమాఱిన (అనగా ఎఱ్ఱవెండ్రుకల నడుమ తెల్లవెండ్రుకలు పొడమిన), ఒడయునికి కీడుకలుగునని ప్రసిద్ధి. అందువలన ఆ మావులచేత తనకు కీడుగలుగునని వెఱచి వసంతుఁడు వానిని మదనునికి అమ్మివైచినాఁడు. ఆతఁడు వికసితసహకారము లనెడి యా వన్నెమాఱిన గుఱ్ఱములతో కొని, పాంథసమూహములను జయించినాఁడు. అది యుచితమే, ఏలన, దైవ మనుకూలముగా నున్న యెడలను, వైరికి మంచికాలము తీఱిపోయినను, తప్పుకార్యమువలని కీడు కర్తను బాధింపదు. అట్లే ప్రకృతమందు మదనునికి మావుల నమ్మిన మాధవుఁడు (వసంతుఁ డనెడు నారాయణుఁడు) అనుకూలుఁడు గావునను, పరులైన పాంథులకు మేలు తీఱిపోవుటచేతను, (అనగా వారు తమ ప్రియలం జేరకయున్నందునను) ఆ పూచినమావులం గొన్నదోషము మదనుని బాధింపలేదు, పయిగా జయసాధనమే అయినది. వసంతమున వికసితసహకారములు పాంథులకు మిక్కుటముగా విరహతాపము గావించిన వనుట.—శ్లిష్టరూపకానుప్రాణిత మైన యర్థాంతరన్యాసము. దానికి పూర్వార్ధమందు వ్యాఘాతము అంగము.

"చను వ్యాఘాత మతత్సా। ధనమును దత్సాధనముగఁ దగిలించుటయుఁ
పనికి విరుద్ధం బగుపని। ననుకూలతఁ జేర్చి చే సమర్థించుటయుఁ."

"ఎవి జగముల రంజించునొ। యవె శరములు సేసి నొంచు నసమాస్త్రుఁడు, బా
ల్యవయస్కుఁడ నని దయయే।ని విడువఁగాఁజను నె యొంటి, నీవే చెపుమా."అలం.

"కుసుమితామ్రంబులును మచ్చగుఱ్ఱములును। మనుచు నుండును బూచినమావులనఁగ"-ఆం. భా.
"మావు లనం దగు హయములు। మావు లనంబరఁగు నామ్రమహిజంబు లిలఁ."-ఆం. సం.
"విష్ణౌ వసన్తే వైశాఖే మాధవః."-"శజ్కౌ త్రాసవితర్కయోః"-నానా.

'జయశ్రీచణుఁడు'-చణప్ ప్రత్యయము-'దానిచేత ప్రసిద్ధుఁడు' అను నర్థమున వచ్చును-"తేన విత్తశ్చుఞ్చుప్చణపౌ"-విద్యయా విత్తో విద్యాచుఞ్చు ర్విద్యాచణః-అని. సి. కౌ.

మ. ఉరుశక్తి న్మధుమాసదోగ్ధ పిదుకన్ జ్యోత్స్నగవీచంద్రమస్
స్ఫుర దూధః ప్రవిముక్త మైన నిబిడ జ్యోత్స్నాపయఃపూరమున్
విరియంబాఱినగొజ్జఁగ ల్గురియ మున్నీరైన యక్కమ్మనీ
రు రహిం గూడిన నేర్పరించు గములై రోలంబకాదంబముల్. 121

మధుమాసదోగ్ధ = వసంతమాస మనెడు పాలుపిదుకువాఁడు, ఉరు శక్తిన్ = ఎక్కువబలముతో (పాలు పిదుకుటకు నిండుబలము వలయును), పిదుకన్ = పిదుకఁగా, జ్యో...ము-జ్యోత్స్నగవీ=వెన్నెలరాత్రి యనెడి యావుయొక్క-చంద్రమస్=చంద్రుఁడనెడు-స్ఫురత్ =గొప్పదైన-ఊధః=పొదుగుచేత - ప్రవిముక్తము = విడువఁబడినది, ఐన - నిబిడ జ్యోత్స్నా పయఃపూరమున్ = చిక్కనైన వెన్నెల యనెడి పాలయొక్క ప్రవాహమును, విరియంబాఱిన గొజ్జఁగల్ =వికసించిన గొజ్జంగిపువ్వులు, కురియన్ = వర్షింపఁగా, మున్నీరు ఐన ఆ కమ్మనీరు = సముద్రమైన (అనఁగా విస్తారమయిన) మకరంద మనెడి యా మంచినీళ్లు, రహిన్ =చక్కఁగా, కూడినన్ =కలసికొనఁగా, రోలంబకాదంబముల్ = తుమ్మెద లనెడి హంసలు, గములై (పా. గుములై) = గుంపులై, ఏర్పరించున్ = వేఱు సేయును.

తా.—వసంతకాల మనెడి దోగ్ధ (పాలు పిదుకువాఁడు) వెన్నెలరాత్రి యనెడి యావును కడుబలముతో పిదుకఁగా, చంద్రుఁ డనెడు దాని పెద్దపొదుగునుండి వెన్నెల యనెడి చిక్కని పాలవెల్లువ రాఁగా, దానితో గొజ్జంగి పూఁబొదలు గురియునట్టి మకరంద మనెడి మంచినీళ్ల ప్రవాహము భేదము తెలియకుండునట్లుగా కలిసిపోఁగా, తుమ్మెద లనెడు హంసలు ఇది పాలు ఇది కమ్మనీరు అని భేదమును స్పష్టీకరించుచున్నవి.—వసంతమందు వెన్నెలరాత్రులలో వెన్నెల చిక్కనిపాల వలె మహాప్రకాశముతో కాయుచుండె ననియు ఆ వెన్నెలలో గొజ్జంగిపూవులనుండి కురియుచు మున్నీటివలె వెల్లిగొనుచున్న మకరందము కలసిపోయి రెండు నేకమై వర్ణభేద మేర్పడనందున రెంటిభేదము కనఁబడక పోయినదనియు, ఆభేదమును, పాలునీరు కలసినచో వానిభేదము నెట్లు హంస లేర్పఱుచునో అట్లే, తుమ్మెద లేర్పఱిచిన వనియు, భావము.—రూపకోత్థాపిత మైన యున్మీలితాలంకారము.

"అగపడ భేదవిశేషము। లగు లున్మీలిత విశేషకాలం కృతముల్;
ఇగము దగుల నెఱుఁగుం దా। నగజాపతి నీయశోబ్ధి నడఁగినమామన్;
మొగము మొగంబుగఁదోఁచెన్। దొగరాయఁడు పొడువఁ దమ్మితుటుములు మొగుడన్.—అలం.

'జ్యోత్స్న' - 'జ్యోత్స్నా చన్ద్రికయాన్వితా' _ అమ. 'జ్యోత్స్న' - రూ. "జ్యోత్స్నా, 'జ్యోత్స్నాదిభ్య ఉపసంఖ్యానమ్' - వా. సంజ్ఞాపూర్వకత్వాత్ వృద్ధ్యభావే 'జ్యోత్స్నా'" ఇత్యపి_అని రామాశ్రమి. కావున ప్రథమపాదంబున యతిభంగము లేదు. 'దోగ్ధ'_దోగ్ధృశబ్దము ఋకారాంతము. నిబిడజ్యోత్స్న—

"కొలుతున్ మద్గురు విద్యా। నిలయున్ గరుణాకటాక్షనిబిడజ్యోత్స్నా
దళితాశ్రిత జనదురిత। చ్ఛలగాఢ ధ్వాంతసమితి శఠకోపయతిన్"-మనుచరిత్ర.

"పయః పానీయదుగ్ధయోః" _ నానా. 'మున్నీరు'=మును+నీరు. 'కమ్మనీరు' _ శ.ర.లో మకరందము అని యర్థంబును ఉదాహరణంబుగా ఇదే పద్యంబును కలవు. 'రోలంబకాదంబముల్'— కాదంబములు పాలను ద్రావును, రోలంబములు కమ్మనీటిం ద్రావును, ఇట సామ్య మెట్లు? అనిన, రోలంబములు త్రాగుచున్నట్టిది కమ్మనీ రని భేద మేర్పడును, భేద మేర్పడుటయే అలంకారార్థము వివక్షితము గాని దేనిని త్రాగునో దేనిని త్యజించునో అది వివక్షితము గాదు. రెండును భేద మేర్పఱుచునవే.—'ఇన్దిన్దిర శ్చఞ్చరీకో రోలమ్బో బమ్భరోఽపి సః,'—'కాదమ్బః కలహంసః స్యాత్' - అమ.—'గముల్లై' యనుటచే కమ్మనీరు విస్తారముగా సముద్రమంతగా వర్ణించుచున్నదని భా.

ఉ. దిగ్గియ నంచ దూఁడు గొని తీర వనేక్షువువంక మీఁదుగా
నగ్గడ ఫుల్లకేసరమునందు వసింపఁగ నెక్కునూలి ను
న్వగ్గ్రిము నందఁగా దరు మరంద సరోమకరంద గోష్ఠికిన్
వెగ్గల మూఁడు తేంట్లు మరు వింటికిఁ బూనె గుణద్వయత్వమున్. 122

డిగ్గియన్=దిగుడుబావియందు, అంచ=హంస, తూఁడుకొని=తూఁటిని (త్రుంచి అందలి యగ్రభాగమును) నోటఁ గఱచుకొని, తీర...గాన్ - తీర=గట్టునందలి - వన=ఉద్యానములోని) (అందునుండి డిగ్గియమీఁదికి వంగిన) - ఇక్షువు వంకమీఁదుగాన్ = వంపయిన చెఱకు మీఁదుగా (ఆ చెఱకుయొక్క కొనకు తగులుచు), అ...దున్ - అగ్గడ=అచ్చోటనున్న - ఫుల్ల=వికసించిన -

కేసరమునందుఁ = పొన్నచెట్టునందు, వసింపఁగన్ = వ్రాలియుండఁగా, ఎక్కు... మున్-ఎక్కు = దిగ్గియలోని తూఁటితునియకొననుండి హంసనోటిలోని తూఁటితునియవఱకు పైకి వ్యాపించియున్న-నూలి నవ్విగ్రహమున్ = పోఁగు అనెడి నున్నని త్రాటిని, అందఁగాన్ = తగులునట్లుగా, (ఆ త్రాటివెంట), తరు...కిన్ - తరుమరంద = ఆ పొన్నచెట్టులోని తేనెయొక్కయు - పరస్ = కొలని కమలముల తేనెయొక్కయు - గోష్ఠికిన్ = పానగోష్ఠికై, వెగ్గలమాడు తేంట్లు = మిక్కుటముగా రాకపోకలు సేయు తుమ్మెదలు, మరువింటికిన్ = మదనుని చాప మయిన యీ వంచెఱకునకు, గుణద్వయశ్రీమున్ = జంటనారితనమును, పూనెను = వహించెను. 'తరుమరందసరస్యరవింద' అనియుం బఠింపవచ్చును.

తా.— ఉద్యానవనములో నొకదిగ్గియ కలదు; దానితీరమునుండి చెఱకొకటి దానిమీఁదికి వంగియుండెను. ఆచెఱకుప్రక్క వికసితమై పొన్న యొకటి యుండెను. అంచ యొకటి దిగ్గియనుండి తమ్మికాఁడను త్రుంగించి, అగ్రభాగమును నోటఁ గఱచుకొని, ఆతూఁటి యిరుదునియల నడుమ సాఁగుచున్న తత్తన్తుసూత్రము ఆచెఱకుతుదకు తగులునట్లుగా ఎగిరిపోయి, ఆపొన్నచెట్టుమీఁద కూర్చున్నది. అంతట ఆసూత్రమువెంట దిగ్గియలోని తుమ్మెదలు పొన్నపూవుల మకరందగోష్ఠీపానమునకై బారుగా పోఁదొడంగినవి; అట్లే పొన్నలోనితుమ్మెదలు దిగ్గియతమ్మితేనెను గోష్ఠీపానముగా త్రాగుటకు ఆసూత్రమువెంటనే బారుకట్టి దిగుచున్నవి. అందువలన ఆతుమ్మెదబారులు రెండును మదనుని విల్లయిన యావంకచెఱకునకు జంటనారిగా నొప్పారుచుండెను.-గమ్యోత్ప్రేక్ష.

"అగ్గడ యక్కడ యచట యచ్చట యాడ। యందుల పానపాన యయ్యెడ యట
అందు నాఁ దత్రార్థమై విరాజిలుచుండు"—ఆం. భా.

'తూఁటి నూలిపోఁగు'-దానివెంబడి తుమ్మెదలు బార్లు సాఁగుటకు-చెట్లనుండి దిగెడు బారొకనారి-చెట్టున కెక్కెడు బారొకనారి.—'తమ్మి నూలిపోఁగు' తుమ్మెదలకు రాకపోకలకు నాటిదారిఁ జూపుటకుఁ గాదేని, అవి రెండవనారిగా దానివెంబడినే యేల వచ్చును? పయిగా, ఇచట "ఇంచువిల్తుఁడు"-"పూవుందూపులజోదు పుచ్చుకొనియెన్ బంద్రేక్షుకోదండమున్"-అను కవిసమయమునందుం గల యిక్షుచాపము సిద్ధమై యుండఁగా-"మౌర్వీ రోలమ్బమాలా" అను కవిసమయముం బట్టి రోలంబమాలలే రెండునారు లగుట సమంజసము-రెండుబారులకొఱకే రెండుచోట్ల చెట్టునకు అరవిందమునను గోష్ఠులు చెప్పఁబడినవి. ఉపలబ్ధము లైన పెక్కు వ్రాఁతపుస్తకములందు "వందఁగాదరుమరందసరస్యరవింద," అని పాఠమున్నది; అరసున్న లేమి ప్రామాదికము గావచ్చును.— 'దిగ్గియ' - ప్ర. దీర్ఘికా. 'అంచ' - ప్ర. హంసః - 'తూఁడు' - "తోఁచు మృణాళము తూఁడు నాఁగ".-ఆం. భా.—'నూలి-'

"ఏషా మనో మే ప్రసభం హరన్తీ। పితుః పదం మధ్యమ ముత్పతన్తీ
సురాఙ్గనా కర్షతి ఖణ్డితాగ్రాత్। సూత్రం మృణాళాదివ రాజహంసీ."-విక్రమోర్వశీ.

జంటనారిలో తూఁటినూలు కనఁబడకపోయె ననియు భా.-'జంటనారిం బూనుట'-విరహులపైఁ బాణప్రయోగము సేయుటయందు పటిమ హెచ్చుటకై. 'తరుమరంద'-మరంధము కొఱకే "పుల్ల" అనుట;-'పున్నాగః పురుష స్తుఙ్గః కేసరో దేవవల్లభః'-అమ.

చ. నిడుద మధూళిక ల్నడుమనే కొని తీఁగలు సాఁగఁ జుట్టుకొం
చదరిక డార కాచకటకాకృతి సుళ్లు మెలంగె గాడుపుల్

జడగతి నధ్వనీనపరిషత్పటునిశ్వసితానలం బెదు
ర్పడ మఱి సార్చులై చుర చురం దుద సుళ్లుగ స్రుక్కెనో యనన్. 123

గాడుపుల్=వాయువులు, అధ్వ...బు - అధ్వనీన = పాంథులయొక్క - పరిషత్=సమూహముయొక్క - పటు నిశ్వసిత = నిట్టూరుపనెడి - అనలంబు=చిచ్చు - ఎదుర్పడన్ = తమ కెదురుగా రాఁగా, మఱి=మిక్కిలి, సార్చులు=జ్వాలలతోఁ గూడుకొన్నవి, ఐ = (అనఁగా-కాలి మండుచు), తుదన్=కొనలయందు, చురచురన్=చురచుర మను ధ్వనితో (ఇది లక్క కాలునప్పుడు అగుధ్వని కనుకరణము), సుళ్లుగన్=సుడులువడఁగా, స్రుక్కెనో అనన్=ముణుఁచుకొని పోయెనో అనునట్లు, నిడు...ల్-నిడుద=దీర్ఘము లైన-మధూళికల్ = తేనెయోడికలను, నడుమనే=నేలపైఁ బడకముందే, కొని=గ్రహించినవై, తీఁగలుసాఁగన్=జిగటగుణముచే తెగక పర్వుచుండఁగా, చుట్టుకొంచున్=వానితోఁ సుడులుపడుచు, ఆడరి=వీతెంచి, కడా...ళ్లన్-కడార=గోరోజనపు వర్ణము గల-కాచకటక=గాజువలయముల (స్త్రీలు దాల్చు మట్టిగాజుల యనుట) ఆకృతి = ఆకారము గల, సుళ్లన్=సుడులుగలవై, జడగతిన్=మందసంచారముచే, మెలంగెన్=వర్తించెను.

తా.—మలయ మారుతములు నిడివియైన తేనెయోడికలను నేలంబడకముందే గ్రహించి వీచుచుండును, ఆయోడికలు జిగటగుణము కలవగుటచేత తెగిపోక సన్నసన్నముగా గాలితోఁ గూడ సాఁగుచునే యుండును, గాలి చిన్నచిన్న సుడులు సుడియును, అంతట స్త్రీలచేతులలోని మట్టిగాజుల యాకారముతో గోరోజనపువన్నెతో చుట్టలుచుట్టుకొనుచుండెడి యోడికతీఁగలసుళ్లు గలవై యాగాడ్పులు సంచరించుచుండును.—అవృత్తమెట్లుండె ననఁగా—ఈ మలయానిలములకు పాంథులనిట్టూర్పు నిప్పులు ఎదురుపడఁగా వానిచేత వీనివడి యుడిగి యివి చురచుర మండిపోవుచు, సుడులు పడఁగా, ముణిఁగి పోయినవో అనునట్లుండెను.—ఉత్ప్రేక్ష.

'మధూళికల్'-మధూ శ్చైవ మధూళికా. "గిరాం దేవీ సద్యః శ్రుతికలితకహ్లారకళికా మధూళీమాధుర్యం క్షిపతి పరిపూర్త్యై భగవతీ."—భోజ. ప్ర.

'కడారః కపిలః పిఙ్గపిశఙ్గౌ కద్రు పిఙ్గళౌ-'అమ. కడారశబ్దమునకు పీఠికలోనిపట్టికం జూచునది. కటకో వలయో ౽స్త్రియామ్'-అమ.-'కాచః'వై. గాజు.

"కాచః కాఞ్చనసంసర్గా ద్ధత్తే మారకతీం ద్యుతిమ్
తథా సత్సన్నిధానేన మూర్ఖో యాతి ప్రవీణతామ్." 'హితోపదేశ.'

'కటకాకృతి'-పదార్థవృత్తినిదర్శన.-'అధ్వనీన' - 'అధ్వనీనో ౽ధ్వగో ౽ధ్వన్యః పాన్థః పథిక ఇత్యపి'-పీఠికలో పట్టికను చూ. 'పరిషత్'-'సమజ్యా పరిష ద్గోష్ఠీ సభా సమితి సంసదః'-అమ. ఇట సమూహమాత్రపరము.-'సార్చులు'-సార్చిస్-శబ్దము. "సుఱసుఱన్"-అనుపాతమునకు రఱయతి దుష్టము. 'చురచుర'-పీఠికలో యతివిమర్శం గనునది.

చ. కురిసినక్రిందిపుష్పాదులఁ గొంచు నగంబుల మీఁదికై పికం
గరుచులఁ గొన్ని పెల్లెగసె గాడ్పులసు ళ్లపతి మాధవుండు రా
నెరవుగఁ బూవు సొమ్మిడి వనేందిర భూమికి వెండి మెట్టదా
మరవణంబు కాఁ గొన, భ్రమద్గతులై మలుచుట్టులో యనన్. 124

వనేందిర=వనలక్ష్మి, పతి=భర్తయైన మాధవుండు=విష్ణుమూర్తి (వైశాఖమాస మనుటయు), రాన్=రాఁగా, ఎరవుగన్=స్వల్పకాలోపయోగార్థము, భూమికిన్=వనభూమికి (భూదేవికి అను


టయ్యు), పూవుసొమ్ము ఇడి=తనపుష్పాభరణము పెట్టి (పెట్టుటవలను), వెండి=తా నిచ్చిన యెరవునవతుదులు ఎరవుగా, మెట్టతామరరవణంబు = నేలతామరతొడవు, రాక=విడివచ్చినంతట (పా. తాక), కొనక=తాను పుచ్చుకొనుటవలను, భ్రమత్ గతులు=తిరుగునట్టి గమనము గలవి (అనఁగా-కడియములు అడ్డిగలు మొలత్రాళ్లు ఒడ్డాణములు ఇత్యాద్యాభరణములను దేహమునం దిడుటవలను, అందుండి వెలికితివియుటవలను వానియందలి సన్నరంధ్రములలో త్రిప్పఁబడునట్టి, మలుచుట్టులో=తిరుగుడుమఱలో, అనునట్లుగా, గాడ్పులసుళ్లు కొన్ని=కొన్ని గాలిసుడులు, వరిసిన క్రిందిపుష్పాడులక=దట్టముగా క్రిందికిరాలిన పూధూళులను, కొంచుక=గ్రహించి, పిశంగరుచులక=పసుపువన్నెలు గలవై, నగంబులమీఁదికై=చెట్లపైకి, పెల్లు=మెండుగా, ఎగసెక=లేచి సాఁగినవి.

తా.—చెట్లు నిండ పువ్వులు పూఁచియుండెను, మెట్టతామర వికసించియుండెను, చెట్లలోని పువ్వులనుండి క్రిందికి పూధూళులు వానవలె దట్టముగా రాలినవి. వానిని గాలిసుడులు ఎత్తినవి. ఆ ధూళులు ఆసుడులలో కలియఁగా తన్మయములయిన యాసుడులు గిరగిర తిఱుగుచు పసుపువన్నెలతో చెట్లమీఁదికి ఎగయుచుండినవి, అంతట ఆసుడులు ఎట్లుండె ననఁగా,—వనలక్ష్మి యనెడి మహాలక్ష్మి తనవలను వనభూమియనెడు భూదేవికిని ఇరువురవలను పతియైన వైశాఖమాస మనెడు విష్ణువు రాఁగా, ఆయనయెదుట మనోహరాభరణలై యగపడుటకై తనపుష్పాభరణములను కొన్నిటిని ఎరవుగా భూదేవికి ఇయ్యను, భూదేవియొక్క మెట్టతామరతొడవును తాను ఎరవుగా కైకొనను, వానిని తమదేహములనుండి తీయుటకై త్రిప్పు బంగారపుఁదిరుగుడుమఱలో యనునట్లుండెను:—వస్తూత్ప్రేక్ష.

'వరిసిన'—దీనిచే పెల్లుగా అని తెలియవచ్చుచున్నది.—ఇంకను వనేందిరయొక్క పుష్పాభరణములు ఆమెదేహమునుండి విడలేదు. భూదేవియొక్క మెట్టతామరయాభరణంబును ఆమెదేహమునుండి విడలేదు. విడఁదీయుటకై మఱలు త్రిప్పుదశయే యిట వర్ణితము. కావున ఆ యాభరణములు చోట్లు మాఱకయే యున్నవి. 'ఎరవుగక'-తత్కాలోపయోగమునవు, 'మెట్టతామర'- మెట్టశబ్దము భూప్రదేశవిశేషవాచకము గావున మెట్టతామరను కవి భూదేవ్యాభరణముగాఁ జెప్పినాఁడు.-'వరిసినపుష్పాడులు'-ఇచట క్రిందికి రాలినట్టు చెప్పఁబడినట్టివి పుష్పాడులు గాని పువ్వులు గావు. 'మరచుట్టులు' - శ. ర. ప్రాణ్య. 'మలుచుట్టులు' - శ. ర. లో లేదు. ప్రాణ్యములో కలదు. సుళ్=సుళ్లు.

చ. తరుణు లదోనిదాన మధు ధార నన ల్వకుళాళి నింపఁగాఁ,
దరుణుల మేముగామె యని తద్గతలౌ వనదేవత ల్సురక
ధర వకులౌఘ మెల్లను న న ల్గనఁ గ్రాయఁగ నించుబుగ్గలక
దొరసె మధుప్రపూర్ణత మధూకములం బృథు పాండుపుష్పముల్. 125

తరుణులు=యువతులు, అదో...రక-అదః=ఈపువ్వులవు - నిదాన=ఆది కారణమైన-మధుధారక=సురా(గండూష)ధారచేత, వకుళ ఆళిక=పొగడల సమూహమందు, ననల్=మొగ్గలను, నింపఁగాక=నిండింపఁగా, ఏము=మేము, తరుణలము గామె=యువతులము గామా, అని=అని పోటివహించి, తద్గతలు - తత్=ఆ వనములను _ గతలు=పొందినవారలు, ఔ వనదేవతల్, ధరక=భూమిలోనున్న, వకుళ ఓఘము=పొగడల సమూహమును, ఎల్లను=అంతయు, ననల్ కనక=పూచునట్లుగా, క్రాయఁగక=ఉమియుటకై, సురక=మద్యముతో, నించు బుగ్గలక=నిండించు



కొనియున్న పుక్కిళ్లను, మధూకములన్ = ఇప్పచెట్లయందు, పృథుపాండు పుష్పములు = పెద్దవై పాండురవర్ణములైన పువ్వులు, మధుప్రపూర్ణతన్ = మకరందముతో నిండుటచేత, దొరసెన్ = సరిపోయెను.

తా.—వసంతములో ఇప్ప పూచును, ఆ పూతను కవి వర్ణించుచున్నాఁడు:—ఇప్పలయందు మకరందముతో నిండినపుష్పములు ఎట్లుండెననఁగా, యువతులు తమసురాగండూషమును పొగడల మొదళ్లయందు ఉమిసి వానిని పుష్పింపఁజేయఁగాఁ గని, పోటికై వనదేవతలు భూలోకములోని పొగడల నన్నిటిని పుష్పింపఁజేయుటకై వాని మొదళ్లయందు ఉమియుటకై సురతో నిండించుకొన్నట్టి వారిపుక్కిళ్లో యనునట్లుండెను—వస్తూత్ప్రేక్ష.

'నిదానం త్వాదికారణమ్' - 'మధు మద్యే పుష్పరసే క్షౌద్రేఽపి' - అమ. 'వకుళో ముఖశీధునా' అని దోహదము; 'తరుణులము' - దేవతలు నిత్యయౌవనలు. సురకును మకరందమునకును ఒకటేవర్ణము, (తెలుపు గాదు), ఎఱుపువంటిది; "పద్మరాగ సురా రక్తచన్దనాలక్తకద్రవాః... హిఙ్గుళం మధురత్నాని స్ఫులిఙ్గా హస్తిబిన్దవః"-కా. క. ల.

ఏతదనుగుణముగానే ౧౨౩లో మధూళికలు కడారవర్ణములుగా వర్ణితములు.—చెలువల కపోలములను ఇప్పపూమొగ్గలకు మనుచరిత్రములో మహాకవి పోల్చియున్నాఁడు. "ఒప్పులకుప్ప లగు నిప్పపూమొగ్గలలోని బుగ్గలందు" 3(28); స్త్రీలయవయములకును ఇప్పపూవర్ణముం జెప్పుదురు.

"ఆతజ్యక్రమసాహస వ్యతికరోత్కమ్పః క్షణం సహ్యతా।
మజ్జైరుగ్ధమధూకపుష్పమధురైర్లావణ్యసారైరయమ్".

అని మహావీరచరిత్రలో సీతం గూర్చి రామవాక్యము:—పాండు వనఁగా కేవలము తెలుపు గాదు;—'హరిణః పాణ్డురః పాణ్డుః' అమ. ఇందులకు రామాశ్రమి-'పీతసంవళితశుక్లస్య'; 'పాణ్డుస్తు పీతభాగార్ధః కేతకీధూళిసన్నిభః'-అని శబ్దార్ణవము. సారాయికిని కల్లునకును వర్ణభేదము కలదు—సారాయిలు ప్రాయికముగా రక్తకల్పములు, కల్లు తెలుపు; సురాశబ్దము రెండింటికిని పేరు. కావున శంకరమండనమిశ్రుల వికటవాదమందలిది "అహో పీతా కిముసురా। నైవ శ్వేతా యతస్త్వర" అనువాక్యము బాధింపదు.

"మూర్తిమన్తమివ రాగరసౌఘం తే పరస్పరసమర్పితవక్త్రాః।
ఆననాసవముషేణ తదానీ మక్షిపన్త హృదయేషు యువానః"-సు. ర. భా.

'క్రాయఁగన్'-ఒయ్యారముగా ఉమియుట గాన గ్రామ్యముగాదు.—*"శుకవాణిబుగ్గలు ముకురంబు లనరాదు"అని బుగ్గశబ్దమును అప్పకవి వలదనెను; మఱి పెద్దనగారు సయితముం బ్రయోగించిరి. వ్యవస్థ యేమన, కపోల సౌభాగ్య వర్ణనామాత్ర ప్రధానమగుచోట కూడదని భావము.

పృథుత్వపాండుత్వములు బుగ్గలసాటికొఱకు "కపోలకాన్తిమాధుర్యస్పర్ధిషు ప్రబోధవత్సు మధూక పుష్పేషు"-యశస్తిలకము 3 (441-2.)

చ. తరుణుల కౌఁగిట న్ననుచు తమ్ము వృథా విరు లెత్తఁ జేసె మో
పరులుగఁ జైత్రుఁ డంచుఁ దదభావమనోభవవహ్ని వెచ్చి ని
ర్భరమధుపాళిధూమము పరాగపు నీఱును దేనెగట్టిచాఁ
దరుదుగఁ దాల్పఁగాఁ గొరవులై యొఱుగంబడెఁ గొన్ని భూజముల్. 12

* చూ. తిక్కనసోమయాజివిజయము.

తరుణుల కౌఁగిటన్ = యువతుల యాలింగనము చేత, ననుచు = ననలెత్తునట్టి - తమ్ముల్ = గోరంటలను, చైత్రుఁడు = మధుఁడు, మోపరులుగన్ = బరువు మోచువారినిగా, వృథా = అనావశ్యకముగా, ననలెత్తన్ = మొగ్గలు తాల్చునట్లు, చేసెన్ = కావించినాఁడు - అంచున్ = అని ఖేదపడుచు, కొన్ని - భూజములు = చెట్లు, తద...హ్నిన్ - తత్ = ఆతరుణ్యాలింగనముయొక్క - అభావ = లేమివలని - మనోభవ = మదనోద్రేక మనెడి - వహ్నిన్ = నిప్పులో, వెచ్చి = కాలి, నిర్భ...ము - నిర్భర = పెల్లయిన, మధుప = తుమ్మెదల - ఆళీ = సమూహమనెడి - ధూమము = పొగను, పరాగపునీఱును = పుప్పొడి యనెడి నిగుఱును, తేనెకట్టెచాఁదు = (కొఱవికి మండనితుదిలో ఊరునట్టి) మకరంద మనెడి చముఱును, అరుదుగ = వింతగా, తాల్పన్ = ధరించునట్లు, కాన్ = సంభవింపఁగా, కొఱవులై = కొఱకచ్చులై (కొరవులై = కురవకవృక్షములై అనఁగా గోరంటచెట్లులై), ఒఱగంబడెన్ = సోలిపోయెను.

తా.—వసంతమందు గోరంట (కురవకము, లేక కొరవి) పూచును; "ఆలిఙ్గనాత్కురవకః" అను దోహదశాస్త్రము ప్రకారము తరుణీజనాలింగనము చేతను బూచును. అట్టి యాలింగనభాగ్యమును పొందనీయక వసంతుఁడు ఆ కొరవులను పూభారము తాల్చునట్లు గావించెను. అంతట వాని యందు ఆ పుష్పసమృద్ధిమూలముగా తుమ్మెదలగుంపులు ముసరుకొనం జొచ్చినవి, పుప్పొడి పెల్లుగా నుప్పతిల్లినది, తేనియ క్రందుకొనం దొడంగినది. ఇదియెల్లం బరికింపఁగా, ఆ యాలింగనము కోలుపోయినందున జ్వలించిన మదనాగ్ని చేత ఆకొరవిచెట్లు కాలిపోయి పొగ లుద్భవించి, నిగుఱు గవిసి, మండనితుదలందు కట్టెచముఱు గ్రక్కుచు కొఱకచ్చులైనవో యనునట్లుండెను.—రూపకోత్థాపిత గమ్యహేతూత్ప్రేక్ష శ్లేషానుప్రాణితము.

'వృథా'- తెనుఁగున రూ. వృథ;-'మోపరులుగన్' - మోఁతచేటుగా, - "వెచ్చె ననఁ గందె ననఁగను వేఁగె ననఁగఁ। గములె ననఁగను దనరు నేకార్థములుగ" ఆం. భా. - "వేఁడివేలుపు డిగి వెచ్చి ద్వీపమ్ము। లే దేర్చురీతి"—హరిశ్చంద్ర ద్విపద. 'కొరవి'-కురవకవృక్షపర మయినప్పుడు లఘురేఫము, ఉల్కా-పర మయినప్పుడు గురురేఫము, శ్లేషగావున శ్రవణమే ప్రధాన మయినందున అభేదము. 'ఒఱగంబడుట' - వృక్షస్వభావము చేతను కాలిపోయినందునను కలుగును.—'కట్టెచాఁదు'- కట్టెలో సారముండిన కాలునప్పుడు కాలనితుదను చముఱు దిగుచుండును. దీనిని ప్రొయ్యి కట్టెలలో కనవచ్చును.

ఆ. ఫలశలాటు లురుల, నళులకై తమకూడు। చెఱుప, మావు లంటి చెలువ పిండు
మగుడ ననలు నింప, మొగముఁ గన్నులు నెఱ్ఱఁ। బాఱె మిగుల శౌక పైకములకు.

('కర స్పర్శేన మాకన్దః' అని దో.) చెలువపిండు = తరుణీసమూహము, అళులకై = తుమ్మెదల కొఱకు, ఫల శలాటులు = కాయలును చిగుళ్లును, ఉరులన్ = రాలిపోవుట చేత, తమకూడు = చిలుకలయు కోకిలలయు కూటిని, చెఱుపన్ = ధ్వంసించుటకుఁగాను, మావులు = మాకందములను, అంటి = చేతితో తాఁకి, ననలు నింపన్ = పూవులతో నిండింపఁగా, శౌక పైకములకున్ = చిలుక పిండునకును కోకిల పిండునకును, మొగము కన్నులును, మిగులన్ = మిక్కిలిగా, ఎఱ్ఱఁబాఱెన్ = (కోపము చేత) ఎఱుపెక్కెను.

తా.—యువతులు అప్పటికే చిగిర్చి కాచి యున్న మామిడిని చేతం దాఁకిరి, అందువలన, "కరస్పర్శేన మాకన్దః"-మామిడికి కరస్పర్శము దోహదము గావున, అది యా మునుపటి కాయలను చిగుళ్లను రాల్చివైచి క్రొత్తఁగా పూచినది; అందువలన తేంట్లకు పూఁదేనెబోనము దొరకినది.

చిలుకలకు కాయలభోజనము, కోయిలలకు చిగుళ్లభోజనమును, నష్టమయినవి; ఆ కారణంబున కోపములు కలిగి చిలుకలకు మొగమును, కోయిలలకు కన్నులును ఎఱ్ఱఁబాఱినవి.—హేతూత్ప్రేక్ష; అందులకు యథాసంఖ్యాలంకారము అంగము; కోయిలలకు చిగుళ్లు ఆహార మనుటకు - "పల్లవగ్రాసకషాయకంఠ కలకంఠవధూకలకాకలీ ధ్వనిః." - పారిజా. "శలాటుః పక్వే పర్ణే ధాత్ర్యాః ఫలయో రపి' '- విశ్వ. బ్రౌనుదొరవారు ఇప్పద్యావయవ టీకయందు ఈ నిఘంటువునే యుదాహరించి ఆకు లనియే యర్థము వ్రాసినారు.-'అళులకై 'చెఱుపఁగ, అనుటచే చెలువపిందునందు పక్షపాతపూర్వక మయిన దురుద్యమము తోఁచుచున్నది. అదియును కోపకారణమే. శుకములసమూహము శౌకము, పికములసమూహము పైకము. చిలుకలకు మొగంబును కోయిలలకు కన్నులును స్వభావముననే ఎఱ్ఱఁగానుండును. చూ. వసు:—

సీ. "ఫలభంగములు సేయుచిలుకకు పాంగమై। క్రోధరసంబు ముక్కున నెయుండు।
కాలభేదికి మహాకాలమూర్తికి దంట। కోయిల కెఱమంట గురియఁగంట." చూ. రక్తగణము-
"చకోరసారస పారావత కోకిలదృష్టయః। క్రియాహో హంసచఞ్చ్వఙ్ఘ్రి శుకమర్కటయోర్ముఖమ్"

'మిగులఁగ' - చెలువలదౌర్జన్యము కారణము; 'ఎఱ్ఱఁబాఱుట' - తమయన్నముం బోఁగొట్టిన కోపముచేత; పికములును పండ్లను తినును.—

'మహ దపి పరదుఃఖం శీతలం సమ్యగాహుః। ప్రణయ మగణయిత్వా య న్మమాపద్గతస్య
అధరమివ మదాన్ధా పాతు మేషా ప్రవృత్తా। ఫల మభినవపాకం రాజజమ్బూద్రుమస్య.' వి.ఊ.

మ. అతులప్రేమరసార్ద్రి యోర్తు ప్రియహాస్యక్రీడ సంకేత వం
చిత యై తత్క్షణజాంగజజ్వరమిళ చ్చిత్తభ్రమం బూన్ప నా
పతి నోవృక్షమ కానవే యన సపుష్పం బయ్యెఁ గోఁ గంతలో
నతఁడు న్దోఁచిన నవ్వడు న్విరిసెఁ బ్రాంతాంచ న్నమేరుద్రుమున్. 128

అతు...ర్ద్రి-అతుల=సాటిలేని-ప్రేమరస=అనురాగభావముచేత - ఆర్ద్రి=సరసయైన-ఓర్తు=ఒకచెలువ, ప్రియహాస్యక్రీడన్ = కాంతునిపరిహాసకేళిచేత, సంకేతవంచిత ఐ = (తమకూటమికై యేర్పఱుచుకొన్న) సంకేతస్థానము విషయమున మోసగింపఁబడినదై (అనఁగా అతఁడు ఆతావునకు వచ్చియు పరిహాసార్థము దాఁగియున్నందున),త...బు-తత్ క్షణ=ఆనిముసమున-జ=పుట్టిన-అంగజ=మదనునివలని-జ్వర=వేఁకిచేత-మిళత్=కూడిన-చిత్తభ్రమంబు=మనస్సుయొక్క తబ్బిబ్బు-ఊన్పన్-ప్రేరింపఁగా, ఓవృక్షమ నాపతిన్ కానవే, అనన్-అనఁగా, గోఁగు=కర్ణికారము, సపుష్పంబు=పూవులతోఁ గూడుకొన్నట్టిది, అయ్యెన్; అంతలోన్=అంతమాత్రాన, (అనఁగా ఆపూతయొక్క వెలుఁగుచేత), అతఁడున్=ఆదయితుఁడును, తోఁచినన్ = కనఁబడఁగా, నవ్వడున్=ఆచిత్రమునకు ఆమె నవ్వఁగా, ప్రాం...మున్-ప్రాంత = ఆచెంత-అంచత్ = ఒప్పుచున్న - నమేరుద్రుమున్=సురపొన్న చెట్టుకూడ, విరిసెన్=పుష్పించెను.

తా.—భర్తపై అత్యంతప్రేమార్ద్రహృదయ యొకతె అతనిం గవయుటకు సంకేతస్థానమునకుం బోయినది. అతఁడు వచ్చియుండియు పరిహాసముకై చెంతనే చాటున దాఁగియుండెను. అంతట నీమె తత్క్షణమే కలిగినవియోగవ్యథాజాత మయిన మదనజ్వరముచేత ఉన్మాదావస్థం బొంది అచ్చటి యొకచెట్టును 'ఓచెట్టా, నాప్రియుని నీవు చూచితివా?' అని యడిగెను. ఆచెట్టు ఒకగోఁగు-అనఁగా కర్ణికారము-"సల్లాపతః కర్ణికారః"-దానికి సల్లాపమే దోహదము - గావున-ఆమె చేసిన

యాకుల్లాపమునకు అదివికసించినది. కర్ణికారపుష్పములు బంగారువన్నె గలవై మిక్కిలి ప్రకాశించును గావున ఆవెలుఁగుచేత ఆచాటున దాఁగియున్నదయితుఁడు కానంబడెను. అచిట్టకమునకు ఆమె నవ్వినది. "నమేరుర్నా పి తేన చ" అని చెప్పినప్రకారము నవ్వు నమేరువునకు దోహదముగాన, దానిచేత ఆచెంతనున్న నమేరువుకూడ వికసించినది. ప్రహర్షణాలంకారము.—

"యతనము లేకయ యుత్కం। ఠితవస్తుప్రాప్తి, కోర్కికిఁ మించెడునా
తతసిద్ధి, యుపాయార్థో। ద్యతికై ఫలసిద్ధియును, బ్రహర్షణము అగుఁ." అలం.

ఇందలినాయిక అభిసారిక. కాంతునికై సంకేతస్థానమునకై పోవునాయిక అభిసారిక యనంబడును-"కాన్తార్థినీ తు యా యాతి సంకేతం సాభిసారికా" దశరూ. "ఊన్నఁ" వ్రాఁతప్రతులందెల్ల ఇదే పాఠము. ఇదే శ్రేయము, పూనునకుప్రేరణార్థకము. 'గోఁగు' - కర్ణికారపుష్పమును దీపికవలెం బోల్తురు, అది అట్టివెలుఁగు గలది. అందువలన, అది పూవఁగానే, చీకటి రొండలుటచేత, చెంగట జీబులో దాఁగియున్నదయితుఁడు ఆవెలుతురులో అగపడె ననుట మిక్కిలి హృదయంగమముగా నున్నది.

"పరిజనవనితాకరార్పితాభిః। పరివృత ఏవ విభాతి దీపికాభిః
గిరిరివ గతిమా నపక్షలోపా। దనుతటపుష్పితకర్ణికార యష్టిః"—విక్రమోర్వశీ.

ద్రువు=ద్రుశబ్దము ఉకారాంతము కావున పువర్ణకము.

తే. స్థాణు వొక్కండు మగవాఁడు దలఁక కుమియ
ఫల మొసఁగె నట్టె కినియక, పద్మవదన
వదనసురఁ గూర్మినొసఁగ నీవలదెపుష్ప
మైన ననుమాడ్కినుమిసిన నలరెఁబొగడ. 129

స్థాణువు=మోఁడు (శివుఁడును), మగవాఁడు ఒక్కఁడు=పురుషుఁడొకఁడు (కన్నప్ప యను బోయవాఁడు), తలఁకక=వెనుదివియక (జంకక), ఉమియఁ=ఉమ్మివేయఁగా, (పుక్కిటిజలమును పూజార్థమై శివలింగముమీఁద నుమియఁగా), కినియక=కోపగింపక, ఫల మొసఁగెఁ=పండునిచ్చినది. (కామితము నిచ్చినాఁడు), అట్టె = ఆశ్చర్యము ; పద్మవదన = కమలమువంటి ముఖముగలది (వినసుందరి), వదన సురఁ = పుక్కిటి మద్యమును, కూర్మిఁ=అనురక్తితో, ఒసఁగఁ=అర్పింపఁగా, పుష్పమైనఁ=పువ్వయినను, ఈవలదె=ఈయనక్కఱలేదా, అనుమాడ్కిఁ=అనువిధమున, ఉమిసినఁ=సురను ఉమియఁగా, పొగడ=వకుళము, అలరెఁ=పుష్పించెను.

తా.—కన్నప్ప (తిన్నఁడు) అనుబోయ శివలింగముపై స్నపనార్థము పుక్కిటిజలము నుమిసెను. అందులకు మెచ్చి పరమశివుఁ డాతనికి ఇష్టఫల మొసంగెను. ఏతద్విస్తరమును శ్రీకాళహస్తిమాహాత్మ్యములోఁ గనఁగును. స్థాణు వనఁగా శివుఁడును మ్రోడును. దీని నాశ్రయించి కవి యిట్లు వర్ణించుచున్నాఁడు.—మగవాఁడొకఁడు తనపైనుమియఁగా స్థాణువు కోపగింపలేదు సరిగదా మతి కామితఫల మొసంగెను; ఆశ్చర్యము! నేను ఆకులు కొమ్మలు కల సంపన్న వృక్షమును, నాకు అనురక్తితో పద్మవదన తనపుక్కిటి సురాగండూషమును వలపుకత్తెయుంబోలె నొసంగుచుండఁగా నేనొక పువ్వయినను ఈవలదా-యని తర్కించుకొన్నట్లు, పొగడచెట్టు సురాగండూషమును సుందరి ఒసంగఁగా, పువ్వులు పూచెను.—ఉత్ప్రేక్ష-అర్థాపత్త్యుత్థాపిత.

"స్థాణుః పుమాఞ్ మహాదేవే శఙ్కౌ వస్త్రీ స్థిరే త్రిషు,"-నానా.

"కినియక"- ఉమియుట యనునపరాధమునకు కోపించుటయు దండించుటయు సహజమై యుండఁగా, అట్లు చేయక ఫలమొసంగుట అసాదృశమయిన దొడ్డతనమును తెలుపుచున్నది. 'అట్టె.'—"నలువకాని నలినదళనేత్ర వరియింప దట్టె! చూతమనుచు నమరవరులు"-భా. అ.

ఇట తారతమ్య మరయునది—'స్థాణువు'×'వకుళము;' 'మగవాఁడు'×'పద్మవదన;' 'తలఁకమి'×'కూర్మి;' 'ఉమియుట'×'వదనసుర నొసంగుట;' 'ఫలము'×'పుష్పము'.-"వకుళో ముఖసీధునా" అని దోహదముగదా. ఒక టీకలో తిన్నఁడు శివలింగమున కొసంగినట్టిది సుర యనియున్నది; కాళహస్తిమాహాత్మ్య ప్రబంధములో స్నానార్థము గండూషజలము నొసంగిన ట్లున్నది;

మ. "అన, మోదించి హరద్విజుం డొదుఁగఁ, జెంచవ్వేళ నేతెంచి, పా
వననిర్మాల్యముఁ జెప్పఁగాలిఁ గొనఁ బోవం ద్రోచి, గండూష జీ
వనసేకం బొనరించి, పత్త్రిరిడి, త్రోవ ల్గాచి తా నేసి కా
ల్చిన కోలామిషఖండముల్ దనకు భక్షింపంగ నందిచ్చినన్. 3 (105.)

'ఉమియు'-ఇది గ్రామ్యముకాదా యనిన, కాదు; ఒక్కెడ భక్తిరసభరితపూజాంగముగా కథ యట్లేయైనందునను, ఒక్కెడ హర్షోత్కర్ష సంప్రేరితశృంగారచేష్టగా హృదయంగమ మగుటనను గ్రామ్యముగాదు: గ్రామ్యమునకు రోఁత వలయును, ఇటరోఁత యెక్కడిది? కనుక నిది యిట గౌణవృత్తివ్యపాశ్రయమై యతిమనోహరమై యున్నది.—'ననిచె' అనుపాఠమున యతిభంగము. 'నలరె' అని పఠించిన సరిపడును.

తే. మధువుఁ గాంతలపుక్కిటి మధువుఁ, బేళ్ల
యీర్ష్యఁ, బస చూపఁ, బొగడపై నెలయ, దాన
విరిసెఁ దొల్లిటి దళములు, విరులు జడిసె
దీన, నగ్గెల్పునకు నుబ్బి తేఁటు లార్చె. 130

మధువున్—చైత్రమాసంబును, కాంతల పుక్కిటి మధువున్ = వనితలయొక్క గండూష సురయు, పేళ్ల యీర్ష్యన్ = రెండింటికిని మధువనియే పేరుగలిగిన యీసుచేత, పసన్ = స్ఫురణమును, చూపన్ = నిరూపించుటకై, పొగడపైన్ = వకుళవృక్షముమీఁద, ఎలయన్ = వ్యాపింపఁగా, దానన్ = మధుమాసము చేత, తొల్లిటి దళములు = మునుపటియాకులు, విరిసెన్ = ఊడిపోయెను, దీనన్ = కాంతలపుక్కిటిమధువుచేత, విరులు జడిసెన్ = పువ్వులు జడిగా కురిసెను, అగ్గెల్పునన్ = కాంతలపుక్కిటి మధువుయొక్క జయమునకు, ఉబ్బి = సంతోషముతో ఉప్పొంగి, తేఁటులు = (ఆవిరులలోని మకరందమును త్రాగున వైన) తుమ్మెదలు, ఆర్చెన్ = హర్షధ్వనులు కావించెను.

తా. సమానులలో ఈసు ప్రసిద్ధము. చైత్రమాసమును కాంతలపుక్కిటిసురయు రెండును మధువని పేరుగలవగుటచేత సమానములై యున్నందున, వానికి పరస్పరము "నేనెచ్చు నేనెచ్చు" అని ఈసు కలిగినది. అంతట అవి తమతమ యుత్కర్షను ప్రకటముగా స్థాపించుటకై రెండును వకుళవృక్షముపైఁ బర్వఁగా, ఆపరీక్షలో మధుమాసమువలన వకుళమునకు అప్పటివున్న యాకులు సయితము రాలిపోయినవి, సురవలన విరులజడి గలిగినది. కాంతాగండూషమధువే జయమొందినందులకు తుమ్మెదలు హర్షధ్వనులు చేయసాఁగినవి.—హర్షమేలయన తమకు సమృద్ధిగా తేనె దొరకునుగదా యని.

వసంతము రాఁగానే పొగడకు పండుటాకులు రాలినవనియు, పిమ్మట కామినీవదనసురాదోహదముచేత, పెల్లుగా పూఁత గలిగినదనియు వస్తువు. దానిని కవి పైయట్లు ఉత్ప్రేక్షించినాఁడు. హేతూత్ప్రేక్షాలంకారము-వ్యతిరేక యథాక్రమ సంకీర్ణము.

వసంతమురాఁగానే పండుటాకులు రాలుట ప్రసిద్ధము:—

ఉ. "పండినయాకు దుల్ల, నవపల్లవముల్ తిలకింపఁ, బూఁబొదల్
నిండఁగఁ బర్వ, శేఁగొమలు నిద్దములై నిగుడంగ, మ్రాఁకు లొం
డొండ తలిర్చె, నామని సముజ్జ్వలయోగరసాయనక్రియం
గొండికపాయముల్ మగుడఁ గోరి భజించినసిద్ధుఁడో యనన్" (ఎఱ్ఱాప్రగడన్నసింహపు.

"పస యన స్ఫురణంబు పరఁగుచుండు." ఆం. భా.

'దళములు విరిసెన్' - ఉన్నదానినే పోఁగొట్టినది, ఎంతపనికిమాలినది! అని భా. పుక్కిటి మధువుతోడి తారతమ్యములో అత్యంతహీనమును విపరీతగుణము ననుట. 'పసచూపుటకు' యత్నింపఁగా పసలేదు సరియేగదా' పయిగా ఇది చెట్ట చేయునది యని యేర్పడినది. 'విరులు జడిసెన్'= దానిమహిమకు మెచ్చి వనదేవతలు విరులవాన గురియించి రనియు ధ్వని,-'జడిసెన్'-జడియు ధా.- "దీనికి అర్థము 'వర్షించు' అని 'శబ్దార్థకల్పతరువు'నందు వ్రాయఁబడియున్నదిగాని ప్రయోగము కనఁబడలేదు." అని. శ. ర. నందున్నది. కాని ఇదేప్రయోగము.—"దళః ఖణ్డే దళం పర్ణే," నానా. తేఁటులకు ఉబ్బేల యన ఆ పూవులమకరందము వానిభాగ్యము గాన. బ్రౌనుదొరగారు 'జడియు'నకు పుష్పించుటనుగూడ అర్థముగా వ్రాసియున్నారు.

ఉ. మేకొని తాఁచినం భృగువు మెచ్చిన వానికి మర్త్య భార్య యా
శ్రీకి నివాస మై చెలిమి సేయుట నిట్టిప్రశాంతి గల్గె నో
కా కన, నాతి దన్నిన వికాసము నొంది, వనస్థలస్థితా
శోకము సేసె మెచ్చునఁ బ్రసూనరజఃకనకాభిషేకముల్. 131

మేకొని = పూనుకొని, తాఁచినన్ = తన్నినందులకు, భృగువున్ = భృగుమునిని, మెచ్చిన వానికిన్ = అనుమోదించిన నారాయణునికి, మర్త్యభార్య = మనుష్యజాతి కళత్రము (అనఁగా రామావతారమందు భార్య), ఔ శ్రీకిన్ = అయినట్టి లక్ష్మికి (అనఁగా సీతాదేవికి), నివాసమై= నెలవై, చెలిమి సేయుటన్ = మైత్రి గావించినందున, ఇట్టి ప్రశాంతి = ఇంత శాంతస్వభావము, కల్గెనో కాక = కలిగినది కాఁబోలు, అనన్ = అనునట్లు, వనస్థల స్థిత అశోకము = ఉపవనములో నున్న కంకేళి, నాతి=పడఁతి, తన్నినన్=తన్నఁగా, వికాసము నొంది= సంతోషించి (పుష్పించి అనియు), మెచ్చునన్ = ప్రీతిచేత, ప్ర...ముల్ - ప్రసూన=పూవులయొక్క - రజః = పరాగమనెడి - కనక = బంగారపు నాణెములయొక్క (వరాలయొక్క) అభిషేకమున్ = స్నపనమును, చేసెన్ = కావించెను.

తా.—పూర్వము భృగుమహాముని శ్రీమన్నారాయణుని అజ్ఞానకృతముగాఁగాక బుద్ధిపూర్వకముగా కాలితో తన్నెను. అందులకు ఆభగవంతుఁడు ఆమునిని మెచ్చి మిక్కిలి సత్కరించి పంపెను. అట్టి యాశాంతగుణమును అశోకవృక్షము ఆ దేవునికి రామావతారమందు కళత్రమయిన సీతాదేవికి లంకలో నివాసమై ఆమెతో చెలిమి గావించినందులకు ఫలముగా పొందెనా యనునట్లుగా యువతి యొకర్తు తన్ను తన్నఁగా ఆయువతికి తాను మెచ్చుచేత పుష్పాది మొత్తమనెడి కనకాభిషేకముం గావించెను.— రూపకానుప్రాణిత హేతూత్ప్రేక్ష, 'మేకొని' పూనికతో అనునర్థమునకు-

ఉ. "మేలున సంతసిల్లుటెడ మేకొని యాపదలొందు, నాపదల్
దూలఁగ భూరిసౌఖ్యములు దోఁచుఁ, గృతంబులు దప్ప వెన్మెయిన్."—భా. ఆ.5 (34).

భృగువు త్రిమూర్తులయొక్క సత్త్వగుణ తారతమ్యమును నిరూపించుటకై మహర్షుల నియోగమునం బోయి త్రిమూర్తులం బరీక్షించెను. వారిలో నారాయణుం బరీక్షించినవిధము అతనను తన్నుట. ఆపరీక్షలో నారాయణుఁడొకఁడే పరమప్రీతితో అతని సత్కరించెను. అందువలన అతఁడే త్రిమూర్తులలో పూజ్యుఁడని ఆఋషులు నిశ్చయించిరి. ఇట్లు ఈయన పూనికతో పోయి తన్నినవాఁడే గావున—'మేకొని' అనఁగా 'పూనుకొని' అని అర్థము చెప్పవలయును. 'మేకొనుట' యనఁగా 'అంగీకరించుట' యనునర్థము ఇచ్చట పొందదు. అంగీకరించి తన్నెనా? అంగీకరించి మెచ్చెనా?—'కనకాభిషేకము'.-ప్రసూనరజోవర్ణము కనకవర్ణము గావున.

మ. అళు లేతద్వదనేందురాగ మిళనా ప్రాదుర్భవత్కోరకం
బుల తేనె ల్సుధ లంచు రా నొకతె నెమ్మో మెత్తఁ, జైత్రంపుఁబు
వ్వులలోఁ దద్గుణు లయ్యె గంధఫలిఁ బువ్వు ల్పుట్టి పోఁదోలె నొ
చ్చెల చేఁదై, తఱచెందుఁ దల్లిబడికో ల్చెట్టౌటయే కా మహిన్. 132

ఒకతె నెమ్మోము ఎత్తన్=ఒకానొక చెలువ ముఖమును ఎత్తఁగా, (ఆముఖరాగముచే), గంధఫలిన్=సంపెంగయందు, పువ్వుల్, పుట్టిన, ఏత...ల్-ఏతత్=ఆచెలువయొక్క-వదన=ముఖమనెడి-ఇందు=చంద్రునియొక్క - రాగ=రక్తిమయొక్క-మిళనా=కూడికచేత, ప్రాదుర్భవత్=(సంపెంగనుండి) పొడముచున్న - కోరకంబుల = మొగ్గలయొక్క - తేనెల్ = మకరందములు, సుధలు = సుధవలె అతిమధురములును ముదిమిలో మృతిని తప్పించునవియును, అంచున్=అని తలంచి, అళులు=తుమ్మెదలు, రాన్=(ఆ మకరందమును ఆనుటకై) రాఁగా, చైత్రంపుఁ బువ్వులలోన్=చైత్రమాస కృతగంధఫలీ పుష్పముల నడుమ, ఒచ్చెల=అక్కటా, తద్గుణులు=ఆ చైత్ర కృతగంధఫలీ పుష్పగుణమే కలవియు, చేఁదై=తిక్తములును ఐ, పోఁదోలెన్=(ఆయళులను) తఱిమివైచినవి, తఱచు=ప్రాయికముగా, మహిన్ ఎందున్ = లోకమం దెల్ల, తల్లిబడికో ల్చెట్ట=తల్లి పోలికలోని దుర్గుణము, ఔటయేగా=కూఁతులకు తప్పదు గదా.

తా.—సంపెంగయందు చైత్రముచేత ఉత్పన్నములయిన పువ్వులు ఉండనే యుండినవి, ఇట్లుండ, ఒకానొకతరుణి సంపెంగవైపు నెమ్మో మెత్తఁగా 'ముఖరాగేణ చమ్పకః' అనుదోహద శాస్త్రము ప్రకారము ఆమెయొక్క ముఖచంద్రరాగముచేత సంపెంగయందు క్రొత్తఁగాఁ బువ్వులు పుట్టెను. ఆపువ్వులు ముఖేందురాగజనితములు గావున, వానితేనెలు సుధాగుణము గలవిగా నుండును, అనఁగా మధురతమములుగాను జరామరణ నివారకములుగాను, ఉండును, చైత్రునివలనఁ బుట్టినట్టి సంపెంగలవలె చేఁదుగా నుండవు, తమ్ముచు తఱుమవు, అని ఆశపడి ఆ పువ్వులకై తుమ్మెదలు వచ్చినవి. అట్లే సంపెంగయందు ముఖరాగముచే పుట్టిన పువ్వులు, అక్కటా అవియు చైత్రకృతములవలెనే చేఁదై మొగమడిచి, వానిని తఱిమినవి. ఆ పువ్వులకు తండ్రియయిన ముఖచంద్రుని గుణము రాలేదు, మఱి ఏమి వచ్చిన దన, తల్లియైనగంధఫలియొక్క దుర్గుణమే వచ్చినది. అది న్యాయమే. ఎట్లన, లోకములో ప్రాయికముగా తల్లిపోలికగల బిడ్డలకు, తల్లియొక్క చెడుగుణములు రాక మానవు. వీనికి తల్లిపోలిక యెట్లనఁగా, ఇవి తండ్రివలె చంద్రులుగా పుట్టక తల్లియైన గంధఫలిగానే పుట్టినవి. కావున వీనికి తల్లిపోలిక; అందువలన దాని చెట్టతనము తప్పినదిగాదు.—అర్థాంతరన్యాసము.

పుష్పలంగూర్చి గంధఫలికి శబ్దగత స్త్రీలింగముం బట్టియు, గంధఫలియందే అవి యుత్పన్నము లగుటంబట్టియు మాతృభావము చెప్పంబడినది. ఇందునికి సిద్ధమైన పురుషతచేత పితృభావము చెప్పఁబడినది. తల్లిబడికో లనుటలో సంపెంగచెట్టునకును పుష్పనకును అభేదభావన కలదు. అందువలన పూవులగుణమే అనఁగా తుమ్మెదలఁదఱుముగుణమే చెట్టునకుం జెప్పఁబడినది. 'సుధ'_తండ్రియైన చంద్రుని పోలిక వచ్చినచో కలుగఁదగినది.—'చైత్రంపుఁబువ్వులు'—ముఖరాగజనితము సయితము, చైత్రజనితంపుగుణమునే చూపినది. అళి చంపకపుష్పముం దరిసిన మూర్ఛిల్లునని ప్రసిద్ధి. చూ. 16 టీక. 'ప్రాదుర్భవత్' అనుచో కొంద ఱెన్నిన యతి దోషమునకు సమాధిని పీఠికలో పుట 24 కనునది.

చ. అలరెఁ బ్రియాళు వోర్తు ప్రియ మౌట వసంతముఁ బాడ, నప్పు డ
వ్వెలఁది సపత్ని 'భక్తికిని వేల్పులు మెత్తురు గాన రాగమన్
ఛలమునఁ దన్నుఁ బాడఁగ వసంతుఁడు దా దయచేసెఁ గాక, యా
యలె నిజశక్తినా' యనుచు నాపసకుం గొదవెట్టె నీసునన్. 133

ఓర్తు, ప్రియ మౌటన్ = తనకు ఇష్టమగుటచేత, వసంతమున్ = వసంత మనురాగమును, పాడన్ = గానము సేయఁగా, ప్రియాళువు = ప్రేంకణపుఁజెట్టు, అలరెన్ = పుష్పించెను, అప్పుడు, అవ్వెలఁదిసపత్ని = ఆపాడిన లేమయొక్క సవతి, వేల్పులు = దేవతలు, భక్తికిన్ = తమకు చేయు సేవకు, మెత్తురు = అనుగ్రహింపుదురు, కానన్ = ఆ కారణంబున, రాగము అను ఛలమునన్ = వసంతరాగ మనెడి మిషచేత, తన్నున్ = తన (వసంతుని) ప్రభావమును, పాడఁగన్ = ఆలేమ గానముసేసినందున, వసంతుఁడు = ఆమని, తాను, దయసేసెన్ = ఆలేమయందు, అనుగ్రహము తాల్చి ప్రియాళువును పూవంజేసెను, కాక = అంతియగాని, ఆయలె = ఇసీ, నిజశక్తినా = దీనిస్వశక్తిచేత దోహదమున వికసించినదా, అనుచున్ = అని పలుకుచు, దాని ఆ పసకున్ = ఆ లేమయొక్క దోహద ప్రభావమునకు, ఈసునన్ = ఈర్ష్యచేత, కొదవెట్టెన్ = లోపము కల్పించెను.

తా.—ఒకలేమ గానదోహదముగా తనకు ప్రియమయిన వసంతరాగమును పాడి ప్రేంకణపుఁజెట్టును పుష్పింపఁజేసినది; దానికి ఈసుచేత ఓర్వలేక ఆమెయొక్క సవతి తదీయ దోహద సిద్ధికి కొదువ పెట్టినది. ఎట్లు పెట్టినదన, 'వేల్పులు భక్తికి మెత్తురు, అందువలన ఈమె వసంతరాగము పాడుటయను మిషచేత వసంతునే పాడఁగా, అందులకు ఆయన యనుగ్రహించి ఈమె యత్నించిన దోహదము ఫలించినట్లు అగపడనీ అని, ప్రేంకణమును పూవఁజేసినాఁడు, అంతియగాని, ఈ మెపస మే మెఱుఁగమా ?' అని ఆపసకు కొదువవెట్టినది. కైతవాపహ్నుతి.

"గీత్యా ప్రియాళుః" అని ప్రియాళుదోహదము. "వసన్త స్ససహాయ స్తు వసన్తరాగ ప్రగీయతే" అని సంగీతశాస్త్రము. వసంతమందు వసంతరాగము పాడుదురు. చూ. వసు. 1 (181.)

'ఆయలె' = "ఆ+అ+లెస్సు - అనాదరమును తెలిపెడిని." శ. ర.

తే. అధరసుధఁ బ్రాణజతఁ బ్రాణి యగుచు మౌక్తి
కాంఢమాలిక నిడెను నా సాగ్రమౌక్తి
కతట యునఁ జాలునన లిచ్చె గతజరత్ను
మంపు వావిలి మొగ మూర్పు నింప నోర్తు. 134

వావిలికి సుందరీముఖవాయువు దోహదము; దానిని వర్ణించుచున్నాఁడు:—ఓర్తు = ఒకత, మొగము తూర్పు = ముఖవాయువును, నింపన్ = నిండింపఁగా; (ఊదఁగా,) నాసా అగ్రమౌక్తికంబ=ముక్కుకొననున్న (బులాకీ) ముత్తెమే, ప్రాణిజతన్ = ప్రాణము గలిగియుండినదైన ముత్తెపుఁజిప్పనుండి పుట్టిన దగుటచేత, అధరసుధన్ = మోవియందలియమృతము (సోఁకుట) చేత, ప్రాణి = ప్రాణము గలది (బ్రదికినట్టిది), అగుచున్, మౌక్తిక అండమాలికన్ = ముత్తెములనే గ్రుడ్లపరంపరనుగా, ఇడెన్ = పెట్టినది (ఇడెననుట గ్రుడ్లనుగావున), అనన్ చాలు ననలు=అనఁదగిన మొగ్గలను, గత...లి_గత=రాలిపోయిన - జరత్ = ప్రాఁత_సుమంపు=పూవులుగలదైన (అనఁగా పూలు రాలిపోయిన) - వావిలి=సిందువారము, ఇచ్చెన్ = పూచెను.

తా.—ఒకవావిలిలోని పూవులు రాలిపోయినవి, అంతట ఒకలతాంగి దోహదార్థమై వావిలిమీఁదికి తనముఖవాయువును నిగిడ్చినది, అంతట, అది పువ్వులతో నిండినదాయెను. అట్లగుట ఎట్లుండెననఁగా, ఆమెయొక్క బులాకీముత్తెము ప్రాణియైన ముత్తెంపుఁజిప్పకడుపునఁ బుట్టినదగుటం జేసి యిపుడు ఆమెయొక్క యధరంపుటమృతము సోఁకినంతట వెండియు ప్రాణమొందినదై ముత్తెపుగ్రుడ్లపరంపరను పెట్టినదో యనునట్లు ఉండెను.—వస్తూత్ప్రేక్ష.

"సిన్దువారా ముఖానిలాత్" అని వావిలికి దోహదము. 'గతజరత్సుమంపు'-వావిలిపువ్వులు రాలిపోవుట కవిసమయసిద్ధము-"శేఫాలికాసు మే భ్రంశం వర్ణయే న్న సదప్యదః"—కా. క. ల. ఇట భ్రంశము లేనప్పుడుగూడ ఉన్నట్లు వర్ణించుట కవిసంప్రదాయమని భావముగానున్నది; మధుర్మాధవశ్చవసన్తః -

"అయం ప్రసూనోద్ధురకర్ణికారః । పుష్పప్రపఞ్చాఞ్చితకాఞ్చనారః ।
విజృమ్భణాశోవిదశోవిదారః । కాలోవికాసోద్ధతసిన్దువారః" ఋతు.

ప్రాఁతవి రాలక క్రొత్తవెట్లుపొడమును? - సిందువారము=వావిలి; శేఫాలిక = నల్లవావిలి; కావున అదియు వావిలియే, - గతరజస్సుమంపు" అని పా. దానికి - "రజస్సు" సెడి స్త్రీఋతువు తీఱిన అనఁగా 'ఋతుస్నాతయైన' అని యర్థముచెప్పుదురు. "కుసుమం స్త్రీరజో నేత్రరోగయోః ఫలపుష్పయోః," మేదిని.-'కుసుమమ్'=సుమమ్-"గతజరత్సుమంపు"-'ముదిమిచే ఆర్తవ ముడిగిన' అనియు భా. - 'మౌక్తికాండ - ముత్తెములనే గ్రుడ్లనుగా పెట్టినదని భావము. 'మాలిక' - చెట్టంతయుం బూచినదనియు భావము.

చ. ఘన మగు నాకు రాలి, తిలకం బతిరిక్తత నున్న, నోర్తు, లోఁ
గనికర మూని, కన్నుఁగవఁ గాయజుఁ డిల్లడ యిడ్డ తూపులే
యనువుగ నించెఁగాక, మఱి యంటక ముట్టక యొక్కచేష్ట లే
క నెగడఁ జేసె నంట యిది కల్లనఁగా, నలరించెఁ జూపులన్. 135

ఘనము అగు ఆకురాలి=దట్టమైనయాకులు రాలిపోయి (ఒడలినిండ ధరించియుండిన యాభరణములను కోలుపోయి అని), తిలకంబు=బొట్టుగుచెట్టు (దీనికి చూపే దోహదము) అతిరిక్తతన్ = అత్యంతమయిన లేమిలో (దారిద్ర్యములో), ఉన్నన్ = ఉండఁగా, ఓర్తు=ఒకయువతి, లోన్ = మనస్సులో, కనికరము=కరుణను, ఊని=వహించి, కన్నుఁగవన్ = తనకన్నుదోయియందు, కాయజుఁడు = మదనుఁడు, ఇల్లడ ఇడ్డతూపులె = (పదిలముగా కాపాడుమని) న్యాసముగా నుంచినట్టి బాణములే, అనువుగన్ = సుందరముగా, (గకారము వకారమగుటయుం గలదు గావున-చెలికత్తెగా అనియు), నించెన్ కాక = ఆబొట్టుగుచెట్టునందు నిండించినదిగాని, మఱి = అటుగాక, అంటక =

తాఁకనైనం దాఁకక, ముట్టక = కదలింపనైనను కదలింపక, ఒక్క చేష్టలేక = ఏచేష్టయులేక, నెగడఁ జేసెన్ = వికసించునట్లు జేసినది, అంట ఇది = ఆనెడుమాట, కల్ల = అబద్ధము, అనఁగాన్ = అను నట్లుగా, చూపులన్ = చూడ్కులచేత నే, అలరించెన్ = ఆబొట్టుగును పూవంజేసెను.

తా.—బొట్టుగుఁజెట్టునకు "తిలకో వీక్షణేన" అని దోహదము; బొట్టుగు చెట్టొకటి ఆకు లెల్ల రాలి కేవలము రిక్తముగా నుండఁగా, ఒకబోటి కనికరించి, చూపుదోహదముచేత దానిని పూవులతో కటాలున నిండించెను. ఆవింత యెట్లుండె ననఁగా, 'ఈమె ఆ బొట్టుగును తాఁకలేదు, కదపలేదు, ఏచేష్ట లేక అలరంజేసిన దనుట నమ్మరానిమాట, ఇది అలరంజేఁత కాదు, మఱి ఏమన ఈమె తనకనుఁగవయందు మదనుఁడు దాఁచుకొని పోయిన యాతనిబొట్టుగు పూఁబాణములే ఆ బొట్టుగుమీఁద నిగిడ్చినది—అనునట్లుగా నుండెను.—ఉత్ప్రేక్షాలంకారము.

'ఘనమగు'-గొప్పదైన, మహామూల్యమయిన యనియు ధ్వని. - 'ఘనమగువాకు'-పూర్వము ఒడలెల్ల భూషణ భూషితురాలైయుండెనని ధ్వని, కలవారికి లేమివచ్చినం గనికరించుట ఉదార చిత్తులకు మొదటిపని గదా,-'లోన్'-పైకేమియు, చెప్పక-'కాయజుఁడు'-తనదేహమునం బుట్టిన వాఁడు గావున ఆ నమ్మకముచేత తనకంటియందే ఇల్లడయించినాఁ డనుట - నెగడెఁజాడ్కన్, అనుపాఠమున - 'ఈమె చూపుచే బొట్టుగు వికసించినది.' అని యర్థము - కృశులను కోల్కొనం జేయువారు పైకి ఎన్నియో యుపచారములు చేయుదురు, లోనికిని మందులను బోనములను ఒసం గుదురు, అట్టిదేమియు నిట జరపలేదని యాశ్చర్యము. స్త్రీకటాక్షములు మదనబాణములని కవులు వర్ణింతురు :—

"పశ్య నీలోత్పలద్వన్ద్వా న్నిస్సరన్తి శితాశ్శరాః."
"ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయీ చఞ్చలదృశాం
దృశాం కోణో బాణః సుహృ దపి జడాత్మా హిమకరః"-భో. ప్ర.

'అనువు' - అనుఁగు-'గా'కు 'వా'స్థిరము ఆ దేశమయినంతట స్థిరమునకు ముందు అర్ధబిందు వుండదు గాన, అది లుప్తమయినది.

తే. సాంద్రమకరందవృష్టి రసాతలంబుఁ,
దొరఁగు పువ్వుల భువియుఁ, బూధూళి నభము,
నీక్రమత్రయి మాధవుఁ డాక్రమించె
నురు విరోచన జనిత మహోష్మ మడఁగ. 136

మాధవుఁడు = వసంతుఁడు (వామనమూర్తియనియు) ఉరు...ము-ఉరు = బల్లిదుఁడైన, విరో చనజనిత = సూర్యునివలన జనించినదైన (విరోచన పుత్త్రుఁడయిన బలిచక్రవర్తియొక్క అనియు) - మహోష్మము = కడిందివెట్ట (మహాప్రతాపము), అడఁగన్ = (ఉడుగన్) = తగ్గిపోవునట్లుగా, సాంద్ర మకరంద వృష్టిన్ = దట్టమయిన పూఁదేనెవానచేత, రసాతలంబున్ = పాతాళలోకమును, తొరఁగు పువ్వులన్ = రాలుచున్న పుష్పములచేత, భువియున్ = భూలోకంబును, పూధూళిన్ = పుప్పొడి చేత, నభమున్ = దివిని, ఈ క్రమత్రయిన్ = ఈ యంజలు మూఁటిచేత (మూఁడుపాదవిన్యాసముల చేత - మూఁ డడుగులలో), ఆక్రమించెన్ = వశపఱుచుకొనెను.

తా.—వామనమూర్తి మూఁడడుగులలో మూఁడులోకములను ఆక్రమించినవాఁడై అందు వ్యాపించియున్న బలిచక్రవర్తి ప్రతాపమును అడంచిన విధమున, వసంతుఁడు మరందవర్షముచేత పాతాళలోకమును, రాలిన పూమొత్తములచేత భూలోకమును, పుష్పపరాగముచేత దివిని, ఆక్ర

మంతరితమైనదై, అతడు దీపించుచున్న దానిని బలవంతుఁడైన సూర్యుని వెట్టను తగ్గించెను.— శ్లేషోత్థాపితమయిన రూపకాలంకారము.

'సాంద్రమకరందవృష్టి' - భూమియంతయు తడిసి పాతాళమునకు ఊటదిగిన దని భా. విస్తారము గానిచో నట్లు ఊట దిగదు గావున, 'సాంద్ర' అనుట. 'పుష్పుల భువి'- నేల యగపడకుండ పువ్వులు క్రమ్మిన వనుట;-'నభము'-నభ మంతయు పరాగమయ మాయె ననుట; ఇందువలన సురభిమాసము యొక్క అపూర్వమహాసంపద చెప్పఁబడినది, ఇందువలన సుభిక్షము సూచితము.— 'అధోభువన పాతాళ బలిసద్మ రసాతలమ్'- అమ. 'భువి'-ప్ర. భూః, - "శక్రా చరణవిక్షేపే పరిపాట్యాగమే క్రమః" నానా.-"విరోచనః ప్రహ్లాదస్య తనయేఽర్కేఽగ్నిచన్ద్రయోః"- మేదిని. "గ్రీష్మ ఊష్మ ఊష్మాణః"-నానా.

క. ఊడుకొనఁ బడు మధూళిక | యోడికలకుఁ గ్రిందఁ గ్రమ్మియుండెడు తేంట్లన్
నీడలు దిరిగియుఁ దిరుగని | జాడఁ దరు ల్వోలిచె నవ్వసంతపువేళన్. 137

ఊడుకొనన్ = ఊటుపట్టునట్లు, పడు మధూళిక యోడికలకున్ = తొరఁగుచున్న తేనెనివ్యందములచే, క్రిందన్ = చెట్ల క్రింద నేలమీఁద, క్రమ్మియుండెడు తేంట్లన్ = పొదువుకొని యుండునట్టి తుమ్మెదపిండు చేత, అవ్వసంతపువేళన్ = ఆ పేరుటామనియందు, నీడలు = చెట్లచాయలు, తిరిగియున్ = తూర్పుప్రక్కనుండి పడమటిప్రక్కకు, జరగినవయ్యును, తిరుగని జాడన్ = జరగక అట్టెయున్నవో యనునట్లుగా, పొలిచెన్ = ఒప్పారెను.

తా.—ఆ వసంతకాలమున తరువులనుండి మకరందము వర్షముగాఁ గురిసినది. దానితో తోఁటలోని నేలయంతయు ఇవక పుట్టి, ఇంకిన తేనె ఊటుకొను చుండినది. అయూటుం ద్రాగుటకై ఆ నేలమీఁద తుమ్మెదలపిండులు వ్రాలి నేలగానరానియట్లుగా కమ్ముకొనియుండెను. అందువలన ఆ పిండున్న చోటినీడలు ఆవలిదిక్కునకు జరిగిపోయినను పోలే దనునట్లుండెను. తుమ్మెదలపిండ్లే ఛాయలవలె చెట్ల క్రింద నొప్పుచుండెను.- పూర్వరూపాలంకారము.

"తొలిదశయ యుండు వస్తువు | పొలిసిననుం బూర్వరూపమున, మరల నగుం
దొలిగుణము; దీప మాఱియు | వెలుఁగు గలిగెఁ గాంచిరత్నవితతులచేతన్;
తెలు పయ్యె నధరరుగరుణ | ములు కలికి నగంగ మగుడ ముత్తెసరంబుల్"-అలం.

'తేంట్లన్'-గమియే భావముగాన, అజడంబునకైనను, జడత్వభావనగా, తృతీయార్థమందు ద్వితీయ ప్రయుక్తము.

చ. శతదళమంజరీ ధవళ చైత్రనిశామల చంద్రికౌఘముల్
ధృత వియదంత కేళి వన వృక్ష లతాంతరజశ్ఛట న్గళం
కితఁ గని కామినీ కమన కేళియుఁ బోఁ జెడవా నగాటవీ
కతక పరాగ మొక్కదెసఁ గ్రమ్మి యనచ్ఛత మాన్పకుండినన్. 138

శత...ము-శతదళ = తెల్ల దామరలయొక్క-మంజరీ = గుత్తులవలె - ధవళ = తెల్లని-చైత్రనిశా = చైత్రమాసపురాత్రుల-అమల = స్వచ్ఛమైన-చంద్రికా = వెన్నెలలయెడు-ఓఘముల్ = జలపూరములు, ధృత...టన్-ధృత = పట్టుకొనఁబడిన (అందుకొనఁబడిన) - వియత్ అంత = మింటితుద కలవైన-కేళివన = ఉద్యానవనముయొక్క-వృక్ష = చెట్లయొక్క-లతాంతరజః = పుష్పపరాగమనెడి-రజః = దుమారముయొక్క-ఛటన్ = మొత్తముచేత, కళంకితన్ = కల్మషము కలదియగుటను, కని = పొందిన

వై. నగా...ము-నగ = కొండలలోని-అటవీ = అరణ్యములయందలి - కతకపరాగము=చిల్లపువ్వుల ధూళియనెడి చిల్లగింజపొడి, ఒక్కెడసన్ = ఒక్కదిక్కున, క్రమ్మి = చుట్టుకొని, అనచ్ఛతన్ = వెన్నెలపూరములలోని యాకాలుష్యమును, మాన్పక ఉండినన్ = తొలఁగింపనియెడల, కామి... యుగ్-కామినీ=వలపుకత్తెలయొక్కయు - కమన=వలపుకాండ్రయొక్కయు - కేళియుగ్ = క్రీడకైతము, పోన్ = నశించునట్లు, చెడవా=పనికిరాకపోవా.

తా.—చైత్రమాసపు వెన్నెల రాత్రులయందు తెల్లదామరల రాసులను అంతటం బేర్చినట్లు వెన్నెల ధవళితముగా కాయుచుండెను. మింటినిగను పట్టుకొన్నట్టివైన-అనఁగా - అత్యంతోన్నతము లయిన యుపవనవృక్షముల పువ్వులనుండి పరాగము అమితముగా తొరఁగుచుండెను. అట్లే కొండలమీఁది యడవులలోని యిందుపుఁ జెట్లనుండి పుప్పొడియుం దొరఁగుచుండును. ఆ యచ్ఛవెన్నెలలో కామినీకమనులు పరమాహ్లాదముతో క్రీడలం దేలుచుండిరి. దీనినెల్లను కవి వర్ణించుచున్నాఁడు. ఆవెన్నెల లనెడుజలప్రవాహములందు అవృక్షముల పరాగ మనెడి మట్టిదుమారము కలయఁగా దానిచే నాప్రవాహము అడుసుకాఁగా ఆయడుసును ఆచిల్లపుప్పొడి యనెడి చిల్లగింజలపొడి తేర్చినందున, ఆ నిర్మల ప్రవాహమందు కామినీకమనులు చంద్రికాక్రీడ లనెడి జలక్రీడల ననుభవించిరి.—ఉపమారూపకాతిశయోక్తులకు సంసృష్టి.

‘శతదళ’-అని కమలసామాన్యము నే చెప్పినను సందర్భమునుబట్టి తెల్లదామరల నే గ్రహింపవలయును, ‘ధృతవియదంత’-వియదంతముకన్న ఉన్నతములనుట; ‘కళంకిత’-కళంకముకలది కళంకి-దానిభావము ‘కళంకిత; ‘కామినీకమన’-అనురక్తికి పెండ్లి కారణముకాదు గావున, ‘దంపతి’అనలేదు; కామించునది కామిని, కామించువాఁడు కమనుఁడు, ‘కాముకే కమి తానుకః కమ్రః కామయితాభీకః కమనః కామనోఽభికః’ అమ. - ‘నగాటవీ’ - చిల్ల సహజముగా పెల్లుగా నగములందును అటవులందును ఉండును, ప్రకృతమందు మహాప్రవాహమును తేర్చుటకు మహాపరిమాణ మయిన కతక పరాగపుంజము వలయును గాన, ‘నగ’ ’అటవి’ యనుట “ఇందుగ యనఁ జిల్ల యనఁ గతకం బగు”-ఆం. భా.

సీ. శైత్యపాండిమలు దుషారాంతమునఁ జేరె
  నిరులుకొన్నాత్రిక్షపం దిరుల విరుల,
వలయగానము లయుక్తలకార్శ్యమునఁ జేరె
  మలయంపుఁ గమ్మవీవలుల నలుల,
సౌరభోల్లాసము ల్జాతి గ్రుంగఁగఁ జేరె
  నలరారె గొదమ క్రొవ్వులను నెలను,
స్ఫుట జటామస్కరంబులు ప్రతిచ్యుతిఁ జేరె
  నందన ప్లక్ష సంతతుల వృతుల,
తే. స్వభృతపరభృత వినుత రసాలపరిష
దహరహాశ్లిష్ట బహురహః ప్రహారవిహార
మాణ మానవతీ పరిమ్లాని మాని
వారిజవన గంధవాహ మొలసె. 139

(1) తుషార అంతమునన్ = మంచుయొక్క నాశమందు, (మంచు నశింపఁగానే అంత వఱకు అందుండినదైన), శైత్య పాండిమలు = చలిమిరియు ధావళ్యంబును, ఇరులుకొను ద్రాక్షపందిరులన్ = జీబై చీకట్లు గ్రమ్ముచున్న ద్రాక్షపందిళ్లను, విరులన్ = పూవులను, (శైత్యము ద్రాక్షపందిరు లందును, పాండిమ పూవులందును, అని క్రమముగా అన్వయించుకొనవలయును, ఇట్లే ఉత్తరత్ర,) చేరెన్ = ప్రవేశించెను.

(2) అయుక్తల కార్శ్యమునన్ = విరహిణులకృశత్వమం (వసంతము వచ్చి మదనార్తి చేత విరహిణులు కృశింపఁగా), తత్పూర్వము వారియందున్న ధర్మములైన)-వలయ గానములు = కంకణములును (సుళ్లనియు) పాటలును, మలయంపుఁ గమ్మవీవలులన్ = చందనశైలమునుండి వీతెంచుచున్న సత్తావి తెమ్మెరలను), అలులన్ = తుమ్మెదలను, చేరెన్;—

(3) జాతి = జాజి, క్రుంగఁగన్ = అణఁగినంతట, సౌరభ ఉల్లాసముల్ = పరిమళంబును వికాసంబును, అలరారు కొదమ క్రోవులనున్ = వికసించిన గున్న గోరంటలను, నెలనున్ = చంద్రుని, చేరెన్.

(4) వ్రతిచ్యుతిన్ = వ్రతముగలవారియాచారభంగమందు, స్ఫుట జటా మస్కరంబులు = (వారివైన) స్పష్ట జటాధారణంబును వేణుదండములును, నందనప్లక్షసంతతులన్ = ఉద్యానవనము లోని జువ్విచెట్లసమూహములను, వృతులన్ = కంచెలను, చేరెన్.

స్వభృ...ము - స్వ = తమ చేత (మానవతుల చేత ననుట) - భృత = పోషింపఁబడిన - పరభృత = కోయిలల చేత (కోయిలలు ఉండుట చేత) - వినుత = శ్లాఘనీయములైన (సొంపొందుచున్నవైన - రసాల = మామిడుల - పరిషత్ = గుబురులందు - అహరహః = ప్రతిదినమును - క్లప్త = రచింపఁబడిన (కడపఁబడినయనుట) - బహు = పెక్కు, - రహః = ఏకాంతపు - ప్రహర = జాములయందు - విహరమాణ = క్రీడించుచున్న - మానవతీ = ఈలువుటాండ్రయొక్క - పరిమ్లాని = బడలికయొక్క - మా = అతిశయమును - నివారి = తొలంచునదైన (లేక పరిమ్లానిమ = బడలికను - అనివారి చక్కఁగా తొలఁగించెడి), వారిజ = తామరలయొక్క - నవగంధవాహము = క్రొత్తకమ్మతెమ్మెర, ఒలసెన్ = వీచెను, (పా. వారిజ వన = తామరతంపరలయొక్క.)

తా.—వసంతమున మంచడంగినది, దానివలె చల్లఁగా ద్రాక్షపందిళ్లజీబులును, వానివలెనే తెల్లఁగా పువ్వులును మెండుకొన్నవి; అయుక్తలకు కార్శ్యకారణమున చేతిగాజులు ఊడిపోయినవి, వారిపాటలు నిలిచిపోయినవి; మలయంపుఁగమ్మవాయువులు, వారివలయములవంటిసుళ్లతో వీవందొడంగినవి; జాజి పరిమళింపక పూవక అణఁగిపోయినది, దానికి బదులు గున్నగోరంటలు పూచి పరిమళించుచుండినవి, దాని (జాజి) వికాసమునకు బదులుగా చంద్రునివికాసము సొంపారుచుండెను, యతులు కామాతురులై వ్రతమును కాపాడుకోలేక, జటాబంధనమును వేణుదండములను ఉజ్జగించిరి, వారిజటలకు మాఱుగా జువ్వులయందు ఊడలుదిగినవి, వారిదండములకు మాఱుగా కంచెలయందు వెదుళ్లు కట్టంబడినవి. రసాలవృక్షములు మానవతులు పెంచినకోకిలల చేత శోభిల్లుచుండినవి; ఆవృక్షముల నడుమ ఆమానవతులు పెక్కుజాములకాలమును రహఃక్రీడలయందుఁ గడపి యలయుచుండిరి; వారి యాయలయికను తామరకొలంకులతావిగాలి తీర్చుచుండినది. - పెద్దపాదములందు యథాసంఖ్య పర్యాయంబులు; అంతటను స్వభావోక్తియు.—

1 "క్రమముగ నొక్కటి పెక్కట, । నమరుట పర్యాయ, 2 మొకట నటు పెక్కులు గాన్ ;
రమణీముఖకాంతి చేరెన్ । గమలము విడి రేమొగమునఁ గమలారాతిన్;

మురజవిపంచీరవములు । వరగణికాగానములును ధరిల్లెను దీ
ధారిప్రదుల సధా ము మ్లైట । మూరి తేజి శివా రవంబు లవనూ మిత్తు తీటక్".

'మూలే లగ్నకచే జటా,' 'తేజు మస్కర తేజనా,'-'ద్వా యూను ప్రహారా సహా,' అను. 'నవ'_హేమంతశిశిరములయందు లేనట్టిది. 'పాండిమ'-రూ. 'పాండిమము,'-ఇమనిచ్ప్రత్యయాంతము.

ఉ. సారెకుఁ గీరముల్ఫల రసాలము శాఖలలోనఁ ద్రిమ్మరం
గా రహిఁ దన్మధూళికకుఁ గా నళిపంక్తులు వెంట గ్రుమ్మరం
గా రొద మించె నందుఁ జిలుక ల్వనలక్ష్మియుఁ దద్వచస్సుధాం
ధోరుచు లానఁగా సరపణు ల్జనుల ట్లిడి పెంపఁగా బలెక్. 140

సారెకక్=మాటిమాటికి, కీరముల్=చిలుకలు, ఫల రసాలము శాఖలలోనక్=పండ్లతోడి తియమామిడి కొమ్మలలో, త్రిమ్మరంగా = సంచరింపఁగా, రహిక్ = ఆసక్తితో-అళిపంక్తులు = తుమ్మెద బారులు, తన్మధూళికకుఁగాక్=అందుల తేనెకై, వెంటక్=ఆ చిలుకల వెంబడి, క్రుమ్మ రంగాక్ = సంచరింపఁగా, అందుక్ = వానిలోను, చిలుకలు, (ఏమి చేసిన వనఁగా), వనలక్ష్మి యుక్=వనలక్ష్మికూడ, జనులట్లు = నరులవలె, తద్వ...లు-తత్=ఆ చిలుకలయొక్క-వచః = పలు కుల-సుధాంధః=అమృతపు బోనముయొక్క - రుచులు=చవులను, ఆనఁగాక్ = ఆస్వాదించుటకై, సరపణుల్=ఇనుప గొలుసులు, ఇడి=వైచి, పెంపఁగాబలెక్=పెంచిన కతముననో యనునట్లుగా, రొదక్=శబ్దముచే, మించెక్=అతిశయించినవి.

తా.—చిలుకలు మాటిమాటికి పండ్లతోడి తియమామిడి కొమ్మలమీఁదికి పోవుచుండినవి; ఆచిలుకలు కొట్టినప్పుడు ఆ పండ్లనుండి కాఱునట్టి యమృతప్రాయమైన రసమును, త్రాగుటకు తుమ్మెదలు ఆ చిలుకలను వెంబడించి పోవుచుండినవి. అట్లు ఫలభక్షణహృష్టములై చిలుకలు మిక్కుటముగా రొదగావించుచుండినవి. ఇది యెల్లం బరికింప నెట్లుండెననఁగా, వనలక్ష్మికూడ మనుష్యుల వలెనే ఆ చిలుకలయొక్క అమృతమధురములైన వాక్కులను ఆస్వాదింపఁగోరి వానిని ఆ తేంట్ల బారు లనెడి యినుప గొలుసులతో కట్టి యారసాలవాటికలందు తదీయ ఫలములతో పెంచుచున్నదో యనునట్లును, ఆ గౌరవముచేతను పెనుపుచేతను హృష్టములై ఆ చిలుకలు కడు శబ్దించుచున్నవో యను నట్లును ఉండెను.—ఉత్ప్రేక్షాలంకారము.

'సరపణి'_పీఠికలో పట్టికం జూ. 'సారెకక్' -'గొలుసు'-అందినంత దూరము పోయి ఫలములు తిని నివాసమున కేఁగుటయు మరల తినుటకు వచ్చుటయు భా. 'రసాలము'-పండ్లు తీపుగాన ముఖ్యముని నిర్దిష్టము. 'వెంటం బోవుట'-చిలుక కొట్టినపండు శ్రేష్ఠమును తద్రసము స్వాదిష్ఠము గావున, 'అళిపంక్తులు'_నల్లని బారులు గాన ఇనుప గొలుసులవంటివి. (లక్ష్మి) 'యుక్'-అనుటచే మనుష్యులే గాక అని. భా.

సీ. వ్రతిహంత్రుతాత్తకీటత చన్న భృంగసం
ఘపు టంగములచేతఁ గాయమెత్తి,
యమదిశాగత మరు త్ప్రాణియై దదళిరం
గ స్థలాబ్జినిఁ దమ్మికమ్ము దెలిచి

ప్రాంతఫుల్లామ్ర సంశ్రయి తచ్ఛటాహఠో
ద్గతి లేచి చెలిఁ జైత్రుఁ గౌఁగిలించి,
యురు పరాగపుశాటి నుద్దండ వాప్యుత్ప
లస్రవత్సీధు రత్యస్ర ముడిపి,
తే. క్రమ్మఱఁ బలాశ కటకాముఖమునఁ గీర
చలితశాఖాస్ఫుటాశోకశరముఁ గూర్చెఁ
దద్రతికిఁ గాఁగఁ జలికాలఁ దన్ని మంచు
పాండురాంగుండు విడిచిపో బ్రతికి మరుఁడు. 141

మం...డు - మంచు = (చలికాలపు) మంచ నెడు - పాండుర అంగుండు=ధవళ దేహుఁడైన శివుఁడు, తత్ రతికిన్ కాఁగన్ = ఆ రతీదేవి కొఱకు (రతీదేవిమీఁది కనికరము చేత), (మరుని), చలి కాలన్ =చలియనెడు పాదముతో (చల్లని = అనఁగా - దయగల - అనఁగా - తప్పు మన్నించిన పాదముతో), తన్ని=ఒక తాఁపుమాత్రము తన్ని, విడిచిపోన్ =సంహరింపక వదలిపోఁగా, మరుఁడు= మన్మథుఁడు, బ్రదికి=బ్రదికినవాఁడై;—

(1) వ్రతి...త - వ్రతి=వ్రతపరులయొక్క (వ్రతపరులను - హంతృతా = చంపినవాఁడగుట చేత - ఆత్మ=పొందఁబడిన (ప్రాప్తించిన) - కీటత = పురుగుఁదనము (పురుగుజన్మము), చన్నన్ = పోయినపిమ్మట, భృం...ము - భృంగ=తుమ్మెదల - సంఘపు - సమూహముల నెడి - అంగములన్ = అవయవములతో, పెఱకాయము=వేఱుదేహమును, ఎత్తి=ధరించి;

(2) యమ...ణి-యమదిశా=యముని దిక్కునుండి (అనఁగా దక్షిణపుదిక్కునుండి)-ఆగత = వచ్చిన-మరుత్=గాలిచేత - ప్రాణి=ప్రాణముగలవాఁడు (దక్షిణమారుతమే ప్రాణముగాఁ గలిగిన వాఁడు), ఐ, తద...నిన్-తత్ అళి=తనకు అంగభూతములైన యా తుమ్మెదలకు-రంగత్=నాట్య ప్రదేశముగా (సుఖవిహారస్థానముగా) ఆచరించుచున్న - స్థల అబ్జినిన్ = మెట్టదామర తీఁగ యందు, తమ్మి కన్ను దెఱచి=మెట్టదామరపూవే కన్నుగాఁ దెఱచినవాఁడై;

(3) ప్రాం...తిన్-ప్రాంత=ఆ చెంతను - ఫుల్ల=వికసించిన- ఆమ్ర=మావిని - సంశ్రయి= చేరియున్న- తత్ = ఆ తుమ్మెదలయొక్క - ఛటా = సమూహముయొక్క - హఠ=ఆకస్మికమయిన,- ఉద్గతిన్ = లేచుటచేత - లేచి - (అనఁగా _ మామిడిమీఁది తుమ్మెదలు తటాలున లేచుటయే తాను లేచుటగా - తుమ్మెదలే అతని కిపుడు దేహమయినందున నిట్లు చెప్పుట), చెలిన్ చైత్రున్ = చెలికాఁడైన మధుమాసమును, కౌఁగిలించి=అలింగనము చేసికొని;

(4) ఉరు...టిన్ - ఉరు = విస్తీర్ణమయిన - పరాగపు = పూధూళియనెడి - శాటిన్ = వస్త్రముతో, ఉద్దం...ము-ఉద్దండ=నిగిడిన తూఁడుగల-వాపి=దీర్ఘికలోని-ఉత్పల=కలువపూవునుండి- స్రవత్ = ఓడుచున్న - సీధు = మకరందమనెడు-రతి = రతీదేవియొక్క - అస్రము = కన్నీళ్లను, ఉడిపి = తుడిచివైచి, క్రమ్మఱన్=మరల, పలా...నన్-పలాశ=మోదుగుమొగ్గ యనెడి - కటకాముఖమునన్ =బాణప్రయోగము చేయునపుడు బాణముం బట్టునట్టియాకృతివిశేషము గల పిడికిటితో, కీర...మున్ - కీర=చిలుకలచేత - చలిత=కదలింపఁబడిన - శాఖా=కొమ్మయందు - స్ఫుట = పూచిన - అశోకశరము=కంకేళిపువ్వనెడి బాణమును, కూర్చెన్ =తొడిగెను.

తా.—ఇందు క్రమముగా వసంత ధర్మప్రాదుర్భావము తదనుగుణముగా మదన (బల) ప్రాదుర్భావాదికమును వర్ణించుచున్నాఁడు:-చలికాలమున మరుఁడు చావు దప్పించుకొనుటయు మంచు తగ్గిపోవుటయు నైనపిమ్మట, భృంగపరంపరయు, దక్షిణమారుతము, మెట్టతామరవికాసము, మావి పూత, అందు తుమ్మెదలు (ముసరి) ఎగురుట, చైత్రమాసవిజృంభణము, పరాగవ్యాప్తి, ఉత్పలమధూత్పత్తి, పలాశకుసుమోద్గతి, కీరసంచారము, అశోకవికాసమును - క్రమముగా మదనోద్దీపకములు; ఇందు, మంచు శివుఁడుగాను, చలి అతనికాలుగాను, ఆ రెండును పోవుటయు ఆ కాలమున మదనుఁడు దుర్బలుఁడుగా నుండుటయు, మదనుని శివుఁడు ప్రాణముతో వదలి తన్నిపోవుటగాను, తుమ్మెద బారులు మదనునికి వ్రతులను గొట్టిన పాపముచేతఁ గలిగిన కీటాదిక్షుద్రజన్మములు పోయినపిమ్మట వచ్చిన చండాల జన్మముగాను, దక్షిణానిలము అతని ప్రాణవాయువు వచ్చుటగాను, అళితోఁడి మెట్టదామరపూవు అప్పుడే అతఁడు కన్నుదెఱచుటగాను, పూచినమావిశిఖనుండి తుమ్మెదలు లేచుట అతఁడే కీటాది జన్మములు అతిక్రమించి యీపాటి పైజన్మము నొంది మరల మిత్రుని వసంతునిం గనులతోఁ గాంచినహర్షముచేత నాతనిం గవుంగిలించుటగాను, పర్వుచున్న పరాగము అతని వస్త్రముగాను, అదిపోయి కలువ మకరందముపైఁ బడుట నిజవియోగముచే నేడ్చుచున్న రతీదేవికంటిని తనవలువతో తుడుచుటగాను, మోదుగుమొగ్గలో అశోకపుమొగ్గ కూడుట వెండియు నతఁడు ఈపాటి కోల్కొని, పాంథులపై కటకాముఖముష్టితో బాణప్రయోగము చేయుటగానుఁ, జెప్పఁబడినవి. - రూపకాలంకారము.

'హంత్ర'-మన్మథావస్థలు పది:—'దృఙ్మనస్సఙ్గ సంకల్పా జాగరః కృశతాఽరతిః । హ్రీత్యాగోన్మాద మూర్ఛాన్తాః ఇత్యనఙ్గదశా దశ'-అందు మరణ మొకటి. తత్కారకుఁ డగుటచే మదనుఁడు వ్రతిహంత. బ్రహ్మహంత్రాదిపాపులు నరకము లనుభవించి పిమ్మట క్రిమికీటాదిజన్మములు క్రమముగా ఒకదానిపై దొకటిగా ఎత్తి, అనంతరము నరజాతిలో చండాలాదిక్రమమున తొంటిజన్మమునకు వత్తురని ధర్మశాస్త్రము. అశాస్త్ర మిచట ననుసంధింపఁబడినది.—శివుఁడు మదనుని తన్నుటయు వ్రతిహననాపరాధమునకే. శివధర్మోత్తరంబున:—

"ఏవం పాపవిశుద్ధాశ్చ పాపశేషేణకర్మణా । తతః క్షితిం సమాసాద్య జాయన్తే దేహినః పునః; తత్రానుభూయ దుఃఖాని జాయన్తే కీటయోనిషు । నిష్క్రాన్తాః కీటయోనిభ్యః జాయన్తే పక్షిణః క్రమాత్; సంక్లిష్టాఃపక్షిభావేన జాయన్తే మృగయోనిషు; । మృగదుఃఖమతిక్రమ్య జాయన్తే పశుయోనిషు । పశుయోనిం సమాసాద్య పునర్జాయన్తి మానుషాః."

నందిపురాణంబున:—

"మృగేషు జాయతే మర్త్యో భేదైరగణితైస్తతః।తత్రాపి భుక్త్వా స్వం కర్మ జాయతే పశుయోనిషు, తత్రాపిభౌతికంభోగం భుక్త్వాన్తే గోత్వమాప్నుయాత్ ।ముక్త్వా పశుత్వం ప్రాప్నోతి మానుషమ్, తత్రాపి నియమో నాస్తి శ్వపచాదిషు జాయతే।విప్రోన్తేషు మనుష్యేషు జాయతే పాతకీ నరః."

"శ్వపచాదిషు" అనుటచే నరజన్మములలో తొలుతచండాలజన్మము వచ్చుననుట. చండాలురు నలుపు, అళులును నలుపు:-ఇట వర్ణముంబట్టి జాతినిర్ణయము; "తదళి...తమ్మికన్ను"-అళితోడితమ్మియే తారకతోడికన్ను. 'కాటి'-వస్త్రమాత్రము. 'తళుకుదుకూలకాటిఁ గటిఁదాల్చి'—మను. 5 (73)

కటకాముఖహస్తస్వరూపము:—

"తర్జనీమధ్యమామధ్యే పుఙ్ఖోఽఙ్గుష్ఠేనపీడ్యతే।యస్మిన్నానామికాయోగాత్సహస్తఃకటకాముఖః."

బాణమూలమును చూపుడువ్రేలికిని నడిమివ్రేలికిని సందున బొటనవ్రేలితో అనామికయుం దగులునట్లుగా పట్టినహస్తము కటకాముఖము.

చ. చిగురుఁ బికాళికి, న్ఫలముఁ జిల్కలగుంపునకు, న్మధూళిఁ దేఁ
టిగమికిఁ, దావి గాలికి, విటీవిటకోటికిఁ బువ్వులుం, దలం
బుగఁ గృప నీవియు న్సురభి పుంస్త్వముఁ బాంథులచోటఁ బూనె; న
ట్లగుఁ బ్రజ కోర్కు లిచ్చుతన కాత్మఁ దలంచిన దబ్బదే యనన్. 142

సురభి=వసంత ర్తువు (కామధేను వనియు), పిక ఆళికిన్ = కోయిలల సమూహమునకు, చిగురున్=చిగురుటాకులను, చిల్కలగుంపునకున్, ఫలమున్ = పండ్లను, తేఁటిగమికిన్ = తుమ్మెద సమూహమునకు, మధూళిన్ = తేనియను, గాలికిన్ = మలయమారుతమునకు, తావిన్=పరిమళమును, విటీ విట కోటికిన్=విటకాండ్రయు విటకత్తెలయు సమూహమునకు, పువ్వులున్, దలంబుగన్=పెల్లుగా, కృపన్=కరుణతోన్, ఈనియున్ = కనియును (కామధేను ధర్మముగా ఈని యనుట-ఇచ్చియు నని భా.) ప్రజల కోర్కులు=లోకుల యీప్సితములను, ఇచ్చుతనకున్ = ఒసంగెడు తనకు, ఆత్మన్ తలంచినది = తనమనస్సులో కోరుకొన్న కోరిక, అబ్బదే = దొరకదా, అట్లు అగున్ = కోరినది తప్పక కలుగును, అనునట్లుగా, పాంథుల చోటన్ = పథికుల యెడ, పుంస్త్వమున్=పౌరుషమును (కార్కశ్యమును), పూనెన్=వహించెను.

తా.—సురభి కామధేనువుగా, పిక శుక మధుప మారుత విటులకు పల్లవ ఫల మధు పరిమళ పుష్పములను యథేచ్ఛముగా ఈని, తాను సురభి (అనఁగా కామధేనువు), అని రూఢి కెక్కించినది. అనఁగా, వానియెడ కామధేనువుగా స్త్రీత్వముం జూపినది. 'అట్లు ఎల్లవారికోర్కులం దీర్చుతనకు తనయభీష్ట మైనపుంస్త్వము మాత్రము కలుగదా? తప్పక కలుగును;' అనునట్లుగా, పాంథులయెడ పౌరుషమును (కార్కశ్యమును) చూపెను. అనఁగా, ఆమని పికాదులకు క్షేమకర మైనను పాంథులకు వ్యథాకరముగా నుండెను. కావ్యార్థాపత్త్యంగక మయిన యుల్లేఖాలంకారము.

(1) "పలువగల నొకనిఁ దలఁతురు । పలువురె, యుల్లేఖ;(2) నొకఁడె పలువిషయములన్;
తలఁతురు సతులు మరుఁగ, న । ర్థులు కల్పకముగను, రిపులు రుద్రుఁగ నిన్నున్;
అలకవ్వడివి గెలుపునన్, । జిలుకహుమాదొర వొఱపున, శ్రీహరివి కృపన్."-అలం.

ఇట్లే, అధికరణ భేదము చేతను, సంబంధి భేదముచేతను, ఉల్లేఖ నూహించునది. ఇట, కవి ఆమనియందు పికాదులయెడ స్త్రీత్వమును, పాంథులయెడ పురుషత్వమును, ఉల్లేఖించినాఁడు.

"సురభి స్తు గవి స్త్రియామ్ । వసన్త చైత్రయోః పుంసి త్రిషు సౌమ్యసుగన్ధినోః.", నానా.

సీ. సహకార ఫలరస సౌరభ్యములఁ గూడి
మాధ్వీ మోవులఁ గదంబముగ వలవ,
మలయజోదరత జంభల ఫలత్వగ్గత
శ్రీ మించు చెవులఁ గొజ్జెఁగలు మెఱయ,
శశికదళోదర చ్ఛదపుఁ బావడ లూరు
చకచకఁ బట్టి పాలికిఁ బెనంగఁ,
ద్రాక్షు తేంట్లకుఁ గాఁక లెక్కింపఁ జెరివిన
గంధఫలీపంక్తిఁ గబరు లలరఁ,

తే. గేలఁ గలవంటకపుఁదావికిని బులిమిన
ఘుసృణములు మించ, ననలఁ బేరెసఁగుపవన
ములు నమేరురజోవృష్టిఁ బూదిఁజలవ
నింతు లెనసిరి పూఁబొద రిండ్లఁ బతుల. 143

(1) ఇంతులు = ఉవిదలు, మోవులన్ = (తమ) పెదవులయందు, మాధ్వి=సుర, సహకార ఫలరససౌరభ్యములన్ = మామిడి పండ్లరసములయొక్క పరిమళములతో, కూడి = కలసికొని, కదంబముగన్ = పలుపరిమళములయొక్క మిశ్రముగా, వలవన్ = పరిమళించుచుండఁగాను;

(2) మల...తన్-మలయజ = చందనపంకము, - ఉదరతన్ = లోనంగలదై యుండుటచేత (లోనంబూసి యుండుటచేత), జంభల ఫల త్వక్ గత శ్రీన్ = నిమ్మపండు తోలును పొందియున్న చెలువును, మించు చెవులన్ = అతిశయించుచున్న కర్ణములయందు, గొజ్జఁగలు = గొజ్జంగ పువ్వులు, మెరయన్ = వెలుఁగుచుండఁగా;

(3) శశి...లు-శశికదళ = కర్పూరపుటరఁటియొక్క-ఉదరచ్ఛదపు = లోపలియాకు (మోసు) యొక్క (అనఁగా అట్టి యంశుకముతో నిర్మితమైన)-పావడలు = పరికిణీలు, ఊరుచకచకన్ = తొడలయొక్క ధాళధళ్యమును, పట్టి = పట్టుకొని, పాలికిన్ = తమకొక భాగము, ఇమ్మని, పెనఁగన్ = లాగులాడుచుండఁగా;

(4) త్రొక్కు-తేంట్లకున్ = (వదనాదులయందు పద్మాది భ్రాంతిచేత తమయందలి నానాపరిమళములకొఱకు) తమమీఁద కాలిడెడు తుమ్మెదలకు, కాఁకలు ఎక్కింపన్ = వేఁడి కలిగించుటకు, చెరివిన గంధఫలీపంక్తిన్ = గ్రుచ్చిన సంపెంగల వరుసతో, కబరులు = కొప్పులు, అలరన్ = ఒప్పారుచుండఁగా;

కేలన్ = చేతియందు, కలవంటకపు తావికిన్ = కొన్నిద్రవ్యములుకలిపివండిన భోజ్యములను భుజించిన పరిమళమును పోఁగొట్టుటకై, పులిమిన ఘుసృణములు = (చేతులు) కడుగుకొనునప్పుడు పూసినకుంకుమపువ్వులు- మించన్ = ప్రకాశించుచుండఁగా, ననలన్ = పువ్వులతో, పేరు = మిక్కిలి, ఎసఁగు పవనములు = ఒప్పుచున్న తెమ్మెరలు, నమేరు రజో వృష్టికిన్ = సురపొన్న పుప్పొడి జడిచేత, బూదిచలవన్ = బూజు పట్టినట్లు చేయుచుండఁగా, పూఁబొదరిండ్లన్ = పూవులతోడి పొదరుటిండ్లయందు, ఎనసిరి = కూడిరి.

తా.—స్త్రీలు, మామిడిపండ్ల రసముం గ్రోలి, సుర సేవించి ఆతావియు ఈతావియు నోట మిశ్రమై పరిమళించుచుండఁగా, లోపల చందనముంబూసికొన్నందున నిమ్మపండువర్ణముగా శోభిల్లుచున్నవీనులమీఁద గొజ్జంగ (రోజా=గులాబి) పువ్వులను ధరించి కప్పురపుటరఁటిలోని మోసులంబోలి మృదుధవళములై తమతొడలధాళధళ్యమునకు ఈడుజోడయిన పావడలనుధరించి, తమయందలి నానాపరిమళములకై ముసురుకొను తుమ్మెదలు తమమీఁద వ్రాలకయుండునట్లు వానికి కాఁకలు పుట్టించుటకై కొప్పునందు సంపెంగసరములను దాల్చి, భుజించినభోజ్యముల కొత్తావులను చేతినుండి తొలఁగించుటకై కడుగ నుపయోగించిన కుంకుమపువ్వు చేతియందు ఎఱుకపడుచుండఁగా, పువ్వుల భారములచేత సొంపారుచున్న పవనములు సురపొన్న పుప్పొడిని తమయంగములపై బూజుపట్టినవిధమున వర్షించుచుండఁగా, పూచినపొదరిండ్లయందు - ప్రియులం గలసిరి.—స్వభావోక్తి, దానికి ద్వితీయతృతీయ సీసపాదములందును "బూదిచలవ" అను భాగమందును ఉపమ యంగము.

'మాధ్వి'-"గౌడీ పైష్టీ చ మాధ్వీ చ విజ్ఞేయా త్రివిధా సురా," మనుస్మృతి 'భామారత్నము లాతుసంపదఁ దగఁ భావించు నానందమా। ద్వీపమత్తుండయి చొక్కఁ జిత్తమునఁ బ్రత్యేకనాయకుం డెంతయుఁన్," నైష. స్వర్జమ్బ్వరే దన్తశత జమ్భ జమ్బ్వర జమ్భలాః". అమ. శశి=కర్పూరము-చంద్రపర్యాయములు కర్పూరమునకును పేళ్లగుననియు, కదళశబ్దము అకారాంతము కలదనియు ఉక్తపూర్వము-'శశికద ళోదర చ్ఛదపుఁ బావడలు' - 'శశికద ళోదరచ్ఛద కోమలము లైన పావడలు' అని మధ్యమపదలోపి సమాసము. 'మించు'-'పాలికి పట్టిపెనంగ'-ఉపమావాచకములు. కదళ-శశి-ఉదర - ఇవి యథోత్తరము ధాళధళ్యాతిశయమునకు. గంధఫలిని తుమ్మెద చేరదని ఉక్తపూర్వము. ఘుసృణములతో పులుముట నాగరకతను సిరినిం దెలుపుచున్నది. సుర ద్రావుటచే నపగతలజ్జామానలై పైకొనిరని భా. 'పాదరిండ్లం' గలయుట విశృంఖల కామ భోగవిజృంభణమునకు.

వ. అట్టి సమయంబున. 144

ఉ. కామిని మేఘరంజి మధు గర్వ మడంతు నటంచు, లో నిజ
క్షేమముఁ గోరి, పాడి, మణి చిత్ర మరుత్తృణతా చిరద్యుతి
స్తోమ వలాహకావలులు దోఁచి ప్రఫుల్ల కదంబ కేతకో
ద్దామ సమీరణాహతులఁ దాపము నీనొలుగు న్విచేష్టతన్. 145

కామిని=ఒకానొక చెలువ, లోన్=తనమనస్సులో, నిజక్షేమము గోరినదై=తనమేలు అపేక్షించి, మధు గర్వము-వసంతుని యహంకారమును, మేఘరంజిన్=మేఘరంజియను రాగముపాడుటచే, అడంతున్=అణంతును గాక, అట అంచున్=అని సంకల్పించి, పాడి=మేఘరంజిరాగముం బాడె, మణి...లు-మణి-మణులవలె - చిత్ర = పలువన్నెలుగల - మరుత్ తృణతా=దేవ ధనుస్సులయు (ఇంద్రధనుస్సులయును) - అచిరద్యుతి = మెఱుపులయొక్కయు - స్తోమ = సమూహములు గల - వలాహక= మేఘములయొక్క - ఆవళులు=సమూహములు, తోఁచి=అగపడి (జనించి), ప్రఫు...లన్ - ప్రఫుల్ల=వికసించిన - కదంబ=కడప - కేతకి = మొగలి - అనువానియొక్క - ఉద్దామ= ఉత్కటములైన = సమీరణ=వాయువులయొక్క - ఆహతులు=దెబ్బలను, ఈన్ = ఒసంగఁగా, విచేష్టతన్=చేష్ట దక్కినదై, ఒఱగున్=సోలిపోయెను.

తా.—ఒక విరహిణి వసంతునిబాధ పడలేక వాని గర్వమును అణంచుటకై మేఘరంజిం బాడినది. అంతట ఇంద్రధనుస్సులతోను మెఱపులతోను కూడుకొన్న మేఘములు ఉత్పన్నమైనవి; వానిచేత కదంబకేతకులు వికసించినవి. వానిపరిమళముతోడివాయువు ఆమెపై పొలసి ఆమెకు వసంతుఁడు పెట్టిన మదనతాపమునకన్న ఎక్కుడు మదనతాపమును కలిగించినవి. దానికి ఓపలేక ఆమె మూర్ఛిల్లి పడిపోయినది.—విషమాలంకారము.

"విషమము విరూపకృతిజని, । విషమఘటన, యత్నమునకు విఫలత, కీడున్;
ఇక్కప్పుఁగత్తి గనెఁ జెలి । యక్కీర్తిని, సీత యెడ నలవెత లేదన్!
అక్కలికిపై మరుఁడు వి। ల్లెక్కిడి తాఁ జిక్కె దానియెమ్మెలకు వెసన్."-అలం.

మేఘరంజిని ౨ (౧౪) టీక చూ. మేఘాన్ = మేఘములను - రఞ్జయతి = రంజించునది (రాగవిశేషము); మేఘావళి - (ఆమవికన్నను) తాపము సేయును.—

"మేఘాలోకే భవతి సుఖినోఽప్యన్యథావృత్తి చేతః
కణ్ఠాశ్లేష ప్రణయిని జనే కిం పున ర్దూరసంస్థే." మేఘ.

"తృణతా తు ధనుష్యపి,"-నానా. 'అభ్రం మేఘో వారివాహః స్తనయిత్నుర్బలాహకః,' అమ. 'అచిరద్యుతి'-'శమ్పా శతహ్రదా హ్రాదిన్యైరావత్యః క్షణప్రభా,' అమ.-'కడిమి కడవ యటం చనఁబడుఁ గదంబము.'' ఆం. భా. 2 (46)

తే. అతివ పూర్ణేందుభీతిఁ ద దశ్మశాలఁ
దెండి యతఁ డందు నినుమడి తీండ్రఁ దోఁప
మింటిపయి నుంటగాదని యింటిపైకిఁ
దెచ్చుకొంటి నటంచుఁ బెన్ జిచ్చువెడలు. 146

అతివ=అమ్మవారు, పూర్ణ ఇందుభీతిన్=నిండుచంద్రునివలని భయముచేత,తత్ అశ్మశాలన్= ఆచంద్రునిరాతి (అనఁగా చంద్రకాంతశిలామయమైన) భవనమందు, తెండి (పా. తేఁడి)-కరుండినదై, అందున్=ఆ చంద్రకాంతశాలయందు, అతఁడు = చంద్రుఁడు, ఇనుమడి = (మింటి చంద్రుఁడొకఁడు ఇంటి ప్రతిబింబచంద్రుఁడొకఁడును నై) రెట్టిగా, తీంద్రదోఁపన్=వేఁడిమి చూపఁగా, మింటిపైన్ ఉంట=(చంద్రుడు) ఆకాశమందు ఉండుట, కాదు=చెడుగు, అని= అని తలంచి, ఇంటిపైకిన్=గృహములోనికి, తెచ్చుకొంటిని, అటంచున్, పెన్ జిచ్చున్=అధిక మయిన దిగులుతో, వెడలున్=లేచిపోవును.

చంద్రుఁడు విరహిదాహకుఁడు-"రాజీవాక్షుల నేఁచుపాతకి"-కావున, అతనికి వెఱచుట, చంద్రకాంతమణి చలువ:—

"ఇందుకాంతంబుల నెబ్బంగిఁ గురిసెనో। నిష్యంద కీలాలనిర్ఝరములు."- నైష.

అయినను అది స్ఫటికవిశేష మగుటంబట్టి ప్రతిఫలించును, చంద్రకిరణములకు కరంగును; కావున, దానికి 'చంద్రకాంతము', 'చంద్రశిల', ఇత్యాదినామములు.

"నెలకరము సోకినంతనె। జలపూర్ణములై వెలుంగు శశిమణిపాదుల్
గలిగి జలసేకయత్నముఁ। బొలియించును భీమతనయపూఁదోటతరుల్."- అలం.
విషమాలంకారము; లలితాలంకారంబును.

తే. భ్రమరగీతిక మాయ విపంచి మీట,
దాన శ్రుతిఁగూడి మిగులఁ దద్రక్తి హెచ్చ,
వే నివారించి లేచి, 'దైవికము నెదుట
యుక్తులు ఫలింప' వనుచు బిట్టూర్చి నవ్వె. 147

(ఆదేవి), భ్రమరగీతిక = తుమ్మెదలపాట, మాయన్=నిలిచిపోవుటకై, విపంచిన్=వీణను, మీటన్=వాయింపఁగా, దానన్ = ఆ వీణానాదముచేత, శ్రుతికూడి = శ్రుతికలసి, తత్ రక్తి= భ్రమరగీతియొక్క స్వారస్యము, హెచ్చన్=అతిశయింపఁగా, వే=వెంటనే, నివారించి = (వీణ మీటుటనుమాని) వీణాశబ్దమును మానిపించి, లేచి, దైవికము నెదుట = దైవకృతము ముందఱ (తప్పని దానిముందఱ), యుక్తులు=ఉపాయములు, ఫలింపవు=నెఱవేఱవు, అనుచున్, బిట్టు= మిక్కిలి, ఊర్చి=విషాదసూచకమయిన నిట్టూర్పు నిగిడించి, నవ్వెన్.

తా.—తుమ్మెదలపాట విన లేక దానిని మాన్పుటకై ఆమె వీణవాయింపఁ దొడంగినది. వీణావాదనముచేత తుమ్మెదపాట కరము రక్తిపొంది, ఆమెను మఱియు బాధింపందొడంగినది. అంత

నామె పీఠాపాదమును నిలిపివైచి, 'దైవికము తప్పదు, దానియుందట యుక్తులు సెలవేలవు', అని పలికి విషాదపు నిట్టూర్పు నిగిడించి నవ్వినది.—విషమాలంకారము,

ఇందు అరతి యను మన్మథావస్థ చెప్పఁబడినది:–"అన్యత్రాప్రీతి రరతిః"–

ఘా. "దూషయతి చన్ద్రిసృష్టిం। నిన్దతి మలయానిలస్య మాహాత్మ్యమ్,
ఉత్సవపరాఙ్ముఖీసా। సుభగ త్వం కిన్ను మన్త్రయసే ?"–ప్రతాపరుద్రీయము.

తే. వెలఁది కతి తాపదం బయ్యె విరులపాన్పు;
మును దదంఘ్రిహతాది భర్త్సనలుగన్న
తరులఁ బొడమిన పూఊట దన కొసఁగునె,
పొంచి తఱివేచి మిగులనొప్పించుఁ గాక. 148

వెలఁదికిన్=ఆదేవికి, విరులపాన్పు=పుష్పశయ్య, అతితాపదంబు – అతి=ఎక్కువ–తాప=కాఁకను–దంబు=ఇచ్చునది, అయ్యెన్; మును, తద...లు–తత్=ఆమెయొక్క, అంఘ్రి=పాదముయొక్క – హత=తన్ను – ఆది=లోనగు – భర్త్సనలు=బెదరింపులు, కన్నతరులన్ = పొందినవైన చెట్లయందు, పొడమినవి=పుట్టినపువ్వులు, పొంచి=దాఁగి, తఱివేచి=తమకనుకూలమైనకాలమునకై కనుపెట్టియుండి (ఆసమయమువచ్చినప్పుడు), మిగులన్ = మిక్కుటముగా, నొప్పించుఁగాక = బాధించునేగాని, తనకున్=ఆమెకు, ఊఊట=ఆశ్వాసములు, ఒసఁగునె=ఇడునా ?

తా. —విరహతాపశాంతికై, ఆమె, పూఁబాన్పునం బవళింపఁగా, ఆపాన్పు ఆమెకు అమిత తాపముం గలిగించినది. ఇది న్యాయ్యమే, ఎట్లన్న ? ఈమెచేత దోహదార్పణములందు తన్నులు లోనగుతిరస్కారములు పొందినయశోకాదివృక్షములందు పొడిమినపూవులు తమసమయము వచ్చినప్పుడు ఈమెను మిక్కిలి బాధించి పగతీర్చుకొనునే గాని ఈమెకు మేలుసేయునా ?—విషమము, కావ్యలింగమునకు అంగము, కావ్యలింగముచే ఉత్ప్రేక్ష ధ్వనితము.

శా. పూజాడంభమునన్ పరాకుమెయి మున్ పూఁబోఁడి నేర్పూఁది చే
తోజాతానల మార్ప శాస్త్రసరణిన్ దూలి న్హరి న్వ్రాసి ల
జ్జాజాడ్యాకులదృష్టిఁ బ్రత్యవయవేక్షం జేయుచో వెండి వ
క్షోజాగ్రద్రమఁ గాంచి తల్లడిలు నీసు న్తాపముల్ మీఱఁగన్. 149

పూఁబోఁడి=పువ్వువంటి మేనుగలయాకోమలి, చేతో...ము – చేతోజాత=మన్మథుఁడనెడి–అనలమున్=నిప్పును, ఆర్పన్=చల్లార్చుటకుఁగాను, పూజాడంభమునన్ = పూజయనెడి మిషచేత, పరాకుమెయిన్ = తత్పరత్వముచేత, మున్=మును=మొదట, శాస్త్రసరణిన్ = శాస్త్రమార్గమున, నేర్పు = నైపుణ్యము, ఊఁది = అవలంబించి (వినియోగించి), తూలిన్ = వాగరతో (అనఁగా చిత్తరువు వ్రాసెడికుంచెతో), హరిన్ = నారాయణుని, వ్రాసి = లిఖించి, లజ్జా...ష్టిన్ – లజ్జా = సిగ్గుచేతనయిన – జాడ్య=జడ్డుచేత (జడతచేత) – ఆకుల=అవశమైన – దృష్టిన్=చూపుతో, వెండి=మరల, ప్రత్యవయవ ఈక్షన్ = ఒక్కొక్కయంగముయొక్కయు చూచుటను – చేయుచోన్ = కావించుటలో, వక్షో...మన్ – వక్షః=స్వామియురంబున–జాగ్రత్ = దీపించుచున్న–రమన్ – లక్ష్మిని, కాంచి=చూచి, ఈసున్ = ఈర్ష్యయును, తాపమున్=కాఁకయును, మీఱఁగన్=అతిశయింపఁగా, తల్లడిలున్ = ఆరాటపడెను.

తా.—ఆమె తన విరహతాపమును పోనడుచుటకై దయితుఁడైన శ్రీహరియొక్క పటమును పూజించుటకని నెపము చేత, నేర్పుతో శాస్త్రము ప్రకారముగా చిత్రగుపు కుంచెతో వ్రాసినది. పిమ్మట తనకు హృదయప్రీతికై లజ్జాపూర్వకముగా తదేక ప్రవణతతో ఒక్కొక్కయంగమును జూచినది. అట్లు చేయుటలో ఆ దేవుని హృదయస్థానమందు దీపించుచున్న మహాలక్ష్మి కనఁబడినది. అంతట నీమె సవతిమీఁది యీసుచేత కాఁకఁ జెంది ఆరాటపడినది.—విషమాలంకారము, దానికి కైతవాపహ్నవము అంగము.

దంభము ఏల యనఁ? చిత్రఫలకమందు తత్ప్రతిమను చూచుకొనుట మదనతాపశాంతికై యని తెలియనిచ్చినచో, చెలికత్తెలు హేళనము చేయుదురు. పూజ కని చెప్పినచో ఆ హేళనముం దప్పును, వారును సంతోషింతురు. 'పరాకు' - పరాకు లేక హెచ్చరిక కలిగి వ్రాసినచో లక్ష్మీప్రతిమను వ్రాసియుండదు. 'ముఁ' - మొదట వ్రాసినది, 'వెండి'-పిమ్మట పరికించినది, అని సంబంధము. 'నేర్పు' - నేర్పుగలదిగాన. దేవతగాన - "ప్రపేదిరే ప్రాక్తనజన్మవిద్యాః" అనునూక్తి ప్రకారము సకలవిద్యలును సులువుగానే వచ్చినవి. 'ఊఁదుట' ఆ సక్తిచేత; 'చేతోజాతానల మార్పఁ'- తత్ప్రతిమను వ్రాయుట. చిత్రగత తద్దర్శనము తదంగస్పృష్ట స్పర్శనము తద్గుణగానము ఇత్యాదులు రమణవిరహమందు అంగనలవినోదములు. "వియోగేఽయోగే వా ప్రియజన సదృశానుభవనం। తత శ్చిత్రం కర్మ స్వపనసమయే దర్శనమపి। తదఙ్గస్పృష్టానా ముపనతవతాం స్పర్శన మపి। ప్రతీకారో నఙ్గవ్యథితమనసాం కోఽపి గదితః"-గుణపతాక; 'శాస్త్రసరణి' గావుననే లక్ష్మిని వ్రాసినది; లక్ష్మీనారాయణులకు అవినాభావము శాస్త్రోక్తము. 'వక్షోజాగ్రత్' - 'సర్వమఙ్గళమాఙ్గల్యే విష్ణువక్షఃస్థలాలయే। ఆవాహయామి, దేవి, త్వాం, సుప్రీతా భవ సర్వదా.' అని వరలక్ష్మ్యావాహనము. 'తూలికఁ'-"ఏషికా తూలికా సమే"-అమ. "ద్వే వీరణాదిశలాకాయాః" అని రామాశ్రమి.

చ. కుముదసరస్తట స్ఫటిక కూల వనోత్పలశయ్య వ్రాలి, పూ
ర్ణిమలఁ బికాళిఁ గుట్టుసురు త్రెక్కొన ధర్మపుదార వట్టు శే
షము రెయి మల్లికాళిరుతి చక్కఁగఁ జేయకయుండ నిల్పు నా
యమ మఱునాఁటికిం గలుగ నాంతగళ చ్ఛ్రుతి గుంభితాశ్రువుల్. 150

ఆదేవి, పూర్ణిమలఁ=పున్నమలయందు, కుము...య్య - కుముద సరః=తెల్లగలువ కొలంకు యొక్క - తట = తీరమందలి - స్ఫటిక కూల = స్ఫటిక శిలామయమైన గట్టునందలి - వన ఉత్పల శయ్యఁ=క్రొత్త కలువల పాన్పునందు, వ్రాలి=త్రెళ్లినదై, పిక ఆళిఁ=కోయిలల సమూహము, కుట్టుసురు= కొఱప్రాణములను, త్రెక్కొనఁ = ఖండించి కొంత హరింపఁగా, ధర్మపు దారపట్టు శేషము=దానముగాఁ గొనునట్టి పుణ్యపు (ఇచ్చినవారికి పుణ్యముంగూర్చు) కొఱప్రాణపుమిగతను, రెయి = ఆ పున్నమరాత్రియందు, మల్లికా అళి రుతి = మల్లె పువ్వులలోని తుమ్మెదల స్వనము, చక్కఁగ చేయక యుండఁ = ముగింపకయుండునట్లు, ఆయమ, మఱునాఁటికిఁ, కలుగఁ = జీవించి యుండునట్లు, ఆంత...వుల్ - ఆ+అంత=రాత్రి తుదివఱకు (రాత్రియెల్ల) - గళత్ =కంటి నుండి కాఱుచున్నవై - శ్రుతి = చెవియందు-గుంభిత = మొత్తముగా కూడుకొన్న - అశ్రువుల్= కన్నీళ్లు, నిలుపుఁ [illegible]పును.

తా.—[illegible] పున్నమలయందు కోయిలలు తన ప్రాణమును కుహూరుతములచే హరించుచుండఁగా, '[illegible] పుణ్యము కలుగును, నా ప్రాణము నంతయు హరింపకుఁడు, కొంచెము [illegible]

విడిచిపెట్టఁడు;' అని వేఁడుకొన్నది. అవి యట్లే కొంత కొనయూపిరి వదలినవి. అట్టూపిరితో ఆమె ఆ రాత్రులందు తెల్లఁగలువకొలనిదరి నుండుస్ఫటికపుగట్టున అప్పుడే వికసించినకలువలతో రచించిన శయ్యలో త్రెళ్లియుండెను. అంతట వికసిత మల్లికా మకరంద పాన మత్తములగు తుమ్మెదలు తమరుతులచే ఆ కట్టుసుఱును హరింపఁజొచ్చినవి; కాని ఆమె మఱునాఁటికి సజీవముగా నుండునట్లు రేయెల్ల ఆమె కనుంగొనలనుండి తొరఁగినబాష్పములు కర్ణగోళములు నిండి, ఆరుతములను ఆమెకు వినంబడకుండునట్లుగా, అడ్డపడి యాఁపినవి; ఆ రుతులు వినఁబడియే యున్నయెడల మఱునాఁటి వఱకు జీవింప దని భావము.—అతిశయోక్తి.

కోయిలలు కొంత ప్రాణమును హరించిన వనుటచే వానికూఁతలకు మిక్కిలి నొగిలి నిస్సహాయైనదని భావము. పూర్ణిమలం జెప్పుట ఉత్పలముల యత్యంత వికాసముకొఱకు. 'పికాళి' పెట్టినబాధ పగలు, 'మల్లికాళి' - మల్లికలు సాయంకాలము మొదలు రాత్రియెల్లం బూచును, తన్మకరంద పానముచేత మొత్తములై తేంట్లు ఆమెకు మిక్కిలి కర్ణకఠోరముగా రేయెల్ల పాడు నని భా.

'అశ్రువుల్'=నీటిలో మునింగినవారికి బయటి ధ్వనులు వినంబడనియట్లు అశ్రువుల యడుఁగున మగ్నమయిన శ్రవణేంద్రియమునకు అళిరుతి గోచరింప దని భావము.

'దారవట్టు' - దార - ప్ర. ధారా. ఏదేని దాన మిచ్చువారు 'ఇదిగో నీకు దీనిని ఇచ్చుచున్నాను' అని పలుకుచు, పుచ్చుకొనువానిచేతిలో ఉదకధారం బోయుదురు, గావున 'ధారపట్టుట'. ధర్మపుదార-అనఁగా యుద్ధము నిలుపుదలసేయుటకు సూచకముగా నూదెడు కాహళము అని కొందఱు. (అన్త = అ+అన్త = అంత—అవ్యయా. తెల్లవాఱినంతట మల్లీవికాస ముండదు, గావున, అళులకు మకరందమదమును ఉండదు; కావున, తెల్లవాఱు వఱకును వాని బాధ తప్పించుకొన్నచో మఱునాఁటికి వానిభయముండదు అని, స్వారస్యము. ఇందు అశ్రులనెడు సాత్త్వికభావము చెప్పఁబడినది:-"స్తమ్భః ప్రళయరోమాఞ్చౌ స్వేదో వైవర్ణ్యవేపథూ। అశ్రు వైస్వర్య మిత్యష్టౌ సాత్త్వికాః పరికీర్తితాః."

తే. నెలఁతఁ గుచకుంభ యుగళ ముండియు వియోగ
జలధి యీఁదింప లే దయ్యెఁ; సఖులు వంచు
చున్న పన్నీటి వెల్లి లోఁగొన్నకతన,
ముంప కది లాఘవమునఁ దేలింపఁగలదె. 15[illegible]

నెలఁతన్ = ఆయింతిని, కుచకుంభయుగళము = స్తనములనెడి కుండలజంట, ఉండియు, వియోగజలధిన్ = విరహమనెడి సముద్రమును, ఈఁదింపలేదయ్యె = (దాఁటుటకై) యీఁదుటకు, సాయపడకపోయినది, (ఏలయన), సఖులు=చెలికత్తెలు, వంచుచున్న పన్నీటివెల్లి = శీతలోపచారార్థము గిండులతోఁ బోయుచున్నహిమాంబు పూరమును, లోఁగొన్నకతనన్ =లోపలికి స్వీకరించినందున, అది = ఆకుంభయుగళము, ముంపక = వియోగసముద్రములో ఆమెను మునిఁగిపోవునట్లు చేయక, లాఘవమునన్ = తేలికతనముచేత, తేలింపఁగలదె=నీటిపై తేలుచుండునట్లు చేయఁగలదా?

తా.—కుండలను సాయముగా నుంచుకొని యీఁది నీళ్లను దాఁటవచ్చును, అటయినను ఆ కుండలలోనికి నీళ్లుచొచ్చినా, అవి తేలింపక ముంచివైచును; అట్లే ఆమెకు కుచములనియెడి జంట కుండలు ఉండియు చెలులు చలువ గొలుపుటకై పోయుచుండిన పన్నీటివెల్లు వానిలోనికి చొచ్చినందున, అవి ఆమెను వియోగసముద్రములో ముంచినవేగాని తేలించినవి గావు.—రూపకోత్థాపిత—

విశేషోక్తియుఁ; గావ్యలింగమును; స్తనములు ముంచినవనుటచేత వానిపై శీతలోపచారముగా పోసిన పన్నీటిచే అవియు ఆమెకు వియోగభరమునే హెచ్చించిన వని భావము. ఎంత శీతలోపచారములు గావించినను విరహతాపము తగ్గదాయె ననుట.

ఉ. చంచలనేత్ర దాల్చు జలజాతమృణాలసరంబు వేగ స
ళ్లించినఁ బాఱుతెంచి కబళించి తదూష్మకు నంగలార్చు రా
యంచ కుచేష్టఁ గాంచి, యిఁక నైనను గందుమొ యంచు మోమె వీ
క్షించినఁ, దోఁచు లేనగవు సేరుచు బోట్లకొకింత ప్రాణముల్. 152

చంచలనేత్ర=క్రాల్గంటి, తాల్చు జలజాత మృణాళసరంబు=ధరించునట్టి తామరతూండ్ల హారము, వేగ=వడిగా, సళ్లించినన్=వదలింపఁగా, పాఱుతెంచి=పరువునవచ్చి, కబళించి=మేసి, తత్ ఊష్మకున్=ఆతూండ్లవేఁడికి, అంగ...ష్టన్-అంగలార్చు=హాహాకారములుసేయు-రాయంచ= రాజహంసయొక్క - కుచేష్టన్=వికృతచేష్టను, కాంచి=చూచినవారై, (ఆమెయు దానిం గాంచి నది గావున),ఇఁకనైనను=ఈచిత్రమును ఈమె చూచినమీఁదట నైనను, కందుమొ=(ఈమె మొగం బున నవ్వును) చూతుమేమో, అంచున్ = అనుకోరికతో, మోమె = ఈమెయొక్క ముఖమునే, వీక్షించినన్=చెలులు పరికింపఁగా, (వారికి), తోఁచులేనగవు=రాయంచకుచేష్టకై యామె మొగం బునం గానిపించు మందహాసలేశము, బోట్లకున్ = ఆ చెలికత్తెలకు, ఒకింత ప్రాణముల్ = ఈమె బ్రతుకు నని ఇంచుకధైర్యమును, చేరుచున్ = కలిగించును.

తా.—విరహాధిలో ఆమె చిరకాలము నవ్వనే లేదు, ప్రకృతము ప్రాణసంశయదశకు వచ్చి యున్నది. అందువలన చెలికత్తెలు ఆమెప్రాణమునకై దిగులుపడుచుండిరి. అప్పుడు ఆమె చలువకై తాల్చిన తామరతూండ్ల హారములు సయితము ఆమెకు తాపమునే పెంచినందున వానిని ఆమె యూడ్చివైచినది. అవి ఆమెమేననుండిన స్వల్పకాలములోనే దానికాఁకచేత ఉడుకుచున్నట్లుండి నవి. హంసలకు ఆ తామరతూండ్లు భక్ష్యము గావున, వానిని, ప్రోదిరాయంచలు వచ్చి కబళించి నవి. అందువలన వానినోరుకాలినది. అంత నవి హాహాకారము చేయుచు కావించిన వికృతచేష్ట వింతగాను హాస్యకరముగాను ఉండినది. దానిం గనియేని ఆమె నవ్వదా యని చెలికత్తెలు ఆమె మోమును తిలకింపఁగా, ఆమెయు ఆ వికృతచేష్టకు మందహాసితలేశముం గావించినది. లోకములో 'ప్రాణసందేహములోనున్నవారు నవ్వి రేని బ్రతుకుదు' రని పెద్దలు చెప్పుదురు గావున, ఆహసితలేశ మును గన్నయాచెలికత్తెలు, తమచెలి బ్రదుకు నని ఇంచుక దిగులుతీఱి యుండిరి. పూర్వభాగమున అతిశయోక్తి ఉత్తరభాగమున స్వభావోక్తి.

'మృణాళం బిసమ్,'—అమ. సరః-అ. పుం.హారము.—"అయం కణ్ఠేబాహుః శిశిరమసృణో మౌక్తికసరః"-ఉ. రా. చ. 'వేగ [= వేగముగా; వేగన్ = తెల్లవాఱఁగానే' అని యొకటీక.]

ఉ. శ్రీపతిమీఁది గీతముల ప్రేమ విపంచిక నంటఁ బాణి సం
తాపము సోఁకి మెట్లమయినంబు గరంగిన, డించి, పాడు నా
లాపినిఁ దాల్చి, పెనైమటల నృతి తంత్రులు జజ్జుకోఁ గలా
[illegible] దాన పాడును, గళంబును గద్గద మైన, మ్రాన్పడున్. 153

శ్రీ[illegible]ఁదిగీతములప్రేమన్ = శ్రీహరిస్తుతులయిన పాటలమీఁది యభిలాషచేతను (ఆ పాట[illegible]టలలో తోడుగా వాయించుటకై), విపంచిన్=వీణను, అంటన్=తాఁకఁగా, పాణి

సంతాపము=చేఁతివేఁడి, సోఁకి=తగిలి, మెట్ల=సరకట్లయొక్క - మయినంబు కరంగినన్, డించి = వీణను ఆవలఁబెట్టి, ఆలాపినిన్ = శ్రుతిమాత్ర మొసంగునదైన తంబురాను, తాల్చి = కైకొని (మీటుచు), పాడున్, మఱి=అంతట, పెన్జెమటలన్ = ఎక్కుడయిన స్వేదముచేత, తంత్రులు= తంబురాతంతులు, జజ్ఝాకోన్ = సరిగాశబ్దింపక జబ్బుపడఁగా, కల ఆలాపిని = మధురవాణియైన యానవలా, తాన= (జంత్రమేదియుంగొనక) గాత్రముగానే, పాడును=గానముసేయును; గళంబును=కంఠముకూడ, గద్గద మయినన్=డగ్గుత్తికపడఁగా, మ్రాన్పడున్ = నిశ్చేష్టురా లగును; విరహతాపము మెండగుచుండె నని భా.—విషమాలంకారము.

ఇందు స్వేద వైస్వర్య స్తంభము లనెడు సాత్త్వికభావములు చెప్పఁబడినవి.—'పెన్జెమటలన్='పెన్జెమరు శ్రీవారిని భావమందు దర్శించుటచేత, నీరుతగిలిన తంతులు సరిగా శబ్దింపవు:—

"సిద్ధద్వన్ద్వై ర్జలకణభయా ద్వీణిభి ర్ముక్తమార్గః." మేఘ. "జలసేకస్య వీణాక్వణన ప్రతిబన్ధకత్వా దితి భావః".—మల్లి.

'తంత్రులు జజ్ఝాకోఁ (?) గలాలాపిని' అని. శ. ర. పాఠము. 'మయినంబు' - ప్ర. మదనః; "మదనః సిక్థకే స్మరే। రాధే వసన్తే ధత్తూరే"-పా. జబ్బుగా, 'జజ్ఝాకో', 'జజ్ఝగా'.

తే. ప్రతికుసుమతల్పమునఁ జాఱె పడిన తప్త
వలయ మలినాంకయుగము వర్తులతఁ బొలిచెఁ,
జూడ నిఁక మాన ధైర్యము లున్న లనుచు
సుదతి బోట్లకుఁ ద్రప వ్రాసి చూపె ననఁగ. 154

సుదతి = శోభనములైన దంతములు గలదైన యాపడఁతి, చూడన్ = ఆలోచింపఁగా, ఇఁకన్=ఇటుతర్వాత, మానధైర్యముల్ = ఈలువును తేఁకువయు, సున్నలు = లేవు, అనుచున్= బోట్లకున్ = చెలులకు, త్రపన్ = లజ్జచేత, వ్రాసిచూపెన్, అనఁగన్ = అనునట్లుగా, ప్రతికుసుమ తల్పమునన్=ఆమె శయనించినపూఁబాన్పు లన్నిటియందును, జాఱిపడిన, త...ను-తప్త= కాఁగిన - వలయ=కడియములయొక్క - మలిన = నల్లని - అంక=గుర్తులయొక్క - యుగము=జంట, వర్తులతన్ = గుండ్రతనముచేత, పొలిచెన్ = ఒప్పెను.

తా.—ఆమె శయనించిన ప్రతిపూసెజ్జలోను ఆమెచేతులకడియములు దేహతాపముచేత కాఁగి, కార్శ్యమువలన చేతులనుండి జాఱి, పడుచుండినవి; అవి కాగిన వగుటచేత అవి తగిలినచోట్ల పూసెజ్జయందు మాడిననల్ల నిగుర్తులు రెండు ఏర్పడుచుండినవి. ఆ నల్లగుర్తు లెట్లుండినవనఁగా, ఆమె చెలులతో తన మన్మథావస్థను చెప్పుకొనుటకు లజ్జితురాలై ఇంక తనకు మానము దక్కదు, ధైర్యము ఉండదు, అని రెంటి నాశంబును వ్రాసిచూపిన, రెండుసున్నలో యనునట్లుండెను.- ఉత్ప్రేక్ష.

'జాఱిపడిన'-"కనకవలయ భ్రంశరిక్త ప్రకోష్ఠః అని వియుక్తుని యక్షునిగూర్చి కాళిదాసు. యుగము-ఒకసున్న మానమునకు, ఒకటి ధైర్యమునకు, ఇఁక నామానమును కాపాడుకోలేను, ఇఁక ధైర్యముతో నుండఁజాలను.—'సున్న'-ప్ర. శూన్యము. త్రప యేల యనఁగా ఈయవస్థ మదనకృతము గావున; వ్యాధికృత మాయెనేని త్రప యుండదు.

ఉ. ఆ వనజాక్షి కాఁకఁ బొరలాడ, నలంగిన సొమ్ముఁ జీరలున్
వే వెస నూడ్చి యూడ్చి మఱి వేఱ వహించుట, వారక్ష్మప్తముల్

గా వనమాలి సేవయెడఁ గాంక్షనొదుంగక, కల్లతెల్వితో
నే వలవంత దాఁగఁ జరియించిన, డాఁగమిఁ జూచి నెవ్వగన్. 155

ఆ వనజ అక్షి=ఆ తమ్మి కంటి-తాఁకన్=తాపముచేత, పొరలాడన్=నలంగిన, సొమ్ములన్=ఆభరణములను, చీరలన్=నలంగినవలువలను, వే వెసన్=వెంటవెంటనే, ఊడ్చియూడ్చి,మఱి వేఱు=అవి గాక ఇతరములను (ఆభరణములను వలువలను), వహించుట=ధరించుట, వారక్షణములు=ఆయా పూజాసమయమునకై వేర్వేఱ కల్పితములు, కాన్ = అని తోఁచునట్లుగా, వనమాలిసేవయెడన్=శ్రీహరికొలువువిషయమున, కాంక్షన్=ఆసక్తినుండి, ఒదుంగక=వెనుదివియక, కల్లతెల్వితోనే=తెచ్చికోలు తెలివితోనే, వలవంత=మన్మథవ్యథ, డాఁగన్=మఱుఁగుపడవలయునని, చరియించినన్=వర్తించినను, డాఁగమిన్=మఱుఁగుపడమిని, చూచి, విష్ణుచిత్తుఁడు, నెవ్వగన్=బలువెతలచేత_(విష్ణుచిత్తుఁ డనుపదము తర్వాతపద్యములోనిది.)

తా.—ఆవాలి దురంతమదనవేదనచేత పొరలాడుటవలన సొమ్ములును వలువలును మాటిమాటికి నలఁగి సొంపెడలుచుండినవి. అంతట ఆమె వానిని వెంటవెంటనే వదలి వేఱునగలను వేఱువలువలను ధరించుచుండినది. భగవత్సేవలో ప్రతియవసరమునకును వస్త్రాభరణములు వేఱుగా నుండవలయునని అట్లు మార్చినట్లు ఇతరులకు తోఁచునట్లుగా, నిరంతరము తెల్వితెచ్చుకొని భగవత్సేవ యేమఱక కావించుచుండినది. ఈ యుపాయమున ఆమె తనవలవంతను దాఁచుచున్నను, అది దాఁగకుండెను. అంతట ఆమెతండ్రియైనవిష్ణుచిత్తుఁడు ఆమెయొక్క అవస్థను గాంచి;—యుక్త్యలంకారము.

"పనిచేతను బరవంచన। మొనరిచి మర్మమును గావ యుక్తి యనఁబడున్.
నిను వ్రాయుచుండి యన్యం। గని తొయ్యలి కుసుమకార్ముకము కయి వ్రాసెన్." అలం.

'పొరలాడి'_"ఏల దురంతవేదనమెయిం బొరలాడెదు! తాల్మిదక్కి మేలేలతాంగి?" మను. 'నలంగిన'_చీరలకును చెందును. 'చీర'-ప్ర. 'చీరమ్'. వేవెసన్ - వేవిన నూడ్చుట నియతమే, పగలునుం బొరలాడుట సిద్ధము, ఇది పగలిటి వృత్తాంతము కాదేని వారక్షప్తిగాఁ జూపుట ఘటింపదు. 'వనమాలీ బలిధ్వంసీ కంసారాతి రధోక్షజః' - అమ.— 'నెవ్వగన్' - నెవ్వగకు కారణము అనంతరపద్యములో తెలియును.

క. పుత్త్రియుఁ దాఁ గామిని నొక
పుత్త్రియు నట్లుండుటకు నబుద్ధేక్షుధనుః
పత్త్రి యగు విష్ణుచిత్తుఁ డ
పత్త్రప లే కదియు నేతపంబో యనుచున్. 156

తాన్(=ఆ విష్ణుచిత్తుఁడు), పుత్త్రియున్ = పుత్త్రవంతుఁడును, కామిన్ = కానందున, ఒక పుత్త్రియున్ = ఉన్నయొకకూఁతును, అట్లు, ఉండుటకు = ఉన్నందులకు, అబు...త్రి - అబుద్ధ=ఎఱుంగని - ఇక్షుధనుః=చెఱకువిలుకాని - పత్త్రి=బాణముకలవాఁడు అగు-విష్ణుచిత్తుఁడు, అపత్త్రప లేక=లజ్జలేక, అదియును ఏతపంబో అనుచున్ (అని తర్వాతి కన్వయము.)

తా.—ఆమెతండ్రి ఆ యవస్థ ఒకతపస్సని తలంచెను.

వ. తలపోసి దినదిన ప్రవర్ధమాన తనయా తనుగ్లాని కత్యంత దుఃఖితుండై తత్కారణం బెఱుంగక వల దని మార్గ్యంబున వారించి చూచి యంత కంత కగ్గలం బగుడు గుడికిం జని పూజాంతిమ నమస్కారణానంతరంబునఁ, దన మనోనిర్వేదనం బన్నగరివెన్నునకు విన్నపింపం బునర్నమస్కృతిఁ జేసి, "దేవా దేవరదాసి యగు మదీయపుత్త్రి యేమిగుఱించియో విచిత్రంబగు వ్రతచర్యం గాత్రశోషంబు సేయు చున్నది, వల దన్న విన, దపుత్త్రకుండ నగునాకుఁ బుత్త్రియైనను బుత్త్రకుండైనను దాన, యే నేమిసేయుదు! మఱి తన తపశ్చర్య లెఱుంగు మా తపశ్చర్య లెఱుంగు గాదు, ఏము భవద్దివస భవజ్జనిదివస రాత్రులం దక్క గణరాత్రజాగరంబు లెఱుం గ, మేము బిసబీజాక్ష వలయంబులుదక్క బిసవలయంబు లెఱుంగ, మేము ప్రసాద కుసుమంబుఁ జెవిఁజెరువుటఁ దక్క నవి గప్పుకొన నందు శయనింప నెఱుంగ, మేము చెంబుల భవత్తీర్థంబు గ్రోలినఁ దా నంగంబులు దడిపి కొను, నేము చాంద్రాయణం బులఁ జంద్రవృద్ధి బడిఁ గడియెక్కించినఁ దాడించు, నేము నిదిధ్యాస నిశ్వాస నిరో ధంబు సేసినం దాఁ దద్ధ్యానదశ వెలికి నిగిడించు, నేము చిన్ముద్రకై హృదయంబునం గేలు సేర్చినం దాఁ గపోలంబునం జేర్చు, వల్కలోత్తరీయంబు లేమువహించినం దాఁ గిసలయోత్తరీయంబులు వహించు, నేము సితపక్ష నూత్నేందుఁ గీర్తించినం దాఁ బూర్ణేందు నుపాలంభించు; నిట్లుగాఁ బ్రవర్తిల్లు చున్న యది; యిది యేటితపం బున్మాదంబు గానోపు, నెంత భవదీయభక్తి గలిగిన మాదృశులకుఁ బ్రకృతి సంబం ధంబు విడువ; దంతర్యామివి నీవెఱుంగని యది లేదు; దీని తెఱంగెఱింగింపవే;" యనవుడు, ననుకంపాతిశయంబునఁ ద చ్ఛాందసంబునకు మందస్మితంబు సేసి మందర ధరుం డిట్లనియె. 157

తనయా తను గ్లానికిన్ = కూఁతురుయొక్క దేహాయాసమునకు, మార్గ్యంబునన్ = తెలియనివాఁ డయినందున, ...అగ్గలంబు = అధికము, అగుడున్ = కాఁగా, గాత్రశోషంబు = దేహము నెండఁ గొట్టుట, భవద్దివస=మీదినము (అనఁగా హరివాసరము)_భవజ్జనిదివస=నీ జన్మ దినములయొక్క_యు; గణరాత్రము=పెక్కురాత్రులు, చాంద్రాయణంబు=చంద్రవృద్ధిక్షయంబులంబట్టి కడిని హెచ్చిం చుచు తగ్గించుచు చేయువ్రతము, నిదిధ్యాసన్ = బ్రహ్మధ్యానమందు, చిన్ముద్ర = జ్ఞానముద్ర; వల్కల=నార, కిసలయ=లేఁతయాకు, సితపక్ష=శుక్లపక్షమందలి-నూత్నేందున్ = క్రొత్త చంద్రుని, ఉన్మాదంబు=పిచ్చి, అనుకంపా=కనికరము, మందరధరుండు=నారాయణుఁడు.

—* ఆశ్వాసాంతము *—

ఉ. కంధర నీలవర్ణ, మధు కైటభ నాగ సుపర్ణ, యోగిహృ
ద్గ్రంథిభిదోత్థ భోగివనితా స్వనవ చ్ఛ్వసన ప్రవ చ్ఛిర
స్సంధి వస న్నిశాపతి రస స్రుతి దుగ్ధపయోధి వీచికా
మంథరకేళికాదర సమాశ్రిత పంక్తిశిరోధిసోదరా. 158

కం...ర్ణ - కంధర=మేఘమువలె - నీల=నల్లనైన - వర్ణ = దేహచ్ఛాయకలవాఁడా (ఉపమ). మధు...ర్ణ - మధు=మధుఁడు- కైటభ = కైటభుఁడు - అనెడు - నాగ = పాములకు - సుపర్ణ = గరుడుఁడ వైనవాఁడా (రూపకము), యో...ర - యోగి=హఠయోగము లంబికాయోగము రాజయోగము మున్నగల తపస్వులయొక్క - హృత్ గ్రంథి=హృదయంపుముడియొక్క - భిదా = భేదనముచేత - ఉత్థ = హృచ్చక్రము పైకి లేచిన - భోగి వనితా = ఆడుఁబాము నాకారమున నుండెడి కుండలినీ శక్తి యొక్క - స్వనవత్ =ధ్వనిగలదైన - శ్వసిన=ఊర్పుచేత - స్రవత్ =ఓడుచున్న - శిరస్సంధి - శిరస్సులోని బ్రహ్మరంధ్రమందు - వసత్ =ఉన్నట్టి - నిశాపతి రస=అమృతముయొక్క - స్రుతి=ప్రవాహ మనెడి - దుగ్ధపయోధి=పాలసముద్రముయొక్క - (రూపకము) - వీచికా=అలలయందు-అమంథర=అలసములుకాని - కేళికా=క్రీడయందు-ఆదర=ప్రీతికలవాఁడా, సమా...రా - సమాశ్రిత=శరణుఁ జొచ్చినవాఁడైన - పంక్తిశిరోధి సోదరా=దశకంఠుని సహోదరుఁడుకలవాఁడా.

తా.—నారాయణమూర్తి నీలమేఘశ్యాముఁడు, గరుడుఁడు పాములను చంపునట్లుగా మధుకైటభులనెడియసురలను చంపినవాఁడు, [కల్పాంతమున నారాయణుఁడు యోగనిద్రలోనుండఁగా వారు అతనిచెవులనుండి పొడమి తన్నాభికమలమునుండి పొడమియున్న బ్రహ్మను బాధింపఁ దొడంగిరి. అతని మొఱవిని మేల్కొని నారాయణుఁడు వారిని సంహరించెను.] యోగి నాభియందలి మణిపూర చక్రమందు నాగాంగనారూపమున నిద్రించుచుండెడి కుండలినీశక్తి యోగవిశేషముచేత మేల్కొని లేచి హృదయగ్రంథిని భేదించుకొని యోగి శిరస్సునందలిసహస్రారకమలముం జొచ్చును; అందుండి అమృతము దుగ్ధపయోధివలె నుప్పతిల్లును; అందు శ్రీమన్నారాయణుఁడు క్రీడాసక్తుండైయుండును; రామావతారమైన నారాయణమూర్తిని రావణునితమ్ముఁడు విభీషణుఁడు శరణుఁజొచ్చినాఁడు, అట్టి యా నారాయణుఁడవే అగునో వేంకటేశ్వరా, అని సంబుద్ధి; దీనికి 'అవధరింపుము' 6 (2) అను క్రియతో నన్వయము.

ఇందు ర్ధ ర్థ లకు ప్రాస మున్నది; అప్పకవి దీనిని అంగీకరించి స్వవర్గజప్రాస మని పేర్కొని, ప్రాసములో అంధక, బాంధవ, గ్రంథి, అంధులు అను పదములుగల పద్యమ్మును భారతము నుండి ప్రమాణీకరించినాఁడు.

క. ప్రపదానిశ నతిచర్యా, | త్రిపదావనవర్య, నాకదేవాద్యమర
ద్విప, దానవాహితోదిత | విపులాత్మభవా, భవారివిశ్రుతనామా. 159

ప్రప...ద్విప-ప్రపద=పాదాగ్రములకు - అనిశ=ఎల్లప్పుడును - నతి=మ్రొక్కుట యొక్క-చర్యా=చేఁతచేత-త్రిపద=స్వర్గమర్త్యపాతాళములనెడి మూఁడుస్థానములందును - అవన=జీవించువారిలో-వర్య=ముఖ్యులయిన-నాక దేవ=స్వర్గపతియైన యింద్రుఁడు - ఆది=లోనుగాఁ గల-అమర ద్విప = సురోత్తములు కలవాఁడా (ఉపమ), దాన...పా - దానవ =అసురులకై - అహిత = చేటునకై - ఉదిత=జనించిన - విపులా-ఆత్మభవా=భూపుత్త్రి గలవాఁడా, భవా...మా - భవ=సంసారమునకు-అరి=శత్రువైన-విశ్రుత=ప్రఖ్యాతమయిన-నామా= పేరుగలవాఁడా.

తా.—శ్రీమన్నారాయణుని పాదాగ్రములకు అనిశము మ్రొక్కుచుండుటచేత నింద్రాద్యమరవరులు మూఁడులోకములలోను ఉత్తములై యున్నారు. (మహాలక్ష్మి) రామావతారమందు నారాయణునకు భార్యగా (సీతాదేవిగా) అసురవినాశకారణార్థము జనించినది. నారాయణ నామోచ్చారణచేత జననమరణ ప్రవాహము తప్పిపోవును. అట్టి నారాయణుఁడ వైనయో వేంకటాచలపతీ, అని సంబుద్ధి - 'అవధరింపుము' 6 (2) అని యన్వయము.

తోటక వృత్తము.

ద్రుహిణాండకరండక ధూర్వహగ ర్భ, హరార్భక దుర్భర పక్వతపః
కుహనార్భక, వార్భృత కోనిరి హా రి హిరణ్మయ హార్మ్య చరిష్ణుపదా. 160

ద్రు...హ - కరండక = కరవటములవంటి - ద్రుహిణ అండ = బ్రహ్మాండముల యొక్క - ధూః = భారమును - వహ = మోచునదైన - గర్భ = కడుపుకలవాఁడా, హరా...క - హర = శివుని - అర్భక = కుమారుఁడైన కుమారస్వామియొక్క - దుర్భర = భరింపశక్యముగాని - పక్వతపః = (తపః ఫలమయిన) - కుహనా అర్భక = కపటబాలుఁడా, వా...దా - వాః = నీళ్లతో - భృత = నిండిన - కోనిరి = స్వామికోనే రను నాంధ్రనామముగల స్వామిపుష్కరిణియందు - హారి = మనోహరమయిన - హిరణ్మయ - కనకవికారమయిన - హార్మ్య = సౌధమందు - చరిష్ణు = సంచరించెడు - పదా = చరణములు కలవాఁడా.

తా.—నారాయణుని గర్భమందు కరవటమువంటి బ్రహ్మాండములు లెక్కకు మీఱియున్నవి. వానిభారము నెల్ల ఆయన ఆ కడుపులో మోచుచున్నాఁడు. కుమారస్వామి చేసినతపస్సునకు ఫలముగా నారాయణుఁడు బాలుఁడుగా జనించినాఁడు. జలసమృద్ధమై మనోహరమైన స్వామిపుష్కరిణియందలి సౌధములోనికి నారాయణుఁడు వేంకటాచలపతిగా వేంచేయును. అట్టి రమా వేంకటాచలపతీ - 'అవధరింపుము.' 6 (2) అని యన్వయము.

మ. ఇది యంధ్రోక్తియథార్థనామ యవనాసృక్పూర్ణ కెంబావి వా
రిద పద్ధత్యవరోధి వప్రవలయ శ్రేణీవిఘాతక్రియా
స్పద సేనాగ్రగ కృష్ణరాయ మహిభృ త్సంజ్ఞాస్మదాముక్తమా
ల్యద నాశ్వాసము పంచమం బమరు హృద్యంబైన పద్యంబులన్. 161

ఇది = ఈ = ఈ గ్రంథభాగము, ఆంధ్ర...దన్ - ఆంధ్ర ఉక్తి = తెనుఁగుమాటచేత - యథార్థనామ = సార్థకనామమై - (కెంబావి తెనుఁగుమాటగా విడఁదివిచికొన్నచో - కెంపుబావి - ఎఱ్ఱనిబావి = రక్తవాపి అనియర్థ మగును. - అందులకు ఉపపత్తి అవంతరవిశేషణమున నున్నది). - యవన = తురకలయొక్క - అసృక్ = రక్తముతో - పూర్ణ = నిండినదైన - కెంబావి = కెంబావిపట్టణము యొక్క - వారిద = మేఘములయొక్క - పద్ధతి = దారిని - అవరోధి = అడ్డగించునట్టి - వప్రవలయ = చుట్టుకోటలయొక్క - శ్రేణి = వరుసయొక్క - విఘాతక్రియా = పడఁగొట్టు పనికి - ఆస్పద = నెలవయిన - సేనా = దండునకు - అగ్రగ = ముందు నడచువాఁడయిన - కృష్ణరాయమహిభృత్ సంజ్ఞ = కృష్ణరాయ పృథివీపతి యను పేరి - అస్మత్ = నాయొక్క - ఆముక్తమాల్యదన్ = ఆముక్తమాల్యద (యను కావ్యమున) యందు, పంచమంబు = ఐదవదైన - ఆశ్వాసము = కావ్యవిభాగము, హృద్యంబైనపద్యంబులన్ = మనోహరము లగుపద్యములతో, అమరున్ = ఒప్పును.—నిరుక్త్యలంకారము, అతిశయోక్తియు.

"యోగముచే నామములకు। బాగుగ నన్వర్థకల్పి పరఁగు నిరుక్తిన్;
ఈగతి వేఁపుదు వీవు వి। యోగుల దోషాకరాఖ్య యొప్పదె నీకున్?" అను.

వారిద పద్ధత్యవరోధి = అత్యున్నతమైన యనుట.—అతిశయోక్తి.

వప్రవలయశ్రేణీ - ప్రాకారములు పెక్కు లనుట - హృద్యంబైనపద్యంబులన్ - "ముఖర్ణ కాంత విశేషణంబుల బహువచనంబులకు ఏకవచనంబు బహుళముగా నగు" - బాల. కారక. 20.

శ్రీరస్తు

ఆముక్తమాల్యద

షష్ఠాశ్వాసము

క. శ్రీకారి కృపార్ద్రేక్షణ, । వైకుంఠ, యకుంఠ, భక్త వరదపదాబ్జా
స్తోక మరందాయిత గం । గా, కాకోదర నగోదయ స్థ పతంగా. 1

శ్రీకా...ణ-శ్రీ = సంపదను - కారి = చేయునదైన-కృపా = కరుణచేత - ఆర్ద్ర = తడిదైన-ఈక్షణ = చూపు గలవాఁడా, వైకుంఠ = వికుంఠాదేవియొక్క యపత్యమా, అకుంఠ = భంగములేనివాఁడా, భక్త వరద = భక్తులకు వరములను ఇచ్చువాఁడా, పదా...గా-పద అబ్జ = కమలములవంటి యడుగులకు-అస్తోక = బహుళమైన-మరందాయిత = మకరందమువలె నాచరించుచున్న-గంగా = గంగానది కలవాఁడా, కా...గా-కాకోదర నగ = శేషశైలము (వేంకటాద్రి) యనెడి-ఉదయ = పొడుపుమలయందు-స్థ = ఉన్నట్టి-పతంగా = సూర్యుఁడా, (అవధరింపుము అని తర్వాతికి అన్వయము).

పదాబ్జమరందాయితగంగా - పూజలో 'కృష్ణపాదసముద్భూతే గఙ్గే త్రిపథగామిని' అని గంగాసంబుద్ధి. గంగ విష్ణుపాదమందుఁ బుట్టినది.—ఉపమాలంకారము; 'కాకోదరనగోదయస్థ పతంగా'-రూపకాలంకారము. శ్రీమన్నారాయణుని కృపాకటాక్షముచేత సంపదలు కలుగును; ఆయన వికుంఠాదేవికుమారుఁడు. 'కుణ్డలీ గూఢపా చ్చక్షుః శ్రవాః కాకోదరః ఫణీ'-'శైల వృక్షౌ నగా వగౌ' - 'ఉదయః పూర్వపర్వతః' - 'పతఙ్గౌ పక్షిసూర్యౌచ' - 'విష్ణు ర్నారాయణః కృష్ణో వైకుణ్ఠో విష్టరశ్రవాః' అమ.

వేంకటాద్రికి నిమిత్తవిశేషముల చే-చింతామణి, జ్ఞానాద్రి, తీర్థాచలము, పుష్కరశైలము, కనకాచలము, నారాయణాద్రి, వైకుంఠాద్రి, నరసింహాద్రి, అంజనాద్రి, వరాహాద్రి, నీలగిరి, శ్రీనివాసాచలము, ఆనందాచలము, శ్రీసద్గిరి, క్రీడాచలము, గారుడాద్రి, శేషాచలము, వృషాద్రి, అని పేరులు కలవు; శ్రీవేంకటాచలమాహాత్మ్యమును చూ. చతుర్థపాదమున గంగా అను సంబుద్ధిం బట్టి ప్లుతయతి గానోపు.

వ. అవధరింపు మనంతర వృత్తాంతంబు. 2

—* మాలదాసరి. *—

చ. కలఁ డొకరుండు పేరుకొనఁ గాని కులంబు మదీయభక్తుఁ, డి
య్యల మును వాఁడు వామనత నే వసియింపనొ పుణ్యభూమి, నం
దుల కొకయోజనత్రయపు దూరపుటూర వసించి, బ్రాహ్మవే
కలఁ జనుదెంచి, పాడు మము లాలప మంగళవామకైశికిన్. 3

ఒకరుండు, పేరుకొనఁగానికులంబు = చెప్పరానిజాతి (వాఁడు), మదీయ భక్తుఁడు = నాయొక్క డింగరీఁడు, కలఁడు = ఉండెను, వాఁడు, మును = పూర్వము, ఈయిలక = ఈలోకములో,

ఏఁగ = పోవు, వామనరక్షేఁ = వామనావతారమందు, పుణ్యభూమిఁగ = ఒక పావన క్షేత్రమందు, వసి యింపక = నివసించియుండ లేదా, అందులకుఁ = ఆ యాశ్రమమునకు, యోజనత్రయపు దూరపు టూరఁగ = మూఁడామడల దూరపు గ్రామమందు, వసించి = నివాసముండి, బ్రాహ్మవేళలఁగ = రాత్రి కడపటిజాములోని పూర్వార్ధమందు, చనుదెంచి = వచ్చి, మమున్ = నన్ను (నా స్తుతులను) లాలసన్ = మహాభిలాషతో, మంగళనామకైశికిన్ = మంగళ మను పేరి కైశికితో (మంగళ కైశికీరాగమున ననుట), పాడున్ = గానముసేయును.

తా.— నాభక్తుఁ డొకఁడు మాలదాసరి యుండెను. వాఁడు పూర్వము వామనావతారమున నేను వసించిన పుణ్యాశ్రమమునకు మూఁడామడలదూరమున నొక గ్రామములో వసించుచుండి, ప్రతిదినము బ్రాహ్మముహూర్తమున ఇచ్చటికి వచ్చి నాస్తోత్రములు మంగళ కైశికి యను రాగమునం బాడుచుండును.— అని వస్తునిర్దేశము.

శ్రీవామనమూర్తి నివసించిన దివ్యదేశమునకు అఱవమున 'కురుంగుడి' యని పేరు. మాలదాసరి *కైశికీరాగముం బాడినందులకు—

"యస్త్వయా పశ్చిమం గీతం స్వరం కైశికసంజ్ఞకం
ఫలేన తస్య భద్రస్తే మోక్షయిష్యామి కిల్బిషాత్."

శ్రీభగవాను వాచ:—

"యస్తు గాయతి సంయుక్తం కైశికం విష్ణుసంసది
స తారయతి దుర్గాణి శ్వపాకో రాక్షసం యథా."—కైశికపురాణము.

ఇంకను పట్టికలో కైశిక (వైశిక) శబ్దము క్రింద చూచునది.

వ. అహరహంబు నమ్మహాత్ముండు. 4

అహరహంబు=ప్రత్యహము - ప్రతిదినము.

క. జాత్యుచితచరిత్రమ। మత్ప్రీత్యర్థం బూఁది తనదు హృదయము శుచితా
నిత్యంబుగఁ దత్తనుసాం। గత్యము మసిపాఁత మాని కంబై యొదుఁగన్. 5

జా...మ - జాతి=(తనదైన) చండాలజాతికి - ఉచిత=తగినదైన - చరిత్రము=నడవడియే, మ...బు - మత్ =నాయొక్క - ప్రీత్యర్థంబు = సంతోషముకొఱకు, ఊఁది = అవలంబించి, తనదు హృదయము=తన మనస్సు, శుచితా నిత్యంబుగన్=శుద్ధత్వమందు స్థిరము అగునట్లుగా, త...ము- తత్ =ఆ - తను= దేహముతోడి - సాంగత్యము=కూడిక, మసిపాఁతమానికంబు=మసిగుడ్డపేలికలో ముడిఁచిన కెంపు (చందము), ఐ, ఒదుఁగన్ = ఓసరిల్లియుండఁగా (అనఁగా ఆత్మశుద్ధికి కొదువ సేయనిదై యుండఁగా).

తా.—వాఁడు నాప్రీతికొఱకు తనమాలజాతికి ఏర్పడిన ధర్మమే ఆచరించుచు, మనస్సును ఎప్పుడును శుచిగా నుంచుకొని, తనకు ఆ మాలదేహము, మానికమునకు దానినిముడిఁచిన మసిపాఁత యొట్లో అట్లే ఏ దోషమును చేయనేరనిదై యుండఁగా.—

వాక్యార్థగత నిదర్శనాలంకారము.—

"బింబ ప్రతిబింబత్వా। ప్తంబు లగు విశేషణములఁ దాల్చిన యిరుధ
ర్మంబుల కేకత్వము కథి। తం బగు వాక్యార్థగత నిదర్శనయందున్;
ఎది దాతసౌమ్యతయు య। ల్లదియే సంపూర్ణశశికి నకళంకత నాన్."

---

* 15 మేళకర్త, సమగమప - సనిధపమగరిస.

క్షత్త్రధర్మమైన యుద్ధమును మాని విప్రధర్మమైన శాంతి నవలంబింప దొరకొన్న యర్జు నునికి శ్రీకృష్ణులవారు జాత్యాచారము నతిక్రమింపఁగూడ దని యిట్లు నుపదేశించినారు.

శ్రేయాం త్స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః । పరధర్మో భయావహః.

అభిజ్ఞాన శాకుంతలములో చెంబడివాఁడు ఈ యర్థమునే

''సహజే కిల జే వినిందియే । ణ హు జే కమ్మ వివజ్జణీయ యే.''

అని యనువదించినాఁడు. 'మణిపాఁత మానికంబు'-మణిపాఁతలో కట్టియుంచిన మాణిక్యమునకు వలుపు కలుగనట్లు, చండాలదేహమునం దున్నను శుద్ధహృదయమునకు పాపము సోఁకకుండె ననుట.—మానికంబు—ప్ర. మాణిక్యమ్.

సీ. చమురైన తోలుకుబుసంబు టెక్కియును ని
 త్తడి శంఖ చక్ర కుండలము లమర,
దివెదారికొమ్ముఁ దోల్తిత్తియు జోడమ్ము
 మెడ మీఁది మొగలాకు గొడుగుఁ దనర,
మత్పాదరక్షయు మావు పెన్వెఱకఁగు
 ట్టిన యోటి తిపిరిదండెయును మెఱయఁ,
జిటితాళములు సంక పుటిక నొక్కొకమాటు
 గతిరయంబునఁ దాఁకి కలసి మొరయ,
తే. వలుద వనమాలకంఠియు మలిన తనువుఁ
బట్టెతిరుమన్ను బెదరుఁగెంబుట్టుఁజూపుఁ
బసుపుఁబోడితోలువల్లంబు నెసక మెసఁగ
వచ్చు సేవింప సురియాళు వైష్ణవుండు. 6

మాలదాసరియొక్క పరికరమును వర్ణించుచున్నాఁడు:—

(1) సురియాళు వైష్ణవుండు = విష్ణుభక్తుఁడైనయామాలవాఁడు (మాలదాసరి యనుట) చమురు ఐన తోలు కుబుసంబున్ = చమురు తగిలిన తోలుచొక్కాయును, టెక్కియును = (చమురైన) టోపియును, ఇత్తడి శంఖచక్రకుండలములు = శంఖప్రతిమతోనొకటియు చక్రప్రతిమతో నొకటియుఁగా ఇత్తడితోఁజేయఁబడిన చెవికమ్మలును, అమరన్ = ఒప్పుచుండఁగా;

(2) దివెదారికొమ్ము = దీపస్తంభంబును (లేక ఆపేరియాయుధ విశేషంబును), తోలుతిత్తియు = చర్మపుసంచియు, జోడమ్ము = చేయమ్మును (బోడమ్మను పాఠమున - ములికిలేని బాణంబును), మెడమీఁద, మొగలి ఆకు గొడుగున్, తనరన్ = ఒప్పఁగా;

(3) మత్పాదరక్షయున్ = నా పాదుకయు, మావు పెను వెఱకన్ = గుఱ్ఱపు నిడుద వెండ్రుకలో, కట్టిన [illegible] తిపిరి దండెయును = కట్టినట్టి చీలిన యల్పపుఁ గిన్నెరయును, మెఱయన్ = ఒప్పుచుండఁగా; [[illegible]పెన్నెఱక' శ. ర. పా. 'మావుపెన్వెఱక' శ. ర. పా. తాదిపదములలో 'తిపిరి' క[illegible]'తిపిరి' లేదు, 'వెఱక' క్రింద 'తిపిరి' కలదు; నాదులలో - వెఱక = వెండ్రుక;]

(4) చిటితాళములు = చ్రానితోఁజేసిన చిన్నతాళములు, చంకఫుటికల్ = చంకలోఁ జేర్చు చున్న బుట్టలు, ఒక్కొకమాటు = అప్పుడప్పుడు, గతిరయంబునన్ = నడకవడిచేత, తాఁకి = తగిలి కలసి = ఒకతాళపుఁగొయ్యతో ఇంకొకతాళపుంగొయ్య కూడి, మొరయన్ = శబ్దించుచుండఁగా;

(5) వలుదవనమాల కంఠేయన్ = పెదపెద్ద తులసిపూసల తావళమయిన కంఠహారంబును, మలినతనువు = నల్లని దేహంబును, పట్టెతిరుమన్నున్ = తిరుమణితో వెడల్పుగాను దళముగాను ధరించిన పట్టెవర్ధనంబును, బెదరు కెంపు ఉట్టు చూపున్ = ఎఱుపు తేఱుచున్న బెదరు దృష్టులును, పసుపుఁ బొడితోలు వల్వంబు = పసుపు పొడిగల తోలుసంచియు, ఎసక మెసఁగన్ = ఒప్పారుచుండఁగా, సేవింపన్ = నన్నుం గొలుచుటకు, వచ్చున్ = వచ్చుచుండెను.

"కూర్పాసాఖ్య యలరు దుత్తాయి యరదట్టి కుప్పసం బంగి కుబుస మనఁగ" - ఆం. భా. "ప్రబలు వస్త్రముకుటము కుల్లా కుళ్లాయి। యనఁగ దద్భేదము తపార మనఁగఁ దెక్కె। యనఁగఁ జొ తనఁ డోపి నా నలరు నభవ" . ఆం. భా. [అనుబంధము, చూ.] "జింకకొమ్ములు రెండు చేర్చి యల్గులమర్చి। డాఁకేలఁ బూన నొడ్డనఁగ బొడుద। సంగతి గలయది సింగోటి యనఁగను దివిదారికొమ్ము నాఁ దేజరిల్లు।" - ఆం. భా. దివెదారి - పా. దెవిదారి - దివెదార; "చాపాన పేక్షితశర మొప్పుచుండుఁ జేయమ్మం చనంగ జో డమ్మనంగ" ఆం. భా. మొగలాకు-సంజ్ఞాశబ్దములందు స్వరసంధి బహుళము. పెన్వెఅక - పా. పెన్నెఅక, వెన్నెఅక; "చిటితాళ మనఁగను జెంగునాఁ జేఁగంట। యన వాద్యభేదంబు లలరుచుండు" - ఆం. భా. "బుట్ట పుట్టిక పుట్టి పుటిక యనఁగ। దనరును బిటకంబు" - ఆం. భా. వల్వంబు - రూ. వల్లువము - వల్లము = వరహాలజాలె - అని శ. ర. ఇట జాలె సంచిమాత్రము. సురియాళు - "పరఁగుఁ జండాలుండు సురియాళు వనఁగను మాలఁ డంచనఁగను మాలఁ డనఁగ" - ఆం. భా. "సురియ+ఆళు" "ఇందు ఉత్తరపదము అఱవము" శ. ర. సురియ = సురకత్తి "సురె సురియ చూరి యనఁగను ఛురిక దనరు" - ఆం. భా. సురియాళు × సురియాళువు. 'ఇ। త్తడి శంఖ చక్రకుండలము లమర'. ఇందు లడప్రాసము-"పెద్దళాకును దనకు నభేద మగుట, లళలకు నభేద మట్లన నలరుకతన।-క్షితినిమూఁడవసరళంబు। యతులఁ బ్రాస। ములను లఘ్వలఘులకారములకు నిలుచు" - అప్ప. మఱియు, 'ఇత్తడి'కి ఇత్తళి ఇత్తలి అను రూ. ప్రాసపతితములు గలవు.

శా. గండాభోగముల స్మదశ్రులహారు ల్గప్ప న్నుతు ల్పాడి యా
దండ న్వ్రేఁగులు డించి భక్తి జనితో ద్యత్తాండవం బాడు నా
చండాలేతరశీలుఁ డుత్పులకుఁడై చాండాలిక న్మీఁటుచున్
గుండు ల్నీరుగ నెండ గాలి పసి తాఁకుం జూడ కాప్రాహ్ణముల్. 7

ఆచండాల ఇతర శీలుఁడు = చండాలురకు విపరీతులైనవారియొక్క అనఁగా సాధువులయొక్క ఆచరణవంటి యాచరణ గలవాఁడైన యామాలదాసరి, ఆదండన్ = ఆసమీపమున, వ్రేఁగులు = తనబరువులు (పరికరములు), డించి = ఉంచి, ఉత్పులకి - ఉత్ = ఉద్గతములయిన - పులకి = పులకములుకలవాఁడు, ఐ, ఎండన్ = ఆతపమును, గాలిన్ = కసురుగాలిని, పసితాఁకున్ = ఆఁకటిదెబ్బను ['పసి' కి అఱవములో ఆఁకలి అర్థము], చూడక = తలంపక, ఆప్రాహ్ణముల్ = మధ్యాహ్నముదాఁక, గుండుల్ నీరుగన్ = రాలు కరఁగునట్లు, చాండాలికన్ = చండాలవీణను, మీటుచున్ = వాయించుచు, గండ ఆభోగములన్ = చెక్కిళ్లయొక్క - ఆభోగములన్ = పరిపూర్ణత

యుండు (చెక్కిళ్లనిండ), మతి అశ్రులహరుల్ = ఆనందబాష్పప్రవాహములు, కప్పఁగ = కమ్ముకొనుచుండఁగా, నుతుల్ = మదీయస్తోత్రములు, పాడి = గానముచేసి, భక్తి...బు - భక్తి = మత్పరత్వముచేత - జనిత = పుట్టినదై - ఉద్యత్ = విజృంభించుచున్న - తాండవంబు = నాట్యమును, ఆడుఁగ.

తా.—జాతిచేత చండాలుఁడైనను ఉత్తమోత్తములయొక్క యాచారమందు ఉన్నట్టి యా దాసరి (ప్రతిదినము తనబరువులు ఆచెంతను దింపి ఎండను గాలిని ఆఁకటిని తలంపక మధ్యాహ్నమువఱకు ఒడలంతయు గగుర్పొడుచుచుండఁగా, రాలు గరఁగునట్లు, తనచండాలవీణను వాయించుచు, ఆనందబాష్పములు చెక్కిళ్లను నిండుగా కమ్మివైచుచుండఁగా, నాస్తోత్రములు పాడి భక్త్యుద్రేకములో తాండవ మాడును.—

ఇందు బాష్పరోమాంచము లనెడు సాత్త్వికభావములు చెప్పఁబడినవి.—'గణ్డౌ కపోలౌ,' 'ఆభోగః పరిపూర్ణతా,' ము త్ప్రీతిః ప్రమదో హర్షః ప్రమో దామోద సమ్మదాః। స్యాదా నన్దథురానన్దః,' - అమ. లహరీ - "నభోవాహినీ లహరీ శీతలగంధవాహా..." మను. 'చణ్డాలికా తు కణ్డోలవీణా చణ్డాలవల్లకీ' - అమ. - గుండు లీన్గరుగఁగ - లోకోక్తి - శ్రోతలకు గానరస మెఱుఁగనివారికి సైతము అపరిమితానందము కలుగునట్లుగా.

'ప్రాహ్ణాపరాహ్ణ మధ్యాహ్న స్త్రిసంధ్యమ్' - అమ.—

ప్రాహ్ణము మధ్యాహ్నము అపరాహ్ణము అని పగటిని మూఁడుసమభాగములు చేసినచో ప్రాహ్ణము తొలిపదిగడియ లగును. ఆ ప్రాహ్ణముఁగ - ఆ పదిగడియలసేపును - అవ్యయీభావ సమాసము. 'ఉత్పులకియై' - ఉత్పులకుఁడై అని పఠించినచో కర్మధారయముపై మత్వర్థీయము తొలఁగును, బహువ్రీహిచేతనే కార్యమగును.

తే. అట్లు దడవుగఁ గొల్చి సాష్టాంగ మెఱఁగి
గర్భమంటపిఁ గడిగిన కలఁకజలము
లోని బొటొట్టి నిండి కాలువగఁ జాఁగి
గుడివెడలి వచ్చునది శూద్రుఁ డిడఁగ గ్రోలి. 8

అట్లు = ఆప్రకారముగా, తడవుగఁగ = చాలసేపు, కొల్చి = నన్ను సేవించి, సాష్టాంగము = ఎనిమిది యంగములు నేలకు తగులునట్లుగా, ఎఱఁగి = మ్రొక్కి, గర్భమంటపిఁగ = గర్భగృహమును, కడిగిన కలఁకజలము = కడిగిన మలినోదకమును, లోని బొటొట్టి నిండి = గుడిలోపలి బొలితొట్టి పూర్తియై, కాలువగఁగ, చాఁగి = పాఱి, గుడి వెడలి వచ్చునది = గుడినుండి వెలికి పాఱుచున్నట్టి దానిని, శూద్రుఁడు, ఇడఁగఁగ = తనకు ఒసంగఁగా, క్రోలి = త్రాగి; - తర్వాతి వాక్యముతో నన్వయము.

సాష్టాంగము—

"కరయుగములుఁ జరణంబులు। నురము లలాటస్థలంబు నున్నతభుజముల్
సరి ధరణి సోఁకి మ్రొక్కినఁ। బరువడి సాష్టాంగమండ్రు పరమమునీంద్రుల్."

గర్భ...నది = తొట్టితీర్థమును, శూద్రుఁడు - అతఁడు సమీపమునకు రావచ్చును గాన; బ్రాహ్మణాదులకు అర్చకుఁడే హరిపాదోదకమును ఇచ్చును. కలఁక - భక్త్యతిరేకముచే కలఁకయు అతి ప్రియమే యగును.

ఉ. ఆతఁడు ముఖ్యజాతిఁ గని యంతన పాయుచు, నెండ గాలి నెం
తో తడవుం బ్రసాద వినియోగము వార్చి వసించుచుం, ద్రివ
ర్ణేతరజాతి మెచ్చి దయనిడ్డ ప్రసాదము దండె సాఁచి శ్ర
ద్ధాతిశయంబునన్ వినతి నంది, భుజించుఁ, గొనుం దదంబువున్. 9

ఆతఁడు = ఆ దాసరి, ముఖ్యజాతిన్ = ఉత్తమవర్ణమువారయిన ద్విజాదులను, కనినంతన = చూచినవెంటనే, పాయుచున్ = ఎడయుచు, ఎండన్ = ఎండలోను, గాలిన్ = కసురు విసురుగాలిలోను, ఎంతో తడవున్ = మిక్కిలి ఎక్కువసేపు, ప్రసాద వినియోగము = భగవత్ప్రసాదము (తనకంటె ఉత్తమజాతులకు) పంపకము అగువఱకు, వార్చి = కనుపెట్టుకొని, వసించుచున్ = ఉండి, త్రివర్ణ ఇతరజాతి = బ్రాహ్మణ క్షత్త్రియ వైశ్యులనెడి మూఁడుజాతులవారుగాక ఇతరుఁడు, (శూద్రాది), మెచ్చి = తిన శీలమునకు సంతోషించి, దయన్ = కరుణచేత, ఇడ్డ ప్రసాదమున్ = పెట్టినప్రసాదమును, దండెన్ = కిన్నెరను, సాఁచి = నిగిడ్చి, శ్రద్ధా అతిశయంబునన్ = విశ్వాసాతిరేకముతో, వినతిన్ = నమస్కార పూర్వకముగా, అంది = పుచ్చుకొని, భుజించున్ = సాపడును, తదంబువున్ = ప్రసాదము పెట్టినవాఁడు ఒసంగిన తీర్థమును, కొనున్ = త్రాగును.

తా.—ఆ దాసరి బ్రాహ్మణాద్యుత్తమజాతివారిని చూడఁగానే దూరముగాఁ బోవును; ఎండను గాలిని తలంపక ఎంతసేపయిననుండి స్వామిప్రసాదము వినియుక్తమగు నందాఁక వేచియుండి, పిమ్మట ద్విజేతరుఁడు ఎవఁడేని ఇతనిభగవద్భక్తికి మెచ్చి తాఁదెచ్చుకొన్న ప్రసాదములో దయచేసిపెట్టిన కొంత తన కిన్నెరనుచాఁచి దానిమీఁద నుంపించి ఆయనకు మ్రొక్కి స్వీకరించి విశ్వాసపూర్వకముగా సాపడి, ఆప్రసాదదాత యిచ్చినతీర్థమును త్రాగును.

పాసి—ఇతఁడు సమీపించిన వారు మైలపడుదురుగాన, అట్లు వారు మైలపడకయుండుటకై కనినంతనె - ఎకారము ఇతనిసదాచారాసక్తిని మఱియు స్ఫుటీకరించుచున్నది. శ్రద్ధ - ఆప్రసాదము తన్ను సంసారసాగరమునుండి యుద్ధరించునని విశ్వాసము. వినతి - కృతజ్ఞతచేత, దండెము మీఁద గ్రహించుట ప్రసాదదాతకు స్పర్శదోషము కలుగకుండుటకు - వార్చి - "భవదాగమనంబు వార్చి నియతవృత్తి నున్నవాఁడ." భార. శాం. ౬. ఆ - శ. ర.

వ. ఇట్లు దన దివాకీర్తిజని నగు పరమార్తి నైచ్యంబు సకలజన శోచ్యంబుగా గుడి లాఁపరా *తూపరాణి కడ నిలిచి బహిరావరణ ప్రదక్షిణంబ కావించి ప్రొద్దెక్క నిజపక్కణంబునకుం బోవుచుండు నిట్లుండి యొక్కనాఁడు. 10

...దివాకీర్తిజనిన్ = చండాల జన్మముచేత, అగు...బు - అగు = సంప్రాప్తమయిన - పరమ = మిక్కుటమయిన - ఆర్తి = ఇబ్బందిచేతనయిన - నైచ్యంబు = నీచత్వము (దూరమున నుండుట అస్పృశ్యత లోనగు నధమత), కాన్ = అగునట్లుగా, గుడి...డన్ - గుడి = కోవెలయొక్క - లాఁపరా = జలనిర్గమద్వారమును మూయు సరంధ్రశిలాఫలకము తోడి_తూపరాణికడన్ = నీరు వెలువడుతూము నొద్ద, నిలిచి = నిలువంబడియుండి, బహిరావరణ ప్రదక్షిణంబ కావించి = బయటి ప్రాకారమును మాత్రమే వలగొని - ప్రొద్దు ఎక్కన్, నిజపక్కణంబునకున్ = తనమాలవాడకు.

---

* తూపరాయి, తూపళాయి, తూప్లాయి అని గ్రామ్యములు; తూముయొక్క ఱాయి తూపఱాయిగా నుండునేమో.

"చణ్డాల ప్లవ మాతఙ్గ దివాకీర్తి జనఙ్గమాః"-"అర్తిః పీడాధనుష్కోట్యోః,"-"పక్కణః శబరాలయః" - అమ.

"తూపరాణపు టమ్ము తూ మొప్పరము జల। దారి యనంగను దనరును జల। నిర్గమము తన్తుఖంబున నీటితోడ। వచ్చు తృణముల జొరనీనిపలక పేరు। లాఁపరా యంచు జనులు పల్కఁగను వెలయు." - ఆం. భా.

క. అద్దమరే యద్దాసరి। యద్దండ బిడాలగాహి తాలయ కృకవా
కూద్దండ రవము విని చను। ప్రొద్దాయె నటంచుఁ బాడఁ బోవుచు ద్రోవన్. 11

అద్దాసరి, అద్దమరే(యి) =అర్ధరాత్రంబున, అద్దండన్ = ఆ సమీపమున, బిడా...మున్ - బిడాల = పిల్లి చేత - గాహిత = చొరఁబడిన - ఆలయ = ఇంటిలోని - కృకవాకు - కోళ్ల యొక్క - ఉద్దండ=బిగ్గరయైన - రవము=కూఁతను, విని, చను ప్రొద్దు ఆయెనటంచున్ =(స్వామిసేవకు) తరలు వేళ అయినదని (తలంచుకొని), పాడన్ = నాస్తుతులు పాడుటకై, పోవుచున్, త్రోవ = మార్గమందు (అవతలికి అన్వయము).

తా.—ఒకనాఁడు ఆదాసరి అర్ధరాత్రమున అచెంత నొకయింట పిల్లి చొరఁగా, దానికి వెఱచి కోళ్లు కూయఁగా, ఆ కూఁతలు వేకుప్రొద్దుకోడికూఁత అని తలఁచినవాఁడై వెంటనే లేచి నన్నుం బాడుటకై వచ్చుచు దారిలో.—

"నడిరాతిరి యన। నడిరేయి యనఁగఁ గాం। దారి మాందారి ప్రొ। ద్దన సరిప్రొద్దన నద్దమరెయి। యన నిశిథాఖ్య దగు" ఆం. భా.

ఆ. మరులుఁ దీఁగ మెట్టి యిరు లన్న నో యని
యొడు తమిస్రఁ గాడుపడి పొలంబు
లెల్లఁ దిరిగి తూర్పు దెల్ల నౌతఱి నొక్క
శూన్యగహనవాటిఁ జొచ్చి చనుచు. 12

మరులుఁ దీఁగన్ = మర్లుమాతంగి తీఁగను (దీనిని ద్రొక్కినవారు దారితప్పెదురు), మెట్టి=త్రొక్కి, ఇరులు = ఓ చీకటీ, అన్నన్ = అని పిలిచిన, ఓఅనియెడి త మిస్రన్ = ఏమి అని బదులు పలుకునట్టి చీకటి రాత్రియందు, కాడుపడి = దారితప్పి దిగ్భ్రమగొని, పొలంబులు= చోట్లు...శూన్యగహనవాటిన్ = నిర్మానుష్యపుటడవి ప్రదేశమును,..."చీకటి యిరులునాఁ జెలంగొందు"-ఆం. భా.

'ఇరులన్న నో యనియొడు' - అతిశయోక్తి - గాఢాంధకారముగల యని భా. "తమిస్రా తామసీ రాత్రిః" అమ. ఇరులు-సంబుద్ధి- పలుకుము అనుమధ్యమ పురుషము ఊహ్యము. మరులుఁ దీఁగ-చూ. పట్టిక. "ఓ యన నేమి-నా నొప్పుఁ గి మర్ధమై"-ఆం. భా.

సీ. ఇడిసిన యిదుపుల యొడలఁ బొ ట్రే నుత్త
రేను గసెంద కొరింద పొదలఁ
గెడసిన గరిసెల క్రింద లాఁగలఁ గ్రుస్సి
యెడప కాఁపురముందు నాఖుతతుల

మాంసమును నిశ్శేషముగా గీఱిగీఱి తినఁగా నైనచీరలతోఁడియెముకలు ఇంకను పచ్చియంతయు నాఱనివి ఉండినవి. ఈఁగలతుట్టెలు దొనదొనయని క్రమ్ముకొని క్రిక్కిఱిసియున్నందున స్వరూపమే కంటికగపడని పచ్చితోళ్లు కంపలమీఁద వ్రేలుచుండినవి. భక్షితులైన నరులతలవెండ్రుకలతిప్పలు ధూళిచే ధూమ్రవర్ణములై గాలికి రేఁగుచు ఆడుచుండినవి. ఆచలనము, మంగలవాండ్రు గొఱిగిన తలవెండ్రుకలను ఒక్కొక్కచోట తిప్పలుగా వైచిన, నవి గాలికి రేఁగిన, నెట్లుండునో, అట్లుండెను.—[ఉపమాలంకారము.] అక్కడక్కడ నరులయవయవములు త్రుంగిపడియుండినవి; వానిని ఘాతుకమృగములు రెండుమూఁడుచేరి కఱచుకొనిపోవుటలో ఒక్కొక్కటియు తానే అపహరింపఁగడంగి కడమవానితో పెనఁగులాడుచుండినవి; ఆపోరాటములో వానికాళ్లత్రొక్కుడుచే నలిగినయెండుమాంసపుఁదునియలనుండి దుస్సహదుర్గంధము ఉప్పతిల్లుచుండినది. [లేక, ఆపోరాటములోని వానికాళ్లత్రొక్కుడుచేత దారి నలిగి కంపుదుస్సహమగుచుండినది; అచట ఘాతుకజంతువులతోఁగూడ గ్రద్దలును క్రందుకొనుచుండినవి.]

సీ. "తాళాదికళలాటు తనరు బొండ్ల మనంగ," "నారికే। డంబు టెంకాయచెట్టనఁగ నాలి
కేరనామం బెళనీ రటం చనఁ జనుఁ దచ్ఛలాటుజలము" ఆం. భా.

"పీల్చె జుత్తె నవంగ వెలయుఁ దద్భేద మై" ఆం. భా. 'గరుసు'-చూ. పట్టిక.

"కీకసం కుల్య మస్థి చ"అమ. 'నులి' = అల్పము - "పలుచనినులివెచ్చపడిదములును." - "తుటుము మొల్లము మొల్లమి తుట్టె వర్గ। వనఁగ వర్గము తగు"-ఆం. భా. 'ధూళ్లి'-పిప్పళ్యాదులలోఁ చేర్చుకొనవలయును. ఇప్పుడు కొందఱు దూళి యని వైకృతము కలదని మతకల్పన చేయుచున్నారు. 'మక్కు' "మక్కు మానినది నా మలినంబు విలసిల్లు." ఆం. భా.-"పొత్తనఁగ సజగ్ధి పొలుచు" ఆం. భా. 'శ్వాపదము' పక్కవలననుండియుంబోలె దీనివలన ఆపద కలుగును-"శున ఇవ ఆపదస్మాత్ ఇతి శ్వాపదః"-"పలచు"-ఇది "మఱుత్రోవకు" విశేషణము. నడుమ "పరుగు దఱచగు" అను వాక్యము ప్రవేశించుట "గగన మనురుద్రభూమి నేకతమ తిరుగు। నదరు లుమిసెడు కొఱవి దయ్యంబువీఁడు"శృం. నైష. అను ప్రయోగంబునంబోలె. 'చీఁకిననులిపచ్చికీకసములు'-'చీకిన' అని పఠించిన కఁక ప్రాసమగును; ఇది అప్పకవిసమ్మతము; అయినను అందుకై యతం డుదాహరించిన భారతప్రయోగములు అసాధకములు, అభారతప్రయోగములనుంగూడ కొన్నిటిని చూపినాఁడు.

సీ. ముంగాళ్లఁ జాఁగిపై మ్రుచ్చుఁజూపులు పర్వ
బొమికఁ లెత్తుచుఁ బాఱిపోవు శునులఁ,
బలలతోరణములు పట్టి బిట్టెగయ శా
ఖాధూతి నెగయు కంకములరొదల,
నడ్డంబు దిరిగి తలాహతిఁ బడి రొండి
హస్తంబు లిడి యంగ లార్చుకపుల,
డబ్బాటుమై నొక్కెడలు సూపి యవి మాయ
నడఁగ వేఱెడఁ జూపు వ్యాపృతులను,
తే. కని యెవఁడో యొక్కరుం డిందుఁ గలఁడు, వాఁడు
నరుఁడు గాఁ, డింధనాదికాహరణమునకు

వేళయును గాదు, పొలగాలి వీచెఁ, దెరువు
నెడ, యనుచు జాలిగొని సంశయించువేళ. 18

(1) మంగాళ్లన్=ముందఱిపాదములతో, చాఁగి=దేహమును దీర్ఘముగా నిగిడించి, పైన్=చెట్టుమీఁదికి, మ్రుచ్చుచూపులు=దొంగదృష్టులు, పర్వన్ = పాఁగుచుండఁగా, బొమికలు = ఎముకలను, ఎత్తుచున్=నోటఁగొని, పాఱిపోవుకునులన్=పలాయనమగుచున్న యాఁడుఁగుక్కలను;

(2) పలలతోరణములు = మాంస (ఖండ) ములు వ్రేలెడు తోరెములను, పట్టి = కాళ్లతో గ్రహించి, బిట్టు = తటాలున, ఎగయన్ = ఎగిరిపోవుచుండఁగా, శాఖాఘాతిన్ =కొమ్మయొక్క (కొమ్మను) కదలించుటచేత (లేక-పా. శాఖాహతిన్ =రెమ్మతోఁగొట్టుటచేత), నెగయుకంకముల రొదలన్=ఎగిరిపోయెడి గృధ్రముల గొల్లులను; (3) అడ్డంబుతిరిగి=అడ్డమువచ్చి, కర ఆహతిన్=(వెనుకనున్న బొమ్మరక్కసునియొక్క) అరచేతివ్రేటును, పడి = పుచ్చుకొని, రొండిన్ = నడుము పార్శ్వమున, హస్తంబులు=చేతులను, ఇడి = ఉంచుకొని, అంగలార్చుకపులన్ = ఏడ్చుచున్న క్రోఁతులను; (4) డబ్బాటుమైన్=ఆకస్మికముగా, ఒక్క యెడలన్=ఒక కొన్నిప్రదేశములందు, చూపి=అగపడంజేసి, అవి= ఆ చూపినవ్యాపారములు, మాయన్ = మానిపోవునట్లు (లేక జాలవిద్యచేతనుంబోలె), అడఁగన్=అదృశ్యములు కాఁగా, వేఱు ఎడన్=మఱియొక్కచోట-చూపు వ్యాపృతులను=కనఁబడునట్లు చేయఁబడుచున్న వ్యాపారములను;

కని=పరికించి, ఎవఁడొ ఒక్కరుండు=ఎవఁడో ఒకఁడు, ఇందున్=ఈచెట్టుమీఁద, కలఁడు=ఉన్నాఁడు, (పా. ఎవ్వడోయొక్కడున్నవాఁడిందు), వాఁడు, నరుఁడు = మానవుఁడు, కాఁడు, ఇం...కున్ - ఇంధన = వంటకట్టియలు - ఆదిక = లోనగువానియొక్క - ఆహరణమునకున్ = తెచ్చుకొనునట్టి, వేళయున్ = సమయమేనియు, కాదు, పొలగాలి = మాంసగంధముగలగాలి, వీచెన్=విసరుచున్నది, తెరువున్ = దారియు, ఎడవు=దూరము, అనుచున్=అని తలపోయుచు, జాలిగొని=వెతఁగూరి, సంశయించువేళన్=శంకాకులుఁడై యుండఁగా.

తా.—ఆ చెట్టుకడ, ఆఁడుఁగుక్కలు దొంగచూపులతో ఊర్ధ్వముగా ముందరికాళ్లుచాఁచి ఎముకలను కఱచుకొని పాఱిపోవుచుండినవి; గ్రద్దలు మాంసఖండముల తోరణములను అపహరించుకొని తటాలున ఎగసిపోవుటలో కొమ్మదెబ్బ తగులఁగా రొదవెట్టుచుండినవి; కొమ్మల మీఁద క్రోఁతులు అడ్డము వచ్చి వెనుకనుండి అరచేతివ్రేటుం బొంది, రెండురొండులయందును రెండుచేతుల నుంచుకొని ఏడ్చుచుండినవి; ఉన్నట్టే ఉండి చెట్టున కొన్నిచోట్లు కంటికి అగపడునట్లుగాను, మరల అవి అదృశ్యములై వేఱుచోట్లు అగపడునట్లుగాను ఏవో వ్యాపారములు జరుగుచుండినవి.

దీని నెల్లం బరికించి ఆ దాసరి తనమనస్సులో, ఈ చెట్టున ఎవఁడో ఉన్నాడు, వాఁడు నరుఁడుగాఁడు, ఒకవేళ ఆకులు కట్టియలు కొనిపోవ వచ్చినవాఁడుగా నుండునా యనుటకు, ఇది అందులవేళ గాదు; పయిగా మాంసపుగాలి వీచుచున్నది, నేను పోవలసినదారి దూరమందున్నది.—స్వభావోక్తియు, అనుమానంబును.

'ముంగాళ్లఁ' జాఁగుట-చౌర్యార్థమగుటచేత, తన రాకయు మ్రుచ్చిమియు చెట్టులోని రక్కసుని దృష్టిని ఆకర్షింపక యుండుటకు; పైఁజూచుట-అతఁడు చెట్టుమీఁదనుండి కనుచున్నాఁడో ఎఱుంగుటకు, కన్నచో ఒక్కదుముకు దుమికి తమ్ము రూపుమాపును గావున. పాఱిపోవుట-బొమికలను దక్కించుకొనుటకు, సురక్షిత ప్రదేశమునం జేరి ఆస్వాదించుటకు; కునులేమి-మగవిరావా? రావు;

పీనికి చొరవయు జిత్తును ఎక్కువకావున ఇది ముందువచ్చును. ఆ బొమ్మరాకాసి గ్రుచ్చి పెట్టు కొనియున్న మాంసఖండములతోడి తోరెములకు గ్రద్దలు తన్నుకొనిపోవుచో, కొమ్మకుఁ దగులుకొని తోరెము రాక, కొమ్మ, మీఁదికి క్రిందికి ఊఁగులాడఁగా, లేక, అతఁడు చిన్నకొమ్మతో ఆ గ్రద్దలకు ప్రేటువేయఁగా, అవి ఆ తోరెమును వదలుకొని ఎగిరి తొలంగుచు రొద పెట్టుచుండె నని భా.— 'అడ్డంబు' - వచ్చుచున్న దాసరిని పరికించుచున్న రాకాసికి మఱుఁగుగా. 'కరాహతి' - కరము రాకాసిది. 'రొండి' - చేతిదెబ్బ తగిలినచోటు. 'చూచి' - చెట్టులో బయలుగా నున్నచోట సైపా చేయుచు, రాకాసి ఆ బయలిని మఱుఁగుచేసెను, ఇంతలో ఆటనుండి తొలఁగి మఱియొకబయల నేపో చేయుచుండెను. 'నరుఁడుగామి' - మాయచేత రూపడంచు కొన్నందున. ఒకవేళ నరుఁడే అందుమేని, నరునియున్కికి అది సమయము గాదు, పైగా పొలగాలిచే రాకాసి పొలపు తోఁచు చున్నది; క్షణమయినను ఆట నుండఁదగదు; తనదారి కనుంగొని పోవుటకు అది అటకు కడు దూరము. "ఎవ్వఁడో యొక్కఁడున్నవాఁడు" అనుపాఠమున, పెద్దపాదముల తుది ద్వితీయలను తృతీయార్థకములనుగాఁ గొనవలయును. ఆకున్యాదులచేత "అనుచున్" = ఊహించుచు అని యన్వయము. తృతీయార్థమందు ద్వితీయా ప్రయోగము జడవాచకములకు విహితము (చూ. బాల. కారక. ౨౨.) అయినను, "కొన్నియెడల నజడంబు తృతీయాసప్తములకును బహుత్వంబున ద్వితీయ చూపట్టెడి" - ప్రౌ. వ్యా. కారక. ౧౮. ఉ. "అతని దోర్దర్పసరణి నోలాడుచున్న ఘనతరస్తనచక్రవాకముల నలరు, సంబ నసురేంద్రు కూఁతు రింపారఁ గనియె." హరి. ఉ. ౭. ఆ.-అని యుండుట వలన "కునులన్" "కపులన్" అను రెంటను, ద్వితీయ సాధువుగా ప్రౌఢవ్యాకరణమతమునం గన్పట్టెడి; కాని-భాషాస్వాభావ్య విరుద్ధంబగుటచే ఈ మతమును, దాననే ఈ పాదమును, అప్రశస్తములు. 'బొమిక' - 'బొమిక సెర కె మ్మెముక యనసెగడు నస్థ్యభిధానము' - ఆం. భా. 'కుని'- స్త్రీలింగము-శ్వానము పుంలింగము, పలలము-"పిశితం తరసంమాంసం పలలం క్రవ్య మామిషమ్"- అమ. 'తోరణము' - "తోరణోఽస్త్రీ బహిర్ద్వారమ్" - అమ. ఇది బహిర్ద్వారవాచకము. వాడుకలో దానికిం గట్టెడు మామిడాకు లోనగువానిం గ్రుచ్చిన (లేక కట్టిన) త్రాటికి పేరై ఆ సాదృశ్యమున చిన్న చిన్న వస్తువులను వ్రేలఁ గ్రుచ్చిన త్రాటికి పేరయినది. ధూతి - పా. హతి (= దెబ్బ); - "కజ్జచ్ఛద్మద్విజే ఖ్యాతో లోహపృష్ఠకృతా న్తయోః-" మేదిని. "వగచెదురపిల్లె వందురెఁ బల్లటిల్లెఁ। బొక్కనన నంగలార్చె నాఁ బొల్చియుండు" - ఆం. భా. "పరఁగు నాకస్మికంబు డబ్బాటనంగ" - ఆం. భా. "ప్రబలు ముఱుత్రోవ నాఁగ దుర్గంధపదవి" - ఆం. భా.

సీ. మృతమర్త్య రెంటాన నిడ్డఁ జాలక నెత్రు
రంజిల్లు పెనుపొట్ట ముంజివానిఁ,
బల్లచీమల వక్రభల్లాతకియుఁ బోలె
నెట్టదుప్పటి నొప్పు కట్టెవాని,
వ్యత్యస్త హస్తిమ స్తాభఁ బాయగు గడ్డ
మును దంష్ట్రికలుఁ బొల్చు మొగమువానిఁ
గడుఁదుర్గ నిడు తుట్టెగతిఁ జోఁగ లోఁ బొందు
రత మించు కపిలకూర్చంబువాని,

తే. నెఱకుఁదెఱువరిఁ గన శాఖ లెక్కఁ జాఱు
ప్రేవుజందెంబుఁ గసరి పైఁ బెట్టువాని,
వ్రేలు డగుబొజ్జ గల బూరగాలివానిఁ,
జెంబుతలవాని నవటు కచంబువాని. 19

౧౯, ౨౦ పద్యములకు ఒకటే యన్వయము. ఇట్లు ఏకాన్వయముగల రెండుపద్యములను కులక మందురు. (1) మృతమర్త్యుఁ = చచ్చిననరుని (నరశవమును), రెంటానఁ=గోఁచిగా, ఇడ్డఁ - పెట్టుకొనఁగా, చాలక=(పొడవు) చాలనందున, నెత్రు=నెత్తురు, రం...నిఁ - రంజిల్లు=ఎఱ్ఱ నగు చున్న - పెను=పెద్ద - బొడ్డు = నూతిగోడవంటి (పొక్కిటితోడి) - ముంజివానిఁ = మొలత్రాడు గలవాఁడును;

(2) పల్ల...యుఁ బోలెఁ - పల్లచీమల=పాటలవర్ణముగల పిపీలికలుగల-వక్రభల్లాతకియుఁ బోలెఁ=వంపుగింజల జీడిచెట్టువలె (ముంతమామిడిచెట్టు=మొక్క జీడిచెట్టువలె), ఎఱ్ఱదుప్పటిఁ= రక్తవర్ణమయిన కప్పడముచేత, ఒప్పు - కఱ్ఱివానిఁ=నల్లనివాఁడును;

(3) వ్యత్య...భఁ - వ్యత్యస్త=తలక్రిందు సేయఁబడిన- హాస్తిమస్త=ఏనుఁగుతలయొక్క- ఆభఁ = తీరుతో, పాయ అగుగడ్డముఁ = రెండు పిండములుగా నేర్పడిన చిబుకమును, దంష్ట్ర కలుఁ=కోఱలును, పొల్చుమొగమువానిఁ;

(4) కడుఁదుర్లు నిడు తుట్టె గతిఁ = కడుఁదురిఁగలయొక్క నిడుద గుమివలె, చొంగ లోఁ, పాండురతఁ = శ్వేతపీతవర్ణము, మించఁ = అతిశయించునట్లుగా, కపిలకూర్చంబువానిఁ= గోరోచనవర్ణపు శ్మశ్రువులు (అనఁగా గడ్డమును మీసములును) కలవాఁడును;

ఎఱకుఁ=తిండికై, తెరువరిఁ కనఁ = మార్గస్థుఁడు ఎవఁడేని అటువైపు వచ్చుచున్నాఁ డేమో కనుంగొనుటకు, శాఖలు=కొమ్మలు, ఎక్కఁ, జాఱు ప్రేవు జందెంబుఁ = భ్రంశ మొందిన ప్రేవుల జన్నిదమును, కసరి=కోపించి, పైఁ=బుజముమీఁద, పెట్టువానిఁ = మరల నుంచుకొను చున్నవాఁడును, వ్రేలుడు=వ్రేలుచున్నట్టిది, అగు-బొజ్జ=పొట్ట, కల - బూరగాలివానిఁ=శ్లీపదము కలవాఁడును, చెంబుతలవానిఁ = చెంబు నాకారపు శిరముకలవాఁడును, అవటు కచంబువానిఁ= పెడతలయందు తలవెండ్రుకలుగలవాఁడును,

తే. కండకన్నులవాని, నాఁకటను బండ
తిట్ల వేతాళికల సారెఁ దిట్టువాని,
నగగరిమవాని, నన్వర్థ నాముఁ గుంభ
జాను వనునొక్కద్విజనిశాచరునిఁ గనిరి. 20

కండ కన్నుల వానిఁ = కండలు పెరిఁగిన నేత్రములు గలవాఁడును, ఆఁకటఁ=ఆకఁటి చేత, వేతాళికలఁ=పిశాచికలను సారెఁ = మాటిమాటికి, బండబూతులఁ = కాఱుఁదిట్లచేత, తిట్టువానిఁ=శపించుచున్నవాఁడును, నగ గరిమ వానిఁ=కొండంత బరువుగల వాఁడును, అన్వర్థ నాముఁ = సార్థక నామధేయుఁడును (అయిన), కుంభజానువు =కుండపోఁకాలివాఁడు - అను - ఒక్క - ద్విజనిశాచరునిఁ =బాపనరక్కసుని (బ్రహ్మరాక్షసు నను), కనిరి.

తా.—ఆ దా[illegible] ఆ చెట్టుమీఁద నొక బ్రహ్మరాక్షసుఁ డగపడెను. అతఁ డెట్లుండె ననఁగా:—[illegible] ఒక నరశవమును గోఁచి పెట్టుకొనఁగా అది పొడుగు చాలనందున మొలత్రాటికి

చిగించి తగిలించుటలో దాని సెత్తురు బొడ్డుమీఁదికి బావిగోడవంటి మెలత్రాటిపోక మీఁదికి చిలికియుండెను.—స్వభావోక్తి.

అతఁడు తన నల్లని శరీరమును ఎఱ్ఱని దుప్పటి కప్పుకొని వాపనచీమలు దట్టముగా పైఁబడ్డిన వక్రభల్లాతకివలె నుండెను.—ఉపమాలంకారము.

వాని మొగము తలక్రిందు చేసిన యేనుఁగుతలవలె నుండెను; ఎట్లన - పెదవిక్రిందినుండి కంఠము వఱకు లోతపడి రెండుపిండములుగా నున్నగడ్డము ఏనుఁగుయొక్క తలక్రిందైన కుంభ ములవలెను, నోటినుండి సెలవులకడ క్రిందికి వంగిన నిడుదకోఱలు రెండును తలక్రిందైన యేనుఁగు తలలోని రెండు కోఱలవలెను ఉండెను.—ఉపమాలంకారము.

వ్రేలుగడ్డంబును మీసములును అంతయు ఒకటిగా నిలువుగా పెరిఁగి కణుఁదురుల నిడుద తుట్టెవలె గోరోజనపు వర్ణముగా నుండెను, అందులో చొంగచే మఱుఁగుపడినభాగము కొంత పాటలవర్ణముగాను ఉండెను.—ఉపమాలంకారము.

తనకు ఆహారముకై అతఁడు ఎవఁడైన తెరువరి దారి తప్పి తనచెట్టుకడకు వచ్చుచున్నాఁడో కనుంగొనుటకై పైకొమ్మల కెక్కి చూచుత్వరలో వ్రేవుజంజెము బుజములనుండి జాఱి పోఁగా, దానిని కోపముతో మరల బుజమున కెక్కించుచుండెను; —స్వభావోక్త్యలంకారము.

అతనికి వ్రేలుబొజ్జ, బూరగాలు, చెంబుతలయు నుండెను. పెడతలయందలి గుంటలో (ముచ్చిలిగుంటలో) కొంచెము జుట్టు మొలచి యుండెను. కన్నులలో కండలు పెరిఁగియుండినవి. అతఁడు ఆఁకటిపెల్లున పిశాచికలను మాటిమాటికి కాఱుఁదిట్లు తిట్టుచుండెను. కొండంతబరువు వాఁడు, పేరు కుంభజానుఁడు; పేరికి తగినట్లే మోఁకాళ్లు కుండలవలె నుండెను.—స్వభావోక్తి.

"పాటలాఖ్యలు చెలంగుఁ। బల్ల యనఁ బస్సె యనఁగను బయ్య యనఁగ" ఆం. భా. "కతి కట్టి కాఱియు కఱియ నల్లన। కప్పు కం దనఁగను నొప్పుఁ గృష్ణవర్ణంబు" ఆం. భా. 'దంష్ట్రికలు'- "దంష్ట్రాకోటివిశఙ్కటాస్యకుహరః" వాసవ. "కూర్చ స్త్వస్త్రియాం కశే। శ్మశ్రుకైతవపీతేషు భ్రువోర్మధ్యేవికత్థనే"-నానా.—'వక్ర'-వక్రత - బొజ్జసాటికొఱకు. 'పాయుగుగడ్డముల్-పా. పాయలగడ్డముల్. 'పాండురత'-"హరిణః పాణ్డురః పాణ్డుః" అమ. "త్రీణి పీతసంవలితశుక్లస్య" అని అందులటీక-రామాశ్రమీయము. 'జంజెము' - రూ. జన్నిదము - ప్ర. యజ్ఞోపవీతమ్. "అవటు ర్ఘాటా కృకాటికా"-అమ. "బూరకాలి వాఁడనఁగ బ్రవృద్ధపాదుఁడు దనరారు." ఆం.భా.

ఉ. వాఁడును గంటిఁ బోకు మని వ్రాలె మహీ న్విటపాళి నుగ్గుగా,
వీఁడును మున్ను రేపగటి వేళకు మానిసి యౌటఁ, బోరిలో
వాఁడిమిఁ గొంతకాల మిల వ్రాలుట, లావరి యౌట, నిల్చి యా
వాఁడిశరంబుచే నడువ, వాఁ డది ద్రుంపుడు వీఁడు నుద్ధతిన్. 21

వాఁడును=ఆబొమ్మరాకాసియు, కంటిన్ = నిన్ను చూచితివి, పోకుము అని, విటపఆళి = కొమ్మలసమూహము, నుగ్గుగాన్ = చూర్ణమగునట్లుగా (నలిగిపోఁగాననుట), మహిన్ = నేలకు వ్రాలెన్=దుమికెను: వీఁడును=దాసరియు, మున్ను, రేపగటివేళకున్ = రేయుంబగళ్లకు, మానిసి ఔటన్=కూరుఁడగుటచేతను, పోరిలోన్ = యుద్ధములో, వాఁడిమిన్ = మగఁటిమితో కొంత కాలము, ఇలన్=భూమిలో, వ్రాలుటన్ = ప్రసిద్ధిపొందినవాఁడయినందున, లావరి = బల్లిదుఁడు, ఔటన్=అయినందునను, నిల్చి=పోకకాలూఁది, ఆవాఁడిశరంబుచేన్ = మున్ను చెప్పినపదనుగల

[illegible] (చతుర్థి), [illegible] రక్కసుని [illegible] [illegible] ఱొదమ్మును, త్రుంగుచుఁ = ఖండించుచుఁగా, [illegible] = [illegible] [illegible] తర్వాతి కన్వయము.

"విటపోఽస్త్రీ ద్రు విస్తారే పల్లవే స్తమ్బశాఖయోః"-నా. మానిసి-"మానిసి మనిసి [illegible] మనుజసామాన్యంబు" ఆం. భా.-ప్ర. మానుషః-లక్షణచే పరాక్రమశాలి. వాఁడికరంబు-కర్మధారయము - స్త్రీ సమపూర్వపదము; "కర్మధారయంబు త్రిక స్త్రీసమ ముగంత ధాతుజవిశేషణ పూర్వపదంబయి యుండు"-బాల. సమ. ౪.

సీ. తిగిచిన నడుగులు దెమలక బ్రొమ్మప్ప
  ళించి యవ్వలికిఁ జండించి దాఁటి
చఱచిన వంచించి చరమభాగమునకై
  తిరిగి, తత్క్రియ కగు దృష్టి నిలిపి
పైఁబడ్డఁ జనుమఱ పట్ల కొడ్డుచునుండు
  పిడికిళ్ల బలిమి లోఁబడక నిలిచి
చోరఁజూడ గ్రుంగి ముష్టులబిగి కోటగాఁ
  జొరనీక తిరిగెడు చోన తిరిగి
తే. యసుర వధసాధనము రోయు నపుడు గ్రుద్ది
  తాచి తిరిగినఁ గృతముష్టి దండ నిలిచి
యొడకొలఁది వెన్క నడ నొయ్య నడిచి యడిచి
  మత్పదస్మృతి యాత్మ నేమఱక యతఁడు. 22

(1) తిగిచినన్ = రక్కసుఁడు తన్ను లాగఁగా, అడుగులు తనపాదములను, తెమలక = ఉన్నచోటినుండి కదలనీక, బ్రొమ్ము=రక్కసునివక్షమును, అప్పళించి=ఆస్ఫాలనముచేసి (చఱచి), అవ్వలికిన్ = అవతలికి, చండించి = తొలఁగి (పా. కేడించి) దాఁటి = లంఘించి (కర్త దాసరి); (2) చఱచినన్=రక్కసుఁడు తన్నుఁ గొట్టఁగా, వంచించి = ఆ దెబ్బను ఉపాయవిశేషముచేతను తప్పించుకొని, చరమభాగమునకై = వాని వెన్నువైపు, తిరిగి, తత్క్రియకున్ = వాని చేఁతకు, అగుదృష్టిన్ = వలసినచూపును, నిలిపి = వానివైపు ఉంచి (కర్త దాసరి); (3) పైన్=తనమీఁద, పడ్డన్=రక్కసుఁడు పడఁగా, చనుమఱపట్లకున్=వాని చనునలువు లందెడు తావులకు, ఒడ్డుచునుండు పిడికిళ్లబలిమిన్ = గుఱి పెట్టుచున్నట్టి తనముష్టుల బలముచేత, లోఁబడక = రక్కసునికి లోఁగక, నిలిచి (కర్త దాసరి); (4) చోరఁజూడన్ = రక్కసుఁడు తన బ్రొమ్మమీఁదికి చొచ్చుటకు ఉంకింపఁగా, గ్రుంగి = తాను క్రిందికి తగ్గి, ముష్టులబిగి = తనపిడికిళ్ల బిగువు, కోటగాన్ = తనకు ప్రాకారముగా (పరిమాణాలంకారము), చొరనీక=వానిని తనబ్రొమ్మమీఁదికి రానీక, (పా. చొరవీక = చొరవ ఇయ్యక,) తిరిగెడు చోన = వాఁడు ఎటు తిరిగిన నట్లే, తిరిగి (కర్త దాసరి);

అసుర=రక్క[illegible], వధసాధనము=చంపుటకు ఏదేనొక పోటుముట్టు (రాయి గాని రప్ప గాని), రోయున[illegible] = వెదకు సమయమందు, గ్రుద్ది = వానిని పిడికిటితో కొట్టి, తాచి = తన్ని,

[illegible] తెలుగవాండ్ర, [illegible] (ఏవిలో [illegible]), [illegible], ఎవరెవాం [illegible] [illegible] [illegible] నడక చేత, (పా. [illegible] - [illegible] = [illegible], నడుము=[illegible]), [illegible] = [illegible], ఆడిచి=కొట్టి, నడిచి, మత్పద స్మృతిక్ = నాపాదముల ధ్యానమును, అత్మన్ = మనస్సులో, ఏమించక=మఱచిపోక, (అతఁడు=ఆ దాసరి). (అవలి కన్వయము).

తే. తాఁచి పోఁజూడఁ దనరాక్షసీచయంబు
నెల్లఁ జీరిన డిగ్గి వా రేఁగుదేరఁ,
బోయె నదె వాఁడు రారె రారే యటంచుఁ
బాఱి వారును దానును బట్టికొనుఁడు. 23

తాఁచి = తన్ని, పోఁజూడఁగ్ = నిర్గమింప నుంకింపఁగా (కర్త దాసరి), తన రాక్షసీచయంబున్ ఎల్లన్ = (రక్కసుఁడు), తనరాక్షసీ సమూహము నంతయు, చీరినన్ = పిలువఁగా, వారు, డిగ్గి=చెట్టు దిగి, ఏఁగుదేరన్ = రాఁగా, అదె వాఁడు పోయెన్ రారె రారే అటంచున్= (ఇది రక్కసుని వాక్యము) ఓ మగువలారా ఆ దాసరి పోయినాఁడు రండే రండే అని, పాఱి= పరువెత్తి, తానును వారును పట్టికొనుడున్=పట్టుకోఁగా (కర్త దాసరి).

అప్పళించు - వై.. ఆస్ఫాలించు తత్సమ.—"పృష్ఠం తు చరమం తనోః" - అమ. అసుర-రూ. అసురుఁడు.—తాఁచి పోఁజూడఁ దన రాక్షసీచయంబు - చఁచప్రాసము. అప్పకవి దీనిని ఒప్పి వరాహమునుండి యుదాహరణము నిచ్చినాఁడు.

క. బంబోతద్దాసరి య। ప్డుం బదహతులను గపోణి పోటుల నిరుమై
లం బొడుచుచుఁ బెనఁగుచుఁ బో। వం, బట్టి వటంబుఁ జేర్చి వాఁ డిట్లనియెన్.

బంబోతు=బలిసినవాఁడైన, అద్దాసరి, అప్డున్ = అట్లురక్కసుఁడు పట్టుకొన్నను, పదహతులను = కాళ్లతాఁపులచేతను, కపోణి పోటులన్ = మోఁచేతుల (తో) పొడుచుటలచేతను, ఇరుమైలన్=రెండు ప్రక్కలను, పొడుచుచున్, పెనఁగుచున్=పోరుచు, పోవన్=పోవుచుండఁగా, పట్టి వటంబు చేర్చి, వాఁడు=ఆ రక్కసుఁడు, ఇట్లనియెన్.

తా.—ఆ రీతిని వారు పట్టుకొన్నను ఆ దాసరి బలియుఁడగుటచేత ఆ రక్కసుని కాళ్లతో తన్నుచు మోఁచేతులతో వానియొడలిని రెండుప్రక్కలను పొడుచుచు, పెనఁగులాడుచు పోవు చుండెను. అయినను రక్కసుఁడు అతనిం బట్టితెచ్చి యిట్లనియె.

"బంబోతు నా పెద్దవలెను మిక్కిలి రొండ। బ్బలిసి యుండెడివాఁడు పరఁగుచుండు" - ఆం. భా. "కపోణి స్తు కూర్పరః" - అమ. 'పెంబోతు' అనుపాఠమున పెను×పోతు - పెద్ద పోతు - బలిసినవాఁడు అని యర్థము.

శా. సారాస్వాదనఁ బ్రాణపంచకము తృష్ణం బాసి సంతర్పణ
స్ఫారింబో నసిఁ ద్రుంచి పొంగెడు భవ స్కుండంబు ధారోష్ణ మిం
పారం గ్రోలి, పిశాచి నీదు కళుకు ట్లందీ, నదస్థాల కాం
తారాంత ర్నృకపాల కుండ విగళ న్నైరేయముం ద్రావెగదన్. 25

సార ఆ స్వాదనన్ = శ్రేష్ఠమయిన రుచిచేత, తృష్ణన్ = దప్పిని, పాసి=తీర్చుకొని, సంతర్పణ=తనియించుటచేత, ప్రాణ పంచకము=పంచప్రాణములును, స్ఫారిల్ పోన్=విజృంభించు

నట్లుగా, (అతిశయించునట్లుగా), పొంగెడు ఫలత్ ముండంబున్ = గర్వమెక్కియున్న నీ తల కాయను, అసిన్ = కత్తితో, త్రెంచి = నఱికి, ధారా ఉష్ణము = వేఁడి యాఱని (నీ మొండెంపు) నెత్తుటిని, ఇంపు ఆరన్ = ప్రీతి యొప్పునట్లుగా, క్రోలి = త్రాగినవాఁడనై, పిశాచి = నా భార్య యయిన దయ్యపుసాని, నీదు కఱకుట్లు = కఱకుఁగాని (కణ్డునకుఁగాని) గ్రుచ్చి నిప్పులమీఁద త్రిప్పుచు పచనము చేయు నీ మాంసములు, అంది ఈన్ = నాకు అందింపఁగా, అద...మున్ - అదః = ఈ - తాల కాంతార = తాటిచెట్ల తోఁపుయొక్క - అంతః = లోపలి - నృకపాల = మానిసిపుఱ్ఱెల నెడి - కుండ = లొట్టులయందు - విగళత్ = ఓడుచున్న - మైరేయమున్ = కల్లును, త్రాగెదన్ = పానము చేసెదను.

తా.—పొగరెక్కిన్న నీతలకాయను కత్తితో మెడనుండి నఱికివైచి నీబొందుగనుండి దుమికెడు నీ మొండెంపు రక్తమును వేఁడియాఱనీకయే, దప్పితీఱ పంచప్రాణములును దనియునట్లుగా, బలేరుచితో త్రాగెదను. అంకట నీమాంసములను కఱుకుట్లుగా వండి నాభార్యపిశాచి నాకు తెచ్చి యిచ్చును, అంతట వానిని నంజుకొనుచు ఇదె యీ తాటితోఁపులో దుత్తలుగా కట్టియున్న మానిసి పునుకలలోనికి ఓడుచున్న తాటికల్లును త్రాగెదను. నృకపాలకుండ_పరిణామాలంకారము.

'మైరేయము'-చూ. పట్టిక.— 'సారో బలే స్థిరాంశేచ న్యాయ్యే క్లీబే వరే త్రిషు' అమ. 'ఆస్వాదనమ్' = ఆస్వాదః - "ఆస్వాదవద్భిః కబళై స్తృణానామ్"-రఘు 2 (5). "ఆస్వాదవద్భిః స్వాదుయుక్తై రిత్యర్థః"-మల్లి. టీక. 'ప్రాణపంచకము.'—"ప్రాణోపాన స్సమాన శ్చోదానవ్యానౌ చ వాయవః, హృది ప్రాణో గుదేఽపాన స్సమానో నాభిసంస్థితః ఉదానః కణ్ఠదేశస్థో వ్యాన స్సర్వ శరీరగః" అమ. "పఞ్చప్రాణమనోబుద్ధిదశేన్ద్రియ సమన్వితమ్। అపఞ్చీకృతభూతోత్థమ్ సూక్ష్మాఙ్గం భోగసాధనమ్" ఆత్మబోధ. మీఱింబోన్ - దీనికి అతిశయించు, వర్ధిల్లు, విజృంభించు, సఫలమగు, నశించు అనునర్థములు సప్రయోగములుగా శ. ర. మందు ఉన్నవి. "తనయబంధుకళత్రమిత్రములమీఁద మీఱిఁబోవంగఁ బ్రాఁకినమోహలతను" శృం. శాకుం. 4 ఆ. "దేవోత్తముఁడు భక్తవత్సలుఁడు చిత్తేజః స్వభావుండు గా। రీవామాంగుఁడు శంకరుండు దయమీఱింబోవఁగం గేలునన్। జావన్వచ్చినపుర్వుఁబట్టి తగు నీసద్భక్తికిన్ మెచ్చితిన్। నీ వే యర్థము నన్ను వేఁడెదవు దానిం జెప్పుమా నావుడున్." శ్రీకాళ. మా.

వీని నెల్లం బరికింపఁగా "సంతోషించు" అను నర్థము కనఁబడలేదు, "అతిశయించు" అను నర్థము పొసఁగుచున్నది. - కఱకుట్లు - "గనగన నిప్పులం జమురుచిప్పిలం గాల్చిన కమ్మకఱకుట్లన్" - మను. ౪ (౬) - ఇందులకు "...కాల్చిన = ఇనుపశలాకలకు గ్రుచ్చి ప్రేలఁబట్టి పక్వముగాఁ గాల్చిన - కమ్మ = సంబారు చేర్చుటచేఁ బరిమళించుచున్న - కఱకుట్లన్ = కూల్యములతో - కఱ్ఱుతోఁ గుట్టిన మాంసఖండంబులతో - ('కఱుకుట్లు' - 'కఱ్ఱుకుట్లు' - 'కఱకుట్లు' - 'కఱ్ఱకుట్లు' - అనియును వీనిని వాడుదురు.) అని జూలూరి యప్పయ్య పంతుల టీక. అందీన్ - ఇది శబ్దపల్లవము. సంధికి పీఠికంజూచునది. వాఙ్మయమందు ఈ శబ్దపల్లవము నూర్లకొలఁది దొరకియున్నది. శబ్దపల్లవము కాని క్త్వార్థకారసంధికి పదునెనిమిది పర్వముల మహాభారతములో "ఎఱిఁగించిపుదే" అను నొకచే ప్రయోగము దొరకుట క్త్వార్థకారసంధి ప్రియుల ప్రభావంబునం గాదేని యాశ్చర్యము గాదా. ఈ పద్యము మాకలభించిన ముద్రణంబున "ఇతఁడు మదీయాగ్రపురో। హితుఁ డితనికి నెల్ల తెఱఁగు లెఱిఁగించి తగన్। ధృతరాష్ట్రుకడకుఁ బనుపుఁడు చతురవచనరచన గలిపి సంప్రీతి మెయిన్," అని యున్నది.

క. న న్నిం తలయించిన ఖలు
ని న్నే ఋజువిధి వధింతు నే యని యార్పుల్
వి న్నందఁగ బుస కొట్టుచు
నన్నీచుఁడు దగ వెలువడు నవ్యక్తోక్తిన్. 26

నన్నున్ - ఇంత - అలయించిన=శ్రమపెట్టిన - ఖలున్=దుష్టుని, నిన్నున్, ఏన్ = నేను, ఋజువిధిన్ = సరళ ప్రకారమున, వధింతునే = చంపుదునా, అని, ఆర్పుల్ = బొబ్బలు - విన్ను అందఁగన్ = ఆకాశమును రాయుచుండఁగా (మిక్కిలి బిగ్గరగా అఱచుచు అనుట), బుసకొట్టుచున్=నిట్టూర్పులు ఊర్చుచు, ఆ నీచుఁడు = నీచుఁడయిన యా బ్రహ్మరాక్షసుఁడు, దగ=దప్పి, వెలువడు నవ్యక్త ఉక్తిన్ = తెలియనగుచున్న యస్పష్ట భాషితముతో (తరువాతి పద్యముతో నన్వయము).

తా.—"నన్ను ఇంతబాధ పెట్టితివి గాన నిన్ను తిన్నఁగా చంపక చిత్రవధ చేసెదను", అని యార్చుచు బుసకొట్టుచు ఆ పాపాత్ముఁడు, అలయుట చేతను, అఱచుట చేతను దగ దొట్టి అస్పష్ట వాక్యములచే.—(పైపద్యములో పంచి అనుపదముతో అన్వయము).

ఏఋజు (ఏన్ఋజు) - "ఋలువర్ణంబులు రలతుల్యంబులుం" గావున ద్రుతలోప వికల్పము.

తే. అసియుఁ బాత్రియుఁ దేఁ బంచి యాంత్రవల్లిఁ
గోలగగ్గరఁ ద్రోయ నక్కుజముతోడ
నొరగి రక్కసుతో దైన్య విరహితముగ
ధర్మ మెఱిఁగించుసూక్తి నాతండు పలికె. 27

అసియున్=కత్తిని, పాత్రియున్=భాజనమును, తేన్ పంచి=తెమ్మని పిశాచికలను ఆజ్ఞాపించి, ఆంత్రవల్లిన్ = తీఁగవంటి ప్రేవుతో, గోలగగ్గరన్ ద్రోయన్ = పసరమును కట్టిత్రోయు నట్లు కట్టి త్రోయఁగా, అతండు=ఆ దాసరి, ఆ కుజముతోడన్ = ఆ చెట్టుమీఁదికి, ఒరగి = సోలి, దైన్యవిరహితముగన్=దిగులు లేనియట్లుగా, ధర్మము = ధర్మువును, ఎఱిఁగించు సూక్తిన్=తెలుపునట్టి మంచిమాటను, పలికెన్=(ఇట్లు) వచించెను.

తా.—రక్కసుఁడు దాసరిని ఖండించుటకు కత్తిని, వానిరక్తమును పట్టుటకు పాత్రమును, తెమ్మని పిశాచికలం బంపి, అతనిని ప్రేవుత్రాళ్ల గోలగగ్గరతో పడఁద్రోయఁగా నాతఁడు ఆ చెట్టుమీఁది కొరగి రక్కసునితో దిగులులేక ఈ క్రింది ధర్మసూక్తమును చెప్పెను.

'ఖడ్గేతు నిస్త్రింశచన్ద్రహాసాసి రిష్టయః'-అమ. 'త్రిషుపాత్రీ పుటీ పేటీ వాటీకువలదాడిమా'-అమ. "పాత్ర్యమత్రే త్రిషు క్లీబం స్రువాదౌ రాజమన్త్రిణి తీరద్వయాన్తరే యోగ్యే"-అని రామాశ్రమి ధృతము.—"ఎద్దులను కాళ్లుగట్టి క్రిం దేయుటొప్పఁ। గోలగగ్గర యనఁగ" - ఆం. భా. "శ్రుతి, స్త్రీ వేద ఆమ్నాయ స్త్రయీధర్మస్తు తద్విధిః" - అమ. "సూక్తికి సుద్ది" - అప్పకవి.

చ. విను మొకమాట రాత్రిచర, వేగిర మేటికి ? నిన్ జయింతురే
యనిమిషులైన ? భాజనగ తాన్న మనే నిఁక నెందుఁ బోయెదన్ ?
బెనఁగక ప్రాణరక్షణ ముపేక్ష యొనర్చుట పాప, మిందు కై
కనలకు నాకు. మేనియెడఁ గాంక్షయు లే దిది వోవు టేయురున్. 28

రాత్రిచర=ఓయి రేద్రిమ్మరి (రక్కసుఁడా యనుట) - అనిమిషులు = దేవతలు, భాజనకత అన్నమును = నేను నీకంచములోని యాహారమును,... పెనఁగక = పోరక,... ఉపేక్ష యొనర్చుట= ఉపేక్షించుట,... కనలకు=కోపగింపకుము,... ఇది=ఈదేహము,... ఉరుక్ - తగును.

'రాత్రిఞ్చరో రాత్రిచరః కర్బురో నికషాత్మజః' అమ. "అనిమేష శ్చానిమిష స్త్రైదశో-సురమత్స్యయోః" - నానా. 'సర్వ మావపనం భాణ్డం పాత్రా మత్రంచ భాజనమ్' -అమ. ఉరుక్ చూ. పట్టిక. ఇచ్ఛా కాఙ్క్షా స్పృహేహా తృ డ్వాఞ్ఛా లిప్సా మనోరథః' అమ.—

"హన్త మభ్యాగతం శత్రుం యః కృత్స్యా న నివారయేత్ । స ఆత్మఘ్న ఇతి ఖ్యాతో రౌరవం నరకం వ్రజేత్" 'అందుకై - దాని దీని దేనులకు అందిందెందులు పెక్కువిభక్తులందు ఆదేశములగును. ఉ. అందుకై - అందువలన ఇత్యాది.

ఆ. హీనజన్మ మఱుట, యెవ్వఁడే నొకప్రాణి
సంతసిలుట, ముక్తి పొంత గనుట,
మేలెకాదె శిబియ మేల్బంతిగాఁడె న
శ్వరపుదేహ మమ్మి పరముగొనుట. 29

హీనజన్మము=నీచపుఁబుట్టుక, అఱుట=నశించుటయు,... సంతసిలుట =(నేను వాని కాహార మగుటచేత) సంతోషపడుట, ముక్తిపొంత = మోక్షముయొక్క సామీప్యమును,... నశ్వరపుదేహము=నశించుస్వభావము గలదైన కాయమును, అమ్మి=వెలగానిచ్చి, పరముక్=స్వర్గమును, కొనుటక్=విలుచుటయందు, శిబి=శిబిచక్రవర్తి, మేలుబంతి=ఒరవడి సర్వశ్రేష్ఠుఁడు, కాఁదె=కాఁడా.

తా.—నా దేహమును నీకు ఆహారముగా నొసంగుటచేత నాకు కడుంగడు మేలుకలదు; ఎట్లన, ఈచండాలజన్మము తొలఁగును, ఒకప్రాణి అన్నముతిని, సంతోషించును, నాకు మోక్షము కలుగును; అందులకు డేగకై పావురమునకుబదులుగా ఆహారార్థము తనదేహము కోసికోసి యిచ్చిన శిబిచక్రవర్తి ఉత్తమోదాహరణముగదా. అర్థాంతరన్యాసము పరివృత్త్యలంకృతియు అప్రస్తుత ప్రశంసయు.

శిబి మహాదాత యని పేర్వడసి యుండెను. అతనిఁ బరీక్షించుటకు ఇంద్రాగ్నులు డేగయు పావురమునై, డేగ పావురమును ఆహారార్థము తఱుముకొనివచ్చినట్లు వచ్చిరి. పావురము శిబిని శరణుఁజొచ్చెను. శిబి పావురముపాటి మాంసమును తన దేహమునుండి కోసియిచ్చుటకు కడంగి, అందులకు డేగ నొడంబఱిచెను. కవాటాలో ఎంతమాంసము కోసివైచినను పావురమే మొగ్గు చూపుచుండెను. తుదకు శిబి తానే కవాటాలోఁ బడెను. అంత ఇంద్రాగ్నులు నిజరూపములం దాల్చి శిబిని నుతించి ఆయనకు శాశ్వతకీర్తితోడి దివ్యపదము నొసంగిరి.—

చ. తెవు లయినం, గ్రహం బయినఁ, దే లయినం, గర మైన, నాత్మపెం
దెవు లయిన, న్జలం బయినఁ, దెక్కలి యైన, మృగాగ్ను లైన, మే
ల్తవు లయిన, న్వ్రణం బయినఁ, ద్రాఁ చయిన, న్పిడుఁ గైనఁ, దీర్పు పే
లవ తను వూరకే చెడ కిల న్కృశు నొక్కనిఁ బ్రోచు టొప్పదే. 30

తెవులు=రోగము, గ్రహంబు = దయ్యము, తేలు=వృశ్చికము, గరము=విషము, ఆత్మపెద్దెవులు = గొప్పమనోవ్యాధి, తెక్కలి = బందిపోటు, మృగాగ్నులు - మృగ=వ్యాఘ్రాదిజంతువులు - అగ్నులు_అగ్ని=నిప్పు... మేలు తవులు=కడుదుష్టమయిన వ్యసనము, వ్రణంబు=పుండు, త్రాఁచు= పాము, పిడుగు=అశని, తీర్పు పేలవతనువు = చంపునట్టి దుర్బలశరీరము, చెడక=నశింపక, ఇలక్ = భూమిలో, కృశుక్=కార్శ్యమొందిన వానిని (ఆఁకలి గొన్న వానిని), ప్రోచుట=రక్షించుట.

"క్రమో విక్రమాః సర్వత్ర క్రమేషు రణోత్సవే। మూర్ఖాదౌ పూతనాదౌ చ ...యోగదాయా"–రామాశ్రమిధృతము. తేలు–విక్రమ సింహపురిలో తేలుపట్టినవాఁడు బ్రదుకుట అరుదు. గరము:— "స్థావరం జఙ్గమం చేతి విషం ప్రోక్త మకృత్రిమమ్। కృత్రిమం గరసంజ్ఞం తు క్రియతే వివిధాషధైః। హన్తి యోగవశే నాశు చిరాచ్చిరతరా చ్చ తత్"–వాగ్భటః.

"పరఁగుఁ దెక్కలి యన బందిపోటునఁగను। గిలు బనఁ గాసులంకింపు వాఁగ."–ఆం. భా.

పా. 'తపులు'–పరదారాసక్త్యాది.—ఇందు పూర్వవ్యాఖ్యాతలు అఖండయతిగా "తేలుతనువు" = నివృత్తియోజన మగు శరీరము అని పఠించిరి.

వ. అది యట్లుండె, నింకొక్క హితంబు సెప్పెద, నదియును బ్రాణభయంబున నాడు కార్యవశంపు మాటగాఁ దెలియక, మాధ్యస్థంబుగాఁ దెలిసి, వినుము. వినకున్న భూతహితంబుఁ గోరి యుచ్చరించు మాట కీశ్వరుండైన మెచ్చుఁగదా: వ్యాఘ్ర సింహ వరాహ వృక జంబుకాది శరారువులయం దొక్క తిర్యక్కులు గావు; దేవయోనివి, నీకును మాకుంబలెఁ గర చరణ ముఖావయవంబులు గలవు; మాటలను మాయట్ల యకర్తవ్యకర్తవ్యతావిచారంబులు సమానంబ! హా మఱచి యంటి; స్థావరంబులకంటెఁ గీటాదులకు, వానికంటె మఱి మృగాదులకు, వానికంటె మఱి పశు పతంగాదులకు, వానికంటెను మాకును, మాకంటెను మీకును, గరణ కళేబరాది పాటవం బెక్కుడు, విజ్ఞానంబును, ఘనం; బిట్టి నీకే కాంత కుత్సావహంబగు బీభత్స వధ్యావధ్య పథ్యాపథ్య భక్ష్యాభక్ష్య పేయాపేయ వివేకంబులు లేకునికి యుక్తమే! రుచి గాదు, శుచిగా దీదురాహారం; బిదియు సకల దురితావతంస యగు హింసనొనఁగూడునది, హింస పరలోకంబునంగదా బాధకంబు, పరలోకంబు ప్రాణాంతంబునంగదా; చిరస్థిర ప్రాణులమగు మాకేల హింసాభయం బనవలదు; ప్రాణభయంబు మనుష్యుల మగుమాకు నేఁడైన, మీకు మఱునాఁడైన నవలి నాఁడైనఁ దుద యుగాంతంబునందైన నిడుపు గుఱుచల నెప్పుడుఁ దప్పు, దంత వత్త్వంబునకుఁ దారతమ్యం బేమి; మున్నీటనైనను మునుంగుట సరియగుటఁ బర్వతంబునకుం బరమాణువునకు నేమి యంతరంబు ? మీఁదు విచారింప వలవదే? తపోలబ్ధవరాదులం బూర్వంబునం గీర్వాణుల మదం బడంచి హెచ్చిన హిరణ్యకశిపు దశముఖాదులు శతసహస్ర సంఖ్యాక సంవత్సరంబులు జీవించియుం బంచత్వంబుఁ బొంది తారు మున్ను జయించిన జముచేతనే చిక్కరే? యిక్కడికి మీరు ప్రబలులరైన నక్కడికి వాఁడు ప్రబలుండు, సకల భూత తారతమ్యంబును నిజ నిజస్థానవిశేషంబుననవచ్చు, నచ్చండాంశు సుతుని వీట మేరఁ దప్పిన మాకుం దప్పనియట్ల బాధ మీకుం దప్పదు, మీరు నాషారిముఖ బర్హిర్ముఖులు జాతిఁ దలపోయ భ్రాత; లట్లయ్యుం బరంబున మీరు వారు బాధ్యబాధకతల నొందుచున్నారీతై జసంబగు తారతమ్యంబునకుం దమస్సత్త్వంబులు హేతువులు, వాని కావృతులు హేతువులు, వ్యావృతులం

క్రతువుల చరుపురోడాశాహుతులభుక్తులం బవిత్రులై యమర్త్యత మీకంటె నతిదీర్ఘకాలంబు వారు జీవించెద. రప్పావనత చూచి కదా సదా చతుర్ముఖాంశజుం డగుసుధాంశుండు గరంగి సకల రసముల కవధి యగు సుధారసంబున నాప్యాయనం బొనరించుచున్నవాఁ. డేతదర్థంబు మా కుచ్చరింపరాదుగాని వేదంబు ప్రథమకళ యనలుండు త్రావు నని చెప్పు, మఱియు నాయాకళ లాయావేల్పులకుం గ్రమంబునం జెప్పు, నింత విచారించి రుచించినట్లు నడువు; మనినఁ, గహకహ నవ్వి యద్దాసరికి సురద్రోహి యిట్లనియె. 31

మాధ్యస్థ్యంబకాక = మధ్యస్థునిమాటగా (నివృత్తపాతవాక్యముగా), వృక = తోడేలు, శరారువులయందుక = ఘాతుకమృగములలో, తిర్యక్కవు = కడుపు భూమిపై పెట్టుకొని చరించు జంతువవు, దేవయోనివి = దేవతాజన్మము కలవాఁడవు, స్థావరంబులు = ఉన్నచోటనే ఉండుప్రాణులు (చెట్లు లోనగునవి), పతంగ = పక్షి, కరణ కళేబర ఆది = ఇంద్రియములు దేహము లోనగు, ఏకాంత కత్సా (అ) వహంబు = కేవల నిందా కరము, బీభత్స = రోఁతయైన, పేయ అపేయ వివేకంబులు = త్రాఁగదగినది త్రాఁగదగనిది అనుభేదజ్ఞానములు, దురిత అవతంస = పాపములలో ఎక్కుడైనది, గీర్వాణులు = దేవతలు, జముచేత నే = యమునిచేతనే, చండాంశుసుతునివీటక = సూర్యపుత్రుని (యముని) పురమున, సౌరి ముఖ = సూర్యపుత్రుఁడు (యముఁడు) లోనగు, బర్హిర్ముఖులు = దేవతలు, తైజసంబు = తేజస్సంబంధి, ఆహృతులు = ఆహారములు, వ్యాహృతులక = భూర్భువస్సువరాది మంత్రములచేతను, చరు = అన్నము, పురోడాశ = హవిస్సు, చతుర్ముఖాంశజుండు = బ్రహ్మాంశ మునంబుట్టినవాఁడు, సుధాంశుండు = చంద్రుఁడు, ఆప్యాయనంబు = తృప్తి, ప్రథమకళ = చంద్రునితొలికళను, వేదంబుచెప్పుచుక అని యన్వయము, ఆయాకళ లాయావేలుపులకక — 'ద్వితీయాం పిబతేరవిః' ఇత్యాది.

క. చంపకు చదువుల మేము ప|ఠింపని శాస్త్రములె? మాపఠింపని శ్రుతులే?
యింప వవి నమ్మవేఁ 'బ్రథ|మాం పిబతే వహ్ని' యనెడుమా టవుఁ గాదే. 32

చదువులక = శాస్త్రోక్తులచేత, చంపక = బాధింపకుము; మేము పఠింపని - శాస్త్రములె = ధర్మములా, మాపఠింపని శ్రుతులే = మేము చదువని వేదములా, అవి = ఆశాస్త్రములు, ఇంపవు = ప్రియములు గావు, నమ్మవేని, వహ్నిః ప్రథమాం పిబతే = (అగ్ని) మొదటిచంద్రకళను త్రాగును, అనెడు - మాట = వాక్యము, అవుఁగాదే = తప్పదుగదా.

తా. — నేనును శాస్త్రములు చదివినవాఁడనే, నేనును వేదములు చదివినవాఁడనే, అవ న్నియు నాకు ప్రియముగా నుండలేదు. నీవు ఆ యమర్త్యుల గుణమును కొనియాడితివి. వారు బ్రహ్మాంశసంభూతులంటివి, ఆ చంద్రునికళలను అగ్ని మొదలుకొని గుంటిపెట్టి తినువారే గదా. వారికి దౌర్గత్య మెక్కడిది? — వ్యాఘాతాలంకారము.

మాపఠింపని శ్రుతులే = మా = మేము; కర్తృప్రథమ శక్తి(క్రియావాచక ధాతుజవిశేషణ ముతో షష్ఠీసమాస మగుటకు — "నీ చెప్పిన పద్ధతి ద్రో। ణాచార్యులు మొదలుగాఁగ నని కొల్లని వా|రై చక్కనివారలం గొ...చక్కంబెట్టువాఁడ నేఁ బాండవులక" - భార. ఇంచు — "ఇంచిన భక్తి శౌక్కరతకు...భూమిధర్మ మవ్వించువయాధిన పతికి" - శృం. నై. 6 (117). —

"ప్రథమాం పిబతే వహ్నిః" - దేవీపురాణము. వహ్ని యనెడు - "విసర్గంబున కనుకరణంబున లోపంబగు" - బాల.

మ. నిలు మోహో! మము వారి భ్రాత లనుచున్ నీవంటి, వార లృథా
శను లపూతాశులు గా రటంటి, ప్రతిపత్సోమాంశము న్గ్రోలు చుం
జ్వలనుం డం, టిఁక నొండు నిన్నడిగెదన్? సర్వాశి గాఁడా యతం,
డిలఁ దన్న్యాయము చాలు, మాకు నఘ మే? వృద్ధానుచారం బిఁకన్, 33

నిలుము=నిలువుము (ఉండుము), ఓహో=ఆశ్చర్యము! మమున్, వారి భ్రాతలు=వారి భ్రాతలము, అనుచున్, నీవు, అంటి = అంటివి, వారల్=దేవతలు, సుధా ఆశులు = అమృతభోజనులు, అపూత+ఆశులు = అపవిత్రమయిన భోజనము కలవారు, కారు అటంటివి=కారని పల్కితివి, జ్వలనుండు=అగ్ని, ప్రతిపత్ సోమ అంశమున్ = పాడ్యమినాఁటి సోముని కళను, క్రోలున్ అంటి, ఇఁకన్ - ఒండు=ఒకటి, నిన్నడిగెదన్, అతండు=ఆయగ్ని, సర్వ ఆశి=సర్వభక్షకుఁడు, కాఁడే = అయియుండలేదా, ఇలన్=భూమిలో, తత్ న్యాయము=అతని యాచారమే, మాకున్ = రక్కసులమయిన మాకు, చాలున్=ప్రమాణము, ఇఁకన్=మఱి, వృద్ధ అనుచారంబు = పెద్దలయొక్క నడవడి ప్రకారము నడుచుకొనుట, అఘమే=పాపమా (కా దనుట.)

తా.—మేము వారి భ్రాతల మంటివి, వా రమృతాశనులుగాని మావలె శవాద్యపవిత్ర భోజనులు కారంటివి. చంద్రకళలను భక్షించుటలో మొదలివంతువాఁ డయినయగ్ని సర్వభక్షకుఁడు గదా, మేమును అతని యాచారమునే యవలంబించితిమి, కావున మాయందు దోషమేమియు లేదు.

నిలుము-రూ. నిలువుము-"పిలుచు మొదలగువానికి ముత్తు పరంబగునపుడు కడవ్రాయి బహుళంబుగ లోపించు" - బాల. క్రియా. ౧౦౧. భ్రాతలు - పూర్వదేవాస్సురద్విషః" - అమ. రెండు తెగలవారును కశ్యప ప్రజాపతిసంతతి యగుటంబట్టి. సుధాశులు-"అమర్త్యా అమృతాన్ధసః"-అమ. అపూతాశులు (రాక్షసులు అపూతాశులు దేవతలు గారు.)

తే. హరికి సఖుఁడును రథమును నగు గరుడుఁడు
దొరకి నమృతంబు సురలకు మరల నిచ్చి?
యహులు కూడుగ వరమున నడిగికనఁడె?
యమృత మైనను జవుల జాత్యన్న సమమె? R.L. 34

హరికిన్=నారాయణునికి, సఖుఁడును=చెలికాఁడును, రథమును=వాహనమును, అగు-గరుడుఁడు=గరుత్మంతుఁడు, దొరకిన అమృతంబు=ఇంద్రుని ఓర్చి, తాఁదెచ్చినసుధను, మరలన్=వెండి. సురలకున్ = దేవతలకు ఇచ్చి, (తనకు), కూడుగన్ = ఆహారముగా, అహులు = పాములను, వరమునన్=వరముగా, అడిగి, కనఁడె=పొందలేదా, అమృతమయినను, చవులన్=రుచులచేత, జాతి అన్నసమమే=ఆయాజాతికి స్వాభావికమయిన యాహారముతో సమానమా (కా దనుట.)

తా.—ఎవరికిని ఏయన్నమైనను జాత్యన్నములో సమానము గాదు; అందులకు దొడ్డవాఁడైన తార్క్ష్యుఁడు ఉత్తమాన్నమయిన యమృతమును ఇచ్చివైచి బదులుగా పాములను ఆహారముగాఁ గోరుకోలేదా—అర్థాంతరన్యాసము.

గరుడుఁడు హరికి సఖుఁడైనందులకుం బ్రమాణము:—"వితానదాసవ్యజన మిత్రకేతురథాదివా హనతేయేన పురతః సేవితః శ్రుతిరూపిణా"-వి. పూ. చ. 1 (65).

చ. నిదురయుఁ గూడుఁ జోఁ జదివి, నే నిటుఁ గన్న దియేమి? యెవ్వఁడీ
చదువుల యర్థవాదపు మృష ల్విని వేల్పడు, నీవు మాయెడం
జదువులమాట లాడి కనఁ జాల వొకానొక మెచ్చు, నొక్కఁడీ
చదివిన కూర వింతచవి, చాలఁగఁ, దె మ్మను మెచ్చు దక్కఁగన్. 35

కన్నది ఏమి=అనుభవించినది ఏమియులేదు, అర్థవాదపుమృషల్ = ఉదాహరణార్థ మయిన మిథ్యాకల్పనలను, ఎవ్వఁడు వేల్పడున్ = ఎవ్వఁడును మోసపోఁడు, (నేను) మోసపోనని వ్యాత యము, చదువుల మాటలు = శాస్త్రములలోని వచనములను, కనన్=పొంద, మెచ్చు=శ్లాఘ, ఈ చదివినకూర=భోజ్యమయిన యీ చదివినదాసరి, వింతరుచి = అద్భుతమయిన రుచిగానుండును,... అను మెచ్చు ఒక్కఁడు తక్కఁగన్=అనెడు రుచి శ్లాఘ తప్ప.-వ్యాఘాతాలంకారము. (?)

"కామాతురాణాం నభయం న లజ్జా। విద్యాతురాణాం నసుఖం న నిద్రా
క్షుధాతురాణాం నరుచి ర్న కాలః। అర్థాతురాణాం న గురు ర్న బన్ధుః"

మృషల్-ప్ర-మృషా-అవ్యయము-వృథా వలె తెలుఁగున రూపసిద్ధి.

వ. అని గీష్మతి మతం బవలంబించి నిజాలాప హేళనపరుం డైన రక్కసు కుత ర్కోక్తులకుం గృష్ణస్మరణంబు నేసి, యిందులఁ బొందుపడు ప్రత్యుత్తరంబుల వీనిఁ గెలఁకిన, బుద్ధిక్షోభంబుగా నింతకంటె నేమి యబద్ధంబులు వినంబడునో, మీఁదఁ గార్యంబు గల మాకు దీనిఁ గాదనం బని లే, దని యందంబుఁ గూడుకొని, ఛందో నువర్తనపరుండై, నీచసంస్మృతికి రోసి, తన్ముఖోల్లాసంబునకు శబ్దచ్ఛలంబున నంతర్గ తంబున సుగతు నిడుకొని నీవు సర్వజ్ఞుఁడ, వేను నరుఁడ, హీనకులుండ, ననభ్యస్త శాస్త్రుండ, నీకుత్తరం బీ శక్తుండ నే, మద్వచనస్ఖాలిత్యంబులు సహించి దయచేసి నమ్మి మత్ప్రార్థనంబు గావింపుము. 36

గీష్పతిమతము=చార్వాకమతము (నాస్తికమత మనుట), కెలకినన్ = జర్చించిన, అందంబు గూడుకొని = వానితో తానును జేరి, ఛలంబునన్ = వ్యాజముచేత, సుగతున్ =బుద్ధదేవుని, సర్వ జ్ఞుఁడు=సర్వమెఱింగినవాఁడును బుద్ధుఁడును.

శా. ప్రఖ్యాతుండవు దైత్యులందు మును, పా పైనొక్క నీకా యశో
భిఖ్య న్నేనును జేర్తు, మే యొసఁగుఁ దప్పింపకన్, న్వ్రతం బొక్కఁడే
ముఖ్యంబై యొనరింతు, దాని సఫలంబు న్సేయఁగా లేవుగా?
'సఖ్యం సాప్తపదీన' మ న్మన మిత స్సాంగత్య మూహించుచున్. 37

(నీవు), మునుపు=మొదలనే, దైత్యులందున్=రక్కసులందు, ప్రఖ్యాతుండవు=ప్రసిద్ధుఁడవు, ఆపైన్=దానికి తోడుగా, నేనును, నీకా=నీకన్నవో, యశః అభిఖ్యన్=కీర్తియొక్క శోభను చేర్తున్=కూర్చెదను, మే ఒసఁగున్=దేహముయొక్క యీవిని, తప్పింపక=మానను, ముఖ్యంబై= ప్రధానముగా, వ్రతంబు ఒక్కఁడే=ఒక వ్రతమునే, ఒనరింతున్=ఆచరింతును, సఖ్యమ్ = చెలిమి, సాప్తపదీనమ్ = ఏడు [illegible] కూడ నడచిన నిష్పత్తిల్లునది; అను - మన - మితన్ సాంగత్యము=

ఒండొరులతోడి సంగతివి, ఊహించుచు తలపోయుచు, దానిన్ = ఆ వ్రతమును, సఖులంబుల్ = కూడిన దానివిగా, చేయఁగాలేవుగా = చేయలేవా (చేయుమా యనుట.)

తా.—నీవు మొదలనే రక్కసులలో కీర్తిమంతుఁడవు, నేనును నీకు ఇంకను గీర్తి కలుగు నట్లు చేసెదను; నీకు నాదేహము నిచ్చెదను గాని మానను; నేను నిత్యమును తప్పక అచరించు నట్టిది ఒక వ్రతము గలదు. అది ఈదినము జరుగునట్లు నీవు సాయపడుము. ఏడు అడుగులు కూడి నడిచినవారికి సఖ్యము కలుగు నన్న సుద్ది ప్రకారము మనకు చెలిమి కలిగినది. ఆ చెలిమిని తలంచి నాకోరికను నెఱవేర్పుమా.

'ప్రఖ్యాతుండవు' - 'ప్రతీతే ప్రథితఖ్యాత విత్తవిజ్ఞాత విశ్రుతాః'- అమ. - దైత్యులందు'- కుంభజానుఁడుదితికి సుతుఁడు కాకున్నను దైత్యుఁ డనుట "దానవాసుర దైత్యానా మైక్యమేవాభి సమ్మతమ్" - కా. క. ల. అను కవిసమయముంబట్టి.—'అభిఖ్యన్' - 'అభిఖ్యా నామశోభయోః'- అమ. 'ఒసఁగు' = వి. ఈవి. "చూచిపామాజికులు దమసొమ్ము లెల్ల । నొసఁగులుగ నైన"-ప్ర. భా. ప్ర. ౪ (౧౦౧). 'మే'-"కాయముపేరై వెలయును । మే యన నొడ లనఁగ మేను మెయి యన"- ఆం. సం. 'ముఖ్యంబు ఐ' - ఇట ఐ యనునది కలిమివాచకము గాదు, "ముఖ్యముకలిగి" అన్న నన్వ యింపదు, కావున ఐ, యనఁగా కాన్ అని గ్రహింపవచ్చును. ఉ. వాఁడురాజై (రాజుగా) ఉన్నాఁడు ఇదినాకు ముఖ్యమై (ముఖ్యముగా) చేయుచున్నాను; ఒండె - ప్రకృతత్వార్థకమును హేత్వర్థకముగా గ్రహింపవచ్చును - ముఖ్యమై=ముఖ్య మగుటంబట్టి - చూ. ప్రౌ. వ్యా. క్రియా. ౧౫. - 'సఖ్యం సాప్తపదీనం స్యాత్' అమః. - సప్తభిఃపదైరవాప్యతే=ఏడుపదముల చేత పొందఁ బడునది. "సప్తపదోచ్చారణసాధ్యమ్" అని కుమార 5 (39) టీకలోమల్లి. "పదైః" అనుపద మునకు అడుగులుపదములును అర్థముకావున ఏడు అడుగులు కూడనడచుటచేత లేక ఏడుపదములు ఉచ్చరించుటచేత అనియర్థము. 'మిథోఽన్యోన్యంరహస్యపి' అమ.

వ. అది యెద్ది యంటేని. 38

క. ఈకుఱంగటి యూకుఱుఁగుడి । వైకుంఠునిఁ బాడి వత్తు వ్రతముగఁ, దత్సే
వాకృతికడపట నశనము । నీ కౌదు, సుఖ్య మిదియ నేఁ డగుఁ దుదకున్. 39

ఈ...నిన్ = ఈ కుఱఁగటి= ఈ సమీపమందలి - ఈ కుఱుగుడి-తిరుక్కుఱుంగుడియను పేరి క్షేత్రమందలి - వైకుంఠునిన్ = నారాయణుని, వ్రతముగన్ = ప్రతిదిన నియమ ప్రకారము, పాడి= పాటచే స్తుతించి, వత్తున్ = వచ్చుచుందును, తత్ సేవాకృతి కడపటన్ = ఆ భగవంతుని కొలువు యొక్క చేతకు తుదను, నీకున్, అశనము=ఆహారము, అగుదున్, నేఁడు= ఈదినము, తుదకున్= చివరకు, ఇది యు=నీకు ఆహారము నగుటయే, ముఖ్యముగన్ = ప్రధానముగా (తప్పకుండ), అగున్.

తా.—నా ప్రతిదిన నియమము ప్రకారము ఈ సమీపపు కుఱుంగుడికిపోయి అందలి నారా యణునికి స్తోత్రములు పాడి ఆ సేవయయిన తర్వాత వచ్చి నీకు అహారము నయ్యెదను. ఈ దినము మరలి వచ్చి నీకు ఆహారము నగుట తప్పదు.

ఉ. అంచు నతండు వల్క, దరహాసితఁ జెక్కిలిఁగొట్టి లెస్స పం
డించితి వోయి దాసరి, వనిం దెరవాటులు గొట్టికొట్టి మే
న్వెంచి విరక్తి దాసరివి, నిన్నఁగదా యయినాఁడ, వీ మునుల్
గొంచెముఁ జేసి త్రాడ్గొఁటికోఁ దలపోసెదు, మెచ్చితి న్నినున్. 40

...దరహాసితన్ = చిఱునవ్వుగల వాఁడగుటతో (చిరునవ్వునవ్వుచు), చెక్కిలి = దాసరి యొక్క చెంపపయి, ...దాసరి=ఓ దాసరీ, లెస్స=చక్కఁగా, పండించితివి ఓయి = వంచించితివిరా, వనిన్=అడవిలో, తెరవాటులు = (తెరువరులను కొట్టి దోఁచుకొనుటయును), దారిదోపుళ్లను కొట్టికొట్టి=నిత్యముంగావించి, మే=దేహమును, పెంచి=బలిపించి, నిన్నుఁ గదా, విరక్తిన్=వైరాగ్యముచేత, దాసరివి=హరిదాసుఁడవు, అయినాఁడవు, ఈ-మమున్=నన్ను, కొంచెము చేసి = తేలిక పఱిచి (వంచించి), త్రాడుకొఱికికోన్ = (జంతువేదేని తన్నుకట్టిన త్రాటిని కొఱికితప్పించుకొని పాఱిపోవునట్లు) తప్పించుకొని పోవుటకు, తలపోసెదు=కోరుచున్నావు, నిన్నున్ మెచ్చితిన్.

తా.—నిన్ను నమ్మరాదు, నీవు శక్తి కలంతకాలము దార్లు గొట్టినవాఁడవు. ఈ నాఁటికి ఇది సులభజీవన మని లేనివైరాగ్యము నటించుచు దాసరివేసము వేసినాఁడవు. మోసము చేయుటకు మంచి పొందికగా మాటలు కల్పించితివి. నన్ను పరమజాగరూకుని తప్పించుకొని పోఁజూచుచున్నావు. నీకు నేను మోసపోను జుమా.

దరహాసము హేళనముచేత. చెక్కిలి గొట్టుట - లాలనచేసినట్టుగానే తన శక్తిని చూపుటకును, నోరు మూయు మనుటయు;—పండించితివి-"వంచించె ననుటకు బండించె ననఁగను గికురించె ననఁగను నేరుచుండు"-ఆం. భా. "మార్గచోరకసంజ్ఞ మనుఁ బొలపరియనఁ। దెరవాటుకాఁ డనఁ దేజరిల్లు"-ఆం. భా. "నిరంతరతాళీదళసంపుట ప్రకర కాంతారంబునం దర్థపుం। దెరవాటుల్ తెగి కొట్టి"-మను. తెరవాటు కొట్టి= తెరవాటుగా కొట్టి, "(తెరవు ఆటు)" శ. ర. తెరవు+వాటు (వైచుట=కొట్టుట) అని నేఁ దలంచెద. "వాటు దాఁకి మఱుక్క ప్రయ్యలై పడెనని। ముదిత శోకకొంగు మూసికొంచు"-పంచ. మెచ్చితిన్ నినున్=నీటక్కు నేఁ గనుగొంటి నని భా.

శా. ఏరాజ్యంబు నరుండు నోరి కడివో నీబోధ మాలించు ? నిం
కేరాజ్యంబు నరుండు బాసకయి మే నీఁ దాన యేతెంచుఁ ? దీ
పార న్నేఁ జననీమియు న్నగిడి నీవా రామియుం దెల్ల ; మే
లా రంతుల్, పలుపల్కు లంత్యకుల, యేలా చింత, లేలా వగల్. 41

ఏ రాజ్యంబునరుండు=ఏ దేశపు మనుష్యుఁడు, నోరికడి=నోటిలోని కబళము, పోన్=తప్పి పోవునట్లుగా, ఈ బోధము=ఇప్పటికి పోనిమ్మనెడి యీ యుపదేశమును, ఆలించున్ = వినును,... బాసకయి=తన ప్రతిజ్ఞను నిలుపుకొనుటకై, మేను ఈన్ = తనదేహమును ఇచ్చువాఁడై, ...తీఁపు ఆరన్=నీకు సంతోషము కలుగునట్లుగా,...చననీమియున్ = పోనీయననియు, నీవా=నీవన్ననో, రామియున్=రావనియు, తెల్లము=స్పష్టము. అంత్యకుల = కడపటిజాతివాఁడా (మాలవాఁడా), రంతుల్=రచ్చలును, పలుపల్కులు=పెక్కుమాటలును, ఏలా=ఎందులకు, చింతలు=విచారములు, ఏలా...వగలు=దుఃఖములు, ఏలా.

తా.—ఎవ్వఁడును నోటిముందటి కబళమును వదలుమన్న వినఁడు, ఎవఁడును తన ప్రతిజ్ఞ నెఱవేర్చుకొనుటకు దేహ మిచ్చువాఁడై మరలరాఁడు, నేను పోనీయ ననుటయు, నీవు పో వనుటయు నిశ్చయము. పెక్కుమాటలాడి రచ్చచేయుటచేత ప్రయోజనములేదు, నీవు ఎంత విచారించినను ప్రయోజనము లేదు, అట్లే ఎంతదుఃఖించినను ప్రయోజనము లేదు.

రంతు-"రట్టు రచ్చ రద్ది రద్దుప్పత। రంతు గోహారు గోరనఁగ వెలయు। నాఘోషణసమాఖ్య"-ఆం. భా.

తే. అనినఁ జెవిమూసి నారాయణా యటంచు
నతఁడు నను నమ్మవేఁబిశితాశి ! యొక్క-
శపథమున నమ్ము మని వాఁడు సమ్మతింప
వేనవే ల్సత్యములు వల్కి- వినకయున్న. 42

అనినన్=రక్కసుఁ డన్నయామాటకు, చెవిమూసి=(వినఁగూడనివి ఇంక నేమి పల్కునో యని) చెవులు మూసికొని, నారాయణా అటంచు=ఆదురుక్తి విన్నపాపము పోవుటకై నారాయణ నామోచ్చారణముచేసి, అతఁడు=ఆ దాసరి, పిశితాశి=ఓయిపొలదిండీ, నను, నమ్మవేన్ = నమ్మని యెడల, ఒక-శపథమునన్=ఒట్టుచేత, నమ్ముము అని, వాఁడు=రక్కసుఁడు, సమ్మతింపన్=ఒప్పుకొనఁగా, వేనవేల్ = వేలకొలఁది, సత్యములు, ప్రమాణములు, పల్కి-, వినక యున్నన్ = ఆ ప్రమాణములకు రక్కసుఁడు ఒప్పుకొనకుండఁగా, (అని యనంతరమున కన్వయము).

ప్రథమపాదమున ప్లుతయతి. 'నమ్మవేఁబిశితాశి' - ఏనిశబ్దము నికారమునకు అచ్చేని హల్లేని పరమైనప్పుడు లోపంబు వైకల్పితంబు;- రెంటను లోపమున కుదాహరణములు.

"ఎందే డెందము కందళించు రహిచే నేకాగ్రత న్నిర్వృతిన్ ।
జెందుం గుంభగతప్రదీపకళికా శ్రీదోఁపనెందెందుఁ బో ।
కెందే నింద్రియముల్ సుఖంబుగను నాయింపే పరబ్రహ్మమా ।
నందో బ్రహ్మ యటన్న ప్రాఁజదువు నంతర్బుద్ధి నూహింపుమా."-మను.

పిశిత=మాంసమును-ఆశి=తినువాఁడు.

"శపనం శపథః పుమాన్," "సత్యం శపథతథ్యయోః"-అమ. "వేనవేలు... వేలు+వేలు. పెక్కువేలు. 'వేనవేలు మస్తకములు వేనవేలు।కన్నులును వేనవేల్నాలుకలును గలుగు। మూర్తి ని'- హరి. పూ. ౭ ఆ శ. ర.

ఉ. ఎవ్వనిచూడ్కిఁజేసి జనియించు జగంబు, వసించు నిజ్జగం
బెవ్వనియందు, డిందు మఱి యెవ్వనియం దిది, యట్టి విష్ణుతో
నివ్వల నొక్కవేల్పు గణియించిన పాతకి నౌదు నేఁడ నే
నెవ్విధినైన ని న్గదియనేని, యన న్విని బంధ, మూడ్చినన్. 43

నేఁడ=ఈదినమే, నేను, ఎవ్విధినైనన్=ఏవిధానమునఁగాని, నిన్, కదియనేని=చేరనైతినా, ఎవ్వని చూడ్కిఁజేసి = ఏ విష్ణువుయొక్క కటాక్షముచేత, జగంబు = లోకము, జనియించున్ = పుట్టునో, ఇజ్జగంబు=ఈ।లోకము, ఎవ్వనియందున్=ఏ విష్ణువునందు, వసించున్ = స్థితినొందునో, మఱి=పిమ్మట, ఇది = ఈలోకము, ఎవ్వనియందున్ = ఏ విష్ణునియందు, డిందున్ = లయించునో, అట్టి విష్ణుతో = సర్వవ్యాపకుఁడైన యా విష్ణుదేవునితో, ఇవ్వలన్ = తదన్యుఁడయిన, ఒక్క వేల్పున్=ఒకదేవతను, గణియించిన పాతకిన్=లెక్కపెట్టిన పాపాత్ముఁడను, ఔదున్=అగుదును, అనన్=అని దాసరి శపథముపల్కఁగానే, విని=రాక్షసుఁడు ఆలకించి, బంధము=కట్టును, ఊడ్చినన్=విప్పివైవఁగా (అవతలి కన్వయము).

"తా.—నేను ఏవిధానమైనను ఈ దినము మరల నీ కడకు రాకపోయితినా 'సృష్టిస్థితిలయ కారుఁడైన విష్ణువుతో వేఱువేల్పును సాటి చేసినపాపానం బోదును" అని యాదాసరి శపథము

పల్కఁగా, రక్కసుఁడు దానికి ఒప్పుకొని అతనికట్లను విడిచి వైచెను.—ఇందు విష్ణువునకు మఱియే వేల్పును సాటిగాఁ డని వైష్ణవుఁడయిన యీ దాసరియొక్క భక్తియు అయ్యనతో ఒండొక వేల్పును సాటిసేయుట కన్న మహాపాతకము లే దనియు స్పష్టపడుచున్నది.

చ. అతఁడు తదల్పపాపఫల మందుట సుంకము దీఱి పోయి, త
చ్ఛతదళపత్త్రనేత్రునకుఁ జాఁగిలి మ్రొక్కి, రణద్విపంచి యై,
స్తుతికలితప్రబంధములఁ జొక్కఁగఁ బాడి, యసత్యభీభర
ద్రుతగతి వచ్చి, రాత్రిచరుతో వ్రతపూర్తి గతార్తి నిట్లనున్. 44

అతఁడు=ఆ దాసరి, తత్...టన్-తత్=ఆ బంధన మనెడి-అల్పపాప ఫలము=లఘుదురితము యొక్క కార్యమును (తన పాప శేష లేశముయొక్క ఫలమైన యీ బంధనమును), అందుటన్ = అనుభవించుటచేత, సుంకము = (భగవత్సేవకై నాఁడుకలిగిన) ప్రతిబంధకము, తీఱి = తొలఁగి, పోఁగా, పోయి=తానేగి; త...నకున్-తత్ = ఆ (కురుంగుడిలోని) - శతదళపత్త్ర నేత్రునకున్ = కమలాక్షుఁడైన శ్రీహరికి, చాఁగిలి మ్రొక్కి=దండప్రణామ మాచరించి, రణత్ విపంచి=మ్రోయుచున్న వీణకలవాఁడై, స్తుతి కలిత ప్రబంధములన్=స్తోత్రములతోఁ గూడిన పాటలను, చొక్కఁగన్ = శ్రీహరి ఆనందించునట్లు, పాడి = గానము చేసి, అస...తిన్ - అసత్య=అనృతమువలని-భీ=భయముయొక్క - భర=భారము చేతనయిన - ద్రుత=శీఘ్రంపు - గతిన్ = నడకచేత, వచ్చి=(రక్కసునికడకు) ఏతెంచి, వ్రతపూర్తిన్ = వ్రతముయొక్క నెఱవేఱుటచేత, గత ఆర్తిన్= పోయిన పీడచేత, ఇట్లు అనున్.

తా.—ఆ దాసరికి ఏ పాపలేశము శేషించియుండెనో దానిఫలమే ఆ బంధనము, తదనుభవము చేత ఆ పాపలేశము తీఱిపోయినది, అంతట నాతఁడు తటాలున కురుంగుడికి పోయి విష్ణుదేవుని కీర్తనలు ఆయన మెచ్చునట్లు పాడి, అసత్యదోషము తనకు తగులక యుండునట్లు వడివడిగా రక్కసుని కడకు వచ్చి తన వ్రతము పూర్తియైన సంతోషముచేత వానితో నిట్లు వక్కాణించెను.

అల్పపాప-పాపము ఫలానుభవముచేతనేని తపస్సుచేతనేని క్షయింపవలయును. బహుజన్మ సంచిత మంతయు దాసరికి భగవత్సేవచేత నశించినది. ఇంచుక శేషము ఇంకను ఉన్నందున తత్ఫలముగా ఆ బంధనము సంప్రాప్తించినది. దాని ననుభవించినందున ఆ శేషముకూడ తీఱిపోయినది. అంతట నాతఁడు పోయి భగవంతుని స్తోత్రములు ఆయన హృదయమునకు పరమానంద మగునట్లు పాడి అసత్యదోషము తనకుం దగులకుండునట్లు వడివడిగా రక్కసునికడకు వచ్చి తన వ్రతము పూర్తియైన సంతోషముతో నిట్లు వక్కాణించెను.

చొక్కఁగన్-ఈతఁడు పాపశేషకృతమైన యీ ప్రతిబంధకము తీఱిన మహాసంతోషముచేత నిత్యముకన్న రసోత్తరంగముగాఁ బాడినందున. అసత్యభీ - మాట తప్పినయగౌరవము గాదు, మఱియేమన, హరితో నితరదేవతను సాటిచేయు పాతకము, కావుననే 'భర'ము, 'భరము' వలననే కావడి మోచువానివలె వడిగానడచుట.

ఉ. నీ చెఱఁ బాసి, పోయి రజనీచర, చక్రిభజింప, ముక్తి పొం
దే చెర, యే చెఱం దవులనే, నిఁక, నుండఁగఁ జూడు పంచుచో
నేచరణంబు లేయుదర మేయుర మేశిర మేకరంబు, లీ
వా చరణంబు లాయుదర మాయుర మాశిర మాకరంబులున్. 45

[illegible]=[illegible] రాత్రించరి (రక్కసుఁడా), ఏ చెంతన్=ఏ సందినుండి, పాపి=ఎదరికి [illegible] [illegible], చక్రిన్=హరిని, భజింపన్=సేవింపఁగా (వాని), ముక్తి పొందు=మోక్షము దక్కను, [illegible] [illegible] [illegible], [illegible], [illegible], ఏ చెంతన్=ఏ నిర్బంధమునను, [illegible]=దిక్కునకు, సంచుచోన్=నన్ను కట్టుబడలించి పంపుదవను, ఏ చరణంబులు=ఏ పాదములు, ఏ ఉదరము=ఏ కడుపు, ఏ ఉరము=ఏ రొమ్ము, ఏ కరంబులు=ఏ చేతులు, (ఉండినవో), అట్లు, ఆ చరణంబులు...ఉంతఁగన్ కూడు=సరిగానుండఁ జూచుకొమ్ము.

తా.—నా వ్రతము నెఱవేఱినది, నాకు ముక్త్యనుభవము చేకూడినది. ఇఁక నాకు దేహ భయము లేదు. నావలన ఏ మాయయు లేదని నీవు పంపునప్పుడు ఎట్లుండినవో నా యవయవము లను అట్లుండఁ జూచుకొమ్ము.—వృత్త్యను ప్రాసము.

తే. అనినఁ దత్సత్యమునకు నేత్రాంబు లురులఁ
బ్రమద పులకితగాత్రుఁడై పాఱు టసుర
యినుని మధ్యందినపుటెండ దనదు పెద్ద
బట్టతల మించఁ బ్లవుఁ జేరఁ బాఱు తెంచి. 46

అనినన్=ఇట్లు దాసరి చెప్పఁగా, పాఱుటసుర=ఆ బ్రహ్మరాక్షసుఁడు, తత్ సత్యమునకున్=ఆ దాసరియొక్క ప్రతిజ్ఞానిర్వాహణమునకు, నేత్రాంబులు=ఆనందబాష్పములు, ఉరలన్=రాలుచుండఁగా, ప్ర...డు-ప్రమద=హర్షముచేత-పులకిత=గగుర్పొన్న-గాత్రుఁడు=దేహముకలవాఁడు, ఐ, ఇనుని మధ్యందినపుటెండ=సూర్యుని మధ్యాహ్నపు టాతపము, తనదు పెద్దబట్టతలన్=వెంద్రుకలులేని తన పెద్దశిరోభాగమందు, మించన్=మెఱయుచుండఁగా, ప్లవున్=మాలవానిని, చేరన్=కలయుటకు, పాఱు తెంచి=పరుగునవచ్చి. (పైకన్వయము).

తా.—దాసరి యిట్లు చెప్పఁగా, అతనిసత్యమునకు ఆ బ్రహ్మరాక్షసి ఆనందబాష్పములు కురియుచు ఒడలెల్ల గగుర్పొని తన పెద్దబట్టతలపై మధ్యాహ్నపుమిడియెండ మెఱయుచుండ, ఆ దాసరింగూడుటకు పరుగున వచ్చెను.

పాఱుటసుర=(పాఱుఁడు+అసుర); "పాఱుఁడనఁ బుడమివేల్పన బాఁపఁ డనఁగ। జన్నిగట్టన విప్రుండు జగతిబరఁగు." ఆం. సం. వృత్తియందు డుజ్లు పోఁగా పాఱు శేషించును. "పాఱువాఁడు," తర్వాత కర్మధారయ టుగాగమముచే "పాఱుటసుర."

ఉ. కొండయుఁబోలె భక్తి వల గొంచునె, వాఁడు నిజద్రుమభ్రమీ
హిండన వ్రాలుపాకలపు టేనుఁగుఁబోలె, నొస లత్తదంఘ్రులం
దుండ, రొద న్మహాగిరులు హోరనఁ, బ్రస్తుతి వ్రాలి, దంష్ట్రికా
దండము లెత్తి పట్టెన పదం, బొకఁ డొక్కఁడ నెత్తిఁ జేర్చుచున్. 47

వాఁడు=ఆ రక్కసుఁడు, కొండయుఁబోలెన్=తానొక కొండయోయనునట్లు, భక్తిన్=ప్రపత్తితో, వలగొంచునె=(దాసరికి) ప్రదక్షిణము సేయుచునే, నిజ...నన్-నిజ=తనయొక్క (తన్నుఁగట్టియున్న) ద్రుమ=వృక్షమునందు (వృక్షముక్రింద)-భ్రమీ=బవిరిగా-హిండనన్=తిరుగుటచేత, వ్రాలుపాకలపు ఏనుఁగువోలెన్=పడెడు పాకలవ్యాధియుక్తమైన యేనుఁగువలె, నొసలు=తనఫాలము, తత్ అంఘ్రులందున్=ఆ దాసరియొక్క-అంఘ్రులందున్=పాదములందు,

[illegible]

[illegible] ప్రస్తుతిన్ = స్తోత్రములో [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] (ఉరుము), [illegible]

'భ్రమి' అని ఈకారాంతము. "భ్రమిః స్త్రీ. (భ్రమ్+ [illegible]), 'భ్రమణే భ్రమః' ఇత్యమరః, 3 ౹ ౩ ౹౹ భ్రమీ ఇతి భరతః ౹౹ (ముద్దలాకారగతిః)" అని శాబ్దికాంతికము. "వలగొను-దే. స. క్రి. (వలము+కొను) ప్రదక్షిణించు. 'వ. యథోచిత ప్రకారంబున వీడుకొని వల గొని మగిడిరి." సం. 'కృష్ణం కృత్వా ప్రదక్షిణమ్.' భార. ఉద్యో 3. ఆ. ౯. ర. "గదాహతికి నాత్మఁగొంకక యెదిర్చి రాఁగా నిదా౹ గదా యనుచుఁ ద్రిప్పిరాక్షసుఁడు వైచె గాఢభ్రమీ౹ నదత్కనక కింకిణీనటనజాగ్రదుగ్రార్భటీ౹ వదావదమహాగుహావలభి యైనకూలంబునన్" మను. "లోలైరరిత్రైశ్చరణైరి వాభితో౹ జవాద్విజస్తీభి రసా సరి జ్జనైః౹ నాభిః ప్రతేరే పరితః ప్లవోచిత భ్రమీనిమీ ల్లలనావలమ్బితైః౹" మాఘ. 2 (71) ["భ్రమీ=భ్రాన్తిః" అని మల్లి. టీక.] "నాసలు నెన్నొసల్ నుదురు నెన్నుదు రనంగఁ దనరు ఫాలంబు." ఆం. సం.— "అఙ్ఘ్రీ ర్నా పాదమూలయోః" మేదిని.—"ఒప్పు ధ్వని పేళ్లు రొద యన నులివునాఁగ" ఆం. సం. 'భ్రమాహిండని' అనుపాఠమున ఆహిండన -(ఆ+హిణ్డ) - "హిణ్డస్తే చ పథా రాత్రౌ" హలాయుధః; - చూ. పీఠికలో "హిండిత".

శా. ఈసర్వంసహ దేవదానవమహీభృన్మౌనివాచాతప
శ్శ్రీసర్వస్వము నేతదన్యకృతులం జెప్పంబడు, న్ఘోర మౌ
నీసత్యం బురరీకృతాంత, మిల నెం తే వృద్ధనై మంటి నే,
నాసత్యం బిఁక నిన్నుఁబోలెఁ గృతసంధా ధూర్వహుల్ లేమికిన్. 48

ఈసర్వంసహన్ = ఈభూలోకములో, దేవ...ము-దేవ = దేవతలయు-దానవ = అసురులయు-మహీభృత్ = భూపతులయు-మౌని = తపస్విలయు-వా...ము-వాచా = వాగ్రూపమయిన-తపః = వ్రతముయొక్క-శ్రీ = సమృద్ధియొక్క-సర్వస్వము = సకలధనంబును, ఏ...లన్-ఏతత్ = ఈశరీరదానము కంటె-అన్య = వేఱయిన-కృతులన్ = పనులయందు, చెప్పంబడున్ = ప్రశంసింపఁబడును, ఘోరము ఔ నీసత్యంబు = ఇంతదారుణమైన (అనఁగా శరీరప్రదానరూపమయిన) నీ ప్రతిజ్ఞ, ఉరరీకృత అంతము = అంగీకరింపఁబడిన (నెఱవేర్పఁబడిన) నిశ్చయముకలది (నిశ్చయముగా నెఱవేర్పఁబడినది), నేన్, ఎంతేన్ = మిక్కిలి, వృద్ధను ఐ = ముసలివాఁడనై, మంటిన్ = జీవించియున్నాను, ఇఁకన్, నిన్నున్, పోలు...న్-[illegible] దొరయునట్టి-కృత = చేయఁబడిన - సంధా = ప్రతిజ్ఞయొక్క-ధూర్వహుల్ = సాధకులు, లేమికిన్ = లేనందుకు, నాసత్యంబు = నా ప్రతిన.

[illegible]

యంబును దానికి ముందుండు [illegible]

ఈ పద్యమున తృతీయపాదమున నిత్యయతి.—"[illegible] బ్రశబ్దముతో నడిచిన పూర్వ పదముతుది ప్రాయికి న। చ్చెనను వ్యంజనవర్ణం। బైన రచింపుదురు నిత్యయతు లనుచుఁగవుల్." అప్పకవి. ఇందువలన నిట వ్యంజనయతి చేయఁబడినది.

చ. ఇతరులు నీకు నీడె మఱి? యీధృతి, నీస్మృతి, నీఋతేరిత
స్థిరగతి, నీమురారిపద సేవన జీవనవన్మతిఁ, సమా
దృత కలగాన సింధు లహరీ ప్లవన ప్లవభావ భా గురు
శ్రుతి తత బద్ధ తుంబికిఁ గురుంగుడినంబి కృపావలంబికిన్. 49

మఱి=మఱియును, సమా...కిన్-సమా దృత=మిక్కిలి ఆదరింపఁబడిన-కలగాన=తియ్యని పాటయనెడు-సింధు=సముద్రముయొక్క-లహరీ=అలలయందు (అలలను)-ప్లవన=ఈఁదిదాఁటుట యందు-ప్లవభావ=తేపతనమును - భాక్=పొందియున్న - ఉరు=శ్రేష్ఠమైన - శ్రుతి=నాదము (లేక సుతి) కలది యగునట్లుగా - తత=వీణయందు - బద్ధ=కట్టఁబడిన - తుంబికిన్=సొరకాయగలవానికి, కురుం...కిన్-కురుంగుడి=కురుంగుడియనెడి క్షేత్రమునందలి-నంబి=భగవంతునియొక్క - కృపా= కరుణను - అవలంబికిన్=పట్టుకొనియుండు వానికి, నీకు, ఈ ధృతిన్=ఈ ధైర్యమునందును, ఈ స్మృతిన్=ఈజ్ఞప్తియందును, ఈ...తిన్-ఈ-ఋత=సత్యమయిన-ఈరిత=భాషితమునందు - స్థిత= నిలుకడగల-గతిన్=చరిత్రమందును,ఈ-మురా...తిన్-మురారి-శ్రీహరియొక్క-పద=చరణముల యొక్క-సేవన=కొలువనెడు-జీవనవత్=బ్రదుకుగల-మతిన్=బుద్ధియందును, ఈడె=సమానులా.

తా.—నీవు మధురమయిన హరిస్తోత్ర గాన సముద్ర పుటలలను దివ్యనాద ప్రదముగా తుంబి కట్టిన నీ వీణయనెడి తెప్పచేత దాఁటుచున్నావు; కురుంగుడి భగవంతుని కరుణ నీకు పట్టుగొమ్మగా నున్నది, అట్టి నీకు ఈ ధైర్యమందు, ఈ జ్ఞప్తియందు, ఈ మాటనిలుకడయందు, శ్రీహరిసేవనమే పరాయణమైన యీ బుద్ధియందును సాటి యెవ్వరును లేరు.—వ్యతిరేకాలంకారము.

'ధృతి ర్ధారణధైర్యయోః,' 'సత్యం తథ్యం ఋతం సమ్యక్,'- అమ. "పప దీరితాః ఖలు లగ న్నిగిరః" మాఘ 9 (69). "తేన వా గపరుషా పరుషాక్షర మీరితా" రఘు. 9(8)-'మధురైవ వాగు క్తేతిఫలితార్థః' అని మల్లి. పా. 'పదసేవన సేవనవన్మతిన్' = పదసేవయొక్క పట్టుటకలదైన (అనఁగా పదసేవను చేర్చికట్టినదైన) మనస్సునందు.

'అభ్యుత్తా పాదతాబ్బతో'-నాహా. "తత్ర తనుత్వమే వా నిరూప్యా పరిత్తి త్రిభావ్యం," 'ఉరు పరతు ప్లవు కోలు,'-అను. "ప్రకమక్రమావృద్ధు క్రమావే హ్రస్వమాత్రకః పా క్రమః సంయుక్తేయా స్వరావయవంతుఁడా," - అని సంగీతశాస్త్రము. 'తాం విలాదికం పాద్యమ్,' 'మున్ప్రకృతా యాయకేపమే' - అను.

తే. అనిన నాతనిఁ గౌఁగిట నునిచి పలికె
వ్రత మొనర్చించి తని భాగవతవతంస
మోయి రజనీచరేంద్ర నీ యురుకృపాక
టాక్షమునఁ జేసి ధన్యుఁడ నైతి ననఘ. 50

అనినన్ = రక్కసుఁడిట్లు పలికినంతట, భాగవతవతంసము = విష్ణుభక్తశేఖరుఁడయిన దాసరి, అతనిన్ = ఆ రక్కసుని, వ్రతము ఒనర్పించితి = నా వ్రతమును చేయించితివి, అని, కౌఁగిటన్ ఉనిచి = కవుంగిలించి, పలికెన్ = ఇట్లు వచించెను, ఓయి, రజనీచరేంద్ర = ఓయి రాక్షసోత్తముఁడా, అనఘా = పాపరహితుఁడా, నీ... చేసి-నీ = నీయొక్క-ఉరు = ఎక్కుఁడైన-కృపా = కరుణతోడి-కటాక్షమునఁ జేసి = కడగంటి చూపువలన, ధన్యుఁడన్ = కృతకృత్యుఁడను, ఐతివి.

తా.—రక్కసుఁ డిట్లు పలుకఁగా, దాసరి "ఓయి అసురవరేణ్యుఁడా, అనఘుఁడా, నీవు ఈ దినము నా వ్రతమును నెఱవేర్పించితివి. నేను నీ యత్యంత దయాపూర్ణ కటాక్ష వీక్షణముచేత నా పని నెఱవేర్చుకొంటిని," అని పలికెను.

"పుంస్యుత్తంసావతంసౌ ద్వౌ కర్ణపూరేతు శేఖరే"-అను. "భువి దివి నీవలనఁ బొడమెఁ బురుష వతంసా" అని యుండుటచేత 'భాగవతవతంసుఁ డనియుం జెప్పనొప్పు.—"చేతవిధక్త్యర్థక వర్ణకంబులకును వణనవర్ణకంబునకును తఱచుగ చేవి అనుప్రయుక్తంబగు"-ప్రౌ.వ్యా. కార.౪.

ఉ. బాసలు బండికండ్లు, మఱి ప్రాణభయంబున లక్ష సేసినం,
గ్రాసము కృచ్ఛ్రలబ్ధ, ముడుగ న్వసమే? యిది నీక చెల్లె, నో
భూసురవంశ్య, పుణ్యజన పుణ్యజనాంకము దావకీనమే
పో, సమకూరెడిం గులము పొత్తున దైత్యులకెల్ల నంకతన్. 51

బాసలు = ప్రతిజ్ఞలు, బండికండ్లు = నిలుకడ లేనివి, మఱి = అటుపైని, ప్రాణభయంబునన్ = తన ప్రాణముపోవు నను భయముచేత, లక్ష = లక్ష ప్రమాణములు, చేసినన్ = (ఆ మనుజుఁడు) చేసి నప్పటికిని, కృచ్ఛ్రలబ్ధము = క్లేశముచేత పొందఁబడినదైన, గ్రాసము = ఆహారమును, ఉడుగన్ = విడుచుట, వసమే = శక్యమా, ఇది = ఇట్లు దొరకిన యాహారమును వదలుట, నీక = నీకే, చెల్లెన్ = పొసఁగినది, ఓ భూసురవంశ్య = ఓయి బ్రాహ్మణకులమున జనించినవాఁడా, పుణ్య... ము - పుణ్యజన = రాక్షసులయొక్క - పుణ్యజన అంకము = పుణ్యములనెడి పేరు, తావకీనమే పో = నీదే సుమా, కులము పొత్తునన్ = జాతియొక్క యుమ్మడిచేత, దైత్యులకెల్లన్ = రాక్షసులకందఱకును, అంకతన్ = పేరుగా, సమకూరెడిన్ = కలిగినది.

తా.—ప్రతిజ్ఞలను నమ్మవచ్చునా? ఆమనుజుఁడు ప్రాణము తప్పించుకొనుటకై లక్ష ప్రమాణములైనను, చేసినను, వానిని నమ్మి క్లేశముచే దొరకిన యన్నమును వదలుకొనుదొడ్డవాఁడు కలఁడా. నీవు ఒక్కఁడవే అతిపుణ్యాత్ముఁడవు. బ్రాహ్మణవంశమందు జనించినమహాత్ముఁడా, పుణ్యజను

అట్టి ఖ్యాతి కలిగిన పేరు పెద్దొక్కడిదే సుమా. నీయూలముగా కులమునుద్ధరించి వారికిని పేరుకలిగినది. నీయంతపుణ్యాత్ముడు లేడని భా. —విరుద్ధలక్షణచే ప్రసిద్ధమయిన పుణ్యజనశబ్దమునకు యోగముచే పుణ్యులయినజనులు అని అన్యార్థకల్పన చేసినందున విరుద్ధ్యాలంకారము తదుత్థాపిత మైన యుత్ప్రేక్షయు.

"యాతుధానః పుణ్యజనో నైరృతో యాతురక్షసీ" అమ. బండికండ్లు - బండిచక్రములు తిరుగుడుపడుచుండును గాన అపదమునకు నిలుకడలేనివి యని యర్థము గలిగినది. - రూపకాలంకారము. అంకము=చిహ్నము (పేరును చిహ్నమేగావున ఇట పేరు అర్థము.)

చ. కడుపు మహాక్షుధ న్నకనకంబడ న న్గృతకృత్యుఁ జేయఁ బో
విడిచితి, వేము జాత్యముగ వేధ విధించిన కూడు మీకు, నీ
యొడ నొకకీడు గల్గ, దిఁక నే మనిన, న్మఱి నీకు నాన సూ,
బడలిక దీఱ నిత్తనువుఁ బారణసేయుము మైత్రి గల్గినన్. 52

(టీ) కడుపు, మహాక్షుధన్=పేరాఁకటిచేత, నకనకంబడన్=వాడిపోపుచుండఁగా,నన్=నన్ను, కృతకృత్యున్=(నేను) చేయవలసినహరిభజనను చేసినవానినిగా, చేయన్=చేయుటకై, పోన్=పొమ్మని, విడిచితివి, ఏము=మనుష్యులమైనమేము, మీకున్=రక్కసులరైనమీకు, జాత్యముగన్=జాత్యుచితముగా, వేధ=బ్రహ్మ, విధించినకూడు=నియమించినయాహారము, ఈయెడన్=ఈవిషయమందు (అనఁగా మమ్ము భక్షించుటయందు), ఒకకీడుగల్గదు = మీకేపాపముగాని సంభవింపదు, ఇఁకన్ = ఇట్లుసేయక, మఱి ఏమనినన్ = అందులకు విపరీతముగా నీవేమిపలికినను, నీకున్ ఆనసూ=అట్లు పలుకవలదని నీకు నాయొట్టుసుమా, మైత్రికల్గినన్=నీకు నాయందు చెలిమి కలదేని, బడలికతీఱన్ = నీయలపుపోవునట్లుగా, ఈతనువున్ = ఈనాదేహమును, పారణచేయుము = భుజింపుము.

"అశనాయా బుభుక్షా క్షుత్" - అమ. "భాగురి మతే టాపి క్షుధా చ"-అని రామాశ్ర. "స్రష్టా ప్రజాపతి ర్వేధా విధాతా"-అమ. ఆన-ప్ర. ఆజ్ఞా. సూ=సుమా. "పారణావిధిః=అభ్యవహారకర్మ" మల్లి. కుమార. 5 (22).

క. ఈమాట న్బొరపొచ్చెము । లేమికి నీశ్వరుఁడ కరి నిలింపవిరోధీ,
నామెయి మేదోమయ దృ । ప్తామిషములు మెసవు మన్న, నతఁడను నార్తిన్. 53

ఈమాటన్ = నేను పల్కిన యీవచనమందు, పొరపొచ్చెము = కపటమేమియు న్యూనతయేమియు, లేమికిన్=లేనందునకు, ఈశ్వరుఁడె=భగవంతుఁడె, కరి=సాక్షి, నిలింపవిరోధీ=ఓయి సురవైరీ (రక్కసుఁడా అనుట), నామె...లు-నామెయి=నా శరీరమందలి-మేదోమయ=మెదడు నిండుగాఁగల-దృప్త=క్రొవ్విన-ఆమిషములు=మాంసములను, మెసవుము=భక్షింపుము, అన్నన్=అని దాసరి చెప్పఁగా, అతఁడు=రక్కసుఁడు, ఆర్తిన్=దుఃఖముతో, అనున్=ఇట్లుపలికెను.

తా.—"ఓ రక్కసుఁడా, నామాటలో కపటముగాని లోపముగాని లేనందులకు-అనఁగా-ఈమాట నేను త్రికరణశుద్ధిగా చెప్పినందులకు భగవంతుఁడే సాక్షి. కావున నీవు నా దేహమునందు సమృద్ధిగా నున్న మెదడును క్రొవ్వినమాంసములను భక్షింపుము."- అని దాసరి చెప్పఁగా, రక్కసుఁడు దుఃఖముతో నిట్లు పలుకుచున్నాఁడు.

"శ్యామలవర్ణంబుపాటియు మర్యాదఁ బరఁగుచునుండుమ కరి యనంగ"-ఆం. భా. "క్రాంతిరిమ్యా ద్యసద స్వర్గిణశ్చ నథశ్చరాః"-త్రికాండశేషము.—"పిశితం తరసం మాంసం పలలం క్రవ్య మామిషమ్"-అమ.

శా. ఎట్టూ? యి ట్టగునయ్య పల్క దయలే? కిన్నాళ్లు నీకూడె యీ
పొట్టం బెట్టి, మహాఘలబ్ధిఁ దనువుం బోషించి, యెన్నాళ్ల కే
నెట్టే నొక్కతపస్వి యొక్కవ్రతి రాఁడే, చూడఁడే, తత్కృపన్
బుట్టు న్నీఁగెద దీని, నా నొదవి, యో పుణ్యాత్మ యిట్లంటివే! 54

ఎట్టూ=ఏమంటివి, ఇట్టు దయలేక పల్కన్, అగునయ్య=తగునఁటయ్యా, ఇన్నాళ్లన్=(జన్మప్రభృతి) ఇంతకాలంబును, ఈకూడె=ఈనరమాంసాహారమునే, ఈపొట్టన్=ఈ (పాడు) కడుపులో, పెట్టి, మహత్ అఘలబ్ధిన్=గొప్పపాపముయొక్క సంప్రాప్తిచేత (మహాపాపము చేసి), తనువున్=ఈ దేహమును, పోషించి=పెంచి, ఎన్నాళ్లకేని=ఎంతకాలమునకైనను, ఎట్టేని=ఏకారణమునవైనను, ఒక్క-తపస్వి=ముని, ఒక్క-వ్రతి=వ్రతస్థుఁడు, రాఁడే=(ఈదారిని)రాఁడా, చూడఁడే=నన్ను కటాక్షింపఁడా, తత్ కృపన్=అతని కనికరముచేత, దీనిన్ పుట్టున్=ఈరాక్షసజన్మమును, నీఁగెదన్=తొలఁగించుకొనెదను. నాన్=అని నేను ఆశించియుండఁగా, ఒదవి=వచ్చియు, ఓపుణ్యాత్మ=ఓయిధర్మాత్ముఁడా, ఇట్లు అంటివే—ఈవిధముగా వచించితివే.

తా.—అయ్యా పుణ్యాత్ముఁడా, నీ వట్లు చెప్పఁగూడదు; నేను పుట్టినప్పటినుండి ఈ నరమాంసమే ఈ పొట్టకు పెట్టి దేహమును పెంచి మహాపాపము సంపాదించి, పిమ్మట అందులకు దుఃఖితుఁడనై ఏనాఁటికైనను ఒక మహామునియో, వ్రతియో, ఎవరో ఒక మహాపురుషుఁడు ఈదారిని రాఁడా, అతనికరుణాకటాక్షముచేత ఈజన్మమును తొలఁగించుకొందును గాక అని చిరకాలము ఆసించుకొని వేచియున్నందులకు, నీవు వచ్చియు ఇట్లు నన్ను భుజింపు మని పల్కితివే! అట్లు పల్కకుము మహానుభావుఁడా.

ఎట్టూ... ఈపాఠము శ. ర. మందువ్యాఖ్యాతము. దీనికి ఆమ్రేడితమందు "ఎట్టెట్టూ" అని రూపమనియు అందున్నది—నీఁగెదన్-నకారాది-పీఠికను చూ. ఎన్నాళ్లు-(ఎన్ని+నాళ్లు), చూ. ప్రౌ. వ్యా. సమా. ౩౬.

క. మీవంటి భాగవతులుం। బావనులుగఁ జేయ రేని మఱిగతి యేదీ
మావంటివారి కిఁక మా। యేవము వెనుకటిది చూడ కీక్షింపు కృపన్. 55

మీవంటి భాగవతులున్=మీబోఁటి వైష్ణవులుగూడ, పావనులుగన్=పవిత్రులనుగా, చేయరేని=చేయనియెడల, మఱి=పిమ్మట, మావంటివారికిన్, గతి ఏదీ=దారియెక్కడిది, ఇఁకన్, మా ఏవము వెనుకటిది=వెనుకటి మా హేయవృత్తిని, చూడక=గణింపక, కృపన్=దయతో, ఈక్షింపు=చూడుము (దయచేసి నన్నుం గడతేర్పు మనుట).—కావ్యార్థాపత్త్యలంకారము.

భాగవతుఁడు - భగవంతునియందు భక్తుఁడు. పావనులు = ఇతరులను పవిత్రులనుగా చేయువారు అని దీనికి వాచ్యార్థము. తాను పవిత్రుఁడు గాక ఒరులం బవిత్రీకరింప నేరఁడు గావున, పావనుఁడు పవిత్రుఁడే, కాఁబట్టి పవిత్రార్థమందు ఇచట ప్రయుక్తము.-ఏదీ - "నీకుఁ బౌరుష మేదీ" - భార. ఉద్యో. ౪. ఆ. శ. ర. వంటి—"మావంటివైరి కావలికెల్లన్। మీవంటి గృహస్థుల" - మను. ఏవము-రూ. ఏవ.

తే. స్వధితియైనను ద్విజుఁ దిన్న శస్త్రమైన
సరియకాఁ గాంచనము చేయుఁ బరుసవేది,
యీయసాధారణన్యాయ మెన్నవలదె
మాదృశులచోటఁ గదియు భవాదృశులకు ? 56

పరుసవేది = స్పర్శవేధి (యను రసవిశేషము), స్వధితియైనను = యజమానుని క్షురముపైనను, ద్విజుఁ = బ్రాహ్మణుని, తిన్నశస్త్రమయినఁ = చంపినకత్తియైనను, సమముగాఁ = తుల్యముగానే, కాంచనము = బంగారముగానే, చేయుఁ, మాదృశులచోటఁ = నాబోంట్లయెడల, కదియుభవాదృశులకుఁ = చేరునట్టి, మీబోంట్లకు (మీబోంట్లు), ఈయసాధారణన్యాయము = ఈ యుత్తమన్యాయమును, ఎన్నవలదె = పాటింపవలదా.

తా.—పరుసవేది నిరపరాధియైన గొడ్డటియినుమును, బ్రహ్మహత్యగావించిన మహాపాపి యగు కత్తియినుమును, సమముగానే బంగారమే చేయును. ఈ యుత్తమన్యాయమును నాబోంట్లయందు మీబోంట్లు అవలంబింపవలవదా ? మీకరుణకు పవిత్రుఁడు పాత్రము, పాపి పాత్రము కాఁడు, అనుభేదము కూడదు; ఎల్లవారిని మీరు తుల్యముగానే అనుగ్రహింపఁదగును, కావున పాపినైనను నన్ను కడతేర్చుట మీకు ఉచితము.—దృష్టాంతాలంకారము.

పరుసవేది–ప్ర. స్పర్శవేధిఁ–ఇనుము లోనగువానిని బంగారుచేయునట్టి సిద్ధరసము–'స్వధితిః పరశుశ్చ పరశ్వధః'–అమ. ద్వయోః కుఠారః "అనేన రసేన సంపర్కే సతి సప్తధాతవః సువర్ణాని భవన్తి"–విక్రమచరితము. స్వధితి=యజ్ఞకర్మలో వాడంబడు క్షురమని గ్రహింపఁదగును. యాగములో "ఓషధే త్రాయస్వైనగ్ స్వధితే మైనగ్ం హిగ్ంసీః" అనుమంత్రమును పఠించి యజమానునికి అధ్వర్యుఁడు వపనము సేయును. మంత్రార్థము "హే ఓషధే తృణవిశేష ఏనం యజమానం రక్షస్వ. హే స్వధితే క్షుర ఏనం మాహింసీః, అస్య యజమానస్య హింసాం మాకార్షీః" ఇందువలన నిచట యాగోపకరణమైన క్షురమును చెప్పుటయే శ్రేయము.

తే. అనిన దేహార్పణము నొల్ల కార్తిఁ బలుకు
కృపణత కతఁ డభిప్రాయ మెద్ది యనిన,
నిత్తుఁ దను వంట యనుకంప యే ? మదాత్మ
కసటుఁ బాపుటయే యనుకంప గాక. 57

అనినఁ = రక్కసుఁ డిట్లు పలుకఁగా, దేహార్పణముఁ = శరీరముయొక్క అర్పణమును, ఒల్లక = అంగీకరింపక, ఆర్తిఁ = దుఃఖముతో, పలుకు కృపణతకుఁ = వంచించినదైన్యమునకు, అతఁడు = ఆదాసరి, అభిప్రాయము ఎద్ది = నీతాత్పర్యమేమి, అనినఁ = అని పలుకఁగా, మత్ ఆత్మకసటు = నా జీవుని పాపమును, పాపుటయే = నివర్తిల్లఁజేయుటయే, అనుకంపగాక = దయగాని, తనువు = దేహమును, ఇత్తును అనుమాట, అనుకంపయా = దయయా.

తా.—ఇట్లు కుంభజానుఁడు పలుకఁగా, దాసరి, యాతనిని, 'నాదేహమును అర్పించెద నన్న, వల దని దుఃఖముతో నివారించుచున్నావు, మఱి నీకు కావలసినదేమి ?' అని యడిగెను. అంత నారక్కసుఁడు ఇట్లు పలుకుచున్నాఁడు– 'అయ్యా, నా జీవుని పాపమును తొలఁగించి నన్ను శుద్ధుని చేయుట నాయందు దయచూపుట యగునుగాని, నీదేహమును నాకు తినుటకిచ్చెద ననుట

దయఁజూపుటయగునా ?—నీ దేహము నాకు నీయక, నన్ను రక్షించి నీవు నాకొసఁగిన యీపాపు-జన్మమును తొలఁగింపుము; ఇది నా ప్రార్థన.' అని యుత్తరము చెప్పెను.

దల్లక - దలచు ధాతువు - రూ. దలవక —'ఆర్తి: పీడాధనుష్కోట్యోః,' 'కారుణ్యం కరుణా ఘృణా కృపా దయానుకమ్పా స్యాత్'-అమ. 'దోస మనంగను దొసఁగు దొసంగు నాఁ। గసటు నాఁ బాపంబుగాఁ దనర్చు' ఆం. భా.

శా. ఘంటాకర్ణుని మించుకర్మ మొకొ నా కర్మంబు? మౌనీంద్రులం
దుంట ల్సేయఁడె? మాన్పి యీఁడె భగవం తుం డట్టి శ్రీ? యట్టి శ్రీ
కంటె న్భాగవతుండు మించ నొసఁగంగా లేఁడె? యా మేలు నా
కంటింప న్మఱి రాదె? పూజనము గాదా ప్రాణిమే ల్చక్రికిన్. 58

నాకర్మంబు=నాచేఁత, ఘంటాకర్ణునిన్=ఘంటాకర్ణుఁడను రక్కసుని చేఁతను, మించుకర్మ మొకొ=అతిక్రమించుచేఁతయా, (అతఁడు), మౌని ఇంద్రులన్ = సంయమి శ్రేష్ఠులను, తుంటల్ సేయఁడె=తుండెములుగా చేయలేదా, భగవంతుఁడు=నారాయణుఁడు, మాన్పి = అతనికర్మమును పొలియించి, (అతనికి), అట్టిశ్రీ=అటువంటి సంపదను, ఈఁడె=ఇయ్యలేదా, భాగవతుండు=భగవద్భక్తుఁడు, అట్టి శ్రీకంటెన్=ఘంటాకర్ణునికి నారాయణుఁడిచ్చిన సంపదకన్న, మించన్=అధికముగా, ఒసఁగంగాలేఁడె=ఇయ్యలేఁడా, మఱి=ఇఁకను, ఆమేలు=ఆశ్రేయమును, నాకున్ అంటింపన్ రాదె=నీవు నాకొసంగఁగూడదా, ప్రాణి మేల్=ఒకప్రాణికి చేయుశ్రేయము, చక్రికిన్=భగవంతునికి, పూజనము కాదా=అర్చన గాదా.

తా.—నే నేమి ఘంటాకర్ణునికన్న ఎక్కువపాపము చేసితినా! అతని యీపాపమును పోనడిచి శ్రీహరి అతనికి మోక్షసామ్రాజ్యము నీయలేదా. ఆ హరిభక్తులు హరికన్నను హెచ్చుగా ఈయఁగలరు గదా. కావున నీవు నాకు ఆ ఘంటాకర్ణునికి ఆయన యొసంగిన మేలును ఒసంగుము, ఏదే నొకప్రాణిని సంతోషపెట్టుట హరిపూజనమే గావున, నాకు మేలుసేయుటయు, నీకు హరిపూజనమువలె మహాపుణ్యప్రద మగును.—అర్థాంతరన్యాసము.

ఘంటాకర్ణుఁడు పిశాచనాయకుఁడు; అతనికి శ్రీకృష్ణుఁడు ఇంద్రపదవిని, తదనుభవము కొంతకాల మయినతర్వాత, పరమాత్మైక్యంబును అనుగ్రహించెను. అని హరివంశకథ. - "అట్టి మేలు చక్రికి పూజనముగాదా ?" - "సంతోషం జనయేత్ ప్రాజ్ఞ స్తదే వేశ్వరపూజనమ్,".

వ. అనిన విని మాతంగుం డాతెఱం గేతెఱంగైన సంగతం బగు ననిన, నాతం;—"డే నొక్క బ్రహ్మరాక్షసుండఁ, గుంభజానుసంజ్ఞుండ, నుగ్రకర్ముండనై, యీ న్యగ్రోధం బాశ్రయించి వంచనం బథిక పంచజనచర్వణంబు సేయుచుండుదు. పూర్వంబున సోమశర్మ యను భూబర్హిర్ముఖుండఁ, బ్రాగ్జనిద్విజుండఁ గాన దయనీయుండన; యొక్క దుష్కర్మంబున నిట్లైతి నీవు కైటభారిం బాడిన నేఁటి పాట ఫలంబు సఫలంబుగా నాకిచ్చితేని బీభత్సకుత్సార్హం బగు నీజన్మంబు వేఁగు, నీకు నార్తరక్షణంబున నగు సుకృతం బనంతంబు సిద్ధించు, నత్యంత ధర్మసాధనం బగు నిమ్మేను నిల్లు వేరు;" ననిన, నమ్మౌని మాటలకుఁ గలకల నవ్వి యవ్విష్ణుదాసుం డిట్లనియె.

[illegible] ధూమ [illegible] పాగ్జని=పూర్వజన్మ, [illegible] [illegible] తో=నాకు ధారావత్తము చేసితివని, [illegible] నిండు [illegible] మట్టాను.

క. ఇటువంటివి యిట కెక్కుడు। నిట దిగుడువి యొంద నెన్ని యే నిదియును నొ
క్కటి యొకనాఁటిద కాదొక। త్రుటి గీతఫలంబు నొసఁగుదునె యిమ్మెయికిన్? 60

ఏను, ఇటువంటివి=ఇట్టి శరీరములు, ఇటకన్ ఎక్కుడు=ఇంతకన్న ఉత్కృష్టదేహములును, ఇటన్ దిగుడువి=ఇంతకన్న అధమదేహములను, ఎన్ని ఒందన్=ఎన్ని దేహములను పొందలేదు. ఇదియును=ఈ చండాలదేహంబును, ఒకటి=ఆ మదీయ దేహపరంపరలో నొకటి, (ఇట్లు పోయిన వెంటనే మరల వచ్చునదైన), ఇమ్మెయికిన్ = ఈ దేహమును రక్షించుకొనుటకై, ఒకనాఁటిద కాదు=ఒక దినము పాడినస్తోత్రంపు ఫలమును (ఇయ్యను సరియే గదా), ఒక త్రుటి గీతఫలంబున్ = ఒక చిటికకాలపు హరిస్తోత్ర గానఫలము నైనను, ఒసఁగుదునె=ఇత్తునా (ఇయ్యననుట).

తా.—నాకు దేహము ప్రియము గాదు, ఇప్పటికి నేనెత్తిన దేహములకు లెక్క లేదు. ఇంతకన్న ఉత్తమజన్మములను అధమజన్మములను ఎన్నిటినో ఎత్తినాఁడను, ఆపరంపరలో నిది యొకటి. ఇట్టి దేహముల పుట్టువునకు విరామమును గోరవలసి యుండఁగా, ఈదేహముకై అనశ్వర మైనహరి నామకీర్తనఫలమును ఒకనాఁటి ఫలమును కాదు గదా ఒక త్రుటికాలపు ఫలము నేనియు నొసంగను.

త్రుటి యనఁగా అరక్షణము-"స్త్రియాం మాత్రా త్రుటిః పుంసి లవలేశకణాణవః"-అమ. "క్షణద్వయం లవః ప్రోక్తః నిమేష స్తు లవద్వయమ్."—చతుర్థపాదమున ప్లుతయతి.

సీ. దిక్పాలతను వెత్తి తిరిపతనువుఁదోన
యెన్నిమార్లెత్త మీ యేను నీవుఁ?
గేసరి తను వెత్తి కీటతనువుఁ దోన
యెన్నిమార్లెత్త మీ యేను నీవు?
మాతంగ తను వెత్తి మశకతనువుఁ దోన
యెన్నిమార్లెత్త మీ యేను నీవు?
ధరణీశ తను వెత్తి దాసతనువుఁ దోన
యెన్నిమార్లెత్త మీ యేను నీవు?
తే. సోమయాజులమెన్నిమార్లాము, శ్వపచ
ఖగకులుల మెన్నిమాఱులు గాము, పాము
గాములము నెన్నిమాఱులు గాము వెండి
కంసరిపుభక్తుల మొకండె కాము గాని. 61

వెండి=అట్లుగాక (అనఁగా దిక్పాలకాదులముగాక), కంసరిపుభక్తులము ఒకండె = వారి భక్తులము మాత్రమె, కాము గాని = కా మైతిమిగాని, ఈయేనున్ (ఈ) నీవున్, ఎన్నిమార్లు, దిక్పాలతనువు = లోకపాలదేహమును, ఎత్తి = వహించి (లోకపాలురముగాఁ బుట్టి), తోన = వెంటనే, తిరిపతనువున్=బిచ్చపు (బిచ్చగాని) దేహమును, ఎత్తమూ=ఎత్తలేదు - [మనము ఇరువురు

నుము హరిభక్తులముగా పుట్టమైతిమి గాని లెక్కలేనిమార్లు దిక్పాలురముగా పుట్టి వెంటనే బిచ్చగాండ్రముగా పుట్టితిమి-ఇట్లే కడమపాదములందును అన్వయ మెఱుంగునది - ధరణీశ=భూపాలునియొక్క, దాస=దాసునియొక్క, కేసరి=సింహముయొక్క, కీట=పురుగుయొక్క, మాతంగ=ఏనుఁగుయొక్క, మశకంపు=దోమయొక్క, సోమయాజులము=సోమయాగము చేసినవారము, శ్వపచఖగకులులము=చండాలపక్షిజన్మలము, పాము గాములము=పాములమును పిశాచములమును.

తా.—విష్ణుసేవ ప్రార్థనీయము, దుర్లభమును; తనువు క్షుద్రము; ఈ క్షుద్రమునై విష్ణుసేవ నొసంగఁ జాల ననుట. ఈ సంసారచక్రములో విష్ణుభక్తికి వెలి యయినయల్పపుణ్యములచే ఉత్తమజన్మములును, పాపములచే అధమజన్మములును వచ్చును; విష్ణుభక్తి యుండిన, నధోజన్మములు రావు; మఱి ఉత్తమజన్మములకన్నను జన్మాభావమె అనఁగా మోక్షమే ఎక్కుడు గావున, అదియె కలుగును. 'సోమయాజులము' అనుటచేత శ్రౌతకర్మనిష్ఠకన్న విష్ణుసేవయే ఎక్కుడని భావము. ఇతరజన్మపరంపరకన్న విష్ణుభక్తజన్మము ఎక్కుడనుటచే వ్యతిరేకాలంకారము.

'దిక్పాలురు' ఇంద్రాగ్ని యమ నైరృత వరుణ వాయు కుబే రేశానులు ఎనమండ్రు ఎనిమిది దిక్కులకును అధిపతులు. "ఇన్ద్రో వహ్నిః పితృపతి ర్నైరృతో వరుణో మరుత్ । కుబేర ఈశః పతయః పూర్వాదీనాం దిశాం క్రమాత్"-అమ.-"భిక్షు తిరిపము బికిరము బిచ్చ మాయవారమును జోగు లాఁగను వఱలు నభవ" ఆం. భా. 'తిరి పంపుఁదనుక' 'కీటంపుఁదనుక' 'మశకంపుదనుక', 'దాస్యంపుఁదనుక'-అని పా. 'తనుక'-ఇందు వు వర్ణలోపమునకు శాస్త్రము కల్పనీయము. ఆధునికమైన ప్రౌ. వ్యా. మందు రాహుబాహుశబ్దములకే ఈ లోపము చెప్పఁబడియున్నది. తోడ = వెంటనే. శ. ర. "అళికంబునయక్షిని డాఁచినట్టి సర్వజ్ఞుఁడు" ఉ. హ. 2 (176)లో "తునియునో పరశుచేఁ దునియదో వృక్షంబు" అని ప్రయోగించినాఁడు. కావున రాహ్వాదిని ఆకృతిగణముగా కల్పించుకొనుట శ్రేయము. 'ఈయేను, నీవు'-ఇచట ఈశబ్దము నీవునకును ముందు అధ్యాహార్యము.

కేసరి-"సింహో మృగేన్ద్రః పఞ్చాస్యో హర్యక్షః కేసరీ హరిః," మాతంగ-"మతఙ్గజో గజో నాగః కుఞ్జరో వారణః కరీ," అమ. "మశకంబు దోమ యనఁగ వెలయును" ఆం. భా. సోమయాజి = సోమరసముతో యజించువాఁడు - 'సోమపీథీ తు సోమపః' 'నిషాద శ్వపచా వన్తేవాసి చాణ్డాల పుల్కసాః' - అమ. "గాము సోఁకు సత్తి గాలి దయ్యము బూత । మనఁ బిశాచసంజ్ఞ లఱరు నభవ"-ఆం. భా. 'వనమాలీ బలిధ్వంసీ కంసారాతి రధోక్షజః'-అమ.

ఆ. ఊఁతనీరు చెలఁది నేఁత మూటాయిటి
దూది యెండపసుపు దొత్తియక్క
రంబు మేను, దీని రహిఁ బుణ్య మమ్ముట
కప్పురంబు వెట్టి యుప్పు గొనుట. 62

మేను=దేహము, ఊఁతనీరు=చేఁపలనుబట్టెడి యూఁతలో గ్రహించిన జలము - క్షణమయిన నిలువ దనుట, చెలఁది నేఁత మూట అయిటి దూది=సాలెపురుగు నేసిన నేఁతలో ముడిచిపెట్టిన బూరుగుదూది, ఎండ పసుపు=ఎండలోని పసుపు, తొత్తియక్కరంబు = దూలములో పురుగుదొలిచిన యక్షరము; దీని రహిన్=దీనిమీఁది మమతచేత, పుణ్యము అమ్ముట = హరిస్తుతిగీత ఫలమును వెలగా నిచ్చుట-కప్పురంబు [illegible]గా నిచ్చి ఉప్పుగొనుటవంటిది.

తా.—ఈ దేహము ఊఁతనీటివలె నిలుకడది, పాలెపురుగు చేసిన తేఁతలో (కట్టుటకే కాదు, దానితో కట్టినది కట్టనిదే, అట్లు) కట్టినబూరుగుదూదివలె స్థితి లేనిది. ఎండలో నిపమున్ను వర్ణహీనమగును, ఎండలో వర్ణాధికమువోలె నాభాసించును; దేహము అట్టియాభాసము, ఘుణాక్షరమువలె ఆభాసమాత్రము. దీనికి వెలగా పుణ్యము నిచ్చుట ఉప్పునకు వెలగా సరికిసరిగా కర్పూరము నిచ్చుటవంటి తెలివితక్కువపని.—రూపక నిదర్శనలకు సంసృష్టి.

"ఊఁతనఁ గువేణి చెలఁగు"-అం.భా. "జాలకాఁడు వెలఁది సన్నపిల్లి। పా దొట్టనఁగ బూతపురఁగు"-అం. భా.

వ. అనిన దనుజుం డిట్లనియె. 63

దనుజుండు=రాక్షసుఁడు "అసురా దైత్యదైతేయ దనుజేంద్రారి దానవాః"-అమ.

క. సంగీతఫలంబునఁ గో। సంగీ సగమైనఁ దయ పొసఁగ నీవే; మిగా

ప్రింగిన గ్రుక్కన్వారిధి। కిం గొఱఁతయె? కొదయె విష్ణు కీర్తన కనినన్. 64

గోసంగీ=ఓ మాలదాసరీ, దయపొసంగఁగన్ = దయచేసి, సంగీతఫలంబునన్ = (నేఁటి) హరిస్తుతిగానపుణ్యములో, సగమైనన్, ఈవే=ఈయవా (ఇమ్మనుట), మీను మ్రింగిన గ్రుక్కన్= చేఁప త్రాగిన గ్రుక్కెఁడునీళ్లచేత, వారిధికిన్ కొఱఁతయె = సముద్రము తక్కువపడునా (పడదనుట), విష్ణుకీర్తనకున్ కొదయె=(ఒకనాఁటి హరికీర్తన ఫలములో సగము నాకిచ్చుటచేత నీయపార) విష్ణుకీర్తనఫలము తక్కువపడదు, అనినన్ (అవలి కన్వయము).

తా.—ఓయి దాసరీ, చేఁప మ్రింగిన గ్రుక్కెఁడు నీటిచే సముద్రము తక్కువపడనట్లు ఏకదినగీత ఫలములో సగము నా కిచ్చుటచే నీయపార హరికీర్తనఫలము తగ్గదు; కావున దయచేసి నేనడిగిన దినగీత ఫలార్ధమును నాకు ఒసంగుము.—ప్రతివస్తూపమ.

'ప్రతివస్తూపమ వాక్య। ద్వితయంబునఁ జెప్ప వేఱువేఱ నుభయసం

గతమా సమానధర్మము;। దితిజుల హరి ద్రుంచు, నృపుఁడు దృప్తులఁ జించున్.

గోసంగి-"ఆసాది గోసంగి మాదిగ గూబరి యన మాతంగుఁడగు."-అం. భా. అని నిఘంటువున నున్నను, గోసంగిపదము మాలనికిని గవులు ప్రయోగింతురు.—

"ఓరోరి రాచవాఁడా,। రారా, నావెంటఁ దిరుగురా గోసఁగివై,

పోరాడి మాడ లిచ్చెదఁ;। గోరా నీయప్పు దీర్చుకోరా పెలుచన్." హరిశ్చ. ४. ఆ.-४. ४.

ఈ దాసరినే దివ్యసూరిచరితమందు "శ్వపచం కైశిక గానలమ్పటమ్" అని తడవియున్నారు. అమరమందును "చణ్డాలప్లవమాతఙ్గ దివాకీర్తిజనఙ్గమాః" అని చండాల(=మాల), మాతంగ (=మాదిగ) పదములును, పర్యాయములుగానుం బఠితములు. ఇందువలన ఆ రెండు జాతులభేదము ప్రకృతమున అవివక్షితమని యేనియుం దలంప నగు.

శా. ఏలా నొంచె దదేహ ? మి ట్లడిగి, యెం తే బాస మేనం బలం

బో, లీలావటు గీతకీర్తనఫలం బో, నీయెడ న్మున్న ? పా

తాళప్రశ్నలు మాని మే న్గొనుము; బేతాళ చ్ఛలోక్తిన్ రుషం

దూలింపం దలఁ తేని, పుట్టు మఱి నూతు ల్దరివ్వ బేతాళముల్. 65

అదేహము = దేహాన్యమును (గీతఫలమును), అడిగి, ఏలా ఇట్లు, నొంచెదు = పీడించెదవు, ఎంతేన్ =ఎంతయైనను (పీడించినను), మున్ను = మొదట (అనఁగా నన్ను విడిచినప్పుడు), నీయెడన్

కోలు = నీవు నా ప్రతిజ్ఞ (ప్రతిజ్ఞాతమనుట), వేఁడఁగా వలంతో = నా మేనిలోని మాంసమునే, తీలా తటుం = తీలార్థమై వటువైన వానియొక్క (వామనమూర్తియొక్క - నారాయణునియొక్క అనుట)- గీత = గానరూపమయిన - కీర్తనఫలంబో = స్తుతియొక్క పుణ్యమా, పాతాళప్రశ్నలు = లోతయిన ఛత్ర్వం గలిగించు పృచ్ఛలను, మాని = అడుగక, మేను = నా దేహమును, కొనుము = తీకొమ్ము, తే ... త్రైత - వేతాళ = నీవైన పిశాచజాతికి సాధారణమైన - ఛల = వంకరమాటల - ఉక్తి = పలుకుట చేత, రుషత్ = కోపము చేత, తూలింపక = చెల్పుదునట్లు, తలఁతువు ఏని = యత్నించెదవేని, మఱి = అంతట, నూతుల్ త్రవ్వ బేతాళముల్ పుట్టుక = నూయి త్రవ్వ బేతాళుని లేచినట్లగును.

తా.—దాసరి చెప్పుచున్నాఁడు.-ఓయి రక్కసుఁడా, నీవు నాదేహముకంటె వే ఱొకటి యడుగుట తగిపడదు. మొదట నీవు నన్ను హరికీర్తనమునకు పోనిచ్చినప్పుడు నాచే చేయించు కొన్న ప్రతిజ్ఞ నాదేహము నిచ్చెదననియేగాని గానఫల మిచ్చెద నని గాదు. నీవు ఈ లోఁతు ప్రశ్నలు మాను, నా దేహమును పుచ్చుకొమ్ము. నీవు నీ పిశాచజాతికి సులభ మయిన ఛలవచనముల చేత నాకు కోపము తెప్పించిన ఆ కోపాన నేను గీతఫలమును ఇచ్చినచోఁ గొనంజూచుచున్నావా యేమి? ఆ పక్షమున బావి త్రవ్వఁగా భూతము వెలువడిన ట్లగునే గాని, నీ యుక్తిమాత్రము ఫలింపదు.-విషమభేదము, లోకోక్తి తదంగము. "బావి త్రవ్వఁగా భూతము బయలుదేఱినట్లు" అను సామెత ప్రసిద్ధము. "కూపం ఖనతా బేతాళ ఉత్థాపితః" అని న్యాయము. "పల మున్నాన మాంసయోః" - హైమము.

'పాతాళప్రశ్నలు' - కొన్ని పుస్తకములందు 'బేతాళప్రశ్నలు' అని యున్నది. ఆపాతమునకు 'విక్రమాదిత్యునికి శ్మశానములో బేతాళుఁడు వేసిన కఠినప్రశ్నలవంటి ప్రశ్నలు ఉత్తరము చెప్పుటకు మిక్కిలి కష్టమయిన ప్రశ్నలు' అని భావము.

వ. అనిన సాలకటంకటీయుండు సాలఁ గటకటంబడి, కార్శ్యేచ్ఛం గన్నీరు గ్రుక్కుకొని, కటకటా! కైటభారి కనుంగులగు డింగరీలు దయాళువులు గావలవదే! తొల్లి దర్శన ప్రవర్తకుండై వైయాసికంబు లగు సూత్రంబులు వివరించి విస్తరశ్రవు నద్వైతవైశిష్ట్యంబుఁ బ్రతిష్ఠించిన లక్ష్మణాఖ్యయోగీంద్రుండు, చిరకాలసేవా సంతుష్టుఁడై నిజదేశికుం డగు పూర్ణాహ్వయుం డనధికారుల కీకు మని విధియుక్తంబుగాఁ దనకుఁ బ్రసాదించిన గీతాచరమార్థంబుఁ, గృపాతరంగితుండై రంగేశధామదామోదరనామ చామీకరగోపురం బెక్కి, యుచ్చైస్స్వనంబున నుచ్చరించినఁ గురుం డలిగిన. "దేవా! దేవరయాజ్ఞ మీఱితి యే నొక్కరుండ రౌరవంబునం బడుట మేలో? భాగవతపరిషత్తునకుఁ బరమపద మగపడుట మేలో? యని వితర్కించి నీ వృచ్చరించుట గా నుచ్చరించితి" నని తదభినందితుం డయ్యె. నతఁడ నిజచ్ఛాత్ర సత్త్రంబునకుఁ బ్రత్యహంబును గల్యంబున మూల్యంబొల్లక గవ్యంబు సమర్పించి వేఁడిన వల్లవీవల్లవులకుఁ బరమ పదంబుఁ బ్రసాదించె; నతండ బంధముక్తుం డయ్యె నవతారాంతరంబునఁ గాలాంతరంబున సంకుచితజ్ఞానులై విషయపరు లగు నరులకుం బరమునం దలితి తోడవ సుందరజామాతృ నామంబున నర్చిరాదిగతి విశదీకరించె నతండ యాటు

మాంద యాదవగిరి టెంకణంబు పాషండసంకులంబుగా వచ్చినఁ దచ్చు ద్ధికి శేషాంశ సమాఖ్య సంభవించి నీరంధ్ర వాదంబున నం(త్రా)దివిషయ విద్యజ్జనంబుల నశేష విషయవాద భిక్ష వేఁడి దిగ్విజయంబు సేసి గరుడకుధర గుహాకుంత న్మృకంఠీరవంబు కుహనా త్రిదండియై బ్రుసీ కుసుంభాంబరాంభః కుండిక లోసంగ నంగీకృ తాంతిమాశ్ర ముండై, ఫణిప కణభు గక్షపాద బాదరాయణ కపిల జైమిని శాసనంబులు మత మహా నస మహీసురులు మున్నుగా నెంతేవాసి నంతేవాసులకుఁ దెలివి పఱుపం బరమ హంసానుష్ఠాన పరకాష్ఠయై, పదయుగ ప్రపన్న భువనప్రపంచపంచజనహృదయ భవ నంబులం బద్ధాపద్ధాత్ములు పల్లేర్లు దుడిచి పాడక్క భక్తి బోధించి భూతలంబుఁ బావ నంబు సేయంగలవాఁడు; మఱియు హయవదనపదారాధకుండై వేంకటేశుండను నిం కొక్క మనీషి మధుమథనమతప్రతిపాదకం బగు ప్రబంధశతంబు రచించి శిలోంఛ వర్తనంబునం దపంబు సేయం దనకు జరచ్ఛదన శాకదానంబుసేయు నగస్త్యోర్వీరుహంబు నకు నిర్వాణం బొసంగం గలం; డిట్టి యేష్యంబులు మదీయ దివ్యబోధంబున నెఱింగియుందు నేతాదృశం బగు త్రైకాలిక జ్ఞానంబు కలిమి నిమ్మేను మాననీయంబు గదా యంటేని యది జాత్యంబుదక్కఁ దపస్సత్యశమదమాది లబ్ధంబుగాదు; నిషాది భవిష్యదర్థంబులఁ జెప్పుచున్నది, అది శుచియే? కౌశికంబు డబ్బగాటి గబ్బులుఁగు గౌళి కనుంబెంటి పైఁడికంటి లోనగు తిర్యక్కులు భావి ప్రయోజనసూచకంబులై యున్నయవి; యవి తపస్వులే? యట్ల మావిజ్ఞానంబును; నెట్లనిన, నాస్తిక్యంబువలన శాస్త్రంబు లెడ నధీతిబోధంబులు దక్క నాచరణ ప్రచారంబులు లేమిధర్మంబు దూరం, బది నిమిత్తంబుగా నిత్తెఱం గెఱుంగక భవోత్తారకంబుగాదు, గావునఁ గలుష రహిత కాయంబునంగాని కల్యాణంబు లబ్ధంబుగాదు గాఁబట్టి యివ్విరూపవిగ్రహం బనుగ్రహంబున నుడిపి కృతార్థుం జేయు; మని పాదంబుల వ్రాలి పాటం బాటిక పాలేని యీవే యనిన, నతం డదియును నీలేనన్నుఁ బోని మ్మీ ప్రభాతసమయంబు నం బాడిన చరమగీతంబైన నిచ్చి ప్రపన్నుండ నగు నన్ను విపన్నుం జేయుమని లేవ కున్నం, బరమదయార్ద్రుండై, 'యట్ల కానిమ్ము లె' మ్మని యతని లేవనెత్తి, యత్తను ప్రాప్తిప్రకారంబు సవిస్తరంబుగాఁ జెప్పుమనిన నవధరింపు మని యప్పాలదిండి దుఃఖార్తుండై యిట్లనియె. 65

పాలకటంకచేయుండు=రాక్షసుఁడు (పాలకటంకటుఁ డని యొకయాదిమరాక్షసుఁడు), కటకటంబడి=దుఃఖపడి, డింగరీలు=భక్తులు, దర్శన=శాస్త్ర, వైయాసికంబులు=వ్యాసరచితములు, వైయా...సూత్రంబులు = బ్రహ్మసూత్రములను, విష్వక్సేను = నారాయణునియొక్క, లక్ష్మణాఖ్యా యోగీంద్రుండు = శ్రీ రామానుజాచార్యులవారు (శేషాహియొక్క, అందువలననే లక్ష్మణస్వామి యొక్క యవతారము), పూర్ణాహ్వయుండు = పూర్ణాచార్యు లనువారు (పెరియనంబి యని వారికి ద్రావిడనామము - వారు శ్రీ రామానుజులవారి గురువు), గీతాచరమార్థంబు = భగవద్గీత కడపటి

శ్లోకము భావమును ("సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ। అహం త్వా సర్వపాపేభ్యో మోచయిష్యామి భారత" అనునది గీతాచరమ శ్లోకము), రంగేశధామ దామోదర నామ చామీకర గోపురంబు = రంగనాథుని యాలయమున దామోదరమను పేరి బంగారు గోపురమును, తడఖ్వి నందితుండు=ఆ గురువుచే అంగీకరింపఁబడినవాఁడు, ఛాత్ర=శిష్య - సత్త్రంబు లకున్ = కూటము లకు, కల్యంబు=ప్రాతఃకాలము, మూల్యంబు=వెల, ఒల్లక=ఇచ్ఛగింపక (పుచ్చుకొనక), గవ్యంబు= ఆవులపాఁడి (పాలు పెరుఁగు నేయి లోనగునది), వల్లవీ=గొల్లది - వల్లవుఁడు=గొల్లవాఁడు, సంకుచితజ్ఞానులు=కొంచెపడిన జ్ఞానముకలవారు, సుందరజామాతృ = అందగాఁడైన యల్లుఁడు, అర్చిరాదిగతిన్=ముక్తులు సూర్యమండలము ఛేదించుకొనిపోవు మార్గవిశేషమును, యాదవగిరి వెంకణంబు= తిరునారాయణపుర ప్రాంతము, పాషండసంకులంబు=వేదబాహ్యులచేత నిండినది, నీరంధ్ర=దట్టమైన, అంధ్ర ఆదివిషయ=త్రిలింగము లోనగు దేశములందలి, అధోక్షజ విషయ = శ్రీహరియే విషయముగాఁ గలదైన, గరుడ కుధర=గరుడాచలముయొక్క - గుహన్ = అహోబలమందు, నృకంఠీరవ=నరసింహ, కుహనా త్రిదండి=కపటసన్న్యాసి, బ్రుసీ=జపాసనము, కుసుంభాంబర=కాషాయ వస్త్రము - అంభఃకుండిక=జలకమండలువు, (పా. కౌసుంభరాంధకుండికలు = కాషాయవేణుదండ కమండలువులు); అంతిమాశ్రమము = యత్యాశ్రమము, ఫణిప = శేషుఁడు (అష్టాధ్యాయీ మహాభాష్యకర్త) కణభుక్ = కణాదుఁడు (వైశేషికశాస్త్రకర్త), అక్షపాద = గౌతముఁడు (న్యాయశాస్త్రకర్త), బాదరాయణ=వేదవ్యాసులవారు, కపిల=కపిలమహర్షి (సాంఖ్యశాస్త్ర ప్రవర్తకుఁడు), జైమిని=వ్యాసశిష్యుఁడు (పూర్వమీమాంసా శాస్త్రకర్త), శాసనంబులు=శాస్త్రములు, మఠ=తమ మఠముయొక్క - మహానస = వంటయిల్లు - మహీసురులు = అందలిపరిచారకులయిన బ్రాహ్మణులు (వంటవాండ్రు లోనగువారు), ఎంతే వాసిన్=మిక్కిలి యుక్తముగా, అంతేవాసులకున్=శిష్యులకు, పరమహంస = యతీశ్వరులయొక్క - అనుష్ఠాన = ఆచారమునకు - పర కాష్ఠ = తుదిహద్దు, (యతీంద్రుల యుత్తమోత్తమాచారము), పదయుగ = పాదయుగళమునకు - ప్రసన్న = భక్తులైన - భువనప్రపంచ = లోకసముదాయమందలి - పంచజన = జనులయొక్క - హృదయ భవనంబులన్ = మనస్సులనియెడు నిండ్లయందు, పద్మాపద్మాక్షులు = లక్ష్మీనారాయణులు, పల్లేర్లు = కామక్రోధా ద్యరిషడ్వర్గమనెడు ముండ్లను, తుడిచివైచి=పోనడిచి, పాదు ఎక్కన్ = అట్లుకూన్యము లైన యాప్రదేశములందు ప్రవేశింపఁగా (పా. పాదెక్కన్ = పాదెక్కఁగా = నెలకొనఁగా), భక్తిన్=ప్రపత్తిని, బోధించి=దృఢముగా నుపదేశించి, హయవదన = హయగ్రీవస్వామియొక్క, వేంకటేశుండు=వీరే వేదాంతదేశికులవారు, మనీషి=జ్ఞాని, మధుమథన=నారాయణుని - మత ప్రతిపాదకంబు = మతమును చెప్పునది (నారాయణుఁడే పరతత్త్వము అని బోధించునది), ప్రబంధశతంబు = నూఱుగ్రంథములు, శిలోంఛ వర్తనంబునన్ - శిల = "కోఁతకోసిన మళ్లయందు జాఱిపడిన వెన్నులోనగు వానిని ఏఱికొని వానిచే జీవించుట" - ఉంఛ = రాలిన నీవారాది ధాన్యమేఱుకొని బ్రతుకుట "(లేకి బ్రదుకు)" అనెడు - వర్తనంబులన్=బ్రతుకులచేత [శిలము - రూ. శిలము; "ఉఞ్ఛః కణశ ఆదానం కణిశాద్యర్జనం శిలమ్" యాదవ. "శిల మనఁగా నియతగృహోపాదానము."] తపకున్ = ఆవేదాంతదేశికులవారికి, జరత్ ఛదన = ముదురాకుల, అగస్త్యోర్వీరుహంబునకున్=అగిసె చెట్టునకు (పా. అలర్క్యోర్వీరుహంబునకున్=జిల్లేడుచెట్టునకు), నిర్వాణంబు=మోక్షము, ఏష్యంబులు=రాఁగలవి (భవిష్యదర్థములు), శమ = అంతరింద్రియనిగ్రహము -

శమ=బహిరింద్రియనిగ్రహము, నిషాది=ఎఱుకత, ఆది=ఆ రొంబుకత, కౌశికంబు=గుడ్లగూబ, డబ్బ గాటి-గబ్బిలుఁగు=ఇవి పక్షివిశేషములు, గౌళి=బల్లి, కనుంజెంటి-పైఁడికంటి = పక్షి విశేషములు, భవోత్తారకంబు=సంసారమును దాఁటించునది (భవనాశము నొనరించునట్టిది). అధీతి బోధంబులు=చదువుటయు గ్రహించుటయు, అవిపన్నుఁడు=ముప్పులేని వానిని.

మ. అజ చౌర్యాపహృతాత్మ తోక సముదా యాభీరకాంతామణీ
వ్రజగోరాజిమనః ప్రమోదకర తద్వత్ప్రాప్తరూపానురూ
ప జని ప్రాభవ, ద్రౌణిజోదర కన ద్బాణాగ్ని వృత్తి ప్రకో
ప జలాసార, సరోజ బాంధవ శశి ప్రాంచ ద్విశాలాంబకా! - 67

అజ...వ - అజ=బ్రహ్మచేత - చౌర్య=దొంగతనమున - అపహృత = హరింపఁబడిన - ఆత్మ= తమయొక్క - తోక=బిడ్డలయొక్క (గోపబాలురయు ఆవుదూడలయు) - సముదాయ=సమూహము గల - ఆభీరకాంతామణీ=గొల్ల - కామినీరత్నముల - వ్రజ = సముదాయమునకును - గోరాజి=ఆవుల మందలకును - ప్రమోదకర = సంతోషకరమైన - తద్వత్ = ఆ బిడ్డలవలె (దూడలవలెను బుడుతల వలెను), - ప్రాప్త=తనచేత పొందఁబడిన - రూప=రూపములకు - అనురూప-సదృశమైన- జని=పుట్టువులయొక్క - ప్రాభవ=మహిమకలవాఁడా, ద్రౌ...ర - ద్రౌణిజ = అశ్వత్థామవలని, ఉదర=ఉత్తరా గర్భమందు-కనత్=వెలుంగుచున్న - బాణాగ్ని=అపాండవాస్త్ర వహ్నియొక్క - వృత్తి=ప్రజ్వలన వ్యాపారముయొక్క - ప్రకోప=ఉద్రేకమునకు - జల ఆసార=నీటి జడివైనవాఁడా, సరో...కా- సరోజబాంధవ = (తమ్మిచెలియైన) సూర్యుఁడును - శశి = చంద్రుఁడును - అనెడు - ప్రాంచత్ = మిక్కిలి యొప్పుచున్న - విశాల= వెడందలైన - అంబకా=నేత్రములుకలవాఁడా.

తా.—నారాయణుని కృష్ణావతారమందు శ్రీకృష్ణునిమహిమను పరీక్షించుటకై బ్రహ్మ గోకులంపుఁ గోవులదూడలను గొల్లయిల్లాండ్రబుడుతలను అంతర్ధానము నొందించెను. అంతట శ్రీకృష్ణుఁడు బ్రహ్మగర్వ మడంప, తానె ఆ దూడలై, ఆ బాలురునై, ఆ గోవులకును ఆ గొల్ల యిల్లాండ్రకును బ్రహ్మకృత్యమును తెలియనీక వర్తించుచు, ఆ గోవులను ఆ చెలువలను సంవత్సరము సంతోషపెట్టెను. అంతట బ్రహ్మ వచ్చి శ్రీకృష్ణునిమహిమను స్తుతించి, తా నపహరించిన వత్ససముదాయమును, మరల నిచ్చి, పోయెను. అశ్వత్థామ పాండవవంశోన్మూలకమైనయస్త్రమును బ్రయోగింప, దానిజ్వాలలు అభిమన్యుని భార్యయైన యుత్తరయొక్క గర్భమందుఁ జొచ్చి యట నున్న భ్రూణరూపుని పరీక్షిత్తుని దహింప దొరకొనఁగా, శ్రీకృష్ణులవారు నిజప్రభావంబున ఆ యస్త్రాగ్నిని చల్లార్చివైచి, ఆ శిశువును రక్షించిరి. ఆయన నారాయణుఁడే గావున ఆయనకు సూర్యచంద్రులు నేత్రములు.—'అట్టియో నారాయణుఁడా' యని తదీయసంబోధనము.

''అజా విష్ణు హరచ్ఛాగాః,' 'అపత్యం తోకం తయోః సమే,' 'గోపే గోపాల గోసంఖ్య గోధు గాభీరవల్లవాః,' అమ. "వ్రజా గోష్ఠాధ్వసంచయాః" - నానా.

క. అనవరత నవ రతాదృత । వినుతప్రేమాత్తవల్లవీజనజాలా
మననపర మౌనిమానస । వన వసిత్వ మరాళవర సుహాసితమూర్తీ. 67

అన...లా - అనవరత = సర్వదా - నవ = నూతనమైన - రత = కామక్రీడలచే - ఆదృత = సంతోషితలై - వినుత=శ్లాఘితమైన (=ఉత్కటమైన) - ప్రేమ=అనురాగముచేత - ఆత్త=పొందఁబడిన - వల్లవీజనజాలా=వ్రజాంగనాసమూహముకలవాఁడా, మన...ర్తీ - మననపర=ధ్యానతత్పరు

[illegible] - సారస=శారదములయొక్క - మానసము=మానసమ్మను పేరి - (మానససరస్సు [illegible]) - [illegible] పేరి - (వసు=సరోవరమందు) - వసిత్ఫు=వసించు [illegible] - [illegible] శ్రేష్ఠుఁడా, సు...ర్తీ - సుజాతిత=తెల్లఁగా సురభీకృతమైన - మూర్తీ=ఆకృతి [illegible]. - (ఆశ్వాసాంతపద్యముతో నన్వయము.)

తా.—సర్వదా నవనవసురత క్రీడలచే సంతోష పెట్టఁబడినవారై యుత్కటప్రేమను వహించినగొల్లయువతులు గలవాఁడా, మననశీలురైన మానులమానసము లనెడి మానససరస్సులందు వసించు రాజహంసమా, ఉత్తమమైనపీతాంబరమును ధరించువాఁడా.—రెండవవిశేషణమున రూపకము.

'చిత్తే సరసి మానసమ్' - నానా.

ఉత్సాహ. నలముఖాదిచక్రవర్తి నాథ నవసమర్పితా
త్యలఘుమకుట ముఖ్య హారి రుపాయనా యనావిలా
జిల సురారిహరణ నిజ వశీకృ తాఖిలాండ ని
ర్మలగుణా! యమేయరూప రంజితార్యపోషణా. 68

నల...జిల - నలముఖ=నలుఁడు లోనగు - ఆదిచక్రవర్తి=తొంటిచక్రవర్తులైన - నాథ = రాజులచేత - నవ=నూతనమైన - సమర్పిత=ఒసంగఁబడిన - అత్యలఘు=మిక్కిలి యమూల్యములైన- మకుటముఖ్య=కిరీటములోనుగాఁగల - హారి=మనోహరమైన - ఉపాయనా=కానుకలుగలవాఁడా, అనావిల=అకలుషమైన (దేదీప్యమానమైన) - అజిల = దేహముకలవాఁడా, సురారి హరణ=దేవశత్రువులను పరిమార్చువాఁడా, నిజ...డ - నిజ=తనచే - వశీకృత - స్వాధీనము చేసికొనఁబడిన- అఖిల - సకలమయిన - అండ = బ్రహ్మాండములు కలవాఁడా, నిర్మలగుణా=స్వచ్ఛమయిన (కల్యాణములైన) గుణములు కలవాఁడా, అమే...ణా - అమేయరూప = ఇంతయని యెఱుంగనలవిగాని స్వరూపముచేత - రంజిత=ఆనందితులయిన - ఆర్య=పెద్దలను - పోషణా=ప్రోచువాఁడా.

నలుఁడులోనగు చక్రవర్తులు తమకాలమందు క్రొత్తగా సమర్పించినవియు, అమూల్యములును, మనోహరములును, ఐన కానుక లగు కిరీటాదికములను ఇప్పటికిని ధరించునట్టి వేంకటాచలపతీ, దేదీప్యమాన విగ్రహుఁడా, దేవశత్రువులను సంహరించువాఁడా, సకలబ్రహ్మాండములకును నాథుఁడా, అనంతకల్యాణగుణ సంపన్నుఁడా, ఇంతయని తెలియని విశ్వరూపముచేత పెద్దలను సంతోషపెట్టి ప్రోచుచున్నవాఁడా.

అజిల - 'ఆజిర' యని ప్రసిద్ధము - విషయేఽఙ్గేఽజ్యకేఽజిరమ్', - నానా. రలలకు నభేదము—"రలయో ర్లడయో స్తద్వ జ్జయయోః ర్బవయోరపి । శసయో ర్నణయో శ్చాన్తే సవిసర్గావిసర్గయోః । సబిన్దు కాబిన్దుకయోః స్యా దభేదేన కల్పనమ్."

మ. ఇది నైరామన యావనావనిధ వాహీనాభ్రచుంబి స్ఫుర
ద్విదితాభీల మణీగృహాళి దళనో ద్వేలోగ్ర హస్తి వ్రజో
ద్యద్దనీకాగ్రగ కృష్ణరాయమహిభృత్పుంజాస్తదాముక్తమా
ల్యద నాశ్వాసవరేణ్య మాఱవది హృద్యంబైన పద్యంబులన్. 69

ఇది=ఈ యాశ్వాసము, నైరా...దళ - నైరామన=నైరామన పురముందలి - [illegible] భూపాలుర [illegible] - అహీన=గొప్పదైన - అభ్రచుంబి=మింటి [illegible] - స్ఫురత్ -

ప్రకాశమానమైన - విదిత = ప్రసిద్ధమైన - అఖిల = కష్టసాధ్యమైన - మణీగృహ = రత్నమయములైన లోఁగిండ్లయొక్క (రత్నహర్మ్యములయొక్క) - ఆళీ = పంక్తియొక్క - దళన = పగులఁగొట్టుటయందు - ఉద్వేల = మితిమీఱిన - ఉగ్ర = భయంకరములైన - హస్తి = ఏనుఁగులయొక్క - వ్రజ = సంఘముతో - ఉద్యత్ = తరలుచున్న - అనీక = సేనతో - అగ్రగ = ముందుగాఁబోవుచున్న - కృష్ణరాయ మహీభృత్ = కృష్ణరాయ భూపాలుఁడనెడి - సంజ్ఞ = పేరుగలవాఁడైన - అస్మత్ = నాయొక్క - ఆముక్తమాల్యదన్ = ఆముక్తమాల్యదయనెడి గ్రంథమందు, హృద్యంబైన పద్యంబులన్ = హృదయంగమములైన పద్యములతోఁ గూడినది, ఆశ్వాస వరేణ్యము అగునది = ఉత్తమమైన షష్ఠాశ్వాసము.

తా. కృష్ణరాయఁడు సైరామన పట్టణంపు సుల్తానుయొక్క మహోన్నతములైన మణిమయ సౌధములను తాను నడపుకొనిపోయిన యేనుఁగులదండుచేత పడఁగొట్టించినాఁడు. అట్టి యా ప్రభువు రచించిన యాముక్తమాల్యదా ప్రబంధంబునందు ఇది యాఱవయాశ్వాసము, మనోహరములైనపద్యములతో నొప్పుచున్నది.

* [‘సైరామన’-ఇట్లు వ్రాఁత ప్రతులయందున్నది, ఇది నగరము పేరో సుల్తాను పేరో నిశ్చయించుకొనవలసియున్నది.]—‘అఖిలా కృచ్ఛ్రభీషణౌ’ - నానా.

---

* ‘సైరామన’ - దీనింగూర్చి చర్చించి శ్రీ డా. నేలటూరు వేంకటరమణయ్యగారిట్లు వ్రాసినారు. (భారతి, వికృతి, జ్యేష్ఠము పు. ౭౨౮) “తాళపత్త్రప్రతులందును ముద్రితగ్రంథములలోను ‘ఇది సైరామన యావనావనిధవ’ అనియే సర్వత్ర కానవచ్చుచున్నది. సైరామనాఖ్య నగరముగాని యా పేరిటి సుల్తానుగాని యన్యత్ర యెచ్చటను పేర్కొనబడియుండలేదు. అట్టిపురము దక్కనులోఁగాని మఱి రాయలకందుబాటుగల దేశమునందుగాని కానరాదు. కావున ‘సైజామన’ యని సవరించితిని. మఱియు నీపద్యము వ్రాతప్రతు లన్నిటియందును గాన్పింపదు. శ్రీనివాస వ్యాఖ్యతోఁ గూడిన ప్రతులయందే కానవచ్చుచున్నది. ఆముక్తమాల్యద యేడాశ్వాసముల గ్రంథమని పెక్కువ్రాతప్రతులయందు జెప్పియున్నది. ఈపద్యమును ద్రోసిపుచ్చిన ఆఱాశ్వాసాంతములే మిగులును, యేడవ యాశ్వాసమున కాశ్వాసాంతపద్య ముండదు. ...కావున బ్ర. శ్రీ. కళాప్రపూర్ణ వేదము వేంకటరాయశాస్త్రులవారి మార్గము ననుసరించుట యుక్తము... ‘సైజామన’ అహమ్మదునగరపాలకుఁడగు నిజాముశాహు కావచ్చును. కొండవీటియుద్ధమునకును సైజామన యావన ప్రభుని మణీగృహపంక్తివిధ్వంసనమునకు నెట్టిదేనియు సంబంధ ముండియుండును.”

శ్రీరస్తు

ఆముక్తమాల్యద

సప్తమాశ్వాసము

క. శ్రీమదుమాసులభాంగక। సామజహార నక్ర దళన చక్ర సదాళీ
క్షేమంకర చరణాంబుజ। హైమోజ్జ్వలవాస! వేంకటాచల రమణా! 1

శ్రీ...క - శ్రీమత్ = శోభాయుక్తమయిన - ఉ = శివునికి - మా = లక్ష్మికిని - సులభ = (శివునికి బాణముగాను - లక్ష్మికి నివాసముగాను) సుఖముగా దొరకిన - అంగక = దేహముకలవాఁడా, సా...ర - సామజ = కువలయాపీడమను కంసుని గజమును - హార = సంహారించినవాఁడా, నక్రదళనచక్ర = (గజేంద్రునింబట్టిన) మకరమునుచీల్చు (చీల్చిన) చక్రాయుధముగలవాఁడా, సదా...జ - సత్ = సాధువులయొక్క - ఆళీ = సమూహమునకు - క్షేమంకర = మేలుసేయునదైన - చరణాంబుజ = పాదకమలములు కలవాఁడా, హై...స - హైమ = బంగారపు - ఉజ్జ్వల = మెఱయుచున్న - వాస = వస్త్రము గలవాఁడా, వేంకటాచలరమణా = వేంకటపర్వతపతీ,— 'అవధరింపు' మను ననంతరవాక్యముతో నన్వయము. ['ఉ'—'ఉకారో క్షత్రియే నేత్రే హరమాళౌ హరే హరౌ' - నానా.]

శివుఁడు త్రిపురదహనార్థమై బాణముగా విష్ణుమూర్తిని ప్రయోగించె నని పౌరాణికకథ.— దీనిని మహాకవులు అనుసంధింతురు.—

"ఏత త్తద్దుర్విగాహం తుహినగిరిమయం కార్ముకం, యత్ర జజ్ఞే
మౌర్వీ దర్వీకరాణాం పతి, రుదధిసుతానాయకః సాయక శ్చ,
దోర్దణ్డై శ్చన్ద్రిమౌళే ర్నత మపి యద భూత్ దున్నతం కార్ముకాణాం,
బాష్పామ్భోవృష్టయే చ త్రిపురమృగదృశా మైక మప్యైన్ద్రి మాసీత్."-ప్రసన్న.3. (30).

మహాలక్ష్మి విష్ణువక్షఃస్థలాలయయగుట సుప్రసిద్ధము.—

—* బ్రహ్మరాక్షసుని వృత్తాంతము *—

వ. అవధరింపు మప్పాలసుదిండి దుఃఖార్తుండై యిట్లనియె. 2

పాలసుదిండి = మాంసాశనుఁడైన యాబ్రహ్మరాక్షసుఁడు. "పాలసుదిండ్లు రక్కసులు తోలుబేలుఁగు। లనఁగ నసురసంజ్ఞయలరు" ఆం. భా. పాలసు రూ. పాల.

ఉ. ఉండుదుఁ జోళభూమి నొకయూరఁ గళల్ పదునాల్గు నేర్చి, వా
క్చండిమఁ జర్చ గెల్తు ఘటకాసుల, శ్రోతులఁ దప్పు వట్టుదున్,
ఖండలముష్టి విప్పఁ గవి నవ్వుదు, వెండి ప్రయోక్తలన్ సుధీ
మండలి గ్రాంథికత్వ మవమానము సేయుదు జల్పవాదినై. 3

చోళభూమిన్ = చోళదేశములో, ఒక - ఊరన్ = గ్రామమునందు, ఉండుదున్ = ఉంటిని, పదునాల్గు, కళల్ = విద్యలను, నేర్చి, వాక్చండిమన్ = నోటి యాడంబరముచేత, ఘటకాసులన్ =

తార్కికులను, చర్చన్ =వాదములో, గెల్తున్ =గెలుచుచుంటిని, శ్రౌతులన్ =యాగతంత్రజ్ఞులను, తప్పుపట్టుదున్ = వారు చేయుపొరఁబాటులను ఆక్షేపించుచుంటిని, వెండి=మఱియు, ప్రయోక్తలన్ =స్మార్తప్రయోగము నడిపించువారిని, ఖండలముష్టికన్ =ఖండకారికల పుస్తకములను, విప్పన్ = వారు విప్పఁగా, కని, నవ్వుదున్ =పరిహసించుచుంటిని, సుధీ...ము - సుధీ=విద్వాంసులయొక్క- మండలి=సమూహముయొక్క - గ్రాంథికత్వము=గ్రంథజ్ఞతను, జల్పవాదినై =జల్పమనెడి విజిగీషు కథను ప్రయోగించినవాఁడనై, అవమానము సేయుదున్ =అవమానించుచుంటిని.

తా.—పూర్వజన్మమందు నేను చోళదేశములో నొకయూరనుంటిని, పదునాల్గు విద్యలను నేర్చితిని. వానియొక్క పుణ్యముచేత తార్కికులను జయించుచుంటిని, శ్రౌతక్రియానిపుణుల పొరఁబాట్లు బైట వేయుచుంటిని, స్మార్తకర్మప్రయోక్తలు ఖండకారికా పుస్తకములను విప్పఁగానే పరిహాసము చేయుచుంటిని, విద్వాంసుల గ్రంథపరిచయమును జల్పవిధానమున అవమానపఱుచుచుంటిని.

చోళదేశము అఱవదేశము; పూర్వము దానికి కాంచీపురము రాజధానిగా నుండెను. కళలు వేఱు, విద్యలు వేఱు; కళలు అఱువదినాలుఁగు, విద్యలు పదునాల్గు; ఇచట కళాశబ్దము లాక్షణిక ముగా విద్యాపరముగా ప్రయోగింపఁబడినది. ఆఱంగములు, నాల్గువేదములు,మీమాంస, న్యాయము, పురాణము, ధర్మశాస్త్రమును, అని పదునాలుగువిద్యలు—'శిక్షా వ్యాకరణ చ్ఛందో నిరుక్త జ్యోతిష కల్పములు షడంగములు.—"శిక్షా వ్యాకరణం ఛన్దో నిరుక్తం జ్యోతిషం తథా। కల్ప శ్చేతి షడఙ్గాని వేదస్యాహుర్మనీషిణః;" "అఙ్గాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః। పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతా శ్చతుర్దశ." 'యూరను విద్యలనెల్ల నేర్చి' అన్న నిర్బాధము.

ఘటకాసులు=తార్కికులు. ఉదాహరణార్థము ఘటము పటము అని మాటిమాటికిని చెప్పు చుందురు, కావున వారికి వాచకము. శ్రౌతులు =శ్రుత్యుక్తప్రకారమున జన్నములు చేయువారు, చేయించువారును ప్రయోక్తలు - నిషేకాది శ్మశానాంతములైన షోడశ స్మార్త కర్మలు చేయించు వారు. జల్పము - 'ఉభయసాధనవతీ విజగీషుకథా జల్పః' - అని తర్కశాస్త్రము.

ఈ పద్యమందు తద్ధర్మారోపరూపము భూతార్థసాతత్యమందు ప్రయోగింపఁబడినది.

వ. ఇన్నడవడిం బ్రభిన్నగండం బగువేదండంబునుంబోలె మదాంధుండనై, యల్పవిద్యాలబ్ధి విడువ ముడువ వేసరని వీసంబుగల రెడ్డియుంబోలె, నచ్చదువె పర బ్రహ్మంబై, పెద్దలం జెనకి యోడియు సరి యైతి ననియును. సరిపోయి జయించితి ననియు, నబద్ధంబు లాడి చిల్లరప్రభువులం భ్రమియించుచుండి, దీక్షితులం జూచి యియక్షువొడమి ద్రవ్యభిక్షార్థినై మధురకుం బోయి యప్పురంబున. 4

ఇన్నడవడిన్ =ఇట్లువర్తించుచు, ప్రభిన్నగండంబు=కపోలములనుండి మదము వెల్లివొడుచు చున్నట్టిది, అగు - వేదండంబు=ఏనుఁగు (వేదము గుర్తుగాఁగలది- వేదమునుండి పుట్టినది - దానం జేసి సామజమనియుం బేరు), అల్పవిద్యాలబ్ధిన్ =కొంచెపాటివిద్య యలవడినందులకు, విడువ ముడువ వేసరని వీసంబుగల రెడ్డియుంబోలె - (రెడ్లు పేదలని వారిని హేళనము చేయుటకు ఈకవి వేసరఁడు. చూ. గురుగుంజెంచలి 4 (134) - అట్లే రాజులను పొగడుటయందును ఈ కవికి ఉత్సాహము మిక్కుటము). దీక్షితులన్ = యజ్ఞము సేయదొరకొన్నవారిని, యియక్షు=యజించు (యజ్ఞములు చేయవలయునను) కోరిక, పొడమి=పుట్టి, ద్రవ్యభిక్షార్థిని=ధనముయొక్క బిచ్చము కోరినవాఁడను, మధురకున్ =పట్టణము కావున యాచనచే నచట ధనము దొరకు నని.

సీ. బహిరవద్దద్విజాన కల్పపుఁ బ్రాచితం బిడి,
పసిఁడికై తా వాని బంతిఁ గుడిచి,
కలసి వణిక్పురోధలతోడఁ బుణ్యాహ
ముల బియ్యములకు నై మొత్తులాడి,
శశి రవి గ్రహ జపస్నానాదికము లెల్ల
దొరలవాకిండ్లకే దొద్ద యిచ్చి,
పచ్చిఱ్ఱితోల్ బత్తెచు చ్చాలమెట్లంది,
కొనఁ దాన యూరెల్లఁ గుత్తవట్టి,
తే. దర్భపోటులఁ దిని, లేని తఱుల మైత్రి
నంటి పితృశేషము భుజించి, యదియు నెడల,
నక్కవాడల నరకూళ్లు మెక్కి, మీఁద
వీని శేఖర మొకతులార్త్విజ్యము కొని. 5

(1) బహిరవద్దద్విజానకున్ = వెలివేయఁబడిన బ్రాహ్మణునికి, అల్పపుఁ బ్రాచితంబు = (వ్యయాది కష్టములు తక్కువగానుండునట్టి) లఘుప్రాయశ్చిత్తము, ఇడి = పెట్టి (వానిచేత చేయించి), పసిఁడికై = ఆ ద్విజుఁ డిచ్చు బంగారము (ధనము)కై, తాన్ = నేను, వానిబంతిన్, కుడిచి = భుజించి; (2) వణిక్ పురోధలతోడన్ = వైశ్యులయొక్క పురోహితులతో, కలసి = చేరి, పుణ్యాహముల బియ్యములకై = పుణ్యాహవాచనములందు పురోహితునికి వచ్చునట్టి బియ్యము కొఱకు, మొత్తులు ఆడి = ఆ పురోహితులతో దెబ్బలాడి; (3) శశి...లు. శశి = చంద్రునియొక్కయు-రవి = సూర్యునియొక్కయు-గ్రహ = గ్రహణకాలములయందు నేను చేసెడి - జప = జపములు - స్నాన = స్నానములు = ఆదికములు = లోనగు కర్మఫలములను, ఎల్లన్ = అంతయు, దొరల వాకిండ్లకే = ధనిక ద్వారములకే, దొద్దయిచ్చి = కొల్లయిచ్చి (అనఁగా-ధనికులయిండ్లు తిరిగితిరిగి వారికి చంద్రసూర్య) గ్రహణము లందు నేఁ గావించిన జపస్నానములు సుందరకాండాది పారాయణములు లోనగు కర్మఫలమును ధనముకై ధారాదత్తము గావించి); (4) పచ్చిఱ్ఱితోల్ = ఎండని జింకతోళ్లును, బత్తె చుచ్చాలమెట్లు = గేదెలయు మేఁకలయు ఆవులయు తోళ్ల పాదరక్షలను, అందికొనన్ = దానము గ్రహించుటకు, ఊరు ఎల్లన్ = ఊరిలోనంతయు, తానె-గుత్తపట్టి = కృష్ణాజి నాదిక దానములు ఊరిలో ఎవరుచేసినను వానిని తనకొక్కనికే ఇచ్చునట్లుగా అందఱను స్వాధీనపఱచుకొని;

దర్భపోటులన్ = శ్రాద్ధభోజనములను, తిని, లేని తఱులన్ = శ్రాద్ధనిమంత్రణ దొరకనిదినము లందు, మైత్రిన్ = శ్రాద్ధకర్తలతో మైత్రి చేసికొని, అంటి = వారియిండ్లకేఁగి, పితృశేషము-పితృదేవతలకైవండి శ్రాద్ధభోక్తలకుఁ బెట్టఁగా మిగిలినయన్నమును, భుజించి = తిని, అదియున్ ఎడయన్ = ఆ పితృశేష మయినను దొరకనివాఁడు, అక్కవాడలన్ = అమ్మలక్కల వీథులయందు (అనఁగా వీథి వీథి కేఁగి అమ్మా అక్కా అని స్త్రీలను మంచిమాటలాడి స్నేహముచేసికొని ఆ దాక్షిణ్యముచేత వారి యింట) అరకూళ్లు = సగముకడుపునకు - అనఁగా కడుపునకు చాలనియన్నములను, మెక్కి = తిని, మీఁదన్ = ఇంతటితో [illegible], వీని శేఖరము = వీనిశిరోమాల్యముగా (వీనికన్నిటికంటె అధమకృత్యమయిన) ఒక [illegible] ఆర్త్విజ్యము = తులాభార దానమును, కొని = గ్రహించి (పైకి అన్వయము.)— వ్యాఖ్యాతృ.

బహి-బహిః (=బహిష్కారము-కులములోనుండి వెలి); 'బహిపెట్టి వెలినియున్న మను...శ్లో? వ్యమంత్రు' - భార. (శాం. ౧ ఆ.) శ. ర. ద్విజులకు - ద్విజ శబ్దము బ్రహ్మక్షత్రియ వైశ్యులకు సామాన్యవాచకము లైనను బ్రాహ్మణపరముగానే సామాన్యముగా ప్రయోగింపఁబడును. కావు ననే 'విప్రవిప్రాణాంద్విజాః' అని యమరము. పాచితంబు - ప్ర. ప్రాయశ్చిత్తము-ఇది తాఁ జేసిన పాపము పోవుటకు చేయునట్టి కర్మవిశేషము; బంతి-ప్ర.-పఙ్క్తిః; 'వాకిండ్లకు' అనుటచే ఊరుపాఠ ఫలము ఆ దొరలు ధనమిచ్చికొనునట్లుగా బోధించుటకు వారిని పలుమాఱు దర్శించుట సూచితము. 'పచ్చిత్తితోలు' ఇందలి యిత్వసంధి 'సవతాలు'లోనగు వానియందుంబోలె సాధువు. ఆర్ద్రకృష్ణాజిన దానము సర్వవ్యాధి వినాశకము. "ఆర్ద్రకృష్ణాజినం దానం సర్వవ్యాధివినాశనమ్। అయుష్కరం ప్రియం మృత్యోః స్వర్గదం స్వర్గ మిచ్ఛతామ్."- శేవధర్మములు. 'మెట్లు'-పాదరక్షదానము చేయు వాఁడు సర్వలోకములందును చరించును:— "ఉపానహః ప్రదాతా చ సర్వలోకచరో భవేత్,"- శే. ధ. కొందఱు మెట్లనఁగా వరుస లని లాక్షణికముగా అర్థము చెప్పుదురు; ఆపక్షమున 'బఱ్ఱె చుచ్చాలమెట్లు' అనఁగా మహిషీ మేషీ ధేనువుల వరుసలు అర్థము. 'బఱ్ఱె వాఁగను దనరు మహిషి'- 'మేఁక చుచ్చును జింబు మీఱు చాగి' ఆం. భా. "దదాతి చ సువృత్తాయ మహిషీం చ పయస్వినీమ్ః అపమృత్యుం జయ త్యేవ యమేన సహమోదతే। దర్శే ప్రసూతికాం గాం చ మహిషీం చ నృపో త్తమ। అపమృత్యుం దరిద్రాయ దత్త్వా తీర్త్వా దినం వ్రజేత్॥" మహిషీదానమువంటిదే మేషీదానము కాఁదగును. ధేనుదానమహిమ అనంతమని ప్రసిద్ధము. కావున గోదానమునే చెప్పక ధేనుచర్మకృత పాదరక్షాదానమును చెప్పుటలో విశేష మేమియుఁ గానఁబడదు. కావున 'బఱ్ఱెచుచ్చాలమెట్లు' అనిపాఠ ముండెనని యూహింపఁదగియున్నది. అయినను దానవిశేషములకు ఫలవిశేషములవలెనే గ్రహీతలకు దోషవిశేషములును ఉండును. దానికి మహిష్యాదిదానములును, పాదరక్షాదానమును అర్థమగును. బఱ్ఱె=బఱ్ఱెలను, చుచ్చు=మేఁకలను (సాహచర్యముచేత ఆఁడుమేఁకయే కాఁదగును), ఆలక్=గోవులను-అని ద్వంద్వసమాసము; తుదిబహువచనము "కాలు సేతులు" అనుదానంబోలె కడమవానికిని అన్వయించును,

దర్భపోటు=(దర్భయొక్క పోటు) శ్రాద్ధము. శ్రాద్ధమున దర్భతో పొడుతురుగాన శ్రాద్ధము నకు ఈపేరు చమత్కారముగా వ్యవహరింతురు; 'దర్భ'-ములోపము చరితాదిగణకార్యము. పితృ శేషమును ఆపితలకు అత్యంతసన్నిహితులుగాక ఇతరులు భుజింపరు. ఇందు చెప్పిన ప్రతిగ్రహము లన్నియు క్రమముగా అత్యంతపాపకృత్యములు; దాత తులలో తాను సరి తూఁగినంత బంగారము గాని అట్టిది మఱియేదిగాని దానముసేయుట తులాదానము.

ఉ. ఇట్టొనఁగూర్చి వైశ్యునకు నిచ్చి, చన న్మఱి పుచ్చి, చౌకము
లెట్టుచు, వడ్డిలెక్క లటు వెట్టుచు, ధారణవాసికై కొదల్
వెట్టుచు, వాఁడు రేఁగి మఱి 'పెట్టుదుఁ బెట్ట' ననంగ, మిట్టఁ గూ
పెట్టుచు, నిట్టు పోరఁ, గని పెట్టుచు, నొక్కరుఁ డుండి వెండియున్. [illegible]

ఇట్టు=పూర్వపద్యములో చెప్పినట్లు నానా దుష్ప్రతిగ్రహాదులచేత, ఒనఁగూర్చి = (ధన మును) కూడఁబెట్టి, (అధనమును), వైశ్యునకున్=ఒక కోమటికి, ఇచ్చి=వడ్డికిచ్చి, మఱి=పిమ్మట, చనన్=నాయూరికి పోవుటకు, పుచ్చి=మరల కైకొని, చౌకముల్=నాలుగేసిగా, పెట్టుచున్= లెక్కనిమిత్తమై ఉంచుచు, వడ్డిలెక్కలు, అటు = అట్లే, పెట్టుచు, ధారణవాసికై = [illegible]

లోనగు ద్రవ్యములను రొక్కముగా మార్చుటలో, కొసరు పెట్టుచున్ = తక్కువ ధరలు వేసితి వని ఆ కోమటితో ఘర్షణపడుచు, మఱి = అంతట, వాఁడు = ఆ కోమటి, రేఁగి = కోపించి, పెట్టుచున్ = ఋరియేలే నీ లెక్క చొప్పన నే ఇచ్చెదను. పెట్టను = ఇయ్యను, అనంగన్ = ఇట్లు మాట నిలుకడ లేక పలుకఁగా, మిట్టన్ = రచ్చచావిడికడ, మూ పెట్టుచున్ = మొఱయిడుచు, ఇట్టు = ఈవిధాన, పోరన్ = జగడించుచుండఁగా, ఒక్కరుఁడు = ఒకానొకఁడు, కను పెట్టుచు = పరికించుచు, ఉండి, పెండియున్ = ఇంకను.

తా.—ఆ ప్రకారము నానా దుష్ప్రతిగ్రహములచే నార్జించినధనమును ఒక కోమటికడ వడ్డికి వైచితిని; తర్వాత నాయూరి కేఁగ నుద్యుక్తుఁడనై, అతనికడనుంచిన యాధనమును మరల పుచ్చుకొంటిని; పుచ్చుకొనుటలో పుంజీలు పుంజీలుగా వరహాలను విభజించి పెట్టుచు, వడ్డి లెక్క చూచుకొనుచు, ద్రవ్యరూపముగా నే నతనికిచ్చినదానికి అతఁ డేర్పఱిచిన రొక్కపుధర తక్కువ యని జగడమాడుచు, నాచేయు నల్లరికి అతఁడు కోపగించి, నీవు చెప్పుచొప్పున ఇయ్య నని, ఇచ్చెద నని, నిలుకడ లేకుండ పలుకఁగా, అతనిమీఁద రచ్చచావడిలో మొఱయిడుచును, ఇట్లు నేను పోరాడుచుండఁగా, ఒకఁడు కను పెట్టుచుండెను.—స్వభావోక్తి.

సీ. వెలివాడఁ బనిక్రొత్త మలకడాల్గొని నూనె
యిడి తంగెడాకు గట్టెడుతహతహ,
కూర్చంబు గొరిగించుకొని యుష్ణతోయంపు
టంగడిఁ దలగడు గాడు తడవు,
వంట పూఁటింటి కెప్పంటికంటెను బాలు
పెరుఁగు నే గూర లంపెడు తెగువలు,
సంబెళ విదలించి తాంబూలదళ పూఁగ
నివహంబుఁ జాలఁగ నించు నుబ్బు,
తే. బ్రహ్మచారిభుజంబు ఖర్పూరకు సడింపుఁ
బ్రాలు, నాలికి మేలుచీరలు గొనియొడు
సంభ్రమంబును, బెఱపాంథజనులఁ బయన
మడుగు ప్రశ్నలుఁ, గని మత్ప్రియాణ మెఱఁగి. 7

(1) వెలివాడన్ = మాలవాడయందు (అక్కడనే మాదిగలును ఉందురుగావున), పని క్రొత్త మలకడాల్ = క్రొత్తగా కుట్టిన చెప్పులు, కొని = విలిచి, నూనె ఇడి = (కాలు కఱవకుండ మెత్తఁ బఱుచుటకై) వానికి నూనెపట్టించి, తంగెడాకు కట్టెడు తహతహ = (తోలు మెత్తనగుటకై) ఆ చెప్పులకు తంగేడాకు కట్టెడి వేగిరపాటు; (2) కూర్చంబు = శ్మశ్రువులను (కనుబొమలు నడిమిసందు లేక-మాపిన మీసగడ్డమును) గొరిగించుకొని = క్షౌరము చేయించుకొని, ఉష్ణతోయంపుటంగడిన్ = పైక మిచ్చిన వేఁడినీళ్లతో అభ్యంగస్నానము చేయించెడి యంగడియందు, తల గడుగు = అభ్యంగ స్నానము, ఆడుతడవు = కావించెడి విలంబము(= హాయిగా విలంబముగా దరువులమీఁద దరువులతో తలయంటించుకొనుట); (3) వంటపూఁట యింటికి = పూఁటకూళ్ల యింటికి, ఎప్పంటికంటెన్ =

ఎప్పుడును పంపుచున్న పరిమితికంటె ఎక్కువగా, పాలు, పెరుఁగు, నే= నేయి, కూరలు=కూరగాయ లును, అంపెడు తెరువులు = పంపెడి యుత్సాహములు; (4) పంచెర = అడపమును, విదళించి= దులిపి, (అందులో), తాం...బుల్ - తాంబూలదళ = తమలపాకులయు - పూగ=వక్కలయు - నివహంబుల్ = మొత్తమును, చాలంగ=చాలినంత, నించు ఉబ్బుల్ = నిండించెడి సంతోషంబును, బ్రహ్మచారి భుజంపు మాత్రకల్ = నా శిష్యుఁడైన బ్రహ్మచారి బుజానమోచెడి యనిమిసంచిలోనికి, సడింపుఁబ్రాలుల్ = ఎసటిపోఁతలుగా దంచినబియ్యమును, అలికిల్ = నా భార్యకు, మేలి చీరలు = శ్రేష్ఠమైనకోకలును, కానియొడు సంభ్రమంబును = విలిచెడి యాదరంబును, పెఱపాంథజనులల్ = లాఁతి పథికులను, పయనము= ప్రయాణముంగూర్చి, అడుగు ప్రశ్నములును,... తెలుపల్ = ఎఱిఁగింపఁగా, (ముందఱి కన్వయము.)

తా.—మాదిగవాడలో క్రొత్త చెప్పులు కొని, వానికి నూనె పట్టించి తంగేడాకులు కట్టిన తేగిరపాటును, పెరిఁగినమీసగడ్డములు గొరిగించుకొని, వెలది వేన్నీళ్లతోడి యభ్యంగస్నానము చేయించెడి యంగడిలో, తలంటుకొని స్నానము చేసిననింపాదియు, వంటపూఁటింటికి ఎప్పుడును పంపెడునంతకంటె ఎక్కువగా పాలు పెరుఁగు నేయి కూరగాయలను పంపినయుత్సాహమును, అడపము దులిపివైచి దానినిండ తమలపాకులయు వక్కలయు మొత్తమును విస్తారముగా నిండించిన సంతోషంబును, నాశిష్యుఁడైన బ్రహ్మచారిబుజముమీఁద అసిమిసంచికి ఎసటిపోఁతలుగా దంచిన బియ్యమును కొనెడుత్వరను, నాభార్యకై మేలికోకలు కొనెడుసమ్మోదమును, ఇతరపథికులను 'మీ పయన మెప్పుడు? మీరు ఎచటికింబోయెదరు?' అనునిత్యాదిప్రశ్న అడుగుటను, దీని నెల్లను, వాఁడు పరికించి, నాపయనము నెఱింగెను. అనుమాలంకారము.—

'మలకడాలు' దారినడచుట గావున రాయిరప్పు ముళ్లు పల్లేరుకాయలు గ్రుచ్చుకొనకుండుటకు, 'పాదరక్షాభిద పరఁగును జెప్పన। మలకడ మ్మనఁగ నమ్మోళి యనఁగ'. ఆం. భా. 'కూర్చంబు'– "కూర్చస్త్వస్త్రియాం కశే। శ్మశ్రుకైతవ పీతేషు భ్రువో ర్మధ్యే వికత్థనే" నా. నా. 'కూర్చము ఉపలక్షణము. 'తలయం టవంగను దలగడు గనినను నభ్యంగనామమై యతిశయిల్లు' ఆం. భా. 'అంగడి' – వెలకు వేఁడినీళ్లతో స్నానముచేయించు నంగళ్లు పూర్వము ఆదేశములం దుండిన వని శ్రీనాథుని క్రీడాభి రామమందుఁ జెప్పఁబడినది. 'పాలు' పాయసాదికమునకు: కడమవి దండిగా భుజించుటకు; దండిగా మృష్టాన్నము భుజించుట ఇంటికిం బోవుపంతో పాతిశయము చేత; 'నే' రూ. 'నేయి'; సడింపు=బసచేసినతోడనే వండుకొనుటకు.

క. హత్తుకొని యొక్కకొందఱ
న త్తెరువుం గట్టఁ బనిచి, యందఱ క్రియఁ దాఁ
దిత్తి యొకటి గొని, త్రేణి, మ
ఱుత్తర ముత్తర మటంచు నొకప్రొద్దుకడన్. 8

హత్తుకొని=(వాఁడు నాతోడి బాటసారులలోఁ దాను నొకఁడుగా) కలసికొని, అత్తెరువున్ = మేము పోవలసినదారిని, కట్టన్ = అరికట్టుటకు, ఒక్క కొందఱన్ = తనయిష్టు లగుకొంతమందిని, పనిచి=పంపి, అందఱ క్రియన్ = మాయందఱవలె, తాన్ =(ఆ దొంగ) తానును, తిత్తి ఒకటి=సంచి నొకదానిని, కొని=తెచ్చుకొని, త్రేణి=పరుండిలేచి, మఱి=అనంతరము, ఒక ప్రొద్దుకడన్ = ఒక

ఘమయవితేమమున, ఉత్తరము ఉత్తరము=మనము ఉత్తరదిక్కుగా పోవుచుండ, [illegible] మలుపుచు, లేచి పోవంగన్ = కదలి నడవఁబోవంగుడు - అని తర్వాతిపద్యములోని పదముతో నన్వయము.

తా.__ఆ దొంగయు మా స్తోమములోఁ జేరి, తనవారిని కొందఱను మాదారి వద్దనుండుటకై ముందు పంపి, తాను కొకతెరువరిగా సంచి యొకటి తెచ్చుకొని వచ్చి, మాతోఁగూడ పరుండి, రాత్రి యొకానొకసమయాన లేచి. ఉత్తరము ఉత్తరము మనము ఉత్తరముగా పోవలయును అని పలుకుచు, నడవసాగెను.

'హత్తు' - ''పొందె హత్తెఁ గలసెఁ జెందెఁ దార్కొనెఁ గూడె। బెరసెఁ గ్రిక్కిఱిసెను తెవఁగ దొరసె। నందెఁ గదిసెఁ జేరె నన నంటె నని తోఁచు'' అం. ఫా. 'తిత్తి' - తనసామానులు అందుంచి తెచ్చుకొనుచున్నట్లు ఇతరులకుఁ దోఁచుటకును, పిమ్మట చోరితమును కొంత అందు కుదిలకలుచు కొనుటకును 'తెండి'_దొరికిన వ్రాఁతప్రతు లన్నింటను 'త్రేణి' అని యున్నది. 'త్రేణి' యని 'తెండి' (=తయనించి) అనుటకు ఈవ్రాఁతపుస్తకములలో తఱచుగఁ గలదు; 'తేఁడు' ధాతువు 'తెండు' ధాతువునకు రూపాంతరముగా శ. ర.లో నున్నది. కొన్ని దేశ్యశబ్దములందు తొలియక్క రమునందలి వ్రారవదులు అంతరించుట ప్రసిద్ధమే. డకారముతావున ణకారము నిలుచుటయు సిద్ధమే; ఉ. అణఁగుxఅడఁగు, పోణిమిxపోఁడిమి, ఇత్యాదులు. కావున నిట కవి ప్రయోగించిన పదము 'త్రేణి' అనియుండు నని యూహింపఁబడినది. ఆ వ్రాఁత పుస్తకములో టీకయుం గలదు. అందు - 'త్రేణి మఱి=నిద్ర మేల్కాంచి' అని యర్థము వ్రాయఁబడియున్నది. 'మఱి' శబ్దమునకు 'ఏమ్యాది' సంధి వచ్చును.

''పా. 'తిత్తొక్కటియు' - ఇత్వసంధి _ 'తిత్తి'కి సంధి 'తిత్తొలిచి'' అని ప్రచురము - వలయు నేని 'తిత్తి యొకటి గొని తెండి మఱుత్తర' _ అను నిత్యాదివిధముల సులువుగా మార్పులు చేసికొనవచ్చును.

తె. లేచి పోవంగఁ దత్తఱ మేచి తోడి
వారు సన నేను ముడెమోపు వటున కెత్తి
పోవ వాఁ డిందు రండని త్రోవ యడవిఁ
బెట్టి యొకవాఁగు డిగ నీల వెట్టుటయును. 9

లేచి పోవంగన్=వాఁ డట్లు లేచి తరలఁగానే, తోడివారు = నా తోడి తెరువరులు, తత్తఱము=తొట్రుపాటు, ఏచి=పెరిఁగి, చనన్ = పోఁగా, నేనున్ = నేనుగూడ, ముడెమోపున్= మూటబరువును, వటునకున్ ఎత్తి=బ్రహ్మచారియొక్క బుజము మొదలగు చోట్లకు ఎక్కించి, పోవన్=నడవఁగా, వాఁడు=ఆ చోరుఁడు, ఇందున్ = ఈదారిని, రండు, అని, త్రోవన్ = దారిని, అడవిన్ = అడవిలోనికి, పెట్టి=నడపించి, ఒక - వాఁగున్ = [illegible]లోనికి, డిగన్ = మేము, చొరఁగానే, ఈల పెట్టుటయును = ఈల వేయఁగా.

తా.__ఇట్లు [illegible] నడుచుచుండఁగా, వాఁడు మాకు దారిచూపువాఁడై, ఇటురండి ఇటు రండి, అని మమ్ము [illegible]డవిలోనికి నడపించెను. అట నొక కాలువ యుండెను, మేము దానిని దాఁటుటకై అందులోనికి దిగితిమి. దిగఁగానే వాఁడు ఈల వేసెను.

మాటు, తూ - ముడియ. తత్తఱము - తడసిన ఎండయొక్కవని తత్తఱము. చనక౯ నేనుమ- ఉంటి చిక్కుడు నని పెఱచి నేనును తరలితిని. బటునక౯ - 'ఉకారాంతమహత్తునకు పుటర్ణకంబు బహుళంబు' కావున నిట రాలేదు. వాఁగు - తెరువరులను మర్దించి దోఁచుకొనుటకు ఇమ్మయిన చోటు; ముందుగఁ బోయిన దొంగలు అచ్చట దాఁగియున్నారు; వారిని బయటికి రమ్మనుసంజ్ఞగా ఊళపెట్టుట.-'ఊళయన జంబుకధ్వని యొప్పు, నీల యనఁగఁ దస్కరసంకేతనినద మొప్పు' ఆం.భా.

క. అఱచేత వ్రాలు గనుచ। త్తఱిఁ బడె నొకయంపకట్టె, దానికి నిలువం,
బిఱుబిఱ్ఱున ఱాలుపడెం। దెఱపియుఁ గనలేమి సాతు దిరుగుడువడియెన్. 10

అఱచేతన్=కరతలమందు, వ్రాలు=గీఱలు, కనఁబడుతఱిన్=అగపడుపాటివెలుతురు వచ్చిన సమయాన (తూర్పు తెల్లవాఱునప్పుడు), ఒక - అంపకట్టె=బాణము, పడెన్=ఆ తెరువరుల గుంపు మీఁదఁబడెను; దానికిన్ = ఆ యంపపాటునకు, నిలువన్ = పథికబృందము మఱిముందు నడువక ఆఁగగా, బిఱ్ఱుబిఱ్ఱునన్=బిఱ్ఱుబిఱ్ఱు అను మ్రోఁతతో, ఱాలు=శిలలు, పడెన్=వచ్చిపడినవి. సాతు=బిడారు, (తెరువరుల గుంపనుట) తెఱపియున్ గనలేమిన్=ముందుఁ బోవుటకు సందుకూడ కనఁబడనందున, తిరుగుడువడియెన్=త్రొక్కటపడసాగెను.

తా.—ముందుగా పథికసమూహముపై అంపకోల యొకటి పడెను. అంతటితో ఆ బిడారు మఱి ముందడుగు పెట్టక ఆఁగిపోయెను. వెంటనే బిఱ్ఱుబిఱ్ఱు మను మ్రోఁతతో ఱాలు వచ్చి పడసాగెను. అంతట ముందు పోవ సందు గనఁబడనందున సాతు ఉన్నచోటనే త్రొక్కట పడుచుండెను.—స్వభావోక్తి.

అంపకోల - మీసొత్తులను వెంటనే మాకప్పగింపరేని మిమ్ము సంహరించి కైకొనెదము, సాయుధులము సుమా, అను హెచ్చరిక; వెంటనే రాయివైచుట - తడయకుఁడు, సొత్తులు తత్క్షణ మొసంగుఁడు, అను వాజ్ఞ; 'బిఱ్ఱుబిఱ్ఱు మనుట'= పెద్దపెద్ద రాలనే వైచెదము, ఏల తల పగిలి చచ్చెదరు, అని బెదరింపు; తిరుగుడుపడునపుడు దొంగలకు మంచిసమయము; ఇట్టి యిక్కట్టులోఁ జిక్కినచో బల్లిదులు సయితము లోఁబడిపోవుదురు. సాతు. ప్ర. సార్థః.

(మహాస్రగ్ధర)

కవిసె న్గల్పాంతజంతు గ్రసన భృశ బుభుక్షా త్వర త్ర్యక్ష పార్శ్వ
ప్లవమానోత్పాత భూతప్రకర పటిమ హాలాహల స్పర్ధి హేతి
చ్ఛవి రేఖానేకరాహూచ్చలిత రవులు రక్షశ్చమూజిత్పుళింద
ప్లవబృందంబు ల్వని న్నల్గడఁ బొడుపొడు మన్పల్కులు న్ముల్కులు న్రాన్. 11

కల్పా...మన్ - కల్పాంత = ప్రళయకాలమందు - జంతు = ప్రాణులయొక్క - గ్రసన= భక్షణమందు - భృశ = పెల్లిదమైన - బుభుక్షా = ఆఁకటియొక్క - త్వర = వేగముగలవారైన - త్ర్యక్ష=ముక్కంటియొక్క - పార్శ్వ=ప్రక్కలయందు - ప్లవమాన=దుముకుచున్న - ఉత్పాత= ఉల్కాపాతాది వైకృతములతోడి - భూత=పిశాచముల - ప్రకర=సమూహముయొక్క - పటిమన్= దిట్టతనముతో, హాలా...లు - హాలాహల = కాలకూటముతో - స్పర్ధి = పోటిసేసెడు - హేతి = కత్తులయొక్క - ఛవి=కాంతులయొక్క - రేఖా=వరుస లనెడి - అనేక=పెక్కులయిన-రాహు = రాహుగ్రహములనుండి - ఉచ్చలిత = ఎగసిపోవుచున్న - రవులు = సూర్యులుగలవి, (అయిన),

రక్షః...ల్ - రక్షః=రక్కసులయొక్క - చమూ=సేనను - జిత్ = గెలుచునట్టి - పుళింద=బోయల యొక్క - బృందంబుల్ = సమూహములు, వనిన్ = అడవిలో, బల్వడిన్ = అతివేగముగ, పొడు పొడుము = బల్లెము బాకు కత్తి కటారి ఇత్యాద్యాయుధములతో పొడువుము పొడువుము, అను - పల్కులున్ - వాక్యములును, ములుకులున్ = బాణములును, రాన్ = వచ్చుచుండఁగా, కవిసెన్ = పొదువుకొనెను.

తా.—ఇట్లు వారు త్రొక్కటపడుచుండఁగా వారిని అడవిలో బలువేగముగ దొంగల దండువచ్చి కప్పుకొన్నది. ఆ దొంగలు ప్రళయకాలమందు ప్రాణికోట్లను భక్షించుటకై పేరాఁకటితో వెగిరించుచు ముక్కంటిపార్శ్వములందు ఉల్కాపాతాద్యుత్పాతసమేతులై దుముకులాడు చున్న భూతముల దిట్టతనము గలిగియుండిరి; వారిపోటుముట్లనీలకాంతులు కాలకూటపుఁగాంతు లకు పోటీగా నుండెను. ఆ నల్లకాంతులవరుసలం గాంచి రాహువు లని యెడలి సూర్యుఁడు దద్దఱిల్లి పోవుచుండెను; మఱియాదండు రక్కసులదండును సరకుగొననిదై యుండెను.

'పటిమన్' - పదార్థవృత్తి నిదర్శనాలంకారము. 'హాలాహలస్పర్ధి హేతిచ్ఛవి' - ఉపమ; 'ఛవిరాహు' - రూపకము; 'ఉచ్చలిత' - అతిశయోక్తి.

కవిసెన్' - ఎటనుం బోనియ్యక చుట్టవైచికొనెను. భూతములబుభుక్షవ సాటియౌదొంగల ధనతృష్ణ; క్షయకాలమందు తమభుజించు ప్రాణులను రక్తమాంసములకై హింసించుటయందు ఆ బూచులు ఎంతనిష్కరుణులో ఎంతబలిష్ఠులో, ఈ దొంగలును తమబారిం బడినయాపాంథజనులను ధనాదికముకై హింసించుటయందు అంతనిష్కరుణులును, అంతబలిష్ఠులునుగాను ఉండి రని భావము. 'సంవర్తః ప్రళయః కల్పః క్షయః కల్పాన్త ఇత్యపి' అమ. 'బుభుక్షా' భోక్తుమిచ్ఛా, 'అశనాయాబుభుక్షా క్షుత్' అమ. త్ర్యక్ష = త్రి+అక్ష. ఉత్పాత - ప్రకృతే రన్యత్వముత్పాతః. ప్రకృతికి వేఱయినది ఉత్పాతము - కొఱవులు రాలుట, అపూర్వనక్షత్రాదు లగపడుట, అపూర్వ స్థావరజంగమము లుప్పతిల్లుట ఇవి యుత్పాతములు. ఉత్పాతభూత - అనఁగా ఉల్కాదులం గురి యుచు పఱతెంచుభూతములు; బాణములు ప్రయోగించుచు కత్తులతో నఱకుచు వచ్చి పైబడిన దస్యువులు ఆభూతములకు ఉపమేయములు, హాలాహలము నలుపు గావున కత్తులతళతళలును నలుపు గావున సాదృశ్యస్వారస్యము - పైగా కత్తులును హాలాహలమును రెండునుం జంపునవే. రాహు వును నలుపు, కావున కత్తినీలిమతో సాటి; రాహువును కత్తియు రెండును జంపునవే. రక్షస్సు లును నలుపు, బలిష్ఠులు, ఘాతుకులు; అట్టివారే దస్యుపుళిందప్లవులు. "కృష్ణాని కేశవః సీరి-చీర చన్ద్రాబ్జరావాః । సర్ప రాక్షస కన్యాశ్చ శివకణ్ఠఘనాశ్రితౌ । విషాప్సర కుహూ శస్త్రాసుర పాప తమో నిశాః । మకరః కృష్ణసారశ్చ భిల్లాశ్ఛాయా చ గోమయమ్." రాన్ కవిసెన్ - ముందువారియామాటలు వినఁబడినవి, పిమ్మట వారగపడిరి, అనుట. 'చణ్డాలప్లవమాతఙ్గదివాకీర్తి జనఙ్గమాః.' - 'భేదాః కిరాతశబరపుళిన్దా మ్లేచ్ఛజాతయః' అమ. 'హాలాహలో హాలహలో హాల హాలో హాలాహలః' । 'పుంసి క్లీబే చ కాకోల కాలకూట హాలాహలాః.'

స్పర్ధి - జిత్ - ఉపమావాచకములు, నల్గడన్ - 'ద్విగువున కేకవచనంబు ప్రాయికంబుగా నగు, మిశ్రంబునకుఁ గాదు' బా. సమా. 'ధ్వజినీవాహినీ సేనా పృతనాఽనీకినీ చమూః' అమ. పొదువు - రూ. పొదువువు - చూ. బా. క్రియా. ౧౦౧. ముల్పోపమున ఆమ్రేడితకార్యము చూ. బా. సంధి ౪౯.

[illegible] - [illegible] - [illegible] 'ధూళిప్రకర' 'స్థగిత' అని [illegible] కారణము ఉపోద్ఘాతమునం గనునది.

వ. ఇట్లు చెట్లు వెదలి విండ్లు వంచుకొని ముంచుకొను నన్నల్లప్రజం జూచి హల్లకల్లోలం బై విఱుగంబడు నెడ. 12

వంచుకొని=ఎక్కుపెట్టుకొని, ముంచుకొను=మీఁదికి వచ్చుచున్న - అన్నల్లప్రజన్=ఆవల్లని జనులను (చోరులను), హల్లకల్లోలమై=అతలకుతలమై, విఱుగంబడునెడన్ = పలాయనమై పోవునపుడు; పాతులోనివారివిధమును వర్ణించుచున్నాఁడు.

సీ. పసలేదు నిలఁగోయి పాపులా రాయని
దేవాయుధంబులు ఱువ్వువారు
పైఁడి బాసముఁ జెట్లఁ బడవైచి దుడ్డుపె
ట్లకుఁ బాఱుచునె యొలెలై వైచువారు
బరువు డించి కటారి పరుఁజించి నిల్చి యిం
దెందు వచ్చెద రని యెదురువారు
వస్త్రంబు గొండు దేవర యోయి యిది చన్నఁ
బస్తని దయపుట్టఁ బలుకువారు
తే. కలవి మామూఁక నిప్పింతుఁ, దొలఁగుఁ, డొకటి,
యీఁడుదానిఁ జే నంటకుఁ డనుచుఁ బెద్ద
తనము నభిమానమును దెంపు గనఁగఁ బలికి
నిలిపి దోఁపిచ్చువారు నై తొలఁగి రపుడు. 13

(1) అపుడు=ఆసమయమునందు, (కొందఱు), పసలేదు = (దొంగగుంపులో) బలములేదు, పాపులార=ఓరిపాపాత్ములారా, నిలఁగోయి=నిలువుండోయి, అని=అట్లని తోడితెరువరులను హెచ్చరించుచు (ఆ దొంగలమీఁదికి), దేవాయుధంబులు - దేవ=యజ్ఞమందు ఉపయోగింపఁ బడు-ఆయుధంబులు=పోటుమట్లను (అనఁగా కొయ్య గూఁటి - రాయి రప్ప-ఇట్టివానిని), ఱువ్వువారు=విసరివైచెడువారును; (2) పైఁడిబాసమున్=బంగారుగలజాలెను, చెట్లన్=వృక్షములబీబులో, పడవైచి=పడునట్లుగా విసరివైచి, దుడ్డుపెట్లకున్=దుడ్డుఁగఱ్ఱలదెబ్బఁదులువడి, పాఱుచునె=పరుగునం దప్పించుకొనిపోవుచున్న యాసమయమందే, ఒలెల్=పైపంచెలను, వైచువారు=పాఱవైచువారు కొందఱును; [బాస మన జాలె యని.శ.ర. - పైఁడిబాసము = 'బంగారుమొదలుగాఁగల వస్తువులు' అని శ్రీను నిఘంటువు.] (3) బరువు=తాము మోచుచున్నభారమును, డించి = దింపుకొని, కటారిన్=కత్తిని పరుఁజించి=సిద్ధము చేసికొని, నిల్చి=పాదావష్టంభముతో నిలువంబడి, ఇందున్ ఎందున్ వచ్చెదరు= ఇక్కడికి ఎట్లువచ్చెదరో రండి తుండించివైచెదము అని, ఎదురువారు = పోరుటకు ఉంకించువారు కొందఱును; (4) ఓయి, వస్త్రంబుఁగొండు = దేవతార్చనసజ్జకు కట్టినయీవలువను గైకొనుఁడు, దేవర = ఇది మేము పూజించుకొనువిగ్రహము. దీనిని కొనకుఁడు, ఇది చన్నన్ ఇది పోయె నేని, పస్తు=మేము ఉపవాసము పడియుండవలయును, అని, దయ=కనికరము, పుట్టఁ బలుకువారు;

కలవి=మాయొద్దనున్న వస్తువులు, మామూఁకన్ = మాగుంపులో, ఇప్పింతుమ్, తొలఁగుఁడు = అపసరిల్లుఁడు, ఒకటి = ఒకమాట వినుఁడు, ఆఁడుదానిని, చేన్ = చేతితో, అంటకుఁడు = తాఁకకుఁడు, అనుచున్, పెద్దతనము = ఆగుంపులో తమకుఁగలగౌరవము, అభిమానమును = స్త్రీలవిషయమున తమపరువును, తెంపు=ఆతెగువను, కనఁగన్ = ఆదొంగలు తెలిసికొనునట్లు, పలికి = వచించి, నిలిపి=ఆదొంగలను మీఁదపడకుండ ఆఁపి, దోఁపు ఇచ్చువారున్ = కొల్లయిసంగువారు కొందఱును, ఐ, తొలఁగిరి=జరిగి పోయిరి.

తా.—కొందఱు తోడివారిని ఓరిపాపులారా ఏల భయపలాయితు లయ్యెదరు, ఈదొంగదండు అంత బల్లిదము గాదు, వీరిని కొట్టి తఱుమవచ్చును, అని హెచ్చరించి మరల్చి, దొంగల మీఁదికి రాలురప్పలు కొయ్యలు కొఱతలును విసరసాగిరి; కొందఱు పిమ్మట మరల వచ్చి వెదకికైకొనవచ్చునని తమయొద్దనున్న ముల్లె ముట్ర గుడ్డలో కట్టి, చెట్లజేబులో పాఱవైచి, దుడ్డుదెబ్బలం పడి పైపంచెలనుకూడ వెనుకకు వైచి పాఱిపోవుచుండిరి. కొందఱు బుజముమీఁద నెత్తిమీఁద నున్నబరువులను దిగువకు దించుకొని కత్తిదూసి కాలూఁది నిలిచి 'రండి, నఱకివైచెదము,' అని దొంగలపై తిరుగఁబడిరి; కొందఱు - 'ఓరీ ఇది మాదేవతార్చనమూట, దీనిం గట్టియున్న యీవస్త్రముం గైకొనుఁడు, దేవతావిగ్రహములసజ్జను తాఁకకుఁడు, ఇది పోయిన, మాకుమఱియుపవాసమే,' అని దొంగలకు కనికరము కలుగునట్లుగా చెప్పుకొనిరి. కొందఱు, 'అయ్యా, మాగుంపులో కల వన్నియు నేను మీ కిప్పించెదను; ఒకమాటమాత్రము వినుండు. ఆఁడువారిదేహములమీఁదినగలను మీచేతితో మీరు ఒలువకుఁడు; మీఁదికి రాకుఁడు,' అని తమమూఁకలో తమమాట చెల్లు ననియు తాము స్త్రీలవిషయమున మిక్కిలి పరువుగలవా రనియు, దొంగలకు తెలియునట్లుగా పలికి కొల్లయిచ్చిరి. ఇట్లు కావించి వారందఱును సాగి పోయిరి.

'నిలర ఓయి' _ నిలుచున కడవ్రాయికి ముత్తున లోపంబు- బాల. క్రియా. ౧౦౧. 'ఓయి'- ఎదాదుల లోనిది కావున ముజ్ఞానకు (వుజె) రుజె యగును. బాల. క్రియా. ౩౪. 'పాతకులారని' అనుపాఠంబున సంబోధనాంతంబునకు సంధి దుష్టము. దేవాయుధంబులు - మనుష్యులు చేసినట్టి కత్తి కటారి లోనగునవి కావు; మఱి, దేవుఁడు చేసిన రాలు కట్టెలు లోనగునవి. దేవాయుధము లనఁగా కాపములు అని కొందఱు చెప్పుదురు - దేవతలు గీర్వాణులు గదా. ఱూవు, కూ. ఱువ్వు. ఒలె - ఒల్లె - ద్విత్వలోపము - 'ఒల్లె పంచె యనంగ నొప్పు నర్ధవస్త్రంబు, ఆం. భా. వస్తు - 'పస్తిల్లి కుంటు విప్పస్తు ని ట్రనఁగను నుపవాససంజ్ఞలై యొప్పుచుండు.' ఆం. భా. చేన్-చేశబ్దము, తృతీయార్థమున ద్వితీయ - 'దోఁపుడు నాఁగను దోఁపు నాఁగ। దొంగతిక మనంగ' ఆం. భా.

సీ. తోడువింటివాఁడు సన్త్రోవఁ బోవక యెదు
 ర్పడువాండ్రఁ దోడిఁబడఁ బదరి పొడిచి
పిమ్మఁ గీక వెనఁగినఁ బెద్ద నొంపక యెత్తిఁ
 బాఱించి చేఁ గలవాని నాఁచి
యాయితంబై చించి యరిగెడువాఁ డేటు
 నకు మాఱై చన్న వెన్ దవ్వులు టుడిగి
పొదు[illegible]చే లేకయ పుటపుటయును నైన
 [illegible] శోధింప నవ్వలికిఁ బనిచి

తే. పొదలఁ దూఱిన నీఁటె చాఁపుల వెడల్చి
గట్టుబట్టలు గొని ప్రాఁతబట్ట దయను
గోఁచులకు నిచ్చి గనపరాకులు నిగిడ్చి
చెప్పుటట్టలు శోధించి సిగలు విప్పి. 14

ఈ పద్యములో అనంతరవచనములోని 'పాటచ్చరులు'=(దొంగలు) అనునది కర్తృపదము. (1) తొడుపింటివాఁడు=విల్లెక్కు పెట్టి బాణముసంధించుకొని నడుచుచున్న తెరువరి, చనుత్రోవన్=పోవుచున్న దారిని, పోక=చనక (ఈచననివారు దొంగలు), ఎదురుపడు వాండ్రన్=ఎదిరిన బాటసారులను, తోడఁబడన్ = తొట్రుపడునట్లుగా, పదరి=త్వరపడి, పొడిచి=పోట్లుగావించి; (2) పినుఁగు=లోభి, ఈక=తనధనమును ఇయ్యక, పెనఁగినన్=పెనఁగులాడఁగా, (వానిని), పెద్ద=ఎక్కువగా నొంపక=హింసింపక, ఎట్టఁబొడిచి=కత్తులతో గాయపఱిచి రక్తము కాఱించి, చేన్=వానిచేతియందు (అనఁగా ఎక్కువ దాఁపఱికము గాకుండ), కలపాటి = ఎంతధనము దొరకిన అంతయే, నాఁచి=కైకొని. (పా. దోఁచి); (3) ఆయితంబై=దొంగలకు స్వాధీనుఁడుగా నుండియు, చించి=పట్టువదలించుకొని (పట్టుకొన్నచోరుని చేతిలో కొంత నిలిచిపోవునట్లు తనగుడ్డను చింపుకొని), అరిగెడువాఁడు=పాఱిపోవు తెరువరి, ఏటువకున్=ప్రహారమునకు, మీఱి=అందక, చన్నన్=పోయెనేని, వెనుదవులుట=వెంటఁదఱుముట, ఉడిగి=మాని; (4) పొదువు=ధనము, చేన్=తనయొద్ద, లేకయ=ధనమేమియు నగపడకయే, పుటపుటయనున్ ఐనవానిన్=బలిసియున్న వానిని, శోధింపన్=గుడ్డ గుడుసు విప్పి సోదా చూచుటకు, అవ్వలికిన్=గుంపునకు ఎడగా, పనిచి=పంపి, పొదలఁదూఱినన్=పొదలలో దాఁగినచో, ఈఁటెచాఁపులన్=ఆ దాఁగినచోటులకు ఈఁటెలను నిగిడించుటచేత, వెడల్చి=పొదలనుండి వెలువడి వచ్చునట్లు కావించి, కట్టుబట్టలు=వారు ధరించిన వలువలను, కొని=హరించి, దయన్=కనికరముచేత, గోఁచులకున్=గోఁచిపెట్టుకొమ్మని, ప్రాఁతబట్ట = జీర్ణవస్త్రమును, ఇచ్చి; గనపరాకులు = గన్నెరాకులవంటి బాణములను, నిగిడ్చి = లోనికిఁదూర్చి, చెప్పుటట్టలు=పాదరక్షల యట్టతోళ్లను, శోధించి=సందుచేసి పరీక్షించి, సిగలు=జుట్లను, విప్పి (అవలి కన్వయము).

తా.—ఆ తెరువరులలో విల్లెక్కువెట్టుకొని కోలతోఁ గూలవేయుటకు సన్నద్ధుఁడై నడచి తనదారినిపోవుచున్న తెరువరిజోలికి ఆదొంగలు పోరైరి; మఱి తమ్మెదిరించినవారిని తత్తఱపడునట్లుగా, వడివడిగాఁ బొడిచిరి. తమసొత్తును ఎంతసేపటికిని ఇయ్యక పెనఁగులాడులోభిని మిక్కిలి హింసింపక వానినెత్తురు వానికంటె కగపడుచు పాఱునట్లు గాయములుచేసి, వానియొద్ద ఆపాటికే దొరకినదానిని కైకొనిరి; తమచేత చిక్కియుండియు, ఉన్నట్టేఉండి దూసికొని పాఱిపోయినవాఁడు ఏటున కందనంత దూరమున పోయెనా, వానిని తప్పించికొని పోనిచ్చిరిగాని వెంటఁదఱుమరైరి. చేత సొత్తేమియు లేనివాఁడై బలిసియున్నవానిని గుంపునుండి అవలికి పంపిరి. అక్కడ కొందఱు దొంగ లుండి వానిని సోదా చూచిరి. పొదలలోఁ దూఱి దాఁగినవారిని ఈఁటెపోటులతో వెడలించి వారివస్త్రములను దోఁచుకొని, ప్రాఁతగుడ్డలు గోచులకై యిచ్చిరి. గన్నెరాకులవలె పలుచనియుఁ జక్కనివియు నగునట్టి యలుఁగులు గలబాణములను తెరువరుల చెప్పుల యట్టలలోనికి చొప్పించి సందుచేసి, అట నేమయిన దాఁచికొనియున్నారో యని పరీక్షించిరి. జుట్లు విప్పియు సోదాచూచిరి.—స్వభావోక్తి.

తోడు=తోడుగు - 'తోడు' అనునదియు నొక క్రియ. చన్ త్రోవ-'హాకిత్వం త్రుటితాశ్వాదక,' అను ప్రయోగంబునందుంబోలె, ఇట 'చను' ధాతువునకు 'ఉ' లోపము - చూ. ప్రౌ. వ్యా. సంధి ౧౩. తోడువింటివాఁడు చోరుని ప్రాణమును హరించినను హరించును. పినుఁగు - రూ. పీనుఁగు[illegible] చాటించుట భయముగొల్పుటకు. అయితము - ప్ర. అయుతః - చేత - సప్తమ్యర్థద్వితీయ. క (గ) నపరాకులు - చూ. ఉపోద్ఘాతమున పట్టిక. 'ఇనుపరాగోలల నితికించి యంతట' భోజరాజీయము ౯ (321); ఇచ్చట 'ఇచ్చి యినుపరాగోల నితికి' అని యున్నను సరిపడును. ఇతికి = ఇతికించి 'ఉతికి కొక్కెర కంఠంబు నితికి చంపె' - పంచ. నా. ౧. ఆ. శ. ర. 'గనపరాకోల లితికి' అని పఠించుట శ్రేయము. గనప = పెద్ద - రాకోలలు = రాతియలుఁగుబాణములు.

వ. ఇట్లు పాటచ్చరులు పెచ్చుపెరిగి విచ్చలవిడి నుచ్చావచంబులగు సార్థంబు వర్థంబు లపహరించు సంకులంబున. 15

పాటచ్చరులు = దొంగలు, ఉచ్చావచంబులు = నానాభేదములు గలవి, సార్థంబు = బిడారు (యొక్క) - 'చోరజీర్ణపటయోః పాటచ్చరః,' ఇతి నామానుశాసనమ్ - అని రామాశ్రమి. 'ఉచ్చావచం నైకభేదమ్' - 'సార్థో వణిక్సమూహే స్యాదపి సంఘాతమాత్రకే,' - అమ.

సీ. కటినుండి చనుమఱ గడి గాఁగ బిగియించి
కట్టిన నిడు నీలికాసె మెఱయఁ
బిల్లిగడ్డము మించఁ బెరిఁగి మీసలు కుక్షి
గోళంబుమీఁద నుయ్యాల లూఁగ
బూఁది బ్రుంగిన మొగంబున గౌదకట్టుమై
నపుమైల ప్రాఁజౌతు నాఁజెలంగఁ
జిటిప్రేలి పూసపై ఘటియిల్లు వెడఁబట్టు
చిమ్ముల సురియ డాల్ముమ్మరముగ
తే. నూరనుండియుఁ గనుపెట్టియున్నవాఁడు
దప్పిపో నన్ను డబ్బాటు దాఁ బొడగని
యట్టివేళఁ గాకశ్మశ్రు వనెడు నొకప్ర
చండ చండాల చోరభటుండు దఱిమి. 16

(1) కటినుండి = పిఱుఁదికడనుండి, చనుమఱ = చనునలుపులు, గడిగాఁగన్ = హద్దుగా, బిగియించి=బిగుతుగాలాగి, క...సె - కట్టిన=బంధించిన - నిడు=దీర్ఘమైన - నీలి=నల్లని - కాసె= దట్టి, అమరన్ =ఒప్పుచుండఁగా; (2) పిల్లిగడ్డమున్ =పిల్లిగడ్డమువంటి తనగడ్డమును, మించన్ = అతిక్రమించునట్లు, పెరిఁగి; మీసము=మీసములు; కుక్షిగోళముమీఁదన్ =గుండ్రని కడుపుమీఁద, ఉయ్యాల లూఁగన్ =ఉయ్యాలవలె ముందు వెనుకలకు ఊఁగుచుండఁగా; (3) బూదిన్ =కాఁ బూసికొన్న బూడిదయందు, బ్రుంగిన మొగంబునన్ =మునుఁగుపడిన ముఖమందు, గౌదకట్టు= [illegible] మూసికట్టినగుడ్డ, మైనపు మైల ప్రాఁజౌతు నాన్ = మైనపుముద్దం బూసినయుతికి ప్రాఁత [illegible] యగునట్లుగా, చెలంగన్ =ఒప్పఁగా; (4) చిటి...పైన్ - చిటిప్రేలి = కనిష్ఠికాంగుళి యొక్క - పూసపైన్ =గనుపుమీఁద, ఘటి...యు - ఘటియిల్లు= కూడునట్లుగా, వెడన్ =సుడి

[illegible] ముట్టుకొనియున్న; చిమ్ము = చిమ్ముటంగలదైన - సురియ = మరకత్తి యొక్క - దారితో [illegible] నుత్రముగా = పెల్లిదముగుచుండఁగా, (5) దూరముండియుఁ = నేను తరలిన గ్రామము [illegible] నుండియు, కను పెట్టి యున్నవాఁడు = నన్ను దృష్టిలో నుంచుకొనియున్నవాఁడు, కాకశ్రుత్రుఁడు - [illegible] కాకిమీసాలవాఁడు; అసె...డు - అసెడు = అను పేరుగలవాఁడైన - ఒక - ప్రచండ = అతిభయం కరుఁడైన - చండాలచోర భటుండు = మాలదొంగబంటు, అట్టితఱి = అసమయాన, నన్నుఁ తప్పిపోఁ = నేను తప్పించుకొనిపోవుచుండఁగా, డబ్బాటు = ఆకస్మికముగా; తాఁ - వాఁడుఁగని = చూచి, తఱిమి = తఱుముకొనివచ్చి.

తా.—ఇట్లు పాతు విఱిగి పరారి యగుచుండఁగా, నేనును తప్పించుకొని పోవుచుంటిని. ఆసమయాన ఆకస్మికముగా నన్ను - మేము ఏగ్రామమునుండి వచ్చితిమో యాగ్రామమునుండియే దృష్టిలో నుంచుకొని వెంబడించి వచ్చినయాదొంగయే కనిపట్టి తఱుముకొనివచ్చినాఁడు. వాఁడు మాలదొంగ, క్రూరుఁడు; వాని పేరు కాకశ్రుత్రుఁడు; వాఁడు నిడుపైన నీలికాసెను పిఱుఁదు పొందలు చనుమొనలవఱకు దేహమునకు బిగుతుగా చుట్టుకొని యుండెను. గడ్డము పిల్లిగడ్డమువలె నుండెను. మీసాలు దానిని దాఁటి గుండ్రనికడుపుమీఁద ఉయ్యాల లూఁగుచుండెను. మొగము బూడిదలో మఱుఁగుపడి యుండెను. మైనపుమడ్డి పూసినట్లోపి యనునట్లుగా, చెంపలు మూఁతపడు నట్లుగా తలకు రుమాలు కట్టుకొనియుండెను. చిటికనవ్రేలిగనుపుమీఁదికి వచ్చునట్లుగా వదులు వదులుగా ఒకసురకత్తి చేతఁదాల్చి, దానిని తళతళలు పెల్లుగా డాలుకొట్టునట్లు చిమ్ముచుండెను.— స్వభావోక్తి, తృతీయపాదమున ఉత్ప్రేక్షయు; పిల్లిగడ్డము ఉపమ.

నిడు - కడుపుచుట్టురా ఎన్నిమాఱులో తిరిగివచ్చుటకు చాలినంత నిడు పనుట. ఆమీసాలు ఒక్కొక్కప్రక్క నొక్కకాకపక్షమువలె నుండుటంబట్టి 'కాకి మీసాలవాఁడు' అని పేరువచ్చి నది. ఉయ్యాలలూఁగ - మిక్కిలి నిడుపు అగుటచేత అడుగున ముడివైవని యుయ్యాలవలె నుండిన వనుట. బూడిద బ్రుంగిన - సజ్జనుఁడుగాఁ గనఁబడుటకు విభూతిఁ దాల్చినాఁడు. ప్రాఁజౌతు-ప్రాఁతి దనుట మాలిన్యమునకు - 'ప్రబలు వస్త్రముకటము వెళ్లా వలాయి। యనఁగ దద్ఛిదము దపార- మనఁగఁ దెక్క। యనఁగఁ జౌ తనఁ దోపి దా నలరు నభవ.' ఆం. భా. 'చెంపలను మూసికట్టుట చెలఁగు గౌద। క ట్టనంగను.' ఆం. భా. 'పరఁగు నాకస్మికంబు డబ్బా టనంగ' ఆం. భా. చిమ్ములు చిమ్ముచు డాలొలయించుట ఆబ్రాహ్మణుని భయపెట్టుటకు. 'సురె సురియ చూరి యనంగ ఛురిక దనరు' ఆం. భా.

చ. కవ వటు డించి యేఁ గునుకఁగా, సురెఁ గొంకులఁ దార్చి, కూలుడు,
న్నివిడిన బొజ్జపై మిగులు నిద్దపు దోవతి దట్టి డొల్లిరాఁ,
దివిచి, పెనంగ, వల్లువముఁ ద్రెంచి, యనంతుని గంట్ల కూనపుం
జెవులుగ గౌదకట్టు గసిచేరుల టెక్కియు దోఁపు నొల్చి పోఁ. 17

కవవటుఁ = వాతోడి బ్రహ్మచారిని, డించి = విడిచి, ఏఁ, గునుకఁగాఁ = చిన్నవోవు గున (తప్పించుకొని) పోఁగా, (కాకశ్రుత్రుఁడు), సురెఁ = సురియను, కొంకులఁ = మడమల మీఁది వెనుక భాగములకు, తార్చి = కూర్చి (అనఁగా సురియతో మడమలమీఁది కొంకులను నఱికి) కూలుడుఁ = నేనొరగిపడిపోఁగా నే, నివిడిన బొజ్జపైఁ = పైకివచ్చియున్న బొజ్జమీఁద, మిగు...ట్టి - మిగులు = పైకి వచ్చియున్న - నిద్దపు = నున్నని - దోవతి = కట్టువలువమీఁది - దట్టి = కాసెకట్టు, డొల్లి

రాఁగ=ఊడివచ్చునట్లు, తివిచి=లాగినవాఁడై, పెనంగఁగ=నేను లాగనీయక పెనఁగులాడఁగా, వల్లువము=వరాలసంచిని, త్రెంచి=తెంపుకొని, అనంతుని గంట్లకున్=నామఁబడఁగయుంట్లు పోఁగులు ధరించెడు కర్ణరంధ్రములకు, ఊనపుం జెవులు గఁగ=చెవులు కొఱవడునట్లుగా (అంటు పోఁగు లిడుకట్లు కడవఱకు తెగిపోయిన వనుట), గాదకట్టు=గాదలు (=చెంపలు) మూఁతపడు నట్లుగా తలకు టోపివలె కట్టుకొన్న తుండుగుడ్డకట్టును, కసెచేరుల టెక్కు్యముఁ=గుబ్బపుఁగోరడా చేరులవంటిచేరులను గడ్డముక్రిందికి తార్చి ముడిచినవల్లాయిని, దోఁపుఁ=కొల్లగా, ఒలిచి=(నాతలనుండి) ఊడలాగికొని, పోఁగ=(వాఁడు) పోఁగా.

తా.—అంతట నేను నాశిష్యుఁడైన బ్రహ్మచారిని వానిగతి వానిది అని విడిచిపెట్టి, నాపొట్ట చేతను వరాలసంచిచేతను వడిగా పరువిడలేక ఒకపాటిపరుగుగా పాఱిపోవుచుంటిని. అంతట కాకశ్మశ్రుఁడు వచ్చి నామడమలపై కొంకులను సురియతో నఱికెను. నేను క్రిందఁ బడిపోయితిని; అంతట వాఁడు నాపొట్టమీఁద దోవతిని లాగి అందలివరాలసంచిని తివిచెను, నేను పెనఁగులాడితిని; నామొలత్రాటికి సంచిని గట్టియున్న త్రాళ్లు మొలత్రాటనే నిలిచిపోవునట్లుగా వాఁడు సంచినిత్రెంపి కైకొనెను; పైగా నాకట్టుకొన్న గాదకట్టులో ఏముండెనో యని దానిం బీఁకు కొనెను. నేను నాటోపిని తలకుఁ దొడిగికొని దానిదారములను గడ్డముక్రింద ముడివైచికొనియుంటిని; ఆటోపిలో ఏమి దాఁచుకొనియున్నానో యని వాఁడు ఆటోపీని పరికించుటకై లాగుకొనెను, ఈ టోపీని గాదగట్టును లాగుకొనుటలో పోఁగుల రంధ్రములవఱకు నాచెవుల రెంటిని త్రెంచివైచివాఁడు. ఇట్లు కావించి వాఁడు పోవుచుండెను.—స్వభావోక్తి.

'వటుఁడు' - వటువు=వటుఁడు. 'గునుక' - 'గునుకు డనంగను గును కనఁగా నల్ప। ధావన సంజ్ఞ రై తనరుచుండు,' ఆం. భా. 'దోవతి యం చనఁ దోఁచుఁ గటీపటము.' ఆం. భా. దోవతి- ప్ర. ధౌతమ్. 'నివిడిన'=నిగిడిన - తెనుఁగున గాకువా కొన్నిట వచ్చును. 'వినుము నరేంద్ర, విప్రుఁ డలివెఁడ' భార. ఇట్లే తివిచి=తిగిచి-'కసె'-ఈశబ్దము బ్రౌను శ. ర. అలో లేదు; 'కసము' (చేరుకోల) అని కశాశబ్ద వైకృతముగ వైకృతదీపికలో నున్నది. కసెము=కస్సెము - ప్ర. కచ్ఛః (అనూపము); కసము+కోల=కసకోల - దినవెచ్చము, చప్పర మంచము, లోనగువానియందుంబోలె ము లోపము. 'వల్లువము' - 'వల్వంబు పోనాడు వైశ్యునికేవను' హంస; పా. వల్లముడి.

క. నోరిసని నుండ, కే 'నో। రోరి, యకట! మా సమీప పూరనె మనియుం,
దూరము వోయితివే! సొ। మ్మేరీతిని నీకు దక్కునే కానీరా.' 18

నోరిసనిఁ=నానోటిలోనిశని చేత, ఏను=నేను, ఉండక=ఊరకయుండలేక, ఓరోరి, అకట, మాకుఁ, దాఁపుటూరనె=సమీపగ్రామమందే, మనియుఁ=నివసించియు, దూరముపోయితివే=మిక్కిలియుం గీడును మాకే యొనర్చితివి. సొమ్ము=ఈదోఁచుకొన్నధనము, నీకుఁ, ఏరీతిఁ=ఏవిధానమైనను, దక్కునే=దక్కునా (దక్కదనుట), కానీ రా=కానిమ్ము (నిన్నేమి చేయించెదనో చూడు.)

తా.—వాఁడు మాపొరుగూరివాఁడే అని గుర్తించితిని. అంతట నానోట శనియుండి నాచేత ఈమాట లాడించినది; 'ఓరీ, నీవు మాపొరుగూరివాఁడవే అయ్యును, ఇంతఘాతకుఁడవై నాకే ఇంతఘాత చేసితి వేమి రా! అయ్యో! ఏవిధానమైనను ఈధనము నీకు దక్కునా! చూడు. నిన్ను ఏమి చేయించెదనో' అని.

'సని' - ప్ర. - శని. - శనిగ్రహము, చెఱుపు చేయును గాన చెఱుపుం గలిగించిన యా (చెప్పఁబోవు) మాటను శని చెప్పించినాఁ డనుట. ఇట శనికి 'సని' అనుట మనుచరిత్రలో 'శ్రీరాము' అనుటకు 'సీరాము (సేన)' అనుటవంటిది. 'ఓరోరి' ఆమ్రేడితము గాన సంధి లేనిది. 'ఓరి' - ఇది నీచ సంబుద్ధిలో వచ్చును. చోరుఁడు నీచుఁడు గాన తత్సంబుద్ధిలో వచ్చినది.

తే. అనిన లాఁతుగఁ గొల్లొక యతఁడు రడ్డు
రాజుఁ గను నని కొదయుఁ దీర్పంగ మగిడి
యంత పరియును బైప్రజ కలికి పాఱి
పోవ వాఁడును వెడపోట్లు వొడిచి చనియె. 19

అనినన్ = నే నట్లు పలుకఁగా, (ఆదొంగ తనమనస్సులో తలపోయుట), అతఁడు = ఆ బాపఁడు (అనఁగా నేనే), లాఁతుగన్ = అధికముగా (అధికధనము ననుట), కొల్లొకన్ = కొల్లొయినందున, రడ్డిన్ = రెడ్డిని (పటేలును), రాజున్ = రాజును, కనున్ = చూచును, (పోయి రాజుతోను రెడ్డితోను చెప్పుకొందును), అని = ఆలోచించుకొన్నవాఁడై, కొదయున్ = శేషమును గూడ (అనఁగా నాప్రాణమును సయితము), తీర్పంగన్ = పుచ్చుకొనుటకై, మగిడి = వెనుకకుమరలి వచ్చినవాఁడై, అంతన్ = అంతలో, పరియును = వానితోడి దొంగదండుకూడను, పైప్రజపున్ = పైనుండి వచ్చిన బాటసారిసమూహమునకు, అలికి = భయపడి, పాఱిపోవన్ = పలాయితము కాఁగా, వాఁడును = ఆదొంగయు, వెడపోట్లు = తప్పటపోట్లు, పొడిచి, చనియెన్ = పోయెను.

తా.—అట్లు నేను పలుకఁగా, ఆదొంగ యిట్లు తలపోసెను;-"ఓహో, ఈబాపఁడు విస్తారము ధనము - పోఁగొట్టుకొన్నాఁడు. కావున రాజుతోను రెడ్డితోను చెప్పుకొని నన్ను పట్టింపక మానఁడు. కనుక ఈతనిం దెగటార్చుట మంచిపని.'—ఇట్లని ఆలోచించుకొని మరల నన్నుం దెగటార్ప వచ్చుచుండఁగా, పైనుండి బాటసారులబిడారు వచ్చినది; దానిం గని వెఱచి, వీనితోడిదొంగపిండు పాఱిపోయినది; అంతట వీఁడును నన్ను ఆదరబాదర చేతికి వచ్చినట్లు పోట్లు పొడిచి పాఱిపోయెను.

పద్యాదిని 'ఇట్లు లన, లాఁతుఁ గొల్లొక నితఁడు రాజు, రడ్డి' అని పఠించుట మేలు.

లాఁతుగన్ - లాఁతుశబ్దము శ. ర. లోనున్నది, ఇప్పద్యమున బ. సీ. పఠితము. ఇది బ్రౌణ్యములో లేదు. 'పాఁజు చేరువ మొత్తంబు బారు తుటుము। దండు పరిగమి కూటువ దిండుదాఁటు। మూఁక దళమును బేల్లు సమూహమునకు.' ఆం. సం.

రడ్డి-ప్ర. రాష్ట్రమ్. 'ఎడ్డెతనపుఁ గైసేఁతల। రడ్డులు నడచిరి పురస్సరద్భార్యముగా.' పాండు.

ఉ. అంతటఁ బొంతఁ బెద్దెరువునం దరుదెంచు పిఱిందిమంది మ
త్కాంత సహోదరుండును నొకం డరుదెంచుచు సాతు వడ్డ వృ
త్తాంత మెఱింగి న న్నరసి తాఁ గని యార్తి నొకండు దా నతి
శ్రాంతుని నన్నుఁ గావటి దిసంతులు గొట్టుచు మోచు చేఁగుచోన్. 20

అంతటన్ = ఆ సమయమున, పొంతన్ = సమీపమున, పెద్దెరువునందున్ = పెద్దబాటయందు, అరుదెంచు పిఱిందిమందిన్ = వచ్చుచున్న వెనుకటి (జన) సంఘములో, మత్ కాంత సహోదరుండును = నాప్రేయసియొక్క తోఁబుట్టుకూఁడ, అరుదెంచుచున్, సాతు = బిడారు, పడ్డవృత్తాంతమున్ = దోఁపుడుపోయిన వార్తను, ఎఱింగి = విని, నన్నున్, అరసి = వెదకి, తాన్, కని, ఆర్తిన్ = వెతలో,

ఒకండు=ఒకఁడె, నన్ను, తాన్, అతి క్రాంతునిన్=మిక్కిలి బడలినవానిని, కాకటన్=కావడి బుట్టయందు, దిసంతులు కొట్టుచున్ = చీవాట్లు పెట్టుచు, మోచుచున్, ఏఁగుచోన్ = పోవు చున్నప్పుడు (అన్నిటి కన్వయము.)

తా.— నే నాస్థితిలో పడియుండఁగా, వెనుకనుండి ఆ సమీపపుఁ బెద్దబాటలో వచ్చిన విడారలో నా యిల్లాలితోడఁబుట్టినవాఁ డొకఁ డుండెను. అతఁడు అక్కడ నాకు దెబ్బలు తిన్న వార్త విన్నవాఁడై నన్ను వెదకి కనిపట్టి ఒకకావడిబుట్టలో నన్నుం బెట్టుకొని నాచేఁతను నిందించుచు నన్ను మోచికొని పోయెను.

'పాంథన్'-'దండ చేరువ చెంగట యండ సరస। ప్రాపు చక్కి కెలంకట పజ్జ చెంత, కెలన దాఁ పంజ దగ్గఱ క్రేవ పొంత। యంచె యొద్ద నా నికటాఖ్య లగు మహిన.' - ఆం. భా. 'అర్తి' స్నేహముచేత కలుగును 'దిసంతులు కొట్టుచున్'-హ్యాలకపరిహాసముగా కూడ.—

"అలిడి యవసడి యగడొరు దూఱు దూ। రు దిసంతు సడి రోయి రోఁత రొచ్చు
నేగింపు పెగ్గము పెగ్గరింపు నా। నపవాదసంజ్ఞ లై యలరుచుండు."-ఆం. భా.

'చెలి కేఁచి తని దిసంతులు గొట్టె మేనక'-మను. 3 (109),

సీ. కొంగవా ల్నఱకు లంగుళులఁ బట్టుచు జబ్బ
లంటఁ గుట్టిడ వెజ్జు నరయువారు,
తలఁ బడ్డగుదియ వ్రప్పులఁ బ్రాఁత మసి యిడి
యంబలి గం జిండ్ల నడుగువారు,
తమనేగిఁ జెప్ప లో దయమీఱ విని చీరఁ
జించి యియ్యంగ దీవించువారు,
నొలఁబడ్డ నెపమునఁ గలలేని సిరిఁ జెప్పి
చుట్టలపై దాడి వెట్టువారు,
తే. నైన పాంథులచేతఁ గ్రందైన యూళ్ల
జాడగా నిటఁ దెచ్చి యిన్నీడ డించి
పాఱు నీ రానఁ బోవ మూర్ఛాఱి మగిడి
వచ్చునాలోన నీరూపు వచ్చె నాకు. 21

(కొందఱు పాంథులు), (1) కొంగవాల్ నఱకులు = కొంగవా అను పేరి మాదిగకత్తిచే నయిన గాయములను, అంగుళులన్=వ్రేళ్లతో, పట్టుచున్=గాయమునోరు మూఁతఁ బడునట్లుగా పట్టినవారై, జబ్బలు=బుజములు (లేక తుంట్లు), అంటన్ = గాయము మూసికొనిపోవునట్లుగా, కుట్టు ఇడన్ = దారముతో కుట్టిపెట్టుటకై, వెజ్జున్ = వైద్యుని, అరయువారు = వెదకుచుండిరి, (2) (కొందఱు), తలన్=శిరమున, పడ్డగుదియ వ్రప్పులన్=పడినట్టిగుదియ (వ్రేటులచే నయిన) చీలికలయందు, ప్రాఁతమసి=గుడ్డప్రేలిక కాల్చినమసిని, ఇడి=పెట్టి, ఇండ్లన్=(గృహస్థుల) గృహములయందు, అంబలి=అంబటిని, గంజి=గంజిని, అడుగువారు = యాచించుచుండిరి; (3) (మఱి కొందఱు పాంథులు), తమ నేగిన్=తమపడిన యిడుమను, చెప్పన్=వక్కాణింపఁగా, లోన్= మనస్సులో, దయ మీఱన్ = కనికరము అతిశయింపఁగా, విని, చీరన్ = వస్త్రమును, చించి

ఇయ్యంగన్ = ఇచ్చినందులకు, దీవించువారున్ = ఆశీర్వదించుచుండిరి. (4) (కొందఱుపాంథులు) ఒలఁబడ్డ సెపమునన్ = దోఁపుడుపోయిన మిష చేత, కల లేని సిరిన్ = ఉండిన సంపదను లేని సంపదను, చెప్పి, చుట్టలపైన్ = బంధువుల యిండ్లమీఁదికి, దాడిపెట్టువారు = దండెత్తి పోవుచుండిరి. ఇవ పాంథులచేతన్ = ఇట్లున్న తెరువరులచేత, (క్రందు = తఱుచు, ఇవ - ఊళ్ల జాడగాన్ = గ్రామాల మీఁదుగా, ఇటన్ = ఇచ్చోటికి (ఈ చెట్టు క్రిందికి), తెచ్చి = నన్నుం గొనివచ్చి, ఇన్నీడన్ = దీని యీ ఛాయయందు, డించి = దింపి, పాఱునీరు = ప్రవాహోదకము (ప్రవహించుచున్న వాఁకజలమును), ఆనన్ = త్రాగుటకై, పోవన్ = అనాస్వ్యాలకుఁడుపోఁగా, ఊర్పు = నాశ్వాసము, అఱి = నశించి, (నా ప్రాణము పోయి), అతఁడు, మగిడివచ్చు నాలోనన్, ఈ రూపు = ఈ రాక్షసజన్మము, నాకున్, వచ్చెన్.

తా.—అట్లు బందిపోటు పడినయా తెరువరులలో కొందఱు మాలకత్తివ్రేటులకు బుజములు (లేక తుంట్లు) చీలినవారు ఆగాయములను మూసికొని పోవునట్లుగా వ్రేళ్లతో పట్టుకొని అంటఁగుట్టించుకొనుటకై వైద్యుని వెదకికొనసాగిరి. కొందఱు గుదియవ్రేటులచే తల చీలిపోఁగా ఆచీలుడుగాయములకు గుడ్డ కాల్చినమసి క్రుక్కి, అంబలియు గంజియు గృహస్థులయిండ్లలో అడిగికొని త్రాగి ప్రాణములను గాపాడుకొనిరి; కొందఱు తమపడ్డపాట్లు చెప్పుకోఁగా విన్నవారు ఎవరైన కనికరించి గుడ్డలేనివారికి తమగుడ్డను కొంత చింపియిచ్చినంతట వారిని దీవించి దానిని ధరించిరి. కొందఱు వర్తకులు దోఁపుడుపోవుట ఒకమిషగా చేసికొని, తమకడ మెండుగా ధన ముండిన దనియు, దానిని దొంగలు కైకొని రనియు, అసత్యము లాడి బంధువులయిండ్లమీఁద పోయి పడి హాయిగా ఇదే సందని భుజించుచుండిరి. ఈ ప్రకారము ఈ తెరువరులు మెండుకొన్న యూళ్లమీఁదుగా అనాస్వ్యాలకుఁడు నన్ను మోచికొని పోయి మార్గవశాన ఈ చెట్టుక్రింద నీడలో పెట్టి, పాఱుచున్న యేటినీరు తాను త్రాగుటకై పోయెను. అతఁడు పోఁగానే నా ప్రాణంబును పోయెను. మరలి యాతఁడు వచ్చునంతటికి నాకు ఈ బ్రహ్మరాక్షసరూపము వచ్చియుండినది.—స్వభావోక్తి.

కొంగవాలు - చూ. పట్టిక. (మాతంగుఁడు=మాదిగ, సురియాళు=మాల.) 'మాతంగుఁ డగు వానిచేత నుండెడికత్తి కొంగవా లనఁగఁ జెలంగుచుండు' ఆం. భా. ఇట్టి సామాన్యవ్యవహారముల యందు మాలమాదిగలభేదమును పాటించుట లేదు. కావుననే 'సురియాళు చేతికత్తికి। నరులందఱు పేరు పెట్టినారు ధరిత్రిన్ । మరి కొంగవా లనంగను। దిరుమలపై నుండు దేవదేవ ముకుందా' అని దేశ్యనామార్థకోశము; వెజ్జు - ప్ర. వైద్యః. 'వ్రప్పు' వ్రచ్చునకు కృదంతము, మెచ్చునకు మెప్పు వోలె. మసి - ప్ర. మషీ. ఒలఁబడ్డ=ఒలువఁబడ్డ - కడ వ్రాయిలోపమునకు ఒలుచును పిలుచ్వాదులలో చేర్చుకొనవలయును. బాల. క్రియా. ౧౦౧. సెపము=నెవము - ప్ర. నిభః - 'కల లేని సిరి' - కలదియు లేనిదియు నైన సిరి అని విగ్రహము - చుట్టలు - రూ. చుట్టాలు, చుట్టములు; ఇట్లే - మీసలు, రూ. మీసాలు, మీసములు. దాడి - ప్ర. ధాటి. 'దాడి' యనుటలో వీరిరాక ఆచుట్టలకు కడు నప్రియంబును ఘాతుకమును అని స్వారస్యము.

వ. కయ్యంబునఁ బాఱఁబాఱ గాయంబు నేసి వెఱవేఁకిఁగొలిపిన కాకశ్మశ్రు నామధేయచండాలు కరాళవేషంబు గన్నులం గట్టినట్లుండఁ గడఁ గనుట నిట్టి కరాళవేషంబు గలిగెఁ; గైశికీగాన ఫలదానంబున దీని మానుపవే! అనిన నతం డేను

ఫలంబెఱుంగ, ఫలంబు పరమేశ ముఖోల్లాసంబ, యాజ్ఞాకైంకర్యంబులకు ననుమతి కైంకర్యంబులకు ఫలపరిమాణగణన ప్రపన్నుల కెక్కడియది? కాన బంధకంబగుట ఫలం బింతంత యందుఁ గొంతఁ గొమ్మనవెఱతు, భగవంతుండ రక్షించు నూఱడిలు మన్న నన్నోరిమాట నోరన యుండ నతండు. 22

కయ్యంబునన్ = ఆ దొంగలతోడి పోరాటములో, పాఱఁబాఱన్ = నేను పారిపోయిన కొలంది, గాయంబు చేసి=నాయొడల నఱకులుగావించి, వెఱవేఁకిన్=భయజ్వరమును, కొలిపిన= కలిగించిన, శాకశ్మశ్రు నామధేయ చండాలు కరాళవేషంబు=శాకి మీసాలవాఁ డనుమాలవాని భయంకర స్వరూపము, కన్నులం గట్టినట్లుండన్=నేను మిక్కిలి స్ఫుటముగా భావించుచుండిన సమయాన, కడన్=మృతిని, కనుటన్=పొందితినిగావున, (నాకు), ఇట్టి కరాళవేషంబు=ఘోర స్వరూపము, కలిగెన్=వచ్చినది. కైశికీగానఫలదానంబునన్=మంగళకైశికరాగంబున శ్రీహరి స్తుతులు పాడిన పాటయొక్క ఫలముయొక్క యీవిచేత (ఆ ఫలము నాకిచ్చి యనుట), దీనిన్= ఈరాక్షసజన్మమును, మానుపవే=పోలియింపుము; అనినన్=అని బ్రహ్మరాక్షసుఁడు వచింపఁగా, అతండు=ఆ దాసరి, (ఇట్లనియె), ఏను, ఫలం బెఱుంగన్, ప...బ - పరమేశ=ఆ పరమేశ్వరుని - ముఖ=వదనమునందలి - ఉల్లాసంబ=వికాసమే (శ్రీహరివదనము భక్తునిఁగూర్చి వికాసమొందు టయే), ఆ ఫలంబు=ఆ భక్తుఁడు చేసికొన్న సేవకు ప్రయోజనము; ఆజ్ఞాకైంకర్యంబులకున్=ఆజ్ఞా రూపముగా వేదచోదితములైన సేవలకును, అనుమతి కైంకర్యములకును=ఆజ్ఞప్తములుగాక అంగీ కృతములగుసేవలకును, ఫల పరిమాణ గణన ఫలము = ఫలముయొక్క కొలఁదియొక్క లెక్క, ప్రపన్నులకున్ ఎక్కడియది = భక్తులు చేయవలసినది కాదు. కానన్ = కావున, బంధకంబు = ఆఫలము బంధకారణము (మరల జన్మమును కలిగించునట్టిది) - దేహపరంపరలో జీవుని కట్టివైచె డిది; అగుటన్=అయినహేతువుచేత, ఫలంబు ఇంత అంత=ఆ ఫలము ఈపాటి ఆపాటి, అందున్= అందులో, కొంత=ఒక భాగమును. కొమ్ము=గ్రహింపుము, అనన్=అనుటకు, వెఱతున్=సంకో చించుచున్నాను, (అనఁగా కర్మఫల మెప్పుడును బంధకారణముగావున దానిని నీకొసంగుటకు నాకు ఇచ్ఛ పొడమకున్నది), భగవంతుండ=ఆనారాయణుఁడే, రక్షించున్=నిన్నుఁ గడ తేర్చును, ఊఱడిలుము=సమాశ్వాసమొందుము, (విష్ణుభక్తాగ్రేసరుఁ డైనయతఁడు 'భగవంతుండ రక్షించును' అని యనుగ్రహపూర్వకముగా వచించినంతట), ఆ నోరిమాట=అతని నోటిలోని యామాట, నోరన=అతనినోటనే, ఉండన్=ఉండఁగా, (అతఁ డట్లు వచించినతక్షణమే ఆతనిభక్తి తీవ్రత చేత), [తనాశీస్సు అంత యవిలంబితముగా ఫలించిన దనుట.]

మరణసమయంబున ఏరూపమును భావించిన, మృతునికి వెంబడిజన్మమున ఆరూపమే కలుగు నని శాస్త్రము:—'యం యం వాపి స్మరన్ భావం త్యజత్యన్తే కళేబరమ్। తం త మే వైతి కౌన్తేయ, సదా తద్భావభావితః'. భ. గీత 18 (6); కయ్యంబు - ప్ర. - కలహః - 'కరాళో దన్తురే తుఙ్గే భీషణే చాభిధేయవత్' మేదిని.

సీ. స్నిగ్ధ త్రిభాగ ముండిత శిరశ్శిఖతోడ,
హిమధవళోపవీతములతోడఁ,
బుణ్యపడ్ద్వాదశోర్ధ్వ పుండ్రవల్లులతోడఁ,
దులసికాబ్జస్రగావళులతోడఁ,

కౌపీన కటిసూత్ర కాషాయయుగితోడ,
జలపూర్ణ శుభకమండలువుతోడఁ,
బాణిస్థ దివ్యప్రబంధసంపుటితోడ,
నుత్తరవాక్పూర్వకోక్తితోడఁ,
తే. బసిఁడిజిగితోడ బ్రహ్మవర్చసము వొల్చు
భాగవతలక్ష్మితో ధూమపటలినుండి
వెడలు శిఖవోలె నమ్మేను వెడలి చూడఁ
జూడ వైష్ణవుఁడై నిల్చె సోమశర్మ. 23

సోమశర్మ వైష్ణవుఁడై నిలిచెను; తద్వర్ణన. (1) స్ని...డన్—స్నిగ్ధ = నున్నఁగా - త్రిభాగ=(నాలిగింట)మూఁడుపాళ్లు - ముండిత=గొఱుగఁబడిన - శిరః=తలయందలి - శిఖతోడన్= జుట్టుతో (జుట్టుకలవాఁడై), హి...డన్ - హిమ=మంచువలె - ధవళ=తెల్లనైన - ఉపవీతముల తోడన్=జన్నిదములతోను; (2) పుణ్య...డన్ - పుణ్య=పావనమయిన - షట్ద్వితయ=ఆఱు రెండ్లయిన (పండ్రెండగు) - ఊర్ధ్వపుండ్రవల్లులతోడన్=తీఁగలవంటి నిలువునామములతోను, తుల...డన్ - తులసికా=తులసిపూసలయొక్కయు, - అబ్జ=తామరపూసలయొక్కయు - స్రక్= మాలికలయొక్క - ఆవళులతోడన్=సమూహముతోను; (3) కౌపీ...డన్ - కౌపీన=గోఁచియు - కటిసూత్ర=మొలత్రాడు - కాషాయ=కావికాటులయొక్క - యుగితోడన్=జంట - అనుపరికర ములతోను, జల...డన్ - జల=తీర్థముతో - పూర్ణ=నిండిన - శుభ=మంగళమైన - కమండలువు తోడన్=కుండికతోను; (4) పాణి...డన్ - పాణి=చేతియందు - స్థ=ఉన్నట్టి - దివ్యప్రబంధ= ద్రావిడవేదముయొక్క - సంపుటితోడన్=పుస్తకముతోను, ఉ...డన్ - ఉత్తరవాక్=ద్వయము యొక్క యుత్తరభాగము - పూర్వక = మున్నుగాఁగలదైన - ఉక్తితోడన్ = సంభాషణతోను (ద్వయముయొక్క యుత్తరవాక్యమును అనుసంధానముసేయుచు ననుట;) పసిఁడిజిగితోడన్= బంగారుడాలుతోను, బ్రహ్మవర్చసము=బ్రాహ్మణతేజము - పొల్చు=ప్రకాశించుచున్న [పా. ప్రోచు= బ్రహ్మవర్చసమును పోషించుచున్న] - భాగవతలక్ష్మితోడన్=వైష్ణవశోభతోను, ధూమపటలినుండి= పొగయొక్క మొత్తమునుండి, వెడలు శిఖపోలెన్=వెలువడునట్టి జ్వాలవలె, అమ్మేను=ఆరాక్షస దేహమునుండి, వెడలి=వెలువడి, చూడఁజూడన్=కన్నులయెదుటనే, సోమశర్మ=సోమశర్మయను పేరి యాబ్రాహ్మణుఁడు, వైష్ణవుఁడు ఐ=విష్ణుభక్తుఁడుగా మాఱి, నిల్చెన్=నెలకొనెను.

తా.—సోమశర్మ వైష్ణవుఁడుగా మాఱెను; శిరమున మూఁడుపాళ్లు క్షౌరమై, ఒకపాలు జుట్టుండెను; జందెములు మంచువలె తెల్లఁగా వెలుఁగుచుండినవి; దేహమున పావనములైన పండ్రెండు నిలువుబొట్లు ఒప్పుచుండెను; తులసిపూసలపేరులు తామరపూసలపేరులు హెచ్చుగా నుండెను; గోఁచి, మొలత్రాడు కావికాటులు నుండెను; మంగళమయినజలకుండిక తీర్థోదకముతో నిండియుండెను; అతఁడు ద్వయముయొక్క యుత్తరవాక్యమును అనుసంధానము చేయుచుండెను; దేహము సువర్ణచ్ఛాయతో ప్రకాశించెను; బ్రహ్మవర్చసమునకు వైష్ణవతేజము వన్నె హెచ్చించెను. అట్లు ఆరాక్షసదేహమునుండి అతఁడు పొగమొత్తమునుండి యగ్నిజ్వాలయుంబోలె వెలువడి ఎదుట నిలిచెను.—స్వభావోక్తి. 'ధూమ... వెడలి' - ఉపమ.

'ముణ్డితం పరివాపితమ్,' 'ఉపవీతం యజ్ఞసూత్రం ప్రోద్ధృతే దక్షిణే కరే' అను, - 'పుణ్డ్రో ద్రే శేక్షు తిలక భేదే క్రిమ్యతిముక్తయోః' నా. శా. ద్వాదశోర్ధ్వపుండ్రములు.—

"లలాటే కేశవం విన్ద్యాత్, నారాయణ మథోదరే। మాధవం హృది విన్యస్య, గోవిన్దం కణ్ఠకూపకే। ఉదరే దక్షిణే పార్శ్వే విష్ణుం, విన్ద్యాద్ ద్విజ స్తథా। తత్పార్శ్వే బాహుమధ్యే తు స్మరేత్తు మధుసూదనమ్। త్రివిక్రమం కణ్ఠదేశే, వామే కుక్షౌ తు వామనమ్। శ్రీధరం బాహుకే వామే, హృషీకేశం తు కణ్ఠకే। పృష్ఠే తు పద్మనాభం చ, కటౌ దామోదరం స్మరేత్। ద్వాదశైతాని నామాని వాసుదేవేతి మూర్ధని। పూజాకాలే చ హోమే చ, సాయంప్రాత స్సమాహితః।
నామాన్యుచ్చార్య విధినా ధారయే దూర్ధ్వపుణ్డ్రకమ్."

'స్యాత్కౌపీన మకార్యే చ గుహ్యచీర ప్రభేదయోః' 'యుగి.'—'యుగో రథే వృషా ద్యఙ్గే న ద్వయో స్తు కృతాదిషు। యుగ్మే హస్త చతుష్కేఽపి వృద్ధినా మౌషధేఽపి చ.' మేదిని. 'యుగీ' శబ్దము—మ. 'హృదయేశ ప్రమదంబుతోఁ గుచయుగీహారాళి నీలత్వసంపదతో' నిరంకుశోపాఖ్యానము 1 (86).

'వ్యాలోలత్కఙ్కణాళీ ముఖరకరతలా స్ఫాలనారమ్భహేలా।
ధారాళానల్ప జృమ్భన్నవనిజనిగమోత్తంసగాథాసహస్రమ్।
ఉత్ప్లుత్యోత్ప్లుత్య నృత్యత్కుచకలశయుగీమణ్డలం ధార్యమాణం।
చోళస్త్రైణం ప్రవీణం చులుకయతి యతివ్రాత చేతాంసి చైతత్.' పంచశా.

'అజహాత్తాలసౌన్దర్యం సురాగ శ్రీయుతం మనః। గీతం హరతి పద్మాక్షి దేవ స్తనయుగీ చ నః.' శ్రీనివాసచంపువు 11-3 (13). 'కుచయుగీవ ఘనఘటాకార మఞ్జులా కున్తలాలీ కున్తలాలీవ పారఙ్గత్రపాదాయినీ కుచయుగళీ (యుగీ?) 1-5 (20-21).

'యుగళితో' అనుపాతమున ప్రక్రమభంగదోషము; 'యుగీ' శబ్దమునకు జీప్రసక్తి లేదు. కావున 'కాషాయములతోడ' అని పఠింపఁదగును. లెక్క చెప్పకున్నను యుగ్మము గమ్యమే యగును. కషాయము(=కావిరస్సు) అద్దినది కాషాయము.-కషాయేణ రక్తమ్ కాషాయమ్, - 'అస్త్రీ కమణ్డలుః కుణ్డీ' అమ. - బ్రహ్మయొక్క (అనఁగా బ్రాహ్మణునియొక్క) వర్చస్సు = బ్రహ్మవర్చసము - 'వేద స్తత్త్వం తపో బ్రహ్మ బ్రహ్మా విప్రః ప్రజాపతిః' అమ. విష్ణువునందు భక్తుఁడు వైష్ణవుఁడు.

పసిఁడిజిగి:—'బ్రాహ్మణాః క్షత్త్రియా శ్చైవ గౌరాః కార్యా స్తథైవ చ। వైశ్యాః శూద్రా స్తథా శ్యామాః కార్యా శ్చైవ హి సర్వతః.' భరత. 21 (91) 'ధూమపటలి' - రాక్షసదేహము పెద్దదైనందున 'పటలి'; నలుపయినందున ధూమోపమ.—'నారాయణో నర శ్చైవ సోమనాగ శ్చ వాసుకిః। దైత్యా శ్చ దానవా శ్చైవ రాక్షసా గుహ్యకానగాః। పిశాచా జల మాకాశ మసితా వర్ణతః స్మృతాః.' భరత 21 (77)

వ. ఇట్లు భాగవతపరిచయప్రభావంబున బ్రాహ్మణ్యంబె కాక భాగవత శ్రీయునుం గలిగి యుప్పు చింది యినుమడియగుచందంబునం బరమహర్ష భరితుం డై స్వరూపాను రూపంబుగా నతనికిఁ బూజఁ గావించి. 24

చింది=రాలి-మట్టిలోఁ ఉప్పుకాలిన ఆ మట్టియు నుప్పగుట ప్రసిద్ధము-ఉపమాలంకారము. అతనికి=ఆ దాసరికి.

సీ. జయ దురుత్తరణ సంసరణాబ్జదళనీర,
జయజయ గాయక సార్వభౌమ,
జయ శౌరి గాథా రసజ్ఞ పుణ్యరసజ్ఞ,
జయజయ తత్త్వసంచయ పవిత్ర,
జయ జనార్వాచీన జని సంగ వంచక,
జయజయ దేశిక చరణ శరణ,
జయ యుక్తవాక్ప్రతిష్ఠా తృణీకృతదేహ,
జయజయ భగవదాజ్ఞాకృతిస్థ,
తే. జయ సకలజంతు సమచిత్త జయ దయార్ద్ర,
జయ ముకుందాన్యదేవతా శాస్త్రబధిర,
జయచతుర్ద్వయభక్తి లక్షణచితాంగ
జయ మురారిప్రపన్నాంఘ్రి జలజమధుప. 25

అను...ర_అనుత్తరణ=తరించుటలేని, (పా. దురుత్తరణ=తరింపశక్యముగాని) - సంసరణ=జననమరణప్రవాహ మనెడి - అబ్జదళ = తామరాకునందలి _ నీర = జలమైనవాఁడా, జయ=సర్వోత్కృష్టుఁడవుగా నుండుము. గాయకసార్వభౌమ = గాయకశ్రేష్ఠుఁడా, (2) శౌరి...జ్ఞ - శౌరి = హరియొక్క - గాథా=పాటలయొక్క - రస=మధురిమను - జ్ఞ=ఎఱిఁగిన-పుణ్య=పవిత్రమయిన - రసజ్ఞ=నాలుకగలవాఁడా; త...త్ర - తత్త్వ=పరమాత్మనుగూర్చిన - సంశయ=సందేహములకు - లవిత్ర=కొడవలియైనవాఁడా; (3) జనా...క - జన = నరులలో _ అర్వాచీన=నీచమైన - జని=పుట్టువుతోడి - సంగ=కూడికచేత - వంచక=మోసముచేయువాఁడా; దేశిక=తత్త్వము నుపదేశించు గురువరుని - చరణ = పాదములే - శరణ = రక్షకముగాఁగలవాఁడా; (4) ఉక్త...హ - ఉక్త=వాక్రువ్వఁబడిన - వాక్=ప్రతిజ్ఞయొక్క - ప్రతిష్ఠా=నిర్వాహముచేత - తృణీకృత =గడ్డిపరకఁగా నెన్నఁబడిన - దేహ=ఒడలు కలవాఁడా; భగ...స - భగవత్=నారాయణునియొక్క - ఆజ్ఞా = ఆనతియొక్క - కృతి=చేఁతయందు - స్థ=నెలకొన్నవాఁడా, సకలజంతు సమచిత్త=ఎల్లప్రాణుల యందును సమబుద్ధికలవాఁడా; దయా ఆర్ద్ర = దయారసముచేత తడిసినవాఁడా, ముకు...ర - ముకుంద = నారాయణునికంటె - అన్య = ఇతరుఁడైన - దేవః = ఈశ్వరుఁడు - అస్తి = కలఁడని చెప్పెడి _ శాస్త్ర=ఉపదేశగ్రంథములకు-బధిర=చెవిటివాఁడా; చ...గి - చతుర్ద్వయ=అష్టవిధము లైన _ భక్తి=ప్రపత్తియొక్క - లక్షణ = చిహ్నములచేత - చిత = నిండిన - అంగ = దేహముకల వాఁడా; మురా...ప - మురారి = శ్రీహరియందు - ప్రపన్న = భక్తులయినవారియొక్క - అంఘ్రి కమల = అడుగుఁదామరలయందు - మధుప = తుమ్మెదవైనవాఁడా.

తా. _ఓమహానుభావుఁడా, నీవు సర్వోత్కృష్టుఁడవుగా నెగడుము. దాఁట శక్యముకానట్టి యీజననమరణరూపసంసారమందు నీవు తామరాకులో నీరుంబోలె అంటినట్లు కనఁబడియు అంటకున్నావు, (సంసారమును జయించినవాఁ డనుట). హరిమహిమను గానముసేయువారి కెల్ల నీవు ఉత్తముఁడవు. నీనాలుక హరిగీతమాధుర్యము నెఱింగి దానిచే పవిత్రమై యున్నది. తీఁగలు కొడవటికి తెగిపోయినట్లు తత్త్వసంశయములు, నీవలనం దెగిపోవును; నీ మహిమను నీచ జన్మముచే కానరిక లోకులను వంచించుచున్నావు. నీవు గురుచరణములే శరణ మని దృఢముగా

నమ్ముకొనియున్నావు - (అనఁగా గురూపదేశమును విశ్వాసాతిశయముతో సమగ్రముగా అనుష్ఠించి తత్త్వమును అనుభవమునకు తెచ్చుకొన్నాఁడవు.) నీవు నీ ప్రతిజ్ఞను నెఱవేర్చువాఁడవై నీదేహమును తృణప్రాయముగా పొఱవైవ వచ్చినాఁడవు. భగవదాజ్ఞను నెఱవేర్చుటయే నీ వ్రతము; ఎల్ల జంతువులందును సమదృష్టిగలవాఁడవు; దయార్ద్రహృదయుఁడవు; నారాయణునికంటె వేఱె దేవత కలఁ డని యుపదేశించుశాస్త్రములను నీవు చెవిని చొరనీయవు. అష్టవిధభక్తి లక్షణములతో నొప్పుచున్నాఁడవు; హరిభక్తులపాదకమలములను కొల్చువాఁడవు.

గాయక=గాయన=గాథక=పాడెడువాఁడు; సర్వభూమికిని ఈశ్వరుఁడు=సార్వభౌముఁడు. శౌరి=శ్రీకృష్ణుఁడు - శూరుఁ డనుయాదవుని గోత్రాపత్యము, కావున, శౌరి=నారాయణుఁడు. ముకుందుఁడు=మోక్షమిచ్చువాఁడు. 'అనుత్తరణం...నీర', 'తత్త్వ...త్ర', 'మురారి...ప'- రూపకములు.

'భక్తి అష్టవిధము; ఎట్లన - 1. భాగవతవాత్సల్యము, 2. భగవత్పూజయం దనుమోదనము, 3. భగవదర్చన, 4. భగవద్విషయమునం దదంభము, 5. భగవత్కథాశ్రవణేచ్ఛ, 6. స్వరనేత్రాంగ వికారము, 7. సదాభగవదనుస్మరణము, 8. అమాంసభక్షణము.' శ. ర.

వ. అని ప్రస్తుతించి ప్రదక్షిణంబు గావించి పునర్భవభయంబున భవన భార్యా ప్రముఖ సుఖ విముఖుండై బదరీవనాదిపురుషోత్తమాధిష్ఠిత పుణ్యభూములఁ బౌనఃపున్యంబుగం దీర్ఘయాత్రఁ జరించుచుఁ బరమనిర్వృతిం బొందె. నిప్పుణ్యకథ వహనసమయంబునఁ గుహనావరాహంబువలన మహీమహిళ మదీయ పూజోచితోపచారంబుల విశేషఫలదంబు గానంబ యన విని వైష్ణవియుం దాఁ గావునఁ దదాకలన కుతూహలంబునం గూఁతురై నీ కోదవి యహరహంబును విప్రలంభదంభేరితాగాధగాథార్థసమేతగీతరసంబునం బ్రొద్దుపుచ్చుటగాని వేఱొండుగా దేమి తపంబు సేయుచున్నది యో యం టింతకంటెం బరమతపంబున్న దే? యన్నియును మేల య్యెడు, శ్రీరంగంబునకు రంగేశు సేవింపఁ దోడుకొనిపోయి రమ్మనుటయుఁ, బ్రసాదమ్మని ప్రణామమ్ము సేసి పసిండిపల్లకి నబ్బాలికారత్నంబునునిచి పరిచారికాశతంబును భాగవతపరిషత్తునుం గొలువఁ బ్రయాణపర్యాయంబులఁ బరమానురాగంబునం బోయి. 26

భవ=సంసారమువలని (జననమరణ పరంపరవలని) - భవన=ఇల్లు, బద...లన్=బదరీవన ఆది= రేఁగుటడవి లోనుగాఁగల - పురుషోత్తమ = నారాయణునిచే - అధిష్ఠిత = అధిష్ఠింపఁబడిన (నారాయణుఁడు వసించియుండెడి) - పుణ్యభూములన్=పావనక్షేత్రములందు; పౌనఃపున్యంబుగన్=మాటిమాటికి; నిర్వృతిన్=సుఖమును; వహనసమయంబునన్=సముద్రమునుండి కోఱ మీఁద పైకెత్తినకాలమందు, కుహనా=మాయా - మహీ మహిళ=భూమియనెడు స్త్రీ (భూదేవి); తత్ ఆకలన=దానిని కావించుట (నానుతులను పాడుట); విప్ర...నన్ - విప్రలంభ=వియోగమనెడు - దంభ=మిషచేత - సమీరిత=పాడఁబడిన - అగాధ=లోఁతయిన - (గంభీరాభిప్రాయము గలవైన) - గాథా=పాటలయొక్క - అర్థ=భావములతో - సమేత=కూడుకొన్న - గీతరసంబునన్= గానమాధుర్యముచేత, ప్రసాదంబు=నాయందనుగ్రహము, ప్రమాణపర్యాయంబులన్=పయనములు (మజిలీల) వరుసచేత; భాగవతపరిషత్తు=భాగవతుల (వైష్ణవులయొక్క) సమూహంబు; పరిషత్, స్త్రీ. పర్షత్ 'సమజ్యాపరిషద్గోష్ఠీ సభాసమితి సంసదః' అమ.

—* గోదాదేవి శ్రీరంగమున రంగనాథుని సేవించుట *—

మ. చని కాంచె న్విరజాభిధాంతర వపు స్సహ్యోద్భవాతీర నం
దనవాటీ వలయ ద్రుమావళి దళాంతర్దృశ్య పాపాళి భం
జన చాంపేయసుమాయమాన విషమస్వర్ణావృతి వ్రాత ర
శ్మి నభస్స్పృక్ఛిఖరాళి దీపకళికా శృంగంబు శ్రీరంగముఁ. 27

(విష్ణుచిత్తుఁడు), చని=పోయి; విర...బుఁ – విరజా=విరజయనెడి – అభిధాంతర=మారు పేరుగలిగిన – వపుః=దేహముతోడి – సహ్యోద్భవా=కావేరియొక్క – తీర=తటమునందలి – నందన వాటీ=ఉద్యానపంక్తియొక్క – వలయ=మండలమునందలి – (అనఁగా ఊరిచుట్టును అంతటను వరిల్లుచున్న యుద్యానపంక్తియందలి) – ద్రుమ = చెట్లయొక్క – ఆవళి = పంక్తియొక్క – దళ=ఆకుల యొక్క – అంతః=సందులయందు – దృశ్య=కనఁబడుచున్న – పాప=పాతకము లనెడి – అళి=తుమ్మెదలను – భంజన=భంగపఱుచుటయందు – చాంపేయసుమాయమాన=సంపెంగపూవులుగా ఆచరించుచున్న – విషమ=బేసియైన (ఏడయిన) – స్వర్ణ ఆవృతి=బంగారపు ప్రాకారములయొక్క – వ్రాత = సమూహముయొక్క – రశ్మి=కిరణముల చేత – నభస్ =ఆకాశమును – స్పృక్=అంటుచున్న – శిఖర = అగ్రములయొక్క – ఆళి=వరుసయనెడి – దీపకళికా=దివ్వెమొగ్గలయొక్క – శృంగంబుఁ=కొనలు గలదైన – శ్రీరంగముఁ – శ్రీరంగక్షేత్రమును, కాంచెఁ=చూచెను.

తా.—విరజ యని వైకుంఠముచెంతం బాఱుదివ్యనది. దానితో సమమైనమహిమ కలది కావేరీనది. శ్రీరంగమును అన్నిప్రక్కలను పరివేష్టించి యున్నది. శ్రీరంగము కావేరిలోనిలంక. శ్రీరంగముచుట్టును వలయమువలె ఉద్యానవన మున్నది. అందలిచెట్లయాకుల సందులనుండి దూరమునకు శ్రీరంగనాథుని యాలయ సువర్ణప్రాకార శిఖరము ఇంచించుక కానిపించును; ఆప్రాకారములు ఏడు, వానిశిఖరములు బంగారుకిరణములతో మిన్నుల రాయుచుండును; వానిని చూడఁగనే తెరిఁకలపాపములు సంపెంగపువ్వులను గన్నతుమ్మెదలువోలె తొలఁగిపోవును. ఆశిఖరములు దూరమునకు దీపపుమొగ్గల శృంగములువోలె కానిపించును. అట్టియా శ్రీరంగమును విష్ణుచిత్తుఁడు పోయి చూచెను. ఉపమాతిశయోక్తి రూపకములు.

'విరజా' – విరజ యనెడిదివ్యనదియొడ్డున వైకుంఠ మున్నది. అందు శ్రీహరి యుండును; 'విరజాభిధాంతరవపుః' అనుటచేత విరజయే కావేరి యని యర్థము. ఆరూపకముచేత విరజవంటిమహిమ గలది కావేరి యని భావము.

"అస్తి ప్రశస్తమహిమా వైకుణ్ఠోఽకుణ్ఠవైభవః।...యస్సప్తావరణీత స్తు పరస్తా త్ప్రకృతే రపి। యదన్తే దివ్యతటినీ విరజా నామ విశ్రుతా। తత్ర దివ్యం మహా ధామ వైకుణ్ఠాభిధ ముజ్జ్వలమ్। తత్ర స్తమ్భసహస్రాఢ్యే దివ్యే శ్రీమణిమణ్డపే। సింహాసనేఽతిరుచిరే విభూతిద్వయచిత్రితే। నిషణ్ణో నిర్భరానన్దో నిరఙ్కుశమహోదయః।సమస్తశేషీభగవాఁ లక్ష్మ్యా భూమ్యా చ నీళయా."

దివ్యసూరిచరితము, ప్రథమసర్గము.

మఱియు, "కావేరీ విరజా సేయం వైకుణ్ఠం రఙ్గమన్దిరం పరవాసుదేవో రఙ్గేశః ప్రత్యక్షం పరమం పదమ్." అనువచనము ప్రసిద్ధము.

"తచ్ఛాసనంబున (శ్రీహరియాజ్ఞచే) వారిజాసనుండును...అద్దివ్యవిమానంబును (=శ్రీరంగ మందిరమును) గొని సత్యలోకసీమాంతంబున విరజానదీప్రాంతంబున...ప్రతిష్ఠాపించి." శ్రీరంగము. అన్యమయినయభిధ=అభిధాంతరము.—'ఆఖ్యాహ్వే అభిధానం చ నామధేయం చ నామ చ,'- 'అథ కళేబరం గాత్రం వపుఃసంహననమ్,'-అమ. 'సహ్యోద్భవా'-కొడగుదేశములోని సహ్యపర్వతమునందుఁ బుట్టినది గాన ఆపేరు. నందన = ఇంద్రునియుద్యానము 'నన్దనం వాసవోద్యానే ను తే నా హర్షకే త్రిషు' నానా; తత్తుల్య మయినయుద్యానములకు లక్షణచే ఆనామమును వ్యవహరింతురు; 'చందనవాటి' అని పా. ద్రుమ - 'పలాశీ ద్రు ద్రుమాగమాః,' అమ. 'చాంపేయ' - 'చాంపేయ శ్చమ్పకే స్వర్ణే కిఞ్జల్కే నాగకేసరే' మేదనీ.

"గురులీలన్ విరజోపకంఠమున వైకుంఠంబునన్ దివ్యభా
సురభోగంబుల నిందిరాసహితుఁడై శోభిల్లు నేభంగిఁ దా
హరి, యాభంగిన తత్కవేరతనయాభ్యర్ణంబునన్ మంగళా
కరరంగస్థణిధామముఖ్యముగ సౌఖ్యశ్రీలఁ జెన్నారెడిన్." శ్రీరం. మ. 4 (865)

కావేరికి విరజైక్యము చెప్పుటచే శ్రీరంగమునకు వైకుంఠైక్యము ఫలితము.

క. చోళీ హల్లక చిత కచ। పాళీ పాళీ భవ ద్విపంచీ స్వన భృం
గాళీ కవేరదుహితృ మ। రాళీ ధ్వను లెసఁగుగాడ్పు వ్రతివడ యుడిపెన్. 28

చోళీ...నులు - చోళీ = చోళాంగనలయొక్క - హల్లక=ఎఱ్ఱగలువలతో - చిత = పెంపు సేయఁబడిన (నిండుగా ఎఱ్ఱగలువలను జెరివిన) - కచపాళీ = తలవెండ్రుకలమొత్తమందు - పాళీభవత్ = బారులుతీరుచున్నవై - విపంచీస్వన = వీణాధ్వనివంటిధ్వనిగల - భృంగ అళీ = తుమ్మెదల సమూహముల యొక్కయు - కవే...ళీ - కవేర=కవేరమనుపర్వతముయొక్క - దుహితృ=కూఁతురైన (అనఁగా కవేరమందు జనించిన) కావేరియందలి - మరాళీ = హంసాంగనలయొక్కయు - ధ్వనులు=నాదములు, ఎసఁగుగాడ్పు=ఒప్పుచున్నగాలి, వ్రతి వడ=అవిష్ణుచిత్తమునియొక్క దారిబడలికను, ఉడిపెన్=శమింపఁజేసెను.—

తా.—అంతట ఆ విష్ణుచిత్తమునికి చోళాంగనల తుఱుములయందు ఎఱ్ఱగలువల పరిమళమకరందములకై మూఁగినతుమ్మెదల నినాదంబులును, కావేరిలోని హంసభామల నినాదములును వినంబడినవి. వానిని ఆయనకడకుం దెచ్చినచల్లగాలి తదీయమార్గాయాసమును శమింపఁజేసెను.

'చోళీ' - చోళదేశమునం గావేరి ప్రవహించును. "చోళమండలమునఁ జూడ నొప్పారు కా। వేరీమహానదీ తీరమునను। జంద్రపుష్కరిణీ లసత్ప్రదేశమున" - శ్రీ. రం. మ. 2 (822.)

'హల్లక' - ఆ పరిమళము గాలిలో నుండె నని భా. 'భృంగ' - తుమ్మెదలం జెప్పుటచే నవహల్లకములు సూచితములు. 'మరాళీ' - స్త్రీజాతిం జెప్పుట నినదము కోమలతరముగా నుండుటకు; 'వడయుడిపెన్' - గంతవ్య ప్రదేశమునకు వచ్చితినిగదా యనుసంతుష్టిచేత నయితము ఆయనకు శ్రమ తీఱె నని భా. 'భృంగ మరాళీ నినదములను' చెప్పుటచేత ఎవరేని మహానుభావులు వచ్చినపుడు ఊరివారు మేళతాళములతో వారిని ఎదురేఁగి తెచ్చుటవోలె నని ధ్వనితము. 'పాళి' - అని "పాళిః కర్ణలతాగ్రే చ ప్రదేశాఙ్కశ్రి పఙ్క్తిషు। శ్మశ్రుచ్ఛదే చ యూకానాం సంజాతశ్మశ్రుయోషితి"—నానా. 'హల్లకం రక్తసంధ్యకమ్' - అమ.



గోదాదేవి శ్రీరంగమున రంగనాథుని సేవించుట

తే. అతఁ డఘమర్షణస్నాన మమ్మరుద్వృ
తాంబువుల నాడి, మాధ్యాహ్నికాదిఁ దీర్చి,
స్నాతయు నలంకృతయు నౌతనయను
దోడు కొనుచు వైష్ణవపరిషత్తు గొలువ నరిగి. 29

అతఁడు=ఆ విష్ణుచిత్తుఁడు, ఆ-మరుద్వృతా అంబువులన్=కావేరి నీళ్లయందు, అఘమర్షణ స్నానము=అఘమర్షణమంత్రోచ్చారణ పూర్వక మయినమజ్జనము, ఆడి, మాధ్యాహ్నిక ఆదిన్=మధ్యాహ్నసంధ్యావందన బ్రహ్మయజ్ఞ పితృతర్పణాదులను, తీర్చి=ముగించుకొని, స్నాతయున్=జలకమాడినదియు, అలంకృతయున్=కైసేయఁబడినదియు, ఔ తనయను=వినకొమార్తను, తోడుకొనుచున్, వైష్ణవపరిషత్తు=భాగవతులబృందము, కొలువన్=సేవించుచు వెంటరాఁగా, అరిగి = పోయి.

పద్యోక్తి మెల్లను, అతిపవిత్రముగా శ్రీరంగనాథుని ప్రోల ప్రవేశించుటకు. - 'అఘమర్షణము' - పాపమును ధ్వంసము సేయుజప్యము - 'సర్వైనసా మపధ్వంసి జప్యం త్రిష్వఘమర్షణమ్' - అమ. 'సచ్ఛాత్త్రుఁ డగుచు నిచ్చలు వేఁగి యయ్యేట నఘమర్షణస్నాన మాచరించి' మను.

సీ. చరణంపు సరవణి మొరపంబు విన్నదం
తులతోనె యెదురు నింతులకుఁ దొలఁగి,
యిడినట్టి మణిముష్టి గృహుల యారతి కెంపు
రాలనే కలయ ద్వారాలఁ జల్లి,
ప్రసవాది తావికిఁ బ్రతిగృహార్చభ
త్క్యపువల్పునకె పోలె శ్వాస ముడిపి,
నృత్తగీతోత్థశౌరిస్తుతిఁ గీర శా
రిజయట్లు యర్ధోరరీకృతి విని,
తే. వలభి రత్నాంశువులఁ గట్టు తెలుపు చిత్ర
మగుట కోర్వక దిగదిగ నరిగి ధాన్య
మడిగెడు విరక్తభాగవ తాళి వలన
వెల్లదీవిని బోని యవ్వీడు సొచ్చి. 30

శ్రీరంగమందలి యత్నయపాత్రపరులైన భాగవతవతంసులచర్య.—(1) చర...బు - చరణంపు = పాదములయందలి - సరవణి = గొలుసులయొక్క - మొరపంబు = రవళి - విన్నన్ = విన్నచో, దంతులకున్=ఏనుంగులకు, అట్ల=(ఆయేనుంగులకుఁ దొలఁగినట్లే), ఎదురు ఇంతులకున్= ఎదురుగా చనుదెంచునట్టిపెదలులకును, తొలఁగి = ఓసరిల్లి, (2) ఇడినట్టి మణి సముష్టిన్=(ఇండ్లయందు ఉపాదానముగా) పెట్టిన రతనాల పిడికిటిని (పిడికెఁడురత్నములను), గృ...నే - గృహుల = గృహస్థులయొక్క - ఆరతికెంపురాలనే = భగవంతునికి హారతియొత్తిన పద్మరాగముల తోనే, కలయన్=కలసిపోవునట్లుగా, ద్వారాలన్=వాకిళ్లకడను, చల్లి=వైచి; (8) ప్రసవ ఆది తావికిన్=పువ్వులు లోనగుదాని పరిమళమునకు (పరిమళమును తొలఁగించుకొనుటకు), ప్రతి...

నకె పోలెన్ - ప్రతిగృహ=ఇంటింటియొక్కయు - ఈశ=దొరలయొక్క (దొరలునేయునట్టి) - అర్చ=పూజయందలి - భత్యపు=పణ్యారములయొక్క - తల్పునకెపోలెన్=పరిమళమును తాము ఆఘ్రాణింపకుండుటకై ఎట్లు ఊపిరి బిగఁ బట్టుదురో అట్లే - శ్వాసము=ఊపిరిని, ఉడిపి=నిలిపి. (4) నృ...తిన్ - నృత్త=ఆటలోను - గీత=పాటలోను - ఉత్థ=లేచిన - శౌరి స్తుతిన్=హరిస్తోత్రమును, కీర శారిజ యట్లు=చిలుకలవలనను గోరవంకలవలనను పుట్టినట్టిదానింబోలె, అర్ధ ఉరరీకృతిన్ = సగముసమ్మతితో, విని; - వల...లన్ - వలభి = మంజూరుయొక్క - రత్న = మణుల - అంశులన్ = కిరణములచేత, కట్టు తెలుపు = తాము ధరించిన తెల్లవస్త్రము, చిత్రము = పలువన్నెలు గలది, అగుటకున్, ఓర్వక=ఇచ్చగింపక, దిగఁదిగన్=వడివడిగా, అరిగి=పోయి, ధాన్యము= (రత్నములు ఒసంగకుఁడు) బియ్యము (ఒసంగుఁడు అని), అడి...నన్ - అడిగెడు=యాచించెడు - భాగవత ఆళివలనను=భాగవతుల సమూహముచేత, వెల్లదీవిని బోనియవ్వీడు=శ్వేతద్వీపమును పోలినదైన యానగరమును. చొచ్చి=ప్రవేశించి (ఆవలి కన్వయము.)

తా.—శ్రీరంగనగరియందు భగవంతునికైంకర్యములకై యేనుఁగులు పెక్కులు గలవు; వాని కాళ్లకు గొలుసులు తగిలించి యుందురు. సంచారసమయమందు అలంకరణార్థంబును శబ్దార్థంబును చిన్నగొలుసులు అందెలకు మాఱుగా నుంతురు. యాయావరులైనయందలిభాగవతులు ఆయేనుఁగులకు ఓసరిల్లినట్లే సరపణు లనెడిపాదాభరణములు ధరించినచెలువలు ఎదురుపడినను దూరముగా తొలఁగిపోవుదురు. కేవలము నిష్కాము లనుట; ఇండ్లలో వారికి ఇల్లాం(డ్రు) బియ్యము నిడక భక్తి విశేషముచేత రత్నములనే పిడికిళ్లం దెచ్చిపెట్టుదురు; అంతట వారు ఆరత్నములను తత్పూర్వము గృహ దేవతార్చనలో స్వామికి ఆరతియెత్తి కడపకడ వెలుపలవైచియున్న రత్నములతోనే కలసి పోవునట్లుగా వారివాకిండ్లకడనే వైతురు; అంతటినిస్పృహులు అనుట. పూవులు లోనగు వస్తువుల పరిమళము వచ్చినచో ఆఘ్రాణింపక, భగవన్నివేద్యంపుఁ బణ్యారంపుఁబరిమళమునకుంబోలె శ్వాసమును ఆఁపుకొందురు. విషయాతీతు లనుట; ఆటతోడిపాట వినఁబడిన, శుకశారికల హరినామోచ్చారణముంబోలె దానిని హరిభజనలందు అర్ధాంగీకారముతో విందురు; ఆటపాటలరసమునకు అంగీకారము లేదు, హరినామమాత్రమునకే భక్తిరసముచే అంగీకారము కలదు, కావున అర్ధాంగీకారము. ఇండ్లకడ చూరులరత్నదీధితులు తమ తెల్లవస్త్రములపై ప్రసరింపఁగా, వానికి చిత్రవర్ణము వచ్చుటం గని చిత్రవస్త్రధారణము సదాచారము గాదుగావున, ఆవన్నెలను దలంగుటకై విసవిసగా పోవుదురు. పోయి 'అమ్మలారా, రత్నా లిడకుఁడు, తండులంబులే యిడుఁడు' అని యడుగుదురు. భక్తికి ప్రతిబంధకమగుటంబట్టి ధనమును దగ్గఱకు రానీయరు. వైరాగ్యసంపన్నులైనయా భాగవతులవలన ఆపురము శ్వేత ద్వీపమువలె నొప్పుచుండెను. అట్టియాప్రోలిని విష్ణుచిత్తుఁడు చొచ్చెను.

పెద్దపాదములందు విషయము లన్నియు ప్రస్తుతములే అయినందున ఉపమాసంకీర్ణ మయిన తుల్యయోగిత, బుద్ధిచరితమగు నుదాత్తాలంకారంబును. "ఇతరాంగనుత్యచరితము। తతర్ధిఁ-చరితము నెం డుదాత్తంబు లగున్." అలం.

'సరపణి' -అనుబంధపట్టికలో చూ. "దన్తి దన్తావళో హస్తీ" అమ. వెల్లదీవిసాటిం జెప్పుటచేత ఆభాగవతు లందఱు నారాయణతుల్యులుగానుండి రనుట. వెల్లదీవియందు సర్వము శ్వేతము, అట్లే ఈభాగవతులును, వలువలును శ్వేతములే.

"శ్వేతద్వీపనివాసు లందఱు శరజ్జీమూతరేఖావిత।
స్ఫీతాకారులు ఘోరదుర్భరజరాపేతుల్ హరిధ్యానసం।

జాతానందనిరూఢు లూర్జితయశస్సంభావ్యు లంభోజసం

భూతేంద్రాది సమస్తదేవపరిషత్పూజానమస్యోచితుల్." నృసింహ. పు. 1 (41)

'కీరశారిజ' యనుటచే అచట కీరశారికలు నిరంతర శ్రవణముచే నేర్చి భగవన్నామములను తత్స్తుతులనుం బాడుచుండు నని తత్రత్యులభక్త్యుత్కర్షం జెప్పుట. "శారి రక్షోపకరణే తథా శకుని కాన్తరే" విశ్వ. –'తెలుపు' –చిత్రమగుట కొర్వక "ఉత్థాయ వాససీ శుక్లే శుద్ధే తు పరిధాయ వై," మత్స్యపురాణము. "బ్రాహ్మణస్య సితం వస్త్రం నృపతే రక్త ముల్బణమ్" భృగువు; "న రక్త ముల్బణం వాసో న నీలం చ ప్రశస్యతే,' యాజ్ఞవల్క్యులవారు.

ఒకానొకటీకాకారులు "శ్రీరంగమందు భిక్షు మెత్తు భాగవతులు శ్వేతద్వీపమునుండి యవతరించిన నిత్యసూరులే కాక, మనుష్యులేని యింద్రాదిదేవతలేనియు కారు" అనియు వ్రాసి, అందులకు పరాశరభట్టరు శ్రీసూక్తిని ప్రమాణీకరించియున్నారు. సూక్తి యేమన:—

"దిదేవిషతి మానుష స్స చ తితద్విభూష త్యసౌ । శశర్విషతి సర్వదా వివిధయిష్యతే తేన చ

ముముక్షతి తత్త్వగత్యవగతేస్స నిస్సంశయం । వినిత్యిషతి సర్వదా స చ రిరఙ్గభిక్షూషతి."

ఉ. గోపురకందరాళికడకు న్శశిపుష్కరిణీ కణార్ద్రి సం

తాపహరానిలంబులు విమానరణ న్మణికింకిణీ కలా

లాపముల న్సుఖం బడుగ లాలసఁ జొచ్చి యకాండ గాహనా

చాపలకృ న్మరుద్గణముఁ జండుఁ డదల్చెడు లోనివాకిటన్. 31

గో...కన్ –గోపురకందర=గుహలవంటిగోపురములయొక్క –ఆళికడకున్=పంక్తితుదకు, శశి...లు –శశిపుష్కరిణీ=చంద్రపుష్కరిణియొక్క –జల = నీటిచేత –ఆర్ద్ర =తడిసిన –సంతాపహర=వడతీర్చెడు –అనిలంబులు=వాయువులు, వి...లన్ –విమాన=మేలుకట్లయందలి –రణత్ =మ్రోఁగుచున్న –మణి=రత్నముల –కింకిణీ = చిఱుగంటలయొక్క –కల=అవ్యక్తమధురములైన –ఆలాపములన్ = ధ్వనులనెడివచనములచేత, సుఖం బడుగన్ = 'సుఖముగా వచ్చినారా' అని ప్రశ్న సేయఁగా, లాలసన్ =తీవ్రకాంక్షతో, చొచ్చి = ప్రవేశించి, అకాం...మున్ –అకాండ= అసమయమందు –గాహనా = ప్రవేశించుటయందు –చాపలకృత్ = తొందరపడుచున్న –మరుత్ గణమున్ = దేవతాసమూహమును, చండుఁడు = చండుఁ డనుపేరి ద్వారపాలకుఁడు, అదల్చెడు లోనివాకిటన్ = 'నిలువుఁడు, మీసమయము గాదు' అని నిర్భర్త్సించెడు లోపలిద్వారమునందు (తర్వాతి కన్వయము.)

తా.—తెమ్మెరలు చంద్రపుష్కరిణీజలశీకరములచే చల్లనై, (తద్ద్వారముచే మెల్లనై పుష్కరిణీ కమల సౌరభముం దెచ్చుచు) మేలుకట్లరతనంపుఁ జిఱుగంటల మ్రోఁతచేత "సుఖముగా వచ్చితిరా" అని యడుగుచు గుహలవంటిగోపురము లన్నిటను ఆవిష్ణుచిత్తమునిని ఎదుర్కొను చుండినవి. ఆతీరున ఆయన ఆఱుప్రాకారములు గడచి ఏడవప్రాకారంపుద్వారముకడకుం బోయెను. అచట త్వరపడి లోనం జొరఁబూను దేవగణములను చండుఁ డనుద్వారపాలకుఁడు 'నిలువుఁడు, సమయము గాదు' అని అదలించుచు అఁపుచు నుండెను —వ్యస్తరూపకము.

'గోపుర'–'పురద్వారం తు గోపురమ్' అమ. "కన్దరోఽఙ్కుశే వివరేచ గుహాయాంచ" మేదిని. గుహలవంటి వనఁగా గుహలయంత పెద్ద వని భా. 'శశిపుష్కరిణీ' మహాపావనము గావున తదీయజలార్ద్రవాయువులును మహాపావనము లని భా. జలముచేత చలువయు తద్ద్వారముచేత మంద

తయు, ప్రక్కరింప జెప్పుటచేత సౌరభంబును సూచితములు. స కాప = [illegible]మమ్తావములను రెంటిని. "పతాకరణత్" అని పా. అపక్షమున - పతాక = ధ్వజములయందలి [illegible] శాత్యేకవచనముగా సాధ్యసమాసముం గావించుకొనవలయును. సిద్ధసమాసమయినచో "పతాకారణత్" అని యుండవలయును. 'అస్త్రీ వితాన ముల్లోచః' - 'పతాకా వైజయన్తీ స్యా త్కేతనం ధ్వజ మస్త్రియామ్' 'కిఙ్కిణీక్షుద్రఘణ్టికా.' "లాలస" యనుచో "నాటిట" అని పా. యతిభంగము, అందువలన ఈమార్పు మత్కృతము. 'కాణ్డోఽస్త్రీ దణ్డ బాణార్వ వర్గావసర వారిషు" అమ. 'చండుఁడు':—

"నగ రావరణ ద్వార గోపు రావన కర్తృతిః ।
చణ్డాద్యః కుముదాద్యైశ్చ గజవక్త్రాదిభి ర్వృతః" వి. సూ. చ. (68)

ఉ. వేత్రముఁ గేలఁ బూని మణి వేదిఁ గుథంబు పయి న్సితాంబురు
గ్నేత్రుని ముద్రవ్రే ల్మెఱయ నిశ్చలు లై యిరుమై మనాఙ్నమ
ద్గాత్రుల దంతివక్త్రులశతంబు వినీతి భజింప నొప్పు త
త్సూత్రవతీశు వందనముతోఁ గని యాతఁడు భక్తి సేయఁగన్. 32

వేత్రమున్ = బెత్తమును, కేలన్ = చేతిలో, పూని = ధరించి, మణివేదిన్ = రత్నమయమైన యరంగుమీఁద, కుథంబుపయిన్ = చిత్రకంబళముమీఁద, సి...ల్ - సిత అంబురుట్ = తెల్లదామర వంటి - నేత్రుని = కన్నులుగలవాఁ డైననారాయణునియొక్క - ముద్ర = ప్రతిమగలయుంగరముతోడి - వ్రేలు, మెఱయన్ = ప్రకాశించుచుండఁగా, ఇరుమైన్ = తనకు ఇరువంకలయందును, నిశ్చలులై, మనాక్ నమత్ గాత్రుల దంతివక్త్రుల శతంబు = ఇంచుక వంగిన దేహముగలవారయిన గజముఖులు నూర్వురు, వినీతిన్ = వినయముతో, భజింపన్ = దన్నుఁ గొలుచుచుండఁగా, ఒప్పు - తత్ సూత్రవతీశున్ = సూత్రవతీదేవికిపతియైన యావిష్వక్సేనుని, వందనముతోన్, కని = చూచి నమస్కరించి, (కర్త విష్ణుచిత్తుఁడు), అతఁడు = ఆవిష్వక్సేనుఁడు, భక్తి సేయఁగన్ = తనకు (విష్ణుచిత్తునికి) పూజగావింపఁగా (అవలి కన్వయము.)

తా.—అచట మణిమయవేదికయందు తివాసిమీఁద రంగనాథుని సేనాపతి విష్వక్సేనుఁడు తన నియోగచిహ్నమైనబెత్తమును కేలఁబూని, రంగనాథప్రతిమతోడి ముద్దుటుంగరమును వ్రేలం దాల్చి, కూర్చుండి యుండెను. ఆతనిని ఇరువంకల ఈషన్నమ్రదేహులై నూర్గురు గజముఖులు కొలుచుచుండిరి. విష్ణుచిత్తస్వామి విష్వక్సేనుం గని వందనం బాచరించెను. అతఁడును విష్ణుచిత్తునికి భక్తి గావించెను.

వేత్రము - వై. - బెత్తము. "విద్యావేత్రలతాధీన విభూతియుగవృద్ధినా । విష్వక్సేనేన సైన్యానా మీశ్వరేణ నిషేవితః." వి. సూ. చ. 1 (66) 'కుథః స్త్రీపుంసయో ర్వర్ణకమ్బళే పుంసి బర్హిషి,' మేదిని. 'నిశ్చలులు' - ఏక్షణములో ఏమియాజ్ఞ యిడునో యనునవధానముచేత నిశ్చలత. 'ఇరుమై' - ద్విగువు గావున ఏకవచనము. నమ్రత వినయముచేత. దంతివక్త్రులు విష్వక్సేనుం గొలుతు రనుటకు

శా. "ఆతీర్థంబునకున్ జతుర్దిశల రక్షార్థంబుగా ద్వితృగ
వ్యూహాతిక్షేత్రమునం జరించుకృతపుణ్యుల్ దుష్టశిక్షావిని ।
ష్ణాతుల్ దండధరుల్ ఘనాకృతులు విష్వక్సేనవాక్యోదితుల్ ।
భూతేశుల్ పటు దివ్యశక్తియుతు లంభోజాప్త తేజోధికుల్." 521 శ్రీరంగమాహాత్మ్యము.

క. గజవదనాదులఁ గాంచిరి। నిజరక్షితపీఠుఁ గాలనియమితభృత్య
వ్రజకృతబహువిధబాధల। గిజిగిజి యగుకూఁ ద్రథ త్రుఁ గిలితదేవులఁ." 522.

"యస్య ద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతం
విఘ్నం నిఘ్నన్తి సతతం విష్వక్సేనం త మాశ్రయే".

తే. అవిదితపురందరాయుధం బైన కనక
శిఖరియునుబోలె నెఱకల జిగులు దెసల
నింగి నీరెండఁ గాయు వేదాంగు వినత
సుతుని నతిఁ గాంచి మగుడఁ దన్నుతియుఁ గాంచి. 33

అవి...బు - విదిత=ఎఱుంగఁబడిన - పురందర ఆయుధము=ఇంద్రునిపోటుముట్టు (వజ్రాయుధము) కలది - అట్టిదికానిది అవిదితపురందరాయుధంబు=వజ్రాయుధప్రవేటు సెఱుంగనిద్దైన కనకగిరియునుబోలెన్ = మేరువువలె, ఎఱకలజిగులు = ఱెక్కలనిగ్గులు, దెసలన్ నింగిన్ = దిక్కులయందును మింటియందును, ఈరెండ=లేఁతయెండను, కాయు వేదాంగున్=పర్వించుచున్న వేదస్వరూపుని, వినత సుతునిన్=వైనతేయుని, (గరుడు ననుట), నతిన్=ప్రణామపూర్వకముగా, కాంచి=దర్శించి, మగుడన్=బదులుగా, తత్ నతియున్=అతని నమస్కారమునుగూడ, కాంచి=పడసి (పై కన్వయము.)

తా.—అచట వేదస్వరూపుఁడు గరుత్మంతుఁ డుండెను. ఆయన ఇంద్రునివజ్రాయుధము సోఁకనందున ఱెక్కలు కోలుపోని మేరుపర్వతముంబోలె సువర్ణచ్ఛాయతో వెలుంగుచుండెను. అతని యాకాంతి అంతటను లేఁతయెండవలె వ్యాపించుచుండెను. అతనికి ఆవిష్ణుచిత్తుఁడు వందనంబాచరింపఁగా అతఁడును ఆయనకు ప్రతివందనము కావించెను.—ఉత్ప్రేక్ష.

తార్క్ష్యుఁడు వేదస్వరూపుఁడు.—చూ. ది. సూ. చ. 1 (65).

"వితాన దాస వ్యజన మిత్రకేతురథాదినా। వైనతేయేన పురతః సేవితః శ్రుతిరూపిణా."

సువర్ణకాంతి గలవాఁడు.—"కుఙ్కుమాఙ్కితవర్ణాయ కున్దేన్దుధవళాయ చ। విష్ణువాహ నమస్తుభ్యం పక్షిరాజాయ తే నమః." "పీతాః స్యుర్ద్వాపర బ్రహ్మ జీవ శక్ర మనఃశిలాః। గౌరీ గోమూత్ర గరుడ మణ్డూ కేశ్వర దృగ్గటాః." మందారమకరందచంపువు.

వ. అతనిచే విజ్ఞాపనంబు సేయించి యనుమతింగాంచి చతుర్భుజులు జలధరశ్యాములు శతపత్త్రలోచనులు చపలాపిశంగవసనులు వనమాలికాబద్ధబాహామధ్యులు నైన మధుమథన ప్రతిబింబంబులం బోని పారిపార్శ్వకులఁ బరాంకుశప్రభృతిముక్తుల సేవించుచుఁ దదభినందితులై చని మహావకాశంబును మణిమయస్తంభ సంభృతంబును శాతకుంభకుంభ శోభిత శేఖరంబును నై చిత్రనేత్రవితానలంబమాన నానాప్రసూనదామ ముక్తాగుళుచ్ఛాచ్ఛచామరంబును నుద్వేలకాలాగరుధూప ధూపితంబు నగు మహావిమానమధ్య విధుకాంతవితర్ది కాతలంబునఁ జరణముఖ తత్త్వత్రితీకాధిష్ఠిత ధర్మాదిసూరి పరిషదాత్మకంబును దేజోమయంబును నగు విపుల విమల పీఠంబునఁ బరిమళాలోలరోలంబజాలం బగు నంబురుహాంబు•

జాంబూనద ద్యుతి దుత్తమర్ణ విస్తీర్ణకర్ణికోపరివీథి నూధస్యపాథోనిధానంబునకుం బ్రథమహేతుభూతం బగు భూతతన్మాత్రయుంబోలెం బారద స్ఫటిక బటీర పాండు రుచి పుండరీకంబుల పసకు మసమసక లెసకొల్పు మిసిమిగల భోగిభోగ భాగంబునకుం బరభాగంబు మిగులం దదాత్మకంబ యగు నుపబర్హంబున మహార్హకేయూర మణికర్బురం బగుకూర్పరం బూని మననపర ముని మనోరాగరస మార్జనం జేసి మిగుల నరుణిమ వహించెనో యనంజాలు కెంగేలు కపోలంబునం గదియం ద్రిదశ తరు కుసుమ కంచుకిత కంచుకికంచుకాత్మకం బగు దుకూల నిచోళంబున నొత్తిగిలి యున్న వానిం, గరిం గఱకఱిం బెట్టి బిట్టు దనచేతి చక్రంబునం దెగిన నక్రంబు వూజ్యం బగు సాయుజ్యంబు నొందెనో యన నుపరి పరిదృశ్యమాన గండస్థలస్థ మణిమకరకుండల ప్రతిబింబ రుచి డంబరంబునం బరమ సౌందర్య మకరంద నిష్యందియగు ముఖారవిందంబున నందంబగు వాని, నిర్నిమేషదృష్టినెట్టుకొని చూచుతఱి నీలావదాతయు తెప్ప వట్టు తఱి బిట్టదుర్కొను కలధౌత గౌరగౌర మహామహఃపూరంబున మునింగి దుర్నిరీక్షయు నగు నిజ రుచిర మూర్తివలనం దనదు సాకార నిరాకారతలు వారికిం జూపు రూపున దీపించు వానిం, గళత్రంబులగు శ్యామాచ్ఛాయలచేతం బ్రేముడిం బోదువంబడిన యట్లు కప్పులు దొంగలు నగు పక్ష్మకాలికల నొప్పు సోమ సూర్యాత్మకంబు లగు వెడంద నిడువాలు బెత్తి సౌరల కన్నులం గెందమ్మి తెకుల వెదంజల్లువాని, మంకెన విరి బింకంబు నింకించు నధరశోణిమ నెపంబున వెలుంగు ముఖజనితహుతాశనుతోం దత్సఖుం డగు గంధవహుం గూర్ప నిక్కొనన నొక్కింత నిక్కి చొక్కంపుం బోటమలం జూపట్టి తిల కుసుమ విలసనాపహాసి యగు నాస భాసమానుం డగు వాని, నుదరజాత శ్వేత ధామ తామరసంబుం గనుంగొని మహదాశ్రయంబు గనిన పూర్ణిమాశశాంకుండను శంక నాతనికి నాకు వైరంబు మాన్పు మని తత్సహోదరిగావున రత్న కాంచనంబులు లంచంబులుగా నివేదంచి యడుగు లొత్తు నిందిరకు వరముం బడియున్న రావాహువనం గేయూరకటక మణి ముద్రికాంకితం బగు దీర్ఘబాహు పరిఘంబు కటితటోత్సంగంబున మెఱయు వాని, నురఃస్థల న్యస్త నిస్తులాస్తోక కౌస్తుభ గభస్తి మండలంబున నిండోలగంబుండు పుండరీకనికేతన తనుచ్ఛాయ యన నచ్ఛాచ్ఛం బగు శ్రీవత్సంబున లోచనోత్సవంబుం గావించువాని, విజితమృగనాభి నాభిసౌరభ్యంబునకు నెగయు నుత్తుంగ భృంగ మాలిక యన మెఱయు నసిత పేశలతులసీపలాశ దామంబున నభిరామ కోమలాలంకృతి యగువానిం, గపట కరటి విరోధియై యసుర కుసుములుం గొని మగుడ మనుజాంగంబు నంగీకరించునెడం దలంపంబడమి నట్లున్న కుండెవన బడు గగు నడుముపసం గడునొడిక మగువాని, ఘన జఘన చరమేతర

ఛాధకాధిత్యకాతలంబునం గాంచన కాంచికాఘటితమకుట గగనమణి గాఢ నీరెండ ఛాయం డనంబరఁగు మెఱుంగు పీతాంబరంబునం బొదువంబడి చాల నున్న దనంబునఁ దనరున్నదనంబు వెలుపలం దోఁపఁ గనక పుష్యరాగంపుఁ దెరవారు వైదూర్యమణిస్తంభ యుగంబునుంబోలెఁ గ్రించిదామీలిత నీలిమం బగు నూరు యుగళంబు వానిఁ, ద్రైవిక్రమం బగు విగ్రహంబుతో నాగ్రహంబున మీఁదికిం జాఁచు తఱిఁ జంక్రమణరయంబునం దగిలివచ్చిన మణిమయస్వర్ఘవన జాంబూనద ప్రాకారవలయంబనం దీంద్రించు నుద్దండ గండపెండెరంబునంబొడము నఖండ ప్రభామండలంబునం బరిహిండితంబులై మత్తిపండుల వడువుగల మడమల బెడంగు పడి భావి నిజ కమఠావతార సూచకంబులుం బోలెఁ గొదమ తాఁమేళ్ల మేళ్లనగు మీఁగాళ్లతోఁ గోకనద మృదూదరంబు లమర మెఱుఁగు జుక్కల జిగి మొక్క పఱుచు నఖచక్రవాళ చంద్రికల భక్తజన మనస్తమోవిదళనంబుఁ గావించుచు హలకులిశ కలశ కమల మకరాంకు శాంకితంబులై లక్ష్మీకుచ కుంకుమాకలన నరు ణారుణంబులగు చరణంబులం దాపత్రయాప హరణంబు సేయువాని, నారా యణుం బురాణపురుషుఁ బురుషోత్తముఁ బ్రణతార్తిహరు వాసుదేవు హృషీకేశు నీశనుతు విభీషణవరదు ననంగజనకు రంగరమణుంగాంచి సహ సమాగత భాగవత పరిషత్సమేతంబుగాఁ దానుం దనుజాతయుంబ్రమద భయ భక్తిరసమగ్నులై జయ జయ శబ్దంబులతో సర్వాంగాలింగిత క్షోణీతలంబు లగు నమస్కారంబులు గావించి నిలిచి నిటలతటఘటితాంజలిరై ఇట్లని నుతియించె. 34

చపలా పిశంగ వసనులు = మెఱుపువలె పీతమైన వస్త్రములుగలవారు (పీతాంబరులు), వన మాలికా బద్ధ బాహుమధ్యులు = ఆకులుపువ్వులుచేర్చి గ్రువ్వఁబడిన తోమాలెలతో కూర్పఁబడిన వక్షములుగలవారు, పారిపార్శ్వకులన్ = పార్శ్వవర్తులైన - పరాంకుశ ప్రభృతిముక్తులన్ = నమ్మాళ్వారు లోనగు ముక్తులను, శాతకుంభ = బంగారు, చిత్రనేత్ర = పలువన్నెల వస్త్రముల - వితాన = మేలుకట్టునందు - లంబమాన = వ్రేలుచున్న - ప్రసూనదామ = పూదండలు - ముక్తాగుళుచ్ఛ = ముత్యాలగుత్తులు - అచ్ఛచామరంబును = తెల్లజల్లులుగలదియు, మహావిమానమధ్య = గొప్ప గర్భ గృహమునడిమి - విధుకాంత = చంద్రకాంత - వితర్దికాతలంబునన్ = వేదికా ప్రదేశంబున, చరణ ముఖ = పాదములు లోనగు - తత్తత్ప్రతీక = ఆయాయవయవములచే అధిష్ఠింపఁబడిన - ధర్మాది = ధర్మవర్మ లోనగు - సూరి = జ్ఞానులయొక్క = పరిషత్ = సమూహము - ఆత్మకంబును = స్వరూపము గాఁగలదియు, పరిమళ = నెత్తావులకు - ఆలోల = ముసరుచున్న - రోలంబజాలంబు = తుమ్మెదల గుంపుగలది, అంబురుహంబు = కమలము. జాంబూనదత్విట్ = బంగారు కాంతియొక్క - ఉత్తీర్ణ = అప్పిచ్చునదైన - విస్తీర్ణ కర్ణికోపరివీథిన్ = విశాలమైన మిద్దెపై పార్శ్వమందు, ఊధస్య = పాల - పాథోనిధానంబునకున్ = కడలికి [ఊధస్సు = పొదుగు], భూతతన్మాత్ర = సూక్ష్మావస్థయందలి భూతము (సూక్ష్మావస్థలోనున్న పాలు అనుట), పారద = పాదరసము, ఘటీర = శ్రీగంధము, -

పుండరీకంబు = తెల్లదామర, పసకున్ = దీనికాంతికి, మిసిమి = కాంతి, భోగిభోగ భాగంబునకున్ = పాముయొక్క (శేషాహియొక్క) దేహప్రదేశమునకు, పరభాగంబు = వర్ణాతిశయము, తదాత్మకంబు = శేషాహిస్వరూపకంబు, ఉపబర్హంబునన్ = దిండునందు, మహార్హ = అత్యుత్కృష్టమైన - కేయూర = బాహుపురియొక్క - మణి = రత్నములచేత - కర్బురంబు = పలువన్నెలుగలది, కూర్పరంబు = మోఁచేతిని, మననపర = మననశీలురైన - ముని = తాపసులయొక్క - మనః = మానసమందలి - రాగరస = అనురాగ భావమనెడు - (రాగరస = ఎఱుపురసముయొక్క) - మార్జనంజేసి = తుడుచుటచేత (అనఁగా, మునుల మనస్సులలో వైరాగ్యము పుట్టించుటచేత), అరుణిమ = ఎఱుపు, త్రిదశతరు = కల్పవృక్షములయొక్క - కుసుమ = పుష్పములచేత - కంచుకిత = ఆవరింపఁబడిన - కంచుకి = (కుబుసముగలవాఁడైన) శేషాహియొక్క - కంచుకాత్మకంబు = కుబుసమైనట్టిది, దుకూల నిచోళంబునన్ = తెల్లవలిపెంపు దుప్పటియందు, నక్రంబు = మొసలి, సాయుజ్యంబు = భగవంతుని విగ్రహముతోఁ గూడుకొనుట, మకర కుండల = మొసలి యాకృతి గల కర్ణాభరణము, ప్రతిబింబ రుచి డంబరంబునన్ = ప్రతిఫలిత రూపముయొక్క. కాంతియొక్క యతిశయముచేత, పరమసౌందర్య మకరందనిష్యంది = ఉత్కృష్టమైనయందమనెడు పూఁదేనెను వర్షించుచున్నది, సెట్టుకొని = ఎట్టకేలకు, నీల అవదాత = నల్లనిదియు తెల్లనిదియు, తెప్పవట్టుతఱిన్ = తెప్పవాల్చి చూచునప్పుడు, కలధౌత = వెండివలె - గౌరగౌర = అతిధవళమైన - మహోమహః = అధికతేజస్సుయొక్క - పూరంబునన్ = ప్రవాహంబునందు, సాకారనిరాకారతలు (నిర్నిమేషదృష్టితఱిని సాకారత - తెప్పవ్రాల్చి చూచుతఱి నిరాకారత అని వివేకము), వారికిన్ = సేవించుభక్తులకు. కళత్రంబులు = భార్యలు - చంద్రసూర్యులు భగవంతుని నేత్రములు - వారిభార్యలు శ్యామ ఛాయ యనువారు - శ్యామ = రాత్రి - ఛాయ (నీడ) - భగవన్నేత్రములతెప్పలనలుపు చంద్రభార్యయగు రాత్రియో యనునట్లును, వానిదైర్ఘ్యము సూర్యభార్యయగు ఛాయాదేవియో యనునట్లును, ఒప్పారుచుండెను. ప్రేముడిన్ = అనురాగముచేత, తొంగలులు = నిడుదలు, పక్ష్మకాళికలన్ = తెప్పలనలుపులచేత, సోమసూర్యాత్మకంబులు = చంద్రసూర్యస్వరూపములు, ఎఱ్ఱసిరల = అరుణరేఖలుగల, ముఖజనితహుతాశనులోన్ = ముఖమునుండి పుట్టిన యగ్నితో (అగ్నిదేవుఁడు భగవంతునిముఖమునుండి పుట్టెనని శ్రుతి), తత్సఖుండు = అగ్నికి చెలికాఁడు, గంధవహుండు = వాయువు, పొటమలన్ = పుటములలో, తిలకుసుమ = నువ్వుఁబువ్వు, భగవంతుని కటీతటంబుపై కేయూరకటకమణిముద్రికా ద్యలంకృతంబగు దీర్ఘబాహువు ఒప్పుచుండుటయు, నాభిపుండరీకము దేదీప్యమానముగా వెలుంగుచుండుటయు మహాలక్ష్మి తదీయ పాదము లొత్తుచుండుటయు నెట్లుండెననఁగా, రాహువు తనవైరియైన పూర్ణచంద్రుఁడు మహత్తైన యాశ్రయముం బడసి యున్నాఁడని భయపడినవాఁడై ఆ చంద్రునికిని తనకునుగల వైరము మాన్పుమని యాతనిసహోదరిని పుండరీకనిలయయైన మహాలక్ష్మిని భగవంతునిపాదము లొత్తుచున్న దానిని ప్రార్థించుచు వరముపడియున్నాఁడో యనునట్లుగా నుండెను; శ్వేతధామ తామరసంబు = తెల్లకాంతిగలతామర (పుండరీకము), రత్నకాంచనంబులు లంచంబులు = కేయూరకటకమణిముద్రికలను ఇట్లుచెప్పుట, బాహువే రాహువు, నివేదించి = సమర్పించి, బాహుపరిఘంబు = గడియమ్రానివంటి బాహువు, మహదాశ్రయము = గొప్పవానియొక్కయండను (నాభిపుండరీకమును భగవంతుని యాశ్రయముంబొందిన చంద్రునిఁగా భావించి ఆ యాశ్రయబలముచే తన్ను అతఁడు జయించునని రాహువు వెఱచెను అని భావము), నిస్తుల = పాటిలేని -

ఆస్తోక = గొప్ప - గభస్తి = కాంతి, పుండరీకనికేతన=పద్మాలయ (మహాలక్ష్మి), అచ్ఛాచ్ఛంబు= మిక్కిలి తెల్లనిది, శ్రీవత్సంబునన్ = శ్రీవత్సమను పేరిటి లాంఛనముచేత, విజిత మృగనాభి = కస్తూరిని జయించినదియైన - నాభి సౌరభ్యంబునన్ = పొక్కిటి పరిమళమునకు, అసిత పేశల తులసీ పలాశ దామంబునన్ = నల్లని కోమల తులసీ పత్రమాలికచేత, కరటివిరోధి = ఏనుఁగు నకు వైరి (సింహము), కపట కరటివిరోధియై = మాయాసింహమై, అసుర = హిరణ్యకశిపుని యొక్క, మనుజాంగంబు = నరరూపమును, తలంపంబడమిన్ = మఱచినందున, బడుగుబడుగగు= మిక్కిలి సన్నమైన - ఒడికము = అందము, ఘనజఘన = గొప్పపిఱుందగలవాడు - చరమేతరధరా ధర = ఉదయపర్వతము యొక్క - అధిత్యకాతలంబునన్ = ఊర్ధ్వభూప్రదేశమునందు, కాంచన కాంచికా = బంగారుమొలనూలియొక్క - మణిమకుట = రత్నకిరీటము (తరళమణి) అగువాఁడు - గగనమణి = సూర్యుఁడు, కాయునీరెండ (యొక్క) - మెండు = అతిశయము, దాని = పీతాం బరముయొక్క, కనకపుష్యరాగంపు = ఆపేరిమణియొక్క - తెరవార = డాలొలయు, కించిదా మీలిత = ఇంచుక కప్పు సేయఁబడిన - నీలిమంబు = నలుపుగలది, త్రైవిక్రమంబు = త్రివిక్రముని (అనఁగా వామనమూర్తి) సంబద్ధమైన, క్రమణ = దాఁటుయొక్క, స్వర్భువన = స్వర్లోకము యొక్క - జాంబూనద = బంగారపు, పరిపిండితంబులై = మిశ్రములై, కోకనద మృదూదరం బులు = రక్తోత్పలములయొక్క కోమలమైన లోపలిభాగములు (అఱకాళ్లు), నఖచక్రవాళ = గోళ్లమండలము (వరుస) యొక్క, హల=నాఁగలి...కులిశ=వజ్రము - మకర=మొసలి - అంకుశ= అంకుసము (అను చిహ్నముల చేత) - అంకితంబులై = గుర్తింపఁబడినవై, తాపత్రయ=ఆధ్యాత్మిక ఆధిభౌతిక ఆధిదైవిక తాపములను మాఁటిని.

తే. విధిగృహాక్షయవిత్త సేవధికి శరణు
చిరకృతేక్ష్వాకుపుణ్యరాశికిని బ్రణుతి
ధనపతి భ్రాతృకులదేవతకు జొహారు
నతమృడాదికసుమనస్సునకు నమస్సు. 35

విధి...కిన్ - విధి = బ్రహ్మయొక్క - గృహ = ఇంటియందలి - అక్షయ=తఱుఁగులేని - విత్త = ధనముయొక్క - సేవధికిన్ = నిధియైన శ్రీహరికి, శరణు = నమస్కారము. చిర...ని- చిర = దీర్ఘకాలము - కృత = ఆచరింపఁబడిన - కూడఁబెట్టఁబడిన - ఇక్ష్వాకు = ఇక్ష్వాకు మహా రాజుయొక్క - పుణ్య = సుకృతములయొక్క - రాశికిని = ప్రోవునకు, ప్రణుతి = నమస్కా రము. ధన...కున్ - ధనపతి = కుబేరునియొక్క - భ్రాతృ = తోఁబుట్టయిన (విభీషణుని యొక్క) - కులదేవతకున్ = ఇలువేల్పునకు, జొహారు = అంజలి, నత...కున్ - నత = ప్రణ తులయిన - మృడ = శివుఁడు - ఆదిక = లోనుగాఁగల - సుమనస్సునకున్ = దేవతలుగలవానికి, నమస్సు = మ్రొక్కు.— పర్యాయోక్తములు.

శ్రీరంగధాముని తొలుత బ్రహ్మ తనలోకమున తనగృహదేవతార్చనగా పూజించుచుండెను. శ్రీహరియాజ్ఞచే బ్రహ్మ ఆమూర్తిని ఇక్ష్వాకున కిచ్చెను. తద్వంశ్యుఁడు శ్రీరాముఁడు విభీషణుని కిచ్చెను. ఆతఁడు ఉభయకావేరినడుమ చంద్రపుష్కరిణీ తీరమున నుంచెను. చూ. కవికర్ణరసాయ నము. సేవధి-పీఠిక చూ. పట్టిక-"నిధిర్నా సేవధి ర్భేదాః పద్మశఙ్ఖాదయో నిధేః,"-అమ. నమస్సు- (దీనికి ఇతర గ్రంథములందుఁ బ్రయోగము మృగ్యమని శ. ర.)

తే. కొలుతు సర్వేశు సర్వాత్మకు ననంతు
నప్రకాశు నభేద్యు సమస్తలోక
సముదయాధారు నణుసమూహములకును న
ణీయు నిన్ను ననాధారు నిత్యు సత్యు. 36

సర్వ ఈశున్ = సర్వమునకు ప్రభు వైనవానిని, సర్వఆత్మకునిన్ = సమస్తము తనస్వరూపముగాఁ గలవానిని (అనఁగా సర్వము తానే అయినవానిని), అనంతునిన్ = నాశములేనివానిని, అప్రకాశున్ = గోచరింపనివానిని, అభేద్యున్ = ఇట్టివాఁడు అట్టివాఁడు అని చెప్పుటకు అలవిగానివానిని, సమస్త లోక సముదయ ఆధారున్ = ఎల్ల లోకములసముదాయమునకును ఆధార మైనవానిని (లోకము లెల్ల నతనియం దున్న వనుట), అణుసమూహములకున్ = సూక్ష్మతమవస్తువుల మొత్తములలో, అణీయున్ = సూక్ష్మతముఁ డైనవానిని (సూక్ష్మవస్తువుల నెల్లను పరికించి చూచిన ఇంతకన్న సూక్ష్మము ఉండ దనుట), అనాధారున్ = ఆధారరహితుని, నిత్యున్ = శాశ్వతుని, సత్యున్ = మాయాభూతుఁడు కానివానిని, నిన్నుఁ గొలుతున్.

ఈ శ్రుతిని పరికించునది:—"అణో రణీయాన్ మహతో మహీయా ।
నాత్మా గుహాయాం నిహితోఽస్య జన్తోః."

క. నారాయణు భూ ప్రభృతిక
గౌరవవద్వస్తువితతికంటె మిగిలి పెం
పారు గరిమత గల పర
పూరుషు శరణంబు వేఁడి పొగడెద నిన్నున్. 37

నారాయణున్ = నరసమూహము నారము, అది అయనముగా, అనఁగా స్థానముగాఁ గలవాఁడు నారాయణుఁడు, సర్వాంతర్యామి యైన శ్రీహరిని, భూ... కంటెన్—భూ = పృథివి—ప్రభృతిక = లోనుగాఁగల—గౌరవవత్ = బరువుగల—వస్తు = పదార్థములయొక్క—వితతికంటెన్ = సమూహముకంటెను, మిగిలి = హెచ్చి, పెంపారుగరిమత = అతిశయించునట్టి యత్యంతగురుత్వము, కల—పరపూరుషున్ = ఉత్కృష్టపురుషుని, నిన్నున్ శరణంబు వేఁడి = నీప్రాపు ప్రార్థించి, పొగడెదను.

తా.—బరువయిన పృథివ్యాది సమస్తములకంటె బరువైన వానిని పరమపురుషు నిన్ను శరణుఁజొచ్చి పొగడుచున్నాను.

తే. అజశివాదిక మగునీసమస్తజగము
నెందుఁ బ్రభవించు వర్తించు డిందు నట్టి
మహిమ కిమ్మైన నిత్యు సమస్తభూత
మయుఁ బరులకంటెను బరు మహామహునిఁ గొలుతు. 38

అజ శివ ఆదికము = బ్రహ్మ శివుఁడు లోనుగాఁగలది. అగు—ఈ—సమస్తజగమున్ = ప్రపంచ మంతయును, ఎందున్ = ఎవ్వనియందు, ప్రభవించున్ = పుట్టునో, వర్తించున్ = ఉండునో, డిందున్ = లయించునో, అట్టి మహిమకున్ = మహత్త్వమునకు, ఇమ్ము = చోటు, ఐన—నిత్యున్ = శాశ్వతుని, సమస్తభూతమయున్ = ఎల్లప్రాణులును తానే అయినట్టివానిని, పరులకంటెన్ =

దేహేంద్రియాదులకంటె పయినైన, జీవులకంటెను, పరున్ = పైవానిని, మ...నిన్ - మహాత్ = గొప్పదయిన - మహానిన్ = తేజస్సుగలవానిని, గొలుతున్.

తా.—నీవు సర్వమయుఁడవు - బ్రహ్మవిష్ణ్వాది సకల ప్రపంచమునకు సృష్టిస్థితిలయములు చేయఁజేసే కలుగుదు. నీవు అట్టిమహిమకలవాఁడవై పరులకంటెను పరుఁడవై, మహాతేజస్సు గలిగి యున్నావు. అట్టి నిన్ను సేవించెదను.

"మ య్యేవ సకలం జాతం । మయి సర్వం ప్రతిష్ఠితం
మయి సర్వం లయం యాతి । తద్బ్రహ్మా ద్వయ మ స్మ్యహమ్"-వారాహము.

సీ. పరపురుషునికంటెఁ బరుఁడనాఁ జనువానిఁ,
బరమాత్ము, ముక్తికై పరమయోగి
పరిషత్తుచే సదా భావింపఁబడువాని,
నెవ్వానియందుఁ బ్రాకృతము లైన
సత్త్వాదిగుణముల సందడి లే దట్టి,
విమలుని సర్వభూతములకంటె
నాద్యుఁడు శుద్ధుండు నగువాని విభుఁ గళా
కాష్ఠానిమేషాది కాలసూత్ర
తే. మయినయెవ్వానిశక్తియింద్రియవితతికి
గోచరము గాదొ నిర్లేపుఁ డై చెలఁగుట
నతివిశుద్ధుఁడు దానయ్యు నౌపచార
వృత్తిఁ బరమేశుఁ డగు నిన్నుఁ విష్ణుఁ దలఁతు. 39

(1) పరపురుషునికంటెన్ = దేహేంద్రియములకు పరుఁడైన జీవునికంటె, పరుఁడనాన్ = పైవాఁడు అనునట్లుగా, చనువానిన్ = ఒప్పువానిని, పరమ ఆత్మున్ = ఉత్తముఁ డయినయాత్మని, ముక్తికై = సంసారవిముక్తికొఱకు, పరమయోగి పరిషత్తుచేన్ = ఉత్తము లయిన యష్టాంగయోగ నిష్ఠులసమూహముచేత, సదా = ఎల్లప్పుడును, భావింపఁబడు వానిన్ = ధ్యానింపఁబడు వానిని, (2) ఎవ్వనియందు, ప్రాకృతములు = ప్రకృతి సంబద్ధములు, ఐన - సత్త్వ ఆదిగుణముల సందడి = సత్త్వరజస్తమోగుణములయొక్క వ్యాపారము - లేదు = లేదో, అట్టి - విమలునిన్ = నిర్మలుని, సర్వభూతములకంటెన్ = ఎల్లపదార్థములకంటెను, ఆద్యుఁడు = ముందుండిన వాఁడును, శుద్ధుండు = నిష్కల్మషుఁడును, అగు వానిన్, విభున్ = సర్వవ్యాపకుని, కళా...ము - కళా = ముప్పదికాష్ఠల కాలము - కాష్ఠా = పదునెనిమిది రెప్పపాట్లకాలము - నిమేష = రెప్పపాటుకాలము - ఆది = లోనయిన - కాల = ఆనేహస్సుయొక్క (సమయముయొక్క) సూత్రము = క్రమనియమము, అయిన - ఎవ్వాని - శక్తి = ప్రభావము, ఇంద్రియ వితతికిన్ = ఇంద్రియసమూహమునకు, గోచరము = గ్రాహ్యము, కాదో, (3) తాను, నిర్లేపుఁడు = అంటనివాఁడు, ఐ, చెలఁగుటన్ = వర్తించుటచేత, అతివిశుద్ధుఁడు, అయ్యున్, ఔపచారికవృత్తిన్ = ఆరోప వ్యాపారముచేత, పరమేశుఁడు, అగున్ = అయి యున్నాఁడో (అట్టివానిని), విష్ణున్ = శ్రీహరిని, నిన్నున్, తలఁతున్ = భావింతును.

తా.—జీవులకంటె పైవాఁడు, సర్వవిలక్షణుఁడు, ఉత్కృష్టుఁడు సనకాదులును, మహాయోగులు మోక్షార్థులై సర్వదా ఎవ్వని ధ్యానింతురో అతఁడు, ఎవనియందు ప్రకృతిసంబంధులైన సత్త్వరజస్తమోగుణములవ్యాపారము లేదో, విమలుఁడు, ఎల్లభూతములకంటె ముందుండినవాఁడు, శుద్ధుఁడు, సర్వవ్యాపకుఁడు, నిమేషకాష్ఠాకలాద్యాత్మక మయినకాలమును నడిపించువాఁడు ఇంద్రియములకు అందనిమహిమకలవాఁడు, ఇట్టివాఁడయ్యును ఆరోపవ్యాపారముచేత పరమేశ్వరుఁడుగా నొప్పుచున్నవాఁడు అయినశ్రీవిష్ణుని నిన్ను భావించెదను.

పర-"దూరానాత్మోత్తమాః పరః" - అమ. - "పరోఽరిః పరమాత్మా చ కేవలే పర మవ్యయమ్" - నానా. యమనియ మాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణసమాధులు ఎనిమిది యోగాంగములు.—ప్రకృతి యనఁగా సత్త్వరజస్తమస్సు లనెడిమూఁడుగుణములసామ్యము-"ప్రధానం ప్రకృతిః స్త్రియామ్." - సత్త్వము నిర్మలము, జ్ఞానప్రకాశాత్మకము-రజస్సు రాగాత్మకము తృష్ణాదికారణము - తమస్సు అజ్ఞానకార్యము మోహప్రమాదాదికారణము.

"సత్త్వం రజ స్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః ।
నిబధ్నన్తి మహాబాహో దేహే దేహిన మవ్యయమ్ ।
తత్ర సత్త్వం నిర్మలత్వాత్ ప్రకాశక మనామయమ్ ।
సుఖసఙ్గేన బధ్నాతి జ్ఞానసఙ్గేన చానఘ ।
రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసఙ్గసముద్భవమ్ ।
త న్నిబధ్నాతి కౌన్తేయ కర్మసఙ్గేన దేహినమ్ ।
తమ స్త్వజ్ఞానజం విద్ధి మోహనమ్ సర్వదేహినామ్ ।
ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత" భ. గీ. 14. (5, 6, 7, 8.)

"సమజ్యా పరిష ద్గోష్ఠీ సభా సమితి సంసదః." అమ. సర్వభూతములకంటె నాద్యుని-"ఏకోఽహ వై నారాయణ ఆసీ న్న బ్రహ్మా నేశానో న మే ద్యావాపృథివీ న నక్షత్రాణి నాపో నాగ్ని ర్నసోమో న సూర్యః" అని యుపనిషత్తు. 'కళాకాష్ఠానిమేషాదికాలసూత్రమయి' - కాలము శ్రీవిష్ణుస్వరూపము.—"కాలోఽయం భగవాన్ విష్ణు రనన్తః పరమేశ్వరః । తద్వ్యాప్త్యా పూజ్యతే సమ్యక్ పూజ్యః కోఽన్య స్తతో మతః"

క. "ఇలలోఁ గాష్ఠానిమిషం । బులు మఱియుఁ గలాముహూర్తములు రతిరాగం
బులు తృష్ణాలోభంబులు । జలధిసుతాశేషభోగకళయనులు వత్సా." విష్ణుపురాణము.

వ. అని పరస్వరూప సురసేవ్య భవ్య దివ్యావతారలీలలం బ్రస్తుతించినఁ గౌస్తుభాభరణుండు కరుణాతరంగితంబు లగు నపాంగంబుల నమ్మునిం గనుంగొని కుశలప్రశ్నంబుఁ గావించి కంకణాలంకార క్రేంకారంబు లంకురింపఁ బదపంకజంబులకుఁ గుసుమాంజలులు సమర్పించు సకలసీమంతినీసీమంత ముక్తామణి యగు నాముక్తమాల్యదరూపు నెలఁబ్రాయంబు సాభిప్రాయంబుగాఁ జూచి తనలోన. 40

పర...లక్ - పరస్వరూప = (నిత్యముక్తులకు సేవనీయమైన) పరస్వరూపముయొక్క-యొక్క పదపంకజంబులకున్ = తనయొక్క (అనఁగా రంగనాథునియొక్క) పాదకమలములకు; కుసుమ అంజలులు = పువ్వులదోసిళ్లు, సక...ణి - సకల = ఎల్ల - సీమంతినీ = స్త్రీలయొక్క, సీమంత

పాపటయందలి - ముక్తామణి = ముత్తెపుంబూస (అనఁగా ఎల్లస్త్రీలలోను ఉత్తమోత్తమురాలు) ...సాభిప్రాయంబుగా = మెచ్చుదలయు నభిలాషయుం గలవాఁడై.

సీ. దీనిచూపు దుడుకెక్కఁ గానెకా సిరిపట్టి
　　కిని పోర బిరుదుఁడెక్కెంబు గలిగె
దీనికౌ నల్లాడఁ గానెకా గర్వించి
　　యుర్విఁ జైత్రునకుఁ గాలూఁదఁ గలిగె
దీనిపాలిం డ్లుబ్బఁ గానెకా రతిచేతి
　　కిన్నెరమ్రోఁతకు వన్నె గలిగె
దీనిమోము ఒప్పారఁ గానెకా వాణి రా
　　యంచలేమకుఁ గులాయంబు గలిగె
తే. దీనిపెన్నెఱు లేపారఁ గానెకా ప్ర
　　పోషితమయూరికి విరాలి పొందఁ గలిగె
దీనియడుగులు రంజిల్లఁ గానెకా పి
　　పాసఁ బడుతేఁటులకు మెట్టపంట గలిగె. 41

(1) దీనిచూపు = ఈ నెలఁతయొక్క చూడ్కి, ఉదుటు ఎక్కఁగానెకా = ఉద్ధతిం దాల్చఁగానేకదా, సిరిపట్టికిన్ = మన్మథునికి, పోరన్ = యుద్ధమందు, బిరుదుఁ డెక్కెంబు = నీటుగల పడగ, కలిగెన్ = దొరకినది, (మదనునికి మత్స్యము పడగ, ఆమె మచ్చెకంటి, యని యర్థము);

(2) దీని - కౌను = నెన్నడుము, అల్లాడఁగానెకా = అసియాడఁగానే గదా, చైత్రునకున్ = వసంతునికి, గర్వించి = పొగరుకొని, ఉర్విన్ = భూమియందు, కాలు ఊఁదఁ గలిగెన్ = అడుగు మోపుటకు వలను ఆయెను-(లతావికాసము వసంతధర్మము - ఆమెనడుము తీఁగవలె సన్నగిల్లి అందమొందినదనుట);

(3) దీని - పాలిండ్లు = కుచములు, ఉబ్బఁగానెకా = బటువయి విఱ్ఱవీఁగినందువలననే గదా, రతిచేతికిన్నెరమ్రోఁతకున్ = రతీదేవి వాయించుచున్న వీణావిశేషంపు సునాదమునకు (నిర్హ్రాదమునకు), వన్నెగలిగెన్ = రంజన యలవడెను (తుంబిచేత కిన్నెరకు సునాదము - ఆమెపాలిండ్లు తుంబీఫలములవలె నిండారిన వనుట);

(4) దీని-మోము = వదనము, ఒప్పారఁగానెకా = పసమించినందుననే గదా, వాణి రాయంచలేమకున్ = వాగ్దేవి వాహనమయిన రాజహంసికి, కులాయంబు = గూఁడు, కలిగెన్ - (వాణిహంసికి పుండరీకము గూఁడు, ఆమె వదనము పుండరీకమువలె తేజరిల్లె ననుట);

దీని - పెన్నెఱులు = కేశపాశము, ఏపారఁగానెకా = వర్ధిల్లి నందువలననేగదా, ప్రోషితమయూరికిన్ = పెంపుడునెమలికోమలికి, విరాలి = వలపును, పొందఁగలిగెన్ = వహించుభాగ్యమబ్బెను (మయూరి మేఘమును, వలచును, ఆమెపెన్నెఱులు కారుమబ్బులవలె నయిన వనుట);

దీని - అడుగులు = చరణములు, రంజిల్లఁగానెకా = ఎఱుపు మీరినందువలనఁగదా, పిపాసఁబడు

లేటుంబడక = తప్పనిగొన్న తేనెటీఁగలకు, మెట్టపంటకలిగెఁ = ఘుముఘగా త్రాగి మణఘుమువ్వట్టి మెట్టదామరపంట దొరకినది.

తా.—యౌవనము వచ్చునప్పటికి ఆయమ్మవారికి నేత్రములకు మదనుని గఱుపు టెక్కెయంపు మీలశోభయు, కానునకు చైత్రంపులతామతల్లీ సౌభాగ్యంబును, పాలిండ్లకు రతిచేతికిన్నెర కాయల సొంపును, ముఖమునకు వాణీహంసీనివాసార్హ పుండరీక శ్రీయును, ఎఱ్ఱని నిద్దంపుటడుగులకు మెట్టదామరలయందంబును, కలిగ నని భా. మాలాపర్యాయోక్తాలంకారము. వివక్షితము లైన మీనాదులను వానివాచకములచే చెప్పక మనోహరభంగ్యంతరముచేఁ జెప్పుటచే పర్యాయోక్తము.

'ఊదుటు' - ఊదురునకు కృదంతము. 'సిరిపట్టి' మన్మథుఁడును అంతయంద మైనటెక్కెము నలవఱుచుకొనరు గావున; 'చూపులు' లోనగునీవర్ణితము లన్నియు అత్యంతమదనోద్దీపకము లైన వని పద్యభా. 'గర్వించి' - తనకు నిలుకరముగా అట్టిలోకోత్తరవల్లి దొరకినందులకు. 'రతిచేతి' - మతిరియుకరు ఇంతయంద మైనతుంబీఫలములం దెచ్చుకొనరు గావున. ఇట్లే గుణాతిశయముకొఱకే వాణీపోషితలయు మెట్టయొక్కయు ప్రస్తావము. 'వలాయో నీడ మస్త్రియాల్,'' అమ. 'డాలు టెక్కెంబు నిడంబు పడగ యనఁ। గేతుసామంబులు కేరుచుండు' ఆం. భా.

తే. అనుచు నువ్విళులూరి మురారి తమక
మాఁప లే కాత్త దివ్యశుద్ధాంతసీమ
కన్నెలఁతఁ దార్చి యొక్కమాయావధూటి
నట్ల కావించి వారున్న దనియ యుండ. 42

అనుచుఁ = ఇట్లు తలపోయుచు, ఉవ్విళులూరి = కోరికలీరిక లెత్తి, మురారి = శ్రీరంగనాథుఁడు, తమకము=ఆతురతను, ఆఁపలేక=అణంపఁజాలక, ఆత్మదివ్య శుద్ధాంతసీమకుఁ = శ్రేష్ఠ మైన తన యంతఃపుర ప్రదేశమునకు, అన్నెలఁతఁ = ఆలేమను, తార్చి = ప్రవేశపెట్టి, ఒక్క మాయావధూటిఁ = ఒక మాయాయువతిని, అట్లు = ఆ గోదాదేవివలెనే, కావించి=చేసి, వారు= ఆ విష్ణుచిత్తాదులు, ఉన్నదనియ = ఆ గోదాదేవియే అక్కడనున్నదని, ఉండఁ = తలంచుచుండఁగా; ''స్త్ర్యగారం భూభుజా మన్తఃపురం స్యా దవరోధనమ్,'' 'శుద్ధాన్తశ్చావరోధశ్చ' అమ.

వ. పూజరులచేఁ బాదతీర్థప్రసాదపరివేష్టనంబు లిప్పించి విడిది కనిపిన గుడిపడలి శాంబరీతనుసంభవం బాలకిం బెట్టి గృహంబునకుం జని పంజరంబు సడలించి యచ్చోంచలాతిం గానక. 43

ప్రసాద = భగవదనుగ్రహ సూచకములైన పుష్పమాలాదికములు. పరివేష్టనంబు=గుడిలో పూజాదిసమయ విశేషములయందు శిరమునకుం జుట్టెడు వస్త్రఖండ విశేషము, దానికి పరివట్ట మని వ్యవహారము. శాంబరీ తను సంభవఁ = మాయా శరీర పుత్త్రిని (మాయచే రంగధాముఁడు గోదాదేవిరూపమున నిర్మించిన కన్యను), పాలకిఁ = పల్లకియందు, పెట్టి = కూర్చుండఁజేసి, గృహంబునకుఁ=విడిదికి, చని, పంజరంబుఁ = బురకాను (కవిసెనను), సడలించి = వదలుచేసి, అచ్చంచలాతిఁ = ఆ శ్రాల్గంటిని (గోదాదేవిని,) కానక (అవలికన్వయము.)

శా. ఆబ్రహ్మణ్యము! లోన వైచి కొనె నన్యాయంబున న్మత్సుతం
డా బ్రహ్మాదుల మేర నిల్పియుఁ బ్రభుత్వం బూఁదియుం దోఁచురే

యీ బ్రక్కఁడ ద్విజుఁ జూడ రయ్య సభవా రీరంగ భర్తంచు దుః
ఖాబ్రాశిం బడి బాష్పకంఠుఁడు సముద్యద్దోఃపలాలుండు నై. 44

అబ్రహ్మణ్యము=చంపఁగూడదు చంపఁగూడదు, ఈరంగభర్త=ఈరంగనాథుఁడు, తాన్, బ్రహ్మఆదులన్ బ్రహ్మదేవుఁడు మొదలగువారిని, మేరన్ = వారివారి మర్యాదలో (హద్దులో), నిల్పియున్ = నెలకొలిపినవాఁ డయ్యును, ప్రభుత్వంబు = పరిపాలనాధికారమును, ఊఁదియున్ = వహించినవాఁ డయ్యును, మత్సుతన్ = నాతనయను, అన్యాయంబునన్ = అధర్మవృత్తిచేత, లోనన్ = తనయంతఃపురములోపల, వైచికొనెన్ = దాఁచికొన్నాఁడు, ఈబ్రక్కఁడద్విజున్ = దీనుఁడును బ్రాహ్మణుండును అయిన యీనన్ను, దోఁతురే = దోఁచుకొనవచ్చునా, సభవారు = ఓసభాసదులారా, చూడరయ్య = అయ్యలారా విచారింపుఁడు, అంచున్ = ఇట్లు మొఱపెట్టుచు, దుఃఖ అప్ రాశిన్ = శోకసముద్రములో, పడి = మునిఁగి, బాష్పకంఠుఁడు=కన్నీళ్లతోడి గొంతు కలవాఁడు, స...డున్ - సముద్యత్ = పైకిలేచుచున్న (= పైకెత్తఁబడిన) - దోఃపలాలుండు = గడ్డివంటి (కృశములైన) బాహువులుకలవాఁడును, ఐ, (అవలి కన్వయము.)

తా.—అంతట ఆ విష్ణుచిత్తస్వామి పల్లకి శూన్యంబగుటం గని రంగనాథునిపై మొఱపెట్టు కొన సాగెను. "అయ్యలారా, ఈ యన్యాయమును విచారింపుఁడు. నాప్రాణములం గావుఁడు. ఈ రంగనాయకుఁడు నాకు ద్రోహముచేసినాఁడు. నాకొమార్తెను అపహరించి తనయింట దాఁచు కొన్నాఁడు. నేను తపఃకృశుఁడను, బ్రాహ్మణుఁడను. ఈయన బ్రహ్మాదులకెల్ల నియామకుఁ డయ్యును లోకములను పరిపాలింపం బూనుకొన్నవాఁడయ్యును, నన్ను దోచుకొనవచ్చునా? అయ్యా, ఓసభా సదులారా, ఈయధర్మమును విచారింపుఁడు" అని దుఃఖసముద్రములో మునిఁగి బాష్పములు అడ్డు పడిన యెలుంగుతో, తపస్సుచేత ఎండిపోయిన బాహువులు పైకెత్తి మొఱయిడసాగెను.

"అబ్రహ్మణ్య మవధ్యోక్తిః," అమ. 'అన్యాయంబునన్' - ఒకరు తప్పుచేసిన దండించు వాఁడు తానే తప్పు చేయుట మిక్కిలి యధర్మము. 'ప్రభుత్వంబు' - పాలింపఁబూనుకొన్నవాఁడు దోఁచుకొనుట మఱియు నధర్మము. 'బ్రక్కఁతనము' - 'ద్విజత్వము' - వీనిచేత దోఁపుడుయొక్క దోషము హెచ్చును. 'రంగభర్తంచు' అనుపాఠమున తత్సమాకారసంధి. "రంగభృత్త"ని పఠించిన నిర్దోషము. 'అబ్రాశి' - అప్=నీళ్లయొక్క - రాశి=మేటి - అనఁగా సముద్రము. 'బాష్పకంఠుఁడు'- "కణ్ఠః స్తమ్భితబాష్పవృత్తికలుష శ్చిన్తాజడం దర్శనమ్," శాకుంత. "నాడీ నాళం చ కాణ్డోఽస్య పలాలో స్త్రీ స నిష్ఫలః." అమ.

శా. అంతేవేడుకయైనఁ బెండ్లగుట కీ నా, దేహము న్ప్రాణముల్
సంతానంబు నిశాంతము న్ధనము సస్యంబు ల్పశుశ్రేణు లే
కాంతస్వస్వజనార్చనంబువక కాదా కూర్పులే మీ కయో
వింతే యీ బుడు తెంత న న్గుఱుచఁ గావింపం దను న్మెత్తురే. 45

అంతే (ని) వేడుకయైనన్ = అంత ఎక్కువప్రీతి తనకుఁ గలిగినయెడల, పెండ్లగుటకున్ = వివాహ మగుటకు, ఈ నా = నేను ఇయ్యకుందునా (తప్పక యిత్తు ననుట), దేహము = ఒడలిని, ప్రాణముల్ = అసువులను, సంతానంబున్ = సంతతిని, నిశాంతమున్ = ఇంటిని, ధనమున్ = ద్రవ్యమును, సస్యంబుల్ = పైరులును, పశుశ్రేణిన్ = పసులమందను, కూర్పులే=సంపాదించు

టయే, ఏ...క - ఏకాంత = ముఖ్యమైన - స్వ = తనవారైన - స్వజన = భక్తులయొక్క అర్చనంబునక = పూజకొఱకే, కాదా, మీఁకన్, అయో = అకటా, వింతే = నూతనమా, (నా పిల్ల తద్భక్తసాత్కరించుటకే అన్నమాట తెలిసియే యున్నది అట్లుండఁగా), ఈ బుడుత = ఈపిల్ల, ఎంత = ఏపాటి, నన్ = నన్ను, కుఱుచ గావింపన్ = అవమానపఱిచినచో, తనున్ = ఈ రంగభర్తను, మెత్తురే = లోకులు అభినందింతురా?

తా.—నాకొమారితమీఁద తనకు ఇంతమక్కువ గలిగినయెడల నేను తప్పకుండ దానిని తనకు వివాహార్థమై యిత్తునుగదా; నాసర్వస్వమును తనభక్తుల కిచ్చుటకే గదా. ఇట్లుండఁగా, తనకే ఈ బుడుతను ఇచ్చుట నాకేపాటి? నన్నడిగి కైకొనక యిట్లు నన్నవమానించిన తన్ను లోకులుమెత్తురా.—కావ్యార్థాపత్తి. పా. ఎంతవేడుక... బెండ్లగుట కని'?

మీ రందఱుం జెప్పి నాపిల్లను నా కిప్పింపుఁడు అని భా. "పుంసి భూమ్న్యసవః ప్రాణాః," "వంశోఽన్వవాయః సంతానః," "నిశాన్తవస్త్య సదనం భవ నాగార మన్దిరమ్", "శీ ప్రకాన్త నితాన్తాని గాఢబాఢదృఢాని చ." అమ.

చ. శివుఁడు విరించి వాసవుఁడు జెప్ప నశక్తులు, కొల్చునట్టి వా
రవుట, నిరంకుశుండ వని యక్కట పాడిఁ దొలంగఁ జెల్లునే?
భువనములెల్ల నీ వయినఁ బొంత దయానిధి యమ్మ లేదె? భా
గవతులు లేరె? నా కొలఁకుఁ గాఁగ వహించుకొనంగఁ గేశవా. 46

కేశవా = ఓశ్రీహరీ, శివుఁడు, విరించి = బ్రహ్మ, వాసవుఁడు = ఇంద్రుఁడును కొల్చునట్టివారు అగుటన్ = నిన్ను సేవించుచుండువారగుటంబట్టి, చెప్పన్ = నీకు తప్పొప్పులు బోధించుటకు, అశక్తులు = అసమర్థులు - కాఱతురనుట, (కావున) నిరంకుశుండన్ = అడ్డులేనివాఁడను, అని = అనితలంచుకొని, అక్కట = అయ్యో, పాడి తొలంగఁ జెల్లునే = ధర్మము తప్పవచ్చునా, భువనము లెల్లన్ = లోకము లన్నియు, నీ వయినన్ = నీవి అయినన్ = నీ స్వామ్యమే అయినను - లేక - నీకన్న అన్యములు కాకపోయినను, (నా వర్తనముపై పరులెవ్వరు విచారకులు? అందువేని), పొంతన్ = నీచెంత, దయానిధి = కరుణాసేవధియైన - అమ్మ = లోకమాత మహాలక్ష్మి, లేదే = లేదా, భాగవతులు = నీభక్తులు, లేరె = లేరా, నాకొలఁకు గాఁగ వహించుకొనంగన్ = నాకై పూనికొని నీకుం జెప్పఁగలవారు నీభక్తులే యున్నారు, నీవుభక్త పరాయణుఁడవు: వారిని ఎట్లు తప్పించుకోఁగలవు; కనుక నన్ను మోసగించుట నీకు శక్యముగాదు.

'నిరంకుశుండవు' = అంకుశమును సరకుసేయనివాఁడవు. అడ్డువారు లేనివాఁడ వనుట — అంకుశము = మావటీఁడు ఏనుఁగును కుంభస్థలమునం గొట్టి నడపించు నాయుధము. అఙ్కుశో స్త్రీ సృణిః స్త్రియామ్,' అమ. 'నీవు అయినన్' అనుటకు—

'హరిమయము విశ్వ మంతయు। హరివిశ్వమయుండు, విశ్వమంతయు, హరి యా
హరిమయము గానివస్తువు। పరమాణువు లేదు వంశపావన వింటే'

"అమ్మ = 'ఇన్దిరా లోకమాతా మా,' — 'భార్గవీ లోకజననీ,' అమ.

ఉ. నెట్టన యల్ల లచ్చి యల నీళయు భూసతి యుండ, నీకు నీ
నెట్టిక నీలపై మనసు నిల్చుట కే మనవచ్చు? వెట్టి యా

నట్టుగఁ బేద నన్నుఁ బరిహాసము సేఁతకుఁ దక్క వింతచూ
పెట్టిది? దిద్దు నెవ్వఁ డిల నేఱులవంకలు వారిడొంకలున్. 47

ఇట్లు తలంచియు పెరియాళ్వారు మరల వికల్పంబులం బొందుచున్నాఁడు—

సెట్టన = అనివార్యముగ – ఈ – సెట్టిక సీలపైన్ = సదాచార పరతంత్రమీఁద, మనసు విల్చుటకున్ = లౌకిక ఫుట్టినందులకు, ఏమనవచ్చున్ = ఆశ్చర్యమగుచున్నది. వెత్తి యానట్టు గన్ = వెత్తిబాగులవాఁ డగునట్లుగా, పేదన్ = దీనుని, నన్ను, పరిహాసము, చేఁతకున్ తక్కన్= చేయుటకుఁగాని, వింతచూపు ఎట్టిది = ఇంతకుముం దెన్నఁడును చూడని సౌందర్యమును ఈ పిల్లయందు చూచినాఁ డనుట అబద్ధము, ఇలన్ = లోకములో, ఏఱుల వంకలున్ వారి డొంకలున్ = నదులవక్రతను నీటిదారులను, ఎవ్వఁడు, దిద్దున్ = సవరించును (ఎవఁడును గొప్ప వారితప్పులను సవరింప నేరఁడు, ఈయనను న్యాయ్యమార్గమునకుం దేఁగలవారెవ్వరును లేరు, ఏమిచేయుదును అనుట.)

తా.—లోకాతీత లయినయెమ్మెలాంద్రు శ్రీభూనీళలు తనకుం దప్పక యుండఁగా, అతని మనస్సు ఈసైష్ఠికురాలిమీఁద నిలిచిన దనుట ఆశ్చర్యముగా నున్నది. వెత్తిబాగులవానిని నన్ను పరిహాసముచేయుటకై ఇతఁ డిట్లు గావించినాఁడుగాని, వారియందు లేనిసొబగును ఈబాలికయం దితఁడేమి కన్నాఁడు? అక్కటా! ఇంతటివారే ఇట్టిపోకలం బోయిన చక్కఁబఱుచువా రెక్కడఁగలరు? పరిహాసకారణము చెప్పినాఁడు గావున విభావన గాదు. 'దిద్దు...డొంకలున్'- లలితాలంకారము.

సెట్టికసీల అని అడ్డిగలోని మరకు వ్యవహారింతురు. అదియు నిట సరిపడును. ఇట చిన్న పిల్లయని నిందార్థకము గావచ్చును.

వ. అని యిట్లు ధరణీసురుం డదవెట్ట భాగవతక్షోభంబునకు భువనభర్తయు భయంపడి తచ్ఛాందసంబునకుఁ గేలిసేయు చున్నవాఁ డను భావం బతనికిఁ దోఁప మకరకుండలమండితంబు లగు గండదర్పణంబులం జిఱున వ్వెలర్ప నిట్లనియె. 48

అదవెట్టన్ = మొఱయిడఁగా – భయంకరమైన – భాగవత = విష్ణుభక్తునియొక్క – క్షోభంబునకున్ చిత్తోద్వేగమునకు, భువనభర్తయున్ = జగన్నాథుండును, ...తత్ = అతని – ఛాందసత్వమునకున్ = వెలతనమునకు,...మక...లు – మకరకుండల = మొసలివాతమ్మంటులచేత, మండితంబులు = కైసేయఁబడినవి, గండ దర్పణంబులన్ = చెక్కుటద్దములందు, ఎలర్పన్ =వికసిల్లఁగా. – పా. అదవెట్టు – అద = విచారము.

చ. *ముది మదిఁ దప్పితోటు మునిముఖ్య! భవత్తనయ న్గ్రహంబునన్
బదిలము చేసి వచ్చి మఱి బట్టబయ ల్వెడదూరు దూరె, దా
సదన మిఁ కొక్కమా టరసి చంచలలోచనఁ గానకున్న దూ
రెదు మఱి కాని, బుద్ధివిపరీతతఁ బొందక పోయి చూడుమా. 49

* 'దానితల్లిగ నల్లసాని పెద్దన తెల్పె ముదిమదిదప్పి యాముక్తమాల్య' చూ. పీఠిక పు. 69.

మునిముఖ్య = ఓయిమునివరా, ముదిన్ = ముదిమిచేత, మది తప్పితి కొటు=బుద్ధి చెడితివా ఏమి, పదిలము=భద్రము, బట్టబయల్=బహిరంగముగా - వెడదూరు దూరెదు=వట్టినింద నామీఁద మోఁపుచున్నావు=పదనము. ఇల్లు చంచలలోచనన్ = క్రాల్గంటిరైన నీతనయను. దూరెదు మతి కాని=అప్పుడు (నన్ను) నిందింతువుగాక. బుద్ధి విపరీతతఁ బొందక=విపరీతబుద్ధి మాని...

ఇందు నాలవపాదమున-'దూ। రెదు విపరీతత' అని నిందార్థక దూరుధాతు గతరేఫమునకు అఘురేఫముతో యతి ప్రయోగింపఁబడినది. నిందార్థకదూఱుధాతువున గురురేఫము శ. ర. పతితము. ఆంధ్రభాషార్ణవమున దీన నుభయరేఫములును పతితములు—

"ఆఱడి యవసడి యగ డారుదూఱు దూ
రు దిసంతు నడి రోయి రోఁత రొచ్చు
సేగింపు నెగ్గము సే గేవగింపు నా
నపవాదసంజ్ఞ లై యలరుచుండు."

ఇందులకు ఈ నిఘంటుకర్తకు ఈ ప్రయోగమే శరణము గానోపును.

తే. అనిన నాతండ్రి యాయెనే యనియె నేమి
ఱుంగమే యార్తిఁ గడుపు చల్లంగఁ బలికి
కరుణచేసితి విజయివి గమ్మటంచు
బాష్పజల మాఁగి యింటికిఁ బరువువాఱె. 50

నాతండ్రి=ఓయినాతండ్రీ (హర్షార్థకము), ఆయెనే = అయినదే - అనియెన్ = అయినదే (అనఁగా నీవు ఏమోటక్కుచేసి యిప్పుడు దిద్దుచున్నావు - అనుట), ఆర్తిన్ = దుఃఖమును (ఏ దుఃఖకారణముగాని), ఎఱుంగమే = ఎన్నఁడు నెఱుంగము, కడుపు చల్లంగన్ = నీకడుపు చల్లఁగా నుండునట్లుగా (అనఁగా చల్లనికడుపుతో - చల్లని హృదయముతో), పలికి, కరుణ చేసితి = నాయందనుగ్రహము నెఱపితివి, విజయివి గమ్ము = నీవు మేలుగలుగుత, అటంచున్ = అని [illegible]దీవించుచు, బాష్పజలము = మున్ను దుఃఖోద్రేకముచేత ఉబికియున్న జలమును, ఆఁగి = పైకి[illegible]పొంగనీయకుండ అణఁచుకొని...

ఆ. మ్రొక్కినట్టి తనయ మూర్ధంబు మూర్కొని
ప్రమదబాష్పముల బ్రాహ్మణుండు
చేత వెన్ను నిమిరి నాతల్లి నినుఁ గంటిఁ
గా యటంచు నింటి కడ వసింప. 51

...మూర్ధంబు = కొదలను, మూర్కొని = ఆఘ్రాణించి, ప్రమద = ఆనంద.

తే. రంగపతి బ్రహ్మరుద్రుల బ్రాహ్మి గౌరిఁ
దనకు నక్కన్య నడిగింపఁ బనుపుటయును
వారు సేనేశ సహితులై వచ్చుటయును
విష్ణుచిత్తుండు సంభ్రమా న్వితుఁ డగుచు. 52

రంగపతి = రంగనాథుఁడు, బ్రహ్మరుద్రులన్ = బ్రహ్మను శివుని, బ్రాహ్మిన్=సరస్వతిని, గౌరిన్ = రుద్రాణిని, అడిగింపన్ = అడుగుండని... సేనేశసహితులు = హరిసేనానాయకుఁ

లైన విష్వక్సేనునితోఁ గూడుకొన్నవారై...సంభ్రమ అన్వీతుఁడు = అత్యాదరముతోఁ గూడు కొన్నవాఁడు,...

'అన్వీతుఁడు - 'అను' 'ఉపసర్గ' 'ఈ' ధాతువు; (అన్వితుఁడు' - అను+'ఇ' ధాతువు.)-- ''సంభ్రమోఽత్యాదరే భీతౌ వాకే'' - నా.నా.

వ. విష్వక్సేనపూర్వకంబుగా వినయంబున నాతిథ్యంబు లొసంగి యుచితా సనంబుల నాసీనులై యున్నవారి యాగమనప్రయోజనం బడిగి తెలిసి ప్రమదరస భరితాంతరంగుండై యిట్లనియె. 53

విష్వక్సేనపూర్వకంబుగా = ముందు విష్వక్సేనునికి అగునట్లుగా, ఆగమనప్రయోజనము = రాకకు (కారణ మయిన) ఫలము.

—* గోదాదేవీ రంగనాథుల వివాహము *—

క. ధన్యుఁడ నైతిం దన కీ
కన్యక నీఁగాంచి భృగువుగౌరవముఁ బయో
ధిన్యాయము నొదవె నిటే
నన్యాయంబే? చమూప హర విధులారా. 54

చమూప హర విధులారా = ఓసేనాపతీ శివుఁడా బ్రహ్మదేవుఁడా, తనకున్ = శ్రీరంగ నాథునికి, ఈకన్యకన్ = ఈ నాకొమరితను, ఈన్ కాంచి = ఇచ్చునట్టిభాగ్యము అబ్బినవాఁడ నై, ధన్యుఁడను = కృతార్థుఁడను, ఐతిన్, నాకు, భృగువు గౌరవమున్ = ఆ భృగుమహామునికిం గలిగినయౌన్నత్యమును, పయోధిన్యాయమున్ = సముద్రునియొక్క రీతియు, ఒదవెన్ = కలి గెను, ఇటేన్ = ఈప్రకారము అడిగి పుచ్చుకొన్నచో, అన్యాయంబే = అధర్మమగునా. పదార్థ వృత్తి నిదర్శనాలంకారము.

'భృగువు...న్యాయము'—లక్ష్మి తొలుత భృగుసుతగా నుండి, పిమ్మట పాలసముద్రునకు పుత్త్రిగాఁ బొడమినది. అందువలననే ఆమెకు ''భార్గవి, క్షీరసాగరకన్య'' యని పేరులు.

తే. ''భృగువునకు ఖ్యాతికిని మున్ను దగఁ దనూజ। యై జనించినకమల యనంతరంబ
దివిజదానవు లమృతార్థు లవుచుఁ బాల। కడలిఁ దరువంగఁ గ్రమ్మఱఁ బొడమె నందు.'' విష్ణుపు.

క. వినుఁ డీఁదగు సంబంధపు
టెనయికఁ గని మోచి తెచ్చి యిచ్చె ననరె చు
ల్కని నరులు; గాన మాపుర
మునకు న్విజయంబు సేయఁ బుత్త్రిక నిత్తున్. 55

వినుఁడు - ఈఁదగుసంబంధపు ఎనయికన్ = కొమారితను ఇయ్యఁదగిన వియ్యంపుఁబొంది కను,...చుల్కనినరులు = అల్పులు, [illegible]ంబు చేయన్ = వచ్చినయెడల...

తే. ప్రభుతఁ బరమేశ్వరుం డైనఁ బత్ప్రిపన్న
జన[illegible]న కొసంగు మీకు నీ చనవు, శౌరి
తానె కట్టినభూమికఁ దాల్చు మాకు
ఘనత యిది మమ్ముఁ జేయుట తనదుఘనత. 56

శౌరి = శ్రీహరి, ప్రభుతన్ = దొరతనముచేత, పరమ ఈశ్వరుండు = ఎల్లవారికిని పైయేలిక, ఐనన్ = అయినప్పటికిని, ప...కున్ - పత్ = పాదములను - ప్రపన్న = ఆశ్రయించిన - జనమునకున్ = జనమయిన, మీకున్ ఈచనవున్ = ఈమాటచెల్లుబడిని, ఒసఁగున్ = ఇచ్చును (అనఁగా మీరు చెప్పినచో వల్లె యని రంగధాముఁడు పెండ్లికై మాయూరికి మాయింటికి తరలి వచ్చును), (అట్లువచ్చుట) తాను, కట్టినభూమికన్ = ధరించిన శ్వశురవేషమును, తాల్చుమాకున్, ఘనత = గౌరవము, ఇది = ఈగౌరవమును, మమ్ముఁజేయుట = మాకుఁగావించుట, తనదుఘనత = తనకేగౌరవము.

'స్వామీ త్వీశ్వరః పతి రీశితా। అధిభూర్నాయకో నేతా ప్రభుః పరిబృఢోఽధిపః' అమ. 'భూమిక' - 'అన్యరూపై ర్యదన్యస్య ప్రవేశః స తుభూమికా' - భరత.

తే. అనినఁ జని విన్నవింప దయార్ద్రసార్ద్ర
చిత్తుఁడై విశ్వభర్త పక్షిప్రధాన
పౌపవాహ్యంబు నెక్కి బ్రహ్మాదిసురలు
బలసి తమతత్తడుల నెక్కి కొలిచి రాఁగ. 57

అనినన్=విష్ణుచిత్తుఁ డిట్లు చెప్పినంతట, చని=విష్వక్సేనాదులు మరల రంగభర్తకడకుం బోయి, విన్నవింపన్ = విష్ణుచిత్తునికోరికను ఆయనకు నివేదింపఁగా, విశ్వభర్త - విశ్వ=నిఖిలమునకు,-భర్త=ప్రభువైన రంగధాముఁడు, దయార్ద్రచిత్తుఁడు=కరుణచేత తడిసిన (కరఁగిన) డెందము కలవాఁడు, ఐ, పక్షిప్రధానపు ఔపవాహ్యంబున్ = గరుత్మంతుఁ డనెడులీలావాహనమును, బ్రహ్మ ఆదిసురలు, బలసి = పరివేష్టించి, తమతత్తడులన్ = తమతమవాహనములను, ఎక్కి, కొలిచి = సేవించుచు రాఁగన్.

క. నాసీరుఁ డగుచు సూత్రవ
తీసఖుఁ డుడువీథిఁ బౌజుఁ దీర్చిన ప్రజ భూ
షాసి శతకోటి శతకో
టీ సవితృప్రభలు దిశల దెప్పర మలమన్. 58

సూత్రవతీసఖుఁడు = సూత్రవతీదేవివల్లభుఁడయిన విష్వక్సేనుఁడు (సేనాపతి), నాసీరుఁడు = సేనలకుముందు పోవువాఁడు అగుచున్, ఉడువీథిన్ = నక్షత్రమార్గమున (ఆకాశమున), పౌ...లు,-పౌఁజులు దీర్చిన = బారులుగా పన్నినట్టి - ప్రజ = జనులయొక్క - భూషా=ఆభరణములు - అసి = కత్తులు - అనెడి - శతకోటి శతకోటీ = వజ్రాయుధముల నూఱుకోట్లయొక్క - సవితృ = సూర్యులయొక్కయు - ప్రభలు = కాంతులు, దిశల = దిక్కులను, దెప్పరము = పెల్లుగా, అలమన్ = క్రమ్ముకొనఁగా.

తా.—విష్వక్సేనుఁడు తాను ముందఱ చనుచు పెండ్లివారి నందఱను వరుసలు తీర్చి తన వెంటం దరలించుకొనిపోయెను. ఆజనుల సంఘముయొక్క నగలు ఆయుధములును నూఱుకోట్ల యింద్రాయుధములవలెను నూఱుకోట్లసూర్యులుగాను వెలుంగుచు దిక్కులం గ్రమ్ముకొన్నవి.— రూపకము. 'శతకోటి స్స్వరుః శమ్బో దమ్భోళి రశనిర్ద్వయోః' అమ. నాసీరశబ్దము అగ్రేసరార్థమందు త్రిలింగము గావున, ఇట పుంలింగ మహాద్వాదశ మయి దుమంతం బయినది.

వ. శ్రీవిల్లిపుత్తూరికిం జని విశ్వకర్మ మణిమయంబుగాఁ గట్టిన విడిది పట్టున విడిసి యయ్యాదిమవరుండు దివ్యాప్సరసలు హారిద్రాదికస్నానీయ మంగళ ద్రవ్య మండపం బొనర్పఁ బెండిలికొడుకై దివ్యవాదిత్రంబులు నారదాది దివ్యముని గానంబులు వెలయం గలధౌత ధవళ దివ్య ధారాధరంబులు గురియు సుధాధారల నభిషిక్తుండై ముక్తావలీ కౌస్తుభాముక్త కంబుకంధరుండును గేయూరకంకణాలంకృతుండును మకరకుండల మకుటాది భూషావిభూషితుండును దివ్యాంగరాగ రూషితుండును బీతాంబర సంవీతుండును దులసీకల్పతరు ప్రసవస్రగాశ్రితోరస్కుండునై యుండు నంత, నక్కడ నటకు మునుప గృహప్రవేశంబు సేసి సంభ్రమాయత్తుండగు విష్ణుచిత్తు ప్రయత్నంబున. 59

విడిదిపట్టునన్ = విడిదియింటియందు, విడిసి = దిగి, ఆ ఆదిమ వరుండు = ఆ మొదటి పెండ్లికొమరుఁడు, దివ్య అప్సరసలు = దివ్యాంగనలును అచ్చరలును, హారిద్రా...నంబు - హారిద్రా = పసుపు - ఆదిక = లోనుగాఁగల - స్నానీయ = స్నానమునకు తగినదైన - మంగళ ద్రవ్య = శుభవస్తువులతోడి - మండనంబు = అలంకారమును, [ఆ దివ్యభామ లందఱును శ్రీహరిని పెండ్లికొడుకుం గావించిరనుట] దివ్యవాదిత్రంబులు = దేవవాద్యములు, కలధౌత = వెండివలె - ధవళ = తెల్లనిదైన - దివ్యధారాధరంబులు = దేవసంబద్ధములైన మేఘములు, సుధాధారలన్ = అమృతధారలచేత,...ఆముక్త = అలంకరింపఁబడిన - కంబు = శంఖమువంటి - కంధరుండును = కంఠము గలవాఁడును, కేయూర = బాహుపురులు,...అంగరాగ = మైపూఁతచేత - రూషితుండును = అలందంబడినవాఁడును - పీత అంబర సంవీతుండును = పచ్చని (బంగారపు) వస్త్రముచేత - ఆవరింపఁబడినవాఁడును, స్రక్ = మాల్యములచేత.

'విడిది' - 'విడియు'నకు కృ. 'ఆదిమవరుఁడు' = లోకమాతకు భర్త యయినందున ఆదిమఁడు. కౌస్తుభము సముద్రము దచ్చినపుడు అందుండి యుద్భవించిన పద్మరాగమణి, దానిని శ్రీహరి హృదయమందుఁ దాల్చినాఁడు. 'వాదిత్రంబులు' - 'తతం వీణాదికం వాద్య మానద్ధం మురజాదికం। వంశాదికంతు సుషిరం కాంస్యం తాలాదికం ఘనం। చతుర్విధ మిదం వాద్యం వాదిత్రాతోద్యనామకమ్' 'గుణ్ఠిత రూషితే' - అమ.

క. శర్వాణీ వాణీ ముఖ
గీర్వాణీకోటి జానకీరఘుకులరా
ట్పూర్వాచరిత వివాహా
ఖర్వ సుగీతములు పాడఁగా విభవమునన్. 60

శర్వా...టి - శర్వాణీ = మృడాని - వాణీ = సరస్వతి - ముఖ = మొదలుగాఁగల - గీర్వాణీకోటి = అమరీసమూహము, జాన...లు - జానకీ = సీతాదేవియొక్కయు - రఘుకులరాట్ = రఘువంశపు రాజయిన శ్రీరామునియొక్కయు - పూర్వ = మున్ను - ఆచరిత = సెలవేర్పఁబడిన - వివాహ = పెండిలియొక్క - అఖర్వ = శ్రేష్ఠములయిన - సంగీతములు = మంచిపాటలు, పాడఁగా, విభవమునన్ = ఐశ్వర్యముతో (పైకన్వయము.)

తా.—శివా సరస్వత్యాది దేవాంగనాసమూహములు పూర్వము జరిగినసీతారాములవివాహగీతములను పాడుచుండఁగా.—

తే. నెమ్మి నేకావళియు స్రగ్విణియును జామ
రంబు లిరుగెడ నిడ హారిద్రాద్రవమునఁ
బెట్టిరి నలుంగు నక్కన్యఁ బెండ్లికూఁతుఁ
జేయు ఋషిపత్ను లర్థి నాశీర్యుతముగ. 61

నెమ్మిన్ = ప్రేమచేత, ఏకావళియున్ స్రగ్విణియున్ = ఆపేర్లుగలవారైన యామెచెలికత్తెలు, ఇరుగెడన్ = రెండుపార్శ్వములయందును, చామరంబులు ఇడఁగన్ = వింజామరలు వీవఁగా, ఋషిపత్నులు = అరుంధత్యాదిఋషిభార్యలు, అర్థిన్ = కోరికతో, ఆశీర్యుతముగన్ = దీవెనలతోఁగూడ, అక్కన్యన్ = ఆగోదాదేవిని, పెండ్లికూఁతుఁజేయన్ = హారిద్రాద్రవమునన్ = పసుపునీటితో, నలుంగులు పెట్టిరి = ఉద్వర్తనములు గావించిరి.

తా.—ఏకావళీస్రగ్విణులు ప్రేమతో ఇరుగెడలను వింజామరలు వీచుచుండ, అరుంధత్యాది ఋషిపత్నులు ఆగోదాదేవిని దీవించుచు పసుపునీళ్లతో నలుఁగులు పెట్టి పెండ్లికూఁతుం గావించిరి.

తే. అట్లు వైవాహికపుదీక్షయమరఁ గమ్మ
నూనెఁ దలయంటి నెఱులు గందానఁ బులుమ
స్వర్ణమణికుంభహిమవారి జలక మాడి
నట్టి జగదీశ్వరికి వేల్పు టబలయొోర్తు. 62

అట్లు, వైవాహికపుదీక్ష = వివాహప్రయోజనకమయిన యారంభాచారము, అమరన్ = జరుగఁగా, కమ్మనూనె = పరిమళయుక్తమయినతైలముతో, తల అంటి = అభ్యంజనము గావించి, నెఱులు = తలవెండ్రుకలను, గందానన్ = శ్రీచందనముతో, పులుమన్ = రుద్దఁగా, 'స్వర్ణ మణి కుంభ హిమ వారిన్ = కనక రత్న మయ మయిన ఘటములందలి శీత లోదకములతో. (పన్నీటితో నని యుండె), జలకము = స్నానము, ఆడినట్టి - జగదీశ్వరికిన్ = లోకనాయికకు, వేల్పుటబల = దేవాంగన, ఓర్తు (అవలి కన్వయము.)

క. తడి యొత్తి సన్నవలిపం
బిడి మణిపీఠస్థయైన యింతి మెఱుఁగు పె
న్నిడుదకురు లార్చి ధూపం
బిడి తుఱుము ఘటించె నొకమృగేక్షణ నెమ్మిన్. 63

ఒక - మృగేక్షణ = హరిణాక్షి, తడి, ఒత్తి = అద్ది, సన్న వలిపంబు = సన్నని వలువను, ఇడి = కట్టి, మణిపీఠస్థ = రతనంపుఁ బీటపై కూర్చున్నట్టిది,...ఆర్చి = తడియారం జేసి,...తుఱుము = కొప్పు...[ఈచిన్నపద్యమున ఇడి అనెడి యొకటే పదము రెండుమార్లు ప్రయుక్తము. అట్లు చేఁత ప్రశస్యము గాదు.]

సీ. యావకద్రవమున నరుణాంఘ్రి నఖపంక్తు
లభ్యక్తములు సేసె నలివయోర్తు

నయ కల ప్రేళ్ల మట్టియలుఁ బిల్లాండ్లిడి
పాయవట్టముఁ బెట్టి పైనొకర్తు
నెఱికవట్టి పసిండి నీటి వ్రాఁత చెఱఁగు
వెలిపట్టు రహిఁ గట్టె వెలఁది యొకర్తు
కటిసీమఁ గనక మేఖలఁ జేర్చి తారహా
రములు గీలించెఁ గంఠమున నొకర్తు
తే. కటకములు హస్తసరము లంగదము లంగు
ళీయకములును బాహావల్లికల వ్రేళ్ల
నిలిపి తాటంకనాసామణుల నమర్చి
చొనిపె సీమంతవీథిఁ జేర్చుక్క యొకర్తు. 64

(1) అతివయొకర్తు, యావక ద్రవమునన్ = లత్తుకనీళ్లతో, అరుణ అంఘ్రి నఖ పంక్తులు = ఎఱ్ఱని యడుగు గోరుల వరుసలను, అభ్యక్తములు = పూయఁబడినవానినిగా, [పారాణి పెట్టెననుట,]

(2) నయ = నయము, కల = నాణెమయిన...మట్టియలును పిల్లాండ్లును పాదాంగుళ్యాభరణవిశేషములు, పాయవట్టము = అందె (అందె లనుట);

(3) నెఱిక పట్టి=కుచ్చిళ్లు పెట్టి, పసిఁడి నీటి వ్రాఁత చెఱఁగు వెలిపట్టు=బంగారు ద్రవంపుఁ జిత్తరువుపనిగలదైన చెఱఁగుగల తెల్లపట్టుచీరను.

(4) కటిసీమన్ = పిఱుందుమీఁద, కనక మేఖలన్ = బంగారపు మొలత్రాటిని,...తారహారములు=ముత్యాలసరములు, కీలించెన్ = తగిలించెను; కటకములు=చేతికడియములు, హస్తసరములు = చేగొలుసులు, అంగదములు = బాజిబందులు, అంగుళీయకములు = ఉంగరములు, బాహావల్లికలన్ = తీవలవంటి బాహువులయందును, వ్రేళ్లన్ = చేతియంగుళులయందును, నిలిపి= పెట్టి, తాటంకనాసామణులన్ = కమ్మలను బులాకిని, అమర్చి = సవరించి, సీమంత వీథిన్ = పాపట రేఖయందు, చేర్చుక్క = పాపటబొట్టు, చొనిపెన్ = పెట్టెను.

యావక - 'యావోఽలక్తో ద్రుమామయః', 'పదఙ్ఘ్రిశ్చరణోఽ స్త్రియామ్,' అమ. 'నయకల' - 'ము' లోపము శిష్టప్రయోగముచే సాధువు. "తాటంకవాచకంబగుట కమ్మ యనఁగాను," ఆం. భా. "పాపటబొట్టు జిలిబిలిజల్లియుఁ జేరుచుక్క," ఆం. భా. "మొలనూలనంగ నొప్పును. కటిసూత్రాఖ్య। మంగుళీయంబగు నుంగర మన," ఆం. భా. "మను వీరమద్దె వా మట్టె యనఁగ। బిబ్బిలికాయ నాఁ బిల్లాణి యనఁ జెటి। బొద్దు నాఁగను గ్రమంబుగఁ బదాంగు। ళీవిభూషలు," ఆం. భా. "కచ్ఛభేదాభిధాన మెసంగుఁ। గాసె కుచ్చెల కుచ్చె కచ్చె పింజ। చుంగు రింగు నెఱికచింగు నెఱి యనంగ," ఆం. భా.

క. కలికి తెలిగన్నుఁ గవఁ గ
జ్జలరేఖలు దీర్చి మేన సారంగమదం
బలఁది లలామక మిడి చెం
గలువలు క్రొవ్వెదకు వేఱొకర్తు ఘటించెన్. 65

కజ్జల రేఖలు = కాటుక గీఱలు, సారంగమదంబు = కస్తూరి, అలఁది = పూసి, లలామకము = నొసటఁ గట్టెడుబాసికము, క్రొవ్వెదఱుఁ = కొప్పునకు.

"కజ్జలే౽ఞ్జనమ్" నా నా. 'మృగనాభి ర్మృగమదః కస్తూరీ చ,' అమ. 'మృగ=సారంగ; "లలామకము - 'లలాటోపరి ముక్తాజాలవద్భాసురమాల్యభేదే' S. C. అని శ్రౌణ్యము; 'పురోన్యస్తం లలామకమ్'' అమ.

వ. ఇట్లలంకృతయై యుండ లగ్నం బాసన్నంబయ్యె నని విన్నవించుటయుఁ బన్నగశయనుండు మార్తండ మండలంబులు పండ్రెండును దివియలై వెలుంగఁ, దారకలగుంపు జగజంపుగా శతపత్త్రశత్రుం డాతపత్త్రత యంగీకరింప, సింధుపతి సౌగంధికదళోపహారసహితంబుగా విపణిఁ గలయంపిఁ జిలికింపఁ, బ్రకృతికాంత క్రంత సురకాంతలం గూడుకొని సంతరింప, హుతవహుం డగరుధూపంబు రేపఁ, బర్జన్యుం డుల్లెడయిడఁ, బ్రాచీనపాఠంబులు పాఠకౌఘుంబు లయి బిరుదప్రబంధంబులు పఠియింప, విధినందన సనందనాదులు సంగీతమాంగల్యంబున నంతరంగంబున కింపొసంగ, విహంగపుంగవుండు మత్తమాతంగంబై ఖచితమణికల్యాణం బగు పల్యాణం బంగీకరింప, నప్రాకృతవైభవంబునం జని, పరమసంభ్రమంబున భాగవతవతంసంబు భక్తికలితబహుప్రణామపూర్వకంబుగా నెదుర్కొన నెక్కిరింత డిగ్గి విష్వక్సేను కరం బవలంబించి కక్ష్యాంతరంబులం జంచలాక్షులు గడుగు నడుగుల జలంబులకుం బయిపయిం బడి గీర్వాణ సిద్ధసంఘంబు లహంపూర్వి నుర్వినిర్వారిగా నూర్చుకొని ప్రాశింపఁ బ్రవేశించి తదీయ నిర్దిష్టం బగు జాంబూనదపీఠంబున నుపవిష్టుండై యతండు వెండియు బంగారుభృంగారుకంబులఁ గనకభాజననిక్షిప్తంబు లగు కుశేశయపేశల పదకిసలయంబులు గడిగి షోడశోపచారసహితంబును సపరిష్కృతియంబు నగు మధుపర్కంబు నొసంగం గొని యయ్యాళ్వారు దేవేరియుం దానును ధారవోయ నా కన్యకారత్నంబుఁ బరిగ్రహించె ననంతరంబ. 66

జగజంపుగా = ప్రకాశమానమైన ముత్యాలజాలరుగా, శతపత్త్రశత్రుండు = చంద్రుఁడు, ఆతపత్త్రతయంగీకరింపన్ = గొడుగుకాఁగా, సింధుపతి = సముద్రుఁడు, సౌగంధికదళోపహార = కల్హారంపురేకులకానుక, ప్రకృతికాంత = మాయయనువాలి, క్రంత = పెండ్లికొడుకువారు పెండ్లికూఁతునకు తీసికొనిపోవు ప్రధానద్రవ్యసముదాయము, పర్జన్యుండు = మేఘుఁడు, ఉల్లెడ = మేలుకట్టు, ప్రాచీనపాఠంబులు = వేదములు, అప్రాకృత = అలోకసామాన్యమైన, ఎక్కిరింత = వాహనము, అహంపూర్విక = నేనుముందు నేనుముందు అని త్వరపడుచు, షోడశోపచారంబులు - ఆవాహన - ఆసన - పాద్య - అర్ఘ్య - ఆచమనీయ - స్నాన - వస్త్ర - యజ్ఞోపవీత - గంధ - పుష్ప - ధూప - దీప - నైవేద్య - తాంబూల - ఉత్తరనీరాజన - మంత్రపుష్పములు.

మ. కలధౌతద్రవ చిత్రము ల్మెఱయ ముక్తాస్యూత మామేచకాం
చలపుం బెండెలు వారి లగ్నము సమాసన్నంబుగా వేల్పుఁబె
ద్దలు వంపన్ గుడ జీరకంబులు సముద్యత్ప్రీతి నన్యోన్య మం
జుల మస్తంబుల నుంచి రర్థిఁ గనుమించు ల్చిట్టుము ల్ఱాడఁగన్. 67

కల...ల్ - కలధౌత = బంగారపు - ద్రవ = నీటియొక్క - చిత్రముల్ = చిత్రప్రాఁతలు, మెఱయన్ = తళతళలాడుచుండఁగా, ముక్తాన్యూతము = ముత్తెములచేఁ గుట్టఁబడినది (ముత్యాలు కుట్టినట్టిది), బ్లౌ - మేచక అంచలపున్ = నల్లని యంచులుగల - బెద్దెరన్ = పెద్దతెరను, వారి = పట్టి, లగ్నము = సుముహూర్తము, సమాసన్నంబు కాన్ = సంప్రాప్తింపఁగానే, వేల్పుఁబెద్దలు = దేవతలయందలిపెద్దవారు, శంపన్ = తెరను క్రిందికి దింపఁగా, అర్థిన్ = కోరికతో, సముద్యత్ ప్రేమన్ = ఉప్పొంగుచున్న యనురక్తితో, కను మించుల్ = నేత్రధాళధళ్యంబులు, చిట్టుముట్టు ఆడఁగాన్ = సందడింపఁగా, అన్యోన్య మంజులహస్తంబులన్ = ఒండొరుల మనోజ్ఞ కరములయందు, గుడజీరకంబులు=బెల్లమును జీలకఱ్ఱయును, ఉంచిరి = పెట్టిరి. ['ఘుస్తకంబుల నించిరి' - పా. శిరములందు నిండుగా పెట్టిరని యర్థము.]

తా.—ముత్యాలు కుట్టినల్లనియంచులతోడి పెద్దతెరను ఆదంపతులనడుమ వేల్పుఁబెద్దలు పట్టుకొనియుండి, లగ్నము రాఁగానే క్రిందికి దింపిరి. అంతట నాదంపతులు ఒండొరులపై తమ చూపులు సందడింప ప్రీతిపెంపుతో ఒండొరులచేతులయందు (లేక బౌదలలయందు) జీలకఱ్ఱతోడి బెల్లమును ఉంచిరి. 'కలధౌతం రౌప్యహేమ్నోః,' అమ. గుడజీరకంబులు చేతియందిడుటకు—

"గీ. అచట మణిపీఠమునను శ్రీహరి వసించు। సమయమున జంద్రకళ యతిసంభ్రమమునఁ
గనకభృంగారు గొని యుదకములు పోయఁ। గడఁకఁ బదములు గడిగి భూకాంతుఁ డపుడు,
"గీ. అర్చనలు చేసి, గంధమాల్యాదు లొసఁగి,। జీరకగుడంబు హరి వలచేతఁ దాల్ప,
వైఖరి నొసంగి, జలములు వార్వఁ జేసి,। యట సుఖాసీనుఁ గావించినట్టియెడను.

చూ. చంద్రికాపరిణయము 6 (66)లో - గుడజీరకంబులను పెద్దలు వధూవరులశిరంబుల నుంతురని వివాహకల్పమం దున్నది. ఇందే 4 (151) చూ.

చ. మఱి వనమాలిచూడమును మానిని ముత్తెపుఁబ్రాలు వోయుచో
మెఱయుఁ దదంగుళీకిసల మేళనఁ జక్రి చెమర్పఁ రాలి మై
నఱిముఱి ఘర్మబిందువులు నమ్మణులు న్మొగిలందునుండి డా
ల్గిఱిగొన జాలు ధారల బలె న్వడగండ్లబలె న్గనుంగొనన్. 68

మఱి = అనంతరము, మానిని = గోదాదేవి, వనమాలి చూడన్ = హరి శిరమునందు, మును = ముందుగా, [లేక వనమాలిచూడమునన్ = రంగనాథుని యౌదలయందు], ముత్తెపుఁబ్రాలు = ముత్యాలతలంబ్రాలు, పోయుచోన్ = పోయునపుడు, అమ్మణులున్ = ఆముక్తాఫలములును, తత్...నన్ - తత్ = ఆదేవియొక్క - అంగుళీకిసల = చివుళ్లవంటి వ్రేళ్లయొక్క - మేలనన్ = తాఁకుడుచేత, చక్రి = రంగనాథుఁడు, చెమర్పన్ = చెమటం బొందఁగా, మైన్ = ఒడలియందు, అఱిముఱిన్ = దట్టముగా, రాలి = దేహమునుండి యూడి తొరుఁగుచు, ఘర్మబిందువులున్ = చెమటబొట్టులును, అమ్మణులున్ = ఆతలంబ్రాలముత్తెములును, కనుంగొనన్ = చూడఁగా, మొగిలందునుండి = మేఘమునుండి, జాలు - ధారల బలెన్ = వానచినుకులవలెను, వడగండ్లబలెన్ = కరకలవలెను, డాల్ = తళుకు, గిఱికొనన్ = పర్వుచుండఁగా; మెఱయున్ = ప్రకాశించును.

తా.—గోదాదేవి రంగనాథునితలపై ముత్యాలతలంబ్రాలు పోయునప్పుడు ఆమెయొక్క చివుళ్లవంటిచేతులు అతనియౌదలకు సోఁకగా, ఆ స్పర్శప్రభావముచేత అతనిదేహము చెమర్చినది.

అంతట ఆచెమటబొట్లును అతలంబ్రాల ముత్తెములు ఆతనియొడలినుండి క్రిందికి రాలినవిధ మెట్లుండె ననఁగా, మేఘమునుండి వానచినుకులును వడగండ్లును రాలుటవలె నుండినది.-ఉపమాలంకారము.

'వనమాలీ బలిధ్వంసీ కంసారాతి రధోక్షజః,' అమ. 'శిఖాచూడా కేశపాశః' అమ. 'చూడమునన్' అనుపాఠమున మువర్ణమును సాధించుటకై చూడాశబ్దమును కంధరాదులందుఁ బఠించుకొనవలయును. ప్రాలు = బ. బియ్యము - దీనికేకవచనము ప్రాయి - హరి నల్లనివాఁడు గాన మేఘసామ్యము, స్వేదబిందువులు ద్రవరూపమున నుండునుగాన వర్షోదకబిందుసామ్యము, ముత్తెములు తెల్లగాను దృఢముగాను గుండ్రగాను ఉండుటంబట్టి కరకాసామ్యము.

తే. ఇంతి దోయిట సేసఁబ్రా లెత్తుచోట
గుబ్బపాలిండ్లక్రేవ గ్రక్కున మురారి
గన్ను వేయుటఁ గని లజ్జ గదుర బాహు
లెత్తక కరాగ్రములన పై కెగురఁజల్లె. 69

ఇంతి = ఆచెలువ, దోయిటన్ = దోసిటితో, సేసఁబ్రాలు = తలఁబ్రాలు, ఎత్తుచోటన్ = ఎత్తెడుసమయాన, గుబ్బ = వట్రువలైన - పాలిండ్ల - క్రేవన్ = పార్శ్వములయందు, గ్రక్కునన్ = తటాలున, మురారి = రంగనాయకుఁడు, కన్నువేయుటన్ = పాలిండ్లక్రేవఁ బొంచి గాంచుచున్నాఁ డని, కని = ఎఱిఁగి, లజ్జ = సిగ్గు, కదురన్ = కలుగఁగా, బాహులు, (అతని శిరముమీఁదికి), ఎత్తక, కర అగ్రములన్ = చేతితుదలతోనే, పైకిన్ = అతని శిరముమీఁదికి, ఎగురన్ = ఎగిరిపోయిపడునట్లు, చల్లెన్.

తా.—ఆమె తలంబ్రాలదోసిటిని పైకెత్తినప్పుడు, చనుగ్రేవలు చక్కఁగాఁ గనఁబడుంగాన, ఆసమయాన తటాలున వానిపైకి హరి చూడ్కిని నిగుడ్పఁగా, ఆమె ఆకిటుకుం గని లజ్జచేత దోసిటిని పైకెత్తకయే అతని శిరముమీఁదికి అతలంబ్రాలను ఎగఁజిమ్మెను. ఇందు లజ్జయను సంచారిభావము చెప్పఁబడినది.

'సేస' - ప్ర, 'శేషా నిర్మాల్యదానే స్యాత్.' హైమ.

క. గళమునఁ గట్టెను హరి మం
గళ సూత్రము పులక లతివ గాత్రముఁ బొదువన్,
నెలఁతయుఁ బతియును గరముల
నలవఱిచిరి కంకణంబు లన్యోన్యంబున్. 70

హరి, అతివగాత్రమున్ = ఆయింతిదేహమును, పులకలు = గగుర్పాటు, అలమన్ = క్రమ్మునట్లుగా, గళమునన్ = ఆమెమెడయందు, మంగళసూత్రము, కట్టెను, నెలఁతయు=ఆచెలువయును, అన్యోన్యంబున్ = ఒండొరులకు, కరములన్ = చేతులయందు, (మణికట్లయందనుట), కంకణంబులు = వివాహప్రతిసరములను, అలవఱిచిరి = కట్టిరి.

మంగళసూత్రము భార్యాభర్తలకు ఆయుఃప్రదము - "మాఙ్గల్యతన్తునానేన మమ జీవనహేతునా। కణ్ఠే బధ్నామి సుభగే త్వం జీవ శరదః శతమ్" అని దానిం గట్టెడుమంత్రపర్యాయము.—కంకణము - వివాహదీక్షాతోరము - "కల్యాణం కరభూషాయాం సూత్రముద్వహ

రపి,'' మేదిని.- మెడలోఁ గట్టఁగా భిన్న దేశమున గాత్రమునఁ బులకలు జనించుటచేత అసంగత్య-లంకారము.

సీ. లలనచే నిష్ఠతో లాజలు వేల్పించి,
శార్ఙ్గి మెట్టించెను సప్తపదులు
తెలివఁ గూడి యరుంధతీదర్శనముఁ జేసె,
బ్రహ్మరుద్రాది గీర్వాణకోటి
యర్పించు నుడుగర లనుకంపఁ గైకొని
యనిచెఁ బ్రసాదభాజనులఁ జేసి,
యాత్మపట్టణమున కతివఁ దోడ్కొని విజ
యంబు సేసెను మహోహర్ష మొప్ప,
తే. సహ్యకన్యాతటోద్యాన చందనద్రు
కుంజముల నీలకుంతలఁ గుస్తరించి
కంతుసామ్రాజ్య మేలించి కరుణఁ జిత్త
మొలయ జగములఁ బాలించుచున్న వాఁడు. 71

(1) శార్ఙ్గిః=హరి, లలనచేఁ=ఆలేమ చేత, నిష్ఠతోఁ=నియమానుసారముగా, లాజలు= పేలాలను, వేల్పించి = హోమము చేయించి, సప్తపదులు మెట్టించెఁ = వివాహాగ్నిచుట్టును ఏడు అడుగులు తన వెంట నడిపించెను;

(2) తెలివఁ = ఆయెల నాగను, కూడి, అరుంధతీవీక్షణము చేసెఁ = అరుంధతీనక్షత్రమును దర్శించెను; బ్రహ్మ రుద్ర ఆది గీర్వాణకోటి = పితామహుఁడు శివుఁడు లోనగు దేవసమూహము, (3) అర్పించు ఉడుగరలు = చదివించినట్టి కట్నములను, అనుకంపఁ = దయాపూర్వకముగా, కైకొని = పుచ్చుకొని, ప్రసాదభాజనులఁ జేసి=వారిని అనుగ్రహమునకుం బాత్రులం గావించి, అనిచెఁ = వారివారితావులకు అంపకము గావించెను, (4) అతివఁ = అయింతిని, తోడ్కొని = కూడంబెట్టుకొని, అతివైభవమ్మునఁ = మహాపరిభవముతో, ఆత్మపట్టణమునకుఁ = తనపురమైన శ్రీరంగమునకు, విజయమ్ముచేసెఁ - ఏఁగుదెంచెను.

సహ్యకన్యా తట ఉద్యాన చందనద్రు కుంజముల నీడఁ = సహ్యపర్వతుని కూతురైన కావేరీ నదియొక్క తీరమందలి యారామములోని చందనవృక్షములపొదలనీడలయందు, నీలకుంతలఁ = నల్లని తలవెంట్రుకలుగలదైన యాబాలను, కుస్తరించి = ఉపలాలనలుచేసి, కంతుసామ్రాజ్యము = మన్మథునియొక్క దొరతనమును, ఏలించి, కరుణ = కృప, చిత్తము = హృదయమును, ఒలయఁ = వ్యాపింపఁగా జగములఁ = లోకములను, పాలించుచున్నవాఁడు = ఏలుచున్నాఁడు.

పతి నూఱేండ్లు బ్రతుకుటకై వధువు లాజహోమము చేయును. సప్తపదులు త్రొక్కించుట సఖ్యసిద్ధికొఱకు. అరుంధతీదర్శనము వధువునకు అరుంధతి సాటిగా పాతివ్రత్యాధికమును, ఆ దంపతులకు అరుంధతీవసిష్ఠుల దాంపత్యమువంటి దాంపత్యమును, సిద్ధించుటకు, 'సహ్యజా'-కావేరి సహ్యపర్వతమునంబుట్టినది. పాలించుట ఆయునయొక్క యధికారము.

ఉ. స్కందసరస్తటీరమణ కందర చందన కుందవాటికా
మందసమీరలోల వనమాలిక నిర్మలదివ్యవిగ్రహా
స్పందవిభాధరీకృత నభస్స్ఫుటకాళిక వల్లవాంగనా
బృందమనోభిమాన ధృతి భేదన పేశల వంశవాదనా. 72

స్కంద...మాలిక - స్కందసరః = స్వామిపుష్కరిణియొక్క - తటీ = తీరములయందలి - రమణ = రమణీయములైన - కందర = గుహలయొక్కయు, చందనకుందవాటికా = చందనవాటిక యొక్కయు - మొల్లవాటికయొక్కయు - మందసమీర = మృదువాయువుచేత - లోల=చలించుచున్న - వనమాలిక = వనమాలగలవాఁడా. నిర్మ...ళిక - నిర్మల = స్వచ్ఛమైన - దివ్య = శ్రేష్ఠమైన - విగ్రహా = మూర్తియొక్క - అస్పంద = తిరమయిన - విభా = కాంతిచేత-అధరీకృత = అతికరింపఁబడిన - నభః = ఆకాశముయొక్క - స్ఫుట = ప్రవ్యక్తమయిన - కాళిక= నైల్యముకలవాఁడా, వల్ల...దన - వల్లవాంగనా = గొల్లభామలయొక్క - బృంద=సమూహముల యొక్క - మనోభిమాన = ఆత్మగౌరవమును - ధృతి = ధైర్యమును - భేదన = పగుల్చునట్టి - పేశల = మంజులమైన - వంశ - పిల్లనగ్రోవియొక్క - వాదన = వాయించుటగలవాఁడా.

తా.—ఓ వేంకటేశ్వరస్వామీ, నీవనమాల స్వామిపుష్కరిణిచెంగటిగుహలనుండియు, చందన వాటికలనుండియు, కుందవాటికలనుండియు, వీచెడుపిల్లతెమ్మెరలచే కదలుచున్నది. నీదివ్య మంగళవిగ్రహము నీలచ్ఛాయయందు ఆకాశముం బురణించుచున్నది. నీవేణువాదములు చెవింబడఁగానే గొల్లభామినులు బెట్టును తేఁకువను గోలుపోయి నిన్నుం జేరుదురు.

స్వామిపుష్కరిణి తిరుపతికొండలోనిది, గావున, దానిచేత శ్రీవేంకటాచలపతి సూచితుఁడు. 'వనమాలీ బలిధ్వంసీ కంసారాతి రధోక్షజః,' అమ. 'ఆపాదపద్మం యా మాలా వనమాలేతిసా మతా' ఇతి కళిజ్ఞః - అనిరామాశ్రమి; వనమాలయే వనమాలిక. ''కాళికా చణ్డికాభేదే కాష్ణ్యే'' మేదిని. వల్లవాంగనావంశవాదనములచేత కృష్ణావతారము సూచితము.

క. అరిధారాఖండిత మరు
దరిసంఘ, విహంగవాహనా; యుదరమహాం
బురుహ పుటభరిత మధుశం
బర భర జలమానుషాయమాణద్రుహిణా. 73

అరి...ఘ - అరి = చక్రముయొక్క - ధారా = వాదరచేత - ఖండిత = నఱకంబడిన - మరుత్ అరి = దేవశత్రువులయొక్క (అసురులయొక్క)- సంఘ = సమూహముకలవాఁడా, విహంగ వాహనా = (గరుత్మంతుఁడు) వాహనముగాఁగలవాఁడా, ఉద...ణా - ఉదర = కడుపుయొక్క - పుట = దొన్నెయందు - భరిత = నిండిన - మధుశంబర = నీటివంటిదైన తేనెయొక్క - భర= పూరమునందు - జలమానుషాయమాణ = నీటిమానిసివలె నొప్పుచున్న - ద్రుహిణా = బ్రహ్మ గలవాఁడా.

స్వామీ, నీవు నీచక్రాయుధంపువాదరతో అసురులను పరిమార్చితివి. పక్షియైన గరుత్మంతుఁడు నీకు వాహనము. నీ బొడ్డునుండి పొడమిన దొన్నెవంటిపుండరీకములో నిండియున్న తేనె వెల్లియందు నీటిపిల్లనందుంబోలె బ్రహ్మదేవుఁడు నీటిపాపవలె నొప్పుచున్నాఁడు. ఉపమ.

స్రగ్విణి. వాలినిర్భేదనా వారిజాతేక్షణా
శైలకన్యానుతా శార్ఙ్గచంచద్భుజా
ఫాలదృక్పద్మభూపాకభేదిస్ఫుర
న్మౌళిమాణిక్యరుఙ్మండితాంఘ్రిద్వయా. 74

వాలినిర్భేదనా = వాలిని జెనకటార్చినవాఁడా, వారిజాతేక్షణా = తామరసాక్షుఁడా, శైలకన్యానుతా = పార్వతిచేత పొగడఁబడినవాఁడా, శార్ఙ్గ చంచత్ భుజా = వింగిణివింటితో కదలుచున్న బాహువులు గలవాఁడా, ఫాల...యా - ఫాలదృక్ = నిటలాక్షుఁడైన శివుఁడు - పద్మభూ = తమ్మిచూలియైనవలువ - పాకభేది = పాకాసురుని సంహరించినయింద్రుఁడు (అను వీరి యొక్క) - స్ఫురత్ = వెలుఁగుచున్న మౌళిమాణిక్య = చూడామణులయొక్క రుక్ = కాంతు లచే - మండిత = అలంకరింపఁబడిన - అంఘ్రి = చరణములయొక్క - ద్వయా - యుగళము కలవాఁడా.

మ. ఇది నీలాచలనీలచేలకసుభద్రేందీవరాభాక్షికో
ణదృగంచద్భుజవీర్యధుర్యజయ సన్నాహార్భటీవాద్యభీ
త్యుదితేభేశ్వర కృష్ణరాయమహిజానుత్పాదితాముక్తమా
ల్యద నాశ్వాసము సప్తమంబలరు హృద్యంబైన పద్యంబులన్. 75

ఇది=ఈ గ్రంథభాగము, నీలా...నన్ - నీలాచల=నీలాద్రియందలి-నీలచేలక=నల్లనివస్త్రము గలవాఁడైనబలరామునితోను - సుభద్ర=సుభద్రయను చెల్లెలితోను (స సహ) = కూడుకొనువాఁడైన - ఇందీవర=నల్లగలువయొక్క - ఆభ = కాంతివంటి కాంతిగలవాఁడైన శ్రీకృష్ణునియొక్క - అక్షి=కంటి - కోణ=కొనయందలి - దృక్=చూపుచేత - అంచత్=ఒప్పుచున్న - భుజవీర్య=బాహుబలముయొక్క - ధుర్య=సమర్థమైన - జయసన్నాహ = గెలుపులకైన సరంజాముతోడి - ఆర్భటీ = మ్రోఁతతోడి - వాద్య=వాదిత్రములవలని - భీతి = భయముచేత - ఉదిత = లేచినవాఁడు (అనఁగా పలాయితుఁడు) అయిన - ఇభేశ్వర = (కటకపురరాజయిన) గజపతికలవాఁడగు - కృష్ణరాయమహిజాని = కృష్ణరాయభూపతిచేత - ఉత్పాదిత = నిర్మింపఁబడిన (రచింపఁబడినయనుట) ఆముక్తమాల్యదన్ = ఆముక్తమాల్యదా మహాప్రబంధమునందు, సప్తమంబు ఆశ్వాసము=ఏడవ యాశ్వాసము, హృద్యంబైన పద్యంబులన్, అలరున్.

తా.—నీలాద్రియని పురాణప్రసిద్ధమైన శ్రీజగన్నాథక్షేత్రమందు బలరామసుభద్రాసమేతుఁడైన శ్రీకృష్ణుని కటాక్షవీక్షణముచేఁ గలిగిన బాహుబలముతో కటకముమీఁదికి కర్ణాటమహీపతి కృష్ణరాయఁడు విజయధాటిం గావింపఁ గటకాధీశుఁడైన గజపతి వింధ్యారణ్యమునకు భయపలాయితుఁ డాయెను. అంతట నారాజ్యము కృష్ణరాయనికి వశమాయెను. ఓ వేంకటాచలపతీ, అట్టియావిజయమునం గృష్ణరాయఁడను నేను రచియించిన యాముక్తమాల్యదాప్రబంధమున ఇది ఏడవయాశ్వాసము హృద్యమయిన పద్యములతో నొప్పారుచున్నది.

శ్రీకృష్ణార్పణమస్తు. ఓం తత్ సత్.

శ్రీరస్తు

ఆముక్తమాల్యద - పద్యాదిసూచిక



A. Venkat
M.A Telugu
Suryapet
Dt Nalgonda
8


032188